శ్రీరామచన్ద్రపరబ్రహ్మణే నమః.

శ్రీమద్రామాయణము

వచనము

సుందరకాండము.

దేవరాజసుధీప్రణీతము.



మద్రాసు.

ఆనందముద్రాయంత్రాలయమునందు

ముద్రితము.

వి. వేంకటేశ్వర్ అండ్ కంపెనీవారిచే ప్రకటితము.

1912.





శ్రీరామచన్ద్ర పరబ్రహ్మణేనమః.

పీఠిక.



కిష్కింధాకాండమున, మిత్రరక్షణాది కల్యాణగుణసంపత్తిచేతను బరాక్రమముచేతను వలయు సాహాయ్యసంపత్తిని గుదుర్చుకొని సముద్రదిశల సీతాన్వేషణము గావించుట చెప్పఁబడినది. ఈకాండమున వెదకఁబోయినవారలలో మేలుబంతియగు హనుమంతుఁడు సముద్రమును లంఘించి లంకకుఁబోయి సీతనుగాంచి తనపరాక్రమమును గొంతిశత్రువులకుఁ జూపి మరలివచ్చి రామునకు సీతావృత్తాంతము నివేదించుట వర్ణితము. ఇందు హనుమంతుని దౌత్యలక్షణప్రార్తియు సీత పాతివ్రత్యగరిమయుఁ జక్కఁగాఁ దేటపడుచున్నవి.

'విశేషేణతు సుగ్రీవో హనుమత్యర్థముక్తవాన్ ।
స హి తస్మిన్ హరిశ్రేష్ఠే నిశ్చితార్థోఽర్థసాధనే. ॥ (కిష్కి.-స. ౪౪-౧.)

సుగ్రీవుఁడు విశేషించి హనుమంతునియందే తన చెప్పఁబోవు కార్యభరమంతయు నుంచినవాఁడయ్యెను. ఏలనఁగా, కపిశ్రేష్ఠుఁడా హనుమంతుఁడు కార్యమును దప్పక సాధింపఁగలఁడని సుగ్రీవుఁడు నిశ్చయించియుండెను.

అన్నట్లు సుగ్రీవుఁడు విశేషించి హనుమంతునివలననే కార్యసిద్ధి యగునని నిశ్చయించి

'తద్యథాలభ్యతే సీతా తత్త్వమేవోపపాదయ' (కిష్కి.౪౪-౬)

కాన సీతాదేవి లభించునట్లుగా నీవే తగినప్రయత్నము చేసి కార్యము నెఱవేర్పవలయును.

యని సీతను గనుంగొనుభారమంతయు నతనిమీఁదనే మోపుటయు; 'భర్త్రా పరిగృహీతస్య' అని భర్తయగు సుగ్రీవుఁ డతని నట్లు బహూకరించుటను జూచి రాముఁడును 'ధ్రువః కార్యఫలోదయః' (కి.౪౪-౧౦) యని యతనివలననే కార్యసిద్ధియగునని తానును నిశ్చయించి

'వ్యవసాయశ్చ తే వీర సత్త్వయుక్తశ్చ విక్రమః ।
సుగ్రీవస్య చ సన్దేశః సిద్ధిం కథయతీవ మే '॥ (కి-౪౪-౧౪)

వీరా! నీయుత్సాహమును, బలమును, పరాక్రమమును, సుగ్రీవుఁడు నీతోఁ జెప్పినసందేశమును, కార్యసిద్ధి తప్పక యగునని నాకుఁ జెప్పుచున్నట్లున్నవి.

యని స్వనామాంకితమగు నంగుళీయకమునిచ్చి చెప్పిపుచ్చుటయు; రెందును హనుమంతుఁడొక్కఁడే సీతను సందర్శింపఁ గలుగుటవలనఁ గృతార్థములయినవి. మఱియు సుగ్రీవుఁడు

'త్వయ్యేవ హనుమన్నస్తి బలం బుద్ధిః పరాక్రమః ।
దేశకాలానువృత్తిశ్చ నయశ్చ నయపణ్డిత ' (కి-౪౪-౭)

హనుమంతా! నయపండితా! బలము, బుద్ధి, పరాక్రమము, దేశకాలముల ననువర్తించుట, నీతి యనునివి యెల్ల నీయందేయున్నవి. ఇట్లు మరెవ్వరియందును లేవు.

అని హనుమంతునియందుఁ గార్యసమర్థకములుగా వర్ణించినట్టి బలాదిలక్షణములలో లంకను సింహికను సురసను యక్షకుమారాదులను నిరసించుటవలన బలమును బరాక్రమమును నిరూపితములయ్యెను. 'వాయురప్యత్ర నజ్ఞాతశ్చరేదితి మతిర్మమ' అని వాయువుగూడ నిందుఁ దెలియకుండ సంచరింప లేఁడన్నట్లు రాక్షసులతిజాగ్రత్తతోఁ గాచుచున్న లంకయందు రావణాంతఃపురము మొదలుగా నన్ని ప్రదేశములను బిల్లియంతటివాఁడై వెదకియుఁ బట్టువడకుండిన మెలపును, నిక్ష్వాకుకులమును గీర్తించుచునే సీత గమనము నాకర్షించి తన్నగపడిచికొని నమ్మికఁ బుట్టించి సంభాషించి యూరార్చినచాతురియు, నతనిబుద్ధిని దేశకాలానువృత్తిని బట్టి యిచ్చుచున్నవి. రావణునిం జూచుటకు యుద్ధముతప్ప నుపాయము వేఱులేదని యందులకై యశోకవనభంగముఁ గావించినట్టి మితిమీఱినదిట్టతనమును, నింద్రజిత్తుని బ్రహ్మాస్త్రపుబంధమునుండి విడివడియు రావణునిం జూచుకోరికచేఁ గట్టువడియే యుండిపోయిన ధైర్యమహిమయును, దోఁకయం దగ్గిరగులుచుండఁగాఁ గట్లు ద్రెంచుకొని రాక్షసులను జంపఁజాలియు రాత్రియందుఁ జూచుటచేఁ దేటపడని లంకా ర్గ కర్మవిధానమును బగటం జూడవలయునని రాక్షసులవెంట బద్ధుఁడై తిరిగి యంత విజృంభించి లంకను నీఱు గావించిన విమృశ్యకారిత్వవిభవమును, ననయపండితుని నయమును వేనోళ్లఁ జాటుచున్నవి.

సీతాదేవి పాతివ్రత్యపుమహిమ

'స్వప్నోఽపి నాయం నహి మేఽస్తి నిద్రా శోకేన దుఃఖేన చ పీడితాయాః
సుఖం హి మే నాస్తి యతోఽస్మి హీనా తేనేన్దుపూర్ణప్రతిమాననేన॥ ౧౦
రామేతి రామేతి సదైవ బుద్ధ్యా విచిన్త్య వాచా బ్రువతీ తమేవ।
తస్యానురూపాం చ కథాం తమర్థం ఏవం ప్రపశ్యామి తథా శృణోమి॥ ౧౧
అహం హి తస్యాద్య మనోభవేన సంపీడితా తద్గతసర్వభావా।
విచిన్తయన్తీ సతతం తమేవ తథైవ పశ్యామి తథా శృణోమి॥

ఇది స్వప్నముగూడఁగాదు. నిద్రపోయిననేకదా స్వప్నము. నేను శోకమువను దుఃఖమునను పీడితనై యున్నానే! నాకు నిద్రయెట్లు కలుగును? కదా. సుఖముచేతనైన నిద్రకలుగును. అందునా! పూర్ణచంద్రునివంటి మోముగల యాశ్రీరాముని బాసిన నాకు సుఖముగూడఁ గలుగదుగదా. నేనెల్లప్పుడును రామా! రామా! యని రామునే బుద్ధిని ధ్యానించుచు రామునే నోటం జెప్పుకొనుచు నున్నదానను. అట్లు ధ్యానించుటకును చెప్పుకొనుటకును అనుగుణముగా రామునికథను వినుచున్నాను. అట్టి మునికథనే యీ చెప్పినవిధమునఁ దెలియుచున్నాను. కాని మరేమియు కాదు. ఏలనఁగా నేను రాముని బాసినది మొదలుగా నతనిం గూర్చినవిరహమును మన్మథునిచే మిక్కిలియుఁ బీడితనై నా మనస్సంతయు నతనియందే నెలకొల్పి యతనినే యెల్లప్పుడును చింతించుచున్నాను గావున నేను మనసున చింతించునట్టే నాకన్నులకగపడుచున్నది. నా చెవులకు నట్లే వినఁబడుచున్నది.

అని యాబిడ చెప్పిన వాక్యములనే తెలియుచున్నది.

ఈపాతివ్రత్యము మెడవంచి మూఁడుముళ్లు వేసికొన్న దానినిబట్టియా? స్త్రీమర్యాదకు లోఁబడియా? లోకాపవాదమునకు వెఱచియా? ఇవన్నియు దానికి నముఖ్యకారణములు. రాముఁ 'డిందుపూర్ణప్రతిమాన'నుఁడు. కావుననే తాను 'మనోభవేన సంపీడిత' యై 'తద్గత సర్వభావ' యగుటంజేసి వలచిన వలపే, యనన్యమైన యనురాగవిభవమే, యందులకు మూలకారణము. కావుననే సీత తన్ను బలాత్కరించినరాక్షసస్త్రీలతో

'దీనో వా రాజ్యహీనో వా యో మే భర్తా స మే గురుః'

నాకెవఁడు భర్తయో, అతఁడు దీనుఁడైననుగాని రాజ్యహీనుఁడైననుగాని, యతఁడే నాకు గురుఁడు.

అని రామునికిఁ దా ననువ్రతయగుటకుఁ గారణముగా వివాహబంధమును మాత్రమే కాక

'తం నిత్య మనురక్తాస్మి యథా సూర్యం సువర్చలా'

సువర్చల సూర్యునియం దనురాగము గలిగియుండునట్లు నేనతనియందే యెప్పుడు ననురాగము గలిగియుందును.

అని యనురాగాతిశయమునుగూడ నుదాహరించినది.

ఇంతేకాక యింకలికథాప్రణాళికయందు హనుమంతుఁడు సీతను గానక తలఁచిన తలఁపులును, చింతించిన చింతలును, సీతకును హనుమంతునకును రావణునకునుఁ గలిగినసంభాషణములును, మిక్కిలి రసవంతములై యర్థసుభగములై చమత్కారకారులుగా నున్నవి. హనుమంతుండు లంకను జేరి

'భూతాశ్చార్థా విపద్యన్తే దేశకాలవిరోధితాః
విక్లబం దూత మాసాద్య తమ స్సూర్యోదయే యథా॥
అర్థానర్థాంతరే బుద్ధి ర్నిశ్చితాపి న శోభతే
ఘాతయన్తి హి కార్యాణి దూతాః పణ్డితమానినః' (సు-౨-౩౯-౪౦.)

మంచియుపాయములను బ్రయోగించుటవలన నించుమించుగా నీడేఱి యున్న కార్యములు, వివేకశూన్యుఁ డగుదూతపాలంబడునేని దేశకాలవిరోధమునొంది, యవి సూర్యోదయమున వికావికలగుచీఁకట్లవలె తొలఁగిపోవుచున్నవి. కార్యాకార్యములు వివేచించి రాజును మంత్రులునుగూడి నిర్ణయించినట్టి యుపాయములుగూడ యట్టిదూతల కప్పగింపఁబడునేని, ప్రకాశింపక యనర్థమును గలిగించుటయేకాక స్వామినిగూడ బుద్ధిహీనుం డనిపించును. ఏలనఁ దమ్ముఁ బండితులుగాఁదలంచుకొను మూర్ఖులగుదూతలు, కార్యములెల్లఁ జెఱుపుట తెల్లమేకదా.

అని దూతయందలి యకౌశలముచేఁ గలుగు ననర్థములు వివేచించుకొని, జాగరూకుఁడై యద్వారమునఁ బ్రాకారమును దాఁటి యెడమకాలిడి లంకనుజొచ్చి యతిప్రయాసమున సీతనుగాంచుట యతనిస్వామిభక్తియుఁ గార్యనిర్వాహశక్తియుఁ దెలుపుచున్నది.

సీతాదేవిని జూచితిమైనది; ఉన్నచోటును దెలిసితిమైనది. ఇఁక మాటలాడక యేమరలవచ్చునా? అది యెట్లు?

'యద్యప్యహమిమాం దేవీం శోకోపహతచేతనామ్ ।
అనాశ్వాస్య గమిష్యామి దోషవద్గమనం భవేత్ ॥
గతేహి మయి తత్రేయం రాజపుత్రీ యశస్వినీ ।
పరిత్రాణమవిన్దన్తీ జానకీ జీవితం త్యజేత్ ॥
రామశ్చ యది పృచ్ఛేన్మాం కిం మాం సీతాబ్రవీద్వచః ।
కిమహం తం ప్రతిబ్రూయామసంభాష్య సుమధ్యమామ్ ॥
యది చోద్యోజయిష్యామి భర్తారం రామకారణాత్ ।
వ్యర్థమాగమనం తస్య ససైన్యస్య భవిష్యతి ॥'

ఇట్లీదేవి దుఃఖము మనస్సుకలఁగి నలఁగుచుండఁగా, ఈమె నూఱడింపకయే రామునియొద్దకుఁ బోవుదునేని, అట్లుపోక దోషమే యగును. నే నీయమ నూఱడింపకయే పోవుదునేని, కడప కీర్తిమతి యగు నీరాజకుమారి, సీత, తన్నుఁ గాపాడుదిక్కు లేమిచే నిరాశయై ప్రాణములు విడుచును. నే నిప్పుడు సీతతో మాటాడకయే పోయెదనేని, రాముఁడు 'సీత నాతో నేమి చెప్పుమన్నది' యని యడిగినచో, యతని కేమని బదులు చెప్పుదును? నే సీతతో మాటాడకపోయి, రాముని కొఱకు వానరులను సుగ్రీవునిం బ్రేరేపించి యిచటికిఁ దీసికొని వచ్చినను, ఈసీత యింతవఱకు కష్టములలోఁ బ్రాణములు నిలుపుకొని యుండఁజాలదు గావునఁ సుగ్రీవుఁడు సైన్యసమేతముగా నిచ్చటికి వచ్చుటయు వ్యర్థమగును.

అన్నట్లు చెప్పక మాటలాడవలయునని నిశ్చయించి, మాటలాడినచో నావిని తన్నుఁ గామరూపి యగు రావణుఁడుగా భ్రమించి కూయుచుండినచో యచటివారి రాక్షసులు చుట్టును గ్రమ్ముకొనఁగా దనకార్యము చెడునని శంకించి

'ప్రాణత్యాగశ్చ వైదేహ్యా భవేదనభిభాషణే ।
ఏష దోషో మహాన్ హి స్యాన్మమ సీతాభిభాషణే ॥'

నేను సీతతో మాటాడకయే పోయెదనేని, సీతయు దుఃఖముచేత ప్రాణము విడుచును; సీతతో మాటాడినచో, ఇప్పుడు చెప్పిన యపాయము నాకు సంభవించును.

అని యిట్లు రెండువికల్పములందు చిక్కుపడి తనలో సంభాషించి యూరార్చినవాఁడయ్యె. ఊరార్చినంతమాత్రమున మాటలాడవచ్చునా? అది సాధ్యమగునా? ఇట హనుమంతుఁడు చేసినవిచార మతిన్యాయ్యమైనదని బుద్ధిమంతులకు బోధకమయిన చోటవలె తెలుపుచున్నది.

'అల్పశేషమిదం కార్యం దృష్టేయమసితేక్షణా ।
త్రీనుపాయానతిక్రమ్య చతుర్థ ఇహ దృశ్యతే ॥
న సామ రక్షస్సు గుణాయ కల్పతే న దాన మర్థోపచితేషు యుజ్యతే ।
న భేదసాధ్యా బలదర్పితా జనాః పరాక్రమస్త్వేవ మమేహ రోచతే ॥
న చాస్య కార్యస్య పరాక్రమాదృతే వినిశ్చయః కశ్చిదిహోపపద్యతే ।
హతప్రవీరా హి రణే హి రాక్షసాః కథంచిదీయుర్యదిహాద్య మార్దవమ్ ॥
కార్యే కర్మణి నిర్దిష్టే యో బహూన్యపి సాధయేత్ ।
పూర్వకార్యావిరోధేన స కార్యం కర్తుమర్హతి ॥

న హ్యేకః సాధకో హేతుః స్వల్పస్యాపీహ కర్మణః ।
యో హ్యర్థం బహుధా వేద స సమర్థోఽర్థసాధనే ॥
ఇహైవ తావత్కృతనిశ్చయో హ్యహం యది వ్రజేయం ప్లవగేశ్వరాలయమ్ ।
పరాత్మసమ్మర్దవిశేషతత్త్వవి త్తతః కృతం స్యా న్మమ భర్తృశాసనమ్ ॥
కథం ను ఖల్వద్య భవే త్సుఖాగతం ప్రసహ్య యుద్ధం మమ రాక్షసైః సహ ।
తథైవ ఖల్వాత్మబలంచ సారవ త్సమ్మానయే న్మాంచ రణే దశాననః ॥
తత స్సమాసాద్య రణే దశాననం సమన్త్రివర్గం సబలప్రయాయినమ్ ।
హృదిస్థితం తస్యమతం బలంచ వై సుఖేన మత్వాహ మితః పునర్వ్రజే ॥' (సుం - స ౪౧.)

'సీతను జూడవలయుననియు రావణునిచోటు తెలియవలయుననియు వచ్చితిని. అందు ముఖ్యము సీతను జూచుట; ఈ సీతను జూచుటయైనది. ఇఁక రావణునిహృదయము మొదలయినవి తెలియవలసినస్వల్పకార్యమే మిగిలియున్నది. ఈమిగతకార్యమువిషయమై, సామదానభేదములను మూఁడుపాయములను మించి నాలుగవదగు దండోపాయమే సాధనముగాఁ గనఁబడుచున్నది. ఏలనఁగా, శత్రులగు రాక్షసులు సరిగా నడచుకొనువారుగారు; కుత్సితులుగాన వారియెడల సామోపాయము ప్రయోగించుటవలన ప్రయోజనమేమియుఁ గలుగదు. దానమో మిక్కిలియు ధనముగలవారియందు ప్రయోగించుట యుక్తముగాదు. రావణుఁడును ధనవంతుఁడు. బలంబునఁ గ్రొవ్వియున్న జనులను భేదముచే సాధించుటయుఁ గష్టము. రావణుఁడును బలదర్పితుఁడు. ఇంక దండోపాయరూప మగుపరాక్రమమన్ననో, అదియే నా కీవిషయమున సమ్మతముగానున్నది. ఈకార్యమును సాధించుటకుఁ బరాక్రమముదప్ప మఱియొక యుపాయ మేది నిశ్చయించినను పొసఁగకున్నది. ఇప్పుడు నేను యుద్ధముగావించి రాక్షసులందఱి మేటివీరులం గొందఱిఁ జంపితినేని, తక్కిన యారాక్షసు లెట్లో యొకవిధమున బిగువుమాని కొంతమెత్తఁదనము నొందుదురు. ఎవ్వఁడు తనకొకకార్యముచేయవలయునని నియమించిపంపఁగా, ఆమొదటికార్యమును నెఱవేర్చి యందులకు విరోధము లేకుండునట్లు, ఇతరములయిన కార్యములనుగూడఁ బెక్కింటిని సాధించునో, వాఁడే కార్యమును జేయుటకుం దగినవాఁడు. పూనినకార్యము స్వల్పమయినను దాని నేదో యొక హేతువునుమాత్రముపట్టి సాధింప నలవిగాదు. ఇఁక మహాకార్యమునకుఁ జెప్పవలయునా? కనుక సీతం జూచినమాత్రమున ఫలమేమి? ఎవ్వఁడు ఒకకార్యమునకుఁ గలుగు పెక్కుహేతువులంగొని పలువిధములయిన యుపాయములచే సాధింప నెఱుంగునో వాఁడే కార్యమును సాధించుటకు సమర్థుఁడుగాని యితరుఁడుగాఁడు. నే నిచ్చటనే యెదిరిరాక్షసులకును మనవానరులకును యుద్ధము సేయుటయందుఁ గలతారతమ్యములను కలసూపునఁ దెలిసి, దానిచే నెదిరిబలాబలములను నిశ్చయించుకొని, సుగ్రీవునిపురింబగు కిష్కింధకుం బోవుదునేని, యప్పుడు నాయేలినవాఁడు సీతను జూచియు రావణుఁడుండుచోటును దెలిసియు రమ్మన్న యాజ్ఞను బరిపూర్ణముగాఁ జేసి తీర్చినవాఁడనగుదును. అట్లుసేయక యూరక సీతనుమాత్రము చూచిపోయినచో రాక్షసులబలాబలము లెట్టివని సుగ్రీవుఁ డడిగెనేని యేమని బదులు సెప్పఁగలను? ఇప్పుడు రాక్షసులతో బలవంతముగా యుద్ధము పెట్టుకొనవలయును. అట్లు యుద్ధముగాని యనాయాసముగా నెట్లుగలుగునో యట్టికద సేయవలయును! అట్లు యుద్ధము సేసిననేకదా యారావణుఁడు తనవారిబలమును నాబలమును జక్కఁగాఁ గొలఁది దెలిసికొనును? అంత నేను యుద్ధమున రావణుని వానిమంత్రివర్గమును వానిసేనాధిపతినిని మార్కొని సీతనుగుఱించి వానికి మనస్సునం గలిగియుండునిశ్చయమును, వానిబలమును, సుఖముగాఁ దెలిసికొని యిచ్చటనుండి తరలిపోయెదను.

ఈకర్తవ్యవిచారమునం గానిపించు కుశాగ్రీయమతియుఁ గార్యఖడ్గకోవిదత్వమును మంత్రప్రౌఢిమయుఁ బరాక్రమపటిష్ఠతయు నెవ్వరికిఁ గలవు? ఇది నయపండితునకే శూరకులమండనునకే హనుమంతునికే తగును. కావుననే సీతయు హనుమంతునితో

'ప్రేషయిష్యతి దుర్ధర్షో రామో న హ్యపరీక్షితమ్ ।
పరాక్రమమవిజ్ఞాయ మత్సకాశం విశేషతః ॥' (సు - ౩౬ స.)

అన్నది. సుగ్రీవుఁడును, వానరులు సీతం జూచివచ్చినారని సామాన్యముగా విన్నను, లక్ష్మణునితో

'దృష్టా దేవీ న సన్దేహో న చాన్యేన హనూమతా।
న హ్యన్యస్సాధనే హేతుః కర్మణోఽస్య హనూమతః॥
కార్యసిద్ధిర్మతిశ్చైవ తస్మిన్ వానరపుంగవే ।
వ్యవసాయశ్చ వీర్యం చ శ్రుతం చాపి ప్రతిష్ఠితమ్॥' (కిం - ౬౪ స.)

అని హనుమంతుఁడే సీతను సందర్శించినవాఁడని నిశ్చయించి యతనిగుణములం బొగడినాఁడు. ఇట్టిదాసుని, ఇట్టిదూతను, బడసిన రామునకును నిట్టిమంత్రి గలిగినసుగ్రీవునకును గార్యసిద్ధి కరగతమే యనవొప్పదే! కాన యిట్టిబలుదిట్టను జేపట్టినరామలక్ష్మణులను సుగ్రీవునిం గూర్చి యూడిగ జెట్టయే

'జయత్యతిబలో రామో లక్ష్మణశ్చ మహాబలః ।
రాజా జయతి సుగ్రీవో రాఘవేణాభిపాలితః ॥
దాసోఽహం కోసలేన్ద్రస్య రామస్యాక్లిష్టకర్మణః॥
హనుమాన్ శత్రుసైన్యానాం నిహన్తా మారుతాత్మజః॥'

అని యుద్ధభూమిని జాటినవీరోక్తి ముమ్మాటికి సత్యము సత్యము సత్యమని చెప్పుట యొప్పదే!

సీతశీలమును ననిర్వాచ్యము. హనుమంతునట్టిశత్రువే రామునిం జూచిన కన్నతోనే చూచి

'అహో రూపమహో ధైర్యమహో సత్త్వమహో ద్యుతిః।
అహో రాక్షసరాజస్య సర్వలక్షణయుక్తతా॥
స్యాదయం సురలోకస్య సశక్రస్యాపి రక్షితా
అయం హ్యుత్సహతే క్రుద్ధః కర్తుమేకార్ణవం జగత్॥'

అని యాశ్చర్యరసము పొంగి పొరల వర్ణించినట్టి రాక్షసేశ్వరుఁడు రావణుఁడు వలచి వచ్చి యెదుటనిలిచియు 'తృణమన్తరతః కృత్వా' యని యతనిని గడ్డిపఱకగాఁ గొన్నదై కన్నెత్తియుఁ జూడనిసీతయేకదా సతీతిలకము! 'తృణమన్తరతః కృత్వా' అన్నయింత కన్న నెక్కువగాఁ దృణీకరించుట యేవిద్వాంసునికిని దరముగాదు. ఇట్లు తృణీకరించియుఁ దిన్ననిమాటలనే నీతుల నెత్తి చెప్పినది. రావణుఁ డెదుట నిలుచుటయే కాక తనయైశ్వర్యాదులను జెప్పినను

'శక్యా లోభయితుం నాహ మైశ్వర్యేణ ధనేన వా।
అనన్యా రాఘవేణాహం భాస్కరేణ ప్రభా యథా॥' (సుం-౨౧స-౧౫.)

నన్ను, నీయంతఃపుర స్త్రీలకెల్ల నేలికసానిగాఁ జేసికాని, ఆభరణాదు లిచ్చికాని, యాసపడఁ జేయుటకు నీకెంతమాత్ర మలవికాదు. వెలుతురు సూర్యుని వీడియుండనట్లు, నేనును రాముని కెంతమాత్రమును వేఱుపడియుండను. నేను అట్టి లోకనాథుఁడగు రామునికౌఁగిట, అతని కుడిబుజమును దలగడగాఁ గాంచి యుఁకననామధేయుఁడగు నిను బోఁటి మఱొకయల్పునిబుజమునఁ దల యేమని మోపుదును.

అన్నమాట సీతనోటనుండియే రాఁదగినది. మఱియు దయాస్వరూపిణియగుటచేఁ దన్నుఁ జెఱఁబట్టినయట్టిపాపిష్ఠుని నాశమునకు సైఁపక

'మిత్ర మౌపయికం కర్తుం రామస్థానం పరీప్సతా।
వధం చానిచ్ఛతా ఘోరం త్వయాసౌ పురుషర్షభః॥
విదితస్సహి ధర్మజ్ఞః శరణాగతవత్సలః।
తేన మైత్రీ భవతు తే యది జీవితు మిచ్ఛసి॥'

నీవు, ఈలంకయందు తిరముగా నుండఁగోరుదువేని, భయంకరమైనచావు చావకుండఁ గోరుదువేని, పురుషలలాముఁడగురాముని మిత్రముగాఁ జేసికొనుట యుక్తము. ఏలన నతఁడు సకలధర్మముల నెఱింగినవాఁడనియు శరణుఁజొచ్చినవారియెడల వాత్సల్యము గలవాఁడనియు లోకులందఱకును దెలిసినవిషయమే. కాన నీకు బ్రతికియుండవలయునని కోరికగలదేని, యతనితో మైత్రిచేసికొనుము.

అని బుద్ధియుఁ జెప్పినది. ఈ సుద్దులును బుద్ధులును బలగర్వాంధునియెడఁ బనికిరావయ్యె. అంత నలుక్ష్యపెట్టి,

'న హి గంధ ముపాఘ్రాయ రామలక్ష్మణయో స్త్వయా।
శక్యం సందర్శనే స్థాతుం శునా శార్దూలయో రివ॥'

అప్పుడు రామలక్ష్మణుల వాసనయైనను నీవు మూర్కొనియుందువేని, బెబ్బులులవాసనఁ గన్న బీదకుక్కవలె, నీవు వారిసమ్ముఖమున నిలువనేచాలవు.

అని రామలక్ష్మణులతోఁ బోల్చి వాని నతినీచత్వమునకుఁ బట్టముగట్టి యంత నతిధీరముగా

'గిరిం కుబేరస్య గతోఽపధాయ వా సభాం గతో వా వరుణస్య రాజ్ఞః।
అసంశయం దాశరథే ర్న మోక్ష్యసే మహాద్రుమః కాలహతోఽశనే రివ॥'

నీవు పలాయితుఁడవై కుబేరునిపర్వతమగు కైలాసమునకును మఱి యూర్ధ్వలోకములకును బోయినను, రాజగువరుణునిసభకును తక్కినయధోలోకములకును బోయినను, మఱి యెచ్చటికిఁ బోయినను, పిడుగుపాటునకు పెద్దమ్రాఁకుగూడ తప్పించుకొనలేనట్లు, రామునిబారినుండి తప్పించుకొనఁజాలవు.

అని బెదరించినది. కాలచోదితుఁడయిన రావణున కివి గోలువవు. వాఁడు సీతను బెదరించి రెండునెలలోఁ దన్నొల్లకున్న వంటయింటికుందేలు గావించెద నన్నాఁడు. ఈ క్రూరంపుమాట సీతకు జంకెనా? లోనుగాఁదలఁచెనా? పరునకుఁ బరాక్రమశాలివలె పతివ్రతయుఁ దలఁకునా? వారిరువురకు మరణము తృణముగదా. కాన యప్పతివ్రతారత్నము 'వృత్తశౌండీర్యగర్వితం' బగువాక్యమున.

'మాంహి ధర్మాత్మనః పత్నీం శచీమివ శచీపతేః ।
త్వదన్య స్త్రిషు లోకేషు ప్రార్థయే న్మనసాపి కః॥'

దేవేంద్రునకు శచీదేవివలె, ధర్మాత్ముఁడగు రామునకుఁ బత్నినైయున్న నన్ను, ముల్లోకములందు నీవొక్కఁడుదప్ప మఱియెవ్వఁడుగాని యిట్లు మనస్సునఁగూడఁ గోరునా? గోరఁడే ! ఇఁక నోటఁ జెప్పునా?

అని తన్ను మనస్సునఁగూడఁ గోరరాదన్నది. మఱి

'రాక్షసాధమ రామస్య భార్యా మమితతేజసః।
ఉక్తవానసి యత్పాపం క్వగత స్తస్య మోక్ష్యసే॥'

రాక్షసాధమా ! కొలఁదిలేనితేజమున రాజిలు రామునియిల్లాలిని, నన్ను, నోరెత్తియు నిట్లాడితివే! ఈపాపమును నీవెక్కడకుఁబోయి తప్పించుకొనఁగలవురా! ఏలోకమునకుఁ బోయినను నిన్నది విడువదే?

యని మనస్సుగూడఁ గోరరానితన్ను నోరెత్తి వేఁడినపాప మెక్కడకుఁ బోయినను వీడదన్నది. ఇందు రాముని 'ధర్మాత్మనః' అని ప్రస్తావించుటయు 'శచీపతేః' అని యుపమించుటయు, 'అమితతేజసః' అని వర్ణించుటయు, రావణుని 'రాక్షసాధమ' అని సంబోధించుటయు, సతికిఁ బతియందుఁ గలభక్తియు, గౌరవమును, బాగ్దత్తయుఁ బ్రేమాతిశయమును, బరపురుషునియందలి విరక్తియు నిరసనమును, నను నంగములతోఁ గూడినపరిపూర్ణపాతివ్రత్యము నిరూపితమగుచున్నది.

సీత వీరపత్నీత్వమును గూడ నొప్పియున్నది. హనుమంతుఁడు సీతను దన వీఁపుపయి నెక్కించుకొని రామునొద్దకుఁ గొంపోయెదనఁగా నా వీరపత్ని యాడిన వాక్యములు వినుఁడు.

'కామమస్య త్వమేవైకః కార్యస్య పరిసాధనే।
పర్యాప్తః పరవీరఘ్న యశస్య స్తే బలోదయః॥
బలైః సమగ్రై ర్యది మాం హత్వా రావణ మాహవే।
విజయీ స్వాం పురీం రామో నయే త్తత్స్యా ద్యశస్కరమ్॥
యథాహం తస్య వీరస్య వనా దుపధినా హృతా।
రక్షసా తద్భయాదేవ తథా నార్హతి రాఘవః॥
బలైస్తు సంకులాం కృత్వా లంకాం పరబలార్దనః।
మాం నయేద్యది కాకుత్స్థ స్తత్తస్య సదృశం భవేత్॥'

ఈకార్యమును సాధించుటకు నీ వొక్కఁడవే చాలుదువు. అది సరియే. నీవిట్లు సాధించి ఫలము సిద్ధించుట నీకుమాత్రమే యశస్కరముగాని రామునకుఁ గాదు. రాముఁడు సమగ్రములగు సైన్యములతోఁ గూడివచ్చి యుద్ధమున రావణుఁ జంపి, జయముఁ గొని నన్నుఁ దనపట్టణమునకుఁ గొనిపోవునేని, యది నాకును పతికిని యశస్కరము గానుండును. రాక్షసుఁ డా రావణుఁడు, వీరుఁడయిన రాముని భార్యను నన్ను, వనమునుండి, రామునకు భయపడి, కపటముగ నపహరించుకొని వచ్చినట్లు, రాముఁడును నన్ను రహస్యముగాఁ దీసికొనిపోవుట యెంతమాత్రము యుక్తముగాదు. పరబలముల నణఁచుదండు రాముఁడు లంకయందెల్ల సైన్యములను నిండఁజేసి, దానిని గలఁగుండువఱచి నన్నుఁ గొనిపోవునేని, యది యా కాకుత్స్థకులునికిఁ దగియుండును. అందువలన మహాత్ముఁడును యుద్ధమున మహాశూరుఁడు

నగు రాముఁడు తనుబోఁటివాని కనురూపమగురీతిని పరాక్రమము సెలుపు వట్లుగాసీ వొడఁగూర్ప వలయును..

ఎట్టి వెరవునను దప్పించుకొనరానట్టి రావణుని చెఱను, మృత్యువు కోఱలవలెనున్న బెడిదంపు రాక్షసస్త్రీల బారినిం, గూడ సరకుసేయక కులోచిత మగుకీర్తినే మున్నిడి కొని యాడినయీవాక్యము వీరపత్నికే కదా తగును!

మఱియు సీతసౌందర్యము నిందసమానముగ వర్ణితము. హనుమంతుఁడు సీతం జూచి

'యదిరామ స్సముద్రాన్తాం మేదినీం పరివర్తయేత్।
అస్యాఃకృతే జగచ్చాపి యుక్తమిత్యేవ మే మతిః।
రాజ్యంవా త్రిషు లోకేషు సీతావా జనకాత్మజా।
త్రైలోక్యరాజ్యం సకలం సీతాయా నాప్నుయాత్కలామ్॥'

ఇట్టి సీతకుఁగా రాముఁడు సముద్రపర్యంత మగుభూతలమునంతయు,భూమాత్రమే : సమస్తలోకములనుంగూడఁ దలక్రిందుగాఁ జేసినను,అదియు యుక్తమేయని నాకుఁ దోఁచుచున్నది. త్రైలోక్య రాజ్యము హెచ్చా! జనకరాజసుత యగుసీత హెచ్చా? యని పరిశీలింపఁగా త్రైలోక్యరాజ్యమంత యు సీతలోఁ బదియాఱవపాలికిని సాటికాదు.

అన్నట్లు, ముల్లోకముల రాజ్యమునొప్పను దనలోఁ బదాఱవపాలిని బోలనట్టియు,ముల్లోకములను దనకై తలక్రిందుచేసినను దప్పుగానట్టియు,నొప్పులకుప్ప యెట్టిదో చెప్ప నెవరితరము! ఇట్టి జగదేకసుందరిసిం జూచి

'దుష్కరం కురుతే రామో హీనో య దనయా ప్రభుః।
ధారయ త్యాత్మనో దేహం న దుఃఖే నావసీదతి।
దుష్కరం కురుతే రామో య ఇమాం మత్తకాశినీమ్।
సీతాంవినా మహాబాహు ర్ముహూర్త మపి జీవతి॥'

ప్రభుండగురాముఁడు, ఇట్టిసీత లేకుండుటకు, దేహమును విడువవలసియుండఁగా దేహమును దాల్చియున్నాఁడే! మఱి శోకమున స్రుక్కి చిక్కకున్నాఁడే! ఇది మఱెవ్వరికిని జేయనలవిగానిది. ఇట్టిదియ రాముఁడు చేసినాఁడు? మహాబాహుఁడైన రాముఁడు, ఉత్తమకాంత యయిన యీసీతను విడిచి యింతవఱకు ముహూర్తమేనియు బ్రతికియున్నాఁడు. ఇట్టిసతిని విడిచి బ్రతికియుండుట దుష్కరము. ఇట్టి దుష్కరకార్యమును రాముఁడు చేయుచున్నాఁడే'

అన్నట్లు రాముఁడు ప్రాణములు పెట్టుకొనియుండుటయే దుష్కరమని విరక్తాగ్రేసరుఁడగుహనుమంతునికే తోఁచెనన్నచో నింక నాసౌందర్యమునతిశయమును నేమనవచ్చును?

ఇట్లు మృదుమధురములును బహుమనోహరములునగు వర్ణనములును, నతిచతురములును జమత్కారకారులు నగుసంభాషణములును జూపట్టుచున్నవి. మఱియు నిందు స్వామిభక్తియుక్తుం డగుభృత్యుని ప్రయత్నపటిమయుఁ,గార్యఖడ్గనిపుణుఁడును విచక్షణుఁడు నగుమంత్రిమంత్రసౌష్ఠవమును, సూక్ష్మగ్రాహియుఁ బరమజాగరూకుండును సునిపుణుండు నగుదూతచారవయు. శూరుఁడును మహాధీరుఁడు నగువాని పరాక్రమలీలలును, ననన్యచిత్తయు నపరిమితానురాగయుక్తయు నగువడఁతి

పాతివ్రత్యవిభవమును, వీరపత్నికిఁ గలపతిగౌరవైకదృష్టియుఁ దెలియుచున్నవి. దీనిని బూర్వకాండములవలెనే వాల్మీకి యలవరించిన రసభావములు కొఱవడకుండు నట్లు తెనిఁగించి తనిశ్లోకార్థములతోను విశేషవివరణములతోను బ్రకటించియున్న వారము. మఱియు నీ సుందరకాండము సమస్తకాండములలోను మిక్కిలి యుత్తమమై యత్యంతపారాయణోపయుక్తమై యుండుట తెల్లమేకాన దీని నందఱుం గొని చదివి యానందాబ్ధి నోలలాడుదురుగాత.

టి. దే.

శ్రీరామచన్ద్రపరబ్రహ్మణే నమః.

విషయసూచిక

పటముల పట్టిక.



సుందరకాండము.

శ్రీరామచన్ద్ర పరబ్రహ్మణేనమః.

శ్రీమద్రామాయణము

వచనము

సుందరకాండము.



జాంబవంతుఁడు హనుమంతుని బలపరాక్రమంబులు పొగడి సముద్రమును దాఁటునట్లతనిని బురికొలుపఁగా, నవ్వాయుకుమారుఁ డెట్టిపగవారికైన నవలీల నోర్చి కార్యము నొడఁగూర్చుకొనువాఁడు గావున రావణుండని గణింపక తృణీకరించి వాఁడు సీతాదేవిం గొనిపోయి యుంచియున్నచోటును దేవగాయకులు చరించునాకాశమార్గమునం బోయి వెదకఁగోరినవాఁ డయ్యె. అయినను బహుయోజన విశాలమయిన జలరాశిని దాఁటుట మిక్కిలి దుష్కరమగు కార్యము; దాని కంతరాయంబు లెంతయుఁ గలుగఁగూడును; కాన యమ్మహాకార్యమును ఏ యడ్డియుఁ గలుగకుండునట్టుగాఁ జేయఁ దలఁచి దానికి వలయురీతి నవ్వానరవీరుండు విజృంభించి యాసంరంభమున శిరంబును మెడయును మీఁదికెత్తి నిలుచునపుడొకమత్తిల్లిన వృషభరాజమువలె రాజిల్లెను. అంత నాకుపచ్చవన్నెయుఁ దెలుపును గలయుట వలన నచ్చంపుఁబచ్చలచాయం జెలువారుచు, ఇంచుమించుగా జలమువలెఁ జల్లనివై మృదువులై ముదము గలిగించుచున్న పచ్చనిపచ్చికపట్టులయం దాబలుదిట్ట మిక్కిలి బలసిన యొక మహాసింహమో యనునట్లు పక్షిసమూహమును బిట్టదల్చుచు, వక్షఃస్తాఁకున వృక్షములంగూల్చుచు, మృగములను బెక్కంటినిగొట్టుచు నింపుమీఱ సంచారము గావించెను. ఆపర్వతరాజమున రమణీయమగు నొక ప్రదేశముగలదు. అది ఎఱుపు, నలుపు, తెలుపుకలసిన యెఱుపు, మిక్కిలి నలుపుతోఁగూడిన తెలుపు, పసుపు మొదలగు నానావర్ణములచే వింతలై తమంతటఁబుట్టిన మనశ్శిలాదిగైరిక

ధాతువులవలన మిగులఁ జెలువారుచుండును. మఱియు నందుఁ గామరూపులును గమ
నీయాలంకారకలితులునగు యక్షులును, కిన్నరులును, గంధర్వులును, సురలవలెఁ
జెన్నుమీఱు పన్నగులును, పలుమాఱుఁ జొచ్చి విచ్చలు విహరించుచుందురు. ఉత్త
మములైన మత్తగజము లందుఁగూడి వప్రక్రీడలాడుచుండు. అట్టిప్రదేశమునం దా
వానరవీరుండు నిలుచుకొని యొకమడుఁగునందలి యేనుఁగులాగునఁ బ్రకాశించె
పిమ్మట నతఁడు ప్రయాణోద్యుక్తుఁడై యిష్టదేవతాప్రార్థనమునకు దొరకొని సూ
ర్యునికిని, ఇంద్రునకును, వాయుదేవునకును, బ్రహ్మకును, దేవయోనులగు తక్కిన
భూతములకును, భక్తి రంజిల నంజలి గావించి తూర్పుదిక్కు మొగంబై తనపుట్టువునకుఁ
గారణభూతుండుగానఁ దనకు మిగుల ముఖ్యుం డగువాయుదేవునకు మఱలఁ గేలు
మోడ్చి, (రామునకు మనసున వందన మాచరించి లక్ష్మణునకుం జేమోడ్చి, నదు
లకును సముద్రములకును శిరముచే నమస్కరించి, కూడ నున్నయాబంధుజనుల నెఱి
యారఁ గౌఁగిలించి వలగొని) దక్షిణంపుదిక్కుంగూర్చి పోవువాఁడై మహాదక్షుఁడు
గాన దానికిం దగునట్లు పెరుఁగసాఁగెను. ఇట్లు కపివరులందఱుఁ జూచుచుండ దాఁట
నిశ్చయించి రామునియభ్యుదయము నుద్దేశించి, పర్వకాలంబుల నింగి నప్పళించు
గతి నుప్పొంగుసముద్రమువలెఁ బెరుఁగుచు కొలఁదియిడ నలవికానిరీతిని కాయము
ను బెంచుచు దాఁటు దలఁచుచు (నబ్బలియుఁడు బాహువులు సాఁచి లంకాభిముఖుఁ
డై నిలిచి) బాహువులచేత పర్వతమునుబట్టి పీడింపఁగా నది యాపీడనమున
నొకగడియసేపు వడంకినదాయెను. అది యట్లు చలింపఁగా పూచినకొనలు గలయా
దలిచెట్లనుండు పుష్పజాలమంతయు జలజలరాలి గమగమతావులు గుబులుకొన
నాకొండనంతయుఁ గప్పఁగా నది పుష్పమయమైనపర్వతమువలెఁ బ్రకాశించెను. ఇట్లు
వీర్యవంతుఁ డగునావానరవర్యునిచే ఆపర్వతము పీడింపఁబడుటవలన, మత్తిల్లినయే
నుఁగునుండి మదజలము దొరఁగునట్లు, దానినుండి జలము స్రవించె. ఈలీల నాబలి
యుఁ డామహేంద్రశైలమును జలింపఁజేయఁగా, అందు బంగారమును వెండియు
లోపలఁ గలచాలును, కాటుకచాలును దొంతిపడి రాపిడిగిల్లి మొనలుగాఁ బు
లఁగా వానియందుఁ గలబంగారును, వెండియుఁ గాటుకవన్నెయు నాకొండచుట్టు, నీ
లు తోలుగాఁ బొడసూపెను. మఱియు నగ్ని దివసిమిర్వాలచేతఁ బొగలవెడలను
విడుచునట్లు ఆశైలము మణిశిలలతోఁగూడిన పెనుజాలను విడచె. అంతపీడనము
వలన దిగులుగొని యుంటటను గుహలయందు దాఁగియున్నజంతువులు తాము
భీకరోంద దైన్యసూచకములగు వికృతస్వరములు గావింపఁగా నినదంబగు వానియా
ర్తనాదము పుడమిని దిక్కులును బొంతనున్నతోఁటలును నిండె. అర్ధచంద్రాకార
ములగు నల్లనిగుఱుతులు తెల్లముగాఁ బొడసూపుచున్న గొప్పపడగలతో నొప్ప
నందలిసర్పములు, ఘోరవిషమును గ్రక్కుచు మిక్కుటమగుకోపమున నచటి
వెనుకాలను గోఱలతోఁ గఱవఁగా, గొప్పశిలలు విస్ఫులింగములు రగుల్కొని మం

డుచు వేయితునుకలుగాఁ బగిలె. ఆమేటికొండలో విషమును హరింపఁజాలిన మహౌషధంబులు పుట్టియుండియు, అది యాక్రూరవిషము నురవడి నడంపఁజాలక పోయెను. మహాకాయము లగుమఱికొన్నిసర్పము లాకపివరునిపాదములచేఁ బీడితములై నిజతేజమువలన నిప్పుకలు గ్రక్కుచు నాకొండగుహనుండి పడసాగినవి. మఱియు నక్కొండయం దావీరుఁడు పయింబయి విహరింపఁగాఁ గ్రొత్తమొలకలు దళుకొత్తుచుండు నందలితరువులనుండి కలువతావులు వెదజల్లుపూవులసోనలు జలజల కురిసె. గైరికమగుకాటుక నీలంబులు, హరిదళము దళమ్ముగ గ్రమ్ముకొన, మణిశిలలు రాలిపడ, పొంపుమీఱు పెనుశిలలు పటాపంచలై చెదరెను. ఆకొండయందలి తాపసులు దానిచలనమునకు మిక్కిలి యదరిపడి యది పృథివ్యాదిభూతములతోఁ గూడఁ బగులఁగొట్టఁబడుచున్నదికాఁబోలు నని తలంచి యందుఁ గాలూనక పైకమీఁది కెగిరిరి. అందుఁ దమమంజరీమణులతోడం గూడి కలుద్రావుచు, పంచలాన్నంబులు గుడుచుచు, శావకములు గొనుచు, బహువినోదములం బ్రొద్దులుపుచ్చుచున్నవిద్యాధరులు కొందఱు, ఆపర్వతము చలింపఁగాఁ దలఁకి పానభూమియందె బంగారుమద్యపాత్రముల దిగనైచి, మఱియు మిక్కిలి విలువగల భోజనపాత్రములను, పసిండి గిండిచెంబులను, పచ్చళ్లను, నానావిధములైన పిండివంటలను, తెక్కువగల నంజుళ్లను, ఎద్దుతోళ్లఁ గట్టఁబడిన పలుకలను, బంగారు పిడులుగల కత్తులను విడిచి తమతమయింతులతోడ మింటి కెగసిరి. సహజముగాఁ దామ్రనేత్రులం బరఁగించుచు మద్యపానమువలన నెఱ్ఱనైయున్న కన్నుఁగవలఁ దేన్చారుచుండు విద్యాధరులు కొందఱు మెడల హారములు దాల్చి, యెఱ్ఱనిపుష్పమాలికలు దాల్చి, యెఱ్ఱనికలపంబు మెయినిండ పలఁది, మత్తుమీఱ నాగిరినెత్తములం దిరుగుచుండఁగా, అది దెప్పరముగా నదరఁగా తొవరి యుప్పరంబునకుం బ్రాఁకిరి. మెడల హారములు, నడుముల నందియలును, బాహుపురులును, ముంజేతులఁ గడియములును దాల్చి తొడఁగుమీఱుచున్న విద్యాధరకాంతలు. ఆకొండ కదలుటకు వెఱఁగుపడి నెమ్మొగముల నవ్వు నివ్వటిల్ల, తమరమణులతోడ నాకసమున నిలుచుండిరి. మహర్షులంబోలె మహనీయులగు విద్యాధరశ్రేష్ఠులు గొంద ఱణిమాద్యష్టసిద్ధిరూపమగు నమమహావిద్య నెఱపుచు, కడమవారితోఁ గూడ నాకాశమున నిలుచుండి యాపర్వతమును జూచుచుండిరి. అట్లు వారు చూచుచుండఁగా నిర్మలమగు నాకాశతలమున నిలుచుకొని యుండిన యాత్మజ్ఞానులగు ఋషులును, చారణులును, సిద్ధులును, హనుమంతునివృత్తాంత మంతయుఁ దనుమాహాత్మ్యమున నెఱింగి సంతసించి యతనిం జూచి 'ఈహనుమంతుఁడు పర్వతసమానుఁడు. మఱియు వాయుసూనుఁడు. కావున నితనిశక్తియుఁ దీవ్రగతియుఁ జెప్పనేల. సముద్రము క్రూరములైన మొసళ్లకు నాలయమయ్యు నిట్టివీరున కది యెంతమాత్రము; కాన యితఁడు మహావేగమున జలరాశిని దాఁటఁ గోరుచున్నాఁడు రామునికొఱకును, రా

మునియభ్యుదయముఁ గోరు వానరులకొఱకును, దుష్కరమగు నీకార్యమును జేయ
గోరి చేరరానిదగు సముద్రము నవ్వలిదరిని జేర నిశ్చయించుచున్నాఁడు' అని పలికిరి
ఆమహాత్ము లాడినయాపలుకును, ఆవిద్యాధరశ్రేష్ఠులు విని రామునికొఱకు సముద్రము
దాఁటు మేటి యెవ్వఁడని తెలియఁగోరి యాపర్వతరాజమున నింతింతని వర్ణింపఁ దరి
ముగాక యున్న వానరోత్తములకు హనుమంతునిఁ గాంచిరి. అంతఁ బర్వతసంకాశుండగు
నవ్వానరుఁడు మేని వెండ్రుకలు విదిర్చి ప్రయాణోన్ముఖుఁడై చలించి యొక గొప్ప మే
ఘమునవలెఁ బెద్దధ్వని గావించి మొగుడ నుద్యమించి పొరిది గుండ్రముగా ముడువం బ
డినదై వెండ్రుకలు మొనకొన గండుమీఱు తన నిడుదవాలమును, గరుడుఁడు సర్ప
మునుం జిమ్మునట్లు, ఆకొండపైఁ బడఁ జిమ్మెను. ఆవాలము మహావేగముతోఁ గూడిన
యవ్వీరుని వెనుక నక్రమై క్రాలుచు, గరుడుఁడు గొనిపోవుచున్న మహాసర్పములా
గునఁ గానిపించెను. పిదప మహాబలుఁడగు నక్కపికుంజరుఁడు లంఘింప నుంకించి పెద్ద
యినుపగుదియలవంటి తనబుజములు రెంటిని దాను పర్వతముపై గట్టిగాఁ బట్టుకొలిపి
దేహమును జానుమధ్యమున నడుమను సన్నగిలఁ, బాదములను బుజములను ముడుచు
కొని, యాకసమున మెడనుగూడ ముడిచి, తనకు లోన సహజముగా నలవడియున్న పరా
నడంచు తేజమును, బలమును, ఆకాశాదుల జరించుమార్గమును, మతిచే పయికిఁ
దెచ్చుకొని, కన్నులను మీఁదికెత్తి దూరమునుండి మార్గమును జూచుచు, ఎదురు
కొఱకు నూర్పుని బిగబట్టి యాకసముఁ జూచుచు నడుగుల గట్టిగాఁ ద్రొక్కిపట్టి చెవు
ల ముడిచి వీరుఁడు బాలసంపలుకుల జట్టుమన్న వానరుల జూచి యిట్లు చెప్పుచు
న్నాఁడు. 'వానరోత్తములారా! చండకోదండపాణియగు రాముఁడు విడుచు వా
డిబాణంబెట్లు వాయువేగమున బోవునో యట్లు నేను రావణపాలితమగు
లంకాపురికిం బోయెదను. అందు యిందు జానకిని గాన్నైన నేను ఈ వేగమున
వన దేవలోకమునకుం బోయెద దేవలోకమునను రాముని దేవిని గాన్నైన యెడ
వేయేల! అట్లు రాక్షసరాజగు రావణునిఁ గట్టి దెచ్చెద. సర్వవిధముల కార్యంబు
సఫలమ్ముగాఁ జేసి యీ సీతతోఁ గూడి వచ్చెద. కాదేని, రావణుతోఁ గూడ లంకను బె
కలించి తెచ్చెద.' ఇట్లు పలికి వానరులకుఁ జెప్పి మహావేగవంతుండగు మా
రుతి కాని సముద్రమని కాని విచారము సేయక తన్ను గరుడునివంటివానిగాఁ
దలంచి యతివేగమున మీఁది కెగిరెను. అతఁ డట్లు పై కెగురఁగా, ఆకొండపైఁ
బుట్టిన వృక్షసమూహములు ఆచండవేగమువలనఁ దమతమకొమ్మలతో నెల్ల పెలుకబడి
మీఁది కెగసెను. గండుమీఱిన లకుముకిపిట్టలు కోలాహలముతో, బుర్వ్వలవారి
నివ్వటిల్లఁగా నీటుగులుకు మాధ్వీకులను, నల్లేడు, తినసోడలయుండవడింకసి, కూడఁ
బైకిఁ దీసికొని, నిర్మలమగు నాకాశతలమునఁ బోవసాగెను. ఇట్లు తనతోడ
వేగమువలనఁ బైకి నెగసినవృక్షము లొకముహూర్తకాల మాకపివరునితోఁ గూడఁ
బోవుటను జూడఁగా, అవి దూరదేశమునకుఁ బయనమైనబంధువులతోఁ గూడఁ గొంత



౧౧౪. హనుమంతుడు సముద్రమును దాటుట.

దూరము పోవుబంధువులవలెఁ గానిపించెను. ఆహనుమంతుని యూరువేగముచేఁ బైకిఁ బెకలినసాలవృక్షములును, వేఱు కొన్నిగొప్పవృక్షములును, రాజు ననుసరించి పోవుసేనలవలె నాతని వెంటఁ బోయెను. మొదలఱి జక్కనిపువ్వుజొంపముచేఁ బెంపారువృక్షములు పెక్కు చుట్టును బలసి యుండఁగా వానితోఁగూడి యాహనుమంతుఁడు చెట్లు దట్టముగాఁ బెరిఁగినయొకపర్వతమువలె నద్భుతాకారుఁడై కానఁబడెను. అట్లు పైకెగసినచెట్లలో మంచిచేవగలిగి యురువులై బరువుగా నుండునవియెల్లఁ గూడఁ బోవనేరక, యింద్రునివలనిభయంబునం బడుకొండలలాగున, జలరాశిలోఁ బడి మునిఁగెను. మొలకలతోను మొగ్గలతోను గూడినపువ్వులు పెక్కు మేఘసంకాశుం డగునాకపీశ్వరునిపైఁ జల్లినట్లు విలసిల్లఁగా, అతఁడు మిణుంగురుఁబురువులచే రాత్రియందు మిలమిలలాడుపర్వతమువలెఁ బ్రకాశించెను. కొన్నివృక్షము లాహనుమంతునితోఁగూడ నెగసి పిదప నతనితీవ్రవేగమునుబట్టి పయిఁబయిఁ గూడఁ బోనేరక వీడ్వడి వెనుకఁ జిక్కినవై తమతమపువ్వులను వదలి చెల్లచెదరుగా జలమునం బడెను. ఇట్లవి కొంతవఱకుఁ గూడఁబోయి పిదప నాతని వీడియుఁ, బువ్వులను రాల్చియు, జలమునం బడుటఁ జూడఁగాఁ బయనమైపోవు ప్రియజనముతోఁ గూడఁ గొంతవఱకు (అనఁగా నూరిబయటిచెఱువు మొదలైన నీటిపట్టువఱకుఁ) బోయి పిదప వారిని వీడియు, మఱలునప్పుడు, కన్నీటిబొట్లు కార్చియు దుఃఖసాగరమునఁ బడి మ్రానుపడియున్నమిత్రులలాగు గానిపించెను. నానావర్ణములుగల వివిధపుష్పములు, మిక్కిలి తేలికయైన వగుటచే, ఆకపివీరుని మేనిగాలిచే మీఁదికిఁ బోయి పిదప సముద్రమునం బడఁగా * ఆసముద్రము నూఱులకొలఁది నక్షత్రములతోఁగూడిన యాకాశములాగునఁ బ్రకాశించెను. నానావర్ణము లగుపుష్పసమూహము లావానరోత్తముని దేహమున నెఱసి యుండఁగా నతఁడు మెఱుపులగుంపులచే సొంపారు మేఘములాగున బాగుమీఱెను. అతనివేగమువలనఁ బుష్పములు నలుగడల నెగసి జలమున రాలఁగా, అది చెలువారు చుక్కలుదయించిన యాకాశమువలెఁ గానిపించెను. ఇట్లు పోవునపుడు, అతఁ డేపుమెయి నాకసంబునఁ జాఁపినబాహువులు రెండును, ఒకకొండకొననుండి పైకి లేచినయైదుతలలసర్పములు రెండులాగున నగపడెను. † మఱియు నమ్మహాకపివరుం డతివేగమున సముద్రము చేరువగాఁ బోవునపుడు,

---

* హనుమంతునితోఁగూడ నెగసిన వృక్షములలో సారవంతములై బరువైనవి కూడఁ బోనేరక తోడనే పడినవనియు, వానికంటె నల్పసారములై తేలికయైనవి కొంతవఱకుఁ గూడఁబోయి పిదపఁ బడినవనియు, పువ్వులు మిక్కిలియుఁ దేలికయగుటచే జాలదూరము కూడఁబోయి పిమ్మటఁ బడినవనియు, గ్రాహ్యము.

† లేక దాఁటెడు వేగంబువలన సముద్రాకాశముల విస్తారములు రెండు నతిత్వరలో తగ్గుచుండఁగా నా రెండును ద్రాఁగఁబడినట్లుండెనని వర్ణితము లయ్యెననియు గ్రహింపవచ్చును.

అలలతోఁగూడ నాజలరాశిని బట్టి త్రాగువానివలెను, దానికి మిక్కిలిఁ బయిగా మింటి కెగయునపుడు, ఆయాకాశము నొకగ్రుక్కఁ గొనఁగోరినవానివలెను గానంబడెను. ఆ హనుమంతుఁడు వాయుమార్గమునఁబోవునపుడు మెఱుపులకాంతులఁ బోలిన యతనికన్నులు రెండును కొండయందలి రెండు నిప్పులవలె నొప్పారె. మఱియుఁ బింగళవర్ణము గలిగి మిగుల గొప్పవై మిక్కిలి గుండ్రముగానుండు నాకన్నులు రెండును, ఉదయించినసూర్యచంద్రులవలె వెలిఁగెను. ఎఱ్ఱనైన తనముక్కు కాంతిచే నెఱ్ఱఁబాఱిన యతని మొగంబు సంజకెంజాయచే రంజిల్లు సూర్యమండలముకరణిఁ బురణించె. దాఁటునపుడు, వంకరగా మీఁది కెత్తఁబడిన యాతనివాలము పొడవైనయింద్రధ్వజమువలెఁ బొడసూపెను. తెల్లనికోఱలు గలవాఁడును మహాప్రాజ్ఞుండునగు నతండు వలయాకారముగఁ దనచుట్టును వాలమును ముడిఁచి, యావాలచక్రమువలన, పరివేషమనెడి గుండ్రనికాంతి మండలముతోఁ జుట్టఁబడిన సూర్యునివలె రాజిల్లెను. చుట్టు నెఱ్ఱనై పొలుచు వాలమూలప్రదేశముతోఁ గూడిన యాహనుమంతుండు పెఱియ వాఁచినదియు గొప్పదియునైన యొక యెఱ్ఱని గైరికధాతువుతోఁ గూడిన పర్వతమువలెఁ బ్రకాశించెను. ఆవానరసింహుఁడు సముద్రమును దాఁటునపుడు, అతనిచంకల నడుమం జిక్కిన వాయువు, మేఘమువలె గర్జించెను. ఉత్తరపుదిక్కుకొననుండి వెలువడి తోఁకతోఁగూడి యాకాశంబునంబడు తోఁకచుక్కలాగున, తోఁకతోఁగూడిన యాకపివరుండును [రావణనాశసూచకముగఁ] గానంబడెను. ఆకాశమునఁ బోవుచున్న సూర్యునివలెఁ దేజరిల్లుచు దీర్ఘాకారముతో నొప్పుగు నాకపీశుఁడు మొలను ద్రాడుకట్టునపుడు నిడివిగా సాగు మదగజములాగున నొప్పెను. మఱియు నతఁడు సముద్రముపైఁ గనఁబడు శరీరముతోడను క్రిందఁ దానిజలమునం గానంబడు ప్రతిబింబముతోడను గూడి యేకాకారుండై పోవునపుడు క్రిందిభాగము జలములోపలను మీఁదిభాగ మగుపడు నావ యొకటైనవి బయటను గలదై గాలికింబోవుచున్న యొక యోడవలె నగపడెను. సముద్రమునం దేయేప్రదేశముల కతఁడు పోయెనో యాయాప్రదేశములన్నియు, విస్మయావహం బగునతనిమహావేగమువలన *గిఱ్ఱునఁ దిరుగుడువడుచు నుఱుఁగుఁగొనుచు నీరు గ్రక్కుచుఁ జప్పిళ్లతోఁ గూడి యొకయపస్మారరోగివలెఁ గానంబడెను. కొండలవంటి పెనుకెరళ్లు తనఱొమ్ము నొరసించిబుట్టిన పెనుగాడ్పువలనఁ జెదరవందర లగునట్లు, అతివేగమున నాకపీశుఁడు దాఁటునపుడు, అతనివలనం బుట్టినబెట్టిదంపుగాలియు మబ్బులవలనం గలిగినగాలియు రెండునుగూడి సముద్రమును అతిభయంకరముగా ఘోషించునట్లు కలఁత నొందించెను. మిక్కిలి గొప్పవై మింటి కెగయుచున్న యలలగుంపులను మఱియుం బైకిఁ బోనీక, మీఁదఁ బడుచున్న తనతాఁకుడువలన మఱల సముద్రమునం బడఁద్రోయుచు, నతండు దాఁటుచుంటఁ జూడఁగా నాయలలును, ఆకాశంబును నొక్కటియైనయెడల మున్న

---

* గిఱ్ఱునఁ దిరుగుట మొదలైనగుణము లపస్మారరోగికిని గలవు కాన నీయుపమ సిద్ధించెను.

మిన్ను నిది యది యని తెలియకపోవునుగాన యారెంటిని వేఱుపఱుచుటకు నేమి ! వానినడుమ నితం డట్లు నేఁగుచున్నాఁ డనునట్లు తోఁచెను. మహాసముద్రమున మేరుమందరపర్వతములవలెఁ బైకి లేచిన పెనుకరళ్లను లెక్కపెట్టుచున్నవానివలె నతివేగమున దాఁటిపోవఁగా, ఆవేగమునఁ బై కెగసినజలము మబ్బులతోఁ గలసి మింటఁ దెల్లనై వ్యాపించియుండుటం జూడఁగా, అది మిక్కిలి విరివిగా వ్యాపించియున్న శరత్కాలమేఘమువలెఁ బ్రకాశించెను వస్త్రమును దొలఁగఁ దీయుట వలన జనులయవయవములు స్పష్టముగాఁ దెలియునట్లు, జలము పై కెగయుటవలన జలరాశియందలి పెద్దచేఁపలును, కాఱుమొసళ్లును, చిన్నచేఁపలును, తాఁబేళ్లును, విశదముగాఁ దెలియసాగినవి. ఆసాగరమునందలిసర్పము లతివేగమున మింటం బోవుచున్నయాకపిశార్దూలునిఁ బొఱం జూచి యధికభయమున గరుడుఁడని భ్రమించెను. పదియోజనముల వెడలుపును ముప్పదియోజనముల నిడుపును గల యాతని * ఛాయ (నీడ) సముద్రజలముల నతిసుందరంబై మిక్కిలి విరివిగా వ్యాపించి యాతని వెనుకఁబోవుచు దట్టమైనయొక యచ్చంపుమబ్బులవరుసవలెఁ బ్రకాశించెను. మిక్కిలి తేజము మెఱయ మహాకాయముతోఁగూడి యతఁడు నిరాధారమగు నాకాశమునం బోవునపుడు ఱెక్కలుగల పర్వతమువలెఁ గానవచ్చె. ఆబలియుఁ డేమార్గమునం బోయెనో యామార్గమునం దెల్ల నతనిగమనవేగమువలన సముద్రపు నీరు అడుగంటఁగా, అయ్యెడల నడుమ లోఁతువడి యాజలరాశి యొకదోనెవలెనై కానంబడెను. మఱియు నతఁడు, పక్షిజాలములు పఱచు నాకాశమార్గమునఁ బక్షిరాజగు గరుడునివలెఁ బోవుచు వాయువువలెఁ మేఘజాలముల నురవడిం గొనిపోవుచును విలసిల్లఁగా, నట్లాతనితోఁగూడఁ బోవుచున్న పెనుమేఘములు తెలుపు, ఇంచుకంత యెఱుపు, నలుపు, మిక్కిలి యెఱుపు కలసిన పసపు మొదలైన రంగులతోఁ దులంగలించుచుండెను. ఆకపీంద్రుఁడు, గమనత్వరవలన మబ్బుల గుంపులను జొచ్చిచొచ్చి మఱుఁగుపడుచును మఱలమఱల వెలువడి ప్రకాశించుచును జంద్రునివలె చూపట్టెను. అతం డట్లు దాఁటుచుండఁగా దేవదానవగంధర్వ లప్పు డాతనిపై జలజలపూవులవానలు గురిసిరి. సూర్యుఁ డాతనికిఁ దనకిరణముల వేఁడి

---

* ఇచట ఛాయ యనఁగా మేనినీడయేగాని ప్రతిబింబము కానేరదు. ప్రతిబింబమైనయెడల నది బింబముకంటె నెక్కువ పరిమాణముకలదై యుండుటలేదు గనుక బింబమగు నాకపిశరీరము దానివలెనే ముప్పదియోజనముల పొడవుగలదై యుండును. అప్పు డంతటిశరీరముగల హనుమంతుఁడు నాలుగవయడుగునకే నూఱుయోజనములసముద్రమును దాఁటియుండును. నడుమఁగలిగిన మైనాకసురసాసంవాదాదు లెట్టియెడల సిద్ధింపఁజాలవు. కాఁబట్టి యిచట ఛాయ యనఁగా నీడయనియే గ్రాహ్యము. ఆంజనేయుఁడు సముద్రమును దాఁటుట తెల్లవాఱుజామునకే కనుకను, ఆవేళయందు నీడలు మిక్కిలి పెద్దవిగా సాగియుండుట యనుభవసిద్ధము కాఁబట్టియు ఆకపివరుని మేనినీడయు నప్పు డంత పెద్దదిగాఁ గానఁబడెననుట యెంతయు నొప్పియున్నది.

మి పోఁకనట్లు సుఖస్పర్శముగా వెలిఁగెను. వాయువును రామకార్యము సిద్ధింపఁగోరి దానికై పూనిన యాకపితల్లజునికిఁ జల్లగా వీచెను. ఋషులును దాఁటునపు డతని స్తోత్రములు చేసిరి. దేవతలును,గంధర్వులును అమ్మహాతేజునిం బొగడుచును పాటలు పాడిరి. నాగయక్ష రాక్షసులును దేవతలును పక్షులు మొదలగునెల్ల వారు, ఆహనుమంతుం డట్టిమహాకష్టకార్యము గావించుచుండియు ఎంతయు శ్రమము లేక యుల్లసిల్లుటం జూచి యచ్చెరువడి యాతని నుతులు సేసిరి.ఇట్లు కపిశార్దూలుండగు నాహనుమంతుండు, ఇక్ష్వాకుకులసంభూతుండగు రామభద్రుని కార్యమై జలరాశిని దాఁటుచుండఁగా, ఇక్ష్వాకుకులజు లగుసగరపుత్రులచే సముద్రుండు వర్ధిల్లినవాఁడుగాన, యాకులమును గౌరవమును మదిం గోరినవాఁడై తనలో నిట్లని వితర్కించుచున్నాఁడు. 'ఇక్ష్వాకుకులజుండగు రామునికార్యముకొఱకుఁ బూనిన వానరోత్తముం డగుహనుమంతునికి నేను సాహాయ్యము చేయకపోవుదునేని లోకమున నోరు గలవాఁ డొక్కఁడైనఁజేసిన నన్నిచవాకముల నేను నిందింపఁదగినవాఁడనగుదును.ఆయిక్ష్వాకువంశమునఁ బుట్టిన రాముని కీహనుమంతుఁడు చెలికాఁడు. కాఁబట్టి యితఁడు కష్టపడఁదగువాఁ! కనుక యితనికి విశ్రాంతి కలుగునట్టి యుపాయమును నేను చేయవలయును. అప్పుడు నాపై నిలిచి విశ్రాంతిపుచ్చుకొని తక్కినమార్గమును సుఖముగా దాఁటిపోగలఁడు.' అని యిట్లు సముద్రుండు మంచియోజన సేసి తనజలమునందు మునుఁగివసి యున్న వాఁడను బంగారుశృంగములు గలవాఁడునగు మైనాకుండను పర్వతోత్తమునిం జూచి యిట్లు చెప్పెను. 'ఓయీ!పర్వతోత్తమా! *దేవేంద్రుండు పాతాళవాసులైన యసురులు పైకిరాకుండునట్లడ్డగించుటకు నిన్నొకగడియమ్రానుగా నిచ్చట నుంచియున్నాఁడు. మంచివీర్యము గలవారగుటం జేసి మఱలమఱలఁ బైకిరాఁజూచు నారాక్షసులకు నీవె పట్టి వారికిం గొలఁది సేయరాని పాతాళలోకంపువాకిలిని గ్రమ్ముకొని యున్నాఁడవు. క్రిందుగను మీఁదుగను పక్కలగాను పెరుఁగునట్టి శక్తి నీకుఁగలదు. కాఁబట్టి నిన్ను నేనొకపనికిఁ బురికొల్పెద.పర్వతోత్తమా! లెమ్ము. కపిశార్దూలుఁడగు నీహనుమంతుఁడు రామకార్యముకొఱకు సముద్రము దాఁటుపట్టుదలం బూని యాకాశమునఁ జెగసి యిదె నీమీఁదుగాఁ బోవుచున్నాఁడు. ఇక్ష్వాకుకులసంభూతుండగు రామునిపనిగాఁ బోవుటవలన, ఆయిక్ష్వాకువంశమునకె శుశ్రూష సేయుచున్నట్టి వాఁడగు నీకపివీరునికి నేను అవశ్యముగా సాహాయ్యము చేయవలసియున్నది. ఎలనఁగా,ఇక్ష్వాకువంశుండగుసగరునిచేఁ బెంపొందినవాఁడనుగాన యాయిక్ష్వాకువంశజులందఱు నాకుఁ బూజనీయులుగదా, † నన్నుఁబట్టి నీకును మిక్కిలి పూజ్యులుగదా.

---

* ఇంద్రుండు కొండలఱెక్కలు నఱుకునప్పుడు మైనాకుండు పాఱి సముద్రమునఁ బ్రవేశించి దాఁగికొనినపిదప నాయింద్రుండు పాతాళమునుండి రాక్షసులు పైకి రాకుండునట్లు దానిద్వారంబు నాఁటించి యుండుమని యాపర్వతమును నియమించినట్లు తెలియుచున్నది.

† ఇంద్రుండు మైనాకుని ఱెక్కలు నఱుక సమీపించుచుండఁగా అనుకూలముగ వాయుదేవుఁ



100B. [illegible]

మాకు సాయంబుచేయుము. మా కార్యము మించిపోఁగూడదుసుమా. చేయఁదగి
నపనిని చేయనియెడల సత్పురుషుల కతికోపము కలుగును. కాఁబట్టి జలము
నుండి పైకిలేచి నీపై నీకపిని నిలువనిమ్ము. ఈకపివరుఁడు మన కతిథియుఁ బూజ్యుఁ
డు నగును. బంగారుశృంగములు గలిగి దేవగంధర్వులు గొలువఁగాఁ జెలువారు
'నో మైనాకనగా! నీ విట్లు సేయుదువేని యీ వానరోత్తముండు నీపై నిలిచి యలఁ
తఁ దీర్చుకొని తక్కినదారి పోఁగలఁడు. కాకుత్స్థకులతిలకుండగు రామునికి సీతయెడ
లం గలదయాతిశయమును, లోకమాత యగునాసీత పరదేశవాసంబును, రా
మకైంకర్యపరాయణుం డగునీకపివరుని ప్రయాసమును జక్కఁగాఁ జూచియైనను
నీవు లేచి రాఁదగదా' అని యిట్లు సముద్రుఁడు సెప్పుమాటలు మైనాకుండు విని
పెనువృక్షములతోడను లతలతోడను గూడ యతివేగమున జలమునుండి పైకి
లేచెను. ఆపర్వత మట్లు సముద్రజలమును భేదించుకొని వెలికి వచ్చుసూర్యుని
లాగున గానంబడెను. జలమందు మునిఁగి మఱుఁగై యుండిన యమ్మహాపర్వతము,
ఆకసముతో నొరయుచున్నట్లు పొడవులై కిన్నరోరగసేవితములై సువర్ణమయ
ములునై మెఱయుచుంటం జేసి సూర్యోదయమువలె వెలుంగుచున్న నిజశృం
గంబులను, ఆ సముద్రుని ప్రేరణవలన, ఒకముహూర్తమాత్రమున బయటికిఁ గనం
బఱచినవాఁ డయ్యె. చొక్కంపుఁగుందనమువలె వెలుఁగొందు దానిశిఖరములు అట్లు
పైకి లేవఁగా, వానిమెఱుఁగులు అంతట వ్యాపించి లోహమువలె నీలవర్ణముగా
నుండిన యాకాశతలమెల్ల బంగరుకాంతి గలదై తులకించెను. ఇట్లు స్వభావసిద్ధ
మగు కాంతివిభవముతో వెలుంగుసువర్ణశిఖరములతోఁగూడి యాగిరిశేఖరుఁడు
నూఱుసూర్యులొక్కమ్మడి నుదయించినట్లు ప్రకాశించెను. ఇట్లొంటిగాఁ బైకిలేచి
ముందటఁ గనుపట్టుచున్న యాగిరిని కపివరుండు సూచి 'ఓహో! సముద్రము
నడుమ నిది యొకవిఘ్నము కాఁబోలు' నని నిశ్చయించి మిక్కిలి పొడవై యున్న
దానిని మహావేగమున త్రొమ్ముచేఁ దాఁకి మేఘమును జిమ్ము వాయువువలె ననా
యాసముగఁ బడఁద్రోసెను. ఇట్లు తాను బడిన యాత్రోపువలన నాతనివేగముఁ గొలంది
నెఱింగి, దానిచే నాతనికి శ్రమము లేమియు నూహించి, మేనుప్పొంగ డెందము నానం
దమొంద, మఱల నాకాశము ప్రాపించి ప్రేమమీఱఁ బ్రసన్నముఖుఁడై మైనాకుఁడు
మనుష్యరూపముతోఁ దనశిఖరమున నిలిచి మింటనున్న యామేటిం జూచి యి ట్లను
చున్నాఁడు. 'ఓవానరోత్తమా! నీవు దుష్కరమగు నిక్కార్యము సేసితివి. నాశి
ఖరములందుఁ గొంత నిలిచి సుఖముగా శ్రమము దీర్చుకొనుమా. మీరాఘవుని
కులమందుఁ బుట్టినవారిచేత నీసగరుఁడు వృద్ధినొందినవాఁడు. కాఁబట్టి యితం డట్టి

డాపర్వతమును మహావేగమున విసరి సముద్రమునఁబడవైచి కాచెనుగాన యట్టివాయుదేవునికిఁ గుమారు
డగు నక్కపివరుం డమ్మైనాకునికి మఱియుం బూజ్యుఁడనియు గ్రహింపవచ్చును.

రామునికిహితంబు సేయం బూని యున్న నిన్నుం బూజింపం గోరుచున్నాఁడు. ఒకరొక
యుపకారము సేసిరేని వారికిఁ బ్రత్యుపకారము సేయవలయు. ఇది శాశ్వతంబైన
ధర్మమునుమా. ఈసముద్రుఁడును దాను, ఆరాజులవలనఁ బొందిన యుపకారముం
దలంచి తద్వంశజుం డగు రామునికి దూత వగు నీకు నాతిథ్య మిచ్చుట యను ప్రత్యుప
కారమును వారికిఁగాఁ జేయంగోరి యున్నవాఁడు. కావున నాయాతిథ్యమును బరి
గ్రహించి యతనిని సమ్మానింపఁ దగును. ఈసముద్రుఁడు నీకొఱకు నన్నుం జూచి
'ఓయీ! ఈకపి నూఱుయోజనములు దాఁటంబూనినాఁడు. కాఁబట్టి నీసానువు
లందుఁ గొంతసేపు దీర్చుకొని కడమదారిని గడచిపోవుంగాక' అని నావలని మన్న
నంజేసి నన్నుఁ బ్రేరేపించినాఁడు. కావున 'ఓకపివరేణ్యా! నాపైఁ గొంతవిశ్రమించి
పిదప నీదారిని బొమ్ము. మంచిపరిమళమును రుచియును గలిగి ప్రసిద్ధి గాంచినయీ
బహువిధకందమూలఫలముల నాస్వాదించి యలపుఁ దీర్చుకొని పోఁగలవు. మఱియు
మే మాతిథ్యమిచ్చువారము. నీవు దానిని పుచ్చుకొనువాఁడవు. కాఁబట్టి యాతిథ్య
మిచ్చుపుచ్చుకొనుసంబంధమును బట్టియేని మాయిచ్చు నతిథిపూజఁ గైకొనుము.
* ఈసంబంధము ముల్లోకములను బ్రసిద్ధమైనది; మఱి మహాగుణులగు సజ్జనులెల్ల పరి
గ్రహించినట్టిదియునే కాని మాకును నీకును మాత్రము గలది గాదు. కాన
యిట్టి సంబంధమును బట్టియేని మాయిచ్చునతిథిపూజం గయికొనుము. కపి
కుంజరా! సముద్రమును దాఁటు[illegible]యు వేగపరాక్రమముంగల వానరులలో
నీవు మిగుల ముఖ్యుండ వని తలంచుచున్నాను. ధర్మమును దెలిసికొనుచున్నవానికిఁ
గాని తెలియఁగోరుచున్నవానికిఁగాని, యింటికి వచ్చినయతిథి యేమంతైనను బూజ్యుం
డగును. ఇక నిమ్మహాత్ముండు పూజనీయుం డని చెప్పనేల! [అతిథి మాత్ర
నిన్నుఁ బూజించుటవలనఁ గార్యసిద్ధి కలుగుటయేకాక మఱియొక కార్యసిద్ధి
యుఁ గలదు.] నీవు దేవతలలో వన్నెకెక్కిన మహానీయుండగు వాయుదేవునికి కుమా
రుండవుగదా. వేగంబున నాతనికి సమానుండవుగదా. అట్టినిన్నుఁ బూజించి
తిని ఆమూలమున నీతండ్రియగు వాయుదేవుఁడును బూజింపఁబడినవాఁ డగుచు
న్నాఁడు. [ఇట్లు నిన్నుఁ బూజించుటమూలమున నీతండ్రియుఁ బూజితుండైనను
తుష్టిం బొందును గాన యతఁడు నాకొసఁగి యున్న మేలునకుఁ బ్రత్యుపకారము
సేయుటయు నాకు సిద్ధించును.] సకలధర్మముల నెఱింగినవాఁడవు గాన నీకుం దెలియ
నిది లేదు. కాఁబట్టి నిన్ను నే నవశ్యము పూజింపవలయును. ఇట్లు వాయుదేవుని
గా నిన్ను పూజించువిషయమునం గలయొక కారణముం జెప్పెద వినుము. నాయనా!
తొల్లి కృతయుగమునఁ బర్వతములు ఱెక్కలు గలిగియుండెను. కాఁబట్టి యవి గరు
డానిలవేగమున నెగసి యెల్లదిక్కులం బోవుచుండెను. అవి యట్లు పోవుచుండఁగాఁ

---

* నాకు నీతోడ సంబంధము గలదు. అది ముల్లోకములను బ్రసిద్ధమైనది. మఱియు వాయుదే
వునిచేఁ గైకొనఁబడినది (అనఁగా నతనికేనైనది) అని యిచట నర్థాంతరము దెలియవలెను.

దముపై నవి పడునేమో యని శంకించి దేవతాసమూహమును ఋషులును దక్కిన భూతజాలమును భయపడసాగెను. అప్పుడు నూఱుయజ్ఞంబులు గావించి మించు దేవేంద్రుండు కోపంబు దీపింప నాకొండలఱెక్కల నయ్యైయెడల వేలకొలఁది తునకలుగా దనవజ్రాయుధంబుచేఁ దెగనఱికి యాఱనికినుక నానూఱంచులవాలు మఱల నెత్తికొని ఱెక్కలు దుత్తుమురుసేయ నాయొద్దకు నుద్దవిడిగా వచ్చెను. అప్పుడు మహాత్ముఁడగు వాయుదేవుఁ డతివేగమున నన్ను విసరి సాగరమునఁ బడవైచెను. ప్లవగోత్తమా! ఈసముద్రమున విసరివేయంబడినవాఁడనై, ఱెక్కలు పదిలంబుగా దక్కి వానిచే నిండారి గందుమీఱునట్లు మీతండ్రి నన్నుఁ గాపాడెను. ఇట్లు మారుతుండు నాకు మాన్యుండయ్యెఁగాన నాతనిపుత్త్రుఁడగునిన్ను నే గారవించెద. కపీంద్రా! నాకు మీతండ్రిమూలమున నీతోడఁ గలిగినయీసంబంధము మిక్కిలి గుణవంతమైనది సుమా. ఓమహాకపీ! [నేను మీతండ్రికిఁ బ్రత్యుపకారముగ నిన్నుఁ బూజించెద.] ఇప్పూజాకార్యము తటస్థించినప్పుడు నీవు సంతుష్టచిత్తుఁడవై దాని నంగీకరించి సముద్రునకును నాకును సంతసంబు గావింపఁ దగుదువు. కాఁబట్టి నాపై నిలిచి నీమార్గాయాసమును దీర్చుకొనుము. నాయిచ్చుపూజం గైకొనుము. నా చూపుప్రేమను మన్నింపుము. నిన్ను దర్శించుటవలన నేను సంతుష్టుండనైతి.' ఇట్లు మైనాకుఁడు సెప్పఁగా నాకపివరుఁడు దాని కిట్లనుచున్నాఁడు. 'నీవాక్యములకు సంతసిల్లితి. నిన్ను దర్శించుట మొదలైనవానివలన నీ విచ్చునతిథిసత్కారమునుఁ గైకొన్నట్టివాఁడనే యైతినని తలంపుము. నీపూజ నేను గైకొనలేదని కోపమువలదు, లంకాప్రవేశకార్యమునకైనకాలము నన్ను వేగ పొమ్మని త్వరపెట్టుచున్నది. పగలతిక్రమించి పోవుచున్నది. [ప్రొద్దుగ్రుంకకమునుపే లంకకుఁ బోవలయు] ఇంతేకాక యీనడుమ నిలువఁగూడదని నేను మునుపడ వానరులయెదుటఁ బ్రతిజ్ఞ చేసికొనియున్నాను.' అనిపలికి యాకపిపుంగవుండు ప్రసన్నముఖుఁడై చిఱునగవు నిగుడ నాపర్వతమును చేతం దాఁకి వీర్యంబు మెఱయ నాకాశమునఁ బోవసాఁగెను. మైనాకుండును, సముద్రుండు నతిగౌరవమునఁ దన్నుఁ జూచుచుండఁగా రామకార్యసిద్ధికిం దగినవారియాశీర్వాదములం బూజితుండై మీఁదికి దవ్వుగా నెగసి మూర్తిమంతములై పొడసూపిన యాసముద్రశైలములను వీడి వాయుమార్గము సేరి పోవుచు, మఱల మీఁదికిఁ బొడవుగా నెగసి యామైనాకుని విలోకించుచు, ఏపట్టును లేక శుభ్రమగు నభ్రమార్గమునఁ జనుచుండెను. హనుమంతుని యారెండవ దుష్కరకృత్యమును * జూచి దేవతలు సిద్ధులు మహర్షులు మొదలగు నెల్లవారు నొండొరులతోఁ జెప్పుకొనుచు కొనియాడిరి. సువర్ణమయములై మించుశిఖరంబులచే రాణించు నమ్మైనాకుఁడు చేసిన యమ్మహాకార్యమునకు నచటం గలదేవతలు హర్షించిరి. వేయి

---

* సముద్రమును దాఁటుట మొదటికర్మము; మైనాకుని జయించుటగాని లేక దానిపై నిలువక యెగిరి పైపయి పోవుటగాని రెండవకర్మము.

కన్నులం జెన్నారునింద్రుండును సంతసిల్లె. అంత నా దేవేంద్రుఁడు ధీమంతుఁడు గాన యమ్మైనాకునిపని మెచ్చుకొని సంతోషమువలనఁ బలుకు తొట్రుపడ నా పర్వత రాజుం జూచి యిట్లనుచున్నాఁడు. 'బంగారుశృంగములచే రంగారు నో శైలోత్తమా! శాంతిస్వభావా! నీమొదల నేను జాల సంతసిల్లితి. నీ కభయంబిచ్చెదను. ఇఁక సుఖం బుండుము. అతివిస్తారమగు సముద్రము పై నతివేగమునఁ బోవునపుడు పడుదుమను భయము కలుగంజూడియు, ఏ నెఱవును లేక నూఱుయోజనములు పరాక్రమించి లంఘించుచున్న యీహనుమంతునికి 'నీవు నావలని భయమును సైతము పాటింపక పైకిలేచి మహాసాహాయ్యమును జేసితివి. ఈకపివరుఁడు దశరథునికుమారుండగు రామునికి దూతకార్యము వహించి పోవుచున్నాఁడు. అట్టివానిని సత్కరించిన నిన్నుఁ జూచి నేను మిక్కిలి సంతుష్టుండనైతిని' అంత నూఱుయజ్ఞము లొనర్చి దనర్చు నా దేవతావల్లభుండు తనమొదల సంతుష్టుఁ డగుటం జూచి శైలోత్తముండు పరమ హర్షము నొంది యింద్రుం డిచ్చిన వరమువలన ధైర్యము నొంది జలమున మునుఁ గక [illegible] నిలిచియుండెను.* ఆంజనేయుఁడు [illegible] సముద్రప్రదేశము నొకముహూర్తమునఁ దాటి[illegible]. పిదప దేవత లును, సిద్ధులును, గంధర్వులును, మహర్షులును [illegible] నా [illegible] జూచి యిట్లనిరి. '[illegible]' హనుమంతుం డను పేరు గలయీవాయుపుత్రుఁ [illegible] [illegible] దాటుచున్నాఁడు. నీవు [illegible] మిక్కిలి [illegible] మహాఘోర [illegible] [illegible] దుఃఖింప, [illegible] నోటిని నాకాశమువలె విశాలముగా [illegible] హనుమంతునికి [illegible] నీవు విఘ్నము కావింపుము. [illegible] నిన్ను [illegible] నో లేక [illegible] విషాదము నొందునో [illegible], [illegible] బలమును పరాక్రమమును మును [illegible], మరల సందేహ[illegible] కోరుచున్నాము'. ఇట్లు వారు చెప్పఁగా నా సురసాదేవియు దేవతలచేత సత్కరింపఁబడి సముద్రమునడుమ [illegible] రమును ఘోరమును సర్వభయావహమును [illegible] రూపము ధరించినదై దా టుచున్న యప్పటిని [illegible] విని యిట్లు చెప్పుచున్నది. 'వానరోత్తమా! దేవతలు నిన్ను నా కాహారముగాఁ జూపియున్నారు. నిన్ను నేను భక్షించెద. నానో రం జొరుము' ఇట్లు సురస చెప్పఁగా, ఆకపివరుఁడు కేలుమోడ్చి మోమున సంతస ము మొలకొత్త మేనికాంతి మీఱ నిట్లనుచున్నాఁడు. 'దశరథునికుమారుండగు

---

* హనుమంతుండు సముద్రము దాఁటుచుండఁగా [illegible] 'పర్వతేన్ద్రం [illegible] [illegible] సముపస్పృశ్య వీర్యవాన్' అని మైనాకు నంటియే పోవునట్లు చెప్పుటచే మైనాకుం డక్కడ [illegible] లిచియుండుట యూహ్యము.

రాముఁ డనునతఁడు తమ్ముఁడగు లక్ష్మణుఁడును భార్యయగు సీతాదేవియుఁ గూడరా
దండకారణ్యముం బ్రవేశించియుండెను. అంత నచట మాయామృగరూపధారి
యగు మారీచునిఁ బట్టవలయుకార్యాంతరమున జిక్కి యామూలమున నతఁడు
రాక్షసులతో బద్ధవైరము వెట్టుకొనఁగా, అతనిసతీలలామంబును యశస్వినియు
నగు సీతాదేవిని రావణుం డపహరించికొనిపోయె. రామునియాజ్ఞం జేసి నే నామెక
డకు దూతనై పోవుచున్నాను. త్రిలోకనాథుం డగురామునిరాజ్యమున నివసించు
దానవు గనుక నీవు రామునికి సాహాయ్యము సేయందగుదువు. అట్లు కాదేని నేను
మిథిలరాజకుమారియగు సీతాదేవిని సర్వలోకక్షేమంకరుం డగురామునిని జూచివచ్చి
పిదప నీనోరంజొచ్చెద నని ప్రమాణము సేయుచున్నాఁడను.' ఇట్లు హనుమం
తుండు సెప్పఁగా, కామరూపిణియగు సురసాదేవి విని 'ఓయీ ! ఎవ్వఁడేని నాకడకు
వచ్చినపిదప నన్ను మీఱిపోరాదు. ఇది నాకువరము.* (ఇట్లు హనుమంతునిబలము
తెలియంగోరుచు నాగమాతయగు నాసురస పోవుచున్న యావీరునిఁ జూచి 'ఓయీ !
వానరోత్తమా ! ఎవ్వఁడేని నానోరం జొరక పోనరాదు. కావున నీవిపుడు నావదనం
బును జొచ్చియే పోవలయును. ఇట్లని నాకు మున్ను నలువ వరమిచ్చియున్నాఁడు.' అని
పలుకుచు వేగిరముమీఱ విశాలమగు తనవాయి తెఱచుకొని యామారుతిముం
దఱ నిలువంబడెను. ఇట్లు సురసచెప్పఁగా విని కోపోద్దీపితుండై యాకపివీరుఁడు 'సుర
సా ! నన్ను మ్రింగునంతనోరెద్ది ? చూపుము.' అని చెప్పి పదియోజనముల వెడల్పు
నంతియునిడుపును గలవాఁడయ్యె. ఇట్లు దశయోజనాయతుండై మేఘముంబోలి
యున్న యాహనుమంతునింజూచి సురసయు తననోరు నిరువదియోజనముల పొడ
వుగలదిగా గావించెను. అట్లు నోరు విరివిగాఁ జేసికొన్న దానినిజూచి మిక్కిలి బుద్ధిమంతుం
డగు నావాయుపుత్త్రుండు కట్టలుక రెట్టింప ముప్పదియోజనముల నిడివిగలవాఁ
డయ్యెను. సురసయుఁ దననోటిని నలువదియోజనములవిరివి గావించెను. దానింజూచి
హనుమంతుఁ డేఁబదియోజనంబుల పొడవునఁ బొడసూపె. సురసయు నఱువది
యోజనంబులంత వెడలుపున నోరు పెంచెను. అట్లె యంజనీసుతుండు నబ్బుర
ముగ డెబ్బదియోజనములయున్నతిం జెన్నారె. సురసయు తనవాయి నెనుబది
యోజనముల విశాలముగా నొనరించె. పర్వతసమానుఁడగు హనుమంతుఁడు తొం
బదియోజనములు కాఁగా, ఆనాగమాతయు నూఱుయోజనములంత విరివిగా నోరు
దెఱచెను). అంతట నవ్వాయుపుత్త్రుండు (నిడుదనాలుకగలిగి నరకంబునుంబోలె
నతిఘోరంబుగాఁ) దెఱవంబడియుండు దానివక్త్రంబును జూచి బుద్ధిమంతుండుగాన
నిదియే సూక్ష్మరూపమునఁ జొచ్చి చటుక్కున వెడలుటకు సమయమని యూహించి

---

* ఈపుండరీకరణములోనివిషయ మెల్లఁ బ్రక్షిప్తము గానోపు. ఏలనఁగా నూఱుయోజనంబుల
నిడివిగలవాఁడగునేని వానరులకు లంకలోనివారికిని గనంబడినవాఁడై యుండును. అట్లు లేదుగాన ని
ది యసంగతముగాను బ్రక్షిప్తముగా నున్నది.

తనశరీరమును మిక్కిలియు జిన్నదిగావించి యంగుష్ఠమాత్రుఁడై దానివక్త్రముఁ జొచ్చి మఱల నతివేగంబున వెలువడి యాకసమున నిలిచి యాశ్రీమంతుం డిట్లను చున్నాఁడు. * 'దక్షపుత్రీ! సురసా! ఇదె నీవదనంబుఁ జొచ్చివచ్చితిని. ఇఁక నీకు నమస్కారము. వైదేహియుండుచోటికిం బోయెద. నీకు బ్రహ్మ యొసంగినవరమును విఫలంబుగాక యొనఁగూడె.' ఇట్లు రాహుముఖమునుండి విడివడిన చంద్రునివలె సురసముఖమునుండి వెలువడిన యాహనుమంతునిం జూచి సురస నిజరూపముఁదాల్చి 'సౌమ్యుఁడ వగు వానరేంద్రా! నీకార్యము నెఱవేర్చుకొనుటకై సుఖముగఁ బొమ్ము. సీతాదేవిని రామునితోఁ గూర్పుము.' యని చెప్పెను. దుష్కరమగు నాహనుమంతుని † మూఁడవకృత్యమునుఁ జూచి సమస్తభూతములును 'బాగు బాగు' యని [illegible] యాడెను. అంత నతండు [illegible] కునికిపట్టై దాఁట నెట్టివారి కలవిగాని జల రాశిం బ్రాపించి గరుత్మంతునివలె మహావేగమున నాకసమునఁ బోవసాగెను. మఱియు మబ్బులనుండి వెడలివచ్చు నీరధార లంటిన [illegible] పక్షిజాలములు [illegible] బ్బఁ, [illegible] కాదిరాగవిశేషప్రవర్తకులగు [illegible] గానములు [illegible], [illegible] విద్యుత్తులు [illegible] [illegible] యు సింహ గజశార్దూలపక్షిపన్నగములను వాహనములుగాఁ [illegible] [illegible] లచేతను, ఇట్టు నటు పఱచుచున్న విమలవిమానములచేతను, వైశ్వానరునివంటి [illegible] మును [illegible] లనుండి [illegible] ‡ చేతను, పుణ్యము లొనర్చి యగణ్యం బగుస్వర్గమును జూఱగొన్న మహాత్ములచేతను సంకీర్ణమైనదియు, హోమద్రవ్యములఁ [illegible] వాయువు [illegible] చిత్రము, [illegible] సూర్యచంద్రులు, నక్షత్రమాలలును [illegible] [illegible] ; మహా [illegible] [illegible] మును [illegible] లను [illegible] విశ్వామిత్ర [illegible] మును [illegible] [illegible] కు బ్రహ్మనిర్మించిన [illegible] [illegible] [illegible] యాకాశమున [illegible] [illegible] [illegible] బ్రాపించి [illegible] [illegible]

* సురస [illegible] బ్రహ్మ [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

† సురసనోటినుండి వెడలివచ్చుట మూఁడవకృత్యము.

‡ [illegible] విష్ణులనియు నట [illegible] [illegible]

మిక్కిలియుం బెరిఁగినదై తనమదిలో 'ఇంతకాలమున కిపుడు నాకు భక్షింపఁగలిగెను. ఈ పెనుజంతువు చిరకాలమునకు నాకుఁ జిక్కినది'. అనిచింతించెను. ఇట్లు చింతించి సముద్రముపైఁ బ్రసరించియున్న యాంజనేయునిదేహచ్ఛాయను బలిమితోఁ దటాలునం బట్టుకొనెను. ఇట్లది యాప్రోడ మేనినీడం బట్టుకొనుచుండఁగా నతండు 'ప్రతికూల మగువాతముచే సముద్రమున నుడివడు నొకగొప్పయోడవలె నేను బరాక్రమము కుంటుపడఁ దటాలునఁ బట్టువడితింగదా' యని తనలోఁ జింతించి క్రిందను మీఁదను నడ్డంబుగా నలుప్రక్కలను బరికించి చూచుచు, సముద్రమునుండి పైకిలేచియున్న యీ పెనుజంతువును గాంచినవాఁడయ్యె. ఇట్లతివికృతాకారముతోఁ గూడియున్న దానిని జూచి మారుతి తనలో 'అద్భుతాకారమై మహాశక్తివలన మేనినీడలం బట్టుకొనునట్టి యీజంతువునే మున్ను నాకు సుగ్రీవుండు చెప్పెను. ఇందులకు సందేహము లేదు' అని చింతింపసాఁగెను. ఇట్లాకపి మతిమంతుండుగాన దానిని నిజంబుగా సింహిక యని యెఱింగి వర్షాకాలంబున మేఘమువలెఁ దనపెనుకాయంబును బెంపసాగెను. ఇట్లు పెరుఁగుచున్న యాతనికాయంబునుజూచి యది పాతాళవివరమువలె తననోటిని విశాలముగాఁ దెఱచుకొని మేఘపంక్తివలె గర్జించుచు నాతనిమీఁది కడరెను. ఇట్లడరఁగా నతఁడు మతిమంతుఁడుగానఁ దెఱవంబడి మిక్కిలియుం బెద్దదై తనశరీరమంత ప్రమాణము గలిగి కనఁబడుదానినోటిని, తన్మూలమున దానిప్రాణస్థానములను గనుఁగొని వజ్రసమాన మగుతనకాయమును మిక్కిలి కుఱుచ గావించుకొని యతిబలుఁడుగానఁ దెఱచుకొనియున్న యానోటం దటాలున నూఁకెను. ఇట్లు హనుమంతుండు సింహికనోటం జొచ్చి లోనికిఁ బోవుచుండఁగాఁ బున్నమనాఁడు రాహువు మ్రింగుచున్న పూర్ణచంద్రునివలె సిద్ధచారణులకుం జూపట్టెను. అతఁడు మనోవేగసమానగమనుండుగాన నది నోరు మూసికొనుటకుమునుపే తనవాఁడిగోళ్లచే దాని మర్మములం ద్రెంచి యతివేగమునఁ బైకెగిరెను. ఇట్లు ప్రశస్తబుద్ధిమంతుండగు నతండు దవ్వుననుండియె మర్మాదులఁ గనుఁగొనుసూక్ష్మదృష్టిచేతను, ఎదిరి నడంచు దిట్టతనముచేతను, పూనినపని నతివేగమునఁ జేయుసామర్థ్యముచేతను, దానిని ద్రెళ్లనేసి మఱల మునుపటియట్ల వేగ పెరుఁగసాఁగెను. అదియును హృదయము వ్రయ్యలై విహ్వలించుచు సముద్రజలమునం గూలెను. అట్లావానరోత్తమునివలన నసువులకుం బాసి కూలినయాసింహికను జూచి యాకాశమునం జరించుభూతము లాతని కిట్లు పలికెను. "*కపీంద్రా! నీవు చేసినకార్య మతిభయంకరము. ఈగొప్పజంతువుం గూల్చితివి. ఇంక

---

* ఇందులకు "భీమ మద్య కృతంకర్మ మహత్సత్త్వం త్వయా హతం। సాధయార్థ మభిప్రేత మరిష్టం ప్లవతాం వర॥ యస్య త్వేతాని చత్వారి వానరేంద్ర యథా తవ। ధృతి ర్దృష్టి ర్మతి ర్దాక్ష్యం స కర్మసు న సీదతి" అనిమూలము. ఇచట యోజనాంతరముచే మఱియొకయర్థమును జెప్పవచ్చును. "కపీంద్రా! నీచేసినకృత్యము మిగుల భయంకరము. స్వకార్యములందు నశింపకుండునట్టి ధృతియు, సూక్ష్మదృష్టియు, కర్తవ్యనిశ్చయబుద్ధియు, క్రియావంతంబగు శక్తియు నను నీనాలుగు నీకుంబోలె [illegible]

సీతాదర్శనరూప మగు నీ యభీష్టకార్యమును శుభముగా సాధించుకొనుము. ధైర్య
మును, ఎంతదూరమైనను కనుఁగొను సూక్ష్మదృష్టియు, వస్తుతత్త్వము నిశ్చయింపఁ
జాలు బుద్ధియు, కార్యమును వేగ తీర్చుకొను పాటవమును, అనెడి యీ నాలుగు
నీకుంబోలె మఱి యెవ్వనికిం గలవో వాఁడు తన కార్యములందుఁ జెఱుపునొందఁడు'.
ఇట్లు పూజ్యుఁడగు నతఁడు వారిచే సన్మానితుఁడై తనకార్యమునకుఁ బూని గరు
ట్మంతునివలె నాకాశమున వేగపోవ సాగి నూఱుయోజనములు గడచి యవ్వలివరి
నించుమించుగాఁ బోయినవాఁడే యనందగునట్లు దానిని మిక్కిలియుం జరిపి నలు
ప్రక్కలు కలయఁజూచుచు నాతీరమందలి యడవులనన్నను బొడగాంచెను. ఇట్లు
పోవుచునే, చేరకముననె, యమ్మేటి నానావిధవృక్షములం జెలువారు లంకాద్వీపము
నందలి మలయపర్వతమున నీటుగలిగి యొప్పుతోటలం జూచి మఱియు సముద్రమును
వానితీరమం దున్న జలప్రాయప్రదేశములను, వానియందుఁ బుట్టిన చెట్లను, సముద్రుని
భార్యలు (అనఁగా లంకకుఁ బోవుమార్గమునం గలనదులు) పుట్టిన చోటులను,
జూచుచుఁ బెద్ద మహామేఘమునుంబోలి యాకాశము నాక్రమించునటువలెనున్న తన
శరీరమును గాంచి మనమున నిట్లు తనలో 'ఇదేమి! నాదేహ మిట్లు పెరిఁగి
యుండుటయు నా యతివేగమును రాక్షసులు చూచి కేని యుప్పతింపక యుండఁ జెప్పఁడో
తెలిసికొనవలయునని యుత్సుకులు గాకుందురా?' అని తలంచినవాఁడై పర్వత
ముంబోలియున్న తన మనశరీరమును జిన్నదిగాఁ గావించి మోహమునం బాసిన యాత్మ
జ్ఞానివలె మఱలఁ దనయొప్పటిస్వరూపముం దాల్చెను. ఇట్లు పర్వతమంతటిదైన
మహోన్నతశరీరమును మఱల జిన్నదిగాఁ జేసికొన్నవాఁడై, త్రివిక్రమావతా
రమున మూఁడడుగులు కొలిచి బలిపరాక్రమమును హరించి మఱల వామనరూ
పము నొందిన విష్ణుదేవునివలెఁ దనయొప్పటిరూపముఁ దాల్చెను. ఇట్లితఁడు, ఆయా
కార్యములకుఁ దగినట్లు సుందరములైన నానావిధరూపములం దాల్చియు, సింహాది
శత్రువులకు గెలువనేరియు నలరినవాఁడై, సముద్రమునవ్వలిదరిని జేరి యతిప్రమా
ణమైన తనశరీరమును గాంచి, రావలసిన కార్యంబు లెస్సగ నాలోచించి,
ముందులకుఁ దగినయంశమున నిజరూపము దాల్చినవాఁడయ్యెను. పిదప గొప్ప
పర్వతశిఖరమునుం బోలిన యమ్మహాత్ముఁడు ఆకాశమునుండి (వ్రేలాడుచున్న దాని
వలె మొనలు కానవచ్చుచుండునట్టి (లంబ మను పేరుగల) యొకపర్వతమునం దిన్నట
సమృద్ధంబై విచిత్రములగు నవాంతరశిఖరములు గలిగి (పెక్కువృక్షముల
సమూహంబున నొప్పి) మొగలిపొదలు, విరిగిచెట్లు, కొబ్బరిచెట్లు మొదలైనవానిచేఁ
బొదలుచున్న యొకశిఖరమునందు వ్రాలెను. అంత సముద్రతీరముఁ జేరి పర్వతో
త్తమం బగు త్రికూటపుశిఖరమం దున్న లంకాపురమును వీక్షించి తన దేహమును

దేశిఁగూడఁ గలవో సంహిత యనెడి యట్టియా పదమంతయు నీచేఁ గుంపఁబడినది. అక్కడ వాడు
నీ కెంతమాత్రము' అని యర్థాంతరము.

విదిల్చి మృగములఁ బక్షుల నదల్చుచు, ఆపర్వతమున వ్రాలెను. దానవపన్నగ
సమన్వితమును మహాతరంగపరంపరావిలసితంబు నగుసముద్రమును బలిమిమెయి
దాఁటి దానితీరమున వ్రాలి యపు డమరావతియుంబోలెఁ బొలుపారులంకాపురిం
జూచినవాఁడయ్యె. ఇది ప్రథమసర్గము.

హనుమంతుఁడు సముద్రముదాఁటి లంకంజూచుట;
స్వల్పశరీరుఁడై లంకను సమీపించుట.
చంద్రోదయము.

అంత మహాబలుం డగునాహనుమంతుం డెట్టివారికి దాఁట నలవికానిజల
రాశిని దాఁటి యంత స్వస్థుండై త్రికూటాచలశృంగమున నింగాంచుచును లంకాపుర
మును జూచినవాఁడయ్యె. పిమ్మటఁ జెట్లనుండి పయి జలజల రాలినపూవులసోనలు
తన్నుఁ జుట్టు గప్పికొనఁగా, అతఁడు పూవులతోఁ జేయఁబడిన యొకవానరునివలె
గానిపించెను. మఱియు నాపీనుఁ డత్యంతపరాక్రమమును గాంతియుఁ దళుకొత్తు
వాఁడుగావున నూఱుయోజనముల నొక్కమొగిని దాఁటియు, నిట్టూర్పు నాయాస
మును లేక యచటఁ గొనుచారుచుఁ, దనమనమున 'యోజనములు పెక్కునూఱులే
నియు నే నొక్కమ్మడిఁ దాఁటంగలను. ఇఁక, ఒకనూఱుయోజనములకొలఁది గల యీ
జలరాశిని దాఁటి తీరముఁ జేరుట నాకొకటి కెంతమాత్ర' మనియెన్నుకొనుచు, దాఁ
టఁ జాలుపరాక్రమశాలు రెందఱుండియు సాహసింపకుండఁగా, వారిలో నెల్ల నాతఁ
డొక్కఁడే మేటియగుటం జేసి తెంపుసేసి యమ్మహాసముద్రము నతివేగమున లంఘించి
లంకాపురికిం బోయినవాఁడయ్యె. ఆ ప్లాకిపిల్లజంబు నల్లని తెలిపచ్చికపట్టులును,
గమగమతావులు గుబులుకొనువనంబులును, వెదురుపొదలం బోలుమనవనములును, ప్రశ
స్తములగువృక్షములును జిన్నకొండలును గలకాననములును గనుంగొనుచు నడి
మి దారిం బడిపోవుచు మఱియుఁ జెట్లు దట్టముగాఁ బెరిఁగి క్రమ్ముకొనియున్నకొండ
శిఖరములును చక్కఁగాఁ బూచి యేచియున్న యడవులవనుసలను, దేశంబు దీపింపఁ
గడచిచని, ఆలంబపర్వతమున నిలిచి యందలివనముల నుద్యానవనములను జూ
చుచుఁ ద్రికూటాచలశృంగమున వెలుంగులంకాపురిం గాంచెను. మఱియు నందు మెం
డుగఁ బుష్పించి యున్నసరళంబులు కొండగోఁగులు ఖర్జూరంబులు మోరటచెట్లు
నిమ్మలు కుడిసెచెట్లు ప్రంకేణములు సువాసన గలకడిమిచెట్లు ఏడాకులయరఁటులు
వేగిసలు దేవకాంచనములు పూచియున్నగన్నేఱులు పువ్వుఁబొంపములబడు వాఁగతే
క యొక్కింత వ్రాలినవియు, అట్లు మొగ్గలు విడిచినవియు, కీరశారికాదిపక్షిసంకుల
ములై సుడియు తెమ్మెరలకు మొన లుయ్యాలలూఁగ బాగుమీఱినవియు, నగువృక్ష
ములును; హంసకారండవములు మొండుకొనఁ దామరలు కలువలు నల్లిబిల్లి గొన ను
ల్లసిల్లు పెనుబావులును; నానావిధములై సుందరములగు పౌరజనోద్యానములును

ఋతువులన్నింటను బూచి పండియుండు పెక్కువగలవృక్షజాలము లిరువుకొని క్రాలు
చుండు నానావిధజలాశయములును; రాజయోగ్యములగు రమణీయోద్యానములు
నుం గాంచి మఱియు జయసూచకమగు దేహకాంతి దళుకొత్త, రావణుండు పాలించు
లంకాపురిం దరిసినవాఁడయ్యె. అప్పుడు, కమలకువలయవిలసితములగు నగడ్తలం
బొగడ్త నొందినది. అందు, సీతను దొంగిలి తెచ్చుటం జేసి రాముం డెత్తివచ్చునని
శంకించి రావణుఁడును నలుగడలం దిరుగులాడుచుండు మొక్కలంపువిలుకాండ్రగు
పెక్కురక్కసులును సురక్షితముగా దానిం గాచుచుండిరి. మఱియు నది రమ్యమై,
తెల్లనిదై పొడవుగా నుండుటం జేసి చంద్రశుక్రాదిగ్రహతుల్యములై శరత్కాల
మేఘములవలెం బొలుచు నందిరములచేతను, ఇరుప్రక్కల మెచ్చులు గుల్కు గచ్చు
గోడల తెలికాంతిచేతఁ దెల్లనిదై మిన్నంటుచున్న మేడలవలనం బొడవుగాఁ గానిపించు
వీథులచేతను, విలసిల్లుచుండెను. అందు వందలకొలఁది నట్టాలకబృందములును *పతా
కాధ్వజపంక్తులును దీఁగలవంటి రేకులం జిత్రితములై కాంచనమయములై దివ్యము
లగు సింహద్వారములును గలిగి పొలుపారుచుండెను. హనుమంతుఁ డిట్లున్న
యమ్మహాలంకాపురమును స్వర్గమునం దమరావతింబోలెఁ గాంచినవాఁడయ్యె. మఱి
యుఁ దెల్లనిదై మంగళకరములై రహించు మందిరములతోఁ గూడి యాత్రి
కూటాచలశిఖరమునం దత్యున్నతముగా గనంబడుచున్న లంకాపుర మాకాశము
నంటియున్న యొకగొప్పపట్టణమువలె నాంజనేయునికిం జూపట్టె. మఱియు రాక్ష
సేంద్రపరిపాలితమై విశ్వకర్మనిర్మితమై పర్వతాగ్రమున నుండుటం జేసి యాకాశమునం
దేలుచున్నట్టు గ్రాలుచున్నదై, కోటప్రాకారపుగోడల కాధారముగా నగమువఱకున్న
తిన్నెలు కటిపురోభాగముగాను, విస్తీర్ణమగు నగడ్తజలమే నూతనవస్త్రములుగాను,
నాలుగుమూలల నిడివి గలయినుపముండ్లకఱ్ఱలును శూలములును మొనపండ్రక
లుగాను, గోటబురుజులు కర్ణాభరణములుగాను, బురణింపఁగా నొకసుందరీమణి
చెలువున నలువారుచున్నదై విశ్వకర్మనిర్మితమైనదయ్యు సద్వైచిత్రీసౌభాగ్యాతిశ
యమును బట్టిచూడ హస్తాదినిర్మితముగాక యొకానొక మహానుభావునిచే మనో
మాత్రముచే నిర్మితమై యున్నదానివలెఁ దోఁపంజేయు నాలంకాపురమునుం జూచి
దానియుత్తరద్వారముం జేరి తనలో 'సీతాదేవి నేరీతిఁ గందు! లంక నేవంకఁ జొత్తు'నని
తలపోయసాగెను. ఇట్లు తెల్లనై యత్యున్నతమై యుండుటం జేసి కైలాసశిఖరముం
బోలి యాకాశతలముం నొరయుచున్నదానివలెను మిక్కిలి పొడవులైన మేటిగృహ
ములచేత నాకాశమున కెగయుచున్న దానివలెను జూపట్టుచుఁ బన్నగములచే నిండి
యున్న భోగవతీపురమువోలె, బెట్టిదంపురక్కసులచేఁ గిక్కిఱిసినదియు, ఇట్టిదట్టిదని
యెన్నరానిదియు, సునిర్మితంబైనదియు, నలుగడల స్ఫుటముగఁ గానంబడునదై పూర్వము

* తీఁగలు మొదలైనవానివంటి రేకలచేఁ జిత్రింపఁబడిన టెక్కెములు పతాకలును; జేఁపలు మొసళ్లు మొదలైనవానియాకారములతోఁ గూడిన జండాలు ధ్వజములగును.

కుబేరునికిఁ బట్టయుండి నదియు, శూలపట్టిసములఁ గేలందాల్చి కోటలుగలిగి భయం
కరులైన పెక్కురాక్షసవీరులచే రక్షితంబై ఘోరసర్పములచే రక్షింపఁబడు గుహాయుం
బోలె భయావహంబై యున్నదియు, నైనయాలంకాపురమును జూచి, దానిని రాక్షసు లె
ట్టిదముగా రక్షించురీతిని బరిశీలించి, దానిచుట్టు దాఁట నలవిగాక యున్న మహా
సముద్రమును బరికించి, అందున్న రావణుఁడు మహాభయంకరుఁడగు శత్రుం డగుట
యు వివేచించి, హనుమంతుఁడు తనలో 'వానరులు సముద్రము మొదలైనవాని
నతిక్రమించి యిచ్చటికి వచ్చుటయే మహాకష్టము. అట్లిచటికి వచ్చిరేని యీలంక దేవ
తలకుంగూడఁ బోరాడి జయింపరానిదిగాన వారి కిచటం గలుగు ప్రయోజనంబేమి?
మఱియు నీలంకయు మిక్కిలి నిమ్నోన్నతంబగుటం జేసి యెట్టివారికిం జొరరానిది.
దీనిని పాలించువాఁడో త్రిలోకవిద్రావణుం డగు రావణుండు. ఇట్టిచో నిం జొచ్చి వానరు
లేమియు సేయలేరనుట యటుండఁగా, మున్ను సప్తసాలములు, పర్వతములు, భూమి
మొదలైనవానిని విదళించి చండభుజపరాక్రముండని పేరుగడసియున్న యారఘువీ
రుఁడు సయితమిచటికి వచ్చి యేమి సేయఁగలఁడు? ఈరాక్షసులు నసురప్రకృతులగు
టం జేసి సామంబులోని వశపఱచుకొనుటకు వీలులేదు; మిక్కిలి ద్రవ్యవంతులగుటం
జేసి దానంబున వశ్యులగుటకు నవకాశము లేదు; చాల బలదర్పితులగుటవలన
మిత్రభేదమువలనను స్వైరసము గారు; బుద్ధియు పరాక్రమమును గలవారగుటం జేసి
యుద్ధంబునకును లోఁబడవగారు. వానరులలోనెల్ల మహాబలియులగు వాలికుమా
రుం డంగదుండు నీలుండు బుద్ధిమంతుండును వానరాగ్రసరుండు నగు సుగ్రీవుండు
నేనును లోనుగా నీనల్వురికిమాత్రమె సముద్రమును లంఘించి లంకాపురముఁ జొర
శక్యముకాని తక్కినవారికలవికాదు. మంచిది. ఇప్పుడీవిచారంబేల? *సీతాదేవి బ్రతికి
యుండుటయు లేమియు నాకుఁ దెలియరాదు. ఆమె బ్రతికియుండుట నాకెప్పుడు తెలి
యునో యప్పుడామెం గన్నారఁజూచి యనంతరము చేయందగినకార్యము యోచిం
చికొనవలెఁగాక' యని చింతించెను. ఇట్లు చింతించి పిదప నాకపిశేఖరుం డాగిరిశిఖరమున
నెలకొని రాముని యభ్యుదయము నెడ తెగక కోరువాఁడై సీతం గనుంగొనునుపాయం
బును గూర్చి 'బలవంతులగు క్రూరరాక్షసులచేఁ బదిలంబుగా రక్షింపఁబడుచు
న్న లంకాపురమును, ఈరూపముతోఁ జొచ్చుట నాకు శక్యముగాదు. మఱియు నా
రాక్షసులు చండతేజోవిరాజితులును మహాపరాక్రములు నతిబలవంతులు నై
యున్నారు. నేను సీతను వెదకువాఁడనేని యట్టివారిని వంచింపక తీఱదు. వెనురూ
పముతోఁ జొచ్చితినేని నతివిస్తారంబగులంక నంతయుఁ గలయఁ దిరుగ వీలుకాదు. కా

---

* సీత బ్రతికియున్నదని నిజముగ నేనెఱుంగను. బ్రతికియుండునేని యామెం జూచి యప్పటికర్తవ్యంబుఁ జింతించుకొనెద. (లేక) సీత బ్రతికియున్నదా లేదా యని యెట్లైనఁ దెలిసికొనఁబోవుచునే యున్నాను. జీవించియుండునేని యామెం జూచి యప్పుడు మీఁదికార్యం బాలోచించుకొనెదఁ గాక. ఇప్పు డట్లు సేయు టేల? అని యర్థాంతరము.

వున నా యీగొప్పకార్యము సాధించుటకొఱకుఁ దెలిసియుఁ దెలియకుండునట్టి పరిపాటిరూపమున రాత్రిసమయమున లంకాపురిం బ్రవేశించుట యుక్తము' అని యాలోచించెను. ఇట్లు హనుమంతుఁడు సురాసురులకైన నెదిరింప నలవికానియట్టి పురీలలామముం దిలకించి సీతాదేవిని వెదకు తెఱంగు నిశ్చయించి దానినే సారెసారెకుఁ జింతించుచు 'నేను గడుదురాత్ముండును, రాక్షసులకెల్ల నధినాథుండును నగు రావణునికిఁ దెలియకుండునట్టు లేయుపాయమున జనకరాజసుత సీతం గనుఁగొందును? విదితాత్ముం డగు రామునికార్యం బెట్లు చెడకుండును? సీత యొక్కతెను మాత్రమే కాంతమున నే నొక్కఁడనే చూచుట యెట్లు పొసఁగును? ఏదియుఁ బలుమా ఱాలోచించి చేయుట యెంతయు నుచితము. మఱియు మంచియుపాయములఁ బ్రయోగించుటవలన సించుమించుగా నీచేతియున్న కార్యములును వివేకశూన్యుం డగు దూతవలం బడునేని దేశకాలవిరోధము నొంది యవి సూర్యోదయమున వికాసికలగు చీకట్లుంబోలె వెంటనే నశించుచున్నవి. కార్యాకార్యముల వివేచించి రాజును మంత్రులుగూడ నిర్ణయించినట్టి యుపాయములుఁగూడ యట్టిదూతలం జెందునేని ప్రకాశింపక యనర్థమును కలిగించుటకుఁగూడ స్వామి [illegible] బుద్ధిహీనుం [illegible]. ఏలనఁ దమ్ముఁ బండితులనుగాఁ దలంచుకొను మూర్ఖులగు దూతలు కార్యంబుల నెల్లఁ జెఱుపుట తెల్లమే కదా. ఇప్పుడీలంకం బ్రవేశించుట యీపగటిపూటనా? లేక రాత్రినేనా? చొచ్చుట యెట్లు? ఈ పెనురూపముతోనా? లేక యల్పరూపమునా? ఎట్లు చేసిన రాముని కార్యము చెడకుండును? నా కెట్లు వివేకశూన్యుం డను పేరు గలుగకుండును? దుస్తరమగు నీసముద్రమును దాఁటుట యెట్లు వ్యర్థము కాకుండును? నన్ను రాక్షసులు చూచిరేని రావణుని కనిష్ఠంబును గోరియున్న విదితాత్ముండగు రాముని కార్యంబెల్ల వ్యర్థమైపోవును. రాక్షసు లెఱుంగకుండ నిక్కడ [illegible] నాకు శక్యము కాదు. వేయేల, రాక్షసరూపమునే దాల్చినప్పటికిని వారికిఁ దెలియకుండుట యలవికాదు. ఇంక మఱే యేరూపంబును దాల్చినను జెప్పనేల? బలవంతు లగు రాక్షసులకుఁ దెలియని దేదియు లేదు. గాన వాయువుగూడ రూపహీనుఁడయ్యు నీరాక్షసు లెఱుంగనట్లుగాని, వారియనుమతి లేకగాని, లంకం జొరఁగలేఁడని నేను దలంచెద. నే నిచట సహజంబగు నాపెనురూపముతోఁ గూడియుండునేని నాకుఁ గీడుమూఁడుట నిజము. నాస్వామి యగురాముని కార్యమును జెడిపోవును. కావున నాయీసొంత రూపమునే మిక్కిలియుఁ జిన్నది గావించుకొని రాముని కార్యము సిద్ధించుకొఱకు రాత్రివేళ లంకాపురిం బ్రవేశించెదను. ఎట్టివారికిఁ జొరనలవికాని రావణుపట్టణమును రాత్రిం జొచ్చి యందుఁ గలగృహంబుల నెల్లఁ గలయ వెదకి విదేహరాజసుతం గాంచెద'. అని యాలోచించెను. ఇట్లు చింతించి వీరుండగు హనుమంతుండు సీతం జూచు కుతూకమున సూర్యాస్తమయము నవు డెదురుచూచుచు నుండెను. అంత హనుమంతుఁడు సూర్యుం డస్తమింపఁగా రాత్రిసమయమునఁ బిల్లియంతమాత్రము శరీరము మిక్కిలి

యుఁ గుఱుచ గావించి యొకయాశ్చర్యముగఁ జూపట్టెను. ఇట్లు హనుమంతుండు పరాక్రమశాలిగానఁ బ్రదోషకాలమున వేగంబై కెగసి యతిసుందరంబై చక్కఁగా నేర్పఱుపఁబడినరాజమార్గములతో నొప్పు లంకాపురిని బ్రవేశింప నారంభించెను. ఆపుర మెల్లయెడల మేడలవరుసలును మురువు సూపఁ బసిండి వెండి స్తంభములచేతను జాళువాకిటికీలచేతను గంధర్వనగరముతోఁ బురుడించుచు, ఏడెనిమిది యంతస్థులమేడలను, పటికంపుటాలచేతను బంగారుచేతను రంగారు ప్రదేశములును, గలిగి వెలుఁగుచుండెను. మఱియు నందలి రాక్షసమందిరములు వైడూర్యమణులచేతఁ జిత్రితములై ముత్యంపుముగ్గులచే నిగ్గుఁ జూపుచునుజ్జ్వలంబులఁ బ్రకాశించుచుండెను. విచిత్రములై సువర్ణమయములగు రాక్షసుల బహిర్ద్వారములును నలుప్రక్కల లంకానగరమును ప్రకాశింపఁజేయుచుండెను. ఇట్లు సీతాసందర్శనలాలసుం డగునమ్మహాకపీంద్రుఁ డిట్టి దట్టిదని చింతింపరానిదై యద్భుతాకారముగఁ జూపట్టుచు నేడంతస్తుల తెలిమిద్దెలవరుసలు తిరయు రాణింప, మేలిపసిండికిటికీల ద్వారంబులు మీఱ, మిక్కిలి కీర్తినొంది, రావణభుజపరిపాలితమై, యతిబలశాలులగు రాక్షసులచే నావృతమై యున్న లంకాపురిం జూచి యెట్లు చొత్తునని విషాదమును, అందలియాశ్చర్యములఁ జూచి హర్షమును, బొందినవాఁడయ్యె. చంద్రుండు తానుగూడ నాకపివరునికి సాయముసేయువానివలెఁ జుక్కలగుమినడుమ చక్కఁగ వెలుంగుచుఁ బండువెన్నెలచేఁ జగమునం దెల్లెడల నెరఁజల్లుచు, వేఁకొలఁది కిరణములు పూరింప నుపాయించువాఁడయ్యె. అంత వానరోత్తముం డగు నాహనుమంతుఁడు శంఖమును బోలును తామరతూండ్లనుంబోలెఁ దెల్లనికాంతి గలిగి మిక్కిలి ప్రకాశించుచుఁ బైకిఁ బొడసూపుచున్న చంద్రుని, సరస్సునఁ బోవుచున్న యొకహంసయుంబోలెఁ, జూచినవాఁడయ్యె. ఇది ద్వితీయసర్గము.

హనుమంతుని లంకాధిదేవత యడ్డగింపఁగా నతఁడు దానిని నిగ్రహించి లంకను బ్రవేశింప నిశ్చయించుట.

అంత సముద్రము నశ్రమమున దాఁటుట మొదలగు మేటికృత్యముల ప్రసిద్ధి గాంచిన మహాబుద్ధిమంతుండును గపికులతిలకుండును నగు నాహనుమంతుండు లంబపర్వతమున వంగినదై యుండుటంజేసి ప్రేలుచున్న యొకమేఘంబులాగునఁ జూపట్టుచున్న యొకశిఖరముపై నెక్కొని, బుద్ధిమంతుఁడుగాన యప్పటికార్యం బూహించుచు, లంకాప్రాప్తికిం దగినకొలఁది లాఘవం జేవయుఁ గైకొని, చెలువాగునడవులును జలములును గలదై రావణపరిపాలితంబై యొప్పు లంకాపురమును రాత్రిసమయమునఁ బ్రవేశింపసాగెను. ఆపురము శరత్కాలమేఘములవలెఁ దెల్లనై యొప్పు మందిరములు పెక్కులు విలసిల్ల, జనుల కలకలములు వెల్లువేఁగి మహాసముద్రముఘోషమువలె మ్రోఁగ, సముద్రమారుతములు చల్లఁగా వీతెంచి యల్లనల్లన బొలయఁ, కెలు

వారుచుండెను. అందు మంచిపుష్టి నెక్కొన సుక్కు మీఱియున్న వెక్కు సైన్య
ముల సింహనాదాదిధ్వనులు భోరుకొనుచుండెను. అది కుబేరునిపట్టణం బగువిటపా
వతియుంబోలెఁ గ్రాలుచు బహిర్ద్వారంబుల సుందరములైన యుపాశ్రయములచేత
విరాజితంబై, సర్పములు చరింపఁగా సురక్షితంబై యొప్పుభోగవతీపురమువలె వీర
రాక్షససంచారముచే పరిరక్షితమును శుభంబునై, శోభిల్లుచుండెను. అది మఱియు
మిక్కిలి పొడవులగు మందిరములమూలమున మెఱపులతోఁ గూడిన మేఘంబు లంత
టఁ బర్వఁగా నక్షత్రమార్గమున రాణించుచు, అల్లనల్లన నెలదెమ్మరలు వ్రాలయు
నమరావతీపురములాగునఁ బొలుచుచుండెను. మిక్కిలియును పెద్దదియైన బంగారు
ప్రాకారము చుట్టు విలసిల్లఁ, జిఱుగంట లెప్పుడును గణగణ మ్రోఁగుచుండు పతా
కలచే నలంకృతమై యొప్పుచుండునట్టి యాలంకాపురమును నతఁడు వేగ దరిసి
హర్షంబునొంది దానిప్రాకారము చేరువకుఁబోయి పిదప నాపురమునందు ప్రక్కలఁజూచి
మనంబున నాశ్చర్యపడినవాఁడయ్యె. మఱియు నది వైడూర్యమణిరచితంబులగు వేదు
లును మణికుట్టిమంబులును తప్తసువర్ణమయములైన యుపాశ్రయంబులును, వెండి
చే రచింపఁబడి నిర్మలములై తెల్లగా నుల్లసిల్లు పరిప్రదేశములును, వైడూర్యమణి
కృతములగు సోపానములును, బంగారుపుఁబొమ్మలచేనైన ముంగిటిమొగసాలలును, ఆకాశ
మున కెగసినవానివలె నున్నతములై రమణీయములగు పంచసాలలును, గలవై వజ్ర
ములు పతకములు ముత్యములు మొదలగువానిచే నలంకృతములై, కోకిల నెమళ్ళ కల
రవంబులతోఁ గూడి, రాజహంససేవితంబులై, యొప్పునట్టి బంగారుద్వారముల
తోఁ గూడియుండెను. మఱియు, వాద్యములయు, నట నిటఁ దిరుగు యువయువతీ
జనాభరణములయు చప్పుళ్ళచే నలుగడల నొప్పారుచు, నమరావతియుంబోలె
నతిమనోహరంబై మిక్కిలిపొడవులగు మందిరములచే మింటికెగసిపోవుచున్నదాని
వలెఁ గానంబడుచున్న యాలంకాపురముఁ జూచి యతఁడు మహాసంతుష్టుం డయ్యె.
ఇట్లు విస్మయసంతుష్టుండగు నావానరవర్యుండు సుందరమును మంగళకరమును నిరుపమా
నంబునై వర్ధిలుచు రావణపాలితంబై యొప్పునప్పురలలామంబుఁ గాంచి తనలో
'ఈనగరం బాయుధములదాల్చి యుండెడు దిరుగుచున్న రావణబలంబులచేత రక్షిం
పఁబడుచున్నది. కాన వేఱొక్కరుఁ గాని బలిమితో నాక్రమింపఁజాలరు. ఒకవేళఁ గు
ముదుండుగాని, మహాకపియగు సుషేణుండుగాని, లేక మైందద్వివిదులుగాని, ప్రవే
శింపరానిదని ప్రసిద్ధినొందిన యీపురమును దాము మహాపరాక్రమశీలురగుటచే
జయించినను జయింపవచ్చును. మఱియు సూర్యకుమారుండగు సుగ్రీవుఁడును
కుశపర్వుండును ఋక్షుండును కేతుమాలుండును నేనును గట్టిగ దీనిని సాధింపవచ్చు
ను' అని చింతించెను. ఇట్లు చింతించి యాకపివరుండు పూర్వోక్తసుగ్రీవాదివానరుల
కును దనకును నాలంకను జయించునట్టి సామర్థ్యముండఁగా 'ముల్లోకముల జయిం
పఁజాలిన రామలక్ష్మణులకు దానిని జయించుట యెంతమాత్రము? రామలక్ష్మణుల

శాస్త్రములును దలఁచుకొని వా రనాయాసమున లంకాపురిని సాధింపఁజాలు
రని చింతించి సంతోషించినవాఁడయ్యె. మఱియుఁ జుట్టుం జెక్కియున్న పెక్కు
తెనంపుఁగాంతులు మేలిచీరగాను, సాముగ్రులుగా చెదు కొట్లు కర్ణాభరణములుగాను,
యంత్రశాలలు బలుపైన స్తనంబులుగాను నొప్పార, యావనము నిండారి నివ్వటిల్లు
చున్న యొక యువతీమణిలాగున బాగుమీఱుచు, మణికాంతులఁ దళతళలాడుచు ని
ర్మలములై ప్రకాశించుచున్న పెనుగృహములుగలయందలిచీఁకట్లు విరియుంప, నొప్పు
రాక్షసేంద్రునిపురము నామహాకపి చూచినవాఁడయ్యె. అంత నట్లు ప్రవేశించు
చున్న మహాబలుం డగునాకపిశార్దూలుని, ఆలంకాపురి, నిజరూపమునఁ బొడ
గాంచెను. అట్లు రావణుండు పాలించు నాలంకాపురి యాకపివరునింజూచి వికృతము
లగు ముఖమునుఁ గన్నులును గలదై యాతం డున్నచోటనే లేచి నిలువంబడి యా
కపివరునిముందట నగపడుచుఁ బెద్దపెట్టున బిట్టఱచుచు నాతనింజూచి 'ఓరీవానరా!
నెవ్వండవు? ఏపనికై యిచట వచ్చితివి? నీప్రాణములు నాచేఁ బోక యుండునంతవ
ఱకు నీవిషయమును యథార్థముగఁ జెప్పుము. ఓరీ! నీవు కోఁతివి. అన్నిప్రక్కలను
రావణబలము లావరించి రక్షించుచుండునీలంకం బ్రవేశింప నీ కలవిగాదు' అనెను.
అట్లు చెప్పుచుఁ దనయెదుట నిలఁబడియున్న యాలంకం జూచి హనుమంతుఁడు 'నీవు నన్న
డుగుదానిని యథార్థముగాఁ జెప్పెదఁగాని ముందుగ నీవృత్తాంతముఁ దెలియఁగో
రెద. వికారములగు కన్నులు గలిగియున్న నీ వెవ్వతెవు? ఎందులకీపట్టణపువాకిట నిల
చియున్నదానవు. భయంకరంబుగా నన్నడ్డగించి బెదిరింపనేల' అనియడిగెను. ఇట్లు
హనుమంతుం డడుగువచనములను గామరూపిణి యగునాలంకిణి కోపంబునొంది
పరుషముగా నతనితో 'రాక్షసకులపతియు మహాత్ముండునగు రావణునియాజ్ఞ ననుస
రించి నడచుకొనుకింకరిని; నన్నతిక్రమింప నెవ్వరికిం దరముగాదు. నే నీపురమును పాలిం
చుదానను. నన్ను నిరసించి యీపురముఁజొచ్చుటకు నీ కలవిగాదు. ఇప్పుడు నీప్రాణ
ములు నాకొప్పగించి చిరనిద్రం బొందఁగలవాఁడవు. ఓరీవానరా! నే నీలంకానగర
మే చుమా! నేనె నలుగడల దీనిని గాపాడుచున్నాను. ఇదియే నావృత్తాంతము. నీకుం
జెప్పితి. ఇంక నీవృత్తాంతమును దెలుపుము' అనెను. ఇట్లు లంక చెప్పినపలుకులు విని
వాయుపుత్త్రుండును వానరశ్రేష్ఠుండు నగునాతం డారాక్షసి నుద్దేశించి పలుకుటకు
సన్నద్ధుండై, మఱియొకపర్వతమువలె సుస్థిరుండై నిలిచి యతివికారస్త్రీరూపిణి యగు
దానిం జూచి బలవంతుండును బుద్ధిమంతుఁడునుంగాన 'ఓలంకా! అట్టళ్లు ప్రాకార
ములు తోరణములు మొదలగువానిచే నతిమనోహరంబైన యీలంకాపురంబుఁ
జూతమని యిట వచ్చితిని. నాకు లంకం జూడవలయునని చాలఁ గుతూహలముకలదు.
ఈలంకయందలి యుపవనములను గానలును నలుప్రక్కల నున్న గొప్పగృహములను
జూచుటకేసుమీ నాయీరాక' యనెను. ఆమాట విని కామరూపిణియగు నాలంక
పరలఁ బరుషాక్షరముగా 'ఓరీ బుద్ధిహీనవానరాధమా! రాక్షసప్రభుండగు

రావణుండు పాలించునీపురంబును నన్ను గెలువక కాని నీ కిప్పుడు చూడ శక్యము
కాదు' అనెను. అంత నాకపివరుం డారాక్షసితో 'మంగళస్వరూపిణీ! లంకా!
నే నీలంకాపట్టణమంతయుఁ జూచి మరల వచ్చినదారినే పోయెదను. కాని, మఱే
మియుఁ జేయనుజుమీ' అనెను. ఆమాటవిని యాలంక భయంకరంబుగా బిగ్గఱ
నఱచి వేగంబునంజని నవ్వానరశ్రేష్ఠుని నఱచేత గట్టిగాఁ బఱచెను. అంతట నాలంకచే
నడిదముగాఁ గొట్టంబడి యాజగజెట్టి బిట్టఱచెను. అంత నాహనుమంతుఁడు బలిమి
మెయి నెడమచేతియంగుళులను బిడికిలించి కోపావేశమున నాపిడికిట దానిం బొడిచి
నవాఁడయ్యె. అట్లు గొట్టి యది చంపఁదగినదయ్యు నాఁడుది యనుతలంపున మిక్కిలి
యుఁ గోపంబు గైకొని చంపఁబూనక విడిచినవాఁడయ్యె. అదియు నాపిడికిటిపోటున
నంగములెల్ల విలవిలపోవ నోరును గన్నులును వికృతములై కానిపింపఁ దటాలున
నేలంబడియె. అంత నాహనుమంతుండు తనదెబ్బకు నేలం ద్రెళ్లియున్న యాలంకిం
జూచి ప్రాజ్ఞుండగుటన 'ఇది యాఁడుది, దీనిం జంపుట యుక్తము గా'దనియు మహా
తేజస్వి కావున నాతినిజంపుట వీరధర్మంబు గాదనియు దలంచి దానిం గరుణించినవాఁ
డయ్యె. అంత నాలంక మిక్కిలి భయముకొంచు గర్వంబు మాని డగ్గుత్తికతో నా
నాహనుమంతునిఁ జూచి సవినయంబుగ "ఓకపివరా! నీవు మహాబాహుండవు
మిక్కిలి సౌమ్యుండవు, నీపరాక్రమంబునకుఁ జాలిననానుగాను. ప్రసన్నుండవు
గమ్ము. నీవు వానరులలో నెల్ల మేటివి. నేను రాక్షసస్త్రీలలో నధమురాలను. నన్ను
రక్షింపుము. మఱియు నీవు స్వభావంబున సౌమ్యుండవు. ధైర్యవంతులును మహాబలులు
నగువారు స్త్రీలఁ జంపఁగూడదను శాస్త్రనియమమును దప్పఁ నిలుతురు. కాన నన్నుఁ
జంపకుము. ఇప్పుడు వట్టిగారూపంబున నగపడుచున్న యీలంకాదేవి నేనుజుమా. నీవు
మహావీరుఁడవు, మిక్కిలి బలశాలివి, కావున నన్నుఁ బరాక్రమమున నోడించితివి. వాన
రోత్తమా! * నాకు మున్ను బ్రహ్మదేవుఁడు వరదానము సేసినవిధము నీకు విన్నవిం
చెద. అది యథార్థమే కాన వినందగును. 'ఎప్పుడు వానరుండొకఁడు వచ్చి నిన్నుఁ బ
రాక్రమంబున జయించునో యప్పుడు రాక్షసులకు భయంబు వాటిల్లెనని నీవు వెఱిఁ
గొనుము'అని బ్రహ్మదేవుండు నాకుం జెప్పెను. సౌమ్యశీలా! నీవు నన్నుఁ జేరి నాకు
బ్రహ్మ సంకేతించినయాకాలము ప్రాప్తించినది. అది యాబ్రహ్మయే చెప్పినది
గాన యథార్థమే యగును. దానికి దిరుగఁబాటు కలుగనేరదు. సీతాదేవిని దొంగిలి తె
చ్చినకారణంబున దురాత్ముండగు రాక్షసప్రభుఁడు రావణునకును రాక్షసులకందఱకును
చేటు వాటిల్లెను. ఏమి సేయవచ్చు! కావున రావణుండు పాలించుచున్న యీలంకాపురిఁ

---

* రావణుండు దిగ్విజయకాలంబునఁ జేసిన దుష్కృత్యములకుఁ గోపించి [illegible]
లంకతో [illegible] బ్రహ్మదేవుండు [illegible]
కుండునట్లు [illegible] బ్రహ్మయు [illegible]
[illegible]



1018. హనుమంతుని లంకాధిదేవత యడ్డగింపఁగా నతఁడు దానిని నిగ్రహించి లంకను
ప్రవేశింప సమజ్ఞఁగొనుట.

బు యథేచ్ఛముగాఁ జొచ్చి యిచట నీవు సేయఁగోరుకార్యంబు లన్నింటిని గ్రన్నన
గావించుకొనుము. కపీంద్రా! నందికేశ్వరుఁడు మొదలైనవారిశాపంబులఁ దూలిన
దియు, రావణుఁడు పాలించునదియునగు నీలంకాపురంబు నీయిచ్ఛకొలఁదిఁ జొచ్చి
యేయడ్డియులేక సుఖముగా వలయుచోట్లకుంబోయి పతివ్రతామణియగు సీతాకను
ఁగొని నెమకుమా' యనెను. ఇది మూఁడవసర్గము.

హనుమంతుఁడు ప్రాకారముదాఁటి లంకం జొచ్చుట రాక్షసులహర్మ్యములను రావణుని మూలబలమును జూచుట.

అంత నాహనుమంతుండు కామరూపియుఁ బుద్ధిబలధాముండునగు నాలంకను
పరాక్రమంబున జయించి బహుతేజస్కుండును మహాబాహుండును గాన దాని ప్రా
కారంబును ద్వారమార్గమునఁ * జొరక దానిగోడమీఁదుగా నెగసి యాలంకం
బ్రవేశింపఁబూని, కపిరాజగు సుగ్రీవునకు మేలుసేయుకొఱకు రావణునకుం గీడు సే
యఁ దలంచియున్నవాఁడు గాన మొట్టమొదటఁ † దనవామపాదమును, శత్రువుల
శిరస్సునందుఁ (బోలె నాలంకయందు) నుంచినవాఁడయ్యె. ఇట్లావాయుపు
త్రుండు సత్త్వసంపన్నుండై రాత్రిసమయంబునం బ్రవేశించి ముక్తాపుష్పవి
రాజమానమగు రాజమార్గముం జేరి యటనుండి యా లంక[illegible]
యఁ గలయఁ దిరుగనారంభించెను. ఆపురమున నృత్తగీతాది వాద్యధ్వనులు హెచ్చు[illegible]
ట్టహాసంబులను బోలియుండెను. మఱియు, విరాజిల్లుచుండు[illegible]
గ్గనై యుల్లసిల్లునవియు, (వజ్రంబు నంకుశంబును బోని సంస్థానంబులచేఁ గట్ట
బడినవియు) మకరాలవీ సిగసిగలాడునవియునగు మేడిగృహంబులలోఁ గా

---

* శ్లో॥ గ్రామం వా నగరం వాపి పత్తనం వా పరస్యహి। విశేషాద్విమతో రాజ్ఞా నద్వారేణ విశేత్
నృపః॥ రాజా! పరుల గ్రామముగాని నగరముగాని పట్టణముగాని ద్వారముగుండఁ బ్రవేశింపఁ
గూడదు. విశేషించి దానిని జయింపఁగోరియున్న సమయమునఁ గూడను అనుశాస్త్రము ననుసరించి హను
మంతుండు ద్వారముగుండ లంకను బ్రవేశింపలేదని తెలియుచున్నది.

† శ్లో॥ ప్రయాణకాలేచ గృహప్రవేశే వివాహకాలేపి చ దక్షిణాంఘ్రిమ్। కృత్వాగ్రతః శత్రుపుర
ప్రవేశే వామం నిదధ్యాచ్చరణం నృపాల॥ ప్రయాణముగునప్పుడును గృహప్రవేశమందును వివాహకా
లమునను మొదటఁ గుడికాలు నుంపవలయును. పగవారిపట్టణము బ్రవేశించునప్పుడు మొదట నెడమ
కాలు పెట్టవలయును. అని బృహస్పతి చెప్పియుండుటంజేసి రావణునకు కీడుగలుగుటకై మొదట నెడ
మపాదముంచి లంకను జొచ్చినాఁడని యెఱుఁగునది.

‡ శత్రుదేశమును ప్రవేశించుకాలమున మొదట నెడమకాలుంచెట్టుట యాశత్రువు శిరస్సునం
దుంచినట్లేయగునని రాజశాస్త్రము కావున శత్రువుశిరస్సునందు వామపాదముంచె ననఁగా లంకాపుర
మందు మొదట వామపాదముంచె ననియర్థము.

సినదై మేఘంబులతోఁ గూడిన యాకాశమురీతి నతిరమణీయంబై ప్రకాశించు చుండెను. అప్పుడు మంగళకరంబులగు రాక్షసమందిరములచేతను దెల్లని మేఘంబులవలె నుల్లసిల్లుచు విచిత్రములై పద్మము స్వస్తికము వర్ధమాన మనెడు * సంస్థానభేదములచే గట్టంబడిన రాజగృహంబులచేతను నంతటఁ జక్కఁగా నలంకృతంబై యాలంకాపురి చెలువారుచుండె. అట్లు కపిరాజహితకరుండై స్వామికార్యంబు గావించుసొంపునఁ గాంతిసంపద నొంపారుచున్న యాకపివరుండు రామకార్యముకొఱకుఁ దిరుగుచు విచిత్రపుష్పమాలికాలంకృతంబైన యాలంకను జూచి 'ఎవ్వరికిం జొర నలవికాని యీలంకాపురి నిరాయాసంబునం బ్రవేశించి నలుగడల సీతాదేవిని వెదకెద. ఇఁక రామలక్ష్మణులకోరిక తప్పక యీడేరునుగదా' అని మఱియు సంతుష్టుండై యింటింటికిఁ బోవుచు నందందు నానావిధాకారంబులగు గృహంబులఁ గాంచెను. మఱియు నూతనమదము నిండారు నందలి యరవిందనయనలు ఉరము కంఠము శిరం బనెడు మూఁడు స్థానంబులం బుట్టిన మంద్రమధ్యమతారంబులను మూఁడుస్వరంబులం గూడి రాణించునట్లు దేవలోకంబునం దప్సరఃకాంతలుంబోలె నతిమధురంబుగాఁ బాడుచున్న మృదుగానంబు వినుచుఁ బోవం బోవ నంతకంతకు గొప్పరాక్షసులయిండ్లం దిరుగుచుండు పువ్వుబోండ్ల మొలనూళ్ల రవంబులు నందియల రవళియు. మఱి హేమమయములైన మిద్దెమెట్లమీఁద నాముద్దియలు సంచరించునపుడు పుట్టు కనకనూపురాదినాదంబులును, బుజము లప్పళించువప్పళ్లను, అందందు, వెడలినవులగు సింహనాదంబులును. జపము సేయుచున్నవారు పఠించు ఋగ్వేదాదిమంత్రములును నాలకించినవాఁడయ్యె. మఱియు నతండు వేదాధ్యయనపరులగు రాక్షసులను, బిగ్గఱ నఱచుచు రావణునిం బొగడుచున్న రాక్షసులను గాంచెను. మఱియు రాజమార్గంబు నావరించి నిలుచియున్న రాక్షసుల సేనను మూలబలమును, దానినడుమఁ దిరుగాడుచున్న రావణునిమాటలఁ జెక్కంత్రను, బొడగాంచెను. మఱియు నచ్చట యోగదీక్షితులను, జటాధారులను, బోడితలవారిని నెద్దుతోలును బట్టముగాఁ గట్టుకొని యున్నవారిని, దిగంబరులను, అగ్నిహోత్రము వారిచుట్టు నాయుధముంబోలునట్టి దర్భముష్టిగలవారలను, అభిచారక్రియలచేఁ బరులం జంపి జయంబుకొనుటకు సాధనంబుగా నగ్నికుండములు వేల్చువారిని, కూటధారులను, ముద్గరధారులను, దండాయుధహస్తులను, ఏకాక్షులను, ఏకకర్ణులను, వ్రేలుకడుపును జన్నులునుగలవారిని, వికృతశరీరులను, వంకరముఖము గలవారిని, పొ

---

* సంస్థానము అనఁగా నొకవిధమైన యాకారము. పద్మము, స్వస్తికము, వర్ధమానము, అనునవి మూఁడువిధములైన గృహాకారములు. ఇట్టిసంస్థానములతోఁ గూడిన గృహములు, ధనాదివృద్ధికి నిమిత్తభూతములగుచుండును. శ్లో॥ చతుశ్శాలా చతుర్ద్వారా పార్శ్వతోభద్రసంజ్ఞితా। పశ్చిమద్వారరహితా నంద్యావర్తా యశఃప్రదా। దక్షిణద్వారరహితా వర్ధమానా ధనప్రదా। ప్రాగ్ద్వారరహితా స్వస్తికాఖ్యా శుభప్రదా॥ అని గృహలక్షణము.

హాంగులను, బొట్టివారలను, విలు దాల్చియున్న వారిని, గత్తుల బూనియున్న వారిని,
హాటు మొనలయినుపగుదియలను మునలంబులను దాల్చినవారలను, మేలిపరిఘంబులఁ
జేతంగలవారిని, విచిత్రకవచంబులం దొడిగి వెలుంగువారిని, మిక్కిలి బలుపులేని
వారలను, మిక్కిలి చిక్కనివారలను, మిక్కిలి పొడవుగానివారలును. మిక్కిలియుఁ
బొట్టి కానివారలను, గడుఁ దెల్లగా నుండనివారలను, మఱి నలుపుకానివారలను,
అధికముగా గూనులేనివారలను, బొట్టికానివారలను, వికారరూపులను, నానావిధ
రూపులను, సుందరాకారులను, మంచివర్చస్సుగలవారలను, టెక్కెంబులఁ దాల్చి
యున్న వారిని, పతాకలను బట్టుకొనియున్న వారలను, మఱియు నానావిధములైన
ఆయుధముల ధరించియున్న వారలను, గాంచెను. ఇంతేకాక యతండు విల్లులో
లఁ దాల్చినవారలను, చెట్ల నాయుధంబులుగాఁ గొనినవారలును, వాఁడిపనసు గల
నుపకత్తులను నళినిని ఓడనడపుగడలను పాశములను దాల్చినవారిని, పూవం
లం బోల్చువారిని, చందనాదుల నలందుకొన్న వారిని, నానావిధాభరణముల నలం
రించుకొన్న వారిని, పలు తెఱఁగుల యలంకారములతోఁ గూడినవారిని, ఇష్టవిహార
ులను, నిశాతశూలధారులను, వజ్రాయుధకరులను, మహాబలవిలసితులను జెక్కం
ఁ జూచెను. అంత హనుమంతుఁడు రాక్షసాధిపుఁ డగు రావణుని యాజ్ఞం జేసి
పురము లోపలిభాగంబున నేవ ఉన్నవాని జెచ్చరికతోఁ గాచుచున్నదై
ధ్యమగుల్మముగా నుండు రావణుని మూలబలమును, లక్ష్యసంఖ్యగలదానిని, జూ
వాఁడయ్యె. ఇట్లా మూలబలమును దాటి యంతట బంగారుతోఁ గట్టఁబడిన పెద్ద
ద్వారంబు గల రావణుని గృహంబునుం జూచెను. అది పర్వతశిఖరంబునఁ బ్రతి
తమై తెల్లదామరలచే నుల్లసిల్లునట్లు తలచేఁ బొగడ్తఁగాంచి చుట్టును ప్రాకారము
ఁ జుట్టంబడి యుండెను. ఆగృహము దేవలోకము నుండి వచ్చినట్లే యొప్పైన యొ
ప్పుచుండును. మఱియు నందు నుత్తమంబులగు నానారవములును, అశ్వములనక
తెలును, నరనారీజనుల కనకకంకణమణిమంజీరాదిభూషణరవంబులును నెడతెగక
మ్రోఁగుచుండును. రథంబులును శిబికాదివాహనంబులును, విమానములును,
ంగళకరములగు తురంగమాతంగ ప్రకరములును, తెలిమబ్బులయుబ్బు నిరసిం
చతుర్దంతదంతావళంబులును, నందుఁ గొమరారుచుండును మఱియు నలయు
హారవిహారంబుల మత్తిల్లియున్న మృగంబులయు, పక్షులయు, మొత్తంబు లందు
రువు చూపుచుండును. దానిద్వారం బతి మనోహరంబు. మఱియు దానికిఁ
పైయున్న మహావీర్యులగు రాక్షసవర్యులు దానిని వేయివిధములఁ బదిలముగా
ంచుచుందురు. మఱియు నేరకొటినిద్దంపుఁబసిండి చేతను మఱి వెండిపసిండి చేతను
ఁబడిన ప్రాకారపువలయముగలదై మిక్కిలి విలువగల ముత్తెంపునసు లందుఁ
రలం కెలువార, మేలికాలాగురుచందనంబు లంతటఁ జల్లంబడి గుమగుమ తావులు

గుస్తరించుచుఁ గొమరుమిగులు నారావణునియంతఃపురమునకుఁ బోయినవాఁడయ్యె.
ఇది నాలవసర్గము.

చంద్రప్రకాశవర్ణనము, హనుమంతుఁడు వెన్నెలయందు సీతను వెదకియుఁ గానక శోకించుట.

అంత బుద్ధిమంతుఁడగు నాహనుమంతుండు, ఆకాశంబునడుమ వెలుంగులు మెఱుంగలింప విలసిల్లుచుఁ బండువెన్నెలపిండు నెల్లయెడల మెండుగా వెదచల్లుచు నావులమందయందు మత్తిల్లి తిరుగాడు నొకతెల్లనిమూఁపోతువలెఁ దళుకొత్తుచున్న చంద్రునిఁ గన్నులలరఁ జూచినవాఁడయ్యె. చల్లనికిరణంబులచే లోకులతాపంబులఁ బోఁగొట్టుచు, సముద్రమును నిండి నుప్పొంగునటు లుప్పొంగఁజేయుచుఁ, దనకాంతివలన నెల్లభూతములను బ్రకాశింపఁజేయుచుఁ, జంద్రుం డావానరచంద్రునికిఁ జూపట్టినవాఁడయ్యె. పుడమియందు మందరపర్వతంబున నేకాంతియుండునో, ప్రదోషకాలములయందు సముద్రమునం దేకాంతి దులకించునో, యట్టి జలంబులోఁ దామరలయం దేకాంతి గానవచ్చునో, యట్టికాంతి సుందరుం డగుచంద్రునియం దప్పుడు మనోహరముగాఁ బ్రకాశించెను. వెండిపంజరమునందు విలసిల్లు తెల్లని హంసలాగునను, మందరగిరిగుహయందుఁ గొమరారుసింహంబుకైవడి, మదగజంబుపైఁ బొలుపారువీరునిమాడ్కిని, ఆకాశమునఁ జంద్రుం డెంతయుఁ బ్రకాశించెను. వాఁడిశృంగంబులు (కొమ్ములు) గల వృషభమువలెను, ఉన్నతశృంగంబులు (శిఖరములు) గల మహాపర్వతమువలెను, బంగారుపొన్నులశృంగంబులు (కొమ్ములు) గలయేనుఁగువలెను, పరిపూర్ణశృంగంబుల (కళల) తోఁ జంద్రుండు ప్రకాశించెను. మఱియును మంచుతుంపరముంపు లేనివాఁడై, మహాగ్రహంబులగు సూర్యబృహస్పత్యాదుల నిజతేజంబునఁ గప్పి యొప్పు గూర్చుటం జేసి యేనిజనములు లేక లెన్నని మఱింత తేటపడ, లేక (మహాగ్రహంబులు సూర్యకిరణంబులఁ గైకొని దేదీప్యమానములై యుండఁ జీకట్లఁ బోకార్చుచు), మిక్కిలి తెల్లనై చుట్టుముట్టియున్న కాంతిసమృద్ధి గలిగినదై నడుమనుండు నల్లనికళంకము మఱింత నిగనిగ మెఱయంగా, భూచ్ఛాయారూపమునై కుందేటిరూప మగునందు నందగింప, ప్రకాశమానుం డగుచంద్రుండు ప్రకాశించెను. మహాసింహము, ఒకపర్వతశిలాతలంబును బ్రాపించి యొప్పు మఱింత ప్రకాశించునో, గజము గొప్పయుద్ధము సేయునపు డెట్లు మఱింతయొప్పునో, రాజు రాజ్యంబు సేయునపు డెట్లు మిక్కిలియుం దేజరిల్లునో, యట్లు చంద్రుండును మిక్కిలియుం బ్రకాశించెను. చంద్రుఁ డుదయించి ప్రకాశించుటచేఁ జీకట్లు పటాపంచలై చనఁగా జనంగాసుందరదై, రాక్షసులును, పిశాచములును దఱియుఁగులుం జేసి తిరుగాడుచు మాంసములు దినుచు చెల్లు రేఁగుటవలన నుల్లాసంబు దాల్చినదై, కామోద్దీపకమగు వెన్నెలరాత్రి

...నీకాముకుల మనంబుల నదివఱకు గిఱికొనియున్న ప్రణయకలహాదికలుషంబులఁ
...ంచి వారిం గూర్చునదై, కావున నె స్వర్గమువలె నానందప్రదంబును బూజ్యంబునై
...ప్పు ప్రదోషకాలంబును గడచినదాయెను. అంతనప్పుడు వీణాదివాద్యతంత్రీరవంబు
చెవులకింపుగ వినంబడుచుండెను. సచ్చరిత్రలగు జలజపత్రనేత్రలు తమపతులతోఁ గూ
డి సుఖంబుగ నిద్రించుచుండిరి. భూతబేతాళాది రాత్రించరగణములును భయా
నకరము లగు కృత్యము లాచరించుచు విహరింప నారంభించెను. మఱియు ధీమం
...డాకపివరుండు కల్లు మొదలగునవి త్రావి యొడలు దెలియక యున్నవారును,
స్తుతగార్యముగూడ మఱచి యేమఱిపాటునన్నవారును గలిగి, మిక్కిలి జనులు
...ఱిసినవై, రథతురగవ్రజంబులును భద్రగజంబులును నవ్యసింహాసనంబులును
...రి, శ్రీలక్ష్మీవిరాజమానంబులై యున్న గృహంబుల నుంగాంచెను. మఱియు నొండొ
నపహసించుకొనుచున్నవారును, బలువైన బుజము లొండొరులపై వేసికొనువా
..., పొగరుమాటల మిక్కిలి ప్రేలువారును, మదముచే నొకరినొకరు బెదరించు
...ను, ఱొమ్ములు విరివిగా నొడలు విఱుచుకొనువారును, కాలుసేతుల చెంతను
కాంతలపై వైచికొని పోవువారును, కామరూపులు గాన నపురూపములు తలఁచినట్లు వేష
...లు చిత్రవిచిత్రముగా వేసికొనుచున్నవారును, బలిసింపు...నుబట్టి మోవ
...న్నవారును, నగు రాక్షసవీరులం జూచినవాఁడయ్యెఁ. అందుఁ గొందఱు మంద
...నలు చందనాదుల మేన నలందుకొనుచుండిరి. అట్లు మఱికొందఱు సుందరు
...ట నిదురించుచుండిరి. అనేకము లగు సుఖావిర్భావములు గల కొందఱు లోకకొం
...ం నవ్వుచుండిరి. వేఱుకొందఱు కాంతలు కోపంబున నిట్టూర్పులు పుచ్చుచుండిరి.
...ఱియు గర్జించుచున్న యేనుగదంబులును, మిక్కిలియును బూజితులై యొప్పుసత్పురు
...షను, దమకుఁ దగిన ప్రతివీరులు దొరకక పోయిరే యనునట్లుచే వెచ్చనూర్చుచు
మహావీరాగ్రసరులును, గలయూలంకి నిట్టూర్పులు పుచ్చుసర్పంబులతోఁ గూడిన
...కమడుఁగులాగునఁ బ్రకాశించెను. మఱియు నాపురంబునందు మహాబుద్ధిసంప
...లును, సరససల్లాపచతురులును, మంచి ఆస్తికులును, జగమున ముఖ్యులైన
...ను, నానావిధాకారులును, మనోహరములగు పేరులు గలవారును నగు పిశా
...లను జూచెను. అతఁడు మంచి రూపంబు గలిగి నానాగుణగణంబుల మించి
...గుణంబుల కనురూపంబు లగు వ్యవహారముల సేయుచున్న రాక్షసులం గొం
...ను జూచి యానందించెను. మఱియుఁ దమయాకారంబులకుం దగినగుణంబు
...రాణించుచున్న వికారరూపులనుం గాంచినవాఁడయ్యె. మఱియు మంజుల
...భరణాదులను దాల్పందగిన సుకుమారసుందరశరీరంబులు గలిగి, మగల
...డల మిగుల నిర్మలహ్లాదమునంబులతో మెలంగుచు, వారలను నిండుమనంబు
ప్రేమించుటంజేసి పతివ్రతాప్రాగరిమం బువహించుచును (కలాభరూపవిశే
...హావభావవిలాసంబులు నెఱపుచు) ప్రియులను మధుపానంబులను మనంబు

పగిలి, మంజులములై భవనంబుల నెక్కుచుఁ జుక్కలవలెం గ్రాలుచున్న చక్కనివియుం దు
లగు నారాక్షసులకాంతలను జూచినవాఁడయ్యె. మఱియు సౌందర్యలక్ష్మిం బ్రకాశిం
చుచు, నర్ధరాత్రంబున రమణులచే బిగ్గఁ గౌఁగిలింపఁబడి సుమసిగ్గుమీఱఁ బ్రమదా
ర్ణవంబున నోలలాడుచున్నవారై పువ్వులలో దాఁగియున్న యాఁడుపులుఁగులవలె
వెలుఁగుచున్న సుందరాంగులను మఱికొందఱను జూచినవాఁడయ్యె. మఱియు వాని
యందలిమేడలయందు ప్రియులతొడలపై ముదం బడరఁ గూర్చుండి యున్నవారిని
గొందఱను, బెండ్లియై పతివ్రతాధర్మంబు తప్పక భర్తలమది కెక్కిన ప్రియురాండ్రై
యుండు పువ్వుబోండ్లను, మన్మథావేశపరవశలై యున్నవారలం గొందఱను గాం
చెను. రతిసంగంబువలన మునుఁగులేక దిగంబరలై బంగారుతీవలెఁ జకచకలాడు
మేనికాంతి గలవారిం గొందఱను సుందరంపుఁజాయలఁ జెలువారెడియుత్తమస్త్రీ
లను గొందఱను, మఱియు మనోహరంబగుశరీరకాంతి గలవారై యుండియుఁ బ్రియవి
రహంబునం జేసి వెలుకఁబాఱి చంద్రునివలెఁ దెల్లనికాంతి నుల్లసిల్లు స్త్రీలం గొందఱను
గాంచెను. అంత నాకపివీరుఁడు, దమతమ ప్రియులచెంతకుం బోయి రతులం దేలి మిక్కిలి
సంతోషంబున నోలలాడుచున్న మనోహరలగు నభిసారికలను జూచి, నిజగృహములందు
దమతమ ప్రియులం గూడి సుఖంబున నున్న సుందరాంగులగు కులాంగనలను (లేక వా
రాంగనలను) జూచెను. మఱియు నతండు రాక్షసస్త్రీయనియు, మనుష్యస్త్రీయని
యు, వేఱువేఱ తెలియుటకొఱకు నందుఁ బంపిరుసింబోలెఁ గాంతి దులకించుసుంద
రీమణుల ముఖములును, వంకరలగు తెప్పవెండ్రుకల నొప్పువారి కన్నుంగవలను, బరి
శీలించి, మఱియు రాముండు చెప్పిన సీతసొమ్ముల యానవాలేమైనఁ గానవచ్చు
నోయని మెఱుపుగుంపులవలెఁ దళతళ మెఱయుచున్నవారల యాభరణసమూహ
ములను బరీక్షించి చూచెను. ఇట్లంతట వెదకియు నత్యంతసుందరాంగియు సన్మార్గచా
రిణియగు రాజవంశమున జన్మించినదియు, గోముగా నెదిగి పొదలుచున్న పూఁదీఁగవలె
బలుచనినునుమేనుగలదియు, మనస్సంకల్పముచేతఁ దనంతనే యయోనిజయై యు
దయించినదియు నగు సీతాదేవినిమాత్రము గాంచినవాఁడుగాఁడయ్యె. మఱియు నవసె
గనిపాతివ్రత్యధర్మమున నెలకొన్నదై రామునిం దలఁచితలఁచి మోహావేశమున దుః
ఖిల్లుచు రాముని గట్టిగాఁ జూడవలయునని యువ్విళ్లూరుచుఁ, దన్నుఁ జింతించుచుండు
వలనఁ జెన్నారుచున్నదమైన రామునిహృదయమున నిరువుకొని యున్నదియునై, యు
త్తమకాంతలలో నెల్ల మేలుబంతియన నొప్పినదానిని, మున్ను తనరామునితోఁ గూ
డియున్నపుడు మిక్కిలి విలువగల మేలిరతనాలపతకము తళతళలాడుచుండిన యా
తమునకు మాలుగా నిప్పుడు రామునిఁ బాసి విరహతాపముఁ బొడమిన వేఁడినిట్టూ
ళ్లు జాలుగొను కంఠముతోఁ గూడినదియు సుందరములై యొప్పు తెప్పవెండ్రుకలు
దిన్నని కంఠస్వరమునుఁ గలదియునై వనమున నృత్తముసేయునెమలివలెఁ గొమరా
రుదానినిఁ, జక్కఁగాఁ బ్రకాశింపని రేకతోఁ గూడిన చంద్రకళలాగునఁ గాంతి మా

కృశించియున్న దానిని, ధూళిఁ గ్రుంగి యున్న బంగరువలెఁ జెలువఱి వ్యథావనిర్మ్మ
మయ్యు సంస్కారము లేమిచే మలినమైయున్న మనుమేను గలదానిని, బాణము గ్రు
చ్చుకొని వెడలియు దానితునుక విఱిగి లోపలనుండఁగాఁ బైకి నాటియున్న దాని గా
యంపుగీఱ తెఱఁగున నూఱటచేఁ బైకి నెమ్మదిగా నుండునట్లు తోఁచియు లోలోనఁ
బెను వేదనచే మిక్కిలి బాధపడుచున్న దానిని, వాయువుచేఁ జెల్లచెదరైన మబ్బుల
చాలువలె మరల సవరింప నలవికాదని తోఁచునంత కలఁతనొందిన మనస్సు గలదానిని,
మహావాచోయుక్తికుశలుండును మనుజనాథుండు నగు రామచంద్రుని ప్రియప
త్నియైనదానిని, సీతాదేవిని నెంతతడవు వెదకియుఁ బొడగానక హనుమంతుఁడు తో
డనే దుఃఖమగ్నుండై మూఢునిలాగున నేమియుఁ దోఁచక భ్రాంతుపడియుండెను. ఇది
యైదవసర్గము.

హనుమంతుఁడు రావణుఁ డున్న యంతఃపురమును జూచుట.

ఆ హనుమంతుండు విమానములందు వెదకియు విదేహరాజసుత సీత యగపడ
కుండుటం జేసి మిక్కిలి వగవుఁ జెంది మరల వేగమునఁ గామరూపియై యాలంక యందుఁ
గలయఁ దిరుగసాగెను. అంత నాధైర్యసంపన్నుండు సూర్యునివలె నెట్టనికాంతిం
బ్రకాశించుచుండు ప్రాకారము చుట్టును గల రావణునిగృహమునకుఁ బోయి క్రూర
గ్రహములచే రక్షింపఁబడు మహారణ్యమువలె భయంకరులగు రాక్షసులచే రక్షి
తమై ప్రవేశింపరాని యాగృహమును చక్కఁగా గనుఁగొనుచున్నపుడు ధగధగ
మెఱయుచున్న దాని బంగారు వెలుఁగు తనపై వ్యాపింపఁగా నతండు మిక్కిలియుం
బ్రకాశించెను. మఱియు నది వెండిచే నిర్మితమై బంగారపుఁబటములచే శృంగారింపఁ
బడి పలువన్నెల చిన్నెలు చూపుచుండు వెలుపలి ద్వారముల చేతను విచిత్రములగు
కొట్టికట్లచేతను సుందరములగు మందిరద్వారములచేతను జెలువారుచుండెను.
ప్రముఖు లగు రాజపురుషులు మత్తగజముల నెక్కి యందుఁ దిరుగుచుందురు.
అందలి శూరు లెంతటిపనినిగాని యలసట యావంతయు లేక తీర్పంజాలుదురు. మ
ఱియు నందలి యశ్వము లెట్టిరథములకైనను గట్టంబడగినవై యవశ్యములై యొ
ప్పుచుండును. దంతములచేతను వెండి బంగారములచేతను, నిర్మితములై సింహ
వ్యాఘ్రచర్మములచే నైన (పులుల సింగముల తోళ్లచే నైన) కవచములు (మఱుఁ
గుళ్లు) గలిగి యతివిచిత్రములై యొప్పు పెక్కురథములు. అందు నెప్పుడును చప్పు
డు గలుగ నిటునటుఁ దెరువులందుఁ దిరుగుచుండును. మఱియు నామందిరం బంత
యు నానావిధరత్నసుందరంబై మిక్కిలి విలువగల పీఠములును పాత్రములును
గలిగి, మహారథులు పెక్కండ్రు కునికిపట్టై, గొప్పరథములచేతను సింహాసనములచే
ను సొంపారుచుండెను. మిక్కిలి గొప్పలై నానావిధములై చూడ్కికి వేడ్కలు సే
యుచు నాయామృగములును, పక్షులును, వేలకొలఁది నం దెల్లయెడల విలసిల్లు

చుండును. అది, ఆయుధాదివిద్యలందు సుశిక్షితులై బయటఁ గాపై యున్న రాక్షసులచే సురక్షితమై మహాసౌందర్యవతులును సంతోషయుతులును నగు కాంతారత్నములతో నిండి, గొప్పరాక్షసవరులగృహములు లోపలఁ గలిగి, వెలుఁగుచుండును. అందుఁ దిరుగుచుండు స్త్రీపురుషుల యాభరణధ్వను లొక్కటై మ్రోగిన సముద్రఘోషమువలె మ్రోఁగుచుండును. మఱియు నది రాజలక్షణంబులగు ఛత్రచామరాదులతోఁ గూడి, మంచియగరుచందనాదులచే సువాసితంబై, పెనుసింగములతోఁ గూడిన మహావనము చొప్పున, గొప్పపురుషశిఖామణులచే నొప్పారుచు, భేరీమృదంగపణవశంఖవీణాది నానావిధవాద్యధ్వనులు చెలంగ నొప్పుచు, నిత్యము గంధపుష్పాదులచే నలంకృతమై యుండును. ఆహితాగ్నియగు రావణుండు పర్వకాలములం జేయు హోమములు, అందుఁ బొలుచుచుండును. అదియిట్లు సదా రాక్షసజనపూజితంబై సముద్రమువలె గంభీరమై మిక్కిలియు ఘోషించుచు మేలిమణులకప్పుచే నొప్పారుచు మహారత్నమయంబై యున్న యమ్మహాత్ముని రావణుని పెనుగృహమును గాంచెను. రథగజతురగములు పెంపుగాఁ గలిగి ప్రకాశమానంబగు రూపము గలయారావణుగృహముఁ జూచి హనుమంతుండు 'ఇది లంకకంతటియు నొకయలంకారంబగు' నని తలంచి పిదప నా రావణమందిరసమీపమున సీతను వెదకుచుఁ దిరుగసాగెను. ఇట్లు రాక్షసగృహముల నొక్కొకదానిని, ఉపవనములను, మేడలను, భయపడక వెదకుచుఁ దిరిగెను. అమ్మహావీర్యుం డంత మహావేగమునఁ బ్రహస్తునిగృహమునకుఁ బోయి యచటినుండి మహాపార్శ్వు నింటికి నరిగెను. అంత నా మహాకపి మేఘమువలె మిక్కిలియు గొప్పదై యొప్పుకుంభకర్ణుని గృహమునకును, విభీషణుని భవనమునకునుం బోయి యవ్వల మహోదర విరూపాక్షవిద్యుజ్జిహ్వుల గృహములకును, అట్లె వజ్రదంష్ట్రునియింటికిని, మహాతేజుండగు శుకునియింటికిని, బుద్ధిమంతుండగు సారణునియగారమునకును బోయెను. అటఁ యాతఁ డట్లె యింద్రజిత్తుమందిరమునకును, జంబుమాలిసుమాలుల నిలయంబులకును, రశ్మికేతు, సూర్యశత్రు, వజ్రకాయులనికాయ్యములకును బోయెను. అవ్వ యువుత్రుఁడు ధూమ్రాక్షసంపాతులనికేతములకును బోయెను. భయంకరుండగు విద్యుద్రూపుని నివాసమునకును, ఘనవిఘనుల భవనములకును, శుకనాసవక్రశఠవికట బ్రహ్మకర్ణదంష్ట్ర రోమశులను రాక్షసులగృహములకును, యుద్ధోన్మత్తమత్తధ్వజగ్రీవనాదుల సదనములకును, విద్యుజ్జిహ్వానామకులగు ననేకుల గృహములకును, ఇంద్రజిహ్వుం డను పేరుగల పెక్కండ్రయిండ్లకును, హస్తిముఖకరాళపిశాచశోణితాక్షుల వాసములకును, మహాయశస్కుఁడగు నాకపీశుఁడు క్రమంబుగఁ బోయిపోయి మహార్హములగు నాయాగృహముల, నుదారసంపదలం బొదలుచున్న యారాక్షసులను, సర్వపదార్థసమృద్ధినిం జూచినవాఁడయ్యె. ఇట్లు శ్రీమంతుఁడగు నాకపివరుం డంతటం గలయఁ దిరిగి యందఱిగృహములను బరిశీలించి, వానినెల్ల నతిక్రమించి, రాక్షసేశ్వరుం డగు రావణునింటికిం బోయెను. ఆకపిసత్తముఁ డచట నలుగడలం దిరుగువాఁడై నిద

రించుచున్న రావణునిసమీపమున వికృతనేత్రలగు రాక్షసస్త్రీలు కొందఱు శూల ముద్గరములను బూనియుఁ గొందఱు శక్తితోమరములను దాల్చియు నెచ్చరికతోఁ బరుండియుండఁగాఁ జూచెను. మఱియు నారావణునిగృహమునఁ గాపైయున్న నానావిధసైన్యములను; పలువిధములగు నాయుధముల నాయితముగాఁ బట్టుకొని పెనుకాయములతో నొప్పుచున్న రాక్షసవరులను; అచటఁ గట్టంబడియున్నవియు వేగముగలవియు నైనయెఱ్ఱనిగుఱ్ఱములను తెల్లనిగుఱ్ఱములను; మఱియు నుత్తమజాతింబుట్టి మంచిరూపుగలిగి గజశిక్షయం దాఱి తేఱియుండుటం జేసి యుద్ధమునం దైరావతమునకు సాటి యనందగి పగవారిగజములను భీషించునట్టి మత్తగజములనుం జూచెను. ఆగజములు, పగవారిబలములను జంపంజాలి పెనుశరీరములతోఁ గూడి మిక్కిలి పొడవులై మదజలము కార్చుచుండుటవలన వర్షించుచున్న మేఘములవలెను సెలయేళ్లతోఁ గూడిన కొండలవడువునను బొడసూపుచు నుఱుములవలె గర్జించుచు యుద్ధమునఁ బగవారికి మాఱ్కొన నలవికానివై యుండెను. మఱియు రాక్షసేశ్వరుఁడగు నారావణునిగృహమున జంబూనదిం బుట్టినబంగారుచేతను నక్కడనెడలం బుట్టిన వెండిచేతను జేయంబడిన యాభరణములను దాల్చి పట్టపగలింటి సూర్యునింబోలె వెలుంగుచున్న వేలకొలఁది పదాతులనుం గాంచెను. ఆవాయుపుత్రుఁ డాగృహాంతమున వివిధాకారములగు పల్లకీలును, మెచ్చులుగుల్కు తీఁగెపొదరిండ్లును, చిత్తరువుల శాలలుగల నిలయములను, మఱికొన్ని విలాసగృహములను, దారువములగు క్రీడాపర్వతములను, అందమగు రతికేళిమందిరమును, పగటిపూట వినోదింపఁదగిన వేడుకపట్టునుఁ బొడగాంచెను. ఇట్లు చూచుచుంబోవ నందు మందరపర్వతమో యనఁ జెంపారు నొకభవనముం గాంచెను. అందు, నెంపుడునెమళ్లుండుట కేర్పఱచిన స్థానములు మెండుగానుండెను. అది నలుగడల ధ్వజములును నెయ్యెడల నానారత్నసంకులములగు నిధిశాలములును రాజిల్ల, బుద్ధిమంతులచేతతో శిల్పకర్మకౌశలమున నిర్మితంబై, భూతనాథుండగు శివునినిలయం బైన కైలాసములీలం గ్రాలుచు,నచటం గలగృహములలోనెల్ల నుత్తమంబై యొప్పుచుండెను. అందు రత్నములకాంతులును రావణునితేజమును, అంతటఁ బర్వియుంటం జేసి యాయుత్తమగృహము కిరణములతో వెలుంగుసూర్యబింబమునుంబోలెఁ బ్రకాశించెను. మఱియు నాకపియూథపతి యందుఁ గలపానుపులును పీఠములును బ్రధానపాత్రములును బంగారుతోనే చేయంబడినవై యుండుటం జూచెను. మఱియు నది మని కల్లుఁ ద్రావునపుడు చిందుటవలన వానిచే నందందఁ దడిసియు, రత్నమయపాత్రములతో నిండియు, మనోభిరామంబై, యిఱకటము లేక విశాలంబై, కుబేరుని గృహమువలెఁ గొమరారుచుండెను. అం దెప్పుడును కాంచీనినదములు నూపుర రవములును నాదసంపన్నములగు మృదంగధ్వనులును తాళధ్వనులును బోరుకొనుచుండును. ఇట్లు పెక్కుమేడలతోఁ గూడి వందలకొలఁది సుందరీమణులతో నిండారి

వఱలి, మంజులవైభవంబుల నిక్కుచుఁ జుక్కలవలెఁ గ్రాలుచున్న చక్కనియింతు
లగు నారాక్షసులకాంతలను జూచినవాఁడయ్యె. మఱియు సౌందర్యలక్ష్మిం బ్రకాశిం
చుచు, నర్ధరాత్రంబున రమణులచే బిగ్గఁ గౌఁగిలింపఁబడి సుమసిగ్గుమీఱఁ బ్రమదా
ర్ణవంబున నోలలాడుచున్నవారై పువ్వులలో దాఁగియున్న యాఁడుపులుఁగులవలె
వెలుంగుచున్న సుందరాంగులను మఱికొందఱను జూచినవాఁడయ్యె. మఱియు వాని
యందలిమేడలయందు ప్రియులతోఁ బడలపై ముదం బడరఁ గూర్చుండి యున్నవారిని
గొందఱను, బెండ్లియై పతివ్రతాధర్మంబు తప్పక భర్తలమదికెక్కిన ప్రియురాండ్రై
యుండు పువ్వుబోండ్లను, మన్మథావేశపరవశలై యున్నవారలం గొందఱను గాం
చెను. రతిసంగంబువలన ముసుఁగులేక దిగంబరలై బంగారురేకువలెఁ జకచకలాడు
మేనికాంతి గలవారిం గొందఱను గుణసంపూర్ణాయలగు చెలువారెడియుత్తమస్త్రీ
లను గొందఱను, మఱియు మనోహరంబగుశరీరకాంతిగలవారై యుండియుఁ బ్రియవి
రహంబునం జేసి వెలుకఁబాఱి చంద్రునివలెఁ దెల్లనికాంతినుల్లసిల్లు స్త్రీలఁగొందఱనుం
గాంచెను. అంత నా కపివీరుఁడు,దమతమప్రియుల చెంతకుంబోయి రతులందేలి మిక్కిలి
సంతోషంబుననోలలాడుచున్నమనోహరలగునభిసారికలనుజూచి,నిజగృహములందుఁ
దమతమప్రియులంగూడి సుఖంబుననున్న సుందరాంగులగుకులాంగనలను (లేక వా
రాంగనలను) జూచెను. మఱియు నతండు రాక్షసస్త్రీయనియు, మనుష్యస్త్రీయని
యు, వేఱువేఱ తెలియుటకొఱకు నందుఁ జంపిరునింబోలెఁ గాంత దులకించుసుంద
రీమణుల ముఖములును, వంకరలగు తెప్పవెండ్రుకల నొప్పువాఁకన్నుంగవలను, బరి
శీలించి, మఱియు రాముండు చెప్పిన సీతసొమ్ముల యాయానవాలేమైనఁ గానవచ్చు
నోయని మెఱపుగుంపులవలెఁ దలతల మెఱయుచున్నవారల యాభరణసమూహ
ములను బరీక్షించి చూచెను. ఇట్లంతట వెదకియు నత్యంతసుందరాంగియు సన్మార్గచరం
బగురాజవంశమున జన్మించినదియు, గోముగా నెదిగి పొదలుచున్న పూఁదీఁగవలెఁ
బలుచనినును మేనుగలదియు, మనస్సంకల్పముచేతఁ దనంతనే యయోనిజయై యవ
తరించినదియు నగు సీతాదేవిని మాత్రము గాంచినవాఁడుగాఁడయ్యె. మఱియు నెడతె
గని పాతివ్రత్యధర్మమున నెలకొన్నదై రామునిం దలఁచి తలఁచి మోహావేశమున దురపి
ల్లుచు రాముని గట్టిగాఁ జూడవలయునని యువ్విళ్లూరుచుఁ, దన్నుఁ జింతించుచుండుట
వలనఁ జెన్నారుచున్నదమైన రామునిహృదయమున నిరువుకొని యున్నదియునై, యు
త్తమకాంతలలో నెల్ల మేలుబంతియన నొప్పినదానిని, మున్ను తనరామునితోఁ గూ
డియున్నపుడు మిక్కిలి విలువగల మేలిరతనాలపతకము తళతళలాడుచుండిన యాకం
ఠమునకు మాఱుగా నిప్పుడు రామునిఁబాసి విరహతాపమునఁ బొడమిన వేఁడినిస్సి
ళ్లు జాలుగొనుకంఠముతోఁ గూడినదియు సుందరములై యొప్పు తెప్పవెండ్రుకలును
దిన్నని కంఠస్వరమునుఁ గలదియునై వనమున నృత్తముసేయు నెమలివలెఁ గొమరా
రుదానిని, జక్కఁగాఁ బ్రకాశింపనిరేకతోఁ గూడిన చంద్రకళలాగునఁ గాంతి మాసి

కృశించియున్నదానిని, ధూళి గ్రుంగి యున్న బంగరుసలాకచెలువున స్వభావనిర్మలమయ్యు సంస్కారము లేమిచే మలినమైయున్న నునుమేను గలదానిని, బాణము గ్రుచ్చుకొని వెడలియు దానితునుక విఱిగి లోపలనుండఁగాఁ బైకి నాటియున్నదాని గాయంపుగీఱ తెలియఁగున మాఱుటచేఁ బైకి నెమ్మదిగా నుండునట్లు తోఁచియు లోలోనఁ బెనువేదనచే మిక్కిలి బాధపడుచున్నదానిని, వాయువుచేఁ జెల్లచెదరైన మబ్బుల చాలువలె మరల సవరింప నలవికాదని తోఁచునంత కలఁతనొందిన మనస్సుగలదానిని, మహావాహోయుక్తకులుండును మనుజనాథుండు నగు రామచంద్రుని ప్రియపత్ని యైనదానిని, సీతాదేవిని నెంతతడవు వెదకియుఁ బొడగానక హనుమంతుఁడు తోడనే దుఃఖమగ్నుండై మూఢునిలాగున నేమియుఁ దోఁచక స్రానుపడియుండెను. ఇది యైదవసర్గము.

హనుమంతుఁడు రావణుఁ డున్న యంతఃపురమును జూచుట.

ఆహనుమంతుఁడు విమానములందు వెదకియు విదేహరాజసుత సీత యగపడ కుండుటం జేసి మిక్కిలి వగపుఁ జెంది మరల వేగమునఁ గామరూపియై యాలంక యందుఁ గలయఁ దిరుగసాగెను. అంత నాధైర్యసంపన్నుండు సూర్యునివలె నిర్మలకాంతిం బ్రకాశించుచుండు ప్రాకారము చుట్టును గల రావణునిగృహమునకుఁ బోయి క్రూరసింహములచే రక్షింపఁబడు మహారణ్యమువలె భయంకరులగు రాక్షసులచే రక్షితమై ప్రవేశింపరాని యాగృహమును చక్కఁగా గనుఁగొనుచున్నపుడు ధగధగ మెఱయుచున్నదాని బంగారువెలుంగు లనపై వ్యాపింపఁగా నతఁడు మిక్కిలియుం బ్రకాశించెను. మఱియు నది వెండిచే నిర్మితమై బంగారపుఁబనులచే శృంగారింపఁబడి పలువన్నెల చిన్నెలు చూపుచుండు వెలుపలిద్వారములచేతను విచిత్రములగు తొట్టికట్లచేతను సుందరములగు లోపలిద్వారములచేతను జెలువారుచుండెను. ప్రముఖు లగు రాజపురుషులు మత్తగజములనెక్కి యందుఁ దిరుగుచుందురు. అందలివారు తెంతటిపనినిగాని యలజడి యొంతయు లేక తీర్పం జాలుదురు. మఱియు నందలియశ్వము లెట్టిరథములకైనను గట్టంబడినవై యవధ్యములై యొప్పుచుండును. దంతములచేతను వెండి బంగారములచేతను, నిర్మితములై సింహవ్యాఘ్రచర్మములచే నైన (పులుల సింగములతోళ్లచేనైన) కవచములు (మేలుపట్లు) గలిగి యతివిచిత్రములై యొప్పు పెక్కురథములు. అందు నెప్పుడును చప్పుడు గలుగ నిటునటుఁ దిక్కులందుఁ దిరుగుచుండును. మఱియు నామందిరం బంతటను నానావిధరత్నసుందరంబై మిక్కిలి విలువగల పీఠములును పాత్రములును గలిగి, మహారథులు పెక్కండ్రు కునికిపట్టై, గొప్పరథములచేతను సింహాసనములచేతను సొంపారుచుండెను. మిక్కిలి గొప్పలై నానావిధములై చూడ్కికి వేడ్కలు సేయుచు నాయామృగములును, పక్షులును, వేలకొలఁది నం దెల్లయెడల విలసిల్లు

చుండును. అది, ఆయుధాదివిద్యలందు సుశిక్షితులై బయటఁ గాపై యున్న రాక్షసులచే సురక్షితమై మహాసౌందర్యవతులును సంతోషయుతులును నగు కాంతారత్నములతో నిండి, గొప్పరాక్షసవరుల గృహములు లోపలఁ గలిగి, వెలుఁగుచుండును. అందుఁ దిరుగుచుండు స్త్రీపురుషుల యాభరణధ్వని లొక్కటై మొగిని సముద్రఘోషమువలె మ్రోఁగుచుండును. మఱియు నది రాజలక్షణంబులగు ఛత్రచామరాదులతోఁ గూడి, మంచియగరుచందనాదులచే సువాసితంబై, పెద్దసింగములతోఁ గూడిన మహావనము చొప్పున, గొప్పపురుషశిఖామణులచే నొప్పారుచు, భేరీమృదంగపణవశంఖ వీణాది నానావిధవాద్యధ్వనులు చెలంగ నొప్పుచు, నిత్యము గంధపుష్పాదులచే నలంకృతమై యుండును. ఆహితాగ్నియగు రావణుండు సర్వకాలములం జేయు హోమములు, అందుఁ బొలుచుచుండును. అతఁడిట్లు సదా రాక్షసజనపూజితంబై సముద్రమువలె గంభీరమై మిక్కిలియు ఘోషించుచు మేలిమణులకప్పుచే నొప్పారుచు మహారత్నమయంబై యున్న యమ్మహాత్ముని రావణుని పెనుగృహమును గాంచెను. రథగజతురగములు మెండుగాఁగలిగి ప్రకాశమానంబగు రూపము గలయా రావణుగృహముఁ జూచి హనుమంతుండు 'ఇది లంకకంతయు నొకయలంకారంబగు' నని తలంచి పిదప నా రావణమందిరసమీపమున సీతను వెదకుచుఁ దిరుగసాగెను. ఇట్లు రాక్షసగృహముల నొక్కొకదానిని, ఉపవనములను, మేడలను, భయపడక వెదకుచుతిరిగెను. అమ్మహావీర్యుండంత మహావేగమునఁ బ్రహస్తునిగృహమునకుఁబోయి యచటినుండి మహాపార్శ్వుని యింటికి నరిగెను. అంత నామహాకపి మేఘమువలె మిక్కిలియు గొప్పదై యొప్పుకుంభకర్ణుని గృహమునకును, విభీషణుని భవనమునకునుంబోయి యవ్వల మహోదర విరూపాక్షవిద్యుజ్జిహ్వుల గృహములకును, అట్లు వజ్రదంష్ట్రునియింటికిని, మహాతేజుండగు శుకునియింటికిని, బుద్ధిమంతుం డగుసారణునియగారమునకును బోయెను. ఆకపియూథపుఁ డట్లె యింద్రజిత్తుమందిరమునకును, జంబుమాలిసుమాలుల నిలయంబులకును, రశ్మికేతు, సూర్యశత్రు వజ్రకాయులనికాయ్యములకును బోయెను. అవ్వాయుపుత్రుఁడు ధూమ్రాక్షసంపాతులనికేతములకును బోయెను. భయంకరుండగు విద్యుద్రూపుని నివాసమునకును, ఘనవిఘనుల భవనములకును, శుకనాస వక్రశఠ వికట బ్రహ్మకర్ణ దంష్ట్ర రోమశులను రాక్షసులగృహములకును, యుద్ధోన్మత్త మత్త ధ్వజగ్రీవనాదుల సదనములకును, విద్యుజ్జిహ్వానామకులగు ననేకుల గృహములకును, ఇంద్రజిహ్వుం డను పేరుగల పెక్కండ్రయిండ్లకును, హస్తిముఖ కరాళ పిశాచ శోణితాక్షుల వాసములకును, మహాయశస్కుఁడగు నాకపీశుఁడు క్రమంబుగఁ బోయిపోయి మహార్హములగు నాయాగృహముల, సుదారసంపదలం బొదలుచున్న యా రాక్షసులను, సర్వపదార్థసమృద్ధినిం జూచినవాఁడయ్యె. ఇట్లు శ్రీమంతుఁడగు నాకపివరుం డంతటం గలయఁ దిరిగి యందఱిగృహములను బరిశీలించి, వానినెల్ల నతిక్రమించి, రాక్షసేశ్వరుం డగు రావణునింటికిం బోయెను. ఆకపిసత్తముఁ డచట నలుగడలం దిరుగువాఁడై నిదు

రించుచున్న రావణునిసమీపమున వికృతనేత్రలగు రాక్షస స్త్రీలు కొందఱు శూల
ముద్గరములను బూనియుఁ గొందఱు శక్తితోమరములను దాల్చియు నెచ్చరికతోఁ
బరుండియుండఁగాఁ జూచెను. మఱియు నారావణునిగృహమునఁ గాపైయున్న నా
నావిధసైన్యములను; పలువిధములగు నాయుధముల నాయితముగాఁ బట్టుకొని
పెనుకాయములతో నొప్పుచున్న రాక్షసవరులను; అచటఁ గట్టంబడియున్నవియు
వేగముగలవియు నైనయెఱ్ఱనిగుఱ్ఱములను తెల్లనిగుఱ్ఱములను; మఱియు నుత్తమ
జాతింబుట్టి మంచిరూపుగలిగి గజశిక్షయం దాఱితేఱి యుండుటంజేసి యుద్ధమునం
దైరావతమునకు సాటి యనందగి పగవారిగజములను భీషించునట్టిమత్తగజములనుం
జూచెను. ఆగజములు, పగవారిబలములను జంపంజాలి పెనుశరీరములతోఁగూడి మి
క్కిలి పొడవులై మదజలము కార్చుచుండుటవలన వర్షించుచున్న మేఘములవలెను సె
లయేళ్లతోఁగూడిన కొండలవడువునను బొడసూపుచు మేఘములవలె గర్జించుచు
యుద్ధమునఁ బగవారికి మార్కొన నలవి కానివై యుండెను. మఱియు రాక్షసేశ్వరుఁడగు
నారావణునిగృహమున జంబూనదిం బుట్టినబంగారుచేతను దక్కినయెడలం బుట్టిన
పసిండిచేతను జేయంబడిన యాభరణములను దాల్చి పట్టపగలింటి సూర్యునింబోలె
వెలుంగుచున్న వేలకొలఁది పదాతులనుం గాంచెను. ఆవాయుపుత్త్రుఁ డాగృహాం
తరమున వివిధాకారములగు పల్లకీలును, మెచ్చులుగుల్కు తీఁగెపొదరిండ్లును, చి
త్త్రరువుల శాలలుగల నిలయములను, మఱికొన్ని విలాసగృహములను, దారుమ
యములగు క్రీడాపర్వతములను, అందమగు రతికేళిమందిరమును, పగటిపూఁట
వినోదింపఁదగిన వేశ్మపట్టునుఁ బొడగాంచెను. ఇట్లు చూచుచుంబోవ నందు మం
దరపర్వతమో యనఁ జెంపారు నొకభవనముం గాంచెను. అందు, పెంపుడు నెమ
ళ్లుండుట కేర్పఱచిన స్థానములు మెండుగానుండెను. అది నలుగడల ధ్వజములును
నన్నియెడల నానారత్నసంకులములగు నిధిశాలములును రాజిల్ల, బుద్ధిమంతులచే
నెంతో శిల్పకర్మకౌశలమున నిర్మింపంబడి, భూతనాథుండగు శివునినిలయం బైన
కైలాసములీలం గ్రాలుచు,నచటం గలగృహములలోనెల్ల నుత్తమంబై యొప్పుచుం
డెను. అందు రత్నములకాంతులును రావణునితేజమును, అంతటఁ బర్వియుంటం జేసి
యాయుత్తమగృహము కిరణములతో వెలుంగుసూర్యునింబోలెఁ బ్రకాశిం
చెను. మఱియు నాకపియూథపతి యందుఁ గలపానుపులును పీఠములును బ్రధాన
పాత్రములును బంగారుతోనే చేయంబడినవై యుండుటం జూచెను. మఱియు నది
తేనె కల్లుఁ ద్రావునపుడు చిందుటవలన వానిచే నందంద తడిసియు, రత్నమయపా
త్రములతో నిండియు, మనోభిరామంబై, యిఱుకటములేక విశాలంబై, కుబేరుని
గృహమువలెఁ గొమరారుచుండెను. అది యెప్పుడును కాంచీనినదములు నూపురర
వంబులును నాదసంపన్నములగు మృదంగధ్వనులును తాళధ్వనులును భోరుకొను
చుండును. ఇట్లు పెక్కుమేడలతోఁగూడి వందలకొలఁది సుందరీమణులతో నిండారి

యతివిశాలములగు తోట్టికట్లచే రాణించుచున్న యారావణుని పెనుగృహమును హనుమంతుండు ప్రవేశించెను. ఇది యాఱవసర్గము.

హనుమంతుఁడు రావణాంతఃపురములోని గృహసమూహమును బుష్పకవిమానమును జూచుట.

బలవంతుఁడగు నాహనుమంతుండు వైడూర్యమణులు పొదిగిన బంగారుకిటికీలును, వినోదార్థముగా నుంపఁబడిన పక్షులగుంపులును గలవై, వర్షాకాలమున మెఱపులతోను, వానికిం గలఁగి పఱచుచున్న పక్షులతోను గూడియున్న మేఘసమూహములవలెఁ జూపట్టుచున్న గృహసమూహములను గాంచినవాఁడయ్యె. మఱియు నాయా పెనుగృహములలోపల, ముఖ్యములైన శంఖము చాపము ఖడ్గము మొదలయిన యాయుధములు గలిగి, నానావిధములై విలసిల్లుచున్న గదులును, మఱియు గృహములు ప్రాసాదములు మొదలగువాని మిద్దెలయందు విశాలములై మద్దులు గులుకుచున్న మందిరంబులును, నానారత్నవిరాజితములును మిక్కిలియు సురాసురులచేతను పూజితములును నై శిల్పశాస్త్రము చెప్పిన చక్కఁగా రచింపఁబడినవగుటం జేసి సమస్తదోషరహితములును రావణునిభుజబలముచే నార్జితములు నై రహించుగృహములును జూచెను. మిక్కిలి ప్రయత్నమున నందంద పొందికపడునట్లు స్థాపింపఁబడినవై *విశ్వకర్మనిర్మితములయ్యును మయుఁడు పయిపయి చిత్రపుఁబనులు గావించుటచే, అతఁడే నిర్మించెనేమో యనఁ జూపట్టుచు భూతలమునఁగల గృహములలో నెల్ల సర్వగుణముల మేలిమిఁ గాంచినయారావణునిగృహములను జూచెను. అంత మిక్కిలి యున్నతమైనదిగావున మేఘమువలెఁ బొడసూపుచు బెడఁగారుచున్నదై, బంగారముతోఁ జేయఁబడి సుందరముగా వెలుఁగుచు, రూపున నెందును సాటిలేక, రాక్షసులమేటియగు రావణాసురునిబలమున కనురూపమై, గృహరత్నంబనం బ్రకాశించుచున్న పుష్పకవిమానమును గాంచినవాఁడయ్యె. అది మఱియును దైవయోగమున భూతలమునకు వచ్చినస్వర్గమో యనునట్లు, మిక్కిలికాంతిం బ్రకాశించుచు, నానామణిగణము లందంద వెలుఁగొంద, నానావృక్షపుష్పములచే వ్యాప్తమై యున్నతముగా నుండుటం జేసి, పుష్పొళ్లిరాలి నెఱసియున్న యొకపర్వతశిఖరమువలె విలసిల్లుచుండెను. మఱియు నది మెఱుఁగుఁదీఁగలచే ధగధగలాడుచున్న మేఘములాగున, మహాసౌందర్యకాంతిం బురణించు కాంతామణులచేఁ బ్రకాశించుచు, అందఱచేతను బూజలొందుచు, స్వర్గమునకుం బోవుపుణ్యాత్ములు, ఆకాశమున హంసశ్రేష్ఠములు మోయ

---

* 'ఇందులకు' 'మయేన సాక్షాదివ నిర్మితాని' అని మూలము. ఇట మయుఁడనఁగా విశ్వకర్మ. విశ్వకర్మ పేరుపెట్టి రావణుఁడు తానే ప్రయత్నమున నిర్మింపఁజేసినవని కాని లేక లక్కావగృహములు విశ్వకర్మనిర్మితములనియు ఇదియాగ్రము మయునిపేరుపెట్టి రావణుఁడు తానే యుపాయముఁ జెప్పుచుఁ గట్టించినవనియు నర్థము. గోవిందరాజులు.

గా నెక్కిపోవునట్టి యుజ్జ్వలవిమానములవలె పొలుపారుచుండెను. ఇంతేకాక యావిమానరత్నము నానావిధమణులు పొదిగియుండుటంజేసి నానావిధధాతువులచేఁ జిత్రితమైన పర్వతశిఖరముకరణిని, శుక్రాదిగ్రహచంద్రులచేఁ జిత్రితమైన యాకాశమునిరణిని, ప్రోదిగాఁగూడి పలువన్నెలతోఁ జెన్నారు మేఘములీలను, చిత్రితమై చూపట్టుచుండెను. ఆవిమానమునందు భూమి, పర్వతశ్రేణులతోఁ గూడి రాణించునట్లుగా, చిత్రరూపమున వ్రాయఁబడియుండెను. పర్వతములు వృక్షసమూహములతోఁ దులకించునట్లుగా వ్రాయఁబడియుండెను. ఆవృక్షములు పుష్పజాలములతోఁ దులకించునట్లుగా వనితీర్పఁబడియుండెను. అందలిపువ్వులు రేకులును అకరువులును గలిగి మురువు గులుకునట్లు కల్పింపఁబడియుండెను. మఱియు నందుఁ జిత్తరువున తెల్లనిగృహములును, మంచిపువ్వులతోఁగూడిన కోనేటులును, కేసరములతోఁగూడిన తామరలును, ఉత్తమములగు చిత్రవనములును, రచితములై యుండెను. * ఇట్లు రత్నకాంతులు పయింబయి నతిశయించుచుండఁగా దేదీప్యమానమై మేలగుగృహములకెల్ల మేలుబంతియై మిక్కిలిపొడవై పుష్పకమను పేరుగలిగి వెలుఁగుచున్న యామహావిమానమును, అమ్మహాకపి యచటఁ బొడగాంచెను. మఱియు నందలిపక్షులు, వైడూర్యములచేతను, వెండి పగడములచేతను జేయంబడినవి. నానావిధములగు రత్నములచే నానావర్ణములగు సర్పములును, ఉత్తమజాత్యశ్వములకుఁ దగిన మంచియవయవములు గలయశ్వములును, నిర్మితములై యుండెను. మఱియు నందు నిర్మితములైనపక్షులు సొగసైన మొగములును చక్కని ఱెక్కలునుగలిగి, యాఱెక్కలపయిని పగడములతోను బంగారముతోను రచింపఁబడిన పువ్వులు నివ్వటిల్లఁగా విలసిల్లుచుండెను; మఱియు నవి వంకరలగు తమయెఱకలును మిగుల మురువుగా ముడుచుకొనియుండుటం జూడఁగా, మన్మథునికి సహాయభూతములైనవి ప్రత్యక్షముగా నిలిచిన రూపొందినవో యనునట్లు అత్యంతకామోద్దీపకములుగా నుండెను. మఱియు నందలి తామరకొలంకునందు, తమకుఁ దాకే యభిషేకమునకుఁ జూసినవి యాతామరలందు విహరించుటంజేసి, వానికేసరములు మేనులనెల్ల నల్లసిల్ల, శోభనములగు తొండములఁ గలువఱేకులంగొని చల్లుచున్న యేనుంగులును, ఆయేనుఁగులచే నభిషిక్తయగుచు సుందరములగు కరారవిందములఁ గమలములం దాలిచి కొమరారుచున్నలక్ష్మీదేవియును, జిత్తరువున రచింపఁబడియుండిరి. ఇట్లు రమణీయమై మిగుల మంగళకరమగు నొకపర్వతమువలెఁ జూపట్టుచున్న యాగృహమును గలయందఱి యెంతకును రావణుఁడుగాని వాని స్త్రీలుగాని యుండుస్థలము దెలియరాకుండుటవలన నాశ్చర్యము నొందినవాఁడై, వసంతర్తు

* 'ఇట్లు నానారత్నకాంతులచేఁ బ్రకాశించుచు, ఎందుకేని నిలువనట్లు వృద్ధిఁ జెందినదై, మిక్కిలి యున్నతమగుచు మేలిగృహములకంటెను నున్నతమై, పుష్పకంబను పేరఁ బరఁగుచున్న మహావిమానమును అనుమంతుఁడు పొడగాంచెను' అని యుండుట గ్రంథాంతరము.

వృసఁ జక్కఁగా బుష్పించియుండుటం జేసి, మంచివాసనలుగల యందములైన గుహ
లతోఁ గూడి యున్నయొకపర్వతమువలె నున్నదానింజూచి మఱియు నాశ్చర్యమ
గ్నుఁడయ్యె. అంత నాహనుమంతుఁడు దానవాదులచే పూజితమై రావణభుజపాలి
తమై యొప్పు నాలంకాపురింజొచ్చి యంతటను నెంతదిరిగియుఁ బూజ్యురాలును వెని
మిటికల్యాణగుణాతిశయమున నాతనికి వశంవదయునై యున్న జనకరాజసుతను సీ
తను గానంజాలక మిగుల దుఃఖాక్రాంతుఁడయ్యె. అంత నపుడు హనుమంతుఁడు వె
క్కువిధములగు నుపాయములు మనంబునఁ జింతించి, యెట్టితఱినిగాని శోభనమగు
నీతిమార్గమును విడువక యత్యంతసూక్ష్మదృష్టియు మహాధైర్యమును పిరిగొన మిక్కి
లియుఁ బ్రయత్నపడి లంకయంతయుం దిరిగినను, సీతాదేవిం జూడనేరక మిక్కిలి
యుఁ జింతాక్రాంతచిత్తుఁడయ్యెను. ఇది యేడవసర్గము.



హనుమంతుఁడు మఱలఁ బూర్వోక్తపుష్పకవిమానమును విస్తరించి వర్ణించుట.

అంత, వీరుండగు నవ్వాయుకుమారుండు, ఆమహాగృహమునడుమ నెలకొన్న
దై, వజ్రములచేతను తక్కినరత్నములచేతను జిత్రింపంబడినదియు మేలికుందన
ముచేఁ జేయఁబడిన మానుపతులు మొదలైనవానిచేఁ గొమరారుచున్నదియు నగు
నాగొప్పవిమానమును జూచెను. దానినిర్మాణవైఖరి నిట్టిట్టిదని గణించుటకుఁగాని దీనికి
సాటి మఱొకటి కలదని చూపుటకుఁగాని శక్యముగాదు. దానిని రచించునపుడు విశ్వ
కర్మయే దానితీరునకు సెబాసు అని మెచ్చుకొనెనవఁగా నిఁక వేఱచెప్ప నేల. మఱియు
నది మిక్కిలి పొడవై యాకాశమునంటియుండెను. అది, రావణునిగృహమున భూమికిఁ
దగులకయే దానికిఁ జేరువగా నంతరిక్షముననే నిలిచియున్నదై, యౌన్నత్యము వ
లన, సూర్యునిమార్గంబుఁ జూపెడి యొకగుఱుతో యనునట్లు ప్రకాశించుచుండెను.
ఆవిమానమునఁ గలవస్తు వేదికాని, బహుప్రయత్నమున నిర్మింపఁబడిన దగునేకాని
వేఱుకాదు. అందెచ్చోటుఁజూచినను మిక్కిలి వెలగలమణులు పొదిఁగినవిగానేయుండు
ను. అందలివిశేషములు దేవతలగృహములందును గానరావు. అందేదియు చూపు
నకు మిక్కిలియతిశయముగాఁ దోఁపనిది లేదు. మఱియు నది గొప్పతపము గావిం
చియు మంచిపరాక్రమము మెఱసియు రావణుఁడు సంపాదించినదేకాని కేవలమైనది
గాదు. అది, తన్నెక్కి యెక్కడెక్కడకుఁ బోవలయునని మనస్సునఁ గోరినను గాని, యా
యాచోటులకెల్లఁ బోవఁజాలి, విమానగోపురాదినానావిధసన్నివేశములచే నిర్మితమై
ఒక్కొక్కయెడ నొక్కొక్కవిశేషముగాఁ గానంబడుచుండును. దానిలో నందందగల
శిల్పవిశేషములన్నియు సమముగా రమణీయములై గానంబడుచుండుటచే నది
యెందుఁజూచినను నత్యంతరమణీయముగాఁ జూపట్టుచుండెను. మఱియు నది తన స్వా
మిమనం బెఱింగినంతనే యతిశీఘ్రముగా వాయుసమానవేగమునఁ బోవును. దాని
నడ్డగింప నెట్టివారికిఁ దరముకాదు. అది మహాత్ములును బుణ్యవంతులును, పరమసంప

న్నలను, కిన్నరీనికరములును ఆనందకరలితములునగు నింద్రాదులయావాసనిలయము లగు
స్వర్గమునుబోలెఁ గ్రాలుచుండును. అది, రత్నాదివిశేషవస్తువులంగాని శిల్పవిశేషము
లుగల సన్నివేశమునం గట్టంబడియుండును. మఱియు నది నానావిధములును ననేకము
లునగు శిఖరములచే నలంకృతమై నానావిధములగు నవాంతరశృంగములుగల మహా
పర్వతశిఖరములాగున బాగుమీఱుచు మనోహరమై శారదచంద్రునింబోలి నిర్మల
మై యొప్పుచుండెను. మఱియుఁ గుండలములచేఁ జెలువారు మొగములును గొప్ప
శరీరములును గుండ్రనై వంకరలగు విశాలనేత్రములును గలిగి వెలుఁగుచు, ఆకా
శమునం దిరుగువారివలెను మహావేగముగలవారివలె విడంబించుచు, * గోపుర
మును వహించువారివలె నున్నభూతగణాకారములగు ప్రతిమలు వేలకొలఁది నావి
మానమును మోయుచున్నవానివలె చూపట్టుచుండెను. వసంతకాలమునం జెలు
వారు పుష్పసమూహమువలె మనోహరముగాను వసంతఋతువుకంటెను గడురమణీయ
ముగాను జూపట్టుచున్న యాపుష్పకవిమానరత్నమును వీరుండగునావానరోత్త
ముఁడు హనుమంతుఁడు చూచినవాఁడయ్యె. ఇది యెనిమిదవసర్గము.

పుష్పకవిమానవర్ణనము.

హనుమంతుఁడు రావణునికి గృహరత్నమై రాజిల్లుచున్న యాపుష్పకవిమా
నమునడుమ మిక్కిలి నిడుదయు విశాలమునగు మఱియొకగృహరాజమును జూచె
ను. ఆరావణునిగృహము, ఒకయామడ నిడివియు, అరయామడ వెడలుపునుగలదై,
పెక్కువేల మేడలతోఁ గూడి ప్రకాశించుచుండెను. శత్రుహంత యగునాహనుమం
తుఁడు విదేహరాజపుత్త్రియు విశాలనేత్రయు నగుసీతాదేవిని వెదకుచు పుష్పకవి
మానముతప్ప తక్కినయెడల రావణగృహమువఱకు విస్తరించియున్న వానిసోదరు
లయు పుత్త్రులయు మంత్రులు మొదలగువారలయు గృహములందు, అంతటను గల
యఁ దిరిగెను. ఆకాంతిసంపన్నుండు, ఉత్తమములయిన రాక్షసుల యావాసస్థానము
లను జూచుచు, అంత గృహంబులలోనెల్ల నుత్తమంబై సమస్తరాక్షసులకు నుపజీ
వించుస్థానమై రాక్షసేంద్రుండగు రావణుఁ డుండుగృహము నొకటిం గాంచెను.(అది
పుష్పకమునడుమ నున్నయాలయముకన్న వేఱైనది. అది రావణుని మూలస్థానము.)
అందు నాలుగుదంతముల యేనుఁగులును మూఁడుదంతముల గజములును రెండు

* ఇట 'వరా ... భూతగణాః సహస్రశః' అని మూలము. రావణాంతఃపురమున విమా
నమున్నది. దానిని మోయుటకు నచట పురుషులుండుటగాని తనంతటనే పోవుశక్తి యా విమానము
పురుషులచే మోవఁబడుటగాని అసంగతము కాన 'భూతగణాః' భూతగణాకారములై గోపురవాహ
కులవలెనున్న ప్రతిమలని తెలియునది. లేక చేతనప్రేరణములేక ఆచేతనము తనంతటనే పోవుట
అనుచితముగాన పల్లకివాహకులవలె ఆవిమానమునకు భూతగణములు వాహకులుగా నుండెనని యనుట
గ్రహింపఁదగును.

ధ్వజములు దంతములును పెక్కులు చుట్టును బరివేష్టించియుండెను. మఱియు నద్దియుబల కటములేక విలసిల్లి, యాయుధములఁ గేలంబూని రాక్షసులు రక్షింపఁగా, వెంపారుచుండెను. ఆరావణగృహమున రావణునిపత్నులగు రాక్షసకాంతలును నతఁడు పరాక్రమించి కొనితెచ్చిన రాజకన్యలును పెక్కండ్రు వెలయుచుండిరి. అట్లాయుధధారులు స్త్రీలు మొదలగువారితోఁగూడినదై, మొసళ్లను బెద్దచేఁపలచేతను తిమింగిలములచేతనుఁ దక్కినచిఱుచేఁపలచేతను గలంగి సర్పములతోఁగూడి వాయువు మిడిసి వేగమున మిక్కిలి రేఁగుచున్న సముద్రమువలె విలసిల్లుచున్న యారావణగృహమును హనుమంతుఁడు తారసించినవాఁడయ్యె. కుబేరునియందు దేసంపద పెంపుగలదో, హరిహయుఁ డగునింద్రునియందు దేసిరిసొంపు గలదో, అవియన్నియు రావణునిగృహమునం దెప్పుడు నెడఁబాయక, పొదలుచుండెను. సర్వరంజకుఁ డగుకుబేరునికి నెట్టిసౌభాగ్యసమృద్ధి గలదో, యముని కెట్టిసిరి గలదో, వరుణుని కేయైశ్వర్యము గలదో, ఆ యాయైశ్వర్యవిశేషము లొక్కొక్కటియు నంతకంటె నధికమైనవిగాని కుంభకర్ణవిభీషణాదు లగుతక్కినరాక్షసులగృహముల నొక్కొకదానియందును వేఱువేఱ ప్రకాశించుచుండెను. *పూర్వోక్తమైనరావణునిహర్మ్యమునడుమ మఱియొకమందిరమువలె వెలయుచున్న పుష్పకమనెడి విమానమును హనుమంతుఁడు గాంచినవాఁడయ్యె. అది మిక్కిలి చక్కఁగా నిర్మితమై పెక్కునిర్యూహములు నెఱసి మెఱయుచుండెను. అది పూర్వము బ్రహ్మదేవునికొఱకు దేవలోకమున విశ్వకర్మచే నిర్మితమైనది గావున దివ్యమై సమస్తవిధరత్నములచే దేదీప్యమానముగా నుండెను. దానిని కుబేరుఁడు మహాతపముగావించి బ్రహ్మవలననుండి పడసెను. రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు పరాక్రమమున కుబేరుని జయించి దానిని గయికొన్నవాఁడయ్యె. అందుఁ బంగారుచేతను వెండిచేతను జక్కఁగా రచింపఁబడినవై తోడేళ్ల బొమ్మలతోఁగూడియున్న స్తంభములుగలిగి కాంతిచే మిక్కిలి ప్రకాశించుచుండెను. అందలి మేడలమిద్దెగృహములు రమణీయములైన రూపములతో మేరుమందరపర్వతములవలె మిక్కిలి యున్నతములై యాకాశము నొఱయుచున్నట్లు నలుగడల చూ

---

* ఈపట్టున శ్లోకములకు నర్థము క్లిష్టముగానున్నది. అయినను మహేశ్వరతీర్థులవారి యర్థమే యుచితముగా నున్నందున నది యిచట నుంపఁబడియె. 'తస్య హర్మ్యస్య మధ్యస్థం వేశ్మ చాన్యత్సునిర్మితమ్। బహునిర్యూహసంకీర్ణం దదర్శ పవనాత్మజః। బ్రహ్మణోఽర్థే కృతం దివ్యం దివి యద్విశ్వకర్మణా। విమానం పుష్పకం నామ సర్వరత్నవిభూషితమ్। పరేణ తపసా లేభే యత్కుబేరః పితామహాత్' 'పుష్పకమనెడి విమానము బ్రహ్మకొఱకు దేవలోకమున విశ్వకర్మచే నిర్మితమైనది గావున దివ్యమై సమస్తరత్నములచే దేదీప్యమానముగా నుండెను. దానిని కుబేరుఁడు మహాతపము చేసి బ్రహ్మవలననుండి పడసినాఁడయ్యె. ఆహర్మ్యమునడుమ మిక్కిలి చక్కఁగా నిర్మితమైయున్న మఱియొకగృహమును హనుమంతుఁడు చూచెను. అది పెక్కునిర్యూహములు వెలసియుండెను. ఆపుష్పకమును రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు పరాక్రమమునఁ గుబేరునిజయించి గయికొన్నవాఁడయ్యె' నని గోవిందరాజులు.

పట్టుచు దాని శోకవన్నె గూర్చుచుండెను. అది విశ్వకర్మచే చక్కఁగా నిర్మితమై సూర్యునివలెను అగ్నివలెను వెలుఁగుచు బంగారుమెట్లును మిక్కిలి యొప్పిదముల ఖున నేలయరుఁగులును గలిగి తులంగళించుచుండెను. అందు బంగారుచేతను పటికములచేతను గోడలమీఁదుగ నలంకారార్థము స్వస్తికాద్యాకారముతో వెస ఖుపుగాఁ జేయఁబడిన జాలరులనఁడి కిటికీలును గాలివచ్చుటకుఁ గావింపఁబడిన కిటికీలును నిటుగులుకుచుండెను * పాలవేసినంతనే పాలనంతయు నల్లగాఁ జేయు ఇంద్రనీల మణులతోను సింహళక్కేనమునం బట్టిన మహనీయములచేతను నందలి యరుఁగులు పొదుగఁబడియుండెను. విచిత్రములగు పగడములచేతను మిక్కిలి వెలుగులవలనచేతను తెల్లని కాంతిని ముత్తియములచేతను నందు గలుగడల వెలిగొట్టులు దాఁపఁబడియుండెను. [illegible]

[illegible]

* [illegible]

సరినిలువుగా నెలకొని మిక్కిలియుఁ బొడవులై (కొనలయందుమాత్రము వంగినవై) యంతటఁ జక్కఁగా నలంకరింపఁబడి యాకాశమునకు మిక్కిలియు పొడవులుగా నెత్తఁబడిన తెక్కెలవలెఁ దోఁచుచుండుటచే నది స్వర్గమునకు నుద్గమించుదానివలెఁ గానపట్టుచుండెను. అందు సముద్రములు నదులు పర్వతములు వనములు మొదలైన భూమిలక్షణములచేఁ జిత్రితమై యున్న పెద్ద చిత్రకంబళము నేలఁ బఱువఁబడియుండెను. అది, నానారాష్ట్రసమూహములతోను నానాగృహపరంపరలతోను గూడిన భూమండలమునవలె మిక్కిలియు విశాలమై, పక్షులు మత్తిల్లి గోలగోలగూయ, దివ్యములైనగంధములు గుబాళింప, ప్రకాశించుచుండెను. అందు మిక్కిలియు మేలయిన కంబళిపఱపులు మెఱయుచుండెను. అదియే రాక్షసాధిపతియగు రావణుండు పండుకొనునిక్కపట్టు. అందు అగరుధూపములు వేసియుండుటంజేసి యొక్కచో పొగవన్నె గలిగియుండును; ఒక్కచో హంసవలె నిర్మలమై తెల్లఁగాఁ గనుపట్టును; ఒక్కయెడఁ బువ్వులు చల్లఁబడుటవలనఁ జిత్రవర్ణమైయుండును; అది శబలవర్ణమై వసిష్ఠుని కామధేనువుంబోలె కోరినకోర్కెలు గురియునదియై, మిక్కిలి కాంతిం దళుకొత్తుచుఁ జూచువారిమనంబులకు మిక్కిలియు నాహ్లాదము పుట్టించుచు, అసంతోషమువలన వారిమోమునన్నకుఁ గూడ తేటదనంబు గూర్చుచు, దుఃఖములనెల్లఁ బోఁగొట్టుచు, దివ్యమై, లక్ష్మికిం బుట్టినిల్లవలె వెలుఁగుచుండెను. రావణుండు పరిపాలించుచున్న యాగృహమునందు సుఖస్పర్శముగల వాయువును, కన్నులకు వేడ్కలు సేయు చెలువంపురూపును, చెవులకుఁ బండువులొనర్చు తీయనిగానములును, మిక్కిలి రుచ్యములయిన భక్ష్యాదులును, మనోహరమైన గంధమును, గలుగుటంజేసి యాగృహము, అచ్చటికిఁబోయిన పంచేంద్రియములకును తనయందుండు స్పర్శరూపశబ్దరసగంధములను నయిదింటిచేఁ, గన్నతల్లి తనకొమారుని యింద్రియములకుంబోలెఁ, దృప్తిగలిగించినదయ్యె. వాయుసుతుండగు హనుమంతుఁడు, ఆరావణుని స్థానమును వైఖరిని జూచి యచ్చెరుపడి ‘ఇది స్వర్గలోకమా! లేక యమరుఁ బ్రధానులగు ముప్పదిమూఁడుదేవతల స్థానమా! అందును దేవతలకెల్లను బ్రభుండైన యింద్రుఁడు వసించునమరావతీపురమా! లేక బ్రహ్మలోకమా!’ అని తలంచెను. అంతఁ డచ్చట* బంగారు స్తంభములందున్న దీపములను జూచెను. అవి నిశ్చలములుగా నుండుటవలన నేమో ధ్యానము సేయుచున్నట్లు తోఁచుచు, నిపుణుఁడగువానిచే జూదంబున నోడి యవమానమున పట్టుగదలక మ్రాన్పడియున్న జూదరులవలెఁ గనుపట్టుచుండెను. అంతట, ఆగృహమున దీపముల వెలుఁగును, రావణుని తేజస్సును, భూషణములకాంతులును అంతటను వ్యాపించి యుండుటంజూచి ‘ఈయిల్లు మండుచున్నదా

---

* ‘ధ్యాయత ఇవాపశ్య ద్దీపాం స్తత్ర కాంచనాన్’ అనుపాదమునకు ‘అసంచు, తటాలునఁ బ్రకాశ మెంచుకొనుటచే తిన్నఁగాలేక యమ్ముచున్నట్లున్న దీపములం జూచెనని భావము.

యేమని?' అనితలంచెను. అంత నతండు, అచ్చట, నానావర్ణంబులగు వస్త్రములను
పుష్పమాలికలను ధరించి పలువిధములైన యలంకారముల వెలుంగుచున్న యుత్త
మకాంతలు వేయిమంది చిత్రకంబళములపయిఁ బరుండియుండఁగాఁ జూచెను. వారం
దఱును రాత్రియందు వివిధములగు క్రీడలు సలిపి యలసి యర్ధరాత్రము కాఁగానే
యొకను గ్రీడించుటయందుఁ బూర్ణముగాఁ దృప్తికలుగకున్నను, మద్యంబుత్రావిన
కైపునకును నిదురచౌక్కునకును లోనయి, బలవంతముగా నవుడు నిదురజెందిరి.
అట్లు నిశ్చలముగాఁ బరుండి కటికినిదుర జెందుటవలన మొలనూలు మొదలగు భూష
ణములు నిశ్శబ్దములయి యున్న యా స్త్రీసమూహము, అట్లు రాత్రియందు హంస
లును తుమ్మెదలును నిశ్శబ్దముగానుండు నొక పెద్ద తామరవనమువలె నింపిల్లుచుండెను.
అట్లు కన్నులు మూసియు పలువిధుల గానరాకుండునట్లు పెదవులు మూసికొనియు
నిద్రించుచున్న యా మిలిపడంతుల తామరపూలకమ్మవాసనలు బుగులుకొనుచున్న
ముద్దుమొగములు హనుమంతునకుఁ గనుపట్టినవయ్యెఁ. ఆయెమ్మెలాండ్ర నెమ్మొగము
లు, వేకువ మొదలుగా తామరలవలె వికసితములై యుండి, మరల, రాత్రియందు
ముకుళించిన తామరలవలె నవుడు ప్రకాశించుచుండెను. శ్రీమంతుండగు నామహాకపి
[illegible] వారల మొగములు సుగంధాదిగుణములం[illegible], తామరలతోఁ దులదూఁగు
[illegible] క్రీకిఁ [illegible], '[illegible]లముఖులు తామరలవలెనే యున్నవి కావున, మ
[illegible] తుమ్మెదలు [illegible] తామరల [illegible] కై మాటిమాటికి
[illegible] యను. [illegible]' అని తలంచెను. [illegible] స్త్రీ
[illegible] నలయుచున్న [illegible], నక్ష[illegible]
[illegible] ప్రకాశించు
[illegible] బలసియుండఁగా,
[illegible] చున్న చంద్రు[illegible]
[illegible] '[illegible]
[illegible] ఘూ[illegible]
[illegible] లయినవి [illegible]!'
[illegible] నను, [illegible]
[illegible] ప్రకా
[illegible] స్త్రీలు [illegible] ముము
[illegible] పొన్నలు
[illegible] కేరి
[illegible] నుముటె
[illegible] యుండెను. [illegible] వెలుపలి[illegible] యుండెను. [illegible]
[illegible] ప్రక్క[illegible]యుండెను. [illegible] ములు

తెగి మేనం జుట్టుకొనియుండెను. మఱికొందఱకు వలువలు వీడియుండెను. మఱికొందఱు, మొలనూలు ప్రిదిలి వదలియుండఁగా నేలంబరుండియుండుచు, బడలికలీఱుటకై నడుముకట్టు సడల్చి నేలం బొరలింపఁబడు చిన్నయాఁడుగుఱ్ఱములవలె విలసిల్లుచుండిరి. మేలయినకుండలములు దాల్చినమఱికొందఱుపువుబోండ్లు తమపూదండలు పువ్వుపువ్వుగాఁ దెగి నలఁగి యుండుటవలన, అడవియందు పూచియున్నవై మేటియేనుంగుచే నలఁగఁద్రొక్కఁబడియున్నతీఁగలుంబోలెఁ జూపట్టుచుండిరి. కొందఱు స్త్రీలు చన్నులనడుమ నున్నహారములు చంద్రసూర్యకిరణములవలె తెల్లనై వెలుంగుచు మిక్కిలి స్థూలములుగానుండుటచే స్త్రీల స్తనములనడుమం బరుండి నిదురించు తెల్లనిహంసలో యనంగ నొప్పుచుండెను. మఱికొందఱు సుందరీమణులు చన్నులనడుమఁ దాల్చిన వైడూర్యమణిహారములు ధూమ్రవర్ణము లగుముక్కును గాళ్లును ఱెక్కలును గలిగి నిదురించు చుండుహంసలవలె నుండెను. మఱికొందఱు స్త్రీల బంగరుపేటలు వారిచన్నులనడుమఁ బరుండియున్న జక్కవపిట్టలవలె వెలయుచుండెను. ఇట్లు హంసలు జక్కవలు మొదలగువానింబోలు హారములును పెద్ద యిసుకదిన్నెలవంటి జఘనంపు మొలలును గలయాచెలువలు, అట్లు పెద్దయిసుకదిన్నెలు గలిగి హంసలును కారండవములు నెఱసి చక్రవాకములతో మెఱయుచున్న నదులుంబోలెఁ బ్రకాశించుచుండిరి. నిదురించియున్న యాసుదతులు గజ్జెలు మొగ్గలుగాను, బంగరుసొమ్ములు పెద్దతామరలుగాను, వాసనావశమున మేన వ్యాంజితములగు శృంగారచేష్టలే మొసళ్లుగాను, ఇరుప్రక్కలం బొలసిక్రిందగున్న మేనికాంతి తీరములుగాను, నొప్పుచుండఁగా నదులుంబోలె వెలయుచుండిరి. * కొందఱు స్త్రీలు మృదువులయిన యవయవములందును చనుమొనలందును దాల్చియున్న భూషణములు కాముకులకింపయిన యాపట్టుల నుండుటవలన వారిమీఁదివలపున వారిం గమిచి యున్న కాముకులవలె నుండినవి. కొందఱు ముద్దియల మొగములపైఁ బొలసియున్న జిలుఁగువస్త్రములచెఱంగులు వారినిట్టూరుపులచే నల్లలాడుచు, మాటికిమాటికి వారి మొగములకు దాయిని కొట్టుకొనుచుండినవి. మనోహరములయిన వర్ణముల వన్నెగులుకుచుండు నానావస్త్రములకొనలు, నానావిధములగు మేలిమేనిచాయలం బోలుచుచుండు నారాయణపత్నుల మొగములసమీపమున నిట్టూర్పుగాడ్పుల కల్లలాడుచు, గాలికిఁ గదలు టెక్కెయములవలె నిక్కచూపుచుండెను. మంచిమేనికాంతులఁ జకుకొత్తుకొందఱు మెఱుంగుఁబోండ్లు దాల్చియున్న కుండలములు, పెద్దరతినములు దాఁపంబడినవిగావున

---

* ఇందులకు 'మృదుష్వఙ్గేషు తాసాం చ కుచాగ్రేషు చ సంస్థితాః । బభూవుర్భూషితాఙ్గీనాం శుభా భూషణరాజయః' అని గోవిందరాజపాఠము. 'బభూవుస్స్వాభరణానీవ శుభాభూషణరాజయః' అని పాఠాంతరము. అప్పుడు 'భూషణములు దీసి పరుండిన కొందఱు స్త్రీలు మెత్తనియవయవములందును కుచములందును సొమ్ములెడతెగక ధరించుటవలన నేర్పడినగీఱలును వారలకు సొమ్ములవలెనే శోభ గొలుపుచుండినవి' అని యర్థము గ్రాహ్యము.



1036. హనుమంతుఁడు రావణాంతఃపురమును ప్రవేశించి సీతాదేవిని వెదకుట.

దిండులకడల వ్రేలాడుచు, వారలనిట్టూర్పుగాడ్పులసోఁకున నల్లనల్లఁ గదలుచుండి నవి. స్వభావముననే సుగంధియై, చక్కెరతోఁ జేయఁబడియున్న మద్యమును ద్రావుటచే మఱియు మనోహరములగు గంధములు గుబాళించుచున్నదై, సుఖముగూర్చుచున్న యా స్త్రీలనిట్టూర్పుగాడ్పు, అప్పుడు రావణునిపయిని బ్రసరించుచుండెను గావున, నతనిని సేవించుచున్నట్లు చూపట్టినదయ్యె. అప్పుడు కొందఱు రావణునిభార్యలు మద్యముచొక్కినను రావణుని ముఖములని భ్రమించి తమసవతుల మొగములను మాటిమాటికి నాఘ్రాణించిరి. సవతులు మూర్కొనఁగా సహించి యుండుట యెట్లు? అన్నచో * అట్లు మొగము లాఘ్రాణింపఁబడిన యా స్త్రీలు రావణునియందు మిక్కిలియు మనస్సుదగిలినవారుగాన పానమువలనను నిదురవలనను వివశలై యుంటచే, అట్లు తమ్ము సవతులు మూర్కొనునపుడు, రావణుఁడే మూర్కొనెనని తలఁచి తాము వారి మొగములను మూర్కొని వారికిఁ బ్రియమునే కావించినవారయిరి. అయ్యెడ మఱికొందఱు పడఁతులు కడియములచే బెడఁగారుచున్న తమభుజములను, చెలువు గులుకు తమ వలువలను దలగడగా నిడికొని పరుండియుండిరి. మఱియొకతె వేఱొకదాని ఱొమ్ముపయిని దలయుంచి, పరుండియుండెను. ఆపడఁతి భుజముపయిని మఱికొందఱు తలలిడి పరుండియుండిరి. మఱియొక చెలువ యింకొకదానితొడమీఁదఁ దలపెట్టుకొని నిదురించుచుండెను. ఆకొమ్మభుజములపయి మఱికొందఱు స్త్రీలు తలలుంచుకొని పరుండియుండిరి. మఱికొందఱు స్త్రీలు ఒకరొకరితొడలను ప్రక్కలను మొలలను వీఁపులను దలగడలుగా నూని, ఒకరిపై నొకరు చేతులు గాళ్లు మొదలగునవయవములు వైచుకొనుచు. మొదట నంతగా చెలిమి లేనివారయ్యు, పానమువలనిమత్తునఁ జేసి యతిస్నేహము గలవారలై పరుండి యుండిరి. ఆ స్త్రీసమూహము, దారములచే నొకరితోనొకరు గట్టంబడినట్లు, భుజములచే నొండొరులం బెనఁచుకొని, తుమ్మెదలంబోలుకురులు తలలందు వ్రాలఁగాఁ బరుండియుండినపుడు, దారమున గ్రువ్వఁంబడి మత్తిల్లినతుమ్మెదలు వాలయుచున్న పూమాలికయుంబోలెఁ బ్రకాశించుచుండెను. అచ్చట నా రావణస్త్రీలసమూహము, పరస్పరము నిట్టూర్పుగాడ్పునుడియుటచే నొండొరుల పూమాలికలుఁ గూడుకొనఁగా, ఒండొరుల పోకముళ్లు విరిగొన, ఒకరి మూఁపులపై నొకరు చేతులువైచి పెనఁచుకొని, ఒండొరులకు ముంగురులు పయిపయి వాలయునుండుటఁ జూడఁగా, అట్లు వైశాఖమాసమున వికసించినదై వాయువు

---

* ఇందులకు 'అత్యర్థం సక్తమనసో రావణే తా వర స్త్రియః। అస్వతన్త్రాస్సపత్నీనాం ప్రియమేవాచరం స్తదా' అనిమూలము. దీనికి 'అట్లు సవతులు మొగ మాఘ్రాణింపఁగా, వా స్త్రీలు పరతంత్రతవమును బట్టి యందులకుఁ గోపముకొనవలసినవారయ్యు, రావణునియందు మనస్సు మిక్కిలిదగిలినవారుగావున మోహాంధలై తమసవతులును రావణునకుఁ బ్రియురాండ్రుగావున వారికిఁ బ్రియముసేయుట రావణునకుఁ బ్రియమగునని తలంచి మోహపరవశలై యాసవతులమొగములను దాము ఆఘ్రాణించి వారలకుఁ బ్రియమునే గావించినవారైరి' అని మహేశ్వరతీర్థులు.

నుండియుఁగా ఒండొంటికి పెనఁగొని, మాలికలవలె నేర్పడి ఒండొంటిపూవులఁ గొంపములు గూడికొని, ఒండొంటిమోఁదలమీఁద వల్లికొని, ఒండొంటి చిగుళ్లు ఒకటొకటిపై నెరసి, యిట్లు గాలిచే నల్లలార్పఁబడి గజిబిజిగొన్న తీఁగలగుంపులఁబోలెఁ గ్రాలుచుండిరి. అప్పుడు ఆ స్త్రీలసొమ్ములును అవయవములును వస్త్రములును పుష్పమాలికలును వానివాని యుచితస్థానముల నుంపఁబడినవయ్యు, వారు మాలాకారముగా నొకరినొకరు పెనఁచికొని పరుండియుండుటచే 'నివి దీనివి, అవి దానివి' అని వేఱువేఱు స్పష్టముగా విమర్శించి తెలిసికొనుట కలవిగాకుండెను. రావణుఁడు మేలుకొనియుండఁగా నా స్త్రీలనుజూడఁ దరముగాదు గాన యచ్చటి బంగారు స్తంభములం దుంపఁబడిన దీపములు, అతఁడు హాయిగా నిదురించుచుండఁగా, నిశ్చలములై, నానావిధ కాంతుల నొప్పుచుండు నా కాంతలను తెప్పపాటు వేయక చూచుచున్నట్లుండెను.

రాజర్షుల స్త్రీలును, పితృదేవతల సుదతులును, దైత్యుల వనితలును, గంధర్వ సుందరులును, రాక్షసులకన్యలును అందఱును ఆ రావణుని తామే కామించి వచ్చియుండిరి; కాని రావణుండు తానై కామించి పట్టి తెచ్చినవారుగారు. కొందఱు పట్టి తేఁబడినవారును గలరు. అయితే వతఁ డా స్త్రీలబంధువులతో యుద్ధము గలుగవలయు ననెడి యాశచే నాచెలువల నందఱను బట్టి తెచ్చినాఁడే కాని వారిని వలచి కాదు. యౌవనసంపున్మదమున నివ్వటిల్లు కొందఱు పువ్వుబోండ్లు, మన్మథుని బారింబడి తమకుఁ దామే రావణుం జేపట్టియుండిరి. అచ్చట నుత్తమకాంతారత్నమగు జనకరాజసుత సీత యొకతె దక్క, మఱియెవ్వతెగాని రావణుని తానై వలచి వచ్చినదే యగును గాని రావణునిచే బలాత్కారముగఁ దేఁబడినది గానరాదు. ఎవ్వతెగాని రావణుని సౌందర్యాదిగుణములకు మోహించి వచ్చినదిగాని వానివీర్యమును బట్టి వచ్చినది గలుగదు. ఎవ్వతెగాని రావణునే వలచినదిగాని మఱియొక్కని వలచినది చూపట్టదు. రావణుని చేపట్టుటకు మున్ను మఱియొక్కని చెట్టపట్టినదియు నచ్చట నెవ్వతెయుఁ గలుగదు. రావణుని భార్యలలో మంచికులంబునఁ బుట్టనిదిగాని, రూపము కొఱవడినదిగాని, నేర్పుకత్తె కానిదిగాని, ఉపచారములు మాలినదిగాని, సత్తువలేనిదిగాని, కామింపఁ దగనిదిగాని, యెవ్వతెయుఁ గలుగదు.* అంతఁ బగవారికింగూడ మేలు గోరువట్టి మంచిబుద్ధిమంతుఁడగు నా కపీశ్వరునకు హనుమంతునకు 'రాక్షసరాజయిన రావణుని భార్యలగు వీరెల్లు తమభర్తంగూడి సకలభోగముల ననుభవించుచున్నారో

---

* ఇందులకు 'బభూవబుద్ధిస్తు హరీశ్వరస్య యదీదృశీ రాఘవధర్మపత్నీ । ఇమా యథా రాక్షసరాజభార్యా స్సుజాతమస్యేతి హి సాధుబుద్ధేః ॥ పునశ్చసోఽచింతయదార్తరూపో ధ్రువం విశిష్టాగుణతో హిసీతా । అథాయమస్యాం కృతవాన్మహాత్మా లఙ్కేశ్వరః కష్టమనార్యకర్మ' అని మూలము. విశేషార్థములు.

(1) (రాఘవధర్మపత్నీ) రాముని ధర్మపత్నియగు సీత, (ఇమా రాక్షసరాజభార్యా యథా) ఈ స్త్రీలు రావణునకు ఎట్లు భార్యలో, (ఈదృశీయది) అట్లే తాను అగునేని-అనఁగా స్వయంవరమునకు

అట్లే సీతయు రామునితోఁగూడి భోగము లనుభవించునట్లు రావణుఁ డాబిడను రా మునకు మరల నప్పగించునేని యితనికి పుట్టువు మంచిదిగా నగును' అనుతలంపు గలి గెను. మరల నతండు 'ఆ! సీత పాతివ్రత్యాదిగుణములందు నిక్కముగా మిక్కిలి యు నధికురాలు. గొప్పకులమునఁ బుట్టినవాఁడయ్యును, లంకేశ్వరుఁడు రావణుఁడు

పూర్వమే సీత రావణునకు ఈ స్త్రీలవలె ధర్మపత్ని యగునేని, (అస్య సుఖావహమ్) సుఖప్రదమే యగుది యగును. అని (సాధుబుద్ధేః హరీశ్వరస్య) మంచిబుద్ధిగల హనుమంతునకు, (బుద్ధిర్బభూవ) ఇట్టి చెడుబుద్ధి కలిగెను. హనుమంతుఁడు మంచిబుద్ధిగలవాఁడయ్యును కపిత్వమువలనట్టి 'రావణునకు సీత ఈ స్త్రీలవలెనే భార్య గాకుండునేని వానిభాగ్యముపండినదే' యని యొకచెడుబుద్ధి కలిగినది. ఇట్లు ప్రమాదమున నిట్టిబుద్ధి కలిగినందులకు పశ్చాత్తాపము నొందినవాఁడై (పునశ్చ సోఽచింతయత్...) పాతివ్రత్యాది గుణములందు మిక్కిలి యెక్కుడగు సీతవిషయమున నిట్లు తలంపవచ్చునా యని చింతించినవాఁడయ్యెనని భావము.

(2) (యథా ఇమా రాక్షసరాజభార్యాః) ఈరాక్షసరాజభార్యలెట్లో సీతయు, (ఈదృశీ) అట్టిదయగునేని- ఈరాక్షసపత్నులవలెనే సీతయు భర్తతోఁ గూడియుండునేని, అనఁగా రావణుఁడు నపహరింపకుండునేని, (అస్య సుఖావహం) వీఁడు మంచిచేసినవాఁడేయగును. అని సాధుబుద్ధియగు హనుమంతుఁడు చెప్పి తాని మరల నిరతిశయసౌందర్యాదులుగల సీతకు రాక్షసస్త్రీలతో సామ్యమును దలపోసితినే! యిట్లు హీనముగా బోల్చుటయుఁ దగునా! యని పశ్చాత్తప్తుఁడై (మహాసీతాగుణతో విశేషా) సీత సౌందర్యాదిగుణములందు మిక్కిలి యుత్కృష్టురాలు. ఇట్టి హీనముగాఁ బోల్చినందులకు ఆర్తరూపుఁడై చింతించెను. (అథ) పిదప (అస్యాః అనార్యం కర్మ కృతవాన్ లంకేశ్వరః) రావణుఁడు ఈమెవిషయమై ధర్షించునట్టి యనార్యకర్మము చేసినవాఁడు కాన, (కష్టం) లంకైశ్వర్యమంతయు భ్రష్టము కాఁగలదు. అనియు చింతించెననియర్థము.

(3) టీ:—(ఈదృశీ) ఇట్టి గుణవంతురాలయిన, (రాఘవధర్మపత్నీ) సీత, (యథా) ఎట్లో, (తథా) అట్లే, (ఇమా రాక్షసరాజభార్యాః) ఈరావణుభార్యలు (సుదుష్యాః) అగుదురేని- అనఁగా ఇట్టిసీతను రావణుఁడపహరించినట్లు, ఈరావణభార్యలందఱిని సుగ్రీవుఁడపహరించునేని, (హరీశ్వరస్య) వానరాధిపతియగు సుగ్రీవునకు, (సుఖావహం) మంచిది; అని (సాధుబుద్ధేః) మంచిమంత్రిత్వబుద్ధిగల, (అస్య) ఈహనుమంతునకు, (బుద్ధిర్బభూవ) బుద్ధి కలిగెను. సీత రావణునిచే నపహరింపఁబడినట్లు, రావణుభార్యలు సుగ్రీవునిచే నపహరింపఁబడుదురేని సుగ్రీవునకు మంచిది యని అతనిమంత్రి గాన సుగ్రీవునిం గూర్చి యిట్లు తలఁచెనని భావము.

(4) టీ:—[ఇమా రాక్షసరాజభార్యాః యథా (రావణేనాపహృతాః)] ఈరావణునిభార్యలెట్లో, ఎట్లు రావణునిచే నపహరింపఁబడిరో (రాఘవధర్మపత్నీ ఈదృశీ స్యాత్ యది) సీతయు నట్టిదె యగునేని- సీతయు నట్లే రావణునిచే నపహృతయయ్యెనేని, (అస్య) ఈరావణునకు, (సుఖావహం) మంచిదా- మంచిది కాదనుట. రావణుఁడు ఈ స్త్రీల నపహరించినట్లే సీతనుగూడ నపహరించెనేని, వానికెంతమాత్రము శుభముగాదు అని బుద్ధిశాలియగు హనుమంతుఁడు తలంచెను.

టీ:— [ఇమా రాక్షసరాజభార్యాః యథా (మయా దృష్టాః)] రావణుభార్యలు కనఁబడినట్లు [రాఘవధర్మపత్నీ ఈదృశీ (మయా దృష్టా) యది] రామునిభార్యయగు సీతయుఁ గనఁబడునేని, [తదా అస్య (మమ) సుఖావహం] అప్పుడు నాయత్నము సఫలమగునని హనుమంతుఁడు తలఁచెను. సీతారాముల

ఇట్టి యాబిడవిషయమై అపహరించి పట్టియుపవాదము నామెకుఁ గలగించనయివ్రా జ్యమగు కార్యమును గావించినాఁడుగా. అయ్యో! ఏమికష్టము వచ్చినది' అని చిం తించినవాఁడయ్యె. ఇది తొమ్మిదవసర్గము.

హనుమంతుఁడు రావణునియంతఃపురమున నానావిధముల నిదురించుచున్న స్త్రీలం జూచుట, మండోదరినిం జూచి సీతయని భ్రమించుట.

హనుమంతుఁ డచ్చట నలుగడలం జూచుచు మేలయిన రావణుని మంచము నుం గాంచినవాఁడయ్యె. అది దేవేంద్రుని శయ్య (శయనగృహమును) వలె విల సిల్లుచు పటికపురాలతో రచింపఁబడి, యితరమణులచేతను నలంకృతమై యుండెను.

భార్యలను జూచినట్లు సీతనుం జూతునేని సీతం జూచి వచ్చినవానికి తనతో డిసమానశుభము గలుగునని సుగ్రీవుఁడు చెప్పియున్న మాటలంబట్టి వాజన్మము చరితార్థమగునని హనుమంతుండు తలఁచెను.

టీక:— ఈరాక్షసభార్యలు నాకుఁ గనఁబడినట్లే సీతయుఁ గనఁబడునేని (అస్య) అంగదుఁడు మొదలైన యీవానరసమూహమునకు-అనఁగా సీత యగపడనందున సుగ్రీవునివలనను రామునివలనను భయమున ప్రాయోపవేశముచే ప్రాణములు విడువనున్న వానరసమూహమునకు, (సుజాతం) మరల ప్రాణములు దక్కుటచే జన్మము సార్థకమగునని భావము

టీక:—[ఇమాః రాక్షసరాజభార్యాః యథా (జీవన్తి)] ఈరావణునిభార్య లెట్లు జీవించియున్నారో, [తథా రాఘవధర్మపత్నీ ఈదృశీ (జీవతి) యది] నీరివలెనే రూపసౌందర్యాదులుగల రాముని భార్య సీతయు జీవించియుండునేని, (అస్య) ఈరామునకు, (సుజాతం) మంచిది. రాముఁడు 'సీత జీవించియుండునో యుండదో అది జీవింపనేని, నేను జీవింపలేను' అని నాతోఁ జెప్పినాఁడు కనుక ఈస్త్రీలు జీవించియుండునట్లు సీతయు జీవించియుండునేని, యప్పుడు రాముని కది తెలిసి ప్రాణహాని లేక సంతోషమేకలుగును' అని హనుమంతుఁడు తలఁచె నని భావము.

టీక:—(హేరాక్షసరాజ) ఓరావణా, (ఇమాః) ఈస్త్రీలు, (యథాభార్యాః) ఎట్లుభార్యలో, (ఏవం) అట్లు, (రాఘవధర్మపత్నీ ఈదృశీయది) ఇటువంటిదగు రామునిభార్యయు అగునేని, (అస్యతివ) ఈనీకు- సమస్తసంపత్పుత్రపౌత్రాదిసహితుఁడవైన నీకు, (సుజాతం కిం) మంచిదగునా - మంచిది కాదు. రావణా! నీవీస్త్రీలను భార్యలనుగాఁ జేసికొన్నట్లు పరమపతివ్రతామణియు మహాపరాక్రమశాలియగు రామునిధర్మపత్నియు నగు సీతనుగూడ భార్యగాఁ జేసికొందువేని, నీకు శుభము కలుగదు. పుత్రపౌత్రాదిసహితముగా రామునిచే చంపు చత్తువు; అం రావణునుద్దేశించి హిత ముపదేశింపవలయునని హనుమంతునకు బుద్ధిగలిగెను.

టీక:—(ఇమాః రాక్షసరాజభార్యాః) ఈరావణుని స్త్రీలు, (యథా) ఎట్లో - ఎట్టిరూపముగల వారో,(రాఘవపత్నీ ఈదృశీయది)ఇట 'యది' అనుటకు 'కిం' అనియర్థము. రామునిధర్మపత్నియు ఇటువంటిదా? ఆమె వీరివంటిరూపముగలదిగాదు; త్రిలోకసుందరియనుట. కావుననే యిచ్చట అబిడలేదని తేటము. (ఇతి)ఇట్లని, హనుమంతునకు (సుజాతం) నిశ్చితముగా, బుద్ధికలిగెను. సీత యీరావణుని స్త్రీలవలె నిటువంటిసౌందర్యముగలదిగాదు. ఆబిడ త్రిలోకసుందరి. కావుననే యామె యిచ్చట నగపడదయ్యె. అని నిశ్చయముగా హనుమంతుని మనస్సునకుఁ దోఁచెనని భావము.

మఱియు నాశయ్యనుండి దిగినప్పుడు విశ్రమించుటకై మిక్కిలి విలువగల మేలైనయాసనములు చుట్టువేయఁబడియుండెను. అవి కోరలందు దంతమయములుగాను నవ్వాలఁ గొంతవఱకు బంగారుమయములుగాను నుండుటచే నయ్యైభాగములు నానావర్ణములు గులుకుచుండెను. అవి తక్కినయంతటను వైడూర్యమణిరచితములై యుండినవి. వానిపయిని మిక్కిలి మేలయినపఱుపులు పఱవఁబడియుండెను. అందొక్కచో శిరోభాగమున మేలయిన ముత్తెపుసరులచే నలంకృతమై తెల్లనై చంద్రునివలె విలసిల్లుచున్న శ్వేతచ్ఛత్రమును హనుమంతుఁడు జూచెను. అట్లతఁడు గాంచినయా మేటిమంచము బంగారముతోఁ జేయఁబడి సూర్యునివలె ధగధగ మెఱయుచుండెను. వానిచుట్టును అశోకపుఁ బూదండలు గట్టంబడియుండెను. దానికి నలుప్రక్కలను ఆఁడురూపములు గలకీలుబొమ్మలు వింజామరలు వీచుచుండెను. పలువిధములయిన సుగంధములు గమగమ బుగులుకొనుచుండెను. మేలయిన ధూపములు వేయంబడియు నుండెను ఆయాసనముపయిని మేలయిన పఱపులు పఱవఁబడియుండెను. పొట్టేలితోలును దానిపయిఁ గప్పఁబడియుండెను. దానికి నలుగడల మేలయిన పూదండల నలంకరింపఁబడియుండెను. ఆమహాకపి, ఆమంచముపయిని, రాక్షసకన్యలకు మిక్కిలియు బ్రియుండై రాక్షసులకెల్ల సుఖముగూర్చు రావణుండు, రాత్రి నానావిధక్రీడలుసల్పి నానావిధమద్యములంద్రావి యుపరతుండై నిదురించుచుండఁగాఁ గాంచెను. ఆరావణుఁడు మేఘముంబోలె నల్లనై కాఱుకొనుచు, తళతళ మెఱయుచున్న మేలికుండలములను దాల్చి, మెఱసికన్నులును నిడుదలయిన బుజములును గలిగి వెలుఁగుచుండెను. బంగారుసరిగవలువ నడుమఁగట్టుకొని, గమగమవలచు నెఱ్ఱని చందనమును మేన నలందుకొని, యతండు, ఆకాశమున మెఱుపులసమూహముతోఁ గూడియు సంజకెంజాయచే నెఱ్ఱఁబాఱియున్న మేఘమువలెఁ జూపట్టుచుండెను. మఱియు నతఁడు దివ్యములైన యాభరణముల నెక్కింటిఁ దాల్చి మంచిరూపముగలిగి కామరూపియునై, *వృక్షములతోను వనములతోను పొదరులతోను గూడినదై సముద్రమును మథించినపిదప నిదురించుచున్నట్లు నిశ్చలమైయున్న మందరపర్వతమువలె దగింబులను గలఁచి నలచి, నిదురించుచుండెను. ప్రకాశించుచున్న యుచ్ఛ్వాసపవనంబునుండి, నిమురించుచున్న సర్పమువలె నిట్టూర్పులు పుచ్చుచున్న వీరుండగు రాక్షసేశ్వరుని రావణుని నవ్వానరతిలకుండు హనుమంతుఁడు శంకించిపోయి యంత 'ఓహో! ఇంతదగ్గఱకు రావచ్చునా? ఏమి నా తెలివి! తెలిసికొన్న కార్యము తప్పునే?' అని మనమ్మున మిక్కిలియు కలఁతపడి యతిశీఘ్రముగా మిక్కిలియు భయపడినవాఁడుంబోలెఁ గొంతనివ్వలికిఁ దొలంగెను. అట్లు తొలఁగి యంత నమ్మహాకపి సోపానమును జేరి, దానిమీఁదుగాఁ బోయి దానినడుమనున్న యొకవేదిక నెక్కి నిదురించుచున్న రాక్షసింహుని రావణుని

---

* రావణునకు మందరముతోడి యుపమయందు మందరవృక్షములకు సరిని బాహువులకును మందరగుల్మములకు సరిని పాదములకును పోలిక యూహింపఁదగినది.

జూచెను. తనగాలి మూర్కొనినంతనే యితరగజంబులను వెఱపించునట్టి గంధగజ
ము చొచ్చియున్న సెలయేఱు ఇతరగజములు రాకుండుటచే వివిక్తముగా నుండు
నట్లు, రాక్షసేంద్రుఁడు రావణుండు నిదురించుచుండఁగా, ఆ మేటిశయనము, భయ
మున మఱియెవ్వరును నచ్చటికి రాకుండుటవలన వివిక్తముగా నుండినది. మఱియు
మహాత్ముండగు రావణుండు పానుపుపైఁ జాఁచియున్న బాహువుల రెంటిని హనుమం
తుఁడు గాంచినవాఁడయ్యె. ఆ రెండును బంగారుబాహుపురులు దొడగంబడి యింద్ర
ధ్వజములంబోలెఁ గ్రాలుచుండెను. మున్నింద్రునితోఁ బోరాడునపుడు నతనియైరావ
తము కొమ్ములకొనలఁ గ్రుమ్మఁగాఁ గలిగినగాయము లందు వెలయుచుండెను. బలుపు
లై నయతనిమూఁపుల నింద్రునివజ్రాయుధపుగీఱలు మీఱుచుండెను. మఱియు విష్ణు
దేవునిచక్రపువాటులును నందు నీటుగులుకుచుండెను. అవి కండబలుపుగలిగి, యెక్కు
వతక్కువలు లేక సమములై, మూఁపులు చక్కఁగా దీఱి, సంధిబంధములు దృఢము
గా నమరి, దేహమునకుఁ దగుకొలఁదులై, బలిష్ఠములుగా నుండెను. మఱియు నందు
శుభలక్షణములగు నఖములును అంగుష్ఠములును గలిగి కొమరారువ్రేళ్లతోను అఱ
చేతులతోను గూడియుండెను. మఱియు నవి యినుపగుదియలవలెఁ గనుపట్టుచు, గుం
డ్రనై, యేనుఁగుతుండంబులుంబోలె గండరించుచు శుభ్రంబగుశయ్యపయిని జాఁ
పంబడి, అయిదుతలలపాములుంబోలెఁ గ్రాలుచుండెను. ఇంతేకాక యవి కుందేటి
నెత్తురువలె నెఱ్ఱనై, కడుఁ జల్లనై, కమ్మవాసనలు గుబులుకొనుచున్న మేలయిన
చందనముచే చక్కఁగా నలందఁబడియుండెను; ఆభరణములచే చక్కఁగా నలంకృత
ములయ్యు నుండెను. ఉత్తమస్త్రీలచే నవి పిసుకంబడినవి; ఉత్తమంబులగు వాసనలు
గలవి. అవి యక్షులను పన్నగులను గంధర్వులను దేవతలను దానవులను యుద్ధంబు
న రోదనము సేయించునవై యుండెను. ఇట్లు మందరపర్వతంబులోన నిదురించుచున్న
కుపితములగు మహాసర్పములవలె శయ్యపయిని జాఁగియున్న యాబాహువుల రెంటిని
హనుమంతుఁడు గాంచినవాఁడయ్యె. పెనుకొండవలె గండుమీఱుచున్న రాక్షసేశ్వ
రుఁడా రావణుఁడు బలుపు నిండారినవై నిడుదలై యున్న యాభుజంబులం గూడి రెండు
శిఖరములంగూడిన మందరపర్వతమువలెఁ బ్రకాశించెను. అచ్చటఁ బరుండి రాక్షస
సింహుఁడు రావణుఁడు నిదురించుచుండఁగా * నతని పెనువాఁతనుండి నిట్టూర్పులు
రసావళి మొదలైనమధువులు త్రావుటంజేసి వానిలో మెదుపంబడిన మామిడిపి
న్నపూవులతావులును, మేలయిన పొగడపూలవాసనలును, భుజింపఁబడిన మృష్టా
న్నముల గంధములును, మద్యములవాసనలును గలిగినవై, ఆగృహమునంతయుఁ
బూరించునట్లు చూపట్టుచు బయలువెడలినవి, ముత్తెములును మణులును బొదుగం

---

* మహాపు రావణునకు రెండుభుజములును ఇచట ఒకనోరును చెప్పఁబడినవి. రావణునకుఁ
చేతు లిరువదియు తలలు పదియు నుండినను కామరూపిగాన స్త్రీలసమ్మోహనమునకై ఒకతలను రెండు
చేతులను దాల్చినాఁడని తెలియునది.

పడియుండుటంజేసి పలువన్నెలు గులుకుచు నిదురవలనఁ గొంతయొఱఁగ దప్పియున్న
బంగారుకిరీటము, అతనికి కాంతి గొలుపుచుండెను. కుండలముల మెఱుంగులచే నత
నిముఖము మిక్కిలియు మెఱయుచుండెను. బలుపై ముందటికి నిక్కి విశాలమై
యున్న యతనివక్షము ఎఱ్ఱనిచందన మలందంబడి, తళతళమెఱయుచున్న హారము
గలిగి వెలుఁగుచుండెను. తెల్లనిపట్టువస్త్రమును నతఁడు నడుమఁ గట్టుకొనియుం
డెను. నెత్తురువలె నెఱ్ఱనికన్నులు చెన్నార నతండు చాలవిలువ గలిగినమేలిపచ్చవ
స్త్రము నుత్తరీయముగా పైచికొనియుండెను. మఱియు నతఁడు, మినుపరాశివలె నల్ల
నై సర్పమువలె నిట్టూర్పులు పుచ్చుచుండెను. ఇట్లు తెల్లనిపఱుపునం బరుండి,గంగ
వెనుసీటినడుమఁ బరుండి నిదురించు నేనుంగువలెఁ జూపట్టుచు, నలుప్రక్కలను నాలు
గు బంగారుస్తంభములందలి దీపములవెలుతురు జేజరిల్లఁగా, దానం జేసి సర్వావ
యవములును చక్కఁగా చూపునకు తేటపడ, ఆభరణములం దాల్చియుండు
టచే మెఱపుగుంపులతోఁ గూడిన మేఘమువలె బొలుపారుచు, నున్న యారావణునిని,
మిక్కిలియు మహాత్ముఁడగుటం జేసి భార్యలమనంబులకు నెంతయుఁ గూర్చునట్టియా
రాక్షసాధీశ్వరుని పాదములకడ నుండు నతనిపత్నులను హనుమంతుఁడు గాంచెను.
ఆరాక్షసేశ్వరునిగృహమున చంద్రునివలెం దేజరిల్లుచున్న ముద్దుమొగంబులు గలిగి.
సుందరములయిన కుండలంబులు దంబుచూప, అంతకును కనుగందని క్రొంబూదం
డలును భూషణములును దాల్చియున్న యారావణునిభార్యలను నాకపియూథనా
థుఁడు గాంచినవాఁడయ్యె. అతం డచ్చట, నృత్తములందును వాద్యములందును
నాఱితేఱి, రాక్షసేంద్రుని బిగికౌఁగిలింతలును తొడలపయిని గూర్చుంటఁ గలిగియు
మేలయినయాభరణంబులం దొడిగి, పరుండియుండు స్త్రీలం జూచెను. ఆకాంతలు
చేతులు దలగడలుగాఁ జేసికొని పరుండి యుండుటవలన వజ్రములు వైడూర్యము
లును పొదిగియున్న బంగారుకుండలములును బాహుపురులును చెవులచివరల నంటి
యుండుటం గాంచెను. చంద్రునివలె సుందరములైన యాసుందరీమణుల ముద్దుమొ
గములను మేలయిన వారికుండలములనుం గూడి, ఆవిమానము, నక్షత్రములం
గూడిన యాకాశమువలెఁ బ్రకాశించుచుండినది. సన్నని నెన్నడుములు గలయారా
క్షసాధిపకాంతలు మిక్కిలియు మద్యము ద్రావి, యలసి, యయ్యైప్రదేశములం బడి
నిదురించిరి. మఱియొకయుత్తమకాంత నృత్తమునందు నేర్పుగలది గావున వాసనా
బలమున నిద్రయందును అంగహార మనెడి మృదువగునంగవిక్షేపములతో చెలువైన
యవయవముల నెల్ల నిడుకొని నిదురించుచుండినది. వీణను గౌఁగిలించుకొని నిదురిం
చుచున్న యొకచిన్నారి, నదియందుఁ దేలుచు దైవికముగా నొక తెప్ప నూఁది దుంప
యుఁ దూఁడును ఆకును గూడియున్న తామరతీఁగయుంబోలె ప్రకాశించుచుండినది.
నల్లనికన్నుఁగవగల యొకవన్నెలాఁడి చంకయందలి గుమ్మెటతోనే నిదురించుచు,శిశువని
బిడ్డనుగల యొకచెలువ యాకూనయందలి మక్కువచే దానిం జంక నుంచికొనియు

న్నట్లు, ప్రకాశించుచుండినది. సుందరములైన సమస్తావయవములును, సొగసుగులుకు చన్నుంగవయుం గలయొక చెలువ బహుకాలమునకుం బాసియున్న తనచెలువుని మరలంబడసి తమిమీఱ బిగియం గౌఁగిలించుకొనునట్లు, తప్పెటను గట్టిగాఁ బట్టుకొని పరుండియుండెను. తామరరేకులంబోలు కన్నులుగల యొక్కయన్ను, ఏకాంతమున తనగారాబు ప్రియుని కాంతు దీఱఁ గౌఁగిలించుకొన్న కాముకురాలివలె, పిల్లంగ్రోవిని గౌఁగిలించుకొని నిదురించినది. నృత్తవిద్యయందు నియతమై యందు నేర్పుగల మఱియొక్కవనిత ఏడుతంత్రులవీణియను బట్టుకొని నిదురించుచు ప్రియునిం గవుంగలించుకొని నిదురపోవుచున్న యొక కామినివలెఁ జూపట్టుచుండినది. మదముతోఁగూడిన చూడ్కులుగల యొక పడఁతి బంగారమువలె రంగారుచు, మృదువులై బలువులై మనంబున కింపారుతనయవయవములచే మద్దెలను గట్టిగాఁబట్టి గౌఁగిలించుకొని నిదుర వోయినది. నకనకలాడు నెన్నడుమును, ఏకందును లేనిచక్కఁదనమును గలయొక మగువ మద్యమదముగలిగి, వాదనముచే నలసి, ఉడుకను, బాహువుప్రక్కఁ జంకనుంచుకొని నిదురించినది. * మఱియొక పడఁతి, ఒకచేత నొకడిండిమమును బట్టుకొని రెండవచేత మఱియొక డిండిమమును గౌఁగిలించుకొని పరుండి వయసుకాఁడగు ప్రియునిని బిడ్డనుం గౌఁగిలించుకొని యుండునదియుంబోలె వెలయుచుండినది. తామరరేకులవంటి కన్నులుగల యొక స్త్రీ, ఆడంబర మనువాద్యమును రెండుచేతుల గట్టిగా నదిమిపట్టి కౌఁగిలించుకొని మద్యమదమున మైమఱచి నిదురించినది. మఱియొక కాంత, రావణునికరకం దాల్చునది, నీరు నిండియున్న యాకలశమును తనపై బోరగిలం ద్రోసికొన్నదై కుంకుమాదిరసములు గలసియున్న యానీటం గొంతెఁ దోఁగినదై నిదురించుచు, వసంతఋతువునందు, వాడకుండుటకై తడుపంబడి వింతవన్నెలుగల పువ్వులతోఁగూడిన పుష్పమాలికయుం బోలెఁ జూపట్టుచుండెను. ఒకానొక యబల, బంగారు గిండులంబోని గుబ్బపాలిండ్లఁ జేతులం బట్టుకొని,

---

* ఇందులకు 'డిణ్డిమం పరిగృహ్యాన్యా తథైవాసక్తడిణ్డిమా। ప్రసుప్తా తరుణం వత్స ముపగూహ్యేవ భామినీ' అనిమూలము. దీనికి అర్థాంతరము లెట్లన:—(తథైవాసక్తడిండిమా అన్యా) పూర్వకాంత యెట్లో యట్లే డిండిమము దానితో కట్టుకొన్న మఱియొక కాంత, (డిణ్డిమం పరిగృహ్యా) ఆడిండిమమును గౌఁగిలించుకొని, (తరుణం వత్స ముపగూహ్యేవ) వయసుగలబిడ్డను గౌఁగిలించుకొన్నట్టువలె, (ప్రసుప్తా) నిదురించినది. లేక—(డిణ్డిమం పరిగృహ్యా) వాయించుటకు డిండిమమును చేకొని, (తథైవ) అట్లే-అట్లు వాయించుచుండునప్పుడే, (ఆసక్తడిణ్డిమా అన్యా) డిండిమమును బట్టుకొన్నదైన మఱియొకతె, (తరుణంవత్సముపగూహ్యేవ) తరుణుఁడైనబిడ్డని గౌఁగిలించుకొన్నట్టువలె, (ప్రసుప్తా) నిదురించినది. లేక—(డిణ్డిమం పరిగృహ్యా) డిండిమమును గౌఁగిలించుకొని, (తథైవ ఆసక్తడిణ్డిమా) పిఱుఁదిప్రక్క మఱియొకడిండిమముతో సంబంధించినదై (తరుణం) రమణుని-ముందఱిప్రక్క పురుషునిని, (వత్సం) వెనుకప్రక్క బిడ్డనిని, (ఉపగూహ్యేవభామినీ) గౌఁగిలించుకొన్నయొక స్త్రీవలె, (ప్రసుప్తా) నిదురించినది. అనియు నర్థాంతరము గ్రాహ్యము.

కటికినిదురకు నాఁగలేక, పరుండి నిదురించుచుండెను. తామరలవంటి కన్నుఁగవయు పున్నమచందురునింబోలు ముద్దుమొగంబును గల మఱియొక మగువ, మదంబున మైమఱచి, యందములగు పిఱుందులు గలమఱియొక సుందరిని గవుఁగలించుకొని, నిదురించుచుండినది. మఱికొందఱు ఉత్తమకాంతలు, కామినులు తాము కామించిన ప్రియులంబోలె, నానావిధములయిన వాద్యములం గౌఁగిలించుకొని, వానిచేతఁ దమగుబ్బచన్నులం గదుముచు, నిదురించిరి. ఆకాంతలలోపల, ఏకాంతమున వైనంబసిన యొక మేలిశయనమునఁ బరుండి, సౌందర్యంబు సొంపు పెంపారుచున్న వేఱొక పువ్వుఁబోఁడిని (మండోదరిని), ఆకపి గాంచినవాఁడయ్యెఁ. ఆచెలువ ముత్తెములును మణులును బొదిఁగియుండు భూషణముల మిగుల నలంకరించుకొని యుండెను. ఆచెలువ దనమేనికాంతి పెంపుచే నాయుత్తమగృహము నంతయు నలంకరించుచున్నట్లు చూపట్టుచుండెను. మఱియు నాపడఁతి పసుపువన్నెగలిగి బంగారురంగునఁ దులకించుచుండెను. ఆబిడ రావణునికి మిక్కిలియు గారాబైనది; ఆయంతఃపురమున కంతయు నేలికసానియు నైనది. ఇట్లు సుందరమైన యాకారము గలిగి యచట శయనించియున్న యాసుందరిని మండోదరిని హనుమంతుఁడు గాంచినవాఁడయ్యెఁ. మహాబాహుండగు వాయుకుమారుఁడా హనుమంతుఁడు సమస్తాభరణభూషితయై వెలయుచున్న యామండోదరిఁ జూచి, యాబిడ యపూర్వసౌందర్యంపుసొంపును, జవ్వనంపు పెంపునుం గన్నమాత్రనే, చక్కఁగా విచారింపక, 'ఈసుదతియే సీత' యని యూహచేసెను. వానరయూథనాథుఁడా హనుమంతుఁడు పయిని సంతోషంబు మిక్కిలియుం బెరుఁగ మనంబున నెంతయు నానందించెను. అతఁడు సంతోషముపట్టలేక, చప్పట్లు చఱచెను; తోఁకను ముద్దుపెట్టుకొనెను; చొక్కి సోలెను; ఆటలాడెను; పాటలు పాడెను; ఇటు నటు పరుగిడెను; అచటి స్తంభములపయి కెక్కెను; నేలకు దిగఁబడెను. ఇట్లు తనకోఁతిస్వభావమును దెలుపుచు నీకోఁతిచేష్టలన్నియును జేసినవాఁడయ్యెను. ఇది పదియవసర్గము.

హనుమంతుఁడు మండోదరిని సీత గాదని నిశ్చయించి పానభూమిని వెదకుట; మరల నంతఃపురమునకు వచ్చుట.
పానభూమివర్ణనము. అంతఃపురాన్వేషణము.

హనుమంతుఁ డంత మండోదరి సీత యని తలఁచినయాయనుచితంపుబుద్ధిని విడిచి యెప్పటియట్లు మనస్సు కుదురునొందినవాఁడయ్యెను. అమ్మహాకపి యంత సీతం గూర్చి మఱియొకవిధమున నాలోచించుచు 'ఆసతి, సీత, రాముని నెడఁబాసి యిట్లు హాయిగా నిదురింపదు; భోజనము సేయదు; అలంకరించుకొనదు; మద్యముఁ ద్రావదు' రామునికన్న మఱియొకనిని, దేవేంద్రునినయినను గయికొనదు. ఏలనఁగా రామునికి సాటి యగువాఁడు మనుష్యులందు లేదనుటనేల. దేవతలందుఁగూడ నెవ్వాఁడును

లేదు. కాన యిది సీతగాదు. 'వేఱెవ్వతియో యొక్కతి' అని నిశ్చయించి యచట నుండి పానభూమికిం బోయి చుట్టు గ్రుమ్మరెను. అచ్చటఁ గొందఱుయువతులు, రతిక్రీడ లాపి యలసి పరుండి యుండిరి. మఱికొందఱు పాటలుపాడి బడలి నిదురించు చుండిరి. కొందఱు నృత్తము సేసి యలసి కూర్చుండిరి. మఱికొందఱు మద్యము ద్రావి మైమఱచి సుప్తలయియుండిరి. మురజములను మద్దెలలను పీఁటలను తలగడలుగాఁ జేసికొని కొందఱు సుందరులు పరుండియుండిరి. మఱికొందఱు పడఁతులు మిక్కిలి మేలయిన పఱపులం బడి నిదురించుచుండిరి. సర్వాభరణముల నలంకరించుకొని, తనుచక్కందనంబులను తమరమణుండగు రావణుని సౌందర్యమును వర్ణించు చుండు స్వభావము గలిగి, గీతములకు నర్థమును యుక్తముగాఁ జెప్పువారై, దేశకాలముల నెఱింగి, యొప్పులు గులుకుపలుకు లాడునట్టి వన్నెలాండ్రు వేవురతో, బాహ్యాభ్యంతరములను బంధములను రమించి యలసి నిదురించుచున్న రావణుని, నా వానరయూథపశ్రేష్ఠుఁడు గాంచినవాఁ డయ్యెను. మహాభుజుం డగు రాక్షసేశ్వరుఁ డారావణుఁడు, ఆరమణీమణులనడుమ, పెద్దమందయందు మేటియావుల నడుమ నున్న యాఁబోతువలెఁ బ్రకాశించుచుండెను. రాక్షసేంద్రుఁ డారావణుఁడు ఆ చెలువలచే పరివృతుఁడై, మహారణ్యమున నాఁడుగజములచేఁ బరివేష్టితమైయున్న మహాగజము వలెఁ జూపట్టుచుండెను. ఆవానరసింహుఁడు, మహాత్ముఁడును రాక్షసపతియు నగు నారావణునిగృహమున సమస్తకామితపదార్థములతోడం గూడియున్న పానభూమిని జూచెను. అతఁ డచ్చట, పానభూమియందు, జింకలయు, ఎనుబోతులయు, పందులయు మాంసములు, వేఱువేఱ ముద్దలుముద్దలుగా నుంపఁబడియుండఁగాఁ జూచెను. ఆకపిసింహుఁడు, పెద్దవియగు బంగారుపళ్లెరములందు నెమిళ్లను, కోళ్లను, భేదింపక యుల్లి పచనము సేసిన మాంసములను, సగము దినఁగా మిగిలియున్నవానిని, జూచెను. హనుమంతుఁ డచ్చటఁ బెరుఁగును సౌవర్చలలవణమును జేర్చి సంస్కరించి పచనము సేయఁబడి యున్నపందిమాంసములను * వార్ధ్రాణసములను గొఱియల మాంసములను, (వార్ధ్రాణసములను పిట్టలమాంసములును) ఏదుబందినంజుళ్లను,

---

* 'కృష్ణగ్రీవో రక్తశిరాశ్శ్వేతపక్షో విహంగమః । సవై వార్ధ్రాణసః ప్రోక్తః' నల్లనికంఠమును, ఎఱ్ఱనితలయును, తెల్లనిఱెక్కలును గలపక్షి వార్ధ్రాణస మనఁబడును. అని విష్ణుధర్మమునఁ జెప్పఁబడినది. లేక 'త్రిపిబం త్వింద్రియక్షీణం శ్వేతం వృద్ధ మజాపతిం। వార్ధ్రాణసం తం ప్రాహుర్యాజ్ఞికాః శ్రాద్ధకర్మణి' 'నోటను జెవులను ముక్కునను మూఁడిటం ద్రాగునదియు, ఇంద్రియములు క్షీణించినదియు, తెల్లనిదియు, ముసలిదియు, నాఁడుమేఁకలకుఁ బెనిమిటియునగు గొఱియ వార్ధ్రాణసమని యజ్ఞవేత్తలు చెప్పుదురు.' అన్నట్లు ఒకవిధమైన గొఱియయు నగునని తెలియునది. 'త్రిపిబం త్వింద్రియక్షీణం యూపస్యాగ్రచరం తథా । రక్తవర్ణంచ రాజేంద్ర ఛాగం వార్ధ్రాణసం విదుః' మూఁడిటం ద్రాగునదై, యింద్రియములు క్షీణించి యూపము నంటచరించు ఎఱ్ఱనివన్నెగొఱియ వార్ధ్రాణస మనఁబడును. 'వార్ధ్రాణసః ఖడ్గమృగః' అని హలాయుధనిఘంటువుచొప్పున ఖడ్గమృగమని కొందఱందురు.

జింకలమాంసములను, నెమిళ్లమాంసములనును జూచెను. అలేదు పలువిధములుగా పక్వములు చేయఁబడియుండు,కక్కెరపిట్టలమాంసములనును, సగముదినఁగా మిగిలిన చకోరపక్షిమాంసములనును, ఎనుఁబోతులమాంసములనును, ఏకశల్యములను చేప లనును, చాలినంతవఱకు నెచ్చుతక్కువలు లేకుండునట్లు వండఁబడిన మేఁకమాంస ములనును, నాఁకందగిన తేనియు మొదలగువానిని, పలువిధములగు పానీయద్రవ్య ములను, పలుదెఱంగులగు భోజ్యపదార్థములనును జూచెను. * ఉప్పును పులుసును మిక్కిలి తెల్లయావాలునుగూర్చి యాఱురసములు మేళవించి చేయఁబడినషాడబము లను వివిధ భక్ష్యవిశేషములును, లీసివైవంబడిన మిక్కిలి వెలపొడుగుహారములును అందియలును బాహుపురులును, పానపాత్రములనుండి యవల వైవంబడిన పలువిధ ములగు ఫలములును, గలదై పువ్వులు చల్లంబడియున్నయాభూమి యచటికాంతి పొంపు మిక్కిలియు పెంపొరఁ జేయుచుండెను. ఆపానభూమియందు, అచ్చటచ్చట, మిక్కిలి గట్టిగా బిగింపఁబడినసంధులు మొదలగునవి గలశయనములును ఆసనము లును వైవంబడియుండెను. అవి సౌవర్ణరత్నమయములై మెఱుఁగులు గ్రక్కుచుం డుటచే, ఆపానభూమి నిప్పులేకయే మండునట్లు చూపట్టుచుండినది. హనుమంతుఁ డచ్చట,పలుదినును వస్తువులగుటచే పలుదెఱఁగులగు రసములుగులుకుచు, మేలయిన సంబారుద్రవ్యములు గూర్చి, మిక్కిలి నిపుణులగు వంటవాండ్రచే పక్వముసేయం బడి, సిద్ధములై పానభూమియందు వేఱువేఱ యుంపఁబడియున్న వివిధమాంసము లును, అమృతమును మథించునప్పుడు పుట్టిన వై తేటగానుండు పలువిధములైన మద్యములును, మఱియు చక్కెరతోఁ జేయఁబడిన మద్యములును, తేనెతోఁ జేయఁ బడినమద్యములును, పూఁదేనెతోఁ జేయఁబడిన మద్యములును, పండ్లరసములతోఁ జేయఁబడిన మద్యములును మొదలుగాఁ గలకృత్రిమమద్యములును, వాసనకై వేయు పలువిధములగు గందపుర్లిను జూచెను. ఇట్లు, అయ్యైమాంసములును మద్యములును గందపుర్లి వేఱువేఱ నెలసియుండఁగా, నానారూపముల రచింపఁ బడినపుష్పమాలికలును వెండితోను పటికములతోను చేయఁబడిన పలువెఱంగుల పాత్రములును వ్యాపించియుండఁగా, మఱియు బంగారముతోఁ జేయఁబడిన

* ఇందులఁ 'లక్ష్యాంఖపో[illegible]విధైర్నాగషాడబైః' అనియున్నది. ఇట 'రాగషాడబభక్ష్యైః' అనుదానికి వ్యాఖ్యానము చెప్పిన రాగమనఁగా తెల్లయావాలు. షాడబములనఁగా మద్రసంయోగముచేఁ జేయఁబడిన భక్ష్యవిశేషములని యర్థము. అయితే ప్రదీపమునందు 'సితామధ్వాది మధురారాగాస్తే స్వచ్ఛతాంగతాః। శేషాద్రాక్షాదిరసాగాఢాస్తే షాడబాః స్మృతాః॥ సితామధ్వాదిమధురో ద్రాక్షాదాడిమజో రసః। విరళశ్చేత్కృతో రాగః సాన్ద్రశ్చేత్ షాడబః స్మృతః' 'చక్కెర, తేనె, ద్రాక్ష, దానిమ్మ మొదలగువానితోఁ జేయఁబడి పలుచగాను తేటగాను నుండునది రాగమనఁబడును. దానికే గుజ్జునందు వడియఁగట్టగా మిగిలిన చిక్కనివస్తువు చేర్పఁబడినచో షాడబమనఁబడు' నని యున్నది.

యితరములగు గిండిపాత్రములును నలుగడల నందంద క్రమ్మియుండఁగా, అచ
టిభూమియంతయుఁ బ్రకాశించుచుండెను. ఆకపి యపు డచ్చట వెండికుంభ
ములందును, బంగారుకుంభములందును, మిక్కిలిగా నుంపఁబడియుండు మేలయిన
మద్యమును జూచెను. అతం డచ్చట బంగారుపాత్రలును, మణులతోఁ జేయఁబడినపా
త్రలును, వెండిపాత్రలును అన్నియు మద్యముతో నిండియుండఁగాఁ జూచెను. మఱి
యు నతఁ డొక్కచోట సగము త్రావఁగా మిగిలిన మద్యముగల పాత్రలను, మఱి
యొకచోట మద్యమంతయుఁ ద్రావఁబడి రిత్తగా నుండుపాత్రలను, ఇంకొకచోట
మద్యము కొంచెమైనను ద్రావంబడక యట్లె యుండుపాత్రములను జూచెను. ఆహ
నుమంతుఁడు ఒకచోట పలువిధములయిన భక్ష్యములను, ఒకచోట నిది వీరిది అది
వారిది యని వేఱువేఱ నుంపఁబడియున్న మద్యములను, ఒకచోట భుజింపఁగా మిగి
లిన యన్నములను, వేఱొకచోట విఱిగిపడి యున్న గిండిగలను, మఱియొకచోట
తాఱుమాఱయిన కుంభములను, ఒకచోట నట్లు గిండిగలు విఱిగియు కుంభములు
తాఱుమాఱయ్యు నుండుటచే నొలికి పూవుండలతోఁ గలిసియుండు జలములును,
ఫలములును మఱియు నానావిధములై సిద్ధములుగా నుండు స్త్రీలపాన్పులును,
ఒండొరులం గౌఁగిలించుకొని నిదురించుచున్న యుత్తమాంగనలను గొందఱను, మఱి
యొకతె నిదురించుచుండఁగా నిద్రావశమునఁ దెలియక దానివస్త్రమును లాగికట్టు
కొని నిదురించుచున్న స్త్రీలను గొందఱనుం జూచుచు సంచరించెను. ఆ స్త్రీలనిట్టూ
ర్పుగాడ్పు సోఁకఁగా వారి మేననున్న వివిధవస్త్రములును, పుష్పమాలికలును, మంద
మారుతముసోఁకునంబోలె మెల్లమెల్లగాఁ గదలుచుండెను. అచ్చట చల్లని చందనము
నను, మధురమయిన మద్యమునను, పలువిధములయిన పుష్పమాలికలను, గృహ
ములను వాసింపఁజేయుటకై యుంచు పలుదెఱఁగుల ధూపములను, నానారసాదుల
ను, స్నానార్హములగు చందనములను, కురులు వాసింపఁజేయుధూపములను, గల
పలువిధములగు సద్వాసనలను గొల్లగొని, గాలి పెక్కుచందముల వీచుచుం
డెను. దానంజేసి, రమణీయమయిని ఘ్రాణతర్పణమగు గంధము, ఆపుష్పకవిమాన
మంతయు వ్యాపించినదయ్యె. ఆరాత్రి నాలయమునందు, కొందఱు, [illegible]
గల స్త్రీలును, వేఱు కొందఱు తెల్లనిచాయగల చెలువలును, మఱికొందఱు నల్లని
రంగుగల యంగనలును, తక్కుకొందఱు, బంగారుపసిమిగలపడంతులును, బడలి నిదు
రించుచుండిరి వారు తమిమీఱ మన్మథక్రీడలు సలిపి యాలసి సోలసి నిద్రావశలై
యుండియును వారిరూపము రాత్రివేళ ముకుళించి యున్న తామరపూవులగలరూపులం
బోలె చెలువారుచుండెను. మిక్కిలియు తేజంబున రాజిల్లునాకపివరుఁడు, ఇట్లు,
కొంచెమైనను విడువక రావణుని యంతిపుర మంతయుఁ గలయఁ జూచెను;
కాని సీతనుమాత్రము గానఁడయ్యె. ఆమహాకపి యపు డా స్త్రీలను నట్లు చూచు
చుండి, యంతఁ బరస్త్రీలం జూచుటవలన ధర్మము లోపించునే యనుభయ

[illegible] చూచుచునున్న వగచె [illegible] తలంచుచు తనలో నిట్లు 'ఇట్లు నా భావి [illegible] విచ్చలవిడిగా పరుని కామినివారు స్త్రీలు పరుండియుండఁగా వారిని జూచితిని. ఇది నాకు మిక్కిలియు ధర్మలోపము గలిగించును. నేను ఒకప్పుడును పర స్త్రీలను జూడవలయునని వారివిషయమై చూపు నిగిడ్చినది లేదు గదా! అట్లయ్యు నేను ఇతరులు చేపట్టినయిల్లాండ్రను జూచినవాఁడ నయితినే! ఇది తగునా?' అని మొంతయుఁ జింతించెను. ఆహనుమంతునిమనస్సు మిక్కిలియు గొప్పది. అది యెప్పుడును ఏసెఱఁగును బొందక నియతముగా నొక్కరీతినే యుండునది. కాన యతనికి, నందు, కర్తవ్యమిది నిశ్చయింపఁజేయునట్టి మఱియొక యాలోచనము తోఁచిన దయ్యె. 'ఇప్పటికి మగవారు మఱియెవ్వరును రాలేరను నమ్మికచే విచ్చలవిడిగా లజ్జ విడిచి పరుండి నిదురించుచున్న రావణభార్యల నందఱను లెస్సగాఁ జూచితిని. అయి నను నామనసున కింతమాత్రము వారలయెడల మన్మథవికారము గలుగలేదు గదా. కావున నా కేదోషమును లేదు. శుభముసేయుటకుఁగాని, అశుభము సేయుటకుఁగాని, యింద్రియములు ప్రవర్తించుటకు మనసే కారణము. ఏయింద్రియము చలించుటకును మూలము మనసే. నామనసో, అట్లు చలింపక మిక్కిలి స్థిరముగానే యున్నది. నాకు ఈ స్త్రీలనువిడిచి మఱియొకచోట సీతను వెదకి కనుఁగొనుట శక్యముగాదు. ఏలనఁగా ఎప్పుడుగాని వెదకవలసిన వచ్చినపుడు, స్త్రీలయందే స్త్రీలగపడుదురుగాని, పురుషులయం దగపడరుగదా. ఏజంతువు ఏజాతియందు చేరినదో, ఆజాతియందే యాజంతువును వెదకవలయును. అట్లుగావున, ఒక స్త్రీ యగపడకపోయినయెడల, దానిజాతివారగు స్త్రీలయందే వెదకవలయును గాని లేళ్లయందు వెదకం దరముగాదు. కాఁబట్టి నేను పరిశుద్ధమగుహృదయమున రావణునియంతఃపురమం తయు నిట్లు వెదకినాఁడను. సీత యేమో కానరాదయ్యె.' నని చింతించెను. వీర్యశాలియగు హనుమంతుఁడు దేవకన్యలను గంధర్వకన్యలను నాగకన్యలను జూచెనుగాని, సీతనుమాత్రము గానఁడయ్యె. అప్పు డావీరుఁడు సీతనుగానక, యుత్తమ స్త్రీలను తక్కినవారిం జూచి యంత వెనుకకు మరలి తనలో నిట్లని యాలోచింప నారంభించెను. శ్రీమంతుఁ డాహనుమంతుఁడు మరలి మిక్కిలియు ప్రయత్నము గయికొని, యాపానభూమిని విడిచి రావణునియంతఃపురమును వెదకఁబూనినవాఁడయ్యె. ఇది పదునొకండవ సర్గము.



హనుమంతుఁడు సీత యగపడకుండుటచే నానావిధముల జింతించి మరల నంతఃపురమును వెదకుట.

ఆ హనుమంతుఁడు, సీతం జూడ నువ్విళ్లూరుచు, రావణుని గృహము నడుమనుండు [illegible] లందును, చిత్రగృహములందును, రాత్రికాలముల నివసించు గృహములందును, [illegible] కన్నులవండువుగా వగవడు నాసీతను గానఁడయ్యెను. [illegible]

యిట్లింత వెదకినను రాముని ప్రియురాలిని సీతనుగానక యంత తనలో * 'నే నింత
వెదకుచున్నను గాని సీత యగపడకున్నదే! కాన సీత నిశ్చయముగా మృతినొంది యుండు
ను. జనకరాజసుతయాసీత పాతివ్రత్యం బనునుత్కృష్టమగు పూజ్యమార్గమును నెప్పు
డు దప్పకుండునది. కావున తన్ను రాక్షసేశ్వరుఁడు రావణుఁ డెంత నిర్బంధించినను
తనపాతివ్రత్యమును గాపాడుకొనుటయందే పూనికగలదియై వానికి లోఁబడకుండును.
దానివలన, వాఁ డతిదుష్టకార్యములనైన ముందు వెనుకఁ జూడక చేయువాఁడు గా
వున, పాపమని తలఁపక యాబిడనుబట్టి చంపియుండును. జనకమహారాజు కన్నకూఁతురు,
ఆసీత, యెక్కువ తక్కువలగు నవయవములును, వికృతములయిన వేషములును గలిగి,
కాంతి కొంతయైనను లేక, పెదపెద్దనోళ్లును, వికారములయిన పెద్దకన్నులును గల రా
వణు పనికత్తెలం జూచి భయపడి, ప్రాణములు విడిచియుండును. సీతం జూడక, పగవానిపై
పరాక్రమము నెఱపక, వానరులును నేనును బహుకాలము తిరుగుటలలో కడపి, యి
ప్పుడు సుగ్రీవునొద్దకుఁ బోవుటకు నాకేమియు వీలులేదు. అట్లు పోవుదునేని, యతఁ
డు బలవంతుఁడును నతిక్రూరదండనుఁడునుం గావున, నా ప్రాణములు దక్కవు.
రావణుని యంతఃపురమునంతయుఁ గలయఁ జూచితిని. రావణునిభార్యల నందఱనుం
జూచితిని. పతివ్రతయగు సీతను మాత్రము జూడలేనయితిని. నా ప్రయాసమంతయు
రిత్తయైనది. సీతను జూడక నే నచ్చటికిఁబోఁగా, నన్నుఁజూచి యంగదాదివానరు
లందఱు నొకటిగాఁ జేరి, యేమియనుగుదురు? 'ఓయీ! నీవు వీరుఁడవు. అక్కడికిఁ
బోయి యేమేమి చేసితివి? మాకది చెప్పుము' అని నన్నడుగుదురే. అప్పుడు, వారడు
గఁగా, ఆసీతను జూడక యే వారికేమని బదులుచెప్పుదును? వారలయొద్దకుఁ బోక
యిక్కడనే యాలస్యము సేయుదునేని, నేను రాఁ దగుకాలమువఱకుఁ గాచియుండి
వారది గడవఁగా నెట్లయినను ప్రాయోపవేశము నొందుదురు. నాపోయిన వృత్తాం
తమును ముచ్చటించువృద్ధుఁడు జాంబవంతుఁడును, దానిని బుఱికొలుపునంగదుఁ
డును, దానిని వినుటకు వచ్చియున్న తక్కినవానరులును, సముద్రమునవ్వలిదరిని
దాఁటిపోయి వచ్చిన నన్నుఁగూర్చి యేమనినిందింపరు? వినుఁగులేమి ఉత్సాహమే,
సంపదకు మూలము. ఉత్సాహమే పరమసుఖము. ఏలన ఉత్సాహమే యెప్పు
డును సర్వకార్యములను నడపునది. కాన యది లేక యొక్కటియు జరుగదు.
ప్రాణి యేయేకార్యమును జేయునో దానినంతయు ఉత్సాహమే సఫలముగాఁ
జేయుచున్నది. అందువలన నేనును, ఆయుత్సాహము నవలంబించి, తన్మూలమున,
సీతను వెదకుటకై మరల నుత్తమమయిన ప్రయత్నమును గావించెదను. నేను
రావణుఁడు పాలించు లంకలోని ప్రదేశముల నన్నింటిని మరల వెదకెదను. వాన

---

* ఇచట 'ధ్రువంహి సీతా మ్రియతే యథా న మే విచిన్వతో దర్శనమేతి మైథిలీ' అని మూ
లము. 'మ్రియతే తథా న మే' అను పాఠాంతరమున 'సీత నిజముగా మృతినొందియుండును! లేక యె
చ్చటనో కనరాని యొకచోటనుండి నాకగపడకున్నదో!' అని యర్థాంతరము గ్రాహ్యము.

శాలలనెల్ల వెదకినైనది. పూవుఁదోఁటలను వెదకినైనది. చిత్రరువుల శాలలును వెదకినైనది. క్రీడాగృహములును, ఇంటివెరటితోఁటల నడిమివీధులును, విమాన ములును, అన్నియును అన్నివిధముల వెదకినైనవే. అయినను మరల వెదకెదను' అని యాలోచించెను. అతఁ డిట్లాలోచించి, మరల నేలమాళిగలను నాలుగు దారులు కలయు మార్గములందు నిర్మితములగు గృహములను, గృహములకు గొంతదూరముగా విహారార్థము నిర్మితములగు గృహములను, వెదక నారంభించినవాఁ డయ్యె. ఆమహాకపి మొదట మాటిమాటికి పొడవులగుస్థలముల నెక్కుచు, నంతం గ్రిందికి దిగుచు, నిలిచిచూచుచు, అంత నవ్వలికిజరుగుచు, వాకిళ్లం దెఱచుచు, తలుపులం బడఁద్రోయుచు,గృహంబులలోనికిఁ జొచ్చుచు, బయలువెడలుచు, భూమిలోని గృహంబులలోపలికి దిగుచు, మరల బయికివచ్చుచు, ఇట్లు అన్నిప్రదేశములను సీతను వెదకుచుఁ గ్రుమ్మరినవాఁడయ్యె. రావణునియంతఃపురమున నెత్తెఁడుప్రదేశమైనను హనుమంతుఁడు త్రొక్కిచూడనిది లేదయ్యె. ప్రాకారముల నడుమనుండు వీధులును, రచ్చమ్రానులకుఁ జేరినయరుఁగులును, నడబావులును, కోనేటులును, అన్నింటిని నతఁడు చూచెను. హనుమంతుఁ డచ్చట, నానావిధములగు నాకారములతో వికృతరూపలయి యుండు రాక్షసస్త్రీలను జూచెనుగాని సీతను జూడఁ జాలఁడయ్యె. హనుమంతుఁ డచ్చట, సౌందర్యమున లోకమునం దెచ్చటను సాటిలేక నీటు గులుకుచుండు విద్యాధరస్త్రీలం జూచెనుగాని రామునికి నంతోషమును గూర్చు సీతనుమాత్రము చూడఁడయ్యె. హనుమంతుఁ డచ్చట బలితములయిన పిఱుందులుగలిగి, పూర్ణచంద్రునివంటి నెమ్మొగములతోఁ గూడియున్న నాగకన్యకలం జూచెను; కాని సన్నని నెన్నడుముగల సీతనుమాత్రము గానఁడయ్యె. హనుమంతుఁ డచ్చట రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు తెచ్చి * చెఱ నుంచియున్న నాగకన్యకలను జూచెనుగాని జనకరాజకూఁతురగు సీతనుమాత్రము గానఁడయ్యె. మహాబాహుండును బుద్ధిమంతుఁడు నగువాయుకుమారుఁ డాహనుమంతుఁడు, ఆసీతను గానక, యితర స్త్రీలనుమాత్రము చూచుచు, మాటిమాటికి దుఃఖము నొందుచుండెను. వాయుకుమారుఁ డాహనుమంతుఁడు వానరతిలకు లగునంగదాదులప్రయత్నమును, తాను సముద్రమును దాఁటుటయు, వ్యర్థమగుటంజూచి మరలఁ జింతాకులుఁ డయ్యెను. వాయుసుతుఁ డాహనుమంతుఁడు, ఆపుష్పకమునుండి దిగి, మనసు అతిదుఃఖమునఁ గొట్టువడి కళవళింప, నంతఁ దనలో నిట్లని తలపోసినవాఁ డయ్యె. ఇది పండ్రెండవసర్గము.



---

* పూర్వవాక్యమున వివాహమాడిన నాగకన్యకలను ఈవాక్యమున చెఱగొనితెచ్చిన నాగకన్యకలను చెప్పఁబడెను గాన పునరుక్తదోషము లేదు.

హనుమంతుఁడు అశోకవనప్రాకారము నారోహించుట; సీతంగూర్చియు రామాదులంగూర్చియు నానావిధములఁ జింతించుచు నశోకవనము వెదకఁబూని దేవతానమస్కారాదులు గావించుట.

* వానరోత్తముం డాహనుమంతుఁడు విమానమునుండి ప్రాకారమునకు లంఘించి మేఘములోని మెఱుపుంబోలి మిక్కిలియు, వేగము నూనినవాఁడయ్యె. హనుమంతుఁ డట్లు రావణునిగృహమునుండి ప్రాకారమునకువచ్చి జనకరాజసుతను సీతనుగానక తనలోఁ దాను, "నేను రామునకుఁ బ్రియము గావింపవలయునని లంకయంతయును బలుమాఱు వెదకివెదకి చూచితిని. అయినను, సర్వాంగసుందరి యగుసీతాదేవి నాకగపడదయ్యెఁ గదా! నేను పడియలను, చెఱువులను, కొలఁకులను, చిన్నయేళ్లను, పెద్దనదులను, జలప్రాయములగు నరణ్యమధ్యములను, దుర్గములయినపర్వతములను మాటిమాటికి వెదకితిని. ఇక్కడి భూమి నంతయుఁ దిరిగి తిరిగి వెదకితిని; కాని సీతమాత్ర మగపడలేదు. గృధ్రరాజయిన సంపాతి యిచట రావణునింట సీతయున్నదని చెప్పినాఁడు. ఎంత వెదకినను ఆబిడ నాకిచ్చట నగపడకున్నదే! మిక్కిలి మహనీయమైనవిదేహదేశమునందు, అందును, సదాచారపరులగుసత్పురుషులు వసించుమిథిలానగరమందు, మహాశూరుండని ప్రసిద్ధిఁగాంచిన జనకరాజునకుఁ గూఁతురుగా, అయోనిజయై యుదయించిన సీతాదేవిగూడ, తనశీలముతప్పి, దుష్టచరితుండగు రావణునితోఁ జెలిమి సేయునా? ఎంతమాత్రము సేయదు. ఆరాక్షసుఁడు సీతం దీసికొని యతివేగమున నెగిరిపోవుచుండఁగా రామబాణములను దలంచుకొని భయముగొని విరవిరఁబోవునపుడు, పట్టు వదలఁగా, ఆనడుమ,సీత క్రిందఁబడియుండునేమో! అట్లు కాదేని వాఁడు సిద్ధులుసంచరించు నాకాశమార్గమున సీతను గొనిపోవుచుండఁగా ఆపూజ్యురాలు,సముద్రమును జూచి గుండె యదరఁగా దిటవుతప్పి యందుఁ బడియుండునని నాకుఁ దోఁచుచున్నది. రావణుఁడు, సీతను గ్రిందఁబడకుండునట్లు తనభుజములచే గట్టిగాఁబట్టికొని పోవుచుండఁగా, ఆవాలుఁగంటి, ఆపూజ్యురాలు, వానితొడల వేగమునకును, భుజముల యదుముటకును, నలఁగి యుసుఱు విడిచియుండవచ్చునని నేను తలఁచుచున్నాను. రావణుఁడు సముద్రమునకు దాపుగా నాకాశమునఁబోవుచుండఁగా, అపుడుసీత పట్టుకొని వ్రేలుచు సముద్రమునఁ దప్పక పడియుండునేమో. అయ్యో! రావణుఁడు దుష్టుఁడుగావున దన్ను మిక్కిలి బలవంతపెట్టినను సీత, తనపాతివ్రత్యమును గాపాడుకొనుచున్నదై వానిని గయి

---

* 'హనుమంతుఁడు వేగవంతుఁడుగావున పుష్పకవిమానమునుండి ప్రాకారమునకులంఘించి యింద్రనీలమయమైన యాప్రాకారమునందు మేఘమునడుమ మెఱుపుంబోలె మెఱయుచుండెను' అని మహేశ్వరతీర్థులు. ఇట ప్రాకారమునందున్న హనుమంతుని మేఘమునడిమి మెఱుపుగాఁ జెప్పుటచే ప్రాకార మింద్రనీలమయమైనదని గ్రాహ్యము.

కొనకుండుటకు వాఁడు కోపించి, తోడుపడుటకు బంధువు లెవ్వరును లేక దిక్కుమా
లి, దయచూపఁదగియున్న యాబిడనుబట్టి భక్షించినాఁడో! అట్లుగాదేని, రాక్షసరా
జగు రావణునిభార్యలు సీతంజూచి సవతితనమున దుష్టహృదయలై, యేదుష్టత్వము
నెఱుఁగని యానతిని, నల్లని కన్నుఁగవగల యాసీతను, బట్టి భక్షించి యుందురో!
జాలిఁ బుట్టించుచున్న యాచెలువ, పరిపూర్ణచంద్రునివలె వెలయుచు తామరపూ
రేకులవంటికన్నులు వన్నెచూపురాముని నెమ్మొగమును ధ్యానించుచు, విరహార్తివ
లన ప్రాణములు విడిచెనో! సీత 'అయ్యో! రామా! లక్ష్మణా!'అనియు. 'హా! అయో
ధ్యా!' అనియును పలుమాఱు పలవించి, తన్నుఁగాచు దిక్కుగానక, విసిగి దేహ
ము విడిచియుండును గాఁబోలు! ఒకవేళ, సీత రావణునిగృహమున, నేలమాళిగలు
మొదలగువానియందు నెచ్చటనో దాఁపఁబడి, గూఁట నుంపఁబడినగోరువంకవలె, ను
స్వరమున నిశ్చయముగా సారెసారెకు నేడ్చుచుండును. అయోనిజయైపుట్టి, సీతయని
పేరుగాంచి, పరమకర్మసిద్ధుఁడగు జనకునికూఁతురై, ముల్లోకముల నెదురులేని వీరుం
డును మహానుభావుఁడు నగురామునంతటివానిని చేపట్టఁబట్టినయాసతి, కలువరేకు
లవంటి కన్నులుగల యాసీత, రావణుఁ డెంత నిర్బంధించినను వానికి లోఁబడునా?
లోఁబడదు. 'ఈచింతయేల! పోయి జరిగినవృత్తాంతముఁ జెప్పఁగూడదా?'యనుకొన్న
చో, రాముఁడు తనప్రియురాలియందు మిక్కిలి మక్కువగలవాఁడు. కాన సీత ర
హస్యప్రదేశములందు దాఁపఁబడి కానరాకున్నదో! లేక సముద్రమునఁ బడిగాని మ
ఱి దేనిచేతఁగాని ప్రాణము విడిచినదో! లేక రామునెడఁబాటు నోర్వఁజాలక తానై
మృతినొందినదో! ఇందు జరిగిన దేదియైనను గాని రామునికిఁ జెప్పుటతగదు. సీత యగ
పడలేదని చెప్పుదునేని, రాముఁడు ప్రాణములు విడుచును. అప్పుడు నాకు దోషమువచ్చు
ను. చెప్పకుందునేని స్వామిని వంచించినట్లగును అప్పుడును దోషము కలుగును.
చేయవలసినదెట్లు? నాకు రెండును ఒకటికొకటి విరుద్ధముగా నగపడుచున్నది.'' అని
యాలోచించినవాఁడయ్యె. రామునకు సీతసంగతిని జెప్పుకార్య మిట్లు విరుద్ధముగా
నుండఁగా 'ఇఁక ఇప్పటికిఁ దగినదేమి? ఏది కార్యసాధకము' అని యీవఱొంతర
మునుగూర్చి హనుమంతుఁడు మరల నాలోచించువాఁడై తనలో 'నేను సీతను
జూడక యిచటనుండి వానరేంద్రుఁడగు సుగ్రీవునిపురమునకుఁ గిష్కింధకుఁ బోవు
దునేని, అటులైన, నాకుఁ గలుగు పురుషార్థమేమి? ఏమియులేదు. సీతం జూడకయే
పోవుటవలన, నే నిప్పుడు సముద్రముదాఁటినదియు, లంకను బ్రవేశించుటయు, రాక్ష
సులను జూచుటయు, ఇవన్నియు వ్యర్థములగును. నేను సీతనుజూడక, కిష్కింధకుఁ
బోఁగా, నన్నుఁజూచి సుగ్రీవుఁ డేమనునో! వానరులందఱును జేరి నన్నేమందురో!
దశరథకుమారు లారామలక్ష్మణులు నన్నేమి చెప్పుదురో! నే నక్కడికిఁబోయి, కాకు
త్స్థుని రామునిఁజూచి, 'చూడలేదు నేను సీతను'అని మిక్కిలి యప్రియమైనయీవా

ర్తను జెప్పుదునేని, యంతట నతఁడు ప్రాణములు విడుచును. సీతంగూర్చి, చెవులకుఁ గటువై, వెడిదమై, క్రూరమై, అసహ్యమై, ఇంద్రియములను గళవళింపఁ జేయునట్టి యీ చెడువార్తను విని యా రాముఁడు ప్రాణములతో నుండఁడు. ఆ రాముఁ డట్లు కష్టమునొంది మనస్సున మరణంబు నొందుటకు నిశ్చయించి యుండుటం జూచి, యతనియందు మిక్కుటమైన యనురాగము గల యా మేధావి లక్ష్మణుఁడును నుండఁడు. తన యన్నదమ్ములు రామలక్ష్మణు లిరువురును మృతినొందుట విని, భరతుఁడును మరణమునొందఁగలఁడు. భరతుఁడు మృతుఁడగుటం జూచి శత్రుఘ్నుఁడును ప్రాణములతో నుండఁడు. పుత్రులందఱును మృతులగుటం జూచి, తల్లులగు కౌసల్యయు, సుమిత్రయు, కైకయు ప్రాణములు పెట్టుకొని యుండరు. ఇందులకు సందేహము లేదు. రాముఁ డట్లు మృతినొందుటఁ జూడఁగానే, యంత వానరేశ్వరుఁడు సుగ్రీవుఁడు కృతజ్ఞుఁడు గావున రాముఁడు తనకుఁ జేసిన యుపకారమును దలఁచుకొనుచు, సత్యసంధుఁడు గావున, రామునకు సీతను దెచ్చి యిచ్చునట్లు గావించిన ప్రతిజ్ఞ పొల్లగుటకుఁ దపించుచుఁ బ్రాణములు విడువగలఁడు. పెనిమిటి మృతినొందఁగా, ఆ దుఃఖమునం బీడితయై మనంబునఁ గుందుచు, ఆఱటపడుచు, విన్ననై, యుబ్బునెక్కి, జాలి బుట్టించు దశనొంది, రుమయును బ్రాణములు విడుచును. తార, వాలి మృతినొందినందులకే దుఃఖమున నలంగి శోకమునం గృశించి ప్రాణములు మాత్రము పెట్టుకొని యున్నది; ఇఁక రాజు సుగ్రీవుఁడును మృతుఁడయ్యెనేని, దుఃఖము పట్టఁజాలక తానుఁగూడ ప్రాణముల విడువఁగలదు. కుమారుఁ డంగదుఁడును, తలితండ్రుల చావును, సుగ్రీవుని వ్యసనంపుచావును, జూచి, ప్రాణము లేల పెట్టుకొని యుండును? వానరులందఱును తమ యధిపతి సుగ్రీవుఁడు మరణించిన దుఃఖమున చాలఁ గీడ్పడి అఱచేతులను పిడికిళ్లను తమ తలలం గొట్టుకొందురు. కీర్తిమంతుఁ డగు కపిరాజు సుగ్రీవుఁడు వానరుల నందఱను, చల్లని మాటలచేతను, తలఁచినవాని నెల్ల నిచ్చుటచేతను, ప్రత్యుత్థానాదులచే గౌరవించుటచేతను, జాల నుపలాలించినవాఁడు. కాన యట్టి రాజు చావఁగా, వానరులెల్ల దుఃఖమునకుఁ దాళక ప్రాణములను విడుతురు. ఇఁక, వానరోత్తములు, అడవులందుఁగాని, పర్వతములందుఁగాని, గృహములు మొదలగునవి గ్రుమ్మియుండు ప్రదేశములందుఁగాని, యొకటిగాఁగూడి, క్రీడల ననుభవింపరు. వానరులు తమ భర్తయగు సుగ్రీవుఁడు మరణించిన వ్యసనమునఁ బీడితులై, పుత్రులను భార్యలను మంత్రులనుంగూడి, మిట్టపల్లములగు పట్లం జేరి పర్వతశిఖరముల మీఁదనుండి పడి ప్రాణములు విడువఁగలరు. ఇఁక వానరులు, విషము ద్రావియో, ఉరి వేసికొనియో, అగ్ని నుఱికియో, ప్రాయోపవేశముండియో ఆయుధముచేఁ బొడుచుకొనియో, ప్రాణములు దిగవిడుతురు. నేను బోఁగానే కిష్కింధలో నచటఁ జూచినను భయంకరమైన రోదనమును, ఇక్ష్వాకువంశమునకు నాశనమును, వానరకులమునకు వినాశమును గలుగునని తోఁచుచున్నది. నే నిట్టి యనర్థము గలిగించువాఁడ నగుదును గాన యిచటనుండి కిష్కింధకుఁ బోనేపోను. సీతం

జూడక సుగ్రీవునిఁ జూచుటకు నాచేతఁగాదు. నే నక్కడికిఁబోక యిక్కడనే యుం డిపోదునేని, ధర్మాత్ములును మహారథులునగు రామలక్ష్మణులు సీతంజూచి నేను వత్తు నను నాసంజేసి, ప్రాణములు ధరించి యుందురు; మంచిమనస్సుగల వానరులును అట్లే ప్రాణములు విడువకుందురు. నేను సీతను జూడకుందునేని, చేతులకుం జిక్కిన దానిని, నోటం బడ్డదానిని, భుజించుచు, చెట్టుక్రింద వాసముసేయుచు, నియమమున వానప్రస్థుఁడ నయ్యెదను. అటుగానిచో, ఈసముద్రముసమీపమందుఁ గలజవుకుపట్ట్లలో మిక్కుటముగా, మూలములును ఫలములును జలములును గలిగియున్న విగావు న, ఇందు చితి నేర్పఱచుకొని యరణినుండిపుట్టి మండుచున్న యగ్గిలోనుఁజికి ప్రాణ ములు విడిచెదను. అట్లు గానిచో, నేను ప్రాయోపవేశమునొంది, ఏమియుఁ దినకుండి నాదేహమునుండి యాత్మను విడిచిపుచ్చఁగానే, నాకళేబరమును కాకులు పులులు మొదలగునవి పట్టి తినఁగలవు. ఇట్లు ఆత్మత్యాగముసేయుట దోషముగాదు. ఈవిధ ముగా, ప్రాయోపవేశమునఁ బ్రాణములు విడుచుట మహర్షులును అనుమోదించి యున్నారని నేను తలఁచెదను. నాకు సీత యగపడకుందునేని,సీటిలోనయినను జక్క దుమికి ప్రాణములు విడిచెదను. ఈరాత్రి మొదట లంకాధిదేవతయగు లంకను గెలు చుటంజేసి శుభమైన ప్రారంభము గలదిగానున్నది; సీతను వెదకుట కనువుగా వెన్నెల గాయుటచే మనోహరముగానున్నది;నాకుఁ గలిగించుకీర్తియేఁ తనకు మాలవలె నలం కారము నొందినది; మఱియు 'హనుమంతుఁడు లంకను జొచ్చినరాత్రి' యని పొగడ్త కెక్కఁగలది; నేను జాగరముండుటచే దీర్ఘముగాఁ గనుపించుచున్నది. ఇట్టియీ రాత్రి నాకు సీత యగపడకుండుటవలన వ్యర్థమైనది. చచ్చుటకన్న బ్రతికి యుండుట మేలుగావున, నేను నియమము నవలంబించి చెట్టుక్రింద వాసము సేయుచు, తపస్సు చేసికొనుచుండెదను. నల్లనికన్నులు గలయాసీతాదేవిని జూడక యిచటనుండి మరలిపోవుట లేదు. 'సుగ్రీవునికడకుఁ బోకున్న మానెఁగాక. యంగ దాదులనయినఁ గూడుకొనవలదా' యన్నచో? నేను సీత యుండుజాడ దెలిసికొనక యిచ్చటనుండి యంగదాదులయొద్దకుమాత్రము పోయినను, సీత యగపడలేదని విన్నంతనే, అంగదుఁడును అచ్చటి తక్కినవానరులందఱును, బ్రాణములు విడుతు రు. పురుషుఁడు చచ్చినట్టయిన, అనేకదోషములు గలుగును; బ్రతికియుందునేని, మఱి యెప్పుడయినను శుభములను జూడఁగలఁడు. కావున నేను ప్రాణములను వె ట్టుకొనియుండెదను. అట్లునుఱువెట్టుకొని యుందునేని, నిశ్చయముగా నెప్పుడయిన ను మంగళము గలుగకపోదు." అని యాలోచించెను. వానరతిలకుండగు హను మంతుఁ డప్పుడు, ఇట్లు మాటికిమాటికి పలువిధముల మనస్సున దుఃఖించుచుండెను; కాని యెంతసేపునకు నారిని కాదుఃఖమునుండిఁ దేరరాదయ్యె. మఱియు నతఁడు తనలో 'పదికంఠములుగలిగి మహాబలుండై యుందు రావణునైనను చంపక విడు వను. వానినేని చంపి పుచ్చెదను. వాఁ డపహరించికొనిపోయిన సీత దొరకకపోయి

జను పోవుఁగాక. ఎట్లయినంగాని. వాఁడు చేసినందులకు బదులుసేసి పగతీర్చుకొన్న
ట్లగుచున్నది. లేక, యీ రావణుని సముద్రమునకు దాపుగా నుండు విరవిరవూవ్రు
న క్లిత్తుకొనిపోయి, యాగమున నగ్నిహోత్రునకుఁ ఋత్వుడు సమర్పించునట్లు,
రామునకుఁ గానికగా సర్పించెదను.' అని యాసీత తెలియంగ నెఱుంగక విచారము సే
యుచు, ఆవిషయము నే మనస్సున నెడతెగక భావించుకొనుచు శోకము, మనంబు
నఁ బెనఁగొన, మఱల దురంతమగు చింతపాలై 'నేను, కీర్తిశాలినియగు రాముని
పత్ని సీత యగపడునంతవఱకును, ఈ లంకాపట్టణమును మాటిమాటికి వెదకు
చుండెదను. నేను సంపాతిమాటనే నమ్మి రాముని నిచ్చటికిఁ దోడుకొనివచ్చి యుండు
నేని, రాముఁడు తనభార్యను సీతనుగానక యుండుటకై వానరుల నందఱను గాల్చి
వైచును. నేను ఆహారనియమముతో, ఇంద్రియముల నిగ్రహించికొని, యిచ్చట నివసించి
యుండెదను. నాకుఁగా, ఆరామాదులయిన నరులును సుగ్రీవాదులగు వానరులును,
అందఱును, నశింపకుందురుగాక. పెద్దవృక్షములతోఁగూడిన యశోకవన మొకటి యి
దిగో యగపడుచున్నది ఇచ్చటికిఁ బోయెదను. ఇంతవఱకు దీని నేను వెదకలేదు గదా.
వసువులను, ఏకాదశరుద్రులకును, ద్వాదశాదిత్యులకును, అశ్విదేవతలకును, సప్తమా
రుతములకును నమస్కరించి, రాక్షసులకు దుఃఖము పెంచువాఁడనై, యీయశోకవ
నిం జొచ్చెదను. నేను రాక్షసులనందఱను గెలిచి, తపస్వికి తపఃఫలము నొసఁగునట్లు,
రామునకు, ఇక్ష్వాకుకులమున కానందముగూర్చు సీతను నొసంగెదను' అని చింతిం
చెను. మహాతేజుఁడగు వాయుకుమారుఁడు హనుమంతుఁడు, చింతచే నింద్రియ
ములు వ్యాకులములుకాఁగా, ముహూర్తము సేపు చింతించి, పిదప, అశోకవనము
నకుఁ బోవ లేచినవాఁడై 'రామునకును లక్ష్మణునకు నమస్కారము. జనకరాజసుత
యాసీతాదేవికిని నమస్కారము. రుద్రునకు నింద్రునకు యమునకు వాయుదేవునకు
నమస్కరించెదను. చంద్రునకును సూర్యునకును మరుద్గణములకును నమస్కారము.'
అని యాదేవతలకును సుగ్రీవునకును నమస్కరించి, యశోకవనముకొలఁది నెఱుంగు
టకై దానిదిక్కుల నన్నిటిని జూచి, మనసున శుభంబగు నావనమునకుఁ బోవుటకు
ముందు నిశ్చయించుకొని, పిదపఁ జేయవలసినకార్యమునుగుఱించి యాలోచనము
సేయుచు 'కావలిగాచుచున్న పెక్కురక్కసులు గలిగి, ఎడనెడఁ బెక్కువనముల నెరసి
బెరసి, దున్నుట మొదలగు సర్వసంస్కారములచేతను జక్కఁజేయఁబడి యున్న
యీ యశోకవనికను అవశ్యము నాకుఁ జూడవలసియున్నది. దీనిని గావలిగా
చుట్టకై రావణుఁ డుంచియున్న కావలివాండ్రు, ఇందలివృక్షములను జాగ్రత్తతో
రక్షించుచున్నారు. సర్వవ్యాపకుఁడును భగవంతుఁడు నగు వాయుదేవుఁడును, భయ
మున మిక్కిలి వడఁకుపుట్టునట్లు అధికముగా వీచకున్నాఁడు. ఇట్టిచోట నేను
జొచ్చినవిధ మెట్లనఁగా, రామునకుఁ గార్యసిద్ధియగుటకును, రావణునకు. నే నగపడ
కుండుటకును నాదేహమును జిన్నదిగాఁ జేసికొంటిని. నేను కార్యసిద్ధి కనుకూలముగా

నాచేతనైన ప్రయత్నము చేసితిని: ఇచ్చట దేవతలును ఋషిగణములు నాకార్యము కడ తేఱునట్లు గావింపఁగలరు. స్వయంభు వగు భగవంతుఁడు బ్రహ్మదేవుఁడును, దేవతలును, అగ్నియు, వాయువును, వజ్రధరుఁడగు నింద్రుఁడును, పాశధరుఁడగు వరుణుఁడును, చంద్రుఁడును, సూర్యుఁడును, మహాత్ములయిన యశ్వినీదేవతలును, సమస్త మరుత్తులును, శివుఁడును నాకుఁ గార్యసిద్ధి నొసంగుదురుగాక. సమస్తభూతములును, సమస్తభూతప్రభుండగు విష్ణువును, మఱియు మార్గమునందు వర్తించుచు నదృష్టులై యుండువారును నాకుఁ గార్యసిద్ధి నొసంగుదురుగాక. కాఁబట్టి నిర్మలనయనములును, తెల్లనిపలుకుదురును, ఏకందును లేని యందమును గలిగి, తెల్లని చిఱునగవున ముఱువుసూవుచు, తామరపూరేకులవంటి కన్నుంగవ తులకింప, నచ్చంపుఁజందురుని బోలెఁ గన్నులవిందుగాఁ జూపట్టుచున్న యాపుణ్యరాలి మొగమును నే నెప్పుడు చూడఁగలనో! దుష్టుఁడును, పాపిష్ఠుఁడును, క్రూరకర్ముఁడు నయిన యీరావణుఁడు మిక్కిలి భయంకరాకారుఁడయ్యును ప్రసన్నవేషమునఁ గయిసేసికొనివచ్చి బలాత్కారమున చెఱగొని గీడ్పించిన యాయబల, జాలిపుట్టించు నాసీత, యిప్పుడు నాకంటికిఁ గనఁబడుట యెట్లోకదా!" అని యాలోచించినవాఁడయ్యె. ఇది పదుమూఁడవసర్గము.

హనుమంతుఁ డశోకవనమును బ్రవేశించుట. శింశుపావృక్షమును జూచుట.

మహాతేజశ్శాలి యగు హనుమంతుఁడు గడియసేపు ఇట్లాలోచించి, యాయశోకవనికకుఁ బోవ మనస్సుగొని, యారావణుని గృహమునుండి యశోకవన ప్రాకారముమీఁదికి దూఁకెను. ఆమహాకపి, ఆప్రాకారము పయిని గూర్చుండి, మిక్కిలి యుబ్బున శరీరము పెల్లగిలఁ బొంగెను. * వసంతప్రారంభమున పూవులు చక్కఁగాఁ బూచియున్న మద్దిచెట్లును, మనోహరములయిన యశోకవృక్షములును, చక్కఁగాఁ బూచియున్న సంపెంగచెట్లను, విరిగిచెట్లను, పొన్నచెట్లను, మామిడిచెట్లను, తీఁగకానుగుచెట్లను, ఇట్లు నానావిధములయిన వృక్షములను జూచెను. అంత నతఁడు అల్లెత్రాటినుండి విడువఁబడిన బాణమువలె, నతివేగము మీఱ, మామిడితోఁపులు గ్రమ్ముకొని వందలకొలఁది లతలు పెనఁగొనియుండు వృక్షముల జొంపములకు, గంతుగొనిపోయెను. అంతట, మనుజులకెల్ల నుబ్బు పుట్టించుచు మృగములు పక్షులును వ్యాపించి యొప్పుచుండు వసంతము తొలుతటికాలమునందు, ఆయశోకవనికను బ్రవేశించినవాఁడయ్యె. ఆవనము వింతలుగులుకు చివురుగలిగి, పక్షులధ్వనులచే నంతటఁ బొలుపొందుచు, వెండివన్నె గలవియును బంగారువన్నె

* ఇచట వసంతప్రారంభ మనఁగా 'ఫాల్గునమాసస్య మాసాన్ సంపాద్య' పున్నమ మొదలుగా మాసము లెక్కించునది. అనుపక్షము చొప్పున ఫాల్గునపుపున్నమ వాఁటికి మొన్నటిదినము గ్రహించునది.

గలవియు నగువృక్షములు చుట్టును గలిగియుండెను. అది నానావిధములగు పక్షులను మృగసమూహములును గలుగుటవలన, విచిత్రమై, మావితోఁపులు సంపెంగతోఁపులు మొదలుగా నానావిధము లయినయువాంతరవనములతోఁ గూడి, ఉదయకాలపు సూర్యునివలెఁ బ్రకాశించుచుండెను. పువ్వు లవ్వారిగాఁ గలిగి పండ్లు కమియఁ బండియుండు నానావిధవృక్షములు దాని నావరించియుండెను. అందు కోకిలములును గండుతుమ్మెదమిన్నలును, మిక్కిలియు మత్తిల్లి, యెప్పుడును విలసిల్లుచుండును. నెమిళ్లు మత్తిల్లి మధురముగాఁ గేకలు వేయుచుండును. పెక్కువిధములగు పక్షిసమూహము లందు రాణించుచుండును. హనుమంతుఁడు,అందములయిన పిఱుందులు గలిగి, యేకందును లేని చక్కఁదనముతోఁ గూడి, రాజిలుచుండు నారాజకుమారిని సీతను వెదకుచుండఁగా, అతనిసంచారమున చెట్లు కదలుటవలన, అందు హాయిగా నిదురించియుండినపక్షులు మేలుకొన్నవయ్యె. అప్పుడు పక్షులు గుంపులుగుంపులుగా నెగురుచుండఁగా వానిఱెక్కలతాఁకులం గొట్టువడి; వృక్షములు నానావర్ణములును నానావిధములు నగుపువ్వుల నవ్వారిగాఁ గురిసినవి. అశోకవనమునడుమ,అట్లు దొరుఁగుచున్న పువ్వులు తనవయినెల్ల వ్యాపించి గ్రమ్మఁగా,వాయుకుమారుండగు హనుమంతుఁడు, పూలకొండయో యన నొప్పుచుండెను. అన్నిదిక్కులను బరుగులిడుచు, చెట్లజొంపముల నడుమ నున్నయాకపిని జూచి సమస్తభూతములును వసంతుఁడని తలఁచినవి. అచ్చటిభూమిపయిని వృక్షములనుండి నానావిధములయిన పువ్వులు రాలఁగా, అది, సొమ్ములచే నలంకరింపఁబడియున్న యొక స్త్రీవలె, విలసిల్లుచుండెను. ఆ హనుమంతుఁడు బలవంతుఁడుగాన యావృక్షములను బలముగా నాలుగు ప్రక్కలకును గదలింపఁగా, అవి యపుడు నానావిధములగు పూవులను దొరఁగినవి. ఇట్లు హనుమంతుఁ డావృక్షములను బట్టి నలుప్రక్కల బిట్టుగాఁ గదల్పఁగా వానికి వస్త్రప్రాయములగు పత్రములును తలగుడ్డలవంటి కొనలమొగ్గలును ఆభరణప్రాయములగు పూలును పండ్లును రాలినందువలన, ఆచెట్లు, జూదమాడి యోడి, గెలిచిన వారికిచ్చుటకై వస్త్రములను ఆభరణములను విడిచి క్రిందఁబెట్టియున్న జూదరులం బోలెఁ జూపట్టుచుండినవి. హనుమంతుఁడు మిగుల వేగంబునఁ బువ్వుల నివ్వటిలుచుండు నామేటివృక్షములను నల్లలార్పఁగానే వానినుండి వడిగా పువ్వులును ఆకులును పండ్లును నేలం బడినవి. ఆకపిచేఁ గదల్పఁబడిన యావృక్షములన్నియును,వాయువుచేఁ గదల్పఁబడినట్లు, ఆపక్షిగణములచే దిగవిడువంబడి, పువ్వులాకులు మొదలయిన వేమియులేక బోదియలుమాత్రమె మిగిలి యుండినవిగాన సేవించుట కర్హములు గాక పోయినవయ్యె. అట్లు హనుమంతుఁడు, తోఁకను జేతులను గాళ్లను బిట్టుమోఁదఁగా మేటిచెట్లు విఱిగి యున్నయాయశోకవనిక, రతిక్రీడయురవడిని విరియఁబాఱిన తలవెండ్రుకలును, కౌఁగిలింతలచే నలఁగి రాలినమైపూఁతయు, చక్కఁగా పీల్పంబడుటవలన మంచిగంతమువలె తెల్లఁబాఱిన పెదవియుఁ గలిగి గోటినొక్కులను పల్లొ

త్తులను గలిగినగంట్లతోఁగూడి బెడఁగారు చున్నయొకజవరాలివలెఁ జూపట్టుచుండి నది. వర్షాకాలమున వాయువు వింధ్యపర్వతమువందలి మేఘములసమూహములను తుత్తుమురుగాఁ జేయునట్లు, హనుమంతుఁడు బలమున నావనమునందలి పెనుతీఁగలజొంపములను ధ్వంసము గావించెను. ఆకపి, యావనమునందుఁ గ్రుమ్మరుచు మనోహరములుగా నున్నమణిమయభూములను వెండిభూములను బంగారుభూములనుం గాంచెను. మఱియు నందు నానావిధములయిన యాకారములు గలనడబావులనుఁ జూచెను. అవి మిక్కిలి మేలయిన జలములతో నిండి యచ్చటచ్చట నెతయు శ్రేష్ఠములును రత్నమయములు నగుసోపానములతోఁ గూడియుండెను. వానియందు ముత్తెములును పగడములును ఇసుకగా నుండెను వానిలోపల, అందంద పటికపురాలఁ గట్టఁబడిన నెలకట్టులుండెను. వానితీరములయందు బంగారువన్నె గలిగియున్న నానావిధములైన వృక్షములు దాని కొక చెలువు గూర్చుచుండెను. మఱియు నందు తామరతంపరలును కలువతంపరలును పొంపిరిగా వికసించియుండెను. అందుఁ జక్రవాకములు మధురముగాఁ గూయుచుండెను. మఱియు నవి నీరుకోళ్ల కూఁతలచేతను హంసలయు బెగ్గురుపిట్టలయు ధ్వనులచేతను బోరుకొనుచుండెను. వానిచుట్టు దీర్ఘములయి రెండుప్రక్కల వృక్షములతోఁగూడి, అమృతమువలెనున్న తీయని మంచిజలములు గలిగి మనోహరములై యొప్పు నదులు పొడలుచు వానికి పొలుపుగూర్చుచుండెను. ఇంతేకాక యందు వందలకొలఁది తీవియలు నెరసి బెరసియు కల్పవృక్షముల పువ్వులు గ్రమ్మియు, నివ్వటిల్లుచుండెను. నానావిధములయినపొదలు, చుట్టు దట్టముగాఁ గ్రమ్ముకొనియుండెను. మఱియు గన్నేఱుచెట్లును వాని కొకవిశేషంపుసొంపు నింపుచుండెను. అంత వానరసింహుఁడు హనుమంతుఁడు, మేఘమువలె చూపట్టుచు, నున్నతమయిన శిఖరములుగలిగి, (జగతిపర్వత మనఁబడు) నొకరమణీయమైన మట్టికొండను జూచెను. దానికొమ్ములు నానావిధములై నలుప్రక్కల నొప్పుచుండెను. అందు ఱాతిభవనములు వ్యాపించియుండెను; నానావిధములయిన వృక్షమ్ములును గ్రమ్ముకొనియుండెను. ఆపర్వతమునుండి యొకనది ప్రవహించుచుండఁగా, నాకపిచూచెను. అది యాకొండనుండి నేలకు దిగుపాఱుచుండుటవలన, కోపమున ప్రియుని తొడనుండి దూఁకి నేలంబడు ప్రియురాలివలెఁ జూపట్టుచుండెను. దానిజలంబులందు పండ్లబరువునవంగి కొనలు వ్రాలియున్న చెట్లచే నది యుల్లసిల్లుటఁ జూడఁగా, కోపముగొన్నదై యనుంగు బంధువులచే పోవలదని చేతులతో వారింపఁబడుచున్నయొక చెలువవలె వెలయుచుండెను. అట్లానది కొంతవఱకు నాకొండనువిడిచి పాఱియంత చెట్లకొమ్మలచే కొట్టుపడి మరలి పర్వతముతట్టుగా పాఱుచుండుటనుజూడఁగా బంధువు లోదార్పఁగా కోపము మాని కళంకదేఱినదై తనప్రియుని మరలం బొందునట్టి యొక కాంతవలె నామహాకపిక మరలఁ గనుపట్టెను. వాయుకుమారుఁ డగునావానరసింహుఁడు, ఆకొండకు దాపున నానావిధపక్షిగణములచే నొప్పుచున్నతామరకొలంకులను మఱియు

నిర్మితమైన యొకనడబావినిని గాంచెను. ఆనడబావియందు చల్లనిజలములు నిండి యుండెను. మేలయిన రతనములచే దానికి సోపానములు రచింపఁబడియుండినవి. అందలియిసుక ముత్తియములచే నయినది. మఱియు నది పలువిధములయిన మృగ సమూహములచే విచిత్రముగాఁ జూపట్టుచు, చుట్టును చిత్రములగు వనంబుల వింతలు గులుకుచుండెను. విశ్వకర్మనిర్మితములై మిక్కిలియు గొప్ప లగునుప్పరిగల చేతను కృత్రిమము లయినవనములచేతను, అది నలుప్రక్కల నలంకృతమై యుల్ల సిలుచుండెను. అచ్చటఁ బువ్వులను బండ్లను నవ్వారిగా నిండియున్నవృక్షముల న్నిటికిని, వచ్చి కూర్చుండువారి కెండవానలు తగులకుండుటకై యేర్పఱచిన మేలు కట్లును(చవికెలును), పెద్దయరుఁగులును, * ఆయరుఁగుల నెక్కుటకై బంగారుతోఁ జేయఁబడిన మెట్లయరుఁగులును గలిగియుండెను. ఆవానరయూథపతి పెక్కుతీఁగ లసమూహములను పెక్కులాకుజొంపములను పరివృతంబై, నలుప్రక్కలను బంగారు మయములైన యరుఁగులతో నంగారుచున్న యొకకాంచనశింశుపావృక్షమును(ఇరు గుడుచెట్టును) జూచినవాఁడయ్యె. అతఁడచట నానావిధములయిన భూభాగములను పల్లపుప్రదేశములను సెలయేళ్లను మఱియు బంగారువర్ణము గలిగి యగ్నివలె ధగ ధగ మెఱయుచున్న వృక్షముల మఱికొన్నింటిని గాంచెను. అప్పుడు వీరుఁడగు హను మంతుఁడు ఆబంగారు వృక్షములకాంతివలన, మేరుపర్వతముకాంతివలన సూర్యుఁ డు బంగారుమయముగాఁ గనఁబడునట్లు, తాను బంగారువన్నెతో చూపట్టఁగా 'నే ని ప్పుడు బంగారమయితిని' అని తలఁచుకొనెను. అతం డట్లు, బంగారువృక్షసమూహము లతోఁ గూడినదై, వాయువు వీచుటచే వానికిఁ గట్టియున్న వందలకొలఁది చిఱుగంటలు మ్రోఁగఁగా ననంతములగు శబ్దములతోఁ గూడియున్న యాయశోకవనినిజూచి యా శ్చర్యము నొందెను. ఆమహాబాహుఁడు పూచినకొనలు గలిగి రమణీయమై, లేఁత మొలకలును జిగుళ్లునుగలిగి యాకుజొంపంబుల బొంపరుచుండు నాశింశుపావృక్షము నెక్కి తనలోఁ దాను 'సీత రామునిం జూచుటకు నువ్విళు లూరుచుండునది గావున దుః ఖమునఁ గంది కుంది విరహిణికి నుబుసుపోకకు వనవిహారాదు లిష్టముగాన యిచ్చట నిటునటు దిరుగుచు నుండవచ్చును. కాన నే నిచ్చటనుండి యాబిడను జూచెదను. దురా త్ముఁడగు రావణునియశోకవనిక యిది మిగుల రమణీయముగానున్నది. మఱియు నిది చంపకవృక్షములను చందనవృక్షములను పొగడచెట్లను సీటుగులుకుచున్నది. ఈతా మరకొలనును మిగుల రమ్యమై యెంతయు పక్షిసమూహములచే వెలయుచున్నది. రాముని దేవి, జనకరాజకూఁతురు, ఆసీత, యీతామరకొలఁకునకుఁ దప్పక వచ్చును. ఆరామామణి, రాముని దేవి, రామునిగారాబు చెలువ, జానకి, వనముల గ్రుమ్మరుటయం దాఱితేఱినది గాన యీవనికి సందేహము లేక వచ్చును. అట్లుగాదేని, కొదమలే

*ఇందులకు 'సచ్ఛాత్రా స్సవితర్దికా స్సర్వ సౌవర్ణవేదికాః' అని మూలము. 'సౌవర్ణవేదికాః' అనుటకు 'ఆపెద్దయరుఁగులపయిని రచింపఁబడిన బంగారుఅరుఁగు'లని మహేశ్వరతీర్థులు.

డికింబోలె బెళుకుం గన్నులు గలయా పూజ్యురాలు, సీత, రామునిగుఱించినచింతచేఁ
గృశించి పండితురాలుగాన విరహతాపముఁ బోఁగొట్టు నుపాయ మెఱింగి, యశోక
వనమందలి యీ తామరకొలఁకుదాపటివనమునకు వచ్చును. సొగసుంగన్నుంగవ
గల యీ యన్ను, ఎప్పుడును వనమున వసించుటయం దాసక్తిగలిగియున్నయది;
మఱి వనమునం దిరుగుచుండు స్వభావమునుగలది. కావున నిప్పుడు రామునింబాసిన
దుఃఖమునఁ బురపురం బొక్కుచున్నది గావున, ఆతాపమును బోఁగొట్టుకొనుటకై
యీవనమునకు నవశ్యము రాఁగలదు. రాముని ప్రియభార్యయు, జనకమహారాజుకూఁ
తురును, పతివ్రతయునగు సీత, మునుపు ఎప్పుడును వనమునందుఁ జరించుచుండు వారి
కుశలముగోరుచు, వారలతోఁగూడ వాసముసేయ నువ్విళులూరుచుండినది. ఇదినిజము.
నదియీవనము గలిగి వెలుఁగు నావరవర్ణిని, ఆ జానకి, సంధ్య నుపాసించుటయందు
నాసక్తిగలది గాన ప్రతిదినమును సంధ్య నుపాసించుటకై మంచిజలము గలయీ
నదికి నిశ్చయముగా వచ్చును. సుందర మగునయీయశోకవనిక రాజేంద్రుఁడగురా
ముని ప్రియభార్యయు నతిసుందరియు నగుసీతకుం దగియున్నది. చంద్రునింబోలె
సుందర మైననెమ్మొగము గలయీదేవి బ్రతికియుండునేని, అవశ్యము మంచిజల
ములుగల యీనదికి వచ్చును' అని యాలోచించెను. మహాత్ముఁడగు హనుమంతుఁడు
యిట్లాలోచించి రాజేంద్రుఁడగు రామునిపత్ని సీత రాకకు నెదురుసూచుచు, నలు
ప్రక్కలఁ బరికించుచుఁ జక్కఁగాఁ బూచి యున్నయావృక్షమునందలి యాకుజొంప
ముల దట్టమున దాఁగియుండి యందుఁగల విశేషముల నన్నిటిని గాంచినవాఁడయ్యె.
ఇది పదునాలుగవసర్గము.

హనుమంతుఁడు సీతను జూచుట.

ఆహనుమంతుఁడు, ఆశింశుపావృక్షముపైనుండి సీతాదేవిని వెదకువాఁడై
నాలుగుప్రక్కలను పలువిధములఁ జూపులు నిగుడ్చుచు, అట్లాయశోకవనిక నంత
యును గలయఁజూచినవాఁడయ్యె. అది కల్పవృక్షపుఁదీఁగలచేతను వృక్షములచేతను
వెలయుచు, మిక్కిలి మేలగు వాసనలు గుబాళించుచు, నన్నియెడల చక్కఁగా నలం
కృతమై యొప్పుచుండెను. మఱియు నందనవనము బోలెఁ జూపట్టుచు, మృగములును
పక్షులును మెండుగాఁ గలిగి, మేడలను నుప్పరిగలను గ్రిక్కిఱిసి, కోకిలారవములు
బోరుకొన, బంగారుతామరలును గలువలును గలనడబావులతోను, పెక్కాసనముల
తోను ఆస్తరణములతోను అనేకములయిన నేలమాళిగలతోను శోభిలుచుండెను.
అందలివృక్షములు సమస్తఋతువులందును పువ్వులు పూచుచుఁ బండ్లు పండుచును
దానికి సొలుపు గూర్చుచుండెను. ఎఱ్ఱఁగాఁ బుష్పించి యున్నయశోకవృక్షముల కాంతి
చే నప్పు డుదయించుచున్న సూర్యునివలెఁ బ్రకాశించుచు జ్వలించుచున్నదో యనం ద
గియుండెను. నానావిధములగు పక్షులు ముక్కులం గఱచుకొన్న పువ్వులచే నివ్వటిల్లు



చు, గుంపులుగుంపులుగా నెగిరి యందలిచెట్లపైఁ దటాలునఁబడుటయు, వానితాకుడు సహింపలేక
లతాంకురముల యాకులన్నియు రాలఁగా, ఆవృక్షములచే నది యాకులులేని
రిత్తకొమ్మలుగలదిగాఁ జేయఁబడుచున్నదో* యనునట్లు చూపట్టుచుండెను. కొనమొ
దలుకొని వేళ్లవఱకు దట్టముగాఁ బూచి చూపఱశోకములం బోఁగొట్టుచున్న యశో
కవృక్షములును, పువ్వుజొంపముల పెనుబరువున మిక్కిలి వంగినవగుటం జేసి నేలను
దాఁకుచున్నట్టు కనుపట్టుచున్న పూచిన కొండగోఁగులును, చక్కఁగాఁ బుష్పించి
యున్న మోదుగుచెట్లును, నందు చెలువుసూపుచుండెను. ఆవనమందలి ప్రదేశము,
అట్లు చక్కఁగా పూచియున్నవృక్షములకాంతిచే మండుచున్నదివోలె నలుగడల
చూపట్టుచుండెను. ఆవనమునందు సురపొన్నచెట్లును, ఏడాకులయరటులును, సంపెం
గచెట్లును, విరిగిచెట్లును, పెక్కులు వేళ్లుపెరిఁగి చక్కఁగాపూచి యెంతయు పొలుచు
చుండినవి. ఆవనమునందు, అశోకవృక్షములు కొన్ని బంగారురంగు గలిగియుఁ,గొన్ని
యగ్గిజ్వాలవలె మెఱయుచును, గొన్ని నీలంపుఱాలతోను గాటుకతోను సాటియై
య్యునిట్లు వేలకొలఁదిని విలసిల్లుచుండినవి. మఱియు నది పలువిధము లయినవృక్ష
సమూహములతోఁ గూడిననందనవనము నతిక్రమించినదై, కుబేరుని చైత్రరథమువలె
చిత్రమై, అచింత్యమును దివ్యమును రమణీయమునై, మొల్లెడల కాంతిం దళు
కొత్తుచు, పుష్పము లనునక్షత్రగణములతో రాణించుటం జేసి రెండవయాకాశమనం
దగి, పుష్పము లనురత్నసమూహములచే చిత్రితమైనదిగాన యయిదవసముద్రమో
యన నొప్పుచు, సమస్తఋతువులందును పుష్పములు నెఱసియుండ, వృక్షములు తేనె
వాసనలు గుబాళించుచుండ, నొప్పుచుండెను. ఆ యుద్యానము, మఱియు నానావి
ధములగు ధ్వనులు గావించుచుండు మృగసమూహములును పక్షులును గలిగి రమ
ణీయమై వెలుఁగుచు, పెక్కువాసనలు గుబాళించుచుండు వాయువుతోఁగూడి మనో
హరమై సుగంధసంపన్న మగుటం జేసి, గంధపరిపూర్ణమైన పర్వతరాజమగు రెండవ
గంధమాదనమువలెఁ జూపట్టుచుండెను. ఇట్లయ్యశోకవనిం జూచి వానరతిలకుఁ డా
హనుమంతుఁడు, అందే కొంతదాపున మిక్కిలి యున్నతమై బౌద్ధాలయమువలె నిర్మి
తమై యున్న యొకప్రాసాదమును జూచెను. అది నడుమ వేయిస్తంభములచే ధరిం
పఁబడినదై, కైలాసపర్వతమువలెఁ దెల్లగా నుల్లసిల్లుచుండెను. దానికి పగడములతోఁ
జేయఁబడిన మెట్లును మేలిబంగారముతోఁ గావింపఁబడిన యరుఁగులు నుండినవి. అది
కన్నులను దొంగిలునట్లు మిఱుమిట్లు గొలుపుచు, కాంతి నెంతయుఁ దళుకొత్తుచు
నిర్మలమై, మిక్కిలి పొడవగుటం జేసి యాకాశము నొరయునట్లు చూపట్టుచుండెను.

---

* ఇందులకు 'నిష్పత్రశాఖాం విహగైః క్రియమాణామివాసకృత్ । వివస్త్రామివ విభ్రష్టైః
పుష్పావతంసకైః' 'పటాలున పెక్కుపక్షులు కొమ్మలపైఁ వ్రాలఁగా వానిచే నందలియాకులు కప్పఁ
బడుటచే నది యాకులులేని పట్టికొమ్మలు గలదానివలె నున్న'దని మహేశ్వరతీర్థులు.

సీతాదర్శనఘట్టము.

అంత నాహనుమంతుఁడు, ఆవనమున మాసినచీరగట్టి, చుట్టును రాక్షసస్త్రీలు క్రమ్ముకొని కావలియుండ, ఉపవాసమునఁ గృశించి, విన్ననై, మాటిమాటికి నిట్టూర్పులు పుచ్చుచు, శుక్లపక్షము మొదట విమలం బయినచంద్రకళవలె తేజంబు గుందియున్న యొక చెలువం గాంచినవాఁడయ్యె. ఆమెరూపు మిక్కిలియు మాఱియున్నందున మిక్కిలి కష్టమున మెల్లగా గుఱుతు తెలియుచుండెను. ఆబిడ మనోహరమైన మేనికాంతిగలిగి, మాసినచీరగట్టి యుండుటవలన పొగగుంపుచే పొదువంబడిన యగ్నిజ్వాలవలె వెలయుచుండెను. మఱియు నాచెలువ యుత్తరీయములేక పచ్చనై మాసియున్న మేలికట్టుపుట్టము నొక్కటినే కట్టియుండెను. అప్పుడు భూమినుండి యావిర్భవించుచున్న దానివలె బురదతోఁ గూడినదై, దగ్గఱనుండి యలంకరించువా రెవ్వరును లేనందున నలంకారముమాలి, తామరలు లేని తమ్మికొలంకువలె, రాముండు లేక కొమరుదూలియుండెను. ఆబిడ, పరపురుషుని బారిం జిక్కితిమే యని లజ్జితయై, పతివియోగదుఃఖమున పురపురం బొక్కుచు, వసివాళ్ళువాఁడి, జాలిం గొలుపుచు, రావణుబారిం జిక్కి యంగారకగ్రహముచేఁ బీడితయగు రోహిణివలె నవయుచుండెను. ఆయమ, మొగమంతయు బాష్పజలంబుల దొప్పఁదోఁగ, * దీనయై, యశనము లేమిచే కృశించి, యెప్పుడును శోకముపాలయి, యెడ తెగని చింతంబడి, నిత్యమును దుఃఖమే గతియై యుండెను. ఇంతేకాక యాపడంతి తనకుఁ బ్రియము నజనమును జూడం గానక శత్రువులగు రాక్షసీగణమునే చూచుచున్నదై, తనజాతిపదువును బాసి కుక్కలగుంపుచే క్రమ్ముకొనఁబడినయాఁడులేడివలె వెఱగుడుచుచుండెను. ఆచెలువ, నల్లనిసర్పమువలెఁ గారుకొనుచు మొలవఱకు వ్రేలాడుచున్న యొంటిజడగలిగినదై శరత్కాలమున నల్లనై గారుకొనువనపంక్తితోఁ గూడిన భూమివలెఁ గొమరారుచుండెను. ఆమె సుఖములనుభవించుటకే తగినది; ఇదివఱ కెన్నఁడును వ్యసనములంబడి యెఱుఁగనిదయ్యు నప్పుడు దుఃఖములపాలయి మిక్కిలియుఁ దపించుచుండెను. అట్లు విశాలమయిన కన్నుఁగవ చెన్నునూవ మిక్కిలియు మలినయై చిక్కియున్న యాచెలువను చక్కఁగాఁజూచి యతఁడు యుక్తియుక్తములయిన కారణములచేత 'ఈయమయే సీత' యని యూహించెను. అతఁడు 'కామరూపియగు నారాక్షసుఁ డప్పుడు కొనిపోవుచుండిన చెలువకు నెట్టిరూపముండెఁగా మేము చూచితిమో యట్టిరూపమే యీబిడకున్నది' యని యూహించెను. పున్నమచందురునింబోలు నెమ్మొగమును, సొబగయిన కనుబొమలును, సొగసుగులుకు వట్రువగుబ్బచన్నులును, గలిగి తన దేహకాంతులవలన దిక్కులనెల్లఁ జీకట్లు

---

* ఇట దీనతయు కృశత్వమును మరల మరలఁ జెప్పుట దైన్యాతిశయము కృశత్వాతిశయమును దెలుపుటకుఁ గాన దోషములేదని తెలియునది. మఱియు 'ఉపవాసకృశామ్' 'కృశామనశనేవచ' అని నిరాహారయైయుండునట్లు ఇచటఁ జెప్పఁబడుటచే పూర్వము ఇంద్రుఁడొసంగిన పాయసము భక్షించు వృత్తాంతము కల్పితముగాని నిజముగాదని యెఱుంగునది.

పోఁగొట్టి దేదీప్యమానములు గావించుచు, నల్లనై నిగనిగలాడు నెఱికురులును, దొండపండువలె నెఱ్ఱనయిన పెదవియు, సన్ననినెన్నడుమును, చక్కఁగా నమరియున్నయడుగులును బెడఁగునూప, తామరపూరేకులవలె కన్నుంగవ చెన్నార, మన్మథునిరతియుంబోలె నాసీత పొలుపారుచుండెను. మఱియు నాకొమ్మ సమస్తజగమ్మునకును మనమున కింపై, సంపూర్ణచంద్రప్రభవలె వెలుఁగుచు, మిక్కిలియుఁ జిక్కియున్న చెలువంపుమేనితో భూమిపయిఁ గూర్చుండి, నియమము నూనియున్న తాపసివలె కనుపట్టుచు, భయముగొని మిక్కుటముగా నిట్టూర్పులు పుచ్చుచు, సర్వరాజ్యకన్యయుంబోలె, జెన్నారుచుండెను. ఆబిడ పెనుదుఃఖపరంపరలు మిక్కిలియు పయింబయిఁబర్వఁగా చెలువు గంది కుందుచు, పొగలగుంపులు గ్రమ్ముకొన్న యగ్నిజ్వాలవలెఁ గాంతి దూలి యుండెను మఱియు నాముద్దియ సందేహముతోఁగూడినయర్థము గలమన్వాదిస్మృతివలెను, క్షీణించిన సంపదవలెను, ఫలాభావముచే నమ్మికలేక వమ్మయిన శ్రద్ధవలెను, భగ్నమయిన యాశవలెను, విఘ్నమునొందిన కార్యసిద్ధివలెను, కలఁకఁ జెందిన బుద్ధివలెను, లేనిపోని యపవాదముచేతం దూలిన కీర్తివలెను, స్రుక్కుచు రామునిం బొందుట కేయుక్తి లేమింజేసి యారాటపడుచు, రాక్షసుండగు రావణుఁ డపహరించి తెచ్చుటవలనఁ గృశించి, సత్తువయు నశించి, జింకపిల్లకుంబోలె జెళుకులయిన కన్నుంగవ నిటునటు నలుప్రక్కలం జూచుచు, కన్నీళ్లు మిక్కిలియుఁ గ్రమ్మి నల్లనై వంకలు దిఱిగిన కనుఱెప్పలతోఁ గూడి, కలఁగంబాఱియున్న నెమ్మొగముతో మాటిమాటికి నిట్టూర్పులు పుచ్చుచు, మురికి దొంపిగొనియున్న మేనితో, విన్ననై, యలంకారములకుం దగినదయ్యు భర్తృవిరహమునుబట్టి యలంకారము మాలి నల్లనిమబ్బులచేఁ గప్పంబడిన చుక్కలఱేనికాంతియుంబోలెఁ జూపట్టుచుండెను. మాటిమాటికి నభ్యాసము సేయకుండుటవలన నెలకొనక మఱవంబడిన విద్యయుంబోలెఁ గృశించియున్న సీతను మాటిమాటికిం జూచి, యాహనుమంతునిబుద్ధికి 'ఇల్లు చిక్కి స్రుక్కి మలినమైయున్నదే! ఈబిడ సీత యగునో, కాదో' యని సందేహము నొందినదయ్యె. చక్కఁగా శబ్దవ్యుత్పత్తి తెలియనివాఁడు తానొకమాటను జెప్పఁగా నది శబ్దవ్యుత్పత్తిచే సవరింపంబడనందువలనఁ జెప్పఁదలఁచిన యర్థమునుగాక వేఱొకయర్థమును బ్రతిపాదించునదై పిదప వాఁడు శబ్దవ్యుత్పత్తి గలిగినపిదప దానియర్థము నిది యని తెలియునట్లు, హనుమంతుఁడు అలంకారము లేక యుపవాసాదులచే మాఱురూపు నొందియున్న సీతను రాముఁడుచెప్పిన యడియాలములఁబట్టి యాలోచించి పిదప బహుకష్టమునఁ దెలిసికొన్నవాఁడయ్యె. హనుమంతుఁడు అనిందితయైన యావాలుంగన్నుల రాజకుమారినిఁ జూచి యుపపాదకములయిన కారణములచేత సీత యని యూహించెను. రాముండు హనుమంతునితో బయలుదేఱునపుడు సీతయంగములం దేయేయాభరణము లుండునట్లు చెప్పెనో యా యాభరణములన్నియు సీత పతివ్రత గావున భర్తృవిరహంబున దాల్పఁదగదని చెట్టుకొమ్మ

లకుఁ గట్టియుంచుటం గాంచినవాఁడయ్యె. అవి చక్కని పనితనము గలకుండలము
లును, త్రివర్ణకపుఁబువ్వులరూపునఁ జక్కనై యేర్పడియుండు కర్ణపార్శ్వభూషణ
ములును, మఱియు వానిలో హస్తములందు మణులచేతను బగడములచేతను రచి
తములై వింతవింతలగు నాభరణములును, ఆబిడవిరహతాపము వేఁడిమి సోఁకి నల్లఁబా
ఱియుండెను. మఱియు నతం డాబిడ యవయవములందు, ఆయాయాభరణములు
చాలఁగాలముగాఁ దాల్పఁబడిన వగుటవలన, అపుడు విడువంబడినను, వానిని వానియా
కారములుగా నేర్పడియున్న ముద్రలనుం జూచెను. హనుమంతుఁడు వానినిజూచి 'రా
ముండడిగియాలముగాఁ జెప్పిన యాభరణములే యివి యగునుగాని వేఱుగాదు. ఆఋశ్య
మూకమునందు సీత యేయాభరణములను బడవైచెనో యా యాభరణములు నా
కిచటఁ గనఁబడలేదు. అప్పుడు పాఱవేయని యాభరణములే యిప్పుడున్నయవి య
గును. ఇందులకు సందేహము లేదు. అప్పుడు ఋశ్యమూకపర్వతముపయిని, పసుపు
రంగుగలిగి బంగారు పట్టువలె మెఱయుచుండిన మేలియుత్తరీయమును, జాఱవిడువం
బడి చెట్టుకొమ్మకుఁ దగిలియుండఁగా, వానరులు చూచిరి. మఱియు గల్లుగల్లుమని మొ
రయుచు గొప్పలైయున్న మేలియాభరణములును భూమిపై వైవంబడఁగా వారు
చూచిరిగదా. అవియెల్లను నీబిడతీసి పాఱవైచినవే యగును. ఈవస్త్రము బహు
కాలముగా విడువక తొడుగంబడుటవలన చాల నలఁగుడువడి మిక్కిలి మాసియు
న్నది. అయినను, ఆపర్వతముపయి పాఱవైవఁబడినదానియట్లు అదేరంగును అదే
కాంతియును గలిగియున్నది. ఎవ్వతి, రావణుఁ డపహరించుకొనిపోవుటచే రామునికన్ను
లకుఁ గనఁబడకున్నదయ్యును, అతఁ డెల్లప్పుడును మనంబున ధ్యానించుచుండుటంబట్టి,
యెప్పుడు విడువక యారామునిమనముననే యుండునో, బంగారువంటి మేనిరంగుగల
యట్టిచెలువయే, రాముని ప్రియమహిషియగు నట్టిసీతయే, యీబిడయగును. రాముఁ
డవ్వతినిగుఱించి కారుణ్యము, అక్రూరత్వము (ఆశ్రితరక్షణైకస్వభావము), శో
కము, మన్మథవికారము అను నీనాలుగింటిచేతను, అనఁగా ఆపత్కాలమందు స్త్రీలను
రక్షింపవలయునే యట్లు రక్షింపకపోతినే యని కారుణ్యముచేతను, మనల నాశ్ర
యించినదానిని రక్షించుటకు లేకపోయినదే యని ఆశ్రితరక్షణైక స్వభావముచేతను,
వేదములు పురుషుని దేహములో సగము భార్యయని చెప్పునట్లు నాలో సగమయిన
నాయిల్లాలు అగపడకపోయినదే యని శోకముచేతను, నామనస్సునకు నింపుగూర్చు
ప్రియురాలు కానకున్నదే యని మన్మథవికారముచేతను, ఇట్లు నాలుగింటిచేతను బ
రితపించుచున్నాఁడో ఆసీతయే యీసుదతి. ఈదేవిశరీరమును అంగప్రత్యంగముల
సౌందర్యము నెట్టిదో రామునిశరీరమును అంగప్రత్యంగముల సౌందర్యమును నట్టి
వే యగును. రామునిశరీరమును అంగప్రత్యంగసౌందర్యము నెట్టిదో యీబిడశరీ
రమును అంగప్రత్యంగసౌందర్యమును నట్టివే యగును. కాన యతనికి నల్లనికన్నుం
గవ గలయీచిన్నారి తగియున్నది. ఈసీతమనను రామునియందు స్థిరముగా నెలకొ

నియున్నది. కాఁబట్టి యీబిడ ముహూర్తమైనను జీవించుచున్నది. రాముని మనస్సు ఈబిడయందు దృఢముగా నెలకొనియున్నది. కాఁబట్టి యతఁడు ముహూర్తమేనియు జీవించుచున్నాఁడు. ఇట్లిరువురును ఒండొరులమనస్సులయందు నెలకొనియుండుటచే నిట్లు బ్రతికియున్నారు గాని లేనిచో ముహూర్తము నేపయిన బ్రతికియుండలేరు. *రాముండు సీతలేకుండియు దేహమును ధరించియున్నాఁడే! సీతమాత్రము స్వతంత్రురా

* ఇందులకు 'దుష్కరం కురుతే రామో హీనో యదనయా ప్రభుః। ధారయత్యాత్మనో దేహం న శోకే నావసీదతి' అని మూలము. విశేషార్థము:-'అన్యత్ర భీష్మాద్గాంగేయా దన్యత్ర చ హనూమతః। హరిణీఖురమాత్రేణ చర్మణా మోహితం జగత్' అని భీష్మునితో పాటిగా జింకగిట్టంతయైన స్త్రీయవయవవిశేషమునకుఁ జిక్కుపడక యత్యంతవిరక్తుఁడైయుండు హనుమంతుఁడుగూడ సీతకు నమస్కరించి యాకె వైలక్షణ్యమును ఆమెయున్న దైన్యమునుజూచి యీబిడను రాముఁడిట్లు కష్టపెట్టుచున్నాఁడే యని గర్హించుచున్నాఁడు.(దుష్కరం కృతవాన్ రామః) నేనుగొప్పసముద్రము దాఁటి మిక్కిలిదుష్కరమైన కార్యమును జేసితి ననుకొంటిని. రాముఁడు నాకంటె దుష్కరమగు కార్యము చేసినట్లు తోఁచుచున్నదే.(రామః)ఏకపత్నీవ్రతుఁడై సీతతప్ప తక్కిన స్త్రీలయందు వర్తింపనిరాముఁడు, (దుష్కరం)ప్రణయగతి నెఱింగి పుట్టినవారు చేయశక్యముగాని యొకకార్యము జేసినాఁడు, (దుష్కరం) అడవికిఁ బోవునప్పుడు సీతనుగూడ వెంటఁదీసికొని పోయినరాముఁడు తన కింతకుమునుపు చేయవలసి కాకుండిన యీ సంసారమును జేయఁబూని తప్పిపోయెనా? యన్నచో, (కృతవాన్) చేతులారఁ జేసియేయున్నాఁడు. ఇట్లతఁడు చేసినదేమనఁగా,(రామః) సీతను బాసియు 'కసుగందక రమ్యముగా నే యున్నాఁడు.(రామః) సీత నెడఁబాసినందులకు మృతప్రాయుఁడుగాని పనులు మఱచి మొగము తెల్లఁబాఱి దేహము కృశించి కాలు చేతులు దిటవుతప్పి మరులుకొని యుండవలదా? దీనికిగుఱించియే సీతయు. 'కచ్చిన్న తద్ధేమసమానవర్ణం తస్యాననం పద్మసమానగన్ధి' అని మొగమునందు కాంతియు వాసనయు మాసిపోక యున్నదా? యని హనుమంతు నడిగినది. (రామః) నివురుఁగప్పిన నిప్పుగానుండెనుగదా. అనఁగా పైకి మంచివానివలె కనఁబడి తీసికొనిపోయి నట్టడవిలో మెడఁబట్టి త్రోసివేసెనుగదా! 'కర్మవశమున ఆమె అపహృతయై పోయెను గాని యితఁడు తాను మెడఁబట్టి త్రోయలేదే. కనుక త్రోసెననవచ్చునా?' యని యడిగినచో నతఁడు ఈబిడయందు ప్రీతుఁడైయుండెనేని యెవంత నేపయినను ఎడఁబాయునా? (హీనో యదనయా) ఈబిడను బాసి జింకవెంటఁబోయినందుచేఁగదా సీత యపహృతయైనది, (అనయాహీనః) 'అనన్యభావా మనురక్తచేతసాం త్వయావిహీనాం మరణాయనిశ్చితాం' అన్నట్టి యీబిడనుగదా యతఁ డెడఁబాసెను. (అనయాహీనః) 'అప్రమేయం హి తత్తేజో యస్య సా జనకాత్మజా' 'అనన్యా రాఘవేణాహం భాస్కరేణ యథా ప్రభా' అని తన్నింతమాత్రమును బాసియుండఁజాలక తనకు గనికరము చూపఁదగిన యీబిడ నా విడువఁదగును? (ప్రభుః) ఏమియు నెఱుఁగనివాఁడు-ప్రభుత్వమనఁగా ఎఱుఁగమియేసుమీ. (ప్రభుః) పేరిమిమాత్ర మున్నదిగాని కూరిమిలేదుగదా యితనికి, (ప్రభుః) ఏనుఁగులను గుఱ్ఱములను గట్టను, రాజధానిని ఏలను, లెక్కలువినను, నేర్చునుగాని ప్రణయధారయందు నెందటిముక్కయు నెఱిఁగినవాఁడు గాఁడు. (ప్రభుః) స్త్రీయొక్కకష్టము నెఱుఁగనివాఁడు 'బహుధా విజాయతే' 'బహూని మే వ్యతీతాని జన్మాని' అని యెన్నియో పుట్టుకలు పుట్టినవాఁడు. అన్ని పుట్టుకలప్రవాహములో నొకపుట్టుకయందయినను స్త్రీయైపుట్టినఁగదా వారుపడుకష్టముల ననుభవించి స్త్రీలనుభవించెడు దుర్భరదుఃఖమిదియని యెఱుంగును. ఇట్లు ప్రభువై యీతఁడు చేసిన దేమనఁగా, (ధారయత్యాత్మనో దేహమ్) సీతవంటిభార్య నెడఁబాసిన

లు గాదు గావున దేహము విడువఁజాలదు. రాముఁడు పురుషుండగుటచే స్వతంత్రుఁడై యుండియు దేహమును విడువక పెట్టుకొనియున్నాఁడే! మఱి దుఃఖమున స్రుక్కి చిక్కక యున్నాఁడు. ఇది దుష్కరమైన కార్యము. ఇట్టిదియు నతఁడు చేసియున్నాఁడు. ఇట్లు మఱెవ్వరు నుండఁజాలరు. ఉత్తమకాంతారత్నమయిన యీసీతనువిడిచి యింత వఱకు నా మహానుభావుఁడు రాముఁడు ముహూర్తమేనియు బ్రతికియున్నాఁడు. ఇట్టి సతినివిడిచి మఱొకఁడుండలేఁడు గావున నతఁడట్టివారికిఁ జేయ నలవికాని కార్యమును జేయుచున్నాఁడు' అని చింతించెను. వాయుకుమారుఁడు హనుమంతుఁ డప్పుడు అట్లు మాసినచీరఁగట్టి యుపవాసాదిపతివ్రతాధర్మములతోఁ గూడియున్న సీతంజూచి, యుబ్బునొంది, మనంబున రామునిం దలంచుకొని అతనిని మరలఁ బొందుట కుపయుక్తమైన పతివ్రతాధర్మములందు సీత వర్తించుచుండుటచే ప్రభుండగు రాముండు మహాభాగ్యవంతుఁడే యని యతనిం బొగడినవాఁడయ్యె. ఇది పదునేనవసర్గము.



హనుమంతుఁడు సీత యున్న దుర్దశనుజూచి మిక్కిలియు విలపించుట.

వానరపుంగవుండగు హనుమంతుఁడు ప్రశంసింపం దగినసీతాదేవినిని మనోహరము లగుకల్యాణగుణములు గలరామునిం బ్రశంసించి, మఱలఁ జింతలో మునింగినవాఁడయ్యె. ఆ తేజోవంతుఁడు హనుమంతుఁడు ముహూర్తము సేపాలోచించి యంతం గన్నులఁ గన్నీరు చిప్పిలి కలఁతనొందింప, సీతం గూర్చి తనలో 'ఈబిడ గురువులచే శిక్షితుఁడై పరమధార్మికుఁడెగు లక్ష్మణునికిఁ బూజింపఁదగినది; మఱి యతనియన్నయు జగద్ర

రాముఁడు సముద్రములోఁబడి చచ్చిపోయినను దా చిరస్థాయియును (ధారయతి) దేహమును ధరించి యున్నాఁడే! ఇంతవఱకు నతనిని త్రివక్రించియుండవలదా? అయినను నిత్యమైనస్వరూపము నశించునా? యున్నచో, (ఆత్మనో దేహం) నిత్యమగుస్వరూపము నశింపబడుయుండినిదు. 'ఇక్ష్వాకుగృహితాళిమలో రుదేహా' అని యిద్చరివిధ్చిట్లు నిరాహారుడై నను ధరించినవాఁడుగాన తెచ్చి పెట్టుకొన్న దేహమును విడువఁగూడదా? అయినను 'నిత్యం తన్యాకృతిధరం' అనియుండుటచే స్వరూపమునకె నతినిరూపముగూడ నిత్యముకాదా? అదియట్లు విడువఁగూడును? అన్నచో (రామ ఆత్మనో దేహమ్) అప్రాకృతదేహమును విడువఁజెప్పితివా? లేదే! ఇప్పట రాముఁడై యుత్తమప్రాకృతదేహమును విడువరాదా? (ఆత్మనో దేహమ్) తా నొక స్త్రీయైయుంటున్న స్త్రీవలె పరద్రవ్యముగఁ దలఁచినాఁడా! లేదే! స్వతంత్రుఁడై తనదేహమును తనకు స్వాధీనముగాఁ గలిగియున్నవాఁడుగాన తనదేహమును తా నేల పోఁగొట్టుకొనరాదు: (ఆత్మనో దేహమ్) అతనిదేహము అతనికి సొంతమా! అది 'భక్తానామ' అన్నట్లు భక్తులయిన యితరులదిగదా యన్నచో ఇతరులదేహమును దా నేమి చేయుటకై యుంచుకొన్నాఁడు? అన్నచో అతఁ డేమి చేయఁగలఁడు. తాను గూర్పుమాయుటకు సాధనమొకటియుండిరి! యుండఁగా (నశోక వానసీవతి) శోకముండఁగా వేఱొకసాధనముండదయునా? (నశోక వానసీవతి) 'శోకాగ్నిః ప్రధక్ష్యతి' అన్నట్లు శోకమనెడి పెద్దనిప్పు ఉండఁగా మఱియొకటి కావలయునా? తాను మాపుమాయుటకు అది యొక్కటియుచాలునే. అదియుండియు, మచ్చుమాసిపోక కుగిందియున్నాఁడే! ఏమాశ్చర్యము' అని యర్థము. తనిశ్లోకము.

తుకుఁడు నగు రామునికిఁ బ్రియురాలైనది. ఇట్టి సీతయును దుఃఖమునఁ బీడితయగునేని యిఁక కాలము నతిక్రమింప నెవ్వరికిని దరమే కాదు. ఈసీత తా నేమియుఁ బ్రయత్నము నేయకయే యాశ్రితరక్షణమే వ్రతముగాఁ గలవాఁడు రాముఁడని తెలిసినది; అతఁడే ప్రయత్నము నేయునని యెంచినది. రాముఁడు మృగమని వెంటఁబోఁగా అది మారీచుఁడని కనుఁగొన్న మహాబుద్ధిమంతుఁడగు లక్ష్మణుఁడు ప్రయత్నము సేయునని యెంచినది. రాముఁడు తలం దాల్పవలసినంత వాల్లభ్యము గలయాదేవి తన ప్రాణములే నశించునంతటికాలము సంభవించినను గూడ కొంచెమైనను కలగుండు నొందక వర్షాకాలము వచ్చినపుడు గలంగని గంగానదివలెఁ బొలుచుచున్నది. * స్వభావమునను, వయసునను, నడవడియందును, కులమునందును, సాముద్రిక శుభలక్షణములందును, రామున కనురూపయై సీతయున్నదిగాన యాబిడకు నతఁడు దగియున్నాఁడు. నల్లనివాలుఁగన్నులు గలయాబిడయు అతనికిఁ దగియున్నది' అని విలపించెను. ఆహనుమంతుఁడు, క్రొత్త బంగారునుంబోలెఁ గ్రాలుచు లోకంబునకెంతయుఁ బ్రియంబు గూర్చుచు లక్ష్మీదేవిం బోలియున్న సీతం జూచి రాముని మనంబునఁ దలంచుకొని

---

* 'తుల్యశీలవయోవృత్తాం తుల్యాభిజనలక్షణామ్। రాఘవోఽర్హతి వైదేహీం తం చేయమసితేక్షణా' అని మూలము. విశేషార్థము:— (తుల్యశీలవయోవృత్తామ్) శీలమనఁగా స్వభావము. 'అస్యా దేవ్యా మనస్తస్మింస్తస్య చాస్యాం ప్రతిష్ఠితమ్' 'ఆదేవిమనస్సు రామునందును రాముని మనస్సు ఈమెయందును స్థిరముగా నెలకొనియున్నది' అన్నట్లు రామునకనురూపమైన స్వభావముగలది. (తుల్యవయస్కాం) రామునకు అనురూపమైన వయస్సుగలది. పదునాలుగేండ్లవానికి పండ్రెండేండ్ల వయస్సుగలదియే తగినది యన్నట్లు అతనికిఁ దగినవయస్సుగలది. (తుల్యవృత్తాం) రామున కనురూపమైన చారిత్రముగలది. 'దోషో యద్యపి తస్య స్యాత్ సతామేతదగర్హితమ్' 'అతనియం దొకదోషమున్నను అది సజ్జనులకు నిందితముగాదు' అన్నట్లు దోషముగూడ భూష్యముగానే యుండునట్టి వృత్తముగలవాఁడు రాముఁడు 'పాపానాం వా శుభానాం వా వధార్హాణాం ప్లవంగమ। కార్యం కరుణమార్యేణ న కశ్చిన్నాపరాధ్యతి' 'హనుమంతా! పాపులయినను మంచివారయినను జంపఁదగినవారయినను పూజ్యుఁడగు రామునకు దయచూపుటయే యుక్తము. అపరాధము సేయనివాఁ డెవ్వఁడును లేఁడుగదా' అని తన్ను హింసించిన రాక్షసస్త్రీలనుగూడఁ జంపవలదని వేఁడుకొన్నట్టివృత్తముగలది సీత. అట్టివృత్తముగల రామునకు నిట్టి అనురూపమైనవృత్తము సీతగలిగియున్నదనుట. (తుల్యాభిజనలక్షణా.) (తుల్యాభిజన) అనురూపమైన కులముగలది. (తుల్యలక్షణాం) లక్షణమనఁగా సాముద్రికలక్షణము సార్వభౌమలక్షణుఁడగు వానిభార్యకుండవలసిన సాముద్రికలక్షణములన్నియుఁ గలది. ఇట్టిది కావుననే (రాఘవోఽర్హతి వైదేహీం) రామునకు సీత దగియున్నది. (తం చేయమసితేక్షణా) రాముఁడు సీతకుఁ దగియున్నాఁడు, లోకమున సౌందర్యాదులు గలదానికి సౌందర్యాదులన్నియుఁ గలవాఁడు లభింపఁడు. వీరిరువురికిఁ సర్వలక్షణములును పరస్పరము సంపన్నములై యున్నవిగా! యని యాశ్చర్యపడుచున్నాఁడు. అయితే సీతకు 'అసితేక్షణా' 'నల్లనికన్నులుగలది' అని యొకవిశేషణ మెక్కుడుగా పెట్టుటచే రామునికంటె సీతకు నయనసౌందర్య మధికమని చెప్పఁబడుచున్నది. కావుననే రాముఁడు 'న జీవేయం క్షణమపి వినా తామసితేక్షణామ్' 'ఆనల్లనికన్నుల చిన్నెలాఁడి లేనిచో క్షణకాలమయినను బ్రతుకఁజాలను' అని చెప్పియున్నాఁడని తెలియునది.

తనలోఁ దాను 'వాలుఁగన్నులు గలయీబిడకుఁగానే రాముఁడు మహాబలవంతుఁడ
యిన వాలిని, పరాక్రమమున రావణునికి సాటియగు కబంధునిని గూల్చెను. మఱియు
నీమెకుఁగానే రాముఁడు, వనంబునఁ బరాక్రమించి, దేవేంద్రుఁడు శంబరాసురుని
జంపినట్లు, యుద్ధమున భయంకరపరాక్రముఁడగు రాక్షసుని విరాధునిం జంపెను. మఱి
యు నీచెలువకుఁగానే జనస్థానమందు భయంకరకర్ములగు పదునాలుగువేల రాక్షసులు
అగ్నిజ్వాలలుం బోని రాముని బాణములచే నిహతులయిరి. విదితాత్ముఁడగు రామునిచే,
ఈయమకుఁగానే, యుద్ధమున ఖరుఁడును హతుఁడయ్యెను; త్రిశిరుఁడును మహాతేజుఁ
డగు దూషణుఁడును గూల్పంబడిరి. ఈమె నిమిత్తమై యుండుటం బట్టియే, సుగ్రీవుఁ
డు దుర్లభంబును లోకమునం బెల్లఁ బూజితంబును వాలిపాలితంబునగు వానరరా
జైశ్వర్యమును బొందినవాఁడయ్యె. వాలుఁగన్నులు గలయీ బిడనుబట్టియే, నేను,
నదనదీపతియు శ్రీమంతుఁడునగు సముద్రుని దాఁటి వచ్చి యీలంకాపట్టణమును
జూచినవాఁడ నయితిని. ఇట్టి సీతకుఁగా రాముఁడు సముద్రపర్యంత మగుభూతలము
నంతయు, భూమాత్రమా! సమస్తలోకములనుంగూడఁ దలక్రిందుగాఁ జేసినను,
అదియు యుక్తమేయని నాకుఁ దోఁచుచున్నది. త్రైలోక్యరాజ్యము హెచ్చా? జనక
రాజసుత యగు సీతయెచ్చా? యని పరిశీలింపఁగా త్రైలోక్యరాజ్యమంతయు సీత
లోఁ బదియాఱవవాలికిని సాటికాదు. ధర్మస్వభావుఁడును మిథిలాధిపతియు మహాత్ముఁ
డునగు జనకమహారాజునకుఁ గూఁతురీయి. పెనిమిటియందు దృఢమయిన పాతివ్ర
త్యముగలిగి, తామరపుష్పంబోని మేలయిన యాగక్షేత్రంపుదుమ్ముల బుట్టింగి,
నాఁగటికఱ్ఱున దున్నంబడిన యాక్షేత్రమునందు భూమిని భేదించుకొని యుద్భవించి
న యీసీత యీబిడయే. ఈబిడయే, పరాక్రమశాలియు, పూజ్యస్వభావుఁడును,
యుద్ధములం బిఱుదివియనివాఁడును నగుదశరథమహారాజునకు పొగడ్తకెక్కిన పెద్ద
కోడలు. సకలధర్మముల నెఱింగి, కృతజ్ఞుఁడును నాత్మవిదుండునై, యొప్పురాముని
గారాము భార్యయైన యీసీత రాక్షసస్త్రీలచేతఁ జిక్కియున్నది. పెనిమిటియందలి
స్నేహంపుబలిమివలన సమస్తభోగములను తృణముగాఁ దిగవిడిచి, యట్లు దిగవిడిచిన
వానిని తలంపక పోయినను యటువైరానున్న యడవిలోనిదుఃఖములనైనను తలంచెనా
యన్న నవియును దలంపక, నిర్జనములగు వనములను అదిభోగముల కేకాంతస్థలమను నభి
ప్రాయమునఁ జొచ్చి, మున్ను మిక్కిలి మధురములయిన యాహారములను భుజించుచుం
డినదయ్యు నడవినుండు పండ్లకును వేళ్లకును దృప్తినొందుచు, భర్తకెప్పుడు నేమఱక
శుశ్రూష సేయుచును, గృహంబున నుండునప్పటివలెనే వనంబునందును మిక్కిలి సం
తోషమునొందుచు, బంగారురంగు మేనఁ దులంగలింపఁ, జిఱునవ్వు గులుకుచు ముద్దు
పలుకులు పలుకునట్టి యీసీత యనర్థముల కింతమాత్రమును దగనిదయ్యు నిట్టి యా
తనను సహించుచున్నదే! ఏమనవచ్చును! సదాచారసంపన్నయై యిట్లు రావణునిచే
కాఱియ పెట్టంబడి యున్నయీ చెలువను, దప్పిగొన్నవాఁడు చలిపందిరిం జూచునట్లు,

రాముఁడు చూడందగును. రాజ్యము పోఁగొట్టుకొన్న రాజు, మరల రాజ్యమును బొంది సంతోషమునొందునట్లు, రాముఁడు మరల సీతం బొంది సంతోషము నొందఁగలఁడు. ఇది నిజము. ఈసీత తనకుఁ బువ్వులు గంధములు మొదలయిన భోగపదార్థములు లేకయు బంధుజనులు లేకయునున్నను, రామునితోడి సమాగమమునకై యువ్విళులూరుచున్నది గావున, బ్రతికియుండినచో నెప్పుడయినను బ్రాణనాథునిం జూడవచ్చును, అని తలఁచి మేనియందు ప్రాణములు ధరించియున్నది. ఈసీత యిప్పు డీరాక్షసస్త్రీలం జూడదు; మఱి రామునిం బాసియుండుటచే, ఈవృక్షములు ఫలపుష్పాదులతోఁ గూడియుండియు రాక్షసస్త్రీలుంబోలెఁ జూడ నసహ్యములుగా నుండుటవలన వీనినిం జూడదు. మనసు రామునియందే నెలకొలిపి, యితరము నెల్ల విడిచి రామునే ధ్యానించుచున్నది. నిరంతరము రామునే మనమున ననుభవించుచుండుటవలన దాపునున్న వస్తు వేదిగాని యామెకుఁ గనుపట్టదు. ఇది నిశ్చయము. పెనిమిటి యనఁగా స్త్రీకి భూషణమునకంటెను నధికమయిన యలంకారము; కాన భూషణములు దాల్పందగిన యీ చెలువ, అట్టిభూషణమగు పెనిమిటి లేకుండుటచే నంతమాత్రము ప్రకాశింపకున్నది. ప్రభుండగు రాముఁడు, ఇట్టిసీత లేకుండుటకు, దేహమును విడువవలసియుండఁగా దేహమును దాల్చియున్నాఁడే! మఱి శోకమున స్రుక్కి చిక్కకున్నాఁడే! ఇది మఱెవ్వరికిని జేయ నలవిగానిది. ఇట్టిదియు రాముఁడు చేసినాఁడు! * నెఱికురులకొనలు నిగనిగమని నల్లనై యొప్ప, తామరపూరేకులవంటి కన్నుంగవ గలిగి, సుఖముమాత్రమె యనుభవింపఁదగిన యీసీత, దుఃఖము నొందుటం జూడఁగా, ఈబిడ దుఃఖముతోఁగాని సుఖముతోఁగాని యెంతమాత్రమును సంబంధము లేని మధ్యస్థుఁడ నగు ననుబోఁటివానిమనసునకును దుఃఖము గలుగుచున్నదే. ఇఁక నీబిడకుఁ బ్రియుఁడును పరమదయాళుఁడు నగు రామునకు దుఃఖముకలుగునని చెప్ప నేల. భూమివలె నోరుపును తామరరేకులవంటి కన్నుఁగవయును గలిగిన యాచెలువ, పూర్వము రామునిచేతను లక్ష్మణునిచేతను రక్షింపఁబడు చుండినట్టి సీత, యిప్పుడు చెట్టుక్రింద, వికృతములగు కన్నులతో చూ

---

* ఇందులకు 'ఇమామసితకేశాన్తాం శతపత్రనిభేక్షణామ్ । సుఖార్హాం దుఃఖితాం దృష్ట్వా మమాపి వ్యథితం మనః' అని మూలము. విశేషార్థము.-(అసితకేశాన్తాం) స్త్రీలకు కురులచివరలు నల్లగా నుండుట యరుదు. ఈబిడ కురులకొనలు నల్లగానున్నవి కాన వెల్లపురంగు తిలవింద్రముకలు గలవానికిని, వ్యామోహము బుట్టించునది. (శతపత్రనిభేక్షణాం) తామరరేకులవంటి కన్నులు గలది. ఈబిడ అలక్షణయని చెప్పఁబడియు సంస్థానవిశేషమున ఒక్కరియే యీ తామరరేకులతోడి యుపమ చెప్పఁబడినది. కమలపత్రాక్షుఁడగువానికిని మోహదాయినియైనది. (సుఖార్హాం) రామునియొద్ద యుండఁ దగినది. (దుఃఖితాం) రాక్షసులనడుమ నున్నది. ఇట్లున్నదానిని జూచి. (మమాపి వ్యథితం మనః) శాఖామృగమైన నాకుఁగూడ మనస్సు నొచ్చినది. ఇఁక పరమదయాళుఁడగు రాముని మనస్సు ఎంతనొచ్చునో. శోకమునకు పాత్రము రెంటికి నాస్పదముకానివిరక్తుఁడు నాదు మనస్సే నొవ్వఁగా కామియుఁగు వానియున నెంతనొచ్చునవిభావము.

చుట కసహ్యముగానుండు రాక్షసస్త్రీల కాఁపుదలయందున్నది. † జనకునింట గోముగాఁ బెంపఁబడిన యీసీత యిప్పుడు మంచుచే పాలువుగుందిన తామరతీఁగవలెఁ గాంతి గుందినదై, ఒకటివెంట నొకటిగా నెడతెగక కలుగుచుండువ్యసనములచే మిక్కిలియుఁ బీడితయగుచు, మగజక్కవం బాసినజక్కవపెంటివలె ప్రియవిరహమొక్కటియేనియు నోర్వఁజాలక, జూపఱకుంగూడ దుఃఖముకలిగించుచు నిట్టిదట్టిదని చెప్పను దలంపను నలవికానిదురవస్థం బొందియున్నది. పువ్వులబరువున కొనకొమ్మలు వంగియున్న యశోకవృక్షములును, వసంతర్తువశంజేసి పెక్కువేల కిరణముల వెలుంగుచును సూర్యునివలె వాఁడికిరణము లేఁయు నుదయించినచంద్రుండును, ఈబిడకు మిక్కిలియు దుఃఖమును గలిగించుచున్నారు' అని యనుకొనెను. బలవంతుఁడును వానరులకు మేలుబంతియు వేగవంతుఁడు నగునాహనుమంతుఁడు ఇట్లీవిషయమును తనలోఁ దాను బరిశీలించి, ఈబిడ 'సీతయే'యని బుద్ధి నిశ్చయమునొంది యాశింశుపావృక్షమునందుఁ గూర్చుండి యుండెను. ఇది పదునాఱవసర్గము.

హనుమంతుఁడు సీతకుఁ గావలియున్న యేకాక్షీ ముదలైన రాక్షసస్త్రీలను జూచుట; శింశుపావృక్షమున మఱఁగియుండుట.

అటుపిమ్మట, తెల్లగలువతంపరవలెఁ దళుకొత్తుచు నిర్మలుండై యొప్పుచంద్రుఁడు, హంస నల్లనయిననిర్మలజలమునం బోవునట్లు, నిర్మలంబగు నల్లనియాకాశ

---

† ఇందులకు 'హిమహతనళినీవ నష్టశోభా వ్యసనపరంపరయా నిపీడ్యమానా । సహచరరహితేవ చక్రవాకీ జనకసుతా కృపణాం దశాం ప్రపన్నా' అని మూలము. విశేషార్థము:— (హిమహతనళినీవ) మంచుచేఁ గొట్టఁబడిన తామరతీఁగవలె, 'హిమహత' అనువిశేషణముచేత మంచుచేఁ గొట్టువడుటకు పూర్వము నళిని బహుకాలము శోభితమైయుండుట సిద్ధము. అది మంచుచేఁగొట్టువడినప్పటివలె (నష్టశోభా) శోభ నశించినట్టిది. సంకటంబులు ఏయడ్డులేక భోగము లనుభవించుచున్నదానికి యీవిశేషము నడుమవచ్చినదేకదా. కావున దానిచే (నష్టశోభా) మునుపుండినశోభ యిప్పుడు నశించినది యనఁబడినది. (వ్యసనపరంపరయా) వ్యసనపరంపరచేత-విరహమువలె సంక్లేశమును నడుమనడుమవచ్చి నివర్తింపలేదు. వ్యసనము కూడ తెగక వర్తించుచున్నదని భావము. (అతిపీడ్యమానా) అతిక్రమించి పీడింపఁబడుచున్నది. తనకాలుఁ దనకుఁ బట్టఁగూడని వ్యసనము ననుభవించుచున్నది. (సహచరరహితేవచక్రవాకీ) చక్రవాకియెట్లు రాత్రి విరమించు ప్రొద్దు పొడంగి తనదుఃఖమునకు సైఁచియుండఁజాలదో, అట్లె తానును స్వపురుషుని లభించుకాల మిప్పుడని తెలిసి దుఃఖమునకు సైఁచియుండఁజాలనిది. పెనిమిటిలభించుకాలము తెలియమిచే చక్రవాకివలె దుఃఖమునకు సైఁపక కుందుచున్నదనుట,(జనకసుతా) ఇట్లు దుఃఖముపడునని తెలిసి జనకునిచే పెంపఁబడినది కాదు. కేవలము సుఖముగా పెంపఁబడినది.(కృపణాందశాంప్రపన్నా) పూర్వోక్తములైన హిమహతనళినిమొదలైనవి యీబిడదుర్దశకు నుపమానములుగా చెప్పఁబడినవేకాని నిజమునకువాని యుపమానములుగావు. ఈబిడదుర్దశకు నేదో పోలికగా కొంచెము చెప్పవలయునని చెప్పినవింతే. ఈదుర్దశ వాఙ్మనస్సులకు కొలఁదియిడరానిదని యర్థము.

మునఁ జాలవఱకుపోయి యపరభాగమును బొందినవాఁడయ్యె. నిర్మలమైనకాంతిం దక్షుకొత్తు నాచంద్రుఁడు హనుమంతునకు తనవెలుంగుచూపి సాహాయ్యము చేయువాఁడుంబోలెఁ దనచల్లనికిరణములను నావాయుకుమారునిపయిఁ బచరించెను. అంత నాహనుమంతుఁడు, పున్నమచందురునింబోలు మొగంబుగల సీత, బరువులచే నావ నీట మునుంగునట్లు, బహుదుఃఖభారంబుల మునింగియుండఁ జూచెను. వాయుకుమారుఁడు హనుమంతుఁడు సీతనుజూడఁగోరినవాఁడై, పరికించి యరయుచు, ఆబిడకు సమీపంబునఁ జూచువారికి వెఱపుఁ బుట్టించునాకారములు గలరాక్షసస్త్రీలఁ గాంచెను. వారిలో, ఒక్కకన్నుగలదానిని, ఒక్కచెవిగలదానిని, విశాలములైన చెవులచే తలను గప్పుకొని యున్నదానిని, చెవులులేనిదానిని, నీరుపంది చెవులవంటి చెవులుగలదానిని, తలతట్టు అనఁగా ఊర్ధ్వముఖముగాఁ దిరిగి యూర్పులు విడుచుముక్కుగలదానిని, మిక్కిలియుం బెద్దది యగుతల గలదానిని, సన్ననై నిడుదగా నుండుకుత్తుకగలదానిని, కొంచెపువెండ్రుకలు గలదానిని, వెండ్రుకలే లేనిదానిని, కంబళివంటి వెండ్రుకలుగలదానిని, చెవులును నొసలును వ్రేలుచుండుదానిని, కడుపును చన్నులును వ్రేలుకాడుచుండుదానిని, పెదవి వ్రేలుచుండుదానిని, గడ్డమునందుఁ బెదవిగలదానిని, వ్రేలాడుముఖము గలదానిని, వ్రేలాడుమోఁకాళ్లు గలదానిని, పొట్టిదానిని, పొడుగుదానిని (లేక కొంతమట్టునకు హ్రస్వమును కొంతమట్టునకు దీర్ఘమునగు దేహముగలదానిని), గూనిదానిని, బలుపుపిక్కలుగలదానిని, గుజ్జుదానిని, మిట్టపంటిదానిని, లోఁతయిననోరుగలదానిని, గోరోచనపువన్నెకన్నులుగలదానిని, వికృతమయిన ముఖముగలదానిని జూచెను. హనుమంతుఁడు మఱికొందఱు వికృతవేషలను, గోరోచనపువన్నెగలవారలను, నల్లనివారలను, కోపస్వభావలను, కలహప్రియులైనవారిని, ఇనుపశూలమును గూటమును ఇనుపగుదియనుం దాల్చియుండువారిని, పందిముఖముగలవారలను, లేడిముఖముతోఁ గూడినవారలను, పులిముఖము గలిగినవారలను, ఎనుఁబోతుముఖము గలవారలను, గొఱ్ఱెముఖముగలవారలను, నక్కముఖముగలవారలను, ఏనుఁగుపాదములు గలవారలను, ఒంటెపాదములు గలవారలను, గుఱ్ఱపుకాళ్లుగలవారలను, దేహములోపల నుండుతలగలవారలను, ఒక చేయి యొక కాలును గలవారలను, గాడిదచెవులుగలవారలను, గుఱ్ఱపుచెవులు గలవారలను, గోవువంటిచెవులు గలవారలును, ఏనుఁగుచెవులు గలవారలను, కోఁతిచెవులు గలవారలను, ముక్కులేనివారలను, పెనుకొలఁదిదైన ముక్కుగలవారలను, అడ్డముగా చాఁగియుండుముక్కు గలవారలను, వికృతమైన ముక్కు గలవారలను, ఏనుఁగుతొండమువంటి ముక్కు గలవారలను, నొసట నిట్టూర్పుచుండు ముక్కు గలవారలను, ఏనుఁగుపాదములు గలవారలను, పెద్ద పాదములు గలవారలను, ఆవుపాదములు గలవారలను, పాదములందు జుట్టుగల వారలను, పెద్దతలయు పెద్దమెడయుఁ గలవారలను, పెద్దచన్నులును పెద్దకడ

పును గలవారలను, పెద్దనోరును పెద్దకన్నులును గలవారలను, నిడుదనాలుకయు నిడుదగోళ్లును గలవారలను, మేకమొగము గలవారలను, ఏనుఁగుముఖము గలవారలను, గోముఖము గలవారలను, పందిముఖము గలవారలను, గుఱ్ఱపుమొగము గలవారలను, ఒంటెముఖము గలవారలను, గాడిదముఖము గలవారలను, భయంకరముగా చూపట్టుచుండువారలను, మఱియు శూలమును ఇనుపగుదియయును చేతులం దాల్చియుండువారలను, కోపస్వభావము గలవారలను, కలహప్రియలను, మిట్టపండ్లు గలవారలను, నలు పెక్కువగాఁ గలసినయెఱుపువన్నె గలపెంద్రుకలతోఁ గూడినవారలను, వికృత మయిననోరుగలవారలను, ఎప్పుడును మద్యము ద్రాగుచుండువారలను, ఎప్పుడును మాంసమునందును మద్యమునందును బ్రీతిగలవారలను, మాంసమునను నెత్తుటను దేహము దోఁగుచుండువారలను, మాంసమును నెత్తురును నాహారముగాఁ గలవారలను, ఇట్లు చూపఱకు గగురుపుట్టించుచు పెద్దబోదియ గలయాచెట్టుం జుట్టుకొని కూర్చుండియున్న రాక్షసస్త్రీలను జూచినవాఁడయ్యె. సీతను గాంచుటం జేసి యెంతయుఁ గాంతిఁ దళుకొత్తుచు నాహనుమంతుఁడు, ఆచెట్టుక్రింద, అనిందితయైన యారాజకుమారిని, జనకరాజసుత యగునాసీతాదేవిని, జూచినవాఁడయ్యె. అయింతి, కాంతి దఱిఁగి, శోకమునం బరితపించుచు, సంస్కారము లేనందున తలకురులు మఱికి బ్రుంగియుండఁగా, పుణ్యము నశించినందున నాకాశమునుండి జాఱి భూమిపయిం బడినచుక్కవలెఁ జూపట్టుచు, మంచినడవడిచేత మిక్కిలి వాసియు వన్నెయుఁ గాంచి, భర్తృదర్శనము మాలి, యుత్తమములగు భూషణములను దాల్పక భర్తయందలి భక్తియే భూషణముగాఁ గలిగి, రాక్షసేశ్వరుండగు రావణునిచే చెఱపెట్టంబడుటవలన, బంధువులం దఱినిఁ బాసి, గజసమూహమును వీడి సింహము బారిం జిక్కి యెటుఁ గదల లేకున్నయాఁడుగజమువలెఁ జూపట్టుచుండెను. మఱియు నాచెలువ వర్షాకాలము తీఱఁగా శరత్కాలమేఘములచేఁ గప్పంబడినచంద్రరేఖకైవడి, కొంచెము స్పష్టముగాను కొంచెము అస్పష్టముగాను కనంబడుచు, నలుఁగుమొదలైనసంస్కారములు లేమిచే రూపు పెంపు సొంపు కలంగి నలంగి యుండుటవలన, తంత్రులు గట్టకుండునపుడు పాలుపుఁ జూపనివీణియవలె రాణింపకుండెను. ఆబిడ యెప్పుడును పెనిమిటియగు రామునియందనే యుండఁదగినదిగాని రాక్షసులబారిం జిక్కియుండఁదగనిది. అయినను రాముని బాసి శోకసముద్రమునం దెప్పలఁదేలుచు, ఆరాక్షసస్త్రీలు చుట్టునుం జుట్టుకొనియుండఁగా, క్రూరగ్రహములతోఁ గూడిన రోహిణివలె చూపట్టుచు, ఆభరణంబులు విడిచియుండుటవలనఁ బువ్వులు లేకుండుపూఁదీఁగయుంబోలె సొంపు దక్కి, యాయశోకవనమునడుమ, హనుమంతునకుఁ గనుపట్టినదయ్యె. తామరతూఁడు నిలువెల్ల బురదను బ్రుంగి తులంగలింపకయును సహజముగాఁ దెల్లనై యుల్లసిల్లునది గావునఁ దుఱంగలించుచును నుండునట్లు, ఆచెలువ యంగములన్నియు మఱికిబ్రుంగి ప్రకాశింపకయు స్వభావసిద్ధమగు దేహసౌందర్యమె

యలంకారమై యుండునది గావునఁ బ్రకాశించుచును జూపట్టుచుండినది. మలినమై
మిక్కిలియు నలంగినవలువను గట్టుకొని, జింకకొదమయుంబోలె బెళుకుంగన్నుఁగవఁ
దళుకొత్తుచు, మొగంబున దైన్యమునొంది, భర్తతేజంబును దలంచుకొన్నపుడు
మాత్రము దైన్యము లేనిదై, తనపాతివ్రత్యమే తనకుఁ గాఁపుగా, నల్లనికన్నుంగవతోఁ
జెన్నారుచున్న యా దేవిని హనుమంతుఁడు చూచెను. కొదమలేడియుంబోలె బెదరుఁ
గన్నుంగవగలిగి, బెదరిన లేడివలె నలుగడలఁ జూచుచు, వేఁడినిట్టూర్పులచే నచ్చటి
వృక్షంబులచిగురుటాకులం దహించుచున్నట్లు చూపట్టుచు, రూపముదాల్చిన దుః
ఖసమూహమువలెను, వెల్లు రేఁగినట్టి దుఃఖపుటూర్మివలెను, వెలయుచు, భూమియుం
బోలెఁ జాల నోర్పుగలిగి, వేఱువేఱ చక్కఁగా వీడినయవయవసంధిబంధములం జెలం
గుచు, ఆభరణము లెవ్వియు లేకయే సహజదేహసౌందర్యమునం బ్రకాశించుచున్న
యాసీతంజూచి వాయుసుతుండు హనుమంతుఁడు ఇంతింతనరానిసంతోషము నొంది
నవాఁడయ్యె. ఆవనమునందు మదిరేక్షణయగు నాసీతాదేవిం జూచి హనుమంతుఁడు
కన్నుల నానందబాష్పంబులు విడుచుచు రాముం దలంచి నమస్కరించెను. వీర్యవం
తుఁడగు నాహనుమంతుఁడు, రామునకును లక్ష్మణునకును నమస్కరించి సీతం జూచి
నందులకు మిక్కిలియు నుప్పొంగి, రాక్షసస్త్రీలు తన్నుఁ జూడకుండుటకై, యావృ
క్షంపునాకుజొంపములం గప్పికొనియుండెను. ఇది పదునేడవసర్గము.

రావణుఁడు సీతనుజూడ రాక్షసస్త్రీపరివారముతో నశోకవనమునకు వచ్చుట.

హనుమంతుఁ డట్లు, వృక్షములు చక్కఁగాఁ బుష్పించియున్న యాయశో
కవనమును జూచుచు సీతను వెదకుచునుండఁగా రాత్రి చాలఁగడచి కొంత ప్రొద్దుమా
త్రము మిగిలియుండెను. అంత నపరరాత్రియందు, శిక్షమొదలగుయున షడంగములతో
వేదములను దెలిసి గొప్పయాగముల యజింపఁజేయు బ్రాహ్మణరాక్షసులు సేయు వే
దాధ్యయనము ధ్వనులు హనుమంతునకు వినఁబడెను. అంతఁ జెవుల కింపుగా మంగళ
వాద్యధ్వనులు సెలంగఁగా, ఆధ్వనులకు మహాబాహుఁడును మహాబలుండునగు రా
వణుండు మేలుకొనెను. ప్రతాపవంతుఁడయిన యారాక్షసేశ్వరుఁడు రావణుఁడు ని
ద్రావశమున పూదండలును వస్త్రమును నెలవులు దప్పియుండ, యుక్తకాలమున
మేలుకాంచి, యంత సీతం దలంచుకొనెను. *ఆరాక్షసుఁడు రావణుఁడు మిక్కుటము
గా మత్తిల్లియుండువాఁడు గావున పాపంబని విమర్శింపక, మన్మథునిచే మిక్కిలియుఁ

* ఇందులకు 'భృశం నియుక్త స్తస్యాంచ మద నేన మదోత్కటః। నసతం రాక్షసః కామం శశా
కాత్మని గూహితుమ్' అని మూలము. రావణుఁడు పయికి సీతయెడల దుష్టుఁడుగాఁదోఁచినను లోపల
నామెకు భర్తుఁడే కాన యుండుట కనుగుణముగా వాస్తవార్థ మెట్లనఁగా:—(స రాక్షసః) ఆరావణుఁ
డు, (మదనే సత్యపి) మన్మథుఁడున్నను-మన్మథుఁడు ప్రేరేపించినను, (మదోత్కటః న) అధికమదము
గలవాఁడు గాఁడు. (తస్యాం) ఆసీతయందు, (భృశం) మిక్కిలియు, (నియుక్తః-నితరాంయుక్తః)

ప్రేరితుఁడై, యేమఱుటయును మనంబున నడంచుకొనలేఁడయ్యెను. ఆరావణుఁడు స
మస్తాభరణములను ధరించి, సాటిలేనిమేటికాంతిం దేజరిల్లుచు, అశోకవనమునకై బ
యలు వెడలెను. ఆవనము సమస్తపుష్పములును ఫలములును గలిగి యున్న పెక్కు
వృక్షములతోఁగూడి, పెక్కుకోనేళ్లు నందందు వెలయు, నానావిధపుష్పంబులం జూడ
సొంపై యుండెను. మఱియు నది, యెప్పుడును మత్తిలి మధురధ్వనులు సేయుచుండు
పక్షులచే విచిత్రమై మిక్కిలియు నాశ్చర్యకరమై, చూపును మనసును హరించుపలు
విధములతోఁ [illegible]తోడంగూడి, బెడఁగారుచుండెను. ఇట్లు నానావిధములైన మృగ
సమూహములు నెరసి పొంసి చెట్లనుండి రాలినపండ్లు నందందఁ జూపట్టు, చెట్లు దట్ట
ముగా నుండు నాయశోకవనమునే, యందలి మణిమయములును బంగారుమయములు
నగు వెలుపలి ద్వారములం జూచుచుఁ, బ్రవేశించినవాఁడయ్యె. దేవస్త్రీలును గంధర్వ
స్త్రీలును, దేవేంద్రుని వెంబడించునట్లు, ఆరావణుఁడు పోవుచుండఁగా నొకనూఱుగురు
స్త్రీలతనిని వెంబడించిరి. అందుఁ గొందఱు స్త్రీలు, బంగారుదండెలం గలకరదీపికలం
బట్టుకొనియుండిరి. కొందఱు చామరంబులఁ బట్టుకొనియుండిరి. మఱికొందఱు విసన
కఱ్ఱలను వాల్చియుండిరి. కొందఱు స్త్రీలు బంగారుగిండిపాత్రల జలముగొని రావ
ణునకు ముందు నడచిరి. మఱికొందఱు కాంతలు, కత్తులను ఆసనములను జేకొని, రా
వణుని వెనుకం బోయిరి. అప్పుడు చదురాలగు నొకచెలువ మద్యముతో నిండినమణి
మయపాత్రమును కుడిచేతం బట్టుకొనిపోయెను. మఱియొకతె, రాజహంసమువలెఁ దె
ల్లనై పూర్ణచంద్రకాంతిఁ బోలుచుచు బంగారుదండముగల ఛత్రమునుబట్టుకొని రావ
ణుని వెనుకం బోయెను. ఉత్తమలగు రావణుని కాంతలు నిదురచొక్కునను మద్యము
కైపునను కన్నులు ఘూర్ణిలుచుండఁగా, కాంతిం దఱుకొత్తుచు, మేఘమును మెఱ
పుఁదీగెలు వెంబడించునట్లు, వీరుఁడగు తమపతిని రావణుని వెంబడించి పోయిరి. ఆరా
వణుని ప్రియభార్యలు, నిద్రావేశమునఁ దాఱుమాఱుగా హారములను బాహుపురు
లను దాల్చుకొని, మైపూఁతయు మొదలంటు మాసిపోవఁగా, నెఱికురులచివరలు
జాఱి వ్రేలాడ, నెమ్మొగంబులఁ జెమటపట్టి, కైపు కొంతమిగిలియుండుట చేతను నిదు
చేతను దూగుచునుండుచు, దానివలన నెమ్మొగంబులు మఱింత యొప్పుగులుకఁగా, చె
మ్మటచే నవయవములందలి పుష్పములు కనుగంద, మేలైనపూదండలు నెఱికురులం
జెదరియుండ, భర్తయందలి గౌరవమునను, మిక్కుటమైన మమతవలనను, రాక్షస
రాజగు రావణుఁడు పోవుచుండఁగా, అతనిని వెంబడించిరి. ఆ చెలువలకుఁ బెనిమిటియు
మహాబలుండునగు నారావణుఁడు, మన్మథునకు లోనై, మున్ను సీతయందుఁ దగులు

మిక్కిలి వినయముగలవాఁడు కావునఁ నే, (గింకారమం) ఆమన్మథుని, (ఆత్మని) మనస్సునందు, (గూ
హితుం) అడంచుకొనుటకు, (వశకారి) చాలఁడాయెఁ? అని కావున- బాలునట. ఆరావణుని మన్మథుఁడింత
ప్రేరేపించినను వాఁడు మన్మథవికారము బొందలేదు. మఱి ఆతీతుండు వినయముచే గలిగియుండెను అట్టి
రావణుఁడు అమన్మథుని తనమనమునకే యడంచుకొన శక్తుఁడుగాఁడాయని భావము. మహేశ్వరతీర్థులు

వడఁగా, జడునివలె నేమియుం దోఁచక, మదమువలన బెడఁగు చూపునడలతో
బ్రకాశించెను. అంత వాయుకుమారుఁడౌ హనుమంతుఁడు, ఉత్తమకాంతారత్న
ములు నడచి వచ్చుచుండఁగాఁ గలుగు మొలనూళ్ళ ఘలంఘలధ్వనులును, అందియఁ
ఝళంఝళనాదములును వినెను. ఎవ్వరును జేయలేని పెనుకార్యములను గావించి
వాఁడై, యెన్నరాని బలమును పౌరుషమును గలిగి వెలుఁగుచున్న యారావణుఁడ
ఆవనము ద్వారప్రదేశమునకు రాఁగా హనుమంతుఁడు చూచెను. స్త్రీలు పెక్కుఁ
వియలను వాసననూనెపోసి ముందుఁ బట్టుకొని పోవుచుండఁగా, ఆదీపముల వెలుతు
రుచే నతఁడు నలుగడలఁ జక్కఁగా నగపడుచుండెను. మన్మథవికారమును గరువము
ను,మద్యమదమునుం గల్గి వంకరలై యెఱ్ఱనై పొలుచు దీర్ఘనేత్రములు మీఱ, నతఁడు
పూవిల్లువిడిచి ప్రత్యక్షముగావచ్చిన మన్మథుఁ డనందగియుండెను. మఱియు నతండు,
ఎంతమాత్రము దుమ్ములేక, గట్టిమజ్జిగనురుఁగును వెచ్చని పాలనురుఁగునుంబోలె మి
సమిసని జిలుంగైన మేలివస్త్రము నెలవులిప్పి బాహుపురిలోఁ దగులుకొనఁగా విలా
సంపుఠీవితోఁ బైకి విడఁదీసి లాగికొనుచు వచ్చుచుండెను. ఆహనుమంతుఁడు, ఆకులు
గుబురుకొన్న యొకకొమ్మయందు, ఎవ్వరికిని గానరాకుండునట్లు, ఆకులనుం బూల
నుం గప్పుకొని, దూరముననున్నను నిజతేజంబువలన దగ్గఱకు వచ్చినట్లున్న యారావ
ణునిం జూడసాఁగెను. అంత నాకపితిలకుండు, అట్లు రావణునిం జూచుచు, సౌందర్యం
పుపెంపునను యౌవనంపుసంపత్తిని పెంపారుచున్నవార లగురావణుని వరస్త్రీ
లనుం గాంచినవాఁడయ్యె. మహాయశుం డగునారాక్షసేశుఁడు సౌందర్యవతులగు
నాస్త్రీలతోఁగూడి, మృగములును పక్షులును మిగులధ్వనులు సేయుచునుండు
నంతఃపురోద్యాన మగునాయశోకవనమును బ్రవేశించెను. మద్యపానమున మ
త్తుఁడై, పలువిధము లయినయాభరణములం దాల్చి, గరువంబువలన స్తంభిం
చుటంజేసి శంకులవలె నిశ్చలము లయి చెవులొప్ప, మహాబలుఁడును విశ్రవసుని
పుత్త్రుఁడు నగునారాక్షసాధిపుఁడు రావణుఁడు, చంద్రుఁడు చుక్కలచేఁ బరివృతుం
డగునట్లు, తాను నుత్తమస్త్రీలచేఁ బరివేష్టితుఁడై, హనుమంతునకుం గనుపట్టెను.
మహాతేజుం డగు నాకపిరాజు, మిక్కిలి తేజమున రాజిలుచున్న యారావణునిం జూ
చెను. మహాతేజుండగు నావాయుకుమారుఁడు హనుమంతుఁడు, 'ఈమహాబాహుఁ
డు రావణుఁడు' అని తలఁచి యతనిచేష్టలన్నియును జక్కఁగాఁ జూచుటకై క్రింది
కొమ్మకు దిగెను. ఆహనుమంతుఁడు భయంకర మగుతేజంబు గలవాఁడయ్యును ఆరా
వణునితేజంబునకు డీలుపడి, ఆకులు దట్టముగాఁ గ్రమ్ముకొనియున్న యొకచోట నెవ్వ
రికిని గానరాకుండునట్లు మఱఁగియుండెను. ఆరావణుఁడు నెరికురులచివరలు నల్లనై
యుల్లసిల్ల, అందములై పిఱుందులుమీఱ, జక్కవగిబ్బలంబోని క్రిక్కిఱిచన్నుం
గవ వన్నెచూప, నల్లని కడకంటిచూడ్కులు వేడ్కలు సేయుచున్న యాసీతం జూడఁ
గోరి యామదవతిసమీపంబునకు వచ్చినవాఁడయ్యె. ఇది పదునెనిమిదవసర్గము.

సీత రావణునిం జూచి భయంబున వడఁకుట, సీతదుస్థితిని వర్ణించుట.

రావణుఁడు వచ్చినంతనే, యప్పుడు, అనిందితయగు నారాజకుమారి విదేహరా
సుత ఉత్తమకాంతయగు సీత, సౌందర్యమునను యౌవనమునను నివ్వటిల్లువాఁడై
లయినభూషణముల నలంకరించుకొని యున్న రాక్షసాధిపుని రావణుని దూర
ముననే చూచి వెనుగాలికి నల్లలాడు నరఁటిచెట్టువలె భయమున గడగడ వడంకెను.
రియయిన కన్నుంగవ గలయావరవర్ణిని రావణునిరాకం జూచి, దిగులున, తొడ
చేతఁ గడుపును, బుజముల చేత బిగిచన్నుంగవయును గప్పికొని యేడ్చుచుఁ గూ
ర్చుండియుండెను. విదేహరాజసుత యగు నాసీత రాక్షసీగణములు తనచుట్టుఁ గావలి
యుండ, దుఃఖంబునఁ గుందుచు, సముద్రమునమునింగిన యోడవలె వగపడుచు,మిగుల
వాఁడియైనపతివ్రతముం బూనినదిగావున పతిపేరియు లేని రిత్తనేలపయిం గూరు
చుండి, నఱుకఁగానే నేలంబడిన చెట్టురెమ్మవలె నవయుచు, అంగములఁ గ్రుమ్ముకొన్న
మఱికియు వానికి సొమ్మువలె నెమ్మెలుచూపఁగా నాశ్చర్యముగొలుపుచు, మాపు
రంపువంజేసి యలంకారములకుం దగినదయ్యు నేమియు నలంకారము చేసికొనక,
కొంపి బ్రుంగి యున్న తామరతూఁడువలె ప్రకాశించుచును బ్రకాశింపకయును
రావణునకుఁ జూపట్టెను. మఱియు నా చెలువ రాజసింహుఁడును ఆత్మవిదుఁడు నగు
రామునియొద్దకుఁ దాను జక్కఁ బోఁజాలకుంచుటవలన సంకల్పము లనెడి గుఱ్ఱములను
కాన్పించమన స్సనెడు రథములనెక్కి యాతనికడకుం బోవుచున్నదియుంబోలె, రా
మునికై వెక్కుటలపోఁతఁ బడి రామునినే మనంబున భావించుకొనుచు, ఆహారము
ముంజేసి యొంటి, యేడ్చుచు, ఒంటిదిక్కు, యొల్లప్పుడు నాలోచనములను దుఃఖము
లనే పనిగా నుండెను. మఱియు నారమణి దుఃఖంపుతుదగానక, రామునే యనుసరిం
చుట వ్రతముగాఁ గలదిగాన యతనిం బాసినయాకటమున మణిమంత్రములకుఁ
కట్టువడి నేలం జుట్టుకొనియున్న సర్పరాజకన్యవలె నంగముల ముడుచుకొనుచు,
ధూమకేతుగ్రహంబుచేఁ గ్రమ్ముకొనఁబడిన రోహిణివలెఁ బరవశం బొక్కుచు, నుం
డె. మఱియుఁ, గట్టిశీలముగలిగి సమయాచారసంపన్నమై ధర్మప్రధానం బగు కులం
బునంబుట్టి పిదప * దుష్కులంబునం బెండ్లియై యక్కులమున మరలం బుట్టినట్టిదయిన
కన్యకై వసి,యూవడఁతి, మిక్కిలియుం గిన్నదియుండెను. ఇంతేకాక యాయము,మిథ్యా
వాదము చేఁదూలిన మంచికీర్తివలెను,అవృత్తిలేమివలన మఱపు దగిలి మిక్కిలి శిథిల
మైన విద్యవలెను, సన్నగిలిన మెనుకీర్తివలెను, అవమానము నొందినవానికి సనమానిం
చవానియెడఁ గలయుక్కఱవలెను. పూజాద్రవ్యములు కొంచెమయిన పూజ

---

* ఇందులకు 'పుంస్సంస్కారరూపకాం దారాగ్రహణ దుష్కులే' అనిమూలము. 'కుమారాణా ము యనమిద కుమారీణాం వివాహోద్వితీయంజన్మ' అన్నట్లు స్త్రీలకు వివాహము రెండవజన్మమగుచు ది. దుష్కులమున వివాహమగుట యనఁగా దుష్కులమునం బుట్టుటయేయగునని భావము.

వలెను, కొట్టువడిన యాశవలెను, మిక్కిలి తగ్గినయాగామిలాభమువలెను, భృత్యులనుష్ఠింపకున్న యాజ్ఞవలెను, ఉత్పాతకాలమున జ్వలించుచున్న దిక్కువలెను, దుష్టులచే నపహరింపఁబడిన పూజాద్రవ్యములవలెను, మంచు మొదలగువానిచే సొంపుదూలిన తామరతీఁగవలెను, శూరులు చంపఁబడిన సేనవలెను, చీఁకటిచేఁ గ్రమ్మఁబడిన వెలుతురువలెను, నీళ్లించుమించుగా నెండిపోయిన నదివలెను, అపవిత్రములైనవి తాఁకిన యగ్నివేదివలెను, చల్లాఱిన యగ్నిజ్వాలవలెను, రాహుగ్రస్తుండైన చంద్రమండలము గలపున్నమరాత్రివలెను, ఏనుఁగులు తొండములచే తామరాకులను తామరపువ్వులను బెఱుకఁగా పక్షులు బెదరి చెదరి యాకులపడి యున్న తామరకొలఁకువలెను, గట్లు తెంపి నీరంతయు వేఱొకచోటికిఁ బాఱింపఁగా నెండిపోయిన నదివలెను, పతిం బాసినశోకమునఁ బీడితయై, కృష్ణపక్షరాత్రివగిది, భర్తృదుఃఖమునఁ మంచి దేహసంస్కారమేమియుఁ జేసికొనకుండుటంజేసి కాంతిహీనయై, చూపట్టుచుండెను. సుకుమారియై సుందరములైన యవయవంబులుగలిగి, మణిమయంబులగు గర్భగృహములలో నుండఁదగినదయ్యు నట్టిబయలనేలం గూర్చుండుటంజేసి, కొంచెపటికిమునుపే పెఱుకింపఁబడి యెండకు వాఁడుచున్న తామరతూఁడుంబోలెఁ జూ[illegible]గుచు, అరణ్యమున వేఁటకాండ్రచే పట్టుకొని స్తంభమునకుఁ గట్టివేయఁగా, గమికానిఁ బాసి నిట్టూర్పులుపుచ్చుచు చాలదుఃఖమునం బొక్కుచున్న నేటి యాఁడుగజము[illegible]లెనై, సంస్కారము లేనందున కురులెల్ల నొక్కటిగా పెనఁచికొని నిడుదగా నేర్పడి యొంటిజడ జెడఁగారఁ, శరదృతువునందు నల్లనివనపంక్తితోఁ గూడియుండు భూమియుంబోలె భాసిల్లుచు, ఉపవాసమునను, శోకమునను, చింతనమునను, భయమునను నెంతయుక్షీణించి, కృశించి, విన్ననై, పాతివ్రత్యమన తపమే ధనముగాఁగలిగి, మితాహారమును భుజించుట యనునుత్తమస్త్రీలక్షణముతోఁగూడి, దుఃఖమునం జేతు[illegible] పిసికికొనుచు మోడ్చియుండుటంజేసి మనసున రామునిచే రావణునకుఁ బరాభవము గలుగవలయునని యిష్టదేవతం బ్రతిమాలుకొనుచున్నట్లు చూపట్టుచుండెను. ఇట్లు తనకు రక్షకుం డెవ్వఁడయిన నగపడునో యని నాలుగుప్రక్కలం జూచుచు, రోదనము సేయుచున్నదై, తొంగలిఱెప్పలుగలిగి చివరలందెఱ్ఱనై నడుమ తెల్లగానుల్ల[illegible] వాలికగన్నులుగలిగి, యేకందును బొందక, యెప్పుడును రామునే యనుసరించుటయే మిక్కిలియు వ్రతముగాఁ గలిగి వెలుఁగుచున్న యామిథిలరాజసుతను సీతను రావణుఁడు, తనచావుకై, తనమీఁద నాసగొనునట్లు చేయఁ దొడంగినవాఁడయ్యె. ఇది పందొమ్మిదవసర్గము.



రావణుఁడు సీతను వశము సేసికొనుటకై నానావిధములం బ్రార్థించుట

అట్లు దైన్యంబునొంది, యానందము కుంది, చూచువారి కెంతయుఁ జాలిగొలుపు చున్నయాపతివ్రతకు సీతకు రావణుఁడు సాభిప్రాయములైన తీయనిమాట



1079. హనుమంతుఁడు శింశుపావృక్షమున దాఁగియుండుట. రావణుఁడు ధాన్యమాలిని తోవచ్చి సీతను ప్రార్థించుట.

నాస్థతో తనహృదయము నిట్లు తెలిపినవాఁడయ్యె. *"ఏనుంగుతొండములవంటి తొడలు గలదానవు గదే. సీతా! నీవు నన్నుఁజూచి భయమునఁ జన్నులును గడుపును మూసికొని నిన్ను నా కెంతమాత్రము నగపడకుండునట్లు చేయఁగోరిన ట్లున్నావు. సీతా! నీకన్నుంగవ విరివియైనది. నీయవయవములన్నియు శుభలక్షణములతోఁ గూడియున్నవి. నీవు సర్వలోకముల మనంబులను హరించుచున్నదానవు; కాన నాకెంతయుఁ బ్రియురాలవు. † ఇట్టినిన్నుఁ జూచి కామించుచున్నాను. నన్ను గారవింపుమా! ‡ ఇచట మనుష్యులుగాని కామరూపులగు రాక్షసులుగాని నీకు భయము గలిగించువా రెవ్వరును లేరు. నేనో నీకు మిక్కిలి కూర్చువాఁడనుగాన నావలనిభయమును సీతా! వలదు దిగ విడువుము. ¶ పిఱికిదానా! నాకుఁ బరస్త్రీగమనము దోషమని తలంపవలదు. పరస్త్రీలను బొందుటగాని, బలాత్కారమున వారలను నపహరించుటగాని రాక్షసులకు ధర్మము. ఇందులకు సందేహము లేదు. కులధర్మమువలన నెంతమాత్రము దోషము లేకపోవుటే కాక పుణ్యమును గలుగును. ఈవిషయమిట్లున్నది § ఐనను నీవు నన్నుఁ గామింపకున్నావు కాన నిన్ను మాత్రము నేను దాఁకను. కావున నాయెడల నీకు మిక్కిలియు యథేచ్ఛముగాఁ గామము గలుగుఁగాత. దేవీ! నా ప్రియురాలా! ఇచట భయపడవలదు. నన్ను నమ్ముము; యథార్థముగా నాయందు స్నేహముంపుము. ఇట్లు దుఃఖించుచుండకుమీ! ఒకటే జడగా కురులు వేసుకొనుటయు, నేలఁ బరుండుటయు, చింతయందు మునిఁగియుండుటయు, ముఱికివస్త్రమును, తగనిసమయమునం దుపవాసమును, ఇవన్నియు నీకుఁ దగినవిగావు.

---

* రావణుఁడు సీతయెడ నిజముగా భక్తుఁడే గావున నిందలి వాక్యములకు నిదియొకటిగా నర్థాంతరము గ్రాహ్యము. 'మాం దృష్ట్వా నాగనాసోరు గూహమానా స్తనోదరం। అదర్శనమివాత్మానం భయాన్నేతుం త్వమిచ్ఛసి' ఇందులకు నా స్వార్థము:- నేను నీకొఱకుఁ గింకరుఁడను భృత్యుఁడను. నన్నుఁజూచి నీవిట్లు చన్నులను గడుపును మూసికొనుచున్నావు. ఇది యుచితము గాదు.

† 'కామయే త్వాం విశాలాక్షి...' అనిమూలము. నా స్వార్థము.- (త్వాం) నిన్ను (కామయే) నా కీశ్వరివిగాఁ గోరుచున్నాను. [illegible] నను.

‡ సర్వేశ్వరుఁడగు నీకు నెవ్వరివలనను భయములేదు గావున నావలనిభయమును లేకుండుఁగాక యని నా స్వార్థము.

¶ 'నీవు నన్ను కాముకుఁడనుబుద్ధిచే నమ్మవా! రాక్షసులకు పరదారాగమనాదులున్న ధర్మములే. నాదేహమునందును యథేచ్ఛముగాఁ గామము ప్రవర్తించినను వర్తింపనీ. అయినను నాయిష్టదేవతవగు నీయెడల నిట్లు కామముంచుట గలుగకుండుఁగాక' యని నా స్వార్థము.

§ 'ఏవం చైతదకామాం తు న త్వాం స్ప్రక్ష్యామి మైథిలి...' కావున (అకామాం తు) నన్ను భృత్యునిగాఁ జేపట్టుట కొల్లకున్న నిన్ను-లేక (అ+కామాం) విష్ణుని కామించు లక్ష్మివగు నిన్ను, (న స్ప్రక్ష్యామి) ముట్టను. నీయాజ్ఞ లేకయే నీకు పూజసేయుటకును జంకుచున్నానని నా స్వార్థము.

[1] ఇందులకు 'ప్రణయస్వ చ తృప్యస్వ' ప్రసన్నురాలవగుమని నా స్వార్థము.

నీనిని విడువుము. సీతా! నీవు ²నన్నుఁగూడి పలువిధములైన పుష్పమాలికలను చంద
నగంధములను అగురుగంధములను, వివిధము లయినవస్త్రములను, దివ్యములైన
యాభరణములను ధరించి యుత్తమములైన పానీయములం ద్రావుచు, మేలి శయన
ములను ఆసనములను హాయిగా ననుభవించుచు, ఆటపాటలను వాద్యములనుం
బొద్దుపుచ్చుచు సుఖంబుండుము. సుందరగాత్రీ! నీవు, ఇంతులలో నెల్ల మేలుబంతివి.
ఇట్లుండకుము. మేన,సొమ్ములు గయి సేయుము. ³నన్నుఁ బొందియుఁగూడ నీవు సొమ్ములు
లేనిదాన వై యుండుట యెట్లుతగును? ఎంతమాత్రము దగదు. * మనోజ్ఞముగాఁ దల
నూపియున్న నీయెలజవ్వనమంతయు వ్యర్థముగాఁగడచిపోవుచున్నది. వేగ పాఱిపోయిన
నీళ్లు మఱల రానియట్లు,కడచినవయసు మరల రా నేరదు. కావున నిపుడే భోగము లను
భవింపుము. శుభదర్శనా! లోకమునం దెచ్చటఁగాని నిన్నుఁబోలిన రూపుగలది వేఱొ
క్కతియుఁ గానరాదు. కావున, రూపములు పన్ను నా బ్రహ్మదేవుఁడు, నిన్ను నిర్మించి
యిఁక నీకన్న నతిశయించినరూపును నిర్మించుట యశక్యమనియెంచి సృష్టిసేయుట యు
డిగినాఁడని తలంచెదను. సీతా! † ఎనలేని సౌందర్యమునను యౌవనమునను బొలు
పారుచున్ననిన్నుఁ జూచి బ్రహ్మదేవుఁడయిన మోహించును. మఱి యితరుఁ డెవ్వఁడు
మోహింపకుండ నేర్చును? ‡ బలితింబులయిన పిఱుందులును,చందురునింబోలు ముద్దు
మొగంబును గలయోసీతా! నేను నీయవయవములలో దేనిఁ జూచినను మఱల నా
కన్నుంగవ నచ్చటినుండి మరల్పఁజాలకున్నాను.¶సీతా! నాకు భార్యవగుము. నేను పర
పురుషుఁడ నెడియీయజ్ఞానమును దిగవిడువుము. నీకు శుభంబగుఁగాక, నేను § నానా

---

2 ఇందులకు 'మాం ప్రాప్య' అని మూలము. నన్ను భృత్యునిగాఁబొంది, మాల్యాదులను బొందుమని వాస్తవార్థము.

3 'మాం ప్రాప్య' అనిమూలము. నన్ను భృత్యునిగాఁగలిగి నీవు సొమ్ములు లేనిదాన వెట్లు గావద్దువని వాస్తవార్థము.

* 'ఇదంతే చారుసంజాతం యౌవనం వ్యతివర్తతే ...' (తే) నీయొక్క, (భృత్యస్యమమ) భృత్యుఁడనైన నాయొక్క, యని యధ్యాహారము. నీభృత్యుఁడనగు నా యౌవనకాలము వ్యర్థముగాఁ బోవుచున్నదిగనుక యౌవనముండే పుణ్యముండునుగాన యిప్పుడే నీకుఁ బూజసేయుట కనుజ్ఞయిమ్ము అని వాస్తవార్థము.

† పద్మలక్ష్మివగు నిన్నుఁ జూచునేని బ్రహ్మదేవుఁడైనను బూజింపకుండఁడు. మఱి యితరులను గూర్చి చెప్ప నేల యనిభావము.

‡ నీయవయవము దేనినిజూచినను నాకు భక్తి అతిశయించుచున్నదని భావము.

¶ 'భవ మైథిలిభార్యామే' అనిమూలము. (మైథిలి) సీతా! (మే)నాకొఱకు, (భా+ఆర్యా)= కాంతిచేతఁ బూజ్యురాలవు,(భవ) కమ్ము, నేనిప్పుడు నిన్నుఁ బూజింపవలయును గాన నీవి ట్లలంకారము లేకుండక చక్కఁగా నలంకరించికొని కాంతివహించియుండుమని వాస్తవార్థము.

§ 'బహ్వీనా ముత్తమస్త్రీణా మాహృతానామిత స్తతః। సర్వాసామేవ భద్రం తే మమాగ్రమహిషీ భవ' అని మూలము-వాస్తవార్థము. (ఇత స్తతః ఆహృతానాం, బహ్వీనాం ఉత్తమస్త్రీణాం, సర్వాసామేవ) ఇచ్చటచ్చటనుండి తేఁబడిన పెక్కు ఉత్తమస్త్రీల కందఱకును, (మమ) నాకును, (అగ్ర

స్థలంబులనుండి తెచ్చిన యుత్తమస్త్రీలు పెక్కండ్రుగలరు. నీకు శుభం బగుఁగాత. వార లందఱికన్న నీవు నగ్రభార్యగా నా కుండుము. *పిఠికిదానా! నేను నానా లోకములనుండి బలిమి నెఱపి తెచ్చిన రత్నములన్నియును నారాజ్యమును నీ కిచ్చితిని. నేనును నీకు భృత్యుఁడ నయితిని. విలాసినీ! నేను నీకుఁగా నానావిధనగరములను వరుసగాఁ గలిగి వెలుఁగుచున్న భూమినంతయు జయించి జనకమహారాజున కిచ్చెదను. న న్నెదురుగా నిలిచి మాఱ్కొనుపాటివాఁడు ఇదివఱకీలోకంబున నా కగపడలేదు. యుద్ధమున నాపరాక్రమ మెంతయెదురులేనిదో, అది యెంత గొప్పదో చూడుము. నాశత్రువులలో దేవతులును అసురులును నాతో యుద్ధము చేసి పలుమాఱు భంగమునొంది, టెక్కెములు విఱుగంబడి, నాయెదుట నిలువలేక పాఱిపోయిరి. ఇంక నితరులనంగతిని చెప్పనేల ? (ఇట్టివాఁడనుగాన నా యెడ వైరస్యములేక) † నీవే యిచ్చగించి యిప్పుడు చక్కఁగా నలంకరించుకొనుము. నీ యవయవముల నెల్ల కాంతులు మెఱయుచుండు నాభరణము లంగయి సేయుము. నీవు చక్కఁగా నలంకరించుకొనియుండఁగా నీరూపమును లెస్సగా (నుండునని) చూడఁగోరుచున్నాను. వరాననా! నీవు సరళముగా నలంకరించుకొని, నీయిచ్చవచ్చినట్లు భోగంబుల ననుభవింపుము. పిఠికిదానా! మద్యంబులం గ్రోలుము, క్రీడింపుము. నీకుఁగావలసినవారలకు యథేష్టముగా భూమినిగాని ధనమును గాని యిచ్చుకొనుము. నన్ను నమ్మి నాయందు ప్రీతినుంపుము. సంకోచింపక దిట్టతనముతో నీకుఁ గావలసినపనులకు నన్నుఁ బనిగొనుము. ‡నీవు నాయనుగ్రహముచే సంతసమునఁ గ్రీడించుచుండఁగా నీబంధువులును ప్రీతింబొందుదురు. కల్యాణీ! నా § సమృ

మహిషీ) పెద్దభార్య, (మా) అధ్యాప్యారము-ఎవ్వతో, (తివ్యాశ్చ) అధ్యాప్యారము-అమెకును-అమందోదరికిని, (భవ) ఈశ్వరివిగమ్ము. నాకును నేను తెచ్చిన స్త్రీలకును మందోదరికిని ఈశ్వరివగుమని భావము.

* 'రత్నములను రాజ్యమును నిచ్చితి' ననుటచే తనవాని నన్నింటిని రావణుఁడు సీతకు సమర్పించె ననియు 'నేను నీవాఁడను' అనుటచే తన్ను భృత్యునిఁగా సమర్పించుకొనెననియుఁ దెలియునది.

† ఇందులకు 'ఇచ్ఛయా క్రియతామద్య ప్రతికర్మ తవోత్తమమ్' అని మూలము. 'ఇచ్ఛయాం క్రియతామ్' అని మహేశ్వరతీర్థపాఠము. అప్పుడు నా స్వార్థము.—(యాం) లక్ష్మిని, (ఇచ్ఛ) కోరుము. నా సంపదయంతయు నిచ్చుచు వానినంతయుఁ దీకొని చక్కఁగా నలంకరించుకొనుము. పిదప నిన్నుఁ బూజించెదను.

‡ ఇందులకు 'మత్ప్రసాదాల్లలన్త్యాశ్చ లలన్తాం బాన్ధవా స్తవ' అని మూలము. నా స్వార్థము-(మత్ప్రసాదాత్) నాయందలి నీయనుగ్రహమువలన, (తవ) నీవు, (లలన్త్యాః) సంతోషించుచుండఁగా, (బాన్ధవాః) బంధువులును, (లలన్తామ్) సంతోషింతురుగాక. నాయందు ననుగ్రహముంచి నీవు సంతోషమున నుండఁగా నాబంధువులు సంతోషము నొందుదురు.


§ ఇందులకు అర్థ:- నేను రామునితోఁ గూడియుండుదానను, నీకు పరు స్వసంపత్సమృద్ధి నొసంగెదను. నన్ను రామునితోఁ గూర్చుమని సీత చెప్పఁగా రావణుఁడు నాకు సంపదలుగలదు. [illegible]

ద్దిని నాసంపత్తిని నాకీర్తినిం జూడుము. సుందరీ! నారచీరలు గట్టుకొని యడవిపాలయిన రామునితో నీకేమిపని? జయముమాలి, సంపదదూలి, యడవిపాలయి, వానప్రస్థవ్రతము గయికొని భూమిపైఁ బరుండుచున్న రాముఁడిఁకను బ్రతికియున్నాఁడో లేఁడో, అని నాకు సందేహముగానున్నది. సీతా! కొక్కెరలు పురోభాగంబునఁ గలిగియుండుటవలన మిక్కిలియు గొప్పలయిన నల్లనిమేఘములు క్రమ్ముకొనఁగా మఱుఁగుపడిన వెన్నెలను జూచుటకు నలవిగానట్లు, నావశంబున నున్ననిన్ను రామునకుఁ జూచుటకేనియు శక్యముగాదు. హిరణ్యకశిపుడు, ఇంద్రునిచేతికిం జిక్కినతనభార్యను మఱల నారదునిమూలముగాఁ బడసినాఁడు. అట్లే నాచేతికిం జిక్కిన నిన్ను రాముఁడు మరలఁ బడయనేర్చునని కొంటివా! అతఁడేమి చేసినను నావలననుండి మరల నిన్నుఁ బడయనేరఁడుసుమీ. పిఱికివానా! నీచిఱునవ్వెంతముఱువే. నీపలువరుస యెంతసొగసుగా నున్నది. నీకన్నుఁగవ చెన్నే చెన్ను. నీకులుకు బెళుకులు చెప్పఁదరమా! ఇంతయొప్పులకుప్పవయ్యు తుదకు పిఱికిదానవే! ధైర్యము లేకపోయినది. ఇట్టి చక్కఁదనమువలన, గరుడుఁడు సర్పమును హరించునట్లు నామనస్సును అపహరించుచున్నావుగదే. * నీవు నలఁగిన పట్టువలువ

యును; కాన మోహముగలుగునటుకు నీపాదాబ్జములను విడువకున్నవాఁడ. 'ఋద్ధిం మమానుపశ్య త్వం శ్రియం భద్రే యశశ్చ మే. కింకరిష్యసి రామేణ సుభగే చీరవాససా॥ నిక్షిప్తవిజయో రామో గతశ్రీర్వనగోచరః। వ్రతీ స్థణ్డిలశాయీ చ శఙ్కే జీవతి వా న వా॥ న హి వైదేహి రామస్త్వాం ద్రష్టుం వాప్యుపలప్స్యతే। పురోబలాకైరసితైర్మేఘైర్జ్యోత్స్నామివావృతామ్॥ న చాపి మమ హస్తాత్త్వాం ప్రాప్తుమర్హతి రాఘవః। హిరణ్యకశిపుః కీర్తిమింద్రహస్తగతామివ॥' అని మూలము. సుభగే! (మమఋద్ధిం... పశ్య) నా యైశ్వర్యాదులను జూడుము. నాకిపన్నిదియు నున్నవిగాన యింక నిక్కడనే యుండుమట. (నిక్షిప్తవిజయః) స్వతస్సిద్ధమైన జయముగలవాఁడును, (వనగోచరః) వనము వాసస్థానముగాఁ గలవాఁడును, నారాయణుఁడనుట, కావున నే (గతశ్రీః) పొందన లక్ష్మిగలవాఁడును, కావున నే (వ్రతీ) భక్తసంరక్షణవ్రతమే శీలముగాఁగలవాఁడును, కావున నే (స్థణ్డిలశాయీ) పతివాక్యపరిపాలనము కొఱకు, భూశయనుఁడును, (యః) అద్యావ్యాపము. ఎవఁడో, (అచీరవాససా) అ. భేదము. నారచీర గాదట్టి వస్త్రిముగలవాఁడును-అనఁగా పీతాంబరము వస్త్రిముగాఁగలవాఁడునగు, ఇట్టి. (తేన రామేణ సహ) అరామునితోఁగూడి (త్వం కింకరిష్యసి) నీవు ఇప్పుడు ఏమి చేయఁగలవు. నా యైశ్వర్యాదులన్నియునుండఁగా అరామునితోఁ జేరి నీవు నాకు మఱిమియుఁ జేయజాలవని భావము. కాఁబట్టి (జీవతిమయి) అని భావము. నేను బ్రతికియుండఁగా, (రామస్త్వాంద్రష్టుమపి నోపలప్స్యతే) రాముండు నిన్నుఁ జూడనుగూడఁజాలఁడు. '(నచ మమ హస్తాత్ రాఘవః త్వాంప్రాప్తుమర్హతి) నా చేతినుండి రాఘవుఁడు నిన్నుఁబడయుటయు యుక్తము గాదు—అనఁగా నేను ప్రాణముతో నుండఁగా రామునికి నిన్నుఁజూడనైన నియ్యను. నన్నువధించినపిదప నన్నతిఁడుచూచుఁగాక. నిన్నుఁబడయుట కర్హుఁడగుఁగాక. అంతవఱకు నిన్నుఁ గొలుచుచు నీపాదారవిందములను విడువక భజించుచునే యుండుఁనిభావము.

*ఇందులకు 'క్లిష్టకౌశేయవసనాం తన్వీమ ప్యనలఙ్కృతామ్। త్వాం దృష్ట్వా స్వేషుదారేషు రతింనోపలభామ్యహమ్' అనిమూలము. (త్వాం) నాయిష్టదేవతవైన నిన్ను, (దృష్ట్వా) చూచి, (స్వేషుదారేషు

గట్టుకొని, కృశించి నకనకలాడుచు, ఏమియు నలంకరించుకొనకుండునపుడే, నిన్నుఁ జూడఁగానే, నాభార్యలందు నాకు రుచిగలుగకున్నది. నీవు మంచిపుట్టముఁగట్టి చక్కఁగా నలంకరించుకొని సంతోషమున నుప్పొంగుచుండఁగాఁ జూతునేని, యెట్లుండునో! సీతా! నాయంతఃపురమున సమస్తశుభలక్షణసంపన్న లయినయుత్తమకాంత లెందఱుగలరో ఆయందఱకును ఈశ్వరివిగా నుండుము. నల్లని నెఱికురులకొనలు గలదానా! ముల్లోకములం దెల్లచో నుత్తమలయిన నాభార్య లందఱును, లక్ష్మీదేవికి అప్సరసలు పరిచర్య సేయునట్లు, నీకుఁ బరిచర్య సేయుచుందురు. సుభ్రూ! సుశ్రోణీ! కుబేరునియొద్దఁ గలరత్నములను ధనములను, అన్నింటిని, నేను గెలిచినట్టి లోకములను, నీవిగాఁ జేసికొని, హాయిగా ననుభవించుచుండుము. * నన్ను బతిగాఁ గయికొని సుఖం బనుభవింపుము. † దేవీ! రాముఁడు తపంబునఁగాని బలంబునఁగాని, పరాక్రమములంగాని, ధనమునంగాని, తేజంబునంగాని, కీర్తియందుఁగాని, నాకు సాటి కానేరఁడు. లలనా! నీవు నీయిచ్చవచ్చినట్లు, మద్యంబులఁ ద్రాగుచు, సుఖముగా విహరింపుము, క్రీడింపుము, కావలసినభోగముల ననుభవింపుము, నీకు ధనసమూహము నంతయు నిచ్చెదను. భూమినంతయు నిచ్చెదను ‡ నాయొద్దను ప్రీతి నుండి సుఖముగా రమించుచుండుము. నీవెల్లు సొంపుగానుండఁగా నీబంధువులందఱును నిన్నుఁ జూచి సంతోష మనుభవింతురుగాక. పిఱికిదానా! పుష్పించియున్న వృక్షసమూహములు ఎడతెగక నిత్యముగా నుండఁ దుమ్మెదలు మధురముగా ఝంకృతులు సేయు. రమణీయము లయిన సముద్రతీరకాననములందు బంగరుసొమ్ముల చేతను నిర్మలములయిన హారములచేతను మేనెల్ల నలంకరించుకొన్నదానవై § నాతోఁగూడఁ గ్రీడింపుము. ఇది యిరువదియవసర్గము.



(రతిసంతోషలక్షణము) నాభార్యలయందు ప్రీతి నాకుఁ గలుగకున్నది. ఎప్పుడేని నిన్ను చూచినమాత్రముననే ఆనందపూర్ణుఁడనై యున్నవాఁడనని చెప్పఁదలఁచిన భావము.

* ఇందులకు 'మాం చ భజస్వ యథాసుఖమ్' అని మూలము. (మాం) భర్తృస్థుఁడ నగు నన్ను - భర్తృస్థుఁడనై నేను సుకృతములు సేయుచుండఁగా ననట - సుఖ మనుభవింపు' మని వాస్తవార్థము.

† రాముఁడు తపము నందవైనవానిచే నాకు సాటిగాఁడు. అతఁడు సరసకవద్ధుర్యైశ్వర్యసంపన్నుఁడగు భగవంతుఁడుగాన నాకుం బో అక్షకఁజేయుగునని వాస్తవార్థము.

‡ 'మయి లల లలనే' అనిమూలము. (మయిధృత్యసతి) అని అధ్యాహారము. నాభర్తృస్థుఁడనై యుండఁగా యథేచ్ఛముగా క్రీడింపుమని వాస్తవార్థము.

§ 'కుసుమితతరుజాలసంతతాని భ్రమరయుతాని సముద్రతీరజాని । కనకవిమలహారభూషితాంగి విహర మయా సహ భీరు కాననాని' అని మూలము. (సహ) ఏకకాలముననే, (మయా) నాచేత, సంవర్ధితాని) అనిశేషము, పెంపఁబడిన, (కాననాని) సముద్రతీర వనములందు విహరింపుమని వాస్తవార్థము.

సీత రావణునిమాటల ఖండించి తన్ను మరల రామున కప్పగించుమనట్లు చెప్పుట; అట్లు సేయనిచో రామునిచే నాశము సిద్ధమనుట.

భయంకరుఁడగు నారాక్షసుఁడు రావణుఁ డాడినమాట విని, సీత, యార్తయై విన్ననై దీనస్వరంబున మెల్లగా వానితో నిట్లనియె. ఉత్తమకాంత యగునా సీత, యెల్లప్పుడును చిఱునవ్వు దొలఁకుచుండు నాపతివ్రత, దుఃఖపీడితయై రోదనము సేయుచు, భయమున గడగడ వడఁకుచుఁ, జూచువారికి జాలిగొలుపుచు, మనంబునఁ బతినే ధ్యానించుచు, * నడుమ తృణంబునుంచి తెలిచిఱునవ్వు మొగంబున ముఱువుసూ

---

* ఇందులకు 'తృణమన్తరతః కృత్వా ప్రత్యువాచ శుచిస్మితా। నివర్తయ మనో మత్తః స్వజనే క్రియతాం మనః' అని మూలము. విశేషార్థము:— (తృణమన్తరతః కృత్వా) తృణమును నడుమనుంచుకొని 'ఆసనం చాన్నముదకం దేయమ్' అన్నట్లు రాజులకు పీఁటవేయుట అర్ఘ్యోదకము లిచ్చుట యుచితముగనుక వందులకు బదులుగా తృణము నిడి యుపచరించినయెడల ప్రసన్నుఁడై నివర్తింతునో యను శంకచేతను 'అభావేభూమిరుదకమ్' అనుమర్యాదచే ఆసనమిడినది చెప్పనగును; లేక రావణుఁడు సమీపించివచ్చుటచే వానిని దగ్గఱకు రానీయక యొకయడ్డు పెట్టవలయునని 'స్తంభేన సలిలేనవాప క్తిభేదోఽభిజాయతే' 'తృణముచేఁగాని నీళ్లచేఁగాని పంక్తిభేదము కలుగుచున్నది' అను న్యాయమున ఒకపుడక నడుమనుంచెననుట; లేక 'నపరముఖనిరీక్షణం నాపి సంభాషణమ్' అన్నట్లు స్త్రీకి, పరపురుష దర్శనాదులు గూడవుగాన గడ్డిపోఁచనిడి దానిని వ్యాజీకరించి వానికి ఉపశ్లోకియనుట కై యట్లు చేసినదనవచ్చును; లేక తాను గటాక్షించినవెల్ల బుద్ధిసంపన్నము లగునుగావ తనకనుకూలమైన అచేతనతృణమును సచేతనముగాఁ జేయుదమని యట్లు చేసియుండవచ్చును; లేక, తృణమును సచేతనముగఁజేసి మనశక్తి నారోపించితిమేని, యీమనవైభవముచేత భీతుఁడై, దానికి వచ్చునో యని యట్లుచేసెను. లేక అజ్ఞుఁడవగునిన్ను 'తృణవలఘుమేనే' అన్నట్లు, ఈతృణముతో సాటిగా నిరూపించుచున్నానని యట్లుచేసెననియు భావము. లేక 'జ్ఞానేనహీనః పశుభిస్సమానః' అన్నట్లు నీవు అజ్ఞ మగు పశువుతో సాటివి గావున ఈగడ్డితినెడి పశువవు. అని గడ్డివేసెనని తెలియు, లేక 'విచిత్రాణిచమాల్యాని దద్ధాన్యగరూణిచ। వివిధానిచ వాసాంసి దివ్యాన్యాభరణానిచ। యాని వైశ్రవణేసుభ్రూ రత్నానిచ ధనానిచ' అని నీవు దొంతరలు పెట్టినవాసివెల్ల ఈతృణముగా తలంచనివియైనవని యట్లుచేసెను; లేక 'లఙ్కారత్నౌఘసఙ్కులా। అపరాధాత్తవైకస్య నచిరాద్వినశిష్యతి' అన్నట్లు నీయపరాధమున లంకయంతయు నశింపఁబోవుచున్నది. అప్పటికి ఈతృణములను ప్రోఁగుచేసికొని యొకగుడిసెవేసెదనని యట్లుచేసినది; లేక యీతృణమువలె 'ఈర్ష్యారోషౌబహిష్కృత్య' ఈర్ష్యను రోషమును విడిచి రాముని నాశ్రయింపుమీయని తెలుపుటకు అట్లు చేసెను. లేక 'మిత్రమౌపయికం కర్తుం రామః స్థానంపరీప్సతా। వధం చానిచ్ఛతా ఘోరం' అన్నట్లు నీకాఁపురమును ప్రాణములను గావలయు నేని యీగడ్డిపోఁచను గవ్వుకొని ఆపురుషసింహుని పాదములపైఁబడుము అని తెలుపుట కట్లు చేసెను; లేక ఈగడ్డిపోఁచను కంబముగాఁజేసి దానినుండి రామనసింహమును బయలుపుచ్చి నిడుగుల తలంచెడి నీహృదయమును చీల్పింపవలయునని యట్లుచేసినది; లేక తృణాదులను ముందుపడవైచి ప్రతిజ్ఞ చేయవలయు మర్యాదచొప్పున 'ప్రపంతిజనవాథ' కే రామస్సామిత్రిణాసహ। తో యమల్పమివాదిత్యః

వ, రావణునితోఁ బ్రత్యక్షముగా మాటలాడుట తగదు కావున, ఒకగడ్డిపోఁచను

ప్రాణానాదాస్యతే శరైః' అని రాముఁడు లక్ష్మణునితోఁ దెచ్చి నీప్రాణములను బాణములవైచి పొడిచి యెత్తుకొనిపోవువిధమును జూతుఁగాక యని గడ్డివైచి ప్రతిజ్ఞ చేసినది; లేక వామనుఁడు శుక్రాచార్యుని కన్నులు తృణముచేఁ బొడిచినట్లు, 'యద్యత్పశ్యామి తే గాత్రం శీతాంశుసదృశాననే। తస్మిం స్తస్మిన్ పృథుశ్రోణి చక్షుర్మమ నిబధ్యతే' అని గాత్రమందు దృష్టినిలిపి 'పరదారదర్శనము చేసిన కన్నులను బొడిచెద' నని గడ్డియెత్తెను. లేక రాముఁడు 'సదర్భం సంస్తరాద్గృహ్య హీన విస్మసపక్షిణమ్' అన్నట్లు దర్భతోఁగాని కాకాసురునికన్నులు లేనివానిఁగాఁ జేసినట్లు ఈగడ్డిపోఁచతోఁగాని నీకన్నులఁ బొడిపించెదనని యట్లు చేసెను. లేక 'సీతాయాస్తేజసా దగ్ధః' 'నత్వాం కుర్మి దశగ్రీవ భస్మ భస్మార్హ తేజసా' అన్నట్లు నా పాతివ్రత్యపు తేజస్సులో నీగడ్డిపోఁచవైచి దానిని రగిల్చి నిన్ను దహింతునని యట్లు చేసెను; లేక యీతృణము ద్రుంచునట్లు నీతల ద్రుంచెదనను మాట కట్లు చేసెను. ఇట్లు చేసి (ప్రత్యువాచ) వానిపలుకులను నిషేధించి ప్రతికూలముగఁ జెప్పెను. 'సాధుధర్మమవేక్షస్వ' సజ్జనులధర్మము నవలంబింపుము. "యథా తవ తథాన్యేషాం దారా రక్ష్యాః' 'నీభార్యలవలెనే యితరులభార్యలును రక్షింపఁదగినవారు' 'ఏవం త్వాం పాపకర్మాణం వక్ష్యన్తి నికృతా జనాః' 'వంచితులైన జనులు ఇట్లు నిన్ను పాపకర్ముఁడని చెప్పుదురు' 'తేన మైత్రీ భవతు' 'రామునితో మైత్రి సేయుము' 'అన్యథా త్వం హి కుర్వాణో వధం ప్రాప్స్యసి' 'వేఱొకవిధముగాఁ జేసితివేని వధమును బొందుదువు'. 'ప్రాణానాదాస్యతే శరైః' 'బాణములచే రాముఁడు నీప్రాణములఁ గొనును' అని పలువిధములగు మాటలాడెను. ఇట్లు చెప్పునప్పుడు ఆమె ముఖవికాస మెట్లుండెననఁగా, (శుచిస్మితా) తనపాపముచే నశింపఁబోవుచుఁ డిట్లు చెప్పుచున్నాఁడేయని నవ్వెను. (శుచిస్మితా) 'నాసన్ని వధ్యపోహ స్త్రి' 'రాజులు నవ్వుచున్నట్లే చంపుదురు.' అన్నట్లు సీతయు రాజమర్యాదయెఱిఁగి రాజపుత్రియు రాజమహిషియు నైనదగాన యట్లు నవ్వెను. (శుచిస్మితా) వాఁడిచ్చెదనన్న ధనధాన్యములపైని చాపలముచేఁ గాదు విరక్తిచే తనని భావశుద్ధి సూచితమగునట్లు నవ్వెను. (శుచిస్మితా) 'ఆశ్రమం తు తయోః శూన్యం ప్రవిశ్య నరసింహయోః। గోచరం గతయో ర్భ్రాత్రో రపనీతా త్వయాధమ' 'పురుషసింహులగు ఆయన్నదమ్ములు రామలక్ష్మణులు ఆశ్రమమున లేనపుడు చొచ్చి నన్నుఁ గొనివచ్చితివే! ఇట్టినీవా? వారలతోఁ బోరాడి గెలిచి నన్నుఁ జేకొనెదవా 'న రామ స్తపసా క్షిప్ర విలేన నవిక్రమైః। నధ నేన మయా తుల్యః' అని రామునికంటె నెక్కుడుగా చెప్పుకొనుచున్నావని నవ్వెను. (శుచిస్మితా) పచ్చిగ్రద్దలు కాకులు ముక్కులతోఁ బొడిచి యీడువఁగా పడియుండఁగలవాఁడవు. 'శంకే జీవతి వానవా' 'రాముఁడు బ్రతికియున్నాఁడో లేఁడో సందేహముగానున్నది' అని రామునిదేహమునకు అనిష్టము చెప్పుచున్నావేయని నవ్వెను. (శుచిస్మితా) 'విభీషణాయ దేయం హి లంకైశ్వర్యమిదం కృతం। శ్రీమతా రాజరాజేన లంకాయామభిషేచితః' అన్నట్లు విభీషణునకు రాముఁడిచ్చిన యైశ్వర్యము నీదుమీఁద 'బుద్ధిం మహానుపశ్యసి త్వం యం ధరే' అని తన యైశ్వర్యముగా భ్రమించి వదరుచున్నాఁడని నవ్వెను. (శుచిస్మితా) ఉపధాయ భుజం తస్య లోకనాథస్య సత్కృతం। కథం నామోపధాస్యామి' ఆలోకనాథశ్యామునిభుజమును దలగడఁగా నైచుకొన్న నాకు మఱొక్కనిభుజ మెట్లు తలగడ యగును? అని యుండునట్టి నన్ను 'మాం చ భుఙ్క్ష్వ యథాసుఖమ్' 'నన్ను సుఖముగాఁ బొందుము' అని మొఱుగుచున్నాఁడని నవ్వెను. ఇట్లు నవ్వి చెప్పినదేమనఁగా—(నివర్తయ మనః) 'మనో హి హేతుస్సర్వేషా మింద్రియాణాం ప్రవర్తనే' మూలభూతమైన మనస్సును ద్రిప్పఁగా బాహ్యేంద్రియములును తిరుగునుగాన మనసును త్రిప్పుము. (నివర్తయ మనః) నీమనస్సును మరలించి ప్రాణములను మరల్చుకొమ్ము. మనోవ్యాపారమును నివర్తింపుకొందు నేని రాజకార్య

నడుమ నుంచుకొన్నదై, వానితో 'నావలననుండి మనసు మరల్చుకొనుము; మఱలిం చుకొని నీభార్యలయం దుంపుము. పాపాత్ముఁడు మంచిమోక్షసిద్ధిని గోరఁదగనట్లు, నీవు నన్నుఁ గోరఁదగదు. ఎంతకోరినను పాపికి మోక్షము గలుగనట్లు నీకు నేను దక్కను నేను పవిత్రంబగు కులమును బెండ్లియై మెట్టినదానను; అట్లిగొప్పది యగుకులంబు నఁ బుట్టినదానను, పతివ్రతను. ఇట్టినాకు, నిందకుఁ బాలయి చేయరానియిట్టిపనిఁ జేయఁదగదు' అనెను. ఆసీత మహాపతివ్రతయని మిక్కిలియుఁ గీర్తిగాంచినదిగా; రావణుని సరకుగొనక యవలిమోముగాఁ దిరిగి మరల వానింజూచి 'నేను ప పురుషుని భార్యను. మఱియుఁ బతివ్రతను. కాన నీకు భార్య గాఁ దగినదానను గాను సాధుజనులధర్మమును జక్కఁగా గుఱుతెఱుంగుము. తప్పకుము. సత్పురుషు నియమముచొప్పున లెస్సగా నడచుకొనుము. ఇట్టిపడతి నీకుఁ దగదు. రాక్షసుండా ఇతరులు నీభార్యలతో రమించినపుడు నీ కెట్లుండునో యని, నీవిషయమునే యుపమాన ముగా నుంచుకొని, నీభార్యలను వ్యభిచారాదులు లేకుండునట్లు నీవు రక్షింపవల నట్లె యితరులభార్యలను వ్యభిచారాదులు లేనట్లు రక్షింపవలయును. కాఁబట్టి ప భార్యలనువిడిచి నీభార్యలతోనే రమింపుము. తనభార్యలయందు తనివినొందక, చ లుఁడై, చపలంబు లగునింద్రియములు గలిగి, గూఢవిప్రియములు సేయుటయ దు గడిదేఱి, పరభార్యలఁ బొందునేని దానివలన వానియాయువు ఐశ్వర్యము మొ లగునవన్నియు నశించి వాఁడు గీడ్పడును. *ఇచట నీ కిట్టి యనర్థమునుండి వారింపుటకు మంచిచెప్పు పెద్ద లెవ్వరును లేరా. లేకేమి, విభీషణాదులున్నారుగదా. ఉన్నను, నీ వారల ననుసరింపవా ? అనుసరింపవేని, నీకు వారు మంచి యెట్లు చెప్పఁగలరు నీవు వారలను అనుసరించియుండవు ! నీ విపరీతమైన యీదుర్బుద్ధియే యి

ములన్నియు తెలుసుకొనుగ చేయనఁగా, (మత్తో వర్తయ) ఇతరస్త్రీలన్నింటినుండి మరల్చుకొనుము లేదు. నావలననుండిమాత్రమే మరల్చుకొమ్ము. 'నావలననుండి మరల్చితి నేని మనస్సు విషయశూన్యమై యుండునేమో' యనఁగా, (స్వజనే ప్రీయతాం) మనస్సు నన్నుండి మరల్చి యోగ్యమగు నీజనమునందు ఆనందము కలుగునట్లుంపుము. (స్వజనే ప్రీయతాం) 'స్వేషుదారేషు రతింవోపలభ్యతామ్' అన్న దీనిమాట్ల 'స్వేషుదారేషు రమ్యతామ్' స్వభార్యలయందు రమింపుము. నాయందు మనస్సుంచిన నా గన్నతి చూడకుండునేని వారు శోకింపఁగా 'పరిభూతవివర్ణాశ్చ ద్యార్యాస్థత్రి వివశ్యతి' 'భార్య అ మానితయై దుఃఖించెనేని భర్త నశించును' అన్నట్లు నీకనర్థము గలుగును గనుక వారలవ్యాపదయను పనునట్లు మనస్సు నావలననుండి మరల్చి వారియం దుంపుము. తిస్లో కి.

*ఇంకులకు'ఇహ సన్తో నవా సన్తి సతో వానానువర్తసే। తథాహి విపరీతా తే బుద్ధిరాచారవర్జితా' అని మూలము. విశేషార్థము-(ఇహ) మిక్కిలి విశాలమైనను దుర్జనులు మిక్కిలిగాఁ గల యిందు-(ఇహ)' 'అగ్నిహోత్రాశ్చ వేదాశ్చ రాక్షసానాం గృహే గృహే' 'శుశ్రావ బ్రహ్మఘోషాంశ్చ విరాత్రే బ్రహ్మరాక్షసామ్' అని వేదవైదికమర్యాదలు నడచునట్లుగా భావించెడి యీదేశమునందు, (సన్తో?) సజ్జనులు లేరు పరుల కనర్థములుగాచించు ప్రహస్తధూమ్రాక్షవజ్రదంష్ట్రాదులైన అసత్తులను కంటివేకాని పరహి తములై సత్తు కలిగించుసజ్జనులను గాడము, (సన్తో?) ఒక సజ్జనుఁడు అనఁగా విభీషణుఁడో కఁడు, ఉం

దెలుపుచున్నది. నాబుద్ధి యిట్టిదని నీకేమి కంటికి కనఁబడునా? యందువేని, నీవు శిష్టాచారమును దిగవిడిచి యిట్లు చేయుటయే నీబుద్ధి విపరీతమైనదని తెలుపు చున్నది. లేక, పండితు లగువారు నీకుఁ దామె హితోక్తులు చెప్పినను నీవు రాక్షసులయెడల పయికి స్నేహము నభినయించుచు, లోపల వారికి నాశమే కలిగింపఁ దలఁచి యాపండితులమాటలను పాటింపకున్నావా యేమి? మంచి తెలివితేటలు లేనివాఁడును దుర్నయపరుఁడును రాజగునేని, దేశములును పట్టణము లును సకలసంపదలతో నిండారియున్నవయ్యును నశింపక మానవు. ఆప్రకారముననే, పలువిధములయిన రత్నములతో నిండి పెంపు సొంపారుచున్న యీ లంకయంతయు, నిన్ను రాజుగాఁ బడసి, నీయొక్కని యపరాధమున త్వరితముగానే నాశము నొందఁ గలదు. రావణా! పాపకర్ముఁ డగువాఁడు దూరదృష్టిలేక తనచేసినపాపములచేఁ గొ ట్టువడి నాశమునొందఁగాఁ జూచి ప్రాణులందఱును ఆమోదింతురు. ఇట్లు పాపకర్ముఁ డగు నీ కిఁక నాశము కలుగునపుడు, మున్ను నీచేత వంచితు లయిన జను లంద ఱును, 'మా భాగ్యమువలన బెడిదుఁ డయిన వీనికి వ్యసనము సంభవించినది' అని

లేక, 'త్వాం తు ధిక్కులపాంసన' 'ధీరా కులపాంసనా' యని ప్రతి తెలుపుచున్నది. పెక్కింటి ప్రతు లుండినను అట్లు సేయుట [illegible]. అట్లు పెక్కింటి ప్రతులు లేకపోయెనా? (వా) లేదనరాదు. లేదనినచో [illegible] (సర్గ) ఉన్నారే. (సర్గ) ఈ పట్టణమున ఇంతటి విజయసం పత్తి [illegible] సమృద్ధియుండుటచే దీనికి మూలమైన [illegible] దానికి మూలమైన యుపదేష్టలైన సత్పురుషులును ఉండవలయును. అట్లు ఉండకపోయిన యెడల అకారణ కార్యోత్పత్తి ప్రసక్తించును. (సర్గ) సజ్జనులు ఒకజాతి కారు. [illegible] చెప్పుట చేయుట యనునవియే అసత్తులు. [illegible] నప్పుడు సత్తులే కదా. కాని రావణునకు మంచివార్త [illegible] కారణములుండుటచే సత్తులున్నారే, (సర్గ) వారికి సత్తా (ఉండుట) మాత్రమే కాని కార్యకారులుగారు. [illegible] ఉండినచో ఉపదేశింపరా? యున్నచో [illegible] 'నాపృష్టః కస్యచిద్బ్రూయాత్' '[illegible]' ప్రశ్నాదులచే [illegible] వారు చెప్పుదురు. 'నిన్ను విపరీతబుద్ధి [illegible] తెలిసినదెట్లు?' అనియందువా? (విపరీ తాచేబుద్ధిః) నీబుద్ధి విపరీతముగా నున్నది. [illegible] ప్రవాహమును జూచి [illegible] వర్షమును అను మించినట్లు, నీబుద్ధి విపరీతమని [illegible] తెలిసినది. 'నాబుద్ధి కంటికి అగపడదే. అది అంతరింద్రియము కాదే! ఎట్లు తెలిసినది?' అన్నచో (ఆచారవర్జితా) అది కంటికి కనఁబడనిదైనను కా ర్యముచే కల్ప్యమైనదే. (ఆచారవర్జితా) శ్రుతిస్మృతివిహితమైన వర్ణాశ్రమానుష్ఠానముగలది ఆచారము. అది నీయందుఁ గానము. దానంబట్టి నీబుద్ధి విపరీతము కల్ప్యమైనది బుద్ధి అంతరవ్యాపారము; ఆచారము బాహ్యకాయిక వ్యాపారము. (ఆచారవర్జితా) 'శ్రుతులను బ్రహ్మను [illegible] తపము మొదలైనవి గావిం చిన నాకాచారమెట్లు లేదు?' అన్నచో స్వభావమున చల్లనైన జలము అగ్నిచే వేఁడియగునట్లు నీవు ఐశ్వర్యదీర్ఘాయుశ్శ్రుత్యాదులందలి యపేక్షచే తపము మొదలైనవి చేసినవాఁడవుగాని స్వభావమున ఆచారమూఢుఁడవే యని యర్థము.—తిలకము.

దే యుబ్బునఁ జెప్పఁగొనఁగలరు. *నన్ను నీ యంతఃపుర స్త్రీలకెల్ల నీశ్వరిగాఁ జేయుటచేఁగాని నీయాభరణాదు లిచ్చిగాని యాసపడఁజేయుటకు నీ కెంతమాత్రము నలవి కాదు. వెలుతురు సూర్యుని వీడియుండనట్లు నేనును రామునికి నెంతమాత్రము వేఱుపడియుండను. †నేను అట్టిలోకనాథుఁ డగురామునికౌఁగిట నతనికుడిబుజమును దలగడగాఁ గన్నపాగ్త్తగలదానను. ఇట్టి నేను ఇఁక ననామధేయుఁ డగు మఱొకని నినుబోఁటి యల్పునిబుజమునఁ దల యేమని మోపుదును?, వేదవ్రతముల స్నాతుండై బుద్ధిమంతుఁడును ఆత్మజ్ఞానవంతుఁడు నగుబ్రాహ్మణునకు యోగాభ్యాసవిద్య యొప్పి యుండునట్లు, ‡నేను భూమికి పతియైన యా రామునకే తగిన యిల్లాలను. కాని మఱి యెవ్వరికిని గాను. రావణా! నీవు మంచివాఁడవుగా! అడవియందలి మగయేనుఁగు నున్నను, దానిం జూసి యడవిం గట్టువడి నవయుచున్న ప్రాయంపుటాఁడుగజముతో గూర్చునట్లు రామునింజూసి దుఃఖించుచున్న నాతో రామునిం బిలిపించి చక్క

---

* ఇందులకు 'శక్యాలోభయితుం నాహ మైశ్వర్యేణ ధనేనవా। అనన్యా రాఘవేణాహం భాస్కరేణ ప్రభా యథా॥' అనిమూలము. విశేషార్థము:-(అహం) నిత్యానపాయినియైన నేను, (రాఘవేణ) రఘుకులమం దవతరించిన విష్ణునితో, (అనన్యా) వేఱుపడనిదానను—అనఁగా ఏయే కులములందు విష్ణుఁ డవతరించునో యాయా కులములందు కూడ నవతరించు లక్ష్మిని అనుట. (రాఘవేణ) అని తృతీయ చెప్పఁబడుటచే 'ఆదేవునికి పరతంత్రురాలను' అనియు సూచింపఁబడినది. అతనికిఁ బరతంత్రురాలనే గాదు; అతిశయముగూడఁ గల్పింతునని దృష్టాంతము తెలుపుచున్నది. (భాస్కరేణ ప్రభాయథా) వెలుతురే సూర్యునికిఁగూడ నతిశయము గలిగించునదిగదా. అట్లే నేనును రామున కతిశయ మాపాదింతును. ఇది తెలిసియే మారీచుఁడు నీతో 'అప్రమేయం హి తత్తేజో యస్య సా జనకాత్మజా' అని చెప్పినాఁడు. వానిహితవచనముగూడ అజ్ఞానముచే మఱచితివా యేమి యని యర్థము.

† ఇందులకు 'ఉపధాయభుజంతస్య లోకనాథస్య సత్కృతమ్। కథం నామోపధాస్యామి భుజ మన్యస్య కస్యచిత్' అని మూలము. విశేషార్థము.- (అహం) నేను, (లోకనాథస్య) 'నాథృయాచ్ఞాయామ్' అని యాచ్ఞార్థకమునుబట్టి, లోకములచే యాచింపఁబడుచున్నట్టి - అనఁగా బ్రహ్మాదిదేవతలంద ఱును తమతమపదవులను ప్రాప్తించుటకై అడియిమ్మని యాచించునట్టి, (తస్య) ఆపురుషోత్తముఁ డగు రామునియొక్క (సత్కృతం భుజం) కుడిభుజమును తలగడగాఁ జేసికొన్న - అనఁగా అతనిచే కౌఁగిలించుకొనఁబడిన-లక్ష్మిదేవిని. ఇట్టివాగ్త్త గన్న నేను, (అన్యస్య) అపరమపురుషులవలన భోగములను యాచించుచుండు ఒకానొక యనామధేయుని నినుబోఁటి యల్పునియొక్క (భుజం అసత్కృతమ్) భుజమును (కథంనామోపధాస్యామి) ఎట్లు తలగడగాఁ జేసికొందును-ఎట్లును జేసికొననను.

‡ ఇందులకు 'అహమౌపయికీ భార్యా తస్యైవ వసుధాపతేః' అనిమూలము. విశేషార్థము (అహం) తుల్యశీలవయోవృత్తములు గలనేను, (తస్యైవ) తుల్యశీలవయోవృత్తములు గలవాఁడైన యా (వసుధాపతేరేవ) భూమికి నాథుఁడైనవానికే, (ఔపయికీభార్యా) తగినభార్యను..'హ్రీశ్చతే లక్ష్మీశ్చ పత్న్యౌ' అన్నట్లు, భూమిదేవికి నాథుఁడయిన యాతనికే లక్ష్మిదేవినగు నేను తగినభార్యను తాత్పర్యము.

సూర్పణఖా. * నీవు ఈ లంకయందు స్థిరముగా నుండఁగోరుదువేని, భయంకరమైన

* ఇందులకు 'మిత్రమౌపయికం కర్తుం రామః స్థానం పరీప్సతా। వధంచానిచ్ఛతా ఘోరం త్వయాసౌ పురుషర్షభః' సీత యింతవఱకును పాతివ్రత్యప్రతిపత్తిచేత రావణునితోఁ గొన్ని కఠినములాడి యంతఁ ఖిన్నయై అయ్యో! వీని స్వభావమేమి యిట్లున్నది? వీనికి హితము నుపదేశించువాఁ డెవఁడేని లేఁడుగదా యిట్లు? అని 'ఇహసన్తో న వా సన్తి' ఇత్యాదులచే మిక్కిలి వగచి జాలిగొని తానే యుపదేశించుచున్నది. (మిత్ర మౌపయికం కర్తుం రామః) రామునితో విరోధము తగదు. అతనితో మైత్రి చేయుటయే యుక్తము. (మిత్రం కర్తుమౌపయికం) ఇక్కడ [illegible] యుపయోగ్యమైన నీకు అతని చరణముల శరణుఁ జొచ్చుటయే యుక్తము. ఇచట మిత్రమని యుండఁగా శరణమని యర్థమెట్లు? అన్నచో అనంతరశ్లోకమునందు 'విదితస్సహి ధర్మజ్ఞః శరణాగతవత్సలః' అని రాముని శరణాగతవత్సలుఁగాఁ జెప్పి, యంత 'తేన మైత్రీభవతు తే' 'అతనితో మైత్రి చేయుము'. అనఁగా 'అట్టి శరణాగతవత్సలుని శరణుఁ జొచ్చుము' అని శరణాగతవత్సలశబ్దముచే మైత్రి చేయుట శరణుఁ జొచ్చుట అనియే యర్థముగానగును. కావున (మిత్రం కర్తుమౌపయికం) అనుటకు 'శరణుఁ జొచ్చుటయే యుక్తము' అను నర్థము సిద్ధము. మఱియు 'అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మనివేదనమ్' అను భక్తిప్రకారములలో సఖ్యమును-అనఁగా మైత్రి-ఒకభక్తిభేదముగా చెప్పుటచే (మిత్రం కర్తుం) అనుటకు 'భగవంతుని శరణుఁ జొచ్చుము' అను నర్థ మొప్పుచున్నది. 'తమేవం శరణం గచ్ఛ సర్వభావేన భారత' అని శ్రీకృష్ణుఁడును సర్వవిధభావములచేత శరణుఁ జొచ్చుటం జెప్పియున్నాఁడు. కావున నిచట మైత్రియనుట కేవలమైత్రిగాక మిత్రభావముతో శరణుఁ జొచ్చుటయే యగును. అయినను సీత 'శరణ'మనియే యేల చెప్పఁగూడదా. 'మిత్ర'మని చెప్పనేల యన్నచో అట్టి [illegible] గొప్పగా [illegible] గొప్పప్రకృతిగలవాఁడగుటచే 'శరణుఁజొచ్చుము' అని [illegible]గా చెప్పక 'మిత్రునిగాఁ జేసికొనుము' అని [illegible]గా బహూకరించి చెప్పవలసినది [illegible] చెప్పిన మాత్రమే కాదు. రాముఁడు కేవల మొకరా[illegible] 'మిత్రభావేన సంప్రాప్తం' 'మిత్రభావముతో వచ్చినవాఁడు' అనియు, ఒకచోట 'సఖాయమే' 'నాకు సఖుఁడవని' అనియు, ఒకచో సుగ్రీవుని [illegible] 'నా హార్దమైన నా[illegible]సఖుఁడు' అనియు [illegible] మిత్రములుగాఁ జెప్పికొనెను. [illegible] యిట్లు [illegible] 'శరణముచొచ్చుము' అని చెప్పినచో వలదని [illegible] మైత్రి చేయుమని చెప్పినచో సమ్మతించును [illegible] (మిత్రం కర్తుమౌపయికమ్) అని చెప్పెను. 'రావణుఁడు నేను మైత్రి చేసికొనఁగా రాముఁడు [illegible] ప్రసన్నుఁడుగాక యుగ్రుఁడై కఠినదండము చేయుదు'నంటివా (రామః) [illegible] భావము గలవాఁడు, (రామః) [illegible] చేయువాఁడు [illegible] చేయుటకు పోవునా? (రామః) నీవు అతని మైత్రి వలసినచో [illegible] రాముఁడు [illegible] మాత్రమే కాదు. రాముఁడు తానే [illegible] శరణుఁ జొచ్చినను [illegible] 'నీకు [illegible]' అని [illegible] [illegible] 'తామ్ము' అని [illegible] అట్టివాని యెడల [illegible] (రామః మిత్రం కర్తుమౌపయికమ్) మిత్రత్వమనియు [illegible] 'సుహృదం సర్వభూతానాం' అనియు '[illegible]' అనియు చెప్పఁబడి సర్వభూతసుహృదుఁడగు రామునితో మైత్రి చేయఁదగును. (స్థానం పరీప్సతా వధం చానిచ్ఛతా) నీవు [illegible] ప్రాణములును ఇంతవఱకుండు సీవియే యైనను,

విధముగాఁ జేయుదువేని తప్పక రామునివలన వధము సిద్ధించును. ఒకవేళ నింద్రుఁడు ప్రయోగించిన వజ్రాయుధము నిను బోఁటిని విడిచినను విడుచును. యముఁడు నిను బోఁటిని బట్టి విడిచినను విడుచును. ఈయుభయులకును లోకువగానని మిట్టిపడకు. లోకనాథుం డగు రాముఁడు కుపితుఁడయ్యెనా నీవంటి దుష్టాత్ము నెంతమాత్రమును జంపక విడువఁడు. నీవు త్వరలోనే దేవేంద్రుఁడు వైచిన వజ్రాయుధముంబోలె మహాధ్వనితోఁ గూడిన రాముని వింటిధ్వనిని వినఁగలవు. సాగనులయిన గనుపులు గలిగి, మండుచున్న ముఖములతోడి సర్పములవలె విలసిల్లుచు, రామలక్ష్మణుల పేర్లచే నంకితము లగు బాణములు, శీఘ్రముగానే యీ లంక యందుఁ బడఁగలవు. ఆ బాణములు రాబందుఁగు ఱెక్కలు గట్టంబడి పట్టణము నలుగడలఁ బడుచును రాక్షసులం జంపుచును నెంతమాత్రము నవకాశము లేనట్లు పట్టణమంతటను వ్యాపింపఁగలవు. ఆ రాముఁ డనెడి మహాగరుడుండు, గరుత్మంతుఁడు సర్పములను ద్రుంచునట్లు, వేగమున రాక్షసు లనెడు మహాసర్పములను పెల్లగించివైచును. నీచేతనుండి రాముఁడు నన్నుఁ బడయఁ [illegible]ముగాదంటివే! విష్ణువు, మూఁడడుగులచే, అసురులయొద్దనుండి తేజరిల్లుచున్న లక్ష్మిని హరించినట్లు, అరిందముఁ డైన నా పతి రాముఁడు నీయొద్దనుండి నన్ను శీఘ్రముగాఁ గొనిపోఁగలఁడు. రాక్షసా! జనస్థానమందలి [illegible] హతముకాఁగా, అందలి రాక్షసబలమంతయు [illegible], నీవు ఎదుర్కొని యుద్ధముసేయ శక్తిలేనివాఁడవు గావున భయముచే నన్ను దొంగిలి తెచ్చిన యీ దుష్కార్యమున కొడిగట్టితివి. నీచా! పురుషసింహులు అయిన [illegible] రామలక్ష్మణులు వెలుపలం బోఁగానే యాశ్రమమున [illegible], నీ వాశ్రమముం బ్రవేశించి, దొంగతనంబున నన్నుఁ దెచ్చితివి. [illegible] రామలక్ష్మణుల వాసనయైనను నీవు మూర్కొనియుందువేని, [illegible] యుంబోలె నీ వచ్చట వారిసమ్ముఖమున నిముసమైనను నిలిచియుండలేవు. నీకు మొదలే బలము లేనందున భయపడియున్నవాఁడవు. [illegible] నీకు ఆ రామలక్ష్మణుల [illegible]వుతో యుద్ధము గలుగునేని, నీకు జయము గలుగుట సంభావితము గాదు. వృత్రాసురునకు ఇంద్రునకును యుద్ధము గలుగఁగా ఇంద్రునకు రెండుచేతులు [illegible] చేయి గలవృత్రునకు పజయము గలిగినట్లు, [illegible] వారిచే నీకు పజయము గల్గుట తప్పదు. నా ప్రాణనాథుఁడు రాముఁడు లక్ష్మణునిఁ గూడి, సూర్యుఁడు కిరణములచే కొంచెపునీళ్లను గ్రహించునట్లు, శీఘ్రముగా బాణములచే నీప్రాణములను గొనును. నీకిది మంచికాలము గాదు. కాలపాశ[illegible] మెడఁ బెట్టియున్నావు. దానివలన రాముని బారింబడి పలాయితుఁడవై నీవు కుబేరుని స్థానమగు కైలాసమునకును మఱి యూర్ధ్వలోకములకుఁ బోయినను, [illegible] సభకును తక్కినయధోలోకములకును బోయినను, మఱి యెచ్చటికిఁ బోయినను నీవు

గుపాటునకు పెద్దప్రాఁకుగూడ, తప్పించుకొనలేనట్లు నీవు తప్పించుకొనఁజాలవు' అనెను. * ఇది యిరువదియొకండవసర్గము.

> రావణుఁడు సీతతో రెండుమాసములలో తనమాట నంగీకరింపనిచో వధించెదనుట. సీత రామానుజ్ఞ లేనందున నిన్ను నీఱు సేయకున్నాననుట. ఏకజట మొదలైన రాక్షస స్త్రీలను సీతను వశీకరింప నియోగించి రావణుఁ డంతఃపురమునకుఁ బోవుట.

రాక్షసేశ్వరుఁ డగు రావణుఁడు సీత చెప్పిన పరుషవచనము విని, మనోజ్ఞులకు వేడ్కలు సేయువాఁడు మను గూడి మిక్కిలి యప్రియముగా 'పురుషుఁడు స్త్రీల నెంతెంత బుజ్జగించునో యంతంత వారలకు వశుఁడగును. మఱి వారి కెంతెంత ప్రియములు పలుకునో యంతంత వారిచే పరిభవింపఁబడును. నీయందు నాకు కలిగి యున్న కామము, సమర్థుఁ డగు సారథి దారితప్పి పరుగులిడుగుఱ్ఱములను లాగి పట్టునట్లు, నా కోపమును అడఁచుచున్నది. † కామ మనునది ప్రాణులకు అవమానాదులు కలిగించునదిగాన ప్రతికూలమైనది. అది యెవ్వరియందు గట్టిగాఁ దగులువడునో వారు శిక్షింపఁదగినవారైయుండినను, దయయు స్నేహమును కలుగుచున్నదిగదా.

---

* రావణుఁడు [illegible] వాక్యములనే చెప్పినను [illegible] వాక్యములుగానే తోఁచినట్లు, [illegible] యుక్తిప్రత్యుక్తి [illegible] వాక్యములకును [illegible] తెలియును. మహేశ్వరతీర్థులు.

'ఇట్టి పట్టులందు మహేశ్వరతీర్థులు [illegible] కలహమునకు [illegible] చేయుట తప్పు. అట్లు [illegible] పాపము [illegible] తెలియును. కావున వానికి [illegible] అని తిలకకారుఁడు.

† దీనికి '[illegible]' అని మూలము. [illegible] (సన్నిహితము) అనుచున్నది. [illegible] అనుచున్నది. మహేశ్వరతీర్థులు.

ఓవరాననా! *ఇట్లు నాకు నీమీఁద మోహము కలిగియుండుకారణముననే,నీవునన్ను విడిచి,పైకి వట్టివాన ప్రస్థవేషము వేసికొని యున్నవానియందుఁ దగులువడియున్న దాన వయ్యును, అందులకై అవమానించుటకును జంపుటకును దగియున్న దానవైనను,జం పకున్నాను.†'సీతా!నీవు, నన్ను, ఏమేమి పరుషములగు మాటలు పలికితివో, వాని లో నొక్కొక్క మాటకును, నిన్ను ఊరక కాక భయంకరముగాఁ జంపవచ్చును'అని ను. రాక్షసాధిపుఁడగు రావణుఁడు, ‡ఇట్లు సీతకుఁజెప్పి, యంత క్రోధయును బ్రణయ

---

* ఇందులకు 'ఏతస్మాత్కారణాన్నత్వాం ఘాతయామి వరాననే। వధార్హా మవమానార్హాం మిథ్యాప్రవ్రజితేరతామ్' అని మూలము. వాస్తవార్థము.—ఓరీ నన్నుఁజంప నుద్యుక్తుఁడైన స్త్రీఘాతు కుఁడగు నీతో మాటలాడను. అని సీత చెప్పఁగా చెప్పుచున్నాఁడు—(ఏతస్మాత్కారణాత్) ఈ సీత స్త్రీ కారణమునుబట్టి, (ప్రవ్రజితే) వానప్రస్థుఁడై వచ్చిన నాస్వామియగు రామునియందు, (రతాం) అనురక్తురాలైన నాయిష్టదేవతవగు నిన్ను,(నఘాతయామి)చంపనే చంపను.(వధార్హా మవమానార్హామపి స్త్రీయం ఘాతయామి ఇతియత్ తత్) చంపఁదగినదియు అవమానింపఁదగినదియునైనను స్త్రీని జంపుదును నుట, (మిథ్యా) అబద్ధము. నీవు నాస్వామియగు రామునియం దానక్తురాలవును నాయిష్టదేవతవును గనుక నిన్నుఁజంపను. ఇంతేల? చంపఁదగినట్టియు అవమానింపఁదగినట్టియు స్త్రీనిఁగూడఁ జంపను. ఇఁక నిన్నుఁ జంపుదునా?-మహేశ్వరతీర్థులు.

† ఇందులకు 'పరుషాణీహవాక్యాని యాని యాని బ్రవీషిమామ్। తేషు తేషు వధో యుక్తస్తవ మైథిలి దారుణః' అని మూలము. వాస్తవార్థము:—(ఇహమాం) నీయొక్క భృత్యుఁడైన నన్నుఁగూర్చి, ఏమే పరుషవాక్యములాడితివో, (తేషుతేషు) అనఁగా (తేభ్యఃతేభ్యః) వానివానికంటె, (మమ) అత్యన్తము, నాకు, (వధోయుక్తః) వధము యుక్తము. సీతా! నీభృత్యుఁడనగు నన్నుఁగూర్చి నీవు పెక్కుపరుషవచనములాడితివే. ఆయొక్కొక్క మాటకు బదులుగా నన్నుఁ జంపవచ్చును. మ. తీ.

‡ ఇందులకు 'ఏవముక్త్వాతు వైదేహీం రావణో రాక్షసాధిపః। క్రోధసంరంభసంయుక్తస్సీతాముత్తరమబ్రవీత్ ॥ ద్వౌమాసౌరక్షితవ్యౌ మే యో౽వధిస్తేమయాకృతః। తతశ్శయనమారోహ మమత్వం వరవర్ణిని॥ ఊర్ధ్వం ద్వాభ్యాంతు మాసాభ్యాం భర్తారం మామనిచ్ఛతీం।మమత్వాం ప్రాతరాశార్థ మారభన్తే మహానసే॥' అని మూలము. వాస్తవార్థము.— (క్రోధసంరంభసంయుక్తః) స్వభావముచేతనే కోపములోను మిడిసిపాటుతోనుగూడిన రావణుఁడు, (వైదేహీం) పతివియోగదుఃఖితయై నిద్రాహారములు మానియున్న సీతంజూచి, (మే) ఓలక్ష్మీ, (మయాయో౽వధిఃకృతః) పన్నెండుమాసములు కాచియుందుము. అని నేనుప్రార్థించినసమయములో,(ద్వౌమాసౌరక్షితవ్యౌ) రెండునెలలే కాచియుండవలయును. (ఊర్ధ్వంద్వాభ్యాంతు మాసాభ్యాం)ఆరెండునెలల కవ్వల, (న)కాచియుండవలదు,(తతః) అటుపిమ్మట, (భర్తారం) నీపెనిమిటిని, (అనిచ్ఛతీం) నన్ను ఒల్లకున్న, (మమత్వాం) నారాజ్యలక్ష్మివి, (ప్రాప్స్యసి) అని శేషము-పొందఁగలవు. పొందునట్లు నిన్ను ప్రార్థించెదనని శేషము. (మహానసే ప్రాతరాశార్థం ఆలభన్తే) నావంటయింట ప్రాతఃకాలభోజనమునకై (పశువులను) జంపుదురు. వానిని భక్షింపుదునని శేషము.(శయనమారోహ) పడుకపై పరుండుము—సహజముగా కోపమును మిడిసిపాటునుగల రావణుఁడు పతినిబాసి నిద్రాహారములులేక కుందుచున్న సీతాదేవింజూచి 'ఓలక్ష్మీస్వరూపిణీ! నేను పన్నెండుమాసలు ఓర్చియుండుమని నిన్ను నమనము వేఁడియున్నాను. ఇఁక రెండునెలలున్నవి. అవు

మును విడిగొనంగా, మరల నాబిడతో 'నేను నీకు నేర్పఱచియున్న గడువుసంవత్సరములో ఇఁక రెండు నెలలే కాచియుండవలసినది. అంతకుమీఁద కాచియుండుటగలుగదు. ఆకారణమునుబట్టి, వరవర్ణినీ! జాగువలదు. నీవు నా సెజ్జ నెక్కుము. ఆ రెండుమాసములలో నీవు నన్ను భర్తగాఁ గయికొనఁ గోరకుందువేని, ఒకనిమిషమేని యువ్వలకాళను. ఆగడువు తీఱిన మఱునాఁటి పెందలకడనే ప్రాతఃకాలభోజనమునకై నిన్ను వంటయింట నాకై చంపఁగలను' అనెను. రాక్షసేంద్రుఁడగు రావణుఁడట్లు సీతను బెదరించుచుండఁగా నచట రావణునితోఁ గూడనుండు * దేవతాస్త్రీలును గంధర్వకాంతలును కన్నులు వగపున నెఱ్ఱనై మాఱుపడఁగా దుఃఖించిరి. మఱికొందఱు పెదవులను విఱుచుట గదల్చుట మొదలగు సన్నలచేతను, కొందఱు ముఖసంజ్ఞలచేతను, కనుసైగలచేతను, సీతను నా రాక్షసుఁడు బెదరింపఁగా నందులకు నూఱడించిరి. అట్లు వారలూఱడింపఁగా సీత రాక్షసేశ్వరుండగు రావణుం జూచి పాతివ్రత్యబలంపు గరువంబున వానిని సరకుగొనక తనకు హితంబగు వాక్యంబున వానితో 'నీకిచ్చట మేలు గట్టిగా గోరువాఁ డెవ్వఁడును లేఁడు. పతివ్రతనగు నన్నిట్లు పాములఁ బెట్టు నీ యతినిందితకార్యమునుండి 'ఇది తగదు' అని చెప్పి మాన్పువాఁ డెవ్వఁడును లేఁడు. ఇది నిజము. † దేవేంద్రునకు శచీదేవివలె ధర్మాత్ముఁడగు రామునకుఁ బత్నినై యున్న నన్ను, ముల్లోకములందు నీవొక్కఁడు దప్ప మఱియెవ్వఁడుగాని, యిట్లు మనస్సునఁ గూడఁ గోరఁడు. ఇఁక నోటఁ జెప్పునా? రాక్షసాధమా! కొలఁదిలేని తేజమున రాజిలు రాముని యిల్లాలిని, నన్నిట్టిమాటలాడితివే! ఈ పాపము నీ వెక్కడికిఁ బోయి తప్పించుకొనఁగలవురా! ఏలోకమునకుఁ బోయినను నిన్ను నది విడువదు. అడవియందు మత్తిల్లిన యేనుంగును కుందేలును పోరాటకై కూడనేని యెట్లుండునో అట్లు రాముఁడును నీవును యుద్ధమునఁ దాకితిరేని రాముఁడు మదపుటేనుఁగువలెను నీవు నీచంబగు కుందేలువలెను నవుదురు. ఇట్లున్నను బింకపుమాటలాడెదవే. అప్పుడు మాయామృగవ్యాజమున దూరముగాఁ బోవునట్లుచేసి దొంగతనముగా నన్నుం గొనితెచ్చితివే! ఇందులకు సిగ్గుపడకున్నావే! నీ వింతకును రాముని కన్నుల కగపడకున్నావు. అగపడినంతనే బ్రదికితివేని యాతని ప్రభావము తెలియుదువు. అప్రాజ్ఞా!

[illegible] ... ప్రార్థించుచున్నాఁడను. నా వంటయింట పెందలకడ పక్వంబులు ... [illegible] ... పదునైన ... నముంచి ... ఆహారము ... [illegible] ... అని మహేశ్వరతీర్థులు.

* దేవతాస్త్రీలును గంధర్వస్త్రీలును రావణుఁడు సీతను యథార్థముగా బెదరింపుచున్నాఁడని బెదరించినట్లు తోఁచినందున వారలు దుఃఖించిరి.

† 'మాంహి ధర్మాత్మనః పత్నీం శచీమివ శచీపతేః। త్వదన్యస్త్రిషు లోకేషు ప్రార్థయేన్మనసాపి కః॥' ధర్మాత్ముఁడగు రామునకుఁ బత్నినై యున్న నన్ను ముల్లోకములఁ బ్రత్యక్షముగాఁ జూచి మాటలాడువాఁడు నీవుదప్ప మఱొక్కఁడు లేఁడని భావము.

పతివ్రతనగు నన్ను మరులుగొని చూచుచున్నావే! వికృతములై నడుమ నల్లగా గోరోచనపువన్నె గలిగియుండు నీక్రూరంపుఁగన్నులు రెండును, ఏల వీడి నేలంబడవు? అధర్మాత్మునిపత్నిని. దశరథమహారాజు కోడలను. ఇట్టి నన్ను చెప్పరాని యీమాటలు చెప్పుచున్నావే! ఏల నీనాలుక వీడిపడకున్నది? రావణా! నీవుండగమునకు నిన్నిపుడు నీఱుగాఁ జేయవలసిన దే. అయినను, 'అపకారులను శపింపు'మని నా పెనిమిటియగు రామునియాజ్ఞ లేకుండుటవలనను, పాతివ్రత్యరూపమైన నా తపస్సును గాపాడుకొనుటవలనను, నా తేజంబున నిన్ను నీఱుగాఁ జేయకున్నాను. బుద్ధిమంతుఁడగు రామునొద్ద నేనుండఁగా, అతనివలననుండి నన్నపహరించుటకు నీకు శక్యముగాదు. నీకుఁ జావు గలుగుటకై రాముఁడు దూరముగా పోవునట్లును నీవు నన్ను దొంగతనముగా నపహరించునట్లును దైవము ఘటించినది. ఇందులకు సందేహము లేదు. 'నేను శూరుఁడను, కుబేరుని తమ్ముఁడను, బలంబున నన్ని వాసికెక్కినవాఁడను' అని చెప్పుకొనుచున్నావే. ఇట్టివాఁడవే యైనచో నేల, బంగారు లేడిచే రాముని దూరముగాఁ బోవునట్లుచేసి యతనిభార్య నేల దొంగిలించి తెచ్చితివి? అతని యెదుటనే తేవచ్చునుగదా' అనెను. రాక్షసేశ్వరుఁడు రావణుఁడు సీత చెప్పిన మాటవిని, మహాగ్రహంబున, క్రూరములగు కన్నులను మిటమిటఁ ద్రిప్పి, సీతాదేవి పాలఁ జూచెను. అప్పుడు నీలమేఘమువలె నల్లనై, పెద్దమూఁపులును మెడయు, సింగమునకుంబోలె బలమును నడకయుఁ, గం[illegible]శ్రీమంతుఁడు రావణుఁడు నాలుకకొనయుఁ గన్నులును జ్వలింపఁగా, కోపంబునఁ గాత్రము చంచలింపఁ బొడవై పొడకట్టుచు, చిత్రవర్ణములగు పుష్పమాలికలను అనులేపనములను, రక్తవర్ణములగు పుష్పమాలికలను రక్తవస్త్రంబులను [illegible]యుండెను. మఱియు వాఁడు మిక్కిలియుఁ దేజరిల్లుచున్న బాహుపురులను భూషణములను దాల్చి, యింద్రనీలములు దాఁపినదగుటఁజేసి నల్లనై యుండు నడుమున [illegible] దాల్చియుండుటవలన యమృతమును బుట్టించుటకై సర్పమును గట్టిన మందరపర్వతమువలెఁ గానవచ్చియుండెను. మఱియు పర్వతాకారుండగు నా రాక్షసేశ్వరుఁడు మిక్కిలియుఁ బుష్టములై పొగడ్తకెక్కిన భుజంబులచే, మందరపర్వతము శిఖరములచేతంబోలె, ఎంతయుఁ బ్రకాశించుచుండెను. అతఁడు బాలసూర్యవర్ణంబులగు కుండలంబులఁ దాల్చినవాఁడై, ఎఱ్ఱని చివుళ్లును పువ్వులును గల రెండశోకవృక్షములతోఁ గూడిన పర్వతమువలె వెలయుచుండెను. ఇట్లలంకృతుఁడై కల్పవృక్షమువలెఁ గానవచ్చుచు, రూపు నొందినవసంతుఁడో యనంగ, భూషణములు ధరించియున్నను భయంకరుఁడై యుండుటవలన శ్మశానవృక్షమువలెఁ జూడ్కులకు వెగటు పుట్టించుచుండెను. రావణుఁడట్లు కోపంబునఁ గన్నులు మిక్కిలియు నెఱ్ఱఁబాఱ సీతం జూచుచు సర్పమువలె నిట్టూర్పులు పుచ్చుచు, సీతం జూచి *'దుర్నయము మిక్కిలియుఁ బూని, దరిద్రుఁడై యున్న

*ఇది పెక్కుకోశములందు లేనందున దీనికి వ్యాఖ్యాతార్థాదులు చెప్పఁబడవయ్యెనని మహేశ్వరతీర్థులు.

రొకనిని అనుసరించియున్న దానవు! నాపలుకెట్లు విందువు. కానీ! సూర్యుఁడు తన తేజ
ము చేతఁ గాలిసంజను నాశము సేయునట్లు, నిన్నిపుడు నాశము సేసెద' ననెను. పగవారి నేడ్పిం
చు నా రావణుఁడు సీతతో నిట్లు చెప్పి యంత, ఒక్క కన్నుగలదానిని, ఒక చెవిగలదానిని,
చెవులు వెడల్పై తలను నావరించియున్న దానిని, ఆవు చెవులవంటి చెవులుగలదానిని,
ఏనుఁగు చెవులవంటి చెవులదానిని, వ్రేలుచున్న చెవులదానిని, చెవులు లేనిదానిని, ఏనుఁ
గు పాదములవంటి పాదములుగలదానిని, గుఱ్ఱపు పాదములవంటి పాదములదానిని, ఆవు
పాదములవంటి పాదములదానిని, పాదములందు జుట్టుగలదానిని, అట్లె యొక్కొక్క క
న్ను చెవి మొదలగు నింద్రియములుగలదానిని, ఒక్క కాలుగలదానిని, పెద్దపాదములు
గలదానిని, పాదములు లేనిదానిని, ముఖులఁ బొడవియగు తలయు మెడయుఁగలదానిని,
మిక్కిలి పెద్దవియగు చన్నులును కడుపును గలదానిని, మిక్కిలి విశాలమైన ముఖము
ను కన్నులును గలదానిని, నిడుదయైన నాలుకదానిని, నాలుకయె లేనిదానిని,
ముక్కు లేనిదానిని, సింగమువంటి ముఖముగలదానిని, ఆవుముఖమువంటి ముఖము
గలదానిని, పందిముఖమువంటి ముఖముగలదానిని, ఇట్లు చూచువారికి భయంకర
ముగా నిలుచున్న రాక్షసస్త్రీల సమూహమును జూచి, 'రాక్షసస్త్రీలారా! మీరం
దఱు నొక్కటిగాఁ గూడి, జనకరాజకూఁతురు సీత శీఘ్రముగా నాకు వశమగునట్లు
ప్రయత్నముగాఁ జేయుఁడు. ప్రతికూలకార్యములచేతను, అనుకూలకార్యములచే
తను, సామదానములచేతను, అవి ఫలింపనిచో భేదములచేతను, లేక దం
డమునుబూనియైనను, ఇవిదన నాకు వశము గావింపుఁడు' అని యాజ్ఞాపించెను. రాక్ష
సేంద్రుఁడు రావణుఁ డిట్లు స్త్రీల కాజ్ఞ చేసి మఱియును, కామమును క్రోధమును
మనమునఁ బెరిగికొనఁగా, మాటిమాటికి సీతను దలంచెను. అంత రావణుని కడగొట్టు
భార్య* ధాన్యమాలిని యను రాక్షసి త్వరితముగా రావణుని దగ్గఱ వచ్చి కౌఁగిలిం
చుకొని యిట్లనియె. 'మహారాజా! రాక్షసేశ్వరా! నాతోఁ గ్రీడింపుము. నీవు రాక్షసేశ్వ
రుఁడవు. ఇట్టి దీన, వివర్ణయు దైన్యముగలదైన మనుష్యస్త్రీయగు సీతతో యేల?
మహారాజా! ఇట్లు నిన్నుఁ గోరకుండునటుండు నీ బాహుబలముచే నీవార్జించిన
దివ్యములయిన యుత్తమభోగముల ననుభవించుభాగ్యము దీనికి బ్రహ్మదేవుఁడు విధిం
పఁడయ్యె. కాన యింతయు నీకు నిన్నుఁ గోరనిదానిని కామించినచో దేహమునకు
సంతాపముగాని మేలు గలుగ లేదు. తన్ను వలచునట్టి దానిని గోరువానికి,
మిక్కిలియు మంచి సంతోషము గలుగును. కాన నన్ను మిక్కిలి వలచునట్టి నన్నుఁ గో
రుము' అనెను. మేఘమువంటి మేనుగల యాబలవంతుఁడగు రావణుఁడు, ధాన్యమాలి
యిట్లు చెప్పినది విని, యంత నాయమ కౌఁగిలి నిడి నవ్వుచు నవ్వులాటలోఁ దేలెను. ఆరావ

* ఇచట కొందఱు ధాన్యమాలిని రావణుని మండోదరిగా గ్రహించెదరు. పూర్వ వ్యాఖ్యా
తలు కొందఱు యిది మండోదరి కాదు రావణుని భార్యలలో నొకతె యని మండోదరిగాదు రావణుని భార్య
యని చెప్పియున్నారు.

ణుఁడు భూమిని వడఁకించునట్లు, అడుగులిడుచు, పట్టపగట జ్వలించుచున్న సూర్యుని వలె వెలుంగుచున్న నిజగృహంబును బ్రవేశించెను. దేవకన్యలును గంధర్వకన్యలును, నాగకన్యలును ఆరావణునిచుట్టుం బరివేష్టించి, యతఁడును దామును, ఆ యుత్తమ గృహంబును బ్రవేశించిరి. ఇట్లు ధర్మపరాయణయై దృఢంబగు మనంబుగలిగి భయమున వడవడ వడంకుచున్న సీతను రావణుఁ డీరీతిని బెదరించి యంత నాబిడను విడిచి * మన్మథమోహితుఁడై ప్రకాశించుచున్న తనగృహమునకుం బోయినవాఁడయ్యె.

ఇది యిరువదిరెండవసర్గము.

† రావణుఁడు సీతను విడిచి పోవఁగా రాక్షసస్త్రీలు సీతను బెదరించుట.

పగవారికి రావణుం డగురాక్షసరాజు రావణుఁడు సీతతో నిట్లు చెప్పి యంత రాక్షసస్త్రీల కందఱకు నలయుదాని నాజ్ఞ చేసి, వెడలిపోయెను. ఆరాక్షసేశ్వరుఁడు వెడలి యంతఃపురము చేరఁగానే భయంకరరూపలగు నయారాక్షసస్త్రీలందఱును సీతకడకు పాఱుతెంచి చుట్టుకొనిరి. అంత నారాక్షసస్త్రీలు కోపమున నొడలు దెలియక సీతకడకుంబోయి, మిక్కిలియుఁ బరుసనివాక్యముల నాబిడం జూచి 'సీతా! రావణుఁడు సాక్షాత్పులస్త్యప్రజాపతివంశమునఁ బుట్టినవాఁడు; కాన కులాదులందు మిక్కిలి శ్రేష్ఠుఁడైనవాఁడు, మహాత్ముఁడు, పదికంఠములు గలవాఁడు. అట్టివాని భార్యగానుండుట నీ కెచ్చుగాఁ దోఁచదేమి?' అనెను. అంత, ఏకజట యను రాక్షసి కోపమున కన్ను లెఱ్ఱఁబాఱ, అఱచేయివలె సన్నమైన నడుము గలయాబిడను సీతం బిలిచి, 'మరీచి మొదలయిన ప్రజాపతు లాఱ్వురలోను, నాలవవాఁడు పులస్త్యుఁడని యొకఁడు గలఁడు. అతఁడు బ్రహ్మమానసపుత్త్రుఁడు. పులస్త్యుని మానసపుత్త్రుఁడొక మహర్షి గలఁడు. అతనిపేరు విశ్రవసుఁడు. అతఁడు మహాప్రభావుఁడు; బ్రహ్మదేవునికుంబోని ప్రభగలవాఁడు. విశాలాక్షీ! ఆవిశ్రవసునిపుత్త్రుఁడే శత్రురావణుఁడనఁ యీరావణుఁడు. అట్టిసత్కులమునం బుట్టి రాక్షసుల కందఱకుఁ బ్రభుఁడై శోభిల్లుచున్న రావణునకు భార్యవగుట నీకుఁ దగును. సర్వాంగసుందరీ! నేను చెప్పుమాట నీ గయికొనవు?' అనెను. అంత పిల్లికంటికన్నులు గలహరిజట యను రక్కసి యొక్కతె కోపంబున కన్నులు గిరగిరం ద్రిప్పుచు, సీతం జూచి 'ముప్పదిమూఁడుకోట్లదేవతలను దేవేంద్రుఁడును ఎవనిచే గెలువఁబడిరో, రాక్షసేంద్రుఁడగు నారావణునికి భార్యవగుట నీకుఁ దగును' అనెను. అంత ప్రఘస యనురక్కసి కోపావేశంబున మిగుల మండి, సీత

---

* ఇట 'మదనేన మోహితః' అనిమూలము. స్వభావముచే మన్మథమోహితుఁడైనవాఁడని వాస్తవార్థము—మహేశ్వరతీర్థులు.

† ఇదిమొదలుగా, రెండుసర్గములందు, వాస్తవార్థము, భార్యయగుటకు భర్తయొక్క ఆజ్ఞను ధరింపఁదగినది అనియు భార్యాత్వమగుటకు ధరింపఁదగియుండుట యనుయర్థములు గ్రాహ్యములు.—మహేశ్వరతీర్థులు.

జూచి, కఠినముగా బెదరించుచు 'ఓసీ! వీర్యంబున విఱ్ఱవీఁగుచు శూరుఁడై యుద్ధంబుల వెనుదీయక బలంబును పరాక్రమంబును గల రావణునకు భార్యయగుట నేల పడయవు? మహాబలుం డగు నా రాక్షసరాజు రావణుఁడు తన భార్యలందఱిలోపలను మిక్కిలియుఁ బ్రియురాలై పేరెన్నిక గన్న మహాభాగను మందోదరినిఁగూడ విడిచి నిన్నే పొందియుండఁగలఁడు. రావణుఁడు వేవురు స్త్రీలచే నిండారి, నానారత్నములచే నలంకృతమై యుండు నంతఃపురమునుగూడ దిగవిడిచి నిన్నే పొందియుండఁగలఁడు' అనెను. వికట యను వేఱొక్క రక్కసి సీతంజూచి మాటిమాటికి యుద్ధంబున దేవతలును పన్నగులును గంధర్వులును దానవులును, ఎవ్వనిచే గెలువంబడిరో యట్టి రావణుఁడు నీయొద్దఁ జేరియున్నాఁడు. సీతా! ఎంత నీచురాలవే! సమస్తసంపదలు పెంపు పొందారు నా రాక్షసప్రభునకు ఆ మహాత్మునకు రావణునకు భార్యవై యుండుటకిపుడు మనస్సు లేదేమి?' అనెను. అటుపిమ్మట దుర్ముఖ యను రాక్షసస్త్రీ, సీతంజూచి 'నిడువాలుంగడగన్నులుగల వన్నెలాఁడివి. ఇట్టి నీవు, ఎవ్వనికి వెఱచి సూర్యుఁడు మండఁగాయఁడో ఎవ్వని భయమున వాయువు మెల్లు వీవఁడో యట్టి రావణునిపాలం బడుట కేల యొల్లవు? సొగసైన నిడుకొమములుగల యో మానినీ! ఎవ్వనికి భయపడి వృక్షములు పువ్వులవాన గురియుచున్నవో, ఎవ్వఁడు కోరినపుడెల్ల కొండలును మేఘములును జలము నొసఁగుచున్నవో అట్టి రాక్షసేశ్వరుఁడును రాజరాజ వగు రావణునకు* భార్యవగుటకు నీకు బుద్ధిపుట్టదేల? ఓసీ! పలుకుఁ బలుకుల నవ్వుగల దానా! దేవీ! నీకు యథార్థమయిన సంగతిని చక్కఁగా చెప్పితిమి. నీవు మామాటను [illegible] అట్లు సేయవేని నీకు ప్రాణములు దక్కుట యరిది' యనెను. ఇది యిరువదిమూఁడవ సర్గము.

రాక్షసస్త్రీలు మరల సీతను రావణుని జేపట్టుమని బలవంతపెట్టుట. సీత రోదనము సేయుట.

అటుపిమ్మట వికృతములైన ముఖములును వికృతస్వభావములును గల రాక్షసస్త్రీలు, ఆసీతం జేరి, మరల పరుషము యప్రియముగా నుండు వాక్యముల నాడిరి. 'సీతా! సకలభూతములమనంబులను హరించునదియై మిక్కిలి మేలయిన శయ్యలతో నొప్పుచున్న యంతఃపురమున నుండుటకు కోరంగా అందు వసించుటకు సమ్మతింపవేమి? † నీవు మనుష్యస్త్రీవి గావున మనుష్యుండగు రామునకు భార్య

* ఇచట భార్య యనఁగా భరింపఁదగినది యనునర్థము; 'రావణుఁడు నీకు రక్షకుఁడుగా భరింపఁదగినవాఁడు, వాఁడు గొప్ప ఐశ్వర్యములు గలవాఁడు; కావున అట్టి వాని నెట్లయిన చేపట్టి రక్షింపుము' అని రాక్షసస్త్రీలు ప్రార్థించుటగా తాత్పర్యమని యెఱుఁగునది.

† ఇందులకు 'మానుషీ మానుషస్యైవ భార్యాత్వం బహుమన్యసే। ప్రత్యాహర మనో రామాన్నైత్వం జాతు భవిష్యసి' అని మూలము. విశేషార్థము:—(త్వం మానుషీ) నీవు మనుష్యస్త్రీగా [illegible], కావున నే (మానుషస్య భార్యాత్వం బహుమన్యసే) మనుష్యుఁడై యుండెడు రామునకు భార్యగా

గా నుండుటనే యెచ్చుగాఁ దలంచుచున్నావు. కాని యిది యెంత తెలివితక్కువే! వలదు. ఇఁకనయినను రాముని వలననుండి మనసు త్రిప్పుకొనుము. ఇఁక నెప్పటికిఁ గాని రామునికి నీవు దక్కలేవు సుమీ! * ముల్లోకములందలి సమస్తధనముల నిచ్చలనుభవించుచుండు నారాక్షసేశ్వరుని రావణునిఁ బెనిమిటిగాఁ బొంది యంత సుఖముగా విహరించుచుండుమీ! † కల్యాణీ! నీ వేకందును లేని సుందరివి. అయినను మనుష్యకామినివి గావున మనుష్యుఁడైన యా రామునినే, వాఁడు రాజ్యభ్రష్టుఁడును, కోరినకోర్కె నీడేర్చుకొనలేనివాఁడును దీనుఁడునైనను, ఆ రామునే కోరుచున్నావు. కాని రాక్షసేశ్వరుఁడగు రావణు నెంతవేఁడుకొన్నను కోరకున్నావు' అనిరి. తామరరేకులంబోని కన్నులుంగవ గల యాసీత యారాక్షసస్త్రీలు చెప్పినదివిని, కన్నులనిండ కన్నీళ్లు వెల్లిగొన వారలతో 'మీరందఱు నొక్కటిగాఁ జేరి నన్నుఁ గూర్చి లోకమునకు మిక్కిలియు ద్వేషింపఁ దగినయీమాట నోటఁ జెప్పుచున్నారే! ఇట్టిమాట మిక్కిలి పాపవిషయ మని మీమనస్సునకుఁ దోఁపకున్నది కాఁబోలు. మనుష్యస్త్రీ రాక్షసునకు భార్యయగుట యెంతమాత్రము యుక్తముగాదు. కాన మీరందఱునుగూడి మీయిచ్చవచ్చినట్లు నన్ను భక్షించినను భక్షింపుఁడు. అదియైన నాకిష్టమేకాని మీరు చెప్పినట్లు నేనేమో చేయను. నా కిపుఁడు భర్తయో యతఁడు దీనుఁడైనను గాని రాజ్యహీనుఁడయినను గాని, యతఁడే నాకు గురుఁడు. సువర్చల సూర్యునియం దనురాగము గలిగియుండునట్లు నే నతనియందే యెప్పుడు ననురా

నుండుట నెచ్చుగాఁ దలఁచెదవు. అది యుక్తము. కాఁబట్టి, (రామాత్ మనః ప్రత్యాహార) రాముని నుండి మనస్సును మరల్పవలదు. (త్వం జాతు భవిష్యసి) రామస్య అని శేషము. నీవు మరల రామునికి భార్యగాఁగలవు. నీవు లక్ష్మివి. విష్ణుదేవుని భార్యవు. నీ విప్పుడు మనుష్యాకారముఁబొంది యట్లు మనుష్యుఁడై యవతరించియున్న విష్ణుదేవుండగు రామునకు భార్యగా నుండుటనే యెచ్చుగాఁ దలంచుచున్నావు. అది యుక్తమె కాన రామునినుండి మనస్సు మరల్పకు. అతని మరల నెప్పుడు చేరఁగలవు అని భావము.

* 'త్రైలోక్యవసుభోక్తారం రావణం రాక్షసేశ్వరమ్। భర్తార ముపసఙ్గమ్య విహరస్వ యథాసుఖమ్' అని మూలము. వాస్తవార్థము—అట్టి రాక్షసేశ్వరుని రావణుని (భర్తార ముపసంగమ్య) భృత్యునిగాఁ బడసి సుఖముగా విహరించుచుండుము అని వాస్తవార్థము-మ. టీ.

† 'మానుషీ మానుషం తం తు రామ మిచ్ఛసి శోభనే। రాజ్యాద్భ్రష్ట మసిద్ధార్థం విక్లబం త్వ మనిన్దితే' అని మూలము. వాస్తవార్థము:—(రాజ్యాత్ భ్రష్టం) పితృవాక్యపరిపాలనముకొఱకు రాజ్యమును త్యజించినవాఁడును, (అసిద్ధార్థం-అశ్వ+సిద్ధార్థః) సర్వప్రయోజనములు సిద్ధించినవిష్ణుఁడును, (విక్లబం) దయాళుఁడును, (మానుషం) మనుష్యరూపమున నవతరించినవాఁడును, అగు (తం రామమ్) ఆ రాముని కోరుచున్నావు:—నీవు మంగళస్వరూపిణివగు మహాలక్ష్మివి. ఇప్పుడు మనుష్యస్త్రీవై యవతరించియున్నావు. కావుననే అట్లు మనుష్యరూపమున నవతరించినవిష్ణుదేవుఁడును, అవాప్తసమస్తకాముఁడును, పిత్రాజ్ఞచే రాజ్యము విడిచినవాఁడును, అగు నా రాముని కోరుచున్నావు' అని రాక్షసస్త్రీలు [illegible] గొనియాడిరని భావము.—మ. టీ.

ము గలిగియుందును. మహాభాగయగు శచీదేవి దేవేంద్రునివలెను, అరుంధతి వసి
ష్ఠునివలెను, రోహిణీదేవి చంద్రునివలెను, లోపాముద్ర యగస్త్యునివలెను, సుకన్య
చ్యవనునివలెను, సావిత్రి సత్యవంతునివలెను, శ్రీమతి కపిలునివలెను, మదయంతి
సౌదాసునివలెను, కేశిని సగరచక్రవర్తివలెను, భీమరాజపుత్రియగు దమయంతి నలు
నివలెను. నేను నిక్ష్వాకుకులలలాముని నా పెనిమిటి యైన యా రామునినే యనుసరించి
యుందును' అని చెప్పెను. ఆ రాక్షస స్త్రీలు సీత చెప్పినమాటవిని కోపావేశమున పై
మఱచి రావణుఁడు నియోగించిన చొప్పున పరుషవచనముల నా చెలువను బెదరించు
చుండిరి. శింశుపావృక్షమున మఱుఁగియుండిన యా హనుమంతుఁడు, ఏమియుఁ బలు
కక, యట్లు రాక్షస స్త్రీలు సీతను బెదరించుచున్న మాటల వినుచుండెను. ఆ స్త్రీలు,
సీత భయంబున గడగడ వడఁకుచుండఁగా, నాలికం జుట్టుకొని మిక్కిలి కోపంబున,
మిక్కిలి యెఱ్ఱనై వెలుంగుచు వ్రేలాడుచున్న పెదవులను బిట్టుగా నాఁకుకొనిరి;
వారు మిక్కిలియు క్రుద్ధులై, వేగ, గండ్రగొడ్డండ్లం జేకొని సీతం జూచి 'ఇది రాక్షసుల
కుం బ్రభుండైన రావణునికి భార్యగా నుండఁదగదు' అనిరి. చక్కని నెమ్మొగము గలయ
ద్దియు యా సీత భయాతురాకార యగు నా రాక్షస స్త్రీ లట్లు బెదరించుచుండఁ
గన్నీళ్లం దుడుచుకొనుచు, హనుమంతుఁడు దాఁగియున్న యా శింశుపావృక్షము
కడకుఁ బోయెను. అంత విశాలనేత్రయగు నా సీత, రాక్షస స్త్రీలు చుట్టును గ్రమ్ము
కొనిరాఁగా, ఆ శింశుపావృక్షముం జేరి, శోకంబున మునిఁగి తెప్పలఁ దేలుచుండెను.
రాక్షస స్త్రీలు చుట్టును గ్రమ్మి, యుపవాసవ్రతంబునం గృశించినదై, విన్ననైన మొగము
తో, మాసినవలువఁ గట్టియున్న యా సీతను మరల బెదరింపనారంభించిరి. అంత వికటము
లైన కన్నులును ఉబుకువాఁడుదయుఁ గలిగి, జాబులకు వెఱపుఁ బుట్టించుచున్న వినత యను
రక్కసి, కుపితాకారయై యా సీతం జూచి 'సీతా ఇంతవఱకు మా యందుఁ గల నెయ్యమును జూ
పితివి. ఇంతమట్టుకుఁ జాలును. కల్యాణీ! దేనినిగాని మితిమీరఁ జేసినయెడల, ఎల్ల
యెడల దుఃఖమే కలుగునుగాని సుఖము గలుగదు. కావున దేనియందును మితియుం
డవలయును. నీవు మనుష్యజాతికిఁ దగిన పాతివ్రత్యవిధానమును నింతకాలము ప్రక
టించితివి. ఇఁకఁ జాలును. నీ పాతివ్రత్యమునకు నేను మిక్కిలి సంతుష్టురాలనయితిని.
నీకు శుభంబగుఁగాక. సీతా! నేను నీకు హితమైనమాట యొకటి చెప్పుచున్నాను. అది
యును చేయుము. * పరాక్రమవంతుఁడును, యా రావణుండు నైన, దేవేంద్రునివ

* ఇందులకు 'రావణం భజ భర్తారం భర్తారం సర్వరక్షసాం। విక్రాన్తం రూపవన్తం చ సురేశ
మివ వాసవం॥ దక్షిణం త్యాగశీలం చ సర్వస్య ప్రియదర్శనం। మానుషం కృపణం రామం త్యక్త్వా రావణ
మాశ్రయ' అని మూలము. (మానుషం) మనుష్యధర్మముగలవాఁడును, (త్యక్త్వా) విడిచి, (రావణం) [illegible]
[illegible]మువాఁడైనను, (కృపణం) దీనుండై యున్నవాఁడను, (రావణం) రావణుని, (భర్తారం-భి) యనే [illegible]
[illegible] స్వామియని భర్తా (భృత్యాలిం) భృత్యునిగా, (ఆశ్రయ) ఆశ్రయింపుము. రావణుని భృత్యుని

లె వెలుఁగుచు, చతురుఁడును, దానపరుఁడునై, చూపఱకెల్ల కన్నులపండువై కనుపట్టు నానర్వరాక్షసభర్తను రావణుని భర్తగాఁ గొనుము. కేవలము మనుష్యుఁడును దీనుఁడు నగు రాముని విడిచి యట్టిరావణునే యాశ్రయింపుము. *సీతా! కల్యాణీ! నీవు దివ్యమైనచందన మలఁదుకొని, దివ్యాభరణముల నలంకరించుకొని, అగ్నికి స్వాహాదేవియు నింద్రునకు శచీదేవియువలె రావణునకు భార్యవై, యిదిమొదలుగా సమస్తలోకములకును నేలికసానివై యుండుము. రాముఁడో నిన్నుఁ బాసినదుఃఖమునఁ బొక్కుచు నిఁక జీవింపఁజాలఁడు. వాని కాయువు తీఱినట్టే. అట్టివానితో నీకుఁ బనేమి? నే నిప్పుడు చెప్పినమాటచొప్పున నీవు చేయవేని, యీగడియలోనే మే మందఱము జేరి నిన్నుఁబట్టి భక్షింతుము' అని చెప్పెను. వ్రేలాడు చన్నచన్నులు గలవికట యను మఱియొక రాక్షసస్త్రీ కుపితయై పిడికిలి యెత్తిపట్టుకొని గర్జించుచు, సీతం జూచి † 'ఓసీ! మిక్కిలి దుర్బుద్ధివే! నీ విదివఱకు పెక్కులప్రియవచనము లాడినను రావణుఁడు దయవలనను, మనను మెత్తఁదనమువలనను, వాని కన్నింటికి నోర్చుకొనెను. ఇప్పటికాలమునకుఁ దగునట్లుగా నీకు మేమును హితము చెప్పితిమి. ఆమాటలను నీవు

గా నంగీకరింపుము. (విక్రాంతం...ప్రియదర్శనం) విక్రాంతాదిగుణయుక్తుఁడగు, (రావణం) రావణుని, (భజ) భజింపుము అని సంబంధము.

* దివ్యాంగరాగా వైదేహి దివ్యాభరణభూషితా । అద్యప్రభృతి సర్వేషాం లోకానా మీశ్వరీ భవ॥ అగ్నేస్స్వాహా యథా దేవీ శచీవేన్ద్రస్య శోభనే । కిం తే రామేణ వైదేహి కృపణేన గతాయుషా॥ ఏతదుక్తం చ మే వాక్యం యది త్వం న కరిష్యసి। అస్మిన్ముహూర్తే సర్వాస్త్వాం భక్షయిష్యామహే వయమ్॥ అని మూలము. వాస్తవార్థము.-(హే వైదేహి) ఓసీతా, (గతాయుషా) పొందఁబడిన యాయువుగల, (రామేణ) రామునితో, సంగమము కలుగువనిశేషము. (తే) నీయొక్క (కృపణేన) కార్పణ్యముచేత, (కిం) పనయేమి-అదివలదు. (అగ్నేస్స్వాహా ఇంద్రస్య శచీయథా శోభా) అగ్నికి స్వాహాదేవియు ఇంద్రునకు శచీదేవియువలె, (అద్యప్రభృతి) ఇదిమొదలుగా, (దివ్యాం...భూషితా) దివ్యాంగరాగాదులు గలదానవై, (సర్వేషామస్మదీయానాంచ లోకానామీశ్వరీభవ) సమస్తులైనవారలయు మాదియు నగులోకములకు నీశ్వరివిగమ్ము. నేను చెప్పినమాట చేయకపోయితి వేని, (త్వా మద్యైవ) నిన్నుఁగూర్చి, (అస్మిన్ముహూర్తే) ఈముహూర్తమందు, (సర్వావయం) (భక్షయిష్యామహే) విషం అనిశేషము. నీయందలి మనము విషముగ తిందుము అనిభావము-మహేశ్వరతీర్థులు.

† ఇందులకు 'బహూన్యప్రియరూపాణి వచనాని సుదుర్మతే। అనుక్రోశాన్మృదుత్వాచ్చ సోఢాని తవ మైథిలి' అనిమూలము. వాస్తవార్థము:— (సుదుర్మతే) మిక్కిలి దుష్టులైన వారియందుఁగూడ అనుగ్రహముచూపు మతిగలదానా! సీతా! (బహూని) పెక్కులయిన, (అప్రియరూపాణి) అప్రియములుగాఁ దోఁచునట్టి, (వచనాని) మామాటలను, (తవ అనుక్రోశాత్ మృదుత్వాచ్చ) నీయొక్క దయవలనను మెత్తఁదనమువలనను, (సోఢాని) నీచేత ఓర్చుకొనఁబడినవి. నీవు మావంటి అతిదుష్టులయందు అనుగ్రహము గలదానవుగావున మే మెన్నియప్రియములాడినను, నీవు దయయు మెత్తనయుఁ గలిగి వానినెల్ల నోర్చుకొంటివని భావము.—మ. తీ.

వినకున్నావు. ఇప్పుడు నీవు సముద్రమునివ్వలిగట్టునకుఁ దేఁబడియున్నావు. మఱి యెవ్వరికిఁగాని యీగట్టునకు రాను శక్యముగాదు గాన నిన్నుఁ దోడ్కొని పోవుటకు లేదు. ఇట్లు మఱెవ్వరికిని బొందరాని యీగట్టునకు వచ్చుటయేకాక, యెట్టివారికిని చొర నతిభయంకరమైనరావణాంతఃపురమును జొచ్చినదానవు నయితివి. ఇట్లు భయంకరమగు రావణునిగృహమున చెఱఁబడి యుండుటేకాక మముబోంట్లు లెన్నగా కావలియు కాచుచున్నాము. ఇంత పదిలముగానున్న నిన్ను నిచ్చటనుండి విడిచి కాపాడుటకు సాక్షాద్దేవేంద్రునకయినను నలవిగాదు. నీమేలు గోరి చెప్పుచున్నాను. నామాటచొప్పునఁ జేయుము. ఇట్లు కన్నీరు విడుచుచుండుట చాలును. దుఃఖించుటవలనఁ బ్రయోజనములేదు. కనుక దానిని దిగవిడువుము. నీవు రావణునియందు నెయ్యముగలిగి మిక్కిలి యానందముతో నుండుము. ఇట్లెప్పుడును ఒకటేరీతిగా దుఃఖించుచుండుట మానుము. * సీతా! రాక్షసరాజగురావణునిం గూడి సుఖముగాఁ గ్రీడించుచుండుము. పిఱికిదానా! స్త్రీలకు యౌవనము నిత్యము గాదని నీకుఁ దెలియునుగదా. అట్టియెలప్రాయము గడచిపోకమునుపే రావణుం గూడి సుఖమనుభవింపుము.† మదిరాక్షి! నీవు రాక్షసరాజగురావణునింగూడి రమణీయములైనయుద్యానవనములందును, పర్వతములదాపటివనములందును సంచరింపుము. ‡ సుందరీ! ఏడువేలమంది స్త్రీలు నీవశములోనుండి నీకు సేవ సేయుచుందురు. సమస్తరాక్షసులకు భర్తయగు రావణునిం భర్తగాఁ గయికొనుము. సీతా! నేను చెప్పినమాటను సరిగాఁ జేయవేని, నీగుండెకాయం బెఱికి తిందును.' అనెను. § అంత చండోదరి యనెడురాక్షసి కోపమున మైమఱచి పెద్దశూలమును ద్రిప్పు

---

* 'సీతే రాక్షసరాజేన సహ క్రీడ యథాసుఖమ్' అనిమూలము. వ్యాఖ్యార్థము.-(రాక్షసరాజేన) రావణునితోడ, (ఏడు చెప్పఁబడినదానివి),(సహ) కిత్సుకొనుము. (యథాసుఖం)హాయిగా, (క్రీడ) క్రీడింపుము. అని యర్థము.—స.టీ.

† 'ఉద్యానాని చ రమ్యాణి పర్వతోపవనాని చ। సహ రాక్షసరాజేన చర త్వం మదిరేక్షణే' అనిమూలము. (ఉద్యానాని...వనాని చ) ఉద్యానములు, రాక్షసరాజుచేత, (సహ) ఒకప్పుడు, పెంపఁబడినవని లేదు. అందు నీవు, (చర) విహరింపుమని భావము.—స. టీ.

‡ ఇందులకు 'స్త్రీసహస్రాణి తే సప్త వశే స్థాస్యంతి సుందరి। రావణం భజ భర్తారం భర్తారం సర్వరక్షసామ్॥ ఉత్పాట్య వా తే హృదయం భక్షయిష్యామి మైథిలి। యది మే వ్యాహృతం వాక్యం న యథావ త్కరిష్యసి' అనిమూలము. వ్యాఖ్యార్థము.- రావణు, (భర్తారం భజ) భర్తృత్వముగాఁ గయికొనుము. (యది మే...కరిష్యసి) నేను రావణుని భర్తృత్వముగాఁ గయికొనుమన్న వాక్యమును గావింపవేని, (తే) నాయొక్క (హృదయము ఉత్పాట్య భక్షయిష్యామి) గుండెకాయను పెఱికికొని తినెదను' అని వికట చెప్పినది. 'సీతా! నీవు రావణుని భర్తృత్వముగా చేపట్టవేని నాగుండె పెఱికికొని తిందును' అని వికట చెప్పినదని భావము.—స.టీ.

§ వికట [illegible] చండోదరి మొదలైన రాక్షసస్త్రీలు [illegible] చెప్పుచున్నారు. 'తత శ్చండోదరీ నామ రాక్షసీ క్రోధమూర్ఛి

కొనుచు సీతతో 'జింకకుంబోలె బెళుకుంగన్నులు గలిగి, బెదరున నిట్టూర్పులు పుచ్చుచుండుటవలన గుబ్బచన్నులు వడంకుచున్నయీసీతను రావణుఁడు దెచ్చుటకుఁ దేఁగా, నేను జూచినది మొదలుకొని నాకొకగొప్పకోర్కె గలిగియున్నది. ఈ సీతను జంపి దీనికుక్షికి దక్షిణభాగమునందుండు కాలిజమును మాంసపిండమును, దీనికి నడుమ ప్రక్కనుండుగుల్మమును మాంసపిండమును, దానికి పైనుండు మాంసమును, తామరమొగ్గవలె నుండుగుండెకాయను, దానిక్రిందినుండు మాంసమును, ప్రేగులను, తలను, దినవలయునని కోరుచున్నాను' అనెను. * అంత ప్రఘస యను రాక్షసి సీతం జూచి 'ఈ క్రూరురాలి కుత్తుకను నిసికి పనిలేన్తము. ఊరకుండ నేల? అటుపిమ్మట 'మనుష్యస్త్రీయైన యీసీత చచ్చినది' అని రాజునకుఁ జెప్పుదము. అంత రాజును, 'అట్లయిన నీవే భక్షింపుఁడు' అని చెప్పును. ఇందుల కెంతమాత్రము సందేహము లేదు' అనెను. అంత, †అజాముఖి యను రాక్షసి 'మీ [illegible] యీసీతను [illegible] సమముగా మాంస ఖండములం జేయుదము. [illegible] మనమందఱమును [illegible] సమముగా [illegible]. నాకు కలహమాడుట సరిపడదు. నానావిధములైన [illegible] మద్యములను పలువిధ ములైన పచ్చళ్లు మొదలగు పేయ్యాపదార్థములను [illegible]' అనెను. ‡ అంత శూర్పణఖ యను రాక్షసి 'అజాముఖి యేమి చెప్పెనదో అదియే నాకును సరిగాఁ దోఁచుచున్నది. చింతిలనెల్లఁ బోఁగొట్టునట్టి మద్యమును [illegible].

తా॥ భార్యిమయ్యాస్త్రీ మహా [illegible] రామ్ । రావణేన [illegible] మే [illegible] యంచ [illegible] । [illegible] చందోదరి, సీతను [illegible] ... [illegible] చున్నది. ఇట్లు [illegible] కాలిజము [illegible] అని [illegible].

* అంత ప్రఘస [illegible] చెప్పుచున్నది. '[illegible] నివేద్యతాం తతో రాజ్ఞే మానుషీ [illegible] । [illegible]' [illegible] నృశంసాయాః కంఠం [illegible]) సీతనుగూర్చి [illegible] నిసికివైతము. ఊరకుండ నేల? [illegible] చెప్పినది వాస్తవార్థము. ఇట (రాజ్ఞే మానుషీ) [illegible] 'అమానుషీ' [illegible].

† అజాముఖి [illegible] చెప్పుచున్నది:—'[illegible] విభజామ [illegible] । [illegible] స్తవార్థము. [illegible] సమముగా మాంసఖండములు [illegible].

‡ శూర్పణఖ చెప్పుచున్నది. '[illegible] । [illegible] వాస్తవార్థము:—[illegible] ఎవరికోసి యొకమనుష్యుని జంపిన మాంసమును [illegible] నృత్యము చేయుదమని భావము.

మనుష్యమాంసమును భక్షించియు మద్యమును త్రాగి లంకకుఁ బశ్చిమభాగమున నుండు నికుంభిల యను శక్తికిఁ బ్రీతిగా నర్తనము సేయుదము' అనెను. దేవకన్యయుం బోలెఁ జాలువారుచున్న యాసీత యిట్టు లతిభయంకర లగురాక్షసస్త్రీలు బెదరించుచుండఁగా, ధైర్యము దిగవిడిచి, * రోదనము సేయునదయ్యె. ఇది యిరువదినాలుగవసర్గము.

సీత రాక్షసస్త్రీలు చెప్పినవానిని ఖండించి యశోకవృక్షపు కొమ్మను బట్టుకొని పరిపరివిధముల దుఃఖించుట.

భయంకరాకార లయినయా రాక్షసస్త్రీలు అట్లు పరుషముగాను భయంకరముగాను పలుమాటలు చెప్పుచుండఁగా, సీత విని మిక్కిలియు †రోదనముఁ గావించెను. సీత యా రాక్షసస్త్రీ లట్లు బెదిరించుచుగా నాడినమాటలను విని మిక్కిలియు భయపడినదయ్యు పాతివ్రత్యమునసే మనసు నెలకొల్పినట్టిది గాన యొయ్యకొనక కన్నీళ్లచే డగ్గుత్తికపడుపలుకులతో వారింజూచి 'ఎప్పటికిఁగాని మనుష్యస్త్రీ రాక్షసునకు భార్య గాఁదగదు. కావ రావణునికి భార్యగాఁదగను. మీ యిచ్చవచ్చినట్లు మీ రందఱును నన్నుఁ దినివేయుఁడు. నేనేమో మీరు చెప్పునట్లు చేయను' అనెను. అట్లు దేవకన్యయుంబోని యాసీత రావణునిచేత బెదరింపఁబడియు రాక్షసస్త్రీలవలన ముం జిక్కియు, దుఃఖమున కంది కుందుచు, నెంతమాత్రమును సుఖము నొందదయ్యె. ఆసీత అడవియందు తోడిపదువుం దప్పి తోఁడేళ్లబారిం జిక్కి మ్రుక్కుచున్న లేడివలె, తనయవయవములలోఁ దానుఁ జొరఁబడునట్లు ముచ్చముడుంగుకొని మిక్కిలియు వడవడ వడంకెను. ఆసీత, ‡ అశింశుపావృక్షముదగ్గఱఁ జక్కఁగాఁ బూచి విరివిగా నుండుపెద్దశాఖం బట్టుకొని, శోకంబున మనము పల్లటిల్ల, తనభర్త యగురాముని ధ్యానించెను. అబిడ, తన వలుఁదగబ్బిగుబ్బలను కన్నీళ్లం దడుపుచు, మనంబున రామునినే చింతించుచు నెంతమాత్రము నవుడు దుఃఖము తుద ముట్టినది గాదయ్యె. ఆచెలువ, పెద్దగాలికి నరఁటిచెట్టు అల్లలాడి నేలం బడునట్లు, మిక్కిలి వడవడవడంకుచు నేలంబడి లేచి రాక్షసస్త్రీలవలని భయమున ముఖము

---

* సీత రామవియోగమున దుఃఖించినదయ్యెనని వాస్తవార్థము. ఇచట సీతం గూర్చినదండోదరి [illegible] గూర్చినవానినిగా వాస్తవార్థము గ్రహించునది - మహేశ్వరతీర్థులు.

† [illegible] సీతావిలాపమునకు వాస్తవార్థ మెట్లన:— శ్రీరామవియోగమునకు ఘోరరాక్షసులపురము [illegible] నియారకైన రాక్షసస్త్రీలలో [illegible] వివిధప్రలాపములు చేసినదని తెలియునది. [illegible] సీతాప్రలాపముచొప్పునం దెల్ల గ్రహించునది.

‡ [illegible] అశోకవృక్షపుకొమ్మయు, అశోకవృక్షపుకొమ్మయు [illegible] [illegible] అశోకమునకు [illegible] కొమ్మ [illegible].

వెలవెలఁబాఱినదయ్యె. అప్పు డట్లు వడంకుచున్నయాసీతకు నిడుదయై విరివిగా నున్న జడ, యల్లలాడుచుండుటం జేసి, విలవిల చలించుచున్న సర్పమువలెఁ జూపట్టు చుండినది. ఆబిడ నిట్టూర్పులు విడుచుచు దుఃఖమునఁ బొక్కుచు, బుద్ధి కొట్టు వడి కలఁతనొంద, ఆర్తయై, అశ్రుజలములు దొరఁగం బలవించెను. ఆపడఁతి, దుః ఖార్తయై 'హా! రామా!' అనియును, 'అయ్యో! లక్ష్మణా!' అనియును, 'హా! నాయత్త కౌసల్యా! హా!సుమిత్రా!'యనియును పలవించుచు "నే నిట్లిచ్చట దయమాలిన రాక్షస స్త్రీలపాలం బడి నలఁగుచు, రామునిం బాసి దుఃఖమునొంది మహార్తయయినను ప్రా ణములు వెట్టుకొనియే యున్నానే! 'కాన స్త్రీకిఁగాని పురుషునకుఁగాని యీశ్వరేచ్ఛ లే నపుడు మరణము రానేరదు' అని పండితు లాడుకొనులోకవార్త సత్యముగానేయు న్నది. సరకులు మిక్కిలి నిండియున్నయోడ సముద్రమునడుమ వాయువేగంబునఁ గొట్టువడి కూలునట్లు, అల్పపుణ్యమునకే నోఁచినపాపిష్ఠురాలను నేను, అనాథయుం బోలె నాశమునొంద నున్నాను. నాప్రాణేశ్వరునిఁ జూపం గానక, యిట్లు రాక్షసుల చేతంజిక్కి, జలప్రవాహము తాఁకుడుచేఁ గూలిన యేటిగట్టువలె, నాశము నొందఁ గలను. విరిసిన తామరపూరేకులంబోని కన్నులును, సింగంబునకుంబోని గరువంపు నడయుఁ, గలిగి యెంతయు నెనరుగలిగి యుండుటకిని నింపు గులుకుపలుకు లాడుచు, ఇట్లు సర్వాంగసుందరుండును సకలగుణసంపన్నుఁడు నగునావినిమిటిని రాముని, ఇప్పుడు పుణ్యాత్ములయినవారలు చూచుచుందురు. పాపిష్ఠురాలనుగాన నాకట్టిరా మునిఁ జూడఁగలుగదయ్యె. అట్టివిదితాత్ముని రామునిం బాసి నేను తీవ్రమగువిషము గ్రోలినదియుంబోలె, నొకమాత్రమును జీవింపఁజాలను. నే నిప్పుడిట్లు అత్యంతభయం కరమగు దుఃఖము ననుభవించుచున్నానే! ఇట్టిదుఃఖమునకుఁ గారణముగా నెట్టి వంటి పాపము పూర్వజన్మమున చేసితినో.? ఇట్టిమహాదుఃఖము ననుభవించుచు బ్రతికియుండఁజాలను. ప్రాణములు విడువఁగోరెదను. నాకిట్లు రాక్షసస్త్రీలు కా వలియున్నారు; కాన నే నింక నెప్పటికిని రామునిం జేరఁజాలను. మనుష్యులకుఁ గోరినప్పుడు మరణము గలుగనేరదే. కాన నాయిచ్చవొప్పున నాకిప్పుడు మర ణమురాదు. పోనీ, అగ్నిపతనాదులచే ప్రాణములు విడువవచ్చు నన్నచోఁ,పతి కధీను రాలనుగాన పతియాజ్ఞ లేక ప్రాణములు విడుచుటకును నా కధికారము లేదు. కాన యిసీ! మనుష్యత్వమొందుట. ఛీ! ఒకరికి లోనై యుండుటయు నొక బ్రతుకా!" అని రోదనముగావించెను. ఇది యిరువదియేనవసర్గము.

సీత తనభాగ్యహీనతను పరిపరివిధముల జింతించి ప్రాణములు విడుచుటకు నిశ్చయించుట.

జనకరాజకుమారియగు నాబాల సీత, తలవాల్చి మొగంబునిండ కన్నీళ్లు కాఱుచుండఁగా, నిట్లు పలవింప నారంభించెను. ఆబిడ, పిచ్చిపట్టినదానియట్లును,

పరాకుపడినదానివలెను, మనస్సు కుదుటలేనిదానివలెను, జాపట్టుచు, బడలిక దీఱం
టకై నేలం బొరలింపఁబడు యాఁడుగోడిగవలె, పుడమిం బొరలుచు నేడ్చుచుండెను.
'రాముఁడు, ఏమఱియుండఁగా, కామరూపియగు రాక్షసుఁడు రావణుఁడు, నేను
బిట్టుగా నఱచుచున్నను వినువక బలవంతముగా నన్నుఁ బట్టి తెచ్చినాఁడు. రామునిం
బాసి రాక్షసస్త్రీలచేతిం జిక్కి వారలు మిక్కిలి భయంకరముగా బెదరించుచుం
డఁగా, రామునే తలంచుకొనుచు ఈ మహాదుఃఖమున మిక్కిలి పీడనొంది ప్రాణ
ములు పెట్టుకొనియుండ నొల్లను. మహారథుం డగు రామునింబాసి, యీ రాక్షస
స్త్రీలనడుమం జిక్కి యున్న నాకు, ఇంక ప్రాణములతోఁ బ్రయోజనమేమి? ధన
ములుగాని యెందుకు? సొమ్ములచేఁగాని పనియేమి? ఇంతటి దుఃఖమునకును, ఈనా
గుండెయు పఱియలు గాకున్నదే! కాన యిది కఠినమైనది. ఇది నిజము. ఇట్టిఁ
గాదేని ముదిమియు మరణమును లేనిదిగా నైనను నుండును. లేకున్న నిట్టిదగునా!
ఇట్టిరాముని బాసి యిట్లు పాపపుబ్రతుకు బ్రతుకుచు, కొంచెము సేపయినను
ప్రాణములు గాపాడుకొనుచున్నానే! నే నెంతటి యభాగ్యురాలను. ఎంతటి అయో
గ్యరాలను! ఇదే నాబ్రతుకు పాడైగదా. నాలుగుప్రక్కలను సముద్రముచుట్టి
యున్న భూమండలమునకు నేలికయుఁ బ్రభుండును ప్రియంవదుండునగు నాప్రియుఁడు రా
ముఁడు లేకుండఁగా నాకు ప్రాణమునం దక్కఱ యేమి? సుఖమునందుఁగాని యా
సక్తి యెందుకు? రాక్షసస్త్రీలారా! నే నేమా శరీరము విడుతునుగాని పెట్టుకొని
యుండను. కాన మీవలని భయము లేదు. మీరు నన్ను బ్రద్దలుచేసినను చేసికొనుఁడు;
పట్టి భక్షించినను భక్షింపుఁడు. నేను ప్రియుని మాని బహుకాల మీదుఃఖము నోర్వఁ
జాలను. నేను రాక్షసుని రావణుని, ఎడమకాలితోనైన ముట్టనే. ఇఁక వానిని అతి
[illegible]ముగా వలచుట యెక్కడిది? వీఁడు క్రూరస్వభావుఁడై నన్నుఁ గోరుచున్నాఁ
డే! వీని కెంత నిరాకరించి చెప్పినను తెలియదు. తనవ్యవహారమిట్టి దనియు తన
కుల మిట్టిదనియుఁ దెలియదు. లేకున్న నన్నుఁ గూడఁ గోరునా! మీరు నన్ను రెండు
తుండ్లుగా నఱకుఁడు. వ్రచ్చిచీల్చుఁడు. అవయవములు వేఱువేఱుగా తుండింపుఁడు. ని
ప్పుమంటలో వేసి కాల్చుఁడు. ఏమైనను చేయుఁడు. నేనుమాత్రము రావణుని పాలిం
బడను జేడీ. మీ రెంతసేపు కారులఱచినను ఏమగును? రాముఁడు దోషవంతులం
దుఁగూడ గుణములే కనుఁగొను ప్రాజ్ఞుఁడే! కొంచ ముపకారము చేసినను కొండం
తగా భావించువాఁడే! ఎవరి కేదుఃఖము వచ్చినను మిక్కిలియు జాలి వహించుచుండు
వాఁడే! రఘుకులాలంకారుఁడే! ఇతరుల పెంపు సొంపునందే కనుఁగలిగి వర్తించుచుం
డునే! ఇట్టి యతని గుణములు పగవారినడుమను బొగడ్త కెక్కినవే! ఇట్టిరాముఁడు
నాయెడ దయమాలియున్నాఁడు, అది యననేల! నా దౌర్భాగ్యమిది యని సందే
హించుచున్నాను? ఎవ్వఁడు తానొక్కఁడే జనస్థానమునఁ బదునాలుగువేల రాక్ష
సులను పటాపంచలుచేసెనో యట్టివీరునికి నాయొద్దకు రా నడ్డ మేమున్నది? కాన

యేలవచ్చి నన్నుఁ గానకున్నాఁడు? అల్పవీర్యము గలరాక్షసుఁడు రావణుఁడు నన్ను నష్టపెట్టుచున్నాఁడు. వీఁడు రామున కొక సరకా! నాభర్త యుద్ధమున రావణుం జంపుటకు సమర్థుండుగదా. దండకారణ్యమున రాక్షసపుంగవుఁ డగువిరాధునంతటి వానిని వధించినట్టి రాముఁడు నన్నేలవచ్చి రక్షింపకున్నాఁడు? ఈలంక సముద్రమధ్యమున నున్నది; కాన నెదిరింపరానిదనుట వాస్తవమే. అయినను రామబాణముల కడ్డము ఇందేదియు లేదే. నేను రామునకు కేవల మైనదాననుగానే. అతనికి గారాబు పడఁతినే. ఇట్టి తనయిల్లాలిని రాక్షసుఁ డొకఁ డపహరింపఁగా తాను చండపరాక్రమశాలిగానుండియు రాముఁడు నన్ను రక్షింపకున్నాఁడే. ఏమికారణమో! లక్ష్మణుని యన్న రాముఁడు, నే నిక్కడ నున్నదానని యింతవఱకుఁ దెలియకున్నాఁడు కాఁబోలు. తెలిసియుండెనేని, అతఁడు, మహాతేజస్వి గావున తనకుఁ గలిగిన యీతిరస్కారము నెంతమాత్రము తెలిసియు నోర్చియుండునా! ఉండఁడు. తోడనే రావణునిఁ జంపునే. ఎవఁడు నన్ను రావణుఁ డపహరింపఁగా జూచినవాఁడు గావున నాసంగతిఁ రామునకుఁ దెలుపఁజాలినవాఁడై యుండెనో యట్టి జటాయువునుగూడ, రావణుఁడు యుద్ధమునం జంపినాఁడు. ఆజటాయువు ముసలివాఁ డయ్యును ద్వంద్వయుద్ధమున రావణునితో నిలిచి యుద్ధము సేసి, యట్లు తనచే నయినంతవఱకు నన్ను రక్షించి మహాకార్యము చేసినాఁడు. ఆరాముఁడు నేనిచ్చట నున్నానని తెలిసికొనునేని, యిప్పుడే క్రుద్ధుఁడై బాణంబులం బఱపి లోకమునంతెల్ల నొక్క రాక్షసుఁడుగూడ లేనట్లు గావించునే! నేనిచ్చట నుండుట తెలిసెనేని, అతఁ డీలంకనంతయు దుమ్ముదుమ్ముగావించునే; దాని చుట్టియున్న సముద్రమునంతయు ఎండి పోవఁజేయునే; మఱియు నీచుని రావణుని పేరును కీర్తియు నాపుమాపునై చను. అంత నేను, ఇప్పుడెట్లు ఏడ్చుచున్నానో, అట్లె యింటింటను రాముఁడు తనపుంగవులను జంపఁగా రాక్షసస్త్రీలందఱును, ఇంతకన్నను నెక్కుడుగా నేడ్చుచుండఁగలరు. ఇందులకు సంశయము లేదు. రాముఁడును లక్ష్మణుఁడును ఈలంక నంతయు వెదకి, రాక్షసులనందఱం జంపుదురు. ఆరామలక్ష్మణుల చూపునం బడినా పగవాఁడు క్షణమాత్రము కొంతసేపయినను బ్రతుకఁజాలఁడుగదా. ఇంక శీఘ్రముగానే యీలంకమార్గములన్నియుఁ బీనుంగుపేర్పు పొగలు గ్రమ్మికొనఁగా, ప్రదీపింపబడులతోఁ గూడి, శ్మశానముపోలిక గాఁగలదు. నేను, ఇంక శీఘ్రకాలముననే లంకయంతయు శ్మశానముగా కాలమునను నాకోర్కె తప్పక యీడేఱఁగలదు. ఇప్పుడు వీరు దుర్మార్గము ప్రవర్తించుటవలననే, రాక్షసుల కందఱకును కీడు వాటిల్లు తెలియవచ్చుచున్నది. లంక స్వల్పకాలముననే ప్రభ చెడి నశింపఁగలదనుటకు సూచకములగు నశుభములన్నియు నిందుఁ గాన్పట్టుచున్నవి. ఎవ్వరికి నాశ్రయింప రాకున్నలంక, పాపాత్ముఁడగు రాక్షసనాథుఁడు రావణుఁడు హతుఁడు కాఁగా, నవిమిటి పోయినపడఁతివలె, సొంపు దూలి యుండఁగలదు. ఇది నిజము. అట్లయినా

ఘుఁ డగురావణుఁడును, రాక్షసపురుషు లందఱును నశించినవెనుక, ఈ లంకా
పురి, భర్త నశించిన చెలువవలె, మంగళోత్సవ మొక్కటియు లేక కాంతి దూలి
యుండఁగలదు. ఇంక, ఈలంకయం దింటింటను పెనిమిటులు చావఁగా దుఃఖార్త
లై రోదనము సేయుచుండు రాక్షసస్త్రీల కంఠధ్వని, శీఘ్రముగా నాకు వినవచ్చు
ను. రక్తాంతనయనుఁడును మహాశూరుండును అగు నారాముఁడు రావణునింట నేను
న్నానని యెఱుంగునేని, యాక్షణమె యీ లంకాపురి యాతనిబాణములచే దగ్ధమై,
చీఁకట్లు గ్రమ్మి, కాంతి చెడి, మేటిరాక్షసులందఱును కూలినదగు నే. ఈనాకోర్కె గెలు
వఁగలదుగాని యింతకుమునుపే నాపతి లేఁడుచున్నదే! క్రూరసంకల్పుఁ డయిన యీనీచుఁడు రా
వణుఁడు నా కేర్పఱిచియున్న సంవత్సరము గడువును రెండుమాసములతో మిగిలి యు
న్నదిగాన దాదాపుగా సమీపించినదన్న్యే. 'చంపుట ట్లూహించుటకే కాని
యట్టియుకార్యమున కొడిగట్టరు' అందునా? [illegible] రావణాది రాక్షసులు అధ
ర్మము నవలంబించియుండువారలు. కాన యుకార్యమే [illegible]గాని తెలియరు. కనుక నన్నుఁ
జంపుటకును వెనుదీయరు. కాఁబట్టి వారిచే నట్లొనర్పఁబడు [illegible] ముప్పు నాకుఁ గలిగి
నను గలుగవచ్చునుగదా. ఈరాక్షసులు ఎప్పుడును మాంసమే భక్షించుచుండు క్రూ
రాత్ములుగాన వీరి కెంతమాత్రమును ధర్మము తెలియదు. అట్లు కావున రాక్షసుం
డగు నీరావణుండు నన్ను ప్రాతఃకాల భోజనమునకై [illegible] భక్షింపఁగలఁడు. ఇది
తప్పదు. [illegible] మనోహరములగు [illegible] రాముని [illegible] మిక్కి
లియు దుఃఖించుచున్న దానను. నేను కన్నులకు విందగు [illegible] రాముని విడిచి
యేమి సేయఁగలను? ఇప్పు డీచ్చట నన్నుంగొనను నాకు [illegible], దాని
ద్రాగి, రాముని విడిచియుండుటకన్నను శీఘ్రముగా యమునింటికి బోదును.
[illegible] కన్న [illegible] రామునకు నేనిచట ప్రాణములతో నున్నానని [illegible]
నుకొనుచున్నట్లు తోఁచుచున్నవి. తెలిసియుండునేని వారి లోకమునందు? భూమియం
దెయు నన్ను వెదకనే వెదకును. అట్లు వెదకుట గాన [illegible] నా [illegible] నాసం
గతి తెలియకనే యుండె నే తోఁచుచున్నది. అటుగాదేని, [illegible] రాముఁడు నావలని దుఃఖ
మునచే మృక్కి భూతలమున దేహము విడిచి స్వర్గలోకము బొందియుండును. ఇది నిజ
ము. అట్లు మృతుండై రాముఁడు స్వర్గలోకమునకుఁ బోఁగా [illegible] కన్ను
లు గలవారన్న కాని అచటఁ [illegible]చుచుండు దేవతలును గంధర్వులును సిద్ధులును
మహర్షులును మిక్కిలియు ధన్యులు. అటుగాక రాముఁడు రాజయినను ఋషి [illegible] వాఁ
డు, మిక్కిలియు గొప్పస్వభావముగలవాఁడు, కాన ధర్మమునందుమాత్రమే యతని
కిచ్ఛయుండునుగాని కామమునం దుండదు. విరక్తుండై యున్నయతనికి భార్యనగు నా
తోఁ బ్రయోజనముండదుగదా. ప్రీతికలిగి ఒకరినిచూచుచు నుండిననే వానియందు
ప్రీతి చెడక యుండును. వానిని చూడకుండిన యెడల వానియెడల ప్రీతి చెడును. రాముఁడు
నన్నుఁ జూడకున్నాఁడు గాన నాయందతనికిఁ గల ప్రీతి లేకపోయినదేమో! పరులు

చేసిన యుపకారమును మఱచునట్టి పాపాత్ములుమాత్రమే అట్లు పూర్వముగలిగిన ప్రీతిని విరహముగలిగినపుడు తుద ముట్టింతురుగాని, రాముఁడుమాత్రము, ఎవ్వరి యందేని తనకు మొదటఁగలిగిన ప్రీతిని, మఱెన్నటికిని మఱవఁడు. కాన యాతని కెప్పుడును బ్రీతితప్పదు. ఆఁడుఁబుట్టువనై పుట్టి యిట్లు పెనిమిటిని రామునిఁబాసి నవయుచున్నానే. నేను మున్ను పాపములేమేని గొన్ని చేసితినా! లేక యిది నా దౌర్భాగ్యమా! మహాత్ముఁడయి, ఎవ్వరికిని కీడుపుసేయని నడవడిఁగలిగి, శూరుండును శత్రువుల పీఁచమడఁచువాఁడునగు రామునింబాసి బ్రతికియుండుటకన్న నాకుఁ బ్రాణములు విడుచుటయే మేలు. అటుగాదేని, ఫలమూలములం దినుచు నడవిం దిరుగుచున్న పురుషతిలకు లగునాయన్నదమ్ము లిరువురు, దుఃఖమున నాయుధములు దిగవిడిచిన వారైరో! అటుగాదేని, దుష్టాత్ముఁడగు నీరాక్షసేశ్వరుఁడు రావణుఁడు శూరులైన యాయన్నదమ్ముల రామలక్ష్మణుల నిద్దఱను గపటంబునఁ జంపినాఁడేమొ? కాలమిట్లయిపోయినది గావున, మును పల్లుండిన నేను, సర్వవిధముల ప్రాణముల విడువనువ్విళులూరుచున్నాను. కాని, యింతటిమహాదుఃఖము కలిగియున్నప్పటికిని, నాకు మరణము ప్రాప్తింపకున్నది. మహార్థ్యశాలురును పాపవిముక్తులును అంతరశత్రుగణమును జయించియున్న మహాభాగ్యవంతులునగు మునులకు ప్రియమును అప్రియమును రెండునుగలుగవు; మనబోటులకే కలుగును. కాన వారు మిక్కిలి పుణ్యాత్ములుగదా. ఏలన ప్రియమైనదానివలన దుఃఖముగలుగక సుఖమే కలుగును. అప్రియమైన దానివలన సుఖముగలుగక మిక్కిలియు దుఃఖమే కలుగును. అట్లు సుఖదుఃఖములు గలిగించు ప్రియాప్రియములను విడిచియుండు నామహాత్ములకు నమస్కరించెదను. నేను యప్రియాననుగాను. కేవల ప్రియభాగరాలను. కావున ప్రియమునకే తగిన నాప్రియుని విదితాత్ముఁడగు రాముని విడిచి యప్రియుండగు పాపాత్మునికి రావణునికిఁ జిక్కి బ్రతికియుండఁజాలను; ప్రాణములు విడిచెదను' అని శోకమును జేసెను. ఇది యిరువది యాఱవసర్గము.



త్రిజట తనస్వప్నవృత్తాంతమును రాక్షసస్త్రీలకుఁ జెప్పుట.

భయంకరరూపలయిన రాక్షసస్త్రీలు, సీత యిట్లుచెప్పఁగా మిక్కిలికోపంబున మైమఱచి, యందుఁ గొందఱు, అతివ ప్రాణములువిడువ నిశ్చయించినవిషయమును బలవంతుఁడగురావణునకుఁ జెప్పంబోయిరి. అంత, మాటమాటకు భయంకరముగా నగపడుచున్నయారాక్షసస్త్రీలు, సీతనొద్దకువచ్చి, మరల, పరుషమై యనర్థమును బుట్టించు మునుపటిమాటలనే చెప్పుచు* 'సీతా! నీ వెంతయుపూర్వాచారాలవే! చచ్చెదనని యెంతటిపాపమున కొడిగట్టితివే. ఇదిగో నేఁడే, యీక్షణమే, రాక్షసస్త్రీలందఱు

* ఇందులకు మూలము.-'అద్యేదానీం తవానార్యే సీతే పాపవినిశ్చయే। రాక్షస్యోభక్షయిష్యన్తి మాంసమేతద్యథాసుఖమ్॥' వాస్తవార్థము:— (సీతే) సీతా, (అద్యఇదానీం) నేఁడు ఇప్పుడు, (పాపవి

ను, ఈ నీకండలను సుఖముగాఁబట్టి తినఁగలరుపో!" అనిరి. అట్లుపుడు దుష్టురాండ్రయిన యారాక్షసస్త్రీలు సీతను బెదరించుచుండఁగాఁ జూచి యంతవఱకుఁ బరుండి నిదురించుచుండిన ముసలిరాక్షసి త్రిజట యనునది వారలంజూచి 'దుష్టాత్ములారా! మీకుఁ గొంచెమైనను బుద్ధి [illegible] దే! జనకునిగారాబుకూఁతురును దశరథున [illegible] కోడలునగు సీతను భక్షింపకుఁడు. అందులకుమాఱుగా మిమ్మే భక్షించుకొనుఁడు. ఏలంటిరా, నేనిపుడు రాక్షసులకు వినాశమును [illegible] పెనిమిటియగు రామునకు నభ్యుదయమును సూచించునట్టి యొక కలఁగంటిని. అది భయంకరమైనది. దానిని దలఁచుకొనఁగా మేను గగుర్పొడుచుచున్నది.' అనెను. త్రిజట యిట్లు చెప్పఁగా నింతవఱకుఁ గోపమునఁ బరవశలై యుండిన రాక్షసస్త్రీలందఱును భయమునొంది యాత్రిజటం జూచి 'నీ వీరాత్రిగన్న కలయెట్టిదో మాకుఁ జెప్పుము' అని యడిగిరి. త్రిజట యారాక్షసస్త్రీలు చెప్పినమాటవిని, ప్రాతఃకాలమునఁ దాను స్వప్నమునఁ గన్న విషయమును వారల కిట్లు చెప్పెను. * 'రాముఁడు తెల్లనిపుష్పములను వస్త్రములను దాల్చి, యేనుంగుదంతములచేఁ జేయఁబడిన యొక మేలయిన పల్లకిని, ఆకాశమున సంచరించుదానిని, తానెక్కి లక్ష్మణునితోఁగూడి లంకకు వచ్చెను. ఆపల్లకికి వేయిహంసలు పూన్పఁబడియుండెను. ఈసీత తెల్లనివస్త్రముగట్టుకొని, సముద్రముచుట్టియున్న [illegible] తెల్లని[illegible] నెక్కియున్నట్లు, [illegible] నేను స్వప్నమునఁ [illegible]. వెలుతురు [illegible] సీత రాముని [illegible]. రాముఁడు [illegible] లక్ష్మణుఁడును నాలుగుదంతములుగల [illegible] నెక్కి [illegible] సీతకడకు రాఁ[illegible]. [illegible] తెల్లనిపుష్పమాలికలను వస్త్రములను దాల్చియున్న [illegible], [illegible] సీతయు [illegible] వచ్చిరి. [illegible] తెల్లని [illegible] సీత, రాముఁ [illegible] [illegible] రాముని [illegible] [illegible] రామునితోఁ [illegible]

[illegible]

* [illegible]

¶ ఇందుండి [illegible] [illegible] తెలియుచున్నది.

చంద్రసూర్యులను ముట్టుచుండఁగాఁ జూచితిని. అంత నాకుమారు లిరువురును విశాలనేత్రయగు సీతయును నెక్కియున్న గజారోహముఁగుడిన యాకాశమున లంకకుఁ బయిగా నుండఁ జూచితిని. రాముఁడు తనభార్యయగు సీతతోడ, తెల్లనయిన యెద్దు లెనిమిది గట్టంబడినదై యొప్పుచు నున్నరథము నెక్కి యిచ్చటికి వచ్చెను. వీర్యశాలి యగు నాపురుషలలాముఁడు రాముఁడు తమ్ముఁడగు లక్ష్మణునిని, భార్యయగు సీతాదేవినింగూడి, సూర్యునివలెఁ దేజరిల్లుచున్న దివ్యంబగు పుష్పకవిమానము నెక్కి, యుత్తరపుదిక్కుగాఁ బోయెను. నే నిట్లు స్వప్నమునందు, విష్ణుదేవునివలెఁ బరాక్రమవంతుఁడగు రామునిని, అతని తమ్ముఁడగు లక్ష్మణునిని, భార్యను సీతాదేవినిం జూచితిని. స్వర్గమును పాపాత్ములగు జనులు సాధింపఁజాలనట్లు, మహాపరాక్రమశాలియగు రామునిని, దేవతలుగాని యసురులుగాని రాక్షసులుగాని మఱి యితరులుగాని యెంతమాత్రము జయింపంజాలరు. రావణుఁడు గన్నేరుపూలమాలికను దాల్చి దేహమంతయు నూనెఁ బూసికొని, యెఱ్ఱని వలువలుగట్టుకొని, నూనెం ద్రావుచు మైపు నొంది నేలపయి నుండుటం జూచితిని. రావణుఁడపుడు మరల పుష్పకవిమానమునుండి నేలంబడి తలను జుట్టులేక నల్లనిబట్టలుగట్టుకొని యొకయాఁడుదానిచేత నీడ్వఁబడుచుండఁగాఁ జూచితిని. మఱియు నతఁడు ఎఱ్ఱనిపూదండలఁ దాల్చి ఎఱ్ఱనిచందన మలఁది నూనెం ద్రావుచు, నవ్వుచు, నర్తనము సేయుచు, చిత్తము చిబ్బిబ్బునవి. ఇంద్రియములు కలఁత నొంద, గాడిదలు గట్టిన రథము నెక్కి, పోవుచుండెను. మఱియు నతఁడు గాడిద నెక్కి, దక్షిణపుదిక్కుఁ బట్టి శీఘ్రముగాఁ బోయెను. మఱల రాక్షసేశ్వరుఁడగు నా రావణుఁడు, భయమున దేహము తెలియక, గాడిదపయినుండి, తలక్రిందుగా నేలం బడుటను జూచితిని. ఆ రావణుఁ డంత శీఘ్రముగా లేచి, తొట్రుపడుచు, భయమునఁ బీడితుఁడై, మత్తుచే నసభ్యవచనములు [illegible], పిచ్చిపట్టినవానివలె దిగంబరుఁడై లేనిపోనిదుర్వాక్యములు పెక్కులు వదరుచు, శీఘ్రముగా దుర్గంధముగలిగి, సహింప నలవిగానిదై భయంకరమై యంధకారపూర్ణమై నరకము వలెనున్న మలపంకమునఁ జొచ్చి యందు మునింగెను. ఎఱ్ఱనివలువఁగట్టి దేహమంతయు రొంపిఁ బూసికొనియున్న యొకనల్లని స్త్రీ, రావణుని మెడకుఁ ద్రాడు గట్టి, దక్షిణదిక్కున కీడ్చుకొనిపోవుచుండెను. అచ్చట రాక్షసుఁడు కుంభకర్ణుఁడును, ఈవిధముననే యుండఁగా జూచితిని. రావణునికొడుకులందఱును దేహమునకు నూనె పూసికొనియుండఁగాఁ జూచితిని. రావణుఁడు పందిని, ఇంద్రజిత్తు మొసలిని, కుంభకర్ణుఁడు ఒంటెను, ఎక్కి యీ మువ్వురును దక్షిణపుదిక్కుగాఁ బోయిరి. అప్పుడు వారిలో విభీషణుఁ డొక్కఁడుమాత్రము, శ్వేతచ్ఛత్రముతోఁ గూడి తెల్లనిపుష్పమాలికలు ధరించి, తెల్లనివస్త్రములు గట్టి, తెల్లనిగంధము నలందుకొని, శంఖ దుందుభిధ్వనులును జెలంగఁగా, నృత్తగీతంబులతోఁ దులకించుచు, ఆకాశంబునఁ గ్రుమ్మరువాఁడై దానును దనమంత్రులు నలువురును దివ్యమైన యొకగజము నారోహించి దానిపైఁ గూర్చుండఁగా జూచితిని.

ఆ యేనుగును నాలుగుదంతములు గలిగి పడగొండవలెఁ జూపట్టుచు, మేఘములవంటి ధ్వనితోఁ గూడియుండెను. మఱియు నూనియుం ద్రావుచు, నెఱ్ఱనిపుష్పమాలికలను ధరియించి యెఱ్ఱనివస్త్రములం గట్టుకొని గుంపులుగూడి పాటలు పాడుచు వాద్యములు వాయించుచున్న రాక్షసులను జూచితిని. రమణీయమయిన యీలంకాపురము, గోపురములును వెలుపలిద్వారములును గూలి, గుఱ్ఱములతోను రథములతోను గజములతోను సముద్రమునం బడఁగాఁ జూచితిని. రావణుఁడు కలయ రక్షించుచున్న యీలంకను రామునిదూతయు బలవంతుఁడు నగు నొకవానరుఁడు, గాల్చినట్లు కలయందుఁ గనఁబడినది. రాక్షసస్త్రీలు నూనెం ద్రావి, బిట్టుగా నర్తనము సేయుచు, నవ్వుచు, మహాధ్వనితో కాలి నీఱుగుటచే చౌర గదనుగా నున్నలంకలోఁ దిరుగుచుండిరి. కుంభకర్ణుఁడు మొదలయిన రాక్షసశ్రేష్ఠులందఱును, ఎఱ్ఱనివస్త్రములు గట్టుకొని పేడగుంటలోఁ బడి మునిఁగిరి. మీరు తొలఁగిపొండు. పోనిచో నశింతురుసుఁడీ. రాముఁడు సీతం ద్వరలోఁ బొందును. అతఁడు మిక్కిలియు రోషంబున రాక్షసులందఱితోఁ గూడ మిమ్ముం జంపును. రాముఁడు తనకుఁ బ్రియురాలై తనచే మిక్కిలియు మన్ననఁబడి యడవికి తన్ను వెంబడించి వచ్చిన యనువ్రతయగు తనయిల్లాలిని నిందించినను, బెదరించినను తానెంతమాత్రము సహించియుండఁడు. కాబట్టి, మీరు క్రూరవాక్యములాడుట చాలు. మంచి బుద్ధితోనే చెప్పుఁడు. సీతను నా కభయం బొసంగుమని ప్రార్థింతము. ఇట్లు సేయుటయే నాకిష్టముగా నున్నది. ఎవ్వతియైనను దుఃఖము నొందియుండఁగా, నిటువంటి స్వప్నమును గనెనేని, యందఱి పలువిధముల దుఃఖములన్నియు వీడి, సాటిలేని సంతోషము నొందును. అట్లె దుఃఖమున నున్న సీతయు నిట్టి స్వప్నమువలన మహాసంతోషము నొందఁగలదు. 'మన మట్లు నిందించితిమే. మనయం దీమెకు దయ కలుగునా!' యని యాలోకయు నుకొనుచుండుటచేఁ బ్రయోజనమేమి? శంకవలదు. అబలైన మీచేత నిందింపఁబడినదయ్యును మీరు ప్రార్థింపవచ్చును. కాన ప్రార్థింపుఁడు. ఇంక శీఘ్రముగానే రామునివలన రాక్షసుల కందఱకును ఘోరంబగు భయము గలుగును గాన యిపుడే సీతం బ్రార్థించుకొనుఁడు. రాక్షసస్త్రీలారా! జనకరాజపుత్రియైన యీసీత మీకు మ్రొక్కి వేఁడికొంటిరేని ప్రసన్నురాలగును జుఁడీ. కాన యింక రామునివలన మీకుఁ గలుగనున్న మహాభయమునుండి రక్షించుట కీమె శక్తురాలు. ఇంతేకాక విశాలనేత్రయగు నీసీత యవయవములందు దుఃఖమును గలిగించు రేకలు మొదలైనయే లక్షణముగాని, విరూపముగాని మిక్కిలియుఁ గొంచెముకూడ నాకగపడలేదు. కాన దుఃఖముల కంతమాత్రము దగనిదై, విమానచరుల దివ్యభోగముల కర్హురాలై, యిట్లు సర్వలక్షణలక్షితయైన యీదేవికి మునిచాయ కొంచెము మాఱియుండుట యొకటిమాత్రమే దుఃఖముగానున్నదని శంకించుచున్నాను. రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు నశించుటయు, రామునకు జయము గలుగుటయు, నని

యిట్లు ఈసీతయభీష్టము సిద్ధించుట శీఘ్రముగానే కలుగుననని తలఁచుచున్నాను. ఈస్వప్నము, ఈబిడ గొప్పప్రియవార్తను వినఁగలదనుటకు శుభనిమిత్తముగా నున్నది. మఱియుఁ దామరపువ్వు రేకువలె విశాలమయిన యీబిడ యెడమకన్నదరుచుండుట కనఁబడుచున్నది. చదురాలయిన యీసీత యెడమబుజమును గొంచెము గగురుపుగొన్నట్లు చూపట్టుచు, తనంతట కారణము లేకయే వడఁకుచున్నది. ఆఁడుగజము తొండమునవలె గండరించుచు బెడఁగారు నీబిడ యెడమతొడయు వదంకుచు రాముఁడు ముంగల వచ్చియున్నాఁడని సూచించుచున్నది. *పింగళిపక్షియును చెట్టు

---

* ఇందులకు 'పక్షీచ శాఖానిలయః ప్రహృష్టః పునఃపునశ్చోత్తమసాన్త్వవాదీ। సుస్వాగతాం వాచముదీరయానః పునఃపునశ్చోదయతీవ హృష్టః' అని మూలము. విశేషార్థము:— (పక్షీ) మంచి పక్షములుగలవాఁడు-గరుత్మంతుఁడనుట మంచి రెక్కలుగలవాఁ డనుటచే రెక్కలు విదిర్చుకొని ప్రసన్నముగాఁ దిరుగుచున్నాఁడనుట. (శాఖానిలయః) కొమ్మ యునస్థానముగలవాఁడు-వృక్షమునందు మిక్కిలి పచ్చనిభాగమే శాఖయనఁబడును. కాన పూచి చిగిర్చియున్న శాఖయందు స్థిరముగాఁ గూర్చుండినవాఁడనుట. ప్రసన్నముగాఁ దిరుగుట, పచ్చనికొమ్మపై వ్రాలుట, గట్టిగాఁ గూర్చుండుట యనునవి శుభసూచకములని యర్థము. (ప్రహృష్టః) ఆనందముననని సంగుప్తుఁడై, (పునఃపునశ్చోత్తమసాన్త్వవాదీ) పదుపదుగ సాన్త్వనవచనములను బలుకుచున్నట్లు కనపట్టుచు-'శోకింపకు ఇప్పుడే రాఁగలఁడు నీభర్త. ఇది శోకించుటకు సమయము గాదు' అనియిట్లు బల్కుచున్నట్లు చూపట్టుచున్నాఁడట, ఇటపైగా, (సుస్వాగతాం వాచముదీరయానః) మంచిస్వాగతవచనము చెప్పుచు-వినవాఁడును దిక్కునుదానికి స్వాగతవచనముఁ జెప్పుట దానికి [illegible] దానింబట్టి [illegible] చెప్పుటయే [illegible] కనుక నీవరునకు, సంతాపము [illegible] కనుక [illegible] కాదు, [illegible] చెప్పుచున్నట్లున్నదనుట, (పునఃపునశ్చోదయతీవ) ప్రయాణమునమ్ముట నక్కరలేదని [illegible] చేసికొనుటకు సీతను ప్రేరేపించుచున్నట్లున్నది యనుగ్రహము. (హృష్టః) [illegible]

తాత్పర్యము:— ఈ [illegible] మహాకావ్యము [illegible]. స్వాతంత్ర్యము ప్రధానముగాఁగలది [illegible] తమము. స్వాతంత్ర్యము పదగతమనియు వాక్యగతమనియు ప్రబంధగతమనియు మూఁడువిధములు. ఈసుందరకాండ ప్రబంధమున, [illegible] చేయుటకైన [illegible] ద్యుత్పత్తి స్వాతంత్ర్యముగా ప్రతిపాదింపఁబడియున్నది. [illegible] దవి ప్రథమశ్లోకమునఁ జెప్పఁబడియున్నది. [illegible] ఇట్లే, ఏకాక్షి మొదలగుశబ్దముల చేత [illegible] అహంకారము [illegible] ములును, ఇంద్రజిత్తు మొదలగువారిచే కామక్రోధాదులు [illegible]. [illegible] చేతనుఁడు లంకయందు నిరుద్ధుఁడైన సీతవంటివాఁడు. వానికి [illegible] జ్ఞానము [illegible] వాఁడు హనుమంతుఁడు. అట్టి యాచార్యలక్షణము ఈశ్లోకముచే సూచింపఁబడుచున్నది. (పక్షీ) పక్షములుగలవాఁడు. పక్షములు గమనసాధనములు గావున, పక్షశబ్దముచేత నిచట జ్ఞానకర్మములు చెప్పఁబడుచున్నవి. ఇది 'ఉభాభ్యామేవపక్షాభ్యాం యథా ఖే పక్షిణాం గతిః। తథైవ జ్ఞానకర్మభ్యాం నియతా పరమాగతిః' 'పక్షుల కెట్లు ఆకాశమున రెక్కలు రెంటిచేతనే గమనముగలుగుచున్నదో, అట్లే, పురుషునకు జ్ఞానకర్మములు రెంటిచేతనే పరమగతిగలుగును.' అని చెప్పఁబడియున్నది. కనుక (పక్షీ)

...ముగా జ్ఞానకర్మములుగలవాఁడు. ఇచట జ్ఞానకర్మములు 'బ్రాహ్మణావిదివ... యజ్ఞేనదానేన తప... నాశకేన' అను శ్రుతిచెప్పిన ఒకటొకటికి అంగాంగిభావము గలిగియుండుటచే నట సముచ్చితము... దీనివలన 'ఆచినోతిహి శాస్త్రార్థా నాచారే స్థాపయత్యపి । స్వయమాచరతే యస్మాత్ తస్మాదాచార్య ... స్మృతే' 'శాస్త్రములను దెలిసికొనును; ఆచారమునందు నెలకొల్పును; తాను ఆచరించును; కావున ... ఆచార్యుఁ డనఁబడును' అని యాచార్యశబ్దార్థము చెప్పఁబడుచున్నది. (శాఖానిలయః) శాఖా = వేద ... ఖలు, నిలయః = తనికిపట్టుగాఁ గలవాఁడు. వేదైకపరుఁడనుట - వేదము లధ్యయనము చేసి విడుచుట ... వాయకరమని శ్రుతి. 'అధీత్యపి యో వేదం విముంచతి నరాధమః । భ్రూణహా స తు విజ్ఞేయో ... యోని మధిగచ్ఛతి॥' 'ఏమనుష్యాధముఁడు అధ్యయనము చేసిన వేదమును గూడ విడుమునో వాఁడు ... భ్రూణహత్యాది దోషముగలవాఁడని తెలియునది. వాఁడు ... [illegible] ... ము చెప్పఁబడియుండుటవలన వేదములను విడువనివాఁడనుట; మఱియు, '... ' అనుటచే ...

[illegible]

... చెప్పదగ ... (మహ్యాగతాం) మఃమహ్యా గా - ... [illegible]

మిక్కిలి మేలయిన సాంత్వనస్వరము గురియుచు, మంచియగు బంధువురాకను కొల కొలమని నుడువుచు మాటిమాటికి రాముఁడు వచ్చునని యుబ్బునఁ జెప్పుచున్నట్లున్నది!' అనెను. ఇది యిరువదియేడవసర్గము.

రాక్షసీతర్జనాదులకు నతిదుఃఖితయై సీత శింశుపావృక్షము
కడకుఁబోయి జడ మెడకుఁ గట్టుకొని యురిపోసి
కొనఁజూచుట; శుభనిమిత్తములు దోఁచుట.

ఆసీత, రాక్షసేశ్వరుండగు రావణుఁ డాడినయప్రియవచనము విని దుఃఖపీడితయై యరణ్యమునడుమ సింహమునకుఁ జిక్కిన చక్కని యాఁడుగజముంబోలె మిక్కిలియు భయపడెను. ఆబిడ మొదలే భయపడు స్వభావముగలది; దానితోపాటుగా రాక్షసస్త్రీల నడుమం జిక్కి, పరుషవాక్యముల రావణునిచే మిక్కిలియు బెదరింపఁబడి, నిర్మానుష్యమైన యరణ్యమునడుమ విడువఁబడిన యొక బాలవలె విలపించెను. "నేనిట్లు చుట్టు బెదరింపఁబడుచున్నదాననయ్యు ప్రాణములు విడువలేక పుణ్యము మాలిన నా ననై క్షణమైనను కుశలముగా బ్రతికియున్నానే! కావున అకాలమున మృత్యువు గలుగదని లోకములోఁ జెప్పుమాట అక్కటా! సత్యముగా నున్నదే! నాహృదయము సుఖమింతమాత్రమును లేక బహుదుఃఖములచే నిండియున్నది. ఇట్టి యవస్థ నొందినను నిది వజ్రపువాటునకుఁ బగులు పర్వతపుశిఖరమువలె, వేయిపక్కలుగాఁ బగులక యున్నది. కాన యిది గట్టిదైనది. ఇది నిజము. నాచుటకు గొంతెఁ బుట్టించు నారాముఁడు నన్నెటులైనను జూపుటకున్నాఁడు. అదియు దుర్లభమే యగుచున్నది. నేనుగా ఆత్మ విడుచుట దుర్లభమైనను దుష్టరాక్షసునిచే మరణించుటకన్న నిది మేలు గావున నేనై ప్రాణములు విడుచుటయందు నిజముగా దోషమేమియు లేదు. 'ఆత్మ నెట్లయినను రక్షించుకొనవలయును గాన రావణు ననుసరించియైన దాని నిలుపుకొని దోషము లేకుండ నుండరాదా' యన్నచో, బ్రాహ్మణుడు వేదమంత్రమును శూద్రున కియ్యఁజాలనట్లు రామునిసొమ్మయిన యీ నామనస్సును నేను రావణున కెంతమాత్రము నియ్యఁజాలను. త్వరలో రెండునెలలలోఁగా లోకనాథుఁడగు రాముఁ డిచ్చటికి రాకుండునేని, గర్భమునుండి వెలికి రానేరని శిశువును ముంగలవాఁడు వె

(స్వ+ఆగతాం) ఆచార్యపరంపరచే లభకువచ్చిన, (వాచం) అష్టాక్షరాది మంత్రరాజరూపమైన వాక్యమును, నిర్హేతుకదయచే (సముదీరయన్) చెప్పుచు, దీనిచేత, 'ఆచార్యాణామసావసావిత్యా భగవత్తః' అన్నట్లు గురుపరంపర అనుసంధింపఁదగినదగుట సూచితము. (ప్రణిపాతాభ్యర్థనయాదిభి) ఉపదేశింపఁబడిన యర్థమును అనుష్ఠించుటకై చోదనము తెలుపుచున్నాఁడు. శిష్యునకు ఉపదేశము అనర్థకమేయగును. కావుననే ఆచార్యుని 'స్థాలీ[illegible]' '[illegible]' అని చెప్పెదరు. (హృష్టః) సంతసించినవాఁడు- దీనిచేత శిష్యుని శిక్షించుటయే యాచార్యునకు స్వప్రయోజనమని చెప్పఁబడినదగుచున్నది.—తిలకో.

లికిఁదీయుటకై తునుకలుగా కత్తిరించునట్లు, అపూజ్యుఁడగు రావణుఁడు నన్ను వాఁడి శస్త్రములచే ఖండఖండములుగా ఛేదించును. ఇది నిజము. చిరకాలముగా దుఃఖితమైన నాకు నిక వధమునకు గడువుగా నున్నయీ రెండుమాసములును ముగియఁగానే కలుగునట్టి దుఃఖము రాజహత్య నపరాధము చేసినందులకు బద్ధుఁడై తెల్లవాఱినంతనే చంపఁబడుటకున్న దొంగకుం గల్గుదుఃఖమువలెనే, అయ్యో! నాకు మూఁడును గదా. అయ్యో! రామా! హా లక్ష్మణా! హా సుమిత్రా! అయ్యో! తల్లీ! ఓ రామునిఁ గన్న తల్లీ! కౌసల్యా! అల్పభాగ్యము గలనేను, మహాసముద్రమున సుడిగాలిం జిక్కి స్రుక్కునోడవలె యిదె యిప్పుడు నశించుచున్నానే! సింహములు రెండుగాని రెండు ఆఁబోతులుగాని పిడుగుపాటుచే హింసితము లగునట్లు బలవంతులగు నా రాజపుత్త్రులు రామలక్ష్మణులు, మృగరూపము దాల్చిన [illegible] రాక్షసజంతువుచే. నన్నుఁబట్టి, హింసితులై యుందురు. ఇది నిజము. అప్పుడు [illegible] రూపము దాల్చి యల్పభాగ్యనగు నా కాలము గొలిపియుండును. ఇది నిశ్చయము. కావున నేను [illegible] నా పెనిమిటిని రాముని అతని తమ్ముఁడగు లక్ష్మణుని పొమ్మంటిని. అయ్యో! రామా! సత్యవ్రతుఁడా! ఆజానుబాహూ! పూర్ణచంద్రునివంటి ముఖము గలవాఁడా! హా! ప్రాణిసమూహమునకెల్ల హితుఁడును ప్రియుఁడునైనవాఁడవే! ఇప్పుడు నేను రాక్షసులచేతిలో చావఁబోవుట నెఱుంగవుగదా! పెనిమిటికన్న మఱొక దైవము నెఱుఁగను. [illegible] రాక్షసస్త్రీ [illegible] బెదరింపులను, రాముని [illegible] విను [illegible] యుం [illegible]. రామా! [illegible] పోవు [illegible] నన్ను [illegible] నా కేలయని యీ [illegible]. ఇట్టి నా పాతివ్రత్యము, [illegible] మనుష్యుల [illegible] కృతఘ్నులకుఁ జేసిన [illegible] వలె వ్యర్థమైనదే! ఇది యమోఘమయ్యు నెల్ల వ్యర్థమగుట నా దౌర్భాగ్యము. [illegible] నిన్నుఁ [illegible] సుఖిని [illegible] నిన్నుఁ [illegible] మాల [illegible] రాత్రి [illegible] కావున, [illegible] నా పాతివ్రత్యమును [illegible] క్రమము [illegible] ప్రాణములు [illegible] [illegible] రాత్రి [illegible] గలవాని [illegible]. రామా! నేను మాత్రము నీయం దనురాగముగలదానవై [illegible]

నాశము నొందుటకే నీయందు నామనస్సును గీలుకొలిపినదాననై వ్యర్థముగా నియమము నవలంబించి యుపవాసములు సలిపి తుదకు, ఛీ! నింద్యమైన యీ పాడుప్రాణములను విడిచెదనే; కాన యల్పభాగ్యను. అట్లు దుఃఖములఁ గంది కుందుచున్న నేను ఇప్పుడు విషము దినికాని వాఁడియాయుధముచేఁగాని శీఘ్రముగా ప్రాణములను విడిచెదనన్న, ఈ రాక్షసునియింట నాకు విషముగాని యాయుధముగాని యిచ్చువాఁ డెవ్వఁడును లేఁడే' అని విలపించెను. ఇట్లా దేవి పెక్కువిధముల విలపించి సర్వవిధముల రామునే హృదయమున ధ్యానించుచు వడవడ వడఁకుచు నోరెండఁగా, పూచియున్న యా మేటిశింశుపావృక్షమును జేరెను. అంత నాసీత, శోకంబునఁ బుబురఁ బొక్కుచు, పరిపరివిధంబులఁ దలపోయుచు, తెలజడను మెడకుఁ గట్టుకొని 'దీనిచే నురివ్రేసికొని యసువులువిడిచి వేగ యమలోకమునకుఁ బోయెదను' అని తలంచెను. మృదువులయిన యవయవములుగల యీచెలువ యిట్లు మరణనిశ్చితయై యావృక్షముకొమ్మం బట్టికొని యుండెను. అప్పుడు రాముని లక్ష్మణునిం దలంచుకొనుచు, ఇట్టి పరాక్రమశాలురుండియు నాకిట్టి దుర్దశయయ్యెనాయని తూలుచు, తనపూర్వకర్మంబును దలంచుకొనుచు నిట్టి పుణ్యవంతులవంశంబునఁ బుట్టియు నాకుఁ బాపిష్ఠురాలి నీ దుర్మరణము పొందవలసివచ్చెనే యని వగచుచున్న యా శుభాంగికి సీతకు శుభసూచకములును ధైర్యకరములును లోకప్రసిద్ధములును ఇంతవఱకుఁ బలుమాఱు పరీక్షింపఁగా ఫలవంతములుగాఁ జూపట్టినవియు నగు నిమిత్తములనేకము లప్పుడు గనఁబడినవయ్యె. ఇది యిరువది యెనిమిదవసర్గము.

—·◆·—

సీతకు శుభనిమిత్తములు దోఁచుట.

*అట్లు, ఇంతిం తెనరానిదుఃఖములతోఁ గూడినదై, కంది కుందుచు, రాముని బాసిన దశయందు నుండవలసిన నియమంబు పోవ్వన నుండుటం జేసి యేకాంతమున

---

*ఇందులకు 'తథాగతాం తాం వ్యథితా మనిందితాం వ్యపేతహర్షాం పరిదీనమానసాం। శుభాం నిమిత్తాని శుభాని భేజిరే నరం శ్రియాజుష్టమివోపసేవినః' అనిమూలము. విశేషార్థము: (తథాగతాం) '[illegible] స్వయం ప్రకాశించె' అన్నట్లు సీతారామస్వరూపంబును [illegible] యున్నట్లుగా సాక్షాత్కరించిన [illegible] కిఁగూడ యిట్టి [illegible] పెట్టవలది గాని దుఃఖ [illegible] యు, (తాం) ధర్మిస్వరూపమునకు [illegible] యతిశయ మేమియు లేనిదియు - కేవలధర్మిస్వరూపముమాత్రము గలదియునట, (వ్యథితాం) [illegible] యు - ఇంతవఱకు చెప్పఁబడినదంతయు ధర్మిస్వరూపముమాత్రము, ఇఁకమీఁద నీ వ్యథనములు [illegible] గలవని తెలఁచుచున్నదియు, 'సమా ద్వాదశతత్రాహం రాఘవస్యనివేశనే। భుంజానా మానుషాన్ భోగాన్ సర్వకామసమృద్ధినీ' అని యయోధ్యయందు పన్నెండేండ్లనుభవించిన భోగసమూహములన్నియు స్వప్నములే యయ్యెను. తుదకు దుఃఖమే నిరూపకమయ్యెననట. భోగమన్నది యింతమాత్రమునకే [illegible] యు శోకపడేదే దుఃఖమయ్యె నన్నట్లు అతిదుఃఖితయై కనుపట్టుచున్నది యనుట, (అనిందితాం) రామవిరహమునందు ఎట్లుండవలయునో యట్లే యున్నదిగాన నిందిత యింతమాత్రము గానిదట, ఇట్లు [illegible]



౧౧౪. [illegible]

జెంజనిద్ర యంతకు మును పేనియు నుబ్బు లేనిదానివలెం జూపట్టుచు, ఉబ్బుగలిగి
నను బొండ ముట్టు మిక్కిలియు విన్ననైన మనస్సుతో నున్నయా కల్యాణిని, సంపద
గలవానిని కొలిచి బ్రతుకువార లాశ్రయించునట్లు, శుభసూచకము లయిన శకున
ములు పొందినవయ్యె. శుభలక్షణములుగలిగి, వంకరలగు తెప్పవెండ్రుకల వరుసలు
మురువుగులుక, కనుగ్రుడ్డు నల్లనై చుట్టునలవులు తెల్లనై, వాలికయై, కొలఁకుల ని
ల్లుపుగలిగి యొంటువు చూపునాబిడయొడమకన్ను మీనుచేఁ గొట్టువడి యిట్టట్టు
గదలు తామరపూవుంబోలె, నదరినది. సొగసై, మంచి బలుపుగలిగి గుండ్రనై,
మేలయిన కృష్ణాగురు గందపుంబూఁతలకుఁ దగి, పురుషలలాముండగు తనగారాబు
నాయునికౌఁగిలిని బాలఁ గాలము నెలకొనుచుండిన యాబిడ యొడమబుజము వడవడ
వడంకెను. ఒండొంటితో చక్కఁగా నమరి కొమరుచూపుచుండు నాచెలువతొడ
ల రెంటిలో, మేటియేనుంగు తొండమునకు సాటియై బలుపుగలిగి, పొలుపుమీఱు
నెడమతొడ, మిక్కిలియుఁ గదలుచు, రాముండు ముందటనె యున్నవాఁడని సూచిం
చెను. తెలికన్నుంగవ గలిగి, కొనలు గుండ్రములై శిఖరములవలె గొనబుచూపు
చనుంగవతోఁ గూడి, సొగసయిన యవయవములు వెలయ నిలుచుకొనియున్న యా
కలితమేన, శుభంబై బంగారురంగునఁ దులకింపుచు కొంచెదూళి బ్రుంగి కాంతి
తఱిగియున్న వలువ కొంచెము జాఱినది. సొగసుంగనుబొమలు గలయాకొమ్మ, యిం
తకుమును కొన్ని మార్లు తారకాంగా ఫలించుచుండునవిగా పరికించి నిశ్చయింపం
బడి యాయా నిమిత్తములను, మఱియు నితరములయిన శకునములను, జూచి తొడనే రా
మునిరాకను గుఱించి వార్త వచ్చునని తెలుపంబడినదై, గాలికిని నెండకును వసివాళ్లు
వాడి మిక్కిలి స్రుక్కి యడంగిపోయి యుండిన మొలక వాన కురియగానే మరలఁ
గొమరించుకొని పయికి వెడలి సొంపు పెంపుఁ జూపునట్లు, మిక్కిలియు సంతోషము
గొనినదయ్యె. ఇంతేకాక, దొండపండువంటి క్రిందిపెదవి యుండినదిగులుక, సొగ
సు కన్నుంగవ తళుకొత్తె, నునుపైనవు లయినకనుబొమలుమీఱు, ముంగురులతో

[illegible] యూరువఁడుట.(వ్యథితవామోరుః) పూర్వము [illegible] పోయినది అని [illegible]
[illegible] వ్యాధోపసర్గలచే సూచితము - [illegible] సర్వదా సుఖభోగముల [illegible]
[illegible] (పరిదీనవాససా) దీనమైన [illegible]. ఇచట 'పరి' యను నుపసర్గచే [illegible] వచ్చినను
[illegible] మాత్రము గా నిది తెలియుచున్నది. (శుభాభు) [illegible]
[illegible] కారముతోఁ గూడియుండుటచే [illegible] కారముతోఁ గూడినదగు [illegible]
[illegible] దనుట - అనఁగా [illegible] విరహావికారము [illegible]
[illegible] దనుట,(నిమిత్తాని శుభాని) నిమిత్తములు [illegible] శుభములను సూ
[illegible] లభించినదయ్యెను, (నరం శ్రియా జుష్టమివోపజీవినః) అర్థమైనవారు లక్ష్మీకటాక్షము
వారి విషయమున కించిత్కరించి తమ ప్రయోజనములఁ బడయుదురు. ఉపమితమున, సాధ్వీలక్ష్మి
యయిన సీ కించిత్కరించి నిమిత్తములైనవని యర్థము.

నలు తుంపెనలాడ, తొంగలిరెప్పలు తుఱంగలింప, మిక్కిలియుం దెలివెలుంగు లీను పలువరుసచే మురువుచూపు సీత ముద్దుమొగము రాహువునోటనుండి విడివడిన చంద్రబింబమువలెఁ బ్రకాశించెను. పూజ్యురా లయినయాపొలఁతి, దుఃఖమువీడి, జడనుమాలి, తుందుడుకు నెడలి, హర్షమున మనము వికసిల్లఁగా, ప్రకాశించుచున్న తన నెమ్మొగముచేత, శుక్లపక్షరాత్రి చంద్రునిచేతం బ్రకాశించునట్లు, వెలుంగుచుండెను.
ఇది యిరువదితొమ్మిదవసర్గము.

హనుమంతుఁడు సీత నాశ్వాసించుటకై మొదట రాముని గుణములను గీర్తించుట దగునని నిశ్చయించుకొనుట.

పరాక్రమశాలియై యా శింశుపావృక్షమున విశ్రమించి యున్నహనుమంతుఁడు, సీతవృత్తాంతమును త్రిజట చెప్పినస్వప్నవృత్తాంతమును రాక్షసస్త్రీలు సీతను బెదరించినమాటలును అంతయుఁ గలయఁపున విన్నవాఁడయ్యెను. అంత నాహనుమంతుఁడు, నందనవనమున నుండు దేవతయుంబోలె నశోకవనమున నున్న సీతాదేవిం జూచుచు, తనలో పలువిధముల నిట్లు చింతింపసాగెను. ‘వానరులు వేలకొలఁదిని పెక్కుదశసహస్రములకొలఁదిని, చేరి దిక్కులన్నిటియందును నెవ్వతిని వెదకుచున్నారో యా యమ నే నిక్కడఁ గనిపెట్టినవాఁడనైతిని. నేను మిక్కిలియు నెచ్చరికగలిగి పగవారిశక్తిని దెలిసికొనుచు వేగువాఁడనై యెవ్వరికిం దెలియకుండునట్లు లంకయంతయుఁ దిరిగి, యివియన్నియుఁ దెలిసికొంటిని. రాక్షసుల విశేషమును కనుఁగొంటిని. ఈపట్టణము విధమును దెలిసికొంటిని. మఱి రాక్షసులకు నధిపతియైన యీరావణుని ప్రభావమును నెఱింగినవాఁడ నయితిని. ఇంతింతనరాని మహిమగలిగి సమస్తప్రాణులందును దయఁ జూపుచుండునా రాముని యిల్లాలిని, పెనిమిటినిఁ జూడ నువ్విళు లూరుచున్న యీ బిడను రామవృత్తాంతముఁ జెప్పి యూఱడిలం జేయుట యుక్తము. ఈబిడ యిదివఱ కెన్నఁడును దుఃఖ మనుభవించినదిగాదు. అట్టిది యిపుడు మితిలేనిదుఃఖమునఁ దల్లడిల్లుచు దుఃఖమునకు మితిగానలేక నవయుచున్నది. పూర్ణచంద్రునివంటి ముఖముగల యీముద్దియకు, రామవార్తంజెప్పి యూఱటఁ గలిగించెదను. ఇట్లు దుఃఖమున మనస్సుకలంగి నలఁగుచుండఁగా, ఈదేవి నూఱడింపకయే రామునొద్దకుఁ బోవుదునేని అట్లు పోవడ దోషమే యగును. నే నీయమ నూఱడింపకయే పోవుదునేని, పిదప, కీర్తిమతియగు నీ రాజకుమారి సీత తన్నుఁ గాపాడు దిక్కెవరును లేనిదై ప్రాణములు విడుచును. పూర్ణచంద్రునివంటిముఖము గలనామహాబాహుఁడు రాముఁడు సీతం జూడవలయునని తహతహపడుచున్నవాఁడు గావున నతనికి నేను సీతవార్తం జెప్పి యవశ్యము గొంత యూఱట గలిగించుట న్యాయము. కాన సీతతో నెట్లయిన మాటాడకతీఱదు. రాక్షసస్త్రీలో యేమఱక గాఁపున్నారు. వీరలయెదుట సీతతో మాటాడుటయు సరిగాదు.

ఇట్లున్నచో! సీతతో నెట్లు మాటాడి యూఱటఁ గలిగింపవచ్చును. మాటాడక పోవుటయుం గూడదు. మాటాడుటకును సమయము లేదు. ఇట్లు సంకటమునఁ జిక్కికొన్నాను. ఈక డను రాత్రి తెల్లవాఱునంతలోపల నూఱడింపకుందునేని, యీబిడ ప్రాణములు విడుచును. ఇందుల కేవిధమునఁగాని సందేహము లేదు. నే నిప్పుడు సీతతో మాటాడకయె పోవుదునేని, రాముఁడు 'సీత, నాతో నేమి చెప్పుమన్నది' యని నన్నడిగినచో, అతనికి నే నేమని బదులు చెప్పుదును. నే నిక్కడనుండి త్వరితముగా రామునొద్దకుఁ బోయి 'సీతతో నేను మాటాడ లేదు. కావున ఆమెయు నేసమాచారమును నాతోఁ జెప్పి పంపలేదు.' అని యతనితోఁ జెప్పుదునేని అతఁడు క్రుద్ధుఁడై చుఱుకుఁజూపుల నన్ను దహించినను దహించును. నే నీబిడతో మాటాడకయే పోయి రామునితోడను నా ప్రభువగు సుగ్రీవునిం బ్రేరేపించి యిచటికిఁ బూన్చి తెచ్చినను, ఈసీత యంతవఱకు నిట్టి దుఃఖముతోఁ బ్రాణములు నిలుపుకొని యుండఁజాలదు. కావున సుగ్రీవుఁడు సైన్యసమేతముగా నిచ్చటికి వచ్చుటయు వ్యర్థమగును. నే నిచ్చటనే పదిలముగానుండి రాక్షసస్త్రీలు కొంత పరాకు పడిగాని యవ్వలికిఁ దొలఁగిగాని యవకాశము గలిగినంతనే, మిక్కుటమైనసంతాపమునఁ బొక్కుచున్న యీబిడను వీరలు వినకుండునట్లు మెల్లగా నూఱడించెదను. నేను మిక్కిలియు సూక్ష్మమైనదేహముఁ బూనియున్నవాఁడను; అందును విశేషించి వానరుఁడను. కాన నన్నీరాక్షసస్త్రీలు కనిపెట్టఁజాలరు. మఱియు నిందుల కనుకూలముగా మనుష్యులు మాటాడునట్లు, సంస్కృతభాష నవలంబించి, చెప్పెదను. అదియు నీరాక్షసస్త్రీలకుఁ దెలియదు. నేను బ్రాహ్మణునివలె సంస్కృతభాషను మాటాడుదునేని, సీత 'కోఁతి యెక్కడ? అందును విశేషించి సంస్కృతభాషతో మాటాడు టెక్కడ?' అని శంకించి నన్ను రావణునిగా భ్రమించి భయపడును. కావున నవశ్యము. సాధారణమయిన *మనుష్యభాష నవలంబించియే అర్థవంతముగా మాటలాడవలయునుగాని సంస్కృతభాషను మాటాడరాదు. అట్లుఁగాక మఱి యేవిధమునను, అనిందిత యగు నీసీత నాశ్వాసించుట శక్యముగాదు. ఈసీత నేను వానరుఁడనై యుండుటను, మనుష్యులవలె మాటలాడుటనుంజూచి, పూర్వ మిట్టి రాక్షసుల వేషములం జూచి భయపడి యున్నదిగావున మఱింతయును మడిగా భయమునొందును. అంత విశాలనేత్రయగు నీపతివ్రత సీత రావణుఁడు కామరూపియని యెఱింగి యుండునది గావున, నాచందమును జూడఁగానే, భయముపుట్టి గట్టిగా నఱచును. సీత గట్టిగా నఱవఁగానే, యీరాక్షసస్త్రీలందఱును, దోడనే, గుంపులుగొని, నానావిధములైన యాయుధములను గొని, భయంకరముగా మృత్యువుంబోలె నాపయికి వత్తురు. అంత వికృతములగు ముఖములు గలయీ రాక్షసస్త్రీలు నన్నుఁ జుట్టుకొని, తమచేతనైనంతవఱకు నన్నుఁ జంపుటకుఁగాని,

* ఇట మనుష్యులనఁగా కోసలదేశజనులు. వారు మాటాడుభాష [illegible] చెప్పఁబడినదని తెలియవలెను. అదియే సీతకు [illegible] భాష.

లేక పట్టుకొనుటకుంగాని, ప్రయత్నము సేయుదురు. వారు, చెట్లకొమ్మలను జిన్నకొమ్మలను పెద్దచెట్లబోదెలను దీసికొని నలుప్రక్కలను నేను బరుగెత్తుచుండఁగా నన్నుఁజూచి భయంబున జంకినవారగుదురు. వికృతములైనముఖములు గలయారాక్షస స్త్రీలు అశోకవనమున సంచరించుచున్న నా మహారూపమును జూచి భయంబున బెదరుదురు. అంత రాక్షస స్త్రీలు, రాక్షసేశ్వరుఁ డగురావణునిగృహమున అతండు కావలిగా నియోగించి యున్న రాక్షసులనుం బిలుతురు. ఆ రాక్షసులును శూలములు, చిల్లకోలలు, ఖడ్గములు మొదలగు నానావిధాయుధములం దాల్చి యురవడించుచు చూచువారికి భయంబు గలిగించుచు యుద్ధమునకుం దలపడుదురు. ఆరాక్షసులు నన్ను నలుప్రక్కలఁ జుట్టుకొని యడ్డగింపఁగా, నేను వారిబలములను బ్రహరించుచు నుండవలసి యలసిపోవుటచే వారలను మీఱి మహాసముద్రమును దాఁటి యవ్వలిగట్టుఁ జేరఁజాలను. చుఱుకుగాఁ బనిసేయునట్టిరాక్షసులు పెక్కండ్రు, ఆకాశమున నేను సముద్రమును దాఁటునపుడు, ఆకాశమున కెగిరి నన్నుఁ బట్టుకొనిననుం బట్టుకొందురు. అప్పటికి, ఈసీతకు రాముఁడు చెప్పిపుచ్చిన వృత్తాంతము తెలియకపోవును. నేను రాక్షసులకుఁ బట్టుపడియుఁబోదును. రాక్షసులకెప్పుడును ప్రాణులనుహింసించుటయందే యభిరుచిగాన వారీజనకరాజసుతను సీతను జంపిననుం జంపుదురు. అట్లగుటవలన, రాముఁడును సుగ్రీవుఁడును బూనియున్న యీకార్యమంతయుఁ జెడిపోవును. పరులకెవ్వరికిని మార్గము కానరానిదై, రాక్షసులు పెక్కండ్రు నలుగడలఁ గావుగాఁ గలిగి, చుట్టును సముద్రముచేఁ బరివేష్టింపఁబడి, యెవ్వరికిని దెలియక రహస్యముగా నున్న యీస్థలమున సీతయున్నది. నేను యుద్ధమున రాక్షసులచేఁ జచ్చినను బట్టుపడినను, మరల రామునకు సహాయుఁడై, సీతను వెదకి యామెయునికిని దెలుపుకార్యమును సాధింపఁగలవాఁడు మఱియెవ్వఁడు నాకగపడలేదు. నే నిచట యుద్ధంబునఁ జావఁగా, పిదప, నూఱుయోజనముల విస్తారముగల మహాసముద్రమును దాఁటంజాలిన వానరుఁడు, వేఱెవ్వఁడును, ఎంత యాలోచించినను, నాబుద్ధికిఁ దోఁపలేదు. నేను రాక్షసులు వేలకొలఁదిగా నుండినను జంపఁగలవాఁడనే యగుదునుగాక. అయినను అట్లు యుద్ధమున నలసిన పిమ్మట, మహాసముద్రమును దాఁటి యవ్వలిగట్టును జేరఁజాలను. యుద్ధములో జయమే కల్గునని కాని యపజయమే కల్గునని కాని నిశ్చయింప నలవిగాదు. అపజయమే కలిగినను కలుగును. ఇట్లు సందేహములోఁ గూడిన కార్యము సేయుట నాకిష్టము కాదు. ప్రాజ్ఞుఁడగువాఁ డెవ్వఁడు, ఇట్లు సందేహములోఁ గూడిన కార్యమును, ముందువెనుక విచారింపక చేయును? ఎవ్వఁడును జేయఁడు. నేను సీతతో మాటాడక యే పోదునేని, యాబిడ, రక్షించు దిక్కుగానక ప్రాణములు విడుచును. సీతతో మాటాడినను, ఇప్పుడు చెప్పినట్లు నాకు మహాకోపము సంభవించును. ఒనఁగూడుటకు నున్న కార్యములు అవివేకియైన దూతపాలం బడినయెడల, అవి యేదేశమునకు ఏకాలమునకు నెట్లు జరుపఁబడవలయునో యట్లు జరుగనందున అదేశకాలములఁ జేరి వ్యర్థ

ధులగుచు గావ సూర్యోదయమునఁ జీకటి నశించునట్లు, నశించును. పరీక్షాశూన్యుఁడు మంత్రులతోఁగూడి కార్యాకార్యములను గొని, చక్కఁగా నాలోచించి యిట్లు చేయవలసినదని యొకబుద్ధి నిశ్చయించినను అవివేకియగు దూతకు దాని నప్పగించినమొదల నది యొంతమాత్రము పనలేకపోవును. అట్టిదూతలు తమ కేమియుఁ దెలియకపోయినను దమ్ముఁ బండితులుగాఁ దలంచుకొని యహంకరించి కార్యములను జెఱుతురు. స్వామికార్య మెట్లు చెడకుండునో, నాకు వివేకహీనత యెట్లు ఆరోపితము కాకుండునో, సముద్రమును దాఁటినది యెట్లు వ్యర్థము కాకుండునో, యట్లు చేయవలయును. ఆవిధ మేది? నే నెట్లు మాటాడిన నావాక్యమును సీత వినునో! లేక భయపడకగాని యుండునో!' యని మిక్కిలియు విచారించి హనుమంతుఁడు మంచి మతిమంతుఁడుగావున నప్పటికిఁ జేయఁదగినదానినిగుఱించి యిట్లని మనస్సునఁ దీర్పుచేసికొన్నవాఁడై 'నేను ఈబిడకు బాధుఁడగువానిని, ఎవ్వరికిని నొవ్వుగలిగింపని కార్యములు సేయురాముని, మొదటఁ గీర్తించుచుండెదను. అప్పుడుసీతమనస్సు తనకు బంధుఁడయిన రామునియందే తగులుకొనియుండుటచే, అతనిని గుఱించిన నామాటలకు భయపడకుండును. ఇక్ష్వాకువంశీయులలో నెల్ల మేటియై విదితాత్ముండయి వెలయు రాముండు సీతకుఁ జెప్పుమన్న ధర్మయుతములగు శుభవచనములను మెల్లగా చెవి[illegible]ంచుచు, ఇట్లు తీపారుపలుకుల నారామునిమాటల నన్నింటిని వినిపించెదను. ఎట్లు చెప్పిన నీబిడ నామాటలపై నక్కఱయుంచి నమ్మునో యట్లే యంతయుఁ జెప్పి[illegible]చ్చెద''నని నిశ్చయించినవాఁడయ్యె. మహానుభావుఁడగు నా హనుమంతుఁడు, చెట్టుకొమ్మ నడుమనుండి, లోకనాథుం డగురామునిసతిని సీతను జూచుచు, మధురమై యర్థవిషయము లేనివాక్యముల నిట్లు పలువిధములం జెప్పినవాఁడయ్యె. ఇది ముప్పదియవసర్గము.

హనుమంతుఁడు సీతకుమాత్రము వినునట్లుగా
రామవృత్తాంతమును జెప్పుట;
సీత తలయెత్తిచూచుట.

మహాకపి హనుమంతుఁ డిట్లు పరిపరివిధములుగా చింతించి, సీతకు దాపున [illegible]లిదమాత్రకు వినఁబడునట్లు, వీనులకు విందులు గావించుమధురవాక్యమున 'రథచతురంగసంపన్నుం డగుదశరథుండనురాజొకఁ డుండెను. అతఁడు పుణ్యముతో సే[illegible]యుచుండు స్వభావముగలవాఁడు. అతనికి కాపట్య మింతమాత్రము గలుగదు. మ[illegible]యు నారాజు దానంబులచేతను పరాక్రమమువలనను మహాకీర్తి నొందియుండెను. అతఁడు గుణములందు రాజర్షులలో మిక్కిలి యధికుఁడు, తపంబున ఋషులకు సా[illegible]వచ్చువాఁడు, చక్రవర్తులవంశమునం బుట్టినవాఁడు. బలమున నతండు దేవేంద్రుని సమానుండగును. అతఁ డేప్రాణిని హింస గావింపకయే యుండును. అట్టి

త్వ మతనియం దెంతమాత్రమును గనుపట్టదు. మఱియు నతండు కరుణాళుండును దృఢపరాక్రమశాలియునై యిక్ష్వాకువంశమున కెల్ల ముఖ్యుండై యత్యంతసంపత్తి గలిగి యాశ్రితుల పెంపును సొంపును బోషించుచుండును. మఱియు నతండు సకల రాజలక్షణంబుల లక్షితుండై, మిక్కుటమగు మేనికాంతి ప్రజ్వరిల్లుచుండును. అతండు రాజులలోనెల్ల మేలుబంతియై, నాలుగు చెఱంగుల భూతలమునం దంతటను బ్రసిద్ధి గాంచి మించుచు, ప్రజలకెల్ల సౌఖ్యంబులఁ గలిగించుచు, దానును మిక్కిలియు సుఖము లనుభవించుచునుండెను. అతనికి, జ్యేష్ఠకుమారుండు రాముం డనువాండుగ లండు. అతండు చంద్రబింబమువంటి మొగముగలవాండు; సమస్తధర్మవిశేషంబులను దెలిసినవాండు; విలుకాండ్రందఱిలోను శ్రేష్ఠుండు. అతండు దశరథునకు మిక్కిలియు గారాబుపుత్త్రుండు. ఆరాముండు, తన క్షత్త్రియవర్ణమునకు విధింపంబడిన ధర్మమును రక్షించుకొనువాండు; తనధర్మమును రక్షించునట్లె జనులధర్మమును రక్షించువాండు. అట్లె సమస్తప్రాణుల ధర్మములను రక్షించువాండు; శత్త్రువులం గ్రాంచువాండు. వృద్ధుండగు నతనితండ్రి సత్యసంధుండగుటచే, ఆసితప్పలేక యడవికిం బొమ్మనంగా, వీరుం డగు రాముండు తనభార్యయుఁ దమ్ముండును వెంటరా, నడవికిం బోయెను. ఆమహారణ్యమున రాముండు వేటాడుచునె క్రమ్మఱ యవలీలగా శూరులును గామరూపులు నగురాక్షసులఁ బెక్కండ్రను జంపెను. రావణుండు జనస్థానమునందలి రాక్షసులందఱును ఖరుండును దూషణుండును, రామునిచే హతులగుట విని, యంత రోషమున రాముని మాయామృగరూపమున మోసపుచ్చి సీత నపహరించికొనిపోయినాండు. ఆరాముండు అనిందితయైన తనయిల్లాలిని ఆసీతాదేవిని వనంబున వెదకుచుఁ బోఁగా, అచ్చట సుగ్రీవుండను వానరునిఁ గాంచి యతనితో చెలిమిచేసికొనెను. అంత పరవీరపట్టణంబుల గెలుచు మహాబలుండా రాముండు వాలి యనువానరునిం జంపి యతనికుంచిన వానరరాజ్యమును సుగ్రీవున కిచ్చెను. అంత సుగ్రీవుం డాజ్ఞ సేయంగా, కామరూపులగు వానరులు వేలకొలంది సమస్తదిక్కులందును ఆసీతాదేవిని వెదకుచున్నారు. నేను ఆవిశాలాక్షికొఱకె సంపాతిమాట చొప్పున నూఱుయోజనములవెడల్పు గలసముద్రమును వేగంబున దాంటివచ్చితిని. సీత యెట్టిదేహమును ఎట్టిరంగును ఎట్టికాంతియును గలిగియుండునని రాముండు నిశ్చయించి చెప్పంగా వింటినో, అట్టివియెల్ల నీవిషయముఁ గలిగియున్నవి గావున రాముండుచెప్పిన యాసీతనే చూచితిని.' అని యింతవఱకు నిర్విఘ్నమున నవ్వానరశ్రేష్ఠుండు చెప్పి యంత నూరకుండెను. సీతయును నతండు చెప్పినదంతయువిని, 'ఇప్పు డిక్కడ నిట్టిమాటలం జెప్పువాం డెవ్వండు' అని మిక్కిలియు నాశ్చర్యము నొందినదయ్యె. అంత చివరలందు నెఱులుగలిగి నల్లనై నిగనిగలాడుకురులు గలయామెలువ భయపడునది గావున, యొకింత భయంబున, నుదివూసినట్లుగె వెండ్రుకలం గట్టంబడుటచే కురులు గ్రమ్మియున్న నెమ్మొగంబును పయికెత్తి శింశుపావృక్షమును జూచెను.

సీత ఆకపి చెప్పినమాటవిని, అన్నిదిక్కులను విదిక్కులనుజూచి, (యెవ్వరినింగానక) రామునియందు మనస్సంతయు నిలిపి ధ్యానించుచుఁ బరమసంతోషమునొందెను. *ఆచెలువ, అవృక్షమునకుఁ బ్రక్కల నడ్డముగాను, పయిగాను, క్రిందుగాను, వెదకి చూచుచు, వానరేశ్వరుఁడగు సుగ్రీవునిమంత్రియు వాయుకుమారుఁడును కొలఁది యిడరాని బుద్ధిగలవాఁడు నగుహనుమంతుఁడు ఉదయపర్వతిమందలి సూర్యుఁడుం బోలె వెలుంగుచునుండఁగాఁ గాంచినదయ్యె. ఇది ముప్పది యొకఁడవసర్గము.

సీత హనుమంతుఁడు చెప్పినరామవృత్తాంతమును విని స్వప్నాదులుగా భ్రమించి మరల నది సత్యముగానే యుండునట్లు దేవతాప్రార్థనము సేయుట.

అంత, నాసీతాదేవి, చెట్టుకొమ్మలనడుమ దాఁగియున్న యాహనుమంతుని సామాన్యముగాఁ జూచి యుంచి మనస్సుచెదర యతనిం జక్కఁగాఁ జూడఁగా, నచట తెల్లని వస్త్రముగట్టుకొని, మెఱపుల గుంపులవలె పింగళవర్ణముదుఁ జెలఁగిలించుచు, ప్రియవచనంబులు పలుకుచు, పూఁచిన యశోకపుబువ్వులవంటికాంతివలె వెలుఁగుచు, మేలింబంగారపువన్నెగలకన్నులతో, వినయముతో కొలఁకొండ నున్నయొక వానరుఁడు కనుపట్టెను. అంత సీత మిక్కిలియు నాశ్చర్యమునొంది తనలో 'హా! ఈవానరరూప మెంతి భయంకరముగా నున్నది! ఇది చేరరానిది; చూడనుగూడనిదే! ఇట్టిదేల దాపరించె' నని తలఁచి మరల దుఃఖమున నేమియుఁ దోఁచకయుండెను. సీత, భయమున మొయి మ

---

* ఇచ్చట 'వానర్యంస్య [illegible] బుద్ధిమాదర్యోఙ్గ్ [illegible] మూలము. [illegible] —(హ) అకీ [illegible], (తిర్యక్, ఊర్ధ్వం, అధస్తాత్) [illegible] (అదేకమగా) చూచుచు, 'అధస్తాత్' అనుటచే [illegible] క్రిందుమట్లుగా [illegible] 'అకీ' శబ్దము [illegible] చెప్పఁబడుచున్నది. [illegible] (తం అచిం త్యబుద్ధిం దదర్శ) [illegible] బుద్ధి [illegible] పొమలుకుఁ [illegible] అంతఃపురముతో [illegible] ఉంచుము [illegible] (సింగాధిపతేరమాత్యమ్) [illegible] అంతము స్వతంత్రుఁడు గాఁడు. [illegible] మంత్రి [illegible] (వాతాత్మజం) [illegible] ప్రాణధారకమగుటచే సర్వప్రాణులకు ప్రాణధారకమగుచున్నఁడు [illegible] వాయువు పుత్రుఁడనుట [illegible] చెనది. (సూర్యమివోదయస్థమ్) [illegible] సూర్యశబ్దముచే [illegible] గ్రహింపవలయును. సూర్యునియందు [illegible] రామ [illegible] మనుచు [illegible] వాఁడనియర్థము. తిలకొ.

యేడ్చి, దుఃఖంబునఁ బొక్కుచు, 'రామా ! రామా ! లక్ష్మణా !' అని పలుకుచు వినువారలకు జాలిపుట్టునట్లుగా పలువిధముల మిక్కిలియుఁ బలవించెను. అంత సీత, రాక్షసస్త్రీలు విని యిదియేమి యని విచారింతురనుభయమున నల్లని మెలుంగుతో మెల్లగా దుఃఖముపట్టలేక పరిపరివిధముల నేడ్చెను. ఆసీత వినీతుండై తనకు దాపుగా చెట్టుపైనున్న వానరతిలకుని హనుమంతుంజూచి, 'ఈ లంక యెక్కడ! రామవార్తఁ జెప్పువాఁ డెక్కడ! కావున నిది స్వప్నమే కాని మఱియొకటిగాదని తలంచెను. ఆసీత యిట్టట్టుఁ జూచుచు, వంకరమైన వెనుముఖంబుగలిగి, వానరేశ్వరుఁడగు సుగ్రీవుని యాజ్ఞ సేయువాఁడై, యావానరరాజునకు మంత్రియునై, బుద్ధిమంతులలోనెల్ల మేటిగా నున్న వాయుకుమారుని హనుమంతుని ననుకూలుఁడగునో యని మరలఁ జూచినదయ్యె. ఆబిడ యాహనుమంతునిఁ జూచినంతనే వికృతమైన యావానరవేషమునకు మిక్కిలిమూర్ఛితయై ప్రాణముపోయినదానింబోలె ప్రజ్ఞదప్పియుండెను. అంత నావిశాలనేత్ర చాల సేపటికి మూర్ఛదేఱి, మరల నిట్లని చింతించెను. 'నేనిప్పుడు స్వప్నంబున వికృతమైన కోఁతిని జూచితిని. శాస్త్రసమూహములందెల్ల స్వప్నమునఁ గోఁతిని జూడరాదని నిషేధమున్నది. చూచినవారికిఁ గష్టములువచ్చును. కాన రామాదుల కేమి కష్టమువచ్చెనో? రామునకును లక్ష్మణునకును నాతండ్రి జనకమహారాజునకును మంగళము గలుగుఁగాక. ఇది స్వప్నముగూడ కాదు. నిద్రపోయిననే కదా స్వప్నము. నేను శోకమునను దుఃఖమునను పీడితమైయున్నానే. నాకు నిద్రకలుగనే కలుగదుగదా. సుఖము చేతనేకదా నిద్ర గలుగుచుండును! పున్నమచందురునివంటి మొగముగల యారాముని బాసిన నాకు సుఖముగూడఁ గలుగదుగదా. నేను ఎల్లప్పుడును రామా! రామా! యని రామునే బుద్ధిని ధ్యానించుచు రామునే నోటం జెప్పుకొనుచున్నదానను. అట్లు ధ్యానించుటకును చెప్పుకొనుటకును అనుగుణముగా రామునికథను వినుచున్నాను. ఆరామునికథనే యీ చెప్పినవిధముగాఁ దెలియుచున్నాను కాని మఱేమియుకాదు. ఏలనఁగా నేను రామునిఁ బాసినది మొదలుగా నతనింగూర్చిన విరహంబున మన్మథునిచే మిక్కిలియుఁ బీడితనై నామనస్సంతయు నతనియందే నెలకొల్పి యతనినె యెల్లప్పుడును చింతించుచున్నాను గావున నేను మనసున చింతించునట్లె నాకన్నులకగపడుచున్నది. నాచెవులకు నట్లే వినఁబడుచున్నది. ఇంతేకాని మఱి నిజముకాదు. ఇదిగో రామనామము చెప్పువాని నొకనిని జూచుచున్నానే! ఇది రామునిగూర్చి నాహృదయంబున మిక్కిలి చెలరేఁగుచున్న మనోరథమే నాకు నిట్లు కనఁబడులాగున పరిణమించినది కావచ్చునని చింతించుచున్నాను. అయినను బుద్ధిచే విచారింపగామాత్రము ఇది మనోరథము కాదని తోఁచుచున్నది. ఏలయనఁగా ఆమనోరథమునకు రూపము లేదు. కాన యది యిట్లు పరిణమించి యగపడుటకు వీలు లేదు. ఊరక మనస్సునకుమాత్రము వినవచ్చులాగునఁ దోఁచవలయును. అయినను ఈ వానరునిరూపము నాకు మిక్కిలి స్పష్టముగా నగపడుచున్నది. మఱియు నితఁడు నాకు


చెప్పఁగా నితనిగొంతును వినవచ్చుచున్నది. కాన యీవానరుఁడు, ఎవ్వఁడో నిజముగా నిచటికివచ్చి నాకుఁ దెలియవలయునని కనఁబడి యిట్లు చెప్పినవాఁడే కాని మఱొకటిగాదు. దేవేంద్రునకును బృహస్పతికిని బ్రహ్మదేవునకును అగ్నిహోత్రునకును నమస్కరించెదను. నాముంగల నీవానరుఁడు చెప్పినమాటలన్నియు చెప్పినట్లె సత్యములగుఁగాక. మఱియొకవిధముగా స్వప్నము మొదలైనవి గాకుండుఁగాక' యనెను. ఇది ముప్పదిరెండవసర్గము.

హనుమంతుఁడు సీతను నీ వెవ్వరని యడుగుట;
సీత తనవృత్తాంత మాద్యంతమును నతనికిఁ జెప్పుట.

పగడమువలె నెఱ్ఱని మొగంబు గల యామహాపరాక్రమశాలి వాయుకుమారుఁడు హనుమంతుఁడు, అవృక్షమునుండి దిగి సీతదుఃస్థితిం జూచినవాఁడుగాన దీనుఁడై వినయవినమితాంగుఁడై నమస్కరించి కొంత సమీపించిపోయి శిరమునఁ జేమోడ్చి కీలించి యాచెలువం జూచి తీయనిపలుకులతో 'తామరరేకులవంటి కన్నులుగల యో చిన్నారీ! మాసి నలంగిన పట్టువలువ గట్టుకొని యీచెట్టుకొమ్మం బట్టుకొని నిలిచి యున్నావు. అనిందితా! నీ వెవ్వతెవు? అల తెల్లదామర రేకులంబడి నీరు దొరఁగునట్లు, ఆనంద బాష్పములకుం దగిన నీకన్నులనుండి దుఃఖమునం జేసి కన్నీరు గాఱుచున్నదే! ఇది యెందులకు? ఎవనికులమ్మునకు? ఏమి మనస్సునఁదలఁచి? కల్యాణీ! నీవు సురకన్యవా? అసురాంగనవా? నాగకామినివా? గంధర్వకాంతవా? రాక్షస స్త్రీవా? యక్షకామినివా? కిన్నరనారివా? పదియుం దివ్యులలోఁ జేరినదానవు? వరాననా! నీవు రుద్రగణములలోఁ జేరినదానవా? వాయువులలోఁ జేరినదానవా? వసువులలోనిదానవా? ఎవ్వతెవు? వరారోహా! నీవు దేవతవని నాకుఁ దోఁచుచున్నది. నీవు చంద్రునిబాసి దేవలోకమునువిడిచి పుడమికి వచ్చియున్న జ్యోతిర్గణియు వరకల్యాణగుణసంపన్నయునగు రోహిణివా యేమి? కల్యాణీ! నీవెవ్వతెవు? ఏకొదువలేని నీకన్నుంగవ యందమే యందము! నీవెవ్వతెవు? అసితేక్షణా! కల్యాణీ! నీవు కోపమునఁగాని తెలియకగాని పెనిమిటియగు వసిష్ఠునికిఁ గోపముఁబుట్టించి స్వర్గమునుండి వెడలివచ్చిన యరుంధతివి కావా? సన్నని నడుముగలదానా! ఈలోకమునువిడిచి పరలోకమునకుఁ బోయినపుత్రునినో, తండ్రినో, యన్నదమ్మునినో, పెనిమిటినో గుఱించి దుఃఖించుచున్నావని తోఁచుచున్నది. అట్లు గతించిననీపుత్రుఁ డెవ్వఁడు? పుత్రుఁడుగాక తండ్రియైన యతఁ డెవ్వఁడు? సహోదరుఁడైన యెవఁడు? లేక నీపెనిమిటియైన యెవఁడు? ఏడ్పుటవలనను, నిట్టూర్పు విడుచుటవలనను, నేలను ముట్టుటవలనను, రాజలక్షణములు నిశ్చితముగా నేర్పడుటవలనను, నీవు దేవతాస్త్రీవి కావని తలంచెదను. కాని రాజస్త్రీగా నుండఁబోలుదువు. నీయందలి [illegible]లక్షణములెల్లను, మంగళకరములయిన సాముద్రికలక్షణములం

బట్టిచూడఁగా, నీవు రాజపట్టపురాణివి రాచకొమార్తెవు అని నాకుఁ దోఁచుచు న్నది. నీవు రావణుఁడు జనస్థానమునుండి బలవంతముగా నపహరించితెచ్చిన సీతా దేవి వగుదువేని ఆవిషయము నేనడిగెదను. నీకు శుభం బగుఁగాక. దానిని నాకుఁ జె ప్పుము. నీదైన్యమును మనుష్యస్త్రీలకుఁ గలుగరాని నీరూపమును నీతాపసవేషము ను ఎట్టివైనా యట్లు నీవు రామునిభార్యవే. ఇందులకు సందేహము లేదు' అనెను. ఆసీత హనుమంతుఁడు చెప్పినదివిని రామునిముచ్చట విన్నందులకు సంతోషించినదై చెట్టుక్రింద నుండుహనుమంతునింజూచి 'నేను భూతలమందలి రాజసింహులకెల్లను ముఖ్యుఁడై విదితాత్ముండగు దశరథమహారాజునకుఁ గోడలు. ఆమహారాజు పగవారి సేనలను పటాపంచలు సేయువాఁడే. (ఇట్టిపగవాఁ డుండునపు డాతఁడు లేకపోయెఁగదే.) మహాత్ముఁడును విదేహాధిపతియునగు జనకమహారాజుకొమార్తెను. నాపేరు సీత యని చెప్పుదురు. నేను బుద్ధిసంపన్నుఁడగు రామునిభార్యను. నేను పెండ్లియైనపిమ్మట నా దశరథునిగృహమునఁ బండ్రెండుసంవత్సరములు ఎడతెగని మనుష్యభోగముల ననుభవిం చుచు హారచందనాదినవస్త్రకామితపదార్థములును సమృద్ధముగాఁ గలిగి వెలయు చుంటిని. అంత పదుమూఁడవసంవత్సరమున దశరథమహారాజు, ఉపాధ్యాయుఁడగు వసిష్ఠుంగూడి, ఇక్ష్వాకుకులనందనుండగు రామచంద్రునకుఁ బట్టాభిషేకము సేయఁ బ్రయత్నించెను. అట్లు, అతఁడు రాముని పట్టాభిషేకమునకై సంభారములు సమకట్టు చుండఁగా నతనిభార్య కైకేయనునామె తనపెనిమిటింజూచి 'రామునకుఁ బట్టాభి షేకము సేయఁబడునేని, ఇఁక నేఁటికి నేను నీళ్లుత్రాగను అన్నముదినను. ఈపట్టాభిషేకమే నా ప్రాణములకు ముగింపుచుమీ. రాజోత్తమా! నీవు మున్ను నాకు వరము లిచ్చితినని చెప్పితివే. ఆ చెప్పినవాక్యమును వ్యర్థముగునట్లు చేయుట తగదేని రాముఁ డిపుడు అడవికిఁ బోవుఁగాక' అనెను. ఆరాజు కైకకుఁ దాను వర మిచ్చియుండుటను దలంచి, ఆవరమునకుఁగా నాయమ రాము నడవికిఁ బంపుమన్న యప్రియంబగు క్రూరంపుమాటనువిని సత్యవాదియగుటం జేసి తప్పంజాలక నెమ్మయిం దోఁపకుండెను. అంత వృద్ధుండగురాజు సత్యమును ధర్మమును నియతి దప్పక నడపు నట్టివాఁడుగావున, కీర్తిమంతుఁ డయినపెద్దకుమారుని రాముని, యౌవనము నేయు చు దానతని కిచ్చునట్లు ప్రతిజ్ఞ సేసినరాజ్యమును మరలఁ దనకిమ్మని యాచించెను. ఆ శ్రీమంతుఁడు రాముఁడు పట్టాభిషేకమునకంటెను దనకు మిక్కిలియుఁ బ్రియ మయిన పితృవాక్యంబును, మనఃపూర్వకముగా 'వల్లె' యని యంగీకరించినవాఁ డయ్యెను. సత్యపరాక్రముఁడగురాముఁడు ఒకరి కిచ్చునేకాని ప్రాణసంకటము గలి గినను ఒకరివలనఁ బుచ్చుకొనఁడు; ఒకరి కప్రియమయినమాటను గొంచెమేని చెప్పఁడు. ఆ మహాయశుఁడు తాను గట్టుకొనియుండిన విలువగు వస్త్రములను విడిచి, నారచీరలం గట్టుకొని మనంబునఁగూడ రాజ్యకాంక్ష లేక వనంబునకుఁ బో వువాఁడై నన్ను తనతల్లి కౌసల్యయొద్ద నుండునట్లు నియోగించెను. అట్లు నియమిం

పంగా నేను వనంబున రామునితోఁ జరించుదాననై యతనికి ముందుగా వేగ పయ
నమయితిని. ఏలనఁగా స్వర్గవాసము గలిగినను రాముఁడు లేనియెడల నదికూడ నాకు
రుచింపదు సుమీ! *సుమిత్ర కడుపు చల్లగాఁ బుట్టి మిత్రులకెల్ల నానందముఁ గూర్చు
రామకైంకర్య మనుమహాభాగ్యమునకు నోఁచినలక్ష్మణుఁడు అన్నకుముందే, యత
నిని వెంబడించుటకై నారచీరలం గట్టుకొని సొంపు గులుకుచుండెను. అట్లు మేము
ముగ్గురము రాజాజ్ఞ నౌదలఁ దాల్చి దృఢంబగు నియమమునఁ గడలి, యింతవఱ కె
న్నఁడును జూడనిదియుఁ జొరరానిదియునై యున్నట్టి ఘోరమగు నడవిని బ్రవేశించితిమి.
అపారతేజుఁడైనయారాముఁడు దండకారణ్యమున నుండఁగా నతనిభార్య నగునన్ను
దురాత్ముఁడగు రాక్షసుఁడు రావణుఁ డపహరించి యిటఁ దెచ్చినాఁడు. నన్నుఁ బ్రాణ
ములతో నుండ నిచ్చుటకు రెండుమాసములే గడువుగా నిచ్చినాఁడు. కావున ఆరెం
డుమాసములకుపైని, నేను ప్రాణములు విడువఁగలను.' అనెను. ఇది ముప్పది
మూఁడవసర్గము.



హనుమంతుఁడు రామలక్ష్మణుల కుశలమును జెప్పి సీతకు సంతో
షముగూర్చి వందనము సేయ నామెయు పలుకించిరాఁగా
సీత యతనిని రావణుఁడని భ్రమించి రామునాతనేని
రామునిగుణములను జెప్పుమనుట.

హనుమంతుఁడు రామగుణములను జెప్పుట.

వానరయూథనాథుఁడగుహనుమంతుఁడు దుఃఖమునైదుఃఖమునొందుచు కృప
ఁడి యున్నదగు సీతాదేవిమాటలను విని యోదార్చు బుద్ధితో [illegible] 'దేవీ! నేను
రామునిపంపున దూతనై నీయొద్దకు వచ్చితిని. సీతా! రాముఁడు కుశలముగా ను
న్నాఁడు. నీకుకుశలమును గోరిన జెప్పుచున్నాఁడు. దేవీ! బ్రహ్మాస్త్రమును నేనము


* ఇందులకు 'ప్రాగేవతు మహాభాగ [illegible]

లను నెఱింగి, వేదవిదులలోనెల్ల కన్నాకయి, దశరథునకు గన్నకుమారుఁ డగు రాముఁ
డు, నీతోఁ దనక్షేమమును జెప్పుమన్నాఁడు. నీ పెనిమిటి యగు రామునకుఁ బ్రియుఁ
డై యతని ననువర్తించుచుండు మహాతేజుఁడు లక్ష్మణుఁడును శోకంబున నెంతయుఁ
బొక్కుచు నీకు శిరంబు వంచి నమస్కారము గావించెనను' అనెను. ఆ దేవి, పురుష
సింహులగు నా రామలక్ష్మణుల కుశలమును విని, ప్రేమంబున నవయవములనెల్లఁ
బులకలు పొడమంగా నంత హనుమంతునిం జూచి, "మనుష్యుఁడు బ్రతికియుండునేని,
'నూఱేండ్లకయినను తప్పక యానందము నొందును' అని లోకంబునఁ బ్రసిద్ధిగాంచి
న యీజనవార్త నాపట్ల సత్యార్థముగాఁ దోఁచుచున్నదిగదే!" అనెను. రామునొద్ద
నుండి వచ్చిన యాహనుమంతునివిషయమై యాసీతకు నద్భుతమైన ప్రీతి గలిగినది.
అట్లు వారిరువురు నొండొరులయెడ సందేహము విడిచి మాటలాడఁదొడంగిరి. వానర
యూథనాథుం డగు హనుమంతుఁడు నట్లు దుఃఖంబున దీనయై యాసీత చెప్పిన య
ప్పలుకు విని మెల్లగా నాబిడ సమీపమునకుఁ బోవ నారంభించెను. ఆ హనుమం
తుండు సీత నెంతెంత దగ్గఱపోయెనో అంతంత నాబిడ రావణుఁడే యావేషముఁ
వచ్చెనో యేమో యని యతనిపై సందేహము నొందుచుండెను. ఆయమ 'అయ్యో!
వీనిముందఱ నేమేమో చెప్పితినే. ఇట్లు చెప్పవచ్చునా! ఇది యనుచితమైనదే! ఇసీ!
ముందు వెనుకఁ జూడక నిట్లు చెప్పితినిగా! ఆ రావణుఁడే యిట్లు రూపాంతరమునొంది
వచ్చియున్నాఁడు!' అనెను. శోకంబునఁ గృశించియున్న యాబిడ, యేకొందును లేని యన
యవములపొందు గల యాసుందరి * ఆ యశోకవృక్షపుఁ గొమ్మను విడిచి యట నేల
పైఁ గూర్చుండెను. మహాబాహుం డగు హనుమంతుఁడును దుఃఖంబునం దీనితయై
భయమున నేమియుఁ దెలియక తత్తఱపడుచున్న యాజనకరాజకుమారిని సీతం
జూచి వందనము గావించెను. ఆబిడ భయంబున మిక్కిలియు బెదరుగదరి, యతని
మరలఁ జూడక యేయుండెను. చంద్రునివంటి మొగముగల యాసీత, యిట్లు తనకు
వందనము సేయుచున్న యాహనుమంతుం జూచి, మిక్కిలియు నిట్టూర్పుపుచ్చి మను
రంబగుస్వరంబున నవ్వానరునితో 'రావణుఁడు స్వభావముచేతనే మాయగలవాఁడు.
మునుపట్లు వచ్చి నన్నింతలు సేసినాఁడు ఇప్పుడా రావణుఁడవే నీవై మాయను గై
కొని మరల నాకు సంతాపము గలిగించెదవా! ఇట్లు నాకు సంతాపము గలిగించుట
నీ కెంతమాత్రము మంచిది కాదు. తననిజరూపమును విడిచి, సన్న్యాసిరూప
మును దాల్చి జనస్థానమున నాకగపడిన యారావణుఁడవే నీవు. రాక్షసా! నీవు తలంచి
నరూపమును దాల్చువాఁడవు. నేనుపవాసములచే కృశించియున్నదానను. ఇంతకే
మిక్కిలి విన్ననై యున్నదానను. ఇట్టినన్ను మరల మీఁదుమిక్కిలి యుడికించుచున్నా

* పూర్వము శింశుపాశాఖను పట్టుకొనెనని చెప్పఁబడెను. ఇట నశోకశాఖ యనఁబడెను. శిం
శుపాశాఖ అశోకశాఖతో పెనఁగొనియుండుటచే ఒకచోట శింశుపాశాఖయనియు ఒకచోట అశో
కశాఖయనియుఁ జెప్పఁబడినదిగా గ్రహించునది.

వే. ఇది నీకు మంచిదికాదు. లేక నే నిప్పుడు శంకించినది సరియే కాదు. ఏలయనఁగా నిన్నుఁజూడఁగా నామనస్సునకు సంతోషము గలుగుచున్నది. నీవు రాముని దూతవుగానే వచ్చియుండుట నిజమేని, నీకు శుభంబగుఁగాత. వానరశ్రేష్ఠా! నాకు రామకథలు ప్రియములుసుమీ. కాన నిన్నడిగెద. వానరోత్తమా! నాప్రియుండగు రాముని గుణములను నాకుఁ జెప్పుము. సౌమ్యా! నదీవెల్లువ యేటిగట్టును హరించుకొనిపోవునట్లు, నీవు నామనస్సును ఆకర్షించుచున్నావు. రామునినుండి చిరకాలముగా నపహృతనై యిట్లులున్న నేను, ఇప్పుడు స్వప్నమందు రాముఁ డంపిన వానరు నొకనిని జూచుచున్నానుగా! ఔరా! స్వప్న మెంత సుఖముగా నున్నది! ఇట్లు స్వప్నమునం దయినను పరాక్రమశాలియగు రామునిని లక్ష్మణునిని జూడఁగందునేని, నేను నవసి పోకుందునే. స్వప్నమునకుఁగూడ రాముఁడింబలె నాయందు మచ్చరమున్నదే! ఏమిసేయుదును. నాకిది స్వప్నముగాఁ దోఁపదు. ఏలయనఁగా స్వప్నమునఁ గోఁతిం జూచినయెడల మే లెంతమాత్రము గలుగనేరదు. మఱియు నాకిప్పుడు మంచి (సంతోషము) గలిగియున్నది. నిరంతరమును రామక్షేమవార్త వినవలయునని తహతహపడుచు చింతించుచునే యున్నానే! ఆచింతయే యీరూపునఁ బరిణమించి నాకు భ్రాంతి గొలుపుచున్నదో! లేక ఉపవాసములచే నాధాతువులెల్ల కలంగుటచే వాతవికారమున నిట్లు దోఁచుచున్నదా! కాదేని, యున్మాదముచేఁ బుట్టిన భ్రమమా యిది! లేక యెండమావులవలె నొకటియుండఁగా మఱొకటిగా నగపడుచున్నదా యేమి! లేక యిది యున్మాదముగాదు; ఉన్మాదమువలెనే చిత్తభ్రాంతికూడ నుండునుగాన యున్మాదము కానప్పుడు చిత్తభ్రాంతియు నిది గానేరదు. మఱి తక్కిన రెండును గానేరవు. ఏలయనఁగా, నేను, నన్నును, ఈవానరునిని చక్కఁగా నెఱుఁగుచున్నాను!' అనెను. ఇట్లు సీత యనేకవిధముల 'మోహాదులా! కానఁబడా! కాదా!' అని యూహాపోహముల బలాబలములు చక్కఁగా పర్యాలోచించి రాక్షసులు కామరూపులగుటం దలంచుకొని యీ హనుమంతుని రాక్షసేశ్వరుఁడగు రావణుఁడేగా నిశ్చయించెను. అట్లు నిశ్చయించినను ఆ రాజసుత సీత యట్లు తలంచి, మాటుమణఁగి, ఏమియుఁ బలుకకుండెను. వాయుకుమారుండగు హనుమంతుఁడు సీత తలంపు తెలిసికొని తదభిప్రాయము ననుసరించి చెవులకు విందులు సేయుమాటలం నామెకు మిక్కిలియు నుల్లాసము గలిగించుచు, 'రాముఁడు సూర్యునివలె మిక్కిలియుఁ దేజంబున వెలుఁగుచున్నాఁడు. చంద్రునింబోలె లోకమునకంతయు మనమున కింపయినవాఁడు, సమస్తలోకములకును కుబేరునింబోలె రాజాధిరాజు, మహావిష్ణునింబోలె పరాక్రమవంతుఁడు, అత్యంతకీర్తిమంతుఁడు, బృహస్పతివలె సత్యవాది. మధురముగా మాటాడువాఁడు, మూర్తీభవించిన మన్మథునివలె సౌందర్యశాలి, మనోజ్ఞుఁడు, కాంతిమంతుఁడు. మఱియు నతఁడు యుక్తవిషయములందుమాత్రమే కోపముఁ జూపును. అతనికోపము వ్యర్థము

గాదు; కోపించినవానిఁ గొట్టియే తీఱును. లోకంబునం దెల్లవారికి నతఁడు తలమిన్న:
మఱి మహారథుఁడు. లోకమంతయు నేమహాత్ముని బాహువులనీడ నాశ్రయించియు
న్నదో, యట్టిరాముని, మృగరూపమున నాశ్రమపదమునుండి నవ్వలికిఁ బోవఁజేసి,
అతండు లేనప్పుడు నిన్నపహరించికొని తెచ్చినట్టి రావణునకుఁ గలుగ నున్నఫలం
బును జూడఁగలవు. ఇంక స్వల్పకాలములోనే కోపంబున, మండుచున్న నిప్పులంబోని
బాణంబులను వైచి యాపరాక్రమశాలి యుద్ధంబున రావణుం జంపునో యారాముఁ
డు పంపఁగా దూతనై నీకడకు వచ్చితిని. రాముఁడు నిన్నుం బాసి దుఃఖంబునఁ బొక్కు
చు నీక్షేమము నడుగుమనెను. మహాతేజుండును, మహాబాహుండునై సుమిత్రా
నందనుఁడు శోకించుచుండు లక్ష్మణుఁడును, నీకు నమస్కరించి నీక్షేమము నడుగుచున్నాఁ
డు. దేవీ! రామునికి చెలికాఁడును వానరపుంగవులకెల్ల రాజునునగు సుగ్రీవుండును వా
నరుఁడును నీక్షేమము నడుగుమనెను. రాముఁడును లక్ష్మణుఁడును సుగ్రీవుఁడును ప్రతి
దినము నిన్నే తలఁచుకొనుచున్నారు. సీతా! నీవిట్లు రాక్షసుల చేతులలోఁ జిక్కియు
భాగ్యవశమునఁ బ్రాణముతో నున్నావుకాని వేఱుకాదు. నీవు రాముని మహాబలుం
డగు లక్ష్మణునిని, పెక్కుకోట్ల వానరులు బలసియుండు మహాతేజుని సుగ్రీవునిని శీఘ్ర
ముగానే చూడఁగలవు. నేను సుగ్రీవునకు మంత్రిని. హనుమంతుఁడను వానరుఁడను.
మహాసముద్రమును లంఘించి లంకాపురిని జొచ్చివచ్చితిని. నేను బరాక్రమంబు
నాశ్రయించి దురాత్ముఁడగు రావణుని తలపై కాలిడి, నిన్నుఁ జూచుటకై యిచ్చటికి
వచ్చినాఁడను. దేవీ! నీవు నన్నెట్టివానిగా భ్రమించెదవో యట్టివాఁడనుగాను.
ఈ శంక విడువుము. నేను చెప్పినమాటయందు శ్రద్ధయుంపుమా' అనెను. ఇది ముప్ప
దినాలుగవసర్గము.



సీత తనకు నమ్మకము గలుగుటకై రాముని యవయవలక్షణము
లు మొదలగు విశేషములు హనుమంతు నడుగుట;
హనుమంతుఁడు వానినెల్ల వివరించి సీతకు
నమ్మికఁ బుట్టించుట.

సీత యట్లు వానరోత్తముఁడగు హనుమంతుఁడు చెప్పిన రామునివృత్తాంతము
విన్నంతనే, తీయనిపలుకుల నాతనితో 'ఎక్కడ నీకు రామునితో సమాగమము
గలిగెను? లక్ష్మణు నెట్లెఱుంగుదువు? వానరులకును నరులకును సమాగమమెట్లు
గలిగెను? వానరోత్తమా! రాముని లక్షణము లెట్టివో, లక్ష్మణుని లక్షణము లెట్టివో, వాని
మరల విస్తరించి నాకుఁ జెప్పుము. వానిని వినుటచే నాకు దుఃఖము పోవును. ఆ
రాముని యవయవంబు లెట్టివి? యెట్లుండును? రూపమెట్టిది? లక్ష్మణుని తొడలెట్లుండు
నును? చేతులెట్లుండును? నాకుఁ జెప్పుము' అనియడిగెను. సీత యిట్లడుగఁగా, వా
యుకుమారుం డగు హనుమంతుఁ డంత రామునిరూపరేఖాదులను, ఉన్నది యున్న

ట్లుగానే చెప్ప నారంభించి 'కమలదళాక్షీ! సీతా! నీవు నన్ను రామదూతగా నెఱింగియు, నాయదృష్టవశమునం జేసి, నీపతియగు రామునియొక్కయు లక్ష్మణునియొక్కయు నవయవసన్నివేశము నడిగితివి. ఆహా! నాకు రామలక్ష్మణులం గీర్తింపుచు పుణ్యము లభించినది. విశాలాక్షీ! నీవు రామునియందు దేహచిహ్నములను జూచితివో లక్ష్మణునియందు వేనిని గనుంగొంటివో వానిని జెప్పెద వినుము. * జనకరాజకుమారీ! రాముఁడు సర్వాంగసుందరుఁడు, తామరరేకులంబోని కన్నుంగవ గలవాఁడు, సమస్తజంతువులమనంబులును హరించునట్టివాఁడు, సౌందర్యమును దాక్షిణ్యాదిగుణములును నిండారినవాఁడునై పుట్టినవాఁడు అతఁడు. తేజంబున సూర్యునకుసాటి. ఓర్పున భూమికి సమానుఁడు. బుద్ధిచే బృహస్పతికి సరియగువాఁడు. కీర్తియందు దేవేంద్రునకుఁ బురుడు. మఱియు నతఁడు ప్రాణిలోకమునంతయు రక్షించువాఁడు. విశేషించి తనబంధుజనుల రక్షించువాఁడు, తనకుఁ బ్రియుజాతికిం దగువృత్తియు స్వక్షాత్రధర్మములను రక్షించువాఁడు, శత్రువులం దండించువాఁడు. భామినీ! రాముఁడు లోకంబునంగల నాలుగువర్ణములను రక్షించుచుండును. మఱియు లోకమునం దమర్యా

---

* ఇందుకు 'రామః కమలపత్రాక్షః సర్వసత్త్వమనోహరః । రూపదాక్షిణ్యసంపన్నః ప్రసూతో జనకాత్మజే' అనుమూలము. విశేషార్థము:—(రామః) సర్వాంగసుందరుఁడు, (కమలపత్రాక్షః) [illegible]

[illegible]

గిన దనుచున్నాఁడు. (రూపదాక్షిణ్యసంపన్నః ప్రసూతః); అయితే యిటువంటిపుత్రునిఁ డెవ్వాఁ డాయున్నదో (జనకాత్మజే) 'తుల్యశీలవయోవృత్తామ్' ఇత్యాదులచే సీతాకృతివలె యిటువంటిదానవుగా ప్రసిద్ధి గలిగియున్నావుగాని పుత్రునిలం దట్టివాఁ డెవ్వఁడును లేఁడనిభావము.

మర్యాదలను తానై యనుష్ఠించుటయేకాక ప్రజలచే ననుష్ఠింపఁజేయుచునుండు
ను. అతఁడు మిక్కిలియు కాంతిదళుకొత్తుచుండువాఁడు, ఎంతయు సత్పురుషులచే
తం బూజితుఁడు. *బ్రహ్మచర్యవ్రతమునఁ దప్పక నెలకొనియుండువాఁడు. సాధుజను
లకు వలయునుపకారములు నెఱింగి సేయువాఁడు. ఆయాకర్మము లిందులకు హేతువు
వానికి ఫలమిది యని కర్మములగతి నెఱింగినవాఁడు. అతఁడు మఱియు ఆన్వీక్షికి, త్ర
యి, వార్త, దండనీతి యనెడు రాజవిద్యలు నాలుగింటియందును చక్కఁగా శిక్షితుఁడు.
బ్రాహ్మణులను సతతము సేవించుచునుండును. అతఁ డన్నివిద్యల నవధరించినవాఁడు,
సదాచారసంపన్నుఁడు, పెద్దలయెడ వినయయుక్తుఁడే కాని పగవారినో క్రాంచున
ట్టినవాఁడు. అతఁడు యజుర్వేదమును చక్కఁగాఁ జదివినవాఁడై, వేదవిదులచేతఁ జ
క్కఁగాఁ బూజితుఁడై యొప్పును. ధనుర్వేదమును, తక్కిన వేదములను, వేదాంగ
ములను, నతఁడు పండితుండు. దేవీ! విశ్వసను, రాముఁడు పెనుమూఁపులును నిడుదలైన
బాహువులును గలవాఁడు. అతని కంఠము శంఖమునలె నుండును. అతని నెమ్మోగము
చక్కనైన మొలుకుచుండును. అతనికి సంధియెమ్ములు కండలలోపల మఱఁగి యుండు
గొలుపుచుండును. కన్నులకొనలు మిక్కిలియు నెఱ్ఱనై యుండును. అతనిని జనులందఱు
అను విని యున్నవారు. అతని మొలుఁగు దుందుభివలె నుండును. నిగ్గుమేనిరంగు
సతతము నిండారియుండు. అతని వ్రాక్రమమును గొప్పది. అతనిమేనును మిక్కిలి
పొట్టియును మిక్కిలి పొడవునుగాక సమమైన కొలఁదిగలిగియుండును. అతని యవ
యవములన్నియు నొండొంటికి హెచ్చుతక్కువలు లేక సమమునైన వడువుగానిమిచే
చక్కఁగా విభక్తియుండును. అతనిమేని చామనచాయగా నుండును. †అతని ఱొమ్ము
మణికట్టు పిక్కలు యనుమూఁడును స్థిరములుగానుండును. అతని కనుబొమలును వృష
ణములును బాహువులును మూఁడును దీర్ఘములుగా నుండును. అతనికురులును

---

* బ్రహ్మచర్యమనఁగా '[illegible] స్త్రీణాం [illegible] యుక్తము [illegible] బ్రహ్మచర్య [illegible] విద్యయేత్' [illegible] బ్రహ్మచారి [illegible]వాఁడు, స్త్రీలకు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యుండును.
ఇది [illegible] యుండును.

† ఇందుకు మూలము '[illegible] స్థిర [illegible] [illegible] [illegible] [illegible] స్త్రిషు [illegible]' వివేకార్థము:— [illegible] [illegible], [illegible] [illegible], ([illegible]) మూఁ
టియందు స్థిరుఁడైనవాఁడు. అనఁగా '[illegible] [illegible] నృపతేః [illegible]' '[illegible] [illegible]
నీకట్టును పిడికిలియును రాజునకు స్థిరములుగానుండును. అట్లు ఈమూఁడును స్థిరములుగాఁ గలవాఁ
డనుట, (త్రిప్రలంబశ్చ) మూఁడును వ్రేలుచుండువాఁడు. అనఁగా 'శ్మశ్రు భూ [illegible] [illegible] [illegible]
[illegible] ధనీనరః' 'త్రయశ్చ యస్య [illegible] ప్రలమ్బా [illegible] [illegible]' 'ప్రలమ్బాయస్య [illegible] [illegible]
[illegible] [illegible]' 'కనుబొమలును వృషణములును బాహువులును దీర్ఘములుగా వ్రేఁగియుండువాఁడు
ధనికుఁ డను'నన్నట్లు ఈమూఁడును వ్రేఁగియున్నవాఁడనుట. (త్రిసమః) మూఁటియందు ఎచ్చుతక్కు-

ప్రమాణములును మోఁకాళ్లును మూఁడును సమానములుగా నుండును. అతనిబొజ్జయు (శ్రీఁగడుపును) బొడ్డును ఱొమ్మును మూఁడును పొడవులుగా నుండును. అతని కనుఁగొనలు, గోళ్లు, హస్తపాదతలము లనుమూఁడును నెఱ్ఱగానుండును. అతని పాదరేఖలును కురులును లింగమును నునుపుగలిగియుండును. అతనియెలుంగును నడకయు (సత్వమును) నాభియు ననుమూఁడును గంభీరముగా నుండును. *అతఁడు కంఠమునందు మూఁడురేఖలుగలవాఁడు. మఱియు నతనికి స్తనములును స్తనాగ్రములును పాదరేఖలును లోఁతులైయుండును. అతనికంఠమును లింగమును పిఱుఁదులును పిక్కలును హ్రస్వములుగా నుండును. అతనితల మూఁడుసుళ్లు గలిగి సమ

నలు లేనివాఁడు. అనఁగా 'కేశాగ్రం వృషణం జాను సమాయస్య సభూపతిః' 'తలవెంట్రుకలకొనలును వృషణములును మోఁకాళ్లును, సమములుగా నుండువాఁడు రాజగును' అన్నట్లు ఆమూఁడును సమములు గాఁగలవాఁడనుట. (త్రిషు దీర్ఘః) మూఁటియందు పొడవైనవాఁడు. 'బాహ్వో [illegible] ర్దీర్ఘ [illegible] బోధ [illegible]' 'బాహు [illegible] పొడవైనవాఁడు [illegible]' అన్నట్లు ఈమూఁడును పొడవులైనవి గాఁగలవాఁడనుట. (త్రిషు [illegible]) మూఁటియందు [illegible] నవాఁడు. అనఁగా '[illegible]' 'కనుఁగొనలు, గోళ్లు, కాలు చేయుతలములు అనుమూఁడును [illegible] గానున్న [illegible]' అన్నట్లు ఈమూఁడును [illegible] గాఁగలవాఁడనుట, (త్రిషు స్నిగ్ధః) మూఁటియందు నునుపుగలవాఁడు. అనఁగా '[illegible] పాదరేఖా [illegible]' '[illegible] పాదములందలి రేఖలును తలవెంట్రుకలును లింగమును నునుపు గలిగియుండునో [illegible]' అన్నట్లు ఈమూఁడును నున్నవిగాఁగలవాఁడనుట. ([illegible]) మూఁటియందు [illegible] వాఁడు. '[illegible]' '[illegible] బొడ్డు [illegible] గానుండువాఁడు ప్రశస్తుఁడగు ను' అన్నట్లు ఈమూఁడును [illegible] వాఁడు [illegible].

* ఇందులకు మూలము '[illegible]' [illegible] మూఁడురేఖలు గలవాఁడు. అనఁగా '[illegible]' '[illegible] మూఁడు రేఖలుగల [illegible]' అన్నట్లు [illegible] మూఁడు రేఖలు గలవాఁడనుట, ([illegible]) మూఁటి యందు [illegible] వాఁడు. [illegible] అన్నట్లు [illegible] గలవాఁడనుట, ([illegible]) [illegible] గలవాఁడు. '[illegible]' '[illegible], పిక్కలు [illegible] ప్రశస్తము' అన్నట్లు [illegible] వాఁడనుట. (త్రిశిరావర్త:) మూఁడుసుళ్లు గలుగు తలగల వాఁడు - [illegible] మూఁడుసుళ్లు. '[illegible]'

ముగా గుండ్రనై ఛత్త్రాకారముగాను విశాలముగాను నొప్పుచుండును. అతని యం
గుష్ఠమూలమున నాలుగు రేఖ లున్నవి. అతనినుదుటను అఱకాళ్లను అఱచేతుల
ను నాలుగు రేఖలు గలవు. అతనియొడ్డుఁబొడువు నాలుగుకిష్కువులు (తొంబదియా
ఱంగుళములు). * అతనిబాహువులును మోఁకాళ్లును తొడలును పిక్కలును సమ
ములుగా నుండును. అతనికనుబొమలును ముకుపుటములును కన్నులును చెవులును
పెదవులును చనుమొనలును మోఁచేతులును మనికట్టులును, మోఁకాళ్లును, వృష
ణములును, కటిస్థలములును, చేతులును, పాదములును, పిఱుఁదులును, సమానము

తాం నేతా' మూఁడుసుళ్లచే సొగసయిన శిరముగలవాఁడు రాజులకు నాయకుఁడగును' అన్నట్లు మూఁడు
సుళ్లు తెలియునది. లేక 'సమవృత్తశిరాశ్చైవ ఛత్త్రాకారశిరా స్తథా। ఏకచ్ఛత్త్రాం మహీం భుక్త్వా
దీర్ఘమాయుశ్చ విన్దతి' 'సమముగా గుండ్రనై గొడుగువలె నున్న శిరస్సుగలవాఁడు భూమిని ఏకచ్ఛత్త్ర
ముగా నేలుచు దీర్ఘాయువును బొందును' అన్న నారదవచనముచొప్పున సమముగా గుండ్రనైయుండు
ట, గొడుగువలెనుండుట, విశాలముగానుండుట అను మూఁడుప్రకారములుగల శిరస్సుగలవాఁడనుట,
(చతుష్కలః) నాలుగువేదములుగలవాఁడు. ఇది శరీరలక్షణము చెప్పుప్రకరణము గనుక కల యనఁ
గా వేదమునకు సూచకమగు రేఖగా తెలియునది. 'మూలేఽఙ్గుష్ఠస్య వేదానాం చతస్ర స్తిస్ర ఏవ వా। ఏ
కా ద్వే వా యథాయోగం రేఖాజ్ఞేయా ద్విజన్మనామ్' 'పెద్దవ్రేలిక్రింద వేదమును సూచించురేఖలు నా
లుగుగాని మూఁడుగాని రెండుగాని యొక్కటిగాని ద్విజులకుండును.' అన్నట్లు అంగుష్ఠమూలమున నా
లుగువేదములను దెలియుటను సూచించు నాలుగురేఖలు గలవాఁడనుట. (చతుర్లేఖః) నాలుగురేఖలు
గలవాఁడు 'లలాటే యస్య దృశ్యన్తే చతస్త్రిద్వ్యేకరేఖికాః । శతద్వయం శతం షష్టి స్తస్యాయుర్విం
శతి స్తథా ॥ యస్య పాదతలే వజ్రధ్వజశఙ్ఖాఙ్కుశోపమాః । రేఖాస్సమ్యక్ప్రకాశన్తే మనుజేన్ద్రం త
మాదిశేత్ । పాణౌ చతస్రో రేఖాశ్చ యస్య తిష్ఠన్త్యభగ్నకాః' 'లలాటమున నాలుగురేఖలును మూఁడు
రేఖలును రెండురేఖలును ఒకరేఖయు నుండినచో వీనికివరుసగా నాయుస్సు ఇన్నూఱుసంవత్సరములును,
నూఱుసంవత్సరములును, అఱువది సంవత్సరములును, ఇఱువది సంవత్సరములునగును' 'ఎవ్వనియరికాల
వజ్రము ధ్వజము శంఖము అంకుశము వీనింబోలురేఖలు చక్కఁగా ప్రకాశించుచుండునో అతండు రాజని
చెప్పవలయును' 'ఎవ్వనిహస్తమున భేదములేక యీనాలుగు రేఖలుండునో అతండును రాజగును' అను
బ్రహ్మవచనముచొప్పున లలాటమున నాలుగు రేఖలును, అరికాలియందును అఱచేతియందును వజ్రము ధ్వ
జము శంఖము అంకుశము వీనింబోలురేఖలు నాలుగునుగలవాఁడనుట. (చతుష్కిష్కుః) నాలుగుహస్త
ముల ప్రమాణముగల దేహముగలవాఁడు. ఇఱువదినాలుగంగుళములు ఒకహస్తము. 'షణ్ణవత్యఙ్గులోత్సే
ధో యః పుమాన్ స దివౌకసః' 'తొంబదియాఱంగుళముల పొడవుగల పురుషుఁడు దేవసదృశుఁడు' అ
న్నట్లు తొంబదియాఱంగుళముల పొడవుగల దేహముగలవాఁడనుట. (చతుస్సమః) నాలుగు సమము
లైనవిగాఁ గలవాఁడు.—అనఁగా 'బాహుజానూరుజఙ్ఘాశ్చ చత్వార్యథ సమాని చ' 'బాహువులును మోఁ
కాళ్లును తొడలును పిక్కలును ఈ నాలుగు సమానములుగా నుండవలయును' అన్నట్లు ఈ నాలుగు
ఎచ్చుతక్కువలు లేనివిగాఁ గలవాఁడని యర్థము.

* ఇందులకు 'చతుర్దశసమద్వన్ద్వ శ్చతుర్దంష్ట్ర శ్చతుర్గతిః। మహౌష్ఠహనునాసశ్చ పఞ్చస్ని
గ్ధోఽష్టవంశవాన్' అనిమూలము. అర్థము:— రాముఁడు (చతుర్దశసమద్వన్ద్వః) సమానములయిన
పదునాలుగుజంటలు గలవాఁడు-అనఁగా 'భ్రువౌ నాసాపుటే నేత్రే కర్ణావోష్ఠౌ చ చూచుకే । కూర్ప

లుగా నుండును. అతనికి దంష్ట్రాకారములగు నాలుగుదంతములు గలవు. అతండు సింగంబువలెను, పెబ్బులివలెను, ఏనుంగురంగునను, ఆఁబోతురీతిని గంభీరముగా నడచును. అతనికి, దొండపండువలె నెఱ్ఱనై దప్పముగానుండు పెదవులును మంచికండబలుపు గలిగిన చెక్కిలిమీఁదిపట్లును(హనువులును), నిడుదయై నిక్కుగలముక్కునుగలిగి

రామణిలక్షణ జానునీవృషణౌకటీ॥ కరౌపాదౌస్థితౌయస్య సమాక్షేయస్స భూపతిః' 'కనుబొమలును, ముకుపుటములును, కన్నులును, చెవులును, పెదవులును, చనుమొనలును, మోఁచేతులును, మనికట్లును, మోఁకాళ్లును, వృషణములును, కటిస్థలములును, చేతులును, పాదములును, పిఱుఁదులయుబ్బులును సమానములై యుండువాఁడు రాజగును' అన్నట్లు ఈపదునాలుగవయవములును సమానములయినవిగాఁ గలవాఁడనుట, (చతుర్దంష్ట్రః) నాలుగుదంష్ట్రలుగలవాఁడు. 'స్నిగ్ధాఘనాశ్చ దశనాస్సుతీక్ష్ణదంష్ట్రస్సమాశ్చశుభాః' 'నునుపులై, గొప్పలై, మిక్కిలియు వాఁడియైన దంష్ట్రలుగలిగి, సమములైయుండుపండ్లు శుభప్రదములు' అన్నట్లు, దంష్ట్రాకారముగానుండు నాలుగుదంతములు గలవాఁడు. పండ్లవరుసలురెంటిలో నడిమినాలుగుపండ్లకు రెండుప్రక్కలనుగల రెండేసిపండ్లు-అనఁగా మొత్తమునకు నాలుగుపండ్లుగాని, లేక ఆరెండువరుసలలో దవుడప్రక్కలనుండు నాలుగేసిపండ్లుగాని దంష్ట్రలనఁబడునని తెలియునది. (చతుర్గతిః) నాలుగుమృగములయొక్క నడగలవాఁడు.—అనఁగా 'గజసింహాగతికా శార్దూలవృషభోపమా' అని బాలకాండమునఁ జెప్పఁబడినట్లు, సింహము, పెద్దపులి, ఏనుఁగు, ఆఁబోతు ఈనాలుగు మృగములవలె నడచువాఁడనుట. (మహోష్ఠహనునాసశ్చ) పెద్దలైన పెదవియును, చెక్కిలిమీఁదిపట్లులును, ముక్కునుగలవాఁడు. 'బన్ధుజీవకుసుమోపమాఽధరో మాంసలోఽచిరలిమ్బ్యాపథ్వత్' 'మంకెనపువ్వుతో సాటియై బలుపుగలిగి మంచిదొండపండువలె నుండు పెదవి'యును 'పూర్ణమాంసలహనుస్తు భూమిపస్సుభ్రుతుర్గురుచిరాకృతి స్తథా' 'చక్కనికండబలుపుగల చెక్కిలిమీఁది పట్లును, పొడవైన ముక్కుచే మనోహరమైన యాకారమును గలవాఁడు రాజగును' అనియున్నది గాన పెద్దపెదవి యనఁగా మంకెనపువ్వువలెను దొండపండువలెను ఎఱ్ఱనై కండ చక్కఁగాఁగలిగియుండు పెదవి. పెద్దహనువు అనఁగా చక్కఁగా కండబలుపుగలిగియున్న హనువు, పెద్దముక్కు అనఁగా పొడుపై నిక్కుగలిగియుండుముక్కు అని గ్రహింపనగు. (పఞ్చస్నిగ్ధః) స్నిగ్ధములైనయైదవయవములుగలవాఁడు. అనఁగా 'చక్షుఃస్నేహేనసౌభాగ్యం దన్తస్నేహేనభోజనం । త్వచస్స్నేహేనశయనం పాదస్నేహేనవాహనం॥ స్నిగ్ధకేశమృదుత్వచౌ తథా మూర్ధజాస్సుఖినాం స్ఫుమంకిరః' 'కన్నులు కాంతిదములై యుండుట సౌభాగ్యమునుగలుగును. పలువరుస కాంతికలిగియున్నచో మంచిభోజనము గలుగును. చర్మము కాంతికలదయ్యెనేని మంచిపాన్పు గలుగును. పాదములు కాంతిగలిగియున్నపక్షమున వాహనము గలుగును. కాంతిగలిగి నల్లనై మృదువులైన మెుటవెండ్రుకలు సౌఖ్యముగలిగించును' అన్నట్లు కన్నులు, పలువరుస, మేనిచర్మము, పాదములు, కురులును నిగనిగమని మెఱుఁగుకలిగియుండువాఁడనుట. (అష్టవంశవాన్) ఎనిమిదినిడుపైనవి గలవాఁడు. అనఁగా 'పృష్ఠవంశశ్చరీరంచ నాసాపాదాఙ్గులీకరా । నాసికాచక్షుషీకర్ణౌ ప్రజనోయస్యదాయతాః' 'వెన్ను, శిరము, కాలు చేయివ్రేళ్లు, చేతులు, ముక్కు, కన్నులు, చెవులు, లింగము అనునవి దీర్ఘములుగాఁగలవాఁడు' అన్నట్లు ఈయెనిమిది నిడుపులైనవిగాఁ గలవాఁడనుట. లేక 'బాహూనాదనలగాహోరూ జఙ్ఘేచేత్యష్టవంశకాః' 'బాహువులును, వ్రేళ్లును, తొడయును, పిక్కలును, ఈయెనిమిది నిడుపులై యుండవలయును' అన్నట్లు ఇవి నిడుదలయినవాఁడనియు నర్థము గ్రాహ్యము.

యుండును. అతనికి గన్నులును, పలువరుసయు, మేనిచర్మమును, పాదములును, కురులును నిగనిగమని జిడ్డుమెఱుఁగు దేఱుచుండును. అతని వెన్నును, మేనును, కాలిచేతుల వ్రేళ్లును, చేతులును, ముక్కును, కన్నులును, చెవులును, మేఢ్రమును (ప్రజనము) అను నీయెనిమిది దీర్ఘములుగా నుండును.* రాముని ముఖమును, కన్నులును, నోరును, నాలుకయును, పెదవులును, దవుడలును, చన్నులును, గోళ్లును, చేతులును, కాళ్లును, పద్మములవలె నుండును. అతని తలయును, లలాటమును, చెవులును, కంఠమును, ఱొమ్మును, హృదయమును, కడుపును, చేతులును, కాళ్లును, పిఱుఁదులును పెద్దవిగానుండును. అతండు తేజంబునను, యశంబునను, సంపత్తిని నలుగడలఁ బ్రసిద్ధిగాంచినవాఁడు. అతని పలువరుసయు, కన్నుఁగవయుఁ దెల్లఁగానుండును. అతని చంకయు,

---

* ఇందులకు 'దశపద్మో దశబృహత్ త్రిభిర్వ్యాప్తో ద్విశుక్లవాన్ । షడున్నతో నవతను స్త్రిభిర్వ్యాప్నోతి రాఘవః' అనిమూలము. అర్థము:—రాముఁడు, (దశపద్మః) పద్మములవంటి పదియవయవములు గలవాఁడు.—అనఁగా 'ముఖనేత్రాస్య జిహ్వోష్ఠతాలుస్తననఖాః కరౌ । పాదౌ చ దశపద్మాని పద్మాకారాణి యస్య చ' 'ఎవ్వనికి ముఖమును కన్నులును నోరును నాలుకయును పెదవులును దవుడలును స్తనములును గోళ్లును హస్తములును పాదములును తామరపువ్వులవలె నుండునో యతఁడు రాజగును' అన్నట్లు, ఈపదియును పద్మములవంటివిగాఁ గలవాఁడనుట, (దశబృహాన్) పదిపెద్దవిగాఁగలవాఁడు.—అనఁగా 'శిరోలలాటే శ్రవణే గ్రీవావక్షశ్చ హృత్తథా । ఉదరం పాణిపాదౌ చ పృష్ఠం దశబృహన్మతమ్' 'తలయును, లలాటమును, చెవులును, కంఠమును, ఱొమ్మును, హృదయమును, కడుపును, చేతులును, కాళ్లును, పిఱుఁదులును అను పది పెద్దవిగా నుండవలయును.' పెద్దహృదయమనఁగా ఉదారహృదయమనుట, 'దీని చెప్పిన నీపదియవయవములను పెద్దవిగాఁగలవాఁ డనుట. (త్రిభిర్వ్యాప్తః) మూఁటిచే వ్యాపించినవాఁడు.—అనఁగా 'త్రిభిర్వ్యాప్తిః కీర్త్యా యస్య వ్యాప్తి తేజసా యశసా శ్రియా' 'తేజస్సుచేతను కీర్తిచేతను సంపదచేతను వ్యాప్తి యెవ్వనికిఁగలదో' అన్నటు ఈ మూఁటిచే నంతటఁ బ్రసిద్ధిగాంచినవాఁడనుట, (ద్విశుక్లవాన్) రెండుతెల్లనివిగలవాఁడు. పండ్లును కన్నులును తెల్లగా నుండువాఁడనుట. లేక (ద్విశుక్లవాన్) మాతృపితృవంశములు రెండును శుద్ధములైనవిగాఁ గలవాఁడనుట, (షడున్నతః) ఆఱు ఉన్నతములైనవిగలవాఁడు—అనఁగా 'కక్షః కుక్షిశ్చ వక్షశ్చ ఘ్రాణస్కంధౌ లలాటికా । సర్వభూతేషు నిర్దిష్టా ఉన్నతాస్తు శుభప్రదాః' 'చంకయును, కడుపును, ఱొమ్మును, ముక్కును, మూఁపును, లలాటమును, అనునివి యున్నతములగుటెల్ల సమస్తప్రాణులయందును, శుభప్రదములు' అన్నట్లు ఈ యాఱు నున్నతములైనవిగాఁగలవాఁడనుట, (నవతనుః) తొమ్మిదిసూక్ష్మములైనవిగలవాఁడు—అనఁగా 'సూక్ష్మాణ్యంగుళిపర్వాణి కేశరోమనఖత్వచః । శిశ్నశ్చ యేషాం సూక్ష్మాణి తే నరా దీర్ఘజీవినః' 'అస్ఫుటాగ్రం సూక్ష్మం శ్రుతథం మృదునవ స్నిగ్ధం' 'సూక్ష్మదృక్ సూక్ష్మబుద్ధిశ్చ యో నరస్సుఖభాక్ భవేత్' 'వ్రేళ్లగణుపులును, కురులును, గోళ్లును, చర్మమును, లింగమును ఎవ్వరికి సూక్ష్మములగునో వారు దీర్ఘకాలము జీవింతురు. కొనలుచిట్లక, సన్నమై, మృదువై దట్టముగా నిగనిగలాడుచున్నవి శుభకరము. సూక్ష్మదర్శియగువాఁడును, సూక్ష్మబుద్ధియగువాఁడును సుఖముకాంచును' అన్నట్లు, వ్రేళ్లగణుపులు మొదలైన తొమ్మిదిసూక్ష్మములైనవాఁడనుట, (త్రిభిర్వ్యాప్నోతి) మూఁటిచేత పొందుచున్నాఁడు. పూర్వాహ్ణమధ్యాహ్నాపరాహ్ణకాలములు మూఁటిచేత ధర్మార్థకామములను నడుపుచున్నాఁడనుట.

కడుపును, ఱొమ్మును, ముక్కును, మూఁపును, లలాటమును నున్నతములుగానుండును. అతని వ్రేలిగణుపులును, కురులును, కెంద్రుకలును, గోళ్ళును, చర్మమును, లింగమును, మీసలును, దృష్టియు, బుద్ధియును సూక్ష్మములు. అతఁడు పూర్వాహ్ణమధ్యాహ్న పరాహ్ణము లనుమూఁడుకాలములందును వరుసగా ధర్మార్థకామముల ననుష్ఠించు చుండును. మఱియు నతండు సత్యధర్మపరాయణుఁడు, శ్రీమంతుఁడు, ఎప్పుడును ధనాదుల నార్జించుచును వానిని యాచకుల కొసఁగుచును నుండును; అతఁడు దేశములయు కాలములయు భేదములను గుఱుతెఱుంగును; సమస్తజనులకును ప్రియముగానే మాటలాడును. ఆరాముని సవతితల్లి కొడుకును *(లేక రెండుతల్లుల బిడ్డఁడును) పరాజయము నొందనివాఁడునగు లక్ష్మణుఁడు అనురాగమునందును రూపమునందును దక్షిణగుణములందును రామునివంటివాఁడగును. పురుషసింహులగు నా రామలక్ష్మణు లిరువురును నిన్నుఁ జూడ నువ్విళులూరుచు, భూమియంతయు వెదకుచుండఁగా మాకును వారికిని సమాగమము గలిగినది. ఆరామలక్ష్మణు లట్లు నిన్ను వెదకుటకై యీ భూమియంతయుఁ దిరుగుచుఁబోయి ప్రియదర్శనుండగు సుగ్రీవుండను నొక వానరపతిని జూచిరి. అతఁడు తనయన్నచే రాజ్యమునుండి త్రోయఁబడి యా తోఁబుట్టువలనిభయమునఁ బీడితుండై ఋశ్యమూకమున పెక్కువృక్షములు దట్టముగాఁ గ్రిక్కిఱిసియుండు మధ్యప్రదేశమున నుండెను. మేము తనయన్నచే రాజ్యమునుండి త్రోయఁబడిన యాసత్యసంధునకు, వానరాధీశ్వరుండగు నా సుగ్రీవునకు, సేవసేయుచుందుము. అంత నారచీరలుగట్టి మేటివిండ్లు కేలందాల్చి యా రామలక్ష్మణులు ఋశ్యమూకపర్వతంబున రమ్యంబైన యా ప్రదేశమునకు వచ్చిరి. వానరతిలకుఁడు సుగ్రీవుఁడు, ధనుర్ధరు లగునాపురుషసింహుల నిరువురనుజూచి భయంబున విషయ మిదియని తెలియనేరక వాలి తన్నుఁ జంపుటకై పంపెనో యనితలంచి యా పర్వతపుశిఖరముమీఁదికి దుమికెను. అంత నావానరేంద్రుఁడు ఆ పర్వతశిఖరమున నిలిచియుండి, యా రామలక్ష్మణులయొద్దకు నన్నే శీఘ్రముగాఁ బంపెను. నేను సుగ్రీవుఁడు చెప్పినచొప్పున పురుషసింహులును రూపలక్షణసంపన్నులు నగు నా ప్రభువులయొద్దకుఁ బోయి చేతులు మోడ్చుకొని నిల్చితిని. నేను ఆ పురుషశ్రేష్ఠుల వృత్తాంతమును గలరూపునఁ దెలిసికొని మంచి మాటలు సంతోషింపఁగా, నిద్దఱిని వీపుపై నెక్కించుకొని సుగ్రీవుండున్న చోటికిఁ దీసికొనిపోయితిని. నేనంత మహాత్ముఁడగు సుగ్రీవునకు నా రామలక్ష్మణుల సంగతిని ఉన్నదియున్నట్లు తెలిపితిని. ఆ రాముఁడును సుగ్రీవుఁడును పరస్పరము మాటాడుకొనఁగానే వారల కిరువురకు నొండొరులపై మిక్కిలియు ప్రీతి గలిగినది. అంత, ఆ వానరనాయకుండును, మనుజనాయకుఁడును, ఇరువురును పరస్పరము మిక్కిలియు ప్రీతినొందిరి. తమ కవవలకు నంభ

* సుమిత్రాపుత్రుఁడగు లక్ష్మణుఁడు ఇద్దఱుతల్లులబిడ్డఁడగుట [illegible] రాముని తల్లి కౌసల్యకే [illegible]

వించిన వృత్తాంతములను జెప్పికొని యొకరిచే నొకరు ఊఱట నొందినవారయిరి. అంత సుగ్రీవుండు మహాపరాక్రమశాలియగు నతనియన్న వాలిచే స్త్రీనిమిత్తమై (అనఁగా భార్యకుఁగా) అవమానింపఁబడి యుండుటఁ జూచి, లక్ష్మణాగ్రజుఁడు రాముఁడు అతనిని వాలివధాదిప్రతిజ్ఞలు చేసి యాశ్వాసించెను. అంత లక్ష్మణుఁడు, నీవు కనఁబడక పోవుటయు, దానివలన, ఎవ్వరికి నోర్వనేయని కార్యము లాచరించు రాముఁడు, దుఃఖము పాలగుటయు, వానరేశ్వరుండగు సుగ్రీవునకుఁ దెలిపెను. ఆ వానరేశ్వరుఁడును లక్ష్మణుఁడు చెప్పినమాటను విన్నంతనే 'నాకుంబోలె నాస్నేహితుఁ డగు రామునకుంగూడ నిట్టి మహాదుఃఖము దాపరించెఁగా' యని రాహుగ్రస్తుం డగుసూర్యుని వలె నపుడు మిక్కిలియు వెలవెలఁ బాఱెను. అంత రావణుఁడు నిన్నుఁ గొనిపోవుచుండఁగా, నీవు నీ యవయవములందుఁ బ్రకాశించుచుండిన సొమ్ములను గొన్ని నేలంబడవేసితివే! *వానినెల్ల వానరయూథపతులు గొనివచ్చి మిక్కిలియు సంతోషంబున రామునకుం జూపిరి; కాని నీ వున్నచోటుమాత్రము వారలకుఁ దెలియదుగాన దానిని జెప్పలేరైరి. † అవి యాకాశమునుండి గలగల మ్రోఁగుచుఁ బడి చెదరియుండఁగా నేనే యెత్తికొనివచ్చితిని. వానిని సుగ్రీవుఁడు రామున కియ్యఁగా నతఁడు వానిం జూచి దుఃఖంబున నెఱుకదప్పి మూర్ఛ నొందువాఁడయ్యె. దేవతలుంబోలెఁ దేజరిల్లుచుండు నీవెపమిటి యా రాముఁడు, చూచుటకింపయిన యా నీసొమ్ములను దొడపయి నుంచుకొని పలువిధములం బలవించెను. రాముఁడు మాటిమాటికి, ఆ యాభరణములను జూచుచు, రోదనము సేయుచు, పరితపించుచు నుండెను. అట్లు ఆ యాభరణంబులు కంటఁబడఁగానే రామునిదుఃఖాగ్ని పయింబడి రగులుకొల్పినది. ఆమహాత్ముఁడు రాముఁడు, దుఃఖపీడితుండై చాలసేపు నేలంబడి మూర్ఛిలి యుండెను. అంత, లక్ష్మణుఁడును సుగ్రీవుఁడును నేనును నానావిధవాక్యంబులం దేర్పఁగా నతఁడు నెంతోకష్టమున నతఁడు తెలివివచ్చి లేచినాఁడు. మహానుభావుఁ డగు రాముఁడు లక్ష్మణుఁడును దానును, ఆ యాభరణములను బలుమాఱుం జూచి, సుగ్రీవునకును జూపి, యంత సుగ్రీవుని చేతి కిచ్చెను. పూజ్యురాలా! రాముఁడు నీవు కనఁబడకుండుటవలన, ‡ అగ్నిపర్వతము పెనుమంటగా మండుచున్న యగ్నిచేతం దపించునట్లు

* ముందు ఈ యాభరణములను సుగ్రీవుఁడు తెచ్చియిచ్చినట్లు చెప్పఁబడెను. ఇప్పుడు వానరయూథపతులు తెచ్చి యిచ్చినట్లు చెప్పఁబడెను. దీనిబట్టి సుగ్రీవుఁడు వానరయూథపతులచేత దానిని తెప్పించి రామునకు తా నిచ్చినట్లు తెలియుచున్నది.

† ఇందులకు 'తాని రామాయ దత్తాని మయైవోపహృతాని చ । స్వనవన్త్యవకీర్ణాని తస్మిన్ విగతచేతసి' అని మూలము. ఇందులకు 'ఆయాభరణంబుల రామున కిచ్చితి. అతండు వానిఁజూచి ప్రజ్ఞదప్పి మూర్ఛిల్లఁగా నవి నేలంబడి మ్రోఁగుచుండినవి. అంత నేనే వానినెత్తిపెట్టితిని' అని యర్థాంతరము చెప్పఁబడుచున్నది. ఇది సరసముగా నేయున్నది.

‡ అగ్నిపర్వత మనునది మేరుశిఖరమునందుండు నొకానొక పర్వతము. ఇదియే భారతమున '[illegible]' అనియున్న

నిత్యమును పరితపించుచున్నాఁడు. మహాత్ముం డగు రాముఁడు, నీనిమిత్తమై నిదుర లేమి చేతను, దుఃఖము చేతను, చింత చేతను, అగ్నిహోత్రములచేత అగ్నిహోత్రగృహమువలె, తపించుచున్నాఁడు. రాముఁడు నీవు కనఁబడలే దనుదుఃఖముచే, పెద్దభూకంపముచే గొప్పపర్వతము చలించునట్లు, మిక్కిలి చలించుచున్నాఁడు. రాజకుమారీ! నిన్నుఁ గన్నారఁ జూడలేకుండుటవలన, రాముఁడు మిక్కిలి రమణీయము లయినయరణ్యములను నదులను సెలయేళ్లను దిరుగుచున్నను ఎంతమాత్రము సంతుష్టినొందఁడు. జానకీ! పురుషలలాముఁ డా రాముఁడు, ఇఁక శీఘ్రముననే రావణుని వానిమిత్రులతోడను బంధువులతోడనుం జంపి నిన్నుఁ బొందఁగలఁడు. అప్పుడు రామసుగ్రీవు లిరువురును జేరి, రాముఁడు వాలిం జంపునట్లును, సుగ్రీవుఁడు నిన్ను వెదకునట్లును ప్రతిజ్ఞ చేసికొనిరి. అంత వీరులగు నాకుమారులు రామసుగ్రీవు లిరువురును కిష్కింధకుఁ బోయి యుద్ధంబున వానరేశ్వరుఁ డగువాలిని బడఁగూల్చిరి. అంత రాముఁడు బలముమెయి యుద్ధమున వాలినిజంపి సమస్తములయిన భల్లూకములయు వానరులయు సమూహములకు సుగ్రీవునిఁ బతిగాఁ జేసెను. దేవీ! రామసుగ్రీవులకు నీవిధముగా సమాగమము కలిగినది. నేను హనుమంతుఁ డనువాఁడను. ఆ రామసుగ్రీవుల పంపున దూతనై యిచ్చటికి వచ్చితినని యెఱుంగుము. అట్లు సుగ్రీవుఁడు, తనరాజ్యమును బడసి, మహాబలులయిన వానరనాయకుల నందఱను రప్పించి, నిన్ను వెదకుటకై పదిదిక్కులకుం బంపెను. మహాతేజుం డగువానరరాజు సుగ్రీవుని యాజ్ఞం బొంది పెద్దకొండలంతటివానరులు నిన్ను వెదకుటకై భూమి నలుగడలకుఁ బయనమై పోయిరి. అంత మేమును మఱియుఁ బెక్కువానరులును అందఱును, సుగ్రీవునియాజ్ఞకు భయపడి, నిన్ను వెదకుచు భూమియం దంతయుఁ భ్రమించుచున్నారము. అందు, శ్రీమంతుఁడును మహాబలుండును వానరసింహుఁడును వాలికుమారుఁడు నగు నంగదుఁడు, సైన్యమున మూఁడవపాలిం గూడి బయలువెడలెను. అట్లు మేము నిన్ను వెదకుచుఁబోయి పర్వతోత్తమం బయిన వింధ్యపర్వతమున నొకబిలమున నెవ్వరికిఁ గనరానట్లు చిక్కుకొని మరల వచ్చుటకు దారి తెలియక మిక్కిలియు దుఃఖాక్రాంతులమై పెక్కుహోరాత్రములు గడపితిమి. అట్లు అనేకకాలము అందుఁ జిక్కుపడియున్న మేము, కార్యమును సాధింపఁ గలమన్న యాశ యెంతమాత్రము లేకపోవుటవలనను, గడువుకాలమును గడచిపోవుటవలనను, మరలిపోయినచోఁ గపిరాజగు సుగ్రీవునివలన దండనము గలుగునను భయమునను, ప్రాణములను విడువ నిశ్చయించుకొంటిమి. మేము పోరానియరణ్యములను పర్వతములను సెలయేళ్లను, వెదకి దేవర యున్నచోటును గనుఁగొనలేక మరలివచ్చినచో సుగ్రీవునివలన నేని మరణమే కలుగునుగాన యచటనే ప్రాణములు విడువ నిశ్చయించి

సీతాదేవీ! అంగదుఁడంత, ప్రాయోపవిష్టులయిన వానరపుంగవుల నందఱను ది దుఃఖసముద్రమున మిక్కిలియు మునింగి, నీవు కనఁబడకపోవుటయు, వాలి

చంపఁబడుటయు, మేము ప్రాయోపవిష్టులమగుటయు, జటాయువు మరణమును, నీ
వన్నింటిని శోకించి పలవించెను. మాస్వామి సుగ్రీవుఁడు 'మాసమునకుపైని రా
న్న వారిని జంపుదును' అని చేసియున్న యాజ్ఞవలనఁ బ్రాణంబులపయి నిరాశులమై
వానిని విడువఁగోరుచున్న మాకు, కార్యసిద్ధికొఱకై యే వచ్చెనో యన్నట్లు, వీర్యశా
లియగు పెద్దపక్షి యొకఁడచ్చటికి వచ్చెను. అతఁడు గృధ్రరాజగు జటాయువునకుఁ దో
బుట్టువు. ఆగద్దలరాయని పేరు సంపాతి. అతఁడు తనతమ్ముఁడగు జటాయువు చంపఁబ
డుటవిని, కోపంబుగొని మాతో 'వానరోత్తములారా! నాతమ్ముఁడయిన జటాయువు
ను, ఎవ్వఁడు చంపినాఁడు? ఎచ్చటఁగూల్చినాఁడు? మీకీసంగతి చెప్పఁగోరెద' ననె
అంగదుఁ డతనికి, జనస్థానమున నీనిమిత్తమై భయంకరరూపుఁడగు రావణుఁడు జటా
యువును బెడిదముగాఁ జంపుట జరిగినది జరిగినట్టు చెప్పెను. వరారోహా! అరుణునికొ
డుకయిన యాసంపాతి, జటాయువువధమును విని దుఃఖితుఁడై, నీవు రావణునియింట న
న్నావని మాకుఁజెప్పెను. సంపాతి సంతోషము బొదలఁ జెప్పినయప్పలుకువిని, అం
గదుఁడు మొదలుగా మేమందఱమును, నెంతయు సంతుష్టులమై శీఘ్రముగా నచట
నుండి పయనమయితిమి. అంత వానరులందఱును నిన్నుదర్శింప నువ్విళ్లూరుచు, సం
తోషమున మేనులం బులకలు వొడమ, వింధ్యపర్వతమునుండి వెడలి ఉత్తర
దిక్కునందలి సముద్రముతీరమును జేరిరి. అట్లు అంగదుఁడు మొదలగువారంద
ఱును, నిన్నుఁజూచు కుతుకంబున, సముద్రపుగట్టుం జేరి, సముద్రముం జూచి
భయమునొంది మరలఁ జింతింపసాగిరి. అంత, అట్లు సముద్రమునుజూచి స్రుక్కు
చున్న యావానరసైన్యమునుజూచి, నేను తీవ్రం బగువారలభయమును బో
గొట్టి, నూఱుయోజనముల దూరము గలసముద్రమును దాఁటితిని. రాక్షసుల
నెరసియుండు నీలంకను రాత్రివేళఁ బ్రవేశింపనుగూడఁ బ్రవేశించితిని. రావణు
నిఁ జూడనుగూడఁ జూచితిని. దుఃఖమునఁ దెప్పలదేలుచున్న నిన్నునుం జూచి
తిని. అనిందితా! దేవీ! ఈవృత్తాంతమంతయుఁ జరిగినది జరిగినట్టుగా నీకుఁజెప్పితిని
నేను రాముఁడుపంపఁగా వచ్చినదూతను గాని యన్యుఁడను గాను. కాన నాతో మా
టాడుము. దేవీ! నేను రాముఁడుపంపఁగాఁ బూని నీనిమిత్తమై యిచ్చటికి వచ్చినవా
డను, సుగ్రీవునకు మంత్రిని, వాయుపుత్త్రుఁడను. నీవు దలంచినట్లు మాయావిని గా
నని యెఱుఁగుము. సర్వశస్త్రధారులలోనెల్ల మేటియగు నీపెనిమిటి కాకుత్స్థకులుఁడు
రాముఁడు క్షేమముగనున్నవాఁడు. శుభలక్షణుఁడగు లక్ష్మణుఁడును అన్నకు రాము
నకు శుశ్రూషలాచరించుచు క్షేమముగనున్నాఁడు. పరాక్రమవంతుఁడును నీపతియు
నగు రామునిహితమునం దాసక్తుఁడనై, సుగ్రీవుని యాజ్ఞచే నేనొక్కఁడను మాత్రమే
యిచ్చటికి వచ్చితిని. నేనొక్కఁడనె నీవుపోయినమార్గమును వెదకఁగోరి, అసహా
యుఁడనై కామరూపినై తిరుగుచు, నీదక్షిణపుదిక్కుఁ జేరితిని. నాభాగ్యవశమున
నీ వగపడకుండుటకు దుఃఖించుచుండు వానరసైన్యమునకు నిన్నుఁ గాంచినసంగతి

చెప్పి, వారలదుఃఖమును బోఁగొట్టఁగలవాఁడ నయితిని. నాభాగ్యవశమున సము ద్రమును దాఁటి యింతదూరము వచ్చుట వ్యర్థము గాదయ్యె. నాభాగ్యవశంబున, నిట్లు నిన్నుఁ జూచుటవలనం గలిగినయీ మహాకీర్తిం బొందఁగలిగితిని. మహావీర్యుండగు రాముఁడు, ఇఁక శీఘ్రముగానే రాక్షసేశ్వరుండగు రావణునిని, వాని స్నేహితులను, బాంధవులనుం జంపి నిన్నుఁ జేకొనును. నేను వాయుకుమారుఁడ నంటిని. 'వానరుఁడవు వాయుకుమారుఁడ వెట్లు?' అందువా. వైదేహీ! పర్వతములలో నెల్ల నుత్తమమగు *మాల్యవంతమను పర్వత మొకటిగలదు. కేసరి యను వానరుఁడు దానిని విడిచి గోకర్ణమను పర్వతమునకుఁ బోయెను. ఆ మహాకపియే నా తండ్రి. అతఁ డచ్చట దేవర్షులపంపున, పుణ్యంబగు సముద్రతీరమున శంబసాదనుఁడను రాక్షసునిం జంపెను. మైథిలీ! అట్లు కేసరి గోకర్ణమునకుఁ బోయియుండునపుడు, నే నతని భార్యయందు వాయుదేవునివలనఁ బుట్టితిని. నాచేసికొన్న కార్యము చేతనే, యందులకు గుఱుతుగానే. నాకు లోకమున హనుమంతుఁడని పేరు గలిగినది. వైదేహీ! నీకు నమ్మకము గలుగుటకై నీభర్తయగు రాముని గుణములఁ జెప్పినాఁడను. అనఘా! రాముఁ డిఁక శీఘ్రముగానే నిన్నిచ్చటనుండి కొనిపోఁగలఁడు' అనెను. అట్లు శోకంబున నవయుచున్న సీతకు, హనుమంతుఁడిట్లు, తగిన కారణములచే నమ్మిక పుట్టింపఁగా, నాపడఁతి యతఁడు చెప్పిన గుఱుతులు పరివడియుండుటచే నతనిని రామదూతగా నమ్మినదయ్యె. జానకి యంతసాటి లేనిసంతసమునొంది, యానందాతిశయముచే వంకరలయిన కనురెప్పలనుండి యానందబాష్పములు విడిచెను. అట్లు హర్షమున సొబగై, కొలఁకుల నెఱ్ఱఁగాను నడుమ దెల్లఁగాను మల్లసిల్లు విశాలనయనములతోఁ జూచి, యున్న యావాలుంగంటి నెమ్మొగము రాహుగ్రహమునుండి విడివడిన చంద్రుండుంబోలెఁ బ్రకాశించినదయ్యె. ఆవిడ హనుమంతుని స్పష్టముగా వానరుండే కాని వేఱువిధముగా మాయావి గాఁడని తలంచినదయ్యెను. అంత హనుమంతుండు చూపఱచూడ్కులకు విందులు చేయు నాసీతం జూచి 'సీతాదేవీ! ఈవృత్తాంతమంతయు నీకుఁ జెప్పితిని ఇఁక నూఱకిల్లుము. నే నిప్పు డేమి సేయువలయును? నీ యిష్ట మెట్లున్నది? వేగ యానతిమ్ము. నేను మరలుచున్నాను. సీతాదేవీ! మహర్షుల ప్రేరణమువలనఁ గపివీరుండగు కేసరి, యుద్ధమున శంబసాదనుం డను నసురునిఁ జంపఁగా, అట్లు వానిఁ జంపిన పుణ్యకారణముం బట్టి, నేను వాయువలన నతనికిఁ బుట్టితిని; ప్రభావమున నావాయువునకు సమానుఁడను; వానరుండను' అనెను. ఇది ముప్పదియైదవ సర్గము.



* 'మాల్యవాన్నామ వైదేహి' అని మూలము. 'కారంజం నామ వైదేహి' అని పాఠాంతరము. అప్పుడు కారంజ మను పర్వతము గలదని యర్థము.

హనుమంతుఁడు సీతకు రామునియంగుళీయకము నిచ్చుట.
సీత తన్ను రాముఁ డేల విడిపించికొని పోలేదని యడుగఁగా
నున్నచో నెఱుఁగమియె కారణమని హనుమంతుఁడు చెప్పుట.

మహాపరాక్రమశాలియు వాయుదేవునికుమారుండు నగుహనుమంతుఁడు సీ
తకు నమ్మకముగలిగించునిమిత్తమై మరల వినయవాక్యంబుల నాయమం జూచి 'మహా
భాగ్యురాలా! నేను వానరుండనుగాని రాక్షసుండను గాను; బుద్ధిమంతుఁడగు రా
ముఁడు పంపఁగా వచ్చినదూతను. దేవీ! ఇదిగో రామునిపేరు చెక్కియున్న యుం
గరమును దెచ్చియున్నాను. చూడుము. మహాత్ముఁ డగునారాముఁడు నీకు నమ్మ
కము గలుగుటకై యియ్యఁగా దీసికొనివచ్చితిని. ఇంక నూఱట నొందుము. నీకు మం
గళము గలుగుఁగాక. నీదుఃఖఫలములన్నియు నశించినవి' అనెను. * ఆజానకి త
న ప్రాణేశ్వరుని హస్తభూషణ మయిన యాయుంగరమును దీసికొని పలుమాఱు
చూచుచు, ఆభర్తను రామునిం బొందినట్లు, సంతోషము నొందినదయ్యె. అప్పు
డు సంతోషంబున సొబగై, కొలఁకులందు నెఱ్ఱగాను నడుమ తెల్లగాను నుల్లసి
ల్లు విశాలనేత్రములతోఁ గూడినదైన యావాలుఁగంటి ముద్దునెమ్మొగము రాహువు

---

* ఇందులకు 'గృహీత్వా ప్రేక్షమాణా సా భర్తుః కరవిభూషణమ్। భర్తారమివసంప్రాప్తా జానకీ
ముదితాభవత్' అనిమూలము. విశేషార్థము.- (గృహీత్వా) దేశాంతరమునుండి వచ్చినబంధువును అ
డఁగా చేపట్టినట్లు తానై చేకొన్నదనుట. (ప్రేక్షమాణా) చూచుచు. ఇట వర్తమానార్థకమునుబట్టి చా
లపై నిగిడించిన చూడ్కులు మరల్పలేదన్యమని సూచితమగుచున్నది. (సా) పూర్వము హనుమంతుని
రావణునిగా శంకించిన యాసీత- పూర్వము శంకచే చూడకుండినది; యిప్పుడు రామునివలననుండి వచ్చి
నవాఁడని నిశ్చయము గలిగినపిదప అత్యాదరముతో కనుఱెప్పవేయక చూచుచున్నదనుట, (భర్తుః
కరవిభూషణమ్) పాణిగ్రహణకాలమందు తనహస్తముచే స్పృశింపఁబడిన యాభరణముగా తలఁ
పునకు వచ్చినది, (కరవిభూషణమ్) అనుటచే, మున్నొకప్పుడు సీతకు భర్తృగారికయునువలన ప్రణయకోప
ము కలిగియుండెను. అప్పుడు పరస్పరము ఆలోకనభాషణాదులు లేకుండుస్థితియందు, మాటలాడవలెన
నని కోరిక పుట్టెనుగాని మానవతులింకను మాటాడక మిన్నకుండునట్లు చేసినదయ్యె. అప్పుడు రాముఁడు
అంగుళీయకమును భూమియందు జాఱవిడిచెను. అప్పుడు ఆదినమున సీత 'అంగుళీయకము జాఱిపడినది'
అనిచెప్పఁగానే ప్రణయకోపము శిథిలమై వారికి మరల పరస్పరసంశ్లేషము కలిగెను. ఇట్లు తనకు
పురకును సంశ్లేషమును ఘటింపఁజేసినదైన యాకరవిభూషణమును భర్తనువలెఁ గ్రహించినది. అంగుళీ
యకమును జూడఁగానే కాంతుని కరమును స్మరించినది. కరమును స్మరించుటవలన బాహువును. బా
హువును స్మరించుటవలన రామునిగ్రహణమును నెట్లు భావనాప్రకర్షమువలన రాముని ముంగిలనే
వానినిగా తలఁచి కౌఁగిలించుకొన్నది. మఱి, సీత తల్లియును బుద్ధిచేత, తల్లిగానుండుటవలనభాగమును స్పష్ట
రాదుగావున, 'కౌఁగిలించినది' అనక 'సంప్రాప్తా' అన్నాఁడు. (భర్తారమివసంప్రాప్తా) తామిరు
వురు దూరమునం దేకశయ్యయం దుండునట్లుగా నమటగాక (జానకీ) లోకపార్ష్ణములచే శ్లోష
టకుఁ దగని కులమునఁబుట్టినసీత, (ముదితాభవత్) తుదిద యిప్పుడు సంతోషమునొందినది. ఇంక నే
కాఁగలదో యెఱుఁగను అని బుధి చెప్పుచున్నాఁడు.

విడువఁబడిన చంద్రునివలెఁ బ్రకాశించినదయ్యె. అంత నాకాంత కపివరుని వాక్య
విన్నందులకై మిక్కిలియు సంతోషించి మనంబు పులకలుపొడమఁ, గొంత లజ్జించి
యంతసంతోషమున నామహాకపిని నాదరించి పొగడఁ జొచ్చి, 'వానరోత్తమా! నీవొ
క్కండవే రాక్షసుల కునికిపట్టయిన యీచోటును గనుంగొని దీనిని వశము సేయఁగ జొ
చ్చితివే! నీపరాక్రమమును నీసామర్థ్యమును నీప్రజ్ఞయు నేమందును! నీవే పరా
క్రమశాలివి; నీవే సమర్థుఁడవు; నీవే ప్రజ్ఞావంతుఁడవు. మకరములకు నెల
వైన సముద్రము నూఱుయోజనముల వెడల్పు గలది. అట్టిసముద్రమును ఆవు
పాదమంతటిదిగా నెంచి దాఁటితివే! నీపరాక్రమ మెంతయుఁ గొనియాడఁదగి
నదిగా! వానరతిలకా! సకలప్రాణిభయంకరుం డగు రావణువలన నీకు భయములే
దు; కొంచెము తొట్రుపాటయినను లేదు. కాన నీవు సామాన్యమయినకోఁతి యని
నాకుఁ దోఁపలేదు. కపిశ్రేష్ఠా! విదితాత్ముఁడగు రాముఁడు పంపఁగా వచ్చినవాఁడవు
గావున నాతో మాటలాడుటకు నర్హుఁడవగుటచే మాటలాడను వచ్చును. ఎవ్వరికిని
నెదిరింపరానివాఁడగు రాముఁడు మహాబుద్ధిమంతుఁడు గాన, నెవ్వనినిగాని పరాక్రమ
మును దెలిసికొనక మఱియు నానావిధముల బరీక్షింపక యెచ్చటికిని బంపఁడు; అందు
ను విశేషించి నాయొద్ద కెంతమాత్రమును బంపఁడు. అట్టిరాముఁడు నిన్నుఁ బంపినందు
న నీవసామాన్యుఁడవని తెలియుచున్నది. నాభాగ్యవశమున ధర్మాత్ముఁడును సత్యసం
ధుఁడునగు రాముఁడును మహాతేజుండగు సుమిత్రానందవర్ధనుఁడు లక్ష్మణుఁడును క్షేమ
ముగ నున్నవారు. *కాకుత్స్థకులుఁడు రాముఁడు క్షేమమున నున్నయెడల తనప్రియు
రాలిని రాక్షసుండు గొనిపోయినందులకు గోపమునొంది యుగాంతకాలాగ్నియుంబో
లెఁ జెలరేఁగి సముద్రముచేఁ జుట్టంబడి యున్న భూమండలము నంతయు దహించుచు

---

* ఇందులకు మూలము. 'కుశలీయది కాకుత్స్థః కిన్నుసాగరమేఖలామ్ । మహీం దహతి కోపేన యుగాన్తాగ్నిరివోత్థితః' విశేషార్థము.-(కాకుత్స్థః) సురలకు-అనఁగా ఇంద్రుఁడు మొదలగునిర్జరులకు-గలిగిన పరిభవము సహింపఁజాలని కకుత్స్థునికులమునఁ బుట్టినవాఁడు. దీనిచే సురలపరిభవమునే పరిహరింపవలయును గాని తనపరిభవమును గాచని నియమమున్నదాయేమి? (సాగరమేఖలాం మహీం) సముద్రము మొలనూలుగాఁ గలభూమిని-సముద్రముచే చుట్టఁబడినభూమండలమునంతయుననుట, (కింనుదహతి) దహించెడివాఁడు లేదనుట. 'సాగరమేఖలామ్' అని భూమికి విశేషణముంచుటచే ద్రవద్రవ్యమగు సముద్రమున కొకకాణయును కఠినద్రవ్యమగు భూమికి మఱొకకాణయును లేని కారణము గలయంభా? సాగరజలములనే మూలగావించి భూమినిబోని దహించుటకు సమర్థుఁడుగాఁడా? యనియర్థము. లేక భూదేవి తనపత్నిగాన యామెకు సముద్రము పరిధానమగుటచే ఆపరిధానము నామెకు సురక్షితముగాఁ జేసినాఁడాయనుట. భూమికి తమర్యాద అనాదిగాఁ జేయఁబడియుండఁగా దీని నెట్లు గాల్పవచ్చు ననఁగా, (యుగాన్తాగ్నిరివోత్థితః) (కోపేన) కోపముచేత-అనఁగా భూమి మేరయంతయు నశింపఁ బ్రళయకాలమునందువలెనే యనుట. ఎట్టిప్రళయకాలమున భూమి మేరయు దక్కదనుట. (కిం న సాగరమేఖలామ్) అట్టికాలమున రాముఁడు క్షేమముగా నుండెనేని భూమి నేల దహింపఁడు. శక్తుఁడేని దహించునే-దహించునట్లు లేమియు లేక శక్తుఁడా యని యర్థము.

న్నాఁడా. దహింపలేఁడే! అట్లనఁగనేల? రాముఁడును లక్ష్మణుఁడు నిద్దఱును దేవతల
నైనను నడఁచుటకు శక్తిమంతులే. అయితే, నాదుఃఖములకుమాత్రము తీరు
గడబాటులేదు కాఁబోలు! అందువలననే వారలు శక్తిచూపకున్నారు. రాముఁడు న
న్నుఁ దలఁచుకొని దుఃఖముచే కృశింపకున్నాఁడుగదా? మఱియు నన్నుఁగూర్చి యెల్ల
ప్పుడును పరితపింపకున్నాఁడుగదా? ఆపురుషలలాముఁడు అట్లు దుఃఖమునొందక న
న్నుఁబొందుటకై కూఁడఁజేయవలసిన కార్యములను జేయుచున్నాఁడుగదా? ఆరాజ
కుమారుఁడు దీనత లేకున్నాఁడుగదా? తత్తదవశ్యకార్యములందు తెలివితేట తప్పకుం
డునుగదా? ఊరకుండక, పురుషుఁడు చేయవలసిన ప్రయత్నమును జేయుచున్నాఁడు
గదా? ఆపరంతపుఁడు * స్నేహితులయెడ మంచిమనస్సుగలిగి, వారలయెడ సామ
దానములను రెండుపాయములనే నెఱపుచుండునుగదా? శత్రువులయెడ, జయింపఁ
గోరి, దానభేదదండములను మూఁడుపాయములను బ్రయోగించునుగదా? మిత్రు
లకు దానేదేని యుపకారము చేయఁబడయునుగదా? ఆమిత్రులును తానేదేని యు
పకారము కోరఁగా నందులకై వారికి తన్నుఁబడయఁగలుగునుగదా? రాముఁడు మం
చిమిత్రులను మున్నిడుకొని మెలఁగుచున్నాఁడుగదా? ఆమిత్రులును, అతనిని ముఖ్యు
నిగాఁ బురస్కరించుకొని యుందురే కదా? ఆరాజకుమారుఁడు దేవతల ననుగ్రహిం
పఁ బ్రార్థించుచుండునుగదా? రాముఁడు నూరకుండక తానును స్వబలము నమ్మి ప్ర
యత్నములు సేయుచు దైవమునానుకూల్యమును బొందుచుండునుగదా? ఇట్లు మే
మిరువురమును దూరముగా నుండుటవలన రామునకు నాయందు స్నేహము పోకున్న
దిగదా? వానరోత్తమా! అతఁడు నాదుఃఖమును బోఁగొట్టునే కదా? రాముఁడెల్లప్పు
డును సుఖములనే యనుభవించుచుండఁ దగినవాఁడు; అతిసుకుమారుఁడుగాన దుః
ఖంబుల కెంతమాత్రము తగనివాఁడు. అట్టిరాముఁ డిప్పు డిట్టిమహాదుఃఖమునొంది
కృశింపకున్నాఁడుగదా. కౌసల్యయు, సుమిత్రయు భరతునియు, క్షేమవార్త, అ
ప్పుడప్పుడు వినఁబడుచుండునుగదా. నావిషయమై రాముఁడు దుఃఖపడుటవలన ను
న్మనస్కుఁడై యున్నాఁడుగదా. నాకార్యముమఱచి కార్యాంతరములందే మనసు
దగిలియుండఁడుగదా? నన్ను ఈవిపత్తునుండి కడతేర్చునా? భరతుఁడు తోఁబుట్టువు
లందు మిక్కిలి గారాముగలవాఁడు గాన, నాకుఁగా, భయంకరమైన యక్షౌ
హిణీసైన్యమును మంత్రులకాఁపుదల క్రిందఁ బంపునా? యేమి? వానరేశ్వరుఁడగు
శ్రీమంతుఁడు సుగ్రీవుఁడు, వీరులై దంతములను నఖములనే ఆయుధముగాఁ గలిగి
యుండు వానరులు చుట్టుబలసిరా, నాకొఱకై యిచ్చటికి వచ్చునుగదా! శూరుఁడును
శస్త్రాస్త్రవిదుఁడునై సుమిత్రకానందమును బెంచుచుండు లక్ష్మణుఁడు, ఇచ్చటికి
వచ్చి, బాణజాలంబులను బరఁగించి రాక్షసులను పటాపంచలు గావించునే కదా?

---

* దీనిచే మిత్రులయెడ ఎప్పుడుగాని భేదదండములు ప్రయోగింపరాదనియు శత్రులయెడ సామము చూపరాదనియుఁ దెలియునది.

యుద్ధంబున కన్నులు మిఱుమిట్లుగొనునట్లు ధగధగ జ్వలించుచు భయంకరమైనట్టి యస్త్రముచేత రావణుఁడును, వాని సుహృజ్జనులును జంపఁబడుటను, ఇంక స్వల్పకాలంబునఁ జూడఁగలనేకదా ! బంగారమువలె వలపుగొలుపుచు, తామరపూవుఁగమ్మవాసనను గుబులుకొనుచునుండు రాముని ముద్దునెమ్మొగము, నన్నెడఁబాసి, యాశోకంబుననైన విన్ననై కళదప్పినదై, జలమింతయుఁ దీసిపోయినపిదప యెండతాఁకున కందిన తామరవలె, వాఁడకున్నదిగదా? * ఎవ్వఁడు మున్ను ధర్మము నుద్దేశించి రాజ్యము దిగవిడిచినపుడును, తా నడవిఁ దిరుఁగునపుడును, అతిసుకుమారనగునన్ను వట్టికాలినడకతో నడవికిఁ దోడ్కొనిపోయినపుడును, కొంచెమేని చింతగాని, భయముగాని, దుఃఖముగాని పొందకుండెనో యట్టి మహాధీరుఁడు రాముఁడు, ఇప్పుడు నాయెడఁబాటు కలిగినప్పుడును హృదయమున ధైర్యము విడువకున్నాఁడే కదా ? 'రాముని బాసియుం బ్రాణములు నిలఁబెట్టుకొనియున్నానని' నిందింపకుఁడు. † ఈరామునికి తల్లిపైని, తండ్రిమీఁదను, మఱియేబాంధవువిషయమునను, నాయందుఁగల స్నేహముకంటె యెక్కుడుస్నేహము గలుగదు. నాయందుఁగలయంతమాత్రము స్నేహముగూడ లేదు. అతనిస్నేహమునకంతయు నాయందే యునికిపట్టు. కనుక నిట్టి ప్రేమాస్పదమగు నేను ప్రాణములువిడిచితినేని రాముఁడింతమాత్రము జీవింపఁడుగాన

---

* రాజ్యత్యాగమువలన చింత, అరణ్యమునం దిరుగుటవలన భయము, సీత కాలినడతో వచ్చుట వలన దుఃఖము అని తెలియునది.

† ఇందులకు 'నహ్యస్య మాతా న పితా న చాన్యః స్నేహాద్విశిష్టోఽస్తి మయా సమో వా । తావత్త్వహం దూత జిజీవిషేయం యావత్ప్రవృత్తిం శృణుయాం ప్రియస్య' అని మూలము. విశేషార్థము- ఈశ్లోకమున సీత ప్రణయకోపమునఁ జెప్పినదిగా నొకయర్థమును ప్రణయకోపములేక చెప్పినదిగా మఱియొకయర్థమును గలదు. ప్రణయకోపపక్షమున:—సీత 'రామునకే దోషముగాని నాదిగాదు' అని చెప్పఁగా హనుమంతుఁడు 'మనముమాత్రమే సరిగానడచుకొన్నామా? రాముని యెడఁబాసి యింతకాలముగా నీ ప్రాణములు విడువలేదుగదా ! అతనిం బాసియుం బ్రాణములు పెట్టుకొనవచ్చునా !' యని లోపలఁ దలంచుకొను నని తలంచి చెప్పుచున్నది:-(అస్య) ఈరామునికి, (మాతా, పితా) తల్లియుఁ దండ్రియు, (అన్యః) తక్కినబంధుఁ డెవ్వఁడయినను, (స్నేహాద్విశిష్టః) స్నేహమువలన నధికుఁడైనవాఁడు రామునికి నాయందుఁగల స్నేహముకంటె నెక్కువస్నేహమునకుఁ బాత్రుఁడైనవాఁడు(న) లేఁడు. (మయా సమో వా) నాకు సమానుఁడును లేఁడు. నాయందుఁ జూపిన స్నేహమంత స్నేహముగూడ రామునివలనఁ బొందినవాఁడు లేఁడనుట. లోకమునందు ఎవ్వరికిఁగాని, తల్లియందు తండ్రియందు తోఁబుట్టువనియిట్లు స్నేహము పెక్కుపై వ్యాపించుటగలదు. రామునికో తల్లులు మొదలగువారియందు నిట్లు స్నేహము గలుగదు. ఏలన అస్నేహమంతయు నాదిక్కునకే త్రిప్పఁబడినది. అతనిస్నేహమునంతయు నేనే యాఁకొంటిని. రామునకు స్నేహమంతయు నాయందే నిలిచియుండుటచేతనే, 'నమాంసం రాఘవో భుఙ్క్తే' అన్నట్లు భోజనమును 'అన్యత్ర స్థితం రామః' అన్నట్లు నిద్రయునువిడిచి [illegible] నాకడకురాఁగలఁడు. దన్నుచే బాధపడుచున్నవాఁడు [illegible] యుండఁగాఁ జూమనట్లు, రాముఁడు [illegible] తనదుఃఖము తీఱుటకై నాయొద్దకువచ్చియు నేను మృతు

* నా ప్రియుఁడు నన్నుఁ గొంపోవుటకై యుద్యోగించు వార్త నాకుఁ దెలియవచ్చువఱకు, రామదూతా! నేను బ్రతికియుండఁ గోరుచున్నాను' అనెను. * ఆ దేవి యిట్లు అత్యాదర

రాలై యుండుటఁజూచు నేని బ్రతుకఁడు. కాన యతనిని శాసితిమని నే నెట్లు ప్రాణము విడువవచ్చును? (యావత్ప్రవృత్తిం శృణుయాం ప్రియస్య కాపత్) ప్రియుఁడు నన్నుఁ దీసికొని పోవు వార్త వినునంత వఱకును, (జీవితుమిచ్ఛేయం) జీవింపఁగోరుచున్నదానను. నా శరీర మతనిది గాన నేను దానిని విడుచుటకు స్వతంత్రురాలను గాను. కాన యతఁడు వచ్చువఱకు నేను దానిని దాల్చియుండవలయును. అతనికోసరము దాల్చియున్నాను గాని అతనిని ఉపేక్షించి నాకోసరమై కాదు చుమీ. కాన యతనిని శాసితితోడనే ప్రాణములు విడువక పెట్టుకొని యుండుట నాతప్పుకాదు అని భావము. అతఁడు వచ్చువఱకును నేను జీవించి యుండవలయును. అతఁడు వచ్చినపిదపఁగూడఁ బ్రతికియుందు నేని యప్పు డిట్లు దుగ మని భావము. (దూత) ఇంతవఱకు 'వానర' అని సంబోధించుచువచ్చి యిప్పుడు దూతయని సంబోధించుట రామునిపైఁ గల ప్రణయకోపము అతని దూతపర్యంతము వ్యాపించుటవలన నని తెలియునది. రాముఁడు పంపినవాఁడవుగదా నీవుగూడ. కావుననే యిట్లు నాపై దోషము నెంచెదవని సీత సంబోధనాభిప్రాయము. ప్రణయకోపము లేనిపక్షమున:- (అస్య) ఈ రామునికి, (మాతాచ) తల్లియు, (పితాచ) తండ్రియు, (అన్యః) ఇతరుఁడగు బంధువును, (విశిష్టః) నాకంటె నధికుఁడైనవాఁడుగాని, (మయాసమోవా) నాకు సముఁడైనవాఁడుగాని, (న) లేఁడు. నాకు అతనియందుఁగల స్నేహము మఱొకనికి లేదనుట. కావుననే (తావత్ త్వహం... ప్రియస్య) రాముఁడు నన్నుఁ దోడ్కొనిపోవు వార్త వినువఱకు బ్రతికియుండఁగోరుచున్నానని యర్థము. అతనియందు నావలె స్నేహ మెవ్వరికిని లేదు. ఇట్టిదాననుగనుకనే నాతని వార్త వినువఱకే బ్రతికియుండఁగోరెదను. వినకపోవుదునేని ప్రాణములే విడుతునని భావము.

* ఇందులకు, 'ఇతీవ దేవీ వచనం మహార్థం తం వానరేంద్రం మధురార్థముక్త్వా। శ్రోతుం పునస్తస్య వచోఽభిరామం రామార్థయుక్తం విరరామ రామా' అని మూలము. విశేషార్థము:—(ఇతీవ) ఇటువలె, ఋషి పూర్వము ప్రణయకోపముచేత సీత చెప్పిన కొన్ని వాక్యములను స్పష్టముగాఁ జెప్పినాఁడు. ఇప్పుడు ప్రణయధారానూత్నమునకు పరిచితుఁడు గాఁడుగనుక (ఇతీవ) అని దానిని సామాన్యముగా చెప్పివిడిచినాఁడు. (దేవీ) అంతఃపురవృత్తాంతము అన్యులకుఁ దెలియుట యశక్యముగదా. (వచనంమహార్థం) గొప్ప యర్థముగల మాటను- అంతరంగులకుఁగూడఁ దెలియ శక్యముగాని మాటను అనుట. (తంప్రతి) ఆ రామునిం గూర్చి- రాముని విషయమై, (వానరేంద్రం) వానరశ్రేష్ఠుఁడైన హనుమంతుని- రాముని విషయమై సీనివలె నిర్వాహకుఁడైనవాఁడు వేఱొక వానరుఁడు లేఁడు. కాన వానరేంద్రుఁ డనఁబడినాఁడు. సుగ్రీవుఁడుగూడ నేవత్వపుకామ్యగలవాఁడుగా నుండుటచేత వానరేంద్రుఁ డగునుగాని పారతంత్ర్యకాష్ఠ గలవాఁడు హనుమంతుఁడే కాన వానరేంద్రుఁ డనఁబడెనని తెలియునది. అవచనము, (మధురార్థమ్) మధురమైన విషయముగలది. ఇది నాకుఁ జేయవలదిగాదని విడుచుటకుఁ దగనిదియనుట. (ఉక్త్వా) చెప్పి- 'హనుమంతుఁడును అతని స్వామియు సుఖముగానున్నారు. నాకుఁగదా బ్రతుకు సందేహమైన' దను మాటను జెప్పి, (శ్రోతుం పునస్తస్యవచోఽభిరామమ్) మనోహరమైన యతనిమాటను మరల వినఁగోరి- వశించినవారినిగూడ మరల నుజ్జీవింపఁజేయు సామర్థ్య మితనిమాటల కున్నదని నిశ్చయించి స్వనాశితపక్షమును ఉజ్జీవింపఁజేయు వాక్యసమూహమును వినఁగోరినదై, (రామార్థయుక్తం) రామప్రయోజనముతోఁ గూడిన యామాటను వినఁగోరినదై, (విరరామ) ఊరకొనెను. బహుకాలము తానుమాటాడినది- స్వామివార్తను చెప్పునేయందునను ఁజెప్పుట యుక్తముగానందున, ఊరకుండి స్వామివార్తకు అవకాశము నిచ్చినది. (రామా) మనోజ్ఞ

శ్రేష్ఠునితో మిక్కిలియు నర్థముగలిగిన మధురం బగుమాటం జెప్పి యంత రామునిగు
ఱించినదగుటం జేసి మిక్కిలియు మనస్సునకింపై యొప్పు నతనియుత్తరమును విన గో
రినదై యందులకు నవకాశము నొసఁగుటకుగా తాను మాటాడుట విరమించినద
య్యె. భయంకరపరాక్రముండగు హనుమంతుఁడు సీత చెప్పినమాట విని శిరంబునఁ
జేమోడ్పు గీలించి యాబిడతో 'తామరసాక్షి ! నీ విచ్చటనున్నావని రాముఁ డెఱుఁ
గఁడు. తామరరేకులవంటి చక్కనికన్నుంగవ గలనీవంటి సుందరినిగూడ రాముఁడు
విడిచి నిలుపోవునా? కావుననే, శచి యనుహ్లాదునొద్ద నుండుట నెఱుంగమిచే నింద్రుఁ
డాబిడను గొనిపోవకుండునట్లు, నిన్నుఁ దీసికొనిపోవకున్నాఁడు. అహ్లాదునొద్ద నుండు
టఁ దెలిసినపిదప నింద్రుఁ డాశచిని గొనిపోయినట్లు, నేనుబోయి చెప్పినంతనే తాను
వచ్చి నిన్నుం గొనిపోవఁగలఁడు. నాచే నీసంగతి విన్నంతనే రాముఁడు వానరులు నెలుఁ
గుబంట్లును నిండియున్న మహాసైన్యమును వెంట నేతిసికొని వేగముగా నిచ్చటికి వ
చ్చును. సముద్రమును, కలఁచి పుచ్చరానిదానినిగూడ, రాముఁడు బాణముల నరిక
ట్టి దాఁటివచ్చి యీలంకయందు రాక్షససమూహమంతయు రూపు మాయునట్లు
చేయఁగలఁడు. అప్పుడు రామునికి మార్గమున నడుమ మృత్యువుగాని దేవతలుగాని
యసురులుగాని యడ్డమువచ్చినను రాముఁడు వారలనుగూడఁ జక్కాడునే! ఇఁక రా
క్షసులను జంపునని చెప్పనేల? పూజ్యురాలా ! రాముఁడు నిన్నుఁ జూడకుండుటవలన
దుఃఖసముద్రమున మునిఁగి సింగంబుచేఁ బీడితమగు నేనుంగువలె నెంతమాత్రము
సుఖము గానకున్నాఁడు. దేవీ ! సొగసయిన కన్నుంగవగలిగి, చక్కనై దొండపండు
వంటి పెదవితోఁగూడి, సుందరములయిన కుండలములచే నొప్పుచు, నిండుచందురు

రాత్రైవది - రాముఁడు దూరమునందున్నవాఁడే కాని యిట్టి యవస్థయందుఁగూడ అదియాత్మీయాప్యమును కన్నా
రఁజూడ నోఁచకపోయినాఁడని యర్థము. టీక:-(ఇతీవ) ప్రణయధారాయందలి వినయమువంతయుఁ జె
ప్పుట యశక్యముగాన (ఇతీవ) ఇటువంటిదని సామాన్యముగా అనువదించినాఁడు. (దేవి) దేవికి వల్లభుని
గురించిగల్గ ప్రేమాతిశయవ్యవహారము బయటివారికి గోచరముకాదుగదా. (వచనం మహార్థం) తేఁటలుబయ
టివారికి కాదు. దాని నుపదేశించు మహాత్ములకుఁగూడ తెలియ శక్యముగానిది, (తంవానరేంద్రం) అప్రసి
ద్ధుఁడైన వానరశ్రేష్ఠుని - వేదశాస్త్రాభ్యాసము అభిషిక్తుఁడైన వానరేంద్రుఁడు సుగ్రీవునికంటె మాకతం
త్రిశాస్త్రము అభిషిక్తుఁడైన యితఁడే అతిశయుఁడుగాన వానరేంద్రుఁ డనఁబడెను. ఇటువంటి యవ
స్థయందు సీతాదేవిముఖమునుఁజూచి యిట్లు మాటాడుట సుగ్రీవునికి లభింపఁదయ్యెఁగదా. ఇట్టిది లభించిన
హనుమంతునికి, (ఉక్త్వా) చెప్పి- హనుమంతునికిని అవిప్యాములు రామసుగ్రీవాదులకును ఉక్తమాకమైన
మహార్థమును జెప్పి, (శ్రోతుంపున ర్వ్య ఇచోధిరామమ్) ప్రతీక్షించియుండినవారు స్వరూపసత్తను కలి
గించినవాఁడుగాన ప్రాణముపోయినవానిఁగూడ ప్రాణములఁ గలిగింప నిచ్చయించుకొనె న్నుఁడు. నన్నుఁబోలె నెవ
త్తువలెనున్న రాముని సత్తకొందనవానిగాఁ జేయుము చెప్పుము కుశలుఁడగు హనుమంతునివచనము విన
దగునని కోరి, (విరరామ) తాను పలువిధములఁ జెప్పి తాను మాటాడునంతకు నతఁడు బదులు చెప్పుటకు వీలు
లేమిచే అతని కవకాశమిచ్చినది, (రామా) సుందరియైనది. ఈమె మాటలసౌందర్యమును ఒకకవియా
నామతోడా తాన్నై చక్క కనుభవించుట రామునికి లేకపోయెనని బుద్ధి ఖిన్నుఁడగుచున్నాఁడు.

యుద్ధంబునం గొనిపోవుటకు మృత్యువు వెదకుచున్నది సుమీ ! వానరా ! విభీష
ణుని పెద్దకూఁతురు నల యనునది యొక్కతె కలదు. అది తనతల్లి పంపఁగా, నాయొ
ద్దకువచ్చి యీసంగతియంతయుఁ జెప్పినది. వానరశ్రేష్ఠా ! నాప్రాణనాథుఁడు రా
ముఁడు, నన్ను శీఘ్రముగాఁ బొందఁగలఁడు. ఇందుల కెంతమాత్రము సందేహము
లేదు. ఏలనఁగా నా యంతరాత్మ నిర్మలముగా నున్నది. మఱియు రామునియందు
గుణములు పెక్కులు గలవు. వానరా ! మిక్కిలియుఁ గొప్పకార్యములందు పట్టు
దలయు, అట్టికార్యముల సేయుటయు, బలమును, క్రూరత్వము లేమియు, కృతజ్ఞత
యు, శౌర్యమును, శక్తియును, ఈ గుణములన్నియు రామునియం దున్నవి. జన
స్థానమునందు తమ్ముఁడు లేక తానొక్కఁడే యసహాయుఁడై, పదునాలుగువేల రాక్ష
సులను జంపినట్టి రామునితో, అట్టి మహావీరునితో, పగ పెట్టుకొన్నవాఁ డెవ్వఁడు
దుఃఖపడకుండును ? పురుషలలాముఁ డగురాముఁడు ఎన్నికష్టములచేతనైనను ఎంత
మాత్రము చలింపఁడు. దేవేంద్రుని ప్రభావము శచీదేవికిఁ దెలిసినట్లు రాముని
ప్రభావము నే నెఱుంగుదును. హనుమంతా ! శూరుండగు రాముం డనుసూర్యుఁడు
బాణసమూహములను కిరణములను బరపి, శత్రువులగు రాక్షసు లనెడి జలమును
శోషిల్లఁ జేయఁగలఁడు ' అనెను. ఇట్లు మాటిమాటి మిక్కిలియుఁ జెప్పుచును, రాము
నింగూర్చి శోకంబున మ్రుక్కి, కన్నులునిండ కన్నీరు గ్రమ్ముకొని, యున్న యా చెలువం
జూచి హనుమంతుఁడు 'నేనుబోయి యీవృత్తాంతమును జెప్పఁగానే రాముఁడు వానర
భల్లూకసమూహములు నిండియున్నట్టి మహాసైన్యమును వెంటనే వెంటఁ దీసి
కొని శీఘ్రముగా నిచటికి రాఁగలఁడు. వరాననా! అనిందితా ! ఇంతేల ! ఇటుగాదేని
నీవు పడుచున్న యీదుఃఖము నిప్పుడే పోఁగొట్టెదను. ఏడువలదు. నీవు నావీఁపుపై
నెక్కుము. నిన్నిపుడే రామునొద్దకుఁ దీసికొనిపోయెదను. నిన్ను వీఁపుపయినుంచు
కొనియే సముద్రమును దాఁటిపోదును జుమా. నిన్ను మోసికొనిపోవుటకు నాకు శ
క్తి కలదో లేదోయని శంకింపవలదు. ఈలంకనుగాని రావణునితోఁగూడ మోసికొని
పోవంజాలుదును. సీతా! అగ్నిహోత్రుండు వేల్వంబడిన హవిస్సును దేవేంద్రున కొ
సంగునట్లు, నే నిప్పుడు నిన్నుఁగొనిపోయి ప్రస్రవణపర్వతమం దున్నరామునకు నొ
సంగెదను. సీతాదేవీ ! లక్ష్మణుండును దానునుగూడి, రాక్షసవధంబునకై పూనిన
వాఁడై, యట్లు రాక్షసవధంబునకుఁ బ్రయత్నించువిష్ణుదేవుండుంబోలె విలసిల్లుచున్న
రాముని నిప్పుడే చూడఁగలవు. నిన్నుంజూచుటకై నానావిధంబులఁ బ్రయత్నములు
సేయుచు ఆశ్రమంబునం దున్నయా మహాబలుని, నాకపృష్ఠం బనుస్వర్గదేశంబునఁ
గూర్చున్న దేవేంద్రునింబోలెఁ దేజరిల్లుచున్న రాముని, నిప్పుడె చూడఁగలవు. కల్యా
ణీ!దేవీ! నావీఁపుపై నెక్కికొనుము. ఉపేక్ష సేయవలదు. రోహిణి చంద్రునితోఁ గూ
డునట్లు రామునింగూడఁ గోరుము. నీవు నావీఁపుపయి నెక్కి యాకాశమార్గమున
చంద్రునితోను మహాదీప్తిమంతుఁడగు సూర్యునితోను మాటలాడుచున్నదానవై, యనా



1153. హనుమంతుఁడు సీతకుఁ రాముని యునికి చెప్పుచుండుట.

యానముగాఁ బోయి యాకాశమును సముద్రమును గడుపుము. అమ్మా! నీవు ఆఁడుది గావున నిన్నిచటనుండి దీసికొని పయనము కాఁగానే రాక్షసు లొకవేళ నన్నుఁబట్టుకొందురని జంకెదవా? ఈలంకలోనున్న వాఁ డెవ్వఁడుగాని యాకాశమున నావెంటఁబడి నాతో సాటిగా రాఁజాలఁడు. వైదేహీ! నే నెట్లు సులభముగా సముద్రమును దాఁటి యిచ్చటికి వచ్చితినో, అట్లే, కష్టము లేక నిన్నెత్తుకొని, యాకాశమార్గంబున మరలి పోఁగలను. సందేహము లేదు. చూడు.' అనెను. సీతయు, వానరతిలకుం డగుహనుమంతుఁ డాడినయద్భుతవాక్యమునువిని, హర్షమున నంగములెల్ల పులకింప, నతనిం జూచి, 'కపియూథనాథా! హనుమంతా! నీవు బహుదూరము నన్ను మోసికొనిపోవఁ గోరుచున్నావే! ఇదియెట్లు? ఇందువలననే నీ వచ్చము కోఁతివయితివని తలఁచుచున్నాను. వానరతిలకా! నీదేహమో మిక్కిలియల్పము. ఇక్కడనుండి నాపతియగు రాముఁడున్న చోటికి బహుదూరమున్నది. నీ వక్కడికి నన్నుఁ దీసికొని పోవఁ గోరుచున్నావే. ఇదియెట్లు! వింతగానున్నదే!' అనెను. కాంతిమంతుఁడగు నావాయుకుమారుఁడు హనుమంతుఁడు, సీత తన్నిట్లు పరిహాసముగా చెప్పినదివిని, తనకట్లు క్రొత్తగాఁగలిగినయవమానమునుగుఱించి తనలోఁ దాను 'ఈనల్లనికన్నులచెలువ! నాబలమునుగాని నాప్రభావమునుగాని యెంతమాత్ర మెఱుంగదు. కావుననే యిట్లుచెప్పినది. కాఁబట్టి, సీత నా నిజరూపమును యథేచ్ఛముగాఁ జూచుఁగాక!' అని చింతించెను. ఇట్లప్పుడు పగవారిని మర్దించునాకపిసత్తముఁడు హనుమంతుఁడు, చింతించి, నిజ మయిననతనయాకారమును సీతకుఁ జూపెను. ఆ వానరశ్రేష్ఠుఁడు బుద్ధిమంతుఁడుగాన తన మేను పెంచుటకు నయితిగా *నాచెట్టునుండి నేలకు దూఁకి, సీతకు నమ్మిక కలుగుకొఱకు, తనదేహమును పెంప నారంభించెను. వానరోత్తముఁ డాహనుమంతుఁడు, అట్లు పొడవుగా పెరిఁగి మేరుమందరపర్వతములవలెఁ జూపట్టుచు, జ్వలించుచున్న యగ్నిహోత్రమువలె బ్రకాశించుచు, సీతయెదుట, వృక్షమూలమున నిలఁబడెను. అట్లు పర్వతాకారుఁడై, యెఱ్ఱని ముఖమును వజ్రములవలె కఠినములగు కోఱలును నఖములును గలిగి భయంకరముగాఁ జూపట్టుచున్న యమ్మహాబలుఁడు హనుమంతుఁడు సీతనుజూచి, కొండలతోను వనములతోను గోటబురుజులతోను ప్రాకారపురద్వారములతోను గూడినయీలంకాపట్టణమునయినను, దీనినాథుం డగురావణునితోఁ గూడఁ బెకలించి తీసికొనిపోవ నాకు శక్తిగలదు. దేవీ! అట్లగుటం జేసి, భయమువలదు. బుద్ధిని దిటవుగాఁ జేసికొనుము. ఉపేక్ష సేయకుము. రాముని లక్ష్మణుని దుఃఖము లేనివారి

* ఇట పెరుఁగుటకొఱకు చెట్టునుండి క్రిందికి దిగుట తెలియుచున్నది. దీనింబట్టి మునుపు చెట్టునుండి దిగెన నఁగా చెట్టు నగ్రభాగమునుండి సీతకు దాపుననున్న కొమ్మకు దిగెనని తెలియునది-గోవిందరాజులు. చెట్టుక్రిందనున్నవాఁడు అచటనే పెరిఁగినచో ఆయుఱవడికి చెట్టుకొమ్మలు విరిగి సంగతి రాక్షసులకుఁ దెలియవచ్చునని తలఁచి అవ్వలికి పోయి పెరిఁగినాఁడని గ్రహించునది—మహేశ్వరతీర్థులు.

రాజసుత సీత, వాయుదేవుని ఔరసపుత్త్రుఁడును భయంకరాకారుఁడు నగుహను
మంతునింజూచి 'మహాకపీ! నీధైర్యమును నీబలమును నేను జక్కఁగా నెఱుఁగ
నయితిని. నీవు వాయుదేవునివలె నతివేగగతి గలవాఁడవనియు, అగ్నిహోత్త్రునివలె
అద్భుతం బగుతేజము గలవాఁడవనియు నాకుఁ జక్కఁగా దెలియుచున్నది. వానర
పుంగవా! ఇట్టి నినుబోఁటివాఁడుగాక సామాన్యుఁడగు మఱియొకఁడు కొలఁదిలేని
సముద్రమును దాఁటి యీదరి కెట్లు రానేర్చును? నీవు రాక్షసులకుఁ జిక్కక పోఁగల
వనియు, నన్నును దీసికొని పోఁగలవనియు, నాకుఁ దెలియ నయినది. అయినను
ఆమహాత్మునికార్యము నడుమ విఘ్నములచే జాగుపడక శీఘ్రముగా సిద్ధించునట్లు
ఆలోచింపవలయును సుమీ. అనఘా! కపిసత్తమా! నేను నీతోఁగూడ వచ్చుట
యొంతమాత్రము యుక్తముగాదు. ఏలనఁగా నీవు వాయువేగమంతటివేగము గల
వాఁడవు. నీవేగంబున నేను భ్రమిసి సొమ్మసిల్లుదును. నీవు నన్ను వీఁపుపయి ని
క్కించుకొని యతివేగమునఁ బోవుచుండఁగా నేను సముద్రమునకుఁ గొంచెము
మీఁదుగా నాకాశమునఁ బోవునపుడు, ఆసముద్రమునుజూచి భయంబున నీవీఁపు
నుండి యందుఁ బడుదును జుమీ! అట్లు తిమిమత్స్యములును మొసళ్లును సా
మాన్యములగు మత్స్యములునునిండి యుండు సముద్రమునం బడఁగానే, పరవశనై
యున్న నేను శీఘ్రముగా సముద్రమందలి జలజంతువులకు మిక్కిలి మేలయిన
యాహారమగుదును. కపివరా! నీవు శత్త్రువులను నాశము నొందించువాఁడవే. అ
యినను నీతోఁగూడ నేను రాఁజాలను. ఏలనఁగా, ఎవ్వఁడుగాని తా నొక్కఁడే
యైనచో; రక్షింపవలసిన మఱొక్కఁటిగూడఁ గలవాఁడేని, యాపత్త్యవస్థనుబట్టి
వాని కాపద గలుగునేమో యని సందేహపడవలసివచ్చుచున్నది. ఎవ్వరికేకాదు,
నీబోఁటివానికిఁ గూడ, నీయంతటఁగాక రక్షింపవలసినట్టి నేనుగూడఁ గలుగుదునేని,
నన్ను రక్షించువిషయమై నీ కాపద కలుగవచ్చునను శంక పుట్టుచున్నది. ఇందులకు
సందేహము లేదు. ఎట్లనఁగా నీవు నన్నుఁ దీసికొనిపోవుచుండుటఁ జూడఁగానే దురా
త్ముఁడైన రావణునాజ్ఞచే భయంకరపరాక్రము లగురాక్షసులు పెక్కండ్రు నీవెం
టంబడుదురు. వీరా! అట్లు శూరులగు నారాక్షసులు శూలములును ఇనుపగుది
యలును దాల్చి నిన్నుఁ జుట్టుకొందురు. అంత నీ వొక్కఁడవు కావే. నీకు, రక్షిం
పవలసినదానను నేనొక్కతియు నుండుటవలన విపత్తు గలుగు ననుసందేహముగలు
గుచున్నది. ఆరాక్షసు లాయుధములు గలవారలు; అనేకులు. నీవొక్కఁడవు; నిరా
యుధుఁడవు. అట్లు వారు ఆకాశంబున నిన్నుఁ జుట్టుముట్టుకొనఁగా, నీకు నీయంత
యుద్ధము సేయుటకును నన్ను రక్షించుటకును నెట్లు శక్యమగును? కపిసత్తమా! నీవు
క్రూరకర్ములగు నా రాక్షసులతో యుద్ధము సేయుచుండఁగా, నేను భయపీడితనై,
నీవీఁపున నుండి క్రిందఁబడుదును. వానరేంద్రా! నేను పడుట యటుండఁగా, భయం

నట్లో జయించినను జయింపవచ్చును. లేక, యొకవేళ నీ వపజయము నొందక పోయినను వారివంకఁ దిరిగి యుద్ధముసేయుచు పరవశుఁడవై యుందువుగాన నేను పడఁగానే నీకుఁ దెలియకయే పాపాత్ము లగురాక్షసులు నన్నుఁ బట్టికొనిపోవుదురు. యుద్ధమున జయమే కలుగుననికాని యపజయమే కలుగుననికాని నిశ్చయము కానరాదుగదా. కాన నీకపజయము కలిగినను కలుగవచ్చును. అప్పుడు ఆరాక్షసులు నీహస్తమున నుండి నన్ను లాగికొనిపోయినను పోదురు; లేక నఱికివేసినను వేయుదురు. నేను పడకపోయినను నీవు పరాజయము నొందకపోయిననుగాని, రాక్షసుల వట్టితర్జనములకే నాకుఁ బ్రాణవిపత్తు కలిగినను కలుగవచ్చును. అప్పటికి, వానరతిలకా! నీ వింతదూరము పడినపాట్లంతయు, నిష్ఫలమేయగును. నీ వొక్కఁడవే సమస్తరాక్షసులను జంపుటకుఁ జాలుదువుగాక! అయినను, రాక్షసులు నీచేతనే చంపఁబడుదురేని, రామునికీర్తి కొఱఁతపడును. అటుగాదేని, రాక్షసులు నన్నుఁ దీసికొనిపోయి, యీ వానరులుగాని రామలక్ష్మణులుగాని యెంతమాత్రము నెఱుఁగరానట్టి రహస్యప్రదేశమున దాఁచిపెట్టినను పెట్టుదురు. అంత నీవు నాకొఱకై తొడంగిన ప్రయత్నమంతయు వ్యర్థమగును. విషయ మిట్లున్నదిగాన, నీవు పోయి నాసంగతిని విన్నవించి యీ రామునితోఁగూడ నిచ్చటికి వచ్చితివేని, నాకు మిక్కిలియు మేలుగలుగును. మహాబాహూ! మహాత్ముఁడగు రాముని ప్రాణములును, అతని తమ్ముని ప్రాణములును, నీరాజగు సుగ్రీవుని బంధువుల ప్రాణములును, ఇప్పుడు నన్నాశ్రయించి నిలిచియున్నవి. ఇట్టి నాకు ప్రాణభయము కలిగెనా, ఇందఱ ప్రాణములును దూలును. రామలక్ష్మణు లిరువురు నింతవఱకే నన్నుగుఱించి శోకమునను పరితాపమునను కృశించియున్నారు. ఇంక నాకుఁ బ్రాణాపాయ మేదైనఁ గలుగునేని, యింక నన్నుఁ బడయునాశను దిగవిడిచి, వానరులును భల్లూకములును రాముని అందఱును ప్రాణములు తుదముట్ట విడువఁగలరు. వానరపుంగవా! నేను భర్తయందలి భక్తిప్రాముఖ్యకారణముగా, రాముఁడుదక్క మఱియొకపురుషుని దేహమును దాఁకనోపను. 'అయితే రావణుఁడు నిన్నుఁ దాఁకలేదా?' యందువేని, అప్పుడు నాకేమి సేయుటకు శక్తి లేక పోయెను. నానాథుఁడు దగ్గఱలేకుండెను. నేనును దుఃఖమునఁ బరవశురాలనై యుంటినిగాన రావణుని మేను బలవంతముగాఁ దాఁకనయినది. అందుల కేమిసేయవచ్చును! రాముఁడిచ్చటికివచ్చి, రావణుని బంధువులతోఁగూడ వధించి, నన్నిచ్చటినుండి తీసికొనిపోవునేని, యదియె యతనికిఁ దగియుండును. మాఱులేక యుద్ధంబునఁ బగవారి మర్దించు నామహాధీరుని రాముని పరాక్రమములు పెక్కులు నేను వినియున్నాను; జూచియునున్నాను. దేవతలుగాని, గంధర్వులుగాని, నాగులుగాని, రాక్షసులుగాని యెవ్వరును యుద్ధంబున నతనికి సరిగారు. పరాక్రమంబున దేవేంద్రుని బోలినమహాబలుండు రాముఁడు, ధనువును జిత్రగతులం బచరించుచు, లక్ష్మ

ఆ వీరుని నెవ్వఁడు యుద్ధంబునఁ దేఱిచూచి నిలువనోర్వఁగలఁడు! వానరోత్తమా యుద్ధంబున మత్తిల్లిన దిగ్గజమువలె నిలిచి పగవారిం బోరుల నుక్కడఁచుచు ప్రళయకాలసూర్యునివలెఁ దేజరిల్లుచు, ఆసూర్యునికిరణంబులంబోని బాణంబులం బరఁగించుచు రాముఁడు లక్ష్మణుండును దాను నడరఁగా, అతనితోఁ కోర్చువాఁ డెవఁడు? వానరోత్తమా! నీవు నాపతియగు రామునిని, లక్ష్మణునిని, వానరయూథపతుల నందఱను, ఇచ్చటికి శీఘ్రముగాఁ దోడ్కొనిరమ్ము. రాముంగూర్చి చిరకాలము దుఃఖంబునఁ గంది కుందుచున్న నాకుఁ బయింబయి సంతోషము గలుగనట్లు గావింపుము' అనెను. * ఇది ముప్పదియేడవసర్గము.

హనుమంతుఁడు సీతతో రాముని కానవాలిమ్మనుట. సీత కాకాసురవృత్తాంతమును జెప్పి చూడామణి నిచ్చుట.

అంత నాకపిసింహుఁడు హనుమంతుఁడు సీత చెప్పినమాట విని మాటనేర్పరి గావున ధర్మయుక్తమయిన యామాటకు మిక్కిలి సంతుష్టుఁడై యాబిడంజూచి "దేవీ! నిన్ను దర్శించిన శుభంబు లాదవు. † ఇట్టి నీవు చెప్పినది మీ స్త్రీస్వభావ మగుభయాదులకును మీబోఁటి పతివ్రతలు పాటించు వినయవృత్తికిని తగినదిగాను మిక్కిలి యుక్తముగాను నున్నది. మిక్కిలి వెరఁగి యున్నా వీవుపయినెక్కి నూఱుయోజనముల వెడలుపు గల సముద్రమును దాఁటుటకు, స్త్రీ కెంతమాత్ర మలవిగాదేకదా దేవీ! జనకరాజుకడుపునఁ బుట్టితివి; కాన వినయసంపన్నురాలవు. కనుక 'రాముఁడు తప్ప మఱియొకపురుషుఁడు నన్నుఁ దాఁకఁదగదు' అని నీవు చెప్పిన రెండవకారణము ఆమహాత్మునిపత్ని వయిననీకుఁ దగియున్నది. దేవీ! నీవుదక్క మఱియెవ్వరి పరమధర్మిష్ఠ మైనయిటువంటిమాటఁ జెప్పును? దేవీ! నాముందట నీవు రామవిరహము సైఁపక యురిపోసికొనుట మొదలుగాఁ గావించిన వ్యాపారములును రావణునిం దృణీకరించి యాడినమాటలును, అంత వృత్తాంతమును మిగులు లేనట్లు రామునకు వినిపింపఁగలను. దేవీ! నీకు దుఃఖహేతువు లయినకారణముల ననేకము

---

* ఈసర్గమున భక్తిగలవారికి భగవత్ప్రాప్తికిఁగాను ఉపాయాంతరము వాఞ్ఛయుండుట స్వరూపవిరుద్ధమనియు భగవంతుఁడే యందుల కుపాయమనియు సీత తెలిపినదయ్యె.

† ఇందులకు 'స్త్రీత్వం నతు సమర్థంహి సాగరం వ్యతివర్తితుం। మధిష్ఠాయవిస్తీర్ణం శతయోజనమాయతమ్' అనిమూలము. అర్థాంతరము- (సాగరస్య శతయోజనమాయతం విస్తీర్ణంచయాం) సముద్రము నకుఁగల నూఱుయోజనములంగి వెడలుపును నిడుపును గలదన్ను, (అధిష్ఠాయాపి) ఎక్కినప్పటికిని, (స్త్రీత్వం వ్యతివర్తితుం నసమర్థంహి) నీ స్త్రీత్వముబోవుట శక్యముగాదుగదా- సముద్రమువలె నూఱుయోజనముల వెడలుపును అంతనిడివియు నేను గలవాఁడనుగాఁ బెరిఁగితినని అట్టినామైనెక్కినను నీవు స్త్రీవగుటచేఁ బుట్టునీటిశీలతను బోనేరదనిభావము.

గోరి యాస్నేహమున నామనస్సు కరఁగి యిట్లు చెప్పితినిగాని వేఱుగాదు. లంకను
ప్రవేశించుట కష్టముగా నుండుటంబట్టియు మహాసముద్రమును దాఁటుటయు వల్లె
యుండుటంబట్టియు, ఆరెంటిని సాధించుటయే సామర్థ్యముగాన అట్టి సామర్థ్యము
నాకుఁ గలిగియుండుటంబట్టియు, దానినిఁ జూపుటకై యిట్లు చెప్పితినిగాని వేఱుగాదు.
రఘుకులదీపకుఁ డగురామునితో నిన్నిప్పుడే చేర్ప నాకు తహతహగానున్నది. దాని
చేతను, అధికంబగు నెయ్యముచేతను, భక్తిచేతను, నే నిట్లు చెప్పితినిగాని మఱి
యొకదానిచేతంగాదు. అనిందితా! నీవు నాతోఁగూడ వచ్చుటకు సమ్మతింపవేని,
నేను వచ్చి నిన్నుఁజూచినది రామునికిఁ దెలియునట్లుగా, నేదేని యొకయానవాలిమ్ము;
దానింబట్టి రాముఁడు తెలిసికొనును గదా' అనెను. దేవకన్యను బోలియున్న
యాసీత, హనుమంతుఁ డిట్లు చెప్పినది విని, యంత నానవాలిచ్చునదియై
పురుషునితోడి యేకాంతంబున జరిగిన యొకవృత్తాంతము దలఁపునకు రాఁగా
కన్నీళ్లు గ్రమ్మి యాఁగుటచే నక్షరములు తొట్రిలుచుండ మెల్లఁగా, నతనితో
'మునుపు చిత్రకూటమునకు దాపుగా నున్నయొకపర్వతమునందు ఈశాన్యపు
దిక్కున, మందాకినికి సమీపముగా, సిద్ధులాశ్రయించినదియు ఫలమూలము
లును జలములును అవ్వారిగా గలదియు నగు నొకప్రదేశము గలదు. అందుఁ గల
తాపసాశ్రమములో నేను వసించియుండఁగా నొకటి జరిగినది. అది మిక్కిలియు మే
లయినగుఱుతగును. దాని నిదె నీకుఁ జెప్పుచున్నాను. నీవు దీనిని నాప్రియుఁడగు
రామునకుఁ జెప్పుము. నే నచ్చట నానావిధములయినపుష్పముల మేలివాసనలు గుబా
ళించుచుండు నుపవనముల సమూహములందు విహరించి, చెమటం దడిసి, నీతోడప
యిఁ గూర్చుంటిని. అంత నొకకాకి మాంసముపయి పేరాసచే నాచన్నుఁగవనడుమ
ముక్కుతోఁ బొడిచినది. నేను మంటిగడ్డ నొకటి నెత్తివైచి యాకాకిం దోలితిని. అయిన
నది యెంతదోలినను బోక నాచన్నుఁ బొడుచునదై యచ్చటనే దాఁగియుండెను. మ
ఱియు నది మాంసముగావలసియుండుటచే నవ్వలికిఁబోక నాస్తనమాంసముపయి
నే కన్నువైచి యుండినదిగాని దానిని విడిచినదిగాదు. అట్లు కాకిచే నావస్త్రము వీడఁగా
నేను దానినిదోలుటకై వస్త్రము బిగిగా నుండుకొఱకు మొలనూలిచ్చి బిగించుకొను
చు నాపయిఁ గోపముగొనియుండఁగా నీవు చూచితివి. నే నట్లుకోపముగొని నీయొ
డినుండి లేచి కాకివెంటంబడి తఱుముచు దాని నివారింపఁజాలకుండఁగా నీవు నన్నుఁ
బరిహసించితివి. అందులకు నేను సిగ్గునొంది, యప్పుడు కాకియు నాహారలోభమునఁ
జేఁగాఁ జేయునది లేక మరలి నీయొద్దకువచ్చి బడలినదాననగుటచే కూర్చుండియున్న
నీతోడవయి మరలఁగూర్చుండి కోపముగొనియుండఁగా నీవు సంతోషమున నన్ను
బుజ్జగించి తేర్చితివి. నాథా! నే నట్లు కాకి చేసినదానికిఁ గోపముగొని మొగము
నిండఁ గన్నీళ్లు గ్రమ్ముకొన, అల్లల్లఁ గన్నుఁగవదుడుచుకొనుచుండఁగా నీవుచూచితివి.

యుంటిని. నేను నిదుర లేనఁగా క్రమంబున రాముఁడును నా తొడపై బరుండి నిదురించెను. అంత నా కాకి యచ్చటికి మరలవచ్చినది. అంత నేనట్లు నిదుర మేలుకొని రాముని తొడనుండి లేవఁగానే యా కాకి తటాలున నా యొద్దకునడరి, † చన్నులనడుమఁ జీఱినది. అట్లది మాటిమాటికి నెగిరి నా చన్నులనడుమగీఱి మిక్కిలియు గాయము చేసినది. ఆగీటునుండి కాఱిన నెత్తురుబొట్లచే రాముఁడు దడిసినవాఁడయ్యె. అంత నా కాకి యట్లు నన్ను మీఁదుమిక్కిలి బాధపెట్టుచుండఁగా ‡ నేను చేయునది లేక సుఖముగా నిదురించుచుండిన యా శ్రీమంతుని, పగవారిం దపింపఁజేయు నా రాముని, మేలుకొలిపితిని. మహాభుజుండగు నా రాముఁడు అప్పుడు నా స్తనములు చీఱంబడి గాయము దగిలియుండుటం జూచి కాలసర్పమువలెఁ గుపితుఁడై నిట్టూర్పులుపుచ్చుచు, 'చెలీ! ఏనుఁగుతొండమువంటి తొడలు గల బెడఁగులాఁడీ! ఎవ్వఁడే నీచన్నులనడుమ నిట్లు గాయము చేసినాఁడు? ఎవ్వఁడు రోషమునొందియున్న యయిదుతలలపాముతో నిట్లు క్రీడించుచున్నాఁడు?' అనియడిగెను. అతఁడు నలుప్రక్కలను జూచుచు నంత నెత్తుటం దోఁగినవాఁడి గోళ్లతో నా యెదుటనే యున్న యా కాకిం జూచెను. § ఆ కాకి, ఇం

---

* ఇంతవఱకు, సీత హనుమంతునితో రామునిం గూర్చి తానె చక్కఁజెప్పినట్లు చెప్పి యిదిమొదలు హనుమంతునిఁ గూర్చి చెప్పుచున్నదని తెలియునది.

† ఇట స్వరక్షణమునకు తానే పూనినయెడ ఈశ్వరుఁడు ఉపేక్షించుననియు తాను పూనకుండినయెడల అతఁడు తానై రక్షించుననియుఁ దెలియునది.

‡ ఇందులకు 'సమయా బోధితః శ్రీమాన్ సుఖసుప్తః పరన్తపః' అని మూలము. విశేషార్థము:— (సః) సకలలోకములకును దెలిసియున్న నిరతిశయసౌందర్యముచే ప్రసిద్ధుఁడయినవాఁడు, (మయా బోధితః) నా చేత మేలుకొలుపఁబడినాఁడు. మేలుకొలిపి నిదురించునప్పటి శోభావిశేషమును అనుభవింపని దాననయితిని గనుక నా చేతనే నేను చెడినట్టిదాననయితిని. లోకమంతయు ఎఱుఁగుగాని తినుచున్నపుడు సుందరుఁడుగా కనుపట్టుచున్నాఁడు కాని పరుండునపుడు వానిదుర్లక్షణాదులవలన వానికోపములు కనుపట్టును. ఇతఁడట్లుకాదు. (శ్రీమాన్) నిదురించునప్పుడును శోభగలవాఁడు, (సుఖసుప్తః) సుఖనిద్రపోయినవాఁడు - తత్త్వమున కనుగుణముగా నెకదా నిద్రకూడనుండును. ఇతఁడు సాత్త్వికప్రకృతిత్త్వముగలవాఁడు సత్త్వగుణమైనసుఖమే నిదురయందును జూపట్టుచున్నది. (పరంతపః) పగలను తపింపఁజేయువాఁడు - అతని పరుండునపుడు చూచిననే సకలశత్రువులును తొలఁగిపోదురు. ఇఁక మేలుకొన్నపుడు చెప్పవలయునా? (సుప్తః శ్రీమాన్) లోకమున నిలుచుకొన్నపుడును పోవునపుడును రూపవంతుఁడుగా నెవఁడుగాని కనపడుచున్నాఁడుగాని, పరుండునపుడు మఱఁగియున్న దోషములు బయలుపడుటచే నేవగింపఁబడుచున్నాఁడు. ఇతఁడో పరుండునప్పుడే కనుపాటు దగులునో యని చూచి తినివారింపఁదగినంత శోభ కలిగియున్నాఁడు.

§ ఇట ఇంద్రునిపుత్రుఁడగు జయంతుఁడు వాయసరూపమున వచ్చినాఁడని కొందఱందురు. కొందఱు వీఁడు ఇంద్రునికి వేఱొకపుత్రుఁడగు నందురు వీఁడింద్రుని కొడుకగుట రాముఁడు వీనిని రక్షించినవిధమ సీతకుఁ దెలిపెనుగాన యామెయు నిట హనుమంతునకుఁ దెలుపుచున్నదని యెఱుంగునది.

డెను. వాఁడు శీఘ్రగమనంబున వాయుదేవునికి సాటియగును. అంత మహాబాహుం
డును బుద్ధిమంతులలోనెల్ల మేలుబంతియు నగు రాముండు కోపంబునఁ గన్నుంగవ
గిఱ్ఱుచు దానిని జంపవలయునని బెట్టిదంపుబుద్ధి గయికొన్నవాఁడయ్యె. అట్లు
బుద్ధింగొని తనదర్భాసనమునుండి యొకదర్భను దీసికొని దానిని బ్రహ్మాస్త్రమంత్రముచే
నభిమంత్రించెను. అదియు మండుచున్న ప్రళయకాలాగ్నివలె నాకాకి కెదురై జ్వలిం
చుచుండెను. అట్లు తాను మండుచున్న యాదర్భను ఆకాకిపయి వైచెను. అంత నాదర్భ
యట్లు మండుచును నాకాశమునం దా కాకిని దఱుముకొనిపోయెను. అట్లది వెంటంబడి
తఱుముగా, అప్పుడు కాకి యొక్కచోటని కాక నానావిధములయిన స్థలములకుఁ బరుగి
డినది. అది తన్నెవరయినఁ గాపాడుదురాయని దిక్కుగోరుచు నీప్రపంచమంతయుఁ దిరి
గెను. *ఆకాకిని తండ్రియగు నింద్రుఁడును రక్షింపఁ దనచేతఁగాదని దిగవిడిచెను. దేవ

---

* ఇందులకు 'స పిత్రా చ పరిత్యక్తః సురైశ్చ సమహర్షిభిః। త్రీన్ లోకాన్ సంపరిక్రమ్య తమేవ శరణం గతః॥' అనిమూలము. విశేషార్థము.-(సః) అపరాధులతప్పులను భగవంతుఁడు సహించుకొనునట్లు చేయుటకు పురుషకారము చేయునదగు సీతవిషయమునసే యపరాధముసేసి చిక్కువడింపఁదగియున్నట్టి వాఁడు, (సః) భాగవతాపచారముచేసి 'నక్షమామి' 'వాయస్ఫీతులను పీడించినవారి నే నెంతమాత్రము మన్నింపను' అన్న రాముని శపథమునకు లోనయినవాఁడు, (సః) 'నఖైస్సరుధిరైః' 'నెత్తుటఁ దోఁగినగోళ్లతో' అన్నట్లు అపరాధము అంటియుండినట్టివాఁడు, (సః) ఇంతకుమునుపెల్ల 'ధరాన్తరచరః' అని తోఁటలలో అడఁగి మడిఁగియుండు క్షేమముగా నుండినవాఁడై యిప్పుడు ఇట్టి యపరాధము చేయుటవలన అట్లు ఒక్కెడ నిలుకడగా కాయానలేక పలాయితుఁడై 'పవనస్యగతౌసమః' 'శీఘ్రగమనమున వాయుదేవునకు సాటియైనవాఁడు' అన్నట్లు ఆకాశమున గాలివలె తిరుగుచుండువాఁడు, (సః) 'బన్ధుశ్చ పితా చ మమ రాఘవః' అని నిరుపాధికబంధువయిన యాతఁడు చేవిడుచుటచేత, సోపాధికబంధువులకుఁ గూడ చేవిడువఁదగినవాఁడు- అసోపాధికబంధువులు చేవిడిచిన దెట్లనఁగా- (పిత్రా చ పరిత్యక్తః సురైశ్చ సమహర్షిభిః) తనయింటివారు బయటివారు అందఱును చేయివిడిచిరి. ఇంటివారిని చెప్పుచున్నాఁడు- (పిత్రా చ పరిత్యక్తః) తండ్రిచేతఁగూడ విడువఁబడినవాఁడు- బ్రహ్మాస్త్రము వెంబడింపఁగా కన్నతండ్రి కాచునోయని పోఁగా త్రిలోకాధిపతియగు నతఁడును విడిచినాఁడు, (పిత్రా) 'ఇన్ద్రోమహేన్ద్రస్సురనాయకో వా త్రాతుం న శక్తా యుధి రామవధ్యమ్' 'రామునికి వధ్యుఁడైనవానిని రక్షించుటకు దేవతాపతియగు నింద్రునికిఁగూడ శక్యముగాదు' అన్నట్లు ఇంద్రుఁడుకూడ అశక్తుఁడై విడిచినాఁడు, (పిత్రా పరిత్యక్తః) హితపరుఁడుగాన కొడుకుచేసిన యవినయమునకు ఏవఁగించియు పడితిరిని హితుఁడగునని చేయి విడిచినాఁడు, (పిత్రా) ముందు దూర్వాసునివలన నైశ్వర్యము పోఁగొట్టుకొన్న తనకు ఐశ్వర్యములభింపఁజేసినది యాదేవిగాన అకృతజ్ఞతవలన ఆ మెతుకుల నపరాధము చేసినవానిని విడిచినాఁడు, (పిత్రా) లేక 'సర్వేషామేవలోకానాం పితా' 'సమస్తలోకములకును తండ్రి' అనియు 'దేవదేవోహరిః పితా' 'దేవదేవుఁడగు విష్ణుఁడే తండ్రి' అనియు, సకలజగములకును తండ్రియైనయీశ్వరుఁడు చేవిడుచుటచే నీతండ్రియు చేవిడిచినాఁడు. చేవిడిచినవిధమెట్లనఁగా- (పరిత్యక్తః) పయికి అట్లువిడిచినవాఁడుగాఁడు- బుద్ధిపూర్వకముగానే విడిచినాఁడు. (పరిత్యక్తః) వీనిమాత్రమే కాక వీని భార్యాపుత్రాదులనుగూడ విడిచినాఁడు, తండ్రి హితముగోరువాఁడుగాన వీనిహితము నుద్దేశించి యిట్లు విడిచినాఁడు. తల్లియో ప్రియమునే కో

తలును విడిచిరి. అట్లే మహర్షులును బరిత్యజించిరి. ఇట్లది ముల్లోకములను చుట్టితిరిగి

రునదిగాన యామె యేమిచేసెననఁగా, ఇట చకారమువలన ఆమెకూడ దిగవిడిచెనని సూచితమగుచు-న్నది. అట్టితల్లియు ఏలవిడిచెననఁగా- 'సీతానారీజనస్యాస్య యోగక్షేమం విధాస్యతి' 'సీత యీ స్త్రీజనమునకు యోగక్షేమము లొనర్పఁగలదు' అన్నట్లు ఆఁడుపుట్టువులకెల్ల రక్షకురాలుగాన యట్టి యామెవిషయమున అపరాధము చేయుటంబట్టి వీనిని విడిచినది. (చ-మాత్రా చ పరిత్యక్తః) 'త్వంమాతా సర్వలోకానామ్' అని సమస్తలోకములకు మాతయైనదేవి దిగవిడుచుటచే వీనిమాతయు విడిచినది. ఇట్లు ఇంటివారు దిగవిడువఁగా బయటివారెవరేని దిగవిడిచిరా యనఁగా, (సురైశ్చ) సజాతీయులగు దేవతలయొద్దకుఁబోఁగా వారును దిగవిడిచిరి. వారు విడువనేలయనఁగా 'కస్యబిభ్యతి దేవాశ్చ జాతరోషస్య సంయుగే' 'యుద్ధమున రోషముగొనియుండఁగా దేవతలును ఎవనికి భయపడుదురో' యన్నట్లు, అతనికి స్నిగ్ధుఁడా అగు దేవతలును భయపడుదురుగాన వీనిని దిగవిడిచిరి. తనపూర్వపుదేవతావస్థయందు సజాతీయులయిన దేవతలు దిగవిడిచినను ఇప్పుడు పరిగ్రహించియున్న పక్షిరూపావస్థకు సజాతీయములైన పక్షులుకూడ దిగవిడిచెనాయనఁగా,(సురైశ్చ) అనుచో చకారమువలన అవికూడ దిగవిడిచెనని తెలియుచున్నది. ఏలన 'పక్షిణోఽపి ప్రయాచన్తే సర్వభూతానుకమ్పినమ్' అని పక్షులకుకూడ సర్వభూతములయెడ దయచూపురాముఁడు శరణొసంగుటచేతను తమకులనాయకుఁడగు గరుడునికి స్వామియగుటచేతను, పక్షులుకూడ దిగవిడిచినవి. పక్షులు విడిచినను ఆనృశంస్యమే ప్రధానముగాఁ గలిగియుండుఋషులేమిచేసిరనఁగా, (సమహర్షిభిః) దేవతలు విడుచుటతోపాటిగా ఋషులును విడిచిరి. ఏలన ఋషులనఁగా చూడఁజాలినవారు. మహర్షులు దూరముగా చూడఁజాలినవారు గాన వారు తమఆనృశంస్యమునకును ఏర్పడియుండవలసిన యెల్ల యింతమాత్రమని కనుఁగొని దిగవిడిచిరి. లేక 'వీని మనము చేపట్టినయెడల వీనిసాంగత్యము చేసినదోషమున నశింతుము.మనము విడిచితిమేని వేఱుదిక్కులేనందున రాముఁడే వీనిని స్వీకరించు'నని కనుఁగొనివిడిచిరి.(మహర్షిభిః) 'యోవిష్ణుం సతతం ద్వేష్టి తం విద్యా దన్త్యరేతసమ్' 'ఎవఁడు విష్ణువునెప్పుడును ద్వేషించుచున్నాఁడో వాఁడు చండాలుఁడని తెలియునది' అన్నట్లు విష్ణుద్వేషముంబట్టి చండాలుఁడగుటవలనను 'చండాలః పక్షిణాంకాకః' అన్నట్లు పక్షులలో కాకి చండాలమగుటవలనను చండాలుఁడు మనవాటమునకు రారాదని విడిచిరి. ఇట్లు వేఱెవ్వరును దిక్కుగానరాకుండుటచే 'ఏనుఁగునుబోఁగొట్టుకొన్నవాఁడు కుండనుగూడ వెదకుమ' అనుసామెతచొప్పున వాకిలివెలుఁచియున్నయన్నియిండ్లకును బోయివాఁడనుచున్నాఁడు-(త్రీన్ లోకాన్ సంపరిక్రమ్య) భూమి, అంతరిక్షము, స్వర్గము అనుమూడుప్రదేశములును దిరిగినాఁడు.భూమియందుతిరుగఁగా మహర్షులును, అంతరిక్షమందుతిరుగఁగా ఆకాశచరములగు పక్షులును, స్వర్గమునందుతిరుగఁగా మాతాపితలును దేవతలును దిగవిడిచిరి. (సంపరిక్రమ్య) ఒకతూరి తిరిగినచోటనే తొమ్మిదిమార్లు తిరిగినాఁడు, (సంపరిక్రమ్య) ఆయాయింటివారికిఁ దెలియనట్లు వారియింటి నడవలో ఒదిఁగి పడియుండెవాఁడనుట. వారికి ఒకానొకప్పుడైనను కృపపుట్టునని మాటిమాటికిఁ బోయివాఁడనుట. అందఱును వీనిని వెడలఁగొట్టి తలుపులుమూసికొనిరని భావము. అప్పుడు చేసినదేమనఁగా - (తమేవ శరణంగతః) తనకు రక్షకులుగాఁ దలఁచిపోయినవారికంటె చంపుచున్నయీశ్వరునిముఖమే చల్లగానున్నదని యతనినే శరణొందినాఁడు. (తమేవ) అతని కే-'యదివా రావణస్స్వయమ్' అని మహాపరాధశిరోమణియైన రావణుఁడుగానివచ్చినను రక్షింతునన్నవానినే శరణొందినాఁడు, (తమేవ) 'శరణాగతవత్సలః' అని శరణాగతికి యెల్లయైనవానినే చేపట్టినాఁడు. అశరణ్యులైనవారినెల్ల పట్టిత్రిమ్మరిని తుందుడుకు తీఱ సర్వలోకశరణ్యుఁడయినవానినే పట్టినాఁడు, (శరణంగతః)తపా

కాచు దిక్కెవరినిగానక తుద కారామునే శరణుజొచ్చెను.* కాకుత్స్థకులతిలకుండగు రాముండు నెవ్వరికిని శరణుచొరందగినవాండు గావున తనయుందట నేలంబడి శరణొంది యున్నయాకాకిం జూచి యది చంపందగినదై యుండియు, దయారసముచే దానిం గాపాడెను. అది యెన్నిలోకములు త్రిమ్మరినను దర్భనుండి తప్పించుకొని నెమ్మదిపొందరాకుండుటచే ఆరామునే శరణుజొచ్చెను. అట్లు పరితప్తుండై విషాదంబునం దనయొద్దకువచ్చుచున్న కాకిని జూచి యతండు 'ఈబ్రహ్మాస్త్రమును వ్యర్థమగునట్లుగా మరల్ప శక్యముగాదు. కావున దీని కేమిసేయువచ్చును చెప్పు'మని యడిగెను. అంత కాకి 'నీబాణము నాకుడికంటిని హింసించుంగాక' యనెను. అంత నాదర్భ యాకాకికుడికంటిని హింసించినదయ్యె. అట్లది తనకుడికంటి నొసంగి ప్రాణములం గాపాడుకొనెను. అంత నది రామునకును, స్వర్గమునం దుండుటచే పూర్వమే తనకు మిత్రమయి యున్నదశరథమహారాజునకును, నమస్కరించి యారామునిచే వీడుకోలువడసి తనవాసస్థానమునకుం బోయెను.† భూపతీ! నీవు మున్ను నాకుంగా ఒకకాకియంతటి స్వల్పజంతువుపయిని బ్రహ్మాస్త్రమునే ప్రయోగించితివే! ఇప్పుడు నీయొద్దనుండి నన్నపహరించియే కొనిపోయిన మహాపరాధియగు వానిని క్షమించుచున్నావేమి? ‡పురుషతిలకా! అట్లు దయానిధివని

యబుద్ధితో పట్టినవాండుగాండు- కన్నచోటెల్ల తిరిగి త్రిమ్మరినవాండుగాన కాలువిరిగి ఒదిగియుండుటకు నీడను వెదకి వచ్చినవాండు. అవచ్చినపోటు 'నిశానస్పృహస్సాద్యూపాన్' అన్నట్లు నివాసస్పృహయుగామండినదియని యర్థము. దీనివలన సర్వేశ్వరుండు రక్షించుటకు మొదట అపరాధభూయిష్ఠత్వమును అనన్యగతిత్వమును చెప్పంబడినది. మిక్కిలియపరాధము చేసినవారు నైనను వేఱుగతిలేక తన్నే దిక్కుగా శరణుజొచ్చినచో ఈశ్వరుండు రక్షించుననిభావము.

* ఇందులకు 'స తం నిపతితం భూమౌ శరణ్యశ్శరణాగతమ్। వధార్హమపి కాకుత్స్థః కృపయా పర్యపాలయత్' అనిమూలము. విశేషార్థము. (సః) రక్షణమే స్వభావముగాంగల యారాముండు, (తం) ప్రతికూలవ్యాపారముగా [illegible]వానిని, (భూమౌ నిపతితం) నేలకొరిగియుండుటచే భూమిని ముట్టినవాండయ్యును భూమిపయింబడినవానిని, (భూమౌ) ముమ్మూర్తి రిం[illegible] రక్షించుమండంగా తల్లిపాదములంబడునట్లు భూమిపైంబడినవానినటు, (శరణ్యః) సర్వావస్థలందును శరణు వేండందగినరాముండు, (శరణాగతం) వేఱొకగతిలేక తన్ను వండకొన్నవానిని, (వధార్హమపి) నాయనమతము [illegible] కూడ చంపందగినవాండును అగు కాకిని (కాకుత్స్థః కృపయా పర్యపాలయత్) కాకుత్స్థకులోచితస్వభావమువలన చేత వానిని రక్షించెను. (కృపయా) మనలోంటివారు పూనినకార్యము పెనుకన్నును అడ్డపడుటచే ముగియును. అట్లె యాశ్వరుండు పూనినకార్యమును కృపచే పూర్తిగావించెనని భావము. [illegible]

† ఇంతవఱకు సీత హనుమంతునకుం జెప్పి యిదిమొదలు రామునకుం జెప్పుచున్నది.

‡ ఇందులకు 'స [illegible] మహోత్సాహః కృపాం మయి న కుర్వతి [illegible] నాథవతీ నాథ హ్యనాథా ఇవ దృశ్యతే। ఆనృశంస్యం పరో ధర్మః [illegible] మయా శ్రుతః' అనిమూలము. విశేషార్థము:— (సః) పరులదుఃఖమునుజూచి 'నహమస్మి' 'నేను కాపాడెద' అన్నవాండును, (మహోత్సాహః) ఊరక చెప్పుటే కాదు, చెప్పినట్లు దానిని అనుష్ఠానపర్యంతము చేయువాండు నగునీవు, (మయి) మిక్కిలి దూరస్థురాలైన నాయందు, (కృపాం) కృపను-పరులదుఃఖమునకు నైండుకుండుట-ప్రకాశింపంజేయుటకుం

ప్రసిద్ధిగాంచినట్టినీవు మిన్నకుండక మిక్కిలియు నుత్సాహంబుగొని నాయెడఁ దయఁ జూపుమా! నాథా! నినుబోఁటివాఁడు నాకు నాథుఁడైయుండియు నేననాథ యగునట్లు చూపట్టుచున్నదే. ఇట్లగుట తగునా? దయగలిగియుండుట పరమధర్మమని నీవేచెప్పఁగా వినియున్నాను. ఇట్లు చెప్పిన నీవే దయతప్పనచ్చునా? నీవు మహావీర్యశాలివనియు మిక్కిలి యుత్సాహవంతుఁడవనియు మహాబలుండవనియు నెఱుంగుదును. నీగుణములకుఁ గొలఁదిలేదనియు, ఎట్టి యిక్కట్టునఁగాని నీమనస్సు కలంచరానిదనియు, సముద్రమువలె గాంభీర్యయుతుఁడవనియు నాకుఁ దెలియును. మఱియు సముద్రపరివృతమైన భూమండలమునకంతయు ప్రభుండవనియు దేవేంద్రునకు సమానుఁడవనియు నేను దెలిసియున్నదానను. *రాముఁడు ఇట్లు అస్త్రవేత్తలలోనెల్ల నుత్తముఁడయ్యును సత్యవంతుఁడయ్యును, బలవంతుఁడయ్యును. న న్నిట్లు బాధించుచున్న రాక్షసులపై నస్త్రమును బ్రయోగింపకున్నాఁడేల? నాగులుగాని, గంధర్వులుగాని, యసురులుగాని, దేవతలుగాని, యుద్ధంబున రాముని యురవడిని ఆఁపలేరు. మహావీర్యశాలియగు నారామునకు నన్నుఁ గొనిపోవలయునని యెంతమాత్రమయినను తొందరయుండునేని, రాక్షసుల నంకజను వాఁడిబాణములచేత నాశమునొందింపఁడేల? లక్ష్మణుఁడును మహాబలుఁడు; పగవారిని పరితపింపఁజేయువాఁడే! అట్టివాఁడయినను అన్నయొద్ద ననుజ్ఞఁగైకొని యిచ్చటికి వచ్చి నను రక్షింపకున్నాఁడేమి? వాయువును నగ్నియుం

దగుదువు. (నరర్షభ) నీవిట్లు చేయక పోయితివేని నీనరోత్తమత్వమునకే హానియగును. కాఁబట్టి నీవు చెప్పినమాట అనుష్ఠానపర్యంతము చేసి తీర్చి నన్ను బ్రతికించి నీనరోత్తమత్వమును గాపాడుకొనుమని భావము. (త్వయా...దృశ్యతే) నీవు నాథుఁడైయుండియు నేను అనాథయుంబోలెఁ గనుపట్టుచున్నానే! (ఆనృశంస్యంపరోధర్మః) దయగలిగియుండుట పరమధర్మముగదా నీకు-అనఁగా ఓడవాఁడు యాత్రికులను ఓడయెక్కుటకుమునుపే కూలియడిగినయెడల వాఁడెక్కుదురోగాక ఎక్కకపోవుదురోయని యూరకుండి వారెక్కినపిమ్మట నడిగినయెడల తప్పక కూలియిత్తురని ఓడకదలఁగానే కూలియడుగునట్లు నీవు నాతో సంశ్లేషింపకమునుపు నీకు మిక్కిలియు అభిమతమైన ధర్మమేమి అని యడిగినయెడల చెప్పవని యూరకుండి సంశ్లేషించినప్పుడు దానిని అడుగఁగా చెప్పకుండుటకు వీలుదు గాన 'పరులదుఃఖము చూచి సహింపఁజాలకుండుటయే పరమధర్మము. అని నాకభిమతమైనది. అట్టి నాస్వభావము' అని నీవు రహస్యముగ దెలిపితివని భావము. (త్వత్త ఏవ శ్రుతం) ఇట్లని నీవే చెప్పఁగావింటిని. మాటలమూలమునఁగాదు. ఇట్లు చెప్పినది నాకు విశదించినంతమాత్రములో తీరినదిగాదు, అనుష్ఠానమందు పర్యవసింపలేదని రాముని నిందగు మనిభావము. ఇట్లు సీతయడుగుటకును రాముఁడు ఆట్లుత్తరము చెప్పుటకును అభిప్రాయమేమనఁగా, సీత 'పరదుఃఖమున కిట్లు సైఁపనివాఁడవై వారిని గాపాఁబోయితివేని యీ మనస్సంశ్లేషమునకు విచ్ఛేదము కలుగునేని యేమిచేయుదును' అని భయమున నడిగెను. రాముఁడును 'పరులదుఃఖమునకే యింత సైఁపనివాఁడనైనప్పుడు ప్రియురాలవగు నీవు నన్నుఁబాసి కంటకుండుచుండుటను నీ శోకమెప్పుడును జూతునా? జూడను' అని బదులుచెప్పెనని యభిప్రాయము తెలియునది.

* ఇంతవఱకు సీత రామునిఁగూర్చిచెప్పి యిదిమొదలుగా హనుమంతునిఁగూర్చి చెప్పుచున్నదని తెలియునది.

కోలి తేజంబున రాజిలుచు దేవతలకైన నెదిరింపఁ దరముకాని యాపురుషసిం హులు రామలక్ష్మణు లిరువురును ఒకరినొకరు వీడక కలసియున్నవారేని నన్నేల యిట్లుపేక్ష సేయుచున్నారు? వా రిరువురును పగవారిని పరితపింపఁ జేయువారుగాన నాదుఃఖమును దొలఁగింప సమర్థులయినను నన్నుఁ బాటింపకున్నారే! కాన యిం దులకు నేను జేసికొనిన మహాపాపమే యేదో యున్నది. సందేహము లేదు' అనెను. సీత యిట్లు కన్నీరొలుక కరుణపుట్టునట్లుగాఁ జెప్పినవచనమును మహాతేజం డగువా యుపుత్రుఁడు హనుమంతుఁడు విని యాతనాయమతో 'దేవీ! నిన్నుఁ గూర్చినదుఃఖ ముచే రాముఁడు వివశుఁడై యన్నింటియెడ విముఖుఁడుగా నున్నాఁడు. ఇట్లని నేను సత్యముమీఁద నొట్టుపెట్టి చెప్పుచున్నాను. రాముఁడు దుఃఖమునొందఁగానే, లక్ష్మ ణుఁడును పురపురఁబొక్కెను. ఎట్లో యతికష్టముమీఁద నిన్నుఁ జూడఁగలిగినదే. ఇం దుల కిప్పుడు నీవు సంతోషింపవలయునుగాని దుఃఖించుటతగదు. అనిందితా! ఇఁక నీముహూర్తముననే నీదుఃఖములన్నియు తుదముట్టఁగాఁ జూచెదవు. పురుషసింహు లగు నామహాబలులు రాజకుమారు లిరువురును నిన్నుఁ జూడవలయునని యుత్సాహ ము సేయుచున్నవారుగాన యిఁక త్వరితముగానే లంకను భస్మముగావింతురు. విశా లాక్షీ! రాముఁడు క్రూరుం డగురావణుని బంధువులతోడఁ జంపి నిన్నుఁ దనపట్టణమున కుఁ దోడ్కొని పోవఁగలఁడు. రామునకుఁగాని మహాబలుఁడగు లక్ష్మణునకుఁగాని తేజ స్వియగు సుగ్రీవునకుఁగాని యచ్చట కూడుకొనియుండు వానరులకుఁగాని యేమి చెప్పవలయునో చెప్పుము' అనెను. అతఁ డిట్లు చెప్పఁగానే దేవకన్యకయుంబోని యా సీత శోకంబునఁ దపించుచు నవ్వానరోత్తముని హనుమంతునిం జూచి *'మంచిమనస్సు

* ఇందులకు 'కౌసల్యా లోకభర్తారం సుషువే యం మనస్వినీ । తం మమార్థే సుఖం పృచ్ఛ శిరసా చాభివాదయ' అనిమూలము. విశేషార్థము.-లోకమున స్త్రీలు ఇహపరలోకములందు తమకు రక్షణము కలుగుటకై పుత్రులను గందురు. నాయత్త యట్లు గాదు. (మనస్వినీ) గొప్పమనస్సుగలది గావున తన రక్షణమును గోరక పరసమృద్ధి కోరి,(లోకభర్తారం సుషువే)సర్వలోకరక్షకుఁడగు పుత్రుఁడు నాకుఁగలు గుఁగాక యనుసంకల్పముతో వ్రతమనుష్ఠించి లోకోపకారముకొఱకు పుత్రునిఁ గన్నది. కౌసల్య లోకర క్షకుఁడు పుట్టవలయు నన్నసంకల్పము వ్యర్థమా? వ్యర్థముకాదేని లోకములోపల నేనును జేరినదానను గానా? కనుక లోకరక్షకుఁడు లోకములోపలి నన్నేల రక్షింపఁడు? జలముదాపునందున్న సస్యము ఎం డినట్లు, లోకరక్షకుఁ డయినవానిని సర్వావస్థలయందు ననుసరించియుండిన నాపట్ల, కౌసల్యసంకల్ప మేల సార్థకము కాదయ్యె? (తం మమార్థే సుఖం పృచ్ఛ) అట్టి వారికెంతు సుఖముమగుచు. నన్నురక్షింపుమని నే నడుగఁగూడరాదు. అచింత అరసిదే! అది యుక్తమనుస్సునకే యుండదే. అయినేని అతఁడు నన్నురక్షిం పవలెనని త్వరపడుచున్నాఁడు కాన త్వరపడుట అలస్యముగాని ఓర్పుగాలకయేకాని రక్షింపుమని అను కొనుటకుఁగాదు. అతఁడు [illegible] గానుండ కేని వారికుశలము నడిగితినని [illegible] కాఁబట్టి అతనికు శలమే మేలుకొనునది. తనకు వరికి సుఖము [illegible] యని చెప్పినట్లు చెప్పుము. (శిరసాచాభివాదయ) అగ్నిసాక్షికముగా నన్ను గ్రహించినవాఁడు కేనే నన్నురక్షింపవలెనిది. అయినను అట్లు రక్షింపఁడయ్యె. ఇఁక లోకరక్షకుఁడుగాన లోకులతోపాటు గాకనను రక్షింపఁగలఁడుంకే లోకులతోనిదనయిమున నేను

గల కౌసల్య, లోకనాథుని నెవ్వనిని గనెనో యారాముని, నాకుఁగా, నీవు సుఖం
బడిగి తలసోఁక నమస్కరింపుము. పుష్పహారములను భోగ్యద్రవ్యములును, నవ
రత్నములును గలవు; ఉత్తమకాంత లయిన ప్రియురాండ్రును గలరు; మిక్కి
లి విస్తీర్ణమయినభూతలమునం దంతయు దుర్లభం బయినయైశ్వర్యముగూడఁ
గలదు; ఇవన్నియుండియు సుమిత్రకడుపు చల్లగాఁ బుట్టినసుపుత్త్రుఁడు లక్ష్మ
ణుఁడు, వీనినెల్ల దిగవిడిచి, తల్లినిని దండ్రినిని బూజించి వారలం బ్రసన్నులం
గావించుకొని, రాముని వెంట నరణ్యమునకు వచ్చెను. అతఁడు ధర్మాత్ముఁడుగావున,
అన్నయందలి భక్తిం జేసి, ఉత్తమంబగు సుఖమును దిగవిడిచి యడవియందు
ఆయన్నను రామునిఁ గాచుకొఱకు వెంటవచ్చెను. మఱియు సింగంబునకుం
బోలె బలుమూఁపులును నిడుదలయిన బాహువులును గలిగి మంచిమనస్సుతోఁ
గూడి చూపఱకుఁ గనువిందుగాఁ జూపట్టు నాలక్ష్మణుఁడు, నన్నుఁ దల్లివలెఁగొని
పరిచర్యలొనర్చుచు, రామునియెడ తండ్రివలె నెంచి నడచుకొనుచుండును. రావ
ణుఁడు నన్నపుడు అపహరించుకొనిపోవుట వీరుం డాలక్ష్మణుఁ డెఱుఁగఁడు. ఎఱిఁగి
యుండునేని, యప్పుడు వానిం జంపి నన్ను విడిపించియుండునే! అతండు పెద్దల కెప్పుడు
సేవ సేయుచుండును, మిక్కిలియుఁ గాంతిగలవాఁడు, నమ్రుఁడు, ఎచ్చుమాటలాడఁ
డు. ఆరాజకుమారుఁడు, ఎల్లవారికిఁ బ్రియుఁడై యందఱికిని మేటియై, గుణంబుల నా
మామను దశరథమహారాజుం బోలియుండును. ఆ రామునితమ్ముండు లక్ష్మణుఁడు నా
కెప్పుడును మిక్కిలి సంతోషము సేయుచుండును. ఆవీర్యవంతుఁడు తన్ను రాముఁ డే
కార్యమును నిర్వహింప నియోగించునో దానిని దప్పక నెఱవేర్చును. ఎవ్వఁడు
తనకుఁ దండ్రివలెఁ బోషణము సేయుచుండుటవలన రాముఁడు మృతుఁడయిన పూజ్యుని
నామామ యగుతనదండ్రిని దలంపకుండునో యట్టిలక్ష్మణుని నాకుఁగా నేనడిగినట్టు
గా కుశలమడుగవలయును. ఆలక్ష్మణుఁడు సహజముగా మెత్తనిస్వభావము గలిగి

చేయుమనో యది సేయఁగూడఁ జేయవలయునుగదా! కనుక నాకుఁగా నీవతనికి శిరసావందన
ము చేయుము- నేనతనికి శిరసా ప్రణమిల్లితినని చెప్పి యతనికి నట్లు ప్రణమిల్లుము. ఇట నాయిక నాయ
కునికి శిరసా ప్రణమిల్లుటయెట్లు? అన్నచో ఆచారప్రధానమగు జనకులమునం దానందకరముగా నవతరిం
చినది యిట్లనుష్ఠింపఁగా నిందులకు ప్రమాణము అడుగవలయునా? అయినను శిరసావందనము చేయుట
తగదుగాన యిది ప్రణయరోషమునఁ జెప్పినట్లుగాఁ దలఁపఁగూడదా యన్నచో హనుమంతునివచనము
లచే నది యప్పుడే యుపశమిల్లి యున్నదిగాన యట్లుతలఁచుటయు యుక్తముగాదు. శ్లో 'మమా
ర్థే శిరసాభివాదయ)' అనుచో (మమార్థే) నా కార్యసిద్ధికొఱకు, (శిరసాభివాదయ) నీవు శిరసావందనము
చేయుము. అని హనుమంతుఁ డట్లు చేసినట్లుగా నర్థము గ్రహింపఁగూడదా యన్నచో 'మమార్థే' అనునది
'కుశలంపృచ్ఛ' అనుటతో నన్వయించినట్లె (శిరసాభివాదయ) అనుటతోను అన్వయించుచున్నది గా
వున, పూర్వము 'నేనడిగినట్టు అడుగుము' అని గ్రహించుట అవశ్యకమైనపుడు ఇటగూడ 'నేను ప్రొక్కి
నట్లె ప్రొక్కుము' అని గ్రహించుటయే సరసముగాని హనుమంతుఁడు అట్లు చేసెననుట సరసముగాదు.



1165. సీతాదేవి హనుమంతునకు, రామున కానవాలుగా తన జూడామణి నిచ్చుట.

యెప్పుడును కాపట్యము లేక, ఏకార్యమునను సమర్థతగలిగి రామునకు మిక్కిలి గూర్చుచుండును. వానరోత్తమా ! రాముండు నాదుఃఖము నెల్లను తీర్చునట్లుగా నీకార్యమును నెఱవేర్చుటకు నీవే యేర్పాటు చేయవలయును. నీప్రయత్నమువలననే రాముఁడు నన్నుఁ గొంపోవువిషయమై యత్నపరుఁడగును. కాన యిందులకై నీవు చక్కఁగా పాటుపడవలయును. నీవు శూరుండగు నానాథునితో రామునితో తప్పక యీ మాటను మాత్రము మాటిమాటికిఁ జెప్పుము. 'దశరథకుమారా ! నేనిక నొక్క మాసము ప్రాణములు బట్టుకొనియుండెదను. మాసమునకుఁ బిమ్మట నెంతమాత్రము జీవించియుండను. ఇట్లని సత్యముమీఁద నొట్టుపెట్టి నీకు చెప్పుచున్నాను. రావణుఁడు నిలిపెట్టిన రెండుమాసములవఱకు నోర్చియుండను. * వీరా! తొల్లి యింద్రుని లక్ష్మి పాతాళము ప్రవేశింపఁగా విష్ణుఁడు, దేవతలచేఁ బ్రార్థితుఁడై, దానిని గాపాడి తెచ్చినట్లు, పాపకర్ముండగు రావణునిచే వంచనవలన చెఱపెట్టంబడియున్న నన్ను విడిపించి రక్షింపవలయును.' అని చెప్పితినని చెప్పుము'' అనెను. అంత సీత, దివ్యమును సుందరమునైన చూడామణిని, వస్త్రపు కొంగున ముడిఁచి యున్నదానిని, దీసి ' ఇది రామునికీయవలయును ' అని చెప్పి హనుమంతుని చేతికొసంగెను. అంత వీరుండగు హనుమంతుండు, యీసాటిలేని రత్నలలామంబగు నా చూడారత్నమును బుచ్చుకొని † తన వ్రేలికిం దొడుగుకొనెను. ఏలయన నప్పుడతఁడు స్వల్పశరీరుఁడై యుండినందున

* ''పూర్వము వృత్రాసురుని వధించినప్పుడు దేవేంద్రునికి బ్రహ్మహత్య కలిగి లక్ష్మి తొలఁగిపోవఁగా, భగవంతుఁడగు నారాయణుండు దేవతలను దానును అతనిచే విష్ణుపదమగు నశ్వమేధమును జేయించి పాపరహితునిఁ గావించి త్రైలోక్యరాజ్యమునకు నభిషిక్తుం జేసి అతనికి పురాతనముగానున్న యింద్రలక్ష్మిని విడిచెను. అంత అశరీరవాణి, ఆలక్ష్మి నవాసితీర్థమందున్నదని పలుకఁగా అదేవదేవుఁడును దేవతలును అతీర్థమునకుఁబోయిరి. ఆలక్ష్మి నారాయణుండాది పాతాళమును బ్రవేశించెను. దేవతలచ్చటికిఁ బోవ నశక్తులై యుండఁగా మరల నశరీరవాణి 'మీలో సర్వలక్షణసంపన్నుఁడయినవాఁడు ఆలక్ష్మిని కొని రా నేర్చును' అని పలుకఁగా నారాపురుషోత్తముని నట్లు నేయుమని ప్రార్థించిరి. అంత నద్దేవుఁడు పాతాళముఁజొచ్చి యచటనుండి యాలక్ష్మిని దెచ్చి దేవతలను దానును నింద్రునకిచ్చెను'' అని బ్రహ్మపురాణము. మఱియొంకటి మహాభారతమున 'ఉతథ్యునిభార్య యమునయందు స్నానముసేయుచుండఁగా వరుణుఁ డపహరించుకొని పాతాళమునకుఁ గొనిపోయెననియు ఉతథ్యుఁడు నారదుని మూలముగా తన భార్యనిమ్మని వరుణుని ప్రార్థించియుఁ బొందఁజాలకుండెననియు దాని కాముని కుపితుఁడై పాతాళ[illegible]ము త్రాగెను ... భార్యం బడసెనియు నున్నది. అపహృతయే గౌః' యని చెప్పెదరు.

† వ్రేలికిం దొడుగుకొనుట యిట్లనః-అప్పుడు హనుమంతుఁడు మహాకాయుఁడుగా నుండనందున [illegible] చేయుటయు స్థూలము గాకుండెను. కాన యా చేతివ్రేలిని చూడామణియొక్క కాయిరయమ్ము క్రింద [illegible]యింద్రముకలు దూర్చుటకై యున్న చిన్నరంధ్రములో దూర్చి ధరించుకొనెను. దీనివలన సీతకుఁ జూపిన వృద్ధరూపమువిడిచి అంతకు బొంద్వినప్పటి సూక్ష్మరూపమును గైకొని యుండెనని తెలియుచున్నది. [illegible]నరాజాః-హనుమంతుఁడు సూక్ష్మరూపము దాల్చియున్నందున వకనిచేతికి చూడామణిపట్టదా! [illegible] ప్రసక్తి కాఁగా చేతిపట్టక వ్రేలిచేపట్టెనని యర్థముగా తెలియునది. మహేశ్వరతీర్థులు.

సతిని చేయు స్థూలము గాకుండెను. ఆ కపివీరుఁడు మణిరత్నంబగు నాచూడారత్నం
బును దీసికొని, సీతాదేవికిఁ బ్రదక్షిణము సేసి నమస్కరించి వినయ వినమితగాత్రుఁ
డై ప్రక్క నిలుచుండెను. ఆ హనుమంతుఁడు సీతను దర్శించుటవలని మహాసంతోష
ముతోఁగూడి, దేహము చేమాత్ర మిచ్చట నిలిచియుండిన ట్లుండెనుగాని, మనం
బుచే రామునొద్దకుఁబోయి యుండెను. ఆ హనుమంతుఁడట్లు, తన సామర్థ్యము
వలన, సీతను దర్శించి, యా జనకరాజకుమారి ధరించునట్టి మణిరత్నంబై యెంతయు
నుత్కృష్టంబై యొప్పు నాచూడామణిం బుచ్చుకొని, వెనుగాలికిఁ గంపించుచుండి
యది విడువఁగా స్వస్థముగా నుండుపర్వతమువలె, సీతనుగానక తలరుచుండి యా
బిడను దర్శించుటవలన మనము కుదుటనొంది, మఱలఁ బయనమై పోన నుద్యుక్తుఁడ
య్యెను. ఇది ముప్పదియెనిమిదవసర్గము.



సీత, రామలక్ష్మణులును వానరులును సముద్రము నెట్లుదాఁటి
వత్తురనఁగా హనుమంతుఁడు వానరుల ప్రభావమును జెప్పి
తనమూఁపునెక్కి రామలక్ష్మణులు వచ్చి రావణుం
జంపి నిన్నుం గొనిపోదురని సమాధానము చెప్పుట.

సీత, యట్లు హనుమంతునకుఁ జూడామణి నొసంగి, యంత నతనిం జూచి 'ఈ
యానవాలు రామునకుఁ గలరూపున లెస్సఁగా దెలిసియున్నది. వీరుం డారాముఁడు
ఈమణిని జూడఁగానే, యిది వివాహకాలంబున, నాతల్లి నా కొసంగినదిగావున నాత
ల్లిని, అప్పుడు దశరథమహారాజునుండినందున ఆమహారాజును, దానిని బుచ్చుకొన్న
నన్నును, ఇట్లు మూవురిని దలఁచుకొనును. వానరోత్తమా ! నీవు రాము నెట్ల
యినను బ్రోత్సాహపెట్టవలయునని మిక్కిలియు నిన్నుఁ బ్రేరించుచున్నాను. ఈ
కార్యమునందుఁ బ్రయత్నపడుటకై యిఁక మీఁద నేమి సేయవలయునో యాలోచిం
పుము. వానరోత్తమా ! ఈ కార్యము సంఘటించునట్లు ఏర్పాటు చేయవలసిన
భారము నీయది. హనుమంతా ! నీ వెట్లయినను ప్రయత్నము చేసి, నాదుఃఖము నశిం
చునట్లు చేయుము. అట్టి మహాబుద్ధిమంతుఁడ వగు నీవాలోచించి ప్రయత్నము సేసితి
వేని, దానిచే తప్పక నాదుఃఖము నశించును' అనెను. భయంకర పరాక్రముఁ డగు
నవ్వాయుకుమారుఁడు హనుమంతుఁడు, సీతాదేవి చెప్పినందులకు 'అట్లే చేసెద'
నని ప్రతిజ్ఞ సేసి, యాబిడకు సాష్టాంగనమస్కారముఁ గావించి పయనము కాఁగో
రెను. సీత, వాయుసుతుఁ డౌహనుమంతుఁడు పయనమగుటం జూచి, కన్నీళ్లచే డగ్గు
త్తికవడు పలుకుల 'హనుమంతా ! రామలక్ష్మణుల నిద్దఱను క్షేమమడుగుము. వాన
రోత్తమా ! నీవు సుగ్రీవుని, అతని మంత్రులను, వృద్ధులగు వానరులను, ఇంకను
దక్కు నెల్లవారిని ధర్మంబు దొప్పున క్రమంబు తెలిసి క్షేమం బడుగుము. మహా
బాహుఁ డారామునకు, ఈదుఃఖసముద్రమువలన నన్ను తరింపఁ జేయునట్లుగా నీవు

మిక్కిలి చెప్పవలయును. హనుమంతా! రాముఁడు కీర్తిమంతుఁడుగనుక, తనకీర్తిం బట్టియైన యిల్లాలనగు నన్ను దిక్కులేక ప్రాణములు పోఁగొట్టుకొనక బ్రతికియుండునట్లుగాఁ జేయులాగున నీ పతినిఁ జెప్పవలయును. అట్లు చెప్పఁగా, ఆపట్టి మాటమాత్రమునను నీకు ధర్మముగలుగును. ఆ కేవలవాక్కుచేఁ బడయుధర్మమును బొందుము. ఎల్లప్పుడును నీవు ప్రోత్సాహమును బుట్టించునట్టిమాటలం జెప్పుచుండఁగా, వానిని వినివిని, రామునకు నన్నుఁ బొందవలయునని పౌరుషము పయింబయిఁ బెరుఁగును. వీరుండగు రాముఁడు, నేను, నా వార్తం జెప్పిపుచ్చినమాటలను నీవు మాటిమాటికిని జెప్పఁగావినియే, నన్నుఁబొందుటకై పరాక్రమము నెఱప వలసిన ప్రయత్నమును యుక్తప్రకారమునఁ జక్కఁగా జేయును' అనెను. వాయుకుమారుఁడు హనుమంతుఁడు సీత చెప్పినమాటలనువిని, శిరమునఁ జేమోడ్చుగీలించి, యాయమతో 'కాకుత్థ్సకులతిలకుండు రాముఁడు మేటివానరులను భల్లూకంబులనుం బిలుచుకొని శీఘ్రముగా నిచ్చటికివచ్చి యుద్ధంబున శత్రువుల జయించి నీశోకమును బోఁగొట్టఁగలఁడు. మనుష్యులయందుఁగాని, యసురులయందుఁగాని, దేవతలయందుఁగాని, యుద్ధంబున రాముఁడు బాణములు ప్రయోగించుచుండఁగా అతనియెదుట నిలువ నుత్సహించువాఁ డెవ్వఁడును నాకగపడనేలేదు. అతఁడు రణంబున సూర్యునిఁగాని, దేవేంద్రునిఁగాని, యమునిఁగాని, సామాన్యముగానే యోడింపశక్తుఁడు. ఇఁక విశేషించి నీకొఱకై జయించుటకు శక్తుఁడేకదా. ఇది చెప్పనేల? రాముఁడు సముద్రముచేఁ జుట్టఁబడిన సమస్త భూమండలమును బాలించునంతటి యుత్సాహము గలిగియున్నాఁడుసుమీ! జనకనందినీ! నీనిమిత్తము రామునకుఁ దప్పక జయము గలుగును' అనెను. హనుమంతుఁ డిట్లు యుక్తియుక్తమునగను, యథార్థముగను, వీనుల కింపుగను, జెప్పిన యప్పలుకువిని, సీత యంత, పతిని వెంటయు గొప్పగా బుద్ధి నెన్ని, యంతనతండు పయనంబగుచుండ మాటిమాటికిం జూచుచు, భర్తకు తనయందుఁ గలనెయ్యమును దేటపఱుచు నమ్మానంపుఁబలుకుల సౌహార్దంబునం జెప్పనదియై 'వీరా! అరిందమా! నీకిచ్చయుండునేని, యిచ్చట నేదేని యొకరహస్యమగు ప్రదేశమునందు, ఒక్కదినముండి, యలసటఁ దీర్చుకొని, రేపు పొమ్ము. వానరోత్తమా! ఇట్లు నీవు నాకు నిచట సన్నిహితుఁడవై యుందువేని, నా కిప్పుడుగలిగి యున్న మహాదుఃఖమునకుఁ గొంచెము సేపు విరామముగలుగును. వానరసింహమా! నీవు మరలివచ్చుటకై యిపుడు తరలి పోఁగానే, నా ప్రాణంబులు దక్కుటయు సందేహమగును. ఇందుకు సందేహము లేదు. వానరా! నేను మునుపే దుఃఖము నొందినదానను. ఆదుఃఖమునకంటె నిప్పు డధిక దుఃఖము నన్నుఁ జుట్టియున్నది. మఱి నీవిచటనుండి పోఁగానే నీవగపడకుండుటవలనఁ గలుగుశోకము, నన్నరియించునట్లు, మిక్కిలియుఁ బరితాపమును హెచ్చించును. వీరా! వానరేశ్వరా! నీకు సహాయులగు వానరులను గుఱించియు భల్లూకములను గుఱించియు నా కీయొకపెనుసందేహము మూర్ఛవించి నామొగ

మున వ్రేలునట్లున్నది. ఆభల్లూకసేనగాని, వానరసైన్యముగాని, ఆరాజకుమా
రులుగాని, దాఁటరాని మహాసముద్రమును, ఎట్లు దాఁటఁగలరు? ఏలనఁగా,
ఈసముద్రమును దాటుటకు గరుత్మంతునకును, వాయుదేవునకును, నీకును,
ఈముగ్గురికే శక్తిగలదుగాని, మఱెవ్వరికిని లేదు. వీరా! కాఁబట్టి యిట్లుచేసి
తీర్ప నలవిగాకున్న యీకార్యమును సంఘటింపఁ జేయు విషయమున, ఈవిఘ్న
మునకు పరిహారము నీ కేమితోఁచుచున్నది. నీవు కార్యము నొడఁగూర్పంజాలువా
రిలోనెల్ల మేటివిగాన నాకాపరిహారమును దెలుపుము. హనుమంతా! నీవు పగవారి
నెట్టివీరులనుగాని పీఁచమడంచువాఁడవు. నీవొక్కఁడవే రావణాదులంజంపి నన్నురా
మునితోఁగూర్చ్చ నీకార్యమునంతయు సాధించుటకు చాలుదువు; కాని, అట్లుసేయు
దువేని, నీశక్తిసమృద్ధి నీకే కీర్తికరముగాని నాకుఁగాదు. రాముఁడు సంపూర్ణసైన్యస
మేతుఁడై యుద్ధంబున రావణునింజంపి నన్నుఁదీసికొని, జయశాలియై, తనపురమునకుఁ
బోవునేని, యదియె నాకుఁ గీర్తికరముగానుండును. పరబలంబుల పీఁచమడంచు రా
ముఁడు లంకాపట్టణమునంతయు బాణములఁ గ్రిక్కిఱియం బఱపి, నన్నుంగొనిపో
వునేని, యది కాకుత్స్థకులుని కతనికి సరిగానుండును. అందువలన యుద్ధంబుల మహా
శూరుండైన యీమహాత్ముఁడు రాముఁడు తనకుఁదగినట్లు పరాక్రమము నెఱపునట్లుగ
నీవు గావింపుము' అనెను. హనుమంతుఁడు అర్థవంతమై యొండొంటితోఁ జక్కఁ
గాఁ బొందికపడి, యుక్తియుక్తముగానుండునట్లు సీతాదేవి చెప్పినయీమాటలను
విని, యింతవఱకును దాను జెప్పకున్నమాటలం జెప్పువాఁడై, 'దేవీ! వానరసైన్య
ములకును భల్లూకసైన్యములకును, నాయకుఁడును వానరశ్రేష్ఠుండును బలవంతుఁ
డును నగు సుగ్రీవుఁడు ఈకార్యము నెట్లయినను సాధింపవలయునని నిశ్చయించికొని
యున్నాఁడు. సీతాదేవీ! అతఁడు, ఈరాక్షసులనందఱ రూపుమాపువాఁడు; కాన
పెక్కువేలకోట్ల వానరులు తన్నుఁబరివేష్టించిరా, శీఘ్రముగా నిచ్చటికివచ్చును. అతి
నియాజ్ఞఁ గనిపెట్టి పరాక్రమసంపన్నులును, ధైర్యశాలురును, మహాబలవంతులును,
మనస్సువంటి వేగము గలగమనము గలవారు నగువానరు లనేకు లున్నారు. వారలు
పైనిగాని, క్రిందుగాఁగాని, అడ్డముగాఁగాని యేయడ్డులేక సంచరింపఁజాలుదురు.
వారమితతేజులు గనుక యెట్టిపెనుకార్యములందయినను, గీడుపడరు. మిక్కిలియు ను
త్సాహవంతు లగునావానరులు వాయుమార్గమున సంచరించుచు సముద్రముల
తోను పర్వతములతోను గూడిన యీభూమండలమునంతయు పలుమాఱు చుట్టివ
చ్చియున్నారు. సుగ్రీవునియొద్ద నాకన్న మిన్నలును, నాకు సమానులయినవారును నగు
వానరులు పెక్కండ్రుగలరు. అందు నాకన్నఁ దక్కువయినవాఁ డెవ్వఁడును లేఁడు. లో
కమున ప్రభువులు, తమబలఁగములో నెచ్చటికయినను మిక్కిలి యెక్కుడగువారిని
బంపరు. కేవలు రయినయితరజనులనే పంపుదురుగదా. నేనే సముద్రమును దాఁటి
యిచ్చటికి వచ్చితినే. ఇఁక మహాబలశాలు రయినయాతక్కినవానరులు వచ్చుట చె

వ్వనేల? దేవీ! అట్లగుటం జేసి, నీవు పరితాపపడుట చాలును. ఈదుఃఖమును దిగవి
డువుము. ఆవానరయూథనాయకులు ఒక్కదూకుననే యీలంకకుం జేరఁగలరు. మ
హాబలవంతు లయినయాపురుషసింహులు రామలక్ష్మణులును నావీఁపుపయి నెక్కి,
యుదయించిన చంద్రసూర్యులుంబోలె వెలుంగుచు నీయొద్దకు రాఁగలరు. అంత వీరులు
ను బుద్ధిమంతులు నగురామలక్ష్మణు లిరువురును గూడివచ్చి, నానావిధ బాణంబులం బ్ర
యోగించి యీలంకాపురిని [illegible] సేయఁగలరు. వరారోహా! రఘునందనుఁడు
రాముఁడు రావణుని, వానిబంధువులను జంపి నిన్నుఁ దోడ్కొని, తనపురమునకు యో
ధ్యకుఁ బోవఁగలఁడు. కాన, నీవు [illegible]యుండుము. నీకు శుభం బగు. నీవు దినము
లు లెక్కపెట్టుకొనుచుండుము. త్వరితముగా నీవు, జ్వలించుచున్న యగ్నిహోత్రు
నివలెఁ [illegible] ఈలంకాపురిని [illegible]చున్న రాముం జూడఁగలవు. రాక్షసేంద్రుఁ
డా రావణుఁడును, వానిపుత్త్రులును, మంత్రులును, బంధుజనములును హతులయి
[illegible], నీవు [illegible] చేసి [illegible], రాముని జేరఁగలవు. దేవీ! [illegible]! [illegible]
[illegible]
[illegible]
తా దేవి [illegible] జూచి, '[illegible]
[illegible] రాముఁడును ధను
[illegible] లక్ష్మణుండును, లంకాద్వారము [illegible] జూడఁగలవు. నీ వింక
[illegible] గోళ్లను [illegible] యాయుధములుగాఁ [illegible], [illegible]
సింహశార్దూలము లకుంబోలె [illegible], [illegible] వాన
రులు లంకాద్వారము [illegible] జూడఁగలవు. [illegible]! నీ వింక త్వరి
తముగా [illegible] మేఘములవలెను [illegible] వెలుఁ
[illegible] లంకావైపు [illegible] సింహనా
దములు [illegible] జూడఁగలవు. [illegible] బాణము
లు [illegible], [illegible]. సింహము [illegible] యేనుంగుం
బోలె, సుఖము [illegible]. దేవీ! [illegible]
[illegible]. [illegible] దేవేంద్రుఁడవలె, నీకు
[illegible] రాముఁ [illegible] రామునికన్న నధికుఁ [illegible]!
[illegible]? [illegible]
[illegible]. దేవీ! [illegible]
[illegible] దేశ [illegible] కాలము [illegible]
[illegible]. [illegible] రాముఁడు [illegible]
[illegible] మూర్ఛిలుచుండును. [illegible] అని చెప్పెను.
[illegible]ము.

సీత హనుమంతునిమాటల కూఱడిలి మఱియొకయానవాలు రామునకుఁ జెప్పిపుచ్చుట; హనుమంతుఁడు సీతను వీడ్కొని యుత్తరకార్య మాలోచించుట.

దేవతాకన్యయుంబోని యాసీతాదేవి మహాత్ముఁ డగువాయుకుమారుండు హనుమంతుండు చెప్పినమాట విని తనకు హితముగా నతనితో 'హనుమంతా! నా కుఁ బ్రియవార్తం జెప్పినట్టినిన్నుఁ జూచుటవలన, వానగురిసినపిదప భూమియందు ము న్ను సగము మొలచియున్న పయిరు మరల మొలచునట్లు, నాకు సగముకార్య మొనఁ గూడెనని మిక్కిలియు సంతోషించుచున్నాను. మరులుగొన్నియున్నదానను గాన, ఇట్లు దుఃఖమునఁ గృశించి యున్నయవయవములచే తనివారఁ బురుషలలాము నారా ముని లెస్సగా స్పృశింపఁగలుగునట్లు, నాయందు దయయుంచి సంఘటింపుము. వానర గణోత్తమా! రాముఁడు కోపము గొని కాకముపై తృణమువైచి వానికంటి నొక్కం టిని భేదించినవృత్తాంతమును ఒక్క ఆనవాలుగా చెప్పితినిగదా. ఇంకను మఱియొ క యానవాలుం జెప్పెదను.' అని రామునిఁగూర్చి చెప్పనగు 'ఒకనాఁడు నా నెన్ను దుట తిలకము కలఁగి *మాసిపోవగా నీవు మణిశిలను బొట్టుగాఁ గావించి, నాచె క్కిలిపయిఁ బెట్టితివి. దానిం దలంచుకొనందగును. రామా! నీవు మహావీర్యశాలివి. దేవేంద్రునకును వరుణునకును సాటియైనవాఁడవు. అట్టినీవు నేను రావణునిచే నప హృతనై యిట్లు రాక్షసులనడుమ నుండఁగా, ఎట్లు సమ్మతించియున్నావు? మిక్కిలి మేటి యయినయీచూడామణిని నే నిట్టిదుఃఖకాలమందును జాగ్రత్తతోఁ గాపాడి కొని యున్నదానను. అనఘా! నాకు మిక్కిలియు దుఃఖము గలిగినప్పుడు నే నీ చూడామణిం జూచి, నిన్నుఁ జూచినట్లు సంతోషమునొందుదును. శ్రీమంతమై రత్నాకరం బగుసముద్రమునం బుట్టినదయిన యీచూడామణినిగూడ నీకొఱ కిప్పు డు పంపినాను. కొంచెము వూఱట గలిగించునట్టి యీచూడామణియు లేదుగాన, ఇంక, శోకలాలస నగు నేను బ్రతుకంజాలను. నేను బ్రతికియున్న నెట్లయినను నీతో సంగమముగల్గు ననెడియాశ చేత ఓర్వరాని దుఃఖమును, భయంకరాకారలయిన యీరాక్షసస్త్రీలు గుండియ లగల్చున ట్లాడుదుర్వాక్యములను, సహించి బ్రతికియు న్నాను. నీవు పగవారిం జంపువాఁడవే! ఇట్టి నీ వున్నావు గదాయని నే నింక నొక్క నెలమాత్రము ప్రాణములు పెట్టుకొనియుండెదను. నెలకుఁబయిని ఒక్కక్షణమయి నను నిన్నువిడిచి బ్రతికి యుండఁజాలను. రాక్షసరాజు రావణుఁడు అతిభయంకరుఁడు. వాఁడు నన్నుఁ జూచువిధము నా మనస్సునకు నెమ్మదిగాలేదు. మఱియు *నీవును

---

* లేక 'ఒకనాఁడు నానుదుటమీఁదిబొట్టు కలఁగిపోవఁగా నీవు మణిశిలను బొట్టుగాఁ జేసి నా నుదుటఁ బ్రతిఫలించి బొట్టుగాఁ గనుపట్టుచుండునట్లు, నాయెదుట నుంచిన గుండ్రాతిపయిని నుంచి తివి. దానిం దలంచుకొనుము' అని సీత రామునికి గుఱుతుగాఁ జెప్పవలయు నర్థాంతరము గ్రాహ్యము.

ఇట 'త్వాంచ శ్రుత్వా విపజ్జంతం' అని పాఠాంతరము. 'నీవు నుపేక్షించి యాలస్యముచేయుట యు నెఱింగినపిదప' అని యర్థము.

దుఃఖితుండ వగుటను విన్నాను. నేను మానసమునకుంబిదప క్షణమయినను బ్రతుకం జాలను' అని రామునిం జేర్కొని పలవించినదయ్యె. సీత కన్నీళ్లొలుకంగా నిట్లు జాలిపుట్టం జెప్పినమాటను విని యంత మహాతేజం డగువాయుకుమారుండు హనుమంతుం డాయమతో 'సీతాదేవీ! నీశోకముననే రాముం డేమియుందోంచక కార్యములయెడ విముఖుండై యున్నాండు. ఇట్లని, నీకు నమ్మికకై, సత్యముమీంద నొట్టువెట్టుచున్నాను. అట్లు రాముండు దుఃఖమునొందంగానే లక్ష్మణుండును పురపురం బొక్కుచున్నాండు. ఎట్లో బహుకష్టముమీంద నీవు నాకుం గనంబడితివి. ఇప్పుడు సంతోషింపం గాలముగాని దుఃఖింపను గాదు. ఇంక నీ గడియలోనే నీదుఃఖములన్నియు తుదముట్టంగాం జూతువుపో. పగవారల నుక్కడంచు నాపురుషసింహాలు రాజకుమారు రామలక్ష్మణు లిరువురును నిన్నుం జూడవలయునని యుత్సహించినవారై లంకాపట్టణమును భస్మము గావింతురు. విశాలాక్షీ! రామలక్ష్మణులు యుద్ధంబునం గ్రూరుండగురావణుని వానిసమస్తబంధువులను జంపి, నిన్నుం దమయయోధ్యాపురమునకుం దోడ్కొనిపోవుదురు. అనిందితా! ఇంకను దేనిని రాముం డెఱుంగునో యట్టియానవాలు మఱొకటిని, అతనికి మిక్కిలి సంతోషము గూర్పునట్టిదానిని, నీవు నా కీయవలయును' అనెను. సీత యాహనుమంతునిం జూచి 'వీరా! హనుమంతా! నేను నీకు మిక్కిలియు మేలయినయానవాలిచ్చియేయున్నాను. నాకురుల కలంకారమయిన యీచూడామణిని జూడంగానే రాముడు నీమాటయందు నమ్మికగల్గును' అనెను. శ్రీమంతుం డావానరసత్తముండు హనుమంతుండు మణిరత్నంబగు నాచూడామణిం దీసికొని సీతకు సాష్టాంగముగాం బ్రణామం బాచరించి పయనముకాం గోరెను. మరల నాహనుమంతుండు సముద్రము నవ్వలిదరికింబోవుటకై యాకసంబున కెగురనుంకించుచు దేహమును బెంచుచు మహావేగంబున నురవడించుచుండంగా సీతచూచి దుఃఖమునొంది మొగమునిండం గన్నీళ్లుగాఱ, డగ్గుత్తికచేత తత్తఱపడుపలుకుల నతనితో 'హనుమంతా! సింగంబులంబోని యాయన్నదమ్ములకు రామలక్ష్మణులకును, సుగ్రీవునకును, అతనిమంత్రులకును, అందఱికిని, నేను కుశలముగానున్నానని చెప్పుము. మహాబాహుండగు నా రాముం డిచ్చటికివచ్చి యీ దుఃఖసముద్రమును నన్ను దాటింపం జేయునట్లు, నీవు రామునకుం దగుమాటలం జెప్పవలయును. వానరవీరా! నీవు రామునియొద్దకుంబోంగానే నేననుభవించుచున్న యీతీవ్రమయిన దుఃఖమును, ఇట్లు రాక్షసులు నన్ను బెదరించుటను, వినినంతయు వివరముగా రామునిపొంతకుం బోయి చెప్పుము. నీకు మార్గము సుఖంబగుంగాక!' అనెను. ఆవానరవరుండును ఆరాజకుమారి సీతాదేవి చెప్పినయభిజ్ఞానంబులను గయికొని కృతార్థుండై మనంబున పరమసంతోషమునొంది 'ఇంకం జేయవలసినది యించుకయే' యని యెఱింగి మనమున నుత్తరపుదిక్కునకుంబోవం దలంపుగొన్నవాడయ్యె. ఇది నలువదియవసర్గము.

హనుమంతుఁడు సీతనువీడ్కొని యశోకవన భంగమును జేయుట.

సీత యట్లు మేలయినవాక్యములం దన్నుఁ గొనియాడఁగా హనుమంతుఁ డంతఁ బయనమైపోవువాఁడై యాప్రదేశమునుండి యవ్వలికిఁబోయి తనలో 'సీతను జూడవలయుననియు రావణునిచోటు తెలియవలయుననియు వచ్చితిని. అందు ముఖ్యము సీతను జూచుట; ఈ సీతను జూచియైనది. ఇఁక రావణుని హృదయము మొదలయినవి తెలియవలసినస్వల్పకార్యమే మిగిలియున్నది. ఈమిగతకార్యము విషయమై, సామదానభేదములను మూఁడుపాయములను మించి నాలుగవదగు దండోపాయమే సాధనముగాఁ గనఁబడుచున్నది. ఏలనఁగా, శఠులగు రాక్షసులు సరిగా నడచుకొనువారుగారు; కుత్సితులుగాన వారియెడల సామోపాయము ప్రయోగించుటవలన ప్రయోజనమేమియుఁ గలుగదు. దానమో మిక్కిలియు ధనముగలవారియందు ప్రయోగించుట యుక్తముగాదు. రావణుఁడును ధనవంతుఁడు. బలంబునఁ గ్రొవ్వియున్నజనులను భేదముచే సాధించుటయుఁ గష్టము. రావణుఁడును బలదర్పితుఁడు. ఇఁక దండోపాయరూప మగుపరాక్రమమున్నది. అదియే నాకీవిషయమున సమ్మతముగానున్నది. ఈకార్యమును సాధించుటకుఁ బరాక్రమము తప్ప మఱియొకయుపాయ మేది నిశ్చయించినను పొసఁగకున్నది. ఇప్పుడు నేను యుద్ధముగావించి రాక్షసులందఱి మేటివీరులం గొందఱిని జంపితినేని, తక్కిన యారాక్షసు లెట్లో యొకవిధమున బిగువుమాని కొంత మెత్తఁదనము నొందుదురు. ఎవ్వఁడు తన్నొకకార్యముచేయవలయునని నియమించిపంపఁగా, ఆ మొదటికార్యమును నెఱవేర్చి యందులకు విరోధములేకుండునట్లు, ఇతరములయిన కార్యములనుగూడఁ బెక్కింటిని సాధించునో, వాఁడే కార్యమును జేయుటకుం దగినవాఁడు. పూనినకార్యము స్వల్పమయినను దానిని ఏదో ఒక హేతువునుమాత్రముపట్టి సాధింప నలవిగాదు. ఇఁక మహాకార్యమునకుఁ జెప్పవలయునా ? కనుక సీతంజూచినమాత్రమున ఫలమేమి ? ఎవ్వఁడు ఒక కార్యమునకుఁ గలుగు పెక్కుహేతువులం గొని పలువిధములయిన యుపాయములచే సాధింప నెఱుంగునో వాఁడే కార్యమును సాధించుటకు సమర్థుఁడుగాని యితరుఁడుగాఁడు. నే నిచ్చటనే యెదిరి రాక్షసులకును మనవానరులకును యుద్ధము సేయుటయందుఁగలతారతమ్యములను కలరూపునఁ దెలిసి, దానిచే ఎదిరి బలాబలములను నిశ్చయించుకొని, సుగ్రీవునిపురంబగు కిష్కింధకుం బోవుదునేని, యప్పుడు నాయేలినవాఁడు సీతనుఁజూచియు రావణుఁడుండుచోటును దెలిసియు రమ్మన్నయాజ్ఞను బరిపూర్ణముగాఁ జేసి తీర్చినవాఁడనగుదును. అట్లుసేయక యూరక సీతనుమాత్రము చూచిపోయినచో రాక్షసుల బలాబలము లెట్టివని సుగ్రీవుఁ డడిగెనేని యేమని బదులు చెప్పఁగలను? ఇప్పుడు రాక్షసులతో బలవంతముగా యుద్ధము పెట్టుకొనవలయును. అట్లు యుద్ధముగాని అనాయాసముగా నెట్లుగలుగు

నో యుల్లికద నేయవలయును! అట్లు యుద్ధము సేసిననేకదా యారావణుఁడు తనవారి బలమును నాబలమును జక్కఁగా కొలఁది తెలిసికొనును ? అంత నేను యుద్ధమున రావణుని వానిమంత్రివర్గమును వానిసేనాధిపతినిని మార్కొని సీతనుగుఱించి వానికి మనస్సునం గలిగియుండునిశ్చయమును, వానిబలమును, సుఖముగాఁ దెలిసికొని యిచ్చటనుండి తరలిపోయెదను. ఈ మేటియశోకవనము క్రూరుండయిన యీరావణునిది. ఇది కన్నులకును మనస్సునకును మిక్కిలి యింపై నానావిధములయిన వృక్షములును లతలును గలిగి నందనవనమువలె వెలయుచున్నది. అగ్ని యెండినయడవిని గాల్చు విధమున, నే నీయశోకవనమును ధ్వంసముచేసెదను. నేను దీనిని భంజింపఁగానే రావణునికి నాపయిఁ గోపమువచ్చును. అంత రాక్షసేశ్వరుఁడు రావణుఁడు గుఱ్ఱములును, రథములును, గజంబులునుగలిగి త్రిశూలములను ఇనుపపట్టిసములను దాల్చియున్న గొప్పసైన్యమును నాపయికిఁ బంపును. అంత నిదె వారికిని నాకును నాయిచ్చవొప్పిన మహాయుద్ధము గలుగును. నేను నెవ్వరికిని సహింప నలవికాని పరాక్రమంబూని, ప్రచండపరాక్రములయిన యారాక్షసుల నెదిరించి, యుద్ధమున రావణుఁడు పంపిన యాబలమునంతయుఁ జంపి, యంతె సుఖముగాఁ గిష్కింధకుఁ బోయెదను' అని యాలోచించినవాఁడయ్యెను. అట్లు ఆలోచించుకొని భయంకరపరాక్రముఁడగు వాయుకుమారుఁడు హనుమంతుఁడు కోపముపూని దెప్పరమైన తొడలయురవడిచే వాయువుంబోలె వృక్షంబులను గూలఁద్రోయ నారంభించెను. అంత నాహనుమంతుఁడు వీరుండుగాన పక్షులు మత్తిల్లి కెరలి కొలకొలమని కూయుచును, పలువిధములయిన వృక్షములును లతలును వెలయుచును, నున్న యాయంతఃపురవనమును విఱిచెను. అట్లు వృక్షములు విఱువంబడియు, కొలంకులు ఛిన్నభిన్నములయ్యు, క్రీడాపర్వతముల శిఖరములు నుగ్గునూఁచ గావింపఁబడియు, ఆయశోకవనమునాఁచుట కింపుమాలి దూలినదయ్యె. ఇట్లచ్చట పలువిధములయిన పక్షులు బెదరి చెదరి కలకలమని రొదలుసేయఁగా, కొలంకులన్నియు బెండువడఁగా, తనయందలి చెట్లును తీఁగలును ఎఱ్ఱనిచిగుళ్లు వసివాళ్లు వాఁడియు నుండఁగా, ఆవనము కారుచిచ్చుచే దహింపఁబడినట్లు, ఎంతమాత్రమును ప్రకాశింపకుండెను. అందుఁగలయాతీఁగలు తమకుఁ బ్రాఁకులయిన మ్రాఁకులనుండి విడివడి చెల్లచెదరై యల్లలాడుచు, [illegible]యువములు విడివిఁబోవుచున్న చెలువలవలెఁ జూపట్టుచుండెను. అందలితీఁగ [illegible]దరింపులను చిత్రగృహములును, నాశమునొందియు, గొప్పవప్రములును క్రూరమృగములును చెల్లచెదరయ్యు, శిలాగృహములును సామాన్యములగు గృహములును పెకలి వికవికలయ్యు, నుండుటవలన అమ్మహావనము రూపువంపు రూపుమాసినదయ్యె. రావణునికాంతలకు సమస్తభోగంబులం బెంచుచుఁ గాఁపుదలయై, తీఁగలగుంపు లేకీమనుబొంది కుందక నోముగాఁ బెరుఁగుచు మురువుగూర్చుచున్నది, రావణుని యంతఃపురోద్యానమై, యొప్పుచున్న యాయశోకవనమును హనుమంతుఁడు

బలవంతముగా విఱువఁగా అందలి తీఁగజొంపములన్నియు, చెట్లు చేమలు పొదలు మొదలగుపట్లన్నియు, కలంగి నలంగి, మిక్కిలి శోకపరంపరపాలయి శోచనీయముగాఁ జూపట్టుచుండెను. ఆమహాకపి, యట్లు ధనవంతుఁడును మహామహిముఁడు నగురావణుని మనసునకు మిక్కిలియు గొప్పయప్రియమునుగావించి, తానొక్కండె, యసహాయుఁడై మహాబలశాలురగు రాక్షసులు పెక్కండ్రతో యుద్ధముసేయఁగోరి, కాంతి నెంతయుం దేజరిల్లుచు నావనము వెలుపలిద్వారంబున నుండెను. ఇది నలువది యొకండవసర్గము.

రాక్షసస్త్రీలు వనభంగమును రావణునకుఁదెలుపఁగా నతఁడు
కింకరు లనురాక్షసులను హనుమంతునిపైఁ బంపుట;
హనుమంతుఁడు వారలనెల్లఁ జంపుట.

అంత లంకలో నుండువారందఱును పక్షులధ్వనులును వృక్షములు విఱిగి విఱుగు చప్పుళ్లును విని భయంబునఁ దొట్రిలంబడిరి. మృగములును, పక్షులును, భయంబున బెదరి నలుగడలం బఱచుచు నఱచినవి. అంత రాక్షసులకు నాశమును సూచించుచు భయంకరములయిన యశుభశకునములును దోఁచెను. అంత వికృతములయిన ముఖములుగల రాక్షసస్త్రీలు, ఆధ్వనికి నిదుర మేల్కాంచి భగ్నమైయున్న యావనమును వీరుఁడైన యా మహావానరునిం జూచిరి. మహాబాహుఁడును మహాధీరుఁడును మహాబలుఁడు నగునాహనుమంతుఁడు ఆరాక్షసస్త్రీలం జూచి వారలకు భయంకరముగా నుండునట్లు మిక్కిలియు గొప్పదేహమును దాల్చెను. అంత నారాక్షసస్త్రీలు మిక్కిలియు పెద్దకాయంబుగలిగి పర్వతంబుంబోలెయున్న యమ్మహాబలుని హనుమంతునింజూచి సీతతో 'వీఁడెవ్వఁడు? పేరేమి? ఎవ్వఁడు పంపఁగా వచ్చినాఁడు? ఎక్కడనుండిరాక? ఇక్కడ కేమినిమిత్తమై వచ్చినాఁడు? సంభాషణముగాని నీతో నెట్లు చేసినాఁడు? విశాలాక్షీ! సుందరీ! నీవు భయపడవలదు. మాకంతయు వివరముగాఁ జెప్పుము. నల్లనికడగన్నులుగలదానా! నీతో నేమిగుఱించి వీఁడు మాటలాడినాఁడు?' అని యడిగిరి. అంత, సర్వాంగసుందరియగు నాపరమపతివ్రత సీత వారింజూచి 'రాక్షసులు భయంకరములగు నానావిధరూపములం దాల్చువారే! అట్టివారి నెఱుంగుటకు నాకు వీలెక్కడిది? పాముకాళ్లు పామునకే తెలియునుగాని మఱెవ్వరికిని దెలియదు. అట్లె మీరును రాక్షసులుగావున రాక్షసులసంగతి మీకే తెలియును. కనుక వీఁడెట్టివాఁడో, ఏకార్యము దాఁ జేయునో మీకే తెలియును. ఇందు సందియము లేదు. వీనింజూచి నేనుగూడ భయపడియున్నాను. వీఁడెవ్వఁడో నాకుఁ దెలియకున్నది. వీఁడెవ్వఁడో మీరే చెప్పవలెను. వీనిం జూడఁగా కామరూపియగు రాక్షసుఁడెవ్వఁడో యీ వానరరూపముఁ దాల్చి వచ్చినాఁడని తోఁచుచున్నది' * అనెను. సీత

---

* 'వివాహకాలే రతిసంప్రయోగే ప్రాణాత్యయే సర్వధనాపహారే । మిత్రస్యచార్థే ప్యనృతం

చెప్పినమాట విని, రాక్షసస్త్రీలు భయమున ఆవనము పలుప్రక్కలకుం బాఱి మఱిఁ
గిరి. కొందఱు సీతను గాచుట కచ్చట నేయుండిరి. కొందఱు ఈవృత్తాంతమును రావ
ణునకుఁ దెలుపుటకై పోయిరి. వికృతములైన ముఖములు గలరాక్షసస్త్రీలు రావ
ణునిసమీపమునకుం బోయి, విరూపుండును భయంకరుండు నగు నవ్వానరునిం గూర్చి
యిట్లు చెప్పందొడంగి 'మహారాజా! భయంకరమైన దేహముగల యొక వానరుఁడు అ
పారపరాక్రమముగలవాఁడు సీతతో సంభాషణము సేసి యశోకవనమధ్యమున నున్నాఁ
డు. జింకకన్నులవంటి కన్నులుగల సీత, పరిపరివిధముల నడిగినను, ఆవానరునిసంగతి
మాకుఁ జెప్ప నొల్లకున్నది. వాఁడు ఇంద్రుఁడు పంపిన దూతగా నుండవచ్చును. లేక
కుబేరునిదూతయో! అట్లును గాక ఒకవేళ రాముఁడు సీతను వెదకంగోరి పంపినవాఁడు
గా నుండినను నుండునేమో! ఏదియు తెలియకున్నది. పలువిధములయిన మృగసమూ
హములు నెరసి బెరసి నీమనస్సునకు మిక్కిలియు నింపుగూర్చునంతఃపురవనమును, అ
ద్భుతాకారుఁడైన యావానరుఁడు నాశము చేసినాఁడు. ఆయంతఃపురవనమున వాఁడు
నాశము సేయని ప్రదేశ మొక్కటియు లేదు. జనకరాజసుత సీతయున్న ప్రదేశమును
మాత్రము వాఁడు నాశము సేయఁడయ్యె. వాఁ డాచోటనిమాత్రము చెఱుపకుండుట,
సీతను రక్షించుటకో లేక యలసటవలననో తెలియకున్నది. అటుగాదేని, యట్టివా
నికి నలసట యెక్కడిది? ఆసీతను రక్షించుటకైయే వాఁడు దానిని విఱువఁడయ్యె.
సొగసుగులుకు చిగుళ్లను పువ్వులనుగలిగి చెలఁగుచుండిన పెద్ద శింశుపావృక్ష మొకటి
గలదు. సీత తానావృక్షమునొద్దకుఁ బోయి యుండెను గాన యతఁ డావృక్షమును
గూడ విఱువఁడయ్యె. భయంకరాకారము గలయావానరుఁడు సీతతో మాటలాడి
యు, ఆయశోకవనము నంతయు తూఁటాడియు, ఇట్లు రెండు నేరములు గావించినాఁడు.
నీవును ఉగ్రుండవు గాన వానికి నీవిపుడు తీవ్రదండనమును విధింప నాజ్ఞ సేయవల
యు. రక్షోగణపతీ! బ్రతుకు విడువనివాఁ డెవ్వఁడు నీవు మనస్సునఁ బరిగ్రహించియు
న్నయాసీతతో మాటలాడును? ఎవ్వఁడును మాటాడఁడే. ఈవానరునికో బ్రతుకుద
క్కునదిగాదు గావుననే మాటాడినాఁడు' అనిరి. రాక్షసేశ్వరుండగు రావణుఁడు రా
క్షసస్త్రీలాడిన మాటలు విని మిక్కిలియుఁ గోపంబున కనుగ్రుడ్లు త్రిప్పుచును, నేతి
చే వేల్వంబడినయగ్నిహోత్రమువలె మండిపడెను. మండుచున్న దీపముల రెంటినుండి,
మంటలతోఁగూడి చమురుబొట్లు నేలంబడునట్లు, క్రుద్ధుఁడైన యారావణునికన్నులు
రెంటినుండి, నిప్పుకలతోఁగూడిన కన్నీటిబొట్లు పడినవి. అంత మహాతేజుఁ డారావ
ణుఁడు బలంబునఁ దనకు సమానులును శూరులు నయినకింకరులను రాక్షసులను హ
నుమంతుని నిగ్రహించుటకై యాజ్ఞాపించెను. మహాబలవంతులయిన యాకింకరులను
రాక్షసులు ఎనిమిదివేలమంది యుండిరి. అట్లు పెనుకడుపులును పెద్దకోఱలును గలిగి

పదేయుః పంతావృతావ్యాహు రపాతకాని' అన్నట్లు మిత్రరక్షణమునకై యనృతమాడుట పాపముగా
దుగాన సీత యిట హనుమంతునివిషయమై అసత్యమాడెనని తెలియవలెను.

భయంకరాకారులును మహాబలశాలురు నయినయారాక్షసులు అందఱును కూటములను ఇనుపగుదియలనుం దాల్చి యుద్ధముపయి మనంబులునిగుడ హనుమంతునిఁ బట్టికొన నమకట్టి యాభవనమునుండి బయలు వెడలిరి. వారు ఆననము నెలుపలిద్వారంబున యుద్ధమునకు సన్నద్ధుఁడై యున్న యాకపీంద్రునిఁ దారసించి, మహావేగంబున మిడుత లగ్గిపయి నుఱుకునట్లు, అతనిపయికి నడరిరి. వారు ఆవానరోత్తముని వింతవింతలగు గదలచేతను, బంగారుపట్టులుగల యినుపగుదియలచేతను, సూర్యునివలె ధగధగమెఱయుచున్న బాణములచేతను, బ్రహారించిరి. మఱియు వారు ఇనుపగుదియలను, అడ్డకత్తులను, బల్లెములను, ఈఁటెలను, తోమరములను, చిల్లకోలలను దాల్చి లేటాలున హనుమంతునిఁ జుట్టుముట్టి నిలిచిరి. హనుమంతుఁడు మహాతేజుండు గావున నప్పటికయ్యుంపునుబ్బున కాంతియెంతయుఁ దళుకొత్తఁ బర్వతమునుంబోలి చలింపక తోఁకను నేలపయింగొట్టి మిక్కిలిధ్వనిగా బిగ్గఱనార్చెను. వాయుకుమారుఁడు హనుమంతుఁడు కాయంబు మిక్కిలియుఁ బెద్దదిగావించి లంకయంతయు శబ్దముచే నిండునట్లు బిట్టుగా బుజము లప్పళించెను. ఆయప్పళించినవలనఁ బుట్టిన పెనుచప్పుడు కొండనెత్తముల మాఱుమ్రోయించుచు, ఆప్రతిధ్వనులును దానునుబోలె పర్వఁగా, అందులకు బెదరి యాకాశమునఁ జరించుచు నుండినపక్షులు పుడమిపయిఁ బడినవి. అంత నాహనుమంతుఁడును బిగ్గఱగా 'మహాబలుండగు రాముఁడు సర్వోత్కృష్టుఁడై యున్నాఁడు. మహాబలుఁడగు లక్ష్మణుఁడును సర్వోత్కృష్టుఁడై యున్నాఁడు. మారాజు సుగ్రీవుఁడును, వాలివధాదు లొనర్చి రాముఁడు దన్నుఁ బరిపాలించుచుండఁగా, సర్వోత్కృష్టుఁడై యున్నాఁడు. నేను క్లేశంబులేక యెట్టికార్యముల నేనియుఁ గావించుకోసలదేశాధినాథునకు రామునకుఁ దాసుండను. నాపేరు హనుమంతుఁడు; పగవారిసైన్యముల రూపు మాపువాఁడను; వాయుదేవుని కుమారుఁడను. ఱాలంగొనియు వృక్షములంగొనియు వేయువిధంబులం బ్రహారించునట్టి బలుదిట్టనగు నాకు యుద్ధంబున రావణులు వేయిమందియు ప్రతికారు. నేను ఈ రాక్షసులందఱు చూచుచునుండఁగానే సరకుసేయక యీలంకాపురమునంతయు, కలంచి నలంచి, సీతకు నమస్కరించి కృతార్థుండనై రామునొద్దకుఁ బోయెదను' అని యఱచెను. ఆకింకరులు ఆహనుమంతుఁడు చేసిన మహాధ్వనికి భయమునొంది, యపుడు సంధ్యాసమయపుమేఘమువలె మిక్కిలియుం బొడవై రక్తవర్ణమునఁ బ్రాలుచున్న మహాకాయుని హనుమంతునిం జూచిరి. అంత నారాక్షసులు తమయేలినవానియాజ్ఞకు బద్ధులుగావున భయంబు విడిచి యతనిని శీఘ్రముగాఁ దారసిల్లుటకుఁ జాలక యచ్చటచ్చట నెడగానుండి వెడిదములగు పలువిధము లయినయాయుధముల నాకపివరునిం బ్రహారించిరి. అంత మహాబలుఁడు హనుమంతుఁడు తన్ను నలుప్రక్కలను శూరులగు నారాక్షసులు చుట్టుముట్టికొనఁగా, బహిర్ద్వారమున భయంకరముగా నున్న యినుపగుదియయొద్దకుఁ బోయెను. అతఁ డాయినుపగుదియను దీసికొని

యా రాక్షసులం గొట్టిచంపెను. వీరుండా హనుమంతుండు, గరుడుండు గ్రాలుచు
న్నసర్పంబును దీసికొని యాకసంబునం దిరుగునట్లు, ప్రకాశించుచున్న యాయి
నుపగుదియను జేతం బట్టుకొని యాకాశంబున విహరించెను. పరాక్రమవంతుం
డగు నావాయుపుత్త్రుండు వీరులగు నాకింకరరాక్షసులను జంపి, మరల యుద్ధం
బునుంగోరి యీబహిర్ద్వారము నాశ్రయించియుండెను. అంత నచ్చటనుండి భయం
బునం దప్పించుకొని పాఱిపోయినరాక్షసులు కొందఱు కింకరు లందఱును హతులై
రని రావణునకుం దెలిపిరి. ఆరాక్షసరాజు, కింకరరాక్షసులును, వారి వెనుసైన్యమును
రూపుమాయుటవిని కోపంబున కన్నులు గిఱ్ఱునం ద్రిప్పుచుం బరాక్రమంబున నెదు
రులేకయు యుద్ధంబున గెలువ నలవి గాకయు వెలుంగు ప్రహస్తకుమారుని, హను
మంతుని పయింబోవ నాజ్ఞాపించెను. ఇది నలువది రెండవ సర్గము.

హనుమంతుండు* చైత్యప్రాసాదమునెక్కి రాక్షసులను ధ్వంసము సేయుట.

ఆహనుమంతుండు కింకరులను జంపి, యంత తనలో నాలోచనమునకుం జొ
చ్చి, 'నేనశోకవనమును విఱిచితిని; కాని రాక్షసుల కులదేవతాలయమైన యీప్రా
సాదమును విఱువనైతిని. కావున మిక్కిలి పొడవును నిడుపునై భయంకరముగా
గనుపట్టుచు నున్న యీచైత్యప్రాసాదమును గూడ ధ్వంసము చేసెదను.' అని మది ని
ట్లాలోచించి యతండు తనబలమును జూపుటకై యావనబహిర్ద్వారమునుండి యెగిరి
మేరుశిఖరమువలె మిక్కిలి యున్నతమై యున్న చైత్యప్రాసాదముమీఁదికి నెక్కెను.
ఇట్లు వాయుకుమారుండును వానరయూథనాథుండు నగునావానరోత్తముండు హ
నుమంతుండు, పర్వతమువలె నొప్పుచుండునదై యున్న యాప్రాసాదముపై నెక్కి మ
హాతేజస్సుతోడ † మఱియొక సూర్యుండుదయించెనో యనునట్లు ప్రకాశించుచుండెను.
హనుమంతుండు, ఎవ్వరికిని నెదిరించి యాక్రమించుకొన నలవిగానిదై యుత్తమం బగు
నాచైత్యప్రాసాదమును ఆక్రమించి, కాంతిచే నెంతయు వెలుంగుచు, పారియాత్రపర్వ
తమువలెం దులకించుచుండెను. అంత నవ్వాయుకుమారుండు, నిజప్రభావమువలన.
మిక్కిలియు గొప్పదేహముదాల్చి, లంకయంతయు శబ్దమునిండునట్లు, దెప్పరముగా
బుజము లప్పళించెను హనుమంతుండు చెవులకు చీలఁగా నప్పళించిన యాపెనుచ
ప్పుడుచేత, పక్షులాకాశమునుండి నేలంబడినవి; ఆచైత్యమునకుం గావలియున్న రాక్ష
సులును మూర్ఛిల్లిరి. హనుమంతుండు 'సకలాస్త్రవిదుండగు రాముండు సర్వోత్కృష్టుం
డై వర్తించుంగాక. మహాబలుండగు లక్ష్మణుండును సర్వోత్కృష్టముతో వర్తించుంగాక

* చైత్యమనంగా దేవాలయము. ఇట రాక్షసులకులదేవతకుం గట్టిన యాలయము. అది ప్రాసాదరూపముగా నుండుటచే చైత్యప్రాసాద మనఁబడెను.

† దీనిచేత సూర్యుండుదయించినట్లు సూచితమగుచున్నది.

రాజు సుగ్రీవుఁడును, తన్ను రాముఁడు వాలివధాదులం జేసి పాలింపఁగా, సర్వోత్కృష్టుఁడై యున్నవాఁడు. నేను, అనాయాసమున నెట్టి కార్యమునుం జేయం జాలు కోసలదేశాధినాథుఁడగు రామునకు దాసుఁడను. హనుమంతుఁ డనువాఁడను. పగవారి సేనలం బిలుకుమార్చువాఁడను. వాయుదేవుకుమారుండను. తాలంగొనియు వృక్షములంగొనియు రాక్షసులం బ్రహరించు నాకు యుద్ధంబున రావణులు వేయిమందియుఁ బ్రతిగారు. ఈరాక్షసులందఱును జూచుచునుండఁగా నే, సరకు సేయక నే నీలంకాపట్టణమును గలంచి నలంచి, సీతాదేవికి నమస్కరించి, కృతార్థుఁడనై రామునొద్దకుఁ బోయెదను.' అని బిగ్గఱ నఱచెను. ఇట్లు విమానమున నున్నయావానరయూథపతి హనుమంతుఁడు చైత్యప్రాసాదమున నుండువారలకుం దెలియఁజెప్పి, యారాక్షసులకు భయంబుగలుగునట్లుగా, భయంకరధ్వనితో నార్చినవాఁడయ్యె. ఆమహాధ్వనిని విని చైత్యపాలకులగు నూఱుగురు రాక్షసులు నానావిధము లయిన బాణములను, ఈఁటెలను, ఖడ్గములను, గండగొడ్డండ్రను కైకొని హనుమంతునిపైకిఁ బోయిరి. మహాకాయు లయినయారాక్షసులు నానావిధాయుధములఁ బ్రయోగించుచు నావాయుకుమారుని హనుమంతునిఁ జుట్టుముట్టిరి. వారు నానావిధము లయినగదలచేతను, బంగారుపట్టలచే రంగారు నినుపగుదియలచేతను, సూర్యునివలె ధగధగ మెఱయుచున్న బాణములచేతను ఆవానరశ్రేష్ఠునిం బ్రహరించిరి. అప్పుడు వానరతిలకుం డగునాహనుమంతునిఁ జుట్టి తిరుగుచున్నయారాక్షసుల గొప్పసమూహము గంగాజలమందు వెడలుపై తిరుగుచున్నట్టి పెనుసుడివలె నొప్పుచుండెను. అంత వాయుకుమారుఁ డాహనుమంతుఁడు క్రుద్ధుఁడై భయంకరమగు రూపమును దాల్చెను. మహాబలుఁడైన యావాయుసుతుఁడు హనుమంతుఁడు, ఆపెద్దప్రాసాదమునందు, బంగారముచే రంగారుచున్న స్తంభమును వేగమునం బెకలించి వజ్రాయుధమువలె నున్నయాకంబమును పెక్కువిధముల గిఱ్ఱునం ద్రిప్పెను. అట్లు దానిం ద్రిప్పఁగా నది తక్కిన స్తంభములతో నొరసికొన నిప్పుపుట్టినది. దానివలన నాప్రసాదమంతయు మండుకొనెను. శ్రీమంతుఁ డయినయావానరయూథనాథుఁడు హనుమంతుఁడు, ఆప్రసాదము మండుచుండుటనుజూచి, యంతనా స్తంభముచేత, ఇంద్రుఁడు వజ్రాయుధముచేత నసురులం జంపునట్లు, ఆరాక్షసుల నూర్వురనుజంపి, యంతరిక్షంబుననుండి 'మహాధీరులును, అతిబలవంతులును నగు వేలకొలఁది మావంటి వానరోత్తములు సుగ్రీవునివశంబున నున్నవారు. సీతను వెదకుటకై యాసుగ్రీవునిచే విచ్చలవిడిఁ బంపఁబడియున్నారు. మేమేకాక మఱియు నితరు లనేక వానరు లిట్లు భూతలమంతయు సీతను వెదకుచుఁ దిరుగుచున్నారు. అందుఁ గొందఱు పదియేనుంగులబలముగలవారు. కొందఱు నూఱుగజముల బలముగలవారు. కొందఱు వేయియేనుంగులంతటి బలముగలవారు. అచ్చట మఱికొందఱు, ఓఘమను సంఖ్యగల యేనుంగుల బలముగలవారు. కొందఱు వాయువుంబోలు బలవంతులు. తక్కిన వానరయూథపతుల బల

ములకును నింతింతయని కొలఁదియే లేదు. సుగ్రీవుఁడు, దంతములును నఖములునే యాయుధములుగాఁ గలయటువంటి వానరులు తన్ను నూర్లు పదివేలు లక్షలుగా కోట్లకొలఁదిని గొలిచి రాఁగా, మిమ్ము నందఱను రూపుమాపువాఁడై యిచటికి రాఁగలఁడు. మీరు మహాత్ముఁడును నిక్ష్వాకుకులప్రభుండు నగు రామునితో వైరముగట్టుకొంటిరి. కావున నిఁక నీలంకాపుర మెంతమాత్రము నుండదు. మీరు నుండరు. రావణుఁడు నుండఁడు. అందఱును నశింతురు చుఁడీ' యని చెప్పెను. ఇది నలువదిమూడవ సర్గము.

హనుమంతుఁడు ప్రహస్తుని కుమారుఁడగు జంబుమాలిని జంపుట.

రాక్షసేశ్వరుఁడగు రావణుఁ డాజ్ఞాపింపఁగాఁ బ్రహస్తునికుమారుఁడును బలవంతుఁడు నగు జంబుమాలి యను వాఁడు హనుమంతునితోఁ దలపడుటకు బయలువెడలెను. వానికిఁ గోఱలు మిక్కిలియుఁ బెద్దవి. వాఁడు విల్లుదాల్చి, ఎఱ్ఱనిపుష్పమాలికలు మెడనుధరించి, యెఱ్ఱని వస్త్రమును గట్టి, తలను పూదండలుచుట్టి, సొగసైనకుండలములు చెవులఁ దులకింప, పెద్దకాయమును, రౌద్రముగా మిక్కిలియు విచ్చినకన్నులును గలిగి, ప్రచండుఁడును, యుద్ధమున నెవరికిని గెలువరాని వాఁడునై, క్రాలుచుండెను. మఱియు వాఁడు ఇంద్రధనుస్సుంబోలెఁ జూపట్టుచున్నదై, మంచిబాణములం దొడుగంబడి యున్న పెనువింటినిగొని పిడుగులుపడినట్లు మహాధ్వనిగా నల్లెత్రాటిని వేగంబున సారించుచు, వెడలెను అట్లు వాఁడు నారిని సారింపఁగా వింటం బుట్టిన మహాఘోషము, దిక్కులను మూలలను, క్రిందును మీఁదును, నతివేగమున నిండి చెలంగినది. వేగసంపన్నుఁ డగు నాహనుమంతుఁడు గాడిదలు పూన్చినరథము నెక్కి యాజంబుమాలి రాఁగాఁ జూచి మిగుల యుద్ధము గలిగెనని యుబ్బి సింహనాదము సేసెను. మహాబాహుఁ డగు జంబుమాలి యాబహిర్ద్వారముపైని దూరముననున్న మహాకపి యగు నాహనుమంతుని మీఁద వాఁడిబాణంబులఁ గాఁడ నేసెను. మఱియు వాఁడు హనుమంతునిముఖమున కత్తివాయిబాణము నొక్కటిని, శిరమున చెవిగలబాణము నొక్కటిని, బాహువులయందు పది యినుపబాణములను గ్రుచ్చెను. ఆహనుమంతునిముఖము సహజముగానే యెఱ్ఱనయినది; మఱి యపుడు బాణములచేఁ గొట్టువడి నెత్తుటం దోఁగఁగా, శరదృతువునందు సూర్యకిరణములు సోఁకి విరిసిన యెఱ్ఱదామరవలె, విలసిల్లినది. స్వభావమున నే యెఱ్ఱనై రక్తము గాఱుచుండుటచే మఱింత యెఱుపువన్నె గదిరియున్న యాహనుమంతుని మొగంబు, ఆకాశమున, నెఱ్ఱచందనపుబిందువులం దడిసియున్న యెఱ్ఱగలువయుంబోలెఁ బ్రకాశించినది. ఇట్లా రాక్షసుని బాణంబులం గొట్టువడి యున్నమహాకపికి మిక్కిలియుఁ గోపమువచ్చెను. అంత నాహనుమంతుఁడు తనప్రక్కను విశాలముగా నున్నయొక పెనుఱాతిం జూ

చెను. ఆబలవంతుఁడు వేగమున నాఱాతిం బెకలించి తనబలముకొలఁదిని జంబుమా
లిపయి వైచెను ఆరాక్షసుఁ డందులకుఁ గోపించి పదిబాణములు వైచి యాఱాతిం బ
డఁగొట్టెను. అంతఁ బ్రచండపరాక్రముఁ డగునావీర్యవంతుఁడు హనుమంతుఁడు తా
ను ఱాయివైచినది వ్యర్థమగుటను జూచి యొకపెద్దసాలవృక్షమును బెఱికి గిఱగిఱం
ద్రిప్పెను. ఆసాలవృక్షమును ద్రిప్పుచున్న మహాబలుని, ఆ హనుమంతునిం జూచి,
జంబుమాలి తాను మహాబలుఁడుగాన యతనిపై మిక్కిలియుం బెక్కుబాణములు
ప్రయోగించెను. వాఁడు నాలుగుబాణములచే నాసాలవృక్షమును ఖండించి, హను
మంతునిభుజంబున నయిదుబాణములను, ఱొమ్మున నొక్కబాణమును, స్తనముల న
డుమమాత్రము పదిబాణములను నాటెను. ఆహనుమంతుఁడు తనదేహమంతయు బా
ణములు నిండఁగా, మిక్కిలియుఁ గోపము పయికొన, ద్వారమునందలి యాయినుపగు
దియనే తీసికొని, వేగమునం ద్రిప్పెను. మితిమీఱినయురవడియు మిక్కుటపు బలము
ను గలయాహనుమంతుఁడు, ఇట్లు మిక్కిలి వేగంబున నాయినుపగుదియను ద్రిప్పి
జంబుమాలి పెనుఱొమ్మునపై వైచెను. అంత నాదెబ్బకు నచట నారాక్షసుని తల
గాని చేతులుగాని మోఁకాళ్లుగాని విల్లుగాని రథముగాని గుఱ్ఱములుగాని బాణములు
గాని యేదియు గనఁబడినదిగాదు అట్లు హనుమంతుఁడు మిక్కిలియు నడఁగఁ గొట్టఁ
గానే మహాబలుండగు నాజంబుమాలి తనయవయవములందలి యాభరణములును
నుగ్గునూఁచ కాఁగా, హతుండై నేలంగూలెను. అంత రాక్షసేశ్వరుఁ డారావణుఁడు
మహాబలులగు కింకరులును హతులగుటయే కాక జంబుమాలియు హతుఁడగుటను
విని కోపంబునఁ గన్నులు మిక్కిలియు నెఱ్ఱఁబాఱ కుపితుఁడయ్యెను. ఆరాక్షసేశ్వరుఁ
డు, మహాబలుఁడగు ప్రహస్తకుమారుఁడు హతుఁడు కాఁగానే, కోపంబున నెఱ్ఱఁబాఱిన
కన్నులం ద్రిప్పుచు, మిక్కిలియు వీర్యమును మహాపరాక్రమమును గల మంత్రికుమా
రులను వేగముగా హనుమంతునిపైకిఁ బోన నాజ్ఞాపించెను. ఇది నలువదినాలుగవ
సర్గము.

హనుమంతుఁడు మంత్రికుమారుల నేడుగురిని జంపుట.

అంత రాక్షసేశ్వరుఁ డగు రావణుఁ డాజ్ఞాపింపఁగా, మహాబలురగు మంత్రికు
మారు లేడుగురు అగ్నులవలె వెలుఁగుచు గొప్పసైన్యములు పరివేష్టించిరాఁగా,
ధనుర్ధరులై యాగృహమునుండి బయలువెడలిరి. వారు శస్త్రములందు గడితేఱినవార
లలోను అస్త్రములందు వేత్తలగువారలలోను మేలుబంతులుగాన యొక్కొక్కరును
తాముతామే హనుమంతుని జయింపవలయునని యువ్విళ్లూరుచుండిరి. వారు, బంగార
ములచే నలంకృతములయి తమతమ చిహ్నము లగుబిరుదధ్వజములతోను తక్కిన
టెక్కియపులతోను కూడినవియు, గుఱ్ఱంబులు పూన్చినవియు, మేఘములంబోలె
ధ్వనించుచున్నవియునైన మహారథముల నెక్కి, యపరంజిచే రచితములయి చిత్రము

లగు విండ్లనుబట్టి,యమితంబగు పరాక్రమములు నివ్వటిల్ల, యల్లెత్రాళ్లం దివిచి మొర యించుచు మిక్కిలి యుబ్బున మెఱుములతోఁగూడిన మేఘములవలె విలసిల్లుచు, వెడలిరి. అంత వారలతల్లులును బంధువులును సుహృదులును హనుమంతునిచే కింకరులు హతులగుటను విని, అట్టిహనుమంతునిమీఁదికి వీరును బోయెదరేయని మిక్కిలియు శోకమునఁ దొట్రిలంబడిరి. మేలయినబంగారుభూషణములు దాల్చినయవ్వీరులు, 'నేనుముందు, నేనుముందు'అని యొకరినొకరొరసికొనుచు నాబహిర్ద్వారంబున యుద్ధసన్నద్ధుఁడై యున్నహనుమంతునిమీఁదికిఁ బోయిరి. ఆరాక్షసు లేడుగురును రథధ్వని గర్జితరవమువలె నొప్పఁగా, బాణములు వర్షమువలె వెలయఁగా,వర్షముగురియు మేఘములవలె విహరించిరి. అంత హనుమంతుఁడు, ఆబాణవర్షముల మునిఁగి,వర్షంబులం గప్పఁబడిన మేటిపర్వతరాజమువలె రూపుమఱిఁగియుండెను.ఆహనుమంతుఁడు అతివేగమునం జరించువాఁడుగాన వీరులగు నారాక్షసులు బాణములను దనపైఁబడనీకయు వారల రథవేగముఁ దన్నుపట్టనీకయు నుండునట్లుగా చిత్రగతులఁ దప్పించుకొని నారెంటిని వ్యర్థములుగాఁ జేసి విమలంబగు నాకాశమున సంచరించుచుండెను. ఆవీరుఁడు ఆకాశంబున ధనుర్ధారులైనయారాక్షసులతోఁ గూడి యుద్ధక్రీడఁ గావించుచు, ఇంద్రధనువుతోఁ గూడిన మేఘంబులతోఁ గ్రీడించుపట్టుఁ దగువాయుదేవునివలె వెలయుచుండెను. వీర్యవంతుఁడగుహనుమంతుఁడు, బెట్టిదముగా నార్చి, ఆమహాసైన్యమునంతయు వెఱపించుచు, ఆరాక్షసులను రూపుమాపుటకై యుపక్రమించెను. అతఁడు పగవారిం బరితపింపఁజేయునట్టివాఁడు గావున, ఆరాక్షసులం గొందఱను, నఱచేత నడిచెను;కొందఱను కాళ్లం గూలఁదన్నెను;కొందఱఁ బిడికిటిపోటులం బొడిచెను;మఱికొందఱ గోళ్లం జీల్చెను.హనుమంతుఁడు కొందఱ రాక్షసులను ఱొమ్ముతో మోఁది చంపెను.మఱికొందఱనుదొడలతోఁ గొట్టి తుదముట్టించెను. అతని యార్చినధ్వనికి కొందఱచ్చటనే నేలంబడి త్రెళ్లిరి.అంత, నారాక్షసులు రూపడఁగి నేలంద్రెళ్లఁగానే,మిగిలినయాసైన్యమంతయు భయపీడితమై దశదిశలకుం బాఱినవి. ఏనుఁగులు వికృతస్వరములతో నఱచినవి. గుఱ్ఱములు నేలంబడినవి. ధ్వజంబుల నీడములును ఛత్రములును విఱిగినరథములు భూమియంతయు నిండియుండెను. అంత మార్గమునందుఁ బాఱుచున్న నెత్తురులు ఏఱులయి చూపట్టినవి. అప్పుడు లంకయంతయు, నానావిధములైన ధ్వనులకు విస్మితముగా ప్రతిధ్వనించుచుండెను. మహాబలవంతుఁడును ప్రచండపరాక్రముండును నగు నావీరుండు హనుమంతుఁడు, మిక్కిలియు బలంబునఁ బెరిఁగియున్న యారాక్షసులనుజంపి,ఇంకను నితరులగురాక్షసులతో యుద్ధము సేయంగోరి యావనము వెలుపలిద్వారమునకే పోయియుండెను. ఇది నలువదియేనవసర్గము.

హనుమంతుఁడు విరూపాక్షుఁడు మొదలగు సేనాపతుల నేవురినిఁ జంపుట.

మహాత్ముఁడగు హనుమంతుఁడు మంత్రికుమారులను జంపుట నెఱింగి రావణుఁడు, మనసులోన జంకునొందియు నది యొరులకుఁ దెలియకుండునట్లు, ఆకారంబుఁ గప్పికొని మంచియాలోచనము చేసెను. ఆరావణుఁడు, విరూపాక్షుఁడు యూపాక్షుఁడు, దుర్ధరుఁడను రాక్షసుఁడు, ప్రఘసుఁడు, భాసకర్ణుఁడు అను పేరులగు సేనానాయకుల నయిదుగురిని నీతిశాస్త్రపండితులును యుద్ధంబున వాయువునకుంబోలె నతివేగవంతులునై హనుమంతునిఁ బట్టుకొనుటకు తహతహపడుచుండువారిని, జూచి, 'సేనాపతులారా! మీరందఱును పెనుసైన్యంబులం గూర్చుకొని, రథగజతురంగములతో బయలు వెడలి పొండు. ఆవానరుని దండించి తీఱవలయును' అనియాజ్ఞాపించెను. మీరా వానరునియొద్దకుఁబోయి యేమఱుపాటులేక ప్రయత్నము సేయుచుండవలయును. మఱియు దేశకాలములకు విరుద్ధమయిన కార్యమును కలుగనీయక మాన్పవలయును. వాఁడు సేయు కార్యములనుఁబట్టి యాలోచింపఁగా నాకు వానరుఁడని దోఁపలేదు. అన్నివిధములఁ జూడఁగా, వాఁడుమిక్కిలియుబలముగల యొక పెనుభూతముగాని వేఱుగాదు. ఒకవేళ నింద్రుఁడో మఱి యితరులెవ్వరో తపస్సుచేసి యాబలమున మనలం జంపుకొఱకై యీభూతమును సృజించిరేమొ! మునుపు నేనును మీరు నందఱుం గూడి నాగులను యక్షులను గంధర్వులను దేవతలను అసురులను మహర్షులను నోడించియున్నాము. కాఁబట్టి వారలు మనకేదేని కీడు బదులుగాఁ జేయవలసినదే. ఆకీషే యిది. ఇందులకు సందేహము లేదు. బలాత్కారమున వానిం బట్టుకొనుఁడు. * ఆవానరుఁడు ధైర్యంబునఁ బరాక్రమము నెఱపువాఁడు గనుక వానిని మీ రవమానింపరాదు. నేను మునుపు, వాలి, సుగ్రీవుఁడు, మహాబలుఁడగు జాంబవంతుఁడు, వానరసేనాపతియగు నీలుఁడు, మఱియు ద్వివిదుఁడు మొదలగు మహాపరాక్రమశాలురగు వానరులనుఁ జూచియున్నాను జుఁడీ. వారల కిట్టి భయంకరమయిన వేగమును, తేజమును, పరాక్రమమును, బుద్ధియు, బలమును, ఉత్సాహమును, తలఁచినరూపు దాల్చుశక్తియు లేవు. ఏదో యొక పెనుభూతము ఇట్లు కపిరూపము దాల్చి వచ్చియున్నదిగా తెలియఁదగును. గొప్పప్రయత్నముచేసి దాని నెట్లయినను నిగ్రహింపవలయును. ముల్లోకముల నుండు దేవతలును అసురులును మానవులును నొక్కటియై యింద్రునిం గూడి వచ్చినను యుద్ధభూమిని, మీయెదుట నిలువంజాలరు నరే. అయినను యుద్ధమునందు జయముకలుగుట స్థిరముగాదు సుఁడీ! కనుక నీతి యెఱిఁగినవాఁ డెవ్వఁడును యుద్ధంబున జయముగోరునేని ముఖ్యముగా ప్రయత్నపడి తన్నుఁ దాను

* ఇందులకు 'నావమాన్యో భవద్భిశ్చ హరి ర్ధీరపరాక్రమః' అని మూలము. ఇందు 'ధీరపరాక్రమః' అనుచో 'ధీ' అనునది గాయత్రి పదునాలవయక్షరము గాన పదుమూఁడువేలశ్లోకములుజరిగి పదునాల్గవ వేయి యారంభించుచున్నదని తెలియునది.

రక్షించుకొనవలయును. కాన మీరు జాగ్రత్తతో మెలఁగవలయును' అనెను. వార
లందఱును స్వామియాజ్ఞను శిరసావహించి మహాతేజులుగాన యగ్నులంబోలె తేజరి
ల్లుచు, రథములను, మత్తిల్లిన గజములను, మహావేగవంతములగు తురంగములను,
పలువిధములగు వాఁడియాయుధములను సమస్తబలంబులనుంగూడి, మహావేగమున
హనుమంతునిపయికిం బోఁబుఱలెంచిరి. అంత నావీరులు, ఆయశోకవనపు వెలుపలిద్వా
రంబున నుదయించుచున్న సూర్యునింబోలి, తనతేజంబున సూర్యుండే యన వెలుం
గుచు,మిక్కిలియు నెడతెగని పట్టుదలయును మంచి యధ్యవసాయమును మిక్కుటం
పుబలిమియుం గలిగి, మహాబుద్ధియు మహావేగుండును మహాశక్తుండునై యొప్పుచు
న్న యామహాకపిని హనుమంతునిం గాంచిరి.అట్లతనిం జూడఁగానే యారాక్షసులంద
ఱును అతని నన్నిప్రక్కలను జుట్టినిలిచి, యంత నంత భయంకరము లగునయ్యాయా
యుధములంగొని తలపడిరి. దుర్ధరుఁడు, క్రూరములును వాఁడులునై మంచియిను
ముతో చేయఁబడుటవలన పచ్చనిరేకలు కొనలం గలిగినబాణము లయిదింటిని హ
నుమంతునితలపై కలువరేకులు వైచినట్లు నాటనేసెను. ఆయైదుబాణములును శిరం
బునఁ గాఁడఁగా నావానరోత్తముఁడు దిశదిశలు మాఱుమ్రోయునట్లు సింహనాద
ముసేయుచు నాకాశమున కెగిరెను. అంత వీరుఁడు దుర్ధరుఁడు మహాబలుండుగావున
విల్లెక్కుపెట్టి రథారూఢుఁడై, యాకసంబున కెగసి నూఱులకొలఁది వాఁడిబాణంబు
లను నవ్వారిగావైచుచుండుయు నడరెను. శరదృతువునందు వర్షముగురియుచున్న
మేఘమును వాయువు సులువుగా వారించునట్లు, హనుమంతుఁ డాకాశమున బాణ
వర్షము గురియుచున్నయాదుర్ధరుని నిజవేగంబుచేఁ దన్నుఁ జేరకుండునట్లుగా వారిం
చెను.అట్లాదుర్ధరుఁడు తన్నుఁ గారించుచుండఁగా హనుమంతుం డంత మఱియు నధి
కంబుగా మేనుబెంచి యురవడిగా యుద్ధముసేసెను. ఆహనుమంతుండు మిక్కిలి వేగ
ముగయిుకొని, లటాలున దవ్వుగానెగిరి, పర్వతముపై పిడుగుపడునట్లు, దుర్ధరునిరథ
ముపై దూఁకెను. అంత నెనిమిదిగుఱ్ఱములును జచ్చి, కండ్లును నొగలునువిఱిగి,రూ
పఱినరథంబునుండి దుర్ధరుఁడు, మృతుఁడై నేలంబడెను. అట్లు వాఁడు నేలంగూలుట
ను జూచి,యెదిరింప నలవిగానివారై పగవానిఁజీఁచ మడచుచుండువిరూపాక్షయూపా
క్షులు, కోపము హెచ్చ, నాకసంబున కెగిరిరి.ఇట్లాయిరువురును లటాలున నెగిరి విమ
లంబగునాకాశతలమున నున్నమహాబాహుండగు హనుమంతునిఱొమ్మున నినుపగు
దియలం గొట్టిరి. మహాబలుం డాహనుమంతుఁడు, గరుడునివంటి పరాక్రమముగల
వాఁడు గాన, యాయిరువురు మిక్కిలి వేగవంతులయినను, వారివేగమునుగూడ న
రించి, మరల నేలకువ్రాలెను. వాయుకుమారుఁ డావానరవరుఁడు, అంత, నొకమద్ది
చెట్టును జేరి, దానిని పెకలించి, దానిచే, వీరులయిన యారాక్షసుల నిరువురం జంపెను.
అంత దుర్ధరుఁడు విరూపాక్షుఁడు యూపాక్షుఁడు అను నామువ్వురును బలవంతుఁ
డైనయవ్వానరునిచేత హతులగుటం దెలిసి, మిక్కిలి వేగముగల ప్రఘసుఁడు, లటా

లున, హనుమంతునిపై కిం బోయెను. వీర్యశాలియగు భాసకర్ణుండును, మిక్కిలి
క్రుద్ధుండై శూలమునుగొని ప్రఘసుండును దానును నొక్కటనుండి మహాకీర్తిమం
తుండగు నాకపిసింహునిపయి నడరెను. ప్రఘసుండు వాండిమొన గలయడ్డకత్తిం గొని
వానరశ్రేష్ఠునితో యుద్ధముసేసెను. రాక్షసుం డాభాసకర్ణుండు శూలమునుగొని యా
కపిసత్తమునితోం బోరాడెను. ఆహనుమంతుండు, తన్ను అట్లా యిరువురును అవ
యవములందెల్ల బ్రహరింపంగా క్రుద్ధుండై నెత్తుటందోంగిన వెంద్రుకలతోంగూడి,
ఎఱ్ఱనికిరణములతోం గూడిన బాలసూర్యుని ప్రభం బ్రకాశించెను. వీరుం డావానర
కుంజరుండు అంత, మృగములతోను సర్పములతోను వృక్షంబులతోను గూడిన
యొక పర్వతపుశిఖరంబును బెకలించి, దానిచే నా రాక్షసుల నిరువురను జంపెను.
అంత, హనుమంతుండు ఆ సేనాపతు లేవురును రూపుమాసినపిదప, మిగిలియున్న సే
నను నాశముసేసెను. ఆకపివరుండంత, గుఱ్ఱంబులచే గుఱ్ఱంబులనేసియు, ఏనుంగుల
నెత్తి యేనుంగులపై నైచియు, భటులం బట్టికొని భటులనుగొట్టియు, రథంబులం దీసి
కొని రథంబులనుమోదియు, నిట్లు, ఇంద్రుండు అసురులం జంపినట్లు, ఆసైన్యమునం
తయు నాశముసేసెను. చచ్చిపడియున్న యేనుంగులును, గుఱ్ఱములును, కండ్లు విఱిగి
కూలిన మహారథములును, హతులై పడిన రాక్షసులును భూమియంతయు నలువట్లం
గ్రమ్మియుండుటం జేసి, అందు మార్గంబును బోవుటకు వీలు లేక యడ్డుపడియుండెను.
వీరుం డాహనుమంతుండు, వీరులయిన యాసేనాపతుల నేవురిని, వారి సేనలతోడను
వాహనములతోడనుం జంపి, యంత, మరలి యాబహిర్ద్వారమునొంది, ప్రజల
నాశముసేయుచుండి యూరకున్న యమునివలె నూరకుండెను. ఇది నలువది
యాఱవసర్గము.

హనుమంతుం డక్షకుమారునిం జంపుట.

సేనాపతు లయిదుగురును తమబలములతోను వాహనములతోను హను
మంతునిచేం జంపంబడుట రాజగు రావణుండు దెలిసి, ఎప్పుడును కయ్యంబునకుం గా
లుద్రువ్వుచు, యుద్ధంబున నుద్ధతుండై యొప్పు తనకుమారుం డక్షుండు ముందటనుం
డంగా, వానిదెసం జూపు నిగిడ్చెను. ఆ రావణుం డట్లు దృష్టినుంచినమాత్రముననే
యుద్ధమునకుం బ్రేరితుండై ప్రతాపవంతుం డగునాయక్షుండు బంగారముచే విం
త రంగారుచున్న వింటిం గొని, బ్రాహ్మణోత్తములు హవిస్సు వ్రేల్చి వర్ధిల్లం జేయం
గా జ్వాలలు పయికిలేచు నగ్నిహోత్రమువలె సదస్సునుండి దిగ్గన నంరంభిం
చి లేచినవాండయ్యె. అంత వీర్యశాలియగు నారాక్షసశ్రేష్ఠుండు, బాలసూర్యునివలె
వెలుంగుచున్నదై మేలిబంగారుచే నెడతెగక యలంకృతంబై యున్న యొకగొప్ప
రథమునెక్కి యామహావానరునిం గూర్చి పోయెను. మఱియు నారథమును తపము
లు పెక్కు లనుష్ఠించి యక్షకుమారుండు సంపాదించెను. అది మిక్కిలి మేలయిన

బంగారముచే రంగారుచు, సామాన్యములగు టెక్కెయములును, రత్నములచే నలం
కృతములయిన బిరుదుటెక్కెములును గలిగి మనోవేగముగల యెనిమిది మేటిగుఱ్ఱ
ములు చక్కఁగాఁ బూన్పఁబడియుండెను. దానిని దేవతలకుఁగాని యసురులకుఁగాని
నెదిరింప నలవిగాదు. అది గతియడ్డులేక సంచరించుచు, సూర్యుంబోలె ధగధగ మెఱయు
చు, నాకాశంబున చరించునదియై యొప్పుచుండెను. అప్పు డది యుద్ధమున కాయత్త
పఱుపఁబడినదిగాన, అమ్ములపొదులును ఎనిమిదిగత్తులును గలిగి గంటలు గట్టం
బడియుండెను. అందయ్యైయెడల శక్తితోమరములను నాయుధములు వరుసలు
గా స్థాపితములై యుండెను. మఱియు నందు, బాణములు విండ్లు కవచములు మొద
లయిన యుద్ధోపకరణములు పరిపూర్ణములై రాణించుచుండెను. మఱియు నందు,
అశ్వాదులకుఁ గట్టంబడి యున్న బంగరుత్రాళ్లు కొన్ని చంద్రునివలెఁ దెల్లగాను కొ
న్ని సూర్యునివలెఁ బచ్చగాను ప్రకాశించుచుండెను. అది యాకాశంబున సూర్య
బింబోలి సంచరించుచుండెను. ఇట్టి రథమును ఇంద్రునివంటి పరాక్రమశాలియగు
నాయక్షుఁ డెక్కి యంత, సమస్తబలంబులం గూర్చుకొని యుంవలి గుఱ్ఱములయు
గజములయు, గొప్పరథములయు ధ్వనులచే నాకాశంబును పర్వతంబులతోఁ గూ
డిన భూమియుం బూరించుచు, అశోకవనము వెలుపలిద్వారమునఁ గూర్చుండియున్న
యా బలసమర్థుని హనుమంతుని కేఁగవచ్చెను. సింహదృష్టి గలయా యక్షకుమారుఁ
డు, ప్రాణుల నాశనము సేయఁ బూనియున్న ప్రళయకాలాగ్నివలెఁ జూపట్టుచు, అ
హనుమంతుం జేరి యతనిరూపును యుద్ధసన్నద్ధుఁడై యున్న యేపునుం జూచి యాశ్చ
ర్యమును బ్రమోదమును దనకుఁ గలుగఁగా నితఁడు మహాసింహుఁడని యతని సగౌరవ
దృష్టితోఁ జూచినవాఁడయ్యె. మహాబలుఁడా రాజకుమారుఁడు అక్షుఁడు, మహాత్ముం
డగు నాకపివరుని వేగమును, పగవారియెడలఁ జూపు పరాక్రమమును తనబలము
ను నింతింతయని కొలఁది నిర్ణయించుకొని వసంతర్తువునందు సూర్యుఁడు వృద్ధిఁ బొం
దునట్లు, తేజంబు వర్ధిల్లినవాఁడయ్యె. అట్లు యుద్ధంబునకు గట్టిగా కాలు ద్రవ్వి నిలిచి
నాయక్షుండు, అంత హనుమంతుని పరాక్రమము ఎంతయుం జూడందగినంత
గొప్పదైయుండుటయు, అతనిని యుద్ధంబున వారించుట కష్టమగుటయు నెఱింగి, కో
పంబుగొని, మనంబున నచ్చెరికమూఱ, వాఁడియైన మూఁడుబాణములేసి యాకపిని
యుద్ధమునకుఁ బురికొలిపినవాఁడయ్యె. అంత నక్షుండు, ఆ వానరుఁడు గర్వితుఁడని
యు నతం డెట్టి శ్రమమునైన నసకుసేయక యతిలాఘవమున పగవారి నోడించుట
యందు సమర్థుఁడనియుఁ జక్కఁగాఁ దెలిసికొని, తాను అట్టివీరుండుగావున మనం
బున మిక్కిలియు గర్వితుండై కేల బాణంబులను ధనువుం గయికొని యాహను
మంతునిపై యుద్ధసూచకముగాఁ జూపునిగిడ్చెను. అంత బంగరుపతకముతోఁ గూడిన
బాహుపురులును సొగసైన కుండలములును దాల్చియున్న యాయక్షుఁడు ప్రచండ
పరాక్రమమున నుఱవడించుచు, హనుమంతునిపైఁ దలపడెను. అప్పు డాయిరువుర

పోరాట, మెందును సాటిలేనిదై దేవతలను నసురులనుగూడ చూడఁగా తొట్రిలఁ
బడునట్లు చేసినది. ఆ కపికిని అక్షకుమారునికిని గలిగిన యుద్ధమునుజూచి బెదరి, భూ
మి ప్రతిధ్వనించినది. * సూర్యుఁ డెండఁగాయఁడయ్యె. వాయువు వీవదయ్యె. కొండ
లుఱ్ఱూత లూఁగెను. ఆకాశంబును మ్రోఁగినది. సముద్రముకూడ కలంగినది. అంత
వీరుఁ డాయక్షుఁడు గుఱివెట్టుటయును బాణము దొడుగుటయును ప్రయోగించుటయు
ను మిక్కిలి చక్కఁగా నెఱింగినవాఁడు గావున చక్కనయిన మూఁతులుగలిగి, ఱెక్క
లతోఁగూడి, బంగారుపింజల రంజిలుచు విషము పూసినవిగ్గాన సర్పంబులవలెఁ జూ
పట్టు మూఁడు బాణములు హనుమంతునిశిరసుపయిని బ్రయోగించెను. అట్లామూఁ
డు బాణము లొక్కట శిరసున నాటుకొనఁగా, నా హనుమంతుఁడు, దొరుఁగుచున్న
నెత్తుటిచే గుండ్రనికన్నులు దడియ, దేహంబును దోఁగఁగా, అప్పు డుదయించిన
సూర్యునిభంగి నెఱ్ఱనై క్రాలుచు, ఎఱ్ఱనికిరణంబులుంబోలె బాణంబులు శిరమునం
దు వెలయుటవలన కిరణసమూహముతోఁ గూడినసూర్యుండుంబోలెఁ బ్రకాశించిన
వాఁడయ్యె. అంత, వానరరాజగు సుగ్రీవుని మంత్రులలోనెల్ల మేలుబంతి యగునా
హనుమంతుఁడును, రాక్షసరాజైన రావణుని మేటికుమారుఁ డాయక్షుఁడును, ఉదగ్రము
లయిన నానావిధాయుధములును ధనువును చిత్రంబుగ మెఱయించుచు యుద్ధమునకుఁ
దలపడుటఁజూచి తానును మహాశూరుఁడుగావున హర్షమునొంది మేనుబెంచి యుద్ధ
మునకుం బూనినవాఁడయ్యె. అప్పు డాహనుమంతుఁడు † భూమధ్యముననుండు మం
దరపర్వతశిఖరమునకు వచ్చి యున్నమధ్యాహ్నసూర్యునివలె మిక్కిలి యుగ్రుఁడై,
మహాకోపంబుమీఱ, బలమును వీర్యంబును వహించి కోపంబున నెఱ్ఱనై యగ్నివ
లె వెలుంగుచున్నకనునిప్పుకల మెఱుంగుల నక్షకుమారునిని అతనిసైన్యములను వా
హనములను, చుఱచుఱం జూచెను. అంత యుద్ధంబున ధనువు నింద్రధనుస్సుగా వెలయ,
బాణంబులనెడివర్షము గురియించుచు, మేఘమువలెఁ గ్రాలుచు,నున్న యారాక్షసుఁడు
మేఘము పెనుపర్వతముపై వర్షముగురియునట్లు పర్వతమువంటి యావానరోత్త
మునిపై నతివేగంబున బాణంబులఁ బ్రయోగించెను. అంత నాయక్షకుమారుండు,
యుద్ధంబునఁ బ్రచండపరాక్రమము మెఱయుచు, తేజమును బలమును వీర్యమును
వయింబయిం బెరుఁగుచునుండ, మేఘముంబోలె నాకాశమునఁ దిరుగుచుండుటను
జూచి, యందుకు, శూరుండుగావున దానును సంతోషించి యాయుబ్బున సింహ
నాదము గావించెను. ఆయక్షుఁడు బాలుఁడగుటం జేసి, హనుమంతునికొలఁది తెలి
యక యుద్ధంబున పరాక్రమముచే గర్వించి, కోపంబు మిక్కిలియుఁ బెరుఁగ, నెత్తు
రువలె కన్నెఱ్ఱఁబాఱ, ఏనుంగు, తన్నుఁబడఁద్రోయుటకై గడ్డికప్పి మూయంబడియు

---

* దీనిచే పూర్వము సూచితమైన సూర్యోదయమును స్మరించునది.

† భారతఖండమధ్యమున సాలగ్రామపర్వతమున కుత్తరభాగమందు మందర మనుపర్వతము గలదు. అక్కడికి మధ్యాహ్నమునకు సూర్యుఁడు వచ్చునని తెలియునది.

న్న వెనుగుంతపయిని తెలియకపోవునట్లు, యుద్ధంబున సాటిలేని యామేటివానరుని పయి నడరెను. ఆయక్షుండు బలాత్కారమున నొక్కుమ్మడి బాణములు వైవంగా, మేఘగర్జనమువంటి ధ్వనిగల యాహనుమంతుఁడు, ఆబాణముల యేటులకు బిగ్గఱ నార్చి యంతఁ జూపఱకు భయంకరముగాఁ జూపట్టునట్లు బాహువులను దొడలను బిట్టు విదిర్చుచు, వేగ యాకాశంబున కెగసెను. మహాబలవంతుఁడును రాక్షసప్రవరుండు నగు నాయక్షుఁడు, మిక్కిలియు ప్రతాపవంతుఁడును అతిరథులకెల్ల మేటియు నగుం గావున, మేఘము పర్వతముపై జాలవానం గురియునట్లు, ఆకాశంబున కెగురుచున్న యాహనుమంతునిపై బాణంబు లవ్వారిగా వైచుచు, రథంబుతోఁగూడ, తానును ఎదుర్కొని యాకాశంబున కెగసెను. పిదపఁ దాహనుమంతుఁడు యుద్ధంబున ప్రచండపరాక్రమము మెఱయుచు, మనోవేగంబున బాణంబులనడుమ వాయువువలెం దిరుగుచు, లాఘవమున నాయక్షుని బాణంబులను దనపైఁ బడకుండునట్లు చేసికొనుచు, వాయుసేవితం బగు నాకాశంబున విహరించెను. ఇట్లాయక్షుండు ధనువును దాల్చి, యుద్ధంబునకుఁ బూని, పలువిధము లయిన శిఖలు గల మేటిబాణంబుల నవ్వారిగా వైచి యాకాశము నంతయుఁ గప్పుచుండఁగా, వాయుకుమారుఁడు హనుమంతుఁడు వానిని సగౌరవదృష్టిం జూచి మెచ్చుకొని యంత 'ఇంతటివాని నెట్లు వధింపఁగలను' అని చింతింపసాఁగెను. అంత నీతఁడును మహాతేజుండు నగు నక్షకుమారుఁడు బాణంబులు వైచి యాహనుమంతుని వక్షంబును గాఁడఁజేయఁగా, మహాభుజుం డాకపివరుఁ డంకములకు బిగ్గఱ నార్చి, అన్యకార్యవిశేషంబుల స్వరూపము నెఱింగినవాఁడు గాన, యావగ వాని నాక్రమించి యుద్ధంబున జయింపఁదలఁచి తనలో 'వీఁడు మహాబలుఁడు; బాలసూర్యునిభంగి వెలుంగుచున్నాఁడు. బాలుఁడయ్యును పెద్దవానివలె గడిదేఱి, గొప్పకార్యము నిదె గావించుచున్నాఁడు. మఱియు, సమస్తయుద్ధతంత్రములఁ దెలిసి వెలయుచున్నవాఁడు. ఇట్టివానిని రూపుమాపుటకు నాకు బుద్ధిపుట్టలేదు. ఇంతేకాదు. వీఁడు మహాత్ముఁడు; పరాక్రమమున మిక్కిలియు గొప్పవాఁడు; యుద్ధంబుల నెచ్చరిక గలవాఁడు; కష్టంబుల నోర్చువాఁడు. యుద్ధకార్యములందు వీనియతిశయము మిక్కిలియు వృద్ధినొందియున్నది గాఁబట్టి, వీనిని నాగులును యక్షులును దేవతలును మునులును, బూజించుచుందురు. ఇందులకు సందేహము లేదు. వీఁడు పరాక్రమంబునను నుత్సాహంబునను మనంబు పయింబయి నుప్పొంగఁగా, నాముఖమున నెదుర్కొని నిలుచుండి నన్నుం దేఱి చూచుచున్నాఁడు. మిక్కిలియు సువడిగాఁ దిరుగుచు వీఁడు మెఱయించు పరాక్రమమును జూడఁగా దేవతలకును అసురులకును గూడ గుండెయ లదరును. వీని నిప్పుడు చంపక యుపేక్షించినయెడల, పిదప నన్నుఁ గ్రిందుపఱుపక విడువఁడు. ఏలనఁగా వీనిపరాక్రమము యుద్ధమున నిదె పయింబయి వర్ధిల్లుచున్నది. ఇంకను నూరకున్న నెంత పెరుఁగునో! కావున నిప్పుడే వీనినిజంపుట నాకుసమ్మతముగా నున్నది. పయింబయి రగులుకొనుచున్నయగ్నిని నార్పక యుపేక్షింపఁదగదు' అని

యాలోచించెను. వీర్యశాలియు మహాబలుఁడు నగునాహనుమంతుఁ డిట్లు, పగవాని యురవడినిగుఱించి యాలోచించి, * తాను యుద్ధము చేయవలసినక్రమమును సంకల్పించుకొని, యంత నామహాకపి, వానిని జంపుతలంపుగొని, యప్పుడు,ఉరవడిచూప సాగెను. వీరుఁ డావాయుకుమారుఁడు,మిక్కిలియు వేగంబుగలిగినవై యెంతమాత్రము నేమఱుపాటులేక సవ్యాపసవ్యంబుల చిత్రగతులంబోవుచవుడును రథభారమును సహింపఁ జాలిన నగునాయక్షునిగుఱ్ఱముల నినిమిడింటిని, వాయుమార్గంబగు నాకాశంబున నఱచేతంగొట్టి కూల్చెను. అంత వానరాధిపుం డగుసుగ్రీవుని మేటిమంత్రియైన యాహనుమంతుఁడు చఱచినయఱచేతిదెబ్బకు నాయక్షుం డెక్కినమహారథము చక్రములు విఱిగియు, నొగవీడియు, గుఱ్ఱములుకూలియు, ఆకాశముననుండి నేలం ద్రెళ్లినదయ్యె. ఆయక్షుఁడు, ఉగ్రంబగువీర్యము గలమహారథుఁడుగావున, ఆ రథమును దిగవిడిచి వింటిని ఖడ్గమునుంగయికొని, ఋషి, తపంపునెంపున, దేహమును విడిచి దేవలోకమునకుఁ బోవునట్లు, ఆకాశమున కెగిరెను. అంతనట్లు, గరుడుఁడు వాయుదేవుఁడును సిద్ధులును విహరించుమార్గమయిన యాకాశమునందు విహరించుచున్నయాయక్షకుమారునిం జూచి,వాయువునకుంబోలె మహావేగంబును పరాక్రమంబునుగలవాఁడు గాన యాకపివరుఁడు హనుమంతుఁడు వానిని గూడఁబోఁ గదిసి క్రమంబున వానికాళ్లనొడిసి గట్టిగాఁబట్టికొనెను. వానరోత్తముఁ డాహనుమంతుఁడు తనతండ్రి వాయుదేవునికింబోలె మిక్కిలి వేగపరాక్రమములు గలవాఁడు గాన, గరుత్మంతుఁడు మహాసర్పమును బట్టుకొన్నట్లు యుద్ధంబున నాయక్షునింబట్టుకొని, వేయిమార్లు, గిఱగిఱం ద్రిప్పి, వేగంబున నేలపయిం బడఁగొట్టెను. ఆయక్షుఁడు చేతులును దొడలును మొలయును మెడయును విఱిగి, దేహంబంతయు నెత్తుటఁ బఱవలై కాఱ, యెముకలును కన్నులును నుగ్గయి, సంధిబంధములు విచ్చి, మొలదట్టి మొదలగు కట్లన్నియు చీకాకయి, యిట్లు హనుమంతునిచే హతుండయి నేలం గూలెను. ఆమహాకపి యిట్లు అక్షుని నేలంగొట్టి ముద్దనాఁ గావించి. రాక్షసేశ్వరుం డగురావణునకు మహాభయము గలిగించినవాఁడయ్యె. అట్లక్షకుమారుఁడు హతుఁడు కాఁగానే జ్యోతిశ్చక్రంబునం దిరుగు మహావ్రతులగు మహర్షులును, భూతములును,యక్షులును,పన్నగులును, దేవతలును, దేవేంద్రుఁడు నొక్కటిగా మిక్కిలియు నాశ్చర్యభరితులై యాహనుమంతునిఁ జూచిరి. దేవేంద్రునికొడుకుంబోలి కాంతిం దేజరిల్లుచు, నెత్తురువలె నెఱ్ఱఁబాఱిన కన్నులుగల యా యక్షకుమారునిం జంపి, వీరుం డాహనుమంతుఁడు, అశోకవనము వెలుపలిద్వారమున కేపోయి ప్రళయకాలమునందు ప్రాణులను జంపుయముండునుంబోలెఁ జూచువారికి భయముఁబుట్టించుచు నంత నూరకున్నవాఁడయ్యె. ఇది నలువదియేడవసర్గము.

* ఇచట మొదట రథమును గుఱ్ఱములనుగూల్చి పిదప యక్షునిఁ జంపవలయుననుట యుద్ధక్రమముగా నెఱుంగునది.

రావణుఁడు హనుమంతునిపై నింద్రజిత్తును బంపుట. ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రమునఁ గట్టి హనుమంతునిఁ దెచ్చుట.

అంత మహాత్ముఁడా రాక్షసేశ్వరుఁడు రావణుఁడు, హనుమంతునిచేత నక్షకుమారుఁడు హతుం డగుట విని దుఃఖంబున మనస్సు కలంగియు దిటవుదెచ్చుకొని రోషంబు మీఱ నపుడు నింద్రునకు సమానుం డగు నింద్రజిత్తుం జూచి యాజ్ఞాపించువాఁడై 'నీవు బ్రహ్మాస్త్రవేత్తవు; శస్త్రవిద్యావిదులలో నెల్ల నుత్తముఁడవు. దేవతలకును నసురులకునుగూడ శోకము గలిగించువాఁడవు. దేవతలు దేవేంద్రునితోఁగూడి మార్కొన్నపుడును నీవు చూపినపరాక్రమకృత్యములను జగమెల్లఁ జూచియేయున్నది. బ్రహ్మదేవుని నారాధించి దివ్యాస్త్రమును బడసియున్నవాఁడవు. నీయస్త్రబలము గారిని బడిరా యసురులు నశింతురు; దేవతాగణములును రూపుమాయుదురు. వేయేల! దేవేంద్రునితోఁగూడివచ్చినను వీరందఱు యుద్ధంబున నీయెదుట నిలువంజాలరు. ముల్లోకములందును నీతో యుద్ధముచేసి శ్రమంపడి యోడనివాఁ డెవ్వఁడును లేఁడు. బాహువీర్యముచేతను తపస్సుచేతను మిక్కిలియు రక్షితుఁడవై, అయ్యై దేశములయు కాలములయు భేదములను చక్కఁగాఁ దెలిసికొని, మేలయిన మతియుఁ గలిగి వెలుఁగువాఁడు నీవే. నీయట్టివాఁడు మఱొక్కఁడు లేఁడు. యుద్ధములఁ బురుషకారముచే నీ కశక్యమయిన దేదియు లేదు. వివేకపూర్వముగా నీ వాలోచనము చేసినయెడల నీకుఁ దెలియరానికార్యము నేదియుఁ గలుగదు. మూఁడులోకములందును నీయస్త్రబలమును దేహబలమును నెఱుంగనివాఁ డెవ్వఁడును లేఁడు. నీవు తపోబలమునను, యుద్ధంబులు జూపుపరాక్రమమునను, అస్త్రబలమునను, నాకు సరివచ్చువాఁడవు. నీ కెప్పుడును జయమే కలుగుట నిశ్చయము; కాన యుద్ధసంకటములు కలిగినపుడు, అట్టి జయశీలుఁ డయిననిన్నుఁ దలఁచుకొనఁగా నామనస్సునకు విషాదమేమియు నుండదు. కింకరులందఱును హతులయిరి. రాక్షసుఁ డా జంబుమాలియు, మంత్రికుమారులును వీరులు నయిన సేనాపతులేవురును, హతులయిరి. మఱియు రథగజతురంగములచే పరిపూర్ణములై యున్నసైన్యములును హతములయినవి. నీ గారాబుతమ్ముఁ డక్షకుమారుఁడును గూల్పఁబడినాఁడు. నీవు పగవారిని రూపుమాపువాఁడవు. నాకు నీయందు గొప్పవాఁడని యెంతనమ్మిక గలదో యంత నమ్మిక వారలయందెంతమాత్రమును లేదు. కింకరులాదిగా నక్షునివఱకుం జంపినయీవానరుని మహాశక్తిబలమును, మంచిబుద్ధిపటిమయు, అంతశ్శక్తియును పౌరుషమును విమర్శించి, నీసత్తువను గణించుకొని, నీబలమునకుఁ దగునట్లుగా, నురవడిఁ జూపుము. నీవస్త్రవిదులలో నెల్ల మేటివి, మఱి పగవారి నెల్ల నడంచువాఁడవు. ఇట్టివాఁడవుగనుక నీ విచ్చట నుండిపోయి యావానరుని సమీపించినంత, నీబలమును నెదిరిబలమునుం జూచుకొని, మనసేనలకు నాశము గలుగకుండునట్లుగా యుద్ధంబునకుఁ దొడఁగి మునుముట్ట పగవాని నడంపుము. వీరా! తానొక్కఁడే యెదిరిగుంపులను కలంచి నలంచుచున్నాఁడే.

అట్టివానరులవిషయమై సేనలు నీకుఁ గాఁ పగుటకు పనికిరావు. హనుమంతునివిషయమున వజ్రాయుధమును, సారములేనిదే. కాన దానినిదీసికొని వానిదాపుం జొరకుము. ఏలన వానికున్నంతకొలఁది గమనవేగము వాయువునకుఁగూడ లేదు. మఱియు నగ్నివంటివాఁడుగాన పిడికిళ్లు మొదలైనవానిచేతఁ జంపుటయు నలవిగాదు. నే నింతకుమునుపు చెప్పినవిషయమునే యిట్లు చక్కఁగా విచారించి, నీకార్యము చక్కఁబడుటకుఁగాను, మనన్ను నెచ్చరికతప్పక, వింటిని సంబంధించిన దివ్యంబగు నస్త్రబలమును స్మరించుచుఁ బొమ్ము. అస్త్రబలముతప్ప వేఱొకటి వాని నడంపనేరదుగాన యస్త్రమంత్రమును స్మరించుచునేపొమ్ము. కార్యము చెడకుండునట్లుగా ప్రయత్నముసేయుము. నేను నిన్ను యుద్ధమునకుఁ బంపఁ దలంచుట యంతగా నుత్తమమయినది గాదు. కాని * యిది రాజనీతిధర్మములకును, ఆధర్మముల ననుష్ఠించు క్షత్రియునకును యుక్తమయినదే. కాన నిన్నుం బంపుచున్నాను. అరిందమా! యుద్ధంబున నానావిధములైన యాయుధములం గొని ప్రహరించుసామర్థ్యము అవశ్యము నీవు స్మరించుకొనవలయు. యుద్ధంబునందు జయము అవశ్యము గోరను వలయును. అందులకై యాయుధములనెల్ల స్మరించుకొనవలసియున్నది' అనెను. అంత † దక్షసుతులగు దేవతలకుంబోలె ప్రభావము గలమహాబలుఁడును [illegible] నగునాయింద్రజిత్తు తండ్రి చెప్పిన వచనమునువిని యుద్ధమునకుఁ బోవఁ దలంపుగొని తండ్రికిఁ బ్రదక్షిణముసేసెను. అంత నింద్రజిత్తు తనకుంగూర్చిన తనగణములవారు తన్నుఁ బొగడఁగా, యుద్ధమునకు మిట్టిపడుచు మిక్కిలియు నుత్సాహించి యుద్ధమునకై వెడలెను. తామరరేకులంబోని కన్నులుగలిగి మహాతేజంబున వెలుఁగుచుండు నా శ్రీమంతుఁడు రావణునిపుత్త్రుఁడు పర్వకాలములందు సముద్రుండునుంబోలె విజృంభించి యుద్ధంబునకు వెడలెను. ఇంద్రసమానుఁడైనయాయింద్రజిత్తు, వేగంబున గరుత్మంతునికి సాటియై యొకటి కొకటియు వెనుదీయక తెల్లని వాఁడికోఱలుగలిగియున్న సింగములు నాలుగింటిని బూన్చినదియై విళంబములేక నతివేగముగా (భూమినంటక యే)పోవు రథమునెక్కెను. రథికుఁడును మేటివిలుకాఁడును నై ఆయుధవిద్యయం దాఱితేఱి యస్త్రవిదులలోనెల్ల నుత్తముండై యొప్పు నాయింద్రజిత్తు, అట్లు రథమెక్కి శీఘ్రముగా హనుమంతుఁడున్న యెడకుం బోయెను. వీరుఁడౌహనుమంతుఁ డాయింద్రజిత్తు రథఘోషమును వింటి యల్లెత్రాటిధ్వనిని విని మరల యుద్ధము సేయఁగలిగినదని మిగుల మిక్కిలి సంతుష్టుఁడయ్యెను. యుద్ధమునందు మిక్కిలియు సమర్థుఁడగు నింద్రజిత్తుఁడు మిక్కిలి గొప్పధనువును, కఱకులయిన సెలలుగలబాణములనుం దీసికొని హనుమంతునిఁగూర్చి

---

* 'ఇది' యనఁగా ప్రధానుఁడైనవాఁడు తక్కినవారుండఁగాఁ దాను ముందుపోవుట నీతిశాస్త్రవిరుద్ధముగాన నిన్నుఁబంపెదనని భావము.

† 'దక్షసుతులు దేవతలుగా విష్ణుపురాణమున 'మనసాత్వేవభూతాని పూర్వం దక్షోఽసృజత్తథా। దేవానృషీన్ సగన్ధర్వా నురగాన్ పక్షిణస్తథా॥' అని చెప్పఁబడియున్నది.

పోయెను. అంత నాయింద్రజిత్తు, యుద్ధము సేయునుబ్బున బాణములు కేలంగొని యుద్ధమునకు బయలువెడలఁగా దిక్కులన్నియుఁ గలఁతనొంది కావిరి చూపట్టెను. క్రూరములగు మృగములు నానావిధములుగ నఱచినవి. అప్పుడా యుద్ధమును జూచుటకై యచ్చటికి, నాగులును యక్షులును మహర్షులును గుంపులుగొని తిరుగుచుండు సిద్ధులును, వచ్చిరి. పక్షులు పిండుగట్టి యాకాశంబును గ్రమ్మి, మిక్కిలియు హర్షమున బిగ్గరగాఁ గూయిడినవి. వేగవంతుఁడగు నాహనుమంతుఁడు. రథము నెక్కి శీఘ్రముగ వచ్చుచున్నయింద్రజిత్తును జూచి మహాధ్వని గలుగునట్లు సింహనాదము సేసి, మేని బెంచెను. ఇంద్రజిత్తు, దివ్యమగు రథముపయినుండి చిత్రమగు ధనువును గొని పిడుగుబోలె బెడిదంపుచప్పుడు గలుగునట్లు, సారించెను. అంత మిక్కిలియుఁ బ్రచండవేగులును మహాబలశాలురునై యుద్ధంబున కింతమాత్రమును జంకునుగొంకు నెఱుంగని యాహనుమంతుఁడును రాక్షసరాజకుమారుఁడగు నింద్రజిత్తుఁడును, బద్ధవైరులయిన దేవేంద్రుఁడును అసురేంద్రుఁడునుంబోలె నొండొరులం దలపడిరి. వీరుండును మహారథుండును నుంచి విలుకాఁడునై యుద్ధమునం దెంతయుఁ బేరుగనిన నాయింద్రజిత్తు, బాణంబులేయఁగా, హనుమంతుఁడు మేనుబెంచి యాబాణంబులు తనపైఁ బడనీక చేయుటవలన [illegible] వ్యర్థముగావించి. కొలఁదిలేనిదై తనతండ్రి సంచరించుమార్గమునై యొప్పునాకాశంబున విహరించెను. అంత [illegible] పగవారిం జంపునట్టి విలుకాఁ డాయింద్రజిత్తు నిపుణుడై, వాఁడియైన కొనలు గలిగి, యొప్పిదములైన ఱెక్కలు గట్టంబడి, చిత్రములయిన బంగారుపిడులుగలిగి, కొనలు మిక్కిలియు వంగి, వజ్రాయుధము వ్రేటువలె [illegible]నట్టి బాణములను హనుమంతునిపై వైచెను. పిమ్మట నాహనుమంతుఁడు, ఆయింద్రజిత్తుని రథధ్వనియు, మద్దెలలయు భేరులయు చప్పుళ్లను, తెగనీయుచున్న విండ్లనిస్వనంబును విని మరల నాకాశమున కెగిరెను. ఇంద్రజిత్తుఁడు గుఱిపెట్టి కొట్టుటయందుఁ బ్రసిద్ధుఁడైయున్నను, హనుమంతుఁడు మహాకపిగావున, వాఁడు పట్టిన గుఱితప్పిపోవునట్లు నతిశీఘ్రముగా వానిబాణంబులనడుమఁ దిరుగులాడెను. వాయుపుత్రుఁడగు హనుమంతుఁడు ఆయింద్రజిత్తు వైచుబాణంబులకు ముందట [illegible], వాఁడు వైచినంతనే [illegible] చేతులుచాఁచి మరలి యాకాశమున కెగిరెను. వారిరువురు మిక్కిలియు వేగముగలవారు; ఇరువురును, యుద్ధము సేయుటయందు నేర్పుగలవారు; కావున [illegible] మనంబులను నాకర్షించునట్లుగా నుత్తమంబగు యుద్ధము [illegible] తెలియదయ్యె. హనుమంతునికిని మహాత్ముఁడగు నాయింద్రజిత్తునియందు ఛిద్రము తెలియదయ్యె. ఇట్లు తలపడి, దేవతలవలె మిక్కిలి పరాక్రమశాలురగు నాయిరువురికిని, ఒకరినొకరు ఓర్చుట కష్టముగా నుండెను. ఇంద్రజిత్తు గుఱిపెట్టి బాణములు వైచుటయందు పరాకెంతమాత్రమును మనస్సున నొందఁడు. వైచినబాణములును అమోఘములైనవి. ఇట్లు మహాత్ముఁడు హనుమంతుని గుఱిపెట్టి యట్టిబాణములు వెక్క

లు వేయుచుండినను అవి యతఁడు తప్పించుకొనుటవలన వ్యర్థములై తూలుటం జూ
చి, తా నెంతయుఁ జింతనొందినవాఁడయ్యె. అంత రాక్షసరాజగు రావణునినుతుఁ డా
యింద్రజిత్తుఁడు, మహావీరుం డగునాకపివరుని వధించుట యలవిగాదని కనుఁగొని
యంత పట్టె బంధించుట కయిన నతఁ డెట్లు తూలిపట్టువడునని యోజించి యొకయు
పాయ మూహించెను. అంత నస్త్రవిదులలో నెల్లను త్రిమ్ముఁడును, మిక్కిలియు తేజో
వంతుఁడు నగునావీరుఁడు వానరశ్రేష్ఠుం డగుహనుమంతునిపై బ్రహ్మాస్త్రము సం
ధించెను. మహాబాహుఁ డాయింద్రజిత్తు, 'వీనిని జంపనలవిగా' దని తెలిసికొని యం
త నయ్యాయస్త్రముల స్వరూపముల నెఱింగినవాఁడుగావున నప్పటికిఁ దగినది బ్రహ్మా
స్త్రమని యెఱిఁగి, యాయస్త్రమును బ్రయోగించి వాయుపుత్రుఁ డగుహనుమంతుని
బంధించెను. అంత నాహనుమంతుఁ డారాక్షసుఁడు వైచిన బ్రహ్మాస్త్రముచేఁ గట్టు
వడి చేష్టలుదక్కి నేలపడియుంబడెను. అంత నపుడు కపిసింహుఁ డాహనుమంతుఁడు తాను
బ్రహ్మాస్త్రముచేఁ బట్టువడుట యెఱింగి, ప్రభుండగు బ్రహ్మదేవుని ప్రభావమువలన నిజ
వేగంబుదూలి, తనకుఁ బూర్వము బ్రహ్మ యనుగ్రహించినవరమునుం దలంచుకొనె
ను. అంత హనుమంతుఁడు తనపయి నింద్రజిత్తు స్వాయంభువమంత్రముల నభిమం
త్రించి బ్రహ్మాస్త్రము ప్రయోగించినాఁడని తెలిసికొని, బ్రహ్మదేవుండు తనకుఁ బూ
ర్వము వరమొసంగియుండుటను జింతించి 'లోకగురుండగు బ్రహ్మదేవుని ప్రభా
వమువలన బ్రహ్మాస్త్రబంధమును నాకు నాయుండెడు విడిపించుకొనుటకు శక్తి లేదని
తలఁచియే యిట్లు నన్ను బ్రహ్మాస్త్రముచే బంధించినాఁడు ఏది యెట్లయినను నామట్టు
నకు నేను బ్రహ్మదేవుని యస్త్రబంధమును గొంత యనుసరించి యుండవలసినదే' అని
తలంచెను. హనుమంతుఁ డట్లు, బ్రహ్మాస్త్రప్రభావమును విచారించి, తనకుఁ బూర్వ
ము బ్రహ్మదేవుఁడు ముహూర్తమున కాయస్త్రము విడిచిపోవునట్లనుగ్రహించియు
న్నశక్తిని జక్కఁగా దలంచుకొని, బ్రహ్మదేవుని యాజ్ఞ ననుసరించి బద్ధుఁడయ్యెను.
'నేను సూర్యుని మ్రింగఁబోయినది మొదలుగా నన్ను బ్రహ్మదేవుఁడును, దేవేంద్రుఁడు
ను వాయుదేవుఁడును రక్షించుచున్నవారు గావున నీయస్త్రముచే బద్ధుఁడయినను నా
కు భయమేమియుఁ గలుగదు. ఒకవేళ రాక్షసులు నన్నుఁ బట్టుకొన్నను, నాకు వర
గొప్పగుణమందు పర్యవసించును. అది యేదిగాదు. నాకు రాక్షసేంద్రుఁ డగురావణుని
తోడ సంభాషింపఁ గలుగును. కాఁబట్టి నన్ను పగవారు పట్టుకొన్నను పట్టుకొం
దురుగాక.' అని యిట్లు శత్రువీరులను జంపునాహనుమంతుఁడు మనంబున కార్యము
నిశ్చయించుకొని, విచారించి చేయువాఁడుగాన, చేష్టలుడిగి, పగవారగు రాక్షసులు
దన్నుంబట్టుకొని భయంబున బలవంతముగా నదిటికివచ్చి, నానావిధముల బెదరించు
చుండఁగా మిక్కిలి బిగ్గఱ నార్చెను. అంత, రాక్షసులు, పగవారినడంచు నాహను
మంతుండు చేష్టలు దక్కియుండుటం జూచి, జనుపనారను నారచీరలమును గూర్చి
త్రాళ్లుగాఁ జేసి వానితో నతనిని బంధించిరి. అతఁడును 'రాక్షసేంద్రుఁ డగు రావణుఁడు



1192. ఇంద్రజిత్తు ప్రయోగించిన బ్రహ్మాస్త్రముచే హనుమంతుఁడు బద్ధుఁడగుట.

పట్టికుతూహలమును బట్టియైన నన్నుఁ జూడఁబూనక మానఁడు' యని నిశ్చయము
నొంది వీరులైనయాంపగవారు తన్నుఁ గట్టుటకును బలాత్కారంబునం బట్టుకొనుటకు
నుసమ్మతించి యుండెను. రాక్షసులట్లావీర్యవంతుని నారతోఁ గట్టఁగా బ్రహ్మాస్త్ర మ
తని విడిచినది. మఱియొక దానితో బంధము గావించినయెడల, ఆ బ్రహ్మాస్త్రపుబంధము
నిలువదు. అంత వీరుండగు నింద్రజిత్తు, వానరోత్తముఁడగు హనుమంతుండు నారత్రాళ్ళ
చేఁ గట్టఁబడఁగానే బ్రహ్మాస్త్రమునుండి విడివడుట కనుంగొని 'మఱియొక దానితో బం
ధింపఁబడ్డవానికి బ్రహ్మాస్త్రబంధము నిలువదుగదా' యని 'అయ్యో! గొప్ప కార్యము
చేసినను అది నిరర్థకమైనది. మూర్ఖులీరాక్షసులు బ్రహ్మాస్త్రమంత్రపుపద్ధతిని విచారిం
చినవారు గారైరి. బ్రహ్మాస్త్రము ప్రతిహతమైనపిదప మఱియొకయస్త్రము పని
సేయఁజాలదు. మరల నా బ్రహ్మాస్త్రమునే ప్రయోగించినను పనికిరాదు. కాఁబట్టి
నాకు మీఁదఁ జయముందును సంశయము గలిగినది' అని చింతనొందెను. హనుమంతుఁడు
బ్రహ్మాస్త్రమువలన విడివడినను, తన్ను రాక్షసులయ్యెబంధములచే పీడించి యీడ్చు
కొనిపోవుచుండుటవలన, అది తన్ను విడిచినదని తెలియనివాఁడు గాఁడయ్యె. అంతఁ
క్రూరులగు రాక్షసులు ఆ కపివరునిఁ గట్టియులం గొట్టుచు, పిడికిళ్ళం బొడుచుచు, రాక్ష
సేశ్వరుండగు రావణుని సమీపమునకీడ్చుకొనిపోయిరి. అంత నింద్రజిత్తు, అస్త్రబం
ధమునుండి విడివడి నారత్రాళ్ళచేఁ గట్టఁబడి యున్న మహాబలుండగు నా కపివరుని
రాజసభయందు రావణునకును సచివులకును 'ఇతఁడే యావానరుఁడు' అని
చూపెను. మత్తిల్లినయేనుఁగుంబోలె బద్ధుఁడై యున్న యా హనుమంతుం గాంచి
యా రాక్షసులు రాక్షసేశ్వరుఁడగు రావణునకుఁ జూపిరి. ఆ సభయందలి రాక్షస
లు 'ఎవ్వఁడు వీఁడు? ఎవ్వరివాఁడు? ఇటవచ్చిన పనియేమి? ఇక్కడ వీని కేమిపని?
వీనియొద్దను దారి' అని యొకరితోనొకరు సంభాషించుచుండిరి. అంత నచ్చట
చేరియున్న రాక్షసులు మిక్కిలి కోపముతో క్రుద్ధులై, 'వీనిని చంపుడు, కాల్చుఁడు. పట్టి
మ్రింగుఁడు' అని యొండొరులు చెప్పుకొనిరి. అంత మహాత్ముఁడగు హనుమంతుఁడు త్వర
ముగా వచ్చియుండెను; రాక్షసాధిపతి యగు రావణుని పాదమూలమునందున్న
వృద్ధులను, మిక్కిలి గొప్పరత్నములచే నలంకృతమై యున్న సభాగృహము
ను జూచెను. మహాతేజుండగు రావణుఁడు వికృతరూపులగు రాక్షసులిటునిటు నీడ్చు
చున్న వానరోత్తముండగు హనుమంతునిఁ జూచెను. ఆ వానరోత్తముఁడును, తేజం
బు బలంబును మిక్కిలియుఁ గలిగి సూర్యునివలెఁ ప్రకాశించు
చున్న రాక్షసేశ్వరుని రావణునిం జూచెను. అంత నా రావణుఁడు కోపంబునఁ గన్ను
లెఱ్ఱ చేసి త్రిప్పుచు, ఆ హనుమంతుం జూచి యతని సంగతి నడుగుటకై, అచ
ట కులశీలవృద్ధులై కూర్చుండి యున్న మంత్రిసత్తముల కాజ్ఞచేసెను. అంత వారును
హనుమంతునిం జూచి, 'చేయవచ్చినకార్యమేమి' యనియు అందులకై పంపినవా
రెవరనియు క్రమముగా నడుగఁగా, నతఁడు, 'నేను వానరేశ్వరుండగు సుగ్రీవుని

దూతను. అతఁడు పంపఁగా వచ్చినవాఁడను' అని తెలిపినవాఁడయ్యె. ఇది నలుబ
దెనిమిదవసర్గము.

హనుమంతుఁడు రావణునింజూచి యతనితేజో విశేషంబున కాశ్చర్యపడుట.

అంత భయంకరపరాక్రముం డగునాహనుమంతుఁడు 'రావణుఁడు తనసింహాసనమునుండి కదలకయేయుండి నన్నిచ్చటికిఁ గట్టించి తెచ్చుకొన్నాఁడుగా' యని యతనికార్యమునకు నాశ్చర్యపడి కోపంబున కన్నెఱ్ఱఁజేసి, నారాక్షసాధిపతిని జూచెను. ఆరావణుఁడు వెక్కుముత్తెములచే నలంకృతమై మిక్కిలియు వెలవాసిగగు బంగారుకిరీటము దాల్చి యెంతయుఁ గాంతి దళుకొత్తుచుండెను. అతఁడు, వజ్రపుఁజీలలతోఁ గూర్పంబడి, చాల మేలయిన మణులమయమై, బంగారుతోఁ జేయఁబడి, మనస్సుచే నిర్మించినట్లు మిక్కిలి చిత్రమైన యొప్పునాభరణములచేఁ బ్రకాశించుచుండెను; మిక్కిలి విలువగల పట్టువస్త్రముగట్టి యెఱ్ఱని చందనమును బూసికొనియుండెను. మఱియు నతఁడు, విచిత్రములును నానావిధములునైన కస్తూరి మొదలగువాని రచనలు పూసికొని కాంతులుగా నుండునట్లు చక్కఁగాఁ బూసికొనియుండెను. నోళ్లు కొంచెము దెఱచుకొనియు చూడఁదగినవై, ఎఱ్ఱనికన్నులతోఁ గూడి చూచుటకు భయంకరమై, పెద్దవాఁడికోఱలు తళతళమెఱయ, పెదవులు వ్రేలుచుండు చున్న పదితలలు గలిగి, యతఁడు నానాక్రూరమృగములు గలశిఖరములతోఁ గూడిన మందరపర్వతమునలెఁ బ్రకాశించుచు మిక్కుటమైన తేజమున జ్వలించుచుండెను. నల్లనికాటుకవంటి దేహము చూపట్టఁగా, అందు ఱొమ్మున పూర్ణచంద్రునివలెఁ దులకించుచున్న నాయకమణిను దానిచుట్టుతను ముత్తెములును గలహారము వెలుఁగుచుండఁగ నతఁడు కొక్కెరలతోఁ గూడిన మేఘమువలె కనుపట్టుచుండెను. అతనిబాహువులు * బాహుపురి గట్టంబడి, మేలిచందనపుఁబూఁతలుగలిగి, సందిటిపూసలచే మెఱయుచు, ఐదుపడగల యయిదుతలలసర్పములవలె వెలయుచుండెను. అతఁడు చిత్రమై రత్నములు చెక్కఁబడుటచే చక్కనై, మేలయిన రత్నకంబళము పఱచంబడి యున్నయొక స్ఫటికపుపీఠం బున శ్రీవిభవముతోఁ గూర్చుండియుండెను. అతనిచుట్టును మిక్కిలియుఁ జక్కఁగా నలంకృతలైన చెలువలు చామరములు కేలం దాల్చి యతనికి దాపునఁ గొలిచి వీచుచుండిరి. మంత్రతత్త్వములు చక్కఁగా నెఱిఁగి ప్రశస్తులును మంత్రాలోచనము సేయువారును బలదర్పితు లయినట్టి రాక్షసులును దుర్ధరుఁడు, ప్రహస్తుఁడు, మహాపార్శ్వుఁడు, నికుంభుఁడు ననెడు నలుగురుమంత్రులు పరివేష్టించి యుండఁగ నాలుగుసముద్రములచేఁ బరివేష్టితమైనసమస్తలోకంబునుంబోలె వారితో సుఖా

---

* ఇవి 'బద్ధకేయూరైః' 'భూషణానాంగదైః' అను బాహువిశేషణములు. అంగదము సందిట ధరించుకొనునది. కేయూరము భుజములమీఁదుగా ధరించుకొనునది.

పములు సేయుచుఁ గూర్చుండియుండెను. †మఱియు నతఁడు, మంత్రతత్త్వములఁ జక్కఁగా నెఱింగి మంచిబుద్ధికౌశలము గలిగి వెలుఁగుచున్న యితరమంత్రులు పెక్కండ్రును గొలువ, దేవతలు గొలుచుచున్న దేవేంద్రుఁడుంబోలెఁ, దాను జూపట్టుచుండెను. ఇట్లు, నల్లనిదేహముతో బంగారుసింహాసనమునఁ గూర్చుండి, మేరుశిఖరంబున నీటితోఁగూడియున్న క్రొత్తమేఘమువలె, మిక్కుటంబగు తేజమున రాజిల్లుచున్న రాక్షసేంద్రుని రావణుని హనుమంతుఁడు గాంచినవాఁడయ్యె. ఆ హనుమంతుఁడు భయంకరపరాక్రము లగునా రాక్షసులు తన్ను మిక్కిలియుఁ బీడించుచున్నను, దానిని సరకుసేయక రాక్షసాధిపతి యగు రావణుని యద్భుతాకృతికి మిక్కిలియు నాశ్చర్యము నొంది యతనినే తేఱి చూచెను. హనుమంతుఁడిట్లు దేదీప్యమానుండై యున్న రావణునిఁ జూచి, యతని తేజోవిశేషమునకు మోహితుండై యంత తనమనమునఁ 'ఔరా! ఏమిరూపము! ఏమిధైర్యము! ఏమిబలము! ఏమికాంతి! ఆహా! ఈ రాక్షసరాజునకు సర్వలక్షణములును సమరియున్నవి! రావణుఁడు చేసియున్న యీయధర్మము బలీయమైనది గాకుండునేని, యితఁడు రాక్షసులకు పతి యగుటయే కాదు; దేవేంద్రునితోఁ గూడిన దేవతాసమూహమునకుఁ గూడ నేలికుఁడగునే! ఇతఁడు భయంకరములును పరద్రోహకరములును లోకనింద్యములును నగు దుష్కర్మములు పెక్కులు చేసియున్నాఁడు; పూర్వోక్తమైన యధర్మమును జేసియున్నాఁడు. అందుచేతనే యితనిఁ జూచి దేవతలు దానవులు మున్నగు సమస్తలోకములవారును భయపడుచున్నారు; లేనిచో నెల్లలోకములను నితనినే కొల్చుచుండురే! ఇతండు కోపమునొందినా, జగమంతయు నేకసముద్రముగ నొనరింపఁజాలును.' అని చింతించెను. బుద్ధిమంతుండగు నాహనుమంతుఁడు, మహాతేజస్వియైన యా రాక్షసరాజు ప్రభావమును జూచి యిట్లు నానావిధంబులం జింతించినవాఁడయ్యె. ఇది నలువదితొమ్మిదవసర్గము.

హనుమంతుఁడు రావణునితో సంభాషించుట.

మహాబాహుఁడును సకలలోకరావణుండు నగునా రావణుఁడు, మిక్కిలియుఁ గోపము వహించినవాఁడై, తనముందఱ, గోరోచనపువన్నెకన్నులతోను, తేజంబున వెలుఁగుచున్న ముఖారవిందంబుతోను, నున్నవాఁడైయున్న హనుమంతునిం జూచి, యంత తనమనంబున నించుక జంకు గదురఁగా 'మున్ను నేను కైలాసపర్వతమునుబట్టి కదల్చినపుడు నన్ను శపించిన భగవంతుఁడు నందీశ్వరుఁడే యిచటికిఁ గపిరూపమున వచ్చెనా యేమి? లేక, యొకవేళ మహాసురుఁడు బాణాసురుఁడే యిట్లు వానరాకారముఁ దాల్చివచ్చినాఁడా యేమి?' యని చింతించెను. అంత నా రాక్షసరాజు రావణుఁడు కోపంబున కన్నెఱ్ఱఁజేసి, మంత్రిసత్తముఁడగు ప్రహస్తునిఁ జూచి, యక్కాలమునకుఁ దగినట్లు మిక్కిలి యర్థవంతమగు వాక్యమున, "ఈదురా

† మంత్రులనఁగా బుద్ధిసహాయులు, సచివులనఁగా కార్యసహాయులు అని భేదము తెలియునది.

త్తుని 'ఎక్కడనుండి వచ్చితివి? నాపట్టణమునకుఁ బంపినవాఁ డెవఁడు? అశోకవనముఁ
నీకు విఱువవలసిన పనియేమి? రాక్షస స్త్రీల నేల బెదరించితివి?' అని యడుగుము.
"ఎట్టివారికినిఁ జొరరాని నాపురమున కేలవచ్చినాఁడు? యుద్ధం బెందులకని చేసినా
డు?' అదురాత్తుని నడుగుము'' అనిచెప్పెను. ప్రహస్తుఁడు రావణుఁడు చెప్పినమాట
విని, హనుమంతుం జూచి, 'వానరా! ఊఁఱడిలుము. నీకు శుభం బగుఁ గాక. భయ
పడవలదు. ఇచ్చటికి, ఈ రావణాలయమునకు, నిన్ను నింద్రుఁడు పంపెనా? కలి
నది కలిగినట్టు చెప్పుము. భయము నలదు. నిన్ను విడిచిపుచ్చెద. కుబేరునికో లే
యమునికో వరుణునికో వేగులవాఁడవై యీరూపుదాల్చి మా యీపట్టణమున
బ్రవేశించితివేని నిజము చెప్పుము. విష్ణుఁ డేమేని రావణుని జయింపఁగోరి నిన్నిచ్చ
టికిఁ బంపెనా? ఎవ్వరు పంపినను నిన్నేమియుఁ జేయుటలేదు. భయపడకు. కలిగినఁ
చెప్పుము. నీరూపముమాత్రము వానరరూపముగాని, నీతేజమో, వానరులకుఁ గల
గునది కాదుచుమీ? కలిగినది కలిగినట్టుగాఁ జెప్పుము. అపిమ్మట నిన్ను విడిచిపుచ్చె
దము. నీవు అబద్ధముచెప్పితివా! నీప్రాణములు దక్కుట యరిదిచుమీ! అ ల్లెవ్వరున
బంపక నీవై వచ్చినవాఁడవేని, రావణాలయ మైనయిచ్చటి కేలవచ్చితివో దానినయి
నఁ జెప్పుము' అనియడిగెను. ఇట్లు ప్రహస్తుఁ డడుగఁగా వానరోత్తముఁ డా హనుమఁ
తుఁడు ఆమంత్రిని బాటింపక రాక్షసగణాధిపుం డగురావణునిఁజూచి 'నేను దేవేంద్రు
నికిఁగాని, యమునకుఁగాని, వరుణునకుఁగాని వేగువాఁడనై రాలేదు. నాకుఁ గుబే
రునితో నెంతమాత్రమును స్నేహము లేదు. నన్ను విష్ణుదేవుఁడు నిచ్చటికిఁ బంపలేదు
నే నిట్లు వానరుఁడగుట జాతిచేతనే. అచ్చము వానరుఁడనేనై యిచ్చటికి వచ్చి
తినిగాని వానరవేషము వేసికొనికాదు. రాక్షసేంద్రుఁడ వగు నీదర్శనము దుర్లభ
ముగా నుండుటంజూచి, రాక్షసరాజును దర్శింపఁగోరి, యీ యశోకవనమును నాశము
చేసితిని. అంత బలవంతు లగురాక్షసులు నాతో యుద్ధముగోరి, నాపయికి వచ్చిరి.
నేను నా దేహము రక్షించుకొనుటకుఁగానే వారి నెదిర్చి పోరాడితినిగాని మఱేమిగాదు.
నన్ను దేవాసురులకుఁగూడ, ఏయస్త్రంబునను ఏపాశమునను బంధింప నలవిగాదు.
నీకువలెనే నాకును, ఈవరము బ్రహ్మదేవునివలననే లభించినది. రాక్షసరాజును నిన్నుఁ
జూడవలయు ననుకోరికచే నే నీబ్రహ్మాస్త్రమునకు బద్ధుఁడ నయితినిగాని వేఱుగాదు.
నన్ను ఈ రాక్షసులు బంధింపఁగానే, బ్రహ్మాస్త్రము మఱియొక బంధముతో నిలువదు
గాన నన్ను విడిచినది. నా కొక రాజకార్యమున్నది. అందులకై నీయొద్దకు వచ్చినాను.
అమిత తేజుఁ డగు రామునిదూత నని నన్నెఱుంగుము. ప్రభూ! నేను నీకు హితమైన
యీమాటం జెప్పెదను. దీనినాలించి వినుము' అనెను. ఇది యేఁబదియవసర్గము.

హనుమంతుఁడు రాముని వనవాసము మొదలుగా తా నచటికి వచ్చినంతవఱకు వృత్తాంతమును జెప్పి సీతను రామున కిమ్మని రావణున కుపదేశించుట.

బలవంతుఁడగు నా వానరసత్తముఁడు హనుమంతుఁడు, మహాబలుం డయిన యా రావణునిఁ జూచి, యెచ్చరిక మీఱ. మిక్కిలి యర్థవంతమగువాక్యమున, *'సుగ్రీవుఁడు నీకుఁ గొన్ని విషయములు చెప్పి నన్నుఁ బంపుటం జేసి నేను నీవున్న యిచ్చటికి వచ్చితిని. 'రాక్షసేశ్వరా! నీ యన్నదమ్ముఁడు వానరాధినాథుఁడగు సుగ్రీవుఁడు తన క్షేమమును నీకుఁ జెప్పుమన్నాఁడు. మహాత్ముఁ డైన నీతోఁ బుట్టువు, సుగ్రీవుఁడు, ధర్మార్థహితమును ఇహపరములందు శ్రేయస్కరమునుగా నీసమాచారమును నీకుఁ జెప్పి పంపెను. వినుము. మిక్కిలియు రథగజతురగంబుల వెలయు దశరథుఁ డనురాజుండను. అతఁడు లోకులకు తండ్రివలె బంధువయినవాఁడు; కాంతియందు దేవేంద్రునికి సాటియైనవాఁడు. అతనికిఁ బ్రియంబు సేయు జ్యేష్ఠపుత్రుఁడును, మహాభుజుండును సమర్థుండును మహాతేజుండు నగు రాముఁ డనువాఁడు, తండ్రి యాజ్ఞవలన పట్టణము విడిచి ధర్మమార్గము నవలంబించి తమ్ముఁడగు లక్ష్మణుని భార్యయగు సీతనుం గూడి దండకారణ్యమును బ్రవేశించెను. మహాత్ముఁ డగు జనకమహారాజకూఁతురును పతివ్రతయు నగు నా రామునిభార్య సీత వనమున నగపడక పోయెను. రాజకుమారుఁడా రాముఁడు తమ్ముఁడును దానును, ఆ సీతాదేవిని వెదకుచు ఋశ్యమూకమునకు వచ్చి సుగ్రీవునితోఁ జేరెను. ఆ సుగ్రీవుఁడు రామునకు సీతను వెదకించునట్లు ప్రతిజ్ఞ చేసెను. రాముఁడు నందులకు బదులుగా సుగ్రీవుని వానరరాజ్యమునకుఁ బట్టము గట్టెదనని ప్రతిజ్ఞ చేసెను. అంత నా రాజకుమారుఁడు రాముఁడు యుద్ధంబున వాలిం జంపి సుగ్రీవుని వానరభల్లూకగణముల కధిపతిగా నారాజ్యమునఁ బట్టము గట్టెను. వానరోత్తముఁ డగు వాలి యెట్టివాఁడో నీకు మునుపే తెలిసియున్నదిగదా. అట్టివాలిని రాముఁడు యుద్ధమునందు, ఒక్కబాణమునం జంపెను. వానరాధీశ్వరుఁ డా సుగ్రీవుఁడు ప్రతిజ్ఞ దప్పనివాఁడుగాన సీతను వెదకుటయందే యాతురుఁడై సమస్తదిక్కులకు వానరులను బంపెను. వానరులు నూర్లు వేలు లక్షలు కోలఁదిగాఁ బోయి సముద్రములందును, పాతాళమునందును, భూమియందును, ఆకాశమునందును, ఆబిడను వెదకుచున్నారు. వారిలోఁ గొందఱు మహాబలశాలు రగు వానరవీరులు అడ్డులేక యతివేగముగా నేలను తాఁకక యే గమనము సేయఁజాలుదురుగాన, గరుడునికి సాటియగుదురు. మఱికొందఱు వాయువునకు సరివత్తురు. నేను వాయుదేవుని యౌరసపుత్రుడను. నాపేరు హనుమంతుఁ డండ్రు. నేను సీతానిమిత్తముగా నే నూఱుయోజనముల విశాలమైన సముద్రమును లంఘించి యాబిడను జూచుకోరికతో నిచటికి వచ్చి

* సుగ్రీవుఁడు హనుమంతునితో రావణునకేమియుఁ జెప్పిపంపకున్నను మాఱి చెప్పవలదంతయు సుగ్రీవుఁడు చెప్పినట్టే యగుటం జేసి యిట్లు హనుమంతుఁడు తానై చెప్పెనని తెలియునది.

తిని. నేను నీ గృహమునఁ గ్రుమ్మరుచుండఁగా దైవికముగా నాకు జనకరాజసుత సీత
యగపడెను. *అట్లు విషయమున్నది. నీవు శాస్త్రములుచూచి చక్కఁగా ధర్మార్థస్వ
రూపములు తెలిసియున్నవాఁడవు;తపంబును గయికొని చేసినవాఁడవు;తపమే నిన్నుఁ
గయికొన్న దనఁదగినవాఁడవు; మిక్కిలియుఁ బ్రాజ్ఞుఁడవు. ఇట్టివాఁడవై పరస్త్రీల
నీవిట్లు చెఱఁబట్టుట యెంతమాత్రము నీకుఁదగదు. పరదారల నపహరించుకర్మములు
మిక్కిలియు ధర్మవిరుద్ధములైనవి. 'ధర్మవిరుద్ధములైన సుఖావహములగునేని చాలు'నం
దువా?సుఖములుగాక పెక్కపాయములు గలిగించునవి.'అపాయములకుఁ బరిహారము
చేసికొనవచ్చు'నందువా? మొదటి నిన్నే రూపుమాపునవి. నీవే మాయఁగా పరిహారమె
క్కడిది? ఇట్టి కార్యములను నినుబోఁటిబుద్ధిమంతులు సేయఁబూనరుగదా! 'మొదటి
నన్నే రూపుమాపుటయెట్లు?' అందువా? రాముఁడు కోపించుటం జూచి దదనుసారము
గా, లక్ష్మణుండు దానును గుపితుండై ప్రయోగించు బాణంబులముందట నిలుచుటకు
దేవాసురులయందుఁగాని శక్తుఁడెవ్వఁడు ? రాక్షసరాజా ! రామున కప్రియముసేసి
సుఖము నొందఁగలవాఁడు ముల్లోకములం దొక్కఁడయినను గలుగఁడు. ఇట్లు నీవు
చేసినపని మిక్కిలి యధర్మముగా నుండుటవలన సుగ్రీవుఁడు నీకీమాటచెప్పి పుచ్చినాఁ
డు. దీనిచొప్పున నడచుకొందువేని నీకిది సీతను జెఱఁబట్టిన పూర్వకాలాపరాధమున
దొలఁగించి యిప్పటియైశ్వర్యమును నిలిపి యిఁకమీఁదట శుభము నొసంగును గావున
నీకు భూతభవిష్యద్వర్తమానకాలములు మూటను మేలుగలిగించునది, ధర్మమునకు
ననుగుణమైనది, పురుషార్థముల నొసంగునది'యనితలంపుము. అట్లు తలఁచి రామునకు
సీతనిమ్ము. 'సీతను నేనపహరించి తెచ్చితినని యెట్లు చెప్పఁగల'వందువా? నే నీ సీతాదే
విని నాకన్నారఁ జూచితిని. సీతను వెదకవచ్చినవానరుల కెల్లను దుర్లభముగా నుం
డిన సీతాదర్శనము నాకిచట లభించినది. 'అట్లేని యాబిడను గొనిపోవరాదా' యం
దువేని, ఇఁక మిగిలియున్న మీఁదటికార్యమునకు రాముఁడే కర్త. అది నా కాజ్ఞా
పింపఁబడినదిగాదు. 'నీవు సీతనుజూచినను నా వశమందున్నసీతను రాముఁ డెట్లు గొని
పోఁగలఁ'డందువా ? ఇంతింతనరానిదుఃఖముపాలయి యున్నయీసీతను గన్నారఁ
జూచితిని. నీవు సీతనుబట్టి తెచ్చి వశమం దుంచుకొన్నట్టు లనుకొన్నావింతేకాని
నీ ప్రాణములను దీయు నయిదుతలలసర్పమును బట్టి తెచ్చుకొన్నావని యెఱుఁగవు
మిక్కిలియు విషము గలసినయన్నము నెంతటి జఠరాగ్నిదీపనముచేతనైనఁగాని జీర్ణ
ముఁ జేసికొనరానియట్లు,ఈబిడను దేవతలుగాని యసురులుగాని యెంత ప్రతాపము చే
నయినను దక్కించుకొనఁజాలరు. నీ వెంతో కష్టపడి తపముగావించి, చేసిన ధర్మము
కెల్ల ఫలముగా నిట్లు దీర్ఘాయువును బడసియున్నావు. నీవు దీనిని నాశముసేసికొనుట
న్యాయ్యముగాదు.'ఎవరికిని వధింపరానివాఁడనే! నాయాయువునకు నాశకమెట్లు?' అ

---

* ఇంతవఱకును హనుమంతుఁడు రామునకును సుగ్రీవునకును గలసంబంధమును జెప్పి యిప్పుడు
సుగ్రీవసందేశమును గల్పించి రావణుహృదయమును దెలియుటకై చెప్పుట తెలియునది.

వా? నీవు పెక్కుతపంబులు సేసి, దేవతలచేతఁగాని యసురులచేతఁగాని యవధ్యుఁడ యి యున్నావని యెంచెదవు. నీవట్లు అవధ్యుఁడవుగా నుండినను నిన్ను వధించుటకు రిహరింప రానిగొప్పకారణ మొకటి యిదె యుండనే యున్నది సుమీ. ఆ కారణ ము మఱేదిగాదు; సుగ్రీవుఁడే. ఇతఁడు దేవతయుఁగాఁడు; అసురుఁడునుగాఁడు; రాక్ష సుఁడునుగాఁడు; దానవుఁడునుగాఁడు; గంధర్వుఁడునుగాఁడు; యక్షుఁడునుగాఁడు, పన్న గుఁడునుగాఁడు; ఇట్లు నీ వెవ్వరివలనం జావులేకుండునట్లు వరంబు వడసితివో వారి లో * నెవ్వండునుగాఁడు. కాఁబట్టి, రాక్షసరాజా! ఆసుగ్రీవునిచేతం జావక, నీవు ప్రాణముల నెట్లు దక్కించుకొనఁగలవు. † 'ఈ యుపదేశము లేల? నేను పాపములు

* రావణుఁడు దేవాసురయక్షపన్నగాదులవలనఁ జావులేకుండ బ్రహ్మచే వరము నొందినాఁడు ని మనుష్యాదు లతిహీనులని వారివలనఁ జావులేమిని వేఁడఁడయ్యె. సుగ్రీవుఁడు,ఎవరివలన రావణుఁడు వు వేఁడఁడో యట్టి మనుష్యాదులలోఁ జేరినవాఁడు గాన రావణుని వధింపఁ గూడునని చెప్పుట తెలి యనది.

† ఇందులకు 'నతు ధర్మోపసంహార మధర్మఫలసంహితమ్। తదేవ ఫలమన్వేతి ధర్మశ్చాధర్మనాశ ॥ ప్రాప్తం ధర్మఫలం తావ ద్భవతా నాత్ర సంశయః। ఫలమస్యాప్యధర్మస్య క్షిప్రమేవ ప్రపత్స్యసే.' మూలము. దీని కర్థాంతరము-పూర్వము నేనార్జించియున్న గొప్పధర్మము నన్ను రక్షింపదా! రోగ ము రాజ్యమును ఒక్కటిగాఁ గలుగునట్లు ధర్మఫలమును అధర్మఫలమును ఒక్కటిగాఁగలసి యనుభ వమునకు వచ్చుటగలదు గాన అధర్మఫలముచే ఆత్మనాశముకలిగినను గలసివచ్చు ధర్మఫలముచే ఆత్మర క్షణము గలుగఁగూడును; లేక, అధర్మమును నాశముచేసి ధర్మఫలమే అనుభవమునకు రావచ్చును; అని రెండువికల్పములెత్తి యందు మొదటివికల్పము సంభవింపదనుచున్నాఁడు. 'నతు ధర్మోపసంహార మధ ర్మఫలసంహితమ్' ధర్మఫలమగు సుఖము అధర్మపు ఫలముతోఁ గలసిరాదు-అనఁగా అధర్మఫలము తోఁగూడి ఒక్కటిగా అనుభవమునకు రాదనుట. నీత్రైవతప మొనెడిధర్మమునకును నీపరదారాపహరణము లగు యధర్మమునకును ఫలములగు వధ్యత్వావధ్యత్వములైన జీవనము లేమియు జీవనము కలిమియు,నొక్క టిగాఁగలసియుండుట విరుద్ధముగాన,రోగమును రాజ్యమునువలె రెండునుగలసి అనుభవమునకురావు. అధ ర్మమువలని యాత్మనాశము గలిగినను దానిలో ధర్మము గలసివచ్చుటచే ఆత్మరక్షణము గలుగునని శంకిం పలదనిభావము. రెండవవికల్పమును గలుగదనుచున్నాఁడు. 'తదేవఫలమన్వేతి ధర్మో నాధర్మనాశనః' ధర్మము ధర్మఫలమునే పొందునుగాని అధర్మమును నాశముసేయదు అనియర్థము. అనఁగా ధర్మఫల ము అధర్మఫలముతోఁగూడనే యుండునుగాని,అధర్మమునుబాధించి ధర్మఫలము అనుభవమునకు వచ్చు టగదు అనిభావము. లేక ఎవరివలన చావులేకుండుట నేను వేఁడనయితినో వారినుండియు నేనార్జిం చి పూర్వపుణ్యసంచయము రక్షింపదాయని రావణుఁ డాశంకింపఁగా, అట్లని అదేన్యాయమున నీవుచే సిన పాపసంచయమును నిన్ను నశింపఁజేయు ననుచున్నాఁడు. 'నతుధర్మో...ధర్మనాశనః' ధర్మఫలము సుఖము అధర్మఫలమగు దుఃఖముతోఁ గలియునదిగాదు; అది సుఖమునే యనువర్తించును. అట్లే, అధర్మఫలమగు దుఃఖమును ధర్మఫలముతోఁ గూడదు. అధర్మఫలమునే ఫలముగా ననువర్తించును. ధర్మ ము అధర్మమును నాశముసేయునా! యనఁగా చెప్పుచున్నాఁడు. 'ధర్మశ్చాధర్మనాశనః' పూర్వ ము చేసినధర్మము ఇప్పటియధర్మమును నాశముసేయదు. అట్లే అధర్మమును ధర్మమును నాశముసేయ దు. ధర్మాధర్మములు అనుభవించిననే నశించుననిభావము. అయినను గొప్పపుణ్యఫలము అనుభవించి తీరిన

చేసితిని. దానికి ఫలములు కలుగకమానునా?' యందువేని, ధర్మఫల మెప్పుడుగాని యధర్మఫలముతోఁ గలియదు. అది ధర్మఫలమువెంటనే చేరును. 'అయినను చేసిన యధర్మముండఁగా దానిఫల మనుభవింపకపోవుట యెట్లు' అందువా? ధర్మము అధర్మమునుగూడ నాశముసేయునుగాన యది నిలువదు. 'అధర్మము నల్ల ధర్మమును నాశముసేయదా' యందువేని, ధర్మమే యధర్మమును నాశముసేయునుగాని యధర్మము ధర్మమును నాశముసేయఁజాలదు. కాన ధర్మమునే యాచరించితివేని నీపాపకర్మములెల్ల నశించును. 'మొదటఁ జేసినధర్మమే యిప్పటి యధర్మములనెల్లఁ దొలఁగింపదా?' యనకు. *నీధర్మఫలమంతయు నిశ్శేషముగా తీఱిపోయినది. ఇందులకు సందేహము లేదు. కాన సీత నపహరించినయధర్మమును నశింపఁ జేయఁగలధర్మము నీయందు లేదు. కనుక నీయధర్మమునకుఁ దగుఫలముగూడ నింక శీఘ్రముగనే యనుభవింపఁగలవు. ధర్మము గోరకున్నమందువుగాక, దాపరించిన కార్యమునుజూడుము. రాముఁడు కేవలమనుష్యుఁడనియుఁ దలఁపకుము. రాముఁ డొక్కఁడే జనస్థానములోని రాక్షసులనందఱిం జంపుటను, ఒక్క బాణముననే వాలిని జంపుటను, రాముఁడును సుగ్రీవుఁడును సఖ్యము చేసికొనుటను, విచారించి నీకు హితమగు దానిని దెలిసికొనుము. నేనొక్కఁడనే గుఱ్ఱంబులును రథములును గజంబులును నిండియున్న యీలంకనంతయు రూపుమాపం జాలుదును. అయిన నిది రామునికి సమ్మతముగాదు. సీత నిట్లు తిరస్కరించినపగవారినందఱను దానే చంపునట్లు, రాముఁడు, వానరభల్లూకగణముల సమక్షమునఁ బ్రతిజ్ఞ చేసియున్నాఁడుసుమీ. ఇంద్రుండు దానే, రామున కపకారము గావించి సుఖము నెంతమాత్రమును బొందలేఁడు. ఇఁక నినుబోఁటివానిసంగతి చెప్పనేల? నీ వెవ్వతెను సీతయనిమాత్రము కనుఁగొనుచున్నావో, ఎవ్వతె యిప్పుడు నీచేతఁ జిక్కియున్నదో, యావ్యక్తి, యీలంకనంతయు నాశము నొందించునట్టి కాళరాత్రియని యెఱుఁగుము. అట్లగుటంజేసి, సీతారూపమున నున్న యీ కాలపాశము నీవే మెడను దగిలించుకొన్నది చాలును. ఇఁక నీకు హితమేదో యాలోచించుకొనుము. ఈపట్టణము, ఇంతకే సీతాతేజంబున దహింపఁబడియున్నది. ఇఁక రామునికోపము గూడఁ బట్టినలంపఁగా, అట్టళ్లతోను, వీథులతోనుంగూడ దహింపఁబడుటఁ జూడుము. నీమిత్రులను, మంత్రులను, దాయాదులను, దోఁబుట్టువులను, పుత్రులను, హితులను, భోగములను, భార్యలను, లంకను నాశము నొందింపకుము. రాక్షసరాజేంద్రా! నేను రామునిదాసుఁడను గావున రాముని

వెనుక అధర్మఫలము అనుభవమునకు వచ్చుఁగాక యనఁగా 'ప్రాప్తం... ప్రపత్స్యసే' అన్నాఁడు. ధర్మఫలమంతయు పూర్ణముగా ననుభవించియైనది. ఇఁక సీత నపహరించినయధర్మముయొక్క ఫలము నే త్వరలో ననుభవింపఁగలవు' అనియర్థము. మహేశ్వరతీర్థులు.

* ఇట కూరుఁడైనవాఁడు శౌర్యము మాలి ప్రవర్తించుటచే ధర్మఫలమంతయు క్షీణించినదని హనుమంతుని యభిప్రాయము. ఇట కర్తవ్యముగా చెప్పఁబడినధర్మము సీత నొసంగి రాముని శరణుఁ జొచ్చుటయే యని యెఱుంగునది. గోవిందరాజులు.

ప్రభావమును జక్కఁగా నెఱుఁగుదును. రాయబారిని గావున నీకు హితము దెల్పవలసినవాఁడను. అందును నేను రాక్షసుఁడనుగాను మనుష్యుఁడనుగాను; వానరుండగుటవలన మధ్యస్థుఁడ నగుటచే నిష్పక్షపాతముగాఁ జెప్పుదును. కాన నామాటనువినుము. నేను చెప్పునది తప్పదు. మహాయశుం డగునారాముండు పంచమహాభూతములతోను జంగమస్థావరములతోనుంగూడ సమస్తలోకములను (ప్రళయకాలమున రుద్రుని మూలమునఁ దానే)సంహరించి మరల (కల్పాదియందు) వానిని యథాప్రకారముగా సృజింపఁగలఁడు. రాముఁడు విష్ణుదేవునితో సాటియగుపరాక్రమశీలుఁడుగాన యతనితో యుద్ధము సేయఁగలవాఁడు దేవతలలోఁగాని, అసురులలోఁగాని, రాజులలోఁగాని, యక్షులలోఁగాని, రాక్షసులలోఁగాని, విద్యాధరులలోఁగాని, గంధర్వులలోఁగాని, ఉరగులలోఁగాని, సిద్ధులలోఁగాని, కిన్నరవరులలోఁగాని, పక్షులలోఁగాని, ఏ ప్రాణులందును, ఎచ్చోటను, ఏకాలమందును లేఁడు. సమస్తలోకాధిపతియు రాజసింహుఁడు నగురామున కింతటి గొప్పయప్రియము గావించితివి. ఇఁక నీకు ప్రాణములు దక్కుట యరిది. రాక్షసేంద్రా! దేవతలును, దైత్యులును, గంధర్వులును, విద్యాధరులును, నాగులును, యక్షులును, యుద్ధంబున ముల్లోకంబులకు నాయకుండైనరామునియెదుట నెవ్వరుగాని నిలువంజాలరు. సామాన్యదేవత లేకాదు. * పర

---

* ఇందులకు 'బ్రహ్మా స్వయమ్భూశ్చతురాననో వా రుద్రస్త్రినేత్రస్త్రిపురాన్తకో వా। ఇన్ద్రో మహేన్ద్రస్సురనాయకో వా త్రాతుం న శక్తా యుధి రామవధ్యమ్' అనిమూలము.అర్థము. ఆయాదేవతల యంతరువుల ననుసరించి యిట యోజన గావ్యముగాన నువట నింద్రుని గ్రహింపఁదగును. (ఇన్ద్రః) 'ఇది పరమైశ్వర్యే' అను ధాత్వర్థముంబట్టి పరమైశ్వర్యము గలవాఁడు - త్రిలోకాధిపతియైనవాఁడనుట. అతఁడును రక్షింప శక్తుఁడుగాఁడు. త్రిలోకాధిపతియైనను పరుల నిరసించు సామర్థ్యము లేకుండవచ్చునుగాన అశక్తుఁడు గాఁగూడదా యనఁగా (మహేన్ద్రః) 'యో వృత్రమవధీదితి తన్మహేన్ద్రస్య మహేన్ద్రత్వమ్' అన్నట్లు వృత్రవధముచే మహేన్ద్రుఁ డనఁబడినవాఁడు-వృత్రుని సంహరించుటచే ప్రసిద్ధమైన సామర్థ్యము గలవాఁడు. తాను చతురుఁడైనను సహాయసంపత్తిలేమిచే శక్తుఁడు గాఁడనఁగా, (సురనాయకః) తనతో సాటియగు ముప్పదిమూఁడుకోట్ల దేవతాగణములు సహాయులుగాఁ గలవాఁడయినను శక్తుఁడుగాఁడు. ఇంద్రుఁడు క్షుద్రుఁడుగాన శక్తుఁడు గాకుండెను; సర్వసంహారకుఁడగు రుద్రుఁడు శక్తుఁడు గాఁడా యనఁగా, (రుద్రః) సంహారకాలమున ప్రజలను రోదనము పెట్టించువాఁడుగాన రుద్రుఁడు, అట్టికాలవిశేషము వచ్చినచో సంహరింపఁగలఁడు గాని యిప్పటి కట్టికాలము కలుగనందున అశక్తుఁడే యగునఁగా, (త్రినేత్రః) నొసటి కంటిమంటచే మన్మథుని రూపుమాపినవాఁడనుట - కాకతాళీయముగా మన్మథునిఁ జంపియుండవచ్చునుగాన యంతటి శక్తుఁడగువా యనఁగా, (త్రిపురాన్తకః) మిక్కిలి ప్రబలురగు మహాసురులను సంహరించినవాఁడు.అట్టివాఁడయినను శక్తుఁడుగాఁడు. శివునకు శక్తి లేకున్నమాట,'బ్రహ్మణః పుత్రాయ జ్యేష్ఠాయ శ్రేష్ఠాయ'అన్నట్లు,శివునకు తండ్రియగు బ్రహ్మయైనను శక్తుఁడుగాఁడా యనుచున్నాఁడు,(బ్రహ్మ);రుద్రుని పితయయ్యు కర్మవశ్యుఁడగుటచే శక్తుఁ డెట్లగుననఁగా. (స్వయంభూః) కర్మవశ్యుఁడయినను ఇతరులవలెఁ బుట్టుక నొందినవాఁడుగాఁడు. తనంతటనే పుట్టుక నొందినవాఁడు. ఇట్టివాఁడైనను సహాయసంపత్తి లేనందున శక్తుఁ డెట్లగుననఁగా,(చతురాననః) ఒక్క-

మైశ్వర్యమున త్రిలోకాధిపతియై వృత్రాసురుని సంహరించుటచే ప్రసిద్ధసామర్థ్య
ముగలిగి మహేంద్రుం డనఁబరఁగి సమస్తదేవతాగణములు సహాయముగాఁగూ
యున్న యింద్రుఁడైననుగాని, సంహారకాలమునఁ బ్రజలను రోదనము వెట్టించుట
రుద్రుం డనఁబరఁగి మూఁడవకంటిచిచ్చుచే మన్మథుని దహించి త్రిపురాసురులనెల్ల
జెండాడి నడిచిన్న శివుఁడుఁగాని, శివునకుఁ దండ్రియయ్యుఁ గర్మవశ్యులవలెఁ బుట్ట
తనంతటనే పుట్టినస్వతంత్రుఁడై, యేకకాలమునని నాలుగువేదముల నుచ్చరి
చు నాలుగుమొగములచే మిక్కిలి యతిశయమునొంది యుండు బ్రహ్మదేవుఁడుగా
వీరందఱు నొకటియైకాని, యుద్ధంబున రామునకు వధ్యుఁడై యున్నవాని నెంతమా
త్రము రక్షింపఁజాలరు' అనెను. అసమానుండైనయారావణుఁడు, హనుమంతుఁ
మాటిదప్పక చక్కటితోను విన్నఁదనములేకయుఁ జెప్పినమాట తనకప్రియము
మన్నందున కోపంబున కనుగ్రుడ్లుద్రిప్పుచు నమ్మహాకపిని జంప నాజ్ఞాపించినవాఁడయె
ఇది యేఁబదియొకఁడవసర్గము.

విభీషణుఁడు హనుమంతుఁడు దూతగాన చంపరాదని రావణునకుఁ జెప్పుట.

మహాత్ముఁడైనయాహనుమంతుఁడు చెప్పినయప్పలుకులు విని రావణుఁడు క్రో
ధంబున మెయిదెలియక యాకపిని వధింప నాజ్ఞాపించెను. దురాత్ముఁడగు రావణుఁ
డాహనుమంతుని నట్లుచంప నాజ్ఞాపించుటం జూచి, విభీషణుఁడు, ఆదూత తనకుఁ జె
పుచ్చినరీతినే తప్పక సందేశము తెలిపినవాఁడుగాని తానై చెప్పినవాఁడు గాఁడుగ
వధించుటకు సమ్మతింపఁడయ్యె. విభీషణుఁడు మంచిసెబ్బరలు వివేచించి కార్యము
నిశ్చయించువాఁడు గనుక రాక్షసప్రభుఁడు రావణుఁ డట్లు కోపమునొందియుం
డుటయు, హనుమంతుని కట్లు వధము ప్రాప్తించుటయుఁ దెలిసి యిఁక మీఁదఁ జేయ
లసినకార్యమును ఆలోచించెను. ఇట్లు చేయఁదగుకార్యమును నిశ్చయించు

హారినే సర్వవేదముల నుచ్చరించుటచే అతిశయము నొందినవాఁడు, ఇట్టివాఁడును శక్తుఁడుగాఁడు.
ద్రాదులు ఒక్కొక్కరుగాఁ గాకపోయినను అందఱును ఒక్కటిగాఁ జేరి రక్షింప శక్తులగుదురు
నఁగా, (నశక్తాః) శక్తులుగారు, (రామవధ్యం) రామునికి వధ్యుఁడైనవానిని, (త్రాతుం నశక్తాః) రక్షింపశ
గారు, (యుధి) యుద్ధమందు రక్షింప శక్తులుగారు; కాని రామునిశరణుఁజొచ్చి రక్షింప శక్తులగుద
యర్థము. ఇందు 'హిరణ్యగర్భస్సమవర్తతాగ్రే' 'తొలుత హిరణ్యగర్భుండుండెను' 'నసన్నాసచ్ఛివ ఏ
వలః' శివుఁడొక్కఁడుతప్ప మఱేదియు నున్నదిగాదు ఇంతకు ముందుండినదియులేదు' 'ఇన్ద్రో మాయా
పురురూపఈయతే' 'ఇంద్రుఁడు మాయలచేత గొప్పరూపము నొందుచున్నాఁడు' ఇత్యాదులచేత ప
వతలును ప్రసిద్ధులు నయినబ్రహ్మశివేంద్రులు ముగ్గురికన్న నధికుఁడగుట చెప్పఁబడినది. మఱియు ర
గా ప్రసక్తించిన ప్రధానదేవతలను నిరాకరించుప్రకరణమున విష్ణువును జెప్పకపోవుటచే రాముఁడే
మని ప్రతిపాదితమగుట తెలియునది—శ్రీ గోవిందరాజులు.



1202. దూతలు రావణునికడకు హనుమంతుని కట్టితెచ్చుట. రావణుఁడు హనుమంతునిఁ
జంప నాజ్ఞయిచ్చుట.

యంత, నపూజ్యముగా నాశత్రువును గెలువం జూచినతనయన్నను జూచి, మాటలం
దుఁ బండితుఁడు గావున నతనికి మిక్కిలియు హిత మగువచనమున 'రాక్షసేంద్రా!
మన్నింపుము. కోపము విడిచి ప్రసన్నుఁడవగుము. నాయీమాటను వినుము. మంచి
చెడుగులు తెలిసినసత్పురుషు లగు రాజశ్రేష్ఠులు దూతనుజంపరు. వీరా! ఈకపినిం జంపిం
చుట రాజధర్మమునకు విరుద్ధము; లోకాచారమునకును వ్యతిరిక్తము; నీయట్టివానికిని
సరియైనదియుఁ గాదు. సమస్త ప్రాణులలోపలను నీవే ధర్మముల నెఱింగినవాఁడవు,
కృతజ్ఞుండవు, రాజధర్మంబులందుఁ బండితుఁడవు, మంచిచెడుగులు దెలిసినవాఁడవు,
పరమార్థంబుల నెఱింగినవాఁడవు. నీవంటి విద్వాంసులును, ఇట్లు తగనియెడఁ, గోపము
బాఱిం బడుదురేని, శాస్త్రముల నెల్లఁ జదివి వివిధజ్ఞానములను బడయుట యంతయు
వట్టిశ్రమమే యగునుగదా? నీవు రాక్షసులకెల్ల ప్రభుఁడవు; పగవారిని జంపువాఁ
డవు; ఎట్టివారికిని జెనకరానివాఁడవు. నేను జెప్పినయీకారణమునుంబట్టి యిట్టి నీవు, కో
పముమాని ప్రసన్నుండవుగమ్ము. యుక్తమిది యయుక్తమిది యని నిశ్చయించి దూతకుఁ
దగినదండము విధింపుము' అనెను. రాక్షసేశ్వరుండగు రావణుఁడు విభీషణుని చెప్పిన
మాటవిని, మహాకోపము పయిఁగొనఁగా నతనితో 'శత్రుసూదనా! పాపాత్ములను
జంపుటచే నెంతమాత్రమును పాపముగలుగదు. కాఁబట్టి పాపచారి యగునీవానరునిఁ
జంపెదను' అని యుత్తరము సెప్పెను. విభీషణుఁడు బుద్ధిమంతులలో నెల్ల మేటి గాన,
రావణుఁడు మిక్కిలియు కోపమువలన అధర్మమునకు హేతువుగాను అపూజ్యాలకు
మాత్రమె తగునట్టుగాను. చెప్పిన యుపలుకువిని, పరమార్థ మగుకార్యస్వరూపమును
తెలుపువాఁడై, "లంకేశ్వరా! రాక్షసపతీ! కలఁక విడిచి ప్రసన్నుండవుగమ్ము. ధర్మాధర్మం
బుల రెంటినింగూర్చి మాటఁ జెప్పెదను వినుము. రాజా! 'ఏకాలమందును ఏస్థలమం
దునుగాని దూతలం జంపఁగూడదు' అని పెద్దలు చెప్పెదరు. 'కేవలము దూతగాఁడే;
శత్రువు నగునుగదా యందువా?' వీఁడు అక్షకుమారాదులను జంపి యింతింతనరాని
యప్రియము గావించి యున్నవాఁడగుటచే దూతమాత్రమె కాఁడు! మిక్కిలియు
గొప్పపగవాఁడు నగునే. ఇందులకు సందేహము లేదు. అయినను పెద్దలు దూతం
జంపఁగూడదని చెప్పెదరు. మఱి దూతకు బహువిధములయిన శిక్షలు చెప్పఁబడి
యున్నవిగదా. అంగములకు వికృతిగావించుటయు, చబుకుతోఁ గొట్టుటయు, తల
గొఱిగి ముండితుని గావించుటయు, (దూతకుందగిన) ముద్రవేయుటయు, నివి దూ
తకుఁదగిన దండములని పెద్దలు చెప్పినరు. దూతను జంపుటనుమాత్రము మన మె
ప్పుడుగాని విన్నదియుఁగూడ లేదు. ధర్మాధర్మంబులందు బుద్ధి చక్కఁగా పనుపడి,
ఈవిషయమున ఈకార్యము మంచిది యిది చెడ్డది యని వివేకముతో కార్యము నిశ్చ
యించునీవంటివాఁడు కోపమున కెట్లు చిక్కుపడును? వ్యవసాయపరులు కోపంబు
నడఁగ ద్రొక్కుదురుగదా! వీరా! ధర్మశాస్త్రమందును లౌకికాచారమునందును
శాస్త్రములు నెఱింగి దానిని మఱవకుండుటయందును, నీకు సాటియైనవాఁ డెవ్వఁ

డును లేఁడు; సకలదేవతలకన్నను, సమస్తాసురులకన్నను, నీవే యుత్తముఁడవుసుమీ! ఈ కపినిఁగూల్చుట శాస్త్రవిరోధమే కాదు; దీనివలన మన కేమియు గుణమును తోఁప లేదు. ఎవ్వరీవానరు నిచటికిఁ బంపిరో వారియెడ నీదండనముఁ బ్రయోగింపుము. ఇతఁడు మంచివాఁడైనఁగానీ, చెడ్డవాఁడైనఁగానీ, పరులు పంపఁగా వచ్చినాఁడు; పరాధీనుఁడుగాన యాపరులు చెప్పుమన్న మాటను జెప్పినాఁడు. ఇది యీదూతతప్పుగాదు. కాన వీఁడు వధమునకుఁ దగఁడు. రాజా! మఱియొకటి వినుము. *వీనిని జంపినపిదప, మహాసముద్రమును దాఁటి యీమనగట్టునకు రాఁగలఖేచరుఁడు మఱియొక్కఁడుండునట్లు నాకుఁ గనుపట్టలేదు. నీవు పగవారిపురంబుల గెలుచువాఁడవు. ఇట్లు వేఱొకఁడు గానఁబడనికారణమున నీవు వీనిని జంపుటకై ప్రయత్నము సేయరాదు. దేవేంద్రునితోఁగూడి దేవతలెత్తివచ్చినపుడు నీవు వారల నిట్లు జంపఁ బ్రయత్నము సేయఁదగుదువుగాని దూత యగునొకవానరుని యెడ నిట్టి ప్రయత్నము దగదు. నీవైరా యుద్ధప్రియుఁడవు. †వీఁడు నశించెనేని పిదప క్రొవ్వినవారై బహుదూరమగుటచే నిచటి రాలేక యున్న దుర్వినీతులగు రామలక్ష్మణులను నిచ్చటికిఁ దోడ్కొనివచ్చి నీతో యుద్ధమునకుఁ బూన్పఁజాలునట్టి దూత మఱియొకఁడు గలఁడని నాకుఁ దోఁపలేదు. రాక్షసులమనంబుల నీవుల్లాసపెట్టువాఁడవు. పరాక్రమంబును నుత్సాహంబును ధైర్యబును గలదేవాసురులకయినను నిన్ను గెలువ వలవిగాదు. ఇట్టి నీవు యుద్ధము రానుండఁగా దానిని బోఁగొట్టుకొనుట యుక్తము గాదు. నీకు హితులును శూరులును దానమానములచే నీకు వశులును, మహాగుణవంతంబు లగుకులంబుల జనించినవారును, ధీరులును, ఆయుధధారులలో నగ్రగణ్యులును, సద్భృత్యులు నగుయోధులు కోటానకోట్లుగా నున్నారు. అందువలన, నీయాజ్ఞంగొని కొందఱుయోధులు, నీసైన్యములో కొంతం దీసికొనిపోయి, మూఢులైనయా రాజకుమారులను రామలక్ష్మణుల నిరువురిని నిగ్రహించి పగవారికి నీప్రభావమునుఁ జూపుటకై పోవుదురుగాక అనెను. రాక్షసులకు నధిపుఁడును, దేవతాసమూహమునకు శత్రుండును, మహబలుండును నగు రాక్షసరాజముఖ్యుఁడు రావణుఁడు, తనతమ్ముఁ డగువిభీషణుఁడు విమదికించునట్లుగాఁ జెప్పిన యుత్తమవచనమును బుద్ధిగొని యాలోచించి యంగీకరిచినవాఁడయ్యె. ఇది యేఁబదిరెండవసర్గము.

---

* వీనిని జంపఁగా నిచటివృత్తాంతమును బోయి చెప్పువాఁడు లేకుండుటవలన రామలక్ష్మణులిచట రాకుందురుగాన యాశత్రువులను రూపుమాపుట నీకుఁగలుగదు. వీనిని దంపకవిడిచినచో నయి వారలం దెచ్చునుగాన నీకు యత్నము లేకయే శత్రునాశము సిద్ధించునని భావము.

† 'యుద్ధప్రియుఁడ' వగుటచే యుద్ధమందలి పరాక్రమమును జయమువలని కీర్తియు నీ కిష్టముగాన వీనిని జంపినయెడల నవి రెండును సిద్ధింపవని భావము. ఇట రావణుఁడు రజఃప్రకృతి యగుట వాని ప్రకృతి కనుగుణముగా యుద్ధాదులు చెప్పియు రాముని దుర్వినీతుఁడని నిందించియు హనుమంత ధింపకుండునట్లు విభీషణుఁడు చేయుచున్నాఁడని తెలియునది.

రావణునాజ్ఞచే హనుమంతునితోఁకకు రాక్షసులు నిప్పంటించి లంకయంతయుఁ ద్రిప్పుట. సీత కిది తెలిసి యగ్ని దేవునిఁ బ్రార్థింపఁగా నతండు హనుమంతునకుఁ జల్లనగుట. హనుమంతుఁడు కుఱుచడై కట్లు ద్రెంచుకొని రాక్షసవర్గమును ధ్వంసము సేయుట.

మహాబలుఁ డగు రావణుండు, తనతమ్ముఁ డగువిభీషణుఁడు దేశకాలంబులకుఁ దగునట్లు చెప్పినమాటవిని, 'నీవుచెప్పినది చక్కఁగానున్నది. దూతనుజంపుట నింద్యమే. వీని కెట్లయినను వధముతప్ప వేఱొకశిక్ష విధింపవలయును. కోఁతులకుఁ దోఁక ప్రియ మయినయలంకారముగదా. కాఁబట్టి వీనితోఁకఁ గాల్పుఁడు. వీఁడు కాలిన తోఁకతో తనయొడయనియొద్దకుఁ బోవుఁగాక. ఇఁక వీనిమిత్రులును దాయాదులును, బాంధవులును ఆప్తులును అందఱును, అంగవికృతినొంది స్రుక్కి విన్ననై పొక్కుచున్న వీనిని జూతురుగాక' యనిచెప్పెను. రాక్షసేశ్వరుఁడు రావణుఁడు 'వీనిని, గాలినతోఁకతోనే. పట్టణమున చతుష్పథములందును తక్కినచోట్ల నంతయుఁ ద్రిప్పుఁడు' అని యాజ్ఞాపించెను. రాక్షసులు రావణుఁ డట్లాజ్ఞాపించినది విని, కోపంబున స్రుక్కుచు, చినిఁగినగుడ్డపేలికలను హనుమంతునితోఁకకుం జుట్టిరి. అట్లు వారలు తనతోఁకకు గుడ్డపేలికలను జుట్టుచుండఁగా హనుమంతుఁడు, అడవియందు దెండినకట్టెలకుఁ దగులుకొన్నయగ్నివలె వృద్ధిఁబొందెను. అంత నారాక్షసులు గుడ్డపేలికలు చుట్టినతోఁకను నూనెతోఁదడిపి నిప్పంటించిరి. ఆ హనుమంతుఁడు రోషంబును నీసును మనంబున దీపింప, ముఖం బెఱ్ఱనై బాలసూర్యునివలెఁ జూపట్ట, మండుచున్న తోఁకను గిఱ్ఱునఁ ద్రిప్పి యారాక్షసుల నందఱను బాఱఁగొట్టెను. అంత లంకలోఁగల రాక్షసులు హనుమంతుని వాలమునకు నిప్పు దరికొలుపుటనువిని, సంతుష్టులై స్త్రీలను బాలురను వృద్ధులనుంగూడి దానిని జూడఁబోయిరి. క్రూరు లగునారాక్షసు లందఱును నొక్కటిగాఁగూడి మరల తన్ను బంధింపఁగా, వీరుండగు నావానరోత్తముఁడు, అప్పటికిఁ దగిన యాలోచనముతో 'నేను బద్ధుఁడై యున్నను, ఈరాక్షసులు నాబలుపున కెంతమాత్రము నిలువఁజాలరు సరే. ఈ పాశములను ద్రెంచుకొని, ఎగిరి యొక్కపెట్ట నీరాక్షసులనెల్ల మరలఁ జంపివైతును. దురాత్ములయినయీరాక్షసులు, నాయేలిక యగురాముని హితముకొఱకు నిందుఁ గ్రుమ్మరుచున్న నన్ను, తమయొడయఁడగు రావణునాజ్ఞచే బంధింతురేని, దీనివలన నాకెంతమాత్రము ప్రతీకారముఁ జేయుట గలుగదు. ఇది నాకొకనరకుగాదు. ఏలన, నేను యుద్ధమున రాక్షసుల కందఱకును నొక్కఁడనే చాలుదును. అయినప్పటికిని, రాముఁడు తానే రావణునిం జంపునట్లు ప్రతిజ్ఞ చేసినాఁడు. కావున యాప్రతిజ్ఞను దీర్చి యతఁడు సంతోషమును నొందుఁగాకనియు, వీరలు నన్ను లంకయంతయుఁ ద్రిప్పెదరుగావున మరల లంకనంతయుఁ జూడవలసి వచ్చునని—

నేను రాత్రియందు లంకను జూచితిని. దాని రక్షకై కావించిన దుర్గములును గావించి
యున్న పద్ధతులును, చక్కఁగాఁ జూడలేదు. కాఁబట్టి ప్రాతఃకాలంబున నల్లెల్ల తప్పక
చూడవలయును. ఇంతకే యీరాక్షసులు నన్ను బంధించియున్నారుగదా; ఇంకను
నిచ్చవచ్చినట్లు నాతోఁకను నిప్పురగిల్చి నన్నుఁ బీడింతురుగాక. ఇందువలన నామనస్సున
కెంతమాత్రమును గుందు లేదు' అనుకొనెను. అంత నారాక్షసులు కపికులతిలకుండును
బుద్ధియందు మిక్కిలిగొప్పవాఁడును బలవంతుఁడునగు నావానరోత్తముని, తనయాకా
రమును గప్పిపుచ్చుకొని యుండుటచే నిట్టివాఁడని పూర్ణముగాఁ దెలియక సంతు
ష్టులై పట్టి తీసికొనిపోయిరి. క్రూరకర్ములారాక్షసులు, శంఖము లూఁదుచు, భేరు
లు వాయించుచు, సింహనాదములు సేయుచు చప్పటలుచఱచుచు బుజములు పట్టికొ
నుచు, ఆపట్టణమంతయు మ్రోయఁగా, ఆకపిని నం దెల్లయెడలఁ ద్రిప్పిరి. పగవారి
నడంపఁ జాలినయాహనుమంతుఁడు, రాక్షసులు తన్ను వెంబడించి వచ్చుచుండఁగా,
సుఖముగాఁ బోవుచు, రాక్షసులమహాపట్టణ మగునాలంకనంతయుఁ బరిశోధించెను.
అంత నామహాకపి, నానావిధములగు విమానములను, సంవృతములయి యున్న భూ
భాగములను, చక్కఁగా నేర్పఱుపఁబడియున్న యిండ్ల ముంగిళ్లనుం జూచెను. వా
యుపుత్త్రుఁడగు హనుమంతుఁడు, ఇండ్లు క్రిక్కిఱిసి యున్న వీథులను, నాలుగు వీథులు
గలయు స్థలములును, పెద్దవీథులును, చిన్నవీథులను, చిన్నగృహములును, ప్రచ్ఛన్న
ద్వారములును మేఘసమానములయిన గృహములనుం జూచెను. అచ్చటచ్చట జదు
కములందును, చతుస్స్తంభమంటపములందును, రాజమార్గమునందును, రాక్షసు
లెల్ల హనుమంతుని 'వేగులవాఁడు' అని చాటుచుం బోయిరి. అచ్చటచ్చట స్త్రీలును,
బాలురును, వృద్ధులును, మండుచున్నతోఁకతోఁ గూడినహనుమంతుం జూడ నున్ము
ఖులగుచు, కౌతుకముతో, నిండ్లనుండి బయలు వెడలిరి. అంత హనుమంతునితోఁక
కొన నిప్పంటింపఁబడి మండుచుండఁగా, వికృతములయినకన్నులు గలయారాక్షస
స్త్రీలు ఆ యప్రియవార్తను సీతాదేవితో 'సీతా! ఇంతకుమునుపు నీతో నెవ్వఁడో
మాటలాడిపోయినాఁడో, ఎఱ్ఱనిమూతి గలయాకోఁతిని తోఁకకు నిప్పంటించి యి
దిగో యూరంతయుఁ ద్రిప్పుచున్నా'రని చెప్పిరి. సీత, క్రూరమైన యామాటవిని, తన
ప్రాణములనే యపహరించినట్లు, మిక్కిలియు శోకంబునం బొక్కుచు, నగ్నిహోత్రు
ని నుపాసించినదయ్యె. అప్పు డాయమ, హనుమంతునకు మంగళం బొనగూర్పఁగో
రినది. ఆవిశాలాక్షి, శుద్ధమతియై యగ్నిహోత్రు నుపాసించుచున్నదై, 'నేను పతిశుశ్రూ
ష చేసినదాననేని, తపమాచరించినదాననేని, నాకుఁ బాతివ్రత్యము గలదేని, హను
మంతునకుఁ జల్లనగుము. బుద్ధిమంతుఁడగు నారామునకు, నాయందేదేని యొక్కిం
త దయయుండునేని, నాకింక మీఁద గొంతభాగ్యము అనుభవింప మిగిలియుండునేని,
హనుమంతునకుఁ జల్లగానుండుము. నేను పాతివ్రత్యసంపన్న నగుదుననియు, రా
మునిం బొందవలయునని యే యాతురపడుచుందుననియు ధర్మాత్ముం డగునాహను

మంతుఁడు (లేక రాముండు) ఎఱుంగునేని, హనుమంతునకుఁ జల్లగానుండుము. * పూజ్యుండను సత్యప్రతిజ్ఞుండు నయినట్టిసుగ్రీవుఁడు నా కిష్టుఁడు గలిగి యున్నయీ దుఃఖసముద్రమునుండి నన్నుత్తరింపఁ జేయునేని, నీవు హనుమంతునకుఁ జల్లనగుము' అని ప్రార్థించెను. అంత హనుమంతునితోఁకయందలియగ్ని లేడివంటి కన్నులు గలసీతకు, హనుమంతునకు భయములేదు మంగళమే యని తెలుపునట్లు, ప్రదక్షిణము లయినజ్వాలలతో మిక్కిలియు వాఁడిసెగ లెగయ, నెమ్మది జ్వలించినవాఁడయ్యె. హనుమంతునితోఁకయందలి యగ్నితోఁ గూడియున్న యతనితండ్రి వాయుదేవుఁడును సీతకు మనస్సు దిటవు గలుగునట్లుగా, మంచుగాలివలెఁ జల్లగా వీచెను. అట్లు తనతోఁక గాలుచుండఁగా హనుమంతుఁడు తనమనంబున 'నాతోఁకయం దిదిగో నిప్పు మిక్కిలి మండుచున్నది. ఇది నన్నంతటను దహింపకున్నదే. ఇదెట్లు? ఈనిప్పు పెనుమంటలు గలిగియే కనఁబడుచున్నది. కాని నాకుఁ గొంచెమైన పీడ గలిగింపదు. ఈయగ్ని నాతోఁకకొనయందు, చల్లనివగు చందనము వట్టివేరు మొదలగువానిని మెదిపి పూసినట్లు, చల్లగానున్నది. ఇందుల కేమికారణము? ఒకవేళ దీనికిఁ గారణమిది యని స్పష్టమయినది. నేను సముద్రము దాఁటునప్పుడు, సముద్రమునందు పర్వతరూపముగా నొకయాశ్చర్యమునుఁ జూచితిఁగదా. నీళ్లనడుమఁ గొండఁబుట్టుట రాముని ప్రభావమువలననే. అటువలెనే నిప్పుచల్లనగుటయు నతని ప్రభావమువలననే యగును. ఇది నిశ్చయము. సముద్రుఁడును బుద్ధిమంతుఁడునగు మైనాకుఁడును రామునికి మేలుసేయునంత తొందరపడఁగా, ఇఁక నగ్నిహోత్రుఁడు మాత్రము రామునకై యంత తొందరపడ కేలయుండును? సీతాదేవి దయవలనను, రాముని ప్రభావమువలనను, నాతండ్రి యగువాయుదేవునితోఁడి స్నేహమువలనను, ఈయగ్నిహోత్రుఁడు నన్ను దహింపకున్నాఁడు' అని తలపోసినవాఁడయ్యె. వానరతిలకుండగు నాహనుమంతుఁడు మరల నిటమీఁదఁ జేయవలసినకార్యమును గుఱించి కొంచెము సేపాలోచించెను. అంత నా మహాకపి, వేగంబునఁ బయికెగిరి సింహనాదము సేసెను. అంత శ్రీమంతుఁ డాహనుమంతుఁడు, పర్వతశిఖరమువలె మిక్కిలియుం బొడవై రాక్షససంచారము ముడిఁగియున్న పురద్వారమును జేరెను. పర్వతసమానుం డగునాధీరుఁడు, క్షణంబున మరల మిక్కిలియుఁ గుఱుచనివాఁడై బంధములన్నియు వదల్చుకొనెను. ఆ శ్రీమంతు డట్లుబంధనము లన్నియు వదల్చుకొన్నంతనే, మరలఁ బర్వతాకారుఁడై, నలుదిక్కులం జూచి బహిర్ద్వారమున వైచియున్న యొక్కయినుపగుదియను గాంచెను. మహాబాహుఁడగునావాయుపుత్రుఁడు హనుమంతుఁడు, ఆయినుపగుదియం జేకొని మరలఁ దనకుఁ గాపున్నరాక్షసులనెల్ల రూపుమాపెను. యుద్ధంబునం బ్రచండపరాక్రమము మెఱయు నాహనుమంతుఁడు, ఆరాక్షసులను జంపి, మరల లంకతట్టు చూచుచును, తోఁకయందలి యగ్నిజ్వాలలు జ్వలించుచుఁ దన్నుఁ జుట్టు

* దీనివలన సీత దనదుఃఖమును [illegible] నిది జ్ఞాపకముగాఁ గొన్నదని తో[illegible]యునది.

గప్పఁగా, కిరణసమూహములచేఁ గప్పఁబడి, తేజఃపుంజమై తులకించు సూర్యుండుం బోలెఁ బ్రకాశించినవాఁడయ్యె. ఇది యేఁబదిమూఁడవసర్గము.

హనుమంతుఁడు తనతోఁకయందలి నిప్పుచే విభీషణుని గృహముతప్పఁ దక్కినరావణాదిరాక్షస గృహములనెల్లఁ గాల్చివైచుట.

హనుమంతుం డంత నట్లు తనకోర్కి యీడేర్చుకొని, లంకను జూచుచు, ఉత్సాహం బంతకంతకు వృద్ధిఁబొంద, యిఁకఁ జేయవలసినమిగిలి కార్య మేదియని తనలో 'ఇప్పుడిచ్చట నీరాక్షసులకు మరల మిక్కిలియు సంతాపమును బుట్టించుకార్యము నేను జేయక మిగిలియున్న దింక నేమైనను జేయవలసియున్నదా! మునుముందు అశోకవనమును విఱిచితిని. మేటిరాక్షసులఁ గొందఱఁ జంపితిని. సేనలోఁ గొంతభాగమును రూపుమాపితిని. ఇఁక నీపట్టణపుదుర్గమును నాశము సేయవలసిన దొకటియె మిగిలియున్నది. నే నీదుర్గమునుగూడ నాశము సేయఁగా, అంతట నేను సముద్రము దాఁటుట మొదలగు కార్యములందుఁ బడిన శ్రమమంతయు సఫలమగును. ఈదుర్గనాశనకర్మమునకు ప్రయత్నము కొంచెమే చేయవలసియున్నది. దీనినిగూడఁ జేసినంత, నా శ్రమమంతయు సఫలమగును. నాతోఁకయందు జ్వలించుచున్న యీయగ్నిహోత్రుఁడు మిక్కిలిచల్లనై నాకు మహోపకారము సేసినాఁడే. ఇతని కీ మేటిగృహముల నాహుతియిచ్చి తృప్తి సేయుట న్యాయ్యము' అని చింతించెను. * అంత హనుమంతుండు మండుచున్నతోఁకతో, మెఱపుతోఁగూడిన మేఘమువలెఁ జూపట్టుచు, లంకాపురమందలి యిండ్లపై తిరుగులాడెను. ఆ హనుమంతుఁడు ఉద్యానవనములను ప్రాసాదములను జూచుచు నెంతమాత్రమును భయములేక రాక్షసులయిండ్ల నన్నింటికిఁ దిరిగెను. ఆహనుమంతుఁడు వేగవంతుండును వాయుసమానుఁడును బలశాలియును. వీర్యయుక్తుండు నగుటం జేసి, ప్రహస్తుని యింటిపయి కెగిరి, యచ్చట నిప్పుముట్టించి, యంత మహాపార్శ్వునియింటిపయి కెగిరెను. హనుమంతుఁడు అంత మహాపార్శ్వునింట కాలాగ్నిజ్వాలంబోని యగ్నిం దరికొలిపెను. అంత మహాతేజుండగు నా వానరసత్తముఁడు, వజ్రదంష్ట్రునియింటికిని శుకునిగృహమునకును, బుద్ధిమంతుఁడగు సారణుని గృహమునకును, నెగిరి యం దెల్ల నిప్పుముట్టించెను. అట్లు వానరయూథనాథుఁ డగుహనుమంతుఁడు, ఇంద్రజిత్తుగృహమును, దహించెను. అంత, నతఁడు జంబుమాలిగృహమును సుమాలిభవనమును దహించెను. మహాతేజుండయిన యా వానరోత్తముఁడు, అట్లు క్రమంబునఁ బ్రతిగృహంబును దిరుగుచు, విభీషణుని భవనమునుమాత్రమువిడిచి, రశ్మికేతుపుగృహమును. సూర్యశత్రుపుమందిర

---

* పూర్వము బంధములు విడుచుటకు దేహము కుఱుచచేసికొన్నపుడు కార్యార్థము తోఁకయందలి యగ్నివత్తి నట్లె పెట్టుకొనియుండెనని తెలియుచున్నది.



1208. హనుమంతుఁడు తనతోఁకయందలి నిప్పుచే లంకను గాల్చుట.

మును, హ్రస్వకర్ణుని యాలయమును, దంష్ట్రునినిలయమును, రోమశుండను రాక్షసుని మందిరంబును, యుద్ధోన్మత్తుని యగారంబును, మత్తుని యాలయమును, ధ్వజగ్రీవుని సదనంబును, భయంకరుం డగు విద్యుజ్జిహ్వుని వేశ్మంబును, హస్తిముఖుని నివేశనమును, కరాలపిశాచుల నికేతనములను, శోణితాక్షుని గృహమును, కుంభకర్ణుని మందిరమును, మకరాక్షుని భవనమును, యజ్ఞశత్రు బ్రహ్మశత్రువుల సద్మంబులను, నరాంతకుని వేశ్మంబును, కుంభుని నికేతనమును, దురాత్ముండైన నికుంభుని యావాసమును, దహించినవాఁడయ్యె. మహాకీర్తిమంతుఁ డగు నాకపివరుఁడు, మిక్కిలి యుత్తమములయిన యాయా గృహములందు, మిక్కిలియు సంపన్నులగు రాక్షసులు సంపాదించి సంతరించియున్న మణులు ముత్తెములు పగడములు మొదలైన సంపదసొంపులన్నియు దహించెను. ఆ వీర్యవంతుఁడు, రాక్షసులందఱి గృహములందును నిప్పుముట్టించుచుఁ గడచిపోయి యంత రాక్షసేశ్వరుఁ డగు రావణుని గృహంబునకుం బోయెను. ఆగృహము నానారత్నములచే నలంకృతమై మేరుమందర పర్వతములవలెఁ బొడవును వెడలుపును గలిగి, సమస్తమంగళద్రవ్యములతోను గూడి, గృహములందెల్లఁ బ్రధానమై వెలుఁగుచుండెను. ఆ గృహంబునకును వీరుఁ డా హనుమంతుఁడు నిప్పు దరికొలిపి, ప్రళయకాలమేఘమువలె బిట్టుగా నార్చెను. *అప్పుడు వాయువును గూడుకొనఁగా నగ్నిహోత్రుఁడు మిక్కిలి వేగమును మహాబలమును బొంది, ప్రళయకాలాగ్నివలెఁ బ్రజ్వలించుచుఁ బైపయి వర్ధిల్లనాగెను. వాయువు, మండుచున్న యగ్నిహోత్రమును, ఆయాగృహములపయి, వ్యాపింపఁ జేయుచుండెను. వాయువు తోడ్పడుటం జేసి, యగ్ని, యతివేగమున లంకనంతయు వ్యాపించెను. బంగారుకిటికీలు గలిగి ముక్తామణిమయములును రత్నమయములునై యొప్పు గొప్పగొప్ప గృహములు కాలి నేలం గూలినవి. అట్లు విఱిగిపడిన ప్రాసాదములు, పుణ్యము నశింపఁగా, సిద్ధులవిమానంబులు ఆకాశంబునుండి పడునట్లు నేలం గూలినవి. అంత రాక్షసులందఱును దమగృహములను గాపాడుకొనుట కుత్సాహంబు చెడి వెంపు సొంపుదక్కి పరుగులెత్తుచు 'అయ్యో! వీఁడు సాక్షాదగ్నిహోత్రుఁడే; వానరరూపమున నిచటికి వచ్చినాఁడు, ఇదినిజము' అని యాక్రోశింపఁగా ఆశబ్దము తుములమై వినఁబడినది. † నిప్పుల నెత్తికొనియున్న స్త్రీలు కొందఱు, నిప్పు చుట్టుముట్టికొన్న మేడలపయినుండి, రోదనములుసేయుచు, కురులు విడఁ దటాలునఁ గ్రిందంబడిరి. అప్పు డట్లు మేడలపొడవునుండి పడుచున్న యాస్త్రీలు,

* ఇంతవఱకు రావణాదులకు అగ్నియును వాయుదేవుఁడును భయపడి యుండిరి కాని, ఇపుడు రాక్షసులకు క్షయమును దేవతలకు బలాభివృద్ధియు సమీపమగుట నెఱింగి భయమువిడిచి యుద్ధమును గల రని తెలియునది.

† రుద్రుఁడు సుకేశవంశంబునఁ బుట్టినవారికిఁ బుట్టినప్పుడే తల్లియంత యుండునట్లుగా వర మిచ్చియున్నను తక్కినవంశములవారికి నావర మియ్యలేదు. అట్టివారును లంకం గలరు గాన వారికి సువులుగలరని తెలియునది.

మేఘములనుండి పడుచున్న మెఱపులుంబోలె వెలింగెను. ఆహనుమంతుఁడు,వజ్రములు, పగడములు, వైడూర్యములు, ముత్తెములు, వెండి మొదలగు నానారత్నములతోఁ గూడియుండుటచే నానావిధములై యొప్పుచున్న గృహములనుండి, యగ్నివేఁడిమికిఁ గరఁగి బంగారు మొదలగునవి కాఱుచుండఁగాఁ జూచెను. ఎంతకట్టె లున్నను గడ్డి యెంతయుండినను నగ్ని తృప్తిఁబొందదయ్యె. అగ్ని నంటముట్టించినను హనుమంతుఁడు తృప్తినొందఁడయ్యె. రాక్షసులుచచ్చి యెన్నిపీనుఁగులు పడినను భూమియుఁ దృప్తి నొందకుండెను. అప్పుడు అగ్నిజ్వాలలు తాము దహించు నయ్యావస్తువుల గుణవిశేషములచే, ఒక్కచోట మోదుగుపువ్వులవలెను, ఒక్కొక్కచో బూరుగుపువ్వులవలెను, వేఱొక్కచో కుంకుమపువ్వులవలెను, ప్రకాశించెను. వేగవంతుఁడును మహాత్ముఁడు నగుహనుమంతుఁడు, * రుద్రుఁడు త్రిపురములను దహించినట్లు, లంకాపురమును దహించెను. అంత హనుమంతుఁ డతివేగంబున గృహంబులయందు దరికొల్పి విడిచిన యగ్నిజ్వాలాసమూహములును పైపయి సాగించుచు భయంకరమైన వేంద్రముతో ధగధగమండుచు లంకాపురమున కాధారభూతమగు త్రికూటాచలపుశిఖరమునఁ బెచ్చుపేచినది. అంత నాయగ్ని, వాయువుతోఁగూడి ప్రళయకాలాగ్నివలె నురవడించుచు, ఆకాశమునంటి, పొగలులేనిమంటలతో నిండనంతయు దరికొని, రాక్షసులదేహములనెడియాజ్యముచే జ్వాలలు సెలంగఁగా వృద్ధిఁబొందినదయ్యె. ఆమహాగ్ని, కోటిసూర్యులకు సాటియై, మిక్కిలి కాంతివెలుంగుచు,లంకనంతయు నిశ్శేషముగా చుట్టుముట్టికొని పిడుగులవంటి బిట్టుచప్పుళ్లు పెక్కింటిచే బ్రహ్మాండమునంతయు బగులఁగొట్టినట్లు మిక్కిలియు బెడిదమై ప్రకాశించుచుండెను. అచ్చట, నయ్యగ్ని మహత్కాంతిగలిగి, మోదుగుపూలంబోని జ్వాలలతో,ఆకాశమువఱకుఁ బెరిఁగి వ్యాపించినదయ్యె. మునుమున్న,ఇండ్లుకాలి చల్లారునప్పుడు పుట్టినల్లనిపొగలు తెమ్మెరలను గ్రమ్ముకొనఁగా, నచటిమేఘములు నల్లకలువలకాంతిగలిగి నిలయుచుండినవి.అందుజ్ఞానాధికులగురాక్షసులందఱును గుంపులుగుంపులుగాఁ జేరి, ఆలంకాపురముఁ బ్రాణిసమూహములును గృహములును వృక్షములును క్షణమాత్రంబున దగ్ధమగుటను జూచి 'ఇతఁడు వజ్రాయుధముదాల్చి వృత్రాసురునిఁ జంపిన దేవనాయకుండగు నింద్రుడో! లేక సాక్షాద్యముఁడో! వరుణుఁడో! వాయువో! రుద్రుఁడో! అగ్నియో సూర్యుఁడో!కుబేరుఁడో! చంద్రుఁడో! తెలియకున్నది. వానరుఁడుమాత్రము కాద సాక్షాత్కాలుఁడే తా నయియుండును. సకలలోకములకును తాతయై సర్వమును రించువాఁ డగునలుమొగముల బ్రహ్మ రాక్షసులనందఱను రూపు మాపవలయున

* '[illegible] సంస్పర్శం [illegible] మహేశ్వరః' 'అమిత తేజుండగు భగవంతునకు శివునకు విష్ణువు అగ్నిగావున మేరు ధనువును వాసుకి యల్లెత్రాడుగాను [illegible]' అన్నట్లు విష్ణువుచేరి శివతేజ మావ్యాపించుటచే శివుఁడు త్రిపురలను దహించినట్లు హనుమంతుఁడు లంకఁగాల్చినవాఁడని తెలియునది. గోవిందరాజీయము.

ప్రాసఁగా, ఆయనకోపము, ఇట్లు వానరరూపము దాల్చి యిచ్చటికి వచ్చినదా యేమి? లేక, పరిచ్ఛేదములేనిదై, చక్షురాదు లగునింద్రియములకు గోచరింపనిదై, మనస్సుచేతనైన నిట్టిదట్టిదని చింతింప నలవిగాక, యద్వితీయమై, బ్రాహ్మంబు నగుపరమవైష్ణవతేజస్సే, ఇట్లు రాక్షసుల నాశము సేయుటకై, యసాధారణమగు తనయాశ్చర్యశక్తిచే, వానరరూపము దాల్చి యిపు డిచటికి వచ్చెనా యేమి?' అని యిట్లు గుజగుజలాడుకొనిరి. అంత, లంకయందు రాక్షసులును, గుఱ్ఱములును, రథములును, గజములును, పక్షిసమూహములును, మృగములును, వృక్షములును, దటాలున నగ్నిదగ్ధములుగాఁగా, అయ్యైప్రాణుల యాక్రోశములవలన దొమ్మిగా పెద్దరోదనధ్వని వినఁబడినది. రాక్షసులు కాలి దూలునపుడు 'అయ్యో! తండ్రీ! హా ముద్దులకొడుకా! అయ్యో! నాగారామా! హా స్నేహితుఁడా! అయ్యో! సమస్తసుఖములతో నిండి నోఁచిన పెనుసుకృతములకెల్ల ఫలముగాఁగలిగిన జీవనమా!' అనియిట్లు తండ్రులు మొదలగువారిని బేర్కొని పలువిధములఁ గూయుచుండఁగా, ఆధ్వని మిక్కిలియు తీవ్రమై వినుట కెంతయు భయంకరముగానుండెను. హనుమంతునికోపోద్రేకమున లంకయంతయు నగ్నిజ్వాలలు చుట్టుముట్టియు, మేటివీరులు చచ్చియు, భటులందఱుఁ దిరుగుడువడియు, నిట్లు గీడ్పడియుండుటం జేసి. యది శాపముచే నొక్కపెట్టు హతమయినట్లు చూపట్టెను. తొట్రిలంబడుచు దిగులుగొని, దుఃఖమునఁ దూలిన రాక్షసులుగలిగి, మంటలు పయిపయి జ్వలించుచున్న యగ్నిచే మచ్చముడిఁగి, యున్నలంక బ్రహ్మదేవుని కోపమునఁ బ్రళయకాలమునఁ గొట్టుపడి దగ్ధమగుచుండు భూతలమువలె మహాధైర్యవంతుఁ డగుహనుమంతునకుఁ జూపట్టెను. వాయుకుమారుఁ డగుహనుమంతుఁడు, మేలయిన వృక్షములతోఁ గూడినయశోకవనమునంతయు విఱిచి,యుద్ధంబున గొప్పరాక్షసులను జంపి, యుత్తమము లయిన గృహపంక్తులు గలయాలంకాపురినిదహించి,యంత నూరకుండెను. విచిత్రమగు త్రికూటాచలశిఖరప్రదేశమున నెలకొని, యావానరరాజసింహుఁడు, తోఁకయందు ధగధగ మండుచున్న యగ్నిజ్వాలలసమూహములు కిరణపటలమువలె విలసిల్లఁగా, కిరణసమూహముతోఁ గూడిన సూర్యునివలెఁ దేజరిల్లుచుండెను. మహాత్ముఁ డాహనుమంతుఁడు, రాక్షసులను మిక్కిలియుఁ బెక్కండ్రం జంపి, పెక్కువృక్షములుగలయాయశోకవనమును విఱిచి,రాక్షసులగృహంబుల నిప్పంటఁగొల్పి. యంత మనంబున రామునొద్దకుఁ బోవంగోరెను. అంత వానరవీరులకెల్లఁ గన్నాకై, మహాబలుండును,వాయువునకుంబోలె మిక్కిలి వేగంబుగలవాఁడునై,మహాబుద్ధిగలిగి బలవంతులందెల్ల మేటియై యొప్పునవాయుకుమారుని హనుమంతుని, దేవతలందఱును గుంపులుగొని ప్రస్తుతించిరి. మహాతేజుఁ డయినయాకపిరాజు, అశోకవనము విఱిచి, యుద్ధంబున రాక్షసులను జంపి. రమణీయం బగులంకాపురినంతయు దహించి యొప్పుచుండెను. అప్పుడు దేవతలును గంధర్వులును, సిద్ధులును మహర్షులును, ఆలంకాపురమంతయు మిక్కిలి దగ్ధమగుటను జూచి పరమాశ్చర్యమునొందిరి. భూతముల

న్నియు మహాకపి యగునాహనుమంతునిఁ జూచి, ప్రళయకాలాగ్నియని తలంచి భయంపడినవి. దేవతలును, మునివరులును, గంధర్వులును, విద్యాధరులును, నాగులును, యక్షులును, సమస్తభూతములును లంకాపట్టణ మట్లు దగ్ధమగుటకు నెంతయు సాటిలేని పరమప్రీతిం బొందినవారయిరి. ఇది యేఁబదినాలుగవసర్గము.

—•◆•—

హనుమంతుఁడు, సీతయు దగ్ధ యయ్యెనోయని చింతించి చారణవాక్యములచే నామె కుశలము నెఱిఁగి మరల నామెను జూచి పోవ్వోని ప్రయాణమున కుద్యోగించుట.

మహాబలుఁడగు నా వానరసత్తముఁడు హనుమంతుఁడు లంకనంతయు దహించి, యంతట తోఁకను సముద్రమునముంచి యందలి యగ్నిని జల్లార్చెను. హనుమంతుం డంత, మిక్కిలి యగ్గిం బడి కాలుచు, చెడి చీకాకయి, రాక్షసనమూహములు చెదరిచెదరి, యున్న లంకాపురమునుజూచి యంత తనలో తాను నిట్లు చింతించువాఁడయ్యె. అతనికి మనసున మిక్కిలియు భయముగలిగినది. అతఁడు తన్ను నిందించుకొని నిందంమకొనెను. అంత నతఁడు తనలో 'నే నీలంకను దహించితినే! ఏమికార్యమిది చేసితిని? తెలుపేకదా. ఎవ్వరు కోపము రేఁగినపుడు, మండుచున్న నిప్పును జలముచేఁ జల్లార్చునట్లు, ఆకోపమును బుద్ధిచే నడఁచుకొందురో, మహాత్ములయినయాపురుషశ్రేష్ఠులే, పుణ్యవంతులు. కోపమునొందినవాఁ డెవ్వఁడు పాపము సేయకుండును? కోపమునొందినవాఁడు గురువులనుగూడఁ జంపును. కోపమునొందిన మనుజుఁడు పరుషవాక్యముల సజ్జనులను దిరస్కరించును. కోపము నొందినవానికి నెప్పుడుగాని 'ఈమాట చెప్పఁదగును. ఇది చెప్పఁదగదు' అని తెలియదు. ఎచ్చటఁగాని కోపాత్మునకు చేయఁగూడనికార్యమును, చెప్పఁగూడనిమాటయు నేదియు లేదు. ఎవ్వఁడు, పాము జీర్ణించిన కుబుసమును విడుచునట్లు. తనకుఁ గలిగినకోపమును, ఓరుపుననే యడఁచివుచ్చునో యతఁడే పురుషుఁ డనఁబడును. నే నాబిడ సీతయున్నదని తలంపక లంకను నిప్పువెట్టితినే! కాన స్వామిఘాతుకుఁడను, పరమ దుర్బుద్ధిని, సిగ్గుమాలినవాఁడను, మిక్కిలియు పాపిష్ఠుఁడను. ఇసీ! నా బ్రతుకు పాడై పోవుఁగాక. ఈలంక యేమో దహింపఁబడినైనది. పూజ్యురాలగు సీతయు నిం దుండుటచే కాలిపోయి యుండునేని, నేను తెలివిమాలి, యేలినవాని కార్యమును హతము చేసినవాఁడనగుదును. ఇది నిజము. ఎందుకొఱకు నింత ప్రయత్నమంతయుఁ జేయఁబడినదో, యాకార్యమంతయుఁ దూలిపోయినది. ఏలన, నేను లంకను గాల్చునపుడు సీతను రక్షింపనయితిని! సముద్రమును దాఁటి సీతయున్నచోటు గనుఁగొని రామునకుఁ దెలుపునట్టి యీ గొప్పకార్యము నకుఁ జూని యందుఁ జాలవఱకు సాధించినైనది; ఇఁక రామునకుఁబోయి తెలుపవలసినది కొంతయే యిందు మిగతగానున్నది. సీత దగ్ధయగుటచే, ఈ పెనుకార్యమునం దామిగత నెలవేలనందున, తుద కిది సంపూర్ణముగాఁ జేయనట్టైనది. ఇందులకు



1212. హనుమంతుఁడు తనతోఁకయందలి నిప్పును సముద్రములోఁ జల్లార్చుట.

సందేహములేదు. అయిన నేమి! నేను క్రోధంబునకు లోనై మైమఱచి, యీ
కార్యమును మూలముట్టుగనే నాశముచేసి వైచితిని. సీత నిశ్చయముగా నశించియే
యుండును. ఏలన లంకయందు, ఒక ప్రదేశమయినను దగ్ధము గానిది కనుపట్టలేదు.
పట్టణమంతయు నీఱయినది. నా తెలివి తడఁబడుటవలన, సీత నశించి నేను పూని
వచ్చిన కార్యమంతయు హతమై యుండునేని. నాకును, ఇప్పుడిచ్చటనే ప్రాణములు
విడుచుట యుక్తముగా నొప్పుచున్నది. ఏమి! ఇప్పు డగ్గిలో నుఱుకుదునా? లేక
పాతాళంబునఁ బడుదునా? లేక సముద్రములోఁ బడి యాదలిజంతువులకు నా దేహ
ము నాహారముగా నిత్తునా? నే నిట్లు కార్యమునంతయును జెఱిపికొని, యింక ప్రాణ
ములు పెట్టుకొనియున్నను, వానరేశ్వరుని సుగ్రీవుని నెట్లు చూడనేర్తును? పురుష
సింహములగు నా రామలక్ష్మణులనుగాని యెట్లు చూడఁగలను? ఇప్పుడు నేను కోపము
గొన్న దోషమువలన లంకను గాల్చి, మిన్నకుండక కొంటెతనములు చేయునదిగా ము
ల్లోకములందును బ్రసిద్ధి గాంచినయీ యీకోఁతిస్వభావమునే యందఱకు వెలిపు
చ్చికొంటిని. నేను రక్షింపఁజాలియుండియు, ఆగ్రహమువలన సీతను రక్షింపనయితిని.
కనుక కట్టుదిట్టము లేక యతిస్వతంత్రమై యూరకుండక దుడుకులు సేయుచుండు నా
రాజనస్వభావము, ఇసీ! సీ యగుఁగాక. సీత నాశమునొందఁగానే, యది తెలిసి, యా
రామలక్ష్మణు లిరువురును నశింపఁగలరు. వారిద్దఱును నశింపఁగా సుగ్రీవుఁడు సమ
స్తబంధువులతోఁడ నాశము నొందఁగలఁడు. భరతుఁడో, అన్నదమ్ములయందు మిక్కిలి
గారాముగలవాఁడు. ధర్మాత్ముఁడు ఈమాటలు విన్నంతనే తానును శత్రుఘ్నుఁడును
నెట్లు ప్రాణములు పెట్టుకొని యుండనేర్చును? ఇట్లు మిక్కిలియు ధర్మాత్మకమయిన
యిక్ష్వాకువంశమంతయు నాశమునొందఁగానే, ప్రజలందఱును దుఃఖమునను సంతా
పమునను బీడితులగుదురు. ఇందులకు సందేహము లేదు. అట్లగుటంజేసి, నేను నిర్భా
గ్యుఁడను, ధర్మార్థములు రెంటిని సంగ్రహింపనివాఁడను, రోషంపు దోషంబుచే నావ
రింపఁ బడినవాఁడను, లోకమున కెల్ల నాశకుఁడను. ఇది స్పష్టము' అని చింతించెను.
ఇట్లు హనుమంతుఁడు చింతించుచుండఁగా ఇదివఱకు మును పతనికిఁ గొంత తోఁ
చియున్న శుభనిమిత్తములే చక్కఁగా దెలివిపిచుగునట్లు మిక్కిలియుఁ జూపట్టినవి.
అంత నతఁడు మఱలఁ దనలో 'ఒకవేళ, కాదేని, సర్వాంగసుందరి యగునామంగళ
రూపిణి సీత, తన తేజమె తన్ను రక్షించుటంజేసి, యెంతమాత్రము నశించియుండదు.
అగ్ని, యగ్నిని దహింపదు. ఆబిడయో ధర్మాత్ముఁడును అపారతేజుండు నగు రామునికి
భార్య; మఱి తనపాతివ్రత్యప్రవర్తనముచేతనే సురక్షితయైనది. అట్టిసీతను అగ్ని
హోత్రుఁడు స్పృశింపనుం జాలఁడు. అగ్గికి దహించుటయే పని. ఇట్టిదయ్యును ఈ
యగ్గి నన్ను దహింపకున్నదే! ఇది రాముని ప్రభావమునను, సీతాదేవి పుణ్యమునను
గలిగినదే కాని వేఱుగాదు. భరతలక్ష్మణశత్రుఘ్నులకు ముగ్గురికిని దేవతయు,
రాముని మనస్సునకు మిక్కిలియుం గూర్చునదియునగు నిట్టిచెలువ యెట్లు నశించు

ను? అటుగాదేని, కాల్చుటయె పనియై, యెచ్చటఁగాని తనశక్తి కడ్డిలేక, యెన్నఁడును
నాశమునొందకయు, నుండునీయగ్నిహోత్రుఁడు, ననుబోఁటివానితోఁకనే దహింప
లేదే! ఇఁకఁ బూజ్యురాలగు సీత నెట్లు దహించును' అని చింతించెను. అంత, నచ్చట
హనుమంతుఁడు మిక్కిలి యాశ్చర్యమునొంది, మరల యపుడు సముద్రజలమధ్య
మునఁ దనకు మైనాకపర్వత మగపడుటఁ దలఁచెను. అతఁడు తనలో 'సీత, త
తపఃప్రభావమునను, సత్యబలమునను, భర్తకే యనన్యయై యుండుపాతివ్రత్యమ
హెంపునను, అగ్నినిగూడ దహించునే! అట్టిబిడను అగ్నిహోత్రుఁడు ఎంతమాత్ర
ము దహింపఁజాలఁడు' అని చింతించెను. ఆహనుమంతుఁ డట్లు సీతధర్మప్రభా
మును నచ్చటఁ జింతించుచు, మహాత్ములగుచారణు లాడుకొను వాక్యములను వినెను
వారు 'ఔరా! హనుమంతుఁడు రాక్షసగృహములందు భయంకరమైన యగ్ని మిక్కు
టముగా దరికొలిపి, యెవ్వరికిని జేయరానికార్యమును జేసినాఁడు. ఏమాశ్చర్యము
రాక్షసులు స్త్రీలును బాలురును వృద్ధులును, కలఁగి తొలఁగి పరుగులెత్తుచుండఁగా
జనులకోలాహలధ్వనులచే పర్వతగుహలు ప్రతిధ్వనింపఁగా, ఈలంకయంతయు నేడ్చు
చున్నట్లున్నది. ఈపట్టణమంతయుఁ గోటబురుజులతోను ప్రాకారములతోను బహి
ర్ద్వారములతోను, దగ్ధమయినది. సీతమాత్రము దహింపఁబడలేదు. ఇట్టియాశ్చర్యమ
ఇదివఱ కెప్పుడును మనము చూచినదే లేదు' అని చెప్పుకొనిరి. ఆహనుమంతుఁడ
ఇంతవఱకుఁ బెక్కుమార్లు సఫలములయినవిగాఁ గాంచిన కన్నదరుట మొదలగు శుభ
నిమిత్తములచేతను, సీతపాతివ్రత్యము రామునిప్రభావము మొదలగు గొప్పగుణ
ము లగుకారణములచేతను, చారణు లాడుకొనువాక్యములచేతను, సీతకు చెఱుప
గలుగలేదని మనమున సంతుష్టినొందెను. అంత హనుమంతుఁడు కోరి వచ్చినకార్యమి
డేఱె, రాజకుమారి సీత నాశము నొందకుండుటయు నెఱింగి, మరల నాసీతను బ్రత్య
క్షముగాఁ జూచి రామునొద్దకు మగుడిపోవ మనంబునఁ దలంచినవాఁడయ్యె. ఇ
యేఁబదియైదవసర్గము.

(హనుమంతుఁడు సీతయొద్ద సెలవుఁబుచ్చుకొని యరిష్ట
పర్వతము నెక్కి సముద్రమును లంఘింప నుద్యోగించుట.)

అంత హనుమంతుఁడు శింశుపావృక్షముక్రింద నున్న సీతయొద్దకుం బోయి
యాయమకు నమస్కరించి, 'నాయదృష్టవశమున నీవేమియు నపాయమునొందకుండ
గాఁ జూచుచున్నాను' అనిచెప్పెను. అంత పయనమున కుద్యుక్తుఁడై యున్న య
హనుమంతుని సీత మాటిమాటికిం జూచుచు, భర్తయందలి నెయ్యము దొలఁకుప
కుల నతనితో 'పరవీరులం జంపుమేటీ! ఈరాక్షసుల నందఱ నుఱుమాడి, నన్ను రామ
నితోఁ జేర్చుటకు నీవొక్కండవే చాలుదువు. నీ విల్లు నెఱవుబలాతిశయము నీక
మిక్కిలి యశస్కరమేకాని రామునకుఁగాదు. పరసైన్యముల నడంచు నారాముఁ

యిచ్చటికి వచ్చి, బాణంబుల నీలంకనంతయు గజిబిజి గావించి నన్నుఁ గొనిపోవునేని అదియే కాకుత్స్థకులమునఁ బుట్టినయతనికిఁ దగియుండును. అట్లగుటం జేసి, యుద్ధంబున మహాశూరుం డగునామహాత్ముఁడు తనకుం దగు విధమున పరాక్రమించునట్లు నీవే ఘటింపవలయును' అనెను. అట్లు సీత మిక్కిలి యర్థవంతముగను, వినయసహితముగను, కారణయుక్తముగను, చెప్పినయప్పలుకు విని హనుమంతుఁడు బదులుచెప్పవాఁడై 'యుద్ధంబున శత్రువులనెల్ల గెలిచి నీదుఃఖమును దీర్పం గలయారాముఁడు, వానరప్రవరులను మేటి యెలుంగుబంట్లనుగూడి శీఘ్రమున రాఁగలఁడు' అనెను. వాయుపుత్రుఁడు హనుమంతుఁడు, ఇట్లు సీత కూఱట చెప్పి యంత రామునికడకుం బోవఁ దలఁచి, యాయమకు నమస్కారము గావించెను. అంతఁ బగవారిపీఁచమడంచు నావానరసింహుఁడు, తనస్వామిని రామునిం జూడ తహతహపడుచు, అరిష్టమను మేటిపర్వతము నారోహించెను. ఆపర్వతము పొడవులై పద్మవర్ణము గలవృక్షములతోఁగూడిన నల్లనివనపంక్తులు చుట్టును గ్రాలఁగా, చిత్తరువులతోఁగూడిన నల్లని కట్టుపుట్టముతోఁ గూడినదానివలె నుండెను. మఱియు నందలిశిఖరములనడుమ వ్రేలుచున్న మేఘములచే నది యుత్తరీయములు దాల్చినట్లు చూపట్టెను. బాలసూర్యుఁడు తన కిరణము లనెడిహస్తములచే ప్రేమతో నాపర్వతమును మేలుకొలుపుచున్నట్లుండెను. అందు స్రవించుచున్న ధాతువులను జూడఁగా, ఆపర్వతము సూర్యుఁ డట్లు మేలుకొలుపఁగా కన్నులు దెఱచి చూచుచున్నట్లుండెను. అందలి సెలయేళ్లు జలజలఁ బాఱు గంభీరపుచప్పుళ్లచే, అది తెస్సగా వేదాధ్యయనము చేయుచున్నట్లును, మిక్కిలిస్పష్టముగా నందు నానావిధము లగుక్రియూఁట లన్నిగడలం బాఱుశబ్దములచేత చక్కఁగాఁ బాడుచున్నట్లును, గనుపట్టెను. మఱియు నందు మిక్కిలియుఁ బొడవుగాఁ బెరిఁగిన దేవదారువృక్షములచే నది చేతులు పొడవుగానెత్తి తపమునలుపుచున్నట్లును, చఱియలనుండి దొర్లిపడు జలముల పెట్టుచప్పుళ్లచేత నంతట నాక్రోశించుచున్నట్లును, దోఁచెను. నల్లనై శరత్కాలమునఁ బూచు నేడాకులరఁటిపువ్వులు మొదలైనవి శుభ్రభూతములై గాలి కల్లలాడుచుండుటవలనను ముదిమిచే వడంకుచున్నట్లును, గాలికొట్టఁగా శబ్దించుకీచకము లను వెదుళ్లు గాలికి ధ్వనులుసేయఁగా కూయుచున్నట్లును, కానిపించెను. అందలి పెనుసర్పములు నిట్టూర్పులు విడుచుటఁ జూడఁగా నది హనుమంతునివలనివియోగమున నిట్టూర్పులు విడుచునట్లును, మంచుగ్రమ్మి గంభీరములయి శబ్దము లేకున్న గుహలంజూడఁగా, ఇంద్రియముల నిరోధించి ధ్యానము సేయుచున్నట్లును, మేఘావరోహములతో సమానములై యున్న ప్రత్యంతపర్వతము లనెడిపాదములచే నడువ నుంకించుచున్నట్లును, మేఘపంక్తుల నొఱయుచున్న శిఖరములచేత నవయవములు విదుర్చుచున్నట్లును, కనఁబడుచుండెను. పెక్కుగుహలతోఁగూడినదానిశిఖరములు హనుమంతుని యురవడికి పెక్కువిధముల చెల్ల

చెదరై దాని కొకశోభ గలిగించుచుండెను. వేపచెట్లును తాటిచెట్లును, ఇనుమద్దిచె
ట్లును వెదుళ్లును పెక్కులు దానిని జుట్టియుండెను. మిక్కిలియు విరివిగలిగి పుష్పజాం
వముల సొంపులు గులుకుతీఁగలసమూహములు పెక్కులు అందుఁ బెనఁదికొని
దాని కొకపొలుపు గూర్చుచుండెను. అందు నానావిధము లయినమృగసమూహ
ములు నెరసియుండెను; ధాతువులు స్రవించి దాని కొకవన్నె గలిగించుచుండెను. అం
దు పెక్కుసెలయేళ్లు గలిగి పెనుశిలల మొత్తములచే నిఱుకటముగలిగి నుండును.
మహర్షులును, యక్షులును, గంధర్వులును, కిన్నరులును, ఉరగులును నందువచ్చి మెలఁ
గుచుందురు. తీఁగలును మ్రాఁకులును నందు గుబురుగొని యుండును. అందలిగు
హాలందు సింగములు రంగారుచుండును. పులులమొత్తములు నలుగడల నెరసి బెర
సియుండును. అందు తియ్యనివేళ్లును పండ్లును గలవృక్షములును వెలయుచుండును.
ఇట్లొప్పుచున్నయాయరిష్టపర్వతమును వాయుపుత్త్రుఁడు హనుమంతుండు, రాము
నిఁ జూడవలయునని యాతురతతోఁగూడిన మిక్కిలియుబ్బు పురికొలుపఁగా, నారో
హించినవాఁడయ్యె. అంత నతండు, రమ్యంబు లగునాకొండనెత్తములందలి ఱాలపై
పాదములం ద్రొక్కఁగా, అవి మిక్కిలి ఘోషముతో నచటనుండి తుత్తుమురగునట్లు
దొర్లిపడినవి. అంత నామహాకపి, ఆమేటిపర్వతము నారోహించి యంత, సముద్రముదక్షి
ణపుగట్టునుండి యుత్తరతీరమునకుఁబోవ వేఁడి మేనుబెంచెను. వీరుండును పవనకుమా
రుండు నగుహనుమంతుఁడు, ఆపర్వతమునెక్కి యంత మీనంబులకును సర్పములకును
నాటపట్టయి భయంకరముగా నున్నసముద్రమును జూచెను. వానరసింహుం డగునా
వాయుకుమారుఁడు, సముద్రము దక్షిణపుగట్టుననుండి, యుత్తరపుగట్టుం జేరుటకై
వాయుదేవుండుంబోలె, నాకాశంబున కెగసెను. అప్పు డామేటిపర్వతము, హను
మంతునిచేఁ బీడితమై శిఖరంబులు వడవడవడంకఁగా, వృక్షములు ద్రెళ్లుచుండఁగా,
తనయందుఁగలజంతువులతోడఁ దాను మహాధ్వని గావించుచు, నేలకు సమముగా
భూమిలోనికి క్రుంగినది. ఆహనుమంతుని తొడలయురవడికి, పువ్వులుపూచియున్న
యందలి వృక్షములు, వజ్రపువ్రేటునంబోలె విఱిగి భూతలంబునం బడినవి. అందలి
గుహాలలో మహాపరాక్రమములై యున్న సింహములు హనుమంతుఁ డందుఁ గాలూఁ
దుటచేఁ బీడితములై భయంకరముగా బొబ్బరింపఁగా, ఆధ్వని యాకాశమును బ్ర
ద్దలు గావించుచున్నట్లు బిట్టుగా వినఁబడెను. అప్పు డందలి విద్యాధరసుందరులు,
వస్త్రంబులు జాఱి తాఱుమాఱుపడ, భూషణములు కలఁగి చెదర, తటాలున, నాపర్వ
తమునుండి యాకాశమున కుద్గమించిరి. మిక్కిలి యువవులును బలవంతములునై
నాలుకలు మెఱయుచు మహావిషంబు లైనగొప్పసర్పములు తలలును నొడలును
పగిలి, దొర్లిపడిన బండలు మోఁదఁగా నలఁగి కలఁగి, చుట్టగా ముడుంగుకొని
బాధచేత పొరలాడినవి. అప్పుడు కిన్నరులును, ఉరగులును, గంధర్వులును, యక్షు
లును, విద్యాధరులును, హనుమంతునిచే పీడిత మైనయామేటిపర్వతమును వదలి

యాకాశమున కెగసిరి. వృక్షంబులు గలశిఖరములతోఁ గూడియుండుటచే నున్నత
మై శ్రేష్ఠమై సిరి దళుకొత్తుచున్న యాపర్వతము బలవంతుఁ డగు నాహనుమంతుఁడు
పాదము లూఁది పీడించుటచే, రసాతలమును జొచ్చి నేలకు సమ మయ్యెను. పదియో
జనముల వెడలుపును, ముప్పదియోజనముల పొడవునుం గల యాయరిష్టపర్వతము
క్రుంగి నేలకు సమమయినది. తీరమునందు వెనుకరుల్లు గొట్టుచుండఁగా భయంకరమై
యొప్పుచున్న లవణసముద్రమును, ఆహనుమంతుఁ డవలీలఁ దాఁటంగోరి యాకాశం
బున కెగిరెను. ఇది యేఁబదియాఱవసర్గము.

—◆—

హనుమంతుఁడు మరల సముద్రమును దాఁటి యువ్వలిగట్టును జేరుట. అంత జాంబవంతుఁడు మొదలగువారు పోయి వచ్చినవృత్తాంతము నడుగుట.

చంద్రుఁడు తెల్లగలువగా, సూర్యుఁడు నీరుకోడిగా, పుష్యశ్రవణనక్షత్ర
ములు కలహంసలుగా, మబ్బులు నాఁచియును తీరమునందలి పచ్చికభూములునుం
గా, పునర్వసునక్షత్రము మహామీనముగా, అంగారకుఁడు పెద్దమొసలిగా, ఐరావ
తము మహాద్వీపముగా, స్వాతీనక్షత్రము హంసవిలోలితముగా, గాడ్పుపరంపర
లచేఁ బుట్టు నలలవంటి చంద్రకిరణములు చల్లనిసీళ్లుగా, అన్యోన్యవర్ణములనొప్పు నుర
గులును, యక్షులును గంధర్వులును వికసిన తామరలును గలువలునుగా, అపారమై రెం
డవసముద్రముంబోలె విలసిల్లుచు రమణీయమైయున్న యాకాశమును వాయువేగుం
డగు హనుమంతుఁడు ఎంతమాత్రము లసట లేక, పెద్దయోడ సముద్రమునుంబోలె, దాఁ
టెను. వాయుపుత్రుండును శ్రీమంతుఁడు నగుమహాకపి హనుమంతుఁడు ఆకాశమును
మ్రింగుచున్న వానివలెను, చంద్రుని గోళ్లం జీఱు వానివలెను, నక్షత్రములతోను సూర్య
మండలములోనుం గూడినయాకాశమునంతయు హరించువానివలెను, మేఘసమూహ
ములను నాకర్షించువానివలెను, ఆకాశంబునఁ దిరుగుచుం బోయెను. మహామేఘములు,
తేజోవంతుఁ డగుహనుమంతునికాంతి దగులుటం జేసి, తెల్లనివిగాను, ఎఱ్ఱనివిగాను,
నల్లనివిగాను, పసుపువన్నె గలవిగాను, పచ్చనివిగాను, నలుపు మించిన యెఱుపువన్నె
గలవిగానుఁ బ్రకాశించినవి. అతండు మాటిమాటికి మేఘసమూహములం జొరఁబ
డుచు మరల మరల బయలు వెడలుచు, మేఘములచే మఱుఁగుపడుచు మరల తెలి
యఁబడుచు నుండుచంద్రునివలెఁ గాన్పట్టుచుండెను. అప్పుడు తెల్లనివస్త్రముల గట్టుకొ
ని యున్న వీరుఁడు హనుమంతుఁడు, నానావిధములయిన మేఘసమూహములను దారి
చేసికొని పోవుచుండుటవలన, ఆకాశమునఁ గొంతసేపు కనంబడుచు కొంతసేపు ను
ఱుఁగుపడుచు, చంద్రునివలె విలసిల్లుచుండెను. వాయుకుమారుండు హనుమంతుఁడు
మాటిమాటికి, మేఘసమూహంబులఁ జీల్చి దారిచేసికొని, వానిని జొచ్చుచును
బయలు వెడలుచు, నుఱుములంబోని వెనుకంఠధ్వని గలవాఁడుగాన, గొప్ప సింహ

నాదము సేయుచు ఆకాశంబున గరుత్మంతుండుంబోలె ప్రకాశించెను. మహాతే
జుండగు హనుమంతుఁడు, మేటిరాక్షసులను జంపి, తన పేరు వాడి, పట్టణమునంతయుఁ
జీకాకుపఱిచి, రావణునకు బెనుదుఃఖము వెట్టి, భయంకరమగు నతని సైన్యమును
వలంచి, సీతాదేవికి నమస్కరించి, మరల సముద్రంబున నడుమ వచ్చువాఁడయ్యెను.
ఆవీర్యవంతుఁడు మేటిపర్వతమగు మైనాకమును, అల్లన తాఁకి వీడుకొని, యల్లెత్రాటి
నుండి విడువఁబడిన బాణమువలె, నతివేగంబునఁ బోయెను. ఆ వానరసత్తముఁడు
మైనాకునిదాఁటి కొంతదూరముపోయి, మేఘంబునుంబోని మహేంద్రపర్వతమును
జూచి, సంతోషమున సింహనాదము గావించెను. మేఘగర్జనమువంటి మహాధ్వనిగల
హనుమంతుఁడు, అట్లు పెనుధ్వని గలుగునట్లుగా సింహనాదముచేసి, దానిచే దిక్కు
లనంతయు నిండునట్లు చేసెను. అంత నా వానరసింహుఁడు అంగదాదు లున్నచోటికి
సమీపం బగుప్రదేశమునొంది సుహృదులను జూడవలయు ననుతహతహపాటున,
సింహనాదము సేసి, వాలము నల్లలార్చెను. గరుడుఁడు సంచరించు నాకాశమార్గమున,
మాటిమాటికి పెనుబొబ్బలిడుచున్నయాహనుమంతునిధ్వనికి, సూర్యమండలముతోఁ
గూడ నాకాశము పఱియవాయునట్టు లుండెను. అచ్చట సముద్రమును త్తరతీర
మున హనుమంతునిఁజూడ నువ్విళులూరుచును బూర్వమునుండి యున్న మహాబలు
లును శూరులునగు నంగదాదులు, వాయుప్రేరిత మయినమహామేఘము గర్జించున
ట్లున్నయాహనుమంతుని సింహనాదమును, ఊరువేగంబును, వినిరి. ఏమియిందుమో
యని మనంబున విన్ననై యున్నయాయంగదాదివానరు లందఱును, మేఘగర్జనము
వలెనున్న హనుమంతుని సింహనాదమును వినిరి. ఆ వానరులందఱును, అట్లు సింహ
నాదము సేయుచున్న హనుమంతునికంఠము నంతటను విని, తమచెలికానిం జూడఁగోరి
తుకతుకపడుచుండిరి. వానరశ్రేష్ఠుం డగు నాజాంబవంతుఁ డప్పుడు, మనమునఁ బరమసం
తోషమునొంది, వానరుల నందఱిం బిలిచి, వారితో 'ఈ హనుమంతుఁడు సర్వవిధములఁ
గార్య మీడేఱియే వచ్చుచున్నాఁడు. ఇందుకు సందేహము లేదు. ఇతఁడు కృతకృత్యుఁడు
గాఁడేని, యితనికంఠధ్వని యీవిధముగానుండదు' అనెను. వానరులు మహాత్ముండగు నా
హనుమంతుని బాహూరువులవేగంబుఁ జూచియు, సింహనాదంబువినియు, సంతోషము
నొంది యచ్చటచ్చట గంతులు వేయసాగిరి. ఆవానరులు పరమసంతుష్టులై హనుమంతు
నింజూచుటకు, చెట్టునుండి చెట్టునకును, శిఖరమునుండి శిఖరమునకును, నెగిరి యొకటి
గా గుంపుగూడిరి. ఆవానరులు సంతోషమున వృక్షాగ్రములందుఁ గొమ్మలంబట్టుకొని
కూర్చుండి, దూరంబున మిత్రులు వచ్చునపుడు వారలను శీఘ్రముగా రమ్మనుటకై,
తమవస్త్రముల నాడించునట్లు, హనుమంతుని త్వరితముగా రమ్మని చిన్నరెమ్మల నాడిం
చిరి. వాయువు పర్వతగుహాలయందుఁ జేరి గర్జించునట్లు, వాయుపుత్రుండును బలవం
తుఁడు నగు హనుమంతుఁడు గర్జించెను. ఆ వానరు లందఱు నప్పుడు మేఘసమూహ
మువలె వచ్చుచున్నయామహాకపిని జూచి, చేమోడ్పులుగీలించి నిలిచియుండిరి. అంతె

వేగవంతుఁడును బర్వతాకారుండు నగుహనుమంతుండు, వృక్షములు గ్రిక్కిఱిసి యున్న యా మహేంద్రపర్వతశిఖరముపై వ్రాలెను. ఆహనుమంతుఁడు సుహృద్దర్శనమున సంతోషము మనంబునం బూరితమగుచుండఁగా, ఆ పర్వతమునందు రమణీయమైనయొక సెలయేటికడ ఱెక్కలు నఱుకఁబడిన పర్వతమువలె, ఆకాశమునుండి వ్రాలెను. అంత నావానరపుంగవు లందఱును, మనంబున మిక్కిలియు సంతుష్టినొంది, మహాత్ముండగు హనుమంతుని బలసి కొలిచియుండిరి. అట్లు పరివేష్టించియు వారందఱును పరమసంతుష్టినొంది యుండిరి. ఆవానరులందఱును, అట్లు క్షేమముగ వచ్చినయా వానరశ్రేష్ఠుని వాయుపుత్త్రుని హనుమంతునింజూచి, మూలములును ఫలములును దెచ్చి కానుకలు సమర్పించి ప్రసన్నముఖులై యతనిం బూజించిరి. మహాకపి యాహనుమంతుఁడును జాంబవంతుఁడు మొదలయిన గురువులకును వృద్ధులకును యువరాజగాన కుమారుఁ డంగదునకు వందనము గావించెను. పూజ్యుం డయినయాపరాక్రమవంతుఁడు, ఆ జాంబవంతుఁడును అంగదుఁడును బూజింపఁగా, కపులు ప్రసన్నదృష్టితోఁ దన్నుఁ దిలకింపఁజేయఁగా, 'చూచితిని సీతను' అని నిస్సంశయముగాఁ దేటపడ సంక్షేపమునం జెప్పెను. అతండు మఱియు వాలిపుత్త్రు నంగదునిచేయి పట్టుకొని యపుడు మహేంద్రపర్వతమునందు రమణీయమైన యొకవనప్రదేశమునందుఁ గూర్చుండెను. అప్పుడు హనుమంతుఁడు హర్షంబున వానరపుంగవు లగునాయంగదాదులను జూచి, 'అశోకవనంబున, మిక్కిలియు భయంకరాకార లగురాక్షసస్త్రీలు గావలిగాఁచుచుండఁగా నున్నయాయనిందితను జనకరాజనందనను సీతను జూచితిని. ఆబాల, నెఱికురు లొక జడకట్టగా, రాముం జూడ నువ్విళులూరుచు, ఉపవాసంబుల నలసిసొలసి, కృశించి జటలుధరించి యంగములు దూళి గ్రుంగియున్నది' అనెను. అంత 'చూచితిని' అని యర్థవంతమై యమృతసమానముగా నున్నమాటను హనుమంతునివలన వినఁగా వానరులందఱును మిక్కిలియు ముదమునొందినవారయిరి. బలవంతులగు నావానరులు, కొందఱుబ్బిన సింహనాదములుసేసిరి. కొందఱు అవ్యక్తములగు ధ్వనులుసేసిరి. కొంద ఱాఁబోతులవలె గర్జించిరి. వేఱుకొందఱు తమజాతికిందగినట్లు కిలకిలమని ధ్వనులుసేసిరి.మఱికొందఱు ఒకరుగర్జింపఁగా మాఱుగర్జించిరి. కొందఱు వానరకుంజరులు మిక్కిలియుబ్బిపోఁగా,ఒప్పిదములై బలుపుగలతమనిడుదతోఁకలను బయికెత్తి నేలంగొట్టిరి.మఱికొందఱు వానరులు సంతోషముపట్టలేక పర్వతశిఖరములనుండి దూఁకి యేనుంగువలె నున్నహనుమంతుని స్పృశించిరి.హనుమంతుఁ డిట్లు సీతను జూచితి ననిచెప్పఁగా, అంగదుఁడు సమస్తవానరవీరులనడుమ నతనింజూచి యుత్తమంబగువాక్యమున'హనుమంతా!మిక్కిలి విస్తీర్ణమైన సముద్రమునుదాఁటి పోయి మరల దాఁటివచ్చితివి.కాన బలంబునందుఁగాని, పరాక్రమంబునఁగాని, నీకు సాటియైనవాఁ డెవ్వఁడును లేఁడు. నీ స్వామి భక్తి యేమందును! ఔరా! నీవీర్యము! అయారే! నీధైర్యము! మాభాగ్య

మున నీవు యశస్విని యగురామునిపత్నిని సీతాదేవిని జూచితివి. మాభాగ్యమున నింక కాకుత్స్థతిలకుఁడు సీతావిరహమునం బుట్టినదుఃఖమును దిగవిడిచి సుఖముగా నుండఁగలఁడు' అనెను. అంత వానరులందఱు మిక్కిలియు ముదమున, అంగదునిని హనుమంతునిని జాంబవంతునిని సుప్వారం బరివేష్టించి, విశాలము లగుశాలపయిం గూర్చుండిరి. ఆవానరోత్తములందఱును, హనుమంతుఁడు సముద్రమును దాఁటుటయు, లంకం జూచుటయు, సీతాదేవిని దర్శించుటయు, రావణునిం గాంచుటయు, నను వృత్తాంతములను వినంగోరి, చేమోడ్పులు గీలించి హనుమంతునిమొగము చూచుచునుండిరి. అచ్చట శ్రీమంతుఁ డంగదుఁడు, పెక్కండ్రు వానరులు తన్నుఁబరివేష్టింపఁగా స్వర్గంబునందు దేవతలచేఁ గొలువంబడుచున్న దేవేంద్రుఁడుంబోలె వెలయుచుండెను. అప్పుడు మహాకీర్తిమంతుఁ డగుహనుమంతుఁడును, మహాయశుండై బాహుపురులు బాహువులం దులకించుచుండు నంగదుఁడును పరమసంతోషంబున నధిష్ఠించియుండుటం జేసి మిగులఁ బొడవును పెద్దదియు నగునామహేంద్రపర్వతశిఖరము మిక్కిలి కాంతిచే వెలుంగుచుండినదయ్యె. ఇది యేఁబదియేడవసర్గము.

హనుమంతుఁడు తాను సముద్రమును దాఁటిపోయివచ్చిన వృత్తాంతమును సాంతముగా వానరులకుఁ జెప్పుట.

అంత మహాబలశాలు రగుహనుమంతుఁడు మున్నగు వానరులు, ఆ మహేంద్రపర్వతపుశిఖరమునం గూడి పరమసంతోషము నొందిరి. అంత జాంబవంతుఁడు సంతోషమున మేనం బులకలుపొడమ, సంతుష్టుఁడై యున్న మహాకపిని హనుమంతునిం జూచి సీతను జూచివచ్చినవృత్తాంతము నడుగువాఁడై 'నీవు సీతాదేవి నెట్లుచూచితివి! అచ్చట నాయమ యెట్లున్నది? అతిక్రూరకర్ముఁడగు రావణుఁడు ఆబిడపట్ల నెట్లు నడచుకొనుచున్నాఁడు? మహాకపీ! ఈవృత్తాంతమంతయు మాకు జరిగినది జరిగినట్లుగాఁ జెప్పుము. సంగతియంతయువిని, యామీఁదఁ జేయవలసినకార్యమును నిశ్చయించుకొందము. మనము రామునికడకుఁ బోయినపుడు అచ్చట ఏసంగతిం జెప్పవలయునో, దేనిని దాఁపవలయునో, దానినంతయు నీవు బుద్ధిమంతుఁడవుగావున వివరముగా మాకుఁజెప్పుము' అని యడిగెను. అట్లు జాంబవంతుఁడు చెప్ప నియోగింపఁగా, హనుమంతుం డంత పులకితగాత్రుఁడై, సీతాదేవికి సాష్టాంగంబుగ నెఱఁగి, చెప్పంబూని 'నే నెచ్చరికతప్పక సముద్రపు దక్షిణతీరమును జేరంగోరి మహేంద్రపర్వతమునుండి యాకాశమున కెగిరితిని. ఇది మీరు గన్నారఁ జూచినదేకనుక నేను జెప్పవలసినదిలేదు. నేనుబోవుచుండఁగా మిగులమనోహరంబును దివ్యమునగు నొక బంగారుశిఖరము భయంకరమైనవిఘ్నముంబోలె నుండెనుగాని తుదకది యట్టిది గాదయ్యె. దానిని జూచితిని. ఆపర్వతము మార్గము నడ్డగించుకొని యుండినదిగా



1220. జాంబవంతుఁడు హనుమంతుని సీతాన్వేషణవృత్తాంత మడుగుట.
హనుమంతుఁడు సీతను లంకలోఁ జూచితినని చెప్పుట.

పున నేనది విఘ్నము సేయవచ్చినట్లు తలంచితిని. దివ్యంబును బంగారుమయమునగు నాపర్వతరాజమును జేరి 'దీనిని బగులఁగొట్టవలయు' నని నాకుమనంబున బుద్ధిపుట్టినది. అంత సూర్యసంకాశం బగునామహాపర్వతపుశిఖరమును నేను వాలమునంగొట్టఁగా, నది వేయిపలియలుగా పగిలినది. ఆమహాపర్వతము, నేను దన్నుఁ బగులఁగొట్టఁ బ్రయత్నించినానని తెలిసికొని నన్ను 'కొడుకా!' యని తియ్యనిపలుకునఁబిలిచి నామనం బుల్లసిల్లఁ జేయుచు 'నేను నీతండ్రి వాయుదేవునకు మిత్త్రుండను. కాన నీకుఁ బినతండ్రిని. నా పేరు మైనాకుఁడండ్రు. నేను సముద్రములో వాసము సేయుచుందునని యెఱుంగుము. పుత్త్రా! మున్ను మేటిపర్వతములు ఱెక్కలు గలిగియుండినవి. అప్పుడవి తమయిచ్చవచ్చినట్లు, అంతటను భూతములనుబీడించుచు భూమియంతయుఁ దిరుగుచుండెను. అంతఁ బాకాసురునిఁ జంపినమహాత్ముఁడు దేవేంద్రుఁడు పర్వతంబులు సేయుదుశ్చరితమువిని వానిఱెక్కల నన్నింటిని వజ్రాయుధముచే వేనవేలుగా ఖండించెను. బిడ్డా! అప్పుడు మహాత్ముఁ డగునీతండ్రి వాయుదేవుఁడు నన్నుమాత్రము ఈమహాసముద్రమునం బడవైచి దేవేంద్రునిబారినుండి తప్పించినాఁడు. అరిందమా! ఇందువలన నేను వాయువలన మహోపకారము నొందుటకుమాఱుగా నతనికుమారునకు నీకు సాహాయ్యము చేయవలయునే కదా! నీకేకాదు. రాముఁడు ధార్మికులలో నెల్ల నుత్తముఁడు; పరాక్రమంబున దేవేంద్రునకు సాటియగువాఁడు. కాన, యతనికిని సాహాయ్యము చేయవలసినవాఁడనే యగుచున్నాను. నీ వట్టివానిదూత వగుటంబట్టియు యీ రెండుసంబంధములవలన నీకు సాహాయ్యము చేయవలసియున్నది' అనెను. మహాత్ముఁడగు నామైనాకుఁ డిట్లుచెప్పఁగానే నేనతనికి వచ్చినకార్యమును దెలిపి, యాపైఁబోవుటకు మనంబున నుద్యుక్తుండ నయితిని. మహాత్ముం డగుమైనాకుఁడును నాకుఁబోవ ననుజ్ఞయిచ్చెను. అంత నామహాపర్వతము నాతోమాటాడుటకై పూనినపుష్కలంబగు మానుషరూపమును మఱుఁగుపఱిచి కేవలము * పర్వతాకారంబున సముద్రముపయి నుండెను. అంత నేను మహావేగము నయికొని మిగతమార్గముం బట్టి యంత దానినిగడచుటకై వేగంబునఁ జాలసేపు దారిని బోవుచుంటిని. అంత నేను సర్పమాతయగు సురసాదేవిని జూచితిని. అనుసురసాదేవి, సముద్రమధ్యమున నన్నుఁజూచి, 'వానరోత్తమా! దేవతలు నిన్ను నాకాహారముగా నేర్పఱిచిరి. కాన నిన్ను భక్షించెదను. నీవు నాకు బహుకాలమునకు దొరకితివి' అనెను. ఇట్లు సురస

---

* మొదటిసర్గమున నింద్రునివరముచే మైనాకుఁడు నీటిలో మునుంగక సముద్రముపయి వచ్చియుండెనని చెప్పఁబడెను. హనుమంతుఁడు మరలి సముద్రముము దాఁటివచ్చునపుడు 'పర్వతేంద్రం సునాభంచ సముపస్పృశ్య' అను మైనాకము నంటినట్లు చెప్పఁబడెను. రాముఁడు సీతతో నయోధ్యకుఁ బోవునపుడు 'హిరణ్యనాభం శైలేంద్రం కాంచనం పశ్య మైథిలి' అని సముద్రముమీఁదనున్న మైనాకము జూపెను. దీనింబట్టి మైనాకుఁడు సముద్రముపయినే యుండెననుట సిద్ధము.

చెప్పఁగా, నేను చేమోడ్పుగిలించి నమస్కరించి, ముఖమున విన్నఁదనంబుతో ఆయ
మతో 'పగవారిని బీఁచమడంచు శ్రీమంతుఁడు దశరథరాజకుమారుఁడు రాముఁడు,
తమ్ముఁడు లక్ష్మణుఁడును సీతయుఁ దానును దండకారణ్యముఁ బ్రవేశించెను. రాముని
భార్యయగు సీతను దురాత్ముఁడగు రావణుఁ డపహరించెను. నేనిపుడు రామునియా
జ్ఞవలన ఆసీతయొద్దకుఁ బోవుచున్నాను, నీవు రాముని రాజ్యంబున వసించుచున్న దా
నవుగావున రామునకు సాహాయ్యము చేయవలసినదాన వై యున్నావు. అట్లు నీవు
రామునకు సాహాయ్యము సేయ నొడంబడవేని, నేనుబోయి సీతను జూచి, యాబిడనం
గతి నట్టికార్యము నేని చుల్కఁగాఁ జేయు రామునకుం జెప్పి, యంత మరలవచ్చి నీనో
టం జొచ్చెదను. ఇట్లని యొట్టు వెట్టెదను' అంటిని. నేనిట్లు చెప్పఁగా కామరూపిణి
యగు నాసురస, యందులకు సమ్మతింపక 'నాకుఁ జిక్కినవాఁ డెవ్వఁడును నన్నుఁగడచి
పోఁజాలఁడు. ఇట్లు నాకు వరమున్నది' అనెను. అప్పుడు పదియోజనముల నిడుపుగల
నేను సురస యామాటను జెప్పఁగా నే, క్షణంబున మఱికొంత యెక్కువ నిడివిగలవాఁ
డనయితిని. ఆసురసయు నాదేహ ప్రమాణమునకుఁ దగునట్లు, నోరు విఱివిగాఁ దెఱచి
నది. అట్లని నోరు దెఱచుటం జూచి నే నాగడియనే నాదేహమును మిక్కిలియుఁ జిన్న
దిగాఁ జేసికొని, మరల నొకయంగుళమంతటివాఁడ నయితిని. అంత నే నతిశీఘ్రముగా
నాసురసనోటిలోఁజొచ్చి క్షణంబున మరల వెడలివచ్చితిని. అంత సురసాదేవి తనమొ
దటిరూపముధరించి, నన్ను మరలఁజూచి 'వానరతిలకా ! సౌమ్యా ! నీవు సుఖంబుగా
బోయి కార్యసిద్ధిబొందుము. సీతను మహాత్ముం డగురామునితోడం జేర్పుము. మహా
బాహూ! సుఖంబుండుము. నాకునీయందు ప్రీతిగలిగినది' అనెను. అంత సమస్తభూత
ములును నన్ను 'బాగుబాగు' అని కొనియాడినవి. అంత మరల నేను గరుడు
నివలె నాకాశంబున కుద్గమించితిని. అంతలో నామేనినీడ దేనిచేతనో పట్టు
కొనఁబడినది. పట్టుకొన్న దేదియు నాకగపడలేదు. నేను వేగ మంతయు వీడి, దిక్కు
లు పదింటిని గలయఁజూచుచున్నను గాని, నాపోకడ దేనివలన నిలిచినదో యది
నాకగపడదయ్యె. అంత నాకు 'ఆకాశమునందు నాకిట్లు రూపమే యగపడకున్నట్టి
విఘ్న మేలకలిగినది' అని యాలోచనము కలిగినది. నే నంత శోకించుచుఁ గ్రింద జల
మువంక చూచితిని. అచ్చట నంత జలంబుల నున్న భయంకరాకార యగునొక
రాక్షసస్త్రీ నాకగపడినది. అంత, భయంకర యగు నారాక్షసి, నన్నుఁజూచి
బిగ్గఱగా బెడనవ్వునవ్వి, మొంటమాత్రము తొట్రిలాబడక నిలుకడగా నున్న
యనిష్టవచనముల నాతో 'ఓరీ ! మహాకాయము గలిగియున్నావు. నీ వెచ్చటికిఁ
బోవుచున్నావు ? నా కాఁకలియెత్తుచున్నది గాన మంచి యాహారమ వయితివి.
బహుకాలముగా నాహారము లేకయున్న నాదేహమునకుఁ దృప్తిగావింపుము' అనె
ను. నేను 'మంచిది' యని దానిమాటకు నొప్పుకొని, యంత దానినోటికన్న నెచ్చుగా
నాదేహమును బెంచితిని. భయంకరమైన యారాక్షసి వెనునోరును నన్ను భక్షించ

కొఱకై వికృతిగాఁ బెరిఁగినది. అది నేను గాయపఱచినదికాని, నేను జేయు *భంగము నుగాని, చక్కఁగాఁ దెలిసికొనదయ్యె. నే నంత నొకనిమిషములోపల నాపెద్దరూపమును జిన్నదిచేసికొని దానికడుపులోనికిం జొచ్చి గుండెకాయం బెఱికికొని, యాకాశంబున కెగసితిని. నేను గుండెకాయఁ బెఱికినంత నే పర్వతాకారయగు నాబెసిదంపు రాక్షసి బుజములు సంధులు ప్రిదులఁగా చేతులువ్రేలవైచి సముద్రంబునం బడినది. ఆకాశంబునందున్న సిద్ధులును చారణులును 'హనుమంతుఁడు, అతివేగమున భయంకర యగురాక్షసిని సింహికను జంపినాఁడు' అని చెప్పుకొనఁగా వింటిని. అట్లు నేను సింహికనుజంపి, యట్లు చేసిన ప్రాణాంతికమైనకార్యము నే తలంచుకొనుచు, బహుదూరముపోయి, లంకాపట్టణ మున్నసముద్రపుదక్షిణతీరమును నానావృక్షమండితమైనదానిని జూచితిని. సూర్యుఁ డస్తమింపఁగా, నేను భయంకరపరాక్రము లగురాక్షసులకుఁ దెలియకుండునట్లు, రాక్షసనిలయం బయినలంకాపురమును బ్రవేశించితిని. అచ్చటఁ జొచ్చుచున్నపుడును, నాముందట, ప్రళయకాలమేఘమువలెఁ బొడకట్టుచున్న యొకానొక స్త్రీ, అట్టహాసము సేయుచు, ముందటనిలిచినది. అంత మండుచున్న యగ్నివంటి తలవెండ్రుకలుగలిగి యతిభయంకరాకారయై నన్నుఁజంపం దివురుచున్నయారాక్షసిని, నే నెడమచేతిపిడికిటం బొడిచి, గెలిచి, సాయంకాలమున లంకం బ్రవేశించితిని. ఆరాక్షసి యంత భయముగొని నన్నుఁజూచి 'వీరా! నేను లంకాపురిని. నీవు నన్నుఁ బరాక్రమంబున గెలిచితివిగావున,నింక లంకలోఁగల సకలరాక్షసులను నిశ్శేషముగాఁ జయింపఁగలవు' అనెను. అచ్చట నేను, ఆరాత్రియంతయు, సీతను వెదకితిని. రావణుని యంతఃపురమునకుఁబోయి వెదకితిని కాని యన్నువనెన్నడుము గలయాబిడ నాకగపడినదిగాదు. అంత నేను రావణునిగృహమున సీతం గానక శోకసముద్రంబున మునిఁగి దానికి తుదిఁ గానవయితిని. నే నట్లు దుఃఖించుచుండఁగా, మిక్కిలి దీర్ఘమైనబంగారుప్రాకారమును జుట్టు గలిగినయొకమేటిగృహారామము నాకుఁ గనుపట్టినది. అంత నేను పెక్కువృక్షముల ప్రమాణము గలయాప్రాకారమును దాఁటి యాయుద్యానవనముం జూచితిని. ఆయశోకవనమునడుమ, ఒకపెద్ద శింశుపావృక్షముగలదు. నేను దానిపయినెక్కి బంగారుమయమగు నరఁటితోపును గంటిని. ఆ శింశుపావృక్షమునకు సమీపమున నొకయుత్తమకాంతారత్నముం జూచితిని. ఆబిడకు నడియావనము గలిగియుండెను. ఆచెలువకన్నులు తామరరేకులవలె నుండెను. ఆయమ,యుపవాసములచే మొగము చిక్కియున్న రావణుఁ డెత్తికొనిపోయిననాఁడు గట్టినవుట్టమునే కట్టుకొని,కురులు దూళిని బ్రుంగ,శోకంబునఁ గ్రాఁగుచుండుటవలన నంగములెల్ల విన్ననై కంద, కుందుచుండెను. అభర్తృహితపరాయణ యగుసతిదే సీత. వికారరూపలును క్రూరలును మాంసరక్తాహారలు నగురాక్షస

---

* 'వద మాం సాధు బుద్ధే యథాకామ్యం కృతమ్' అని గోవిందరాజపాఠము. 'విశ్వతంకృతః' అనుచో నేను గాయపఱచినవి వికృతరూపము దాల్చుటయుకాని యది యెఱుఁగదయ్యెనని భావము.

స్త్రీలు, ఆఁడుపులులు లేడింబోలె, ఆబిడం జుట్టుకొనియుండిరి. ఆబిడ యట్లు రాక్షస స్త్రీలనడుమం జిక్కి వారు మాటిమాటికి బెదరించుచుండఁగా, కురులు ఒక్కజడ డగాఁ బెనఁచుకొన, దీనతనొంది, యెల్లప్పుడును మనంబున భర్తనే చింతించుకొనుచు, భూమియే శయ్యఁగాఁ బరుండి యంగములెల్లను వన్నెదప్పుటచే మంచుకాలమునందలి తామరతంపరవలె పొంపుదూలియుండఁగాఁ జూచితిని. ఆ చెలువ రావణునివలన మనం బింతమాత్రము లేనిదై, వానినిర్బంధమువలన మరణింపవలెనని నిశ్చయించుకొని యుండెను. లేడిపిల్లకుంబోని బెళుకుకన్నుంగవ గలయాచెలువను, నేనతిప్రయాసము నఁజేరి వేగ చూడఁగంటిని. నేనట్టియుత్తమకాంతయు, కీర్తిమతియు నగురామునిపత్నిని ఆసీతను జూచి, యట్టెచూచుచునే యాశింశుపావృక్షముమీఁదనేయుంటిని. అంత రావణునిగృహమువంకనుండి, కాంచీనూపురంబులరవళితోఁ గూడి, మిగులగంభీరమైన హాలహాల యనుశబ్దమొకటి వినవచ్చినది. అంత నేను మిగులభయమునొంది నారూపమును మఱియుఁ జిన్నదిగాఁ జేసికొని, శింశుపావృక్షమున ఆకుజొంపములచే నిండియున్న యొక్కయెడ, పక్షివలె నెవ్వరికిఁ దెలియకుండున ట్లుంటిని. అంత రావణునిభార్యలును, మహాబలశాలి యగురావణుఁడును, సీతాదేవి యున్నస్థలమునకు వచ్చిరి. అంత సీత యుత్తమకాంత గావున మహాబలుం డగురాక్షసేశ్వరుని రావణునిం జూచి, బటువు లగుతొడలు ముడుఁచుకొని బలితంబు లగుచన్నుంగవను జేతులతోఁ బట్టి గప్పికొని చలింపకుండెను. అట్లు మిగుల దిగులుగొని యెంతయు భయంబునొంది యిటునటు దిక్కులం జూచుచుఁ, గాచుదిక్కు లేదియుంగానక వడవడవడఁకుచుఁ, జూచువారికి జాలిగొలుపుచు మిక్కిలియు దుఃఖితయైయున్న యాసీతను రావణుండు చూచి, తలవాంచి నమస్కరించి 'నన్ను మన్ననతోఁ జూడుము' అని ప్రార్థించుచు, 'సీతా! నీవు గర్వముపట్టినదానవు. నీవుమాత్రము గావరంబున నన్ను గారవింపక యెయుందువేని, యిఁక రెండుమాసములే గడువు. ఆమీఁద నీనెత్తురుం ద్రాఁగెదను' అనెను. దురాత్ముం డగురావణుం డాడిన యామాట విని సీత మిక్కిలియు కోపమునొంది, యుత్తమంబగు వచనంబున 'రాక్షసాధమా! నేను అపరిమితప్రతాపుం డగురామునిభార్యను. ఇక్ష్వాకుకులనాథుం డగుదశరథునికోడలను. ఇట్టి నన్నుఁ జెప్పరానిమాటం జెప్పెదవే. ఇట్టి నీనాలుక వీడి నేలంబడదేల? అపూజ్యుఁడా! పాపాత్మా! నాభర్తయగు రాముఁడు సమీపమున లేనప్పుడు నన్నపహరించి యామహాత్ముని కన్నులంబడక దొంగవై తెచ్చితివే. నీశౌర్యము మిక్కిలియు నల్పము. నీవు రామునకు సరిగావు; సరిరాకుండుట మాత్రమేకాదు. అతనికి దాసుఁడగుటకయినను నీకు యోగ్యత లేదు. రాముఁడు పెక్కుయాగంబులు యజించువాఁడు, సత్యవాది, యుద్ధమును గొనియాడువాఁడు' అనెను. సీత యిట్లు పరుషముగాఁ జెప్పినవాక్యమును విని, రావణుఁడు, తక్షణమే చితియందలి యగ్నివలెఁ గోపంబున భయంకరముగాఁ బ్రజ్వరిల్లెను. అపుడు, అతఁడు, క్రూరములైనకన్నుంగవ దేలఁగొనవిచ్చి యెడమచేతిని బిడికిలించి

కొని, సీతను జంప నుద్యుక్తుండయ్యెను. దానినిజూచి యచ్చటస్త్రీలవుడుహాహాకార
ములు గావించిరి దురాత్ముం డగునారావణుని భార్యారత్నము,* మండోదరి యనునది
స్త్రీలనడుమనుండి పాఱుదెంచి చంప వలదని యతని నడ్డపెట్టెను. ఆచెలువ మరు
లునఁ బీడితుండై యున్నయారావణునకు మనస్సున కింపయినటియ్యనిమాటం జెప్పె
నదై 'నీవు పరాక్రమంబున మహేంద్రునిం బోలువాఁడవే! ఇట్టి నీకు సీతతో నేమి
ప్రయోజనము. ప్రభూ ! దేవకన్యలను గంధర్వకన్యలను యక్షకన్యలనుం గూడి
యథేష్టముగా నిచటఁ గ్రీడింపుమా. ఎందునకు లేనియీసీతతో నీకేమి కార్యము
న్నదిరి' అని యింపారఁజెప్పినది. అంత నాస్త్రీలందఱును జేరి మహాబలుం డగునారా
క్షసవరునిఁ బ్రసన్నునిం గావించి తోడనే నిజగృహంబునకుఁ దీసికొనిపోయిరి. ఆరావ
ణుఁడు పోయినపిమ్మట, వికృతముఖ లగురాక్షసస్త్రీలు, పరుషములును మిక్కిలియు
భయంకరములు నగు వాక్యముల సీతను బెదరించిరి. సీత వారలమాటలనెల్ల గడ్డిపర
కలుగా నెంచి నరకుగొనదయ్యె. ఆ రాక్షసస్త్రీ లవు డెంతిగర్జించినను, ఆమాటలన్ని
యు సీతపట్ల నిరర్థకములయ్యెను. మాంసాహా లయినయారాక్షసస్త్రీలు తమగర్జ
నలెల్ల వ్యర్థము లగుటంబట్టి నిశ్చేష్ట లయి, రావణునియొద్దకుంబోయి సీత పూనిన
పెనుపూనిక నంతయుఁ జెప్పిరి. అంత, నారాక్షసస్త్రీ లందఱునుగూడి నిరాశలై
సీతను వశపఱుచు ప్రయత్నములు మాని (రావణుం డేమియుఁ జేయక యూరక గా
వలికాచుచుండుఁ డనఁగా) సీతాదేవిం జుట్టుకొనియుండి, యంతఁ గొంత సేపటికి నిదుర
పాలయిరి. ఆ స్త్రీలు కటికి నిదురపోయినపిదప, భర్తకు హితముగ నెప్పుడు గోరు
చుండు నాసీత మిక్కిలియు దుఃఖితయై, దీనయై, జాలిపుట్టఁ బలవించి శోకించుచుండెను.
ఆరాక్షసుల నడుమనుండి త్రిజట యనునది నిదురపోయి లేచి వారలంజూచి 'సీతను భ
క్షింపవలదు. శీఘ్రముగా నన్ను భక్షింపుఁడు. జనక మహారాజకూఁతురును దశరథునికో
డలును మహాపతివ్రతయు నగు సీత యెంతమాత్రము నశింపదు. రాక్షసులకు నెల్ల
వినాశమును, ఈబిడ భర్త యగు రామునకు జయమును సూచించుచు భయంకరమై
గగురుఁ బుట్టించునట్టి స్వప్నం బొకటి యిప్పుడు నేను గంటిని. ఈరామునివలనం జావ
కుండ మనరాక్షసస్త్రీసమూహమునంతటిని రక్షించుటకు, ఈ సీత యొక్కతియు చా
లును. మన మీసీతను బతిమాలుకొందము. ఇది యే యిప్పటికిఁ దగినదని నాకుఁ దోఁ
చుచున్నది. ఎవ్వతికి, దుఃఖము నొందియుండఁగా, నిట్టిస్వప్నము గలుగునో, యా
బిడ పలువిధములయిన దుఃఖములనెల్ల వీడి, యెనలేని యుత్తమసుఖము నొందును.
జనకరాజసుత సీత మన మెన్ని యపరాధములు చేసినను, మ్రొక్కి వేఁడుకొందుమేని,
మనయెడలం బ్రసన్నురాలగును జూడీ' అనెను. అంత సీత, తనభర్తకు జయంబు
గలుగుననుమాట విని హర్షించి బాల గావునఁ గొంత సిగ్గునుం బొంది, యా రాక్షస

* పూర్వము ధాన్యమాలిని రావణున కడ్డపడినదనఁబడెను. ఇచట మండోదరి యడ్డపడినదని
చెప్పఁబడెను. కాన యిరువురు నడ్డపడిరని గ్రహించినచో నసంగతి లేకుండును.

స్త్రీలం జూచి 'త్రిజట చెప్పినది సత్యమగు నేని, నేను మీకు శరణము రక్షించెదను' అనెను. నేను సీతకు నిట్టిట్టిదన రాని దారుణ మయిన దుర్దశను జూచి దుఃఖాక్రాంతుఁడై చింత నొందితిని. నా మనసున నెంతమాత్రము నూఱట గలుగదయ్యె. నేను సీతతో సంభాషించుటకై యొక యుపాయము నాలోచించితిని. దానివలన మొదట నిక్ష్వాకువంశమును ముందిడుకొని యభివర్ణించితిని. నేను రాజర్షుల సమూహములును బూజించునట్టి సంస్కృతపు మాటలం జెప్పఁగా సీత విని, కన్నులం గన్నీళ్లు గ్రమ్ముకొన, నన్నుం జూచి 'వానరోత్తమా! నీ వెవ్వఁడవు? ఎందుల కిట వచ్చితివి? ఎట్లు వచ్చితివి? నీకు రామునితో నెయ్యమెట్లు గలిగెను? దీని నంతయు నాకు సవిస్తరముగాఁ జెప్పవలయును' అనెను. సీత చెప్పిన యప్పలుకు విని నే నా బిడతో 'దేవీ! నీ భర్తయగు రామునకు సహాయుఁడును, భయంకర మగు పరాక్రమము గలవాఁడును, మహాబలుండు నగు సుగ్రీవుండను వానర రాజొకఁడు గలఁడు. ఇచ్చటికి వచ్చిన నేను ఆ సుగ్రీవుని భృత్యుఁడననియు, నా పేరు హనుమంతుఁడనియు నెఱుఁగుము. ఎట్టి కార్యము నేని చులుకఁగాఁ జేయునట్టి నీ పెనిమిటి రాముఁడు నన్ను నీకొఱ కిచ్చటికిఁ బంపినాఁడు. యశస్విని! పురుషసింహుఁడును శ్రీమంతుఁడు నగు రాముఁడు తానై, నీకానవాలుగా నీ యంగుళీయకము నిచ్చెను. దేవీ! అట్లుగావున, నీయాజ్ఞాపనము గోరెదను. నేనేమి సేయవలయును? నిన్ను రామలక్ష్మణుల చెంతకుఁ గొనిపోయెదను. ఇందుల కేమి చెప్పెదవు?' అని యడిగితిని. జనకరాజసుత సీత నే నాడిన యీ మాటవిని యాలోచించి 'రాముఁడే రావణుం జంపి నన్నుఁ గొనిపోవుఁగాక' యనెను. అంత నేను, కందేమియు నొందని యాపూజ్యురాలికి సీతాదేవికి సాష్టాంగముగా నమస్కరించి, రాముని మనసున కింపుగూర్చునట్టి యానవాలొకటి యిమ్మని యాచించితిని. అంత సీత నన్నుం జూచి, 'ఉత్తమంబయిన యీమణిని గైకొనుము. దీనిని జూచి మహాబాహుఁడు రాముఁడు నిన్ను బహుమానించును' అనెను. ఆయుత్తమకాంత, మిక్కిలియు దుఃఖంబున దురపిల్లుచు, అద్భుతం బైన కాంతిం జూపట్టు నా మణిరత్నము నొసంగి, మఱియు తన రామునకై తెలియఁ దగిన కొన్ని వృత్తాంతరూపము లగు నడియాలములను నాకుఁ జెప్పి పుచ్చెను. అంత నే నెచ్చరికమీఱ, నిచ్చటికి త్వరితముగా రావలయునని మనస్సు చెంగలింపఁగా, నా రాజకుమారికి సీతకు నమస్కరించి, ప్రదక్షిణము గావించితిని. మఱల నాయమ మనంబున గట్టిగా నాలోచించి నన్నుం జూచి, 'హనుమంతా! నా వృత్తాంతము నంతయు రామునకుం జెప్పవలయు. నా వృత్తాంతమును విన్నంతనే వీరులగు నా రామలక్ష్మణు లిరువురును సుగ్రీవుఁడును శీఘ్రముగ నిచ్చటికి వచ్చునట్లుగా నీవు చేయవలయు. అట్లు వారలు రాకుందురేని, ఇంక నీ రెండు మాసములే నాకు బ్రతికియుండు గడువు. ఆపిమ్మట నే ననాథవలె మరణింతును. అంత రాముఁడు వచ్చి నన్నుఁ జూడలేఁడు. అతఁడు వచ్చి కార్యము లేదు' అనెను. జాలిఁ బుట్టించు నా పలుకులను విన్నంతనే నాకుఁ గోపము వచ్చినది. అంత నే నా మీఁదఁ జేయవలసిన మిగత కార్యమును నాలో

చించి నిశ్చయించితిని. ఆ నిశ్చయము చొప్పున నంత నేను నా దేహము నపుడు పర్వతా
కారముగాఁ బెంచితిని. నేను యుద్ధము సేయఁగోరి, రావణునకుఁ గోపము రేపుటకై
యా యశోకవనమంతయు నాశము సేయఁ దొడంగితిని. వికృతముఖములు గలయుండె
లి రాక్షసస్త్రీలు వనముల వృక్షషండంబును విఱుచు చప్పుళ్లకు మేలుకొని యా వన
మంతయు విఱిగి, యందలి మృగములును పక్షులును బెదరి పఱచుచుండఁగాఁ జూ
చిరి. ఆ స్త్రీలు, ఆవనంబున నన్నుం జూచి, నేనే యావనమును విఱిచితినని తెలిసి
కొని యంద ఱయ్యైస్థలములనుండి యొక్కటిగాఁ గూడికొని, శీఘ్రంబున రావణునొ
ద్దకుఁ బోయి, యతనితో 'రాజా ! మహాబలా! దురాత్ముం డగునొక వానరుఁడు నీప
రాక్రమము నెఱుంగఁడు గావున, ప్రవేశింప నలవిగాని యీ యశోకవనమును విఱి
చినాఁడు. రాజేంద్రా ! దుర్బుద్ధియై నీకు విప్రియము గావించినయా వానరుఁడు నాశ
మునొందునట్లు, శీఘ్రముగా వానిని వధింప నాజ్ఞాపింపుము' అనిరి. ఆమాటవిని రాక్ష
సేశ్వరుఁడు రావణుఁడు, మిక్కిలియు దుర్జయుఁడై తనమనమున కెక్క వర్తించు
చుండు కింకరులను రాక్షసులను బంపెను. నే నంత శూలముద్గరధారు లయినయా
కింకరుల నెనుబదివేలమందినిం గూడ, ఆ యశోకవనమునొద్ద నుండిన యొక పరిఘ
మును గొని రూపుమాపితిని. ఆ కింకరులలో హతశేషులగు రాక్షసులు శీఘ్ర
గమనమున రావణునొద్దకుఁ బోయి, ఆ పెను సైన్యమంతయు నా వానరునిచే హత
మయినదని చెప్పిరి. అంత నా కొకబుద్ధి పుట్టినది. నే నచట నున్న చైత్యప్రాసాదము
మీఁదికి దూఁకితిని; నే నందుఁగల స్తంభము నొకటిం బెకలించుకొని, యందుండిన రాక్ష
సుల నూర్వురను జంపి, లంకాపట్టణమునకంతయు నలంకారభూత మయినయా చైత్య
ప్రాసాదమునుగూడ ధ్వంసము గావించితిని. అంత నా రావణుఁడు ప్రహస్తునిపుత్త్రుం
డగు జంబుమాలిని భయంకరాకారులును భీమకర్ములును నగు రాక్షసులు పెక్కండ్ర
తోఁ గూర్చి, నాపైకిఁ బోవ నాజ్ఞాపించెను. మహాబలసంపత్తి గలిగి యుద్ధంబున గడి
దేఱి యున్నయా రాక్షసునిని వానితోఁ గూడ వచ్చినబలంగమును అతిఘోరమైన
యా పరిఘము చేత నే రూపుమాపితిని. ఆ సంగతిని రాక్షసేశ్వరుం డగు రావణుఁడు
విని, మహాబలవంతు లగు మంత్రిపుత్త్రులను, మిక్కిలియు కాలుబలమును దోడుచేసి,
నాపైకిఁ బంపెను. నేను ఆ పరిఘము చేత నే వారినందఱను యమునిచెంతకుఁ బంపితిని.
యుద్ధంబున నతిలాఘవంబునఁ బరాక్రమంబు నెఱపు నా మంత్రిపుత్త్రులు హతులగు
టను విని, రావణుఁడు, శూరులగు సేనాపతుల నేవురం బంపెను. నేను వారినందఱను
వారి సేనలతో నెల్ల నొక్కరునిగూడ విడువక చంపితిని. అంత దశకంఠుఁ డగు రావ
ణుఁడు, మహాబలుఁ డయిన తనకుమారుని అక్షుని పెక్కురాక్షసులను దోడుసేసి, నా
పయికిఁ బంపెను. వాఁడు మండోదరిపుత్త్రుఁడు; యుద్ధంబున [illegible] లియు నాతితేఱిన
దిట్ట. ఆ కుమారుఁడు తటాలున నాకాశమున కెగురఁగా[illegible], [illegible] వాని కాళ్లు నొడిసిప
ట్టుకొంటిని. అట్లు వాలును ,పలుకయునుగొని యాకసంబున [illegible] యాయక్షకు

మారుని కాళ్లుపట్టికొని నూఱుమార్లు గిరగిరం ద్రిప్పి, నేలంగొట్టి కాలుసేతులు మొ
దలగునవి గానరాకుండునట్టు వట్టిముద్దచేసితిని. అంత నక్షకుమారుఁడు నావైకివచ్చి
చచ్చుటనువిని దశముఖుఁ డా రావణుఁడు మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై, మరల బలవం
తుఁడును యుద్ధంబున దుర్మదుండు నగు నింద్రజిత్తను మఱొక పుత్త్రుని నాపయికిఁ బం
పెను. నేను వానితోఁ గూడ వచ్చిన సైన్యమునంతయుం జంపి, రాక్షసపుంగవుం డగు నా
యింద్రజిత్తు తేజంబును యుద్ధంబునఁ దూలఁబుచ్చి మిక్కిలియు హర్షమునొందితిని. మ
హాబాహుండగు నింద్రజిత్తు మిక్కిలియు బలవంతుఁడుగావున తప్పక వానరుం జంపునని
గొప్పనమ్మకముతో వానిని, మదంబు మిక్కుటముగాఁ గల రాక్షసవీరులతోఁ గూర్చి
రావణుఁడు నాపయికిఁ బంపెను. ఆయింద్రజిత్తు నన్ను గెలుచుట కష్టమనియు తనబ
లము నశించుటయు నెఱింగి, మహావేగము దీపింప బ్రహ్మాస్త్రము వేసి నన్ను బంధించెను.
అంత నప్పుడు రాక్షసులు నన్నుఁ ద్రాళ్లచే దేహమంతయు బంధించిరి. అంత వారు
నన్నుఁ బట్టుకొని రావణునియొద్దకుఁ గొనిపోయిరి. దురాత్ముం డగు రావణుఁడు, నన్నుఁ
జూచి నాతో సంభాషించెను. అతఁడు నేను లంకకు వచ్చినందులకుఁ గారణమును
రాక్షసుల నట్లు చంపనేల యనియు నడిగించినాఁడు. అచ్చట, నేను, అదంతయు సీతా
దేవికొఱకై చేసితినని చెప్పితిని. మఱియు నే నతనితో 'రాక్షసప్రభూ! నే నాబిడం
జూడఁ గోరియే నీపట్టణమునకు వచ్చితిని. నేను వాయుదేవుని ఔరసపుత్త్రుఁడను, వా
నరజాతిని. నా పేరు హనుమంతుఁడు. నేను సుగ్రీవుని మంత్రి యనియు రాముని దూ
తననియు నెఱుంగుము. నేను రాముఁడు సందేశము చెప్పి పంపఁగా, దానిని దెలుపుట
కై యిచటికి నీచెంతకు వచ్చితిని. మహాతేజుం డగు సుగ్రీవుఁడు నీకు క్షేమమును జెప్ప
మనెను. మఱియు ధర్మయుక్తంబగుటవలన పరలోకోపకారకమై లోకహితమై, అర్థ
కామయుతంబగుటవలన పథ్యం బగు నిహలోకోపకారకమై యొప్పు నీమాట నీకుం జె
ప్పుమనెను. పెక్కువృక్షములు గల ఋశ్యమూకపర్వతమునందు, నేను నివసించియుం
డఁగా, యుద్ధంబున పరాక్రమంబు నెఱపు రామునకును నాకును స్నేహముగలిగి
నది. అప్పుడు రాముండు నాతో 'నాభార్యను రాక్షసుఁ డొకఁ డపహరించినాఁడు.
వానిని వధించి నాభార్యను దీసికొనివచ్చుటకు నీవు సమస్తవిధంబులను మాకు సాహా
య్యము చేయవలయును' అని యడిగెను. అంతె నేనును ఆరామునకును, నాకును
వాలికిని గలవిరోధము చెప్పి, వాలిం జంపువిషయమున నీవు నాకు సాహాయ్యముఁ జే
యునట్లు ప్రతిజ్ఞ సేయవలయునని యడిగితిని. అంత మహాప్రభుండు రాముఁడు, లక్ష్మ
ణుఁడును దానును, వాలి రాజ్యము నపహరించి తఱుమంగొట్టిన నాతో అగ్నిసాక్షిక
ముగా స్నేహముచేసెను. అంత రాముఁడు యుద్ధంబున వాలి నొక్కబాణంబునం
జంపి, వానరశ్రేష్ఠుండ నగు నన్ను, వానరులకు మహారాజుగాఁ జేసెను. ఈవిషయమున మే
ము రామునకు సర్వవిధముల తప్పక సాహాయ్యము చేయవలయును. కావున ధర్మము
చొప్పున నీయొద్ద కిచ్చుటకే, ఈదూతను బంపినాఁడు. వీరులగు వానరులు నీపట్టణముపై

నత్తివచ్చి నీసైన్యమును పటాపంచలు గావించుటకుమునుపే, నీవు శీఘ్రముగా సీతం దెమ్ము. రామునకునిమ్ము. సహాయముకొఱకుఁ బిలువఁగా దేవతలకడకుం బోయి గూడ తోడుపడి జయంబుగూర్చువానరుల ప్రభావము మున్ను దెలియనివాఁ డెవ్వఁడు? అదినీకునుం దెలియును' ఇట్లు నీతో చెప్పుమని వానరరాజు సుగ్రీవుండు చెప్పెను" అని నేను జెప్పితిని. అంత నారావణుఁడు క్రుద్ధుఁడై, కన్నులెఱ్ఱఁబాఱ,నన్నుఁ గాల్చునట్లు చుఱచుఱం జూచెను. భయంకరకర్ముండును దురాత్ముఁడు నగునారావణుఁడు, అంత నాప్రభావము నెఱుంగక, నన్నువధింప నాజ్ఞాపించెను. అచ్చట రావణునితమ్ముఁడు, మిక్కిలియు బుద్ధిమంతుఁడగు విభీషణుఁడనువాఁ డొకఁడుగలఁడు. అతఁడు నానిమిత్తమై రాక్షసరాజగురావణునిఁ బ్రార్థించుచు 'రాక్షససింహమా! ఇట్లింతమాత్రము చేయఁదగదు. ఈనిశ్చయమును వదలుము.నీ విప్పుడు పూనినపద్ధతి రాజధర్మశాస్త్రమునకు విరుద్ధము. కాన యిట్లు సేయరాదు. రాక్షసోత్తమా! రాజధర్మశాస్త్రములందెచ్చటఁగాని, దూతను వధింపవచ్చునని చెప్పియుండలేదు. హితవాదియగు దూత తనప్రభువు చెప్పిపుచ్చినమాటలను యథార్థముగా తప్పక చెప్పవలయును. అసమానపరాక్రమశాలీ! దూత యెంతటి గొప్పయపరాధముచేసినను, వాని కంగమును విరూపముగాఁ జేయవచ్చునుగాని. జంపఁగూడదని శాస్త్రంబులం జెప్పఁబడుచున్నది' అనెను. విభీషణుఁ డిట్లుచెప్పఁగా, రావణుఁడు 'వీనితోఁకను గాల్చివేయుఁడు' అని యారాక్షసుల కాజ్ఞాపించెను. అంత నతనిమాటవిని, రాక్షసులు జనపనారచీరలను జినిఁగినగుడ్డపేలికలనుం దెచ్చి నాతోఁకకంతటికిం జుట్టిరి. అంత నప్పుడు భయంకరపరాక్రము లగునారాక్షసులు సన్నద్ధులై పెక్కుద్రాళ్లం గట్టువడి, పెక్కురాక్షసులచేఁ బట్టువడియున్న నన్నుఁ గొయ్యలచేఁ గొట్టుచు పిడికిళ్లం బొడుచుచు నాతోఁకకు నిప్పుముట్టించిరి. అంత శూరు లగునారాక్షసులు నన్నుఁదీసికొని పట్టణద్వారమునకు వచ్చి, యచ్చట రాజమార్గమున నన్నుబంధించుటయు నాతోఁకకు నిప్పుముట్టించుటయు నందఱకుం దెలియులాఁగున గట్టిగా నఱచి చెప్పిరి. అంత నేను నాపెనురూపమును మిక్కిలియుఁ జిన్నగాఁ జేసికొని, యాబంధంబులను వదల్చుకొని, మరల నెప్పటియట్ల నాస్వభావస్థితినొంది (పర్వతాకారుండనై) యచటనున్న యొకయినుపగుదియంకేసి యారాక్షసులను జంపితిని. అంత నేను వేగమున నాపట్టణద్వారముమీఁదికిఁ దుమికితిని. అంత ప్రళయకాలాగ్నిహోత్రుండు ప్రజలను దహించునట్లు, నేను సంభ్రమింపక, మండుచున్న తోఁకం జిమ్మి యాలంకాపట్టణమును దానిబురుజులను బహిర్ద్వారములను దహించితిని.అంతలో నేను సీతను దలంచుకొని, 'అయ్యో! సీతాదేవి నిప్పులోఁదగిలి నాశమునొందెను. ఇది స్పష్టము. ఏలన లంకయందు ఒక్కప్రదేశమయినను దగ్ధముకానిదిలేదే. పట్టణమంతయు నీఱయినదే. (సీత యేమయ్యెనో) నేను లంకంగాల్చుచు సీతనుగూడఁ గాల్చివైచియుందును. ఇందు సందియములేదు. రాముని యీగొప్పకార్యమంతయు తుదకుఁ జెఱచివైచితిని' అని దుఃఖాక్రాంతుఁ

డనై చింతనొందితిని. అంత నేను ఆకాశంబున చారణులు 'సీత దహింపఁబడలేదు' అని యూరంతయుఁ గాలియు నాబిడ గాలకుండుటకు నాశ్చర్యమునొంది చెప్పుకొను మంగళకరం బగుమాటనువింటిని. ఆశ్చర్యయుక్తంబగు నాచారణులవచనము విన్న పిదప నాకు సీత నశింపలేదని బుద్ధితోఁచినది. శుభనిమిత్తములచేతనుఁగూడ సీత దహింపఁబడలేదని కనుఁగొంటిని. నాతోఁక మండుచున్నను, అగ్ని యెంతమాత్రము దహింపకున్నది. మఱియు నామనసు సంతుష్టమయియున్నది. వాయువు సుగంధియై వీఁచుచున్నది. పెక్కుమాఱులు సఫలములయి చూపట్టినయీశుభనిమిత్తములచేతను మఱియు గొప్పగుణములు గలరామప్రభావాదికారణములచేతను,సత్యములగు చారణవాక్యములచేతను, సీత నశింపలేదని తెలిసి దుఃఖమువిడిచి సంతోషమునొందితిని. అంత నేను మరల సీతనుజూచి యాబిడ యనుజ్ఞనొందితిని.అంత మరలనే నాలంక నున్నయరిష్టపర్వతమునెక్కి మిమ్ముంజూడఁగోరి మరలసముద్రమును దాఁటితిని. అంత వాయువును చంద్రసూర్యులును, సిద్ధులును గంధర్వులును సేవించుచుండునాకాశ మార్గంబునంబట్టివచ్చి యిచ్చట నుండుమిమ్ముం జూడఁ గలిగితిని. శ్రీరాముని ప్రభావమువలనను మీయనుగ్రహ బలమువలనను నేను సుగ్రీవునికార్యము నంతయుఁ జేసితిని. అచ్చట నీకార్యమునంతయు నేను యథాయుక్తముగఁ గావించితిని. ఇఁక నిపుడేమి చేయనలసియున్నదో దానినంతయును జేయవలయునని కోరెదను' అనెను.

ఇది యేఁబదియెనిమిదవసర్గము.

హనుమంతుఁడు మరల పోయివచ్చిన వృత్తాంతమును సంగ్రహముగా పరామర్శించుచు తనబలాదుల నుగ్గడించుట.

వాయుకుమారుఁడు హనుమంతుఁడు తాను సీతను జూచినవృత్తాంతమంతయుఁ జెప్పి మరల నామీఁదిమాటను జెప్పువాఁడై 'సీత మహాశీలవతి, పతివ్రతామణి; కాన రాముని ప్రయత్నమును సుగ్రీవునియుత్సాహంబును సఫలము లగును. నామనస్సును మున్నే ఆబిడయందతిభక్తిభరితమై యున్నది. రాక్షసేశ్వరుం డగురావణుఁడు తపంబుబలిమిని సమస్తలోకములను వహింపఁగలఁడు. అతఁడు కోపమునొందినను గాని సకలలోకములను దహింపఁగలఁడు. అన్నివిధములను నతఁడు మీఁదు మిక్కిలి పెచ్చుపెరిఁగిన తపస్వి.ఆరావణుఁడు,మహాపతివ్రత యగుసీతను దాఁకినను మిక్కిలి తపస్సంపన్నుండుగావున దేహమునశింపకున్నాఁడు.పతివ్రతయగు సీతాదేవిని జేతం దాఁకినచో నాబిడ కోపంబునఁగలంగి దహించునట్లు అగ్నిజ్వాలయు దహింపఁజాలదు. ఆబిడ తనభర్తచేతనే రావణునిఁ జంపింపవలయునని, వీరపత్నీధర్మము నవలంబించి రావణుపయిఁ గోపింపకుండుటచేతనే రావణుఁడు జీవించియున్నాఁడుగాని వేఱుగాదు. మీకెల్లఁ జెప్పినయీకార్యముస్థితి యిట్లున్నదిగాన జాంబవంతుఁడు మున్నగువానరోత్తములను,

మిమ్మును, ఒప్పించి భృత్యునిజయమును స్వామిజయమే కాన మీయనుమతిమీఁదసీతా
రామపదములాని నేనేమరల నచ్చటికిఁబోయి, సీతాదేవిని దీసికొని, యాబిడతోఁగూ
డ, రాజపుత్త్రులగు రామలక్ష్మణులను జూచుటయుక్తమని నాయభిప్రాయము. నే నొ
క్కఁడనయినను, లంకయందలి రాక్షసులనందఱను మహాబలుం డగురావణుని వేగంబు
నం జంపఁజాలుదును. ఇఁకఁ బరాక్రమవంతులును బలవంతులును బుద్ధిమంతులును
నస్త్రములం దాఱితేఱినవారును శూరులును విజయకాంక్షులు నగుమీతోఁగూడి
యుండఁగా నేను లంకలోనిరాక్షసులను రావణునింజంపఁగలనని చెప్పనేల? నేనొక్కం
డనే యుద్ధమున రావణుని వానిసైన్యములను, అనుచరులను, పుత్త్రులను, తోఁబుట్టువుల
ను, అందఱను జంపెదను. ఇంద్రజిత్తు యుద్ధంబునఁ దేఱిచూడ వలవిగానియట్టిబ్రహ్మాస్త్ర
మునుగాని, ఐంద్రాస్త్రమునుగాని, రౌద్రాస్త్రమునుగాని, వాయవ్యాస్త్రమునుగాని,
వారుణాస్త్రమునుగాని, ప్రయోగించునేని, నేను వానినెల్లం గొట్టివైచి రాక్షసులనెల్ల
రూపుమాపెదను. మీ రనుజ్ఞ యొసంగినయెడల పరాక్రమంబున నారావణుం జంపి
వైచెదను. యుద్ధంబున నే నడతెగక గురియునట్టి శిలావర్షము సాటిలేనిదై అమృతము
ద్రావి చావులేకుండునట్టి దేవతలనైనను జంపును. ఇంక నీరాక్షసులను జంపునని చెప్ప
నేల? ఒకవేళ సముద్రము చెలియలికట్ట నతిక్రమించినను అతిక్రమించును. మందరపర్వ
తము చలనమునొందినను నొందును. ఎట్టిశత్రుసైన్యముగాని జాంబవంతుని నొంతమా
త్రము కంపింపఁజేయఁజాలదు. సకలరాక్షససమూహములను, వారిలో ముఖ్యులగు
వారినెల్లను నాశముసేయుటకు వీరుం డగువాలికుమారుం డంగదుం డొకఁడేచా
లును. మహాత్ముఁడగు పనసునియు నీలునియు నూరువేగమున మందరపర్వతమయి
నను దూలిపోవును. ఇంక యుద్ధంబున నీరాక్షసులు పటాపంచలగుదురని చెప్పనేల!
దేవతలయందుఁగాని, అసురులయందుఁగాని, యక్షులయందుఁగాని, గంధర్వులయం
దుఁగాని, సర్పములందుఁగాని, పక్షులయందుఁగాని, మైందునితోనైనను ద్వివిదుని
తోనైనను మార్కొనిపోరువాఁడెవ్వఁడు? చెప్పుఁడు. ఈ వానరోత్తములు అశ్వి
దేవతలకుఁ బుట్టినవారు; మహాభాగులు. రణాగ్రమందు వీరిరువురతో సరిగాఁ
బోరువాఁ డెవ్వఁడును గానఁబడఁడు. వీరిరువురును బ్రహ్మదేవునివరము పెంపున,
మిక్కిలియు గర్వమునొందియున్నవారు; మఱియు నమృతముగూడ భుజించినవారు;
సమస్తవానరులలోను శ్రేష్ఠులు. సర్వలోకములకు పితామహుండగు బ్రహ్మదే
వుఁడు, మున్ను, వీరిరువురతండ్రు లగునశ్విదేవతలను గారవించుటకై, వీరికి, ఎవ్వరికిని
జంపనలవిగాకుండునట్లు ఎనలేని వర మొసఁగెను. కాన వీరులగు నీవానరులు, అట్లు
వరంబు పెంపున, మత్తిల్లి దేవతల పెనుసైన్యమును గలంచి నలంచి, యమృతంబు
ద్రావినవారు. తక్కినవానరులెల్ల నటుండనిండు. ఈ యిద్దఱే మిక్కిలియుఁ గ్రుద్ధులై
లంకను నందుఁ గలరథగజతురగములను నంతయు నాశముసేయఁ జాలుదురు. నేనే
లంకనంతయు నొక్కండనే దహించి నీఱు గావించితిని, రాజమార్గములందంతటను


నా పేరు [illegible]కిఁ దెలియునట్లు చాటించితిని. 'మహాబలుండగు రాముఁడు సర్వోత్కృ-
ష్టుఁడై యున్నాఁడు. మహాబలుండగు లక్ష్మణుండును సర్వోత్కృష్టుఁడై యున్నాఁడు.
రామునిచే రక్షితుండై వానరరాజు సుగ్రీవుఁడును సర్వోత్కృష్టుఁడై యున్నాఁడు. నేను
కోసలదేశరాజగు రామునకు దాసుండను. వాయుదేవునకుఁ బుట్టినవాఁడను. నా పే-
రు హనుమంతుఁ డనువాఁడను' అని లంక [illegible] నా పేరు చాటితిని. పతివ్రతామణి సీత,
దురాత్ముఁడగు రావణుని యశోకవనమునందు, శింశుపావృక్షముక్రింద, రాక్షస
స్త్రీలు చుట్టుకొనియుండఁగా, శోకమునను సంతాపమునను గృశించి, మబ్బు
లచేతఁ గప్పఁబడిన చంద్రరేఖవలెఁ గాంతిహీన [illegible] రావణుని మ[illegible]
బునఁ దలఁపక రాముని ధ్యానించుచు నున్న [illegible] జూడఁగా మిక్కిలి [illegible]
గలుగుచున్నది. ఆ జనకరాజపుత్రి [illegible]
రావణుఁడు కామించి చెఱఁబట్టినను, పతివ్రతయగు నా శుభాంగి, మనస్సు [illegible]
యు నా రాముని యందే చేర్చి యతని యందే యనురాగము గలిగియున్నదిమఁడి. [illegible]
[illegible] చెఱఁబట్టినను [illegible] మనంబు [illegible]
[illegible] యుంచియున్నట్లు. రావణుఁడు [illegible] చెఱఁబట్టినను [illegible]
మాత్రము మనమునందు రాముని [illegible]. సీత [illegible]
గట్టిన వస్త్రమునే యింతకును [illegible] గట్టుకొని, దేహమంతయు [illegible] శోక-
మునను సంతాపమునను [illegible] నిన్నది [illegible]
నున్నది. [illegible] రావణుని [illegible] శోక [illegible]. రాక్షస స్త్రీలు
[illegible] స్త్రీలు [illegible]
నిజముగ! [illegible] భర్తనే [illegible]
[illegible]
వము [illegible] నున్నది. [illegible]
[illegible] బుట్టి [illegible]
[illegible] మరణంబు నొందవలయునని [illegible] యున్నది. [illegible]
ను [illegible] రామునికి [illegible]
[illegible] నేను [illegible]
[illegible]. [illegible] నే నా [illegible], రాముఁడు సర్వో[illegible]
[illegible] వృత్తాంతమంతయు [illegible]. [illegible] రామునకును సుగ్రీవునకును [illegible]
గలుగు [illegible] సంతోషము [illegible]. [illegible]
భర్తయందలి భక్తియును [illegible]. [illegible] మహిమ [illegible]
రావణుని [illegible] ? [illegible] యుపాయము [illegible]
వాని నాబిడ [illegible] మహానుభావుఁడు. ఎట్లన, [illegible]

నువలన దుర్మరణము గలుగదు. కాఁబట్టి వానిని వధించుటకు* రాముఁడే నిమిత్తము మాత్ర మగును. నిమిత్తకారణమో సీతయే. సీత సహజముగానే యొల్లియమేను గలది; ఇప్పు డారామవియోగమువలన మఱియుం జిక్కి నకనకలాడుచు, పాఠ్యమి యందుఁ జదువువాఁడుక గలవానివిద్య సన్నగిలునట్లు,కృశించియున్నది. మహాభాగురా లగు సీత యిట్లు దుఃఖమే పరమగతిగానున్నది. ఇఁక దీనికిఁ బ్రతీకార మేమిసేయువ లయునో దానినంతయుఁ జేయుదురుగాత' యనెను. ఇది యేఁబదితొమ్మిదవసర్గము.



అంగదుఁడును హనుమంతునివలె తామే పోయి సీతం దోడ్కొని రామునొద్దకుఁ బోవలయుననుట. జాంబవంతుఁడు రామునిచిత్తముచొప్పున నడచుకొనఁ దగునని వారలమతము వారించుట.

హనుమంతుఁడు చెప్పినయప్పలుకువిని, వాలికుమారుఁ డంగదుఁడు "వానరులారా! మనము సీతాదేవిం జూచియు, నామెను దీసికొనక, మహాత్ముం డగురాము నొద్దకుఁ బోవుటమాత్రము యుక్తముగాదు. మీరలు పరాక్రమశాలురని పొగడ్త గని, యిప్పుడు, 'సీతం జూచితిమి కాని యిప్పటికిఁ దీసికొనిరాలేదు' అని రాముని సన్నిధిని జెప్పుట యయుక్తమని నాకుఁ దోఁచుచున్నది. వానరోత్తములారా! దేవతలయందుఁగాని దైత్యులయందుఁగాని, యిట్లు సమస్తలోకములయందును, ఆకాశమున నెగిరిపోవుటయందు మనకుసమానుఁ డెవ్వఁడును లేఁడు. పరాక్రమమునందును సమానుఁ డెవ్వఁడును లేఁడు.అట్లు హనుమంతుఁడు ఆరాక్షసులలో పెక్కండ్ర వారిని జంపిన వెనుక మన కింకఁ జేయవలసిన దేమియున్నది? సీతాదేవిని దీసికొనిపోవుదము' అనెను. వానినివిని దగుజాంబవంతుఁడు కార్యములనెఱింగినవాఁడుగాన యంగదుం డిట్లు తలంపుగొని యుండుటకు మిక్కిలియు సంతుష్టుఁడై యర్థవంతమగు వాక్యమున నతనితో 'రాజకుమారా! దేని నాలోచించిన దేమో మాకును యుక్తముగానే తోఁచుచున్నది. అయినను, మనము సమర్థులమైనను, రామాజ్ఞ ననుసరించియే కార్యప్రవర్తకులము కాఁదగువారము. కాన యతనిబుద్ధి యెట్లుపోవునో యట్లె యీకార్యమును నడపించుటకుఁ జూతము' అనెను. ఇది యఱువదియవసర్గము.



* 'పరపత్నికి ధర్మయాలయిన నీ తనపై వానిపై [illegible] ధర్మము. అట్లు సేయు[illegible] మిక్కిలి ముఖ్యముగ [illegible]' అని తలఁచి [illegible] [illegible] రావణవధ [illegible].

హనుమదాదులు నయనమై రామునొద్దకుఁ బోవుట. దారి నడుమ మధువనంబున నున్న మధువును వానరు లంగదుని యనుమతిచేఁ బానము సేయ వనపాలుఁడగు దధిముఖుఁ డాక్షేపించుట.

అంత, నంగదుఁడును న్నగువానరవీరులును మహాకపి యగుహనుమంతుడును, దక్షిణవానరులును, జాంబవంతుఁడు చెప్పినమాటకు నొప్పుకొనిరి. అంత మహాబలు లావానరసింహు లందఱును సంతోషంబున వాయుపుత్రుని హనుమంతునిం బురస్కరించుకొని, మహేంద్రపర్వతమును విడిచి, మేరుమందరపర్వతములవలెను మత్తిల్లిన మహాగజములవలెను మహాకాయులగుటంజేసి యాకాశమును గప్పివుచ్చునట్లు పయికి నెగసిరి. వారు భూతంబులచే నల్లం బూజితుండును మహాధీరుండును బలవంతుఁడును నతివేగుండు నగుహనుమంతుని తెప్ప వేయక చూచుచుండుటవలనఁ దమచూడ్కులయం దతనిని మోపి గొనిపోవుచున్నట్లు కనుపట్టిరి. మఱియు వారు రామునికార్యము సాధించి మిక్కిలియుఁ గీర్తిఁగలిగింపఁ దలంపుగొన్నవారు; ఇప్పుడు వచ్చినకార్యము నీడేర్చుకొని, యట్టికార్యసిద్ధులను బొందుటంజేసి, తక్కినవానరులకన్న నెంతయు నధికులు; అందఱును రామునకు ప్రియంబగు సీతాదర్శనవార్తను జెప్పుటకై తహతహపడుచు, అందఱును యుద్ధకాంక్షులై, అందఱును రామునకుఁ బ్రత్యుపకారము సేయ నిశ్చయించి, నిండుమనంబుల నాపర్వతమును విడిచి యాకాశమున కుద్గమించిరి. అంత, నవ్వానరు లట్లు, ఆకాశమార్గంబునఁ బోవుచు, నడుమ నొకవనంబు సేరిరి. ఆవనము నానావృక్షములను లతలునుం గలి నందనవనమువలె వెలయుచుండును. ఆవనమునకు మధువన మనిపేరు. అది సుగ్రీవునిచే నంతట రక్షితమై సమస్తభూతములకును దేఱిచూడ నలవిగాకయు సమస్తప్రాణులకు మనోహరమై యుండును. మహాత్ముఁడును కపిముఖ్యుఁడు నగుసుగ్రీవుని మేనమామ మహావీర్యవంతుఁ డగుదధిముఖుఁ డనువానరుఁడు దాని నెప్పుడును గాచుచుండును. అట్లు వానరాధీశ్వరుం డగుసుగ్రీవుని మనసునకు నింపయినవానిలో నెల్ల మిక్కిలియు నెక్కుడై యున్న యాగొప్పవనమును అవ్వానరులు సేరి యందలిమధువుం ద్రావ మిక్కిలి యుత్సుకులయిరి. అంతఁ దేనెవలె పింగళవర్ణము గలయావానరులు ఆగొప్పమధువనమునుజూచి, సంతుష్టులై యువరాజగు నంగదునొద్దకుఁబోయి 'మాకుఁ దేనియలు గావలయు'నని ప్రార్థించిరి. అంత నంగదుఁడు వృద్ధులగు జాంబవంతుఁడు మొదలగువారల యనుజ్ఞగొని యావానరుల మధువుం ద్రావవిడిచెను. ఆవానరులందఱును సీతాదర్శనము విన్నది యాదిగానే మిక్కిలియు నుబ్బియున్నవారు గాన, అంగదుఁడు మధువుం ద్రావ ననుజ్ఞ యిచ్చుటంజేసి మఱియు నుబ్బునుబొంది, యతఁడు యథేష్టముగాఁ బురికొల్పఁగా, నుబ్బుపట్టఁజాలక యంతె నర్తనము సేయసాఁగిరి. ఆయుబ్బుపట్టఁజాలక, కొందఱు పాటలుపాడిరి. కొందఱుఁ దలక్రిందుగాఁబడిరి. కొందఱాడిరి. కొందఱు పకపక



1234. హనుమదాదులు సీతాన్వేషణానంతరము వారిలో మధువనమునందలి మధువులు త్రాగుట.

నవ్విరి. కొందఱు కాళ్లపయి కెత్తి వెల్లకిలంబడిరి. కొందఱు పరుగులిడిరి. కొందఱు ఎగిరిరి. కొందఱు కేకలువైచిరి. కొందఱు ఒకరినొకరు నాశ్రయించిరి. కొందఱు ఒకరినొకరు పట్టుకొనిరి. కొందఱు ఒకరితోనొకరు గుజగుజలాడిరి. కొందఱు ఒకరితోనొకరుగూడి క్రీడించిరి. కొందఱు చెట్టునుండి చెట్టునకుఁ బరుగెత్తిరి. కొందఱు చెట్లకొసలనుండి నేలకు దుమికిరి. కొందఱు మిక్కిలి యురవడితో నేలనుండి కుప్పించి పెద్దవృక్షముల కొసలపయికి నెగిరి వ్రాలిరి. ఒకఁడు పాట పాడుచుండఁగా మఱియొకఁడు పకపకనవ్వుచు వానిపయిఁ బడెను. ఒకఁడు నవ్వుచుండఁగా మఱియొకఁడు వేడుకగా నేడ్చుచు వానిపైఁబడెను. ఒక్కఁ డేడ్చుచుండఁగా మఱియొకఁడు వానిం ద్రోయుచుఁ బయిఁబడెను. అట్లొక్కఁడు మఱియొకనిం ద్రోయుచుండఁగా వేఱొకఁడు కేకలువేయుచు వానిపయిఁ బడెను. ఆవానరసమూహమంతయు, తేనియలు మిక్కుటముగాఁ ద్రావుటచే మత్తిల్లి చిత్రచేష్టలు పెక్కులు సేయుచుండెను. అందొక్కఁడైనను మత్తు లేనివాఁడు లేఁడు. ఒక్కఁడయినను తృప్తినొందనివాఁడును లేఁడు. అంత వనపాలకుఁడగు దధిముఖుఁ డను వానరుఁడొకఁడు, ఆవనమందలి తేనె మొదలగు నవియంతయు భక్షింపఁబడుచుండుటయు, అందలి వృక్షముల యాకులు పువ్వులన్నియు నాశము నొందుచుండుటయుఁ జూచి, కోపమునొంది, యావానరులను వారించెను. వనపాలకుఁడును వృద్ధుఁడు నగునా వానరవీరుఁడు దధిముఖుఁడు, ఆవానరులు మత్తున మిక్కిలియు చెలరేఁగి తన్నుఁ బాటింపక తిరస్కరించుచుండుటను జూచి, ఉగ్రతేజుఁడు గాన యావనమును వానరులవలనఁ జెడకుండునట్లు రక్షించుటకు మరలం దలంపుగొన్నవాఁడయ్యె. అతఁడు కొందఱిని దిట్టముగా పరుషవాక్యములాడెను; కొందఱను పాటింపక యఱచేతింగొట్టెను. కొందఱకడకుఁ బోయి జగడము చేసెను. మఱికొందఱియొద్దకుఁ బోయి మంచిమాటలతో పలికెను. అట్లతఁడు బలవంతముగా నావానరులను వారించుచుండఁగా వారలు భయమును దిగవిడిచి యందఱు నొక్కటిగాఁ జేరి యతనిని జుట్టుకొని జంకులేక మాటలం దిరస్కరించుటయె కాక, యట్లు సేయుట దోషం బనియుఁ జూడక పట్టి లాగను లాగిరి. వానరులందఱును మదంబునఁ గన్నుఁగానక, యాదధిముఖుని గోళ్లం జీఱుచు, పండ్లం గొఱుకుచు, అఱచేతులను కాళ్లను బావమోఁదుచు, మధువనమునందలి తేనియలు పండ్లు మొదలగు భోగ్యపదార్థముల నన్నింటిని దీర్చిపుచ్చిరి. ఇది యఱువది యొకండవసర్గము.

దధిముఖునిచే వారితులైన వానరులకు హనుమంతుఁడు నంగదుండును మరలఁ దేనియలు ద్రావ ననుజ్ఞ యిచ్చుట.
దధిముఖుఁడు వానరులచే గాసిఁజెంది దుఃఖితుఁడై సుగ్రీవునికడకుం బోవుట.

వానరశ్రేష్ఠుఁడగు హనుమంతుఁడు దధిముఖుని కలహముచే కలఁగినవారలఁ జూచి, 'వానరులారా! మీరు మనంబులఁ గలంక లేక తేనెలం ద్రావుఁడు. మిమ్ము

ద్రాగ నీయనివిరోధులను నే నడ్డపెట్టెదను' * అనెను. హనుమంతుఁడు చెప్పినమాట విని, వానరప్రవరుఁ డగునంగదుఁడు ప్రసన్నహృదయుఁడై 'వానరులు యథేష్టముగా మధువును గ్రోలుదురుగాక. మనము పూనివచ్చినకార్యమును హనుమంతుఁడు సాధించినవాఁడు. అట్టివాఁడు, ఇప్పుడు అకార్యమయినట్టిదానిని జేయుమని చెప్పినను ననుబోఁటికిని దాని నవశ్యము చేయవలసినదే. ఇఁక నిట్టికార్యమును జేయుమన్నప్పుడు చెప్ప నేల?' అని యానతిచ్చెను. ఆ వానరతిలకులు, అంగదుని నోరనుండి వచ్చిన యామాటవిని, మిక్కిలి సంతుష్టులై యంగదుని 'బాగుబాగు' అని కొనియాడిరి. వానరులందఱు నట్లు వానరసింహుం డగునంగదునిఁ గొనియాడి, నదీప్రవాహము వేగమున వృక్షముపయికి వచ్చి దానిని బడఁగూల్చునట్లు, గుంపులుగొని యామధువనముపయి, దానిని జెఱుపుటకై, యతివేగమునం బడిరి. తమ సహజవీర్యమువలనను, అంగదుఁడు మధువును మిక్కిలి విచ్చలవిడిగాఁ ద్రావవిడుచుటవలనను, సీతను దమ హనుమంతునిమూలమునఁ జూచియు, తాము వినియు నుండుటంబట్టియు, ఆ వానరులు మఱియుఁ బటుత్వమునొంది, మధువనమును జొచ్చి, యచ్చటికావలివారలను బలవంతముగాఁ దోఁచి, మధువునంతయుఁ గ్రోలి, రసవంతములగు ఫలములను భక్షించివైచిరి. అట్లు వానరులందఱు నిచ్చకోలఁదిఁ ద్రాగియు భక్షించియు లేచి, యంత వనరక్షణమునం దాసక్తులై తమ్ము వారింప వచ్చినవనపాలకుల నపుడు పట్టి నానావిధంబులఁ గొట్టిరి. ఆ వానరులందఱు నొక్కటిగాఁ జేరికొని తూమెఁడు తేనియ గలపటలంబులను జేతులం బట్టుకొని త్రాగుచుండిరి మఱికొందఱు త్రాగి మిగిలిన తెట్టెలను ద్రుంచి వైచుచుండిరి. తేనియవలె గోరోచనపువన్నె గలకొందఱు, తేనియలం ద్రావి తెట్టెలం బాఱవైచిరి. కొంద ఱామైనపుతెట్టెలం దీసికొని మత్తులై యొండొరులం గొట్టుచు పడుచు లేచుచుఁ బోయిరి. మఱికొందఱు, మత్తున పోవంజాలక, యాచెట్టుక్రిందనే దానికొమ్మను బట్టుకొనియుండి, యంతకంతకు మత్తు మితిమీఱఁగా సొలసి, యాకులు పఱచుకొని నేలం బరుండిరి. వానరులు మధుపానంబున మత్తులై పిచ్చెత్తినట్లు, సంతోషము మీఱఁగా, కొందఱు, ఒకరి నొకరు పడఁద్రోసిరి. మఱికొందఱు నడవంజాలక తొట్రిలఁ బడుచుండిరి. (ఒకరి నొకరు దన్నిత్రోయుచుండిరి). వానరులు మధువున మత్తులయి కొందఱు, విఱ్ఱవీఁగుచు సింహనాదములు గావించిరి. కొందఱు సంతోషముపట్టక పక్షులవలె కూయుచుండిరి. కొందఱు నేలంబడి నిదురించిరి. మఱికొందఱు నోటఁ జెప్పఁదగని గ్రామ్యకార్య మొకటిచేసి నవ్వుచుండిరి. వేఱుకొందఱు చెప్పరాని మఱియొక గ్రామ్యకార్యము చేసిరి. మఱికొందఱు, అట్టి కార్యమును జేసి యది యితరులకుఁ జెప్ప

* ఈసర్గమున పూర్వసర్గమందలి కథయే మరల చెప్పుటంజేసి కొందఱు పూర్వసర్గోక్తమైన విషయము సంక్షేపముగా నిందుఁ జెప్పి యప్పటికథను కవి చెప్పుచున్నాఁడనియు, మఱికొందఱు ఈసర్గము మొదట కొన్నిశ్లోకములు ఎక్కువగా పడినవనియుఁ జెప్పెదరు.

కొనిరి. ఇతరులు మఱియొక్కదానిని జేయఁదలఁచిరి. ఆవనమునందు దధిముఖుని పంపు సేయుచుండు మధురక్షకు లందఱును, భయంకరులగు నావానరులచే త్రోపుడు పడి, దిక్కులకుం బాఱిరి. మఱియు నీవానరులు, ఆ వనపాలకులను మోఁకాళ్లను బట్టియెత్తి, యపానద్వారంబును ముఖమునొద్దకుఁ జేర్చిచూపఁగా వారా పీడితులై మిక్కిలియు దుఃఖమునొంది దధిముఖునొద్దకు వచ్చి 'హనుమంతునివలన వరము నొంది, వానరులు మధువనమునంతయు బలవంతముగా హతముసేసిరి. ఇంతేకాక మమ్ము మోఁకాళ్లంబట్టి లేవనెత్తి మా యపానద్వారమును ముఖమునొద్దకుఁ జేర్చి చూచునట్లు గావించిరి' అనిరి. అంత మధువనపాలకుఁ డగు నా దధిముఖుఁడు, మధు వనమంతయు హతమగుటను విని, క్రుద్ధుండై, తనభృత్యులగు నావానరులను మంచి మాటలతో 'ఇటు రండు మీరు. మనమందఱమును బోదము. పోయి, బలాబున విఱ్ఱ వీఁగుచు మధువంతయుఁ ద్రావుచున్న వానరులను బలంబున వారింతము' అని యాజ్ఞాపించెను. దధిముఖుం డిట్లు చెప్పినదివిని, వీరులగు నా వానరతిలకులు వనపాలకులు మఱల నతండును దామును వేగంబున మధువనంబునకుఁ బోయిరి. దధిముఖుఁడును బలంబున నొకవృక్షమును బెకలించి పట్టుకొని, యా వానరులనడుమ నతివేగమునఁ బఱుగెత్తెను. ఆవానరులు నందఱు వెంబడించిరి. ఆ వానరులును క్రుద్ధులై శిలలను వృక్షములను పర్వతములనుం బట్టుకొని వానరశ్రేష్ఠు లగునంగదాదులున్న చోటికిం బరుగిడిరి. వీరులయిన యా వానరులు తమయేలిక యగు దధిముఖుని యాజ్ఞ మనసున నుంచుకొని, సాలవృక్షములను, దాలవృక్షములనును, శిలలను ఆయుధములుగాఁగొని, వేగమునఁ బఱుగెత్తివచ్చిరి. వీరులగు నా వనపాలురంత వేలకొలఁదిని నచటికిఁ బోయి, బలదర్పితులగు నావానరులను వృక్షములమీఁద నున్నవారిని, క్రింద నున్నవారిని, అందఱిని నొక్కపెట్టఁ దలపడిరి. అంత హనుమంతుఁడు మొదలగు వానరపుంగవులు, దధిముఖుఁడు క్రుద్ధుఁడై వచ్చుటంజూచి, యపుడతివేగమున నతనిని మాఱుకొనిరి. అంతట, మహాబాహుఁడును మహాబలుండును రూపవంతుఁడు నగు దధిముఖుఁడు వృక్షము చేతంగొనివచ్చుచుండుటను జూచి, యంగదుఁడు కుపితుఁడై యతనిని రెండుచేతులతోను బ్రహరించెను. ఆయంగదుఁడు మదాంధుఁడై యుండుటవలన 'ఇతఁడు నామామ, తాత' యని యెఱుఁగఁడయ్యె. అంతే నతనిని చుల్కన వేగంబున నేలంబడఁద్రోసి చక్కఁగా నలిపి విడిచెను. వీరుఁ డాకపికుంజరుఁడు దధిముఖుఁడు, అంత, చేతులును తొడలును మూఁపులును నలంగ విరవిరఁబోయి నెత్తుటఁదోఁగి తోడనే కొంతసేపువఱకు మూర్ఛిల్లియుండెను. వానరరాజగు సుగ్రీవుని మేనమామ యగు నా దధిముఖుఁడు, అంత తోడనే తెప్పిఱి మూర్ఛదేఱి, మిక్కిలియుఁ గ్రుద్ధుండై, మధుపానంబున మైమఱచి యున్న వానరులను దండముగొని వారించెను. వానరశ్రేష్ఠుఁ డా దధిముఖుఁడు ఆవానరులవలననుండి యెట్లో యతిప్రయాసమునఁ దప్పించుకొని యేకాంతస్థలముఁ జేరి, యచ్చట నెనుదగిలివచ్చిన

తనభృత్యులనుజూచి 'ఈయంగదాదు లిల్లు వడియుందురుగాక. విశాలగ్రీవుఁడగు మనప్రభువు సుగ్రీవుఁడును రాముఁడు నున్నచోటికిఁ బోదము. రాజునొద్ద దోష మంతయు నంగదునిదిగానే యతనికి వినిపించెదను. అతఁడో మిక్కిలికోపి, ఈమా టవిని వానరులనందఱఁ జంపించును. మహాత్ముఁ డగుసుగ్రీవునకు తండ్రితాత లనుండి వచ్చినదై దివ్యమై దేవతలకైనం జొర నలవి గాకుండునీ మధువనము మిక్కిలియుం బ్రియమైనదిగదా. తేనెయందుఁ బేరాస గలిగి యున్నయీయా ర్ధాయుష్కు లగువానరుల కందఱకును వీరి సుహృజ్జనులకును ఆసుగ్రీవుఁడు మరణ దండము విధించును. దురాత్ములగు వీరు రాజాజ్ఞను దిరస్కరించుటవలన,వధింపఁదగిన వారలే యగుదురుగదా. కాఁబట్టి సుగ్రీవుఁడు తప్పక వధించును. అప్పుడు వీరిపనుల కోర్వలేక మనకుఁ గలిగినట్టిరోషమును సఫలము కాఁగలదు' అనెను. మహాబలుఁడగు దధిముఖుఁ డిట్లు వనపాలకులకుఁ జెప్పి, వారలం గూడి, యాకాశంబునకుఁ దోడనే యుద్గమించి వేగమునఁ బోయెను. అట్లతఁ డొకనిమిషముసేపులో బుద్ధిమంతుఁడగు సూర్యపుత్త్రుఁడు సుగ్రీవుఁ డుండుచోటికిఁ బోయి చేరెను. అట్లతఁడుపోయి రాముని లక్ష్మణుని సుగ్రీవునిం జూచి యాకాశమునుండి మిట్టపల్లములులేక సమముగా నున్న నేలపయి వ్రాలెను. మహావీర్యుండును వనపాలుర కెల్ల మహాప్రభుండు నగు దధి ముఖుఁడు, తనభృత్యు లగువనపాలు రందఱును బరివేష్టించి యుండఁగా, పోయి దీనవదనుఁడై శిరంబునఁ జేమోడ్పుఁ గీలించి, తనయాదలచే సుగ్రీవుని శుభచరణం బులొత్తుచువడఁ బ్రణామము సేసినవాఁడయ్యె. ఇది యఱువదిరెండవసర్గము.

(దధిముఖుఁడు సుగ్రీవునితో నంగదాదులమధువనభంగ
మును జెప్పఁగా నతఁడు వారు సీతను జూచివచ్చిన
తెంపుచే నట్లుసేసిరని లక్ష్మణునకుం జెప్పి, యంత
వారలను వేఁడి తెమ్మని దధిముఖునిఁ బంపుట.)

అంత వానరతిలకుఁ డగుసుగ్రీవుఁడు అట్లు తనపాదములం *దలవాంచి ప్రణాముఁ డై పడినదధిముఖునిఁ జూడఁగానే, యితఁ డిట్లేలచేసెనోయని మిక్కిలియు మనమున భయముగొని, యతనితో 'లెమ్ము! లెమ్ము. నీవు నాయడుగుల పయిఁబడితివేల? నీక భయము. వీరా ! జరిగినసంగతినంతయుఁ జెప్పుము' అనియడిగెను. మహాత్ముఁడగు సుగ్రీవుఁ డట్లభయ మొసంగుటవలన, మహాప్రాజ్ఞుఁ డాదధిముఖుఁడు విశ్వాసము నొంది, లేచి యతనితో 'రాజా! నీతండ్రి ఋక్షరజుండుగాని, నీయన్న వాలిగాని, నీవు గాని యింతకుమును పెన్నఁడయినను, మధువనమును విచ్చలవిడిగా ననుభవింప నె వరికిని విడిచినదిలేదు. అట్టివనమును నేఁటికాలమునకు వానరులువచ్చి తినితీర్చిరి. ఈ

---

* దధిముఖుఁడు సుగ్రీవునకు మామ గావున మ్రొక్కఁదగదుగాని సుగ్రీవుఁడు రాజగుటచే మ్రొక్కందగునని తెలియునది.



1239. దధిముఖుఁడు సుగ్రీవునితో నంగదాదుల మధువనభంగమును జెప్పుట: సుగ్రీవుఁడు వారలను దోడి తెమ్మని దధిముఖుని సమాధానము చేసి పంపుట.

వనపాలకులు పోయి యెంత బెదరించినను, ఆ వానరులు వీరలను సరకుసేయక, యందలి ఫలములను దిని తేనియలను ద్రావుచున్నారు. కొందఱు మిగిలి యున్న తేనెపెఱలను ధ్వంసము సేయుచున్నారు. వేఱుకొందఱు వాసిని దినుచున్నారు. ఈ వనపాలురు నివారింపఁగా వీరినందఱును కనుబొమలు చూపి వెక్కిరించెదరు. ఈ వనపాలకులు మిక్కిలియు సంరంభించి యా వనమునుండి పొండని వారింపఁగా నంగదాదులయిన యా వానరపుంగవులు క్రుద్ధులై బొమలు త్రిప్పుట మొదలగువానిచే వీరలను మిక్కిలియు బెదరించిరి. వానరతిలకా! అంత వీరులగు నా వానరులు పెక్కండ్రు కోపంబునఁ గన్నులెఱ్ఱఁబాఱ, వీరినందఱిని దఱుమఁగొట్టిరి. ఆ వానరులు వనపాలురను గొందఱిని చేతులతో గ్రుద్దిరి; కొందఱిని మోఁకాలం దన్ని, లేవనెత్తి తమయిచ్చవచ్చినట్లు తలక్రిందుగా నపాన ద్వారముఁ జూచునట్లు చేసిరి. ప్రభువు నీవుండఁగానే, ఆ వానరులు, ఇట్లు శూరులయిన వీరలను బ్రహరించిరి. మధువనమునందలి మధుఫలాదులనన్నిటిని విచ్చలవిడిగాఁ దిని త్రాగుచున్నారు' అనెను. ఇట్లు దధిముఖుఁడు వానరాగ్రేసరుఁడగు సుగ్రీవునితో విన్నవించుకొనుచుండఁగా, మహాప్రాజ్ఞుండును పరవీరహంతయునగు లక్ష్మణుండు, ఆ దధిముఖునిం గూర్చి సుగ్రీవునితో 'వానరరాజా! వనపాలకుఁడగు నీ వానరుఁ డిచ్చటికేల వచ్చినాఁడు? మఱియు నేమిగుఱించి యిట్లు దుఃఖితుఁడై నీతో మనవి చేసికొనుచున్నాఁడు' అని యడిగెను. మహాత్ముఁడగు లక్ష్మణుఁ డిట్లడుగఁగా, మాటలాడు నిపుణుండగు సుగ్రీవుండతనితో "అయ్యా! లక్ష్మణా! వీఁడగు దధిముఖుఁడు 'దక్షిణదిక్కు వెదకి వచ్చినట్టి వీరులయిన యంగదాది వానరపుంగవులు. మధువనమందలి మధువునంతయుఁ ద్రావిరి' అని చెప్పుచున్నాఁడు. ఆ యంగదాదులు, వచ్చుచునే మధువనమును జొచ్చి దానినంతయు నాక్రమించి దానిని విఱిచియు, అందలి మధువునంతయు ద్రావి తీర్చిరే! వీరలు పోయిన కార్యము ఒనఁగూడకుండినచో వచ్చుచునే యిటువంటి కార్యమును జేయఁ దొడంగరు. ఆ వానరులు మధువనమును జొచ్చినప్పుడే వారలు కార్యము సాధించియే యుందురనుట స్పష్టము. సీతాదేవిని జూచియైనది. ఇందులకు సందేహము లేదు. ఇట్లు చూచినది మఱియెవ్వరునుగాదు. హనుమంతుఁడే చూచియుండును. హనుమంతుఁడు దక్క, మఱియెవ్వఁడును నీ కార్యమును సాధింపఁజాలఁడు. కార్యమును సాధించు శక్తియు, బుద్ధియు, ఉత్సాహమును, పరాక్రమమును, విద్యయు, ఇవన్నియు, వానరతిలకుండగు నా హనుమంతునియందు దృఢముగా నెలకొనియున్నవి. ఏ కార్యమునందు, జాంబవంతుఁడును మహాబలుండగు నంగదుండును నాయకులయియుందురో, మఱియు హనుమంతుఁడు పరిపాలించుచుండునో, యా కార్యము తప్పక సిద్ధించునే కాని వేఱుగతి నొందదు. అంగదుఁడు మొదలగు వానరవీరులు వచ్చి మధువనమంతయు హాగము సేసిరఁట. అప్పుడీ వనపాలురందఱు నొకటిగాఁ గూడి పోయి, వారిని వారింపఁగా వారు వీరలను మోఁకాలం దన్నిరఁట. ఇంపుగా మాటలాడుచుఁ బరాక్రమంబునఁ బ్రసిద్ధుఁడై దధిముఖుఁ డను పేరుగలిగి యున్న యీ వానరుఁడు ఈ

సంగతి చెప్పుటకే యిటవచ్చినాఁడు. మహాబాహూ! లక్ష్మణా! సీతను జూచియుందురు. నీవును నీవిషయము కలదావున నాలోచించి చూడుము. కాఁబట్టియే యీవానరు లందఱును నట్లు నిర్భయముగా, మధువనముఁ జొచ్చి విచ్చలవిడిని తేనియలు ద్రావుచున్నారు. ఆవానరులు బుద్ధిని పరాక్రమంబునందును బ్రఖ్యాతులేకాని యందులు గారు. అట్టివారు, సీతను జూడకయే వచ్చియుండినచో, * బ్రహ్మదేవునిచేత నాతండ్రికి వరముగా నొసంగఁబడినదివ్యం బగుమధువనము నెంతమాత్రము దిట్టతనముతోఁ జొరఁబడరు' అనెను. అంత ధర్మాత్ముఁ డగులక్ష్మణుఁడును రాముఁడును మిక్కిలియు హర్షించిరి. సుగ్రీవునినోటనుండి వీనులవిందుగా వెడలిన యామాటనువిని రాముఁడును మహాబలుఁడగు లక్ష్మణుఁడును మిక్కిలియును హర్షము నొందిరి. సుందరగ్రీవుం డయిన యాసుగ్రీవుఁడు దధిముఖుఁడు చెప్పినదివిని మిక్కిలి సంతుష్టుఁడై, మరల నావనపాలకుంజూచి 'ఆవానరులు కృతకృత్యు లయినవారలుగాన వారు మధువన మందలి మధువునంతయు ననుభవించినందులకు నేనుసంతసిల్లితిని. వారలు కార్యము సాధించివచ్చినవారుగావున వారలు చేసినచేష్టలను నేను క్షమింపవలసినదే; కావున క్షమించితిని. సింహంబులుంబోలె బలదర్పితులై కృతార్థులై వచ్చిన యావానరులను హనుమంతుఁడు మున్నగువారిని గన్నారఁ శీఘ్రముగాఁజూచుటకును, సీతాదేవిం గని పెట్టుటకై వారు పడినప్రయాసమును చెవులార వినుటకును, నేనును రామలక్ష్మణులును గోరుచున్నాము' అనెను. కృతార్థులమైతి మని సంతోషంబున కన్నుంగవలు వికసిల్ల, మేనెల్ల పులకింప నున్న యారామలక్ష్మణులం జూచి వానరరాజగు సుగ్రీవుండును అవయవములెల్ల పులకితములు కాఁగా, కార్యసిద్ధి చేతి కందివచ్చినంత యయ్యెనని మితిమీఱినయానందము నొందెను. ఇది యఱువదిమూఁడవసర్గము.

దధిముఖుఁ డంగదాదులను సుగ్రీవునికడకుఁ దోడ్కొని వచ్చుట; హనుమంతుఁడు శ్రీరామునితో 'చూచితిని సీతను' అనుట; రాముఁడు హనుమంతుని సగౌరవముగాఁ దిలకించుట.

సుగ్రీవుఁ డిట్లు చెప్పఁగా దధిముఖుఁడు సంతుష్టుఁడై, రామునకును లక్ష్మణునకును సుగ్రీవునకును నభివందనము గావించెను. అతఁ డట్లు సుగ్రీవునకును మహాబలులగు రామలక్ష్మణులకును మ్రొక్కి, శూరు లగువనపాలురనుంగూడి యాకాశమున కుద్గమించెను. అతఁడు వచ్చినప్పటివలెనే శీఘ్రమునంబోయి, యంత నాకాశమునుండి నేలకు వ్రాలి యామధువనమును బ్రవేశించెను. అతఁ డట్లు మధువనమును జొచ్చి

* ఇందులకు 'వనం దత్తవరం దివ్యం' అనిమూలము. దీనిచే నావనము బ్రహ్మదేవునిచే ఋక్షరజునకు నియ్యఁబడినదని తెలియుచున్నది.

యుండ వానరయూథపులు, త్రాగినమధువును దానికనుపానముగాఁ గూడిననీరును జీర్ణించుటవలన నాఁకొంటిని మూత్రద్వారమున విడిచి దానంజేసి యుందఱును గైపు మాలి లేచియుండఁగాఁ జూచెను. వీరుండా దధిముఖుఁడు, వారలయొద్దకుఁ బోయి రెండుచేతులు దోయిలించి యంగదునిఁ జూచి, సంతోషంబున మధురంబగువచనం బున "సౌమ్యా! వీరు మిమ్ము వారించిరని కోపము సేయవలదు. ఉపవనపాలురు, అజ్ఞానమువలనను కోపమువలనను దేవరను నడ్డగించిరి. మహాబలవంతా! నీవు యువ రాజవు; కాన యీమధువనమునకు ప్రభుండవయితివి. అజ్ఞానమువలన మేము నపరా ధము చేసితిమి. దానిని దేవర క్షమింపవలయును. అనఘా! నేను బోయి మీపిన తండ్రి సుగ్రీవునితో 'ఈ వానరులందఱు నిచ్చటికివచ్చియున్నా'రని చెప్పితిని. నీవీవాన రయూథపులతోఁగూడ వచ్చియుండుటను వినఁగానే యతఁడు మిక్కిలియు హర్షితుఁ డై నీవు మధువనమును జెఱచుటను వినియు నింతమాత్రమును గోపము నొందఁ డయ్యెను. వానరాధీశ్వరుఁ డగుమనరాజు మీపినతండ్రి యాసుగ్రీవుఁడు అట్లు పరమ సంతుష్టుడై 'వారినందఱ నిచటికి శీఘ్రముగాఁ బంపుము' అని నా కాజ్ఞాపించెను" అనెను. దధిముఖుఁ డిట్లు చెప్పిన మధురవచనమును విని, వాక్యనిపుణుఁ డైన వాన రోత్తముఁడు అంగదుఁడు ఆవానరులను జూచి 'పరంతపులగు వానరయూథపులారా! మన మిచ్చటికి వచ్చియున్నవృత్తాంతము రాముఁడు వినెనని శంకించుచున్నాను. కాన కార్యము సాధించినపిదప మన మిచ్చట నుండుట యుక్తముగాదు. వానరులందఱు, మధువు నిచ్చకువచ్చినట్లు త్రావి బడలిక దీర్చుకొన్నారు. ఇంక నిచట కడమచేయవల సినదేమి? నాపినతండ్రి సుగ్రీవునికడకుఁ బోవలసినదే. వానరయూథపతులందఱును కేరి యెట్లు నాకు సెలవిత్తురో, యట్లే నేను జేయువాఁడను. ఏలన చేయవలసినకార్యము దేనియందుఁగాని, మీకుఁ బరతంత్రుఁడనే కాని స్వతంత్రుఁడనుగాను. 'యువరాజవే! నీవట్లు చెప్పఁదగ'దందురా? నేను యువరాజనయినను, ఇప్పుడు మిమ్ము నాజ్ఞాపింప స్వ తంత్రుఁడనుగాను. కార్యము సాధించివచ్చి యుపకారపరులై యున్న మిమ్ము నేను పర తంత్రులనుగాఁ గొనుటచే అనాదరించినట్లగును గాన యది యుక్తముగాదు' అనెను. అంగదుఁ డట్లు మనస్సునుండి యెన్నఁడును మాయనట్టు చెప్పినట్టి మేలిమాటను విని, మనంబుల మిక్కిలియు నుబ్బి, వానరులతనితో 'రాజా! వానరతిలకా! ప్రభువగువాఁ డెవ్వఁడిట్లు చెప్పును? అందఱును ప్రభుత్వాధికారముచే మదముగొని మెయిదెలియక యహంకరించి యుందురే కాని యిట్లు వినయము గలిగియుండరుసుమీ. ఇట్లు చె ప్పుట నీకే మిక్కిలియుఁ దగునుగాని, మఱియెవ్వనికినిఁ దగదు. నీయీవినయమే నీకు గొప్పమంగళము గలుగనున్నదనియు నందులకు నీవు దగినవాఁడనియుఁ జెప్పుచున్నది. మేమందఱమును, వానరవీరుల కధిపతియు నవ్యయుండు నగు నాసుగ్రీవుఁ డున్న యెడకుఁ బోవుటకై నాయితులమై యవసరము గోరుచు వచ్చియున్నాము. వానర శ్రేష్ఠా! నీ వాజ్ఞాపింపకగాని వానరులకు ఎచ్చటికిఁగాని యొక్కయడుగయిన నెత్తి

పెట్టిపోవ వలవిగాదు. ఇదిసత్యము. నీకుఁ జెప్పెదము' అనిరి. వా రిట్లు చెప్పఁగా, విని యంగదుఁడు 'మంచిది. పదము' అని చెప్పెను. ఇట్లుమాటాడుకొని మహాబలు లా వానరు లాకాశంబున కెగసిరి. అంగదుఁ డాకాశమున కుద్గమింపఁగానే ఆహరియూథపతులందఱును ఆకాశమునంతయు నెడములేకుండునట్లు క్రమ్ముకొనుచు యంత్రములచే నెగఁజిమ్మఁబడినపర్వతములవలె నతని వెంటనె యాకసమున కుద్గమించిరి. ఆవానరులు వేగవంతులుగాన తటాలున నాకాశమున కెగసి వాయుప్రేరితము లయినమేఘములవలె మహాధ్వని గలుగున ట్లార్చుచుం బోయిరి. అంగదుఁడు రాకమునుపు, వానరాధిపుండగు సుగ్రీవుఁడు, తామరరేకులవంటికన్నులుగల చెలువార దుఃఖితుండై యున్న రాముని జూచి 'నీ విఁక నూఱడిలుము. నీకు మంగళమగుఁగాక. వారు సీతాదేవిని జూచివచ్చినారు. సందేహము లేదు. వారు సీతను జూడకుందురేని నేను పెట్టినగడువు దాఁటిపోయిన వెనుక నిచటికి రాఁజాలరు సుమీ! కార్యము, దూలియుండు నేని, మహాబాహుండగు వానరతిలకుండు యువరాజగు నంగదుఁడు, నా యొద్ద కెంతమాత్రము రాఁడు. ఒకవేళ వారు కార్యమునొనఁగూడకయేవచ్చి యిట్టి పనిఁ గావించిరేని, యప్పు డంగదుఁడు దాను జేయించినవనభంగమునకు ముఖము విన్ననై మనస్సు తిరుగుడువడ తిత్తఱపడుచుండును. వానరేశ్వరుఁ డంగదుఁడు కార్యము సిద్ధివలన సంతుష్టుఁడై యుండెడు నేని, తండ్రితాతలనాఁటనుండి, వచ్చినదై మా పూర్వులచే నెల్లజాగరూకతతో రక్షింపఁబడుచు నున్న నామధువనమును నెంతమాత్రము ధ్వంసము సేయఁడు. సువ్రతా! సీతకుశలము దెలిసినది. నీవు కుశలివేకాన నినుఁగన్న కౌసల్యయు సుపుత్రవతియైనది. ఇఁక నూఱడిలుము. సీతాదేవిం జూచియైనది. సందేహము లేదు. మఱియొకఁడును గాఁడు. మహాహనుమంతుఁడే చూచియుండును. ఏలన హనుమంతునకుఁ దక్క మఱియెవ్వఁడును, ఈకార్యమును సాధింపఁజాలఁడు బుద్ధిసత్తమా! సూర్యునియందు తేజస్సుండునట్లు, కార్యసిద్ధియు, బుద్ధియు, నుత్సాహమును, పరాక్రమమును, హనుమంతునియందు స్థిరముగానున్నవి. ఏకార్యమునందు జాంబవంతుఁడు మంత్రియు, అంగదుఁడు సేనాపతియు గానుండునో, మఱియు హనుమంతుఁడో సంరక్షకుఁడుగా నుండునో, అట్టికార్యము తప్పక సిద్ధించునుగాని వేఱుగతి నొందదు. అమితపరాక్రమశాలీ! నీ విఁక చింతనొందకుమా' అనెను.

అంతనా వానరులు కిష్కింధకు సమీపించి వచ్చి హనుమంతుఁడు సాధించినకార్యము వలన గర్వించియున్న వారలుగావున కార్యసిద్ధ మైనదని యందఱకుం జాటునట్లుం బోలె కిలకిలమని సింహనాదములు సేయఁగా, ఆధ్వని దాపున నాకాశమునుండి సుగ్రీవునకు వినవచ్చెను. వానరోత్తముఁడగు సుగ్రీవుఁ డావానరుల సింహనాదమువిని, యంతమనమున మిక్కిలియు నుప్పొంగి, వాలము నిడివిగా సాగించి మాల్యవంతపు శృంగమున నెలకొలిపెను. రాముని దర్శింప నువ్విళ్లూరుచున్న యావానరులును, అంగదునిని హనుమంతునిని ముందిడుకొనివచ్చిరి. వీరు లగునంగదాదివానరులు, పులకి

తాంగులై సంతోషముతోఁ గూడి, అంత వానరరాజగు సుగ్రీవునకును రామునకును సమీపమునఁ బ్రాలిరి. అంత, మహాబాహుండగు హనుమంతుఁడు, తలసోఁక సాష్టాంగముగ నమస్కరించి 'సీతాదేవి పతివ్రతాత్వనియమంబుతో ఏక్షతియు లేక కుశలముగనున్న' దని రామునకుఁ జెప్పెను. అంత వాయుపుత్త్రుఁ డగు నాహనుమంతుఁడే తప్పక కార్యము సాధించియుండునని నిశ్చయించి యున్న సుగ్రీవుఁడును, లక్ష్మణుఁడును, సంతుష్టినొంది, కార్యసిద్ధివలన నక్లు సంతుష్టుఁడై యున్న యాహనుమంతుని బహుమానదృష్టిం జూచిరి. అంత పీఁచు లగుపగవారినిజంపు రాముఁడు పరమసంతోషముఁ దేలుచు నెంతయు గౌరవంబున నాహనుమంతుంజూచినవాఁ డయ్యె. ఇది యఱువదినాలుగవసర్గము.

హనుమంతుఁడు రామునిసన్నిధియందు సీతావృత్తాంతమంతయు నివేదించి మణిని నొసంగుట.

అంత నానావనములు, చిత్రములగు నదిన్యాయములతోఁ గూడిన ప్రస్రవణపర్వతమునకుఁ బోయి, తలనేల సోఁక సాష్టాంగముగ రామునకు మహాబలుఁడగు లక్ష్మణునకు నమస్కరించి సుగ్రీవునకును ముందుంచుకొని యువరాజగు నంగదుని బురస్కరించుకొని, సీతావృత్తాంతముఁ జెప్ప నారంభించెను. వానరులందఱును సీతాదేవి రావణుని యంతఃపురమునందు నిర్బంధించుటయు, రాక్షసస్త్రీలు దానిని బెదిరించుటయు, రామునియందు దానికుండు ననురాగమును, రావణుఁడు సీతకుఁ బెట్టిన గడువును, నంతయుఁ జెప్పిరి. రాముఁడు సీతాదేవి యారోగ్యముతో యున్న దని విని నాతో నిట్లనె 'వానరులారా! సీత యెచ్చటనున్నది? నాయెడల నామెమనస్సెట్లున్నది? సీతను జూచినవాని వలననే యంతయు వినఁ గోరెదను' అని యడిగెను. రాముఁ డిట్లు చెప్పినదివిని, వానరు లతనిసన్నిధిని, సీతావృత్తాంతమును చక్కఁగా నెఱింగిన హనుమంతుని నాసమాచారమును జెప్పుమని నియమించిరి. వారిట్లు చెప్పినది విని, వాయుపుత్త్రుఁ డగుహనుమంతుఁడు, సీత యున్న దిక్కు మొగంబై యాదేవికి తల వంచి మ్రొక్కి, నూఱుయోజనముల సముద్రమును దాఁటి, జనకసుతను సీతను నిశ్చయముగఁ జూచినవిధమును జెప్పువాఁడై "నేను నూఱుయోజనముల విశాలమగు సముద్రమును దాఁటి, జనకసుతను సీతను నిశ్చయముగఁ జూడఁగోరి పోయితిని. అట్లు దాఁటిపోఁగా, దక్షిణసముద్రపు దక్షిణతీరమునందు, దురాత్ముఁడగు రావణునిపట్టణము లంకయనునది యొకటిగలదు. రామా! అచట రావణాంతఃపురమునందు, పతివ్రతయు సుందరియునగు సీతం జూచితిని. ఆవిడ తనకోర్కి యంతయు నీయందే యుంచి నీవలని యాశ వలననే జీవముతో నున్నది. అచట నంతఃపురపు నుద్యానవనంబగు నశోకవనమున, రాక్షసస్త్రీలనడుమ జిక్కి, సీత, వికారరూపలగువారిచే మాటిమాటికి బెదరింపఁబడుచుండఁగాఁ జూచితిని. ఆపతివ్రత, దుఃఖ మెంతమాత్ర మనుభవింపఁదగని యాదేవి,

యట్లు నానావిధంబుల దుఃఖమునొందియున్నది. రామా! ఆదేవి రావణాంతఃపురంబునఁ జెఱఁబడి, రాక్షసస్త్రీలు చుట్టు తెన్నగాపై యుండఁగా, కురులెల్ల నొకటే జడగా పెనఁచుకొనిపోవ, దీనయై, నిన్నే యెడతెగక ధ్యానించుచు, నేలపయిఁ బరుండుచు, మంచుకాలమందలి తామరతంపరవలె నవయవములవన్నె దూలుచున్నది. రావణుఁ డెంతో వశపఱచుకొనఁజూచినను వానికేమియు నామెయందుఁ బ్రయోజనము గలుగదయ్యె. ఆబిడ రావణుని బాధం బడలేక ప్రాణములువిడువ నిశ్చయించుకొని యున్నది. కాకుత్స్థా! నీయందే మనస్సుగలిగి యున్నయాదేవిని నే నెట్లో యతిప్రయాసంబునఁ జూడఁగంటిని. అనఘా! నరసింహా! నేను మెల్లగా నిక్ష్వాకువంశపు ప్రఖ్యాతిని గీర్తించుచు నాబిడకు నాయందు సమ్మకము గలిగించితిని. అంత నేను సీతాదేవితో మాటాడి యిక్కడ జరిగిన సమాచారమంతయుఁ జెప్పితిని. ఆయమ నీకును సుగ్రీవునకుం గలిగిన స్నేహమునువిని సంతోషమునొందెను. ఆబిడ సదాచారము మిక్కిలి నిలుకడయైనది. నీయందు గలభక్తియు నట్టిదె యెంతమాత్రము తొలుఁగక దృఢమైయున్నది. పురుషశీలకా! ఇట్లు నేను మహాభాగురాలగు సీతయుగ్రంబగుతపంబు సలుపుచు నీయందు మిక్కిలియు భక్తిగలిగియుండఁ జూచితిని. మహాప్రాజ్ఞా! ఆబిడ మున్ను చిత్రకూటంబున నీదాపున జరిగిన యొక కాకివృత్తాంతమును జరిగినరీతినె నా కానవాలుగాఁ జెప్పెను. అది యెట్లన 'వాయుపుత్రా! నీవిచ్చటఁ జూచినది చూచినట్టుగానే రావణుఁడు వచ్చుట మున్నగు సమాచారము సకలమును, పురుషతిలకుం డగు రాముని యొద్ద విన్నవింపవలయును. నీవు సుగ్రీవుఁడు వినుచుండఁగా నే నిప్పుడు చెప్పఁబోవుమాటలం జెప్పి యింతవఱకు మహాప్రయత్నమునఁ బదిలముగా కాపాడిన యీచూడామణిని రామున కొసంగుము. శ్రీమంతమగు నీచూడామణిని నేను మహాయత్నమునఁ గాపాడితిని. ఒకనాఁడు నా నుదుటిమీఁది బొట్టు మాసిపోవఁగా, నీవు మణిశిలను బొట్టుగాఁ జేసి, *పరిహాసముకొఱకు నా చెక్కిలిపైఁ బెట్టితివి. దానిని దలఁచుకొనవలయును. అనఘా! సముద్రమునఁ బుట్టిన నాయీ చూడామణి నీకొఱకుఁ బంపితిని. ఈవ్యసనమునందు, నిన్నుఁ జూచినట్లే, దీనిని జూచి సంతోషింతును. దశరథకుమారా! ఇఁక నొకనెలవఱకు ప్రాణములు పెట్టుకొని యుండెదను. ఈ రాక్షసులబాధం జిక్కి యిఁక నొకమాసమునకుఁ బయిని బ్రతికియుండఁజాలను' అని చెప్పు"మనెను. అవయవములెల్లఁ గృశించియు పతివ్రతాధర్మము వదలక యాచరించుచు రావణాంతఃపురమునఁ జెఱఁబడియున్న సీత, ఆఁడుతాఁకవలె బెదరుగొని వికసించిన కన్నులంగవతో నన్నుంజూచి యిట్లు చెప్పెను. రామా! సీత నాతో నేమేమి యెట్లెట్లు చెప్పెనో దానినంతయు నట్లే నీకుఁ జెప్పివైచితిని. ఎట్లయినను

---

* శేక 'ఒకనాఁడు నా నుదుటిమీఁదిబొట్టు కంటిపోఁగా నీవు మణిశిలను బొట్టుగాఁ జేసి నానుదుటం బ్రతిఫలించి బొట్టుగా కనఁబడుచుండునట్లు, నా యెదురనుండి గుండ్రాతిపై నుంచితివి, దానిం దలంచుకొనఁదగు' నని యర్థాంతరము.

1244. హనుమంతుఁడు [illegible]

సముద్రమును దాఁటుటకు సేతువుగట్టువని చూడుఁడు' అనెను. ఇట్లు వాయుకుమారుఁడు హనుమంతుఁడు, రాజకుమారులు రామలక్ష్మణులు కొంత యూఱటనొంది యుండుటను దెలిసికొని, సీతయిచ్చిన చూడామణిని రామునకొసంగి, యాబిడ చెప్పి పంపిన సమాచారముసంతయుఁ గ్రమముగా * రామునకుం జెప్పినవాఁడయ్యె. ఇది యఱువదియేనవసర్గము.

{రాముఁడు చూడామణినిజూచి దుఃఖించుట. సీతావృత్తాంత
ముసు సవిస్తరముగాఁ జెప్పనట్లు హనుమంతుని గోరుట.}

ఇట్లు హనుమంతుఁడు చెప్పఁగానే దశరథకుమారుఁడు రాముఁడు, ఆ చూడామణిని ఱొమ్మునయి నిడికొని, లక్ష్మణుండును దానును రోదనముసేసెను. మణిరత్నం బగునా చూడారత్నమును జూడఁగానే రాముఁడు శోకంబున స్రుక్కుచు, కన్నుంగవనిండ కన్నీళ్లు దొరుఁగ సుగ్రీవుంజూచి 'దూడయందు మక్కువగలయావు, ఆదూడయందలి గారాముస చేఁపునట్లు, ఈ చూడామణిని జూడఁగా నామనస్సును ద్రవించుచున్నది. ఈ మణిరత్నమును నా మామయగు జనకుఁడు సీత కొసంగెను. వివాహకాలమున దానిని సీతశిరమునందు మిక్కుటమగు కాంతి వఘుకొత్తునట్లు బంధించిరి. ఇది జలంబునఁ బుట్టినది; సజ్జనులచేఁ బూజితమైనది. మున్ను జనకుం డొకయజ్ఞముసేయఁగా నందులకు బుద్ధిమంతుఁ డగునింద్రుఁడు సంతుష్టుఁడై యీ రత్నము నతని కొసంగెను. సౌమ్యా! ఈచూడామణిని జూడఁగా, ఇపుడు నాకు నా తండ్రి దశరథమహారాజును, జనకమహారాజును † సీతతల్లినిం జూచినట్లున్నది. ఈ మణి నాప్రియురాలిశిరంబునందుఁ జెలువు గులుకుచుండునది గావున, ఇప్పుడు నాకుంజూడఁగా, నాప్రియురాలే వచ్చినట్లు తలఁచుచున్నాను' అని యంత హనుమంతుం జూచి 'సౌమ్యా! సీత, దప్పిగొన్నవానిని జలంబులచేఁ దడుపునట్లు, నన్నుఁ దన వాక్యజలములచేఁ దడుపుచు మఱిమఱి యేమిచెప్పినది' అని లక్ష్మణుంజూచి 'లక్ష్మణా! సీతవచ్చుటను జూడక, జలమునందుఁ బుట్టిన యీవట్టిమణిమాత్రము సీత లేకయే వచ్చుటను జూ

---

* హనుమంతుఁడు తాను సముద్రమును దాఁటునప్పుడు చేసిన సురసానిరసనము మొదలగు వాని అక్షవధము లంకాదహనము మొదలగువానిని సహాఠీయులగు నంగదాదులకు పూర్వము చెప్పియుండియు నిచట ప్రభుసన్నిధానమున వానినెల్లఁ జెప్పుకొనుట తన్నుఁదాను బొగడుకొనుటగా పర్యవసించునని వానిని జెప్పఁడయ్యెను. అంగదునికిని రామునకిని వృత్తాంతము సర్వమును జెప్పినాఁడని సామాన్యముగాఁ జెప్పకొప్పినను, అంగదసన్నిధానమున విస్తరించి చెప్పుటయెల్ల అందు దాఁపవలసిన విశేషములను రామునియెదుటఁ జెప్పక దాఁచుకొనుటకనియు, రాముని సన్నిధానమున విస్తరింపకుండుటయెల్ల చెప్పఁదగనివానిని చెప్పకుండుటకొఱకనియుఁ దెలియునది. గోవిందరాజులు.

† పూర్వము ౩౩-వ సర్గమున సీత 'త్రయాణాం సంస్మరిష్యతి।విరోజనస్య మమచ రాజ్ఞో దశరథస్యచ' అని సీత తనతల్లినిగూడఁ జెప్పియున్నదిగాన యిట తల్లిగూడఁ గ్రహింపఁబడెను.

చుచున్నానే! ఇంతకన్న నింక నా కధిక దుఃఖమేమి? సీత యింక నొక మాసమువఱకు నె
ట్లో బ్రతికియుండునేని, అది బహుకాలమువఱకు నా ప్రాపున బ్రతికియుండఁగలదు. సౌ
మ్యా! నల్లని కన్నుంగవ గలయా చిన్నారిని విడిచి నే నింక క్షణమయినను బ్రతికియుఁ
డఁజాలను' అనెను. అంత నతఁడు హనుమంతునిఁ జూచి 'నీవు నా ప్రియురాలి నెచ్చోట
జూచితివో, యచ్చటికి నన్నుఁ గూడఁ గొనిపొమ్ము. ఆ చెలువ వృత్తాంతము దెలిసిన కొ
నుక నేనింక క్షణమయినను నిచ్చట నుండను. సుందరము లగు పిఱుందులు గల యా చె
లువ మిక్కిలియు భయపడు స్వభావము గలదియే! అట్టిది క్రూరులై భయము నుత్పా
దించు రాక్షసుల నడుమ నెల్లప్పుడు నెట్లున్నది? శరదృతువునఁ జీకటి లేక వెన్నెల గాయ
చుండు చందురుని మేఘములు గ్రమ్మినట్లు, సీత తెలిముద్దు మొగంబును, రాక్షసులచే
గ్రస్తుదల నొంది యెంతమాత్రము తళుకొత్తదు. ఇది నిజము. హనుమంతా! సీత నే
మి చెప్పినది? ఒక్కటియుఁ దాపక యున్నది యున్నట్లుగా నాకిప్పుడు చెప్పుము. మందు
చే రోగి జీవించునట్లు, నేను సీత చెప్పిపుచ్చిన మాటలను విని జీవించియుందును. హను
మంతా! ఆ సుందరి, చెవులకుఁ దీయఁగా మాటాడు నా చెలువ, చెలువయిన పిఱు
దులు గల నాయిల్లాలు, సీత, నన్ను విడిచి, దుఃఖితయై నీతో నేమి చెప్పి పంపినది
నాకుఁ జెప్పుము' అని యడిగెను. ఇది యఱువదియాఱవసర్గము.



హనుమంతుఁడు సీతాసందేశమును సవిస్తరముగాఁ జెప్పుట.

మహాత్ముం డగు రాముఁ డిట్లడుగఁగా హనుమంతుఁడు సీత చెప్పినదంతయు రా
మునకుఁ దెలుపఁబూనినవాఁడై 'పురుషలలామా! సీత పూర్వము చిత్రకూటమున
జరిగిన వృత్తాంతము జరిగినది జరిగినట్లుగా నిట్లు నా కానవాలుగాఁ జెప్పెను. సీత, యె
చ్చట నీతోఁ గూడఁ బరుండి సుఖముగా నిదురపోవుచుండి, ముందు తాను నిదుర లే
చినది. అప్పుడు కాకి యొకటి తటాలున వచ్చి యాబిడ చన్నుల నడుమ గీఱెను. భర
తాగ్రజా! ఆ సీత నీ యొడి నుండి లేచిన పిమ్మట నీవు నీవంతున కాబిడ తొడపయిఁ బరుం
డి నిదురించితివి. మరల నా కాకి సీతను బాధపెట్ట నారంభించినది. అది మాటిమా
టికి వచ్చి యాబిడ చన్నుంగవను బిట్టుగా గీఱుచుండెనఁట. అంత, నాబిడ చన్నుల నుండి కా
రుచున్న నెత్తుటిచేఁ దడిసి, నీ వాబిడ లేపఁగా లేచితివి. పరంతపా! అంత నా కాకియే, సీ
తను బాధించుచుండఁగా సీత బాధపడలేక సుఖముగా నిదురించుచున్న నిన్ను లేపిన
ది. మహాబాహూ! నీ వా సీత చన్నుంగవ నడుము గీఱఁబడియుండుటఁ జూచినంతనే మ
హాసర్పము వలెఁ గ్రుద్ధుండవై నిట్టూర్పులు విడుచుచు 'సీతా! పిఱికిదానవు గదే! ఎవఁ
డు మునిగోళ్లచే నీ చన్నుల నడుమఁ గీఱినాఁడు? ఎవ్వఁడు రోషించియున్న యైదు
తలల సర్పముతో నాటలాడుచున్నాఁడు!' అని యడిగితివి. అంత నీవు నాలుగ
డలం జూచుచు, తోడనే యా కాకి, నెత్తుటఁ దోఁగిన వాఁడిగోళ్లతో నాయమ కెదు
రుగానే యుండం జూచితివి. పక్షులలో మేటియైన యా కాకము ఇంద్రుని కొడుక

పర్వత ప్రదేశములం దిరుగుచుండును. శీఘ్రగమనంబున నది వాయువునకు సాటి యగును. మహాబాహూ! నీవు బుద్ధిమంతులలో మేటివిగద. అంత నీవు మిక్కిలియుం గోపంబున కన్నులం బెద్దగా విచ్చి యాకాకిని జంపవలయునని క్రూరంబగు తలంపుగొంటివి. అట్లు తలంపుగొని నీవు దర్భాసనముననుండి దర్భనుదీసి, దానిని బ్రహ్మాస్త్ర మంత్రమున నభిమంత్రించితివి. అంత నాదర్భ యాకాకికెదురై ప్రళయకాలాగ్నివలె జ్వలించినది. అట్లు మండుచున్న యాదర్భను నీవు కాకిపై విడిచితివి. అది జ్వలించుచు నాకాకి వెంటఁ దలపడినది. ఆకాకమును, తండ్రియగు నింద్రుఁడును తల్లియు దిగవిడిచిరి; దేవతలును మహర్షులును వదలిరి. ఇట్లది మూఁడులోకములను జుట్టి తిరిగియు రక్షించువాఁ డెవ్వఁడును దొరకఁడయ్యె. అరిందమా! అది మిక్కిలియు దిగులుగొని మరల నీయొద్దకే వచ్చినది. కాకుత్స్థా! కకుత్స్థకులంబునఁ బుట్టి నీవు నెట్టివారికిని శరణ్యుండవు గావున నిన్ను శరణుఁజొచ్చి నీముందట నేలంబడి యున్న యాకాకిని, అపరాధి యగుటచే వధింపఁదగియుండియు కృపంజేసి కాపాడితివి. రామా! కృపనొందియు బ్రహ్మాస్త్రమును వ్యర్థముసేయ శక్యముగాదనియే నీవాకాకి కుడికన్నును హింసించితివి. రామా! అప్పుడు నీ వాకాకిని విడిచిపుచ్చఁగా అది నీకును దశరథమహారాజునకును నమస్కరించి తనస్థానమునకుఁబోయెను. ఇట్లు చూడ రాముఁ డస్త్రవిదులలో నుత్తముఁడే, బలవంతుఁడే, శీలవంతుఁడే! ఇట్టివాఁడయ్యు, ఆరఘుకులదీపకుఁడు నన్నిట్లు చెఱఁ బట్టిన రాక్షసులపై నస్త్రమును బ్రయోగింపకున్నాఁడేల? సర్పములుగాని, గంధర్వులుగాని, అసురులుగాని, దేవతలుగాని, ఎవ్వరును యుద్ధంబున నెదిర్చి నిలువఁజాలరు. మహావీర్యశాలి యగు నారామునకు నావిషయమై కొంచెమేని తొందరపాటు గలిగియుండునేని, యుద్ధమున మిక్కిలియుఁ దీక్ష్ణములగు బాణములఁ బ్రయోగించి శీఘ్రముగా నారావణుం జంపుఁగాక. లక్ష్మణుఁడు పురుషతిలకుఁడు, పగవారిం దపింపఁజేయు శూరుఁడు, రఘుకులదీపకుఁడు. అట్టి లక్ష్మణుఁడుగాని, అన్నయనుజ్ఞనొంది వచ్చి నన్ను రక్షింపకున్నాఁడేమి? ఆపురుషులిరువురును సమర్థులు; తేజంబున వాయువును నగ్నిని బోలువారు. వారలను దేవతలకుఁగూడ నెదిరించుట కడిది. ఇట్టివారయ్యును వారేల నన్నుఁగావక యుపేక్షించియున్నారు? సమర్థులయ్యు, శత్రువులం బట్టి ద్రుంచువారయ్యు, ఇరువురు నొక్కటిగాఁ గలసియుండియు, ఆరామలక్ష్మణులు నన్నుఁ బాటించి చూడకున్నారే. అట్లుండురా? దీనింబట్టి నేనే యేదో గొప్పపాపమును జేసియుండవలయును. ఇందుకు సందేహము లేదు' అనెను. సీత కన్నులనిండఁ గన్నీళ్లుగాఱఁ జాలిపుట్టునట్లు చెప్పినమాటనువిని, నేను మరల నాపూజ్యురాలింజూచి 'దేవీ! నీవలనిశోకముచే రాముఁడు తక్కిన కార్యమునందెల్ల విముఖుఁడై యున్నాఁడు. రాముఁడు దుఃఖంబున కీడ్పడఁగానే లక్ష్మణుఁడును పురపురఁ బరితపించుచుండును. అమ్మా! అతిప్రయాసమున మిమ్ముఁ జూడఁగంటిని. ఇఁక నిప్పుడు సంతోషింపవలసిన

దేకాని దుఃఖింపరాదు. ఇఁక నీగడియలోనే నీదుఃఖములన్నియు తొలఁగిపోవుటఁగాం
డఁగలవు. పురుషసింహులును అనిందితులును నగునారాజపుత్రు లిరువురును నిను
జూచుటకై యుత్సాహముసేయుచునే యున్నారుగాన యిఁకఁ ద్వరలోనే లంక
భస్మము సేయఁగలరు. స్త్రీరత్నమా ! రాముఁడు భయంకరుఁ డగురావణుని వ
బంధువులను యుద్ధంబునఁ జంపి, నిన్నుఁ దనపట్టణమునకుఁ గొనిపోవును. ఇది నిశ్చ
ము.అనిందితా! రాముఁడు గుఱుతెఱుఁగునట్టిదియు, అతనికి సంతోషము గలిగిం
నట్టిదియు నగునొకయానవాలును నాకు నీ విప్పుడియ్యవలయును' అనిచెప్పితిని.మ
బలవంతా!ఆయమ, నలుదిక్కులు నెవరున్నారోయనిచూచి, తనజడలో దాల్పఁద
యీ యుత్తమచూడామణిని చీరకొంగుననుండి విడిచి నాచేతికిచ్చెను.రామా! నే
నీకుఁగా, అట్లాదివ్యరత్నమును దీసికొని, పూజ్యురాలయిన యాదేవికి తల నేలసో
సాష్టాంగముగా మ్రొక్కి, త్వరతోనిచటికి మరలువాఁడనయితిని.ఆవరవర్ణిని జనక రా
సుత సీత,పయనంబునకై నమకట్టి మేను పెంచుచున్న నన్నుఁజూచి మొగమంతయు
గన్నీళ్లనిండ, దీనయై, కన్నీటిడగ్గుత్తికచే మాటలు తొట్రుపడ, నే నెగసిపోయెద
తొందరపాటుతో దుఃఖమునురవడిచేఁ గంది కుందినదై నాతో 'హనుమంతా!సిం
సదృశులగు నారామలక్ష్మణుల కిద్దఱకును,సుగ్రీవునకును, అతనిమంత్రులకును,అంద
కును ఆరోగ్యము చెప్పుము. మహాబాహుఁడైన యారాముఁడు నన్నీదుఃఖసముద్రమ
నుండి కడతేర్చునట్లుగా నీవుపోయి యేర్పాటుచేయవలయును. వానరవీరా!నీవు రా
మునియొద్దకుఁ బోయినంతనే, నేను బడుచున్న యీతీవ్రదుఃఖాతిశయమును, ఈరా
సులునన్ను బెదరించుటయు,నీవు రామునకుఁ జెప్పవలయును.నీకు దారి శుభప్రద
గా సాఁగుఁ గాక'యనెను. రాజాధిరాజసింహా! పూజ్యురాలైన యాసీతాదేవి మిక్కి
యు విషాదపడుచు నీమాట నీకుఁ జెప్పుమనెను. నేనుజెప్పినగుఱుతులం దెలిసికొని
నుజెప్పినట్లు సీత, సర్వవిధములఁ గుశలముగానున్నదని నమ్ముము' అనెను. ఇది యుఅ
వదియేడవసర్గము.

సీత వానరులు సముద్రము నెట్లుదాఁటుదురని యడుగుట
మొదలుగాఁ దా నాబిడకు సమాధానముచెప్పి
రామునితో నయోధ్యను బట్టాభిషేకము నొందు
టవఱకు మున్ను జరిగినవృత్తాంతమును హను
మంతుఁడు రామునకుం జెప్పుట.

'పురుషసింహామా ! నేను పయనమైపోవ త్వరపడుచుండుటం జూచి సీత నీక
నాయందుఁ గలనెయ్యమునుబట్టియు, నేనును మంచిహృదయముతో సాయముచే
యు నాప్తుఁ డనునమ్మికవలనను, నన్నుగారవించి మరల నాతో నీఁడటికార్యమును

గూర్చి చెప్పునదై 'ఇట్లు నీవు దశరథకుమారుఁడగు రామునకు యుద్ధంబున రావణునిం జంపి నన్ను శీఘ్రంబుగాఁ బొందునట్లు పరిపరివిధములఁ జెప్పవలయును. వీరా! అరిందమా! నీ కిచ్ఛయుండు నేని యిచ్చట నొక్కదినముండుము. ఎచ్చటనేని యొక రహస్యప్రదేశమున విశ్రమించి రేపుపోఁగలవు. వీర్యవంతా! అట్లు నీ విచ్చట నొక దినముండు వేని నీసమక్షమువలన మందభాగ్యురాలను నా కున్న యీ ముదిరిన శోకమును గడియసేపు శమించియుండును. పరాక్రమశాలి వగు నీవు మరలివచ్చుటకై యిపుడు తరలిపోఁగానే నా ప్రాణములు పోయినను పోవచ్చును. ఇందులకు సందేహము లేదు. మొదలే రామునిఁ బాసినదుఃఖము బొరింబడి పయిపయి దుఃఖములచే కందియుండి యిట్లు దురవస్థపాలై యున్న నన్ను నీ వగపడకపోఁగానే యీదుఃఖము మఱియును తపింపఁజేయును. వీరా! వానరేశ్వరా! నీవు సమర్థుఁడవనుట నమ్ముచున్నానుగాని నీసహాయులగు ఋక్షములను వానరులను గూర్చి నాకు మిక్కిలియుఁ బెనుసందేహ మిది నా యెదుట వ్రేలఁ గట్టినట్లున్నది. ఆ ఋక్షవానరసైన్యములు దాఁటరాని మహాసముద్రము నెట్లు దాఁటుదురు? రాజకుమారు లా రామలక్ష్మణులుగాని యెట్లు దాఁటఁగలరు? గరుత్మంతునకును వాయుదేవునకును నీకును మువ్వురకే యీసముద్రమును దాఁటుటకు శక్తియున్నదిగాని మఱెవ్వరికిని లేదు. నీవు నీతిపరుఁడవు; మఱి కార్యవిదులలో నెల్ల వరిష్ఠుఁడవు. కాన కార్యగతి యిట్లు నిర్వహింపరానిదిగా నుండుటచే దానిని సాధించుటకు నీవేమియుపాయ మూహించియున్నావు? చెప్పుము. శత్రువీరులను జంపువాఁడవు. ఈ కార్యమును సాధించుటకు నీ వొక్కఁడవే చాలుదువు. ఇది నిక్కము. నీ వట్లు సాధించి ఫలము సిద్ధించుట నీకు మాత్రమే యశస్కరము గాని రామునకుఁ గాదు. రాముఁడు సమగ్రములగు సైన్యములతోఁ గూడివచ్చి యుద్ధంబున రావణుం జంపి, జయంబునొంది, నన్నుఁ దనపట్టణమునకుం గొనిపోవునేని, యది నాకును అతనికిని యశస్కరముగా నుండును. రాక్షసుఁడు రావణుఁడు, [illegible] రాముని భార్యను నన్ను వనంబునుండి రామునివలని భయంబునఁ గపటముగా నపహరించుకొనివచ్చినట్లు, రాముఁడును నన్ను రహస్యముగాఁ దీసికొనిపోవుట యెంతమాత్రము యుక్తము గాదు. [illegible] బలంబులఁ బీఁచమడంచు రాముఁడు లంకయందెల్ల సైన్యంబుల నెఱయఁజేసి, దానిం గలఁగుండువఱచి నన్నుఁ గొనిపోవునేని, యది యా కాకుత్స్థునకుఁ దగియుండును. అందువలన మహాత్ముండును యుద్ధంబుల మహాశూరుండు నగు రాముఁడు తనకుఁ బోటికి ననురూపముగా నుండునట్టి పరాక్రమంబు నెఱపునట్లుగా నీవు [illegible] వలయును' అనెను. ఇట్లు అర్థవంతముగాను వినయయుక్తముగాను సహేతుకముగాను జెప్పిన యప్పలుకును విని యంత కడమ నేను జెప్పవలసిన యుత్తరమును జెప్పువాఁడనై 'దేవి! ఋక్షవానరసైన్యంబుల కధీశ్వరుండును, వానరశ్రేష్ఠుఁడును బలసంపన్నుఁడును నగు సుగ్రీవుఁడు, నీ కార్యమును సాధింప నిశ్చయించియున్నాఁడు. పరాక్రమసంపన్నులును,

శక్తిమంతులును, బలవంతులును, మనస్సంకల్పమువలె నతివేగవంతులును నగువా
లనేకులు నతనిచేతి క్రిందనున్నారు. ఆవానరులు ఆకాశమునంగాని, క్రింద పాతా
ళమునఁగాని యీరెంటికి నడుమ నడ్డముగాఁగాని యేయడ్డములేక సంచరింపఁగలరు.
మఱియు నెంతటి గొప్పకార్యములందుఁగాని మితిమీఱిన తేజంబు గలవారుగాన క్రిం
పడక సాధించి తీర్తురు. మహాభాగులును బలదర్పితులు నగు నావానరులు ఆకా
మార్గంబున సంచరించుచు భూమికంతయుఁ బలుమాఱు ప్రదక్షిణము గావించి
అచట సుగ్రీవునియొద్ద నున్న వానరులలో కొందఱు నాకంటె నధికులుగాను గొ
దఱు నాకు సమానులుగాను నున్నారు. కాని యొక్కఁడయినను నాకఁ దక్కు
యగువాఁడు లేఁడు. నాబోఁటికే యిచ్చటికి వచ్చితినే! ఇఁక మహాబలవంతులగు
వానరులు రానేర్తురని చెప్పనేల? ఎచ్చటికైనను పని పంపవలసియున్నపుడు
కులయినవారిం బంపరు; తక్కువవారినే పంపుదురు. దేవీ! కాఁబట్టి, నీవు పరితాపప
ట చాలు. రామునిపయిఁ గోపము మానుము. వానరయూథపతులు ఒక్కదాఁట
నీలంకకు వచ్చి చేరుదురు. భాగ్యవతీ! పురుషసింహు లగు నారామలక్ష్మణులును
వీఁపుపయి నెక్కియుదయించిన చంద్రసూర్యులవలె నీయొద్దకు రాఁగలరు. పగవా
బీఁచమడంచువాఁడై సింహముం బోలియున్న రాముని, ధనువుంబట్టి లంకాద్వారమ
ననున్న లక్ష్మణుని, నీవు శీఘ్రంబునఁ జూడఁగలవు. నఖములును కోఱలునే యాయు
ములుగాఁ గలిగి వీరులై సింహశార్దూలములవలెఁ బరాక్రమశాలురై, మదగజంబు
వలె, కిలకిలధ్వనులు చేయు వానరులందఱు శీఘ్రముగా లంకం జేరి యుండుట చూడఁగలవు.
ఇఁక శీఘ్రముగానే లంకామలయపర్వతప్రాంతములందు మేఘకాంతులును బర్వ
సమానులునగు వానరోత్తములు సింహనాదములు సేయుచున్నను నీకు వినవచ్చును.
ఇఁక రాముఁడు శీఘ్రముగానే వనవాసవ్రతముఁ దీర్చుకొని శత్రువులనెల్ల మ
మడఁచి నీతోఁగూడ నయోధ్యయందుఁ బట్టాభిషిక్తుండు గాఁగాఁ జూడఁగలవు.' అ
చెప్పితిని. అంత నీవు సీతావిరహంబునఁ బడుదుఃఖములను నావలన విని, సీతయు మిక్క
లియు పీడితకాఁగా నేను తెంపుకలిగించునంతటివాఁడనై యుండుటయను మంచిమాట
లు చెప్పి కలఁకదేర్చఁగా మిథిలారాజసుత సీత దుఃఖము పోయి నెమ్మదినొంది
దయ్యె. ఇది యిరువదియెనిమిదవ సర్గము.

సుందరకాండము

సమాప్తము.

ఓం సీతాలక్ష్మణహనుమత్సమేత శ్రీరామచన్ద్రార్పణమస్తు.

శ్రీరామచన్ద్రాయ పరబ్రహ్మణే నమః.

శ్రీమద్రామాయణము

వచనము

యుద్ధకాండము.

మొదటిభాగము.

జీవరాజసుధీప్రణీతము.



మద్రాసు:

ఆనందముద్రాయంత్రాలయమునందు

ముద్రితము.

ఆర్. వేంకటేశ్వర్ అన్డ్ కంపెనీవారిచే ప్రకటితము.

1912.



శ్రీరామచన్ద్ర పరబ్రహ్మణే నమః.

ఉపోద్ఘాతము.

సుందరకాండమున పురుషకారభూతయగు లక్ష్మీదేవికృత్యము చెప్పఁబడినది. ఇం దుపాయభూతుఁ డగునీశ్వరునికృత్యము చెప్పఁబడుచున్నది. హనుమంతుఁడు సముద్రమును దాఁటిపోయి సీతంజూచి మరలివచ్చినపిదప రాముఁడు వానరసైన్యముతో లంకపయినెత్తి రావణాదులవధించి సీతాదేవిని మరలఁబడసి యయోధ్యకుం బోయి పట్టాభిషిక్తుం డగువృత్తాంత మీకాండమునఁ జెప్పఁబడుచున్నది. ఇందీభాగమున రామాయణమునకెల్ల సారభూత మగువిభీషణశరణాగతియు రాముని యభయప్రదానమును మిక్కిలియు జ్ఞానబోధకముగను ఐహికాముష్మికసాధకముగను వర్ణితములై యున్నవి. ఇందు ముక్తిసాధనములందెల్ల శ్రేష్ఠంబగు ప్రపత్తిస్వరూపమును దానియంగముల స్వరూపములును దానికుపపాదకములగు గాథలును మనోజ్ఞముగాఁ బ్రతిపాదింపఁ బడియున్నవి. రాముని దీనరక్షాత్వరయు శ్రితజనవాత్సల్యమును కారుణ్యవైభవమును నసదృశములు, అద్భుతములునై యున్నవి.

అభయప్రదానసారమునంగల శ్లోకములకుఁ బెక్కింటికి తనిశ్లోకపువ్యాఖ్యలను సులభశైలిని నియ్యంబడియున్నవి. ఆవ్యాఖ్యలందుఁ బ్రతిపాదితములై యున్న యపూర్వవిషయములును, నర్థవిశేషములును, రహస్యవైభవములును, సకల ముముక్షువులకు నమృతరసాయనములై యతిచమత్కారములై చవులుగొలుపుచుండును.

ఈకాండమున కిది మొదటిభాగము. తక్కిన భాగములును దోడ్తోడ వెలువడఁగలవు. ఈమాయుద్యమమునకుఁ జందాదారులును బోషకులునై తోడు పడిన మాననీయులందఱును దక్కినభాగములును జదివి యానందము నొందుదురు గాత.

టి. దే.

శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః.

విషయసూచిక



పటముల పట్టిక.

యుద్ధకాండము.

శ్రీ రఘునన్దన పరబ్రహ్మణే నమః.

శ్రీమద్రామాయణము

యుద్ధకాండము.



రాముండు, హనుమంతుండు కలిగినది కలిగినట్లుగాఁ జెప్పిన వృత్తాంతము నంతయు విని మిక్కిలియుఁ బ్రీతుండై యట్టి ప్రియవార్త విన్నపిదపఁ జెప్పఁదగిన పలుకుల హనుమంతుం గూర్చి సుగ్రీవాదులతో 'హనుమంతుండు చేసిన కార్యము * గొప్పది; మిక్కిలియు గొప్పది. ఇట్టిది భూమియం దెవ్వరికిని జేయ నలవికాదు; చేయుటకేకాక మనస్సునఁ దలంచుటకుఁగూడ వేఱెవ్వరికిని భూతలమున శక్యముగాదు. గరుత్మంతుండును వాయుదేవుండును నొక్కటిగాఁ గలసి మహాసముద్రమును దాటుదురు.

అవతారిక. సుందరకాండమున భగవత్ప్రీతికి పాత్రమగు కారభూతియగు లక్ష్మి చేసిన కార్యము చెప్పఁబడినది. ఇఁక మహాయజ్ఞకృత్యము చెప్పుటకై యుద్ధకాండ మారంభింపఁబడుచున్నది. ఇందు, కార్యము సాధించివచ్చిన భృత్యుని యెడల స్వామి యుల్లాసముఁ జూపవలయునని యుపదేశించుటకై సుగ్రీవాదులకు నుత్సాహముఁ గలుగుటకై సీతావృత్తాంతమును దెచ్చిన హనుమంతుని రాముఁడు ప్రథమసర్గమున గొనియాడుచున్నాఁడు. ఇందు 'శ్రుత్వా హనుమతో వాక్యమ్' అను ప్రథమశ్లోకమున 'హనుమతః' అనుశబ్దమునందలి 'మ'కారముచే గాయత్రి పదునైదవయక్షరము గ్రహింపఁబడినది. కాన పదునాలుగువేల గ్రంథము ముగిసి పదునైదవగ్రంథసహస్రము ఆరంభింపఁబడుచున్నదని తెలియుచున్నది.

* సముద్రమును దాటుటచే గొప్పది; లంకను బ్రవేశించుటచే మిక్కిలియు గొప్పది. లంకను ధర్షించుటచే [illegible]; లంకనుండి మరల వచ్చినప్పటిచే మనస్సునఁ దలంచుటకుఁగూడ శక్యముగానిదగుట; అనఁగా మొదట సముద్రమును దాటుట శక్యముకానిది. దాటినను లంకను బ్రవేశించుట యశక్యము. ప్రవేశించినను దానిని ధర్షించుట యశక్యము. ధర్షించినను దానినుండి మరలివచ్చుట యశక్యమని భావము. మఱియు 'ప్రత్యక్షే గురవః స్తుత్యాః పరోక్షే మిత్రబాంధవాః। కర్మాన్తే దాసభృత్యాశ్చ నకదాచన పుత్రకాః॥' 'గురువులను ప్రత్యక్షమున స్తుతింపవలయును. మిత్రులను బంధువులను పరోక్షమునఁ బొగడవలయును. దాసులను భృత్యులను, కార్యముతీరినపిదపఁ గొనియాడవలయును. పుత్రుల నెప్పుడుగాని స్తుతింపఁగూడదు' అన్నట్లు రాముఁడు దాసుండగు హనుమంతుని, కార్యసాధనానంతరము గొనియాడుచున్నాఁడని తెలియుచున్నది.

హనుమంతుఁ డొకఁడే దాఁటును గాన) గరుత్మంతుఁడును వాయుదేవుఁ డిరువురదక్క, హనుమంతుఁ డొకఁడుదక్క, మహాసముద్రమును దాఁటఁగలవానిని మఱెవ్వనిని నేను జూడలేదు. లంక, దేవతలకును దానవులకును యక్షులకును గంధర్వులకును ఉరగులకును రాక్షసులకును నెదిరింప నలవిగానిది; రావణునిచేతఁ బలిష్ఠముగా రక్షింపఁబడునది. అట్టిలంకను (వీర్య బలసంపన్నుఁ డయినవాఁడు శత్రువులకె వారితుండుగాక) బలమునొయిఁ జొచ్చినను ప్రాణములతో వెడలి వచ్చువాఁ డెవఁడు? చొచ్చి వెడలివచ్చుట యట్లుండనీ బలపరాక్రమ సంపన్నుఁడయ్యును, హనమంతునకు సాటికానట్టివాఁ డెవ్వఁడు. ఎట్టివారికి నెదిరింపరానిదై మీఁదు మిక్కిలి రాక్షసులచేత సురక్షితమై యున్నలంకను జొరఁగలఁడు? హనుమంతుఁ డిట్లు తన యతిశక్తికిఁ దగినట్లుగా అశోకవనభంగాదిక మగుతెనపౌరుష కార్యమును తనస్వామియగు సుగ్రీవుని నియోగము లేకయే చేసియున్నాఁడుగాన, యతనికి భృత్యుండై యతని నియోగము చొప్పునఁ దాను జేయవలసిన సీతాదర్శనాదికార్యము కంటె నధికమే చేసినవాఁడయ్యె. ఏభృత్యుఁడు, స్వామి తన్ను దుష్కరమగు కార్యమున నియోగింపఁగా, దానిఁ జేసి, స్వామియందలి భక్త్యతిశయముచే అతఁడు నియోగింపకపోయినను, ఆకార్యమునకుఁ గావలసినట్టి యితరకార్యమును గూడఁ జేయునో వాఁ డుత్తమభృత్యుఁ డందురు. * ఏభృత్యుఁడు, ఉత్సాహయుక్తుఁడును సమర్థుఁడునై తనస్వామి నియోగించిన కార్యమును మాత్రము సేసి యందుల కనుకూలమును ఏలిక ప్రియమునకు నితరకార్యమును అతఁడు నియోగింపలేదని మొక్కవగాఁ జేయకుండునో అతఁడు మధ్యమ భృత్యుఁడందురు. ఏభృత్యుఁడు కార్యాంతరమందు వ్యగ్రుండు గాకయు సమర్థుఁడునయ్యు నుండినను, రాజుచే నియోగింపఁబడినను, అతఁడు చెప్పిన కార్యమును గూడఁ జక్కఁగా జేయఁడో వానిని అధమభృత్యుఁడందురు. హనుమంతుఁడుత్తమభృత్యలక్షణలక్షితుఁడు గాన తనకు నియోగించిన సీతాదర్శనకార్యమున తదనుకూలముగా నుత్తమభృత్యుండగువాఁడు చెప్పకయే చేయఁదగు నశోకవనభంగ లంకాదహనాదులయిన యధిక కార్యములును జేసినాఁడు. అందు రాక్షసులక నోడిపోవనందునఁ దనకును లాఘవము గలిగించుకొనలేదు చెప్పినంత కెక్కువగా జేసినందున సుగ్రీవునకును మిక్కిలి సంతోషము గలిగించినాఁడు. † ఇప్పు డీహన

---

* ఇందులకు 'నియుక్తో యః పరంకార్యం నకుర్యాన్నృపతేః ప్రియమ్। భృత్యో యుక్తః సమర్థశ్చ తమాహుర్మధ్యమం నరమ్' అని మూలము. దీనికి 'భృత్యస్సన్ యః పరంకార్యం నకుర్యాన్నృపతేః ప్రియమ్। భృత్యోఽభృత్యస్సమర్థోఽపి తమాహుర్మధ్యమం నరమ్' అని పాఠాంతరము. దీని నర్థ: ఏభృత్యుఁడు ఉత్సాహవంతుఁడును సమర్థుఁడునయినను రాజు చెప్పినంతకార్యముకంటె నెక్కువగా వేఱె కార్యమును జేయఁడో వాఁడు చెప్పినంతఁ జేయుటచే భృత్యుఁడు; ఎక్కువ చేయకుండుటచే అభృత్యుఁడు. కాన మధ్యమభృత్యుఁ డందురు.

† ఇచట రామునిభావమేమనఁగా, హనుమంతుఁడు సీతం జూచి రాకుండుట చేత నేను హాయా

మంతుఁడు సీతను జూచి వచ్చుటచేత, నేనును, మహాబలుఁడగు లక్ష్మణుఁడును, రఘు
వంశమునఁ బుట్టినవారందఱును ఆత్మహత్యారూపమైనయధర్మమును దప్పించు
కొనుటంబట్టి ధర్మమునందే లెస్స నిలుపఁబడినవారమైతిమి. ఇప్పు డిట్టి ప్రియవార్తం
జెప్పిన యీ హనుమంతునికిఁ దగునట్లు ప్రియము సేయకున్నానే! యనునదిమాత్ర
ము, నామనస్సును దీనత్వమున మిక్కిలియు (సంతాపమున) వ్యాకులపెట్టుచున్నది.
*మా ప్రాణములనెల్ల నిలఁబెట్టిన మహాత్మునకు నాహనుమంతునకుఁ బ్రత్యుపకారము
సేయుకాల మిదిగో వచ్చినది. ఏమి యొసంగవచ్చును? సర్వస్వము నొసంగిననే నా సం
తాపము దీఱును. ఇదిగో నేనొసంగు నాలింగనమే యాసర్వస్వం బొసఁగుట యగుఁ
గాక' అనెను. ఇట్లుచెప్పి రాముఁడు ప్రీతిచే నవయవములు పులకితములుకాఁగా, సీతం
జూచుకార్యము సాధించి వచ్చినట్టియీ మహాత్ముని హనుమంతుం గవుంగిలించుకొ
నెను. రాముఁడు కొంచె మాలోచించి మరల వానరాధీశ్వరుఁ డగుసుగ్రీవుఁడు విను
చుండఁగానే, 'సీతను వెదకిన విషయముమాత్రము, సముద్రము దాటుట, లంకాపు
రమును జొచ్చుట మొదలగు నన్నివిధముల,చక్కఁగానే సాధింపఁబడి సిద్ధిగలిగినది;
కాని సముద్రము దాఁటరానిదగుటను దలంచుకొనఁగానే, సీతావృత్తాంతముచే సం
తుష్టమైయున్నను నామనస్సు మరల నిప్పటివిషాదము నొందినదయ్యె. సముద్రము
నన్వాలిదరి పొందరానిది. అది అగాధజలముగలది. వానరులందఱు నొక్కటిగాఁ జేరి

నదిమిగులను. నన్నుంజూచి లక్ష్మణుఁడు ప్రాణములువిడుచును. వాయిరువురిఁజూచి రఘువంశపువారగు భరతాదులును ప్రాణములువిడుతురు. కావున ఇంతమందికిని ఆత్మహత్యారూపమగు నధర్మము గలుగును. అట్టియధర్మమును గలుగకుండఁజేయుటచే ధర్మమునందే నిలుపఁబడినవారమైతిమని భావము.

* ఇందులకు మూలము. 'ఏష సర్వస్వభూతస్తు పరిష్వఙ్గో హనూమతః । మయా కాలమిమం ప్రాప్య దత్తస్తస్య మహాత్మనః' దీనికి విశేషార్థము:—(ఏషః) ఇది స్వానుభవసిద్ధమైనది. అనఁగా 'ఇ [illegible] తనయిచ్చచేతఁ గయికొనఁబడినదియు తన కభిమతమైనదియునగు గొప్పకేమముగలవాఁడు' అన్నట్లు తనకు నిరవధిక, [illegible] తనవిగ్రహమున్నది. అది యిట్టిదగుట స్వానుభవసిద్ధమేకదా. లోకమున గనుక అస్వాద్యమైనదానిఁగదా తమ కభిమతుఁడయిన వారికిత్తురు. అట్లే తనకత్యంతము భోగ్యమైయున్న తనవిగ్రహమునే-అనఁగా అట్టివిగ్రహముతోడి యాలింగనమే-అభిమతుఁడగు హనుమంతున కిచ్చుచున్నాఁడని తెలియునది. (సర్వస్వభూతః) అవిగ్రహముతోడి యాలింగనమే తనకు సర్వస్వభూతమైనది. అదితప్ప వేఱేదియిచ్చినను 'ఇది యియ్యలేదు' అని కొఱఁతయుండునేమో. ఈవిగ్రహమునే యిచ్చినచో ఇది సర్వవస్తువుల కాశ్రయమైనది గావున సర్వము నిచ్చినట్లేయగును. (పరిష్వఙ్గో హనూమతః) హనుమంతునికి ఆలింగనము-అన్యులకు దుర్లభమైనదానిని [illegible] పొందదగినది యియ్యరాదుగదా. 'స్నేహో మే పరమో రాజన్' అన్నట్లు, 'ఈవిగ్రహమునందు ప్రేమగలవానికే నిది యియ్యఁదగును. (మయా కాలమిమం ప్రాప్య దత్తః) ఇతఁడు నావలన నేదిగాని యపేక్షింపకయే వర్తించుచున్నాఁడు. ఎప్పు డితనికి నేదైన నియ్యఁగూడునని యీ తలంపులోనే యున్నాను. ఇప్పుడు నేనిచ్చుదానిని వద్దని నిషేధింపరానిసమయము లభించినది గాన యిచ్చితిని. (తస్య మహాత్మనః) అమహాత్ముఁడైన-అనఁగా మహాస్వభావుఁడైన లేక మహోదారుఁడైన-యా

యట్టి మహాసముద్రమును దాఁటి దానిదక్షిణపుగట్టు నెట్లు పొందఁగలరు? * సీతక్షేమ, సముద్రమును దాఁటివచ్చిన ట్లీవృత్తాంతము చెప్పఁబడియేయున్నది. అయినను వానరులు సముద్రమునుదాఁటి యవ్వలిదరిచేరుటకు నీకమీఁదటఁ జేయవలసిన యుపాయ మేమిగలదు? ఏమియునులేదే' యనెను. పగవారిని రూపుమాపు మహాబాహుఁడు రాముఁడు, హనుమంతుం జూచి యిట్లుచెప్పి యంత శోకంబునఁ దత్తఱపడుచు చింతించుచుండెను. ఇది మొదటిసర్గము.

{†సుగ్రీవుఁడు రాముని దుఃఖమును జూచి దుఃఖనివారకము లగువచనములం జెప్పుట.}

అంత దశరథమహారాజపుత్త్రుఁడు గాన శోకలేశమునకుం దగనిరాముఁడు సంతోషయుక్తుఁడై యున్నసమయమున నే శోకమునఁ బొక్కుచుండుటంజూచి సకలమిత్త్రగుణసంపన్నుండగు సుగ్రీవుఁడు, అతనిదుఃఖమును బోఁగొట్టుమాటల 'నీ రఘోత్తమా! ప్రాకృతునియట్లు నీవును బరితపించుచున్నా వేమి? ఇట్లుండఁదగదు. కృతఘ్నుఁడు సౌహృదమును విడలునట్లు నీవు దుఃఖమును దిగవిడువుము. సీతవృత్తాంతమును శత్రునివాసస్థలమును దెలిసియుండఁగ, రాఘవా! నీకు దుఃఖము గలుగుటకుఁ గారణమేమో నాకుఁ దోఁచుటలేదు. నీవు కాలవృత్తాంతమును గనుంగొనునట్టి సూక్ష్మబుద్ధిగలవాఁడవు, నీతిశాస్త్రముఁ దెలిసినవాఁడవు, ఊహాపోహములందు నారితేఱినవాఁడవు, ఇది యిట్లగునని నిర్ణయించు జ్ఞానమును గలవాఁడవు. (ఇట్టి సుగుణములనుబట్టిచూచినను శోకము గలుగరాదు) యోగి యగువాఁడు మోక్షపురుషార్థమునకు దూషకమగుబుద్ధిని విడుచునట్లు నీవు నీయుత్సాహమును దూల్చునట్టి

హనుమంతునికిచ్చితిని వేఱ్కు ...సనమమునుఁ ... అగాహ్యగ్నిశంగ్ని ... సముద్రములోఁ జొచ్చి నిదురించెను' అని ... ప్రాణములు విడువనున్న వేళలో వచ్చి సీతాసందేశమును చెప్పి రక్షించెను. ఇట్లు మాయుపకారము చేసిన ... యుపకారము చేయ నిప్పుడు ... మియుఁ భావము.

* ఇందులకు 'యస్య త్వేష తు వృత్తాన్తో వైదేహ్యా దర్శనం ప్రతి । సముద్రపారగమనే హరీణాం కిమివోత్తరమ్' అనిమూలము. దీనికి హనుమంతుని యొక్క యీవృత్తాంతము నాకుఁ జెప్పఁబడినది! అయినను సముద్రమును దాఁటుట కుపాయ మెట్లు? అని యర్థాంతరము.

† ఇట్లు శోకసంభ్రాంతుఁడగు రాముంజూచి సమదుఃఖితుఁడుగాన సుగ్రీవుఁడు శోకమునకుఁ దాళక 'అపద్యున్మార్గగమనే కార్యకాలాత్యయేషు చ । అపృష్టో౽పి హితాన్వేషీ బ్రూయా త్కల్యాణభాషితమ్' 'అపకయంమును తప్పుమార్గమునఁ బ్రవర్తించినపుడును, కార్యమునకుఁ గాలము మించిపోవునపుడును, హితముగోరువాఁడు తన్నడుగకున్నను మంచిమాటలు చెప్పవలయు' ననియుండుటచే దుఃఖనివారకమగు వచనమున 'శుచితా త్యాగితా శౌర్యం సమానసుఖదుఃఖితా । అనురాగశ్చ దాక్షిణ్యం సత్యతా చ సుహృద్గుణాః' అన్నట్టి మిత్రలక్షణములన్నియుఁ గలవాఁడుగాన రామునికి సమాధానము చెప్పుచున్నాఁడని తెలియునది.

పాపాత్మకమయిన యీబుద్ధిని దిగవిడువుము (సముద్రము దుస్తరమేయనియు సంతా
పమక్కఱలేదు.) మేము మహానక్రములు నెఱసియున్న సముద్రమును దాఁటి
లంకాపురికోటలపయి నెక్కి నీపగవానిని రావణునిం జంపెదము. కాన సముద్ర
మెట్లు దాఁటుదుము? లంక నెట్లెక్కుదుము? శత్రువు నెట్లు చంపుదుము?
అని సంతాపమువలదు. *శోకమున మనస్సు వ్యాకులమై, దానిచేత నుత్సాహ
ముడూలి, దైన్యమునొందినవానికి సమస్తప్రయోజనములును నశించును. అందు
వలన నతనికి శోకమే కాక యాపదయు సంభవించును; (ఇట్లు శోకమునకుఁ గారణమే
కలుగదు కారణమున్నను దానిని విడువవలయును.) సహాయములేదనియు శోకము
వలదు. శూరులును సమర్థులును నగునీమావానరయూథనాథులందఱును, నీకుఁ
బ్రియంబునకై, యగ్గి నుఱుకుటకయినను నుత్సహించియున్నారు. ఇఁక తక్కినదా
నికిఁ జెప్పనేల. వారల కిట్టియుత్సాహమున్నదని యెట్లు దెలిసికొంటివందువా? వీరల
యుబ్బుఁజూడఁగా నట్టియుత్సాహము గలవారని నాకుఁ దెలియుచున్నది. నాకీవిష
యమై దృఢమైన తర్కముగలదు. నేను పరాక్రమించి, సీత నపహరించిన పాపి
ష్ఠ్యమున కొడిగట్టిన నీపగవానిని రావణుఁ జంపి సీతం దెచ్చునట్లు, నీవుత్సాహంబు
సేయువలయు. ఆయుత్సాహము మతేమికాదు. రామా! సముద్రమునందు సేతువు
గట్టునట్లును, మనము రాక్షసేశ్వరుఁ డగు రావణుని లంకాపట్టణమును జూచునట్లును
నీవుత్సాహము సేయువలయును. త్రికూటపర్వతశిఖరమునఁ బ్రతిష్ఠితమై యున్నయా
లంకాపట్టణమును జూచినం జాలును. ఆ చూచినంతమాత్రనే, రావణుండు యుద్ధ
మున హతుఁడైనట్టె నిశ్చయింపుము. భయంకరమై వరుణాలయమగు సముద్రమున
సేతువునుగట్టక, దేవేంద్రసహితులగు దేవాసురులయినను, లంకాపురిని దేఱిచూడఁ
జాలరు. లంక దాపటివఱకు, సముద్రమున సేతువు గట్టినతక్షణముననే, యీవానర
సైన్యమంతయు సముద్రమును దాఁటి జయమునుబొందినదని యెంచుకొనుము. ఈ
వానరులు, యుద్ధమునందు శూరులును గామరూపులు నగుదురు (లంకాపట్టణమును
రాక్షసులతోఁగూడఁ బెకలించి తెచ్చుటకును శక్తులయియున్నారు.) రాజా! అందు
వలన శోకముపాలై సమస్తకార్యములను నశింపఁజేయునట్టి యీ బుద్ధిని, ఈ దుఃఖ
మును, వదలుము. శోకమునందు నిటుఁ బురుషుండు దుఃఖమునొందునేని, అతని
శౌర్యము నశించును. మహాప్రాజ్ఞా! శౌర్యమే ముఖ్యముగా నవలంబించియుండు
పురుషుఁ డిట్టికాలమున, దేనిని నొడఁగూర్చుకొనవలయునో యట్టిధైర్యమును పరా
క్రమమును అవలంబించియుండుము. వినుము లోకశూరులును మహాత్ములు నగు పురు
షులు, అగపడకుండు దానివిషయమైకాని, నశించినదానివిషయమైకాని, ఏవి
షయమునందును ఎంతమాత్రము దుఃఖమునొందఁగూడదు. అట్లు దుఃఖమునొందిరేని

* శోకమువలన అనుత్సాహము, అనుత్సాహమువలన దైన్యము, దైన్యమువలన అర్థనాశము, అర్థ
నాశమువలన ఆపద, ప్రాపించునుగాన యన్నిటికి మూలమయిన శోకమును వదలుమని భావము.

సమస్తకార్యములును జేయును. నీవు సమస్తబుద్ధిమంతులలోను నుత్తముఁడవు. సమస్తశాస్త్రములను దెలిసినవాఁడవు. మఱియు నాయట్టిసహాయులంగూడి, యిప్పుడు శత్రువునువధింపుము. రామా! యుద్ధంబున నీవు విలుఁదాల్చియుండఁగా, నీయెదుట నిలువఁజాలినవాఁడు, ముల్లోకములం దెవ్వండును నాకగపడలేదు. వానరులుపయిమోపియున్న యీ కార్యము, ఎంతమాత్రము చెడలేదు. ఇఁక ననంతమగుసముద్రము దాఁటి శీఘ్రముననే సీతాదేవింజూడఁగలవు. రాజా! అట్లుగావున నింతవఱకు దుఃఖం బూనినది చాలు. ఇఁక క్రోధము గయికొనుము. క్షత్రియులు నిరుద్యోగులయినచో మందభాగ్యులగుదురు. మిక్కిలియుఁ గోపముగలవానికి నందఱును భయపడుదురు. మఱియుంగూడి యిఁక నీవు భయంకరుఁడును నదీనాథుండునగు సముద్రుని దాఁటునట్టి యుపాయమును నిచటనే సూక్ష్మబుద్ధితో విచారింపుము. నాసైన్యమంతయు సముద్రము దాఁటెనేని సిద్ధముగా జయమునొందినట్టె యని నిశ్చయింపుము. కాన సేతువుగట్టునుపాయమే ముందు చింతింపవలయును. యుద్ధమున శూరులును గామరూపులునగు నీవానరులు శాలను వృక్షములను జడిగాఁ గురియించి యాశత్రువులనందఱను ధ్వంసము సేయుదురు సుమా. రామా! నీవు యుద్ధోత్సుకుఁడవుగదే సేతువుగట్టియే కాకున్నను మఱెట్లో యేవిధముననయినను, సముద్రమును దాఁటుదము. దాఁటవలసినదే యడ్డి. అంతట వాఁడు (రావణుఁడు) యుద్ధమున హతుఁడయ్యెనని యే తలఁచెదను. పెక్కుమాటలు చెప్పి ప్రయోజనమేమి? అన్నివిధములను నీకుఁ దప్పక జయము సిద్ధించును. అట్లని నాకు శుభనిమిత్తములు తోఁచుచున్నవి. నామనస్సును మిక్కిలియు హర్షించుచున్నది' అనిచెప్పెను. ఇది రెండవసర్గము.

— ✦ —

(* రాముఁడు హనుమంతుని లంకాపురము దుర్గాదుల స్వరూపమడుగుట. హనుమంతుఁడు వానిని వివరించుట.)

కాకుత్స్థకులతిలకుం డగు రాముండు నాదమును గనుఁగొనువాఁడు, గాన సుగ్రీవుఁడు యుక్తియుక్తముగాఁ జెప్పినమాటనువిని యొప్పుకొని, యంత హనుమంతుం జూచి 'తపము పెంపునఁగాని, సేతువునుబంధించి కాని సముద్రము నింకించికాని, ఏవిధముచేతనయినఁగాని యీసముద్రమును దాఁటుటకు నేను మిక్కిలి సమర్థుఁడనై యున్నాను. ఇఁక నివిషయమై చింతలేదు. హనుమంతా! ప్రవేశింపరాని యీ లంకాపురికి దుర్గప్రాకారము లెన్నియున్నవి? వానిని నాకుంజెప్పుము. మఱియు సైన్యము పరిమాణమును, ద్వారములందు చీలలు మొదలగువానిచే నెవ్వరికిఁ జొరరాకుండునట్లు చేసియున్న రక్షణక్రియయును, లంకాపురగుప్తికైన ప్రాకారపరిఖాదుల

* ఇట్లు రాముఁడు మానుషభావము ననుసరించి సముద్రము దుస్తరమేయని శోకము నొందినను ఉత్సాహుండగు సుగ్రీవుని యుపదేశముచే ధైర్యమూఁది సీతాప్రాప్తిమొదలగు సందర్భములందు వానిదుర్గస్వభావము తెలియ నడుగుచున్నాఁడని తెలియవలెను.

నిర్మాణమును, రాక్షసులగృహములును, ముందు నీవు చెప్పఁగా నన్నియు వింటినిగాని మరల వానినెల్లఁ గన్నారఁజూచినట్లు, విశదముగాఁ దెలిసికొనఁగోరుచున్నాను. నీవు లంకలోనంతయు, అనాయాసంబున, ఉన్నది యున్నట్లుగానే చూచియున్నావు. దానినంతయు నాకు నున్నది యున్నట్లుగానే వివరింపుము. నీవు చూచుటకును చెప్పుటకును అన్నిటికిని సమర్థుఁడవగుదువేకదా!' అని యడిగెను. రాముఁ డడిగినదివిని వాయుపుత్రుఁడా హనుమంతుఁడు, వాక్యవిదులందు మేటిగావున మరల రాముంజూచి 'లంకాపురమును, దుర్గకర్మములగు ప్రాకారములగడ్తలు మొదలగునవాని నిర్మించుటచేత రక్షింపఁబడుచున్నవిధమును, సైన్యములు దానిం గాచువిధమును, రాక్షసులకు తమస్వామియందుఁగల భక్తిప్రకారమును, లంకకు రావణుని తేజముచే సంపాదితమైన యత్యంతసమృద్ధియు, సముద్రము భయంకరత్వమును, లంకయందు చతురంగబలసమూహములన్నియెడల విభజించి యుంపఁబడుటయు, రథగజతురగాది వాహనములసంఖ్యయు నన్నియుఁ జెప్పెదను వినుఁడు' అని చెప్పి యంత నాకపిబలకుఁడు వానినంతయుఁ గలరూపునఁ జెప్పువాఁడై 'లంకలోని జనులందఱును పెంపుసొంపున మిక్కిలియు సంతుష్టులై యుందురు. అందు మత్తిల్లిన యేనుంగులు నిండియుండును. అది మిక్కిలియు విశాలమైనది. అందు రథములును గుఱ్ఱములును మిక్కిలియు నెఱసియుండును. రాక్షససమూహములు క్రిక్కిఱిసియున్నవి. కాన పరులకు నాపురమును బ్రవేశింప నలవిగాదు. అందు విశాలములగు ద్వారములు నాలుగుగలవు వానితలుపులు ఇనుపచీలలు మొదలగువానిచే దృఢముగా రచితములై యుండును వానికి మిక్కిలియుఁ బెద్దవియైన గడియ మ్రాకులుండును. మఱియు నవి మిక్కిలియు నున్నతములైనవి. ఆ ద్వారములందు, బాణములను శిలలను విసరునట్టి యంత్రములు మిక్కిలియు దృఢములును విపులములునై యుండును. పగవారి సైన్యములు వచ్చినపుడు అవి శిలలను బాణములను విసరించి వారిని దొరలిపోవఁజేయును. ఆ ద్వారములందు వీరులగు రాక్షసులనేకులు, ఒక్కమాఱు నూర్గురం జంపునవై శతఘ్నులుగా నుండు వాఁడిమొనల యినుపగుదియలను నూఱులకొలఁది నుంచియున్నారు. ఆలంక చుట్టును బంగారుమయమైన పెద్దప్రాకారమున్నది. దానినెక్కుట కష్టము. దానియందచ్చటచ్చట, పద్మరాగములు పగడములు వైడూర్యములు ముత్తెములు, వీనిచే పొదుగఁబడిన ప్రదేశములుగలవు. ఆప్రాకారముచుట్టును మహాభయంకరములయిన చక్కనియగడ్తలు గలవు. అవి దిగుటకు నలవిగానంతటిచల్లనినీళ్లు గలిగి మిక్కిలియు లోతయి, మొసళ్లతోను మత్స్యములతోను గూడియుండును. ద్వారముల యెదుట, ఆయగడ్తలమీఁదుగా రాకపోకలకై పలకలతో చేయఁబడిన నాలుగు వంతెనలుగలవు. అవి మిక్కిలియు విశాలములయినవి వలసినపుడు వానిపలకలనెత్తి చిమ్మివైచుటకై ఆవంతెనలందు పెద్దయంత్రములు పెక్కులున్నవి. మఱియు నచ్చటఁ గావలియుండు భటులకుఁగాను గృహములు వరుసగా నున్నవి. అచ్చటికి

శత్రుసైన్యములు వచ్చునపుడు, ఆవంతెనలు పట్టణమును రక్షించుచున్నవి. ఎట్లనఁగా, వాయంత్రములు అగడ్తలమీఁద నెల్ల అంతటను ఈవంతెనలపలకలను జిమ్మివైచుచున్నది. కాన శత్రువులు అగడ్తను దాఁట నలవిగాకుండును. అందు ఉత్తరద్వారమునందలి యొకవంతెనమాత్రము మిక్కిలియు స్థూలమై, ఎంతయు దృఢముగాఁ గట్టంబడియున్నది; కాన దానిని గదల్ప నలవిగాదు. దానికాధారముగా బంగరుస్తంభములు పెక్కులు అగడ్తలలో నిలువంబడియున్నవి. దానిఁ గాచువారి కాధారముగా వేదులును ప్రకాశించుచున్నవి. * రామా! రావణుఁడు ద్యూతాదివ్యసనములచే కలంగని మనంబుగలిగి, ఎచ్చరికతోడ, సైన్యములను ప్రతిదినమును జూచుకొనుటయందు జాగరూకుఁడై తానెప్పుడును యుద్ధంబునకే యుద్యతుఁడై యుండును. మఱియు లంక త్రికూటపర్వతముపయి నుండుటవలన దానినెక్కి పయికిఁ బోవుటకు నూఁత యేమియు లేదు. అచటికిఁ బోవుట దేవతలకయిన నలవిగాదు. దానిని జూచుటయు భయమును గలిగించుచున్నది. జలదుర్గమును, పర్వతదుర్గమును, వనదుర్గమును, ప్రాకారపరిఘాదిమయంబగు కృత్రిమదుర్గంబును అని నాలుగు విధములయిన దుర్గములు గలవు. రామా! లంక, మిక్కిలియు విశాలమగు సముద్రమునవ్వలితీరమున నున్నది. ఈసముద్రమును దాఁటుటకు నోడదారియు లేదు. మఱియు నిచ్చటివారికి నచ్చటి వార్త తెలియు నుపాయమును లేదు. కాన లంకకు జలదుర్గమున్నది. దేవపురముంబోని యాలంక, పర్వతాగ్రమున నిర్మితమై హయములచేతను గజములచేతను సంపూర్ణమై, యెవ్వరికిని బోవ నలవిగాకున్నది; కాన యెంతమాత్రమును జయింపరానిదై యున్నది. ఇట్లు పర్వతాగ్రమున నుండుటచే దానికి పర్వతవనదుర్గములును గలవు. అగడ్తలును శతఘ్నులను శిలలను రువ్వు పలువిధముల యంత్రములును, దురాత్ముఁడగు రావణుని లంకాపురమును మిక్కిలియుఁ బ్రకాశింపఁ జేయుచున్నవి. ఆలంకయందు పూర్వద్వారమునఁ బదివేలరాక్షసులున్నారు. వారందఱు శూలహస్తులు, ఎవ్వరికి నెదిరింప నలవిగానివారు, యుద్ధమున ముందునిలిచి ఖడ్గంబులం బోరుదురు. అందు దక్షిణద్వారమున చతురంగసైన్యముతోఁ గూడ లక్షరాక్షసు లున్నారు. ఆచతురంగబలములోని పదాతులు మిక్కిలియు శూరులగుదురు. అందు పడమటిద్వారమున పదిలక్షల రాక్షసులున్నారు. వారలందఱును చర్మమును కవచమును ఖడ్గములును దాల్చి సమస్తాస్త్రంబుల నెఱింగి వెలుఁగుచుందురు. మఱియు ఉత్తరద్వారమున నూఱుకోట్ల రాక్షసులున్నారు. అందు కొందఱు రథికులును కొందఱు గుఱ్ఱపురౌతులును, కొందఱు గజవాహకులును గా నున్నారు. వారలు సత్కులంబునంబుట్టి రావణునకు విశ్వాసపాత్రులై యతనిచేత మిక్కిలియు గౌరవింపఁబడుచుందురు. మఱియు నెవ్వరికిని మార్కొనరాని రాక్షసులు

* ఇట మూలము 'స్వయం ప్రకృతి మాపన్నో యుయుత్సూ రామ రావణః। ఉత్థితశ్చాప్రమత్తశ్చ బలానా మనుదర్శనే' రావణుఁడు యుద్ధము గోరినపుడు సేనం జూచుట కావంతెనపై వచ్చి నిలుచు వాఁడని యర్థము

పెక్కువేలకోలఁదిని పట్టణమధ్యమస్థానమున నున్నారు. లంకయం దందఱును జేరి కాపున్నవారు నిండుగా నొకకోటియగుదురు. నే నావంతెనలను విఱుగఁ గొట్టితిని. ఆయగడ్తలను బూడ్చివైచితిని. ఆలంకనంతయుఁ గాల్చితిని. ఆప్రాకారములను గూలఁద్రోచితిని. కనుక నివు డంతకష్టము లేదు. నేను మఱియు రావణునిసైన్యములో పాతికపాలయి మహాపరాక్రమశాలురగు రాక్షసులను రూపుమాపితిని. ఏయుపాయము చేతనయినను సముద్రమును దాఁటుదము. ఇఁక వానరులు లంకను హతము చేసిరనియే నిశ్చయింపుము. రామా! అంగదుఁడు ద్వివిదుఁడు మైందుఁడు జాంబవంతుఁడు పనసుఁడు నలుఁడు సేనాపతియగు నీలుఁడు సముద్రము నెగురుచు దాఁటిపోయి లంకను దానిపర్వతములతోను, వనములతోను, అగడ్తలతోను, బహిర్ద్వారములతోను, ప్రాకారములతోను, గృహములతోను బెల్లగించి యిచటికిఁ దేఁగలరు. కాన తక్కినసైన్యముతో నీకుఁ బనేమి? సైన్యములన్నింటిలోను సారభూతులయినయంగదాదులకు వేగ యిట్లానతిమ్ము. యాత్రకు యుక్తంబగుముహూర్తమునఁ జయనంబగునట్లు సమ్మతింపుము' అనెను. ఇది మూఁడవ సర్గము.



రాముని యనుజ్ఞచే సుగ్రీవుఁడు దండు వెడలుట; సైన్యభాగములం దయ్యయోధుల రక్షకులుగా నియమించుట; దండు వెడలుట; రాముఁడు హనుమంతుని లక్ష్మణుఁ డంగదుని నెక్కి బయలు దేఱుట; మార్గమున శుభనిమిత్తములు సైన్యములు సముద్రతీరమును జేరుట; నీలుఁడు సైన్యములను సముద్రతీరమున విడియించుట.

మహాతేజంబును సత్యపరాక్రముఁడు నగు రాముఁడు, హనుమంతుఁడు చెప్పినదంతయు మొదటనుండియు యథాక్రమముగా విని, హనుమంతుంజూచి, 'నీవు పుడు భయంకరుఁడగు రావణునిపట్టణ మగు లంకం జెప్పుచున్నావే. దానిని శీఘ్రముగానే హతముసేసి కలంచి నలంచి నైచెదను. సత్యమునకుఁ జెప్పెద' నని యంత సుగ్రీవునింజూచి 'సుగ్రీవా! ఈముహూర్తమునందే పయనము కావలయునని కోరుచున్నాను. ఇప్పుడు సూర్యుఁడు పట్టపగలింటనున్నాఁడు గాన ఈయభిజిన్ముహూర్తము ప్రయాణమునకు మనకు యుక్తమయినది; జయమును గలిగించునది. సూర్యుఁడు నడిగగనస్థుఁడై యుండునపుడు, విదహూనవహం. ఈ యభిజిన్ముహూర్తమున నేను బయనమగుదునేని, సీతను దొంగిలికొనిపోయిన యారావణుఁడు ఎప్పుడుగాని వచ్చుటకేఁ బోయి తప్పించుకొనఁగలఁడు? వాఁ డెక్కడికిఁ బోయినను వినువక వెంటఁబడి గీటడంతును. విషము ద్రాఁగి కీడితుఁడైన రోగియుఁడు చావఁబోవునంతటిసమయమున, నమృతపుస్పర్శమునొంది కొంత జీవించునట్లు, సీత నేను బయనమైవచ్చుటను విని జీవితమందు

గాం తయాశం బొందఁగలదు. సుగ్రీవా! *నేఁడుత్తరానక్షత్రము. పునర్వసునంబుట్టిన నా కిది సాధనతారయగును. రేపు హస్తతో చంద్రుఁడు గూడుచున్నాఁడు. అది నాకు నైధనతారయగును. కాన సమస్తసైన్యములంగూడి నేఁడే పయనమయ్యెదము. మఱియు శుభసూచకములగు శకునములును తోఁచుచున్నవి. అవశ్యము రావణునివధించి జనకరాజకూఁతును సీతం దెచ్చెదము. ఇదిగో నానేత్రము మీఁదుగా నదరుచున్నదిగాన యవశ్యము నామనోరథ మగుజయము సిద్ధించునని తెల్పునట్లున్నది' అనెను. అంత ధర్మాత్ముఁ డగురాముఁడు కార్యంబుల నిపుణుండుగాన వానరరాజగు సుగ్రీవుండును లక్ష్మణుఁడును దా నాడినవాక్యముల నభినందింపఁగా మరల సుగ్రీవునితో 'నీలుఁడు బలవంతులగు లక్షవానరులు వెంటరాఁగా, మార్గమును జూచుటకై యీసైన్యమునకు ముందు నడచుఁగాక' అని యట్లు చెప్పినమాత్రనే నీలుఁడు సన్నిహితుఁడుకాఁగా నతనింజూచి 'నీలా! సేనాపతీ! మిక్కిలియు ఫలమూలములుగలిగి, చల్లనియడవులతోను జలములతోను గూడి, తేనెయు సవ్వారిగా దొరకుమార్గమున శీఘ్రముగా సేనం దీసికొనిపొమ్ము. దురాత్ములగురాక్షసులు మార్గంబున ఫలమూలములను జలములను విషాదులుగలిపి చెఱిచివేయుదురు. నీవు ప్రాలుమాలిక లేక వారలట్లుసేయకుండునట్లు నిత్యము లెస్స రక్షించుచుండుము. (ఒకవేళ పగవారు పల్లపుపట్టులందును, జలదుర్గములందును, అరణ్యములందును సందుఁజూచి మనలంగొట్టుటకై సేనలనుంచియుందురు.) వానరులు పలుగడల నాకసంబున కెగిరి యాయాకందువలందు పగవారు సేనలుంచియున్నారో లేదో చూడవలయును. ఏదేని నిస్సారమయిన బలమున్నయెడల దానినిచ్చటనే యుపయోగమునకై నిలిపివేయుఁడు. మన మిప్పుడు పూనిన కార్యము భయంకరమైనది సుఁడీ కాన యొందఱును దప్పక పరాక్రమము జూపవలయును. మహాబలు రగువానరసింహులు నూఱులకొలఁదిని వేనవేలుగానుగూడి, మహాసముద్రము ప్రవాహమునబోలెఁ జూపట్టు మనసేన యగ్రభాగమును నడపించికొని పోదురుగాక. పర్వతాకారుఁడగు గజుఁడును మహాబలుఁడగు గవయుఁడును, గవాక్షుఁడును, గర్వించియున్న యాఁబోతులు గోవులముందటంబోవునట్లు, సేనకుముందు నడతురుగాక. ఎగురువారిలో నెల్లఁ గన్నాకయు వానరులకెల్ల మిన్నయగు ఋషభుండు, వానరసైన్యము† దక్షిణపార్శ్వమును (అనఁగా పడమటిప్రక్కను) పాలించుచువచ్చుఁగాక. మత్తగజముంబోలె ధర్షింపరానిబలవంతుం డగు గంధమాదనుండు వానరసైన్యము నెడమప్రక్కను పాలించుచు వచ్చుఁగాక. నేను, ఐరావతమును దేవేంద్రుఁ డారోహించునట్లు, హనుమంతునిపై నారోహించి, సేనాసమూహముల కుత్సాహంబు గలి

---

* ఈ త్తరఫల్గుని యందుఁ బ్రయోగము చెప్పుటచే ఫాల్గునమాస పూర్ణిమయందు ప్రయాణమని తెలియుచున్నది.

† సైన్య మేదిక్కుంగూర్చిపోవుచున్నదో యాదిక్కు తూర్పుగా గ్రహించుటచే ఇట దక్షిణము పడమరగా గ్రహించునది.

ంచుచు సైన్యము మధ్యమున వచ్చెదను. యక్షనాథుఁడగు కుబేరుఁడు సార్వభౌము
మను దిగ్గజము నెక్కి పోవునట్లు, అంతకసమానుఁడగు నీలక్ష్మణుఁడును, అంగదు నారో
హించి వచ్చుఁగాక. జాంబవంతుఁడును సుషేణుండును, వేగదర్శియు ననువీరు ముగ్గు
రును భల్లూకరాజును మహాబలుండు నగు ధూమ్రుఁడును సేనకుక్షిని (వెనుకటి
భాగమును) రక్షింతురుగాక' అనెను. వానరోత్తముఁడగు వానరనాథుఁడు సుగ్రీవుఁ
డు, రాముండు చెప్పినదివిని మహావీర్యులగు వానరులకుఁ బయనముకండని యా
జ్ఞాపించెను. అప్పుడు వానరులందఱును యుద్ధోత్సాహులయి గుహలనుండియు
పర్వతశిఖరములనుండియు నెగిరి గంతులువైచిరి. అంత నీతిధర్మజ్ఞుఁడును చక్కఁగా నెఱిం
గిన రాముఁడు, వానరరాజగు సుగ్రీవునిచేతను లక్ష్మణునిచేతను బూజితుఁడై వానర
సైన్యంబుఁగూడి దక్షిణపుదిక్కుం బట్టిపోయెను. అతఁడు వానరసైనికులు తన్ను నూ
ఱుకోలఁదిని, లక్షలకోలఁదిని, కోట్లకోలఁదిని, పదివేలు పదివేలుగాను, మత్తగజంబుల
వలెఁ జూపట్టుచు బరివేష్టించి రాఁగా నపుడు పయనమైపోయెను. అప్పుడు రాముఁ
డు పోవుచుండఁగా నతనివెంట వేఱొకగొప్ప వానరసైన్యము పోయినదయ్యె. ఆవా
నరులు గర్వితులై సంతోషమునుపట్టలేక సుగ్రీవుని ప్రాపున, అందఱును ఎగురుచు,
గంతులువైచుచు, గర్జించుచు, సింహనాదములు సేయుచు, పరుగులువాఱుచు, సుగం
ధులగు ఫలముల దినుచు తేనియలం ద్రావుచు, వేనకొఱకు, పువ్వులగుత్తులజొం
పములతో నివ్వటిల్లు పెద్దవృక్షములను జేతం బట్టికొనుచు దక్షిణదిక్కుపోయిరి. అప్పు
డు వానరులు గర్వంబున విఱ్ఱవీఁగుచు, బలంబునఁ గొందఱు, ఇతరులం బయికెత్తిరి.
కొంద ఱితరులం బడఁద్రోసిరి. కొందఱు త్రోపుడి యాశక్తులుగాన యట్లు ద్రోసిన
వారి నాక్షేపించిరి. శక్తులగువారు కొందఱు తమ్ముఁ ద్రోసినవారిని మరలఁ బడఁద్రో
సిరి. వానరులు రామునిసమీపమున 'మనము రావణుని రాక్షసులనందఱును జంపి
వేయవలయును' అని గర్జిలుచుండిరి. వీరుండగు ఋషభుండును నీలుఁడును కుము
దుఁడును పెక్కువానరులంగూడి, సేనకు ముందునడచి మార్గము శోధించుచుండిరి.
పగవారిం బీఁచమడఁచు వానరరాజు సుగ్రీవుఁడును, రాముఁడును లక్ష్మణుఁడును, బల
శాలురును భయంకరులు నగువానరులు పెక్కండ్రు పరివేష్టించిరా, సేనామధ్యంబు
నం బోయిరి. వీరుండగు శతవలియను వానరుండును, పదికోట్ల వానరవీరులు బలసి
రాఁగా, నొక్కండే వానరసైన్యమునంతయు నధిష్ఠించి రక్షించుచుండెను. కేసరియుఁ
బనసుండును గజుండును, మహాబలుండగు నర్కుఁడును నూఱుకోట్ల వానరులతోఁ
గూడి, వానరసైన్యము నొకపార్శ్వమును రక్షించుచుండిరి. సుషేణుఁడును జాంబ
వంతుఁడును బహుభల్లూకములచేఁ బరివేష్టితులై, సుగ్రీవుని ముందటనుంచుకొని,
వానరసేన పశ్చిమభాగమును రక్షించుచుండిరి. వానరసేనానాయకుఁడును వీరుఁడు
ను, వానరతిలకుండును, ఉత్పతనశాలురలో నుత్తముఁడు నగునీలుఁడు నలుప్రక్క
లం దిరుగుచు, వానరసైన్యమును రక్షించుచుండెను. మఱియు వీరులగు దరీముఖుఁ

డును, ప్రజంఘుఁడును, రంభుఁడును, రభసుఁడును నలుప్రక్కలం దిరుగుచు వానరుల నెల్లఁ ద్వరపెట్టుచుం బోయిరి. ఆ వానరసింహులు, అట్లు బలంబున విఱ్ఱవీఁగుచుఁ బోవుచు, మార్గముననుండి వృక్షంబులను లతలను గలిగి యున్న పర్వతరాజంబగు సహ్యపర్వతమును, మఱియు తానులు మొదలగునవి చక్కఁగా వికసించియున్న సరస్సులను తటాకములను వనములనుం జూచిరి. సముద్రప్రవాహముంబోలె నపారంబై భయంకరమగు నా పెనువానరసైన్యము, భయంకరకోపుఁడగు రాముని యాజ్ఞకు భయపడి, నగరంబులమీఁదను గ్రామములమీఁదనుం బడక, మహాధ్వని మీఱ, మహాఘోషంబగు సముద్రముంబోలె పోవుచుండెను. రాముని ముఖోల్లాసము గలిగించుటకై యతనిప్రక్కల శూరులగు వానరోత్తములు చోదితంబులగు నుత్తమాశ్వంబులకైవడి, శీఘ్రంబునం బోయిరి. పురుషోత్తము లా రామలక్ష్మణులు హనుమదంగదులపయి నుండుటం జేసి, *గొప్పగ్రహములగు శుక్రబృహస్పతులతో సంబంధించిన చంద్రసూర్యులుంబోలెఁ బ్రకాశించిరి. అట్లు ధర్మాత్ముం డగు రాముఁడు, వానరనాథుఁడగు సుగ్రీవుఁడును లక్ష్మణుఁడును బూజింప, వానరసేనఁగూడి, దక్షిణపు దిక్కునకుఁబోయెను. అంత నంగదునిపైఁ గూర్చుండియున్న లక్ష్మణుఁడు, పరిపూర్ణమనోరథుఁడై నిమిత్తశాస్త్రనిస్మృతియు ప్రతిభయుఁ గలవాఁడుగాన, హనుమంతునిపైయున్న రాముంజూచి మంగళవాక్యమున 'నీవు రావణుని శీఘ్రముగాఁ జంపి, వాఁడపహరించిన సీతను మరలఁబొంది, మనోరథం బీడేర్చి, సర్వపదార్థసమృద్ధం బగునయోధ్యానగరమునకుఁ బోఁగలవు. రామా! ఆకాశమునందును భూమియందును, గొప్ప శుభనిమిత్తము లేవిగలవో, అవి యన్నియు నిప్పుడు ఆవిర్భవించి నీకార్యసిద్ధిని సూచించుచున్నవి. వాయువు, మృదువై, హితంబై, సుఖకరమై మంగళంబుసూచించుచు మెల్ల మెల్లగా సేనవెంబడి వీచుచున్నది. ఈమృగములును బక్షులును నివిగో, మధురధ్వనులు నిండార ధ్వనించుచున్నవి. దిక్కులన్నియుఁ దేటగానున్నవి. సూర్యుఁడును నిర్మలుఁడై వెలుంగుచున్నాఁడు. సకలవేదవిదుండగు భార్గవుఁడను శుక్రుఁడును గ్రహసంయోగము లేక ప్రసన్నతేజుఁడై నిను వెనుకం బ్రకాశించుచున్నాఁడు. మఱియుఁ బరిశుద్ధులగు సప్తర్షులును కాంతులు నెఱపుచు దక్షిణదిశకుంబోయి మరలుచుం (ధ్రువునకుఁ బ్రదక్షిణముగాఁ దిరుగుచు) నిర్మలులయిఁ బ్రకాశించుచున్నారు. మహాత్ములు నిక్ష్వాకువంశ్యులు నగు మనకుఁ బ్రధానకూటస్థుఁడును రాజర్షియునగు త్రిశంకువును విశ్వామిత్రుఁడు సృజించిన సప్తర్షులలోని వసిష్ఠునితోఁ గూడి, నిర్మలుఁడై ప్రకాశించుచున్నాఁడు. మహాత్ములగు మనయిక్ష్వాకువంశీయుల మేలినక్షత్రమగు విశాఖయును రెండునక్షత్రములును క్రూరగ్రహముచే నాక్రమింపఁబడక నిర్మలమై ప్ర

---

* శుక్ర బృహస్పతులతోఁ గూడిన చంద్రసూర్యులవలె నవుటచే నాలుగుగ్రహములకూడిక బహుజనవినాశహేతువుగాన రామలక్ష్మణులు హనుమదంగదుల నెక్కుట బహుశత్రువినాశకమని వ్యంజితమగుచున్నది.

కాశించుచున్నవి. ఇదిగాక నిరృతిదైవత్యమును రాక్షసుల నక్షత్రమునయిన మూలా నక్షత్రము దాపుననున్న ధూమకేతువుచే స్పృశింపఁబడి తప్తమై మిక్కిలియుఁ బీడితమగుచున్నది. ఇవంతయు రాక్షసుల వినాశమునకే దాపరించినవి ఏలయనఁగా మృత్యుగ్రస్తు లగువారి నక్షత్రము అట్టియంత్యకాలమున, దుష్టగ్రహముచేఁ బీడితమగును. మఱియు జలములు స్వచ్ఛములును మంచిరుచిగలిగియున్నవి. వనములు ఫలములచేఁ బరిపూర్ణములైయున్నవి వృక్షములన్నియు ఋతుమర్యాద నతిక్రమింపక చక్కఁగాఁ బుష్పించి మిక్కిలియు వాసనలు గుబాళించుచున్నవి. ప్రభూ! వ్యూహములుగా నేర్పఱుపఁబడియున్న యీవానరసైన్యములు, మున్ను తారకామయయుద్ధమున (లేక చంద్రుఁడు బృహస్పతిభార్యను దారం గొనిపోయినప్పుడు తన్నిమిత్తమైన యుద్ధమునందు) దేవసైన్యములవలె మిక్కిలియుఁ బ్రకాశించుచున్నవి ఆర్యా! ఇట్లు శుభనిమిత్తముల నన్నిటిఁజూచి సంతోషమునొందియుండవలయు' ననెను. ఇట్లు లక్ష్మణుఁడు సంతుష్టుఁడై తనయన్నను రాముని నాశ్వాసించి చెప్పెను. అట్లు నఖదంతాయుధులగు నాఋక్షవానరసింహముల మహాసైన్యము భూమినంతయు వ్యాపించి పోవుచుండెను. వానరులు చేతులచేతను కాళ్లచేతను, రేఁచినదుమ్ము, సూర్యునిప్రకాశము నావరించి, యంతట భయమును గలుగునట్లు లోకమంతయుఁ గ్రమ్ముకొన్నదయ్యెను. భయంకరమగు నావానరసైన్యము, మేఘపటలము ఆకాశమును గప్పినట్లు పర్వతములతోను వనములతోను ఆకాశములోను గూడిన దక్షిణభూమినంతయు నావరించుచుఁబోయెను. అప్పు డావానరసైన్యము నదులను నెడతెగక దట్టముగా దాఁటుచుండఁగా, అందలి నీ రెదిరికొట్టినట్లు పోవుటకు వీలులేక నిలిచియుండుటం జేసి, వానిప్రవాహములు విపరీతముగా తిరుగఁబడి చుట్టు నున్న యాదనములవఱకుఁ బాఱెను. ఆవానరులు తేట జలములుగల సరస్సులు, జలజలమని నిర్మలవిగాన, వాని నడుమనుగ దాఁటిరి. వృక్షములు నిండియున్న పర్వతములు ప్రతిబంధించునపుడు, వానిని నడ్డముగాఁ జుట్టుదిరిగి దాఁటిరి. సమతలములయిన భూములు వచ్చినపుడు, వానియందంతటను వ్యాపించి నడచిరి. ఫలవంతములగు వనములు వచ్చినపుడు, ఫలములం గొని తినవచ్చునని సూచ ట్లక్రమముగాఁబోయిరి. మిక్కిలియు గొప్పదయగు నావానరసేన యిట్లు భూమినంతయు నావరించిపోవుచుండెను. వాయువేగులగు నావానరులందఱును రామకార్యము నిమిత్తమై, పరాక్రమము హెచ్చువెచ్చనగఁగా, సంతుష్టులగు మనంబులతో మార్గమునందు, ఒకరికొకరు తమతమ మహాబలాతిశయమును వీర్యాతిశయమును బలాతిశయమును జూపుకొనుచు యౌవనోత్సేకంబునం గలుగునట్టి పలువగల కార్యంబుఁ జేష్టలు పెక్కులు గావించుచుం బోయిరి. అందు వడివాగులగు వానరులు గొందఱు, వేగంబుగ గుఱుకలు వాఱిరి. మఱికొంద ఱాఱిరి. వేఱుకొందఱు కిలకిలధ్వనులు గావించిరి. కొందఱు వానరులు తోఁకల నేలం గొట్టిరి. కొందఱు పాదంబులను నేలఁగొట్టిరి. కొందఱు చేతులుచాఁచి, వృక్షంబులను విఱిచి పర్వతంబులను బగులఁగొట్టిరి. పర్వతచరు

లగు వానరులు గొందఱు, పర్వతశిఖరములపయి నెక్కి, పెద్దకేకల్వైచిరి. కొందఱు సింహనాదములు సేసిరి. కొందఱు తమయూరువేగములచే తీఁగజొంపములను నానా విధముల వికావికలుగా మర్దించివైచిరి. కొందఱు విజృంభించి, పరాక్రమమున ఱాలను వృక్షములను నీసికొని క్రీడలాడిరి. భయంకరములగు వానరసైనికులు నూర్లకొలఁదిని, వేలకొలఁదిని, లక్షలకొలఁదిని, కోట్లకొలఁదిని భూమిని సిరిగులుకునట్లు వ్యాపించియుండిరి. మిక్కిలిగొప్పదియగు నా వానరసైన్యము, ప్రభుండగు రామునింగూసి, మీఁదుమిక్కిలియు సంతుష్టినొంది, సుగ్రీవుఁడు పరిపాలించుచుండఁగా, రేయుంబవలును బయనమై పోవుచుండెను. వానరులందఱు, యుద్ధమునందలి యుత్సాహమున, మిక్కిలియు త్వరితముగాఁబోయిరే కాని సీతాదేవి చెఱ నెప్పుడెప్పుడు విడిచిపుత్తుమా యని యాతురతచే నడుమ నెచ్చటను గొంచెము సేపయినను నిలువరైరి. అంతట నా వానరులు, వృక్షములు గ్రిక్కిఱిసియు, నానావిధమృగములతోఁ గూడియు నున్న సహ్యపర్వతమును మలయపర్వతమును జేరిరి. రాముఁడు సహ్యపర్వతమునను మలయపర్వతమునను, నానా విధములయిన వనములను, ఏఱులను సెలయేళ్లను, జూచుచుఁ గడచిపోయెను. వానరులు మార్గంబున, పొగడచెట్లను, బొట్టుగుచెట్లను, మామిడిచెట్లను, అశోకవృక్షములును, తెల్లవావిలిచెట్లను, గన్నేఱుచెట్లను, నేమిచెట్లును, వంతంతభంజించుచుఁబోయిరి. మఱియు వారు, ఊడుగుచెట్లను, క్రానుగుచెట్లను, జువ్విచెట్లను, మఱ్ఱిచెట్లను, తుమ్మికిచెట్లను, నేరేఁడుచెట్లను, ఉసిరికచెట్లను, కసిమిచెట్లను భంజించుచుంబోయిరి. రమణీయములయిన శిలలయందున్న నానావిధములయిన యడవివృక్షములు, వానరసైన్యవేగమువలనఁబుట్టి వాయువునవిసిచే నల్లలాడి యా వానరులపై పువ్వులు గురిసినవి. అప్పుడు తేనెలతావులు గుబాళించుచుండువనములందు, మందమారుతము, తుమ్మెదలు ఝుంకారములతో వెంటఁదగుల, సుఖస్పర్శమై, చందనమువలెఁ జల్లనై వీచెను. పర్వతరాజమగు సహ్యము మీఁదుమిక్కిలియు ధాతువులచే భూషితమైయుండునది. ఆ వానరుల త్రొక్కుడులవలన ఆ ధాతువులనుండి పుట్టినదుమ్ము, గాలి నుసియువేగమునకు రేఁగి, మిక్కిలియు గొప్పదియగు నా వానరసైన్యమునంతటిని నలుగడలఁ గ్రమ్ముకొన్నదయ్యె. అచ్చట రమణీయములగు కొండనెత్తములందంతటను జక్కఁగాఁ బుష్పించియుండు మొగలిపొదరులు, తెల్లవావిలిచెట్లును, మనోహరములై వసంతమునఁ బూచుగురివెందచెట్లును, పుష్పించి వాసనలు నిండార గుబాళించుచుండు మొల్లపొదరులును కునుమపూచెట్లును, దుంపరాశ్చచెట్లును, కానుగుచెట్లును, ఇప్పచెట్లును, పొగడచెట్లును, వేగిసచెట్లును, తుటుకిచెట్లును, బొట్టుగుచెట్లును, నాగకేసరవృక్షములును, మామిడిమ్రాఁకులును, కలిగొట్టుచెట్లును, కోవిదారములును, ఖర్జూరములును, మద్దిచెట్లును, శింశుపావృక్షములును, అడవిమల్లెలును, చంద్రచెట్లును, బూరుగుచెట్లును, ఎఱ్ఱగోరంటచెట్లును, శ్రీతాళపుమ్రాఁకులును, నేమిచెట్లును, ఉసిరికచెట్లును, కదంబవృక్షములును, నల్లపువ్వ

లయిరుగుడు మ్రాకులును, ఉలిమిరి మ్రాకులును, ఊడుగుచెట్లును, పొట్టదా
మరలును, పుష్పితములయిన యీవృక్షములన్నియు ఆవానరు లెగిరిపైచు దాఁట్లకు
చీకాకయ్యెను. ఆసహ్యపర్వతమునందు, నడబావులు చల్లనిజలముఁలు నిండుగాఁగలిగి,
చక్రవాక కారండవములచేత వన్నెగులుకుచు, నీరుకాకులు కొంగలు మొదలగుపక్షు
లచే నొప్పుచు, పందులు మొదలగు జలవాసిమృగంబులచే వెలయుచు, ఎలుఁగుబంట్లు
ను, సివంగులును, సింగములును, పెద్దపులులును, దుష్టములగుఁగజములును మున్నగు,
భయంకరమృగములు తీరమందలి వనములందంతటను వెలయ, విరిసినతామరలును
చెంగలువలును, తెల్లగలువలును, నల్లగలువలును మొదలగు నీటఁబుట్టు పలువగల
పువ్వులలో నివ్వటిలుచుండెను. అట్టి నడబావులును పడియలును ఆవానరులచే కల
గుండు గావింపఁబడినవయ్యె. ఆపర్వతపు నెత్తములందు నానావిధములగు పక్షిగణ
ములు, ఆసేనంజూచి కూయుడినవి. వానరు లాపర్వతమునందలి సరస్సులందు స్నాన
ములాడి, నీళ్లుద్రావి, యొకరిపై నొకరు జల్లులాడుచుఁ గ్రీడించిరి. వానరు లంత
పర్వతముపయి నెక్కి నిక్కుటాపునంబున నందలి వృక్షములలో అమృతము
వలెఁ జవులుగులుకు ఫలములను మూలములను పుష్పములను భుజించిరి. తేనె
యుంబోలె గోరోచనపువన్నె గలయీవానరులు అచ్చటచ్చట తూమెడంత
తేనియలు గలవై వ్రేలాడుచున్నట్టి తెట్టెలతేనెలను యథేచ్ఛముగాఁ ద్రాగుచు
బహుసంతోషంబునఁ బోయిరి. వానరోత్తములు వృక్షముల విఱుచుచు, తీఁగ
లనుబట్టి లాగుచు, గొప్పకొండలను బలుఁగొట్టుచుఁ బోయిరి. కొందఱు వానరులు
తేనియలంద్రావి మత్తిల్లి, యఱచుచు, వృక్షములు లేనిచోట నడచిరి. కొందఱు
వృక్షముల నెక్కిరి. కొందఱువృక్షములనుండి నేలకు దుమికిరి. వానరయూథపతులచేత
నిండియున్న భూమి, పండిన వరిపైరులచే నిండియున్న భూమివలె నొప్పుచుండినది. అంత
తామరాకులవంటికన్నులు గలమహాబాహువగు రాముఁడు మహేంద్రపర్వతము జేరి,
నానావృక్షములచే వన్నెగులుకునాశిఖరము నారోహించెను. అంత దశరథ
కుమారుఁడగు రాముఁడు, మహేంద్రశిఖరము నారోహించి, తాఁబేళ్లను మత్స్యములును
నిండియున్న సముద్రము జూచెను. ఆవానరు లట్లు సహ్యపర్వతమును మహాపర్వతమ
గు మలయమును దాఁటి, క్రమమున, భయంకరముగా మ్రోఁగుచున్న సముద్ర
మును సమీపించిరి. పగలను దండించువారిలో నెల్ల మిన్నయగు రాముండు, సుగ్రీ
వునిని లక్ష్మణునింగూడి పర్వతము దిగ్గి, సముద్రమును జూచుకుతుకమున పాటిలేక
నీటుగలుగు దానితీరపువనమునకు వేగిపోయెను. పెనుకెరట్లు తటాలునఁ బయికి చెం
గలించు యాతీరమందలిఱాలఁ గడుగుచుండెను. అంత విశాలమై యట్లు వెలయుచు
న్నయా సముద్రతీరమును జేరి, రాముఁడు సుగ్రీవునిం జూచి 'సుగ్రీవా! ఇదిగో! మనము
సముద్రమునొద్దకు వచ్చితిమి. మును పేది మనకుఁ దోఁచియుండెనో యాయాలోచన
ము నిపుడు చేయవలయును. ఇఁక మీఁద తీరము గానరాదు; నట్టిజలమయ మగునదీ

పతి సముద్రమే కానఁబడెడిని. మఱియు నీ సముద్రము నుపాయము లేక దాఁట నలవి గాదు. అట్లు గావున నిచ్చటనె విడియుదము. వానరసైన్యము సముద్రము నవ్వలిగట్టుం జేరున ట్లాలోచనము సేయవలయును' అనెను. సీతాపహరణంబువలన మిక్కిలి కృశించి యున్న మహాబాహుఁడు రాముఁడు, సముద్రమును జేరినపిదప నచట విడియుటం గూర్చి యపుడు సుగ్రీవునితో 'వానరపుంగవా ! మనసైన్యములనెల్లను సముద్రతీరమున విడియ నియమింపుము. ఈసముద్రము దాఁటునుపాయమునుగుఱించి యాలోచించు నవసరము మనకుఁ గలిగినది. ఎవ్వఁడుగాని తన సేనను విడిచి యెచ్చటికినిఁ బోఁగూడదు. శూరులగు వానరులుమాత్రము, అంతటను దిరుగుచుండవలయును. ఏలన, ఎచ్చటనైన మాటున శత్రువులు దాఁగి యుండి ఛిద్రము మనకు వెదకుచునుందురు గాన మాటున నున్న యట్టిభయములను దెలిసికొనవలయును.' అనెను. సుగ్రీవుఁడు రాముని మాటను విని, లక్ష్మణుండును దానును నానావృక్షయుతం బగు సముద్రతీరమునందు, వానరసైన్యమును విడియించెను. సముద్రమునకు దాపున విడిసి తేనెవన్నియఁ జెన్నారుచున్న యావానరసైన్యము, తేనియవన్నెగల జలములుగలిగి కాంతిఁ దళుకొత్తుచున్న రెండవసముద్రమువలెఁ బ్రకాశించుచుండెను. ఆవానరపుంగవులు, సముద్రతీరమందలి వనముల బొంది, యంత, సముద్రము నవ్వలితీరముం జేరఁగోరుచు, నచ్చటచ్చట విడిసిరి. అట్లు వానరసైన్యము విడియుచుండఁగా నచట నాసన్నాహమునఁ బుట్టిన మహాధ్వని సముద్రపుమహాశబ్దమునుగూడ నతిక్రమించి వినఁబడినదయ్యె. సుగ్రీవపరిపాలితంబగు నయ్యా వానరసైన్యము, మూఁడువలయములుగా నమరియుండుటవలన మూఁడువిధములుగా (లేక వానరు లొక్కతెట్టును, కొండముచ్చు లొక్కతెట్టును, ఎలుఁగుబంటు లొకతెట్టును గా నిట్లు మూఁడువిధములుగా) విడిసి రామునికార్యమునకై పూని యుత్సహించుచుండెను. ఆవానరసైన్యమును మహాసముద్రమును జేరి, యందు వాయువేగమున నలలు వెల్లుగాఁ జిమ్మిరేఁగుచుండుటం జూచుచు సంతోషముఁ నొందిరి. ఆసముద్రము నవ్వలిగట్టు ఇది యని చెప్పరావంతిదయ్యినది. దానిని గలంపఁ దరముగాదు. రాక్షసగణము లందు వాసము సేయుచుందురు. అది వరుణునికి నునికిపట్టు. అతిప్రచండములయిన మొసళ్లుగలిగి సందెలయందు మిక్కిలి చిమ్మిరేఁగుటచే భయంకరమై, తెల్లని నురుఁగుగుంపులచే నవ్వుచున్నట్లును, అలలయసియాటలచే నర్తనము గావించుచున్నట్లును, జూపట్టుచు, చంద్రోదయకాలమున మిక్కిలియుఁ బెల్లుబ్బి, ప్రతిబింబితంబులగు పెక్కు చంద్రబింబములచే నెఱసియుండును. అందు ప్రచండవాయువునకుంబోలె వేగముగల పెనుమొసళ్లును, తిమితిమింగిలములును, మణులచే ధగధగలాడు పడగలుగల సర్పములును నెరసియుండును. మఱియు నది శింశుమారాదులగు మహాజంతువులును, నానాపర్వతములును నందందఁ గలిగి, చొరరానిదై, (ఓడలుపోవు) మార్గములేనిదై యగాధమై యసురుల కాలయమైయుండును. ఇట్టిసముద్రమును గా

చుచు, వానరవీరులు దీని నెట్లు దాఁటఁగలమని విషాదమునొందినవారయిరి. గొప్పగొప్పతరంగములు, మకరంబులతోను సర్పకాయములతోను గూడినవై వాయువేగంబునఁ జలితంబులై మిక్కిలి యున్నతములుగా నెగురుచును బడుచు నుండెను. రాత్రికాలమున సముద్రము చంద్రకిరణసంపర్కమువలనఁ దళతళ వెలుఁగు నీటితుంపరలు గలదై యగ్నికణసమూహములు వ్యాపించియున్నట్లు చూపట్టుచుండును. ఆకాశమును అల్ల ప్రకాశించు తెలిమంచునీరుగలదై నెరసియున్న నక్షత్రములచే నగ్నికణములు వ్యాపించినట్లు లుండును. సముద్రము మహానాగులుగలది. ఆకాశంబును మహానాగులుగలదియే. సముద్రంబునను నసురులుందురు. ఆకాశమునను అసురులుందురు. సముద్రము భయంకరమైనది. ఆకాశమును భయంకరమైనది. సముద్రము పాతాళమువలె గంభీరముగ నుండినది. ఆకాశము నెప్పుడు నల్లియుండునది. కాన యప్పుడు సముద్ర మాకాశమువలెను, ఆకాశము సముద్రమువలెను,నుండెను. ఇది సముద్రమనియు నిది యాకాశమనియు నెంతమాత్రము భేదముగపడదయ్యె. సముద్రపు జలము ఆకాశమువలె నుండినది. ఆకాశము సముద్రజలమువలె నుండినది. ఆకాశమునందు నక్షత్రములు వెలుఁగుచున్నవి. సముద్రమున రత్నములు వెలుఁగుచున్నవి. కాన నా యాకాశసముద్రములు రెండును ఒకొటివలెనే మఱొక్కటి భేదములేక చూపట్టుచుండినవి. పయిని మేఘసమూహము వ్యాపించియున్న యాకాశమునకు, తరంగసమూహములు వ్యాపించియున్న సముద్రమునకును, రెంటికిని ఎంతమాత్రము భేదముగపడలేదు. ఆమహాసముద్రమునందలి యలలు ఒండొంటిం దాఁకి మోఁదికొన్నవై, యుద్ధమునందు పెద్దభేరులుంబోలె, భయంకరారావంబున, ధ్వనించుచుండినవి. రత్నసమూహములును జలసమూహములునుగలిసి. మిక్కిలియు బిట్టుగా మ్రోఁగుచు, వాయుహతమై యేకీభూతము లయినట్లును. ఆకాశమున నుద్గమించుచున్నట్లును, కోపంబు నొందియుండునట్లును. చూపట్టుచు, జలజంతుగణములచే వ్యాప్తములు. వాయువేగంబునను తేమతరంగంబులచే నాకాశమున దాఁట్లు వైచుచున్నట్లు గాన్పించుచు వాయుహతింజేసి మహాజలంబు లల్లకల్లోలమగుచు నున్న సముద్రమును మహోత్సాహముమీఱ నావానరులు చూచిరి. అంత నప్పుడు వానరులు, జలతరంగముల తిరుగుళ్లచే మహాధ్వని బొల్పుచు,నుద్భ్రాంతమయినట్లు చూపట్టుచున్న సముద్రముం జూచి యాశ్చర్యమునొందినవారయిరి. ఇది నాలుగవసర్గము.

శ్రీరాముఁడు సముద్రమును జూచి సీతం దలంచి దుఃఖింపఁగా లక్ష్మణుం డతని నాశ్వాసించుట

వానరసేనాపతియగు నీలుఁడు, చక్కఁగా రక్షకుల నేర్పఱచి, నిశ్చయముగా విడిసి, సముద్రపు నుత్తరతీరమునందు, నీతిశాస్త్రోక్తవిధంబున లెస్సగా సేనను విడియించినవాఁడయ్యె. అప్పుడచ్చట మైందుఁడును ద్వివిదుఁడును ననెడి వానరతిలకు

లిరువురును, వానరసేన యన్ని ప్రక్కలను కావులకై తిరుగుచుఁ గాచుచుండిరి. అట్లు సైన్యమంతయు సముద్రతీరమున విడిసినంతనే రాముఁడు తనపార్శ్వభాగంబునఁ గొలిచి యున్న లక్ష్మణుం జూచి, "శోకము, కాలము కడచిపోఁగాపోఁగా, తానును, తీసిపోవునని లోకులు చెప్పుదురు. అయినను సీతనుజూడకుండుటవలన నాకుఁగలశోకమో, లోకులు చెప్పునట్లు తీసిపోవునది కాదే! నాఁడునాఁటికి మఱిమఱి హెచ్చుచున్నదే! 'సీతను మరలఁ దేఁజాలినవాఁడవై శోకింపఁదగునా' యందువా! ప్రియురాలు దూరముననున్నదని నాకుదుఃఖము లేదు. రాక్షసుఁడు గొనిపోయినాఁడని గాని దుఃఖము లేదు. ఏలన నచ్చటికిఁబోయి వానిని జంపి దేనేర్తునుజుమీ. కాని, యాచెలువ ప్రాయంపు వయసు తన్ననుభవించుటలేక వ్యర్థముగాఁ గడచిపోవుచున్నదే యని యిందులకు మాత్రమే శోకించుచున్నాను." అని చెప్పి యంతవాయువుం జూచి 'వాయూ! నా ప్రియురా లెచ్చటనున్నదో యచటికిఁబోయి నీవుమా! అట్లచ్చట వీచి యాచెలువను స్పృశించి నన్నును స్పృశింపుము. దానిస్పర్శము మఱియొకవిధమున సిద్ధింపదు. ఎట్లన ఆచెలువ చంద్రునిఁజూడఁగా ఆచంద్రుని నేనుజూడఁగా, ఆమూలమున నేను దానిని జూచినవాఁడ నగునట్లు, ఆచెలువను నీవుస్పృశింపఁగా, అట్టి నిన్ను నేను స్పృశింపఁగా, ఆమూలమున ఆచెలువనే స్పృశించినవాఁడనగుదును. ఇట్లు మేమొకరినొకరు చూచుకొనుట చంద్రునివశమున నున్నట్లు, ఒకరొకరి గాత్రములను స్పృశించుట నీవశమున నున్నది. సమస్తభోగములను దిగవిడిచి నా వెంట నడవికివచ్చినట్టి ప్రియురాలు, రావణుఁడు గొనిపోవుచుండఁగా, తాను తనపాతివ్రత్యాగ్నిచే వానిని నీఱుసేయం జాలినదయ్యు, నాయందలి భక్తివలన నన్నేగతిగా నెన్ని 'ఆర్యా నాథా!' అని యాక్రోశించిన పలుకు, నాహృదయమున నాఁటి విషముం ద్రాగినట్లు అవయవములనెల్ల దహించుచున్నది. మన్మథుండనువహ్ని, *ప్రియావియోగమే కట్టెయగా, ఆచెలువనుచింతించుటయే జ్వాలగా, నా దేహమునంతయు రేయింబవలును చల్లనికాలమనియు వెచ్చనికాలమనియు భేదములేక దహించుచున్నది. లక్ష్మణా! ఈమన్మథతాపమో మఱొకవిధమునఁ దీఱదు. నిన్నుఁజూడఁగాఁ గొంత తెలంపునకు వచ్చుచున్నది. †కనుక నిన్ను విడిచి సముద్రముఁజొచ్చి పరుండెదను. అట్లు నీళ్లలోఁబరుండునేని, యిప్పుడు ప్రజ్వలించుచున్న మన్మథుండు, నన్నొంటొకప్పుడు మీఁదనే దహింపఁగలవాఁడగును గాన మండఁగల్గును. సీత బ్రతికియున్నదని తెలిసెను గనుక నేనును సాగనుండఁగలుగల యాసీతయు, ఒకభూమినే యాశ్రయించి యున్నవారముగదా. ఇదియే, ఇట్లి

---

* ఇట మదనాగ్నిఁ వియోగము వృద్ధిఁజేయుటచే యది దానికి కట్టెలుగాను చింతయడ తెగక సాగుచుండుటచే దానికి జ్వాలగాను రూపితము లయినవని తెలియునది.

† ఇట రాముఁడు లక్ష్మణుని విడిచి సముద్రమునఁ బరుండుట విపరీతప్రక్రియగాఁ జెప్పినాఁడు దీనిచే లక్ష్మణునితోఁ బరుండుట సహజప్రక్రియగా ధ్వనించుచున్నది. కోపియు సముద్రమునఁ బరుండువాఁడు గాన యతనితో పోటిగా సముద్రమునఁ బరుండులక్ష్మణుఁడు శేషావతారమగుట తెలియుచున్నది.

దుఃఖాక్రాంతుఁడ నయియున్న నాకు ప్రాణములు నిలఁబెట్టుకొనుటకు నిప్పటికి పెద్ద సాధనమయినది. ఇట్లది నాతోఁబాటు, ఏకశయ్యందుండునటువలె ఏకభూమియందు బ్రతికియున్నదిగదా యని యూఱటగలుగుటచే, దానిం బాసి యువ్విళ్లూరుచున్న నాకు బ్రతికియుండుట శక్యమైనది. కాని యీపాటియూఱటయు లేనిచో బ్రతుకుట నాకు శక్యమే కానేరదు. నేను, ఆసీత బ్రతికియున్నదని వినుచున్నాను. నీళ్లులేని చేను నీళ్లుగలచేని తేమతగులుటచే నెండకుండునట్లు, అది బ్రతికియున్నదని వినుటచేత నేనును బ్రతికియున్నాను. నేను పగవారినెల్ల గెలిచి, యందములైన పిఱుందులును తామరపూరేకులవంటి కన్నులుంగవయుఁగలిగి చెన్నారు నాచిన్నారి సీతను, పెంపుసొంపారు లక్ష్మినింబోలె, నెప్పుడుచూతునో! సొగసయి దొండపండువలె నుండు క్రిందిపెదవిగలిగి, తామరవలె ముద్దుగులుకు సీత నెమ్మొగమును గొంచెముపయికెత్తి, రోగి రసాయనమును ద్రాగునటువలె, అధరామృతము నెప్పుడు ద్రావుదునో! ఆచెలువ నన్నుఁ గవుంగలించుకొనఁగా, ఒండొంటితోఁ ద్రిక్కటిసి, కండబలుపుగలిగి తాటిపండులతోఁ బుట్టించుచుండు దానిగుబ్బపాలిండ్లు, నల్లలాడుచు నామేన నెప్పుడు సోఁకునో! నల్లనికడగన్నుల నుల్లసిలునాసతి, ఆసీత, రాక్షసులనడుమఁ జిక్కి, నాథుండనైన నేనుండియు, అనాథవలె రక్షించు దిక్కుగానక యే యున్నదిగదా! ఆపడఁతి జనకమహారాజకూఁతురయ్యు, నాకుఁ బ్రియురాలయ్యు, దశరథ మహాచక్రవర్తికోడలునయ్యు, రాక్షసస్త్రీలనడుమఁ జిక్కి స్రుక్కుచున్నదేమి! శరత్కాలమందు, చంద్రరేఖ, నల్లనిమేఘములం ద్రోసికొని, బయలువెడలునట్లు, సీత కఁటచిపుచ్చరాని రాక్షసులం ద్రోసిపుచ్చి నాయెదుట నెప్పుడు పొడసూపఁగలదు! సీత స్వభావముచేతనే యొల్లియమేనుగలది. ఇప్పుడును దేశమును కాలమును విపరీతములై ప్రతికూలింపఁగా శోకమునను ఉపవాసముననను మఱియు మిక్కిలి కృశించియుండఁగలదు. ఇదినిజము. నేను రాక్షసులకెల్ల ప్రభుండగు రావణునిఱొమ్మున బాణములనాటి, సీతను మరలఁ దోడ్కొని యెప్పుడు మనసునందలి దుఃఖమును దిగవిడువఁగలను? దేవకన్యయుంబోలె నొప్పునట్టి నాపతివ్రత యాసీత మిక్కిలి తహతహతో నామెడనుఁ గవుంగిలించుకొని యానందబాష్పముల నెప్పుడు విడువఁగలదు? సీత నెడఁబాయుటచేఁ గలిగిన యీభయంకరశోకమును మలినవస్త్రమును వీడి పుచ్చునట్లుశీఘ్రముగా, నెప్పుడు విడువఁగలను'? అని విలపించెను. ఇట్లు బుద్ధిమంతుఁడా రాముఁడచట విలపించుచుండఁగా పగలుతీఱె సూర్యుండు కాంతితగ్గి యస్తమించినవాఁడయ్యె. అంత సంధ్యాసమయమయ్యె. పిదప, రాముఁడు లక్ష్మణునిచే నాశ్వాసితుఁడై కమలపత్రాక్షిని సీతం దలంచుకొనుచు శోకంబున నాకులపడుచు, సంధ్యావందనము గావించినవాఁడయ్యె.

* ఇది యైదవసర్గము.

* తమ్ముఁడగు లక్ష్మణునిముందట రాముఁడిట్లు కాముకోక్తులు చెప్పఁదగదు గాని, యాలక్ష్మణుఁడు సర్వవిధసేవకుఁడగుటచే నట్లు చెప్పికొనుట అనుచితముగాదని తెలియునది.

రావణుఁడు, లంకయందు హనుమంతుఁడు చేసిపోయిన కార్యములకుఁ జింతితుఁడై మీఁద శత్రువులెత్తి వచ్చుటకుమున్ను చేయవలసిన యాయితపాటు లను మంత్రులతో నాలోచించుట.

* లంకయందు దేవేంద్రసమాన పరాక్రముఁడగు మహాత్ముఁడు హనుమంతుఁడు, ఎవరును జూడరానట్లు గావించిన భయంకరకార్యమును రాక్షసేశ్వరుండగు రావణుఁడు చూచి, సిగ్గుచేఁ గొంచెము దలవాంచి, రాక్షసు లందఱితో "కేవల మొకకోఁతి యంతె వాఁడా హనుమంతుఁడు. పగవారి కెంతమాత్రము నోర్వఁదరముగాని పురిని లంకను, లక్ష్యపెట్టక దిట్టతనమునఁ జొచ్చినాఁడు; మఱి సీతను జూచియుఁ బోయినాఁడు. చైత్యప్రాసాదమును గూల్పఁబడినది. ఉత్తములగు రాక్షసులు పెక్కండ్రు హతులయిరి. ఇట్లు హనుమంతునిచేత లంకాపురమంతయు నాకులపఱుపఁబడినది. ఇఁక మీఁద యుక్తమైనదేది? మనకిల్ల నేది హితము? ఏది చేసిన కార్యము చక్కఁగా నొడఁగూడునో యట్టిదేది? చెప్పుఁడు. చేసెదను. మీకు శుభము గలుగుఁగాత. 'బలవంతుఁడవగు నీకు మంత్రాలోచనమేల' యందురా? బలవంతులారా! గొప్పమనస్సుగల పెద్దలు, మంత్రమే జయమునకు మూలమని చెప్పెదరు. కావున రామునివిషయమై మంత్రము సేయఁగోరుచున్నాను. లోకమునందు బురుషులు, ఉత్తములు, మధ్యములు, అధములు, అని మూఁడువిధములగుదురు. వారలు కలకాలము గలుగుచుండుటచే వేఱువేఱ తెలియుట కష్టము; కాఁబట్టి నేను వారల గుణదోషములను జెప్పెదను. ఎవ్వఁడు మంత్రము (ఆలోచనము) తీర్చుటయందు నిపుణులును, తనహితమును గోరువారు నగుమంత్రులతోఁగాని తన సుఖదుఃఖములే తమ సుఖదుఃఖములుగాఁ గల స్నేహితులతోఁగాని, తనహితమును గోరునట్టి బంధువులతోఁగాని, కూడి యాలోచనము చేసి, యారంభింపవలసిన కార్యములను నడపుచును, దైవముమీఁదను భారము వేసియుండునో యతఁ డుత్తమపురుషుఁ డండ్రు. ఎవ్వఁడు తానొక్కఁడే కార్యమును ఆలోచనము చేసి, యొక్కఁడే మనఃపూర్వకముగా దైవము నాశ్రయించి, యొక్కఁడే కార్యములం జేయునో, అతఁడు మధ్యమపురుషుఁడని చెప్పుదురు. ఎవ్వఁడు మంచిచెడుగులను నిశ్చయించుకొనక, దైవము నాశ్రయించుటయు దిగవిడిచి, చేసెదనని కార్యమునకుఁ బూని, దానిని తుదముట్టం జేయక యుపేక్ష సేయునో యతఁ డధమపురుషుఁడు. పురుషులిట్లు ఉత్తమ మధ్య మాధములని మూఁడువిధము లగునట్లు, మంత్రములును ఉత్తమ మధ్య మాధమము లని మూఁడువిధములగుట తెలియవలయును. మంత్రులందఱును ఐకమత్యము నొంది చక్కఁగా శాస్త్రము లభ్యసించుటచే శాస్త్రజ్ఞాన మను దృష్టితోఁ గూడి, యాసక్తితో నేమంత్రమును జేయుదురో యది

* ఇంతవఱకు రామునివృత్తాంతమును జెప్పి యిది మొదలుగా లంకయందు హనుమంతుఁడు పోయిన వెనుక జరిగిన రావణునివృత్తాంతమును కవి చెప్పుచున్నాఁడు.

యుత్తమ మంత్రమందురు. ఏమంత్రమునందు, మంత్రులు, కార్యము నిర్ణయించు విషయమున మొదట పరస్పరము మతిభేదములు పెక్కులుగలిగియుండి, యాపిదప, తుదకు నైకమత్యము నొందుదురో, యది మధ్యమమంత్రమని నీతిజ్ఞులెన్నుదురు. ఏమంత్రమందు, మంత్రులొక్కొక్కఁడు తనతన యభిప్రాయమునే ముఖ్యముగాఁ జేసికొని దానినెంతమాత్రము వదలక, వాదముసేయుచుందురో, మఱియు నైకమత్యము నొందవలయునని ప్రీతియు లేకుందురో, యది, యధమమంత్రమని చెప్పఁబడుచున్నది. అందువలన బుద్ధిమంతులలో మేలుబంతులగు మీ రందఱు నైకమత్యముతో నాలోచించి యుక్తమయినకార్య మిదియని చక్కఁగా నిశ్చయించి తెలిసికొనుఁడు. ఇట్లైకమత్యముతో చక్కఁగా నిశ్చయించినట్టికార్యమే నాకు మిక్కిలి చేయఁదగినదని యభిప్రాయము. 'జరిగినదిపోనీ. ఇఁక మంత్రము సేయనేల; ఇఁక మనకు భిన్నమేమున్నది?' యందురా? అట్లుకాదు, రాముఁడు వీరులగు వేలకొలఁది వానరులంగూడి మనల నరికట్టుటకు లంకాపురికి రాఁగలఁడు, 'సముద్రముండఁగా నెట్లువచ్చి యరికట్టఁగలఁడందురా?' రాముఁడు, తమ్మునిఁగూడి, సైన్యములును సుగ్రీవాదులయిన యనుచరులును వెంటరా, తనకు యుక్తరూపంబగు శక్తి నెఱపి, తనవీర్యమున సముద్రము నెండించియో లేక సేతువుగట్టుట మొదలగు వేఱుకార్యముఁగావించియో, ఎట్లో సుఖముగా దాఁటిరాఁగలఁడని మిక్కిలి స్ఫుటముగాఁ దోఁచుచున్నది. ఇట్లు లంకను నేను జెప్పినట్లు రాముఁడువచ్చి నిరోధించుట కలుగఁగా, దానిచే వానరులకును మనకును విరోధముగలుగును. అప్పటికి నాపట్టణమునకును, సైన్యమునకును మేలుగలుగు నుపాయముల నెల్లను నాలోచింపుఁడు" అనెను. ఇది యాఱవసర్గము.



రావణుని మంత్రులు శత్రుబలము నెఱుంగక రావణుని పరాక్రమాదులుగ్గడించి యుబ్బఁగలిగించుట.

రాక్షసేంద్రుఁడగు రావణుఁ డిట్లు చెప్పఁగా మహాబలశాలు రగువారాక్షసులు విని, నీతిబాహ్యులును బుద్ధిహీనులు నగుదురుగాన శత్రుబలముం దెలియక యుందఱును రాక్షసేశ్వరుఁడగు నారావణుం జూచి చేమోడ్పుగేలించి, 'రాజా! పెక్కండ్రు నొక్కుమ్మడిం జంపు పెనుగదలును, ఈఁటెలును, ఖడ్గములును, శూలములును అడ్డగత్తులును, మెండుగాఁగలిగి మన సైన్యమును మిక్కిలియు గొప్పదిగానున్నదే! ఎందులకు నీవు విషాదపడుచున్నావు? సైన్యములతోనేల? నీ వొక్కఁడవే చాలవా! నీవు పాతాళమున భోగవతికింబోయి యుద్ధమునఁ బన్నగుల జయించితివి. కైలాసశిఖరమున పెక్కుయక్షులచేఁ బరివేష్టితుఁడై యున్నకుబేరునితో మిక్కిలియు గొప్పయుద్ధము గావించి యతని నీకు లోఁబఱచుకొంటివి. ప్రభూ! ఆ కుబేరుఁడు ఈశ్వరునికి చెలికాఁడని పొగడంబడుచుండువాఁడు, లోకపాలుఁడు, మహాబలుఁడు, అట్టి కుబేరునిం

గూడ, నీవు రోషముగొని యుద్ధమున జయించితివి. మఱియు యక్షులను గుంపులు గుంపులుగాఁ జంపియు, నానావిధంబులఁ గలఁచియు, పట్టుకొని చెఱఁబట్టియు, కైలాస శిఖరమునుండి యీపుష్పకవిమానమును దెచ్చితివి. రాక్షసపుంగవా! దానవేంద్రుఁడగు మయుఁడు నీవలనిభయమున, నీతోడిస్నేహమునుగోరి, నీకుభార్యగాఁ దనకూఁతురు మండోదరినొసంగెను. పరాక్రమంబున విజృంభించుచు నెట్టివారికిఁ జెనకరాకుండిన దానవేంద్రుని మధుఁడనువానిని, నీయప్పసెల్లెలు కుంభీనసకు సుఖముఁగూర్చు ప్రియునిని, యుద్ధముసేసి వశము గావించుకొంటివి. మహాబాహూ! నీవు రసాతలమునకుఁ బోయి వాసుకిని, తక్షకుని, శంఖుని, జటిని, ఈనాగేంద్రులను నోడించి వశులంజేసికొంటివి. ప్రభూ! అరిందమా! కాలకేయులు చూర్ణముగాఁ జేయఁబడినను మరల లేచునట్టినాశదూరులు, బలవంతులు, శూరులు, బ్రహ్మవలన వరంబులు వడసినవారు. ఆదానవులు తమబలమునంతయు నెఱపి, నీతోడనొక్క సంవత్సరము యుద్ధముసేసి తుదకు నీకు వశులయిరి. రాక్షసాధిపతీ! మఱియు వారలయొద్ద నీవు మాయలను పెక్కింటినిగూడ నేర్చికొంటివి. (నీవు రోషంబున యుద్ధంబున మహాబలవంతులగు దిక్పాలకులను నోడించితివి. ఇచ్చటనుండి దేవలోకమునకుఁబోయి యింద్రునిఁగూడ జయించితివి) మహాబాహూ! మఱియు నీవు శూరులును, మహాబలశాలురును, చతురంగబలసహితులు నగువరుణునిపుత్రుల యుద్ధంబున గెలిచితివి. రాజా! నీవు యమదండమె భయంకరమైన పెద్దమొసలిగాను, శాల్మల్యాయుధములే వృక్షములుగాను, యమపాశమే పెద్దతరంగముగాను, యమకింకరులే పన్నగములుగాను, నిట్లు సముద్రమువలె విలసిల్లుచున్న యమునిమహాసైన్యమును జొచ్చి యుద్ధమున యముని బాఱదోలి, మిక్కిలి గొప్పజయమును గొంటివి. అచ్చట నీవు సేసిన స్వల్పయుద్ధమునకే లోకములన్నియు వడవడ వడంకినవి. వీరులును దేవేంద్రునివంటి పరాక్రమశాలురు నగుక్షత్రియులనేకులు, భూమియంతయు, మహావృక్షములు నిండియుండునట్లు, నిండియుండిరి. రాముఁడు, పరాక్రమంబునను గుణంబులను నుత్సాహంబునను, యుద్ధంబునందు వారల కెంతమాత్రమును సమానుఁడుగాఁడు. రాజా! అట్టి పరమదుర్జయులైనయారాజులనే నీవు బలిమిని చంపియున్నావు. ఇఁక నీకుఁ రాముఁడెంత! మహారాజా! ఊరక యిచ్చటనే యుండుము. నీవు శ్రమపడనేల? మహాబాహుఁ డయిన యీయింద్రజిత్తు, ఒకఁడే, వానరులనెల్ల రూపుమాపఁగలఁడు. మహారాజా! ఈయింద్రజిత్తు, మహేశ్వరుంగూర్చి యొందును సాటిలేనియజ్ఞమును యజించి, లోకంబునం దెట్టివారికిని లభింప నలవిగాని వరమును బడసి యున్నాఁడుగదా. శక్తితోమరము లనెడి యాయుధములు మత్స్యములు; చెల్లచెదరైన ప్రేఁగులే పాఁచితీఁగలు; మెండైన యేనుఁగులే క్రిక్కిఱిసిన తాఁబేళ్లు; గుఱ్ఱంబులే కప్పలు; రుద్రుఁడును ఆదిత్యుఁడునే పెద్దమొసళ్లు; మరుత్తులును వసువులునే మహాసర్పములు; రథగజతురగములే జలసమూహము; పనుకాలుబంట్లు, పెద్దయిసు

దిబ్బలు. ఇట్లు సముద్రమువలె నతిభయంకరమై యున్న దేవతా మహాసైన్యముం జొచ్చి యీయింద్రజిత్తు దేవేంద్రుం బట్టి బంధించి లంకకుం గొని వచ్చెఁగదా. రాజా! అంత బ్రహ్మయాజ్ఞం జేసి, శంబరవృత్రాసురులను జంపినట్టి యా దేవేంద్రుని విడిపుచ్చితివి. పిదప నతఁడు సమస్తదేవతలుం గొలువ స్వర్గమునకుం బోయెను. మహారాజా! అటువంటి నీకొడుకును నింద్రజిత్తునే పోరికి విడువుము; రామునిని వానికిం గలయావానరసైన్యమునంతటిని, అవలీల రూపుమాపి పుచ్చును. రాజా! కేవల క్షుద్రుఁడైన యొకానొకనివలన (హనుమంతునివలన) ఈ యాపద ఉన్నట్టుండి సంభవించినది; కాన చెల్లిపోయె. కనుక దీనిని నీవు మనసునం దెంతమాత్రము నుంచుకొనఁ గూడదు. నీవు తప్పక రాముని వధింపఁగలవు' అనిరి. ఇది యేడవసర్గము.

{ ప్రహస్త దుర్ముఖ వజ్రదంష్ట్ర నికుంభులు తమతమ పరాక్రమంబులు పొగడుచుఁ దా మొక్కొక్కరే రాముని జయించి రాఁగలమని రావణునకుఁ జెప్పుట. }

అంత నప్పుడు నీలమేఘమువలె నల్లనైన పెనుకాయము గలిగి శూరుఁడును సేనాపతియు నగు ప్రహస్తుఁ డను రాక్షసుఁడు, రావణుం జూచి చేమోడ్పుగీలించి 'దేవతలుగాని దానవులుగాని గంధర్వులుగాని, పిశాచులుగాని, పతగులుగాని, నాగులుగాని, నెవ్వరును యుద్ధంబున నిన్నుమాఱుకొన శక్తులుగారు. ఇఁక వానరులనఁగా నెంత! మనము పరాకుగొని మనల నెవ్వరు నెదిరింపఁజాలరను నమ్మికతోనే మఱియుంటిమి. కావున హనుమంతుఁడు వచ్చి మనలను వంచించి పోయినాఁడు. లేనియెడల, నేను బ్రతికియుండఁగా, ఆవానరుఁ డిచటనుండి ప్రాణములతో నెట్లుపోఁగలఁడు? సముద్రము నాల్గుచెఱఁగుల నడుమ నున్న యీభూమండలమునం దంతయు, అందుఁ గలపర్వతములను వనములను మహారణ్యములను అన్నిటనుం గలవానరుల నెల్లను జంపి యిఁక భూమిలో వానరులే లేకుండునట్లు గావించెదను. దేవర నన్నాజ్ఞాపింపవలయును; ఇంతే. రావణా! నే నీలంకాపురమును గాచుచునే యుండెదను. అప్పుడు నీవు సీత నపహరించినయపరాధమునకుఁగాను వానరులవలన నీకు దుఃఖమేదియుఁ గలుగఁ జాలదు' అనెను. అంత దుర్ముఖుం డను రాక్షసుఁడు మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై 'వానరమాత్రుఁ డొకఁడువచ్చి, మనకందఱి కెట్టితిరస్కారము గావించినాఁడు. ఇదిమాత్రము క్షమింపఁదగినదిగాదు. ఇంతటితోఁబోక మనపట్టణమును, మఱియు నంతఃపురమును అవమానించినాఁడు. శ్రీమంతుఁడగు రాక్షసేంద్రునిం గూడఁ దిరస్కరించినాఁడు. ఇది యెంతమాత్రము క్షమింపరాదు. నేనొక్కఁడనే యిప్పుడేపోయి, వానరుల నందఱను, భయంకరమైన సముద్రమును జొరఁబడినను, ఆకాశమున కెగిరిపోయినను, పాతాళమున దాఁగినను, విడువక వధించి మరలి వచ్చెదను'

అనెను. అంత మహాబలవంతుఁడగు వజ్రదంష్ట్రుఁడు మీఁదు మిక్కిలియుఁ గ్రుద్ధుండై
మాంసమును నెత్తురును బూసియున్న బెసిదంపునినుపగుదియను దీసికొని, '...
ముఁడు సుగ్రీవునిని లక్ష్మణునింగూడి ధర్షింపరానివాఁడై యుండఁగా, భయము
రాత్రికాలమున రహస్యముగావచ్చి పోయినదీనుఁ డగుహనుమంతుఁడు జాలి
దగినవాఁడే కాన వానితో మీకేమికార్యమున్నది? ఇప్పుడు నే నొక్కఁడ
పోయి రామునిని సుగ్రీవునిని లక్ష్మణునిని బరిఘంబున సంహరించి వానరసైన్యమ
నంతయుఁ గలంచి వైచివచ్చెదను రాజా! నే నిం కొకమాటం జెప్పెదను. చిత్తగిం
ని యవధరింపుము. ఉపాయకుశలుఁడే పగవారిని జయించును. పరాకువడక ఉ
పాయంబుల నేర్పునఁ బన్నియే పగవారిఁ జయింపవలయును. రాక్షసేశ్వరా
కామరూపులును శూరులును అతిభయంకర స్వభావులును భయంకరాకారులు న
రాక్షసులు నిశ్చయముచేసికొని వేలకొలఁదిగా, మనుష్యదేహముం దాల్చి, రా
నొద్దకుఁబోయి, యందఱును తొట్రుపడక యారఘుశిలకునింజూచి 'మేము నీతమ్ము
డు భరతుఁడు పంపఁగా వచ్చితిమి' (నీవు వచ్చుటనుగుఱించి వలయు ప్రయత్నవ
చేయవలయును' అని చెప్పనుగాక. ఆరాముఁడు సేనను విడిచి శీఘ్రముగ నే వా
తోఁ బోఁగలఁడు. అంత మేమచ్చటనుండి శూలములను శక్తులను గదలను ధను
లను బాణములను ఖడ్గములనుం దాల్చి శీఘ్రముగా నచ్చటికిఁ బోయెదము. మేము
గుంపులు గుంపులుగా నాకాశమునందుండి, శిలలను, ఆయుధములను [illegible]
గాఁ గురిసి యావానరసైన్యమునంతయు హతముచేసి యమలోకము నొందిం
దము. ఇట్లు రామలక్ష్మణులు మనయుపన్నినకిటుకును గనుఁగొనక మిమ్మిచే మనవారి
తనవారినిగా నమ్మి సీతమాటుముకేని, సీత మాలినయట్టి యానమ్మికచేత అ
శ్యము వారిరువురు ప్రాణములను విడుతురు' అనెను. అంత వీరుఁడును వీర్యవంతుఁ
డగు కుంభకర్ణపుత్రుఁడు నికుంభుఁడనువాఁడు మిక్కిలియుఁ గ్రుద్ధుండై, లో
రావణుం డగురావణుంజూచి 'మీరందఱును మహారాజుతోఁ గూడ నిచ్చట నే య
రక యుందురుగాక. నే నొక్కఁడనే పోయి, రాముని లక్ష్మణునిని, సుగ్రీవునిని, హనుమ
తుని, వానరులనందఱను, జంపివచ్చెదను.' అనెను. అంతఁ బర్వతాకారుఁడగు వ
హనుండను రాక్షసుఁడు క్రుద్ధుఁడై, (తింపిం దలఁచుకొని నోరూర,) నాలుకచే
రంతయు నాఁకికొనుచు 'మీరందఱును తుందుడుకు విడిచి మీయిచ్చకు వచ్చి
కార్యములు చేసికొను చుండుఁడు. నే నొక్కఁడనే యావానరసత్తములనెల్లను
క్షించివైచెదను. మీరేచింతయు లేక, మధురూపం బగుమద్యముం ద్రావుచు *
స్థులై క్రీడించుచుందురుగాక. నే నొక్కఁడనే పోయి, సుగ్రీవుని, లక్ష్మణునిని, అం

* ఇట 'స్వస్థులై' అనఁగా 'స్వర్గస్థులై' యనియును వర్థము దోఁచుచున్నది గాన నిది యమ
లోక్తి యని తెలియునది.

దుని, హనుమంతుని, రణంబున మార్కొనిన రాకుందురాముని వధించివచ్చెదను' అనెను. ఇది యెనిమిదవసర్గము.




నికుంభుఁడు చెప్పినట్లు తక్కిన ప్రధానులెల్ల లేచి యుద్ధమున కుద్యుక్తులు కాఁగా విభీషణుఁడు వలదని వారించుట.

అంత నికుంభుఁడును, రభసుఁడును, మహాబలవంతుఁడగు సూర్యశత్రుఁడును, సుప్తఘ్నుఁడును, యజ్ఞకోపుఁడును, మహాపార్శ్వుఁడును, మహోదరుఁడును, దుర్ధర్షుఁడగు నగ్నికేతుఁడును, రశ్మికేతుఁడును, మహాతేజుఁడును బలవంతుఁడు నగు రావణపుత్త్రుఁడగు నింద్రజిత్తును, ప్రహస్తుఁడును, విరూపాక్షుఁడును, మహాబలుఁడగు వజ్రదంష్ట్రుఁడును, ధూమ్రాక్షుఁడును, అతికాయుఁడును, దుర్ముఖుఁడును అనెడి యీ రాక్షసులందఱును, పరిఘములను, పట్టిసములను, ప్రాసములను, శక్తులను, శూలములను, గండగొడ్డండ్రను, భిండిపాలములను, బాణంబులను, వాఁడియగు పెనుఖడ్గములను, దాల్చి కోపముతో మండుచు నాసనములనుండి లేచి, తేజంబున మిక్కిలియు వెలుఁగుచు, రావణునిఁ జూచి 'మన మిప్పుడే పోయి రాముని, సుగ్రీవుని, లంకాపురిని బాధించినట్టి యా కోఁతి హనుమంతుని వధించివచ్చెదము' అనిరి. అట్లు నస్త్రాయుధములఁ దాల్చి ప్రయాణమునకు సిద్ధులై యున్న రాక్షసులనెల్ల విభీషణుఁడు నిలిపి, మరల వారిని గూర్చుండఁజేసి, యంజలి ఘటించి, రావణునిఁ జూచి 'నాయనా! సామదానభేదము లనెడి మూఁడుపాయములచేతం గూడనేని లభింపనశక్యమౌ, యది సిద్ధించుటకై విక్రమము చూపవలసిన కాలములు (అనఁగా దండకాలములు) నీతిశాస్త్రంబులం జెప్పఁబడియున్నవి, యుక్తములని బుద్ధిమంతులు చెప్పుదురు. మనమింకను సామాదులం బ్రయోగింపలేదు గాన దండమునకు కాలముగాదు. ఇంతేకాక పరాక్రమము దండ్యుఁడుగాఁడు. * విషయాసక్తులై పరాకు తప్పియుండువారియందును, విరక్తులై జ్ఞానులగువారియందును, సామంతులచే నాక్రమింపఁబడినవారియందును, దైవప్రాతికూల్యమున సంపద క్షీణించియున్నవారియందును, మఱియు బాలురు వృద్ధులు మొదలగువారియందును నీతిశాస్త్రప్రకారమున మంత్రులతో విచారించి, ప్రయోగింపఁబడువిక్రమములే (దండ

* ఇందులకు 'బాలవృద్ధో దీర్ఘరోగీ తథా జ్ఞాతిబహిష్కృతః । భీరుకో భీరుకజనో లుబ్ధో లుబ్ధజనస్తథా ॥ విరక్తప్రకృతిశ్చైవ విషయేష్వతిసక్తిమాన్ । అనేకచిత్తమన్త్రశ్చ దేవబ్రాహ్మణనిన్దకః ॥ దైవోపహతకశ్చైవ దైవచిన్తక ఏవచ । దుర్భిక్షవ్యసనోపేతో బలవ్యసనసంయుతః । అదేశస్థో బహురిపుర్యుక్తః కాలేనయశ్చసః॥ సత్యధర్మవ్యపేతశ్చ వింశతిః పురుషా అమీ । ఏతైస్సన్ధిం నకుర్వీత విగృహ్ణీయాత్తు కేవలమ్' అన్నట్లు యీ యిరువది పురుషులతోడనే విగ్రహము పెట్టుకొనవలసినది గాని తక్కినవారితోఁ దగదని కామందకము.

ములు) సిద్ధినొందును. మఱియొక్కచోఁ బ్రయోగింపఁబడినయెడల నవి యెంతమాత్ర
మును సిద్ధినొందవు.' అని యంత రాక్షసులం జూచి 'రాముఁడో యట్టివాఁడుగాఁడు;
అతఁ డెంతమాత్రమును విషయాసక్తుఁడై యేమఱియుండువాఁడుగాఁడు, జయింపఁ
దివురుచుండువాఁడు, స్థిరబలముగలవాఁడు, అకాలమున రోషము దెచ్చుకొనువాఁడు
ను గాఁడు. కాన యతని నెదిరింప నలవిగాదు. అట్టివానినిగూడ నెదిరింపఁగోరెదరే!
ఎట్లు? హనుమంతుఁడు భయంకరమయిన నదీనాథుని మహాసముద్రుని దాఁటి, యె
ట్టివారికిం జేయనలవిగానికార్యముం జేసినాఁడే! ఇట్లగునని యెవ్వఁడేని తలంప
నయినను దలంచునా? కావున రామునకు దైవమును బ్రతికూలమును గాదు. రాక్ష
సులారా! శత్రువులబలంబులును బరాక్రమములను గొలఁదిలేనివి కాన ముందు వెన
కఁ జూడక మీరు తెలియున నవి తక్కువయని యవమానోక్తి చెప్పరాదు. రాముని
దండించుట కష్టమగునని తెలిసెఁగదా. కీర్తిమంతుఁడగు రామునిభార్యను, రావ
ణుఁడు జనస్థానమునుండి తెచ్చెనే! ఇందులకు రాముఁ డీరాక్షసరాజునకు నే మి
యపకారము గావించియున్నాఁడు? 'ఖరునిఁ జంపినాఁ'డందురా? ఖరుఁడు తానే యతి
క్రమించి రామునిఁ జంపఁబోఁగా రాముఁడు వానిని యుద్ధంబునఁ జంపినాఁడు. అట్లు
చంపెనేని యందు దోషమేమి? ప్రాణులకు తమతమప్రాణములను శక్తికొలఁది
రక్షించుకొనవలయునే కదా. కాఁబట్టి రాముఁడు దండనమున కనర్హుఁడుగూడ నగు
ను. రాముఁ డపకారమే చేసియుండినను గూడ నతనిభార్య నపహరించుట దగదు. పర
దార నంటుట అపకీర్తిం గలిగించునది, ఆయుఃక్షయము గూర్చునది, ధననాశమును
గావించునది, భయంకరమయినది, పాపమునకు మఱియొకమూర్తి యనందగినది. ఈ
నిమిత్తముంబట్టి మనకు సీతవలన మిక్కిలియు గొప్పభయము సంభవించును. సీతం
బట్టి దెచ్చియైనది. ఇఁక నాబడసు విడిచి పుచ్చవలసినది. 'మేలివస్తువును విడువఁదగు
నా' యనకుఁడు మంచిదయినను కలహంబు గలిగించునట్టిదేని యట్టి దానిని గుఱించి
కార్యమేమి చేసినను ప్రయోజనమేమి? రాముఁడు మహాపరాక్రమశాలి, ధర్మం
బునఁ దప్పక నడచువాఁడు, అట్టివానితో వ్యర్థమగు వైరమును బెట్టుకొనుట
మనకు యుక్తముగాదు. అతనికి సీత నిచ్చివేయుము. ఈలంక గజంబులతోను
నశ్వంబులతోనుం గూడి పెక్కు రత్నములచే నెరసి బెరసి యుండునది. ఇట్టి
పట్టణమును రాముఁడు వచ్చి బాణములచే విదారించుటకుమునుపే యతనికి
సీత నొసంగుము. మిక్కిలియు భయంకరమును, మాఱ్కొన నశక్యంబును నగు
గొప్ప వానరసైన్యము వచ్చి మనలంకం జుట్టుముట్టి యరికట్టుటకుమునుపే,
రామునకు సీత నిచ్చివేయుము. రాముని గారాబుపత్నిని సీతను మనమే య
తనికిఁ గొంపోయి యొసంగమేని, మనలంకాపురమంతయు నాశమునొందును. వట్టి
పట్టణమే కాదు. శూరులగు నిందలిరాక్షసులందఱును నాశము నొందుదురు. నీవు
నాకన్న దమ్ముఁడగుట చుట్టఱికంబున నయిన నిన్నుఁ బ్రసన్నుఁడగునట్లు ప్రార్థించుచు

న్నాను. నేను చెప్పినట్లు చేయుము. నేను హితకరమును యథార్థంబు నగుదానిం జెప్పుచున్నాను. రామునకు సీత నిచ్చివేయుము. రాజకుమారుఁడు రాముఁడు మీఁద శరత్కాలసూర్యకిరణంబులంబోలె మిక్కిలి తీక్ష్ణములై, క్రొత్తయలుగులును పిం జలును గలవగుటంజేసి మిక్కిలియు గట్టివై యమోఘంబులై యొప్పుబాణములను నిన్ను వధించుటకై విడువఁగలఁడు. కాన రామునకు సీతనిమ్ము. కోపము, సుఖమును ధర్మమును నాశము సేయును. కాన దానిని దిగవిడువుము. సుఖంబును గీర్తిని వర్ధిలంజే యు ధర్మము నవలంబింపుము. ప్రసన్నుఁడవై నేనుజెప్పినట్లుచేయుము. అట్లు సేయు దువేని మనము పుత్రబంధుసహితముగాఁ బ్రతికియుందుము. రామునకు సీత నొ సంగుము' అనెను. రాక్షసేశ్వరుం డగు రావణుఁడు విభీషణుఁడు చెప్పినదివిని, యాస భ్యులందఱిని వీడుకొల్పి తానును స్వగృహంబునకుం బోయినవాఁడయ్యె. ఇది తొమ్మి దవసర్గము.




విభీషణుఁడు రావణునిగృహంబునకుఁ బోయి సీతం దెచ్చి నదిమొదలుగా లంకలోఁ గలుగునానాదుర్నిమిత్తంబులను జెప్పి సీతను రామున కొసంగుమని బోధించుట. రావణుఁడు దాని నంగీకరింపకుండుట.

అంత * తెలతెలవారెను. విభీషణుఁడు ధర్మాధర్మంబుల నిశ్చయించుకొని, రావణునికి హితోపదేశము సేయుటకు యనఘుఁడు భయంకరకృత్యంబునకుఁ బూని యా రాక్షసేశ్వరునిగృహమునకుం బోయెను. ఆగృహము పర్వతశిఖరంబులం బోని పెక్కు శిఖరములుగలిగి పర్వతశిఖరముంబోలె మిక్కిలియుం బొడవై యుండెను. అందు పె ద్దవాకిళ్లు వేలువేలు చక్కఁగా విభక్తములై యుండెను. అందు పెక్కండ్రు వంది జనులుపస్థించియుండిరి. మఱియు బుద్ధిమంతులును స్నేహయుక్తులును కార్యకరణ నిపుణులునగు ప్రధానులు దానిని నలుగడల రక్షించుచుండిరి. అందలి మదపుటేనుఁ గుల ఫూత్కారములకు వాయువు కలఁగి సుళ్లుగొనుచుండెను. శంఖధ్వనులు మిక్కిలి యుచ్చముగా బోరుకొనుచుండెను. వాద్యధ్వనులు ప్రతిధ్వను లిచ్చుచుండెను. అందు స్త్రీజనములు మెండుగాఁగలిగి మహాపథములందు కలకలములు మిక్కుటముగా నుండెను. అది మేలిబంగారు నిర్యూహములుగలిగి, యుత్తమాలంకారములచే నలం కృతమై ఆటపాటలు చెలరేఁగుచుండుటచే గంధర్వావాసస్థలమువలెను, సర్వైశ్వర్య సంపన్నమగుటచే దేవతాస్థానమువలెను, రత్నసమూహములు మెండుగాఁ గలిగియుం డుటచే భోగవతీపురము చెలువునను బ్రకాశించుచుండెను. వీరుండును మహాకాంతిమం

* ఇట తెలతెలవారె ననుటచే హనుమంతుఁడు లంకను విడిచిపోయి యొకదినమయ్యెనని తెలియునది.

తుఁడునగు నావిభీషణుఁడు తన తేజఃకాంతులే విఱివిగా నిగుడుకిరణంబులుగా, సూర్యుఁ
డు మహామేఘమును జొచ్చునట్లు, తనయన్న యగు రావణునిగృహముం బ్రవేశించెను
మహాతేజుండగు విభీషణుఁడు. అచ్చట రావణునకు విజయముగలుగుటకై, వేదవిదు
లగు రాక్షసు లుచ్చరించునట్టి పుణ్యములగు పుణ్యాహమంత్రములధ్వనులు వినెను
అమ్మహాబలుఁడు. మంత్రి బ్రాహ్మణాదులగు బ్రాహ్మణులు పెరుఁగుపాత్రములు నేయి
పువ్వులు అక్షతలు మొదలగువానిచేతం బూజితులై యుండఁ గాంచెను. మహాబ
హుండగు నవ్విభీషణుండు రాక్షసులు గౌరవించుచుండఁగా, నిజతేజంబున వెలుఁ
గుచు లోనికింబోయి, సింహాసనాసీనుఁడై యున్నకుబేరానుజునకు రావణునకు నమస్క
రించెను. విభీషణుఁడు సాంప్రదాయికములయిన యాచారములనెల్ల బాగుగ నెఱిఁ
గినవాఁడుగాన యప్పుడు దా నాచరింపవలసిన జయశబ్దప్రయోగమును గావించి
రాజు కనుసన్నచేఁ జూపినట్టియు కాంచనాలంకృతముయినట్టియు నాసనంబునం గూ
ర్చుండెను. అంత నతఁడు మఱియెవ్వరును లేక మంత్రులుమాత్రము సమక్షమునఁ
దుండునపుడు మహాపరాక్రమవంతుఁడగు రావణుంజూచి పెక్కుయుక్తులచే చక్క
గా నిశ్చితమై మిక్కిలియు హితంబగుమాటలు జెప్పవాఁడయ్యె. విభీషణుఁడో, మా
టలక్రమము నెఱింగినవాఁడు; ఏదేశమునం దేకాలమున నేప్రయోజనము ననుసరిం
పవలయునో యతనికిఁ జక్కఁగాఁ దెలియును; మఱియు లోకంబునందు నుత్కృష్ట
మిదియని అపకృష్టమిదియనియు కనుఁగొన్నవాఁడుగాన రావణుఁ డధర్ముఁడనియు
రాముఁడు ధార్మికుఁడనియు దెలియును. కాన యతఁడు స్తుతివచనంబుల నన్నను బ్ర
సన్నునింజేసి తిన్ననిమాటల నతనితో 'సీత మన యీపట్టణమునకు వచ్చినదిమొద
లుగా, అశుభనిమిత్తములు పెక్కులు కనఁబడుచున్నవి. అగ్నిహోత్రమును మంత్ర
యుక్తముగా హవిస్సులతో వేల్చినను, అగ్నికణములతోఁ గూడి, పొగలతోఁ గూడిన
జ్వాలలుగలిగి, పొగక్రమ్ముటచే చల్లాచల్లారి నుండుచున్నదే కాని చక్కఁగా ప్రజ్వ
రిల్లుటలేదు. వంటప్రయ్యలందును, అగ్నిహోత్రశాలలందును, వేదాధ్యయనస్థ
ములందును, సర్పములగపడుచున్నవి. మఱియు వేల్చుట కుంచియున్నహవిస్సులకు
చీమలు పట్టుచున్నవి. ఆవులకు పాలు ఎండిపోయినవి. మదపుటేనుంగులు, మదంబ
డక్కియున్నవి. గుఱ్ఱములు దీనముగా సకిలించుచు, ఆహారంబుపయిని రుచిలేకున్నవి
రాజా! మన గాడిదలును లొట్టియలును, కంచరగాడిదలును, రోమంబులూడ, కన్నీ
ళ్లు గార్చుచున్నవి; నానాచికిత్సలు గావించినను, ఎప్పటిస్థితికి రాకున్నవి. కాకుల
క్రూరములై యెచ్చటఁజూచినను గుంపులుగాఁగూడి కూయుచు విమానశిఖరములఁ
దును గుంపులుగుంపులుగాఁగూడి కనఁబడుచున్నవి. గద్దలు పట్టణమున నింటింటిపై
మండలములుగా గుంపులుగట్టి నిలుచుచున్నవి. నక్కలు రెండుసంధెలయందు పట్ట
ముదాపునకువచ్చి యమంగళముగాఁ గూయుచున్నవి. మఱియు మాంసాహారములగ
కుక్కలు మొదలగు క్రూరమృగములును, పట్టణద్వారములందు గుంపులుగట్టి పిడుగ

మ్రోసినట్లు వెనుధ్వనులు గావించుచున్నవి. ఇట్లు దుర్నిమిత్తములు లగపడుచుండుటం బట్టియు, ఇవి సూచించు నపజయము లంకాదహనాదులచే మనకుఁ బ్రవర్తించియేయున్నది గావునను, ఈ యశుభమును వారించుటకుఁ దగిన ప్రాయశ్చిత్త మిదియే. ఇది మఱేదిగాదు. ఇష్టపడి సీత రామున కొసంగదువుగాక. మహారాజా! నేను కార్యతత్త్వము దెలియకయో, బ్రతుకుమీఁది పేరాసచేతనో, యిది చెప్పిననుగాని, నాయందపరాధముగాఁ గొననగదు. దుశ్శకునము లగపడుచున్నదే. ఇదె యవి సూచించునర్థము ఒకరికే కాదు; సమస్తరాక్షసులకును, రాక్షసస్త్రీలకును, అంతఃపురస్త్రీలకును, పట్టణమున నుండువారికందఱకును, దెలిసియున్నది. 'ప్రహస్తాదులుండఁగా నీవే యిది చెప్పనేల' యందువారి మంత్రులందఱును, కేవలము నీమనస్సువచ్చినట్లు నడచుకొనువారు మాత్రమే యగుదురు. నీమోమాటమునకై నీకు వినిపించుటకుఁగూడ పూనక యూరకుందురు. 'నీకుమాత్రము చెప్పవంత దిట్టతనమె' యందువారి నీతమ్ముండనగుటచేఁ జూచినది విన్నదయంతయు, నవశ్యము నాకు చెప్పకతీఱదు. నీవు న్యాయముచొప్పున మనస్సునందే యాలోచించి నిశ్చయించి, యట్లు నిశ్చయించిన కార్యమును జేయఁదగును' అనెను. ఇట్లు తమ్ముఁడగు విభీషణుఁడు తన యన్నయగు రాక్షసేశ్వరునకు రావణునకు, మంత్రులమధ్యంబున పథ్యంబగు వచనముం జెప్పెను. విభీషణు డిట్లు హితమై గొప్పప్రయోజనముం గూర్చునదై, సాంత్వపూర్వమై, యుక్తియుక్తమై, భూతభవిష్యద్వర్తమానకాలములు మూఁడింటను మేలుగలిగించునట్లు చెప్పిన యప్పలుకు విని, మిక్కిలి కోపంబున నెఱియుచు, తనపట్టునం దభినివేశము వదలక యతనితో 'నాకు నెవ్వనివలనను భయంబు గానరాదు. నాచేతం జిక్కిన సీత రామున కెన్నఁటికిఁగాని మరల దక్కదు. ఏలన దేవేంద్రుఁడును దేవతలును సహాయులై వచ్చినను రాముఁడు యుద్ధంబున నాయెదుట నిలువనుగూడఁ జాలఁడు. ఇఁక యుద్ధముసేయుట యెక్కడిది! మఱి సీతను బొందుటయు నేల!' యనెను. దేవతాసైన్యముల రూపుమాపు మహాబలవంతుఁడును యుద్ధంబున భయంకరపరాక్రముండునగు రావణుం డిట్లుపలికి యపుడు హితము నుపదేశించుచున్న తమ్ముని విభీషణుని వీడుకొలిపినవాఁడయ్యెను. ఇది పదియవసర్గము.



రావణుఁడు వ్యాకులహృదయుఁడై మరల నాలోచించుకొఱకు మంత్రులంగూడి మంత్రసభం బ్రవేశించుట.

*రాక్షసరాజగు నారావణుండు సహజముగానే పాపి. మఱియు సీతపట్లంగల

* ఇందులకు 'స బభూవ కృశో రాజా మైథిలీ కామమోహితః। అసమ్మానాచ్చ సుహృదాం పాపః పాపేన కర్మణాః' అని మూలము. దీనికి వాస్తవార్థమున (మైథిలీ కామమోహితః) సీతకు భృత్యుఁడ వయ్యెదనని యాశచే మోహితుఁడయ్యెనని యర్థము. ఇట్టి నచ్చటచ్చట సామాన్యముగాఁ దోఁచునర్థములకెల్ల విశేషార్థములు గ్రహించుచు రావలయును.—మహేశ్వరతీర్థులు.

కామమోహమునను, అతనిసుహృదాదులు తాముచెప్పెడుమాట వినఁడని యన
ధరముచూపుటవలనను, సీత నపహరించిన పాపకర్మమునను, చింతాకులుఁడయ్యెన
*మంత్రాలోచనమునకుఁ దగినకాలము తప్పిపోయినపిదప, యుద్ధమును ప్రాప్తిం
యుండఁగా, రావణుఁడు మంత్రులను సుహృదులనుంగూడి యాలోచించుటకప్పు
యుక్తకాలముగాఁ దలఁచెను. అమ్మహారథుఁడు, నలుగడల బంగారుకిటికీలుగలిగి, రత్న
ములచేతను పగడములచేతను నలంకృతమై, చక్కఁగా శిక్షితములయిన గుఱ్ఱముల
పూన్పఁబడియున్న మహారథంబును జేరి ప్రదక్షిణము గావించి యారోహించెను
రాక్షసోత్తముఁడగు రావణుండు మహామేఘగర్జనమువలె మ్రోయుచున్న యు
మరథము నారోహించి మంత్రాలోచనసభకుం బోయెను. కొందఱు రాక్షసయో
ధులు వాలును బలుకయుఁ దాల్చియు, కొందఱు సర్వాయుధముల ధరించియు
రాక్షసేశ్వరుండగు రావణునిముందు నడచిరి. ఆరావణాలయమునుండి కొందఱు
రాక్షసులు నానావిధంబులుగా నుండునట్లు వేఱువేఱ అలంకారములు సేసి నానావి
భూషణముల భూషితులై, యారావణుని పార్శ్వభాగంబులను పిఱుందనుం బ
వేష్టించి పోయిరి. అంత నతిరథులగు రాక్షసులు కొందఱు, రథంబుల నారోహించి
యు, కొందఱు మత్తిల్లిన మేటియేనుఁగుల నెక్కియు, కొందఱు నానావిధగతివిభ్రమ
ములం గ్రీడించు గుఱ్ఱంబుల నెక్కియు, రావణుని వెంటం బోయిరి. కొందఱు గదల
పరిఘములనుం దాల్చియు, కొందఱు శక్తితోమరంబులం బూనియు, కొందఱు గండ
గొడ్డండ్రం బట్టుకొనియు, కొందఱు శూలంబుల ధరించియుఁ బోయిరి. రావణుఁడు
స్వగృహమునుండి సభకుఁబోఁగానే, వేలకొలఁది వాద్యముల పెనుధ్వనులును, శంఖ
ధ్వనులును తుములమై చెలంగినవయ్యె. మహనీయమైన యా మహారథము, నేమి
నిచే దిక్కులు ప్రతిధ్వను లిచ్చునట్లుగా, తోడనే కాంతిం దఱుకొత్తుచున్న రాజమార్గ
మును బ్రవేశించెను. అప్పుడు రాక్షసేంద్రుఁడగు రావణునిపయిని పట్టంబడిన స్వచ్ఛం
బగు శ్వేతచ్ఛత్రము, పూర్ణచంద్రుండునుంబోలె వెలుఁగుచుండెను. † బంగారు
సూత్రములు నడుమఁగలిగి శుద్ధస్ఫటికములవలె స్వచ్ఛము లయినయాకా ముల

---

*ఇందులకు 'అతీతసమయే కాలే తస్మిన్నేవ యుధి రావణః । అమాత్యైశ్చ సుహృద్భిశ్చ ప్రాప్త కాలమమన్యత' అని మూలము. దీనికి (కాలే అతీతసమయే) రావణుని ఆయుఃకాలము మించి యున్న కాఁగా, (యుధి) యుద్ధమునందు, [అమాత్యైస్సుహృద్భిశ్చ సహ (ఆశ్రావం)] అమాత్యులతోడను సుహృదులతోడను గూడినదిన్ని, (ప్రాప్తకాలం) ప్రాప్తమృత్యుకాఁగా, (అమన్యత) తలఁచినవాఁ రావణుఁ డాయుష్కాలము తీఱుటచే తనకును తనయమాత్యాదులకును మృత్యువు ప్రాప్తించునని తలఁచినట్లు వాల్మీకిమునిహృదయము. గోవిందరాజులు.

† ఇందులకు 'హేమమఞ్జరిగర్భేచ శుద్ధస్ఫటికవిగ్రహే । చామరవ్యజనే' అని మూలము. 'హేమమఞ్జరిగర్భే' అను విశేషణమునకు బంగారుమయములైన చిగుళ్లతోఁగూడినతీఁగె చిత్తరుపని నడుమం గలవింజామరములని తెలియునది.

తో నొప్పువింజామరలు రెండు రావణుని కుడిప్రక్కను ఎడమప్రక్కనుం బ్రకా
శించుచుండినవి. అచ్చట రాక్షసులందఱును గ్రింద నిలుచుండి, చేతులు మొగుడ్చు
కొని, రథంబున నున్న రాక్షసోత్తముఁడగు నా రావణునకు శిరమువాల్చి నమస్కార
ము గావించిరి. పగవారినెల్లం బీఁచమడంచు నాపరాక్రమవంతుఁడు రావణుఁడు, రాక్ష
సులు జయజయశబ్దంబులచేతను ఆశీర్వచనములచేతను దనుఁ గొనియాడుచుండఁగా
చక్కఁగా నిర్మితమై సొగసుగులుకుచున్న సభను జేరెను. ఆసభకు బంగారుస్తంభములు
ను వెండిస్తంభములును వెలయుచుండెను. నడుమనడుమ నచ్చంపుఁబటికపురాల నెల
కట్టులుండెను. దానియందు బంగారు సరిగమయమైన పట్టువస్త్రము క్రిందఁ బఱవం
బడియుండెను. ఆసభను, ఆఱువందల పిశాచములు రక్షించుచుండెను. విశ్వకర్మము
చే మిక్కిలియుం జక్కఁగా నిర్మితమై సొగసుగులుకుచున్న యాసభను, నిజదేహ
కాంతిచే వెలుంగుచు మహాతేజుం డగురావణుఁడు ప్రవేశించినవాఁడయ్యె. అందు
వైడూర్యమణిమయమైన యొక పెద్దసింహాసన ముండెను. దానిపయిని * ప్రియక మృ
గపు మెత్తని చర్మము పఱవంబడియుండెను. దానికి, ఒఱగుదిండు గూడఁ బెద్దదియొకటి వైవం
బడియుండెను. రావణుఁడు సభను జొచ్చి యా సింహాసనముపైఁ గూర్చుండెను. అంత
నా రావణుఁడు చులకఁగా నడవం గలదూతలం జూచి రాచఱికమునకుం దగునట్లుగా
'మనకిప్పుడు మిక్కిలిగొప్పగా ప్రయత్నపడి నిర్వహింపవలసిన † పెద్దపనియొకటి గలిగి
యున్నది. ఈనగరమందలి రాక్షసులను నాయొద్దకు శీఘ్రముగాఁ దోడ్కొనిరండు'
అని యాజ్ఞాపించెను. రావణుండు చెప్పిన యామాటవిని రాక్షసులు విహారస్థలములం
దును, శయనగృహములందును, ఉద్యానవనములందును, విహరించుచున్న రాక్షసు
లను నిర్భయముగాఁ బిలుచువారై లంకయందుఁ బ్రతిగృహమును దిరిగిరి. దూతల
వలన రాజాజ్ఞనువిని యారాక్షసులు కొందఱు సుందరములయిన రథములను,
కొందఱు మత్తిల్లియున్న గుఱ్ఱములను, మఱి కొందఱు గజములను నెక్కిపోయిరి.
కొందఱు కాలినడకం బోయిరి. ఉత్తమంబగు నాపురము, అట్లు రథములును గజము
లును తురగములును నెరసి బెరసి వేగముగం బోవుచుండఁగా, పక్షిసంఘములతోఁ
గూడిన యాకాశమువలెం బ్రకాశించుచుండెను. అంత నారాక్షసులు పల్లకీలు
మొదలగు నానావిధవాహనములును అశ్వములు మొదలగు వివిధయానములనును
బయటనే నిలిపి సింహములు పర్వతగుహను బ్రవేశించునట్లు, కాలినడతో సభను బ్రవే
శించిరి. వారందఱును రాజగు రావణుని పాదములను బట్టుకొని నమస్కరింపఁగా
రావణుఁడు వారలం బూజించెను. అందు పురోహితాదులగు కొందఱు బంగారు మొ

---

* 'ప్రియకో లోమభిర్యుక్తో మృదూచ్చ మసృణైర్ఘనైః' అని మృదువులై పొడవులై దట్ట
గలిగియుండు వెండ్రుకలతోఁగూడినది ప్రియకమృగమని వైజయంతి.

† మిగుల గొప్పకార్య మొకటియున్నది యనుటచే రావణునికి చారులమూలముగా రాముడు
సముద్రతీరమునకు వచ్చి యుండుట తెలిసియున్నదని తెలియుచున్నది.

దలగువానితో రచింపఁబడిన పీఠములందును, శ్రోత్రియులగు మఱికొందఱు దర్భమయము లయినయాసనములందును, పుత్రాదులగువారు కొందఱు సామాన్యములగు జముకాణములు పఱచియున్న భూమియందును గూర్చుండిరి. రాజాజ్ఞవలన నారాక్షసు లట్లు సభకువచ్చి వారివారికిం దగునంతరువుక్రమంబున రాక్షసేశ్వరుఁడగు రావణునిసమీపంబునం గూర్చుండిరి. అచ్చటఁ గార్యములు నిశ్చయించుటయందుఁ బండితులును ముఖ్యులునగు *మంత్రులును గుణవంతులు సర్వజ్ఞులునై బుద్ధియే కన్నులుగాఁ గలిగి యున్నయమాత్యులును, వందలకొలఁదిని వచ్చిచేరిరి. అప్పుడు శూరులు ననేకులు సమస్తకార్యములక్షేమము విచారించుటకై బంగారువన్నె గలిగి చెలువు గులుకుచున్న రాక్షసేశ్వరునిసభయందు గుంపులుగుంపులుగాఁ జేరిరి. అంత మహాత్ముఁడును మహాయశస్కుఁడునగు విభీషణుఁడు వితీవియై మంచిగుఱ్ఱములం బూన్చినదై, యవయవములెల్ల బంగారముచేఁ జిత్రింపఁబడి సుందరమైయున్న యుత్తమరథము నారోహించి, యన్నసభకుఁ బోయెను. (ఇట్లు రాక్షసులెల్ల రాక్షసేశ్వరుని పరివేష్టించి కొలిచియుండిరి) అంత తమ్ముఁడు విభీషణుఁడు, తనయన్నకుఁ బ్రవరచెప్పి పాదములకు నమస్కరించెను. అట్లె శుకుఁడును ప్రహస్తుఁడును నమస్కరించిరి. అంత రావణుఁడు వారలమువ్వురకును వేఱువేఱ వారియంతస్థులకుఁ దగినట్లు, ఆసనంబుల నొసంగెను. అంత సర్వులువున నానారత్నఖచితములయిన సువర్ణభూషణములందాల్చి, మంచిన వస్త్రంబులం దొడిగి, ఉత్తమములయిన యగరుచందనములం బూసికొని, పుష్పమాలికలను దాల్చియున్నయారాక్షసుల పూదండల సుగంధములు అంతటను గుబాళించుచుండెనవి. సభ్యులెవ్వరు సద్దు గావింపకుండిరి. ఎవ్వఁడును సబద్ధమాడలేదు. ఎవ్వరును గుజగుజలుగూడఁ బోవరైరి. అందఱును కోరికలన్నియు నీడేఱి, మహావీర్యశాలురై యుండిరి. అప్పు డందఱును ప్రభుండగు రావణుని ముఖంబును జూచిరి. మనస్వి యగునారావణుఁ డట్లు, ఆసభయందు, ఆయుధధారులును ధీరహృదయులును, మహాబలవంతులు నగురాక్షసులనడుమ వసువులనడుమ దేవేంద్రుఁడుంబోలెఁ దన దేహకాంతిచేఁ బ్రకాశించుచుండెను. ఇది పదునొకండవ సర్గము.



రావణుఁడు సీతను రామునకొసంగక యే యతనిని జయించుట కుపాయంబు నాలోచించుట. కుంభకర్ణుఁడు నిజపరాక్రమముచే పనులన్ని సరిపెట్టునట్లు చెప్పుట.

అప్పుడు, యుద్ధంబున జయశీలుఁ డగునారావణుఁడు, ఆసభనంతయుం జూచి యందు సేనాధిపతి యగుప్రహస్తునితో 'సేనాపతీ! ధనుర్విద్యను జక్కఁగా నభ్యసించిన యోధులను, రథికులు, హస్తిపకులు, సాదులు, పదాతులు అను నా

* అమాత్యులు కార్యసహాయులనియు, మంత్రులు బుద్ధిసహాయులనియు భేదము తెలియునది.

లుగు తెగలవారిని, మునుపటికన్న మఱింత యెచ్చరికతో పట్టణమును రక్షించుట యందు జాగరూకులై యుండున ట్లాజ్ఞాపింపుము' అని యాజ్ఞాపించెను. రావణునకు మిక్కిలియు విశ్వాసపాత్రుఁడగు నా ప్రహస్తుఁడు, బుద్ధినిశ్చయముతో రాజాజ్ఞ సేయం గోరి సైన్యమునంతటిని నా రావణుని గృహములోపలను వెలుపలను గాపుంచెను. అంత పురరక్షణమునకై వేఱుగా సైన్యమునిలిపి, ప్రహస్తుఁడు రాజగు రావణునిస మ్ముఖమునకు వచ్చి కూర్చుండి యతనితో 'బలవంతుఁడవగు నీదు సైన్యమును వెలుపలను లోపలను నంతటఁ గావలియుంచియున్నాను. ఇఁక మనస్సు కుదురుగలిగి చేయఁ గోరినదానిని జేసికొనుము. అది నీకు సిద్ధించుఁగాత' మనెను. రాజ్యమునకు హితము నాచ్చుటయందే రతి గలయా రాక్షసరాజు రావణుఁడు ప్రహస్తుఁడు చెప్పినమాటవిని విజయంబుగోరక, కామసుఖము నేకోరి, సుహృదులంజూచి 'ధర్మము, అర్థము, కామము అనుమూఁటిలో నేది సేవింపవలయునో యని సంకటముగలిగినపుడు, మీ రయ్యెదాని ననుష్ఠించుటవలన ఫలముగాఁగలుగు ప్రియాప్రియములను, సుఖదుఃఖములను, లాభ నష్టములను, మంచి చెడ్డలను దెలిసికొనుటకు సమర్థులరుగావున, ఆ ఫలములంబట్టి సేవింపందగిన దిదియని సందేహముదీర్ప శక్తులరగుదురు. ఎట్లన మీరలు, సర్వవిధముల చక్కఁగా నాలోచనముసేసి నిశ్చయించి యారంభించిన కార్యములం దొక్కటిగాని నాకెప్పుడును విఫలమైనది లేదు. అన్నియు సఫలములే యైయున్నవి. ఇంద్రుఁడు, చంద్రసూర్యాదిగ్రహములతోను నక్షత్రములతోను దేవతలతోనుంగూడి జయలక్ష్మి నొందినట్లు, నేను మిమ్ముఁగూడి మిక్కిలియు జయలక్ష్మి నొందెదను. మీకందఱకు మాత్రమింతకుమును పే యీసంగతిం దెలుపఁగడఁగితిని. కుంభకర్ణుఁ డప్పుడు నిద్రించుచుండినందున, అతనికి మాత్రమీసంగతిని జెప్పలేదు. మహాబలుఁడును ఆయుధ ధారులందఱల్ల మిన్నయునగు నీకుంభకర్ణుఁడు ఆఱుమాసములుగా నిదురించుచుండెనుగదా. అతఁడిప్పుడే నిదుర లేచియున్నాఁడు. కాన యింతకు ముందు తెలుపం గూడక పోయెను' అని కుంభకర్ణుంజూచి 'రామునిగారాబుపత్నియు, జనకరాజు కూఁతురునయిన యీసీతను దండకారణ్యమున రాక్షసులు చరించు జనస్థానమునుండి యిచ్చటికిఁ బట్టితెచ్చియున్నాను. ఆమందగమన, ఆసీత, నేనెంత వేఁడినను * నాసెజ్జ నెక్క నిచ్చగింపకున్నది (నన్ను బొందుటకు నొల్లకున్నది). ఒల్లకున్న దానిని విడిచిపెట్ట

* ఇట వాస్తవార్థమిట్లున:— రావణుఁడు తాను పూజార్థము దెచ్చిన తనయిష్టదేవతయు త్రైలోక్యమోహినియునగు సీత ఘోరవ్యాఘ్రమునుండి దుఃఖాక్రాంతి యగుటంజూచి తానును మిగులదుఃఖితుఁడగుచున్నట్లు తెలుపుచున్నాఁడు. 'సా మే న శయ్యామారోఢు మిచ్ఛత్యలసగామినీ|త్రిషు లోకేషు చాన్యా మే న సీతాసదృశీ మతా' అనియాలయు. 'అట్టినాయిష్టదేవత సేవించుటను జాడలేక, (శయ్యా) నేను సమర్పించినశయ్యను, అంగీకరింపకున్నది. అట్టిది ముల్లోకములందుఁ గలుగదని యర్థము.

రాదా! యందురో. ముల్లోకములందును సీతకు సాటియైనది మఱియొక్కతియు లేదని నాయభిప్రాయము. * ఆచెలువనెన్నడుము సన్ననై నకనకలాడుచుండెను. దాని పిఱుదులు దద్దయుం బెద్దవి. ఆబిడ, శరత్కాలచంద్రబింబమువంటి మొగముగలిగి బంగారుబొమ్మవలెఁ జూపట్టుచు నొప్పులకుప్పయై మయుఁడు ప్రతిక్షణమును వింత వింతగాఁ జూపట్టునట్లు నిర్మించిన మాయవలె (ఆశ్చర్యవస్తువువలె) దళుకొత్తుచుండును. మిక్కిలియు నెఱ్ఱనయిన యడుగులుగలిగి, మృదువులును సమతలములునై యెఱ్ఱనిగోళ్లతోఁ గూడియున్న యాబిడ యడుగులనుం జూడఁగా నామరులు చెలరేఁగుచున్నది. వేల్వఁబడిన యగ్నియొక్క జ్వాలవలెను, సూర్యుని ప్రభవలెను, జూడంజూడ నాకు మరు లెచ్చుచున్నది. (వాలుంగన్నులవన్నెలాఁడిని, సీతను, జూచి మరునిబారిం జిక్కితిని) † నిక్కగల ముక్కుగలిగి, సొగసై, విశాలమై, చక్కని కన్నుంగవతోఁ జెన్నారునాచిన్నారి ముద్దుమొగమును జూడంజూడ, నేను వివశుఁడనై మన్మథునిబారిం బడియున్నాను. మన్మథుఁ డెవ్వరినిగాని, వారికి కోపము వచ్చియున్నపుడును సంతోషము కలిగియున్నపుడును ఒకేవిధముగ బాధించుచుండును; మనోవ్యథ వారికిఁ గలిగినను శరీరపీడ పయికొనియున్నను జాలిపడి విడిచి తొలఁగక యెడతెగకపట్టి కాఱించుచుండును; మేనును నన్నేఁ దప్పునట్లు గ్రాఁచుచునుండును. ఇట్టివాఁడు గనుక నతఁడు నా యీదుర్దశను జూచియు దయ మాలి నామనసు నిట్లు వ్యాకులపెట్టినాఁడు. 'అట్లని బలవంతముగానైన సీత ననుభవింపరాదా' యందురా!

---

* ఇటువంటిలక్షణములుగలసీత దుఃఖమునొందుట తగదనుటకై 'తనుమధ్యా పృథుశ్రోణీ శారదేందునిభాననా। హేమబింబనిభా సౌమ్యా మాయేవ మయనిర్మితా' అనివర్ణించి 'సులోహితతలౌ శ్లక్ష్ణౌ చరణౌ సుప్రతిష్ఠితౌ। దృష్ట్వా తామ్రనఖౌ తస్యా దీప్యతే మే శరీరజః॥ హుతాగ్నే రర్చిసంకాశా మేనాం సౌరీమివ ప్రభామ్' ఏవంవిధలక్షణములుగలిగి సకలపాపహారణములైన యా మెచరణములనుజూచి హుతాగ్నిజ్వాలవలెను సూర్యప్రభవలెను నుండు నాబిడ దుఃఖించుచుండుటయుఁజూచి (శరీరజః) నాదేహమునంబుట్టినదుఃఖము-అట్టిబిడ నేలంబరుండుచున్నదే యనునాదుఃఖము-(దీప్యతే) మఱిమఱి హెచ్చుచున్నది.

† ఇందులకు 'ఉన్నసం వదనం వల్గు విపులం చారులోచనమ్। పశ్యం స్తథా వశ స్తస్యాః కామస్య వశమేయివాన్॥ క్రోధహర్షసమానేన దుర్వర్ణకరణేన చ। శోకసంతాపనిత్యేన కామేన కలుషీకృతః' అనిమూలము. వాస్తవార్థము. నీకిట్టిచింతయేల! నీభార్యలతో రమించి సుఖముగానుండుమీ యనఁగా చెప్పుచున్నాఁడు. క్రోధహర్షసమానత్వాది లక్షణములుగల మన్మథునిచేత కలుషీకృతుఁడనై (అవశః) పరవశుఁడైయున్నను, (తస్యాః దుఃఖితాయాః అనిశేషము) దుఃఖితయైయున్న యాసీతయొక్క (వదనం పశ్యన్) మొగమును జూడఁగా, (కామస్యవశమేయివాన్) అని కాకువు. మన్మథునిబారిం బడుదునా-పడననుట. నేనట్టిమన్మథపరవశుఁడనైయున్నను, నాసీతాదేవి దుఃఖముజూడఁగా కామబాధ యంతయు వశించుచున్నదనియర్థము.

• వాలుంగన్నులు గలయాచెలువ తనపెనిమిటి రాముఁడు వచ్చునేమోయని యతని రాక నెదురుచూచుచు 'సంవత్సరములోపల రాముఁడు రానియెడల నీవు చెప్పినట్లు చేసెద' నని నన్నొకసంవత్సరకాలము గడువు వేఁడికొనియున్నది. ఆచెలువ చక్కనికన్నుంగవ చెన్నునకుఁ బరవశుఁడనై యాబిడ ముద్దులుగులుకు నడుగుకొన్న మాటకు నట్లుకానిమ్మని యొప్పుకొంటిని. † చాలదూరము నడచినగుఱ్ఱమువలె మన్మథునిచే నెడ తెగక గాసిపడి పడి యలసియున్నాను. 'అసీతం గొనిపోవుటకు రామలక్ష్మణులు సేనాసహితులై రానుండఁగా నీకది యెట్లు దక్కు' నందురా? సముద్రమో కలఁచిపుచ్చి లోఁబఱచుకొన నలవిగానిది; తిమితిమింగలాది మహాజంతువులు నెరసి బెరసియుండునది. అట్టిదానిని వానరు లెట్లు దాఁటిరాఁగలరు? ఆ రామలక్ష్మణులుగాని యెట్లు దాఁటఁగలరు? ఒకవేళ దాఁటుదురనియే తలంతము. ఒక్కవానరుఁ డంతటి వాఁడే మనతో నింత పెద్దయుద్ధము చేసిపోయినాఁడే. కార్యము లెట్లెట్లు పోవునో తెలియుట కష్టముగానున్నది. మీలో నెవరెవరిబుద్ధికి నెట్లు దోఁచుచున్నదో చెప్పుఁడు. అప్పుడు మిమ్ముం దోడు సేసికొని, దేవాసురయుద్ధమున గెలుపునొందితిని. అప్పుడు సహాయభూతులై గెలిచినమీరును నట్లె యిప్పుడును సహాయులై యున్నారు. ఇట్లు దేవేంద్రునే గెలిచిన నాకు, విభీషణుఁడు చెప్పినట్లు మనుష్యునివలన భయ మేమాత్రమును గలుగదు. అయినను చక్కఁగా విమర్శించిచూడుఁడు. అచ్చట సముద్రము నవ్వలిగట్టున, రామలక్ష్మణులు సీతయున్నస్థలమును దెలిసికొని సుగ్రీవాదులగు వానరులం బురస్కరించుకొని సముద్రతీరముఁ జేరియున్నారు. చేరనీ. దానిచే మనకు నెబ్బరయేమి? ‡ మిమ్ము విమర్శించిచూడుఁడన్నది మఱేమికాదు. సీతను నొసంగకుండునట్లును దశరథకుమారులగు రామలక్ష్మణులను జంపునట్లును మీర లాలోచనము చేయుఁడు. అట్లుచేసి చక్కఁగా నిశ్చయించి యుపాయము నాకుఁ జెప్పుఁడు.

• నీయింట జగదంబయగు సీతయుండఁగా నీకిఁక హాని యనియనుకొనఁగా అసీతయు నాకువా మునసంబంధకాల మించుమించుగా సమాప్తమయినదేయని చెప్పినాఁడని వాస్తవార్థము తెలియునది.- మహేశ్వరతీర్థులు. 'సా మే న శయ్యామారోఢు మిచ్ఛతి' 'ఆబిడ నాశయ్యనెక్క నిచ్ఛగింపకున్నది' అని సీతను తనయందనురాగము లేకుండుటను తాను పరవశుఁడై విడిపుచ్చి మరల దానిని గప్పిపుచ్చుటకై తానే పెట్టినగడువును సీత యడుగుకొనఁగా నిచ్చినట్లుగా అబిడయం దారోపించి చెప్పినాఁడని తెలియుఁడు.-గోవిందరాజులు.

† ఇందులకు 'శ్రాంతోఽహం సతతం కామాద్యాతో హయ ఇవాధ్వని' అనిమూలము. ఈమన్మథునివలనఁ గలుగు సౌఖ్యములనెల్ల ననుభవించి విసిగియున్నాను. ఇఁక నాకవి యక్కఱలేదు; కడతేఱు నుపాయము వెదకుచున్నానని వాస్తవార్థము.

‡ ఇందులకు 'అదేయా చ యథా సీతా వధ్యౌ దశరథాత్మజౌ। భవద్భిర్మన్త్ర్యతాం మన్త్రః సునీతం చాభిధీయతామ్' అనిమూలము. వాస్తవార్థమున 'అవధ్యౌ' అనిఛేదము. నేను సీతాదేవి నీయకయుండునట్లును, దానిచే రామలక్ష్మణులచే నాకు మరణము గలుగునట్లును మీరు చక్కఁగా నాలోచించి యుపాయముఁ జెప్పుఁడని యర్థము.

'సముద్రమును దాటివచ్చి మనలను జయించుటకు రామునికి శక్తిలేకున్నను నతని సహాయుని కెవ్వనికేని యట్టిశక్తి యుండవచ్చు' నందురా? * వానరులను సహాయులుగాఁ జేసికొని, సముద్రమునుదాటి యిచ్చటికి వచ్చుటకు రామునికే కాదు, జగంబున మఱెవ్వనికిని శక్తిలేదు. కాఁబట్టి నిశ్చయముగా నాకే జయము గలుగును' అనెను. అట్లు రావణుఁడు మన్మథవికారముచేత విపరీతబుద్ధినొంది, ప్రలాపించినట్లు చెప్పినమాటవిని, కుంభకర్ణుఁడు మిక్కిలియుఁ గోపమునొంది యతనితో 'నీవు, నీయంతనే యొకమాటు ఆలోచించి యపుడు రామలక్ష్మణుల ప్రాపుననుండిన సీతను బలవంతముగా నిచ్చటికిఁ బట్టిదెచ్చితివే. అట్లు దెచ్చునపుడే మాతో నాలోచించియుందువేని నీమనసు, యమునానది యామునపర్వతము నొందునట్లు, చక్కని నిశ్చయమునొంది నిర్మలముగా నుండునేకదా. అప్పుడే మాతో నాలోచింపవలసిన కాలము. ఇప్పుడు మించిపోయిన వెనుక నాలోచించుటయంతయు వ్యర్థమేగాన నీమనసు కుదుటఁబడకున్నది. 'అప్పుడే మీతో నాలోచించి యుండినచో ఫల మే' మందువా? మహారాజా! ఇప్పుడు చేయునాలోచన మంతయును, సీతఁ బట్టితెచ్చుటకు మునుపే మాతోఁ జేసియుందువేని, మిక్కిలియుఁ జక్కఁగా నుండియుండును. దశకంఠా! ఎవ్వఁడు మునుపే యాలోచనముచేసి న్యాయమును గనుఁగొని పిమ్మట నాన్యాయము చొప్పున రాజకార్యములను జేయుచున్నాఁడో యారాజు తనమనసు కార్యనిశ్చయమునొంది నిర్మలముగా నుండుటచే నీయట్లు వెనుకఁ బరితాపమునొందఁడు. కార్యములను విపరీతమైన యుపాయములతోఁ జేయుచున్నను, లేక వానిని విపరీతముగాఁ జేసినను, అవి నిష్ఫలములగుటయే కాక, అపాత్రులకుఁ బెట్టిన హవిస్సులవలె దోషముగూడఁ గలుగఁజేయును. ఎవ్వఁడు కార్యములకు మునుపు చేయవలసిన యాలోచనములను కార్యములకు పిదపను, ఆలోచనములకు పిదప చేయవలసిన కార్యములను ఆలోచనమునకు మునుపును జేయఁగోరునో, వాఁడు మంచిచెబ్బరలు దెలిసినవాఁడుగాఁడు. హంసలు, తమ కెగిరి దాఁటరాకుండు క్రౌంచపర్వతమును, కుమారస్వామి దానియందుఁ జేసినరంధ్రముమూలమున దూఱి దాఁటిపోవునట్లు, శత్రువులు తమకంటె నెక్కుఁడు బలముగలవానిని ఎదుర్కొని గెలుచుట శక్యముగాదని విచారించి వాఁడు కార్యముల నాలోచించి చేయునిచపలుఁడుగానుండెనేని, అట్లాలోచించి చేయునిసందుఁ జూచి తటాలున వానిపైఁబడి క్రిందుపఱుతురు. ఇట్లు సీత నపహరించి తెచ్చినకార్య మంతయు నపాయకరమైనది. ఇది నీ వాలోచింపక చేసితివి. ఈరంధ్రము నీయందుండియు భాగ్యవశమున, నిన్ను రాముఁడు విన

* ఇందులకు 'నహిశక్తిం ప్రపశ్యామి జగత్యన్యస్య కస్యచిత్ । సాగరం వానరై స్తీర్త్వా నిశ్చయేన జయామహ' అనిమూలము. వాస్తవార్థము--వానరులతోఁగూడి సముద్రమును దాఁటివచ్చుటకు (అన్యస్య కస్యచిత్) రాముఁడుదప్ప మఱియొక్కనికి శక్తిలేదు. రాముఁడు దాఁటివచ్చుట (నిశ్చయే) నిశ్చయమేని, (నజయామహ) మాకు జయము గలుగుటలేదు. అనియర్థము.

ముతోఁగూడిన మానసమువలె, ఎవ్వరికిని దెలియనట్లు ఇదివఱకుఁ జంపకున్నాఁడు. 'అయిన నింక గతియేమి' యందువా? ఇట్లునీవు నీకుఁదగనట్టికార్యమును జేసితివిగావున, అది నేనుదక్క మఱి యితరులెవ్వరిచేతను జక్కఁబెట్ట నలవిగాదు. నేను నీశత్రువులనుజంపి దానిని సరిపెట్టెదను. నీవు నిర్వ్యసనముగా నుండుము. రాజా! నేను నీపగవారినందఱను రూపుమాపెదను. 'అతిమానుషవిభవులగు వారిని గెలుచుట యెట్లు శక్య' మందువా? వారు, ఇంద్రసూర్యులయినను, అగ్నివాయువులయినను, కుబేర వరుణులయినను, వారలతో నేను యుద్ధముచేయుదును. నేను పర్వతమంతటికాయముతో గొప్ప యినుపగుదియందాల్చి, వాఁడికోఱలతో సింహనాదములుసేయుచు, యుద్ధంబునకుఁ దలపడఁగా దేవేంద్రుఁడు గూడ భయపడిపాఱునే. తక్కినవారెంత! *ఆరాముఁడు నాపై నొకట నొకబాణమువేసి మరల రెండవబాణమునేసి కొట్టునంతలోపలనే నేనతని నెత్తురు త్రాగెదను. నీవు నిచ్చలు నూఱడిల్లియుండుము. †నేను రాముని జంపి నీకనాయాసమున జయముగలుగునట్లు ప్రయత్నముసేసెదను. అట్లు రామునిని

---

*ఇందులకు 'పునర్మాం స ద్వితీయేన శరేణ నిహనిష్యతి। తతో౽హం తస్య పాస్యామి రుధిరం కామమాశ్వస' అనిమూలము. ఇందు అశ్లీలమును ధ్వనించుచున్నది. ఎట్లన:—(పునర్మాం...నిహనిష్యతి) రాముఁడు రెండవబాణముచే నన్నవశ్యము చంపఁగలఁడు. (తస్య) ఆరామునియొక్క, (తతః) ఆచంపుటవలన—రాముఁ డట్లు నన్నుఁ జంపుటవలన, (రుధిరం) వానెత్తురును (పాస్యామి) త్రాగుదును. నీవు (కామం) మిక్కిలియు, (ఆశ్వస) నిట్టూర్పువిడువుము అని యర్థము. గోవిందరాజులు. (పునర్మాం... నిహనిష్యతి) రాముఁడు నన్నొకబాణముఁగొట్టి రెండవబాణముఁ జంపునేని, (తతః) ప్రాగేవ=అంతకుమునుపే, (తస్య) వానరాణాం=ఆరాముని సంబంధించిన వానరులయొక్క, (రుధిరంపాస్యామి) నెత్తురు త్రాగెదను. నీవూఱడిలుము. రాముఁడు నన్ను రెండవబాణమునచే చంపువాఁడేని యంతకుమునుపే నతని వానరుల నెత్తురు త్రాఁగివైచెద. ఊఱడిలుమని యర్థము. మహేశ్వరతీర్థులు.

†ఇందులకు 'వధేన వై దాశరథేస్సుఖావహం జయం తవాహర్తు మహం యతిష్యే। హత్వా చ రామం సహలక్ష్మణేన ఖాదామి సర్వాన్ హరియూథముఖ్యాన్' అనిమూలము. అశ్లీలార్థము:-(వధేన) నావధముచేత-నేను రామునిచేత వధమునొందుటచే, (దాశరథేః) రామునికి, (తవ) సకాశాత్=నీవలనమండి, (సుఖావహం జయం ఆహర్తుం అహం యతిష్యే) సుఖప్రదమైన జయముగలుగుటకు ప్రయత్నించెదను. నేను చచ్చుటచే రాముఁడు నిన్ను సుఖముగా జయించునట్లు చేసెదననుట. (రామం) రాముని, (హత్వా) 'హన హింసాగత్యోః' అన్నట్లు గత్యర్థకము గలదుగాన, పొంది, (ఖాదామి) అనికాకువు; బ్రతుకుదునా యేమి-రామునితోఁ దలపడి బ్రతుకఁజాలనిభావము. గోవిందరాజులు. (దాశరథేర్వధేన తు) రాముఁడు వధమునొందఁగా, (తవ సుఖావహం జయం ఆహర్తుం న యతిష్యే) నీకు సుఖమైన జయము గలుగుటకు యత్నింపను-రాఘవునిఁ జంపి నీకనాయాసముగా జయము గలుగునట్లు చేయఁజాలననుట. రామునిఁ జంపఁజాలననిభావము. అంతే, (రామం) వినా అనిశేషము. రాముఁడుతప్ప, (లక్ష్మణేనసహసర్వాన్ హరియూథముఖ్యాన్ హత్వాఖాదామి) లక్ష్మణునిని, తక్కినవానరశ్రేష్ఠులను జంపి తినెదను-రాముని గెలువఁజాలను; రాముఁడుదప్పఁ దక్కినవారినెల్లఁబట్టి భక్షింపఁగలనని వాస్తవార్థము. మహేశ్వరతీర్థులు.

లక్ష్మణునినిం జంపి మేటివానరులనెల్ల భక్షించెదను. * నీవు నీయిచ్చచొప్పునఁ గ్రీడింపుము. మే లయినమద్యముం ద్రాగుము. నీవు తుందుడుకులేక నీ కిష్టము లయినకార్యములం జేసికొనుము. నేనుబోయి రాముని యమునిపురికిఁ బంపెద. అంత సీత చిరకాలము నీకు వశమైయుండఁగలదు' అనెను. ఇది పండ్రెండవసర్గము.

మహాపార్శ్వుఁడు సీతను బలవంతముగా ననుభవింపుమని రావణునకుం జెప్పుట. రావణుఁడు బ్రహ్మశాపమున పరస్త్రీని దనకు బలాత్కరింపరాదని చెప్పుట.

రావణుఁడు కుంభకర్ణుని నయవచనములకుఁ గోపము నొందినాఁడని, మిక్కిలి బలవంతుఁడగు మహాపార్శ్వుఁడు తెలిసికొని కొంచెము సేపు అతనిని బ్రసన్నునిగాఁ జేయు నుపాయము నాలోచించి యంతఁ జేతులు మొగుడ్చుకొని 'ఎవ్వఁడు తేనియను ద్రాఁగుటకై మృగములును సర్పములును నెరసి యుండునడవికిం బోయి యచ్చట నెట్టకేలకు దానిని సంపాదించియుఁ ద్రాఁగకుండునో వాఁడు మూఢుఁడే యగును. అట్లు సీతం గోరి యతిప్రయాసంబున నాబిడను దెచ్చియు ననుభవింపక యూరకుండఁదగదు. 'పగవారు కలిగియుండఁగా వారిని గెలువక యధర్మావహమైన యిట్టిపని యెట్లు చేయవచ్చు'నందువా? †నీవు పగవారి నెల్ల రూపుమాపువాఁడవు. నీవే సర్వమును నియమించువాఁడవే; నిన్ను నియమించువాఁడెవ్వఁడు? కాన ధర్మమునకు భయపడవలదు. శత్రువులం దల

---

* ఇందులకు 'రమస్వ కామం పిబ చాగ్ర్యవారుణీం కురుష్వ కార్యాణి హితాని విజ్వరః। మయాతు రామే గమితే యమక్షయం చిరాయ సీతా వశగా భవిష్యతి' అనిమూలము. అశ్లీలార్థము-(మయా) నాచేత, (రామే) విషయే=రామునివిషయమందు, (అక్షయం) అక్షయముగా, (గమితా) చేర్పఁబడిన-రామునితోఁ జేర్పఁబడిన, (ఇయంసీతా) ఈసీత, (వశగా) రామునకు వశవర్తినిగా, (భవిష్యతి) కాఁగలదు. నేను, (రమస్వ) ఇత్యాదిక్రియలు కాక్వర్థకములు. రమింపుము—అనఁగా రమించుట మొదలైనవి నీ వెట్లు చేయఁగలవనుట. నేనేమో సీతను రామునితోఁ జేర్చెదను కాన యాబిడ యతనివశముననే యుండఁగలదు. అప్పల నీవు రమించుట త్రాగుట హితకార్యములను జేసికొనుట యెట్లో చూచెదనని యర్థము—గోవిందరాజులు. (మయా) నాచేత, (రామే) విషయే=రామునివిషయమై, (యమక్షయం గమితే సతి) యమపురమును పొందింపఁబడినవాఁడవు కాఁగా-నేను జచ్చి నిన్నును రామునిచేఁ జంపింపఁగా, (ఇయంసీతా) ఈసీత, (అ+వశగా) విష్ణురూపుఁడగు రామునివశము నొందినదై, (భవిష్యతి) ఉండఁగలదు. అంతట నీవు నీయిచ్చచొప్పున హితాదులు గావించుకొనుట చూతమని వాస్తవార్థము—మహేశ్వరతీర్థులు.

† ఇందులకు 'ఈశ్వర స్యేశ్వరః కోఽస్తి తవ శత్రునిబర్హణ। రమస్వ సహ వైదేహ్యా శత్రూ నాక్రమ్య మూర్ధసు' అనిమూలము. అర్థాంతరము. (ఈశ్వరస్య ఈశ్వరః కోఽస్తి) ఈశ్వరుఁడగు రామునకు ఈశ్వరుఁడెవఁడు? రాముని నిగ్రహించుట ఎవనికి శక్యముగాదనుట, (శత్రూన్) పూజయందు బహువచనము, పగవాఁడగు రాముని, (మూర్ధసు) దశస్వపి = పదితలలచేతను, (ఆక్రమ్య) ఆక్రమించి=శిరసా ప్రణమిల్లియనుట.

లు ద్రొక్కి సీతంగూడి క్రీడింపుము. 'అది నన్నొల్లకున్న దే! ఏమి సేయుదు' నందువా?
* నీవు మిక్కిలియు బలవంతుఁడవుగదా. సీతయొప్పకున్నను వంచనతో వెంటినాక్ర
మించు కుక్కుటమువృత్తిని బలవంతముగా నా చెలువను పలుమాఱు పయికొని యను
భవింపుము. అట్లు భోగములనొంది విచారము లేక సుఖముండుము. 'పిదప భయము
వచ్చిన వారించుట యెట్లు' ట్లందువా? ఇట్లు నీవు నీ కామము దీర్చుకొన్న పిదప నీకేదైన
భయము సంభవించునేని యది యప్పుడే వచ్చినను రానిమ్ము. లేక మీఁద రానున్న
నుండనిమ్ము. నీకన్నియు నొకసరకుగాదు. ఇంతేల ! నీ విచట నేయుండుము. కుంభక
ర్ణుఁడును మహాబలుఁ డగునింద్రజిత్తును, వీ రిద్దఱే మమ్ముఁ దోడుసేసికొని వజ్రాయుధ
ధరుండై దేవేంద్రుఁడు వచ్చినను నిలిచి యోర్వఁజాలుదురు. యుద్ధముసేయఁ జేతఁ
గానివారలు, దానమును సామమును భేదమును నేర్పఱిచిరి. కాన విభీషణుఁడు చెప్పిన
యామాటయుం దేదియుఁ దోసిపుచ్చి దండోపాయమునఁ గార్యముల నీడేర్చుకొను
పయే నీమనసున కెక్కనదిగా నుండనిమ్ము. నికుంభుఁడు చెప్పినట్లు రామాదులున్న
చోటికిఁ బోవలదు. నీవు మహాబలుండవుగద. నీశత్రువు లీలంకదాపున రాఁగానే
మేము వారినందఱను మా శస్త్రబలమున నీకు వశులుగా నిగ్రహింపఁగలము. ఇం
దులకు సందేహము లేదు' అనెను. మహాపార్శ్వుఁ డిట్లు చెప్పఁగా నప్పుడు రాక్షసరాజ
గు రావణుఁడు తనచిత్తమునకుఁ దగునట్లు చెప్పినాఁడని వానిని మిక్కిలియుఁ బొగడుచు,
వానితో 'మహాపార్శ్వుఁడా ! సంతోషించితిని. నాయందొక్క రహస్యముగలదు,
నీ కది తెలిసియుండనీ. అదిజరిగి చిరకాలమైనది. పూర్వము జరిగినది చెప్పుచున్నాను.
ఒకానొకప్పుడు ఆకాశమున పుంజికస్థలయను నప్సర నన్నుఁజూచి భయమున నొదిఁగి
యొదిఁగి దాఁగి యగ్నిజ్వాలవలె వెలుంగుచు బ్రహ్మదేవుని భవనమునకు నద్దేవు
నికి వందనము సేయుటకై పోవుచుండఁగాఁ జూచితిని. అంతనే నా చెలువను, బలవంత
ముగాఁబట్టి వలువయూడ్చి భోగించితిని. అది వాడినతామరతూఁడువలె కలఁగి
నలఁగి బ్రహ్మదేవునొద్దకుఁ బోయినది. అట్లా చెలువను చెఱుపుట యపుడు మహా
త్ముఁడగు బ్రహ్మదేవునకుఁ దెలిసినట్లు నాకుఁ దోఁచుచున్నది. అంత బ్రహ్మ మిక్కిలి
యుఁ గోపమునొంది, నన్నుంగూర్చి 'ఇదిమొదలుగా, నీవిట్లు పరస్త్రీని బలాత్కార

(వైదేహ్యాసహ రమస్వ) వైదేహితోఁ బాటుగా రమింపుము. వైదేహి తనభర్తతో రమించునట్లే నీవు నీభార్యలతో రమింపుము—లేక వైదేహితోఁగూడ నున్నరాముని నిగ్రహించుట యశక్యము. కాన పతితలుపోఁక రామునికిని సీతకును ప్రయుక్తము' అని గోవిందరాజులు.

* ఇందులకు 'బలాత్కుక్కుటవృత్తేన వర్తస్వ సుమహాబల! ఆక్రమ్యాక్రమ్య సీతాం వై తథా భుంక్ష్వ రమస్వ చ' అనుమూలము అర్థాంతరము. (కుక్కుటవృత్తేన వర్తస్వ) కుక్కుటవృత్తితో నితరస్త్రీల యెడవర్తింపుము. సీతతో (బలాత్) బలముగొలఁదిని, (భుంక్ష్వ) 'భుజపరిపాలనాభ్యవహారయోః' అను ధాత్వర్థముంబట్టి, పరిపాలింపుము. నీవు కుక్కుటవృత్తితో నితరస్త్రీలతో రమింపఁదగునుగాని సీతతో బలముగొలఁది రక్షింపవలయును అని మునిహృదయము. గోవిందరాజులు.

మునఁ బొందుదువేని, యప్పుడే నీతల నూఱుతునియలుగా వగులఁగలదు. ఇందులకు సందేహము లేదు' అని శాప మొసఁగెను. * ఇట్లతఁడు బలవంతముగా శాప మొసంగి నందులకు నేను మిక్కిలియు భయపడియే, పరస్త్రీయగుసీతను అందును మహావిదేవ కులంబునఁ జనించినదానిని, బలాత్కారమున నామేలిసెజ్జ నెక్కింపకున్నాను. నాకు మఱొక్కరితో దక్కటలేదు. నాకు సముద్రమునకుంబోలె వేగమును వాయువు నకుంబోలె గమనమును గలదు. ఈసంగతి రాముఁ డెఱుఁగఁడు. కావుననే నా పయి సేనతో నెత్తివచ్చుచున్నాఁడు. పర్వతగుహయందు నిదురించుచున్న సింహ మును నిదురలేపునట్లును, నిద్రవోయియున్న మృత్యువును మేలుకొలుపునట్లును ఊరకయున్న పరమకోపార్హుఁడ నగునన్ను రాముఁడు కావలయునని రేఁచుచున్నాఁడే వాఁ డెంతయు తెలివిమాలినవాఁడు. వాఁడు నాపరాక్రమము దెలియకున్నను బోనీ రాముఁ డింతవఱ కెన్నఁడును, యుద్ధంబున రెండునాలుకలతో సెలవులు నాఁకికొన చున్న క్రూరసర్పంబులం బురుడించు నావాఁడిబాణములనుగూడఁ గని యెఱుంగఁడు కావుననే నాపయి నెత్తివచ్చుచున్నాఁడు. ఇంక, శీఘ్రంబుననే, యేనుంగును గొఱఁ కట్టియలచేతంబోలె, రాముని, వందలకొలఁదిని వింటనుండి నిగిడించిన వజ్రములఁ వంటి బాణములచేత, సంతాపపెట్టి పాఱునట్లు చేసెదను. వాఁడు పలాయితుఁడుకాఁ గా, మఱి ప్రాతఃకాలమున నుదయించుచున్న సూర్యుఁడు నక్షత్రములకాంతినెల్లఁ గొల్లగొనునట్లు, నేను గొప్పసేనం గూడి, రామునికిం గల యావానరబలమును గూడఁ జక్కాడి వ్రక్కలు సేసెదను. వేయికన్నులు గల దేవేంద్రునికిఁగాని, మఱి వరుణునికిఁ గాని, యుద్ధంబున నన్ను గెలువఁ దరముగాదన్యో మఱియు నేను బాహుబలం బునఁ గుబేరునింగూడ జయించి యతఁడు మున్ను పాలించుచుండిన యీలంకాపురిం గొంటిని ఇఁక మనుష్యుండగు రాముఁడు నాకెంతమాత్రము' అనెను. ఇది పద మూఁడవసర్గము.

విభీషణుఁడు శ్రీరాముఁ డెట్టివారికిని గెలువ నలవిగాని
వాఁ డనియు సీత నతని కొసఁగుటయే సర్వరాక్ష
సులకు క్షేమకరమనియుఁ జెప్పుట.

అంత, విభీషణుఁడు రాక్షసేశ్వరుఁ డగురావణుఁ డాడినమాటను కుంభకర్ణుఁడు గర్జించిన నిరర్థకవచనములను, విని, యంత రాక్షసరాజముఖ్యుం డగురావణు

---

* రావణునకు రంభనుబట్టి నలకూబరుఁ డొసంగిన శాపముండినను, ఆ నలకూబరుఁడు బ్రాహ్మ దేవతయగుటవలనను రావణునికి పుత్రుఁడగుటవలనను, అతనిశాపమును దాటింపక బ్రహ్మ పిదప రావణుఁడు పుంజికస్థలనుగూడఁ బట్టిచెఱుపఁగాఁ జూచి తాను శాప మొసంగెను. కావుననే రావణుఁడు ఉల్లంఘింపరాని పితామహవాక్యమునే యిట చెప్పినాఁడని తెలియునది.

నితో కర్తవ్యార్థమును బోధించుహితవచనంబుల 'రాజా! సీత నొసంగకయే రాముని
జంపు నుపాయ మడిగితివి. సీత యంటినమాత్రనే చంపు పెనుసర్పమునుమీ! దా
నికి, వక్షమే మేనివిరివి; చింతయే విరోధిప్రాణములను హరించునది గావున విషము;
సుహాసం బయినచిఱునగవే, తెలిమెఱుంగుచే చుఱుక్కున కాముకహృదయములఁ
గాఁడి హరించుటచే వాఁడియైన తెలికోఱపండ్లు; చింతావశమున మొగము వాల్చిన
చేతియైదువ్రేళ్లే అయిదుతలలుగాఁ గలపెద్దయురువు. ఇట్టిసర్పము నేమని కోరితివి?
ఇది నీకుమాత్రమే యనర్థముగాదు. పర్వతశిఖరములంతేసి యాకారములు గలిగి, దం
ష్ట్రలును నఖములునే యాయుధములుగాఁ గలిగి, వెలుఁగు వానరులు లంకపై నెత్తి
రాకమునుపే సీతాదేవిని రామున కొసంగుము. రాముఁడు వజ్రకఠోరములును వా
యుసమానవేగంబులు నగుబాణములను బ్రయోగించి రాక్షసపుంగవులశిరంబులం
దునుమాడకమునుపే, సీతాదేవిని రామున కొసంగుము' అని యంత ప్రహస్తునిం
జూచి 'ప్రహస్తా! ప్రాణహారంబులై పిడుగులంబోలె నుగవసించునట్టి రాముని
వాఁడిబాణములు ఇంకను నీదేహంబును నుచ్చికొనిపోవకున్నది. కావుననే నిన్నిట్లు
పొగడికొనుచున్నావు. 'కుంభకర్ణాదులు రాముని వారింతు'రందువా? కుంభకర్ణుఁడు
గాని, యింద్రజిత్తుఁడుగాని, మనరాజుగాని, మహాపార్శ్వ మహోదరులుగాని,
నికుంభుఁడును కుంభుఁడునుగాని, అతికాయుఁడుగాని, ఎవ్వరును రామునెదుట
యుద్ధంబున నిలువఁజాలరు? నీవు సూర్యునికాపుదల నున్నను దేవతలందఱు నిన్ను
గావవచ్చినను, నీవు దేవేంద్రునితొడపయి బిట్టవిరలెఁ గూర్చున్నను, మృత్యు
పుత్రోడ నెక్కినను, ఆకాశమున కేఁగినను, పాతాళముఁ జొచ్చినను, నీవు ప్రాణము
లతో నుండువఱకు నిన్ను రాముఁడు విడిచిపెట్టఁడు; చంపియే విడుచును' అనెను.
విభీషణుండు చెప్పినమాటవిని యంతఁ బ్రహస్తుఁడు, 'మాకు దేవతలవలనఁగాని,
దానవులవలనఁగాని, మఱి యెవ్వరివలనఁగాని భయము లేదు. యక్షులవలనఁగాని,
గంధర్వులవలనఁగాని. మహోరగంబులవలనఁగాని, గరుడులవలనఁగాని యుద్ధంబున
నంకొంతమాత్రమును భయము లేదు. ఇఁక యుద్ధంబున రామునివలన, మనుష్యుఁడగు
నొకరాచపిల్లవానివలన, భయమెట్లుగలుగును?" అనెను విభీషణుఁడు మహాబుద్ధిమం
తుఁడు, రాజమేలు గోరువాఁడు; స్వామి ధర్మార్థకామంబుల మూఁడింటిని జక్కఁగా
నాలోచించువాఁడు; కాన ప్రహస్తుఁడు రాజునకుఁ గీడుగలిగించునట్టిమాటం జెప్పఁగా
విని, యతనితో 'ప్రహస్తా! నీవును మనరాజును మహోదరుఁడును కుంభకర్ణుఁడును రా
మునివిషయమై యేయేకార్యము లెట్లెట్లు చేయవలయునని చెప్పితిరో యవి యతనిపట్ల
నట్లట్లు చేసి తీర్చుట. అధర్మాత్మునకు స్వర్గగమనమువలె, యెంతమాత్రము శక్యముగాదు.
ప్రహస్తా! తెప్పకొయ్యయైనను లేనివానికి మహాసముద్రమును దాఁట నలవియగునా?
అట్లే, నాకుఁగాని, నీకుఁగాని, రాక్షసుల కందఱకుఁగాని, కార్యదక్షుం డగురాముని
వధింప నెట్లు శక్యమగును? ఎట్లును శక్యముగాదు. కాన వారు వధ్యులనుట మాను

ము. రాముఁడో ధర్మమునకు విరుద్ధమైన యెట్టి పురుషార్థము నేని తృణీకరించి ధర్మ
మునే ముఖ్యముగాఁ గల పరమధార్మికుఁడు; యుద్ధంబునఁ దన్నును సారథిని రక్షిం
చుకొనుచునే పగవారిని గీటడఁచునట్టి మహారథుఁడు; మహాపరాక్రమవంతమగు
నిక్ష్వాకువంశమునఁ బుట్టినవాఁడుగాన జన్మసిద్ధముగా నిరతిశయపరాక్రమశాలి;
సకల ప్రకృతిమండలమును రంజించువాఁడు; మఱియు విరాధకబంధాదుల నట్లుచంపి
ప్రసిద్ధిఁగాంచినవాఁడు; కార్యసమర్థుఁడు. అట్టి రాముని రణవ్యాపారములు దేవత లె
ఱుంగనైనఁజాలరు. ఇఁక మీపోఁటు లెంత! ప్రహస్తా! వాఁడిమొనలుగలిగి, చుఱు
క్కునఁ గాఁడిపోవంజాలినవై గణువులువంగి చక్కఁ బాఁగియుండుటచే తటాలున
నుచ్చి వెడలంజాలునవై రాఁబులుగుతోఁకలే గఱులుగాఁ గట్టఁబడియుండుటచే
మహావేగంబుగలిగి దురాసదములై, రామునిచే ప్రయుక్తము లగుబాణములు, నీ
దేహమునుభేదించి చొరంగలవు. కావుననే నీవిట్లు నిన్నుఁ బొగడికొనుచున్నావు.
రావణుఁడుగాని, మహాబలుఁడగు త్రిశీర్షుఁడుగాని, కుంభకర్ణుఁడుగాని, యతనికొడుకు
నికుంభుఁడుగాని, యింద్రజిత్తుగాని, నీవుగాని, మీరెవ్వరును, దేవేంద్రసమానుఁ
డగు రామునితో యుద్ధంబున నెదుర్కొని నిలువఁజాలరు. దేవాంతకుఁడుగాని,
నరాంతకుఁడుగాని, అతిశయించిన రథమును పెనుకాయంబును గలయతికాయుఁడు
గాని, పర్వతసమానబలుఁడగు నకంపనుఁడుగాని, యుద్ధంబున రామునెదుట నిలువం
జాలరు. ఇతండు మనకు రాజు; మఱియు విమర్శించి చేయువాఁడుగాఁడు; అందును
వ్యసనములచే గీడుపడియున్నవాఁడు; అని తలఁచి హితముచెప్పక మీరు పేరికిమా
త్రము మిత్రులై కార్యమున శత్రువులతో సాటియైనయతని యుగ్రస్వభావుఁ
డనిమాత్రము తలఁచి యతని పోయినదారినే పోవుచున్నారు. అందువలన సర్వరాక్ష
సులకు నాశము తేఁగలరే కాని వేఱులేదు. ఇది మీరెఱుఁగరు. రాక్షసరాజగు రావ
ణుని, తుదిలేని దేహంబుగలదియు, వేయితలలతోఁ గూడినదియు, భయంకరమైన
దియు, మహాబలముగలదియు, నగు రామద్వేషమను మహాసర్పము చుట్టుకొనియు
న్నది. మీరలాసర్పమును దోలి యితని విడిపింపుఁడు. 'సమయమువించిపోయెనే.
ఏమిచేయుదు' నందురా? రాజు దుర్మార్గముఁ జొచ్చునేని, అతనిచే సమస్తకామితార్థ
ములు పూర్ణముగాఁ బడసిన సుహృదులందఱును ఏకమత్యమునొంది, అతనిని, బెడి
దంపుబలముగల భూతములచే నావేశింపఁబడిన పురుషునింబోలె, బలవంతముగా తల
వెండ్రుకలంబట్టి యీడ్చియైనను, శత్రువు లతని తలవెండ్రుకలు పట్టుకొనుపాటి
మును బలాత్కరించి రక్షించి మంచిదారికిఁ దేవలయును. మీకు సకలసుఖంబులు
గూర్చినయీరాజు ఇప్పుడు వినాశమునొందుటకై లక్ష్మణుఁడను మహాసంహారియగు
సముద్రమున మునుంగువడి, రాముఁడనుబడబాగ్నిముఖమునఁ బడనున్నాఁడు. కాన
మీరందఱు మునుముందుగానే యొక్కటిగాఁ జేరి యతనిని జేయిచ్చి గట్టెక్కింపవల
తగును. రాజు సీతను రామున కియ్యకుండిననుండనీ. నాయీమాట యీలంకాపుర



1293. ఇంద్రజిత్తు హనుమంతుని పితృయులకు [illegible] రప్పించుట. హనుమంతుడు ఇంద్రజిత్తును బంధించుట. రావణునకు నీతియును బోధించుట.

మునకును, రాజునకును, అతని సుహృదులగు వీరికందఱకును, దక్కిన రాక్షసులకును,
హితమై తెన్నగానున్నది. అట్టినామతమును జెప్పెద వినుఁడు. రాజకుమారునకు రాము
నకు నతనిభార్యను సీతను, రాజియ్యకపోయినను, మనమై యుక్తము. 'మేమును శత్రు
వును జంపవలసినదే యని చక్కఁగానే చెప్పెద'మందురా? మంత్రియగువాఁడు శత్రు
రాజబలమును తనరాజబలమును పరిశీలించికొని యట్లె శత్రువునకు సంపదయందలి
* సామ్యమును వృద్ధిక్షయంబులను అట్లె తనపక్షమునందుఁ గలసామ్యవృద్ధిక్షయముల
ను సూక్ష్మదృష్టితో నాలోచించి యుక్తంబయినదియు స్వామికి హితమైనదియు స్వామి
కిఁ జెప్పవలయును' అనెను. ఇది పదునాలుగవయధ్యాయము.

ఇంద్రజిత్తు విభీషణునిమతమును ఖండింపఁగా విభీషణుఁ డింద్రజిత్తుదుర్బుద్ధి నుపన్యసించి దూషించుట.

అచ్చట రాక్షసులలో రాక్షసయోధులకెల్ల ముఖ్యుఁడును, మహాబలుండు నగు
నింద్రజిత్తు, బృహస్పతివలె మహాబుద్ధిమంతుఁ డగువిభీషణుఁడు చెప్పినయప్పలుకును
కష్టముతో విని, యంత నతనితో 'పినతండ్రీ! నీవు కడపటఁ జెప్పితివే యామాట,
అట్లు ఎవ్వరు నడచుకొనఁబోవునది లేదుగాన, వట్టి పనికిమాలినది; నీవు మిక్కిలి భయ
మునొంది చెప్పినది. ఇసీ! ఇదేఁటిమాట! ఈ పులస్త్యవంశమునఁ బుట్టక మఱియొకవం
శమునఁ బుట్టినవాఁడుగూడ నిట్టిమాటం జెప్పఁడే. మఱి చేయనుం జేయఁడే! ఇఁక నిందుఁ
బుట్టిన నీకుఁ జెప్పఁదగునా?' అని యంత రావణుం జూచి 'ఈకులమునందు మాపినతండ్రి
యగు యీవిభీషణుఁ డొక్కఁడుమాత్రమే బలమును, ప్రభావమును, పూనికయు,
తెంపయు, పట్టుదలయు, గర్వంబును మాలియున్నవాఁడు' అని మరల విభీషణునిం జూచి
'ఓరాక్షసా! ఆరాచపిల్లకాయ లెంతమాత్రమును కొఱగాని యతిదుర్బలులు.
మాలో మిక్కిలియల్పుండైన యొకరాక్షసుఁడుగూడ వారిని జంపివేయఁజాలును. పిఱికి
వాఁడా! నీవు భయపడుటేకాక మమ్మునేల యూరక భయపెట్టెదవు? ఓయీ! ఇం
ద్రుఁడు ముల్లోకములకు నాథుఁడుగాన యతనియైశ్వర్యము చెప్ప నక్కఱలేదు.
దేవతలకెల్లరాజు. కాని యతనిసైన్యసామగ్రియు కేవలమైనదిగాదు. అట్టియింద్రుని
నేను నేలంబడఁద్రోసితిని. మఱియు దేవతలందఱును నావలన భయపీడితులై గుం
పులుగుంపులుగా, ఒక్కఁడును మిగులక దిక్కులకుఁ బాఱిపోయిరి. నేనుబట్టితోయఁగా

---

* పరక్షయమును స్వవృద్ధియు నగునప్పుడు యానమును, పరవృద్ధియు స్వక్షయము నగునప్పుడు, సంధియు, పరునకును తనకును సామ్యమున్నప్పుడు ఆసనమును, స్వామికిఁ జెప్పవలయునని భావము. ఇట ప్రకృతమందు పరుఁడగురామునకు వృద్ధియు రావణునకు లంకాదహనయక్షకుమారనాశనాదులచేత క్షయమును గనఁబడుటవలన సీతనొసంగి సంధిచేసికొనుటయే సాధువని మంత్రులగు మీరు మీస్వామికిఁ దెలుపవలయునని భావము.

యైరావతము వికృతస్వరమున బిట్టుగానఱచుచు నేలంబడినది. నేను దానిదంతములు
రెంటిని బలవంతముగా నూడఁబెఱికి వానిచే దేవతాగణమునెల్లను మిక్కిలియు భయ
పఱచి పాఱఁదోలితిని. అట్టినేను దేవతలదర్పములుగూడఁ దూలపుచ్చితిని. మేటిదైత్యు
లుగూడ నన్నుఁదాఁకఁగా దుఃఖము పాలుపఱిచితిని. ఇట్టి మహావీర్యశాలినగునేను, దే
వాదులుగాక కేవలమనుష్యులేయై యింద్రుఁడుంబోలె నతిశయించినవారునుగాక సా
మాన్యులై యున్న యీరాచపిల్లకాయల గెలువ నెట్లు సమర్థుఁడనుగాను? ఊరక యేల
భయపెట్టెదవు?' అనెను. అంత ఇంద్రసమానుఁడును పగవారికిఁ జెనక నలవిగానివాఁ
డును, మహాతేజుండు నగునింద్రజిత్తుండుచెప్పినమాటవిని, యతఁడుచెప్పినట్లు పిఱికి
వాఁడుగాక శస్త్రధారులలోనెల్ల శ్రేష్ఠుఁడగు విభీషణుఁడు, ఇంద్రజిత్తునకును నెఱుంగ
శక్యముగాని మహార్థముగలమాటల వానితో 'ఓరీ! నాయనా! నీవు నొన్నటి
వాఁడవు. నీ కాలోచనముసేసి మంచిది యిదియని నిశ్చయించుకొనుశక్తిలేదు. పసి
వాఁడవు. ఇంకను నీబుద్ధి పరిపక్వముకాలేదు. కావుననే, నీవు నీకే వినాశముగలుగు
టకై, కొఱమాలినమాట లిట్లు పెక్కులు పేలితివి. ఇంద్రజిత్తూ! ఈరావణుఁడు
రామునివలన పుత్రమిత్రాదిసహితముగా వినాశముకలుగునని నేనుచెప్పఁగావినియు
నజ్ఞానమున నందులకు సమ్మతించుచున్నావే! కావున, నీవు రావణునకు పుత్రుఁడను
పేరుపెట్టుకొని మిత్రునివలె వయికి నగపడుచున్నశత్రుఁడ నగుదువు. ఇట్లు పిత్రువినా
శమునకు సమ్మతించిన యతిదుర్బుద్ధివని నిన్నే దండింపవలయునా? కాదు. నిన్ను బాలుఁ
డనియు వట్టిబలవంతుఁడుమాత్రమేయనియు తెగుదారియనియు తెలిసి యీసభకు
యిపు డాలోచనసేయువారిపొంతకు నిన్నుపిలుచుకొనివచ్చి ప్రవేశింపఁజేసినవానినే
వధింపవలయును? ఓరీ! ఇంద్రజిత్తూ! నీవు మంచిచెడుగులు తెలిసికొనుపాటి వివేక
ములేనివాఁడవు; తెలిసినవాఁడనని విఱ్ఱవీఁగుచుమాత్రముందువు. శిక్షితుఁడునుగావు,
క్రూరప్రకృతివి, నీబుద్ధి యల్పము; మనస్సు దుష్టము; ఏది యాలోచించి చేయువాఁ
డవుగావు. (ప్రహస్తుఁడు దుర్మతి; మహాపార్శ్వుఁడు నుదుర్మతి; నీవో) అత్యంత సుమ
ర్మతివి. ఇట్టి పసితనముచేత నేమియుఁ దెలియక వదరెదవు. బ్రహ్మదండమువలె మెఱ
యుచు, జ్వాల లెసకొల్పుచు, అంతకునింబోలె భయంకరముగా చూపట్టుచు, యమ
దండములవలె నుద్దండములైన బాణములు రాముఁడు యుద్ధంబున దారసిలి ప్రయో
గింపఁగా నెవ్వఁడు సహింపఁగలఁడు?' అని యంత రావణుంజూచి 'రాజా! ధనము
లను, శ్రేష్ఠములయినపదార్థములను, భూషణములను, దివ్యములయిన వస్త్రములను,
నానావిధములయిన రత్నములను సీతాదేవితోఁగూడ రామునకు సమర్పించి, మన
మిచ్చట దుఃఖముమాలి సుఖముగా నుందుదము' అనెను. ఇది పదియేనవసర్గము.

రావణుఁడు విభీషణు నవమానింపఁగా నతఁడు నలుగురు మంత్రులతో వీడ్కొని యాకాశమున కెగసి రావణునకు లంకను దన్నును రక్షించుకొమ్మని మఱొకమాఱు హిత ముపదేశించుట.

* అట్లు మనస్సునకుఁ జక్కఁగాఁ దగులునట్లు తెలివిడిగా హితమగువాక్యము నుజెప్పిన విభీషణుంజూచి, రావణుఁడు అట్టి హితము చెప్పినందులకు నతనిని పొగడి తా ననుతాపపడవలసినవాఁడయ్యు, మృత్యుప్రేరితుఁడై యుండుటవలన పరుషవా

---

* ఇందులకుమూలము.-'సునివిష్టం హితం వాక్య ముక్తవన్తం విభీషణమ్ । అబ్రవీత్పరుషం వాక్యం రావణః కాలచోదితః' విశేషార్థము:—(సునివిష్టం) అర్థము తెలిసికొనకున్నను గూడ వినుచుండఁగానే అతిప్రీతికరముగానుండునట్లు, సుందరమైన సన్నివేశముగలవార్తను-అనఁగా అర్థము అనిష్టముగానున్నను వినకయుండరానిదనుట, (సునివిష్టం) ఇది 'ఉక్తవన్తమ్' అనుటకుఁ గ్రియావిశేషణముగావచ్చును. అప్పుడువార్త సుందరమైనదయ్యును, మనస్సునందు తగులకయుండల అనాదరణీయమైనదగును కాఁబట్టి మనస్సునందు చక్కఁగా తగులునట్లు చెప్పినాఁడని యర్థము, (హితం) కేవలము చెవుల కింపయినదిమాత్రమేకాదు. మిక్కిలి దుర్దశను తొలఁగింపఁజేయు నుపాయమగుటచే పథ్యమైనది. అది పథ్యముగా నుండుట నాలోచింపఁగా, చెవులకు కటువుగానుండినను వినువలసినది. ఇట్టిమాట ఒక్కనికి అసహ్యముగానున్నదే! (వాక్యమ్) చెప్పవలసిన హితమంతయు పరిపూర్ణముగాఁగలది, వాక్యమనఁగా అర్థమును పరిపూర్ణముగాఁ జెప్పునదిగదా. ఇట్టివాక్యమును (ఉక్తవన్తమ్) చెప్పినవానిని, 'నాసంవత్సరవాసినే ప్రబ్రూయాత్' అన్నట్లు గురువుకడకుఁబోయి పాదములంబడినవానికి చెప్పవలసినట్టివార్తను వీనిదుర్గతినిజూచి తానేచెప్పినట్టివానిని, (విభీషణమ్) మఱియొకఁడు మూర్ఖుఁడు చెప్పిన వార్తయైనయెడల, అది ఉత్తమోకాదో యనిశంకించి విడువవచ్చును. 'సాక్షాత్తుగా తమ్ముఁడైన దాపటివాఁడు చెప్పినవార్త నెట్లువిడువవచ్చును. (పరుషం వాక్యమబ్రవీత్) ఇట్టివార్త విన్నతోడనే 'నాసంకటము తీర్చినవాఁడ వైతివి' అని చెప్పవలయును. లేక 'నీవు గొప్పయుపకారము చేసితివి' అనికాని పొగడవలయును. లేక, ఇట్టివార్త చెప్పినందులకు తగినప్రత్యుపకారము చేయుటకు లేకయుని అనుతాపమైనను పడవలయును. ఇవన్నియు విడిచి పగవానినిజూచి చెప్పఁదగినమాటను జెప్పినాఁడు, (వాక్యమ్) అతఁడు చెప్పవలసినహితములను పూర్ణముగాఁ జెప్పినట్లు వీఁడు పరుషములలో ఇఁక చెప్పవలసినదిలేదు అన్నట్లు చెప్పినాఁడు. అతఁడు హితముచెప్పినప్పుడు సునివిష్టముగా చెప్పినట్లే, వీఁడును మనసులో వ్రణమగునట్లు సువ్యక్తముగా పరుషములాడినాఁడు. ఇట్లు వీఁడు బదులు చెప్పుటకు హేతువేమనఁగా, (రావణః) 'రావయతి రోదయతీతి రావణః' 'ఏడ్పించువాఁడగుటచే రావణుఁడు' అని పరిహాసింపఁజేయుటయందు జగత్ప్రసిద్ధుఁడు. లేక 'రౌతీతి రవణః స ఏవ రావణః' ఏడ్చువాఁడనియర్థము. కైలాసమును గదల్చుట వాలితోయుద్ధము సేయుట ఇత్యాదిగా తగనిచోట కాలుపెట్టి కానుక అక్రందనము సేయువాఁడనియర్థము. దీనిచేత తనకును పరులకును హితమెఱుఁగని దుష్ప్రకృతియనుట, (కాలచోదితః) కాలప్రేరితుఁడైనవాఁడు—భ్రాత రాముని శరణుఁజొరుమనఁగా వాఁడు 'అందువలదు నాదారి నేపోము' అన్నాఁడు. భ్రాత చెప్పినమాట 'ద్విధా భజ్యేయమప్యేవం న నమేయమ్' 'రెండుగా చీలిపోయినపోదును గాని రామునికి లొంగను' అన్నట్లు వినక తనప్రకృతికిఁ దగునట్టుగా కాలునితోవనే పోయినవాఁడనియర్థము.—తనిశ్లో.

క్యముల శత్రువునుంబోలె దూషించువాఁడై యతనితో 'వెలుపటి శత్రువుతో
గాని మిక్కిలి కోపముగొని యున్న క్రూరసర్పముతోఁగాని సహవాసము చేయ
వచ్చును; కాని మిత్రునివలె నగపడుచు శత్రుపక్షపాతి యగుతోడఁబుట్టినశత్రువుతో
మాత్రము నెప్పుడును సహవాసము చేయరాదు. రాక్షసా! సమస్తజనులలోప
జ్ఞాతులస్వభావము నాకుఁ దెలియును. ఈజ్ఞాతులు తమజ్ఞాతులకు వ్యసనములు కలి
గినప్పుడెల్ల సంతోషము నొందుచుందురు. కాన జ్ఞాతివగు నీవు నావ్యసనమునకు సంతో
ష్టుఁడవై యిట్లు గర్జించుచున్నావు. రాక్షసా! జ్ఞాతులు తమజాతిలో శ్రేష్ఠుఁడగువా
ని, కార్యసాధకుఁడగువానిని, విద్వాంసుఁడగువానిని, ధర్మశీలుఁడగువానిని, శూరుఁడ
గువానిని, గొప్పగా నెన్నరు; అవసరముచూచి పరిభవింతురు. వారికి, జ్ఞాతుల వ్యస
నముందు సంతోషమును ఉత్కర్షమందు అసూయయుఁ గలిగియుండుటమాత్రమే కా
మఱొకశీలము గలదు. వారు తమయభిప్రాయములను వెలిపుచ్చక గూఢముగా
యుంచుకొని పయికి నొకరిపై నొకరు స్నేహముగలవారివలె నభినయించుచు, క్రూ
రకార్యములు సేయుచుందురుగావున వ్యసనములు కలిగినప్పుడు ద్రోహముగావింతుర
కావున వారివలన భయము తప్పకగలుగును. (కాన నీవు మావ్యసనములందు మమ్ము
గొట్టఁ జూచుచున్నావు) ఒక్కచో పద్మవనమను నొకయరణ్యమునందు ఏనుంగుఁ
దమ్ముఁబట్టుటకై పాశములు గొనివచ్చినపురుషులు తమజ్ఞాతులగు గజములకు పాలకు
యినవారినింజూచి కొన్నిశ్లోకములు చెప్పినవని వినికిగలదు. వానిని జెప్పెద వినుము
'మాకు నిప్పువలన భయము లేదు. అగ్నికంటెను క్షణములో నాశముసేయు నితర
యుధములవలనను భయము లేదు. మరణమునకంటె నతిదుస్సహమయిన పరవశత
ము కలిగించి బాధపెట్టుపాశములవలనను భయము లేదు. అయితే, దయమాలినవై
తమకార్యమునే చూచుకొనుచు మనలఁబట్టనున్న పురుషులయొద్దనుండునట్టి మనజా
యేనుఁగులవలననే మనకు భయముగలుగుచున్నవి. ఎట్లనఁగా ఈ మనజ్ఞాతులే నీ
మనలంబట్టుటకు నుపాయములు చెప్పునవి. ఇందులకు సందేహము లేదు. అగ్ని మొ
లగు నన్నింటివలని భయమునకన్నను, జ్ఞాతులవలనిభయమే మిక్కిలియు నధికమగు
భయము. ఇది మనకుఁ దెలిసియున్నది. 'జ్ఞాతులు నెయ్యముగలవారే. వారివలన భ
యమె'ట్లుండునవా? గోవులయందు సంపదయున్నది. బ్రాహ్మణులయందు ఇంద్రియనిగ్ర
హమున్నది. స్త్రీలయందు చాపలమున్నది. అట్లు జ్ఞాతులవలన నవశ్యము భయమున్న
ది' అనియాశ్లోకములం బఠించినవఁట. విభీషణా! సౌమ్యుఁడవుగదరా నీవు; అట్లు జ్ఞా
విగావున నేనిట్లు లోకపూజితుఁడనై మిక్కిలి యైశ్వర్యమునొంది, జ్ఞాతులకెల్ల త
దండ్రిగానుండుట నీకు నిష్టముగాదు. 'చిరకాలము కూడ వసించియున్న విభీషణుఁడు ద్రో
కార్యమును జేయునా' యందురా? తామరాకులందుఁబడిన జలబిందువులు, ఒకటితో
నొకటి చేరనట్లు, దుష్టులతో నెంతకాలము సహవాసము చేసినను, స్నేహముపట్టు
డదు. 'నిన్నే కొలిచి బ్రతుకువానికి స్నేహము కుదురకుండునా' యందువా? తుమ్మె

పుష్పములయందలి తేనియ మిక్కిలియాశతోఁ ద్రావి యంత నా పుష్పమునందు తేని
య నొసంగినయుపకారమును దలఁచి యించుకయు నిలువదుగదా. అట్లె నీవును నా
వలన సమస్తసుఖము లనుభవించి నామేలు గోరకున్నావు. దుష్టులకు మంచిమనస్సు
గమ్మ మనుచువారియందుఁ గలుగదు. 'అయినను చేసినస్నేహమును ఉపలక్షించుట
యెట్లందువా? ఏనుఁగు మొదట చక్కఁగా స్నానముచేసి, యంత తనతొండముచేత నే
దుమ్ము నెత్తికొని తనదేహమును జెఱుపుకొనునట్లు, దుష్టులు మొదట స్నేహముచేసి
నను పిమ్మట దామే దానిని జెఱిపికొందురు. మఱియు శరదృతువునందు మేఘములు
పలుచగాఁ జినుకులు కురియుచు నెంతయుఱుముచూపినను నేల చక్కఁగా దడియ
కుండునట్లు, దుష్టులతో నెంత స్నేహముచేసినను వారివలన నుపకారము గలుగదు.
రాక్షసా! నీవుగాక మఱియొకఁ డిట్టిమాటలాడునేని, వాఁ డీక్షణములోనే ప్రాణము
తో నుండియుండఁడు. నీవు కులమును జెఱుపఁబుట్టినవాఁడవు. ఛీ! పో! అవతల!'
అనెను. విభీషణుఁడు న్యాయమే యెత్తిచెప్పినను, ఇట్లు తన యన్న పరుషములా
డఁగా, యట నిలువనోపక, గదచేతం బూని, నలువురు రాక్షసులతో తాను నాకా
శమున కుద్గమించెను. ఇట్లు విభీషణుఁడు, క్రోధమునొంది యంతరిక్షముఁ జెందిన
వాఁడై ప్రతికూలమగు రావణసహవాసమును వదలి యనుకూలమగు రామసమా
శ్రయణమున కభిముఖుఁడై యుండుకాంక్ష పెంపున సొంపారుచు, తనయన్నయగు రా
క్షసాధిపతిని రావణునింజూచి యింతకును మంచిబుద్ధిపుట్టదా యనుతలంపున 'రాజా!
నీవు నాకు నన్నవు. కాన నన్నేమిచెప్పఁగోరెదవో చెప్పుము. నేను బదులాడఁ
గూడదు. నీవు నాకు జ్యేష్ఠభ్రాతవు, తండ్రివలెఁ బూజనీయుఁడవు. అయినను నీవు ధర్మ
మార్గమున నిలిచినాఁడవుగావు. మఱియు నామీఁద లేనిదోషము పెట్టి పరుషవచన
ములాడితివి. దీనినిమాత్రము సహింపను. రావణా! నేను నీమేలుగోరి చక్కఁగా నిశ్చ
యించి నీకు హితమైనమాటఁ జెప్పితిని. అయినను బుద్ధిహీనులు మృత్యువశమునఁ జి
క్కినవారై హితము గయికొనరు. రాజా! ఎట్లయిన ప్రియముగ నుండుమాటను
చెప్పువారును వినువారును ఎల్లప్పుడును గావలసినంతమంది దొరకుదురు. అప్రియ
ముగానున్నను హితమగుదానిని జెప్పువాఁడును జెప్పిన వినువాఁడును ఒక్కఁడయిన
దొరకుట యరిది. సర్వభూతసంహారకమై దయమాలిన కాలపాశమునఁ గట్టువడి నా
శము నొందుచున్న నిన్ను, మండుచున్న గృహమునుంబోలెఁ జూచి యూరకుండఁజాలక
యింతదూరము చెప్పితిని. మండుచున్న యగ్నివలె ధగధగ మెఱయుచున్నవై వాఁడులై
బంగారుచే నలంకృతములై యొప్పు బాణంబుల రాముఁడు నిన్ను గొట్టఁగాఁ జూడ నా
మన సొల్లకున్నది. యుద్ధరంగంబున శూరులును బలవంతులును నస్త్రవిదులును నగు
వారలందఱు కాలగ్రస్తులయినప్పుడు ఇసుకచే, నయినయనకట్టలవలె, నిమిషమున
రూపు మాయుదురు. అన్నవని నీమేలుగోరి, నేనేమిచెప్పితినో దానిని నీవు సహింప
వలయును. నీ వన్నివిధంబులను నిన్ను రక్షించుకొనుము. ఈ రాక్షసులను ఈ లం

కాపురమునుగూడ రక్షించుకొనుము నీకు శుభంబగుఁగాక. నేను బోయెదను. నేను పోయినపిదప, నేను లేనుగదా, యిఁక సుఖముండుము. (రావణా! ఇందఱు రాక్షసులలో నీకు హితముపదేశించి యాలోచనము చెప్పి యీపాపమునుండి తొలఁగ ముందుపడి నిన్ను వారించునట్టి సుహృదుఁడుగాని స్నేహితుఁడుగాని నీ కెవ్వఁడును లేఁడు. ఇది నిజము) 'రాక్షసా! నేను హితముఁగోరి వలదని నిన్నెంతవారించిచెప్పుచున్నను నామాట నీమనసున కెక్కకున్నది. మృత్యువుదాపించినవారలు చచ్చినట్టె గదా. చచ్చినవారివలె వారును సుహృదులు చెప్పుహితోక్తులను వినరు' అనెను. ఇది పదునాఱవసర్గము.

[*విభీషణుఁడు మంత్రిసహితుఁడై రామలక్ష్మణు లున్న యెడకుఁ
బోఁగా వానరులు ప్రహరింపఁదలఁచుట.
సుగ్రీవుఁడు విభీషణునిరాక రామునకుఁ దెలిపి వాఁడు వధ్యుఁ
డనుట. రాముఁడు విభీషణునిగుఱించి సకలవానరుల
మతములడిగి తుదకు హనుమంతునిమతము
చొప్పున విభీషణునిఁ గయికొనఁదలఁచి
యతనిఁ జేర్ప నియోగించుట.]

† రావణునితమ్ముఁ డగువిభీషణుఁడు రావణునితో నిట్లు పరుషవచనములాడి యంత ముహూర్తమున రాముఁడును లక్ష్మణుఁడు నున్నచోటికి వచ్చినవాఁడయ్యెను.

అభయప్రదానసారము.

* 'ఆనుకూల్యస్య సంకల్పః ప్రాతికూల్యస్య వర్జనమ్ । రక్షిష్యతీతి విశ్వాసో గోప్తృత్వవరణం తథా । ఆత్మనిక్షేపకార్పణ్యే షడ్విధా శరణాగతిః' శరణాగతికి ఆనుకూల్యసంకల్పము మొదలయిన యంగములు ఆఱు. శరణాగతి సేయుచున్న యీవిభీషణుఁడు ఆయంగములలో ఆనుకూల్యసంకల్పము ప్రాతికూల్యవర్జనము అనురెండును జేయుట ఈయెనిమిదిసర్గములచే చూపఁబడెను. రామునకు సీతనిచ్చి శరణుచొచ్చుటయే ఆనుకూల్యమును సంకల్పించుకొనుట. అనఁగా తనప్రాపమునకు అనుకూలమయినదానిని జేయఁదలఁచుకొనుట. రావణుని వానిదేశమును విడుచుటయే ప్రాతికూల్యమును వర్జించుట. అనఁగా ప్రతికూలమైనదానిని విడుచుట. విభీషణుఁడు మాటిమాటికి రావణున కుపదేశము సేయుటవలన (రక్షిష్యతీతి విశ్వాసః) రక్షించు ననెడి విశ్వాసమును చూపఁబడెను. ఇఁక కార్పణ్యమునుజూపుచు శరణాగతి స్వరూపమును దెలుప నుపక్రమించుచున్నాఁడని తెలియునది.

† ఇందులకు 'ఇత్యుక్త్వా పరుషం వాక్యం రావణం రావణానుజః। ఆజగామ ముహూర్తేన యత్ర రామస్సలక్ష్మణః' అనిమూలము. విశేషార్థము —(ఇతి) ఇట్లు 'ప్రదీయతాం దాశరథాయ మైథిలీ' 'రామునకు సీత నిమ్ము' అని రామునకు సీతనిచ్చు కర్తవ్యమైనది మిక్కిల సుకరముగా నుండుటనుము 'యావన్న గృహ్ణన్తి శిరాంసిబాణాః' 'రామునిబాణములు సీతలలను దీయకమునుపే' అని యాకర్తవ్యమును చేయనియెడలఁ గలుగు ప్రత్యవాయమును (ఇతి) అని బుద్ధి మరల ననువదించుచున్నాఁడు. (పరుషం) ప్రియ

రాంద్రతోఁ గూడియున్న వారలకు సుఖావహమయిన మలయమారుతము విరహిజనులకు దుఃఖకరమయి నట్లు, విభీషణుఁడు చెప్పినమాట హితమగుటచే సుఖకరముగా నుండవలసినదయ్యు రావణుఁడు దుష్టుఁడుగాన యతనికిఁ బరుషముగానే యుండినది. (వాక్యమ్) అర్థపూర్ణమైనది వాక్యమనఁబడును. హితోపదేశము పరిపూర్ణముగాఁ గలది—ఇట్టివాక్యమును (ఉక్త్వా) చెప్పి-'హితము దెలిపినతోఁబుట్టువయిన వాఁడు తనయన్నను అపకీర్తిం బొంది యుండఁగా దిగవిడిచినాఁడు' అను నపకీర్తిని దొలఁగించుకొన శక్యమగునంతవఱకును జెప్పి, ఆ చెప్పినహితము పరుషముగా నుండుటకు హేతువేమనఁగా (రావణమ్) తనవరబల భుజబలములవలనఁ బ్రబలుఁడని దుర్బలులని విచారింపక యెల్లవారిని నలిపి యేడ్పించునట్టివానికి పగవారిబలమును జెప్పఁగా పరుషముగానుండునని చెప్పనేల. (రావణానుజః) రావణాసురుఁడు పుట్టిన కడుపునుండియే పుట్టినవాఁడే యయ్యుఁడీ సత్త్వ త్రయుఁడైనవాఁడు చెప్పఁదగినట్టిహితమును చెప్పుచున్నాఁడని బుద్ధి విభీషణుని పొగడుచున్నాఁడు. హితము చెప్పువిషయమున పెద్ద పిన్న యని విభాగ మక్కఱలేదు. తెలిసినవాఁడు తెలియనివానికిఁ జెప్పవలసినదంతియే న్యాయము, (అజగామ) వచ్చెను. 'జగామ' అనుట యొప్పి యుండఁగా 'అజగామ' అననేల యనఁగా రావణునిగోష్ఠియందు తనకు సంబంధము లేకుంటవలనను రామగోష్ఠి తనకు స్వగృహముగుటచేతను, స్వగృహమునకు 'వచ్చె' ననుటయే యొప్పును గాన 'అజగామ' యన్నాఁడుగాని 'జగామ' యనలేదు. (ముహూర్తేన) కొంతసేపటిలో 'వరం హుతవహజ్వాలాపఞ్జరాన్తర్వ్యవస్థితిః । న శౌరిచిన్తావిముఖజనసంవాసవైశసమ్' 'అగ్నిజ్వాలలనెడి పంజరమునందు నుండుటయు మంచిదికాని విష్ణుధ్యానపరాఙ్ముఖులగువారితో నుండుటమాత్రము మంచిది కాదు.' అను న్యాయము చొప్పున నిప్పుపడినయింటిలో కాలు పెట్టలేనట్లు రావణునిగోష్ఠిలో నిమిషమయినను నిలువఁజాలకుండుటయు, దూడను కట్టినత్రాటినుండి విడిచిపుచ్చఁగానే యది తల్లిపొదుఁగును మూతితో ముట్టకమునుపు నడుమ నెచ్చట నెచ్చోటను గన్నెత్తియుఁ జూడక పరుగిడివచ్చునట్లు విభీషణుఁడు అతివేగమున రామునొద్దకుఁ బోవుటయు తెలియుచున్నవి. (యత్ర రామః) రాముఁ డెచ్చటనుండెనో యచ్చటికి, రామసంబంధము కంటెను రాముఁడున్న దేశమే ఉద్దేశ్యమని చెప్పఁబడినది. 'సుభగశ్చిత్రకూటోఽసౌ గిరిరాజోపమో గిరిః । యస్మిన్ వసతి కాకుత్స్థః కుబేర ఇవనన్దనే' అని రామవాసమువలన చిత్రకూటము ప్రాప్యమయినటువలె దీని దెలియునది. (సలక్ష్మణః) లక్ష్మణునితోఁ గూడినరాముఁడున్నాఁడో-ఇందు రామునికి లక్ష్మణుఁడు నిరూపకుఁడుగా నుండువిధము చెప్పఁబడినది. దీనిచే నాశ్రయింపఁబడినవానికి తన్నాశ్రయించినవాని విడువఁజెల్లదని తెలియుచున్నది. ఆశ్రయించుటకుఁ బోవువానికి రాముఁ డపూర్ణుఁడుగా నుండకుండునట్లు అతనియొద్ద లక్ష్మణుఁడు పురుషకారభూతుఁడై యున్నాఁడనుటయు చెల్లును. తమ్మునిమాట వినని రావణుగోష్ఠిలోనుండిన దుమ్ముదులుపుకొని తమ్మునిమాటఁ జెప్పిన నడుమ రామునిగోష్ఠిలోఁ బ్రవేశించినాఁడనియుఁ జెప్పవచ్చును. ఈశ్లోకమువలన భగవద్భక్తి గలవానికి భగవద్విముఖులందుచోటు త్యాజ్యమనియు భగవత్సన్నిధిగల ప్రదేశమే ప్రాప్యమనియుఁ జెప్పఁబడినది. లేక భగవద్దేశమయినను భాగవతాభిమానము లేనిదేని పరిత్యాజ్యమగుమగాన భాగవతుఁడగు లక్ష్మణునిసాన్నిధ్య మిట చెప్పఁబడినది.

ఇట విచారింపవలసిన దేమనఁగా:—విశ్రవస్సు వరప్రదానమువలన సమస్తధర్మసమూహముల గాంచి, 'విభీషణస్తు ధర్మాత్మా నతు రాక్షసచేష్టితః' 'విభీషణుఁడుమాత్రము ధర్మాత్ముఁడే కాని రాక్షసచేష్టలుగలవాఁడుగాఁడు' అని యచ్చటచ్చట ధార్మికుఁడుగాఁ బొగడంబడియున్న విభీషణుఁడు తనకు న్నయగుటచే 'జ్యేష్ఠభ్రాతా పితృసమః' అన్నట్లు తండ్రివంటివాఁడైన తన్ను చిన్ననాఁటనుండి పోషిం

చినవాఁడు నగురావణుని, వానిశత్రువు మిక్కిలి సమీపించియుండఁగా, అల్పబుద్ధి గలవాఁడువలె ఇట లున నెట్లు దిగవిడిచినాఁడు? ఎట్లో దిగవిడిచినను విడుచుఁగాక. అతనిని ప్రహరింపనున్న రామునొద్దకు బోవుట యుక్తముగాదు. అటపోయినను బోవుఁగాక. అన్నయొక్క స్థానముఁగోరుట యుచితముగాదు కోరినను గోరనీ. అన్నను వధించునుపాయమును దెలుపుట యుక్తముగాదు. ఇందులకు కొందఱు "రావణుఁడు మితిలేనిదోషములచే దూషితుఁడుగాన 'గురోరప్యవలిప్తస్య కార్యాకార్యమజానతః। ఉత్పథం ప్రతిపన్నస్య పరిత్యాగో విధీయతే' గర్వితుఁడై మంచిచెడుగులు తెలియక తప్పుదారిని ద్రొక్కువాఁడు గురుడయినను పరిత్యజింపవచ్చును' అను న్యాయముచే విభీషణుఁడతని దిగవిడిచినాఁడందురు. వేదాంతగురువులు చెప్పునదేమన్నను:—బ్రహ్మవరప్రసాదమువలన విభీషణుఁడు విజ్ఞానమును బడసినవాఁడగుటవల రాముని సర్వవేదాంతవేద్యునిఁగాను, సర్వలోకేశ్వరభూతునిఁగాను, సర్వలోకశరణ్యునిఁగాను, ముక్తప్రాప్యునిగాను నారాయణాఖ్య పరబ్రహ్మముగాను, లోకముల ననుగ్రహింపఁగోరి యవతరించినవాఁడని నిస్సంశయముగా తెలిసియున్నాఁడు. అట్లె మండోదరి మొదలగువారును దెలిసియున్నవారు. ఇట్లు తత్త్వజ్ఞానసంపన్నుఁడైన యతనికి విశేషధర్మముయొక్క ప్రాబల్యమును సామాన్యధర్మముయొక్క దౌర్బల్యమును వివేచనచేఁ దెలిసియుండుటచే సామాన్యధర్మమును పరిత్యజించి విశేషధర్మమును పరిగ్రహించుట యుక్తమయున్నది. జ్యేష్ఠభ్రాత్రనువర్తనము త్రివర్గఫలసాధనమగుటచే జ్యేష్ఠానువర్తనము మూలమున పరమాత్మారాధనమందు పర్యవసించునని చెప్పఁబడియుండుటవలనను మోక్షమందు పర్యవసించినను పరమాత్మోపాసననకు అంగమగుటవలనను సామాన్యధర్మమగును. రామానువర్తనమన్ననో సాక్షాత్పరమాత్మనే యారాధించుటగుటవలనను, యజ్ఞాదిధర్మసాధ్యమగుటచే ప్రధానమగుటవలనను, విశేషధర్మమగును. ఈ రెండుధర్మములకును విరోధములేనపుడు, రెంటెనిని అనువర్తింపవలయును. విరోధము గలిగినపుడు, సామాన్యధర్మమును పరిత్యజించి విశేషధర్మమును అనువర్తింపవలయును. కాఁబట్టి విభీషణుఁడును 'నేనింతకాలమునుండి చేసిన రావణానువర్తనమును పరిత్యజింపకయే నాకు రామానువర్తనముగూడ సిద్ధించునా' యని శంకచేత ఆరావణునికి హితము మాటిమాటికి నుపదేశించెను. అట్లు చేసినను ఆరావణుఁడు అసురప్రకృతియగుటచే రామవైరమును పోఁగొట్టఁ దరముగాదని నిశ్చయించి 'ఇంకమీఁద నతనిని అనువర్తించుటచేత నాకు ఆత్మవినాశమగును. వీనింబట్టి నాకును రామునియెడల వైరముగలుగును' అని భయపడినవాఁడై 'పరంహుతవహజ్వాలా' అను న్యాయముచొప్పున అగ్నియందు కాలుపెట్టినట్లు అతిదుస్సహముగానున్న రావణునితోడి సంగతిని త్యజించెను. విశేషధర్మమయిన రామానువర్తనమును అంగీకరించెను. కాఁబట్టి యిట్లు చేయుట పరమధర్మమే యగుటవలన విభీషణుఁడు కృతఘ్నుఁడనెడి శంక కొంతమాత్రమవకాశములేదు. మఱియు నితఁడు రాజ్యకాంక్షచేత రాముని శరణుఁజొచ్చినవాఁడునుగాఁడు. రాజ్యము పేక్షించివచ్చినట్లు కానరాకున్నది ఎట్లన, శరణాగతిసమయమందు 'త్యక్త్వా పుత్రాంశ్చ దారాంశ్చ రాఘవం శరణంగతః' 'ఆలుబిడ్డలను దిగవిడిచి రాముని శరణుసొచ్చెను' అని యితరవిషయములందు తనకుఁగల వైరాగ్యమును అతఁడే కంఠోక్తముగా చెప్పియున్నాఁడు. పిమ్మట రామునితో నతఁడు విజ్ఞాపనము చేసికొనునపుడు, 'పరిత్యక్తా మయా లఙ్కా మిత్రాణి చ ధనాని చ। భవద్గతం చ మే రాజ్యం జీవితం చ సుఖానిచ' 'నేను లంకను మిత్రులను ధనములను దిగవిడిచితిని. నీయందే నారాజ్యమును జీవితమును సుఖములును ఉన్నవి' అని రామునే రాజ్యము మొదలయిన సర్వవిధపురుషార్థభూతునిఁగా పొందినట్లు చెప్పుటవలనను రాజ్యకాంక్షనుబట్టి వచ్చినవాఁడుగాఁడని తెలియుచున్నది. అయినను రాముఁడు విభీషణునితో 'అహం హత్వా దశగ్రీవం సప్రహస్తం సబాంధవమ్। రాజానం త్వాం కరిష్యామి సత్య మేతత్ బ్రవీమి

తే' అని యతఁడు కాంక్షింపని రాజ్యమును అతనికిఁ గావించునట్లు చెప్పుట రాముని కతనియందుఁగల శ్రే
మాతిశయము పట్టఁగూడలేక పొంగి పొరలివచ్చి యట్లు ఆనుషంగికభోగమును కొసంగునట్లు చెప్పినదియేఁ
గాని వేఱు కాదు. విష్ణుదేవుఁడు స్వప్రాప్తిరూపమగు ముక్తి కొఱకు భక్తులకు ఆనుషంగికములయిన భోగముల
నుగూడ 'ఆయురారోగ్యమర్థాంశ్చ భోగాంశ్చైవానుషంగికాన్। దదాతి ధ్యాయతాం నిత్య మపవర్గప్రదో
హరిః' అని యిచ్చునట్లు చెప్పుదురు. కావున విభీషణుఁడు కోరకున్నను రాజ్యమును రాముఁడే ఆనుషంగిక
భోగముగా తానే యిచ్చినాఁడని తెలియునది. కాఁబట్టి హనుమంతుఁడు విభీషణుంగూర్చి 'రాజ్యం ప్రా
ర్థయమానస్తు బుద్ధిపూర్వ మిహాగతః' అని రాజ్యమును వేఁడి వచ్చినాఁడనుటయు, రాముఁడు 'రాజ్యకాంక్షీ
విభీషణః' అని విభీషణునికి రాజ్యకాంక్ష గలయట్లు చెప్పుటయు, ఇదంతయు, రామభక్తివలన విభీషణు
ని నిజస్థితి గనుఁగొనలేక మనస్సు కలఁతనొందియున్న సుగ్రీవునకు అవ్యామోహము నుపశమించుటకై
నీతిశాస్త్రోక్తమగు రాజవృత్తాంతమును ప్రదర్శించుమాత్రమే యగును గాని వేఱు గాదని తెలియునది. హను
మద్రామవాక్యములకును విభీషణునివాక్యములకును పరస్పరవిరోధము ప్రసక్తించినపుడు అంతరంగ
బహిరంగములయందు అంతరంగమే బలీయమైనదను న్యాయమున అంతరంగమగు విభీషణునివాక్యమే
ప్రబలమైనది. కావున విభీషణునివాక్యము చెప్పిన రాజ్యకాంక్ష యతనికి లేదనుటయే యంగీకరింపఁద
గును. ఇట్లుండుటంబట్టియే 'నిన్ను రాజును జేయుదును' అని రాముఁడు చెప్పినందులకు బదులేమియుఁ
బలుకక విభీషణుఁడు 'రాక్షసానాం వధే సాహ్యం లంకాయాశ్చ ప్రధర్షణే। కరిష్యామి యథాప్రా
ణం ప్రవేక్ష్యామి చ వాహినీమ్' 'రాక్షసులను వధించువిషయమునను లంక నాక్రమించుటయందును తోడుప
డెదను. నా బలము కొలఁదిని, శత్రుసైన్యములం జొచ్చి యుద్ధమును జేసెదను' అన్నట్లు పరిచరించుటయే
మాత్రమే ప్రార్థించినాఁడు. ఉత్తరకాండమున రాముఁడు 'యావత్ప్రజా ధరిష్యన్తి తావత్త్వం వై విభీష
ణ। రాక్షసేన్ద్ర మహావీర్య లంకాస్థః త్వం ధరిష్యసి। శాపితస్త్వం సఖిత్వేన కార్యం తే మమ శాసనమ్।
ప్రజాస్సంరక్ష ధర్మేణ నోత్తరం వక్తుమర్హసి' 'రాక్షసేంద్రా! మహావీర్యా! విభీషణా! ప్రజలెందాఁకనుం
దురో యంతకాలము నీవును లంకయందు నుండుము. నీవు చెలికాఁడవని నీకీయాజ్ఞ చేసితిని. నాయా
జ్ఞను నీవు చేయవలయును. అదియేదన- ప్రజలను ధర్మము దప్పక సంరక్షింపుము. దీనికిమాఱాడ నీకుఁ ద
గదు' అని చెప్పుటచే విభీషణుని యనుమతి లేకయే బలవంతముగా నతనిని రాజ్యమును స్వీకరింపఁజేయుట
తెలియుచున్నది. ఇట్లు విభీషణుఁడు రామునిఁదప్ప మఱియొకటిని ప్రయోజనముగా లేనివాఁడు (అనఁ
గా అనన్యప్రయోజనుఁడు) అగుటంబట్టియే యితనికి రాముఁడు తనకులధనమగు శ్రీరంగనాథుని నొసం
గెను. మఱియు రాముఁడు ధర్మసంస్థాపనార్థమే యవతరించినవాఁడు గావున లంకయందు హతశేష
మయిన రాక్షసజాతిని సన్మార్గమునందు ప్రవర్తింపఁజేయుటకై నియోగించుటచేత విభీషణుఁడు రాజ్యము
నంగీకరించినవాఁడయ్యె. ఇదికూడ ఆజ్ఞను అనుసరించి చేయుట యగుటంబట్టి కైంకర్యములో చేరినదే
యగును విభీషణుని తాత్పర్యము. కాఁబట్టి ధర్మము యథార్థముగా దెలిసిన లక్ష్మణుఁడును సామాన్య
ధర్మముకన్న విశేషధర్మము బలీయమగుట తెలిసి, 'అహం తావన్మహారాజే పితృత్వం నోపలక్షయే। భ్రా
తా భర్తా చ బన్ధుశ్చ పితా చ మమ రాఘవః' యని సోపాధిక పితయగు దశరథుని పరిత్యజించి నిరుపాధిక సక
లవిధబంధుఁడగు రాముని తండ్రిగాఁ గయికొన్నవాఁడయ్యె. మఱియు 'అగ్రతస్తే గమిష్యామి పన్థాన
మనులోకయన్। అహం సర్వం కరిష్యామి జాగ్రతః స్వపతశ్చ తే' అని ఎందును భయము గలుగనట్టిమార్గముగా
నీముందుపోయెదను. నీవు మేలుకొన్నపుడును నిదురించునపుడును నీకు సర్వవిధకైంకర్యములను చేసె
దను.' అని రామపరిచరణమునే ఫలముగా ప్రార్థించినవాఁడయ్యె. 'స్వభ్రాతుశ్చరణౌ గాఢం నిపీడ్య ర

*అంత నట్లు అగ్నినుండి చల్లనికొలంకులోఁ బడుటకుంబోలె వడిత్వరతో వచ్చుచున్న వాఁడును పొడవునను బలుపునను మణులు పొదిఁగినకాంచనాభరణములను మేరు

ఘునన్దనః' అని రాముశరణమునుఁ జొచ్చినాఁడు. అట్లె విభీషణుఁడును సోపాధికబంధుఁడగు భ్రాతను త్యజించి కైంకర్యాపేక్షచేతనే సర్వవిధసహజబంధుం డగురాముని శరణుసొచ్చెనని తెలియునది. కావుననే రామప్రాప్తి నపేక్షించి యతఁడు రావణుని పరిత్యజించువేళయందు 'అన్తరిక్షగతశ్శ్రీమాన్' అని శ్రీమంతుఁడుగా ప్రశంసింపఁబడెను. 'సతు నాగవరశ్శ్రీమాన్' అని శేషుఁడును, 'లక్ష్మణో లక్ష్మిసంపన్నః' అని లక్ష్మణుఁడును శ్రీమంతులుగా ప్రశంసితులయినట్లె విభీషణుఁడును 'శ్రీమాన్' అనఁబడెనని తెలియునది. కాఁబట్టి విభీషణునియందు అధర్మము గలదని శంకింపరాదు. అయినను విభీషణుఁడు రామలక్ష్మణులు నాగపాశబంధములచే మూర్ఛితులై యున్నపుడు వారలం జూచి 'యయోర్వీర్యముపాశ్రిత్య ప్రతిష్ఠా కాంక్షితా మయా। తా వుభౌ మమనాశాయ ప్రసుప్తౌ పురుషర్షభౌ॥ జీవన్నద్య విపన్నోఽస్మి నష్టరాజ్యమనోరథః। ప్రాప్తప్రతిజ్ఞశ్చ రిపుస్సకామో రావణః కృతః' 'ఎవరిపరాక్రమమును నమ్మి నేను రాజ్యమున ప్రతిష్ఠ గోరితినో యాపురుషతిలకు లిరువురును నేను నశించుటకై నిదురవోయిరి. నేను జీవించి యున్నను రాజ్యమునుగూర్చి యాశ నశించి విపత్తిపాలయితిని. పగవాఁడయిన యారావణుఁడు తన ప్రతిజ్ఞను చెల్లించుకొని కోరిక యీడేరినవాఁడయ్యె' అని తనకు రాజ్యము నశించెనని నిర్వేదపడుట యెట్లు పొసఁగు'' నని యడుగవచ్చును. కాని యీప్రశ్నము సరికాదు. ఇందు ప్రతిష్ఠాశబ్దమునకు రామకైంకర్యపరముగా నర్థమగును. 'నష్టరాజ్యమనోరథః' అనుచోటఁగూడ 'భవద్గతం మే రాజ్యమ్' 'నారాజ్యము నీయందున్నది' అని చెప్పఁబడిన కైంకర్యసామ్రాజ్యమే యగునుగాని లంకారాజ్యము గాదు. దీనింబట్టి 'రాజ్యం ప్రాప్స్యసి ధర్మజ్ఞ లఙ్కాయాం నాత్ర సంశయః' 'ధర్మజ్ఞా! లంకారాజ్యమును బొందఁగలవు. ఇందుకు సందేహము లేదు' అని సుగ్రీవుఁడు విభీషణునితో చెప్పినమాట విభీషణుని భావము తెలియనందుచేతఁ జెప్పినదిగా గ్రహింపవలయును. కాన దోషమిలేదు అందురు. కావుననే విభీషణుఁడు ఎనుబదినాలుగవసర్గమున 'యదాజ్ఞప్తం మహాబాహో త్వయా గుల్మనివేశనమ్। తత్తథానుష్ఠితం వీర త్వద్వాక్యసమనన్తరమ్' అని చెప్పుచున్నాఁడని తెలియునది.

* ఇందులకు 'తం మేరుశిఖరాకారం దీప్తామివ శతహ్రదామ్। గగనస్థం మహీస్థాస్తే దదృశుర్వానరాధిపాః' అనిమూలము. విశేషార్థము:—రావణునొద్దనుండి విభీషణుఁడు పయికెగిరినపుడే సుగ్రీవాదులతనిని జూచిరనుచున్నాఁడు—(తం) కాలుచిచ్చునుండి తప్పించుకొన్నవాఁడు చల్లనిమడుఁగులోఁ బడుటకై వచ్చునట్లు, తనయభినివేశమంతయుఁ దోఁచునట్లుగా వచ్చువానిని, (మేరుశిఖరాకారమ్) మేరుపర్వతపుశిఖరమువంటి యాకారముగలవానిని, పొడవు బలుపు మిక్కిలిగా నుండుట మొదలగువానిచే మేరుశిఖరముతోఁ బోలిక చెప్పఁబడెను. మఱియు, ప్రతిపక్షత్యాగలాభముచే (అనఁగా నెక్కలుపోవుట గలుగుటచేనని పర్వతపరముగా నర్థము. పగవానిని విడుచుట లభించుటచేనని విభీషణపరమైనయర్థము.) స్థిరుఁడై యుండుట ప్రకాశించుచుండుట పారతంత్ర్యమును దోఁపించుట యను నీస్వభావములచే మేరుశిఖరాకారుఁ డనఁబడెను. ఇట్లు మేరుశృంగమువలె రామునియొద్దకు వచ్చుటచే రామునికి శృంగము (అతిశయము) లభించుటయు రావణునికి శృంగము (అతిశయము) భంగమగుటయు చెప్పఁబడినవయ్యెను. (దీప్తామివ శతహ్రదామ్) వెలుఁగుచున్న మెఱుపుఁదీఁగవలె నున్నవాఁడు—మిక్కిలి తేజస్సువలనను ఆకాశమున సంచరించుటవలనను మెఱుపుఁదీఁగ దృష్టాంత మియ్యఁబడెను. దీనిచే రామభక్తులగువారలు మమ్ము ప్రవేశింపఁజేయరో యని మెఱుపువంటికంపమును, ప్రవేశపెట్టఁగయెడల నిలు

శిఖరమువలె నున్నవాఁడును ప్రతిపక్షులనుమూలి తనపక్షము నొందుటంబట్టి మేరు శిఖరమువలె స్థైర్యమునొందినవాఁడును అతిప్రకాశముతో నాకాశమున సంచరిం చుటవలన 'రామభక్తులగు వానరులు నన్ను రామునొద్దకుఁ బోనిత్తురో పోనియ్యరో' యని భయమున వడవడవడంకుటచే మెఱుపుంబోలె నున్నవాఁడును నాకాశగతుండు నయినవిభీషణుని లంకనుండి యాకాశమునకు లేచినపుడే నేలనున్న వానరులందఱు చూచిరి. (అతఁడు మేఘమువలెను పర్వతమువలెను గనుపట్టుచు, దేవేంద్రునకుఁబోలె పరాక్రమంబుగలిగి సమస్తాయుధములుధరించి దివ్యభూషణభూషితుఁడై యుండెను. భయంకరపరాక్రము లయినయతనియనుచరులు నలుగురుఁగూడ సర్వాయుధములనుదాల్చి నానాభూషణభూషితులై యుండిరి) * ఎట్టివారికిని నెదిరింప

పోపఁజాలమని మెఱుపువలె త్వరపడుటయు వ్యంజితము లగుచున్నవి. ఇతని కాంతికి పట్టిమెఱుపు దృష్టాంతముగాఁ దోఁపమిచే 'దీప్తామ్' అని దానికి విశేషణ మెక్కువగాఁ గూర్చినాఁడు. దీప్తమైనమెఱుపే అతనితో సాటిచెప్పిన చెప్పవచ్చునని అభూతోపమ. దీనివలన 'మేరుశిఖరాకారమ్' అనుపదమందు అర్థసిద్ధమైన ప్రకాశము, ఇచట 'దీప్తా...ప్రాదామ్' అని శబ్దసిద్ధము చేసినాఁడు. (గగనస్థమ్) ఆకాశమం దున్నవానిని-లంకనుండి కాలెత్తిపెట్టి యాకాశమున కెగిరినపుడే చూచినవారనుట, (మహీస్థాః) భూమియం దున్న వానరులు చూచిరనుట. భూమియందు మట్టు కావలి యుండుటకుమాత్రమే నియమింపఁబడినవారయ్యును ఆకాశమందును కావలి కాఁచువారై యం దున్నవానినిగూడఁ జూచిరి; అని వారియొప్పరికయొక్క యతిశయమును చెప్పుచున్నాఁడు. లేక అచ్చటచ్చట వృక్షములం దున్న వానరులు అందఱును అప్పుడే ఆకాశమం దున్నవానినిజూచి రామునిఁ జాట్టుకొనిరి. (తే దదృశుః) వారు చూచిరి—ఒకరుచూచి యొకరికి చెప్పినను అందఱును తుదకు చూచినట్టివారే యగుదురు; కాని యట్లు చూచినవారుకాక అందఱును ఒక్కమ్మడిగానే కన్నారఁ జూచిరనుట; (వానరాధిపాః) వీరు మిక్కిలి యొప్పరికతో నుండుటంజూచి ఋషి వానరాధిపులని పొగడుచున్నాఁడని తెలియునది. దీనిచేత విభీషణుఁడు ప్రతికూలురసమూహామునుండి వెడలివచ్చుట యను ప్రయోజనమేకాక యనుకూలురకటాక్షములకును గోచరుఁడగుటయు లభించినాఁడని చెప్పఁబడినదయ్యె.

* ఇందులకు 'తమాత్మపఞ్చమంవృష్ట్వా సుగ్రీవోవానరాధిపః । వానరైస్సహదుర్ధర్ష శ్చిన్తయామాసబుద్ధిమాన్' అనిమూలము. విశేషార్థము:—సుగ్రీవుఁడు లంకాపురినుండి వచ్చుటయు ఆయుధసన్నాహముతో నుండుటయుఁజూచి విభీషణుఁడు ప్రహరించుటకే వచ్చుచున్నాఁడని యాలోచనను వానరులతో నాలోచించుచున్నాఁడు. (తమ్) మిక్కిలి యభినివేశముతో వచ్చియేకాక నిలువోపఁజాలకున్నట్టి యనుకూలునిఁ జూచియే అతిమాత్రము సుగ్రీవుఁడు శంకించినాఁడుసుమీ, (ఆత్మపఞ్చమమ్) అనలుగురితోడ తానైదవవాఁడు. అనలుఁడు శరభుఁడు సంపాతి ప్రఘసుఁడు అను నలుగురుమంత్రులతోఁ గూడినవాఁడనుట. విభీషణుఁడు వారలసంఖ్యను పూరించినమాత్రముచే వారలలోఁ ప్రధానుఁడైయుండుట చెప్పఁబడినదిగాని రామునియందలి ప్రేమముజూడఁగా అందఱును సమానులే. (సుగ్రీవోదృష్ట్వా) సుగ్రీవుఁడుచూచి.సుగ్రీవుఁడు కటాలున తలయెత్తిచూచినపుడు అతనికంఠశోభ యేమందునని ఋషి పొగడుచున్నాఁడు.(వానరాధిపః) వానరులకెల్ల నధిపతియైనవాఁడు—అట్లుక్రమముగా లేచిమాచుట వానరసేనకుఁగూడ తానే రక్షింపవలసినవాఁడగుటచేతను రామునియందలి ప్రీతిచేతను అని తెలియునది. మఱియు 'రాఘవార్థేపరాక్రాన్తాః న ప్రాణే కురుతే దయామ్' 'రాముని ప్రయోజనమువిమ

రానివాఁడగు వానరాధిపతి సుగ్రీవుఁడు, నలుగురుమంత్రులతోఁ దానైదవ
వాఁడై వచ్చువిభీషణుం జూచి బుద్ధిమంతుఁడు నగునుగాన వానరులతోఁగూడి
యాలోచనము సేసెను. * అతఁడు ముహూర్తము సేపు ఆలోచించి హనుమం
తుఁడు మొదలగు నావానరుల నందఱనుజూచి యుత్తమంబయిన వాక్యమును
† 'ఈరాక్షసుఁడు సర్వాయుధములను ధరించినవాఁడై నలుగురు రాక్షసులతోఁ

యుమందే పరాక్రమము చూపువారలై, తమప్రాణమునందును దయచూపరు' అని రామవిషయమం
దింత ప్రావణ్యముగల వానరులకంటెను తానే నిరవధికప్రీతి రామునియెడలఁ గలవాఁడనుట తెలియు
చున్నది. (దుర్ధర్షః) ఎదిరింపరానివాఁడు—శరణుసొచ్చినవానికిఁగూడ వెనుకకాలు పెట్టి నడుంకునట్లు
గా క్రిందుపఱుపరానివాఁడైయుండువాఁడు, అట్టి తనక్రిందుపఱుపరానివేంద్రమును దోఁచునట్లు చింతయం
దు మునిఁగినాఁడనుట. (బుద్ధిమాన్ వానరైస్సహ చిన్తయామాస) బుద్ధిమంతుఁడగు సుగ్రీవుఁడు వానరు
లతోఁగూడి యాలోచించెను. తానొక్కఁడే యాలోచింప సమర్థుఁడైయుండియు కార్యగౌరవమునుబట్టి
వారలతోఁగూడి యాలోచించెననుట. (బుద్ధిమాన్ చిన్తయామాస) దూతయో, అర్థుఁడో, ఎదిరియో
యని చింతించెను. వచ్చువానియొక్క ముఖవికాసాదులచేత దుష్టుఁడుగాఁడని నిశ్చయింప సమర్థుఁడ
య్యును రామవిషయమునఁగల ప్రేమపారవశ్యముచే చింతయందు మునిఁగినాఁడు. స్వామికి ఏమివచ్చు
నోయని చింతకొందుటయె ప్రశస్తబుద్ధికలిమిగాన 'బుద్ధిమాన్' అనఁబడియెనని తెలియనది.

* ఇందులకు 'చిన్తయిత్వా ముహూర్తంతు వానరాంస్తానువాచహ। హనుమత్ప్రముఖాన్ సర్వా
నిదం వచన ముత్తమమ్' అనిమూలము. విశేషార్థము.-విభీషణుఁడు సపరికరముతో సమీపమునకువచ్చి
యుండఁగా ఆలోచనముచే జాగుతగదు. జడితిగా మనస్సున నిశ్చయించి మంత్రులు మొదలగువారికి
తాను నిర్ణయించినది చెప్పుచున్నాఁడు.—(చిన్తయిత్వా) చింతి నిశ్చయమునందే పర్యవసించినది గనుక
నిచట చింతించియుండఁగా 'వీఁడు చారుఁడుగాఁడు మారియుఁగాఁడు మఱి శాధకుఁడే'యని నిశ్చయించి
యనియర్థము. (ముహూర్తం) అల్పకాలమున-రావణుఁడు 'సముద్రమువవ్వలిగట్టున కోటముఱుఁగులేని
పట్టెపయులునందు రాముఁడున్నాఁడు. వానిని శీఘ్రముగా చంపిరమ్మని పినిపిబంపినాఁడు. కావున ఆలో
చించుచు ఆలస్యముచేసినయెడల వీఁడు మీఱిపోవు నని జడితిగా ఆలోచించినవాఁడనుట. ఇట 'తు'శబ్ద
ము'నిశ్చయము చేసినపిమ్మట పూర్వదశకంటె విలక్షణమైన దశయుండుటతోఁ బొందుచున్నది.(తాన్
వానరానువాచ) ప్రేమపరవశులయిన యావానరులతో చెప్పెను. (హ) స్వామి యగు సుగ్రీవునియొ
క్కయు అతనిపరికరముయొక్కయు నదుపాయముప్రకారమును జూచి ఆశ్చర్యకరముగా నున్నదని
యభినందించుచున్నాఁడు. (హనుమత్ప్రముఖాన్) హనుమంతుఁడు మొదలగువారికి చెప్పెను. గౌర
వింపవలసినకాలమున 'జామ్బవత్ప్రముఖాన్' 'జాంబవంతుఁడు మొదలగువారు' అనవలయును.
ఆలోచన సేయుకాలమున బుద్ధిమంతుఁడే ప్రధానుఁడుగాన బుద్ధిమంతుఁడగుహనుమంతుఁడు మొదలగు
వారిని జెప్పినాఁడు. (సర్వాన్) రామునియెడల ప్రేమాతిశయమున అందఱును సమానులే కావున 'స
ర్వాన్' అన్నాఁడు. (ఇదంవచనమ్) ఈమాటను—మాటయొక్కయర్థ మటుండనిచ్చి యా పలుకుపొం
దికచేతనే చెవుల కింపయియుండుటను జూచి యభినందించుచున్నాఁడు. (ఉత్తమం) సర్వోత్కృష్ట
మైనమాటను జెప్పినాఁడని యర్థము.

† ఇందులకు 'ఏష సర్వాయుధోపేత శ్చతుర్భి స్సహరాక్షసైః। రాక్షసోఽభ్యేతి పశ్యధ్వ మస్మా
న్హన్తుం నసంశయః' అని మూలము. విశేషార్థము:—తాను నిర్ణయించినప్రకారమును యుక్తియుక్త

గూడ నెదురుగా వచ్చుచున్నాఁడు. చూడుఁడు. మనలను జంపుటకే వచ్చుచున్నాఁడు. ఇందులకు సందేహములేదు' అని చెప్పినవాఁడయ్యెను.* సుగ్రీవుఁడు చెప్పినమాటను విని యా వానరోత్తములందఱును లెటాలున నిది యది యని పాటింపక చేతికందిన

ముగఁ జెప్పుచున్నాఁడు:—(ఏషః) బాధపెట్టుటకు నెప్పుడును మూలమై యుండు క్రౌర్యము వీని యాకారమున దోఁచుచున్నది. (సర్వాయుధోపేతః) మనస్సునందు క్రౌర్యమునకు ననుకూలము లయిన హింసాపరికరములచేతను పూర్ణుఁడైనవాఁడు-'ఉత్పపాతగదాపాణిః' అని ఒకగదను పట్టుకొని వచ్చినవాఁడైయుండఁగా సర్వాయుధోపేతుఁ డనుట యెట్లు? అన్నచో అనుకూలుఁ డైనయతనిని ప్రతికూలుని గాశంకించినట్లి అతనియొక్క యాయుధమే రామునివలని క్షేమాంధత్వముచేత సుగ్రీవునికి అనేకాయుధములుగాఁ దోఁచియుండవచ్చును. లేక ఆయుధమును చేతపట్టుకొనియున్న చాతుర్యముఁజూడఁగా సమస్తాయుధములందు పరిశ్రమయు గలవాఁడని చెప్పినట్లును దలఁపవచ్చును. స్వామి యగురాముని పీడించుటకు చక్కఁ బ్రహ్మాస్త్రమువంటిదయిన శరణాగతి వీనిహస్తమునమున్న దనుతలంపుచే నట్లు చెప్పియుండవచ్చును. (రాక్షసః) రాక్షసుఁడు, 'సర్వజాతిషు క్రూరాః' అన్నట్లు రాక్షసుఁ డనుట క్రిందఁ జెప్పిన క్రౌర్యము జాతిప్రయుక్తమని తెలుపుటకు, (చతుర్భిస్సహ రాక్షసైః) నలుగురు రాక్షసులతోడ—వీని యుద్ధకౌశలము చూడుఁడు. పెద్దసేనతో బోయినయెడల కాలుకట్టుపడును. ఒంటిగా వచ్చినచో తప్పించుకొని బోవరాదు. అని పరిమితమైన బలముతో వచ్చినవిధము చూచితిరా! (రాక్షసైః) తన క్రౌర్యమునే యనుసరించు సజాతీయులనే తోడ్కొనివచ్చినాఁడు. (అభ్యేతి) పెనుదీయక తనయింటిలోఁ జొచ్చునట్లు లక్ష్యపెట్టక చొచ్చి వచ్చుచున్నాఁ డనుట. దీనిచే చటుక్కున పరిహరింపవలయునట్లు వచ్చినాఁడనుట, (పశ్యధ్వమ్) నేను మీకు చెప్పవలెనా? మీ ముఖములందు కన్నులులేవా? (అస్మాన్ హన్తుం) మనల నందఱను జంపుటకు-మనలో నెవ్వరినయినను జంపినయెడల తక్కినవారు జీవింపఁగలరు. మన కందఱకును మూలభూతుఁడైనరాముని చంపవచ్చినాఁడుగాన యతఁడు లేనిచో మనమందఱిని జంపినట్లియని బహువచనము. ఆరాముఁ డుండెనేని మన మెల్లవారమును లేకపోయినను కలిగింప సమర్థుఁడు. (ససంశయః) సాయుధుఁడై సపరికరుఁడై వచ్చుటచేత బాధకుఁడే యనుటకు సందేహములేదు. దూతలగువారు సాయుధులును సపరికరులును గారు కదా యర్థము.

* ఇందులకు 'సుగ్రీవస్య వచః శ్రుత్వా సర్వే తే వానరోత్తమాః । సాలానుద్యమ్య శైలాంశ్చ ఇదం వచనమబ్రువన్' అని మూలము. విశేషార్థము:—సుగ్రీవుని యాజ్ఞచొప్పున వానరు లుద్యోగించిరనుచున్నాఁడు—(సుగ్రీవస్య) సాహసకృత్యముల నిర్వహించువాఁడైన తమమహారాజుయొక్క, (వచః శ్రుత్వా) అనుమతినిబొంది, (సర్వే తే) వారందఱును - ఈరాక్షసుల వధింపవలయునని ప్రధానులును అప్రధానులును తారతమ్యములేక సమానముగా నుత్సాహము గలిగియుండిరి. (సర్వే వానరోత్తమాః) అన్నంతయే చాలియుండఁగా (తే) అనియుఁ జెప్పుటచే 'వారు' అని యింతమాత్రమే చెప్పవచ్చునుగాని, వారియుత్సాహ మింతయని కొలఁదియిడ వలవిగాదని భావము. (వానరోత్తమాః) రామభక్తివిషయమున సుగ్రీవునికంటె నతిశయించినవారు— ఉత్కర్షమునకు కపిత్వమును అపకర్షమునకు నేమత్వమును హేతువుగాదు. రామభక్తియే ఉత్కర్షమునకు సాక్షాద్ధేతువుగాన వానరోత్తము లనఁబడిరి. (సాలానుద్యమ్య శైలాంశ్చ) చెట్లను కొండలను ఎత్తికొని, చెట్లనియు కొండలనియుఁ జూడక చేతికందినవెల్ల నెత్తికొనిరి. వానిని వధించుటవిషయమున తమకుఁ గలిగిన యాదరాతిశయముచే ఒక్కొక్కని వేయివేల యాయుధపరికరయుక్తు లయిరనుట. రామకైంకర్యమున ననుకూలముగా వర్తించు

వృక్షములను పర్వతములను నెత్తికొని యతనితో * 'రాజా! శీఘ్రముగా నాజ్ఞయిమ్ము. నీవు రాజవుగాన నీయాజ్ఞ లేక మాకేమియుఁ జేయరాదు. ఈ దురాత్ముల మతేమి చేయుటకుఁగాదు; వధించుటకే వేగ యాజ్ఞయిమ్ము. వీరు మరల నాకాశమున కెగురనట్లు భూమిపైఁగూలి త్రెళ్లుదురుగాక. మనకు గెలుపే గలుగునా యనవలదు. వీ రల్పతేజులుగాన గెలుచుట యొకకష్టముగాదు' అనిరి. † వారిట్లు మాటలాడుకొనుచుండఁగా విభీషణుఁడు ఎవరేమియాడినను రాముఁడు రక్షింపక విడువఁ డనువిశ్వాసముచేత నామాటలన్నియుఁ బాటింపక యానముద్రపు నుత్తరపుగట్టునకు వచ్చి యాకసమునందె కంప మెంతమాత్రమును లేక నిలిచి

యుండు లక్ష్మణుఁడు ఒక్కతూరిసే ఛత్రచామరములను రెంటిని రెండుచేతులం దాల్చినట్లని తెలియునది. ఈరాక్షసులను జంపుటయే రామకైంకర్య మనికదా వీరున్నారు. కావున నే యట్టి కైంకర్యమున కుపయుక్తములయిన పరికరములను గయికొన్నారు. (ఇదంవచనమ్) ఈమాటను-తమకు శేషత్వము సిద్ధించుటకై శేషియగు సుగ్రీవుని యనుమతి యపేక్షితమైయుండఁగా దానినిగూడఁ గోరక వారివధమును నిశ్చయించుమాటను, (అబ్రువన్) చెప్పిరి. ప్రధానాప్రధానభావమునుగాని ఔచిత్యమునుగాని పాటింపక యంతయు నొక్కగుమిగాఁ జెప్పిరని యర్థము.

* ఇందులకు 'శీఘ్రం వ్యాదిశ నోరాజన్ వధాయైషాం దురాత్మనామ్। నిపతన్తు హతా యాఽద్ధరణ్యామల్పతేజసః' అనిమూలము. విశేషార్థము - (శీఘ్రం వ్యాదిశ) శీఘ్రముగా ననుమతియిమ్ము వీరిని జంపితీఱవలయును. మేమో అస్వతంత్రులము. నీ వనుమతియిచ్చుటకు జాగుచేసినయెడల స్వతంత్రులై చంపితిమని మాపారతంత్ర్యస్వరూపమునకు హానికలుగును. కాన యాహాని రాకుండునట్లు చటుక్కున అనుమతి యియ్యవలయును. (నః) మమ్ము-చెట్లు కొండలెత్తికొని వీరినిజంప నుద్యుక్తులై యున్నమమ్ము శీఘ్రముగా ఆజ్ఞసేయుమనుట. మీరే వధోద్యుక్తులై యుండఁగా నాయనుమతియేల? యనఁగా (రాజన్) రాజాజ్ఞనుగదా అనువర్తింపవలయును. (వధాయ) చంపుటకై పట్టి యూరక కట్టిపెట్టినయెడల నిచ్చటనుండి యెట్లయిన ననర్థముచేయుదురు. కాఁబట్టి వధించుటకే యనుమతి యియ్యవలయును. (ఏషాం దురాత్మనామ్) ఈదురాత్ములయొక్క వధమునకు-ఆకారముచేతనే వీరిదురాత్మత్వము తెలియుచున్నదిగదా. (నిపతన్తుహతాః) హతులై పడుదురుగాక-అంతయును మరల ఆకాశమునకు నెగురనట్లు భూమియందే పడియుండునట్లు గూల్తము. 'యుద్ధమున జయమో అపజయమో నిశ్చయములేదే. ఎట్లు వారితో యుద్ధము చేయవచ్చును?' అన్నచో (అల్పతేజసః) వారు అల్పబలులు-మనబలమంతయు గజములకు కబళము లగునంతటివారేకాన వారిని గెలువవచ్చును.

† ఇందులకు 'తేషాం సంభాషమాణానా మన్యోన్యం సవిభీషణః। ఉత్తరం తీరమాసాద్య ఖస్థఏవ వ్యతిష్ఠత' అనిమూలము. విశేషార్థము:—విభీషణుఁడు 'ఈ వానరులెట్టివారైనను అడనీ. సర్వజ్ఞుఁడును పరమకారుణికుఁడును సర్వలోకశరణ్యుఁడును నగు రాముఁడు నన్ను అవశ్యము రక్షించియే తీరును' అను మహావిశ్వాసముతో వారలాండోరులతో నాడికొనుమాటలను బాటింపక ప్రహరించుటకు వారు ఉద్యుక్తులై యుండినను వారికెదురుగా వచ్చెను. అట్లు సమీపించి వచ్చియు జంకులేనివాఁడై యంతటికిని తాను తెలియవచ్చునట్లుగా ఆకాశమునందే నిలిచెను. ఇట 'ఖస్థః' 'వ్యతిష్ఠత' అని రెండుమాఱులు 'స్థా' అనుక్రియను ప్రయోగించుట భయములేనందున కంపింపకయే నిలిచియుండుటను సూచించుచున్నది.

యుండెను. * విభీషణుఁడు ప్రాప్యంబగు నుపాయమును జక్కఁగా నెఱింగిన మహానుభావుఁడుగావున ఆకాశమునందుండియే యావానరోత్తములను వారిరాజగు సుగ్రీవునింజూచి యందఱును వినునట్లు పెద్దయెలుఁగున నిట్లనెను. † 'ఆహారనిద్రాభయమైథునములందు నియతిలేక దుర్మార్గమున నడచుచుండు రావణుఁడను

---

* ఇందులకు 'ఉవాచచ మహాప్రాజ్ఞ స్స్వరేణ మహతా మహాన్ । సుగ్రీవం తాంశ్చ సంప్రేక్ష్య ఖస్థ ఏవ విభీషణః' అని మూలము. విశేషార్థము.-తన్ను నిరసించుటకై పూనిన సుగ్రీవుని యతనిపరికరమును నుద్దేశించి తనయార్తియంతయు పెద్ద కంఠధ్వనిలో తోఁచునట్లుగా విభీషణుఁడు ఒకవార్త చెప్పుచున్నాఁడు.-(ఉవాచచ) చెప్పెనుగూడ-రాముఁడు స్వీకరించుటకు తనరాకయే చాలియుండఁగా మాటకూడఁ జెప్పినాఁడనుట. 'పద్భ్యామభిగమాచ్చ' 'కాలినడచి వచ్చుటవలనను' అని గుహుఁడు నడచివచ్చుటయె తనకు భారముగాఁ దలఁచుచున్న రామునకు అటుపై వాక్యముగూడ చెప్పుట ఉరిసినపుంటలో ఉప్పుపెట్టినట్లనుట. (మహాప్రాజ్ఞః) మిక్కిలి ప్రాజ్ఞుఁడు- ప్రాజ్ఞుఁడనఁగా హేయమిదియనియు ఉపాదేయమిదియనియు విభాగము తెలియుట. మహాప్రాజ్ఞుఁడనఁగా హేయముఁ ద్యజించి ఉపాదేయమును లభించుటకు వలయు నిశ్చితమైన యుపాయమును తెలియుట-అనఁగా రావణుని స్వభావమును రాముని కీర్తియు తెలిసి రావణుని విడిచి రాముని శరణుఁజొచ్చుటఁదగునని తెలియుట, రామలాభమునకు రామపాదములే నియతమైనయుపాయమని యుండుటయునగును. (స్వరేణమహతా) పెద్దస్వరముతో.- స్వరమునకు మహత్త్వమనఁగా ధ్వనిని విన్నపుడే శరణ్యుఁడే కాక దారిని పోవువారుకూడ మనస్సుకరఁగునట్టి యార్తితోఁగూడియుండుట. (మహాన్) స్వరమువలనఁ దోఁచు ఆర్తి కొలఁదిలేకుండుటే కాక ఆశ్రయించుటయందుఁ గల యార్తియు కొలఁది లేకున్నదనుట. ఆశ్రయము ఆర్తితో సమానమైనదనుట; (సుగ్రీవం తాంశ్చ సంప్రేక్ష్య) సుగ్రీవుని వారలనునుజూచి.-'మనలఁజంపవచ్చినాఁడన్న సుగ్రీవుని చెట్లు కొండలగువానిఁ గొని చంప నుద్యుక్తులయిన వానరులనుము, గొప్పగా చూచినాఁడనుట. ఏలనఁగా రామునిభక్తులు తన కుద్దేశ్యులు; మఱి వారే తనకు పురుషకారభూతులు గావలయును. మఱియు భక్తులైనవారు తప్పుమిచేసినగాని 'జ్ఞానీత్వాత్మైవ మే మతమ్' అని వారే తనకు ఆత్మవలె ధారకముగా భగవంతుఁడు చెప్పికొని యున్నాఁడుగాన యామాటను త్రోసిపుచ్చుటకు సాధ్యము కాదు. కాన భగవంతుని బహుమానమునకు పాత్రులయిన యాభక్తులను గొప్పగా చూచినాఁడనిభావము. లేక:—(మహాప్రాజ్ఞః) రాజా కృపాళుఁడైనను అతని యంతరంగుఁడయిక్కి పురుషకారముచేతనే అతనిని శరణుఁజొరవలయునను పరిజ్ఞానమును—వానరులు నాకు ప్రతికూలురై సంరంభించుటయు నావలని దైన్యముఁగాదు; రామభక్తిలేశమునుచేతనే కాన యది గుణమె యనుజ్ఞానమును—రామపరివారకులయిన వీరు నన్నంగీకరింపకేని రాముఁ డంగీకరించిననేమి? కాన రామునియంగీకారముకంటె రామభక్తులగు వీరిలో నంతర్భూతుఁడగుటయే పరమపురుషార్థము అనుజ్ఞానమును—గలవాఁడనుట (స్వరేణ మహతా) పురుషకారభూతులయిన యావానరుల కందఱకును సర్వలోకశరణ్యుఁడగు రామునకును తనయార్తరవము వినునట్లు మహాస్వరమునఁ జెప్పినాఁడనుట. రామవిషయము దిట్టె యార్తరవము నుచ్చరించుట భాగ్యాధికునకే కలుగునని చెప్పఁగోరి యట్టిస్వరమును 'మహాన్' అన్నాఁడు.

† ఇందులకు 'రావణో నామ దుర్వృత్తో రాక్షసో రాక్షసేశ్వరః । తస్యాహ మనుజో భ్రాతా విభీషణ ఇతి శ్రుతః' అని మూలము. విశేషార్థము:-ఇది మొదలుగా నైదుశ్లోకములచే శరణాగతికి అంగమైన స్వనికర్షమును (తనతక్కువపాటును) పరిగ్రహ పరిత్యాగమును (పరిగ్రహించియుండిన రావణా

నొక రాక్షసుఁడు గలఁడు. అతఁడు రాక్షసప్రభుఁడు. నేనతనికిఁ దమ్ముఁడను, తోఁబుట్టువను. నాపేరు విభీషణుఁ డందురు. *దురాత్ముఁడైన యారావణుఁడు, గర్భవాసాది దుఃఖ

దుల పరిత్యజించుటయును) జెప్పి శరణుఁజొచ్చుచున్నాఁడు. అందు ఈమొదటిశ్లోకమువలన ప్రతికూలుఁడగు రావణునకు తాను శేషమై యుండుటవలనఁ గలిగిన నికర్షమును అప్రతికూలునితో ద్రోసిపుచ్చరాని భ్రాతృత్వసంబంధమువలనఁ గలిగిన నికర్షమును స్వరూపముచేఁ గలిగిన నికర్షమును జెప్పుచున్నాఁడు. (రావణో నామ) 'రావయతీతి రావణః' అనివ్యుత్పత్తి; ఏడ్పించువాఁడు అని సకలలోకములను పిలుచునట్లు పేరే క్రూరముగానున్నది. పేరుమాత్రమే కాదు. వ్యాపారమును క్రూరమనుచున్నాఁడు. (దుర్వృత్తః) చెడునడవడిగలవాఁడు. ఆచారములేనివాఁడు-అనఁగా ఆహారనిద్రాభయమైథునములందు నియతిలేనివాఁడు,'నహీనాచారో௨హం నృపశుః' 'ఆచారముమాలిన నేను మనుష్యపశువను' అని యామునాచార్యులు చెప్పిరి. 'బుద్ధిరాచారవర్జితా' 'నీబుద్ధిఆచారముమాలినది' యని సీత చెప్పినది. జాతికూడ క్రూరమనుచున్నారు. (రాక్షసః) పూర్వోక్తదోషములు నడుమవచ్చినవిగాక జాతిచేతనే సిద్ధించినవికాన యవి వాఁడు తనజాతికి ధర్మములుగానే యెంచునుగాన వానికవి దోషములుగా చెప్పి తొలఁగించుటకు సాధ్యముకాదనుట. గొప్పజాతి గలవానికి వృత్తహాని కలిగినయెడల వానిజన్మము యొక్క మేలిమి నెత్తిచెప్పి దానిని తొలఁగింపవచ్చును. తక్కువజాతివానికి అది కులధర్మమగుటచే దోషమని చెప్పి పరిహరించుటకు సాధ్యముకాదనుట. తాను క్రూరుఁడగుటయేకాక, క్రూరులగు ననేక పరికరములతోను గూడినవాఁ డనుచున్నారు. (రాక్షసేశ్వరః) రాక్షసులకు రాజు—స్వతంత్రుఁడగుటచే ఒకరు చెప్పుహితమునకు చెవి యిచ్చువాఁడుగాఁడు. సజాతీయులు చేయుపాపమునకును ప్రవర్తకుఁడైనవాఁడు. దారికట్టి యడ్డదారిలో నడచువారికెల్ల నిలువ నీడయైనవాఁడనుట. 'వాఁడట్లయిన నీకేమి' యని యడుగఁగా చెప్పుచున్నాఁడు. (తస్యాహమ్) ఇట శేషషష్ఠి-అతనికి అతిశయమును గలిగించుటయేకదా శేషభూతునికి స్వరూపము. 'రాజ్యం చాహం చ రామస్య' 'రాజ్యముతోపాటి నేను రాముని వాఁడను' అని లక్ష్మణుఁడు రామునివిషయమై చెప్పినట్లు స్వరూపప్రాప్తమైన శేషత్వమును రావణుని యెడలఁ జూపితిని. (అనుజః భ్రాతా) వాఁడు పుట్టినకడుపులోనే పుట్టినవాఁడను. వాని కన్నయైతినేని వానియాజ్ఞ ననువర్తింపకుండవచ్చునుగాన కుచేలునివలె వానిదోషములతో నాకు సంబంధముండదు. వానికిఁ దమ్ముఁడనగుటచే వాఁడు బుద్ధిఁదలఁచిన సమస్తదోషములును వానియాజ్ఞచే నేను జేయువాఁడనయితిని. (విభీషణ ఇతి శ్రుతః) విభీషణుఁడని ప్రసిద్ధుఁడైనవాఁడు. రావణునితోడి సంబంధముచే వచ్చిన దోషమేకాక 'విశిష్టం భీషయతీతి విభీషణః' అనునట్లు బహుప్రకారముల భయంకరుఁడని లోకప్రసిద్ధుఁ డగువాఁడను. రావణునకు తనవలన వచ్చినదోషములుమాత్రమే గలవు. నాకో నేనై చేసిన దోషములేకాక వానితోడిసంబంధమువలనఁ గలిగి దోషములును గలిగియున్నవనుట. 'విభీషణస్తు ధర్మాత్మా' 'విభీషణుఁడు ధర్మాత్ముఁడు' అని ధార్మికుఁడు తాను లోకమునఁ బ్రసిద్ధిగలిగియు తన్నుఁ దాను జెప్పుకొన్నవిధ మిట్టిదని తెలియునది. ఇందు 'ఉపాయేష్వపసిద్ధ్యర్తిస్స్యాదపాయా వివిధాస్తథా । ఇతి యాగర్వహానిస్తద్దైన్యం కార్పణ్యముచ్యతే' అని గర్వహానిలక్షణమగు కార్పణ్యమనెడియంగ మిట చెప్పఁబడినది.

* ఇందులకు 'తేన సీతా జనస్థానాద్ధృతా హత్వా జటాయుషమ్। రుద్ధా చ వివశా దీనా రాక్షసీభిస్సురక్షితా' అనిమూలము. విశేషార్థము.-పూర్వోక్తములైనవి ప్రాయశ్చిత్తముచే తొలఁగింపవచ్చును. రావణుఁడుచేసిన యీదోషమున్ననో 'నక్షమామి' అని భగవంతుఁడు తాను క్షమింపనని చెప్పిన భాగవతాప

ముగూడ నెఱుఁగక గోముగాఁ బెరిఁగిన సీత అయోధ్యకంటె నానాభోగములకేకాం
తస్థలమగునని జనస్థానమునకు వచ్చియుండఁగా, అచటనుండి యపహరించుకొని యడ్డ
పడిన జటాయువును నూరక హింసింపక చంపనే చంపి యాబిడను చెఱఁబెట్టినాఁడు.
ఆయమ, పెట్టినకాలు నేతులు పెట్టినట్లియుండ, వివశయై, దుఃఖితయై, వికృతాకారల
యిన రాక్షసస్త్రీల కటికకావలియందుంపఁబడియున్నది. *నేను నతనికి 'సీతను రాము

చారము దోషము. ఇదిగూడ రావణుఁడు చేసియున్నాఁడనుచున్నారు. ఇట సీతాపహరణమే భాగవతా
పచారమని తెలియునది. (తేన) పూర్వోక్తములయిన సకలదోషములుగల యా రావణునిచేత-అట్టిదో
షములుగలవాఁడే కదా యిట్టిపాపప్రచురకార్యమునకు కొడిగట్టును. (హృతా) 'అనన్యా రాఘవేణా
హమ్' 'నేను రాఘవునకంటె వేరైనదానను గాను' 'జలాన్మత్స్యేవివోద్ధృతా' 'నీటనుండి యుద్ధరింపఁ
బడిన చేఁపలవలె' అని రామునినుండి బాపరానిదానిని బాపినాఁడు. (సీతా) నాఁగటిచాలువఁ బుట్టి
నది. గర్భవాసాదిదుఃఖములు లేమిచే పరమపదమునుండి తనయప్రాకృతస్వభావమును విడువకయే యిట
యవతరించినది గావున అత్యంతసుకుమారయైనది. (జనస్థానాత్) పువ్వులుగోయుట మొదలైనభోగ
ములకు ఏకాంతస్థలమగుటచే అయోధ్యకంటె ఉత్కృష్టమైనదిగా సమ్మతమైన జనస్థానమునుండి, (జటా
యుషంహత్వా) జటాయువునుజంపి—'మమప్రాణాహి' 'ఆత్మైవ మేమతమ్' అని భగవంతుఁడు తన
ప్రాణములుగాను తనయాత్మగాను తనయభిమతులను జెప్పికొనును. అట్టి భగవదభిమతుఁడైనవానిఁ జంపి-
సీతతోఁగూడ జటాయువుమైతము చెఱసాలఁ బెట్టినవాఁడేని యప్పనా జటాయువును విడిపింపవచ్చు
ను. అట్లుచేయఁడయ్యె. తనపరివారము నశింపుకొఱకే యట్లతనిఁ జంపినాఁడని యర్థము. (రుద్ధాచ) నిరో
ధించియు పెట్టఁబడియున్నది. ప్రమాదమున నపహరించి తెచ్చియు పిదప పశ్చాత్తాపమున విడిచిపె
ట్టినవాఁడుగాఁడు. మఱి యూర్పువిడుమటకును లేనిచోట చెఱపెట్టినాఁడు. (వివశా) పెట్టిన కాలు
నేతులు పెట్టినట్లియుండుటచేతను, రామునిబాసినదుఃఖముచేతను, ఊఱడించువారు వేఱెవ్వరును లేమి
చేతను, నీతిసత్తువతగ్గుట నిది దెలుపుచున్నది. రామునితో భోగపరంపర లనుభవించుచు నుబ్బుచునుండిన
దానిని, యిట్టిదురవస్థ పాలుసేసినాఁడు. (రాక్షసీభిస్సురక్షితా) వికృతభయంకరవేషవచనములుగల
ఏకాక్షి ఏకకర్ణి మొదలగు రాక్షసస్త్రీలచేత కటికకావలియందున్నది. ఊఱడించుటకు వచ్చిన నవవ్యా
కరణపండితునకుఁగూడ చొరఁగూడనియట్లు రక్షితయై యున్నదనుట.

* ఇందులకు 'తమహం హేతుభిర్వాక్యైర్వివిధైశ్చ న్యదర్శయమ్ । సాధు నిర్యాత్యతాం సీతా
రామాయేతి పునః పునః' అని మూలము. విశేషార్థము..'రావణుం డట్లు చేసినను చేయనీ; దీనిచేనేమి' యనఁ
గా నతఁడు చేసిన యపరాధమును జూడఁగా నిప్పుపడినయింటనుండి కాలూనక యప్పుడే వెడలునట్లు, నేను
ను అప్పుడే వానియొద్దనుండి వెడలుట ప్రాప్తమై యుండఁగా వానికి హితముచెప్పి యుజ్జీవింపఁ జేయవల
యునని యుండిన పాపిష్ఠుఁడను నేను అనుచున్నాఁడు:—(తమ్) 'సహస్రస్తు పితుర్మాతా గౌరవేణాతి
రిచ్యతే' అని సర్వేశ్వరునికంటెను దేయుమతుఁగులు ఎక్కువగా అనువర్తింపవలసినదై యున్న లోకజ
ననియగు సీతవిషయమునఁగూడ నపచారము చేసినట్టి యారావణునికి, (అహమ్) ఇట్టి పాపిష్ఠుఁడని తెలి
సియుండియు, వానిని అనాదరింపక హితము చెప్పిన నేను, (వివిధైర్వాక్యైః) సామభేదాదులయిన
నానావిధవాక్యములచేత, (వాక్యైః) పూర్ణార్థములచేతను, (హేతుభిః) ఆయర్థములకు అనురూపము
గానున్న ఖరదూషణకబంధవాలివధములు మొదలైన నానావిధచిహ్నములచేతను, (న్యదర్శయమ్)
నిద్రపోవువానిని లేపునట్లు బోధించితిని. బోధించినయర్థ మేమనఁగా—(సాధునిర్యాత్యతామ్) చక్కఁగా

నకు మరలఁ జిక్క నిచ్చివైవుము' అని హేతుయుక్తము లగునానావిధవాక్యములచే మాటిమాటికి బోధించితిని. * చావఁగోరువాఁడు ఔషధమును వలదనునట్లు, ఆరావణుఁడు కాలునిచే ప్రేరితుఁడై నేను తనకు హితముగాఁ జెప్పుచున్న వాక్యమును జెవిఁ బెట్టఁడయ్యెను. † అతఁ డట్లు హితము చెప్పిన నన్ను పరుసుమాటలాడి

మరల సీతనిచ్చి వేయుము. (సాధు) అనుతాపముతో ఆకించన్యముతోను శరణుఁజొచ్చి యిచ్చుట, (సీతా) రామునిసొమ్మును అతనికే యియ్యవలసినది గాని, నీవు వేఱొకటి యియ్యవలసినది లేదు. తనసొమ్మే తన కియ్యఁబడినప్పటికిని, రాముఁడు అపర్యాప్తమైనదానిని పొంది 'వీనిచేత నే దీనిని బడసితి' నని తలఁచు గుణాధికుఁడనుట. తనసొమ్మును మనవలనఁ బొందినను మన అపరాధమును సహించునో యనఁగా 'సతన్నిపతితం భూమౌ శరణ్యశ్శరణాగతమ్। వధార్హమపి కాకుత్స్థః కృపయాపర్యపాలయత్' అన్నట్లు చంపఁదగిన కాకాసురుని యపరాధమును సహించి రక్షించినవాఁడుగాదా. (ఇతి పునశ్పునః) అని మాటిమాటికి బోధించితిని-వాని కిచ్చ లేకుండినను, నామాటచొప్పన చేయునా యనెడి యాశచేత పలుమాఱును పదరి చెప్పితిని. తనిశ్లోకము.—ఇందు 'చరాచరాణి భూతాని సర్వాణి భగవద్వపుః। అతస్తదానుకూల్యం మే కర్తవ్యమితినిశ్చయః' అన్నట్లు చరాచరాత్మకములగు భూతములు భగవంతునికి శరీరభూతములగుటచే అన్నిటికిని ఆనుకూల్యమే చేయవలయునని సంకల్పించుట ఆనుకూల్యసంకల్పమనెడి యంశము చెప్పఁబడినది. మహేశ్వరతీర్థులు.

* ఇందులకు మూలము. 'సచ న ప్రతిజగ్రాహ రావణః కాలచోదితః। ఉచ్యమానం హితం వాక్యం విపరీత ఇవౌషధమ్' అని మూలము. విశేషార్థము.—(సచ న ప్రతిజగ్రాహ) వాఁడు మాటను గయికొనను గూడ లేదు. చెప్పినట్లు చేయకపోయినను, మాటకు చెవియైన నొల్చినవాఁడు గాఁడయ్యె. ఇందులకు హేతువు- (కాలచోదితః) మృత్యుప్రేరితుఁడగుటచే నట్లు చేసినవాఁడు గాఁడు. (రావణః) దుష్ప్రకృతియగువాఁడు గావున తోఁబుట్టువును హితాభిలాషియునగు నావార్తను కాలఁదన్ని ప్రత్తివాఁడును శత్రువునగు కాలుఁడు చెప్పినదానికి పోయినవాఁడు, (ఉచ్యమానం వాక్యమ్) చెప్పఁబడుచున్న వాక్యమును-మాటను జెప్పుచుండఁగా నే యనుట. 'త్వాంతు ధిక్కులపాంసనమ్' అని నన్ను కాలూనీయక చేసినను, అంతటితో విడువక నేను 'ఆత్మానం సర్వథా రక్ష' 'నిన్ను సర్వవిధముల రక్షించుకొను' మని వాని యుజ్జీవనమే ప్రయోజనముగా చెప్పినమాటను, (హితం వాక్యమ్) నేను జెప్పినదయ్యును అహితముగా నుండె నేని విడువవచ్చునుగదా; అట్లుగాక తనయుజ్జీవనమునకు ఇంతకన్న వేఱొక యుపాయములేకున్న యీ పరమహితమైనవార్తను, ఎట్లు గయికొనలేదనఁగా (విపరీత ఇవౌషధమ్) చావఁగోరువాఁడు మంచివైద్యుఁడు చెప్పినమాటను కాలఁదన్నినట్లు, నామాటను గయికొనఁడయ్యె ననుట. వీఁ డపరాధము చేసినపుడు వీనిని దిగవిడిచి స్వరూపమును పొందనయితిని. మఱి నేను చెప్పినమాటకు చెవియొల్చి వినుటయు పొందనైతిని. వీని ద్రిప్పి జీవింపవలెనని యుండిన నాకు స్వరూపహానియే ఫలించెనని భావము.

† ఇందులకు 'సోఽహం పరుషితస్తేన దాసవచ్చావమానితః। త్యక్త్వా పుత్రాంశ్చ దారాంశ్చ రాఘవం శరణం గతః' అని మూలము. విశేషార్థము.—నేను చెప్పినవార్తను వినకపోవుటయేకాక హితము చెప్పినదే హేతువుగా నాతఁడు పరుసులాడి పరికరముచేత నవమానపెట్టుటవలన తక్కిన సోపాధికములనెల్ల విడిచి రాముని పాదములను శరణుఁజొచ్చితి ననుచున్నాఁడు. (సోఽహమ్) విముఖుఁడు

మఱి దాసునివలె మిక్కిలి యవమానపఱుపఁగా, ప్రాణప్రాయములయిన పుత్త్రులను పెండ్లమును దిగవిడిచి రాఘవుని రామునే శరణుఁజొచ్చితిని. * సకలలోకశరణ్యుఁ

గాను న్నాఁడే యనర్థము పాలగునని హితము చెప్పిన నేను-నన్ను నుట,(పరుషితః)హితము చెప్పినదే కారణముగా వాగ్వజ్రముచే మనస్సు గాయపడునట్లు పరుసులాడినాఁడు.(తేన) నేను చెప్పినది హితమని తలఁపక పోవుటే కాక మృత్యువువార్తను హితమని పరిగ్రహించిన యా గావణునిచే, (దాసవచ్చావమానితః) దాసునివలె అవమాన పెట్టఁబడితిని, నేను చెప్పినది అహితమయినను, పెద్దవాఁడగు తాను పరిభవించి విడువనంతటితో పోక తనపనివాఁడగు ప్రహస్తుని విడిచియు, పసివాఁడగు నింద్రజిత్తును విడిచియు, ఎంగిలి తినుపనివాండ్రను అవమానపెట్టునట్లు నన్ను అవమానపెట్టినాఁడు. ఇట్లు సోపాధికులయిన బంధువులను విడిచి నిరుపాధిక బంధువగు రామునే శరణుఁజొచ్చితి ననుచున్నాఁడు,(పుత్రాంశ్చ) నరకనిస్తారకులగు పుత్రులనును, (దారాంశ్చ) సహధర్మచారిణులగు భార్యలను, దీనివలన ప్రపత్తి సేయువానికి ప్రాణప్రాయములును ప్రాపకాభాసములును త్యాజ్యములని తెలియుచున్నది. (త్యక్త్వా) త్యజించి. దీనిచే చేయు ప్రపత్తికి త్యాగము అంగమనుట తెలియుచున్నది. (రాఘవం శరణం గతః) 'భ్రాతా భర్తా చ బన్ధుశ్చ పితా చ మమ రాఘవః' అని సర్వవిధబంధువగు రామునే శరణుఁజొచ్చితిని. 'కింత్వర్థినామర్థిని దానదీక్షాకృతిప్రతిశ్లాఘ్య మిదం కులం తే' అన్నట్లు, ఆశ్రితుల సర్వాభీష్టముల నొసంగు కులమునఁ బుట్టినవానిని జేపట్టితినని రాఘవశబ్దార్థము-తనిశ్లోకము. ఇందు ఈశ్వరుని నిర్హేతుక కరుణాపరీపాకమువలననే విభీషణునికి రావణుచేనవమానము కలిగినదనియు దానివలననే యితనికి ప్రయోజనాంతరములందు వైముఖ్యము సిద్ధించెననియుఁ దెలియుచున్నది. మఱియు దానివలన పరమపురుషార్థరూప రామప్రాప్తికొఱకు రామునే శరణుఁజొచ్చితి ననుచున్నాఁడు. 'త్యక్త్వా పుత్రాంశ్చ దారాంశ్చ' అనుటచే ప్రాతికూల్యవర్జనమనెడి యంగమును, 'రాఘవంశరణంగతః' అనుటచే ఆత్మనిక్షేపమనెడి యంగమును ప్రకృతములయినవి. మహేశ్వరతీర్థులు.

* ఇందులకు 'నివేదయత మాం క్షిప్రం విభీషణముపస్థితమ్। సర్వలోకశరణ్యాయ రాఘవాయ మహాత్మనే' అని మూలము. విశేషార్థము.—ఇట్లు శరణ్యుఁడగు రామునకు విజ్ఞాపింపవలసిన యర్థమును జెప్పియుక దానిని విజ్ఞాపించుటకై పురుషకారభూతులను ప్రార్థించుచున్నాఁడు. (సర్వలోకశరణ్యాయ) కులము విద్య వృత్తి మొదలగువానివలఁ భేదములను జూడక సమస్తలోకులకును రక్షకుఁడైనవాఁడును, ఇట్లతఁడు సర్వులకు శరణ్యుఁడు గాన యతని సర్వశరణ్యత్వమందు నానావిధాపరాధములు సేయు రావణునకుఁగూడ మీకువలెనె భాగమున్నది. అటఁగా సజ్జనులకు వలెనే దుష్టుఁడగు రావణునకుఁగూడ అతఁడు శరణ్యుఁడనుట. ఇఁక నతనిసంబంధిమైనవానికి అందు భాగము గలదని చెప్పనేల; అయితే రావణుఁడు ఆశరణ్యత్వమందు రుచి యుంపక పోవుటచే అందలి తనభాగమును పోఁగొట్టుకొన్నాఁడు. నేను అభిముఖ్యముతో వచ్చుటచే నాకందలిభాగమును పోఁగొట్ట మీకుఁ దరముగాదు అని భావము. ఇట శరణ్యత్వమునకు అంగభూతములగు సులభత్వము పరత్వము అను రెండు గుణములు ప్రధానములుగా చూపఁబడినవి. (రాఘవాయ మహాత్మనే) సౌలభ్యమాత్ర ముండినచో అనిష్టమే యగునుగాన ప్రయోజనములేదు. కేతుపర్వతాదులవలె పరత్వమాత్రమె యుండినను దుర్లభుఁడగుటచే నిదియు ప్రయోజనకరముగాదు. కాన సౌలభ్యపరత్వములు రెండును గలవాఁడనుట. (రాఘవాయ) రఘువంశమునం బుట్టినవాఁడు. 'ఆ త్రివర్గర్ధక్యమ్' అని యిత్యాదివేదాంతములకు గోచరుఁడగు పరబ్రహ్మము సకలమనుజ తిర్యక్సజాతీయసాక్షాత్కారమున కర్హమగునట్లు రఘువంశమున మను

దును మహాత్ముఁడును రఘువంశమునం దవతరించి యున్నవాఁడగు రామునకు

ష్యుఁడై యవతరించినవాఁ డనుట. ఇంతకన్న సౌలభ్యాతిశయ మేమియుని భావము. (మహాత్మనే) మహాత్ముఁడైనవాఁడు. ఇట్లు మనుష్యుఁడై యవతరించినను తనయప్రాకృతస్వభావమును విడువకయే యుండుటచే నిఖిలహేయప్రత్యనీకుఁడును జ్ఞానశక్త్యాద్యనంతకల్యాణగుణైకతానుఁడు నగు రామునికి, (నివేదయత) తెలుపుఁడు. ఇచట తనరాక ప్రత్యక్షమైయుండఁగా దానిని విజ్ఞాపింపుఁడనుటచే ప్రయోజనము లేదు. కాన స్వాపరాధపరిపూర్తి, ఇహాముత్రఫలభోగవిరాగము, శరణాగతి యనెడు నిరపాయమగు నుపాయమును పరిగ్రహించుట, రామకైంకర్యాభిలాషము, అతనిపరివారకులం దంతర్భవించుట. అను నివియే విజ్ఞాపనము సేయవలయునని విభీషణుని యభిప్రాయము. (క్షిప్రం) శీఘ్రముగా-శరణ్యుఁడగు రాముఁడు తాన్నై పరిగ్రహించుటకు మునుపే మీరు విజ్ఞాపనముచేసి పురుషకార్య మాచరింపవలయునని భావము. (విభీషణం) రావణునివలె నేను ప్రతికూలుఁడనుగాను, 'విభీషణస్తు ధర్మాత్మా' అన్నట్లు నేను అనుకూలుఁడనే. (ఉపస్థితం) పొంతకు వచ్చినవాఁడను. అతిహీనుఁడైనవాఁడును దాపునకువచ్చుటయే రాముఁ డంగీకరించుటకు బీజమని భావము. గోవిందరాజులు.

(సర్వలోకశరణ్యాయ) అధికారభేదములేక సురనరవానరతిర్యక్స్థావరాంతములగు సమస్త ప్రాణులకును సమాశ్రయణీయుఁ డయినవాఁడు. (రాఘవాయ) 'కింత్వర్థినా మర్థితదానదీక్షాకృతవ్రతశ్లాఘ్య మిదం కులం తే' ఇత్యాదివచనములచే ప్రసిద్ధవిభవమగు రఘువంశమునందు అవతరించినవాఁడు దీనిచే అర్థులయాచన విఫలము గాదనుట సూచితము. (మహాత్మనే) పరమాత్ముఁ డయినవాఁడు అగు రామునికి, (మాం) రామునే సర్వవిధబంధువుగా నాశ్రయించిన నన్ను, (క్షిప్రం) చల్లనై వాసనగల జలముతోఁగూడిన తామరకొలఁకునుజూడఁగా దప్పిగొన్నవాఁడు నిలుపోపఁజాలనియట్లతిశీఘ్రముగా (నివేదయత) తెలుపుఁడు. 'వాచాధర్మమవాప్నుహి' అన్నట్లు నేనువచ్చిన యీమాటమాత్రము చెప్పుటచేతనే అతిసులభముగా మీకు గొప్పయుపకారము చేసినఫలము సిద్ధించుచున్నదని భావము. 'అప్రార్థితో నగోపాయేదితి తత్ప్రార్థనామతిః। గోపాయితా భవేత్యేవం గోప్తృత్వవరణం స్మృతమ్' అన్నట్లు గోప్తృత్వవరణమనెడి యంగము చెప్పఁబడినది. (ఉపస్థితం) సమీపమునకు వచ్చినవాఁడు. దీనిచే రక్షిష్యత్యనుకూలాన్న ఇత్యేవం సుదృఢా మతిః। నవిశ్వాసో భవేచ్చాత్ర సర్వదుష్కృతినాశనః' యనెడి విశ్వాసమను నంగము ప్రదర్శితము. కేవలము ఇక్ష్వాకువంశపురాజయిన రామభద్రునకు సర్వలోకశరణ్యత్వమును పరత్వమును విభీషణుఁ డెట్లు చెప్పెనన్నచో బ్రహ్మదేవుఁడు రామునింజూచి 'పరమాపద్గతస్యాపి ధర్మే మమ మతిర్భవేత్। యాయా మేజాయతే బుద్ధి ర్యేషు యే ష్వాశ్రయేషుచ। సాసా భవతుధర్మిష్ఠా తంతం ధర్మంచపాలయేత్' 'పరమాపదవచ్చినపుడును నామనస్సు ధర్మమందే యుండవలయును. ఏయేదానియందు ఏయేబుద్ధి నాకుఁ గలుగుచున్నదో అదియెల్ల ధర్మిష్ఠముగానే యుండుఁగాక. ఆయాధర్మమును పాలించుఁగాక' అని వేఁడఁగా రాముఁడు 'ధర్మిష్ఠత్వం తథా వత్స తథా చైవ భవిష్యతి' 'నాయనా! నీవుకోరినట్లే నీకు ధర్మిష్ఠత్వము కలుగును' అని వరము నొసంగియుండుటచే రాముఁడు సకలజగద్రక్షణార్థము ఇక్ష్వాకువంశమునం దవతరించిన పరమధర్మరూపుఁడును, పరమపురుషుఁడునగు నారాయణుఁ డనితెలిసి, యట్లు [illegible] గాన అదియంతయు సమంజసమేయని తెలియునది. మహేశ్వరతీర్థులు.

టీక:—రాముని మనస్సునకు ప్రియముగాను రావణుని కహితముగాను కొన్ని హితవచనములు చెప్పితిని. అందుల కతఁడు కృతఘ్నుఁడై నన్ను బొగడవలసియుండఁగా దుష్ప్రకృతిగాన 'త్వాం

విభీషణుండను నేను వచ్చియున్నానని శీఘ్రముగాఁ దెలుపుఁడు' అనెను.

ధికు(ల)నిలపాంసనహ్' అని పరుషులాడి 'అస్మిన్ముహూర్తే నభవేత్' అని తన యమాత్యులకుఁ జెప్పు మాటలు చెప్పఁగా పెద్దవాఁడుగాన ఏమయినను జెప్పనీ యనియుంటిని. అతఁడు వంటిటిలోఁ బోక తనకడుపునఁ బుట్టినవానిని ఇంద్రజిత్తునిగూడియు నన్నవమానింపఁజేసినాఁడు. దానివలన నేను నాభార్యాపుత్రాదులు అనుకూలురేయైనను రావణునివలనఁ గలిగినవారుగాన సమస్తము రాముఁడేయని యతని శరణుఁ జొరవచ్చినాఁడను. అయినను రాజనీతి మర్యాదచొప్పున వానరు లతనితో 'పగవానితమ్ముఁడు శరణమని వచ్చినంతనే చేపట్టవచ్చునా?' అని యుదరి పల్కిరి. దానికి విభీషణుఁడు 'మీరట్లనుట స్వామికార్యమా? రాక్షసులచే నలఁగుడుపడి శరణమన్నవారికి పట్టుఁగొమ్మయైన రఘుకులమువం దవతరించిన రామునకు రావణునితమ్ముఁడు విభీషణుఁడు శరణుఁ జొచ్చినాఁడని చెప్పుటయే స్వామికార్యము కాఁబట్టి మఱొకరు చెప్పకమునుపే మీరు విన్నవింపుఁ'డనఁగా వానరులు 'దర్శనము సేయవలసినమర్యాదము గాఁడఁగా ' విదితస్సహి సర్వజ్ఞశ్శరణాగతవత్సలః' అని రాముఁడు శరణాగతవత్సలుఁడని విన్నవాఁడవుగావా? కాన నీవే చక్కఁబోయి చెప్పకొనరాదా?' యనఁగా విభీషణుఁడు 'అట్లు దాఁటిపోవువాఁడనుగాను 'తివధర్మేణ హామకార్షిహిధార్మికైః' 'ధార్మికులచేతఁగదా నీధరముగాఁ జేయఁబడితివి' అనఁగా 'ధార్మికులు పురుషకారభూతులై నన్ను నీకప్పగించిరి' అన్నట్లు వేదజ్ఞులంగూడి స్వామిపాదముల ద్రొక్కువాఁడను. కాన మీరు పురుషకారముసేసి రాముని పాదములం బాపుఁ' డనుచున్నాఁడు—(నివేదయత) తెలుపుఁడు. 'స ప్రజాపతిర్న్యవ స పుణ్యోభవతి' 'పరమపురుషునకుఁ దెలిసినవాఁడే పుణ్యుఁడగును' అన్నట్లు, రాముని మనస్సున కెక్కునప్పుడే నాకు స్వరూపము దక్కఁగలదు. అదియు మీవలనఁ బొందదగినవాఁడుగాఁ గోరిన, పోయి తెలుపుఁడు. (నివేదయత) 'ఉపదేక్ష్యన్తి తే జ్ఞానమ్' 'వారు జ్ఞానము-అనఁగా భగవత్స్వరూపాదులను-ఉపదేశింతురు' అన్నట్లు అతని మాకు తెలుపునంతమాత్రమున మన్ను మఱిఁకఁ దెలుపవలయును. (నివేదయత) 'స్వరేణ మహాత్మనే' అని నేనే పెద్దయెలుఁగున పిలుచునప్పుడే రాముఁ డనుగ్రహించును. మీరును మీయంతటఁ దెలుపుదురేని స్వరూపమును బొందఁగలుగును. (నివేదయత) తెలుపక పోయితిరేని భాగవతాపచారము చేసినట్లు మీకు స్వరూపహాని; తెలుపఁగా రాముఁడు రాజియుడల శరణాగతపరిత్యాగముచే నతనికి స్వరూపహాని; రెండుపక్షములును ఇట్లుండఁగ, శేషికి అతిశయము గూర్చుటయే శేషభూతుని స్వరూపముగాన శేషియగు రామునికి నన్నురక్షింపమిచే అతిశయము నగాక అపద్యము గలిగించినవాఁడనగుచున్నాను గాన శేషభూతుఁడనగునాకును స్వరూపహాని; ఇవన్నియు కలుగకుండునట్లు యతనికిఁ దెలిపి నన్నుఁ జేరనిండు (నివేదయత) వ్యాఘ్రవానరసంవాదము వినియుండఁగదా (పులి తఱుమఁగా నొకఁడు ఒకచెట్టెక్కి యందున్న వానరమును జూచి భయపడఁగా అది వానికి భయమిచ్చెను. పులి, ఆవానరముతో 'మనుష్యునిఁ బడఁద్రోయుము. లేనిచో వాఁడు నిన్ను సమయముచూచి చంపును. నేనును వదలను' అనఁగా 'శరణాగతునిఁ బడఁద్రోయ'నని యది చెప్పి యంత నిద్రించెను. అప్పుడు పులి వానితో కోఁతిఁ బడఁద్రోయుమని పురికొలుపఁగా వాఁడు కృతఘ్నుఁడై యట్లత్రోసినను నది క్రిందఁబడక చెట్టుకొమ్మనూని మరల వానికప్పుడు గ ... భయమిచ్చి కాపాడె ననుకథ యిట యనుసంధేయము.) ఇట్లు శరణాగతరక్షణము గావించిన జాతిలో జనించిన మీరు శరణాగతి పోయి తెలుపుఁడు. (నివేదయత) (నిభృతమ్-వేదయత) వినయముతో తెలుపుఁడు. మూర్ఖుఁడని తోఁచునట్లు తిరవడితోఁ జెప్పక సాత్వికుఁడని తగునట్లు సవినయగతి ప్రశ్నములచే విన్నవింపుఁడు. (నివేదయత) (నిత

రాం నివేదయతి) మిక్కిలియుఁ దెలుపుఁడు. మంత్రవ్యాపారాదులచే రాముఁడు తరాసుననుం
ము గాన మనస్సులో తగులునట్లు ఒత్తిచెప్పుఁడు. (నివేదయతి) ఆసమాహారములో మునుపు పరిచయు
లేనందున అందు సాధకుఁడెవఁడో తెలియఁగూడమిచే ఒక్కఁడినిజూచి చెప్పకబహువచనముచే స
దాయమునుజూచి తెలుపుఁడున్నాఁడు.(నివేదయతి)'తత్రభాగవతా స్సర్వే శ్లాఘ్యాః పూజ్యాశ్చభార
'అచట అందఱును భాగవతులు శ్లాఘ్యులు పూజ్యులు' అన్నట్లు రామసంబంధము వానరులకెల్ల సమా
నగుటచే అందఱును మనకు గౌరవ్యులేయని సముదాయమునుజూచి తెలుపుఁడున్నాఁడు. (నివేదయతి
ఇంతకెల్ల నిర్వాహకుఁడగు రాజును సుగ్రీవుని బహువచనముచే తెలుపుఁడున్నాఁడు. (నివేదయతి) రా
జగోష్ఠియందు దూతవధముగూడదని తానుజెప్పి హనుమంతునికి నుపకారము చేసినవాఁ డగుటవలన న
నిని మనస్సునమంచుకొని చెప్పఁదలఁచి ఒకనికిఁ జెప్పినయెడల తక్కినవారు విపరీతముచేయుదుర
తలఁచి సామాన్యముగా చెప్పినాఁడు. (నివేదయతి) రాముఁడు నన్ను గుఱించి యడుగఁగా యీరకుం
క నమ్మఁదగుదుననియో దగననియో పరిగ్రహింపఁ దగుదుననియో,ఏదేని తోఁచినట్లు తెలుపుఁడు. (ని
వేదయతి) 'విద్ల్ లాభే' అనుధాతువువలన లభించునట్లు చేయుఁడనియు నర్థము. 'సమహాత్మా సుదుర్లభ
అని జ్ఞానియైనవాఁడు తనకు మిక్కిలి దుర్లభుఁడని మనస్సున కొంచలపడుస్వామికి ఒకఆత్మలా
ముసు జేసిపెట్టుఁడు. 'విదసత్తాయామ్' అనుధాత్వర్థమున ఉండఁజేయుఁడు. సత్త కలిగింపుఁడని య
ము. 'అప్యహం జీవితం జహ్యామ్' అని యాశ్రితుల రక్షింపనిచో ప్రాణములవిడిచి తనసత్తను దొలఁగ
జాచుస్వామికి నన్నుఁజేర్చి సత్తను గలిగింపుఁడు, లేక (విద విచారణే) అనుధాత్వర్థమున అంగద త
థ జాంబవత్ప్రముఖులతోఁ గలసి విచారింపుఁడనియు నర్థము. "నీవు చెప్పినట్లే విన్నపము చేసెదను
అయితే 'సోహం పరుషిత స్తేన' అని వానిచే పరుషితుఁడైతిననియు 'రాఘవం శరణం గతః' రాము
శరణుఁజొచ్చితిననియు రెండుచెప్పితివిగాన రావణుఁడు పరుషించినది మొదటఁ జెప్పవలయునా? శ
రణాగతుఁడవైతివని నన్నుఁ దెలుపవలయునా?" యని యడుగఁగాఁ జెప్పుచున్నాఁడు.(మామ్ నివేదయతి
నన్నుఁ దెలుపుఁడు. రావణుఁడు పరుషించినందులకు ప్రతికారముచేసి నన్ననుగ్రహించుట నేను రాము
కంతరంగుఁడైన నేకదా. కాఁబట్టి శరణుఁజొచ్చితినని నన్నే యుపయోగింపుఁడు.'నన్నుఁ దెలుపఁగా నీ
చ్చు బంగారుకుండయేమి' అని యడుగఁగా (మామ్) వాగవాశ ప్రవృత్తిములచే నీవు నలిగినందు
కు నింద రాకుండునట్లు నిలుపుటకై ఒక సేవకుఁడు వచ్చినాఁడని విన్నపము సేయుఁడు.'ఇది యుఁకమీఁద
జేయునదిగదా. ఇంతకుముం దేమిచేసితివి?'అని వారడుగఁగా(మామ్)'ప్రదీయతాం దాశరథాయ మైథిలీ
అని యిక్కడివారికి మంచియగువార్త చెప్పిన నన్ను, 'రావణునితో ఒకమాట నీవు చెప్పఁగా మా
వచ్చినలాభ మేమి? సీత యిక్కడికి బయలుదేరి వచ్చినదేమి?'అని వారడుగఁగా(మామ్)'యావన్న గృహ్ణ
న్తి శిరాంసి బాణా రామేరితా రాక్షసపుఙ్గవానామ్' 'రామప్రయుక్తములయిన బాణములు రాక్షస
రుల శిరసులను దీయకమునుపే రామునకు సీతనిమ్ము' అనియు, 'విధమిష్య పురీం లఙ్కామ్' 'లంకా
రమును ధ్వంసము సేయును.' అనియు నతనికి త్రిని జాటంది హితములవలెనే యతనికి త్రిపటహమ
నన్ను, "ఇదియును 'గురుత్వాద్ధితమిచ్ఛతా' 'గౌరవమువలన హితముగోరువాఁడు' అన్నట్లు అన్నయ
టచే రావణునియందుఁ గలస్నేహమువలన వానికి పథ్యప్రత్యవాయము మున్నొత్తిచూపి హితము చే
తి వింతేకాని మరేమికాదు. ఇట్లు రావణభక్తుఁడవైయున్న నిన్నా యుద్యోగించుట"యని వానరుల
గఁగా,(మామ్)'పరుషిత స్తేన' 'అవమానితశ్చ'అని అయుక్తక్ష్మమును చూపోపమువలన పరుషించి తఱి
వేయఁబడిన నన్ను,"నీవే 'శ్రేష్ఠోమాన్యః పితృవమః' 'శ్రేష్ఠుఁడైనవాఁడు పూజ్యుఁడు తండ్రితో సాటియై

వాఁడు' అని చెప్పితివే. అన్న ఒకమాటచెప్పినను అదేమితప్పని వచ్చితివి'' అని వానరులడుగఁగా (మామ్) 'త్యక్త్వా పుత్రాంశ్చ దారాంశ్చ' అని వాని దుష్కృత్యమునకు సహింపలేక వానితో పాటిదైన యాలు బిడ్డలనును వానితోడ దిగవిడిచివచ్చిన నన్ను—'నీవు వానితోడిసంబంధము వీడినచో మాకేమిలాభము. ఈమాత్రమునకే నీకేమైనను పట్టులేదో' యని యనఁగా, (మామ్) 'రాఘవం శరణం గతః' అని మాత్రమునకు రాముని శరణాగతిఁ జొచ్చియున్న నన్ను-(మామ్) 'ఆత్మానం సర్వధారశ్చ పురీంచైవ సరాక్షసామ్' 'నిన్నును నీపురమును అందలి రాక్షసులను సర్వవిధముల రక్షించుకొనుము' అని పరుషించుచున్న రావణునికిని వానిని జేరినవారికిని భేదములేక హితము చెప్పుటవలన 'ఆనుకూల్యమితి ప్రోక్తా సర్వభూతానుకూలతా' 'సర్వభూతముల కనుకూలుఁడై యుండుటయే ఆనుకూల్యమనఁబడును' అన్నట్లు ప్రపత్త్యంగమయిన ఆనుకూల్యసంకల్పమును, 'జాతక్రోధో విభీషణః' 'విభీషణుఁడు క్రుద్ధుఁడయ్యె' ననియు, 'క్రుద్ధోహన్యాద్గురూనపి' అన్నట్లు అట్లు క్రుద్ధుఁడైనవాఁడు గురువులనుగూడఁ జంపునని యున్నదిగాన రావణునిఁ జంపుట ప్రాప్తమైయుండఁగా, 'ఉత్పపాత గదాపాణిః' అని చేతిలో గదయుండియుఁ జంపకయే వచ్చినవాఁడుగాన 'ప్రాతికూల్యంచ భూతానాం సర్వేషాం నసమాచరేత్' 'ప్రాణులందుఁ దేనికిఁగాని ప్రతికూలమైనది చేయరాదు' అనెడు ప్రాతికూల్యవర్జనమును, 'సుగ్రీవశ్చాభిషేచితః' 'సుగ్రీవుఁ డభిషిక్తుఁడయినాఁడు' అని సుగ్రీవుని యభిషేకము నుదాహరణముగాఁ గొని మనలను నట్లే రక్షించునని నమ్మిక నొందుటచే 'రక్షిష్యత్యనుకూలాన్న ఇతి యాసు దృఢామతిః। స విశ్వాసో భవేత్' 'అనుకూలురమగు మనలను రక్షించునని మిక్కిలి దృఢముగాఁ గలబుద్ధి విశ్వాసమగును' అన్నట్లు రక్షించునను విశ్వాసమును 'భవన్తం శరణం గతః' 'నిన్నే రక్షకునిఁగా నేపట్టితిఁ' అనుటచే 'గోపాయితాభవేత్యేవం గోప్తృత్వవరణం తథా' 'రక్షకుఁడవు గమ్ము అని యిట్లు రక్షకుని వరించుట'- అన్నట్లు రక్షకునిగా వరించుట యనఁబడు గోప్తృత్వవరణమును 'భవద్గతం మే రాజ్యంచ జీవితంచ సుఖానిచ' 'నా రాజ్యమును జీవితమును సుఖములును నీయందేయున్నవి' అని భరన్యాసము చేయుటచే 'భరేస్వామ్యాదియుక్తా। శేషభారార్పణపర్యన్తాత్మనిక్షేప ఉచ్యతే' 'భరమునకుఁ దాని స్వామియగుట విడిచి దానిని విష్ణువునందే యర్పించుట ఆత్మనిక్షేపమనఁబడును' అనఁబడిన ఆత్మనిక్షేపమును, 'తవదాస్యైకమానతిః' ఆ రావణునిచే పరిభవముకొంది చేయుత్తి ప్రముక్కుటచే 'ఏతద్గర్వాపహాస్తద్దైన్యం కార్పణ్యముచ్యతే' 'అహంకారగర్వహానిరూపమగు దైన్యము కార్పణ్యమనఁబడును.' అన్న కార్పణ్యమును, ఇట్లు శరణాగతియొక్క యాఱువిధములును గలిగి పడియుండునట్లు చేసిన నన్ను, (మామ్) 'అహమస్మ్యపరాధానామాలయోఽకించనోఽగతిః' 'నేను అపరాధములకు ఆలయము, అకించనుఁడను, అగతికుఁడను' అన్నట్లు, విభీషణుఁడై దుష్టుఁడగు రావణునకుఁ దోఁబుట్టువగుటచే అపరాధముల కాలయమై, ఉపాయాన్తరము లేమిచే అకించనుఁడై రావణుఁడును తఱిమివేయుటచే అనన్యగతికుఁడై స్వామినే యుపాయమునుగా పట్టుటచే 'త్వమేవోపాయభూతో మే భవేతి ప్రార్థనామతిః' 'నీవే నాకుపాయభూతుఁడవు గమ్ము అనుట ప్రార్థనామతి యనఁబడును.' అన్న ప్రార్థనామతి గలవాఁడగు నన్ను, 'మంచిది! నీ యుపేక్షను తెలుపుదుము స్వామితో విన్నపముచేసెద' మని వానరులు చెప్పఁగా (క్షిప్రమ్) అదికూడదు. ఇప్పుడేపోయి విన్నపము చేయవలయును. ఇట్లు పదరుటయేలనఁగా (క్షిప్రమ్) 'చఞ్చలమ్ హిమనః' 'చలాహి ప్రాణినాం మతిః' అన్నట్లు మనస్సు చంచలమైనది. నాకిప్పుడు మనస్సునఁ బుట్టియున్న యానుకూల్యము అది చంచలమగుటచే మారిపోవచ్చునుగాన యట్లు గాకమునుపే పోయి విన్నపముచేయుఁడు. (క్షిప్రమ్) 'క్షిప్రం రామాయ శంసధ్వం సీతాం హారితవానహమ్' సీతను రావణుఁ

డు దొంగిలికొని పోవుచున్నాఁడని శీఘ్రముగా రామునకుఁ జెప్పుఁడు.' అని దేవతలంజూచి సీతాదేవి
అయిడినపుడు దేవతలు తెలియకుండుట వలనఁగా సీత రాక్షసునివశమునఁ జిక్కినది. అట్లే నేను
మనన్ననెడు రాక్షసునివశమునఁ జిక్కకమునుపే పోయి తెలుపుఁడు. (క్షిప్రం మాం నివేదయతి)'జీవ
మాం యథా రామస్సంభావయతి కీర్తిమాన్ । తత్త్వయా హనుమన్ వాచ్యః' 'నేను ప్రాణములతో
డఁగానే రాముఁడు నన్నువచ్చి మన్నించి కీర్తిగాంచునట్లుగా హనుమంతా! నీవు చెప్పవలయును'.
సీతచెప్పినట్లు నాసత్తయున్నపుడే యతఁడు చేపట్టి కీర్తిగాంచునట్లుగా పోయితెలుపుఁడు. (క్షి
నివేదయతి) 'దత్తమస్యాభయమ్' అని యతఁడే ముందుపడి యభయమిచ్చుటకుమునుపే మీ
ముఁదుపడి తెలుపుఁడు (క్షిప్రం నివేదయతి) నేను నిలుపోపఁజాలమిచే మఱియొకమాఱు శరణా
చేయఁగా 'తద్ద్వయం సకృదుచ్చారో భవతి' అనియు 'సకృదేవ ప్రపన్నాయ' అనియు, 'సకృత్'
ఒకమాఱు చేయవలసినదిగా నేర్పడియున్న శరణాగతి స్వరూపమునకు హానివచ్చును. కాఁబట్టి
దుగానే తెలుపుఁడు. (మామ్ నివేదయతి) 'తమేవ శరణంగచ్ఛ' 'వానినే శరణుఁజొరుము' అని
ణ్యుని తెలుపునట్టిమీరు శరణాగతునిఁ దెలుపుఁడు. 'ఇట్లు చటుక్కున తెలుపుట యెవరికి? లంక
నీకు పరిచితుఁడయిన హనుమంతునకా? సైన్యమునకెల్ల నిర్వాహకుఁడైన మహారాజు సుగ్రీవునకా?'
యడుగఁగా, (రాఘవాయ) ఇక్ష్వాకూణా మియంభూమి స్సశైలవనకాననా' అన్నట్లు అహనుమంత
కిని మహారాజు సుగ్రీవునికిని మాల్యవంతమునకును చిత్రకూటమునకు భేదములేక యున్నటికిని రక్షక
వవానికిని, (రాఘవాయ) శరణాగత రక్షకులవంశమునఁ బుట్టినరామునికి శరణాగతుఁడగు నన్ను
పుఁడు. (రాఘవాయ)'సకృదేవ ప్రపన్నాయ... అభయమ్ సర్వభూతేభ్యో దదా మ్యేతద్వ్రతం మమ'
అని శరణాగత రక్షణమునకు కంకణముగట్టుకొని యున్న రామునకుఁ జెప్పుఁడు. (రాఘవాయ)'అప్ర
ప్రణయినాం రఘూణాం కులే న వ్యహన్యత కదాచిదర్థితా' 'రఘుకులమువారిని ప్రాణములడిగినను తప్ప
యిత్తురు?' అన్నట్లు కోరినవారికి కోరినదిచ్చి కీర్తిపడసిన మేటికులమువానికిఁ జెప్పుఁడు. (రాఘవాయ
'అప్యహం జీవితం జహ్యామ్' 'నహి ప్రతిజ్ఞాం సంశ్రుత్య' 'ప్రాణములనయినను విడుతునుగాని ప్రతిజ్ఞ
పి తప్పను' అని తనకు నాశమువచ్చినను ఆశ్రితరక్షణము సేయువానికిఁ జెప్పుఁడు, (రాఘవాయ మాం
ప్రం నివేదయతి)'రాఘవస్య యశోహీయేత' 'రామునికీర్తి తీసిపోవును' అని సీత చెప్పినట్లు రాఘవు
సుగ్రీవుని, కాకాసురుఁడు మొదలగువారిని, రక్షించి వెనకతెచ్చికొన్న పొగడ్తయంతయు నన్నురక్షిం
పకుండుటవలనఁ బోఁగొట్టుకొనవలసివచ్చును. కాన యంతకుమునుపే చటుక్కునపోయి చెప్పుఁడ
ధర్మియుండినచోకదా ధర్మములు దక్కును. ధర్మి యగునతఁడు తన్నుఁ బడసినచోకదా ధర్మముగప
డ్త గావలసియుండునది. 'పరవాఁడై యున్ననన్ను తెలుపుట యేమిట' ననఁగా సమస్తమును అతని
భూతికాన యతనికి విభూతిగా శత్రువులుండినను ఒకకీఁడును వారికిఁ దలఁపకుండుటయే యతనిపె
ద్దతనము చుండీ. (మహాత్మనే) 'మర్త్యానామ్ మరణాద్భయమ్' 'మనుష్యులకు మరణమువలన భయము'
అన్నట్లు కేవలమరణమునకు భయపడు మీవఁగాక 'ఉత్తమానాం తు మర్త్యానా మవమానాత్పరం
భయమ్' 'ఉత్తములయిన మనుష్యులకు అవమానమువలననే మిక్కిలియు భయము' అన్నట్లు శరణా
గత రక్షణము చేయక పోయితమని నిందించిరేని ఏమిచేయుదును అని భయపడునట్టి పెద్దమనసుగ
రామునకుఁ దెలుపుఁడు. (రాఘవాయ మహాత్మనే) ఇట ఆత్మశబ్దము పరమాత్మవాచకము. రఘుకులమ
నఁ బుట్టినవాఁడై తన్ను నవతరింపఁజేసినను, అతఁడు పరమాత్ముఁడని తెలియుఁడు. వేదపురుషుఁడు
'వేదాహమేతం పురుషం మహాన్తమ్' అని యిట్లు సులభుఁడైయున్న వస్తువే 'మహాన్తమ్' అని వే

విస్తువుగా చెప్పినాఁడు. వైదికపురుషుఁడగు విశ్వామిత్రుఁడును 'రామం మహాత్మానం వేద్మి' అని మహా
త్ముఁడుగా చెప్పినాఁడుగదా! అట్టివానిని చెప్పవలెనా? ఒకానొకని పెండ్లామగు తారయనునది 'అ
యం సకాకుత్స్థ ఇతి ప్రజజ్ఞే' 'రాముఁ డితఁడే' యని తెలిసికొనెను. 'త్వమప్రమేయశ్చ' 'నీవింతింతని
కొలఁది పెట్టరానివాఁడవు' అని యామె యతనిని తెలిసికొన్నంత మీకుఁ దెలియకున్నదా? "మంచిది.
నీవే 'మహాత్మనే' అనిన యతనిమహాత్మ్యము చెప్పితివిగదా. పర్వతమువంటి యతనికి పరమాణువువలె
నున్న మనకు అవస్తువును పట్టను శరణా వేఁడను శక్యమగునా?" యనఁగా, (సర్వలోకశరణ్యాయ) రాముని
గుణమునకుకానివారునుగలరా? (సర్వలోకశరణ్యాయ) 'కౌసల్యాలోకభర్తారం సుషువేయం మనస్వినీ'
అని కౌసల్యగన్న లోకభర్తయగువాఁడు అతనిచే సర్వలోకమంతయు భరింపఁబడుచుండఁగా ఆసర్వలో
కములో నేను నొకఁడనుగాదా. (సర్వలోకశరణ్యాయ) 'సప్తలోకైకవీరస్య దశకణ్ఠకులద్విషః' అన్నట్లు
భూర్భువస్సువర్మహార్జన స్తపస్సత్యలోకములనెడి సప్తలోకములకును శరణ్యుఁడైనవానికి, (సర్వలోక
శరణ్యాయ) అంతమాత్రమేకాక అధోభువనములలోఁగూడ అతల వితల సుతల తలాతల మహాతల
రసాతల పాతాళములలోఁగూడ భేదములేక పదునాలుగులోకములకును శరణ్యుఁడయినవానికి, (సర్వ
లోకశరణ్యాయ) ఇట లోకశబ్దము జనవాచకము. సర్వవిధజనులకు—అనఁగా దేవయోనులుగాను మను
ష్యయోనులుగాను స్థావరయోనులుగాను ధర్మార్థులుగాను కామార్థులుగాను మోక్షార్థులుగాను అనుకూలు
రుగాను ప్రతికూలురుగాను ఉత్కృష్టులుగాను అపకృష్టులుగాను ఇట్లు అనేకవిధములగువారికెల్ల
శరణ్యుఁడైనవానికి విన్నవింపుఁడు. అతని నెట్టివాఁడనుగా నెక్కుడఁగంటె మనఁగా 'అభీష్ట
ఫలప్రదాతైః కోఽన్యః ప్రజాపతిపతేః పరమాత్' 'అభీష్టఫలముల నొసంగి మఱి యెవ్వఁడు బ్రహ్మ
రుద్రులను బాలించును' అని దేవతలగు బ్రహ్మాదులకును పోఁగొట్టుకొన్న పదము నొసంగినవాఁడు
'విష్ణుభక్తిపరోదేవః' అన్నట్లు నేనును అతనికి భక్తుఁడనగుటచే దేవుఁడనే యగుదునుగాన బ్రహ్మాదిదే
వులనువలె ఈదేవుఁడనగు నన్నును నీవుఁ బోఁగొట్టుకొన్న రాజ్యమిచ్చి బ్రోవఁడా? 'సుగ్రీవమేవ
తద్రాజ్యే రాఘవః ప్రత్యపాదయత్' 'సుగ్రీవుని యారాజ్యమందుఁ బట్టముగట్టెను' అని తిర్యక్కు
లయిన సుగ్రీవాదులకు పోయినరాజ్యము నొసంగినవాఁడు 'జ్ఞానేన హీనాః పశుభిస్సమానాః' అని జ్ఞాన
శూన్యుఁడగుటచే పశుప్రాయుఁడై అనఁగా తిర్యక్కువంటివాఁడై యున్న నాకును పోయినరాజ్య
ము నొసంగఁడా? 'అభ్యాగతో చీరభృతో యథాస్వం చిరోషితా న్యాశ్రమమణ్డలాని' 'నారచీరలు
గట్టుఋషులు రాక్షసాక్రమణముచే చిరకాలము దాము విడిచియుండిన యాశ్రమమండలములను
మరల తమతమభాగములం బ్రొప్పనఁ బడసి వాసము చేయునారైరి' అని మనుష్యాకారులగు జనస్థానవాసి
ఋషులకు పోయినప్రదేశముల నొసంగినవాఁడు, మానుష్యమును గోలుపోయి వచ్చిన నాకుఁ బోయినదేశ
ము నొసంగఁడా? 'శైలరూపం పరిత్యజ్య ప్రతిపేదే స్వకాం తనుమ్' 'రాతిరూపమునువిడిచి తనయొ
క్కదేహమును బొందెను' అని స్థావరముగ నుండిన యహల్యను తనయొప్పటిస్థితిలోఁ గూర్చినవాఁడు
'ఖస్థఏవ వ్యతిష్ఠత' 'ఆకాశమునందే నిలిచియుండెను' అని యాకాశమునందే స్థావరమువలె నిలఁబడి
యున్న నన్ను నాయొప్పటిస్థితిలోఁ గూర్పఁడా? 'రక్షణీయా స్త్వయా శశ్వద్గర్భభూతా స్తపోధనాః'
తపోధనులమగు మేము నీకు కడుపులోని బిడ్డలవలె నెప్పుడు రక్షింపఁదగినవారము' అని తపోనుష్ఠానము
వలన ధర్మార్థులయిన ఋషులకు రక్షకుఁడయినవాఁడు. 'రక్షితుణస్తు ధర్మాత్మా' అని ధార్మికుఁడయిన నాకును
రక్షకుఁడు గాఁడా? 'రుదన్ రాజ్యమయాచత' 'రోదనము చేయుచు రాజ్యము యాచించెను' అని అర్థకాఖలమ
యిన రాజ్యమును మృతుఁడయినచక్రవర్తి కిచ్చినవాఁడు రాజ్యకాంక్షి యగునాకు నియ్యఁడా? కాం

మలనుగోరి కామపరవశుఁడయిన సుగ్రీవునకు దారముల నిచ్చినవాఁడు'త్యక్త్వా పుత్రాంశ్చ దారాంశ్చ' అన
ట్లు సీతవలన ఆనుకూల్యము నెఱపిన ధర్మదారలను దిగనాడిన నాకు నియ్యఁడా?'గచ్ఛలోకానను త్త
మ్'అనియు 'అవాప్స్యసి పరాం గతిమ్' అనియు జటాయువునకును వాలికిని మోక్షము నొసంగినవాఁడు నా
కు మోక్షమొసఁగఁడా? 'మఙ్గళాని ప్రయుఞ్జానాః' 'మంగళములను ప్రయోగించుచున్నవారై' అని యాను
కూల్యము నెఱపిన ఋషులకు రక్షకుఁడైనవాఁడు ఆనుకూల్యసంకల్పాదులను గావించిన నాకు రక్షకుఁ
గాఁడో 'కబన్ధన్నామ రూపేణ వికృతం ఘోరదర్శనమ్। తన్నిహత్య మహాబాహు ర్దదాహ స్వర్గతశ్చ స'
అని ప్రతికూలుఁడయిన కబంధుని శాపజన్యమైన విరోధిశరీరమును బోఁగొట్టియు స్వదేశము నొసంగి
వాఁడు'విదధార స్తనాన్తరే'అని సీత స్తనమును గీఱిన కాకాసురునికి విరోధినిపోఁగొట్టి'ప్రతిపేదే స్వమా
యమ్' అని స్వదేశము నొసంగినవాఁడును, 'ప్రాప్తశ్చతురతర్కితః' 'శత్రువొకఁడు మన మెదురను
కయే వచ్చినాఁడు' అన్నట్లు ప్రతికూలుఁడయిన నాకు స్వదేశము నొసఁగఁడా?'తమృషభ్ సురాస్సర్వే
సమభిష్టూయ సన్నతాః' అన్నట్లు ఉత్కృష్టులయిన దేవతలకు రక్షకుఁడయినవాఁడు ప్రపన్నుఁడనగుట
ఉత్కృష్టుఁడనగు నాకు నొసఁగఁడా? 'కపిత్వే చ ప్రవర్తితమ్' 'పాషాణగౌతమవధూపదపూత్తిహేతుః'
అని అపకృష్టములయిన తిర్యక్స్థావరములకు ఆపన్నివారకుఁడైనవాఁడు. 'ప్రకృత్యా రాక్షసో హ్యేషః' అ
కృష్టుఁడ నగు నాకును ఆపన్నివర్తకుఁడు గాఁడో? ఈయుదాహరణములచే వాఁడట్టివాఁడని కనుంగొను
డి. 'ఎవరిని తెలుపవలయు' ననియడుగఁగా (విభీషణమ్) విరోధులకు విభీషణుఁడయినవానిని - ఇది పర
తరపరాక్రమశబ్దములవలె విరోధిభయంకరుఁడని యథార్థము తెలుపుటచే రావణాది విరోధు
లను భయపెట్టువాఁడనని తెలియుఁడనుట. (విభీషణమ్) 'భీషాస్మాద్వాతః పవతే. భీషోదేతి సూర్యః'
అనియు 'భయంభయానామపహారిణి' అనియు పరులకు భయంకరుఁడై, ఆశ్రితులకు అభయంకరు
డైన రాముని పరికరమునకును మఱొకరికిని భయపడవలయునా? (విభీషణమ్) ఆజ్ఞయు నేలుబడియు
నడపుటను 'గదాపాణిః' ఒకదుడ్డుకఱ్ఱవాఁడని చెప్పుఁడు. ఇదిగాక (విభీషణమ్) అని అనుకూలుఁగ
ఎఱిఁగింపకేని 'ఉత్పాతగదాపాణిః' అని చేయును కఱ్ఱయునుగా ఒక్కఁడు భయముగలుగునట్లు ని
చియున్నాఁడనియైనను చెప్పుఁడు. రోగతత్త్వము దెలిసిన వైద్యునియుంగల రోగి తాను జేసిన యపథ్య
ములను జెప్పి అందుఁగీడును పరిహరించుకొనునట్లు సర్వజ్ఞునియుంగల సంసారియగువాఁడు స్వదోషమును
మున్నిడి రక్షించునట్లు చేసికొనవలయు నింతేకాని మంచిది మున్నిడికొనుటకు ఒకటియు లేదుగదా.
కావుననే 'న నిన్దితం కర్మ తదస్తి లోకే సహస్రశో యన్న మయా వ్యధాయి' 'నేను వేలకొలఁదిమార్లు చేయని
నిందితకార్యము ఏదియు లోకమునలేదు. లోకమునఁగల ఒక్కొక నిందితకార్యమును వేలకొలందిమార్లు
చేసియున్నానను' అన్నట్లు అని నామునుపటి వృత్తిని జ్ఞానమును జెప్పుఁడు.—'నీవృత్తము జ్ఞానమును
ఇవియైనయెడల రాముని శ్రీసన్నిధానమునఁ దెలుపుట యెట్లు?' అనియడుగఁగా (ఉపస్థితమ్) 'దురా
చారోపి సర్వాశీ కృతఘ్నో నాస్తికః పురా। సమాశ్రయేదాదిదేవం శ్రద్ధయా శరణం యది॥ నిర్దోషం విద్ధి తం
జన్తుమ్' 'మునుపు దురాచారుఁడయియుండినను సర్వభక్షకుఁడయినను, కృతఘ్నుఁడయినను నాస్తికుఁ
డయినను ఆదిదేవుని శ్రద్ధతో నాశ్రయించునేని యాప్రాణి నిర్దోషుఁడని యెఱుంగుము' అన్నట్లు
మున్నట్లున్నను భగవదాశ్రయము చేసినచో నిర్దోషుఁడుగా నుండుముగదా. (విభీషణముపస్థితమ్) ముం
దువచ్చి నిలిచినాఁడని చెప్పుఁడు—నాలుగడుగులును వచ్చి స్వామి కుపకరించితినని చెప్పుఁడు. ఇదటికి
తాక లంకలోనేయుండి శరణమని చెప్పితినేనియు, సముద్రతీరము మూఁగుగట్టి పడుపొల్లుపడి మేను
నడఁక తలవడఁక నతఁడు అచటికేతానై వచ్చి పడవలసియుండదా?(ఉపస్థితః) ఎల్లకాలోపల వచ్చినదిదప

* విభీషణుం డిట్లు ‘రాముని శరణుంజొచ్చితి’ నని చెప్పినమాటనువిని సుగ్రీవుండు

‘స్నిగ్ధోఽస్నిగ్ధకతసద్దేహః’ అన్నట్లు నిలుకడకొందితిని. (ఉపక్షితస్ని వేదయత) మరియాలి మునుపడఁజొరఁబడక స్వామిహృదయము మాచి చేరవలయునని మీపొంత నిలిచియున్న యునికిని చెప్పెఁడు. (ఉపక్షితస్ని వేదయత) రాముఁడు తానే వెదకికొనిరాఁగా ‘జగ్మ గ్గిరితటా దస్మా దన్యం శిఖర ముత్తమమ్’ అన్నట్లు భయపడి సుగ్రీవుఁడు కొండనుండి కొండకుఁ బాఱిపోయినట్లుగాక ఉన్నచోటు వెదకి నేనై వచ్చినన్ను ఎఱింగింపఁగూడదా? (విభీషణముపక్షితస్ని వేదయత) రావణునితమ్ముఁడై నదుమ నొకచోటనుండి దూతనంపి సంధివిగ్రహము చేయుటకై వెనుకరాక ఫలమును వెనుక దిగవిడిచి చక్క నేనే తన్ను శరణము చొరవచ్చినవాఁడని విన్నపము సేయుఁడు—అనియర్థము. దీనివలన భగవత్సమాశ్రయణము చేయువారికి భాగవతులు ముందుపనువారై రావలయు నను నర్థము ప్రతిపాదితమయ్యెను—తనిశ్లోకము.

* ఇందులకు ‘ఏతత్తువచనం శ్రుత్వా సుగ్రీవో లఘువిక్రమః । లక్ష్మణస్యాగ్రతో రామం సంరబ్ధమిద మబ్రవీత్’ అనిమూలము. విశేషార్థము.—సుగ్రీవుఁడు రామునివలని ప్రేమాతిశయమువలన వ్యామోహితుఁడై ‘అతిస్నేహః పాపశంకీ’ యనునట్లు, అతఁడు సర్వశక్తుఁడుగాన విభీషణునివలన అతనికేమియుఁ గలుగ నేరదనుట మంచి, రాముఁడు శరణాగతవత్సలుఁడుగాన ‘శరణాగతి’ యన్నపలుకు విన్నమాత్రనే గూఢహృదయుఁడగు వీనిని పరిగ్రహించును. అంత క్రూరహృదయుఁడగు వీఁడు రామున కేదేని పాపము చేయును’ అని తగనిభయమును శంకించి కలఁగి వేగ రామునొద్దకుఁబోయి రామునియెడల తనవంటి వ్యామోహముగలవాఁడగు లక్ష్మణునిఁగూడ సహాయము చేసికొని విభీషణుని నిగ్రహించుటయే తగునని విన్నపము చేయుచున్నాఁడని చెప్పుచున్నాఁడు. (ఏతత్తువచనం శ్రుత్వా) చారుఁడు గాఁడు దూతగాఁడు శత్రు వేయని నిశ్చయించినప్పుడు జంకుచేఁ గలిగిన వికృతివంటిదిగాక ‘రాఘవం శరణం గతః’ అన్నమాట విన్నపిదప విభీషణుఁడు తనసాత్వికత్వము మఱుఁగుచేసికొని రాముఁడు తన్ననుకూలునిగా స్వీకరించినట్టియామాటంజెప్పి తమ్మాలమున పీడింపవచ్చినవాఁడని పుట్టినవికృతిగలవాఁడని యుశబ్దముచే పూర్వోక్తవైలక్షణ్యము తెలియుచున్నది. (సుగ్రీవో లఘువిక్రమః) వీఁడు ‘శరణు’ అనుమాట రాముని చెవిలోఁబడినా వీనిని విడిచి పుచ్చఁదరముకాదు. నే నామాట వినఁబడుటకు మును పే పోవలయునని చటుక్కునఁ బోయినాఁడనుట. (లక్ష్మణస్యాగ్రతః) తనవలెనె రామునియెడ ప్రేమగల లక్ష్మణునియెదుట-లక్ష్మణుఁడును రామునివలన ప్రేమాతిశయముచే భరతునియెడ తగనిభయమున శంకించి ‘భరతస్య వధే దోషః నాహం పశ్యామి’ ‘భరతునిఁ జంపుటలో నాకు దోషము తోఁపకున్నది’ అన్నాఁడు. అట్టి లక్ష్మణునివలెనే సుగ్రీవుఁడును విభీషణునియెడ తగనిభయముచే శంకితుఁడై పలుకఁదగునన్నాఁడనుట. (రామమ్) ‘రాఘవం శరణంగతః’ అన్నవాక్యము విన్నంతనే కలిగిన సంతోషమువలన అభిరాముఁడైయున్నవానిని, (సంరబ్ధమ్) రామునికిఁ దాను చెప్పుదారితప్ప వేఱుదారిఁ ద్రొక్కఁగూడదన్నట్లు మీఁదుపడి—అనఁగా, రాజ్యమువిడిచి బహుజనములయినదా? రాజనీతి మఱచిపోతిరా! ఇచ్చోటు లంకాద్వారముగాదా! రావణుఁడు నేయుటెట్లో తెలియదో? ఒకఁడు శరణమనఁగానే యిన్నియు మఱవఁబడెనా? అని చెప్పుటయే తనదారిని త్రొక్కించుట, (ఇద మబ్రవీత్) వచ్చినవాఁడు రాక్షసేంద్రుఁడుగా నున్నాఁడు. అనుకూల భావమును జేసినవాఁడు ఇతఁ డెవఁడగునో యని సందేహించి రామునికి వానిరాక చెప్పుటకు మాఱుగా పగవాఁడనియే నిశ్చయించి తత్ప్రతీకారమునకై చేయవలసినది చెప్పుచున్నాఁడు (రామం లక్ష్మణస్యాగ్రతస్సంరబ్ధ మిదమబ్రవీత్) సీత, లక్ష్మణునియెదుట రామునితోఁ జెప్పినట్లు తానును లక్ష్మణునియెదుట రామునితో విజృంభించి యీమాట చెప్పెనాఁడనియర్థము. తనిశ్లో.

రామునియొద్దకు శీఘ్రగమనుఁడగుచుఁ బోయి తనకు సమానహృదయుఁడగు లక్ష్మ
ణునియెదుట ప్రేమాతిశయముచే నక్షరములు తొట్రిలఁబడ నతనితో రావణుని
తమ్ముఁడు విభీషణుఁ డనువాఁడు నలుగురు రాక్షసులును దానును నిన్ను శరణుఁజొచ్చి
వచ్చినాఁడు'పరంతపా! కార్యాకార్యవిచారము సేయు మంత్రమందును, సేనలనొడ్డులు
తీర్చి నిలుపు వ్యూహమందును, విచారముచే నిశ్చయించిన యుపాయములను సమ్యై
విషయములందుఁ బ్రయోగించునయమందును, ఎదిరి రహస్యములం దెలియుటకై
గూఢముగా వేగులవారిని బంపుచారమందును, ఇవి 'వానరులవిషయమందైనను పగ
వారలగు రాక్షసులవిషయమందయినను. నీ హెచ్చరికతో నుండవలయును. వానరులకు
మంత్రాదులను ప్రయోగించుచు శత్రువులమంత్రాదుల నెఱుంగుచును జాగ్రత్తగలిగి
యుండుము. ఇట్లుండువేని నీకు భద్రముగలుగును.'కొందఱు అనుకూలురై రాఁగా నీ
విట్లు తొందరపడనేల'యందువా? ఈరాక్షసులు కామరూపులగుట చేకోరినట్లు కంటికిఁ
గనఁబడకయే సంచరించుచుందురు గాన యీకనఁబడువారు మాత్రమే కాక పెక్కం
డ్రు కనఁబడక వచ్చియుందురు. వీరు కపటోపాయములను దెలిసినవారలు;(నీవు రక్షిం
చుటయందు శూరుఁడైనట్లు వీరు వంచించుటయందు)మిక్కిలియు శూరులు. కాఁబట్టి
(వేయిమార్లు ప్రపత్తిచేసినను) వీరియెడల నొకప్పుడును విశ్వాసముంపరాదు కాన
వీఁడుఅనుకూలుఁడుగాఁడు.'అనుకూలుఁడుగా కేని వీఁడు మఱెట్టివాఁడై వచ్చినాఁడు. ఎట్ల
యివచ్చినను హెచ్చరికగల మనలను వీఁడు చేయుకార్యమేమి?'యందువా? (వీఁ డనుకూ
లుఁడుగాక) రాక్షసేశ్వరుఁడగు రావణుని వేగువాఁడుగానుండును. (చారుఁ డేని విభీష
ణుఁడని చెప్పి తన్ను వెలిపుచ్చుకొనునా'యన్న నో తానొక్కఁడై యుండి మఱొక్కఁ
డుగాఁ జెప్పికొని వేఱొక్కఁడుగానై సీత నెత్తికొనిపోయిన రావణుని చారుఁడు) గను
క ననుకూలునివలె నటించి మనయందుఁ బ్రవేశించి సమయముఁజూచి మనయొండొరు
లకు మిత్రభేదము గలిగించును. ఇందులకు సందియము లేదు కాన వీఁడు ప్రతికూలుఁడై
వంచింప వచ్చినవాఁడే. 'మనమందఱము పరస్పరానురక్తులమై యుండఁగా వీనికి
బుద్ధిభేదము కలిగింపఁదరమా? యందువా' బుద్ధిభేద మొకవేళ చేయలేకపోయి
నను,మనము విశ్వాసము చూపువఱకు మనతోఁ జాలుసరుగాఁ గలసిమెలసియుండి,
మనము విశ్వాసము చూపఁగానే బుద్ధిసూక్ష్మతగలవాఁడుగాన మన మేమఱియుండు
సందుఁ గనిపెట్టి వీఁడు తానే యొకవేళ మనలనుగొట్టినను గొట్టవచ్చును. 'మన మది
రిపై దండెత్తివచ్చినంతనే వారిప్రక్కనుండి వచ్చినవాఁడు గతిమాలివచ్చినవాఁడు
గావలయును. అట్టివానిని చేకొనకుండుట రాజనీతిగాదే. అట్టివానిని మనముచేసికొను
టచే శత్రునకు బలక్షయమును మనకు బలవృద్ధియుఁ గాదా' యందువా? మిత్రులను
సంబంధించిన బలమును,ఆటవికజనులబలమును, పరంపరగా నేర్పడియున్న మూలబల
మును,అప్పటి వేతనములఁ బుచ్చుకొనుచు బ్రతుకు భృత్యులబలమును,ఇట్లయినయీ
బలములనన్నిటిని బరిగ్రహింపవచ్చునుగాని శత్రుసంబంధియైన బలమునుమాత్రము

పరిగ్రహింపక త్యజింపవలయును. వీఁడు శత్రుబలములోనివాఁడుగాన త్యాజ్యుఁడే 'శత్రుబలములోనివాఁడని సామాన్యముగా ననాదరింపవచ్చునా? అక్కడిసంబంధము మానివచ్చినవాఁడు విశ్వాసపాత్రుఁడుగాఁడా!' యందువా? ప్రభూ! వీఁడు శత్రుబలములోనివాఁడుమాత్రమేకాదు. జాతియందు రాక్షసుఁడు, మఱి మనపగవానికి తోఁబుట్టువు. (ఇది వీనినోటనుండియె వినియున్నారము.) 'నీవును తోఁబుట్టువును విడిచియే కదా నన్నుఁ జేపట్టితి' వందువా? నావలెతోఁబుట్టువుచే తఱుమఁగొట్టఁబడి రాలేదు. వీఁడు మనపగవానికొలువునుండియే వచ్చినాఁడు. ఇట్లు వీనిని పరిగ్రహింపరాదనుటకు పెక్కుహేతువు లుండఁగా వీనియందు విశ్వాస మెట్లుంపవచ్చును? 'వీఁడు శరణనివచ్చినాఁడే! శరణాగతుని విడుచుటఁదగునా' యందువా? విభీషణుఁడు రావణునిచే చారకర్మమునందు నియుక్తుఁడై వచ్చినవాఁడు; కాన వీనిశరణాగతి పయివేషమని తెలియుము. నీవు యుక్తవ్యాపారములు గలవారిలోనెల్ల మేటివిగాన నీకుఁ దెలియనియుక్తకార్యము లేదు. కాన యట్టిమాయకానిని పరిగ్రహింపక నిగ్రహించుటయే యుక్తమని నాకుఁ దోఁచుచున్నది. 'చారులనుజంపుట యుక్తమా' యందువా? రాఘవా! వీఁడు కేవలము చారుఁడే. సంగతులు తెలిసికొని పోవుటకుమాత్రము వచ్చినవాఁడుగాఁడు. రావణుఁడు పంపఁగా కుటిలబుద్ధిచే ప్రేరితుఁడై పూని శరణాగతునివలె మాయవేషము వేసి వాఁడు తనగుట్టుమఱుఁగుపుచ్చి, మనసెఱుఁగక మాటమాత్రమునకు నీవు విశ్వాసము చూపినంతనే నిన్నును లక్ష్మణాదులను సమయమఁజూచి తెన్నుఁగొట్టుటకై వాపువచ్చియున్నవాఁడు. 'వీనియందు కపటవిప్రియము గనఁబడినపుడు వీనిఁబట్టి చంపుదము' అందువా? అది గనఁబడుట యెక్కడిది? శత్రువయినవాఁడు ప్రాజ్ఞుఁడగుటచే మనలను జంపవచ్చినవాఁడు అని తనయెదిరివారలకుఁ దోఁపనట్టుగానటించి దానింబట్టి వారిసైన్యమును జొచ్చినవాఁడై యెప్పుడేనొకప్పుడు తెఱపినొంది, వారినెల్లం జంపును. 'అట్లు వాఁడు చొచ్చినను ఒక్కఁడు పెక్కండ్ర నెట్లు చంపనేర్చు' నందువా? ఒక్కకాకి పెక్కుగుడ్లగూబలను తన కనకాశమయిన పగటిపూఁటఁ జంపునట్లు చంపును. కనుక వానిప్రతికూలత్వము కనఁబడుట యెక్కడిది? 'అయిన నిపుడేమి చేయవలయు' నందువా? వీనింబట్టి వధింపనే వలయు. (కేవలము నిరసించి పంపినచో మారీచునివలె మనల ననర్థమునే కలిగించును. వాలినిజంపినట్లు ఒక్కబాణముచేఁ జంపరాదు. శిరసునందు వత్తియిడి దివ్వెవెట్టినట్లు) తీవ్రదండమున వీనిమంత్రుల తలలు ద్రుంచి వీనిచేత ముందుగాఁ బెట్టి వారితోడ వీనిని జంపవలయును. వెలఁగా నీవిభీషణుఁడు క్రూరుఁడగు రావణుని తోఁబుట్టువుగదా' యనెను. ఇట్లు (రాముని యెడ నత్యంతపరతంత్రులగు) వానరసేనల కెల్ల నధిపతియై (రాముఁడు నోరెత్తినట్లుచేయు) వాక్యములనెల్ల నెఱింగి (తనకుఁదోఁచిన సిద్ధాంతమును స్థాపించి యితరులకు బుద్ధిలోఁ బడునట్లు) మాటలాడుటయందు నిపుణుఁడై (రాముని యిష్టముచొప్పునఁబోక ప్రేమపారవశ్యమువలన తానై హ

తాత్కరించి సుగ్రీవుఁ డిట్లుచెప్పి యంత రాముఁడు చెప్పనదివిని బదులుచెప్పదమని యిన్నకుండెను. రాముఁడు తనలో (సుగ్రీవుఁడు ప్రేమాంధుఁడు గాన మనమాట వినఁడని యెంచి) మహార్థార్యముగలవాఁడుగాన సుగ్రీవుఁడు చెప్పినయప్పలుకువిని యు మనమున కలంగక సమీపమున నున్నహనుమంతుఁడు మున్నగు ప్రముఖులయిన వానరోత్తములంజూచి 'కపిరాజగు సుగ్రీవుఁడు రావణునితమ్ముఁ డగువిభీషణునిం గూర్చి యుక్తియుక్తముగను సర్థవంతముగను జెప్పినవాక్యమును మీరుగూడ వింటిరి.అయినను మీరు నాకును సుగ్రీవునకును ఉభయులకును పరతంత్రులగుటచే ఎట్లు ఎవరిప్రక్కఁ జెప్పవచ్చునని సందేహింపవలదు. సుహృదుఁడొక్కఁడు ఒకటిచెప్పఁగా విని మఱొక్కఁ డేమియుఁ జెప్పక యూరకుండరాదు. ఇదితగును ఇదితగదు అని నిర్ణయింపఁజాలినబుద్ధి సంపత్తిగలవాఁడై నిర్ణయించినదానిని ఎదిరి మాఱునోరెత్తకుండునట్లు చెప్పుటకును సమర్థుఁడై శాశ్వతం బయిన శ్రేయస్సును గోరునట్టివాఁ డగు సుహృదుఁ డితరుఁడు సైతము * కార్యసంకటములందు ఉపదేశము చేయవలసినది యుక్తమే. కాఁబట్టి మీరును మీకుఁదోఁచినది చెప్పుఁడు' అనెను. ఇట్లు అనునయించినవిధమున రాముఁడు వారిని(చక్కనదుగక వారిమనస్సునఁ దగులునట్లు తేటన్థముగా) నడుగఁగా నపుడు వారు రామకార్యమునం దెచ్చరికగలిగి యతనికి హితము చేయఁ గోరినవారై, యతనిమహిమను నుపచారపూర్వకముగఁ గొండాడుచు తమతమమతములను జెప్పువారయి యతనితో †'రఘుకులదీపా! రామా! ముల్లోకములందును నీకుఁ

---

*ఇచ్చట విభీషణుఁడు 'రాఘవం శరణంగతః' యని రాముని శరణువేఁడి యది లభింపనియెడల జీవింపలేనివాఁడు. సుగ్రీవుఁడు విభీషణుని 'వధ్యతాం నిగ్రహం మత్యే' అని విభీషణుని హింసింపని యెడలఁ దాను జీవింపలేనివాఁడు. ఇదియే ప్రకృతకార్యసంకటము. ఈశ్లోకమున భగవంతునకు ఆశ్రితులయినవారు తనయిచ్చ ననువర్తింపక కలఁతకలిగించినను అకలఁత వారలచేతనే తీయింపఁజేయవలయునన్న యాశ్రితపారతంత్ర్యము చెప్పఁబడినదయ్యె.

† ఇందులకు 'అజ్ఞాతం నాస్తితే కిఞ్చిత్ త్రిషు లోకేషు రాఘవ। ఆత్మానం సూచయన్ రామ పృచ్ఛస్యస్మాన్ సుహృత్తయా' అనిమూలము. విశేషార్థము.—నీవు సర్వజ్ఞుఁడై యుండియు మమ్ము నడుగుట 'ఆశ్రితులు చెప్పినదే కాక చేయఁడు' అను అతిశయము నీకు కలుగుటకేయని చెప్పుచున్నారు. (అజ్ఞాతం నాస్తితే కిఞ్చిత్ త్రిషులోకేషు)నీకుఁ దెలియనిది మూఁడులోకములం దొక్కటియులేదు. (ఆత్మానం సుహృత్తయా సూచయన్ అస్మాన్ పృచ్ఛసి)ఇతఁడు వానరులకు సుహృదుఁడు అను కీర్తిని లోకమునఁ బ్రకటించుటకై నీవిట్లు మమ్మడుగుట. (ఆత్మానం సుహృత్తయా పూజయన్) అనుపాఠమున మమ్ము నొక్కొక్కని వేఱువేఱ బహూకరించుచు మమ్మడుగుచున్నావనుట; ఇట 'ఆత్మానమ్' అని యేకవచనము ఒక్కొక్కని వేఱువేఱ బహూకరించు నభిప్రాయమునఁ బ్రయుక్తమైనది, లేక (ఆత్మానం) ఆత్మస్వభావమును—అనఁగా రాజనీతిని, (పూజయన్) పరిపాలించుటకై మమ్మడుగుచున్నావని యర్థము. లేక (సుహృత్తయా) శోభనహృదయుఁడనగు హేతువుచే, (ఆత్మానం) నిన్ను, (పూజయన్) గౌరవించుటకు మమ్మడిగితివి—అనఁగా కార్యవిచారములందు మాకంటె నీకె శోభనహృదయుఁడ వను నీప్రభావమును తెలుపుటకై మమ్మడుగుచున్నావు. మామతములను పూర్వపక్షములుచేసి స్వమతము నే నీ

తెలియనిది యొక్కటియు లేదు. తెలిసియు నీవు వానరులకు సుహృదుఁడను కీర్తిని లోకమునఁ బ్రకటించుటకై మమ్ము నిట్లడుగుచున్నావు. నీవు శరణాగతరక్షణవ్రతము నమోఘముగా నాచరించువాఁడవు. ఆరక్షణమునకు విఘ్నములు వందలకొలఁది వచ్చినను, వానిని నశింపఁజేయునట్టి శూరత్వముగలవాఁడవు, (వానిని ధర్మయుద్ధము చేతనే చేయువాఁడవు. మఱి యారక్షణధర్మమును స్వప్రయోజనముకై కాక వారిరక్షణమునకే చేయువాఁడవు గాన) ధార్మికుఁడవు. నీవుచేయు రక్షణాది పరాక్రమ కార్యములు ఆశ్రితులు మొదలయినవారికిఁగూడ చెఱుపరానంత దృఢములయినవి. (అట్లు పరాక్రమము నెఱపవలసినచో పగవారివలనఁ గలిగినవిరోధము పరాక్రమము చేతను,ఆశ్రితులవలనఁగలుగు విరోధము క్షమచేతను నివారింతమని)విమర్శించిచేయువాఁడవు;(మఱి యాశ్రితులు బుద్ధిపూర్వకముగాఁ జేయు నపరాధములను సహించుటకు హేతువుగా వారలంతకుమునుపుగావించిన యాభిముఖ్యమును) స్మరణసేయువాఁడవు; (నీవిట్లు సర్వప్రకారముల రక్షకుఁడై యుండియు నీవు చేసిన కార్యములు ఆశ్రితులు నీకుఁబెట్టిన యేర్పాటులవలె) సుహృదులందు సమర్పించుకొనువాఁడవు.(పూర్వగుణములకు పారముండినను ఈయాశ్రితపారతంత్ర్యమునకు పారము గానిపింపదు. (మఱియు నెన్నియోకల్యాణగుణములు గలిగియున్నాఁడవు.) (ఇట్లాశ్రితపారతంత్ర్యమువలన నీకు మేము చెప్పినదవిని యట్లు చేయుటయే యిష్టముగానుండుటంబట్టి నీమంత్రులు, కార్యనిర్ణయమందు మతిసంపత్తియు, తాము నిర్ణయించినది మనస్సునందగులునదునట్లు సేయుసామర్థ్యమును గలవారుగాన క్రమమున నొక్కొక్కఁడుగా తమకుఁదోఁచినది సహేతుకముగాఁ జెప్పుదురుగాక' అనిరి.ఇట్లు మంత్రులు చెప్పి కాఁగా సుగ్రీవునికిపిదప వానరులకెల్ల యువరాజగుటచే ప్రధానుఁడుగాన మతిమంతుఁడగు నంగదుఁడు విభీషణునివిషయమై (సుగ్రీవుఁడు చంపుమనియు రాముఁడు త్యజింపననియు నున్న యీరెండుపక్షములను పరీక్షింపక చేయుట యుక్తముగాదని) పరీక్ష గావించుటకుఁ దాను మొదటఁ దనమతమును జెప్పఁబూని రామునితో *'వీఁడు శరణాగ

ద్ధాంతమును సేయుటకై మ మిట్లడుగుచున్నావు. లేక 'యాశ్రితులు చెప్పినట్లుకాక చేయఁ' డని యీయతిశయము లభించుటకై సర్వజ్ఞుఁడవగు నీవు మముబోంట్ల నల్పుల నడుగుచున్నావనుట.

* 'శత్రోస్సకాశాత్సంప్రాప్త స్సర్వథా శఙ్క్యఏవహి। విశ్వాసయోగ్య స్సహసా నకర్తవ్యో విభీషణః' అనిమూలము. టీకాసారము. (శత్రోస్సకాశాత్సంప్రాప్తః) శత్రువుకొద్దనుండి వచ్చినవాఁడు. రావణునివలని ద్వేషాధిక్యముచే వానిపేరు చెప్పక శత్రుసమీపము చెప్పినాఁడు. భగవద్విరోధులు శత్రువులనియే తలంపఁబడుదురు. అథ భగవంతుఁడును, భాగవతులయొక్క శత్రువులనే తనశత్రువులుగాఁదలంచును. లేక శేషభూతులకును గల్గు ప్రేమాతిశయప్రకారమిట్లు (సకాశాత్) వానియొద్దనుండి- 'వాఁడు శత్రువయినను నాతెలిమి' యనఁగా వానియొద్దనుండి వచ్చినవాఁడుగాన వీఁడును శత్రువేయనుట.(సర్వథాశఙ్క్యః) సర్వవిధముల వీనినిగూర్చి సందేహపడవలసినదే. 'వధింపవలసినదే' అని చెప్పఁదగియుండఁగా రామునికి విభీషణునియందుఁగల కృపనెఱిఁగి యిట్లుచెప్పక 'సందేహపడవలసినదని' మృదువుగాఁ జెప్పినాఁడు. ఇక్కడనిది యథోక్తముగా గ్రాహ్యము.

తుఁడయినను, శత్రువునొద్దనుండి వచ్చినవానినిగూర్చి యనుకూలుఁడో కాఁడో యని శంకింపనలసినదేమియు. కాఁబట్టి విభీషణుని పరీక్షింపక తోడనే మనవిశ్వాసమునకు పాత్రునిగాఁ జేయరాదు. విశ్వాసముంచితిమా యనిష్టమే కలుగును. ఎట్లన, కుటిలబుద్ధులయినవారు చంపుటకై వచ్చిన తమయభిప్రాయమును గప్పిపుచ్చుకొని, యభిప్రాయములను సూచించు లింగితాదులనుగూడ నాఁపి, రంధ్రము దొరకువఱకు నిచ్చలు తిరుగుచుందురు. మన మేమఱిపాటుననుండఁగా సందుకని వెట్టి పయిఁబడి కొట్టుదురు. పరీక్షింపక తోడనే విశ్వాసముచూపుటవలన నిట్టిమహానర్థము మిక్కిలియుఁ గలుగును. వీనిని పరిగ్రహింపఁగా వీఁడు చేయు ప్రయోజనమును అప్రయోజనమును నివియని నిశ్చయించి పిదప త్యజించుటకుఁగాని పరిగ్రహించుటకుఁగాని నిశ్చయము చేసికొనవచ్చునుగాని ముందు వెనుకఁ జూడక తోడనే త్యజించుటయు పరిగ్రహించుటయుఁ దగదు. గుణమున్నదని నిశ్చయించినచో నంగీకరింపవచ్చును. దోషమున్నదని నిశ్చయించినచో వర్జింపవలయును. 'అయినను సర్వవిధముల గుణవంతుఁడే యైనవాఁడుగాని దోషవంతుఁడే యైనవాఁడుగాని లోకమునఁ గలుగఁడు గాన యంగీకరించుటగాని వర్జించుటగాని యెట్లు' అందువా? రాజా! (ఏది యెక్కువగానున్నది యనిమాత్రమే చూడఁదగునుగాన) ఆవిభీషణునియందు దోషము గొప్పదిగానుండెనేని ముందు వెనుకఁ జూడక వానిని త్యజింపవలయును. లేక గుణములే యెక్కువలున్నవని తెలిసి యంగీకారము సేయవచ్చును" అనెను. (ఒకనిని వినియోగించుకొనక వానిగుణదోషములు దెలియవు. తోడనే వినియోగించుకొన్నచో వానివలన మంత్రహాని కలుగును గాన యంగదునిమతము చేయుటకు సాధ్యము గాకుండుటం జూచి) శరభుఁడు చేయుటకు సాధ్యమైన కర్తవ్యమును నిశ్చయించి రామునితో 'రాజసింహమా! వీనిని తోడనే వినియోగించుకొనకమునుపు వీఁడు దుష్టుఁడో కాఁడో యని స్వరూపమును దెలిసికొనుటకు వీనియొద్దకు చారుని నొకని శీఘ్రముగాఁ బంపుదురుగాక. చారునిఁ బంపి, సూక్ష్మబుద్ధియగు నాచారునిచేత నీతిశాస్త్రోక్తరీతిని వీనిగుణదోషములను పరీక్షించి పిదప న్యాయము చొప్పున ననుకూలుఁడగునేని విభీషణుని * 'పరిగ్రహింపవచ్చును' అనెను. (ఇట్లు వినియోగముచేఁగాని చారునిచేఁగాని పరీక్షింపఁదగదు. వానినమ్మకుండుటకుఁ బెక్కుహేతువులున్నవని) జాంబవంతుఁడు (అంగదశరభులకన్న నీతిశాస్త్రపరిచయమునం దధికుఁడుగాన రామబుద్ధి ననుసరించియె చెప్పవలయునని పక్షపాతము లేక) శాస్త్రబుద్ధిచే విమర్శించిచూచి సందేహాదులు లేమిచే గుణయుక్తమై పక్షపాతాది శూన్యమగుటచే దోషరహితమై యొప్పువాక్యంబున రామునితో 'మనతో బద్ధవైరముగలిగి యట్లు వంచకుఁడయిన పాపకర్ముఁడును పాపరాక్షసుల కెల్లఁ దలమిన్నయగువాఁడునునగు రావ

---

* 'గుణమున్నచో పరిగ్రహింపవచ్చును దోషమున్నచో వర్జింపవచ్చును' అని చెప్పవలసియుండఁగా 'పరిగ్రహింపవచ్చును' అనిమాత్రము శరభుఁడు చెప్పుట రామునికి విభీషణునందలి కృపాతిశయమునుబట్టి యని తెలియునది.

ణునొద్దనుండి విభీషణుఁ డిటవచ్చినవాఁడు. 'వాఁడు దుష్టుఁడయినను వీఁడు దుష్టుఁడుగా
కుండు నన్నచో* వచ్చిన దేశమును, వచ్చినకాలమును యుక్తమైనవిగావు. కాన సర్వ
విధముల వీనినిగుఱించి శంకింపవలసినదే!' యనెను. (విభీషణుఁడు సర్వవిధముల శంకిం
పఁదగినవాఁడైయైనను సుకరమైన యుపాయమున వానిగుణదోషములను బరీక్షింపని
మొదల సులభముగాఁ దనంతవచ్చినమిత్రునిఁ బోఁగొట్టుకొనుట గలుగఁగూడదు ననెడి
మతముతో)నంత మైందుఁడు న్యాయాన్యాయముల నిశ్చయింపఁజాలు పండితుఁడును
దాను నిశ్చయించినదాని నుపపాదించునట్టి వచనసంపత్తి గలవాఁడునగును గాన విభీ
షణుని శోధింపవలసినప్రకార మిదియని తెన్నఁగనుంగొని సుగ్రీవుఁడు చెప్పినదానికం
టె మిక్కిలియు హేతుయుక్తమయినవాక్యమున రామునితో 'నరవరేశ్వరా ఆరా
వణుఁడు మనవిషయమై యేమిచెప్పుచున్నాఁడని యీ విభీషణుని, తెలియని యొకపు
రుషునిమూలముగా, వానికి సందేహము కలుగనట్లుగా, త్వరపడక మెల్లఁగా, మధు
రవచనముల నడుగవలయును. పురుషతిలకా! ఇట్లు దుష్టుఁడోగాఁడో పరీక్షించి వీని
భావమును కలరూపున నెఱింగి దుష్టుఁడేని యందులకుఁ దగినట్లును, దుష్టుఁడుగాఁడేని
యందులకుఁదగినట్లును, ఒకరిమాటయేల, నీబుద్ధికిఁ దోఁచినట్లుగాఁ జేయుము' 'శరణు'
అనుటమాత్రమే నెదురుచూచెదవుగాని పురుషతిలకుఁడవగు నీమహాత్త్వమును నర
యవలదా?'అనెను. అంతట శాస్త్రాభ్యాసమునవలన మంచిసంస్కారము నొందియున్న మం
త్రిసత్తముఁడగు హనుమంతుఁడు శబ్దార్థములు పొందికగలిగి యర్థవంతమై వినుటకింపై
విస్తరములేక పరిపాటియగు వచనమున రామునితో 'నీవు మతిమంతులలో నెల్లఁ దల
మిన్నవు. సమర్థుఁడవు. మాటనేర్పుగలందును మేటివి. ఇట్టినిన్ను మేమెకాదు బృహ
స్పతిమాటలాడినను నతిశయింపఁజాలఁడు. రామా! తర్కకౌశలంబునఁగాని; నాయుం
డట నొకఁడు మాటలాడునా యను స్పర్ధచేఁగాని, నేను మతిమంతుఁడను వాగ్మి నని
నాకతిశయము గలుగఁ దలఁచిగాని, నాయిచ్ఛచేతఁగాని చెప్పుటగాదు. రాజా!
అయినను రాముఁడు 'నీమతము చెప్పుము' అని నాయందుఁ జూపిన గౌరవముం
బట్టి యథార్థమగుమాటం జెప్పెదను. గుణదోషములును ప్రయోజనాప్రయో
జనములును పరిగ్రహించుటకు త్యజించుటకు నుపాయములుగా † నీమంత్రులు
(అనఁగా అంగదుఁడు) చెప్పిరే! దానియందు నాకు దోషము కనఁబడుచున్నది.

* ఋశ్యమూకపర్వతమే వీఁడువచ్చి శరణుఁ జొరవలసినప్రదేశము. కాలమును అప్పుడే. లంక
నొద్దను లంకను ముట్టడించు రాత్రిసమయమునను వచ్చుట తగదు - గోవిందరాజీయము. మన మింకను లంకకు
దూరముగానుండుటచే తత్కాలమున వీనికి మనవలన భయములేదుగాన యిప్పుడిచ్చటికి రావలసిన ప్ర
యోజనములేదు మఱి తన స్వామియగు రావణునియుద్ధము ఆరంభింపనుండఁగా నతనిని త్యజించివచ్చు
టకు నిది కాలమును గాదు- అని గోవిందరాజులు.

† అంగదుఁడంచెప్పక సామాన్యముగాను బహువచనముగను జెప్పుట నతని మనసునొవ్వకుండుట
కుఁగాని లేక యంగదుని మతములోని వారినందఱిని గుఱించుటకుఁగాని యుండునని తెలియునది.

ఆప్రకారమునఁ బరీక్షించుకార్యము పొసఁగిరాదు. ఎట్లన నొకనిని రాజకార్యములందు నియోగింపకున్నచో వానివలని ప్రయోజనముగాని గుణముగాని దెలియుట శక్యముగాదు. ప్రయోజనమును గుణదోషములును తెలియక తటాలున నియోగించుటయు దోషమని నాకుఁ దోఁచుచున్నది. ఇట్లు గుణదోషములఁ బరీక్షించియే నియోగింపవలయుననియు నియోగించియే గుణదోషములు పరీక్షింపవలయుననియు నన్యోన్యాశ్రయముండుటచే నీమతముసరికాదు. చారునిఁబంపి రహస్యముగా నతనిసంగతి తెలియుటయుక్తమని నీమంత్రులు (శరభుఁడు) చెప్పిరే!, అదియు యుక్తముగాదు. దూరమున నున్నవానియొద్దికిఁగదా రహస్యముగ చారుఁడుపోయి మఱఁగియుండి వానిసంగతి తెలిసికొనవచ్చును. మనకు మిక్కిలిదాపున కంటికెదుట మాటులేని యాకాశమధ్యమున నున్నవానియెడ చారునిపసయే పనికిరాదుగాన యీయుపాయమును నుపపన్నముగాదు. ఈవిభీషణుఁడు అయుక్తమైన దేశంబునను అకాలమునను వచ్చినాఁడన్నారుగదా. ఆవిషయమై నాకు యథార్థముగా నిదియె తగిన దేశమును కాలమునునగునని నాబుద్ధికిఁ దోఁచినంత కొంచెము చెప్పవలయునని గోరికయున్నది. అది వినుము. విభీషణుఁడు అధముఁడగు రావణుని ఉత్తముఁడగు నిన్నును మనస్సున విమర్శించి యట్లె వానియందలిదోషమును నీయందలిగుణమును విచారించి, రావణుని యందు సీత నపహరించుట మరల నాబిడనిమ్మని యెంతచెప్పినను వినకుండుట మొదలగు దుర్మార్గత్వమును, నీయందు ఖరదూషణాదులవధించుట వాలినివధించి సుగ్రీవునకు రాజ్యమొసంగుట మొదలగు పరాక్రమంబులను జూచి, బుద్ధినాలోచించి రావణునివిడిచి నీయొద్దకువచ్చుట యతనికిఁ దగియున్నది. (ఇట్లు ప్రతికూలురందు దోషమును దర్శించుటయు అనుకూలురందలిగుణములను దెలియుటయు నెప్పుడుచ్చటఁగలుగునో యదియే తగినకాలమును దేశమునుగాన యుక్తదేశకాలములందే యతఁడు వచ్చినవాఁడు). రాజా! విభీషణుని కెవరిస్వరూపాదులు పరిచితములుకావో యట్టి తెలియనిపురుషులను కొందఱినిబంపి విభీషణుని నడుగవలయుననియు చెప్పఁబడినదిగదా. ఆవిషయమందును, ఈమతము నీతివిరుద్ధమని నిరూపించుటకు నేను చక్కఁగా పరీక్షింపఁగా నాకొకయుక్తి దోఁచియున్నది. *అదియేమన: అతనిని స్వీకరించుటకుమునుపే రావణుని

---

* ఇందులకు 'పృచ్ఛ్యమానో విశఙ్కేత సహసాబుద్ధిమాన్వచః। తత్రమిత్రం ప్రదుష్యేత మిథ్యాప్రష్టస్సుఖాగతమ్॥ అశక్యస్సహసారాజన్ భావో వేత్తుం పరస్య వై। అన్తస్స్వభావైర్గీతైస్తైర్నిపుణం పశ్యతో భృశమ్' అని మూలము. ఇది తనిశ్లోకిపాఠము. 'మిథ్యాపృష్టం సుఖాగతమ్' అనియు, 'నిపుణం పశ్యతాభృశమ్' అనియు గోవిందరాజ మహేశ్వరతీర్థులపాఠము. అప్పు డర్థమెట్లనఁగా:— బుద్ధిమంతుఁడగువాఁడును అపరిచితులైనవారు తన్ను మాటికి ప్రశ్నములడుగఁగా మనయందు విశ్వాసము లేనందుననే వీరిట్లడుగుచున్నారు. ఏమాట చెప్పిన నేమియనర్థము పుట్టునోయని తాను బదులు చెప్పవిషయమై పలుశంకలు పడును. కాఁబట్టి దోషరహితుఁడగుటచే విశ్వాసముతో తనంతటనే వచ్చినమిత్రుఁడు, మనము కపటప్రశ్నలు సేయఁగా, దుష్టుఁడగునుగాన వానిని బోఁగొట్టుకొనవలసివచ్చును. మఱి

సంగతులు చటుక్కున నడిగినయెడల, బుద్ధిమంతుఁడగు నతఁడు అవి తన్ను స్వీకరించిన పిదప కార్యవిచారసమయమున నడుగవలసినవియని యెఱింగి 'మనము వినయముతో శరణముచొరరాఁగా, మనలను శత్రువుగాఁ దలఁచిరో'యని మిక్కిలి శంక నొందినవాఁడగును. అట్లు వాఁడు శంకించుటవలన, మన మొకటి తలంచుకొని మనస్సున లేని మఱియొకటి నడిగినందులకు, అనాయాసముగా వచ్చిన యామిత్రుని పోఁగొట్టుకొనవలసివచ్చును. ఇంతేకాక రాజా! పరుఁడు దుష్టస్వభావుఁడై స్వార్థమును మిక్కిలియు నిపుణముగాఁ గనువాఁడుగా నుండునేని, తనయభిప్రాయములు వెలువడక లోపలనే యుండునట్లు బదులుమాటలాడును గాన యట్టిమాటలవలన వానియభిప్రాయమును చటుక్కునఁ దెలిసికొనుట శక్యముగాదు; చిరపరిచయముచేతనే తెలిసికొనఁగూడును; కాన మిత్రుని బోఁగొట్టుకొనుటయేకాక వానిభావము తెలియలేకపోవుటయుఁ గలుగుచున్నది. ఇతఁడు పెక్కులుమాటలాడుచున్నను, దుష్టభావము గలవాఁడనుటకు లక్షణములగు ముఖవికారము చెమట తొట్రుపాటు మొదలగునవి యొకటియు నొకప్పుడును గనఁబడలేదు. అందులకుమాఱుగా శుద్ధుఁడగుటకు సూచకముగా నితనిముఖము ప్రసన్నముగానే యున్నది. కాఁబట్టి తక్కినవారికి శంకనీయుఁడని తోఁచినట్లు నాకు సందేహమేమియుఁ దోఁచలేదు. వానరులు చెట్లుచేకొని పైకెదలపడఁజూచినను నితఁడు ప్రతికూలుఁడని శంకింపకయే వచ్చినాఁడు. గూఢముగా దురభిప్రాయముగలవాఁడు ఇట్లుజంకులేక నెమ్మదితో నెదుర్కొనిరాఁడు. మఱియు నితనిమాటలును తొట్రుపడుట మొదలగునవిలేక నిర్దుష్టములుగానున్నవి. కాఁబట్టి నాకేకాక మఱియితరులకును నితనివిషయమున సందేహపడవలసినది లేదు. 'పరమవంచకుఁడయినవాఁడు భావమును గప్పిపుచ్చుకొనునుగాన వానినెట్లు నమ్మవచ్చు'నందువా? ముఖవికారము నెంత దాఁచినను, నది దాఁగియుండనేరదు. మనుష్యులకు హృదయంబున నుండుభావము వానినిమీఱి యావికారమును బలాత్కారమునఁ దప్పక బయలుపుచ్చియే తీఱును జుమీ. రామా! నీవు కార్యవిదులలో నెల్ల నుత్తముఁడవుగాన నీకుఁ దెలియనికార్యము లేదు. కర్తవ్యమైనదానిని, తగినదేశమునను గాలమునను తగినపురుషులయందును బ్రయోగము చేసినయెడల, నుచితఫలము నేయడ్డియు లేక శీఘ్రమునఁ గర్తకు నొడఁగూర్చును. 'ఇట్లు తనబంధువులను ఐశ్వర్యమును దిగవిడిచి యూరక మనమైత్రిని మాత్రము గోరివచ్చునా? వచ్చుటకు మఱేదేని ప్రయోజనము గోరియుండవలయు'నందువా? ఖరదూషణాదులను ముహూర్తమునఁ జంపి సేనలతో యుద్ధమునకై సముద్రతీరమున రావణునివధించుటకై వచ్చియున్న నీయుద్యమమును జూచి, నీకెదిరియగు నారావణుని కపటవ్యాపారమును జూచి, రావణునికంటె నతిప్రబలుఁడయిన

[illegible] యుపాయమువలననే ప్రయోజనములేదు. ఎట్లన:—రాజా! అట్లు శీఘ్రప్రశ్నములు సేయువాఁడు తన్నెంత నిపుణుఁడుగా దలఁచుకొన్నను, పరుఁడు తనయభిప్రాయము లోపలనే యుంచుకొని బదులు మాటలాడునుగాన యతనియభిప్రాయము తటాలునఁ దెలియుట శక్యముగాదు.

వాలిని నొక్కఁడు మ్మునసే నిన్నాశ్రయించిన యతనితమ్మునికిఁగాఁ గూల్చుటయు, వాలిరా జ్యమందు నభిలాషముంచక నిన్నాశ్రయించిన యతనితమ్ముని సుగ్రీవునిఁ బట్టముగట్టుటయు వినియు నుండుటవలన, అట్లె తనయన్నను జంపి యారాజ్యమునుగోరక సుగ్రీవునివలె నాశ్రయించిన తనకిత్తు వనుతలంపున బుద్ధిపూర్వకముగా రాజ్యము నపేక్షించియే యిటవచ్చినవాఁడు. కాన ప్రయోజనమునుగోరియే వచ్చినాఁడు. ఇట్లు బంధుత్వాదులనుబట్టి వచ్చినవాఁడు గాఁడు గాన శంకనీయుఁడని తమపరికరమునకుఁ దోఁచినను, రాజ్యకాంక్షియై వచ్చినాఁ డన్నయింతమాత్రమును మున్నిడుకొనియైనను నితనిని పరిగ్రహింపవచ్చును. ఇతని నంగీకరించుటకు నింతమాత్రమె చాలియున్నది. వానరులు రాక్షసుఁడని జాతిమాత్రమునుబట్టి శంకించినయీవిభీషణుని ఋజుత్వమునుగూర్చి నేను నాశక్తికొలఁది, నాకుఁ దోఁచినంత, చెప్పితిని. బుద్ధిమంతులలో నెల్ల నీవుమిన్నవు. నేనుజెప్పినదంతయు విన్నావు. అయినను నితఁడు గుణాధికుఁడో, పరిగ్రహింపఁదగునో కాఁడో యంతటికిని నీవే నిర్ణేతవు సుమీ' అనెను. ఇది పదునేడవసర్గము.



శ్రీరాముఁడు శరణాగతరక్షణమే తనమహావ్రతమనిచెప్పి
సుగ్రీవునకుఁ గపోతాఖ్యానకండుగాథలం జెప్పి
విభీషణునిఁ దోడ్తేర నియోగించుట.

* అంత రాముఁడు వాయుకుమారుండగు హనుమంతునిమనంబున నున్నయభిప్రాయమునువిని సుగ్రీవునివాక్యముచే కలంగినమనస్సు కలఁతదేఱఁగా, వసిష్ఠాదులవలన కపోతకండూపాఖ్యానాదులు వినియున్నవాఁడు గావున పూర్వపక్షములచే

---

* ఇందులకు 'అథరామః ప్రసన్నాత్మా శ్రుత్వా వాయుసుతస్యహ। ప్రత్యభాషత దుర్ధర్షః శ్రుతవా నాత్మని స్థితమ్' అనిమూలము. విశేషార్థము:-(అథ) అనంతరము రాముఁడు ఉన్నవాఁడస్యా. రామునికి సత్తకలిగినదనుట. రాముఁడు రక్షకత్వమే స్వరూపముగాఁ గలవాఁడు. 'శరణు' అన్నమాట విన్నప్పుడే రక్షింపకయున్నందున రక్షకత్వస్వరూపమునకు హాని కలిగినదయ్యె. అది యిప్పుడే నివర్తించినదనుట. సంసారియగు చేతనుఁడు, భగవజ్జ్ఞానమువలన సద్భావమును భగవదజ్ఞానమువలన అసద్భావమును బొందునట్లు, రక్షకునకును రక్షకత్వమువలన సద్భావమును రక్షకత్వములేనందున అసద్భావమును గలుగుచున్నవి. సర్వప్రాణులకు సామాన్యముగా నాశ్రయించుటకుఁగాను చక్రవర్తిపుత్రుఁడై యవతరించినట్టివాఁడుగాన ఆశ్రయించుట కున్ముఖుఁడై వచ్చినవానిని విమయీకరింపనందున లేనట్టివాఁడై (అసత్ప్రాయుఁడై) హనుమంతునివాక్యమువలన ఉన్నట్టివాఁడయ్యెను (సత్తను బొందెను.) (ప్రసన్నాత్మా) ధర్మికి సత్తకలుగఁగా ధర్మమునకును సత్త కలుగును. రామునికి సత్తగలుగఁగా మనఃప్రసన్నతకును సత్తగలిగెననుట. సుగ్రీవునివాక్యముచే కలుషితమైన మనస్సు ఇప్పుడు ప్రసన్నమయ్యెననుట. (వాయుసుతస్య) సర్వప్రాణులకు ప్రాణభూతుఁడైన వాయువలన - సర్వప్రాణి ప్రాణభూతుఁ



1820. విభీషణుడు తన మంత్రులతో రాముని శరణుజొచ్చుటకై ఆకాశమునుండి వానరులను ప్రార్థించుట. రాముడు విభీషణునిఁ దగ్గఱ చేర్చుకొనుట.

బుద్ధికలంగఁబడక తనచిత్తమునందున్న మతమును జెప్పువాఁడై 'నాకుఁగూడ విభీష ణునిగురించి కొంతఁజెప్పవలయునని కోరికయున్నది. మీరు నాశ్రేయస్సును గోరు నట్టివారు గాన నేను జెప్పునదంతయును తుదముట్ట వినవలయునని కోరుచున్నాను.
* శరణాగతుఁడయి వచ్చినవానిని, అతనియం దెంతదోష ముండినను గాని, యెట్లును

డై యతనివలెనె పుట్టిన హనుమంతునియొక్క, (ఆత్మనిష్ఠితం శ్రుత్వా) మనస్సునున్నదానిని విని-శర ణాగతమతముచొప్పున చెప్పిన హనుమంతునివాక్యమును విని, (హృ) సర్వరక్షకునకుఁ గూడ ఒకానొక రక్షకుఁడు గలిగినవాఁడని ఋషి స్తోత్రము చేయుచున్నాఁడు. (దుర్ధర్షః) పూర్వపక్షములచే ధర్షింపఁబడక స్వమతస్థాపన సమర్థుఁడయినవాఁడనుట. (శ్రుతివాన్) వసిష్ఠాదులవలన కపోతకండూపాఖ్యానాములు విన్నవాఁడు కావున (ప్రత్యభాషత) వానరులకు బదులు చెప్ప సమర్థుఁడయినాఁడు. (ఆత్మసంస్థితం ప్రత్యభాషత) తన మనస్సునున్న యర్థమును వానరులకుఁ జెప్పినాఁడనియు నర్థము.

* ఇందులకు 'మిత్రభావేన సంప్రాప్తం న త్యజేయం కథంచన । దోషో యద్యపి తస్య స్యాత్ సతామేతదగర్హితమ్' అని మూలము. విశేషార్థము.—(మితాత్త్రాయతే ఇతి మిత్రమ్) అను వ్యుత్పత్తిం బట్టి ఈశ్వరుఁడు చేయు నుపకారమును కొంచెపెట్టి దానికిఁ దగిన ప్రత్యుపకారము చేయవలయునని యనుకొనుటగాని యిది యిట యర్థము గాదు. మిత్రమనఁగా 'తన్మిత్రం యత్ర విశ్వాసః' అన్నట్లు విశ్వసింపదగినవాఁడును-అదియును తన దైన్యమును అనుసంధించుచు 'రాఘవం శరణంగతః' అని శరణాగతుఁడౌట యగును. అనఁగా మిత్రమనఁగా విశ్వాసపూర్వకముగా శరణుఁజొచ్చుట. 'ఇది మోసగాండ్రకును సాధారణమే కదా?' యన్నచో (భావేన) భావమనఁగా క్రియ. విశ్వసనీయులు శరణుఁజొచ్చి తిరుగ వచించు వ్యాపారమే స్వీకరించుటకుఁ జాలును. (సంప్రాప్తమ్) లంకయందు నిలిచి 'రాఘవం శరణం గతః' అని యీమాట చెప్పినను, గజేంద్రరక్షణమందువలె ముందు వెనుకఁజూడక పరివారమును బాటింపక మన మక్కడికి పోవలసియుండఁగా ఇక్కడకు వచ్చి యీమాటఁ జెప్పుటచే మనప్రయోజనమే కదా చేసినట్లయినది (సంప్రాప్తమ్) ఇక్కడికి తానుగా వచ్చుటకాక 'త్యక్త్వా పుత్రాంశ్చ దారాంశ్చ' అని ప్రాతికూల్యపరిత్యాగాదిపూర్వకముగా సమ్యక్ప్రాప్తుఁడైనవాఁడు. (న త్యజేయమ్) త్యజింపను-ఇతని వచ్చినంతమాత్రకే శ్లాఘింపవలసియుండఁగా, త్యజింపవలెనని సంభావించుటగాని యెక్కడిది. త్యజింపవలయునని సంభావించినం గదా పరీక్షింపఁగలుగును. 'త్యజింపవలయునని సంభావన కూడ లేకయే తీయుట యెట్లు?' అనఁగా దీనిని బరిత్యజింపఁగా వానికి (స్వగతి) గలిగియుండువారికిఁగదా పరీక్షించుటకు సంభావన యుండును? సత్తయే కలుగనప్పుడు, పరీక్షించుట కుద్యోగించుట యెట్లు? అనఁగా 'పరీక్షింపకయే స్వీకరించువారు తమ్ము నపేక్షించి స్వీకరింపరు గదా? మిమ్ము నపేక్షించి వానిని స్వీకరింపఁ జాలితినేని, మిమ్ము విడిచి నిలువఁబోవలెనని మమ్మును దిగవిడుచుట గాదా?' యనఁగా (కథంచన) అట్లు దుష్టులు చేసినను వీని విడువనన్నారు. రావణభ్రాత, రాక్షసుఁడు, లోకభయంకరుఁ డనుట యొప్పుకొనఁదగినదే. మనకు వధభేదవాదులను జేయఁగూడును. ఇట్లు దోషయుక్తుఁడైయున్న వీనిని సర్వప్రకారములచేతను విడువననుట యెట్లనఁగా, (దోషో యద్యపి తస్య స్యాత్) దోషములు వీనికుండినను శరణాగతికి జన్మనియమముగాని వృత్తినియమముగాని లేనందున, ప్రపత్తి చేసినవీనియెడల నాపక్షమున దోషములేదు. మీపక్షమున దోషముండినను నేనును వానిని విడువను. కడు దుష్టుఁడని తెలిసియు స్వీకరించినయెడల జనులు నిందింతురా యన్నచో, (సతామేతదగర్హితమ్ స్యాత్) తగని దోషభయమును శంకించు మీకు గర్హింపఁదగిన విషయమేయైనను, సజ్జనులకు వీనిని స్వీకరించుట

దిగవిడువను. ఇట్లు సేయుట సత్పురుషులకుఁ బూజనీయమే కాని నిందితముగాదు.

గర్హితము గాదు. ఒకవేళ (దోషోయద్యపి) దోషముండినను, వానిదోషమేకదా (స్యాత్) ప్రార్థనాయాంలిఙ్. మేము ప్రార్థింపఁబడియున్నది. గుణవంతుని రక్షించితిమని అది వానిగుణమునకు వెలయగును గాని దుష్టుని రక్షించితిమనెడి యతిశయము మనకుఁ గలుగునా? లేక, (దోషోయద్యపి) మనల పీడింపఁ దలఁచి మనము స్వీకరింపకొనుట 'రాఘవం శరణం గతః' అన్నవాఁడయినను, (తస్యస్యాత్) వాఁడు తలఁచిన కార్యము తలకూడినదయ్యెను. వాఁడు మనల హింసింపఁదలఁచినది నెఱవేఱుఁగాక. మీఁద కపోతాఖ్యానము వచ్చుటంబట్టి యిదియే యిట యర్థమగుట యుచితమని శ్రీవత్సాంకమిశ్రులు చెప్పిరి. ఈయర్థమున 'తస్మాదపివధ్యం ప్రపన్నం న ప్రతియచ్ఛతి' అని శ్రుతి. ఇట్లు దుష్టుఁడగువానిని దిగవిడువకుండుట విడిచినచో ప్రత్యవాయమనియా? పురుషార్థ సిద్ధికొఱకా? పాపక్షయార్థమా? అనఁగా (సతామేతదగర్హితమ్) ఇవి యొక్కటియుఁగాదు. సద్గోష్ఠియందు మమ్ము ఛీఛీ అనకుండుటకుఁగాను-సత్పురుషులనఁగా తమకుఁ దాను నాశము నొందియైనను ఇతరులఁగావ నుద్దేశించు కపోత విశ్వామిత్రాదులు.

ఈ విభీషణశరణాగతికి 'అహమస్మ్యపరాధానా మాలయోఽకించనోఽగతిః । త్వమేవోపాయభూతో మే భవేతి ప్రార్థనామతిః॥ శరణాగతిః' అన్నట్లు శరణాగతి లక్షణముగలదా యన్నచో లక్షణము చక్కఁగాఁ గలదు. 'రావణో నామ దుర్వృత్తో రాక్షసో రాక్షసేశ్వరః। తస్యాహమనుజో భ్రాతా విభీషణ ఇతి శ్రుతః॥' అని స్వయముగా వాక్రుచ్చినదియు రావణసంబంధముచేఁ గలిగినదియునగు తనదోషాధిక్యమును జెప్పుటవలన 'అహమస్మ్యపరాధానామ్' అన్నయర్థము చెప్పినట్టయినది. రాముఁడు తనకు యుద్ధసాహాయ్యమునకు పిలువఁగా వచ్చినవాఁడు గాక, 'రాజ్యం ప్రార్థయమానశ్చ బుద్ధిపూర్వ మిహాగతః' అని తాను రాజ్యము వేఁడి వచ్చినవాఁడై యిక్కడకు నొక యుపకారమును లేమిచే 'అకించనః' అనునర్థము చెప్పఁబడినదయ్యెను. 'సోఽహం పరుషితస్తేన దాసవచ్చావమానితః' అనియు '[illegible]' అనియు భార్యాపుత్రాదులనుగోష్ఠియందే వదలి వచ్చుటచే 'అగతిః' అను అనన్యగతిత్వము చెప్పఁబడినదయ్యె. 'రాఘవం శరణం గతః' అని రాముని నుపాయముగాఁ బట్టుటచే 'త్వమేవోపాయభూతో మే భవేతి ప్రార్థనామతిః। శరణాగతిః' అనునర్థము చెప్పఁబడినదయ్యెను. కాఁబట్టి శరణాగతిలక్షణము పుష్కలముగా నున్నది.

మహాభారతమందు కృష్ణచరమశ్లోకమువలె శ్రీరామాయణమునకు నిది యొక చరమశ్లోకమై యిమిడియుండుటచే చరమమగుచున్నది. ఇట సర్గమునకును చరమము (కడపటిది) యగుట యెట్లు? అన్నచో ఇవట అత్యంతములు గాదు చరమార్థమగుటకు హేతువు. భారతమునందు కర్మజ్ఞానాద్యుపాయములను విశదముగా నుపదేశించి పిదప చరమోపాయముగా ప్రపత్తిని విధించుటవలన చరమముగా నయినది. ఇందును అంగదుఁడు శరభుఁడు మొదలగువారు విభీషణుని స్వీకరింపరాదని వేఱువేఱ చెప్పఁగా, వారి మతముల పూర్వపక్షము సేసి, చరమముగా సిద్ధాంతీకరించిన శ్లోకమగుటచే నిది చరమమగుచున్నది. అచ్చటను ఐశ్వర్యము బోఁగొట్టుకొన్నవానికి ఐశ్వర్యము లభించునట్లు చేయనయ్యెను. ఇచ్చటను ఐశ్వర్యముఁ బోఁగొట్టుకొన్నవానికి ఐశ్వర్యము లభించునట్లు చేయనయ్యెను. అచ్చటను సేనకు నడుమనిలిచి చెప్పినవారు. ఇచ్చటను సేనకునడుమ నిలిచి చెప్పువారు. అచ్చటను శోకనివృత్తికై చెప్పినవారు. ఇచ్చటను శోకనివృత్తికై చెప్పినవారు. అచ్చట లోకగోపాలుని (గొల్లవాని) వాక్యము. ఇచ్చటను లోకగోపాలుని (భూపాలుని) వాక్యము. అచ్చట 'యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే' 'ఏది నాకు శ్రేయస్సుగా నిశ్చయింపఁబడినదో దానిని జెప్పుము' అని శ్రేయోర్థియడుగఁగా చెప్పినవారు. ఇచ్చటను

'శ్రుతమిచ్ఛామి తత్సర్వం భవద్భిశ్చ్యాపితస్థితైః' 'శాస్త్రీయములనందే వర్తించుచున్న మీరు నేను దానినంతయుఁ జెప్పఁగా వినఁగోరుచున్నాను' అని శ్రీయార్థియనుగఁగా చెప్పినట్టివార్తయే.

అందలి చరమశ్లోకమునకును ఇందలి చరమశ్లోకమునకును వాసిగలదు. ఎట్లనఁగా అందు అడుగువానికి తేరిమీఁదనుండి చెప్పినవార్త. ఇందు భూమిమీఁదనుండి సెలకొని చెప్పువార్త. అందు 'మాం వ్రజ' అని 'నన్నుఁబొందు' మని శరణ్యుఁడు ఆశపడినట్లు చెప్పఁబడెను. ఇందు 'సంప్రాప్తమ్' అనియెడి తానై సమ్మతించిపొందినట్లు చెప్పఁబడినది, అందు 'ధర్మాన్ పరిత్యజ్య' అని ధర్మత్యాగము చేయఁబడెను. ఇందు 'పరిత్యక్తా మయాలఙ్కా మిత్రాణిచ ధనానిచ' అని ధర్మిత్యాగము చేయఁబడుచున్నది. అందు 'షోడశస్త్రీసహస్రాణి' అని బహుదారపరిగ్రహము చేసినవానివార్త. ఇందు 'నరామః పరదారాంశ్చ చక్షుర్భ్యామపి పశ్యతి' 'రాముఁడు పరభార్యలను కంటంగూడఁ జూడఁడు' అన్న ఏకదారవ్రతుని వార్త. అందు 'కైతైక్కుప్పాయకుతిత్తు' 'ఒక్కటికి గల్లచెప్పి' అనియు 'ఒరువనుక్కు మెయ్యనల్లె' 'ఒక్కరికిని సత్యవంతుఁడుగాఁడు' అనియు అసత్యుఁడగు కృష్ణునివాక్యము ఇందు 'సత్యవాక్యః' అనియు 'రామోద్విర్నాభిభాషతే' అనియు సత్యుఁడయిన రామునివాక్యము. అచట చేత ముల్కోలదాల్చిన సారథివాక్యము. ఇచట చేత విలుదాల్చిన దాశరథివాక్యము. అందు శరణాగతుని యధ్యవసాయము చెప్పఁబడినది. ఇందు శరణ్యుని యధ్యవసాయము చెప్పఁబడుచున్నది. అందు శరణాగతుని పాపములనుండి విడిపించుచున్నాఁడు. ఇందు నేను శరణాగతుని విడువను అన్నాఁడు. అందు సదోషుని విడుచుటయే యున్నది ఇందు దోషవంతుఁడైనను విడువనని యున్నది. అందు కాలాంతరమునఁ గలుగఁబోవు అదృష్టఫలమును చెప్పఁబడినది. ఇందు సద్యఃఫలమైన దృష్టఫలము చెప్పఁబడుచున్నది. అందు ప్రతిబంధకులు లేకయేయుండ రక్షించినది చెప్పఁబడినది. ఇందు ప్రతిబంధకులుండియునుగూడ రక్షించినవిధము చెప్పఁబడుచున్నది.

ఇక ఈశ్లోకమువలన 'బుద్ధిపూర్వకముగాఁగాని అబుద్ధిపూర్వకముగాఁగాని నన్నుఁ జేపట్టినవారిని దోషమునుండి యెప్పటికిని విడుమటలేదు' అనుచున్నాఁడు. 'నిన్ను బంధుభావముతో వచ్చి యాశ్రయించినందున నిట్టిచింతయుఁ జేయవలయునవఁగా (మిత్రభావేన సంప్రాప్తమ్) సోదరుఁడయిన రావణునిఁగూడ విడిచి నన్ను బంధువుగా ఆశ్రయించినయితనిఁ జూచితిరా యనుచున్నాఁడు. (మిత్రభావేన సంప్రాప్తమ్) శత్రుభావమున గాలేదు. 'ప్రాప్తశ్చ త్వరితస్థితః' అని వానరులచిద్దము చెప్పిరి. మిత్రుఁడుగానే వచ్చినాఁడు మఱి. (మిత్రభావేన) దూతగా వచ్చినాఁడు గాఁడు. మిత్రుఁడుగా వచ్చినాఁడు. (మిత్రభావేన) 'మిత్రాన్ త్రాయతే ఇతి మిత్రమ్' అన్నట్లు చేసినయుపకారముకొలఁది చూచిఁగి, దానికిఁ దగిన ప్రత్యుపకారము చేయుటయేకదా మిత్రకర్తవ్యము. అట్లు మీరు తొలకాలముతో విరాధకబంధశరభంగ ప్రభృతులను దండించ ప్రాతికూల్యము చేసి యొకయుపకారమును జేయకుండుటచే నితఁడు మీకు ప్రత్యుపకారము చేయవలసినది లేదు. మీరు తామై యుపకారము సేయఁజూచితిరేని, 'ఏవ సర్వస్వభూతాస్తు పరిష్వక్తః' అన్నట్లు, ఉభయవిభూతులుగాని నిభూతిమంతుఁడగు వీ స్మైకాని యిచ్చివేయుదురు. అప్పుడు దీనికిఁ దగినట్లు చేయఁగూడిన ప్రత్యుపకారమొకటియు లేదందున మిత్రభావమితనికిఁ గలిగిన దెట్లు? అన్నచో మిత్రుఁడనఁగా 'పరసమృద్ధిని సహించుచిత్తపరికర్మను. కాఁబట్టి మనయందితఁడు యతిశయముండుటఁ గాఁడఁగా మాపోవకుండుటలేక యిష్టపడియుండుటయే మనయందు మిత్రభావము. (మిత్రభావేన) 'భావోలాంక్రియా చేష్టాభూత్యభిప్రాయజన్తుషు' అనిభావమునకిన్ని యర్థములుగలవు. అందు లీలయనునర్థమున నితఁడు గాఢరూముఁడగు నిక్కచేత, మిత్రునిలోలిలార్థము తెలుపుచున్నాఁనవచ్చి యుండియున్నను.

లేక (మిత్రభావేన) క్రియార్థకమైనచో బుద్ధిపూర్వముగాఁ గాక వాయుజలములచే ప్రేరితులైనవారివలె మిత్రులగు వారిచేయుచేతలు చేసినవాఁడు గావచ్చును. (మిత్రభావేన) భావశబ్దము చేష్టార్థకమైనచో స్నేహము లేకపోయినను 'రాజ్యకాంక్షీ' అని ఒక ప్రయోజనము నుద్దేశించినదైనను ఇంతటిచేష్టలు చేసియుండవచ్చును. (మిత్రభావేన) లేక భావశబ్దము భూతియై భూతియనఁగా సంపత్తగునపుడు తనబుద్ధిచేత మనఁ మిత్రునిఁగాఁ దెలిసి మనకెల్ల మంచి చేయువలయునని వచ్చియుండవచ్చును. (మిత్రభావేన) భావశబ్దము సత్తావాచియగునపుడు మిత్రులగు మనకు సత్తలభించుటకై వచ్చువాఁడుగావచ్చును. (మిత్రభావేన) భావశబ్దము అభిప్రాయవాచియగునేని, పోయినరాజ్యము గోరవచ్చుటయేకాక, 'పరిత్యక్తామయాలఙ్కా మిత్రాణిచధనానిచ । భవద్గతమ్మేరాజ్యంచ జీవితంచ సుఖానిచ' అని అన్నిటిని దిగవిడచి మనమేయుద్దేశ్యమనెడి యభిప్రాయముతో వచ్చువాఁడు గావలయును. (మిత్రభావేన) భావశబ్దము జన్మవాచియగునేని, 'చతుర్భిస్సహరాక్షసైః' అని తానువచ్చుటయేకాక బంధుజనులతోడను వచ్చువాఁడనుట. దీనిచేరాతిగాఁ పీడింపవచ్చినవాఁడేని యింతమందితో రానొప్పదనుట. (మిత్రభావేన) వచ్చునపుడు రావణునితో మిత్రభావము గలిగియేవచ్చినాఁడు - అనఁగా వానితో కోపమున పరుషములాడి పోరాడక 'సత్వంభ్రాతాసిమేరాజన్ బ్రూహిమాంయద్యదిచ్ఛసి । జ్యేష్ఠో మాన్యః పితృసమో నచ ధర్మపథేస్థితః' 'రాజా! నీవు నాకుఁ దోఁబుట్టువు అగుదువు. కాన యేమైనను యనఁగోరెదవో యనుము. నాకు పెద్దవాఁడవు. పూజ్యుఁడవు. తండ్రితోసాటియైనవాఁడవు. కాని ధర్మమార్గమున వర్తింపవైతివి' అని నీతోడఁబుట్టువండనఁ గౌరవ్యుఁడగుటంబట్టి నీవొకటి చెప్పినదంతయు చెప్పదువుగాక. నేను దీనికి విరోధపడలేదు. నీవు ధార్మికుఁడు గాకపోవుటచేత ధర్మాత్ముఁడగు నాకు సరిపడకుండుటవలన పోవుచున్నానంతే; 'ఆత్మానం సర్వథారక్ష' 'నిన్నుసర్వవిధముల రక్షించుకొనుము' 'స్వస్తితేఽస్తుగమిష్యామి సుఖీభవమయావినా' 'నీకుభద్రమగుఁగాక పోయెదను; నేనులేనందున నీవు సుఖుఁడవుగమ్ము.' అని నయముతో వచ్చినాఁడనుట. (మిత్రభావేన) 'రామంశరణంగతః' అనికదా చెప్పియున్నాఁడు. కాఁబట్టి 'శరణాగతిభావేన' అని చెప్పక 'మిత్రభావేన' అనుటయనఁగా ఇతరులను తక్కువపఱచి తమ్ము హెచ్చించుకొను నీచులవలెఁగాక గౌరవముగ మిత్రుఁడని చెప్పినాఁడు. గుహునియెడల మిత్రునిగాఁ గొండాడినవాఁడు విభీషణుఁ బడయఁగా నేమునా. రాముఁడు 'ఆత్మసమస్సఖా' అనియుతనలు తమ్ముఁజెప్పి 'సోహంప్రియసఖారామః' అని తానును జెప్పినట్లుగాఁగదా తనయాధిక్యమును జూపక వారలయెడ నడచుకొన్నాఁడు. సీతయు రామునిదెసి రావణునితో 'లేనమైత్రీభవతుతే' 'రామునితో నీకు స్నేహము గలుగుఁగాక' 'మిత్రమౌపయికంకర్తుమ్' 'రాముని మిత్రునిగాఁజేసికొనుట యుక్తము' అని తమయాధిక్యమును జూపక చెప్పినది.

'మిత్రభావము చేయుటవలనఁ బ్రయోజనమేమి? వాఁడు లంకలోఁగదాయుండునది' యని యడుగఁగా (సంప్రాప్తమ్) ఇక్కడికేవచ్చి కంటికగపడుచున్నవాఁ డనుచున్నాఁడు. (సంప్రాప్తమ్) 'జగామ మహాకాశే' అని లంకకు మీఁద లేవఁగాఁ జూచితిమి. ఈగట్టున నిలువఁగాఁ జూచితిమి. వచ్చినత్వరయాదును. (సంప్రాప్తమ్) అగట్టునుండి శరణమన్నాఁడేని ముందు వెనుకఁ జూడక పరివారాదులను జూడక మన కక్కడికిఁ బోవలసియుండును. ఈవాలుగడుగులును నడచి యిక్కడికేవచ్చి మన కుపకరించినవాఁడు వీఁడు. (సంప్రాప్తమ్) 'పద్భ్యామభిగమాచ్చైవ' అని గుహునిఁ జూచి కాలితో నడచివచ్చినందులకు సంకటపడినవాఁడు వేళకానివేళలో దారికానిదారిలోఁ బడి వచ్చినందులకు మనస్సున కొందలపడుచున్నాఁడు. (సంప్రాప్తమ్) మనమిక్కడికి వచ్చినపుడు నేనుము

శృంగిబేరపురము, భరద్వాజాశ్రమము, చిత్రకూటము, పంచవటి, ఋష్యమూకము మొదలగు కొన్ని చోట్ల నిలిచి కాపురముండి వచ్చితిమి. ఇతఁడట్లుగాక దారిలో నొకచోటను నిడియక యొకముహూర్తములో వచ్చుటను జూడుఁడు. (సంప్రాప్తమ్) వచ్చునపుడు సొగసుగా వచ్చినాఁడు. అనఁగా సీతకు తనకూఁతురును అగ్నినుంచి యూఱటచెప్పించియు హనుమంతుని పీడింపఁజూచినపుడు దూతవధము కూడదని దానిని తొలఁగించియు 'ప్రదీయతాం దాశరథాయ మైథిలీ' అని రావణునకు మంచివార్త చెప్పియు, ఇట్లు పలువిధములుగా ఉపకారకుఁడై వచ్చినాఁడు (సంప్రాప్తమ్) వచ్చునపుడు లంకనడిమి పోఁబడి తొలఁగింపఁబడినవాఁడుగా, లంక సొంపు గూలుచుండునట్లు మనల నుద్దేశించి వచ్చినాఁడు. (సంప్రాప్తమ్) తానున్నచోటికి మనకేపోఁజూడఁగా 'జగ్రాహ గిరికూటాభం పర్వతం శిఖరముత్తమమ్' యన్నట్లు ఉన్నకొండనుండి మఱియొకకొండకొఱకు సుగ్రీవుఁడవలె వాలిపోవక మనమున్నచోటికి తానే వచ్చినాఁడు. (సంప్రాప్తమ్) వచ్చునపుడు 'బాహూ రేవ ప్రసారితః' అన్నట్లు చేతులు చాఁచి మనలను పాప బుద్ధితో కౌఁగిలింపఁజూచుటకుగాక 'పాదయోశ్శరణాన్వేషీ' అని యడుగులుపట్టుకొని తన్ను దగ్గించుకొని వచ్చినాఁడుసుమీ. (సంప్రాప్తమ్) 'నిజితాస్స వారశ్చ రాజ్యే మహతి సంస్థితః' అన్నట్లు తన్ను విడిచియుండరాని మనుష్యులను (రామలక్ష్మణులను) మేఘనాదుని మేఘములపాలు చేసి పట్టిరాజ్యముతోను భార్యలతోను వర్ధిల్లు సుగ్రీవుఁడుగాఁడు. 'త్యక్త్వా పుత్రాంశ్చ దారాంశ్చ రాఘవం శరణంగతః' అన్నట్లు రాజ్యమును భార్యలను కాలందన్ని మనలనే పొందవచ్చినాఁడుసుమీ. (సంప్రాప్తమ్) తన్నుఁ జూచి 'అంగీకరింపఁదగినవాఁడో శిక్షింపవచ్చినవాఁడో నిగ్రహింపఁదగినవాఁడో అనుగ్రహింపఁదగినవాఁడో స్వీకరింపఁదగినవాఁడో తఱుమఁగొట్టఁదగినవాఁడో వధ్యుఁడో అవధ్యుఁడో' అని (సుగ్రీవునివలె) అనేకవిధములు చెప్పుకొనుటకుగాక మొట్టమొదటనే వ్యథచిత్తుఁడై మనలను విశ్వసించి వచ్చినాఁడు (సంప్రాప్తమ్) 'నమ ఇత్యేక కారకే' అన్నట్లు, తాను రాక్షసుఁడనియు నేను క్షత్రియుఁడనియు వేఱుపాటులేక 'అస్మాభిస్తుల్యో భవతు' అన్నట్లు మనలో నొకఁడగునట్లు మనతో చేకరసుఁడై వచ్చినాఁడుసుమీ.

'వీఁడు తానే వచ్చినాఁడనుట యొక యర్థమో? మన కాలిచేతివానివలె నుడువరాదా? రావణునితమ్ముఁడై బాధకుఁడగుటచేత 'అతితాయినమాయాన్తం హన్యాదేవా విచారయన్' అని శాస్త్రములు ఆతతాయులను చంపవలయునని చెప్పుచుండుటంబట్టి, వచ్చినపుడే చంపవలసినది ప్రాప్తమై యుండఁగా, చంపకపోయినను విడిచిపెట్టుటయైనను ప్రాప్తముగాదా యనఁగా, (వర్ణ్యతేయమ్) మీరు చెప్పుమాటను విడుతును నిం దేకాని వానిని ఒకప్పుడును విడువను. (వర్ణ్యతేయమ్) 'శకలిక' అన్నట్లు లిఙ్గానలవ సుగ్రీవునిమాటలో (?) పుచ్చుకొనకుండుటంబట్టి విడువఁదలంచినప్పటికిని శక్తియాలేను. (వర్ణ్యతేయమ్) సుగ్రీవుఁడు మహారాజగుటచే త్యాగముచేయుచున్నాఁడు. తాపసులమగు మేము ఏమి త్యాగము సేయఁగలము. (వర్ణ్యతేయమ్) నేను విడువఁజూచినను 'చరణౌ గాఢమ్ నిపీడ్య' అన్నట్లు అతఁడు పేనవఱ్ఱిపలన నాకు విడువ వలనుగాకున్నది.

'అయితే వానిని విడువఁగూడకపోవ విడువరానివారిని (మమ్ము) విడుచుటెంతేకదా' యనఁగా (కథంచన) ఎట్లును విడువను. 'అప్యహంజీవితం జహ్యామ్' ప్రాణములనైనను నేను విడుతును చేసిన ప్రతిజ్ఞను తప్పను' అన్నట్లు, మన ప్రాణములను కొక్కెట్టిన విడిచినను వానినివిడువను." 'నతదేవం క్షణమపి వినా తామసినేక్షణా' 'అవల్లనికన్నులతో కంటో క్షణకాలమయినను జీవింపను' అన్న సీతాదేవిని విడువవలసివచ్చినచో ఏమిచేయుదువు" అన్నచో (కథంచన) 'త్వాం వానీతే' 'సీతా! నిన్నుఁగానిడువు

తును' అన్నట్లు 'ప్రాణేభ్యోఽపి గరీయసీ' అని ప్రాణములకంటె నెక్కుడయిన సీతనువిడిచినను నే
విడువను." 'అద్యైవాహం గమిష్యామి లక్ష్మణేన సహాంగతిమ్' అని లక్ష్మణుఁడు రావణుని శక్తిచే మూ
ర్ఛితుఁడైనప్పుడు అతఁడు పోయినగతికి తానును బోవునట్లుగదా చెప్పితిని. 'లక్ష్మణేవా మహాభాగ' అన్న
అట్టి లక్ష్మణునికి ఒకకీడుగలుగు నేని చేయునదేమి!" అనఁగా (కథంచన) 'సలక్ష్మణామ్' 'లక్ష్మణు
సీతా! నిన్నుఅయినను విడుతును' అన్నట్లు అంతఃపురమునే విడువఁజాలినప్పుడు అంతఃపురపరికరము
గూడ విడుచుటయేకదా. అట్లు వనవాసబంధువయిన లక్ష్మణుని విడిచినను వీనినివిడువఁజాలను." 'త్వయి
చిత్సమాపన్నే కింకార్యం సీతయామమ' 'నీకు ఏదేని కొంచెము కీడుగలిగెనేని సీతతో నాకుఁబనేమి'
కదా సుగ్రీవుఁడనగు నాయెడల మీరు దయగలిగియున్నారు. అట్లు మిమ్ముఁజేపట్టియున్నదానునికొకకీ
కలుగునేని చేయునదేమి?" అనఁగా (కథంచన) సీతనుగూడ దిగవిడిచి చేపట్టునట్టి నిన్నుఁగూడ విడు
గలుగుదు. వానిని విడువఁజాలను.

'అదేమి? శరణాగతుని విడువరాదనుటకుఁగదా మీరుచెప్పునది. నాశరణాగతిలో పాయి
చ్చినదా!' అనఁగా అప్పుడీనిన దూడకుఁగా మునుపీనిన దూడను కొమ్ములతోను గొరిజలతోను త్రిన్ను
అన్నక్రొత్తమాట మఱచితిరా! 'పూర్వాపకారిణాం త్యాగే నహ్యధర్మో విధీయతే' 'పూర్వ మపకా
ము చేసిన వారిని విడిచినచో అధర్మమగునని విధింపఁబడలేదు' అనియున్నది. దారాపహారము చేసిన రా
ణునితమ్ముఁడు అంతరంగుఁడై వచ్చినచోటు దోసిపీడింపవచ్చినాఁడు. మనము తనపైవాలిచిరము
పోకుండఁగా తానేమనపాలియింటికి వచ్చి కీడు చేసిన యింటిటిదోషదుష్టుని విడువక చేకొనుటయెట్ల
అనఁగా (దోషోయద్యపి) దోషమున్నను—'మిత్రభావేన సంప్రాప్తమ్' అని అతఁడు నిర్దోషుఁడగు
మాకుపకరించితిని. అనేకమ్ముటియు చెవిని చెట్టక నదోషుఁడనియు మీకు బుద్ధిగలుగు నేని మీరుచెప్పి
దోషములేకాక యింకను కొన్నిదోషములుండినను వానిని విడువను. (యద్యపిదోషః) మీరుచెప్పిన
దోషముండినా, (తస్యస్యాత్) అది వానికి అధికారసంపత్తి కలిగించునదగును. అనఁగా 'అహ
స్త్వపరాధానా మాలయోఽకించనోఽగతిః। త్వమేవోపాయభూతో మే భవ' అనియు 'సర్వధర్మాన్ పరి
...శరణంప్రపద్యే' అనియు శరణాగతునియొక్క దోషమేకదా వానిని శరణాగతికి అధికారిఁగ
జేయుచున్నది. అంతేకాక ఒకధర్మము చేకొనునపుడు వానిని ధర్మమును విడిచియు చేకొనవలె. ఇట్లా
(దోషోయద్యపి తస్య) అనివానికి దోషముండునాయని శంకించి, (స్యాత్) ఉండనీ! అనిపరిహారము చే
నట్లయినది ఔపాధికబంధము కలిగినచోట ప్రజచేసిన తప్పును ఓర్చుకొనవలసినదాయున్నది. అం
మాత్రమును ఓర్వదా వానిదోషమును మన్నాఁడు. మఱియు వానికి మొదలే దోషములేదు. ఉండినా
(తస్యదోషః) వానిదోషమేకదా వానికంటెను శ్లాఘ్యమై మనకున్నది. అభిమతులయిన వారియందు
మాలిన్యమును సమ్మతముగానే యుండునట్లని తెలియునది. (దోషో యద్యపి) దోషముండినయెడల,(తస
స్యాత్) వానికభిమతసిద్ధియగును - వాఁడు తలచివచ్చినది యీడేఱినవాఁడగును.-(దోషో యద్యపి తస
స్యాత్) దోషముండెనేని యది వానితప్పగుచున్నది; కాని రక్షించిన మనతప్పుగాదే. (దోషోయద్యపి స్యా
త్తస్య) 'నమః' అన్నట్లు 'దురాచారోఽపి సర్వాశీకృతఘ్నో నాస్తికః పురా। సమాశ్రయేదాదిదేవం శ్ర
ద్ధయాశరణంయది। నిర్దోషం విద్ధితం జన్తుమ్' అనియు 'క్షావాగ్ని స్పర్శకర్మాణి భస్మసాత్కురుతే' అ
యుఁ జెప్పునట్లు మునుపు సదోషుఁడేయైనను శరణాగతుఁడయినపుడే యవియెల్ల నశించి నిర్దోషుఁడైన
యుండునది. (తస్యదోషోయద్యపి) 'అరిః ప్రాణాన్ పరిత్యజ్య రక్షితవ్యః కృతాత్మనా' అన్నట్లు
మనము నాశముపైన నొప్పి శరణాగతరక్షణము చేసితిమని పేరుపడయుటకు దుని.

ఇట్లు సదోషుఁడైయైనను విడువకుండినయెడల ప్రయోజన మేమి యనఁగా (సతామేతదగర్హితమ్) సాధుకోటిలో చేర్చుకొనఁబడుటయే. అన్నట్లు శరణాగతుఁడయిన యయాతినిరక్షించిన శైబ్యాదుల గోష్ఠికిని శునశ్శేఫాదులను రక్షించిన విశ్వామిత్రాదిగోష్ఠికిని వెలిగాకపోవుదును.(సతామేతత్స్యాత్) ఇది సత్తులయిన భాగ్యవంతులకు సిద్ధించునేకాని సుగ్రీవునకు పరతంత్రుఁడయిన నాకు లభింపఁగలుగునా. (సతామేతత్స్యాత్) కపోతవానరాదులయిన తిర్యక్కులకు సిద్ధించునేకాని మనుష్యశరీరము పరిగ్రహించినమనకు సిద్ధింపఁగలుగునా. (అగర్హితమ్) సంధ్యావందనాదులు చేయఁగా నొకవేళ ఫలము లేకయేపోయినను, చేయనియెడల ప్రత్యవాయముమాత్రము తప్పకకలుగునట్లు, 'క్షతాత్కిల త్రాయత ఇత్యుదగ్రః క్షత్రస్యశబ్దో భువనేషురూఢః' అని క్షత్రియులయిన మనకు పరులయార్తి నివారించుట స్వరూపప్రయుక్తము; అదిచేయనపుడు నిందపుట్టును. ఆనింద నివర్తించుటయేఫలము. ఇట్టిశ్లోకమువలన "ఈప్రపత్త్యధికారికి కావలసినది.స్వల్పమైన యానుకూల్యము ఇంతమాత్రమునకే 'వస్తురత్యుపకారాణాం శతమప్యాత్మవత్తయా । కథంచిదుపకారేణ కృతేనైకేన తుష్యతి' అనియు 'క్షాన్తమిత్యబద్ధరిః' అనియు, 'మాం వ్రజ...సర్వపాపేభ్యో మోక్షయిష్యామి' అనియు, 'మద్భక్తం నయామి పరమాం గతిమ్'అనియు నిత్యాదులచే చెప్పినట్లు అధికారికి ఏదేని యొకరేనియు ప్రతిబంధకము గలిగించినను ఎంతమాత్రమును లేవనుట తెల్పియున్నవాను'' నను నర్థము ప్రతిపాదితమైనది.

మంత్రులను సపలాలించి తనస్వభావమును చెప్పువ్యాజమున తనమతమును దెలుపుచున్నాఁడు:-సుగ్రీవాదులు 'విభీషణుఁడు దుష్టుఁడు గావున వానిఁ బరిగ్రహింపఁదగదు' అనిరి. అంగదాదులు 'విభీషణుని పరీక్షించి దుష్టుఁడు గానిచో పరిగ్రహింపవచ్చును' అనిరి. హనుమంతుఁడు 'విభీషణుఁడు దుష్టుఁడుకాఁడు; కావున పరిగ్రహింపవచ్చును' అనెను. రాముఁడు 'దుష్టుఁడయినను కాకున్నను శరణు అనుమాట చెప్పినవానిని పరిగ్రహించియే తీఱవలయును' అనెను. దీనింబట్టి సుగ్రీవుఁడు 'దుష్టుఁడ'న్న కారణమును సరికాదు. 'పరిగ్రహింపరా'దన్న మతమును మంచిదికాదు. దుష్టుఁడయినను శరణాగతుఁ బరిగ్రహింపవలసినదియే యని దానికి ఖండనము. అంగదాదులు 'పరీక్షించి దుష్టుఁడుకానిచో' అన్న నిబంధనయు సరికాదు. శరణాగతుని విషయమై దుష్టుఁడా కాఁడా యని పరీక్షించుటయేతగదు అని దీనికి ఖండనము. హనుమంతుఁడు 'పరిగ్రహింపవచ్చును' అన్నమతము సరికాని 'దుష్టుఁడుకాఁడు' అన్నకారణము సరికాదు. దుష్టుఁడు కాకుండుట కాదు. 'శరణంగతః' అనుమాట చెప్పుటయే పరిగ్రహించుటకు ముఖ్యమైనకారణము అని దీనికి ఖండనము తోఁచియున్నది. ఇట్లందఱిమతములు లఘుతముగా నిరసించి పరిగ్రహించుటకు ముఖ్యకారణము 'శరణాగతిని' 'మిత్రభావేన' అని చెప్పుచున్నాఁడు:— (మిత్రభావేన) తా స్వతముయిన మిత్రత్వము లేకపోయినను, మిత్రత్వమును అభినయించునంతమాత్రమే పరిగ్రహించుటకు చాలును.(మిత్రభావేన) ఇట మిత్రభావమనఁగా 'రాఘవం శరణంగతః' 'శరణ్యం శరణంగతః' అని పూర్వోక్తములందుఁ జెప్పఁబడుటంబట్టి శరణాగతిత్వమని యర్థము. (మిత్రభావేన) స్నేహితునియొక్క భావముచేత—అనఁగా లేశమాత్రముచే ద్వేషములేకుండుటగాని అభిముఖ్యమాత్రముగా నికలిగియుండినను నే నంగీకరించుటకు చాలును; పూర్ణభక్తి యక్కఱలేదని భావము. ఇదియే 'త్వామనః ప్రపద్య కరుణాబ్ధ్యాస్తాన్ జ్ఞానక్రియాభజనలభ్య మలభ్యమన్యైః । ఏతేషు కేనపి వా త్వరకోసల స్థాపూర్వం సమూర్వ్యమథ సకృత్ ప్రపన్నః' అనియున్నది. (మిత్రభావేన)మిత్రభావనచేత-మనః పూర్వకముగాఁగాక పయిపై 'శరణు' అని చెప్పినను అనుట. ఇదియే 'శరణవరణవాగియం రఘుపతే నధవతి బతహాని ధీపూర్వికా' 'శరణన్నమాటయు వక్కటా! బుద్ధిపూర్వకమైనదిగాదు' అనఁబడి

నది. (మిత్రభావేన) 'శరణాగతభావేన' అని చెప్పఁదగియుండఁగా 'మిత్రభావేన' యనుట యెట్లన్న చో తన్నాశ్రయించుటకు కొన్ని యడుగులు మాత్రమే యుండలేని పెట్టినను వానిని తనకు సమానునిగా భగవంతుఁడభిప్రాయపడును గాన యీ భగవదభిప్రాయమునుబట్టి 'మిత్రభావేన' అనఁబడెను. ఈ కారణమునుబట్టియే దేవికూడ రావణునితో శరణాగతినే తలఁచి 'తేన మైత్రీ భవతు తే యది జీవితుమిచ్ఛసి' అని దానిని మైత్రిరూపముగాఁ జెప్పినది. లేక (మిత్రభావేన) 'సుహృదం సర్వభూతానామ్' 'సర్వభూతములకు సుహృదుఁడు' అని నాయొక్క సహజసౌహార్దమును బురస్కరించుకొని వచ్చినవాఁడు. (సంప్రాప్తం) 'తిష్ఠతా తేనమాత్రేణ ప్రీతేషా హిమమారుతులా' 'వానికి రవ్వంత యాశ కలిగినమాత్రనే నాకెక్కడలేని యాసక్తి కలుగుచున్నది' అన్నట్లు వానియొద్దకుఁ బోవుటయే నాకు ప్రాప్తమై యుండఁగా తానే ప్రాప్తించినవు డెట్లు విడుతుననుట. (సంప్రాప్తం) 'సమ్యక్ ప్రాప్తం' పాదుకలు ద్వారమునఁబెట్టి దేవునియొక్క లోనికిఁ బోయినవానివలె—అనఁగా 'చేయుంది విష్ణునేన భక్తి చెప్పలమీఁద' అన్నట్లు మఱియొక్కచోట మనస్సును నుంపక 'పరిత్యక్తా మయాలఙ్కా మిత్రాణి చ ధనాని చ' అని విరోధినివృత్తిపూర్వకముగా ఏకాగ్రమయిన చిత్తముతో ప్రాప్తించినవాఁడనుట. (సంప్రాప్తం) 'మాతాపితా భ్రాతా [illegible] సుహృత్ । గతిర్నారాయణః' అను చొప్పున నాయందే సర్వవిధబంధుభావము నర్పించవచ్చినవాఁడు. (సంప్రాప్తం) నాయంతరంగులగు ననుచరులయిన మిమ్ముఁ బురస్కరించుకొని వచ్చినవాఁడు, (సంప్రాప్తం) ప్రాప్తియే మాకు కావలసినది. స్తుతి అర్చనము ధ్యానము ప్రణామము మొదలగునవి గావు. (నమ్) అనుటచే మానసవాచిక కాయిక రూపమగు పూర్ణప్రపత్తి చెప్పఁబడినది. (నత్యజేయం) త్యజించుటకు శక్తుఁడనుగాను. సర్వశక్తుఁడనయ్యును 'శరణు' అన్నమాటవింటి నా అంతమాత్రమున పరిత్యజించుటకు నాకు శక్తియుండుటలేదు తోఁచకున్నది. (సంప్రాప్తం నత్యజేయం) 'శరణాగతిసస్య మాలీయం స్పృష్టైరేవ కృషీవలః' అన్నట్లు రక్షాపేక్ష నెదుకుచూచుచుండు నేను సంప్రాప్తుఁడయిన వానినెట్లు త్యజింతును. (నత్యజేయం) సంప్రాప్తుఁడయిన యీ విభీషణునితో సంబంధము గలవాఁడగుటంబట్టి రావణుఁగూడ విడయోచింపలేను కావునంబట్టి నేను తవిభీషణునే యెట్లు త్యజింతును. కావుననే ఘంటాకర్ణునివలెఁ బక్షపాతమున వానితమ్ముఁడయినట్టివానికిని ముక్తినొసంగెను. కావుననే మాలాకారునివలన పక్షపాతముచే 'నీ సంతతియందుఁ బుట్టువారికి దీర్ఘాయువు గలుగు'నని చెప్పినాఁడు. 'వానిని పరిగ్రహింపనిచో నీకు సత్తి గలుగదందువేని వానిని పరిగ్రహించనిచో మాకు సత్తి గలుగకపోవునేమి యేమి చేయునది' అనఁగా (కథంచన) ఏది కేమయినను వానిని విడువననుట, (దోషో యద్యపి తస్య స్యాత్) దోషములను భోగ్యములుగాఁ గొను వాత్సల్యమే స్వరూపముగాఁ గలుగు నాకు ఆశ్రితులదోషము యుపాదేయము గదా. సుకుమారుఁడగు రాజకుమారునకు సుగంధమూలములు పరిమృత్తుయొక్క లేశమువలె పీనిదోషములు భోగ్యములే. (దోషో యద్యపి స్యాత్) దోషములున్నను శరణాగతుఁడయినవానికి దోషముగా నెంచను. 'యథేషీకాతూలమగ్నౌ ప్రోతం ప్రదూయేతైవం హాస్య సర్వే పాప్మానః ప్రదూయన్తే' అన్నట్లు దోషమే వాని కంటదనుట. లేక (దోషో యద్యపి తస్య) వానికి దోషము యుండెనేని, ఆదోషములు వానిని సంబంధించినవిగదా. కాఁబట్టి యవి వానికందెను శ్లాఘ్యములైనవి. (స్యాత్) ప్రార్థనయందు లిట్. అట్టిదోషములనే మేము ప్రార్థించునది గదా. నిర్దోషుని రక్షించుటలో గుణము లేదు. శరణాగతుని దుష్టుఁడయినను రక్షించినచో నా శరణాగతరక్షణ బిరుదమునకు వెలుఁగు పెట్టినట్లగును. కనుకనే దుష్టపరిగ్రహముచేసినచో శిష్టగర్హ కలుగునే యనఁగా, (సతామేతదగర్హితమ్) దుష్టుఁడయిన శరణాగతుని పరి

అంత వానరోత్తముఁడగు సుగ్రీవుఁడు రాముఁడు చెప్పిన యవ్వాక్యమును అనువదించి చక్కఁగా విమర్శించి నీతిశాస్త్రరహస్యమూలమైనదియు స్వామియందలి ప్రేమాతిశయముచేఁ బ్రయుక్తమైనదియు నగుటంబట్టి మిక్కిలియు శుభంబగునవాక్యమున రాముంజూచి * 'దోషములు మిక్కిలిగలవాఁడైననుగానీ, దోషములే లేనివాఁడైననుగానీ, యీరాక్షసుఁడు మనకేల? వీనివలన మనకుఁ బ్రయోజనమేమి? తనయన్నకు లంక కాలి పుత్రులు హతులై పగవా రవ్వలిగట్టున నెత్తివచ్చియుండఁగా నిట్టి

గ్రహించుట అస్థానభయశంకితులగువారికి నిందితముగాఁ దోఁచినను పరమార్థదృష్టిగల కపోతాదులం బోలు సత్పురుషులకు నిందితముగాదు, పూజితమే యనిభావము. లేక దుష్టజనపరిగ్రహము శిష్టగర్హిత మగుటచే శాస్త్రనిందిత మగుటవలన అయుక్తమని శంకరాఁగా ఇది సరియే. దుష్టజనులను త్యజింపవలయు ననుట సామాన్యముగాఁ జెప్పినది. 'శిష్టానవిధ్యం ప్రపన్నం న ప్రతిప్రయచ్ఛతి' ఇత్యాది విశేషశాస్త్రముండుటవలన దుష్టుఁడయినను శరణుఁజొచ్చినవానిని రక్షించుటచే శిష్టగర్హణ గలుగదు. శ్రేయస్కరమగుననిభావము. (సతాం) సామాన్య విశేష శాస్త్రవేత్తలగువారికి, (అగర్హితమ్) గర్హితము గాదు. పూజనీయమని యర్థము. ఇందు సర్వశక్తుఁడగువానికి కొంచెము అశక్తియు సర్వజ్ఞుఁడగువానికి కొంచె మజ్ఞానమును 'మిత్రభావేన' అనుశ్లోకముచే తెలియవచ్చునని గోవిందరాజు లానతిచ్చిరి.

* ఇందులకు 'సుదుష్టో వా ప్యదుష్టో వా కిమేష రజనీచరః। ఈదృశం వ్యసనం ప్రాప్తం భ్రాతరం యః పరిత్యజేత్ ॥ కో నామ స భవేత్తస్య యమేష న పరిత్యజేత్ ॥' అనుమూలము. విశేషార్థము:—(సుదుష్టో వా ప్యదుష్టో వా) గుణముల విషయమునందుఁగదా మిత్రులయు అభిప్రాయభేదము గలిగి యున్నారము. 'సర్వజాతి మిత్రకారా' అన్నట్లు క్రూరజాతియగు రాక్షసుఁడనుట మిత్రులకు నంగీకరింపఁదగినదియే. (కిమేష రజనీచరః) ఈరాక్షసునిచే మనకుఁ బ్రయోజనమేమి? రాక్షసుఁడయినను 'కిమేషః' అందురుగదా? తన నిశ్చయము నున్నదుకొని శరణుఁజొచ్చినవాఁడు మనకు సహాకారి గావచ్చును. అని రాముఁడు చెప్పఁగా (ఈదృశమ్) రాజగుటచే సర్వైశ్వర్యసంపత్తిగలవాఁడును, (వ్యసనం ప్రాప్తమ్) లంకాదాహము బంధువధము మొదలగువ్యసనములను బొందినవాఁడును, లేక 'ఈదృశమ్' అనుట వ్యసనశబ్దమునకు విశేషణముగా గ్రహించినచో తలిదండ్రులకును బరిత్యజింపఁదగినవాఁడై పరద్రోహియై యుండువానికి ఎవనినీడలో నొదిఁగియుండఁగునో యట్టినీడ లేక పయినెత్తి సముద్రతీరమున విడిసియున్నాఁడే. ఇట్టిమహావ్యసనమును ప్రాప్తించినవాఁడనుట (భ్రాతరమ్) వ్యసనము లేకుండినను గాని తనకుఁగూడని సంబంధముగలవాఁడునగు నన్నను, (యః పరిత్యజేత్) ఎవఁడు నిరాసనముగా విడిచినాఁడో, సంపత్తి, వ్యసనము, బంధుత్వము అను వానిలో ఒక్కొక్కటియున్నను విడువరాదనుటకు హేతువై యుండఁగా అన్నియు నున్నవానిని విడిచినట్టివానిచే మనకుఁ బ్రయోజనమేమి? యనిభావము. 'అట్టివానితో సంబంధము విడువట్లు మనప్రక్కఁజేరినవాఁడు మనకు సహాకారి గాఁగూడదా' యనఁగా చెప్పుచున్నాఁడు. (కో నామ స భవేత్ యమేష న పరిత్యజేత్) ఈవిభీషణునికి విడువరానివాఁడు ఎవ్వఁడు? ఎవ్వఁడునులేఁడు. వీఁడందఱిని విడుచునే యనుట. పూర్వోక్తములయిన సంపత్తి వ్యసనము బంధుత్వము అనువానిలో ఒక్కొక్కటిగలవారు ముగ్గురు. రెండేసిగలవారు ముగ్గురు. మూఁటినిగలవాఁడు ఒక్కఁడు. ఇట్లు మొత్తమునకు ఏడుగురున్నారు. అందు మూఁటినిగల రావణుని విడిచినపిమ్మట విడువరానట్టి యెనిమిదవవాఁడు లేనందున విడువఁగూడనివాఁడు మొదటనే లేఁడనిభావము.

వ్యసనము కలిగినపుడు, ఎవఁడు పరిత్యజించునో యట్టివానికి పరిత్యజింపరానివాఁడెవ
డు? అట్టియన్నను పరిత్యజించినట్టివాఁడు అందఱిని బరిత్యజించునే.! కాన వీఁడు
ఘ్నుఁడే' యనెను. సత్యపరాక్రముఁడగు కాకుత్థ్సకులుఁడు రాముఁడు వానరనాథ
డగు సుగ్రీవుఁడు చెప్పినవాక్యమునువిని అందఱినినిజూచి 'నాపరమశక్తియగు
శ్రితరక్షణావ్రతమిది యనియెఱుంగక యేమిటావదరుచున్నాఁడ'ని యొకింతచిఱునగ
నవ్వుచు రాజనీతిమర్యాదఁజొప్పననే యుత్తరము చెప్పువాఁడై పుణ్యలక్షణుండ
*లక్ష్మణునితో 'వానరేశ్వరుఁడగు సుగ్రీవుఁడు చెప్పిన యిటువంటిమాట శాస్త్రముల
జదువకయు పెద్దలను సేవింపకయు నుండువానికిఁ జెప్ప శక్యముగాదు. సకలశాస్త్ర
ములను జదివి పెద్దలను సేవించినవానికే చెప్ప శక్యమగును. † అన్నను విడిచి వీఁ
వచ్చినందులో నీతిశాస్త్రానుసారియై అతిసూక్ష్మమయిన రాజధర్మమొకటి యున్న
కాని లేకపోలేదు. అది ప్రత్యక్షముగాఁ గనఁబడుచును లోకవ్యవహారసిద్ధమయ్యు
న్నదియే. అది రాజులందఱియందును గలిగినదియె. నాకునుఁ దోఁచుచున్నదియే కా
వేఱుగాదు. అదియేదియనఁగా జ్ఞాతులును నిరుగుపొరుగు దేశపురాజులును వ్యస
ములు ప్రాప్తించినపుడు పైఁబడి ప్రహరించువారుగాన పగవారుగానే వ్యవహరిం
బడుదురు. ఈవిభీషణుఁడును వ్యసనమునఁ బ్రహరించునట్టి జ్ఞాతియగుటచే వ్యసన
పుడు ప్రాప్తించియున్న రావణునిఁ గొట్టుటకై యిటవచ్చినాఁడు. లేక, యిట్టివ్యస
మున రావణుఁడు దన్నుఁ గొట్టునను భయమున వచ్చియుండును. ఎట్లుచూచిన
మనకు పరిగ్రహింపవలసినవాఁడే. జ్ఞాతికులమునందుఁ బుట్టినవారై పాపాత్ము లెం
మాత్రమును గాకుండు రాజేంద్రులు తమకు హితపరులైన జ్ఞాతులను తప్పక గా
వింతురు. అట్టిపుణ్యాత్ములగు రాజులకుఁగూడ, లోకము పాపభూయిష్ఠముగా నుం
టంబట్టి, మంచిగుణవంతుఁడయిన జ్ఞాతినిగూడ బహుతరముగా శంకింపవలసిన

---

* ఇట 'లక్ష్మణుఁడ'ని చెప్పుటవలనను ఉపసంహారమున 'సహలక్ష్మణః' అని 'లక్ష్మణుఁడును
మను' అని చెప్పుటవలనను సుగ్రీవ లక్ష్మణు లిరువురు నీ యాపదను చెప్పిరనియు వారిరువురికి
యె రాముఁడీయుత్తరమును జెప్పెననియు గ్రాహించునది.

† ఇందులకు 'అతిసూక్ష్మతరం కిఞ్చి ద్యదత్ర ప్రతిభాతి మే। ప్రత్యక్షం లౌకికం వాపి విద్యతే సర్వ
రాజసు) అని మూలము. విశేషార్థము:—(అతిసూక్ష్మతరమ్) సుగ్రీవునివాక్యము సూక్ష్మము. ఇది సూ
క్ష్మతరము. దీనికిపయి నొక్కవాక్యము లేదనుట. (కించిత్) తనవాక్యము సుగ్రీవునివాక్యమునకంటె
లయినదయ్యును తాను జెప్పినదిగావున 'కించిత్' అని లఘువుగాఁ జెప్పుచున్నాఁడు. (యదత్ర ప్ర
భాతి మే) విభీషణు విషయాకారమందు (ప్రత్యక్షమ్) సర్వప్రత్యక్ష సిద్ధమైనది-జ్ఞాతివధమట, (లౌ
కం వాపి) ప్రత్యక్షమైనదయ్యును జ్ఞాతివధము దోషము కాకపోవునా యనఁగా లోకమునందెల్లవారి
విది కలదుకదా. ఎక్కడ? అని యడిగినచో (విద్యతే సర్వరాజసు) సమస్తరాజులయందును గలదు
చున్నది. 'సర్వ' అనుటచే సుగ్రీవునియందును జ్ఞాతివధమున్నది. వానిని బ్రేమాంధ్యముచే చెప్ప
మంచివాఁడు. ఈ విభీషణుని రాకయందు సర్వరాజులందును ప్రత్యక్షముగాఁ గాపట్టుచున్న జ్ఞా
వధమను సర్వవిశేష మొకటి కలదు. ఇది సుగ్రీవుఁడు కాచరించియున్నాఁడని భావము.

చున్నది. ఇఁక పాపియగు రాజునకు నట్టిజ్ఞాతి శంక నీయుండని చెప్పనేల? కాన పాపియగు రావణుఁడు తన్నుగుఱించి శంకింపఁగా వానితో విరోధముగొనియే వచ్చినాఁడు. (రావణుని వీఁడు పరిత్యజించుటకు హేతువట్లుండఁగా నేను వీనిని బరిత్యజింపరామికి హేతువు వినుము.) శత్రుబలమగు విభీషణునిఁ జేకొనువిషయమై శత్రుబలమును వరింపవలయునని గొప్పదోషముఁ జెప్పితివే! ఆదోషములోనే వానిఁ జేకొనుటకు నీతిశాస్త్రము చొప్పున నొక హేతువుగలదు. దానిని నీమనస్సున కెక్కునట్లు చెప్పెద. వినుము. మనము వీనికులములోనివారముగాము గాన వీని రాక్షసరాజ్యమున కర్హులముగాము. ఇట్లు దానింగోరమిచే రావణునియందుఁబోలె వీనియందు మనకు పగవాఁడనుశంకయుఁ గలుగనేరదుగాన వీఁడు మనల విడువఁడు. వీని కిరుగుపొరుగురాజులమునుగాము గాన వీఁడు సందువెదకి మనలను బ్రహరింపఁడు. మఱియు* రాక్షసుఁడగు నీవిభీషణుఁడు రాజ్యకాంక్షచే వచ్చినవాఁడు గావున సందులకై మనచేత రావణుని జంపింపనున్నాఁడుగానఁ దనయీకార్యము చెడునను భయముంబట్టియు మనకపకారము చేయఁడు మూర్ఖులగు రాక్షసుల కింతయాలోచన మెక్కడిదందువా? రాక్షసులందును గొప్పపండితులుగలరు. కాన విభీషణుని పరిగ్రహించుట తగును.†అజ్ఞాతు

---

* రావణునకే రాజ్యభ్రంశము కలిగినయెడల వానికులమునందుఁ బుట్టినరాక్షసుఁడు వానిరాజ్యమున కాశపడవలయుఁ గాని యిక్ష్వాకువంశమునందుఁ బుట్టిన మనకు వానిదేశముఁ దడుగదా. కనుక మనకు సాహాయ్యమునకు నుండి శత్రువులమీఁద తీవ్రప్రతాపమును జూపి వారి నోడించి రాజ్యము గయికొన నమ్ముచున్నాఁడు. అని తిలకము.

† ఇందులకు 'అన్యోన్యాశ్చ ప్రదుష్టాస్తే సర్వథా విన్యస్తసంగతాః। ప్రణాదశ్చ మహానేష తతో౽స్య భయమాగతమ్। ఇతి భేదం గమిష్యన్తి తస్మాద్గ్రాహ్యో విభీషణః' అని మూలము. 'ప్రదుష్టాః' అనుటకు 'ప్రహృష్టాః' అని గోవిందరాజులపాఠము. (ప్రదుష్టాస్తే) మిక్కిలి దుష్టులైనవారు, (త్రికరణములను వేఱుపడి యుండునట్టివారగుట, (అన్యోన్యాశ్చ సర్వథా) ఒకటము లేకయుండరు. మనవారిలో కొందఱు 'చంపుము' అనిరి. కొందఱు 'విచారింపుఁడు' అనిరి. అంతే కాని ఒకరివారు గారట. (సంగతాశ్చ సర్వథా విన్యస్తాః) వారు కలిసిమెలిసియు నుండరు. మనవారిలో విభీషణుఁడు 'సుగ్రీవం తాంశ్చ సంప్రేక్ష్య' 'సుగ్రీవుని వానరులను జూచి' యనుచుండును 'నివేదయత మామ్' 'నన్ను రామునకుఁ దెలుపుఁడు' అన్నపుడును ఒక్కమొగమై యుండిరి. ఇట్లు దుష్టులు పరస్పరము కలసియు నుండరుగాన రావణ విభీషణులు పరస్పరముల నను కలయిక లేమివలన వేఱుపడఁగూడునని భావము. (ప్రణాదశ్చ) 'ప్రణాదస్తు శబ్దస్స్యాద్వనరాగజః' అన్నయమరోక్తి చొప్పున దిగ్ధ్వని వారియందలి యసరాగాతిశయమును సూచించుచున్నది. (మహానేషః) దిగ్ధ్వని విన్నవారికి వీని యతిశయమును యూహింపక నిలుపోపఁజాలనియార్తి తోఁచుచున్నట్టి. (ఏషః) నేను మీ కుపదేశింపవలయునా? మీరుగూడ వినలేదా. (తతో౽స్య భయమాగతమ్) 'వ్యసనేషు ప్రహర్తారః' అన్నట్లు రావణుఁడు మనలను జంపునని భయపడివచ్చినాఁడు. (ఇతి భేదం గమిష్యన్తి) ఇతి = ఈకారణమునుబట్టి, భేదం గమిష్యన్తి = [illegible] భయమునకు యుగా వారు వారినుండి వేఱుపడుదురు. (తస్మాద్గ్రాహ్యో విభీషణః) కాఁబట్టి యిట్లు అన్ననుండి వేఱుపడిన విభీషణుఁడు పరిగ్రహింపఁ దగినవాఁడే.

లు ఎప్పటికిని పరస్పరము కలఁత లేక సంతుష్టులగుచునే యుండురుగాని యొకరితో
కరు కలసిమాత్రముండరు. ఈకారణమునుబట్టి యవసరముకలిగినపుడు, పరస్పర
వేఱుపడుదురు. వీనికంఠధ్వనిఁజూడఁగా మిక్కిలి బెట్టిదముగా వినఁబడుచున్నది గా
బలీయుఁడగు రావణునివలన వీనికి భయముగలిగియున్నది. ఆభయమువలన ఆ
తుణముగోరి మనయొద్దకు వచ్చినవాఁడగును గాన వీనిని బరిగ్రహించుటయే తగు
* 'దుష్టుఁడైనను జ్యేష్ఠునిని అనువర్తించుటయే కదా ధర్మము' అందువా? నాయన
తోఁబుట్టువులందఱు భరతునివంటివారలుగారు. 'తండ్రికిఁ గొడుకులు నావంటివారు

---

* ఇందులకు 'నసర్వే భ్రాతరస్తాత భవన్తి భరతోపమాః। మద్విధా వా పితుః పుత్రా స్సుహృదో
భవద్విధాః' అనిమూలము. విశేషార్థము:-దుష్టుఁడైనను జ్యేష్ఠుని అనువర్తింపవలయునే కదా. యని య
గఁగా ఈధర్మము సర్వత్ర గలుగవనుచున్నారు. (సర్వే భ్రాతరః భరతోపమానభవన్తి) తోఁబుట్టు
లందఱును భరతునివంటివారు గారు తనతల్లి కైకేయి రాజ్యశుల్క యగుటవలనను, కైకకు వరము
గి యుండుటవలనను తనతండ్రి రాజ్యమొసంగినను దానిని బరిత్యజించినవాఁడై వనమునకుఁబోయిన
న్న వెంటఁబడి 'రాజ్యము నీదియే నీవే గయికొనుము నేను నీకు దాస్యముసేసెదను' అను చెప్పవాఁ
భరతునికంటె వేఱొకఁడుగలఁడా యనుట. ఇటువంటి ప్రసక్తి లక్ష్మణునికి లేనందున వానిని గ్ర
హింపలేదు. (మద్విధావా పితుః పుత్రాః) తండ్రికి నావంటి పుత్రులుగాని కలుగరు. ఇట రాముఁ
కలిగినది కలిగినట్టుగా యథార్థముగ జెప్పుటచే ఆత్మప్రశంసాదోషములేదు. 'కృపావానవికత్థన'
అని దంభము చెప్పికొనకుండుట ధీరోదాత్తుని లక్షణమయినను దుష్యంతుఁడు 'సతాంహి సన్దేహపదేషు
వస్తుషు। ప్రమాణమన్తఃకరణప్రవృత్తయః' 'సందేహాస్పదములయిన వస్తువుల విషయమున సజ్జను
యినవారికి తమమనోగతులే నిర్ణయముసేయు ప్రమాణము' అని తన్ను సజ్జనునిగాను తనమనోగతి
ప్రమాణముగాను జెప్పికొనుటయు హనుమంతుఁడు 'పన్నగాశన మాకాశే పతన్తం పక్షిసేవితే। వైన
య మహంశక్తః పరిగన్తుం సహస్రశః' అని గరుడునకు ప్రదక్షిణముచేయుటయు యథార్థోక్తి యగుటంబట్టి
ప్రశంసాదోషము నొందరు. లేక (మద్విధా వా పితుః పుత్రాః) తండ్రిగలవారిలో నావంటివా రెవ్వ
రులేరు. అఱువదివేలయేండ్లు రాజ్యముసేసి 'మహాతపసా' అని పెనుతపముచేసి నన్నుఁగని నన్నొ
డఁబాసినంతనే నిలువోపక లోకాంతరగతుఁడయినటువంటి తండ్రిగలవాఁడు నేను దప్ప మఱెవ్వఁడ
ను లేఁడనుట. లేక రాజ్యమునకర్హుఁడనై తండ్రి తనయిచ్ఛచే నొసంగిన యౌవరాజ్యమునకు కైకవ
న విఘ్నము కలుగఁగా అందులకు కోపింపక పితృవచనమునే పాటించి పదునాలుగేండ్లు వనవాసము
చేయ సమ్మతించి వచ్చినవానివలె మఱి రాజపుత్రులుగలరా యనియు నర్థము. ఇట సుగ్రీవునికి తెలియ
బఱచు యథార్థోక్తి యగుటంజేసి యాత్మప్రశంసగాదు. (సుహృదోవా భవద్విధాః) స్నేహితులుగ
ని నీవంటివారు గలుగరు. నీ సౌహార్దమును సామాన్యముగా సుహృదులకుఁ గలుగునదిగాదు. వర్షాకాల
ము గడవఁగా నీవు వచ్చునట్లు చెప్పినగడువు కొంత యతిక్రమించినంతనే సైఁపక కుపితుఁడనై నేన
ను 'త్వాంతు సత్యాదతిక్రాన్తం హనిష్యామి సబాన్ధవమ్' 'సత్యము నుల్లంఘించిన నిన్ను నీబంధువుల
తోఁ జంపెదను' అని కోపించి లక్ష్మణునిఁబంపఁగా వాఁడును చెప్పఁగూడనిమాటలెల్ల నిన్నాడినపుడు
ను మాయెడల ప్రేమాతిశయమునే ప్రకటించినవాఁడు నీవంటి సుహృదుఁడు లేఁడనుట. ఇటువంటి పురు
షులు లోకవ్యవహారమునందరుదుగాన రావణుఁడు వీనిని వెడలఁగొట్టఁగా వానినుండి వీఁడు వేఱుపడి
వచ్చి యుండఁగూడుననిభావము.

గలుగరు. సుహృదులు నినుబోఁటివారలుగాని కలుగఁజాలరు. ఇట్టిధర్మాత్ములు లోకమున నరుదుగాన రావణునితోఁ బుట్టువని చూడక వీనిని బీడింపఁజూడఁగా వానినుండి వేఱుపడినయీ వీఁడు రాఁగూడునుగాన పరిగ్రాహ్యుఁడే' అని చెప్పెను. *రాముఁడిట్లు చెప్పఁగా మహాప్రాజ్ఞుం డగుసుగ్రీవుఁడు, లక్ష్మణుఁడును దానును లేచి, ప్రణతుఁడై శరణాగతిపూర్వకముగ రామునితో † 'ఆరాక్షసుఁడు రావణునిచే రహస్యముగాఁ బంపఁబడినవాఁడని యెఱుంగుదుము. నీవు ఉచితకార్యములాచరించువారలలో నుత్తముఁడవు. కాన నీకుఁ దెలియనిదిగాదు. వానిని నిగ్రహించుటయె యుక్తముగా నాకుఁ దోఁచుచున్నది. అనఘా! మహాబాహూ! ‡ఆరాక్షసుఁడు, కుటిలబుద్ధిచే రావ

---

* అంత సుగ్రీవుఁడు నీతిమూలమున విభీషణుఁడు త్యాజ్యుఁడని సమర్థింపఁజాలక విభీషణుని యెడల రామునకుఁగల పక్షపాతాతిశయమును జూచి వానిని పరిగ్రహించినయెడల వానిభావము తెలియకున్నందున వాఁడు రామున కెప్పుడేమి యనర్థము సేయునో యని ప్రేమవశమున వ్యాకులుఁడై విభీషణుని శరణాగతి యొక్కటికంటెను తానును లక్ష్మణుఁడును జేయు శరణాగతులు రెండును ప్రబలముగాఁ దలఁచి లక్ష్మణునిగూడఁ జేర్చుకొని శరణాగతిపూర్వకమ్ముగా విభీషణుని నిగ్రహింపఁ బ్రార్థించుచున్నాఁడు. ఇందులకు మూలము. 'ఏవముక్తస్తు రామేణ సుగ్రీవస్సలక్ష్మణః। ఉత్థాయేదం మహాప్రాజ్ఞః ప్రణతో వాక్యమబ్రవీత్' అని మూలము. (రామేణ ఏవముక్తః సుగ్రీవస్తు) ఇట తుకారము వైలక్షణ్యమును జెప్పుచున్నదిగాన రాముఁడు తనతో ననుకూల్యము చెప్పుటంబట్టి అతఁడు పోయినదారికే పోవుట ప్రాప్తమైయుండఁగా మఱియు నతనికి వేఱుపడి యతనిని తనదారికి దెచ్చుటకు ప్రయత్నపడు భేదమును సూచించుచున్నది. (సలక్ష్మణః) లక్ష్మణునితోఁగూడ. తనకంటెను అప్రతిముఁడని లక్ష్మణుని 'లక్ష్మణస్యాగ్రతః' అని మొదటనే కూర్చుకొన్నట్లు ఇప్పుడును ప్రపత్తికి నతని గూర్చుకొన్నాఁడు. (ప్రణతః) శరణాగతి చేసినప్రపత్తియే ప్రపత్తిగాదా? అనుకూలురు చేయు ప్రపత్తికిని మనసు కరఁగవలదా? అని విభీషణుని యొక్క ప్రపత్తికి అపవాదముగా రెండు ప్రపత్తులు చేసినాఁడనుట. (మహాప్రాజ్ఞః) తనకు మేలు నవశ్యకర్తవ్యముగాని స్థితియందును రాముఁడు శరణాగతిసాధ్యుఁడు అను జ్ఞానము గలవాఁడు. (ఉత్థాయ ప్రణతః ఇదం వాక్యమబ్రవీత్) రాముఁడు తాఁ జెప్పి నీవు చెప్పినది చేసెదను అని చేతులార తనశిథిలమయినముల విడిచిన్న శరీరమునంగ గాలిపుట్టినట్లుగా ప్రణతుఁడై యీవార్తను జెప్పినాఁడనుట.

† ఇట్లు సుగ్రీవుఁడు ప్రపన్నుఁడై ప్రపన్నులవాక్యమును రాముఁడు విని నవధరించునని 'రావణేన ప్రణిహితమ్' అని ముందు విన్నవించినదానినే మరల విన్నవించుకొనుచున్నాఁడు. 'రావణేన ప్రణిహితం తమవేహి నిశాచరమ్। తస్యాహం నిగ్రహం మన్యే క్షమం క్షమవతాం వర' అని మూలము. మునుపు చెప్పినదే మరలఁ జెప్పుటకుఁ బ్రయోజన మేమనఁగా విభీషణుఁడు శరణుఅన్నమాటచే అపహృతచిత్తుఁడై యుండినప్పుడు నే నామాట చెప్పితిని గాన మీ మనస్సునఁ జిక్కియుండదు. విభీషణుఁడు వచ్చి నేను శరణుఁజొచ్చెదనంగా విడచు తెలిసియు నామాటను వినుమని మునుపు చెప్పినదే మరల మనసునఁ దగులఁ జెప్పుట. (నిశాచరమ్) దొంగలవలె నడిరాత్రిలో బయలుదేరి పరహింస సేయుచుఁ దిరుగుజన్మమని దీనిస్వభావమును మనస్సునఁ దగులనందున కొఱదా వీని మనకు సహకారి యని చెప్పినట్లయ్యె ననుట. కావున నే (నిశాచరమ్) రాత్రిందిరుగు రాక్షసుఁడన్నాఁడు.

‡ ఇందులకు 'రాక్షసో జిహ్మయా బుద్ధ్యా సన్దిష్టోఽయమిహాగతః। ప్రహర్తుం త్వయి విశ్వస్తే ప్రచ్ఛన్నో మయి వాఽనఘ। లక్ష్మణే వా మహాబాహో స వధ్యస్సచివైస్సహ' అని మూలము. ఇట 'సవధ్యస్సచివై

గ్నుడు పంపివుచ్చఁగా నిటవచ్చి తనకలరూపు గప్పిపుచ్చుకొని మనకు నమ్మికగలిగిం యానమ్మకముచే నేమఱియుండఁగానిన్నో, లేక నన్నో, మఱి లక్ష్మణునినో, ప్రహ చుటకున్నాఁడు. కాన మనము మంత్రులతోఁగూడ, అట్లు వధమునకు పాలు గావఁ వచ్చును. ఏలన వీఁడు క్రూరుండగు రావణునితమ్ముఁడుగదా! ఎట్లు నమ్మవచ్చును అనెను. * మాటలపొం దెఱింగినవానరసేనాపతి సుగ్రీవుఁడు రఘుకులతిలకుండు వాక్యకుశలుండునగు రామున కిట్లు చెప్పి యంత ప్రణయరోషమున మాటాడ యూరకుండెను. † రాముండును సుగ్రీవుఁడు చెప్పిన యాపలుకువిని యందులకు ప్ర హారమేమియని విమర్శించి యంతకంటెను శుభంబగు వాక్యంబున వానరో త్తమ

స్పహ' అనిమూలము. ఇట 'సవధస్సచివై స్సహ' అని గోవిందరాజాదులపాఠము. విశేషార్థము: (అయం రాక్షసః జిహ్మయాబుద్ధ్యాసన్దిష్టః ప్రచ్ఛనః ఇహ ఆగతః) ఈరాక్షసుఁడు కుటిలబుద్ధిలో ర ణునిచే పంపఁబడి ప్రచ్ఛన్నుఁడై యిటవచ్చినాఁడు. నీచజాతియగువీఁడు స్వజాతికి కార్యముచేయు గాని ధార్మికులగు మనకు కార్యముచేయఁడుసుమీ. (ప్రహర్తుంత్వయివిశ్వస్తే) నీవునమ్మినట్లు వీఁడుస కారికాఁడు. అట్లుకాకపోవుటమాత్రమే కాక నిన్ను బాధయును పెట్టును. 'దోషోయద్యపితస్యస్యాత్ అని వానియందు దోషములున్నను మాకు సమ్మతమే యన్నట్టివాఁడుగనుక నట్లు చెప్పుటను పరిహరిం టకై (మయిన) 'నన్నుఁగొట్టును' అన్నాఁడు. 'వ్యసనేత్వాప్రాప్తే కింకార్యం సీతయారామ' 'సీ గొంతవిపత్తుగలిగెనేని సీతతో నాకుఁబనేమి' యనియు 'సుహృదోవా భవద్విధాః' 'నీవంటిమిత్రుల్ గాని గలుగరు' అనియు నీవు తలఁచియున్న నావిషయమందుఁగూడ బాధపెట్టును సుమీ వీఁడు (లక్ష్మణేవా) 'మహాస్త్రమపి జీవామః' 'లక్ష్మణునివిడిచి మహాస్త్రముగూడ బ్రతుకము' అని నీ చెప్పిన లక్ష్మణుఁగూడ బాధపెట్టును. శరణాగతరక్షణమనెడి యొకవెపమున ఒకరాక్షసునికిఁగాన మమ్మిరువురను నీవు పోఁగొట్టుకొనుటకుఁగదా పూనుకొన్నావు. ఇట సుగ్రీవుండు 'మయి' 'లక్ష్మణే అని తనకును లక్ష్మణునకును అనర్థములు రాఁగూడునని చెప్పుట రామునకు స్వవ్యసనముకంటె స్నా లవ్యసనము మఱింత మర్మముల నొప్పించునని తలఁచి దానినెప్పి విభీషణుని గ్రహించుటను నమర్థిం చుటకై యని తెలియునది. (అనఘ) ఈ పెల్పరలు నీకు రాకుండుఁగాక. (మహాబాహో) నీబాహువు నీడనున్నమమ్ము పగవానిచేతికి పట్టియిచ్చువచ్చునా-మా మెడల దయయు వానిమెడల బాహుబలమున జూపుటగదా యుక్తము. కాఁబట్టి (సః సచివైస్సహావధ్యః) వానిని సపరివారముగా వధింపవలయును.

* ఇందులకు 'ఏవముక్త్వా రఘుశ్రేష్ఠం సుగ్రీవో వాహినీపతిః। వాక్యజ్ఞోవాక్యకుశలం తతో మౌనముపాగమత్' అనిమూలము. విశేషార్థము.—(రఘుశ్రేష్ఠమ్) శరణాగతునకై తన్నువారిను నే కొనఁజాచిన రఘువుయొక్క కులమువారికిని పొగడఁదగినవాఁడన్నట్లు శరణాగతసంరక్షణమునందు ప్రశస్తుఁడైనవాఁడు రాముఁడు. (సుగ్రీవోవాహినీపతిః) తానుపోయినదారి ననుసరించు పరికరముగలవాఁ డు సుగ్రీవుఁడు. (వాక్యజ్ఞః) సమస్తవచనవ్యక్తులయొక్క గుణదోషములను దెలియువాఁడగు సుగ్రీవుఁ డు, (వాక్యకుశలమ్) ఎదిరివారియభిప్రాయము మున్నిడుకొని మాటాడనేర్చు రామునితో, (ఏవముక్త్వా తతో మౌనముపాగమత్) తనయాధిక్యమును తెలియనివానికి మనము చెప్పుట దేమిగలదు. అని ప్రణయ రోషమువలన మాటాడకుండెనట.

† పిదప రాముఁడు నిదానజ్ఞుఁడుగావున సుగ్రీవుఁడు తన్నిట్లు నిర్బంధించుటకు హేతువిదియని మనస్సులో నిరూపించి తెలిసికొని దానికనురూపముగా నొకవార్తఁ జెప్పుచున్నాఁడు. ఇందులకు మూ

నితో * 'ఈ రాక్షసుఁడు మిగుల దుష్టుఁడై నంగానీ దుష్టుఁడు గాక యేపోనీ ! వీఁడేమి చేయఁగలఁడు ? నాకును నాయాశ్రితులకును నాసంబంధిసంబంధులకును వీఁడహితము రవ్వంతేఁగాని యేవిధముననేనియుం జేయ శక్తుఁడుగాఁడు. † వానరగ

లను. 'సుగ్రీవస్యతు తద్వాక్యం రామశ్శ్రుత్వా విమృశ్యచ । తతశ్శుభతరం వాక్య మువాచ హరిపుఙ్గవమ్' విశేషార్థము:—(రామః శ్రుత్వా) రాముఁడు (సుగ్రీవస్య తద్వాక్యమ్ శ్రుత్వా) సుగ్రీవుఁడు ప్రేమాంధుఁడై హృదయమెఱుంగక చెప్పినయామాటను విని; (విమృశ్యచ) ప్రేమాంధుఁడైనవానికి పరిహారమే దియని విచారముచేసి, (తతః) సుగ్రీవుఁడిఁక రామునకు తన్నుగుఱించి చెప్పుటకు వార్తకలుగదని నిశ్చయించుకొన్నపిదప, (శుభతరమ్) ప్రేమాంధ్యమటుచెల్లుచుండఁగా తనతో మాటాడునట్టి కలఁకయెల్లను వీని తన్ను అనువర్తించునట్లు చేయఁజాలుమాటను, (హరిపుఙ్గవమ్) సుగ్రీవునింగూర్చి-రాజయ్యును [illegible]లోనై ప్రేమాంధుఁడయ్యు నుండుటంబట్టి హరిపుంగవుఁడని బుద్ధి కొనియాడుచున్నాఁడు (ఉవాచ) చెప్పెను.

* సుగ్రీవుఁడు విభీషణుఁడు క్రూరజాతియగు రాక్షసుఁడుగాన జాతిక్రౌర్యముచే రామునకేమి యనర్థముగలిగించునో యని భయపడఁగా రాముఁడు తనసర్వశక్తిని తెలిపి యట్లు భయపడనక్కఱలేదని చెప్పుచున్నాఁడు. 'సుదుష్టోవాప్యదుష్టోవా కిమేష రజనీచరః । సూక్ష్మమప్యహితం కర్తుం మమాశక్తః కథంచన' అని మూలము. (సుదుష్టోవాప్యదుష్టోవా) మీరు చెప్పినట్లు దుష్టుఁడైనఁగానీ నేను చెప్పినట్లు అదుష్టుఁడైననుగానీ ఈ రెంటివలన ప్రయోజనములేదు. ఎట్లనఁగా శరణాగతుని విషయమున మీ రెన్నివిధముల దోషములు చెప్పినను దుష్టుఁడని నామనస్సునకుఁ దగులదు. మీకు నే నెన్నివిధముల వాఁడు నిర్దోషియని హితవుచెప్పి బోధించినను ఆశంకాభయశంకులగు మీకు అదుష్టుఁడని బుద్ధిఁ దగులదు. (కిమేష రజనీచరః) మీరు తలఁచినట్లు వీఁడు బాధకుఁడే యగుఁగాక. ఈయొక రాక్షసునికే భీతులయిన మీరు [illegible] [illegible] ? [illegible] యుపేక్షింపవచ్చునా యందురేని (మమసూక్ష్మమప్యహితం కర్తుమశక్తః) నాకు అతిసూక్ష్మమైన యపకారము జేయుటకును వీనికి శక్తిలేదు. 'బాహుచ్ఛాయామవష్టబ్ధో యస్యలోకో మహాత్మనః' అని చూచువారు [illegible] [illegible] బాహువులను జూచఁగా మనస్సు [illegible] యహితము చేయ వీఁడు శక్తుఁడుగాఁడు. [illegible] యనుకూలుఁడగా [illegible] నీడనుండునప్పుడు వీఁడు [illegible] బాధింపశక్తుఁడుగాఁడా యనఁగా (కథంచన) ఎట్లును శక్తుఁడుగాఁడు—[illegible] నా బాహుబలము [illegible] వాఁడెప్పుడును అట్లు చేయఁడు.

† ఈ రాక్షసజాతి క్రూరమని తలఁచి భయపడుదువా? ఈ జాతి యు [illegible] లోకమున క్రూరజాతి యని పేరుగలవాని నెల్ల అవాయాసము నొక్కటి పెట్టి నడఁపఁజాలుదుండుఁడీ! యని రాముఁడు తెలుపుచున్నాఁడు. 'పిశాచాన్ దానవాన్ యక్షాన్ పృథివ్యాం చైవ రాక్షసాన్ । అఙ్గుల్యగ్రేణ తాన్ హన్యా మిచ్ఛన్ హరిగణేశ్వర' అని మూలము. విశేషార్థము.-(పిశాచాన్ దానవాన్ యక్షాన్) 'దొంగలు బోయలు [illegible]' అన్నట్లు పిశాచాదులు హింసకజాతిలోని యవాంతరభేదములు. ఈ దుష్టవర్గములు పరస్పరము [illegible] పగమఱచి మనల పీడించుటకై యొక్కటిగాఁ జేరవచ్చినను అనుట. (పృథివ్యాంచైవ రాక్షసాన్) లంకలోనుండు రాక్షసులేకాదు పంచాశత్కోటివిస్తీర్ణమయిన భూమియందుఁగల రాక్షసజాతియంతయు పూర్వోక్తులయిన పిశాచాదులతో నేకకంఠులై చేరవచ్చినను, (అఙ్గుల్యగ్రేణతాన్ హన్యామ్) వారల నొక్క వ్రేల్పెట్టిఁ జంపుటకు మనకులమెల్ల వలదు. అస్త్రములును శస్త్రములును మఱి రెం

ణపతీ ! ఈరాక్షసజాతి యొకటియే కాదు. క్రూరజాతు లనఁబడుపిశాచములును దానవులును యక్షులును మఱి లంకలోనిరాక్షసులే కాక భూతలమందలి సమస్తరాక్షసులును ఒక్కటిగాఁగూడి వచ్చినను, నాకిచ్ఛవుట్టినా ! వీరినందఱిని, ఆయుధాదు లక్కఱలేక వ్రేలికొనతో అనాయాసముగఁ జంపివైతును జుమీ ! *మునుపు ధర్మాధికారములేనట్టి తిర్యక్కగు పావురము తా నొక్కటి, తన పగవా

డవ వ్రేలువలదు. ఒక వ్రేలేచాలును. ఆ ఒక వ్రేలంతయువలదు దానియం దొకానొకభాగమగు కొనమాత్రము చాలు. ఒక యాయుధముచేఁ జంపనక్కఱయుగాని క్రిమికీటాదులను వ్రేలికొనతో రాచినట్లు రాచివైతునను ట. అంతటివాఁడవేని మనపగవానినూపు మాపకుండుటయేల ? అన్నచో (ఇచ్ఛన్) ఇచ్ఛయుండిన చేయుదును. ఇచ్ఛలేనందునఁ జేయలేదుగాని శక్తిలేనందునఁగాదు. అయితే మనకు ప్రాణాపనమయినచోట బాధపెట్టిన రావణునిఁ జంపుట కిచ్ఛలేకుండ నేల ? యన్నచో విభీషణునివలెనే వాడును ఉసురుతోనే తలవాంచి శరణుఁజొచ్చునేని వ్యర్థముగాఁ జంపుటయేల యనితలంచి చంప నిచ్ఛగింలేను. (ఇచ్ఛన్) జంపుటకు వ్రేలికొనగూడవలదు. నాసంకల్పముచేతనే నాశము సేయఁజాలుదును. అని సుగ్రీవునిభయము నివర్తింపుటకై తనయొశ్వర్యమును విశదీకరించుచున్నాఁడనియు గ్రాహ్యము. (హరిగణేశ్వర) నేను శక్తుఁడనుగానియెడల సహకరుఁడవగు నీవు పనిదీర్చుచున్నాఁడవుగదా ప్రేమాంధ్యమువలన నాబలమెఱుఁగకపోయినను నీబలము నాకుఁ దెలియకపోవలయునా ? యనుట.

*ఇట్లు తనబలమును ప్రకటించి దానివలన సుగ్రీవుఁడు మనసు తిరిగి యాభిముఖ్యమునొందిన యవసరముఁజూచి, 'నేను బలహీనుఁడనే కాని, వాఁడు బాధకుఁడే కాని, వానియపకారమువలన నాప్రాణములేపోని, అప్పటికిని వాని నిగ్రహింపరాదు; పరిగ్రహించియే తీఱవలయును' అని 'యిందులకు ప్రమాణముగా సాత్త్వికులనుష్ఠించిన యొకయితిహాసమును జెప్పెద వినుమ'ని కపోతాఖ్యానమును జెప్పుచున్నాఁడు. 'శ్రూయతే హి కపోతేన శత్రుశ్శరణమాగతః । అర్చితశ్చ యథాన్యాయం స్వైశ్చ మాంసైర్నిమన్త్రితః' అని మూలము. విశేషార్థము.—(శ్రూయతే) 'స్మర్యతే' అనక 'శ్రూయతే' అనుట శ్రుతివలె ఉపాదేయమైనదని తెలుపుటకు. ఇట వర్తమానమున నిర్దేశించుటచే సంప్రదాయవిచ్ఛేదము లేక వచ్చినదిగా తెలుపుటకు, (శ్రూయతే) శ్రవణముసేయుటకే శక్యముగాని అనుష్ఠింప శక్యముగానిది (హి) ఇక్ష్వాకురాజ్యమునందుఁబోలె వానరరాజ్యమునందును ఇది ప్రసిద్ధముకాదా యేమి? (కపోతేన) శాస్త్రాధికారులుగా వివక్షితులగు మనము తగునా తగదా యని విచారము సేయుచున్నాము. శాస్త్రాధికారములేని యొంటితిర్యక్కు తగును తగదని విచారముసేయక యిది యనుష్ఠించినది. ఇట్టిదే యనుష్ఠింపఁగా ఇఁక మనకుఁజెప్ప నేల? (కపోతేన) అదియొక్కటి యసహాయమైనది యిట్లు చేసినది. ససహాయులమైన మనము చేయవలయునని చెప్ప నేల? (కపోతేన) ఈ యేకవచనమువలన, స్వారస్య మేమన- ఈకపోతము తానొంటియై తనశత్రువును నిషేధించుటకు మనవలె పరికరము లేకుండుటవలన తన యభిమానములోఁజేరిన పెంటిపక్షి సన్నిహితమైయుండి ప్రేరేపించుటచేతను శరణాగతరక్షణము దానికి సిద్ధించినదని సూచితము. (శత్రుః) పావురమునకు బోయవాఁడు సాక్షాచ్ఛత్రువు అయినను అది విచారము సేయదయ్యె. విభీషణుఁడు మనకు సాక్షాచ్ఛత్రువుగాక శత్రువును సంబంధించినవాఁడుమాత్రమేయైనను విచారముసేయుచున్నాము. సాక్షాచ్ఛత్రువునే ఒక తిర్యక్కు రక్షింపఁగా శత్రుసంబంధిమాత్రుని మనబోంట్లు రక్షింపనియెడల మనపౌరుష మెందులకు? ఇట్టి మనపౌరుషమునకన్న దానితిర్యక్త్వమే మేలు. (శరణమాగతః) 'శరణం గృహరక్షిత్రోః' అన్నట్లు శరణమనఁగా గృహము- లేక వాసస్థలము. అబోయవాఁ

డగుబోయు తా నున్న చెట్టుపట్టునకురాఁగా వానిని చలిపోఁగొట్టుట మొదలయిన యుపచారములచే దేవతవలె నర్చించి న్యాయముచొప్పున తనమేనిమాంసములనిచ్చి భుజింపు మని నియోగించెను. ఇది యందఱకును వినికియేకదా. * వానరోత్తమా!

ము ఆపావురము వసించియుండిన వృక్షమూలమునకు దైవికముగా వచ్చినాఁ డింతే. (పోఽఞ్జలింశిరసా బద్ధ్వా వాక్యమాహానస్పతిమ్। శరణంహిగతోఽస్మ్యస్య దేవతామిహవాసినీమ్' 'వాఁడు శిరసున చేతులుమ్మొగిలించి వృక్షమునుజూచి ఇప్పుడు ఇందుఁ గాఁపున్న దేవతను శరణుఁజొచ్చితిని' అని పావురము వసించు వృక్షమునందలి దేవతనుగూర్చియే శరణన్నాఁడుగాని పావురమునుజూచికాదు. అట్లు చక్క [illegible]నుద్దకురాక [illegible] తన్నుఁజూచి శరణు అనకయు మున్నుబోయని కపోతము విచారింపక రక్షించినది. మనమా 'త్యక్త్వాదారాంశ్చపుత్రాంశ్చ' అని బంధువులను దిగవిడిచి స్వనికర్షపూర్వకముగా 'రాఘవంశరణంగతః' అని చక్క మనయొక్కయే శరణు అని వచ్చిన విభీషణునిం జూచి విచారము సేయుచున్నాము. (శరణమాగతః) విభీషణుఁడు, వాకూటస్థపురుషుఁడగు రఘుపుంగవు రామునకు దైవసంవా[illegible] శరణాగతుఁడగు రాక్షసుని రక్షించుటను పురస్కరించుకొని [illegible]వాఁడే యగుచున్న అట్టి రాక్షసుఁడేయగు తాను 'శరణంగతః' అని శరణుఁజొచ్చినాఁడు. కపోతమైన నట్టిహేతువు లేవియు లేక తానున్నచోటికి వచ్చుటయే హేతువుగా [illegible] రక్షించినది. (అర్చితశ్చ) బోయవాఁడుగా సహజశత్రువగుటంబట్టియు భార్యను హరించినవాఁడగుటంబట్టియు వాని కాపురమున్న [illegible] [illegible]యు వానివధించుటపాయము [illegible] [illegible] ప్రాప్తమైయుండి [illegible] [illegible] చలిపోఁగొట్టుటకై అగ్నిమంటవేసి [illegible]. మనమా 'అస్యతామేషతీవ్రేణ [illegible]' 'ఇని వినిమంత్రులతోఁగూడ [illegible] [illegible]' అని వానిసంబంధపర్యంతము చక్కఁగా [illegible]మన్నారము! (యథాన్యాయం) న్యాయముచొప్పున—శత్రువునారాధించుట లేదు ప్రాప్తమనియేకాని అతిశయమైనది కాదు. (యథాన్యాయం) ఆకలి [illegible]త్రించుటకు ననుట. లేక మంచి [illegible]ము వచ్చినప్పటికిని [illegible] [illegible] [illegible] లేక యనుట. లేక [illegible]నా [illegible] నంచనలేక [illegible]. [illegible] చేయుటమా [illegible] (స్వైశ్చమాంసైః) స్వశబ్దము-ఆత్మస్వరూపముగా [illegible] స్వకీయమైనదానియందును [illegible]. పశువులకు దేహామువేఱు ఆత్మ వేఱు అని తెలియనందున దేహమునే [illegible] [illegible] [illegible] [illegible] [illegible]ము చేసెననుట. దేహమువేఱు ఆత్మవేఱు అను వివేకముగల మనము దా సందేహించుచున్నాము. (నిమన్త్రితః) తిన్నవాఁ డనుచేసికొని విందుఁబెట్టెనని.

* ఇందులకు 'సహి తం ప్రతిజగ్రాహ భార్యాహర్తారమాగతమ్। కపోతో వానరశ్రేష్ఠ కింపునర్మద్విధో జనః' అనిమూలము. విశేషార్థము.—(సః) మనవలె ధర్మానుష్ఠానయోగ్యమగు మనుష్యాదిజాతియందుఁ గాక శరణ్యమైన రఘువంశాదివంశములందుఁగాని పుట్టనిది. (సః) భార్యావిరహమున మతిచెడినది. (తం) జాతివైరి నైశత్రువైనవానిని—జాతిచేతను స్వభావముచేతను క్రూరుఁడయినవానిని, (భార్యాహర్తారం) తనకాపదయందుఁ దోడ్పడినదై సహధర్మచారిణియై తన్నెడఁబాయనోపనిభార్యను, దేహమును ప్రాణము బాసినట్టు బాపినవానిని, (అగతంహి) వచ్చినవానిని- తానున్నచోటికి వచ్చుటయే వానినిరక్షించుటకు హేతువుగాఁగొన్నదనుట. (అగతం) ఉపాయాంతరశూన్యుఁడును విపరీతానుష్ఠానైకరతుఁడును అనుతాపలేశముగాని అనుకూలముయినమాటగాని లేనివాఁడునైవచ్చినవానిని, (కపోతః ప్రతిజగ్రాహ) రక్షించుటకు యోగ్యముకానిజాతినిబుట్టిన కపోతము, వానిని త్యజించుటకు హేతువులు పెక్కులుండినను స్వర

ఆపావురమునంటిది, తనభార్యనుజంపినయాబోయ తనయొద్దకురాఁగానే ప్రతిగ్రహిం
చెనుగదా? ఇఁక ననుబోఁటివాఁ డేమిచేయవలయునో చెప్పనేల? * కణ్వమహర్షి

క్షణము జేయవలయునట్లు పరిగ్రహించినది. ఇట (భార్యాహర్తారం) అనుటవలన భార్య నపహరించి
శత్రువును బోయనుగూడ పావురమంటిది పరిగ్రహించినదిగాన ఈశిష్టాచారమువలన ననుబోఁటి
భార్యాపహారియైన రావణుఁడువచ్చినను పరిగ్రహింపవలసియుండును జుండీ. అని రాముఁడు చెప్పిన
యినది.(అగతం)పావురము బోయవాని నంగీకరించుటకై వాఁడనుష్ఠించిన యుపాయమంతయు అది వా
ముచేయు వృక్షముకడకు వచ్చుటమాత్రమే. ఇదిగాక వృక్షదేవతనుగూర్చి 'శరణు' అన్నమాట కపోతః
వినలేదు. ఇట 'సహి' అనుటచేతనే కపోతము గ్రహింపఁబడఁగా మరల 'కపోతః' అని చెప్పనేల? యన్న
చో 'శ్యేనకపోతాఖ్యానమందువలె కపోతశరీరముదాల్చిన దేవుఁడుగాని మునిగాని యిదికాదు. ప్ర
శ్లోక్తమైన ప్రాకృతకపోతమేయని తెలుపుటకని తెలియునది. ఈకపోతము పురాతనధర్మవిశేష
లచే గజేంద్రాదులవలె తిర్యక్కులయినను ధర్మానుష్ఠానమునకు యోగ్యమయ్యెను. 'కపోత' అనుటచే తి
ర్యక్కగుటయు, శాస్త్రానధికారిత్వమును బుద్ధిమాంద్యమును దెలియునది. (వానరశ్రేష్ఠ) వ్యాఘ్రవానరస
వాదమును వినవా. అందు కేవల వానరము శరణాగతుని రక్షించెను. వానరశ్రేష్ఠుఁడవగు నీవు స్వజా
తిధర్మమగు శరణాగతరక్షణము నేలపూనవు. ఆసంవాదమునుబట్టిచూడఁగా నేను శరణాగతరక్షణ
మును చెప్పినను నీవు దిద్దవలసినవాఁడవైకదా యున్నావు. (కింపునర్మద్విధోజనః) తిర్యక్కులయొక్క
యనుష్ఠానమిట్లుగ నేని, రఘువంశమునఁబుట్టిన ననుబోఁటివాఁడు మరి యెంతచేయవలయును. (మద్వి
ధః) శరణాగతరక్షణమునకై పడగయెత్తియున్న రఘువంశమునఁబుట్టి 'షష్టిర్వర్షసహస్రాణి లోకస్య
చరితాహితమ్ । పాండురస్యాతపత్రస్య ఛాయాయాం జరితంమయా' అని యఱువదివేలసంవత్సరములు
లోకరక్షణమందు దీక్షితుఁడై యుండిన దశరథునకు పుత్రుఁడనై, వసిష్ఠ విశ్వామిత్రాదులకు శిష్యుఁడ
నై, మహాయోగియగు జనకునితోడ సంబంధముచేసి, 'రామోవిగ్రహవాన్ ధర్మః' అని రూపొంది
ధర్మమే నేనుగాఁ బ్రసిద్ధిగాంచి 'మర్యాదానాంచ లోకస్య కర్తాకారయితాచసః' అని సర్వలోకము
లను అనుకరించునట్టి ధర్మానుష్ఠానములు గలిగియున్నట్టి నేను, ఇప్పుడు శరణాగతుని హింసించుట [illegible]
మెట్టిదగును. (మద్విధః) నావ్రతము వెనుకఁజెప్పితి. సామాన్యముగా 'ధర్మవేతుర్న్యపాదామ్'
అను మాబోఁటివారికి సమ్మతుఁడైనవాఁడు. (మద్విధః) నాబోఁటివాఁడు శరణాగతుని త్యజింపఁడు-
అవధ్యులైనవారిని వధించు రావణాదులకుఁగదా సిట్టికార్యము సరిపడును. (జనః) శరణాగతుని త్యజిం
చువానిజన్మ మెట్టిదగును? (కింపునర్మద్విధోజనః) 'దోషోయద్యపి తస్యస్యాత్' అని దోషములున్నను
శరణాగతుని త్యజింపరాదని నేనుజెప్పిన యతిశయము తిర్యక్కు చేసికొనిపోయినది. ఇఁకమీఁద నది
యే నేనుచేసినను తిర్యక్కు చేసినదేచేసితి నంతేకాని మరి గొప్పలేదే యనిభావము.

* శాస్త్రమునం దధికారములేని తిర్యక్కుల యనుష్ఠానము ఉపాదేయముగాదు. తిర్యక్కులు
తమస్వభావమును బట్టిమాత్రము చేసినది ధర్మమగునా. శాస్త్రవిధి ననుసరించి చేసిననే ధర్మమగును.
కాన శాస్త్రచోదనము దీనికేమి?యనఁగా కపోతానుష్ఠానము బట్టియేకాక ఆప్తతముఁడగు కండుముని
వాక్యమునుబట్టియు చోదనము కలదని రూపించి శరణాగతరక్షణము కర్తవ్య మనుచున్నారు. ఇందులకు
మూలము. 'ఋషేఃకణ్వస్యపుత్రేణ కణ్డునాపరమర్షిణా । శృణుగాథాంపురాగీతాం ధర్మిష్ఠాం సత్యవా
దినా' విశేషార్థము:—జ్ఞానహీనమయిన తిర్యక్కులను జ్ఞానులం దగ్రేసరుఁడైన ఋషియును శరణా
గతరక్షణమునకు ప్రమాణముగా చెప్పుటంబట్టి శరణాగతరక్షణము చైతన్యము గలవస్తువునకెల్లఁ గలదియే.

ష్ఠుఁడును బరమర్షియును సత్యవాదియు నగు కండుముని పూర్వకాలమునందు శరణాగతిపరమధర్మబోధక మగునొక గాథను జెప్పియున్నాఁడు. దానిం జెప్పెద వినుము. *'పరంతపా! చేతులు మొగుడ్చుకొని శరణు వేఁడుచున్న శరణాగతుని 'శత్రుఁడని తన

కాని ఆచైతన్యవస్తువునకు కపోతమునందె జ్ఞానసంకోచముండినను ఋషియందె జ్ఞానవికాస ముండినను ఒకటేగాని ఈ సంకోచవికాసములవలన ఎక్కువతక్కువలు గలుగవని చెప్పఁబడినదయ్యెను. (ఋషేఃకణ్వస్య) సకలవేదాన్తతాత్పర్యమయిన తత్త్వహితములను సాక్షాత్కరించినకణ్వమహర్షి యొక్క, (పుత్రేణ కణ్డునా) 'సహోవాచవ్యాసఃపారాశర్యః' అని పరాశరపుత్రుఁడుగాన వ్యాసుఁడు ఆ తత్త్వము చెప్పినట్లు కణ్వపుత్రుఁడనుట చేత కణ్డువునకు ఆ తత్త్వము చెప్పినాఁడు. (పరమర్షిణా) కణ్వునకు, తపోబలమువలన వచ్చిన సాక్షాత్కారము. ఇతనికి అతనికడుపునఁ బుట్టుటవలనె సర్వసాక్షాత్కారము పుట్టిన యతిశయమును జెప్పుట. (శ్రుణు) మునుపు వినుచున్నవానినే 'వినుము' అన నేలయన్నచో తత్పరత్వమును జూచునపుడు సుగ్రీవునకు జ్ఞానముపుట్టినదే కాని యదియెప్ప విభీషణుని విషయమైన కార్యము విషయమునఁ దాను చెప్పిన వచనజాలము అతనిమనసునఁ దగులుచే నజమునకు 'గృహాణ గృహాణ' అని పలుమాఱు చెప్పినట్లు వినుమని చెప్పినాఁడని తెలియును. (పురాగీతామ్) నీమనస్సునఁ దెలివికొఱకు ఇప్పుడు కల్పించి చెప్పినదిగాదు. విలక్షణులనుష్ఠించుటకై పూర్వమే చెప్పఁబడినది. 'ఉక్తామ్' అనక 'గీతామ్' అనుట భగవద్గీతలవలె నెంచఁగల అతిగౌరవమునుబట్టి చెప్పఁబడినది. ఋక్కులే పూర్వముండుటచేతనే యిప్పుడు సామములు గానముచేయఁబడుటంబట్టి గీతలనుట. దీనింబట్టి వేదములవలె నిదియు ననాదిసిద్ధమైనదనుట. (ధర్మిష్ఠాం గాథామ్) ధర్మములలో అసాధారణ మైనధర్మము శరణాగతరక్షణమని చెప్పుటంబట్టి (ధర్మిష్ఠాం) అన్నాఁడు. (సత్యవాదినా) మోసపుమాటలవాఁడుగాఁడు. యథార్థవాదియైనవాఁడు భూతహితవాదియైనవాఁడు చెప్పినదని యభిప్రాయము.

* ప్రపత్తి పూర్ణముగా సిద్ధింపకపోయినను వేయిగతిలేమిని తెలిసి అర్థనిష్ఠపాఠము వ్రాయుచును సూచించు శరణాగతి శకలములగు చేమోడ్పు మొదలగునవిమాత్రము చేసినను ప్రయోజనము; అనుగ్రహమే కలిగించును. మఱియు శరణుఁజొచ్చినవాఁడు శత్రువయినను వానిని ముఖ్యమైన శరణాగతి లేకపోయినను, హింసింపఁగూడదని చెప్పుచున్నారు. ఇందునకు 'బద్ధాఞ్జలిపుటందీనం యాచన్తంశరణాగతమ్। నహన్యాదానృశంస్యార్థమపి శత్రుం పరన్తప' అనిమూలము. విశేషార్థము.-(బద్ధాఞ్జలిపుటందీనం యాచన్తమ్) కాయికమైన యంజలిగాని, మానసికమైన ఆర్తిగాని, వాచికమయిన ప్రార్థనముగాని, ఇందేదేనియొకటిగాని శరణాగతియని చెప్పవచ్చును. (శరణాగతం) కృపానుకూల్య నిష్ఠవానిని, లేక—అంజలి మొదలయినవి అముఖ్యములు (శరణాగతమ్) అని అన్యసాపేక్షమైన జ్ఞానవిశేషమే ముఖ్యమని భావము. (శత్రుమపి నహన్యాత్) క్రిందఁ జెప్పినట్లు అముఖ్యముగా శరణుఁజొచ్చినను, ముఖ్యముగా శరణుఁజొచ్చినను. శరణుఁజొచ్చినవాని నెట్లయినను రక్షింపవలయునది లేకాని వానియందు శత్రుత్వమున్నదేయని హింసింపరాదు. (ఆనృశంస్యార్థమ్) హింసింపకుండుట రక్షకుఁడని ప్రసిద్ధికొఱకా? పాపము పోవుటకా? పుణ్యము సిద్ధించుటకా? యనఁగా ఇన్నిటికిని గాదు. లోకులు క్రూరకర్ముఁడని పేరు పెట్టకుండుటకు. కేవలము శత్రువయినంతమాత్రాన నీవు హింసింపవలయును. వాఁడు శరణాగతుఁడు కూడనైయుండఁగా హింసింపఁదగునా. లేక:—(బద్ధాంజలిపుటం) అనుకూలమగు బుద్ధిగాని మాటగాని నడతగాని లేకున్నను అంజలిమాత్రమే చాలును. 'అఞ్జలిఃపరమాముద్రాక్షిప్రందేవప్రసాదినీ' అని స్వతంత్రునకుఁగూడ వెఱ పుట్టించునదిగదా యీయంజలిముద్ర. (దీనం) ఇట్లు అంజలిబంధమాత్రము లేకపోయినను కార్పణ్య

కు లోకాపవాదము గలుగకుండుటకై, వాఁడు శత్రువైనను, ఎంతమాత్రము [illegible]
పఁగూడదు. *భయపడి కాని, భయపడినట్లు నటించుచుఁగాని, పగవారిలోనుండి యొ

మును జూపు దీనత్వమే చాలును. (యాచన్తం) అంజలి మొదలగునవి లేకపోయినను కార్పణ్యము [illegible]
పకపోయినను, మనఃపూర్వకముగాని ప్రార్థనయే చాలును. (శరణాగతమ్) అంజలిబంధాదులు [illegible]
డును లేకపోయినను రక్షకుఁడున్నస్థలమును జొచ్చిపోవుటయే చాలును. లేక (శరణాగతమ్) పూర్వ
స్వరక్షాభరనిక్షేపరూపమగు శరణాగతి శకలములను జెప్పి, యిపుడు పూర్ణప్రపత్తి చెప్పఁబడెను [illegible]
గ్రాహ్యము. (అపి శత్రుం) సాక్షాచ్ఛత్రువైనను, (నహన్యాత్) చంపఁగూడదు. ఈశాస్త్రార్థ
ఐహికాభ్యుదయమునకా? పరలోకసిద్ధికా? ప్రత్యవాయపరిహారమునకా? యనఁగా (ఆనృశంస్యార్థ)
నృశంసుఁడను లోకాపవాదమును పరిహరించుకొనుటకు:—లేక ఆనృశంస్యమనఁగా సకలధర్మ[illegible]
భూతమగు దయాగుణము. ఇదియే నీకు 'ఆనృశంస్యం పరో ధర్మస్త్వత్త ఏవ మయా శ్రుతః' అన్న
ట్టి దయాగుణమును రక్షించుకొనుటకునియు గ్రాహ్యము. (పరంతప) ఈసంబోధనముచే కండు[illegible]
ఒకానొకరాజుం జూచి చెప్పినాఁడని తెలియుచున్నది. (పరంతప) శరణాగతులయెడల పౌరుషము[illegible]
ప్రయోజనమేమి? పగవారియందుఁగదా దానిని జూపవలయునని భావము.

* ఇందు శత్రువైనవాఁడు ఏవిధముగాని శరణుఁజొచ్చినయెడల హింసింపకుండుట[illegible]
కాక వాని కితరులచే పీడగలిగినపుడును, ఆర్తుఁడని దృప్తుఁడని భేదము చూపక తనప్రాణములను [illegible]
గలిగినను వానిని రక్షింపవలయునని చెప్పుచున్నారు. 'ఆర్తో వా యది వా దృప్తః పరేషాం శరణాగతః। అ
ప్రాణాన్ పరిత్యజ్య రక్షితవ్యః కృతాత్మనా' అని మూలము.—విశేషార్థము. (ఆర్తః) [illegible]
భవింపనపుడు విళంబమునకు వానికి [illegible] నుండువాఁడు—లేక శరణుఁజొచ్చునపుడు [illegible]
మును తనయపరాధములంబట్టి భయపడువాఁడు. (దృప్తః) విళంబమునందును అవిళంబమునందును [illegible]
పక ఫలముయొక్క సిద్ధిమాత్రము బాటించువాఁడు, లేక శరణుఁజొచ్చునప్పుడు [illegible]
తనయపరాధములంబట్టి భయముగాని లేనివాఁడు. ముముక్షుపక్షమున—(ఆర్తః) అనఁగా సంసా
రమందు జుగుప్సగలిగి యిప్పుడే దేహావసానత్తి కాంక్షించువాఁడు. (దృప్తః) అనఁగా దేహావసాన[illegible]
కోరువాఁడు. లేక ఆకించన్యమును అనన్యగతిత్వమును పురస్కరించుకొని ప్రపత్తి సేయువాఁడు [illegible]
డు. స్తోభహేతునాదిరూపమును 'శరణాగతోఽస్మి' అని చెప్పువాఁడు దృప్తుఁడు. (ఆర్తో వా యది వా దృ[illegible]
భయముచేఁగాని భయము నటించుచుఁగాని శరణుఁజొచ్చినవాఁడు, (దృప్తః) ప్రసన్నుఁడును [illegible]
గనుటచే తాను 'మిత్రభావేన సంప్రాప్తమ్' అన్నదానికి ప్రాప్తపదమునకు అర్థము సూచించినాఁడు. (పరే
శరణాగతః) ఇతరకంటె నితరులనయినను శరణుఁజొచ్చినవాఁడు- లేక శత్రువులలోపల తన్ను శరణుఁజొ
చ్చిన వాఁడు. 'పరేషామ్' అనుటచేతనే వాఁడు శత్రువగుట తెలియుఁగా 'అపి' అని మూలమందు
వాఁడు శరణుఁజొచ్చినను శత్రుత్వము నివర్తింపకుండుట తెలుపుటకు; శత్రుత్వము మనసునందుండి
'శరణు' అని పెట్టిమాటమాత్రము పయికిఁ జెప్పుచున్నవాఁడనుట. శరణాగతుఁడైనచో శత్రుత్వము
ని కుండునా? యన్నయెడల శరణాగతునికి ప్రకృతివశ్యత్వమున గుణానుసారముగా శత్రుత్వము
ర్తింపవచ్చును. అంతేకాక, రక్షకహస్తుఁడై శత్రుత్వము నివర్తింపక శరణుఁజొచ్చుటచే అపుడ
శత్రువని తలంపఁగూడియుండుటచే అట్లు చెప్పఁబడినది. (ప్రాణాన్ పరిత్యజ్య) అస్థిరములగు ప్రా
ణములను పరిత్యజించి స్థిరమగు శరణాగతరక్షణమును చేయవలయుననుట. (ప్రాణానపిపరిత్యజ్య) ప్రా
ణములనుగూడ పరిత్యజించి' అని చెప్పకుండుట శరణాగతరక్షణమునకై ప్రాణములను పరిత్యజించ

శత్రువు పగనుమాత్రము లోపలనేయుంచుకొని పయికి శరణు అనిమాత్రముచె ప్పుచు శరణుజొచ్చినయెడల, గురుకులవాసశిక్షితుఁడై ధర్మశాస్త్రవిశ్వాసముగలవాఁడు తనప్రాణములను పరిత్యజించియైన, వానిని రక్షింపవలయును. *శరణు అని వచ్చిన వానిని, రక్షించినయెడల తనకుఁ బ్రాణహానిగలుగునను భయమువలనఁగాని, శాస్త్రము తెలియనందునఁగాని, వానిపగవలన నేదియేని లాభముగోరియో విచ్చలవిడిగా నడచుకొను స్వభావముంబట్టియో కాని; తనకుఁగలశక్తికొలఁది వాస్తవముగ మఱియే విధముననువంచనసేయక వానిని రక్షింపకుండుట ప్రత్యవాయమునకు హేతువగు. ఇంతేకాక యిందు నెల్లవారిచేతను నిందగలుగును. †ఒకఁడొకని రక్షింపుమని శరణు

యొకఁ అతిశయముగావని తెలుపుటకు, అతిశయమైన ప్రాణానకి 'ప్రాణములనుగూడ'నని యుం డును. (కృతాత్మనా) నిశ్చితమనస్కుఁడైనవానిచేత—గురుకులవాసముచే సుశిక్షితమనస్కుఁడై ధర్మ శాస్త్రములందు విశ్వాసముగలవానిచేత రక్షింపఁబడఁదగునని భావము.

* ఇట్లు శరణాగతరక్షణాపేక్షయునకు శాస్త్రోపదేశము చెప్పి అట్లు శరణాగతుని ప్రాణబాధ యందును రక్షింపనియెడల పరలోకప్రాప్తికి ప్రత్యవాయము గలుగుటయు నిందయు లోకనింద వచ్చు ననియుఁ జెప్పుచున్నారు. 'సచేద్భయాద్వా కామాద్వా మోహాద్వా నరక్షతి। స్వయాశక్త్యా యథా తత్త్వం తత్పాపం లోకగర్హితమ్' అనిమూలము. 'యథాతత్త్వం' అనుటకు యథా 'సత్త్వమ్' అని గొన్నిపాఠములు. విశేషార్థము.—(భయాద్వా) ప్రాణభయమువలనఁగాని, శరణాగతుని రక్షించినయె డల [illegible] వాని శత్రువు [illegible] భయమువలనఁగాని, [illegible] వాఁడు సహజ శత్రువగుటచే అప్పుడు రక్షించినను [illegible] భయమునఁగాని, (కామాద్వా) ఇచ్చ వచ్చినట్లు నడచుకొను స్వభావముంబట్టి కాని, లేక వాని శత్రువువలన [illegible] లాభము నపేక్షించుట వలనఁగాని, (మోహాద్వా) ఇది చేయఁదగును ఇది [illegible] అని తెలియమివలనఁగాని, (స్వయాశక్త్యా) తనకుఁగల సామర్థ్యప్రకారము రక్షింపఁగాని, [illegible], [illegible] వచ్చు ట [illegible] యుపాయలాఘవముచేత, (యథాతత్త్వం) యథార్థ ముగా, (యథాసత్త్వం) అనుపాఠమునఁ శక్తియుండగ [illegible] తనయుకట్టి శక్తి నందనేయక యుండు ట. ([illegible] చేత) రక్షింపఁడేని, (తత్) అరక్షింపుట, (పాపమ్) ప్రత్యవాయహేతువైనది. దీనిచే నరకమునకు హేతువైనదని తెలియును. ఇట్లది పరలోకబాధకమగుటమాత్రమేకాదు. (లోకగ ర్హితమ్) ఇహలోకమందును, సర్వజనులచే నిందింపఁబడును. లేక (తత్పాపమ్) శరణాగతుని రక్షిం పక విడుచుటనాపాపము. 'సతామేతద్గర్హితమ్' అని సజ్జనులకు అగర్హితముగా నుండుటయేకాక (లోకగర్హితమ్) అందరికిని గర్హింపఁదగినది యగునని భావము.

†శరణాగతుని రక్షింపమి—కేవలము పరలోకార్థమునకు హేతువగుట మాత్రమేకాక, పూర్వసం చితములగు సకలసుకృతములను నాశముచేయునని చెప్పుచున్నారు. ఇందులకు 'వినష్టః పశ్యతస్తస్య రక్షిణః శరణాగతః। ఆదాయ సుకృతంతస్య సర్వం గచ్ఛేదరక్షితః' అనిమూలము. 'తస్యారక్షిణః' అని గొన్నిపాఠము. విశేషార్థము:—(రక్షిణస్తస్య పశ్యతః అరక్షితః వినష్టః శరణాగతః తస్యసు కృతం సర్వమాదాయ గచ్ఛేత్) అని యన్వయము. రక్షకుఁడైనవాఁడు చూచుచుండఁగా వాఁడు రక్షిం పనందున రక్షకుఁడుగాక నాశముపొందిన శరణాగతుఁడైనవాఁడు, అంతకు మునుపు అరక్షకుఁడైన వాఁడు ఆర్జించియుండిన సుకృతమంతయుఁ దీసికొని వాని కాసుకృతములనఁ గలుగవలసిన యు తమ

చోరంగా వాఁడు రక్షింప సమర్థుఁడయ్యు వానిని రక్షింపక యూరక చూచుచునుం డునేని, దానిచే వాఁడు తనశత్రువుచేత నాశముఁబొందినయెడల, ఆ రక్షింపనివాని యనాదికాల సంచితమయిన సుకృతమునంతయుఁ దాను దీసికొని, వాఁ డందులకు ఫలముగాఁ బొందవలసినయుత్తమలోకమును తాను బొందును. ఇట్లు శరణాగతుని రక్షింపనియెడల గొప్పదోషము గలుగునుజుమీ. అట్లు రక్షింపకుండుట స్వర్గవిరుద్ధమై నరకమునకు హేతువగును; ముం దనేకుల రక్షించి సంపాదించిన యశస్సునెల్ల నశింపఁ జేయును; శరీరమున బలవీర్యము లుండియును రక్షింపనిచో ఆబలవీర్యములను నాశము సేయును". *కాఁబట్టి కండువు సకలలోకావ్యృతముగా ప్రశంసాదులులేక యథార్థమైనదిగాఁ జెప్పిన యీయుత్తమ వచనమును జేసెదను. ఏలనఁగా నది పాపముల నివర్తింపఁజేయునది; ఆనృశంస్యమను పరమధర్మముతోఁ గూడినది; లోకు లెల్లరచేతను కీర్తి గలిగించునది; ఫలము నొసంగుకాలమున స్వర్గము నొసఁగునట్టిది ఇట్లు ఐహికాముష్మికశుభములు రెండు నొసంగునది గానఁ జేయఁదగినది. †ఒక్కమాఱు

లోకములను తాను బొందును. 'తస్యారక్షిణః' అనుపాఠము 'యః కశ్చిద్యం కంచిచ్ఛరణ ముపాగతః' ఎవఁడు ఎవనిని శరణుఁబొందినాఁడో, 'తం' 'వానిని' అని యధ్యాహార్యము, (అరక్షిణ స్తస్య పశ్యతః) రక్షకుఁడుగా నుండియు రక్షింప సమర్థుఁడయ్యు వాఁడు రక్షింపక యూరక చూచుచుండునేని, అట్లు ఆరక్షకుఁడు రక్షింపనందుననే ఆశరణాగతుఁడు, తన శత్రువువలన నశించినవాఁ డగునేని, (తస్య సుకృతం) ఆరక్షింపనివానిని సంబంధించిన యనాదికాలసంచితమగు సుకృతము సర్వమును, ఆశరణాగతుఁడు కొనిపోవును. రక్షింపనివాఁ డార్జించిన సకలసుకృతమును క్షయించినదగు ననిభావము.

*దీని చేయకపోవుటచే ప్రత్యవాయము బహుళముగాఁ గలుగుటయేకాక చేయఁగా నైహికాముష్మికశ్రేయములు పెక్కులు గలవనియు కండువు చెప్పినందులకు తాత్పర్యమని రాముఁడు తానే చెప్పుచున్నాఁడు. 'కరిష్యామి యథార్థంతు కణ్డోర్వచన ముత్తమమ్। ధర్మిష్ఠంచ యశస్యంచ స్వర్గ్యం స్యాత్తు ఫలోదయే' అని మూలము. విశేషార్థము.-(కరిష్యామి యథార్థంతు) చెప్పఁబడిన యర్థముచేతను ప్రశంసాదులనుబట్టి యట్లు చెప్పఁబడినదిగాక యథార్థముగనే యుండినది. (కణ్డోర్వచన ముత్తమమ్) వచనము ఉత్తమ మగుట యనఁగా, శరణుఁ జొచ్చినవాఁడు శత్రువైనను రక్షించునపుడు తనకు ప్రాణహాని గలుగనున్నను వానిని రక్షింపవలయునను అర్థ గలిగియుండుట, (ధర్మిష్ఠం) వాని వచనానుష్ఠానము ధర్మమును విడకుండుట. ఆనృశంస్య మను పరమధర్మముతోఁ గూడియుండుట. (యశస్యంచ) లోకులందఱును కొనియాడునట్టి యతిశయము గలిగి యుండునది. (స్వర్గ్యంస్యాత్తు ఫలోదయే) ఫలము నిచ్చుకాలమున స్వర్గము నొసంగఁగూడినది. స్వర్గమనఁగా 'నిరస్తాతిశయాహ్లాద సుఖభావః' అన్నట్లు నిరతిశయ సుఖమైనది. ఇట ప్రతిపాద్యగతమైన ధర్మిష్ఠత్వాదులు ప్రతిపాదక మగువచనమం దుపచరింపఁబడుచున్నవని తెలియునది.

†ఇట్లు చెప్పఁగా సుగ్రీవుఁడు చక్కఁ దెలియక హృదయము కరఁగకుండుటంజూచి రాముఁడు తన ప్రకృతికిఁదగినట్లు ప్రతిజ్ఞ సేయుచున్నాఁడు. 'సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతిచయాచతే। అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతం మమ' అనిమూలము. విశేషార్థము:—(మిత్రభావేన సంప్రాప్తమ్) అనుశ్లోకమున తనప్రకృతిని రాముఁడుచెప్పెను. ఈశ్లోకముచేత అప్రకృతి కనుగుణమైన ప్రతిజ్ఞను చెప్పె

'శరణు' అని శరణుఁజొచ్చి 'నీవాఁడను' అనిచెప్పి యాచించువానికి, వానికి, సమస్త భూతములవలనను భయము లేకుండునట్లు అభయ మొసంగుదును; ఇది నావ్రతము.

చున్నాఁడు. (సకృత్ ఏవ ప్రపన్నాయ) ఇచట సకృచ్ఛబ్దమునకు 'సహసా' అని యాదేశము. 'సహసైవ ప్రపన్నాయ' యనుట. అనఁగా తన యయోగ్యతనుజూచి వెనుదీయక శరణ్యుఁడగు నాగుణమును జూచి తొందింబడి విశ్వసించి శరణుఁజొచ్చినాఁడని శ్రీవత్సాంకమిశ్రులు. పూర్వ మనాదికాలముగా సంసారము సేయుచుండువాఁడుగాన మీఁద అనంతకాలమందులకు ఫలమును అనుభవింపఁగలఁడు గాన ప్రపత్తిని అనుష్ఠించినది మొదలుగా ఆయుష్యము గలంతవఱకు ననువర్తించినను 'సక్పత్' యొకమాఱే యనఁ జాలు నంతేయగునని గోవిందాచార్యులు. ఈశ్వరుని విషయీకరించుటకు ప్రపత్తి 'సకృత్' అని ఒకమాఱే చాలును. అయితే దానిని పైపైని ఆవర్తించుట ఆ యుపాయ వైభవమువలనఁ గలిగిన ఆస్వాద్యతంబట్టియే యని పరాశర భట్టాచార్యులు. (సకృదేవ) ఇందలి ఏవకారముచేత ఒకసారియే కాని పలుమాఱు ఆవర్తించుట తొలఁగింపఁబడినది. (తవాస్మీతి చ యాచతే) నీకు నియతముగా కింకరుఁడ నయ్యెదని [illegible] ప్రార్థించువానికి, (సకృదేవ ప్రపన్నాయ) అనుటవలన ప్రపత్తి 'తవాస్మీతి చ యాచతే' అను [illegible] నిర్దేశమువలన అనవరత భావనారూపమయిన భక్తియు జెప్పఁబడుచున్నదని కొందఱాచార్యులు. (అభయం సర్వభూతేభ్యో దదామి) ఇట [illegible] పంచమి. సర్వభూతములవలనను గలుగు భయమును నివర్తింపఁజేసి యిత్తును. సుగ్రీవుఁడు అడ్డపడినను [illegible] తానే పరాఙ్ముఖుఁడ యినను విడువను. (ఏతద్వ్రతం మమ) నాకు [illegible] సంకల్పము. అమోఘ సంకల్పుఁడ నయిన నా సంకల్పములన్నియు నశించినను [illegible] సంకల్ప [illegible] యగునని భావము.

లేక 'శ్రుతిస్స్మృతిస్సదాచార స్స్వస్యచ ప్రియమాత్మనః। సమ్యక్సంకల్పజః కామో ధర్మమూలమిదం స్మృతమ్' 'శ్రుతి, స్మృతి, శిష్టాచారము, [illegible] మనస్సునకు ప్రియమగుట, మంచి సంకల్పము [illegible] గలిగినకోరిక; ఇవి ధర్మమునకు ప్రమాణములు.' అని యాజ్ఞవల్క్యుఁడు చెప్పిన అయిదు ప్రమాణములలో శరణాగతికి, 'నిస్తారకవన్యం ప్రపన్నం [illegible]' ఇత్యాదులచే శ్రుతియు కండుగా ధర్మాలయిన స్మృతియు, కపోతాదులచే శిష్టాచారమును, ప్రతిపక్షము [illegible] ప్రపన్నత్రాణమే యుపపాదించుటచే [illegible] ప్రియమగుటయు అను నాలుగు ప్రమాణములు ప్రపన్నత్రాణము పరమధర్మవిషయమునఁ [illegible]. ఇప్పుడు, 'సమ్యక్సంకల్పజః కామః' అను [illegible] ప్రమాణము [illegible] నిరూపించుచున్నారు. (సకృదేవ) ఒకమాఱే, భక్తి మొదలయిన యుపాయములందు రెండుమూఁడు అని [illegible] శాస్త్రార్థమగునుగాని ప్రపత్తివిషయమందు [illegible] నావృత్తి లేదను శాస్త్రార్థము. 'సకృదేవహి శాస్త్రార్థః కృతోఽయం తారయేన్నరమ్' అని ప్రపత్తిశాస్త్రము. (ప్రపన్నాయ) పొందినవానికొఱకు— ప్రపత్తి చేసినవానికొఱకనుట, 'యేయే గత్యర్థాస్తే జ్ఞానార్థాః' 'పొందుట యనునర్థముగలది ఏదో అదియు తెలియుట అనునర్థముగలది' అను న్యాయమును (ప్రపన్నాయ) అనుట జ్ఞానరూపమైన మానసిక ప్రపత్తి చెప్పఁబడినది. (తవాస్మీతి చ) నీ వాఁడ అనుటచే వాచిక ప్రపత్తి చెప్పఁబడినది. ఈ రెంటిలో నేది గలవానికొఱకుఁగాని యనుట. లేక (ప్రపన్నాయ) అని యుపాయము చెప్పఁబడుచున్నది. (తవాస్మీతి చ యాచతే) అని తచ్ఛేషవృత్తియను ఫలవిశేషమును ప్రార్థించుట చెప్పఁబడుచున్నది. ఇట్టివాఁడయిన యధికారికొఱకు, (సర్వభూతేభ్యః) సర్వభూతములవలనను, ఎవ్వరెవ్వరివలన భయముగలుగునని శంకదోఁచునో వారియందఱివలనను అనుట. (అభయం) భయములేకుండుట, (దదామి) ఇచ్చెదను. అభయమే మోక్షమనఁబడు

చున్నది. 'అథ సో౽భయంగతో భవతి' 'అట్లు బ్రహ్మవేత్తయగువాఁడు అభయమును బొందినవాఁడగు ను' 'ఆనన్దం బ్రహ్మణో విద్వాన్ నబిభేతికుతశ్చన' 'బ్రహ్మముయొక్క ఆనందము దెలిసినవాఁడు దేనివలనను భయమునొందఁడు' అని అభయమును బ్రహ్మవిద్యకు ఫలముగా శ్రుతిచెప్పుటచే మోక్షమే కావలయును. ఇది 'తవాస్మి' అని ఫలవిశేషమును యాచించుపక్షమునకు అనుకూలమయినది. పక్షాంతరమున, భగవంతుఁడే సకలఫలప్రదుఁడగుటంబట్టి, ఈయభయము మోక్షమునకేకాక త్రైవర్గికములగు ధర్మార్థకామఫలములకును నుపలక్షణ మగుచున్నది. (ఏతద్వ్రతం మమ) ఇది నాౡవ్రతము-వ్రతమువలె ఎట్టి దశయందుఁగాని విడువఁదగినది గాదనుట, లేక (సర్వభూతేభ్యః) సమస్తప్రాణులకొఱకు-ఎవ్వఁడెవ్వఁడు శరణాగతుఁడగునో జాతిగుణాదిభేదములేక వానికంతకును ననుట, లేక శరణాగతుని సంబంధించినవారికిఁగూడ ననుట. (అభయందదామి) అభయమునిచ్చెదను. అట్లు 'పశుర్మనుష్యః పక్షీ వా యేచ వైష్ణవసంశ్రయాః। తేనైవతేప్రయాస్యన్తి తద్విష్ణోః పరమంపదమ్' వైష్ణవు నాశ్రయించియున్న పశువులును మనుష్యులును పక్షులుగాని ఏవిగలవో యవియన్నియు నతనితోనె పరమంబగు విష్ణుపదమునొందును' అని చెప్పఁబడియున్నది.

లేక:—'వేదోపబృంహణార్థాయ తావగ్రాహయత ప్రభుః' అన్నట్లు ఈప్రబంధము వేదోపబృంహణమునందు తాత్పర్యముగలదిగదా. ఇచ్చట నిది ఏవేదార్థమును ఉపబృంహణము సేయుచున్నది? ఆ వేదవాక్యమేది? అన్నచో 'తంహదేవమాత్మబుద్ధిప్రకాశం ముముక్షుర్వై శరణమహం ప్రపద్యే' ముముక్షువగు నేను బుద్ధిని ప్రసాదించు నాదేవుని శరణుఁ జొచ్చుచున్నాను' 'ప్రయతపాణిశ్శరణంప్రపద్యే' 'పరిశుద్ధహస్తుఁడనై శరణుఁ జొచ్చుచున్నాను'. 'స్వస్తిసంబాధేష్వభయన్నో అస్తు' సంకటములందు మనకు అభయము కలుగుఁగాక' అని చెప్పఁబడిన ప్రపత్త్యుపాయవైభవము నిందు ఉపబృంహణము సేయఁబడుచున్నది. 'ప్రయతపాణిశ్శరణమహం ప్రపద్యే' అనునదియే వేదవాక్యము. 'చరణౌ శరణమహం ప్రపద్యే' 'చరణౌ గాఢం నిపీడ్య' అనియును, చరణములను చేతితో పట్టుకొనవలెను 'ప్రయతపాణిః' అన్నట్లు శుద్ధహస్తుఁడు గావలయును. అశుద్ధహస్తతయనఁగా 'సర్వధర్మాన్ పరిత్యజ్య' అనియు 'సర్వధర్మాంశ్చసన్త్యజ్య సర్వకామాంశ్చసాక్షరాన్' అనియు ఉపాయాంతరములనెల్ల విడిచి పట్టుట. వాని నే 'ప్రయతపాణిః' అనుట. 'మాంప్రపద్య' 'శరణంప్రపద్యే' 'ప్రార్థనామతిశ్శరణాగతిః' అని ఉపాయప్రార్థనారూపమగు జ్ఞానము 'శరణంప్రపద్యే' అని చెప్పుచున్నది.

ఈవాక్యమును ఈశ్లోకము ఉపబృంహణము సేసినవిధ మెట్లనఁగా:—'సకృదేవ' అను పదములచే అసకృదావృత్తిని (అనఁగా మాటిమాటికి నావర్తించుటను) అపేక్షించుభక్తిని వ్యావర్తించుటచే సర్వధర్మత్యాగపూర్వకమైన 'ప్రయతపాణిః' అనుపదము, 'ప్రపన్నాయ' అనుపదముచే 'శరణంప్రపద్యే' అనుపదములును 'తవాస్మీతిచయాచతే' అనుపదములచే 'స్వస్త్యస్తు' అను పదములును, 'అభయందదామి' అనుపదములచే 'అభయమస్తు' అనుపదములను ఉపబృంహణము సేయుచున్నది.

మఱియు 'ప్రపద్యే' అను ప్రపత్తిసేయు దశయందు 'అహమ్' అని యేకవచనముగానున్నది. ఫలదశయందు 'అభయమ్నః అస్తు' అనుచో 'నః' అని బహువచనముగానున్నది. ఇది యొనఁగినవిధ మెట్లన్నచో 'వైష్ణవో నకులేజాతః' అనుచో 'ఒక వైష్ణవుఁడని యేకవచనముగాఁ జెప్పి 'తేనసర్వేముక్తిమాయాన్తి' 'వారందఱు' అని బహువచనముగాను, 'యేచవైష్ణవసంశ్రయాః। తేనైవతేప్రయాస్యన్తి' అని [illegible]వచనములుగాను నిట్లు బహుప్రమాణములున్నవి. లోకమునందు నొకఁడు రాజసేవ

కృషి మొదలగునవి చేయఁగా, వానియత్నమునకు ఫలములగు అన్న ధనధాన్యవస్త్రాదులను వానియభిమానములన వానిభార్యాపుత్రశిష్యాదాసాదులుగూడ కష్టములేక యనుభవించుట కనఁబడుచున్నది. ఇట్లు వేసులను లోకమునను అనుభూతిపరముగా నుండుటచే ఒకఁడు ప్రపన్నుఁడుకాఁగా వానియభిమానమునం దొదఁగియున్నవారికెల్ల ఫలముగునని బహువచనాభిప్రాయము.

ప్రపత్త్యుపాయము అనఁగా భగవంతుఁడే యుపాయ మగుననుట. ప్రపత్తియనఁగా 'త్వమేవోపాయభూతో మే భవేతి ప్రార్థనామతిః। శరణాగతిః' అని చేతనుఁడు భగవంతునే ఉపాయముగ మ్మని ప్రార్థించు జ్ఞానము రూపముగానుండునది. భగవంతుఁడు ప్రార్థింపఁబడియుండునట్టి యొకపరమచేతనుఁడుగా నున్నాఁడు. అచేతనమగు ప్రపత్త్యుపాయము చేతనుఁడగు భగవంతుఁ డెట్లు? దీనికి సంగతి యెట్లన్నచో, 'నీలజ్ఞానమ్' 'పీతజ్ఞానమ్' అనుచో జ్ఞానమున కొకనలుపుగాని పసిమిగాని లేదుగదా. దానికి విషయభూతములయిన వస్తువులయందు నలుపు పసుపు మొదలయినవి విషయియగు జ్ఞానమునందు ఉపచరించుటవలన 'నీలజ్ఞానమ్' 'పీతజ్ఞానమ్' అన్నట్లు, ప్రపత్తికి విషయభూతుఁడగు భగవంతుఁడు ఉపాయముగా నుండుటను అతనిని విషయీకరించు ప్రపత్తి జ్ఞానమునందు ఉపచరింపఁజేసి చెప్పుటచే ప్రపత్తియే యుపాయ మనఁబడుచున్నదిగాని విరోధ మేదియులేదు.

ఇది యట్లుండ, 'సర్వైర్వైనఫలప్రదః ఫలమతః సర్వైర్వైనారాయణః' 'వాఁడు తానే ఫలము నిచ్చువాఁడు. ఫలము నారాయణుఁడు తానేయగును' అనియు, 'మామ్ వ్రజ' 'నన్నుఁ బొందుము' 'మామేవైష్యసి' 'నన్నే పొందుదువు' అనియును భగవంతుఁడే ఉపాయముగాను ఉపేయముగాను గదా చెప్పఁబడుచున్నాఁడు. ఉపాయమనఁగా కారణము, ఉపేయ మనఁగా కార్యముగదా. 'యుపన న్తరం యద్దృశ్యతే తత్తస్యకారణమ్' 'దేనికి వెనుక నేది చూడఁబడుచున్నదో యది దానికి కారణము' అనియు 'నియతపూర్వభావికారణమ్' 'ఒకదాని కెల్లప్పుడును మునుముందు గలుగునదేది దానికి కారణము' అని పూర్వమునందుఁ గలుగునదియై పూర్వకాలమందు సత్తయినది గదా కారణముండును. 'నియతపశ్చాద్భావిత్వం కార్యత్వమ్' 'ఒకదానికి నియతముగా నెల్లపుడును వెనుకఁ గలుగునది కార్యము' 'ప్రాగసత్త్వే సతి యోగిత్వం కార్యత్వమ్' 'పూర్వము అసత్తయి సత్తుతోఁ గూడిన కార్యము' అనియు పూర్వకాలమునందు సత్తుగాలేకయు దానివలన పుట్టఁదగినదై పిమ్మటఁ గలుగునదిగాఁ గదా కార్యమున్నది. కాఁబట్టి భగవంతుఁడు కారణమును కార్యమును అగుననఁగా పూర్వమందు సత్తుగా నుండుటయు పూర్వమునందు లేక పిమ్మటఁబుట్టి సత్తుగానుండుటయుఁ గలిగియున్నవాఁడు గావలయును. ఇది యిట్లుండ 'నిత్యం విభుమ్' అనియు 'సత్యం జ్ఞానమ్' అనియు 'ఏకమేవాద్వితీయమ్' అనియు, నిత్యముగాను ఏకముగాను నుండు భగవద్వస్తువునకు పరస్పరవిరుద్ధములగు ఉండుటయు లేకుండుటయుఁ గలుగుట యెట్లు? పూర్వమునందును ఉత్తరమందును వాఁ డుండుట యేమనఁగా 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయమ్' అనియు 'అవికారాయ శుద్ధాయ నిత్యాయ' అనియు అవికారమును నిత్యమును ఏకమునగు బ్రహ్మమునకు 'బ్రహ్మావనం బ్రహ్మ సవృక్ష ఆసీత్' అనియు 'సోఽకామయత బహుస్యాం ప్రజాయేయ' 'సఏవసృజ్య స్సచ సర్గకర్తా సఏవపాత్యత్తిచ పాల్యతేచ' అనియు మూఁడువిధములయిన కారణములగుటయు స్రష్టయు సృజ్యుఁడగుటయు పరస్పరవిరుద్ధములుగా నుండఁగా 'సూక్ష్మ చిదచిద్విశిష్ట బ్రహ్మమ్ కారణమ్, స్థూల చిదచిద్విశిష్ట బ్రహ్మమ్ కార్యమ్' అని అవిరుద్ధధర్మములు పరమాత్మునియందుఁగాక యతనికి విశేషణములైన చిదచిత్తులయందుఁ గలుగుటంబట్టి వానిచే

మాత్మస్వరూపస్వరూపమునలందు విశిష్టుఁడైన బ్రహ్మ మొకఁడే యగుటంబట్టి యతని నిత్యత్వనిర్వికారత్వ ఏకత్వాదులకు బాధకములేమి నిర్వహింపఁబడినది. అట్లె యిచటను 'ధాతుః ప్రసాదాన్మహిమానమీశమ్' అనియు 'తస్మిన్ ప్రసన్నే క్లేశసంక్షయః' అనియు ప్రసాదవిశిష్టుఁ డుపాయముగాను, 'ప్రహర్షయిష్యామి' యనియు 'తృప్తిరీశయే' అనియు ప్రీతివిశిష్టుఁ డుపేయముగాను, ఇట్లు ఉపాయోపేయము లు ప్రసాదము ప్రీతియను విశేషములచేఁ గలిగినదిగాన విశేషణములచే అభేదమును, వానిచే విశిష్టుఁడై యుండు, తనకు ఐక్యమును - అనఁగా ఆరెంటను ఏకభూతుఁడే యగుటను-గ్రహించుటచే భగవంతుఁడే ఉపాయమును ఉపేయమును కాఁగూడును. అనఁగా పూర్వభావియగు కారణమును పశ్చాద్భావియగు కార్యమును ప్రసాదము ప్రీతి అను రెంటివలననే భగవంతునకుఁ గలుగుచున్నదిగాని స్వరూపమునందుగాదు గాన దానిచే భగవంతునకును పూర్వముండి యిప్పుడు లేకుండుటయు, ఇప్పుడుండి పూర్వములేకుండుటయు ననువిరోధము గలుగదు. కావుననే 'ప్రసాద ముపాయము ప్రీతి ఉపేయము' అని పెద్దలు చెప్పిరి. 'అనన్యసాధ్యే స్వాభీష్టే' అని ప్రపత్తిమొదలయినవానిచే సాధ్యమైనదిగదా మోక్షము. సాధ్యమనఁగా మునుపు లేకుండి పిదప ఉత్పన్నమైనది. 'ఉత్పన్నస్య వినాశయోగాత్' అని ఉత్పన్నమునకు నాశముగలదుగాన ఉపేయమైన భగవత్ప్రాప్తిరూపమగు మోక్షము 'సాధ్యమ్' అనుటంబట్టి ఉత్పన్నమైనదిగాన నశించునదిగానున్నదే! ఇదెట్లు? అన్నచో అది నశింపదు. అది నశింపకుండుటకు రెండు ప్రకారములు గలవు. అందొక ప్రకార మెట్లన-సాధ్యము- ఉత్పాద్యము, ప్రాప్యము, వికార్యము, సంస్కార్యము అని నాలుగువిధములై యుండును. వానిలో ఉత్పాద్యమనఁగా 'ఘటంకరోతి పటంకరోతి' అన్నట్లు కుండవలెను గుడ్డవలెను మునుపులేకయే పిదపఁ గలుగునది. ప్రాప్యమనఁగా 'గ్రామంగచ్ఛతి రాజానంగచ్ఛతి' 'గాందోగ్ధి పయః' 'ఆవును పాలుపిదుకుచున్నాఁడు' అన్నట్లు గ్రామము రాజుపాలు మొదలయినవానిరీతి మునుపె సిద్ధమై యుండు వస్తువును అధికారికిచ్చుట. వికార్యమనఁగా 'క్షీరమధ్యక్షయతి' పాలువకు చేయుచున్నాఁడు. 'త్రపుసీసే అవ ర్తయతి' పి త్తళిని సీసమును కరఁగించుచున్నాఁడు. అన్నట్లు, పాలును పెరుఁగు చేయుట సీసమును కరగించుట. సంస్కార్యమనఁగా 'వ్రీహీన్ ప్రోక్షతి' 'వడ్లను ప్రోక్షించుచున్నాఁడు' 'వ్రీహీనవహన్తి' 'వడ్లను దంచుచున్నాఁడు' అని వస్తువును మఱియొక కార్యమున కుపయుక్తమగునట్లు చేయుట. ఇచ్చటను 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' అనియు 'పరాత్పరం పురుషముపైతి దివ్యమ్' 'పరంజ్యోతి రుపసంపద్య' అనియు పూర్వమే సిద్ధరూపుఁడై యున్న పరమాత్మను వీఁడు పొందుటచే ప్రాప్యము నిత్యమేయగును. ఇదియు మోక్షము సాధ్యమయ్యు నిత్యమగుట కొక ప్రకారము. మఱియొక ప్రకార మెట్లన:—'నిత్యోనిత్యానామ్' అనియు 'అజో హ్యేకః' 'అనియు' 'నహి విజ్ఞాతుర్విజ్ఞాతే ర్విపరిలోపో విద్యతే' అనియు ఆత్మలు నిత్యులగుటచేతను, వీనికి ధర్మములయిన జ్ఞానానందాదులు నిత్యములు నగును. ఇట్టి నిత్యములయిన యాత్మలకు 'తమసా గూఢమగ్రే ప్రకేతమ్' అనియు 'తయా తిరోహితత్వాచ్చ శక్తిః క్షేత్రజ్ఞసంజ్ఞితా' అనియు ఆత్మస్వరూపమునకు ఆత్మధర్మములకును తిరోధానము గలిగించునది ప్రకృతి సంసర్గము. ఆ సంసర్గము నశింపఁగా 'స్వేన రూపేణాభి నిష్పద్యతే' అనియు 'ఆవిర్భూతస్వరూపస్తు' అనియు 'అవబోధాదయోగుణాః' అనియు 'ప్రకాశ్యన్తే నజన్యన్తే నిత్యా ఏవాత్మనోహితే' ఆగుణములు ఆత్మకు నిత్యము లయినవిగాన మఱుఁగుపడియుండి యపుడు ప్రకాశించుచున్నవేకాని యపుడు క్రొత్తగా పుట్టినవికావు. అనియు ఆత్మల స్వాభావికమైన యాకారము ఆవిర్భవించినదేకాని క్రొత్తగా ఉత్పాద్యము కాకపోవుటవలనను ఆత్మలు నిత్యములేకాన పరమాత్మప్రాప్తిరూప మగుమోక్షమును నిత్యమే యగుచున్నది.

అని యిట్లుండఁగా, ఇచ్చట శేషోక్తమైన ప్రపత్తి యుపబృంహణము చేయఁబడుచున్నది, 'అహమ
స్మ్యపరాధానా మాలయోఽకిఞ్చనోఽగతిః । త్వమేవోపాయభూతో మే భవేతి ప్రార్థనామతిః ।
శరణాగతిః ' అన్నట్టి ప్రపత్తిలక్షణము లభించినదా యన్నచో 'రావణో నామ దుర్వృత్తో రాక్షసో
రాక్షసేశ్వరః । తస్యాహమనుజో భ్రాతా విభీషణ ఇతిశ్రుతః ' అని రావణసంబంధములను 'భీష
యనేస్మభీతో.' అని తానునిర్వేదవచనములను, తనదోషములను మున్నిడుకొనుటచే 'అహమస్మ్యపరా
ధానామాలయః ' అన్న యర్థము చెప్పఁబడినది. 'రాజ్యం ప్రార్థయమానశ్చ' అని తనకు రాజ్యము
గోరివచ్చినవాఁడై రామునకు కొంకించిత్కారము చేయుటకు రానివాఁడగుటచేత 'అకిఞ్చనః' అన్న
యర్థము చెప్పఁబడినది. 'త్వాంతు ధిక్కులపాంసనమ్' అని తఱుమఁగొట్టిన తోఁబుట్టువు ప్రాపును
లేకుండుటచే 'అగతిః' అన్న యర్థము చెప్పఁబడినది. 'భవన్తం శరణంగతః' అనుటచే 'త్వమేవోపాయ
భూతో మే భవేతి ప్రార్థనామతిః। శరణాగతిః' అన్న యర్థము చెప్పఁబడినది. 'పాదయోశ్శరణాన్వేషీ
నిపపాత' అని పాదములందు శరణుగోరి పడినవాఁడనుటచే 'పాదవేఽస్మిన్ ప్రయుఞ్జ్యాతామ్' అన్న
యర్థము చెప్పఁబడినది. కాఁబట్టి యీలక్షణము చక్కఁగనే సిద్ధించినది. అనుకూల్యసంకల్పాదులును
సిద్ధించినవో యనఁగా అలక్షణమును పుష్కలముగానే యున్నది. 'ఆత్మానం సర్వథా రక్ష పురీం చేమాం చ
రాక్షసాన్। స్వస్తి తేఽస్తు' అని రావణునికి వానిపట్టణమునకు మంగళమును ఆశాసించుటచే ఆనుకూల్యసం
కల్పము చెప్పఁబడినదయ్యెను. 'ఉత్పపాత గదాపాణిః' 'గద చేతియందు దాల్చి పైకెగసెను' అని చేత
గదయుండఁగా తన్ను పరిభవించినవానిని కొట్టిపోకుండుటవలన ప్రాతికూల్యవర్జనము చెప్పఁబడినది.
'వాలినంచ హతం దృష్ట్వా సుగ్రీవం చాభిషేచితమ్ । రాజ్యం ప్రార్థయమానశ్చ' అని సోదాహరణముగా
రాజ్యము నొసంగ శక్తుఁడని నమ్మికద్పుటచే 'రక్షిష్యతీతివిశ్వాసము' చెప్పఁబడినది. 'భవన్తం శరణం
గతః' అనుటచే 'గోప్తృత్వవరణ'ము చెప్పఁబడినది. 'భవద్గతం మే రాజ్యంచ జీవితంచ సుఖాని చ' 'నీ
యందే నారాజ్యమును జీవితమును సుఖములున్నవి' అనుటచే ఆత్మభరసమర్పణము చేయుటంబట్టి
ఆత్మనిక్షేపము చెప్పఁబడినది. 'ప్రణాదశ్చ మహానేష తతోఽస్య భయమాగతమ్' 'వీనిధ్వని మిగుల
పెద్దదిగానున్నది. కాన వీనికి భయముగలిగియున్నది' అని స్వరము తొట్రుపడుటవలనను, 'శఘ్రింవ్యా
దితో రాజన్ వధార్హైమోహం రాత్మనామ్' అని రామునియొద్దకు పోనీయక వానరులు నడిత్రోవనే
తన్నుఁజంపుటకు సుగ్రీవునను మతి వేఁచి నిలుచుండుటంబట్టియు 'దైన్యం కార్పణ్యముచ్యతే' అన్నదైన్య
రూపమగు కార్పణ్యమును చెప్పఁబడెను. కాఁబట్టి యీలక్షణమును పుష్కలముగానే యున్నది.
ఇట్లు పుష్కలలక్షణమయిన ప్రపత్తిఁ గావించి దీనికి ఫలముగా, కొల్లకుఁబోయి కప్పయెత్తినట్లు, నే
నుండఁగా ఫలాంతరముల కాశపడక మనలనే నమ్మివచ్చినవానికి సకలభయనివృత్తియును చేయవల
యును. ఇదివాకు వ్రతము దున్నాఁడు:— ఇట్లు అభయప్రదానము చేయుట యెవరికన్నచో (సకృ
దేవ ప్రపన్నాయ) సలక్షణమయిన ప్రపత్తి చేసినవానికి, సలక్షణమయిన ప్రపత్తిచేయుట యనఁగా
'సకృదేవ ప్రపన్నుఁడయి యుండుట' సకృచ్ఛబ్దమునకు అర్థమేమనఁగా 'ఆవృత్తిరసకృదుపదేశాత్' అనియు
'అనేకజన్మసంసిద్ధః' అనియు భక్తివలె స్వరూపనివృత్తియు ఫలనివృత్తియు చిరకాలసాధ్యముగా
నుండక 'తద్ద్వయం సకృదుచ్చారో భవతి' అనియు, 'ఉపాయోఽయం చతుర్థస్తే ప్రోక్తశ్శీఘ్రఫల
ప్రదః' అనియు స్వరూపనివృత్తియు ఫలనివృత్తియు నొకసారియేయైయుండుట. 'సకృదేవ ప్రపన్నా
య' అనుచో 'ఏవ' అను అవధారణము ప్రపన్నుఁడేయనియు నావృత్తి ఒకమారెయే రెండుమార్లవ
లసినది లేదు అనియు అతిశయమగు శ్రద్ధయా? ప్రపన్నునికేగాని భక్తుఁడుమొదలైన యన్యులకుఁగాదు

అని అన్యయోగవ్యవచ్ఛేదమా? అనియడుగవచ్చును. ప్రపన్నుఁడేయని యిట [illegible]ర్చిన
చో ప్రపన్నుని అనువదించి వానికి అభయప్రదానము చేయుదుననుటచే యిట వాక్యమునకు విధేయము
కాని, ప్రపన్నుఁడో అప్రపన్నుఁడో యని విమర్శించి ప్రపన్నుఁడేయని విధేయముగా నిట నిర్ధా
రించుట కాదు. కాన ప్రపన్నుఁడేయని యవధారణముచే నిశ్చయింపవలసినదిలేదు. మఱియు 'సకృదు
చ్చారో భవతి' అనియు 'సకృదేవహి శాస్త్రార్థః' అనియు ప్రపత్తి సకృత్ప్రయోజ్యమై (ఒకసారి ప్ర
యోగింపఁదగినదై) అసకృత్ప్రయోజ్య (పలుమాఱు ప్రయోగింపఁదగినది) కానేరదు. అసకృత్ప్ర
యోజ్యయగుటకు నయితియుండినఁగదా అది అట్టిదికాదని వ్యవచ్ఛేదించి సకృత్ప్రయోజ్యయే యని
యవధారణము చెప్పఁగూడును. కాన ఒకతూరియే రెండుతూర్లు కాదు అని చెప్ప నక్కఱలేదు. కనుక
నీయవధారణము అయోగవ్యవచ్ఛేదముగాదు. 'అభయంకరో భవతి' అని అప్రపన్నుఁడయిన
భక్తిఃష్ఠునకును అభయప్రదానము చేయుటంబట్టి 'వీనికితప్ప మఱియొకనికి అభయప్రదానము గలు
గదు' అను అన్యయోగవ్యవచ్ఛేదమును గాదు. ఇట్లు రెండును గానందున ఇదియు మఱొకటిగాదు అని
వ్యావర్తించుటకు మఱియొకటి లేమిచే 'సకృదేవప్రపన్నాయ' అనుచో అవధారణము వ్యర్థము. లేక
'సకృత్+ఏవ' అని కేవలసకృత్తుతో అవధారణమును గూర్చితిమేని యిట 'సకృదేవకుర్యాత్ నాసకృత్'
అని ప్రపత్తివ్యాపారమును జెప్పుటయైననరే. అచెప్పుటలేక యిట ప్రపన్నుని అనువదించి అభయ
ప్రదానములో తాత్పర్యముగా పర్యవసించుటంబట్టి సకృత్తుతోఁగూర్చినను వ్యర్థమే. ఈయుపపత్తులవలన
సకృత్పదమును ప్రయోగించుటయు వ్యర్థము. 'సకృదేవాభయందదామి' అని యిట్లు అన్వయము చేయఁ
గూడదా యన్నచో ఒకశరీరికి పుట్టఁగలిగినభయములన్నియు ఒకసారిగా కలుగకున్నవై వానియొక్క
నివృత్తిని ఒకసారిగానే చేయుటకానేరదు. భూతకాలమందలి భయములు పూర్వమే యనుభవించి
నవి భవిష్యత్కాలమందలి భయములు ఇంకను ఉత్పన్నముకానందున దానినివృత్తి నిపుడు
చేయ శక్యముగాదు. ఇఁకను 'దదామి' అని ప్రారంభించినవై పరిసమాప్తిఁబొందని కొన్నిభయములు
ఉత్పన్నములుకానందున, మీఁదవచ్చువానినెల్లను రామరామ యొప్పఁబెట్టెద ననువర్తమానమునకును,
ఒకసారియె అను సకృత్పదమునకును, వ్యాఘాతిగలుగును. అభయప్రదానము నేఁటినుండి మొదలు
కొని రావణవధపర్యంతముగాఁ గలుగుభయములకును పరిహారములకును మితిలేనందునను అనుష్ఠానవిరుద్ధ
మయినందునను 'సకృత్' 'ఏవ' అనుపదములకు వ్యర్థతకలుగుచున్నదేమనఁగా కలుగదు. ఎట్లనః-
రాముఁడు విభీషణుని ప్రపన్నుఁడన్నాఁడు. అందులకు అనుపపత్తిగా సుగ్రీవుఁడు సకృత్ప్రయోజ్య
మగు ప్రపత్తిని 'రాఘవంశరణంగతః' అనియు 'భవన్తంశరణంగతః' అనియు 'పాదయోశ్శరణా
న్వేషీ నిపపాత' అనియు, మూఁడుమార్లు ప్రపత్తిచేసి ప్రపత్తిలక్షణహానియు, ప్రపత్తిస్వరూపహానియు,
ప్రపత్తిస్వరూపహానియు చేసినాఁడని దూషణము చెప్పఁగా, రాముఁడు 'సకృదేవప్రపన్నాయ'
వాఁడు పలుమార్లు చేయలేదు ఒకతూరియే చేసినాఁడనుచున్నాఁడు. 'అయితే వాఁడు మూఁడుమార్లు చేసి
నట్లుగా చెప్పినప్రమాణముల కేమిచేయవలయు' ననఁగా 'రాక్షసోఽభ్యేతి పశ్యధ్వమస్మాన్హన్తుం
నసంశయః' అని యభిశాపమును జెప్పినమిమ్ముంజూచి 'సోఽహం పరుషితస్తేన దాసవచ్చావమానితః। త్య
క్త్వా పుత్రాంశ్చ దారాంశ్చ రాఘవం శరణంగతః' అన్నట్లు విరోధినై వచ్చినవాఁడనుగాను. అన్నయే
అవమానించి పొమ్మని చెప్పఁగా వానితోడి సంబంధములను విడిచి రాముని శరణుఁబొరవచ్చితిని అని తన
స్థితిని చెప్పికొన్నాఁడు మొదట 'శరణంగతః' అని; పిదప మీమాటలచేత నేను కలఁగితినో యని శంకించిన
మ్మఁ దెలదివిడుదుటకై 'భవన్తంశరణంగతః' అని విన్నపము చేయుటచే [illegible] రాలేదు.

నిన్ను శరణుఁజొరవచ్చితినని యనకయే స్తవము చెప్పెనో రెండవసారి; 'అనఘ' పిలుచుకొనిరమ్ము అని నీవు చెప్పియు 'అస్మాభిస్తుల్యో భవతు' 'మాతో సముఁడగుఁగాక' 'సఖిత్వంచాభ్యుపైతునః' 'మా తోడి చెలిమిఁ బొందుఁగాక' అని నిశ్చయించియు శరణువేడవలెఁగదా 'భూత్వాహి శాఖినః' అని భూమికిదిగి 'ఖాదయాన్వైరతా స్వేష్ట నిపపాత' అని పాదములం బడినాఁడు కాన 'సకృదేవ ప్రపన్నాయ' ఒకసారియే శరణుఁజొచ్చినాఁడు. కనుక ఒకసారియు లేదనెను. కాఁబట్టి 'సకృదేవ' అనుపదము సప్రయోజనముగనున్నది. ఇంతే కాక-(సకృదేవ ప్రపన్నాయ) అనుట 'అనేకశాస్త్రాద్యాన్వహ్నంత్యుద్ధర్మేఽనేకధర్మః' అన్నట్లు 'సకృదేవనిశ్చిత్య ప్రపన్నాయ' అని మధ్యమపదలోపియగు సమాసమై 'విచార్యచ పునఃపునః' అని దుష్టుఁడో అదుష్టుఁడో శత్రువో అశత్రువో మిత్రుఁడో వధ్యుఁడో అవధ్యుఁడో స్వీకార్యుఁడో బహిష్కార్యుఁడో అని మనకు విచారపడినట్లు లంకామిత్రధనాదులను విడుగునో, చేకొందునో? రావణుని విడుతునో పట్టుదునో? పోయినచోట చేకొందునో తోసివేయుదునో? రాజ్యము కోరునో దొరకదో? అని యిట్లు బహువిధములు విచారించి జంకుట కొంకుట లేక 'సకృత్సర్వమాత్మైవ మునిశ్చితంతదా' 'ఒకమారి చూడఁగానే యప్పుడే నిశ్చయమైనది' అన్నట్లు, ఒకసారియే నమ్మికతో వచ్చినవాఁడనియు గ్రాహ్యము. ఇంతే కాక 'సహసా' శబ్దమునకు 'సకృత్' అని ఆదేశముకాఁగా, 'సహసైవప్రపన్నాయ' అనికాని గ్రాహ్యమగును. అనఁగా 'అజగామ ముహూర్తేన' 'కొంచెము సేపులో వలనచ్చినాఁడు' అన్నట్లు, మనస్సునఁ బుట్టినయాన కాల్యము దీర్ఘాలోచనము లేకే వచ్చినాఁడనుట. మఱియు (సహసాప్రపన్నాయ) అని ఒకటిని నిరూపింపగాయే సాహసికుఁడై వచ్చినాఁడు. అనఁగా రావణునికోట్టినుండి సముద్రతీరమున నున్న రాముని శరణుఁజొరఁగా అతఁడు పట్టుకొనిపోయి సంకెలలు వేసినచో నేమిచేయవచ్చునని భయపడక వచ్చినట్టి రాసియని వాఁడు వచ్చినసాహసము చూడుము మనుమున్నాఁడనియు గ్రాహ్యము. (సహసాప్రపన్నాయ) అప్పుడీనిఁ జూడఁగాఁ మునుపీనిని చూడను కొములతోను గోరిజలతోను గొట్టుచున్నియూవునే, శరణాగతుఁడై ఫలమునకొందకున్న వీనికి నేనగునంత మాత్రము సర్వశరణాగతుఁడనై రాజ్యదారఫలము తా పొందిన వీఁడుగాను.

ఇట్లు కినుకుట వాఁడు శరణాగతుఁడయినందా. 'శ్రీమం వ్యాదిశనో రాజన్ వధార్హయిహం దురాత్మనామ్' అనియు 'వధ్యతామేష తీవ్రేణ దణ్డేన సచివైస్సహ' అనియు మేము చెప్పినమాటలని నీవు మరలిపోవ వల్లనిఉద్యన్నవాఁడేకదా యనఁగా (ప్రపన్నాయైవ) మనమిట్లు విప్రతిపన్నులయినను(ఒకటొకరు అభిప్రాయభిన్నులయినను) వాఁడు ప్రపన్నుఁడే. కాని పోవఁడుచుండీ యనుచున్నాఁడు. 'ప్రపన్నుఁడేమండీ యని నీవు చెప్పుచున్నావు. వీఁడు భక్తినిష్ఠులవలె అంగముగా కొన్ని ధర్మములనుష్ఠించి 'ప్రదీయతాం దాశరథాయ మైథిలీ' అని మంచిమాటఁ జెప్పుటయు, దూతవధము కూడదనుటయు, వినఁబోఁడురు అనలమువంటి మంచిమాటలు నీకుఁ జెప్పించుటయు నిట్లనేకము పురశ్చరణము చేసియేకదా వచ్చినాఁడు. కాన వీఁడు భక్తినిష్ఠుఁడేకాని ప్రపన్నుఁడుగాఁ'డని సుగ్రీవుఁడు చెప్పఁగా, రాముఁడు (ప్రపన్నాయైవ) వాఁడు మంచిమాట చెప్పినది మనకొఱకుఁ గాదు. 'విభీషణస్తు ధర్మాత్మా నతు రాక్షసచేష్టితః' అని వీఁడు స్వభావముచే ధార్మికుఁ డగుటంబట్టియు, 'గురుత్వాద్ధితమిచ్ఛతా' అని యన్న తనకు పెద్దయగుటచే వానివిషయమందు హితపరుఁ డగుటంబట్టియు, 'ఆనుకూల్యస్య సఙ్కల్పః' అని యీ ప్రపత్త్యంగము ప్రపత్త్యధికారియై యింతయుఁ జెప్పినాఁడుగాని భక్తినిష్ఠుఁడై కాదు. 'సేనాంతకభయార్తస్య రక్షణం క్రియతామ్' అని వల్లెలు గొల్లలు వాఁడుఁ బొరలుగానున్న రెండు నేవలనునవని నీవును విడిచి జరుప్లోకము నుపదేశించునపుడు అర్థముఁ దెక్కడ చ్చానముఁ జేసె.

తడిబట్టలతో నీ ధాతవస్త్రములతోను నిలిచినాఁడు? అట్లే విభీషణుఁడును 'యోదిష్టం సతతం ద్వేష్టి విద్యాద్ భర్త్యారేతసమ్' అని విష్ణుద్వేషియైన కర్మచండాలుఁడయిన రావణునిగోష్ఠిలోనుండి తొలఁగినవఁ 'ఖస్థ ఏవ వ్యతిష్ఠత' అని ఆకాశములో నిలిచినాఁ డింతేకాని ఏమున్నిటిలో పెన్నిటిలో మునిఁగి వచ్చిన డు.'యదహరేవ విరజేత్ తదహరేవ ప్రవ్రజేత్' ఏనాఁడు విరక్తి పుట్టెనో యానాఁడే యాయువిడిచి వలయును. అనియు 'నాస్తి నాక్షత్రసంబన్ధో ననిమిత్తపరీక్షణమ్। శ్రద్ధైవకారణం నిత్య మష్టాక్షర గ్రహే' 'మంచినక్షత్రమా కాదాయని నక్షత్రయోగముచూచుటలేదు.మంచిశకునమా కాదా అని ని త్తములను పరీక్షించుటయులేను. అష్టాక్షరమును పరిగ్రహించువిషయమున శ్రద్ధయే (అనఁగా రుచియే నిత్యకారణము'అనియు రుచిపుట్టఁగానే వచ్చినాఁడింతే.గంగలో మునుఁగుటకు వొకసముద్రములో ము గవలయునో,'భగవాన్ పవిత్రం వాసుదేవః''పవిత్రమ్''పవిత్రాణాం పవిత్రమ్''పావన స్సర్వలోకానా త్వమేవ రఘునన్దన' అని పరమపవిత్రునిగాఁ జెప్పఁబడు నాకడకు, వచ్చువానికి ఒకపురశ్చరణముగా ప్రపన్నుఁడయినచో నక్కఱలేదు. అనుచున్నాఁడు."ఇది యెట్లు? భక్తికి శాస్త్రవిహితమైన వర్ణా మధర్మము లున్నవి. దీనికి 'సర్వధర్మాన్ పరిత్యజ్య' అని ఉన్నధర్మములను విడుమనట్లు చెప్పఁబడియ న్నది. కాఁబట్టి ప్రపత్తికంటెను భక్తియే శ్రేష్ఠముగా తోఁచుచున్నదే''యనఁగా అట్లు చెప్పరాదు 'శబ్దప్రమాణకే హ్యర్థే యథాశబ్దం వ్యవస్థితిః' అని శాస్త్రప్రమాణములయినచో అది చెప్పినట్లు గ్రహిం పవలసినవారము. అనఁగా 'బహవో హి యథా మార్గా విశన్త్యేకం మహాపురమ్। తథా జ్ఞానాని సర్వాణి ప్రవిశన్తి తమీశ్వరమ్' అన్నట్లు ఒకయూరికి పోవలసినపుడు, పలుత్రోవ లుండునట్లు, భగవత్ప్రాప్తికి పలు ఉపాయములు గలవనిచెప్పి, ఒకయుపాయము తనంతట అశక్తమగుటచే దానికి వేయికొన్ని సహకారులను శాస్త్రము విధించుచున్నది; ఒకయుపాయము సర్వశక్తియగుటచే దానికి సహకారుల వేఱు అక్కఱలేదనుచున్నది. ఈప్రకారభేదమువలన వాని కొండొంటికి వైలక్షణ్యమురాదు. కా, స్వ రూప నిరూపక ధర్మములనియు, నిరూపిత స్వరూపమునకు విశేష నియామకములయిన ధర్మములనియు రెండు తెగలు గలవు. అవిశేషనియామకములను జూడఁగా ప్రపత్తియే విలక్షణ(శ్రేష్ఠ)మైనది. ఎట్లనఁ గా'సోఽన్వేష్టవ్య స్సవిజిజ్ఞాసితవ్యః'అనియు 'బ్రహ్మవిదాప్నోతి పరమ్'అనియు, 'జ్ఞాత్వా దేవమ్ముచ్యతే సర్వపాపైః' అనియు 'తమేవైకం జానథ ఆత్మానమ్, అన్యావాచో విముఞ్చథ, అమృతస్యైష సే తుః'అనియు 'ముముక్షుర్వై శరణమహం ప్రపద్యే' అనియు భక్తిప్రపత్తులు రెండును వేదాన్తవిహిత ములుగాను మోక్షాది సాధనములుగాను నుండుటయందు సమానములే యైనను భక్త్యుపాయ స్వరూప మువలె 'సాధ్యభక్త్యైకగోచరః' అని భగవంతునిచే సాధ్యముగా నుండక ప్రపత్త్యుపాయస్వరూపము, 'సిద్ధరూపం పరంబ్రహ్మ' అనియు 'నిత్యంనిత్యాకృతిధరమ్' అనియు,పూర్వమే సిద్ధరూపమై ధ్యాయతే' 'ధ్రువాస్మృతిః' అని స్మృతిసంతానరూపమగు జ్ఞానమై, అచేతనమగుట లేక 'యస్సర్వజ్ఞ స్సర్వవి త్' 'సత్యం జ్ఞానమ్' 'సర్వం సర్వత్ర సర్వదా జానాతి' అని జ్ఞాతయై సదాతనజ్ఞానస్వరూపమై, స్వీ కరించుకొడల 'ఆవృత్తిరసకృదుపదేశాత్' 'అనేకజన్మసంసిద్ధమ్' అన్నట్లు చిరకాల సాధ్యమయిన దిగాక 'తద్ద్వయం సకృదుచ్చారో భవతి' 'ఉపాయభూతో మే భవేతి ప్రార్థనామతి శ్శరణాగతిః' అని సకృత్ప్రయోగము గలదై 'తస్య తావదేవ చిరం యావ దధికారమ్' అని విలంబముగా ఫలము నిచ్చునదిగాక 'ఉపాయోఽయం చతుర్థస్తే ప్రోక్త శ్శీఘ్రఫలప్రదః' 'తావదార్తి స్తథా వాఞ్ఛా తావ న్మోహ స్తథా సుఖమ్। యావన్నయాతి శరణమ్' అని శీఘ్రఫలప్రదమై 'తపసాఽనాశకేన' అనియు 'యజ్ఞో దానం తపశ్చైవ' అనియు, 'పఞ్చాగ్నయో యేచ తృణాచికేతాః' అనియు 'తపస్స్వాపలబ్ధి

స్తే సోఽయం ధర్మపరిగ్రహః' అనియు 'కార్యా త్రిష్వధికేషుకశ్చ కాలేకాలేచ నిత్యశః' అనియు నాన
యొండ యని లేక ఉప్పునీట చప్పనీటను కేడినీటను మంచునీటను తోఁగి నాలుగుప్రక్కలను తలయీఁ
దుగాను నిప్పు విసరగా నిలిచి క్లేశముపడునట్లు తపస్సు మొదలయినవి చేయుటకాక, 'ఆనన్దో బ్రహ్మ'
'ఆనన్దం బ్రహ్మ' 'కం బ్రహ్మ ఖం బ్రహ్మ' అనియు 'సర్వగన్ధ స్సర్వరసః' అనియు, సుఖరూపమైనదై
'మిథ్యాప్రయుక్తో యజమానం హినస్తి' 'తప్పుగా ప్రయోగముచేసినయెడల యాగకర్తను హింసించును'
'జ్ఞానదోషపరిభ్రష్టశ్చణ్డాలీంయోనిమాగతః' 'జ్ఞానమందలిదోషముచే పరిభ్రష్టుఁడై చండాలయోనిం
బుట్టవచ్చును' అన్నట్లు రవ్వంతతప్పుపడినయెడల కర్తను నశించునట్టిదియుఁగాక 'యథాతథావాపి సకృ
త్కృతోఽఞ్జలిః। తదైవముష్ణాత్యశుభాన్యశేషతః।శుభానిపుష్ణాతినజాతుహీయతే' అనియు ఎట్లోయొక
యట్లు ఒకసారిచేసినయంజలి యప్పుడే అశుభములనన్నింటిని హరించుచున్నది. శుభములను వర్ధిల్లఁజే
యుచున్నది. మఱియెప్పుడును క్షీణింపదు' అనియు 'దురాచారోఽపిసర్వాశీ కృతఘ్నోనాస్తికః పు
రా। సమాశ్రయేదాదిదేవం శ్రద్ధయాశరణంయది। నిర్దోషంవిద్ధితంజన్తుం ప్రభావాత్పరమాత్మనః' అని
యు,పద్ధతితప్పిచేసినను దోషములనుబోఁగొట్టిదిద్ది అనుష్ఠాతను ఉజ్జీవింపఁజేయునదై 'అవిద్యయామృత్యు
న్తీర్త్వా విద్యయాఽమృతమశ్నుతే' 'కషాయపక్తిః కర్మాణి జ్ఞానన్తుపరమాగతిః। కషాయేకర్మభిఃపక్వే
తతోఽజ్ఞానంప్రవర్తతే' అనియు 'తీర్త్వామృత్యుమవిద్యయా' అనియు, తనయుత్పత్తికి ప్రతిబంధక
ములగు వానిని నివర్తించునదై 'అన్తవదేవాస్యతద్భవతి' 'నహ్యధ్రువైః ప్రాప్యతే' 'ప్లవాహ్యేతేఅదృ
ఢాయజ్ఞరూపాః'అనియు నశించుచున్నద్రవ్యమే యుపకరణముగాఁగలిగి,నశ్వరమైన క్రియారూపమై,
తనంతట ఫలమిచ్చుటకు అశక్తమైన దేవతగలదై స్వర్గపశుపుత్రాది ఫలసాధారణముగానుండునట్టి కర్మా
దులను అంగముగా అపేక్షించునదిగాక 'తమేవైకంజానథాత్మానమ్ అన్యావాచోవిముఞ్చథ' 'సర్వ
ధర్మాన్ పరిత్యజ్య మామేకంశరణంవ్రజ' అనియు 'తదేకోపాయతాయాంతు' అనియు 'మామేవైష్యసి'
యనియు, సృష్టియందు మూఁడువిధములయిన కారణములును దానేయైనట్లు ఆత్యన్తికప్రళయమైన
మోక్షమందును, అంగమును అంగియును ఉపాయమును ఉపేయమును ఒకటేయై, యెల్లవారికి
ముక్తి కలుగుట వైషమ్యము నైర్ఘృణ్యము మొదలగుదోషములు రాకుండుటకుఁగాను అధికారిస్వరూప
యోగ్యతను గలిగించుటకు వలయు ఆనుకూల్యసంకల్పాదిమాత్రముల నపేక్షించునదియై, యిటువంటి
యనేకగుణ సౌష్కల్యములవలన భక్తికంటెను ప్రపత్తియే మిక్కిలియు విలక్షణమగుచున్నది. ఇటు
వంటిప్రపత్తిని చేసినవానికి, (ప్రపన్నాయైవ) 'మన్త్రివ్యాహనయేచారే యుక్తోభవితుమర్హతి'! అని
కర్మయోగనిష్ఠులయిన మీకును నేనుగాను'జామ్బవాం స్త్వథసంప్రేక్ష్య శాస్త్రబుద్ధ్యావిచక్షణః'అనిజ్ఞాన
యోగనిష్ఠులయిన జాంబవంతునకును నేనుగాను 'భక్తిశ్చనియతా వీర' అని భక్తియోగనిష్ఠుఁడయిన హను
మంతునకును నేనుగాను 'రాఘవంశరణంగతః' అని ప్రపన్నుఁడయిన విభీషణునికే యగుదును. (ప్రపన్నా
యైవ) 'అకారార్థాయైవ' అన్నట్లు వాఁడు నాకేయైయుండునట్లు నేనును ప్రపన్నునకే కావలసినవాఁడ
నగుదును.

వాఁడు ప్రపన్నుఁడగుట క్షుద్రప్రయోజనమునకే కదా? 'రాజ్యంప్రార్థయమానశ్చ బుద్ధిపూర్వ
మిహాగతః' అని హనుమంతుఁడే కదా చెప్పినాఁడు అనఁగా, (తవాస్మీతిచయాచతే) అనన్యప్రయో
జనుఁడైయే వచ్చినాఁడుసుమీ యనుచున్నాఁడు. అనఁగా చకారము అవధారణార్థకము. విభీషణుఁడు
దూతవధము కూడదని తనకుఁ జేసినయుపకారమునకు ప్రత్యుపకారముగా రాజ్య మియ్యవలయుననెడి
యభిప్రాయముతో హనుమంతుఁడు చెప్పినాఁడింతేకాని విభీషణుఁడు చెప్పినాఁడో?'నదేవలోకాక్రమ

ణం నామరత్వ మహం వృణే। ఐశ్వర్యం చాపి లోకానాం కామయే న త్వయా వినా' 'నీవులేని దేవలోక కలుగుటగాని దేవత్వముగాని కోరను. లోకములకెల్ల నీశ్వరుఁడై యుండుటగాని నా కిష్టముగాదు అని లక్ష్మణుఁడు చెప్పినట్లు, 'త్యక్త్వా పుత్రాంశ్చ దారాంశ్చ' అనియు 'పరిత్యక్తా మయా లఙ్కా మిత్రాణి చ ధనాని చ। భవద్గతం మే రాజ్యం చ జీవితం చ సుఖాని చ' అనియు బాంధవులు దిగనడి స్త్రీలు వస్త్రములు మహదైశ్వర్యము మంచిపుత్రికలు తలితండ్రులును నీ వేయని వచ్చినవాఁడు. (తవాస్మీతి చ యాచతే) 'తవైవాస్మ్యహ మచ్యుత' 'కృష్ణా! నీవాఁడ నేయగుదును' అన్నట్లు అనన్యప్రయోజనుఁడైయె వచ్చినవాఁడు, (తవాస్మి) 'నమమ' 'నరావణస్య' నావాఁడనుగాను గాన స్వాతంత్ర్యమునులేదు. రావణునివాఁడనుగాను గాన పారతంత్ర్యమునులేదు. నాకు పరతంత్రుఁడై యుండుట స్వరూపమని వచ్చినవాఁడు (తవైవాస్మి) వాఁడు నన్నుఁజూచి 'తవైవాస్మి' 'నీవాఁడ నేయగుదును' అన్నాఁడు. నేనును 'భుక్త్వా చ భోగాన్ విపులాం స్తతో దేహస్య సంక్షయే। మమానుస్మరణం ప్రాప్య మమలోకం స గచ్ఛతి' అనియు లంకారాజ్యమును కైంకర్యసామ్రాజ్యమును 'తథైవాస్తు' 'నీవిదే యగుగాక' యనియు చెప్పఁగలవారము. 'శ్రీమతా రాజరాజేన లఙ్కాయామభిషేచితః' అనియు 'విభీషణధేయం హి లఙ్కైశ్వర్యమిదం కృతమ్' అనియు 'లబ్ధ్వా కులధనం రాజా లఙ్కాం ప్రాయాద్విభీషణః' అనియు నట్లు, రెండును నిచ్చివైచినాఁడుగదా. కులధనమనఁగా కోవెలాళ్వారును సూచించుట యెట్లనఁగా 'ఇదం విమాన మైశ్వర్య మిక్ష్వాకుకులదైవతమ్' అనియు 'మనువంశ ప్రసూతానాం క్షత్రియాణామిద ధనమ్। కామగం కామసంకాశం విమానం రఙ్గసంజ్ఞితమ్' అనియు ఉపపురాణమందును బ్రహ్మాండపురాణమందును స్పష్టమైనదానిని నిచ్చుట ననుసరించుటచే కొంతగలుగును. (తవాస్మి) '[illegible] శేషత్వమ్' అనియు 'స్వత్వమాత్మని సఞ్జాతమ్' అనియు 'ఆత్మదాస్యమ్' అనియు, ఆత్మకు స[illegible] యుండునపుడే శేషముగాఁగదా యుండునది. (తవాస్మి) 'అహం బ్రహ్మాస్మి' అనునట్లు సామానాధికరణ్యముచేఁ జెప్పినను, శేషి శేషభావము సిద్ధించునుగదా. అట్లుచెప్పక 'తవాస్మి' అని వ్యధికరణముగా చెప్పుట యేలన సామానాధికరణ్యమువలన జీవాత్మలకు పయికి స్వరూపైక్యము తోఁచుటచే భ్రమ కలుగుననియు, ఐక్యములేదని పూర్వాపరములవలనను ప్రమాణాంతరములవలనను ఉపపాదింపవలసివచ్చు ననియుఁ దలఁచి జీవపరమాత్మభేదము వ్యక్తమగుటకొఱకుఁగా నట్లు చెప్పఁబడెనని తెలియునది.

(ఇతి) ఈశ్లోకము రసవంతముగాఁ దోఁచుటచే 'తవాస్మి' అన్నప్రకారమును చెప్పుచున్న యని దానినే యనువదించి శ్రీతుఁ డగుచున్నాఁడు. (ఇతి) 'ఇత్యాహామాల్యోపజీవనః' అన్నట్లు ఎవరై చెప్పవలసినశ్లోకమును ఎవరు చెప్పుచున్నారు? పులస్త్యపులహాదులు ఇతిహాసముగా చెప్పవలసినశ్లోకమును ఒకరాక్షసుఁడు చెప్పెడి నే.

(చ) ఉపాయమాత్రమును అపేక్షించి విడువక ఫలమునుగూడ గోరవలయునని సముచ్చయార్థకము నగును. (తవాస్మీతిచ) 'చతుర్విధా భజన్తే మాం జనాః' అని ఫలభేదసత్త్వమునకు సాధారణమయి యుపాయమును అపేక్షించినయెడల ఉపేయములందు త్రివర్గమును (ధర్మార్థకామములను) అపేక్షింప పరమపురుషార్థమగు మోక్షమును అపేక్షించునది (తవాస్మీతిచ) పూర్వార్థమందు ఉపాయము నపేక్షిం శరణాగతుఁడైపోవక ఉత్తరార్థమందు కైంకర్యమునుగూడ నపేక్షించి ద్వయనిష్ఠుఁడగుటయే యగున (తవాస్మీతిచ) 'తవాస్మీత్యపి' అనుట. అనఁగా 'పరిపాలయ నో రాజన్ వధ్యమానాన్ నిశాచరైః' అన్నఋషులవలెను 'త్రాతుకామ ఇమం లోకం సర్వం వై విచచార హ' 'త్రీన్ లోకాన్ సంపరిక్రమ్య త మే శరణం గతః' అన్న జయంతునివలె (కాకాసురునివలె)ను క్షుద్రశరీరరక్షణమునుఁగోరక స్వరూపానురూ

షమైన పురుషార్థమగు [illegible] స్వరూపానురూపమైన పురుషార్థము 'శ్రీమతే నారాయణాయ' అనియు, 'తస్యై దేవ్యై ... అహం సర్వం కరిష్యామి' యనియు, షష్ఠ్యంతముగానుండు కూడికయుండుట కదా. ప్రత్యేకముగానున్న నీకు కేవలమైనయుడల 'ఏకాయనమందుగాండా' యనంగా 'పిత్రా చపరిత్యక్తః' అనుచోట, 'మాత్రా చపరిత్యక్తః' అని అనుక్తసముచ్చయమైనట్లు, (చెప్పంబడకున్న దానిని చేర్చుకొనుట ట్లు) ఇచటను 'శివాస్మీతిచ' అనుట 'వైదేహ్యాశ్చాపి' అని అనుక్తసముచ్చయమగునుగాన విభీషణవిష యమందేమియు విభీషణుండు శరణుఅపేక్షించినది. ఇదిగాక, మీవలె శాఖామృగమై శాఖమీందుగా సంచరించుటలేక 'అగ్నిహోత్రాశ్చ వేదాశ్చ రాక్షసానాం గృహే గృహే। శ్రూయతే బ్రహ్మఘోషాం శ్చ విరాత్రే బ్రహ్మరక్షసామ్' అని గృహములోపల (వేద) శాఖాసంచారియగువానికి తెలియునుజుమీ. అంంగా 'శ్రద్ధయాదేవో దేవత్వమశ్నుతే' అనియు 'నిత్యైవేషానపాయినీ' అనియు 'అనన్యా రాఘవే ణాహం భాస్కరేణ ప్రభాయథా' అనియు దేవి దేవునకు అపృథక్సిద్ధనిత్యధర్మమై చకారములోనున్న దని తెలిసి చెప్పినాండనియు గ్రాహ్యము.

ఇదియంతయుం దెలిసియున్న పిండు, పరతింత్రుండై సీవుచేసినట్లు చూచుచుండుట ప్రాప్తమై యుండంగా నిన్ను నిర్బంధించుట యొప్పునా? యనంగా (యాచతే) తనకిది యభిమతమనుట తెలియుట కట్లు యాచించినాండింతేకాని మఱి నిర్బంధముకాదు. (యాచతే) 'రక్షాపేక్షాం ప్రతీక్షతే' అనియు 'అర్థితో .....జక్షే' అనియు అట్లు యాచించుటనే నేను పెద్దగాపాటించియుండుటంబట్టి యాచించినాండు, (యాచతే) 'సదాహమైకాన్తికనిత్యకింకరః ప్రహర్షయిష్యామి' అనియు ప్రార్థించుచున్నాండు. వాని కన్నుగుంతలును ప్రలాపములుజూడంగా ఎవనికి వారింప మనసువచ్చును.

ఇట్లగునేని వానికిచేయ ననుగ్రహించియుండునదేమి? యనంగా (అభయందదామి) 'అథసోఽభయఙ్గతోభవతి' అన్నట్లు చేయుదును. (అభయమ్) ఇట 'అ' గపన్య, తద్భావ, తద్విరోధులనుగదా [illegible]మన్నది. కాంబట్టి, [illegible] (భయమునకు [illegible]) మైన మంగళమును నిచ్చున; తద్భావ(భయాభావ) మై [illegible]లేమినిజేయును. పరులుచేయుచున్న ఆపత్తునుగుఱించిన చింతయేకదా భయము. తద్విరోధియైన [illegible] బలరంజితులయిన యూపకులచే చేయంబడు నపకారసంతుష్టిగల వానినిగాం జేయుదును. (అభయమ్, 'అస్తేతేశోకః' 'వ్యత్యమానేన్యథా' 'ఆగామినిధయమ్' అనికదా లక్షణము. కాంబట్టి మీందటికి ఒక [illegible]మును రాకుండునట్లు చేయుదును.

[illegible]వలననుండి భయమును నివర్తింపంజేయుటి? యనంగా, (సర్వభూతేభ్యః) భూతములనంగా అచిత్సంసర్గముగలచిత్తులు. అనంగా దేవతలు తిర్యక్కులు మనుష్యులు స్థావరములనియుండునవి. ఇవియన్నియును బాధింపనట్లుచేయుదును. (సర్వభూతేభ్యః) రావణునివలన పతిపక్షమునుబట్టి వాని తమ్ముండు ఇంద్రాదులవలన వచ్చుభయమును, నాయందలి యభినివేశముచే 'వధ్యతామ్' అని తిర్య క్కులయిన మీచేతం గలుగుభయమును, రావణునివిజయమువలన అవమానితులయిన మరుత్తుండు మొదలగు మనుష్యరాజులవలనం గలుగుభయమును, పీఠములోనే పెకలింపంబడిన స్థావరమగు కైలాసము మూలము నంగలుగు భయమును, ఈభయములనెల్ల పరిహరింతును. (సర్వభూతేభ్యః) 'పఞ్చభూతాత్మకే దేహే' అనియు 'భౌతికానీన్ద్రియాణ్యాహుః' అనియు ప్రక్రియంబట్టి పృథివ్యాదిభూతముల కార్యమయిన శరీరేంద్రియము విషయములు బాధించినను పరిహరింతును. (సర్వభూతేభ్యోఽభయం దదామి) 'జగత్సశైలం పరివర్తయామి' 'జగత్తును కొండలతోడ తలక్రిందుచేసెదను' 'క్షిపామి' 'జగత్తునెల్ల సముద్ర మునందద్రోసెదను' 'నక్షమామి' 'వాథకుని బాధించినవానిని ఎంతమాత్రమును మన్నింపను' అని నాయు

వ గలుగుభయమును, హిరణ్యరావణాదులయిన శత్రువుల వల్ల వచ్చెడు భయమును గలుగుభ యమును పోఁగొట్టెదను. (సర్వభూతేభ్యః) 'సర్వపాపేభ్యః' అని యచేతనములయిన పాపములును, అం పాపముల మూలమున బాధించు జంతువులును, వానిమూలమునఁ గలుగు భయమును సమస్తమును పో గొట్టెదను. ఇట్లు 'భీత్రార్తానాం భయహేతుః' అని యిట పంచమీవిభక్తి గ్రహించునది.

ఇదిగాక యిది చతుర్థియునగును. అపుడు ప్రపన్నుఁడై 'తవాస్మీతియాచతే' అని శరణా గతుఁడై ఫలార్థియైనవిభీషణుని కొఱకనికా భయనివృత్తి చేయుట? యనఁగా (ఇతిచ) అను చకారము నిటకూర్చి (సర్వభూతేభ్యశ్చ) వానికే కాదు. 'చతుర్భిస్సహరాక్షసైః' అని వానితోఁ గూడ వచ్చిన వా రికిని, వారిని సంబంధించినవారికిని అభయప్రదానము చేయుచున్నాననియు నర్థము. భయనిమిత్తము చెప్పవలదా? యనఁగా అది 'రాఘవేణాభయే దత్తే' అనుచోటనున్నదా? 'భయంభయానా మపహారి' అనుచోటనున్నదా? అది తనంతట నేవచ్చును. ఇంతేకాక (ప్రపన్నాయ) అని ప్రపన్నునికిమాత్రమే భయనివృత్తి చేయుట? భక్తినిష్ఠులకును పురుషకారనిష్ఠులకును లేదో? అనఁగా (సర్వభూతేభ్యః) భక్తినిష్ఠులని పురుషకారనిష్ఠులని వాసి లేక 'అస్తి బ్రహ్మేతి చేద్వేద సన్తమేనం తతో విదుః' అని భగవజ్జ్ఞానము న సత్తనుబొందినవారికందఱికినట. ఇట్లు నంచిమొదలుగల విలక్షణాధికారులకే యియ్యవలసినది యనఁగా పలుమాటలేల? (సర్వభూతేభ్యః) విలక్షణోపాయనిష్ఠులు కానక్కఱలేదు. అతిప్రసంగము రాని దనట్లు 'భవద్విషయవాసినః' అని మాయెల్లకు లోపల నుండుటయే చాలును 'యదివారావణస్స్వయమ్' అని శత్రుఁడయిన రావణుఁడుగాని 'విభీషణోవా' అని మిత్రుఁడైన విభీషణుఁడుగాని, 'పాదమూలంగమిష్యామి యానహంపర్యచారిషమ్' అని యుదాసీనయైనశబరిగాని, 'అనహాత్పరమాంగతిమ్' అని మృగమైన వాలిగాని, 'గచ్ఛలోకానను త్తమాన్' అని పక్షియైన జటాయువునుగాని, 'పాషాణ గౌతమ వనూపపుణ్య హేతుః' అని స్థావరమైన అహల్యాశిలగాని, 'ప్రతిపేదేస్వమాలయమ్' అని జంగమమయిన జయంతుఁడు (కాకాసురుఁడు) గాని, తృణగుల్మపిపీలికాదులుగాని 'పితామహపురోగాస్తే' క్రిందనున్నఁ బోం వలయునని అపేక్షించిన బ్రహ్మాదులనుగాని తారతమ్యములేక బ్రహ్మాది పిపీలికాంతమగు సర్వజన్తువులకు నభయప్రదానము చేయుచున్నాననుట.

విరలకుఁజేయు నవధరింపుమనేదేమనఁగా (దదామి) త్యాగముగాదు. ఔదార్యముగాదు. ఉప కారముగాదు. దానముగానే చేయుచున్నాను. త్యాగమనఁగా 'కీర్తిముద్దిశ్య యోగ్యాయోగ్యసమర్పణమ్' అని యితరులపేక్షించినదానిని కీర్తికొఱకు యియ్యక యిచ్చుట. ఔదార్యమనఁగా 'సర్వవిషయః శరణమ్ ఔదార్యమ్' అనివిషయమై పరిమితముల జూడక వచ్చినవారలకు తనవేరుగానిచ్చుట, ఉపకారమనఁగా 'ప్రత్యుపకారార్థ మాదిష్టవ్యతిరుపకారః' అని ప్రత్యుపకారమే ప్రయోజనముగ ఆసన్నులకిచ్చుట. 'అదృష్టముద్దిశ్య యోగ్యయోగ్యసమర్పణమ్ దానమ్' అని అదృష్టఫలమును గోరి విలక్షణవిషయమందు విలక్షణపదార్థములను యిచ్చుట. (దదామి) 'మోక్షయిష్యామి' అన్నట్లు 'ద స్యామి' అని కాలవిలంబము చేయను. (దదామి) 'తమేవం విద్వానమృత ఇహ భవతి' అన్నట్లు, 'ఉపాస నప్రారంభే మోక్షప్రారంభః' అని వాఁడు మనలనుద్దేశించి పలుకులేచినపుడే మేము నియ్య నుపక్ర మించితిమి. ఈయుపక్రమము ఆర్తియుండునంతకాలము జరుగఁగలది. 'ప్రారబ్ధో౽పరిసమాప్తశ్చ వర్త మానః' 'ప్రారంభింపఁబడి ముగియకుండునదిగదా వర్తమానము. కాఁబట్టి (దదామి) అను వర్తమానము వలన మేమిచ్చుట ప్రారంభింపఁబడినదిగాని యార్తియుండునంత నిచ్చుచునే యుండుటవలన ముగియ కుండునని భావము. (ప్రపన్నాయదదామి) 'న్యాసమేవామి తపసామతిరిక్తమాహుః' అనియు 'తేషాన్త

* 'వానరోత్తమా! నిశ్శ్వపురుషకారభూతునిగా వరించిన యాశ్రితునిగా నీవే పిలువు

తపసాం న్యాస మతిరిక్తం తపస్సు రితమ్' అనియు ఇతరోపాయములందెల్ల ప్రపత్తి విలక్షణమయినట్లు 'నార్హామి శరణస్థస్య కలాం కోటితమామపి' అని సమస్తాధికారులలో ప్రపన్నాధికారి విలక్షణుండై కదా యున్నాఁడు.

ఈ విలక్షణాధికారినిఁ జూడఁగా దానము చేయకుండఁగూడునా. అదియు సాక్షికమా? దానికి నియమమున్నదా? యనఁగా (ఏతద్వ్రతమ్మమ) ఇది నాకు నియతానుష్ఠేయము.(నియమముతో ననుష్ఠింపఁబడునది). (ఏతత్) ప్రపన్నునికి చేయు నీయభయప్రదానము. 'అనుపాలనీయస్సః' అని యెత్తుకొన్న యెడల ముగియునంతవఱకు విడువక నడచునదియేకదా వ్రతము. 'సకృత్ప్రతిజ్ఞాం సంశ్రిత్య బ్రాహ్మణే భ్యోవిశేషతః' అన్నచోట నిది చెప్పియున్నానే. (ఏతద్వ్రతమ్) 'పరిత్రాణాయ సాధూనాం... సంభవామి' అనియు 'శరీరగ్రహణం వ్యాపిన్ ధర్మత్రాణాయ కేవలమ్' అనియు నిది నాకు సత్తాప్రయుక్తమైనది. నే నుండునంతవఱకు చేయునట్టిది.

ఈయనుష్ఠేయ మెవ్వనికనఁగా (మమ) 'అస్థితో మానుషేలోకే' అని పరాపేక్షగా దీనికి నిప్పుట్టిన నాకు (మమ) స్రష్టయగు బ్రహ్మకును కృత్యముగాదు. సంహర్తయగు రుద్రునకును కృత్యముగాదు. 'నహి పాలనసామర్థ్య మృతే సర్వేశ్వరాద్ధరేః' అనియు, 'రక్షార్థం సర్వలోకానాం విష్ణుత్వ ముపజగ్మివాన్' అనియు రక్షణము నాకే కృత్యమనుచున్నాఁడు. (మమైతద్వ్రతమ్) నాయందలి ప్రీతిచే త్రోసిపుచ్చుటయు మీ కిచ్చయైనట్లు, ఆశ్రితరక్షణము నా విధముఁడీ. (ఏతద్వ్రతమ్) 'పతా మేతదనుత్తమమ్' అన్నట్లు [illegible] వానికి ప్రయోజనము లేదు. [illegible] విశ్వామిత్రాదులు తమ [illegible] చేయుకొనక [illegible]. అట్లు లేక సాధుగోష్ఠిలో చేర్చుకొనఁబడుటయే ప్రయోజనము గా అని నాకనుష్ఠింపవలసియున్నది యనుచున్నారు. (ఏతద్వ్రతమ్మమ) ఇది నాకనుష్ఠేయము. దీని నా విరుదముగాఁ గట్టియున్ము అని సుగ్రీవుని సమ్మతపఱచుచున్నారు.

* ఇందుమీఁద మూలము. 'ఆనయైనం హరిశ్రేష్ఠ దత్తమస్యాభయం మయా। విభీషణోవా సుగ్రీవ యదివా రావణ స్స్వయమ్' వివేషార్థము:—'మిత్రభావేన' అను శ్లోకమున నాప్రకృతి చెప్పితిని. 'సకృదేవ ప్రపన్నాయ' అనుటచే నాసంకల్పము చెప్పితిని. అంతకు క్రిందటను 'ఏతావాన్' అనుటచే [illegible]ను జూపితిని. ఒకతిర్యక్కు గూడ ననుష్ఠించినదిగాన నాకును అనుష్ఠింపవలయుటయుఁ గంటిరి. శరణు అన్నవానిని రక్షించువానికిఁ గల లాభమును రక్షింపనివానికిఁ గల భేదమును కందువగనుఁగంటిరి. కాఁబట్టి వాఁడెవ్వఁడయినంగాని. 'రామనంశరణంగతః' అన్నప్పుడే వానికి అభయము దత్తమయినది. దానిని మీరు చేసి చెల్లింపుఁడనుచున్నాఁడు. ఇట రాముఁడు చెప్పిన మాటకు బదులులేక [illegible] ముగ నుండి ప్రసన్నముఖుఁడై విభీషణుని దిక్కుచూచియున్న సుగ్రీవునిఁజూచి రాముఁడు అతనినే ఆశ్రితుని కోసి తేర నియోగించుచున్నాఁడని తెలియునది. (ఆనయైనమ్) వీనినిఁ దోడ్కొనిరమ్ము. 'నివేదయత మాం' అని నన్నును నీపరివారమును పురుషకారముగా వరించిన వీని మీరేపోయి తోడ్కొనిరండు. అట్లు చేయఁగా వీనికి నింతకాలమునుండి స్వీకరింపకుండినందున దుఃఖము నివర్తించును. (హరి శ్రేష్ఠ) వానిదుఃఖము నివర్తించుటకై నీవేపోయి పిలుచుకొనిరావలె నాయందు నెయ్యముగల వానరులలోనెల్ల నగ్రేసరుఁడయిన నిన్ను త్రిక్కమించి నేనైపోయి స్వీకరింప శక్తుఁడనా, యేమి? (దత్తమస్యాభయంమయా) (అస్య) తనబంధువర్గమును దిగవిడిచి తనతిక్కునపాటును చెప్పుకొనుచు శరణుఁజొచ్చినట్టినికి, (మయా) నాచేత యనుకొనుటకు 'మిత్రభావేన' అని మిత్రభావనయే చాలును, బంధుత్యాగ

కొనిరమ్ము. శరణన్నపుడె వానికి నే నభయ మిచ్చియుంటిని. వాఁడు విభీషణుండు [illegible]గాని
లేక విభీషణవేషము వేసికొని రావణుఁడు తానే వచ్చినవాఁడయినఁగాని, విభీషణుఁడు
గాఁడు రావణుఁడని నాకు చెప్పఁబోకుము. మారక మరలి రాక యెవఁడుగానుండినను పి
లుచుకొనియేరమ్ము' అనెను. వానరేశ్వరుండగు సుగ్రీవుం డట్లు రాముఁడు చెప్పినమాట
విని, 'రావణుఁడైనను దోడ్కొనిరమ్ము' అని యెంతటిదుష్టుఁడయినను శరణాగతుని
యుం దలఁడు చూపుసౌహార్దమునకును అభయమిచ్చియు తన్నే (సుగ్రీవునే)పోయి తో
డ్కొనిరావలయుననుటచే తాను నమ్మతించిననే విభీషణుని స్వీకరించుననట్లు తనయందుఁ
జూపిన సౌహార్దమునకును మిక్కిలియాశ్చర్యమునం బురికొని యట్టిసౌహార్దముగల
యతిశయమునకు మూలముగా కాకుత్స్థవంశమునఁ బుట్టుక నొందిన యారాముసిం
జూచి * 'రామా! నీవు ధర్మసూక్ష్మములనెఱింగినవాఁడవు. లోకములనెల్ల రక్షించు

స్వామికర్హాము లక్కఱలేదని తలంచునా చేర, (అభయందత్తం) శరణు అన్నపుడే అభయము ఇచ్చినై
వది. 'అథసోఽభయంగతో భవతి' నేను స్వీకరించువాఁడగుటకును వాఁడును స్వీకరింపఁబడినవాఁడగు
టకును అనుమతియిమ్ము. ఇట్లు రాముఁడు చెప్పఁగావిని ఎట్లు పిలుచుకొనివత్తునని యాకులపాటుతో
పిలుచుకొనివచ్చుటకు పోవుచుండఁగా మరల రాముఁడుపిలిచి సమాధానము చెప్పుచున్నాఁడు. (విభీష
ణోవా రావణస్స్వయంయదివా) విభీషణుఁడగుగాక తోడితెమ్మన్నదని మరలక రావణుఁడైనను
పిలుచుకొనిరమ్ము. విభీషణుని స్వీకరించితిమేని 'విభీషణస్తు ధర్మాత్మా' అని ధర్మాత్ముని స్వీకరించుటవలన
మనకొకయుత్కర్షము గలుగను. 'రావణస్యనృశంసస్య' అన్నట్లు అనృశంసుని స్వీకరించిననే యు
త్కర్షముకలుగును. మఱియు విభీషణుని స్వీకరింపఁగా వానితోడినలుగురే రక్షితులగుదురు. రావణుని స్వీ
కరింపఁగా లంకలోనివారందఱును రక్షితులగుదురుగాన మనకు పెద్దలాభమగును. (సుగ్రీవ) 'ఏకం దుః
ఖంసుఖంచనౌ' అని యిరువురకును సుఖదుఃఖము లొక్కటేగనుక నాకుఁగలుగు నతిశయము నీకును
సమానముగాఁ గలుగునుగదా. (యదివా రావణస్స్వయమ్) ఎవ్వనిని సంబంధించినవాఁడగుటచే విభీష
ణునియందింత శంకకలుగుచున్నదో యట్టి రావణుఁడే వాఁడగుఁగాక! (స్వయం) నీతను మున్నిడుకొని
రాక తానుమాత్రమే వచ్చిన రావణుఁడయినను గాని, లేక(స్వయం) వీఁడు విభీషణుఁడు కాఁడేని రామనుపా
పియగు రావణుఁడే విభీషణవేషము దాల్చివచ్చినప్పటికిని అభయము నేనిచ్చితిని. నీవును 'వీఁడు రావ
ణుఁడేకాని విభీషణుఁడుగాఁడని నాకు తెలుపుటకుఁగూడ మరలి యారక రాములు. తోడ్కొనియే
రమ్ము' అనియర్థము.

* ఇందులకుమూలము. 'కిమత్రచిత్రం ధర్మజ్ఞ లోకనాథసుఖావహ। యత్త్వమార్యప్రభాషేథాః
సత్త్వవాన్ సత్పథేస్థితః' విశేషార్థము.—రాముని స్వాభావికకల్యాణగుణగణముల నాలోచించి
యివి సహజధర్మములగుటచే రామునియందుఁ జూపట్టుట యొకయాశ్చర్యముకాదని సుగ్రీవుఁడు చెప్పు
చున్నాఁడు. (కిమత్రచిత్రమ్) నీవుగాక యితరు లీమాటను చెప్పిననేకదా యాశ్చర్యమగును. నీవు
చెప్పితివనఁగా ఆశ్చర్యమా? ఆశ్చర్యముగాదనుటకు మీఁద హేతువులు చెప్పుచున్నాఁడు. (ధర్మజ్ఞ)
ధర్మసూక్ష్మతత్త్వములను దెలిసిననీకు ధర్మానుష్ఠానమొకయాశ్చర్యమా? ధర్మములందెల్ల నెవయె
క్కువధర్మము శరణాగతరక్షణమని తెలిసినవాఁడవుగదా. ఇంతమాత్రమా! (లోకనాథ) లోకములకు
స్వామివి. భృత్యవర్గమును రక్షించుట స్వామికి ఒకవిచిత్రమా? చిన్నవాని పెద్దని కాఁదంపకుండు

స్వామివి. నరులకు సుఖముఁ గూర్చుటకై యుదయించినవాఁడవు. నీయభ్యర్థన ప్రాయము
ప్రశంసనీయము. నీవు సర్వశక్తివి. ధర్మసంస్థాపన మనునర్థమందు స్థిరముగా
నిలకొన్నవాఁడవు. ఇట్టినీవు ఇట్లింతయు నొప్పిదముగాఁ జెప్పుటలో నాశ్చర్యమేము
న్నది? 'తన్నుఁ బొగడికొనెను! నీకు మనస్సు గలిగిన నేకదా విభీషణుని గ్రహించుట!'
యందువా? "నీ యంతరాత్మ కేకాక తీవ్రదండమునఁ జంపుమన్న నాయీయంతరా

నట్లు చూచుకొననియెడల కొంతకలుగునట్టి సర్వనిర్వాహకత్వము గలవాఁడవుగదా. (సుఖావహా)
నిర్వాహకత్వము దుఃఖనివర్తకమైనదిమాత్రమా? సుఖహేతువుగాఁ గూడఁగదాయున్నది. అవాప్త
సమస్తకాముఁడవయ్యును పరప్రయోజనైకపరాయణుఁడై సర్వసుఖకారివగు నీవు శరణాగతులం
దును సమాశ్రితులగు మాయందును సుఖకారివగుట యేమివింత! (సత్త్వవాన్) 'త్వయికిఞ్చిత్సమా
పన్నే' 'నీకు కొంతవిపత్తుకలిగి నేని యుద్ధసీరితో నాకుఁబనేమి' యన్ననీవు నేను 'వధ్యతామ్' 'విభీ
షణుఁ జంపుఁడు' అనఁగా అట్టి నాయందలి ప్రేమనుగూడఁగడచి 'సత్కరేయమ్' 'విడువను' అనిమనసు
నందు దృఢాధ్యవసాయము గలవాఁడవుగదా. దృఢవ్రతుఁడైనవానికి ప్రతిజ్ఞాపాలనము వింతయా?
(సత్త్వవాన్) సత్త్వమనఁగా బలము. సర్వశక్తివగు నీకు సమాశ్రితులభయమును వారించుట యాశ్చ
ర్యమా? (సద్భిశ్శిక్షితః) అధికులగువారినిగూడ బహిష్కరించి చేయవలయునట్లు శరణాగతరక్షణ
మందు శిక్షితుఁడవుగదా. ధర్మసంస్థాపనార్థమే యవతరించినవానికి శరణాగతరక్షణమనెడు విశేష
ధర్మము ననుష్ఠించుట ఆశ్చర్యముకాదు. శరణాగతరక్షణవిషయమై ధర్మజ్ఞత్వాదులం దేదేనొకటియే
చాలియుండఁగా అన్నియును గూడియుండఁగా చెప్పనేల? యనుట. (అత్యర్థంప్రభాషేథాః యత్)
సమస్తలోకమును నీమాట నీడలో ఒదుఁగునట్లు నీవు చెప్పినదేదియో—అనఁగా 'దోషోయద్యపితస్యస్యా
త్' అనియు 'అభయంసర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతంమమ' అనియుఁ జెప్పినమాట ఈశ్వరో
త్తస్వభావముగల నీవు చెప్పితివనుట యొక యాశ్చర్యమా? నీవు నన్ను మఱొకరు చెప్పిన నేకదా యాశ్చ
ర్యమగును. (అత్యర్థంప్రభాషేథాః) అని గ 'పించి' రాజాదిపాఠము. సమీచీనముగా చెప్పితివనుట యొక
యాశ్చర్యమాయని యర్థము.

*ఇందులకు మూలము. 'మమచాప్యన్తరాత్మాయం శుద్ధం వేత్తి విభీషణమ్।అనుమానాచ్చభావా
చ్చ సర్వతస్సుపరీక్షితః' విశేషార్థము:—'నామాటను నీవు కొనియాడుటచే ప్రయోజనమేమి!నీమనస్సు
చేతనే కదా వీనిని స్వీకరించుట'యని రాముఁడనఁగా నామనస్సుచేతనే విషయమందు ఒకకొంతయు
లేదనుచున్నాఁడు. (మమచాపి అంతరాత్మా)నీయంతరాత్మయేకాక 'వధ్యతాం తీవ్రదండేన' యన్నట్టి నా
యొక్క యీయంతరాత్మయు, (విభీషణం శుద్ధం వేత్తి) విభీషణుని దోషరహితునిగాఁ దెలియుచు
న్నది. విభీషణుఁడు శుద్ధుఁడను విషయమందు నాయంతఃకరణ మొకటియె ప్రమాణముకాదు.
ఇతరప్రమాణములుగూడఁ గలవనుచున్నాఁడు. (అనుమానాచ్చ) నీవును హనుమంతుఁడును జెప్పినయుక్తు
లవలనను, (భావాచ్చ) లోపలిభావమును దెలుపు ముఖప్రసాదాదులవలనను, లేక (అనుమానాచ్చ) ముఖ
వికారాదిచిహ్నములవలనను, (భావాచ్చ) వినిమాటలచేతను ధ్వనిచేతను తేటపడిన మనస్సుయొక్క
మృదుస్వభావముచేతను, (చ) చకారమువలన నేను 'వధ్యతామ్' అన్నపుడును, నీవు 'సత్కరేయమ్'
అన్నపుడును,హనుమంతుఁడు 'విద్యతేతస్యసఙ్గ్రహః' 'వీనిని బరిగ్రహించుటకు వీలున్నది' అన్నపుడును
ఎక్కువతక్కువలేక ఒకరీతిగానుండుటవలనను, (సర్వతః)ఇట్లు సర్వప్రకారములచేతను, (సుపరీక్షితః)
సంశయవిపర్యయములు లేనట్లు పరీక్షింపఁబడినాఁడు. పరీక్షించి పరిశుద్ధుఁడని తెలిసికొంటిననుట.

త్తమనంతరము విభీషణుఁడు పరిశుద్ధుఁడుగానే తెలియుచున్నాఁడు. నాయంతరాత్మను బట్టియేకాదు. హనుమంతుఁడును నీవును చెప్పినయుక్తులను మనస్సునుబట్టియు వక్త్రముఖవికాసాదిలక్షణములనుంగూర్చి యనుమానించుటంబట్టియు, వీనియార్తధ్వనిచే ప్రకాశితమయిన మృదుస్వభావమునుంబట్టియు. నేను జంపు మన్నపుడును నీవు దిగవిడువనన్నపుడును నొక్కతీరుగా నేయున్న వీనియునికింబట్టియు, లోపలను వెలుపలను వీనిని జక్కఁగా పరీక్షించి యైనది. కాఁబట్టి, రాఘవా! *మహాప్రాజ్ఞుండయిన విభీషణుండు శీఘ్రంబున మాతోపాటిగా నొక్కండై యుండుఁగాక. మాకు స్నేహితుండు నగుఁగాక' యనెను. † అంత నరేశ్వరుండగు రాముఁడు సుగ్రీవుఁడుచెప్పినమాటను

---

* ఇట్లు శుద్ధస్వభావుఁడగుటచేతను మేమందఱును పొందిన పెంపును ఇతఁడొకఁడుగూడ పొందవలయు ననుచున్నాఁడు. ఇందులకు 'తస్మాత్ క్షిప్రం సహాస్మాభి స్తుల్యో భవతు రాఘవ । విభీషణో మహాప్రాజ్ఞ స్సఖిత్వం చాభ్యుపైతు నః' అనిమూలము. (తస్మాత్ క్షిప్రమ్) కాఁబట్టి శీఘ్రముగా-'అజానాన్ మహాత్మేన' అని యితఁడు పలికివచ్చియుండుటవలనను, 'దత్తమస్యాభయం మయా' అని నీవు అభయమిచ్చియుండుటవలనను విలంబమునకు హేతువేలేదు. ఇట్లుండ నావలననే వానిని స్వీకరించు విషయమున విలంబము కలిగినది. ఇఁక నాకు ప్రీతి తెలిసినపిదప నితనిని చటుక్కున స్వీకరింపవలయునుగాని క్షణకాలమును విలంబముతగదు. (సహాస్మాభిస్తుల్యో భవతు) మమ్ము నెల్లవారిని కింకరులనుగాఁ గొన్నట్లు ఇతనిని నొకనినిగూడ కింకరునిగాఁగొన నవధరింపవలయును. (సహాస్మాభిః) ఇతనిని కింకరునిగాఁ గొనునప్పుడు ఇతఁడు ప్రధానుఁడుగాను మేమితనికి పరికరముగాను కైంకర్యముచేయునట్లు స్వీకరింపవలయును. 'సహాయుక్తే ప్రధానే' (రాఘవ) శరణాగతరక్షణము చేయునపుడు స్వరూపము నశించునట్టి వంశమునందుఁ బుట్టినవాఁడవుగదా. (విభీషణః మహాప్రాజ్ఞః) జ్ఞుఁడు అనఁగా 'మనలను ఆకించన్యమే యూఁతగా రాముఁడు స్వీకరించు' ననియుండువాఁడు. ప్రాజ్ఞుఁడనఁగా 'రావణసంబంధమువలని దోషములనుచూడక స్వీకరించు'నని యుండువాఁడు. మహాప్రాజ్ఞుఁడనఁగా 'ఎంపఱు అంతరంగులయినను 'వధ్యతామ్' అని తమ్ముఁజంపుమన్నను తాను వెనుదీయక యే నన్నుఁ జేటపట్టిచి స్వీకరించు' నని యుండువాఁడు. ఇట్లు నన్ను ఉన్నరీతిని తెలియునట్టి మహాజ్ఞానముగలవాఁడుగదా, (తుల్యోభవతు) 'నివేదయత మామ్' అని పురుషకారమునేయుటకై యాచింపఁబడిన క్రూరులమగు మాకు పురుషకారత్వము సంపాదించుటకొఱకే నీవెత్తుకొన్న యీప్రయాసమును సిద్ధమైనది. ఇఁకమీఁద మేమీపురుషకారవ్యాపారము జేయుదుము. అనియర్థము. ఇట్లు విభీషణుని పురుషార్థత్వమువేఁడి వానితో స్నేహమునేడి తమయొక్క పురుషార్థమును వేఁడుచున్నారు. విభీషణుఁడు (నః సఖిత్వ మభ్యుపైతు) 'సఖా వా సోఽస్మి' యన్నట్లే నేనుపొందిన పెంపు పొందవలయును. మాకు సఖిత్వమును పొందవలయును. (మహాప్రాజ్ఞః) ఫలమునుసాధించుట కుపయుక్తమైన జ్ఞానముగలవాఁడు. (నః) నాకుమాత్రమేకాదు. ఎల్లవారికిని ఈఫలము సమానమని తెలుపుటకు (నః) అన్నాఁడు.

† ఇందులకు 'తతస్తు సుగ్రీవవచో నిశమ్య తద్ధరీశ్వరేణాభిహితం నరేశ్వరః। విభీషణేనాశు జగామ సఙ్గమం పతత్రిరాజేన యథా పురన్దరః' అని మూలము. విశేషార్థము- ఇట్లు సుహృత్తముఁడయిన సుగ్రీవుఁడనుజ్ఞ చేసినయనంతరము శరణ్యుఁడగు రాముని శరణాగతునితోడి సంగమమును చెప్పుచున్నాఁడు. (తత్ సుగ్రీవవచః నిశమ్యతు) ఆసుగ్రీవునిమాటనువిని - 'వధ్యతామ్' అన్న సుగ్రీవునియొక్క అను

విని, యంత వానర శ్రేష్ఠుఁడువోయి తా నభయమిచ్చి రక్షున్నమాట విభీషణున కుంజెప్పి దోక్కొనిరాఁగా, దేవేంద్రుఁడు గరుత్మంతునితోడంబోలె రాముఁడు శీఘ్రంబునఁ దాన విభీషణునితోఁ గలసికొనెను. ఇది పదునెనిమిదవసర్గము.



రామవిభీషణ సమాగమము; శ్రీరాముఁడు వానర మధ్యమున విభీషణుని లంకకుఁ బట్టముగట్టుట. సముద్రమును దాఁటఁ జింతించుట.

*రఘుకులుం డగు రాముఁ డభయము నొసంగఁగానే మహాప్రాజ్ఞుండును రావణునితమ్ముండునగు విభీషణుఁడు, ఇష్టసిద్ధికి సంతుష్టుఁడై తనయొద్ద భక్తిగల యనుచరుల

కూలమయిన ఆమాటను విన్నపిదప ప్రీతిచేఁబుట్టిన విశేషము 'తు' శబ్దము తెలుపుచున్నది. (విశమ్య తిః నరేశ్వరః అభూత్) విని యంత నరేశ్వరుఁడయ్యెను. హనుమంతునిమాట విన్నపుడు సత్త్వగలవాఁడయ్యెను. సుగ్రీవునిమాట విన్నపుడు నరేశ్వరుఁడు అఁగా సర్వనిర్వాహకుఁడయ్యెను. (హరీశ్వరేణాభిహితం విభీషణేన సఙ్గమమాశు జగామ) సుగ్రీవుఁడు 'విభీషణా! నీకు రాఘవుఁ డభయమిచ్చినాఁడు. రామునికడకుఁబొమ్ము' అనిచెప్పినట్టి విభీషణునితోడి సంగమమును శీఘ్రముగాఁ బొందినాఁడు. (హరీశ్వరేణాభిహితమ్) వానరపరికరమును తానును ప్రవేశింపఁజేయుము అన్నవాఁడే యిపుడు ఆవానరపరికరమును దానును స్వీకరింపవలయు ననుచున్నాఁడనుట, (ఆశుజగామ) కట్టువిడఁబడ్డ లేదూడ యావునుగూడఁబోయి బయునట్లు చటుక్కున విభీషణునితోఁగలసినాఁడు. సుగ్రీవునిమనసునందలి యానుకూల్యము తిరుగఁబడునేని ఏమిచేయుదునని అతఁడు సమ్మతించినపుడే చటుక్కునఁబోయి కలసికొన్నాఁడనుట. 'సత్యేతయంకథంచన' ఇత్యాదులచే సుగ్రీవాదివాక్యరూపములగు విరోధులను నిరసించి శ్రీవిభీషణ స్వీకారమును ప్రతిజ్ఞచేసి యెట్లో కష్టమునిూఁద సుగ్రీవాదుల మాటలవలనఁ బుట్టిన విలంబము నోర్వలేక త్వరతో రక్షించుటకు తానే పోయి కలసికొన్నాఁడనుట. (ఆశు) ఆశ్రితులతోడి సంశ్లేషమునందు త్వరాతిశయము గలవాఁ డనుట, (పురన్దరః పతత్రిరాజేనయథా) ఇంద్రుఁడు తానే గరుత్మంతునితోఁ గలసినట్లు రాముఁడు తానే కలసినాఁ డనుట.

*ఇట్లు శరణ్యుఁ డగువానికి శరణాగతునితోఁ గలయుట యనెడి ఫలమునుజెప్పి యిప్పుడు శరణాగతునికి శరణ్యుని సేవచేయుట యనుపురుషార్థలాభమును జెప్పుచున్నాఁడు. రాముఁడును స్వీకరించి సుగ్రీవుండును సమ్మతించినపిదప విభీషణుఁడు చేసినది చెప్పఁబడుచున్నది. 'రాఘవేణాభయేదత్తేసన్నతోరావణానుజః । విభీషణోమహాప్రాజ్ఞో భూమిం సమవలోకయన్ । ఖాత్పపాతావనింహృష్టో భక్తైరనుచరైస్సహ' అని మూలము. విశేషార్థము.—(రాఘవేణ) శరణాగతరక్షణము తన కొకయతిశయము గాక సామాన్యముగా కులాగతధర్మముగాఁ గలిగినవాఁడు. రఘుకులము శరణాగతరక్షణమునఁ బేరుగన్నది గదా. (అభయేదత్తే) సాపేక్షితమయిన సర్వభయాభావము ఇయ్యఁబడఁగా, 'దత్తమస్యాభయంమయా' అన్నమాట వినిపించినది సుగ్రీవుఁడు సమ్మతించినపిదపనే యనియర్థము. అంతకుమునుపు అది అసత్ప్రాయమై యుండెననుట. (రావణానుజోవిభీషణస్సన్నతః) రావణునితమ్ముఁడగు విభీషణుఁడు మిక్కిలి వినయవినమితాంగుఁడై, 'ననమేయమ్' అని లోఁబడనని యుండిన రావణునికిఁ దమ్ముండయియుండి యితరులు చేపట్టి యుత్తమలయునట్లు రామపాదములందు పడినాఁడుగాయని బుద్ధి

తోఁగూడ కాళ్లు ముందుగాదిగుట యనుచితమని పూర్వాకాయమును మిక్కిలియు
వినయమున వంచి, రాముని చుట్టి క్రిక్కిఱిసి యున్న బలంగమునందును తనకుఁ
దెలివియిచ్చిన నేలను సూటిగాఁజూచుచు, ఇట్లాకాశమునుండి క్రిందికి గొబ్బున
దిగెను. *శరణాగతిధర్మమున సర్వావస్థలందును నెలకొనియుండు నావిభీషణుఁడు శరణు

కొనియాడుచున్నాఁడు. (సన్నతః) 'గుణైర్దాస్యముపాగతః' 'గుణములచేత దాస్యమును బొంది
నాఁడు' అన్నట్లు పూర్వము తాను విన్నదానికన్న నధికముగా రామకల్యాణగుణములను సాక్షాత్క
రించుటచే మిక్కిలియు వినయవినమితములైన యంగములు గలవాఁ డనుట. (మహాప్రాజ్ఞస్సన్న
తః) రామునికభిమతులుగా నుండిన సుగ్రీవాదులు 'వధ్యతామ్' అనఁగా రాముఁడు 'నత్యజేయమ్' అని
స్వీకరించినయుపకారమును దెలిసి పాదములం బడినాఁ డనుట. (మహాప్రాజ్ఞః) నిరపాయమయిన
యుపాయమును పరిగ్రహించుటచేత పరమపురుషార్థమును లభించుటంబట్టి వేదశాస్త్రముల నభ్యసిం
చుటవలనఁ గలిగిన ప్రజ్ఞాతిశయ మిపుడు సఫలమయిన దనిభావము. (భూమింసమవలోకయన్ సన్నతః)
నానికర్షమును బాటింపక తానే పయిఁబడినాఁడే యని లజ్జనొందినవాఁడై పాదములం బడినాఁడనుట.
(భూమింసమవలోకయన్) రాముని ముంగలప్రదేశము అంతరంగులగు సచివులు గుంపులుగొని క్రిక్కి
ఱిసి యుండుటచే ఎడము లేకుండినను, మంత్రులతో నొకఁ డయినవిభీషణునికి తన్ను బలసియున్న
కొలువు నడుమ భూమియం దిచ్చినయెడమును చక్కఁగాఁ జూచుచు నతఁడు దిగినాఁ డనుట.
(ఖాత్పపాతావనిం హృష్టః భక్తైరనుచరైస్సహ) సుగ్రీవుఁడు 'వధ్యతామ్' అన్నపుడు నేలను గాలూ
నక యే ఆకాశమునందే నిలిచినవాఁడు. ఆసుగ్రీవుఁడు తానే పోయి పిలిచినపిదపఁ గలిగిన ప్రీత్యతిశయము
వలన రాముని పాదములంత మేరకును బోక ప్రియపరికరములో ఆకాశమునుండి భూమిపైఁ బడినాఁ డ
నుట, (ఖాత్ అవనింపపాత) మొట్టమొదటఁ గావించిన ప్రణామము. దూరమునఁ గావించినది ప్రణా
మములకుఁ దగనిచోటగు నాకాశమును విడిచి పాణి పాదము శిరస్సు మొదలయిన యష్టాంగములతో
భూమిని బొందినాఁ డనుట. విభీషణుఁ డపేక్షించిన యభయమును, సత్తమైయుండఁగా, మరల నెం
దులకు ప్రణామము చేసినాఁ డనఁగా (హృష్టః) రాముని స్వరూపరూపగుణవిభవముల ననుభవించు
టచేఁ బుట్టినహర్షమున శరీరము వివశమై ప్రణమిల్లినాఁడుగాని మఱొకప్రయోజన ముద్దేశించికాదు.
(భక్తైరనుచరైస్సహ) 'ఉత్పపాతగదాపాణిశ్చతుర్భిస్సహరాక్షసైః' అని విభీషణుఁడు లంకాసంబంధ
మును విడిచినపుడు అతనిమంత్రులును ఆసంబంధమును విడిచినవా రయిరి. మఱియు 'వధ్యతా మేష
తీవ్రేణ దణ్డేనసచివైస్సహ' అని వధోద్దేశమునందు భాగము నొందిరి. కాఁబట్టి యిప్పుడు స్వీకారమునం
దును అంతర్భూతు లయిరి. మఱియు 'నివేదయతమామ్' అని విభీషణుఁ డొక్కఁడే యుపాయమను
ష్ఠించినవాఁడైయుండఁగా వానిని సంబంధించినవారికి అతనియందలి భక్తివలననే రామపరిచరణము సమా
నమగుచున్నదని తెలియుచున్నది. దీనివలన ఒకనిని నిశ్చయముగా వైష్ణవుఁడని నిర్ణయించినయెడల
అతనిని విడిచియుండ నేరని స్నేహము గలవారిని పరీక్షింప నక్కఱలేదని యభిప్రాయము.

* పూర్వము వాచికమైన ప్రపత్తి చేయఁబడినది. ఇపుడు కాయికమగు శరణాగతిని ప్రయోగిం
చుచున్నాఁడు. మఱియు ఆర్తితీరి రాముని పాదముల పట్టుఁగొన్నగాఁ దలఁచి సపరికరముగాఁ బడుచు
న్నాఁడు. 'సతురామస్యధర్మాత్మా నిపపాతవిభీషణః । పాదయోశ్శరణాన్వేషీ చతుర్భిస్సహరాక్షసైః'
అనిమూలము. విశేషార్థము:—(సతు) మునుపు కలంగియున్నట్లుగాక యిపుడు కలఁక లేకున్నవాఁడు.
సంశయవిపర్యయము తీఱఁగా అనుకూలుఁడు అని సుగ్రీవాదులచే నిర్ణయింపఁబడినవాఁడు. (విభీషణః

గోరి, రాక్షసులు నలువురుగూడ దానును రామునిచరణంబులంబడెను. *అట్లు పడినపుడు, అంతట నైశ్చల్యము నున్నయానదన్నన, విభీషణుఁడు శరణ్యుఁ డగు రామునే చక్కఁజూచి శరణాగత్యంగము లయినయనుకూలసంకల్పాది ధర్మములతోఁ గూడినవియు, సమర్థుండును కారుణికుండ నగుశరణ్యునిగూర్చిన వగుటచే యోగ్యంబయినవియు, మునుపు సుగ్రీవాదులకు శ్రుతికటువుగానుండినను నిప్పు డయ్యుందఱకును మిక్కిలియు హర్షంబుగూర్చునట్టిదియునగు పలుకుల†'నేను రావణునితమ్ముండను. అతఁడు

ధర్మాత్మా) సర్వావస్థలందును శరణాగతిధర్మమునుండి మనసు కలంగకయే యున్నవాఁడు. అనఁగా 'వధ్యతామ్' 'శక్ష్యతామ్' 'వధ్యజేయమ్' 'అనర్హమేనమ్' 'అస్మాభిస్తుల్యోభవతు' అన్నయిన్నియవస్థలయందును భేదములేక 'రాఘవంశరణంగతః' అని తాను పట్టినపట్టు విడువనివాఁ డనుట. దీనిచే విభీషణునికి మహావిశ్వాసము చెప్పఁబడినది. (రామస్య) తనయెడల ఆపరాతిశయము దోఁచునట్లు అభిరామమైన విగ్రహము గలిగియున్న రామునియొక్క, (పాదయోఃశరణాన్వేషీ) చన్నుఁద్రాగునపుడు తల్లిచన్నులనుంబోలె పాదములే తనకు భోగ్యభూతములుగాఁ దలఁచినవాఁ డనుట. (శరణాన్వేషీ) శరణవరణముతో, (నిపపాత) ఇతరులువచ్చి బిగికౌఁగిట నవయవయవములను చక్కఁగా పొందికపఱచి లేవనెత్తునట్లుగా పడినాఁ డనుట. (చతుర్భిస్సహరాక్షసైః) తాను పడుటలో వారుగూడ సంబీర్భాఖులగునట్లు పడినాఁ డనుట. (చతుర్భిస్సహరాక్షసైః) తనకు కరచరణాద్యవయవములవలె పరతంత్రు లయినవారితోఁగూడ పాదములం బడినాఁ డనుట. ఇట, అనుకూల్యసంకల్ప ప్రాతికూల్యవర్జనము కలిగియుండుటయు 'ధర్మాత్మా' అని మహావిశ్వాసమును 'శరణాన్వేషీ' అని గోప్తృత్వవరణమును, 'పపాత' అని ఆత్మనిక్షేపమును, ఇట్లు సాంగముగా శరణాగతి సేయఁబడినదని తెలియునది.

* ఇట్లు కాయికమగు శరణాగతినిజెప్పి మరల వాచికమును జెప్పుచున్నాఁడు. 'అబ్రవీచ్చతదా రామం వాక్యంతత్రవిభీషణః। ధర్మయుక్తంచ యుక్తంచ సాంప్రతం సంప్రహర్షణమ్' అని మూలము. విశేషార్థము.—(విభీషణః అబ్రవీచ్చ) 'పాదయోర్నిపపాత' కాయికమగు శరణాగతిని జేసియంతే రామునకుఁ జాలియున్నను అంతమాత్రము తనకు చాలకుండుటవలన వాచికమగు శరణమును జొచ్చినాఁ డనుట. (తదా) పాదములం బడినసమయమం దనుట. (తత్ర) రాముఁడును సుగ్రీవాది వానరులును ఏకకంఠులై యున్నగోష్ఠియందు, (రామంవాక్యమ్) 'సుగ్రీవంతాంశ్చసంప్రేక్ష్య' అని తన్నుఁ దెలుపుటకు పురుషకారభూతులయిన సుగ్రీవాదులనుగూర్చి చెప్పుటకాక శరణ్యుఁ డగురామునే చక్కఁజూచి చెప్పినమాట (వాక్యమ్)సర్వార్థమును సంపూర్ణముగా చెప్పునది. (ధర్మయుక్తంచ) శరణాగతికి అంగములయిన ధర్మములతోఁ గూడినది, (యుక్తంచ) సమర్థుఁడును కారుణికుఁడు నయిన శరణ్యునిగూర్చి ప్రయోగింపఁబడునదిగాన యుక్తమైనది, (సామ్ప్రతంసమ్ప్రహర్షణమ్) 'రాఘవంశరణంగతః' అన్నమాట సుగ్రీవాదివానరులకు శ్రవణకటుకమై యుండినట్లుగాక ఇప్పుడు అందఱకును హృదయంగమముగా నుండునది చెప్పినాఁడు.

† ఆవాక్యమును జెప్పుచున్నాఁడు. 'అనుజో రావణస్యాహం తేనచాస్మ్యవమానితః। భవన్తంసర్వభూతానాం శరణ్యంశరణంగతః' అనిమూలము. విశేషార్థము.—(అహం రావణస్యానుజః తేనావమానితోఽస్మిచ) ఈ శ్లోకమునుజెప్పి మునుపే శరణుఁజొచ్చియుండలేదా. మరల నిట్లు శరణుఁజొచ్చుట యేలయనఁగా 'సుగ్రీవంతాంశ్చసంప్రేక్ష్య' అని సుగ్రీవునిని అతనిపరికరమునుంగూర్చి 'నివేదయత' అని

నన్నవమానించినాఁడు. కావున సమస్తభూతంబులకు రక్షకుండ వయిన నిన్ను శరణుఁ జొచ్చితిని. * నేను నావాసస్థానమగు లంకను మిత్రులను వారివలని ధనములను బరిత్యజించి నీవే గతియని వచ్చితిని. ఇఁక నారాజ్యమును నాజీవితమును నాసుఖములును నీయధీనములు. ఇవియన్నియు నాకు నీకైంకర్యమె యగును' అనెను. † ఆవిభీషణుఁ

రామునికిఁ దెలిపెడి ప్రయోజనమునకుఁగాను, 'రాఘవంశరణంగతః' అని మునుపు పరోక్షరూపముగాఁ జెప్పినాఁడు ; ఇచట 'భవన్తంశరణంగతః' అని చక్క రామునేఁగాంచి ప్రత్యక్షరూపముగా చెప్పుటచే పునరుక్తిలేదు. (అనుజః) అని స్వదోషమును జెప్పుట ఆకించన్యమునకును ఉపలక్షణము. (సర్వభూతానాంశరణ్యమ్) పాపప్రచురుఁడయినరావణుఁడు పుట్టినకడుపులో నేఁబుట్టి 'రావణస్య నృశంసస్యభ్రాతా' అని నీగోష్ఠికి కానివాఁడగుటయేకాక 'త్వాంతుధిక్కులపాంసనమ్' అని రావణునికిని కానట్టి నాకు శరణార్హుఁడయినట్టినీకు కానివారుమగలరా? (సర్వభూతానాంశరణ్యం) రావణునికిఁగూడ శరణమయ్యెదనని సంకల్పించుకొన్నవానిని, (భవన్తం) జ్ఞానశక్త్యాది పరిపూర్ణుఁడయిన వానిని, (శరణంగతః) శరణుఁ జొచ్చితిని.

* అనంతరము ఇతరములయిన ప్రాప్యములను నిరసించి నీవే ప్రాప్యుఁడని చెప్పుచున్నాఁడు. "పరిత్యక్తామయాలఙ్కామిత్రాణిచధనానిచ । భవద్గతమ్మేరాజ్యంచజీవితంచసుఖానివై' అనిమూలము. విశేషార్థము.—(పరిత్యక్తామయాలఙ్కామిత్రాణిచధనానిచ) రావణుని సంబంధమువలన వచ్చినలంకయేమి? వానిని సంబంధించిన మిత్రులేమి? వానివలన సంప్రాప్తమైన ధనమేమి? మఱియు సోపాధికములయినసంబంధములను సవాసనముగా విడిచివచ్చితిని. ఇది ముముక్షువునకు శాస్త్రసిద్ధముగా త్యాజ్యములయిన ప్రాప్యాభాసములకు ఉపలక్షణము. (భవద్గతమ్మేరాజ్యఞ్చ జీవితంచసుఖానివై) రాజ్యము అని పరిగ్రహములకెల్ల ఉపలక్షణము. 'జీవితమ్' అనుట ధారకపోషకభోగ్యములకు ఉపలక్షణము. 'సుఖాని' అని ఐహికాముష్మికసుఖములు, అన్నియు నీశ్రీచరణములే. సకలభాగ్యములును నీశ్రీపాదకైంకర్యసుఖమునందంతర్భూతము. 'మాతాపితాయువతయః' అన్నట్లును 'భ్రాతాభర్తాచబన్ధుశ్చ పితాచ మమరాఘవః' అన్నట్లును సమస్తము నీవే. నీకైంకర్యముతప్ప తక్కినవేదియు నాకిష్టము గాదనుట. సంబన్ధోఽపి నసంబన్ధ ఆత్మనః ప్రాణకాయయోః । పుత్రమిత్రకళత్రాదిసంబన్ధః కేనహేతునా' తన ప్రాణమునకును కాయమునకును సంబంధముండినను సంబంధములేనిదైయుండఁగా, ఇఁక పుత్రమిత్రకళత్రాదులతోడి సంబంధమెట్లు? కావున సర్వవిధబంధువు స్వామియగు నీవే. 'పితృమాతృసుహృద్భ్రాతృదారపుత్రాదయోఽపివా । ఏకైకఫలలాభాయ సర్వలాభాయ కేశవః' 'తల్లిదండ్రి మొదలగువారు ఒక్కొక్కలాభముకొఱకే యగుదురు. కేశవుఁడు సమస్తలాభములకొఱకు నగునని యున్నది.

† ఇట్లు విభీషణుఁడు నిజస్వరూపానురూపముగా చెప్పినమాటనువిని, తనకు నతనియెడలఁగల యాదరాతిశయమంతయు కటాక్షమునం దోఁచునట్లుగా విశేషకటాక్షముచేసి రాముఁడొకమాటం జెప్పుచున్నాఁడు. 'తస్య తద్వచనం శ్రుత్వా రామో వచనమబ్రవీత్ । వచసాసాన్త్వయిత్వైనం లోచనాభ్యాం పిబన్నివ' అనిమూలము. విశేషార్థము:—(తస్య) తనసకలపరిగ్రహములను దిగవిడిచి రాముని చరణములే శరణముగా చేపట్టినవానియొక్క, (తద్వచనంశ్రుత్వా) రామునిచరణములందలి కైంకర్యమే నాకు సకలభోగ్యజాలము అన్నమాటనువిని, (ఏనం వచసా సాన్త్వయిత్వా) నాపూర్వవృత్తమేమి యని విచారింపక నన్నిట్లు స్వీకరింపనయ్యెనా? యని వాష్ణించియున్న విభీషణుని రాముఁడు తానే యపరాధివలెఁ దలఁచి తన్నుమన్నింప వేఁడుకొనునట్లు ఇంపయినమాటలాడి—అనఁగా సాన్త్వనమును జెప్పిన

డట్లు న్యస్తశరుఁడై చెప్పినమాటవిని యతనిని 'శరణు అన్నపుడే నిన్ను స్వీకరింపవలయును. ఇంతవఱకు జాగు సేసినందులకు మన్నింపు'మని తిన్ననిమాటల నాశ్వాసించి, యతనిమనస్సు చల్లఁబఱిచి కన్నుంగవచేఁ ద్రాగువట్టు లతని నత్యాదరంబునఁ జూచుచు * 'నాకు రాక్షసులబలాబలములను ఉన్నదియున్నట్టుగాఁ జెప్పుము.' అనియడిగెను. అంత విభీషణుఁడు ఏకార్యమును ననాయాసంబునఁ గావింపఁజాలు రాముఁడప్పుడు చెప్పినమాటను విని రావణునిబలమునంతయును జెప్పనారంభించెను. "రాజకుమారా! రావణుఁడు బ్రహ్మదేవునివలన వరమువడసియుండుటచే గంధర్వులకును అసురులకును రాక్షసులకును మఱియుఁ దక్కిన సమస్తప్రాణులకును నతనిని వధింపశక్యముగాదు. రావణునకు పిన్న వీర్యవంతుఁ డగు కుంభకర్ణుఁడు నా కన్నయగును. అతఁడు మహాతేజుఁడు, యుద్ధమునందు దేవేంద్రునకుంబోలె బలముగలవాఁడు. రామా! ఆరావణునికి సేనాపతి ప్రహస్తుఁడు. కైలాసమునందు జరిగిన యుద్ధమునందు అతఁడు మాణిభద్రుని నోడించినవాఁడు. అతనిని హనుమంతునివలన నీవు వినియుండవచ్చును. రావణునికొడుకు ఇంద్రజిత్తు ఎప్పుడును శరసంధానము చేయుచుండువాఁడు గావున నారిదెబ్బ తగులకుండుటకై యుల్లెమును వ్రేళ్లకవచమును దొడుగుకొని భేదింపరాని కవచముం దాల్చి వింటిం గొని యుద్ధమున నిలిచియు నదృశ్యుఁ

కారణముంబట్టి రాముఁడు 'యోఽస్య స్త్వేనం [illegible] మేతి [illegible] । అస్మిన్మహార్తే భవే త్త్వాంతుకద్విష్కులపాంసనమ్' అని నిన్ని పరిభవించినపుడే నేనున్ను రక్షింపవలసినది; లేక 'శరణం గతః' అన్నపుడే యట్లు చేయవలసియుండెను. ఇంతకాలము ఆలస్యము చేసితిని. నేరగాండ్రను చేసినది మన్నించుటకు దా యిది యని యూహించినాఁ డనుట. (లోచనాభ్యామ్ పిబన్నివ రామో వచనమబ్రవీత్) ఆ తిన్ననిమాటలచే అతనిని నీరుగావించి కన్నులచే త్రాగువానివలె విశేషకటాక్షము చేయ నవధరించినవాఁడై రాముఁ డొకమాట చెప్పినాఁ డనుట.

• నీవిరోధులను నాశము చేసి లంకారాజ్యమున నిన్ను పట్టముగట్టెదను. నీశత్రుబలము ఉన్నస్థితి చెప్పుము. అని రాముఁ డడుగుచున్నాఁడు. లేక నాకానుకూల్యము చేయుటయే నీకు ప్రయోజనముగా చెప్పితివే. కాయికమైన యానుకూల్యము నీవుఁ జేయుదువుగాక, వాచికమైనది యిప్పుడు చేయుమని చెప్పుచున్నాఁడు. 'ఆఖ్యాహి మమ తత్త్వేన రాక్షసానాం బలాబలమ్' అనిమూలము. విశేషార్థము.- (ఆఖ్యాహి రాక్షసానాం బలాబలమ్) ఆ రాక్షసులలో నొకఁడవయిన విభీషణుని అనేకవ్యాజాను లయిన వారిబలము నడుగువానివలె రాముఁ డడుగుట యెట్లు? అనఁగా 'నతు రాక్షసచేష్టితః' 'రాక్షస చేష్టితములు లేనివాఁడు' అన్నట్లు రాక్షసచేష్టలు లేనివాఁ డగుటయే కాక రాక్షసజాతీయుఁడును గాఁడు. ఇతఁడు ఇక్ష్వాకువంశ్యుఁడు అని రాముఁడు విభీషణుని నెంచుటంబట్టి 'రాక్షసానాంబలమ్' అని రాక్షసులను అతనికి విజాతీయులైనవారినిగా నెన్ని వారిబలమును జెప్పుమని యడిగెనని తెలియునది. దీనిచే భగవత్సామ్రాజ్యమునఁ గలుగు వైభవము తెలుపఁబడినది. (మమ తత్త్వేన ఆఖ్యాహి) రాక్షసబలమును సంహరింపనున్న నాకు వారిబలమును విశేషించి తెలియక చంపుట శక్యముగాదు. పగవారియుత్కర్షమును వర్ణించినయెడల నాకుఁ గోపము గలుగునని సంకోచింపక ఉన్నది యున్నట్లు చక్కఁగా చెప్పుము. నీవాగోష్ఠిని వచ్చియుంటివిగావ యందలిసర్వము నీకుఁ దెలిసియుండునని భావము.

దయయుంచెను. 'అదృశ్యుఁడగుట యెట్లందువా? రాజా! అతఁడు అగ్నిహోత్రుని హోమములచే తృప్తిపఱచి యుద్ధసమయమునఁ బన్నియున్న వ్యూహములందు ఆయగ్నిప్రభావమువలన పగవారికంటికిఁ గానరాకయె వారిం జంపును. మహోదరుఁడు మహాపార్శ్వుఁడు అకంపనుఁడు ననెడి యీ రాక్షసులతని సేనాపతులు; యుద్ధమున లోకపాలురకు సాటియైనవారు. కామరూపులును మాంసరక్తాహారులు నగు నిట్టిరాక్షసులు పదివేలకోట్లు లంకాపురమం దున్నారు. రాజగు రావణుఁడు వీరలంగూడియే లోకపాలురతో యుద్ధము సేసెను. యుద్ధము సేయుటయేకాదు; మహాధీరుఁ డగు రావణుఁడు వారిని వారికి సహాయులగు తక్కిన దేవతలను భంజించియు నున్నాఁడు" అనెను. దృఢపరాక్రముఁ డగు రాముఁడు విభీషణుఁడు చెప్పినమాట విని, అంతయు మనస్సునందు చక్కఁగా నాలోచించి యతనితో 'విభీషణా! రావణుఁడు శౌర్యముచే నేయేకార్యములు చేసినాఁడని కలరూపునఁ జెప్పితివో వానినెల్ల నేనొకసరకు సేయను(వానినెల్ల శౌర్యకృత్యములుగా నేను నిశ్చయింపను)జుమీ. నేను రావణుని ప్రహస్తుని రావణునిబంధువులనుం జంపి నిన్ను రాజుగాఁ జేయుచున్నాను. ఇది సత్యముగా నీకుఁ జెప్పుచున్నానుగాని నవ్వులాటలకుఁ గాదు. రావణుఁడు భూవివరములోఁగాని పాతాళమునఁగాని చొచ్చినను, తనకు వర మిచ్చిన బ్రహ్మదేవుఁ డుండు సత్యలోకమునకుఁ బోయినను గాని ప్రాణములతో నన్నుఁ దప్పించుకొనలేఁడు. నేను యుద్ధమున రావణునిని, వానిపుత్త్రులతోను బలములతోను బాంధవులతోను జంపక అయోధ్యను ప్రవేశింపను. ఇట్లని ప్రసిద్ధులగు నాముగ్గురుతమ్ములమీఁద నొట్టు వెట్టుచున్నాను' అనెను. ఎట్టికార్యము ననాయాసముగఁ జేయుదిట్ట యగు నా రాముఁడు చెప్పినమాటను విని శరణాగతిపరనిష్ఠుఁ డగు విభీషణుఁడు శిరముచే మ్రొక్కి చెప్పఁదొడంగినవాఁడై * 'నీవు రాక్షసులను వధించునపుడు నేను తోడుపడెదను. లంకను నాబలముకొలఁది నెదిరించి ముట్టడించెదను. శత్రుసైన్యమును నాచే నయినంతవఱకుఁ

---

* రాముఁడు 'అహత్వా రావణం సఙ్ఖ్యే సపుత్రం సహబాన్ధవమ్। అయోధ్యాం న ప్రవేక్ష్యామి త్రిభిస్తైర్భ్రాతృభిశ్శపే' అని విభీషణుని యభిషేకమునకు ప్రయోజకముగా బలము నిర్ణయించినాఁడు. విభీషణుఁడును 'రాక్షసానాం' అని యీశ్లోకముచే తాను కైంకర్యము సేయువిధమును జెప్పుచున్నాఁడు. రాముఁడు చెప్పినట్లె విభీషణుఁడును దన్ను ఇందు రాక్షసులకు విజాతీయుఁడుగా ననుసంధించి చెప్పుచున్నాఁడు—'రాక్షసానాం వధే సాహ్యం లఙ్కాయాశ్చ ప్రధర్షణే। కరిష్యామి యథాప్రాణం ప్రవేక్ష్యామి చ వాహినీమ్' అని మూలము. విశేషార్థము.—(సాహ్యం) నీ వారంభించినకార్యమునకు సహాయాంతర మక్కఱలేదు గాన రాక్షసవధమునకై నీవు పూనెడికార్యమందు నిముషమైనను నేను సాహాయ్యము చూపవలసినది లేకపోయినను, నా స్వరూపసిద్ధికొఱకై యుద్ధమునందు బాణములెత్తి యిచ్చుచున్నాను. (యథాప్రాణమ్) 'రాఘవార్థేన ప్రాణేషు కురుతేపయాః' అని వానరులు రామునివిషయమై తమ ప్రాణములందును దయఁజూపరన్నట్లు తానును వారిస్థితియందుండి చెప్పుచున్నాఁ డనిభావము.

శ్రీవత్సాంకమిశ్రుల సన్నిధియందు ఈ అభయప్రదానప్రకరణమును విన్న యొకవైష్ణవుఁడు ఈప్రకరణము తాత్పర్య మేమని యడుగఁగా 'సదోషులు శరణాగతులుకారు' అన్న సుగ్రీవునిపక్షమును

జోరఁబడి యుద్ధము చేసెదము' అన్నాడు. ఇట్లు చెప్పుచున్న విభీషణుని రాముఁడు బిగ్గఁ గౌఁగిలించుకొని సంతుష్టుఁడై లక్ష్మణుంజూచి 'సముద్రమునుండి జలమును దెమ్ము. ఆజలముచే మహాప్రాజ్ఞుం డగునీవిభీషణుని రాక్షసులకు రాజుగా, అతఁడు కోరకపోయి నను నా కట్లు సేయవలయునని ప్రసాదము గలిగియున్నది గావున, నభిషేకింపుము. నేను ప్రసాదము చూపఁగా దానికిఁ దగుఫలమునిచ్చి బహుమానించువాఁడవు నీవే' అనెను. రాముఁ డిట్లు చెప్పఁగానే లక్ష్మణుఁడు *రాజాజ్ఞంజేసి వానరముఖ్యులనడుమ విభీషణుని రాక్షసులరాజుగా నభిషేకించెను. రాముం డట్లు శీఘ్రముగా విభీషణుని యందుఁ జూపినప్రసాదముం జూచి వానరు లందఱును పరమహర్షమున నార్చుచు, మహాత్ముం డగురాముని 'బాగుబాగ' ని కొనియాడిరి. అంత మఱియొకపుడు మంత నమున హనుమంతుఁడును సుగ్రీవుఁడును విభీషణునింజూచి 'సముద్రమును దాఁటు దమన్న దాని నట్లు గలంచుట కెవ్వరికిని దరముకాదు. ఏలన నది వరుణదేవుని కాట పట్టయినది. మహాతేజులయిన యీవానరుల సైన్యములతోఁగూడ మనమందఱ మును దీని నెట్లు దాఁటఁగలము? మనమందఱము సైన్యములతోఁగూడ నదనదీప తియు వరుణాలయము నగుసముద్రమును శీఘ్రముగా నెట్లు దాఁటఁగలమో. ఆ యు పాయము మాకుఁ దోఁపలేదు. నీవే చెప్పవలయు' ననిరి. ధర్మజ్ఞుం డగువిభీషణుఁడు వారట్లు చెప్పఁగావిని, మరల వారలతో 'రఘుకులుం డగురాజు రాముఁడు సము ద్రమును శరణు సొరవలయును. ఈ మహాసముద్రుఁడు రాముని కూటస్థుఁ డయిన సగరుని (కొడుకుల) చే త్రవ్వంబడి యింతింతని కొలఁది యిడరానియట్లు శేర్చ ఉుపంబడినవాఁడు. కాఁబట్టి యతేఁడా యుపకారమును గొప్పగా బుద్ధి నెన్ని,* శరణ మును వ్యాదముగాఁ జేసి యాయుపకారమునకు బదులుగా రాముని కార్య మిదియని యెఱింగి తప్పక చేయువలసినవాఁడు' అనెను. రాక్షసుండగుటచే సజ్జనుండయి పండి తుండగుటచే నప్పటికిం దగినబుద్ధి మెఱయుచున్న విభీషణుండు చెప్పినమాటనువిని, యంత సుగ్రీవుఁడు, రాముఁడును లక్ష్మణుఁడు నున్నస్థలమునకువచ్చెను. పిదప సుగ్రీ వుఁడు కుతూహలమున విశాలం బగుసిద గ్రీవంబు మెఱయ, రామునకు సముద్రము నుపాసింపఁదగునని విభీషణుఁడు చెప్పిన శుభ వచనము జెప్పనారంభించెను. రాముఁ డు స్వభావంబుననే ధర్మశీలుఁడుగాన ధార్మికమైన యీయుపాసనమునకు సమ్మతిం చెను. రాముఁ డప్పటిసంతోషాతిశయమున మేనికాంతి మఱింత తేజరిల్లుచుండఁగా తాను తనంతటనే కార్యము చేసికొన దక్షుండయ్యును, న్యాయమునుబట్టి, వానరా ధీశ్వరుండుగావున సుగ్రీవుఁడును విభీషణుని యాలోచనమును బహుమానించునట్లు

నిరస... 'దోషగుణములు శరణాగతికి ప్రయోజకములుగావు చేరనర్పమే ప్రయోజకము' అని రాముఁ డు సిద్ధాంతము చేసెనని తెలిపినవారయిరి.

* 'మధ్యేవానరముఖ్యానామ్' అని వానరుల గొప్పసభయందుఁ జెప్పంబడుటం జేసియు 'రాజ శాసనాత్' అని రాజాజ్ఞ యగుటంజేసియు శ్రోయశేక విభీషణుఁ డనుమతించెనని భావము.

చేయఁగోరిన నతనిని లక్ష్మణునింజూచి చిఱునవ్వునవ్వుచు, 'లక్ష్మణా! విభీషణుఁడు చెప్పిన యీ యాలోచనము నాకిష్టముగానున్నది. నీకును సుగ్రీవునకునుగూడ నిది యే యిష్టమగునేని మీ యభిప్రాయమును జెప్పుఁడు. సుగ్రీవుఁడెప్పుడు నాలోచనము లందు సమర్థుఁడు. నీవును మంత్రములందు ఆఱితేఱినవాఁడవు. ఏది మీ యుభ యులకు నిష్టమో దాని నిశ్చయించి నాకుఁ జెప్పుఁడు' అనెను. ఇట్లు రాముఁడు చెప్పఁగా వీరులయిన సుగ్రీవలక్ష్మణు లిరువురును, చేతులు మోడ్చుట మొదలయిన యుపచారములతో 'పురుషసింహమా! వంతె యేయుపాయమును దోఁపని యీ కాలమున విభీషణుఁడు సుఖముగా కార్యమును సాధించునట్లు చెప్పిన యుపా యము మా కెందులకు నిష్టముగాదు? భయంకరమై వరుణుని కాలయ మగు నీమ హాసముద్రమున సేతువుగట్టక, దేవాసురులకును దేవేంద్రునకును లంకాపురికిఁ బోవు చేర నలవిగాదు. ఇఁక మనుబోఁటికిఁ జెప్ప నేల? మంత్రములందు శూరుండగు విభీ షణుఁడు చెప్పినమాట యథార్థమే; కాన యట్లు చేయుఁడు. కాలమువుచ్చవలదు. చాలును. మనము సైన్యములతోఁగూడ రావణుఁడు పాలించు లంకాపురమును జేరునట్లు లీసముద్రునిం బ్రార్థింపుఁడు' అనిరి. వారిట్లు చెప్పఁగా నపుడు రాముఁడు నద నదీపతి యగుసముద్రముతీరమున దర్భలుపఱిచి దానిపయిని వేదియం దగ్నిహో త్రుండుంబోలె శయనించినవాఁడయ్యె. ఇది పందొమ్మిదవసర్గము.

రాముఁడు సేనలతో సముద్రతీరమునకువచ్చుటను శార్దూ
లునివలన రావణుఁడు విని సుగ్రీవుని రామునుండి వేఱు
పఱచుటకై శుకునిఁ బంపఁగా వానిని వానరులుగొట్టుట.
రాముఁడు వల దని వారించుట.

అంత శార్దూలుం డనునొకరాక్షసుఁడువచ్చి సుగ్రీవునికాపున సముద్రతీర మున విడిసి యున్న వానరసైన్యమును, కనుఁగొనుటయందు సామర్థ్యముగలవాఁడు గాన యంతయుం జూచెను. అకాలమందు దాపుసెఁబంపిన దురాత్ముఁడును రాక్షస రాజును నగు రావణునికి వాఁడు వేగువాఁడు. ఆ రాక్షసుఁడు అట్లు ఎచ్చరికతో నా వానరసైన్యమునంతయు నలుగడలఁ గలయుంజూచి మరల వేగ లంకకుఁబోయి రావణునింజూచి 'అదిగో! వానరభల్లూకసైన్యము, అగాధమును అప్రమేయమునై, రెండవసముద్రమువలె నొప్పుచు లంకపయి నెత్తివచ్చుచున్నది. దశరథమహారాజ కుమారులయిన యా యన్నదమ్ములు రామలక్ష్మణు లిరువురును, మేలయిన యాయుధ ములను ధరియించి సీత యున్నస్థలమునకు రానున్నారు. మహాకాంతిఁ దళ్కొత్తుచు నాయిద్దఱును సముద్రముంజేరి యచట విడిసియున్నారు. వానరసైన్యము నలు ప్రక్కల నెటుచూచినను పదియామడలవఱకును భూప్రదేశము నావరించియున్నది.



1375. వానరులు శుకుని గొట్టుట; రాముఁడు వారిని వలదని వారించుట.

మహారాజా! నేను సామాన్యముగాఁ జూచివచ్చితిని. ఉన్నదియున్నట్టుగా శీఘ్రమున సంగతిని నీవు తెలిసికొనఁదగును. కాన నీవంపువ దూతలు త్వరితముగాఁబోయి వారిం జక్కఁగాఁదెలిసికొని రావలయును. ఈ విషయమున దానముగాని సామముగాని భేదముగాని ప్రయోగింపఁబడుఁగాక. దండమున కయితియె లేదు' అనెను. రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు శార్దూలుఁడు చెప్పినమాటనువిని, యంత బాగుసేయక యెచ్చరిక మీఱి,తోడనే తాను జేయవలసినకార్యమిది యని నిశ్చయించుకొని యపుడు కార్యవిదులలోనెల్ల కన్నాకయిన శుకుండను రాక్షసునింజూచి "నీవుపోయి వానరరాజగు సుగ్రీవుంజూచి, పరుసుగాక మృదువయి యింపుగా నుండుపలుకుల వెనుకీయక దిట్టతనముతో చెప్పినంతకు మించక నామాటలుగా నిట్లనుము.'వానరమహారాజా! నీవు గొప్పకులమునఁ బుట్టినవాఁడవు;కావున నిష్కారణవైరము పెట్టుకొనఁదగదు.మఱియు మహాబలుండవు; కాన యల్పబలుం డగురామునిఁబట్టఁదగదు. ఇంతేకాక బ్రహ్మపుత్రుండయిన ఋక్షరజునిపుత్రుండవు;కావున నాకు బంధుండవయితివి. అదియట్లుండ నీవు రాముని నాశ్రయించుటవలన లాభ మేదియు లేదు. ఆశ్రయింపనందున నష్టముగాని లేదు. కాన నిష్ఫలమయిన వైర ముచితముగాదు. నాకును నీయన్న వాలికిని మిక్కిలియు స్నేహము. ఆసంబంధమునుబట్టి నీవు నాకు తోఁబుట్టువు వంటివాఁడవయితివి. కాన వానరేశ్వరా! రామునివిడిచి నాతోనే నెయ్యము గావింపఁదగుదువు. 'సీత నవహరించి మహానర్థము చేసితివే?'యందువా? సుగ్రీవా! నేను ధీమంతుఁడగు నారాజపుత్రుని రామునిభార్య నపహరించి తెచ్చితినేని వానరేశ్వరుండవగు నీకావిషయమున హానియేమి? నీవు బుద్ధిమంతుఁడవు యోజించుకొనుము. మఱేమియువలదు. నీ వూరక కిష్కింధకుఁబొమ్ము,'ఆరంభించినపని నెట్లు విడువవచ్చు'నందువా? ఈ లంకాపురమును నరులకును వానరులకును నేవిధమునను బ్రవేశింపనలవిగాదు. దేవతలును గంధర్వులునుంగూడ ప్రవేశింపఁజాలరనఁగా నిక నరవానరులసంగతిని జెప్పనేల?' అని చెప్పితినని చెప్పుము'' అనెను. రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు అట్లు చెప్పి పుచ్చఁగా నారాక్షసుఁడు శుకుఁడు పక్షిరూపముఁదాల్చి శీఘ్రముగ నాకాశమునకెగిరి సుగ్రీవాదులున్నచోటికివచ్చెను. అట్లు శుకుఁడు సముద్రమునకు కొంత మీఁదుగా నాకాశమార్గమున బహుదూరముపోయి, సుగ్రీవాదులున్నచోటఁజేరి, యాకాశముననేయుండి సుగ్రీవునఁజూచి దురాత్ముఁడగు రావణుఁడు తనతోఁజెప్పిపుచ్చిన మాటలన్నియును ఒక్కటియునైనను విడువక క్రమంబుగాఁ జెప్పెను. అట్లామాటలు శుకుఁడు వినిపించుచుండఁగా, వానరులు వానిని బిడికిళ్లం గొట్టి రెక్కలు దూల్పుటకై శీఘ్రంబున నాకాశమున కెగసి వానిం బట్టుకొనిరి. వారు బలవంతముగా నారాక్షసుని నొడిసిపట్టుకొని త్రోయఁగా వాఁడాకాశమునను౦డి నేలవయి గొబ్బునఁ బడెను. వానరులట్లు పీడించుచుండఁగా శుకుఁడు రామునిఁ జేకొని 'కాకుత్స్థా! దూతల నెవ్వరును జంపరు. న న్నీవానరులు చంపనున్నారు

గాన వలదని తెన్న వారింపుమా! ఎవ్వఁడు తన నేలినవాఁడు చెప్పిన యభిప్రాయమును జెప్పక తనమతమును జెప్పునో వాఁడు తనకు జెప్పినట్లు చెప్పని దూత యగును. అట్టి దూతనుమాత్రము చంపుట యే యుక్తము' అనెను. శుకుం డట్లు పలవించుచు చెప్పినమాటను విని, రాముఁడు కరుణించి వానినిం గొట్టుచున్న వానరోత్తములం జూచి 'వీనిని జంపకుఁడు' అని యాజ్ఞాపించెను. అట్లు వానరులు వీసించి విడువఁగా వాఁడు భయముమాని, కొంత విఱువంబడుటచే తేలికగా నున్న ఱెక్కలతో నాకాశమునొంది, సుగ్రీవుం జూచి మరల నతనితో 'సుగ్రీవా! నీవు శక్తిసంపన్నుఁడవు, మహాబలుఁడవు, పరాక్రమశాలివి. రావణుడు లోకమునంతయు నేడ్పించువాఁడుగాన నీవలన బదులు తెలిసికొనక పోయినేని నన్నుఁ జంపును. కాన యతనికి నే నేమి చెప్పవలయును? చెప్పుము' అనెను వాఁడట్లు చెప్పఁగా వానరులకెల్ల నధిపతియు మేటివానరుఁడును మహాబలుండునగు సుగ్రీవుఁ డపుడు మనంబున విన్నఁదనము లేక రావణుని వేగులవాఁడగు శుకునితో వేగ 'నీవు నాకు మిత్త్రుఁడుగావు. కాన నీయెడ నాకు దయచూపవలసినది లేదు. మఱి నీవు నా కేయుపకారమును జేసినవాఁడవుగావు. నాకు ప్రియుండవునుగావు. కాన తోఁబుట్టువువంటివాఁ డెట్లగుదువు? మఱి నామిత్త్రుఁడగు రామునకు నీవును నిన్ను సంబంధించినవారందఱును శత్త్రువులగుటచే నాకును శత్త్రుఁడవే యగుదువు. 'ఉపకారాదులనుబట్టి కాకపోయినను వాలితోడి చెలిమినిబట్టియైనను తోఁబుట్టువువంటివాఁడను గానా?' యందువా? నా శత్త్రుండగు వాలికి మిత్త్రుఁడవు గావున, నాకు శత్త్రుండవు. కాన వాలియుంబోలె వధకర్హుండవు. వధింపవలసినవాఁడవు. కాన రాముని భార్య నపహరింపఁగా నీ కేమిహాని యనకుము. లంకను జొరరాదంటివే. నిన్నును, నీవు రాక్షసులకు రాజవుగాన నీ యపరాధమునుబట్టి నీకొడుకులను, బంధువులను, నీ దాయాదులను, అందఱను వధించి పుచ్చెదను. గొప్పసైన్యముతో శీఘ్రముగావచ్చి లంకాపురమునంతయు నీఱుగావించెదను. 'నేను లంకలో నుండినం గదా యిట్లు చేయుదువు. మఱియొకస్థలమునకుఁ బోయెద' నందువా? రావణా! నీవు మూఢుఁడవు. నీకు దేవతలును దేవేంద్రునితోఁ గూడివచ్చి కాచినను, నీ వంతర్ధానము నొందిపోయినను, సూర్యద్వారము నొందినను, అట్లె పాతాళమును జొచ్చినను రామునినుండి తప్పించుకొనఁజాలవు. అవశ్య మతనివలనఁ జత్తువు. రాముని బాణముల బారింబడిన నిన్ను ముల్లోకములందును, దేవేంద్రుఁడే కావనశక్తుఁడై యుండఁగా నిఁక నంతకంటెను తక్కువయగు పిశాచులుగాని, రాక్షసులుగాని, గంధర్వులుగాని, యసురులుగాని, రక్షింపఁ గలవారెవ్వరును నాకుఁ గానఁబడరు. ముదిసి ముదుకఁడై అసమర్థుఁడై యున్న జటాయువుం జంపుటలో నీ కేమివీర్యము? నే నట్టి వాఁడను గాను. 'భార్యను దెచ్చినప్పుడేమియుఁ జేయలేని రాముఁ డిపు డేమి సేయఁ గలఁ'డందువా? వాలుంగన్నుల రామునికి వచ్చెఁ జూపు నాసీతను రాముఁ డున్నపు

డుగాని లక్ష్మణుఁ డున్న పుడుగాని యపహరించితివా యేమి? వా రొక్కరును లేని పుడేకదా దొంగిలి తెచ్చితివి. అట్లా బిడను దెచ్చి రానున్న యనర్థము తెలియకున్నా వు. మహాబలుఁడును, మహాబుద్ధిమంతుఁడును, దేవతలకైయిన నెదిరింపరానివాఁడును, రఘుకులతిలకుఁడు నగు రాముఁడు నీప్రాణములు గొనువాఁడని యెఱుంగవు.' అనుము" అనెను. అంత వానరోత్తముండును వాలికుమారుఁడునగు నంగదుఁడు సుగ్రీవునిఁజూచి 'మహారాజా! వీఁడు దూతగాఁడు. రావణుని చారుఁడని నాకుఁ దోఁచుచున్నది. వీఁడిచ్చటనే మనయెదుట నున్నట్లు యుండి, మనసేనకొలఁది యంతయు గనుఁగొన్నాఁడు సుమీ! వీనిం బట్టికొనుఁడు, లంకకుఁ బోనియ్యరాదు. ఇదియే నాకిష్టముగానున్నది' అనెను. అంత రాజగు సుగ్రీవునియాజ్ఞచే వానరు లాకాశమున కెగిరి, యనాథునింబోలె విలపించుచున్న యాశుకునిం బట్టికొని బంధించిరి. మిక్కిలియు కోపనులగు వానరు లట్లుచటఁ దన్నుఁబట్టి బిట్టుగా పీడించుచుండఁగా శుకుండు రాముని 'మహాత్మా! దశరథకుమారా!' యని పేర్కొని యఱచుచు, 'మిగిలియున్న నాతెక్కలను బలవంతముగాఁబట్టి మాపుచున్నారు! నాకన్నులం బెఱికి వేయుచున్నారు! నేను అపరాధిగానట్టిదూతను గాన యిట వానరపీడచే ప్రాణములు విడుతునేని, నేను బుట్టినదినము మొదలుకొని చచ్చుదినమువఱకును, ఈ నడిమికాలమున నేయే పాపములం జేసి యుందునో యవి యన్నియు నట్లు చంపించిన నిన్నుఁ బొందును' అని యాక్రోశించెను. రాముఁ డప్పుడు శుకుని విలాపమును విని వానిని చంపనీయక వానరులతో 'వచ్చినదూతను కట్లు విడిచిపుచ్చుఁడు' అని యాజ్ఞాపించెను. ఇది యిరువదియవసర్గము.



రాముఁడు దర్భశయనమున మూఁడురాత్రులుండి యారాధించినను సముద్రుండు ప్రసన్నుఁడు గాకుండఁగా
కోపించి బాణప్రయోగమునకుఁ బూనుట.
లక్ష్మణుఁడు వలదని వారించుట.

*అంత సర్వశరణ్యం బయినరఘుకులంబునం దుదయించినరాముఁడు మిక్కిలి మొనముగానుండు సముద్రతీరమున వాఁడి మొనలుగల దర్భలను బఱచి మహాసముద్రమున కంజలి గావించి పాముశరీరమువలె మిగుల మృదువయిన బాహువును దలగడఁగా నుంచుకొని, తూర్పు మొగంబై, మహాసముద్రమున కెదుర నున్నమఱియొకసముద్రునివలెఁ జూపట్టుచు, శత్రువులకు నప్పటికిని జెనకరానివాఁడయి తోఁచు

* ఇందు విశేషణమహిమచే అతిసుకుమారునకు అతికఠినమగు భూతలమునఁ బరుండుటయు, అఖిలరక్షకునకు అన్యునిచేత [illegible] మపేక్షించుటయుఁ [illegible]గనుగా యని వాల్మీకి ఖేదపడుట సూచిత మగుచున్నది.

చుఁ బరుండెను. *రాముని దక్షిణబాహువు, మున్ను, అయోధ్యయం దుండునపుడు, బంగారు మయములును రత్నమయములు నయిన యాభరణములచే నలంకృతమై యుండినది; ఉత్తమపురంధ్రులగు పై బంధుస్త్రీలు మేలిబంగారు బాహుపురులును మంచి ముత్తియపుసొమ్ములును దాల్చియున్న తమ హస్తములచే స్నానాలంకరణాది సమయముల పెక్కువిధముల చందనాగురుకుంకుమాదులచే నలుఁగిడుట పూఁతలు పూయు

---

* ఇట 'భుజైః పరమనారీణా మభిమృష్టమనేకధా' అని రాముని భుజము ఉత్తమ స్త్రీలు పెక్కండ్రచే సమ్మృష్టమైనదని చెప్పుటంబట్టి రామునికి సీతకంటె వేఱుభార్యలునుగలరని కొందఱు చెప్పెదరు. ఇది సరికాదు. బాలకాండమున నెచ్చటఁగాని రాముఁడు మఱియొక భార్యను పెండ్లాడినట్టులేదు. మఱి 'రామస్తు సీతయా సార్ధం విజహార బహూనృతూన్ । మనస్వీ తద్గత స్తస్యా నిత్యం హృది సమర్పితః' అని సీతతోడి యెడతెగని భోగమే చెప్పఁబడినది. కాఁబట్టియే సీతయు 'సమా ద్వాదశ తత్రాహం రాఘవస్య నివేశనే । భుఞ్జానా మానుషాన్ భోగాన్ సర్వకామసమృద్ధినీ' అన్నది. ఇట 'సమా ద్వాదశ' అని పన్నిండేండ్లును, అత్యంతసంయోగస్ఫూర్తియుంబట్టి నిరంతరమైన భోగమును సీత చెప్పినది. మఱియొక భార్య కవకాశ మెక్కడిది? అయినను 'రామస్య దయితా భార్యా' 'రామునకుఁ బ్రియురాలయిన భార్య' యని ప్రియురాలని విశేషణ ముంచుటచే అంతటి ప్రియురాండ్రు కాని భార్యలు నుండవచ్చును. 'రోహిణీయథా' 'రోహిణివలెనే' యను తారలలో నొకటి యగు రోహిణిని దృష్టాంతము [illegible] చుటచే భార్యలలో నొక్కతెగా సీత యుండుట సూచితము. కాఁబట్టి రామునకు భార్య [illegible] డుట వ్యంజితమగుచున్నది అన్నచో నట్లుగాదు. 'దయితో భ్రాతృగుః' అని లక్ష్మణుని దయితుఁ [illegible] నట్లు, గ్రహింపనగు. ఇట తన్ను వెంబడించుటకుఁ [illegible] తెలుపుటకై 'దయిత' విశేషణ [illegible]. ఏలన నిట లక్ష్మణుఁడే దయితుఁడన్నచోఁ బెక్కండ్రమ్ములు అట్లు దయితులుగారని [illegible]. అట్లేని 'తా మేవేష్వాకునాథస్య భరతస్య [illegible] । [illegible] భరతుఁడుగూడ దయితుఁడుగాఁ జెప్పఁబడియుండుటవలన దీనితో విరోధము గలుగును. కాఁబట్టి [illegible] యిత' అను విశేషణమువలన పలువురిలో నొక్కఁడే దయితుఁ [illegible] యర్థమును గ్రహింపక [illegible] వాల్లభ్యాతిశయముంబట్టియు [illegible] యుంబట్టియు [illegible] చేయుంచి [illegible] ననుభవింపఁ [illegible] వారై [illegible] కాంక్షలు [illegible] వాల్మీకి [illegible]. 'రోహిణీయథా' అనుచో చెప్పఁబడు రోహిణి [illegible] ప్రసిద్ధురాలయిన [illegible]. ఏలన ఈరోహిణి చంద్రుని [illegible] యుంచుటలేదు. అయినను 'హృష్టాః ఖలు భవిష్యన్తి [illegible] పరమస్త్రియః । అప్రహృష్టా భవిష్యన్తి స్నుషా స్తే భరతక్షయే' అని మంథర కైకతో [illegible] భిషేక మగునేని యుత్తమస్త్రీలు సంతోషింతురనియు భరతుఁడు క్షయింపఁగా కైక [illegible] సంతోషము కూలుననియుఁ జెప్పినది. 'స్నుషాః' అని కైకకోడండ్రతోపాటిగా రా [illegible] చెప్పుటచే వారు రామునిభార్యలుగానే యుండవలయునుగాని అతనిని సంబంధించిన [illegible] గానేరరు. కాన రామునకు పత్నులు పెక్కండ్రగుదురు. సుందరకాండమునందును '[illegible] విపులేక్షణాక్షి త్వాం రంస్యతే వీతభయః కృతార్థః' అని సీత రాముని పెక్కుస్త్రీలలో రమిం [illegible] నిగాఁ జెప్పినది. ఇచ్చట 'భుజైః పరమనారీణా మభిమృష్టమనేకధా' అని చెప్పఁబడినది. కాఁబట్టి రామునకు పత్నులు పెక్కండ్రు గలరని తెలియుచున్నది. అన్నచో నట్లుగాదు. 'రామస్య [illegible] స్త్రియః' అని రాముని సంబంధించిన కౌసల్య సీత మొదలగు దాసీజనము మొదలగువారే చెప్పఁబడిరి.



1378. రాముఁడు మూఁడురాత్రులు దర్భశయనుఁడై సముద్రుని
శరణుఁజొచ్చుట.

ట వినుకుట్టి పొదలయినవి గావించియుండునది; యున్న, అది చందనాగరుగంధ ములచే తావులు గుబాళించుచుండినవి. మఱియు బాలసూర్యునివంటి యెఱ్ఱచందన

టీ: 'భరతునకు పెక్కండ్రు భార్యలున్నట్లు ప్రమాణములేదు గావున 'తేస్సుషా:' 'నీకోడండ్రు' అని [illegible]బట్టి కైకకోడలగు భరతునిభార్యకు బహువచనము చెప్పఁబడినట్లే, 'పరమా: స్త్రియ:' అని రాముని భార్య యగుసీతకును బహువచనము చెప్పఁబడియుండవచ్చును. 'త్వం రంస్యసే' అన్నచోట సీత తాను [illegible]చే బంపఁబడినపిదప రాముఁడు వేఱుభార్యలను కొండ్లాడి క్రీడింపఁగాక యని లోకరీతినిబట్టి [illegible] మాటయే కాని వేఱుగాదు. 'భుక్తై: పరమనారీణామ్' అని యిచ్చటఁగూడ అలంకరించు స్త్రీలుగా [illegible] యుక్తము. అట్టి స్త్రీలయొక్క 'అభిమృష్టమ్' అభిమర్శనమునకు అర్హమయినదిగాని అభిమర్శింపఁబ [illegible] గావనియు నర్థము సేయవచ్చును. ఇచట చెప్పఁబడిన 'పరమనా'రులు శ్రీభూమి నీళలును గావ [illegible]. రాముఁడుమాత్రమే తిన్న మనుష్యునిగాఁ దలఁచుచున్నాఁడుకాని ఋషిమాత్రము రా [illegible] విష్ణువగుటనే వ్యక్తీకరించుచున్నాఁడు. '[illegible] విష్ణుస్సనాతన:' అని బాలకాండమున విష్ణువే [illegible]ఁడుగాఁ బుట్టుటను తెల్పియున్నాఁడు. 'అయితే రాజసూయాశ్వమేధాదులను అనుష్ఠించుట [illegible] మఱియొకవిధమునఁ బొసఁగదు గాన రామునకు పెక్కుపత్ను లుండవలయును.' అన్నచో, [illegible]. ఇచట వానికి సంబంధములేదు. వారలు [illegible] వారగుటచే [illegible] [illegible]. వా[illegible] కల్పించుటయే [illegible].

[illegible] కాండమున సీతా [illegible] యజ్ఞ [illegible] పత్నిగా [illegible] నిరూపించినట్లు, చెప్పఁబడి [illegible] 'అయితే భట్టాచార్యుఁడు పత్ని [illegible]' [illegible]. [illegible] కలిగి [illegible]. [illegible] 'యజిమాన [illegible] మాం భార్యా [illegible]' [illegible] [illegible]. [illegible] యు [illegible] ధర్మసంస్థాపనార్థము [illegible] మఱి వేఱు ప్రమా[illegible]నామేమి? వాస్తవమునకు అదాయమే [illegible]. [illegible] [illegible] కర్మమును విధించుచున్నది. కాబట్టినే [illegible] 'ధర్మజ్ఞసమయ: ప్రమాణం [illegible]' అని ధర్మజ్ఞసమయము [illegible] చెప్పినాఁడు. [illegible] స్మృతికారులు '[illegible]' ! [illegible] గుహోయామ [illegible] పత్నియుల [illegible] [illegible] ప్రమాణమన్నారు. కాఁబట్టి '[illegible]' [illegible] యొక్క [illegible] సదాచారము ప్రమాణము. [illegible] న్యాయములు [illegible] రాజసూయాశ్వమేధాదులను పట్టమహిషి [illegible] [illegible] లేనందున వాని కార్యము లనుష్ఠింపఁ [illegible]. [illegible] కర్మమునకు [illegible] [illegible] కుంతి శ్రద్ధ మొదలగువారికి యజ్ఞ [illegible] [illegible] యజ్ఞమునకు లోపము గలుగదు. [illegible] [illegible] కార్యము [illegible] న్యాయసంహారము చేసి అపన్యాయమయిన మార్గము [illegible]. మఱి సర్వా [illegible] సర్వకర్మధురంధరుఁడై [illegible] [illegible] లనువర్తింపవలయును. కాన రామునకు సీత యొక్కతె [illegible] భార్యలు లేరనుట సిద్ధాంతము.

ములును నలందంబడి వన్నె గులుకుచుండినది. పూర్వము హంసతూలికాతల్పమున నుండునపుడది గంగాజలము లందున్న తెల్లకలువకాయమువలె సోయగంబై, సీతా దేవిశిరము పయి నుంచియుండఁగాఁ బ్రకాశించుచుండెను. యుద్ధంబున నది పగవారికి గోపురపుగడియ మ్రాఁకువలె వారింపరానిదై శోకము గొలుపుచుండినది; సుహృదులకో యానందముగూర్చునది. అది మిక్కిలి దీర్ఘమై సముద్రపర్యంతమయిన భూమండలమునకుఁ బట్టయి, అప్రదక్షిణముగా బాణములు విడుచునపుడు అల్లెత్రాటి దెబ్బలచేత తోలుదోఁగి కాయలుకాచి యుండునది. ఇట్లు పెద్ద యినుపగుదియం బోలినదై వేలకొలఁదిగోవుల దానము సేసి వాసిగన్న యా యుత్తమంబగు దక్షిణబాహువును దాక్షిణ్యవంతుఁ డగుమహాబాహుఁడు రాముఁడు దలగడఁగాఁ జేసికొని, 'ఇప్పుడు నాకు మరణమేని లేక సముద్రతరణమేని కలుగుఁగాక' యని దృఢబుద్ధి సంకల్పించుకొని స్నానాదులచే కాయికశుద్ధి గావించుకొని వాచికనియతి నింబూని, మానసనియమంబును గలవాఁడై, శాస్త్రోక్తవిధానంబున సముద్రమున కెదురుగా శయనించెను. అల్లు నియమంబువలన నేమఱక యా రాముండు దర్భలుపఱచిన నేలపయి శయనించియుండఁగా మూఁడురాత్రులు గడచినవి. *రాముఁడు నయజ్ఞుండును ధర్మవత్సలుండు నగుటం జేసి, అచ్చట సముద్రతీరమున నిట్లు మూఁడురాత్రులు శయనించి, యా మూఁడురాత్రులును నదీనాథుం డగుసముద్రు నారాధించుచుండెను. సముద్రుఁడు తెలివిలేనివాఁ డగుటవలన, నపుడు రాముఁడు పరిశుద్ధుఁడై యథాయోగ్యముగ తన్నారాధించినప్పటికిని తాను సాక్షాత్కరింపఁడయ్యె. అంత రాముఁడు సముద్రునియెడ నించుక క్రుద్ధుఁడై కనుఁగొనల నెఱ్ఱఁదనము గదుర సమీపమునఁ దనగోపమును దెలిసి చిఱునవ్వు నవ్వుచున్న శుభలక్షణలక్షితుని లక్ష్మణునిఁ జూచి, 'సముద్రుఁడు తా నింతకును తన్నుఁ జూపకున్నాఁడు. ఇది వీనిగర్వము. కోపము లేకుండుట, అపరాధము సైచుట, కుటిలత లేకుండుట, ప్రియముగాఁ బలుకుట, ఇవి మొదలయిన సత్పురుషగుణములు నిర్గుణులయెడఁ జూపినచో వారు వానిని జూపినవానిని అసమర్థుఁడని తలంతురు. కాన లేనియసామర్థ్యమే ఫలితమగును.

---

* ఇందులకు, 'స త్రిరాత్రోషితస్తత్ర నయజ్ఞో ధర్మవత్సలః। ఉపాసత తదా రామః సాగరం సరితాంపతిమ్॥ న చ దర్శయతే మన్దస్తదా రామస్య సాగరః। ప్రయతేనాపి రామేణ యథార్హమభిపూజితః॥' అనిమూలము. రాముఁడు సర్వశక్తిమంతుఁడయ్యును సముద్రుని శరణాగతి నొందినవాఁడయ్యె 'ధర్మవత్సలః' శరణాగతరక్షణధర్మమునందు ప్రీతిగలవాఁడుగాన యట్లు చేసినాఁ డనుట. 'సరితాంపతిమ్' అను సముద్రవిశేషణముచే, విష్ణుఁ డగురాముఁడు [illegible] కాంతాపురుషకారము లేనివాఁ డాశ్రితు లాశ్రయించుటను జూచి సముద్రుఁడును తానును పురుషకారభూతలగు సరిత్తులతోఁ గూడి యున్నవాఁ డనుట. ఇచట రాముఁడు చక్కఁగాఁ జేసిన శరణాగతి యేల ఫలింపదయ్యె ననఁగా సముద్రుఁ డందులకు అధికారిగాఁడు. అకించనుఁడే యధికారి. కాన బ్రాహ్మణుఁడు చేసిన రాజసూయమువలె నది ఫలింపదయ్యె.

'వారికి సమర్థుఁడని' రందురా? తెలివిమాలినజనులు, తన్నుఁ దాను స్తుతించుకొను వానిని, నిర్దయుని, వంచకుని, అందఱను తఱుమఁగొట్టువానిని, మంచివాఁడు చెడ్డవాఁడని వివేచనములేక యందఱిమీఁద దండము నెఱపువానిని, సమర్థునిగా గౌరవింతురుగాని క్షమాదులు గలవాని నట్లు గౌరవింపరు. లక్ష్మణా! ఈ లోకమున సామముచేత బలవంతుఁడను కీర్తి గలుగఁజాలదు. సామముచేత పరాక్రమవంతుఁడను యశస్సును రానేరదు. రణాగ్రమున జయముగాని సామముచేతఁ బొంద నలవిగాదు. దండమే వీనికెల్ల సాధనము. లక్ష్మణా! ఇప్పుడు మకరముల కాలయమయిన యీసముద్రమున నాబాణములచే మకరములు చిన్నభిన్నములుగాఁ దెగి పయినిదేలుచు నంతటను సముద్రజలముల నావరించి యుండఁగలదు; చూడుము. లక్ష్మణా! ఇదిగో మహాకాయములగు సర్పములపెనుశరీరములను, గజాకారములయిన మత్స్యముల తొండములను ఛేదించెదను జూడుము. ఇప్పుడు బాణములు ప్రయోగించి, గొప్పయుద్ధముగావించి సంకుపులయు ముత్తెపుఁజిప్పలయు కుప్పలతోను చేఁపలతోను మొసళ్లతోను, సముద్రమునంతయు, శోషిల్లునట్లు చేసెదను. 'క్షమైకసారులగు మిముబోఁటుల కిటు లాడుట తగ' దందురా? క్షమ గలిగి యుండుటచేతంగదా యీ సముద్రుఁడు, ఇతరుల నపేక్షింపక యే కార్యము తీర్చుకొనం జాలుబలునమర్థుని నన్ను అసమర్థునిగాఁ దలఁచినాఁడు. ఇస్సీ! ఇఁక క్షమదగునా? 'ఇక్ష్వాకువుల కెప్పుడుగాని క్షమవిడువరా' దందురా? ఇటువంటి వానివిషయమై, రక్షస్వభావము గల యిట్టి వానియెడల, క్షమ చూపఁదగదు; కోపమే తగునుగాని. సామ మెంతచూపినను సముద్రుఁడు నాకుఁ దనరూపు చూపినవాఁడుగాఁడు. * 'లక్ష్మణా!

* ఇందులకు 'చాపమానయ సౌమిత్రే శరాంశ్చాశీవిషోపమాన్ | సాగరం శోషయిష్యామి పద్భ్యాం యాంతు ప్లవంగమాః' అనిమూలము. విశేషార్థము:— సముద్రమునుజూచి [illegible] రాముఁడు జలప్రకృతి యగువరుణుఁడు వచ్చి మొగము చూపనందున నన్ను వీఁడు అసమర్థునిగాఁ దలఁచుచున్నాఁడని చేఁపలాడుగుంతయగు నిది నన్ను ఎవ్వుగాఁ [illegible]. సౌమిత్రీ! విల్లు [illegible] మన్నాఁడు. మఱియొకప్పుడయిన సముద్రుఁడు తనరూపము చూపునుగాక యని కరుణవలన సముద్రుని మొదట వాక్కుచే బెదరించి యిప్పుడు కార్యముచే బెదరింపఁదొడఁగుచున్నాఁడు. ఇట్లువిలంబము సేయుట క్రమముగా బెదరించి కార్యము చేయించుటకు; సేయుడ నప్పుడే శోషిల్లఁజేయును. (చాపమానయ) గుణములేనివాని నియమించుటకు గుణముగల వింటిని దెమ్ము. (చాపమానయ) వీని అతిక్రమము పోఁగొట్టుటకై ప్రమాణముగల వింటిని దెమ్ము. (చాపమానయ) [illegible] కట్టును దూల్చుటకై కట్టుగల వింటిని దెమ్ము. (చాపమానయ) ఇది పులియుచున్నట్లు వింటిని దెమ్ము. [illegible] చెప్పినంతనే సముద్రుఁడు రాఘవుని కన్యాయమగుటచేత రామమూర్తియగు లక్ష్మణుఁ డందు కొంచెము సాహార్దముగలిగి క్షణము జాగుసేయఁగా రాముఁడు చెప్పుచున్నాఁడు. (సౌమిత్రే) తల్లి సుమిత్ర చెప్పినదే చేయవలయునుగాని యన్న చెప్పినది చేయరాదో, (సౌమిత్రే) 'రామే ప్రమాదమ్మాకార్షీః' అని మీతల్లి చెప్పినట్లు చేయఁగూడదా. (సౌమిత్రే) 'ఏకం దుఃఖం సుఖంచ నౌ' అన్నసౌమిత్రిని జూడఁగా నాయందుగల పతిభవము నీకు లేదా? అనియడుగఁగా భయపడి వింటినిమాత్రము దెచ్చియిచ్చెను. (శరాంశ్చ) ఇఁక తక్కినవియుఁ దెమ్ము అనుచున్నాఁడు. (శరాంశ్చ) 'కష్టాత్కష్టతరమ్' అన్నట్లు

విల్లుఁ దెమ్ము. ఘోరసర్పములంబోని తీక్ష్ణబాణములను దెమ్ము. సముద్రము నంతయు శోషిల్లఁజేసెదను. వానరులు కాలినడకనే కడచి పోవుదురుగాక. ఇప్పుడు సముద్ర

అమ్మునకు అమ్ము నేనియే నాశము సేయవలయును. 'ఏకేనమహేషుణా' అని యొకబాణము చాలియుం డఁగా పెక్కులమ్ములు కావలయు నేల? యనఁగా 'సమిత్రజ్ఞాతిబాన్ధవమ్' అన్నట్లు ఈసముద్రమునకు ప్రాటి యగు నేడుసముద్రములును నాశము సేయవలయు ననుతలంపుచే 'అమ్ములు' అన్నాఁడు. 'బిభేద చ పునస్సాలాన్ సప్తైకేనమహేషుణా। గిరిం రసాతలంచైవ' సాలము లేడును పర్వతము లేడును క్రిందిలోకము లేడును వెరసి మూఁడేడు లిరువదియొక్కటిని ఒక్కయమ్ముచే తూంట్లు పడఁజేసినవానికి ఒక యేడునకు పెక్కమ్ములు కావలయునా? యనఁగా ఏనుఁగు, తినబల మెఱుంగనియట్లు కోపాతిశయమువలన ... యాధిక్యమును మఱచి యట్లు చెప్పినాఁ డనుట. 'శోషయిష్యామి' అని సురుంగఁజేయువానికి అమ్ములెందుకు? అనఁగా (శరాన్) 'భిన్నంభిన్నం శరైర్దగ్ధమ్' అనియు 'దీప్తపావకసంకాశైః శరైః' అనియు శరములకే దహింపఁజేయు శక్తియుండుటచే నిట్లు చెప్పినాఁడు. ఇట్లు బాణము లడుగఁగా కేలాస్త యోగమున కర్హములయిన కొన్ని బాణములను తెచ్చియియ్యఁగా ఇవిగావు (ఆశీవిషోపమాన్) నేఁజెప్పినట్లు చేసి తీర్పఁగల యట్టివానిఁ (ఆశీవిషోపమాన్) ఆశీవిషమనఁగా దృష్టివిషము.—నోరుపెట్టి కఱవ నక్కఱలేకయే కన్నుపెట్టి చూచినప్పుడే పనియట్లు చేయునవి ఆశీవిషములు. అట్టి యిచ్చుటకు నాయుపడవలదు; ఒడలిలో కన్నుపడినప్పుడే ఎదిరి నశించునట్టుగా నుండువానిని దెమ్ము.

ఏమిదా మీమనస్సునఁ గొఱయున్నతెలంపు? అనఁగా (సాగరం శోషయిష్యామి) దీనికెండమును మూలముట్టుగా దీయుటజమీ చూచుచున్నాను. (సాగరంశోషయిష్యామి) నేను సృజించినంత కష్టములేదా దీని నాశము సేయుటకు, (సాగరం శోషయిష్యామి) 'ఏకస్త్వమసి లోకస్య స్రష్టా సంహారకస్తథా' అన్నట్లు, సృష్టిసంహారములు రెండును ఒకనిపనియేకదా. (సాగరంశోషయిష్యామి) 'అపఏవససర్జాదౌ' అన్నట్లు సృష్టిలో అప్పులు మొదటివి యనునట్లు సంహారమునందును ముందు అప్పులు రావణునకంటె మునుపటివిగాఁ జేసెదను. (సాగరం శోషయిష్యామి) కృతఘ్నుఁడయిన దీని వట్టించి వట్టించి వట్టినేలను జేసెదను. (సాగరం శోషయిష్యామి) 'అచ్ఛేద్యోయమదాహ్యోయ మక్లేద్యోఽశోష్య ఏవచ' అనుటచే ఆత్మ వస్తువు కాదు. అచేతనమయిన నీరగుటచే ఎండఁగొట్టెదను. (సాగరంశోషయిష్యామి) ఇది నాయెడ జ్ఞాతిత్వము చూపునేని, మనము దీనియెడల జ్ఞాతిత్వము చూపుదము. 'జ్ఞాతేః కార్యం చ వహ్నేవధః' అని యున్నదిగదా. (సాగరంశోషయిష్యామి) నాఁడఱువదివేలమంది త్రవ్వియొర్పఁజాలనిదానిని ఒక్కఁడనే హరించెదను. (సాగరంశోషయిష్యామి) 'విషవృక్షోఽపి సంవర్ధ్య స్వయం ఛేత్తుమసాంప్రతమ్' అన్నట్లు నేనుచేసినది నాశము సేయరాదుగాని నిరులేటపడునట్లు ఎండించివైచెదను. (శోషయిష్యామి) దీని నర్థించినప్పుడే కదా నేను గావలసినది. నాశము సేయునపుడు రుద్రాదులను నియోగించునట్లు, బాణమును నియోగించి నాశము సేసెదను.

దీనివలన లాభమేమి? యనఁగా (పద్భ్యాం యాన్తు ప్లవఙ్గమాః) వానరులు చెట్లుకొమ్మలు పాఁకినందునట్లుగా, మట్టిగుంటలో ప్రాఁకిపోవునట్లుగా, (పద్భ్యాంయాన్తు ప్లవఙ్గమాః) వీరలు చేతులువైచి ఈఁదకుండునట్లుగా కాలుపెట్టి నడచునట్లుగా, (పద్భ్యాంయాన్తు ప్లవఙ్గమాః) వీరలు నీటిమీఁద తేలక మట్టిలో నడచిపోవునట్లుగా, (సాగరం శోషయిష్యామి పద్భ్యాంయాన్తు ప్లవఙ్గమాః) వీఁడు గావించిన యనాదరమునకు వీని పెద్దతెకమంతయు నేలమట్టము చేసి క్రోఁతులు కాళ్లక్రింద నలఁగునట్లు చేసెదను అని రాముఁడు చెప్పెను. తనిశ్లో॥

ము కలంచి పుచ్చరానిదయ్యును క్రుద్ధుండనై దానిని గలంచివుచ్చెదను జూడు. అలలచే దిమ్మిరేఁగుచుండు సముద్రము నాలుగుప్రక్కల చెలియలికట్ట యెల్లగా నేర్పరుపఁబడి వాని నెప్పు డతిక్రమింపకుండును. అట్టిదానిని బాణములు వైచి దానియెల్లను దూల్చి భూమియందంతయుఁ బ్రవహించునట్లుగాఁ జేసెదను. 'సముద్రముచే చిరకాలముగా రక్షితులయిన దానవులు దానిని రక్షింతు' రందువా? మహాసముద్రమును అందు నెరసియుండు దానవులతోఁగూడఁ గలంచివుత్తునుజుమా' అనెను. ఇట్లు చెప్పి. రాముఁడు ధనువుం దాల్చి, మిక్కిలియుఁ గోపంబునఁ గన్నులు గిఱగిఱం ద్రిప్పుచు, ప్రళయకాలాగ్నివలె వెలుంగుచు, ఎవ్వరికిని జెనకరాక చూపట్టుచుండెను. అంత రాముఁడు బెసిదంబయినవింటినడుము గట్టిగా పిడికిటఁబట్టి, జగంబునందలి జంతువులెల్ల బాణంబులకు గడగడవడంక, దేవేంద్రుఁడు వజ్రాయుధములను వెక్కింటిని బ్రయోగించునట్లు ఉగ్రములయినబాణములను బ్రయోగించెను. అంతనామేటిబాణములు మిక్కిలి వేగముతో తేజంబున ధగధగ జ్వలించుచు సముద్రజలములందు, అందలి సర్పములెల్ల బెదరునట్లు, చొచ్చినవి. అప్పుడు సముద్రమునందు మిక్కిలియు విజేవితమైన యలలపఱువు, వానిఘట్టనలచేఁ బుట్టినధ్వనితోఁగూడి నక్రమకరములతోడ మహాభయంకరమై యుండెను. అంత సముద్రమున, తోడనే యపుడు, తీరమునందు పెద్దపెద్దకెరుళ్లపరంపరలు వచ్చి కొట్టుచుండెను. లోపల కలంగిన యలలచే పయికి నాకర్షింపఁబడి సంకువులును ముత్తెపుచిప్పలును నావరించియుండెను. నడుమ బాణజ్వాలలకూడికచే పొగయుచును బాణాగ్నిచే శోషిల్లుచు నుండుటచే నలలు సుడివడుచు నుండెను. బాణములు పాతాళమునఱకుఁ జొరఁగా సముద్రమునందలి సర్పములు, మూతులు వెలుంగ, కన్నులు మిలమిలమెఱయఁగా, ముఖముల విషములుగ్రక్కుచు, మిక్కిలియుఁ బీడనొందినవి. అట్లు పాతాళముననుండుమహావీర్యవంతు లయినదానవులును పీడితులయిరి. అప్పుడు సముద్రమున నక్రమకరములతోఁ గూడిన పెద్దతరంగములు వింధ్యమందరపర్వతములవలె సత్యున్నతములై వేలకొలఁదిని బుట్టినవి. అంత అలలగుంపులు తిరుగుడువడ, సర్పములును రాక్షసులును తొందరపడ, పెద్దపెద్దమొసళ్లు తలక్రిందులయి తత్తఱపడ, ఆసముద్రమంతయు చూపట్టినది. అంత, మిక్కిలియు నుగ్రముగా నుఱవడించుచు, కొలఁదియిడరాని వైభవముగల వింటిని అమోఘబాణంబుఁ దొడుగుటకై సారించుచు కోపమున నిట్టూర్పులు పుచ్చుచునున్న రామునిం జూచి, లక్ష్మణుఁడు 'ఇఁక నుపేక్షించిన లోకములన్ని దగ్ధములగును' అని లటాలున వచ్చి 'వలదు వలదు' అని వేఁడియు నతఁడు విరమింపకుండుటను జూచి యాధనువును బట్టుకొనెను. ఇది యిరువది యొకండవసర్గము.

రాముఁడు సముద్రునిపై బ్రహ్మాస్త్రము నేయఁదొడఁగుట. సముద్రుండు రామునకుఁ బ్రత్యక్షమై సేతువుగట్ట నలుని నియోగించి బ్రహ్మాస్త్రమును తననడుమనున్న ద్రుమకుల్యముపై నేయించుట. నలుఁడు సేతువు నిర్మింపఁగా రాముఁడు సమస్త పరివారముతో సముద్రమును దాఁటి సువేలా ప్రాంతమున సైన్యముతో విడియుట. దేవతలు రాముని స్తోత్రము సేయుట.

అంత రఘుకులతిలకుం డగురాముఁడు అప్పటికిని బొడసూపకున్న సముద్రునిం జూచి, భయంకరమగు వచనమున 'సముద్రా! ఇదిగో నిన్నిపుడే పాతాళమువఱకు శోషిల్లునట్లు చేసెదను. సముద్రా! నా బాణములచే జలమంతయు దగ్ధమై యిగిరిపోవఁగా భూమిలోపలనున్న జలముగూడ నెండిపోవఁగా, జలజంతువులన్నియుఁ జాలిపోవఁగా, ఎంతవర్షము గురిసినను నొకబొట్టుగూడ నిలువనట్లు, మిక్కిలియు సూక్ష్మమైన దుమ్ము రేఁగునట్లుగాఁ జేసెదను. 'జలమంతయు నెండించినచో పాతాళమువఱకు నెండిపోవును. పాతాళమునకుఁ బోవుట యశక్యముగాన యాకాశమునఁ బోవలసివచ్చును. కాన యిప్పుడే యాకాశమునఁ బోవుట మేలుగాన కోపమేల?' యందువా? సముద్రా! నేను సేతువుగట్ట శ్రమంపడ నక్కఱలేదు. నేను వింటినుండి గురియించిన బాణవర్షమున బాణములే సేతువగునుగాన యిప్పుడే వానరులు కాలినడకనే నిన్ను దాఁటి యవ్వలిదరిఁ జేరఁగలరు. నీవు దానవులకు పట్టయినవాఁడవు. వారితోడిసహవాసమువలన నాబలముగాని పరాక్రమమునుగాని మిక్కిలి యాలోచించి కనుఁగొనకున్నావు. మఱియు నావలనం గలుగనున్న సంతాపమునుగూడఁ దెలిసికొనకున్నావు' అనెను. మహాబలుం డారాముఁడు * బ్రహ్మదండముతో సాటియై బెడిదంబగు బాణమును దీసి దానిని బ్రహ్మాస్త్రమంత్రముచే నభిమంత్రించి మేటివింటఁ దొడిగి యాకర్ణాంతము లాగెను. అట్లురాముఁడు వింటిని లాగఁగానే యాకాశమును భూమియును బ్రద్దలువాసినట్లుండెను. పర్వతములన్నియు వడంకినవి. లోకమంతయు చీఁకటిగ్రమ్మినది. దిక్కులు కాంతిమాసినవి. సరస్సులును నదులును నలుగడల కలంగినవి. చంద్రసూర్యులును నక్షత్రములును భయమునవక్రముగాఁ గూడుకొని చరించినవి. అప్పు డాకాశమున నధికముగా చీఁకటి గ్రమ్ముకొని దానిచే కాంతి మందటిలి యుల్కలవలె నున్నసూర్యకిరణములు కొంత వెలుతురు గలిగింపఁగా అప్పుడది సూ

---

* బ్రహ్మదండమనఁగా బ్రహ్మశాపము. బ్రహ్మశాపమువలె అమోఘమయినది. లేక బ్రహ్మదండమనఁగా ఒకకేతువిశేషము. నారదసంహితయందు 'పితామహాత్మజః క్రూరస్త్రివర్ణశ్శిఖరాన్వితః । బ్రహ్మదణ్డాహ్వయః కేతుస్సర్వభూతవినాశనః' 'బ్రహ్మకుఁబుట్టి క్రూరమై మూఁడువర్ణములుగలిగి శిఖరములతోఁగూడి సర్వభూతవినాశనము చేయునది బ్రహ్మదండమను కేతువు' అనియున్నది.



1336. సముద్రుఁడు కనుపట్టకపోయినందున రాముఁడు బ్రహ్మాస్త్రమును ప్రయోగింప సన్నద్ధుఁడగుట.

ఱులకొలఁది యుల్కలచేత వెలిఁగింపఁబడినట్లు ప్రకాశించెను. అంతరిక్షముననుం డి మహాధ్వనితోఁ గూడి*నిర్ఘాతములు పడినవి. మఱియు నాకాశంబున శ్లాఘ్యముల యిన గొప్పవాతములు నరుసగా వీచినవి. వాయువునురవడిచే ఆకాశమున మేఘ ములు వ్యాపించినవి. అపుడు గొప్పవృక్షములు విఱిగినవి; పర్వతశిఖరములును ఖండ పర్వతములును పీకనొందినవి. అప్పుడు మహామేఘములు ఆకాశంబునం గూడికొని మహాధ్వని చెలంగ వైద్యుతములగు నగ్నులం గ్రక్కినవి అవి యపుడు పెద్ద †యుళను లయి నేలంబడినవి. దృశ్యములగు మనుష్యాదిభూతములును అదృశ్యములయిన పిశా చాదులును మొదలగు సమస్తభూతములును మిక్కిలి బెదరుగదురఁగా వడవడవడం కుచు. పిమ్మట మా(త్ర)తతోఁ పాటిగా భయంకరధ్వనుల నఱచుచు నిద్రఁజెందినట్లు భూ మిపయింబడి యందును చింత చేదుఃఖితములై భయమున నిటునటు గదలక మెదలకుం డెను. అంత రాముఁడు బ్రహ్మాస్త్రమును సంధింపఁగానే సముద్రము భూతములతో ను సర్పములతోను రాక్షసులతోను గొప్పగొప్ప తిమింగములతోను గూడినదై, పూర్వము కేవలబాణములు రాముఁడు వైచినపుడు కలఁగిన యురవడికంటె మిక్కిలి భయంకరమైనయురవడితో జలప్రవాహము కలంగినదయ్యె. అంతె సముద్రజలప్ర వాహము చెలియలికట్టనుండి యామడదూరము(ప్రళయము లేక యే)దాఁటివచ్చినది. (లోనికిఁ బోయినది) అప్పుడు పగవానిని రూపుమాపురాముఁడు అట్లు మిక్కిలి యుద్ధతితో వేలను గడచి పలాయనమగుచు నున్నయా సముద్రునిపయి ఋంచి బాణప్రయోగము సేయఁ దొడంగెను. అంత, పొడవుగా లేచిన జలముమధ్యమున నుండి సముద్రుఁడు లేచి మహామేరుపర్వతమున నుదయించుచున్న సూర్యునివలెఁ బ్రకాశించెను. ఆసముద్రుఁడు దీప్తముఖములు గలసర్పములతోఁగూడ పొడక ట్టెను.అతఁడు నిద్దంబగు వైడూర్యమణివన్నె గలిగి, మేలైనటి బంగారుసొమ్ముల నలం కృతుఁడై రత్నములు దాపినమెలనూలును ఎఱ్ఱనిపూదండలును వస్త్రములును ధరించియుండెను. అతనికన్నులు తామరరేకులం బురుడించుచుండెను. అతఁడు శిరమున సర్వపుష్పములు గ్రువ్వఁబడియున్న దివ్యంబగు పూదండనుదాల్చి, గని యందుఁ బుట్టిన బంగారుసొమ్ములను కుందనపుసొమ్ములను తనయందుఁ బుట్టిన

* వరాహమిహిరుఁడు 'ఉల్కా [illegible] విశాలా [illegible] తీర్యక్ [illegible]' విశాలమై [illegible] [illegible] గలిగి పడుమనే [illegible]' అనియు నిర్ఘాతమునకు 'పవనః పవనాభిహతో [illegible] యదా సమాపతతి । భవతి తదా నిర్ఘాతః స [illegible] దీర్ఘ [illegible]' 'వాయువు వా యువుతోఁ [illegible] ఆకాశమునుండి భూమికి [illegible] పెద్దపక్షికూఁతవంటి [illegible] నిర్ఘాతము పుట్టుచున్నది' అనియు చెప్పియుండుట తెలియునది.

† వరాహమిహిరుఁడు అశనినిగూర్చి 'అశనిః స్వనేన మహతా నృగజాశ్వమృగోష్ట్ర [illegible] పతతి [illegible] ధరాతలం చక్రసంస్థానా' 'అశని పెద్దధ్వనితోఁగూడి చక్రమువలె రూపుగలిగి మను ష్యగజాశ్వముఖంబులం బడుచు భూతలమును భేదించుచున్నది' అని చెప్పియున్నాఁడు.

రత్నములచేతను మఱియుఁ దగిన యుత్తమభూషణములచేతను భూషితుఁడై పలు
విధములయిన ధాతువులచే విలసితుండగు హిమవంతునివలె నొప్పుచుండెను. అతఁడు
విశాలంబగు వక్షస్థలమున దాల్చియున్న ముత్తెములహారమునకు నడుమ దివ్యం
బగు నొకనాయకరత్నము వెలయుచుండెను. అది కౌస్తుభమునకుఁ దోఁబుట్టువయి
యెఱ్ఱనిమెఱుంగులు దుఱంగలించుచుండెను. సముద్రుఁడు, తరంగసమూహములు
నలుగడల ఘూర్ణిల్లఁగా తనకు సహచరములయిన మేఘపంక్తులచేతను వాయువు
చేతను కలిగి వెలుంగుచుండెను. ప్రభుం డాసముద్రుఁడు పెద్దపెద్ద మొసళ్లు సుడి
వడ సర్పములును రాక్షసులును తోట్రిలఁబడ (నానావిధసుందరరూపలయిన గంగ
సింధు మొదలగునదీదేవతలు చుట్టుఁ బరివేష్టించియుండ) *సాక్షాత్కరించెను. వీర్య
వంతుఁడగు సముద్రుండు దారసిలివచ్చి ముందుగా తానే రామునిఁ బిలిచి, యంజలి
గీలించి బాణపాణియగు రఘుకులగ్రామణిని రామునిం జూచి 'సౌమ్యా! రామా!
నన్ను లోఁతు గాకుండు మనెదవ? భూమియు, వాయువును, ఆకాశమును, జలము
ను, అగ్నియును, అనెడి యీ పంచభూతములును, శాశ్వతం బగుమర్యాద నూని,
† తమతమ స్వభావములను వదలకుండును. కాఁబట్టి, నే నిట్లు మిక్కిలియు లోఁతుగ
లిగి దాఁటరాకుండుట నాకును స్వభావమై యున్నది. కనుక నేను నిట్లె యుండవల
సినవాఁడను. లోఁతు లేక దాఁటనలవై యుండుట నాకు అన్యథాభావము; అది నాస్వ
భావమునకు విరుద్ధమగుచున్నది ఈ కలస్థితి నీకుఁ జెప్పితిని. దీనింబట్టియే నేను నీస
మక్షమునకు రాకుంటిని. 'లోఁతుగానే యుండుము. జలమునయినను స్తంభింపఁజేసి
మాకు దారియియ్యరాదా' యందువా? రామా! నీవు రాజకుమారుఁడవు గాన
యయ్యె మర్యాదలనెల్ల స్థాపించువాఁడవు. నేను ద్రవ్యాశవలనఁగాని, లభించినవస్తు
వును విడువనోపని లోభమువలనఁగాని, దండనము గలుగు ననుభయమువలనఁ
గాని, మొసళ్లు నక్రము మొదలగుజంతువులు నెరసియుండు నాజలములను స్తంభింపఁ
జేసినయెడల వానికిఁ బీడగలుగునే! కాన యెంతమాత్రము స్తంభింపఁ జేయఁజాలను.
రామా! అయినను నాచేత నైనచొప్పునఁ జేయుచున్నాను. అదియేదన, నీసేన
సముద్రము దాఁటువఱకు జలములం బోవువారిని గ్రాహాది జలజంతువులు బాధింప
కుండును. ఇది చేసెద. వానరులు సముద్రమును దాఁటువిషయమై, సేతువును గట్టుటకు
నయిన సామగ్రులను చెల్లాచెదరు సేయక, సేతువుదారి యొడఁగూడునట్లు చేయుచు

---

* సముద్రుఁడు తనకు విరోధులయిన మరుకాంతారవాసులను రామునిచేఁ జంపించుటకును, తానును రావణునివలన భయముగలవాఁ డగుటంబట్టి రామునకు వానిని సంహరింపఁజాలు పరాక్రమము గల దాయని పరీక్షించుటకును, నింతకాలము తా నగపడక యాలస్యము చేసినాఁ డని తెలియునది.

† భూమికి కఠినత్వమును, వాయువునకు తిర్యగ్గమనమును—అడ్డముగా సంచరించుట, ఆకాశము నకు, అవకాశప్రదానమును—ఎడమిచ్చుట, అప్పునకు అగాధత్వమును—లోఁతుగలిగియుండుట, అగ్నికి ఊర్ధ్వజ్వలనమును—మంటలు పయికిలేచుట, స్వభావములని తెలియునది.

న్నాను' అనెను. అప్పుడు రాముఁడు సముద్రునింజూచి 'సముద్రా! అట్లగునేని, నా యీ మహాబాణము అమోఘమయినది. దీనిని వింట సంధించి వేసితిని. దీనినెచ్చట విడుతును? చెప్పుము' అనియడిగెను. సముద్రుఁడు, రాముఁడు చెప్పినదివిని వింటం గూర్చియున్న యీ మహాబాణమునుం జూచి తనయభిమతము నమకూరినందున మిక్కిలియు కాంతిం దేజరిల్లుచు, రామునితో 'ఇచ్చటికి దాపుగా నుత్తరభాగమునందు, ద్రుమకుల్యమని మిక్కిలి రమణీయమైన యొక ప్రదేశముగలదు. అది లోకమున నీవలెఁ బ్రఖ్యాతిఁ గాంచినది. అచట, చెంబడివాండ్రు మున్నగు పాపాత్ములు నాశత్రువు లనేకులు చూచుటకు భయంకరాకారులయి భయంకరకార్యములను జేయుచు నాజలములను ద్రావుచున్నారు. రామా! పాపకర్ములయిన యట్టిదుష్టుల సంస్పర్శము నాకు సైఁపఁగూడకున్నది. కాఁబట్టి అమోఘమయిన యీమేటిబాణము ను నచ్చటి వారలపయి వైచి సార్థకము గావింపుము' అనెను. అట్లతఁడు చెప్పిన మాటవిని, వీరుం డా రాముఁడు, సముద్రుని యిష్టముచొప్పున, అతఁడు వ్రేలఁజూపఁగా, ఆ ద్రుమకుల్యముపయిని, వెలుఁగుచున్న యీబాణమును బ్రయోగించెను. రాముఁడు పిడుగుంబోలె ఢళఢళ కాంతిని మిఱుమిట్లు గొలుపుచున్న బాణమును బ్రయోగించినస్థలము భూమియందు మరుకాంతారమని ప్రసిద్ధినొందినది. అప్పుడు ఆ బాణమందలి యలుఁగు భూమి నుచ్చికొనిపోవఁగా, ఆ దెబ్బ తగిలినచోటు మూలమున పాతాళముననుండి జలము పయికెగసెను. దానిచే నచటనెల్ల మహాధ్వని గలిగెను. ఆ బాణపాతముచే నేర్పడినకూపము వ్రణకూపమని ప్రసిద్ధినొందినది. అందు పాతాళమునుండి పయి కెగసినజలము. ఎడతెగక వచ్చుచు సముద్రజలమువలె నెప్పుడును జూపట్టుచుండును అట్లు బాణపాతమున నచటిభూమి పగులునపుడు భయంకరమగు ధ్వనిగలిగినది. అట్లు రాముఁడు బాణపాతముచే ద్రుమకుల్యమున పల్లపుప్రదేశములందు పూర్వ మాభీరాదిపాపులచే స్పృశింపఁబడుచుండిన జలములనెల్ల నివర్తింపఁ జేసెను. అట్లు జలములంతయు నింకిపోవుటవలన నా ప్రదేశము మరుకాంతారమని ముల్లోకములందును బేరువడసినది. విద్వాంసుఁడును పరాక్రమమున దేవసముండు నగు*దశరథకుమారుఁడు రాముఁడు, సముద్రము మధ్యప్రదేశమయిన మరుకాంతారము నట్లుదహించి యంతట నమ్మరుకాంతారమునకు వరం బొసంగినవాఁడయ్యె. అట్లు రాముఁడు వర మొసంగుటవలన ఆ మరుకాంతారము, పశువులకుఁ గావలసిన పచ్చిక మొదలయినవి సమృద్ధముగాఁ గలిగి, రోగము లారంభించునపుడే నశించునదై, నలుగ

---

* ఇందులకు 'శోషయిత్వాతు తం కుక్షిం రామో దశరథాత్మజః । వరం తస్మై దదౌ విద్వాన్ మరవేఽమరవిక్రమః' అనిమూలము. 'మోక్షయిత్వాతు తం కుక్షిం' అనుపాఠమున 'సముద్రపుకుక్షిప్రదేశమునుండి అభీరాదిపాపులను తొలఁగించి' యనియర్థము. ఇట మనుష్యత్వము నభినయించు రాముఁడు కేవలుఁడె వరదానమిచ్చుట యెట్లు? అన్నచో 'అమరవిక్రమః' అన్నాఁడు. 'సత్యేనలోకాన్ జయతి' అన్నట్లు సర్వలోకములను వశీకరింపఁగల్గినవాఁడు గావున నట్లు వరమిచ్చినాఁ డనిభావము.

డల ఫలమూలములతోను మధువుతోనుం గూడి, మిక్కిలి నేయియు అవ్వారిగా పాలును మంచితావులు గుబాళించుచుండు నానావిధములయిన మాలికలును గలిగి, యిట్లు, ఇటువంటి భోగ్యములు పెక్కింటిచే నెప్పుడును నొప్పుచు, శోభనమయిన ప్రదేశముగలిగి వెలయుచుండెను. అప్పు డట్లు, ఆసముద్రమధ్యప్రదేశమంతయు దగ్ధము కాఁగా, నదీపతియగు సముద్రుఁడు సర్వశాస్త్రవిదుఁడగు రామునిఁజూచి 'సౌమ్యా! ఈ నలుండనువాఁడు విశ్వకర్మకుమారుఁడు. ఇతనితండ్రి 'నావంటికుమారుఁడు నీకుఁ బుట్టు'నని యితనితల్లికి వరమియ్యఁగా పుట్టినవాఁడు, శ్రీమంతుఁడు, శిల్పవిద్యలందు విశ్వకర్మకు సాటియైనవాఁడు. ఈవానరుఁడు మిక్కిలి యుత్సాహమున నాయందు సేతువు నిర్మించుఁగాక. ఆ సేతువును మునుఁగకుండ నేను ధరించెదను ఏలన నితఁడు తండ్రియంతటివాఁడు' అనిచెప్పెను. సముద్రుఁ డిట్లుచెప్పి యంతర్ధానము నొందెను. అపుడు వానరశ్రేష్ఠుఁడును మహాబలవంతుఁడునగు నలుఁడులేచి రామునిఁ జూచి 'నేను నాతండ్రి యొసంగిన సామర్థ్యము నూని విశాలమైన సముద్రమునందు సేతువును గట్టెదను. సముద్రుఁడు కలిగినదియే చెప్పినాఁడు' అని యంత వానరులం జూచి 'లోకమునఁ బురుషునకు దండమే మిక్కిలి మేలయిన యుపాయమని నా యభిప్రాయము. నెవరు లేనివారియెడల, క్షమముగాని సామముగాని లేక దానముగాని, ఇసీ! యుపాయముగాదు! భయంకరుఁడయిన యీ మహాసముద్రుఁడు సగరులచే త్రవ్వఁబడినవాఁడు. అయినను ఆ యుపకారముఁ బట్టికాక రాముఁడు దండించునను భయమునుబట్టియే సేతువుగట్టఁగాఁ జూచుకోరికతో స్థలమునొసంగినవాఁడయ్యెఁజూడీ విశ్వకర్మ మందరపర్వతమున నా తల్లికి తనవంటి పుత్త్రుఁడు గలుగునట్లుగా వరమొసంగెను. నే నావిశ్వకర్మకు ఔరసపుత్త్రుఁడను. శిల్పవిద్యను విశ్వకర్మకు సమానుఁడను. 'అయిన నింతవఱకు నిట్టివాఁడవు యేల చెప్పకొనవైతి' వందువా? సముద్రుఁడు నాకు దీనిని జ్ఞప్తికిఁ దెచ్చినాఁడు. అతఁడు కలిగినదే చెప్పినాఁడు. మఱియు నితరులెవ్వరునుజెప్పక నాగుణములను నాయంతట నేనే చెప్పకొనువాఁడను గాను. అట్లు చెప్పితినేని యిట్టి మహాకర్మము నారంభించువిషయమై నాయందు నమ్మిక గలుగదు. నే నిట్లూరక చెప్పకొనుటమాత్రమే కాదు. సేతువును సముద్రమందుఁ గట్టితీర్చుటకును సమర్థుఁడనుగూడ నగుదును. ఇచ్ఛ యుండునేని, యిప్పుడే వానరోత్తములు సేతువుగట్టుటకు శిలాదులు దెత్తురుగాక' అనెను. అంత రాముఁడు నియోగింపఁగా వానరవరులు, మిక్కిలియుబ్బున నూర్లవేలకొలఁదిని గుంపులు చేరి, నలుగడలఁ గొప్పయడవులకుఁ బోయిరి. అప్పుడు వానరులకెల్ల నధిపతులయిన యా వానరులు పర్వతాకారులయినవారు, అయ్యడవులందలి నానావృక్షములను పెఱికి సముద్రమున కీడ్చుకొని వచ్చిచేర్చిరి. వారు అట్లు, మద్దిచెట్లను, ఇనుమద్దిచెట్లను, ఏఱుమద్దిచెట్లను, చంద్రచెట్లను, వెదుళ్లను, కొండమల్లెచెట్లను, తాటిచెట్లను, బొట్టుగుచెట్లను, తిమిశవృక్షములను, మారేడుచెట్లను, ఏడాకులరఁటిచెట్లను, పూచిన కొండగోఁగుచె



1389. నలుఁడు వానరసహాయుండై సముద్రముపై సేతువును గట్టుట.

ట్లను, మామిడిచెట్లను, అశోకవృక్షములను, దీసికొనివచ్చి సముద్రము నిండించిరి. ఆ
వానరసత్తములు కార్యత్వరంబట్టి, వృక్షములను గొన్నింటిని వేళ్లతోను గొన్నిం
టిని వేళ్లువిడిచియుఁ బెఱికి యింద్రధ్వజములవలె పయికెత్తి తెచ్చి సముద్రమునం
బడవైచిరి. వారు నలుగడలనుండి తాటిచెట్లను, దానిమ్మచెట్లను, టెంకాయచెట్లను,
తాండ్రచెట్లను, పొగడచెట్లను, తుమ్మచెట్లను, వేఁపచెట్లను, తీసికొనివచ్చి యందువై
చిరి. అట్లు చెట్లన్నియు నయిపోవఁగా, మహాకాయులును మహాబలులునగు వాన
రులు, ఏనుఁగులంతేసి పాషాణములను పర్వతములను పెకలించి బండ్లు మొదలయిన
యంత్రములచేఁ గొనిపోయిరి. పర్వతములను సముద్రమునం బడవైచుచుండఁగా
చుఁబుక్కన జలము పయికెగసినది. అది పొంగియుచు నది యాకాశమునం దచ్చటచ్చట
వ్యాపించినది. మఱి వానరులును సముద్రమును నలుగడల కొలగుండు పఱిచిరి. కొంద
ఱెచ్చుతక్కువలు లేక చక్క సరిగానుండుటకై నూఱుయోజనముల నిడివికి సూత్ర
ములను బట్టుకొనిరి. నలుఁడు నదనదీపతి యగుసముద్రుని నడుమను పెద్దసేతువును
గట్టెను. వానరులు నొక్కిపెట్టి పెక్కుపర్వతములను బెట్టిదముగాఁ దెచ్చుచు నలుఁడు
గట్టుచున్న సేతువును దోడుపడి కట్టుచుండిరి. కొందఱు ఆసూత్రములం గట్టినకొయ్య
లను, వినుతినుకట్టవలసిన భాగములను జూపు కొలఁతకొయ్యలను, బట్టుకొనియుండిరి.
కొందఱును కోలలు పట్టుకొని వానరులను త్వరపెట్టుచుండిరి. మఱికొందఱు సేతువు
మీఁద ఱాలు గుప్పలు గూర్చుచుండిరి కొందఱు, బడలికచే నడవలేనివారల మఱిఁగియుం
డు వానరుల నెదకుచుండిరి. కొందఱు మిట్టపల్లములు పరీక్షించుచుండిరి. నలునకు
సహాయులగు వందలకోట్ల వానరులు రాముని యాజ్ఞను మున్నిడుకొని, మేఘసమా
నములగు పర్వతశిఖరములచేతను తృణములచేతను కాష్ఠములచేతను నలుఁడుగట్టిన
సేతువుమీఁద ప్రదేశములనుగట్టిరి. వానరులు పయిని మృదువుగానుండుటకై పుష్పితా
గ్రములయిన వృక్షములను గూడ వైచి సేతువుఁ గట్టిరి. ఏనుఁగులంతేసి వానరులు,
కొండలవలెఁ జూపట్టు పెద్దఱాలను పర్వతశిఖరములను గొని యిటునటు పరుగెత్తు
చుఁ జూపట్టిరి. అప్పుడు ఆసముద్రమునఁ బెద్దపెద్దఱాలను విసరివేయుచుండఁగా పర్వత
ములను బడఁద్రోయుచుండఁగా దొడ్డగా మహాధ్వనిగలిగినది. ఏనుఁగులంతేసి పెను
కాయములుగల వానరులు మిక్కిలియు నుబ్బున వేగిరపడుచు, మొదటిదినమునఁ బదు
నాలుగుయోజనములదూరము సేతువును గట్టిరి. భయంకరాకారులును మహాబలులు
నగు వానరులు రెండవదినమున నిరువదియోజనముల దూరము సేతువును గట్టిరి.
మహాకాయు లయిన యావానరులు, మిక్కిలి వేగిరపాటుతో మూఁడవదినమున నిరు
వదియొక్కయోజనములదూరము సేతువును నిర్మించిరి. సహజముగానే మహావేగు
లయిన యవ్వానరులు నట్లు నాలుగవదినమున మిక్కిలియుఁ ద్వరపడి యిరువదిరెం
డు యోజనములదూరము సేతువును గావించిరి. ఆవానరులు శీఘ్రముగాఁ బనిచేసి యైద
వదినమున నువేలపర్వతమువఱకు నిరువదిమూఁడుయోజనములదూరము నిర్మించి సేతు

బంధమును సమాప్తి సేసిరి. శ్రీమంతుఁడును విశ్వకర్మకుమారుఁడును బలవంతుఁడును నగు
నా వానరతిలకుఁడు నలుఁడు తండ్రియంతటి శక్తిగలవాఁడు గావున, నట్లు సముద్రమున
సేతువును గట్టినవాఁడయ్యె. నలుఁడు మకరాలయమగు సముద్రమునఁ గట్టిన సేతువు
మాహాత్మ్యమున శోభిలుచు, శ్రీమంతమై, *ఆకాశమున ఛాయాపథమువలెఁ బ్రకా
శించుచుండెను. అప్పుడు దేవతలును గంధర్వులును సిద్ధులును మహర్షులును, అత్య
ద్భుతమును జూచుటకై వచ్చి యాకాశమున నుండిరి. దేవతలును గంధర్వులును పది
యోజనముల వెడలుపును నూఱుయోజనముల నిడుపును గలిగి మిక్కిలియు దుష్క
రమై నలునిచేఁ గట్టఁబడియున్న సేతువును జూచిరి. వానరులు, సేతువు గట్టుటం జూచి
యొండొరుల కభిముఖముగా దాఁట్లు వైచుచు దవునవ్వునకు గంతులిడుచు బొబ్బలు వె
ట్టుచును బరమసంతోషమున నుండిరి. ఇంతకుమునుపు మనస్సునఁ గూడ చింతింపరాని
దై, ఎవ్వరికిని యత్నము సేయ నశక్యమై యాశ్చర్యకరమై గగురుపుట్టించుచున్న యా
సేతుబంధనమును, సముద్రమునఁ గట్టఁబడినదానిని, సమస్తభూతములను దర్శించినవి.
సముద్రమున సేతువు గట్టుటకు సహకారులై యుండిన మహాతేజులగు వానరులు కో
ట్లువేలుగా మహాసముద్రపు దక్షిణతీరమును జేరిరి. అమ్మహాసేతువు విశాలమై దృఢ
ముగాఁ గట్టఁబడినదై సరిగానుండుటచే కాంతిం దెలుకొత్తుచు, మిట్టపల్లములు లేక,
రంధ్రములును బడకయు, సముద్రమునఁ బాపటవలెఁ బ్రకాశించుచుండెను. అంత వి
భీషణుఁడు చేత గదం దాల్చి, మంత్రులం గూడి, శత్రువులు వచ్చుఁబడినచో వారలఁ
గొట్టుటకై సముద్రపు దక్షిణతీరమునఁ గాచియుండెను. అంత సుగ్రీవుఁడు సత్యపరా
క్రముఁడగు రాముని జూచి 'నీవు హనుమంతుని నారోహింపుము. లక్ష్మణుఁ డంగదుని
నెక్కుఁగాక. ఏలన, వీరా! మకరముల కాటపట్టయిన యీమహాసముద్రము
మిక్కిలి విశాలముగ నున్నది. కాన మీరిరువురు నడచివచ్చుట సరిగాదు. ఈ
వానరులిద్దరును మిమ్ము నెత్తి ఆకాశగమనంబునం జనిపోయి దాఁటించగలరు'
అనెను. ధర్మాత్ముండైన యా శ్రీమంతుఁడు రాముఁడు విలుదాల్చి లక్ష్మణుఁడు సుగ్రీవు
నిం గూడి † యాసైన్యమునకు ముందటఁ బోయెను. అప్పుడు కొందఱు వానరులు

---

* [illegible] 'శుశుభే [illegible] స్వాతీపథ [illegible]' [illegible] మధ్యమార్గము [illegible] 'సూర్య [illegible]' [illegible] మధ్యమ అంగవీ యని మూఁడుమార్గములను మధ్యమమార్గ [illegible] స్వాతీ [illegible] చెప్పఁబడియున్నది.

† ఆకాశగమనమునఁ బోవు రామలక్ష్మణులతోఁ గూడ సుగ్రీవుఁడును బోయె ననుటచే సుగ్రీవుఁడు కూడ ఆకాశగమనమునఁ బోయునని తెలియుచున్నది.



1390. రామలక్ష్మణులు సేతువుమీదుగా సముద్రమును దాటుట;
వానరులు వెంబడించుట.

నడుమం బోయిరి. కొందఱు పార్శ్వభాగంబుల నడచిరి. కొందఱు నడచుటకు నెడము లేక జలములంబడి లేచిరి. మఱికొందఱు వానరులు మార్గముచాలక కొంతకాలము తీరముననే యుండి యవ్వలఁబోయిరి. కొందఱు వానరులు గరుడులుంబోలె నాకాశగమనంబునంబోయి సముద్రమును దాఁటిరి. భయంకరమయిన యావానరసైన్యము దాఁటుచుండఁగాఁ బుట్టిన మహాధ్వని భయంకరమై, మిక్కిలి పెట్టిదముగా రేఁగుచున్న యాసముద్రధ్వనిని వడఁగఁద్రొక్కి మించినదయ్యె. ఆవానరసైన్యమును రాజగు సుగ్రీవుఁడును నలుఁడు గట్టిన సేతువుచే సముద్రమును దాఁటి సముద్రపు దక్షిణతీరమున మిక్కిలియు ఫలములును మూలములును జలములును గలచోట విడిసిరి. దేవతలును సిద్ధులును చారణులును మహర్షులును రామునికిఁదక్క మఱెవ్వరికిని మనస్సునఁగూడఁ జేయనలవిగానిదై యాశ్చర్యకరంబై యున్న యారాముని కార్యమునుజూచి వేగ రామునొద్దకువచ్చి యందఱును వేఱువేఱ రాముని మంగళజలముల నభిషేకించి 'నరదేవా! రామా! నీశత్రువులనెల్ల గెలువుము. సముద్రము మేరగాఁ గలభూమండలమునంతయు పెద్దకాలము పరిపాలింపుము' అని యిట్లు నరదేవపూజితుఁడయినయతనిని పలువిధములగు శుభవచనములం బూజించినవారయిరి. ఇది యిరువదిరెండవ సర్గము.

శ్రీరాముఁడు యుద్ధసూచకము లయినమహోత్పాతములను గాంచి వానిని లక్ష్మణునకుం జూపుట.

లక్ష్మణాగ్రజుఁడగు రాముఁడు * నిమిత్తములను జక్కఁగా నెఱింగినవాఁడుగాన కొన్నినిమిత్తంబులనుజూచి చిరకాలము కోరియున్నయుద్ధము సమీపించెనని సంతోషముపట్టక లక్ష్మణుని బిగ్గఁ గౌఁగిలించుకొని యతనితో 'లక్ష్మణా! మనము చల్లనిజలములును మంచిఫలములును గలవనంబులతోఁ గూడిన ప్రదేశములను నాస్థానముగా నేర్పఱచుకొని సేనాసమూహమును, కోఁతులు ఎలుఁగుబంట్లు కొండముచ్చులని అయ్యైభాగములుగా విభజించి గరుడవ్యూహముగాఁ బన్ని స్వస్థముగా నుందము. క్షుద్రజనులను భయింపఁ జేయునదియు, విశేషించి వానరభల్లూకరాక్షసులలో మిక్కిలి వీరులయినవారిని నాశముసేయునట్టిదియు, భయంకరమైనదియు నగు యుద్ధము సమీపించియున్నదని నాకుఁ దోఁచుచున్నది. వాయువులు కలుషములయి వీచుచున్నవి. భూమియు † వడవడ వడఁకుచున్నది. పర్వతాగ్రములు నల్లలా

---

* 'నిమిత్తాన్యేవ శంసంతి శుభాశుభఫలోదయం। తస్మాత్తాని శాస్త్రజ్ఞో రాజా సముపలక్షయేత్' ఇట్లు నిమిత్తములే శుభాశుభఫలములను సూచించునుగాన రాజు వాని నవశ్యము చూచుచుండవలయు నని శాస్త్రము.

† ఇచట మిక్కిలి యనిష్టకరమయిన భూకంపము సంధ్యాకాలమునఁ గలుగునని తెలియుచున్నది. [illegible] స్మృతుఁడు 'యామ్యత్రయాచ్చ భూకంపో ద్విజాతీనాం మహద్భయః। అతిష్టదః క్షితీశానాం సంధ్యయోరుభయోరపి' అని రాజుల కరిష్టకరమైనది సంధ్యాకాలపుభూకంపముగాఁ జెప్పియున్నాఁడు.

దుచున్నవి. వృక్షములు నాకస్మికముగా విఱిగిపడుచున్నవి. *మేఘములు, తోఁడేలు వన్నె గలిగి, డేఁగలు మొదలగువాని యాకృతులతో నొప్పుచుఁ దేఱిచూడ నలవిగాక, పరుషధ్వనులతోఁ గూడి యుండుటంబట్టి భయంకరములయి, రక్తబిందువులతోఁ గూడిన జలమును గ్రూరముగాఁ గురియుచున్నవి. సంధ్య రక్తచందనమువలె నున్న మేఘములతోఁ గూడి మిక్కిలి భయంకరమగుచున్నది. సూర్యుఁడు జ్వలించుచుండఁగా నతనినుండి యిదిగో యగ్నిపిండములు దొరఁగుచున్నది. సూర్యుఁడు జ్వలించుచు నిప్పులను గురియించుచున్నాఁడు మృగములును పక్షులును విన్నవయిన రూపులతోను విన్ననియెలుఁగులతోను, క్రూరములయి నలుగడల సూర్యునిం జూచి బిట్టుగా నఱచుచు మహాభయమును సూచించుచున్నవి. రాత్రియందుఁ జంద్రుఁడు, ప్రభదూలి, †సంతాపము గలిగించుచున్నాఁడు. ‡ సూర్యునిచుట్టు చివరయందు నల్లని కిరణమండలమును, దానికి వెనుకఁ గొంత యెఱ్ఱనికిరణమండలమును, నడుమ మిక్కిలియు నెఱ్ఱఁదనమును గలదై, హ్రస్వమును భయంకరమునై, యింతవఱ కెన్నండును జూడఁబడినదిగాక, ప్రలయకాలమునందుఁ గలుగునట్టిపరివేషమువలె, పరివేషము గనుపట్టుచున్నది. § లక్ష్మణా! మఱియు నిర్మలమయిన సూర్యమండలమునడుమ ఛిద్రమువలె నల్లనికళంకము గనఁబడుచున్నది. లక్ష్మణా! నక్షత్రములు మిక్కుటమైన దుమ్ము గ్రుంగి యొంతయు మలినములయి, కాంతిదూలి లోకములకు ప్రళయమును సూచించుచున్నట్లున్నవి చూడుము. కాకులును, డేగలును, గద్దలును మున్నగు బలవంతములగు పక్షులను దుర్బలపక్షులు క్రిందుపఱుచుచున్నవి. నక్కలు, మిక్కిలియు భయంకరములును నమంగళకరములునగు ధ్వనులను గావించుచున్నవి. ఇఁక శూరులయిన వానరులును రాక్షసులును నొండొరులపయిఁ బ్రయోగించుకొను పర్వతములచేతను శూలములు ఖడ్గములు మొదలయిన యాయుధములచేతను, భూమి యంతయుఁ గప్పఁబడి నెత్తురుమాంసముల తోఁపిగాఁ గలదు. ఇఁక జాగువలదు. ఇప్పుడే

---

* 'దివ్యోల్కాపతనంచైవ దివానక్షత్రదర్శనమ్ । దివాశివా స్తథా కాష్ఠతృణరక్తప్రవర్షణమ్' అని రక్తవర్షము గురియుట దుర్నిమిత్తముగా మిహిరుఁడు చెప్పియున్నాఁడు.

† చల్లని చంద్రుఁడు సంతాపమును గలిగించుట యుత్పాత మనిభావము.

‡ ఇట మూఁడువర్ణములచే మూఁడుమండలములను జెప్పుటవలనను, సాయంకాలముంబట్టియుంట చెప్పఁబడిన పరివేషము రాజునకు క్షయకరమగుట సూచితము. ఇందులకు కాశ్యపుఁడు 'ద్విమణ్డలశ్చ మూపఘ్నో నృపఘ్నయస్త్రిమణ్డలః' అని త్రిమండలము నృపక్షయకరముగా చెప్పియున్నాఁడు. 'దినకరపరివేషః పూర్వయామేతు పీడా । దినకరపరివేషో వృష్టియుద్ధం ద్వితీయే। దినకరపరివేషం క్షేమ మాహుస్తృతీయే । దినకరపరివేష స్సర్వనాశశ్చతుర్థే' అని నాలుగవయామమున పరివేషము సర్వనాశకరమని తెలియునది.

§ 'చన్ద్రార్కమణ్డలచ్ఛిద్రం దృష్ట్వా జనపదక్షయః' అన్నట్లు సూర్యునందు ఛిద్రము రాజనాశకమని తెలియునది.

శీఘ్రముగ వానరులందఱును పరిశీలించి రాఁగా, ఎవ్వరికి నెదిరింపరాని లంకాపురికి వే గమునఁ బోవుదము' అనెను. ధర్మాత్ముండగు రాముఁడిట్లు చెప్పి యుద్ధంబు గలుగుట కెం తయు హర్షమునొంది సమర్థుఁడుగాన కేల విలుదాల్చి లంకాభిముఖుఁడై వానరసై న్యములకు ముందటం బోయెను. అంత విభీషణుఁడును సుగ్రీవుఁడును మున్నుగా, వా నరోత్తములందఱును, శత్రువులను వధించువిషయమయి దృఢనిశ్చయము గలిగి సిం హనాదములు సేయుచుం బోయిరి. రాఘవునకు సంతోషము గలుగుటకై ధైర్యవం తులును వీర్యశాలురు నగువానరులు తోఁక లాడించుట మొదలుగా యుద్ధకర్మము నందుఁగల యుత్సాహమును సూచించుచేష్టలు గావింపఁగా రఘునందనుఁ డగు రాముఁడు * సంతోషించినవాఁడయ్యె. ఇది యిరువదిమూఁడవసర్గము.

—◆—

రాముఁడు సేనను గరుడవ్యూహముగాఁ బన్నుట. రావణుని చారుఁడైన శుకుఁడు వానరులచే పట్టువడి రామునిచే విడు దలనొంది రావణునొద్దకుఁబోయి మనకు గెలుచుట యసాధ్యము సీతను రామునకిమ్మని విన్నవించుట.

రామునిచే నేర్పాటుగా వసతినొంది యున్నయా వానరవీరసంఘము, చం ద్రునిచే నేర్పాటుగలిగి శుభనక్షత్రములతోఁ గూడియున్నశరత్కాలపు పున్న మరాత్రివలె మిక్కిలియుఁ బ్రకాశించినది. సముద్రమువలె నపరిచ్ఛిన్నమై తేజరిలు చున్న యా వానరసైన్యముచేఁ బీడనొంది భూమియదిరి మిక్కిలియల్లలాడినది.అంత సైన్యము వీడుఁబట్టు లేర్పఱచుకొన్నయనంతరము,లంకనుండి సైనికుల యాక్రోశము ను భేరీమృదంగములధ్వనియుఁ దుములమై గగురుపాటునొందించుచు వానరులకు వినవచ్చినవి. వానరయూథపతులు, ఆ ఘోషమునకు మిక్కిలి సంతుష్టులయిరి; మ ఱియు నా ధ్వనికి విన సైఁపఁజాలక యంతకన్న నధికధ్వని గలుగునట్లుగా సింహనా దములు గావించిరి. రాక్షసులుగూడ, అట్లు వానరులు విజృంభించి యార్చుచు, ఆకా శంబున మేఘంబులుంబోలె గర్జించుచుండుటను వినిరి. రాముఁడు చిత్రములగు ధ్వజ ములచేతను పతాకలచేతను వెలుంగుచున్న లంకాపురమునుజూచి మనసు మిక్కిలి యుఁ గంది కుందుచుండఁగా, నంత సీతంగూర్చి 'సాకేతమున సకలభోగములకుఁ దగినదై. యుండి జింకపిల్లకుంబోలె బెదరుచున్నదై వన్నెగులుకుచు నుండిన యాసీత, ఈ లంకాపురమున, దుష్టగ్రహమగు నంగారకునిచేఁ గీడ్పఱుపఁబడిన రోహిణియుంబోలె, రావణునిచే చెఱపెట్టంబడియున్నదిగా' యని తలంచుకొన్నవాఁ డయ్యె. అంత నావీరుఁడు, యుద్ధమునకుఁ బయనమైనపుడు ప్రియురాలిం దలఁచుకొని

* రామునకు 'ఈదుర్గమునుజూచి వానరులు నిరుత్సాహు లగుదు'రని తలంపుండెను. అది యి ప్పుడు వారి యుత్సాహచేష్టలను జూడఁగా నివర్తించి సంతోషము కలిగెనని తెలియుచున్నది.

దుఃఖించుట తగదు గావున దాని నడంచుకొని వేఁడినిట్టూర్పులు నిగిడించి లక్ష్మణునింజూచి తత్కాలమునకు హితంబగువాక్యమున 'లక్ష్మణా! ఆకాశము నొఱయుచున్నట్లు అత్యున్నతమై విశ్వకర్మచే త్రికూటపర్వతశిఖరమునందు మనస్సుచేతంబోలె నిర్మింపఁబడియున్న లంకాపురిని జూచుము. ఈలంక పెక్కునిలువుల ప్రాసాదములనేకము లావరించియుండఁగా, తెల్లనిమేఘములు గప్పిననడిమి యాకాశమువలెఁ బ్రకాశించుచున్నది. ఈలంక, మేలయిన మల్లెలు మొదలగునవి గలవై చైత్రరథముం బోలుచున్నట్టి పూచిన వనములచేతను పలువిధము లయినపక్షుల కలకలధ్వనులచేతను నెంతయు నొప్పుచున్నది. పండ్లుదిని మత్తిల్లియున్న కోకిలములును, పూఁదేనియలు గ్రోలి సోలి కదలక మెదలకున్న తుమ్మెదలును, కోకిలలు నెరసిబెరసి యుండుపువ్వుజొంపములును, గలిగి యున్నవనములు మేలయిన గాడ్పులచే మాటిమాటికిఁ గదలుచున్నవి' అనెను. ఇట్లు దశరథకుమారుఁడు రాముఁడు లక్ష్మణునకుఁ జెప్పి యంత, నీతిశాస్త్రజ్ఞానమునను ప్రయోగకౌశలమునను సేనను నొద్దుతీర్చువాఁడై వానరపతులతో 'వీర్యవంతుఁడును పగవారికి దుర్జయుఁడు నగునంగదుఁడు నీలుంగూడి, తన కపిసైన్యముం దీసికొని సేనకు వక్షఃస్థలమున నుండుఁగాక. వానరశ్రేష్ఠుఁడగు ఋషభుఁడు, తనవానరసమూహమునుగూడి, వానరసేన దక్షిణపార్శ్వమునం గాచియుండుఁగాక. మదపుటేనుఁగుంబోలెఁ జెనఁకరానివాఁడై బలవంతుఁ డగుగంధమాదనుఁడు తనసైన్యముతో వానరసేన వలపలిపార్శ్వమున నుండుఁగాక. నేనును లక్ష్మణుఁడు నెచ్చరికతో శిరస్సున నుండెదము. జాంబవంతుఁడు సుషేణుఁడు వానరుఁడగు వేగదర్శి యనెడి మహాబుద్ధిమంతు లయిన యీ భల్లూకవానరముఖ్యులు మువ్వురును కుక్షిస్థానమును రక్షింతురుగాక. నలుగడల తేజంబు రాజిలుచుండ వరుణుఁడు పశ్చిమదిక్కును బాలించునట్లు, వానరరాజు సుగ్రీవుఁడు కపిసైన్యము పుచ్ఛభాగమును రక్షించుఁగాక' అని యాజ్ఞాపించెను. ఆవానరసైన్యము గరుడవ్యూహమున చక్కఁగా నొద్దు తీర్పఁబడి, గొప్ప వానరవీరులచే రక్షితమయి, మేఘములు సంచరించుచున్న యాకాశమువలెఁ బ్రకాశించుచుండెను. వానరులు పర్వతశిఖరములను గొప్పగొప్పవృక్షములం దీసికొని యుద్ధంబున రాక్షసుల నందఱును మర్దింపను వ్విళు లూరుచు లంకకుం బోవ నుద్యుక్తులయిరి. ఆ వానరోత్తములు 'పర్వతశిఖరములు వైచికాని పిడికిళ్లం బొడిచికాని లంకనంతయు నుగ్గునూఁచ గావించెము' అని మనముల నిశ్చయించుకొనిరి. అటుపిమ్మట మహాతేజుండగు రాముఁడు సుగ్రీవుం జూచి, 'సైన్యములనెల్ల చక్కఁగా నొద్దుతీర్చి తైనదిగదా. ఇఁక నీశుకుని విడిచి పుచ్చుము' అనెను. రాముఁడు చెప్పినదివిని మహాబలుఁ డగువానరేంద్రుఁడు సుగ్రీవుఁడు, అతనియాజ్ఞ చొప్పున ఆరావణుదూతను శుకుని విడిచిపుచ్చెను. అట్లు వానరులచే పలువిధముల పీడితుండై మిక్కిలియు బెదరుగదిరి యున్న శుకుఁడు రాముని యాజ్ఞచే విడుమర నొందఁగానే నిమిషమయిన నచటఁ గాలూనక రాక్షసాధిపతియగు

రావణునొద్దకుం బోయెను. రావణుఁడు నవ్వుచునే శుకునింజూచి 'నీ తెక్కలు ఛేదింపఁ
బడినట్లు గాన్పించుచున్న వే. అవి బాధింపఁబడినవా యేమి? వానరులు చపలచిత్తు ల
గుటచే దొరకినవానిని గట్టుచును విడుచుచు నుందురుగాన యట్టివారిచేతం జిక్కలేదు
గదా' అని యడిగెను. అంత రాక్షసరాజగు రావణుఁడు 'సుగ్రీవుఁడు నాకేమిబదులు
చెప్పె' నని శుకు నడుగఁగా, వాఁడు భయమునఁ దొట్రిలఁబడుచు నామేటిరాక్షసా
ధిపునిం జూచి 'నే నిచటనుండి సముద్రమును త్తరతీరమునకుఁ బోయి, యచ్చట సు
గ్రీవునిం జూచి, మృదుమధురవచనముల ననునయించుచు, నీవు చెప్పిపుచ్చినసంగతి
యొక్కటియుఁదప్పక చక్కఁగా తేటపడునట్లు చెప్పితిని. ఆవానరులు, నన్నుఁ జూచి
నమాత్రనే మిక్కిలి క్రుద్ధులై పయికెగసి నన్నొడిసిపట్టుకొనిరి; అంతేకాదు; పిడి
కిళ్లం బొడుచుచు రూపుమాపను దొడంగిరి. రాక్షసేశ్వరా! వానరులతో మాట
పుటకే యవకాశము లేకపోయెను. అడిగి బదులు తెలిసికొనుట యెక్కడిది!
కాన యదియు లేదయ్యె. వానరులు స్వభావముననే మిక్కిలియు కోపస్వభావు
లు, అతిక్రూరులు. విరాధునిని, కబంధునిని, ఖరునిని వధించిపుచ్చిన ప్రసిద్ధవీరుం
డగు రాముఁడు సుగ్రీవసహితుఁడై సీత యున్న యిప్పట్టునకు వచ్చియున్నాఁడు. అట్టి
మేటివిలుకాఁడు, ఆరాముఁడు, సముద్రమున సేతువుగట్టి, లవణసముద్రమును
దాఁటి రాక్షసులం దృణీకరించి యిదె లంకాద్వారమున నున్నాఁడు. పర్వతములవలెను
మేఘములవలెను జూపట్టు ఋక్షవానరముఖ్యుల సైన్యసమూహములు, వేలకొలఁదిని
భూతలమునంతయు నావరించియున్నవి రాక్షససైన్యములకును వానరసైన్యములకును
రెంటికిని దేవదానవులకుంబోలె నెంతమాత్రము సంధికుదురదు. ఇదిగో వారు లంక
ప్రాకారముల పయికి రాఁబోవుచున్నారు. శీఘ్రమున సీతనయినను రామున కిమ్ము.
చక్కఁగా యుద్ధమునైన నొసంగుము. ఈ రెంటిలో నేదేనొకటి శీఘ్రముగాఁ జేయు
ము' అనెను. శుకుఁడు చెప్పినమాటవిని రావణుఁడు కోపంబున కన్నులెంతయు నెఱ్ఱఁ
బాఱ, చుఱచుఱం గాల్చునట్లు చూడ్కులు నిగుడ్చుచు వానితో "దేవతలును గం
ధర్వులును దానవులును అందఱును నాపయినెత్తి యుద్ధముగావించినను, సర్వలోక
మును నాకు భయముగలిగించినను, సీతనెంతమాత్రమును నియ్యను. వసంతర్తువునందు,
పూచినవృక్షముకడకు మత్తిల్లిన తుమ్మెదలు తుప్పునఁ బాఱి మునరునట్లు, నాబాణ
ములు రామునికెదు రెప్పుడు పాఱునోగదా. చాలఁగాలముగా యుద్ధము లేనందున
నమ్ములపొదులం దూరకపడి యున్న నామెఱుంగుబాణములు వింటంగూర్చి వేనవే
లుగాఁ బఱఁగించి కొఱవులచే నేనుంగును వెలుతురుగొలిపి కాల్చినట్లు, రామునిని
వానివెలుతురు గ్రమ్ముకొన, కాల్పంగలను. 'రాముఁడు విరాధాదులను జంపినాఁ'డని
వానిబలమును జెప్పితివే! మహాబలపరివృతుఁడనై వానికిఁ గలయాబలమునంతె
యు, సూర్యుఁడుదయించుచునే చంద్రనక్షత్రాదులకాంతినిఁ దిరస్కరించునట్లు నేను
క్రిందుపఱిచి వైచెదను. నాకు జగంబుల ముంచునప్పటి సముద్రముకుంబోలె

వేగమును వాయువునకుం బోలె గమనమును గలదని రాముని కెఱింగించు
మీ. కావుననే నాతో యుద్ధము సేయఁ గోరుచున్నాఁడు. రాముఁడు, క్రూరవిషము
లుగల సర్పములవంటివై నాయొంపఁబోయెడు నున్న బాణములను యుద్ధమున నెప్పు
డును జూచినవాఁడు గాఁడు. కావుననే నాతో యుద్ధము సేయఁ గోరుచున్నాఁడు.
రాముఁ డింతవఱకు మున్ను యుద్ధమున నా పరాక్రమము నెఱుంగఁడు. నావిల్లె
వీణియ. నా బాణములనెడి కోణువులచే దానిని వాయించుచున్నాను. అందులకు
నల్లెత్రాటిచప్పుడును, ఆర్తులును భీతులును గావించు మహారోదనమును, బాణము
లయు నస్త్రములయు వెనుఘోషములును, ననుమూఁడును మంద్రమధ్యమతార
ము లనెడిస్వరములు. శత్రుసైన్యమే విశాలమయిన నృత్తరంగము. ఆవీణ మత్తె
వ్వనికిని వాయింప నలవిగానిది. అట్టిసైన్యరంగమును జొచ్చి యాచాపవీణను
గొని యుద్ధమందలివారు వినుచుండఁగా వాయించెదను. నాకు యుద్ధము వినోద
ము. వేయికన్నులు గలదేవేంద్రుఁడుగాని సాక్షాద్వరుణుం డయినను గాని, యముఁడు
గాని, కుబేరుఁడుగాని, మహాయుద్ధంబున నిప్పులవంటి బాణములం బ్రయోగించియు,
నన్నుఁ జెనకం జాలరయిరి చుమీ!" యనెను. ఇది యిరువదినాలుగవసర్గము.



రావణుఁడు శుకసారణు లనుచారులం బంపుట. విభీషణుఁడు
వారలను బట్టుకొని రామునికి నప్పగింపఁగా నతఁడు
కరుణతో వానరసైన్యముఁ జూపించి వారిని విడిచి
పుచ్చుట. వారు పోయివచ్చిన వృత్తాంతమెల్ల
రావణునకుం జెప్పుట.

దశరథకుమారుఁ డగు రాముఁడు, వానరబలముతోఁ గూడ సముద్రము దాఁటి
వచ్చుటను విని, శ్రీమంతుఁ డా రావణుఁడు తనమంత్రు లగు శుకసారణులం జూచి
'వానరసైన్యమంతయు దుస్తర మగు సముద్రమును దాఁటి వచ్చినది. ఇంతవఱకు
మున్నెప్పుడును కనియు వినియు నెఱుంగని సేతువును రాముఁడు సముద్రమున బం
ధించినాఁడు. సముద్రమున సేతువుగట్టుట నా కింకను నెట్లును నమ్మఁగూడ లేదు. మఱి
యు నాకు ఆవానరసైన్య మున్నవిధమంతయుఁ దెలియవలయును. మీరలు వాన
రులకుఁ దెలియకుండునట్లుగా, రహస్యమున వారిసైన్యమును జొచ్చి వారిసేన పరిమాణ
మును, వారల వీర్యమును, అందు ముఖ్యులయినవా రెవ్వరగుటయు, రామునిమం
త్రులును సుగ్రీవునిమంత్రులును నెవ్వరయినదియు, వానరసేనయందు యుద్ధమున
ముందు నిలుచువారు లెవ్వరగుటయు, అట్టి మహాజలాశయ మగుసముద్రమున
సేతువును గట్టినవిధమును, మహాత్ములగు నయ్యాయివానరుల వీడుపట్లను, రాముని
వ్యవసాయమును పరాక్రమమును ఆయుధములను, లక్ష్మణుని పరాక్రమమును, ఇవి

యన్నియు నున్నది యున్నట్లుగాఁ దెలిసికొని రావలయును. మహాతేజ లయినయా
వానరులకు సేనాపతి యెవ్వఁడు? వీర లీవిషయమంతయు కలయాపునఁ దెలిసికొని
శీఘ్రమున నిచ్చటికిఁ రాఁదగును.' అని యానతిచ్చెను. వీరులయిన యా శుకసారణు
లు, ఇట్లు రావణునిచే నాజ్ఞాపింపఁబడి, వానరరూపములం దాల్చి వానరసైన్యము
ను జొరఁబడిరి. అంత నప్పుడా శుకసారణులు, అచింత్యమై చూచువారికి గగురుఁబు
ట్టించుచున్న యవ్వానరసేనలం జూచి యచ్చెరువునొంది వానిని లెక్క పెట్టఁ దెలియని
వారయిరి. ఏలనఁగా నవ్వానరబలము పర్వతశిఖరములందును, పర్వతములు పగుళ్లు
వాఱిన పట్లయందును, గుహలయందును, సముద్రతీరములందును, వనములందును,
ఉద్యానవనములందును, నెలకొన్నదై, కొంతభాగము సముద్రమును దాఁటుచును,
కొంత దాఁటియు, కొంత దాఁటనుంకించుచును, కొంత విడిసియుఁ, కొంత విడిసియుచును, ఇ
ట్లు సలుగడల పలుప్రకారములనొప్పుచు భయంకరమగు చప్పుడు గొలుపుచుండెను. ఇ
ట్లు మహాబలసంపన్నమై యక్షోభ్యమై యావానరసైన్యము, సముద్రమువలె నారా
క్షసులకుఁ జూపట్టినదయ్యె. అట్లు ప్రచ్ఛన్నవేషులై యున్నయా శుకసారణులను, మహా
తేజుండగు విభీషణుఁడు గనుఁగొనెను. అంత, నతఁడా శుకసారణుల నిద్దఱనుబట్టి రా
మునకు 'రామా! శత్రుపురంబుల గెలుచుశూరా! ఇదిగో చూడు! వీరిద్దఱును రా
క్షసేశ్వరుఁడగు రావణుని మంత్రులు; శుకసారణులనువారు, లంకనుండి మన రహస్య
ములను దెలిసికొనిపోవుటకై వచ్చినవేగువాండ్రు' అనెను. అప్పుడా శుకసారణులు మి
క్కిలి దుఃఖితులయి బ్రతుకుసం దాశవిడిచి యుదలిగీలించి భయమున రామునింజూచి
'సౌమ్యా! రఘునందనా! మే మిరువురును రావణుఁడు వేగుపంపఁగా నీ యీసైన్యము
నంతయుఁ జూచి తెలిసికొనుటకై యిచ్చటికివచ్చితిమి' అనిరి రాముఁడు మహాపురుషుఁ
డగు దశరథునికుమారుఁడుగాన సహజకరుణుఁడు; సమస్తభూతములకును హితము సే
యుటయం దాసక్తుఁడుగాన శత్రువులపట్లను వాత్సల్యముగలవాఁడు; కాఁబట్టి యతఁ
డు ఆశుకసారణులు చెప్పినమాటనువిని, రావణుని బుద్ధిమాంద్యమునకు నవ్వుచు, వారి
తో 'ఈ సైన్యమునంతయుఁ జూచి మమ్మును జక్కఁగా పరీక్షించి రావణుండు చెప్పిన
ట్లు కార్యమంతయు చేసితిరేని యథేచ్ఛముగా మరలి మీపురికి పొండు. అట్లుగాక
మీకింకను జూడనిది కొంచెముండునేని మరల దానిని జూచుకొనవచ్చును. లేక, విభీష
ణుఁడే మీకు మరల సైన్యములనంతయుఁ జూపఁగలఁడు. మీ రిట్లు మాచేతఁ బట్టువ
డినందున బ్రతుకు దక్కదని యొంతమాత్రమును భయపడవలదు. ఆయుధము విడిచిన
వారలంగాని, దూతలంగాని, వధింపఁదగదు. మీరు నిరాయుధులుగాన వధ్యులు
గారు' అని, విభీషణునితో 'విభీషణా! వీరు తమశత్రుపక్షమువారిని పలువిధములయిన
సామాద్యుపాయములచే నాకర్షించునట్టిచారులు. అయినను అభయమడుగుచున్నారు.
అడుగుచున్నపుడును తమశత్రుపక్షమును బాధించువారలే. అడుగుకొనుచున్నారు
గావున వీరి నిద్దఱిని విడిచిపుచ్చుము.' అని చెప్పి యంత నాచారులం జూచి 'మీరిద్ద

ఱు లంకాపురికిఁ బోయి, కుబేరునితమ్ముండును రాక్షసరాజు నగురావణునిఁజూచి
నే నిపుడు చెప్పినమాటలన్నియు నట్లె చెప్పవలయును. "నీవు, ఏబలమును నవలం
బించి నాసీతను నపహరించితివో, ఆబలమును నిప్పుడు నీవును నీసైన్యమును నీ
బాంధవులును యథేచ్ఛముగాఁ జూపుఁడు. రేపు ప్రాతఃకాలమున లంకాపురమును
దాని ప్రాకారములను బహిర్ద్వారములను రాక్షససైన్యమును బాణములచే పటాపం
చలుచేసెదను జూడు. రావణా! రేపు ప్రాతఃకాలమున వజ్రాభ్యాసి యగునింద్రుఁ
డు దానవులపయిని వజ్రాయుధమును బ్రయోగించునట్లు, నీపయిని నీసైన్యము
పయిని భయంకరమగు నాక్రోధముం బ్రయోగింపనున్నాను. నీబలమంతయు
సమకట్టుకొనియుండుము అనుఁడు" అనెను. ఇట్లు రాముఁడు బదులు సందే
శము చెప్పఁగా రాక్షసు లాశుకసారణులు, ధర్మవత్సలుం డయినరఘుకులదీపకుని
రాముని జయజయశబ్దంబులఁ బొగడి, లంకాపురికి వచ్చి రాక్షసాధిపతి యగు
రావణునిఁజూచి 'రాక్షసేశ్వరా! విభీషణుఁడు మమ్ముఁబట్టుకొని వధార్హులుగా
రామునియొద్దకుఁ దీసికొనిపోయెను. అయిన నతఁడు ధర్మాత్ముఁడుగాన దూత
వధము సిచ్ఛగింపఁడయ్యె. మఱియు నపారప్రతాపుఁడుగాన మము విడిచిపెట్టిన
నేమిగలుగునోయని భయపడువాఁడు గాఁడు. కాన మమ్ము విడిచిపుచ్చెను. శ్రీమం
తుఁడును దశరథకుమారుఁడు నగురాముఁడును, లక్ష్మణుఁడును, విభీషణుఁడును, మహా
తేజుండును మహేంద్రునివంటి పరాక్రమశాలియునగు సుగ్రీవుండును, నని యీ
నలుగురును లోకపాలురవంటివారును, శూరులును, అస్త్రములం దాఱితేఱినవారును
దృఢపరాక్రములునగుదురు. ఇట్టి పురుషసింహులు నలుగురును లంకను మర్దించు
టకై యేకస్థానమునఁ జేరి యైకమత్యమును గలిగియున్నారుగాన, తక్కిన వానరు
లందఱు నటుండనీ, ఈ నలుగురే లంకాపురమును దాని ప్రాకారములతోను బహిర్ద్వా
రములతోను పెకల్చి మఱియొకచోట విసరివైవఁజాలుదురు. రాముని రూపమును,
ఆయుధములును ఎట్టివో చూడఁగా, తక్కినయీముగ్గురు నటుండనీ, అతఁడొక్కఁడే
లంకాపురినంతయు ధ్వంసము సేయగలఁడని మాకు తోఁచుచున్నది. 'రాముఁ డసహా
యశూరుఁడైనను వానిసేనను హతము సేయుఁగా నతఁడు నిరుత్సాహుఁడగును గాన
యట్లు సేయుఁ' డందువా? సుగ్రీవుతోను అంగదాదులతోను గూడినవాఁడై యింతింతని
కొలఁది యిడరాకున్న యాకపిసైన్యమును, రామునికి కుడిబుజమయిన లక్ష్మణుఁడు గాఁ
పై యుండఁగా, మనమ్మనఁగూడ నెదిరించుటకు నెట్టివారికిని, కేవలము మనుష్యులే
కాక సురలకును, సురలుమాత్రమే కాక వైరముపూని యసురులుగూడఁ గలిసికొనివ
చ్చినను, ఈ యిరుతెగలును దమ యిచ్ఛమాని తమతమనాయకులయాజ్ఞ బొప్పున
నెత్తివచ్చినను, ఎంతమాత్రము నలవిగాదు. (అట్లు పదియోజనముల వెడలుపును నూఱు
యోజనముల నిడుపునుంగల సేతువు సముద్రమున గట్టఁబడుట స్పష్టముగాఁ దెలిసి
యున్నది. వానరసేనయు సముద్రమును దాఁటినది. రాముఁడు సముద్రము దక్షిణ




1398. శుకసారణులు రామసైనికులచేఁ బొందిన పరాభవమును రావణునకు విన్నవించి సీతను రామున కిమ్మని ప్రార్థించుట.

తీరమున విడిసియున్నాఁడు. సైన్యములు కొంత దాఁటియుఁ గొంత దాఁటుచున్నవి. వానికి తుది గానరాదు). దృఢంబగు మనస్సుతో తోడనే యుద్ధము సేయఁగోరుచు వానరసైనికులందఱును హర్షము చెలంగుచున్నవారు. కాన వారితో విరోధము చాలును కోపము దిగవిడిచి సీతను రామున కొసంగుము' అనిరి. ఇది యిరువది యేనవసర్గము.

{ వానరసేనను జూచుటకై మిక్కిలియున్నతమైన ప్రాసాదము నెక్కినరావణునకు సారణుఁడు నానావానరయూథపతులను వారిబలపరాక్రమాదులను వేఱువేఱచూపి చెప్పుట. }

సారణుఁడు హితంబయిన యీమాటను నిర్భయముగాఁ జెప్పఁగా రాక్షసరాజగు రావణుఁడు విని వానిని నిందించుచు 'దేవతలును గంధర్వులును దానవులును అందఱు నొక్కటై నన్ను మార్కొని యుద్ధము సేయవచ్చినను, సమస్తలోకములును నన్ను భయపెట్టినను గాని, సీతను నెంతమాత్రము నొసంగను. సారణా! నీవు సౌమ్యుఁడవే కాని శూరుఁడవు గావు. వానరులచే కొట్లుపడి క్రిందుపడి మిక్కిలియు దిగులు చెందియున్నావు. కాన సీతనిప్పుడే యిచ్చివేయుట మంచిదని తలఁచుచున్నావు. నన్ను యుద్ధమున జయింపఁగల శత్రువుఁడా నెవ్వఁడు?' అనెను. శత్రురావణుండయిన యా రాక్షసేశ్వరుఁడు రావణుఁడు, ఇట్లు పరుషముగాఁ జెప్పి, యంత నంతయు సిరిదాఁక వానరసైన్యమునంతయుఁ జూడఁగోరినవాఁడై, మంచువలె తెల్లనై పెక్కు తాటిచెట్ల పొడవు గల ప్రాసాదముపయి నారోహించెను. రావణుండు క్రోధము పయి కొనఁగా, చారులయిన శుకసారణులం గూడి, ప్రాసాదముమీఁద నుండి, సముద్రమును పర్వతములను వనములనుం జూచుచు, త్రికూటాచలమునకుఁ గ్రిందనున్న భూప్రదేశమంతయు వానరులచే నిబిడముగా నిండియుండుటం జూచెను. రాక్షసరాజగు రావణుఁడు, కొలఁది లేనందున నింతింత యని లెక్కింప నలవిగాకున్న యా వానర మహాసైన్యమును జూచి సారణుని 'ఈ వానరశ్రేష్ఠులలో నెవ్వరు శూరులు! ఎవ్వరు మహాబలవంతులు? వీరిలో, మిక్కిలి యుత్సాహంబున నెల్లయెడల యుద్ధంబున ముందునిలుచువారెవ్వరు? సుగ్రీవుండు వీరిలో నెవ్వరిమాటల వినును? మఱియు వీరిలో మేటియూథపతులెవ్వరు? సారణా! వీరిలో సేనాపతులగు వానరులెవ్వరు? అన్నియుఁ గలరూపున నాకుఁ జెప్పుము' అని యడిగెను. రాక్షసేశ్వరుండగు రావణుం డడిగినమాట విని సారణుఁడు వానరులలో ముఖ్యులనెల్లఁ దెలిసికొనియున్నవాఁడు గావున ముఖ్యులయిన యా వానరులను దెలియఁ జెప్పువాఁడై యతనితో 'ఇదిగో! ఈ వానరుఁడు లంకాపురమున కభిముఖుఁడై సింహనాదము సేయుచు నూఱువేల యూథపతులు పరివేష్టించియుండఁగా నున్నాఁడు చూఁడు. వీనిమహాధ్వనికి

లంకయంతయు ప్రాకారములతోను బహిర్ద్వారములతోను పర్వతవనకాననముల తోనుంగూడ వడవడ వడంకుచున్నది. సమస్తవానరులకును రాజగుమహాత్ముని సుగ్రీవుని సేనకు నగ్రభాగమున నున్నవీరుఁ డయినయీయాథపతి నీలుండనువాఁడు. బాహువులు పయికెత్తి భూమిపై నిలుచున్న యీవీర్యవంతునిఁజూడుము. వీఁడు లంక కభిముఖుఁడై క్రోధంబున మిక్కిలియు నొడలు విఱుచుకొనుచున్నాఁడు. పర్వతశిఖరమువలె నొడ్డుఁబొడువుఁ గలిగి తామరయకరువులవలె పసిమివన్నె గులుకుచున్న వీఁడు మిక్కిలియుంగుపితుండై లాంగూలమును మాటిమాటికి నేలపయింగొట్టఁగా ఆశబ్దమునకు దశదిశలును ప్రతిధ్వనించుచున్నవి. వీనినే వానరరాజగు సుగ్రీవుఁడు యౌవరాజ్యమున కభిషేకించినాఁడు. వీనిపే రంగదుఁడు; నిన్ను యుద్ధమునకుఁ బిలుచుచున్నాఁడు. వీఁడు వాలికిఁదగినట్టి పుత్రుఁడు; సుగ్రీవునకెప్పుడును ప్రియుఁడై యుండువాఁడు; దేవేంద్రునికొఱకు వరుణుఁడుంబోలె రాముని నిమిత్తమై పరాక్రమముఁ జూప నుద్యమించియున్నవాఁడు హనుమంతుఁడు మిక్కిలివేగంబు దీపించ రాముని హితముగోరి లంకకువచ్చి సీతనుంజూచినాఁడే. అందులకంతయు నితనిబుద్ధియే మూలము. వీర్యశాలి యగునీయంగదుఁడు, వానరోత్తముల యూథములను బెక్కింటిని దీసికొని, ఆతనసైన్యమువలన నెట్టివారికి జయింపనలవిగానివాఁడై నీపయికివచ్చుచున్నాఁడు. వాలికుమారుఁ డగునంగదునకు వెనుక మహాబలముచే పరివృతుఁడై నలుఁడున్నాఁడు. ఈవీరుఁడు యుద్ధమునకై వచ్చియున్నవాఁడు. వీఁడే సేతువు నిర్మించినవాఁడు. ఇదిగో అవయవములు నిక్కించి సింహనాదములు సేయుచు గర్జించుచును, ఆసనములనుండి లేచి కోపమున నొడలు విఱుచుకొనుచున్నయీ వానరపుంగవులను జూడు. వీరి నెదిరించి నిలుచుట కశక్యము. వీరు భయంకరాకారులును నతిక్రూరులు నుగ్రులును నై చండపరాక్రమమున నొప్పుదురు. ఈచందనాటవులయందుండు వానరులు, మఱియు చందనవనమునుండు వీరులగు వానరులును నలుని వెంబడించు పరివారము. ఈనలుఁడు తానొక్కఁడే తనసేనను గూడి, లంకను మర్దింపఁ గోరుచున్నాఁడు. వెండివలె తెల్లనిదేహము గలయీవానరుఁడు శ్వేతుఁడు. ఇతఁడు మిక్కిలి యుద్ధచపలుఁడు. భయంకరపరాక్రముఁడు, బుద్ధిమంతుఁడు, వీరుఁడు, ముల్లోకములం బ్రసిద్ధిగాంచినవాఁడు. శ్వేతుఁడు శీఘ్రమున సుగ్రీవునొద్దకు యుద్ధచపలుఁడుగాన యిప్పుడే లంకను ధ్వంసముసేసెదనని చెప్పవచ్చి యతఁ డనుమతియింపఁగా మరలి, దట్టమగు వానరసేనను వాయఁదీసికొని సైన్యములను బ్రోత్సాహపఱచుచు త్వరితముగా మరలఁ బోవుచున్నాఁడు. ఇతండు కుముదుఁడను యూథపతి. ఇతఁడు మున్ను, గోమతీతీరమున రమణీయమును నానావృక్షసమన్వితము నగుసంకోచనమనుపర్వతమున నలుగడల సంచరించుచు నచట రాజ్యమును బాలించుచుండెను. ఇప్పుడు సుగ్రీవునియొద్దనున్నాఁడు. వీఁడు వేయిలక్షలవానరులం దీసికొని వచ్చుచున్నాఁడు. వీనితోఁకయందలి వెండ్రుకలు పెక్కుబారలకొలఁదిని నిడుదలయి కొన్ని



1400. వానరసైన్యము యుద్ధమునకై రావణుని పట్టణ ప్రాకారము నెక్కుట:
నారదుండు రావణునకు రామునిబలము జేయు చేయమని చెప్పుట.

ఎఱ్ఱగాను, కొన్ని పసుపువన్నెగాను, కొన్ని తెల్లగాను, కొన్ని మిక్కిలి తెల్లగాను, వెలివిరిసియుండును. ఇతఁడు భయంకరకర్మములఁ జేయుంజాలువాఁడు; ఎంతమాత్రమును దీనతనొందక మిక్కిలియు రోషముగలిగి ప్రచండుఁడై కయ్యమునకుఁ గాలుద్రవ్వుచున్నాఁడు. ఇతఁడుగూడ తనసైన్యముతో లంకాపురిని మర్దింపవలెనని తుకతుకపడుచున్నాఁడు. రాజా! కపిలవర్ణుఁడై సింహమువలెఁ గాన్పట్టుచు, దీర్ఘములయిన నేత్రములు గలిగి లంకను గాల్చువాఁడుంబోలెకను రెప్పవేయక చుఱచుఱ వేఁడిచూపులం దేఱి చూచుచున్నాఁడు. ఇతఁడు రంభుఁడను యూథపతి. ఇతఁడు వింధ్యపర్వతమును కృష్ణగిరిని సహ్యమును సుదర్శనమును ననుపర్వతములను నెప్పుడు నధిష్ఠించియుండును. శూరులును ప్రచండులును ప్రచండపరాక్రములును వానరపుంగవులు నగు వానరులు నూటముప్పదిలక్షలు, లంకను తేజంబున మర్దింపఁగోరి యితనిని బలసి వెంటవచ్చుచున్నారు. రాజా! చెవులు తెఱపిగా నిక్కించుచు మాటిమాటి కావలించుచున్న వీఁడు శరభుఁడను యూథనాథుఁడు. వీఁడు మృత్యువునకును వెఱవఁడు; యుద్ధమున వెనుదీసి పాఱఁడు; రోషవశమున మేను మిక్కిలియు కంపింప, సారె క్రుద్ధచూపులం జూచుచున్నాఁడు; మఱియుఁ దనలాంగూలమును జూచి సింహనాదములు సేయుచున్నాఁడు. రాజా! మహాబలుఁడును మిక్కిలి వేగవంతుఁడును భయరహితుఁడునగు నితఁ డెప్పుడును రమణీయమగు సాల్వేయపర్వతమున వాసము సేయుచుండును. రాజా! ఈతనికి విహారులనఁబడు నలువదిలక్షల వానరశ్రేష్ఠులున్నారు. వారలందఱును మిక్కిలి బలవంతులు. పెద్దమేఘమువలె నాకాశము నావరించి, వానరవీరులనడుమ దేవతలనడుమ దేవేంద్రుఁడునుబోలె వెలుంగుచున్న యితఁడు పనసుఁడను యూథపతి. కయ్యమునకుఁ గాలుద్రవ్వుచున్న వానరశ్రేష్ఠులనడుమ నితని మహాధ్వని పెక్కుభేరులు వాయింపఁగాఁ బుట్టిన పెనుశబ్దమువలె నిదిగో వినఁబడుచున్నది. ఇతనిని యుద్ధమున మార్కొని నిలుచుట కరిది. ఇతఁ డెప్పుడును పారియాత్రమను నుత్తమపర్వతమున నుండును. ఈ యూథనాథుని ఏఁబదిలక్షల యూథపతులు సేవింతురు. ఈ యూథపతులకు నొక్కొక్కనికి వేలువేల యూథములుగలవు. ఆయూథపతుల క్రింద నున్న యూథములును వేలువేల తమతమ యంతివట్టు నితనిని గొలుచుచుండును. సముద్రతీరమున రెండవసముద్రమునుంబోలెఁ గాన్పట్టుచు నతిభయంకరమై యుత్సాహమునఁ బరుగులు వాఱుచున్న వానరసైన్యమును వెలింగించుచున్న యీతఁడు వినతుఁడను యూథాధిపతి. ఇతఁడు *దర్దరపర్వతమువలెఁ గనుపట్టుచు నదులలోపల నుత్తమంబగు పర్ణాసనదిజలములం ద్రావుచు దాని తీరముననుండును. ఈవినతుని సేన యఱువదిలక్షలమంది యున్నారు. ఇతఁడు క్రోధనుఁడను యూథపుఁడు, నిన్ను యుద్ధమునకుఁ బిలుచుచున్నాఁడు ఇతనియొద్దను, పరాక్రమవంతులును బలవంతులునగు వానరులు యూథములు యూథములుగా వేలువేల విభక్తులై యున్నారు. గైరికమువలె

* దర్దరమనునది గంగానదీతీరమున నున్న యొక పర్వతమని తెలియునది.

నెఱ్ఱనయిన తన దేహమును యుద్ధంపుసొంపుచేఁ గాంచుచు బలదర్పితులయిన వానరు
ల నందఱను నెప్పుడును దృణీకరించుచు నున్న యితఁడు గవయుండనువాఁడు, మిక్కి
లియుఁ దేజస్వి; క్రోధంబున నీవయికి వచ్చుచున్నాఁడు. ఈ గవయుని దెబ్బదిలక్ష
లమంది వానరులు గొలుచుచున్నారు. ఈ యొక్కఁడే తనసైన్యముతో, లంకాపు
రినంతయు మర్దింప నువ్విళు లూరుచున్నాఁడు. యూథపతు లయినయీ యంగ
దాదులను యూథపతిశ్రేష్ఠు లయినయీసుగ్రీవాదులను దూర్కొని నిలుచుట
యెట్టివారికి నశక్యము. వీరు భయంకరులు, బలవంతులు, మఱియుఁ గామరూపులు.
వీరలం దొక్కొకరికిని యూథములు వేఱువేఱ యున్నవి.' ఇది యిరువదియాఱవ
సర్గము.

సారణుఁడు రావణునకు నుత్కృష్టులయిన ప్రధాన వానరయూథపతులం జూపుట.

'రాముని నిమిత్తము పరాక్రమంబు నెఱపువారై ప్రాణంబుల దాఁపకుండు
నట్టి ప్రసిద్ధులగు యూథపతులను జెప్పెదను. నీవు చూచుచుండుము. ఇతఁడు హరుఁ
డను యూథపతి. భయంకరకర్ముఁడగు నితనితోఁక యందున్న నిద్దంపు వెండ్రుకలు
పెక్కుబారలనిడుపై ఎఱ్ఱగాను పచ్చగాను తెల్లగాను మిక్కిలియుఁ దెల్లగాను,
నిల్లు వర్ణములుగలిగి పయికి నిక్కింపఁబడి విరళములై, మేఘములందు నింద్రాయు
ధము మొదలగువానిరూపమున నానావర్ణములతోఁ బ్రసరించుసూర్యకిరణముల
వలెఁ బ్రకాశించుచున్నవి. ఒక్కొక్కప్పుడు నిది నేలపయి జీరాడుచును బోవుచుండు
ను. హరునకు కింకరులుగాన వానరరాజగు సుగ్రీవునకును గింకరు లగువానరశ్రేష్ఠులు,
నూర్లకొలఁదిని వేలకొలఁదిని గుంపులుగొని వృక్షములనెత్తికొని శీఘ్రమున లంకా
పురి నారోహింపఁ దహతహపడుచు నీహరుని వెంట వచ్చుచున్నారు. (ఇతఁడు మ
హాతేజులయిన వానరులు వేయికోట్లతోఁగూడి పరపురములను గెలుచు నిన్ను యు
ద్ధంబున గెలువఁ గోరుచున్నాఁడు) రాజా! అదిగో నల్లనయిన మహామేఘములవ
లెను, నల్లనికాటుకయుంబోలెను నిలుచున్న యెలుంగుబంట్లను జూచుచున్నావే!
ఇవి లెక్కింపశక్యముగాక, వేఱువేఱ నిర్దేశింపను నలవిగాక, యుద్ధమున సత్యపరా
క్రమములై మహాసముద్రము నవ్వలిదరివలెఁ జూపట్టుచున్నవి. ఇవి పర్వతములందు
గొన్నియు విషమప్రదేశములందుఁ గొన్నియు నదీతీరములందు గొన్నియును
నుండునవి. మిక్కిలియు భయంకరములయిన యీభల్లూకములు నీవయికి వచ్చు
చున్నవి. రాజా! భయంకరములయిన నేత్రములును భయంకరమైన యాకారమును
గలిగి యీభల్లూకముల నడుమ, పర్జన్యుని మేఘములంబోలె నివి దన్ను
జుట్టును బరివేష్టింపఁగా, నున్న యితఁడు ధూమ్రుఁడను యూథపాలుఁడు. ఇతఁడు

సమస్తభల్లూకములకును నధిపతి; నర్మదానది జలములం ద్రావుచు ఋక్షవంతమను
మేటిపర్వతంబున నుండును. పర్వతాకారుండయిన యితనిం జూడుము. ఇతఁడు ధూ
మ్రుని తమ్ముఁడు. రూపమునం దన్నవంటివాఁడుగాని పరాక్రమములం దతనికంటె మి
గుల నధికుఁడు. ఇతఁడే జాంబవంతుఁ డనువాఁడు. ఇతఁడు మేటియూథపులలో ము
ఖ్యుండు, పరాక్రమవంతుఁడు, గురుశుశ్రూషకుఁడు, యుద్ధములం దెదిరించి యము
రూపుమాపక యుండ నోర్వఁడు. బుద్ధిమంతుఁడయిన యీజాంబవంతుఁడు మున్ను
దేవాసురులయుద్ధమున దేవేంద్రునకు మిక్కిలియు గొప్పసాహాయ్యముగావించి
పెక్కువరములను బడసియున్నవాఁడు. ఈ జాంబవంతుని సైన్యములు లెక్క
కు మిక్కిలియై పెద్దయాకారములును పెద్దరోమంబులును గలిగి, అగ్నియుంబోలెఁ
దేజంబున వెలుంగుచు, రాక్షసులకును పిశాచులకు సాటియై పర్వతశిఖరము
లపయికి నెక్కి యచ్చటనుండి మహామేఘములవంటి పెద్దతాలను బడఁద్రోయు
ను; మృత్యువునకుఁగూడ భయపడవు. మిక్కిలియు సంరంభంబున సదా మొగు
రున ట్లున్నయితఁడు దంభుఁడను యూథపతి. ఈ మేటియూథపతిని, ఉన్నవాన
రులందఱును నాశ్చర్యంబునఁ జూచుచు నిలుచున్నారు. రాజా ! ఈ వానరేశ్వరుఁ
డు మిక్కిలి బలసంపన్నుఁడుగాన తనబలంబుఁ జూపి దేవేంద్రునకు సంతోషము గా
వించుచున్నాఁడు. ఇతఁడు సన్నాదనుం డనువాఁడు; వానరులకెల్లఁ బితామహుఁడు.
ఇతఁడు నడచునపుడు ఒక్కయడుగిడఁగానే యోజనదూరమున నుండు పర్వతము
ప్రక్కఁ జేరి నిలుచునుగాన యోజనము వెడలుపుగల శరీరముగలవాఁడు మఱియు
పైకిలేచి నిలువఁగా నొక్కయోజనము పొడవునకుఁ దాఁకునుగాన యోజనము పొడ
వుగల దేహముగలవాఁడగును. ఇతనికన్న పెద్దరూపముగలది చతుష్పాత్తులలో
నేదియు లేదు. మున్ను దేవేంద్రుఁ డసురులతో చేసినయుద్ధమున బుద్ధిమంతుఁడగు
నితఁడు నాయకులఁ దలపడి యుద్ధము గావించినాఁడు. అప్పు డింతమాత్రము నీ
మేటియూథపతి పరాజయము నొందలేదు. ఇతఁడు విక్రమించునపుడు దేవేంద్రునకు
సాటిగానుండును. ఇతఁ డగ్నిదేవునికి నొకగంధర్వకన్యయందుఁ బుట్టినవాఁడు. అ
ప్పుడు జరిగినట్టి దేవాసురయుద్ధమందు దేవతలకు సాహాయ్యముచేయుటకే యగ్ని
యితనిని బుట్టించినాఁడు. రాక్షసేశ్వరా ! క్రథనుండను పేరుగల యీ వానరోత్త
ముఁడు, కుబేరుఁడు పాలించునదియు జంబూవృక్షముతోఁ గూడినదియు, పెక్కు కిన్న
రులు సేవించుచుండు పర్వతరాజములకెల్ల రాజును, నీయన్నయగు నాకుబేరునికి నెప్పు
డును విహారసుఖంబుల నొసంగునదియు, నగుహిమవంతమున వాసము సేయుచుండు
ను. శ్రీమంతుఁడయినయీ బలవంతుఁడు వానరసింహుఁడు, యుద్ధములం దెప్పుడును నా
త్మస్తుతి చేసికొనఁడు. ఇతఁడు వేయికోట్లవానరులు పరివేష్టించిరా వచ్చియున్నవాఁడు.
ఇతఁడు తా నొక్కఁడే లంకాపురినంతయు మర్దింపఁగోరుచున్నాఁడు. ఇదిగో నిచట

నొకయూథపతియున్నాఁడు. ఇతఁడు ప్రమాథియనఁబడును.* ఇతఁడు గజములకును వానరములకును బూర్వము గలిగిన వైరమును స్మరించుచు గంగానదీసమీపమునుండి గజయూథపములను శిక్షించుచు నలుగడలఁ జరించుచుండును. ఈ యూథపతి నిలిచి యుద్ధప్రయాణము నొంద నక్కఱలేక యూరకపోవుచునే శత్రువుల నాశము సేయును. పర్వత గుహలయందుండి, గజములనుబట్టి పర్వతములను, పర్వతములచే గజములను,వృక్షములచే గజములను, గజములచే వృక్షములను,గొట్టుచుండును. ఈ సేనాముఖ్యుఁడు గంగానదీసమీపమున, మందరపర్వతమునకు సాటియగు నుశీరబీజమను పర్వతమున దేవలోకమున దేవేంద్రుఁడుంబోలె, విహరించుచుండును. ఈ వానరశ్రేష్ఠుని క్రింద వేయిలక్షల వానరులున్నారు. మహాపరాక్రమశాలులును నుత్సాహవంతులును నై మత్తిల్లి సింహనాదములుసేయుచు బలవంతులును మహాధీరులు నగునీ వేయిలక్షల వానరుల కితఁడు నాయకుఁడు. రాజా ! వాయువుచేతఁ బయికి రేఁగిన మేఘమువలె నీకుఁ గనఁబడుచున్న యీ యూథపతి (ప్రమాథి యనువాఁడు) పగవారికి నెదిరింప నలవిగానివాఁడు. వాయువుచే నలుప్రక్కలరేఁగి మిక్కిలి యెఱ్ఱనికాంతి గలిగియున్న యీ వెనుదుమ్ము పలువిధముల చుట్టిచుట్టి నుసియుచున్న యా సేనయు నీకుఁ గనఁబడుచున్నది. మిక్కిలి సంరంభించినదై బలవంతమై యొప్పు నా వానరసైన్యము ప్రమాథిది. నల్లని ముఖములుగలిగి భయంకరములై మహాబలవంతములై యున్న యీ గోలాంగూలములు సేతుబంధనమును జూచి యుత్సాహమున నూఱులక్షలగుచు మహావేగుండును యూథపతియు నగు గవాక్షుండను గోలాంగూలుని పరివేష్టించి పరాక్రమమున లంకను మర్దింపుటకై వచ్చుచున్నవి చూడుము. ఏపర్వతమున గోరినవానిని నన్నింటిని నొసంగునవై, యెల్లప్పుడు పూవులు పూచుచుండుటచేఁ దుమ్మెదలతోఁ గూడియుండునట్టివృక్షములు వెలయునో, దేనిసమీపంబున సూర్యుఁడు దానివలెనే బంగారువన్నెగలవాఁడై సంచరించునో, దేనికాంతి సోఁకిన యచ్చటిమృగములును పక్షులు అదే బంగారువన్నెగలిగి వెలుఁగుచుండునో, దేనినెత్తిమున మహాత్ములగుమహర్షులు విడువక నెప్పుడును వసించుచుందురో,ఎందఱికిఁ గావ్యములగు ఫలముల నొసఁగుచు నెల్లకాలములందును ఫలములు పండుచుండు వృక్షములను మిక్కిలియు మేలయిన తేనియలును గలిగియుండునో, రమణీయమైన యామేరుపర్వతమునందు వానరముఖ్యులలోనెల్ల మేటియైన కేసరి యనెడి యీయూథపతి క్రీడించుచునుండును. అనఘా ! కొండలు అఱువదివేలున్నవి. అవియన్నియు రమణీ

* పూర్వము శంబసాదనుఁడను నొకయసుర గజాకారమున మునులను బాధించుచుండఁగా మునులు హనుమంతునితండ్రియగు కేసరిని ఆయసురం జంపునట్లు ప్రార్థింపఁగా నతండు వానిఁ జంపెను. అందులకు మునులు సంతోషించి మహాపరాక్రమశాలియగు హనుమంతుఁడు పుత్రుఁడుగాఁ బుట్టుఁగాక యని కేసరికి వరమిచ్చిరి. అదిమొదలుగా గజములకును వానరములకు పరస్పరము వైరము గలిగెనను కథ యిట యనుసంధించునది.

యములయిన బంగారుకొండలగుంపు. వానినడుమ, రాజులయందు నీవు సర్వోత్తముండవై యుండునట్లు, ముఖ్యమైన మేరుపర్వతమున్నది. నలుపు గలసిన మెఱుపువన్నె గలవారును, తెల్లనిరంగుగలవారును, ఎఱ్ఱనిమొగములుగలవారును, తేనెవంటి గోరోచనపువన్నె గలవారును, వాఁడియైన కోఱలును గోళ్లును నాయుధములుగాఁ గలవారునైన యీవానరులు ఆపర్వతరాజమున వాసముసేయుచుందురు. వీరు నాలుగుకోఱల సింగములవలెను, దారసింపరా నంతకెడిదములయిన పులులవలెను నుందురు. వీరందఱును నగ్నివలె నుగ్రులై, కుపితములయిన సర్పములవలెఁ గోపస్వభావులై, మిక్కిలి నిడుదలయి యొప్పుచున్నలాంగూలములు గలిగి, మదపుటేనుంగులం బురుడించుచు, మహాపర్వతాకారులయి, పెనుమేఘములవలె గర్జిలుచు, గుండ్రనయి గోరోచనపువన్నె గలిగి కడలనెఱ్ఱనయిన కన్నులతో భీమసదృశులై భయంకరమగు గమనమును కంఠధ్వనియు వెలయుచునుందురు. వీరందఱు నీలంకాపురిఁ జూచి యిపుడే మర్దించునట్లున్నారు. రాజా! ఈవానరుల కధిపతి యిదిగో వీరలనడుమ నున్నాఁడు చూడుము. ఇతఁడు వీర్యశాలి; ఇతనిపేరు శతవలియని భూతలమున ప్రఖ్యాతినొందియున్నది. బుద్ధిమంతుఁడగు నితఁడు జయముగోరి సూర్యుని కెప్పుడును బూజగావించుచుండును. ఇతఁడొక్కఁడే తనసేవంగొని లంకాపురినంతయు మర్దింపఁ గోరుచున్నాఁడు. ఇతఁడు పరాక్రమవంతుఁడు, బలవంతుఁడు, శూరుఁడు, పౌరుష మెంతమాత్రము వదలకుండువాఁడు. ఈశతవలి రామునికిఁ బ్రియముసేయుపట్ల తనప్రాణములనుగూడ నెంతమాత్రము పాటింపఁడు. గజుఁడును గవాక్షుఁడును గవయుఁడును నలుఁడును నీలుఁడును నను వీరలలో నొక్కొక్కనికిని పదికోట్లసైన్యము బలసియున్నది. అట్లు వింధ్యపర్వతమున వాసముసేయు మహావేగగతులగు వానరోత్తములు నున్నారు. వారలనేకులుగాన వారిని లెక్కవెట్ట నలవిగాదు. మహారాజా! ఈవానరులందఱును మహాప్రభావులు, అందఱును మహాపర్వతాకారులు, అందఱును క్షణమాత్రమున భూతలమునందలిపర్వతముల నెల్ల నుగ్గునూఁచ గావించి విసరివైవం జాలునట్టి దిట్టలు' అనెను. ఇది యిరువదియేడవసర్గము.

(సారణుండు రావణునకుఁ జెప్పినదానిని సంపూర్ణముగాఁ జెప్పనందున శుకుండు తాను దక్కినవారినెల్లఁ జూపి చెప్పుట.)

అంత సారణుఁడు చెప్పినదెల్ల విని శుకుఁడు అతఁడు సంపూర్ణముగాఁ జెప్పలేదని, తాను రాక్షసేశ్వరుఁ డగు రావణునకు వానరసైన్యమునంతయు వ్రేలంజూపి యంతయుఁ జెప్పువాఁడై 'రాజా! మదించిన మహాగజంబులవలెను, గంగాతీరమునందలి మఱ్ఱిమ్రాఁకులవలెను, హిమవంతమునందలి మద్దిచెట్లవలెను, మహాకా

యుళ్లై యున్న యీవానరులను జూచుచున్నావే! వీరల నెదిరించి నిలుచుట కడిఁది. వీరు బలవంతులు, కామరూపులు, దైత్యదానవులకు సాటియగువారు, యుద్ధమున దేవతలుంబోలె పరాక్రమవంతులు. వీరలు తొమ్మిదివేలకోట్లును, అయిదువేలకోట్లును, ఏడువేలకోట్లును, పెక్కువేలశంఖములును, పెక్కునూఱుల బృందములును గా నున్నారు. ఈవానరులు సుగ్రీవునిసహాయులు, ఎప్పుడు నతనితోఁగూడ కిష్కింధ యం దుండువారు, దేవగంధర్వులకుఁ బుట్టినవారు, పుట్టుకచేతనే కామరూపులు యుందురు. దేవా! సుందరరూపులును యౌవనవంతులు నగువా రిద్దఱిని జూచుచున్నావే! వారు మైందద్వివిదు లనువారు. ఆ యిరువురికి యుద్ధమున సాటివచ్చువాఁ డెవ్వఁడును లేఁడు. ఈ యిద్దఱును బ్రహ్మదేవు ననుజ్ఞవలన యమృతము ద్రావియున్న వారు. వీరు యుద్ధమున తామే తేజంబు దీపించి లంకను మర్దింపవలయునని కోరుచున్నారు. ఈయిద్దఱకుఁ బార్శ్వమున పర్వతాకారు లగునిద్దఱు పదికోట్లసైన్యములు తమ్ము బలసియుండఁగా లంకానగరముం జూచుచున్నారు చూడుము. వీరు సుముఖుఁడును దుర్ముఖుఁడు ననువారు; మృత్యువు గొడుకులు; తండ్రియగు మృత్యువుం బోని పరాక్రమవంతులు. ప్రభూ! మత్తిల్లిన గజమువలె నిలుచున్న యీ వానరునిం జూచుచున్నావే! ఇతఁడు క్రుద్ధుఁడయ్యెనేని, సముద్రమునయినను కలఁచివుచ్చంజాలును. ఇతఁడే లంకకువచ్చి సీతనుజూచి నీతో మాటలాడి పోయినవాఁడు. మునుపు నీ వితనిని జూచియున్నావు. ఇప్పుడు మరల వచ్చియున్నాఁడు చూడుము. ఇతఁడు కేసరికి క్షేత్రజుం డయిన జ్యేష్ఠపుత్త్రుఁడు. వాయుదేవునకుఁ బుట్టినవాఁడని వినికి. ఇతనిని హనుమంతుఁ డందురు. ఇతఁడే సముద్రమునుదాఁటి లంకకు వచ్చినవానరోత్తముఁడు, కామరూపి, మహాబలుఁడు, పర్వతాకారుఁడు, సర్వవ్యాపకుఁ డగువాయువువలె ననివార్యం బగుగమనము గలవాఁడు, మిక్కిలి సమర్థుఁడు. మున్నితఁడు బాల్యమున చన్నుఁగుడువ నాఁకలిగొని, యప్పు డుదయించుచున్న సూర్యునింజూచి బలదర్పమున 'నా కాఁకలి యగుచున్నది. సూర్యునిఁబట్టి భక్షించెదను' అని మనంబునఁ దలఁచి *మూఁడువేల యోజనములు మేరుపర్వతమునుండి క్రిందికిదిగి దేవర్షులకును దానవులకునయినను జెనకందరముగాని సూర్యునియొద్ద కరుగువాఁడై, యతని తేజంబువలన సమీపమునకుఁ బోవఁజాలక యే యుదయపర్వతముపయిఁబడెను. బటువులయిన చెక్కిలిమీఁది పట్లుగల యీవానరుఁడు, అట్లు ఉదయగిరియందు శిలాత

* ఇట 'త్రియోజనసహస్రంతు అధ్వానమవతీర్యవా' అని మూలము. మూఁడువేలయోజనములు దిగివాఁడనియర్థము. అనఁగా హనుమంతునితండ్రి కేసరి మేరుపర్వతమున వాసము చేయువాఁడు. మేరుపర్వతమును మిక్కిలి పొడవయినది. కాన సూర్యునికి దానిశిఖరమువరకు నడుమనున్న మార్గము మూఁడువేలయోజనముల పరిమితిగలదని చెప్పఁబడినది. కావుననే దిగివాఁడనఁబడినదిగాని యెగిరినాఁ డనరేదు. లేక సూర్యుఁడు భూమికి మీఁదుగా లక్షయోజనములందుండుటచే 'త్రియోజనసహస్ర'మనుట అనేకసహస్రములకు నుపలక్షణముగా గ్రహింపవచ్చును. పెక్కువేలయోజనములు పోయినాఁడనుట.

లముపయిఁ బడఁగా, ఆ చెక్కిలిమీఁదిపట్లలో నొకటి, కొంచెము భిన్నమయినది. కావుననే యతనికి హనుమంతుఁడని పేరు వచ్చినది. నాకు నమ్మఁదగిన యొక యాప్తునివలన ఈ హనుమంతునిసంగతి తెలిసినది. ఇది సత్యము. ఈ హనుమంతుఁడు కామరూపిగాన యితనిరూపముగాని, బలముగాని ప్రభావముగాని చెప్పనలవి గాదు. ఇతఁడొక్కఁడె తనతేజంబుదీపించి లంకాపురమునంతయు మర్దింపవలయునని కోరుచున్నాఁడు. రాజా! ఈ హనుమంతునిమూఁపు నెక్కి యితని కెంతయు దాపుననున్నాఁడే! అతనిం జూడుము. హనుమంతుని మూఁపుపయి నెక్కియుండుట వలననే యితఁడెట్టిశూరుఁడో తెలియుచున్నది. బంగారుశిఖరముపయినెక్కిన నల్లని మబ్బువలె నింపయిన విగ్రహముగలిగి, తనదివ్యవిగ్రహమనెడి తటాకమున విరిసిన తామరలవలె వలపుగొలుపుచున్న కన్నుఁగవఁ జెన్నారుచున్నవాఁడు. ఇతఁడిక్ష్వాకులలో ననరణ్యునివలెఁ గాఁడు; అపరాజితరథుఁడు చుమీ. ఇట్టివాఁడగుట నామాటలఁబట్టికాదు. ఖరవధాదులచేతను నీవైరి యగువాలిని వధించుటవలనను నితని పౌరుషము లోకమునందంతట ప్రఖ్యాతమైయున్నది. పౌరుషమేకలవాఁడు గాఁడు. జాబాలి మొదలగువారు చలింపఁజేసినను*ధర్మమీతనియందు నెంతమాత్రమును జలింపక నెలకొనియుండును. భరతుండు సీత మొదలగువా రెన్ని ప్రతిబంధములు చేసిన నితఁడు పితృవచనమును ముని ప్రతిజ్ఞను దీర్ఘధర్మము నతిక్రమింపఁడు. పౌరుషమును ధర్మమునుమాత్రమేకాదు; బ్రహ్మాస్త్రమంత్రమును వేదములను నెఱుంగును. వేదవిదులగు వసిష్ఠాదులకన్న నుత్కృష్టుఁడు. ఇతనిపౌరుష మెట్టిదనఁగా నితఁడు బాణములచే నాకాశమునందలి విమానాదులను ఛేదింపఁగలఁడు. పర్వతములనయినను బ్రద్దలు వాపఁగలఁడు. మఱి మృత్యువునకుంబోలె మహాకోపమును, దేవేంద్రునకుంబోలె పరాక్రమంబునుగలవాఁడు. ఇతనిభార్యయగు సీతనే జనస్థానమునుండి నీ వపహరించి తెచ్చితివి. ఇతఁడే రాముఁడు. రాజా! అట్లు భార్య నపహరించితివిగావున నీపయి యుద్ధము సేయ నెత్తి వచ్చుచున్నాఁడు. ఈ రామునిదక్షిణపార్శ్వమున, అచ్చపు బంగారువంటి మేనిరంగుగలిగి, విశాలమగు వక్షమును కోపమువలన నెఱ్ఱఁబాఱియున్న కన్నులును నల్లని నెఱులుగల వెండ్రుకలును నలరి వెలుఁగుచున్నవానిని జూడుము. ఇతఁడే లక్ష్మణుఁడు; ఈ రామునికిఁదమ్ముఁడు; రామునకు ప్రాణమువలె నెంతయుఁ బ్రియుండు. ఇతఁడు నీతిశాస్త్రమునందును యుద్ధమునందును కుశలుఁడు; తక్కినశాస్త్రముల నన్నింటియందును పండితుఁడు, పగవారిం జూచి యోర్వఁడు, దుర్జయుఁడు, జయశీలుఁడు, పరా

---

* ఖరునితో యుద్ధమున వెనుకడుగు పెట్టలేదా? కపటమున వాలిని జంపలేదా? కాన రాముఁడు ధర్మము నతిక్రమింపఁడనుట యెట్లు? అన్నచో బాణము వేయ నెడముగలుగుటకై ఖరయుద్ధమున వెనుకడుగు పెట్టినాఁడు. కాంచనమాలను ధరించియున్న వాలిని మఱియొకవిధమున నెదిరించి చంప నలవిగాదు గావునను ఆశ్రితుఁడైన సుగ్రీవునికిఁ జేసినప్రతిజ్ఞ తీర్పక తప్పరాదు గావునను కపటంబునఁ జంపుటయు నధర్మముగాదు. కాన దోషములేదని తెలియునది.

క్రమవంతుఁడు, బుద్ధిమంతుఁడు, బలవంతుఁడు, రాముని కుడిబుజము, మఱియు రామునకు నెప్పుడును బయటనున్న ప్రాణమువంటివాఁడు. ఇతఁడు రామునివిషయమై ప్రాణములనేని దాఁచఁడు; తా నొక్కఁడే యుద్ధమున సమస్తరాక్షసులను వధింపవలయునని యున్నాఁడు. ఒక్కొక్కఁడును ఒక్కొక్కరాక్షసగణమువలె నున్న నలుగురురాక్షసులు తన్నుఁ బరివేష్టించియుండఁగా రాముని కుడిప్రక్కనున్నాఁడే * ఆయితఁడు నీరాజ్యమునకు రాజయిన విభీషణుఁడు సుమీ. సమస్తకామములను బడసియున్నవాఁ డగుటచే లంకారాజ్యము నభిలషింపని శ్రీమంతుఁడును, విభీషణాదులను రాజులను జేయనిచోఁ దాను రాజరాజు కాఁజాలనని తలఁచునట్టి రాజరాజగు రాముఁడు, ఈ విభీషణుని, లంకారాజ్యమునకు రాజుగా నభిషేకించినాఁడు. ఇతఁడు సంరంభించి నీపయినే యుద్ధముకొఱకు నెత్తివచ్చుచున్నాఁడు. ఈ రామవిభీషణుల నడుమ నొకఁడు పర్వతమువలె నిశ్చలుఁడై నిలుచుండఁగాఁ జూచుచున్నావుగదా ! ఇతఁడు సమస్త వానరముఖ్యులకును రాజగు సుగ్రీవుఁడు; పరాజయము నొందనివాఁడు. హిమవంతము సమస్త పర్వతముల నతిశయించి యుండునట్లు, నితఁడు తేజమునను యశస్సునను బుద్ధిని జ్ఞానమునను అభిజాత్యమునను సమస్తవానరుల నతిశయించి వెలుఁగుచున్నవాఁడు. ప్రాకారాది దుర్గమమై పర్వతదుర్గమునై, వనవృక్షములుచుట్టును గలిగి, గుహారూపమున నుండు కిష్కింధయందు నితఁడు ప్రధానులయిన యూథపతులను గూడి వాసము సేయుచుండును. ఈతని వక్షమున నూఱుకమలములు గలకాంచనమాల వెలుఁగుచున్నది చూడుము. ఇది దేవతలకును మనుష్యులకును గూడ కామింపఁదగినది. ఇందు వీరలక్ష్మి నెలకొని యుండునుగాన దీనిం దాల్చినవాఁ డెన్నటికి నపజయము నొందఁడు. రాముఁడు యుద్ధమున వాలినిజంపి సుగ్రీవునకు నీ కాంచనమాలికను తారను శాశ్వతమయిన వానరరాజ్యమును నొడఁగూర్చినాఁడు. పండితులయినవారు నూఱులక్షలు కోటియని చెప్పుదురు. నూఱువేలకోట్లు శంఖ మనఁబడుచున్నది. నూఱువేలశంఖములు మహాశంఖ మగుచున్నది. నూఱువేలమహాశంఖములు బృందమని చెప్పఁబడుచున్నది. నూఱువేలబృందములు మహాబృందమని చెప్పఁబడినది. నూఱువేల మహాబృందములు పద్మం బనఁబడును. నూఱువేలపద్మములు మహాపద్మ మగును. మహాపద్మములు నూఱువేలు ఖర్వ మనఁబడును నూఱువేలఖర్వములు మహాఖర్వ మగును. మహాఖర్వములు నూఱువేలు సముద్రమనఁబడును. నూఱువేలసముద్రములు ఓఘ మగును. నూఱువేలయోఘములు మహౌఘ మనఁబడును. ఇట్లు అయ్యైసేనాపతుల క్రింద వేఱువేఱ వేయికోటులును నూఱుశంఖములును, వేయి మహాశంఖములును నూఱు

---

* ఇందులకు 'రాజా హ్యేష విభీషణః' అని మూలము. ఇట 'హి' అను నక్షరముచే గాయత్రీ పదాఱవ యక్షరము గ్రహింపఁబడినదిగాన పదియాఱవగ్రంథసహస్రాది యిట ప్రారంభింపఁబడుచున్నదని గ్రాహ్యము.

బృందములును వేయి మహాబృందములును నూఱుపద్మములును వేయి మహాపద్మ
ములును నూఱుఖర్వములును నూఱు సముద్రములును నూఱుమహౌఘములును
కోటి మహౌఘములును గలిగి సముద్రమువలె నపారమై యొప్పు సేనం గూడి, విభీ
షణుఁడును నతని మంత్రులయిన రాక్షసులును బలసి నడవ, మహాసైన్యపరివృతుం
డును ఎప్పుడును మహాబలపరాక్రమశాలియు నగు వానరరాజు సుగ్రీవుండు నీపైకి
యుద్ధము సేయవచ్చుచున్నాఁడు. మహారాజా ! జ్వలించు క్రూరగ్రహముం బోలె
వచ్చుచున్న యీ మహాసైన్యమును జూచి యిఁక మనకు జయము గలుగునట్లును
శత్రువులచే నపజయము రాకుండునట్లును జక్కఁగా గొప్పప్రయత్నమును గావిం
పుము' అనెను. ఇది యిరువదితొమ్మిదవ సర్గము.

{ రావణుఁడు శుకసారణులను ధిక్కరించి శార్దూలాది చారులను బంపఁగా వారు వానరసేనం బ్రవేశించి విభీషణునిచేఁ బట్టువడి రామునిచే విడివడి మరల లంకకువచ్చుట. }

రావణుఁడు శుకుఁడు చెప్పిన వానరయూథపతులనందఱను, రాముని సమీ
పమున నున్న తన తమ్ముఁడగు విభీషణుని మహావీర్యశాలిగావున రామునికిఁ గుడిబుజ
మగు లక్ష్మణుని, భయంకర పరాక్రముఁడును సమస్త వానరులకును రాజునయిన
సుగ్రీవునిని, (గజుఁడు గవాక్షుఁడు గవయుఁడు మైందుఁడు ద్వివిదుఁడు బలవంతుఁడు
ను వాలికుమారుఁడునగు నంగదుఁడు పరాక్రమవంతుఁడగు హనుమంతుఁడు దుర్జ
యుఁడగు జాంబవంతుఁడు సుషేణుఁడు కుముదుఁడు నీలుఁడు వానరతిలకుఁడగు నలుఁ
డు మొదలగువారినిని) జూచి మనంబునఁ గొంత బెదరుగదిరినను పరస్తోత్రము చే
యుటం బట్టి కోపముగొని, అంతయుఁ జెప్పి ముగిసినపిదప వీరులయిన యాశుకసారణు
లను పరుషవాక్యముల బెదరించెను. అతఁడు తనకు మ్రొక్కి తలవాంచియున్న యాశు
కసారణులంజూచి కుపితుండై కోపంబునఁ బలుకు దొట్రిలఁ బరుషవాక్యముల 'అన్ని
టికి మొనట, నిగ్రహముగాని యనుగ్రహముగాని సేయ సమర్థుండగు రాజునకు నతని
యొద్ద బ్రతుకుచుండు మంత్రులు ఇట్లు అప్రియవాక్యములం జెప్పుట యెంతమాత్ర
ము సరికాదుగదా. ఇది యటుండ, మనకుఁ బ్రతికూలురై మనపగవారు యుద్ధము
సేయ మనపయి నెత్తివచ్చుచుండఁగా, అనవసర మయినయిట్టి యుద్ధారంభసమయ
మున మీరిరువురు నిట్లు పరస్తోత్రము సేయుట యుక్తమగునా ? మీరు రాజనీతి
శాస్త్రంబున సారభూతమయిన కృత్యాకృత్యమును దెలియకున్నారు. కాన పెద్ద
లయి జ్ఞానవయస్సులసంపన్నులయి నీతిశాస్త్రోపదేశము సేయుగురువులను మీ
రారాధించినదంతయు వ్యర్థము. 'చిరకాలము గురువు నుపాసించినవానికి నజ్ఞాన
ముండునా' యందురా? ఒకవేళ మీరు దానిని చదివినను దానియర్థమును విశే

షించి తెలిసికొనలేదు. లేక యర్థమును దెలిసియు దాని యనుష్ఠానము లేనందున నట్టి జ్ఞానభారమును మోయుచున్నవారుగాని జ్ఞానమువలని యుపయోగము లేదు. ఇట్టి మూర్ఖులయినమంత్రులతోఁ గూడియున్నందున నే నిప్పుడో శత్రువులచేఁ హతుఁడై యుండవలసినవాఁడను. అయిన దైవయోగమున చెడక నిలిచియున్నాను. నే నాజ్ఞ సేయఁగా నా నాలుకయందే నామాటమాత్రనే శుభముగాని యశుభముగాని గలుగునుగదా. అట్లుండఁగా మీకు మృత్యువు గలుగునని భయము లేదా యిట్టి పరుషవచనములు నాయెదుటఁ జెప్పుటకు? అడవియందుఁ గారుచిచ్చుదగిలి వృక్షములయినను క్షేమముగా నుండవచ్చును; కాని రాజునెడ దోషము చేసినట్టి సంబంధించిన యపరాధులుమాత్రము క్షేమము నొందఁజాలరు. వీరలు నాకు మున్ను చేసిన యుపకారములు తలఁపునకు వచ్చుటంబట్టి నాకోపము తీవ్రముగాక మెత్తంబడెను; కానిచో, నే నిప్పుడే శత్రుపక్షమును బొగడిన యీపాపాత్ములను శుకసారణులను వధించి పుత్తును. స్థానభ్రష్టులు గండు, పొండు. నాకంటియెదుట నుండవలదు. మీరు మున్ను చేసియున్న యుపకారములు నాతలంపునకు వచ్చుటచే మిమ్మును జంప నాకు బుద్ధిపుట్టకున్నది చుఁడీ. మీరు కృతఘ్నులనియు నాయెడల స్నేహము లేనివారనియు దిగవిడుచుటయే మిమ్ము వధించుట యగుచున్నది. వేఱు వధ మక్కఱలేదు' అనెను. ఇట్లు రావణుఁడు చెప్పఁగావిని యా శుకసారణు లిరువురును లజ్జనొంది రావణుని 'జయజయ' అనిపొగడి యంత వెడలిపోయిరి అంత రావణుఁడు తనసమీపమున నున్న మహోదరునిఁ జూచి, 'రాజనీతియందు మిక్కిలియుఁ బండితులయిన చారులను నాయొద్దకుఁ దీసికొనిరమ్ము' అని యానతిచ్చెను. అట్లు రావణుఁడు చెప్పఁగానే మహోదరుఁడు వేగులవాండ్రను శీఘ్రముగా వచ్చునట్లాజ్ఞాపించెను. అంత వేగులవాండ్రు రాజాజ్ఞచొప్పున వేగిరమున వచ్చి యంజలిగీలించి 'జయజయ' అని యాశీర్వదించి కొలిచియుండిరి. రాక్షసేశ్వరుఁ డగు రావణుఁడంత విశ్వాసపాత్రులును శూరులును శత్రువులకు భయపడనివారును భక్తిగల వారునగు నాచారులనుజూచి 'మీ రిచ్చటనుండి రామునొద్దకుఁ బొండు. పోయి యతఁడు చేయవలసినదిగా నిశ్చయించి యున్నకార్యమేది యని పరీక్షింపుఁడు. అట్టి నిశ్చయము శిథిలమైనయెడల నతనిని బెదరింతము. మంత్రులలో నతని కంతరంగభూతులును ప్రీతితోఁ గలసిమెలసి యున్నమిత్రులు నగువా రెవ్వరో వారిని గూడఁ బరీక్షింపుఁడు ఆమైత్రియు శిథిలమైనయెడల వారిని నతనినుండి వేఱుపఱుతము. అతఁ డెట్లు నిదురపోవుచున్నాఁడు ఒంటిగనా? మెలఁకువగలిగి పెక్కండ్రు గలసి కాచుచుండఁగనా? ఒంటిగ నిదురించునేని యుద్ధము నడపవచ్చును. ఎట్లుమేలుకొనియున్నాఁడు? చింతాకులుఁడై యా? ఆకులతలేకయా? ఆకులుఁడగునేని పయిఁబడి కొట్టవచ్చును. ఇంకను నేమిచేయనున్నాఁడు? పట్టణమును కొంతకాలము జాగుచేసి ముట్టడించునా? ఇప్పుడే యట్లుచేయునా? జాగుసేయునేని యట్లె సాగునట్లు

క్రమముగా వంచింపవచ్చును. మీరు ప్రచ్ఛన్నులై యుండి నేను చెప్పినదంతయు, అన్ని విధముల చారులందఱును తెలిసికొని రావలయును. నిపుణులయిన రాజులు, చారనిమూలముగా, శత్రువు తెఱంగంతయుఁ బూర్ణముగా నెఱిఁగి యుద్ధమున స్వల్ప యత్నముచే వానింబట్టి రూషింతురు' అనెను. అంత నా వేగులవాండ్రు రావణునితో నట్లు చేసెదమని చెప్పి మిక్కిలియు సంతుష్టులయి శార్దూలుని మున్నిడుకొని రాక్షసేశ్వరుఁడగు రావణునకుఁ బ్రదక్షిణము గావించిరి. అట్లాచారులు మహాధీరుండగు నా రాక్షసోత్తమునికిఁ బ్రదక్షిణము సేసి తోడనే రాముఁడును లక్ష్మణుఁడు నుండు చోటికిఁ బోయిరి. ఆ చారులు మఱియొక వేషము దాల్చిపోయి సువేలపర్వతముసమీపమున సుగ్రీవ విభీషణులతోఁ గూడియున్న రామలక్ష్మణులను జూచిరి. వారు ఆ రామలక్ష్మణులను ఆ వానర సేనను జూడఁగానే భయమున విలవిలఁబోయిరి. ధర్మాత్ముఁడగు రాక్షసేంద్రుఁడు విభీషణుఁడు ఆ చారులను గనుఁగొనెను. వా రా సేనయందుఁ దిరుగుచుండఁగా నాకస్మికముగా విభీషణుఁడుగని తర్జించెను. శార్దూలుం డొక్కనిని మాత్రము మిక్కిలియు దుష్టుఁడయిన రాక్షసుఁడని విభీషణుఁడు వానరుల చేతికి పట్టియిచ్చెను. వానరు లా శార్దూలుని చావఁగొట్టుచుండఁగా రాముఁడు వానిని విడిచిపుచ్చెను. రాముఁడు దయచేత నితరచారులగు రాక్షసులనుగూడ వానరులు కొట్టుటనుండి విడిచిపుచ్చెను. ఆ చారులు, అట్లు మిక్కిలి చుల్కనిగతియుఁ బరాక్రమమును గల యా వానరులు తమ్ముం బట్టి పీడింపఁగా నిట్టూర్పులు పుచ్చుచు మనస్సుదిటతప్పి మరల నట్టకేలకు లంకను జేరిరి. అంతఁ బరరాష్ట్రములందలి వృత్తాంతములను దెలియుటకై యెల్లప్పుడు బయటిదేశములందు సంచారము చేయుచుండు మహాబలవంతులయిన యా చారరాక్షసులు రావణునియొద్దకుఁ బోయి రాముఁడు భయంకరమగు సైన్యముతో సువేలపర్వతముసమీపమున నున్నవాఁడని తెలియఁజేసిరి. ఇది యిరువదితొమ్మిదవసర్గము.



శార్దూలాదులు రావణునితో రాముఁడు వానరవీరసహితుఁడై సువేలాద్రిప్రాంత విడిసి యున్నాఁడని చెప్పుట.

అంత నా శార్దూలాదిచారులు రాముఁడు కలఁచి వుచ్చరాని మహాసైన్యముతో సువేలపర్వతమునొద్ద విడిసియున్నవాఁడని లంకాధిపతి యగు రావణునకుం జెప్పిరి. రావణుఁడు చారులవలన మహాబలుం డగు రాముఁడు వచ్చినాఁడని విని కొంత భయమునొంది శార్దూలునింజూచి 'శార్దూలా! నీముఖకాంతి యెప్పటివలె లేదు. మిక్కిలియు దీనుఁడవై యున్నావు. క్రుద్ధులయిన శత్రువులబారిం జిక్కవుగదా. వారికిఁ జిక్కుటచే వారిస్వరూపము తెలియదయ్యెనా యేమి?' యని యడిగెను. ఇట్లు రావణుం డడుగఁగా నపుడు శార్దూలుఁడు తాను వానరులచే పడినపాట్లకు భయమున

నవయవములు విరవిరఁబోవఁగా ఆరాక్షసునింజూచి మెల్లనిమాటల 'రాజా! ఆ వానరోత్తముల రహస్యములను కనుఁగొనుట వేగువాండ్రకు శక్యము గాదు. వానరులు తమంతటనే మిక్కిలి పరాక్రమవంతులు, మహాబలవంతులు; మీఁదు మిక్కిలి రామునిచేత రక్షితులుంగావున వారితో మాటాడుటయే శక్యముగాకున్నది. ఇఁక వారలను బరీక్షించుట యెక్కడిది? అది లభ్యముగాదు. నలుప్రక్కల నెటుచూచినను పర్వతాకారులగువానరులు మార్గంబునకుఁ గాపై కాచియున్నారు. కనుకన్ నా సేనలోఁ జొచ్చితి నింతే. మఱియెచ్చటను జూడనుగూడలేదు. ఇంతలోపలన్ నన్నుఁ గనుఁగొనిరి. ఆవానరసేన వేగుచూచుటకు నలవిగానిది. విభీషణునిమంత్రులగు రాక్షసులు నన్ను బలాత్కారమునఁ బట్టికొని బహువిధముల నేలం బొరలించిరి. మఱి బలవంతులగు వానరులు నన్నుఁజూచి సైఁపలేక, పెట్టిదముగా మోఁకాళ్లఁదన్నియుఁ బిడికిళ్లం బొడిచియు, పండ్లంగొఱికియు, నఱచేతఁ జఱచియు, నిట్లువేధించి నాసైన్యముచుట్టును నన్నుఁదీసికొని చుట్టించిరి. అట్లు సర్వాంగములు నెత్తుటం దోఁగి మూర్ఛిలి తెప్పిఱియు నింద్రియములు కళవళించుచున్న నన్ను వానరులు చావఁగొట్టుచు సైన్యమునందంతటను 'చారుఁడు వీఁడుచారుఁడు' అని చాటుచుఁ ద్రిప్పి రాముఁడు కొలువున్నచోటికిఁ గొనిపోయిరి. నేను చేతులుమొగుడ్చుకొని రక్షింప బతిమాలుకొనుచుం బోయితిని. అంత రాముఁడు నన్నురక్షించెను. ఇట్లు అదృష్టవశమున బ్రతికివచ్చితిని. రాముఁడిదిగో, కొండలచేతను బాడలచేతను సుహాసముద్రమును బూడ్చి గట్టగట్టి దాఁటి సాయుధుఁడై వచ్చియున్నాఁడు. ఇఁక శీఘ్రముగానే లంకాద్వారమునకు రాఁగలఁడు. రాముఁడు గరుడవ్యూహముగాఁ బన్నియున్న వానరసైన్యముచే నంతటను బరివృతుఁడై నన్ను విడిచిపుచ్చి యిఁక మిక్కిలి తేజము దీపింపఁ దప్పక లంకాపురిపై నెత్తివచ్చుచున్నాఁడు. రాముఁడు త్వరలోనే యుందుప్రాకారము నాక్రమించును. నీవు రామునకు సీతనిమ్ము. లేక చక్కఁగా యుద్ధమునైనఁ గావింపుము. శీఘ్రముగా నీరెంట నేదయిననొకటి సేయుము.' అనెను. అంత రాక్షసాధిపతియగు నారావణుఁడు శార్దూలుఁడు చెప్పినదివిని మనస్సున నాలోచించి, మిక్కిలియు గొప్పవాక్యమున నాశార్దూలునితో 'సీత నిమ్మనెదవా? దేవతలును గంధర్వులును దానవులును ఒక్కపెట్ట నన్నెదుర్కొని యుద్ధముసేసినను, నాకు సర్వలోకములవలనను భయము గలిగినను, రామునకు సీతనెంతమాత్రమిచ్చ్యను' అనిచెప్పి మరల నమ్మహాతేజుఁడు వారలతో 'నీవు వానరసేననంతయు చక్కఁగా చూచితివిగదా. అందు శూరులగు వానరు లెవ్వరు? సౌమ్యా! శార్దూలా! అందుఁ జెనకరాకున్న వానరులయాకారము లెట్లుండును? వారి ప్రభావము లెట్టివి? వారెవ్వరికొడుకులు? ఎవ్వరిమనుమలు? వారల భావమంతయుఁ నున్నదియున్నట్టుగాఁ జెప్పుము. నీ వట్లుచెప్పఁగా ఆవానరులబలాబలములనెఱింగి, వారలవిషయమై చేయవలసినదానిని దెలిసికొనెదను. యుద్ధము సేయఁగోరువారలు అవశ్యము శత్రులబలమును దెలిసికొనవలయును' అనెను. అంత నుత్తమ

వారుఁడగు శార్దూలుఁడు రావణుఁ డట్లడిగినంతట నతనికిఁ జెప్పఁబూనినవాఁడై, ‘రాజగు సుగ్రీవుఁడు ఋక్షరజునికొడుకు, మిక్కిలియు దుర్జయుఁడు. * జాంబవంతుఁడను నితఁడు గద్గదునికొడుకు. గద్గదునికొడుకు మఱియొకఁడు ధూమ్రుఁ డనువాఁడు గలఁడు. యుద్ధమున నక్షాదిరాక్షసులను వెక్కండ్రను తానొక్కఁడే చంపిన హనుమంతుఁడు ఎవ్వని పుత్త్రుఁడో యా కేసరి యనువాఁడు బృహస్పతిపుత్త్రుఁడు. రాజా! † ధర్మాత్ముఁడును వీర్యవంతుఁడు నగు సుషేణుఁడును ధర్మదేవతపుత్త్రుఁడు. రాజా! ఇందు, సౌమ్యుఁడగు దధిముఖుఁ డను వానరుఁడు చంద్రునిపుత్త్రుఁడు. సుముఖుఁడును దుర్ముఖుఁడును వేగదర్శియు ననెడి యీవానరు లొక్కొక్కరును ‡ వానరరూపమున బ్రహ్మచే సృజింపఁబడిన మృత్యువే యన మృత్యుసమానులై యున్నారు. ఇది నిజము. మఱియు వానరసేనాపతియగు నీలుఁడు అగ్నిదేవునికొడుకు. ఇందు మున్ను కేసరిపుత్త్రుఁడని చెప్పఁబడిన హనుమంతుఁడనువాఁడు వాయుదేవుని ఔరసపుత్త్రుఁడు. ఎవ్వరికిని జెనకం దరముగానివాఁడై బలవంతుఁడును యౌవనవంతుఁడు నగునంగదుఁడు దేవేంద్రునిమనుమఁడు. బలవంతులగు మైందద్వివిదు లిరువురును అశ్విదేవతలకొడుకులు. ఇందు గజుఁడును, గవాక్షుఁడును, గవయుఁడును, శరభుఁడును, గంధమాదనుఁడును, ఈయైదుగురును ప్రళయకాలాంతకునకు సాటియగువారు. వీరలు యమునికొడుకులు. ఇట్లు శ్రీమంతులును దేవతలకుఁ బుట్టినవారలును యుద్ధంబునకుఁ గాలుద్రవ్వుచుండు మహాశూరులును నగువానరులు పదికోటులున్నారు. వీరలు పుట్టినచోటు మొదలగుతక్కినవిశేషములు చెప్ప నాకలవిగాదు. ఖరునిని దూషణునిని త్రిశిరునిని జంపిన యీరాముఁడు దశరథుని కుమారుఁడు, సుందరమయిన యవయవములకుదిరికగలవాఁడు, యౌవనవంతుఁడు. విరాధునిని యమునింబోలెడి కబంధునిని వధించినట్టి రామునకుఁ బరాక్రమంబున సాటియగువాఁడు భూతలమున నెవ్వఁడును

* జాంబవంతుఁడు బ్రహ్మ యావులింతవలనఁ బుట్టినవాఁడయ్యు, గద్గదునిచేఁ బోషింపఁబడుటచే పాంచాలీన్యాయమున గద్గదునికొడుకుగా చెప్పఁబడెనని తెలియునది.

† ఇందులకు ‘సుషేణశ్చాపి ధర్మాత్మా పుత్రో ధర్మస్య వీర్యవాన్’ అనిమూలము. ఇట సుషేణుఁడు ధర్మదేవతపుత్త్రుఁడుగా చెప్పఁబడెను. బాలకాండమున ‘వరుణో జనయామాస సుషేణం నామ వానరమ్’ అని సుషేణుఁడు వరుణునిపుత్త్రుఁడుగా చెప్పఁబడెను. ఈ విరోధమెట్లు? అన్నచో నావరుణుఁడే యిట ధర్ముఁడని చెప్పఁబడెనని గ్రహింపవలయును. లేక శార్దూలుఁడు భయముచే కలవరపడియున్నందున మఱియొకవిధముగా నిది వినియుండును. లేక యీసుషేణుఁడు మఱొకఁడనియుఁ గొందఱు చెప్పెదరు. ఇట్లై తక్కినయెడలఁ దెలియునది.

‡ ఇందులకు ‘మృత్యుర్వానరరూపేణ నూనం సృష్టః స్వయంభువా’ అని మూలము. వీరు వానరరూపమున బ్రహ్మచే సృజింపఁబడిన మృత్యువులుగా అనఁగా మృత్యువు పుత్రులుగానున్నారని యర్థాంతరము.

లేఁడు. జనస్థానమునం గల రాక్షసుల నెల్ల వారిని నొక్కఁడే వధించినట్టి మహాశూరుండగు రాముని గుణములను వర్ణింప భూమియం దేమనుష్యునికిఁగాని యలవిగాదు. ఇందు, ధర్మాత్ముండగు లక్ష్మణుఁడును దశరథునికుమారుఁడు. మేటియోధుండగు మిన్నవాఁటివాఁడు. అతని బాణములబారిం బడి దేవేంద్రుఁడయినను జీవింపఁజాలఁడు. ఇందు శ్వేతుఁడును జ్యోతిర్ముఖుండు ననెడి యీ యిద్దఱును సూర్యపుత్త్రులు. వరుణునకు మఱియొక పుత్త్రుఁడు హేమకూటుండను వానరుఁడు గలఁడు. వీరుఁడును వానరోత్తముఁడునగు నలుఁడు విశ్వకర్మకుఁ బుట్టినవాఁడు. ఇందు, వానరులలో పరాక్రమవంతుఁడును బలవంతుఁడునగు సుదుర్ధరుఁడు వసుపుత్త్రుఁడు. లంకారాజ్యమును రామునివలనం బడసి యతనికి హితము సేయుటయం దాసక్తుఁడై యున్న రాక్షసశ్రేష్ఠుఁడు విభీషణుఁడు నీకుఁ దమ్ముఁడుగాన యతనిజన్మాదులు చెప్పవలసినది లేదు. సువేలపర్వతమునొద్ద విడిసియున్న యీ వానరసైన్యము తెలుఁగంతయు నిట్లు సంకేతింగించితిని. ఇఁక మిగతకార్యమునకు దేవరయే ప్రమాణము' అనెను. ఇది
* ముప్పదియవసర్గము.

రావణుఁడు మాయావి యగువిద్యుజ్జిహ్వునిచే ఖండితమయినరామశిరస్సును, మోపెట్టఁబడిన ధనుస్సును, సీత మున్ను హనుమంతునిచేఁ బంపిన చూడామణిని మాయచే నిర్మింపఁజేసి సీతకుఁ జూపుట.

అంత, శార్దూలాదిచారులు, రాముఁడు కలంచి పుచ్చరాని మహాసైన్యముతో సువేలశైలమునొద్ద విడిసి యున్నాఁడని లంకాధిపతియగు రావణునకుఁ జెప్పిరి. రావణుఁడు మహాబలుఁడగు రాముఁడు వచ్చియున్నాఁడని చారులవలన విని, కొంచెము భయమునొంది, మంత్త్రులనుజూచి, 'మన కాలోచింపవలసినకాల మిదె వచ్చినది. కావున మంత్త్రులును నీతికుశలులు నగురాక్షసులందఱును, శీఘ్రంబున నిట వత్తురు గాక' యని యాజ్ఞాపించెను. ఆరావణుఁ డట్లాజ్ఞాపించుటనువిని మంత్త్రులెల్ల వేగ మతనికడకువచ్చిరి. అంత నతఁడు మంత్త్రులతోఁగూడ నాలోచనము సేయువాఁడయ్యె. అంత దుర్ధర్షుఁడగు నారావణుఁడు, రాముఁడు సమీపించి వచ్చినపిదప చేయుట కేది యుచితమో చక్కఁగా నాలోచనము సేసి, మంత్త్రులను వీడుకొలిపి తనగృహమునకుఁ బోయెను. అంత మహాకాయుఁ డగు నారావణుఁడు మాయలందు నిపుణుఁడును మహాబలుఁడు నగువిద్యుజ్జిహ్వుఁ డను రాక్షసునిఁ బిలిచి యతఁడు

* ఇట చెప్పఁబడిన వానరజన్మవిధము, ఆదిగా బాలకాండమునఁ జెప్పఁబడినదానికి విరుద్ధముగా నుండుటచేతను, ఈసర్గము లేకపోయినను పూర్వోత్తరకథ యొకఁగూడియుండుటచేతను, ఈసర్గము కల్పితమని కొంద అందురు.



1416. రావణుండు రామునిమాయాశిరస్సును సీతకుజూపుట; సీత వ్యసనపడుట.

తన వెంటరా, సీతయుండుస్థలమునకుఁ బోయెను. రాక్షసవరా జగు రావణుండును మాయల నెఱింగిన విద్యుజ్జిహ్వునిం జూచి 'ఘనము మాయ నేసి జనకరాజసుతను సీతను మోసపుత్తము. రాక్షసా! నీవు మాయచేత రామునిశిరము నొకటిని జేసి, దానిని, బాణముతోఁ గూడిన మహాధనువునుం దీసికొని నాయొద్దకు రమ్ము' అనెను. రావణుఁ డిట్లు చెప్పఁగా రాక్షసుఁడు విద్యుజ్జిహ్వుఁడు 'అట్లె చేసెద' ననెను. అందులకు నా రాక్షసరాజు సంతుష్టుఁడై యతని కొకవిలువగల భూషణము నొసంగెను. మహాబలుఁడగు నా రాక్షసాధిపతి రావణుఁడు, సీతను జూడ నువ్విళ్లూరుచు నయ్యశోకవనమునకే పోయెను. అంత కుబేరునితమ్ముఁ డా రావణుఁడు దుఃఖమున కెంతమాత్రము దగనిదయ్యు దుఃఖితయై మొగము వాంచి శోకముపాలై భూమిపయిం గూర్చుండి భర్తనే ధ్యానముసేయుచు భయంకరాకారలగు రాక్షసస్త్రీ లిటు నటు గాచుచుండఁగా నశోకవనికయం దున్న సీతం గాంచినవాఁడయ్యె. (నిండుచందురునివంటి నిమ్మొగంబుగల యాసీత రాక్షసస్త్రీలచేతం బరివృతయై, ఉత్పాతమేఘసమూహములచేత నావరింపఁబడిన చంద్రరేఖవలెఁ జూపట్టుచు మంగళార్థముగాఁ దాల్చినట్టి యుత్తమభూషణములు గొన్నిటిచేమాత్ర మలంకృతయై, గాలి యొగురఁగొట్టఁగా నల్లలాడు పూఁదీఁగవలె నిటునటు దిరుగుచు, కొంతసేపు రామునిం బొందినట్లు సంకల్పించికొని హర్షమును, కొంతసేపు రామునిఁ బాసినది దలంచుకొని శోకమునుం బడుచు, విషాదమునకు వేఱు తెఱంగై, సేతువులన స్తిమితయైయున్న గంగానదివలె దుఃఖాతిశయమువలన నేమియుం దోఁచక స్తిమితయై యుండెను.) అంత రావణుఁడు సీతను సమీపించిపోయి మంచి సంతోషవార్తను జెప్పువానివలె *నటించుచు, నా చెలువనుజూచి మిక్కిలి తెగడం పయిన యీ మాటను జెప్పువాఁడై †'కల్యాణీ! నే నెంత మంచిమాటల నడుగుకొనుచున్నను, నెవ్వనియాశ్రయము నమ్మి నన్నట్లు నిష్ఠురము లాడితివో ఆ ఖరాదులనువధించి నాతో వైరముగొన్న నీ పెనిమిటి యా

---

* ఇట వాస్తవార్థ మిట్టిది:—రావణుఁడు సీతాదేవిని స్పష్టముగా దేవతయని తెలిసియు, రాముని చేతులార వధముఁ గోరియు, రాముఁడు రావణునితోడ విరోధము పెట్టుకొని మృతుఁడయినాఁడని రాక్షసులను మోసపుచ్చుందలఁచి దేవి నట్లు మోసపుచ్చుటకుంబోలె శ్రీరాముని మాయాశిరస్సు మొదలయినవానిని చూపి, రాముని హతునిగా శంకించి మోసపోయిన సీతాదేవిని రహస్యమున ప్రియవచనముల నాశ్వాసించుచున్నాఁడు. 'ఉపసృత్య తత స్సీతాం ప్రహర్షం నామకీర్తయన్। ఇదంచ వచనం ధృష్ట మువాచ జనకాత్మజామ్' ఇట 'ధృష్టంవచనమ్' అనఁగా ఇతరరాక్షసులబుద్ధికి ధృష్టముగా నుండు వచనము-సీతకు సంతోషకరములయినవి యనుట. అట్టిమాటలను జెప్పినాఁ డనుట.

† ఇందులకు మూలము. 'సాంత్వ్యమానా మయా భద్రే యముపాశ్రిత్యవల్గసే। ఖరహన్తా సతే భర్తా రాఘవ స్సమరే హతః' వాస్తవార్థము.—(సాంత్వ్యమానా) రామునికి హాని యేమియు లేదని నే నూరడించుచున్నను (యముపాశ్రిత్యవల్గసే) ఎవ్వని నుద్దేశించి దుఃఖమునఁ బరుగిడుచున్నావో, (ఖరహన్తా సతే భర్తా సమరే హతో భవ) ఖరుని జంపినయట్టి నీమగఁడు సమరహతుఁ డయినాఁడా, లేదనుట. కాన దుఃఖమును బొందకు మనుట.

రాముఁడు, నా పగదీఁడు, యుద్ధమున హతుఁడయ్యె.*నీ కుండిన యాధారమునంతయు మూలముట్టుగఁ ద్రుంచివైచితిని. నీకావరమునంతయు రూపుమాపితిని. ఇఁక నాప్రార్థనగూడ నక్కఱలేదు. నీ వ్యసనము చేతనే వేఱుగతిలేక నీవు నాకు భార్యవు కాఁగలవు. †మూఢురాలా! ఇఁక నీబుద్ధి విడువుము. చచ్చినవానితో నేమిపని? కల్యాణీ! నా భార్యలకందఱికిని నీశ్వరివై యుండుము. అల్పపుణ్యురాలవు కాన యింతవఱకును పురుషార్థము మాలియున్నదానవు. ఏమియుఁ దెలియక పోయినను నన్నియుఁ దెలిసినట్లు నెన్నుకొనెదవు. సీతా! వృత్రాసురుండు చచ్చినట్లు ఘోరముగా నీమగఁడు రాముఁడును జచ్చెను. ‡ఆవిధము వినుము. రాముఁడు నన్నుఁ జంపుటకై వానరేంద్రుఁడు సుగ్రీవుఁడు తీసికొనివచ్చిన మహాసైన్యము బలసిరాఁగా, §సముద్రతీరమునకు వచ్చినాఁ

---

*ఇందులకు ' ఛిన్నం తే సర్వతో మూలం దర్పస్తే నిహతో మయా। వ్యసనేనాత్మనస్సీతే మమ భార్యా భవిష్యసి ' అని మూలము. (హే సీతే) ఓసీతా! (ఆత్మనః) నీయొక్క (వ్యసనేన) వ్యసనమను కారణముచేత (తే) (త్వయా) నీచేత, (తే మమ) నీభృత్యుఁడనయిన నాయొక్క (దర్పః) గర్వము, (మయా) లక్ష్మితోఁగూడ (సర్వతో నిహతః) సర్వప్రకారముల హతమయ్యెను. (మూలం) లక్ష్మిరాకకు నిమిత్తమైనదియు, (ఛిన్నమ్) ఛిన్నమైనది. కాఁబట్టి, [భార్యా - (భర్తవ్యా) - భవిష్యసి - (రామేణైవ)] రాముని చేతనే భరింపఁదగినదానవు కాఁగలవు. కాఁబట్టి దుఃఖమును బొందకుమా. నీవు వ్యసనపడుటచేత నీ భృత్యుఁడనైన నాగర్వమును సంపదను సర్వప్రకారముల నీవు హతముగావించితివి. లక్ష్మిరాకకు మూలమైనదానిని ద్రుంచితివి. ఇఁక నిన్ను నాకు భరింపనలవిగాదు. రాముఁడే నిన్ను భరింపఁగలఁడు కాన దుఃఖింపకు మనిభావము.

† ఇందులకు 'విసృజేమాం మతిం మూఢే కిం మృతేన కరిష్యసి। భవస్వ భద్రే భార్యాణాం సర్వాసామీశ్వరీ మమ ' అనిమూలము. వాస్తవార్థము:—(హే భద్రే) కల్యాణీ (అమూఢే) సర్వజ్ఞురాలా! (ఏతాం) మధ్యకల్పితమైన రామవిపత్తును గుఱించిన యీ, (మతిం) బుద్ధిని, (విసృజ్య) విడిచి—రామునికి నిజముగా విపత్తి గలిగినదని బుద్ధిలోఁ దలంపక యనుట. (మమ మద్భార్యాణాంచ) నాకును నా భార్యలకును, (ఈశ్వరీభవ) ఈశ్వరివి - నియమించుదానవు-గమ్ము. (అల్పపుణ్యే) అల్పపుణ్యుఁడును, (నివృత్తార్థే) నష్టమైన పురుషార్థము గలవాఁడును, (పండితమానిని) పండితునిగా తన్నుఁదా నెన్నుకొనువాఁడును, (మూఢే) మూఢుఁడును, (మృతే) మృతకల్పుఁడును, ఇట్టి విశేషణములతోఁ గూడినవాఁడునగు, నాయందు (కృపయా) అని శేషము-కృపచేత, (కిం వకరిష్యసి) ఇట 'కిం' శబ్దము యిష్యర్థకము—ఇట్లు చేయవేని-దుఃఖము విడువవేని యనుట. (అహాం సద్యోమరిష్యామి) అని శేషము— నేను తోడనే చచ్చెదను. అనియర్థము.

‡ ఈ రాక్షసస్త్రీలు ఎందుకు రామునికి విపత్తి కలిగెనని చెప్పుచున్నారు? అనియాశంకించి యందులకై యితఁడు చెప్పుచున్నాఁడు. 'శృణు భర్తృవధం సీతే ఘోరం వృత్రవధం యథా' అనిమూలము. వాస్తవార్థము.—(భర్తృవధం) భర్తయొక్క వధమునుగుఱించినమాటలను—భర్త వధింపఁబడినాఁడన్న మాటలను, (త్వం శృణు) నీవే వినుము. నే నిట్టికల్ల మాటలను వినసహింపనని శేషము.

§ రాముఁడు వధింపఁబడినాఁడని రాక్షసస్త్రీలు చెప్పినమాటలు అసంగతములని 'సముద్రముతీరము వద్ద' అనుట మొదలుగా 'నెత్తుటందోఁగి దుమ్ముబ్రుంగియున్న యాతనిశిరము నిట తేఁబడినది' అను

డఁట. అంత రాముఁడు, సముద్రము నుత్తరతీరమున సేన సైన్యములో దానికి రా
రాపుగలుగ, సూర్యుఁడస్తమించుచుండఁగా విడిసెను. ఆ సైన్యమంతయు దారినడచి
యలసియుండుటచే విడిసినదై యర్ధరాత్రమున సుఖనిద్రఁ జెందియున్నపుడు మొదట
చారులముఖమున వారందఱి జాడలన్నియుఁ గనుఁగొంటిమి. రాముఁడును లక్ష్మణుఁడునున్న
యా వానరసైన్యమంతయు ప్రహస్తుఁడు నాగొప్పసైన్యమును దీసికొని రాత్రియందు
హతము గావించెను. రాక్షసులు అడ్డగత్తులను గుదియలను చిన్నచక్రములను బెద్దయినుప
పదండములను, ఖడ్గములను; బాణసమూహములను, శూలములను, ప్రకాశించుచున్న
వై యినుపచీలలుగల గదలను, దండములను, స్థూలాగ్రములయిన గదలను, ఈఁటె
లను, పెద్దచక్రాయుధములను, ముసలములను వానరులపయి నెత్తియెత్తి వేలకొలఁది
ని ప్రయోగించిరి. అంత యుద్ధంబులఁ బగవారిం జెక్కుఁ బ్రహరించువాఁడును. కృత
హస్తుఁడు నగు నా ప్రహస్తుఁడు ఎంతమాత్రమును జాగుసేయక పెద్దఖడ్గమునుగొని
నిదురించుచున్న రామునిశిరమును ఖండించెను. విభీషణుఁ డాకాశమున కెగిరిపోవఁ
జూడఁగా రాక్షసులు దైవికముగా నొడిసిపట్టుకొనిరి. లక్ష్మణుఁడును తక్కినవానరులం
దఱును, దిక్కులకుఁ బలాయితులయిరి. సీతా! ఇప్పుడు వానరాధిపతియగు సుగ్రీవుఁడు
కుత్తుక విఱిగిపడియున్నాఁడు. హనుమంతుఁడు హనువుపగిలి రాక్షసులచే హతుఁడై
పడియున్నాఁడు. అంత జాంబవంతుఁ డెగిరిపోవనుండఁగా యుద్ధమున నతని మోఁకా
ళ్లను విఱుగఁగొట్టి పోనియ్యరైరి. అంత రాక్షసు లతనిని పెక్కు లడ్డగత్తులచే ఖండిం
పఁగా నఱుకంబడి కూలినవృక్షమువలె నున్నాఁడు. పెనుకాయంబులుగలిగి పగవారిని
జంపుదిట్టలగు మైందద్వివిదు లనెడి వానరతిలకుల నిద్దఱును, రాక్షసులు కటిస్థానమున
ఖడ్గముచే ఖండింపఁగా, నెత్తుటం దొప్పదోఁగి నిట్టూర్పులు పుచ్చుచు, రోదనము సే
యుచుఁ బ్రాణములు విడిచిరి. పనసుఁడు పనసపండువలె, చిత్రవిధముగా ఖండింపఁ
బడి నేలంబడియున్నాఁడు. దరీముఖుఁడు, పెక్కుబాణములచే ఛిన్నుఁడై యొకగుహ
యందుఁ బడియున్నాఁడు మహాతేజుఁడగు కుముదుఁడు బాణములచే ప్రాణము
లెడలి నిశ్శబ్దముగా నున్నాఁడు. రాక్షసులు తలపడి పెక్కుబాణములేసి ఛేదింపఁ
గా, అంగదుఁడు నెత్తురులు గ్రక్కుచు బాహుపురులు తూలిపడ నేలంబడినాఁడు.
పరుండి నిదురించుచుండిన వానరులు కొందఱు ఏనుఁగులచేత త్రొక్కంబడియు రథ
సమూహములచే చదుపంబడియు చిందరవందరలయిరి. మఱికొందఱు వాయువును
రవళ్లచే మేఘములవలె అశ్వముల త్రొక్కుళ్లచే నలఁగినవారయిరి. మఱికొందఱు
కొట్లువడుచు దిగులుగొని నలుగడల పరుగిడఁగా, రాక్షసులు, సింహములు మహాగజం
బులనుం బోలె, వారి వెనుదగిలి ప్రహరించి కూల్చిరి. కొందఱు వానరులు సముద్ర

మఱు రాక్షసస్త్రీలు చెప్పినమాటలనే [illegible]దించుచున్నాఁడని తెలియువది. 'అయితే రాక్షసస్త్రీలాడిన
మాటలు సర్వవిధముల మిథ్యయేనా!' అని సీత యడుగఁగా 'కాదు నిన్ను మోసపుచ్చుటకై రాక్షసు
లచేత మాయచే రామశిరస్సు [illegible] కల్పింపఁబడె'నని చెప్పినాఁడని తెలియువది.

మూఁబడిరి. కొంద ఱాకాశమున కెగసిపోయిరి. ఎలుఁగుబంట్లు సైతంబగు వానరవ్యూహ
మము నాశ్రయించి వృక్షములనారోహించినవి. మఱియుఁ బెక్కండ్రు రాక్షసులు, స
ముద్రతీరప్రదేశములందును, పర్వతములందును, వనములందును, వానరులను
వెదకి వెదకి పెక్కండ్రనుబట్టి చంపిరి. ఇట్లు నా సైన్యము నీభర్తను నతనిసేన
ను జంపిరి. నెత్తుటందోఁగి దుమ్ముగ్రుంగియున్న రామునిశిరస్సునుగూడ నిదిగో తె
చ్చియున్నారు' అనెను. అంత మిక్కిలియు దుర్ధర్షుండగు రాక్షసరాజు రావణుఁడు,
సీత వినుచుండఁగా, దాపుననున్న * యొక రాక్షసిం జూచి, 'ఓసీ! యుద్ధరంగమునుం
డి రామునిశిరస్సు నిచటికిఁ దానై తెచ్చి పెట్టిదంపుకార్యమును గావించిన రాక్ష
సుని విద్యుజ్జిహ్వునిఁ దోడ్కొనిరమ్ము' అనెను. ఆరాక్షసి పోయి రావణుఁ డానతిచ్చి
నది చెప్పినపిదప విద్యుజ్జిహ్వుఁ డారామునిశిరస్సును ధనుస్సునుం దీసికొనివచ్చి తల
వాంచి నమస్కరించి రావణునియెదుట నిలుచుండెను. అంత రాక్షసరాజగు రావణుఁ
డు పెనుజిహ్వగలిగి సమీపమున నున్న విద్యుజ్జిహ్వునిఁజూచి 'సీతయెదుట శీఘ్ర
మున రామునిశిరస్సును నుంపుము. ఈ దరిద్రురాలు తన పెనిమిటికిఁ గలిగిన కడపటి
యవస్థను (మరణమును) చక్కఁగాఁ జూచుఁగాక' యనెను. ఇట్లతఁడు చెప్పఁగా రా
క్షసుఁడగు విద్యుజ్జిహ్వుఁడు చూచుటకు నింపుసేయు నారామునిశిరస్సును సీతముం
దటఁ బెట్టి వేగ నవ్వలికిఁ దొలఁగియుండెను. అంత రావణుండును ముల్లోకములఁ
బ్రసిద్ధంబై తేజంబు దొలఁకుచున్న యా మహాధనుస్సును విద్యుజ్జిహ్వుని చేతినుం
డి లాఁగికొని, సీతనుజూచి 'అల్లెత్రాటితోఁ గూడిన యీధనుస్సు నీరామునిది ఇది
గోచూడుము. ప్రహస్తుఁడు కేవలమనుష్యుఁడైన యారాముని రాత్రి వధించి
దీని నిచ్చటికిఁ దెచ్చినాఁడు' అనెను. ఆరావణుఁడు విద్యుజ్జిహ్వుఁడును దానును వరు
సగా రామునిశిరస్సును ధనుస్సును నొక్కచెట్ట సీతముందట నేలవైచి పాతివ్ర
త్యంబున యశస్సుగాంచిన విదేహరాజసుతను ఆసీతనుజూచి † 'ఇఁక నాకు వశము
గమ్ము' అనెను. ఇది ముప్పదియొకండవసర్గము.

సీత మాయారామశిరస్సును జూచి వలవించుట.

ఆసీత యారాముని శిరస్సును ఉత్తమంబగు నాధమువును జూచి, హనుమంతుఁ
డు మునుపుచెప్పిన రామసుగ్రీవులసంబంధమును రావణుని మూలముగాను నెఱిం

---

* సీత యాశిరస్సునుజూడఁగోరఁగా దానిని దెచ్చుటకై రాక్షసుని బిలుచుటకు రాక్షసి నటుఁ
బంపుచున్నాఁడు. ఇందు 'నీ పెనిమిటి యంతిమావస్థనుజూడుము' అనుట రాక్షసులను వంచించుటకని
తెలియునది.

† ఇందులకు 'భవ మే వశానుగా' అనిమూలము. దీ స్వార్థము.—(మే) నాకు. (అవశాన
గా) అ=విష్ణుఁడగు రామునకు (వశానుగా) వశమును సరించుదానవు. (భవ) కమ్ము - రామునివశమున నే
యుండుము. అనియర్థము. శ్రీ మహేశ్వరతీర్థులు.

గి, రామునికిం దగియున్న యాకన్నుఁగవను, ఆముఖవర్ణమును, ఆముఖమును; ఆతల వెండ్రుకలను, వెండ్రుకలచివరలను, మేలయిన యాచూడామణిని, జాడి ఈ యిడి యాలములన్నింటిచేతను నది రామునితలయేయని గుఱుతెఱింగి మిక్కిలియు దుఃఖితయై కురరివలె పలవించుచు రామునింగూర్చి గైకను మిక్కిలియు నిందించునదై 'కైకేయీ ! కోర్కి యీడేఱినదానవు గమ్ము. రఘుకులమునకెల్ల నానందము గూర్చువాఁ డిదిగో హతుఁడయినాఁడు! నీకోర్కి యీడేఱెఁగా! కలహమే ప్రయోజనముగా నింతలు సేసితివి. ఎంతలా? ఊరు వెడలఁగొట్టునెపమున రాముని జంపనెంచితివి*తుదకు కులమునంతయు హతము సేసితివే! నీవు తలఁచినదానికి విపరీతముగావట్టి కలహమే కులనాశమే ప్రయోజనముగా ఫలించినది. కైకా ! నీవు రాముని నారచీరలుకట్టించి నాతోఁగూడ నడవికిఁబంపితివే! సర్వప్రియకరుఁడగు రాముఁడు నీకంతటియప్రియము నేమిచేసెను' అని నిందించెను. మిక్కిలియు జాలిగొలుపుచున్న యాసీత యిట్లు నిందించి దుఃఖభయములవలన వడవడ వడఁకుచు నఱుకంబడిన యరఁటిచెట్టువలె నేలంబడెను. అంత నాసీత కొంతసేపటికిఁ దెప్పిరి తెలివినొంది యాశిరస్సును మూర్కొని కన్నీరు గ్రమ్ముటచే చక్కఁగాఁ జూచుకొఱకు తనవాలుఁగన్నులను నెఱియ విచ్చుచు, 'అయ్యో! హతనైతినే! మహాబాహూ ! శత్రువును జంపక మరలనని వీరవ్రతమును బట్టినవాఁడవే! నీవ్రత మిట్లు విఫలమయ్యెనా? నీవిట్లు మరణావస్థనొందఁ జూడనయితినో ! విధవనయితినే! మొదట భార్యకు ముందుగా భర్త మరణించినయెడల, నందులకు భార్యయందు గుణములేమియే హేతువు అని చెప్పుదురు. నేను ఇక్క బ్రతికియుండ నాకు ముందుగా నీవు మరణము నొందితివి. ఇట్లగుటకు హేతువు నాయందు గుణములేమియే; కాని మంచి నడవడిగల నీయందలి దోషముగాదు. నాగుణములేమికి నిదర్శనములయునా? † నేను దుఃఖముపయిదుఃఖము నొందుచువచ్చితిని, ఇప్పుడు శోకమహాసముద్రముననే మునిఁగి పోయితినే ! ఏలన, నన్నుఁ గాపాడఁబూనివచ్చినట్టి నీవుగూడ హతుండవయితివే ! మునిఁగినదానుగానా? ఇఁకేమిసేయుదును. రామా! నాయత్తగారు ఆ కౌసల్యాదేవి దూడయందు మిక్కిలి మక్కువగల యావు దూడను బోఁగొట్టుకొని దుఃఖమునొందునట్లు, పుత్త్రుఁడగు నిన్నుఁ బోఁగొట్టుకొన్నదై పరమదుఃఖము నొందఁగలదు. రామా ! అచింత్యపరాక్రమా ! మున్ను నీవు చిరకాలము దీర్ఘాయువైయుందు వన్నజ్యోతిషికులమాట యిప్పు డసత్యమయినది. నీ వల్పాయువయితివి.

---

* కులతంతుభూతుఁడగు రాముఁడు హతుఁడుకాఁగా అతఁడేదిక్కుగాఁ గలిగి తత్పరులైయున్న భరతాదులందఱును హతులయినట్టె. కావున కులమంతయు హతమయినదని భావము.

† వనమునకు వెడలుట మొదటిదుఃఖము, రావణుఁ డపహరించుట అంతకంటె దుఃఖము. ఇప్పుడు భర్తమృతిఁ జెందుట దానికంటె దుఃఖమని భావము.

* అట్లు వారి నబద్ధము చెప్పినవా రనవలెనా? సమస్తభూతములకును కారణభూతుఁడయిన యీ కాలము (పరమాత్మ) నీవు గావించిన దుష్కర్మములను పరిపక్వము సేయు రీతికిఁ దగినట్లుగా భవిష్యదర్థములఁ దెలియు ప్రాజ్ఞుఁ డగు సత్పురుషునికి నిన్ను గుఱించిన ప్రజ్ఞ నశించిపోవుచున్నది కాన యసత్యము చెప్పినవాఁ డగుచున్నాఁడు. నీవు వ్యసనములను వారించుటకు నలయుపాయములెల్లఁ దెలిసిన నిపుణుఁడవు. మఱి నీతిశాస్త్రవేత్తవు. ఇట్లు నిద్రచే కనుఁగొనరాని మృత్యువు నేమఱిపాటున నెట్లు పొందితివి? నీవు సముద్రతీరమునందు విడిసిన యా రాత్రి † క్రూర మును భయంకరము నయిన యా కాళరాత్రి, తామరరేకులవంటి కన్నులుగల నిన్నుఁ జూచి మోహించి నిన్నట్లు కౌఁగిలించి నన్నుండి తటాలున విడఁబాపి యప హరించికొనిపోయినది కాఁబోలు. మహాబాహూ! దిక్కులేని దాననై వాలిఁబుట్టిం చు నన్ను విడిచి భూమిని నాకంటెను బ్రియురాలింబోలెఁ గౌఁగిలించుకొని పరుండి యున్నావే. పురుషతిలకుండగు నీకిది తగునా? వీరా! బంగారుచే రంగారుచు, నీవును నేనునుం గూడి గంధమాల్యములచేత నెప్పుడును బూజించుచు నుండిన యా ధనువు, నాకు మిక్కిలి ప్రియమైన నీ ధనువు, ఇప్పు డిట్లయినదే! అనఘా! నీవు స్వర్గమున సమస్తపితలతోఁ గూడియున్న నా మామగారగు నీ తండ్రితో దశరథమహారాజుతోఁ జేరియున్నావు. ఇది నిశ్చయము. ఇంకుతమును పే స్వర్గము నొందినవారై, గొప్పకా ర్యములు సేయువారికి సత్కర్మములకు ఫలముగాఁ గోరందగిన పదవియం దుండు వారై, పుణ్యులై, యొప్పు నీవంశము వారిని రాజర్షు లగు నిక్ష్వాకుప్రముఖులను నీవు స్వర్గమున విమానస్థుఁడవై చూచుచుందువు. రాజా! పసిదానను, పసితనమునసే నిన్నుఁ జెట్టఁబట్టినదానను, నీకే భరింపఁదగిన దానను, నీయిల్లాలను, నిన్నెపుడెడఁబాయక నీతోఁ గూడనే మెలఁగుదానను, ఇట్టి నన్ను, ఈదురవస్థపాలై యుండఁగా కన్నెత్తి చూడవేల? మఱి మాటాడవేల? కాకుత్స్థా! నీవు వివాహమున నా పాణిని గ్రహిం చునపుడు నాతోఁ గూడ చరించునట్లు ప్రతిజ్ఞ చేసితివే! దానినిప్పుడు స్మరించుకొను

---

* ఇందులకు 'అథవా నశ్యతి ప్రజ్ఞా ప్రాజ్ఞస్యాపి సతస్తవ। పచత్యేవం యథా కాలో భూతానాం ప్రభవో హ్యయమ్' అని మూలము. అచింత్యపరాక్రముఁడగు నీకీ విపత్తియెట్లని శంక రాఁగా 'కాల ము ఈ రాముని కెట్లు నాశము సేయునో యట్లు ప్రాజ్ఞుండైనను ఇతనికి ప్రజ్ఞ నశించుచున్నది. కావుననే యీ విపత్తి' యని యర్థాంతరము.

† ఇందులకు 'తథా త్వం సంపరిష్వజ్య రౌద్ర యాతినృశంసయా। కాలరాత్ర్యా మయాచ్ఛిద్య హృతః కమలలోచన' అని మూలము. అత్యంతనిర్దయురాలయిన కాళరాత్రి నన్ను బాధవముగాఁగొని బలా త్కారముగ నిన్నట్లు కౌఁగిలించి యపహరించికొని పోయినది కాఁబోలు! అని యర్థాంతరము. లేక ఇట కాళరాత్రియనఁగా సర్వభూతాపహారిణియగు శక్తి. ఘోరమైన దుర్లక్షణములతోఁ గూడియుండు టచే నతిక్రూరురాలై కాళరాత్రి నగు నేను కౌఁగిలించుటచే నిన్నిట్లు [illegible] పాటుఁ గావిం చినదనియు నర్థాంతరము.

ము. స్మరించి దుఃఖితనై యున్న నన్ను నీయొద్దకుఁ దీసికొనిపొమ్ము. రామా! నీవు ఉత్తమగతి గలవారిలో నెల్ల నుత్తముఁడవు నన్నుఁ బాసి కంది కుంది యున్న నీగారాబు పడఁతినయ్యును, నన్నుదిగవిడిచి యేల యీలోకమునుండి పరలోకమునకుఁ బోయితివి. మున్ను మంగళద్రవ్యములగు చందనాదులఁ గెంతయు నలవడియుండినదై *నాయొక్కతిచేతనే కౌఁగిలింపఁబడుచుండిన యీశరీరమును ఇప్పుడయ్యో! గ్రద్దలు మొదలగునవి యిటునటు పట్టి యీడ్చుచుండుట తప్పదయ్యెనే. †వనవాసము నివర్తించినపిదప సంపూర్ణదక్షిణలతో నగ్నిష్టోమాదియాగముల దేవపూజనము గావించి యాజ్ఞీయమైన యగ్నిహోత్రముచే సంస్కారము నేలపొందవయితివి? అయోధ్యను వెడలి యడవికిఁబోయిన మువ్వురిలో లక్ష్మణుఁ డొక్కఁడే రాఁగా కౌసల్యచూచి శోకమున మందటిలి యతనిని 'సీతయు రాముఁడు నెక్కడ' యని యడుగఁగలదు. అట్లు కౌసల్య యడుగుచుండఁగా, ఆలక్ష్మణుఁడు ఆమెతో రాత్రికాలమున రాక్షసులువచ్చి నిన్నును నీమిత్రముసైన్యమును వధించిపోయిరని చెప్పఁగలఁడు. రామా! అయమ, నీవునిదురించుచుండునపుడు హతుండవగుటను, నేను రాక్షసగృహమునఁ జిక్కియుండుటను, విని గుండియ లవిసి యిఁకనుండదు. ప్రాణములు తప్పక విడుచును. ఇట్లు నిద్రావస్థయందు వధమునొందఁదగని యారాజకుమారుఁడు బలవంతుఁడగు రాముఁడు సముద్రమువంటి యతిప్రచండులయిన ఖరాదిభయంకర రాక్షసులనందఱఁ జంపి సముద్రమును దాఁటియు తుదకు, దుశ్శీలనయిన నానిమిత్తమై, ఆవుపాదమంతటి ప్రహస్తునిచే హతుఁడయినాఁడే! ఏ మందును! రాముఁడు నన్నుఁ దనకులమును జెఱుపునట్టిదిగా తెలియక యజ్ఞానమునఁ బెండ్లాడెను. కాన యయ్యార్యపుత్రునకు రామునకుఁ జెట్టపట్టినయిల్లాలే మృత్యువయ్యెను. నేను పూర్వజన్మమున నెవ్వరో కన్యాదానము సేయఁదలఁచినపుడు దానికి విఘ్నము గావించియుందును. కావుననే సర్వరక్షకుఁడును సర్వాతిథిపూజకుఁడునగు నిట్టిరామునకు భార్యనయ్యు నీజన్మమున నిట్టిభోగకాలమునందె దుఃఖపడుచున్నాను. రావణా! నన్నిఁక శీఘ్రమున రామునిపై చక్కఁబడవైవుము. ఇదితెన్న. ఇట్లు పతిని పత్నితోఁగూర్పుము. ఇది యుత్తమమగు కల్యాణముగావునఁ దప్పక చేయుము. రావణా! రామునిశిరస్సుతో నాశిరస్సును, అతనిమేనితో నామేనును జేర్పుము. మహాత్ముఁడగు వినియిటిపోయినపోకడనే వెంటనంటిపోను

* నాయొక్కతిచేతనే కౌఁగిలింపఁబడుచుండిన దనుటచేత రామునకు భార్యాంతరము లేదని తెలియుచున్నది.

† వనవాసమునకుముందు రాముని కగ్నియాధానములేదు. కనుక నది నివర్తించినపిదప అగ్నిష్టోమాదు లనుష్ఠించి పిదప క్రమముగ నాయువుతీరినంత యాజ్ఞీయమైనయగ్నిచే సంస్కారమునొందవలసిన నీవు నడుమనే యిట్లు మరణమునొందితివని యర్థము. దీనిచే రాముఁడు వనవాసమునకుముందు యజ్ఞాదు లనుష్ఠింపలేదని తెలియుచున్నది. ఇదియే అయోధ్యాకాండమునఁ బ్రస్ఫుటముగా బ్రతిపాదింపఁబడి యున్నది.

దను. పెనిమిటిగతి ననుగమించెదను. (పెనిమిటిపోయినపిదప నిట్లనాథనై పాపంపు బ్రతుకు ముహూర్తమునేనయినను బ్రదుకనొల్లను. నేను నాతండ్రియింటనున్నపుడు వేదవేత్తలయిన బ్రాహ్మణులు 'ఏస్త్రీలు భర్తను బ్రేమింతురో వారికి, మిక్కిలి శ్రేయస్కరములగు లోకములు కలుగునని చెప్పఁగా వినియున్నాను. క్షమయు, ఇంద్రియనిగ్రహమును, దానమును, సత్యమును, ధర్మమును, కృతజ్ఞతయు, భూతములను హింసింపకుండుటయు నెవ్వనియందుఁగలవో అట్టిమగనిని బాసినచో నాకు వేఱుగతియెద్ది?)యని యిట్లు విశాలములగు నయనములువిచ్చి యాసీత పతిశిరస్సును ధనుస్సును మాటిమాటికిఁజూచి దుఃఖమున పురపురంబొక్కుచు విలపించెను. సీత యిట్లు మిక్కిలియుఁ బలవించుచుండఁగా దౌవారికుఁడగు రాక్షసుఁ డొకఁడు చేమోడ్పుగీలించి యధిపుఁడగు రావణునొద్దకు వచ్చెను. వాఁడు 'ఆర్యపుత్ర ! జయజయ' అని నమస్కరించి ప్రసన్నునింజేసి 'సేనాపతియగు ప్రహస్తుఁడు వచ్చియున్నాఁ'డని తెలిపెను. వాఁడు "ప్రభూ! ప్రహస్తుఁడు మంత్రులందఱితోఁగూడి మీయొద్దకువచ్చియున్నవాఁడు. అతఁడు దేవరను జూడఁగోరి నన్నుఁబంపినాఁడు. 'ప్రహస్తుఁడు పంపిననుగాని యవసరముగానపు డెట్లువచ్చితి?' యందువా? మహారాజా ! గొప్పకార్యమొకటి నిజముగానున్నది.అది యిప్పుడే చేయవలయునదయినను నీవు రాజవగుటంజేసి నీయాజ్ఞ నెదురుచూడవలసియున్నది. అది మిగుల కష్టసాధ్యమయినది. కాన వారలకు దర్శన మొసఁగుము" అనెను. ఆరాక్షసుఁడు తెలిపినయీమాటవిని రావణుఁడు అశోకవనమునువిడిచి మంత్రులను జూడంబోయెను. ఆరావణుఁడు రాముని పరాక్రమమును దెలిసికొని సభను బ్రవేశించి, తాను జేయవలసిన కార్యమునంతయు మంత్రులతో నాలోచించి నిశ్చయించి యప్పటికి వలయుకార్యమును గావించినవాఁడయ్యె. రావణుఁడు వెడలిపోయిన వెంటనే, ఆరాముని తలయును ఆమేటివిల్లును అంతర్ధానము నొందినవి. అప్పుడు రాక్షసేశ్వరుఁ డగురావణుఁడు భయంకరపరాక్రములగు మంత్రులతోఁగూడ నాలోచించి రామునింగూర్చి తాను జేయవలసిన కార్యమును నిశ్చయించెను. కాలసమానుఁడగు రాక్షసేశ్వరుఁడు రావణుఁడు తనమేలు గోరువారై సమీపంబున నున్న సేనాధ్యక్షులనుజూచి 'భేరిని కొడుపుతో స్ఫుటముగా వాయించి శీఘ్రముగా నాసైన్యముల నన్నింటిని రావింపుఁడు. * కారణమేమియుఁ జెప్పవలదు' అనెను. అంత నాసేనాధిపతులు వల్లెయని యతనిమాట నంగీకరించి, తమతమ పెనుసైన్యములను రావించి,అట్లవియన్నియు వచ్చియుండుట యుద్ధకాంక్షియగు తమపతికి రావణునకుం దెలిపిరి. ఇది ముప్పదిరెండవ సర్గము.

---

* రాక్షసులను యుద్ధమునకై రండని పట్టణమున సేనాపతులు చెప్పిరేని, అప్పుడు సీతయెదుట తాను చెప్పిన రామసైన్యవధవృత్తాంతము అసత్యమని యామెయుఁ దెలియవచ్చునుగాన కారణము యుద్ధమని చెప్పవలదన్నాఁడు.

విభీషణునిభార్య యగుసరమ సీతాదేవి నూఱడించుట.

అంత విభీషణుని భార్యయగు సరమ యనురాక్షసి సీత మోహితయై రాముని గుఱించి విపరీతముగా భ్రమించియుండుటను జూచి యాబిడ తనకు మిక్కిలి కూర్చునదై తనతో నెయ్యము గావించి యున్న చెలికత్తె యగుటం జేసి యామెయొద్దకుం బోయెను సీత రాక్షసేశ్వరుఁడగు రావణునిచే రాముఁడుమృతుఁడయినట్లు మోసపుచ్చఁబడి మిక్కిలియు దుఃఖించుచుండఁగా అపుడు సరమ మృదువచనముల నాయమ నూఱడించునదయ్యె. *ఆసరమ యచ్చట రావణునాజ్ఞచే సీతను రక్షించుచుండెను. ఆమె కనికరము మిక్కిలి గలది గాన తద్రక్షణము క్రింద నున్నసీత యాయమను చెలికత్తెఁ గావించుకొనెను. మఱియు నాసరమ పూనినపట్టు వదలనిది గాన సీతతోడ చెలిమి తప్పకుండెను. అంత నాసరమ రామునివిషయమై విపరీతముగా భ్రమించియున్న యాసీత, నేలంబొరలి దుమ్మున బ్రుంగి లేచి యున్న యాఁడుగుఱ్ఱము వలె దూళి గ్రమ్మియుండం గాంచెను. సువ్రతయగు నాసరమ ప్రూస్వము కరస్పర్శాదులచే నూఱడించి యిపుడు చెలికత్తియ నెయ్యమున రావణవృత్తాంతమును దెలిపి యూఱడించునదై 'సీతాదేవీ! ఊఱడిల్లుము. మనస్సున కందికుందవలదు నీవు పిఱికిదానవుగాన భయపడెదవు. రావణుండు నీతో చెప్పినదియు, అందులకు నీవతనికి బదులు చెప్పినదియు. అంతయు నేను చెలికత్తె నగునీవలని నెయ్యమున వింటిని. 'అప్పుడు నీవుదగ్గఱ లేదే! ఎట్లువింటి'వందువా? అప్పుడు నేనాకాశమున నొకానొక వృక్షరంధ్రములో నెవ్వరును లేనిచోట మఱఁగియుండి వింటిని 'రావణుఁడు భయంకరుఁడే! భయము మాలి యెట్లు వింటి'వందువా? నీ నిమిత్తమయి నేను ప్రాణములమీఁదఁగూడ ప్రీతి యుంపను. కాన రావణునివలన భయముమాలి వింటిని. నీ వాలుంగన్నుల చెన్నుఁ జూడఁగా నీ పీడకు నేనెట్లు సైఁతునే! సీతా! మఱియు నెందుకొఱకై రాక్షసరాజు రావణుఁడు తొందరపడిపోయెనో యాకారణమునుకూడ నేను వెడలిపోయి యంతయుఁ దెలిసికొంటిని. మాకుఁ దెలియకయే పోదు. రాముని వధించుట కుపవత్తియు లేదు. రాముఁడు విదితాత్ముఁడు. అతనిని నిదురించునపుడు మోసమునఁ జంపనలవిగాదు. మఱియు నతఁడు పురుషసింహుఁడుగాన యెట్టిదశనున్నను, నతనిని

* విభీషణుని భార్యను రావణుఁడు సీతను రక్షించుటకు నియోగించుట యుక్తమెట్లు? నియోగించినచో నప్పుడామె రావణునికి భయపడి గూఢముగా నుండనేల? యన్నచో విభీషణుఁడు లంకలో నున్నపుడు సీతయొక్క యోగక్షేమములు విచారించుటకై సరమ అంతరంగురాలుగా నియోగింపఁబడినది. విభీషణుఁడు వెడలిపోయినవెనుక రావణునకును సీతకును జరిగెడి యంతరంగవార్తలు వినుటకు సరమ భయపడినది గాన గూఢముగా నున్నది. సరమను నియోగించుట యనఁగా సరమ తనదానిఁ బంపి తెలిసికొనునట్లు నియోగింపఁబడినదని గ్రహించునది. లావయుమట విష్ణుభార్య కోపలువంటిదిగాన కనఁబడరామిచే గూఢముగా నుండి విన్నదనియు గ్రహింపవచ్చును. ఈసరమ మఱియొక్కతె యని కొందఱభిప్రాయపడుచున్నారు.

వధించుట కేఁత మాత్ర మయితి చూపట్టదు. మఱియు వానరులం జంపుటయుఁ బొ
సఁగదు. వారు వృక్షములంగొని ఖెట్టిదముగ పోరాడువారు; మఱి దేవేంద్రునిచేత
దేవతలుంబోలె, రామునిచేత సురక్షితులై యున్నవారు సుమీ. కాన వారలం జం
పుటయు శక్యముగాదు. మఱియు సీతా! రాముఁడు నిడుదలై గుండ్రముగానుండు
బుజములుగలవాఁడు; మిక్కిలియుఁ గాంతి దళ్కొత్తువాఁడు; వెడందఱొమ్ము గలవాఁడు.
మిక్కిలి తేజము దొలకుచుండువాఁడు; మంచివిలుకాఁడు; సుందరమైన యౌవన
ముల పొందికగలవాఁడు; ధర్మాత్ముఁడు; భూమండలమునందెల్లఁ బొగడ్తకెక్కినవాఁ
డు; పరాక్రమశాలి; తమ్ముండగు లక్ష్మణునింగూడి సర్వకాల సర్వావస్థలయందును
దన్ను రక్షించుకొనుటే కాక యితరులనుగూడ రక్షించువాఁడు; క్షేమవంతుఁడు;
నీతిశాస్త్రవిదుఁడు; అతఁడు శత్రుసైన్యమును గుంపులుగొనివచ్చినను, నరకు సేయుక
రూపుమాపువాఁడు; అచింత్యములగు బలపౌరుషములు గలవాఁడు; జయలక్ష్మీ విరా
జమానుఁడు; శత్రువుల పీఁచమడంచువాఁడు. ఇట్లు కేవలబలాదులేకాక సౌభాగ్య
లక్షణములును గల రాముని నెవ్వరును జంపఁజాలరుగాన నతఁడు హతుఁడుగాలేదు.
'అయిన నతనిశిరస్సు మొదలయినవి యెట్లు దొరికెనందువా? రావణునిబుద్ధియు నత
ని వ్యాపారములును నతిసికగర్హములయినవి; మఱియు నతఁడు సమస్తప్రాణులకును
విరోధియైనవాఁడు, మాయలనెల్లఁ దెలిసినవాఁడు, రౌద్రుఁడు; కాన నిన్ను మోహపెట్టు
టకై యీ మాయను గావించినాఁడు. నీ దుఃఖమంతయుఁ బోయినది. శుభము ని
న్నుఁ బొందనున్నది. నిన్నింక ధ్రువముగా లక్ష్మి బొందఁగలదు. ఇది నిజము. ప్రీతి
కరంబగు నా ప్రియవార్త నాలింపుము. రాముఁడు వానరసైన్యముతోఁగూడ సము
ద్రమును దాఁటి దానిదక్షిణతీరమున విడిసినాఁడు. రాముఁడు లక్ష్మణునింగూడి పరిపూర్ణా
ర్థుఁడై యుండఁగా జూచితిని అతఁడు సముద్రతీరమున వానరసైన్యములచే సురక్షితుఁ
డై యున్నాఁడుసుమీ. ఈ రావణుఁడు శీఘ్రగాములైన రాక్షసులను బంపి రాముని సం
గతి తెలిసికొనిరమ్మనఁగా వారు రాముఁడు సముద్రమును దాఁటియైనదనియె యిచ్చటి
కి సమాచారము దెచ్చిరి. విశాలాక్షీ! రాక్షసాధిపతియగు నీరావణుఁడు ఆ సమా
చారమును వినియే, యిప్పుడు మంత్రులతో నెల్లఁ గూడి యాలోచించుచున్నాఁ
డు' అనెను. ఇట్లు సరమ చెప్పుచుండఁగానే సైనికులు సేయుసర్వప్రయత్నములవ
లనఁ బుట్టిన భయంకరధ్వనిని దానును సీతయు వినెను. అంత సరమ దండఘాతము
న మ్రోఁగుచున్న భేరిమహాధ్వనిని విని, సీతనుఁజూచి మధురవచనముల 'సీతా!
నీవు భయశీలవుగ దే! సైనికులనెల్ల యుద్ధమునకు సన్నద్ధులం గావించుటకై భేరి
యిట్లు భయంకరముగా వాయింపఁబడుచున్నది సుమీ! మేఘధ్వనివలె గంభీరము
గా నున్న భేరీధ్వనిని వినుము. మదపుటేనుంగుల నలంకరించుచున్నారు; రథములకు
గుఱ్ఱములను బూన్చుచున్నారు; గుఱ్ఱపురౌతులు ప్రాసములు కేలందాల్చి వేలకొ
లఁదిని హర్షమున విఱ్ఱవీఁగుచున్నారు. అచ్చటచ్చటఁ బదాతులు సన్నద్ధులయి గుం

పులు కూయుచున్నారు. సేనలందుఁ గూడిన రథగజతురగపదాతులు వేగంబులు మించ సింహనాదంబులు సేయుచు, సద్యైన్యయలంకారవిశేషములచే చూచువారికా శ్చర్యముగాఁ జూపట్టుచు, ఉరవడించుచును మ్రోగుచున్న జలసమూహములచే సముద్రముంబోలె, రాజమార్గముల నిండుచున్నారు. సానఁబట్టుటచే నిర్మలములయి తళతళలాడు నాయుధములనుండియు, డాలువార్లనుండియు, కవచములనుండియు, రథగజతురగములనుండియు, అలంకృతులగుటచే కాంతి దొలఁకుచుండు రాక్షసులనుం డియుఁ, బయికిఁ బ్రసరించుచున్న కాంతి యది నానావర్ణములుఁగలదై, యెండకాలము న వనవినిగాల్చు కార్చిచ్చునకుఁ గల తేజస్సు నానావిధౌషధులంబట్టి నానావర్ణములుగ నుండునట్లు, చూపట్టుచున్నది; చూడుము. ఏనుఁగులకుఁగట్టిన ఘంటల మ్రోఁతయు, రథముల నేమిధ్వనులును వినుము. వాద్యధ్వనివలె నున్న గుఱ్ఱముల సకిలింతలనును వినుము. రాక్షసరాజగు రావణునిభటు లగునా రాక్షసులు ఆయుధములకేల నెత్తి పట్టుకొని, చూచువారికి గగురుపొట్టునట్లు దట్టముగా నిదె సన్నాహముసేయు చున్నారు. ఇఁక నీముఖములన్నియుఁ బోఁగొట్టి విజయలక్ష్మి కలుగును. రాక్షసులకు భయము సంభవించినది. రాముఁడు తామరరేకులవంటి కన్నులుగలవాఁడుగాన య ట్టియున సౌభాగ్యలక్షణముగలవానిని లక్ష్మి యవశ్యము వరింపక మానదు. మఱియు దేవతలలో దేవేంద్రునివలె నందఱికి మేటియై వెలయు ప్రభావముంబట్టియు నత నిని లక్ష్మి విడువదు. ఒక్క బాణమున మరుకాంతారమున వసించునసమస్తచోరులను దూలించినవాఁడుగాన యతనిపరాక్రమ మిట్టిదని చింతింప నలవిగాదు. 'అటువంటి వాఁడిపుడు జాగుసేయుచున్నాఁడేల' యందువా? రావణుఁ డెదురుపడమిచే క్రోధ మున కవధిలేక యూరకున్నాఁడు. నీ వనిమిటి యారాముఁడు, దేవేంద్రుఁడు దై త్యులంబోలె, యుద్ధంబున రావణునిజయించి నిన్నుఁబొందఁగలఁడు. శత్రువులంజంపు నింద్రుఁడు తనతమ్ముఁ డగునుపేంద్రుని విష్ణునింగూడి శత్రువులయెడఁ బరాక్ర మము చూపునట్లు, నీభర్తరాముఁడు లక్ష్మణునింగూడి రాక్షసులపయిఁ బరాక్రమ ము నెఱపఁగలఁడు. 'ఇట్లు చెప్పుచున్నావే! ఇందువలన నీకు ఫలమేమి' యందువా? పగవాఁడు కూలినపిదప, చిరకాలము మిడఁబాసియున్న రాముఁడు నీయొద్దకురాఁగా నీవు కోర్కి యీడేఱినదానవై, యారాముని యంకమునొందియుండఁగా నే నిఁక శీఘ్ర ముగాఁ జూడఁగలను. అప్పటి నీవికాసమును జూచుటయే నాకు ఫలము. కల్యాణీ! దీకడకువచ్చి నిన్నుఁగలసి కౌఁగిలించుకొని యున్న విశాలవక్షుండగు నారాముని వక్ష స్థలమున నీవింక నానందబాష్పములఁ దొరఁగింపఁగలవు. సీతా! పతినిబాసినది మొద లీపెక్కునెలలుగా నీవు విప్పక యట్లుదాల్చుటంజేసి యొక్క టేపిరిగా పెనగొని నీపి ఱుదులపయి వ్రేలాడుచున్న యీజడను, మహాబలుఁడగు రాముఁ డిఁక శీఘ్రముననే విప్పఁగలఁడు. దేవీ! ఉదయించిన పున్నమచందురునిఁ బోలినయారాముని ముద్దుమొగ మును నీవుచూడఁగానే, సర్పము కుబుసమును విడుచునట్లు, శోకమూలమయిన

య శత్రువులనంతయు దిగవిడువఁగలవు. సీతా! సుఖార్హుఁడగు రాముఁడు, ఇంక శీఘ్రము
ననే యుద్ధమున రావణునిఁజంపి సంపూర్ణమనోరథుఁడై ప్రియురాలవగు నిన్నుంగూ
డి సుఖము నొందఁగలఁడు. సస్యములతోఁగూడినభూమి మంచివర్షముచే నుల్లసిల్లునట్లు,
నీవు మహాత్ముండగు రామునింగూడి యతనిపరాక్రమముచే నెంతయు సంతోషింపఁ
గలవు. పర్వతశ్రేష్ఠంబగు మేరువుచుట్టును ప్రదక్షిణముగాఁ దిరుగుచు గుఱ్ఱముల తె
మండలగతిని ముప్పదిముహూర్తములలోనే శీఘ్రముగాఁ జేయుచు, వెలుంగులు వెద
చల్లుచున్న సూర్యుని నిప్పుడు శరణముచొందుము. ఏలన నీదేవుఁడు సమస్తప్రజ
లకును గారణభూతుఁడుగదా. కాన సమస్తశుభముల నొసంగును' అనెను. ఇది
ముప్పదిమూఁడవసర్గము.



సరమ రావణునియభిప్రాయమును దెలిసికొని సీతకువచ్చి చెప్పుట.

అట్లుసీత, మును పాపరావణుఁడు చెప్పిన వాక్యముచే మూనపోయి రాముం
గూర్చి సంతాపమునొంది కుందుచుండఁగా, సరమ తానల్లాడినయూఱటమాటలచే,
ఆకాశము జలముచే భూమిని జల్లఁజేయునట్లు, ఆబిడను సంతోషపెట్టెను. అంత సరమ
యెప్పుడేది చేయవలయునో చక్కఁగాఁ దెలిసినదగాన యపుడు తన చెలికత్తెయగుసీత
కు హితముచేయఁగోరుచు చెలిమిదొలఁక, చిఱునవ్వు మున్నుగలుకుపలుకులతో "అ
సితేక్షణా! సీతా! ఎవ్వరికిని దెలియకుండునట్లుగా నేను రామునియొద్దకుఁబోయి, నీవు
క్షేమముగానున్నావని చెప్పినమాట నతనికిం జెప్పి మరలిరావలెనని కోరెదను. ఇం
దులకు సమర్థురాలను. 'బహుదూరమెట్లు పోఁగల' వందువా? నిరాధారమయిన
యాకాశమున నేను బోవుచుండఁగా నాతోసరిగా వెంట నడచుటకు వాయువుగాని
గరుడుఁడుగాని సమర్థులుగారు సుమీ!" అనెను. సరమయిట్లు చెప్పఁగా సీత మున్నుదుః
ఖమునఁ దొట్రిలుపలుకు పలుకుచుండి యిప్పుడామాటకు సంతోషము దొలఁకుచు
నింపయి వెలయు తియ్యనిపలుకుల నాసరమతో "నీవాకాశమునకుఁగాని పాతాళమున
కుఁగాని పోఁజాలుదువే. సందేహము లేదు. *నావిషయమై మఱియెవ్వరికిని జేయశక్య
ముగానిదానినిగూడ నీవు సేయఁజాలుదువని నే నెఱుఁగుదును. నాకు ప్రియము
సేయవలయునని నీకున్న దేని, నీతలంపు స్థిరముగానుండునేని, నీవు రావణునియొద్దకుఁ
బోయి యతఁడేమి సేయుచున్నాఁడో తెలిసికొనిరమ్ము. 'అట్లు తెలిసివచ్చుట వలన
ప్రయోజనమే'మందువా? వాఁడు మాయాబలముగలవాఁడు, క్రూరుఁడు, పగవారి

* ఇట సరమ రామునకు సందేశము తీసికొనిపోయెదనని సీతతో చెప్పినది. సీత పోవలదన్నచో
చెలిమికి పోనివచ్చును. 'తత్తస్య సదృశం భవేత్' రాముఁడు వచ్చి నన్నుతీసికొనిపోవుటయే యతనికిఁ
దగునన్న, సీతకు రామునియొద్దకు పుచ్చుట యుక్తముకాదు. కాన సీతకోరుచున దీ యిక్కట్టును
నిపుణముగా పరిహరించుచున్నదని తెలియునది.

నేర్పించువాఁడు, దుష్టాత్ముఁడు. కావున నప్పుడు త్రాగిన మద్యమువలె వాఁడు నన్ను మాటికి తోడనే మోసపుచ్చుచున్నాఁడు. వాఁడు నన్ను నిత్యమును గావలిగాచుచుండు నతిభయంకరాకారలగు రాక్షసస్త్రీలంగొని నిత్యమును * తర్జింపఁజేయుచున్నాఁడు. మాటిమాటికి మాటలచే భర్త్సింపఁ జేయుచున్నాఁడు. నేను మిక్కిలి భయపడి సంశయమును బొందియున్నాను. నామనస్సును నెమ్మదిగాలేదు. రావణుని భయమువలననే ఉద్విగ్నయయి యున్నాను. మఱి యీ యశోకవనమునుండుటంబట్టియే నాకు సంశయముకలుచున్నది. ఆరావణుని సమాచారమేమో, అతఁడేమి సేయ నిశ్చయించి యున్నాఁడో, అదియంతయు నాకుఁ జెప్పుము. అందుచే నాకు మిక్కిలి యుపకారము చేసినట్లగును' అనెను. తియ్యనిపలుకులాడు సీత యిట్లు చెప్పఁగా, ఆ సరమ కన్నీళ్లచే కలఁక నొందినయాబిడ నెమ్మొగమును దుడుచుచు 'సీతా! నీకిట్లభిప్రాయముండునేని, యిపుడే పోయెదను. పగవానియభిప్రాయమును దెలిసి మరల తెప్పున వచ్చియె తీఱుదును సందేహమువలదు. చూడుము' అనెను. ఆసరమ యిట్లు చెప్పి యంత నా రావణునిసమీపమునకుం బోయి యతఁడును మంత్రులును మాటాడుకొన్న మాటల నన్నింటిని వినెను. సరమ ఒకరినిశ్చయము నెఱుంగుటయందు సమర్థురాలుగావున దురాత్ముఁడగు నా రావణుఁడు గావించుకొన్న నిశ్చయమును చెవులార విని తెలిసికొని మరల నప్పు డశోకవనమునకు వచ్చెను. అది యిట్లశోకవనమును జొచ్చి యట తినరాకకే యెదురుచూచుచు తామరగద్దియను మాలియున్న మహాలక్ష్మివలె విలసిల్లుచున్న జనకరాజసుతను సీతను జూచినదయ్యె. సీత, తియ్యనిపలుకులాడునా సరమ మరల వచ్చుటను జూచి, సంతుష్టయై, మిక్కిలియు నయ్యముదొలఁక నాబిడను గౌఁగిలించుకొని తానే యాసన మొసంగెను. అంత సీత సరమతో 'నీవిందు సుఖముగాఁ గూర్చుండి క్రూరుఁడును దురాత్ముఁడు నగునా రావణుని నిశ్చయమంతయు నాకుఁ గలిగినది కలిగినట్టుగాఁ జెప్పుము' అనెను. సీత యేమి చెప్పెదనో యని వడంకుచు నిట్లనఁగా సరమ రావణుఁడును అతని మంత్రులును మాటలాడికొన్నదంతయుఁ జెప్పనదై 'సీతా! తల్లి కైకేసియు, మంత్రి వృద్ధుఁడగు నవిద్ధుఁడును, నిన్ను విడిచి పుచ్చుటకై రాక్షసేంద్రుఁడగు రావణునికి మిక్కిలియుఁ జెప్పిరి. వారతనితో 'నీవు రామునకు సత్కారపూర్వముగా సీతం గొని పోయి యిమ్ము. అట్లు సేయవేని, యిఁక నీవయి రాముఁడు చూపనున్న పరాక్రమమునకు, జనస్థానమున నద్భుతముగాఁ జేసినఖరవధాదిక మొకనిదర్శనమే చాలును. రాముఁ డటులుండనీ. సముద్రము దాఁటుటయు, సీతం జూచుటయు, రాక్షసుల నెల్ల నొక్కఁడే యుద్ధమునఁ జంపుటయు, అతనిభృత్యుఁడు హనుమంతుఁడు గావిం

---

* తర్జనమనఁగా ముక్కుమీఁద వ్రేలిడుకొనుట, కన్నుగ్రుడ్లు ద్రిప్పుట, పండ్లుచూపుట మొదలయిన ముఖచేష్టలచే బెదరించుట. చంపెదను, కాల్చెదను అని యిట్టిమాటలచే శాసించుట భర్త్సనమని తెలియునది.

చినాఁడే! * అట్లు భూమండలమున మఱి మనుష్యుఁడగువాఁ డెవఁడు చేయఁగలఁ
డు.' అని చాలవఱకు బోధించిరి. ఇట్లు మంత్రివృద్ధుఁడగు నవిద్ధుఁడును పెక్కువిధ
ముల బోధించినను, ఆరావణుఁడు, ధనలుబ్ధుఁడు ధనమును విడువలేనట్లు నిన్ను విడు
వఁబూనఁడయ్యె. సీతా! క్రూరుండగు రావణుఁడు తానును మంత్రులునుగూడి యి
ట్లు నిశ్చయము చేసికొని యున్నాఁడు కాఁబట్టి యుద్ధంబున మృతినొందకకాని ని
న్ను విడిచిపుచ్చ నొల్లకున్నాఁడు. వాని కిట్లు నిశ్చితముగా నున్నబుద్ధి మరణమునొం
దుటకే సంభవించినదిగాని వేఱుగాదు. వాఁడు తన రాక్షసులందఱును తానును
యుద్ధమున వధమునొంది తూలిననే కాని యూరక వట్టిభయమువలననే నిన్ను విడి
చిపుచ్చఁజాలఁడు. అసితేక్షణా! రాముఁడు తప్పక యుద్ధమున వాఁడిబాణములచే
రావణునివధించి,నిన్నయోధ్యకుఁ దోడ్కొని పోవఁగలఁడు. ఇట్లని నీనల్లనికన్నుఁగవ
సౌభాగ్యమే చెప్పుచున్నది' అనెను. ఇట్లు సరమ సీతతో చెప్పుచుండఁగా, ఇందుల
కుపశ్రుతిగా భేరీ శంఖధ్వనులతో నెరసి పెరసి వానరసైన్యముల సింహనాదము
భూతలమును వడంకించుచు వినంబడెను. లంకయందలి రావణుని సైన్యభటులు వా
నరసైన్యముల యాసింహనాదమునువిని, మనరాజయిన రావణునిదోషములచే మన
కు బ్రతుకుమేలు గలుగదు; మరణమే గతియని తేజంబులుదూలి దైన్యంబునఁ జే
ష్టలు తొట్రిలువారయిరి. ఇది ముప్పదినాలుగవసర్గము.

మాల్యవంతుఁడు రామునకు సీతనొసంగుటయే కర్తవ్యమని రావణునకు బోధించుట.

అప్పుడు శత్రుపురంబుల జయించుమహాబాహుండును రఘుకులదీపకుండు
నగు రాముఁడు, శంఖధ్వనులును భేరీభాంకారములును తుములమై చెలంగ లంక
పయి నెత్తివచ్చెను. అంత, రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు ఆధ్వనినివిని, కొంతసే పా
లోచించి మంత్రులవంకఁ జూడ్కినిగిడ్చెను. అంత మిక్కుటమయినబలము పెంపున
జగమునెల్లఁ బరితపింపఁజేయుక్రూరుఁ డగురాక్షసేశ్వరుఁ డారావణుఁడు, మంత్రు
లనందఱను బిలిచి, సభయంతయుఁ బ్రతిధ్వనించునట్లు, వారితో నిందాత్మకమగు వ
చనముల 'మీరు రాముఁడు సముద్రమును దాఁటుటయు, వతనిపరాక్రమమును,
సైన్యసమూహమును జెప్పితిరి. అదంతయు వింటిని. యుద్ధంబున బీఱుపూని పరా
క్రమముగలవారయ్యు, రాముని పరాక్రమమును విని, యొకరినొకరు చూచుకొ
నుచు నిరుత్సాహులయి మీరుండుటయుం గూడ నెఱుంగుదును' అనెను. అంత రా
వణునితల్లికిఁ బినతండ్రియు విక్కలియుఁ బ్రాజ్ఞుండును నగుమాల్యవంతుఁడను
రాక్షసుఁడు, రావణుఁ డాడినమాటలువిని, 'రాజా! ఏరాజు ఆన్వీక్షికి, త్రయి, వార్త,

* ఇట్లు మాతముఖమున నే యనేక కార్యములు చేసికొన్న రాముఁడు దేవుఁడే యగును.

దండనీతి యనెడి నాలుగువిద్యలయందుఁ జక్కఁగా శిక్షితుఁడై నీతిశాస్త్రము ననుస
రించి నడచుకొనునో యతఁడే చిరకాలము రాజ్యమును బాలించును. అతఁడే శత్రు
వులనెల్ల నడఁగఁద్రొక్కును. అట్టిరాజు, తనబలము క్షీణించినకాలమున శత్రువుల
తో సంధిసేసికొనుచు, తనబలము వర్ధిల్లియుండుకాలమున వారితో విరోధముపెట్టు
కొనుచును, నిట్లు కాలమునుసరించి తనపక్షమును వృద్ధిఁబొందించుచు, నందులకు
ఫలముగా మిక్కిలి గొప్పదైశ్వర్యము ననుభవించును. ఒకరాజు, తనశత్రువుబలము
కన్నను తనబలము తక్కువయగుచున్నవాఁడయినను,తనశత్రుబలముతో సమానమ
యిన బలముగలవాఁడయినను, తానట్టి శత్రువుతో సంధి యవశ్యము చేసికొనవలయు
ను. ఆరాజు తనశత్రువుకంటె నధికబలముగలవాఁ డగునేని, ఆశత్రువు నుపేక్షిం
చియుండక వానితో వైరము పెట్టుకొనవలయును. ‘ఇది సరిగాని యిప్పుడు దీనిని
చెప్పనేల'యందువా? రావణా! నీతిశాస్త్రపద్ధతి యిట్లుండుటచే బలము క్షీణించుచున్న
నీకు బలవంతుఁడగు రామునితో సంధిగావించుట నా కిష్టముగానున్నది. దానములేక
బలవంతునితో సంధి పొసఁగదు. రామునకును నీకును నెవ్వతెకొఱకు విరోధముగలిగిన
దో యాసీతను నతనికి నిచ్చివేయుఁదగును. ‘రాముఁడు బలవంతుఁ డె'ట్లందువా? దేవ
ర్షులు గంధర్వులు మున్నగువార లందఱును నతనికి జయము గలుగవలయునని కోరు
చున్నారు. అట్టి దేవబలము గలయారాముఁడు బలవంతుఁడగును గాన యతనితో
విరోధము పెట్టుకొనకుము; సంధిగావింప నియ్యకొనుము. ‘దేవాదులు రామునిజయ
ముఁ గోరుటకుఁ గారణ మే'మందువా? సర్వజ్ఞుఁడగు బ్రహ్మదేవుఁడు సురలకును అసురుల
కును అవలంబనముగా ధర్మము అధర్మము అను రెంటిని సృజించినాఁడు. కాఁబట్టి ధర్మ
మును అధర్మమును, అసురాసురులు అవలంబించున వయినవి. ఆ రెంటిలో
రావణా! చక్కని ప్రకృతిగలదేవతలు అవలంబించునది ధర్మమని వినఁబడుచున్నదిగదా.
దుష్టప్రకృతు లయినయసురులును రాక్షసులు నవలంబించునది యధర్మము. ఇట్లు
దేవాదులు ధర్మపక్ష మవలంబించుటం జేసియు రాముఁడును ధర్మము నాశ్రయిం
చినవాఁడు గావునను దేవత లారాముని పక్షపాతులగుదురుగాన యతఁడు బలవంతుఁ
డగును. అతఁడు బలవంతుఁడగుటకు మఱియొక కారణమును గలదు. ఎప్పుడు ధర్మ
ము అధర్మమును కీడ్పఱచునో, అప్పుడు కృతయుగము జనులయందు వర్తించును.
ఎప్పుడు అధర్మము ధర్మమును గ్రిందుపఱచునో యపుడు కలి ప్రవర్తించుచున్నది.
‘అందువలన నేమి'యందువా? నీవు దిగ్విజయార్థము లోకములన్నియుఁ దిరుగునపుడు
వరదానపరిగ్రహాదులచే గొప్పదియగు ధర్మమును దూలఁగొట్టి యధర్మమును జేప
ట్టితివి. అధర్మప్రవర్తకముగు కలికన్నను ధర్మప్రవర్తకమగు కృతము బలియమైనది.
అధర్మముచేఁ గలి ప్రవేశించియున్న నీకంటె ధర్మమున కృతము వర్తించు రాముఁ
డు బలవంతుఁడు. జయాదిశుభహేతు వగుధర్మము ప్రబలముగాఁ గలరామాదులైన
మనశత్రువులు అపజయాద్యశుభహేతు వగునధర్మము మిక్కిలి గలమనకంటె

బలీయులు. 'అయిన నధర్మమును జేపట్టి ధర్మమును దూలగొట్టితినిగాన ద్వా
నవలంబించి యున్నసురలకది నశించియుండుటచే బల మెక్కుడి'దందువా? ఆయధర
ము నీవు ముందు [illegible] జూడక కావించి వృద్ధిఁ బొందించుకొంటివి. కాన య
మనల మొదలంట దిగ మ్రింగుచున్నది; దేవతల కనుకూలమై వారల పక్షమున
వర్ధిల్లఁజేయుచున్నది. ఇట్లధర్మము మనలనే నాశముసేయునుగాని దేవతలబలము
తఱుఁగనీయదు. 'నేనుజేసిన యధర్మము దేవతలపక్షమునకు వృద్ధిఁజేయుట యెట్లు
అందువా? నీవు విషయలోలుఁడవై, దేవాదులకన్యలను బత్నులను బట్టుట మొ
లుగా దేనిని తలఁచినను దానినెల్లఁ గావించుచుండుటచే అగ్నిహోత్రములవంటి మ
హర్షులకు మిక్కిలియు మనస్తాపము గావించితివి. వారల ప్రభావమో మండుచున్న
యగ్నివంటిది. దానిని జెనకఁ దరముగాదు. అట్లు నీవు మనస్తాపము గావించుటవలన
పూతాత్ములగు నా మహర్షులు ధర్మాభివృద్ధియందే యాసక్తులుగావున, తపం బాచరిం
చుచు, అగ్నిష్టోమాదులయిన శ్రేష్ఠములగు నధ్యోయజ్ఞములుగావించుచు, యథావి
ధిగా నగ్నులహోమమువేల్చుచు, వేదముల గట్టిగా నధ్యయనము సేయుచు, నుంద
దరు. రాక్షసులను గణింపక వారిని గ్రిందుపఱుచుచు నట్లు వేదఘోషముల
నుచ్చరింతురు. అట్లు వారు సేయుటవలన రాక్షసులందఱును గ్రీష్మకాలమున
మేఘములవలె, నలుదిక్కులకు భయపడి పాఱిపోవుచున్నారు. అగ్నికల్పులయిన
ఋషులు వేల్చు నగ్నిహోత్రములనుండి వెడలినధూమము, దశదిశలను వ్యా
పించి రాక్షసుల తేజస్సును మ్రింగుచున్నది. అయ్యె పుణ్యదేశములందు ఋషులు
దృఢనియమమునఁ గావించుచున్నట్టి తీవ్రతపస్సులవలన రాక్షసులు మిక్కిలియుఁ
దపించుచున్నారు. ఇట్లు మనయధర్మమువలన ఋషులకుఁ గలిగిన మనస్తాపముచే
మనకే నాశముగలిగి దేవాదులకు బలము వర్ధిల్లుచున్నది. నీవు దేవతలు దాన
వులు యక్షులు మున్నగు వారివలన మరణము లేకుండునట్లు వరమును బడసి
తివి. ఇప్పుడు బలవంతులును మహాపరాక్రమశాలురునగు మనుష్యులును వా
నరులును భల్లూకములును గొండముచ్చులును మనుసైన్యములో నచ్చటికి
వచ్చి గర్జించుచున్నవి. నీకు వీరివలనఁ జావు గలునట్లు వరము లేదు. శత్రుల
రాకను బట్టియేగాదు. దివ్యాంతరిక్షభౌమములని నానావిధములుగలవై యొక్కొ
క్కవిధమునను వెక్కువగలతోఁ గూడియున్నవై భయంకరములై యున్న యు
త్పాతములను జూచియు సమస్తరాక్షసులకు వినాశము కలుగునని యూహించు
చున్నాను. విరూపములును భయంకరములునగు మేఘములు మిక్కిలి పరుషము
గా గర్జించుచు, లంకయం దంతటను వేఁడినెత్తురులు గురియుచున్నవి. గుఱ్ఱములు ము
న్నగువాహనములు రోదనము సేయుచుఁ గన్నీళ్లు విడుచుచున్నవి. ధ్వజములన్నియు
దుమ్ము గ్రుంగి వన్నెమాసి మునుపటివలెఁ బ్రకాశింపకున్నవి. దుష్టములగు నక్క
లును గద్దలును లంకనుజొచ్చి యెల్లప్పుడును భయంకరముగా నఱచుచు గుంపులుగుం

పులుగాఁ గూయుచున్నవి. నల్లనిస్త్రీలు ఎదుటనిలిచి తెల్లనిపండ్లు తేటపడ ప్రతికూలపుమాటలాడుచు గృహములందలి వస్తువులను దొంగిలించుచు పకపకనవ్వుచును స్వప్నములందుఁ గనుపట్టుచున్నారు. ఇండ్లయందు బలికర్మమునకై గావింపఁబడు హవిస్సులను గుక్కలు వచ్చి తినిపోవుచున్నవి. ఆవులయందు గాడిదలు పుట్టుచున్నవి. పందికొక్కులు ముంగిసలతోఁ గూడఁ దిరుగుచున్నవి. పిల్లులు పులులతోఁ జేరియున్నవి. ఊరఁబందులు కుక్కలతోఁ గూడుచున్నవి. కిన్నరులు రాక్షసులతోను ఉత్పాతజనితులగు మనుష్యులతోను గలసియున్నారు. తెలుపు నలుపును గలసిన వన్నె పాదములుగల పావురములు దైవప్రేరితములయి, రాక్షసులకు వినాశము కలుగునని సూచించుచుఁ దిరుగుచున్నవి. ఇండ్లయందు మధురసల్లాపములకై పెంపఁబడిన గోరువంకలు, మధురముగా పలుకుటమాని, యిప్పుడు కీచికూచి యని క్రూరముగా కూయుచున్నవి. పక్షులును మృగములును పోరాడి యోడిపోయినవయ్యును మరల కలహమునుగోరి గుంపులుగట్టి శత్రువులపయి వేగ పరుగెత్తుచున్నవి. మఱియు సూర్యునింజూచి రోదనము చేయుచున్నవి. భయంకరాకారుఁడును, వికలాంగుఁడును, ముండితుఁడును, పరుషవర్ణుఁడును, కృష్ణపింగళుఁడు నగుమృత్యువు రాక్షసుల గృహములన్నియుఁ బ్రాతస్సాయంకాలములయందుఁ జూచుచున్నట్లు కనఁబడుచున్నాఁడు. ఇవియు, ఇంకను నిట్టి దుష్టనిమిత్తములనేకములును బుట్టుచున్నవి. (ఈరాముని మనుష్యరూపముదాల్చిన విష్ణుదేవుఁడని నేను తలఁచుచున్నాను. సముద్రమునందు మిక్కిలి యద్భుతమైన సేతువునుగట్టినదృఢపరాక్రముఁడగు శ్రీరాముఁడు మనుష్యమాత్రుఁడు గాఁడు. కాఁబట్టి రాజగు నారామునితో రావణా! సంధి గావింపుము.) కావున యిది తెలిసి తక్కినకార్యములను జక్కఁగా నాలోచించి నిశ్చయించుకొని యికమీఁదట నేమిచేయఁదగునో చేయుము' అనెను. ఉత్తములలోనెల్ల నుత్తమపౌరుషుండును బలవంతుఁడు నగు నామాల్యవంతుఁడు ఈమాట నాసభయందెల్లవారికి వినిపించి, రావణుని యింగితాకారముల చక్కఁగా చూచి వానిమనస్సు తిరుగఁబడదని పరీక్షించి తెలిసికొని యంత నుపదేశించుట మాని యూరకుండెను. ఇది ముప్పదియైదవసర్గము.

రావణుఁడు లంకానగరసంరక్షణమునకై యేర్పాటులు గావించుట.

దుష్టాత్ముఁడగు రావణుఁడు మృత్యువశమునం జిక్కి, మాల్యవంతుఁడు హితముగాఁ జెప్పినయప్పలుకు విన సహింపఁడయ్యె, అంత నతఁడు క్రోధము బారింబడి, మొగంబున బొమలు ముడిచి, యమ్మాటకు సైఁపఁజాలక గ్రుడ్లు గిరగిరం ద్రిప్పుచు నా మాల్యవంతునింజూచి 'నీవు శత్రుపక్షము ననుసరించియె, వారికనుకూలముగా, నేను హితముగాఁదలంతునని యభిప్రాయముతో, నహితం బగుపరుషవచనమును జెప్పితివి.

అయిన నది హితవుగా నాచెవుల కెక్కినదిగాదు. రాముఁ డొక మనుష్యుఁడే కాన జాతి చేతనే దుర్బలుఁడు; దీనుఁడు కాన స్వభావముననే బలహీనుఁడు, ఒంటివాఁడు, కోఁతుల సహాయముగా నాశ్రయించినవాఁడుగాన మంచిబలములును లేవు. తండ్రి తఱుమఁగొట్టఁగా వచ్చినవాఁడు గాన రాజ్యమును లేదు. అడవులందుఁ దిరుగుచుండు నిట్టిరాముఁడు సమర్థుఁడని తలంచుచున్నావే! అందులకు కారణమేమి? నేనో, రాక్షసుల కధీశ్వరుఁడను; దేవతలకును భయంకరుఁడను. సమస్తపరాక్రమములందును నించుకయు తక్కువ లేక యున్నవాఁడను. ఇట్టి నన్నుఁ దక్కువగాఁ జెప్పితివే! ఎందుచేత? నీసజాతీయులలో వీరుఁడొకఁడున్నాఁడని ద్వేషముచేతనో, శత్రువులవలని పక్షపాతముచేతనో, లేక శత్రువులు ప్రోత్సాహపఱుచుటచేతనో, నీవు నన్నిట్లు పరుషవచనము లాడితివని నాకు శంక గలుగుచున్నది. శత్రుప్రోత్సాహము లేనిచో పండితుఁడును శాస్త్రతత్త్వముల నెఱిఁగినవాఁడునగు నెవ్వఁడు ప్రభావయుక్తుఁడును పరిపక్వబుద్ధియునగు వాని నిట్లు పరుషవచనములాడును? నీవు చెప్పినది యథార్థముగానే యుండుఁగాక. *అయినను నేను తామరగద్దియ లేని లక్ష్మీదేవివలె నున్నసీతను, వనమునుండి దెచ్చి మరల రామునకు భయపడి యేల యిత్తును? దుర్లభమగు వస్తువును గడించి విడుతురా? † ఇఁక రాముఁడు వానరకోట్లు పరివేష్టింప సుగ్రీవుని లక్ష్మణునిని గూడి, యిటవచ్చి నాచే హతుండగుట కొన్ని దినములలోనే చూతుము. ఎవ్వనితో దేవతలు సైతము ద్వంద్వయుద్ధమున నిలువఁజాలరో యట్టి రావణుఁడు రామయుద్ధమున భయమేలపడును?' అని యంత మిక్కిలి హితవరుఁడగు మాతామహుని నిష్ఠురపరుషముగాఁ జెప్పితి నని యనుతాపమున, 'రాముఁడే వచ్చి భయపెట్టినను పెట్టనీ భయమే కాదు నన్ను రెండుతుండెములుగా తుండించినను తుండింపనీ. నేను రామునికే కాదు మఱియెవ్వనికిఁ గాని లొంగను. 'ఇది నీతికి విరుద్ధ' మందువా? అయినను, ఇది నాకు స్వభావసిద్ధమైనదోషము. 'అది దోషమని యొప్పికొంటివేని దిగవిడువ వలదా' యన్నచో స్వభావము నతిక్రమింప నలవిగాదు. వేము తీపు గాను చమా. రాముఁడు సముద్రమున సేతువుగట్టుటచేతఁగదా నీకు భయము గలిగినది. ఆ రవ్వాంతసముద్రమున నెట్లో దబ్బాటున వాఁడు సేతువుగట్టినను అదియో

* రామునిహస్తములవలన వధమునుగోరియే వనమునుండి సీతను దెచ్చి రామునికి భయపడి మఱల నెందుల కిత్తును? అని వాస్తవార్థము.

† ఇట 'వృతం వానరకోటీభి స్ససుగ్రీవం సలక్ష్మణం । పశ్యకై శ్చిదహోభి స్త్వం రావణం నిహతంమయా' అనిమూలము. ఇట్లు చేసినచో రాముఁ డిచ్చటికి వచ్చునా? యనఁగా (కై శ్చిదహోభిః) కొన్ని దినములలో (మయా హేతునా) నన్నుఁబట్టి (నిహతం) 'హనహింసాగత్యోః' అని హనధాతువునకు గత్యర్థముగలదుగాన-ఇట వచ్చినట్టివాఁడును వానరకోట్లచేతఁ బరివృతుఁడై సుగ్రీవలక్ష్మణులతోఁ గూడియున్నవాఁడునగు రాముని జూడఁగలవని యర్థము.

యాశ్చర్యమా ? అందులకని భయపడవలదు. * వానరసైన్యముతో సముద్రము దాటివచ్చియున్న రాముఁడుమాత్రము, మరలఁ బ్రాణముతోఁ బోవుట లేదు. ఇది సత్యము. ఇట్లని శపథముసేయుచున్నాను' అనెను. ఇట్లు పలుకుచున్న రావణుఁడు అహంకారమున కుపితుఁడయి యున్నాఁడని మాల్యవంతుఁడు తెలిసికొని తనయుపదేశము విఫలమయినందులకు లజ్జనొంది బదులుమాట యొక్కటియుఁ జెప్పఁడయ్యె. మాల్యవంతుఁడు యథోచితముగా రావణునకు జయము గలుగవలయునని యాశీర్వదించి సెలవుపుచ్చుకొని తనయింటికిఁ బోయెను. రావణుఁడంత మంత్రులతోఁగూడి కర్తవ్యమును విచారించి నిశ్చయించి లంకకు ససమానమైన రక్షణమును గావించెను. అతఁడు తూర్పుద్వారమునందు ప్రహస్తునిఁ గాచియుండ నాజ్ఞాపించె. దక్షిణపువాకిలియందు మహావీర్యులయిన మహోదర మహాపార్శ్వుల నుండ నానతిచ్చెను. పడమటి గవనియందు మహామాయుఁడును బహురాక్షసపరివృతుఁడునగు నింద్రజిత్తుని గావలియుండ నియమించెను. అతండు పట్టణపునుత్తరద్వారమున శుకసారణుల నుండ నియమించి తానును నచ్చటనే యుండునట్లు మంత్రులతోఁ జెప్పెను. పట్టణము నడిమి †గుల్మమున మహావీర్యపరాక్రమశాలియగు విరూపాక్షుఁడను రాక్షసుని అనేకరాక్షససహితముగా నుంచెను. రాక్షసశ్రేష్ఠుఁడగు రావణుఁడు ఇట్లు లంకాపురికి గుప్తికార్యమును నేర్పాటుచేసి మృత్యుచోదితుఁడై తన్నంతవఱకుఁ గృతార్థునిగాఁ దలంచుకొని యుండెను. అంత నారావణుఁడు లంకాపురమునకు సమగ్రముగు రక్షణవిధానముఁ జేయ నాజ్ఞాపించి మంత్రులకు సెలవొసంగఁగా, వారలందఱును నతనికి జయాశీర్వాదంబులఁ బూజించి తమయిండ్లకుం బోయిరి. రావణుఁడును సమస్తసంపదలపెంపు మిక్కిలియు సొంపారుచున్నయంతఃపురమునకుఁ బోవుచుండెను. ఇది ముప్పదియెనిమిదవ సర్గము.



రాముఁడు వానరసైన్యమునకు గుప్తివిధానము గావించుట.

ఆరామలక్ష్మణులును వానరరాజగు సుగ్రీవుఁడును, వాయుపుత్త్రుఁడగు హనుమంతుఁడును, భల్లూకరాజగు జాంబవంతుఁడును, విభీషణుఁడును, వాలిపుత్త్రుఁడగు నంగదుఁడును, శరభుఁడును, సుషేణుఁడు నతనిబంధువులును, మైందుఁడును, ద్వివి

* ఇట 'సహ తీర్ణార్ణవం రామ స్సహావానర సేనయా । ప్రతిజానామి తే సత్యం నజీవన్ ప్రతియాస్యతి' అనిమూలము. వా స్తవార్థము.—రాముఁడు వానరసైన్యముతోడ (అర్ణవంతీర్త్వా) సముద్రమును దాఁటి, (జీవన్ ప్రతియాస్యతి ఇతి) ప్రాణములతో నీ మరల సుఖముగాఁబోవును అని, (సత్యం ప్రతిజానామి) సత్యముగా శపథము సేయుచున్నాను. (న-సంశయః) ఇందులకు సంశయములేదని భావము. గ్రాహ్యము.

† గుల్మమనఁగా నగరమధ్యమునందుండు చైత్యస్థానమని తెలియునది.

దుఁడును, గజుఁడును, గవాక్షుఁడును, కుముదుఁడును, నలుఁడును, పనసుఁడును మొ
లగువారు శత్రుదేశమగు లంకాద్వీపముచేరి యందఱునుగూడి 'రావణుఁడు పాలిం
చుచున్న లంకాపురి పూర్వము హనుమంతుఁడు చెప్పినది ఇదిగో కనఁబడుచున్నది.
ఈపట్టణము,సురాసురులకును ఉరగులకును గంధర్వులకునయినను జయింపనలవిగాద
ఇందు, రాక్షసేశ్వరుఁ డగురావణుఁడు నెప్పుడును సన్నిహితుఁడై యున్నాఁడు. కా
బట్టి మనకు జయసిద్ధి గలుగుటయే ముఖ్యముగాఁగొని యందులకై వలయుకార్య
ముల నిర్ణయించుటకై చక్కఁగా నాలోచనను సేయుఁ'డని ఘోషించిరి. అట్లు వార
చెప్పుచుండఁగా, రావణునితమ్ముం డగువిభీషణుఁడు, వారలంజూచి యందఱికిని స్ఫుట
ముగాఁ దెలియుటకొఱకు స్వదేశభాషాపదములనుమాని యగ్రామ్యములగు సం
స్కృతపదములతో మిక్కిలియు నర్థము గలుగునట్లుగా 'నా మంత్రులయిన యన
లుఁడు శరభుఁడు సంపాతి ప్రఘసుఁడు అనువారు లంకాపురికిఁబోయి మరలి యిచ్చ
టికి వచ్చినారు. వారు అందఱును పక్షిరూపములుదాల్చి పగవారిసేనం జొచ్చి
యందు నగరరక్షణమునకై చేయఁబడి యున్న యేర్పాటులన్నియుఁ జూచివచ్చియు
న్నారు. రామా ! వారు దురాత్ముఁ డగురావణుఁడు నగరరక్షణమునకై కావించిన
యేర్పాటునంతయుఁ జెప్పిరి. అదియంతయు నే నున్నదియున్నట్లుగాఁ జెప్పెదను
వినుము. ప్రహస్తుఁడు తనసైన్యముతో తూర్పుద్వారమున నున్నాఁడు. మహావీర్య
శాలు రగు మహోదర మహాపార్శ్వ లిరువురు దక్షిణద్వారమునఁ గావున్నారు.
రావణునికుమారుఁ డగునింద్రజిత్తు, అడ్డగత్తులు ఖడ్గములు విండ్లు శూలములు ము
ద్గరములు మొదలయిన యాయుధములు దాల్చిన ప్రధానరాక్షసులు పెక్కండ్ర
తోడను నానాయుధపాణు లయినశూరులతోనుం గూడి పడమటిద్వారమున ను
న్నాఁడు. రావణుఁడు మనస్సున నెంతమాత్రమును జలింపక, ఆయుధపాణు లయిన
పెక్కువేలరాక్షసులును పెక్కండ్రు ప్రధానరాక్షసులును గొలువఁ, దానే లంక
యుత్తరద్వారమున నున్నాఁడు. విరూపాక్షుఁడు శూలములును ఖడ్గములును ధను
వులును దాల్చియుండు గొప్పసైన్యముతోఁగూడి, ప్రధానులగు పెక్కురాక్షసులు
గొలువ మధ్యమగుల్మమున నున్నాఁడు. లంకయందు నీవిధమున సంవిధానము
నొంది యున్నయీయీ సైన్యములను నామంత్రు లందఱునుజూచి మరల శీఘ్ర
మున నిచ్చటికి వచ్చిరి. గజయోధులు వేవురును, రథికులు పదివేవురును, గుఱ్ఱపు
రౌతు లిరువదివేవురును, కాల్వురు నొకకోటియునుగా, నిట్లు పరాక్రమవంతు
లును బలవంతులును యుద్ధములందుఁ గ్రూరులును నయిన యీరాక్షసులు రాక్షస
రాజగు రావణున కెప్పుడు నొద్దసేవసేయుచు నంతరంగు లయియుందురు. రాజా!
ఈ రాక్షసులలో నొక్కొక్కనికిని, పదిలక్షలమంది పరిజనులు ఇప్పుడు యుద్ధము
నకుఁగాను వత్తురు' అనెను. మహాబాహుఁ డగువిభీషణుఁడు తనకు మంత్రులు
చెప్పిన యీ లంకావృత్తాంతమునంతయు నిట్లు రామునకుఁజెప్పి యతనికిఁ దనమం

తుగ్రులైనయా రాక్షసులను జూపెను; అట్లు చూపినపిదప లంకయందలి వృత్తాంతమం తయు తనమంత్రులచేతనుగూడ రామునకుఁ దెలిపించెను. శ్రీమంతుం డగు రావణానుజుఁడు విభీషణుఁడు తామరరేకులవంటి కన్నులుగల రామునిం జూచి యతనికిఁ బ్రియముసేయంగోరి 'రామా! మున్ను రావణుఁడు కుబేరునితో యుద్ధము సేయఁబోయినపుడు, పరులను క్రిందుపఱుచు పరాక్రమమునను, యుద్ధమున వికారము నొందకుండు వీర్యమునను, ప్రతాపమునను, ధైర్యాతిశయమునను, దర్పమునను, దురాత్ముఁ డగు రావణునకు సమానులయిన *రాక్షసు లఱువదిలక్షల మంది యతనివెంట వెడలిపోయిరి. ఇట్లు శత్రుబలమును వర్ణించుచున్నానని నా మీఁదఁ గోపము సేయవలదు. శత్రుల నిరసించుటకై నీకు రోషమును బుట్టించుచున్నానుగాని శత్రుబలమును వర్ణించి నిన్ను భయపెట్టుటకుగాదు 'రోషమును బుట్టింపనేల' యన్నచో నీవు వీర్యమున దేవతలను సయితము నిగ్రహించుటకుఁ జాలినవాఁడవుగదా. నీవును గొప్పసైన్యములచేఁ బరివృతుఁడవై యున్నవాఁడవు. అట్లు రాక్షసులు వచ్చియుండుటవలన నీవును నీవానరసైన్యమును రావణుని సేనవలె నాలుగవయవములుగా విభజించి రావణుని గెలువవచ్చును' అనెను. రావణుని తమ్ముఁడగు విభీషణుఁ డిట్లు చెప్పుచుండఁగా, రాముఁడు పగవారి పీచమడంచుటకై యతనితో 'వానరతిలకుఁ డగునీలుఁడు వానరులు పెక్కండ్రుగూడి లంకతూర్పు ద్వారమునందుండి ప్రహస్తునితో యుద్ధము సేయును. వాలిపుత్త్రుఁ డయినయంగదుఁడు,గొప్పవానరసైన్యముతోఁగూడి, దక్షిణద్వారమునందుండి మహాపార్శ్వ మహోదరుల నుక్కుమడంచుఁగాక. హనుమంతుఁడు కొలఁదిలేని బలాదులుగలవాఁడుగాన యింద్రజితుని కితఁడే తగినప్రతి. కాఁబట్టి యావాయుకుమారుఁడు పెక్కండ్రు వానరులు పరివేష్టింప పడమటిద్వారమున బలువిడిఁజొచ్చి యుద్ధము సేయుఁగాక. దైత్యదానవసమూహములకును మహాత్ములగు ఋషులకుఁ గీడుసేయుటయందే ప్రీతిగలిగి, క్షుద్రబుద్ధియై బ్రహ్మయిచ్చిన వరముబలముతోఁగూడి ప్రజలకు సంతాపము గలిగించుచు సమస్తలోకములను గ్రుమ్మరుచున్నట్టి రాక్షసరాజగు రావణుని నేనే వధింప నిశ్చయించితిని; కాన యారావణుఁడు సైన్యసమేతుఁడై యున్నపట్టణపు నుత్తరద్వారమున, నేనును లక్ష్మణుఁడును బలువిడిఁజొచ్చి యుద్ధము సేసెదను. బలవంతుఁ డగువానరరాజు సుగ్రీవుఁడును, వీర్యశాలియగు జాంబవంతుఁడును, రావణానుజుం డగువిభీషణుఁడును. వీరు ముగ్గురు రావణుఁడు నింద్రజిత్తు నున్నయుత్తరపశ్చిమములకు మధ్యమమగు సేనగా నుందురుగాక. వానరులు, ఇప్పుడుండునట్లు ఇఁక యుద్ధమునందు మనుష్యరూపము ధరించియుండరాదు. యుద్ధమున మన వానరసైన్యమునందు ఈ

* రావణుఁడు దిగ్విజయమునకుఁ బోయినప్పటిబలములకన్నను నిప్పటిబలము లధికములని తెలుపుటకై యప్పటిబలములు గణనచేయుచున్నాఁడని యిటఁ దెలియునది. ఇప్పు డంతకన్న నెక్కుడని సూచితమగుచున్నది.

సంకేత ముండవలయును. అదియేదన—ఈ మనజనములో మనవారు అని తెలియ
టకు * వానరులుగా నుండుటయే మనకు గుఱుతగును. ఇదిగో నేనును, మహాత్ము
డయిన నాతమ్ముఁడు లక్ష్మణుఁడును, నాస్నేహితుఁడగు నీ విభీషణుఁడును, నతనిమి
త్రులు నలువురును, మొత్తమున కీ యేమ్వురము మాత్రము మనుష్యాకృతులతో
పగవారితో యుద్ధము సేయుదుము' అనెను. మతిమంతుఁ డగు రాముఁ డిట్లు కా
సిద్ధికొఱకు విభీషణునితోఁ జెప్పి సువేలాద్రితటము మిక్కిలియు రమణీయముగానుం
టనుజూచి యపుడు దాని నారోహించు తలంపేకాని వేఱొకతలంపు లేనివాఁ డయె
ను. అంత మహాబుద్ధిమంతుఁడును మహాధీరుండు నగు రాముఁడు మిక్కిలియు సంతో
షుఁడై యెంతయు గొప్పది యగు వానరసైన్యము సువేలకటకభూమి నంతయు
గ్రమ్మి వెంబడింప, శత్రువును వధింపఁగల్గెట్టి తలంపుగొని లంకలోని సువేలమునకు
బోయినవాఁడయ్యె. ఇది ముప్పదియేడవసర్గము.

శ్రీరాముఁడు లంకను జూచుటకై సువేలాద్రి నారోహించుట.

రాముండు, లక్ష్మణుఁడు వెంబడింపఁగా, నట్లు సువేలపర్వతము నారోహింప
దలంచి, ధర్మవిదులును తనయం దనురక్తులును, ఆలోచనములఁ దెలిసినవారును
కార్యముల నెఱింగినవారునగు సుగ్రీవునిని విభీషణునిం జూచి మధురములయి
యుక్తిమవచనముల 'మనమందఱము పలువిధము లయినధాతువులు వెక్కు వా
పించి యున్నయీ పర్వతోత్తమమును సువేలమును దక్కనారోహించి యీరాత్రి
యంతయు నిందు వసించియుందము. మఱియు దురాత్ముఁడై, మరణమును బొందుటకై
నాభార్యనపహరించి, ధర్మమును దెలియక, ధర్మశాస్త్రవిహితమై యున్న తనకులాచా
రమును బాటింపక, తనకులము వెంపును గుణింపక, యుండురాక్షసుఁడగు రావణునకు
నివాసస్థాన మయినలంకాపురిని జూతము. ఆ రావణుఁడు కేవలరాక్షససాధారణ
మయిన నీచబుద్ధి గలవాఁడుగాన తనకులాదులను జూడక పరభార్యాపహరణమను
డీ యీ యతినిందితకార్యమును జేసినాఁడు. రాక్షసాధముఁడగు నారావణుని పేర

* 'వానరులు కామరూపులగుటచే తమకిష్టమువచ్చిన రూపములతో యుద్ధము సేయఁగా రాక్షస
లును కామరూపులగుటచే తలంచినరూపమునెత్తి యుద్ధము సేయుదురు. కాన యపుడు మనవారు పర
లు అని వేఱుపఱుప నలవిగాకుండును. రాక్షసులు వానరరూపము నెక్కునై వపగుటచేఁ గయితోరుగాన
వానరులందఱును తమవానరరూపములతోనే యుద్ధము సేయవలయును. వానరుఁడుగానుండుటయే వ
నవాఁడు అని తెలియుటకు గుఱుతు' అని రాముండు సంకేతము చేయుట తెలియునది. అప్పుడు రాముఁడ
మనుష్యరూపమును దాల్పరాదని నిషేధించుటచే వంతకుమునుపు వానరులు మనుష్యరూపము దాల్చి
యుండిరని తెలియుచున్నది. విభీషణాదులు మనుష్యరూపసంస్థానములు గలవారగుటచే మనుష్యులుగా
గణింపఁబడుట తెలియును.

చెప్పినమాత్రననే నాకు మిక్కిలియు గోపము పుట్టుచున్నది. 'అయిన వాని నొక్కనినే చంపుదమన్నచో ఆ యొక్క నీచుని యపరాధమునుబట్టి యీ రాక్షసులనందఱను జంపవలయుట చూపట్టుచున్నది. 'ఒక్కనిదోషమునకు మఱియొక్కనిఁ జంపనేల' యన్నచో? ఒక్కఁడుమాత్రమే మృత్యుపాశము బాఱిం జిక్కి పాపకార్యము చేయును. ఆనీచుని యపరాధముచే వానిని సంబంధించినవా రందఱును నాశము నొందుదురు' అనెను. రాముఁడు రావణునిపయి కోపమున నట్లు చెప్పుచు వింతలుగులుకు నెత్తములుగల సువేలపర్వతము నారాత్రి వసించుటకై యారోహించెను. లక్ష్మణుఁడును బరాక్రమంబు నెఱపుటయం దాసక్తుఁడై మిక్కిలి మేటియగు విల్లును బాణములునుగొని, యెంతయు నెచ్చరికమీఱ రామునిపిఱుఁదం బోయెను. అంత సుగ్రీవుఁడు నతనిమంత్రులును విభీషణుఁడును లక్ష్మణుని వెంబడిని కొండ నారోహించిరి. హనుమంతుఁడును, అంగదుఁడును, నీలుఁడును, మైందుఁడును, ద్వివిదుఁడును, గజుఁడును, గవాక్షుఁడును, గవయుఁడును, శరభుఁడును, గంధమాదనుఁడును, పనసుఁడును, కుముదుఁడును, హరుఁడును, రంభుఁ డనెడి యూథపతియు, జాంబవంతుఁడును, సుషేణుఁడును, మహామతియగు ఋషభుఁడును, మహాతేజుఁడగు దుర్ముఖుఁడును, శతవలియు మొదలగు వీరును మఱియు నితరులును వాయువేగంబువంటిగతి గలిగి పర్వతములం దెప్పుడును దిరుగుచుండువారు గావున రాముం డెక్కియున్న యాసువేలపర్వతమును వందలకొలఁదిని నారోహించిరి. అంత నారామాదులు శీఘ్రకాలముననే * యా సువేలపర్వతము నలుదెసల నారోహించి, త్రికూటపర్వతపు శిఖరమున నాకాశమున వ్రేలుచున్నట్లున్న లంకాపురమును జూచిరి. వానరవీరులందఱు, రమణీయమై మేలయిన ద్వారములు గలిగి, ప్రాకారముచే మిక్కిలియు నొప్పుచు, రాక్షసులచే నెంతయు నిండియున్న లంకను జూచిరి. అప్పుడ నల్లనిరాక్షసులు ప్రాకారపుగోడలమీఁద నుండి, కట్టంబడిన మఱియొక ప్రాకారమువలె వెలయుఁగా, నవ్వానరోత్తములు చూచినవారైరి. అచ్చట నావానరులందఱును నారాక్షసులం జూచి యుద్ధంబుసేయ కుతూకపడుచు రాముఁడు చూచుచుండఁగా నానావిధములయిన సింహనాదములు సేసిరి. అంత సూర్యుఁడు సంజకెంజాయచే నెఱుపువన్నెగదిరి యస్తమించెను. రాత్రియు, †పూర్ణచంద్రప్రకాశముచే నెంతయు వెలుంగుచుఁ బొడసూపినది. అంత వానరసేనానాయకుండయిన

* సువేలపర్వతము, లంకయంతఃపురముల యొక్క పర్వతము. లంక [illegible] దీని రాముఁ డెక్కి మఱల దిగుట తెలియువది.

† [illegible] 'పూర్ణచంద్రప్రదీప్తా చ క్షపా సమభివర్తతే' అని మూలము. దీనిచే పున్నమనాఁడు సువేలారోహణమనియు మఱునాఁడు ప్రథమయుద్ధారంభమనియు చెప్పెదరు. 'పూర్ణచంద్రప్రదీపా' అను పాఠము గ్రహించి 'పూర్ణచంద్రునివంటి దీపములుగలది' యనియు నర్థము చేయవచ్చును. వానరసేనయందును వెలుఁగుచున్నవై రాత్రిదీపము లుండవచ్చును. గోవిందరాజులు.

యారాముఁడు, విభీషణుఁడు తన్నభినందించి పూజింప, లక్ష్మణునింగూడి వానర యూథపతులు బలసి కొలువఁగా నారాత్రి సువేలపర్వతాగ్రమున సుఖంబుండెను ఇది ముప్పదియెనిమిదవసర్గము.

రాముఁడు లంకానగరమును జూచుట.

వీరు లయినయావానరోత్తములు ఆట్లారాత్రియంతయు నాసువేలపర్వతమునందుండి పెందలకడ లంకయందలి వనములను నుద్యానవనములనుం జూచిరి. మిట్టపల్లములులేక సమములై (క్రూరమృగములును లేక) స్నిగ్ధములై యుండుటచే రమణీయములై వెడలుపును నిడివియును గలిగి కన్నులంగవ నాకర్షించుచున్న యందలి వనములను నుపవనములనుం జూచి యావానరు లాశ్చర్యమునొందిరి. ఆలంకయందు, సంపెఁగచెట్లును, అశోకవృక్షములును, పొన్నచెట్లును, మద్దిచెట్లును, తాటిచెట్లును, నెరసిపెరసియుండెను. అందు చీఁకటిచెట్లతోఁపులు గ్రమ్ముకొనియుండెను. నాగకేసర వృక్షములు వరుసలుగా నానరించి యుండెను. అందంతటను గిలకతాటిచెట్లును, ఏఱుమద్దిచెట్లును, మంకెనచెట్లును, పూచినయేడాకులయరంట్లును, బొట్టుగుచెట్లును, కొండగోఁగుచెట్లును, కలిగొట్టుచెట్లును వెలయుచుండెను. మఱియు నది, కొనలుపూచి తీఁగలు పెనఁగొని వింతవింతలగు పువ్వులతోఁగూడి యెఱ్ఱనగు మెత్తనిచిగుళ్లను గలిగి వెలుఁగు పలువిధములగు పారిజాతాది దివ్యవృక్షములచే దేవేంద్రుని యమరావతివలె వన్నెగులుకుచుండెను. మఱియు,నందు నల్లసి పచ్చికపట్లచేతను, జవుకుపట్లచేతను,వింతవింతలగువనపంక్తులును విలసిల్లుచుండెను. ఆవనములందు వృక్షములు, మనుష్యులు భూషణములను ధరించునట్లు,మంచివాసనలుగలిగి యంతటను రమణీయములగు పువ్వులను పండ్లను దాల్చియుండినవి. సమస్తఋతుధర్మములతోను గూడి మనోహరమై, యంతటను తుమ్మెదలెమ్మెలుచూప, రమణీయమై లంకయందున్న యావనము, కుబేరుని చైత్రరథవనమువలెను, దేవేంద్రుని నందనవనముచందమునను, ప్రకాశించెను. ఆవానరులు,ఆవ్వనమునందలి సెలయేటియందు,నీరుకోళ్లను చీకుఁగొక్కెరలును, నర్తనముసేయుచుండు నెమిళ్లను, కోయిలలును,కూయుచున్న ధ్వనులను వినిరి. ఆలంకలోని వనములందును ఉపవనములందును, ఎప్పుడును దక్కనపక్షులు మత్తిల్లి కేరుచుండును. తుమ్మెదలు గ్రమ్మరుచుండును. కోకిలలు వృక్షసమూహములందు నెరసియుండును. పక్షులకొలకొలధ్వనులును మీటితుమ్మెదల ఝంఝమ్మను పాటలును నలుగడల వినఁబడుచుండును. గండుతుమ్మెదలు దాని నెప్పుడును గొలుచుచుండును. అందు మందపిచ్చుకల ధ్వనులును దాపున కొలంకులందలి బెగ్గురుపిట్టల రవళియును, మొరయుచుండును. ఆవానరులు ఆవనరామణీయకమునకు పులకితగాత్రులై మిక్కిలిసంతుష్టిఁబొంద వీరులుగాన యెంతమాత్రమును భయములేక కామరూపులుగాన యయ్యైపట్టులఁ జొరఁబడుటకుఁ దగినట్లు చిన్నపెద్దదేహములుదాల్చుచ

నంత నావనములను నుపవనములనుం బ్రవేశించిరి. మహాతేజులగు నా వానరులు, అందుఁ బ్రవేశించుచుండఁగా పువ్వులతావులు గొల్లగొని మూర్కొనుటకు నింపై గాలి వీలసెను. మఱికొందఱు వానరయూథపతులు, సుగ్రీవుని యాజ్ఞనొంది, వానరయూథమునుండి బయలువెడలి, మిక్కిలి యార్పులుగలవారిలో మేటులు గాన తమసింహనాదములచే పక్షుల నదలించుచును, మృగములను గజములను భయపెట్టుచును, ఆలంకనంతయు వడఁకించుచును, మిక్కిలి వేగమునం బోవునర వశీకి తమయడుగులచే భూమిని బీడించుచును, బలాకాశోభిత మగులంకాపురికిఁ బోయిరి. అంత వారికాలితొక్కుళ్లచే రేఁగినదుమ్ము నిమేషమాత్రమున నాకాశమున గ్రమ్మినదయ్యె. లంకావనములనుండునట్టి యెలుఁగుబంట్లును, సింహములును, పందులును, ఎనుఁబోతులును, ఏనుఁగులును, జింకలును, వారిభీకరాకారములను జూడఁగానే మొదలే భయపడియున్నవి గాన మఱి వారల సింహనాదములను విన్నంతనే మిక్కిలియు బెదరుగొని దశదిశలకుఁ బాఱిపోయినవి. త్రికూటపర్వతమునఁ బ్రసిద్ధమై యున్నయా మధ్యమశిఖరము కనుపట్టెను. అది ప్రక్కల నున్న రెండుశిఖరములకంటెను బొడవై, యద్వితీయమై, ఆకాశము నంటుచుండును. అదిచుట్టును పువ్వులచే నావరింపఁబడియుండుటచే బంగారువన్నె (గొప్ప వెండివన్నె) గలిగి, నూఱుయోజనములు విశాలమై నిర్మలమై చూచుటకు సొబగై యుండును. అది మఱియు రమణీయమై సిరిపొంపు దళుకొత్తుచు, పెద్దదియై పక్షులకేనియుఁ జేరరానియు మనస్సునైన నెక్కఁదరము గాకయు చూపట్టుచుండును. ఇంక జనులందులకు నడచిపోలేరనుటను చెప్పవలయునా ? రావణుఁడు పాలించుచున్న లంక యాశిఖరమున నూఱుయోజనముల నిడుపును ముప్పది యోజనముల వెడలుపును గలిగి యేర్పడియుండెను. ఆపట్టణము తెల్లని మేఘములవలె నొప్పుచున్న యున్నతపురద్వారములును, బంగారుమయమగు ప్రాకారమును వెండిమయ మగు ప్రాకారమును గలిగి, వెలుంగుచుండెను. వర్షారంభసమయమును, త్రివిక్రముని నడిమిపదమగు నాకాశము మేఘములచేతం బ్రకాశించునట్లు, ఆలంక ప్రాసాదములచేతను విమానములచేతను మిక్కిలియు నన్నెగులుకుచుండెను. మఱియు నాపురమునందు మధ్యచతుష్పథమునందు నొకప్రాసాదముగలదు. అది వేయి స్తంభములచే మిక్కిలియు నలంకృతమై పొడవై కైలాసశిఖరమువలె నాకాశమున వ్యాపించియుండెను. అది రాక్షసేంద్రుఁడగు రావణుని లంకాపురమున కంతయు నొకభూషణమై వెలుంగుచుండెను. దాని నెల్లప్పుడు సరిగా నూఱుగురు రాక్షసులు గావలిగాచుచుందురు. అది మనోహరమై మంచియుదవులును నానావిధ ధాతువులచే చిత్రితమైన క్రీడాపర్వతములును గలిగి వెలుఁగుచుండెను. అందు కృత్రిమవనములును శోభిలుచుండెను. మఱియు నందు పలువిధములయిన పక్షుల కలకలధ్వనులు మ్రోయుచుండెను; నానావిధమృగములును వెలయుచుండెను. ఇట్లు అడవులు పెక్కులుగలిగి యనేకరాక్షసులతోఁగూడి,

యున్నతమై, సమస్తపదార్థములచే నిండి గండరించుచు రావణుని పురమైయొప్పు నా
లంకను లక్ష్మణుని యన్నయగు రాముఁడు, చూచువేడ్కచేఁ గాంతి వికసిల్ల, తానును
వానరులును జూచినవాఁడయ్యె. వీర్యవంతుఁడును దేవసదృశుండు నగు లక్ష్మణాగ్ర
జుఁడు రాముఁడు గొప్పగృహములచేఁ గిక్కిఱిసియున్న యాలంకానగరమును
జూచి యాశ్చర్యమునొందెను. మేలయినవస్తువులచే నిండి, నానావిధమయిన కాప్ర
దలనొంది, పాదపసంపదలచే నలంకృతమై, గొప్పయంత్రములతోను మేటికవాట
ములతోనుం గూడి యున్నయాలంకానగరమును రాముఁడు మహాసైన్యసమేతుం
డై చూచినవాఁడయ్యె. ఇది ముప్పదితొమ్మిదవసర్గము.

సుగ్రీవరావణులద్వంద్వయుద్ధము.

అంత, రాముఁడు సుగ్రీవునిం గూడి వానరయూథపతులు పరివేష్టించిరా,
రెండుయోజనముల విస్తారముగల ప్రదేశముతోఁ గూడిన సువేలపర్వతశిఖరము నా
రోహించెను. అతఁడు, ఆ సువేలశిఖరమునందే కొంచెము సేపుండి, దశదిశలను జూ
చుచు, రమణీయమైన త్రికూటపర్వతశిఖరమున విశ్వకర్మచే నిర్మితమై చక్కఁగా
నివేశితమై రమణీయములగు వనములతో వెలయుచు నున్నలంకాపురమును జూచె
ను. రాముఁ డాలంకాపురి గోపురశిఖరమునందు దురాసదుఁడైన రాక్షసేశ్వరుఁడు
రావణుఁ డుండఁగాఁ జూచెను. ఆరావణుని యిరుప్రక్కల రెండు తెల్లని వింజామ
లును, పయిని విజయసూచకమగు శ్వేతచ్ఛత్రమును నన్నగులుకుచుండెను. అతఁడు
రక్తచందనమును జక్కఁగాఁ బూసికొని రత్నాభరణములచే నలంకృతుఁడై యుం
డెను. అతఁడు నల్లని మేఘమునవలెఁ గనుపట్టుచుండెను; మఱియు బంగారుసరిగపోఁగు
లవలువ మొలను గట్టికొనియుండెను. దేవేంద్రునితోడి యుద్ధమున నైరావత
గజము కొమ్ములకొనలచేఁ బొడువఁగా నాపోట్లచేఁ గలిగిన కాయలతని యొమ్మున
నెమ్మె గులుకుచుండెను. కుందేటినెత్తురువలె మిక్కిలియు నెఱ్ఱనయిన వలువుదుప్పటము
వైచికొని, యతఁడు, ఆకాశమున సంజయొండ సోలసిన మేఘసమూహమునుంబోలెఁ
బ్రకాశించుచుండెను. అంత, సుగ్రీవుఁడు రాక్షసేంద్రుఁ డగు రావణునిఁ జూచినంత
మాత్రనే 'నాస్వామియెదుట నీదురాత్ముఁడు రాజోపచారముతో నెట్లుండవచ్చు
ను?' అని కోపాతిశయ మురువడింప మనోబలమును దేహబలమును మీఱఁ, వా
నరపుంగవులును రాముఁడును జూచుచుండఁగానే యాపర్వతశిఖరమునుండి తటా
లున లేచి రావణుఁ డున్నగోపురముపయికి నెగిరెను. సుగ్రీవుఁడు మనమున నెంత
మాత్రము భయములేక యారావణునిఁ గొంచెముసేపు చూచుచుండి, యారాక్ష
సునిఁ దృణీకరించి, పరుషవచనమున నతనితో 'ఓరీ రాక్షసా! నేను రామునికి
హితుఁడ; మఱి యాలోకనాథునికి దాసుఁడను. ఆరాజశ్రేష్ఠుని తేజోబలమున

శ్రీరామచన్ద్రపరబ్రహ్మణే నమః.

శ్రీమద్రామాయణము

వచనము

యుద్ధకాండము.

రెండవభాగము.

దేవరాజసుధీప్రణీతము



మద్రాసు:

ఆనందముద్రాయంత్రాలయమునందు

ముద్రితము.

ఆర్. వేంకటేశ్వర్ అండ్ కంపెనీవారిచే ప్రకటితము.

1912.



యుద్ధకాండము

ద్వితీయభాగము.

శ్రీరామచన్ద్ర పరబ్రహ్మణే నమః.

యుద్ధకాండ విషయసూచిక.

రెండవ భాగము.

పుట.

పటముల పట్టిక.



పుట.



1441. కోటపై రావణుడు రామలక్ష్మణులను చూచుచుండగా, సుగ్రీవుడు
వాని [illegible] ములను [illegible] తో [illegible] చున్నాడు.

నిన్నిపుడు నేను విడిచిపెట్టను ' అనెను. ఆసుగ్రీవుఁ డిట్లుచెప్పి, తటాలున నతనిపయి కెగిరి, చిత్రం బగునతనికిరీటమును బట్టిలాగి నేలంబడఁద్రోసి, తాను గ్రిందికి వ్రాలెను. మరల నతివేగమునఁ దనపయికి వచ్చుచున్నసుగ్రీవునిం జూచి రావణుఁడు 'ఓరీ! నాకనుమఱుఁగున (సుగ్రీవుఁడవై) మంచికంఠము గలవాఁడవై యుంటివి. ఇఁక నాయొద్దకువచ్చితివిగావున నాకంటియెదుట కంఠములేనివాఁడవగుదువు' అనెను. రావణుఁ డిట్లుచెప్పి యతిశీఘ్రముగా లేచి, యాసుగ్రీవునిని జేతులంబట్టి నేలంబడఁద్రోసెను. సుగ్రీవుఁడును చెండువలెఁ దటాలున బయికి చెంగలించి తనరెండు చేతులతో నారావణునిఁ బడఁద్రోసెను. వారిరువురును ఒకరినొకరు గట్టిగాఁ గౌఁగిటం బట్టుకొనుటచే దేహమంతయుఁ జెమటగాఱి, నంత వాఁడిగోళ్లం జీఱుటచే నవయవములెల్ల నెత్తుటం దోఁగ, ఒకరినొకరు గట్టిగా నిట్టటు గదలనీక పెనఁచుకొనుటచే కదలక మెదలక చేష్టలుడిగియుండి, యంత నొకరినొకరు పట్టువిడువఁగా పూచిన బూరుగుమోదుగులవలె నుండిరి. ఇట్లున్నమహాబలు లగునావానరరాజును రాక్షసరాజును ఒకరినొకరు పిడికిళ్లంబొడిచియు, పిడికిలి నొవ్వఁగా నఱచేతులం జఱచియు, నఱచేతులును గందఁగా మోఁచేతులంగొట్టియు, నవియు నలఁగఁగా గోళ్లం జీఱియు నిట్లు నానావిధంబుల మిక్కిలియు సైఁపరానియట్లు యుద్ధముగావించిరి. వారిరువురును మిక్కిలి యుగ్రమగువేగ మరవడింపఁగా, గోపురవేదినడుమ చాలసేపు మల్లయుద్ధముగావించి, యొండొరులను మీఁదికిఁ జిమ్ముచు, మరలఁ బట్టి లాగుచు, ఒండొరులదేహముల నణఁచి వంచుచు, వెనుకకుమగుడిడి మరల పయిఁబడఁ దెఱచిచూచుచునే గోపురవేదపయి కదలక మెదలక నిలుచుండుచు, ఒండొరులపయి చేతులు సాచి పెనఁచుకొని,ఒకరినొకరు దేహముల బిగికౌఁగిటం బట్టుకొనియే ప్రాకారమునకును పరిఖకును నడుమంబడిరి. వారిరువురు నట్లుపడియు లాఘవాతిశయమున భూతలమును ముట్టకయే పయికెగిరి యంత ముహూర్తము సేపు మిన్నకుండి శ్రమము చేత నిట్టూర్పులుపుచ్చుచు, మరలఁ దమ్ముఁదామే కౌఁగిలించుకొని యెగిరి,యుద్ధంబునకుఁదలపడి బాహుపాశముల నొండొరులదేహములను గట్టిగా బంధించిరి. వారిద్దఱును, అభినివేశమును అభ్యాసమును బలమునుం గలిగి, గర్వంబున విజృంభించుచున్న పెద్దపులులవలెను ఏనుఁగుగున్నలవలెనుం జూపట్టుచు,చతురముగా నొకరినొకరు పట్టుకొనుట కనువయినమార్గములం దిరుగుచుఁ జెనంగిరి. వారు, ఒకరినొకరు గదిసి, ఱొమ్ములతో మోఁది యొండొరులను గట్టిగా నదుముకొని, యొక్కపెట్ట నేలంబడిరి. అంత మరల నొండొరులఁబట్టి పయికెత్తి నేలంబడఁద్రోయుచు నిట్లు నానావిధములయిన యుద్ధప్రకారముల మెలఁగిరి. మదపుటేనుఁగులం బోలునావీరు లిరువురును, చక్కఁగా గరిడీసాదన చేసినవారు గావున యాసాదనబలిమినలన కట్టుఁగంబములంబోని తమ మేటిబాహువులచే నొండొరుల నురవడిగా నడఁచుచున్నవారయ్యును, నలసట నొందరయిరి. వారిట్లు చాలసేపుగాఁ బోరుచుండి యంత నురవడిగా మండలాడి నానా

మార్గంబుల మెలఁగుచు యుద్ధముగావించిరి. వారొకరినొకరు గదిసి యొండొరుల రూపుమాపుటకుం బ్రయత్నపడుచు, ఆహారమునకై యెచ్చరికతోఁ బొంచియున్న పిల్లులవలె మాటిమాటికి నొండొరుల తెలివిపట్టుటకై యూరక కదలక మెదలక నిలఁబడుచు, నడుమనడుమ మండలాదుల సంచరించుచు నుండిరి. సుగ్రీవుఁడును రావణుఁడును యుద్ధమార్గములం దాఱితేఱినవారు గావున సవ్యము అపసవ్యము మొదలగు నానావిధములగు మండలములను, వ్యాఘ్రసింహములవలె నిలఁబడు వైష్ణవము నవుపాదము మొదలగు స్థానములును, నానావిధములగు గోమూత్రగతివంటి గమనములను, ఉపసర్పణాపసర్పణములను, తిర్యగ్గమనములను, సవ్యాపసవ్యవక్రగమనములను, తానున్నచోటు దప్పించి యెదిరిదెబ్బలను వ్యర్థముగావించు పరిమోక్షమును, బదులుదెబ్బచే నెదిరిదెబ్బను పరిహరించు [illegible]మును, ఎదిరినిలుచుండఁగా వాని చుట్టును దిరుగుపరిధావనమును, ఎదుర్కొని వేగవలపడు నభిద్రవణమును, ఒకయంగమును ముడుచుకొని మఱొకటి నిక్కించి వంగి మండూకమువలె పయికిఁబోవుట యనునాప్లానమును, ధైర్యమున నెదిర్చి నట్టిస్థాపనముగఁ బూని నిశ్చయముగా నిలిచి యుండుట యనునాస్థానమును, వెనుమొగముగాఁబోవుట యనుపరావృత్తియును, నిలుచున్నట్లే వెనుకకుజరుగుట యను నపావృత్తమును, ఎదిరినిబట్టుకొనఁగోరి యొడలు ముడుచుకొని వంగి పయికిపోవుట యనునవద్రుతమును, ఎదిరిని గాలం దన్నుటకై మొగమువాంచి యెగురుట యనునవప్లుతియును, ఎదిరిచేతిని బట్టుకొనుటకై [illegible] యిచాఁచుట యనునుపన్యస్తమును, ఎదిరిపట్టుకొనుటను తప్పించుకొనుటకై తన చేతులు చిమ్ముకొనుట యనునపన్యస్తమును మొదలగు మార్గముల మెలఁగుచుండిరి. అంత నట్లు పోరుచున్నపుడు రావణుఁడు [illegible] చుట్టుఁ జెక్కు రావణులను [illegible] *తనమాయాబలమును జూప నారంభించెను. జయశీలుఁడగు వానరాధిపతి యా సుగ్రీవుఁడు జితశ్రముఁడై యా రావణునితెలం బెటిఁగి తటాలున నాకాశమున కెగసెను. రావణుఁడు సుగ్రీవుఁడు మరలవచ్చునని మాపపోయి యచ్చటనే నిలిచియుండెను. †అంత వానరనాథుఁ డగుసుగ్రీవుఁడు, తానే రావణునితో యుద్ధము సేసినాఁ డన్నకీర్తిని

* [illegible]

† ఇందులకు 'అథహరివరనాథః ప్రాప్యసంగ్రామకీర్తిం, నిశిచరపతి మాజౌ యోజయిత్వా శ్రమేణ। గగనమతివిశాలం లఙ్ఘయిత్వార్కసూను, ర్హరివరగణమధ్యే రామపార్శ్వం జగామ' అను మూలము. విశేషార్థము.-(హరివరనాథః) శ్రమములో రాముని హరింపఁదగిన వానరపరివారమునకు [illegible] మకుండైనవాఁడు. ఇట్టి పరకరముండఁగా తానే రావణునిపయిఁబోవుటకు రామభక్తియే హేతువని భావము. (ప్రాప్యసంగ్రామకీర్తిం) రాముని యుద్ధమువలన వచ్చినకీర్తిని తానే లాగికొన్నాఁడని భావము. (నిశిచరపతిం) రాక్షసనాథుని-రావణునంటివారి నేకులున్నను వారినెల్ల తృణీకరించి వానితోనే యుద్ధము చేసినాఁడనుట, (ఆజౌ) యుద్ధమునందు-రావణునివలె కపటయుద్ధము సేయువాఁడు గాఁడు. మర్యాదప్రకార యుద్ధము సేయువాఁడు. (యోజయిత్వా శ్రమేణ) ఇంతవఱకును వానికి

బొంది, రాక్షసులను నరకుచు వారివరియగు రావణునే కపటంబునం గాక ధర్మ యుద్ధమునం దలంపడి, వానిం జంపం జాలినవాం డయ్యె నది రాముండు గయికొన్న కార్యముగాన తా నట్లుసేయలేక యూరక వానికి శ్రమమును మాత్రము పెట్టి, మిక్కిలియు విశాలమయిన యాకాశమును, సూర్యుండుంబోలె సూర్యునికుమారుండే యగుటం జేసి తా నవలీలం గడచివచ్చి యుద్ధభూమిలో వానరవీరులసమూహములో తాను కేవలము సామాన్యుండగు నొకనివలెం జూపట్టుచు రావణునితలను దేకవచ్చితినే రాముని యెదుట నెట్లు నిలుతు నని యతనిపార్శ్వభాగమును జేరి నిలుచుండెను. సూర్యకుమారుండగు నాసుగ్రీవుండు, అట్లు ఆవీరకార్యమును గావించి, మిక్కిలియు సంతుష్టుండై రఘుకులరాజకుమారుండగు రాముని యుద్ధోత్సాహమును వర్ధిల్లం జేయుచు వానరగణపతులు తన్నుం బూజించుచుండంగా వాయువేగమున వానరసేనం జొచ్చినవాం డయ్యెను. ఇది నలువదియవసర్గము.



రాముఁడు భయంకరనిమిత్తములం గాంచుట; అంగదుని రాయబారము; రాముఁడు వానరసైన్యములతో లంకను ముట్టడించుట.

అంత నపుడు, లక్ష్మణాగ్రజుండగు రాముండు, సుగ్రీవునియందు యుద్ధము చేసిన చిహ్నములను జూచి యతనిని బిగ్గం గవుంగలించుకొని 'నీవు నాతో నాలోచింపక యిట్లు గొప్ప సాహసము చేసితివి. రాజులు, మాబోంటివారును లుండంగా, నిట్లింత మాత్రమును సాహసకార్యములు సేయరు. వీరా! నీవు సాహసప్రియుండవు. కావుననే, నన్నును, విభీషణుని, ఈ వానరసైన్యమును, గొప్పసందేహమునం దిడ్చి మిక్కిలి కఠినమైన యీ సాహసకార్యమును జేసితివి. నీవు సాహసమునకుం బూనితేని మాబోంటులకు బ్రతుకుట దుర్లభముసుమీ. వీరా! ఇంక నిది మొదలుగా నయినను

[illegible] శ్రమములో [illegible] శ్రమమును [illegible]. [illegible] (ఐ) [illegible] కపటం దెలుపుటకై [illegible] సూర్యుని [illegible] వేగముగలవాండు (వానరగణముచే) [illegible] — [illegible] ప్రకటింపక వానరులం దొకానొకని [illegible], (రామపార్శ్వభాగము) రాముని పార్శ్వము [illegible]. రావణుని శిరస్సును [illegible] రామునియెదుట నెట్లు నిలుతు నని [illegible]. రావణునకు శ్రమమాత్రము [illegible] రాముండు తాను రావణుం జంపవలయునన్న ప్రతిజ్ఞకు [illegible] రావణుం [illegible] నాం [illegible] సూచించెను. రావణుండు మాయాప్రయోగమునకుం [illegible] తానును మాయను ప్రయోగించినచో రామునకుం గోపము కలుగునని వచ్చివేసినాండని యాశయము. గోవిందరాజులు.

ముందు వెనుక విచారింపక యిటువంటి సాహసమును జేయకుమా. ఏలన ! *మహాబాహుబలమున శత్రువులం బీచమడంచునట్టి నీకు నేదయిన హానికలుగునెడ, నాకు సీతతోఁగాని, భరతునితోఁగాని, చిన్నతమ్ముఁడగు లక్ష్మణునితోఁగాని, శత్రుఘ్నునితోఁగాని, తుదకు నాదేహముతో నయినఁగాని పనేమి? నీవు దేవేంద్రవరుణులం బోనివాఁడవు. మహాబలా ! ఇంతకుమునువు నీవు రాకుండఁగా, నాకు నీపరాక్రమము తెలిసియున్నను, వాత్సల్యాతిశయమున నీ కేదేని యపాయముకలుగునో యని శంకించి, యట్లు కలిగెనేని, ప్రతిజ్ఞను తీర్పకపోరాదుగాన రావణుని పుత్రబంధుసైన్యసహితముగాఁ జంపి, శరణాగతుని విఫలునిఁ జేయఁదగదుగాన లంకయందు విభీషణుని బట్టముగట్టి, కులధర్మము నెడతెగిపోకుండునట్లు అయోధ్యకుఁబోయి భరతుని రాజ్యమునందు నిలిపి, పిదప దేహము విడిచెదనని యిట్లు నామనమ్మున నిశ్చయించుకొని యుంటిని' అనెను. రాముఁ డిట్లు చెప్పఁగా సుగ్రీవుం డతనితో 'రఘుకులవీరా ! రామా ! నీకు దాస్యముసేయవలసినది నాకు పురుషధర్మమని తెలిసియుండి, నీభార్య నపహరించినదురాత్ముని రావణునిఁజూచి యెట్లు సహింతును? ఇది దాసకర్మమేకాని సాహసముకాదు' అనెను. ఇట్లు వీరుండగు సుగ్రీవుండు చెప్పఁగా విని యారాముఁడు కాంతిలక్ష్మిం దేజరిలుచున్న లక్ష్మణునిఁజూచి 'లక్ష్మణా ! మనము చల్లని నీటిపట్టులను మంచిఫలములు గలవనములనుం జేరి, యీసైన్యము నయ్యెయ్యూథపతులకు వేఱువేఱ విభజించి పాలుపుచ్చి గరుడాదిరూపముల నొద్దులు తీర్చుకొని యుందము. ఘోరమైన యొకభయనిమిత్తము నిదె సంభవింపఁగలదని నాకుఁ జూపట్టుచున్నది. అది లోకమునకంతయు క్షయముసూచించుచున్నది. లోకమునకే కాదు; ఋక్షవానరులందును రాక్షసులందును మేటివీరులగువారికినింగూడ వినాశమును సూచించుచున్నది. వాయువులు బిరుసుగా వీచుచున్నవి. భూమి వడఁకుచున్నది. పర్వతశిఖరము లల్లలాడుచున్నవి. వృక్షములు ద్రెళ్లిపడుచున్నవి. మేఘములు జేఁగమొదలయినవాని యాకారములుగలిగి, క్రూరవేషములగుచు, బెడిదముగా నుఱుముచు, లోకక్షయసూచకములై క్రూరముగా నెత్తురు బిందువులతోఁడి జలము గురియుచున్నవి.

---

* 'త్వయి కిఞ్చిత్సమాపన్నే కిం కార్యం సీతయా మమ। భరతేన మహాబాహో లక్ష్మణేన యవీయసా। శత్రుఘ్నేన చ శత్రుఘ్న స్వశరీరేణవా పునః' అని యిందులకు మూలము. విశేషార్థము:— (త్వయికిఞ్చిత్సమాపన్నే) నీవు వానరా ! అని పిలువను బొందఁగా, (మమ సీతయా కింకార్యం) నాకు సీతతో నేమిప్రయోజనము. క్రొత్తగా నీనిన దూడయందలి వాత్సల్యమున మునుపటిదూడను గోరకుండు వత్సలయగు గోవువలె నిత్యానపాయిని యగు సీతనుగూడ నాదరింపక యిప్పు డాశ్రయించిన యొకవానరమాత్రునియందు అత్యంతాభినివేశమును జెప్పు రామునివాత్సల్యాతిశయము చెప్పఁబడుచున్నది. (సీతయా) 'అర్థోవా ఏషఆత్మనో యత్పత్నీ' అని అర్థశరీరభూతయగు సీతతోఁగూడ నాకు పనిలేదు. (భరతేనయవీయసా) 'భ్రాతా స్వామూర్తి రాత్మనః' అన్నట్లు తనమూర్తియేయైన భరతాదులతోను నాకు ప్రయోజనములేదు. (స్వశరీరేణవా) 'ఆత్మానం సర్వథారక్షేద్దారైరపి ధనైరపి' అన్నట్లు అన్నిటికంటె నెక్కుడుగా రక్షించుకొనవలసినశరీరముతోఁగాని ప్రయోజనములేదనుట.—గోవిందరాజులు.

సంధ్య, ఎఱ్ఱనిచందనమువలెఁ జూపట్టుచు మిక్కిలియు దారుణముగానున్నది. ఇదిగో సూర్యమండలమునుండి మండుచున్న యగ్నిపిండములు పడుచున్నవి. హీనములగు నక్కలు మొదలయినవి దీనవేషములతో దైన్యసూచకములగు స్వరములు గలిగి యుండుటచే భయంకరములై గొప్పభయమును బుట్టుట సూచించుచు సూర్యుని కెదురై యఱచుచున్నవి. చంద్రుఁడు, ప్రలయకాలమునందుంబోలె రాత్రికాలమున కాంతిహీనుఁడై నడుమ నలుపును చివరలందు నెఱుపును గలిగి సంతాపము గలిగించుచున్నాఁడు. చంద్రునిపరివేషము, బారెఁ డంతదై, భయంకరమై యశుభకరమునై నడుమ మిక్కిలియు నెఱుపుగలిగి ప్రళయకాలమునందుంబోలె చూపట్టుచున్నది. లక్ష్మణా! సూర్యమండలమున చంద్రునియందుంబోలె నల్లనయిన కళంకము చూపట్టుచున్నది. లక్ష్మణా ! నక్షత్రము లెప్పటియట్లుగాక మలినములుగా చూపట్టుచున్నవి. ఈ చెప్పిన దుర్నిమిత్తములన్నియు లోకమునకుఁ బ్రళయమునుఁ జెప్పుచున్నట్లున్నవి; చూడుము. కాకులును డేగలును గద్దలును క్రిందుగా వేదికాస్థానమును జేరుచున్నవి. నక్కలును పెద్దయెలుంగున నశుభధ్వనులు గావించుచున్నవి. ఇఁక మనము నలుగడల వానరసైన్యములు పరివేష్టింపఁగా నిపుడే కదలి రావణుఁడు పాలించుచుండుటచే నెవ్వరికి నెదిరింపరాకున్న యీలంకాపురికి నతివేగమునఁ బోవుదము' అనెను. ఇట్లు వీరుఁడును మహాబలుఁడు నగులక్ష్మణాగ్రజుఁడు రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పుచు శీఘ్రమున నా సువేలపర్వతశిఖరమునుండి దిగెను. ధర్మాత్ముఁ డగు నా రాముఁ డాపర్వతమునుండి దిగి పగవారికి నెంతమాత్రమును జెనకరాక వెలయుచున్న * తనవానరబలమును జూచెను. రాముఁ డయ్యైకాలములఁ జేయవలసిన దానినెల్ల నెఱింగినవాఁడు గావున దానును సుగ్రీవుఁడును మిక్కిలి గొప్పదయిన యా వానరవీరసైన్యమును బ్రోత్సాహపఱచి యుద్ధమునకుఁ గాలమగుటయు, యుద్ధమున కాజ్ఞాపించెను. అంతఁ బ్రాతఃకాలమున మహాబాహుఁడగు రాముఁడు విలుదాల్చి, గొప్పసైన్యము బలసి వచ్చుచుండఁగా, ముందు లంకాపురముంగూర్చి పయనమై పోయెను. అప్పుడు విభీషణుఁడును, సుగ్రీవుఁడును, హనుమంతుఁడును, జాంబవంతుఁడును, నలుఁడును, సుషేణుఁడును (ధూమ్రుఁడును), నీలుఁడును, లక్ష్మణుఁడును రాముని వెంబడించిరి. అంత మిక్కిలియు గొప్పదియగు ఋక్షవానరసైన్యము బహువిశాలమయిన భూమిని గ్రమ్మి రాముని వెంబడించిపోయినది. ఏనుఁగులంతటి దేహములు గలిగి, యెదిరిని వారింపఁజాలు వానరులు వందలకొలఁదిని పర్వతశిఖరములును పెనువృక్షములును బట్టుకొనిపోయిరి. పగవారి నడంచు నా యన్నదమ్ములు రామలక్ష్మణులు, అట్లు సైన్యసహితముగాఁ బోవుచు దీర్ఘకాలమునకు రావణునిపుర మగులంకను జేరిరి. ఆపట్టణము, పతాకాపంక్తులచే నలంకృతమై మనోహరమై, మేలయినయుద్యానవనములచే నొప్పుచుండెను. అది, చిత్రమగుకోటయు

* దీనిచే వానరబలమంతయు [illegible] సూచితమగుచున్నది.

మిక్కిలి పొడవులైన ప్రాకారమును బహిర్ద్వారములును గలిగియుండుటచే పగవారికి నెంతమాత్రము నెదిరింప నలవిగాకుండెను. ఇట్లు దేవతలకుఁగూడ నెదిరింప శక్యము గాని యీలంకాపురమును వానరులు రామునిమాటచొప్పునఁ దమతమస్థానములను గడవక ముట్టడించి విడిసిరి. రాముఁడు లక్ష్మణుఁడును దానును, పర్వతశిఖరమువలె మిక్కిలి పొడవైన లంక యుత్తరద్వారమును,తనబలమును గాఁచుచు*ముట్టడించెను. వీరుఁ డగుదశరథకుమారుఁడు రాముఁడు, లక్ష్మణుఁడు వెంబడించిరాఁగా, రావణుఁడు పాలించు లంకాపురియందు ఆ రావణుఁ డుండు నుత్తరద్వారమును జేరి యట ముట్టడి గొనియుండెను. రావణుఁ డధిష్ఠించియున్న యాద్వారము భయంకరమై వరుణుఁ డధిష్ఠించియున్న సముద్రమువలె వెలయుచు, ఆయుధధారులును భయంకరాకారు లు నగురాక్షసులచేతఁ జుట్టును జక్కఁగా రక్షితంబై యుండుటచే నల్పబలముగల వారికి దిగులుగొలుపుచు దానవులచే రక్షితం బగుపాతాళమువలె నుండెనుగాన, దానిని వదలముగా ముట్టడించుటకు రాముఁడుదక్క నుఱియెవ్వఁడును సమర్థుఁడు గాఁడు. రాముఁ డాద్వారమునందలి వేదికలపయి ని రాక్షసయోధు లుంచియున్న నానావిధములగు నాయుధసమూహములను లెక్కింటిని గవచములనును జూచెను. వీర్యవంతుఁడును వానరసేనాధిపతియు నగు నీలుఁడు, తూర్పుద్వారమున †మైందద్వివి దులతోఁగూడి నిలిచియుండెను. మిక్కిలియు బలవంతుఁ డగునంగదుఁడు ఋషభగ వాక్షులను గజగవయులనునుగూడి దక్షిణద్వారమును ముట్టడించియుండెను. బలవం తుఁడగు హనుమంతుఁడు ప్రమాథిని ప్రఘసునిని. మఱియు వీరులయిన యితరవాన రులనునుగూడి పడమటిద్వారమును రక్షించుచుండెను. సుగ్రీవుఁడు గరుడునిని వా యుదేవునిని బోలువానరశ్రేష్ఠు లనేకులతోడంగూడి, బలవంతులగు రావణేంద్ర జితులతోఁబోరు ,రామహనుమంతుల కిద్దఱిలో నెవరికి వలసినను వారికి తోడుప డుటకై యుత్తరపశ్చిమద్వారముల నడిమిగుల్మమునఁ దానుండెను. మిక్కిలి ప్రఖ్యా తిగాంచిన యూథపతులక్రింద ముప్పదియాఱుకోట్ల వానరులు లంకాపురిని ముట్ట డించి సుగ్రీవుఁ డున్నయెడ నుండిరి. రామునియాజ్ఞం జేసి, లక్ష్మణుఁడును విభీషణుఁ డును, ఒక్కొకద్వారమందును ఒక్కొక్కకోటివానరులను నిలిపిరి. రామునకుఁ బడ మట, దాపుననే సుగ్రీవుఁడు జాంబవంతునింగూడి, బహుసైన్యపరివృతుఁడై నడిమి గుల్మమున నుండెను. ఆవానరసింహులు కోఱలతోఁగూడిన బెబ్బులులుంబోలె, వృ క్షములను పర్వతశిఖరములనుం బట్టుకొని యుబ్బుచు,యుద్ధమునకుఁ గాచియుండిరి. ఆవానరు లందఱును, దోఁకలను బయికి నెత్తికొనియుండిరి. అందఱును గోళ్లును

---

*ఇట 'ముట్టడించె' ననుటచే సువేలపర్వతమును దిగినవెనుక త్రికూటపర్వతశిఖరము నెక్కె ననుట అర్థసిద్ధ మగుచున్నది.

† ఇట ప్రతిద్వారమునను పూర్వము నియుక్తులైనవారేకాక యొక్కొకరెండఱు యూథపతు లును బోవుటను జెప్పుటచే వీరందఱును నట్లు రామునిచే పూర్వమే నియోగింపఁబడుట తెలియనది.

గోళ్లునే యాయుధములు. అందఱును మొగమును కన్నులును గోపవికారమున నెఱ్ఱ
నగుటంజేసి యువయవములు నానావర్ణములుగా నుండెను. అందఱును మొగములను
వంకరగాఁ ద్రిప్పి రాక్షసులు వెక్కిరించుచుండిరి. వారిలోఁ గొందఱు పదియేనుఁ
గుల బలముగలవారుగను, కొందఱు నూఱేనుంగుల బలముగలవారుగను, కొందఱు
వేయేనుంగుల బలపరాక్రమములుగలవారుగను నుండిరి. మఱి యాసేనయందు వాన
రోత్తములు కొందఱు, ఓఘసంఖ్యయేనుంగుల బలముగలవారును కొంద ఱందులకు
నూఱింతలు బలముగలవారును, కొందఱు ఇంతింతయని కొలందియిడరాని బలము
గలవారలును నుండిరి. ఆలంకయం దవ్వానరసైన్యములు వచ్చి గుంపులుగూడఁగా,
ఆగుంపు, శరభములు గుంపులుగూడినట్లు భయంకరముగాను, మిడుతలు గుంపులు
గట్టివచ్చునట్లు ఒక్కుమ్మడివచ్చుటచే ఆశ్చర్యముగాను, కోఁతులనియు గొండముచ్చు
లనియు నెలుఁగుబంట్లనియు నుండుటచే నానావర్ణములుగలదిగాను నుండెను. లంక
చుట్టునువచ్చి విడిసియున్న వానరులచే భూమి గప్పఁబడినట్లును, భూమియం దవకా
శము లేనందున పయిగా విడియవచ్చుచున్న వానరులచే నాకాశము నిండినట్లును, జా
పట్టినవి. మును పుంచిన సైనికులుగాక కోటిబుఱువానరులు ప్రతిలంకాద్వారమునం
దును జేరియుండిరి. మఱియు వేఱువానరు లనేకులు, అచ్చటచ్చటివారికిఁ దోడ్పడి
యుద్ధముసేయుటకై నలుగడల వచ్చియుండిరి. అవ్వానరులచే నాత్రికూటపర్వత
మంతయు నలుగడల నావరింపఁబడియుండెను. ఇట్లు ద్వారముల నావరించినపిదప,
మఱియుఁ గోటివానరు లాపట్టణముచుట్టును బరివేష్టించియుండిరి. అట్లు బలవంతుల
యినవానరులు వృక్షహస్తులయి లంకచుట్టును ముట్టడించి యుండుటవలన నాపట్ట
ణము వాయువునకైనను జొర నలవిగాకుండెను. ఇట్లు మేఘములవంటి దేహములు
గలిగి, దేవేంద్రునకుంబోలె పరాక్రమంబు లొప్పువానరు లతిశీఘ్రమునవచ్చి చుట్టు
ముట్టడింపఁగా రాక్షసు లాశ్చర్యమునొందిరి. అప్పుడచ్చట వానరసేనాసమూహము
లు వచ్చుచుండఁగా సముద్రము కట్టఁ ద్రెంచుకొని దానిజలములు వచ్చినప్పటియల్లక
ల్లోలమువలె మహాధ్వని గలిగినది. ఆమహాధ్వనికి లంకయంతయును ప్రాకారతోర
ణములతోను, పర్వతవనకాననములతోను మిక్కిలియుఁ జలించినది. రామలక్ష్మణుల
చేత రక్షితమై సుగ్రీవసహితమై యున్న యావానరసైన్యము సమస్తదేవాసురులకు
నయినను నెదిరింప నలవిగాకుండెను. రాముఁ డిట్లుతనసైన్యమునంతయువిడియించి,రా
క్షసులను రావణుని వధించువిషయమై యిఁకఁ జేయవలసిన కార్యమును జేయఁగోరి,
మంత్రులతోడ దూతను బంపవలయునని యాలోచనముసేసి,అంగదుఁడే యట్లు పం
పఁదగినవాఁడని మాటికి నిశ్చయించి సామాద్యుపాయములకుఁ గల యయ్యైశ్యఫలము
లనుగలరూపున నెఱింగినవాఁడుగాన రాజధర్మమును దలంపుననిలిపి విభీషణుఁ డనుమ
తింపఁగా వాలిపుత్రుఁడగు నంగదునిం బిలిచి యతనితో 'సౌమ్యా! నీవు కపివిగావున
శ్రమములేక లంకాపురప్రాకారమును దాటి భయమువిడిచి రావణునియొద్దకుఁబోయి

నేను జెప్పినట్లుగా "ఓరీ ! రాక్షసా ! నీసంపదయంతయు నించుమించుగాఁ దూలి
నది. 'సంపద దూలినను ప్రభుత్వమున్న' దందువా? నీ నియంతృత్వమును బోయినట్టె.
'ఆ రెండు లేకున్నను బ్రతుకునాశ చెడదుగదా' యందువేని యింక చావనున్నాఁడవు
గాన యాయాశయు లేదు. 'ఏది లేకపోయినను తెలివియుండు' నన్నచో నీ కదియు నశిం
చినది. నీవు విఱ్ఱవీఁగి ఋషులకును, దేవతలకును, గంధర్వులకును, అప్సరసలకును, నాగు
లకును, యక్షులకును, రాజులకును దెలివిమాలి యేయే ద్రోహము గావించితివొ దాని
కంతయు మూలముగా బ్రహ్మవరదానముచేఁ గలిగియున్న నీకావరమంతయు నిప్పు
డు నశించినట్లే చుమీ. ఇదినిజము. ఏలన, దండించు నియంత నగు నేను, నాభార్య
నపహరించినందునఁ గుపితుఁడనై నిన్ను దండనము సేయుటకై పూని లంకాద్వార
మున వచ్చియున్నానే! రాక్షసా! * 'ఇట్లు నన్ను దండించుటచే నీకేమి గలుగు' నందు
వా? నీవు నాచే హతుఁడవై దానిచే పాపము వీడి దేవతలును మహర్షులును రాజర్షు
లెల్లను బొందు లోకమును బొందఁగలవు. నేనును నిన్నుఁ దగినట్లు దండనము చేయుట
చే పాపనివృత్తి నొందుదును. కాన త్వరితముగా రమ్ము. రాక్షసాధమా! మారీచుని
మాయచే నన్ను వతలికిఁ దొలఁగించి యేబలమునూని సీత నపహరించితివొ యాబల
మంతయు నిపుడు చూపుము. నీవు † సీతను సమర్పించి నన్ను శరణుఁజొరవేని, వాఁడి
బాణముల నీలోకమునందంతయు రాక్షసుఁ డొక్కఁడును లేకుండునట్లుగాఁ గావిం
చెదను. ధర్మబుద్ధియు రాక్షసనాయకుఁడు నగు నీ విభీషణుఁడు నన్ను శరణుఁజొచ్చి
నాఁడు. కాన యానుకూల్యసంపత్తి గలయితఁడు అకంటకమయిన లంకాధిపత్యము
నుత్తరక్షణముననే పొందఁగలఁడు. ఇందులకు సందేహము లేదు. నీవా ధర్మశూన్యుఁడ
వు, మూర్ఖులను సహాయులుగా నుంచుకొన్నవాఁడవు, పాపాత్ముఁడవు, మనస్సు వశపఱ
చుకొననివాఁడవు, ఇట్టి నీకు క్షణమయినను రాజ్యము ననుభవింప శక్యము గాదు. రాక్ష
సా! (సీతను దెచ్చియిచ్చి శరణుఁజొచ్చితివేని విభీషణునికి రాజ్యమొసఁగి నీప్రాణములను
రక్షించెదను) కాదేని ధైర్యమునూని శౌర్యమును గయికొని యుద్ధము చేసినను
చేయుము. ‡ నీవు యుద్ధంబున నా బాణములచే మృతుఁడవై దానిచే బాపములు

---

* 'రాజభిర్ధృతదణ్డాస్తు కృత్వా పాపాని మానవాః । నిర్మలాస్స్వర్గమాయాన్తి సన్తస్సుకృతినో యథా ॥ రాజా త్వశాసన్ పాపస్య తదవాప్నోతి కిల్బిషమ్' అన్నట్లు రాజదండముల నపరాధియు రాజును పాపనివృత్తి నొందుట తెలియునది.

† బంగారును దొంగిలించినవానికి మరల యాబంగారము నియ్యక ప్రాయశ్చిత్తమున కధికారము లేనట్లు, సీతను దొంగిలించిన రావణునకును సీతను సమర్పింపక శరణాగతి కధికారము లేదు. రావణుఁడు శరణుఁజొచ్చెనేని విభీషణునికి కోసలరాజ్యము నిచ్చెదనని యభిప్రాయము. లేక రావణుఁడు శరణుఁజొచ్చెనేని లంక విభీషణునకిచ్చి రావణుని ప్రాణములు గాపాడుదునని యభిప్రాయము.

‡ యుద్ధమున వెనుదీయక పోరి మృతినొందుట సర్వపాపములకును ప్రాయశ్చిత్తముగాన యిట్లు చెప్పఁబడెనని తెలియునది.



1449. అంగద రాయబారము : అంగదుని పట్టుకొనునట్లు రావణుడు నియోగించుట;
అంగదుడు తప్పించుకొని పోవుట.

వీసి. పరిశుద్ధుఁడగుదువు. అట్లుగాక, నీవు పక్షివై మనోవేగమున మూఁడులోకము
లకుఁబోయినను, నాకంటిబారింబడి, పిదప ప్రాణములతోఁ బోఁజాలవు. నీ కిదె హిత
మయినమాటను జెప్పెదను. ఇఁక లోకమునం దొక్కరాక్షసునిఁగూడ నుంపను
గాన నీకు నపరక్రియలు సేయువాఁడుండఁడు. కనుక నిప్పుడు,నీకు నీవే యపరక్రియ
లను గావించుకొనుము. నీవింకఁ జూడఁబోవునది లేదు గావున నిప్పుడే లంకనంతయుఁ
జక్కఁగాఁ జూచుకొనుము. నీప్రాణములు నాచేతనున్నవి సుమీ ! అనుము" అని
చెప్పెను. ఎట్టికార్యము ననాయాసముగాఁ జేసి తీర్చురాముఁ డిట్లుచెప్పఁగా తారా
పుత్త్రుఁడగు నాయంగదుఁడు, ఆకాశమున కెగసి, కరచరణాదిమయమైన రూపునొందిన
యగ్నిహోత్రుండుంబోలెఁ బోయెను. ఆయంగదుఁడు హర్షమునఁ గాంతియెంతయు
వికసిల్ల, ముహూర్తకాలమున రావణుని భవనము చేరి, యచట మంత్రులతోఁగూ
ర్చుండియున్న రావణుని నెచ్చరికమెయిం జూచెను. అంత బంగారుబాహుపురులు రం
గారు నావానరపుంగవుఁ డంగదుఁడు, ఆరావణునకు సమీపమున వ్రాలి, మండుచు
న్న యగ్నికైవడి వెలుంగుచు నిలుచుండెను. ఆయంగదుఁడు మొదట తనపేరునూ
రును దానే తెల్పి యంత రావణునకును నతనిమంత్రులకును రాముఁడు చెప్పినహిత
వచనములన్నియు నెక్కువతక్కువ లెంతమాత్రము లేకుండునట్లుగా "నేను
కోసలదేశమునకుఁ బ్రభుఁడును కార్యముల నతిసులభముగాఁ జేసి తీర్చువాఁడునగు
రామునికి దూతను, వాలికుమారుఁడను, నాపేరు అంగదుఁడండ్రు. నన్ను నీవు విని
యున్నావా? రఘుకులంబునఁబుట్టి కౌసల్యకడుపు చల్లఁజేయుచుండు రాముఁడు నీ
తో 'క్రూరా! పట్టణమునుండి వెడలివచ్చి యెదురనిలిచి యుద్ధముసేయుము. పు
రుషుఁడవుగమ్ము. నిన్నును నీకొడుకులను దాయాదులను బంధువులను మంత్రులనంద
ఱను జంపువాఁడను నేను. నీవు హతుఁడవయినపిదప ముల్లోకములును నిర్భయము
లై సుఖముండును. దేవతలకును దానవులకును యక్షులకును గంధర్వులకును ఉర
గులకును రాక్షసులకును పగవాఁడును ఋషులకు బాధకుఁడునగు నిన్నిపుడు వధిం
చివుచ్చెదను. నీవు నన్ను సత్కరించి సీతనుసమర్పించి నాయడుగులంబడవేని, నిన్ను
వధించి విభీషణునకు లంకాధిపత్యమును గలిగించెదను' అని చెప్పు"మనెను. వానర
పుంగవుఁడగు నంగదుఁ డిట్లు పరుషవాక్యములాడుచుండఁగా రాక్షసగణేశ్వరుఁడగు
రావణుఁడు కోపవివశుఁడయ్యెను. అంత రావణుఁడు కోపమునఁ గన్నెఱ్ఱఁబాఱ మంత్రు
లఁజూచి 'ఈదుర్బుద్ధిని బట్టికొనుఁడు. చంపుఁడు. చంపుఁడు' అని పలుమాఱు నాన
తిచ్చెను. రావణుఁ డట్లానతిచ్చినదివిని, మండుచున్న యగ్నివలెఁ దేజరిల్లుచున్న భ
యంకరాకారులగు రాక్షసులు నలువురంత నాయంగదునిం బట్టుకొనిరి. అప్పుడు వీ
రుఁడగు నాయంగదుఁ డతిధీరుఁడుగాన రాక్షసగణములకుఁ దనబలమును జూపుటకై
తానే వారిని తన్నుఁ బట్టుకొననిచ్చెను. అంగదుఁడు ఆరాక్షసులను తనరెండు చే
తులలోఁ బక్షులవలె నిఱికించుకొని యపుడు పర్వతాకారమగు ప్రాసాదముపయికి

నెగసెను. ఆరాక్షసులందఱును, రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు చూచుచుండఁగానే, ఆయంగదుని వేగమున నాకాశముననుండి విదుర్పఁబడి నేలంబడిరి. అంతఁ బ్రతాపశాలియగు వాలిపుత్త్రుఁ డంగదుఁడు, పర్వతశిఖరమువలె మిక్కిలి పొడవై యున్న రావణుని ప్రాసాదపుశిఖరమునుజూచెను. అది, యంగదుని పదఘాతమున రావణునికన్నులయెదుటనే, మున్నింద్రునిచే పగుల్పఁబడిన హిమవంతపుశిఖరముంబోలె, బ్రద్దలువాఱెను. ఆయంగదుఁ డట్లు ప్రాసాదశిఖరమును భగ్నముసేసి తనపేరందఱకును జక్కఁగా వినిపించి, మిక్కిలియు ధ్వనిగలుగునట్లు సింహనాదముసేసి, యాకాశమున కెగసెను. అట్లేఁగుచు, రాక్షసులకందఱకును దుఃఖముగలిగించుచు, వానరులకెల్లను సంతోషమును బుట్టించుచు, వానరులనడుమం జొచ్చి రామునిపార్శ్వమును జేరెను. రావణుఁడు తనప్రాసాదము నట్లు భగ్నమగుటకు మిక్కిలియుఁ గ్రోధావేశమునొంది, 'వీఁ డొక్కఁడయ్యును నానిందుఁ బలమును నిరసించి నిర్భయముగాఁ బోవుచున్నాఁడే. ఇట్టివారు పెక్కండ్రు నన్ను నాశనముసేయఁ బూనఁగా బ్రదుకుట యెట్లు!' అని తననాశనము గలుగుటం గూర్చి వితర్కించుచు మిక్కిలియు నిట్టూర్పుపుచ్చెను. అంగదుఁడు వచ్చుటంజూచి యంత మిక్కిలి సంతుష్టులయి సింహనాదములు సేయుచు వానరులు పెక్కండ్రు పరివేష్టించియుండ, రాముఁడు, పగవాని వధింపఁగోరి యుద్ధమునకై పూనియుండెను. అపు డచ్చట మహావీర్యశాలియు పర్వతశిఖరాకారుఁడు నగు సుషేణుఁడు, కామరూపులగు వానరులు పెక్కండ్రచే పరివేష్టితుఁడై యుండెను. పగవారి కెదిరింప నలవిగానియాసుషేణుఁడు, సుగ్రీవునాజ్ఞచేత, చంద్రుఁడు నక్షత్రరాసులం దిరుగుచుండునట్లు, లంకాద్వారములు నాలుగింటను చుట్టి తిరుగుచుండెను. అట్లు లంకనువిడిసి సముద్రముదాపున వర్తించుచున్న నూఱక్షౌహిణుల యావానరసైన్యమునుజూచి, భీరులయిన రాక్షసులు గొందఱు, ఆశ్చర్యమునొందిరి. భీరులుకాని వేఱుకొందఱు భయపడిరి. శూరులగు మఱికొందఱు సమరోత్సవమునఁ జేసి హర్షమునే పొందిరి. ప్రాకారమునకు నగడ్తకును నడుమప్రదేశమంతయు వానరులచే వ్యాప్తమై మిక్కుటముగా వానరులు నిండియుండుటంజేసి యది వానరమయమైన మఱియొక ప్రాకారమువలె దీనులగురాక్షసులకుఁ జూపట్టెను. రాక్షసులందఱును భయమున నోరులు మఱచి హాహాకారములు గావించుచుండిరి. రాక్షసులరాజధానియగు లంకాపురమునందు, మహాభయంకరమైన యట్టికోలాహలము గలిగియుండఁగా, శూరులయిన రాక్షసులు, గొప్పయాయుధములనుధరించి ప్రళయకాలవాయువులుంబోలెఁ గ్రమ్మఱుచుండిరి. ఇది నలువదియొకండవసర్గము.

వానరరాక్షసుల యుద్ధారంభము.

అంతట నపు డారాక్షసులు, రావణునిమందిరమునకుఁ బోయి రాముఁడు వానరులంగూడి, లంకాపురినంతయు ముట్టడించెనని యతనికిఁ దెలిపిరి. ఆరావణుఁడు, లం

కానగరమును వానరులు ముట్టడించుటను విని, మిక్కిలియు క్రుద్ధుఁడై, నగరరక్షణము
రెండింతలుగాఁ గావించి, ప్రాసాదముపయి నెక్కెను. అతం డక్కెక్కి, లెక్కింప
నలవిగాని వానరసేనాసమూహములు, యుద్ధమును గోరి లంకయందు నలుగడల
పర్వతములను వనములను కాననముల నావరించి యుండుటను జూచెను. అతఁడు
భూమినంతయు వానరులు కబళించునట్లు గప్పియుండుటను జూచి 'వీరల నెట్లు నాశము
సేయవచ్చును' అని చింతనొందెను. ఆరావణుఁ డట్లు చాలసేపు చింతించి యంత ధై
ర్యము నవలంబించి, కన్నులారయు విఱివిగా విచ్చి రాముని వానరయూథములనుం
జూచెను. రాముఁడు సంతుష్టుఁడై మునుపున్నచోటు విడిచి ప్రాకారము దాపటికిఁ
బోయి లంకయంతటను రాక్షసులచేఁ బరివృతమై సురక్షితమై యుండుటం గాంచెను.
రాముఁడు చిత్రములగు ధ్వజపతాకలచే నలంకృతమై యున్న లంకాపురమును జూచి
శోకసేనమనస్సుగుందుచుండ సీతను దలఁచుకొని 'లేడిపిల్లకుంబోని బెదరుకన్నులుగ
నగల చిన్నారి, జనకరాజకూఁతురు, సీత యిచ్చట రాక్షసులచే పీడితయై, నాని
మిత్తము శోకమునం బొక్కుచు నుపవాసములఁ గృశించి భూమియే శయ్యగా కష్టప
డుచున్నదే' యని దుఃఖించెను. ఆరాముఁడు ధర్మాత్ముఁడుగాన, రాక్షసులచేఁ బీడింపఁ
బడుచున్న యాసీతను దయమీఱఁ దలంచుకొని రోషము నుదయింపఁగా వానరులను
శీఘ్రముగా శత్రువధము గావింపుఁడని యాజ్ఞాపించెను. ఎట్టికార్యము నైన సులువుగాఁ
జేయునట్టి రాముఁ డిట్లాజ్ఞాపింపఁగా వానరు లొకరినొకరు మచ్చరమున 'నేను ముం
దని త్రోపాడుచు, యుద్ధమునకుఁ గడఁగి సింహనాదములు గావించిరి. వానరోత్తములు
'ఈలంకను పర్వతశిఖరముల వైచికొని పిడికిళ్లం బొడిచికొని నుగ్గునూచ గావింత
ము' అని మనస్సునఁ దలంపుగొనిరి. అమ్మేటివానరులు పెద్దవియగు పర్వతశిఖరము
లను పర్వతఖండములను నెత్తికొనియు నానావిధములయిన వృక్షములనుఁ బెల్లి
పట్టుకొనియు యుద్ధసన్నద్ధులై యుండిరి. అప్పుడు రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు
చూచుచుండఁగా నా వానరసేనలన్నియు భాగములుభాగములుగా వేలువేలు
రామునకు సంతోషము గూర్చుటకై లంకాప్రాకారము నెక్కిరి. ఎఱ్ఱని మొగము
లును బంగారుచాయయుఁ గలిగిన యావానరులు రామునికొఱకు ప్రాణములను
విడుచుటకైనను నిశ్చయించి సాలవృక్షములను తాలవృక్షములను శిలలను
నాయుధములుగాఁ గొని లంకాపురిపయికిం బోయిరి. ఆవానరులు వృక్షములతో
ను పర్వతశిఖరములతోఁ గొట్టియు పిడికిళ్లం బొడిచియు నాలంక ప్రాకారశిఖ
రములను ఉద్యానవనములను బురద్వారములను గలంచి నలంచి వైవ
సాగిరి. వానరులు మట్టికుప్పలుపోసియు, పర్వతశిఖరములను దృణకాష్ఠములను వైచి
యు, తేటజలముల నీటుగులుకుచున్న యగడ్తలను బూడ్చిరి. అంత వానరులు కొంద
ఱు వేయిమంది వానరులతోను గొందఱు కోటివానరులతోను మఱికొందఱు నూ
ఱుకోట్లవానరులతోనుం గూడి లంకాప్రాకారము నారోహించిరి. గొప్పయేనుంగు

లంచేసియాకారములుగల వానరులు బంగారుమయము లయినపురద్వారములను జీకాకుపఱుచుచు, కైలాసశిఖరములవంటి గోపురములను నలంచివైచుచు, నిటునట గంతులువైచి పోవుచును వచ్చుచును బొబ్బలిడుచును నా లంకపయికిం బోయిరి కామరూపులగు వానరులు 'మహాబలవంతుఁడగు రాముఁడును లక్ష్మణుఁడును సర్వోత్కృష్టులయి యున్నారు. వానరరాజగు సుగ్రీవుఁడును రామునిప్రాపున సర్వోత్కర్షమున నున్నాఁడు.' అని బిగ్గ ఘోషించుచును సింహనాదములు సేయుచును లంకాప్రాకారముమీఁదికిఁ బోయిరి. అందు వీరబాహుఁడును సుబాహుఁడును నలుఁడు ననెడి యీ వానరయూథపతులు లంకాప్రాకారమును ముట్టడించుచు విడిసిరి. ఈ నడుమ దండునకుఁ దగిన వీడుఁబట్టును నిర్మించి సేన నయ్యైవ్యూహములుగా నెలకొల్పిరి. బలవంతుఁడగు కుముదుఁడు జయశీలురయిన పదికోట్లవానరులచేఁ బరివృతుఁడై యీశానకోణమునుండి తూర్పుద్వారము నాక్రమించియుండెను. ప్రఘసుఁడును మహాబాహుఁడగు పనసుఁడును పెక్కువానరులఁగూడి, యా కుముదునికి సాహాయ్యమునకై పూర్వద్వారముననే యుండిరి. వీరుఁడును బలవంతుఁడునగు శతవలి, యిరువదికోట్ల వానరులతోఁ గూడి యాగ్నేయకోణమునుండి దక్షిణద్వారము నావరించి నిలిచెను. బలవంతుఁడును తారకు తండ్రియునగు సుషేణుఁడు, అఱువదికోట్ల వానరులతోఁడం గూడి, నైరృతకోణమునుండి పశ్చిమద్వారము నావరించి నిలిచెను. బలవంతుఁడగు రాముఁడు లక్ష్మణసహితుఁడై యుత్తరద్వారము నావరించి యుండెను *వానరరాజగు సుగ్రీవుఁడును వాయవ్యకోణమునుండి యాయుత్తరద్వారము నావరించినిలిచెను. మహాకాయుఁడై చూచువారికి భయమును బుట్టించుచు, మిక్కిలి వీర్యమున వెలయు గవాక్షుఁడను గోలాంగూలుఁడు కోటిగోలాంగూలములచేపరివృతుఁడై రాముని పార్శ్వభాగమున నిలిచెను. పగవారిని బీఁచమడంచు మహావీర్యశాలియగు ధూమ్రుఁడు కోటిభల్లూకములనుఁగూడి రామునిపార్శ్వభాగమున నుండెను. మహావీర్యశాలియు బలవంతుఁడునగువిభీషణుఁడు,కవచముదొడిగి, గద కేలం దాల్చి యుద్ధమున నాయత్తుఁడై మంత్రులంగూడి రామునితోఁడ నుండెను. గజుఁడును, గవయుఁడును, గవాక్షుఁడును, శరభుఁడును, గంధమాదనుఁడును, నలుప్రక్కల వంతెటను జుట్టితిరుగుచు వానరసైన్యమునంతయు రక్షించుచుండిరి. అంత రాక్ష

---

* సుగ్రీవుఁడు పూర్వము 'పశ్చిమేన తు రామస్య సుగ్రీవస్సహజాంబవాన్ । అదూరాన్మధ్యమే గుల్మే తస్థౌ బహుబలానుగః' అని ఉత్తరదిక్కుఁగాను రామునకును పడమటిద్వారమునకు హనుమంతునకు నడుమను రామునకు పడమటను అనఁగా వాయవ్యకోణమునున్నట్లు చెప్పఁబడియున్నది. ఇట ఉత్తరద్వారము నావరించియున్నట్లు చెప్పఁబడినది. సుగ్రీవుఁడు వాయవ్యకోణమునుండి యుత్తరద్వారమును గాచినాఁడని తెలియుచున్నది. దీనింబట్టి తక్కినయూథపతులు నయ్యైకోణములనుండి యాయాద్వారములను గాచినారని యూహింపఁదగియున్నదిగాన యట్లె వ్యాఖ్యాతమయ్యెనని **తెలియునది.**

నరాజగు రావణుఁడు, వానరసేనల సన్నివేశక్రమము నంతయునుజూచి, మిక్కిలియు కోపము వహించినవాఁడై, తన సమస్తసైన్యములను శీఘ్రముగా నపుడే యుద్ధమునకు వెడల నాజ్ఞాపించెను. రావణుని నోరనుండి యీయాజ్ఞ వెడలఁగా విన్నంతనే, రాక్షసులందఱును, భయంకరమగు ధ్వనిగలుగునట్లుగా తోడనే సింహనాదములు గావించిరి. అంత రాక్షసులందుఁ జంద్రబింబమువలె శుభ్రమైనముఖములుగలిగి భయంకరధ్వనులీనుభేరులను నలుగడల రాక్షసులు సేనాగ్రమునఁ గొంపోవుచు బంగారుకోడుపులచే వాయింపఁగా మ్రోయుచుండెను. ఆ భేరులు మ్రోగుచుండగా వివిధఘోరాకారములుగల రాక్షసులు మిక్కిలి భయంకరాకారులగు రాక్షసులు లక్షలకొలఁదిని, ముఖవాయువులఁబూరింపగా శంఖములను మహాధ్వనితో మొరసెను. ఆభరణప్రభలచే వెలుఁగుచున్న నల్లని దేహములతో శంఖములు ధరించియున్న యా రాక్షసులు, మెఱపుపటలముతోను కొంగలతోను గూడియున్న మేఘములవలెఁ బ్రకాశించిరి. అంత రావణునిపనుపున, సైనికులు సంతుష్టులయి, ప్రళయకాలమునఁ జెలరేఁగుచున్న మహాసముద్రప్రవాహములుంబోలె బయలుదేఱిరి. అంత వానరసైనికులు, ప్రసిద్ధమగు త్రికూటపర్వతమునందలి చఱియలు నెత్తములు గుహలును వ్యాపించునట్లు నలుగడల భయంకరముగా సింహనాదము గావించిరి. బలవంతులగు రాక్షసులు గావించు సింహనాదములు శంఖదుందుభిధ్వనులతోను ఏనుఁగులఘీంకారములతోను, గుఱ్ఱముల సకిలింతలతోను రథనేమిఘోషములతోను తెక్కునరాక్షసుల యార్పులతోనుగూడి, భూమ్యాకాశములును సముద్రమునంతయుఁ బ్రతిధ్వనింపఁగా, వ్యాపించినది. ఈనడుమ మున్ను దేవాసురులకుంబోలె, రాక్షసులకును వానరులకును భయంకరమయిన యుద్ధ మారంభించినదయ్యె. భయంకరులయిన యారాక్షసులు, తమపరాక్రమములను బ్రకటించుకొనుచు, తెలతెలమెఱయు గదలచేతను, శక్తులచేతను, శూలములచేతను, గొడ్డండ్రచేతను వానరులను బ్రహరించిరి. (మహావీర్యవంతులగు వానరులును యుద్ధంబున రాక్షసులఁ బ్రహరించిరి. 'అతిబలవంతుఁడగు రాముఁడును మహాబలవంతుఁడగు లక్ష్మణుఁడును సర్వోత్కృష్టముగనున్నాఁడు) రాజు సుగ్రీవుఁడు సర్వోత్కృష్టుఁడై యున్నాఁడు' అనిపెద్దధ్వని వానరసైన్యమునఁ జెలఁగుచుండెను. మహాకాయులగు వానరులు, 'రాజా! జయజయ' అని కేకపెట్టుచు తమతమపేళ్లను వృత్తాంతముల నుగ్గడించుచు, నురవడిగా వృక్షంబులను బర్వతాగ్రములను వైచియు గోళ్లం జీఱియు పండ్లం గొఱికియు నారాక్షసులను హింసించిరి. భయంకరులగు మఱికొందఱు రాక్షసులు ప్రాకారముపైనుండి భిండివాలములచేతను, ఖడ్గములచేతను, శూలములచేతను నేలనున్న వానరులను తుండించిరి. క్రింద నేలపయి నున్నవానరులును మిక్కిలియుఁ గ్రుద్ధులై మహావేగులుగాన ప్రాకారాగ్రమునకు నెగసి యుపరినుండి యందున్నరాక్షసులను బడఁద్రోసిరి. అపుడు రాక్షసులకును వానరులకును గలిగిన యాతుములయుద్ధము నత్తురును

మాంసములను మిక్కుటముగ బొందికొనఁగా నెందును సాటిలేక ప్రవర్తించినదయ్యె.
ఇది నలువది రెండవ సర్గము.

వానర రాక్షసుల ద్వంద్వయుద్ధము.

అంత మహాత్ములగు నవ్వానరులెల్లరు దురుసులేక యుద్ధము సేయుచుండఁగా రాక్షససైనికులెంతమాత్రము సైఁపక మిక్కిలియు భయంకరమగు కోపావేశము నొందిరి. భయంకరకర్ములును రాక్షసశ్రేష్ఠులునగు నా రాక్షసులు రావణునికి జయము గోరుచు, బంగారు శేఖరములతో నొప్పు గుఱ్ఱములతోను, అగ్నిజ్వాలలవలె వెలుంగుచుండు ధ్వజములతోను, సూర్యబింబమువలె ధగధగ మెఱయుచుండు రథములతోను, సుందరములగు కవచములతోను గూడి, దశదిశలును ప్రతిధ్వనించునట్లు సింహనాదములు సేయుచు, యుద్ధమునకు బయలు వెడలిరి. మిక్కిలి గొప్పదియగు వానరసేనయును, జయము గోరి, కామరూపులగు నా రాక్షసుల సేనపయికి నతివేగమునఁ దలపడెను. ఇట్లు రాక్షసులును వానరులును ఒండొరులమీఁదికిఁ గవియుచుండఁగా, ఇందు నడుమ నిరుప్రక్కలవారికిని ద్వంద్వయుద్ధము జరిగినది. మహాతేజుఁడగు నింద్రజిత్తు వాలికుమారుఁడగు నంగదునితో ముక్కంటితో మృత్యువు పోరునట్లు, యుద్ధముగావించెను. యుద్ధంబున శత్రువులకెవ్వరికిని సహింప నలవిగాకుండు విభీషణసచివుఁడు సంపాతి ప్రజంఘునితోఁ బోరెను. హనుమంతుఁడును జంబుమాలిని రూపుమాప నడుకట్టెను. రావణుని తమ్ముఁడగు విభీషణుఁడు మిక్కిలియు వెసుకోపము బూని, అతిశీఘ్రవేగుఁడైన మిత్రఘ్నుఁడను రాక్షసునితోఁ దలపడి యుద్ధముసేసెను. మహాబలుఁడగు గజుఁడు తపనుఁడను రాక్షసునితోఁ బోరెను. మహాతేజుఁడగు నీలుఁడు నికుంభునితోఁ యుద్ధముగావించెను. వానరరాజగు సుగ్రీవుఁడు, ప్రఘసుఁడను రాక్షసునిపై గవిసెను. శ్రీమంతుఁడగు లక్ష్మణుఁడు విరూపాక్షునితో యుద్ధముగావించెను. దుర్ధర్షుఁడగు నగ్నికేతుఁడును రశ్మికేతుఁడును సుప్తఘ్నుఁడును యజ్ఞకోపుఁడును, రామునితో యుద్ధముగావించిరి. వజ్రముష్టియను రాక్షసుఁడు, మైందునితోను, అశనిప్రభుఁడను వాఁడు ద్వివిదునితోను, ఇట్లు యుద్ధవిముఖులుగాని మిక్కిలి భయంకరులగు నీయిద్దఱు రాక్షసులుతోఁ దలపడిరి. వీరుఁడును భయంకరుఁడునై యుద్ధంబున నిగ్రహింప నలవిగాకుండు ప్రతపనుఁడను రాక్షసుఁడు యుద్ధమునఁ దీవ్రప్రతాపుఁడగు నలునితో యుద్ధముగావించెను. బలవంతుఁడును ధర్మపుత్త్రుఁడు నగు మహాకపి సుషేణుఁడను వాఁడు, విద్యున్మాలితో యుద్ధముగావించెను. మఱియు భయంకరాకారులగు వానరులు పెక్కండ్రు, ఇతర రాక్షసులు పెక్కండ్రతో నానావిధముల ద్వంద్వయుద్ధము గావించిరి. అప్పుడచ్చట వీరులై యొండొరులను గెలువఁగోరుచున్న యా రాక్షసులకును వానరులకును గగుర్పాటు బుట్టించునట్లు తుముల

ముగా యుద్ధము జరిగినది. ఆయుద్ధమున వానరరాక్షసదేహములనుండి, కేశములు
పచ్చికలుగాను, దేహావయవములే కాష్ఠసంచయములుగాను గలవై యవ్వారిగా
రక్తనదులు ప్రవహించినవి. ఇంద్రజిత్తు క్రుద్ధుఁడై దేవేంద్రుఁడు వజ్రమునుగొన్నట్లు
తానుగదను చేకొని, పగవారిసైన్యములఁ బటాపంచలు సేయు వీరుఁడగు నంగదునిఁ
బ్రహరించెను. అంత శ్రీమంతుఁడును మహావేగుఁడునగు నంగదుఁడు కాంచనచిత్రితం
బగు నంగములు గలయా యింద్రజిత్తురథమును సారథితోను గుఱ్ఱములతోనుగూడ
నుగ్గుగావించెను. ప్రజంఘుఁడు సంపాతిని మూఁడుబాణములచే నొప్పింపఁగా, నాతండు
యుద్ధంపు మొనను నినుమద్దిచెట్టువైచి ప్రజంఘుని వధించెను. మహాబలుఁడగు జం
బుమాలి రథగతుఁడై యుద్ధమునఁ గ్రుద్ధుఁడై రథమునీఁదనే మెఱఁగుచుండుశక్తిం
జేసి హనుమంతుని వక్షస్స్థలమును భేదించెను. వాయుపుత్త్రుఁడగు హనుమంతుఁడు
త్వరితముగాఁ దా నాజంబుమాలిరథమునీఁది కుఱికి యా రాక్షసునిని రథమును
నఱచేతం బఱిచెను. భయంకరుఁడగు నా ప్రతపనుఁడు గర్జించుచు నలునిపైకి వడ
సెను. ప్రతపనుఁడు హస్తలాఘవము గలవాఁడుగావునఁ వాఁడిబాణముల నలుని యవయవ
ముల గ్రుచ్చఁగా అనలుఁడు నతిక్రోధమున వానికన్నులం బెఱికివైచెను. వానరేశ్వరుఁ
డగు సుగ్రీవుఁడు సైన్యమునంతయు మ్రింగునట్లు నోరు దెఱచుకొని వచ్చుచున్న
ప్రఘసుని, ఒకయేఁడాకుల యనఁటిచెట్టునఁ బ్రహరించి చంపివైచెను. దుర్ధర్షుఁ
డగు నగ్నికేతుఁడును రశ్మికేతుఁడును సుప్తఘ్నుఁడును యజ్ఞకోపుఁడును రామునిం
జెక్కుబాణముల గాఁడ నేసిరి. రాముఁడు, అగ్నిజ్వాలలవంటి నాలుగు వాఁడిబాణము
లచే, ఆ నలుగురు రాక్షసుల తలలను ద్రుంచెను. మైందుఁడు యుద్ధమున వజ్రముష్టిని
పిడికిటం బొడువఁగా వాఁడు రథముతోను అశ్వములతోను గూడ పట్టణపుఁగో
టబురుజువలె నేలంగూలెను. సూర్యుఁడు కిరణములచే మబ్బును భేదించునట్లు, నికుం
భుఁడు కాటుకరాశివలె నల్లనిచాయ వాఁడగు నీలుని యుద్ధమున వాఁడిబాణము లేసి
నొంచెను. ఆనికుంభుఁడు మఱుకుచేయుగలవాఁడు గావ మరల నూఱుబాణముల నీలు
ని యుద్ధంబున నొప్పించి కేరి నవ్వెను. నీలుఁడు యుద్ధమున విష్ణుదేవుఁడునుంబోలె, ఆని
కుంభుని రథచక్రము చేకొని వానిసారథిం దలనరికెను. వజ్రమునకును పిడుగునకును
సాటియగు గాత్రస్పర్శముగల ద్వివిదుఁడును, రాక్షసులందఱును చూచుచుండఁగా యు
ద్ధంబున, అశనిప్రభుఁడనువానిని, పర్వతశిఖరముగొని ప్రహరించెను. అశనిప్రభుఁడు,
వృక్షములచేఁ బోరుచున్న వానరోత్తముని ద్వివిదుని, పిడుగులంబోని వాఁడిబాణ
ముల గాఁడనేసెను. ద్వివిదుఁడు మెనంతయు బాణములు గాఁడఁగా నొచ్చి మిక్కిలి
యుఁ గుపితుఁడై సాలవృక్షమున నాయశనిప్రభుని రథముతోను నశ్వములతోనుం
గూడఁ గొట్టివధించెను. విద్యున్మాలి రథమునందుండి బంగారుచే నలంకృతములయిన
బాణములచే సుషేణునిఁ బ్రహరించి, మాటిమాటికి సింహనాదములు గావించెను.

అంత వానరోత్తముఁడగు సుషేణుఁడు, జంబుమాలి రథంబున నుండుటయు తాను క్రిందనుండుటయుం జూచి పెద్దపర్వతశిఖరమునువేసి వానిరథమును వేగ నుగ్గు గావించెను. రాక్షసుఁ డావిద్యున్మాలి మిక్కిలియు లాఘవముగలవాఁడు గావున గద చేతంగొని శీఘ్రమున రథముననుండి దూకి నేలపయి నిలిచెను. అంత వానరశిరో మణియగు సుషేణుఁడు కోపము మిక్కిలియుం బయికొన పెద్దఱాతి నొకటిం గొని విద్యున్మాలిపయి వేగవచ్చెను. వానరశ్రేష్ఠుఁడగు సుషేణుఁడు అట్లు పయిని వచ్చు చుండుటంజూచి విద్యున్మాలి గదచే నతనిఱొమ్మునఁ గొట్టెను. వానరోత్తముఁడగు నా సుషేణుఁడు ఆ గదపెట్టును సరకుసేయక గొప్పయుద్ధము సలుపుచు విద్యున్మాలి ఱొమ్ముపయి నాశిలను బడవైచెను. రాక్షసుఁడు విద్యున్మాలి ఆ ఱాతిదెబ్బ దగిలి ఱొమ్మంతయు నజ్జుగుజ్జుకాఁగా, ప్రాణము లెడలి నేలంబడెను. ఇట్లు శూరులగు నా వానరులు శూరులయిన యారాక్షసులను దేవతలు దైత్యులనుంబోలె నా ద్వంద్వ యుద్ధంబున నలియఁగొట్టిరి. అప్పు డాయుద్ధభూమి తునిసిపడినఖడ్గములును గదలును శక్తులును తోమరములును పట్టిసములును గలిగి, విఱిగినరథములును నఱుకంబడిన యుద్ధయోగ్యములగు గుఱ్ఱములును, హతములయిన మదగజములును, కూలిన వానరరాక్షసులును, భగ్నములై నేలంబడియున్న చక్రములును బండికన్నులును గాఁడి మ్రానులును, గలిగి నక్కగుంపులచే నెరసి బెరసి, చూచుటకు భయంకరముగా నుండెను. దేవాసురయుద్ధమునకు సాటియైన యాదొమ్మియుద్ధమున వానరులయు రాక్షసులయు మొండెములు నలుదిక్కుల నెగిరి పడుచుండెను. అప్పుడు రాక్షసులు వానరనరులు తమ్ముఁ బట్టి త్రుంచుచుండఁగా, దేహములంతయు నెత్తుటం దొప్ప దోఁగ తమకు బలకరమగు సూర్యాస్తమయము నెదురుసూచుచు, బలవంతముగ పెనుయుద్ధము గావించుచుండిరి. ఇది నలువదిమూఁడవసర్గము.

రాత్రియుద్ధము.

ఆ వానరులును రాక్షసులును అట్లు యుద్ధము సేయుచుండఁగానే యపుడ సూర్యుఁడస్తమించెను. అంత వానరులకుఁ బ్రాణహారిణి యగు రాత్రియుఁ బొడతెంచి నది. అప్పుడు పరస్పరబద్ధవైరులై భయంకరాకారులై యొండొరులం గెలువఁగోరు చున్న యావానరులకును రాక్షసులకును రాత్రియుద్ధము జరిగెను. భయంకరమైన యా యంధకారమునందు వానరులు రాక్షసుఁడని వానరుని, రాక్షసుని వానరుఁడని రాక్షసులును, నిట్లు గన్నుదెలియక యుద్ధమున నొకరినొకరు గొట్టుకొనిరి. 'చంపుము; చీల్చుము; ఇటురా; ఏల పరుగెత్తెదవు.' అని యి ట్లాయంధకారమునందు మిక్కిలి యు తుములమయినమహాధ్వని వినఁబడినది. ఆ చీఁకటిని నల్లనిమేనులుగలిగి బంగారు కవచములు దొడిగియున్న రాక్షసులు రాత్రులు జ్వలించునట్లు మెఱయుచుండ నోప

ధి వనములతోఁ గూడిన కుటిపర్వతములవలెఁ బోరాడుచుండిరి. అనంతరమగు నాయం
ధకారమున, రాక్షసులు క్రోధపరవశులై, మహావేగమున వానరుల భక్షించుచు
యుద్ధభూమిని విహరించుచుండిరి. ఆ వానరులును భయంకరమగు కోపమునొంది పయి
కెగసి, తీక్ష్ణములైన తమపండ్లచే బంగారు శిరోభూషణములుగల గుఱ్ఱములను, అగ్ని
జ్వాలలవలెఁ బ్రకాశించుచున్న ధ్వజములను, జీల్చివైచిరి. బలవంతులగు వానరులు
క్రోధమూర్ఛితులై, యేనుంగులను, ఏనుంగులపయి నున్నవారిని, పతాకలును ధ్వ
జములును గట్టిన రథములనును, నీల్చివైచి, పండ్లం గొఱికి యిట్లు యుద్ధమున రాక్షస
సైన్యమును నానావిధంబులఁ గలఁచివుచ్చిరి. రాముఁడును లక్ష్మణుఁడును నపుడు చక్కఁ
గాఁ గానరాక కొంచెము కనఁబడుచున్న మేటిరాక్షసులను శెక్కుండ్రను క్రూరసర్పము
లంబోలిన వాఁడి బాణముల వధించిరి. అప్పుడు గుఱ్ఱపుగొరిజ త్రొక్కుళ్లచే పొడిపొడియై,
రథచక్రముల తిరుగుళ్లచే పయికి లేచిన నేలదుమ్ము యుద్ధము సేయుచున్న వారి చెవు
లను గన్నులను గ్రమ్మెను. అట్లు దుమ్ము వారికి గగురుబుట్టించునట్లు మహాభయంకర
ముగా యుద్ధము జరుగుచుండఁగా ఆ యుద్ధభూమిని మహాభయంకరములయిన రక్తన
దులు ప్రవహించినవి. అంత భేరీమృదంగములయు, పణవములయు ధ్వనులును, శంఖ
ములయు వేణువులయు ధ్వనులును, గలసి యొందును పాటిలేనియట్లు వింతయై వినవచ్చి
నవి. వానరులచేఁ గొట్టఁబడి కూయుచున్న రాక్షసులయు, రాక్షసులచే హింసితులై
యఱచుచున్న వానరులయు ధ్వనులు, మిక్కిలి భయంకరముగా చెలంగుచుండెను. అ
ప్పు డాయుద్ధభూమియందు రాక్షసుల శక్తిశూలములచేతను గొడ్డండ్రచేతను హతు
లయి కూలిన వానరవీరులును, వానరులు వైచిన పర్వతశిఖరములచే హతులయి త్రె
ళ్లిన కామరూపులగు రాక్షసులును, కుప్పలుగొనియు, నానావిధములయిన యాయుధ
ములు పుష్పబలులు చల్లినట్లు నొరసియు, నుండుటచే నది తెలియుట కశక్యమై, నెత్తుట
దడిసి బురదగొని యుండుటచే ప్రతియోధుల ప్రవేశించుట కశక్యమై యుండెను.
ఘోరమై వానరరాక్షసుల ప్రాణముల హరించుచున్న యారాత్రి *కాళరాత్రియుం
బోలె సమస్తప్రాణులకును గడచివుచ్చరానిదై యెట్లు తెల్లవాఱునో యనునట్లు భ
యముగలిగించినదయ్యె. అంత నపుడు భయంకరమైన యాయంధకారమున, నారా
క్షసులు బాణవర్షములు గురియుచుచు రామునిపయిఁ బడవేసిరి. ఆ రాక్షసులు క్రు
ద్ధులయి గర్జించుచు రామునిపయి నడరుచుండఁగా, ఆధ్వని ప్రళయకాలమున నుప్పొం
గుచున్న సప్తసముద్రములధ్వనియుంబోలె భయంకరమై వినవచ్చినది. రాముఁడా
ఱెప్పపాటున ఆ రాక్షసులలో నార్వురను అగ్నిజ్వాలలవలె నతితీక్ష్ణములయిన యా
రుబాణములచే నొప్పించెను. ధర్షింపరాని యమశత్రుండును, మహాపార్శ్వుఁడును,

* ఇట కాళరాత్రియనఁగా భీమరథరాత్రి. 'రాత్రి ర్భీమరథస్య నామ సర్వప్రాణిభయా
వహా' అనియున్నది. లేక ప్రళయ కాళరాత్రిస్వరూపిణి యగు కాళికాశక్తియనఁగానవచ్చునని
తోఁచుచున్నది.

మహోదరుఁడును, మహాకాయుఁడగు వజ్రదంష్ట్రుఁడును, శుకసారణులును, తనచేతఁ బ్రధానముగా నియుక్తులయిన యాఱుగురు రాక్షసులుఁ జచ్చిరి. అట్లు మున్ను చెప్పఁబడిన యాఱురా క్షసులఁ జంపియు, రాముఁడు మర్మములందెల్ల బాణసమూహములఁ జొప్పించి నొప్పింపఁగా, నంత యుద్ధమునుండి తొలఁగి కొంతయాయుస్సును దక్కించుకొన్నవారయిరి. మహాబలుఁడగు రాముఁడు అగ్నిశిఖలవంటి బంగారుచే నందంద చిత్రితములయి యగ్ని జ్వాలలవలె వెలుఁగు బాణములను బరపి దిక్కులను విదిక్కులను వెలుతురు గలుగఁజే సెను. (ఆ యుద్ధమండలము రామనామాంకితము లయిన బాణములచే వ్యాప్తమ య్యెను.) భయంకరాకారులగు రాక్షసులు మఱియు నెవ్వరెవ్వరు రామునెదుర్కొని నిలిచిరో వారందఱును నగ్నియందు బడుమిడుతలవలె నాశము నొందిరి. బంగారు పిం జలు గల బాణములు వేలకొలఁది ప్రయోగింపఁబడుచుండుటవలన, ఆరాత్రి, మిణుఁగు ఱుఁగు పురుగులతోఁ గూడిన శరత్కాలపు రాత్రివలె విలసిల్లుచుండెను. ఇంతకే యారా త్రి భయంకరముగానుండెను. ఇపుడు రాక్షసులును వానరులును జేయుచున్న సింహ నాదములచే నది మఱింత భయంకరమయ్యెను. ఆ గొప్పధ్వని పయింబయి వర్ధిల్లి యంత టను వ్యాపింపఁగాఁ బెక్కుగుహలు నిండియున్న త్రికూటపర్వతము ప్రతిధ్వనులు చేయుచు బదులు మాటలాడినట్లు చూపట్టెను. మహాకాయులై చీఁకటివలె నల్లని చాయఁ గలిగియుండు గొండముచ్చులు, రాక్షసుల రెండుచేతుల నిఱియంబట్టుకొని భక్షింపసాగిరి. అంగదుఁడు యుద్ధమునందు దనకుఁ బ్రతియగు నింద్రజిత్తును వధింపఁ బూని వేగమ వానిని బ్రహరించి, వానిసారథిని గుఱ్ఱములనుంగూడఁ గొట్టిచంపెను. అప్పుడట్లు మహాదారుణముగాను భయంకరముగా యుద్ధము జరుగుచుండఁగానే, మహాకాయుఁడగు నింద్రజిత్తు మాత్రము అంగదునిచే గుఱ్ఱములును సారథియు జచ్చినందున, రథమును విడిచి యచ్చటనే యంతర్ధానము నొందెను. అంగదుఁడు పొగ డ్తకుం దగినట్లు గావించిన యాకార్యమునకు దేవతలును ఋషులు నందఱును, ఆ రామలక్ష్మణు లిరువురును, స్తోత్రములు సేసిరి. సమస్తభూతములకును యుద్ధమున నింద్రజిత్తు ప్రభావము దెలియును. (వాఁడు దివ్యశస్త్రజ్ఞుఁడై సర్వభూతములకును యుద్ధ మున జయింపరానివాఁడుగా నుండెను.) కావున వారట్టి మహాధీరుఁడు గూడ నంగదునిచే ధర్షింపఁబడుటంజూచి సంతుష్టినొందిరి. అంతట సుగ్రీవుఁడును, విభీషణుఁడును, వాన రులును, వరవాఁడగు నింద్రజిత్తు ధర్షింపఁబడుటను జూచి మిక్కిలియు సంతుష్టులై యంగదుని 'బాగు బాగ'ని బిగ్గఁ గొనియాడిరి. అపుడు ఇంద్రజిత్తు, అట్లు భయం కరపరాక్రముఁడగు నంగదునిచే యుద్ధంబునఁ బరాజితుఁడై మిక్కిలియు దారుణ మయిన కోపము నవలంబించెను. ఈ సమయమున రాముఁడు వానరులంజూచి 'మీ రందఱు ను వానరరాజగు సుగ్రీవునితోఁ గూడ నెచ్చరికతో నుండుఁడు. ఆ యింద్రజిత్తు బ్రహ్మవలన వరమునొంది ముల్లోకములను మిక్కిలియు బాధించుచున్నాఁడు. ఇప్పు డు వీనికి మృత్యువు సమీపించుటవలన వీనిని రూపుమాపవలయునను మీకార్యము

సిద్ధించుటకై వచ్చినాఁడు. ఇప్పుడుమాత్రము మీరు నాకుఁగా నోర్చియుండవలయును. మీ రేమి తుందుడుకు పడవలదు' అనెను. పాపాత్ముఁడై యుద్ధమునందు గడిదేఱియున్న యాయింద్రజిత్తు అంతర్ధానవిద్యచే నదృశ్యుఁడై, పిడుగులవంటి మిక్కిలి వాఁడి బాణములను బ్రయోగించెను. ఆ రాక్షసుఁ డింద్రజిత్తు, యుద్ధంబునఁ గ్రుద్ధుఁడై, రాముని లక్ష్మణుని సర్పరూపములయిన బెడిదంపు బాణములను సమస్తావయవములందును గాఁడ నేసి నొప్పించెను. అపుడు, ఆ యింద్రజిత్తు కపటయుద్ధము సేయువాఁడై మాయ నవలంబించి సమస్తభూతములకును నదృశ్యుఁడై యుద్ధంబున రఘుకులోద్భవులగు రామలక్ష్మణులను మోహము నొందించుచు, ఆయన్నదమ్ములఁ బాణములచే బాధించెను. అట్లు క్రుద్ధుఁడై యాయింద్రజిత్తు సర్పమయములగు బాణములచే తటాలునఁ గాఁడ నేసి బంధింపఁగాఁ బురుషసింహములయిన యావీరులు రామలక్ష్మణు లిరువురును పరవశులగుట నపుడు వానరులు చూచిరి. రాక్షసరాజగు రావణుని పుత్రుండగు నాయింద్రజిత్తు, స్పష్టముగాఁ దా నెదుట నిలిచి రామలక్ష్మణుల బాధింప నశక్తుఁడయి మిక్కిలి బుద్ధిమంతుఁడు గావున మాయను బ్రయోగించుటకుఁ దొడంగి యారాజకుమారులను బంధించినవాఁడయ్యెఁ. ఇది నలువదినాలుగవసర్గము.

ఇంద్రజిత్తు నాగపాశముల రామలక్ష్మణులను బంధించుట.

ప్రతాపవంతుఁడును మహాబలుండును నగు రాజపుత్రుఁడు రాముఁడు, ఆ యింద్రజిత్తున్న చోటును దెలియఁగోరి వానరయూథపతులను పదుగురి నాజ్ఞాపించెను. అపరంతపుఁడు రాముఁడు, సుషేణుని కొడుకులిద్దఱిని, వానరశ్రేష్ఠుండగు నీలుని, వాలిపుత్రుండగు నంగదుని, బలవంతుఁడగు శరభుని, వినతుని, జాంబవంతుని, మహాబలశాలి యగు సానుప్రస్థుని, ఋషభుని, ఋషభస్కంధుని, వీరలు పదుగురిని యింద్రజిత్తున్న చోటు దెలిసి రా నాజ్ఞాపించెను. ఆ వానరులందఱును మిక్కిలియు సంతుష్టులై పెట్టినములగు వృక్షములనుగొని, దశదిశలందును నింద్రజిత్తును వెదకుటకై యాకాశమున కుద్గమించిరి. ఇంద్రజిత్తు ఆ వానరులు మిక్కిలి వేగవంతులయ్యును, దా నస్త్రంబులనెల్లఁ దెలిసినవాఁడుగాన యంతకన్న వేగము గలవనూత్న రూపములగు బాణములచే అట్టివారి వేగమును నివారించెను. ఆ వానరులు భయంకర వేగముగలవారయ్యును, బాణములచే తనుగాత్రములు భిన్నములై, మబ్బులచే గప్పఁబడిన సూర్యునిఁబోలె నంధకారంబునున్న యాయింద్రజిత్తును గానరైరి. యుద్ధముల జయశీలుఁడగు నాయింద్రజిత్తు సమస్తావయవములను మిక్కిలియు భేదించునట్టి కఱకు బాణములను రామలక్ష్మణులమీఁదనే గుఱి పెట్టి ప్రయోగించెను. ఇంద్రజిత్తు అట్లు క్రుద్ధుఁడై వీరులగు నాయన్నదమ్ముల రామలక్ష్మణులపయి బాణరూపములగు సర్పములను వేయఁగా వారి దేహములు సూదిమోపనుగూడ నవకాశము లేకుండెను. ఆ రామలక్ష్మణుల

గంట్లదారిని మిక్కిలియు *నెత్తురుగాఱెను. అప్పుడు వారిరువురును, పూచినమోదుగుచెట్లవలెఁ బ్రకాశించిరి. అంత విరిసినకాటుకరాశివలె మిక్కిలియు నల్లనైన యింద్రజిత్తు, అంతర్ధానగతుఁడై యించుకకోపమునఁ గడకన్నులెఱ్ఱఁబాఱ, ఆయన్నదమ్ముల రామలక్ష్మణులం జూచి 'నే నదృశ్యుండనై యుద్ధముసేయుచుండఁగా, త్రిదశనాథుఁడగు నింద్రుఁడుగూడ, నన్నుఁజూచుటకుఁగాని నిమాపించుటకుఁగాని శక్తుఁడుగాఁడు. ఇఁక కేవలమనుష్యులగు మీయిరువురసంగతి చెప్పనేల? రామలక్ష్మణులారా! కోపంబు వయికొనియున్న నేను, కంకపక్షి ఱెక్కలు గట్టినబాణములసమూహములచే మఱియును మీయిరువురను గ్రమ్మి, యిదిగో యిపుడే యమపురికిఁ బంపెదను. నాకోపము వ్యర్థముగాదు' అనెను. ఆయన్నదమ్ములు రామలక్ష్మణులిరువురును ధర్మజ్ఞులుగాన శబ్దమును గుఱిపెట్టి యేయువారలుగారు. కనుక నా యింద్రజిత్తు దా నిట్లు చెప్పి వారిద్దఱను వాఁడిబాణములఁ గాఁడనొప్పించి మిక్కిలియు నుబ్బి సింహనాదము గావించెను. విరిసినకాటుకరాశివలె నల్లనగు నా యింద్రజిత్తు, అమ్మహాయుద్ధమున విశాలమగువింటిని సారించి మాటిమాటికి తీక్ష్ణములయిన బాణములం బ్రయోగించెను. అంత వీరుఁడా యింద్రజిత్తు, ఆయపట్టులఁ జక్కఁగా నెఱిఁగినవాఁడుగాన రామలక్ష్మణుల మర్మస్థానములందు మిక్కిలివాఁడియగు బాణములునాటి మాటిమాటికి సింహనాదముసేసెను. ఆ రామలక్ష్మణులిరువురును యుద్ధాగ్రమున శరబంధమునఁ గట్టువడి క్షణమాత్రమునఁ గన్నెత్తి చూచుటకుఁగూడ నశక్తులైరి. అంత గొప్పవిలుకాండ్రును వీరులు నగునాభూవరులు రామలక్ష్మణు లిరువురును, బాణముల యలుఁగులెక్క సమస్తావయవములును నొవ్వఁగా, మర్మస్థానములందును బాణములు నాటుటచే మిక్కిలియు స్రుక్కి, యెంతేయు చలనమునొంది, దారము లూడ్పఁబడఁగా నెత్తియు నుర్లిపడు నింద్రధ్వజములవలె నేలంబడిరి. ఆ వీరులిరువురును, బాణతాపములకు సర్వము లవయవములందెల్లఁ బెనఁగొన బద్ధులై

* 'న భూమిసంఘసంస్థానో దేహోఽస్య పరమాత్మనః । న తస్య ప్రాకృతా మూర్తిర్మాంసమేదోఽస్థిసంభవా' అన్నట్లు రామలక్ష్మణుల దివ్యవిగ్రహములు అప్రాకృతములుగావున నెత్తురువచ్చుట యెట్లన్నచో వాస్తవముగ నెత్తురులేకున్నను మనుష్యత్వమును భావించుటకు ననుగుణముగా నందువలె నెత్తుటిఁజూచిరని తెలియునది. అయినను ఇట్లు వ్యంగ్యమునో మనుష్యభావము నభినయించుటవలనఁ బ్రయోజనమేమి? యన్నచో సర్వవిధముల మనుష్యభావమునే యభినయింపవలయును జనులు 'ఇతఁడు మనుష్యుఁడుగాఁడు దేవుఁడు కాన యితనిచేసినను ధర్మములనుష్ఠించుట శక్యముగా' దని తలంతురు. సర్వవిధముల మనుష్యభావము నభినయించుచు మహాజనులయనుష్ఠానమును జేసి చూపుటచే లోకులు తాము నట్లె యనుష్ఠింతురని రహస్యము. రాముఁడు మనుష్యుఁ డొక్కఁడుచేతనే వధ్యుఁడగుటవలన నట్లు మనుష్యత్వము భావించుటయునయి యుండును. నాగపాశబద్ధులై యుండుట ధర్మనిరతులయినవారికి ఆపద లెప్పుడు గలుగుచు తొలఁగిన నివర్తించుననని లోకమునకుఁ దెలుపుకొఱకు. ఇట్లే రామునిమోహాదులకును కారణము తెలియునది.

నెత్తుటఁ దొప్పఁదోఁగి, వీరశయనంబగు యుద్ధభూమిని శయనించి మనంబున వగఁగుచు, మేనెంతయు నొవ్వఁగదురఁగా నుండిరి. వారియవయవములందు నిలువెల్ల చేతిమొనల వఱకును, బాణములు గ్రుచ్చుకొననిదియు నిశ్చలముగానిదియు భిన్నముగానిదియు అంగుళమంత చోటుగూడ లేదయ్యెను. కామరూపియగు నా రాక్షసుఁడు క్రూరుఁడై యిట్లు బాణములఁగొట్టఁగా రామలక్ష్మణుల దేహములనుండి సెలయేటి (ప్రస్రవణము) నుండి నీరుగాఱునట్లు, అతివేగముగా నెత్తురు మిక్కిలియుం గాఱినది. ముందు నింద్రుని జయించి యింద్రజిత్తను పేరువడసిన యా రాక్షసుఁడు క్రుద్ధుఁడై మర్మములందు బాణములను గ్రుచ్చఁగా, మొదట రాముఁడు నేలంబడెను. వాఁడు నాగాస్త్రమును బ్రయోగించినపిదప చక్కనై గుండ్రని మొనలు గలనారాచములను, నడుమ సగము తునిఁగిననారాచములవలెనుండు నర్ధనారాచములను, గొడ్డలివంటి మొనలుగల భల్లములును, అంజలివంటి యగ్రములుగల యంజలికములును, వత్సదంతములవంటి కొనలుగల బాణములును, సింగపుకోఱలవంటి కొనలుగల సింహదంష్ట్రములను, మంగలికత్తివంటి మొనలు గలక్షురములును, ఇట్లు బంగారుపింజలుగలిగి కొనలుతీటఁబడిన యీబాణములనెల్ల పయినుండి క్రిందికింబరపి, రాముని గాత్రము నొప్పించెను. ఆ రాముఁడు, పిడికిలిపట్టు శిథిలమై, నడుమను బ్రక్కలనువంగి, రత్నములచేరంగారు తనవింటిని నూని, యుద్ధభూమిని బరుండెను. అంతె నచ్చట శరతల్పమునం బడియున్న పురుషసింహుని రాముని జూచి లక్ష్మణుఁడు బ్రతుకుపయి నాశవిడిచెను. లక్ష్మణుఁడిట్లు తామరరేకులవంటికన్నులు గలతనయన్న రాముఁడు, బాణంబులు గాఁడి బంధింపఁగా, నేలంబడియుండుటను జూచి మిక్కిలియు దుఃఖించెను. వానరులు నట్లింతు పడియుండుటనుజూచి మిక్కిలియు సంతాపమును బొందిరి. హనుమంతుఁడు మొదలయిన యావానరులందఱును గూడి యట్లు నాగపాశబద్ధులయి పడియున్న యావీరులం బరివేష్టించి నిలుచుండి యార్తులయి మిక్కిలియు దుఃఖించిరి. ఇది నలువదియేనవసర్గము.



సుగ్రీవ విభీషణాదులు నాగపాశబద్ధులగు రామలక్ష్మణుల యవస్థం జూచి దుఃఖించుట; ఇంద్రజిత్తు సుగ్రీవాదుల నొప్పించుట; విభీషణుఁడు సుగ్రీవు నాశ్వాసించుట; ఇంద్రజిత్తు రామలక్ష్మణులఁ జంపివచ్చితినని రావణునితోఁ జెప్పుట.

అంత వానరులాకాశమును భూమియిం జూచుచు నట్లు బాణములు మేనంతయుఁ బర్వియుండి యున్న యాయన్నదమ్ములను రామలక్ష్మణులను జూచిరి. వర్షముగురిసి నిలిచియున్న మేఘమువలె, ఇంద్రజిత్తు శరవర్షము కురిసి యుడిగినవెనుక, రాముండున్న యాప్రదేశమునకు విభీషణుఁడును సుగ్రీవుఁడును వచ్చిరి. అంతకుమునుపే, హను

మంతుఁడును, నీలుఁడును, ద్వివిదుఁడును, మైందుఁడును, సుషేణుఁడును, కుముదుఁడును, అంగదుఁడును, వచ్చుటకువచ్చియుండి రామలక్ష్మణులంజూచి మిక్కిలియు దుఃఖించుచుండిరి. ఆ రామలక్ష్మణులు చేష్టలుడిగి, యిట్టట్టు కదలక మెదలక పడియున్నదును మెల్లగా నూర్పులువిడుచుచు,నడుమనడుమ చేష్టలువీడుచు నెత్తుటిచేతను నవయవములెల్ల దొప్పఁదోఁగ, దేహమందెల్లను బాణసమూహములు వర్వియుండఁగా, ఒక్కొక్కడు సర్పములవలె నిట్టూర్పులువుచ్చుచు,పరాక్రమము మందగిలి,అంగములెల్ల నెత్తుటందడిసి రొజ్జున్నై యుండుటచే బంగారుధ్వజములవలెఁ జూపట్టుచు శరతల్పంబులఁ బరుండియుండిరి. అట్లు ఆవీరులు ఒక్కొక్కప్పుడు నల్లల్ల కాలుసేతులు మెదల్చుచు బాణసమూహములు దేహమంతయు వ్యాపించియుండఁగా, ఆయూయూథపతులు కన్నులనిండ కన్నీళ్లు కలగొనఁ దమ్ముఁజుట్టి వేష్టించియుండఁగా,యుద్ధభూమియందు బడి పరుండియుండుటను, విభీషణుఁడును వానరులు నందఱునుజూచి మిక్కిలియు మనములఁ గలఁగుచుండిరి. ఆ వానరులు యుద్ధరంగమునందుండి, యాకాశమును దిక్కులన్నిటిని నెరకినను, మాయచేత మఱుఁగుపడియున్న యింద్రజిత్తును జూడఁజాలరైరి.విభీషణుఁడు మాయచేత నాచ్ఛాదితుఁడయిన తనయన్న కొడుకు నింద్రజిత్తును,నలుగడలంజూచుచు, నంత మాయచే మఱుఁగుపడియున్నవానినిఁ గనుఁగొనుమాయావిద్య నవలంబించి వాఁడొక్కచోనుండఁ గాంచెను.నీచ్యకర్మంబుల నందునుసాటిలేకయు యుద్ధంబున నెదురులేకయు,వరదానబలమున నంతర్హితుఁడై తేజంబును యశంబును పరాక్రమమును మిక్కిలి గలిగియున్న వీరుండా యింద్రజిత్తు, విభీషణునకుఁ జూపట్టినవాఁడయ్యె. ఇంద్రజిత్తు తననాగాస్త్రబంధనకర్మమును రామలక్ష్మణులట్లు పరుండియుండుటనుంజూచి మిక్కిలియు సంతుష్టుఁడై ,రాక్షసులనందఱిని సంతోషపెట్టుచు వారితో 'దూషణుని ఖరునిని జంపిన మహాబలులయిన యన్నదమ్ములు రామలక్ష్మణులు నాబాణములచే స్రుక్కినారు. దేవేంద్రుఁడు సురలును అసురులు, ఋషిసమూహములు నందఱు నొక్కటిగాఁ గూడి వచ్చినను వీరిద్దఱను ఈ నాగపాశముల కట్టునుండి విడిపింప శక్యముగాదు. ఎవ్వనిపౌరుషమునకు భయపడి నాతండ్రి రావణుఁడు దుఃఖార్తుఁడై రాత్రి మూఁడు జాములలో నొక్కజామయినను నిదురపట్టమిచే పడుకను మనిలో ముట్టకయే చింతించుచునే ప్రొద్దుగడపునో; మఱియు నెవ్వనినిమిత్తము యీ లంకలోని జనమంతయు, వర్షాకాలములందు నదీజల మాకులమగునట్లు వ్యగ్రమైయున్నదో, అట్టివానిని, మనలనెల్ల సమూలముగా నాశము సేయు వనర్థమున కొడిగట్టిన రాముని, నేఁడో వధించివుచ్చితిని. రాముఁడును లక్ష్మణుఁడును సమస్తవానరులును సేతుబంధాదులచేఁ జూపిన పరాక్రమములన్నియు శరత్కాలమున మబ్బులుంబోలె నిష్ఫలములయ్యెను' అనెను. ఇంద్రజిత్తు ఇట్లు తనచుట్టుఁబ్రక్కలనున్న, రాక్షసులకెల్లను జెప్పి, యంత నా సుగ్రీవాది వానరయూథపతులనుగూడ నందఱను బాణముల నొప్పించెను. పగవారిని బీఁచమడంచు నాయింద్రజిత్తు నీలుని తొమ్మిదిబాణముల నొప్పించి,మైందద్వివిదు



1468. రామయుద్ధము : ఇంద్రజిత్తుయొక్క నాగపాశములచే రామలక్ష్మణులు మూర్ఛితు
లగుట ; హనుమంతుడు మందు తెచ్చుకొని బ్రతుకుట.

లనొక్కొక్కరిని మూఁడేసి మూఁడేసి మేటిబాణములేసి తపింపఁజేసెను. ఆగొప్ప విలుకాఁడు జాంబవంతుని ఱొమ్మున నొక్కబాణము గాఁడనేసి వేగవంతుఁడగు హనుమంతునిపై పదిబాణములు ప్రయోగించెను. యుద్ధమున మహావేగుం డాయింద్రజిత్తు, అపారతేజులయిన గవాక్షశరభుల నిరువురను రెండేసిబాణములు వైచి గ్రుచ్చెను. అంత నింద్రజిత్తుఁడు వేగిరముమీఱఁగా, మరల నాగోలాంగులపతియగు గవాక్షునిని, వాలిపుత్త్రుఁడగు నంగదునిని, పెక్కుబాణములఁ గాఁడనేసెను. బలవంతుఁడును మహాధైర్యశాలియునగు నాయింద్రజిత్తు ఆట్లాయుద్ధమున, అవ్వానరులనెల్ల అగ్నిజ్వాలలవంటి వాఁడిబాణముల నొప్పించి సింహనాదము చేసెను. ఆమ్మహాబాహుఁడు, ఆ వానరులను బాణజాలములచే నలంచి, యందఱును భయపడునట్లు గావించి పకపక నవ్వుచుఁ దోడిరాక్షసులనుజూచి 'రాక్షసులారా! ఇదిగో సేనకన్నులయెదుటనే, భయంకరమగు బాణపాశములచే నేను బంధింపఁగా బద్ధులై యున్నయిమ్ములా రామలక్ష్మణులిరువురు నొక్కటఁబడి యున్నారు [illegible] గా కపటయుద్ధములు సేయు నారాక్షసులందఱును నతఁడు చేసిన వీరకార్యమునకు సంతుష్టులై మిక్కిలియు నాశ్చర్యమునొందిరి. మేఘగర్జనలవంటి యారాక్షసులు, రాముఁడు హతుఁడయ్యెనని తలఁచి, యందఱును మహాధ్వనులు గలుగునట్లు సింహనాదము సేయుచు, నింద్రజిత్తును బూజించిరి. అప్పు డాయింద్రజిత్తు రామలక్ష్మణులిరువురును నిట్టట్టు కదలక మెదలక యుండుటఁ జూచి [illegible]. నేలఁబడియుండుటనుజూచి హతులైరని తలంచుకొనెను. యుద్ధమున జయమునొందిన యింద్రజిత్తు పరమసంతుష్టుఁడై తన [illegible] రాక్షసులతోడ [illegible] క్షుల శరీరములు [illegible] త్రెళ్లి [illegible] ములను బాణములను [illegible] సుగ్రీవునకు భయము గలిగెను. సుగ్రీవుఁడిట్లు మిక్కిలియు [illegible] దుఃఖముచే కన్నుల [illegible] [illegible]యుండుటను జూచి, విభీషణుఁ డాతనితో 'సుగ్రీవా! భయము [illegible]. కన్నీరు [illegible]. యుద్ధము [illegible] [illegible] నిశ్చయము లేదు. వీరా! మనకు భాగ్యశేషము గలదని, మహాత్ములును మహాబలవంతులు నగు [illegible] తేఱుకొందురు. నీవు [illegible]. [illegible] నేను [illegible]. సత్యమును ధర్మమును [illegible] [illegible]' అనెను. విభీషణుఁడిట్లు చెప్పి [illegible] దుఃఖితుఁడైన [illegible] కొని యాసుగ్రీవుని శుభనేత్రములను దుడిచెను. అంత ధర్మాత్ముఁడగు విభీషణుఁడు [illegible] రాక్షసరాజు [illegible] మరల జలము గైకొని, మాయామోహనివారకమగు విద్యచే నభిమంత్రించి దానిచే నాసుగ్రీవుని కన్నులను దుడిచెను. అట్లతఁడు, బుద్ధిమంతుఁడగు నా[illegible] సుగ్రీవుని మొగమును దుడిచి, యంత

తోట్రుపడక యక్కాలమునకుఁ దగినమాటల నతనితో "వానరరాజేంద్రా! అధైర్య
పడుటకిది కాలముగాదు. 'నేనేమి సేయుదును. అతిస్నేహమిట్లు బోధించుచున్న దే'యం
దువా? అతిస్నేహమున కిది యకాలము. ఇట్టికాలమున నదిగూడ మరణమునకుఁ
గారణమగును. కాఁబట్టి, సర్వకార్యములను నాశముసేయునట్టి యధైర్యమును
విడిచి, రాముని నంటగొనివచ్చిన వానరసైన్యములకు హితమగుదాని నాలోచింపు
ము. అటుగాదేని, రాముఁడు మూర్ఛదేఱువఱకు, నతని రక్షింపుఁడు. కాకుత్స్థకులు
లారామలక్ష్మణులు, మూర్ఛదేఱినంతనే మనభయమును బోఁగొట్టఁగలరు. 'ఇట్లు
పడియున్నవారికి మరలఁ దెలివివచ్చుటయెట్లు' అందువా? ఈబంధము రామునేమియుఁ
జేయఁజాలదు. కాన యతఁడు మృతినొందునని శంకయువలదు. 'ఇది యె' ట్లందువా?
కాంతిసొంపు రాముని విడువకున్నది చూడుము. ఇట్టిసొంపు మృతినొందినవారికిఁ
గలుగుట యరుదుసుమా. కాఁబట్టి నేను జేయవలసినకార్యములనెల్ల మరల కుదురు
పఱచునంతకు, నీవు దిట దెచ్చుకొని నీసైన్యమునకుఁగూడ దిటఁ గలిగింపుము.
'కార్యములను కుదురుపఱుచుటేల' యందువా? వానరోత్తమా! ఈ వానరు
లు, కన్నులువిచ్చి నన్ను నింద్రజిత్తని భ్రమించి బెగులుగొని గుండెలు మొఱలు
భయవికారములు పుట్టఁగా ఒకరిచెవిలోనొకరు పలాయనమునకై గుసగుసలాడు
కొనుచున్నారు. చూడుము. ఇట్లు నన్నుఁజూచి పరుగిడఁజూచుచున్న యీసైన్యమునకు
భయమును దొలఁగించుటకై పోవుచున్నాను. వానరులందఱును, మనువుదాల్చినయట్లైన
పానండెను బాఱవైచినట్లు, ఇంతకుఁబుట్టియున్న దిగులును విడిచిపెట్టుదురుగాక' య
నెను. రాక్షసేంద్రుఁడగు విభీషణుఁడు సుగ్రీవుని నట్లాశ్వాసించి యంత భయంబు
నఁ బరుగిడుచున్న వానరసైన్యముంజూచి 'నే నింద్రజిత్తుగాను విభీషణుఁడను' అని
చెప్పి యాశ్వాసించెను. మహానాయకుఁడగు నింద్రజిత్తు సర్వసైన్యములుఁదన్నుఁ
బలసివచ్చుచుండ, లంకాపురమును బ్రవేశించి, తండ్రిసమ్ముఖమునకుఁ బోయెను.
అట్లతఁడుపోయి యచట సభయం దాసీనుఁడైయున్న రావణునకు నమస్కరించి
చేతులు మొగిడ్చుకొని, 'రామలక్ష్మణులను వధించితిని' అని యాప్రియవార్తను
జెప్పెను. రావణుఁడు రాక్షసులమధ్యమునఁ దనశత్రువులగు రామలక్ష్మణులు
కూల్పంబడిరని విని, యుబ్బుపట్టలేక, యాసనమునుండి దిగ్గనలేచి కొడుకును బిగ్గఁ
గౌఁగిలించుకొనెను. రావణుఁడు మనంబున సంతసముప్పొంగ కొడుకుశిరము మూ
ర్కొని రామలక్ష్మణులు హతులయినవిధము నడిగెను. అట్లడుగుచున్న తండ్రికి
నింద్రజిత్తుఁడు తానారామలక్ష్మణుల నాగపాశములబంధించి చేష్టలుడిపి కాంతిసొం
పు దూలించినవిధమంతయు జరిగినది జరిగినట్లుగానె తెలిపెను. ఆరావణుఁడు, మహా
రథుండగు నింద్రజిత్తు చెప్పిన మాటనువిని మనంబున సంతోషాతిశయము నిండఁగా,

రామునివలనఁ గలిగిన తుండుడుకును దిగంద్రావి మిక్కిలి సంతుష్టినొంది కొడుకు నంతయు పొగడెను. ఇది నలువదియాఱవ సర్గము.

రావణాజ్ఞచే రాక్షసస్త్రీలు సీతను బుష్పకవిమాన మెక్కించి యుద్ధభూమికిఁ దోడ్కొనిపోయి నాగ పాశబద్ధులై పడియున్న రామలక్ష్మణులం జూపుట.

రావణునికుమారుఁ డింద్రజిత్తిట్లు కృతార్థుఁడై మరల లంకాపురిని బ్రవేశించినపిదప, హనుమంతుఁడు, నంగదుండును, నీలుఁడును, సుషేణుఁడును, కుముదుఁడును, నలుఁడును, గజుఁడును, గవాక్షుఁడును, గవయుఁడును, శరభుఁడును, గంధమాదనుఁడును, జాంబవంతుఁడును, ఋషభస్కంధుఁడును, రంభుఁడును, శతవలియు, పృథుఁడు ననెడి యీవానరసింహులు సన్నద్ధులై రామునిఁ బరివేష్టించి రక్షించుచుండిరి. తక్కిన వానరులు సేనలనన్నియు వ్యూహములుగాఁ దీర్చి, నలుగడల బ్రయత్నపరులై వృక్షములు చేతఁ బట్టి సమస్తదిక్కులను దిర్యగూర్ధ్వప్రదేశములనుం జూచుచు, తృణములు గదలినను రాక్షసులు వచ్చిరనితలంచుచు జాగ్రత్తతోనుండిరి. అపుడు రావణుండును మిక్కిలిహర్షమున నింద్రజిత్తును వీడుకొల్పి, యంత, సీతనుఁ గావలి యున్న రాక్షసస్త్రీలను బిలిపించెను. అంత రాక్షసస్త్రీలును త్రిజటయును రాజాజ్ఞ నొప్పునవచ్చిరి. అంత రాక్షసరాజగు రావణుఁడు సంతోషమున నారాక్షసస్త్రీలం జూచి 'ఇంద్రజిత్తుచే రామలక్ష్మణులు హతులైరని సీతకుఁ జెప్పుఁడు. పిదపను పుష్పకముపై నెక్కించుకొనిపోయి హతులయిపడియున్న రామలక్ష్మణులను జూపుఁడు. ఎవ్వనిఁ బ్రాపుగ నిది గర్వితయై నాకు వశగాదు గాకుండెనో, ఆరాముఁడు, వీనిమగఁడు, తమ్ముఁడును దానును యుద్ధాగ్రమున హతుఁడయ్యెను. ఇంక సీత నిర్వికారముగ శోకముమాని రామునిపయి నపేక్షయుఁదూలి, సర్వాభరణములతో నలంకృతయై నన్నుఁ బొందఁగలదు. వాలుఁగన్నులు గలయీసన్నెలాఁడి యుద్ధమున రాముఁడును లక్ష్మణుఁడును నిహతులగుటను జూచి, నాకంటె మఱివేఱుగతి గానలేమిచే రామునినుండి మనస్సును ద్రిప్పి, నేనుకోరినయట్లు తానే తనంతటఁ నన్నుఁ బొందఁగలదు' అనెను. ఆరాక్షసస్త్రీలు దురాత్ముఁడగు రావణునియాజ్ఞను విని, 'అట్లేచేయుదు' మనిచెప్పి పుష్పకవిమానమున్నచోటికిం బోయిరి. అంత రాక్షసస్త్రీలు రావణుని యాజ్ఞచే పుష్పకవిమానమును దీసికొని యశోకవనముననున్న సీతయొద్దకుం బోయిరి. అపుడు రాక్షసస్త్రీలు, భర్తృదుఃఖమునఁ గృశించి సుడివడుచున్న సీతనుదీసికొని యాపుష్పకవిమానము నెక్కించిరి. అంత నాస్త్రీలు సీతను త్రిజటనును పుష్పకము నెక్కించి యాపిదప రామలక్ష్మణులం జూపుటకై తీసికొనిపోయిరి. మఱియు, నారాక్షసేశ్వరుఁడు రావణుఁడు సంతోషమున లంకయందంతటను పతాకలును ధ్వజము

లును వరుసలుగా నెత్తించి యలంకారము చేయునట్లు గావించి లంకయందంత యు 'రాముఁడును లక్ష్మణుఁడును నింద్రజిత్తుచేత యుద్ధమున హతులయిరి' అని చాటించెను. సీత త్రిజటతోఁగూడ నాపుష్పకవిమానము నెక్కిపోయి, నేలంబడి యున్న యావానరసైన్యమునంతయుం జూచెను; రాక్షసులు మనమున మిక్కిలి సంతోషము నొందియుండుటయు, వానరులు రామలక్ష్మణుల చెంతల దుఃఖార్తులై యుండుటయుం జూచెను. అంతసీత, క్రింద భూమిని, వీరులగు రామలక్ష్మణులు, బాణపీడితులై, కవచములు పటాపంచలై, విండ్లు జారిపడి, బాణములచే సమస్తావయవములును భిన్నములుకాఁగా, శరగుల్మమయులై శరతల్పంబులం బడి పరుండి యుండఁగాఁ జూచెను. ఆసీత, యచట వీరులును తామరరేకులవంటి కన్నులుగల వారును వన్నెవన్నులు నగు నాపురుషసింహులు రామలక్ష్మణులిరువురును, నగ్నిపుత్రులగు స్కంధవిశాఖులంబోలెఁ దేజరిల్లుచు నేల శరతల్పగతులయి యట్టి దుస్స్థ బొంది పరుండియుండుటను జూచి మిక్కిలియు దుఃఖమునఁ బల్లటిల్లుచు, వాపోయి విలపించెను. ఏకొదువను లేని సర్వావయవముల నొప్పుచు నల్లనికన్నులు సన్నని నడుము నా జనకరాజసుత సీత, తనభర్తయగు రాముఁడును లక్ష్మణుఁడును, నేలదుమ్మునఁ బొరలుచుండుటను జూచి రోదనము గావించెను. ఆసీత, శోకంబున బాష్పములు గలంచి పుచ్చఁగా, దేవతలుంబోలె మహాప్రభావసంపన్నులగు నా రామలక్ష్మణులఁ జూచి, హతులయిరని యూహించుచు, భయమునఁ బెదరినదై యిట్లని పలవించెను. ఇది నలువదియేడవసర్గము.

—∗—

—•◆• సీత రామలక్ష్మణుల యవస్థనుజూచి నానావిధములఁ బలవించుట. •◆•—

సీత, తనభర్తయగు రాముఁడును, మహాబలుఁడగు లక్ష్మణుఁడును హతులగుటం జూచి, శోకంబున స్రుక్కుచు వినువారికి మిక్కిలియు జాలిపుట్టునట్లు, పలవరించెను. "నాయుద్రికలక్షణములను దెలిసినవారెవ్వరు, మున్ను నన్నుఁ బుత్రవతివనియు విధవగాననియుఁ జెప్పిరో, ఆలక్షణజ్ఞానులందఱును, ఇప్పుడు రాముఁడు హతుఁడగుటచే నబద్ధము చెప్పినవారయిరి. మునులెవ్వరు, నాభర్త యశ్వమేధాదియాగములు సేయుననియు సత్రములు గావించుననియును జెప్పిరో, ఆట్టిజ్ఞానులందఱును ఇప్పుడు రాముఁడు హతుఁడుగాఁగా, నబద్ధము చెప్పినవారయిరి. మున్ను మహార్త్వికులగు బ్రాహ్మణులెవ్వరు, నేను చెవులారఁ బెన్న వినునట్లు, నాయెదుట, నన్ను మాంగల్యవతివని చెప్పిరో, ఆజ్ఞానులందఱును, ఇప్పుడు రాముఁడు హతుఁడగుటచే నబద్ధము చెప్పినవారయిరి. ఎవ్వరు నన్నుఁజూచి నీవు మహావీరుఁడగు నరాజునకుఁ బత్నివగుదువు, ధన్యరాలవు, అని చెప్పిరో ఆవేత్తలందఱును, ఇప్పుడు, రాముఁడు హతుఁడగుటచే నబద్ధము చెప్పినవారయిరి. ఇవిగో నాకు పాదముల పద్మరే

ఖలు స్పష్టముగాఁ జూపట్టుచున్నవి. ఈరేఖలుగల స్త్రీలు, మహారాజులకు పత్నులై వారితోఁగూడ సామ్రాజ్యమున నభిషిక్తులగుదురఁట ఇవి నాయందు నేల నిష్ఫలములయ్యెనో! దౌర్భాగ్యవతులగు స్త్రీలు ఏలక్షణములున్నచో వైధవ్యము నొందుదురో, యా దుష్టలక్షణము లెంత వెదకినను నాయందుఁ గనఁబడలేదు. కాని నాయందుఁ గనఁబడు శుభలక్షణములన్నియు నిష్ఫలములే యైనవి. ధ్వజకులిశాదులయిన యితరలక్షణములతోఁ గూడి, రేఖలరూపముగా నున్న పద్మములు, పద్మ (లక్ష్మి) గలవి యనెడి యీయర్థమును సత్యముగా జెల్లించునని లక్షణశాస్త్రములఁ జెప్పఁబడియున్నది. ఇప్పుడు రాముఁడు హతుఁడగుటచే నాకవియన్నియు నిష్ఫలములయినవి. నాకురులు సూక్ష్మములును సమములునై నల్లగానున్నవి. నాకనుబొమలు బండొంటితోఁ గలియకున్నవి. నాపిక్కలును గుండ్రనివై వెండ్రుకలు లేకున్నవి. నాపలువరుస విరళముగాక దట్టముగా నొండొంటిం గలసియున్నది. నాకన్నులదాపలి నుదుటిప్రక్కలును, కన్నులును, చేతులును, [illegible]లును, [illegible]లును, దొడలును దప్పములుగా నున్నవి. నాగోళ్లును గుండ్రనివై [illegible] [illegible] [illegible]దికి తగునట్లు సమములై యున్నవి. నా యీచన్నులు నొండొంటి [illegible], [illegible] గలిగి, కొనలు కొంచెపల్లముగా నున్నవి. నాపొక్కిలియు చుట్టును నిక్కగలిగి నడుమ [illegible]యున్నది. నా [illegible] [illegible] [illegible] [illegible] గలిగి యున్నవి. నామేనిచాయ [illegible] మెఱుఁగు దేఱుచున్నది. నామేని వెండ్రుకలును మృదువుగానున్నవి. శాస్త్రజ్ఞులు, నా యీ [illegible]ముల పదివేళ్లను, [illegible]లను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నాఁ జెప్పిరి. నాహస్తములును పాదములును పూర్ణములు [illegible] రేఖలతోఁగూడి [illegible] సందులులేక [illegible]ములై, [illegible] [illegible] [illegible], [illegible] [illegible]చున్నవి. కన్యాలక్షణము దెలిసిన బ్రాహ్మణులు, [illegible] [illegible] గాను జెప్పిరి. [illegible] [illegible] [illegible] [illegible] బ్రాహ్మణులు నాకుఁ [illegible] [illegible] గూడి నా సామ్రాజ్యమునకుఁ బట్టాభిషేకము గలుగునని చెప్పిరి. ఇప్పుడది [illegible] వ్యర్థమైనది. అన్నదమ్ములు రామలక్ష్మణులు, జనస్థానమునందు నన్ను వెదకి, తుదకు నాప్రవృత్తాంతమును దెలిసికొని, నన్నుఁ జేపట్టుటకై యక్షోభ్యమగు సముద్రమునుగూడ దాటివచ్చి యెదురుకాలియందుమాత్రమునకు [illegible] [illegible] [illegible] తులయిరి. రామలక్ష్మణులు [illegible]స్త్రము, నాగ్నేయాస్త్రము, [illegible]స్త్రము, [illegible] [illegible] వాయవ్యాస్త్రము, బ్రహ్మశిరోనామకాస్త్రమును [illegible]యుండిరే. ఆయస్త్రములన్నియు నిపుడెన్నటికీ [illegible] [illegible]. ఇంద్రజిత్తు యుద్ధమున మాయచే నదృశ్యుఁడై [illegible]కపటమున దేవేంద్రసమానులును నాకు దిక్కయిన రామలక్ష్మణులను వధించినాఁడు. నేను దిక్కులేనిదాన నయితిని. యుద్ధమున రామునికంటఁబడినచో పగవాఁడు, తా నెంత మనోవేగముగలవాఁడయినను, ప్రాణములతో మరలి పోఁజాలఁ

ఁడు. అతిబలపరాక్రమశాలియగు రాముఁడుగూడ తమ్ముఁడును దానును యుద్ధమునఁ
గూల్పంబడి నేలంబరుండి యున్నాఁడే! కావున, కాలమునకు మిక్కిలి బరువైనది యేది
యు లేదు. మఱి దైవమును గెలుచుటయు నెంతమాత్రము దరముగాదు. జాలి గొల్పు
చున్న నాయత్తగారిని దలఁచుకొన్న నాకు దుఃఖము గలుగునట్లు రామునిఁగాని, మ
హాబలుఁడగు లక్ష్మణునిఁగాని, నన్నుఁగాని, నాతల్లినిఁగాని, తలంచుకొన్నను అంత
దుఃఖము గలుగదు. అయ్యది కౌసల్య, 'పదునాలుగేండ్లు వనవాసవ్రతమును గడపి,
సీతయును లక్ష్మణుఁడును, రామునితోఁ రాఁగా నెప్పుడుచూతునా' యని యెల్లప్పుడు
చింతించుచునే యుండునే" అని విలపించెను. అట్లు వలపించుచున్న యాసీతం జూచి,
త్రిజటయను రాక్షసి 'అమ్మా! నీవు దుఃఖపడవలదు. నీభర్త యితఁడు బ్రతికియున్నాఁ
డు అమ్మా! ఈయున్నదమ్ములు రామలక్ష్మణు లిద్దఱును బ్రతికియున్నారని తెలియఁగా
మనట్లు స్ఫుటములై యనుభవసిద్ధములయిన కారణములుగూడ నాకగపడుచున్నవి.
వానిని జెప్పెదవినుము పతి హతుఁడయ్యేనేని యుద్ధమున యోధులముఖములు, ఇట్లు
కోపావేశము గలవిగాను సంతోషముచే ప్రసన్నములైనవిగాను, నుండఁజాలవు.
సీతా! మఱియు నీరామలక్ష్మణులు ప్రాణములు విడిచియున్నచో పుష్పకంబనెడునీవి
మానము దివ్యంబైనదిగాన నిన్నిట్లు వహించియుండదు. ప్రధానుఁడగు వీరుఁడు చంపఁ
బడునేని, యట్టిసైన్యము ఉత్సాహముదూలి, ప్రయత్నము మాలి, జలములందు కర్ణ
ధారుఁడులేని యోడవలె, యుద్ధములనడుపువాఁడులేక తబ్బిబ్బుపడుచుండును. ఈ
వానరసేన యట్లులేదు; ఇది తొట్రుపడక, భయమునొందక, బలంబుమీఱి, నేను
బ్రతికియున్నారని నీకుఁ దెలిపిన యారామలక్ష్మణులను సంతోషమున నెచ్చరికతో
రక్షించుచున్నది. ఇట్లు సుఖముగాఁ దెలియునట్టి యీచిహ్నములచేత, రామలక్ష్మ
ణులు బ్రతికియున్నారని నిశ్చయము గలిగియుండుము. రామలక్ష్మణులు మృతిఁ
బొందినవారుగారని యెఱుగుము. నీయందలి స్నేహమున నీకింతదూరము చెప్పుచున్నా
ను. నేనిదివఱకు నబద్ధము చెప్పినదిలేదు. ఇఁక నెప్పటికిఁగాని చెప్పుటయు నుండదు.
నీవు నీశీలప్రత్యయముచే మనస్సునకుల్లాసము గూర్చు స్వభావము గలదానవుగాన నీ
యందు నాకు మిక్కిలియు మనస్సు తగిలినది. యుద్ధంబున దేవేంద్రునిఁగూడి దేవాసుర
లు వచ్చినను, ఈరామలక్ష్మణుల గెలువనలవిగాదు. బ్రతికియుండుటకు సూచకముల
యిన సైన్యముఖప్రసాదాదిలక్షణములంజూచి, యటువంటికాలనుం గని, నీకుఁ జెప్పితిని.
సీతా! ఇది మిక్కిలియు గొప్పచిహ్నము. కనినిమెల్లగాఁ జూడుము. వీరిద్దఱును మూ
ర్ఛనొందియున్నను, వీరల ముఖకాంతి వన్నె, ఎంతమాత్రము విడువకున్నది. ఆయుస్సు
తీఱి ప్రాణములు విడిచినవారికి, తఱచుగా, ముఖములను జూడఁగా, నవి మిక్కిలియు
వికారము గలిగియుండును. సీతా! నీవు రామలక్ష్మణుల విషయమై, యిట్లు శోకము
న ముఖవికారము నొందకుము. వారు హతులయిరనియు భ్రమనొందకుము. మన
స్సునను గుందకుము. వారలిపుడు బ్రతికియుండుట శక్యమేకాని యశక్యముగాదు' అ

నను. దేవకన్యయుం బోని సీత, యా త్రిజట చెప్పిన మాటనువిని, చేమోడ్పుగీలించి 'నీవు చెప్పినట్లు వీరలు జీవించి యుందురుగాక' యనెను. త్రిజట మనోవేగముగల యా పుష్పకవిమానమును మరల్చి దీనురాలైన సీతను లంకాపురిలోపలికిం దీసికొని పోయెను. అంత రాక్షస స్త్రీలు సీతను త్రిజటనును పుష్పకమునుండి దింపి, యశోకవనమును జేర్చిరి. పెక్కువృక్షసమూహములతోఁగూడి, రాక్షసేంద్రుఁడగు రావణునికి ప్రమదావనమైన యశోకవనమును సీత ప్రవేశించి రాజకుమారులగు రామలక్ష్మణులను దాను జూచినవిధమునే నొంటియుఁ జింతించుకొనుచు, మిక్కిలియు దుఃఖము నొందినదయ్యె. ఇది నలువదియెనిమిదవ సర్గము.



రాముఁడు కొంతమూర్ఛదేఱి లక్ష్మణునిఁగూర్చి దుఃఖించుట; రాముఁడు సుగ్రీవుని మరలఁ గిష్కింధకుఁ బొమ్మనుట; విభీషణుఁడు వానరసైన్యముల నిలుపరించి మరల రామునొద్దకు వచ్చుట.

సుగ్రీవుఁడు మొదలుగా మహాబలశాలు రగు నా వానరోత్తములందఱును, భయంకరమగు నాగపాశములచే బద్ధులై పాములవలె నిట్టూర్పులువుచ్చుచు, నెత్తుటం దోఁగి భూమిని బడియుండి యున్నమహాత్ములను దశరథకుమారులగు రామలక్ష్మణులను బరివేష్టించి శోకపరిపూర్ణులయి యుండిరి. ఇంతలో వీర్యవంతుఁడగు రాముఁడు, బాణపాశములచే బద్ధుఁడై యున్నను, ధీరుఁడును బలవంతుఁడు నగుటచే మూర్ఛ దేఱెను. అంత, బాణములు గాఢముగాఁ గ్రుచ్చుకొని, నెత్తురం దోఁగి దుఃఖితుఁడై దీనవదనుఁడై యున్న తమ్ముని లక్ష్మణునిం జూచి రాముఁడు దుఃఖము పట్టలేక 'నా తమ్ముఁడు యుద్ధమున నిర్జితుఁడై నేలంబడియుండ నిప్పుడు చూడఁగంటినే! ఇఁక నాకు సీతతోఁ బనేమి? నా ప్రాణముగాని యిఁక నెందులకు? భూలోకమున వెదకిన యెడల, సీతకు సాటియైనపడఁతిని సంపాదించుకొనవచ్చును. కాని, సహాయుఁడును యుద్ధనిపుణుఁడు నగులక్ష్మణునివంటితమ్మునిమాత్రము పొందవలనుగాదు. సుమిత్రకన్నుల కానందము గూర్చుచుండులక్ష్మణుఁడు మరణమునొందెనేని, నేను, ఈ వానరులు చూచుచుండఁగానే ప్రాణములు విడిచెదను. నే నయోధ్యకుఁబోయి తల్లి కౌసల్యకేమి చెప్పుదును? కైకేయి కేమని చెప్పుదును? లక్ష్మణుఁడులేక నేనుమాత్రము మక్కువపడఁ బోదునేని, కన్నకొడుకును గన్గొనఁ జూడవలయునని తహతహపడుచు, కొడుకు పోయినది తెలిసి దూడలేని యావువలె తత్తఱపడుచు, కురరింబోలె నేడ్చుచు, చిన్నతల్లిని సుమిత్ర నెట్లు లాశ్వాసింపఁగలను? శత్రుఘ్నునికి మహాయశుఁడగు భరతునికి నోరాడి యెట్లు చెప్పుదును? నాతోఁగూడ నడవికి వచ్చినలక్ష్మణునివిడిచి నేనుమాత్రము మరలి యయోధ్యకుఁబోఁగా సుమిత్ర 'నీతోఁగూడ నడవికి లక్ష్మ

ణుఁ డునచ్చినా? లక్ష్మణుఁడు లేక నీవు మరలివచ్చితివా?' యని నన్ను నెత్తిపొడుచునే! అయ్యో! దానికి నేను సైఁపఁజాలను నాకు జీవింప నిష్టము లేదు ఇచటనే ప్రాణములు విడిచెదను. లక్ష్మణుని నడవికిఁ దోడ్కొని వచ్చుదుష్కార్యమున కొడిగట్టితిని. ఇసీ! నే నెంతటి యపూజ్యుఁడను. నా బ్రతుకు పాడగుఁగాక! నన్నుఁ బట్టి కదా లక్ష్మణుఁ డిట్లు నేలంబడి ప్రాణములుపోవునట్లు శరతల్పమున శయనించి యున్నాఁడు.' అని పలవించి యంత లక్ష్మణు నుద్దేశించి 'లక్ష్మణా! నేను దుఃఖితుఁడ నగుదునేని, నీ వెప్పుడును నన్నాశ్వాసించు చుందువు. ఇఁక నీవు మృతినొందఁగా, ఇపుడు నే నెంతదుఃఖితుఁడ నయినను నాతో మాటాడనైనం జాలవుగదా. ఎవ్వఁ డిప్పుడు యుద్ధమున రాక్షసులం జంపి పడఁగూల్చెనో, యావీరుఁడే. ఆరాక్షసులం గూల్చిన భూమియందే, పగవారిచే హతుఁడై పరుండియున్నాఁడే! ఏమందును? ఇతఁ డిట్లు నెత్తుటఁ దొప్పఁ దోఁగి బాణములు దేహమంతయుఁ గ్రుచ్చుకొనియుండ, ఈ శరతల్పంబునఁ బరుండి, యస్తమయము నొందుసూర్యుఁడుంబోలె చూపట్టుచున్నాఁడు. మర్మములందెల్ల బాణములు నాటియుండుటచే నితఁడు మాటలాడ నేరకున్నాఁడు. ఇతఁడు చెప్పకపోయినను, ఇతనిచూపునందలి ప్రేమవలననే యితనిబాధ సూచితమగుచున్నది. మహాకాంతిం దళుకొత్తు నీలక్ష్మణుఁడు నే నడవికివచ్చునప్పుడు నన్నిట్లు వెంబడించి వచ్చెనో యట్లే నేనును నితఁడు యమునియొద్దకుఁ బోవునపుడు, నితని వెంటం బడిపోయెదను. ఈలక్ష్మణుఁడు బంధుజనులం దెప్పుడును ప్రీతిగలవాఁడు. నన్నెపుడు నియమమున ననుసరించుచుండువాఁడు. ఇట్టివాఁ డపూజ్యుఁడగు నాయక్రమములచేత నిప్పుడీ దురవస్థనుబొందినాఁడు. వీరుఁడగు లక్ష్మణుఁడు తా నెంతకోపము నొందెనేని, నాతోఁ బరుషముగాఁ గాని, యప్రియముగాఁ గాని, పలుకఁగా నెప్పుడును విన్నది లేదు. ఇది నాకు జ్ఞప్తికివచ్చుచున్నది. వేయిచేతులు గలవాఁడగుటచేత నొక్కతూరినే యేనూఱుబాణంబులం బ్రయోగించు కార్తవీర్యార్జునునికన్నను, బాణములు విడుచుటయందు లక్ష్మణుఁ డధికుఁడు. ఎట్లన లక్ష్మణుఁడు రెండుచేతులు గలవాఁడయినను, వేయిచేతుల కార్తవీర్యుఁ డేనూఱుబాణములు విడుచునంతకాలములో నన్నిబాణములను తానును విడుచుచున్నాఁడుగాన, ఇషువులందును అస్త్రములందును నతనికన్న నధికుఁడు. ఎవ్వఁడు బాణములచే మహాత్ముఁడగు నింద్రుని బాణములనుగూడఁ గొట్టివైవఁజాలునో, యట్టిలక్ష్మణుఁడు, మిక్కిలియు మేలయినశయ్యపైఁ బరుండఁదగినవాఁడు, ఇప్పుడు హతుఁడై వట్టినేలపైఁ బరుండియున్నాఁడు. నేను విభీషణుని రాక్షసరాజుగాఁ జేయనైతిని. కాఁబట్టి, యట్లుచేసెదనని చెప్పిన బొంకుమాటయు నన్నుఁ దప్పక దహింపఁగలదు. వానరరాజా! సుగ్రీవా! నీ వీగడియలోనే యిచ్చటనుండి కిష్కింధకుఁ బోఁదగును. నేను లేకున్నానని తెలిసి బలవంతుఁడగు రావణుఁడు నిన్నుఁ దఱిమికొట్టును. సుగ్రీవా! నీ వంగదునిఁ దోడ్కొని సైన్యములను సుహృజ్జనులనుం గూడి, నీలుఁడు నలుఁడు మున్నగువారలతోడ సముద్రము దాఁటుము.

హనుమంతుఁడు యుద్ధమున నితరులకుఁ జేయనలవిగాని కార్యమును జేసినాఁడు. ఋక్షరాజగు జాంబవంతుఁడును గోండముచ్చుల యధిపతియగు గవాక్షుఁడును జక్కఁగా యుద్ధము సలిపినందులకు సంతోషించుచున్నాను. అంగదుఁడును మైందుఁడును ద్వివిదుఁడును నెంతయు మంచియుద్ధము చేసిరి. కేసరియు సంపాతి యనువాఁడును, భయంకరముగా యుద్ధము సేసిరి. గవయుఁడును, గవాక్షుఁడును, శరభుఁడును, గజుఁడును, మఱియు నితరులయిన వానరవీరులును, నావిషయమై ప్రాణములకుఁ దెగించి చక్కఁగా యుద్ధము సేసిరి. సుగ్రీవా! ఎందఱెన్ని ప్రయత్నములు సేసిన నేమి? తుదకు దైవము నతిక్రమింప మనుష్యుల కలవిగాదుగదా. పరంతపా! సుగ్రీవా! చెలికాఁడును శ్రేయోభిలాషియు నగువానిచే నెంతమాత్రము చేయ శక్యమగునో యంతమాత్రమును, నీవు ధార్మికుఁడవుగాన, ధర్మము నశించునని భయపడియు, అధర్మము చేయుటకు నెఱచియు, శక్తివంచనము లేక చేసితివి.' అని యంత వానరవీరులం జూచి 'వానరశ్రేష్ఠులారా! మీరు మేనుదాఁపక మీ స్నేహితుని కార్యము చేసితిరి. ఇంక మీకుఁ బోవ ననుజ్ఞ యొసంగితిని. యథేష్టముగాఁ బోఁదగును' అనెను. ఆ వానరులందఱును అట్లు రాముఁడు పలవించుటను విని, దుఃఖమున కన్నులెఱ్ఱఁబాఱ కన్నీళ్లు విడిచిరి. అంత విభీషణుఁడు గదాపాణియై, వానరసైన్యముల నన్నిటిని నిలువరించి వేగమున రాముఁ డున్నచోటికి వచ్చెను. అట్లు గదాపాణియై కాటుకరాశివలె నిటికినలుపు దేహముతో త్వరితముగా వచ్చుచున్న విభీషణునిం జూచి, వానరులందఱును, ఇంద్రజిత్తని తలంచి భయమున పరుగులెత్తినవారయిరి. చేష్టలుడిగి యెఱుక తప్పి పాలిగలసి దుష్టుల బ్రుంగి, శరతల్పమునం బడియున్నవారిం గాంచ విభీషణుఁడు వచ్చెను. వానరులు లక్ష్మణరాజకుమారులు నేలం బడియుండుటను నప్పు విభీషణునిం జూచి యింద్రజిత్తని శంకించి వాయుహతములయిన మేఘములం బోలె పిక్కటిల్లి వ్యథ నొందినవారయిరి. ఇది నలువదితొమ్మిదవ సర్గము.

విభీషణుఁడు రామలక్ష్మణులయవస్థం జూచి దుఃఖింపఁగా
సుగ్రీవుఁ డాశ్వాసించుట: గరుత్మంతుఁడు వచ్చి రామ
లక్ష్మణులకు నాగపాశవిమోచనము గావించుట;
వానరులు రామలక్ష్మణులు స్వస్థులగుటం జూచి
యానందమున సింహనాదములు గావించుట.

అంత మహాతేజుఁడును, బలవంతుఁడునగు వానరరాజు సుగ్రీవుఁడు, వానరుల కెల్ల భయాకులితులగుటకుఁ గారణము దెలియక 'మన యీ వానరసేన, జలమున నెదురుగాలిచేఁ గొట్టఁబడిన యోడవలె వ్యాకులముగ యున్నదేల' యని యడిగెను. సుగ్రీవుఁడు చెప్పినదివిని, వాలిపుత్త్రుఁ డంగదుఁ డతనితో 'దశరథకుమారులును మహాత్ములు

నగు నా రాముండును మహాబలుఁడగు లక్ష్మణుఁడు నిరువురును, దేహమంతయు బాణ
ములు గ్రుచ్చుకొన, నెత్తుటం దొప్పఁదోఁగి శరతల్పమునం బరుండి యున్నా
నీవు చూడవా? ఏమి? నేనకలంగుటకు మఱి వేఱు కారణము లేదు' అనెను. అంత వాన
రాజగు సుగ్రీవుఁడు పుత్రుఁడగు నంగదునితో 'ఇట్లు రామలక్ష్మణులు పడియుండు
యిందులకుఁ గారణము గాదని తలంప లేదు. ఇదియుఁ గారణమే. మఱియొక భయము
కూడ నిందులకుఁ గారణమై యుండవలయును. ఏలన, ఈ వానరులు మొగంబుల దుః
ఖములు దోఁప, భయమున గన్నులువిచ్చి తేఱిచూచుచు, శిలావృక్షాయుధములు పాఱ
వైచి దిక్కులకుం బరుగెత్తుచున్నారు చూచుము. వీరు ఒకరినిజూచి యొకరయిన సిగ్గుప
డక వెనుకకుఁ దిరిగిచూడక, శీఘ్రముగాఁ బోవుటకై యొండొరుల నీడ్చుకొనుచు, నే
లంబడినవానిపయి దాఁట్లు వైచుచుఁ బాఱుచున్నారు. చూడుము' అనెను. ఇంతలో
వీరుఁడగు విభీషణుఁడు, గదాపాణియై వచ్చి, సుగ్రీవు నాశీర్వదించి రాముంజూచె
ను. సుగ్రీవుఁడు విభీషణునింజూచి వానరులట్లు భయపడుచున్నారని తెలిసికొని తన
చెంతనున్న భల్లూకరాజగు జాంబవంతునింజూచి, 'ఇదిగో విభీషణుఁడువచ్చినాఁడు.
వానరోత్తము లితనినిజూచియే, యింద్రజిత్తని శంకించి దిగులుగొని పరుగులెత్తుచు
న్నారు. మిక్కిలియు భీతులై నానావిధములం బరుగెత్తుచున్న యీ వానరులందఱను
నీవు శీఘ్రముగా నిలువరించి 'వచ్చినవాఁడు విభీషణుఁడు. ఇంద్రజిత్తుగాఁడని వీరల
కుఁ జెప్పుము' అనెను. సుగ్రీవుఁడిట్లు చెప్పఁగా భల్లూకరాజగు జాంబవంతుఁడు పరుగెత్తు
చున్న వానరులను నడ్డగించి మరల్చి వారల నందఱ నాశ్వాసించెను. ఆ వానరులందఱు
ను భల్లూకరాజగు జాంబవంతుఁడు చెప్పినదివిని, విభీషణునిఁ జూచి తొందఱపాటు
విడిచి, మరల వచ్చిరి. ధర్మాత్ముఁడగు విభీషణుఁడు రామలక్ష్మణుల దేహములందెల్లయు
బాణములు గ్రుచ్చుకొనియుండుటను జూచి, యింద్రియములు కళవళించినవాఁడ
య్యెను. అంత విభీషణుఁడు, చేత నీళ్లుదీసికొని యా రామలక్ష్మణులకన్నులం దుడిచి
శోకమున మనసు మిక్కిలియుఁ గంది కుంద, రోదనము సేయుచు 'ఈ యిరువురును
బలవంతులు, పరాక్రమవంతులు, యుద్ధప్రియులునయ్యు, రాక్షసులు కపటయుద్ధము
సేయువారుగావున, వారలచే నిట్టి దురవస్థను బొందిరి. ఈ రామలక్ష్మణులో కప
టములేక పరాక్రమము సేయువారు; కాన, నా యన్నకొడుకును, కపటయుద్ధము సేసి
తండ్రికడుపు చెఱుపునట్టి దురాత్ముఁడును, నగు నా యింద్రజిత్తు రాక్షససాధారణ
మయిన కుటిలబుద్ధిచే వీరలను వంచించెను. ఈ యిరువురును నెత్తుటం దోఁగుచు,
దేహమంతయుఁ జాలినంతవఱకు బాణములు గ్రుచ్చుకొని నిండియుండుటం జేసి నేల
పయి నిదురించుచున్న ట్లున్న ముండ్లపందులుంబోలెఁ జూపట్టుచున్నారు. నే నెవ్వరి
పరాక్రమము నాశ్రయించి ప్రతిష్ఠ నొందవలయునని (కుదుటం బడవలయునని)
కోరితినో యట్టి పురుషసింహములగు రామలక్ష్మణు లిద్దఱును దేహమువీడుటకై పెద్ద
నిదురపోయినారు. నాకు రాజ్యము పొందవలయునన్న కోర్కెయుఁ బోయినది. ఇంక

బ్రతికియున్న మిక్కిలియు విపత్తుగలుగును. నాపగవాఁడు రావణుఁడు తన ప్రతిజ్ఞ ను తీర్చుకొన్నాఁడు. వానికోర్కియు నెఱవేఱినది' అని విలపించెను. వానరరాజగు సుగ్రీవుఁడు ధైర్యసంపన్నుఁడుగాన, యిట్లు విలపించుచున్న విభీషణునిఁ గౌఁగిలించు కొని, 'ధర్మజ్ఞా! నీవు లంకారాజ్యము నొందఁగలవు. ఇందులకు సందేహము లేదు. రావణునకును వానికొడుకునకు నింకను కోర్కి యీడేఱినదిగాదు. ఈ రుజచే రామ లక్ష్మణులిరువురకు మరణాంతకమగు బాధగలుగదు; వట్టి మూర్ఛమాత్రమే. వీరలు మూర్ఛదేఱి యుద్ధమున రావణుని రాక్షసగణ సహితముగా వధింపఁగలరు' అనెను. సుగ్రీవుం డిట్లు చల్లనిమాటలాడి విభీషణుని నాశ్వాసించి, తన ప్రక్కనున్న మామను సుషేణునిఁ జూచి 'నీవు * పగవారి వశంచెడియాయున్న నమ్ములు రామలక్ష్మణులు, మూర్ఛదేఱినపిదప, వీరలం దీసికొని, శూరులగు వానరులు కొందఱితోఁగూడ కిష్కింధ కుఁబొమ్ము. నే నన్నతో, రావణుని, వాని పుత్త్రులను, బంధువులనుసు జంపి, నశించిన తనరాజ్యలక్ష్మిని దేవేంద్రుఁడు దెచ్చినట్లు సీతను దీసికొనివచ్చెదను' అనెను. వాన రేంద్రుఁడగు సుగ్రీవుఁడు చెప్పిన యీమాటనువిని సుషేణుఁడు 'మున్ను దేవాసు రులకు మిక్కిలియు భయంకరముగా జరిగిన మహాయుద్ధమును నాకుఁ దెలియును. అప్పుడు, బాణప్రయోగమునందుఁ గుశలులును ఆయుధవిద్యావిదులు నగు దనుజులు, దేవతలను మాటిమాటికి మాయచేఁ గప్పుచును బ్రహరించిరి. అట్లు దేవతలు కొందఱు బాణపీడితులును, కొందఱు మూర్ఛితులును, కొందఱు మృతులునై యుం డఁగా, బృహస్పతి మంత్రప్రచురములైన మృతసంజీవిని మొదలగు విద్యలచేతను మూలికలచేతను వారలకుఁ జికిత్స సేసెను. ఆ మహౌషధములను దెచ్చుటకై సంపాతి యు పనసుఁడును, మున్నగు వానరు లతివేగమున క్షీరసముద్రమునకుఁ బోవుదు రుగాక. వానరులకుమాత్రము పర్వతమున నుండునట్టి యామహౌషధులు దెలియు ను. దేవతలచే నిర్మితములైన సంజీవకరణి విశల్యకరణి యనెడి యాదివ్యమూలికలను దేర వారు పోవుదురుగాక. సముద్రోత్తమమగు క్షీరసముద్రమునందు మున్ను దేవ తలమృతము చిలికినస్థలమున, చంద్రమనియు ద్రోణమనియు రెండు పర్వతములు న్నవి. ఆ పర్వతములందు ఆ మహౌషధులున్నవి. దేవతలత్యుత్తమములయిన యా మూలికలను ఆ పర్వతములు రెంటనుంచిరి. రాజా! వాయుకుమారుఁడగు హను మంతుఁడు దెచ్చుటకుఁ బోవుఁగాక' యనెను. ఇంతలో మెఱుపులతోఁగూడ మేఘము ల నెగరఁగొట్టుచు సముద్రమున జలంబులఁ జల్లినైచుచు భూమినంతయు వడంకిం చుచు యుగాంతమునందువలె పెనుగాలి వీచెను. అది గరుత్మంతుని తెక్కలగాలి. ఆ తె క్కలవలనఁ బుట్టిన పెనుగాలిచే, లంకాద్వీపమునందలి మహావృక్షములన్నియుఁ గొమ్మ లువిఱిగి వేళ్లతోఁగూడ సముద్రమునం బడినవి. ప్రశస్తకాయములుగలిగి యా

* 'శూరులయిన వానరసమూహములును, పగవారి వశమునయున్న నమ్ములు రామలక్ష్మణులును, మూర్ఛదేఱినవెనుక నీవు వీరిరువురను దీసికొని కిష్కింధకుఁబొమ్ము' అని మహేశ్వరతీర్థులు.

లంకలోనున్న సర్పములన్నియు భయమునొందినవి. జలజంతువులన్నియు భయము నొంది శీఘ్రమున సముద్రములోనికిం జొచ్చినవి. అంత మఱికొంతసేపునకు వానరులందఱును, జ్వలించుచున్న యగ్నికైవడిని దేజరిల్లుచున్న మహాబలుఁడగు గరుత్మంతునిం బొడగాంచిరి. మహాబలులగు పురుషతిలకులను రామలక్ష్మణులను బాణరూపములై బంధించియుండిన సర్పములన్నియు, ఆగరుత్మంతుఁడు వచ్చుటనుజూచి, భయమునం బాఱిపోయినవి. అంత గరుడుఁడు, రామలక్ష్మణులంజూచి, వారలచేఁ బూజితుఁడై తన కొనుచేతులతోను జంద్రబింబమువలెఁ గాంతి దళుక్కొత్తువారి మొగములను దడవెను. గరుత్మంతుఁడు హస్తములచేఁ దడవఁగానే వారిరువుర దేహములందలి గాయములన్నియు మచ్చుమాసిపోయినవి. వారల దేహములును, శీఘ్రమున, మంచిపన్నెగులుకుచు స్నిగ్ధములై నిగ్గుదేఱుచుండెను. అంత వారిరువురకు పరులను గ్రిందుపఱచు తేజమును, పరాక్రమమును, శరీరబలమును, కాంతియు, మిక్కిలి గుణములు వృద్ధినందియు, * సూక్ష్మపరిజ్ఞానమును, వివేకమును స్మృతియును మునుపటికంటె రెట్టింపులయినవి. గరుత్మంతుఁడు, మహాపరాక్రమశాలులయి దేవేంద్రసమానులై యున్న యారిరువురను లేవనెత్తి పరమసంతుష్టులై యున్న వారలం గౌఁగిలించుకొనెను. అంత రాముఁడు గరుత్మంతునిఁజూచి 'మీ యనుగ్రహమువలన మేమిరువురము నిపు డింద్రజిత్తువలనఁ గలిగిన మహావ్యసనమును గడచితిమి. మునుపటివలె బలవంతులము నయితిమి. నిన్నుఁజూడఁగా, నాతండ్రియగు దశరథమహారాజును నా తాతయగు నజమహారాజును జూచినట్లు నామనస్సు మిక్కిలియుఁ బ్రసన్నమగుచున్నది. మిక్కిలి సురూపసంపన్నుఁడవై దివ్యములగు పుష్పమాలికలు దాల్చి మంచియనులేపనమును బూసికొని, నిర్మలములగు వస్త్రములనుగట్టి, దివ్యాభరణముల నలంకరించుకొనియున్న నిన్నుఁజూడ నాశ్చర్యము గలుగుచున్నది. నీ వెవ్వఁడవు?' అని యడిగెను. మహాతేజుఁడును మహాబలుఁడునగు పక్షిరాజు గరుత్మంతుఁడు మనంబున నెంతయు సంతుష్టినొంది హర్షమునఁ గన్నుఁగవ లానందబాష్పములఁ గలంగఁగా, రామునిఁజూచి, 'రామా! †నీకు సఖుఁడను, ప్రియుఁడను, నీకు వెలుపలి ప్రాణమువంటివాఁడను. నా పేరు గరుత్మంతుఁడు. మీ యిరువురకు సాహాయ్యము చేయుటకై యిచ్చటికివచ్చితిని. క్రూరకర్ముఁడయిన యింద్రజిత్తు ఆశ్చర్యశక్తిరూపమగు మాయాబలమున మిక్కిలి భయంకరముగా నిర్మించిన యీ బాణపాశ బాధను విడిపించుటకు మహావీర్యులయిన యసురులుగాని, మహాబలవంతులగు దానవులుగాని, దేవేంద్రునితోఁ గూడిన దేవతలును గంధర్వులునుగాని, శక్తులుగారు. ఇవి వాఁడికోఱలుగలిగి, విషముచే వేం

---

* ఇచట 'ప్రవర్ధనంచ బుద్ధిశ్చ స్మృతిశ్చ ద్విగుణాంతరయోః' అనిమూలము. 'బుద్ధిశ్చ' అనుచోఁ గల 'ధి' యనునక్షరము గాయత్రి పదునేడవ యక్షరముగాను పదియేడవ శ్లోకసహస్ర మారంభించెనని తెలియునది.

† నీకు వాహనమగుటచే సఖుఁడనని గూఢోక్తి యిట తెలియునది.



1474. గరుత్మంతుఁడు రామలక్ష్మణులకడకు వచ్చుట; రామలక్ష్మణులను బంధించిన సర్పములు విడి పాఱిపోవుట.



1475. రామలక్ష్మణులు [illegible] ;

[illegible]

త్రములయి కద్రువకుఁ బుట్టినట్టిసర్పములు, ఇంద్రజిత్తు మాయాప్రభావముచేత బాణరూపములై నిన్నుఁ బొందినవి. రామా! నీవు ధర్మజ్ఞుఁడవు, సత్యపరాక్రముఁడవు. నీతమ్ముఁడు లక్ష్మణుఁడును, యుద్ధమున పగవారిని రూపుమాపువాఁడు. కాన మీ యిరువురును భాగ్యవంతులరు. మీకేమియు భయములేదు. మీరిట్లు నాగపాశబద్ధులై యున్న వృత్తాంతమును విన్నంతనే, నేను మీయందలి స్నేహమువలన మిత్రధర్మమును పాలించుచు, వేగమున నిచ్చటికి వచ్చితిని. ఇట్లు మహాభయంకరమగు నీ నాగపాశబంధమునుండి మిమ్ము విడిపింపను విడిపించితిని. మీరెప్పుడును నేమఱుపాటులేక అయ్యైయస్త్రమునకు ప్రత్యస్త్రమును వేయుటయందే యెచ్చరికగలిగియుండవలయును జుండీ. రాక్షసులందఱును యుద్ధమునఁ గపటముగాఁ బోరాదురు. ఇది వారలకు స్వభావమే. శూరులును నిర్మలహృదయులు నగుమీ కెంతమాత్రమును కపటము లేనివారు. అదియే మీకుబలము. కాఁబట్టి మీరు యుద్ధరంగమున రాక్షసుల నెంతమాత్రము నమ్మరాదు. ఈ దృష్టాంతముచేతనే రాక్షసులు కుటిలులుగాన వారి నెప్పటికి నమ్మరాదని తెలియవలయును జుండీ' అనెను. మిక్కిలియు బలవంతుఁడగు గరుత్మంతుఁ డిట్లు చెప్పి, యంత, రాముని, స్నేహితుఁడుగాన నెయ్యముదొలఁకఁ గవుంగిలించుకొని, పోయివచ్చెదనని చెప్పఁదొడఁగి 'చెలికాఁడా! రామా! నీవు సమస్తధర్మముల నెఱింగినవాఁడవు. పగవారిదోషములను గూడఁ బాటింపక ప్రేమించువాఁడవు, నాకు సెలవొసంగఁగోరెద. నేను మరలి పోవలయును. వీరా! రామా! నాకును నీకును నెట్లు స్నేహమని తెలియుటకై యిప్పుడు తొందరపడవలదు. నీవు యుద్ధమునఁ గృతకృత్యుఁడవయినపిదప మనకు చెలిమి యెట్లుగలదో తెలిసికొనఁగలవు. లంకపయిని బాణపరంపరలవ్యారిగాఁ బఱపి, బాలునను వృద్ధులను దక్క నందుఁ గలతక్కినవారిని పగవాఁడగు రావణునిని జంపి సీతను బొందఁగలవు. మహావీర్యశాలియు శీఘ్రగమనుఁడు నగుగరుత్మంతుఁడు నిట్లుమాటంజెప్పి రామునికిని లక్ష్మణునికిని తెవులువాపి, యంత నావానరులు చూచుచుండఁగా, వారిరువురకుఁ బ్రదక్షిణముగావించి, కౌఁగిలించుకొని వాయువుంబోలె నాకాశమార్గమున నేగిపోయెను. అంతనవుడు వానరయూథపతులు రామలక్ష్మణులు * వీడివాసి సుఖ

* ఇట నొకవిషయము తెలియఁదగియున్నది. 'పిశాచాన్ దానవాన్ యక్షాన్ పృథివ్యాం చైవరాక్షసాన్ । అంగుళ్యగ్రేణ తాన్ హన్యామ్' అని 'పిశాచదానవ యక్షరాక్షసాదుల నెల్లను వ్రేలికొనతోనే చంపఁజాలుదునని చెప్పిన నిరవధికశక్తిసంపన్నుఁడును సర్వజ్ఞుఁడునగు రాముఁడు అశక్తునివలెను అజ్ఞునివలెను ఇంద్రజిత్తుచేఁ గొట్టఁబడి నెత్తుటఁదోఁగి భూమియందుఁ బడియున్నట్లు వర్ణింపనేల' యన్నచో;—లోకమునందు సదాచారము బ్రవర్తింపఁజేయుటకై యిట్లుండెనని తెలియునది. ఇంద్రజిత్తువలె నపాయముల నొందించుటచేఁ దోఁచునర్థ మేమనఁగా-ఉత్తములును శుద్ధహృదయులును నిష్కపటులు నయినవారికి శ్రీరామునంతటివానికిని ఆపత్తువచ్చినను నాశముగలుగదు. అట్లుగానట్టి పాపిష్ఠులకు కార్యసిద్ధి అంచెరమున్నను తప్పిపోవును. కాన పురుషులు కపటము నిష్కాపట్యము మొదలగు గుణ

ముగా నుండుటం జూచి, సంతోషమున సింహనాదములు సేసి, లాంగూలముల న
లార్చిరి. అంత వానరు లెప్పటియట్లు సంతుష్టులయి, భేరులు వాయించిరి, మృదం
ములను వాయించిరి, శంఖములు పూరించిరి, సింహనాదములనుం గావించిరి. వృ
ములం గొని పోరునట్టి వానరులు, పరాక్రమమున విజృంభించి మాటిమాటికి బుజ
లప్పళించుచు, నానావిధములయిన వృక్షములం బెకలించి వానిని జేత నిడుకొని ల
లకొలందిని యుద్ధసన్నద్ధులయి నిలిచిరి. వానరులు, మహాధ్వని గలుగునట్లుగా నా
చు, రాక్షసులకు భయము గలిగించుచు, యుద్ధంబు సేయుంగోరి, లంకాద్వారముల న
కట్టిరి. అంత నర్ధరాత్రమున నా వానరయూథపులు సింహనాదములు సేయంగా
భయంకరమైన యా తుములధ్వని, వర్షర్తువునందలి మేఘముల యుఱుములుం బో
మిక్కిలియు భయంకరముగా నుండెను. ఇది యేంబదియవసర్గము.

రావణుని పంపున ధూమ్రాక్షుండు చతురంగబలసహితుండై వచ్చి వానరసేనం జూచుట.

అప్పుడు, బలవంతులయిన యా వానరు లట్లు సింహనాదములు సేయుచుండంగా
మిక్కిలియు దొడ్డగా నున్న యా ధ్వనిని రావణుండును రాక్షసులును వినిరి. ఆ రావణుం
డు మిక్కిలి స్నిగ్ధమును గంభీరమును నయిన యా ధ్వనిని విని యా మంత్రులనడుమ వా
రలనుజూచి 'వానరులు పెక్కండ్రు మిక్కిలియు బ్బునం జేరి, ఘనమేఘములు గర్జిం
చుచున్నట్లు లెంతయు గొప్పధ్వని గలుగ సింహనాదములు సేయుచున్నారు. కా
వున వీరలకు మిక్కిలియు సంతోషము గలిగినట్లున్నది. ఇది స్పష్టము. ఇందులకు
సందేహము లేదు. అది యట్లుకదా. ఆ మహాధ్వనులచే సముద్రమును క్షోభమునొం
దినది. అచ్చట నన్నదమ్ము లా రామలక్ష్మణులు వాడిబాణములచే బద్ధులయి
యున్నవారు. మిక్కిలియు గొప్పధ్వని యిచటికో వినవచ్చుచున్నది. ఇవి యొకటికొకటి

ములుగలవారై యుండవలయును [illegible] ధర్మశాస్త్రమునను దోయుట గలుగుచున్నది. 'రావణు [illegible]
మటకేకదా దేవతలు ప్రార్థింపంగా విష్ణుండు రామండై యవతరించినాండు. అట్టి కార్యమేనలయు
నగాని యూరకుండనేల?' యన్నచో మనుష్యుండును నాశము సేయుటవలనే ధర్మమును స్థాపించుట
యు [illegible] ప్రయోజనము. రావణునివధమొక్కటియే ప్రయోజనమగునేని యుద్ధమునందే ప్రయాస
పడినవంతియు వ్యర్థమగును. కావుననే 'చాతుర్వర్ణ్యం చ లోకేఽస్మిన్ స్వే స్వే ధర్మే నియోక్ష్యతి' అని
చెప్పంబడినది. చాతుర్వర్ణ్యమును ధర్మమునందు నిలుపుట, కేవలము ధర్మోపదేశము చేసినంత మాత్రమున
సిద్ధింపదు. అట్టి యుపదేశము స్మృతులే చేసియున్నవి. తాను ఆచరించు ఆచారముమూలముగా
ధర్మమును ప్రవర్తనము సేయుటకుంగదా మనుష్యభావనటనము చేయంబడెను. లేకున్న [illegible]
[illegible]. కావున తానాచరించు నాచారముమూలమున ధర్మమును ప్రవర్తింపఁజేయుటకే రాముండీ బా
ధాముల నభినయించినాండని తెలియునది. గోవిందరాజులు.

విరుద్ధముగానున్నవి. ఈధ్వనివలన వారికి శరబంధము వీడినదేమో యని శంకకలు
గుచున్నది' అనెను. రాక్షసేశ్వరుఁ డగురావణుఁడు, ఈమాటను మంత్రులతోఁ జెప్పి
యచట దాపున నున్న రాక్షసులను జూచి 'ఇప్పు డీ వానరులకందఱకును శోకింపవలసిన
కాలమైయుండఁగా వీరెల్లవారును సంతోషముగా నుండుటకుఁ గలిగియున్న కారణ
మేమో శీఘ్రముగాఁ దెలిసికొనిరండు' అని యాజ్ఞాపించెను. రావణుఁ డట్లు ఆజ్ఞాపిం
పఁగా ఆ రాక్షసులు సంభ్రాంతులై ప్రాకారము నెక్కి, మహాత్ముఁడగు సుగ్రీవుఁడు పరి
పాలించుచున్న వానర సేనను జూచిరి. మఱియు, మిక్కిలి భయంకరమైన నాగపాశబం
ధమునువీడి మహాభాగులగు రామలక్ష్మణులు లేచి సుఖముగనుండఁగా నా రాక్షసులు
చూచి విషాదమునొందిరి. భయంకరులగు నారాక్షసులు, గుండియలు భయమున నదు
రఁగా, అందఱును ప్రాకారమునుండి దిగి, ముఖములు వెలవెలంబోవ రాక్షసేంద్రుఁ
డగురావణునొద్దకుఁ బోయిరి. వారు, మాటలాడుటయందు నిపుణులుగావున,
రావణునితో ముఖములు విన్ననై యుండ, రామలక్ష్మణులు శరబంధము వీడియున్నా
రని యప్రియంపుసమాచారమునంతయు జరిగినది జరిగినట్లుగాఁ దెలుపువారై 'ఇంద్ర
జిత్తు యుద్ధమున నాగపాశముల బంధించి యిటునటు చేతులు గదలింపరానట్లు గావిం
చిన యాయన్నదమ్ములు, మేటియేనుంగులవలె గంభీరపు నెన్నడగల యారామలక్ష్మ
ణులు, యుద్ధరంగమున నాగపాశబంధములు వీడి కట్టుత్రాళ్లం ద్రెంచుకొన్న మద
గజములవలెఁ జూపట్టుచున్నారు' అని చెప్పిరి. మహాబలవంతుఁడగు రాక్షసేశ్వరుఁ డా
రావణుఁడు ఆ రాక్షసులు చెప్పినదివిని చింతయు శోకమును మిక్కిలియుఁ బయికొ
నఁగా, ముఖము వెలవెలంబోవ 'ఇంద్రజిత్తు, తాను వరబలమున సంపాదించినవియు
భయంకరములును తీక్ష్ణవిషములగు సర్పములవంటివియు అమోఘములును సూర్య
సమానములునగు బాణములచే బలాత్కరించి యారామలక్ష్మణుల యుద్ధమున బం
ధించినాఁడు. నా పగవా రాయిద్దఱును అట్టి బాణములచే బంధింపఁబడియు విడి
వడినయెడల నిఁక నీరాక్షససైన్యమునకంతయుఁ బ్రాణసందేహము కలిగినట్లు నాకుఁ
దోఁచుచున్నది. మున్ను పెక్కుమార్లు యుద్ధమున నాశత్రువుల ప్రాణములు గొన్న
ట్టివై వాసుకింబోని తేజంబున వెలుఁగుచుండు బాణములు తుదకు నిష్ఫలము లయి
నవిగదా!' అనెను. రావణుం డిట్లు చెప్పి మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై సర్పమువలె నిట్టూ
ర్పులు విడుచుచు, రాక్షసులనడుమ ధూమ్రాక్షుఁడను రాక్షసునింజూచి 'నీపరాక్ర
మ మతిభయంకరము. నీవు గొప్ప రాక్షససైన్యము దీసికొని రాముని వానరులను
వధించుటకు వెడలుము' అని యాజ్ఞాపించెను. రాక్షసరాజగు రావణుఁడు యోధుల
బలాబలముల నెఱుంగు బుద్ధిమంతుఁడు గాన యిట్లాజ్ఞాపింపఁగా ధూమ్రాక్షుఁడు
మిక్కిలి సంతుష్టుఁడై యతనికి నమస్కరించి రాజభవనమునుండి బయలువెడలెను.
వాఁ డారాజగృహద్వారమునుండి వెలువడి యచ్చటనున్న బలాధ్యక్షునితో 'నేను
యుద్ధముసేయఁ గోరియున్నాను. నాబలమునంతయు శీఘ్రముగా నాయత్తపఱుపు

ము. ఆలస్యమెందుకు?' అని చెప్పెను. సేన వెంబడి నున్న యాబలాధ్యక్షుఁడు రావణుని యాజ్ఞ చొప్పున ధూమ్రాక్షుఁడు చెప్పినమాటవిని శీఘ్రంబున సైన్యమునంతయు నాయత్తము గావించెను. భయంకరాకారులును బలవంతులు నగు నావానరులు తమతమ శౌర్యములకు సూచకముగా నడుమునఁ గట్టుకొన్న గంటలొప్ప, శూలములు ముద్గరములు మున్నగు నానావిధాయుధములు కేలందాల్చి, మిక్కిలియుబ్బున గర్జించుచు, ధూమ్రాక్షునిఁ బరివేష్టించిరి. రాక్షసులు గదలు, పట్టిసములును వదండములు, ముసలములు, పరిఘములు, భిండివాలములు, భల్లములు, ప్రాసములు, గొడ్డండ్రు మున్నగునవి మెండుగా ధరించి మేఘములవలె గర్జించుచు, నలుదిక్కులనుండియు వెడలిరి. మఱికొందఱు రాక్షసులు కవచధారులయి, ధ్వజాలంకృతములును నానావిధముఖంబులగు ఖరములు పూన్పఁబడినవియు బంగారుకిటికీలతో నొప్పుచున్న రథముల నారోహించి వెడలిరి. బెబ్బులులుంబోలె జెనకి రాని రాక్షససింహులు, మిక్కిలివేగవంతములగు గుఱ్ఱముల నెక్కి కొందఱును, మిక్కుటముగా మత్తిలియున్న యేనుఁగుల నెక్కి కొందఱునుంగా, వెడలిరి. తీవ్రధ్వని గలధూమ్రాక్షుఁడు బంగారుచే నలంకృతమై, తోఁడేళ్లవంటిముఖములును సింహములవంటిముఖములును గలగాడిదలుగట్టిన దివ్యంబగురథము నారోహించెను. మహావీర్యశాలియగు నా ధూమ్రాక్షుఁడు బెసిదముగా శబ్దించుచు గాడిదలు బూన్పంబడి యున్న మేటిరథము నెక్కి రాక్షసపరివృతుఁడై వకవకనవ్వుచు పడమటియగు హనుమంతుఁ డున్న పశ్చిమద్వారమునకుఁ బోయెను. భయంకరపరాక్రముఁడును మహాఘోరుండు నైనయా రాక్షసుఁ డెట్లు పోవుచుండఁగా, వానికి దుష్టముగా నాకాశమున దుర్నిమిత్తసూచకములయిన పక్షులు నఱచినవి. రథశిరస్సునందు మహాభయంకరమగు గ్రద్దయొకటి వ్రాలినది. పీనుఁగులఁదినునట్టి బెసిదంపుపక్షులు గుంపులు గుంపులై ధ్వజంబు మొనపై వ్రాలినవి. నెత్తుటం దడిసిన తెల్లని పెనుమొండె మొకటి వికృతధ్వనిగా రోదనముసేయుచు ధూమ్రాక్షునకు సమీపముగా నేలపయిఁ బడినది. మేఘము నెత్తురువాన గురిసినది. భూమి వడవడ వడంకినది. పిడుగుపడినట్లు మహాధ్వనితో నెదురుగాలి మహావేగంబున వచ్చెను. మఱియు నల్లని దిక్కులన్నియుఁ జీకట్లు క్రమ్ముటంజేసి యెంతమాత్రము ప్రకాశము లేకుండెను. ఆధూమ్రాక్షుఁడును, రాక్షసభయంకరములును మహాఘోరములు నగు నాయుత్పాతములు పుట్టుటఁజూచి దుఃఖితుఁడయ్యెను. ధూమ్రాక్షునికి ముందుగావచ్చిన రాక్షసులందఱును దుఃఖమున నేమియుఁ దోఁచకుండిరి. అంత నతిభయంకరుఁడును బలవంతుఁడునగు ధూమ్రాక్షుఁడు, ఆయుత్పాతములను సరకుసేయక, రాక్షసులు పెక్కండ్రు పరివేష్టింప యుద్ధోత్సాహంబున పురము వెలువడి, రామబాహుపాలితమై బహువానరమయమై మహాసముద్రమువలె నున్న యవ్వానరసేనం *జూచినవాఁడయ్యె. ఇది యేఁబదియొకఁడవసర్గము.

* రామలక్ష్మణులు నాగబద్ధులయినరాత్రి పాడ్యమియగునుగదా. విదియ తెల్లవాఱఁగా ధూమ్రాక్షుఁడు యుద్ధమునకు వెడలెనని తెలియునది.

ధూమ్రాక్షుఁడు హనుమంతునిచే హతుండగుట.

వానరులందఱు, యుద్ధంబుగోరుచు నుండినందున, భయంకరపరాక్రముఁడగు ధూమ్రాక్షుఁడు వెడలివచ్చుచుండఁగాఁజూచి, మిక్కిలి సంతుష్టులయి సింహనాదములుగావించిరి. వానరులు వృక్షములంగొనియు రాక్షసులు శూలములను ముద్గరములనుగొనియు నొకరినొకరు బెట్టిదముగాఁగొట్టుకొనఁగా నయ్యిరువాఁగునకు మిక్కిలియు తుములమైనయుద్ధము కలిగెను. భయంకరులగు రాక్షసులొక్కటిగాఁగూడి భయంకరములును నానావిధములు నగుపరిఘములచేతను త్రిశూలములచేతను నలుగడల వానరులను కండతుండెములు గావించిరి. వానరులును వృక్షములంగొని రాక్షసులను భూమియందుఁ జాపుగాఁ గూలనేసిరి. రాక్షసులును వానరులకు మిక్కిలియుఁ గ్రుద్ధులై, ఘోరంబగు కాలాగ్నింబోలినవై కంకపత్రములు గట్టంబడి వంకరపోవుచుండువాఁడిబాణములఁ గాఁడనేసి నొప్పించిరి. రాక్షసులట్లు. వాడియైనయుగదలను, పట్టిసములను కూటముద్గరములనుంగొని వానరులను జక్కడఁచుచుండఁగా వారు మహాబలవంతులుగావున, రోషంబున నుత్సాహం బతిశయిల్ల, విరుచుకయు వెనుకియక పోరాడిరి. అట్లు వానరవీరులవును బాణములచేతను శూలములచేతను భిన్నదేహులయి మహారోషమున వృక్షములను శిలలనుం జేకొనిరి. ఆ వానరవీరులంతయు వాడిననుగా నురవడించుచు, సింహనాదములు సేయుచుఁ, దమనామముల నుల్లసించుచు భయంకరాకారులగు రాక్షసులం బ్రహరించిరి. అప్పుడు వానరులును నానావిధశిలలును వృక్షములునుంగొనియు రాక్షసులు నానావిధాయుధములునుంగొనియు, [illegible] [illegible] [illegible] రాక్షసులు జయశీలుర[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కొందఱను వృక్షములచే [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మగ్నముగావించిరి. కొందఱను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మూలములచే, విఱిగి నుగ్గునూచమైన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రథములును, [illegible] [illegible] రాక్షస [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నాలుగజములును, నజ్జునుజ్జయిన [illegible] [illegible] [illegible] [illegible] భూమియంతయు నిండియుండెను. భయంకరపరాక్రములగు వానరులు మిక్కిలి వేగముగ నెగసి మొగసి, తీక్ష్ణములయిన నఖములచే రాక్షసులముఖములను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], మొగములు విరవిరఁబోవ, తలవెండ్రుకలు విరిసియుండ, [illegible] [illegible] మూర్ఛితులై భూతలమునం బడిరి. మఱికొందఱు రాక్షసులు మిక్కిలియు [illegible] భయంకరముగ నార్పులిడుచు వజ్రంబులుంబోలె కఠినస్పర్శములు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ముష్టిఘాతములుగాఁగొని వానరులపయి వేగ దలపడిరి. అట్లు రాక్షసులు వేగమునం బయిపయిరాఁగా వానరులు వారికంటెను వేగముగలవారగుటచే, ఆరాక్షసులను బి

డికిళ్లం బొడిచియు, కాళ్లం దన్నియు, దంతములం గొఱికియు, వృక్షంబుల మోఁదియు
హింసించిరి. అట్లు వానరులు ప్రహరించుచుండఁగా నిలువఁజాలక యారాక్షసులు
పరుగెత్తిరి. రాక్షసశ్రేష్ఠుఁడగు ధూమ్రాక్షుఁడు, అట్లు రాక్షససైన్యమంతయుం బా
ఱుచుండుటం జూచి, కుపితుఁడై యుద్ధము సేయ నుత్సుకులయి యున్న వానరులను హిం
సింప నారంభించెను. వానరులు కొందఱు రాక్షసులచేఁ బ్రాసములం గొట్టువడి నెత్తురు
గాఱ నేలంబడిరి. మఱికొందఱు ముద్గరములం దాఁకితులై పుడమిం గూలిరి. కొందఱు
వానరులు పరిఘములం గొట్టువడిరి. కొందఱు భిండివాలంబుల తుండెములుగాఁ జీల్పం
బడిరి. కొందఱు అడ్డకత్తుల నఱుకంబడి పరవశులై ప్రాణములు విడిచిరి. కొందఱు వానరులు
రాక్షసులచే శూలములం దాఁకితులై నెత్తుట దోఁగియుండిరి. కొందఱు బలవంతులగు రా
క్షసులకు యుద్ధమున నోర్వంజాలక పాఱిపోయిరి. కొందఱకు ప్రక్కవాటునఁ గొట్టుట
చే గుండెకాయలు పగిలినవి. కొందఱు త్రిశూలములచేఁ బొడువంబడి ప్రేఁగులు వెలికి
వచ్చునట్లు పెఱుకఁబడి చీల్పఁబడిరి. అట్లు వానరులును రాక్షసులు నొండొరులు నొరసి
యొరసి శిలలను వృక్షములును ఆయుధములను వైచి పెనంగఁగా నమ్మహాయుద్ధంబున
మిక్కిలియు చప్పుడుగలిగి యెంతయు భయంకరమైనది. అల్లెత్రాళ్లధ్వనులె వీణాధ్వ
నులుగా, తమాసయుక్త నెక్కిళ్లె తాళంబులుగా, మందగిలినమాటలె గానముగా, ఆ
యుద్ధసంగీతమెంతయుఁ బ్రకాశించినది. అప్పుడు ధూమ్రాక్షుఁడు యుద్ధాగ్రమున ధను
ర్ధరుఁడై తీవ్రాతిశయమునఁ బకపక నవ్వుచు శరవృష్టములు గురియించి వానరులను
దిక్కులకుం బఱపెను. ఇట్లు ధూమ్రాక్షునిచే పీడితమై దుఃఖము నొందియున్న వానర
సైన్యమును జూచి, హనుమంతుఁడు, మిక్కిలి క్రుద్ధుఁడై, విశాలమయిన యొక శిలను జే
కొని, ధూమ్రాక్షునిమీఁదికిఁ బోయెను. తండ్రియగు వాయుదేవునిం బోలు పరాక్రమ
శాలియగు హనుమంతుఁడు కోపంబున కన్నులయెఱుపు రెండింతలు గాఁగా, ఆశిలను
ధూమ్రాక్షుని రథముపయిఁ బడవేసెను. అట్లు తనపయికి నాశిల వచ్చుచుండుటం జూచి,
ధూమ్రాక్షుఁడు తత్తఱమున గదచేతం గొని, వేగమున రథమునుండి నేలకు లంఘించి
నిలుచుండెను. ఆ పెనుశిల, ధూమ్రాక్షుని రథమును దాని చక్రములను, నొగలను,
గుఱ్ఱంబులను, ధ్వజములను, విల్లుతోడం గూడ నుగ్గు గావించి పడినది. వాయు
కుమారుఁడగు హనుమంతుఁడు, అట్లు రాక్షసుని రథమును భగ్నము గావించి, యంత,
బోదెలతోను కొమ్మలతోను గూడిన పెనువృక్షములం గొని, రాక్షసులతో యుద్ధ
ము గావించెను. మఱికొందఱు రాక్షసులు, వృక్షములఁ గొట్టువడి, తలలు పగిలి,
నెత్తుటం దోఁగి, నేలంబడిరి. వాయుకుమారుఁడు హనుమంతుఁడు, అట్లు రాక్షససైన్య
మును బాఱఁదోలి పర్వతశిఖరము నొకటిం గొని ధూమ్రాక్షునిపయి నడరెను. ధూమ్రా
క్షుండును వీర్యశాలిగావున నట్లు తనపయికి హనుమంతుఁడు వచ్చుచుండఁగా, తాను
ను గదం జేకొని శోడసే సింహనాదముగావించుచు నాహనుమంతునిమీఁది కడరె
ను. అంత ధూమ్రాక్షుఁడు క్రుద్ధుఁడై పెక్కుమేకులతోఁ గూడిన యాగదను, వేగ

మున హనుమంతునితలపైఁ బడవైచెను. భయంకరాకారముగునాగదచే హనుమంతుఁడు గొట్టుబడినవాఁడయ్యెను. హనుమంతుఁడు వాయుసమానబలుఁడుగాన, యా దెబ్బను సరకుసేయక, ధూమ్రాక్షుని నడితలపయిని, ఆపర్వతశిఖరమును బడవైచెను. ఆధూమ్రాక్షుఁడు పర్వతశిఖరముచే తాఁకితుఁడై, సమస్తావయవములు విరవిర వూవఁగా, వటూపంచలయిన పర్వతమువలెఁ దటాలున నేలంగూలెను. అంత, హతశేషులగురాక్షసులు, ధూమ్రాక్షుఁడు హతుఁడగుటనుజూచి వానరులు మఱియు పయిఁబడి చంపుచుండఁగా నోర్వఁజాలక భయంబుగొని లంకకుఁ బాఱిపోయిరి. మహాత్ముఁడగు వాయుకుమారుఁడాహనుమంతుఁడు పగవానిం జంపి నెత్తురుటేఱులు పాఱి, శత్రువుఁ జంపుటవలన నలసటనొంది వానరులెల్లఁ బూజింప ముదంబునొంది యుండెను. ఇది యేఁబదిరెండవసర్గము.




రావణుఁడు వజ్రదంష్ట్రునిఁ బంపుట; అంగదుఁడు వజ్రదంష్ట్రుని సేనను నాశము సేయుట.

రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు, ధూమ్రాక్షుఁడు హతుఁడగుటను విని, సర్పమువలె నిట్టూర్పులు పుచ్చుచు, మిక్కిలియు కోపావేశమునొందెను. అతఁడు కోపమున మిక్కిలికలఁగి, వేఁడినిట్టూర్పులు విడుచుచు, శూరుఁడును మహాబలుఁడు నగు వజ్రదంష్ట్రుఁడను రాక్షసునింజూచి 'వీరా! ఇచటనుండి కదలుము. పట్టణమునుండి వెలువడి, రాక్షససేనాపతివియై పోయి, దశరథకుమారుని రాముని సుగ్రీవుని వానరులనెల్లను వధింపుము' అనెను. మాయావి యగు నావజ్రదంష్ట్రుఁడు, రాక్షసరాజగు రావణునిం జూచి 'యట్లే' యని చెప్పి, బలంబులంగూడి పెక్కుబలాధ్యక్షులు పరివేష్టించి రాఁగా, బయలువెడలెను. అంత నావజ్రదంష్ట్రుఁడు, ఏనుఁగులతోను, గుఱ్ఱములతోను, గాడిదలతోను, ఒంటెలతోను, పతాకాధ్వజచిత్రములై యొప్పు రథములతోనుం గూడి, చందనకుసుమాదుల నలంకృతుఁడై, విచిత్రములగు బాహుపురులను మకుటమునను గయిసేసికొని, కవచంబులు దిగించి, విల్లుగొని మిక్కిలియొప్పారి కతో వేగ బయలువెడలిపోయెను. సేనాపతియగు వజ్రదంష్ట్రుఁడు, పతాకలచే నలంకృతమై, అపరంజిచే సింగారించు ఘగఘగమెఱయుచున్నరథమునకుఁ బ్రదక్షిణముగా వచ్చి దానినారోహించెను. అంత పదాతులు, నానావిధములయిన యష్టులును, తోమరములును, శూలములును, ముసలములును, భిండివాలములును, పాశములును, శక్తులును, పట్టిసములును, ఖడ్గములును, చక్రములును, గదలును, వాఁడిగండగొడ్డండ్రును మున్నగు నాయుధములను జేకొని వెడలిరి. ఆరాక్షసోత్తములందఱును మంచిమంచి వస్త్రములను దాల్చి యెంతయుఁ బ్రకాశించుచుండిరి. యుద్ధమున సమర్థులగు రాక్షసవీరులు, తోమరములను నంకుశములను చేతం బూని, మిక్కుటంపుమదముగలవై

ఘోరములై, తిరుగుచున్న పర్వతములవలె నొప్పుచున్న యేనుంగుల నారోహిం
చి వెడలిరి. మఱికొందఱు రాక్షసులు, శుభలక్షణయుక్తములును ఘోరములును మ
హాబలములునగు గజంబులనెక్కి వెడలిరి. అప్పుడట్లు నల్లని దేహములును గాంచనభూ
షణములునుగలిగి సింహనాదములు సేయుచు వెడలినయా ఘోరరాక్షససైనికులు
వర్షాకాలమున నల్లనై కారుకొని మెఱపులతోఁ గూడి గర్జించుచు నవ్వారిగాఁ బొడతెం
చిన మేఘములవలె నొప్పుచుండిరి. వారు, యూథపతియంగదుఁ డుండులంకదక్షిణద్వా
రమున వెడలిరి. వారలు వెడలుచుండఁగానే యశుభనిమిత్తములు పొడసూపినవి. అ
ప్పుడు మేఘశూన్యమగు నాకాశమునుండి తీవ్రములగు నుల్కలు పడినవి. నక్కలు
అగ్నిజ్వాలలు గ్రక్కుచు భయంకరముగా నఱచినవి. అప్పుడు భయంకరములగు క్రూ
రమృగములు రాక్షసులమరణమును సూచించెను. రాక్షసయోధులును బోవునప్పు
డు భయమోహితులయి తొట్రిల్లంబడిరి. మహాతేజుండును బలవంతుఁడునగు వజ్ర
దంష్ట్రుఁడు, ఈయుత్పాతములన్నియుఁ జూచి, ధైర్యమును దిగవిడువక, యుద్ధోత్సు
కుఁడై బయలువెడలెను. అట్లు రాక్షసులు వచ్చుచుండుటం జూచి జయశీలురగు వాన
రులు దశదిశలును నిండునట్లు, మిక్కిలి ధ్వనిగా సింహనాదములు గావించిరి. అంత
భయంకరులును భయంకరాకారులు నగువానరులు రాక్షసులపై నడరి నొండొరు
లను వధింపఁగోరుచు. తుములమగు యుద్ధమును గావించిరి. వారిరుదెగలును మిక్కిలి
యుత్సాహంబున నొండొరుపయిం గవిసిపోరి, దేహములు దునిఁగి మొనలు విఱిగి, సర్వా
ంగములు నెత్తుటఁ దోఁగుచుండఁగా, నేలంబడిరి. మఱియుఁ గొందఱు రాక్షసులును
యుద్ధముల వెనుకఁ దిరుగనివారలుగాన, పరిఘంబులుగొని వానరులపై నడరి మొండివా
రులం గవిసి నానావిధములగు నాయుధములను బ్రయోగించిరి. అప్పుడిరువాగులు,
వృక్షములను శిలలను ఆయుధములను బ్రయోగింపఁగాఁ బుట్టినచప్పుడు, మిక్కిలి
గొప్పదై భయంకరమై హృదయముల భేదించునట్లుగా నచట వినఁబడినది. అప్పుడు రథ
నేమిధ్వనియును, ధనుర్ధ్వనియును, శంఖభేరీమృదంగములధ్వనియు తుములమయ్యె
ను. కొందఱు తమయొద్దంగల యస్త్రములన్నిటిని వైచి యవి విఱిగిపోఁగా, బాహు
యుద్ధము గావించిరి. వానరులు కొందఱు రాక్షసులను, అఱచేతులం జఱచియు, కాళ్లం
దన్నియు, పిడికిళ్లం బొడిచియు, వృక్షములంగొట్టియు, మోఁకాళ్లం గ్రుమ్మియు, వధిం
పఁగా వారలు భిన్నదేహులయి కూలిరి. యుద్ధమున మిక్కిలియు మదించియున్న వాన
రులుకొందఱు, రాక్షసులను శిలలచేతఁ జూర్ణముగావించిరి. వజ్రదంష్ట్రుఁడు యుద్ధ
మున వానరులను బాణములచే నొప్పించి బెదరించుచు ప్రళయకాలమునఁ బాశహ
స్తుఁడగు యమునివలె, భయంకరాకారుఁడై సంచరించుచుండెను. బలవంతులును
నాయుధవిద్యయందుఁ బండితులునగు రాక్షసులు యుద్ధమున క్రోధముచే నొడలు
దెలియక నానావిధములయిన యాయుధముల వానరసైన్యములను వధించిరి. అట్లు
రాక్షసులు వధించుచున్న రాక్షసులనెల్లం జూచి, వాలిపుత్త్రుఁడగు నంగదుఁడు, ప్రళయ

కాలాగ్నియుంబోలె క్రోధ మినుమడించినవాఁడై యాక్రోధమువలన కన్నులెఱ్ఱఁబా
ఱ,వీర్యశాలిగావున, వృక్షమునొకటి పెకల్చికొని, సింహము క్షుద్రమృగములంబోలె,
వారి నందఱను జక్కాడెను.ఆ యంగదుఁడు దేవేంద్రుఁడుంబోలె పరాక్రమము మెఱ
యుచు భయంకరముగా యుద్ధముగావించెను. అప్పు డంగదున కెదురుపడినరాక్షసు
లు భయంకరపరాక్రములయ్యు,నతనివ్రేటులం దలలుపగిలి, వేళ్లుతెగినవృక్షములవ
లె నేలంగూలిరి.అప్పుడు యుద్ధభూమి,విఱిగినరథములచేతను, అశ్వములచేతను, నానా
విధములగు ధ్వజములచేతను, వానరరాక్షసుల దేహములచేతను, రక్తప్రవాహము
చేతను గప్పఁబడి భయంకరముగానుండెను. అప్పుడు యుద్ధమున, భూమి,హారకేయూ
రాది భూషణములచేతను, వస్త్రములచేతను, శస్త్రములచేతను నలంకృతమై, నక్షత్ర
చంద్రాలంకృత మగుశరద్రాత్రివలెఁ బ్రకాశించినది. అప్పుడచ్చట మిగుల గొప్పది
యగు నారాక్షససేన, అంగదుని యురవడికి నిలువఁజాలక వాయువేగంబునకు మేఘ
ము చలించునట్లు మిక్కిలి చలించినదయ్యె. ఇది యేఁబదిమూఁడవ సర్గము.



వజ్రదంష్ట్రుఁ డంగదునిచే హతుఁడగుట.

అంత మహాబలుఁ డగునావజ్రదంష్ట్రుఁడు తనసైన్యము కొట్టుపడి పాఱుట
యు, అంగదుఁడు జయంబున జెలరేఁగుటయును జూచి, మిక్కిలియు క్రోధావేశము
నొంది, జెడిదమగు నవింటిని వజ్రాయుధమువలె మ్రోయునట్లు భయంకరముగా నా
రించి, వానరసైన్యములపై బాణవర్షములను గురిపించెను. అప్పుడు శూరులైన
యా ముఖ్యరాక్షసులును, రథారూఢులై నానావిధాయుధములం గొని చక్కఁగా
యుద్ధముసేసిరి. వానరులలోపల శూరులగు వానరులెల్లరును, శిలలను
చేతులందాల్చి నలుప్రక్కలం బ్రమ్మి చక్కఁగా యుద్ధముగావించిరి. అప్పు డమ్మహా
యుద్ధమున రాక్షసులు నిముఖ్యులై వేలకొలఁది నాయుధములు వైచిరి. మిక్కిలి
యు వీరులై మదపుటేనుగులంబోలు వానరులు వృక్షములను పర్వతములను
మహాశిలలను రాక్షసులపై వైచిరి. శూరులునై యుద్ధంబున వెనుదీయనివారునై
పోరుచున్న యావానరులకును రాక్షసులకును పరస్పరము యుద్ధమఘోరముగాఁ
బ్రవర్తించెను. కొందఱు వానరులును రాక్షసులును దలలుపగిలి, చేతులును గాళ్లు
ను విఱిగి, దేహములం దాయుధములు గ్రుచ్చుకొనియుండ, నెత్తుటందోఁగి, కంకప
క్షులు గద్దలుఁ గాకులును ముసరుకొన, నక్కలు గుంపులుగొని పీఁకుచుండ, నేలంబడి
పరుండియుండిరి. మొండెములు పిఱికివారలకు భయంబుపుట్టించుచు నాకాశమున
కెగసినవి. అప్పుడు యుద్ధమునందు, వానరులును రాక్షసులును, చేతులును, ఱెక్క
చేతులును, తలలును దెగియు, దేహములు నడుము రెండు తుండెములుగాఁ ద్రుంపఁ
బడియు, నేలంబడిరి. అంత, వానరసైన్య మట్లు రాక్షససైన్యమును వధించుచుండఁ

గా, నదియంతయు, వజ్రదంష్ట్రుఁడు చూచుచుండఁగానే భంగమునొంది తూలినద
య్యె. మహాప్రతాపుఁడగు నావజ్రదంష్ట్రుఁడు రాక్షసులందఱు నట్లు వానరులచే
వధింపఁబడుచు భయముగొని యుండుటనుజూచి, రోషంబున కన్నులెఱ్ఱఁబాఱ,
విల్లుగొని వానరసైన్యంబును భయపెట్టుచుం బ్రవేశించి కంకపక్షి ఱెక్కలు గట్టఁ
బడినవై గుఱిసూటిగాఁ దప్పనిబాణములను వైచి వారిని ఛేదించెను. ప్రతాపవంతుఁ
డగు నావజ్రదంష్ట్రుఁడు, మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై యొక్కొక్కయేటున వానరుల
నేడ్వురను నెనమండ్రను తొమ్మిదిమందిని, ఏవురనుగా నొప్పించెను. అట్లు వానరులనే
కులు బాణములచేమెడలు తెగిపడఁగా, దక్కినవానరులందఱును భయముగొని గుం
పులుగుంపులుగా, ప్రజలు ప్రజాపతి నాశ్రయించునట్లు, అంగదుని నాశ్రయించిరి. అం
తనపుడు వాలికుమారుఁ డంగదుఁడు, వానరసేనలు భంగమునొందుటను జూచి కోప
మునొంది తన్నుఁ దేఱి చూచుచున్న వజ్రదంష్ట్రుని తానును దేఱి చూచి మా
ర్కొనెను. అంగదుఁడును వజ్రదంష్ట్రుఁడును ఒండొరులపయిం గవిసి, మిక్కిలియుఁ
క్రుద్ధులై, సింగమును మదపుటేనుంగునుంబోలె పోరుచు విహరించిరి. అంత మహా
బలుఁడగు వజ్రదంష్ట్రుఁడు, ఏనుంగును జిల్లకోలలతోఁ బొడుచునట్లు, వాలికుమా
రుఁ డగునంగదుని మర్మస్థానములందు వేయిబాణములఁ జొప్పించి నొప్పించెను. మహా
బలుండును భయంకరపరాక్రముండు నగు నంగదుఁడు. అంగములన్నియు నెత్తుటం
దోఁగ, వజ్రదంష్ట్రునిపై నొకవృక్షమును వైచెను. ఆవజ్రదంష్ట్రుఁడు తనపయి నావృక్ష
ము వచ్చుచుండుటం జూచియు తత్తఱపడక, దానిని బాణములచే పెక్కువ్రయ్యలు
గా ఖండించెను. అదియు తునియలై నేలంబడెను. వానరసింహుఁ డగునంగదుఁడు
వజ్రదంష్ట్రునిపరాక్రమముం జూచి, విశాలమైనయొక పర్వతమును గొని, వానిపై
వైచి, సింహనాదమును గావించెను. వీర్యశాలి యగునావజ్రదంష్ట్రుఁడు, పర్వతముతన
పయికి వచ్చుచుండుటఁ జూచి, తొట్రుపడక గద చేతంగొని రథమునుండి లంఘించి నేల
పై నిలిచెను. అంగదుఁడు యుద్ధాగ్రంబున వజ్రదంష్ట్రునిదాయంబోయి యాగదనుబట్టి
లాగికొనెను. అపుడాయంగదుఁడు వైచినపర్వతము, చక్రములతోను నొగతోను గు
ఱ్ఱములతోనుం గూడ వజ్రదంష్ట్రునిరథము నుగ్గుగావించెను. అంత నాయంగదుఁడు
విశాలమై వృక్షములతో నొప్పుచున్న మఱియొకపర్వతమునెత్తి వజ్రదంష్ట్రుని తలపై
వైచెను. ఆవజ్రదంష్ట్రుఁడు, నెత్తురు గ్రక్కుచు మూర్ఛితుఁడై నిట్టూర్పులు పుచ్చు
చు మఱియొకగదను చేతం గవుంగలించుకొని కొంతసేపు సంజ్ఞలేక పడియుండె
ను. ఆరాక్షసుఁడు మూర్ఛదేఱి, మిక్కిలి క్రుద్ధుఁడై, యచట నిలుచున్న వాలిపు
త్రు నంగదుని వక్షఃస్థలమున గదచేతఁ గొట్టెను. అంత గదను వీడి వాఁ డంగదునితో
నపుడు ముష్టియుద్ధము గావించెను. ఆవానరరాక్షసు లిరువురును ఒకరినొకరు చ
క్కఁగా ప్రహరించుకొనిరి. వారిద్దఱును నొండొరులం గొట్టుకొనుచు, దెబ్బలచే
నెత్తురు దొరుఁగుచుండ, నలజడినొంది, మిక్కిలియుఁ బరాక్రమంబు మెఱయ, నంగా

రకబుధులుంబోలె నొప్పుచుండిరి. అంత మహాతేజుండును వానరకుంజరుఁడు నగునంగదుఁడు, వెక్కుపుష్పఫలములతోడం గూడిన యొకవృక్షమును జేతికి యుద్ధమునకు నిలిచెను. అట్లు వజ్రదంష్ట్రుఁడు నొకవృక్షముఁ జేతికి పట్టుకొని నిలిచెను. ఆయంగదుఁడంతవృషభచర్మము గప్పినడాలును, విరివియై చిఱుగంటలచే నొప్పుచు మంచి యొరగలిగి యున్నఖడ్గమును గ్రహింపఁగా నావజ్రదంష్ట్రుఁడును డాలును ఖడ్గమును గ్రహించెను. ఇట్లాయంగదుఁడును వజ్రదంష్ట్రుఁడును, మిక్కిలి కుపితులై యొండొరులజయింపఁగోరి, నానావిధమార్గంబుల యుద్ధముసేయుచు, జెట్టిదముగా నొకరినొకరు ప్రహరించుకొనిరి. వారిద్దఱును నెత్తురు గాఱుచున్న గాయములతోఁ గూడియుండుటవలనఁ జక్కఁగాఁ బుష్పించిన మోదుగువృక్షములుంబోలె ప్రకాశించుచు, పయిపయి యుద్ధముగావించుచు, మిక్కిలి యలసి మోకరించి నేలపయిం గూర్చుండిరి. అంత నిమిషమంతసేపులో కపికుంజరుఁడగు నంగదుఁడు కన్నులు కోపంబున వెలుంగ, కోలచేఁ గొట్టువడిన సర్పమువలె పయికి లేచెను. మహాబలుండగు నంగదుఁడు, చక్కఁగా సానఁబట్టంబడి తళతళ మెఱయుచున్న ఖడ్గమున, వజ్రదంష్ట్రుని సొగసైన పెనుశిరస్సును ఖండించెను. దేహమంతయు నెత్తుటం దోఁగియున్న యావజ్రదంష్ట్రునిశిరస్సు కోపంబున కనుగ్రుడ్లు తిరుగుడుపడ, ఖడ్గముచేఁ గొట్టువడి రెండు తునియలుగా *నేలంబడినది. అట్లు వజ్రదంష్ట్రుఁడు హతుండగుటను జూచి, రాక్షసులు భయమోహితులై, బెదరుగొని, వానరులు వెనుకనుండి చంపుచుండఁగా, దుఃఖితులయి, నొచ్చినముఖంబులు సిగ్గుచేఁ గొంతవాంచి, మరల లంకకుం బరుగెత్తిరి. దేవేంద్రుని ప్రభావముగల మహాబలుఁడగు నాయంగదుఁడు, ఆవజ్రదంష్ట్రుని వధించి వానరులచేఁ బూజితుఁడై, వానరసైన్యములనడుమ, దేవతలనడుమ దేవేంద్రుఁడుంబోలె మిక్కిలి సంతుష్టుఁడై యొప్పుచుండెను. ఇది యేఁబదినాలుగవసర్గము.



అకంపనుఁడు రావణునిపంపున లంకాపురపశ్చిమద్వారము నిర్గమించి యచటనున్న హనుమంతుని సేనతో యుద్ధము సేయుట

వజ్రదంష్ట్రుఁ డంగదునిచే హతుఁడగుటవిని, రావణుఁడు చేతమోడ్పులఁ జేతులు మొగుడ్చుకొని నిలుచున్న బలాధ్యక్షుఁడగు ప్రహస్తునింజూచి, 'భయంకరపరాక్రములై పగవారి కెదిరింప నలవిగాకున్న రాక్షసులు, సమస్తాయుధములం గుశలుఁడై యున్న యకంపనుని ముందిడుకొని, శీఘ్రముగా యుద్ధమునకు వెడలుదురుగాక. ఈయకంపనుఁడు యుద్ధమునఁ బగవారి నడచువాఁడు; తనసేనం గాచువాఁడు. గట్టిసేనానాయకుఁడు; యుద్ధములఁ బ్రసిద్ధుఁడు. మఱి యెప్పుడును నామేలు గోరుచుండువాఁడు; ఎప్పుడును యుద్ధమునందు ప్రీతిగలవాఁడు. పగవారిం గలఁపఁజేయు

* కృతియందు వజ్రదంష్ట్రునివధమని తెలియునది.

నీయకంపనుఁడు, రామలక్ష్మణులను, మహాబలుఁడగు సుగ్రీవునిని జయించి భయం
కరు లగునితరవానరులనుగూడ వధింపఁగలఁడు' అనెను. మహాబలుఁడును, శీఘ్ర
పరాక్రముఁడు నగునా ప్రహస్తుఁడా రావణునియాజ్ఞను గయికొని, యట్లే సేనను
వేగిరముగ సన్నాహము గావించెను. అంత, బలాధ్యక్షునియాజ్ఞచే మేటిరాక్షసు
లు, నానావిధాయుధములనుగొని, భయంకరములగు కన్నులతోను నాకారము
లతోను నొప్పుచు, యుద్ధమునకు పురమునుండి, బయలువెడలిరి. అంత నపుడు, మేఘ
మువలె స్థూలుఁడై మేఘమువలె నల్లని యాకారమునుగలిగి యుఱుముంబోని పె
ద్దకంఠధ్వనితోఁ గూడిన యకంపనుఁడు, మేలిబంగారుకుండలములు దులకింప, విచి
త్రమైన యొకరథము నారోహించి భయంకరులగు రాక్షసులచేఁ బరివేష్టితుఁడై యు
ద్ధమునకు బయలువెడలెను. దేవతలకుఁగూడ మహాయుద్ధమున నేని, కంపింపఁజేయ
రానివాఁడు గాన యకంపనుఁడని వానికిఁ బేరుగలిగినది. వాఁడు రాక్షసులనడుమ
తేజంబునం జేసి సూర్యుఁడుంబోలె వెలుఁగుచుండెను. అకంపనుఁ డట్లు యుద్ధము
సేయఁగోరి సంరంభమునఁ బోవుచుండఁగా, అతనిరథమునకుఁ గట్టినగుఱ్ఱములకు,
ఆకస్మికముగా దైన్యముకలిగెను. యుద్ధంబును గోరియాడు నాయకంపనునకు, ఎడ
మకన్నదిరినది. ముఖము వెలవెలఁబోయినది. కంఠధ్వనియు డగ్గుత్తిక వడినది.
అంతకుమున్ను తెలివిడిగా నుండినపగ లప్పుడు, పెద్దగాలి సుడియుఁగా మబ్బుక్రమ్మిన
దయ్యెను. మృగములును పక్షులు నన్నియు క్రూరముగాను భయంకరముగాను గూ
యిడినవి. సింగములకుంబోలె సున్నతములగు మూఁపులుగలిగి, బెబ్బులివలె పరాక్ర
మంబున విలసిల్లు నా యకంపనుఁడు, ఆ యుత్పాతములను బాటింపకయే యుద్ధ
భూమికిం బోయెను. అతఁడు రాక్షసులతోఁగూడ నట్లు యుద్ధమునకు వెడలుచుండఁ
గా, వారలధ్వని మిక్కిలియు బెట్టిదమై సముద్రమునంతయుఁ గలంచునట్లు చెలఁగి
నది. వానరులపెనుసైన్యము, ఆధ్వనికి మిక్కిలి భయపడి, వృక్షములను పర్వత
ములను ఆయుధములుగాఁ గొని యుద్ధముసేయ నిలిచియుండెను. రామునినిమిత్త
మునను రావణునినిమిత్తమునను వరుసగా ప్రాణములనైన విడువఁబూనియున్న వా
నరులకును రాక్షసులకును, మిక్కిలి రౌద్రముగా యుద్ధముజరిగెను. ఆవానరులును
రాక్షసులును అందఱును, మిక్కిలి బలవంతులు, అందఱును శూరులు, పర్వతా
కారులు. కాఁబట్టి వారొండొరులం జంప నువ్విళ్లూరుచుం బోరిరి. అతిబలవంతులగు
నా యిరుదెగలవారును యుద్ధంబున సేయుచున్న సింహనాదములవలనను క్రోధ
మున నొండొరులంజూచి బొబ్బలిడుటవలనను బుట్టినధ్వని మిక్కిలియు బెట్టిదముగా
వినఁబడెను. ఎఱుపువన్నెగల నేలదుమ్ము, వానర రాక్షసుల త్రొక్కుళ్లవలన రేఁగి
మిక్కుటముగాఁ బర్వి యత్యంతభయంకరమై పదిదిక్కులను గ్రమ్మినదయ్యె. మఱి
యు నుదికిన తెల్లపట్టువలెఁ దెల్లగాఁ గొండొకచోఁ గనుపట్టు నేలదుమ్ము గ్రమ్మియుం
డుటం జేసి, ఆయుద్ధభూమియందు, అన్యపదార్థములనుగాని, యొండొరులనుగాని, వాన

నరాక్షసులు కనుఁగొనఁజాలరైరి. ఆయుద్ధమున నట్లు దుమ్ము గ్రమ్మఁగా ధ్వజములుగాని, పతాకలుగాని, కవచముగాని, గుఱ్ఱముగాని, ఆయుధముగాని, రథముగాని, యెంతమాత్రమును గానఁబడవయ్యె. ఆ ద్వంద్వయుద్ధమున, సింహనాదములు సేయుచు నొండొరులపై కడరుచున్న యా వానరరాక్షసుల ధ్వనిమాత్రము మిక్కిలి గొప్పదై వినంబడుచుండినదికాని మఱి యితరవస్తువు లేవియుఁ గానరావయ్యె. అట్లు దుమ్ము క్రమ్ముటవలన, చీఁకటి యొదవఁగా నపుడు వానరులును తమవారని తెలియనేరక మిక్కిలి క్రుద్ధులై వానరులనే ప్రహరించిరి. అట్లె రాక్షసులును రాక్షసులనే కొట్టులాడిరి. అప్పుడు వానరులును రాక్షసులును, చీఁకట నొండొరులం దెలియక పగవారినిని తమవారినిని వధించుకొనుచు యుద్ధభూమినంతయు నెత్తుటం దడిపి, త్రొక్కుళ్లచే రొంపిగావించిరి. అంత నెత్తురు వెల్లువలుగాఁ దొరుఁగుటచే దుమ్మంతయు దడిసి యడఁగిపోయెను. యుద్ధభూమియంతయుఁ బీనుంగుపెంటలచే నిండినది. వానరులును రాక్షసులును, వృక్షములను, శక్తులను, శిలలను, ప్రాసములను, గదలను, పరిఘములను, తోమరములను గొని, పరాక్రమంబున నొండొరులపయిం గవిసి యుద్ధముగావించిరి. ఆయుద్ధమున పర్వతాకారులును భయంకరకీర్తులు నగువానరులు, ఇనుపగుదియలవంటి తమబాహువులతోఁ బెనఁగులాడుచు రాక్షసులను వధించిరి. రాక్షసులును మిక్కిలి కుపితులై ప్రాసములను తోమరములనుగొని మిక్కిలి దారుణములగు నయ్యాయుధములచే వానరుల వధించిరి. రాక్షససేనాపతియగు నకంపనుండు మిక్కిలి క్రుద్ధుండై భయంకరపరాక్రములయిన రాక్షసులనెల్ల, ఆకపులను జంపుచుండుటంబట్టి, మిక్కిలియు గారవించెను. వానరులును రాక్షసులను మార్కొని, వారలచేతియాయుధములను వీర్యమున నొడిసి పెఱికికొని గొప్పవృక్షములను పెను శిలలను వైచి పఱియలు గావించుచుండిరి. ఇంతలో, కుముదుఁడు నలుఁడు మైందుఁడు ద్వివిదుఁడు ననెడి వానరవీరులు క్రుద్ధులై మిక్కిలి యురవడింపసాఁగిరి. మహావేగులగు నావానరయూథపతులు రాక్షససేనాముఖమును జేరి, వృక్షములంగొని విలాసముతో, మహాయుద్ధము గావించిరి. ఆవానరులు నలువురును రాక్షసులను గుంపులుగుంపులుగా నెంతయు వధించిరి. ఇది యేఁబదియైదవసర్గము.



అకంపనుఁడు హనుమంతునిచే హతుఁడగుట.

అకంపనుఁడు, అవ్వానరోత్తములట్లు యుద్ధమునమిక్కిలి గొప్పకార్యమును గావించుటం జూచి తీవ్రకోపమునొందినవాఁడయ్యె. అతఁడు ఆశత్రువులుగావించిన కార్యముంజూచి క్రోధమున నొడలు దెలియక మేటివింటిని సారించుచు సారథినిజూచి సారథీ! పెక్కండ్రు వానరులు చేరి మనరాక్షసులను మిక్కిలియు ననేకుల యుద్ధమున గావుమాపుచున్నారు! ఆస్థలమునకే శీఘ్రముగా రథముఁదోలుము. ఇదిగో నామొదు

ట,బలవంతులును భయంకరకాయులునగు వానరులు వృక్షములను బర్వతములను
యుధములుగాఁ గొనియున్నారుసుమీ! యుద్ధంబున సమర్థులని పొగడ్తగాంచినం
వ్వానరుల వధింపఁగోరియున్నాను. వీరలచేతనే యీరాక్షససైన్యమంతయుఁ జీ
కునొందినట్లు చూపట్టుచున్నది.' అనెను. అంత సారథికోత్తముఁ డకంపనుఁడు వే
వంతములగు గుఱ్ఱములు పూన్చినయారథమును దోలించి,క్రుద్ధుండై బాణసమూ
ములచే నావానరుల నొప్పించెను. వానరులు యుద్ధమున నాయకంపనుని యెదు
నిలువనేచాలరైరనఁగా నిఁక యుద్ధము సేయలేరైరని చెప్పనేల? వానరులు వానిబా
ములచే భంగమునొంది యుండఁజాల పరుగెత్తిరి. మహాబలుఁడగు హనుమంతుఁడ
అట్లకంపనునిచేతం జిక్కి మృత్యువు వాతం బడునట్లున్న యావానరులను జూచి యక
పనుని దారసించెను. వీరులయిన వానరయూథపులందఱును, యుద్ధంబున సమర్థ
కపి తమకు తోడ్పడుటను జూచి మిక్కిలి సంతుష్టులయి, యందఱును జేరి యాతని
బరివేష్టించిరి. బలవంతులయినయావానరయూథపతులు హనుమంతుఁడు వచ్చి నిల
చుటం జూచి, బలవంతుఁడగు నవ్వానరవీరుని నాశ్రయించి నిలిచినవారయిరి. అకం
పనుఁడు పర్వతాకారుఁడగు హనుమంతునిపై, ఇంద్రుఁడు పర్వతముపై వర్షధారల
గురియునట్లు బాణముల గురియించెను. ఆహనుమంతుఁడు మహాబలుఁడుగావున, తన
దేహమునం బడిన వాఁడిబాణజాలములను నకుసేయక యాయకంపనుని వధింపఁ
యునని మనంబున నిశ్చయించెను. మహాతేజుండగు వాయుకుమారుఁ డాహనుమం
తుఁడు, బలిమిమై భూమిని వడఁకించునట్లడుగులిడుచు నారాక్షసునిపైకిఁ దలపడెను.
దిశలు పిక్కటిల్ల సింహనాదము సేయుచుఁ దేజంబున మిక్కిలి వెలుంగుచున్న యా
హనుమంతునిరూపము పట్టపగలింటిసూర్యునిబింబము వగిదిఁ దేఱిచూడ రాకుండెను.
వానరశ్రేష్ఠుఁడు హనుమంతుఁడు తనచేత నాయుధము లేకుండుటం దెలిసి మిక్కిలి కు
పితుఁడై వేగ మొకపర్వతమును బెకలించెను. వీర్యవంతుఁ డగు నాహనుమంతుఁడు
అమ్మహాపర్వతము నొకచేతం బట్టుకొని మహాధ్వనిగలుగునట్లు సింహనాదము సేసి గిఱ
గిఱం ద్రిప్పెను. అంత నాహనుమంతుఁడు యుద్ధమున మున్ను దేవేంద్రుఁడు వజ్రముం
గొని నముచిపయిం బోయినట్లు, అమ్మహాపర్వతమునుగొని రాక్షసశ్రేష్ఠుఁడగు నా
యకంపనునిపయిం బోయెను. అకంపనుండు తనమీఁదికి పర్వతశిఖరము నెత్తికొని
యతఁడు వచ్చుటం జూచి, దూరమునందె,యర్ధచంద్రాకారములగు మహాబాణముల
చే దానిని బ్రద్దలు గావించెను. ఆపర్వతశిఖరము, ఆకాశముననే యారాక్షసునిబాణ
ములచే ఖండితమైతుత్తుమురుగా నేలంబడుటను జూచి, హనుమంతుఁడు కోపావేశము
నొందెను. అతఁడు కోపమును గర్వమును బెనఁగొనఁగా, మహాపర్వతమువలె మిక్కిలి
యున్నతమయిన యొకమద్దిచెట్టుం జూచి దానిని బెకలించెను. మహాతేజుండు హను
మంతుఁడు, పెనుబోదెగల యామద్దిమ్రానుగొని, మిక్కిలి సంతోషమున బిట్టున
వ్వుచు, యుద్ధమున దానిని గిఱగిఱం ద్రిప్పెను. హనుమంతుఁడు మిక్కిలియుఁ గ్రుద్ధుఁ

డై వేగంబోవునపు డశనితోడలయురవడిని గొబ్బున వృక్షములు విఱిగిపడెను; పద ఘాతమున భూమియు బ్రద్దలువాఱెను. అప్పుడు బుద్ధిమంతుఁడగు హనుమంతుఁడు, ఆ మద్దివృక్షముంగొని, ఏనుంగులను వానిమావంతులను, రథములను అందలిరథికులను, కాలుబంట్లనుంగా నిట్లు పెక్కురాక్షసులను నపుడు వధించెను. క్రుద్ధుఁడగుయముని వలెను గ్రుద్ధుఁడై రాక్షసులప్రాణములను హరించుచున్న యాహనుమంతుంజూచి, రాక్షసులు భయంబునఁ బాఱిరి. వీరుఁడగు నకంపనుఁడు, హనుమంతుఁడు కుపితుఁడై వచ్చుటయు రాక్షసులందఱు భయముగొని పాఱుటయుంజూచి, కోపమునొంది సింహనాదముగావించెను. ఆయకంపనుండు తీక్ష్ణములై మర్మభేదకములగు పదునాలుగు బాణములచేత మహావీర్యశాలియగు హనుమంతుని నొప్పించెను. వీరుఁడగు నాహనుమంతుఁడు, అప్పుడు పెక్కుమార్లు బాణములు జడిగొని మేనం గ్రుచ్చుకొనఁగా వృక్షములు మొలచియున్న పర్వతమువలెఁ జూపట్టుచుండెను. మహాకాయుఁడును మహావీర్యుండును మహాధైర్యుండునగు నాహనుమంతుఁడు పుష్పించినయశోకవృక్షమువలె రక్తవర్ణుండై, పొగలేకమండునగ్నిహోత్రమువలెఁ దేజరిల్లుచుండెను. అంత నాహనుమంతుఁడు మఱియొకవృక్షమును బెకలించి మిక్కిలియురవడినూని, శీఘ్రంబున, రాక్షసోత్తముఁ డగునాయకంపనుని శిరస్సునం గొట్టెను. మహాత్ముఁ డావానరసింహుఁడు హనుమంతుఁడిట్లు వృక్షమునం గొట్టఁగా, ఆయకంపనుఁడు హతుఁడై నేలఁబడి మృతినొందెను. రాక్షసశ్రేష్ఠుఁడగు నకంపనుఁ డిట్లు నిహతుఁడై నేలంబడియుండుటనుజూచి, రాక్షసులందఱును భూకంపము గలిగినప్పుడు వృక్షము లల్లలాడునట్లు మిక్కిలియు వ్యథనొందిరి. ఆరాక్షసులందఱు నట్లు పరాజయమునొంది యావానరులు వెంబడించి తఱుముఁగా, దిగులుగొని, యాయుధములు పాఱవైచి లంకకుఁ బరుగెత్తిరి. ఆరాక్షసు లట్లపజయమునొంది, తలవెండ్రుకలు ముడివీడి విరియఁబాఱ, తడఁబడుచు మానంబువిడి, దేహమంతయుఁ జెమటగాఱ నూర్పులువుచ్చుచు, నతివేగంబునఁ బరుగిడిరి. వారి లపజయమువలన మిక్కిలియు వెలిని తేటకలంగి మూఢులయి యొండొరులంగొట్టుకొనుచు భయమున మాటిమాటికి వెనుకకుఁ దిరిగి చూచుచు, లంకాపురమును జొచ్చిరి. ఆరాక్షసులందఱును లంకకుఁబోయినపిమ్మట, మహాబలులగు వానరులందఱును కేరి, హనుమంతునిం బూజించిరి. బలసంపన్నుఁడగు నాహనుమంతుఁడును, సంతుష్టుఁడై 'మీసాహాయ్యమునఁ బట్టినే నాకుజయముగలిగినది గాని వేఱుగాదు' అని యావానరులందఱను వారివారిపనుపునకుం దగినట్లు, బదులు పూజించెను. జయలక్ష్మి విరాజితులగు నావానరులు, హనుమంతుఁ డకంపనుని వధించుట యెల్లరకుం దేటపడునట్లుగా, తమబలముఁగొలఁదిని, సింహనాదములు గావించిరి. ఆసింహనాదములకు బలవంతులగు రాక్షసులుకూడ నదరిపడిరి. వాయుకుమారుఁ డాహనుమంతుఁడు అట్లు రాక్షసులను దలపడినంహరించి, భయంకరుఁడును, శత్రునాశకుండును బలవంతుఁడునగు కైటభాసురుని వధించిన మహావిష్ణువుంబోలె సేనాముఖ

మున వీరశోభావిరాజమానుండై యెంతయు విలసిల్లుచుండెను. అప్పుడు, ఆహను
తుని, ఆకాశమునం బెండుగొనియున్న దేవతలందఱును బూజించిరి. అట్లు రాము
ను, మహాబలశాలియగు లక్ష్మణుండును,సుగ్రీవుఁడు మొదలయిన వానరులును,మ
బలుఁడగు విభీషణుఁడును, హనుమంతు నెంతయు గారవించిరి. ఇది యేఁబదియా
సర్గము.

ప్రహస్తుఁడు యుద్ధమునకు వచ్చుట.

రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు, అకంపనుండు వధింపఁబడెనని విని, క్రుద్ధ
డై, కొంచెము మొగమున దైన్యమునుం బొంది, తనయొద్ద నున్నమంత్రుల
కఁ జూపు నిగిడ్చెను. రాక్షసాధిపుఁడగు రావణుఁడు, కొంతసేపు, విచారమగ్నుఁ
యుండి, యంత మంత్రులతో నాలోచించి, పిదపఁ, బూర్వాహ్ణమున లేచి సే
వ్యూహముల నన్నిటిని జూచుటకై లంకయంతటఁ దిరిగెను. అతఁడు, రాక్ష
మూహములచే చక్కఁగా రక్షితమై, పెక్కు సేనావ్యూహములతోఁ గూడి, పతా
ధ్వజపంక్తులచే వెలయుచున్న లంకాపురమునంతయుం జూచెను. ఆరాక్షసేశ్వరుఁ
రావణుఁడు, లంకచుట్టు వానరులు ముట్టడివేసి యుండుటనుజూచి, సహింపక ని
చుటకుం దగువాఁడును, యుద్ధపండితుండగు ప్రహస్తునిం జూచి, 'నీవు యుద్ధవ
న నిపుణుండవు. నీకుఁ దెలియనిది లేదు. పగవారి సైన్యములు తటాలున పట్టణవ
చుట్టు ముట్టడించి పీడించుచుండినపుడు * దానిని విడిపించుటకు యుద్ధమునకం
వే ఉపాయము నాకుఁ దోఁపలేదు. ఇట్టి కార్యభారమును, నేనుగాని, కుంభకర్ణుఁ
గాని, నా సేనాపతివగు నీవుగాని, యింద్రజిత్తుగాని, నికుంభుఁడుగాని వహింపవ
ను గాని యితరులు వహింపలేరు. కాఁబట్టి, అట్టి మహాబలసంపన్నుఁడవగు నీ
శీఘ్రమున సైన్యమునుగొని వశమున నుంచుకొని వానరులెల్ల నుండుస్థలమ
నకుఁబోయి గెలుపునొందరా వెడలుము. నీవు యుద్ధము సేయను వలదు. అంద
లకై యూరక వెడలినంతమాత్రనే చపలమగు నావానరసైన్యము, రాక్షసో
ములు గావించు సింహనాదధ్వనులను విని, భయమునం బాఱఁగలదు. వానరుల
ధైర్యరహితులు, యుద్ధశిక్ష నొందనివారు, మఱి చపలచిత్తులు. కాన, యేనుంగ
లు సింగముగర్జనము విని నిలువఁజాలనట్లు, నీసింహనాదమును విని సైరించి నిలువ
జాలరు. ప్రహస్తా ! అట్లు వానరసేనయంతయుఁ బాఱిపోయినపిమ్మట, రాముఁడున
లక్ష్మణుఁడును, తమమాట వినువా రెవ్వరును లేమిం జేసి, పట్టుమాలి, నీచేతం జిక్కు

---

* ఇందులకు 'నాన్యం యుద్ధాత్ప్రపశ్యామి మోక్షం యుద్ధవిశారద' అనిమూలము. 'నాన్
యుద్ధాత్' అని పాఠాంతరమున 'మఱియొకరు యుద్ధముచేయుటవలన దీనిని విడిపించుట గలుగున
నాకుఁ దోఁపలేదు.' అని యర్థాంతరము గ్రాహ్యము.

దును. 'యుద్ధమున మనకుఁగూడ హాని కలుగఁగూడదనుగాన దానిని చేయకుండుట
యే మే' లందువా? మనము యుద్ధము సేయకున్నచో శత్రువులు విడువరుగాన వా
రివలన మనకు మరణముగలుగుట నిశ్చయము. యుద్ధము సేసినచో మరణమే కలు
గునో జయమే కలుగునోయని నిశ్చయింపరాదు; కనుక మరణము గలుగుట సందే
హము. ఇట్లు యుద్ధము సేయనిచో నిస్సందేహముగాఁ గల్గు మరణముకంటె యుద్ధ
ము సేయఁగా సందేహముగాఁ గల్గు మరణమే మేలు. కాన యుద్ధము సేయకుండుట
కన్న సేయుటయే మేలు. ఇదియే నా యభిప్రాయము. ఇఁక దీనికిఁ బ్రతికూలముగాఁ
గాని యనుకూలముగాఁగాని మఱేది మాకు హితమని తలఁచుచున్నారో దానిని
జెప్పుము. అదియే మాకును హితము' అనెను. రావణుఁ డిట్లు చెప్పఁగా, సేనాపతి
యగు ప్రహస్తుఁడు శుక్రుఁ డసురరాజుతోఁ బలికినట్లు రావణునితో 'రాజా!
మున్ను నిపుణులగు విభీషణుఁడు మొదలగు మంత్రులతోఁగూడ మన మీవిష
యము నాలోచించినదియే గాని క్రొత్తగాదు. అప్పుడొక్కొక్కసమయముగాఁ ఒక్కొ
క్కఁడును ఒక్కొక్కవిధముగా నాలోచింపఁగా మనకు జగడముగూడఁ గలిగి
నది. దానిచేతనేకదా విభీషణుఁడు వెడలిపోయెను. సీత నొసఁగుటచే మేలు
కలుగునదియు నియ్యనిచో యుద్ధము కలుగునదియు నేను నిశ్చయించియుంటిని.
అప్పు డిట్లు నిశ్చయించితినో యుద్ధము గలుగుట మనము చూచితిమి. నా మత
మటుండనీ. నీవు భూషణాదిదానములచేతను సన్మానములతోఁ గూడిన ప్రియభాషణ
ములచేతను నాత్త్వవచనములచేతను నన్ను నెల్లపుడును బహూకరించుచున్నాఁడవు.
ఇట్టినేను కాలమువచ్చినప్పుడు నీకు ప్రియమైనదేది చేయను? ఏదైనాఁ జేయుదును.
నాకుఁ బ్రాణముగాని, పుత్త్రులు, భార్యలు, ధనములు మొదలగునవిగాని
రక్షించుకొనవలసినది లేదు సుమీ. ఇదిగో నీకుఁగా, యుద్ధమను నగ్నిహో
త్రమునందు నా ప్రాణములనుగూడ వేల్చెదను. చూడుము' అనెను. సేనాప
తియగు ప్రహస్తుఁడు తనయేలినవాఁడగు రావణునితో నిట్లు చెప్పి, తనముంద
ట నున్న బలాధ్యక్షులనుజూచి, 'మిక్కిలియు గొప్పదియగు రాక్షససైన్యమును
శీఘ్రముగాఁ దీసికొనిరండు? ఇప్పుడు, యుద్ధాంగణమునందు, వజ్రములవంటి
నావాఁడిబాణముల యొనలచే హతులైన వానరులమాంసములను, మాంసభ
క్షకములగు పక్షులు, తనివితీరం దిని తృప్తినొందఁగలవు' అనెను. ఇట్లు ప్రహస్తుఁడు
చెప్పఁగా, ఆ సేనాధ్యక్షులు వేగిరపడి, యాలంకాపురమున రాక్షససేన సన్నద్ధముగా
నొంచిరి. అంత ముహూర్తమాత్రమున, నాలంకయంతయు గజంబులచే నిండినట్లు,
తీక్ష్ణములగు నానావిధాయుధములను ధరించిన రాక్షసవీరులచే నిండినదయ్యె. అప్పు
డు రాక్షసవీరులు, అగ్నిహోత్రమున పలువిధములగు శాంతిహోమములు సేయు
టవలనను, బ్రాహ్మణులను గంధపుష్పాదులచే నర్చించుటవలనను, అచ్చట వాయువు
ఆజ్యగంధముతోఁగూడి, బ్రాహ్మణార్చనమునందలి పుష్పాదుల గంధముతోను తెరసి

వీచినది. అప్పుడు యుద్ధసన్నద్ధులగు రాక్షసులు, మిక్కిలియుత్కృష్టమైన విజయమంత్రములచే మంత్రింపఁబడిన నానావిధపుష్పమాలికలను దీసికొని ధరించినవారయిరి. ఆ రాక్షసులు విండ్లుగొని కవచంబులుధరించి వేగంబునవచ్చి రాజగు రావణునింజూచి యభివందనముగావించి, ప్రహస్తునిఁ బరివేష్టించిరి. అంతఁ బ్రహస్తుఁడు రాజగు రావణునివీడ్కొని, భయంకరమగు భేరినివాయింపఁజేసి, సమస్తాయుధముల సమకట్టంబడి దివ్యంబైయొప్పు రథము నారోహించినవాఁడయ్యె. ఆరథము మిక్కిలివేగము గల యశ్వములు పూన్పంబడి, సమర్థుఁడగుసారథిచే చక్కఁగాతోలంబడినదై పెను మేఘగర్జనమువలె ధ్వనించుచు, చంద్రునివలె నాహ్లాదకరమై సూర్యునివలెఁ దేజరిల్లుచునుండెను. దానికిఁ జెనకరాని సర్పధ్వజము గట్టంబడియుండెను. అది మంచికప్పు గలిగి చక్కనిచక్రములతోను బంగారు కిటికీలతోనుగూడి నిజకాంతిచే కాంతిగల తక్కినపదార్థములను బరిహసించుచున్నట్లుండెను. అంతఁ బ్రహస్తుఁడు రావణుని యాజ్ఞఁగొని యారథము నారోహించి మిక్కిలి గొప్పసైన్యము బలసిరాఁగా శీఘ్రమున లంకనుండి వెడలెను. అంత సేనాపతి ప్రహస్తుఁడు వెడలఁగానే, మేఘధ్వనులంబోలిన భేరీధ్వనులును నానావిధవాద్యశబ్దములును శంఖధ్వనియు సముద్రమునుప్పొంగఁజేయునట్లు దిక్కులు పిక్కటిల్ల వినఁబడినవి. భయంకరాకారులును మహాకాయులు నగు రాక్షసులు భయంకరధ్వనులతో నార్పులు సెలంగ, ప్రహస్తపురస్సరులై ముందటఁబోయిరి. నరాంతకుఁడు, కుంభహనుఁడు, మహానాదుఁడు, సమున్నతుఁడు ననెడి యీప్రహస్తునిమంత్రులు నలువురును, అతనిని బరివేష్టించి నడచిరి. ఆప్రహస్తుఁడు వ్యూహములుగా తీర్పంబడి గజసమూహములకు సాటియై యతిభయంకరముగానున్న యమ్మహాసైన్యముతోఁగూడి తూర్పుద్వారమున వెడలెను. ఆప్రహస్తుఁడు, సముద్రప్రవాహమువలె నమ్మహాసైన్యము పరివేష్టించిరాఁగా, ప్రళయకాలమునందు సమస్తమును తుదముట్టించు యముఁడుంబోలె శీఘ్రమున బయలువెడలెను. ఆప్రహస్తుఁడును, ఆరాక్షసులును బ్రయాణకాలమునం గావించిన సింహనాదముల ధ్వనికి, లంకయందలి సమస్తజంతువులును బెదరి వికృతస్వరముల నఱచినవి. మాంసరక్తాహారములగు పక్షులు, మేఘశూన్యమయిన యాకాశమునం జేరి, రథమునకు నపసవ్యముగాఁ జుట్టుముట్టినవి. నక్కలు భయంకరముగా నోట నగ్నిజ్వాలలు గ్రక్కుచు నఱచినవి. ఆకాశమునుండి యుల్కలు పడినవి. వాయువును బరుసముగావీచెను. చంద్రసూర్యాదిగ్రహములును పరస్పరము యుద్ధముసేయుచు నించుకమాత్రము ప్రకాశింపకుండినవి. మేఘములు దట్టముగా నుఱుముచు, ఆప్రహస్తునిరథముమీఁద నెత్తురుగురిసి యతనిముందు నడచువారిని తడిపినవి. గద్దయొకటి ధ్వజాగ్రమునందు దక్షిణముఖముగా వ్రాలి, రెండుఱెక్కలనును ముక్కుతో గీఱుకొనుచు, నిలిచెను. దానింజూడఁగా ప్రహస్తునిముఖకాంతి యంతయునుమాసి వెలవెలంబోయెను. అశ్వములను తోలుటయందు నిపుణుఁడైన సారథి

వెక్కుమార్లు యుద్ధరంగమున సారథ్యము చేయుచుఁ జొచ్చియుండియు, సూతకులమునఁ బుట్టినవాఁడగుటచే మునికోలపట్టు మెలుపు వలవడినవాఁడయ్యెను, వానిచేతనుండి మునికోల తటాలున నేలంబడెను. బయలు వెడలునపుడు ప్రహస్తునికి, అష్టవసువులకుఁగూడ దుర్లభమయి తలతల మెఱయుచుండిన కాంతి పెంపు, ముహూర్తమాత్రమున నశింపఁగా నతఁడు వివర్ణుఁడై నిరుత్సాహుఁడయ్యె. సమభూమియందే యతనిగుఱ్ఱములు నడతొట్రిలఁ బడినవి. బలపౌరుషములం బ్రఖ్యాతిగాంచిన ప్రహస్తుఁడు వెడలివచ్చుచుండుటంజూచి వానరసైన్యములు నానావిధాయుధములు ధరించి యుద్ధంబున కెదురునిలిచిరి. అంత వానరులు, ఆయుధములకై వృక్షములను బెకలించుటచేతను పెనుశిలలను దీయుటచేతను మిక్కిలి తుములమయిన మహాధ్వని గలిగినది. రాక్షసులును వానరులును, నట్లు పెడబొబ్బలిడుచును సింహనాదములు సేయుచుండఁగా నయ్యిరువాఁగును సంతుష్టములై యుండెను. వేగవంతులును, సమర్థులునై, ఒండొరుల వధింపఁగోరుచు యుద్ధంబునకుఁ జేరుచున్న వానరులయు రాక్షసులయు మహాధ్వని మిక్కిలియుఁ జెలంగినది. అంత ప్రహస్తుఁడు దుర్బుద్ధి మీఱ గెలువఁ దలంపుగొని వానరరాజగు సుగ్రీవుని సైన్యమున కెదురుచని, చావంగోరి మిడుత యగ్గినుఱుకునట్లు, అంతకంతకు వేగమునవడించుచున్న యమ్మహాసైన్యమును బ్రవేశించినవాఁడయ్యె. ఇది యేఁబదియేడవసర్గము.



ప్రహస్తుఁడు నీలునిచే హతుండగుట.

అంతే, రాముఁడు పగవారినుక్కడంచు బలుమగఁడు గావున, భయంకరపరాక్రముఁడగు ప్రహస్తుఁడు వెడలివచ్చుటం* దెలిసి, బలవంతుఁడగుశత్రునిం జూచుట వలన చిఱునవ్వుదోఁప, విభీషణుంజూచి 'మహాబాహూ ! మిక్కిలి గొప్పకాయముగల వీఁడెవఁడు? గొప్పసైన్యముతోఁగూడి వచ్చుచున్నాఁడే ! ఈరాక్షసుఁడు వీర్యవంతుఁడని తోఁచుచున్నది. వీనిం జెప్పుము' అనెను. విభీషణుఁడు రాముఁడు చెప్పినదివిని, 'ఈరాక్షసుఁడు వాని (రావణుని) సేనాపతి. వీనిపేరు ప్రహస్తుఁడు. లంకయందు రాక్షసరాజగు రావణుని సైన్యమునందు మూఁడవభాగము వీనివశమున బలసి యుండును. వీఁడు బలవంతుఁడు, అస్త్రంబులం దెలిసినవాఁడు. శూరుఁడు, పరాక్రమమునం బ్రసిద్ధిగాంచినవాఁడు' అనెను. మిక్కిలి బలవంతమై, రోషంబెంతయు నతిశయింప, ప్రహస్తునింజూచి గర్జించుచున్న వానరమహాసైన్యము, భయంక

* ప్రహస్తుఁడు పూర్వద్వారమున వెడలెను. రాముఁడు ఉత్తరద్వారమున నున్నవాఁడు. కనుక రాముఁడనేకయోజనముల దూరమునన్న ప్రహస్తుని నెటు చూడఁగలిగెననఁగా రాముఁడు ప్రహస్తునిఁ జూడలేదుగాని ఆ వార్తలు చెప్పఁగా విన్నాఁడు; వారిమాట ప్రత్యక్షములో సమమగుటచేత ప్రత్యక్షముగాఁ జూచిన ట్లడిగినవాఁడని తెలియునది.

రాకారుఁడై భయంకరపరాక్రముండునై మిక్కిలియుఁ బెద్దకాయము గలిగియున్న యాప్రహస్తుఁడు రాక్షసపరివృతుఁడై గర్జించుచు వెడలివచ్చుచుండఁగాఁ జూచిరి. అప్పుడు గెలుపుగోరి వానరులపయికి నడరుచున్న రాక్షసులు ధరించియున్న ఖడ్గములు, శక్తులు, ఋష్టులు, బాణములు, శూలములు, ముసలములు, గదలు, పరిఘములు, ప్రాసములు, పలువిధములయిన పరశ్వథములు విచిత్రములగు ధనువులు మొదలగు నాయుధము లెంతయుఁ బ్రకాశించుచుండెను. వానరోత్తములును, యుద్ధమునేయుటకై పుష్పితములయిన వృక్షములను విశాలములు దీర్ఘములు నగుశిలలనుం బట్టుకొనినిలిచిరి. అట్లు ఆవానరులును రాక్షసులును బెక్కండ్రు ఒండొరులపైఁ గవిసి, శిలావర్షమును బాణవర్షమును గురియుచుఁ బెనంగఁగా పోరు మిక్కిలియు ఘోరమయ్యె. అప్పుడు యుద్ధమునందు రాక్షసులనేకులు మేటివానరులను బెక్కండ్ర వధించిరి. అట్లే వానరులు పెక్కండ్రు రాక్షసులననేకుల వధించిరి. రాక్షసులు వానరుల కొందఱను శూలములఁ జంపిరి. కొందఱను చక్రములచే వధించిరి. కొందఱను బరిఘములచే రూపుమాపిరి. కొందఱను గొడ్డండ్రచే ఛేదించిరి. ఇట్లు శూలాదులచేనొచ్చి వానరులు కొంద ఱుసుఱునకుఁ బాసిరి. కొందఱు నేలంగూలిరి. కొందఱు బాణములు త్రాళ్లవలె నొడలెల్లఁ గాఁడి పెనఁచుకొనఁగా గుండెలుపగిలి ప్రాణములువిడిచిరి. కొందఱు వానరులను రాక్షసులు ఖడ్గములచేత రెండుతుండెములగా నఱకఁగా, వారు విలవిల మిట్టిపడుచు నేలంబడిరి. కొందఱువానరులు ప్రక్కవాటున శూలములచే చీల్పంబడి మృతులయిరి. అప్పుడు వానరులును, మిక్కిలి క్రుద్ధులయి, నలుగడల రాక్షసులను గుంపులుగుంపులుగా, వృక్షములచేతను పర్వతశిఖరములచేతను నేలంగూల్చి చూర్ణము గావించి రూపుమాపిరి. వానరులు వజ్రములవలె బిట్టుగాఁ దాఁకునట్టి పిడికిళ్ల నెంతయుఁ బొడువఁగాఁ గొందఱు రాక్షసులు, పండ్లును గన్నులునునూడి చెల్లచెదరుకాఁగా నోట నెత్తురు గ్రక్కుకొనుచుం గూలిరి. వానరులును రాక్షసులును యుద్ధంబున దెబ్బదిన్నప్పుడు, ఆర్తధ్వని సేయుచు, జయము నొందినపుడు సింహనాదము సేయుచునుండిరి. ఆ రెండు ధ్వనులును తుములమై చెలంగినవి. వానరులును రాక్షసులును క్రుద్ధులయి, యుద్ధకౌశలము ననుసరించి, కన్నులు గిఱగిఱం ద్రిప్పుచుఁ గ్రూరులై నిర్భయముగా నానాయుద్ధకర్మములం గావించిరి. నరాంతకుఁడు, కుంభహనుఁడు, మహానాదుఁడు, సమున్నతుఁడు, అనెడి యాప్రహస్తమంత్రులు నలువురును, జెలరేఁగి, వానరులను వధించిరి. ఆనలువురు నట్లు వేగముగాఁ బయిపడివచ్చుచు వానరులను వధించుచుండుటనుజూచి, ద్వివిదుఁడు, వారిలో నొక్కండగు నరాంతకుని పర్వతశిఖరముచేఁ గొట్టిచంపెను. దుర్ముఖుఁడు, మిక్కిలియు హస్తలాఘవము గలవాఁడుగాన, పెద్దవృక్షము నొకటిం బెకల్చి, సమున్నతుఁడను రాక్షసుని వధించెను. మిక్కిలి తేజోవంతుఁడగు జాంబవంతుఁడు పరమక్రుద్ధుఁడై పెద్దశిల నొకటిం గొని మహానాదుని ఱొమ్ముపయి వేయఁగా వాఁడు గూలెను. అంత తారుఁడు వృక్షంబుగొని వీర్యవంతుఁడగు కుంభ

హనుని శిరస్సునం గొట్టఁగా, వాఁ డాయుద్ధరంగమునఁ గూలి ప్రాణములు విడిచెను. ప్రహస్తుఁడు రథగతుఁడై యిట్లు తనమంత్రులనలువురును హతులయినందులకు నోర్వంజాలక విలుగొని వానరులతో ఘోరముగా యుద్ధముసేసెను. (ఒండొంటిపయి నిటునటుఁ దిరుగుడువడుచు) ప్రళయమువలె నున్న యామహాయుద్ధమునందు, అప్రమేయమగు సముద్రము ముప్పొంగునపుడు కలుగుమహాధ్వనివలె, ఆరెండుసేనలయందును నపుడు భయంకరమయినధ్వని పుట్టెను. ప్రహస్తుఁడు యుద్ధమునఁ బండితుఁడగాన యమ్మహాయుద్ధమునందు మిక్కిలియుఁగ్రుఁడై శరసమూహముల నవ్యారిగాఁ బ్రయోగించి వానరులనొప్పించెను. వానరులయు రాక్షసులయు పర్వతాకారములగుశరీరములు పడి యుద్ధభూమియంతయు వ్యాపించియుండఁగా నది పర్వతములు గూలిపడియున్నట్లు భయంకరముగా నుండెను. ఆయుద్ధభూమియంతయు నెత్తురు గ్రమ్మియుండుటచే వసంతఋతువునందు పూచినమోదుగుచెట్లచే నిండియున్నట్లు మిక్కిలి ప్రకాశించుచుండెను. ఆయుద్ధభూమి యొకనదివలెఁ జూపట్టెను. అందు యుద్ధాగ్రమున హతులయిన యిరువాఁగువీరుల ప్రోవులే తీరములు; విఱిగిపడియున్న యాయుధములే తెగ్గిలినతీరమందలి పెనువృక్షములు; నెత్తురువెల్లువయే యందునీళ్లు; కాఱిజములును గుల్మములునే మిక్కిలియగు నందలిరొంపి; చెల్లచెదరుగాఁ బడియున్న ప్రేఁగులే యందలి నాఁచితీఁగలు; తెగిపడి మిట్టిమిట్టిపడుచున్న దేహఖండములును శిరస్సులునే యందలిమత్స్యములు; కరచరణాదులవ్రేళ్లే యందలిపచ్చికతంపర; నెఱసియున్న గ్రద్దలగుంపులే యందు హంసగణములు; రాఁబులుఁగులె సారసపక్షులును; మేదస్సె నెఱసియున్ననురుఁగు; దెబ్బలుదిన్న వారల యార్తధ్వనులె దానిప్రవాహపుబిట్టుచప్పుడు; అది * యముఁడను సముద్రమునకుంబోవునది; పిఱికివాండ్రకు దాఁట నలవిగానిది. ఇట్టియుద్ధమహానదిని నయ్యిరువాఁగును బ్రవర్తింపఁజేసినవారైరి. రాక్షసులును వానరవీరులును వర్షాకాలముకడపట హంససారసపక్షులతో నొప్పుచుండునదిని సులభముగా దాఁటునట్లు దుస్తరంబగు నయ్యుద్ధభూనదిని దాఁటిరి. మేటిగేనుంగుమిన్నలు తామరపుప్పొడి నెఱసి మెయి వెక్కియున్న తామరకొలఁకును దాఁటి ఎఱ్ఱనిదేహముగలవగునట్లు, అవ్వానరరాక్షసులు ఆయుద్ధభూనదిని దిగి ఎఱ్ఱనిదేహములు గలవారయి దాఁటిరి. అంతనట్లు రథమునుండి ప్రహస్తుఁడు బాణజాలములను విడుచుచు వేగంబున వానరులను వధించుచుండఁగా నీలుఁడు చూచెను. సేనాపతియగు ప్రహస్తుఁడు, ఆకాశమునఁ జిమ్మిరేఁగినవాయువు పెనుమేఘసమూహముపయి బలవంతముగా నడచునట్లు, తనపయి కడరివచ్చుచున్న నీలునిఁ జూచి సూర్యప్రభమయిన రథముతో నానీలునిమీఁదికేపోయెను. మేటివిలుకాఁడగు నాదళవాయి ప్రహస్తుఁడు, మహాయుద్ధమున, బలువింటి నాకర్ణాంత

* యుద్ధభూమియందు యముఁడు జీవులను గ్రహించుటకై సన్నిహితుఁ డగుచున్నాఁడని ప్రసిద్ధి.

ముగ లాగి, నీలునిపయి బాణములు ప్రయోగించెను. వంకరగాక చక్కఁగ గుఱినాటునవై మిక్కిలి కోపితములయిన సర్పములవలెఁ బొల్చుచు మహావేగముగలిగియున్న యాబాణములు, గుఱిదప్పక నీలుని దేహమును జొచ్చికొనిపోయి భూమిం జొచ్చినవి. వీర్యశాలియగు మహాకపి నీలుఁడు, అట్లు నిప్పువలె నేండ్రములయిన వాఁడిబాణములచేఁ గొట్టువడి, కుపితుఁడై వృక్షము నొకటి పెకలించుకొని, తనపయికి వచ్చుచున్న యాదుర్ధర్షునిఁ బ్రహస్తునిఁ బ్రహరించెను. రాక్షసపుంగవుఁడా ప్రహస్తుఁడు, అట్లు వృక్షమునం గొట్టువడి, క్రుద్ధుఁడై, సింహనాదము సేయుచు, వానర సేనాపతియగు నీలునిమీఁద బాణవర్షములు గురియించెను. మహాబలుఁడగు నీలుఁడు, బెట్టిదములయిన యా ప్రహస్తుని బాణములను వారింప నశక్తుఁడై, కన్నులు మూసికొని యన్నిటిని సహించుచుండెను. ఆఁబోతు, శరదృతువునందు శీఘ్రముగావచ్చి తీసిపోవు వర్షమును నెంతమాత్రము సరకుసేయక సహించునట్లే, నీలుఁడును, జెనకరానట్లతిభయంకరముగాను వేగముగాను బ్రహస్తుండు ప్రయోగించు బాణవర్షమును ఎంతమాత్రము లక్ష్యపెట్టక కన్నులుమూసికొని సహించియుండెను. నీలుఁడు కేవలుఁడుగాక మిక్కిలియు గొప్ప వీరుఁడు గావున, ఆ బాణవర్షమునకు రోషముగొని, యొక్క మహావృక్షమున మనోవేగములయిన ప్రహస్తుని గుఱ్ఱములను గూల్చెను. అంత మహాబలుండగు నీలుండు, తటాలున నా ప్రహస్తుని చేతిధనుస్సు నొడిసిపట్టుకొని విఱిచివైచి మాటిమాటికి సింహనాదము గావించెను. రాక్షససేనాధిపతియగు ప్రహస్తుఁ డట్లు నీలునిచే రథము విఱిగి విల్లును దునిసినవాఁడై జెడిదమైన ముసలమును చేతంగొని, రథమునుండి నేలకు నుఱికెను. వేగవంతులై బలంబున సింహశార్దూలములంబోలుచు, సింహశార్దూలములవంటి వీరచేష్టితములను గావించుచు, నెందును జయంబు నొందుచు, యుద్ధంబుల నెప్పుడు వెనుకేయక వృత్రాసుర దేవేంద్రులకు సమానులై యుండు వీరులగు నాయిరువురు సేనాపతులును, పరస్పరము బద్ధవైరులై సమస్తాంగములును నెత్తుటం దడియఁగా మదపుటేనుంగులవలె నొండొరులం దాఁకినిలిచి మిక్కిలి వాఁడులయిన కోఱల నొండొరులపయి గాయములు వడ రాయుచు నొండొరుల గెలిచి కీర్తిం బడయుటకు తుకతుకపడుచుండిరి. అప్పుడు ప్రహస్తుఁడు మిక్కిలియు నుద్యుక్తుఁడై ముసలముగొని నీలుని లలాటమునఁ గొట్టఁగా నపుడందుండి రక్తముగాఱెను. అంత దేహమంతయు నెత్తుటం దోఁగ మహాకపి నీలుఁడు క్రుద్ధుఁడై మిక్కిలియు పెద్దదియగు నొకవృక్షమునుగొని ప్రహస్తుని ఱొమ్ముపై వైచెను. ప్రహస్తుఁడా దెబ్బను సరకుసేయక, ఆ పెనుముసలమునుగొని బలవంతుఁడగు నీలునిమీఁదికిఁ బలంబుమెయిఁ బరుగెత్తెను. అంత మహావేగుఁడగు నా వానరోత్తముఁడు నీలుఁడు, ఉగ్రమగు వేగమునఁ బ్రహస్తుఁడు సంరంభించి తనపయికి వచ్చుటనుజూచి, యంత నొకగొప్ప శిలను గయికొనెను. యుద్ధకాంక్షియై ముసలముగొని యుద్ధముసేయుచుఁ దనపయికి ప్రహస్తుఁడు రాఁగా, నీలుఁడు శీఘ్రంబున నాశిలను వానితలమీఁదఁ బడవేసెను.

అప్పుడు వానరముఖ్యుఁ డగునీలుఁడు వైవఁగా బిడిదంబైన యాపెనుశిల తగిలి ప్రహస్తునితల పెక్కువ్రయ్యలుగా పగిలెను. ఆప్రహస్తుఁడు, కాంతియు బలంబును నింద్రియములును నశించి గతప్రాణుఁడై వేరు నఱకంబడినవృక్షమువలె తటాలున నేలంగూలెను. అట్లు భిన్నమయిన యాప్రహస్తుని శిరస్సునుండియు శరీరమునుండియును, పర్వతమునుండి సెలయేఱు ప్రవహించునట్లు,మిక్కుటముగా నెత్తురు దొరిఁగినది. నీలుఁడు ప్రహస్తుని వధించినపిమ్మట, నంతవఱకును కదల్పరాకుండిన యతని రాక్షసమహాసైన్యమంతయు నుబ్బువీడి తూలుచు, లంకకుం దిరిగినదయ్యె. సేనాపతి ప్రహస్తుఁడు హతుఁడు కాఁగా, జలము లనకట్టను దాఁకి నిలువలేక చెదరి పాఱునట్లు ఆ రాక్షసులు,యుద్ధమున నిలువలేక మఱలువారయిరి. సేనాపతియగు నాప్రహస్తుఁడు హతుఁడుకాఁగా, రాక్షసు లేమియును జేయఁజాలక రాక్షసాధిపతియగు రావణునొద్దకుఁబోయి, చింతావశమున మూఁగలవలె నేమియు మాటాడఁజాలక తీవ్రంబగు దుఃఖసముద్రమున మునింగి మూర్ఛితులవలె నుండిరి. అంత జయశీలుఁడును బలశాలియును నగువానరసేనాపతి నీలుఁడు తానుగావించిన కృత్యమునకు నందఱును పొగడుచుండఁగా రామలక్ష్మణులం జేరి మిక్కిలి సంతోషమున నుండెను. *ఇది యేఁబదియెనిమిదవసర్గము.

—•◆—

రావణుఁడు తానే యుద్ధమునకుఁబోవుట; సుగ్రీవాదులు రావణుచే భంగపడుట; రావణుఁ డమోఘంబగు శక్తిచే లక్ష్మణుని మూర్ఛితుఁ జేయుట; రామ రావణయుద్ధము; రాముఁడు రావణునికిరీటమును ఛేదించుట.

వానరవృషభుఁ డగునీలునిచేత రాక్షససేనాపాలకుఁ డగునప్రహస్తుఁడు హతుఁడుకాఁగా, భయంకరాయుధములం దాల్చి, సముద్రమువలె మహావేగం బుప్పొంగుచుండిన రావణునిసైన్యము లంకకుఁ బరుగెత్తినదయ్యె. రాక్షసు లట్లుపోయి యంత రావణునకు సేనాపతియగు ప్రహస్తుఁడు నీలునిచే హతుఁడయ్యెనని విన్నవింపఁగా, ఆరాక్షసాధిపతి, వారలు చెప్పిన యప్పలుకువిని, యిఁక శత్రువులు బలాధికు లనితెలిసి వారి నాశ్రయింపవలసినది నీతియైయుండఁగా, అలిగవుమాలి యట్టియెడఁ గోపమునుగూడ నొందినవాఁడయ్యె. ఆరావణుఁడు యుద్ధమునఁ బ్రహస్తుఁడు నిహతుం డగుటవిని, శోకమునఁ గందికుంది క్రోధము మనమునం బెనఁగొనఁగా, దాఁపున నున్న రాక్షసభటముఖ్యులనుజూచి, దేవతాభటముఖ్యులకు దేవేంద్రుఁడు చెప్పునట్లు 'మనపగవాఁ డగురామునిపట్ల నుపేక్షించి యుండరాదు. మఱి యింద్రునిబలమునుగూడ బిలుకుమార్చునట్టి నాసేనాపతిని ప్రహస్తుని వానిసైనికులతోను

* పంచమియందు ప్రహస్తుని వధము.

గజాదులతోను వధించిరి గావున తక్కినశత్రువులనుగూడ వానరులని తలఁచి యు
పేక్షించియుండరాదు. నే నింక ముందు వెనుకఁ జూడను. నేనే పగవారిని నాశము
నేసి విజయముగొనుటకై యుద్ధముఖమునకుఁ బోయెదను. అందు అల్పులచేఁ
బ్రబలులు హతులగుచున్నారుగాన యది మిక్కిలి యద్భుతముగానున్నది. ఇదిగో,
కార్చిచ్చు వెనుమంటలచే నడవిని దహించునట్లు, బాణసమూహములచే నా
రామలక్ష్మణులను వానరసైన్యమునంతయు, దహించెదను. (నేడు భూమికి కపి
రక్తములచేఁ దృప్తిగావించెదను)' అనెను. దేవేంద్రునికి శత్రుండగు నా రా
వణుఁ డిట్లుచెప్పి, అగ్నివలె ధగధగమెఱయునదై, మేటిగుఱ్ఱములిన్నలు పూన్పం
బడి, యలంకారములచేతను వెలుంగుచు స్వరూపముచేతనే జ్వలించుచున్నరథ
ము నారోహించెను. అప్పుడు రాక్షసరాజముఖ్యుఁ డగునారావణుఁడు, శంఖభేరీ
పణవాదివాద్యధ్వనులచేతను భుజాస్ఫాలనధ్వనులచేతను సింహనాదఘోషములచే
తను మనోజ్ఞములయిన వందిమాగధాదిస్తవములచేతను నలుగడలఁ బూజ్యమానుఁ
డై యుద్ధమునకుఁబోయెను. రాక్షసరాజముఖ్యుండగు నారావణుఁడు పర్వతములవ
లె పృథుకఠినములును మేఘములవలె గురునీలములు నగునాకారములుగలిగి, ని
ప్పులవలెఁ గన్నులు వెలుఁగుచునున్న రాక్షసులచే పరివృతుఁడై భూతములచేఁ బరివేష్టి
తుఁడగు రుద్రునివలెఁ బ్రకాశించెను. అంత మహాతేజుం డారావణుఁడు శీఘ్రముగఁ
బట్టణమునుండి వెలువడినవాఁడై యుగ్రంబై మహాసముద్రంబును మేఘంబునుం
బోలె మహాధ్వనిగలిగి, వృక్షములును శైలములును జేతం దాల్చి యుద్ధమునకు
సన్నద్ధమైయున్న యవ్వానరసైన్యమును జూచెను. రాముఁడు యుద్ధోత్సాహమున
బాహువులు సర్పరాజంబోలె నుప్పొంగ, యుద్ధహర్షమున కాంతిమెంతయు నతిశ
యింప, అంగసంరక్షణార్థము సేన పరివేష్టించియుండ, మిక్కిలి ప్రచండమైవచ్చుచు
న్న యారాక్షససైన్యముంగని ఆయుధధారులలో మేటి వీరభటులతారతమ్యముల
నెఱుంగు విభీషణునిఁ జూచి 'పలువిధములయిన పతాకలతోను ధ్వజములతోను నా
యుధములతోనుగూడి ప్రాసములు ఖడ్గములు శూలములు మున్నగు నితరాయుధ
ములనుదాల్చి, ఐరావతసమానములగు మదగజంబులును గలిగి, అక్షోభ్యమై శూర
మయంబై యున్న యీసైన్యమెవ్వనిది' అనియడిగెను. అంత నింద్రునికింబోలె పరా
క్రమముగల విభీషణుఁడు, రాముఁడు చెప్పినమాటవిని, మహాధైర్యశాలురగు నా
రాక్షసపుంగవుల మేటిబలమును జెప్పంబూని 'రాజా! ఇదిగో, బాలసూర్యునివలె
నెఱ్ఱనయిన మొగముగలిగి, యేనుంగుమూఁపునఁ గూర్చుండి, తనదేహభారంబున
నేనుంగుశిరస్సు నదరఁగా, వెనుకాయముతో వచ్చుచున్నవీఁడు రావణుని పుత్త్రుఁ
డగు నకంపనుఁడని తెలియుము. ఇదిగో రథము నెక్కి, సింహధ్వజముగ్రాలఁగా, ఇం
ద్రధనువువలె వెలుంగుధనువును, నారిదివిచి యల్లలార్చుచు, ఉగ్రములై వెలువ
డినకోఱపండ్లచే నేనుంగుకైవడి బ్రకాశించుచున్నాఁడే! వీఁడు బ్రహ్మదత్తంబగు సం

ర్ధానవగబలము గలయింద్రజిత్తు. వింధ్యపర్వతమువలెఁ బొడవై, అస్తపర్వతమువలె నితరుల తేజంబు క్రిందుపఱచుచు, మహేంద్రపర్వతమువలె నిశ్చలుండై యతిరథుండును మహావీరుఁడునగు నొకఁడు రథమెక్కి విలుదాల్చి యతిప్రమాణంబగు నావింటిని సారించుచు వచ్చుచున్నాఁడే! మిక్కిలియు పెనుకాయముగలవీఁడతికాయుఁడండ్రు. ఇదిగో నప్పుడుదయించినసూర్యునివలె నెఱ్ఱనై కన్నుఁగవ వెలుంగఁగా, ఘంటాధ్వనులు మిక్కిలియు చెలంగుచున్న యేనుఁగునెక్కి వేంద్రముగా గర్జించుచు వచ్చుచున్నాఁడే! ఈమహాధీరుఁడు, ఈవీరుఁడు, మహోదరుఁడు. ఇదిగో పలువిధములయిన బంగారు సొమ్ములచే నలంకృతమై యుండుటం జేసి సంజకెంజాయమబ్బులతోఁ గూడిన కొండవలెఁ బ్రకాశించుచున్న గుఱ్ఱమునెక్కి, మెఱుఁగులు దుఱంగలించుచున్న ప్రాసము కేలఁ బూని, వచ్చుచున్నవీఁడు పిశాచుఁడు; పిడుగువంటి యురవడిగలవాఁడు. ఇదిగో! మెఱుపువలె మెఱయుచు నజ్రాయుధమునురవడియుఁ దనకు నూడిగముగాఁ గలిగియున్న వాఁడిశూలమును బట్టుకొని, పర్వతమువలె వెలుంగుచున్న మేటివృషభము నారోహించి, వచ్చుచున్నవీఁడు యశస్వియగు త్రిశిరుఁడు. ఇదిగో మేఘసమానరూపుఁడై, బలుపెక్కి విశాలమై సుందరంబగు వక్షము గలిగి, సర్పరాజధ్వజము వెలుంగ, సన్నద్ధుఁడై, వింటినారి నాకర్ణాంతముగా లాగి మరల లీలమెయి నల్లలార్చుచున్నవీఁడు కుంభుఁడు. బంగారముతోను వజ్రమణులతోను నలంకృతమై, ధగధగ మెఱయుచు, పొగతోఁ గూడినట్లు చూపట్టుచున్నట్టి పరిఘమునుగొని వచ్చుచున్నవీఁడు నికుంభుఁడు. వీఁడు రాక్షసబలమునకు ప్రధానభూతుఁడు; మిక్కిలి యాశ్చర్యకరములగు ఘోరకర్మములను గావించినాఁడు. ధనుర్బాణఖడ్గములతోఁ గూడి పతాకాలంకృతమై యగ్నివలె ధగధగ వెలుంగుచున్న రథము నారోహించి భయంకరాకృతిని ప్రకాశించుచున్నవీఁడు నరాంతకుఁడు; పగవారు లేమి చేసెదరు యని చేతులలోఁ బ్రావ పర్వతశిఖరములతోఁ బోరాడుచుండును. నానావిధములును భయంకరములునగు రూపములుగలవియై, వ్యాఘ్రముఖములును, ఉష్ట్రముఖములును, గజముఖములును, మృగముఖములును, అశ్వముఖములునై కన్నులు తిరుగుచున్నవగు భూతములచేఁ బరివేష్టితుఁడై యున్న యితఁడే దేవతలదర్పమును గూడ నడంచిన రావణుఁడు. నిండుచంద్రునింబోలి సన్నని కమ్ములుగలిగి, యుత్తమంబై వెలుంగుచున్న శ్వేతచ్ఛత్రము మీఁలని రథమునందు ప్రకాశించుచున్నది. ఇతఁడు మహాత్ముఁడగు రాక్షసరాజు, రాక్షసపరివృతుఁడై భూతపరివృతుండగు రుద్రునివలెఁ బ్రకాశించుచున్నాఁడు. ఇతఁడు కిరీటముఁ దాల్చి కుండలము లల్లలాడుచున్న ముఖముతో, హిమవంతమును వింధ్యమునుంబోలెఁ బొడవై బలుపుగల భయంకరాకారము గలిగినవాఁడు. ఈ రాక్షసాధిపతి యింద్రునిని యమునిని గర్వము నడఁచినవాఁడు; సూర్యునింబోలె వెలుంగుచున్నాఁడు చూడుము' అనెను. అంత రాముఁడు పగవారి నడంపఁజాలిన విభీషణునింజూచి, 'రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు అహా! ఏమి తేజంబున నె

లుఁగుచున్నాఁడు! ఎంతటి ప్రతాపశాలి! రావణుఁడు, సూర్యుఁడు కిరణములచేతం
బోలె కాంతులచేఁ దేఱిచూడ నలవిగాక తేజరిలుచున్నాఁడు. తేజస్సు మిక్కిలియు
నావరించియున్న యితనిరూపము స్పష్టముగాఁ గనఁబడుచున్నది. రాక్షసేంద్రుఁడగు
నీరావణుని దేహంబు కాంతి తేజరిలునట్లు దేవదానవవీరులలో నెవ్వరి దేహమునకు
నిట్టి తేజస్సు గలుగదు. ఈతనిభటులందఱును, మహాతేజులు, అందఱును బర్వతా
కారులు, అందఱును పర్వతములనేవింగొని యుద్ధము సేయువారు, అందఱును దీప్య
మానములగు నాయుధములు దాల్చియున్నవారు. ఈరాక్షసరాజు, దేదీప్యమాను
లును భయంకరపరాక్రములు నగువారిచేఁ బరివేష్టితుఁడై, ప్రశస్తదేహములుగల
వేండ్రపు భూతములచేఁ బరివృతుండగు యమునివలెఁ దేజరిల్లుచున్నాఁడు. దైవవశ
మున నీపాపాత్ముఁడు నాకంటఁబొరిం బడినాఁడు. ఇప్పు డిదిగో సీత నపహరించి నాకుఁ గలి
గించినక్రోధమును వీనిపై నిగిడ్చెదను' అనెను. వీర్యవంతుఁడగు రాముఁ డిట్లు చెప్పి, యం
త లక్ష్మణుం డనుచరింప విలుగొని, మేటిబాణమును బొదినుండి యెత్తి సన్నద్ధుండై నిలి
చియుండెను. అంత, మహాధీరుండగు నారాక్షసరాజు రావణుఁడు బలవంతులగు నా
రాక్షసులనుజూచి 'మీరు జంకులేక లోపలిద్వారములందును పురద్వారములందును
దానిపార్శ్వములందును భటనివాసముకొఱకు నిర్మితములగు చర్యాగృహములందు
ను, మిక్కిలి నిమ్మళముగాఁ గాఁచియుండుఁడు' అని యాజ్ఞాపించి, 'మీరందఱు
నాతోఁగూడ నిచ్చట వచ్చియుండుటనుజూచి వానరులు పట్టణమున యోధులెవ్వ
రును లేకున్న యీయవకాశమును దెలిసికొని, యంత మనపట్టణము గెలువరానిదయ్యు
శూన్యముగానుండుటచే. నందఱును జేరి తటాలునఁ జొచ్చి ధ్వంసముచేసి కీడ్పఱచి
వైతురు' అనెను. ఇట్లు కూడివచ్చిన వారినందఱను రావణుఁడు వీడుకొలుపఁగా,
ఆరాక్షసులు రావణునియాజ్ఞచొప్పునఁ బోయిరి. పిదప రావణుఁడు మహామత్స్య
ము పూర్ణమగు సముద్రజలమును గలంచునట్లు, వానరసైన్యముల నఱుమాడెను.
ఆరాక్షసాధిపతి రావణుఁడు దీప్తంబులగు ధనుర్బాణములంగొని యుద్ధంబునకై
పయిపడి వేగవచ్చుచుండుటనుజూచి, వానరేశ్వరుఁడగుసుగ్రీవుఁడు, గొప్పపర్వతశిఖ
రమునొకటి పెకల్చి యతనిమీఁది కడరెను. సుగ్రీవుఁడు బహువృక్షములతోఁగూ
డిన తటముగల యాపర్వతశిఖరము నెత్తి రాక్షసునిపై విసరివైచెను. రావణుఁ డది
తనసమీఁదికి వచ్చుటంజూచి తోడనే బంగారుపింజలుగల బాణములచే దానిం దునియ
లు గావించెను. మిక్కిలియుఁ బెనువృక్షములతోఁ గూడిన నెత్తముగల యాపర్వత
శిఖరము తునియలై నేలంబడఁగా, రాక్షసగణాధీశ్వరుండగు రావణుఁడు, మృత్యు
వుంబోలినదై మహాసర్పమువంటిదగు నొక్క బాణమును వింట సంధించెను. ఆరావ
ణుఁడు, కుపితుఁడై, వాయువునకుంబోని వేగముగలిగి, మిడుఁగుఱులతోఁ గూడిన
నిప్పువలె మండుచు, వజ్రాయుధమువలె నురవడించుచున్న యాబాణమును గయి
కొని, సుగ్రీవవధార్థమయి వైచెను. ఇంద్రునివజ్రాయుధమువంటి యాకృతిగలిగి, వాఁ

డితొనయుఁ గల యాబాణము, రావణబాహుముక్తమై, వేగమున, కుమారుఁడు వైచిన యుగ్రశక్తి క్రౌంచమును భేదించినట్లు సుగ్రీవునిఁ దాఁకి భేదించెను. వీరుఁడగు నాసుగ్రీవుఁడు, బాణపీడితుఁడై, చిత్తము తబ్బిబ్బువడఁ గూయిడుచు నేలంబడెను. అట్లు సుగ్రీవుఁడు యుద్ధమున మూర్ఛితుఁడై నేలంబడుటను జూచి, రాక్షసులందఱును మిక్కిలి యుబ్బున సింహనాదములు గావించిరి. అంత గవాక్షుఁడును మంచికోఱలుగల గవయుఁడును, ఋషభుఁడును, జ్యోతిర్ముఖుఁడును, నభుఁడును, మేనులు బెంచి పర్వతముల నెత్తికొని, యారాక్షసరాజుపయి నడరిరి. ఆరాక్షసాధిపతి రావణుఁడు అవ్వానరులు వైచిన పర్వతములను వాఁడి మొనలు గల బాణసమూహములు వేసి ద్రుంచి వ్యర్థములుగావించి, యంతటంబోక యవ్వానరోత్తములనుగూడ చిత్రములగు బంగారుపింజల బాణములు వైచి నొప్పించెను. భయంకరకాయులగు నవ్వానరోత్తములు రావణు బాణములచే భిన్నులయి నేలంబడిరి. అంత నారావణుఁడు, యుగ్రంబగు నా వానరసైన్యమునంతయు, బాణసమూహములను ముంచెను. మహావీరులును ప్రసిద్ధులునగు నవ్వానరు లట్లు హింసితులై రావణునియుగవడికి నేలంబడి కాచుదిక్కు వేఱు లేనందున మూఁటికి బిట్టుగాఁ గూయిడుచు, భయము శల్యమువలె మదినాటుకొని కారింపఁగా, రావణుని బాణములచే *గాసింబడి శరణ్యుఁడగు రాముని శరణుఁజొచ్చిరి. †అంత మహాత్ముఁడగు నా మేటివిలుకాఁడు రాముఁడు విల్లుకేసికొని, శీఘ్రమున వానరుల రక్షించుటకై పోయెను. అప్పుడు లక్ష్మణుఁ డా రాముని యొద్దకుంబోయి చేతులు మొగిడ్చుకొని పరమార్థయుక్తంబగు వాక్యమున, ‘ప్రభూ! పరదార నపహరించిన యీదుర్బుద్ధిని వధించుటకు పూజ్యులగు దేవర మిక్కిలి చాలియేయున్నారు.

---

* దీనిచే ఆర్తియే శరణాగతికి నంగముగాని దేశకాలనియమముగాని అధికారనియమముగాని ఫలనియమముగాని కాదని తెలియుచున్నది.

† శరణాగతవాత్సల్యమును జెప్పి యిట శరణ్యుని కృత్యమును జెప్పుచున్నాఁడు. ‘తతో మహాత్మా స ధనుర్ధనుష్మా నాదాయ రామః సహసా జగామ । తం లక్ష్మణః ప్రాంజలి రభ్యుపేత్య ఉవాచ వాక్యం పరమార్థయుక్తమ్’ అని మూలము. ఇట ప్రపత్తి ఆర్తప్రపత్తి యనుటచే సర్వశేషత్వమును దెలుపుటకై (తతః) అనంబడెను. ప్రపత్తివేళ యందు నిరీక్షణమున నే. (మహాత్మా) శరణాగతరక్షణవ్రతము చేసినవాఁడు. (ధనుష్మాన్) పరశస్త్రమైన సుగ్రీవాదుల వానరులకు నన్యర్థములైనను సమర్థుఁడనుట. (సహసా) తోడనే లక్ష్మణుఁడు ... శరణాగతరక్షణమునకుఁ గంకణము చే విల్లుగొనిపోవుచున్నాఁడట. అట్లుపోవుచుండ లక్ష్మణుఁ డడ్డగించినాఁడనుట. (తం) ఆరక్షణత్వరచే పోవుచున్న రామునిని, (లక్ష్మణః) రామకైంకర్య లక్ష్మీసంపన్నుఁడగు లక్ష్మణుఁడు తన్నుఁ దిరస్కరించి పనిచేయునట్లు కానిసంకలవేసినట్లు, (ప్రాంజలిః) చేతులుమోడ్చినవాఁడై, (అభ్యుపేత్య) చుట్టుముట్టి - దీనిచే లక్ష్మణుని రాకను దెలియనివానివలె నలుపక్కల రాముఁడు పెక్కువిధములఁబోయెనని తెలియుచున్నది. (పరమార్థయుక్తం) యథార్థములతోఁ గూడినది-వట్టియుపచారములతోఁ గూడినదిగాను-లేక (పరమార్థయుక్తం) పరమప్రయోజనముతోఁ గూడినది. శేషివిషయమునకు కైంకర్యము శేషభూతునకు పరమప్రయోజనము గాన యిట్లు చెప్పినాఁడని తెలియునది (వాక్యమువాచ) వాక్యముచెప్పెను. గోవిందరాజులు.

అయినను నీట్టినీచునితో యుద్ధము సేయుట నీకుఁదగదు. నేను నుఱుమాడెదను. నేనును వీనినధింప మిక్కిలి చాలియున్నవాఁడను. నేనై సెలవులేక పోవరాదు గనుక స్వామి నగు నీదుకింకరుఁడనగు నాకనుజ్ఞయిమ్ము. నీయనుజ్ఞ లేక కార్యము సేయుట నాకు స్వారూపముగా నేరదు.' అనెను. ఇట్లు వినయమునఁ జెప్పిన యాలక్ష్మణుంజూచి యప్పటి హర్షాతిశయంబున మిక్కిలియుఁ గాంతివికసిల్ల, విధేయుఁడౌకఁడు తన కార్యమునఁ బూనఁగా పరాక్రమము తానుజూపుటయుడిగి యతనితో 'లక్ష్మణా! పొమ్ము. నీచుండని పరాకునుండక యుద్ధమున జతనముతో నుండుము. ఏలన రావణుఁడు ఒకయస్త్రము తొడుగునట్లుదోఁచి మఱియొకయస్త్రమును పొడుగుచు, ఒకటినేయుచునట్లు నటించి మఱియొకటి నేయుచు, ఇట్లు మహావీర్యంబుగాన యుద్ధంబున నద్భుతంబగు పరాక్రమము నెఱపుచుండును జుమీ! ఇతఁడు క్రుద్ధుఁడగునేని ముల్లోకము లొక్కటిగా నెత్తివచ్చినను నితనితోఁకు నిలుచుట కష్టము. ఇందులకు సందేహము లేదు. కాట్ట కనుగలిగి, వీఁడెచ్చరికతప్పుటి మొదలగు ఛిద్రములను జతనమున నరయుము. నీయందును ఛిద్రములు గలుగనట్లు చూచుకొనుము. ఛిద్రములు గలిగినా గప్పిపుచ్చుము. ఇట్లెచ్చరికగలిగి వింట నిన్ను రక్షించుకొనుము' అనెను. రాముఁడు చెప్పినదివిని లక్ష్మణుఁడతనిని గౌఁగిలించుకొని ప్రదక్షిణముగావించి నమస్కరించి యంత యుద్ధమునకుఁబోయెను. గజతుండములవంటి బుజములు గలయా లక్ష్మణుఁడు, మెఱుంగులు దుఱంగిలించుచు జెసిసమై చూపట్లు వింటినెత్తికొని, ఛిన్నలయి నేలంబడుచున్న యవ్వానరులపై బాణవర్షము లవారిగాఁగురిసి గప్పుచున్న రావణునిం జూచెను. మహాతేజుండగు వాయుకుమారుఁడు హనుమంతుఁ, డట్లులక్ష్మణుఁడు యుద్ధమునకు వచ్చుటనుజూచి, భృత్యుండు నేనుండఁగా నతనికేల కష్టమని రావణుని బాణసమూహమును వారించుచు వానిపయి కడరెను. బుద్ధిమంతుఁడగు హనుమంతుఁడు రావణుని రథమును జేరి, కుడిబుజము నెత్తి రావణుని నదల్చుచు 'నీవు దేవతలను దానవులను గంధర్వులను యక్షులను రాక్షసులను భంజించియున్నావనుట వాస్తవమే. వానరులవలనమాత్రము నీకిట్లుగాక భయమే ప్రాప్తించి యున్నది. ఇదిగో! అయిదువ్రేళ్లు గలిగి పిడికిటనెత్తియున్న యీ నాకుడిబుజము, ఇప్పుడు నిన్నుఁజంపి నీదేహమున బహుకాలముగానున్న జీవుని వెలువరింపఁగలదు చూడు' మనెను. భయంకరపరాక్రముఁడగు రావణుఁడు, హనుమంతుఁడు చెప్పినదివిని, కోపంబునఁ గన్నులెఱ్ఱఁబాఱ, నతనితో 'ఓరీ! వానరా! జంకులేక శీఘ్రముగఁ బ్రహరింపుము. హనుమంతుఁడు రావణుని డాసికొట్టినాఁడను నిట్టిస్థిరకీర్తిని బొందుదువు. అంత నేను నీపరాక్రమముఁదెలిసి నిన్ను నాశము సేసెదను' అనెను. వాయుకుమారుఁడు హనుమంతుఁడు రావణుఁ డాడినదివిని, 'నేను ముందే దెబ్బ యిచ్చియున్నాను. *నీకొడుకగు నక్షకుమారునిఁ దలంచుకొనుము' అనెను. హనుమంతుఁ

*శత్రువుఁ దన్నుగొట్టఁగా మరలఁ దానుగొట్టుటయే విక్రమపరిపాటియని హనుమంతునిభావము.

డిల్లత్తిపోడువఁగా మహాతేజుం డగునాపరాక్రమశాలి రాక్షసేశ్వరుఁ డగురావణుఁడు, రోషముగొని, యతనిఱొమ్ము నఱచేతం జఱచెను. హనుమంతుఁడు రావణుని యఱచేతిదెబ్బకు మాటిమాటికి జలనమునొందెనుగాని మిక్కుటంపుదేజమును మహాబుద్ధియుఁ గలవాఁడుగావున, కొంచెము సేపట్లుండి, దిటతెచ్చుకొని మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై యారావణుని నఱచేతం బ్రహరించెను. అంత రావణుఁడు మహాబలుండగు హనుమంతుని యఱచేతిదెబ్బకు, భూకంపమునఁ బర్వతము చలించునట్లు, మిక్కిలియుఁ జలించెను. అట్లు రావణుఁడు యుద్ధమున హనుమంతుని హస్తతలమునఁ దాడితుఁడై చలించుటంజూచి వానరులును, ఋషులును, సిద్ధులును, దేవతలు, నసురులును బరమసంతోషమునఁ గోలాహలము సేసిరి. అంత మహాతేజుం డగురావణుఁడు తెప్పిఱిలి, హనుమంతుంజూచి, 'వానరా! సెబాసు! నీవు నాకు శత్రుఁడవయినను నీవీర్యమునకు మెచ్చుకొన్నాను' అనెను. అంత హనుమంతుఁడు 'ఇసీ! నావీర్యము పాడగుఁగాక. కాలిపోవుఁగాక. రావణా! నాచేఁ గొట్టునడియు నీవు చావకయునుఱులో నున్నావే! ఇట్టి నావీర్యము ఇస్సీ కాల్పనా! దుర్బుద్ధీ! ఇఁక ఒకమాఱుమాత్ర మిపుడు ప్రహరింపుము. ఊరక నిన్ను నీవే పొగడుకొనుచున్నావేమి! అంత నే నొకపిడికిటిపోటుతో నిన్ను యమపురికిఁ బంపెదను !' అనెను. అంత హనుమంతునిమాటకు రావణుఁడు కోపమున మిక్కిలియు మండిపడెను. అంత నావీర్యవంతుఁడు రావణుఁడు కోపమునఁ గన్నెఱ్ఱఁజేసి కుడిచేతిని గట్టిగాఁ బిడికిలించికొని వేగమున హనుమంతునిఱొమ్మునం బొడిచెను. అట్లు విశాలమగు నిజవక్షఃస్థలమునఁ గొట్టఁబడి హనుమంతుఁడు మరల మిక్కిలియుఁ జలించెను. అతిరథుండగు రావణుఁడు. అపుడు మహాబలశాలియగు హనుమంతుఁడు మూర్ఛితుఁడై యప్పటికిని ప్రదుకఁజాలుపరానట్లుండుటంజూచి యతఁడు తెప్పిఱిలినఁ గష్టమని శీఘ్రమున రథమెక్కి నీలునిపయికిం బోయెను. రాక్షసాధిపతి రావణుఁడు ప్రతాపవంతుఁడుగాన సర్పంబులంబోలి భయంకరములై పగవారిమర్మముల మిక్కిలియు భేదించునట్టి బాణములేసి సేనాపతిని నీలునిచుట్టును మంటలు గ్రమ్మఁజేసెను. వానరచమూపతి యానీలుఁ డట్లు బాణసమూహములచే నలజడినొంది నొకచేత వానిని వారించుచు మఱొకచేత నొకపర్వతశిఖరమునుగొని యారాక్షసేశ్వరునిపై వైచెను. మహాతేజంబుగల హనుమంతుఁడు తెప్పిఱిలి యుద్ధకాంక్షచే నలుప్రక్కలంజూచి, నీలునితో యుద్ధము గావించుచున్న రావణునిఁగని, తనబారితప్పినాఁడను రోషంబున నారాక్షసేశ్వరునింజూచి గొప్పమనస్సుగలవాఁడు గావున 'మఱియొకనితోడ యుద్ధముసేయువానిమీఁదకిఁ దలపడుట యుక్తముగాదు. కావున నిన్ను విడిచితిని' అనెను. మహాతేజుండగు రావణుఁడును నీలుఁడువైచిన యాపర్వతశిఖరమును మిక్కిలియు వాఁడిమొనలుగల యేడుబాణములచే ఖండింపఁగా నది తుత్తుమురై నేలంబడెను. వీరులగు పగవారినివధించు నావానరచమూపతి నీలుఁడు, తానువైచిన యా

పర్వతశిఖరము తునియలగుటంజూచి, కోపమునం బ్రళయకాలాగ్నివలె మండిపడెను. ఆనీలుం డప్పుడు యుద్ధమున నినుమద్దిచెట్లను, చండ్రచెట్లను, చక్కంగాంబూచిన మామిడిచెట్లను, మఱియు పలువిధములయిన యితరవృక్షములను రావణునిపై వైచెను. రావణుం డావృక్షములనెల్ల బదులునకు బాణముల ఖండించి నీలునిపై మిక్కిలియు భయంకరమయిన బాణవర్షమును గురిసెను. ఆనీలుండు, అట్లు మేఘము మహాపర్వతముపై వర్షముగురియునట్లు, రావణుం డట్లు తనపై బాణవర్షముగురియంగా, అపుడు తనయాకారమును గుఱుచగావించుకొని, రావణుని ధ్వజాగ్రముమీంద గొబ్బున నుఱికెను. అట్లు నీలుండు తనధ్వజాగ్రమున వ్రాలియుండుటం జూచి రావణుండు క్రుద్ధుండై మండిపడెను. నీలుండును ధ్వజాగ్రమునుండి సింహనాదముగావించెను. అంత రావణునికి గుఱి దొరకకుండునట్లు, ధ్వజాగ్రమునను ధనువు మొనను కిరీటముకొనను సంచరించుచున్న నీలునిం జూచి లక్ష్మణుండును నతివేగమునం బ్రసిద్ధిగాంచిన హనుమంతుండు రాముండునుజూచి యాశ్చర్యము నొందిరి. మహాతేజుండగు రావణుండును నీలుని లాఘవమునకు విస్మయమునొంది, యద్భుతముగా వెలుంగుచున్న యాగ్నేయాస్త్రమును దీసికొనెను. అంత నావానరులందఱును రావణుండు యుద్ధమున నీలునిలాఘవముచే తబ్బిబ్బువడుటం జూచి యుబ్బునొంది నీలునిం గాంచి కోయని యార్చిరి. అప్పుడు నీలునిలాఘవమున మనస్సు తడంబాటునొందంగా, నాగ్నేయాస్త్రమునకు సంరంభించియున్న రావణుండు వానరులయు నీలునియు కోలాహలముచేం గొంతసే పేమియుం జేయువది దోంచకుండెను. అంత రావణుండు శరముంగొని యాగ్నేయమంత్రముతో నభిమంత్రించి ధ్వజాగ్రమున నీలునిం బొడచూచెను. అంత మహాతేజుండగు రాక్షసేశ్వరుండు రావణుండు నీలుంజూచి 'చపలప్రకృతీ ! వానరమా ! నీవీపెనుమాయంజేసి మంచిలాఘవము గలిగియున్నావు. నీ కిప్పుడు శక్తిగలదేని. నీప్రాణమును రక్షించుకొనుము. నీవు * నీరూపములను బెక్కువిధముల నయ్యైవానిని లాఘవాతిశయమున సృజించుచున్నట్లు కనంబడుచున్నావు. అయినప్పటికిని నేనిపుడు అస్త్రమంత్రముచే నభిమంత్రించి ప్రయోగించుబాణము, నీవు ప్రాణమురక్షించుకొనుటకై యిట్లు సేయుచున్నను, నీప్రాణములు దీయంగలదు' అనెను. మహాబాహుండగు రాక్షసేశ్వరుండు రావణుం డిట్లుచెప్పి యాగ్నేయాస్త్రముచే బాణము నభిమంత్రించి వింటందొడిగి వానరచమూపతియగు నీలునివయిం గాండనేసెను. ఆగ్నేయాస్త్రమంత్రముచే మంత్రితమైనబాణము వక్షమునంగాడంగా నీలుండు దానిజ్వాలలచే దగ్ధుండగుచు తటాలున ధ్వజాగ్రమునుండి నేలంబడెను.

---

* నీలుండు ధ్వజాగ్రమునను ధనురగ్రమునను కిరీటాగ్రమునను అతిస్వల్పకాలమున లాఘవాతిశయమున నా నొక్కండు గనంబడుటచే అతండు తాను పెక్కురూపములు సృజించుకొన్నాండని రావణుండు వర్ణించుట తెలియునది.

ఆనీలుఁడు తండ్రియగు నగ్నిహోత్రునిదయావైభవమువలనను తన తేజమువలనను మోఁకాళ్లూనుకొని నేలఁబడెనుగాని తలక్రిందులుగఁబడి ప్రాణములు విడిచినవాఁడు గాఁడయ్యె. రావణుఁడు నీలుఁడు మూర్ఛితుఁడగుటంజూచి యుద్ధోత్సుకుఁడై మేఘధ్వనివలె శబ్దించురథమున లక్ష్మణునిమీఁది కడరెను. ఆరావణుఁడు లక్ష్మణునిఁ దారసించి యుద్ధపడిన సుగ్రీవాదులవారించి, యుద్ధమధ్యంబునఁ దేజరిల్లుచు, భూమియదరునట్లు వింటినారిం దివిచి మ్రోయించెను. మహాసత్త్వుండగులక్ష్మణుఁడు,అట్లు పెనుప్రమాణముగల ధనుస్సును ధ్వనింపఁజేయుచున్నరావణుం జూచి 'రాక్షసేంద్రా! వానరులతో యుద్ధముసేయఁదగవు. నాపైకిరమ్ము' అనెను. రాక్షసరాజు రావణుఁడు,అతిగంభీరధ్వనిగల లక్ష్మణునివాక్యమును,భయంకరమగు నాతనిజ్యాశబ్దమునువిని,యట్లు సన్నద్ధుండై నిలుచున్నలక్ష్మణునిం దారసించి కోపంబున, 'లక్ష్మణా! నీవు నశింపఁగోరుచున్నావు గావున విపరీతబుద్ధిపుట్టి నాభాగ్యవశమున నాదృష్టిఁబారింబడితివి. నీవు నాబాణసమూహములచేఁ బీడితుండవై, యీక్షణమునందే యమపురికిం బోఁగలవు' అనెను.అట్లు గర్జించుచు నున్నతములయిన తెల్లని దంష్ట్రాగ్రములు గలిగియున్నరావణునిఁ దృణీకరించి లక్ష్మణుండు 'రాక్షసరాజా! గొప్పప్రభావముగలవారు నీయట్లు గర్జింపరు. నీవు మహాపాపిష్ఠుఁడవు కాన యిట్లు నిన్ను నీవే పొగడుకొనుచున్నావు. రాక్షసేంద్రా! నిర్జనప్రదేశమున యతివేషమున సీత నపహరించితెచ్చిన నీబలమును పగవారిని భయపెట్టు ప్రతాపమును పరాక్రమమును నేను చక్కఁగా నెఱుఁగుదును. నేను ధనుర్బాణంబులు దాల్చి వచ్చియున్నాను. యుద్ధమునకు రమ్ము. వ్యర్థముగా నాత్మస్తుతిచేసికొనుటచే బనియేమి!' అనెను. లక్ష్మణుఁడిట్లు చెప్పఁగా రావణుఁడు కుపితుండై యాతనిమీఁద మంచిపింజలుగలబాణము లేడింటిని బ్రయోగించెను. లక్ష్మణుఁడు బంగారుపింజలు గలిగి వాఁడిమొనలుగలిగిన బాణములచే, నాబాణముల నేడింటిని ఖండించెను.ఆబాణములు, దేహములు భిన్నమైన మహాసర్పములవలె,శీఘ్రమున భిన్నములై నేలంబడుటను జూచుచు. లంకేశ్వరుఁడు రావణుఁడు కోపవశమునొంది మఱియు వేఱువాఁడిబాణములను బ్రయోగించెను లక్ష్మణుండును బాణసమూహములను వింటం దొడిగి తీవ్రంబగు బాణవర్షమును గురిసెను. మఱియు మంగలకత్తి యాకారముగలబాణములను, అర్ధచంద్రాకారముఖములుగల బాణములను, మేలయిన కర్ణిబాణములను కంకపత్రముల వాఁడిగలబాణములను బ్రయోగించి రావణుండేయు బాణములను ఖండించుచుండెనుగాని వానికెంతమాత్రమును గలఁగినవాఁడుగాఁడు. రాక్షసరాజు రావణుఁడు, తానేసినయట్టి బాణసమూహముల నన్నింటిని లక్ష్మణుఁడు ఖండించి వ్యర్థముగావించుటం జూచి లక్ష్మణునిబాణలాఘవమునకు నాశ్చర్యపడి మరలఁ దీక్ష్ణములగు బాణంబులను బ్రయోగించెను. ఆలక్ష్మణుఁడు రాక్షసరాజును వధించుటకై వాఁడిమొనలుగలిగి యింద్రునివజ్రాయుధమును పిడుగుంబోలె నుర వడించుచు నగ్నివలె వెలుంగుచున్న బాణములు, వేగమె వింటం గూర్చివిడిచెను.

రాక్షసేంద్రుఁడగు నారావణుఁడు ఆబాణములనెల్ల ఖండించెను. అట్లు వానిని ఖండించి యంతఁ దనకు బ్రహ్మ యొసంగినదియు ప్రళయకాలాగ్నివలెఁ బ్రకాశించుచున్నదియునగు నొక్క బాణమును లక్ష్మణుని లలాటము నాటవేసెను. ఆలక్ష్మణుఁడు రావణుబాణముచేఁ బీడితుఁడై వింటిపట్టు వదలుగాఁబట్టికొని, చలనమునొంది మూర్ఛిల్లి మరల నెట్టకేలకు తెలివినొంది రావణునిచాపమును ఖండించెను. అప్పుడు లక్ష్మణుఁడు, అట్లు చాపము తునిఁగిన రావణుని, వాఁడిమొనలుగల మూఁడుబాణముల నొప్పించెను. ఆరాక్షసరాజును ఆబాణములచేఁ బీడితుఁడై చలనమునొంది మూర్ఛితుఁడై యెట్టకేలకు మరల తెలివినొందినవాఁడయ్యె. అధికసమర్థుఁడును దేవశత్రుండునగు నారావణుఁడు విల్లుదునిఁగి, బాణములం గొట్టువడి, మేదస్సున నొడలెల్లఁ దడిసి, రక్తంబున దొప్పఁదోఁగి, యుద్ధరంగమున, మున్ను బ్రహ్మ దనకొసంగిన శక్తిని జేకొనెను. రాక్షసలోకనాథుఁ డగునారావణుఁడు పొగలేనియగ్గివలె జ్వలించుచున్నదై వానరసైన్యమును దిగులుగొలుపుచున్న యాశక్తిని శీఘ్రమున లక్ష్మణునిపయి వేగఁ బ్రయోగించెను. లక్ష్మణుఁడు, ఆశక్తి తనపయి వచ్చుచుండుటం జూచి దానిని, ఉగ్రంబులై, నేతిచే వృద్ధిం బొందిన యగ్గికి సాటియైన బాణములం గొట్టెను. అట్లు గొట్టినను, ఆశక్తి, లక్ష్మణుని విశాలవక్షమును జొచ్చెను. మహాశక్తిమంతుఁడు రఘుకులవీరుఁడగు లక్ష్మణుఁడు, ఆశక్తిచేతం గొట్టువడి మూర్ఛిల్లి [illegible] పడెను. అంత లక్ష్మణుఁడు మూర్ఛిలుచుండుటను జూచి రావణుఁడు చటాలున వచ్చి బాహువులచే బలిమిమై నతనిఁ బట్టుకొనెను. *హిమవంతమునుగాని, మందరపర్వతమును

* ఇందులకు 'హిమవాన్మందరో మేరుస్త్రైలోక్యం వా సహామరైః। శక్యం భుజాభ్యాముద్ధర్తుం న శక్యో భరతానుజః' అనిమూలము. విశేషార్థము.—లక్ష్మణుని భుజములచే నెత్తఁబూనిన రావణుని జూచి పరిహసించుచున్నాఁడు.—(హిమవాన్) 'స్థైర్యేణ హిమవానివ' అను స్తుతికి [illegible] మానభూమియైన హిమవంతుని గూడ భుజములచే నెత్తుటకు రావణుఁడు శక్తుఁడగును. అనేకభోగిమయుఁడై కైలాసమును మున్ను కదల్చియున్నాఁడు గాన; (మన్దరః) సకల [illegible] పైకెత్తి క్షీరసముద్రమును గలఁచిపుచ్చ సమర్థమయిన మందరపర్వతమును గాని భుజములచే నెత్త శక్యమగును. ఏలన నది తానుజయించిన దేవతలచేతనే యుద్ధృత [illegible] గాన; (మేరుః) సకలకులపర్వతములయందును లలామమయినట్టి మేరువునుగూడ నట్లుచేయ శక్యమగును. ఏలన వాయువుచేతనే దానిశిఖర [illegible] గాన; (త్రైలోక్యం) పంచాశత్కోటి విస్తీర్ణమై వేత్రాకటి తనకు పరిమాణము [illegible] ముల్లోకముల నట్లుచేయుటకు శక్యమగును. ఏలన దానిలో నొకభాగమయిన భూమిని హిరణ్యాక్షుఁడు [illegible] కట్టుకొన్నాఁడు గాన; (సహామరైః) దేవతలతోఁగూడ - త్రైలోక్యనివాసులగు దేవతలతోఁ గూడియైనను నట్లు చేయశక్యముగాదు. ఆదేవతల కధిపతియైన యింద్రుఁడు తనకొమరునిచేనే నిగ్రహింపఁబడినవాఁడు గాన; (భరతానుజః) (రామానుజ అనుజ.) రాముని [illegible] భాగమనుట. రాముని [illegible] ము సాధించుటకే యత్నించినవాఁడు రామునితో యుద్ధముచేయ నెట్లు శక్తుఁడనుట. (భుజాభ్యామ్) రెండు భుజములచేత ననుటచే హిమవత్పర్వతాదులను రెండుభుజములచేతనే యెత్తుట శక్యము. ఇతని



1506. రావణశక్తితాడితుఁడై లక్ష్మణుఁడు మూర్ఛనొందఁ బడెను: రాముఁడు రావణునియుద్ధము.

గాని మేనువుంగాని దేవతలతోఁగూడ ముల్లోకములనుంగాని చేతులతో నెత్తనచ్చు ను; కాని యుద్ధమున లక్ష్మణునిమాత్రము నెత్తనలవిగాదు. * లక్ష్మణుఁడు బ్రహ్మసంబంధి యగునాశక్తి వక్షస్థలమునఁ గాఁడఁగానే యిట్లైనట్టిదని చింతింప నలవిగానిదై విష్ణుదేవుని యంశభూతమై యొప్పు తనస్వరూపమును స్మరించినవాఁడయ్యె. అంత † దేవకంటకుఁ డగురావణుఁడు,మనుష్యదేహమును దాల్చినదై దానవగర్వములు రూపుమాపుచనుండు వైష్ణవభాగమగు లక్ష్మణుని రెండుచేతులచేతను బట్టి పీడించియు [illegible]నిని, వైష్ణవభాగరూపుఁ డగుటంజేసి, లేవనెత్తుటకు శక్తుఁడు గాఁడయ్యె. అంత వాయుకుమారుఁడు హనుమంతుఁడు కుపితుఁడై రావణునిమీఁది కడరి వజ్రము[illegible] పిడికిట నతని యురమ్మునం బొడిచెను. ఆ పిడికిటిదెబ్బకు, రాక్షసేశ్వరుఁడు [illegible]

[illegible] యురువని చేతులను నెత్త శక్యముగాదనుట సూచితము. 'శ[illegible] [illegible] బడుటచే, సపరికరుఁడైన రావణునకుఁగూడ [illegible]లవిగాని వాఁడనియు [illegible]. [illegible] హనుమంతుఁ డెత్తినట్లు చెప్పఁబడినదే! ఇదియెట్లు? అ[illegible] (సంఖ్యే) యుద్ధ[illegible] [illegible]. మర్త్యప్రదయు [illegible]నవారికి నెత్త శక్యముగా[illegible] [illegible]. కాఁబట్టి హ[illegible] [illegible] గల కారణము 'సుహృత్త్వేన' అని [illegible] [illegible] [illegible]. [illegible] యుద్ధమునఁ బడిన లక్ష్మణునిశరీరము హిమవదాదులకంటెను బరువనుట చెప్పఁబ[illegible].

* ఇట్లు బరువుగలుగుటకు హేతువేమనఁగా విష్ణువు[illegible] [illegible] [illegible]న తనస్వరూపము స్వాభావికముగా బరు[illegible] [illegible]. అట్టి [illegible] [illegible] [illegible]ప్ప మఱి వేఱువ్యాపారము చేయనందున [illegible] స్వాభావి[illegible] [illegible] [illegible] [illegible]నమువలన క్రొత్తగా గురుత్వము గలుగను గదా. స్వ[illegible] [illegible] [illegible] బరువు గలిగించికొన్నాఁ డన్నచో, [illegible] [illegible] స్వరూపమును స్మరించుట బరువుగలిగించుటకుఁ గారణమనుటకు ప్రమాణము లే[illegible]. [illegible] తనకు మూలకారణమగు విష్ణువును స్మరించినాఁ డన్నచో, తానే విష్ణు[illegible] [illegible]హారము తానెతప్ప వేఱులేనందున నదియు సరిగాదు. తాను [illegible] [illegible]ధము నొందనేని తనంతట గౌరవము(బరువు)గలుగునుగాన విష్ణుస్మరణ [illegible] [illegible]యు లౌకికులకు దెలియనేరదు. ఇట్లును మనుష్యభావనయు [illegible] [illegible]. కాఁబట్టి వస్తుస్వభావము చేతనే భక్తులకు తేలికగాను భక్తులుగా[illegible] [illegible] [illegible]ియునది. ఇట్టిది గావుననే 'అచింత్య' మనఁబడినది.

† ఇచటఁగూడ విశేషణసామర్థ్యమువలన వస్తుస్వరూప[illegible] [illegible] [illegible]) [illegible]గనని తెలియునది. విష్ణుస్వరూపము నిరవయవమగుటవలన [illegible] [illegible] [illegible] నిచట స్వరూపముచేత అంశమని చెప్పఁబడెను. గుణ[illegible] [illegible] [illegible] తెలియునది. 'గుణైష్షడ్భిస్త్వేతైః ప్రథమతరమూర్తిస్తవ బభౌ [illegible] [illegible]స్తేషాం [illegible] [illegible] [illegible]భిరభూః । వ్యవస్థాయాంత్వేషాం [illegible] [illegible] [illegible] సర్వైర్[illegible] [illegible]మహామంగళగుణైః' అన్నట్లు గుణములవలను [illegible] [illegible] యంశములు [illegible] [illegible]. [illegible] మనుష్యరూపము మనుష్యసమానాకారమని [illegible].

మోఁకాళ్లతో రథభూమిని బడి మిక్కిలియుఁ జలించి మతిచాఁపుగానుం బడెను. ఆరావణుఁడు నోళ్లనుండియు, గన్నులనుండియు చెవులనుండియు మిక్కిలియు నెత్తురు గ్రక్కెను. అతఁడిట్టట్టు పొరలాడుచు చేష్టలుదక్కి రథమధ్యమునంబడి తెలివిదప్పి మూర్ఛితుండునయి నిలుకడనొందక తత్తఱపడుచుండెను. భయంకరపరాక్రముఁ డగు రావణుఁడు యుద్ధమున మూర్ఛితుం డగుటఁజూచి వానరులును, ఋషులును దేవేంద్రుడు మొదలగు దేవతలును, సంతుష్టులై కో యని యార్చిరి. మహాతేజుం డగుహనుమంతుఁడును, రావణుచేఁ గొట్టుపడి మూర్ఛితుం డైనలక్ష్మణునిఁ జేతుల నెత్తుకొని రామునిసమీపంబునకుఁ దెచ్చెను. *ఆలక్ష్మణుఁడు రావణాది శత్రువులకుఁ గదలింపను [illegible] లేనివాఁ డయినను, హనుమంతుఁడు అనుకూలమగు హృదయము గలవాఁడగుటను, మిక్కిలియు భక్తుఁడు నగుటం జేసి నతనికిఁ దేలికయయ్యెను. ఆశక్తియుం దె యుద్ధమున దుర్జయుండగు నాలక్ష్మణుని వదలి యారావణుని రథమున [illegible] దన మొప్పఁగ నెలవుఁ జేరెను. పగవారిని రూపుమాపు లక్ష్మణుఁడును, †విరోధిప్రత్యాఖ్యస్వభావుఁడు విష్ణుని భాగమయి అచింత్యుఁడగు తనస్వరూపమును స్మరించుట [illegible] మరల దేహ[illegible] లేనివాఁడయ్యెను. మహాతేజుం డగురావణుండు [illegible] మరల [illegible], వాఁడిబాణములను గొప్పవింటిని గయికొనెను. రాముఁడు, యుద్ధమున [illegible] చేసి [illegible] గెత్తుచు నున్నట్టి వానరసైన్యమును [illegible] తాను రావణునిమీఁదికి నడరెను. అంతట హనుమంతుఁడు రామునియొద్దకు వచ్చి 'నీవు నన్ను [illegible] రావణునితో యుద్ధము గావింపఁదగును' అనెను. [illegible]

---

*[illegible] హనుమంతుని [illegible] లక్ష్మణుఁడు 'అకంప్యుఁ'డనఁబడెను. [illegible] పోవుట [illegible] కష్టమన్నాఁడు. 'వాయుసూనో[illegible] [illegible] శత్రూణా[illegible] లఘుత్వమాగతః' (వాయు[illegible]) [illegible] (సుహృత్త్వా) [illegible] - అనుకూల[illegible] హృదయానుకూల్యమే లక్ష్మణుఁడు తేలికయై యనుగ్రహము చూపుటకు [illegible] అంశములకు అధికమనిభావము. (సః) ఆలక్ష్మణుఁడు, (శత్రూణాం) [illegible] (అప్రకంప్యోఽపి) కదల్పరానివాఁడయ్యు, (కపేః) హనుమంతుని [illegible] తేలికయాయెను. దీనిచే లఘుత్వము బుద్ధిపూర్వకమైనదని చెప్పంబడినది. [illegible] ప్రాపింపఁగూడియుండుటయు లక్ష్మణునకు స్వరూపప్రయుక్త[illegible] [illegible] మూర్ఛనొందియున్నను మిత్రునకు తేలికయైయుండగలయునని తెలివి[illegible] అప్పటప్పట రామలక్ష్మణులు అజ్ఞానమును అశక్తి[illegible] [illegible] వేసునిర్వహణమునకని తలంచునది.

† [illegible] శక్తిచేఁ బడిపోవుటకును మూర్ఛఁదేఱుటకును గాయము లేనిపోవుటకును [illegible] 'విష్ణోర్భాగ[illegible] [illegible]స్య వాత్మానం ప్రత్యనుస్మరన్' అను మూలమునందున్న విరోధిప్రత్యాఖ్యస్వభావుఁడగు [illegible] అచింత్యుఁడగు భాగమగుటయే కారణము. 'అనుస్మరన్' అనుటచే ఊరక స్మ[illegible] [illegible] మేలయు [illegible] వాఁడగుఁగాఁడని చెప్పఁబడెను. గోవిందరాజులు.



1502. లక్ష్మణుఁడు రావణశక్తిచే తాకితుఁడై మూర్ఛనొందుట : రాముఁడు, రావణుని రథమును విఱిచి సారథిని జంపి కిరీటమును క్రిందఁబడఁజేసి లంకకుఁబోయి విశ్రాంతుఁడై మరలి రమ్మని చెప్పుట.

హనుమంతుఁడు చెప్పినమాటనువిని, విష్ణువు బలవంతుఁ డగుగరుత్మంతుని నాక్రో
శించునట్లు హెచ్చరికమీఱ బలవంతుఁడును మహాశూరుఁడు నగుమహాకపిని హను
మంతుని నాక్రోశించినవాఁడయ్యె. రాముఁ డట్లారోహించి యుద్ధంబున రథగతుం
డగు రావణునిం జూచెను. మహాతేజుం డగురాముఁ డారావణుంజూచి క్రుద్ధుఁడై విల్లు
గొని విష్ణువు బలిమీఁది కడరునట్లాగ్రహంబున వానిమీఁద కడరెను. ఆరాముఁడు
వజ్రధ్వనివలె మహాధ్వని గలుగునట్లు, అల్లెత్రాటిని మోరయించెను అతఁడు పంత
గంభీర మగువాక్యమున రాక్షసేశ్వరుం డగురావణునింజూచి "నిలునిలు! ఓరీ రా
క్షసశార్దూలమా! నా కింతటి యప్రియము గావించి యెచ్చటికిఁబోయి నాబారి
నుండి తప్పించుకొనఁగలవురా? నీవు దేవేంద్రునియొద్దకుఁగాని, యమునియొద్దకుఁగాని,
సూర్యునియొద్దకుఁగాని, బ్రహ్మదేవునొద్దకుఁగాని, యగ్నిహోత్రునొద్దకుఁగాని, శంక
రునియొద్దకుఁగాని పోయినను దశదిశలకుం బరుగెత్తినను, ఇప్పుడు నాయెదుటఁ బడిన
వెనుక నీవిఁకఁ దప్పించుకొనఁజాలవు. రక్షోగణరాజా! నీ విప్పు డెవ్వనిని శక్తిచేఁ గొ
ట్టితివో యతఁడే యిప్పుడు నీకు విషాదము గూర్పఁగోరె, నీకును నీపుత్రకళత్రముల
కును మృత్యువై యిదిగో త్వరలోనే రాఁగలఁడు. వాఁడే నేనయివచ్చితిని. లక్ష్మణుని
గొట్టితినని విఱ్ఱవీఁగకుమా! 'లక్ష్మణునిచేఁ గొట్టువడనివాఁడను నీచేఁ గొట్టువడుదునా'
యందువా? ఇప్పుడు నీయెదుటనున్నవాఁడు అత్యద్భుతాకారులును, జనస్థాననివాసు
లును, నుత్తమాయుధధారులునగు బదునాల్గువేల రాక్షసుల నొక్కండె బాణముల
నుఱుమాడినవాఁడుసుమీ" అనెను. రాముఁడు చెప్పినదివిని, రాక్షసేంద్రుఁ డగురావ
ణుఁడు, మున్ను దన్ను బ్రహరించుటయేకాక, యుద్ధమున రామునకు వాహనము
య్యియున్నందులకు మహావీర్యుం డగువాయుపుత్రుని హనుమంతునియెడఁ గ్రుద్ధుఁ
డై ప్రళయకాలాగ్నివంటి వాఁడిబాణములఁ గాఁడనేసెను. హనుమంతుఁడు యుద్ధ
మున రావణునిచే బాణంబులఁ గొట్టువడియు నతండు స్వాభావికముగా తేజంబు గ
లిగియుండువాఁడుగాన నతని తేజము మఱియు నధికమయ్యెనుగాని గుంటనదిగాదు.
అంత మహాతేజుం డగురాముఁడు రావణునిచే గాయపఱుపఁబడిన వానరసింహుని
హనుమంతునింజూచి కోపావేశమునొందెను. అంత రాముఁడు, ఆరావణునిరథమును
మాటిమాటికి డగ్గఱి, దానిచక్రములను గుఱ్ఱములను ధ్వజమును ఛత్రమును పెద్ద
పతాకలను, సారథిని, వజ్రశూలఖడ్గాద్యాయుధములను, వాఁడిపుంఖములు గలబాణ
ములేసి ఖండించెను. అంత వీర్యవంతుఁ డగునింద్రుఁడు వజ్రాయుధమున మేరు
పర్వతమును గొట్టినట్లు, రాముఁడు వజ్రమునకును బిడుగునకు సాటియగు బాణముచే
విశాలమై బలుపుగలిగి పొలుపు గులుకురావణునివక్షమును బలిమిఁగొలఁది బ్రహరిం
చెను. ఎప్పుడు మున్ను తనవయిఁ బిడుగుపడినను వజ్రాయుధపు వ్రేటువడినను గలం
గఁడో మఱి చలింపను జలింపఁడో, యట్టియనూనరాజభానము గలరావణుఁడు రా
మునిబాణములఁ గొట్టువడి, బాధకు నోర్వలేక మిక్కిలియు నార్తుఁడై చలన

మును బొందెను. వీరుఁడయ్యు చేతిధనువునుగూడ విడిచెను. మహామనస్కుం డగుటచే దయాళు వగురాముఁడు, ఆ రావణుఁడు మూర్ఛిలుచుండుటంజూచి యంత వెలుంగుచున్న యొకయర్ధచంద్రబాణమును దీసి, దానిచే సూర్యవర్ణం బగురాక్షసాధిపతి రావణుని కిరీటమును దోడనే ఖండించి మానభంగము గావించెను. యుద్ధమున నట్లు విల్లు దిగవిడిచి కిరీటజాలము ఖండింపఁబడి, నిర్విషమగు సర్పమువలెను, మంటలు లేని యగ్నిభంగిని, గాంతిలేని సూర్యునివిధమునను, తేజంబుసొంపు దూలియున్న రాక్షసరాజును * రావణునింజూచి 'నీవు మిక్కిలియు భయంకరమయినకృత్యము గావించితివి. మఱియు నాప్రక్కం గలమేటివీరులను బెక్కండ్రను గొట్టితివి. కావున మిక్కిలియు నలసియున్నావని నిశ్చయించి యిపుడు నిన్ను బాణములచే మృత్యువారికిఁ బంపకవిడిచితిని. రాక్షసరాజా! నీవు యుద్ధంబుచేసి మిక్కిలియు నలంగియున్నావు. నేను సెలవిచ్చెద. పొమ్ము. లంకకుఁబోయి కొంతవిశ్రమించి మరలరథము నెక్కి విలుదాల్చి వెడలిరమ్ము. అప్పుడు నీవును మరలరథగతుఁడవై ధనుర్ధరుఁడవై యుండినపుడు నాబలంబును జూపెదను; జూడుము' అనెను. అట్లు వేగ విల్లు ద్రుంపఁబడి, సారథియు గుఱ్ఱములును గూలి, తానును బాణపీడితుఁడై పెనుకిరీటమును ఖండింపఁబడుటచే రావణుఁడు గర్వము నశించి యుబ్బుదూలి, రాముఁడు చెప్పినదివిని, లజ్జితుఁడై శీఘ్రమున లంకాపురిం బ్రవేశించెను. మహాబలుండును దేవదానవశత్రుండును నగు రాక్షసేంద్రుఁడు రావణుఁడు, లంకకుఁ బోయినపిదప, రాముఁడు, తానును లక్ష్మణుఁడునుఁ జేరి, మహాయుద్ధాగ్రమునఁ బడియున్న వానరుల దేహములందలి బాణములను వెదకించి వారిబాధలు దీర్చినవాఁడయ్యె. దేవేంద్రశత్రుఁడగు నారావణుఁడు పరాజితుండగుటకు సురలు నసురులు దిక్కులును సమస్తభూతగణములును సముద్రవాసిప్రాణులును ఋషులును మహోరగులును, అట్లు జలచరప్రాణులును భూచరప్రాణులు నందఱును సంతోషమునొందినవారయిరి. ఇది యేఁబదితొమ్మిదవ సర్గము.



* రావణుఁడు విల్లుదాల్చి తనకుఁదానే రక్షకుఁడై యుండెను. పిదప విలువిడుచుటచే తన్ను తానే రక్షించుకొను ప్రయత్నము మాలినవాఁడయ్యెఁగాన రామునిచే రక్షింపఁదగువాఁడయ్యెను. ఇట్లు రాముఁడు అనన్యశరణుండయిన రావణునిఁజూచి దయాళుఁడై ప్రాణముదీయక కేవల మానభంగము మాత్రము గావించినవాఁడయ్యెను. దీనిచే, భగవద్రక్షణమునకు నిమిత్తము తాను తనరక్షణమునందు ప్రయత్నముమాలియుండుటయే యని తెలియునది.

రావణుఁడు రామునిబాణముల వేంద్రమునకు దుఃఖించి కుంభకర్ణుని మేలుకొలుప నియోగించుట; కుంభకర్ణుఁడు మేలుకనివచ్చి రావణుని నుపాలంభించుట; అందులకు రావణుండు కుపితుండగుటను జూచి తాను యుద్ధమునకు వచ్చుట.

అప్పుడు రాక్షసరాజు రావణుఁడు లంకాపురమును బ్రవేశించి, రామబాణభయమునం బీడితుఁడై గర్వమువిడిచి, యింద్రియములు కళవళించినవాఁడయ్యె. సింహముచేత నేనుంగును గరుడునిచేత సర్పమునుంబోలె, మహాబలుఁడగు రామునిచేత రావణుఁడు మిక్కిలియు క్రిందుపడినవాఁడయ్యె. రాక్షసరాజగు రావణుఁడు, బ్రహ్మదండములుం బోనివై మెఱుపులవలె మెఱయుచున్న రామునిబాణములం దలంచి తలంచి కందికుందెను. ఆరావణుఁడు కాంచనమయమగు దివ్యసింహాసనమున నాసీనుఁడై, రాక్షసులంజూచి "మహేంద్రసమానుండగు నేను మనుష్యమాత్రునివలనఁ బరాజితుఁడ నయితినే! నేను గావించిన మహాతపస్సంతయు వ్యర్థమేకదా! 'మనుష్యులవలన నీకు భయమని యెఱుంగుము' అని మున్ను దేవుఁడు చెప్పిన భయంకరవాక్యము ఇప్పుడు నాకు ఫలితమయినది. ఆబ్రహ్మవాక్యమట్లేయగునుగాని వ్యర్థముగాదు. దేవతలవలనఁగాని, దానవులవలనఁగాని, గంధర్వులవలనఁగాని, యక్షులవలనఁగాని, రాక్షసులవలనఁగాని, సర్పములవలనఁగాని, చావులేకుండునట్లు వరమునడిగి పొందితిని. కాని మనుష్యులవలనఁ జావులేకుండునట్లు లడుగనయితిని. మున్ను, ఇక్ష్వాకుకులనాథుఁడగు ననరణ్యుఁడు, నాచే వధింపఁబడునప్పుడు, నన్నుఁజూచి 'రాక్షసాధమా! కులాధమా! దుర్బుద్ధీ! నిన్ను యుద్ధమునఁ బుత్రమంత్రిబలాశ్వసారథిసహితముగా వధించునట్టి మహాపురుషుం డొకఁడు నావంశమున జన్మింపఁగలఁడు. ఇది నిశ్చయము' అని ప్రతిజ్ఞచేసెనే. కాఁబట్టి యాచెప్పిన మనుష్యుఁడగురాముఁడాయనరణ్యుని వంశీయుఁడగు దశరథునికిఁ గుమారుఁడుగాఁ బుట్టెనని తలంచెదను. మున్ను నేను వేదవతిని బలవంతపెట్టి తిరస్కరించినపుడు, ఆబిడ నన్ను శపించినది. మహాభాగురాలగు నావేదవతియే తనశాపముదీర్చుటకై జనకసుతయగు సీతగాఁబుట్టినది. పార్వతి, నందీశ్వరుఁడు, రంభయు, వరుణకన్యకయు (పుంజికస్థలయు) తపఃప్రభావమునం జేసి తాముమున్నెట్లు చెప్పిరో యట్లె యయినది. ఋషివచన మెన్నఁటికి నబద్ధము గానేరదు. రాక్షసులారా! మీ రీశాపస్వరూపము నంతయుఁ దెలిసి, ఇప్పుడు పగవారిని గెలుచువిషయమై యెచ్చరికగలిగి యుండవలయును. మఱియు రాక్షసులు గోపురపార్శ్వములనుండు భటసంచారప్రదేశములందును, గోపురశిఖరములందును, చక్కఁగాఁ గొలిచియుందురుగాక. గాంభీర్యమం దప్రతిముఁడై దేవదానవులగర్వము లడంచుకుంభకర్ణుఁడు బ్రహ్మశాపమున నిద్రాపరవశుఁడై కీడ్పడియున్నాఁడు. అతని నిద్రలేపుఁడు' అనెను. మహాబలుండా రావణుఁడు, అట్లు ప్రహస్తుఁడు హతుం

డగుటయు, తాను పరాజితుఁడగుటయుం దలపోసి, కుంభకర్ణుఁడు భయంకరబలుఁడగుటను దలంచి, 'అవాంతరద్వారములందు జతనము గావింపుఁడు. వానరు లెక్కకుండునట్లు ప్రాకారము లెక్కి కాపుండుఁడు. నిద్రాపరవశుఁడై యున్న కుంభకర్ణుని లేపుఁడు. కుంభకర్ణుఁడు, నేను దుఃఖితుఁడనై చింతచేకలఁగి కోర్కియాడేఱక మేలుకొనియుండఁగా, కాలముచే తెలివికొట్టువడి యేచింతయులేక సుఖముగా తాను నిద్రపోవుచున్నాఁడు. ఇప్పుడే కాదు. * ఇట్లు ఒకప్పుడు తొమ్మిది నెలలును, ఒకప్పుడు ఆఱు లును, ఒకప్పుడు ఏడునెలలును, ఒకప్పుడు ఎనిమిది నెలలునుగా నిట్లెప్పుడును నియతిలేక నిద్రపోవుచుండును. † అతఁడు నేటి ముందునాఁటికి తొమ్మిదవనాఁడు,

---

* ఇట్లు నియతిలేక నిద్రపోవుటంబట్టియే యుత్తరకాండమున కుంభకర్ణుఁడు బ్రహ్మతో 'స్వప్తుం వర్షాణ్యనేకాని దేవదేవ మమేప్సితం' 'దేవదేవా! అనేక సంవత్సరములు నిద్రపోవుట నాకిష్టముగా నున్నది' అని నిదురించుకాల మింతయని గుర్తింపక వరమడిగినాఁడు. మీఁద రామునితో విభీషణుఁడు 'శయితా హ్యేష షణ్మాసా నేకాహం జాగరిష్యతి' 'వీఁడు ఆఱునెలల నిదురపోయి యంతటొక్కదినము మేలుకొనియుండును.' అన్నవచనము నిదురపోవు నాఱునెలలకేకాక తక్కిన నెలపక్షమునకును ఉపలక్షణమని తెలియును. లేక ఆఱునెలలకు తక్కువలేకుండ నిదురపోవుననియు నంతకంటె తక్కువకాలము నిదురించుటలేదనియు సూచించు నభిప్రాయమున నట్లు చెప్పియుండును. ఏడునెలలు ఎనిమిదినెలలు తొమ్మిదినెలలును నిద్రించినను వానిలో ఆఱునెలలన్ని యిముడుగినే యున్నదిగదా. లేక 'నవ సప్తదశాష్టౌ చ మాసాన్ స్వపితి రాక్షసః' అనిపాఠము. అప్పుడు 'దశాష్టౌ' అనుచో అష్టియఁగా అశనము. అనఁగా నాశనము. దశాష్టౌ=దశమాసములు నశింపఁగా (మిగిలిన) 'నవ ప్రమాసాన్' పదియాఱుమాసములు. అనఁగా పదియాఱుమాసములలో పదిమాసములు నశింపఁగా మిగిలిన యాఱుమాసములు నిదురించుచున్నాఁడని విభీషణునివచనమునకు సంగానుండుట తెలియును. లేక 'పఞ్చహైర్మాసాం స్త్రింపాద్యాహారస్య్రజన్తి పఞ్చహైర్మాసాం స్త్రింపశ్యన్తి అర్ధమాసైర్మాసాం స్త్రింపాద్యాహారస్స్యజన్తి అర్ధమాసైర్మాసాంస్త్రింపశ్యన్తి' ఇత్యాదులయిన మాసవికల్పములలో 'పఞ్చహైః' అని యాఱుదినములు కూడ మాసముగా శ్రుతి చెప్పుటచే అట్లొప్పిన 'నవమట్ సప్తదాష్టౌ చ మాసాన్' (9+6+7+8) అన్నట్లు ఈమాసములను కూర్పఁగా ముప్పది మాసములగుచున్నది. మాసమునకు ఆఱుదినములు చొప్పున ముప్పదిమాసములకు నూటయెనుబది దినములుగాఁగా అమావాస్య మొదలుకొని అమావాస్యవఱకుఁగాని పున్నమ మొదలుకొని పున్నమవఱకుఁగాని గణింపఁబడు ముప్పదిదినముల మాసములు ఆఱుగలుగుచున్నవిగాన విభీషణుఁడు చెప్పిన ఆఱుమాసములకు సరిపోవుచున్నవని తెలియును. యుం శ్రుతియంచెలి మదవామాసత్వపక్షమును జెప్పువారందురు.

† ఇందులకు 'మన్త్రయిత్వా ప్రసుప్తోఽయ మితస్తు నవమేఽహని' అనిమూలము. ఇటకొంపఱు 'ఏకాహంజాగరిష్యతి' అని కుంభకర్ణుఁడు నిద్రలేచినపిదప నొకదినమే మేలుకొనియుండునని విభీషణుఁడు నియమము చెప్పుటవలన మంత్రాలోచనము చేసినదినమునకు మఱుసటిదినమే కుంభకర్ణుఁడు నిద్రయారంభించినాఁడు. 'ఆజగామ ముహూర్తేన యత్ర రామస్సలక్ష్మణః' అని విభీషణుఁడు రావణుని సభనుండి ముహూర్తమాత్రమున రాముఁడున్నచోటికి వచ్చినాఁడనుటచే, మంత్రాలోచన దినముననే విభీషణుఁడు రామునియొద్దకు వచ్చెననియుఁ దెలియును. 'విభీషణే నాశు జగామ సంగమః' అని రాముఁడు విభీషణుని

అంతకు మునుపటిదినమున, సభలో నాలోచనముచేసి, నిదురపోయినాఁడు. కాన

తో శీఘ్రముగానే సమాగమమునొందెననుటచే విభీషణుఁడు వచ్చినవెంటనే రాముఁడు స్వీకరించెనని తెలియుచున్నది. కాన, రావణునిసభలోని మంత్రాలోచనము, విభీషణునిరాక, విభీషణస్వీకారమును, ఒక్కదినముననే జరిగినవి. ఈదినము మొదలుగా మూఁడుదినములు సముద్రప్రార్థనమునకై రాముఁడు దర్భశయనమునొందుట. పిమ్మట అయిదుదినములలో సేతుబంధనము. సేతువుగట్టి పూర్తియైన నాఁటి సాయంకాలమే సువేలాద్రినెక్కుట. ఆరాత్రియే సుగ్రీవ రావణులకు ద్వంద్వయుద్ధము. మఱునటిదినమున తుములయుద్ధము. ఆనాఁటిరాత్రి నాగపాశబంధమోక్షములును ధూమ్రాక్ష వజ్రదంష్ట్రాకంపన వధములును, అపలినాఁడు ప్రహస్తునివధమును రావణుని మకుటభంగమును. ఇట్లు రావణునిమకుటభంగమైన యాదినమొకటే; తుములయుద్ధము జరిగిన నుండునాఁడొకటి; సేతుబంధ మాదిగా సువేలాద్రి నెక్కుటవఱకు గలిగిన దినములయిదు. మంత్రాలోచన విభీషణాగమనాదు లయినదినము మొదలుగా దర్భశయన మున్నమూఁడుదినములలో రెండవదినము కుంభకర్ణునిద్రయారంభమగాన యందు రెండు దినములు. ఇట్లు మకుటభంగమయిన దినముతోఁగూడ తొమ్మిదవదినమునాఁడు కుంభకర్ణుఁడు నిదురించెనని చెప్పవలెను. ఇందిన్యము. ఎట్లన సువేలాద్రినెక్కిన నాఁటిరాత్రి పూర్ణచంద్రోదయమును వర్ణించుటచే సువేలమునెక్కినదినము పున్నమయగుట సిద్ధము. రావణుఁడు మరణించినదినము అమావాస్యయగుటయు స్పష్టము. ఇట్లు పూర్వపక్షులు చెప్పినచో పున్నమ సువేల మెక్కిన రెండవనాఁడు అనఁగా ద్వితీయయందే మకుటభంగమునగునుగాన రావణుఁడు అమావాస్యవఱకు పదునాలుగుదినములు యుద్ధము సేయుట చింతింపవలసినదగుచున్నది. వాస్తవముగ 'ఇతి' అనఁగా ప్రకృతియుద్ధమారంభించినదినమునుండి యని యర్థము. అదినమునువిడచి దానికి మునుపటిదినము మొదలుగా తొమ్మిదవనాఁడు నిదురించినాఁడు. దానికి మునుపటినాఁడు మంత్రాలోచనముచేసినాఁడు. ఇట్లు పున్నమనాఁడు సువేలారోహణము ప్రథమయందు యుద్ధారంభము. దీనికి మునుపటి తొమ్మిదవనాఁడు సప్తమి. సప్తమినాఁడు కుంభకర్ణుఁడు నిదురించెను; రాముఁడు దర్భశయనము నారంభించెను. షష్ఠియందు కుంభకర్ణునితో మంత్రవిచారము. నాఁడే విభీషణుఁడు వెడలివచ్చుట యని చెప్పవలెను. మఱియును గొందఱు 'సీతాపహరణమునకు ముప్పది మూఁడుసంవత్సరములు గడచినవి. పంచాశీతిరనుచు వనవాస వర్ణించుటంజేసి పదునాలుగవసంవత్సరము నారంభమైనది యవస్యాతయుక్తము. పదునాలుగవసంవత్సరమందు వాలివధము. దానికి పిమ్మట వర్షర్తువు వర్ణించుటచే ఆశ్వయుజము సీతాన్వేషణమునకై యుద్యోగించినటు స్పష్టము. స్వయంప్రభబిలమునందు బహుకాలముచెల్లెను. 'పుష్పితాగ్రాన్ వసంతాన్ తాన్ దదృశు ర్వివిధాన్ ద్రుమాన్' అని స్వయంప్రభబిలమునుండి వెడలివచ్చినంతనే, వసంతాదియగు ఫాల్గునమాసమునకు సూచకముగా వృక్షాగ్రములు పుష్పించుట చెప్పఁబడినది. కాని ఫాల్గునమాస శుద్ధత్రయోదశియందు హనుమంతుఁడు లంకాప్రవేశముచేసినాఁడు. 'స్థితః కకుద్మానివ తీక్ష్ణశృంగః' అను శ్లోకమున 'ప్రతిపూర్ణశృంగః' అని పూర్ణశృంగుఁడగు చంద్రునివర్ణించుట త్రయోదశియందే సంభవించును. ఏనాఁటిరాత్రి లంకయందు సీతను వెదకెనో యామఱునటిదినము ప్రాతఃకాలముననే లంకాదహనము' ఏలన 'అవశ్యమేవ ద్రష్టవ్యా మయా లంకానిశాక్షయే' 'నేను తెల్లవాఱఁగా లంకను దప్పక చూడవలయును' అని హనుమంతుఁడు తోఁటయందలి నిప్పుతో త్రిప్పఁబడినప్పుడు చెప్పెను. ఆనాఁడే తోఁడనే జాగులేక మరలుట యెట్లన సీత 'యదివామన్యసే వీర వసైకాహమరిందమ' అని యొక్కదినము నిలుమనట్లు వేడఁగా 'ఏవమాశ్వాస్య వైదేహీం హనుమాన్మారుతాత్మజః। గమనాయమతించక్రే' అని హనుమంతుఁడు తోడనే పయన

మిక్కిలి దినములు కానందున సులభముగా మేలుకొలుపవచ్చును. మహాబలుం

డగుటం దలంచెననియున్నది. ఆనాఁడు తెల్లవాఱఁగ లంకనుదహించినపిదప నాఁటి మధ్యాహ్నము నకు పూర్వమే అంగదాదులు మధువనభంగము గావించి రామునిఁ జేరిరి. ఎట్లన-ఆంజనేయుఁడు మరల సముద్రమును దాఁటునప్పుడు అరిష్టపర్వతము నెక్కుచో దానిని వర్ణించునెపమున 'బోధ్యమానమివ ప్రీత్యా దివాకరకరైశ్శుభైః' సూర్యుని మేలికిరణముల చేత మేలుకనుచున్నదానివలె' నని సూర్యోదయ సమయమును జెప్పి, పిదప అస్తమయమును జెప్పలేదు. ఆనాఁడే చతుర్దశీ శేషములోఁ గూడిన పున్నమయందే మధ్యాహ్నమున యుద్ధయాత్ర. 'అస్మిన్ ముహూర్తే సుగ్రీవ ప్రయాణమభిరోచయే । యుక్తో ముహూర్తో విజయః ప్రాప్తో మధ్యం దివాకరః' అని నాఁడు మధ్యాహ్నము యుద్ధయాత్రయని రాముఁడు చెప్పుటవలనం దెలియుచున్నది. 'ఏనాఁటియభిజిన్ముహూర్తమున యుద్ధయాత్రయో దాని మఱునటినాఁడే సముద్రతీరమున సేనవిడిసియుంట. ఎట్లన 'సాస్మ యాతి దివారాత్రం మహతీ హరివాహినీ' 'వానరసేన రేయుం బగలు దారి నడచినది' అని చెప్పి 'ముహూర్తం క్వాపినాసత' 'కొంచెము సేపయినను ఒక్కచోటను నిలువదయ్యె' నని చెప్పియుండుటం బట్టి మఱునాఁడే సముద్రతీరముఁ జేరి విడిసినదయ్యె. ఇదియిట్లుండ లంకను దహించిననాఁడే రావణుఁడు సభయందు మంత్రులతో కొంతయాలోచనము సేయుటం జెప్పి 'విసర్జయిత్వా తాన్ సర్వాన్ ప్రవివేశ స్వకం గృహమ్' 'వారినెల్ల వీడ్కొలిపి రావణుఁడు తనగృహమునకుం బోయెను' అని లంకాదాహదినము మొక్క వృత్తాంతమును ముగించి 'తతః ప్రత్యుషసి ప్రాప్తే' 'అంత తెలతెలవేగఁగా' ఇత్యాదులచే మఱునటినాఁడు ప్రాతఃకాలమున విభీషణుని రెండవయుపదేశమును జెప్పి యంత మంత్రివిచారమునకై రావణుఁడు కుంభకర్ణవిభీషణాదులతో సభను బ్రవేశింపఁగా విభీషణుని మూడవయుపదేశమును జెప్పి 'ఇత్యుక్త్వా పరుషం వాక్యం రావణం రావణానుజః' 'ఆజగామ ముహూర్తేన యత్ర రామః సలక్ష్మణః' అని లంకనుదహించిననాఁటికి మఱునటినాఁడే సముద్రతీరమునందు విభీషణుఁడు రాముని యొద్దకు వచ్చుటను వర్ణించుటచేతనుం గూడ ద్వితీయదినమున రాముఁడు సముద్రతీరమును జేరెనని తెలియుచున్నది. సముద్రతీరమును జేరినదినము శిష్టఫాల్గునపు పున్నమ. కావుననే 'ఉత్తరాఫల్గునీ హ్యద్య' అని నాలుగవసర్గమున యుద్ధప్రయాణమునదినము పున్నమతోఁ జేరినదిగాఁ జెప్పుట విరుద్ధముగాదు. సముద్రతీరము జేరిననాఁడు పున్నమతోఁ గూడినదనుట 'చండనక్రగ్రహంఘోరం క్షపాదౌ దివసక్షయే । చన్ద్రోదయసముద్ధూతం ప్రతిచన్ద్రసమాకులమ్' అని పగలు ముగియఁగా రాత్రితొలుతనే - అనఁగా సంధ్యాసమయముననే - చంద్రోదయమును జెప్పుటవలన సిద్ధము. సేనానివేశవృత్తాంతమును విభీషణాగమనవృత్తాంతమును ఒక్కదినముననే జరిగినవయ్యు వాక్యక్రమముగా వచ్చునదిగాన క్రమముగా వచింపఁబడెనవి. ప్రథమయందు రాముని దర్భశయనారంభము కుంభకర్ణుని నిద్రారంభము. మూఁడుదినములు రాముఁడు దర్భశయనమందుండెను. కనుక చతుర్థీ పంచమీ షష్ఠీ సప్తమీ అష్టమీ తిథులందు సేతుబంధము. అష్టమిరాత్రి సువేలారోహణము. సువేలమునందు 'పూర్ణచన్ద్రప్రదీపా చ నిశా సమభివర్తత' అనుటకు పూర్ణచంద్రునివంటి దీపములుగల రాత్రియని యర్థముకాని పూర్ణచంద్రుఁడుగల రాత్రియనికాదు. సుగ్రీవసేనయందు భేరీలు మొదలగువానివలె దీపములు మొదలయినవియు నుండఁగూడును. సువేలము నెక్కిన మఱునాఁడు పగటిపూఁట లంకను ముట్టడించుట. ఎలన 'తాం రాత్రిముషితాస్తత్ర సువేలే హరిపుంగవాః' 'లంకాయాం దదృశుర్వీరా వనాన్యుపవనాని చ' 'ఆరాత్రి వానరులు సువేలమునందు వసించియుండి లంకయందలి వనములను ఉపవనములను జూచిరి.' అనిచెప్పి యుభయుల యుద్ధము వర్ణింపఁబడినది గాన తెలి

దగు నాకుంభకర్ణుని శీఘ్రముగా మేలుకొలుపుఁడు. మహాబాహుండును సమస్త

యునది. అందును ప్రథమదినయుద్ధమున రాత్రి నాగాస్త్రబంధమోక్షాదులు జరిగెను. 'యుధ్యతామేవ తేషాంతు తదావానరరక్షసాం।రవిర స్తంగతో రాత్రిః ప్రవృత్తా ప్రాణహారిణీ' అని రాత్రియగుటను జెప్పి 'సాబభూవనిశాఘోరాహరిరాక్షసహారిణీ । తత స్తేరాక్షసా స్తత్ర తస్మిం స్తమసిదారుణే।రామమేవాభ్యవర్తంత' 'తంభీమవేగాహరయో నారాచైః క్షతవిగ్రహాః । అంధకారేణ దదృశుః' ఇత్యాదులచే ఆ రాత్రి చీఁకటి గ్రమ్మియుండునదిగా గుర్తించి 'శరంతరశరీరౌతౌ భ్రాతరౌరామలక్ష్మణౌ । క్రుద్ధేనేంద్రజితావీరౌ పన్నగైశ్శరతాంగతైః' ఇత్యాదులు అనఁగా నాగపాశబంధాదులు ప్రతిపాదింపఁబడినవి. ఆయర్ధరాత్రమందే వానరుల హర్షధ్వనికి కుపితుఁడై రావణుఁడు పంపిన ధూమ్రాక్షుఁడు జంబుమాలియుద్ధమును వారివధమును జరిగినవి. ఏలన వారియుద్ధమున పగటిపూఁటను దెలుపునదేదియుఁ గానరాదు. వానరులు హర్షమునొందుట పిమ్మటిదిగా నుండుటంబట్టియు రాత్రియే వారు వధింపఁబడిరని యూహ్యము. రాత్రిశేషమున వారిరువురు వధింపఁబడఁగా ద్వితీయదినమున అకంపనుని యుద్ధము. ఎట్లన-అకంపనుఁడు వెడలునపుడు 'అథనస్సదిశేచాపి దుర్నిమిత్తం సహస్రశః' అని దినము తేటగానుండియు మబ్బులు క్రమ్మినవఁబడినదని పగటిపూఁటకు సూచకమున్నది. అకంపనుఁడు వధింపఁబడిన యనంతరమే రావణుఁడు పూర్వాహ్ణముననే యూహించుట్టు తిరిగినాఁడు. అకంపనవధమునకుఁ బిదప వెనువెంటనే ప్రహస్తయుద్ధము.ఆనాఁటిమధ్యాహ్నమునందే జరిగెను. అయితే 'అన్యోన్యమభిసంరబ్ధా గ్రహాశ్చ న చకాశిరే' అని గ్రహములు ప్రకాశము మాయుటను జెప్పుటచే ప్రహస్తయుద్ధము రాత్రియందు జరిగినదన్నచో మీఁద దివాయుద్ధములందు పగటిపూఁటఁ దెలియరాని పదార్థములుగూడ చూపట్టుట చెప్పఁబడినది. రావణయుద్ధమందు 'ప్రాజాపత్యం చ నక్షత్రం రోహిణీం శశినః ప్రియాం।సమాక్రమ్య బుధ స్తస్థౌ ప్రజానామశుభావహః' ఇత్యాదులు పగటిపూఁట చెప్పఁబడినవిగాన దీనిబట్టి రాత్రిని గ్రహింపరాదు. ఆ ద్వితీయదినముననే రావణుని యపజయమును కుంభకర్ణు మేలుకొలుపుటయు కుంభకర్ణుని యుద్ధమును జరిగినవి. ఏలన కాలనిశేషమును గుర్తింపక పిదప అతిశీఘ్రముగా అనంతరమున జెప్పుట మధ్యాహ్నకృత్యమగు బ్రహ్మాస్త్రబంధనద్వితీయమోక్షమువందు కాలనిశేషమున జెప్పియున్నాఁడుగాన ఆనాఁడును నేకదినముననే జరిగినదని నిశ్చయింపఁదగును. మఱియు 'స ప్రవిష్టస్తదా కోట్యా వానరాణాం తరస్వినామ్। అహ్నః పంచమశేషేణ వల్లభేన స్వయంభువః' అని చూపట్టుచున్నదిగదా. ఇట 'అహ్నః పంచమశేషః' 'పగటియైదవశేషము' అనఁగా 'ప్రాతః సంగవ మధ్యాహ్న అపరాహ్ణః సాయ మిత్యమీ । ఏకస్యాహ్నః పంచభాగా విహితాః కాలచింతకైః' అన్నట్లు ప్రాతఃకాలము,సంగవము, మధ్యాహ్నము,అపరాహ్ణము, సాయంకాలము అని పగటికి నైదుభాగములుగలవు. అందు అయిదవభాగము సాయంకాలముగాన పంచమశేషమనఁగా సాయంకాలమే. ఆద్వితీయనాఁటిరాత్రి బ్రహ్మాస్త్రమోక్షమయినపిదప మరల లంకను ముట్టడించుటయు దానిని దహించుటయు కుంభనికుంభ యూపాక్షశోణితాక్ష ప్రజంఘాకంపన మకరాక్షవధములును జరిగినవి. 'తతో ఽస్తంగత ఆదిత్యే రౌద్రే తస్మిన్నిశాముఖే । లంకామభిముఖాః సోల్కా జగ్ముస్తే ప్లవగర్షభాః' అని రాత్రియందు కొరవులెత్తుకొని వానరులు పోయిరనుటచే నివియెల్ల నాఁటిరాత్రియే జరిగెననుట సిద్ధము. ఇట్లు రెండు నెండుదినములచేతి, మూలబలము ఇంద్రజిత్తు రావణుఁడునిత్వ తక్కినవ్యవహుల్లుగు రాక్షసులు హతులుకాఁగా మూఁడవదినము మొదలుగా మూఁడుదినములు ఇంద్రజిత్తుయుద్ధము. ఏలన 'అహోరాత్రైస్త్రిభిర్వీరః కథంచిద్వినిపాతితః' అని మూఁడు రేయుంబవలకు నింద్రజిత్తు గూల్పఁబడినాఁడని యున్నది. పిదప ఆఱవనాఁడు మూలబల

రాక్షసప్రధానుండును నగు నాకుంభకర్ణుఁడుమాత్రము నాయట్లు శాపగ్రస్తుఁడు గాఁడు గావున యుద్ధమునందు శీఘ్రముగానే వానరులను రామలక్ష్మణులను వధింపఁ గలఁడు. యుద్ధమునందు మహాధ్వజమువంబోలి సమస్తరాక్షసముఖ్యుండై యొప్పునీకుంభకర్ణుఁడు మూఢుఁడై గ్రామ్యసుఖమునం దగిలి యెప్పుడును నిద్రపోవుచున్నాఁడు. భయంకరమైన యీయుద్ధమునందు రామునివలన నపజయము నొందియున్న నాకు, కుంభకర్ణుని లేపుటవలన నెంతమాత్రము శోకముగలుగదు. 'అకాలమున లేపుట దగునా' యన్నచో, ఇట్టివ్యసనము ప్రాప్తించియుండఁగా సాహాయ్యముసేయ నుపయోగింపఁడేని, యాకుంభకర్ణుఁడు దేవేంద్రసమానపరాక్రముఁడై యుండియు నాకేమిప్రయోజనము" అనెను. రాక్షసేంద్రుఁడాడిన యామాటవిని రాక్షసులు అకాలమున నెట్లు లేపఁదగునని మిక్కిలియు వ్యాకులులై కుంభకర్ణుని గృహమునకుం బోయిరి. ఆరాక్షసులు, రావణాజ్ఞనుగొని కుంభకర్ణుని మేలుకొలు

వధము. నాఁటిసాయంకాలము మొదలుకొని రేయింబగలు రావణయుద్ధము. పదునాఱవదినమున రావణవధము. లేక 'అభ్యుత్థానం త్వమద్యైవ కృష్ణపక్షచతుర్దశీం। కృత్వా నిర్యాహ్యమావాస్యాం విజయాయ బలైర్వృతః' అని యిత్యాదిసందర్భములు రెండువిధముల యోజించుటకు శక్యమగుటంబట్టి సప్తమదినమందు రావణయుద్ధమనియు అష్టమదినము ప్రాతఃకాలమున రావణవధమనియు గ్రహింపవచ్చును. పూర్వామావాస్యయందు రావణవధము గావున అమావాస్యయందు రావణవధమని ప్రవాదము. ఇట్లుండఁగా 'రామరావణయోర్యుద్ధం సప్తరాత్రమవర్తత' అని రామరావణయుద్ధము ఏడురాత్రులు జరిగెననుట కేవల రామరావణులకుఁగాక రామునికి అతనిసైనికులకును రావణునికిని అతనిసైనికులకును గలిగెనని గ్రహింపఁగా సంగతమగుచున్నది. దీనివలన 'మంత్రయిత్వా ప్రసుప్తో౽యమితస్తు నవమే౽హని' అనుటయు నొప్పుచున్నది. (ఇతః) అనఁగా ఈదినమునుండి - నాకు మకుటభంగమయిన దినమునుండి, (నవమే౽హని) ఈదినమువిడిచి దీనికి మునుపటిదినమునుండి తొమ్మిదవనాఁడు, (మంత్రయిత్వా ప్రసుప్తః) ముందునాఁడు మంత్రాలోచనము వేసి, ఆనాఁడు నిద్రించినాఁడని యర్థము. కాఁబట్టి యీయుద్ధమంతయు పదునాలుగవసంవత్సరము కడపటిమాసమున జరుగవలసిన దగుచున్నది. అయితే సీతనుజూచి రావణుఁడు 'ద్వౌ మాసౌ రక్షితవ్యౌ మే యో౽వధిస్తే మయా కృతః' అని రెండుమాసములు గడువిచ్చియుండుటచే హనుమంతుఁడు లంకను ప్రవేశించినది పదియవమాసమని తేలుచున్నది. హనుమంతునిం జూచి సీతయు 'ద్వౌమాసౌ తేన మే కాలో జీవితానుగ్రహః కృతః। వర్తతే దశమో మాసో ద్వౌతు శేషౌ ప్లవంగమ' ఇత్యాదులు చెప్పటం జేసియు పదియవమాసమని తెలియుచున్నది. కాఁబట్టి యిది యెట్లు మునుపుచెప్పినదానిలో పొసఁగు నన్నచో ఇట్లుకాదు. సీత రెండుమాసములనుట, తానేచెప్పిన 'ఊర్ధ్వం మాసాన్న జీవేయమ్' నెలకుపయిగా జీవించియుండను' 'మాసాదూర్ధ్వం న జీవిష్యే త్వయా హీనా నృపాత్మజ' 'రాజకుమారా! నీవులేక మాసమునకుపైఁగా జీవించియుండను' అనువాక్యములకు విరుద్ధమగునుగాన రెండుమాసములనుట రావణుని యభిప్రాయమునుబట్టి చెప్పినమాటయేకాని వేఱుగాఁ గాదు. రావణుఁడు సీతను సాంత్వనము సేయుటకై యట్లుచెప్పినాఁడు. సీతయో జరగుచున్నమాసముచేత నే పదునాలుగవ సంవత్సరము పూర్తియగుటం దెలిసి మాసమునకుఁ పైఁగా బ్రతికియుండనని సమాచారము రామునకుఁ జెప్పుమన్నదిగాన యంతయు నొప్పియేయున్నది. గోవిందరాజీయము.

పుట్టకై తమశక్తి యెచ్చునట్లు, మాంసశోణితములను భుజించి కుంభకర్ణుఁడు మే
లుకొన్నపుడు అతని యాఁకటితాపము మొదలగునవి యుపశమిల్లుటకై గంధమా
ల్యములను భక్ష్యములను దీసికొని శీఘ్రమునం బోయిరి. మహాబలులగు నా
రాక్షసులు, పెద్దవాకిలి గలిగి నలుప్రక్కలను ఒకటిన్నరయామడ విరివిగలదై
రమణీయమై, కుంభకర్ణుఁడు పూసికొనియున్న చందనాదుల సర్వగంధములు నల్వా
రిగా గుబాళించుచు, గుహాకారముగా నున్న కుంభకర్ణుని గృహమునకుం బోయి
యతనినిట్టూర్పుల యురవడిచే వెనుకటికిఁ జిమ్మఁబడుచు నెట్టకేలకు నతికష్టమున
నెదుర్కొనిపోవుచు మహాప్రయత్నమున దానిని బ్రవేశించినవారైరి. ఆరాక్ష
సులు, అట్లు రమణీయమును మంగళద్రవ్యయుక్తమునై బంగారునేలకట్టుల రంగా
రుచున్న యాగుహను బ్రవేశించి యచ్చట భయంకరాకారుఁడై పరుండియున్న రా
క్షససింహునిఁ గుంభకర్ణునిం జూచినవారైరి. వాఁడును నిద్రాకాలపు వికారము
తోఁగూడినవాఁడై, నిదురించుచు నేలంగూలిన పర్వతమువలెఁ జూపట్టుచు మేలు
కొలుప నలవి గానిగాఢనిదురపాలయి యున్నకుంభకర్ణుని నొక్కటిగాఁజేరి, మేలు
కొలుపసాగిరి. ఆరాక్షసులు, దేహమంతయు నిక్కువెండ్రుకలు నెరసియుండ, నిట్టూ
ర్పులు విడుచుచున్న మహాసర్పముంబోలి వెడిదంపునూర్పులచే దిగులుగొలుపుచుఁ,
బరుండియుండియు భయంకరాకారుఁడై, భయంకరములగు నాసారంధ్రములును
పాతాళమువలె విశాలమై లోఁతుగానున్న నోరునుగలిగి, శయ్యపైని సమస్తావయవ
ములు దాఁకునట్లు పరుండి, నూరుద్రాక్షిలిన మేదోగంధములకంపు గొట్టుచు
నుండ, బంగారుబాహుపురులు నొసటఁగట్టి కిరీటంబుదాల్చి పగవారల నుక్కు
మడఁచు మహాబలుని రాక్షసశార్దూలుండగు కుంభకర్ణుని నాశ్చర్యమునఁ గొంత
సడవు చూచుచుండిరి. అంత మహాబలులగు నారాక్షసులు కుంభకర్ణునిముందట,
మిక్కిలియుఁ దృప్తికరములగు మాంసములను మేరుపర్వతమంతటిరాశిగాఁ బోసిరి.
ఆరాక్షససింహులు, కుంభకర్ణునిముందట, జింకలమాంసములను, మహిషమాంసము
లను, వరాహమాంసములను, నానావిధములైన యన్నములను యద్భుతములగు
రాసులుగా నుంచిరి. అంత దేవశత్రువులగు నారాక్షసులు కుంభకర్ణునిముందట
నెత్తురుకుండలును పలువిధములైన మద్యభాండములను నుంచిరి. అనంతరము
నకు మిక్కిలియుమేలైన చందనము దేహమంతయుఁ బూసిరి. దివ్యములై మంచి
వాసనలు గుబాళించుచున్న పూదండలచేతను నానావిధగంధములచేతను గుంభ
కర్ణుని దేహమంతయుఁ గప్పిరి. అంత నారాక్షసులు సుగంధధూపమునువేసి పరం
తపుఁడగు నా కుంభకర్ణునిం బొగడిరి. ఆరాక్షసులంత మాటిమాటికి మేఘములవలె
గర్జించిరి. చంద్రబింబములవలెఁ దెల్లనగు శంఖములను బూరించిరి. అందఱును జేరి
యొక్కపెట్ట బొబ్బగా నఱచిరి. అంతటికిని లేవకుండఁగా వారు కోపముగొని
బిగ్గఱ నఱచిరి. కుంభకర్ణునింగొట్టి యటునటుఁబట్టి కదల్చిరి. ఇట్లారాక్షసులు కుంభ

కర్ణుని మేలుకొలుపుటకై మహాధ్వనిని గావించిరి. పక్షులు శంఖభేరీధ్వనులను, పణవధ్వనులను, భుజాస్ఫాలనధ్వనులను, గర్జితధ్వనులను, సింహనాదములను విని భయమున దిక్కులన్నింటికిం బాఱి యచ్చటను భయము తీఱకుండుటచే ఆకాశమున కెగసి యందును దిగులుడుగనందున గొబ్బున నేలంబడినవయ్యె. మిక్కిలియుం గట్టపడి గావించిన చప్పుళ్లచేతను కటికినిదురపాలయి యున్న మహాకాయుఁడు కుంభకర్ణుఁడు మేలుకొనకుండుటను జూచి, అంత నా రాక్షసులు గుంపులుగొని గుదియలను రోఁకళ్లను గదలను నందటను చేకొనిరి. అప్పుడు రాక్షసు లుదగ్రులై, పర్వతశిఖరములచేతను, ముసలములచేతను, గదలచేతను, వృక్షములచేతను, అఱచేతులచేతను, గుదియలచేతను, పిడికిళ్లచేతను, నేలపయి సుఖసుప్తుండగు కుంభకర్ణునిం బ్రహరించిరి. ఆ రాక్షసులు బలవంతులయ్యును, కుంభకర్ణుని నిట్టూర్పుగాలిచేత నతనిముందట నిలువంజాలరయిరి. అంత భయంకరపరాక్రములగు నా రాక్షసులు, అప్పటికిని కుంభకర్ణుఁడు మేలుకొనకుండుటనుజూచి, మఱియు సన్నద్ధులకై దృఢముగా బ్రయత్నించిరి. అప్పుడు వారు రాక్షసులు పదివేవురుమంది తమ్ము బలసియుండ, కుంభకర్ణునిచుట్టును, మృదంగములును, పణవములును, భేరులును, శంఖములును, కుంభములును నేకకాలమున వాయించిరి. నల్లని కాటుకరాశివంటి యాకారముగల యా రాక్షసులు అట్లు కుంభకర్ణునిం గొట్టుచు, గర్జించుచు, నెంత మేలుకొలిపినను, అతఁడు మేలుకొనఁడయ్యె. వారందఱును తాము చేయు ప్రయత్నములచే నతనిని మేలుకొలుపంజాలకుండుటనుజూచి, యంత మఱియు గట్టినముగా మిక్కిలియు నధికమగు ప్రయత్నమును చేయనారంభించిరి. అంత వారు గుఱ్ఱములను లొట్టిపిట్టలను గాడిదలను ఏనుంగులను కొయ్యలచేతను కొరడాలచేతను అంకుశములచేతను గొట్టి కుంభకర్ణునిపైకిం దోలిరి. భేరులను శంఖములను మృదంగములను తమబలముకొలఁది వాయించిరి. మఱియు వారు తమబలమంతయు నెఱపి పెద్దకొయ్యలకొనలంగట్టిన ముసికోలలచేతను (ఎనిమిదిబుజముల కొయ్యలచేతను) గుదియలచేతను ముసలములచేతను కుంభకర్ణునిం బ్రహరించిరి. ఆమహాధ్వని, లంకయందలి పర్వతములు వనములు మొదలగు సమస్తప్రదేశములును, పట్టణమంతయును నిండి చెలంగినది. అప్పటికిని కుంభకర్ణుఁడు మేలుకొనఁడయ్యె. అంత నతనిచుట్టును, వేయిభేరులను మేలిబంగారుదండెలం గొని యొక్కటిగాఁ జేరి యేకకాలమున వాయించిరి. ఇంతమాత్రము చేసినను, బ్రహ్మశాపవశమున కటికనిద్రవశుఁడై యుండుటచే కుంభకర్ణుఁడు మేలుకొనకుండుటం జూచి భయంకరపరాక్రములైన యా రాక్షసు లందఱును మును పే కోపావేశము నొందియుండినవా రప్పుడు మఱియు నధికముగా కుపితులయిరి. కొందఱా రాక్షసుని మేలుకొలుపుటకై పిడికిళ్లం బొడుచుట మొదలగువానిచే పరాక్రమముం జూపిరి. కొందఱు భేరులను వాయించిరి. మఱికొందఱు మహాధ్వనిగా నార్చిరి. కొందఱు కుంభకర్ణుని తలవెండ్రుకలం బెఱికిరి. వేఱుకొందఱతని చెవులం గొఱికిరి. మఱి



1518. రావణునివారితెలు కుంభకర్ణుని నిద్రనుండి మేలుకొలుపుట.

కొంద ఱతని చెవులలో వందలకొలఁది కుండలనీళ్లు పోసిరి. అప్పటికిని మహానిద్రను జెందియున్న కుంభకర్ణుఁ డింతమాత్రము కదలమెదలఁడయ్యె. బలవంతులగు మఱి కొందఱు రాక్షసులు సమ్మెటలను గుదియలను కేలఁగొని, కుంభకర్ణుని తలయందును, ఱొమ్మునందును, ఇతరములయిన యవయవములందును గొట్టిరి. మహాకాయుఁడగు నా రాక్షసుఁడు, త్రాళ్లచేతను తోలు మొదలగు కట్లచేతను గట్టిగా బిగింపఁబడిన శతఘ్నులచేత నొడలంత నెంతకొట్టఁబడుచుండినను మేలుకొనఁడయ్యె. అంత వేయి యేనుంగులను నా కుంభకర్ణుని శరీరముపయిఁ దోలి త్రొక్కించిరి. అంతఁ గుంభకర్ణుఁడు మేలుకొనెను. అతని కా వేయి యేనుంగులు త్రొక్కఁగా జిన్నపురుగు మేనం బ్రాఁకులాడినట్లు తాఁకు తెలిసినది. అతఁడు మేలుకొన్నను లేచుటకై రాక్షసులు వేయుచున్న పర్వతశిఖరములచేతను వృక్షములచేతను దగిలిన పెను దెబ్బలను సరకుసేయక, నిద్రయుడిగి యాఁకటిచేఁ బీడితుఁడై యొడలు విఱుచుకొనుచుఁ దటాలున లేచెను. ఆ కుంభకర్ణుఁడు మహాసర్పములుంబోలె నిడుదలై పర్వతశిఖములుంబోలె బలుపుగలిగి వానివలెనే బలమునుంగలిగి వెలుంగు బాహువులను జాఁచి, బడబాముఖమువంటి నోరు దెఱచి, భయంకరముగా నావులించెను. అట్లు మాటికావలించునపుడు, పాతాళమువలెనున్న యతని నోరు, సావర్ణి మేరుపర్వతశిఖరాగ్రమునఁ జూడఁబడిన సూర్యబింబమువలెఁ బ్రకాశించెను. బలవంతుఁడగు నా కుంభకర్ణుఁడు, ఆవులింత విడుచుచు మేలుకొనెను. ఆవులింపఁగా పర్వతమునుండి గాడ్పు సుడిసినట్లు, అతని నిట్టూర్పు మిక్కిలి యురవడిగా వచ్చెనది. ఆ కుంభకర్ణుఁడు లేచునప్పుడు, నల్లనై యాభరణాలంకృతమగు నతని శరీరము, వర్షర్తువునందు వర్షించుచుండుటచే నల్లనై కొక్కెరలతోఁ గూడియున్న మేఘమువలెఁ బ్రకాశించినది. మండుచున్న నిప్పువలెఁ గ్రూరములై నిద్రవిడుచునప్పుడు మెఱుపులవలె చంచలించుచు మెఱయుచున్న యా కుంభకర్ణుని పెనుగన్నులు శనియు నంగారకుఁడును నను మహాగ్రహములు రెండునుంబోలె పరిపీడకములై చూడనొప్పినవి. అంత నా రాక్షసులు నానావిధములగు సమస్తభక్ష్యములను వరాహములను మహిషములను నర్పింపఁగా, మహాబలుండగు నా కుంభకర్ణుఁడు వానినెల్ల భక్షించెను. దేవేంద్రుని పగవాఁడగు నా కుంభకర్ణుఁ డపుడు, మాంసముదిని యాఁకలిదీర్చుచు, నెత్తురు ద్రావి దప్పియుడుపుచు, బానలకొలఁది మేదస్సును మద్యమును ద్రావెను. అంత రాక్షసులు కుంభకర్ణుఁడు లేచుటంజూచి మఱుఁగుపడియుండినవారలు అతఁడు తృప్తిపొందినాఁడని తెలిసి యొక్కువచ్చి శిరంబులువాంచి నమస్కరించి యతనిని బరివేష్టించి నిలిచిరి. అంత కుంభకర్ణుఁడు నిదురమబ్బుచేఁ గొంత తెఱచియుఁ గొంత తెఱవకయు నుండుటవలనఁ గలంకఁగొనియున్న కన్నులతో నాలుగుప్రక్కల చూపునిగిడ్చి, యా రాక్షసులనందఱను జూచెను. రాక్షససింహుఁ డా కుంభకర్ణుఁడు రాక్షసులనందఱ నాశ్వాసించి తన్నట్లు మేలుకొలుపుట కాశ్చర్యపడి వారిని జూచి 'మీ రెందుకొఱ కింత యక్కఱతో నన్ను లేపితిరి. రాక్షసరాజగు రావణునకు క్షేమమే కదా. అతనికి భయమేమియు లేదు

గదా. అటుగాదేని, యితరులవలన మహాభయముగలిగి యుండవలయును. ఇదినిశ్చ
యము. ఆభయము నివర్తించుటకొఱకే మీరింతవేగముతో నన్ను లేపితిరి. నేనిపుడు
రాక్షసరాజగు రావణునిభయమును నిర్మూలముచేసెదను. దేవేంద్రునయినను బడ
గూల్చెదను. అగ్నిహోత్రునయినను త్రుంచివైచెదను. అన్నయగు రావణుఁడు,
స్వల్పకారణమునుబట్టి నిద్రితుండగునన్ను మేలుకొలుపఁడు. కనుక నన్ను మేలుకొలు
పుటకుఁ గారణమును గలిగినది గలిగినట్లుగానే చెప్పుఁడు' అనెను. ఇట్లు మహాబలుఁ
డగు కుంభకర్ణుఁడు సంరంభించి పలుకుచుండఁగా రాక్షసరాజగు రావణునిమంత్రి
యూపాక్షుఁడు మోడ్పుఁగేలుగీలించి యతనితో 'రాజా! మాకెప్పుడుగాని దేవతల
వలన భయము గొంచెమేనియుఁ గలుగదు. మనుష్యులవలననే మాకిప్పుడు మిక్కిలి
యు భయముగలిగి గాఱియపెట్టుచున్నది. రాజా! మాకిప్పుడు మనుష్యులవలనఁ గలిగి
నంతభయము దైత్యులవలనను దానవులవలనను దేవతలవలననుగూడ నెప్పు
డును గలిగినదిలేదు. పర్వతాకారులగు వానరులు, లంకచుట్టును ముట్టడించి
యున్నారు. రాముఁడు సీతాహరణముచే సంతప్తుఁడై మాకింత జెసికం
పుభయమును గలిగించినాఁడు. మునుపు ఒక్కవానరునిచేత ఈ మహాపట్టణమం
తయు దగ్ధమయ్యెను. అక్షుఁడు చతురంగ బలసహితముగా హతుఁడయ్యెను.
దేవతలకెల్ల కంటకమై యొప్పు రాక్షసరాజు రావణుఁడునుగూడ యుద్ధ
మున సూర్యతేజుండగు రామునిచే మృతప్రాయుఁడను బుద్ధితో విడువఁబడినాఁడు.
రాక్షసరాజగు రావణునికి దేవతలుగాని దైత్యులుగాని దానవులుగాని, నేమిచే
యఁజాలరైరో, యట్టికార్యమును రాముఁడిప్పుడు చేసినాఁడు. రావణుఁడు బ్రతికి
యున్నాఁడోలేదో యనుసంశయమున యుద్ధమున నతనిని రాముఁడు వదలినాఁడు'
అనెను. ఆకుంభకర్ణుఁడు తనయన్న రావణుఁడు యుద్ధమునఁ బరాజయము నొందెనని
విరూపాక్షుఁడు చెప్పఁగావిని కోపంబున కన్నులగిఱగిఱం ద్రిప్పుచు 'యూపాక్షా!
నేనిప్పుడే వానరసైన్యమునంతటిని లక్ష్మణునిని రామునిని యుద్ధంబునఁ జంపివచ్చి
యటుపిమ్మట రావణునిఁ జూచెదను. వానరమాంసములచేతను వారిరక్తములచేతను,
రాక్షసులం దృప్తినొందించెదను. నేనే రామలక్ష్మణులనెత్తురు ద్రావనుందును'
అనెను. అట్లు గర్వించి కోపమున దుర్జయము వెచ్చుపెరుఁగ మాటలాడుచున్న
యాకుంభకర్ణుని వాక్యమునువిని, రాక్షసయోధముఖ్యుఁడగు మహోదరుఁడు చే
మోడ్పుగీలించి 'మహాబాహూ! నీవు రావణునొద్దకువచ్చి యతఁడు చెప్పనదివిని గు
ణదోషములు విమర్శించి, యటుపిమ్మట యుద్ధమున శత్రులం జయింపవచ్చును' అనె
ను. మహాతేజుండును బలవంతుఁడునగు కుంభకర్ణుఁడు మహోదరునిమాటనువిని
రాక్షసులు పరివేష్టించి వెంబడింప, రావణునిగృహంబునకుఁ బయనముగాఁ గోరె
ను. అంత రాక్షసులు, భయంకరములగు కన్నులును ఆకారమును పరాక్రమము
నుంగల కుంభకర్ణుని నిదురలేపి, వేగమున రావణునిగృహమునకుఁ బోయిరి. అంత

నారాక్షసు లందఱును బోయి, సింహాసనాసీనుండగు రావణునిం గని, చేమోడ్పు గీలించి, 'రాక్షససింహమా! నీతమ్ముఁడు కుంభకర్ణుఁడు నిదుర మేలుకొనియున్నాఁడు. అతనియొద్దను బోమ్మెదవా ? లేక యతని నిచ్చటికి రమ్మని చూచెదవా ? ఎట్లు సేసెదవు' అనియడిగిరి. కుంభకర్ణుఁడు నిదుర మేలుకొని యుండుటను విని రావణుఁడు సంతుష్టుఁడై వచ్చిన యారాక్షసులను జూచి 'నేను గుంభకర్ణు నిచ్చటఁ జూడఁగోరెదను. కాన యతనిని న్యాయము చొప్పునఁ బూజించి యిచ్చటికిఁ దోడ్కొనిరండు' అనెను. ఆరాక్షసు లట్లే యని చెప్పి యందఱును మరలవచ్చి రావణునాజ్ఞ చొప్పున కుంభకర్ణునితో 'సమస్తరాక్షసముఖ్యుండగు రాజు రావణుఁడు, నిన్నుఁ జూడఁగోరుచున్నాఁడు. కాన యతనియొద్దకుఁ బోవం దలంపుగొనుము. అన్నకు సంతోషము గలిగింపుము' అనిరి. మహాబాహుఁడును దుర్ధర్షుఁడునగు కుంభకర్ణుఁడు అన్నగారి యాజ్ఞను విని, యట్లే యని చెప్పి, శయనమునుండి లేచెను. అతఁడు సంతుష్టుఁడై ముఖము గడిగికొని, స్నానము చేసి మిక్కిలియు నలంకరించుకొని, దప్పిగొనుటచే బలవృద్ధిని గలిగించునట్టి మద్యమును శీఘ్రముగఁ దెమ్మని వేగిరపెట్టెను. అంత నారాక్షసులు రావణాజ్ఞచే నతివేగమునఁ బోయి నానావిధములయిన మద్యభాండములను దెచ్చి యాకుంభకర్ణునకు శీఘ్రముగా సమర్పించిరి. అతఁడు రెండువేలకుండల మద్యము ద్రావి రావణుసమీపమునకుఁ బోవఁ దొడంగెను. స్వభావముననే మత్తుండగు నతఁడు కొంతమత్తు మిక్కుటముగా నుండ, తేజంబును బలంబును దీపింప, సంతుష్టుఁడై, ప్రళయకాలయమునివలె ప్రకాశించెను. ఆకుంభకర్ణుఁడు రాక్షససమూహములతోఁ గూడి, యన్నయగు రావణునిగృహమునకుం బోవుచు పదన్యాసముల భూమి వడఁకునట్లు సేసెను. అతఁడు, సూర్యుఁడు కిరణములచే భూమిని బ్రకాశింపఁ జేయునట్లు, తన దేహకాంతిచే రాజమార్గమును వెలుఁగఁ జేయుచు, అందు నలుగడలఁ బౌరజనులు చేమోడ్పులు వరుసలుగాఁ గీలించి మ్రొక్క, దేవేంద్రుఁడు బ్రహ్మదేవునిగృహంబునకుం బోవునట్లు, రావణుని గృహంబునకుం బోయెను. లంక వెలుపల నుండునట్టి వానరులు, అప్రమేయాకారుఁడును బర్వతశిఖరసమానుండునునై రాజమార్గమునం బోవుచున్న యాశత్రుహంతను కుంభకర్ణుని తటాలునఁ జూచి యూథపతులయ్యును, మిక్కిలియు భయపడిరి. భయార్తులై వానరులు కొందఱు శరణ్యుండగు రాముని శరణుసొచ్చిరి. కొందఱు వ్యథనొంది నేలంబడిరి. కొందఱు వ్యథితులై దిక్కులకుం బరుగిడిరి. కొందఱు నేలంబరుండిరి. వానరులు పర్వతశిఖరాకారుండును, కిరీటియునై, దేహకాంతిచే సూర్యునింబోలి, పెరిఁగియున్న యద్భుతాకారముతోనున్న యాకుంభకర్ణునిం జూచి భయార్తులై యంతంత దిక్కులకుం బరుగెత్తిరి. ఇది యఱువదియవసర్గము.

—•—• రాముఁడు కుంభకర్ణునివృత్తాంతమడుగుట; విభీషణుఁడు చెప్పుట. •—•—

అంత మహాతేజుండును వీర్యశాలియు నగు రాముఁడు, కిరీటియు, మహాకాయుండు నగు కుంభకర్ణునిం జూచెను; మఱియు పర్వతమువలె నతిస్థూలశరీరము గలిగి మున్ను ఆకాశమున కడుగిడుచు దాని నాక్రమించుచున్న ప్రభుఁడగు నారాయణునివలెఁ జూపట్టుచు, నీటితోఁగూడిన మేఘమువలె నల్లనై, బంగారుబాహుపురులచే నలంకృతుఁడై యున్న కుంభకర్ణుని రాముఁడు ధనుర్ధరుఁడై మరల చక్కఁగా తేఱిపాఱఁజూచెను. ఆకుంభకర్ణునిం జూచి మరల నవ్వానరమహాసైన్యమంతయు పరుగెత్తినది. రాముఁడు పర్వతాకారుఁడగు నాకుంభకర్ణునిం జూచి వానరసైన్యము పరుగెత్తుటయుంగని, యాశ్చర్యమున విభీషణునిం జూచి 'లంకయందు పర్వతాకారుండై కిరీటముదాల్చి కపిలనేత్రములు గలిగియున్న వీరుఁ డొకఁడు మెఱుపులతోఁగూడిన మేఘముకైవడిం జూపట్టుచున్నాఁడే! ఇతఁడెవ్వఁడు? ఇతఁడు భూమికంతెయు ధ్వజమువలె నొక్కఁడు మిక్కిలియు గొప్పగాఁ జూపట్టుచున్నాఁడు. ఇతనిని జూచి వానరులందఱును, అంతనంతఁ, బరుగులు వాఱుచున్నారు. ఈగొప్పవాఁడెవ్వఁడు? రాక్షసుఁడా? అసురుఁడా! నాకు వివరింపుము. నే నిదివఱకిటువంటి మహాభూతమును నెప్పుడును జూచినది లేదు' అనెను. ఎట్టికార్యమును జుల్కఁగాఁ జేయునట్టి రాజకుమారుఁడు రాముఁ డిట్లడుగఁగా మహాప్రాజ్ఞుండగు నావిభీషణుఁ డతనితో "ఈతఁడు విశ్రవసునిపుత్త్రుఁడగు కుంభకర్ణుఁడు. యుద్ధమున యముని దేవేంద్రునినిం గూడ నోడించినవాఁడు, ప్రతాపశాలి. ఒడ్డుఁబొడవుకొలఁదిని, ఇంతటిరాక్షసుఁడు మఱియొక్కఁడు లేఁడు. రామా! ఇతనిచేత యుద్ధమున, దేవతలును, దానవులును, యక్షులును, పన్నగులును, రాక్షసులును, గంధర్వులును, విద్యాధరులును, కిన్నరులును, వేలకొలఁదిని గ్రమ్మివచ్చినను, భంగమునొందిరి. మహాబలుఁడగు కుంభకర్ణుఁడు, శూలపాణియై, వికటములగు కన్నులతో యుద్ధాగ్రమున నిలువఁగా, దేవతలును, నతనిఁగొట్టంజాలక 'ఇతఁడు త్రిలోకసంహారి యగు కాలుఁడే' యని భ్రమించిరి. మహాబలుండగు నీకుంభకర్ణుఁడు వరదానమునం గాదు; స్వభావముననే మిక్కిలి బలవంతుఁడుచుమీ. రావణాదులగు తక్కినరాక్షసోత్తములకెల్లను బలము వరప్రదానమునఁ గలిగినదగును. ఇతఁడు పుట్టినమాత్రముననే మహాబలుఁడై, యాఁకటిచే నలఁగి, మిక్కిలియుం బెక్కువేలప్రాణులను భక్షించెను. అట్లితఁడు ప్రజలనెల్లను భక్షించుచుండఁగా, వారు భయపీడితులై దేవేంద్రుని శరణుజొచ్చి, యావిషయము నతనికిం జెప్పిరి. ఆదేవేంద్రుఁడు, కుపితుఁడై తీక్ష్ణమయిన వజ్రాయుధముచే కుంభకర్ణునిం బ్రహరించెను. మహాబలుఁడగు కుంభకర్ణుఁడు, అట్లు వజ్రాయుధమునం గొట్టువడి, కొంతతడవు చలనము నొంది యంత కోపమున బిగ్గఱగా నార్చెను. మును పే భయపడి యున్న ప్రజలందఱును, ధీమంతుఁ డాకుంభకర్ణుఁడట్లు మిక్కిలియు నఱచుచుండుటను జూచి మఱియు భయముఁజెందిరి. అప్పుడు మహాబలుఁడగు కుంభకర్ణుఁడు కోపమున నైరావతముదంతము పెఱికి యింద్రుని

ఱొమ్మున నడిచెను. ఆయింద్రుఁడును కుంభకర్ణుని వ్రేటున మిక్కిలియు నలంగి కోపమున మండిపడెను. అంత దేవతలును బ్రహ్మర్షులును దానవులును, తోడనే యొక్కట విషాదమునొందిరి. దేవేంద్రుఁడు ప్రజలతోఁగూడ బ్రహ్మదేవునొద్దకుఁ బోయి, ప్రజలును దానును, కుంభకర్ణుని దుష్కార్యమును నాబ్రహ్మకుఁ దెలుపుకొనెను. ప్రజలను భక్షించుటయు, దేవతలను దిరస్కరించుటయు, ఋష్యాశ్రమముల ధ్వంసము సేయుటయుఁ, బరస్త్రీల నపహరించుటయు మొదలుగా కుంభకర్ణునిదుష్కృత్యముల నన్నిటిని జెప్పిరి. వారలా బ్రహ్మతో 'ఈకుంభకర్ణుఁ డిట్లే నిత్యమును బ్రజలను భక్షించుచుండునేని, ఇఁక స్వల్పకాలములోనే లోకమంతయు శూన్యము గాఁగలదు' అనిరి. ఇంద్రుఁడు దేవతాపురస్సరుఁడై చెప్పినదివిని, బ్రహ్మ రాక్షసులను రప్పించి వారిలోఁ గుంభకర్ణునిం గాంచెను. బ్రహ్మదేవుఁడుకూడ, కుంభకర్ణునిఁజూడఁగానే మిక్కిలి బెదరునొందెను. అట్లా బ్రహ్మ యీ రాక్షసునిం జూచి యూఱటమాటలతో సమీపమునఁ బెట్టుకొని 'విశ్రవసుఁడు లోకవినాశనమునకై నిన్నుఁ బుట్టించినాఁడు. ఇది వాస్తవము. కాఁబట్టి * నీవిది మొదలు, చచ్చినట్లుపడి నిద్రించుచుండఁగలవు' అనెను. అంత నా కుంభకర్ణుఁడు బ్రహ్మశాపముచేఁ గీడ్పడి ప్రభుండగు రావణుని యెదుటఁ బడెను. అంత రావణుఁడు మిక్కిలియుఁ దత్తఱపాటునొంది, బ్రహ్మదేవునిం జూచి 'బ్రహ్మదేవా! చక్కఁగాఁ బెరిఁగి బంగారువలె నింపు గొలుపు నొకవృక్షమును, ఫలించుకాలమున నఱకివేయునట్లున్నది. నీకు సొంత మునిమనుమఁడే యగు వానిని నిట్లు శపించుట న్యాయముగాదు. నీమాట యబద్ధము గాఁజాలదు. కనుక నితఁడు నిదురించుచునే యుండును, సందేహము లేదు. అయినను నితఁడు నిదురించుటకును మేలుకొనుటకును గాలనియమము నేర్పఱుపవలయును' అనెను. బ్రహ్మ రావణుఁడు చెప్పినదివిని, 'ఈకుంభకర్ణుఁడు † ఆఱుమాసములకుఁ దక్కువ లేకుండ నిదురపోవుచును నాఱునెలలకొకదినము మేలుకొనుచుండును. ఈవీరుఁడు ఆఱునెలలకొకదినము నిద్రలేచి, యాఁకలిగొని నోరుదెఱచుకొని భూమియందు సంచరించుచు క్రుద్ధుండగు నగ్నిహోత్రుండుంబోలె లోకములను భక్షింపఁగలఁడు' అనెను. రాక్షసరాజు రావణుఁడు నీదుపరాక్రమమునకు భయపడి, వ్యసనమునొంది, యిపుడు నిదురపోవుచుండిన కుంభకర్ణుని మేలుకొలిపెను. భయంకర పరాక్రముండయిన యీవీరుఁడు, నిజగృహమునుండి వెడలి మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై

---

* ఇదియే బ్రహ్మశాపము. ఇది కుంభకర్ణుఁడు తపస్సుచేసినపిదపఁ గలిగినది. మొదటనే కలిగిన యున్నచో చచ్చినట్లు పడి నిదురించువానికి తపస్సుచేయుట కలుగదుగాన తపస్సునకు పిదప కలిగినట్టే గ్రాహ్యము.

† ఇది మూలమున 'శయితా హ్యేవ షణ్మాసా నేకాహం జాగరిష్యతి' అని నిదురించుట యాఱునెలలని చెప్పినను, 'నవషట్సప్తచాష్టౌ మాసాన్' అని పూర్వము చెప్పఁబడియుండుటఁబట్టి ఆఱునెలలకుఁ దక్కువకాకుండ నని యర్థము గ్రాహ్యము.

వానరులను భక్షించుకొఱకు పరుగునవచ్చును. వానరు లిపుడు కుంభకర్ణునిం జూచి నంతనే వెవరి పరుగెత్తుచున్నారే! ఇఁక యుద్ధంబున వీఁడు క్రుద్ధుండై పోరొన్నచో వానరు లెట్లు వారింపఁగలరు. ‘ఇది యొక వెఱిబొమ్మయంత్రము పయికెత్తఁబడినది’ అని వానరులకెల్లను జెప్పవలయును. వార లిట్లుగాఁ దెలిసి యీవిషయమున నిర్భయులై యుందురు” అనెను. విభీషణుఁడు యుక్తియుక్తముగను సుముఖముగాను జెప్పినదివిని రాముఁడు అపుడు సేనాపతియగు నీలునింజూచి, ‘అగ్నిపుత్రా! నీలా! నీవుపోయి సమస్తసైన్యములను వ్యూహములుగాఁ దీర్చి, లంకయందలి ద్వారములను చర్యాస్థానములను, అనకట్టలనును, ఆక్రమించి యుండుము. యుద్ధసాధనములగు పర్వతశిఖరములను వృక్షములనును శిలలనును నిపుడే రాశిగా సేకరింపుము. వానరులందఱు పర్వతములు చేతంగొని ఖడ్గాద్యాయుధములను ధరించియుందురుగాక’ యనెను. వానరసేనాపతియగు నాకపికుంజరుఁడు నీలుఁడు, రాముని యాజ్ఞంగొని, యట్లె వానరసేనకాజ్ఞచేసెను. అంతఁ బర్వతాకారులగు గవాక్షుఁడును, శరభుఁడును, హనుమంతుఁడును, అంగదుఁడును, పర్వతశిఖరములను గ్రహించి, లంకాద్వారములకుఁ బోయి ముట్టడించిరి. రాముఁడు చెప్పినదివిని, జయశీలురును వీరులు నయినవానరులు, వృక్షములఁగొని నగరరక్షకై వెలుపలఁ దిరుగుచున్న శత్రుసైన్యములను మర్దించిరి. అంత నానాపర్వతంబు లెత్తికొన్న చేతులం బ్రకాశించుచుండు లంకాప్రాకారము దాపున నున్నయాయుగ్రవానరసైన్యము పర్వతమునకు సమీపమున భయంకరముగాఁ గ్రమ్ముకొన్న మహామేఘసమూహమువలెఁ బ్రకాశించెను. ఇది యఱువదియొకఁడవసర్గము.

రావణుఁడు తనయొద్దకు వచ్చిన కుంభకర్ణు ననునయించుచు రామునివలనం గలిగిన యాపదను జెప్పి యుద్ధరింపవలయునని ప్రార్థించుట.

మహాపరాక్రమవంతుఁడయి యెట్టివారికిని జయింప నలవి గాని రాక్షససింహుఁడా కుంభకర్ణుఁడు, అకాలమున లేచుటచే తీఱని నిదురచొక్కును మద్యపానమువలనిమత్తును చెలంగఁగా, వేలకొలఁది రాక్షసులచే పరివృతుఁడై, కాంతిఁ దేజరిల్లుచున్న రాజమార్గమును జేరి పౌరులు మేడలపయినుండి పుష్పవర్షము లపుడు గురియుచుండఁగాఁ బోయెను. అతఁడు, బంగారుకిటికీలచే నెఱసి, సూర్యమండలమువలె ధగధగ మెఱయుచు విశాలమును రమణీయమునై వెలయు రాక్షసరాజు రావణునిగృహమునుం జూచెను. అతఁ డప్పుడు సూర్యుఁడు మేఘసమూహమును బ్రవేశించునట్లు, రాక్షసేశ్వరుఁడగు రావణునిగృహమును బ్రవేశించి,

* దూరంబున మఱియొకకక్ష్యలో సింహాసనాసీనుఁడై యున్న యన్నను రావణుని, దేవేంద్రుఁడు ఆసనగతుండగు బ్రహ్మదేవునిఁ జూచునట్లు, చూచెను. అతఁడు రాక్షససమూహములు నెలసియున్న తన యన్నగృహమును బ్రవేశించుచుండఁగా అతని యడుగులిడుటకు భూమి వడఁకినది. ఆకుంభకర్ణుఁడు తనయన్నభవనమును బ్రవేశించి ద్వారమును దాఁటి లోపలం బుష్పకవిమానంబున నాసీనుఁడై దుఃఖంబున నున్నయన్నను గాంచెను. అంత రావణుఁడు, కుంభకర్ణుఁడు వచ్చుటంజూచి మిక్కిలి సంతుష్టుఁడై యాసనమునుండి దిగ్గన లేచి,యాసనము దాపునకుఁ దోడుకొనిపోయెను. అంత రావణుఁడు మరల పర్యంకమునఁ గూర్చుండినపిమ్మట, మహాబలుఁడగు కుంభకర్ణుఁడు, అన్నచరణములకు వందనముసేసి 'నేను జేయవలసినదేమి' అని యడిగెను. రావణుఁ డందులకు సంతుష్టుఁడై లేచి యతనిని గౌఁగిలించుకొనెను. అన్నయగు రావణుఁ డట్లు కుంభకర్ణునిఁ గౌఁగిలించుకొని తగుచొప్పున నభినందింపఁగా, కుంభకర్ణుఁడు సుందరమును దివ్యమునగు సింహాసనము నారోహించెను. అట్లపుడు మహాబలుండగు కుంభకర్ణుఁడు ఆసనగతుఁడై కోపంబునఁ గన్నెఱ్ఱఁబాఱి, రావణునిఁజూచి 'రాజా! నీవు నిద్రపోవుచున్న నన్ను, నింతయక్కఱతో నేల లేపితివి? నీ కిపు డెవ్వనివలన భయముగలిగినది. ఎవఁ డిపుడు మరణమునొందనున్నాఁడు; చెప్పు' మని యడిగెను. రావణుఁడు, క్రుద్ధుఁడై కూర్చున్న తమ్మునిఁ గుంభకర్ణునింజూచి కొంచెము కోపమునఁ గన్ను లించుక తిరుగుడువడఁగా 'బలవంతా! నీవు పరుండి యిప్పటికి చాల తొమ్మిదిదినములకాలమయినది. ఇట్లు సుఖమున నిద్రపోవుచు నుండుటచే నీవు రామునివలన నాకుఁ గలిగినభయము తెలియకున్నావు.ఇదె! బలశాలియగు దశరథకుమారుఁడు రాముఁడు, సుగ్రీవునితోను వానరసేనతోను గూడి, సముద్రమును దాఁటివచ్చి,మనలను సమూలముగా ఖండించుచున్నాఁడు. మూలబలమును ఛేదించుచున్నాఁడు. రాముఁడు సముద్రమునఁ దానుగట్టించిన సేతుమార్గమున నే సుఖముగా వచ్చి ఔరా! నా లంకయందలి వనములను నుపవనముల నన్నిటిని నొకటె వానరరూపమయినసముద్రమునాఁ జేసియున్నాఁడు! చూడుము. మనరాక్షసులు మేటినాయకులయినవారు వానరులచే యుద్ధమున హతులయిరి. నే నొకప్పుడును యుద్ధమున వానరవీరులలో నొక్కండయినఁ జచ్చి వానరసేన క్షీణించుటఁ జూడలేదు. ఇంతే కాదు.వానరు లింతకుమునుపు నొకప్పుడయినను నోటమి పొందినదియు లేదు. నీవు మహాబలుండవుగదే! ఇప్పు డిట్టిభయము పుట్టియున్నది. నీ విపు డీ వానరుల నెల్ల నాశము సేసి, యీలంకాపురమును గాపాడుము. ఇందులకొఱకే నిన్ను నిదుర లేపితిమి. నాయైశ్వర్యమంతయు క్షయించినది. లంకయందలి మేటిరాక్షసులందఱును హతులయి యిప్పుడు బాలురును వృద్ధులును మాత్రము శేషించియున్నారు. నేను ఈపట్టణమును నిట్లుండుటఁ దెలిసి యీ

* రావణునిగృహము, పుష్పకవిమానముగాన యది యున్నతమగుటచే దూరమునంగూడ నందున్నరావణుఁ డగపడెనని తెలియునది.

లంక నిపుడు రక్షింపుము. మహాబాహూ ! నీవు నీయన్నకుఁగా, నితరులకుఁ జేయ
నలవిగాని యీకార్యమును, గావింపుము. పరంతపా ! ఇదివఱ కెప్పుడయిన నేన
నీతో నిట్లు చెప్పినది లేదుగదా ? నీయందుమాత్రము నాకెప్పుడును మిక్కిలియు
స్నేహమును గౌరవమును గలదు. రాక్షసతిలకా ! దేవాసురయుద్ధములందు నీవు
పెక్కుమార్లు దేవతలను మాఱొడ్డి యోడించియున్నావు. అసురులనుగూడ యుద్ధ
మున జయించియున్నావు. నీపరాక్రమము భయంకరముగదే ! కాన నీవావీర్య
మునంతయు నిపు డవలంబింపుము. సమస్త ప్రాణులందును నీకు సాటియైన బల
వంతుఁ డెవ్వఁడు నగపడలేదు. నీకు యుద్ధమనఁగా ప్రియము. బంధువులయందును
మిక్కిలి ప్రీతిగలవాఁడవు. కనుక నాకు ప్రియమును హితమునయిన యీ యుద్ధ
మకార్యమును మనకిద్దఱకుం గల ప్రీతి కనురూపముగాఁ గావింపుము. మహావాయు
వులేచి,శరత్కాలమేఘంబును ధ్వంసము గావించునట్లు, నీవు నిజతేజంబున, శత్రుసై
న్యములఁ బటాపంచలు సేయుము' అనెను. ఇది యఱువదిరెండవసర్గము.



కుంభకర్ణుఁడు 'నేనును విభీషణుఁడును జెప్పినట్లు, రామునకు
సీత నియ్యవైతివి గాన యిట్టికీడు గలిగె'నని రావణు నుపా
లంభించుట; అందులకు రావణుఁడు కోపింపఁగాఁ
దానతనియిచ్చచొప్పున శత్రులను జయించు
నట్లు ప్రతిజ్ఞ సేయుట.

రాక్షసరాజగు రావణుఁడు విలపించుకొన్నట్లు చెప్పినమాటలనువిని, కుంభ
కర్ణుఁడు నవ్వి 'మునుపు మన మాలోచనము సేసినపుడు, ఏదోషముకలుగునని నిశ్చ
యించితిమో, యాదోష మిపుడు హితపరులయిన వారిమాటలను వినకపోవుట
వలన నిన్నుఁ జెందినది. శత్రువులవలన భయముగలుగునని మును మాలోచిం
చినవిపత్తే దాపరించినది. మహాపాతకులను నరకమునందే పాతము తప్పక పొం
దునట్లు, సీత నపహరించుటచే నీవు గావించిన పాపకార్యపు ఫలమును శీఘ్రముగ
నే నిన్నుఁ బొందినదిసుమీ. మహారాజా! నీవు కేవలము వీర్యగర్వమున, సీత నపహ
రించిన యీకార్యమును, అపహరించుటకుమునుపే మంచిదోకాదో యని యాలో
చింపవయితివి. దానివలన దోషముపుట్టుటయు విచారింపకపోయితివి. ప్రజల నేలు
నట్టియేరాజు కార్యమును దొడంగుటకు మునుపు చేయవలసిన యాలోచనాదులను
వెనుకను, వెనుక విచారింపవలసినకార్యములను ముందును, జేయునో యతఁడు
నీతిని అనీతిని దెలియనివాఁడు. తగనిదేశమునను తగనికాలమునను జేయఁబడిన
కార్యములు, దేశకాల వైకల్యమువలన విపరీతములై, మంత్రాధ్యయనాదులు
లేమివలన నపాత్రులయినవారిచే వేల్వఁబడిన హవిస్సులవలె,విఫలములగును.ఎవ్వఁడు

మంత్రులతోఁ జక్కఁగా నాలోచించి సిద్ధాంతము చేసికొని *యుత్తమము మధ్యమము అధమము అను మూఁడువిధములగు కర్మములను, వాని నారంభించుటకు వలయు నుపాయము, వానికి వలయు ద్రవ్యసంపత్తి, వానిని చేయఁదగిన దేశకాలవిశేషములు, వానికిఁ గలుగఁగూడిన విఘ్నములకు ప్రతికారము, వానిసిద్ధి, యను నీ యైదింటితోఁ బొందుపఱుచుటయందు కనుఁగలిగి కావించునో, యతఁడే నీతిమార్గమున వర్తించువాఁడు. అతఁడే నీతిఫలమును బొందును. ఎవ్వఁడు, బుద్ధిరొప్ప మంత్రులతోఁగూడి యాలోచించి సుహృదులతోఁగూడి విచారించి నీతిశాస్త్రము నతిక్రమింపక కార్యము నిర్ణయింపఁగోరునో, యారాజు నీతిమార్గమున వర్తించువాఁడు. రాక్షసేశ్వరా! పురుషుఁడు శాస్త్రమున విధింపఁబడియుండునట్లు ప్రాతఃకాలమున ధర్మమును మధ్యాహ్నమున నర్థమును సాయంకాలమునఁ గామంబును సేవింపవలయును. లేక ప్రాతఃకాలమున తత్కాలవిహితమగు ధర్మమును మధ్యాహ్నపు నర్థమును, మధ్యాహ్నమునఁ దత్కాలవిహితమగు నర్థమును, ప్రాతఃకాలపుధర్మమును, సాయంకాలమునఁ దత్కాలవిహితమగు కామమును మధ్యాహ్నపుధర్మమును నిట్లొక్కొక్కకాలమున రెండేసిధర్మములు జతలుగాఁగాని సేవింపవలయును. లేక, సాయంకాలమున తత్కాలవిహితమగు కామమును ప్రాతర్మధ్యాహ్నముల ధర్మార్థములును గా మూఁటింటిని సేవించునది; కాని అకాలమున వీనిని సేవింపరాదు. కేవలకామమునే సర్వకాలములందును సేవించువాఁడు పురుషాధముఁడే యగును. ఈమూఁటియందును శ్రేష్ఠమైన దానిని (ధర్మమును) విని యేరాజుగాని రాజంతటివాఁడుగాని యాచరింపనెఱుఁగఁడో †యతనిశాస్త్రశ్రవణమంతయు అనుష్ఠానమందు పర్యవసింపనందున వ్యర్థము. రాక్షసోత్తమా! ఎవ్వఁడు మనస్సును వశీకరించి, తత్తదుచితకాలమున శత్రువునొద్దకుఁబోయి ధనము సమర్పించుట యనుదానమును, మంచిమాటలు చెప్పుకొనుట యనుసామమును, వారలకును వారిపుత్రాదులకును భేదము పుట్టించుట యను భేదమును, పరాక్రమించి యుద్ధము సేయుట యనుదండమును, అను నీనాలుగింటిలో నొక్కొక్కటినిగాని యన్నిటిని మొత్తముగాఁగాని, వాని నిర్వహించుప్రకారమగు నయమును నిర్వహింపనిప్రకారమగు అనయమును, ధర్మార్థకామములను,

* తాను బలిష్ఠుఁడై శత్రువు దుర్బలుఁడై యుండునపుడు గావింపవలసిన యుద్ధము ఉత్తమకర్మము. తానును శత్రువును సమానబలులై యున్నపుడు గావింపవలసిన సంధి మధ్యమకర్మము. తాను దుర్బలుఁడై శత్రువు బలిష్ఠుఁడై యున్నపుడు కావించునానము అధమకర్మము. ఈ మూఁడుకర్మములను గూర్చి మంత్రులతో నాలోచించి వానికి నారంభించునుపాయ మిదియనియు పట్టు ద్రవ్యసంపత్తి యింతయనియు చేయవలసిన దేశకాలము లివియనియు విఘ్నములకు నివారణ మిట్టిదనియు, సిద్ధించువిధ మిదియనియు నిష్కర్షించుకొని చేయువాఁడే నీతిమార్గవిదుఁడని భావము.

† దీనిచే త్రివర్గమునందు శ్రేష్ఠమగుధర్మమును దిగవిడిచి, కనిష్ఠమగు కామము నాశ్రయించిన నీశాస్త్రశ్రవణము సముద్రఘోషమాత్రమే యైనదని సూచితము. గోవిందరాజీయము.

మంత్రులతోఁ జక్కఁగా నాలోచించి పూర్వోక్తములగు సమైక్యకాలముల మనస్సును వశీకరించి యెవఁడు సేవించునో వాఁడు లోకమున వ్యసనము నొందఁడు. ఏరాజు, అర్థతత్త్వములను జక్కఁగాఁ దెలిసిన మంత్రులతోఁ గూడి, తనకు మీఁద హితముగలుగునట్టి కర్తవ్యమేదో యకర్తవ్యమేదో యాలోచించి నిశ్చయించుకొని కర్తవ్యమునుమాత్రమే చేయునో యతఁ డీ లోకమున సుఖముగా *జీవించును. రాజవిషయ మటుండ మంత్రులగు వారెవ్వరనో, నీతిశాస్త్రార్థములను గురుముఖముగావిని తెలియక వేషమునకు పురుషులయ్యు, పశువులవలె ఆహార నిద్రాదులనుమాత్రమే తెలిసియుండునట్టివారు, రాజు భ్రాంతుఁడై రాజకార్యవిచారములందుఁ దమ్ము నాలోచనను చెప్పుటకై చేర్చుకొనఁగా, ఊహాపోహములు లేకయే వట్టిదిట్టతనమువలన నేమో పేలుదురుగాని యొప్పిదమయినదానిని నిశ్చయించిచెప్పరు. శాస్త్రముల నెంతమాత్రము దెలియని యామంత్రుల యహితవచనములను, అర్థశాస్త్రము దెలియనివారయ్యును, అఖండసంపదను గోరు రాజు లెంతమాత్రమును జేయరాదు. ఎవ్వరు తమకు శాస్త్రజ్ఞానములేక వట్టిదిట్టతనమువలన, వాస్తవమునకు అహితమయ్యును పయికి హితమువలెఁ దోఁచునర్థమును అక్రమముగాఁ జెప్పుదురో, వారు కార్యమును జెఱుపునట్టివారుగాన మునుపే పరీక్షించి తెలిసికొని వారిమాట వినకుండుటయేకాక వారిని మంత్రాలోచనమునకును జేర్చుకొనక వెలిగావింపవలయును. ఇట్టి దుర్మంత్రులగువారు అహితములను జెప్పుటమాత్రమే కాదు; ఉపాయజ్ఞులగు శత్రువులచే ప్రేరితులై రాజును నాశము సేయఁబూని, యతనికి ప్రయోజనమగువిషయమున విపరీతఫలముల నిచ్చుకార్యములనును నతనిచేఁ జేయింతురు; రాజు, అట్లు లంచముపుచ్చుకొనుట మొదలగువానిచే శత్రువులకు వశులై తన్నుండి వేఱుపడి, మిత్రులవలె నటించుచు, కార్యమునం దియుక్తులయి యున్న యామంత్రులను, మంత్రాలోచనకాలమున పలువిధములయిన మాటలాడి గుఱుతెఱుఁగవలయును. 'అసమర్థులయిన మంత్రులు విపరీతబుద్ధిగలవారయ్యు నేమిచేయఁగల' రందువా? నిపుణులగు శత్రువులు లంచము మొదలగువానిచే వశపఱచుకొనియున్న మంత్రులు, ప్రస్తుతమై యొక కార్యముండఁగా, అందులకు తగని కార్యములకుఁ దన్నుఁ బురికొలుపునపుడు, ముందు వెనుకఁ జూడక వెంబడినే వారుచెప్పినకార్యముల వెంటంబడి చపలుఁడై తోడనే వానిని రాజు గావించునేని, క్రౌంచపర్వతమున కుమారస్వామి గావించిన రంధ్రమును పక్షులు పొందునట్లు, శత్రువులు తాము రాజునం దాదుర్మంత్రులచేఁ గావించిన యాఛిద్రమునుగొని లోపలఁ బ్రవేశించి యతని నాక్రమింతురు. ఏరాజు మంత్రవ్యవహారాదులచే తనకు వంచనపరుఁ డయినవానిని దెలియక యట్లు

---

* నీవట్లు మీఁద హితమయినట్టి కార్యాకార్యము నాలోచింపనందున నీ కీర్తివ్యసనము సంభవించెనని భావము. గోవిందరాజులు.

తెలియమిచే దుర్మంత్రులను దొలఁగించుట మొదలగువానివలనఁ దనయొప్పటి స్థితిని రక్షించుకొనలేరక యుండునో, యతఁడు అనర్థములను బొందుటయేకాక, సింహాసనమునుండియు * భ్రష్టుఁడగును. ఈవిషయమునందు మనతమ్ముఁడు విభీషణుఁ డేమిచెప్పినాఁడో దానిని గావింపుము. అదియే మనకిపుడు హితమయినది. ఇంకను నీ కేదిచేయఁ గోరికగలదో దానినింజేయుము' అనెను. కుంభకర్ణుఁ డట్లు చెప్పినదివిని రావణుఁడు క్రుద్ధుఁడై కనుబొమలు ముడివడ నతనితో 'కుంభకర్ణా! నాకన్నఁ జిన్నవాఁడవగు నీవు, పూజనీయుఁడును ఆచారప్రవర్తకుఁడు నగు పెద్దవానివలెనిది, పూజ్యుఁడును ఆచార్యుఁడును పెద్దవాఁడునగు నన్ను శిక్షించుచున్నావేమి? నీతికాలము గడచిపోయినదిగాన యీమాటలవలన వట్టిప్రయాసమేకాని వేఱుఫలములేదు. కాన నీనిని జెప్పుటచే ప్రయోజనమేమి? నీతికి మీఱినయిప్పటికాలమునకు యుక్తమగు పరాక్రమము నెఱపుము. అనీతిని నీతిగా భ్రమించియో, మనస్సునఁ దెలివిపుట్టకుండుటనో, బలవీర్యమువలని గర్వముననో, చేయవలసినది చేయకపోయితిని. ఇకఁ జేయుటకును గాలము గడచినదిగాన, యట్లు చేయలేదని మాటిమాటికిఁ జెప్పుటవ్యర్థము. ఇప్పటికాలమున కేదియుక్తమో దానినే యిప్పుడు చేయుము. గడచినదానిని గుఱించి బుద్ధిమంతులు దుఃఖింపరు. పోయినది పోయినదేకాని మరలిరాదు. నీకు నాయందు నెయ్యముగలదేని, నీపరాక్రమము నీకుఁ దెలిసియున్నదేని, ఇప్పుడీ యుద్ధము అవశ్యము చేయవలసినకార్యమని నీకును దోఁచునభిప్రాయమేని, నాయపనీతివలనం గలిగినదోషమును నీపరాక్రమముచే సరిపెట్టుము. తాను పూనినప్రయోజనమునకు సహాయము గలుగునని తోఁచుటచే మనస్సుకలఁగి దీనుఁడై యున్నవానికి దగ్గఱనే యెప్పుడునుండి యరయుచట్టిస్నేహితుఁడే స్నేహితుఁడు. నీతిదప్పి తెగఁబడుచుండువారలకు సాహాయ్యముఁ జేయనేర్చినబంధువే బంధువు' అనెను. ఇట్లు తెగదెంపుగాను నిష్ఠురముగాను మాటలాడుచున్న రావణునిం జూచి యంతఁ గుంభకర్ణుఁ డితఁడు కోపమునొందెనని బొమముడిచేత నూహించి తెలిసికొని మృదువచనమున మెల్లగా నిట్లనియె. కుంభకర్ణుఁడు తనయన్న మీఁదుమిక్కిలి యింద్రియములు కలఁగి కుపితుఁడై యుండుటనుజూచి, మెల్లగా నతని నూఱడించుచు, 'రాక్షసరాజేంద్రా! ఈ సంతాపపడుటచాలు. కోపమునుగూడ దిగవిడిచి, † స్వస్థుఁడవై యుండుము. ‡ రా

---

* ఇంతవఱకు కుంభకర్ణుఁ డాడినమాటలం బట్టి 'కామవ్యసనములను దుర్మంత్రులవలన నీకీయాపద గలిగిన'దని రావణునకుఁ దెలుపుట తెలియునది. గోవిందరాజులు.

† ఇందులకు 'స్వస్థోభవితుమర్హతి' అనిమూలము. (స్వస్థః) స్వస్థుఁడవు అగుమని యర్థాంతరము దెలియునది.

‡ ఇందులకు 'నైతన్మనసికర్తవ్యం మయిజీవతి పార్థివ। తమహంనాశయిష్యామి యత్కృతేపరితప్యసే' అనిమూలము. అర్థాంతరము:—(మయిజీవతిసతి) నేను బ్రతికియుండఁగా (ఏతత్ మనసి నకర్తవ్యం) నీవీచింత మనస్సునఁ బెట్టుకొనవలదు. నేను జీవించునేని యపుడు నీవిట్లు మనస్సున చింత

జా! నేను బ్రతికియుండఁగా, నీవు 'భ్రమించితివో, తెలివిపుట్టకయో చేయుటకు యితి' నన్నచింత మనస్సున నుంచుకొనవలదు. నీ వెవ్వనినిమిత్తమై పరితపించుచున్నావో యారాముని నాశము సేసెదను. 'అయిన నిట్లేల చెప్పితి' వందువా? రాజా! సామాన్యమగు స్నేహమునుబట్టియు, విశేషించియు నన్నదమ్ముఁడవను నెయ్యమునబట్టియు, నీవు రోషముఁగొనియో హర్షముగలిగియో మఱి యేయవస్థయందుండినను గాని నీకు నేనవశ్యము హితమును జెప్పవలయునుగాన దానిని జెప్పితిని. * మిక్కిలి స్నేహముగలబంధువునకు నిట్టియాపత్కాలమునం జేయుటకు యుక్తమయినది శత్రువధము; ఆవధమును యుద్ధమునం గావించెదను జూడుము. † మహాబాహూ! ఇప్పుడ నేనుయుద్ధాగ్రమున రాముని లక్ష్మణునిని వధింపఁగా వానరసైన్యమంతయుఁ బరుగిడుచున్నయితమగుటను జూడుము. ‡ మహాబాహూ!-ఇప్పుడు నేను యుద్ధమునను౦చి, రాముని శిరస్సుఁ దేఁగా నీవుచూచి సుఖమునొందుము. సీత దుఃఖిత యగుఁగాక. § లంక

పెట్టుకొనవలదనుట. అనఁగా నేను జీవింపఁబోవుటయే లేదనిభావము. (యత్కృతే) ఏవానికొఱకు, (పరితప్యసే) వీఁడు సుఖముగా బ్రతికియుండి నాకార్యమును జేయఁడయ్యెనని పరితపించుచున్నావో, (తం అహంనాశయిష్యామి) (రామేణ) అట్టి నన్ను రామునిచేతఁ జంపించుకొనెదను! నీవు నేనుబ్రతికియుండియు నీకార్యమును జేయలేదనిగదా పరితపించుచున్నావు. నేను రామునిచేత నన్నుఁ జంపుకొనెదను. అప్పుల బ్రతికియుండియు నీకార్యమును తీర్పలేదని పరితపింపవు అని యర్థాంతము.

* ఇందులకు, 'సస్సృశంయస్తు కాలేస్మిన్ కర్తుంస్నిగ్ధేనబన్ధునా । శత్రూణాంకదనంపశ్య క్రియమాణంమయారణే' అని మూలము. అర్థాంతరము:—ఇట 'శత్రూణాంకదనం' శత్రువులయొక్క చంపుటను, శత్రువులు నన్నుఁజంపుటను జూడుమని యర్థాంతరము.

† ఇందులకుమూలము. 'అద్యపశ్యమహాబాహో మయాసమరమూర్ధని । హతేరామేసహభ్రాత్రా ద్రవన్తీంపరవాహినీమ్' (హేపర) ఓయన్నా, (మయాసహసమరమూర్ధనిహతేసతి) నాతో యుద్ధమునందు నీవు యుద్ధాగ్రమున హతుఁడవు కాఁగా, (రామే)రామునినిమిత్తమై, (ద్రవన్తీం) పయినెత్తివచ్చుచున్న, (వాహినీంపశ్య) వానరసేనను జూడుము. నీవును నేనును యుద్ధమున హతులముకాఁగా వానరసైన్యము రామునికొఱకు మనలంకపయి నెత్తివచ్చుటను జూడుమని యర్థాంతరము.

‡ ఇందులకుమూలము. 'అద్యరామస్యతద్దృష్ట్వా మయానీతంరణాచ్ఛిరః । సుఖీభవమహాబాహో సీతాభవతుదుఃఖితా' అర్థాంతరము.—(మయాసహరామస్య రణాత్ హేతోః) రామునకు నాతోడ యుద్ధముకలిగినకారణమున—రామునకును నాకును యుద్ధముకలుగుటచే ననుట, (ఆనీతం) దూరముగఁ జిమ్మఁబడిన, (శిరః) నాశిరస్సును, (దృష్ట్వాసుఖీభవ) చూచి సుఖమునొందుము. అప్పుడు నాయందు నీకుఁగలకోపము తీరిపోవునుగాన నెమ్మదినొందుదువనుట, (సీతాదుఃఖితాభవతు) సర్వలోకమాతయగుటచే సీత నామరణమునకు దుఃఖించునని యర్థము.

§ ఇందులకుమూలము. 'అద్యరామస్య పశ్యన్తు నిధనం సుమహత్ప్రియం । లఙ్కాయాం రాక్షసాస్సర్వే యేతేనిహతబాన్ధవాః' అర్థాంతరము. (రామస్యనిధనం) రామునియొక్క నావధమును-రాముఁడు నన్నువధించుటను, (యేనిహతబాన్ధవాః తే రాక్షసాఃపశ్యన్తు) బంధువులఁబాసిన రాక్షసులు చూతురుగాక. 'న దుఃఖం పంచభిస్సహ' 'అయిదుమందితోడ ననుభవించుదుఃఖము దుఃఖముగాదు' అను

యం దింతవఱకు తమతమబంధువులు హతులగుటచే వారిని బోఁగొట్టుకొనియున్న రాక్షసులందఱును, తమకు మిక్కిలియు సంతోషకరమయిన రాముని వధమును నిప్పుడు చూతురుగాక. * ఇప్పుడు యుద్ధమున స్వబంధువులు హతులగుటవలన దుఃఖితులయియుండు రాక్షసులకు యుద్ధమున శత్రువును నాశముసేయుటచేఁ గన్నీళ్లు తుడిచి సుఖముగావించెదను. ఇప్పుడు పర్వతాకారుఁ డగువానరోత్తముఁడు సుగ్రీవుఁడు, నెత్తుటందోఁగి సూర్యకాంతితోఁ గూడిన మేఘమువలెఁ జూపట్టుచు యుద్ధభూమిం బడియుండఁగాఁ జూడుము. † అనఘా! రాముని వధింప నువ్విళ్లూరుచున్న యీ రాక్షసులును నేనును రక్షించుచుండఁగా, నిన్నిపుడు రాముఁ డెట్లు వధింపఁగలఁడు? ‡ రాక్షసాధిపా! రాముఁడు నన్ను ముందు వధించిననే పిమ్మట నిన్ను వధింపఁగలఁడు. నాకో బ్రతికియుండఁగా శత్రుపరిభవమువలన పరితాప మొకప్పుడును గలుగనేరదు. నన్నొకఁడును జంపఁజాలఁడు. నేను జావకుండఁగా నీకు భయమెక్కడిది? పరంతపా! అసమానపరాక్రమశాలీ! ఇప్పుడే యథేచ్ఛముగా నాకు యుద్ధమున కనుజ్ఞ యొసఁగుము. యుద్ధమునకుఁ బంపఁదగినవాఁడు నాకన్న నితరుఁ డెవ్వఁడును నీకు లేఁడు. బలవంతా! నీశత్రువుల నందఱను నేను వధించివచ్చెదను. ఇంద్రుఁడుగాని, యముఁడుగాని, అగ్నివాయువులుగాని, కుబేరవరుణులుగాని, వచ్చినను వారలతోనుంగూడ యుద్ధముసేసెదను. పర్వతమంతటి పెనుకాయముగలిగి, తీక్ష్ణము

వ్యాయమున ఆరాక్షసులు తమబంధువులచావువలని దుఃఖముతోఁగూడ, నాచావువలన నావారి దుఃఖమునుగూడఁ జూచిరేని వారికి దుఃఖ మంతఁగాఁ దోఁపదని భావము.

* 'అద్యశోకపరీతానాం స్వబన్ధువధకారణాత్ । శత్రోర్యుద్ధవినాశేన కరోమ్యస్రప్రమార్జనమ్' అనిమూలము. అర్థాంతరము:—(శత్రోః) శత్రుఁడగు రామునివలన, (యుద్ధవినాశేన) యుద్ధమున నేను జచ్చుటచేత, (శోకపరీతానాం .. ప్రమార్జనమ్) బంధువులు చచ్చుటచే శోకముపాలయినవారి కన్నీళ్లుతుడిచెదను-అనఁగా పూర్వశ్లోకమునఁ జెప్పినట్లు బంధువులు చచ్చినవారిదుఃఖము, నేనుజావఁగాఁ గలిగిన నావారిదుఃఖమునుజూడఁగా తీఱిపోవునని భావము.

† 'కథంత్వాం రాక్షసైరేభి ర్మయా చ పరిరక్షితః । జిఘాంసుభిర్దాశరథిం వధ్యసే త్వమిహానఘ' అని మూలము. అర్థాంతరము—(జిఘాంసుభిః) చంపవలయునని కోరిక మాత్రముగల రాక్షసులచేత-పరాక్రమమునకు సమర్థులుగానివారిచేత ననుట, (కథం పరిరక్షితః) ఎట్లు రక్షింపఁబడఁగలవు. చంపఁబడుదువే యనియర్థము.

‡ ఇందులకు 'అన్యపూర్వం హతే తేన మయి త్వాం హన్తి రాఘవః । నాహమాత్మని సన్తాపం గచ్ఛేయం రాక్షసాధిప' అనిమూలము. అర్థాంతరము—(అహం) నేను, (ఆత్మనివిషయే) నావిషయమై, (సన్తాపంనగచ్ఛేయం) సంతాపము నొందనేరదు. నేను వధింపఁబడుటకు దుఃఖింపలేననుట. అయితే, (మయిహతేసతి) నేను హతుఁడుకాఁగా, (అథ) పిమ్మట, (రాఘవస్త్వాంహన్తి ఇతి సన్తాపంగమిష్యామి) రాముఁడు నిన్నుఁజంపునని సంతాపపడుచున్నానని యర్థాంతరము. అనఁగా నేనురామునిచే హతుఁ డగుటకు నాకు దుఃఖములేదు. నేను హతుఁడయినపిమ్మట రాముఁడు నిన్నువధించుననియె నాకు దుఃఖముకలుగుచున్నదని భావము. గోవిందరాజులు.

లయిన కోటులతోఁగూడి, వాఁడిశూలమును దాల్చి నేను సింహనాదము సేయుచుఁ దలపడఁగా, దేవేంద్రుఁడుగూడ భయపడి పాఱిపోవునే! అట్లుంగాక నే నాయుధమును విడిచి వట్టిబాహుబలముచే పగవారినిబట్టి ప్రహరింపఁగా, బ్రతుకఁగోరినవాఁ డెవ్వఁడు ను నాయెదుట నిలువశక్తుండుగాఁడే! నాకు శక్తిగాని, గదగాని, ఖడ్గముగాని, వాఁడి బాణములుగాని యేవియు నక్కఱ లేదు, కోపమున నురవడించితినా, వజ్రాయుధ ధరుఁడగు నింద్రుఁడయినను వట్టిచేతులచేతనే వధించిపుత్తును. ఆరాముఁడు నాపిడికిటి పోటు నురవడికిం దాళఁగలఁడేని యటుపిమ్మట నతనిబాణసమూహములు నానెత్తురుఁ ద్రాఁగఁగలవు. నా పిడికిటిపోటునకే తాళఁడే! నానెత్తు రెట్లు వానిబాణములు త్రాగఁగలవు. రాజా! నేనుండఁగా నీవేల యిట్లు చింతచేఁ గుందుచున్నావు? నేను నీపగ వారిని రూపుమాపుటకై పోవ నుద్యుక్తుఁడనై యున్నాను. * రాజా! రాముని వలని భయమును విడువుము. నేనిప్పుడు యుద్ధమునందు రామునిని లక్ష్మణునిని మహాబలుఁడగు సుగ్రీవునిని లంకను దహించి రాక్షసుల ననేకులం జంపిన హనుమంతునిని వధించిపుచ్చెదను; యుద్ధమునకు వచ్చియున్న తక్కిన వానరులనందఱను వధించెదను; మఱి యెవ్వరికిని బడయఁదరముగాని మహాయశస్సు నీకుఁ గలిగింపఁగోరి నాను. రాజా! ఇంద్రునివలనఁగాని బ్రహ్మవలనఁగాని భయముగలిగినను దానినిగూడఁ బోఁగొట్టెదను. నేను క్రుద్ధుఁడనయి తేఱిచూచితినా, దేవతలుగూడ నేలం బడిపోవుదురు. యమునింగూడ నడంచిపుత్తును. అగ్నిహోత్రునిఁగూడ భక్షించివైతును. సూర్యుని నక్షత్రములఁగూడ నాకాశమునుండి నేలం బడవేయుదును. దేవేంద్రుని వధించెదను. సముద్రమునంతయుఁ ద్రాఁగివైచెదను. పర్వతములను జూర్ణము గావించెదను. భూమిని బ్రద్దలువాఱఁ జేసెదను. ఇప్పుడు భూతములన్నియు నలుగడల భక్షింపఁబడుచున్నవై బహుకాలముగా నిదురపోవుచుండిన కుంభకర్ణుని పరాక్రమ మును జూచుఁగాక. ఈ మూఁడులోకములును జేరి నాకొక్కపూఁటగూహారమునకే చాలవు. ఇఁక నాతో యుద్ధ మెట్లు చేయును? † నేను రామునిఁ జంపి నీకు పయి పయిని గుప్పఁగూరఁగా సుఖమును గలిగింపవలయునని పోవుచున్నాను. రామునిని లక్ష్మణునిని జంపి వానరోత్తముల నందఱను బట్టి భక్షించెదను. నీవు నీయిచ్ఛ

* 'ముంచ రామాద్భయం రాజన్ హనిష్యామీహ సంయుగే । రాఘవం లక్ష్మణం చైవ సుగ్రీవం చ మహాబలమ్... అసాధారణ మిచ్ఛామి తవ దాతుం మహద్యశః॥' అనిమూలము. అర్థాంతరము—(రామాత్ భయం) అస్తి అని శేషము. రామునివలన భయముగలిగి యున్నది. [రాఘవంలక్ష్మణం... హనిష్యామి (ఇతిఏతత్) ముంచ] రామలక్ష్మణాదులను జంపఁగలననుమాట విడువుము. వారిని నేను జంపలేననుట. (తవమహద్యశః) నీయొక్క గొప్పకీర్తిని, (దాతుం) ఖండించుటకు, (ఇచ్ఛామి) కోరుచున్నానని యర్థము.

† 'వధేన తే దాశరథేస్సుఖార్హం। సుఖం సమాహర్తు మహం వ్రజామి' అనిమూలము. (తేవధేన) నీవధముచేత- నీవు వధమునొందుటచేత, (దాశరథేః సుఖం... వ్రజామి) రామునికి సుఖముగలిగించుటకై పోవుచున్నానని యర్థాంతరము.

గొలఁదిని, క్రీడింపుము. * మేలయిన మద్యమును త్రాగుము. వలయు పనులం జేసికొనుము. తుందుడుకు మానుము. నేనిప్పుడు రాముని యమపురమునకుఁ బంపఁగానే, యిఁక సీత చిరకాలము నీకు వశమై యుండఁగలదు' అనెను. ఇది యఱువది మూఁడవసర్గము.



మహోదరుఁడు కుంభకర్ణుని భర్జించుట.

పెద్దకాయమును మిక్కిలి బలమును పెనుబుజములును గలిగి జడులాడరానివాఁడై యున్న కుంభకర్ణుఁడు చెప్పినమాటనువిని మహోదరుఁడతనితో "కుంభకర్ణా! నీవు గొప్పకులమునఁ బుట్టినవాఁడవయ్యును నీకు బుద్ధి యల్పముగానున్నది. నీవు కేవలము దిట్టఁడవేకాని శాస్త్రజ్ఞుఁడవు గావు; మఱియు గర్వితుండవు. కావున నీ కేకార్యమందుఁగాని చేయవలసినమంత్ర మిది యని యెఱుఁగనేరవు. 'రాజు పరాక్రమగర్వమున ముందు పుట్టుదోషమును విచారింపఁడయ్యెననియు నయానయము లెఱుఁగఁడనియుఁ' జెప్పితివి. కుంభకర్ణా! రాజునకు నయానయములు తెలియకపోలేదు. నీవు పసితనమువలనఁ గేవలము దిట్టఁడవై యిట్లు చెప్పఁగోరుచున్నావుగాని శాస్త్రజ్ఞానముచేతఁగాదు. రాక్షసతిలకుఁడు రావణుఁడు విక్రమాదిమంత్రములకుఁ దగినదేశమును కాలమును, తగనిదేశమును కాలమును, వేఱువేఱ తెలిసికొనినవాఁడు గావున తనకును శత్రువులకును గలవృద్ధిని క్షయమును సమత్వమును చక్కఁగా నెఱుఁగును. కాన యతఁడు దేశకాలవిభాగాదులు తెలియనివాఁడన్నది యుక్తము గాదు. కేవల శౌర్యమునుమాత్రమే యవలంబించి, యల్పమగు బుద్ధిగలిగి, పెద్దలను సేవింపనట్టి కుత్సితునికిని జేయరానటువంటికార్యమును బండితుఁ డెవ్వఁడు చేయును? ఎవ్వఁడును జేయఁడే. ఇఁక రావణుఁడు చేయుఁడని చెప్పనేల? నీవు ధర్మార్థకామముల కొక్కొక్కటికిని వేఱువేఱు ఫలములు నియముగాఁగలవనియు, ధర్మమునకు మంచిఫలమును అధర్మమునకు చెడుఫలమును నియతముగాన సీత నపహరించినయధర్మమున కిట్టిఫలము గలిగెననియుఁ జెప్పుచున్నావే. ధర్మార్థకామములకు వేఱువేఱ యయ్యేఫలమే నియతమని కలరూపునఁ దెలియుటకు, నీకుఁ బ్రమాణ మేమియున్నది?

---

* ఇందులకు 'రమస్వ కామం పిబ చాగ్ర్యవారుణీం। కురుష్వ కృత్యాని వినీయతాం జ్వరః। మయాద్య రామే గమితే యమక్షయం। చిరాయ సీతా వశగా భవిష్యతి' అనిమూలము. అర్థాంతరము— 'రమస్వ-పిబ-కురుష్వ' ఇత్యాదులందు కానవు. 'గమితే యమక్షయం' అనుచో 'గమితా+ఇయం+అక్షయం' అని ఛేదము. (రామే విషయే) రామునివిషయమున, (అక్షయంగమితా) ఎప్పుడును పొందింపఁబడిన—రామునితోఁ గూర్పఁబడిన (ఇయంసీతా) ఈసీత, రామునికి చిరకాలము వశమైయుండునని భావము. గోవిందరాజులు.

*నమియు లేదుగదా. స్వర్గనరకరూపము లగునట్టిఫలములకును కర్మములే సాధనములు; కాని యీకర్మసమూహములో పుణ్యకర్మములకే మంచిఫలమనియు పాపకర్మములకే చెడుఫలమనియు లేదు. మిక్కిలి పాపకర్మములకుఁగూడ మంచియే ఫలమగుచున్నది. ధర్మమును అర్థమును, అధర్మమును అనర్థమును ఈ నాలుగును శ్రేయస్సునే కలిగించుచున్నవి. అయినను అందు అధర్మమునకును అనర్థమునకును ఒకానొకప్పుడు వ్యసనము ఫలమగుట కలదు. కాన యీరెంటికి మంచియు వ్యసనమును రెండును ఫలము లగునే కాని వ్యసనమే ఫలమని చెప్పుట సరిగాదు. ధర్మాధర్మములకు ఫలనియమము లేమి యటుండనీ. పురుషులు ఇహలోకమున కుపయోగించు విహితకర్మమును పరలోకమున కుపయోగించు విహితకర్మమును జేయుచున్నారు; వానివలని ఫలములను ననుభవించుచున్నారు. అట్లు విహితకర్మములను జేయక తనయిచ్ఛ (కామము) చొప్పున కర్మము లాచరించువాఁడును మంగళకరములగు కర్మఫలములను బొందుచున్నాఁడు. కనుక విహితకర్మమే శుభప్రదమనియు నిషిద్ధకర్మ మట్టిది గాదనియు నియమము లేనందునఁ గామమునకును ఫలనియతి గానరాదు. ఇట్లు ధర్మాదులకు ఫలనియమము లేక సర్వమునకును సర్వమును ఫలమైయుండు మతముంబట్టి, మహారాజా, కామము సేవించువాఁడును సుఖమును బొందవచ్చునని, సీత నపహరించిన యీకార్యము మనస్సునఁ జక్కఁగా నాలోచించియే చేసెను. కాన మేమును అది చేయఁదగినదే యని సమ్మతించితిమి. కాన శత్రువువిషయమై యాలోచింపక సాహసించి చేసినదేమున్నది చూపుము. రావణుఁ డాలోచింపక చేసెననుట యటుండనీ. నీవొక్కఁడవే యసహాయుఁడవై యుద్ధమునకు వెడలెదనని యందులకుఁ గారణములుగా పరాక్రమాదుల ముచ్చటించితివే. అవతకమునందుఁగూడ అయుక్తమును అహితము నగుదానిని చెప్పెదను వినుము. ఎవ్వఁడు మున్ను జనస్థానమునందు మహాబలవంతు లగురాక్షసులను బెక్కండ్ర వధించెనో, యట్టిరాముని నీ వొక్కఁడవే యెట్లు జయింపఁగలవు? కాన నీమాట అయుక్తము. మునుపు, ఆరామునిచే జనస్థానమున మహాతేజులయిన యేరాక్షసులు జయింపఁబడిరో యాజాతివారందఱును నిప్పటికిని రాముని పేరు చెప్పినను భయపడుచుండుట చూచెదవు. కాన నీమాట యహితమునగును.

---

* అనఁగా సుఖఫలప్రదములయిన యాగాదిధర్మముల ననుష్ఠించునపుడు అప్పటికి శరీరాయాసమువలన దుఃఖముకలుగుట తెలియుచున్నది. కాన యిట ధర్మమున దుఃఖము గలుగుచున్నది. దుఃఖజనకములైన పరద్రవ్యాపహరణాదులగు నధర్మములను జేయునపుడు, అప్పటికి సుఖమును దోఁచుచున్నది. కాన, అధర్మమున సుఖముగలుగుచున్నది. ఇట్లే అర్థమునందును కామమునందును సుఖమును దుఃఖమును గనఁబడుచున్నవి. ఇట్లు ఒక్కొక్కకర్మమునకు ఫలమిదియని నియతముగాకుండుటంబట్టి యీకర్మమునకు నిదిఫలమని చెప్పుటకు ప్రమాణము గానరాదు. కాఁబట్టి ధర్మమునకు మంచిఫలమనియు అధర్మమునకు చెడ్డఫలమనియు నియతిచెప్పుట యొప్పదు. రావణుఁడు చేసిన యధర్మమున కిది ఫలమనుట యుక్తముగాదని భావము.

దశరథకుమారుఁ డగునారాముని మిక్కిలియు క్రుద్ధమైయున్నసింహమని తెలియక, నిదురించిన సర్పమును లేపునట్లు, నీవయిక పురికొలుపఁ గోరుచున్నావు. ఎప్పుడును దివ్యతేజంబున వెలుంగుచుఁ గోపంబుగొన్నపుడు నెట్టివారికిని జెనకరానివాఁడై, మృత్యువుంబోలె సైఁప నలవిగానిపరాక్రమము గలయారాముని నెవ్వఁడు దార సింపనేర్చును? మనశత్రువగు రాముని యెదుట నిలుచుటకు, ఈ మనరాక్షసబల మంతయు ప్రాణసంశయమును నొందుచున్నది. ఇట్లుండఁగా ఒక్కఁడవు వానియెదు టికిఁ బోవుట నాకెంతమాత్ర మిష్టముగాదు. తనబలము క్షీణించుచుండునపుడు, బలము పయిపయి పెరుఁగుచున్న పగవానిని నెదిర్చినయెడల తనప్రాణము లేపోవునని నిశ్చయము గలిగియుండియు, అట్టిపగవానిని అల్పునిగాఁగొని సరకుసేయక యెవ్వఁడు దలపడి గెలువఁగోరును? *ఎవ్వఁడును గోరఁడు. కాన నీప్రాణములు విడువ నిశ్చయిం చితివేని రామునితో యుద్ధమునకుఁ బొమ్ము. రాక్షసోత్తమా! మనుష్యులందు తన కెవ్వరు సాటిలేక, మఱి దేవతలలో నింద్రునికిని సూర్యునికిని సాటియగు మేటియై యొప్పు నా రామునితో యుద్ధము సేసెదనని యెట్లు సెప్పెదవు? చెప్ప నేరముగాని దానిఁ జేయుట యెట్లు?" అనెను. మహోదరుఁ డిట్లు సంరంభించి కుంభకర్ణునకుం జెప్పి యంత రాక్షసమధ్యమున లోకరావణుఁ డగురావణునిం జూచి 'నీవేమో సీతను బొందియు మరల నెందులకు పలువిధముల మాటలాడుచున్నావు నీ వెప్పుడు గోరు దువో యప్పుడే సీత నీకు వశురాలగును. రాక్షసేశ్వరా! సీత తానే నీయొద్దకు వచ్చుట కు నొకయుపాయము నేను గనుఁగొంటిని. నీకది ప్రియమేని నీసొంతబుద్ధితో వినుము. పరబుద్ధిని మాత్ర మనుసరింపకుము. 'ఆ యుపాయ మేది' యందువా? నేనును ద్విజిహ్వుఁడును, సంహ్రాదియు, కుంభకర్ణుఁడును, వితర్దనుఁడును, మే మయిదుగుర మును, రాముని వధించుటకై పోవలయునని చాటింపుము. అంత మేము పో యి కష్టపడి రామునితో యుద్ధము గావించెదము. మేము నీశత్రువులగు నా రామలక్ష్మణులను జయింతుమేని, యప్పుడు మన కుపాయములతోఁ బని యే మియు లేదు. మేము యుద్ధము చేసినను శత్రు వగురాముఁడు దుర్జయుఁడై జీవిం చియుండునేని, యపుడు మేము మనస్సునం దిపు డాలోచించినది గావించెదము. మేము, రాముఁడు బాణములచే మా దేహమునంతయు భేదించినట్లు చేసికొని, నెత్తు టందోఁగి, రామునితో యుద్ధము సేసితిమని సీత నమ్ముటకై రామనామములు చె క్కినవాఁడిబాణములతోఁగూడ యుద్ధమునుండి యిచటికి వచ్చెదము. మే మట్లువచ్చి 'రామునిని లక్ష్మణునిని భక్షించివైచితిమి' అని చెప్పుచు నీపాదములకు నమస్కరించె దము. అప్పుడు నీవు మాకోర్కియంతయు నిండింపవలయును. రాజా! అటుపిమ్మట

* కుంభకర్ణుఁడు 'రావణుఁ డాలోచింపక సీతనపహరించి తెచ్చెనని'యు తానొక్కండె యుద్ధ మునకుఁబోయి రామాదులను జంపెదననియు జెప్పిన యీరెండుపక్షములను మహోదరుఁడు ఖండించుట తెలియునది.

నీవు, ఒకని నేనుంగుపై నెక్కించి 'రాముఁడును లక్ష్మణుఁడును వానరులును హతలయిరి' అని పట్టణమంతటనుఁ జాటింపుము. అరిందమా! నీ వంత సంతోషించినట్లు, భృత్యులకు యథేష్టముగా భోగ్యపదార్థములను దాసదాసీపరివారమును తక్కిన కామితపదార్థములను బంగారమును నిప్పింపుము. అంత నీవు వీరభటులకు పుష్పమాలికలను వస్త్రములను మైపూఁతలను పేయమును మిక్కిలియు నిప్పింపుము. నీవును ముదితుఁడవై త్రాగుము. అంత 'రాక్షసులు రాముని నతని సుహృదులను భక్షించిరి' అనెడి యీవదంతి, మెండుగాని పట్టణమంతటను వ్యాపించి ప్రసిద్ధిగాంచిన పిదప, నీవు సీతయొద్దకుఁబోయి, ఆబిడకు రామవియోగమువలనఁ గలిగిన శోకమును దీర్చి 'నన్నేలుకొమ్ము' అని యేకాంతమున మంచిమాటలాడి, ధనధాన్యములను కోరిన మేలిపదార్థములను నొసంగి యాబిడ కాస గలిగింపుము. రాజా! ఈ కపటోపాయమువలన సీతకు భయమును దుఃఖమును బుట్టుటచే మునుపు నిన్నొల్లకుండినదయ్యును, నాథుఁడు లేమింజేసి, నీకు వశురాలగును. ఆబిడ, రమణీయరూపుఁడయిన తనభర్త రాముఁడు మృతిఁబొందెనని యెఱిఁగి యిఁక వేఱ యాశ లేకపోవుటవలనను, స్త్రీలకు స్వాభావికమగు చాపలమువలనను, నీకు వశమగును. ఆచెలువ మున్ను సుఖముగాఁ బెరిఁగినదిగాన సుఖములకే తగినది; కనుక దుఃఖములం గృశించి పడలేక యిఁకఁ దాను సుఖపడుట నీవలననే కలుగవలయునని తెలిసి యన్నివిధముల నిన్నాశ్రయించును. ఈ యుపాయము నేను నాబుద్ధిచేతనే చక్కఁగా నాలోచించి నిర్ణయించితిని. నీవు రామునికంటఁబడితివేని యనర్థమే కలుగును. ఇచ్చట నీ యుపాయముననే నీకోర్కి సిద్ధింపఁగలదు. కాన యుద్ధమునకై తుకతుకవలదు. యుద్ధము సేయక యుండుటచే (ఆసనబలముచే) గలుగుసుఖము మిక్కిలి హెచ్చుగానున్నది. రాజా! రాజయినవాఁడు, నేను జెప్పినట్లుచేసి, సైన్యమును నశింపక, తానును ప్రాణసందేహము నొందక, యుద్ధము సేయకయే శత్రువులను జయించునేని, బహుకాలము కీర్తిని, పుణ్యఫలమగు మహాసుఖమును, మంచి ప్రియురాలిం బడయుటవలని సంపదను, మనఃప్రసాదమును బొందియుండును" అని చెప్పెను. ఇది యఱువదినాలుగవసర్గము.



కుంభకర్ణుఁడు యుద్ధమునకు వెడలుట.

మహోదరుఁ డిట్లు చెప్పఁగా కుంభకర్ణుఁ 'డిఁక నిట్టిమాటలు చెప్పవలదు. భద్ర'మని యతనిని బెదరించి, యంత రాక్షసోత్తముఁడగు తనయన్నను రావణునింజూచి 'నాపరాక్రమము దెలిసినదే కదా! అట్టినేను, దురాత్ముఁడగు నారాముని నిదిగో వధించి, నీ కిప్పుడు గలిగియున్న పెద్దభయమును బోఁగొట్టెదను. నీవు వైరము లేక సుఖము గానుండుము. శూరులగువారు, నీరు లేని మబ్బులవలె, కార్యములు లేక యూ

రక గర్జింపరు. నేను, యుద్ధంబునఁ దగునట్లు కార్యము చేసి నాగర్జనము ను గావించెదను జూడుము. నేను గర్జించినట్లె నాకార్యముండును. శూరులు, ప రులు తమ్ముగుఱించి యాడెడి యవమానోక్తుల నెంతమాత్రము సహింపరు; తమ్ముఁ దామె పొగడుకొనరు; కాని తమపౌరుషమును మాటలచే వెలిపుచ్చి చూపక, యి తరులకుఁ జేయనలవిగాని కార్యములనుగూడఁ జేయుదురు. మహోదరా! పిఱికి వాండ్రును బుద్ధిహీనులునై తమ్ముఁ దాము పండితు లనుకొనెడి నీయట్టివారిమాట లను వినుటచే రాజీయాపదను బొందినాఁడు. యుద్ధమన్న వెనుదీయుచుండుమీరు రాజున కెల్లప్పుడు నిచ్చకములాడుచు, ఆతఁడు పోయినదారినెల్లఁ బోవుచుండి, యింత కు ముగించు నీకార్యమును గలిగించినారు. మీ రీరాజును, పయికి మిత్రుఁడని చె ప్పుకొన్నను నిజమునకు మీకు * శత్రువుగాఁ గొనియున్నవారుగాన యీరాజుం జేరి యితనిపోయినపోకలెల్లం బోవుచు మీరు, లంకయందు రాజొకఁడు మాత్ర మే మిగులునట్లు చేసితిరి. బొక్కసమంతయు నాశనముసేసితిరి. సైన్యమునంతయు హ తముగావించితిరి. మీరు గావించినదుర్ణయమునంతయు నీ యుద్ధమున సరిపెట్టుటకై శత్రువులను జయింప నుద్యమించి యిదె యుద్ధభూమి కిపుడే పోవుచున్నాను' అనెను. బుద్ధిమంతుఁడగు కుంభకర్ణుఁ డిట్లు చెప్పినమాటనువిని, యంత రావణుఁడు పకపకనవ్వు చు, 'నాయనా! నీవు యుద్ధమునం దాఱితేఱినదిట్టవు. ఈ మహోదరుఁడు రామునివల న భయపడియున్నాఁడు. సందేహము లేదు. కావుననే యుద్ధము నొల్లకున్నాఁడు. కుంభ కర్ణా! నాకు నీయంతటినుహృదుఁడును బలవంతుఁడును ఎవ్వఁడును లేఁడు. శత్రువుల వ ధింపఁబొమ్ము. పోయి జయమునొందుము. అట్లు నీ వసమానుఁడవు కావుననే, నాభయ మును బోఁగొట్టుదువని నిను నిదుర లేపితిని. అరిందమా! నామేలుగోరుసుహృదులగురా క్షసులు పోయియుద్ధముసేయుటకిది మెకాలనుచుమీ. కాఁబట్టి, నీవుశూలము కేలం దాల్చి పాశంబుదాల్చినయంతకునివలెఁ జూపట్టుచుఁబొమ్ము. సూర్యబింబోలు తేజంబున దుర్ధర్షుఁడవై, వానరులను రామలక్ష్మణులను భక్షింపుము. నీరూపమును జూచినంత నే వానరులందఱును భయపడి పాఱిపోవుదురు. రామలక్ష్మణులకును గుండెలు పగులును' అనెను. మహారాజగు రాక్షసపుంగవుఁడు రావణుఁ డిట్లు మహాబలుండగు కుంభక ర్ణునితోఁ జెప్పి, యతఁడు జయించు ననునమ్మికవలన తాను మరలఁ గ్రొత్తగాఁ బుట్టినట్లు తలంచెను. రావణుఁడు కుంభకర్ణునిబలమును పరాక్రమమును జక్కఁగా నెఱింగిన వాఁడుగావున, సంతుష్టుఁడై కలంకము లేనిచంద్రునివలె నొప్పుచుండెను. రావణుఁ డిట్లు చెప్పఁగా మహాబలుండగు కుంభకర్ణుఁడు మిక్కిలియు సంతుష్టుఁడై యుద్ధ మునకుఁ బోవ నుద్యుక్తుఁడయ్యెను. కుంభకర్ణుఁడు రాజగు రావణుఁడు చెప్పినదివిని, యుద్ధమునకుఁబోవ నుద్యమించి పగవారి రూపుమాపంజాలిన వాఁడిశూలమును వేగ

* ఆకార్యమందు ప్రవర్తించిన రాజు ఎవనిచేత నాశింపఁబడఁడో వాని కతఁడు శత్రుఁడను నభి ప్రాయమున నిట శత్రుఁ డనఁబడినది.

గయికొన్నవాఁడయ్యెను. ఆశూలము కేవల మినుముతో చేయఁబడినదై తలతల మెఱయుచు, మేలిబంగారముచే నలంకృతమై, దేవేంద్రునివజ్రమునకు సాటియై, బెడిదమునయి వజ్రమువలె మిగులఁ బెనుపుగలిగియుండెను. అది దేవతలను దానవులను గంధర్వులను యక్షులను కిన్నరులను బెక్కండ్ర రూపుమాపియున్నట్టిది. మఱియు నది యెఱ్ఱనిపూదండలుగలిగి మిక్కుటమయిన తేజమున రాజిలుచు, తనంతటనే నిప్పుకలు గ్రక్కుచుండెను. మహాతేజుండగు కుంభకర్ణుఁడు శత్రురక్తముచే రంజితమై యున్న యావాఁడిశూలమునుగొని రావణునిఁ జూచి 'నేనొక్కఁడనే పోయెదను. నా సేన యిచ్చటనే యుండుఁగాక. ఇపుడుపోయి నన్నుఁజూచి కలగుండుపడియున్న వానరులనందఱను గ్రుద్ధుండనై పట్టి భక్షించెదను' అనెను. కుంభకర్ణుఁడు చెప్పినది విని రావణుఁడతనితో 'ఒంటిపోవలదు. శూలములను ముద్గరములను ధరించియున్న సేనలు బలసి రా యుద్ధమునకుఁ బొమ్ము. ఏలన వానరులు మహాబుద్ధిమంతులు, వేగవంతులు, దృఢనిశ్చయులు; కావున నొంటరిగానున్నను గానిఁ యేమఱియున్నను గాని, దంతములచే రూపుమాపుదురు. అందువలన, మిక్కిలియు బెదిరింప వలవిగానిబలవంతు లగుసైనికులం గూడిపొమ్ము. రాక్షసులకు శత్రుపక్షములోనివారినందఱను రూపుమాపుము' అనెను. అంత మహాతేజుండగు రావణుండు, సింహాసనమునుండి దిగ్గన లేచి నడుమనడుమ రత్నములు గ్రుచ్చంబడియున్న బంగారుమాలికను కుంభకర్ణునిమేనఁ గట్టెను. మఱియు నతఁడు మహాత్ముఁడగు కుంభకర్ణునికి బాహుపురులును, ఉంగరములును, ఉత్తమములగు నాభరణములును, చంద్రబింబమువంటి ముత్తెపుహారమును దొడిగెను. మంచివాసనలు గుబాళించు దివ్యములగు పుష్పమాలికలను నతనికి నొసఁగెను. మఱియు నతని చెవులకు కాంతి దళుకొత్తుచున్న కుండలములను దక్కంగల యాభరణములను దొడిగెను. పెద్దకన్నులుగల కుంభకర్ణుఁడు, బంగారుబాహుపురులును సందిటిపురులును మంచినాయకపతకమును నాభరణములను ధరించియుండుటవలన చక్కఁగా వేల్వఁబడినయగ్నిహోత్రునిభంగిఁ దేజరిల్లెను. అతఁడు నీలమణులు దాపఁబడిన గొప్పమొలత్రాఁడు దాల్చియుండుటచే అమృతము చిలుకుటకై వాసుకిని జుట్టినమందరపర్వతమువలెఁ బ్రకాశించెను. అతఁడు ఆయుధాదులప్రహారములు దగిలినను జెడక దృఢమై పెక్కుబారువులు తూఁగునదై, ఛిద్రములేక దట్టమై, మెఱపువలె మెఱయుచు నిజకాంతిచే వెలుంగుచున్న బంగారుకవచమును ధరింపఁగా, సంధ్యాకాల మేఘముచేఁ గప్పఁబడిన హిమవత్పర్వతమువలెఁ బ్రకాశించెను. సమస్తావయవములందును నయ్యైయాభరణముల నన్నింటినిం దాల్చి శూలము కేలంబూని యున్న యాకుంభకర్ణుఁడు, త్రివిక్రమముల కుత్సహించిన నారాయణునిభంగి వెలుంగుచుండెను. మహాబలుఁ డాకుంభకర్ణుఁడు, అన్నయగు రావణునిఁ గౌఁగిలించుకొని యాతనిచుట్టును బ్రదక్షిణముసేసి శిరసు నేలసోఁక నమస్కరించి యుద్ధమునకుఁ దర

లెను. మిక్కిలి పెనుకాయము మీఱి మహాధ్వనిగలుగునట్లుగా, బలవంతుఁడు కుంభకర్ణుఁడు వెడలునపుడు, అతనిని రావణుఁడు మేలయినయాశీర్వాదములతోఁ బంపెను. రాక్షసరథికులు పెక్కండ్రు శంఖభేరీధ్వనులు సెలంగ, నుత్తమాయుధములను దాల్చియున్న సైన్యములతోను, ఏనుఁగులతోను, గుఱ్ఱములతోను, మేఘమువలె ధ్వనించు రథములతోను, మహాత్ముఁడును రథికోత్తముఁడు నగుకుంభకర్ణుని వెంబడించిపోయిరి. రాక్షసులు సర్పములను ఒంటెలను గాడిదలను గుఱ్ఱములను సింహములను ఏనుఁగులను మృగములను పక్షులను నెక్కి, భయంకరుండును మహాబలుండునగు కుంభకర్ణునివెంటఁ బోయిరి. దేవదానవులకు శత్రుండగు నాకుంభకర్ణుఁడు, పౌరులు పుష్పవర్షములు గురియుచుండఁగా, ఛత్రమును దాల్చి, వాఁడిశూలమును కేలంగొని, స్వభావముననే మిక్కుటపు మత్తుగలవాఁడయ్యు, నెత్తురుద్రావుటచేతను నెత్తుటి వాసనచేతను మఱియుం గైపునొంది బయలువెడలెను. మహాబలవంతులును భయంకరాకారులునై జేడిదంపుఁగన్నులుగలిగి శస్త్రములుం దాల్చి యెఱ్ఱనికన్నులతోను మిక్కిలి పెనుకాయములతోను నల్లనికాటుకరాసులవలెఁ బొడకట్టుచున్న కాలుబంట్లు పెక్కండ్రు రాక్షసులు శూలములను వాఁడిఖడ్గములను పరశ్వధములను పెక్కుబారల నిడివిగలపరిఘములను గదలను ముసలములను తాకసింపరానట్లు పసరిపైవంబడు పెనుతాటిబోదియలనుంగొని మహాధ్వనిగలుగ కుంభకర్ణువెంట నడిచిరి. మహాతేజంబును బలవంతుండునగు కుంభకర్ణుఁడు, అంత భయంకరమై గగుర్పాటుబుట్టించు మఱియొకరూపము దాల్చి యుద్ధమునకుఁ బోయెను. ఆ కుంభకర్ణుఁడు, నూఱువిండ్లపట్టు వెడలుపును, ఆఱునూఱువిండ్లపట్టు పొడవును బండిచక్రములంతటికన్నులునుం గలిగి భయంకరాకారుఁడై మహాపర్వతమువలె నొడ్డును బొడవునై, కాలినపర్వతమువలె నల్లనిపెనుశరీరముచూపట్టి, తన వెంబడి వచ్చురాక్షసులను సమీపించి, తన పెద్దనోరువిచ్చి పకపకనవ్వి 'అగ్ని మిడుతలను దహించునట్లు, నే నిదిగో యిపుడె క్రుద్ధుఁడనై యీవానరముఖ్యయూథములను నేఱువేఱ రూపుమాపఁగలను; కాని యడవులం దిరుగుచుండు నావానరులు నా కేవిధమయిన యపరాధమును జేయలేదు. మఱియు నా వానరజాతి మావంటి క్రీడాపరులకు పట్టణోద్యానభూషణముగానున్నది. కాఁబట్టి వారలనుజంపుటలో పసలేదు. *ఇప్పుడు మనపట్టణము ముట్టడికి మూలము రాముఁడును లక్ష్మణుఁడును. వారలను జంపఁగా సర్వమును

* 'పురరోధస్యమూలంతు రాఘవస్సహలక్ష్మణః। హతే తస్మిన్ హతం సర్వం తంవధిష్యామి సంయుగే' అనిమూలము. నాస్తవార్థము.— (పురరోధస్యమూలం సలక్ష్మణో రాఘవః ఖలు) పట్టణము ముట్టడికి మూలము రాముఁడును లక్ష్మణుఁడునుఁ గదా. అతఁ డెట్లుండెనఁ. (యేన) ఎవ్వనిచేత (సర్వం) (అస్మదీయం) అనిశేషము. నాసమస్తమును, (హతం) హతిమో, (తం సంయుగే వధిష్యామి) యుద్ధమునందు వానిఁజంపెదను. ఏలనఁగా (తస్మిన్ హతే) అతఁడు హతుఁడుకాఁగా (తదీయంసర్వం హతం స్యాత్) అతనిసర్వమును హతమగుచున్నదని యర్థము. మహేశ్వరతీర్థులు.

హాతమగును. కావున నా రామునే యుద్ధమునందుఁ జంపివచ్చెదను' అనెను. కుంభకర్ణుఁ డిట్లు చెప్పఁగా రాక్షసులందఱును సముద్రమును కంపింపఁ జేయునట్లుం బోలె, సంతోషమున మిక్కిలియు భయంకరమయినధ్వని గావించిరి. బుద్ధిమంతుఁ డా కుంభకర్ణుఁడు వేగ యుద్ధమునకుఁ బోవుచుండఁగా, అప్పుడు, భయంకరరూపములయిన యశుభనిమిత్తము లతనికి నలుగడలఁ జూపట్టినవి. మేఘములు, ఉల్కలతోను బిడుగులతో నుంగూడి గాడిదలవలె స్పష్టముగాని మెఱుపువన్నె గలిగి యుండినవి. భూమియు సముద్రములతోను వనములతో నుంగూడ గడగడ వడఁకినది. నక్కలు భయంకరాకారములై నోటమంటలు గ్రక్కుచు నఱచినవి. పక్షులు అపసవ్యమండలాకారంబులను దిరిగి కట్టినవి. ఆకుంభకర్ణుఁడు పోవుచుండఁగా మార్గమున గ్రద్దలు మాలికవలె బారుగట్టి యతనిపయి వ్రాలినవి. అతనియెడమకన్ను నదరెను; ఎడమబాహువును వడఁకినది. అప్పుడు ఉల్క యొకటి జ్వలించుచు భయంకరధ్వనితో నాకసమునుండి పడెను. సూర్యుఁడు కాంతిహీనుండయ్యె. వాయువు సుఖముగా వీవదయ్యె. కుంభకర్ణుఁడు కాలబలప్రేరితుండగుటవలన, మిక్కిలియు గగురుపుట్టించునట్టి యీ మహోత్పాతములు దోఁచినను సరకుసేయక యుద్ధమునకుం బోయెను. అతఁడు పర్వతమంతటివాఁ డగుటచే పాదములచేతనే ప్రాకారమును దాఁటి మహామేఘసమూహమువలెఁ గనుపట్టుచు నద్భుతమై యున్న వానరసైన్యమును జూచెను. అప్పుడా వానరులు పర్వతాకారుఁడగు నా రాక్షసశ్రేష్ఠునిం జూచి భయముగొని గాలిచేఁ గొట్టఁబడిన మేఘములవలె నన్నిదిక్కులకుం బాఱిపోయిరి. మేఘసమానుండగు నా కుంభకర్ణుఁడు, మిక్కిలి ప్రచండమయిన యవ్వానరసేన భిన్నమగు మేఘసమూహమువలె దశదిశలకుం బాఱుటనుజూచి సంతోషము పట్టక మేఘమువలె మాటికి సింహనాదము గావించెను. ఆకసమునందు మేఘ మఱిమినట్లు భయంకరమైన యతని పెడబొబ్బను విని, వానరులనేకులు, వేళ్లు నఱుకంబడిన సాలవృక్షములవలె నేలంబడిరి. మహాబలసంతుఁడగు నా కుంభకర్ణుఁడు విశాలమగు పరిఘమును కేలం బూని, వానరసమూహమునకు మిక్కిలియుఁ దీవ్రమయిన భయమును బుట్టించుచు, ప్రళయకాలమున, పనియేమి సేయుమని సచేతనమై కాలుచు దండాయుధముతోఁ గూడిన యమునివలె, భయంకరాకారుఁడై పగవారి నాశము సేయుటకు వెడలిపోయెను. ఇది యఱువదియైదవసర్గము.



కుంభకర్ణుఁడు వానరులతో యుద్ధముసేయ నారంభించుట;
భయంబునం బరుగెత్తుచున్న వానరుల
నంగదుఁడు నిలువరించుట.

మహాకాయుండును మహాబలుఁడు నగు కుంభకర్ణుఁడు, పర్వతశిఖరాకారుఁడు గావున నట్లు ప్రాకారమును లంఘించి పట్టణమునుండి శీఘ్రమున వెడలి యుద్ధ

భూమికిం బోయెను. అతఁడు సముద్రము మాఱుమ్రోఁగునట్లును, పిడుగులు పడం జేయునట్లును, పర్వతములను పగుల్చునట్లును, మహాధ్వనిగా సింహనాదము సేసెను. ఇంద్రునకుఁగాని యమునకుఁగాని వరుణునకుఁగాని వధింప నలవిగానివాఁడై భయంకరములగు కన్నులతో వచ్చుచున్న యా కుంభకర్ణునింజూచి వానరులు భయమునం బరుగులువాఱిరి. వాలిపుత్రుండగు నంగదుఁడు, వానరవీరు లట్లు పాఱుచుండుటనుజూచి, నలునిని, నీలునిని, గవాక్షుని, మహాబలుండగు కుముదునినిఁ జూచి 'మీరిపుడు మీస్వరూపమును, పరాక్రమములను, ప్రశస్తములగు కులములనును మఱచి, క్షుద్రులయిన వానరులవలె భయమున బెదరి యెటపోయెదరు? సౌమ్యులారా! బాగు బాగు. మరలుఁడు. ప్రాణములను రక్షించుకొనవలదేమి! ఈరాక్షసుఁడు యుద్ధమున కయినవాఁడు గాఁడు. ఇది మనకు భయము పుట్టించుటకై రచింపఁబడిన పురుషాకారమగు నొక పెద్దవెఱ్ఱిబొమ్మ. వానరులారా! రాక్షసులు మనకు భయము గలిగించుటకై యెత్తికొనివచ్చిన యీ పెనువెఱ్ఱిబొమ్మను మనము పరాక్రమమున ధ్వంసము సేయుదము. మఱలుఁడు' అనెను. వానరు లంత నతికష్టమున నూఱటనొంది యందఱును నంతంతఁ జేరి, వృక్షములను బర్వతములనుం గయికొని యుద్ధభూమికిం బోయిరి. ఆవానరు లట్లు మరలి యుద్ధభూమికివచ్చి, మిక్కిలియు క్రుద్ధులై, యెంతయుఁ గుపితములయిన మదగజములవలె నుక్కుమీఱి కుంభకర్ణునిఁ బ్రహరించిరి. మహాబలుండగు కుంభకర్ణుఁడు ఉన్నతములగు పర్వతశిఖరములచేతను, శిలలచేతను, కొనలు పుష్పించియున్న వృక్షములచేతను, ఎంత కొట్టఁబడుచున్నను చలించినవాఁడుగాఁడు. శిలలును, కొనలం బుష్పితములై యున్న వృక్షములును, ఆకుంభకర్ణుని మేనందగిలి నూఱుపఱియలుగా పగిలి నేలంబడినవి. కార్చిచ్చు మిక్కిలియు రేఁగి వనములం గాల్చునట్లు, ఆకుంభకర్ణుఁడు మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై మహాతేజములగు నవ్వానరసైన్యములను నెంతయుఁ బూనికతో దహింప నారంభించెను. వానరసింహులు పెక్కండ్రు కుంభకర్ణునిచేఁ జిమ్మినై నంబడి దేహమంతయు నెత్తురు వెల్లువలుగా నేలంబడి యెఱ్ఱని పువ్వులుగల వృక్షములవలె నొప్పుచుండిరి. వానరులు కొందఱు వెనుకకుఁ దిరిగి చూడక యొకరిపై నొకరు వ్రాల్లునైచుచు పరుగులువాఱిరి. బలసంపన్నుఁడగు నారాక్షసుఁడు కుంభకర్ణుఁడు చంపుచుండఁగా, ఆవానరవీరు లోర్వంజాలక కొందఱు సముద్రమునం బడిరి. కొందఱాకాశమున కెగసిరి. ఆవానరులు మున్ను తాము సముద్రమును దాఁటివచ్చిన సేతుమార్గముంబట్టి పరుగెత్తిరి. వారు భయమున మొగములు వెలవెలంబోవఁ గొందఱు మిట్టభూములకును గొందఱు పల్లములకును బరుగెత్తిరి. భల్లూకములు గొన్ని వృక్షముల నాశ్రయించినవి. కొన్ని పర్వతముల కుఱికినవి. కొన్ని సముద్రమునం బడి మునింగినవి. కొన్ని గుహలనాశ్రయించినవి. కొందఱు వానరులు నేలంబడినవారివలె నుండిరి. కొందఱు వానరులు కాలునిలువకయే పాఱిరి. (కొందఱు నేలంబడిరి. కొందఱు మూర్ఛనొంది చచ్చినట్లు పడియుండిరి) అంగదుఁడు అట్లు

భంగమునొంది పాఱుచున్న వానరులనుజూచి 'వానరులారా! నిలువుఁడు. పరుగెత్త
వలదు. యుద్ధము గావింతము. మఱలుఁడు. మీరు భంగమునొంది యిటనుండి పరు
గెత్తి భూమియంతయు చుట్టితిరిగినను మీకుండుటకు చోటు దొరకదని నాకుఁ దోఁ
చుచున్నది. కాన యందఱును మరలుఁడు. ప్రాణములను తృణీకరింపక రక్షించు
కొనెదరా యేమి? వానరులారా! మీ రెదురులేని పరాక్రమముగలవారలు. మీర
లాయుధము విడిచి, పరుగెత్తుదురేని, మీభార్యలే మిమ్ము నెగతాళి సేయుదురు.
మానముగా బ్రతుకుపౌరుషశాలురకు నది మరణముగదా. మనమందఱును జ్ఞాతి
పరంపరలు విస్తరించియున్నవియు గొప్పవియునగు కులములందుఁ బుట్టినాము. అ
ట్లుండఁగా క్షుద్రవానరులవలె మీరు భయమున బెదరి యెటపోవుచున్నారు? భయ
మునఁ బరాక్రమము దిగవిడిచి పరుగులెత్తుచున్నారు గావున మీరు అపూజ్యులే
యగుదురు. మీరలు మున్నపుడు జనసమూహములలో మే మట్టివార మిట్టివార మని
పలువిధముల నాత్మస్తుతులు సేసికొంటిరే. డెప్పరములై గుప్పఁగూరగానున్న యవి
యన్నియు నిపు డెచ్చటికిఁ బోయినవి? ఎవఁడు పరాజితుఁడై ప్రాణములు పెట్టుకొని
యుండునో వానిని పిఱికివాఁడని పెక్కువిధముల జను లాడుకొందురు. సత్పురుషులు
సేవించు శూరమార్గము నవలంబింపుఁడు. భయము వదలుఁడు. వానరులారా! మనము
తప్పించుకొని పాఱిపోయినను ఆయు వల్పమేకాన బహుకాలము బ్రతికియుండఁ
బోవుటలేదు. కాన యుద్ధమున ధైర్యముతో నిలిచి హతులమై నేలంబడుదము. యు
ద్ధమున హతులగుటంబట్టి, యెట్టివారికిఁ బొందనలవిగాని బ్రహ్మలోకము నేని బొందు
దము. శత్రువును యుద్ధంబునఁ జంపి కీర్తియేని బొందుదము. కాన బ్రహ్మలోక
మునకు వెలగా మనయసువులను విడిచిపుత్తము. మండుచున్న నిప్పును జూచి మిడుత
ప్రాణముతోఁ బోజాలనట్లు, కుంభకర్ణుఁడు రామునింజూచి ప్రాణముతో మరలి పోఁ
జాలఁడు. మన మింతవఱకు మంచిపేరువన్నెగనియున్నవారము. ఇట్టి మనము పె
క్కండ్రము కుంభకర్ణుఁడొక్కనిచే భంగమునొంది పలాయితులమై ప్రాణములను రక్షిం
చుకొందుమేని, మన మిన్నాళ్లు గడించిన కీర్తియంతయు నశించుచున్నది' అనెను.
ఉత్సాహంబు పెల్లున బంగారు సందిటి పురులు వెలుంగుచున్న యాశూరుఁ డంగదుఁ
డిట్లు చెప్పుచుండఁగాఁ బరుగెత్తుచున్న వానరులంత తమపిఱికితనము తేటపడ, శూరులు
మెచ్చనిమాటల నతనితో 'రాక్షసుఁ డీ కుంభకర్ణుఁడు భయంకరముగా మమ్ముఁ
బట్టి మర్దించినాఁడు. ఇది నిలుచుటకు సమయముగాదు. కాఁబట్టి పోయెదము.
మాకుఁ బ్రాణములు తీపికదా' అనిరి. ఆవానరోత్తము లింతమాత్రము చెప్పి
భయంకరరూపుఁడై బెడిదంపుఁగన్నులతో నున్నకుంభకర్ణుఁడు పయిపయి వచ్చు
చుండుటనుజూచి దశదిశలకుఁ బాఱిరి. అంత నంగదుఁడు భయమునం బాఱుచున్న
యవ్వానరవీరులను మంచిమాటలచేతను రాముఁడు గావించిన సాలపర్వతభేదాది
దృష్టాంతములను బురస్కరించిన వాక్యములచేతను, నందఱను మఱలించెను.

అట్లు బుద్ధిమంతుఁ డగు నంగదుఁ డుత్సాహము కలిగింపఁగా, అవ్వానరయూథపతు లందఱును సుగ్రీవాదుల యాజ్ఞకు నెదురుచూచుచు యుద్ధసన్నద్ధులై యుండిరి. అంత ఋషభుఁడును, శరభుఁడును, మైందుఁడును, ధూమ్రుఁడును, నీలుఁడును, కుముదుఁడును, సుషేణుఁడును, గవాక్షుఁడును, రంభుఁడును, తారుండును, ద్వివిదుండును, పనసుఁడును, * హనుమంతుఁడును మొదలగువారు అతిత్వరితముగా యుద్ధాభిముఖులయి పోయిరి. ఇది యఱువదియాఱవసర్గము.

వానరవీరులు కుంభకర్ణునకోడుట; అంగదుఁడును పరాజయమునొందుట; సుగ్రీవుఁడు కుంభకర్ణునితో యుద్ధముసేయుట; మూర్ఛితుఁడగు సుగ్రీవునిఁ గుంభకర్ణుఁడు లంకకుఁ గొనిపోవఁగా లంకారాజవీథియందలి శైత్యోపచారములచే నతఁడు మూర్ఛ దేఱి, కుంభకర్ణుని ముక్కును జెవులను గొఱికి తీసికొని మరల వానరసేనం గలియుట; కుంభకర్ణుఁడు ముక్కుసెవులు పోయినందులకు లజ్జితుఁడై కోపమున మరల యుద్ధమునకు వచ్చుట; రామకుంభకర్ణ యుద్ధము; రామునిచే కుంభకర్ణుఁడు హతుఁడగుట.

మహాకాయులగు నవ్వానరులు, అంగదునిమాటను విని యపుడు మరణంబునకును దెగించినబుద్ధి గలిగి యుండియును యుద్ధముఁ గోరి మరలివచ్చిరి. అంగదుఁ డట్లు పలికినమాటలచే మరల్చి నిలువరింపఁగా, అవ్వానరులు తమతొలిపరాక్రమముల నుగ్గడించుకొనుచు పరాక్రమము నవలంబించి, జీవించునాశ లేమిచేత మరణమునొందినను నొందుఁగాక యని నిశ్చయించి హర్షంబున మరలివచ్చి మిక్కిలి తుములమగు యుద్ధము గావించిరి. అంత మహాకాయులగు వానరవీరులు వృక్షములను మిక్కిలియు గొప్పలయిన పర్వతములను నెత్తికొని శీఘ్రంబునఁ గుంభకర్ణునిపయికిం దఱిమివచ్చిరి. మహాకాయుఁడగు నాకుంభకర్ణుఁడు వీర్యవంతుఁడుగావున మిక్కిలియు క్రుద్ధుఁడై గద నెత్తికొని, శత్రువుల నలుగడల నలంచి కలంచి నేలంగూల్చెను. కుంభకర్ణుని యొక్కొక దెబ్బకును వానరులు హింసితులై యవయవములు వికావికలై యేడునూర్లు ఎనిమిదినూర్లు వేలునుగా నేలంగూలిరి. ఆకుంభకర్ణుఁడు మిక్కిలియుఁ గుపితుఁడై గరుడుఁడు సర్పంబులను దినునట్లు, వానరులను ఏనమండ్రను పదుగురిని పదునాల్గురను ఇరువదిమందిని

---

* ఇట హనుమంతుఁడు పలాయితుఁడై మరలిరాలేదు. ఋషభాదులను గలసికొని కుంభకర్ణునితో యుద్ధముచేయ మరలి వచ్చినాఁడని తెలియునది.

ముప్పదుగురినింగా జేతులంబట్టుకొని నోటవేసికొని భక్షించుచు యుద్ధరంగమున వి హారించుచుండెను. అంత వానరులు నెట్టకేలకు ధిటనొంది యందఱు నంతనంత నొక్క టిగాఁ జేరి వృక్షములను బర్వతములనుంబట్టుకొని సన్నద్ధులయి యుద్ధాగ్రముననిలిచిరి. అంత వానరసింహుఁడగు ద్వివిదుఁడు, ఒకపర్వతమును బెకలించుకొని పర్వతశిఖరము వలె మిక్కిలి పొడవయిన కుంభకర్ణునిపయి, నేలకు వ్రాలినట్లు మిక్కిలియు వంగియు న్న మేఘమువలె, పయినడరెను. ద్వివిదుఁడు, కుంభకర్ణునిసమీపమునకుఁబోయి యాప ర్వతము నతనిపయి వై చెను. అది గుఱితప్పి మహాకాయుండగు నతనిపయింబడక యుపు డతనిసేనపయిం బడెను. ఆమేటిపర్వత మాసేనయందలి గుఱ్ఱముల నేనుంగులనురథము లను ప్రసిద్ధులయిన తక్కిన రాక్షసులను, జూర్ణముగావించెను. అంత నాద్వివిదుఁడు మఱియొకపర్వతశిఖరమును వై చెను. ఆపర్వతశిఖరముచేఁ గొట్టువడి గుఱ్ఱములును హతులగుటం జేసి, ఆరాక్షసయుద్ధభూమియంతట నెత్తురువెల్లువలయినవి. రాక్షస రథికులును భయంకరముగా సింహనాదములు సేయుచు ప్రళయకాలాంతకునిఁబోని బాణములేసి, గర్జించుచున్న వానరోత్తములశిరములు వేగ తునుమాడిరి. మహాబల శాలురగు వానరులును, అప్పుడు గొప్పగొప్పవృక్షములఁ బెకలించుకొని, వానిచే రథ ములను నుగ్గునూచగావించి గుఱ్ఱములను ఏనుంగులను లొట్టియలనును రాక్షసులను రూపుమాపిరి. హనుమంతుఁడాకాశగతుండై పర్వతశిఖరములను పలువిధములయిన పెక్కువృక్షములనును కుంభకర్ణునితలపయి వర్షించెను. మహాబలుండగు నాకుంభ కర్ణుఁడు శూలమున నాపర్వతశిఖరములను భేదించి వర్షముగాఁగురియుచున్న యా వృక్షములనెల్లఁ బట్టివేసెను. అంత నాకుంభకర్ణుఁడు వాఁడిశూలముంగొని యుగ్రమ యిన యావానరసైన్యమును బఱుమఁగా నప్పుడు హనుమంతుఁడు పర్వతశిఖరమొక టిని బెకల్చుకొని యాతనియెదుట నడ్డపడి నిలిచెను. పెద్దపర్వతమువలె భయంకరమై న కాయముగలిగి యున్న యాకుంభకర్ణుని హనుమంతుఁడు కుపితుఁడై వేగ యాపర్వత శిఖరముచేఁ గొట్టెను. ఆదెబ్బకు కుంభకర్ణుఁడు గిఱ్ఱడి మేదస్సును నెత్తురునుగాఱ దేహమంతయుఁదడిసియు నపుడు కోపించెను క్షోభమునొందెను. ఆకుంభకర్ణుఁడు మె ఱుపువలెమెఱయుచు మండుచున్న యగ్రశిఖరముతోఁ జూచిన కొండవలె వెలుఁగు చున్నశూలమును గిరగిరంద్రిప్పి, కుమారస్వామి తనయుగ్రశక్తిచే క్రౌంచపర్వత మును భేదించినట్లు, హనుమంతుని వక్షస్థలమునఁ గొట్టెను. అట్లు హనుమంతుఁడు, శూలముచే విశాలమగు తనవక్షము భిన్నముకాఁగా మూర్ఛిలుచు నోట నెత్తురు గ్రక్కుచు మహాయుద్ధరంగంబున ప్రళయకాలమేఘధ్వనింబోని భయంకరరవంబున నఱచెను. అంత రాక్షససమూహములు హనుమంతుఁడు బాధితుండగుటను జూచి తోడనే పరమసంతుష్టులయి సింహనాదములు సేసిరి. వానరులందులకు వ్యథనొంది కుంభకర్ణునివలని భయంబున నార్తులై, యుద్ధమునఁ బలాయితులయిరి. అంత బలవం తుఁడగు నీలుఁడు చెదరినసేనను నిలువరించి బుద్ధిమంతుఁడగు కుంభకర్ణునిపై నొకపర్వ

తశిఖరమును వైచెను. అతం డాపర్వతశిఖరము తనపయికివచ్చుటంజూచి దానిని పిడికిటం దట్టెను. అతని పిడికిటిపోటున ఆపర్వతశిఖరముపగిలి పలియలై మిణుఁగుఱులు చెదర మంటలుపొడమ నేలంబడినది. ఋషభుఁడు శరభుఁడు నీలుఁడు గవాక్షుఁడు గంధమాదనుఁడు ననెడి యీయేవురు వానరోత్తములును కుంభకర్ణునిపయికి నడరిరి. మహాబలులగు నవ్వానరోత్తములు మహాకాయుని కుంభకర్ణునిం జుట్టుముట్టి పర్వతంబులను వృక్షములను నఱచేతులను తిన్ననెత్తిన పాదములను పిడికిళ్లనుంగొని చుట్టుముట్టిరి. ఆదెబ్బలన్నియు నతనికి సుఖస్పర్శములుగాఁ దోఁచినవిగాని యెంతమాత్రము వ్యథపెట్టినవిగావు. కుంభకర్ణుఁ డపుడు మహావేగుం డగుఋషభుని రెండుచేతుల బిగ్గఁగౌఁగిలించి యదిమెను. భయంకరుండగు నవ్వానరతిలకుఁడు ఋషభుఁడు కుంభకర్ణునిభుజములఁ బీడితుఁడై నోట నెత్తురుగ్రక్కుచు నేలంబడెను. అప్పుడింద్రశత్రుండగు కుంభకర్ణుఁడు యుద్ధంబున పిడికిటిపోటున శరభునిఁ గొట్టె మోఁకాల నీలుం గ్రుమ్మి యఱచేత గవాక్షుని జఱచెను; మిక్కిలి క్రుద్ధుఁడై బలముకొలఁదిని గంధమాదనుని పాదంబునం దన్నెను. అవ్వానరోత్తములు కుంభకర్ణుఁడు గొట్టిన దెబ్బలకు మిక్కిలిబాధనొంది నెత్తుటందోఁగి మూర్ఛనొంది నఱకంబడిన మోదుగుచెట్లుంబోలె నేలంబడిరి. మహాత్ములగు నవ్వానరముఖ్యులు పడుటంజూచి పెక్కువేలవానరులు కుంభకర్ణునిపయి కడరిరి. పర్వతాకారులును మహాబలులు నగునావానరవీరులందఱును కొండపై కెంబోలె నాకుంభకర్ణునిపయి కెగిరి యారోహించి దంతములంబట్టి గొఱికిరి. ఆవానరోత్తములు మహాకాయుఁడగు నాకుంభకర్ణుని నపుడు నఖంబులఁగీఱిరి, పండ్లంగొఱికిరి, పిడికిళ్లంబొడిచిరి, మోఁకాలం గ్రుమ్మిరి. పర్వతాకారుఁడగు నారాక్షసశిరోమణి కుంభకర్ణుఁడు అట్లు వేలకొలఁది వానరులు తనపయినివ్యాపించి యులమియుండఁగా,వృక్షములు పెరిఁగియున్న పర్వతమునవలెఁ బ్రకాశించెను. మిక్కిలియు బలవంతుఁడగు నా కుంభకర్ణుఁడు గరుడుఁడు సర్పములను భక్షించునట్లు వానరుల నందఱను చేతులంబట్టికొని భక్షింప నారంభించెను. అట్లు కుంభకర్ణుఁడు వానరులను పాతాళబిలమువలె నున్న తననోట వేసికొనఁగానే, వారలు ముక్కురంధ్రములనుండియు చెవులనుండియు వెడలి వచ్చుచుండిరి. పర్వతాకారుఁడగు నారాక్షసోత్తముఁడు ఇట్లు వానరులు మరలి వెడలివచ్చుటం జూచి, మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై వారలనందఱను విఱిచి భక్షింపనాగెను. ఆరాక్షసుఁడు ప్రళయకాలాగ్నివలె రౌద్రాకారుఁడై, మైమఱచి భూమియంతయును రక్తమాంసములం దడుపుచు వానరసైన్యములందు విహరించుచుండెను. వజ్రాయుధము దాల్చిన దేవేంద్రునివలెను, పాశము ధరించియుండు యమునిభంగిని శూలపాణి యగుమహాబలుఁడు కుంభకర్ణుఁడు యుద్ధమున నంతయుం బ్రకాశించెను. అగ్ని వేసంగికాలమున నెండియున్న యడవులను దహించునట్లు కుంభకర్ణుఁడు వానరసైన్యములను దహించెను. అంత నవ్వానరులు అట్లు వధింపఁబడుచు గుంపులువీడి నాయకుఁడు

లేకుండుటం జేసి, మిక్కిలియు భీతులయి, మహావికృతధ్వనిగా నఱవసాగిరి. అట్లు కుంభకర్ణుఁ డనేకవిధముల వధించుచుండఁగా, అవ్వానరులు బాధితులై మనంబుల దుఃఖితు లగుచు రాముని శరణుఁజొచ్చిరి. అంత నింద్రునిమనుమఁ డగునంగదుఁడు యుద్ధమున వానరులందఱును బరాజితులై పాఱుటంజూచి యొక గొప్ప పర్వతశిఖరమును గొని కుంభకర్ణుని వెంబడివచ్చు రాక్షసులందఱును భయపడునట్లుగా, మాటిమాటికి సింహనాదములు సేయుచు మహాయుద్ధంబున వేగ కుంభకర్ణునిపయిఁ నదరి యాశిఖరమును కుంభకర్ణునితలపయి వైచెను. అట్లు తలపై గొప్పదెబ్బ తగులఁగా, ఆకుంభకర్ణుఁ డప్పుడు మహాకోపమున మండిపడెను. ఆకుంభకర్ణుఁ డట్లు కుపితుఁడై సమస్తవానరులు భయపడునట్లు మహాధ్వనిగా నార్చుచు వేగంబున నంగదునిమీఁదికిఁ బోయెను. మహాబలుఁ డగునాకుంభకర్ణుఁడు కోపమున నంగదునిపై శూలమును వైచెను. యుద్ధమార్గములం జక్కఁగా దెలిసినవాఁడును బలవంతుఁడు నగు నంగదుండు, ఆశూలము తనపయికి వచ్చుటంజూచి లాఘవంబునఁ దప్పించుకొనెను. ఆయంగదుఁ డంతేకాక తటాలున దగ్గఱకు దుమికి, కుంభకర్ణునిఱొమ్ముపై నఱచేతి నడచెను. పర్వతాకారుఁ డగునా కుంభకర్ణుఁడు,అంగదుని దెబ్బకుఁ బరమకుపితుఁడై యేమియుఁ దెలియక మూర్ఛిల్లెను. అంత నాబలవంతుఁడు కొంతవడికి మూర్ఛదేఱి తెలివినొంది పిడికిలిం ద్రిప్పి వెడచేత నంగదునిం బొడిచెను. అంత నంగదుఁడు మూర్ఛిలి నేలంబడెను. వానరోత్తముఁ డగునా యంగదుఁడు అట్లు మూర్ఛిల్లఁగానే కుంభకర్ణుఁ డా శూలముగొని సుగ్రీవునిమీఁదికిఁ బోయెను. అప్పుడు వీరుఁ డగునా వానరాధిపుఁడు సుగ్రీవుఁడు మహాబలుం డగుకుంభకర్ణుఁడు తనమీఁదికి వచ్చుటంజూచి యుద్ధోత్సాహంబున గంతువేసెను. మహాకపియగు సుగ్రీవుఁడు, పర్వతశిఖరమును జేతఁ నెత్తికొని గిరగిరం ద్రిప్పుచు, వేగమున మహాబలుండగు కుంభకర్ణునిమీఁది కడరెను. కుంభకర్ణుఁడు, ఆసుగ్రీవుఁడు తనపయికి వచ్చుటనుజూచి సమస్తావయవములును విస్తృతముగా నుంచుకొని సుగ్రీవున కభిముఖుండై నిలిచెను. వానరులను భక్షించుచు వారిరక్తముచే నంగములెల్లఁ దడిసియు, నిలుచున్న కుంభకర్ణుని సుగ్రీవుఁడుచూచి 'నీవు యుద్ధంబున గొప్పగొప్పవీరులను బడఁగూల్చితివి. ఇతరుల కెవ్వరికిని జేయనలవిగాని కార్యము గావించితివి. వానరసైన్యములను భక్షించితివి. గొప్పయశస్సును బొందితివి. రాక్షసా! ఆవానరసమూహములను వదలుము. అల్పులతో నీకేమిపని. ఇటు రమ్ము. నే నీపర్వతమును నిదె నీపయిఁ బడవైచుచున్నాను. ఈయొక్కపాటునుమాత్రము సహింపుము' అనెను. వానరరాజగు సుగ్రీవుండు బలంబును ధైర్యమును బెనఁగొనఁ జెప్పిన యప్పలుకువిని రాక్షససింహుఁ డగు కుంభకర్ణుఁ డతనితో * 'నీవు బ్రహ్మదేవుని మనుమఁడవు బ్రహ్మపుత్త్రుఁ డగు


* 'ప్రజాపతేస్తు పౌత్రః' అనిమూలము. తొల్లి బ్రహ్మ యావులింపఁగా, అతనిముఖమునుండి, ఋక్షరజుఁ డనువానరుఁడు పుట్టెను. అతఁ డొకప్పుడు గ్రుమ్మరుచుండి బ్రహ్మలోకమునందు అప్సరస

ఋక్షరజుని పుత్త్రుఁడవు. ప్రఖ్యాతికెక్కిన పరాక్రమసంపత్తి గలవాఁడవు. ఇవం
తయు మాకుఁ దెలిసినదే. నీవేల గర్జించెదవు' అనెను. అంత సుగ్రీవుఁడు, కుంభ
కర్ణుఁ డాడినమాటవిని వజ్రంబును బిడుగునుంబోని యాపర్వతమును గిరగిరం ద్రిప్పి
వేగవైచి యతనివక్షమునఁ బడఁగొట్టెను. అప్పు డా పర్వతశిఖరము విశాలంబగు
కుంభకర్ణుని వక్షఃస్థలమునంబడి చూర్ణమయినది. దానింజూచి వానరులందఱు తో
డనే విషాదమునొందిరి. రాక్షససమూహములును సంతోషమున సింహనాదములు
గావించెను. పర్వతశిఖరముచేఁ గొట్టువడినందులకు నాకుంభకర్ణునకుఁ గోపము
పుట్టెను. అతఁ డాకోపమువలన నోరుదెఱచి యార్చుచు, మెఱుపువలె మెఱయు
చున్నశూలమును గిరగిరం ద్రిప్పి సుగ్రీవుని వధించుటకుఁగాను నతనిపై వైచెను.
హనుమంతుఁడు తత్క్షణమే యచ్చటి కుఱికి, కుంభకర్ణుఁడు భుజబలముకొలఁదిని
విసరివైచిన యావాఁడిశూలమును బంగారు దండతోడం గూడినదానిని నొడిసిపట్టు
కొని వేగంబున రెండుచేతులం బట్టివిఱిచెను. వానరసింహుఁ డగుహనుమంతుఁడు
మిక్కిలి సంతుష్టుఁడై, వేయిబారువుల యినుముతోఁ జేయఁబడిన యమ్మహాశూల
మును మోఁకాలికానించి వ్రల్లన విఱిచివేసెను. హనుమంతునిచే శూలము విఱు
గుటంజూచి వానరసైనికు లుబ్బున పలువిధములనార్చుచు, నలుప్రక్కలను బఱ
తెంచిరి. అవ్వానరులెల్ల ఆశూల మట్లగుటనుజూచి, మిక్కిలి సంతుష్టులై సింహ
నాదములు సేయుచు, వాయుకుమారుని హనుమంతునిం బూజించిరి. మహాబలుం
డగు నారాక్షసవీరుఁ డా కుంభకర్ణుఁడు, అపుడు తనశూలము విఱువంబడుటనుజూచి
కుపితుఁడై, *లంకామలయపర్వతమునుండి శిఖరమును బెకలించి సుగ్రీవుని దాఁ
సిచి దానిని వైచెను. ఆపర్వతశిఖరపుదెబ్బకు, ఆసుగ్రీవుఁడు మూర్ఛిలి యుద్ధభూ

రూపమును గలిగించు నొకానొకసరస్సున మునిఁగి యప్సరోరూపమునొందెను. ఆమెనుజూచి యింద్రుం
డును సూర్యుఁడును కామమోహితులై యిరువురు నేకకాలమున దానిని, చేతం బట్టుకొనిరి. అంతలో
వారలకు రేతస్సు కలఁగి యాచెలువపైఁబడెను. అట్లు ఆ యా స్త్రీ వాలమునంబడఁగా వాలియనియు,
గ్రీవమునంబడఁగా సుగ్రీవుఁడనియు నిరువురు కుమారులు పుట్టిరి. బ్రహ్మ యీసంగతింజూచి నవ్వి అప్స
రసయైన ఋక్షరజుని నెప్పటిరూపము నొందుటకై పిలుచుకొని యాకుమారులనుం దోడ్కొనిపోయి
వానరరూపమును గలిగించు మఱియొక సరస్సున మునుంగుమని చెప్పఁగా నది యట్లుచేసి కుమారులును
దానును వానరరూపమును దాల్చెను. అతనిపుత్త్రులు వాలిసుగ్రీవులు గావున సుగ్రీవుఁడు బ్రహ్మమనుమం
డుగా నిట చెప్పఁబడెను. కాశ్యపప్రజాపతివలన సూర్యుఁడును సూర్యునివలన సుగ్రీవుఁడును బుట్టుటచే
ప్రజాపతిపౌత్త్రుఁ డనఁబడెనని మఱికొందఱిమతము. గోవిందరాజులు.

* త్రికూటశిఖరముపయినున్న లంకయొక్క ద్వారమునందుండు కుంభకర్ణుఁడు మఱియొకచోట
నుండు లంకామలయపర్వతపుశృంగము నెట్లు పెకల్చినాఁ డన్నచో నంతకుఁ దగినకొలఁది యుగు
పెనుదేహము గలవాఁడుగాన యట్లు చేసెనని గాని లంకామలయ మనఁగా నిట త్రికూటమనిగాని
గ్రహించునది.

మిని బడెను. అతఁ డట్లు తెలివిదప్పి నేలంబడుటను జూచి యంత రాక్షసులందఱుఁ
మిక్కిలి సంతుష్టులై సింహనాదములు గావించిరి. వానరులు మిక్కిలియు దుఃఖిత
లైరి. ఆకుంభకర్ణుఁడు, యుద్ధమున, ఆశ్చర్యమును భయంకరమును నగు పరాక్ర
మము గలవానరనాథుని సుగ్రీవునియెత్తికొనిపోయి, మిక్కిలి ప్రచండమైన వా
యువు మేఘమును గొనిపోవునట్లు, యతనినిబట్టి గొనిపోయెను. మేరుపర్వతా
కారుఁ డగునా కుంభకర్ణుఁడు, యుద్ధమున మహామేఘముంబోని యా సుగ్రీవు న
కొనిపోవుచు, ఉన్నతమయిన భయంకరశిఖరము గల మేరుపర్వతమువలెఁ బ్రకాశి
చెను. అంత వీరుండగు కుంభకర్ణుఁడు అట్లు సుగ్రీవునెత్తికొని, యుద్ధమున రాక్ష
శ్రేష్ఠులు పలువిధములఁ బొగడుచుండఁగా, వానరరాజగు సుగ్రీవుండునుం బట్టువడుట
దేవత లాశ్చర్యమునొంది చేయుధ్వనులను వినుచుంబోయెను. అంత నప్పుడు దేవే
ద్రునికిం బోలుపరాక్రమము గలయాయింద్రశత్రువు కుంభకర్ణుఁడు, దేవేంద్ర
సమానుఁడగు నావానరేంద్రుని సుగ్రీవునెత్తికొని 'వీనిని బట్టుకొనిపోయితి మేని, రావ
లక్ష్మణులతోఁ గూడినయీ వానరసైన్యమునంతటిని బట్టుకొన్నట్లయగు' నని తల
చెను. అంత వానరసైన్యమంతయు నంతంతఁ బాఱుటయు, సుగ్రీవుండును కుంభ
కర్ణునిచేఁ బట్టువడుటయుఁ,జూచి వాయుపుత్రుండగుహనుమంతుఁడు బుద్ధిమంతుఁడ
గాన దనలో 'సుగ్రీవుఁడే యిట్లు పట్టువడెనే! ఇఁక నమలోఁటికి నేమిచేయనగును
దేనిని నాకుఁజేయుట న్యాయమో దానినే యిప్పుడును జేయుదునుగాని రెండు గా
వింపను. నేను పర్వతమంతటివాఁడనై రాక్షసుని నాశముసేసెదను. నేను యుద్ధమున
మహాబలుఁ డగుకుంభకర్ణునిఁ బిడికిటంబొడిచి, దేహమును వికవికలుగావించి వధించి
వానరరాజును విడిపింపఁగా, సమస్తవానరులును సంతోషము నొందుదురుగాక. అట్లు
గాక, ఈరాజు సుగ్రీవుఁడు తన్ను దేవతలును, అసురులును, ఉరగులును, నొక్కటియై
వచ్చి పట్టుకొన్నను, తానే విడిపించుకొనను గూడ సమర్థుఁడు. వానరనాథుఁ డితఁడు
యుద్ధమున కుంభకర్ణుండు వైచిన పర్వతపు ప్రేటు దగిలియున్నందున, ఇంతకు తన్నుఁ
దాను దెలియకున్నాఁడని తోఁచుచున్నది. లేకున్న తానే విడిపించుకొనియుండు నే.
ఈ సుగ్రీవుఁ డీ కొంతసేపులో మూర్ఛదేఱి, యిమ్మహాయుద్ధమునందుఁ దమకును
వానరులకును నేదిహితమో దానిని జేయును. స్వామి కష్టమునం దగులఁగా భృత్యుఁ
డు విడిపింపవచ్చునుగాని, యట్లు నే నీసుగ్రీవుని విడిపింతునేని, మహాపరాక్రమశాలి
యగు నితనికిఁగలుగు నసంతుష్టి మిక్కిలి కష్టముగానుండును. కీర్తియు శాశ్వతముగా
నశించును. అందువలన నేను గొంతసేపు, మనరాజే పరాక్రమించుటను వేచియుం
డెదను. ఆతనిపరాక్రమము మీఁదనే భారమువైచియుండెదను. అతఁడు వచ్చువఱ
కును విచ్చిపాఱెడు వానరసమూహముల నాశ్వాసించుచుండెదను.' అని యాలోచిం
చెను. ఇట్లు వాయుపుత్రుఁడు హనుమంతుఁడు చింతించి, యవ్వానరమహాసైన్య
మును బాఱిపోనీయక మరల నిలిపినవాఁడయ్యె. అంత నాకుంభకర్ణుఁడు, ఇట్టటు



1549. కుంభకర్ణుడు సుగ్రీవుని పట్టుకొనుట : సుగ్రీవుడు కుంభకర్ణుని ముక్కు
చెవులను కొఱికివైచుట.

కదలుచున్న యమ్మహాకపిని సుగ్రీవునిఁ బట్టికొని, మేడలమీఁదను చర్యాగృహములం
దును, గోపురములందును నున్న రాక్షసులు శ్లాఘ్యములగు పుష్పవర్షములను గురి
యుచుండఁగా లంకాపురమును బ్రవేశించెను. మహాబలుండగు సుగ్రీవుఁడు, అట్లు
తనపై లాజలును సుగంధజలములును జడిగొనిపడఁగాఁ దడియుచుండుటవలనను,
రాజమార్గము చల్లఁగానుండుటవలనను, మెల్లమెల్లగా మూర్ఛదేఱెను. అంత, మ
హాధీరుండగు సుగ్రీవుఁడు, మిక్కిలికష్టమునఁ దెలివొంది, యధికబలవంతుఁడగు నా
కుంభకర్ణుని వక్షమునసనుండి, పలుమాఱు లంకాపురపు రాజమార్గముఁ జూచుచుఁ
దనలో 'ఇప్పు డిట్లు పట్టువడియున్నానే! నేనిప్పుడు ప్రతీకార మెట్లు చేయఁగూడును?
వానరుల కెట్లు చేసిన నిష్టమును హితమునుగానుండునో యాలాగునఁ గార్యము నా
చరించెదను.' అని యాలోచించెను. అంత వానరరాజగు సుగ్రీవుఁడు వాఁడిగోళ్ల చే
తిటాలున నింద్రశత్రుఁడగు కుంభకర్ణుని చెవులనుగిల్లి, పండ్లతో ముక్కుకొఱికికొని,
పార్శ్వములందు చెక్కులనుమూఁపులను కడుపుప్రక్కలను పాదములచే విదారించెను.
ఆకుంభకర్ణుఁ డిట్లు సుగ్రీవునిచే ముక్కును జెవులునుబోయి ప్రక్కల విదారింపఁబడి,
నలుగుసుపడుటకు మిక్కిలియుం గోపావేశమునొంది, దేహమంతయు నెత్తురుగాఁజ,
సుగ్రీవుని గిరగిరం ద్రిప్పి, నేలపయి వేసి నలిపెను. భయంకరబలుఁడగు కుంభకర్ణుఁడు
నేలపైఁ బిచి పిండలినండుగాఁ బిసికియు, ఆరాక్షసులు నానావిధములఁ బ్రహరించుచుం
డియు, ఆసుగ్రీవుఁడు లెక్కసేయక వేగమున నాకాశమునకెగసి మరల రామునితో
వచ్చి చేరుకొనెను. మహాబలుఁడగు కుంభకర్ణుఁడు ముక్కు చెవులునుబోయి, నెత్తు
రుగ్రోఁగుచు సెలయేళ్లతోఁగూడిన పర్వతమువలెఁ జూడనొప్పెను. అట్లు నెత్తురుం
గ్రోఁగుచున్న మహాకాయుఁడును భయంకరపరాక్రముఁడును మహాబలుండునగు నా
కుంభకర్ణుఁడు మరల యుద్ధభూమికెట్లు దిరిగి యుద్ధముసేయ నిశ్చయించెను. నల్లని
కాటుకరాశివలెఁ జూపట్టు నాకుంభకర్ణుఁడు, కోపంబుమీఱ దేహమంతయు రక్త
ముగాఁ జుట్టంజేసి, సంధ్యాకాలమునందలి మేఘమునలె నప్పుడు ప్రకాశించెను. ఆసు
గ్రీవుఁడు తప్పించుకొనిపోయినంతనే, దేవేంద్రశత్రుండగు కుంభకర్ణుఁడు క్రుద్ధుఁడై
యుగ్రాకారమున మరల యుద్ధమునకుఁ బరుగెత్తుచు, ఆయుధములేదని తలంచి
యపుడు భయంకరమైన రొక్కముద్గరము గైకొనెను. అంత మహాతేజం బా
కుంభకర్ణుఁడు శీఘ్రముగా పట్టణమునుండి వెలువడి, యుగ్రమగువానరసైన్యము
నుఁజొచ్చి జ్వలించుచున్న ప్రలయకాలాగ్నిహోత్రుండు ప్రజలనుంబోలె, యుద్ధమున
వానరసైన్యమును భక్షింపసాగెను. కుంభకర్ణుఁడు యుద్ధమున, నుగ్రమగు నవ్వానరసై
న్యమునుజొచ్చి, ఆఁకటిచే రక్తమాంసములందు పేరాసగొని మోహమునఁ దనవా
రెవరివా రని తెలియక, రాక్షసులను వానరులను పిశాచములను భల్లూకములను
భక్షించెను. ప్రలయకాలమున మృత్యువు ప్రజలను హరించునట్లు ఆకుంభకర్ణుఁడు
మేటివానరులనుబట్టి భక్షించెను. అతఁడు క్రుద్ధుఁడై వానరులను రాక్షసులనును

బట్టి, యేకకాలమున, ఒకరి, నిద్దఱిను, ముగ్వురను, అనేకులను, ఒకచేతనెత్తి వే
మున నోటవేసికొనుచుండెను. అప్పుడు అతఁడు మహాబలుఁడుగాన వానరులు మే
పర్వతశిఖరములచే నెంతఁగొట్టుచున్నను, నాదెబ్బలను సరకుసేయక, తానుదిన్న
వానరులమేదస్సును నెత్తురును తనదౌడలనుండి వెల్లువలుగాఁగాఱ, వారినిబట్టి
క్షించుచుండెను. అట్లు కుంభకర్ణుఁడు పట్టి భక్షించుచుండఁగా ఆవానరులు నిలువలే
రాముని శరణుఁజొచ్చిరి. కుంభకర్ణుఁడును మిక్కిలియు క్రుద్ధుఁడై వానరుల
భక్షించుచునే వారి వెంటంబడి పరుగెత్తెను. అతఁడు వానరులను ఏడువందలను ఎ
నిమిదివందలను, ఇరువదివందలను, ముప్పదివందలనుఁగా రెండుచేతులం బిగ
ననుముకొని భక్షించుచునే పరుగునఁ వఱుచుచుండెను. అప్పుడు శత్రుబల
ములనుఱుమాడుచు వారిపట్టణముల జయించువాఁడగు సుమిత్రాపుత్రుఁడు
లక్ష్మణుఁడు, కుపితుఁడై, యుద్ధము గావించెను. వీర్యవంతుఁడగు నాలక్ష్మణుఁడు
కుంభకర్ణుని దేహమునం దేడుబాణములు నాటించి, మఱలఁ బెక్కుబాణము
వేసి విడిచెను. కుంభకర్ణుఁడు మహాబలుఁడుగాన సరకుసేయక లక్ష్మణునిఁ దలకడచి
పదఘాతమున భూమిపగులునట్లు దోఁపఁగా రామునిమీఁదికే పోయెను. అం
దశరథకుమారుఁడగు రాముఁడు బెడిదమైనయస్త్రము నొకటిసంధించి తీక్ష్ణమ
లగుబాణములను కుంభకర్ణునిఱొమ్ము గాఁడ నేసెను. అట్లు రాముని బాణముల
గ్రుచ్చుకొనఁగా క్రుద్ధుఁడై తోడిఁబడి రామునిపైఁ బరుగెత్తివచ్చుచున్న యాకుం
భకర్ణునినోటనుండి నిప్పువంటిజ్వాలలు వెడలినవి. ఆరాక్షసపుంగవుఁడు అట్లు రాము
యస్త్రముచేఁ గొట్టువడి పరమక్రుద్ధుఁడై యుద్ధమున వానరులు భయముగొని పాఱ
భయంకరముగా సింహనాదముసేయుచు రామునికెదురై పాఱుతెంచెను. రాముని
నెమిలిపురులు గట్టంబడియున్న బాణములను కుంభకర్ణునిఱొమ్మున నుచ్చిపోవవేయు
గా, నతండు పరవశుండగుటయు, నతనిచేతనుండి, మహాగదయు జాఱి నేలంబడె
ను. అతని ఖడ్గాద్యాయుధములును అన్నియు నేలఁబడి చెల్లాచెదరైనవి. అంత మ
హాబలుఁడగు నాకుంభకర్ణుఁడు తాను నిరాయుధుండగుటను దెలిసికొని పిడికిళ్లచేఁ
ను, గాళ్లచేతను మహాయుద్ధము గావించెను. అట్లు బాణములు మిక్కిలియు మేన
గ్రుచ్చుకొన నెత్తుటఁ దొప్పఁదోఁగియున్న యాకుంభకర్ణుఁడు, పర్వతము సెలయే
టిని స్రవించునట్లు, రక్తము స్రవించెను. అతఁడు దేహమంతయు నెత్తురువ్యాపిం
యుండఁగా, తీవ్రకోపమునొంది, వానరులను రాక్షసులను భల్లూకములనును భక్షిం
చుచు యుద్ధరంగమున గ్రుమ్మరుచుండెను. అంత భయంకరపరాక్రమంబు గలి
మృత్యువుంబోలియున్న యమ్మహాబలుఁడు కుంభకర్ణుఁడు, బెడిదమైన యొకపర్వత
ఖరమునెత్తి గిరగిరం ద్రిప్పి, రామునిగుఱిపెట్టి వేసెను. పురుషసింహుఁడగు రాము
డు ఆపర్వతశిఖరము తనపయికి రాకమునుపే, నడుమనే, కాంచనముచే చిత్రముగ
నలంకృతములై సూటిదప్పక సాఁగుబాణము లేడువైచి ఖండించెను. మేరుశిఖరమ

వలె నాకారము చూపట్టు నాకుంభకర్ణుఁడు కాంతిచే జ్వలించుచున్నట్లు తేజరిల్లు
చు, రెండువందల మేటివానరులపయి కదరుటంజూచి రాముఁడతనిని బాణములు వైచి
నేలంబడునట్లు గావించెను. ఆసమయమున ధర్మాత్ముఁడగు నాలక్ష్మణుఁడు కుంభకర్ణుని
వధంబునకై యాసక్తిఁగొని యందులకు నుపాయములు పెక్కు లాలోచించుచు రా
మునితో 'రాజా! ఈకుంభకర్ణుండు నెత్తురువాసనగొని మత్తుఁడై యున్నాఁడు గాన
వానరులని రాక్షసులని కాని తెలియఁడు. తనవారలను నెదిరివారలనుగూడఁ బట్టి తిను
చున్నాఁడు. వానరతిలకులందఱును నీకుంభకర్ణునిపై చక్కఁగా నెక్కి నిలుతురు
గాక. ముఖ్యులయిన యూథపతులును, యథాయోగ్యముగా నితనిచుట్టునుండి
కదలమెదలనీకుండఁ గావింతురుగాక. ఇప్పు డట్లు గావించినయెడల దుర్బుద్ధియగువీఁ
డు, పెనుభారముచే పీడితుఁడై కాలమున నేలంబడుటయే కాక, యీబరువున మరల
లేవలేనివాఁడై యింకఁ దక్కినవానరులను జంపకుండును' అనెను. బుద్ధిమంతుఁడగు
నారాజకుమారుఁడు లక్ష్మణుఁడు చెప్పిన యప్పలుకువిని, అవ్వానరులు సంతు
ష్టులయి కుంభకర్ణు నారోహించిరి. కుంభకర్ణుఁ డట్లు వానరులు తనపై నెక్కఁగా,
మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై, వేగంబున దుష్టగజము మావటివాండ్రను విదుల్చునట్లు,
అవ్వానరుల నందఱను విదిల్చివైచెను. రాముఁ డట్లావానరులందఱును విదుల్పం
బడుటనుజూచి, ఆరాక్షసుఁడు దుష్టుఁడుగాన వధింపఁదలఁచి వేగమున మేలయినవిం
టిని చేసికొని యతనిమీఁదికిఁబోయెను. వీరుఁ డారాముఁడు కోపమున కన్నెఱ్ఱఁబాఱ,
మాడ్కిఁ గాల్చునట్లు చుఱచుఱం జూచుచు, వేగముమీఱ కుంభకర్ణభయము
నఁ గందికుంది యున్న వానరయూథపులెల్ల సంతోషింప, రోషమున వానిమీఁది
కరిగెను. ఆరాముఁడు మహాసర్పముం బోనిదై దృఢమయిన యల్లెత్రాడుగలిగి,
చిత్రమై బంగారుచే వింత రంగారుచున్న వింటినిచేసికొని, మేలియమ్ములు గలపొదు
లనుగట్టికొని వానరుల నాశ్వాసించి కుంభకర్ణునిమీఁదికి వేగ యడరెను. మిక్కి
లియు దుర్జయుఁ డగు నమ్మహాబలుఁడు రాముఁడు అవ్వానరసమూహములచేఁ బరి
వృతుఁడై లక్ష్మణుఁడు వెంటరా, యుద్ధమునకు వెడలెను. ఆరాముఁడు మహాకాయుఁ
డై కిరీటంబు దాల్చి సమస్తావయవములును నెత్తుటం దోఁగియున్న మహాబలుని, పగ
వారి పీఁచమడంచు కుంభకర్ణునిం జూచెను. ఆకుంభకర్ణుఁడపుడు, కుపితమైన దిగ్గజము
వలెఁ జిమ్మిరేఁగి కనఁబడినవారినెల్లఁ నఱిమికొట్టుచు, క్రుద్ధుండై వానరుల వెదకుచు
రాక్షసపరివృతుఁడై యొప్పుచు, వింధ్యమంథరపర్వతములవలెఁ జూపట్టుచు, బం
గారు బాహుపురులు రంగార, మేఘము పొడవుననుండి వర్షము గురియునట్లు,
నోటనుండి నెత్తురు గ్రక్కుచుండెను. మఱియు నతఁడు నాలుకచే నెత్తురు నాకికొ
నుచు, నెత్తురువలె నెఱ్ఱనయిన కన్నులతో, వానరసేన మర్దించుచుఁ బ్రలయకాల
మునఁ బ్రజల నాశము సేయు యమునివలెఁ జూపట్టుచుండెను. పురుషలలాముండగు
రాముఁడపుడు, మండుచున్న యగ్నియుంబోలె వెలుంగుచున్న రాక్షసోత్తముని కుంభ

కర్ణునిఁజూచి వింటిని సారించెను. రాక్షససింహుఁడగు కుంభకర్ణుఁడు, రాముని వింటి ధ్వనిని విని, దాని కోర్వఁజాలక కుపితుఁడై రామునిపయికి వేగ దలపడెను. అంత, యుద్ధమునందు, వాయువుచే పయికి లేఁగిన పెనుమేఘము బోలినవాఁడై, వాసుకి మేటిశరీరమువలె నిడుదలై బలుచేతులుమీఱ, భయంకరాకారమున నొప్పు కుంభకర్ణుఁడు యుద్ధమునందనపయికి వచ్చుచుండుటంజూచి రాముఁడతనితో * 'రాక్షసాధిపా! రమ్ము. విషాదమువలదు. నేను విలుచేపట్టి నిలిచియున్నాను చూడుము. నీవింద్రుని గెలిచినాఁడ ననుకొందువు కాఁబోలు. నేను రాముఁడని యెఱుఁగుము. ఇంద్రుఁడను గాను. ఇఁకఁ గొంత సేపులోపలనే యముని వీడదవు చూడుము' అనెను. కుంభకర్ణుఁడు 'ఇతఁడే రాముఁ'డని యెఱింగి వికృతస్వరముగా వకవక నవ్వుచు, మిక్కిలి క్రుద్ధుఁడై యుద్ధంబున వానరులందఱును బెదరుగువాఱ, వనవాసుల గుండియలు పగుల్చునట్లు, రామునిమీఁదికిఁ దలపడెను. మహాతేజుండగు కుంభకర్ణుఁడు, వికృతముగాను, భయంకరముగాను, మేఘగర్జనమువలె గంభీరముగాను, నవ్వి రాముం జూచి, 'నేను విరాధుఁడనుగాను; కబంధుఁడనుగాను; ఖరుఁడనుగాను; వాలినిగాను; మారీచుండనుగాను; నన్ను వీరినిగాఁదలఁపవలదు; మఱి నీవు వారిని జంపితినని విఱ్ఱవీఁగవలదు. నేను కుంభకర్ణుఁడను వచ్చినాను. ఇదిగో మిక్కిలియు నినుముతోఁ జేయఁబడి బెడిదమై యున్నయీ పెనుముద్గరమును జూడుము. దీనిచేతనే నేను మున్ను దేవతలను దానవులనుం జయించియున్నాను. నీవు, ముక్కుసెవులు పోయినవాఁడనని నన్నుఁ జుల్కఁగాఁ జూడవలదు. ముక్కుసెవులు పోవుటచే నాకు నల్పత్తయైనను బాధ లేదు. ఇక్ష్వాకుసింహమా! నా గాత్రముమీఁద నీపరాక్రమమును జుల్కంజూపుము. అంత నీపౌరుషమును పరాక్రమమును దెలిసి, నిన్ను భక్షించివైచెదను' అనెను. కుంభకర్ణుఁడు చెప్పినదివిని, యా రాముఁడు, మంచి పిడులుగల బాణములను బ్రయోగించెను. దేవశత్రుఁడగు నాకుంభకర్ణుఁడు, వజ్రసమానవేగంబులగు నాబాణములచేఁ గొట్టువడియు, ఎంతమాత్రమును గలంగినవాఁడును గాఁడు; దుఃఖితుఁడును గాఁడయ్యె. ఏబాణములచే మున్ను మేటిసాలవృక్షములేడు నఱకంబడినవో, వానరపుంగవుఁడగు వాలియు హతుఁడయ్యెనో, వజ్రసమానములైన యా † బాణము లిప్పుడు కుంభకర్ణునిమేని నెంతమాత్రమును గాసిపఱుపఁజాల

---

* ఇందులకు 'ఆగచ్ఛ రక్షోధిప మా విషాద మవస్థితో౽హం ప్రగృహీతచాపః । అవేహి మాం శక్రసపత్న రామం, మయా ముహూర్తాద్భవితా విచేతాః' అనిమూలము. వాస్తవార్థము-'కుంభకర్ణా! ఎంతమాత్రమును దుఃఖమునొందక నన్నుఁ బొందుము. నిన్ను వధించుటకై విలుబూని యున్నాను. నన్ను [illegible] రామునిగా నెఱుంగుము. ఇఁక శీఘ్రముగ నీవు విచేతనుఁ గాఁగలవను' అనెను.

† సప్తసాలములను భేదించినదియు, వాలిని జంపినదియు నొక్కబాణమే యైనను, ఇచట [illegible] బాణములని బహువచనము తెలియునది.



1158. కుంభకర్ణుఁడు నోటిలో వానరులను మ్రింగుచు యుద్ధమునకుఁ బోవుట;
రామలక్ష్మణులు వాని నెదుర్కొనుటకు [illegible]

పోయినవి. దేవేంద్రశత్రుఁ డా కుంభకర్ణుఁడు ఆబాణములు తనమేనం గాఁడి మ ఱుఁగువడఁగా, శరీరముచే వానిని జలధారలవలెఁ ద్రాఁగినట్లు చూపట్టుచు ను గ్రంబగు వేగముగల యా ముద్గరమును గిరగిరం ద్రిప్పి రామునిబాణముల యురవడిని వారించుకొనెను. అంతఁ గుంభకర్ణుఁడు, నెత్తుట బ్రుంగినదియు, దేవమహాసైన్యములకును దిగులు గొలుపునదియు నుగ్రవేగంబు గలదియు నగు నాముద్గరమును ద్రిప్పి వానరసైన్యములను దఱిమెను. అంత రాముఁడు మీఁటయిన వాయవ్యాస్త్రమునుదీసి, యారాక్షసునిపై వేసెను. అది యతని బాహువును ముద్గరసహితముగా ఖండించెను. అంత నతఁడు బాహువు నఱుకంబడి తుములముగా నఱచెను. పర్వతశిఖరాకారమగు నాకుంభకర్ణుని బాహువు ముద్గరసహితముగా రామబాణముచే నఱుకంబడినదై, యా సుగ్రీవుని సైన్యముసంబడి, యందలి వానరసైనికులను జంపెను. అట్లు భంగమునొంది చావఁగా మిగిలిన వానరులు, అప్పుడు విషణ్ణులయి, యోరలం జేరి (సమీపముం జేరి) భయమున నవయవములు గడగడ వడంకుచుండఁగా, రామునికిని రాక్షసవీరునికిని మిక్కిలియు ఘోరముగా జరుగుచున్న ద్వంద్వయుద్ధమును జూచిరి. అట్లు వాయవ్యాస్త్రముచే నొక చేయి త్రుంపఁబడఁగా, ఆ కుంభకర్ణుఁడు, శిఖరము నఱుకంబడిన మహాపర్వతమువలె నొప్పుచు, రెండవచేత నొక వృక్షమును బెఱికి, దానితో, రణంబున రామునిమీఁది కడరెను. ఆరాముఁడు బంగారుచే చిత్రమైన బాణమును, ఐంద్రాస్త్రమంత్రముచే నభిమంత్రించి, యంత సర్పశరీరాకారమై, వృక్షముతోడ పయికెత్తంబడి యున్న కుంభకర్ణుని యా రెండవ బాహువును సాలవృక్షసహితముగా ఖండించివైచెను. పర్వతాకారమైనయా కుంభకర్ణుని బాహువు ఖండితమై నేలంబడి విలవిలం దన్నికొనుచుఁ బెక్కు వృక్షములను పర్వతములను ఱాలను వానరులను రాక్షసులను నుగ్గుగావించినది. అట్లు కుంభకర్ణుఁడు రెండుచేతులును దెగి యఱచుచు వేగ తనపయికి వచ్చుటనుజూచి, రాముఁడు తీక్ష్ణములయిన యర్ధచంద్రబాణముల రెంటినిదీసికొని యుద్ధంబున నారాక్షసునిపాదములను ఛేదించివైచెను. ఆ కుంభకర్ణునిపాదములు రెండునుబడఁగా, ఆధ్వని, దిక్కులను విదిక్కులను పర్వతములను గుహలను మహాసముద్రమును లంకాపురమును, వానరరాక్షససైన్యములను మాఱుమ్రోయించుచు నిండి చెలంగినది. కుంభకర్ణుఁ డట్లు చేతులుతునిఁగి పాదములును ద్రుంగి పోవఁగా, బడబాముఖమువలె వికృతమైన నోటిని దెఱచుకొని, గర్జించుచు నంతరిక్షమునందు, చంద్రునివలె నున్న రామునిపై రాహువుంబోలె, తునిఁగి మిగిలినతోడలచే వేగమునఁ దలపడెను. రాముఁడు వాఁడిమొనలు గలిగి బంగారుపూఁతపింజలతోఁ గూడిన బాణముల నా కుంభకర్ణుని నోటనిండఁ బూరించెను. అతఁడు నోటినిండ నమ్ములు నిండియుండుటవలన మాటాడం జాలక, యెట్టకేలకుఁ గోయని యార్చి మూర్ఛయు నొందెను. అంత, రాముఁడు, సూర్యకిరణమువలె వెలుఁగు

చు బ్రహ్మాండమునకును బ్రళయకాలయమునకును సాటియై, పగవారి కసహ్యప్ర
దంబును, సుపుంఖమును, వాయువేగంబును, వాఁడియు నైనయైంద్రబాణమును దీసి
కొనెను. వజ్రమువలెఁ గఠినముగాను బంగారుమయముగాను సుందరముగాను నున్న
పింజతోఁ గూడినదై, వెలుంగుచున్న సూర్యునివలెను జ్వలించుచున్న యగ్నివలెనుఁ
బ్రకాశించుచు, ఇంద్రుని వజ్రాయుధమువలెను పిడుగువలెను నురవడిగలిగి, యున్న
యాబాణమును రాముఁడు కుంభకర్ణునిపైఁ బ్రయోగించెను. రాముఁడు బాహుబ
లముకొలఁది నాబాణమును వైవఁగా, అది పొగలతోఁగూడి జ్వలించుచున్న య
గ్నివలెఁ జూపట్టుచు, ఇంద్రుని వజ్రాయుధమువలె బలమును పరాక్రమమునుం
గలిగి, తనకాంతిచే దశదిశలను వెలింగించుచు, కుంభకర్ణునిమీఁదికిఁ బోయెను. ఆ
బాణము, మున్ను దేవేంద్రుఁడు వృత్రాసురుని శిరమును ఖండించినట్లు, మహాపర్వ
తశిఖరాకారమై, తిరుగుడువడ్డ వెనుకోఱలతోఁగూడి, * సుందరములగు కుండల
ములు చొకళించుచున్న యాకుంభకర్ణునిశిరమ్మును ఖండించెను. రెండు కుండలము
లచే నలంకృతమై, ఖండనవేగమున నాకాశగతమై యున్న కుంభకర్ణుని పెనుశిరమ్ము,
రాత్రియం దుదయించి పునర్వసునక్షత్రములు రెండింటి నడుమ నుండుచంద్రుని
వలెఁ బ్రకాశించెను. రామబాణమునఁ గొట్టువడి పర్వతాకారం బగు నా కుంభక
ర్ణునిశిరమ్ము నేలంబడఁగా, ఆ దెబ్బకు చర్యాగృహములును పురద్వారములును
పొడవయిన ప్రాకారమును విఱిగి నేలంగూలినవి. మఱియు నా కుంభకర్ణుని కళే
బరము పడఁగా దానిపాటునఁ జట్టు భయమునం బరుగిడుచున్న వానరు లనేకకోట్లు
నలఁగి కూలిరి. అంత హిమవంతమువలెఁ జూపట్టుచున్న యాకుంభకర్ణుని పెనుకళే
బరము సముద్రమునం బడి మేటిమొసళ్లను పెనుచేఁపలను సర్పములను మర్దించి
యపుడు నేలను జొచ్చినది. బ్రాహ్మణులకును దేవతలకును శత్రుండై, మహాబలుండ
గు కుంభకర్ణుఁడు యుద్ధమున నిహతుండగుటయు, భూమియుఁ బర్వతములును వన్ని
యు నల్లలాడినవి. దేవతలును సంతోషమున దొమ్మిగా సింహనాదములు సేసిరి.
అంత దేవర్షులును మహర్షులును ఉరగులును దేవతలును భూతములును గరుడులు
ను గుహ్యకులును యక్షులును గంధర్వుల సమూహములును ఆకాశముననుండి,
రామునిపరాక్రమము చూచి యెంతయు సంతోషించిరి. అంత రాక్షసరాజయిన
రావణునిబంధువు లగు నా రాక్షసులు ధీరులయ్యు, మహాబలుండగు నా కుంభక
ర్ణుఁడు నిహతుండగుటకు మిక్కిలియు దుఃఖితులై, దేవతలచేఁ బీడితులయిన యసు
రులు విష్ణుం జూచి గాసిజెందినట్లు, రామునింజూచి వ్యథితులై బిగ్గఱ నఱచిరి. రా
హుముఖమునుండి విముక్తుఁడయిన సూర్యుఁడు దేవలోకమునఁ జీకటిని బోఁగొట్టి
ప్రకాశించునట్లు, రాముఁడు భూతలమున వానరసమూహమునడుమ, యుద్ధమునఁ

* ఇట కుండలము లున్నవనుటచే సుగ్రీవుఁడు కుంభకర్ణుని చెవులను కుండలములు నిడుకొను భాగ
ములెప్పఁ దక్కినదానిని కొఱికికొన్నాఁడని తెలియునది. మహేశ్వరతీర్థులు.

కుంభకర్ణునివధించి, యెంతయుఁ దేజంబునఁ బ్రకాశించెను. వానరులందఱును భయంకరపరాక్రముఁడై దారసింప రాకుండువాఁడగు శత్రుండు కుంభకర్ణుఁడు హతుండగుటయు, ముఖకమలము లెంతయు వికసిల్ల మిక్కిలి యుబ్బునొంది కుంభకర్ణ జయరూపమగు నిష్టసిద్ధిని బొందినరామునిని బూజించిరి. భరతాగ్రజుండగు రాముఁడు, అట్లు దేవతాసమూహములను గలంచి నలంచి మహాయుద్ధములందు గడిదేఱియుండుటచే శ్రమంపడక యవలీలగెలుపునొందుకుంభకర్ణుని, భరతాగ్రజుఁడు రాముఁడు యుద్ధమున వధించి, మహాసురుండగువృత్రుని వధించిన దేవేంద్రునివలె మిక్కిలియు సంతోషము నొందినవాఁడయ్యె. ఇది యఱువదియేడవసర్గము.



కుంభకర్ణుఁడు హతుఁడగుటను విని రావణుఁడు ప్రలాపించుట.

* రాక్షసులు మహాత్ముఁడగు రామునిచేత కుంభకర్ణుఁడు హతుఁడగుటను జూచి రాక్షసేంద్రుఁడగు రావణునకు, 'రాజా! మృత్యుసమానుఁడగు నాకుంభకర్ణుఁడు, వానరసైన్యమునంతయుఁ దఱిమియు, వానరులను బెక్కండ్ర భక్షించియుఁ, దుదకు మృత్యుకర్మమగుమరణము బొరింబడియెను. పర్వతాకారుఁడగు నీతమ్ముఁడు కుంభకర్ణుఁడు కొంతసేపు పరాక్రమముచూపి, కంఠమును తొడలును భుజములును ద్రుంపఁబడి, నెత్తురు మిక్కిలియుఁ దొరఁగునట్లు,రామునిబాణములం బీడితుఁడై, కాఱుచిచ్చుచేఁ గాలినవృక్షమువలె నొకచేపిండమై,యిట్లు వికృతశరీరుఁడగుచుఁదనమొండెము సగముమాత్రము భయంకరముగాఁ జూపట్టుచున్నసముద్రమును బ్రవేశించి దాని నడ్డగింపఁగా,శరీరపుమీఁదిభాగమగుతల లంకాద్వారమును నిరోధింపఁగా, నిట్లు రాముని తేజముచేత యడంగిపోయినాఁడు' అనిరి. రావణుఁడు మహాబలుఁడగు కుంభకర్ణుఁడు యుద్ధమున నిహతుఁడగుటవిని శోకమునం బొక్కుచు మూర్ఛనొంది నేలంబడెను. పినతండ్రి హతుఁడగుట నెఱింగి, దేవాంతకుఁడును, నరాంతకుఁడును,త్రిశిరుఁడును, అతికాయుఁడును, శోకపీడితులై రోదనము గావించిరి. అక్లిష్టకర్ముఁడగు రాముఁడు తమసోదరుఁడగు కుంభకర్ణునిఁ జంపెనని తెలిసి, మహోదరుఁడును మహాపార్శ్వుఁడును దుఃఖాక్రాంతులయిరి. అంత రాక్షసపుంగవుఁ డారావణుఁడు, ఎట్టకేలకు మూర్ఛదేఱి, కుంభకర్ణవధమునకు దీనుండై, 'హా! వీరా! శత్రుగర్వసంహారకా! కుంభకర్ణా! మహాబలశాలీ! నీవు దైవగతిం జేసి నన్ను దిగవిడిచి యిపుడు యమలోకంబునకుఁ బోయితివే! మహాబలవంతా! నీవు నాకును బంధువులకును శల్యమువలెఁ బీడించుచున్నదుఃఖమును దీసివేయక యే, ఒక్కండవును శత్రుసైన్యములను పరాక్ర

* ఇట 'కుంభకర్ణం హతం దృష్ట్వా రాఘవేణ మహాత్మనా। రాక్షసా రాక్షసేన్ద్రాయ రావణాయ న్యవేదయన్' అని మూలము. రాక్షసేన్ద్రాయ అనుచోఁ గలయకారము గాయత్రి పదునెనిమిదవ యక్షరముగాన పదునెనిమిదవసహస్ర మారంభించుట తెలియునది.

మమునఁ దపింపఁజేసి, నన్ను విడిచిపెట్టి పోవుచున్నావే! నేను దేని నాశ్రయించి దేవాసురులకును భయపడకుందునో యట్టి నాకుడిబుజము పడిపోయినందున నిపుడు నేనుండియు లేనివాఁడనయితిని. దేవదానవులగర్వం బడంచి కాలాగ్నిరుద్రునకు సాటియైన యట్టి మహావీరుఁడు యుద్ధమున నెట్లు దుదకుఁ గేవల మొకరాముని చేత హతుఁడయినాఁడు! ఎవ్వనికి వజ్రాయుధమునొంపిడియు నొకవ్యథను వ్యసనమును గలిగింపదో, యట్టి నీవు, ఎట్లు కేవలను రామబాణములకుఁ బీడితుఁడవై నేలంబడి నిదురించుచున్నావు. ఇదిగో, దేవతలందఱును ఋషులును గుంపులుగొని యాకాశగతులయి, యుద్ధమున హతుఁడవయిన నిన్నుఁజూచి మిక్కిలిహర్షమున సింహనాదములు గావించుచున్నారు. మిక్కిలి సంతుష్టులయిన వానరులు, యవసరము దొరకియున్నది గాన యిపుడే దుర్గములయిన లంకాద్వారములను నలుగడల నారోహింతురు. ఇదినిశ్చయము. రాజ్యముతో నాకుఁ బనియేలేదు ఇఁక సీతతో నేమిచేయఁగలను. కుంభకర్ణునిఁ బాసిన వెనుక నాకు బ్రతుకునందే యిష్టములేదు. నేను నాతమ్ముని జంపిన వానిని రాముని యుద్ధమున వధింపనేని, యపు డీవ్యర్థపుబ్రతుకు నాకెంతమాత్రము మేలుగాదు. అంతకన్న మరణమే నాకుమేలు సుండీ. ఇప్పుడె నాతమ్ముఁ డెచ్చటికిఁ బోయెనో యచ్చటికిఁబోయెదను. నాతమ్ముని విడిచి నేను క్షణమయినను బ్రతికి యుండఁజాలను. దేవతలు పూర్వము తమకపకారము గావించిననన్నుంజూచి యిపుడెగతాళిసేయుదురు. కుంభకర్ణా! నీవు హతుఁడవయితివే! ఇంక నే నింద్రు నెట్లుజయింపఁగలను? మహాత్ముఁడగు విభీషణుఁడు నాశుభముఁగోరి చెప్పినమాట నాకిపుడు యథార్థముగా సంభవించినది. దానిని నేను నజ్ఞానమువలనఁ జేకొననయితిని. కుంభకర్ణునకుఁ బ్రహస్తునకు నిట్లు భయంకరమగు వినాశముగలిగిన దాదిగా విభీషణుఁడు చెప్పినమాట నన్నుఁ బీడించుచున్నది. నేను ధర్మాత్ముఁడగు నాశ్రీమంతుని విభీషణుని దఱిమితినే. ఆ పాపకార్యపుఫలమే యిట్లు దుఃఖప్రదముగా పరిపక్వమై నాకు సంభవించినదే!' అని విలపించెను. రావణుఁడు, ఇంద్రశత్రుఁడగు తనతమ్ముఁడు కుంభకర్ణుఁడు హతుఁడగుటం దెలిసి, మనస్సు మిక్కిలియుఁ గలంగి, యతనింగూర్చి యిట్లు పలువిధముల నెంతేయు దీనముగాఁ బలపించి యంత దుఃఖముసహింపఁజాలక యామిక్కుటమైన యార్తిచే సోలి నేలంబడెను. ఇది యఱువదియెనిమిదవసర్గము.



రావణప్రేషితులై మహోదర మహాపార్శ్వ నరాంతక దేవాంతక త్రిశిరోతికాయులు యుద్ధమునకు వచ్చుట.

దురాత్ముఁడగు రావణుఁ డిట్లు శోకమునఁ బరితపించుచు విలపించుచుండుటను విని త్రిశిరుఁ డతనితో 'రాజా! మా నడిమితండ్రియగు కుంభకర్ణుఁడు నీవు చెప్పినట్లు, మహాపరాక్రమశాలియే; సందేహము లేదు. దైవయోగమున హతుఁడయ్యెను.

అయినను సత్పురుషులయినవారు మీవలె నెంతమాత్రము విలపింపరు. ప్రభూ! ముల్లోకములకును నీ వొక్కఁడవే చాలుదువు. ఇది నిజము. అట్టి నీవు, విన్నఁగు ఱించి ప్రాకృతునివలె నీవిధమున దుఃఖింపనేల? నీకు బ్రహ్మదేవుఁ డొసంగినశక్తియు కవచమును బాణమును ధనుస్సును, వేయి గాడిదల పూన్చినదియు మేఘగర్జనము వలె శబ్దించునదియు నగుమహారథమును గలవు. ఒకప్పుడు, నీ వాయుధ మొకటియు లేకయే, దేవదానవులనుంగూడ విదళించియున్నావు. అట్టినీవు, ఇప్పుడు సమస్తా యుధసంపన్నుఁడవై రాముని నడంప నేర్తువు. మహారాజా! ఇంతేల! నీవూరక యిచటనే నిచ్చ లుండుము. నేను యుద్ధమునకు వెడలిపోయెదను. గరుడుఁడు సర్ప ములనుంబోలె నేను నీశత్రువులను నున్మూలనము చేసెదను. దేవేంద్రుఁడు శంబ రాసురునింబోలె, విష్ణుండు * నరకాసురునింబోలె, నే నిపుడే యుద్ధమున రామునిఁ గూల్చి పడవైచెదను' అనెను. రాక్షసరాజగు రావణుఁడు, త్రిశిరునిమాటనువిని, కాలచోదితుండగుటవలన రాముని గెలుచుట యశక్యమని యెఱుంగక యామా టకు తన్ను మరలఁ గ్రొత్తగాఁ బుట్టినవానివలెఁ దలంచుకొనెను. త్రిశిరుండు చె ప్పినమాటవిని, రావణునికుమారులును వీరులును, దేవేంద్ర సమపరాక్రములు నయిన రాక్షససింహులు, దేవాంతకుఁడును, నరాంతకుఁడును, మహాతేజుండయిన యతికాయుఁడును, నంత నేను నేనని గర్జించుచు యుద్ధంబునకుఁబోవ వాగ్మమునను త్సహించినవారయిరి. వారందఱును ఆకాశమునం బోవంగలవారలు, అందఱును మాయలం దాటితేలినవారలు. అందఱును దేవతలగర్వమును నడంచువారు. అందఱును యుద్ధమున జయింప నలవిగానివారలు. అందఱును మంచి బలసంపన్నులు. అందఱును విస్తరించిన కీర్తిగలవారు. అందఱును యుద్ధమునందు దేవతలు గంధర్వులు కిన్న రులు మహోరగులు నొక్కపెట్టి నెత్తివచ్చినను బరాజయమును నొందినట్లు విన్నదిలే దు. అందఱును విద్యావంతులు. వీరులు. అందఱును యుద్ధమునం దాటితేలినదిట్టలు, అందఱును ఉత్కృష్టమైన శాస్త్రజ్ఞానముగలవారు. అందఱును వరములు నడసిన వారు. అప్పు డారాక్షసరాజు రావణుఁడు, సూర్యునింబోలె వర్చస్సు గలవారై శత్రుబలంబుల నుఱుమాడునట్టి కొడుకులు పరివేష్టించియుండఁగా, దానవుల మెనుగ ర్వమును నడంచునట్టి దేవతలు పరివేష్టించి యున్న దేవేంద్రునివలెఁ బ్రకాశించెను. ఆరావణుఁడు కొడుకులను గవుఁగిలించుకొని, భూషణములచే నలంకరించి ప్రశస్తము లగు నాశీర్వచనములతోఁ యుద్ధమునకుఁ బంపెను. రావణుఁడు యుద్ధంబునఁ గొడుకుల

* ఇటు చెప్పఁబడిన నరకాసురుఁడు భూదేవికుమారుఁడైన నరకాసురుఁడు గాఁడు. ఏలనఁ, వాఁ డు వాల్మీకి ప్రభుండగుచు వర్తించుకాలమునఁ బుట్టియుండలేదు. వినుత్తికి సంహారకుండు 'వాతా పిర్నిహతో యేన ... ఇల్వలస్య మహాసుర స్తథా । అగ్నితేజాశ్చ ... కాలనాథ స్తథైవ చ' అని పుట్టిన వాతాపి మొదలగు వారలలోని నరకాసురుఁడని తెలియుచున్నది. గోవిందరాజులు.

కు రక్షణార్థముగా, తనతమ్ములును * యుద్ధోన్మత్తుఁడును మత్తుఁ డనఁబడువారునగు మహోదర మహాపార్శ్వులను బంపెను. మహాకాయులగు నారాక్షసులు, మహాత్ముఁడును శత్రురావణుఁడు నగురావణునకు నమస్కరించి ప్రదక్షిణముగావించి యుద్ధమునకుం బయనమైరి. మహాబలశాలురయిన యారాక్షసతిలకు లార్వురును, ఆయుధప్రహారములను నివారించునట్టి †యోషధులను నానావిధసుగంధములనుం బూసికొని యుద్ధంబున కువ్విళులూరుచు వెడలిరి. త్రిశిరుఁడును, అతికాయుఁడును, దేవాంతకుఁడును, నరాంతకుఁడును, మహోదరుఁడును, మహాపార్శ్వుఁడును ననెడి వీరు కాలచోదితులై యుద్ధమునకు వెడలిరి. అంత, మహోదరుఁడు ఐరావతకులంబునఁ బుట్టినదై నల్లని మేఘమునుం బోలుసుదర్శనమను నేనుంగు నారోహించెను. ఆ మహోదరుఁడు, సమస్తాయుధములతోఁగూడి యమ్ములపొదులతోను నలంకృతమైయున్న యేనుంగునెక్కి, యందు, ‡ అస్తగిరియందు సూర్యునివలె, నొప్పుచుండెను. రావణుపుత్రుఁ డగుత్రిశిరుఁడు, ఉత్తమాశ్వములు పూన్పఁబడి సమస్తాయుధములతో నిండియున్న మేలిరథము నారోహించెను. ఆయుధకాంతులు గలిగి యతిధ్వనితోఁ గూడియున్న రథమునెక్కి విలుదాల్చి యున్నత్రిశిరుఁడు, మెఱపులతోను నుల్కలతోను నింద్రధనువుతోనుం గూడి పర్వతశిఖరముపైనున్న మేఘమునలెఁ దేజరిల్లెను. ఆ త్రిశిరుఁడు ఆయుత్తమరథమునందు, మూఁడు తలలందును మూఁడుకిరీటములు గలవాఁడై, మూఁడుబంగారుశిఖరములు గల పర్వతరాజం బగుహిమవంతమువలెఁ బ్రకాశించెను. అప్పుడు మహాతేజుండును, విలుకాండ్రలోనెల్ల మేటియు రాక్షసరాజగు రావణునికుమారుఁడు నగునతికాయుఁడు మంచి చక్రములును కన్నులును గలమేలిరథము నారోహించెను. అది మంచి కాఁడి క్రిందిమానితోను నొగలతోనుగూడి పొదులతోను వింట్లతోను ప్రకాశించుచు, ఈఁటెలు, కత్తులు, ఇనుపగుదియలు మొదలగునవియు నిండి యుండెను. ఆ యతికాయుఁడు, దేదీప్యమానమై బంగారుచే రంగారుచున్న కిరీటమును భూషణములనుం దాల్చి కిరణములచేఁ బ్రకాశించు మేరుపర్వతమువలెఁ దేజరిల్లెను. మహాబలుండయిన యా రాజకుమారుఁ డతికాయుఁడు దేవతలచే

---

* ఈయుద్ధోన్మత్తుఁడును మత్తుఁడును ననువారు రావణుని తమ్ములు మహోదరుఁడును మహాపార్శ్వుఁడు నగుదురు.

† ఓషధులు 'కోష్ఠం మాంసీ హరిద్రే ద్వే మురా శైలేయచన్దనే । వచా చమ్పకముస్తాశ్చ సర్వౌషధ్యో దశ స్మృతాః' కోష్ఠు, జటామాంసి, పసుపు రెండు, కస్తూరుగడ్డ, [illegible], [illegible], గంధపట్టు, సంపెంగ, తుంగముస్త అనెడి పదియోషధులును ఆయుధముల దెబ్బలను నివర్తించునని తెలియునది.

‡ 'అస్తగిరియందు సూర్యునివలె' ననుటచే అస్తమయసూర్యునివలెఁ దోఁచెనని నాశోన్ముఖుఁ డగుట సూచితమగుచున్నది.

దేవేంద్రుఁడుంబోలె, రాక్షసవీరులచేఁ బరివేష్టితుండై, యా రథమున నెంతయుఁ బ్రకాశించుచుండెను. నరాంతకుండు, ఉచ్చైశ్శ్రవమువలెఁ జూపట్టుచు బంగారు భూషణములచే నలంకృతమై మనోవేగమును మహాకాయమునగు తెల్లని యశ్వము నారోహించెను. నరాంతకుఁ డిట్లు, గుఱ్ఱము నెక్కి కొఱవివంటి యీఁటె యుం గొని, నెమిలి నెక్కి శక్తిం జేకొనియున్న మహాతేజుండగు కుమారస్వామివలెఁ బ్రకాశించెను. దేవాంతకుఁడు వజ్రములు దాపియున్న పరిఘమును జేతులం బట్టుకొని, సముద్రమథనము నపుడు, మందరపర్వతమును దాల్చియున్న విష్ణుదేహము ననుకరించుచుఁ బ్రకాశించెను. మహాకాయుండును మహాపరాక్రమశాలియునగు మహాపార్శ్వుఁడు, గద చేతం బట్టి యుద్ధమున గదాధరుఁడగు కుబేరునివలెఁ బ్రకాశించెను. దేవతలు, అప్రతిమంబగు సైన్యములచేఁ బరివృతులై యమరావతినుండి వెడలునట్లు, మహాబలవంతులగు నా రాక్షసులు, అప్రతిమంబగు సైన్యములచేఁ బరివృతులై లంకనుండి వెడలిరి. మహాబలవంతులగు రాక్షసులు మేటియాయుధములను దాల్చి కొందఱు గజములను, కొందఱు అశ్వములను, కొందఱు మబ్బుల యుఱుముంబోలె మ్రోయు రథములను నెక్కి, యా మహోదరాదుల వెంబడిఁ బోయిరి. మహాబలశాలురై సూర్యునకుంబోలె వర్చస్సుగలిగి కిరీటధరులై కాంతిం దళుక్కొత్తు నా రాక్షసకుమారులు, ఆకాశమున వెలుంగుచున్న గ్రహములవలె వెలుంగుచుండిరి. ఆ రాక్షసులు దాల్చియున్న యాయుధముల బారు, శరత్కాలమేఘములవలె తెల్లనై యుల్లసిల్లుచు, ఆకాశమునందు బారుదీఱియున్న హంసలపంక్తివలెఁ బ్రకాశించినది. ఆ రాక్షసులు 'శత్రువులనయినను గెలువవలయును; లేక వారిచే మరణమునయినఁ బొందవలయును' అని నిశ్చయించి వెడలిపోయిరి. ఆవీరు లిట్లు చేయవలయునని నిశ్చయించి, యుద్ధార్థులయి వెడలిపోయిరి. వీరు లా రాక్షసులు, యుద్ధమున మిక్కిలియు మదించియున్నవారు గావున యుద్ధరంగమునకుం బోవుచు, గర్జించిరి, సింహనాదములు సేసిరి, *బాణములను విడిచి మరల పట్టుకొనిరి. అప్పు డా రాక్షసుల యార్పులచేతను, అప్పళింతలచేతను, భూమియు చలించినది. వారల సింహనాదములచే నాకాశము వ్రీలినట్లుండెను. మహాబలవంతులగు నామేటి రాక్షసవీరులు, అట్లు సంతోషమునం బోయి, శిలలను వృక్షములనుం బట్టుకొని యుద్ధమున కాయత్తమై యున్న వానరసైన్యమునుఁ జూచిరి. మహాబలులగు వానరులును, గజరథతురగములు గ్రిక్కిఱిసి, రథములయందలి వందలకొలఁది చిఱుగంటలచే గణగణమని మ్రోఁగుచు, పెద్దపెద్ద యాయుధములను ధరించి, మండుచున్న యగ్నివలెను వెలుంగుచున్న సూర్యునివలెను జూపట్టుచున్న రాక్షసులు నలుగడల బలసియుండఁగా

* ఇందులకు 'జగర్జుశ్చ ప్రణేదుశ్చ చిక్షిపుశ్చాపి సాయకాన్ । జహృషుశ్చాపి తేవీరా నిర్యాతో యుద్ధదుర్మదాః' అనిమూలము. 'చిక్షిపు... జహృషుశ్చ' అనుటకు 'క్షేపణాదానములు చేసిరి; బాణములం బట్టిరి' అని వ్యాఖ్యాతలర్థము చెప్పియున్నారు.

నల్లని మేఘమువలెఁ గార్కొనివచ్చుచున్న రాక్షససైన్యమునుజూచిరి. మహాబలులగు వానరులు వచ్చుచున్న యారాక్షససేననుజూచి తమపరాక్రమముఁ జూపుటకు వీలు దొరికినదని పెనుగొండల నెత్తికొని, బిట్టుగా సింహనాదములు గావించియు నారాక్షసులంజూచి యోర్వఁజాలక గర్జించుచుండిరి. అంత మహాబలులగు నారాక్షససమూహములును, వానరయూథపతుల సింహనాదధ్వనిని విని వారి వెన్నుబ్బునకు సహింపఁజాలక మఱింతబిట్టుగాను భయంకరముగాను నార్చిరి. ఆవానరయూథపులు, భయంకరమైనయారాక్షససేనను జొరఁబడి,పర్వతముల చేత నెత్తుకొని, శిఖరములతోడి పర్వతములవలెఁ దిరిగిరి. వానరులు, శిలలను వృక్షములను ఆయుధములుగాఁగొని యుద్ధము సేయువారు; కావున, పెద్దబోదెలుగల వృక్షములంగొని యావానరపుంగవులు పరమక్రుద్ధులై కొందఱాకాశమునుండియు, కొందఱు భూమిపైనుండియు రాక్షససైన్యములందు విహరించిరి. అప్పుడు రాక్షసులును వానరులును గ్రక్కుఱిసి భయంకరముగా యుద్ధముగావించిరి. భయంకరపరాక్రములగు వానరులు, రాక్షసప్రయుక్తములైన బాణసమూహముచే నెంత వారింపఁబడుచున్నను నిలువక, వారిపై వృక్షములను శిలలను పర్వతములనును, అనుపమముగాఁ గురియించిరి. వానరులును రాక్షసులును యుద్ధమునం దుత్సాహమున సింహనాదములు సేసిరి. వానరులు రాక్షసులను శిలలచేమోఁది చూర్ణముగావించిరి. కొందఱు వానరులు,యుద్ధంబున క్రుద్ధులై కవచములను దొడిగియు, ఆభరణాలంకృతులయ్యు రథములను నారోహించియున్న వీరులగు రాక్షసులపయికి తటాలున నెగిరి చంపిరి; గజములను గుఱ్ఱములను నారోహించియున్న వారిని నట్లే పయికెగిరి చంపిరి. ఆయుద్ధమున మేటిరాక్షసులు, పర్వతశిఖరములు తమయంగములనెల్ల నెంసియుండ, పిడికిటిపోటులచే కనుగ్రుడ్లు వెలికుఱుకఁగాఁ దిరుగుచు నేలంబడి యుఱిచిరి. రాక్షసులును వాఁడిబాణములను భేదించి శూలములను,ముద్గరములను, ఖడ్గములను, ప్రాసములను,శక్తులనుంగొని వానరకుంజరులను వధించిరి.ఆయుద్ధమునందు వానరులును రాక్షసులును ఒకరినొకరు జయింపఁగోరి, అన్యోన్యములన్నియు శస్త్రాస్త్రములఁ దొప్పదోఁగ, నొండొరులం బడఁగూల్చిరి.అంత ముహూర్తమాత్రమున నాయుద్ధభూమియందంతటను,వానరులును రాక్షసులు నొండొరులపై వైచిన పర్వతములచేతను ఖడ్గములచేతను గప్పఁబడి నెత్తురు వెల్లువలయ్యెను. అప్పు డాయుద్ధభూమియందంతటను పర్వతాకారులును, పగవారి మర్దించువారును, యుద్ధమదగర్వితులును నగు రాక్షసుల కళేబరములు నెరసినొరసి యుండినవి. వానరులు బాహుయుద్ధమున రాక్షసులను బయికెత్తియుఁ బడఁజిమ్మియు వారిశూలాద్యాయుధములను విఱిచివైవఁగా, రాక్షసులును వెనుదీయక నురలి వారిని దారసించి చూచువారి కాశ్చర్యముగలుగునట్లు,కాలుసేతులం బోరుగావించిరి. రాక్షసులు వానరులతోనే వానరులం బడఁగొట్టిరి. వానరులును, రాక్షసులతోనే రాక్షసులను బ్రహరించుచుండిరి. రాక్షసులు వానరులపైవైచు శిలల నొడిసిపట్టి

కొని వానరులం బడఁగూల్చిరి. వానరులును రాక్షసులచేతియాయుధములను బెఱికి
కొని వారిని గొట్టిచంపిరి. వానరులును రాక్షసులును, యుద్ధమున నొకరినొకరు పర్వత
ములచేతను శూలములచేతను బాణములచేతను గొట్టుకొనియు దేహములు భేదించి
యు, సింహనాదములు గావించిరి. ఆయుద్ధభూమియందు, రాక్షసులు వానరులచేఁ
గొట్టుపడి, కవచములు పఱియలు కాఁగా, కత్తివాటువడ్డ వృక్షములు పాలుగార్చు
నట్లు నెత్తురు కార్చిరి. కొందఱు వానరులు యుద్ధమున రథముచేత రథమును, ఏనుఁ
గుచేత నేనుఁగును, గుఱ్ఱముచేత గుఱ్ఱమును, వేసికొట్టిరి. వానరులందఱును, సంతు
ష్టమనస్కులై మనశ్శిలలంగొనియు, పెక్కుకొమ్మలుగల వృక్షములనుంగొనియు, రా
క్షసులను వధించిరి. అప్పుడు రాక్షసులకును వానరులకును యుద్ధము భయంకరమ
య్యెను. రాక్షసులు, క్షురప్రములచేతను, అర్ధచంద్రబాణములచేతను, బల్లెములచేతను,
వాఁడియగు తెక్కినబాణములచేతను వానరోత్తములు వైచు వృక్షములను శిలలను
ఛేదించిరి. యుద్ధమునందు, చెల్లచెదరై పడియున్న పర్వతశిఖరములును, ఛిన్నముల
యిన వృక్షములును, హతులయిన వానరరాక్షసులును, క్రిక్కిఱిసియుండుటచే భూమి
నడచిపోవుట కలవిగానిదయ్యె. ఉఱిప్రాణిబలము గలయావానరులందఱును, గర్వము
నను నుబ్బునను దోఁచిన చేష్టలు సేయుచు, యుద్ధభూమినొంది భయమువిడిచి, రాక్ష
సుల నానాయుధములను బెఱికికొని, వానింగొని యా రాక్షసులతోడ యుద్ధము గా
వించిరి. అట్లుదొమ్మియుద్ధము జరుగునపుడు వానరు లుబ్బున నెలరేఁగుచుండుటయు,
రాక్షసులుతోఁపువడి కూలుచుండుటయును జూచి మహర్షులును దేవతలును సంతో
షమున నార్చిరి. అంత నరాంతకుఁడు వాయువేగము గలగుఱ్ఱమునెక్కి, తీక్ష్ణమయిన
శక్తినిగొని, మహాసముద్రమును మత్స్యము ప్రవేశించునట్లు, వానరరాజసైన్యమును
ప్రవేశించెను. ఆవీరుఁడు మెఱయుచున్న ప్రాసముచేత, నేనువందల వానరులను భేదిం
చి చంపెను. అట్లు, ఇంద్రశత్రుఁడగు నమ్మహాబలుఁడు, తానొక్కఁడును నిట్లు క్షణ
మాత్రమున మేటి వానరసేనను గొట్టి కలఁగుండుపఱచెను. విద్యాధరులును, మహర్షు
లును, గుఱ్ఱముపైఁ గూర్చుండి వానరసేనల విహరించుచున్న మహాబలుని నరాంత
కునిం జూచిరి. ఆనరాంతకుఁడు పోవుత్రోవలను వానరులను గూల్చుచుఁ బోఁగా
నతనిమార్గము పట్టిపర్వతాకారములగు వానరుల కళేబరములచేతను గప్పంబడి
నెత్తురుగండలచేత నొప్పిగొని చూపట్టినది. ఆమేటివానరులు పరాక్రమము చూపఁ
దలఁచినంతలోనే నరాంతకుఁడు వారల నాక్రమించికొని భేదించుచుండెను. నరాం
తకుఁడు, యుద్ధాగ్రమున, మెఱయుచున్న ప్రాసమును బట్టుకొని, దావాగ్ని వనములను
దహించునట్లు, వానరసైన్యములను దహించెను. వానరులు వృక్షములనుగాని పర్వ
తములనుగాని పెకల్చునంతలోపలనే, వారలు నరాంతకుని ప్రాసముచేఁ గొట్టుపడి,
వజ్రముచే నఱుకఁబడిన కొండలవలె నేలంగూలిరి. బలవంతుఁడగు నరాంతకుఁడు,
యుద్ధమున, వానరసైన్యముల నెల్ల మర్దించుచు, వర్షాకాలమునందు వాయువువలె,

నెదురులేక యన్నిదిక్కులందును సంచరించుచుండెను. ఆవీర్యవంతుఁడు, వానరుల
ను పయికెగురుచున్నను, నిలుచున్నను, పరుగిడుచున్నను, అందఱినుబట్టి వధించుచుం
డుటచే, నవ్వానరవీరులు పరుగిడుటకుఁగాని నిలుచుండుటకుఁగాని భయమున నిట్ట
ట్టసియాడుటకుఁగాని చాలరైరి. మృత్యువునుంబోలినదై సూర్యునివలెఁ దేజరిల్లుచున్న
యొక్క ప్రాసముచే వానరసైన్యములు భిన్నములై నేలంబడినవి. వానరులు వజ్రా
యుధపువేటుతో సాటియగు నాప్రాసంపుదెబ్బకు సహింపఁజాలక మిక్కిలియు బిగ్గ
అఁగాఁ గూయిడిరి. అప్పుడు ప్రాసముచే హతులై పడుచున్న వానరవీరుల రూపములు
వజ్రాయుధముచే శిఖరసమూహములు భిన్నములై పడుచున్న పర్వతములవలెఁ జూ
పట్టినవి. మున్ను కుంభకర్ణునిచే నేలం ద్రెళ్లి మూర్ఛితులై యుండిన మహాబలవంతులగు
వానరశ్రేష్ఠులు, ఈలోపల మూర్ఛదేఱి సుగ్రీవునిఁ గొలిచియుండిరి. సుగ్రీవుఁడు
నలుప్రక్కలం గలయఁజూచుచు, నరాంతకునివలని భయమున వానరసేన బెదరుగొని
యిట్టటు పరుగెత్తుచుండుటను జూచెను. అతం డట్లు పరుగెత్తుచున్న తనసేనను జూచి
యంత గుఱ్ఱముమీఁదఁ గూర్చుండి, ప్రాసము చేఁ బట్టివచ్చుచున్న నరాంతకునిం గ
నుఁగొనెను. అంత మహాతేజుండగు నవ్వానరరాజు సుగ్రీవుఁడు, ఇంద్రునింబోలు
పరాక్రమశాలి యగుకుమారు నంగదునిఁ జూచి 'నీవుపోయి యదిగో గుఱ్ఱముపైఁ
గూర్చుండి, వానరసేనను గలఁగుండు పఱచుచున్న వీరుం డగునారాక్షసుని వేగ
ప్రాణములకుం బాపుము' అనెను. అంత నాయంగదుఁడు రాజగు సుగ్రీవుఁడు చెప్పి
నదివిని, మేఘసమూహమునుండి సూర్యుఁడు వెలివచ్చునట్లు, మేఘమువలెఁ గారు
కొనుచున్న వానరసైన్యమునుండి వెలికిదూఁకెను. దట్టముగాఁ బెనఁచుకొనియున్న
పర్వతమువలె నొప్పు వానరోత్తముఁ డంగదుఁడు, బాహుపురులు సందిటఁ గట్టు
కొనియుండుటచేత, గైరికధాతువులతోఁ గూడిన పర్వతమువలెఁ బ్రకాశించెను.
మహాతేజుం డగువాలిపుత్రుం డంగదుఁడు, ఏ యాయుధమును దీసికొనక, కేవల
నఖదంతములే యాయుధములుగాఁ గలవాఁడై నరాంతకు నెదురుచని వానితో
'నిలువు. ఈయల్పవానరులతో నేమిచేయుచున్నావు? వజ్రమువలె బిట్టుగాఁ దాఁకు
నట్టి యీప్రాసమును నాయీవక్షముపై వేయుము' అనెను. నరాంతకుఁ డంగ
దుని మాటనువిని, పండ్లచేఁ బెదవిని గొఱికికొని, సర్పమువలె నిట్టూర్పులు పుచ్చు
చు, మిక్కిలియుఁ గ్రుద్ధుఁడయ్యెను. నరాంతకుఁ డట్లు కుపితుఁడై వాలిపుత్రుఁ డగు
నంగదునిమీఁదికిఁ బోయి, యపుడు జ్వలించుచున్న ప్రాసమును గిరగిరం ద్రిప్పి
వేగంబున నతనిపయి వైచెను. అది వజ్రసమానమైనయంగదుని వక్షఃస్థలమును
దాఁకి విఱిఁగి నేలంబడెను. వాలికుమారుఁ డాయంగదుఁడు, గరుడునిచేఁ ద్రుంపఁబ
డిన సర్పశరీరమువలె విఱిగిపడిన యాప్రాసమునుజూచి, యపుడు, యఱచేతి నత
వానిగుఱ్ఱము నెత్తిమీఁదఁ జఱచెను. పర్వతాకారమైన యానరాంతకునిగుఱ్ఱము,
యంగదుని యఱచేతిదెబ్బకు, తలపగిలి దవడలు లోనికిఁబోయి, కనుగ్రుడ్లు పెటిలి,

నాలుక వెలికుఱికి, నేలంగూలెను. మహాప్రభావుఁడగు నరాంతకుఁడు, తనగుఱ్ఱము హతమై నేలంగూలుటనుజూచి, కోపావేశమునొంది, పిడికిలియెత్తి యుద్ధమున వాలిపుత్త్రుఁ డగునంగదుని తలపైఁ బొడిచెను. అంత నంగదుఁడు నరాంతకుని పిడికిటిపోటునకు తలపగిలి, మిక్కిలియు వేఁడినెత్తురు రవడిగాఁ గాఱ, పలుమాఱు నుండి మిడిసిపడుచును నింతలో మూర్ఛిల్లుచును దుదకుఁ దెలివొంది నరాంతకునిబలమున కచ్చెరువొందెను. అంత మహాబలుం డగువాలిపుత్త్రుఁ డంగదుఁడు, వజ్రమునంబోని యురనడిగలిగి, పర్వతశిఖరమునకు సాటియగు పిడికిలి నలవరించుకొని, నరాంతకుని ఱొమ్ముపైఁ బొడిచెను. ఆ నరాంతకుఁ డాపిడికిటిపోటునకు నలంగి ఱొమ్ము పగులఁగా, జ్వాలారూపమునఁ బయి కెగయునెత్తురుధారల దేహమెల్లఁ దోఁగ, వజ్రాయుధపువ్రేటుచే విఱిగిపడిన పర్వతమువలె నేలంగూలెను. అంత వీరాగ్రేసరుఁ డగునానరాంతకుఁడు వాలికుమారుం డగునంగదునిచే యుద్ధంబున హతుఁడు కాఁగానే, యాకాశమున మేటిదేవతలును వానరులును సంతోషమున మహాధ్వని గావించిరి. అంత, నంగదుఁడు మిక్కిలియు దుష్కరమును గావుననే రాముని మనస్సునకు మిక్కిలియు సంతోషము గూర్చునదియు నగునట్టిపరాక్రమము నెఱపుటవలన, రాముఁడు తానతి వీర్యవిక్రమశాలియయ్యు, నా యంగదునికృత్యమున కాశ్చర్యపడెను. రాముఁ డట్లు పొగడుటకు సంతుష్టుఁడై యా యంగదుఁడును మరలి యుద్ధమునకు సన్నద్ధుఁ డయ్యెను. ఇది యఱువదితొమ్మిదవసర్గము.

(హనుమంతుఁడు దేవాంతకునిని, నీలుఁడు మహోదరునిని జంపుట; హనుమంతుఁడు త్రిశిరునింగూల్చుట; ఋషభుఁడు మహాపార్శ్వునిఁ జంపుట.)

నరాంతకుండు హతుఁడగుటనుజూచి, రాక్షసశ్రేష్ఠు లగుదేవాంతకుఁడును పులస్త్యవంశజుఁ డగుత్రిశిరుఁడును, మహోదరుఁడును, నాక్రోశించిరి. వీర్యశాలి యగు మహోదరుఁడు మేఘమునలెఁ జూపట్టు మేటిగజము నారోహించి, మహావీర్యవంతుఁడగు నంగదునిఁదఱిమి నడచెను. అట్లు బలవంతుఁడగు దేవాంతకుఁడు తోఁబుట్టువు హతుఁడగుటవలన దుఃఖమున మిక్కిలియుం గ్రాక్కుచు, మెఱయుచున్న పరిఘమును గొని యంగదునిమీఁదికి నడరెను. అంత, వీరుఁడగు త్రిశిరుఁడు సూర్యునివలె ధగధగ మెఱయుచున్నవై మేలయినగుఱ్ఱములు పూన్పంబడియున్నరథము నారోహించి యంగదునిపైకిఁ దలపడెను. అట్లు దేవతలగర్వంబు నడంచునట్టి దిట్టలగు మేటిరాక్షసు లతనిమీఁదికిఁ దలపడఁగా, ఆయంగదుఁడు, పెద్దకొమ్మలు గలవృక్షమునొకటిఁ బెకలించెను. వీరుం డగునంగదుఁడు, దేవేంద్రుఁడు దీప్తమగు వజ్రాయుధమును బ్రయోగించునట్లు, పెద్దకొమ్మలు గలయాపెనువృక్షమును, దేవాంతకునిపై వేగ విసరి

నైచెను. త్రిశిరుఁడు కృష్ణసర్పములంబోని బాణములచే నావృక్షమును ఛేదించెను. అప్పు డంగదుఁ డావృక్షము నఱుకంబడుటనుజూచి యాకాశమున కెగసెను. అంత నా కపికుంజరుఁడు, వృక్షములను పర్వతములనుం గురిసెను. త్రిశిరుఁడు మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై వానినన్నిటిని వాఁడిబాణముల ఖండించివైచెను. దేవాంతకుఁడు పరిఘాగ్రముచే నావృక్షములను దట్టివేయుచుండెను. త్రిశిరుఁడు వీరుఁడగు నంగదునితో మోహరించి బాణముల నేసెను. మహోదరుఁడు మిక్కిలి క్రుద్ధుఁడై యేనుంగును నంగదునిమీఁదికిఁదోలి, వజ్రసమానములగు తోమరములచే నంగదునిఱొమ్మునం గొట్టెను. వేగవంతుఁడగు దేవాంతకుఁడును, చాలఁ గ్రుద్ధుఁడై యప్పు డంగదునిపయిం బోయి, శీఘ్రమునఁ బరిఘముతో నతనిని బ్రహరించి, తెఱపిగలుగుటకై వెనుకకుఁ బోయెను. వాలిపుత్రుఁ డయ్యంగదుఁడు మహాతేజండును మిక్కిలి ప్రతాపవంతుఁడు నగును గావున, నట్లు మువ్వురురాక్షసశ్రేష్ఠులు నొక్కపెట్ట తనపయిఁ దలపడినను నంతమాత్రము వ్యథనొందినవాఁడు గాఁడయ్యె. వేగవంతుఁడును పరమసమర్థుండును నగు నాయంగదుండు, మహావేగముగయికొని, పయికెగిరి, మహోదరుఁడెక్కియున్న వెనుగజమును బిట్టుగా నఱచేతంజఱిచెను. యుద్ధమున, నాయంగదుని దెబ్బకు, ఆమహోదరుని యేనుంగుకన్నులు రెండును వీడిపడినవి. ఆయేనుంగును గూలెను. అంగదుఁడు మహాబలవంతుఁడుగాన యాయేనుంగుదంతమును బెఱికి, యుద్ధమున దేవాంతకునిమీఁదికి దూఁకి, దానిచే నతనినిగొట్టెను. అతఁడు, వాయువుచే నగుఁ గొట్టఁబడిన వృక్షమువలె, నవయవములెల్ల విరివిరిఁబోవఁగా, బడి, నోటనుండి లత్తుకరసమువలె నెత్తురు గ్రక్కెను. అంత మహాతేజండును బలవంతుఁడును దేవాంతకుఁ డెట్టకేలకుఁ దెప్పిఱి, భయంకరాకారముగు పరిఘము గిరగిరం ద్రిప్పి యప్పు డంగదునిం గొట్టెను. అప్పుడు వానరరాజపుత్రుండగు నంగదుఁడు పరిఘముచేఁ గొట్టుపడియు, మోఁకాళ్లు నేలనాన, బోఁగిలంబడి, మరల తోడనే లేచెను. త్రిశిరుఁడు వానరరాజపుత్రుండగు నంగదుఁడు లేచుటనుజూచి, యతనిని, ఘోరవిషములై నూటిదప్పక చక్కనైయుండు మూఁడుబాణములచే నొసటంగొట్టెను. అంత నంగదునొక్కని ముగ్గురు మేటిరాక్షసులు చుట్టుముట్టియుండుటను దెలిసి, హనుమంతుఁడును నీలుఁడును దోడ్పడ బయలుదేఱివచ్చిరి. అంత నీలుఁడు, అప్పుడు, త్రిశిరునిమీఁద నొకపర్వతశిఖరమును వేయఁగా, బుద్ధిమంతుఁడగు నారావణపుత్రుఁడు, వాఁడిబాణములఁ దానిని ద్రుంచెను. ఆపర్వతశిఖరము త్రిశిరునిబాణశతముచే భిన్నమై తాలన్నియుఁబగిలి, మిడుంగుఱులతోను జ్వాలలతోను నొప్పుచు, నేలంబడెను. అంత నప్పుడు దేవాంతకుఁ డాపర్వతము బ్రద్దలగుటంజూచి యుబ్బి, పరిఘముగొని యుద్ధమున వాయుకుమారుఁ డంగదునిమీఁదికిఁ దలపడెను. అప్పుడు వాయుపుత్రుఁడు హనుమంతుఁడు, తనపయికి దేవాంతకుఁడు వచ్చుటంజూచి, వానిపయి కెగిరి, వజ్రసమానమగు పిడికిట వానిశిరస్సును బొడిచెను. అప్పుడు వీరుఁడును బలవంతుఁడునగు నామహాకపి

హనుమంతుఁడు, దేవాంతకుని శిరస్సుపైఁ గొట్టి రాక్షసులందఱు వడంకునట్లు సింహనా
దముసేసెను. రాక్షసరాజయిన రావణునిపుత్త్రుఁడగు నా దేవాంతకుఁడు, ఆపిడికిటిపో
టునకు తలవెను వ్రక్కలై దంతములును గన్నులును వెలికుఱుక, నాలుక వ్రేలు
కాడ, నుసుఱువీడి తోడనే నేలంగూలెను. రాక్షసయోధులలో ముఖ్యుఁడును, మహా
బలుఁడును, దేవతలకు శత్త్రుండును నగు నా దేవాంతకుఁడు యుద్ధమున హతుఁడగుట
నుజూచి, త్రిశిరుఁడు క్రుద్ధుఁడై, నీలునిఱొమ్మునమీఁద వాఁడిమొనలుగల పెక్కుబాణ
సమూహములు వర్షమువలె నుగ్రముగాఁ గురిసెను. మహోదరుండును మిక్కిలియుఁ
గ్రుద్ధుఁడై మందరపర్వతమును సూర్యుఁ డారోహించునట్లు, మరల పర్వతాకారమైన
మఱియొక యేనుంగు వేగ నారోహించి యుద్ధమునకు నచ్చెను. అంత మెఱుపులగుంపుల
తోను నింద్రధనుస్సుతోడనుం గూడిన మేఘము పర్వతముమీఁద వర్షముగురియు
నట్లు, బహుభూషణాలంకృతుఁడై విలుదాల్చి యున్న యామహోదరుఁడు నీలునివ
క్షమునందు, బాణవర్షము గురియించెను. అంత మహాబలుండగు నామహోదరుఁ
డట్లు బాణసమూహములు దనచుట్టును వర్షించుచుండఁగా కపిసైన్యపాలుఁడగు నీలుఁ
డు భిన్నగాత్త్రుఁడై యవయవములెల్ల విరిఁబోవ నిట్టట్టుగదలలేక స్తంభించియుం
డెను. అంత నీలుఁడు కొంతవడికిఁ దెలివినొంది వృక్షసమూహములతోఁ గూడిన యొక
పర్వతమును పెకల్చి, మిక్కిలియు నుగ్రమగువేగమున నెగసివచ్చి యాకొండతో
మహోదరునితలమీఁదఁ గొట్టెను. అంత నమ్మహోదరుఁడు ఆపర్వతము దెబ్బకుఁ దా
నును తనమహాగజమును భగ్నుఁడై హింసనొంది వజ్రాయుధముచే హతమైనపర్వ
తమువలె ప్రాణములెడలి నేలంబడెను. అట్లు తనపినతండ్రి యగుమహోదరుఁడు
హతుఁడగుటంజూచి, త్రిశిరుఁడు, మిక్కిలి క్రుద్ధుఁడై విలుగొని హనుమంతుని వాఁ
డిబాణములఁ గాఁడనొప్పించెను. ఆహనుమంతుఁడు కుపితుఁడై పర్వతశిఖరమునొక
టి ప్రయోగించెను. బలవంతుఁడగు త్రిశిరుఁడు దానిని వాఁడిబాణములేసి పెక్కు
వ్రయ్యలుగాఁ దునిమెను. మహాకపియగు హనుమంతుఁడు తానువైచిన పర్వతము
వ్యర్థమగుటనుజూచి అయ్యుద్ధమున రావణపుత్త్రుఁడగు త్రిశిరునిపై వృక్షములను
జడిగాఁ గురియించెను. ప్రతాపవంతుఁడగు త్రిశిరుఁడు వృక్షవర్షము పయివచ్చుటం
జూచి, దాని నాకాశమునఁ బెక్కువాఁడిబాణములచే ఛేదించి సింహనాదము
గావించెను. అంత నవుడు హనుమంతుఁడు క్రుద్ధుఁడై పయికెగసి, వేఁటియేనుఁ
గును సింగముచీల్చునట్లు, త్రిశిరునిగుఱ్ఱములను నఖంబులఁ జీల్చివైచెను. అంత రావణ
పుత్త్రుండగు త్రిశిరుఁడు యముఁడు కాళరాత్త్రినింబోలె, తాను శక్తింగొని వాయుకు
మారుఁడగు హనుమంతునిపై వైచెను. వానరశార్దూలుండగు హనుమంతుఁడు,
ఆకాశమునునుండి పడునుల్కయుంబోలె త్రిశిరుఁడు తనపై వైచినయాశక్తి, తన్ను
తాఁకకమునుపే, దానినిబట్టి విఱిచి, సింహనాదము గావించెను. అట్లు భయం
కర ప్రకాశంబగు నాశక్తిని హనుమంతుఁడు విఱిచివేయుటంజూచి, వానరులు మి

క్కిలి సంతుష్టులై మేఘములవలె గర్జించిరి. అంత నవ్వుచు రాక్షసోత్తముండగు త్రిశిరుఁడు, ఖడ్గముదీసి విశాలమగు హనుమంతునివక్షముపైఁ గొట్టెను. వీర్యవంతుఁడగు నావాయుకుమారుఁడు హనుమంతుఁడు, ఖడ్గపువేటునం గొట్టువడి, త్రిశిరుని ఱొమ్ముపై నఱచేతం జఱచెను. మహాతేజుండగు నా త్రిశిరుఁడు హనుమంతుని యఱచేతిదెబ్బకు మూర్ఛితుఁడై చేతియాయుధము జాఱిపడ, నేలంబడెను. పర్వతాకారుఁడగు నమ్మహాకపి హనుమంతుఁడు, అట్లు మూర్ఛితుఁడై నేలంబడుచున్న యాత్రిశిరుని చేతిఖడ్గము పెఱికికొని సర్వరాక్షసులును బెదరునట్లుగా సింహనాదము గావించెను. త్రిశిరుఁడు ఆ సింహనాదమునకు సహింపలేక హనుమంతునిపైకి దూఁకెను. అట్లు దూఁకి, యతనిని బిడికిటిపోటునం బొడిచెను. మహాకపి యగుహనుమంతుఁడా పిడికిటిపోటునకు మిక్కిలియుం గుపితుఁడై, రాక్షసతిలకుఁడగు త్రిశిరునిని కిరీటముతోఁగూడఁ బట్టుకొనెను. ఇంద్రుఁడు త్వష్టపుత్రుఁ డయినవిశ్వరూపునితలలను ఖండించినట్లు, ఆ హనుమంతుఁడు, క్రుద్ధుఁడై వాఁడియగు నాఖడ్గముచే కిరీటయుక్తమై కుండలాలంకృత మగునా త్రిశిరునిశిరస్సుల మూటిని ఛేదించెను. జ్వలించుచున్న నిప్పువంటి నిడుదకన్నులు గలిగి, పర్వతాకారములగు నాయింద్రశత్రుని త్రిశిరునితలలు మూఁడును, ఆకాశమునుండి ఫలము ననుభవించి తీఱినజ్యోతులు పడునట్లు నేలంబడినవి. దేవశత్రుఁడయిన యా త్రిశిరుని దేవేంద్రపరాక్రముఁడగు హనుమంతుఁడు వధింపఁగానే, వానరు లందఱును సంతోషించి సింహనాదములు గావించిరి. భూమి మిక్కిలి చలించినది. అంత రాక్షసులు భయపడి నలుప్రక్కలం బాఱిపోయిరి.

త్రిశిరుఁడు హతుఁడగుటయును, ఆట్లె మహోదరుఁడును రూపుమాయుటయును అంతకమున్న దుర్ధర్షులయిన దేవాంతక నరాంతకులును హతులగుటయుం జూచి మహోపనుండయిన మత్తుం డనఁబడు రాక్షసపుంగవుఁడు మహాపార్శ్వుఁడు మఱియుఁ గోపము నొందినవాఁడయ్యె. వాఁడు మిక్కిలి మెఱుఁగులు దుఱఁగలించుచు భయంకరమై యంతయు పట్టె యినుముచేతనే చేయఁబడిన మేలిగదను గయికొనెను. అది బంగారుపట్టెలచే నలంకృతమై మున్ను శత్రువుల రక్తముచే రంజితమై యపుడు యుద్ధంబున నెత్తురుగండల క్రొన్నురుఁగు గలిగి, తనరూపముచేతనే ప్రకాశించుచుండును. మఱియు నది కొనయందు మిక్కుటపుఁగాంతిచే మెఱయుచు, ఎఱ్ఱని పుష్పమాలికలచే నలంకృతమై, యైరావతము పుండరీకము సార్వభౌమ మనెడి దిగ్గజములకును భయము గలిగించుచుండెను. * రాక్షసపుంగవుఁ డగునామత్తుఁడు మహాపార్శ్వుఁడు మిక్కిలి క్రుద్ధుఁడై గద చేతంగొని ప్రలయకాలాగ్నివలె మండిపడుచు, వానరులమీఁదికిఁ బోయెను. అంత బలవంతుఁడగు ఋషభుఁడు ఒక్కయెగురున రావణునితమ్ముండగు మహాపార్శ్వునిం జేరి, వానిముందట నిలఁబడెను. అమ్మహాపార్శ్వుఁడు, పర్వతాకారుఁడగు ఋషభుఁడు తనముందట నిలుచుటంజూచి, కోపిం

* మహాపార్శ్వునకు మత్తుఁడు మత్తానీకుఁడను రెండుపేళ్లుగలవు.

చి, వజ్రసమానముగు గదచే నతని ఱొమ్మునఁ గొట్టెను. వానరసింహుఁడగు ఋషభుఁడు అట్లా గదచేఁ గొట్టువడి ఱొమ్ము పగిలి, మిక్కిలియుఁ దత్తఱిల్లి, యెంతయు నెత్తురు గాఱినవాఁడయ్యె. వానరతిలకుఁడగు ఋషభుఁడు, చాలసేపటికిఁ దెలివినొంది, వేగ మున మహాబలుఁడగు నా మహాపార్శ్వుని గదపయికిఁ బరుగెత్తెను. ఆ ఋషభుఁడు జెడిదమయిన యాగదను జేతికిఁగొని, పలుమాఱు గిరగిరం ద్రిప్పి దానిచే యుద్ధము న మహాబలుండయిన మత్తానీకుని (మహాపార్శ్వుని) గొట్టెను. అంత నామత్తుఁడు (మహాపార్శ్వుఁడు) తనగదచేతనే కొట్టువడి భగ్నుఁడై దంతములును దుల్లిపడ నేత్ర ములు వెలికుఱుక, వజ్రాయుధముచేఁ గొట్టువడిన పర్వతమువలె నేలంగూలెను. ఆమ హాపార్శ్వుఁడు, కన్నులు పీడి, బలమెడలి, యునుఱుమాలి నేలంబడఁగానే, రాక్షససైన్య ము భయమునం బాఱినది. (ఉన్మత్తుఁ డనఁబడు మహోదరుఁడు అప్పుడు తనతోఁ బుట్టువగు మహాపార్శ్వుఁడు యుద్ధమున హతుఁడగుటనుజూచి స్వభావముననే మిక్కి లియు క్రుద్ధుఁడగువాఁడు గాన యప్పుడు మఱియుఁ గోపమునొంది ప్రళయకాలా గ్నివలెఁ దేజంబున వెలుఁగుచుండెను. అంత నావీరుఁడు గదనుగొని యుగ్రమగు వానరసైన్యమును బెదరించుచు, మిక్కిలియుఁ బ్రచండమైన యగ్నివలె దహించుచు నాసైన్యమునడుమ వేగంబునఁ బాఱుతెంచెను. భయంకరపరాక్రముఁడగు నారాక్షసుఁ డట్లు పయింబడి వచ్చుచుండుటనుజూచి, పర్వతాకారుఁడును మహాబలుండునగు గవా క్షుఁడు పర్వతమునొకటిఁగొని భయంకరుఁడగు నా రాక్షసుని దానిచేఁ జంపంగోరి, వా నిపయిఁ దలవైచెను. వీరుండైన యున్మత్తుఁడును (మహోదరుఁడును) అట్లుయుద్ధమున నమ్మ హాపర్వతము తనపయికి వచ్చుచుండుటనుజూచి, గదచేత దానిని నూఱుతునుకలుగా ఛేదించెను. మహాబాహుఁడును వానరకుంజరుఁడు నగు గవాక్షుఁడు ఆపర్వతము నుగ్గు నూచయగుటకు నాశ్చర్యపడి మాటిమాటికి గర్జించెను. రాక్షసోత్తముఁడయిన యు న్మత్తుఁడును (మహోదరుఁడును) మిక్కిలి క్రుద్ధుఁడై ధగధగమెఱయుచున్న గదను వేగగొని గవాక్షునిఱొమ్మునఁ గొట్టెను. వీరుఁడా కపికుంజరుఁడు ఆగదచేతఁ గొట్టు వడి మిక్కిలియు నెత్తురుగాఱ మూర్ఛితుఁడై నేలఁబడెను. అంత నా గవాక్షుఁడు నుజల మూర్ఛదేఱి, యామహోదరుని నెత్తిపై నఱచేతం జఱచెను. వీరుఁడును పర్వతాకారుండునగు నారాక్షసుఁడు ఆదెబ్బపడి పండ్లును గన్నులు నూడిపడ నేలం బడి వేఁడినెత్తురుగాఱ ప్రాణము విడిచినవాఁడయ్యె) ఆరావణానుజన్ముఁడు హతుఁడు కాఁగానే సముద్రమువలె విస్తరించిన రాక్షససైన్యము ఆయుధములువిడిచి కీర్తిలేక నట్టిబ్రతుకుఁ గలిగినంజాలునని చెలియలికట్టను దాఁటినసముద్రమునవలెఁ బరుగెత్తి నది. ఇది డెబ్బదియవ సర్గము.

అతికాయుఁడు యుద్ధమునకు వచ్చుట; విభీషణుఁడు రామున కతికాయునివృత్తాంతమును జెప్పుట; అతికాయుఁడు వానర యూథపతులను నిరసించి రాముని దూరసించి రాఁగా లక్ష్మణుం డెదుర్కొని బ్రహ్మాస్త్రమున వానిని జంపుట.

మహాతేజుండై బ్రహ్మవలన వరమునడసి యుద్ధమున దేవదానవుల గర్వము నడంచిన పర్వతాకారుండగు నతికాయుఁడు, అట్లు తనబలమంతయు, గగురుబుట్టించునట్లు తుములముగాఁ గలంగి నలంగుటం జూచి, దేవేంద్రపరాక్రము లయినతోఁబుట్టువులు నిహతులగుటయుఁ గాంచి, మఱియుఁ దనపినతండ్రులును రాక్షసోత్తములు నగు నాయన్నదమ్ములు యుద్ధోన్మత్తుఁడును (మహోదరుఁడును) మత్తుఁడును (మహాపార్శ్వుఁడును) యుద్ధమున రూపడఁగుటయుఁ గనుంగొని, మిక్కిలియుఁ గోపమునొందెను. ఇంద్రునిశత్రుం డగునయ్యతికాయుఁడు, వేయిసూర్యులొక్కటిగాఁ గూడినట్లు మిక్కిలియు వెలుఁగుచున్నరథము నారోహించి వానరులమీఁది కడరెను. అతఁడు కిరీటముఁదాల్చి స్వచ్ఛములగుకుండలములు తళుక్కొత్త తనవెనువింటినారి సారించి, తనపేరు వాడి మహాధ్వనిగలుగునట్లు, సింహనాదముసేసెను. అట్లతనిసింహనాదమునకును భేరువాడిన చప్పుడునకును, భీకరంబయినయల్లెత్రాటిధ్వనికిని, వానరులందఱును భయపడిరి. ఆవానరులందఱును అతికాయుని మహాకాయమునుజూచి 'వీఁడు కుంభకర్ణుఁడే; మరల లేచివచ్చినాఁడు' అని భయవిహ్వలులై యొండొరుల నండఁగొనిరి. ఆవానరయూథములు త్రివిక్రమావతారమందలి విష్ణునిరూపమువలె నున్న యతనిరూపమునుజూచి భయపడి యంతంత పాఱిపోయినవి. ఆవానరు లతికాయునిఁ జూచి, యేమియుం దోఁచక యుద్ధమున శరణ్యుండగు లక్ష్మణాగ్రజుని రాముని శరణుఁజొచ్చిరి. అంత రథమునెక్కి, పర్వతాకారుండై విలుదాల్చి ప్రళయకాలమేఘమువలె గర్జించుచున్న యతికాయుని రాముఁడు దూరమునఁజూచెను. రాముఁడు మహాకాయుండగు నాయతికాయునింజూచి యాశ్చర్యమునొంది, వానరులకు కూటటఁజెప్పి భయముడిపి విభీషణునింజూచి 'పర్వతాకారుఁడయి విలుదాల్చి సింహదృష్టిగలిగి యున్నవీఁడెవ్వఁడు, వేయిగుఱ్ఱములుగట్టంబడి విశాలమగు రథముమీఁద నున్నవాఁడు? కాంతిమంతములయిన వాఁడిశూలములును మిక్కిలియుఁ దీక్ష్ణములయిన ప్రాసతోమరములును చుట్టును వెలయ, భూతములచేఁ బరివృతుఁడయిన యీశ్వరునివలె వెలుంగుచున్నాఁడు. మఱియు మృత్యువు నాలుకవలె రాజిలుచుండు రథశక్తులతోడం గూడి మెఱుపులతోఁ గూడిన మేఘమువలె మిక్కిలి వెలుంగుచున్నాఁడే! వీఁడెవ్వఁడు? ఈతనిధనుస్సులన్ని యుపజ్యములై పిఱిందిపట్ల బంగారుచే నలంకృతములై, యింద్రధనుస్సు ఆకాశమునంబోలె, నితనిమేటిరథమును వెలింగించుచున్నవి. ఈరథికశ్రేష్ఠుఁడు సూర్యునివలెఁ దేజరిల్లుచున్న రథముపైఁగూర్చుండి యుద్ధభూమిని వెలింగించుచు వచ్చుచున్నాఁడే!

ఈరాక్షససింహుఁ డెవ్వఁడు? ఇతఁడు సూర్యకిరణములంబోని బాణములచే దశదిశలం బ్రకాశింపఁజేయుచు ధ్వజశిఖరముననున్న రాహువుచే నెంతయు నొప్పుచున్నాఁడు. ఈతనిచేతివిల్లు తుదిని మొదలను నడుమను వంగినదై, మేఘధ్వనివంటి యల్లెత్రాటి మ్రోఁతతోఁగూడి, పిఱిఁదిపట్ల బంగారుచేరంగారుచు నలంకృతమై యింద్రధనుస్సు వలెఁ జూపట్టుచు నెంతయుఁ బ్రకాశించుచున్నది. ఈతనిమహారథము, చిహ్నమగు ధ్వజములతోను పతాకలతోనుంగూడి, కాఁడిక్రిందిమ్రానిచేతను నొప్పి నలుగురు సారథులచేఁ దోలంబడి, మేఘగర్జనమువలె ధ్వనించుచున్నది. ఈతనిరథముపై ముప్పదియెనిమిది యమ్ములపొదులున్నవి. మఱియు బెసిదములయిన విండ్లును బంగారువలెఁ బింగళములగు నల్లెత్రాళ్లును జెక్కులున్నవి. నాలుగుచేతులు కొలఁదిగల పిళ్లుగలిగి పదిచేతుల నిడివితోఁగూడి రెండుప్రక్కలును గాంతికులుకుచున్న ఖడ్గములు రెండు రథంబున నిలిచి రెండుపార్శ్వముల నున్నవి. ఈధీరుఁడు ఎఱ్ఱని పుష్పమాలికను గంఠమునఁ దాల్చి మహాపర్వతమువలెఁ జూపట్టుచు, నీలవర్ణుఁడై మృత్యువునుంబోలెఁ బెద్దనోరుగలిగి మేఘములచేఁ గప్పఁబడినసూర్యునివలెఁ దేజరిల్లుచున్నాఁడు. వీఁడు బంగారుబాహుపురులు గిట్టంబడిన భుజములతో నొప్పుచు, ఉన్నతములగు రెండుశిఖరములతోఁగూడిన పర్వతరాజమగు హిమవంతమువలెఁ బ్రకాశించుచున్నాఁడు. మహాబాహూ! మంచినేత్రములు గల వీనిముఖము కుండలములు దాల్చియుండుటచే పునర్వసునక్షత్రముల నడుమనుండు పూర్ణచంద్రబింబమువలె నొప్పుచున్నది. మఱియు వీనింజూచి వానరులందఱును భయవిశితులై నలుదిక్కులం బాఱుచున్నారు. ఇట్టి యీరాక్షసోత్తముఁ డెవ్వఁడో నీవు నాకుఁ జెప్పుము' అని యడిగెను. అమితతేజుఁ డగు రాజకుమారుఁడు రాముఁ డిట్లడుగఁగా మహాతేజుం డగు విభీషణుఁ డతనికి వివరించువాఁడై 'మహాతేజుఁడును, కుబేరుని తమ్ముఁడును, భయంకరకార్యుఁడును, మహోత్సాహుఁడును రాక్షసేశ్వరుఁడు నగు రాజు రావణుఁడు గలఁడుగదా! ఆరావణునకు వీర్యశాలి యగువీఁడు పుత్త్రుఁడు; యుద్ధమున రావణు నంతటివాఁడు. వీఁడు వృద్ధులను సేవించుచు విద్యావంతుఁడై సమస్తాస్త్రవిదులలో నుత్తముఁడై గుఱ్ఱముమీఁదను రథముమీఁదను, ఏనుఁగుమీఁదను మెలఁగఁ దెలిసి, ఖడ్గవిద్యయందును, విలువిద్యయందును, గృషియందును, సామదానభేదములందును, యుక్తియందును, మంత్రాలోచనమందును, సమర్థుఁడని యెన్నికగన్నవాఁడు. ఇతఁడు ధాన్యమాలినికొడుకు; అతికాయుఁ డందురు. వీని బాహుబలము నాశ్రయించియే లంకాపురి నిర్భయముగానున్నది. భావితాత్ముఁ డగు నీయతికాయుఁడు తపస్సుచేసి బ్రహ్మనారాధించి దివ్యాస్త్రములను బడసి శత్రువులను జయించినాఁడు. వీనికి బ్రహ్మదేవుఁడు, దేవాసురులచే చావులేకుండుటయు, దివ్యమయిన యీకవచమును, సూర్యునివలె మెఱయుచున్న యీరథమును నొసంగెను. వీఁడు వందలమార్లు, దేవతలను దానవులను నోడించి, రాక్షసులను రక్షించియు

న్నాఁడు; యక్షులను రూపుమాపియున్నాఁడు. వీఁడు యుద్ధంబున బుద్ధిమంతుఁ డగు నింద్రునివజ్రాయుధమును స్తంభింపఁజేసినాఁడు; అట్లె వరుణుని పాశమునుగూడ ప్రతిహతము గావించినాఁడు. ఇట్టి బలవంతుఁ డయినయీ రాక్షససింహుఁడు అతికాయుఁడు రావణునిపుత్త్రుఁడు, బుద్ధిమంతుఁడు, దేవదానవులదర్పమును హరించినవాఁడు. పురుషలలామా! కాఁబట్టి, వీఁడు వానరసైన్యములను బాణములచే నాశము సేయుటకు మునుపే వీనిని శీఘ్రముగాఁ జావఁ బ్రయత్నము సేయుము' అనెను. అంత బలవంతుఁ డగునతికాయుఁడు వానరసేనను బ్రవేశించి, వింటినారిని మొరయించి, పలుమాఱు సింహనాదము గావించెను. భయంకరదేహుఁడై రథమున నున్నరథికోత్తము నతికాయునింజూచి, వానరులలోఁ బ్రధానులగు బలవంతు లాతని నెదుర్కొనిరి. కుముదుఁడును, ద్వివిదుఁడును, మైందుఁడును, నీలుఁడును, శరభుఁడును వృక్షములను బర్వతశిఖరములనుం జేకొని యొక్కపెట్ట నెదిర్చిరి. అస్త్రవేత్తలలో నెల్ల మేటియు మహాతేజుండు నగునతికాయుఁడు వారువైచిన వృక్షములను పర్వతములను కాంచనాలంకృతములయిన బాణములచే ఛేదించివైచెను. బలవంతుఁడును భయంకరకాయుఁ డగునతికాయుఁడు, యుద్ధమున నావానరుల కభిముఖుఁడై వారినందఱను వట్టియుక్కతోనే చేయంబడిన బాణములచే నొప్పించెను. ఆవానరులు, అతికాయుని బాణవర్షముచేఁ బీడితులై, దేహమంతయు గాయములుపడ, నమ్మహాయుద్ధమున నతనికి బదులేమియుఁ జేయఁజాలకపోయిరి. అతికాయుఁడు క్రుద్ధుండై యౌవనముచే గర్వించియున్నసింహము మృగసమూహమునుంబోలె, అవ్వానరవీరుల సైన్యమంతయు భయపెట్టి కలంచెను. రాక్షసలలాముఁడగు నాయతికాయుఁడు వానరసేనలోపల, తనపైకి యుద్ధంబునకు రానివాని నెవ్వనిని గొట్టక ధనుస్తూణీరములతో రామునొద్దకుఁబోయి గర్వయుక్తముగా 'నేను విల్లును బాణంబులనుగొని రథమెక్కి యుద్ధమునకు నిలిచియున్నాను. అల్పుఁ డెవ్వనితోఁగాని యుద్ధము సేయను. ఇందు యుద్ధమున నుత్సాహముగలవాఁ డెవ్వఁడో యతఁడు నాకిప్పుడు శీఘ్రముగా యుద్ధ మొసంగుఁగాక' యనెను. అతికాయుం డట్లు గర్వించి చెప్పుచున్న మాటవిని, శత్రుహంతయగు లక్ష్మణుఁడు, అందులకు నోర్వంజాలక, కోపించి, యతనిముందటికి దూఁకి, యొంతమాత్రము సరకుసేయక వింటిం గయికొనెను. లక్ష్మణుఁడు క్రుద్ధుఁడై యట్లుదూఁకి, పొదినుండి బాణము నెత్తి యతికాయుని ముందట, నావెనువింటిని నాకర్షించెను. లక్ష్మణుని యల్లెత్రాటిధ్వని బెడిదమై భూమిని బర్వతములను నాకాశమును సముద్రమును దిక్కులనునిండి, రాక్షసులనందఱను భయపఱుచుచుం జెలంగెను. అప్పుడు భయంకరమయిన లక్ష్మణుని ధనుర్ధ్వనినివిని, మహాతేజుండును బలవంతుఁడునగు రాక్షసరాజపుత్త్రుం డతికాయుఁడు మిక్కిలియు నాశ్చర్యమునొందెను. అంత నతికాయుఁడు లక్ష్మణుఁడు పైనడరుటంజూచి కుపితుఁడై, వాఁడిబాణమునుగయికొని, యతనితో 'లక్ష్మణా! నీవుపసివాఁడవు. పరా

క్రమకృత్యములందు గడితేఱినవాఁడవుగావు. కాన పొమ్ము. మృత్యువుతో పాటియైన
నాబోఁటితో యుద్ధముసేయ నేలగోరదవు? నా చేతులారవిడుచు నస్త్రములవేగమును
భూమియు నంతరిక్షమును హిమవంతుఁడుగూడ నెంతమాత్రము సైఁపఁజాలరు.
సుఖముగా నిద్రించుచున్న (తనంతటఁదానే పొనుఁగుపడియున్న) ప్రలయకాలాగ్ని
నేల ప్రజ్వరిల్లఁజేసెదవు? ధనుస్సును బెట్టి మరలుము. నన్నుమార్కొని ప్రాణములు
పోఁగొట్టుకొనవలదు. అట్లుగాక నీవు నాకెదిరి నిలిచి మరలిపోవనొల్లవేని నిలువుము.
ఇందె ప్రాణములు విడిచి యమలోకమునకుఁ బోయెదవు. తీక్ష్ణములై శత్రుగర్వ
నాశనములై యీశ్వరుని త్రిశూలముంబోలి మేలిబంగారుచే నలంకృతములైన
నా బాణములను జూడుము. సర్పసమానమైన యీ బాణము, క్రుద్ధమయినసింగ
ము మేటియేనుంగునెత్తురు త్రావునట్లు, నీనెత్తురుం ద్రావఁగలదు' అనెను. అతఁ
డిట్లుచెప్పి మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై వింటబాణమును సంధించెను. అతిబలుండును
మహాకాంతిమంతుఁడునగు నారాజపుత్త్రుఁడు లక్ష్మణుఁడు యుద్ధమున నతికాయుఁడు
రోషంబును గర్వంబును దొలఁకఁబలికిన మాటనువిని, మిక్కిలియు కోపమునొంది
యెంతయు నర్థవంతమగు వాక్యమున 'దురాత్మా! మాటమాత్రమున నీవు
ముఖ్యుఁడవు గానేరవు. కార్యమునుబట్టియే శూరులగుదురుగాని తమ్ముందాము
పొగడుకొనుటచేతంగాదు. నేను వింటిని బాణములనుందాల్చి నిలిచియుండఁగా
నీబలమును జూపుము. నీవు కార్యముసేసి నీస్వరూపమును జూపుము. ఊరక నిన్ను
నీవే పొగడుకొనఁదగదు. ఎవ్వఁడు పౌరుషముగలవాఁడో వాఁడే శూరుఁడనఁబడును.
ఊరక తన్నుఁ బొగడుకొన్నంతనే శూరుఁడుగాఁడు. నీవు సర్వాయుధములను ధరించి
యున్నవాఁడవు, ధనుర్ధరుఁడవై రథమునెక్కియున్నాఁడవు. బాణములచేతంగాని
దివ్యాస్త్రములచేతఁగాని నీపరాక్రమముఁ జూపుము. అటుపిమ్మట వాయువు చక్కఁ
గాఁబండిన తాటిపండును తొడిమనుండి రాల్చునట్లు, నేను వాఁడిబాణములచే నీశి
రస్సును బడఁగూల్చెదను. ఇప్పుడు మేలికాంచనముచే భూషితములగు నాబాణ
ములు, నీదేహమున బాణపుటలుఁగులచేఁ గావింపఁబడినగండ్లనుండి కాఱునెత్తురుం
ద్రావఁగలవు. వీఁడుబాలుఁడని నన్నెంతమాత్రము తక్కువగా నెంచవలదు. నేను బా
లుఁడయిననుగాని వృద్ధుఁడయిననుగాని యుద్ధమున మృత్యువువంటివాఁడనని యెఱుం
గుము. బాలుండగు విష్ణుఁడు త్రివిక్రమావతారమున ముల్లోకములను మూఁడడుగు
లచేఁ ద్రొక్కలేదా యేమి?' అనెను. సయుక్తికముగను పరమార్థయుక్తముగను
లక్ష్మణుఁడు చెప్పినమాటనువిని, యతికాయుఁడు మిక్కిలి క్రుద్ధుఁడై మేటిబాణ
మును గయికొనెను. అంత, మహాత్ములగు విద్యాధరులును, భూతములును, దేవతలు
ను, దైత్యులును, మహర్షులును, గుహ్యకులును నచ్చటి కాయుద్ధమును జూడవచ్చిరి.
అంత నతికాయుఁడు కుపితుఁడై వింటబాణమునుదొడిగి, బాణవేగమున నడుమనుం
డు నాకాశమును మ్రింగువానివలె లక్ష్మణునిపై విడిచెను. వీరులగు పగవారిం బీఁ

చముడంచు లక్ష్మణుఁడు, సర్పముంబోలి వెడిదమై తనవయి వచ్చుచున్న యా వాఁడి బాణమును అర్ధచంద్ర బాణమున ఛేదించెను. అతికాయుఁడు, ఛిన్నశరీరమగు సర్పమువలె నా బాణము ఖండింపఁబడుటను జూచి మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై యైదు బాణములను దీసికొనెను. అతికాయుఁ డా బాణములను లక్ష్మణునిపై వైచెను. ఆ బాణములు తన్నుఁ దాఁకకమునుపే లక్ష్మణుఁడు వాఁడిబాణముల వానిని ఖండించెను. శత్రువీరుల రూపుమాపు నా లక్ష్మణుఁడు, ఆ బాణములను వాఁడిబాణములచే ఛేదించి, తేజస్సుచే మండుచున్నట్లున్న యొక తీక్ష్ణబాణమును దీసికొనెను. వీర్యవంతుఁడగు లక్ష్మణుఁడు ఆ బాణమును దీసి తన మేటివింట సంధించి యాకర్ణాంతముగా వేగ నాకర్షించి యతికాయునిపై విడిచెను. వీర్యశాలియగు నా లక్ష్మణుఁడు అట్లు తెగనిండఁ దిగిచి కణుపులు లేక చాఁపై యున్న బాణమున రాక్షసశ్రేష్ఠుఁడగు నతికాయుని లలాటమునం గొట్టెను. ఆ బాణము భయంకరుఁడగు నా రాక్షసుని నొసట నాటుకొని నెత్తుటం దడిసి, కొండపయి నున్న మేటిసర్పమువలెఁ జూడనొప్పెను. అతికాయుఁ డా లక్ష్మణుబాణముచేఁ బీడితుఁడై రుద్రుని బాణముచే పీడితమయిన త్రిపురద్వారమువలె నెంతయుఁ జలించెను. మహాబలుం డతికాయుఁడు కొంత తెప్పిఱిలి యిఁకఁ జేయవలసిన దేమియని యాలోచించి యిదియని నిశ్చయించి, లక్ష్మణునితో 'నీవిట్లు బాణము ప్రయోగించుటచే నాకు శ్లాఘింపఁదగిన శత్రుఁడవగుచున్నావు' అని యిట్లు చెప్పి మొగము వాంచి చేతులు దిటకుఁ దెచ్చుకొని రథగతుఁడై చిత్రప్రచారములు దిరిగెను. ఆ రాక్షసోత్తముఁడు ఒకటి, మూఁడు, అయిదు, ఏడు నని యిట్లు బాణములను దీసి వింట సంధించి నారినాకర్షించి లక్ష్మణుపైఁ బ్రయోగించెను. మృత్యువుంబోలినవై బంగారుపింజలతోఁ గూడి సూర్యునివలెఁ దేజరిల్లుచు రాక్షసేంద్రుఁడగు నతికాయుని వింటినుండి విడివడిన యా బాణములు ఆకాశమును జ్వలించుచున్న దానినవలెఁ గావించినవి. అంత రామునితమ్ముఁడు లక్ష్మణుఁడు, ఎంతమాత్రమును తత్తరపడక, యతికాయుఁడు ప్రయోగించిన బాణజాలములనెల్ల పెక్కువాఁడిబాణములను ఖండించెను. దేవేంద్రునకు శత్రుండును రావణునకుఁ బుత్రుండునగు నతికాయుఁడు, యుద్ధమున నా బాణములన్నియు ఖండితములగుటం జూచి, కుపితుఁడై, తీక్ష్ణంబగు నొక దివ్యబాణమును దీసెను. మహాతేజుండగు నా యతికాయుఁడు, ఆ బాణమును వింటఁ దొడిగి వేగవిడిచెను. అంత, పయి పడివచ్చుచున్న లక్ష్మణుని వక్షమ్మున నది నాటుకొనెను. అట్లు యుద్ధమున నతికాయునిచే వక్షమ్మున బాణము గ్రుచ్చఁబడి లక్ష్మణుఁడు మదించిన యేనుఁగు మదజలము గార్చునట్లు వేఁడి నెత్తురు దొరఁగెను. లక్ష్మణుఁడు సమర్థుఁడుగాన, యపుడు తన దేహములోని బాణమును తటాలునఁ బెఱికి బాధ యుడిగి, వాఁడియగు నొక బాణమును గ్రహించి దానిని దివ్యాస్త్రమంత్రముతోఁ గూర్చెను. అపుడు లక్ష్మణుఁ డా బాణమును ఆగ్నేయాస్త్రమంత్రముచే నభిమంత్రించెను. అది మహాత్ముండగు లక్ష్మణుని ధనువునం దపుడు మిక్కిలియు జ్వలించెను. మహాతేజుండగు నతికాయుఁడును, సౌరాస్త్రమంత్రము

ననుసంధించి, ఆమంత్రముచే సర్పసదృశంబును గాంచనపుంఖమునగు బాణము నభిమంత్రించెను. లక్ష్మణుఁ డాగ్నేయాస్త్రమంత్రముచే నభిమంత్రితమై భయంకరముగా జ్వలించుచున్నయాబాణమును, యముఁడు కాలదండమునుంబోలె, అతికాయునిపైఁ బ్రయోగించెను. ఆగ్నేయాస్త్రయుక్తంబగు బాణమువచ్చుటనుజూచి,అతికాయుఁడు, అపుడు సూర్యాస్త్రముచే నభిమంత్రితమై వెలుంగుచున్న యాబాణమును విడిచెను. ఆబాణములు రెండును ఆకాశమున, మొనలు మిక్కుటపు తేజమున వెలుంగఁగా, క్రుద్ధములయిన సర్పములవలె నొండొంటిఁదాఁకి కొట్టుకొన్నవయ్యె. ఆ బాణములు రెండును ఒండొంటినిదహించి నేలంబడినవి. ఇట్లవి మేటిబాణములయ్యు తేజంబులు దూలి, భస్మీభూతములై నేలంబడి యొంతమాత్రమును బ్రకాశింపవయ్యె. అంత నతికాయుఁడు క్రుద్ధుఁడై, ఐషీకాస్త్రమును బ్రయోగించెను. వీర్యవంతుఁడగు లక్ష్మణుఁడు, అయ్యస్త్రమును ఐంద్రాస్త్రముచేఁ గొట్టెను. రావణపుత్త్రుండగు నతికాయుఁడు, తనయైషీకాస్త్రము హతమగుటఁజూచి, రోషమునొంది. యామ్యాస్త్రమంత్రముచే బాణము నభిమంత్రించెను. అంత నతికాయుఁ డా యామ్యాస్త్రమును లక్ష్మణునిపైఁ బ్రయోగించెను. లక్ష్మణుఁడును వాయవ్యాస్త్రమున దానినిగొట్టెను. అంత లక్ష్మణుఁడు మిక్కిలి క్రుద్ధుఁడై, మేఘము వర్షధారలఁగురియునట్లు, బాణధారల నతికాయునిపైఁ గురిసెను. ఆబాణములు, అతికాయునింబొంది వజ్రవిభూషితమగు నతనిమేనికవచమును దాఁకి, కొనలంచలియఁబఁగులు విఱిగి నేలంబడినవి. శత్రువీరహంతయు మహాయశుండు నగులక్ష్మణుఁడు, ఆ బాణములన్నియు వ్యర్థములగుటనుజూచి మరల మేటిబాణములను వేయింటిని వర్షించెను. మహాబలుండగు నాయతికాయుఁడు, లక్ష్మణుఁడు బాణసమూహముల నెంతఁ దనపై వర్షించుచున్నను యుద్ధమునం దభేద్యమగు కవచముదాల్చి యుండుటచే, నెంతమాత్రమును బాధనొందఁడయ్యె. (అతికాయుఁడు క్రూరసర్పాకారమగు బాణమును లక్ష్మణునిపైఁ బ్రయోగింపఁగా, పగవారిని బరితపింపఁజేయు నాబలుఁడట్టి, ఆబాణము మర్మస్థలమున నాఁటుటచే ముహూర్తమాత్రము మూర్ఛనొందెను. అంతఁ గొంతవడికి మూర్ఛదేఱి, యమ్మహాబలుఁడు మేటిబాణముల నాలుగింటిచే యుద్ధమున గుఱ్ఱములను సారథినిజంపెను. ఆయరిందముఁడు బాణవర్షముచే ధ్వజమును ధ్వంసముగావించి, తొట్రుపడక యారాక్షసునిం జంపుటకై బాణములను గుఱిపెట్టివేసెను.) ఘనుసులావుండగు లక్ష్మణుఁడు యుద్ధమున నతికాయు నెంతమాత్రము నొప్పింపఁజాలఁడయ్యె. అంత వాయుదేవుఁడు, లక్ష్మణునియొద్దకువచ్చి 'ఈ యతికాయుఁడు బ్రహ్మదేవునివలన వరమునొంది, అభేద్యమగు కవచమును ధరించియున్నాఁడు. బ్రహ్మాస్త్రముచే వీనిని వధింపుము. ఏలన వేఱువిధమున వీనిని వధింపనలవిగాదు. కవచధరుండును బలవంతుఁడునగు నితనిని ఇతరాస్త్రములచే వధింప నలవిగాదు' అని చెప్పెను. అంత దేవేంద్రసమానపరాక్రముఁడగు లక్ష్మణుఁడు వాయుదేవునివచనమునువిని, శీఘ్రమున బ్రహ్మా

స్త్రమంత్రమును జపించి, అమోఘంబగు వేగముగలబాణమును వింటసంధించెను. లక్ష్మణుఁడు వాఁడిమొనగలమేటిబాణమున బ్రహ్మాస్త్రము నభిమంత్రింపఁగానే, చంద్రసూర్యులును తక్కిన మహాగ్రహములును భయమునొందిరి. దిక్కులును, ఆకాశమునదిరెను. భూమి వడంకెను. లక్ష్మణుఁడు మంచిపింజగలిగి, వజ్రముతో సమానమై యతికాయునకు యమదూతం బోలినయమ్మహాబాణమును బ్రహ్మాస్త్రమంత్రముచే నభిమంత్రించి వింటందొడిగి, దేవేంద్రశత్రుండగురావణునిపుత్రుఁ డయ్యతికాయునిపై యుద్ధంబునఁ బ్రయోగించెను. అప్పుడు యుద్ధంబున, లక్ష్మణుఁడు ప్రయోగింపఁగా, అమోఘమగు వేగము గలిగి అగ్నివలె జ్వలించుచు, బంగారుమయమై వజ్రకలితమై వింతగొలుపు మేటిపింజగలిగి యున్నయాబాణము తనపైకి వచ్చుచుండుటను నతికాయుఁడు చూచెను. అతికాయుఁ డాబాణమును జూచుచునే వేగంబున దానిని బెక్కువాఁడిబాణములం గొట్టెను. అట్లు గొట్టినను గరుడుంబోలె వేగముగల యాబాణము నప్పు డతికాయునివలనికిఁ దారసించెను. అప్పు డతికాయుఁడు సకలలోకాంతకుఁడై జ్వలించుచున్న యమునివలెఁ దేజరిల్లుచు నాబాణము వచ్చుటంజూచి, యొంతమాత్రము మనంబున డిందుపడక, శక్తులచేతను, అష్టులచేతను, గదలచేతను, గొడ్డండ్రచేతను, శూలములచేతను, ద్విఫలపత్రాగ్రములగు శూలములచేతను దానినిగొట్టెను. అమ్మహాస్త్రము అద్భుతాకారములగు నయ్యాయుధములను సరకుసేయక, బీఱువుచ్చి అగ్నిహోత్రమువలె వెలుఁగుచుంబోయి, కిరీటాలంకృతమగు నయ్యతికాయునిశిరమున నాటి దానిం ద్రుంచివైచెను. శిరస్త్రాణముతోఁగూడిన యా యతికాయునిశిరస్సు, లక్ష్మణుబాణముచే ఛిన్నమై హిమవంతము శిఖరమువలెఁ బటాలున నేలంగూలెను. అట్లు భూషణములన్నియు నిట్టట్టు చెదరిపడ, నేలంగూలిన యాయతికాయునిఁ జూచినంతనే, హతశేషులగు రాక్షసులందఱును మిక్కిలి వ్యథితులయిరి. ఆ రాక్షసులందఱును ముఖమున దుఃఖముదోఁప దీనులయి వానరుల దెబ్బల కలసి సొలసి యోరువజాలక పెక్కండ్రు తోడనే వికృతస్వరమున బిగ్గఱగాఁ గూయిడిరి. అంత: దమనాయకుండు హతుఁడుకాఁగా ఆ రాక్షసులందఱును భయపడి యుద్ధకాంక్ష యుడిగి, బరుగులువాఱుచు, లంకాభిముఖులయి త్వరితముగాఁ బోయిరి. అప్పుడు భయంకరబలుఁడై యెవ్వరికిని జెనకరాకుండినపగవాఁ డతికాయుఁడు హతుఁడుకాఁగా, వానరులందఱును మిక్కిలి యుబ్బునొంది విరిసినతామరలవలె ముఖములు కలఁక దేఱి యలర, కోరినకోర్కె యగుగెలుపునొందిన లక్ష్మణునిం బూజించిరి. (మహాబలుండై మేఘముంబోలి యున్నయతికాయుని యుద్ధమునంగూల్చి యాలక్ష్మణుఁడు మిక్కిలిసంతుష్టుఁడై యంత వానరసమూహములు తన్నెంతయుఁ బూజింప, యప్పుడు రామునియొద్దకుఁ బోయినవాఁడయ్యెను.) ఇది డెబ్బదియొకండవసర్గము.

రావణుం డతికాయువధాదులను విని, తానుబంపిన వీరులం
దఱును జచ్చుటంబట్టి రాముని పరాక్రమమును మెచ్చు
కొని నగరరక్షణమునకు భృత్యుల నియోగించి
పుత్రదుఃఖమున నంతఃపురమును జొచ్చుట.

రాక్షసరాజగు రావణుఁడు, మహాతేజుం డగు లక్ష్మణునిచే నతికాయుఁడు హతుఁ
డగుటను విని, వెల్లారాట మొంది 'శత్రులనెంతమాత్రము సైఁపనివాడును ఆయుధ
ధారులలో నెల్ల నుత్తముఁడు మంచివిలుకాఁడు నగు ధూమ్రాక్షుఁడును, అకంప
నుఁడును, ప్రహస్తుఁడు, కుంభకర్ణుఁడు ననెడి యీరాక్షసులు, మహాబలశాలురు,
వీరులు, యుద్ధ మెప్పుడెప్పుడని కోరుచుండువారు. వీరు శత్రుసైన్యములను జయిం
చుచుందురే కాని యొకప్పుడును శత్రువులవలన పరాజయము నొంది యెఱుంగరు.
మహావీర్యవంతులును, మహాకాయులును, నానాశస్త్రవేత్తలు నగు నారాక్షసు
లను గూడ, రాముఁ డెట్టి కార్యమేని సుల్కుఁగాఁ జేయువాఁడు గాన వధించి పుచ్చి
నాఁడు. మహాబలవంతులును శూరులును నగు నితరులును బెక్కండ్రు గూల్పఁబడిరి.
ఖరాదులను వధించి ప్రసిద్ధిఁగాంచిన వీరులయిన యారామలక్ష్మణులను గూడ ప్రఖ్యా
తబలపరాక్రముఁ డగు నా పుత్త్రుఁ డింద్రజిత్తుఁడు వరలబ్ధములయిన దివ్యబాణములచే
బంధించినాఁడు. ఆబంధము విడిపించుటకు సురలకుఁగాని మహాబలులయిన యసు
రులకుఁగాని యక్షగంధర్వకిన్నరులకుఁగాని యలవిగాదు. అన్నదమ్ములా రామలక్ష్మ
ణు లట్టిశరబంధమునుండియు విడివడిరే! అది తమ ప్రభావములచేతనో, మాయచేత
నో, మోసముచేతనో, నాకుఁ దెలియకున్నది. నా యాజ్ఞవలన వీరులును శూరులు నగు
రాక్షసు లెవరెవరు యుద్ధమునకుం బోయిరో వారలం దఱను మిక్కిలియు బలవంతు
లగు వానరులు వధించి పుచ్చిరి. ఇప్పుడు యుద్ధమున మహావీరుఁడగు రాముని లక్ష్మ
ణునితోడను, వానరసేనతోడను, సుగ్రీవునితోను, విభీషణునితోనుం గూడ వధింపఁ
జాలునట్టివాఁ డెవ్వఁడును నాకగపడలేదు. రాముని విక్రమముచే రాక్షసులు
రూపుమాసిరే! ఆహా! రాముఁ డెట్టి బలవంతుఁడు! అతని యస్త్రబల మెంత గొప్పది!
వీరుఁడగు నా రాముఁడు అనామయుండగు నారాయణుఁడే యని తలంచెదను. అతని
భయమువలననే కదా లంకాపురి లోపలి వెలుపలి వాకిళ్లన్నియు మూయఁబడియున్నవి.
కాన రాక్షసులారా! మీ రెంతమాత్ర మేమఱుపాటు లేక మిమ్ముం గాపాడుకొనుచు,
ఈపురమును జాగ్రత్తతో నలుగడల రక్షించుచుండవలయును. సీతను గాఁచుచున్న
యశోకవనికయందు, ఎవ్వనినిగాని యేవిధముననను, మాకుఁ దెలియక లోపలికి విడువ
రాదు; వెలుపలికిఁ బోనివ్వరాదు. మఱియు నెందెందు సేనాసన్నివేశమున్నదో యం
దందంతటను, మీమీసేనలచేఁ బరివృతులై కన్నుగలిగి మాటిమాటికి తిరుగుచుండ
వలయును. రాక్షసులారా! సాయంకాలమునఁగాని, యర్ధరాత్రమునఁగాని, ప్రాతః
కాలమునఁగాని, యెప్పుడుగాని, యా వానరులు పూనియున్న కార్యమును జూచు

చుండవలయును. వానరులని వారినెప్పుడుగాని తక్కువగాఁ జూడవలదు. పగవారి సైన్యము యుద్ధమున కాయిత్తమైయున్నదా? లేక మనపైకి వచ్చుచున్నదా? లేక యూరకనిల్చియున్నదా? అనియెప్పు డేలాగుననుండునదియుఁ దెలియవలయును' అని యాజ్ఞాపించెను. అంత మహాబలవంతులగు రాక్షసులందఱును, లంకాపతియగు రావణుఁడు చెప్పినయప్పలుకులు విని, యతఁ డానతిచ్చినచొప్పున నంతయుఁ గావించిరి. రాక్షసాధిపుఁడగు రావణుఁ డారాక్షసులకెల్ల నట్లాజ్ఞాపించి దుఃఖశల్యముం దాల్చి దీనుఁడై తనగృహమునకుం బోయెను. అంత నప్పుడు మహాబలుఁడగు రాక్షసేశ్వరుఁడు రావణుఁడు, కోపాగ్ని పయింబయిఁ జెలంగ, మాటిమాటికి నాపుత్రవ్యసనమునే తలంచుకొని నిట్టూర్పులువిడిచెను. ఇది డెబ్బదిరెండవసర్గము.

ఇంద్రజిత్తు రావణు నూఱడించి యాభిచారికహోమము గావించి బ్రహ్మాస్త్రమున రామలక్ష్మణులను వానరయూథపులను మూర్ఛిలంజేయుట.

అంత, దేవాంతకుఁడు, త్రిశిరుఁడు, అతికాయుఁడు మొదలయిన ప్రసిద్ధులగు రాక్షసపుంగవులు యుద్ధమున హతులయిరని హతశేషులయిన రాక్షససమూహములు త్వరితముగాఁబోయి రావణునకుఁ జెప్పిరి. అంత రాక్షసరాజు రావణుఁడు, అతికాయాదులందఱును హతులయిరన్న సంగతినివిని, తటాలున దుఃఖమునఁ గన్నుల నీళ్లుగాఱ మూర్ఛిల్లి, కొంతవడికిం దెలిసి, భయంకరమగు పుత్రనాశమును, భ్రాతృవధమును దలంచుకొని, మిక్కిలియు వగచెను. అంత రాక్షసరాజగు రావణుని పుత్త్రుఁడును, రథికసింహుఁడును నగునింద్రజిత్తు, దీనుండై దుఃఖసముద్రమునం దెప్పలఁ దేలుచున్న రాజగు రావణుంజూచి 'రాక్షసేంద్రా! ఇంద్రజిత్తు బ్రతికి యుండునపుడు, నీవిట్లు దుఃఖము నొందవలదు. యుద్ధమున నింద్రజిత్తుబాణములచేఁ గొట్టుబడి యెవఁడుగాని, ప్రాణములఁ దక్కించుకొనఁజాలఁడు. ఇప్పుడు రాముఁడు లక్ష్మణునితోఁగూడ నాబాణములచే దేహము ఛిన్నభిన్నమై, వాఁడిబాణములు దేహమంతటను గ్రుచ్చుకొనియుండ, ప్రాణములువీడి నేలంబడియుండునట్లు గావించెదను జూడుము. ఇంద్రజిత్తు చక్కఁగా నిశ్చయించి పౌరుషదైవబలములు రెంటితోను గూడిన యీప్రతిజ్ఞను జేయుచున్నాఁడు వినుము. ఇప్పుడె రామునిని లక్ష్మణునిని, అమోఘములయిన బాణములచే పూరించెదను. ఇప్పుడును దేవేంద్రుఁడును, యముఁడును, విష్ణుదేవుఁడును, మిత్రుఁడును, సాధ్యులును, అగ్నిదేవతలును, అగ్నిసో తుల్యుఁడును, చంద్రుఁడును, సూర్యుఁడును, బలిచక్రవర్తి యాగశాలయందు, త్రివిక్రమావతారుఁడగు విష్ణుదేవుఁడు నెఱపిన పరాక్రమముంబోలిన నా యప్రమేయపరాక్రమముఁ జూడఁగలరు' అనెను. బలంబు కొఱవడని యా యింద్రజిత్తు, రాజగు రావణునితో నిట్లు చెప్పి, యతని వీడ్కొని, వాయుసమవేగముగలదై, మేలయిన గాడిదలు కట్టంబడియున్న రథము నారోహించెను. మహాతేజుండై పగవారి పీఁచమడంచు

నాయింద్రజిత్తు, సూర్యరథమువలె వెలుంగుచున్న యాయరదము నెక్కి యుద్ధము చేయవలసినచోటికి తోడనేపోయెను. మహాబలుండగు నాయింద్రజిత్తు బయలుదేఱంగానే, మహాబలులయిన రాక్షసులు పెక్కండ్రు, మిక్కిలి యుబ్బుచు, మేటిధనువులు కేలందాల్చి కొందఱు గజములను గొందఱుత్తమాశ్వములనును నారోహించి, (భయంకరపరాక్రములగు కొందఱు పర్వతాకారములగు వ్యాఘ్రములను, వృశ్చికములను, మార్జాలములను, ఖరములను, లొట్టియలను, సర్పములను, వరాహములను, శ్వాపదములను, సింహములను, జంబుకములను, శశములను, హంసములను, మయూరములను నెక్కి) ప్రాసములను ముద్గరములను ఖడ్గములను గొడ్డండ్రను గదలను ధరించి యతనివెంబడింబోయినవారయిరి. ఆయింద్రజిత్తు తనవెంటవచ్చు రాక్షసులు మహాధ్వని గలుగునట్లు, శంఖములు పూరించియు భేరులు వాయించియుం దన్నుం బ్రస్తుతింపం, బేరోలగంబునం బోయెను. శత్రుపురుల రూపుమాపు నాయింద్రజితుండు, పూర్ణచంద్రునిచే నాకాశము ప్రకాశించునట్లు, శంఖమువలెను జంద్రబింబమువలెను ధవళమగు ఛత్రముచే నెంతయుం బ్రకాశించెను. అంత విలుకాండ్రలోనెల్ల మేటియును మహావీరుండు నగునింద్రజిత్తునకు, బంగారుదండములచేతను బంగారుశలాకలచేతను నలంకృతములై సుందరములగు మేలిచామరములగొని వీచిరి. శ్రీమంతుండగు రాక్షసేశ్వరుండు రావణుండు, ఇంద్రజిత్తు గొప్పసైన్యమునుగూడికొని వెడలుచుండంగాంజూచి 'పుత్రా! నీకెదిరిగలుగుండు. నీవు దేవేంద్రుని జయించినవాండవు సుమీ! ఇంక నెదుర్పంజాలని మనుష్యుండెంతటి? నీవెల్లను రాముని జంపంగలవు.' అనెను. అట్లుచెప్పి యారాక్షసరాజెంతయు నాశీర్వాదములు సేయుంగా నింద్రజితుండు వానిని గయికొనెను. అంత సూర్యునిభంగి తేజంబున వెలుంగుచుం, బరాక్రమమున నెనలేని యాయింద్రజిత్తుచే, సూర్యునిచే నాకాశముంబోలె, లంకాపురియంతయుం బ్రకాశించినది. మహాతేజుండై శత్రుపురుల నడంగంద్రొక్కు నాయింద్రజిత్తు, యుద్ధభూమినొంది, తనరథమును బడయుటకై హోమము సేయంబూని చుట్టును రాక్షసులం గావలియుంచెను. అగ్నివంటి ప్రభగల యా రాక్షసోత్తముండు, అప్పుడు, మంత్రపూర్వకముగాం గ్రమముచొప్పున అగ్నిహోత్రమునందు వేలిమి గావించెను. అప్పుడు ప్రతాపవంతుండగు నా రాక్షసేంద్రుండు, గంధమాల్యములతోంగూడ, సంస్కారసంబంధిన హవిస్సును బేలాలను, అగ్నిహోత్రమునందు వేల్చెను. ఆహోమమునందు. ఇంద్రజిత్తు ఱెల్లునకు బదులాయుధములను అభిచారమునకు * పరిస్తరించుటకు వలయు ఱెల్లు పత్రములుగాను. తాండ్రపుచెట్లు సమిధలుగాను గొని, ఎఱ్ఱని వస్త్రములనుగట్టి నల్లని యినుపస్రువమును గావించుకొనెను. అతండా యుద్ధభూమిని తోమరములతోను నారాచములతోను, అగ్నిపరిస్తరణము గావించి బ్రతికియున్న నల్ల

* అభిచారహోమ [illegible] ఱెల్లు [illegible] సమిధలుగా తాండ్రపుచెట్లులు, ఎఱ్ఱని వస్త్రములు [illegible]

నిమేఁకను బలువుగాఁబట్టి హోమము చేసెను. ఒకమాఱు వెలిఁగింపఁగానే ఆయగ్ని ద
రికొని,పొగలేక, వెనుమంటలతోఁ జెలంగుచుండుటచే, ఒక్కమాఱే దరికొనుటమొ
దలయిన యాచిహ్నములు విజయములు సూచించినవై నవి. అగ్నిహోత్రుఁడు తానే
పురుషరూపమునఁ బ్రదక్షిణముగాఁ జుట్టి నచ్చుజ్వాలలతోఁగూడి, మంచిబంగారు
భూషణములుదాల్చి, పొడమిన యాహవిస్సును బ్రతిగ్రహించెను. అప్పు డా యింద్ర
జిత్తు బ్రహ్మాస్త్రమును ఆహ్వానముసేసి 'నుతియు నందు, తనకు రథము ధనుస్సు
మొదలగు వానినన్నిటిని, అభిమంత్రించెను. అట్టు లింద్రజిత్తు వేల్వఁబడు చున్నయ
గ్నినుండి బ్రహ్మాస్త్రమును, నాహ్వానము సేయఁగానే, గ్రహనక్షత్రచంద్రు
లతోఁగూడ నాకాశమంతయు, భయమునఁ జలించినది. అగ్నిహోత్రునుంబోలెఁ
దేజంబున వెలుఁగుచు, దేవేంద్రునకుంబోలె ప్రభావముగలిగి, యచింత్యమంత్రశక్తి
యుక్తుం డగు నా యింద్రజిత్తు అట్లు అగ్నినివేల్చి, తాను ధనువును బాణములును
ఖడ్గమును రథమును అశ్వమును సారథిని బలిసి యాకాశంబునఁ దన్నంతర్హితునిఁ
గావించుకొనెను. అంత రాక్షససైన్యము గుఱ్ఱములను రథములను నొసిబోసి,
పతాకలచేతను ధ్వజములచేతను నలంకృతమై యుద్ధకాంక్షచే గర్జించుచు బయలు
వెడలెను. ఆరాక్షసులు, చిత్రంబులును మహావేగములును కాంచనాలంకృతములు
నగు పెక్కుబాణములచేతను తోమరములచేతను అంకుశములచేతను యుద్ధమున
వానరులం బ్రహరించిరి. అంత నింద్రజిత్తు కుపితుఁడై యారాక్షసులం జూచి 'మీ
రు వానరులఁ జంపఁగోరి సంతోషమున వారితోఁ బోరాడుఁడు' అనెను. అట్లు చెప్పు
టవలన నంత నా రాక్షసులందఱును జయముఁ గాంక్షించుచు, గర్జించుచు, భయం
కరులగు నా వానరులపయి బాణవర్షములను గురియించిరి. ఆయింద్రజిత్తు, యుద్ధము
న రాక్షసులు నలుగడలఁ గ్రమ్మియుండ వారినడుమ మీఁదుగానుండి, నాళీకబాణము
లచేతను గదలచేతను ముసలముచేతను వానరులను హింసించెను. ఆవానరులట్లింద్ర
జిత్తుచేఁ గొట్టువడుచు, వృక్షములుగొని యందఱు నొకటిగా యుద్ధకర్కశుండగు నిం
ద్రజిత్తునిమీఁదికిం దలపడిరి. అంత మహాతేజుండును బలవంతుఁడునగు రావణపుత్రుఁ
డింద్రజిత్తుఁడు, కుపితుండై యవ్వానరుల దేహములను జీరిచి చెండాడెను. అతఁడు
యుద్ధమునఁ గుపితుఁడై రాక్షసు లుప్పొంగునట్లు ఒక్కొక్కబాణమునకు తొమ్మండ్రు, ఏవురు, ఏడ్గురునుగా వానరులను ఖండించెను. మిక్కిలి దుర్జయుండగు
నావీరుఁడు, యుద్ధమున సూర్యసమానములును గాంచనాలంకృతములు నగు
బాణములచే, వానరులను గలంచి నలంచివుచ్చెను. అవ్వానరులు యుద్ధమున బాణ
పీడితులై, దేహమంతయు ఛిన్నభిన్నముకాఁగా, జయమునం దాశ వదలుకొని, దేవ
తలచేఁ గొట్టువడిన గొప్పయసురులవలె నేలంబడిరి. అంత నప్పుడు యుద్ధంబున మేటుల
యిన మఱికొందఱు వానరులు, కుపితులయి బెడిదములయిన బాణములనేసి కిరణము
లచే వెలుఁగుచున్న సూర్యునికైవడిఁ జెనకరాకున్న యాయింద్రజిత్తుమీఁదికిఁ బో

యిరి. అంత నవ్వానరవీరులు, అందఱును ఇంద్రజిత్తుని బాణములచే భిన్నదేహులయి, ధైర్యమువీడి, వ్యథితులై, నెత్తుటఁదోఁగుచుఁ బలాయితులయిరి. అవ్వానరులు యుద్ధమున రామునికార్యముకొఱకై, ప్రాణములపై నాశపెట్టక పరాక్రమించి శిలల నాయుధములుగాఁగొని గర్జించుచు వెనుకడుగిడక యింద్రజిత్తుని నెదుర్కొనిరి. ఆ వానరు లట్లు యుద్ధమునఁ జుట్టుముట్టి యింద్రజిత్తుపయి, వృక్షములను బర్వతశిఖరములను శిలలను వర్షించిరి. మహాతేజుండై యుద్ధమున జయముం గొనునాయింద్రజిత్తుఁడు, ప్రాణముల హరించునదై బెడిదంబగు నావృక్షములయు శిలలయు వర్షమును బాణములచే వారించెను. అంత యుద్ధమున సమర్థుండగు నింద్రజిత్తుఁడు, అగ్నిసమానములును క్రూరసర్పసదృశములు నయిన బాణములను బ్రయోగించి, వానరసైన్యములను భేదించెను. అతఁడు పదునెనిమిది వాఁడిబాణములచే గంధమాదనుని గాఁడ నేసి, దూరముననున్న నలుని తొమ్మిదిబాణముల నొప్పించెను. ఆమహావీర్యశాలి, యుద్ధమున మర్మములను విదారించునట్టి బాణము లేడింటిచే మైందునిని, ఐదుబాణములచే గజునిని, జాంబవంతుని పదిబాణములను, నీలుని ముప్పదిబాణములనును, అట్లే సుగ్రీవునిని ఋషభునిని, అంగదునిని, భయంకరములును వరలబ్ధములును తీక్ష్ణములునగు బాణములచేత నపుడునొప్పించి మూర్ఛితులం గావించెను. అప్పుడతఁడు చెలరేఁగిన ప్రళయకాలాగ్నివలె క్రుద్ధుఁడై మఱియు ముఖ్యులయిన యితరవానరులను పెక్కండ్రనుం గూడ, పెక్కుబాణములచేత నొప్పించెను. ఇంద్రజిత్తు, అమ్మహాయుద్ధమున, సూర్యసమానములయి, యాకర్ణాంతముగా నాకర్షించి విడువఁబడి, మహావేగంబులగు బాణములచే, వానరులసైన్యముల కలంచి నలంచి వైచెను. అతఁడు తన బాణసమూహముచే వానరసేనయంతయు కలంగి నలంగి మూర్ఛిలి, నెత్తుటం దోఁగుచు నిశ్చేష్టమై యుండుటనుజూచి మిక్కిలియు నుబ్బున నుప్పొంగినవాఁ డయ్యెను. మహాతేజుండును వీర్యబలసంపన్నుండును వరదానబలయుతుండును నగు రావణపుత్త్రుఁ డింద్రజిత్తుఁడు ముసల బాణములను ఖడ్గాద్యాయుధములను త్వరితముగా వర్షమువలెఁ గురియించి వానరసేననంతయు నొప్పించెను. అతండమ్మహాయుద్ధమున తనసైన్యముమీఁదిభాగమున నుండుటను మాని శీఘ్రముగా వానరసైన్యములఁ దోఁచి, దుందుఁ గంటికిఁ గానరాక, నల్లనిమేఘము జలమును వర్షించునట్లు భయంకరమగు బాణవర్షమును గురియించెను. ఆయుద్ధమునందు, పర్వతాకారులయిన యవ్వానరులు, ఇంద్రజిత్తుని బాణములచే భిన్నదేహులయి, వాని మాయలచేఁ గొట్టఁబడి, విస్వరస్వనముగా నఱచుచు, నింద్రుని వజ్రాయుధముచేఁ గొట్టఁబడిన మేటిపర్వతములవలె నేలఁగూలిరి. వారు యుద్ధమున తమసైన్యములందు, వాఁడిమొనలుగల బాణములు పడుచుండుటను మాత్రమే చూచుచుండిరి కాని, మాయచేతఁ బ్రచ్ఛన్నుండై మఱుఁగుపడియున్న యింద్రజిత్తునిమాత్రము గానరైరి. అంత మహాత్ముఁడగు నా రాక్షసశ్రేష్ఠుఁడు, వాఁడిమొనలుగలిగి, సూ

ర్యునివలె వెలుఁగుచున్న బాణములచే దిక్కులన్నింటిని గప్పి, వానరోత్తముల
నొప్పించెను. అతఁడు మఱియు, మండుచున్న యగ్నివలెఁ గ్రాలుచున్న శూలము
లను ఖడ్గములను గొడ్డండ్లను మిఱుంగుఱులు రాలుమంటలెగయ గిరగిరం ద్రిప్పి వాన
రరాజసైన్యముపై జడిగా వేగ ప్రయోగించెను. అంత మేటివానరవీరులు, రాక్షసోత్త
ముఁడగు నింద్రజిత్తుని యగ్నిసమానములగు బాణములచేఁ గొట్టువడి దేహములు భి
న్నభిన్నములై నెత్తురు వెల్లువలు కాఁగా, చక్కఁగాఁ బూచిన మోదుగుచెట్లవలె నొప్పు
చు, నూఁతకు నొకరిపై నొకరు పడుచు, వికృతస్వరముగా నఱచుచు, నేలంగూలిరి. కొం
దఱు తలయెత్తి యాకాశమును జూచుచు, కన్నులయందు వాఁడిబాణములు నాటఁ
గా, ఒకరిపై నొకరు పడుచు నేలంబడిరి. రాక్షసోత్తముఁడగు నింద్రజిత్తు, హను
మంతుని, సుగ్రీవుని, నంగదుని, గంధమాదనుని, జాంబవంతుని, సుషేణుని, వేగ
దర్శిని, మైందుని, ద్వివిదుని, నీలుని, గవాక్షుని, గజుని, గోముఖుని, కేసరిని, హరిలోముని,
విద్యుద్దంష్ట్రుని, సూర్యాననుని, జ్యోతిర్ముఖుని, దధిముఖుని, పావకాక్షుని, నలుని,
కుముదుని, ఈవానరోత్తములనెల్లను బ్రహ్మాస్త్రమంత్రముచే నభిమంత్రితములగు
ప్రాసములచేతను శూలములచేతను గఱుకు బాణములచేతను, మిక్కిలియు నొప్పిం
చెను. అట్లతఁడు గదలచేతను గాంచనపుంఖములగు బాణములచేతను, వానరయూ
థపులను నొప్పించి, యంతట రామలక్ష్మణులమీఁద సూర్యకిరణసమానములగు బాణ
జాలములను జడిగాఁ గురియించెను. అప్పుడు రాముఁడు మిక్కిలి యాశ్చర్యకరమగు
ధైర్యసంపత్తిగలవాఁడై, అట్లింద్రజిత్తు తనపయి బాణవర్షములు గురియుచున్నను,
జలధారలంబోలె వానిని సరకుసేయక చుట్టు నీసంజూచుచు నప్పుడు లక్ష్మణునితో నిట్లనె, లక్ష్మ
ణా! మరల రాక్షసతిలకుం డగునయీయింద్రజిత్తు బ్రహ్మాస్త్రమంత్రము నాశ్రయిం
చి ప్రహరించుచు, ఆ ప్రభావమున, భయంకరమైన వానరసైన్యమును గూల్చి [illegible]
తో, మనల బాణములచే నొంచుచున్నాఁడు. మహాత్ముండగు వీఁడు బ్రహ్మదేవుఁడొ
సంగినవరమునం జేసి, యిప్పుడు యుద్ధమున, నాకాశమున నుండి, తన భయంకర దేహ
మును మాటుసేసికొనియున్నాఁడు. ఇట్లు దేహము నే మాటుపఱచి మఱఁగి బాణములు నా
త్రము వేయుచున్న యీయింద్రజిత్తుని యుద్ధంబున వధించుట కెలవియెట్లు? సౌమిత్రా!
ఇట్టి మహానీయ మయిన యస్త్రమునకు దేవత గాను, దీనిపుట్టుకకును గారణము
గాను నుండుభగవంతుండగు బ్రహ్మదేవునిమహిమ యచింత్యమని తెలియవలెను. కాఁ
బట్టి నీవును నాతోఁగూడ, మనస్సు గలఁగక, యిప్పుడీ బాణపాతములకు నోర్చియుం
దుము. ఈ రాక్షసోత్తముఁడు, బాణవర్షజాలములను బఱఁగించి సమస్తదిక్కులను
దట్టముగాఁ గప్పుచున్నాఁడు. ఈ వానరరాజసైన్యమంతయు, మేటిశూరులు పడుట
చేతను, నంతమాత్రము ప్రకాశింపకున్నది. వీఁడు, మనము యుద్ధము సేయ [illegible]
మాని, తెలివిదప్పి సంప్రహర్షములుదూలి మూర్ఛనొంది నేలంబడియుండుటను
జూడఁగానే, రణాగ్రమందలి జయలక్ష్మిని బడసి సంతోషముతో లంకాపురికిఁ బోఁ

గలఁడు. ఇది నిశ్చయము' అనెను. అంత నచ్చట, నారామలక్ష్మణులు, ఇంద్రజిత్తుబాణజాలములచే పీడితులై యట్లు పడియుండిరి. రాక్షసశ్రేష్ఠుఁ డగునాయింద్రజిత్తును అట్లు రామలక్ష్మణులు పడియుండుటనుజూచి సంతోషముచే యుద్ధమధ్యమున సింహనాదము గావించెను. అతఁ డప్పుడు, యుద్ధమున నట్లా వానరసైన్యమంతటిని రామలక్ష్మణులను విషాదముపాలుసేసి, యాతఁ డోడనే రావణబాహుసంరక్షిత మైనలంకాపురిని బ్రవేశించినవాఁడయ్యె. ఇది డెబ్బదిమూఁడవసర్గము.

—·—

జాంబవంతుఁడు చెప్పినచొప్పున హనుమంతుఁడు హిమవంతము ప్రక్కనున్నయోషధిపర్వతమును దేఁగా నంతలి దివ్యౌషధగంధమును మూర్కొన్నమాత్ర రామలక్ష్మణాదులందఱును మూర్ఛ దెలియుట.

అప్పుడు రామలక్ష్మణులు రణాగ్రమునందు కీల్పడుటంజూచి వానరసైన్యమంతయు భయమున మూర్ఛిల్లెను. సుగ్రీవుఁడు నీలుఁ డంగదుఁడును జాంబవంతుఁడును జేయుట కేమియుఁ దోఁపకుండిరి. అంత, బుద్ధిమంతులలో నెల్ల మేలుబంతియగు విభీషణుఁడు వానరసైన్యమంతయు భయమున విహ్వలమై యుండుటనుజూచి, వానరోత్తములను నప్రతిమవచనముల నూఱడించుచు 'మీరు భయపడవలదు. రామలక్ష్మణులు బాణములఁ గొట్టఁబడి యవశులయి విషణ్ణులై యున్నారని మీరు విషాదపడుటకు నిలయిన కాలమేమియు లేదు. ఏలన వారు బ్రహ్మదేవునిమాటను గౌరవించుటకై యిట్లింద్రజిత్తుబాణసమూహములచేఁ గట్టుపడిన ట్లున్నారుగాని వేఱుగాదు. కాన విషాదపడుట కిది కాలముగాదు. బ్రహ్మ యాయింద్రజిత్తునకు నమోఘమయిన వేగముగల యీబ్రహ్మాస్త్రము నొసంగెను. రాజపుత్రులగు రామలక్ష్మణులు బ్రాహ్మం బగు నబ్బహాస్త్రమును గౌరవించుటకై నేలంబడియున్నారు. ఇందులకు దుఃఖపడఁ గారణమేమి?' అనెను. అంత బుద్ధిమంతుఁడగు వాయుపుత్రుఁడు హనుమంతుఁడు బ్రహ్మాస్త్రమును గౌరవించుటకై ముహూర్తకాలము బద్ధుఁడైయుండి యంత విడిపించుకొని విభీషణునిమాటవిని యతనితో, 'బలవంతులైనయీవానరసైనికులు హతులై యున్నారు. ఇఁక నెవరెవరు ప్రాణములు దాల్చియున్నారో వారల నాశ్వాసింతము' అనెను. ఆరాత్రియం దట్లు, వీరులయిన హనుమంతుఁడును విభీషణుఁడు నిరువురును, గొఱవిక్రలం జేతులఁబట్టుకొని యుద్ధభూమియందు వానరవీరులను వెదకుచుం దిరిగిరి. కొందఱు తోఁకలు తెగియు కొందఱు చేతులును, కొందఱు తొడలును, కొందఱు కాళ్లును, కొందఱు వ్రేళ్లును, కొందఱు మెడలును తెగి, మూత్రముల స్రవించుచును, దేహములనుండి నెత్తురుమిక్కిలి యొలుకుచుండఁగా, పర్వతాకారులై యచ్చటచ్చటం బడియున్న వానరులచేతను దేదీప్యమానములుగ పడియున్న యాయుధములచేతను నిండియున్న యుద్ధభూమిని వారిద్దఱును గాంచిరి. అంత వారలు, యుద్ధమున హతప్రాయులై పడి

యున్న సుగ్రీవుని, అంగదుని, నీలుని, శరభుని, గంధమాదనుని, గవాక్షుని, సుషే
ణుని, వేగదర్శిని, ఆహుకుని, మైందుని, నలుని, జ్యోతిముఖుని, ద్వివిదుని, పనసుని,
మఱియు నితరులయిన వానరవీరులనుం జూచిరి. బ్రహ్మదేవునకు మనస్సునకెక్కిన
యాయింద్రజిత్తు, బ్రహ్మాస్త్రముచే నాఁటిసాయాహ్న భాగమున నాఱుగడియలలో,
బలవంతులగు వానరవీరుల నఱువదియేడుకోట్లను వధించెను. హనుమంతుఁడును,
విభీషణుఁడును, సముద్రసమానమై భయంకరమయిన యావానరసైన్యమంత
యు, బాణపీడితమైయుండుటఁ జూచి, జాంబవంతుని వెదకిరి. స్వభావముననే ముస
లివాఁడై జ్ఞానవృద్ధుఁడునై వందలకొలఁది బాణములు దేహమెల్ల నాటియుండఁ, జల్లా
రుచున్న యగ్నివలెనున్నవీరుని జాంబవంతుని విభీషణుఁడుచూచి యతనిదగ్గఱకుఁ
బోయి 'అయ్యా! ఈవాఁడిబాణముల తాఁకునకు నీ ప్రాణములు చెదరకున్నవిగదా '
యని యడిగెను. భల్లూకపుంగవుండగు జాంబవంతుఁడు విభీషణుఁడు చెప్పినదివిని బ
హుకష్టమున మాటలాడ నెలుంగుదెచ్చుకొనుచు, 'రాక్షసోత్తమా! మహావీర్య
శాలీ! నీ యెలుఁగువలన నిన్నుఁ దెలిసికొంటిని. తీక్ష్ణబాణములచేఁ బీడింపఁబడుచుండుట
వలన నిన్నుఁ గంటితోఁ జూడఁజాలకున్నాను. విభీషణా! ఎవ్వనిసిం గని యంజనయు
వాయుదేవుఁడును మంచి సంతానవంతు లయిరో, యావానరోత్తముఁడు హనుమం
తుఁడు ప్రాణములతో నున్నాఁడేకద ' అనియడిగెను. జాంబవంతుఁడు చెప్పినమాట
విని విభీషణుఁ డతనితో 'రామలక్ష్మణులనుంగూడ విడిచి వాయుపుత్త్రుని హనుమం
తు నేలయడిగెదవు? అయ్యా! నీవువాయుకుమారుఁడగు హనుమంతునిపైఁ జూపినం
త మిక్కుటపుస్నేహము, వానరరాజగు సుగ్రీవునియందుఁగాని, యువరాజగు నం
గదునియందుఁగాని, రామునియందుఁగాని చూపవయితివి. ఏల ' అని యడిగెను. వి
భీషణుఁడు చెప్పినమాటనువిని జాంబవంతుఁడు, అందులకు బదులుగా 'రాక్షససింహ
మా! అందఱను విడిచి వాయుపుత్త్రుఁడగు హనుమంతు నడిగినందులకుఁ గారణము
చెప్పెదవినుము. వీరుఁ డాహనుమంతుఁ డొకఁడుమాత్రము బ్రతికియుండినట్లయిన,
తక్కినసైన్యమంతయు హతమయినను భయములేదు; బ్రతికియున్నట్లే. హనుమం
తుఁడొక్కఁడు ప్రాణములు వీడినచో, మన మందఱమును బ్రతికియున్నను జచ్చిన
వారలమే. నాయనా! వాయువంతటివాఁడై వీర్యమున నగ్నిహోత్రునకు సాటివ
చ్చువాయుపుత్త్రుఁడు హనుమంతుఁడు, ప్రాణములతోనుండు నేని, యంత మాకు
బ్రతుకుపై, ఆశకలుగును ' అనెను. అంత, వాయుకుమారుండగు హనుమంతుఁడు,
వృద్ధుఁ డగుజాంబవంతునియొద్దకుఁ బోయి, శాస్త్రవిహితనియమమున నతనిపాద
ములం బట్టుకొని నమస్కరించెను. భల్లూకతిలకుండగు జాంబవంతుఁడు,అట్లు, బాణ
ములచే నింద్రియములు కళవళించుచున్నను, హనుమంతుఁడు 'నేనుహనుమంతుఁడ'
నని చెప్పి యభివాదనము చేసినదివిని, తాను మరల జన్మించినట్లు తలఁచెను. అంత
మహాతేజుండగు నాజాంబవంతుఁడు హనుమంతునిఁజూచి ' వానరసింహమా! ఇటురా

మ్ము. నీవిపుడు వానరులనందఱను రక్షింపవలయును. వీరల రక్షించుటకు వలయు
పరాక్రమము నీకుంబోలె మఱెవ్వరికిని జాలదు. నీశది మిక్కిలియుఁ జాలియున్నది.
మఱివీరలకు నీవు మిక్కిలియు నెయ్యుఁడవు. కాన నీవె రక్షింపవలయును. నినుబోఁటి
వాఁడు పరాక్రమముచూపుటకే యిదితగినకాలము.మఱియెవ్వఁడు నిట్టికాలమున ప
రాక్రమింపఁజాలువాఁడు నాకగపడలేదు. భల్లూకవీర సేనలకును వానరవీరసైన్యము
లకును సంతోషము గలుగఁజేయుము.కీడ్పడియున్న యీరామలక్ష్మణులనుగూడ విశ
ల్యులనుగావించి సుఖముగూర్పుము.హనుమంతా!నీవుసముద్రమునకు దాదాపుమీఁ
దుగా, బహుదూరముపోయి, పర్వతోత్తమమగు హిమవంతమునకుఁ బోవలయు
ను. శత్రునిషూదనా! అంత నచ్చట, నీవు మిక్కిలియుం బొడవై బంగారమయమై
న ఋషభమను మేటిపర్వతమును, కైలాసశిఖరమునుగూడఁ జూడఁగలవు. వీరా!
ఆశిఖరములరెంటినడుమ దేదీప్యమానమయి సాటిలేనికాంతిం దళుకొత్తుచు,సమస్తౌ
షధులతోనుంగూడి యున్నయోషధిపర్వతమును జూడఁగలవు. వానరసింహమా! ఆప
ర్వతముశిఖరమునఁ బుట్టినవై, దేదీప్యమానములగుచు దశదిశల వెలింగించుచున్నవ
గునాలుగుదివ్యౌషధులం జూడఁగలవు. అవియె * మృతసంజీవనియు,విశల్యకరణియు,
సావర్ణ్యకరణియు, సంధానకరణియు. హనుమంతా! వాయుపుత్రా! నీవాయోష
ధుల నన్నిటిని దీసికొని శీఘ్రమున రావలయును; వచ్చి వానరుల ప్రాణములుగూర్చి
వారి కూఱట గలిగింపవలయును' వానరపుంగవుం డగుహనుమంతుఁడు, జాంబవం
తునిమాట వినఁగానే, జలప్రవాహములచే సముద్రముప్పొంగునట్లు,బలోత్కర్షముల
చేఁ బూరితుఁడయ్యెను. వీరుండగు నాహనుమంతుఁడు, త్రికూటపర్వతాగ్రమునకుఁ
దూకి పదఘాతమున నాపర్వతోత్తమమును బీడించుచు, రెండవపర్వతమువలెఁ
జూపట్టెను. ఆపర్వతము హనుమంతునిపాదములచేఁ ద్రొక్కఁబడి మిక్కిలియుఁ
గలఁగినది. అట్లది మిక్కిలి పీడితమగుటచే, తనుదానెంతమాత్రము నిలువఁజాల
దయ్యె. ఆపర్వత మట్లు పీడితమగుటచే నందలి వృక్షములు, హనుమంతుఁడు హిమ
వంతమునకుఁబోవం దగుశక్తిని గయికొన్నయురవడిచేత నిప్పుపుట్టి మండుకొన్నవి;
దానిశిఖరములును చూర్ణములైనవి. అట్లు పీడితమగుచు, విఱిఁగిన వృక్షములతోను
శిలాతలములతోను ఆపర్వతము వడవడ వడంకఁగా,దానితటమే యుద్ధరంగముగాన,
యందున్నవానరులు నిలువఁజాలరయిరి. అప్పుడు రాత్రియందు లంకాపురి, హను
మంతుని యురవడికి జనులందఱును దిగులునొంద, మహాద్వారము చలింప, గృహ
ములను గోపురములును విఱిగిపడ, నృత్యముచేసినట్లుండినది. పర్వతాకారుఁడగు

---

* మృతులయినవారిని జీవింపఁజేయునది మృతసంజీవని. జీవమువచ్చినవెనుక తిరుగునట్లు చేయు
టకు శల్యములను దీసివైచునది విశల్యకరణి. శల్యములను దీసినవెనుక చర్మమునొకటిగా సంధించునది
సంధానకరణి. వ్రణములవలనఁ గలుగు వివర్ణతను బోఁగొట్టి తక్కినదేహభాగములతో సమానవర్ణముగలి
గించునది సావర్ణ్యకరణి.

వాయుపుత్రుఁడు హనుమంతుఁడు, అట్లు త్రికూటపర్వతమును బీడించి, సముద్రస
హితముగా భూమియంతయుఁ జలనమునొందునట్లు గావించెను. అంత హనుమంతుఁ
డాకొండనుండి మేరుమందరములకు సాటియై నానావిధములగు సెలయేళ్లు నెరసి పెర
సియున్న లంకామలయపర్వతము నవు డారోహించెను. ఆపర్వతము పలువిధముల
యిన వృక్షములచేతను లతలచేతను నెరసి, విరిసినతామరలును గలువలును గలిగి
దేవతలచేతను గంధర్వులచేతను సేవితమై యిరువది యోజనములు పొడవుగానుండు
ను. మఱియు నది విద్యాధరులచేతను మునిగణములచేతను అప్సరసలచేతను మిక్కి
లియుసేవితమై,నానామృగసమూహములచే నెరసి పెక్కుగుహాలతో శోభిలుచుండు
ను. అచ్చట మేఘసంకాశుఁ డగువాయుపుత్రుఁడు హనుమంతుఁడు, అందలి యక్ష
గంధర్వకిన్నరులనందఱి నాకులపెట్టుచు, దేహమునుబెంచెను. ఆహనుమంతుఁడు పా
దములచేఁబర్వతమును ద్రొక్కుచు భయంకరమైన బడబాముఖమువంటి నోరుదెఱచి
రాక్షసులను భయపెట్టుటకై బిట్టుగా నఱచెను. లంకయందలి రాక్షసులందఱును, అ
ట్లాశ్చర్యకరముగా గర్జించుచున్న హనుమంతుని గర్జనమునువిని, భయమున నిట్టటుగ
దలనుం జాలరైరి. అంత భయంకరవిక్రముఁ డగునాపరంతపుఁడు హనుమంతుఁడు,
రామునకు నమస్కరించి యతనికొఱకు మిక్కిలియు గొప్పకార్యమును జేయం
బూనినవాఁడయ్యెను. ప్రచండవేగుండగు నాహనుమంతుఁడు, సర్పమువలెఁ గ్రాలు
చున్నతోఁకనెత్తి యెగురుటకై వీఁపునువంచి, బలోద్దీపనమునకై చెవులుముడిచి,
బడబాముఖమువంటి నోరుదెఱచుకొని యాకాశమున కెగిరెను. ఆహనుమంతుఁడు
తనబాహువులయు తొడలయు నురవడిచేతఁ బెల్లగిలిన వృక్షసమూహములును,
పర్వతములును శిలలును ఆత్రికూటగిరి నెప్పుడునున్న క్షుద్రవానరములును, అత
నితోఁగూడనే శీఘ్రమున బహుదూరము చిమ్మంబడి పోయి యంత వేగము
క్రమముగాఁ దగ్గి జలమునంబడినవి. గరుడసమానవీర్యుఁ డగువాయుపుత్రుఁడు హను
మంతుఁడు సర్పభోగసమానములైనబాహువులుసాఁచి దిక్కులను పిక్కటిల్లఁజే
యునట్లుచూపట్టుచు, పర్వతరాజమగు మేరువున్నదిక్కుగా హిమవంతునిఁగూర్చిపో
యెను. అప్పుడు తనయురవడిచే నలలపరంపరలు కలఁగుండునొంది సమస్తజలజంతు
వులును మిక్కిలియు నుడివడుచున్నసముద్రమును జూచుచు హనుమంతుఁడు విష్ణు
హస్తముచేఁ బ్రయుక్తమైన సుదర్శనచక్రమువలె నతివేగంబునం బోయెను. వేగమున
తండ్రియగువాయువునకు సాటివచ్చు నాహనుమంతుఁడు, పర్వతములను నదులను
సరస్సులను తటాకములను వృక్షసమూహములను గొప్పగొప్పపట్టణములను సమృద్ధ
ములగుజనపదములనుం జూచుచు వేగమునంబోయెను. పరాక్రమమునఁ దండ్రికి
సాటివచ్చు వీరుఁడాహనుమంతుఁడు,ఆకాశమున నెంతమాత్రము శ్రమములేక యతి
వేగమునంబోయెను. వానరసింహుఁడగు హనుమంతుఁడు, వాయువుంబోలె మహా
వేగంబునుం గయికొని, దిక్కులన్నియు శబ్దమునం బూరించుచుఁబోయెను. వాయు

కుమారుఁడగు హనుమంతుఁడు మేరదాఁటి పోవకుండునట్లు జాంబవంతునిమాటనే స్మరించుచు వాయువేగంబునం బోవుచుఁ దోడనె హిమవంతమును జూచెను. ఆ హనుమంతుఁడు నానావిధము లగు ప్రస్రవణములతోఁ గూడినదై పెక్కుగుహలతోను సెలయేళ్లతోను నొప్పుచు, తెల్లనిమబ్బుల గుంపులవలె సుందరముగాఁ జూపట్టు శిఖరములతోను నానావిధములయిన వృక్షములతోనుం గూడి యెంతయుఁ బ్రకాశించుచున్న హిమవత్పర్వతమును జేరెను. ఆ హనుమంతుఁడు, మిక్కిలి యున్నతములై భయంకరములుగా నున్న యుత్తమశిఖరములతో నొప్పుచున్న యామహాపర్వతరాజమును జేరి, యందు దేవతోత్తములచేతను మహర్షులచేతను సేవితములగుచు పవిత్రములై యొప్పు గొప్పగొప్పయాశ్రమములను జూచెను. ఆ హనుమంతుఁడు బ్రహ్మదేవునిగృహం బగు బ్రహ్మకోశమును, కైలాసమును, ఇంద్రుఁడు తపస్సు గావించినయాశ్రమస్థలమును, రుద్రుఁడు లీలార్థము బాణప్రయోగము గావించిన స్థానమును, హయగ్రీవు నారాధనక్షేత్రమును, ప్రకాశించుచున్న బ్రహ్మకపాలమును విశ్రమార్థము నిలిచియున్న మాసాదులగు సూర్యకింకరులనుం జూచెను. అతఁడింద్రునకు బ్రహ్మదేవుఁడు వజ్రము నొసంగినస్థానమును, సూర్యునివలెఁ బ్రకాశించుచున్న కుబేరస్థానమును సూర్యునిభార్య యగు ఛాయాదేవి ప్రీతికి విశ్వకర్మ సూర్యునివేఁడిమి తగ్గుటకై సానఁబట్టుటకు నిబంధించినస్థానమును, దేవగణముల దర్శించుటకై బ్రహ్మకేర్పఱిచిన సింహాసనము గల బ్రహ్మాసనమును, శివుధనుఃస్థానమును, భూమినుండి పాతాళమును బ్రవేశించురంధ్రమును జూచెను. మఱియు నతఁడు, ఉత్తమమగు కైలాసపర్వతమును కైలాసపార్శ్వంబున హిమవచ్ఛిల యనఁబడునొక శిలావిశేషమును, ఋషభమను నోషధిపర్వతమును, మేరు వనంబడు మేటికాంచనపర్వతమును, రాత్రులందు వెలుంగుచుండు నను స్వతృణజ్యోతులచేతను బ్రకాశించుచున్నదై మృతసంజీవిని మొదలయిన సర్వౌషధులను గలిగియున్న పర్వతోత్తమమునుం జూచెను. వాయుపుత్రుఁ డా హనుమంతుఁడు అగ్నికాంతులచేతంబోలె నోషధులచే వెలుంగుచున్న యా యోషధిపర్వతమును జూచి యాశ్చర్యమునొంది యాపర్వతరాజమునంతయుఁ దిరిగి యందు నోషధులను వెదకెను. వాయుకుమారుఁడగు నామహాకపి, యట్లు వేలకొలఁది యోజనములు గడచిపోయినను శ్రమమునొందక, దివ్యౌషధులు గల యాపర్వతమునందు నోషధులవెదకుచుం దిరిగెను. అంత నాపర్వతరాజమునం గలదివ్యౌషధులు తమ్ముఁ దీసికొనిపోవుటకై హనుమంతుఁడు వచ్చినాఁడని తెలిసికొని యన్నియు వెంటనే మఱుఁగుపడినవయ్యె. అట్లు కనఁబడకపోఁగా మహాత్ముఁడగు హనుమంతునకుఁ గోపముగలిగెను. ఆకోపమున నతఁడు సైఁపక, బిట్టుగా బొబ్బయిడి యగ్నివలెఁ గన్నులెఱ్ఱనై వెలుంగఁగా నాపర్వతేంద్రమునుజూచి 'పర్వతరాజమా! నీవు రామునియందుఁగూడ దయలేకున్నావే. ఇట్లే నీవుగట్టిగా నిశ్చయించుకొని యున్నావా యేమి? అట్లని, నాబాహుబలమున నిన్నుఁ గీడ్పఱిచి క్రిందఁ జెల్లాచెదరై

వడఁగూల్చెదను జూడుము' అనెను. అతఁడంత వృక్షములతోను గజములతోనుంగూడినదై బంగారుగనులుగలిగి, వేలకొలఁది గైరికధాతువులచే విలసిల్లుచు, ఓషధులచే వెలుంగుచున్న పయినెత్తములుగల యాపర్వతశిఖరమును, దానియందలి చిన్నశిఖరములు పగిలి పటాపంచలగునట్లుగాఁ, బట్టుకొని వేగంబునఁ దటాలునఁ బెల్లగించెను. ఆ హనుమంతుఁడు, దేవతలును మేటియసురులును సమస్తలోకములును భయపడ, నాపర్వతమును బెల్లగించి, యాకాశమున కెగసి, గరుడునివలె బెడిదంపు వేగముగలవాఁడుగాన, మహావేగంబున, ఆకాశమునందలి దేవాదులనేకులు పొగడుచుండఁగాఁ, బోయెను. అప్పుడు హనుమంతుఁడు దాను సూర్యసమానుండై వెలుంగుచు, సూర్యప్రభంబగు నాశిఖరమును గ్రహించి యాకాశమున కెగసి సూర్యునికి దాపున రెండవసూర్యుండునుంబోలెఁ బ్రకాశించెను. పర్వతాకారుఁడగు నావాయుకుమారుఁడు హనుమంతుఁడు, ఆ పర్వతమును చేతం దాల్చినవాఁడై, ఆకాశమున, వేయంచులుగలిగి అగ్నిజ్వాలలతోఁ గూడియున్న సుదర్శనమును చేతందాల్చియుండు మహావిష్ణువుంబోలె మిక్కిలియుఁ బ్రకాశించుచుండెను. * వానరు, లతఁడు పర్వతశిఖరముతో వచ్చుటనుజూచి, సంతోషముచే బిగ్గఱనార్చిరి. అతఁడును వారిని జూచి కార్యసిద్ధివలనియుబ్బున గర్జించెను. అతిభయంకరమైన వారల గర్జనలఘోషమునువిని, లంకావాసులగు రాక్షసులు మఱింత బెట్టిదముగా నఱచిరి. అంత మహాత్ముఁడా హనుమంతుఁడు, ఆ త్రికూటపర్వతరాజమున, వానరసేనామధ్యమున వ్రాలి యచట వానరోత్తములకు శిరస్సువంచి నమస్కరించి విభీషణునిఁ గౌఁగిలించుకొనెను. అచట నపుడు మనుష్యరాజకుమారు లారామలక్ష్మణు లిరువురును, ఆమహౌషధులగంధము నాఘ్రాణించి విశల్యులైరి. మఱి తక్కినవానరవీరులును ఆ గంధమును మూర్కొన్నంతనే సుఖితులయి లేచిరి. మఱియు నింతకుఁ బూర్వమే నిహతులయిపడి యుండినవానరవీరులుగూడ ఆమేటియౌషధులగంధము పయిసోఁకఁగానే సంజీవనివలన క్షణమాత్రమున లేచి, విశల్యకరణివలన నందఱు విశల్యులై, సంధానకరణివలన నొప్పులుమాని, సావర్ణ్యకరణివలన రాత్రి పరుండి నిదురించినవారలు వేకువను నిద్ర లేచునట్లు, నొప్పచుండిరి. నిహతులయిన రాక్షసులుకూడ నట్లేల లేవరైరన్నచో, లంకలో వానరులును రాక్షసులును యుద్ధము సేయ నారంభించినది మొదలుగా, రాక్షసు లెందఱు నిహతులయిరని లెక్క యెవ్వరికిని దెలియకుండుటకై, రావణు నాజ్ఞవలన, యుద్ధంబున వానరోత్తములచే నప్పుడప్పుడు హతులగుచున్న రాక్షసులందఱును అప్పుడప్పుడే సముద్రమున వైవంబడుచుండిరి. అంత భయంకరవీర్యుఁడగు నావాయుకుమారుఁడు హనుమంతుఁడు ఆయోషధిపర్వతమును వేగ హిమవంతమునం జేర్చి మరల రామునితో వచ్చి కలసికొనెను. ఇది డెబ్బదినాలుగవసర్గము.

---

* ఇక్కడ హతులయియుండిన వానరు లార్చుటను జెప్పుటచే దూరముననుండియే యాపర్వతమందలి యోషధులగంధము నాఘ్రాణించుటవలన నందఱును జీవితులైరని తెలియుచున్నది.

రాత్రి తొలుజామున సుగ్రీవునాజ్ఞను వానరయూథపులు కొఱవులంగొని ప్రాకారముదాఁటి లంకనుగాల్చుట; రావణుఁడు కోపించి కుంభకర్ణపుత్రులగు కుంభనికుంభులను యూపాక్ష విరూపాక్షాదులతోఁ గూర్చి యుద్ధమునకుఁ బంపుట; వానరరాక్షసుల తుములయుద్ధము.

మహాతేజుండగువానరరాజు సుగ్రీవుఁడు, ప్రయోజనయుక్తంబగుమాట రామునకు విన్నవించుచు నంత హనుమంతునింజూచి, 'రావణుఁడు, తనతమ్ముఁడుకుంభకర్ణుఁడును, కొడుకులును, హతులగుటంజేసి, యుత్సాహము దక్కియున్నాఁడుగనుక నిపుడు వెడలివచ్చి మనకు యుద్ధమునొసంగఁడు. మనవానరులలో, ఎవ్వరెవ్వరు మహాబలవంతులును వేగవంతులు నగుదురో, ఆవానరతిలకులు (సింహసదృశులగువారు రావణాలయమును గాల్చుటకై) కొఱవులను జేతంగొని, ప్రాకారముపై కెగసి శీఘ్రమున లంకలోనికింబోవుదురుగాక' యనెను.* అంత సూర్యుఁడస్తమించి వెడిదముగానున్న యా రాత్రి తొలుజామున, అవ్వానరసింహులు, కొఱవులనుబట్టుకొని లంకంగూర్చిపోయిరి. వానరసేనలు కొఱవులంగొనివచ్చి నలుప్రక్కలఁ దఱుమఁగా, గుల్మములనుండి నగరు గాచుచున్న రాక్షసులు, తోడనే పాఱిపోయిరి. అవ్వానరులు, మిక్కిలియుబ్బునఁజెలరేఁగి, పురద్వారములందును, అట్టళ్లయందును, పెనువీథులందును, పలువిధములైన యవాంతరవీథులందును, ప్రాసాదములయందును నిప్పుఁబెట్టిరి. అప్పుడావానరులు దరికొలిపినయగ్గి రాక్షసులగృహములను వేలకొలఁదిని దహించెను. పర్వతములంతటి మేడలు దగ్ధములై నేలంగూలినవి. వానియందలి యగరువును, మంచివాసన బుగులుకొన్నహరిచందనమును దగ్ధమయ్యెను. అందలి నిద్ధములయిన ముత్తెములును, దక్కినమణులును, వజ్రములును, పగడములును, తెల్లనారపట్టుచీరలును, సొగసైన పొత్తికాయపట్టుచీరలును, నానావిధ వికారములచే విచిత్రనన్నివేశముగా ప్రకాశించుచున్న వలువగల శాలువులును, కంబళిములును, బంగారుభూషణములును, ఆయుధములును, గు

---

* ఇట 'తతో ఽస్తంగత ఆదిత్యే రౌద్రే తస్మిన్నిశాముఖే। లఙ్కామభిముఖాస్సోల్కా జగ్ముస్తే ప్లవగర్షభాః' అని మూలము. మునుపు విభీషణుఁడును హనుమంతుఁడును 'ఉల్కాహస్తౌ తదా రాత్రౌ' అన్నట్లు రాత్రిని కొఱవులెత్తికొని తిరిగినట్లు చెప్పఁబడినది. ఇట 'అస్తంగతే ఆదిత్యే' అని, అస్తమయమే చెప్పఁబడినది. ఈ రెంటికిని పొందికయెట్లు? అన్నచో ఆదిత్యుఁడస్తమించెననఁగా సూర్యప్రకాశము లేకుండుటను గ్రహించునది. నిశాముఖమనఁగా నందు తొలుజామని తెలియునది. 'రౌద్ర' అను విశేషణమువలన అమావాస్యపలయగుటచే రౌద్రముగా గాఢాంధకారము క్రమ్ముట సూచితము. హనుమంతుఁడు మహాద్భుతవేగశాలి గాన ముహూర్తమాత్రమున పోయి ఔషధిపర్వతమును దెచ్చి దానిని మరల హిమవంతమునకుంచి వచ్చినాఁడని యతని వేగాతిశయ మిట ప్రతిపాదిత మగుచున్నది. గోవిందరాజులు.

ట్టములకు వేయునలంకారములును పల్లము మొదలగునవియు ఏనుఁగుల కంఠభూష
ణములును వానికి నడుమునఁగట్టెడు త్రాటిమోకులును, చక్కఁగా తొడయంబడినర
థాలంకారవస్తువులును, యోధులకవచములును, ఏనుంగులకును గుఱ్ఱములకును ఇను
ము కంచు మొదలగువానితోఁ జేయఁబడిన కవచములును, ఖడ్గములును, విండ్లును,
అల్లెత్రాళ్లును, అమ్ములును, తోమరములును, అంకుశములును, శక్తులును, కంబళ్లు మొద
లగునవియు, చామరాదులును, పులిచర్మములును కస్తూరికాది బహుసుగంధిద్రవ్యము
లును గాల్పఁబడినవి. ఆపట్టణమునం దప్పుడు, ముత్తెములును మణులును పొదిఁగిన
ప్రాసాదములను, నానావిధములయిన యాయుధసమూహములను, నలుగడల న
గ్నిదహించెను. అప్పుడు, గృహస్థు లగురాక్షసులనివాసస్థానములై స్వస్తికాది భేద
ములచే నానాసంస్థానములం గట్టఁబడినగృహముల నన్నింటిని నగ్నిహోత్రుఁడు ద
హించినవాఁడయ్యె. అపుడు ఆలంకయందు, బంగారుచే రంగారు నద్భుతకవచము
లను దొడుగంబూనినవారును, పుష్పమాలికలను నుత్తమవస్త్రములను దాల్పఁ గ
డఁగువారలును, మద్యపానముచే కన్నులు తిరుగుచున్నవారును, కైపుచేఁ దొట్రి
లఁబడుచున్నవారును, ప్రియురాండ్రచీరలం బట్టుకొని రతికిం బూనినవారలును, శత్రు
వులమీఁదఁ గోపము మిక్కిలి రేఁగినవారును, గదలను శూలములను ఖడ్గములను
జేతుల నంకించువారలును, మాంసాదులను భక్షించుచు క్షీరాదులు త్రావుచును
న్నవారలను, మిక్కిలియు మేలయిన శయనములందుఁ బ్రియురాండ్రతోడం బ
రుండి నిద్రించువారును, బెదరి బిడ్డలం దీసికొని శీఘ్రమున నలుప్రక్కలం బరుగిడు
వారునయి, యిట్లు వ్యాసక్తులై యున్నలంకావాసులగు రాక్షసులను బెక్కులక్షల
మంది నగ్నిహోత్రము దహించి వారి క్రొవ్వు నెనడు మొదలయినవానిచే మా
పయి సారెకుఁ బ్రజ్వరిల్లుచుండెను. ఆయగ్ని, శ్రేష్ఠములయిన ధనములుగలవియు, మి
క్కిలి వెలపొడగయినవియు, మహాతల్పముగలిగి మిక్కిలి సౌందర్యము గలుగున
వియు, బంగారుతోఁ జేయంబడి చంద్రాకారములను అర్ధచంద్రాకారముల నగు
నవియు, పయిమేడలచే మిక్కిలి యున్నతము లయినవియు, రత్నములచేఁ జిత్రితము
లయిన గవాక్షములుగలవియు, అన్నియెడల శయ్యలతోను నానావిధములయిన యా
సనములతోనుం గూడినవియు, రత్నఖచితములను ప్రవాళకలితములు నగుటం జేసి
చిత్రములై యొప్పునవియునై, పొడవుచే సూర్యుని ముట్టునట్లు చూపట్టుచు, క్రౌంచపక్షు
లయు నెమిళ్లయు వీణియలయు భూషణములయు ధ్వనులచే శబ్దించుచు, పర్వతాకార
ములై యున్న యుత్తమగృహములను దహించినవాఁడయ్యెను. నిప్పువ్యాపించి మండు
చున్న లంకాపురద్వారములు వర్షాకాలమున మెఱపులతోఁ జెలఁగిన మేఘసమూహ
ములనలెఁ బ్రకాశించినవి. అంత నాగృహములు నిప్పు చుట్టుకొనఁగా, ఇంద్రుని
వజ్రాయుధములచే భిన్నములయిన మహాపర్వతపుశిఖరములుంబోలె నేలంగూలినవి.
అప్పుడు విమానములందుఁ బరుండి నిదురించుచున్న యుత్తమస్త్రీలు నిప్పు దేహము

లఁ దగులఁగానే అవయవములన్నిటంగల యాభరణములనెల్లను దీసిపాఱవైచి, బిగ్గరహాహాకారంబుల నాక్రోశించిరి. అప్పు డగ్ని చేఁ గాలుచున్న యావిమానములు రాత్రులందు తృణజ్యోతులతంపరలు వెలుంగుచుండు హిమవంతపు శిఖరములవలె దూరమునం జూచుటకుఁ గనుపట్టినవి. ఆలంకయం దారాత్రి కాలుచు జ్వాలలతోఁ గూడియున్న మేడలమొనలు పూచిన మోదుగుచెట్లవలె నెంతయుఁ జూపట్టెను. అప్పుడు అగ్గికి భయపడి మావంతులును, గుఱ్ఱపువారును, ఏనుఁగులయు గుఱ్ఱములయుఁ గట్లు ద్రెంచి విడిచిపెట్టఁగా, నవి పరుగులు పెట్టుచున్న లంక, ప్రలయకాలమున అలల యురవడికి వెనుమొసళ్లు తిరుగుచున్న మహాసముద్రమువలె నుండెను. ఏనుఁగు, గుఱ్ఱపువారిచే విడువఁబడి భయమునఁ బరుగెత్తు గుఱ్ఱమునుజూచి తానును భయపడి మఱొకదిక్కునకుఁ బాఱినది. గుఱ్ఱమును, భయపడి పరుగెత్తుచున్న యేనుంగును జూచి తానును భయపడి మఱొకదిక్కునకుఁ బాఱినది. లంక యట్లు గాలుచుండఁగా, ఎఱ్ఱని యగ్నిజ్వాలలతోడి దాని ప్రతిబింబము సముద్రజలములందుఁ దగులుపడఁగా, అది యెఱ్ఱనిజలము గలసముద్రమువలెఁ బ్రకాశించెను. అట్లు వానరులు లంకాపురికి నిప్పు ముట్టింపఁగానే, ముహూర్తమాత్రమున, నమ్మహాపురి యీలోకమునకుఁ గలుగు ఘోరప్రళయమునందు, దందహ్యమానమయిన భూమివలె నుండెను. పొగ గ్రమ్ముకొనఁగా నగ్గిం గాలుచు బిగ్గఱగా రోయని కూయిడుచున్న స్త్రీల యార్తధ్వని పదియోజనములవఱకు వినఁబడెను. అంత వేఱుకొందఱు రాక్షసులు మిక్కిలియును గాలుచున్న దేహములతో లోపలనుండి సహింపఁజాలక పురము వెలుపలికి వెడలఁగానే, యుద్ధమునకై తహతహపడుచున్న వానరులు వారలను వేగమున నెదుర్కొనిరి. వానరుల యుద్రేకధ్వనులును రాక్షసులయార్తధ్వనులును దశదిశలందును సముద్రమునందును భూమియందునుఁ బ్రతిధ్వని గలుగునట్లు నిండిచెలంగినవి. అప్పుడు మహాత్ములైన యారామలక్ష్మణులిరువురును, విశల్యులై బాణబాధయుడిగి, తొందరపడక, యుత్తమములగు విల్లులరెంటిని గైకొనిరి. అంత రాముఁడు, ఉత్తమమగు వింటినారి సారింపఁగానే, యమ్మహాధ్వని భయంకరమై, రాక్షసుల కెంతయు భయము గలిగించినదయ్యె. అప్పుడు రాముఁడు, మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై, వెను వింటిని మ్రోయించుచు, భగవంతుఁ డగు శివుఁడు, సంహారకాలమునఁ గ్రుద్ధుఁడై *వేదోక్తలక్షణమగు ధనువును మ్రోయించునట్లు, ప్రకాశించెను. వానరుల కోలాహలధ్వనిని రాక్షసుల యార్తధ్వనిని రెంటిని గడంచి మించి రాముని జ్యాధ్వని వినఁబడెను. వానరుల కోలాహలధ్వనియు, రాక్షసుల యార్తధ్వనియు, రాముని జ్యాఘోషమును, ఈమూఁడును దశదిశలను వ్యాపించి చెలఁగినవి. రాముఁడు వింటినుండి విడిచిన బాణములచే, కైలాసశిఖరమువంటి యాలంకాపురద్వారము విఱిగి

---

* 'భగవానివసంక్రుద్ధో భవో వేదమయం ధనుః' అనిమూలము. 'వేదమయమ్' అను శబ్దమునకు వేదోక్తలక్షణమగు ధనువు అని మహేశ్వరతీర్థులు.

నేలంబడినది. అంత మేటిరాక్షసులు, విమానములందును గృహములందును రామ బాణములు నిగుడుటంజూచి, యధికముగా యుద్ధసన్నాహము చేసిరి. అట్లా రాక్షసోత్తములు యుద్ధసన్నాహము సేయుచు, సింహనాదములు గావించుచునుండఁగా, ఆ రాత్రి ప్రలయకాలరాత్రివలె నుండెను. మహాత్ముఁడగు సుగ్రీవుఁడు వానరోత్తములను జూచి 'వానరతిలకులారా! మీరలు రావణాంతఃపురమునకు దాపుగానున్న నడిమికక్ష్యద్వారముం జేరి యుద్ధము సేయుఁడు. మీలో నయ్యెయ్యది యుద్ధభూమియందున్నవాఁ డెవ్వఁడు నా యీయాజ్ఞను వీటఁబుచ్చునో, వానిని రాజాజ్ఞ నుల్లంఘించినందులకై, యొక్కదూఁకునఁబట్టి చంపవలెను జుఁడీ' అని యాజ్ఞాపించెను. మండుచున్న కొఱవులు చేతంబట్టుకొని యవ్వానరముఖ్యులు ద్వారమునొద్ద నిలుచుండుటను జూడఁగానే రావణునకుఁ గోపావేశము కలిగెను. అతఁడు ఒడలువిఱుచుకొనుచుఁ గాలుసేతులు నిగుడ్పఁగా, దశదిశలును వ్యాకులములయినవి. కాలాగ్ని రుద్రుని యవయవములందుఁ గలకోపము రూపమునొందినట్లు, రావణుఁడు చూపట్టెను. అతఁడు, మిక్కిలి క్రుద్ధుఁడై కుంభకర్ణుని పుత్త్రులగు నికుంభుని కుంభుని నిరువురను, పెక్కండ్రు రాక్షసులతోఁ గూర్చి యుద్ధమునకంపెను. రావణునాజ్ఞవలన, యూపాక్షుఁడును, శోణితాక్షుఁడును, ప్రజంఘుఁడును, కంపనుఁడును, కుంభనికుంభులతోఁ గూడఁ బోయిరి. రావణుఁడు మిక్కిలియు బలవంతులగు నా రాక్షసుల నంపఁగ 'ఈ గృహమునుండియే సింహనాదములు సేయుచుఁ బొండు. శీఘ్రముగా గెలుపుగొనుఁడు' అనియు నాజ్ఞాపించెను. అంత వీరులగు నా రాక్షసులు మెఱయుచున్న యాయుధముల ధరించి రావణుఁ డాజ్ఞాపించినట్లు మాటిమాటికి సింహనాదములు సేయుచు లంకనుండి వెడలిరి. వానరులయసాధారణకాంతులచేతను వారిచేతనున్న యగ్నులకాంతులచేతను, రాక్షసుల భూషణకాంతులచేతను సేనలనడిమి యాకాశమునందంతయుఁ జీకటిదూలి వెలుతురు గలిగినదయ్యె. అప్పు డుదయించిన చంద్రునికాంతియు, నక్షత్రములకాంతియు నయ్యుభయసేనల యాభరణకాంతులును, ఆకాశమును వెలింగించినవయ్యె. చంద్రుని కాంతిచేతను, భూషణముల కాంతిచేతను, మండుచున్న గృహముల కాంతిచేతను, ఆ వ్వానర రాక్షససైన్యములు నలుగడల మిక్కిలియుఁ బ్రకాశితములయినవి. అప్పుడు మఱియు నూర్ధ్వముఖముగా మిక్కిలియు జ్వాలలు చెలంగ మండుచున్న గృహముల కాంతులు, అల లల్లలాడుచున్న సముద్రమునం బాతాళమువఱకు వ్యాపింపఁగా, అదియెంతయు నధికముగా శోభిలుచుండెను. అప్పుడు భయంకరమయిన రాక్షససైన్యము పతాకలతోను ధ్వజములతోనుంగూడి, ఖడ్గరూపములయిన మేటి గండగొడ్డండ్రుదాల్చి, భయంకరములగు రథగజతురగములుగలిగి, పలువిధములయిన పదాతిసేనలు నిండియుండెను. మఱియు నది మెఱయుచున్న శూలములు గదలు ఖడ్గములును, ప్రాసములును, తోమరములును, ధనువులుం గలిగియుండెను. అది ఘోరాకారులును భయంకరపరాక్రమపౌరుషులు నగు సైనికుల

తోఁగూడి, యిటునటు సాదనచేఁద్రిప్పఁగా తలతలమెఱయుచున్న చిల్లయీఁటెలును గలిగి, రథగజాదులందలి వందలకొలఁది చిఱుగంటలు గణగణమ్రోయ, వెలయుచుండెను. మఱియు నందలిసైనికులు బంగారుభూషణముల సమూహములను భుజంబులం దొడిగి, మదముచే గండగొడ్డండ్రను ద్రిప్పుచు, గొప్పవి యగుతక్కినయాయుధములను ద్రిప్పుచు, మునుపటివిండ్లు విఱిగినచోఁ గావలయునని వేఱువిండ్లను బాణయుక్తముగా వెనుకంగట్టుకొని యుండిరి. వార లందికొన్న చందనాదిగంధములచేతను దాల్చిన పుష్పమాలికలచేతను, వీరపానముగాఁ ద్రావఁబడిన మద్యములచేతను వాసితమై గాలియు మిక్కిలియు వీచుచుండెను. ఆసేన మఱియు మహాశూరులు నెఱసినదై, మహామేఘమువలె గర్జించుచు భయంకరమై యెంతయుఁ జూపట్టినదయ్యె. వానరసైన్యము, మిక్కిలియు భయంకరమైన యీరాక్షససేన వచ్చుచుండుటంజూచి బిగ్గఱగా నార్చుచుఁ గదలి యెదుర్కొనిపోయెను. ఆ రాక్షసుల మహాసైన్యమును వేగమున గంతులిడుచు, మిడుత లగ్నిపయి నుఱుకునట్లు, మూఁగుకొని వానరసేనపయికిం బోయెను. ఉత్తములగు నారాక్షససైనికులు, ఒండొరులభుజములు ఎడ తెగక రాచుకొనుటవలన వారి పరిఘములును వజ్రాయుధములును సానఁబెట్టఁబడినట్లు తళతళమెఱయఁగా, వారలు మఱియు నధికముగాఁ బ్రకాశించిరి. అంత నప్పుడు వానరులు కయ్యమునకుఁ గాలుద్రవ్వుచు, వెఱ్ఱిగొన్నట్లుఱుకుచు వృక్షపర్వతములచేతను పిడికిళ్లచేతను రాక్షసులఁ బ్రహరించుచుండిరి. భయంకరాకారులగు రాక్షసులును, అవ్వానరులు తమపైకిఁ దలపడఁగా, వారిశిరస్సులను వాఁడిఖడ్గములచేఁ దటాలునఁ ద్రుంచుచుండిరి. ఆయుద్ధమునందు రాక్షసులుగొందఱు, వానరులచే చెవులు గొఱికివేయఁబడియు, కొందఱు పిడికిటిపోట్లచే తలలు పగుల్పఁబడియు, గొందఱు శిలాప్రహారములచే నవయవములు వికవికలయ్యి మెలఁగుచుండిరి. అట్లు ఆవానరులలోఁ బ్రసిద్ధులగు మఱికొందఱు బలవంతులగు రాక్షసులలో మంచివీరులగువారిని నలుగడలఁ బెక్కండ్రను గీటడంచిరి. అట్లే భయంకరాకారులగు రాక్షసులు వేఱుకొందఱు, అవ్వానరులలో వీరులగువారిని వాఁడిఖడ్గములచే వధించివుచ్చిరి. ఆ యుద్ధమున, ఒకఁడు తన్నుఁ గొట్టువానిం గొట్టెను. మఱొకఁడు తన్నుఁ బడఁద్రోయువానిం బడఁద్రోచెను. వేఱొకఁడు తన్ను నిందించువానిని నిందించెను. ఇంకొకఁడు తన్నుఁ గొఱుకువానిం గొఱికివెట్టెను. ఒకఁడు 'నన్నుఁగొట్టు' మనియు, మఱియొకఁడు 'ఇదిగోఁ గొట్టుచున్నాఁ'డనియు, ఇంకొకఁడు 'ఇదిగోఁగొట్టెద' ననియు, వేఱొకఁడు 'ఏల కష్టపెట్టుకొనెదవు నిలువు' మనియు, నిట్లాయుద్ధమున నొకరితో నొకరు వీరాలాపములాడిరి. అప్పుడు వానరులును రాక్షసులును కట్టువస్త్రము వ్రేలాడ, మేనికవచములు దొలఁగ, ఆయుధములు జాఱిపడ, పెద్దప్రాసములను యష్టులను శూలములను ఖడ్గములను నెత్తికొని సంకులముగా యుద్ధముసేయఁగా, పోరు మిక్కిలియు ఘోరమయ్యెను. ఆయుద్ధమునందు రాక్షసులు వానరులను ఏడ్గురేసి నవగురేసిగాఁ బట్టి వధించిరి. అట్లే వానరులును

రాక్షసులను ఏడుగురను బదుండ్రనుగాఁ బడఁగూల్చిరి. వానరులు తలవెండ్రుకలు వీడి, వస్త్రములుతొలఁగి, కవచములు తుత్తుమురై, ధ్వజములు భగ్నములై కలంగియున్న రాక్షససైన్యమునాఁగి చుట్టుముట్టినవారయిరి. ఇది డెబ్బదియైదవసర్గము.

అంగదుఁ డకంపనుని ప్రజంఘునిని, ద్వివిదుడు శోణితాక్షుని, మైందుఁడు యూపాక్షునిని జంపుట; సుగ్రీవుఁడు కుంభుని వధించుట.

అట్లు నిరంతరముగా, ననేకవీరులరూపడఁగించుచు, యుద్ధము బెడిదముగా జరుగుచుండఁగా, అంగదుఁడు యుద్ధోత్సాహమున వీరుండగు నకంపనుని దలపడెను. ఆకంపనుఁడు కోపమున నంగదుని మచ్చరించుచు పిలిచి వేగంబున ముందుపడి గదచే నతనిం గొట్టెను. అంగదుఁడు అట్లు బిట్టుగాఁ గొట్టువడి చలనమునొందసోలెను. అంగదుఁడు తేజస్వి గావునఁ దెలివినొంది యొకపర్వతశిఖరమును బెకల్చి యకంపనునిఁ దామ్మునఁ గొట్టఁగా వాఁడు మృతుఁడై నేలంగూలెను. అంత నకంపనుఁడు యుద్ధమున హతుఁడగుటనుజూచి, శోణితాక్షుఁడు నిర్భయముగా వేగ నంగదునిమీఁదికి రథమువఱపెను. అప్పుడు శోణితాక్షుఁడు వేగంబున కాలాగ్నిసమానాకారములై, శరీరమును భేదించునట్టి బెడిదంపువాఁడిబాణముల నంగదునిఁ గాఁడ జేసెను. వాలిపుత్త్రుఁడును ప్రతాపవంతుఁడును బలవంతుఁడును నగునంగదుఁడు శోణితాక్షప్రయుక్తములయి మంగలకత్తివంటి ముఖములుగల బాణములచేతను, అర్ధచంద్రాకారబాణములచేతను, శల్యక(నారాచ)బాణములచేతను, వత్సదంతాకారముఖములుగలబాణములచేతను కంకపత్త్రాకారముఖములుగల బాణములచేతను, రెండుపార్శ్వములను గర్తములు గలబాణములచేతను, అర్ధనారాచములచేతను(సగము ఇనుముతోఁ జేయఁబడిన బాణములచేతను), గన్నెఱాకుకొనలవంటి బాణములచేతను ఇట్లు పెక్కువాఁడిబాణములచేత దేహమంతయు గ్రుచ్చఁబడినవాఁడై, యాశోణితాక్షుని మేటిధనుస్సును రథమును బాణములను నుగ్గుగావించెను. అంత శోణితాక్షుఁడు క్రుద్ధుఁడై, వాలును పలుకయుంగొని ముందు వెనుకచూడక, మహావేగమున నురవడించి తేరినుండి యాకాశమున కెగసెను. బలవంతుఁడగు నంగదుఁడు వానికంటె మఱింత వేగమున నాకాశమున కెగసి వానింబట్టుకొని చేత వానిమహాఖడ్గమును నొడిసిపట్టికొని సింహనాదముగావించెను. అంత కపికుంజరుఁడగు నంగదుఁడు ఆశోణితాక్షునిమూఁపున ఖడ్గముంగొని యజ్ఞోపవీతములాగున వ్రేటువేసి ఛేదించెను; కాని వాఁడు మృతుండుగాఁడయ్యె. వాలిపుత్త్రుఁడగు నంగదుఁడు, అమ్మహాఖడ్గమునుబట్టికొని మాటిమాటికి సింహనాదములు సేయుచు యుద్ధాగ్రమున నితరులగు నెదిరిరాక్షసులపైఁ బోయెను. బంగారుబాహుపురుల రంగారువీరుండగుశోణితాక్షుఁడు, ఇనుపగదను దాల్చి గిరగిరం ద్రిప్పుచు

నాయంగదు నేవెంటనంటి తలపడెను. అంత వీరుఁడును బలవంతుఁడు నగుయూపాక్షుఁడు క్రుద్ధుఁడై ప్రజంఘునితోఁగూడి మహాబలుండగు నంగదునిపై రథముఁబఱపెను. వానరశ్రేష్ఠుఁడగు నంగదుఁడు, శోణితాక్ష ప్రజంఘులనడుమ, విశాఖానక్షత్రములు రెంటినడుమ నుండుపూర్ణచంద్రునివలె నొప్పెను. మైందుఁడును ద్వివిదుఁడును మేనమామలగుటంజేసి యంగదునిరక్షించుచుఁ దమతమకుఁ దగిన ప్రతిభటుఁ డగురాక్షసునిఁ గనుఁగొనుటకై యంగదునిసమీపమున నిలిచిరి. మహాకాయులును మహాబలులునగు రాక్షసులు వీర్యములుదెచ్చుకొని కత్తులను డాళులను గదలనుందాల్చి రోషమున వానరులమీఁది కడరిరి. అంగద మైందద్వివిదులు మువ్వురు వానరపుంగవులును, ప్రజంఘ యూపాక్ష శోణితాక్షులనుమువ్వురు రాక్షసులతోను దలంపడ నవ్వడు గగురుపుట్టించునట్టి మహాయుద్ధమయ్యెను. ఆవానరులు యుద్ధంబున వృక్షంబులును దెచ్చి పయినివేయఁగా, మహాబలుండగు ప్రజంఘుఁడు ఖడ్గమున వానినెల్ల ఛేదించివైచెను. ఆవానరులు యుద్ధమున రాక్షసులరథములమీఁదను నశ్వములపైనిని, వృక్షములను పర్వతములనును వేయఁగా యూపాక్షుఁడు బాణసమూహములచే వానిని ఖండించెను. ద్వివిదుఁడు మైందుఁడును బెకల్చి తనపైవైచిన వృక్షములను వీర్యశాలియు ప్రతాపవంతుఁడునగు శోణితాక్షుఁడు గదచే నడుమన భగ్నము గావించెను. ప్రజంఘుఁడు పగవారిమర్మముల భేదించునట్టి పెనుఖడ్గమునుబట్టుకొని యంగదునిజాపులకై వేగమునఁ బయినడరెను. మహాబలుఁడగు వానరోత్తముఁ డంగదుఁడు తనపైకిఁ దారసిలి యాప్రజంఘుఁడు వచ్చుటం జూచి యపుడు మితిమీఱిన బలిమిగలవాఁడుగాన యినుమడ్డిచెట్టుతో నతనినిగొట్టెను. మఱియు నాయంగదుఁడు ప్రజంఘుని ఖడ్గయుక్తమగు బాహువును బిడికిటంగొట్టునంగా, ఆపోటునకు ఖడ్గము వానిచేతినుండి జాఱి నేలంబడెను. మహాబలుఁడగు ప్రజంఘుఁడు, నల్లకలువకాంతిగల ఖడ్గము నేలంబడుటనుజూచి వజ్రసమానమగు పిడికిలి నలవరించెను. మహాతేజస్వియగు నాప్రజంఘుఁడు, మహావీర్యుఁడయిన యావానరసింహుని యంగదుని లలాటమునం బొడువఁగా నతండు కొంతసేపు చలనమొంది సోలెను. తేజోవంతుఁడును ప్రతాపశాలియునగు నాయంగదుఁడు, గొంతవడికి తెలివినొంది ప్రజంఘునిశిరస్సు, ఖడ్గముచే కాయమునుండి నేలం ద్రెళ్ళనేసెను. యూపాక్షుఁడు, యుద్ధమునఁ దనపినతండ్రి ప్రజంఘుఁడు హతుఁడగుటంజూచి కన్నులరింప నిష్ప్రమ్మ బాణములన్నియు ముగియుటం జేసి, శీఘ్రమున రథముడిగ్గి, ఖడ్గము చేకొనెను. ఆయూపాక్షుఁడు వచ్చుటనుజూచి బలవంతుఁడగు ద్వివిదుఁడు క్రుద్ధుఁడై వేగిరపడి, వానిఱొమ్మునం జఱచి బలాత్కారమున వానిని బట్టుకొనెను. అంత మహాబలుఁడగు శోణితాక్షుఁడు తమ్ముఁడు పట్టువడుటంజూచి కోపమున గదతో ద్వివిదునివక్షమునఁ గొట్టెను. మహాబలుఁడగు ద్వివిదుఁడు, ఆగదవ్రేటునకు నించుకయుఁ దలంచి మరల నాశోణితాక్షుఁడు గొట్టుటకు గదనెత్తఁగా దాని నొడిసి పెఱికికొనెను. ఈలోపల వీరుఁడును వీర్యశాలియునగు

వానరయూథపతి మైందుఁడు, యూపాక్షునివక్షమున నఱచేతంగొట్టెను. బలవంతు లయిన యాశోణితాక్ష యూపాక్షులు, ఆయుద్ధమున మైందద్వివిదులతోఁ దలపడి, ఒకరినొకరు నెంతయు బిట్టుగా లాగుచును గొట్టుకొనుచు నుండిరి. వీర్యవంతుఁడగు ద్వివిదుఁడు గోళ్లచే శోణితాక్షునిముఖమంతయుఁ జీఱి, వేగంబున గిఱ్ఱునఁ ద్రిప్పి నేల పైఁగొట్టి వానిదేహమంతయుఁ బిసికి ముద్దగావించెను. వానరయూథపతియగు మైందుఁడును మిక్కిలి క్రుద్ధుఁడై యూపాక్షుని రెండుచేతులంబట్టి నలుపఁగా వాఁడు హతుఁడై నేలంగూలెను. అప్పుడట్లు మహావీరులు పెక్కండ్రు హతులు కాఁగా, ఆరాక్షససేన భయముగొని కుంభకర్ణునికొడు కున్నయెడకుఁ జక్కఁ బాఱిపోయెను. కుంభుఁడు అట్లువేగమునఁ బాఱివచ్చుచున్న సేనకు ధైర్యముచెప్పి యూఱటగలిగించెను. అంత రాక్షసశ్రేష్ఠుఁడును మహాతేజుఁడునగు కుంభుఁడు ఎదురులేని మహావీర్యశాలురయిన వానరులచేత రాక్షససేనలోని మేటివీరులు గూల్పఁబడుటంజూచి యుద్ధమునం దితరుల కెంతమాత్రమును జేయఁదరముకాని గొప్పకార్యమును గావించువాఁడయ్యె. అమ్మేటివిలుకాఁడు మిక్కిలియు నెచ్చరికమీఱ విలుగొని కృష్ణసర్పసమానములై దేహములనుఛేదించునట్టిబాణములను బ్రయోగించెను. ఆకుంభునియుత్తమంబగు ధనువు నల్లెత్రాటితోను బాణంబుతోనుం గూడినదై మెఱపుఁదీఁగయు నైరావతంబనెడి నిడుదయగు నింద్రధనువునుంబోలె కాంతిదళ్కొత్తుచు, * అట్టిమెఱపుఁదీఁగతోను ఐరావతధనువుతోనుం గూడియున్న రెండవ యింద్రధనువువలెఁ బ్రకాశించెను. అప్పుడు కుంభుఁడు బంగారుపింజగలిగి, ఱెక్కలుగట్టఁబడి, వస్త్రమువలె నున్న కంకపత్రములతోఁ గూడియున్న యొకబాణము నాకర్ణాంతముగా లాగి ద్వివిదునిఁ గాఁడనేసెను. పర్వతశిఖరాకారుఁడగు నావానరోత్తముఁడు ద్వివిదుఁడు, ఆబాణముచేఁ దటాలునఁ గొట్టుపడి, యడుగులు తొట్రిలంబడ నల్లలాడుచు, విహ్వలాంగుఁడై నేలంబడెను. మైందుఁడు తనతమ్ముఁ డమ్మహాయుద్ధమున భంగము నొందుటను జూచి గొప్పశిలను జేకొని వేగమునఁ గుంభునిమీఁదికిం బోయెను. మహాబలశాలి యగుమైందుఁడు, ఆశిలను గుంభునిమీఁద నేసెను. ఆరాక్షసుఁడు మిక్కిలియుఁ దీక్ష్ణములగు నైదుబాణములచే దానిని వ్రయ్యలుగావించెను. మహాతేజుండగు కుంభుఁడు, మంచిముఖముగలిగి, క్రూరసర్పముంబోని యొకబాణమును వింటసంధించి ద్వివిదునన్న యగుమైందునిఱొమ్మునాట నేసెను. ఆదెబ్బ వానరయూథపుఁ డగుమైందునిమర్మమునఁ దాఁకఁగా నతండు దానికి మూర్ఛిల్లి నేలంబడెను. అంగదుఁడు మహాబలురైన తనమేనమామ లిరువురును బడుటం

---

* ఐరావతమనఁగా 'ఇన్ద్రాయుధం శక్రధనుః ప్రదీర్ఘం ఋజురోహితం । ఐరావతం' అను నైఘ యుక్తి. నిడుదయై నిక్కఁగానుండు నింద్రధనువు. ఇట మెఱపుఁదీఁగకును అల్లెత్రాటికిని ఐరావతధనువునకును బాణమునకును కుంభధనువునకును ఇంద్రధనువునకును సామ్యము దెలియునది. మెఱపుఁదీఁగయు ఐరావతమును ఇంద్రధనువునుగూడుట యుత్పాతకాలమందని తెలియునది.

జూచి, విలు వూని యున్నయాకుంభునిమీఁదికి వేగమున నడరెను. అంగదుఁడు పైకివచ్చుటనుజూచి కుంభుఁడు, ఏనుంగును నంకుశములచేతం బొడుచునట్లు, ఆయంగదుని నినుపబాణము లయిదింటిచేతను తక్కినవాఁడిబాణములు మూఁటిచేతను నొప్పించెను. వీర్యవంతుఁడగు నాకుంభుఁడు, మొక్కవోని మంచిమొనలు గలవై యుత్కృష్టములై బంగారుచే నలంకృతములును నానావిధములు నగునినుపబాణముల నంగదునొప్పించెను. అట్లు కుంభుఁడు తనయవయవములందెల్ల బాణములఁ గ్రుచ్చి నొప్పించినను వాలిపుత్త్రుఁ డంగదుఁ డొంతమాత్రము చలింపనివాఁడై వానినెత్తిమీఁద శిలలను వృక్షములనును జడిగాఁగురియించెను. శ్రీమంతుఁడగు నాకుంభకర్ణకుమారుఁడు కుంభుఁడు అంగదుఁడు వైచిన యావృక్షములనన్నిటిని ఛేదించి శిలలను దుత్తుమురుగావించెను. మఱియు నావానరయూథపతి యంగదుఁడు దారసించి వచ్చుచుండుటను జూచి, ఏనుంగును కొఱవులు గొంటం బొడుచునట్లు, అతని కనుబొమలయందు రెండుబాణములునాటి నొప్పించెను. ఆయంగదుని నొసటనుండి నెత్తురు మిక్కుటముగాఁగాఱఁగా నతనికన్నులు మూఁతపడినవి. అంగదుఁడు నెత్తుటఁదోఁగుచున్నకన్నులను నొకచేతమూసికొని, రెండవచేత దాపుననున్న వృక్షమును బట్టుకొనెను. మఱియు నతఁ డది యొకచేతఁ బెకల్పరాకుండుటచే ఱొమ్ముచేఁబట్టి యదిమి బోదెనుగదల్చియు చేతంబట్టుకొనియుఁ గొంచెమువంగి యేనుఁగు వృక్షమును బెకల్చునట్లు, దానిని బెకల్చెను. ఇంద్రధ్వజమును బోలినదై మందరపర్వతమువలె నున్నయావృక్షమును నంగదుఁడు వేగమున విడుచుచుండఁగా గుంభుఁడు సమస్తరాక్షసులును జూచుచుండ, దేహమును ఛేదించునట్టి వాఁడిబాణములేడువైచి యతనిం గాఁడఁజేసెను. అంగదుఁ డాబాణములచే వ్యథితుఁడై బిగ్గఱ నఱచి మూర్ఛిల్లెను. శత్త్రువులకు మాఱ్కొనరానివాఁడగు వానరశ్రేష్ఠుఁ డంగదుఁడు సముద్రమునం బడునట్లు యుద్ధమున నొచ్చుటను జూచి, తక్కినవా రాసంగతి రామునకుఁ దెలిపిరి. రాముఁడును, వాలిపుత్త్రుండగు నంగదుఁడు యుద్ధరంగమున నొచ్చినాఁడని విన్నంతనే జాంబవంతుఁడు మొదలగువానరశ్రేష్ఠుల నంత నంగదునికిఁ దోడుపడ నాజ్ఞాపించెను. ఆవానరసింహులు రామునాజ్ఞవిని, మిక్కిలియుం గ్రుద్ధులై విలు వూని యున్నయాకుంభునిమీఁదికి వేగంబోయిరి. అంత నవ్వానరతిలకులు, అంగదుని రక్షింపఁగోరి వృక్షములను శిలలనుం దాల్చి కోపంబునఁ గన్నులెఱ్ఱఁబాఱఁ గుంభునిమీఁదికి నురవడించిరి. జాంబవంతుఁడును సుషేణుఁడును వేగదర్శియను వానరుఁడును, క్రుద్ధులై కుంభకర్ణపుత్త్రుఁడగు కుంభునిమీఁదికి నడరిరి. మహాబలవంతులగు నమ్మేటివానరులు పైకి నడచుచుండుటను జూచి కుంభుఁడు, జలప్రవాహమును చెట్లగుంపుచేతంబోలె, బాణసమూహముచేత వారిని వారించెను. అవ్వానరోత్తములు మహాబలవంతులయ్యును ఆకుంభుని బాణములబారింబడి, సముద్రము చెలియలికట్టనుంబోలె, దానింగడచి ముందరికెమొక్కొని పోఁజాలరైరి. వానరే

శ్వరుఁడగు సుగ్రీవుఁడు, ఆవానరులందఱును బాణవర్షముల నోర్చుటనుజూచి య
న్నకుమారుఁడగు నంగదునిఁ బిఱుందనిడికొని, మహావేగంబగు సింగము కొండనెత్త
ములఁ దిరుగునట్టి యతిబలము గలయేనుంగు మీఁది కుఱుకునట్లు, వేగమున యు
ద్ధంబునఁ గుంభునిమీఁదికి నడరెను. మహాబలుండగు సుగ్రీవుఁడు, గొప్పపర్వతము
లను, ఇనుమద్దిచెట్లను, జండ్రచెట్లను, ఇంకను బలువిధములయిన పెక్కువృక్షముల
ను బెకల్చి కుంభునిమీఁదవైచెను. ఆకాశమునంతయుఁ గ్రమ్ముకొనుచు దారసింప
రాకున్న యావృక్షవర్గమును కుంభకర్ణకుమారుఁడు కుంభుఁడు, వాఁడిబాణములఁ
ద్రుంచివైచెను. కుంభుఁడు తీవ్రుండై గుఱిదప్పక నేయువాఁడిబాణములు చుట్టు
ను దట్టముగా నలమికొనఁగా, ఆవృక్షములు ఇనుపశంకులతో నిండిన శతఘ్నులనెడి
ఘోరాయుధములవలెఁ బ్రకాశించినవి. వీర్యవంతుఁడును మహాబలుఁడును నగు శ్రీ
మంతుఁడా వానరరాజు సుగ్రీవుఁడు, కుంభునిచేఁ దనవృక్షవర్షమంతయు ఛిన్నమైనను
నెంతమాత్రము వ్యథనొందఁడయ్యె. అతఁడు, కుంభుఁడు బాణములచే తొడింబడ
తన్ను భేదించుచున్నను వానికెల్లను సైఁచుచు వానిం దారసిల్లి యింద్రధనువువలె
వెలుంగుచున్న వానివింటిని బట్టి విఱిచెను. సుగ్రీవుఁ డట్లు శీఘ్రమున వానిమీఁ
దికి దుమికి, యితరుల కలవిగానికార్యమును గావించి కుపితుఁడై, కొమ్మువిఱి
గిన యేనుంగువలె నున్నకుంభునిం జూచి 'నికుంభాగ్రజా ! కుంభా ! బాణ
వేగమును, మిక్కిలియు నెఱవునీవీర్యము అద్భుతముగా నున్నది. మఱియు
రాక్షసులయందు నీకుఁ గలప్రావణ్యమును ప్రభావమును రావణునికిం గలయట్లు
న్నవే. నీవు ప్రహ్లాదునికిని బలిచక్రవర్తికిని దేవేంద్రునికిని కుబేరునికిని వ
రుణునకును సాటియగువాఁడవు. నీవొకఁడవు బలవ్యాపారంబునఁ దండ్రింబోలిపుట్టి
నవాఁడవు. పగవారి నడంచుదిట్టయగుమహాబాహుఁడవు నీవొక్కఁడుమాత్రము
విలుదాల్చి నిలువఁగా, నిన్ను, జితేంద్రియుని మనోవ్యథలువలె, దేవతలును జెనకఁ
జాలరు. నీవు మహాబుద్ధిమంతుఁడవు. నేను జూచుచుండఁగా యుద్ధకార్యము లోడఁ
గూడుటకు నీపరాక్రమముఁ జూపుమా ! నీపినతండ్రి రావణుఁడు వరదానబలము
వలన దేవదానవులనోర్చియున్నాఁడు నీతండ్రి కుంభకర్ణుఁడుమాత్రము శరీరబలముచే
తనే సురాసురులను వారింపఁజాలును. నీవీరెండుబలములచేతను వారినోర్వంగలవు.
నీవు విలువిద్యయం దింద్రజిత్తునికిని, ప్రతాపమున రావణునికిని, సమానుఁడవు. నీ
విప్పుడు లోకమున బలవీర్యములందు, రాక్షసులలో నెల్ల శ్రేష్ఠుఁడవు. ఇంద్రునకు
ను శంబరునకునుంబోలె నీకును నాకు నద్భుతముగాఁ గలుగుమహాయుద్ధమును నిపు
డు సమస్తభూతములును జూచుఁగాక. నీవసదృశమైన వీరకృత్యము చేసితివి. అస్త్ర
కౌశలమును జూపితివి. భయంకరవిక్రములగు వానరవీరులను బడఁగూల్చితివి. వీరా!
పెక్కండ్రతోఁ బోరి యలసినవానిని వధించినాఁడని యపవాదము కలుగునని భ
యపడి, నిన్నింతను నేనువధింపలేదు. చాలఁబనిచేసి యలసియున్నావు. కొంతయల

సటఁదీర్చుకొని యంతనాబలమును జూడు'మనెను. ఇట్లు సుగ్రీవుఁడు అవమానగర్భము గు మాటలచే గారవింపఁగా, ఆకుంభుఁడు నేయిపోసిన యగ్నిహోత్రమువలె, తేజము వర్ధిల్లినవాఁడయ్యె. అంత నపుడు కుంభుఁడు సుగ్రీవుని రెండు చేతులంబట్టుకొనెను. వారిరువురును మదగజంబులవలె మదచేష్టలు సేయుచు, మాటిమాటికి నిట్టూర్పులుపుచ్చుచు, ఒండొరుల దేహముల బిగ్గఁబట్టి పెనంచుకొనుచు, ఒకరినొకరుపట్టి లాగికొనుచు, యుద్ధము చేసినశ్రమమువలన నోటనుండి పొగతోడ నగ్నిజ్వాలవిడుచుచుండిరి. వారలపదఘాతములచే భూమి క్రుంగెను. సముద్రమును తరంగములు ఘూర్ణిల్ల నెంతయుఁ గలగుండునొందెను. అంత సుగ్రీవుఁడు,కుంభునిఁ బయికెత్తి సముద్రమునడుగు నేలఁ జూచునట్లుగా,* వేగంబున సముద్రమునం బడవైచెను. అంత సముద్రమున కుంభుఁడుపడుటచే దానిజలసమూహము,వింధ్యమంథరపర్వతాకారముగా పైకినుబ్బి యంతటను బ్రవహించెను. అంతఁ గుంభుఁడెగిరి సుగ్రీవునియొద్దకువచ్చి కుపితుఁడై వజ్రమువంటి యురవడిగల పిడికిట నతనిఱొమ్మునం బొడిచెను. ఆ దెబ్బకు సుగ్రీవుని వృక్షము నంచలితోలుమాత్రమురిలి మిక్కిలియు నెత్తురుగారెను. కాని యాపోటు మిక్కిలియు రవడిగలదయ్యు, సుగ్రీవునియెముకలక్రంతను దాఁకి ప్రతిహతమయ్యెను. ఆసుగ్రీవుని ఱొమ్మున, కుంభునిపిడికిలి రాయిసిన యురవడిచేఁ బుట్టినయగ్గి, ఇంద్రుఁడు కొండల ఱెక్కలఁ గొట్టునపుడు మేరువునందు వజ్రాయుధపురాపిడిచేతం గలిగిన జ్వాలవలె మాటికి జ్వలించెను. అప్పుడు మహాబలుఁడగు వానరసింహుఁడు సుగ్రీవుఁడు కుంభునిచే నట్లు కొట్టువడి. కుపితుఁడై వజ్రముంబోనిపిడికిలి యలవరించెను. వీర్యవంతుఁడగు నాసుగ్రీవుఁడు సహస్రకిరణములచే నావృతమై సూర్యమండలమువలె వెలుఁగుచున్న యాముష్టిచేఁ గుంభునిఱొమ్మునం బొడిచెను. అప్పుడు కుంభుఁడా దెబ్బచేత మిక్కిలియుఁ బీడితుఁడై యవయవములెల్ల వివివింబోవ, కాంతి పోనుఁగు పసిన నిప్పువలె విగతప్రాణుఁడై నేలంగూలెను. ఆరాక్షసుఁడు కుంభుఁడు ఆపిడికిటి పోటుచేఁ గొట్టువడినవాఁడై, యాదృచ్ఛికముగా కిరణంబులు వెలుంగుచుండు నంగారకుఁ డాకాశమునుండి నేలంబడునట్లు, తటాలున నేలంగూలెను. ముష్టిపోటు ఱొమ్మునం దగిలి భగ్నుఁడై నేలంగూలిన కుంభునిరూపము రుద్రునిచేఁ ద్రోపువడిన సూర్యునిరూపమువలె నొప్పియుఁ దేజరిల్లెను. ఇట్లు భయంకరపరాక్రముఁడును వానరసింహుఁడునగు సుగ్రీవునిచే యుద్ధమున కుంభుఁడు హతుఁడు కాఁగానే, భూమి పర్వతములతోను వనంబులతోను వడవడ వడంకెను. రాక్షసులకును మిక్కిలియు భయావేగము గలిగినదయ్యె. ఇది డెబ్బదియాఱవ సర్గము.

---

* సుగ్రీవుఁడు శరీరమునకు నీరమై [illegible] యుద్ధము చేయుచు కుంభుని [illegible] మేయుటలనంత తెలియుచున్నది.

నికుంభుఁడు హనుమంతునిచే హతుండగుట.

నికుంభుఁడు, తన యన్నయగు కుంభుని సుగ్రీవుఁడు గూల్చుటంజూచి, కోపమున దహించువానింబోలె చుఱచుఱ వేఁడిచూపుల నా వానరేశ్వరునిం జూచెను. అంత వీరుఁడగు నికుంభుఁడు భయంకరమై యమదండముంబోలెఁ జూపట్టుచు రాక్షసుల భయ ముడుపునట్టియొక పరిఘమును జేకొనెను. అది పెక్కుపుష్పమాలికలచే నలంకృతమై చందనకుంకుమాదుల నద్దుకొన్న యైదువేళ్లతో వ్రాయంబడిన ముద్రలుఁగలిగి, మేలయి, పర్వతశిఖరమువలెఁ జూపట్టుచుండెను. మఱియు నది బంగారుపట్టెలఁగట్టుగలిగి, వజ్రములచేతను పగడములచేతను నలంకృతమై యొప్పుచుండెను. అప్పుడు మహాతేజుండును భయంకరపరాక్రముండునగు నికుంభుఁడు, ఇంద్రధ్వజసమానంబగు నాపరిఘమును గిరగిరం ద్రిప్పి నోరు విఱివిగాఁ దెఱచి సింహనాదము గావించెను. నికుంభుండు ఱొమ్మున రత్నాలపదకమును సందిళ్ల బాహుపురులును చెవులఁ జిత్రములగు కుండలములను, విచిత్రమగు పుష్పమాలికయును మఱియు నితరములగు హారాదిభూషణములును ఆ పరిఘమును దాల్చినవాఁడై సింహనాదము సేయుచు, మెఱపులతోను నింద్రధనుస్సుతోనుగూడి గర్జించుచున్న మేఘమువలెఁ బ్రకాశించెను. మహాబలుండగు నికుంభుఁడు పరిఘమును గిరగిరం ద్రిప్పఁగా దానివలనంబుట్టిన వాయువునురవడిచే నావహాదివాయుపటలము భేదిల్లెను. మఱియు నది మహాధ్వనిగలదై పొగలేని యగ్నివలెఁ బ్రజ్వరిల్లెను. ఆ నికుంభుఁడు పరిఘముఁద్రిప్పఁగాఁ బుట్టినయురవడిచే గంధర్వగృహరాజములతోఁ గూడిన యలకాపురమును, సమస్త దేవతాగృహములతోఁ గూడినయమరావతీనగరమును అశ్విన్యాది నక్షత్రములతోను ఇతరములయిన నక్షత్రములతోను చంద్రునితోను బుధాదిగ్రహములతోను * శుక్రాది మహాగ్రహములతోనుం గూడినయాకాశమును జలించి గిఱ్ఱునఁ దిరుగుచుండెను. పరిఘముకాంతిచేతను ఆభరణములకాంతులచేతను బ్రజ్వలించుచున్న యా నికుంభాగ్ని వానరులకుఁ జిమ్మిరేఁగిన ప్రలయకాలాగ్నియుంబోలెఁ దాఁకను నలవిగాకపొడమెను. అప్పుడు వానరులును రాక్షసులును భయముఁగొని యిట్టట్టు కదలనుం జాలకుండిరి. బలవంతుఁడు హనుమంతుఁ డొకఁడుమాత్రము వక్షము మఱింతవిఱివి గావించి చూపుచు నతనియెదుట మార్కొని నిలిచెను. ఇనుపగుదియంబోని బాహువులు గలయా బలవంతుఁడు నికుంభుఁడు సూర్యబింబమువలె ధగధగ మెఱయుచున్న యా పరిఘమును బలవంతుఁడగు హనుమంతునిఱొమ్మునం బైచెను. ఆ పరిఘము, కఠినమును విశాలమునయినయా హనుమంతునిఱొమ్ము దాఁకి నూఱుముక్కలయి చెల్లాచెదరుగా నెగసి యాకాశమున నూఱు చుక్కలుంబోలె వెలుంగుచు నేలంబడెను. ఆ హనుమంతుఁ డా పరిఘమునఁ గొట్టువడి యాదెబ్బకు భూకంపమునం బర్వతమువలె నించుకయుఁ జలనము నొందెను. అప్పుడు మిక్కిలిమీఱిన బలవంతుఁడగు వానరోత్తముఁ డా హనుమంతుఁడు

* ఇట శుక్రుఁ డనఁగా సూర్యుఁడు చెప్పఁబడెనని తెలియునది. గోవిందరాజులు.

నట్లు కొట్టుపడి, కుపితుఁడై, తనబలముకొలఁదిని పిడికిలి నలవరించెను. మహాతేజుఁడును వీర్యవంతుఁడును వేగసంపన్నుఁడునై వాయువునకుంబోలె గమనము గలహనుమంతుఁడు, ఆ ముష్టినెత్తి, వేగమున నికుంభునిఱొమ్మునం బొడిచెను. ఆ పోటువలన నికుంభుని వక్షమునందలి చర్మమువిరిసి, నెత్తురు మిక్కిలియుఁ గాఱినది. ఆపిడికిటిదెబ్బకు మెఱుపువలె నతనిఱొమ్మున ఘళారున జ్వాలపుట్టినది. ఆ నికుంభుఁడు ఆదెబ్బకు మిక్కిలిచలించి యంతఁ గొంతవడికిఁ దేఱి మహాబలుఁడగు హనుమంతునిఁ బట్టుకొనెను. అప్పుడు నికుంభుఁడు యుద్ధమున మహాబలుఁడగు హనుమంతునిఁ బయికెత్తుటనుజూచి (లంకావాసులగు) రాక్షసులు, ఉబ్బున, భయంకరముగా నార్పులు చెలంగించిరి. అప్పుడు హనుమంతుఁడు తన్ను నికుంభుఁడు పట్టుకొనిపోవుచున్నను, వానిని వజ్రమువంటిపిడికిటం బొడిచెను. అంత వాయుపుత్త్రుఁడు హనుమంతుఁడు తన్ను విడిపించుకొని నేలపై నిలిచి శీఘ్రంబున నికుంభుని నిట్లు రూపుమాపెను. వీర్యవంతుఁడగు హనుమంతుఁడు మహాప్రయత్నమున నా నికుంభుని నేలపైఁ బడఁద్రొబ్బి పిసికి పిండిలివండుచేయుటేకాక వేగ పయికెగిరి వానిఱొమ్ముపై గొబ్బునఁబడెను. హనుమంతుఁ డంత రెండుచేతులను నికుంభునిమెడను బట్టుకొని త్రిప్పి, వాఁడు బెడిదముగా నఱచుచుండఁగా, భయంకరమగు వానిశిరస్సును ద్రుంచివైచెను. అంత నికుంభుఁడు హనుమంతునిచే యుద్ధమున నఱచుచు రూపుమాయఁగా నంత దశరథకుమారుఁడగు రాముఁడును రావణునికుమారుఁడగు మకరాక్షుఁడును మిక్కిలియుఁ గోపమునొంది యతిభయంకరముగా యుద్ధముగావించిరి. నికుంభుఁడు ప్రాణములువిడువఁగానే వానరులు సంతుష్టులై సింహనాదములు సేసిరి. అందులకు దిక్కులు ప్రతిధ్వనించెను. భూమి వడఁకినట్లుండెను. ఆకాశము పగిలినట్లుండెను. రాక్షససైనికులకెల్ల భయావేశము కలిగినదయ్యె. ఇది డెబ్బదియేడవ సర్గము.

మకరాక్షుఁడు యుద్ధమునకు వచ్చుట.

రావణుఁడు, నికుంభుఁడును హతుఁడగుటయు కుంభుడు కూలుటయు విని మొఱయు సహింపఁజాలక నిప్పువలె మండిపడెను. రావణుఁడు క్రోధమును శోకమును రెండును బెరసికొన, ఖరునికుమారుఁడును విశాలాక్షుఁడు నగుమకరాక్షుఁజూచి 'కొడుకా! నీవు నాయాజ్ఞఁ జొప్పున సేనంగూడికొనిపొమ్ము. పోయి రామునిని, లక్ష్మణునిని, అవ్వానరులనును వధించిరమ్ము' అని యాజ్ఞాపించెను. ఖరునికుమారుఁడు మకరాక్షుఁడు మహాశూరుఁడని యహంకరించి యుండువాఁడుగాన, రావణుని యాజ్ఞను విన్నంతనే, సంతుష్టుఁడై మంచిదని చెప్పెను. ఆ బలవంతుఁడు రావణునకుఁ బ్రదక్షిణముచేసి నమస్కరించి యతని యాజ్ఞఁ జొప్పున శుభ్రంబగు రాజగృహమునుండి బయలుదేఱెను. మకరాక్షుఁడు దాపున నున్న సేనాపతినిజూచి 'రథమును శీఘ్రముగాఁ దెమ్ము, సేననుం ద్వరితముగా రప్పింపుము'

అనెను. అతఁ డట్లుచెప్పినదవిని సేనాపతియు, తోడనే రథమును సైన్యము నతని సమీపమునకుం దెచ్చెను. మకరాక్షుఁడు తనరథమునకుఁ బ్రదక్షిణముగావించి, యారోహించి 'రథమును శీఘ్రముగాఁ దోలుము.' అని సారథి కాజ్ఞాపించెను. అంత *మకరాక్షుఁ డారాక్షససైనికుల నెల్లంజూచి 'రాక్షసులారా! మీరలందఱును, నాముంగల, చక్కఁగా యుద్ధము సేయుఁడు. రాక్షసరాజును మహాత్ముఁడునగు రావణుఁడు, ఆరామలక్ష్మణుల నిద్దఱను యుద్ధమున వధింప నన్ను నియోగించెను. రాక్షసులారా! ఆరామునిని,లక్ష్మణునిని, వానరుఁడగు సుగ్రీవునిని, తక్కిన వానరులనును, నిపుడు మేటిబాణములచే వధించిపుచ్చెదను. ఇపుడు నే నచటికిఁబోయి, వానరుల మహాసైన్యమునంతయు శూలములువైచి, ఎండుకట్టెలను నిప్పుదహించునట్లు, రూపుమాపెదను.' బలవంతులగు నారాక్షసులు, మకరాక్షుఁ డట్లు చెప్పినదివిని, యందఱు నానావిధాయుధములు ధరియించి యుద్ధమునకు వచ్చిరి. వారందఱును కామరూపులై కోఱలుమెఱయ పింగళవర్ణములగు కన్నులతో నెలవెండ్రుకలు విరియఁబాఱియుండుటచే భయంకరులై మత్తగజములవలె గర్జించుచు మహాకాయులై మహాకాయుఁడగు ఖరకుమారుని మకరాక్షుని పరివేష్టించి మార్గంబున భూమిని జలింపఁజేయుచు యుద్ధమునకు నడచిరి. అంత నలుప్రక్కలను,వేలకొలఁది భేరీలు వాయింపఁబడెను. వేలకొలఁది శంఖములు పూరింపఁబడెను. రాక్షసుల సింహనాదములు భుజాస్ఫాలనధ్వనులును జెలంగెను. ఇవన్నియు మహాధ్వనియై వినఁబడెను. అంత నామకరాక్షుని సారథిచేతిమునికోల జాఱి నేలంబడెను. మకరాక్షునిధ్వజమును దటలున నేలంబడెను. అతనిరథమునకుఁ బూన్పంబడిన గుఱ్ఱములు, వివిధములుగా పదవిన్యాసములు సేయుట మాని మొకట తొట్రుపడు పాదములతో నడచి యంత దీనములై కన్నుల నీళ్లుగార్చుచుఁ బోయినవి. క్రూరుఁడును దుర్మతియునగు నామకరాక్షుఁడు బయలుదేఱినపుడు, వాయువు దుమ్ములతోఁ గూడి మిగుల భయంకరముగా వీచెను. మేఘవర్ణమును పెనుంగువన్నెయు, ఎనుపోతునంగునుంబోని చాయలుగలిగి, యుద్ధాగ్రములం బెక్కుమాఱులు నిలిచి గదాఖడ్గముల వ్రేటులు పడి గడి దేఱి యుద్ధమునం దాఱి తేఱి, 'నేను నేను' అని యహమహమికతో గర్జించుచును మహావీర్యవంతులగు రాక్షసులు,ఆదుర్నిమిత్తంబులను జూచియు పాటింపక రామలక్ష్మణు లున్న చోటికిం బోయినవారయిరి. ఇది డెబ్బదితొమ్మిదవ సర్గము.

---

* [illegible] మకరాక్షుఁడు [illegible] తెలియుచున్నది. [illegible] కుంభకర్ణ [illegible] కుంభకర్ణపుత్రులును [illegible] బ్రహ్మాస్త్ర [illegible] కోటి [illegible] రాక్షసులు అని తెలియుచున్నది.

రాముఁడు మకరాక్షుని వధించుట.

ఆ వానరయూథపతులందఱును, మకరాక్షుఁడు వెడలివచ్చుటను జూచి, యుబ్బునఁ బటాలున నెగిరి యుద్ధసన్నద్ధులై నిలిచిరి. అంత దేవతలు దానవులతోడం బోలె, ఆవానరులు రాక్షసులతోడం దలపడఁగా, అప్పుడు మహాయుద్ధము గగురుఁ బుట్టించునదై ప్రవర్తిల్లెను. అప్పుడు వానరులును రాక్షసులును వృక్షములను శూలములను, శిలలను, పరిఘములను వైచి, యొండొరులను మర్దించిరి. అపుడు ఆరాక్షసులలోఁ గొందఱు, ఈఁటెయలచేతను, ఖడ్గముల చేతను, గదలచేతను, కుంతములచేతను, తోమరములచేతను, పట్టిసములచేతను, భిండివాలములచేతను, వజ్రములచేతను, మఱికొందఱు పాశములచేతను, ముద్గరములచేతను, దండములచేతను, నిర్ఘాతములనెడి యాయుధవిశేషములచేతను, వానరవీరులతో యుద్ధముగావించిరి. మకరాక్షుని బాణసమూహములచే వానరులు పీడితులై మనంబులు మిక్కిలియుఁ దల్లడిల్ల నందఱు భయార్తులై పాఱిరి. ఆరాక్షసులు, వానరులందఱును భయమునం బరుగెత్తుటనుజూచి సంతోషమున సింహనాదములు గావించిరి. రాక్షసులు జయమునం బ్రకాశించుచుండిరి. అప్పుడు వానరులు నలుగడలఁ బరుగెత్తుటయు రాక్షసులు వానరులను జంపుచుండుటయుఁ జూచి రాముఁడా రాక్షసులను బాణవర్షమున వారించెను. రాక్షసులు రామునిచే వారితులగుటం జూచి, మకరాక్షుఁడు కోపానలంబున మండిపడుచు రామునింజూచి 'రామా! నాతోఁ గూడ నిలువు! నీకు ద్వంద్వయుద్ధము నొసంగెదను. వింటినుండి వాఁడిబాణముల విడిచి నీప్రాణములఁ దీయుంచెదను. అప్పుడు దండకారణ్యమున నీవు నాతండ్రిని వధించితివిగావున, మరల నాయెదుట యుద్ధకర్మమునకై పూని నిలుచుండుటను జూడఁగా నాకు పయింబయి రోషము పెచ్చుపెరుఁగుచున్నది. దురాత్మా! రామా! ఆకాలమునందు నిన్ను నే నాదండకారణ్యమునందుఁ జూడఁబోయితినే యని నాయంగములన్నియు మిక్కిలి మండుచున్నవి. రామా! నాభాగ్యవశమున నీ విచట నాకంటం బడితివి. ఆఁకటిచేఁ బీడితమైన సింహము ఇతరమృగమునకు కాచుకొనియున్నట్లు ఇన్నాళ్లునీకుఁ గాచికొనియుంటిని. ఇప్పుడిదిగో నాబాణవేగముచే నీవు హతుఁడవై నీచే నిహతులయిన వీరుల లోకంబునకు యమునిపురికిం బోఁగలవు. రామా! ఇందులకు పెక్కుమాటలాడి ప్రయోజనమేమి? నేను జెప్పునది వినుము. యుద్ధరంగమునందు సమస్తలోకములవారును, నిన్నును నన్నును జూతురుగాక. రామా! మహాయుద్ధము సేయుటకై దివ్యాస్త్రములచేతఁగాని, గదచేతఁగాని, బాహువులచేతంగాని, మఱియితరాయుధముచేతఁగాని, నీకు దేనియం దభ్యాసమున్నదో దానిచేతనే యుద్ధముగావింపుము' అనెను. దశరథకుమారుఁడగు రాముఁడు మకరాక్షుఁడు చెప్పినదివిని అట్లు పయిపయి నూరక ప్రేలుచున్నవానినిజూచి నిట్టుగాఁ బెడనవ్వునవ్వుచు 'ఓరీ రాక్షసా! నీకుఁ జేయనలవికాని పెక్కుమాటలు వ్యర్థముగా నేల ప్రేలెదవు? యుద్ధమునందుఁ బోరాడియే

అంత నొక్కసారి రగుల్పఁగానే, అయ్యగ్నిహోత్రము ఆఱిపోక, పొగలేక, పెద్దజ్వాలలతో వెలింగెను. ఇట్లు విజయసూచకములయిన యాచిహ్నములతో నదియొప్పెను. అగ్నిహోత్రము కరఁగినబంగారమువలె వెలుంగుచుఁ బ్రదక్షిణముగాఁ దిరిగి జ్వాలలతో నొప్పుచుండెను. అందు అగ్ని, పురుషరూపముతో పొడవుగా లేచి తానే యాహవిస్సును గ్రహించెను. ఇట్లితఁడు అగ్నిహోత్రమును వేల్చి, దేవదానవ రాక్షసులకుఁ దర్శనముగావించి, ఆహోమమువలన నంతర్ధానశక్తి నొందియున్న యుత్తమరథము నారోహించెను. ఆ మేటిరథము, నాలుగుగుఱ్ఱములు పూన్పఁబడి, తీక్ష్ణములయిన బాణములచే నిండి, యెక్కుపెట్టఁబడి యున్న పెనువింటితోఁ గూడి, యొంతయుఁ బ్రకాశించెను. ఆరథము బంగారపు రేకులచేఁ గప్పఁగలిగి మృగరూపములుగాను చంద్రాకారములుగాను నర్ధచంద్రాకారములుగాను రచితములయిన చిత్రములచే నలంకృతమై తానెంతయుఁ గాంతిచే ధగధగ మెఱయుచుండెను. ఇంద్రజిత్తుధ్వజము, మంచిబంగారముతోఁ జేయఁబడిన యొక మహావలయముతోఁ గూడి, వైడూర్యమణులచే నలంకృతమై జ్వలించుచున్న యగ్నివలెఁ బ్రకాశించెను. మిక్కిలియు బలవంతుఁడగు నాయింద్రజిత్తుఁడు సూర్యునివలె మెఱయుచు నంతర్ధానశక్తియుక్తమై యున్నయా మేటిరథముచేతను బ్రహ్మాస్త్రముచేతను రక్షితుఁడై యెట్టివారికి నెదిరింప నలవిగానివాఁడయ్యెను. యుద్ధమునందు గెలుపునే కోరువాఁడైన యాయింద్రజిత్తు, నిరృతిదేవతాకములయిన మంత్రములచేత నగ్నియందు హోమము చేసి, యంతర్ధానశక్తిం బొంది లంకను వెలువడి 'వనమునందుఁ గల్లమునివేషము వేసికొనివచ్చిన యారామలక్ష్మణులను ఇదిగో యుద్ధమున వధించి యుద్ధమున జయము నార్జించి నాతండ్రి రావణున కొసంగెదను. ఇప్పుడు నాతండ్రికి పరమప్రీతికలుగుటకై రామునిని లక్ష్మణునినిజంపి భూమియం దొక్కవానరుఁడును లేకుండునట్లు గావించెదను' అని చెప్పి యంత నంతర్ధానము నొందెను. అంతె యుద్ధమునందుఁ దీక్ష్ణుఁడయిన యింద్రజితుఁడు రావణునాజ్ఞ నొంది క్రుద్ధుఁడై తీక్ష్ణములగు బాణములతోను ధనుస్సుతోను రణరంగమునకు వేగవచ్చెను. మహావీర్యులై, బలునిక్కుగల మూఁపులును దలయును జూడ మూఁడుతలలుగల సర్పములవలెఁ జూపట్టుచు, వానరసేనామధ్యంబున నుండి బాణజాలములను బ్రయోగించుచున్న వీరులను రామలక్ష్మణులను నింద్రజిత్తు చూచినవాఁడయ్యెను. అట్లుచూచి వీరే యారామలక్ష్మణులని తలఁచి విల్లుమోపెట్టి వర్షాకాలమున మేఘుఁడు వర్షముగురియునట్లు బాణధారల జడివలె నెడతెగక నిగిడించెను. అతఁడు రథసహితముగా నాకాశమార్గమునొంది కన్నుల కదృశ్యుండై రామలక్ష్మణులను వాఁడిబాణములనొప్పించెను. ఆ యింద్రజిత్తుఁ దురవడిగాఁ బఱపుచున్న బాణములచేఁ గప్పఁబడి, యారామలక్ష్మణులును పిదప బాణమును సంధించి తమ దివ్యాస్త్రవిద్యను జూపిరి. మహాబలవంతులగు రామలక్ష్మణులు బాణసమూహములచే నాకాశమును గప్పినను, సూర్యసమానములగు నాదివ్యాస్త్రములుగాని

బాణములుగాని యాయింద్రజిత్తునకుఁ దగులనేలేదు. శ్రీమంతుఁ డాయింద్రజితుఁడు ఆకాశమును ఆచ్ఛాదించుటకై పొగచేతం గలుగునట్టిచీఁకటిని గావించి పూర్వమే మంచుచేతం గలిగినచీఁకట్లావరించియున్న దిక్కులనెల్ల గుర్తింప నలవిగానట్లు మఱుఁగుపఱిచినవాఁడయ్యె. ఆయింద్రజిత్తు, అడ్డెదురులేక సంచరించు నపుడు, నతఁడు బాణము వేయఁగాఁ గలుగుజ్యాతలములధ్వనిగాని,రథనేమిధ్వనిగాని,యశ్వఖురధ్వనిగాని, యెంతమాత్రమును వినఁబడదయ్యె. అతనిరూపమును నెంతమాత్రము గానరాదయ్యె. మహాబాహుండగు నాయింద్రజిత్తు, దట్టముగా మహామేఘములు క్రమ్మినప్పటి చీఁకటివలె కటికినల్లనిచీఁకటియందు గొప్పజలవర్షము గురియునట్లు, అద్భుతముగా నచ్చుపుటినుపబాణములను గురిసెను. ఆయింద్రజిత్తు మిక్కిలియు వరబలము పెంపున మించి యుద్ధమునం గ్రుద్ధుఁడై రామునిసర్వావయవములను సూర్యసమానములగు బాణములచే నొప్పించెను. పురుషసింహులా రామలక్ష్మణులు, వర్షధారలచేతఁ బర్వతములుంబోలె నారాచధారలచేఁ గొట్టువడుచును జలింపక బంగారుపింజలు గలవాఁడిబాణములను బ్రయోగించిరి. కంకపక్షిఱెక్కలు గట్టఁబడియున్న యాబాణములు, ఆకాశమున పక్షులవలె నతివేగంబున నింద్రజిత్తుం దాఁకి యతనిమర్మముల భేదించి నెత్తుటం దడిసి నేలంబడినవి. అట్లు పురుషోత్తము లారామలక్ష్మణులు, బాణసమూహముచే నతిమాత్రము పీడితులగుచు నాయింద్రజిత్తు వైచుచున్నబాణములను ఱెక్కబాణములచే ఖండించివైచిరి. ఆరామలక్ష్మణులు ఇంద్రజిత్తు కనఁబడకున్నందున నతఁ డేవైపుననుండి తమపయి వాఁడిబాణములు వైచుచున్నాఁడో యాదిక్కున నుత్తమములయిన యస్త్రములం బ్రయోగించిరి. ఇంద్రజిత్తు కడుంజుఱుకుఁగా బాణములేయు నతిరథుఁడుగాన మాయం జేసి యొక్కచో నిలువక, రథముతోఁగూడ నన్నిదిక్కులం దిరుగుచు, నదరిబాణములకుఁ జిక్కక, రామలక్ష్మణులను వాఁడిబాణములచే మిక్కిలియు నొప్పించెను. వీరులా రామలక్ష్మణులు అట్టింద్రజిత్తు,చక్కఁగా నిర్మితములై బంగారుపుంఖములుగల బాణముల తమమేనెల్ల బిట్టుగ్రచ్చఁగా,దేహమంతయు నెత్తుటఁ దొప్పదోఁగి, చక్కఁగా పూచినమోదుగుచెట్లవలె నుండిరి. ఆకాశమున మేఘములు గ్రమ్మినపుడు సూర్యునిగత్యాదు లెవ్వరికిని దెలియరానట్లు, ఆయింద్రజిత్తు పోకడగాని రూపమునాని ధనుర్బాణములుగాని, యితరమేదిగాని, యెంతమాత్ర మెవ్వరికిని దెలియరాదయ్యె. అప్పు డాయింద్రజిత్తు బాణములు బిట్టుగాఁడఁగా వానరులు గొట్టువడి ప్రాణములెడలి యాయుద్ధభూమిని, వందలకొలఁదిని బడిరి. అప్పుడు లక్ష్మణుఁడుమాత్రము మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై యన్ననుజూచి, 'నేనిప్పుడు బ్రహ్మాస్త్రమును బ్రయోగించి సమస్తరాక్షసులను వధించివేసెదను' అనెను. అంత రాముఁడు శుభలక్షణుండగు లక్ష్మణుంజూచి 'ఒక్కనినిమిత్తమై నీవు భూమియందలి రాక్షసులనెల్ల వధింపఁగోరుట యెంతమాత్రమును యుక్తముగాదు. యుద్ధము సేయక యూరకున్నవానినిగాని, యుద్ధభయమున దాఁగియున్నవా

నింగాని, భయమునఁ జేతులు మోడ్చుకొనియున్నవానింగాని, శరణుఁజొచ్చినవానింగాని, పలాయితుఁడగువానింగాని, యేమఱియున్నవానినిగాని, నీ వెంతమాత్రమును వధింపఁదగదు. లక్ష్మణా! మహాబలుఁడవు. ఈయింద్రజిత్తునే వధించుటకు వలయు ప్రయత్నము గావింతము. కాద్రవసర్పములంబోని మహావేగము లగుదివ్యాస్త్రములను బ్రయోగింతము. మాయలు నెఱపుచు, రథంబుతోఁగూడ నంతర్హితుఁడై యున్నయీనీచు నింద్రజిత్తును వానరు లెట్లయినంగని పెట్టి బలమునఁ బట్టి వధింపఁగలరు. ఈయింద్రజిత్తు భూవివరమును జొచ్చినను, స్వర్గమునకుఁ బోయినను, పాతాళమును బ్రవేశించినను, ఆకాశమున కెగసినను, ఇట్లు లోకములం జొచ్చి మఱుఁగుపడియున్నను, నాదివ్యాస్త్రములచే దగ్ధుఁడై ప్రాణములువీడి తప్పక నేలంగూలును' అనెను. మహానుభావుఁడును మహాబుద్ధిమంతుఁడు నగునారఘువీరుఁడు రాముఁ డిట్లు చెప్పి, భయంకరుండును కాద్రవద్రుండు నగునాయింద్రజిత్తును శీఘ్రమున వధించుటకై యుపాయముఁ జూచుచుండెను. ఇది యెనుబదియవసర్గము.



ఇంద్రజిత్తు హనుమంతుఁడు చూచుచుండఁగా మాయాసీతను ఛేదించుట.

* మహాత్ముఁడైన యారాముని సంకల్పమును దెలిసికొని యింద్రజిత్తు, ఆయుద్ధమును మాని యచటనుండి మరలి లంకను బ్రవేశించెను. మిక్కిలియు గాంతిఁ దఱ్ఱిత్తునాశూరుఁ డట్లుపోవుచు తనలో బలవంతు లగుకుంభకర్ణాది రాక్షసులందఱు హతులగుటను దలంచుకొని కోపంబున కన్నెఱ్ఱఁ జేసి, మరల పురము వెలువడి యుద్ధభూమికి వచ్చెను. మహావీర్యశాలియు దేవతాకంటకుఁడును పులస్త్యవంశ్యుఁడు నగు నాయింద్రజిత్తు, రాక్షససేనాపరివృతుఁడై లంకపడమటిద్వారముననుండి వెలువడి వచ్చెను. అంత నింద్రజిత్తు, వీరులగు నన్నదమ్ములు రామలక్ష్మణులు యుద్ధమున కుద్యుక్తులై యుండుట నాలోచించి యపుడు వారలు దుఃఖపరవశులై యుద్ధప్రయత్నము † మానియుండుటకై యితరులవ్యామోహపెట్టు శక్తిని మాయను

* ఇందులకు 'విజ్ఞాయతు మనస్తస్య రాఘవస్య మహాత్మనః । సన్నివృత్యాహవాత్తస్మాత్ సంవివేశ పురంతతః' అని మూలము. ఇచట 'విజ్ఞాయతు' అనుచో మూఁడవ యక్షరమయిన 'య' కారముచే గాయత్రి పంచొమ్మిదవ యక్షరమగు 'య' కారము గ్రహింపఁబడినది. గాన పంచొమ్మిదవసహస్ర [illegible] మారంభించెనని తెలియునది.

† ఇంద్రజిత్తు [illegible] యుండు [illegible] అస్త్రము [illegible] యుటకై హా[illegible] రామలక్ష్మణులు యుద్ధ [illegible] గించిరియుండుట్లు సేన [illegible] డొడంగినవాఁడై మాయాసీతను గావించి, రామలక్ష్మణులు [illegible]లై [illegible] వారుగాన వాని [illegible] పించుటయు కష్టమగుటచే వాని [illegible] [illegible] వానరులు సీతను జూచియెఱుఁగరుగాన వారలను సీతనుజూచినను సీతయని తెలిసికొనఁజాలరుగాన పడమటిద్వా

బరఁగించినవాఁ డయ్యెను. అంత నింద్రజిత్తు మాయచేత సీతను జేసి గొప్ప సైన్యము చుట్టు నావరించియుండ రథమునందుంచి యామెను వధింపఁగోరెను. మిక్కిలియు దుర్బుద్ధియగు నాయింద్రజిత్తు, రామాదుల నెల్లవారిని మోసపుచ్చఁ దలంపుగొని, యాసీతను వానరులు చూచుచుండఁ జంపఁబూని వానరాభిముఖుఁడై పోయెను. అట్లాయింద్రజిత్తు లంకనుండి వెడలివచ్చుచుండుటనుజూచి, వానరులు, మిక్కిలియుఁ గ్రుద్ధులై యుద్ధంబుసేయఁగోరి శిలలు కేలంబూని యెదుర్కొనిరి. కపికుంజరుఁడగు హనుమంతుఁడు మిక్కిలియు గొప్పదై చెనకరానున్న యొకపర్వత శిఖరమును జేకొని యావానరుల యగ్రభాగమున నడిచెను. హనుమంతుఁ డింద్రజితునిరథమునందు, సీతంగాంచెను. రాఘవునకుఁ బ్రియురాలయిన యాయుత్తమకాంత ఆసీత యానందము దూలి, ఒక్కటే జడఁగాఁ బెనఁచుకొన్నకురులతో, దీనయై యుపవాసముల మొగము కృశించి, ఎప్పుడును ధరించి యున్నయొక్కటెవస్త్రము మలినమైయొప్ప, దేహసంస్కారమొంతమాత్రమును లేకుండుటవలన దుమ్మును మురికియును నవయవములందెల్ల గ్రమ్మియుండఁగానంబడెను. అతం డాబిడ నట్లు గొంత సేపుచూచి సీతయనియె నిశ్చయించినవాఁడై విషాదమునొందెను. అతఁ డాజనకను తను సీతనుజూచి స్వల్పకాలమే యైనదిగనుక, నామెసీతయని నిశ్చయింపఁజాలినవాఁ డయ్యెను. అట్లు దీనురాలై మురికిగ్రుంగియున్న యంగములతో సీత వానిరథంబున నుండుటనుజూచి హనుమంతుఁడు మొగంబుకన్నీళ్లందోఁగి కలంగఁబాఱ మిక్కిలిదుఃఖితుఁడయ్యెను. హనుమంతుఁడట్లు దుఃఖార్తుఁడై, యానందముచెడి జాలింగొలుపుచు, సీత యింద్రజిత్తునివశమునఁ జిక్కి వాని రథమున నుండఁగాఁ జూచి, 'ఇట్లు వీఁడు సీతను రథమునందుంచి తెచ్చుట కేమియభిప్రాయముండు' నని యాలోచించుచు నచటి వారల నడిగెను అంత నతఁడు అవ్వానరశ్రేష్ఠులంగూడి యింద్రజితునిమీఁదికిం బోయెను. అట్లు వానరసైన్యము తనమీఁదికివచ్చుటను జూచి యింద్రజిత్తుకోపావేశము నొంది యొరనుండి ఖడ్గము నెత్తికి, సీతను శిరమునఁబట్టుకొనెను. ఇంద్రజిత్తు, మాయచే రథమునందు రచితయై రామా రామా యని యాక్రోశించుచున్న యాకాంతను సీతను, అవ్వానరులందఱును జూచుచుండఁగానే, దెబ్బలుగొట్టెను వాయుపుత్రుఁడగు హనుమంతుఁడు, సీతతల వెండ్రుకల నింద్రజిత్తు పట్టుకొనుటను జూచి, దీనత్వమునొంది, కన్నుల నుండి యశ్రుజలములం గార్చెను. అట్లు సర్వాంగసుందరియు, రామునిగారాబుమహిషియునగుసీత యట్లు యవస్థపడుటను జూచి హనుమంతుఁడు క్రుద్ధుఁడై, రాక్షసేంద్రుని రావణునిపుత్రుఁడగు నింద్రజిత్తుంజూచి పరుషవాక్యములతో "దురాత్మా! నీవు బ్రహ్మర్షికులమునం బుట్టినవాఁడవయ్యును రాక్షసయోనిని జేరినవాఁడవుగావున

[illegible] ని [illegible] చేది [illegible] అట్లు [illegible] సీతను చేదించుట చే హనుమంతుఁడు [illegible] రామాదులకుఁ [illegible] వానరులు దుఃఖపరవశులై యుద్ధప్రయత్నము [illegible] యుండుటనియు దాని [illegible] నిశ్చయముగా [illegible] నియు భావము.

మహాపతివ్రతయగు సీతతలవెండ్రుకలఁ దాఁకితివిగదరా ! దీనివలన నీవు దప్పక నశిం పఁగలవు. ఇట్టి యేవపుబుద్ధిపుట్టినదిగా! ఇసీ ! ఇట్టిపాపాచారముగలనీవు పాడయిపోదువుగాక ! దయమాలినవాఁడా ! దుర్జనుఁడా ! దురాచారా ! నీచుఁడా ! అధర్మవిషయమున పరాక్రమము నెఱపుదువా? ఓరీ! ఇట్టిహీనంపుపని యనార్యుఁడే చేయునదిగాని వేఱొకఁడు చేయఁడే. నిర్దయుఁడా ! నీకు రోఁతగూడ లేదురా ! 'అపరాధులయెడ దయగూడ' దనెదవా? ఈబిడ గృహమును పరిచారకులను వీఁడినది; కాన బంధువులమూలమున నీకపరాధమేమియుఁ జేయలేదయ్యె. రాజ్యమునుండియు రాజ్యపరికరములనుండియు వీడినది; కాన సేనలమూలమునను నీకేమియు నేరము సేయదయ్యె. రక్షకుఁడగు రాముని ప్రాపునుండియు వీడినది; కాన యతనిమూలమునను తప్పుసేయ నేరదు. మఱి యాచారప్రధానమగు మిథిలరాజవంశమునఁ బుట్టినది; కాన యపరాధము రూపెట్టిదో యెఱుఁగదు. ఈపడఁతిని చంపఁ దివురుచున్నావే. ఇందుల కీయమ నీకేమియపరాధము చేసినదిరా ! సీతను జంపి, నీ వెంతటివాఁడవయినను నెట్లుగాని యిఁక చాలఁగాలము జీవింపఁజాలవు నీ విట్టిమహాపాపకర్మము చేయుటంబట్టి వధార్హుఁడవై నాచేతఁ జిక్కితివేదుమీ ! ఇఁక నసువులతోఁ దప్పించుకొను టెక్కడిది? ఓరీ నీవు నీశత్రువునకే కాదు, లోకుల కెల్లను గంటకుఁడవుగావున లోకంబునకంతయు వధ్యుఁడవు. నీవిపు డీలోకమున జీవితమువదలి ప్రేతమవై యీపదునాలుగులోకములందును స్త్రీహత్యచేసినవారి కేర్పఱిచిన లోకములం జెందుదువో యాలోకములను బొందఁగలవు" అనెను. హనుమంతుఁ డిట్లు బలుకులు పలుకుచు, శిలాదియుద్ధసాధనములుధరించి సన్నద్ధులయిన వానరులతోఁ గూడికొని మిక్కిలియు క్రోధముమీఱ నింద్రజిత్తునిపయి నడచెను. భయంకరముగా నురవడించుచున్న రాక్షససైన్యము లట్లు పైనెత్తివచ్చుచున్న మహావీర్యుఁడగు హనుమంతుని యతనివానరసేనను వారించినదయ్యె. ఆ యింద్రజిత్తు వేయిబాణములువైచి యవ్వానరసేన నంతయుఁ జీకాకు నొందించి, వానరశ్రేష్ఠుండగు హనుమంతుఁ జూచి 'ఎవ్వనికొఱకై, సుగ్రీవుండును, నీవును, రాముఁడును నిలంకకువచ్చిరో, యాసీత నిపుడు నీవు కన్నారఁ జూచుచుండఁగానే చంపివైచెదను. వానరా! ఈసీతను మొదటఁ జంపి పిదప రాముని లక్ష్మణుని నిన్నును, సుగ్రీవుని, దుర్మార్గుఁడయిన యావిభీషణుని వధించివచ్చెదను. కోఁతీ ! మఱియు నీవు స్త్రీలను జంపరాదని చెప్పితివే. అందులకు బదులు చెప్పెద వినుము. పగవారి కేది పీడకలిగించునో యది యెట్టిదయినను నవశ్యము చేయఁదగినదే. కాన సీతను వధించుటయు నాకుఁ బ్రశస్తముగాన కర్తవ్యమే' యనెను. ఇంద్రజిత్తు, హనుమంతున కివ్విధముగఁ జెప్పి, యపు డేడ్చుచున్న మాయాసీతను వాఁడివాదఱగల ఖడ్గముగొని తనచేతులార నఱకెను. బలిసింపుపిఱుందులుగలదై, కనులపండువుగాఁ బొడకట్టుచు నప్పటిదుర్దశకు జాలిగొలుపుచున్న యాసీతను నింద్రజిత్తు తలవెండ్రుకలు పట్టుకొని కత్తిఁగొని యజ్ఞోపవీతము వేసికొనునట్లు వాటముగా



1608. ఇంద్రజిత్తు మాయాసీతను వధించుట: హనుమంతుఁ డదిచూచి దుఃఖితుఁడగుట.

న్రేటువేయఁగా, తుండెములై నేలం బడినది. అట్లతఁ డమ్మాయాసీతను తనచేతులారఁ జంపి, హనుమంతుం జూచి 'నేను కోపమున రాముని యిల్లాలిని ఈసీతను రూపుమాపితిని జూడు. ఈసీత యేమో నఱకంబడినది. ఇఁక మీప్రయాసమంతయు విఫలము' అనెను. అట్లాయింద్రజిత్తు తానే పెనుఖడ్గమున నాసీతను దెగనఱకి, యుబ్బునొంది, రథమునుండియే మహాధ్వనిగలుగునట్లుగా, సింహనాదముగావించెను. అప్పుడు దాపున యుద్ధమునకై నిలిచియున్న వానరులందఱు, ఇంద్రజిత్తు తనచుట్టును దుర్గమువలెఁ బన్నియున్న రాక్షసులనడుమనుండి పెద్దదిగా నోరు దెఱచి ఘోరముగా నాధ్వనిని వినిరి. దుర్మతియగు నాయింద్రజిత్తు, అట్లు సీతను వధించి మనంబున మిక్కిలియు నుప్పొంగిపోవఁ డయ్యెను. అట్లు మిక్కిలియు సంతోషమునఁ జెలరేఁగుచున్న యతనిం జూచి వానరు లెల్లరును విషణ్ణులై ముందు వెనుకఁ జూడక పాఱిపోవఁ దొడంగినవారయిరి.

ఇది యెనుబదియొకండవసర్గము.



హనుమంతుఁడు పాఱిపోవుచున్న వానరుల నిలువరించి రాక్షససేనల నడుమనుండి సీతావధమును రామునకుఁ దెలుపుటకై సేనతో పశ్చిమదిశకుఁ బోవుట ; ఇంద్రజిత్తు నికుంభిలయందు హోమ మారంభించుట.

వానరశ్రేష్ఠులు, వజ్రాయుధధ్వనివంటి మిక్కిలి భయంకరముగాఁ జెలంగుచున్న యింద్రజిత్తుని సింహనాదమును విని, భయంబున దిక్కుల నన్నిటిఁ జూచుచుఁ బాఱిపోయిరి. అంత వాయుపుత్రుఁడగు హనుమంతుఁడు, అట్లు దిగులుగొని మొగంబులు వెలవెలఁబోవ, సేనలై యొకరితోనొకరు సంబంధము లేక పాఱిపోవుచున్న యా వానరులనందఱను జూచి 'వానరులారా! ఇట్లు మొగంబులు దుఃఖంబునఁ గుందునట్లు యుద్ధమందలి యుత్సాహమును విడిచి, పాఱిపోవుచున్న మీ శూరత్వమంతయు ఎచటికిఁ బోయినది? నేను యుద్ధమున ముందు నడచెదను. నా వెంటనంటిరండు. మీరలు పెక్కుయుద్ధంబులందుఁ బొగడ్తఁగొన్న శూరులు యుద్ధమునుండి వెనుదీయుట యెంతమాత్రము యుక్తముగాదు' అనెను. వాయుకుమారుఁడు హనుమంతుఁడిట్లు చెప్పఁగా, వానరులు, మనంబుల సంతోషమొప్ప, మేనం బులకలు మిక్కిలియుఁ గొనఁగ, పర్వతశిఖరములను వృక్షములనుఁ గైకొని యుద్ధసన్నద్ధులయిరి. అంత వానరసింహములు గర్జించుచు రాక్షసులమీఁదికిం బోయిరి. అమ్మహాయుద్ధమునందు వారందఱును హనుమంతుని బరివేష్టించి వెంబడి నడచిరి. ఆహనుమంతుఁడు శత్రువులను నగ్నివలె వెలుఁగుచు మిక్కిలి వానరులచేఁ బరివృతుండై జ్వాలలతోఁ గూడిన యగ్నిహోత్రునివలె శత్రుసైన్యములను దహించెను. ప్రళయకాలమునఁ బ్రజల నాశముసేయునట్టి యమునింబోలిన యమ్మహాకపి హనుమంతుఁడు వానరసైన్యపరివృ

తుఁడై రాక్షసులతో యుద్ధముగావించెను. మహాకపి యగు నాహనుమంతుఁడు ఒకప్రక్క కోపమును నొకప్రక్క శోకమును మల్లడిగొనఁగా నింద్రజిత్తురథము మీఁద పెద్దశిలనొక్కటిని బడవైచెను. అప్పుడు సారథి యట్లు పైకివచ్చుచున్న యా మహాశిలను జూడఁగానే గుఱ్ఱములు తాను మెలపునట్లు మిక్కిలి లోఁకువై మెలఁగున విగావున, అవిపూన్చియున్న రథమును తోడనే బహుదూరము గుఱితప్పఁ దోలఁగించెను. ఆమహాశిల, రథమునందలి యింద్రజిత్తుపైఁగాని యతనిసారథిపైఁగాని పడకపోవుటవలన వ్యర్థముగాఁ బ్రయుక్తమై భూమినిభేదించి పాతాళమును జొచ్చెను. ఆశిలను హనుమంతుఁడు వేయఁగానే రాక్షససేన యంతయు వ్యథనొందెను. అంత నాశిల క్రిందఁబడఁగా వారు మిక్కిలియు నలఁగి నజ్జయిరి. వానరులు నార్పులుసెలంగ వందల కొలఁదిని నాయింద్రజిత్తుమీఁదికి నడరిరి; మహావీర్యులును భయంకరపరాక్రములునగు నవ్వానరులు, యుద్ధమున నింద్రజితునిపై వృక్షములను పర్వతశిఖరములను బ్రయోగించిరి. అప్పుడు వానరులు, వృక్షములను పర్వతములను బెనువర్షముగా పగవారిపైఁగురియించుచు, నానావిధస్వరములుగా నార్చుచు రాక్షసులతో యుద్ధముగావించిరి. మహావీర్యశాలురైయున్న యావానరులు, తమశక్తికొలఁదిని వృక్షములచేఁగొట్టఁగా భయంకరరూపులగు రాక్షసులు యుద్ధభూమింబడి పొరలాడిరి. అంత నింద్రజిత్తు తనసేనయంతయు వానరులచేఁ బీడితమైయుండుటం జూచి క్రుద్ధుఁడై విలుగొని వానరుల కెదురునడచెను. ఇంతవఱకు తనపరాక్రమమును మిక్కిలియుం బెక్కుమార్లు నెఱపియున్న యాయింద్రజిత్తు, తనసైన్యములు చుట్టిరా, బాణసమూహములు ప్రయోగించి వానరసింహులను మిక్కిలియుం బెక్కండ్రను వధించెను. ఆయింద్రజిత్తువెంటనున్న రాక్షసులును, శూలములచేతను, పిడుగులచేతను, ఖడ్గములచేతను, పట్టిసములచేతను, కూటముద్గరములచేతను, తమబలముకొలఁదిని వానరులం బ్రహరించిరి. మహాబలుఁడగు హనుమంతుఁడు, బోదెలతోను శాఖలతోనుంగూడిన వృక్షములను శిలలనుంగొని, భయంకరపరాక్రములగు రాక్షసులతోడ యుద్ధముగావించెను. ఆహనుమంతుఁ డట్లు పరాక్రమమున పరసైన్యమును వారించి యంత నవ్వానరులంజూచి 'మనకు నీసైన్యము సాధింపఁదగినంత పాటిది కాదు. దీనిని సాధించియుఁ బ్రయోజనము లేదు. మనమందఱము రామునిప్రియము సేయఁగోరి, ప్రాణములపై నెయ్యము లేక నేలంబడి నిలువక పోరలుచు నే పలుచేష్టలు గావించుచు నెవ్వనినిమిత్తమై యుద్ధముసేయుచున్నామో యట్టియా జనకరాజసుత సీత వధింపఁబడినది. ఇంద్రజిత్తు సీతనువధించిన యీసంగతిని రామునకును సుగ్రీవునకును దెలిపి, వారు దీనికేమి ప్రతీకారము చేయ నియమింతురో దానినే మనమును జేయుదము. అదియే యుక్తము' అనెను. అవ్వానరశ్రేష్ఠుఁ డట్లు జెప్పి వానరులనెల్ల యుద్ధమునుండిమాన్పి, పగతుర కెంతమాత్రమును భయపడనివాఁడుగాన మెల్లమెల్లగా సేనతోడమరలిపోయెను. అంత దుష్టాత్ముఁ డాయింద్రజిత్తు, హనుమంతుఁడు

రాముఁడున్న యెడకుఁ బోవుచుండుటంజూచి, తానును, హోమము గావింపఁగోరి చైత్యమునందున్న నికుంభిలయను దేవతాలయమునకుం బోయెను. ఇంద్రజిత్తు నికుంభిలను జేరి అగ్నిహోత్రమునందు విధ్యుక్తముగా హోమముగావించెను. అప్పుడు యాగభూమియందు, ఇంద్రజిత్తు అగ్నిహోత్రమునందు విధ్యుక్తముగా మాంసమును నెత్తురును వేల్వఁగా, ఆయగ్ని యాహావిస్సులంగొనుచు నెంతయుఁ బ్రజ్వరిల్లెను. నెత్తురుహోమముచే తర్పితమైన యాయగ్ని లేచి మిక్కిలియు వేండ్రముగామండుచు జ్వాలలలముకొన్నదై సంధ్యాకాలమందలి సూర్యునివలెఁ జూపట్టెను. అంత, నింద్రజిత్తు శాస్త్రోక్తవిధులం జక్కఁగాఁ దెలిసినవాఁడుగాన, రాక్షసుల కభ్యుదయము గలుగుటకై విధిచొప్పున నగ్నిహోత్రమున హవిస్సును వేల్చెను. అప్పు డచ్చటఁగల రాక్షసమహాసమూహమునందు శాస్త్రీయములను అశాస్త్రీయములను జక్కఁగ నెఱింగినరాక్షసులు ఆహోమకర్మమునకు విధిలోపము గలుగకుండునట్లు చూచుచునుండిరి. ఇది యెనుబది రెండవసర్గము.

—·✦·—

ఇంద్రజిత్తు సీతను వధించినాఁడని హనుమంతుఁడు చెప్పఁగా రాముఁడు దుఃఖించుట; లక్ష్మణుఁడు రాముని నూరార్చుట.

రాముఁడు రాక్షసులును వానరులును గావించుచున్న యుద్ధమునం బుట్టిన మహాధ్వనివిని, యపుడు యాదృచ్ఛికముగా వచ్చిన జాంబవంతునిఁజూచి 'సౌమ్యా! హనుమంతుఁ డిపుడు దుష్కరమైన మహాయుద్ధము చేయుచున్నట్లున్నది. ఏలనఁగా, ఆవైపునుండి వెడలుచున్న మిక్కిలియుఁ బెద్దదియగు నాయుధధ్వని చెవులకు వెక్కసముగా వినఁబడుచున్నది. భల్లూకపతీ! కావున నీవు నీసేనతోఁగూడి యచటికి శీఘ్రముగాఁ బొమ్ము; పోయి యొంటిగాయుద్ధము చేయుచున్న కపిశ్రేష్ఠునకు హనుమంతునకు శీఘ్రముగా సాహాయ్యము చేయుము' అనెను. భల్లూకపతియగు జాంబవంతుఁడు, రాముఁ డిట్లుచెప్పఁగా తనసైన్యముతోఁ గూడి. హనుమంతుఁడున్న పశ్చిమద్వారమునకుఁ బోయెను. అంత వానరులు యుద్ధము చేసి యలసి నిట్టూర్పులు పుచ్చుచుఁ దన్నుఁ బరివేష్టించియుండఁగా, వచ్చుచున్న హనుమంతుని జాంబవంతుఁడు మార్గమందే చూచెను. హనుమంతుఁడును, నీలమేఘమువలెఁ గారుకొనుచు భయంకరాకారముగానున్న యాభల్లూకసైన్యము వచ్చుటను చూచి, మార్గముననే యాపి, దానిని వెనుకకు మరలవలయునని చెప్పి తానును రామునొద్దకుఁ బోయెను. మహాయశస్వియగు హనుమంతుఁడు, వానరసైన్యముతోఁ గూడి శీఘ్రమున రామునిసమీపమునకుం బోయి, దుఃఖితుఁడై యతనితో 'యుద్ధంబున మేము పోరాడుచు, మాయెదుట నుండి చూచుచుండఁగానే, రావణపుత్రుఁ డింద్రజిత్తు, సీతనుబట్టి తెచ్చి, యామె

రోదనము సేయుచుండఁగాఁ జంపెను. అరిందమా! అట్లు సీత వధింపఁబడుటం జూచి, నేను మనస్సు తత్తఱిల్ల, మిక్కిలియు దుఃఖము నొందితిని; కాన యేమియుఁ దోఁపకున్నది. ఈసంగతి దేవరకుఁ జెప్పుటకై యిచటికి వచ్చితిని' అనెను. హనుమంతుఁ డట్లు చెప్పినదివిని, రాముఁడు శోకాతిశయమున మూర్ఛితుఁడై వేరునఱుకఁబడ్డ వృక్షమువలెఁ గొబ్బున నేలపయిఁ బడెను. దేవతాసముఁడగు నారాముఁడు నేలంబడుటనుజూచి వానరోత్తములందఱు, అన్నిదిక్కులనుండి యచటికిఁ బరుగెత్తివచ్చిరి. వారు సెగలు పైకెగయ జ్వలించుచున్న యగ్నిహోత్రమువలె, భూమింబడియున్న వాఁడయ్యును, దేజంబున నెవ్వరికిని డాయనలవిగాక యితరుల దహించునట్లున్న యారాముని, మూర్ఛ దేఱుటకై, తామరలును గలువలునుం గూడి మంచివాసనలు గుబాళించుచున్న జలములను వేగ చల్లి తడిపిరి. అంత లక్ష్మణుఁ డట్లు మిక్కిలియు దుఃఖితుఁడై, దిటతప్పియున్న రాముని బాహువులం గ్రుచ్చి కౌఁగిలించికొని, యుక్తియుక్తమగు మాటల నతనితో 'ఆర్యా! నీవు పితృవచనపరిపాలనాదిరూపమైన ధర్మమార్గమును దృఢముగా ననుష్ఠించువాఁడవు. చేతికివచ్చిన రాజ్యమును బోఁగొట్టినకైకేయీదశరథులయందును నొంతమాత్రము మనమునఁ గలుషత్వము లేకుండుటవలన జితేంద్రియుఁడవు. ఇట్టి ధార్మికుని నిన్నును, ధర్మము కుందేటికొమ్మువలె వ్యవహారమునందు మాత్రముండునదే కాని నిజమునకు లేనట్టిదే కాన, వ్యసనములనుండి రక్షింపఁజాలకున్నది. అది నిజముగా నుండునదైనఁగదా నిన్ను రక్షించును. లేనిది తా నెట్లు రక్షించును. అట్లె అధర్మము సుఖములను బోఁగొట్టనలసినదయ్యును అదకూడ లేనిదే కావున రావణునకు సుఖములను వారింపఁజాలకున్నది. ధర్మమును అధర్మమును లేవనుటకు ప్రమాణమేమి? ప్రత్యక్షమా? అనుమానమా? శబ్దమా? అని యడిగినఁ స్థావరములుగాని జంగమములుగాని యైనపదార్థములు, ఎట్లు ప్రత్యక్షముగాఁ దెలియుచున్నవో యట్లు ధర్మమును అధర్మమును ప్రత్యక్షముగాఁ దెలియుట లేదు. కాఁబట్టి యవి ప్రత్యక్షప్రమాణమునుబట్టి లేవనియె నా నిశ్చయము. మఱియు స్థావరపదార్థము ప్రత్యక్షముగాఁ దెలియునట్లు జంగమపదార్థమును ప్రత్యక్షముగాఁ దెలియుచున్నది. ఈ ధర్మమును అధర్మమును అట్లు ప్రత్యక్షముగాఁ గనుపట్టుట లేదు. ధర్మముగాని అధర్మముగాని ప్రత్యక్షసిద్ధమగునేని యది జంగమముగానో స్థావరముగానో కనఁబడవలయును. అట్లు గనఁబడనందున నవి ప్రత్యక్షములుగావు. ఇంతేకాక ధర్మము ప్రత్యక్షసిద్ధముగాఁ గలిగియుండునదేని నిన్నుబోఁటిధార్మికునకు విపత్తియే కలుగరాదు. అధర్మమును నట్లు కలిగియుండునదేని రావణునిబోఁటి యధార్మికునకు సుఖమే కలుగఁదగదు. అట్లు లేనందున నీ కీరెండును ప్రత్యక్షసిద్ధములుగాఁ గలుగనేకలుగవు. మఱియు ధర్మమునకు ఫలము సుఖము, అధర్మమునకు ఫలము వ్యసనము. కాన వ్యసనావ్యసనఫలములంబట్టి ధర్మాధర్మము లున్నవని యనుమానముచేఁ దెలియవచ్చునుగదా. అప్పుడు అధర్మము కలిగియున్నదైనయెడల, అధర్మ

యుక్తుఁడగు రావణుఁడు వ్యసనము పొందవలెను. ధర్మము నిజముగా కలిగియున్నదై
నయెడల ధర్మయుక్తుఁడగు నీకిట్లు వ్యసనము కలుగదు. ఇట్లు ధార్మికునకు వ్యసనమును,
అధార్మికునకు వ్యసనము లేమియు కలుగుటవలన వ్యసనావ్యసనములంబట్టి ధర్మాధర్మ
ము లున్నవని యనుమానము చేయరాకున్నది. అధర్మిష్ఠుఁడగు రావణునకు
వ్యసనము లేక సుఖము గలిగి యుండుటయు, పరమధార్మికుఁడవగు నీవు దుఃఖ
ము పొందియుండుటయుఁ జూడఁగా, ధర్మము అధర్మఫలము లిచ్చుచుండుటయు
అధర్మము ధర్మఫలము నొసఁగుటయుఁ గనుపట్టుచున్నది. ఇట్లు ధర్మాధర్మములు త
మతమకు విరుద్ధములగు ఫలముల నిచ్చుచున్నవి. కాన, సుఖమునుబట్టి ధర్మమున్నదని
యు దుఃఖమునుబట్టి యధర్మమున్నదనియు ననుమానముచే నిర్ణయింప నలవిగాకున్నది.
మఱియు ధర్మము ననుష్ఠించుటచేత ధర్మఫలమగు సుఖము కనుపట్టునా? అధర్మము
ననుష్ఠించుటచే అధర్మఫలమగు దుఃఖము చూపట్టునని తెలఁచెదవా? ఎవరు మిక్కి
లి యధార్మికులో వారికి అధర్మఫలము గలుగునేని, ధర్మరతులెవరో వారికి ధర్మఫల
మే సంభవించునేని, యప్పుడు, ధర్మమాచరించుచున్న యీజనులకు ధర్మఫలమగు
సుఖము కలుగుననియు అధర్మము నాచరించువారికి అధర్మఫలమగు దుఃఖము కలుగు
ననియు సిద్ధమగును. అయిన నట్లు కానరాదు. ఏలన, సద్ధర్మమునందే వర్తించుచున్న
వారికి, అర్థములు వర్ధిల్లి సుఖము కలుగుచున్నది. ధర్మపరాయణులగువారికి దుఃఖ
ము కలుగుచున్నది. ఇట్లు సుఖము నియతముగా ధర్మమునకు ఫలముగాకయు దుః
ఖము నియతముగా అధర్మమునకు ఫలముగాకయు నుండుటంబట్టి, సుఖమునుబట్టి
ధర్మమున్నదనియు దుఃఖమునుబట్టి యధర్మమున్నదనియు ననుమానింపఁ దరము
గాదు. రామా! పాపకర్ములు, అధర్మముచేత బాధింపఁబడుదురేనియు పుణ్యా
త్ములు, ధర్మముచేత సుఖులగుదురేనియు, వధకర్మరూపమైన యీయధర్మమును
బాధకర్మరూపమైనధర్మమును పుట్టి * మూఁడుక్షణములు లేయుండునని గనుక పిదప
నాశములగుచున్నవి. హతమైనయధర్మ మెవరిని వధించును? హతమైనధర్మ మె
వరికి మేలుగూర్చును? కాఁబట్టి యవి సుఖదుఃఖముల నిచ్చుననియుఁ దా
నంబట్టి యవియున్నవని వేదాదులు చెప్పుశబ్దప్రమాణమును సరికాదుగాన
దానినిబట్టియు నవియున్నవని నమ్మరాదు. 'కర్మములు క్షణమున ధ్వంసమునొంది
ను దానిచే నారాధితయగు దేవతయే ఫలము నిచ్చు'నందువా? ఆదేవతచే
[illegible]నముచే) ఈపురుషుఁడు, తాను బాధపడుచున్నవాఁడుగాని లేక యొకరిని
బాధించుచున్నవాఁడుగాని యగునేని, అనఁగా సత్కర్మముచే నారాధితుఁడైనయాదై

* శబ్దము బుద్ధియు కర్మము [illegible]
[illegible] ములు ఇట్లు [illegible]
[illegible]
[illegible] చెప్పుట [illegible]

వమే సుఖమునిచ్చుధర్మమును అసత్కర్మముచే ప్రీతినొందనియాదైవమే దుఃఖము నిచ్చు అధర్మమును అగునేని అప్పు డదియే పుణ్యమును పాపమును జేయించుచున్న దైనయెడల, పాపకర్మఫలమగు దుఃఖమును పుణ్యకర్మఫలమగు సుఖమును, ఆచే యించుదైవము నే పొందుమగాని చేయువానిని గాదు. రాజు చేయించినకార్యము నకు ఫలము రాజునకే కాని భటునకుఁ గలుగదు. కాన దైవము తానే ధర్మాధర్మమై సుఖదుఃఖఫలము లిచ్చుననుటయు సరికాదు. * 'కర్మజనితమైన యపూర్వమనెడి ధర్మము ఫలమునిచ్చు'నందువా? అరిందమా! అనుమానముచేఁ దెలియరాక ప్ర త్యక్షమునుగాక, అగ్నీంద్రాదులవలె నర్థవాదవాక్యములచే గమ్యమగునత్తును గాక,యున్న యపూర్వమనెడు ధర్మముచేత మిక్కిలియు శ్రేయస్సును బొంద నెట్లు శక్యమగును? సత్పురుషశ్రేష్ఠా! అపూర్వధర్మ మనెడువస్తువు సత్తు(నిజముగాఁగలది) అయినయెడల ధార్మికుఁడవగునీకు అసత్తు (అనిష్టము) ఏదియుఁ గలుగదు. అయినను నీవు నీధర్మమునకు ఫలమైనసుఖమును బొందక దుస్సహ మయినయిటువంటి దుఃఖ మును బొందితివి గాన యాధర్మము సత్తగుట పొసఁగదు. సత్తయినచో సుఖమి య్యదా? అన త్తే కావలయును. ఇట్లు యపూర్వమనెడి ధర్మమునకు నీపట్ల వలయుసుఖ మనెడి కార్యమే లేనందున నది యున్నదనియే కల్పింపరాదు. ఒకయర్థమును, దాని కార్యము కనఁబడనంతమాత్రమున లేనిదిగా నిశ్చయింపరాదు. ఏలన నప్పుడు ఇంద్రి యములకు కనఁబడనివన్నియు లేనివనవలసివచ్చును. అట్లు లేవనరాదుగదా. మఱి యు నొక్కొక్కయర్థమునకు సహకారియునుండుటయుఁ గలదు. ఆసహకారినిగూడఁ గావింపనియెడల నాయర్థమునకు వలయుకార్యము పుట్టదు. ఇచట ధర్మమునకు సహ కారి పౌరుషము.'ఆపౌరుషమును జేయనందున ఆధర్మమునకుఁ గార్యము(ఫలము)అగు

* స్వతంత్రుండగు రాజు లీలార్థము, ఒకానొక మర్యాద నేర్పఱచి, దానిని ననువర్తించువాని న నుగ్రహించుమనియు, నుల్లంఘించువానిని నిగ్రహించుమనియున్నట్లు, ఈశ్వరుండును వేదాజ్ఞ యనెడి కర్మము ననుష్ఠించువానిని అనుగ్రహించుమనియు దానిని నుల్లంఘించినవాని నిగ్రహించుమనియున్నాఁడు. కాఁబట్టి యీశ్వరుండె తనయాజ్ఞారూపమగు ధర్మమును నాజ్ఞోల్లంఘనరూపమగు నధర్మమునుబట్టి సుఖమును దుః ఖమును నిచ్చుచున్నాఁడన్నచో, అతఁడట్లనుగ్రహించుటది స్వార్థమా? పరార్థమా? స్వార్థమ న్నచో అవాప్తసమస్తకామునకు పొందవలసినదొకటియు లేదు కాన స్వార్థము గలుగదు. పరార్థ మన్నచో అప్పుడు ఒకనిని నిగ్రహించుట మఱొకని ననుగ్రహించుట చేయుటచే నతనికి పక్షపాతనైర్ఘృణ్య దోషములు కలుగును. ఈశ్వరుండు వారివారికర్మానుగుణముగా సృజించుటవలన పక్షపాతాదులు సం క్రమింపవన్నచో సర్వజ్ఞుఁడగునతఁడు సమీచీనమగుకర్మమునందు జీవులను బ్రవర్తింపఁజేయమిచే నిర్దయ త్వము కలుగుచున్నది. అనాదికర్మప్రవాహమువలన పూర్వపూర్వకర్మముల ననుగుణముగా పుణ్యాపుణ్య సదసత్కర్మములందు పురుషునిఁ బ్రవర్తింపఁజేయుచున్నాఁడన్నచో అప్పుడు ఒకనికి నియతముగా దుః ఖమును ఒకనికి నియతముగా సుఖమును గలుగవలయును. అట్లు నియమము కనఁబడుటలేదు. కాన కర్మమువలన జనించు అపూర్వమనెడుధర్మము ఫలప్రదము కాఁగూడదా యనఁగా చెప్పుచున్నారు.

సుఖము పుట్టదయ్యె' నందువా? అట్లేని, అప్పుడు ధర్మము అటుగాక, ఒకసహకారి నపే క్షింపకయే కార్యము కలిగింపఁదగనిదై కావున తనంతటనే కార్యముసేయఁజాలని దగునుగాన యది కార్యమును బుట్టించుటకు బలమును(పౌరుషమును) అపేక్షించుచు న్నది గావలయును. ఇట్లేని, ధర్మము స్వతంత్రముగా ఫలమునిచ్చునట్టినియతి మాలి నదిగాన దానినే ప్రధానమైనదిగా సేవింపరాదని నాయభిప్రాయము. మఱియు కార్య మును సాధించువిషయమందు, బలమునకు (పౌరుషమునకు) ధర్మము తక్కువదైన దగునేని, యిపుడు ధర్మమును ప్రధానముగాఁ గొనుట మాని ధర్మమునం దివు డెట్లు వర్తించుచున్నావో యట్లె బలమునందును (పౌరుషమందును) వర్తింపుము. *పరం తపా! సత్యవచనమును ధర్మమందురు. అట్లేని,మనతండ్రి నిన్నుఁ బట్టముకట్టెదనిచెప్పి తప్పుటచే సత్యముమాలినాఁడు. సకలకల్యాణ గుణాశ్రయుఁడును జ్యేష్ఠపుత్రుని నిన్ను రాజ్యమునుండి వనమునకు వెడలఁబంపుటచే నీయందు దయయుఁ దూలినవాఁ డు. కాన యతనిని గట్టువెట్టవలసియుండెను. నీవో పితృవాక్యమును దప్పక సేయు దునని ప్రతిజ్ఞపట్టినవాఁడవు. ఆ ప్రతిజ్ఞ చొప్పున తండ్రి మొదటఁ జెప్పినట్లు పట్టముగట్టి కొని యతనిని సత్యముదప్పకుండునట్లే యేలకట్టుపఱుపవయితివి? నీవు పితృవాక్యము ను జేయుదునని ప్రతిజ్ఞచేసి యాచొప్పున, సమస్తప్రజలయెదుట రామునిఁ బట్టముగ ట్టెద నన్న మొదటిపితృవచనమును సత్యమగునట్లు, పాలింపవలసియుండియు పాలిం పక నెవిడిచి యతఁ డడవికిఁబొమ్మన్న వెనుకటివచనమునుమాత్రము సత్యమగునట్లు పా లించితివిగాన సత్యమునుగూడ గొంతపాలించియుఁ గొంతపాలింపకయుఁ బోవుటచే చక్కఁగా పాలింపనివాఁడవే యైతివి. పరంతపా! ధర్మమును అధర్మమును నిజము గాఁగలవియె యైనను ధర్మమునే యనుష్ఠింపవలయు ననికాని యధర్మమునే యను ష్ఠింపవలయు ననికాని నియమము లేదు. అప్పటికిఁదగినట్లు రెంటినను ష్ఠింపవచ్చును. ఎట్లన కేవలము ధర్మమే యనుష్ఠింపవలసినదిగా నేర్పడిన యెడల, నప్పుడు వజ్రము దాల్చిన శతక్రతుఁ డింద్రుఁడు మునియగు విశ్వరూపునిఁ జంపి యాగము సేయఁదగదు; చంపక యాగమునుమాత్రమే చేసియుండును. కేవల మధర్మమే అనుష్ఠింపవలసిన దగునేని, యిపుడు శతక్రతువులుచేసిన యింద్రుఁడు వజ్రముదాల్చి మునిని చంపి యాగము సేయవలదు. మునిని జంపుటమాత్రమే చేయవలయును. ఇట్లు †తు త్రిధర్మనిష్ఠుఁడగు నింద్రుఁడు ధర్మాధర్మములను రెంటి ననుష్ఠించుటచేత రాజు కాల మునకుఁ దగినట్లు రెంటిని జేయవలయును. ధర్మమును అధర్మమును రెంటిని నను ష్ఠింపక ఒక్కొక్కటినే వేఱువేఱ నియమముగా ననుష్ఠించుచు వచ్చినయెడల నవి

* ఇట్లు సామాన్యముగా ధర్మమునుగూర్చి యిది మొదలుగా సత్యమనెడు ధర్మమును రాముఁడు ప్రధానముగాఁ గొనియుండుటచే దానిని ప్రత్యేకముగా ఖండించుచున్నాఁడు.

† 'హత్వా త్వాష్ట్రం కాని కమపు కాలీన్ద్రాదీనాం పర్ణన్యాయము ఈశానః' అని యింద్రుఁడు శ్రుతియఁ దగుటను శ్రుతి చెప్పుచున్నది.

యట్లుసేయువానిని నాశముసేయును. కావుననే పురుషుఁడు, ఒక్కొక్కటినే చేయవలయుననెడి నియమము లేక యయ్యైకాలమునకుఁ దగినట్లు, సమస్తకార్యములును ధర్మయుక్తముగాను అధర్మయుక్తముగాను గావింపవలయును. రామా! నిన్నుఁజూచిన జాలి రేఁగుచున్నది. ఇట్లయ్యైకాలమునకుఁదగినట్లిచ్చవొప్పిన రెంటిని జేయుటయే ధర్మమని నాసిద్ధాంతము. మఱి ధర్మమే లేదంటిని. ఎట్లో ఉన్నదన్నను ప్రధానముగాదంటిని. అది యప్రధానముగానయినను నీకు కలుగదు. ఎట్లన, ధర్మమునకు మూలము అర్థము. రాజ్యము నీకు ప్రాప్తించినపుడు రాజ్యమును దిగవిడుటచే రాజ్యరూపమైన యర్థమును ఛిన్నము చేసికొంటివి. మూలమైన అర్థమును ఛేదించుకొనఁగా మఱిధర్మమెక్కడిది ? ధర్మము నీకు నప్రధానముగానైనను గలుగదయ్యెను. పర్వతములనుండియె నదులు కలుగును. అట్లే పన్నుమొదలైన యీయాకారణములచే ప్రాప్తమై క్రమముగా వర్ధిల్లినయర్థమువలననే మూలవ్యయము లేకయే యజ్ఞదానాదిసమస్తక్రియలు ప్రవర్తించుచున్నవి. అర్థహీనుఁడై కావుననే యల్పతేజుఁడయిన పురుషుఁడే కార్యములు చేసినను అవియన్నియు, వేసవియందలి యల్పనదులవలె మొదలంట మాయుచున్నవి. అర్థము లేమిచే ధర్మము కలుగకపోవుటమాత్రమే కాదు ; దోషమునుగలుగును. ఎట్లన, ధనమును బోఁగొట్టుకొన్నవాఁడు పూర్వము ధనమున్నపుడు సుఖముగాఁ బెరిఁగినవాఁడుగాన ధనమునశింపఁగా కష్టములకుఁ దాళలేక సుఖముల ననుభవింపఁ గోరినవాఁడై సుఖసాధనముగుధనము నార్జించుటకు దొంగతనము మొదలగు పాపము సేయనారంభించుచున్నాఁడు. అట్లు సేయుటచే వానికి దోషముగూడఁ గలుగుచున్నది. ఎవ్వని కర్థముగలదో వానికే యందఱు మిత్రులగుదురు. దరిద్రుని స్నేహితులు గూడ వదలుదురు. ఎవనికి ధనమున్నదో వానికే యందఱును బంధువులు; ధనహీనుని వానిబంధువులుగూడ సరకుసేయరు. ఎవనికి ధనమున్నదో యతఁడే పుంస్త్వముగలవాఁడు. ధనహీనులు స్త్రీప్రాయులె. ధనమెవ్వనికున్నదో యతఁడే పండితుఁడు. ధనహీనుఁడు పండితుఁడైనను మూర్ఖుఁడుగా నెన్నఁబడును. ఎవ్వఁడు ధనవంతుఁడో యతఁడే పరాక్రమశాలి. ధనహీనుఁడు పరాక్రమవంతుఁడయినను పిఱికిగా నెన్నఁబడును. ఎవనికి ధనముగలదో యతఁడే బుద్ధిమంతుఁడు. దరిద్రునకు బుద్ధియున్నను శోభిల్లదు. ధనవంతుఁడే మంచియదృష్టముగలవాఁడు. దరిద్రుఁడు దురదృష్టుఁడేయగును. ధనవంతుఁడే శీలాదిగుణవంతుఁడు. దరిద్రునకు గుణములున్నను వన్నెనొందవు. అర్థమును వదలినయెడల, ఈచెప్పినమిత్రసంపదాదిగుణములకు వ్యతిరిక్తములయినదోషములు కలుగునని నీకు స్పష్టముగాఁ జెప్పితిని. వీరా ! అప్పుడు రాజ్యమును తన్మూలమైనయర్థమును దిగవిడిచితివే. ఏమిగుణమున్నదని నీకు దానిని విడువ బుద్ధిగలిగెనో నాకుఁ దెలియకున్నది. ఎవ్వనికి ధనముగలదో వానికి ధర్మకామప్రయోజనములునుఁ దక్కినవన్నియు ననుకూలముగా సిద్ధించును. ధనములేనివాఁడు

శ్రేయస్సును బొందఁగోరి ధనార్జనమునకై యెంత ప్రయత్నపడినను శ్రేయమును బడయుట శక్యముగాదు. రాజా! సంతోషము కామము గర్వము ధర్మము కోపము శాంతి దాంతి, యివన్నియు ధనముండిననే ప్రకాశమునొందును. ధనములున్నను వానిని బాటింపక కేవల ధర్మమును మాత్రము ననుష్ఠించువారి కిలోకమందలిసుఖ మెంతమాత్రమును గలుగదు. ఐహికసుఖములకెల్ల నట్లు సాధనములయినధనములు సబ్బులుక్రమ్మినదినమున సూర్యాదిగ్రహములు గనఁబడనట్లు, నీయందుఁ గానరాకున్నవి. సకలశ్రేయములకు సాధనములైనయర్థములను నీ వాదరింపవైతివి. ఇఁక సుఖ మెట్లుగలుగును? వీరా! నీవు తండ్రిమాటయందుఁ దప్పకనిలిచి యూరువదలి యడవిని వాసముచేయువాఁడవైతివి. ఇట్లు పితృవచనపరిపాలనమనెడి కేవలధర్మమునే యవలంబించి అర్థమునకు హేతువయిన రాజ్యమును దిగవిడుచుటచే, నీకు ప్రాణములకంటె మిక్కిలియుఁ బ్రియురాలయిన నీయిల్లాలిని రాక్షసుఁడు రావణుఁ డపహరించినాఁడు. 'ఇట్లయిపోయినది. ఇఁకఁ జేయవలసినదే' మందువా? వీరా! అట్లునీవు రాజ్యము నాదరింపకపోవుటచే నింద్రజిత్తువలనఁ బ్రాప్తించిన యీమహాదుఃఖమును, ఇప్పుడు నేను ప్రతిక్రియచేఁ బోఁగొట్టెదను. కాన రామా! లెమ్ము. పురుషసింహమా! ఆజానుబాహూ! దృఢవ్రతా! లేలెమ్ము. మహాబుద్ధిమంతుఁడవగు నిన్నుఁ బరమాత్ముఁడవని యెఱుంగకున్నా వేమి? కాన శోకింపఁ గారణములేదు. అనఘా! నీకు విధేయుఁడనై నీకుఁ బ్రియము సేయుకొఱకే పుట్టియున్నవాఁడగు నేనిపుడు సీతవధమును విని, నీకు దుఃఖముగలిగినందులకు కుపితుఁడనై, యిదిగో గుఱ్ఱములతోను ఏనుగులతోను రథములతోనుంగూడ * రాక్షసేశ్వరుఁడగు రావణునితోనుంగూడ లంకనంతయు బాణములచేఁ బడఁగూల్చెదను జూడుము' అనెను. ఇది యెనుబదిమూఁడవ సర్గము.

—◆—

విభీషణుఁడు రామునాశ్వాసించి యింద్రజిద్వధార్థము లక్ష్మణునిఁ బంప వేఁడుట.

లక్ష్మణుఁడన్నయందలి వాత్సల్యముగలవాఁడుగాన యట్లు రామునాశ్వాసించుచుండఁగా విభీషణుఁడు సేనాసన్నివేశములు తమతమకార్యములను గావించుటకై యేర్పఱచి, నానావిధాయుధధరులును వీరులునై నల్లనికాటుకరాసులవలెఁ బొడసూపుచున్న నలుగురుమంత్రులు తన్నుఁ బలసిరాఁగా యేనుఁగులచేఁ బరివేష్టితమైయున్న

* ఇందులకు 'అయమనఘ తవోదితః ప్రియార్థం జనకసుతానిధనం నిరీక్ష్య రుష్టః। సహయగజరథాం సరాక్షసేంద్రాం భృశ మిషుభి ర్వినిపాతయామి లఙ్కామ్' అనిమూలము. 'అనఘా! నేనిప్పుడు సీతావధమును విని, నీదుఃఖమునకు కుపితుఁడనై ధర్మార్థములు అప్రామాణికములని చెప్పితినిగాని వేఱుగాదు. ఇఁక నీకుఁ బ్రియము సేయుటకై లంకను హయగజరథములతోను రాక్షసేంద్రుఁడగు రావణునితోను నిదిగో బాణములచేఁ బడఁగూల్చెదను' అని మహేశ్వరతీర్థులు.

యూథపతియగుగజమువలె వచ్చెను. అతఁడువచ్చి, దుఃఖపరవశుఁడై మహాత్ముఁడు రాముఁడుండుటయు, వానరులందఱును గన్నుల నీరుగార్చుచు చూపులు కలంగియుండుటయుం జూచినవాఁడయ్యెను. అంత విభీషణుఁడు, ఇక్ష్వాకుకులమునకెల్ల నానందము గూర్చు మహాత్ముఁడు రాముఁడు దుఃఖమున మోహమునొంది లక్ష్మణునితొడపయిఁ బరుండియుండఁ గాంచెను. ఆవిభీషణుఁడు, రాముఁడు శోకమునం బొక్కుచు లజ్జితుఁడై యుండుటను జూచి మనసులోపలనే దుఃఖించుచు, దీనుఁడై 'ఇది యేమి? అందఱు దుఃఖితులై యున్నారు' అనియడిగెను. లక్ష్మణుఁడు, విభీషణుని ముఖమునుజూచి, సుగ్రీవుని నా వానరులనందఱనుం గాంచి కన్నీటఁ దోఁగుచు విషయము సంగ్రహముగా 'స్వామీ! రాముఁ డిప్పుడు ఇంద్రజిత్తు సీతనువధించినాఁడని హనుమంతుఁడు చెప్పఁగా విని, దుఃఖముపట్టలేక మోహమునొందినాఁడు' అనెను. లక్ష్మణుఁ డట్లు సగము చెప్పుచుండఁగా, విభీషణుఁడు సంగతియంతయుం దనకుఁ దెలిసియుండుటంజేసి యతఁడు చెప్పుట నడ్డగించి 'మనుజేంద్రా! హనుమంతుఁ డపుడు వాస్తవమనితలఁచి చెప్పినమాట యెంతమాత్రము యుక్తముగాదని నాకుఁ దోఁచుచున్నది. సముద్రము నెండించుట యెట్లుశక్యమో, అట్లు సీతను వధించినాఁడనుట యెంతమాత్రము యుక్తముగాదు. మహాబాహూ! దురాత్ముఁడగు రావణునియభిప్రాయము నాకుఁదెలియును. సీతనుగుఱించి యతఁ డెంతమాత్రమును వధించునంతటికార్యమును జేయనేచేయఁడు. నేను హితముంగోరి, సీతను రామునకొసంగుమని యెంత బతిమాలివేఁడినను, రావణుం డామాటను విననేలేదు. అట్లు సీతనువిడుచుటకే సమ్మతింపనివాఁడు వధించుటకు నిశ్చయించునా? సామోపాయమునఁగాని దానమునఁగాని భేదమునంగాని యాబిడనుజూడనుగూడ శక్యముగాదు. ఇఁక దండోపాయమునఁ జూచుటగూడ నలవియెట్లు? మఱి యేమాయోపాయమునను జూచుటసైతము శక్యముకాదే. కనుక సీత నింద్రజిత్తుదెచ్చి యెట్లు వధింపఁగలఁడు? ఆయింద్రజిత్తు వానరులను * మోసపుచ్చి నికుంభిల యనుదేవాలయమునకుఁ బోయియున్నాఁడు. వాఁడచ్చట హోమము చేయును. ఇంద్రజిత్తు నికుంభిలయందు నిర్విఘ్నముగా హోమముగావించి మరలివచ్చెనేని, దేవతలును, దానవులు నొక్కపెట్ట నెత్తివచ్చినను, వారికిని యుద్ధంబున వానినిమార్కొనుట కలవిగాదు. ఆయింద్రజిత్తు, నికుంభిలయందు తాను హోమముసేయునపుడు, వానరులు తనపైఁ దలపడి పరాక్రమము చూపిరేని తనకు విఘ్నముకలుగునని తలఁచి యట్లు

---

* ఇంద్రజిత్తు వానరుల నేల మోసపుచ్చఁగోరెననఁగా, అప్పుడు రావణునకుఁదోడుగా తాను దక్క యుద్ధముసేయువీరుఁ డెవ్వఁడును లంకలోలేఁడయ్యె. కాన తాను హోమకార్యమునందు వ్యాకులుఁడైనపుడు, వానరులను ఆఁపునట్టి వీరులులేనందున వానరులు పైఁబడఁగా హోమము విచ్ఛిన్నమగును. అద్దివిచ్ఛిన్నమైనచో బ్రహ్మవరము దప్పునఁ దనకు నాశముకలుగును. కాన తనహోమకార్యము నెఱవేఱువఱకు రామాదులందఱును దుఃఖపరవశులై యుద్ధమునం దుత్సాహములేకుండుటకొఱకు మాయసీతను వధించి వారిని మోసపుచ్చినాఁడని విభీషణుఁడు చెప్పుట తెలియునది. గోవిందరాజులు.

విఘ్నము చేయకుండునట్లు వారిని వంచించువాఁడై యీమాయను ప్రయోగించి నాఁడుగాని మఱేమికాదు. కాన యాహోమకర్మము సమాప్తినొందకమునుపే యానికుంభిలకు సైన్యములతోడఁ గూడి పోదము. పురుషసింహమా! ఇది పట్టిశ్రమము. దీనివలన సంతాపముగలిగినది. దీనిని విడువుము. నీవిట్లు శోకమున స్రుక్కుచుండుటనుజూచి మనసైన్యమంతయు దుఃఖితమై కృశించుచున్నది. నీవు ధైర్యము మిక్కిలియుఁగలిగి మనస్సు నెమ్మదినొంది యిచటనే యుండుము. మాతోడను సేనాపాలురగు వానరపీకులతోడనుగూర్చి లక్ష్మణునింబంపుము. ఈపురుషసింహుఁడు లక్ష్మణుఁ వాఁడిబాణములు ప్రయోగించి యాయింద్రజితుని హోమకార్యమును వదలునట్లుచేసి యుద్ధమునకుఁ దెచ్చును. అంత బ్రహ్మవరముచొప్పున వాఁడు వధ్యుఁడగును. చక్కఁదీటంబడుటచే మిక్కిలివాఁడులై పక్షి ఱెక్కల యీఁకలు గట్టియుండుటవలన మిక్కుటమైన వేగము గలిగి యున్నయీలక్ష్మణుని క్రూరబాణములు, గ్రద్దలు మొదలగు క్రూరపక్షులంబోలె నాయింద్రజిత్తునెత్తురు ద్రావఁగలవు. మహాబాహూ! పూర్వము నముచిని వధించుటకై యింద్రుఁడు వజ్రాయుధమును బ్రయోగించినట్లు, ఇప్పుడు నీ విం ద్రజిత్తును వధించుటకై శుభలక్షణుండగు లక్ష్మణునిఁ బంపుము. మనుజేంద్రా! పగవానివధించువిషయమై యిపు డింతమాత్రమును గాలవిళంబము సేయుట యుక్తముగాదు. కాన నీవు మహేంద్రుఁడుంబోలె నీదేవతాశత్రుఁడగు నింద్రజిత్తును వధించుటకై లక్ష్మణున కాజ్ఞయిమ్ము. రాక్షసోత్తముఁడగు నాయింద్రజిత్తుచేయు హోమకర్మము సమాప్తిఁబొందునేని, యతఁడు యుద్ధమున సురాసురులకేని యదృశ్యుఁడగును. అతం డాహోమకర్మము నెఱవేర్చి యుద్ధమునకు వచ్చినచో దేవతలకుసైతము మిక్కిలియుఁ బ్రాణసంశయము కలుగును' అనెను.
ఇది యెనుబదినాలుగవసర్గము.

(రాముఁడు విభీషణువచనమున ధైర్యమునొంది యింద్రజితుని వధించుటకై లక్ష్మణుని విభీషణ హనుమదంగద జాంబవదాదులతోఁగూడ నికుంభిలకుఁ బంపుట.)

రాముఁడు విభీషణుఁడు చెప్పినది వినియు, శోకమున మిక్కిలియు స్రుక్కియుండుటవలన నతఁడు చెప్పినమాటను మనస్సునఁజక్కఁగా గ్రహింపలేఁడయ్యె. అంత శత్రుపురములఁ గెలుచునట్టిబలుఁడట్టి రాముఁడు కొంతసేపటికి ధైర్య మవలంబించి వానరులయెదుటఁ దనదాపునఁగూర్చున్న విభీషణుతో 'రాక్షసపతీ! విభీషణా! నీ విప్పుడు చెప్పినమాట నేను జక్కఁగా నాలింపనయితినిగాన మరల దానిని వినఁగోరెదను. నీవు చెప్పఁగోరినదానిని మరలంజెప్పుము' అనెను. రాముఁ డట్లు చెప్పినదివిని మాటలయందుఁ బండితుండగు నావిభీషణుఁడు, తాను మున్ను చెప్పినమాటలే మరలంజెప్పువాఁడై 'మహాబాహూ! వీరా! నీవు సేనాభాగముల నేర్పఱుపుమని నియమిం

చితివ్రోయ్యా ప్రకారమునసే వాసినెల్ల నియమించినతోడనే గావించియైనది. ఆగుల్మము లన్నియు సన్నిస్థలములందును సరిపడివచ్చునట్లు విభజించియైనది. అయ్యైవిభాగముల యందు న్యాయముచొప్పున యూథపతులుగా నెవ్వరెవ్వరి నుంపవలెనో వారి నుంచియు నైనది. మహాయశా! మఱియు నేను విన్నవింపవలసిన దొకటికలదు. దానిని వినుఁడు. నీవు నిష్కారణముగా నిట్లు పరితపించుచుండఁగా మాకును హృదయములు తపించుచున్నవి. ఇప్పుడు నీదుఃఖమునకుఁ గారణము మిథ్యయే కాన యందులకై యిట్లు మిన్నక శోకించుటయు పరితపించుటయు మానుము. వీరా! నీవిట్లు చింతపాలగుట శత్రులకు సంతోషము పెంచునుగాన యిది వదలుము. నీవు సంతోషము గైకొని యుద్ధప్రయత్నము గావింపుము. రఘునందనా! నీకు సీతను బొందవలయుననియు, రాక్షసులను వధింపవలయుననియు నిచ్ఛగలదేని నేను హితమైనమాటం జెప్పెదనువినుము. ఈలక్ష్మణుఁడు నికుంభిలకుఁబోయి యుద్ధమున నింద్రజిత్తును జంపుటకై గొప్పసైన్యముతోడ చక్కఁ బయలువెడలుఁగాక. పెక్కుయుద్ధముల గెలుపుగొంది యాఱితేఱిన యీ మేటివిలుకాఁడు లక్ష్మణుఁడు, గుదునువడిన వింటినుండి కృష్ణసర్పవిషముంబోని వాఁడిబాణముల నింద్రజిత్తును జంపుఁగాక. వీరుఁ డాయింద్రజిత్తు తపస్సుచేసి బ్రహ్మవలని వరమున హోమమూలముగా బ్రహ్మశిరమను మహాస్త్రమును, కామగమనములగు రథమును గుఱ్ఱములనుం బడసెను. ఆయింద్రజిత్తిపుడు సైన్యముతోఁగూడ నికుంభిలను జేరియున్నాఁడఁట. కాన యతఁడు హోమకర్మముచేసి తీర్చి నికుంభిలనుండి లేచివచ్చునేని, మనమందఱమును హతులమైతిమనియే యెఱుఁగుము. మహాబాహూ! సమస్తలోకనాథుఁడగు బ్రహ్మ, యింద్రజిత్తునకు 'నీవు నికుంభిలాహోమమునకుఁబూని, హోమము పూర్తిసేయకయు నికుంభిల యందు న్యగ్రోధమమూలము చేరకయు నుండునపుడు, శత్రుఁడెవ్వఁడు నిన్ను మార్కొన్నవాఁడై నీ వాయుధముగొని తన్ను వధింపఁదలపడఁగా నిన్నుహింసించునో వాఁడింద్రశత్రుని నిన్నువధించువాఁడు. మఱియెవ్వఁడును నిన్ను వధింపఁజాలఁడు' అని వరమొసంగెను. రామా! ఈవిధమున నింద్రజిత్తుహోమమునకు విఘ్నముసేయువాఁడే బుద్ధిమంతుఁడగు నాయింద్రజిత్తునకు మారకుఁడుగా బ్రహ్మ విధించియున్నాఁడు. కాన మహాబలశాలీ! ఇపు డాయింద్రజిత్తును వధించుటకు మాలో నొక్కని కాజ్ఞసేయుము. ఇంద్రజిత్తు హతుఁడయినయెడల రావణుఁడును నతనినువ్రాజనులును హతులైరనియే తలంపుము' అనెను. రాముఁడు విభీషణుఁడు చెప్పినదివిని యతనితో 'సత్యపరాక్రమా! భయంకరుఁడగు నాయింద్రజితుని మాయమహిమ నాకుఁ దెలియును. వాఁడు బ్రహ్మాస్త్రముగూడఁ దెలిసినవాఁడు, మిక్కిలి ప్రాజ్ఞుఁడు, మహామాయాశాలి, మంచి బలవంతుఁడు, యుద్ధమున వరుణునితోఁగూడి దేవతలువచ్చినను వారిని మూర్ఛిలంజేయును. మహాయశా! వాఁడు రథారూఢుఁడై యాకాశమునఁ దిరుగుచుండఁగా, మేఘములు గ్రమ్మినపుడు సూర్యగతియుంబోలె, వానిపో

కడ తెలియుట శక్యముగాదు' అనెను. రాముఁడు దురాత్ముఁడగు తనశత్రుని యిం
ద్రజితుని మాయవలనిబలిమి తెలిసినవాఁడై, పెక్కుయుద్ధంబులం గీర్తినొంది
యున్న లక్ష్మణునింజూచి 'లక్ష్మణా! నీవు వానరరాజగు సుగ్రీవునకుఁ గలసమస్తసై
న్యమును దోడ్కొని,హనుమంతుఁడు మొదలగు సేనాపతులతోను,భల్లూకపతియగు
జాంబవంతునితోను అతనిసైన్యములతోనుం గూడి పోయి మాయావియు బలవం
తుఁడునగు నారాక్షసపుత్త్రుని నింద్రజిత్తును వధింపుము. ఈవిభీషణుఁడు మహా
త్ముఁడు, రాక్షసుఁడగుటచే మాయాతంత్రము లెఱింగినవాఁడు, విశేషించి యాని
కుంభిలాప్రదేశమును దెలిసినవాఁడు. ఇట్టియితఁడును మంత్రులతోఁగూడి నీవెంబ
డినె రాఁగలఁడు' అనెను. రాముఁడుచెప్పినమాట విన్నంతనే మిక్కిలి యద్భుతప
రాక్రముఁడగు లక్ష్మణుఁడును విభీషణుఁడును, ఉత్తమయుధులయినవిండ్లం గయికొనిరి.
లక్ష్మణుఁడు యుద్ధసన్నద్ధుఁడై కవచముధరించి ఖడ్గంబుగొని, కాంచనాలంకృతమగు
ధనువును బాణములను గయికొని యుద్ధంపునుబ్బున, రామునిపాదములం బట్టుకొని
మ్రొక్కి యతనితో 'ఇప్పుడు నావింటినుండి వెడలెడు బాణములు ఇంద్రజితుని దేహ
ము నుచ్చికొని తామరకొలంకునందు హంసలువ్రాలునట్లు లంకాపురమునందెల్లఁ
బడఁగలవు. ఇపుడే, నాబాణములు వింటియల్లెత్రాటినుండి విడివడి, భయంకరుఁడగు
వానిశరీరమును భేదించి గండ్లుచేసి వానిని నుఱుమాడఁగలవు' అనెను. ఆలక్ష్మణుఁ
డు యుద్ధోత్సాహమున మిక్కిలియుఁ గాంతి దళ్కొత్త అన్నయెదుట నీలాగునం బ
లికి యింద్రజిత్తును నికుంభిలయందలిరాక్షసులను వధింప నువ్విళ్లూరుచు త్వరితము
గాఁ బోయెను. లక్ష్మణుం డట్లు తనయన్నపాదంబులకు మ్రొక్కి ప్రదక్షిణముగా
వించి, యింద్రజిత్తుప్రాపున నున్నయానికుంభిల యనుచైత్యవృక్షమునొద్దకుఁ బో
యెను. ప్రతాపశాలియగు నారాజకుమారుఁడు, రాముని మంగళాశీర్వచనములు
నొంది, విభీషణునితోడ వేగపోయెను. అప్పుడు హనుమంతుఁడు, అనేక వానరస
హస్రములచేఁ బరివృతుండయ్యు, విభీషణుఁడు మంత్రియుక్తుండయ్యు లక్ష్మణుని
వెంట నడచిరి. ఆలక్ష్మణుఁడు మిక్కిలియుఁ గొప్పవానరసైన్యము తన్నతివేగమున
జుసిరాఁగా, పోవుచు, మార్గమునఁ దనవెంటవచ్చుటకు సన్నద్ధమై నిలిచియున్న భ
ల్లూకసైన్యమును జూచెను. మిత్రులకు సొంపుగూర్చు నాలక్ష్మణుఁడు, బహుదూ
రము దారిగడచిపోయి పిదప దూరమున వ్యూహముపన్ని యున్నరాక్షససైన్యమును
గాంచెను పగవారిని బీఁచమడంచువాఁడును ప్రతాపశాలియు నగునారాజపుత్త్రుఁడు
లక్ష్మణుఁడును కేల విలుదాల్చి బ్రహ్మ వరమిచ్చియున్న ప్రకారము నికుంభిలను
జేరకమునుపే యుద్ధము సేసినం జచ్చునని కిటుకునూఁది యందులకుఁ దగినమాయో
పాయమును బన్ని యాయింద్రజిత్తును జయించుటకు నాయితుఁడై విభీషణుని నీఁగుఁ
డగు సంగదునిని వాయుపుత్త్రుండగు హనుమంతునిం గూడియుండెను.పలువిధములు
గాఁ జూపట్టుచు, నిర్మలములయిన యాయుధకాంతులచే మెఱయుచు, ధ్వజములచేఁ

గ్రక్కుచు, మహారథములచే విస్తరిల్లి, మిక్కిలియు భయంకరమై యింతింతనరాని యురవడిగలిగి కటికిచీఁకటివలెఁ దట్టమై కారుకొనుచున్న యాశత్రుసైన్యమును లక్ష్మణుఁడు చొచ్చినవాఁడయ్యెను. ఇదియెనుబదియేనవ సర్గము.

—◆—

లక్ష్మణుఁడును హనుమంతుఁడు మొదలగువారును నికుంభిల చుట్టును కాపుగా నుంపఁబడినరాక్షససైన్యమును ధ్వంసము సేయుటవిని, యింద్రజిత్తు హోమకర్మము ముగియకమునుపే యుద్ధమునకు వెడలుట.

అంత, నట్టిస్థితియందు, రావణునితమ్ముఁడు విభీషణుఁడు, లక్ష్మణునితో పరులకుఁ గీడుగలిగించునదియుఁ దమకు గార్యసాధకము నయినవాక్యమును జెప్పువాఁడై 'ఇదిగో మేఘమువలె నల్లనై రాక్షససేన కనఁబడుచున్నదే! దీనిని, ఇంద్రజిత్తు యాగము ముగియుటకుమునుపే, వానరులు వృక్షములు మొదలయిన యాయుధములతో హతము సేయుదురు గాఁత. లక్ష్మణా! నీ వీవనుసైన్యమును భేదింపఁబూనుము. ఇది భిన్నమైనయెడల రాక్షసరాజకుమారుఁడు ఇంద్రజిత్తు కంటికిఁగనఁబడును. ఇంద్రజిత్తునుజంప వచ్చియున్నవాఁడవుగావున నీ వింద్రజిత్తు చేయుకర్మము సమాప్తి నొందుటకుమునుపే యింద్రునివజ్రముంబోని బాణములను బ్రయోగించి, యాసేనను భేదింపుము. వీరా! దురాత్ముఁడై మాయాశీలుఁడై యధార్మికుఁడును క్రూరకర్ముఁడునై సమస్తలోకములకును భయము గలిగించుచుండునీయింద్రజిత్తును జంపుము' అనెను. ఆలక్ష్మణుఁడు సుహృదుఁడు చెప్పిన మాటలోనిసారము గ్రహించు మేలిలక్షణముగలవాఁడు గాన, విభీషణుఁడు చెప్పినదివిని, యట్లె, రాక్షసేశ్వరుని పుత్రుఁడగు నింద్రజితునిపై బాణవర్షము లవ్వారిగాఁ గురియించెను. వృక్షములును బర్వతములును నఖములునే యాయుధములుగాఁ గొని పోరునట్టి భల్లూకములును వానరులును, నొక్కటఁగూడి యట్లు పన్నియున్న యారాక్షససేనపైఁ గవిసిరి. రాక్షసులును వాఁడిబాణములను ఖడ్గములను శక్తులను తోమరములను నెత్తికొని వానరసైన్యములఁ జంపఁగోరి సన్నద్ధులై నిలిచిరి. అప్పుడు వానరులకును రాక్షసులకును గలిగిన యాతుములయుద్ధముచే లంకాపురమంతయుఁ బ్రతిధ్వనించినదయ్యె. అప్పుడు ప్రయుక్తములైన నానావిధాకారములగు నాయుధములును, వాఁడి బాణములును వృక్షములును, పైచుటకు పైకెత్తఁబడిన ఘోరపర్వతశిఖరములును నిండి యాకాశమును గప్పివనయ్యె. ఆరాక్షసులు, వికృతములై భయంకరములుగానున్న ముఖములతోను బాహువులతోను, వానరుల దేహములయం దాయుధముల నొప్పించి మిక్కిలియు పెనుభయము గలిగించిరి. అట్లె వానరులును యుద్ధమునఁ గొమ్మలతోఁ గూడినవృక్షములతోను బర్వతశిఖరములతోను రాక్షసోత్తములను బ్రహరించి వధించిరి. మహాకాయులును మహాబలులునగు భ

ల్లోక వానరవీరులు రాక్షసులను పలువిధముల వధించుచుండఁగా రాక్షసులకు మిక్కిలియు భయము పుట్టెను. అంత దుర్ధర్షుండగు నింద్రజిత్తు, దనసైన్యము శత్రువులచేఁ బీడితమై విషాదమునొందియున్నదని విని యాహోమకార్యము నసమాప్తముగాఁ జేసి తీఱకమునుపే నియమమునుండి లేచెను. ఇంద్రజిత్తుఁడు క్రుద్ధుఁడై, దట్టముగాఁ గ్రమ్మియుంధకారమువలెనున్న వృక్షసమూహమునుండి రాక్షసులతోడ వెలువడి, ఆయుధసహితమై పూర్వమె గుఱ్ఱములు పూన్చియున్నరథము నారోహించెను. ఆయింద్రజిత్తు వెసిదమైనవిలు కేలందాల్చి వర్షాకాలమేఘముంబోలె మేను నల్లనై భీకరముగాఁ జూపట్ట, కోపంబున మొగము జేవురింపఁ గన్నులెఱ్ఱఁబాఱ లోకనాశము సేయు మృత్యువువలెఁ బొలిచెను. ఆయింద్రజిత్తు రథమునెక్కుటను జూచినంతనే, భయంకరవేగులై లక్ష్మణునితో యుద్ధమున కాయిత్తులై యున్న రాక్షసులసేనయంతయు నతనిని బరివేష్టించి నిలిచెను. ఆసమయమునఁ బర్వతాకారుండును పగవారి వీఁచమడంచువాఁడునగు హనుమంతుఁడు మిక్కిలియుఁ జెనకరానిదౌంక పెనువృక్షమునెత్తి దానిచే నారాక్షసులసేనను గొట్టి ప్రళయకాలాగ్నివలెఁ గాల్చి, మరల పెక్కువృక్షములచే నాసైన్యమును యుద్ధమున మూర్ఛిల్లునట్లు గావించెను. అట్లు వాయుపుత్త్రుఁడగు హనుమంతుఁడు, నురవడిగా, రాక్షససేనల నఱుమాడుచుండుటం జూచి రాక్షసులు వేలకొలఁది నతనిం జుట్టుముట్టిరి. రాక్షసులు పర్వతాకారుఁడగు హనుమంతుఁ జుట్టుముట్టి వాఁడి శూలములం దాల్చినవారు శూలములను, ఖడ్గములం బూనినవారును ఖడ్గములను, ఈఁటెలు దాల్చినవారు ఈఁటెలను, పట్టిసములు పూనినవారును పట్టిసములను, మఱియు పరిఘములను గదలను వాఁడులై చూపట్టుచక్రములను వందలకొలఁది శతఘ్నులను నినుపగుదియలను వెసిదములగు గండగొడ్డండ్రను, భిండివాలములనును, వజ్రసమానకఠినములగు ముష్టులను, పిడుగులవంటి యఱచేతులను, అన్యోన్యాయుధములందు తేఱుగడయైన వారయ్యైవానినిగొని గిట్టి ప్రహరించిరి. హనుమంతుఁడు మిక్కిలి క్రుద్ధుఁడై వారలం దఱతోను మహాయుద్ధము గావించెను. పర్వతాకారుఁడును పగవారిరూపు మాపువాఁడును పవమానపుత్త్రుఁడునగు వానరశ్రేష్ఠుఁడు హనుమంతుఁడు రాక్షసులను రూపుమాపుచుండుట నింద్రజిత్తు చూచెను. ఆయింద్రజిత్తు సారథినిఁ జూచి 'ఇఁక నీ వానరుని నుపేక్షించినయెడల వీఁడు మన రాక్షసులనెల్ల రూపుమాపివైచును. కాన వీనిపైకి రథము తోలుము' అని యానతిచ్చెను. అతఁడిట్లు చెప్పఁగా సారథి రథమును దోలి యందు మిక్కిలియు దుర్ధర్షుఁడై కూర్చుండియున్న యింద్రజిత్తును హనుమంతుఁడున్నయెడకుం జేర్చెను. దుర్ధర్షుఁడా యింద్రజిత్తు, హనుమంతునిఁ దారసించి, యతనిశిరస్సుపై బాణములను ఖడ్గములను పట్టిసములను పరశ్వథములను వర్షించెను. హనుమంతుఁడు వెసిదములయిన యాయాయుధముల కన్నిటికిని సహించి మిక్కిలియు రోషావేశమున నాయింద్రజిత్తుంజూచి 'దుర్బుద్ధీ! నీవు రావణుకొడుకవుగదరా! నీవు పిఱికివిగాక

శూరుఁడవగుదువేని, యుద్ధముసేయుము. వాయుకుమారుఁడగు హనుమంతునెదుటం
బడి మఱల బ్రతికిపోఁజాలవు. దురాత్మా! నీవు నాతో ద్వంద్వయుద్ధముసేయుదు
వేని, బాణములు విడిచి బాహువులచే నాతోఁ బోరాడుము చూతము. అప్పు డా
ద్వంద్వయుద్ధమున నాయురవడి సహింపుము. సహింతువేని నీవు రాక్షసోత్తముఁ
డవురా!' అనెను. విభీషణుఁడు లక్ష్మణునికి, నింద్రజిత్తు విలునెత్తి హనుమంతునిఁ
జంపనున్నాఁడని తెలిపి యతనితో 'దేవేంద్రునంతటివానినిగెలిచి రావణుని కడు
పునంబుట్టి ప్రసిద్ధిగాంచినయీయింద్రజిత్తు రథమునారోహించి హనుమంతుని వధిం
పఁ దివురుచున్నాఁడు. కాన యుపేక్షింపవలదు. లక్ష్మణా! కరవీరపత్త్రాదులగు నానా
విధములగు నసమానములైన సన్నివేశములుగలిగి, శత్త్రువులమర్మములను భేదించు
చు జీవితముల రూపుమాపునట్టి ఘోరబాణములు ప్రయోగించి యీ యింద్రజిత్తును
జంపుము' అనెను. ఇట్లు శత్త్రుభీషణుఁ డగువిభీషణుఁడు చెప్పఁగా, నపుడు మహా
నుభావుఁడగు లక్ష్మణుఁడు పర్వతాకారుఁడును భయంకరబలుఁడునై సింహనాదము
సేయుచు రథమెక్కి యుద్ధమునకు సన్నద్ధుఁడై వచ్చియున్న యీ యింద్రజిత్తుఁ జూచి
నవాఁడయ్యెఁ. ఇది యెనుబదియాఱవ సర్గము.

విభీషణుఁడు లక్ష్మణునకు నింద్రజిత్తు హోమస్థానమైన నికుం
భిలన్యగ్రోధమూలమునుజూపి వాఁడా న్యగ్రోధమును బ్రవే
శింపకమునుపే వానిని వధింపవలెనని చెప్పుట; ఇంద్రజిత్తు
తనమర్మములు లక్ష్మణునకుఁ జెప్పినందులకై
విభీషణుని నిందించుట; విభీషణుఁ డత
నికి ప్రత్యుత్తరములిచ్చుట.

ఆవిభీషణుఁడు లక్ష్మణున కిట్లుచెప్పి యింక నింద్రజిత్తు హతుఁడగునని సంతు
ష్టుఁడై ధనుర్ధరుఁ డగులక్ష్మణునిం దోడ్కొని త్వరితముగాఁ బోయెను. విభీషణుఁ
డట్లు కొంతదూరముపోయి, యొకమహావనమును బ్రవేశించి, యచట నింద్రజిత్తు
హోమమును జేయునాస్థానమును లక్ష్మణునకుఁ జూపెను. మహాతేజుం డయినరావ
ణానుజుఁడు విభీషణుఁడు, మేఘమువలె నల్లనై భయంకరముగాఁ జూపట్టుచున్న
నికుంభిలాన్యగ్రోధవృక్షమును జూపి యతనితో 'బలవంతుఁడగు రావణపుత్త్రుఁ
డింద్రజిత్తు ఇచ్చటనే భూతములకు బలియొసఁగి, యటుపిమ్మట యుద్ధమునకు వ
చ్చును. అంత నారాక్షసుఁడు సమస్తభూతములకును నదృశ్యుఁడై యుద్ధంబున శ
త్త్రువులవధించును; మేటిబాణములచే బాధించును బంధించును. ఆయింద్రజిత్తు న్య
గ్రోధవృక్షమును జొచ్చినచో, పిదప రథాశ్వసారథులతోఁగూడ నదృశ్యుఁడ
గును. కాన యతఁడు న్యగ్రోధమును బ్రవేశింపకమునుపే యీబలవంతుని రథముతో
డను గుఱ్ఱములతోను సారథితోనుగూడ వాఁడిబాణములఁ జక్కాడుము' అనెను.



1025. [illegible]

మహాతేజుఁడైన యాలక్ష్మణుఁడు మిత్త్రుల కానందము గూర్చువాఁడుగాన మిత్త్ర
మగు విభీషణునివాక్యమునకు సల్లెయని చెప్పి, యాన్యగ్రోధముకడ చిత్త్రంబగు ధను
వును సారించుచు యుద్ధార్థము నిలిచియుండెను. అంత మహాబలుఁడగు రావణపుత్త్రుఁ
డింద్రజిత్తు కవచము దొడిగి, విలుదాల్చి, యగ్నివలె వెలుంగునదై ధ్వజాలం
కృతమగు రథము నొంది లక్ష్మణునకుఁ బొడకట్టెను. మహాతేజుండగు లక్ష్మణుఁ
డు, అదివఱకుఁ బరాజయము నొందని యెఱుఁగని యాపులస్త్యవంశజుని నింద్ర
జితునిం జూచి 'నిన్ను యుద్ధమునకుఁ బిలుచుచున్నాను. నాకు మాయసేయక
తిన్న యుద్ధము సల్పుము' అనెను. లక్ష్మణుఁ డిట్లు చెప్పఁగా, మహాతేజుండును
ప్రసన్నమనస్కుండునగు నాయింద్రజిత్తు అచట విభీషణుఁడు నుండుటనుజూచి పరుష
వాక్యమున నతనితో 'విభీషణా! నీవిచటనే పుట్టి పెరిఁగినవాఁడవు. మఱియు నా
తండ్రికి దక్కఁ దమ్ముఁడవు. నాకుఁ బినతండ్రివి. పుత్త్రుఁడనయిన నావిషయమై ద్రోహ
మిట్లు గావించెదవు? రాక్షసుఁడవు గాఁ బుట్టియు సజాతీయుఁడని యుఁ జూడక పోయి
తివి. దురాత్మా! ధర్మదూషకా! నీకు బంధుత్వముగాని, స్నేహముగాని, కులముగాని,
తోఁబుట్టువనము గాని, ధర్మముగాని ప్రమాణము కాదయ్యె. వానికట్టిన నిలువక
పోయితివి. దుర్మతీ! నీవు స్వజనమును విడిచిపెట్టి, పరులకు భృత్యుఁడవయితివి.
[illegible] బంధువులను [illegible] చున్నావు. సత్పురుషులను నీవు నిందసేయుఁడవ
[illegible] స్వజనముతో [illegible] నుండుటమేలా? నీవు పరుల నాశ్రయించుటయెక్కడ?
[illegible] తోఁ [illegible] చున్నది. [illegible] మునకు [illegible] సీకుఁ దెలియ
దు. 'శత్రునాశ్రయించినవాఁడు సిద్ధముగా నాశమునొందు' నందురా? [illegible]
[illegible] గుణహీనుఁడయినను, గుణహీనుఁడు కాకున్నను, ఎట్లయిన స్వజనము
[illegible] మేలు. ఎప్పటికిని [illegible] [illegible] తనవాఁడుగాఁడు.
[illegible] తనపక్షమువారిని [illegible] శత్రువు నాశ్రయించినవాఁడు తనపక్షమువారిం
[illegible] నశించిన [illegible] శత్రువు నాశ్రయించినవారి [illegible] పాటులఁబడును. రాక్షసా!
రావణానుజా! నాయాజ్ఞను [illegible] లక్ష్మణుని సన్నిధానమును [illegible]
చితివే! ఇటువంటి [illegible] [illegible]. స్వజనులయెడ [illegible]
ముండక నీవు [illegible] [illegible] మఱియొక బంధుఁడు
[illegible] చేయఁజాలఁడు' అనెను. [illegible] యింద్రజిత్తిట్లు చెప్పఁగా విభీష
ణుఁడు 'రాక్షసరాజకుమారా! దుష్టా! రాక్షసా! నీవు నాశీలము వెలిసియుఁ దెలి
యనివానివలె నీ యిట్లు [illegible] ప్రేలెదవు. పినతండ్రినిగాన నీకుఁ బెద్ద [illegible]
[illegible] గుణములావిడఁదగదు. నేను క్రూరకర్ములగు రాక్షసులకులమునఁ బుట్టినవాఁ
[illegible], నాశీలము రాక్షసులకుఁ [illegible] క్రూరముగాదు; [illegible]. శీలం
[illegible] మానావమానము, సత్పురుషులకు [illegible]. ఆశీలమునే చెప్పెద. క్రూరమైన
[illegible] కార్యమును చేయుటకుఁగాని పాపపనులను చేయుటకుఁగాని అధర్మమును చేయుటకుఁగా

ని నాకు వేడుక గలుగదు.ఇట్లు నాశీలము వేఱగుటచే మిమ్ము విడిచితిని.ఇది దోషమం దువేని నాయందేకాక రావణునియందును గలదు. లేనిచో నాసోదరుఁడు తనశీలము వేఱయినందుచే 'ధీహామ్ము' అని తనసోదరు నెట్లు నిరసించిపుచ్చును. తనశీలము వేఱగుటంబట్టికదా నన్నిట్లు చేసినాఁడు ? మఱి రావణుని విడిచినందులకు హేతువులు వినుము. ధర్మము వదలినశీలముగలవాఁడై పాపమునే సేయ నిశ్చయించియున్న పురుషుని కూడికవలనఁ దనకును బాపముగలుగును. యోగ్యుఁడగువాఁడు చేతికిఁజుట్టికొన్న సర్పమును విదర్చివైచినట్లు, ఆదుర్మార్గునిఁ బరిత్యజించి సుఖము నొందవలయును. హింస, పరధనము హరించుట, పరదారాగమనము, ఈదురాచారములుగల వానిని, కాలుచున్నగృహమును వదలునట్లు తోడనే వదలివేయువలయునని పెద్దలు చెప్పుదురు. పరధనముల నపహరించుటయు, పరస్త్రీలంబొందుటయు, సుహృదుల యినవారియందు మిక్కిలి శంకగలిగియుండుటయు ననెడి యీమూఁడుదోషములు పురుషుని నాశముగలిగించునవి. 'దోషములచే రావణుఁడు త్యాజ్యుఁడేని యభిజనవిద్యాదిగుణములచే నట్టి గ్రాహ్యుఁ డేలకాఁడు? ' అందువా ? మహర్షులను ఘోరముగా వధించుటయు,సమస్తదేవతలతోను జగడము పెట్టుకొనుటయు, గర్వమును, దీర్ఘకోపమును, బద్ధవైరమును, పరశ్రేయస్సును ద్వేషించుటయు, ననెడి యీదోషములు, ఐశ్వర్యమును జీవితమును నాశము సేయునట్టివి; మఱి మేఘములు పెనుపర్వతములనుగూడ నావరించునట్లు, ఎంతటి గొప్పగుణములనుగూడ నాచ్ఛాదించివైచుచున్నవి.నీతండ్రియుగు నాయన్నరావణుఁ డిట్టిదోషములతోఁ గూడినవాఁ డగుటంబట్టియె నతనిని దిగవిడిచితిని. రాక్షసా! ఇంక శీఘ్రముననె యీలంకయు నిందలి రాక్షసులునుండరు.అతిగర్వితుఁడును బాలుఁడు దుష్టుండునగు నీవునుండవు.నీతండ్రియు నుండఁడు.నీవు మృత్యుపాశమునం దగులుకొనియున్నావు.నన్నేమియాడెదవో యాడుము. నీకిదె మరణవిపత్తి ప్రాప్తించియున్నపుడు నన్ను నూరకనిందించుటచే ప్రయోజనమేమి? నిందించి చచ్చుటేకాని సాధించుట యేమియు లేదుగదా. రాక్షసాధమా ! న్యగ్రోధవృక్షమును జొచ్చుట కింక నీకు శక్యముగాదు. కాకుత్స్థకులులగు రామలక్ష్మణులను నిట్లు ధర్షించితివి గావున నీకిఁ బ్రతుకుటయు నీకిలవిగాదు.మనుష్యనాథుఁడగు లక్ష్మణునితో యుద్ధము సేయుము.హతుఁడవై యమలోకమున యమదూతలాజ్ఞాపించుకార్యములను జేయుచుండెదవు. నీవు పూనినబలమంతయుఁ జూపుము. నీకుం గలసమస్తాయుధములను సమస్తబాణములను బ్రయోగించి కాఁజేయుము. నీవేమిచేసినను, నిపుడు లక్ష్మణుని బాణములబారిం బడి నీవును నీసైన్యమును నెంతమాత్రము ప్రాణములు దక్కించుకొని పోఁజాలరు' అనెను. ఇది యెనుబదియేడవసర్గము.

లక్ష్మణుఁడును నింద్రజిత్తును పరస్పరము వీరాలాపములాడుచు నొండొరుల బాణప్రయోగములచే నొప్పించుట.

ఇంద్రజిత్తు విభీషణునివచనములు విని, మిక్కిలియు క్రుద్ధుఁడై ఖడ్గాద్యాయుధములు చేపట్టి, చక్కఁగా నలంకృతమై నల్లనిగుఱ్ఱములు పూన్పంబడియున్న మహారథముపైని ప్రలయకాలాంతకునివలె భయంకరుఁడై చూపట్టుచు, అతిదీర్ఘమై విశాలమై మహావేగమును మంచిచేవయుఁ గలబెడిదంపుధనువు నెత్తి పగవారిని గూల్చునట్టి వాఁడిబాణములను గ్రహించి వేగమున నభిముఖముగాఁబోయి పరుషవాక్యముల విభీషణునింజూచి పలికెను. రథంబెక్కి చక్కఁగా నలంకృతుఁడై యున్న బలవంతుఁడును మేటివిలుకాఁడునగు నాయింద్రజిత్తు, నిజతేజముచేతనే యలంకృతుఁడై పగవారి రూపుమాపువాఁడై, బంగారువన్నెగల * హనుమంతునివీఁపునం గూర్చుండి యుదయపర్వతముపైనున్న సూర్యునివలెఁ దేజరిల్లుచున్న రామానుజుని లక్ష్మణునింజూచెను. ఇంద్రజిత్తు సంరంభమున లక్ష్మణుని విభీషణునిని ఆవానరసింహములనుంజూచి,'ఇంక నాపరాక్రమము చూడుఁడు. ఇప్పుడు యుద్ధమున నాకాశమునుండి గురియువర్షమువంటిదై యెట్టివారికి దారసింపనట్టు నావింటినుండి విడివడు బాణవర్షమును వారింపుఁడీ చూతము. ఇప్పుడు నాబాణములు, ఈ నామహాధనువునుండి విడివడినవై దూదిజొంపము నగ్గియుంబోలె మీగాత్రములను దహింపఁగలవు. ఇప్పుడు మిమ్మందఱను తీక్ష్ణములయిన బాణములచేతను శూలములచేతను శక్తులచేతను యష్టులచేతను తోమరములచేతను గాత్రములు భేదించి యమలోకమునకంపెదను. హస్తలాఘవము మిక్కిలియుఁ గలవాఁడనుగాన యుద్ధమున బాణములవర్షముగురియుచు మేఘమువలె గర్జించుచుండఁగా, నాయెదుట నెవఁడు నిలువఁగలఁడు? మున్ను రాత్రియుద్ధమునందు,మీయిద్దఱను మీతోడవచ్చినవారలను, నేను వజ్రాశనులవంటి బాణములచే, మూర్ఛితులయి నేలంబడినట్లు గావించితిని. క్రుద్ధమయిన కాలసర్పమువంటి నాతో మరల యుద్ధము సేయవచ్చితివే ! కాన నీవారాత్రియుద్ధము మఱచిపోయితివా, లేక నీకు మరణకాలమే దాపరించెనో యనితలంచెదను' అనెను. ఆరాక్షసవర్యుండగు నింద్రజితుఁడు బిగ్గఱ నాడినమాటవిని లక్ష్మణుఁడు, ముఖమున నంతమాత్రమును భయవికారమునొందక క్రుద్ధుఁడై యతనితో 'రాక్షసా! నీవు మమ్ము యమునింటికిఁబంపుట మొదలగువానిని,నీకుఁ జేయ నలవిగానికార్యములను,నోటిమాటలచేఁ జేసి నిర్వహించితివేకాని,కార్యములచే నిర్వహింపవు. ఎవ్వఁడు వ్యర్థముగా బీరములాడక కార్యముల నాచరించి నిర్వహించునో యతఁడే బుద్ధిమంతుఁడుగాని నీవుగావు. నీవు దుర్బుద్ధివే! దుష్టబుద్ధీ! నీవు కానుకకును గొఱగానివాఁడవు. మమ్ముజయించుట యెట్టివానికి సాధ్యముగాదు. ఇట్టినీవు అట్టిమమ్ము జయిం

* దీనిచే హనుమంతుఁడు పూర్వము రాక్షసులతో యుద్ధము చేసి యింద్రజిత్తు రాఁగానే లక్ష్మణుని వీఁపున నెక్కించుకొనెనని తెలియుచున్నది.

చువిషయమై చేతఁగానివాఁడవయినను జయించెనను మాట మాత్రమును జెప్పి దానం గృతార్థుఁడ వయితివని తలంచెదవు. 'నాపరాక్రమము మున్ను చూచి యుండలేదా' యందువా? అప్పుడు రాత్రి యుద్ధమునందు నీవు మాకుఁగనఁబడక యంతర్హితుఁడవై యుద్ధము చేసితివే! అది దొంగలు చేయుపద్ధతిగాని వీరు లాచరించు మార్గముగాదు. రాక్షసా! నేను నీబాణములకు గుఱిగా నీయెదుట నిలిచియున్నాను. నీవు నిప్పుడు నీయప్పటి తేజమును జక్కఁజూపుము. ఊరక వట్టిమాటలచే నిన్ను నీవే పొగడికొనెదవేల?' అనెను. పెక్కుయుద్ధముల గెలుపుగొనియున్న మహాబలుఁ డింద్రజిత్తుఁడు, లక్ష్మణుఁ డట్లు చెప్పినదవిని, బెడిదమయినవింటిని సారించి వాఁడిబాణములను విడిచెను. మహావేగములై సర్పవిషముంబోలె ఘోరములు నగునాబాణములు ప్రయుక్తములై నిట్టూర్పులుపుచ్చుచున్న సర్పములుంబోలెఁ బోయి లక్ష్మణుని దేహమునాటి నేలంబడినవి. యుద్ధమున వేగవంతుఁడగు రావణపుత్త్రుఁ డింద్రజిత్తు, శుభలక్షణుఁ డగులక్ష్మణుని మిక్కిలియు వేగముగల బాణముల నెంతయుం గ్రుచ్చి నొప్పించెను. శ్రీమంతుఁడగు నాలక్ష్మణుఁడు అవయవములందెల్ల బాణములు మిక్కిలియుఁ గ్రుచ్చుకొనియుండ, నెత్తుటఁ దొప్పందోఁగి, పొగలేని యగ్గివలెఁ బ్రకాశించెను. ఇంద్రజిత్తు తాను గావించినకార్యముంజూచి యది లక్ష్మణునొప్పించి సఫలమగుటయుఁ దెలిసి, మిక్కిలియు బిట్టుగా ధ్వనిగలుగునట్లు, సింహనాదము సేసి యతనితో * 'లక్ష్మణా! ఱెక్కలుగట్టంబడి వాఁడిమొనలుగలిగి, ప్రాణములను గడముట్టించు బాణములు, నావింటినుండి విడివడి, యిపుడు నీప్రాణములను గ్రహింపఁగలవు. ఇపుడు నాచేత హతుఁడవై మృతుఁడవగు నీదేహమును నక్కలును డేగలును గద్దలును గుంపులు గుంపులుగావచ్చి పట్టి తినఁగలవు. మిక్కిలియు దుర్బుద్ధియగు రాముఁడు, క్షత్త్రియాధముఁడును అపూజ్యుఁడును తనకు భక్తుఁడును తోఁబుట్టువునగు నీవు, ఇదిగో నాచేత హతుఁడవు కాఁగాఁ జూడఁగలఁడు. లక్ష్మణా! నేను నిన్ను వధింపఁగా, కవచము విఱిగి విలుదునిసి తలపోయి నేలంబడి యున్న నీదు మొండెము నిప్పుడు రాముఁడు చూడఁగలఁడు' అనెను. ఇట్లు ఇంద్రజిత్తు సంరంభించి పరుషముగాఁ బలుకుచుండుటనుజూచి లక్ష్మణుఁడు యుక్తియుక్తమును అర్థవంతమునగు వాక్యముల నతనితో 'దుర్బుద్ధీ! రాక్షసా! నీనోటిపదటను వదలుము. నోటిచే వట్టిబీరములు వలదు. నీవు బెట్టిదములగు కార్యములు చేసినవాఁడవే కాని యిప్పుడు దానిని నోటం జెప్పికొననేల? బాహుబలమునఁ జక్కఁగార్యము చేసి దానిని సాధింపుము. రాక్షసా! కార్యము చేసిచూపక, యూరక నిన్ను నీవే పొగడికొనుటవలన నేమిగలదు. నేను నీచెప్పినది నిజమని నమ్మునట్టికార్యము గావించి చూపుము. పురుషాధమా!

* ఇందులకు 'నీబాణములు తీక్ష్ణములైనవి. నేను ప్రయోగించునవి మొక్కవోయినబాణములు. కాఁబట్టి ప్రాణనాశకరములగు నీబాణములు, నాప్రాణములం గొనఁగలవు' అని వాస్తవార్థము. ను హేళ్యర్థము. ఇట్లే తక్కినవాని నూహింపఁదగునది.

నేను పరుషములాడకయే, కొంచెమైన నాక్షేపింపకయు, ఆత్మస్తుతిచేసికొనకయు, నిన్నిపుడు వధించి పుచ్చెదను చూడుము' అనెను. ఇట్లు పలికి, లక్ష్మణుఁడు, తీక్ష్ణములును మహావేగములు నగు నయిదుబాణములను ఆకర్ణాంతముగా వింటి నాకర్షించి యింద్రజిత్తుఱొమ్మునఁ గాఁడ నేసెను. మంచిఱెక్కలు గలిగియుండుటచే మహావేగములైన యాబాణములు సర్పములవలె జ్వలించుచు, నారాక్షసునివక్షమున సూర్యకిరణములవలె వెలింగెను. అట్లు లక్ష్మణునిచే బాణములం గొట్టువడి యింద్రజిత్తు,కుపితుఁడై, మూఁడుబాణములను గుఱితప్పకుండునట్లు చక్కఁగా లాగి ప్రయోగించి లక్ష్మణుని నొప్పించెను. అప్పుడట్లు నరసింహుఁడును రాక్షససింహుఁడునగు లక్ష్మణుఁడును నింద్రజిత్తును నొకరినొకరు జయింపంగోరి, యుద్ధమున దొమ్మిగా నొండొరులం బోరాడుట భయంకరమై యొప్పెను. ఇంద్రజిత్తును లక్ష్మణుఁడు నిరువురును బలవంతులు; ఇద్దఱును సహజపరాక్రమశాలులు; ఇద్దఱును చక్కఁగా పరాక్రమము నెఱపఁగలవారు; ఇద్దఱును సమస్తశస్త్రాస్త్రములందును ఆఱితేఱినవారు. ఇరువురును నెట్టివారికి జయింపనలవిగానివారు; అసమానబలతేజములుగలవారు. అప్పుడు ఆవీరులిరువురు, ఆకాశమందలి గ్రహములుపోరినట్లు యుద్ధము నేసిరి. అప్పుడు యుద్ధమున నెట్టివారికిని నెదిరింప నలవిగానిమహాత్ములగు నాయిరువురు నెంతమాత్రమును భయమునొందక వృత్రుఁడును దేవేంద్రుఁడునుంబోలె,సింగములచందమునను బోరాడిరి. ఆమనుజసింహుఁడును రాక్షససింహుఁడు నిరువురు,పిఱుదివియక నిలిచి పెక్కుబాణజాలములను నొండొరులపయిం బ్రయోగించుచు, మిక్కిలియుబ్బున యుద్ధము గావించిరి. నరోత్తముఁడగు లక్ష్మణుఁడును రాక్షసోత్తముఁడయిన యింద్రజిత్తుఁడును మిక్కిలియు హర్షమున నిండ్లను బాణములనుదాల్చి యొండొరుల జయింపఁ దమకపడుచు, మేఘము లవ్వారిగా జలమువర్షించునట్లు ఒకరిపైనొకరు మిక్కిలియు బాణజాలములను బ్రయోగించిరి. యుద్ధంబునం దాఱితేఱినవారై చండములగు బాణములును ఖడ్గములను వాఁడియగు నితరాయుధములనుం దాల్చి యున్న మహాబలులగు నింద్రజిల్లక్ష్మణులు మహాయుద్ధమున బీరంబులు పెచ్చుపెరిఁగి, శంబరుఁడును నింద్రుఁడునుంబోలె మిక్కిలి బెట్టిదముగా నొండొరులం గొట్టుచుఁ బోరాడిరి. ఇది యెనుబదితొమ్మిదవ సర్గము.

ఇంద్రజిత్తును లక్ష్మణుఁడును బాణసమూహములేయుచు నొండొరులకవచములు ఛేదించి మహాయుద్ధముగావించుట.

అంతం బగవారిని నుక్కడంచు లక్ష్మణుఁడును, క్రుద్ధుఁడై కృష్ణసర్పమువలె నిట్టూర్పులువుచ్చుచు, నొకబాణమును వింటఁగూర్చి యింద్రజిత్తుపైఁ బ్రయోగించెను. ఇంద్రజిత్తు, ఆలక్ష్మణునియల్లెత్రాటి పెనుచప్పుడునువిని, మొగము వెలవెలఁబాఱి లక్ష్మణునిం బాఱఁజూచెను. రావణపుత్రుఁడగు నారాక్షసుఁడు మొగము వెల

వెల్లనై యుండుటనుజూచి, విభీషణుఁడు, యుద్ధతత్పరుఁడై యున్న లక్ష్మణునితో 'మ
హాబాహూ! ఇంద్రజిత్తునందుఁ గలముఖవైవర్ణ్యము మొదలగు నిమిత్తములం జూ
డఁగా వీఁడు భంగమునొందెనని నిస్సంశయముగాఁ దెలియుచున్నది. కాన వీనిం జం
పుటకు వేగిరపడుము' అనెను. అంత లక్ష్మణుఁడు, అగ్నిజ్వాలలవలె వెలుఁగుచున్నవై
మహావిషంబులగు సర్పములవలె ఘోరములైన వాఁడిబాణములను వింటసంధించి
యింద్రజితునిపైఁ బ్రయోగించెను. ఇంద్రునివజ్రాయుధముంబోని కఠినంపుఁదాఁకు
గల బాణములచే లక్ష్మణుఁడు గాఁడనేయఁగా నింద్రజిత్తు నొచ్చి, యింద్రియము
లన్నియుఁ గలంగ కొంతసేపు మూర్ఛనొందెను. వీరుఁడా యింద్రజిత్తు, ముహూర్త
మునకు నింద్రియములు మరల కుదుటంబడ, దెలివినొంది, తనయెదుట యుద్ధము
నకై కాచి నిలిచియున్న వీరుని దశరథకుమారునిఁ గనెను. ఆయింద్రజిత్తు కోపంబునఁ
గన్నెఱ్ఱఁబాఱ, లక్ష్మణునిపైకినడరి, యతనిం దారసించి మరలఁబరుషముగా నతనితో 'నీ
వును నీయన్నయు బాణపాశములచే బద్ధులై యుంటిరే; యా మొదటియుద్ధమునమిమ్ము
బంధించిన నాపరాక్రమమును మఱచితివా యేమి? అప్పుడు నేలంబడి పొరలుచుం
టిరే? ముందు మొదటియుద్ధమున మీయిద్దఱను మీపరివారమునను వజ్రాయుధ
ముంబోని బాణములచే తెలివిదప్పి క్రిందఁబడునట్లు గావించితినిగదా. అట్లు నాప
రాక్రమమును దెలిసియు నీవు నన్ను నెదిరింపఁగోరుటను జూడఁగా, నీవు మున్నుపడిన
భంగము మఱచిపోయితివనికాని లేక యమలోకమునకుఁ బోవఁ దివురుచున్నావనికా
ని స్పష్టముగాఁ దోఁచుచున్నది. నీవు మొదటియుద్ధమున నాపరాక్రమమును జూడ
కున్నయెడల నిప్పుడు నీకుఁ జూపెదను. వెనుదీయక యిపుడు నిలువుము' అనెను.
ఇంద్రజిత్తు ఇట్లుచెప్పి యేడుబాణముల లక్ష్మణునిని, వాఁడి మొనలుగల పదిమేటి
బాణముల హనుమంతుని నొప్పించెను. అంత వీర్యవంతుఁడగు నింద్రజిత్తు, లక్ష్మణా
దులవలని కోపమునకంటె విభీషణునివలన నినుమడియగు కోపమున సంరంభము నిను
మడింప, ఆకర్ణపూరితములై గుఱిదప్పనట్లు నూఱుబాణములేసి యాతనిఁ గాఁడఁ
జేసెను. అపుడింద్రజిత్తు చేసిన యాకార్యమునుజూచి, పురుషతిలకుఁడా లక్ష్మణుఁడు
దానిని లెక్కసేయక వెడనవ్వునవ్వుచు 'ఇది కొంచెమేని పనికిరాదు' అనిపలుకుచు
బెట్టిదములయిన బాణములనుదీసి, యింద్రజిత్తుమీఁదఁ బ్రయోగించెను. లక్ష్మణుఁడు
యుద్ధమునఁ గ్రుద్ధుఁడై భయమున మొగంబు వెలవెలఁబోవ తెంపుతో నింద్ర
జితునిం జూచి 'రాక్షసా! నీబాణములెంతమాత్రమును సత్తువలేనివిగాన తేలిక
లై బాధపెట్టక సుఖముగానున్నవిసుమీ! శూరులు యుద్ధమునకుఁ జొచ్చి యెందుఁ
గాని యింతచులుకనగా ప్రహరింపరు. యుద్ధమున జయముగోరునట్టి శూరులన్నో
యీవిధముగా యుద్ధము సేయరు' అని వానింజూచి పలుకుచు బాణవర్షములు వ
యిని గురియించెను. బంగారుచే రంగారుచున్న యాయింద్రజితుని కవచము, లక్ష్మ
ణుని బాణములచే తుత్తునియలై యాకాశమునుండి చుక్కలసమూహము రాలు

నట్లు, రథముపై చెల్లచెదరుగా రాలెను. అట్లు యుద్ధమున కవచమునుగ్గై మేనెల్లగం
డ్లుపడి నారాచములు నాటియుండుటం జేసి, వీరుఁ డా యింద్రజిత్తు వృక్షములు మి
క్కిలి మొలచియున్న పర్వతమువలెఁ జూడనొప్పెను. అంత భయంకరపరాక్రముఁ
డగు నింద్రజితుఁడు యుద్ధంబునఁ బరమక్రుద్ధుఁడై వీరుండగు లక్ష్మణునిని వేయి బా
ణములేసి నొప్పించెను. గొప్పదియు దివ్యంబునగు లక్ష్మణుని కవచముగూడ నుగ్గయి
పడినది. అట్లు వారిరువురును ఒకరుచేసినదానికి బదులు మఱొకరు సేయుచును నొం
డొరులపయిం దలపడిరి. అయ్యిరువురును సమస్తావయవములను బాణములచే భిన్న
ములై దేహమంతయును నెత్తుటం దోఁగుచుండ,బిట్టుగా నిట్టూర్పులు నిగిడించుచుం
బోరాడిరి. మహాత్ములయ్యిరువురువీరులును యుద్ధకర్మములందు పండితులు గావున
మిక్కిలియుఁ జాలసేపు నొండొరులను వాఁడిబాణముల భంజించిరి. అప్పుడు భయం
కరపరాక్రములగు నయ్యిరువురు నొండొరుల జయింపఁ బ్రయత్నపడుచు నొండొ
రుల బాణములు మేనెల్ల నెరసియుండ నొండొరుల కవచములను ధ్వజములను ఖండిం
చి, సెలయేళ్లు జలమునుంబోలె వేఁడినెత్తురు దొరఁగుచునుండిరి. ఆకాశమునందు
ప్రలయకాల నీలమేఘములు జడివానలు గురియునట్లు, వారిరువురును భయంకర
ధ్వనిగా నొండొరులపై ఘోరమగు బాణవర్షములుగురియుచు నిట్లు బోరాడుచుండఁ
గా చాలఁగాలము గడచినది. కాని వారిరువురికిని యుద్ధమునకు వెనుదీయుటఁ
గాని యాయాసముగాని కలిగినదిగాదు. అస్త్రవేత్తలలో నుత్తములగు నాయిరు
వురు, మాటికి నొండొరులపయి దివ్యాస్త్రములం బ్రయోగించుచు, నానావిధము
లయిన బాణములను నాకాశమునందంతయు నిండఁగట్టినట్లు పరఁగించిరి. లక్ష్మణుఁ
డును నింద్రజితుండును. మోసపోకయు చుల్కఁగాను చిత్రముగాను జక్కఁగాను,
నొండొరులపై బాణములేయుచు నుభయులును బెట్టిదముగ దొమ్మియుద్ధము గా
వించిరి. ఆయిరువురి యల్లెత్రాటిచప్పుళ్లు జనులనెల్ల వడవడఁకించుచు, పిడుగుపా
టువలె భయంకరమై బిట్టుగా వేలువేల వినంబడినవి. అప్పుడు అయ్యిరువురు యు
ద్ధము సేయుచుండఁగా, ఆకాశమున గర్జించుచున్న యతిఘోరములగు రెండుమే
ఘములధ్వనియుంబోలె మహాధ్వని చెలంగినది. జయము నొందవలెనని గట్టిపూ
నికతో యుద్ధము సేయుచున్న కీర్తిమంతులగు నాబలవంతు లిరువురును బంగారుపిం
జలుగల బాణములచే మేనెల్ల గండ్లుపడుటచే నెత్తురు మిక్కిలియుఁ దొరఁగినవార
యిరి. బంగారుపింజలుగల యాబాణములు,యుద్ధమున వారిరువురగాత్రములంజొచ్చి
నెత్తుటితోఁదడిసి వెలువడి భూతలముం బ్రవేశించినవి. ఆయిరువురును బ్రయోగించి
నబాణములలో వేలు కొన్ని యాకాశమునఁ బఱచునపుడు మిక్కిలియు వాఁడియగు
నాయుధములచేఁ దాఁకుడుపడినవి. మఱి కొన్ని బాణములు ఇతరబాణములను వేల
కొలఁదిని భంజించియు ఛేదించినవి. ఆపోరు ఘోరమయ్యెను. అందు నయ్యిరువు
రును బ్రయోగించు బాణసమూహము, సత్రమునందు జ్వలించుచున్న గార్హపత్యా

హవనీయాగ్నిహోత్రముతోఁగూడిన దర్భసమూహమువలె నొప్పెను. ఆ మహాత్ముల దేహములు గాయములుపడియుండుటచే వనమందు ఎఱ్ఱనిపువ్వులతో నిండి యాకులేలేకయున్న బూరుగు మోదుగుచెట్లుంబోలెఁ బ్రకాశించినవి. ఇంద్రజిత్తును లక్ష్మణుఁడు ఒకరినొకరు వధింపఁ దమకపడుచు మాటిమాటికి ఘట్టిదంబుగా దొమ్మియుద్ధమును గావించిరి. యుద్ధమున లక్ష్మణుఁ డింద్రజిత్తును ఇంద్రజిత్తు లక్ష్మణునిఁగా నిట్లొకరినొకరు ప్రహరించుచు నెంతపోరినను, నెంతమాత్రమును శ్రమమునొందరయిరి. వేగవంతులును మహావీర్యశాలురునగు నయ్యిరువురు, బాణసమూహములు దేహమునఁ గాఁడియుండుటవలన వృక్షములు మొలచిన పర్వతములవలెఁ బ్రకాశించిరి. మిక్కిలియు బాణములచే నావరింపఁబడి నెత్తుటందోఁగియున్న యావీరుల సర్వావయవములు, జ్వలించుచున్న యగ్నిహోత్రములవలె వెలింగెను. అంత నయ్యిరువురు నట్లు చాలసేపుగా యుద్ధము సేయుచుండిరి; కాని వారికి యుద్ధమువలని విసుకుగాని శ్రమముగాని యెంతమాత్రము గలుగదయ్యె. అంత మహాతేజుండగు విభీషణుఁడు యుద్ధాగ్రంబుల నెవ్వరిచేతను బరాజయమునొందని లక్ష్మణునకు యుద్ధమువలని యాయాసముతీర్పనెంచి యతనికిఁ బ్రియమగుహితము గలిగించువాఁడై యుద్ధరంగమున ముందటవచ్చి నిలిచెను. ఇది యెనుబదితొమ్మిదవసర్గము.

విభీషణుఁ డింద్రజితుని పరివారమునుజంప వానరవీరులం బ్రోత్సాహపఱుచుట; లక్ష్మణుఁ డింద్రజిత్తుసారథిని ప్రమాథి మొదలగువారు వానిరథాశ్వములనుం గూల్చుట.

బలవంతుఁడును శూరుఁడునగు విభీషణుఁడు, మదపుటేనుఁగులుంబోలె, నొండొరులతో యుద్ధముసేయందలపడి యొండొరుల *వధింపంగోరి పోరుచున్న యీయిరువురను మొదటఁజూడంగోరి వారలఁజూచి పిదప దానును యుద్ధముసేయుటకై యుద్ధభూమి నగ్రభాగంబున నిలిచెను. అంత నవ్విభీషణుఁడు యుద్ధరంగమున నిలిచి, యప్పటి కొకగొప్పవింటెనిగొని బిట్టుగా నారిసారించి రాక్షసులపై వాఁడిమొనలుగల మేటిబాణములం బ్రయోగించెను. ఆ బాణములు, అగ్నివలె వెలుంగుచు సూటి దప్పక రాక్షసులందఱకి పిడుగులు పెనుగొండలను బ్రద్దలువాపునట్లు వారలను విదారించినవి. రాక్షసోత్తములయిన యవ్విభీషణుని సచివులుగూడ యుద్ధమున శూలములచేతను ఖడ్గములచేతను పట్టిసములచేతను, వీరులగు రాక్షసులను ఖండించిరి. అప్పుడు విభీషణుఁడు తనమంత్రులయిన యారాక్షసులు బలసియుండ, మత్తిల్లి చెలరేఁగుచున్న యేనుఁగుగున్నల నడుమనున్న మదపుటేనుంగువలెఁ జూడనొప్పెను.

* విభీషణుఁడు మొదట తానే యుద్ధముసేయ నుద్యుక్తుఁడయ్యెను, వారలయం దెవఁడు బలాధికుఁడో తెలియం జూడఁగోరి యూరకుండెననియు, పిదప వారు బలమందు సమానులగుటంజూచి తాను రామునికించిత్కారము సేయుటకై యిప్పుడు యుద్ధమున కుద్యుక్తుఁడై నిలిచెననియు భావము.

IV

S. Narayana Iyer

2. 2-15

శ్రీమద్రామాయణము

వచనము

యుద్ధకాండము

ద్వితీయభాగము.

[illegible]



[illegible]

[illegible]

[illegible]

[illegible]

1913.



విజ్ఞాపన.



ఐహికాముష్మికఫలప్రదమై సంసారమరుకాంతారపాంథులకు పాథేయమై ఆధివ్యాధిదుర్వ్యాధులకు భేషజమై సకలచేతనోజ్జీవనకరమై 'పాఠ్యేగేయేచ మధురమ్' అనునట్లు చదువుటకును గానముచేయుటకును మిక్కిలియింపై పరమపవిత్రంబై జన్మవ్యాధిజరామృత్యువులఁ బోఁగొట్టునదై వాంఛితార్థఫలప్రదమై శ్రీవాల్మీకమహర్షిప్రణీతంబైన శ్రీరామాయణమును పారాయణము చేయుటయందు ఆసక్తి గలిగి యుండలేనను నాస్వాదించినంతనే యానందపరవశుండనై యట్లె దానిని పెక్కువేలమంది ఆస్వాదించి ఆనందభరితులగుదురుగాక యని స్వభాషయైన ఆంధ్రమునందు రచియింపుమట్లు పండిత శ్రీమాన్ తి. దేవరాజయ్యగారిని ప్రార్థించితిని. అందులకు వారు నంగీకరించి శ్రీరామచంద్రుని యనుగ్రహమువలన దానిని పట్టాభిషేకపర్యంతము తెనిఁగించి పూర్తిచేసిరి. ఇయ్యది కూడ చాలదాయెను. కన్నడదేశమందును ద్రావిడదేశమందును గల జనులుకూడ శ్రీరామచరితామృతమును పానముచేయవలయునని కోరి పండిత శ్రీమాన్ ఎమ్. టి. అళశింగరాచార్యులవారిని కన్నడమునను, ఆ. వె. నృసింహాచార్యులవారిని అఱవమునను, భాషాంతరము చేయునట్లు ప్రార్థించి వారివలన ఆయాభాషలయందు భాషాంతరీకరణము సాధించి ప్రకటించుచున్నాఁడను. ఇట్లు నాయుద్యమమునకుఁ దోడ్పడిన శ్రీమాన్ తి. దేవరాజయ్యగారికి ప్రమాదీచనామసంవత్సర చైత్రశుద్ధ నవమికిసరియైన 1913 సం॥ ఏప్రిల్, 15, మంగళవారమునాఁడు ఒక బంగారుపతకము (Medal) ను ౧౧౬ రూపాయలను సజ్జనులగోష్ఠిలో సన్మానముగా నొసఁగఁబడెను. ఈ శ్రీరామచరిత్రము చదివెడి ఒక్కొక్క ఆస్తికోత్తమునును, తాను చదివి ఆనందించుటయే గాక, చదువుటకును, వ్రాయుటకును. అర్థమును గ్రహించుటకును, జాలని స్త్రీవృద్ధబాలురకుఁగూడ బోధపఱిచి సమస్తచేతనులు నుద్ధరించి పునరావృత్తిరహితమైన మోక్షమును పొంద నిత్యవిభూతిలో "అహమన్నం అహమన్నాదః" అనియు, "హావు హావు" అనియు సామగానము చేయునట్లు చేయుదురని మనోరథించెను. నా కీలోకమున నుండునంతకు శ్రీరామచరితామృతమును సమస్తజనులచేతను పానము చేయించి "రామా రామా రామఇతి ప్రజానామభవన్ కథాః। రామభూతం జగదభూద్రామే రాజ్యం ప్రశాసతి" అని చెప్పినట్లు రామమయ మగునట్లు ఉపన్యసింతు నని మిక్కిలి వినయపూర్వకముగా ప్రార్థించుచున్నాఁడను.

భాగవతవిధేయుఁడు,

కే. రంగనాథము.

శ్రీరామచన్ద్రపరబ్రహ్మణే నమః.

శ్రీమద్రామాయణసంప్రదాయార్థసంగ్రహము.



శ్లో. శ్రీశైలపూర్ణాద్యతిశేఖరేణ, శ్రుతాన్పురాఽష్టాదశధా ప్రభిన్నాన్ ।
రామాయణార్థాన్ క్రమశః కరోమి, వ్యక్తాన్ శఠారాతిగురూపదిష్టాన్.

అన్నట్లు యతిరాజులు శ్రీశైలపూర్ణులవలన వినినట్టి రామాయణార్థములు పదునెనిమిది. అవి యేవనఁగా:—

(1) ఈరామాయణప్రబంధము 'ప్రాయేణ పూర్వభాగార్థో ధర్మశాస్త్రేణ కథ్యతే। ఇతిహాసపురాణాభ్యాం వేదాన్తార్థః ప్రకాశ్యతే' అనువచనముంబట్టి యితిహాసమగుటచే వేదోపబృంహణరూపమగుటవలన వేదాంతార్థమును విస్తరించి తెలుపుచున్నది. అందు 'యతో వా ఇమాని భూతాని జాయన్తే యేనజాతాని జీవన్తి యత్ప్రయన్త్యభిసంవిశన్తి . తద్విజిజ్ఞాసస్వ . తద్బ్రహ్మ' అని శ్రుతి జిజ్ఞాస్యమగు బ్రహ్మమును జగజ్జన్మాదికారణముగాఁ బ్రతిపాదించుచున్నది. జగజ్జన్మాదికారణ మగునా బ్రహ్మము విష్ణువా? లేక రుద్రాదులలో నొకరా? అని తెలియఁగోరఁగా రాముఁడై యవతరించినవిష్ణువే వేదాంతవేద్యం బయినయాపరబ్రహ్మమని యిందు చెప్పఁబడుచున్నది. 'ఉపక్రమోపసంహారావభ్యాసోఽపూర్వతాఫలమ్ । అర్థవాదోపపత్తీచ లిఙ్గం తాత్పర్యనిర్ణయే' 'ఉపక్రమము, ఉపసంహారము, అభ్యాసము, అపూర్వత, ఫలము. అర్థవాదము, ఉపపత్తి. అని తాత్పర్యమున కాఱువిధము లయినలింగములు గలవు. ఆయాఱువిధములు నిందుఁగలిగియున్నవి. ఎట్లన, ఉపక్రమమందు 'కోన్వస్మిన్ సాంప్రతం లోకే' ఇత్యాదులచే 'వేదాంతోదితసకలగుణసంపన్నుఁడగువాఁడు విష్ణువా? లేక బ్రహ్మాదులం దొకఁడా'? అని వాల్మీకి యడుగఁగా నారదుఁడు 'ఇక్ష్వాకువంశప్రభవో రామః' ఇత్యాదులచే రాముఁడయి యవతరించినవిష్ణువే వేదాంతోక్తసకలగుణసంపన్నుఁ డని చెప్పెను. ఉపసంహారమునందును జతుర్ముఖుఁడగుబ్రహ్మ 'తవాహంపూర్వకేభావే పుత్త్రః పరపురంజయ । సంక్షిప్య చ పురాలోకాన్మాయయా స్వయమేవహి। మహార్ణవే శయానోఽప్సుమాం త్వం పూర్వమజీజనః । పద్మే దివ్యేఽర్కసంకాశే నాభ్యాముత్పాద్య మామపి । ప్రాజాపత్యం త్వయా కర్మ సర్వం మయి నివేశితమ్' అనెను. దీనిచే సర్వజగత్కారణుఁ డగు ప్రజాపతికిని జనకుఁ డగుటచే సకలజగత్కారణ మగుబ్రహ్మము విష్ణువే యని చెప్పఁబడినదయ్యె. అభ్యాసముగూడ నావిష్ణువునకే చూపట్టుచున్నది. బాలకాండమందు 'ఏతస్మిన్నన్తరే విష్ణురుపయాతో మహాద్యుతిః శఙ్ఖచక్రగదాపాణిః పీతవాసా జగత్పతిః' అని జగత్కారణత్వము చెప్పఁబడెను.

అటుమీఁద దేవతలు 'త్వం గతిః పరమా దేవ సర్వేషాం నః పరన్తప' అని తనుకెల్ల ప
రమగతిగాఁ జెప్పిరి. దీనిచే పరత్వమునకుమాత్రమే కల సర్వశరణ్యత్వము చెప్పఁబడె
ను. అవ్వల, 'తతో దేవర్షిగన్ధర్వాః ససురుద్రాస్సాప్సరోగణాః । స్తుతిభిర్దివ్యరూపాభి
స్తుష్టువుర్మధుసూదనమ్' అని దేవర్షిగంధర్వాదులు స్తుతిచేయుటను జెప్పు
టచే సర్వస్తుత్యత్వము చెప్పఁబడినదయ్యె. అంత విశ్వామిత్రుఁడు 'వేదా
హమేతం పురుషం మహాన్తమ్ । తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి । య
జ్ఞేన దానేన తపసానాశకేన' ఇత్యాదిశ్రుతియందుఁ జెప్పఁబడినరీతినే 'అహం వేద్మి
మహాత్మానం రామం సత్యపరాక్రమమ్ । వసిష్ఠోఽపి మహాతేజా యే చేమే తపసి స్థి
తాః' అని యతఁడు మహాపురుషుండనియు తపోబలము లేక నతనిని దెలియుట కష్టమ
నియుఁ జెప్పెను. సీతావివాహమున వసిష్ఠుఁడును 'అవ్యక్తప్రభవో బ్రహ్మా శాశ్వతో
నిత్య అవ్యయః । తస్మాన్మరీచి స్సంజజ్ఞే మరీచేః కాశ్యప స్సుతః' అని బ్రహ్మాదులందఱికి
నన్నింటికిని మూలకారణముగాఁ బ్రకటించినాఁడు. పరశురాముఁడును 'అధికం మే
నిరే విష్ణుం దేవాస్సర్షిగణా స్తదా' అని దేవతలందఱును విష్ణు నధికునిఁగాఁ దలంచిరను
టచే నతనిసర్వాధికత్వమును నిదర్శించినాఁడు. అయోధ్యాకాండమున 'స హి దేవై
రుదీర్ణస్య రావణస్య వధార్థిభిః । అర్థితో మానుషే లోకే జజ్ఞే విష్ణు స్సనాతనః' అని య
తనిసనాతనత్వము చెప్పఁబడెను. అటుమీఁద 'ఆకాశప్రభవో బ్రహ్మా శాశ్వతో నిత్య
అవ్యయః' అనుచో బ్రహ్మదేవుని నాకాశమువలనఁ బుట్టినవాఁడని విష్ణువు నాకాశశబ్ద
ముచే నిర్దేశించుటవలన నతని స్వయంప్రకాశత్వమును వ్యాపకత్వమును జెప్పఁబడినవి.
ఆరణ్యకాండమున మారీచుఁడు 'అప్రమేయం హి తత్తేజో యస్య సా జనకాత్మజా' యని
యతని తేజము నప్రమేయమైనదిగాఁ జెప్పుటచే నతఁడు పరిచ్ఛేదాతీతమహిమ గల
వాఁడగుట చెప్పఁబడెను. కిష్కింధాకాండమున తార 'నివాసవృక్ష స్సాధూనా మా
పన్నానాం పరా గతిః । ఆర్తానాం సంశ్రయశ్చైవ యశస శ్చైకభాజనమ్ । జ్ఞానవి
జ్ఞానసంపన్నో నిదేశే నిరతః పితుః । ధాతూనా మివ శైలేన్ద్రో గుణానా మాకరో మ
హాన్ । త్వ మప్రమేయశ్చ దురాసదశ్చ జితేన్ద్రియశ్చోత్తమధార్మికశ్చ । అక్షయ్య
కీర్తిశ్చ విచక్షణశ్చ క్షితిక్షమావాన్ క్షతజోపమాక్షః' అని చెప్పినది. దీనిచే,
జ్ఞానందాది సమస్తకల్యాణగుణాకరత్వము చెప్పఁబడినది. సుందరకాండమున
'బ్రహ్మా స్వయంభూ శ్చతురాననో వా రుద్ర స్త్రినేత్ర స్త్రిపురాన్తకో వా । ఇ
న్ద్రో మహేన్ద్ర స్సురనాయకో వా త్రాతుం న శక్తా యుధి రామవధ్యమ్' అని సర్వ
సంహారకత్వము చూపఁబడెను. 'కిం వైష్ణవం వా కపిరూపమేత్య రక్షోవినాశాయ ప
రం సుతేజః । అనన్త మవ్యక్త మచిన్త్య మేకం స్వమాయయా సాంప్రత మాగతం వా'
అని చెప్పఁబడినది. ఇట రెండవ 'వా' కారము అవధారణార్థకము. ఈశ్లోకముచే అనన్త
రూపత్వము చెప్పఁబడెను. యుద్ధకాండమున విష్ణువే జగత్కారణమగుట యెట్లు ఇత
రులకుఁగూడ 'హిరణ్యగర్భ స్సమవర్తతాగ్రే । యదా తమ స్తన్న దివా న రాత్రి । ర్న

స న్నచాస చ్ఛివ ఏవ కేవలః। ఇన్ద్రో మాయాభిః పురురూప ఈయతే' ఇత్యాదులచే
జగత్కారణత్వ మున్నదని శ్రుతి చెప్పుచున్నదేయని యాశంకించి వారందఱికంటె
విష్ణువే శ్రేష్ఠః డని ప్రతిపాదించుటంబట్టి హిరణ్యగర్భ, శివ, ఇంద్రాదిశబ్దములు,
సత్, బ్రహ్మ, ఆత్మ, శబ్దములవలె విష్ణుపరములే యగు ననెడియభిప్రాయముతో
'వ్యక్తమేవ మహాయోగీ పరమాత్మా సనాతనః। అనాదిమధ్యనిధనో మహతః పర
మో మహాన్। తమసః పరమో ధాతా శఙ్ఖచక్రగదాధరః। శ్రీవత్సవక్షా నిత్యశ్రీ
రజయ్యశ్శాశ్వతో ధ్రువః' అని చెప్పఁబడెను. దీనిచేతను నతఁడు పరమాత్ముఁడ
గుట శ్రీపతియగుట మొదలగునవి చెప్పఁబడెను. అటమీఁద 'భవాన్నారా
యణో దేవ శ్శ్రీమాన్ చక్రాయుధో విభుః। ఏకశృఙ్గో వరాహ స్త్వం భూతభవ్యసప
త్నజిత్' ఇత్యాదులు చెప్పఁబడెను దీనిచే నతఁడు నారాయణశబ్దవాచ్యుఁ డగుట
చెప్పఁబడెను. అపూర్వమనఁగా ప్రమాణాంతరముచే ప్రాప్తింప కుండుట. పరత్వ
మునకు విష్ణుత్వము(అనఁగా పరుఁడు విష్ణుఁ డగుట) శ్రుతి తప్పఁ దక్కిన ప్రమాణముల
చేఁదెలియుట శక్యముగాదుగదా. ఫలము భగవంతునితోడిసాలోక్యాదులని కడపట
సువ్యక్త మయ్యెడిని. అర్థవాదము ఉపపత్తియు బాలకాండమునఁ జూపఁబడినవి.
ఎట్లన 'ఇమే ద్వే ధనుషీ శ్రేష్ఠే.' 'ఈ రెండువిండ్లు శ్రేష్ఠములయినవి' అని యర్థవాద
ము చెప్పి. 'జృమ్భితం తద్ధను ర్దృష్ట్వా శైవం విష్ణుపరాక్రమైః। అధికం మేనిరే విష్ణుం
దేవాస్సర్షిగణాస్తదా' ఇత్యాదులచే బ్రహ్మ మొదలుగాఁగల దేవతలును ఋషిగణ
ములును నెక్కువతక్కువల విచారించి విష్ణురుద్రులలోపల విష్ణువేయధికుఁడని నిర్ణ
యించిరని చెప్పుటచే ఉపపత్తి చెప్పఁబడినదయ్యె. 'మేనిరే' 'తలంచిరి' అని చెప్పు
టంబట్టి 'మహాసూంతఁడని వారు వరమిచ్చుటచేఁ గలిగిన యాధిక్య' మని చెప్ప
రాదు. అట్లైన యపుడు రుద్రునకుఁ గోపము కలుగుట కుపపత్తి లేదు. 'ధనూరుద్ర
స్తుసంక్రుద్ధః' అని రుద్రునకుఁ గోపముకలిగినట్లుగదా చెప్పఁబడియున్నది. బ్రహ్మాదు
లవరముచే విష్ణువున కాధిక్యము కలిగెనేని రుద్రున కేకోపము కలుగవలసినది లేదు.
మఱియు నగస్త్యాశ్రమమున 'సత్ర బ్రహ్మణః స్థానం విష్ణోః స్థానం తథైవ చ। అగ్నేః
స్థానం మహేన్ద్రస్య స్థానం చైవ వివస్వతః। సోమస్థానం భగస్థానం స్థానం కౌబేరమే
వ చ' ఇత్యాదులచే బ్రహ్మాదు లగస్త్యుని కుపాస్యు లగుటను జెప్పి రుద్రుఁడు నట్లె యు
పాస్యుఁడగుటను జెప్పమింబట్టి యపూజ్యుఁడగుటఁ జెప్పఁబడుచున్నది. ఇవి యగస్త్యునిఁ
బూజించువారయినబ్రహ్మాదులస్థానములే కాని అగస్త్యునిచేఁ బూజింపఁబడువారి
స్థానములుకావు అని చెప్పఁదగదు. ఏలన బ్రహ్మాదు లగస్త్యునిఁ బూజించుట సంభ
వింపదు. 'అత్ర దేవా స్సగన్ధర్వాస్సిద్ధాశ్చ పరమర్షయః। అగస్త్యం నియతాహారం
సతతం పర్యుపాసతే' అనుట బ్రహ్మాదులు తప్పఁ దక్కిన కేవలదేవతలే యగస్త్యునిఁ
బూజించునట్లు చెప్పఁబడినది. మఱియు నొకగృహస్థునిగృహమందు దేవాలయ
ముండినయెడ గృహస్థుఁడే దానిపూజకుఁడని స్వారసముగా తెలియనగుచున్నది. అట్లె

యిందును గ్రాహ్యము. కాన మఱియొకవిధముగాఁ జెప్పుటకు (అనఁగా నగస్త్యుఁడు బ్రహ్మాదిపూజకుఁడుగా నుండఁగా బ్రహ్మాదు లగస్త్యపూజకులుగా నున్నారని చెప్పుటకు) నయితిలేదు. ఇంతేకాక దక్షయజ్ఞవధమున 'యస్మాద్భాగార్థినో భాగః కల్పితో నైవమేసురాః । వరాఙ్గాణి మహార్హాణి ధనుషా శాతయామివః' అని రుద్రునకు యజ్ఞభాగమును గల్పింపనందున నపూజ్యుఁడగుటంబట్టి యిందు నతనికి స్థానము నిర్దేశింపఁబడదయ్యె. విష్ణువు పరదేవతయగునేని యపుడతఁడు రాముఁడుగా జనించుటెట్లు? జన్మమెత్తుట వికారశూన్యుఁడగు పరదైవమునకుఁ జెల్లదేయన్నచో 'అజాయమానోబహుధావిజాయతే' అన్నరీతిని లోకమునను గ్రహించుకొఱకు జన్మరహితుఁడయ్యు స్వేచ్ఛచేనట్లు జన్మించుచున్నాఁడని గ్రహించినచో ప్రశ్నమునకవకాశముండదు. అట్టిపరదైవమునకే చెల్లునట్టి మోక్షప్రదత్వమును 'యాగతిర్యజ్ఞశీలానామాహితాగ్నేశ్చయాగతిః। అపరావర్తినాం యాచ యాచ భూమిప్రదాయినామ్। మయాత్వంసమనుజ్ఞాతో గచ్ఛలోకాననుత్తమాన్' అనియిట నుత్తములోకముల నాయనుజ్ఞచేఁ బొందుమనుటచేఁ జెప్పబడినదయ్యె. ఇట అపరావర్తిత్వ మనఁగా పునరావృత్తిశూన్యత్వము అనఁగాముక్తి 'నచపునరావర్తతే' అనిశ్రుతి. అపరావర్తియనుటచే యుద్ధమునుండి పాఱిపోకుండుట చెప్పంబడినదని చెప్పవలనుగాదు. జటాయువు యుద్ధమునుండి పాఱిపోకుండుట యతనివలననే సిద్ధించినది కాని రామునివలనఁగాదు. కాన దానికి ఫల మతఁడే సంపాదించుకొనియుండుటచే రాముఁడు తానై యనుగ్రహించి యియ్యవలసినదిలేదు. కాన యాయర్థము చెప్పఁబోసఁగదు. కాఁబట్టి యజ్ఞాదిఫలములకు నెల్ల యగుముక్తిని బొందుమనియర్థము. కావుననే నృసింహపురాణమందు 'మత్కృతే నిధనం యస్మాత్త్వయా ప్రాప్తం ద్విజోత్తమ। తస్మాత్త్వం మత్ప్రసాదేన విష్ణులోకమవాప్స్యసి' అని విష్ణులోకమును(అనఁగాముక్తిని)బొందునట్లు చెప్పఁబడియున్నది. ఇట్లు ఉపక్రమము మొదలయిన యాఱువిధములగు తాత్పర్యలింగములచే వేదాన్తవేద్యమగు పరతత్త్వము విష్ణువేయని శ్రీరామాయణముచే విస్తరించి ప్రతిపాదింపఁబడుచున్నది. ఇట్లే కడపట బ్రహ్మయు 'అస్యాః పరిషదో మధ్యే యద్బ్రవీమి నిబోధతత్ । ఏతదేవహి కావ్యం తే కావ్యానాముత్తమం శ్రుతమ్ । సర్వం విస్తరతో రాజన్ వ్యాఖ్యాస్యతి నసంశయః । ఆదికావ్యమిదం రామత్వయి సర్వం ప్రతిష్ఠితమ్ । నహ్యన్యోఽర్హతి కావ్యానాం యశోభాగ్రాఘవాదృతే' అని యీరామాయణకావ్యమే కావ్యములందుత్తమమయినదనియు నాదికావ్యమనియు నదియంతయు రామునియందే నెలకొనియున్నదనియు కావ్యములవలనియశస్సును బొందునట్టిరాఘవుఁడు తప్ప మఱొక్కఁడు దీనిని బొంద నర్హుఁడుగాఁడనియుఁ జెప్పెను. ఇట్లుండఁగా నెవఁడేని యీరామాయణము వ్యంజనావృత్తిచే శివపరమయినదని చెప్పునేనియది యుపహాస్యమేయగును. 'నహ్యన్యోర్హతి' అని నిషేధింపఁబడిన రుద్రుఁడు రామాయణమునకుఁ బ్రతిపాద్యమగు వస్తుకోటిలో నంతర్భవించినాఁడని చెప్పుట కేవలము బాలిశునివదరు

మాటయే యగును. రాముఁడు సూర్యోపస్థాపనాదికము చేయుటయంతయు విశ్వా
మిత్రాదుల నుపాసించుటంబోలె మనుష్యభావన ననుసరించి చేసినట్లు తెలియునది.
నిగమమేమనఁగా 'శ్రీవిష్ణోః ప్రథమే కాణ్డే జగజ్జననహేతుతా। ద్వితీయే స్థితిహేతుత్వం
తృతీయే మోక్షదాయితా। చతుర్థే గుణసంపత్తిః పఞ్చమే సర్వహన్తృతా। షష్ఠే
వేదాన్తవేద్యత్వం సప్తమే స్రష్టృహేతుతా॥ ఏవం విష్ణుః పరంతత్త్వం రామాత్మేతి సుని
శ్చితమ్,' శ్రీవిష్ణునకు ప్రథమకాండమందు జగజ్జననమునకు హేతువగుటయు, ద్వితీయ
మున దానిస్థితికి హేతువగుటయు, తృతీయమున మోక్షప్రదుండగుటయు, చతుర్థమున
గుణసంపత్తియు, పంచమమున సర్వసంహారకుఁడగుటయు షష్ఠమున వేదాన్తవేద్యుండ
గుటయు సప్తమమున స్రష్టకు హేతువగుటయుఁ జెప్పఁబడినది. ఇట్లు పరతత్త్వ మగు
విష్ణువే రాముఁ డయ్యెనని చక్కఁగా నిశ్చయింపఁబడినది. ఇది యొకయర్థము.

(2) వాల్మీకి ఇటువంటిపరతత్త్వము ఏయుపాయముచే ప్రాప్య మగును?
అని తెలియఁగోరఁగా తత్ప్రాప్తికి నుపాయమయిన శరణాగతిని 'యో బ్రహ్మాణం
విదధాతి పూర్వం యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై। తగ్ హ దేవ మాత్మబుద్ధిప్రసాదం
ముముక్షుర్వై శరణ మహం ప్రపద్యే' అనెడిశరణాగతిశ్రుతి నుపబృంహణము
సేయుచు, ఈరామాయణమం దుపక్రమము మొద లుపసంహారమువఱకు ననేకాధి
కారులకుఁ గలిగిన యాయాఫలవిశేషములను మొదలగువానిని బ్రదర్శించుమూలము
న నఖిలఫలసాధన మయినదిగా దానిని బ్రతిపాదించుచున్నాఁడు. ఎట్లన, ఉపక్రమమం
దు 'ఏతస్మిన్నన్తరే విష్ణురుపయాతో మహాద్యుతిః। శఙ్ఖచక్రగదాపాణిః పీతవాసా జగత్ప
తిః' అని సర్వశేషి యగు సర్వేశ్వరుఁడు 'రక్షింపుమా' యని తన్నితరు లపేక్షింతురా
యని యెదురుచూచుచు నట్టిరక్షణసమయము లభించిన దని సంతోషమున మఱింత
యౌజ్జ్వల్యము పొడసూప రక్షణోపకరణము లగు చక్రాదులతోడ సన్నద్ధుఁడై వచ్చి
దేవతలకడ నిలిచెను. అపుడు దేవగంధర్వయక్షులును 'తతస్త్వాం శరణాగతాః'
అని రావణవధ మనెడిలాభమునుగోరి దేవజాతీయులందఱును శరణాగతిఁ గావించి ర
ని చెప్పఁబడియున్నది. పిదప త్రిశంకు శునశ్శేఫాది వృత్తాంతములందు విశ్వామి
త్రాదులవ్యాపారవిశేషములను జెప్పి శరణాగతరక్షణము పరమధర్మమనియు సమ
ర్థుఁడును కారుణికుఁడు నగువానిని శరణుఁ జొచ్చుటకుఁ దప్పక ఫలము కలిగియే తీఱు న
నియుఁ బ్రదర్శింపఁబడెను. పిదప 'సభ్రాతుశ్చరణౌ గాఢం నిపీడ్య రఘునన్దనః। సీతామువా
చాతియశాః రాఘవం చ మహావ్రతమ్' అని లక్ష్మణుఁడు రాముని పాదములఁ గట్టిగాఁ బట్టు
కొని సీతాదేవిని జూచి చెప్పెననుటచే పురుషకారపురస్కారమును ముందిడుకొని శర
ణాగతి చేయవలయునని చెప్పఁబడెను. పిదప భరతుఁడు 'శిశ్యే పురస్తాచ్ఛాలాయాం యా
వన్మే న ప్రసీదతి' అని రామాభిషేక మనెడిఫలముకొఱకు శరణవరణమును జేసినాఁ
డు. ఇట రావణవధమునకై దేవతలు చేసిన ప్రపత్తికి (అనఁగా శరణాగతికి) ఫలమొసం
గుటకై నగరమునుండి బయలు వెడలినవాఁడగుటంబట్టి యిపుడు రాముఁడు తనకుఁ బ్రతి

నిధియగు పాదుకల నొసంగి భరతుని శరణాగతిని సఫలము చేసి పిదప దేవగణములమ
నోరథమును రావణాదివధముచేఁ బూరించినయనంతరము, తనకు నభిషేకము చేసి
కొన్నాఁడు. కాఁబట్టి శరణాగతికి వైఫల్యము కల దనియాక్షేపింపరాదు. పిమ్మట దండ
కారణ్యమున వసించు మును లందలివిరోధులను నిరసించుటకై 'తేవయం భవతా
రక్ష్యా భవద్విషయవాసినః। నగరస్థో వనస్థో వా త్వం నో రాజా జనేశ్వరః' అని శరణా
గతి ననుష్ఠించిరి. ఇట కోసలజనపదవాసులకుంబోలె మునులకును భగవద్దేశవాసమే
శరణాగతి. తదనంతరము 'సపిత్రా చ పరిత్యక్తస్సురైశ్చ సమహర్షిభిః। త్రీన్ లోకాన్ సంప
రిక్రమ్య త మేవ శరణంగతః। స తం నిపతితం భూమౌ శరణ్యశ్శరణాగతమ్। వధార్హమపి
కాకుత్స్థః కృపయా పర్యపాలయత్' అని రాముని ముంగల నేలం బడిన కాకాసుర
వృత్తాంతమున మ్రోలఁ బడుటయే శరణాగతి యని ప్రదర్శింపఁబడెను. పిదప సుగ్రీ
వవృత్తాంతమున 'కృతాపరాధస్య హి తే నాన్యత్పశ్యామ్యహం క్షమమ్। అన్తరేణా
ఞ్జలిం బద్ధ్వా లక్ష్మణస్య ప్రసాదనాత్' అని యంజలిబంధమును జెప్పుటచే శరణా
గతి యంజలిరూపముగఁ జెప్పఁబడెను. పిదప సీత రావణునిఁ గూర్చి చెప్పినవాక్య
మున 'మిత్రమౌపయికం కర్తుం రామః స్థానం పరీప్సతా। వధం చానిచ్ఛతా ఘోరం
త్వయాసౌ పురుషర్షభః॥ విదితస్స హి ధర్మజ్ఞః శరణాగతవత్సలః। తేన మైత్రీ భవతు తే
యది జీవితు మిచ్ఛసి' అని రామునితోడి మైత్రి గలిగియుండుటను జెప్పుటచే ఆనుకూ
ల్యమే శరణాగతి యని బోధింపఁబడినదయ్యె. అటమీఁద విభీషణుఁడు 'సోఽహం
పరుషితస్తేన దాసవచ్చావమానితః। త్యక్త్వా పుత్రాంశ్చ దారాంశ్చ రాఘవం శర
ణంగతః' అని చేసినశరణాగతి విరోధులను బరిత్యజించి చేయంబడినదిగాఁ జెప్పఁబడి
నది. 'తత స్సాగరవేలాయాం దర్భా నాస్తీర్య రాఘవః। అఞ్జలిం ప్రాఙ్ముఖః కృత్వా
ప్రతిశిశ్యే మహోదధేః' అను రామశరణాగతిచే యోగ్యుని కయోగ్యత వెద
కరాదనియు నయోగ్యునికి యోగ్యత లేదనియుఁ జెప్పఁబడెను. అశుచిభూత
మయిన లంకనుండి బయలువెడలునంతమాత్రమే కద విభీషణుఁడు శరణము
వరించినది. రామశరణాగతి, సమర్థుఁ డగు కారుణికుని గుఱించి చేయంబడమిచే, దా
నికి ఫలము లేదయ్యె నందురు. మీఁద 'అభియాచామ వైదేహీ మేతద్ధి మమరోచ
తే। రాఘవాద్ధి భయం ఘోరం రాక్షసానా ముపస్థితమ్' అని సీతకుఁ గాపున్నరాక్ష
సస్త్రీలకుఁ ద్రిజట చెప్పినమాటకు వారనుమతించినంతమాత్రమున నారాక్షసస్త్రీల
నందఱను హనుమంతునివలనిభయమునుండి రక్షించునదగునని చెప్పుటచే వేఱొకని
విషయమందు వేఱొకఁడు చేయు శరణాగతికూడ ఫలవంతమగునని నిదర్శింపఁబడెను.
విభీషణుని శరణాగతిచేత నే యతని మంత్రులకుఁ గూడ రక్షణము గలుగుటంబట్టి శరణా
గతుని సంబంధించినవారుకూడ భగవత్కటాక్షమునకుఁ బాత్రులగుదురని నిర్ణయిం
పఁబడెను. ఇట్లే యితరత్రను దెలియునది. ఇట్లు వక్రమము మొదలుగా నుపసంహా

రము వఱకుఁ బ్రతిపాదింపఁబడినశరణాగతియే సర్వఫలప్రద మయినది. అదియే ము క్తికిఁగూడ హేతువని చెప్పఁబడెను.

(8) ఈ యుపాయమునకుఁ బ్రాప్యము భగవత్ప్రీతిపూర్వక మయిన కైంకర్యమే యని రామాయణముచేఁ బ్రతిపాదింపఁ బడుచున్నది. ఎట్లన, ఉప క్రమమందు దేవజాతీయులశరణాగతికి రామకైంకర్యము ప్రధానఫలముగా చె ప్పఁబడుచున్నది. ఏలన, వారల నప్సరసలు మొదలగు వారియందవతరించి రాము ననువర్తించుమన ట్లుపదేశము చేయఁబడినది. దీనింబట్టి వారియవతారములకు రామ (అనఁగా భగవత్) కైంకర్యమే ప్రధానమగుఫలము; రావణవధము ఆనుషం గికఫలము. లక్ష్మణుఁడును, ప్రపత్తిచేసి 'అహం సర్వం కరిష్యామి జాగ్రతస్స్వ పతశ్చతే । భవాంస్తుసహ వైదేహ్యా గిరిసానుషురంస్యతే' అని చెప్పినాఁడు. దీనిచే సర్వదేశ సర్వకాల సర్వావస్థోచితమగు సర్వవిధకైంకర్యము ఫలమని వ్యం జిత మయినది. భరతుఁడును రామకైంకర్యముకొఱకే యతనియభిషేకమును బ్రా ర్థించి మొదటఁ బాదుకాకైంకర్యము తొడంగి యాక్రమమునఁ దాను గోరినరామ కైంకర్యమును లభించినవాఁ డయ్యె. దండకారణ్యవాసు లగుమునులశరణాగతికిని వాచికాదిరూపమయినకైంకర్యమే ఫలమని తెలియుచున్నది. 'తేతం సోమ మివోద్య న్తం దృష్ట్వావై ధర్మచారిణః। మఙ్గళాని ప్రయుఞ్జానాః ప్రత్యగృహ్ణన్ దృఢవ్రతాః' అనుటవలన మంగళములను ప్రయోగించుటయె వాచికకైంకర్యమని తెలియునది. సుగ్రీవవిభీషణాదులప్రపత్తికిని ముఖ్యమగుఫలము కైంకర్యమే. తక్కినవి యాను షంగికమని స్పష్టము. 'అథహరివరనాథః ప్రాప్యసంగ్రామకీర్తిం నిశిచరపతిమాజౌ యోజయిత్వా శ్రమేణ । గగన మతివిశాలం లఙ్ఘయిత్వార్కసూనుః । హరివరగ ణమధ్యే రామపార్శ్వం జగామ॥' అని సుగ్రీవునిఁగూర్చి చెప్పుటంబట్టియు 'పరిత్యక్తా మయాలఙ్కా మిత్రాణిచ ధనానిచ । భవద్గతం మేరాజ్యం జీవితంచ సుఖానిచ' అన్న విభీషణ వాక్యములంబట్టియు వారికిఁ గైంకర్యమే ఫలమని తెలియుచున్నది. ప్రాణార్థి యగు కాకికిఁ బ్రాణము నొసంగుటచే దానిప్రపత్తి సఫలము. అసత్స్వభావ ముగల యది మరలనట్లు దుర్మార్గమందుఁ బ్రవర్తింపకుండుఁ గాక యని శిక్షించు రూపమున ననుగ్రహము చూపుకొఱకు నొకకన్ను హరించుటతో నస్త్రము ను నివర్తింపఁజేసెను. ఇది, పరశురామునిగుఱించి వైచినయస్త్రము నతఁడు ప్రతికూలుఁడై యుండుటను మానినంత, నతఁడుకోరిన విరోధులగు సుకృతము లందుఁ బ్రయోగించినట్లును, సముద్రముపయి వేయఁగియుకొన్న యస్త్రమును నతఁ డనుతాపము నొంది శరణుఁజొరఁగానే 'ద్వేషించువారియందు దాశ్రితులపాపకృత్య మును జొనుపు' ననెడి న్యాయమున నతనికి విరోధు లయినయసురులయందుఁ బ్ర యోగించినట్లును, తెలియునది. రాముఁడు సముద్రునిగుఱించి చేసినశరణాగతి ఆకిం

చన్యము అనన్యగతిత్వమనెడి యధికారములు లేకయే చేయఁబడుటంబట్టి అల్ప
జ్ఞుఁడు నల్పశక్తియు నగువానిగుఱించి చేయంబడుటంబట్టియు విఫలమయినదని
చింతించునది. 'సముద్రం రాఘవో రాజా శరణం గన్తుమర్హతి' అని విభీషణుఁడు
రామునితో సముద్రుని శరణుఁజొరుమని చెప్పెనుగదా. తనశరణాగతికి ఫలము కలుగు
టను జూచి యట్లు చెప్పినాఁడని తెలియునది. కాఁబట్టి యీ ప్రకారము చేత,శరణాగతికి
దేశ,కాల,అధికారి,ఫల,నియమము లేకపోయినను విషయనియమ మున్నదని చెప్పఁబ
డినదయ్యె. ఈప్రపత్తి యీ ప్రబంధమునఁ బ్రధానమయినదిగాఁ బ్రతిపాదింపఁబడు
చున్నది. కాఁబట్టియే శ్రీరామాయణము దీర్ఘశరణాగతియని లోకవార్త.శరణాగతి
కుపయుక్తముగా నితరము లయినయర్థములిందు ప్రతిపాదింపఁబడుచున్నవని తెలి
యునది.ఎట్లన, సమర్థుఁడును గారుణికుఁడును సుశీలుఁడు నయినవానినిగుఱించినశరణా
గతి, ఫలము నిచ్చునది.అందు రుద్రధనుర్భంగము పరశురామజయము, సాలభేదనము
సముద్రబాధనము మొదలయినవి పూర్వోక్త మయినపరత్వమును బ్రతిపాదించుచు
న్నవి గావున వానిచే సామర్థ్యమును సర్వజ్ఞత్వాదికమును జెప్పఁబడినవి. సీతావి
యోగకాలమందు జరిగినవృత్తాంతవిశేషములచే పరమకారుణికత్వమును; గుహుని
తోను శబరితోను సుగ్రీవాదులతోను దట్టమయిన సంశ్లేషముచే సౌశీల్యమును;
విశ్వామిత్రయజ్ఞమును గాచుట, దండకారణ్యవాసు లగుమునిజనులను రక్షించుట,
రావణబాధితు లయినయింద్రాదిసకలదేవగణములను బరిపాలించుట యనువీనిచే
తను తన జనపదములందలిజనులకు తనసౌందర్యశీలాదులచేఁ బ్రీతి గలిగించి
తనసాక్షాదవతారమునకుఁ బ్రయోజన మైనదియు తనపదమును బ్రాపించునుపాయ
మయినదియు నగుమోక్షము నొసఁగుటచేతను సర్వాత్మకత్వమును; జెప్పఁబడిన
వయ్యె. కాఁబట్టి సమర్థుఁడును పరమకారుణికుండును సుశీలుఁడు నగు భగవంతుని గు
ఱించిన ప్రపత్తి సకలఫలసాధన మగునదయ్యె, అధికారివిశేషముచే నపేక్షింపఁబ
డిన యర్థానికి భగవత్ప్రాప్తిపూర్వక మగుతత్కైంకర్య మనెడిమోక్షమే
ముఖ్య మయినఫలము; ఫలాంతరము లానుషంగికము లనుట స్పష్టము. ఇట్లి
యుంతటను దెలియునది.

(4) ఈప్రపత్తి పురుషకారము లేక ఫలము కలిగింపదనెడి యీయర్థ మీగ్రం
థమునఁ బ్రధానమైనదిగాఁ బ్రతిపాదింపఁబడుచున్నది. 'సీతాయాశ్చరితం మహత్'
అని పురుషకారభూత యగుసీతాదేవి మహాచరిత్రముగాఁగదా యిది చెప్పఁబడినది.
ఆదేవియొక్క మూఁడువిశ్లేషములచే వరుసగాఁ గృపయు పారతంత్ర్యమును అన
న్యార్హత్వము ననెడిపురుషకారధర్మములు ప్రతిపాదింపఁబడినవి ఆమెసన్నిధానము
చే కాకమునకుఁ దల దక్కెను. అది లేనందున రావణునకుఁ దలలు దక్కవయ్యెను.
విభీషణుఁడును 'నివేదయత మాం క్షిప్రం విభీషణ ముపస్థితమ్' అని తన్ను రామునకుఁ
దెలుపునట్లు వానరులను వేఁడుటచే ఘటకమూలముననే రామశరణమును వరిం

చెను. రాముఁడును, 'ఆనయైనం హరిశ్రేష్ఠ' అని ఘటకమూలముననే విభీషణుని విషయీకరించెను. ఇట్లు సుగ్రీవుఁడును రామభక్తుఁడగుహనుమంతునిమూలము ననే రాముని శరణముఁ బొందె నని యే తెలియునది.

(5) ఇటువంటియుపాయమున కధికారి యగువాని స్వరూపమును శేషత్వ మును పారతంత్ర్యమును.

అందు శేషత్వము 'అహమస్యావరో భ్రాతా గుణైర్దాస్యముపాగతః । కురుష్వ మా మనుచరం వైధర్మ్యం నేహ విద్యతే। కృతార్థోఽహం భవిష్యామి తవచార్థః ప్రకల్పతే।' ఇత్యాదులందలి దాస్యత్వము అనుచరత్వము మొదలగు లక్ష్మణుని యాచారముచేతఁ బ్రకాశింపఁజేయఁబడినది.

(6) భరతునిమూలమున భగవత్పారతంత్ర్యము ప్రకటింపఁబడినది 'విలలాప సభామధ్యే జగర్హే చ పురోహితమ్ । రాజ్యం చాహం చ రామస్య ధర్మం వక్తుమిహార్హసి' అను నివి మొదలు 'సర్వాత్మనా పర్యనునీయమానో యదా న సౌమిత్రిరుపైతి యోగమ్। నియుజ్యమానో భువి యౌవరాజ్యే తతోఽభ్యషిఞ్చద్భరతం మహాత్మా' అనువఱకును భరతుని పారతంత్ర్యము ప్రకటింపఁబడినది.

(7) శత్రుఘ్నునివ్యాపారముచే భాగవతపారతంత్ర్యము ప్రకాశితమైనది. 'గచ్ఛతా మాతులకులం భరతేన తదానఘః । శత్రుఘ్నో నిత్యశత్రుఘ్నః నీతః ప్రీతిపురస్కృతః' ఇత్యాదులచే నిది చెప్పఁబడినది.

(8) ఈయధికారికి జ్ఞాతవ్యము అర్థపంచక మనుచుఁ జెప్పఁబడినది. 'ప్రాప్యస్య బ్రహ్మణో రూపం ప్రాప్తుశ్చ ప్రత్యగాత్మనః । ప్రాప్త్యుపాయం ఫలం ప్రాప్తేస్తథా ప్రాప్తివిరోధి చ । వదన్తి సకలా వేదాః సేతిహాసపురాణకాః । మునయశ్చ మహాత్మానో వేదవేదార్థపారగాః' అని ప్రాప్యంబగు బ్రహ్మముస్వరూపమును బ్రహ్మమును బ్రాపించు ప్రత్యగాత్మస్వరూపమును బ్రహ్మప్రాప్తికినుపాయమును ప్రాప్తికి ఫలమును ప్రాప్తికి విరోధియునను వీనిని సకలవేదములును నితిహాసపురాణములును మహాత్ములును వేదవేదార్థపారగులగు మునులును జెప్పుచున్నారు. అని యర్థపంచకము చెప్పఁబడి యున్నది. అందు రాముని ప్రస్తావముచే పరస్వరూపమును, లక్ష్మణాదివృత్తాంతముచే ప్రత్యగాత్మస్వరూపమును, శరణాగతిని వర్ణించుటచే నుపాయస్వరూపమును, విభీషణాదికథచే భగవత్కైంకర్యరూపఫలస్వరూపమును, రావణాదివృత్తాంతముచే విరోధిస్వరూపమును జెప్పఁబడినవని తెలియునది.

(9) ఈయధికారికి ఆకించన్యమును అనన్యగతిత్వమును అపేక్షితము లని చెప్పుటకు బ్రహ్మరుద్రాదులు వరములొసఁగియున్న రావణునివధముచేత బ్రహ్మరుద్రాదిదేవతాంతరములయు దశరథచరిత్రముచేత తంత్రియొక్కయు, కాకాదివృత్తాంత

ముచేత తల్లి మొదలగువారలయు, విభీషణమేఘనాదాదివృత్తాంతములచే భ్రాతృపుత్త్రులయు అరక్షకత్వము చెప్పఁబడినది.

(10) ఈ యధికారికి భగవజ్జ్ఞానలాభము ఆచార్యునిమూలమునఁ గలుగుచున్నది అని హనుమంతునిచరిత్రముచేఁ జూపఁబడెను.

(11) ఈయధికారి 'కృతకృత్యాః ప్రతీక్షన్తే మృత్యుం ప్రియ మివాతిథిమ్' 'కృతకృత్యులయినవారు మృత్యువును ప్రియాతిథివలె నెదురుచూచుచుందురు' అన్న రీతి శరీరపాతము కలుగునంతకాలము నెదురుచూడవలయునని, సీతాధ్యవసాయము చేఁ జెప్పఁబడుచున్నది 'శరైస్తు సంకులాం కృత్వా లఙ్కాం పరబలార్దనః । మాం నయేద్యది కాకుత్స్థస్తత్తస్య సదృశం భవేత్ 'అని రాముఁడే బాణములచే లంకను గప్పి శత్రులనుఋమాడి తన్నుఁగొనిపోవుటయుక్తమని కదా సీత చెప్పినది. ఇట లంక యనఁగా శరీరము. రావణకుంభకర్ణులహంకారాదులు. ఇంద్రజిత్తు మొదలగువారు కామక్రోధాదులు. విభీషణుఁడు వివేకము. లంక[illegible]మునఁ జెఱపెట్టఁబడినసీత చేతన. ఆచేతనునకు భగవజ్జ్ఞానము హనుమంతునివలె [illegible]చార్యునిచేత. ఇట్టిశరీరమును ధ్వంసము ముందుగాఁగావించి దానిలోపలఁ [illegible]యున్న చేతనుని ఉద్ధరణము భగవంతుఁడే చేయునని తెలియునది.

(12) 'ఈయధికారి శరీరమున్నంతవఱకు దాను చేయవలసినదాని విషయమందు రామునివలె వర్తించుమనని రావణాదులవలెఁ గాదు' అని యుపదేశము [illegible]ధాయోగముగాఁ జేయఁబడుచున్నది.

(13) 'ఈయధికారి వాసము సేయుటకు యోగ్యమయినదేశము భగవత్సన్నిధిగలదేశమే' అని కోసలజనపదమునఁ గలజనులవృత్తాంతముచేత చెప్పఁబడినది.

(14) ఈయధికారికి రామాయణము నిత్యానుసంధానము కలదగుటచే కాలక్షేప మీరామాయణముచేతనే. కావుననే రామాయణము శ్రీశరణాగతియని యభియుక్తులచేఁ జెప్పఁబడినది. ద్వయము అర్థానుసంధానముతోఁ గూడ సదా చెప్పచున్నదని భాష్యకారులును. అందు బాలకాండముచే శ్రీమచ్ఛబ్దార్థము చెప్పంబడినది. అయోధ్యాకాండముచే కల్యాణగుణములను నుపవర్ణించుటంబట్టి నారాయణశబ్దార్థమును, అరణ్యకాండముచేత 'తేజం సోమమిపూర్వన్తమ్' ఇత్యాదులచే దివ్యమంగళవిగ్రహమును వర్ణించుటంబట్టి చరణశబ్దార్థమును, కిష్కింధాకాండ సుందరకాండములచే శరణశబ్దార్థమును, యుద్ధకాండముచే ప్రపద్యే అనుదానియర్థమును, ఉత్తరకాండముచే ముక్తిఫలమును గీర్తించుటంబట్టి ఉత్తరఖండార్థమును జెప్పఁబడినవి.

(15) ఈయధికారికి సదా జపింపఁదగినది రామాయణమే యని తెలుపుటకై గాయత్ర్యర్థమిందు ప్రతిపాదింపఁబడుచున్నది. ఎట్లన బాలకాండమందు వేదప్రసిద్ధ

మగు జగత్ప్రసూతికి హేతుభూతమయిన భగవత్స్వరూపమును వర్ణించుటవలన సవితృశబ్దార్థమును, అయోధ్యాకాండ కిష్కింధాకాండములయందు గుణగణములను వర్ణించుటంబట్టి వరేణ్యశబ్దార్థమును, అరణ్యకాండమందు తేజోమయమైనశరీరమును వర్ణించుటంబట్టి భర్గశబ్దార్థమును, సుందరకాండమున దివ్యమంగళవిగ్రహలక్షణములను వర్ణించుటంబట్టి దేవశబ్దార్థమును, యుద్ధకాండమున శరణాగతినిజెప్పుటచే ధీమహిశబ్దార్థమును, ఉత్తరకాండమున ముక్తిఫలమును కీర్తించుటవలన తృతీయపాదార్థమును బ్రతిపాదింపఁబడినవి.

(16) 'ఈ యధికారి చార్వాకబౌద్ధాదిదర్శనములు మొదలుగాఁగల యసచ్ఛాస్త్రములను ముట్టను గూడ ముట్టరాదు' అని జాబాలి లక్ష్మణవచనములు వానికి రాముఁడు గావించిన ఖండనములు మొదలగువానిచే నిర్ణయింపఁబడుచున్నది.

(17) మహాత్ములకును వ్యసనము గలుగుచున్నది. కాఁబట్టి సంసారమును వదలవలయునని యీయాస విడిచి యుండవలయునని వైరాగ్యమును బొందుటకై నాగపాశ, బ్రహ్మాస్త్రబంధన, సీతాపహరణ, రాజ్యభ్రంశాదులచే వ్యక్తముగాఁజెప్పఁబడినది.

(18) లోకవ్యవహారమునకును చతుష్షష్టికళలయర్థముగూడ సంగ్రహముగా నిందుఁ బ్రతిపాదింపఁబడుచున్నవి. 'యదిహాస్తి తదన్యత్ర యన్నేహాస్తి న తత్ క్వచిత్' 'ఇందుఁగలది తక్కినచోట్లనుండును; ఇందు లేనిది యెందును లేదు' అను న్యాయమున చతుష్షష్టికళలు నిందు ప్రతిపాదింపఁబడుచున్నవి. ఎట్లన, ప్రతిపాదితమయినదిశను వేదార్థము తెలుపఁబడెను. హనుమంతుని వచనములను శ్లాఘించునపుడు 'అనయా చిత్రయా వాచా త్రిస్థానవ్యంజనస్థయా' ఇత్యాదులచే శిక్షార్థమును అశ్వమేధాదిప్రకరణమున కల్పసూత్రార్థమును 'నూనం వ్యాకరణం కృత్స్నమనేన బహుధా శ్రుతమ్' ఇత్యాదులచే వ్యాకరణార్థమును ఇట్లే తక్కినవన్నియు నిందు సూక్ష్మబుద్ధిని గ్రహించునది.

ఇట్లు పదునెనిమిదియర్థములు ఆచార్యులచే నుపదేశింపఁబడినవి.

శ్రీరామాయణసంప్రదాయార్థసంగ్రహము.

సమాప్తము.



శ్రీరామచన్ద్రపరబ్రహ్మణే నమః.

విషయసూచిక

పటముల పట్టిక.

అంత రాక్షసవరుఁడగు విభీషణుఁ డశ్యోకాలముల కదియదని యుక్తమని యెఱింగిన వాఁడుగాన రాక్షసులతోఁ బోరాడ ప్రియపడుచున్న వానరులను మఱియుఁ బ్రోత్సాహపెట్టువాఁడై యప్పటికిఁదగినట్లు వారితో 'వానరశ్రేష్ఠులారా! రాక్షసేంద్రుఁడగు రావణునకు వీఁడొక్కఁడే పరమగతియైయున్నాఁడు. రావణునిసైన్యమంతయుఁబోయి వీఁడొక్కఁడె శూరుఁడు మిగిలియున్నాఁడు. మీరలేల మిన్నకనిలుచున్నారు? పాపాత్ముఁడగు నీరాక్షసుఁడు రణముఖంబున హతుఁడుకాఁగా, పిదప రావణుఁ డొకఁడుతక్కఁ దక్కిన యతనిబలమంతయు హతమయిన దగుచున్నది. వీరుఁడగు ప్రహస్తుఁడును మహాబలుఁడగు నికుంభుఁడును కుంభకర్ణుఁడును కుంభుఁడును ధూమ్రాక్షుఁ డనురాక్షసుఁడును జంబుమాలియు మహామాలియు తీక్ష్ణవేగుఁడును అశనిప్రభుఁడును, సుప్తఘ్నుఁడును, యజ్ఞకోపుఁడును, వజ్రదంష్ట్రుఁడును, రాక్షసుఁడును, సంహ్రాదియు, వికటుఁడును, నిఘ్నుఁడును, తపనుఁడును, దముఁడును, ప్రఘాసుఁడును, ప్రఘసుఁడును, ప్రజంఘుఁడును, జంఘుఁడును, దుర్ధర్షుండగు నగ్నికేతుఁడును, వీర్యవంతుఁడగు రశ్మికేతుఁడును, విద్యుజ్జిహ్వుఁడును, ద్విజిహ్వుఁడును, సూర్యశత్రుండను రాక్షసుఁడును, అకంపనుఁడును, సుపార్శ్వుఁడును, చక్రమాలి యనురాక్షసుఁడును, కంపనుఁడును, బలవంతులయిన దేవాంతక నరాంతకులును హతులయిరి. మీరు మహాబలవంతులయిన యీరాక్షసోత్తములఁ బెక్కండ్రవధించి సముద్రమును చేతులతో నీఁది దాఁటినవారయితిరి. ఇఁక నింద్రజితుని వధించుట మీ కావుపాదమంతటిస్వల్పమును దాఁటుటయే యగును. ఆస్వల్పమునుగూడ దాఁటితివైవుఁడు. వానరులారా! బలగర్వితులగు రాక్షసులందఱు వచ్చి తలపడి మీచే హతులయిరి. ఈయింద్రజిత్తు ఒకఁడుమాత్రమే మిగత. ఇంతమాత్రమే మీ కిందు జయింపవలసియున్నది. నేను రాముని కార్యమునకుఁగాను దయను దొలఁగఁబెట్టి తోఁబుట్టువుకొమకునయినను జంపివుత్తును; కాని పినతండ్రినై నాకు కొడుకగువానిని నేనేచంపుట యుక్తముగాదు. నే నింద్రజిత్తును వధింపఁగోరఁగానే కన్నీరు నాకన్నును గ్రమ్మి యడ్డపడుచున్నది. కావున వానిని మహాబాహుఁ డీలక్ష్మణుఁడే యడంచును. వానరులారా! మీరందఱు నొక్కటిగాఁ గూడి,యీయింద్రజిత్తునకుఁ దోడ్పడుటకై వీనిచెంతల పొంతల నున్న రాక్షసభటులను వధింపుఁడు' అనెను. ఇట్లు మహాయశస్కుఁడగు నావిభీషణుఁడు ప్రోత్సాహపెట్టఁగా,వానరోత్తము లుబ్బునొంది వాలము లల్లార్చిరి. అంత నావానరసింహులు, ఆప్రోత్సాహమున, మాటిమాటికి సింహనాదములు సేయుచు, మేఘములంజూచి నెమిళ్లు కేకలువేయునట్లు, ఉబ్బు పట్టంజాలక నానావిధములయిన ధ్వనులు గావించిరి. జాంబవంతుఁడును సమస్తములయిన స్వసైన్యములచేఁ బరివృతుఁడై శిలలచేత రాక్షసులంగొట్టి నఖములచేతను దంతములచేతను వారల నొప్పించెను. మహాబలవంతులయిన యారాక్షసులు, అట్లు ప్రహరించుచున్న భల్లూకపతియగు జాంబవంతుని, భయము మాలి యనేకవిధాయుధములం గొని

చుట్టుముట్టిరి. ఆరాక్షసులు, అప్పుడు యుద్ధమున రాక్షససైన్యమును వధించుచున్న జాంబవంతుని, బాణములను కత్తులయిన పరశువులను పట్టిసములను యష్టులను తోమరములనుం గొని నొప్పించిరి. వానరరాక్షసులకుఁ గలిగిన యాదొమ్మి యుద్ధము క్రుద్ధులైన దేవాసురులయుద్ధమువలె మహాధ్వనిగలిగి భయంకరమై చెలంగినది. * వీర్యశాలియగు హనుమంతుఁడును మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై సాల మొకటిఁ బెకలించి వేవురకొలఁది రాక్షసులం దలపడి భయంకరముగా యుద్ధముసేసెను. ఇంద్రజిత్తు పినతండ్రికి మిక్కుటమైన యుద్ధమునొసంగి మరల శత్రువీరుల రూపు మాపెడిలక్ష్మణునిమీఁదికే యడరెను. అపుడయ్యుద్ధమున వీరులై చక్కఁగా యుద్ధముసేయు సుప్రసిద్ధులగు నయ్యిరువురును, బాణవర్షములుగురియుచు నొకరినొకరు నొప్పించిరి. మహాబలవంతులును వేగవంతులునగు నయ్యిరువురు, వర్షర్తువునందు చంద్రసూర్యులు మబ్బులచే మఱుఁగుపడునట్లు, బాణసమూహములచే పలుమాఱు మఱుఁగుపడుచుండిరి. అచట నయ్యిరువురు పోరునపుడు, వారిహస్తలాఘవముంబట్టి యమ్ములపొదినుండి బాణములను తీయుటగాని, వింట బాణమును సంధించుటగాని, వింటిని కుడియెడమ ప్రక్కలమార్చి పట్టుకొనుటగాని, బాణములను ప్రయోగించుటగాని, ఆకర్ణాంతముగా నారి లాగుటగాని, ఆలీఢాదిస్థానముల దిట్టముగా నిలుచుండుటలుగాని, వింటిని నారిని బిగికట్టుటగాని, గుఱిదప్పక వేయుటఁగాని, యొంతమాత్రము గనఁబడదయ్యె. వింటినుండి యుఱవడిగా వెడలుచున్న బాణసమూహము లాకాశమంతటిని గప్పుటవలన బాణములుతప్ప మఱియేవస్తువును గానఁబడదయ్యె. అప్పుడు లక్ష్మణుఁ డింద్రజిత్తును దారసించియు నింద్రజిత్తు లక్ష్మణునిఁ దలపడియుఁ బోరునపుడు ఇతఁ డతనిని గొట్టునని గాని యతఁ డితనిం గ్రిందుపఱుచునని కాని నిశ్చయము సేయుట యశక్యముగానుండెను. వారిరువురు, వేగమున నొండొరులపయి వైచినవాఁడిబాణములు ఆకాశమున దొంతిమాత్రమును తెఱపిలేనట్లు నిండఁగా నది చీకటి క్రమ్మినట్లుండెను. అట్లు వారిరువుర వాఁడిబాణములు పెక్కువందలకొలఁదిని బరఁగుచుండుటంజేసి దిక్కులును విదిక్కులును బాణములు నిండి పెరసినవయ్యె. సమస్తమును, సూర్యుఁ డస్తమించునపుడు చీఁకటిచేఁ గప్పఁబడునట్లు, చీఁకటిచేఁ గప్పఁబడి, యొంతయు భయంకరముగానుండెను. అప్పుడు నెత్తురువెల్లువలు గొప్పనదులుగా వేలకొలఁదిని బ్రవహించినవి. వెడదములయి మాంసాహారులగు క్రూరజంతువులు భయంకరముగాఁ గూఁతలిడినవి. అప్పుడు భయమున వాయువు వీవకుండెను. అగ్ని మండదయ్యె. మహర్షులును దిగులొంది 'లోకంబులకు మంగళమగుఁగాక' యని పలికిరి. మున్ను యుద్ధముఁజూడ నచ్చటికివచ్చియున్న గంధర్వులును చారణులును అతిఘోరమైన యాయుద్ధమును జూడ వెఱచి వేఱుచోటికిఁ

* ఇచట హనుమంతుఁడు యుద్ధముచేయుచుండుటవలన హనుమంతునివీఁపుపయినున్న లక్ష్మణుఁడు అతనియలసట దీఱుటకై కొంతసేపు దిగియుండెనని తెలియుచున్నది.

పోయిరి. అంత లక్ష్మణుఁడు, రాక్షససింహుఁడగు నింద్రజిత్తుని నల్లనిగుఱ్ఱములను బంగారుభూషణములు గలవానిని నాలుగింటిని, నాలుగుబాణములఁ గాఁడ నేసెను. పిమ్మట శ్రీమంతుఁ డగులక్ష్మణుఁడు, వాఁడియై మంచి గఱులుగలిగి, మేలయినకాంతిని వెలుంగుచున్న వేఱొక తెల్లనికత్తివాతి వాఁడియమ్మును దీసి యాకర్ణాంతముగా లాగి,యింద్రునివజ్రముంబోలినదై యత్తైముచప్పుడుచే శబ్దించుచుఁ బిడుగువలెనున్న యాబాణముచే లాఘవంబు మెఱయ, రథమును జిత్రగతులం ద్రిప్పుచున్న యింద్రజిత్తు సారథితల మేనినుండి డొల్లనేసెను. సారథి హతుఁడుకాఁగా మహాతేజుఁడగు నామందోదరీతనూజుఁడు ఇంద్రజిత్తుఁడు, తానే తేరును దోలుకొనుచును వింటినింబట్టి యుద్ధమును జేయుచు నుండెను. ఆయుద్ధమునం దట్లు ఇంద్రజిత్తు తా నొకఁడే తేరు దోలికొనుచును వింటింగొని యుద్ధము సేయుచును నుండుసామర్థ్యమునకుఁ జూచువా రాశ్చర్యపడిరి. లక్ష్మణుఁడు, ఇంద్రజిత్తుని చేతులు గుఱ్ఱములం దోలువ్యాపారమునఁ దగిలియుండునపుడు అతనిని వాఁడియమ్ములఁ గాఁడ నేసెను. వింటను నతని చేతులు దగిలియుండునపు డతని గుఱ్ఱములపయి బాణము లేసెను. లక్ష్మణుఁడు,పగవానియందు తెఱపింబాది బాణము లేయుటయం దతిశీఘ్రలాఘవముగలవాఁడుగాన యట్లారంధ్రములం గనిపెట్టి, రథస్థుఁడై తిరుగుచున్న యింద్రజిత్తును, నిర్భయుఁడై బాణసమూహములచే పీడించెను. ఇంద్రజిత్తు, యుద్ధమునఁ దనసారథి హతుఁడగుటయు, దాను గుఱ్ఱములందోలు తెఱపిని గనిపెట్టి లక్ష్మణుఁడు తన్ను నొప్పించుటయుం జూచి యుద్ధగర్వము వదలి విషణ్ణుం డయ్యెను. వానరయూథపులు ఇంద్రజిత్తుమొగము విన్ననైయుండుటం జూచి మిక్కిలియు సంతుష్టులై లక్ష్మణునిం గొనియాడిరి. అంత, ప్రమాథి, శరభుఁడు,రభసుఁడు, గంధమాదనుఁ డనను వానరోత్తములు నలువురు,ఇంద్రజిత్తుని యాటోపము సహింపఁ యుండఁ జాలరైరి. మహావీర్యవంతులును భయంకరపరాక్రములు నయిన యావానరవీరులు నలువురును, ఇంద్రజిత్తుని జేరికఁ బూన్చిన మేటిగుఱ్ఱముల నాలుగింటిపై నతివేగంబున నుఱికిపడిరి. పర్వతాకారులగు నవ్వానరవీరులు పయిఁబడఁగానే యాయశ్వములు ఆఁగఁజాలక, ముఖములనుండి యెఱ్ఱనినెత్తురు గ్రక్కినవి. ఆగుఱ్ఱములు అట్లు నలఁగి యవయవములు విఱిగి ప్రాణములువిడిచి నేలం గూలినవి. అవ్వానరవీరులు, ఇంద్రజిత్తునిగుఱ్ఱములను హతము సేసి, యతనిమహారథమును నుగ్గుగావించి మరల వేగంబున నెగిరివచ్చి లక్ష్మణునిపార్శ్వమున నిలిచిరి. ఆయింద్రజిత్తు గుఱ్ఱములుచచ్చి సారథియుఁ గూలినయావట్టిరథమునుండి నేలకుదూఁకి, బాణవర్షము గురియుచు లక్ష్మణునిపయి కడరెను. అంత నప్పుడు మహేంద్రునితో సాటియగు లక్ష్మణుఁడు, తనపయి వాఁడియైన బలుతూఁపులను బరఁగించుచు, కాలినడకను దాఁసించి వచ్చుచున్న యాయింద్రజిత్తును,యుద్ధమున వాఁడియైన మేటిబాణములను మఱియు నితరబాణసమూహములను మిక్కిలియుఁ బ్రయోగించి యొంతయు వారించినవాఁ డయ్యె. ఇది తొంబదియవసర్గము.

ఇంద్రజిత్తు వేఱురథమెక్కి రాఁగా లక్ష్మణుఁడు వానిసారథిం జంపుట; విభీషణుఁ డింద్రజిత్తుగుఱ్ఱంబుల రూపుమాపుట; లక్ష్మణునిచే నింద్రజిత్తు హతుఁడగుట.

అట్లు గుఱ్ఱములు కూలఁగా రథము డిగి నేలపయి మహాతేజుఁడింద్రజిత్తునిలుచుండి, మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై తేజంబున మిక్కిలియు జ్వలించుచుండెను. ధనుర్ధరులయిన యాయిరువురును బాణములచే నొండొరువుల నెంతయు వధింపఁగోరుచు,యడవియందు గజంబులుంబోలె విజయముకొఱకై యొకరినొకరు నెదుర్కొనిరి. రాక్షసులను వానరులును యుద్ధమున నలుప్రక్కల సంచరించుచు,ఒకరినొకరువధించుచు,తమతమయధిపతిని నెంతయువిడువక పోరుచుండిరి. అంత నింద్రజిత్తు, ఆరాక్షసులకందఱకు సంతోషముగలిగించుచు, వారలంబొగడుచు తానును సంతసిలుచు,'రాక్షసోత్తములారా! ఈసమస్తదిక్కులను జీకటిదట్టముగా వ్యాపించియున్నది. కావునయిపుడుయుద్ధమునఁ దనవాఁడనికాని పరుఁడనికాని భేదము తెలియకున్నది. మీరలీవానరులను నేనిచటనుండి వెడలిపోవునంగతి తెలియకుండునట్లు మతిభ్రమించుటకై యుద్ధవిశేషగానిలిచి యుద్ధముసేయుచుండుఁడు. నేనింతలో రథము నారోహించి యుద్ధమునకు వచ్చెదను. నేను బట్టణములోనికిపోవఁగా దురాత్ములయినవానరులు నన్ను యుద్ధము సేసిపోవునపు డాఁగికుండునట్లు మీరు గావింపవలయును' అనెను. పగవారిమోఁసమనుచు నింద్రజిత్తుఁడు తనసైనికుల కట్లుచెప్పి వానరులనువంచించి రథముఁదెచ్చుటకై లంకకుంబోయెను. యుద్ధంబులగెలుపునొందుచుండు మహాతేజుం డయ్యింద్రజిత్తు సొగసైబంగారుచే రంగారుచు వందలకొలఁదిప్రాసములచేతను ఖడ్గములచేతను బాణమ్ములచేతను యుత్తమాశ్వములుపూన్పినరథమును నశ్వలక్షణములఁదెలిసి తనకు హితముపదేశించునట్టిసారథి తోడఁగా తనతేజంబున దాని నలంకరించుచు నారోహించినవాఁడయ్యె. మందోదరీపుత్రుఁడగు నింద్రజిత్తుఁడు మృత్యువశంబునఁ బ్రేరితుఁడై మేటిరాక్షససమూహములంగూడి లంకానగరమునుండి వేగ వెడలివచ్చెను. శత్రువీరుల నుఱుమాడునయ్యింద్రజిత్తు వేగవంతములగు గుఱ్ఱములు పూన్చినరథముచే పట్టణమునుండి వెలువడి లక్ష్మణునిపయికిని విభీషణునిమీఁదికిని బోయెను. అంత లక్ష్మణుఁడును మహావీర్యశాలురగు వానరులును విభీషణుఁడును యుద్ధభూమి నున్నట్టియుండి,తమ్ము మోసపుచ్చిపోయి రథగతుఁడైవచ్చినయాయింద్రజిత్తుంజూచి,యాబుద్ధిమంతునిలాఘవమునకు మిక్కిలి యాశ్చర్యమునొందిరి. ఇంద్రజిత్తుఁడును మిక్కిలి క్రుద్ధుఁడై యుద్ధముల బాణసమూహములు ప్రయోగించి వానరులను వందలకొలఁదిని వేలకొలఁదిని బడఁగూల్చెను. యుద్ధములందు జయశీలుఁడగు నింద్రజిత్తుఁడు క్రుద్ధుఁడై తద్దయు లాఘవంబునూని విల్లు మండలాకారముగ నొప్పు వానరుల వధింపసాగెను. భయంకరపరాక్రములగు నవ్వానరులు,అట్లింద్రజిత్తు బాణములచేఁ దమ్మువధించుచుండఁగాఁ దాశరథి ప్రజలు ప్రజాపతియగు బ్రహ్మదేవుని శరణుఁజొచ్చునట్లు తమనాథుండగులక్ష్మణుని శరణుఁజొచ్చిరి. అంత లక్ష్మణుఁడు యుద్ధం

బునఁ గోపాతిశయముచే మండిపడి తనహస్తలాఘవమునుజూపుచు,నింద్రజితునిచేతి
ధనువును ఖండించెను. ఇంద్రజిత్తు వేగిరమున నొండువిల్లుగొని, నారియెక్కువెట్టఁగా
దానినిగూడ లక్ష్మణుఁడు మూఁడుబాణముల ఛేదించెను. అంత లక్ష్మణుఁడట్లు ధనువు
ద్రుంచి, మఱియు నయ్యింద్రజితునివక్షమున సర్పవిషమువలెఁ బ్రాణాంతకరములయిన
యైదుబాణముల నొప్పించెను. ఆబాణములు లక్ష్మణునివెనుపింజెనుండి వెడలినవై
యింద్రజితునిదేహముదూఱి నెత్తుటంగడిసి యెఱ్ఱనిమహాసర్పములపగిది నేలంబడినవి.
ఆయింద్రజిత్తు, లక్ష్మణునిబాణములచే కవచముభిన్నముకాఁగా,నోట నెత్తురుగ్రక్కు
చు, దృఢమయిన యల్లెత్రాడుగలిగి మిక్కిలియు సారవంతమైన మఱియొకమేటివింటిని
గైకొనెను. ఆ యింద్రజిత్తు మిక్కిలియు లాఘవము నూని, దేవేంద్రుఁడు వర్షములు
గురియునట్లు లక్ష్మణునిపయిని బాణవర్షములు గురియించెను. అరిందముఁడైన యా
లక్ష్మణుఁడు, ఎట్టివారికిని దారసింపరాని యయ్యింద్రజితుని బాణవర్షమును, తొట్రు
పాటించుకయులేక బాణములచే వారించెను. అప్పుడు మహాతేజుఁడగు రఘుకు
లనందనుఁడు లక్ష్మణుఁడు తొట్రుపడక యింద్రజితునకుఁ దనపరాక్రమమును జూ
పెను. అది యెంతయు నద్భుతమై చూపట్టెను. అంత లక్ష్మణుఁడు యుద్ధంబునఁ
బరమక్రుద్ధుఁడై తనయస్త్రప్రయోగమందలి యుఱవడింజూపుచు, ఆరాక్షసులనం
దఱి నొక్కొక్కని మూఁడేసిబాణములఁ బ్రహరించి యింద్రజితునింగూడఁ బెక్కు
బాణములనొప్పించెను. ఆరాక్షసుండు,అట్లు బలవంతుఁడును శత్రుహంతయునగులక్ష్మ
ణునిచే మిక్కిలియు బాణములు గ్రుచ్చంబడినవాఁడై కోపించి లక్ష్మణునిమీఁద
తెంపి లేనట్లు పెక్కుబాణములను బ్రయోగించెను. లక్ష్మణుఁ డాబాణములు తన్నుం
దగులకమునుపే నడుమనె, వానిని వాఁడిబాణముల ఖండించెను. అంతేకాక, ధర్మా
త్ముఁడును రథికోత్తముఁడునగులక్ష్మణుఁడు యుద్ధమునందు నున్నఁగాఁ బదనుచేయఁ
బడిన గణుపులుగలకత్తివాఁడిబాణమున నాయింద్రజితునిసారథిశిరము ద్రొల్లనేసెను.
ఆయుద్ధమున సారథి హతుఁడయ్యెను, ఇంద్రజితునిరథమునకుఁ బూన్చియున్నగుఱ్ఱ
ములు శిక్షాపాటవమువలన నించుమాత్రము కలఁతనొందక, మండలాకారముల
రథమునువహించి త్రిప్పినవి. అది చూచుట కెంతయు నాశ్చర్యముగా నుండెను.
దృఢపరాక్రముఁడగులక్ష్మణుఁడు, యుద్ధమున రోధము బారింబడి, సైనికులు బెదర, ఆ
యింద్రజితునిగుఱ్ఱములను బాణములచే నొప్పించెను. బలవంతుఁడగు నింద్రజితుఁడు,
లక్ష్మణుఁడుగావించిన యాకార్యమునకు సైఁపక క్రుద్ధుఁడగు లక్ష్మణునిఁ బదిబాణము
లఁ గాఁడనేసెను. వజ్రసమానములును సర్పవిషముఁబోలినవియునగు నింద్రజితుని
బాణములు, బంగారువన్నెదులకించునదగు లక్ష్మణునికవచమును దాఁకి భగ్నముల
య్యెను. రావణుపుత్త్రుఁ డింద్రజితుఁడు, లక్ష్మణుఁ డభేద్యంబగు కవచము దొడిగియు
న్నాఁడని యెఱింగి, మిక్కిలియుక్రుద్ధుఁడై తనబాణప్రయోగపుఁ జుఱవడిం జూపుచు,
మూఁడుపింజలు గలమూఁడుబాణముల లక్ష్మణునిలలాటముఁ గాఁడనేసెను. యుద్ధప్రి

యుండగు లక్ష్మణుఁడు లలాటమున మూఁడుబాణములు గ్రుచ్చుకొని యుండుటవలన యుద్ధాగ్రమున మూఁడు శిఖరములుగల పర్వతమువలెఁ జూడనొప్పెను. అట్లు మహాయుద్ధంబున నింద్రజిత్తు, బాణములచే పీడింపఁగా, లక్ష్మణుఁడు వేగ వింటి నాకర్షించి సుందరములయిన కుండలములతోఁ దులకించుచున్న యింద్రజితునిముఖమున నయ్యుద్ధమున నయిదుబాణములు నాటనేసెను. శూరులును మహాబలవంతులును భయంకరపరాక్రములునగు లక్ష్మణుఁడును నింద్రజితుఁడును మంచిసారముగల విండ్లను ధరించి, కరవీరపత్రాద్యాకారముల పలువిధముల మొనలు గల బాణములచే నొండొరుల నొప్పించిరి. యుద్ధమున శూరులగు లక్ష్మణుఁడు నింద్రజిత్తు నిరువురును, సమస్తావయవములు నెత్తుటం దొప్పఁదోఁగ చక్కఁగా పుష్పించిన మోదుగుచెట్లవలెఁ బ్రకాశించిరి. అయ్యిరువురు విండ్లుదాల్చి, జయమునందు మనస్సిడి, యొండొరుల మార్కొని యవయవములం దెల్లను వెడిదములయిన బాణములను గాఁడనేసిరి. అంత నింద్రజిత్తు. యుద్ధమునఁ గోపం బినుమడింప, విభీషణుని శుభవదనంబున మూఁడుబాణములేసెను. మఱియు నతఁడు రాక్షసేంద్రుఁడగు విభీషణుని మూఁడు బాణముల నొప్పించి యావానరవీరులనందఱను, నొక్కొక్కని నొక్కొకబాణముచే నొప్పించెను. మహాతేజుండగు విభీషణుఁడు నాయింద్రజిత్తునిమొదల మీఁదు మిక్కిలి క్రుద్ధుఁడై, యతిదురాత్ముఁడగు వానిగుఱ్ఱములను గదచే చంపెను. మహాతేజుండగు నయ్యింద్రజిత్తు, గుఱ్ఱములుచచ్చి సారథియుఁ గూలినయారథమునుండి నేలకుదూఁకి, రథమున నున్నశక్తిం గొని పినతండ్రిపయి నేసెను. సుమిత్రానందమును బెంచుచుండు లక్ష్మణుఁడు ఆశక్తి విభీషణునిమీఁదికి వచ్చుచుంటం జూచి, నడుమనే వాఁడిబాణముల ఛేదింప నది పదితునియలై నేలంబడెను. విభీషణుఁడు దృఢంబగు ధనువుం దాల్చి క్రుద్ధుఁడై విరథుండగు నాయింద్రజితుని వక్షమున వజ్రమువలె కఠినస్పర్శములగు బాణము లయిదింటిని వైచెను. బంగారు పిడులుగలిగి గుఱిదప్పక తాఁకునట్టి యాబాణములు నతనిదేహమును ఛేదించి నెత్తుటందడిసి యెఱ్ఱనై యెఱ్ఱని పెనుసర్పములవలె నొప్పెను. మహాబలుఁ డాయింద్రజిత్తు మిగులఁ గ్రుద్ధుఁడై యముఁ డొసంగిన యుత్తమబాణంబును రాక్షసులనడుమం దీసికొనెను. మహాతేజుండును భయంకరపరాక్రముండునగు లక్ష్మణుఁడు, అట్లింద్రజిత్తు ఆ పెనుబాణమును సంధింపఁగాఁ జూచి తానును మఱియొకబాణమును దీసికొనెను. ఆబాణమును గుబేరుఁడు రాఁగలవృత్తాంతమును బుద్ధినూహించి యతనిస్వప్నమునఁ దానే యొసంగియుండెను. కాన యది యెట్టివారికి జయింపరానిది; సురాసురులతోఁ గూడి యింద్రుఁడు వచ్చినను దానితాఁకు నోర్వఁ దరముగాదు. అయిరువురును గుదియలవంటి తమబాహువులచే నామేటివిండ్లను బలముకొలఁది నాకర్ణాంతము లాగుచున్నపుడు, అవి క్రౌంచపిట్టలు కూవెట్టినట్లు మ్రోసెను. అవీరులిరువురును మేలయిన వింటియం దాయుత్తమబాణములను సంధించి తివుచుచుండఁగా నవిరెండును కాం

తివెంపున మిక్కిలియు జ్వలించెను. ఆబాణములు రెండును విండ్లనుండి విడువంబడఁ గానే యాకాశమును వెలింగించుచుం బఱచి యొండొంటిమొగముతో మొగము గొట్టుకొన బిట్టుగా రాపునొందినవి. భయంకరాకారములయిన యాబాణము లట్టుబిట్టుగా నొరపిడినొందఁగా దానివలనఁ బుట్టినయగ్ని,పొగలును మిడుంగుఱులును జెలంగ మిగుల బెట్టిదముగా నయ్యెను. ఆబాణములు రెండును నాకాశమున మహాగ్రహములంబోలె నొండొంటిందాఁకి పెనఁగి నూఱువ్రక్కలై నేలంబడినవి. మిగుల రోషమునొందియున్న యాలక్ష్మణుఁడు నింద్రజిత్తును నపుడును తమబాణములు యుద్ధాగ్రమునఁ గొట్టువడుటనుజూచి యిరువురును లజ్జితులయిరి. లక్ష్మణుఁడు మిక్కిలియు సంరంభించి వారుణాస్త్రమును దీసికొనెను. యుద్ధంబున వెనుదీయని యింద్రజిత్తును యుద్ధంబున రౌద్రాస్త్రమును బ్రయోగింపఁగా దానిచేత మిక్కిలి యద్భుతమైన యవ్వారుణాస్త్రము హతమయ్యెను. అంత యుద్ధంబుల గెలుపుగొనుచుండు నమ్మహాతేజుఁ డింద్రజితుఁడు క్రుద్ధుఁడై లోకమును సంహరించువాఁడుంబోలె మెఱయుచున్న యాగ్నేయాస్త్రమును బ్రయోగించినవాఁడయ్యె. దానిని వీరుండయిన లక్ష్మణుఁడు సౌరాస్త్రముచేత వారించెను. ఇంద్రజిత్తు తనయస్త్రము వారింపఁబడుటను జూచి క్రోధమున నొడలు దెలియక తనశత్రువును నాశముసేయుటకై ఘోరమయిన యాసురాస్త్రమును దొడిగి ప్రయోగించెను. ఆయాసురాస్త్రమును బ్రయోగించుటవలన నింద్రజిత్తు విల్లునుండి ధగధగ మెఱయుచున్న కూటముద్గరములును, శూలములును, ముసుండిసిలనెడి ముసలములును, గదలును, ఖడ్గములును, గండ్రగొడ్డండ్రును బయలువెడలినవి. తేజోవంతుండగు లక్ష్మణుఁడు యుద్ధంబున భయంకరమును సమస్తప్రాణులకును వారింప నశక్యమైనదియు, సకలశత్రువులను రూపుమాపునదియు నయిన యాయాసురాస్త్రమును జూచి దానిని మాహేశ్వరాస్త్రముచేత వారించెను. అంత నయ్యిరువురియుద్ధము మిక్కిలియు నధికమై యాశ్చర్యమువలె నొప్పెను. అప్పు డాకాశమున నున్నభూతములన్నియు లక్ష్మణునిం బరివేష్టించినవయ్యె. అప్పుడు వానరులును రాక్షసులును బెట్టిదంపుచప్పుళ్లతో భయంకరముగాఁ బోరుచుండఁగా, భూతములనేకములు ఆకాశమునఁ గ్రమ్మి విస్మయపడి చూచుచుండఁగా నదిమొత్తయు నొప్పుచుండెను. అప్పుడు మహర్షులును పితరులును దేవతలును గంధర్వులును గరుడులును నురగులును దేవేంద్రపురస్సరులై యాయుద్ధమున లక్ష్మణునికి క్షేమముగలుగుంగాక జయమగు యిత్యాదులైన యాశీర్వాదములఁ బలుకుచుండిరి. అంత రామునితమ్ముండగు లక్ష్మణుఁడు అగ్నింబోనివేండ్రపుఁ దాఁకు గలిగి యింద్రశత్రుని గూపుమాపునట్టి దగు నొక బలుమేటిబాణమును వింటసంధించినవాఁడయ్యె. ఆయస్త్రము మంచి యీకలుగలిగి; గుండ్రనై, చక్కనిగణుపులును సుస్థానమునుగలిగి బంగారుచేఁ జిత్రితమై మొత్తకొనమునేని ఛేదించి ప్రాణములుదీయు నట్టిదిగానుండెను. అది వారింపనుగాని సహింపనుగాని కఠినమై రాక్షసులకు భయ

మొనంగుచు, క్రూరసర్పవిషముంబోలి దేవసమూహముచే మిక్కిలియుఁ బూజితమై వెలయుచుండునది. మఱియు మున్ను దేవాసురయుద్ధమున మహాతేజుండును సమర్థుఁడును,వీర్యవంతుఁడును పచ్చనిగుఱ్ఱములుగలవాఁడునగు దేవేంద్రుఁడు దానవుల నయ్యాస్త్రముచేత జయించెను.ఇట్లు యుద్ధంబులఁ బరాజయము నొందనియమ్మేటిబాణమును ఐంద్రాస్త్రమంత్రముచే నభిమంత్రించి.వీరుఁడును పురుషశ్రేష్ఠుఁడునగులక్ష్మణుఁడు తన గొప్పవింట సంధించినవాఁడయ్యె. లక్ష్మణుఁ డట్లు శత్రువిదారణంబగు దివ్యబాణమును సంధించి, ప్రలయకాలమునందు లోకనాశమునకై యముఁడుంబోలె, నారిని మోపెట్టి చెనకరానిబలువింటిని వంచి యాకర్షించెను.లక్ష్మీయుక్తుండగు లక్ష్మణుఁడు, బాణమును మేటిధనువున సంధించి యాకర్ణాంతములాగుచుఁ దనకుఁ గార్యసాధకంబగు వాక్యమున 'బాణమా! దశరథరాజకుమారుఁడురాముఁడు,ధర్మాత్ముఁడును సత్యసంధుఁడును, పౌరుషంబున నెదురులేనివాఁడును నగునేని, నీవీయింద్రజితుని వధింపుము' అనెను. యుద్ధమున వీరుఁడును, శత్రువీరసంహారుఁడును, లక్ష్మీసంపన్నుఁడునగు లక్ష్మణుఁడిట్లాబాణమునుగూర్చి చెప్పి,సూటిదప్పక నాటెడియాబాణమును ఆకర్ణాంతములాగి, యైంద్రాస్త్రమంత్రముతో నభిమంత్రించి యింద్రజితునిమీఁదం బ్రయోగించెను. అమ్మహాబాణము, బొమిడికముందొడిగి, సిరిజిగిఁ గొత్తుచు కుండలములు తెలతెలమెఱయుచున్న యింద్రజితునిశిరంబును ఖండించి, యతనిదేహమునుండి నేలంబడద్రోసినదయ్యె. బంగారుచాయఁ బొలుపారుచున్న యింద్రజితుని పెనుశిరస్సు మొండెము వీడి నెత్తుటంబొరఁగుచు భూమిపయిం గూలంబడెను. రావణకుమారుం డింద్రజిత్తు, కవచముతోడను శిరస్త్రాణముతోడను ధనుస్సుతోడను విధ్వంసమునొంది హతుఁడై వేగ నేలం ద్రెళ్లెను. అప్పుడు, విభీషణుఁడును, వానరులందఱును ఆయింద్రజితుఁడు హతుఁడుకాఁగానే వృత్రాసురుఁడు హతుఁడయినపుడు దేవతలుంబోలె, నుబ్బున సందఱును నార్పులుచెలంగించిరి. అంత నాకాశమున దేవతలును మహాత్ములగుఋషులును గంధర్వులును అప్సరసలును సంతోషమున నలుగడల ధ్వనిగావించిరి. ఆయింద్రజిత్తు కూలుటందెలిసి జయశీలురగువానరులు పట్టి నుఱుమాడఁగా,రాక్షసుల యమ్మహాసేన యాఁగంజాలక దిక్కులకుం బాఱిపోయెను. వానరులు పట్టి తఱుముచు వధించుచుండఁగా, నారాక్షసులు సహింపలేక సంజ్ఞదప్పి యాయుధములువదలి లంకాభిముఖముగా పరుగెత్తిపోయిరి. రాక్షసులందఱును భయముకొంది, పట్టిసములను ఖడ్గములు పరశ్వధములు మున్నగునాయుధములు దిగవిడిచి, పలుదెఱఁగుల విచ్చి, వందలువందలుగా దిక్కులకుఁ బాఱిపోయిరి. అట్లు వానరులచే పీడితులై దిగులుగొని కొందఱు రాక్షసులు లంకనుజొచ్చిరి. కొందఱు సముద్రమునం బడిరి. మఱికొందఱు కొండల దాఁగిరి. ఇంద్రజితుఁడు హతుఁడై యుద్ధభూమిని బడియుండుటను జూడఁగానే వేలకొలఁది నుండిన రాక్షసులలో నొక్కఁడయినను కనుపట్టఁడయ్యె. అందఱును బాఱిపోయిరి. సూర్యుఁ డస్తమించిన వెనుక కిరణములునిలువక పోవుచుండునట్లు, ఆయిం



1640. లక్ష్మణుడు ఇంద్రజిత్తును వధించుట.

ద్రజిత్తు హతుఁడుకాఁగానే రాక్షసులందఱును నలుదిక్కులకుం బాఱిపోయిరి. మహా తేజఃవగు నయ్యింద్రజిత్తు కొంతసేపు అవయవములు విదుల్చుచుండి యంత ప్రాణము లెడలినవాఁడై, కిరణములులేని సూర్యునివలెను చల్లాఱినయగ్నివలెను తేజము దూలినవాఁడయ్యెను. రాక్షసరాజకుమారుఁ డింద్రజిత్తుఁడు కూలినంతనే లోకమునందు వెక్కులుపీడలన్నియు నడఁగె. అరిష్టములన్నియు నశించె. *సూర్యుఁడు చక్కఁగా నెండగాయుచుండెను. పాపకర్ముఁడగునాయింద్రజిత్తుఁడు హతుఁడుకాఁగానే భగవంతుఁ డగు దేవేంద్రుఁడును సమస్తదేవతోత్తములును హర్షమునొందిరి. ఆకాశమునందు దేవదుందుభులధ్వనియు వినంబడెను. మఱి యప్సరసలనర్తనములును మహాత్ములగు గంధర్వులగానముల ధ్వనియుఁ జెలంగెను. క్రూరకర్ముఁడగు రాక్షసుఁ డయ్యింద్రజిత్తుఁడు హతుఁడుకాఁగానే దేవతలు పుష్పవర్షములుగురిసి లక్ష్మణునిఁ బ్రశంసించిరి. అది యపు డద్భుతమైయుండెను. అప్పుడు జలములును తేటవడియె. దిక్కులును దెలివినొందెను. దైత్యులును దానవులును గగురునొందిరి. సమస్త లోకములకును భయము గలిగించుచుండినయీయింద్రజిత్తు హతుఁడుకాఁగానే దేవతలు గంధర్వులు దానవులునువచ్చి యందఱును జేరి, 'ఇఁక బ్రాహ్మణులు తుందుడుకు మాలి కలఁక లడఁగి,సుఖముగా విహరింతురుగాక' యనిరి. అంత వానరయూథపతులు అసమానబలుఁడగు నా రాక్షసపుంగవుఁడు యుద్ధమున హతుఁడగుటంజూచి మిక్కిలి హర్షమునొంది లక్ష్మణునిం గొనియాడిరి. విభీషణుఁడును, హనుమంతుఁడును, భల్లూకయూథపతియగు జాంబవంతుఁడును, జయము గలిగినందులకు మిక్కిలి సంతసిల్లుచు లక్ష్మణుని స్తుతులుచేసిరి. వానరులు తమకోర్కి యీడేఱుటం జేసి, సంతోషమున సింహనాదములు సేయుచు పలువిధముల నార్పులు సెలఁగించుచు గర్జించుచు, లక్ష్మణుని బరివేష్టించి కొలిచియుండిరి. అప్పుడు వానరు లుబ్బుపట్టఁజాలక తోఁకలం గొట్టుచు భుజములప్పళించుచు 'లక్ష్మణుఁడు సర్వోత్కర్షమునను న్నాఁడు' అని యందఱు వినం బాఁటిరి. వానరులు మనమునసంతసముప్పొంగ నొండొరులకవుంగిలించుకొని లక్ష్మణునిగుఱించి పలువిధములుగా ముచ్చటలాడుకొనుచుండిరి. దేవతలు ఇంద్రజిత్తు హతుఁడయ్యెనని చారణాదులమూలమున మొదట విని, మిక్కిలియు మనంబున హర్షమునొందుచు పిదప నింద్రజిద్వధ మశక్యముగాన యది యబద్ధముగా నుండునో యని తలంచి ఆయుద్ధభూమికిఁ జక్కఁబోయి సర్వప్రియసుహృదుండగు లక్ష్మణుఁడు మిక్కిలియు దుష్కరమును సర్వలోకములకును బ్రాణప్రతిష్ఠాకరమునగు నింద్రజిద్వధమును గావించెనని ప్రత్యక్షముగా నెఱిఁగి విస్మయమునొందినవారయిరి.

ఇది తొంబదియొకండవ సర్గము.



* పూర్వము భయముచేత సూర్యుఁడు చక్కఁగా నెండగాయఁడయ్యెనని తెలియునది.

లక్ష్మణుఁడు విభీషణాదులతో రామునియొద్దకుఁబోయి, యతని కింద్రజిద్వధమును దెలుపుట; రాముఁడు లక్ష్మణుం గౌఁగిలించి తక్కినవారిని శ్లాఘించుట; సుషేణుఁడు రామునియోగమున లక్ష్మణాదులను విశల్యులం జేయుట.

శుభలక్షణలక్షితుఁడై యవయవములెల్ల నెత్తుటం దడిసియున్న లక్ష్మణుఁడు, యుద్ధమున నింద్రునిజయించినట్టి యింద్రజితుని వధించి హర్షమునొందినవాఁడయ్యె. అంత వీర్యవంతుఁడును మహాతేజుండునగు లక్ష్మణుఁడు, జాంబవంతునిని హనుమంతుని మఱియు నయ్యెవానరులనందఱను గుంపుగాఁ బిలుచుకొని యుద్ధపారవశ్యమున విభీషణహనుమంతుల నూనుకొని యుద్ధభూమినుండి రామసుగ్రీవు లున్నయెడకు శీఘ్రముగాఁ బోయెను. అంత లక్ష్మణుఁడు రామునకుఁ బ్రదక్షిణముసేసి నమస్కరించి యింద్రునియొద్ద బృహస్పతియుండునట్లు, పారతంత్ర్యము నెఱపుచు నన్నసమీపమున నిలుచుండెను. అప్పుడు వీరుండగులక్ష్మణుఁడు రామునియొద్దకువచ్చి శక్తిసంకోచాదుల వలన నవ్యక్తాక్షరము లగుపలుకుల నమ్మహాత్మునకు ఘోరంబగు నింద్రజిద్వధమును జెప్పెను. అప్పుడు విభీషణుఁడు సంతుష్టుఁడై రామునితో '*ఇంద్రజిత్తు వధింపఁబడెను గాని వానిశిరస్సుమాత్రము మహాత్ముఁడగు లక్ష్మణుఁడు ఛేదించెను' అని విన్నవించెను. మహావీర్యవంతుఁడగు రాముఁడు లక్ష్మణుఁ డింద్రజితుని వధించెనన్న యీమాటను విన్నంతనే మేరలేని సంతోషమునొంది లక్ష్మణునితో 'లక్ష్మణా! బాగుబాగు. నీవుచేసిన యుద్ధకృత్యమునకు సంతుష్టుఁడనయితిని. గొప్పకజ్జమును చేసి తీర్చితివి. ఏలనఁగా నింద్రజితుఁడు నశించుటచే మనమింక రావణునిఁగూడఁ దాఁకి జయమును బొందితిమైనట్లె యని నిశ్చయింపుము' అనెను. వీర్యవంతుఁడగు రాముఁడు లక్ష్మీవర్ధనుండగు లక్ష్మణుని శిరంబుమూర్కొని యతఁడు సిగ్గుపడుచు నొదుఁగుటంజూచి నెయ్యమున బలవంతముగాఁ దొడపయిఁ గూర్చుండఁబెట్టుకొనుటకు లాగి, యొడిపయిఁ గూర్చుండఁబెట్టుకొని బిగ్గఁగౌఁగిలించుకొని తమ్ముని నెయ్యము పొంగారుచూడ్కుల మాటిమాటికిఁ జూచెను. అప్పుడు పురుషలలాముఁ డగు రాముఁడు, అట్లు లక్ష్మణుఁడు శల్యపీడితుఁడై దేహమంతయు గండ్లువడి, నిట్టూర్పులు విడిచుచుండుటనుజూచి, దుఃఖంబునఁ బొక్కుచు తానును మిక్కిలియు నిట్టూర్పులువిడుచుచు, తమ్ముని శిరసు మూర్కొని యాగాయముల బాధను బోఁగొట్టుటకై వేగిరపడుచు సతనిమేనెల్లఁ జక్కఁగాఁదడవి యాశ్వాసించి యతనితో 'ఇతరులకు దుష్కరములయిన కార్యములనుగూడఁ జేయువాఁడవు. కావున నీవిట్టి యశక్యమైన వీరకృత్యముచేసి నాకు మిక్కిలియు మంగళము గావించితివి. పుత్త్రుఁడు హతుఁడయ్యెఁగాన యిపుడు రావణుఁడును యుద్ధమున హతుఁడయి

* లక్ష్మణుఁడు రామసన్నిధియందు సంకోచముచే తానే యింద్రజిత్తును వధించుటను జెప్పక మొత్తమున కింద్రజిత్తు హతుఁడయ్యెనని చెప్పినను విభీషణుఁ డదితెలిసి స్పష్టముగా లక్ష్మణుఁడే యింద్రజిత్తును వధించుటను జెప్పెననియుఁ దెలియునది.

నల్లి తలఁచెదను. ఇంతవఱకెందఱమహావీరులను జంపినను గెలుపుగలిగినట్లు తోఁచ లేదు. దురాత్ముఁడగు మనశత్రు వాయింద్రజిత్తు హతుఁడయ్యెఁగాన యిపుడే నేను గెలుపుగొన్నవాఁడను. వీరా ! నీవు యుద్ధంబున నింద్రజితునిఁ జంపుటచే, క్రూరుఁడగు రావణుని కుడిబుజమును నాభాగ్యమున ఛేదించినట్లేయగును. ఏలనఁగా వాఁడే యీరావణునకు మంచియూఁతచుమీ. విభీషణుఁడును హనుమంతుఁడును యుద్ధమున గొప్పపరాక్రమకృత్యములు గావించినారు. ఇట్లు మూఁడహోరాత్రములకు మహాప్రయాసమున వీరుఁడగు నింద్రజిత్తు కూల్పఁబడినవాఁడయ్యె. ఇప్పుడు నాకు శత్రువులందఱు తీఱినట్లు గావించితివి. రావణుఁడొక్కఁడున్నాఁడుగాని వాఁడును కొడుకు పడుటనువిని గొప్పసైన్యమును బన్నికొని యుద్ధమునకు వెడలిరానే రాఁగలఁడుచుమీ. పుత్రుఁడు హతుఁడగుటకుఁ బరితపించుచు దుర్జయుఁడగు నారాక్షసరాజు రావణుఁడు యుద్ధమునకు వెడలిరాఁగానే, ఘనసైన్యముతో వానిం బొదివి వధించి వచ్చెదను. లక్ష్మణా ! నాథుఁడవగు (యాచమానుఁడవగు) నీవు యుద్ధమున నింద్రజిత్తును వధించుటవలన నిఁక నాకు సీతను భూమినిని బొందుట యెంతమాత్రము కష్టముగాదు' అనెను. రఘువంశ్యుఁ డారాముఁడు తమ్ముని నట్లాశ్వాసించి యాలింగనము చేసికొని సంతుష్టుఁడై సుషేణుంబిలిచి 'నీవు చికిత్సయందు మిక్కిలియు ప్రాజ్ఞుండవు. మిత్రులయందు మిక్కిలి వాత్సల్యము గలయీలక్ష్మణుఁడు దేహమంతయు నలుఁగులు గ్రుచ్చుకొని బాధపడుచున్నాఁడు. ఈతఁడీబాధ యుడిగి సుఖముగానుండునట్లు నీవు చికిత్సగావింపుము. శీఘ్రముగా లక్ష్మణునకును విభీషణునకును మేనియందలి శల్యములు విడఁదీయుము. శూరులై వృక్షములుగొని పోరాడు భల్లూకవానరసైనికులలోపల మఱియు నెవరెవరు యుద్ధంబున నమ్ములు గ్రుచ్చుకొని గండ్లుపడియున్నారో వారికందఱకును శీఘ్రంబున నిపుడు ప్రయత్నపడి సుఖముంగూర్పుము' అనెను. రాముఁడిట్లు చెప్పఁగానే మహాత్ముఁడగు వానరయూథపతి సుషేణుఁడు లక్ష్మణునకు ముక్కున నొకగొప్పయోషధినిడి వాసన చూపెను. ఆలక్ష్మణుఁడు ఆమూలికను వాసనచూచినంత నతనిమేనం గ్రుచ్చుకొన్న యలుఁగులు వీడి వేదనయు మాని గాయములు పూడుకొనియుం బోయినవయ్యె. ఇంతె సుషేణుఁడు రామునాజ్ఞ చొప్పున విభీషణుఁడు మొదలైన సుహృదులకును నమస్తవానరముఖ్యులకును నపుడు చికిత్సగావించెను. అంతనపుడు లక్ష్మణుఁడు క్షణములోపల శల్యములు విడఁదీయఁబడి, బాధయుడిగి, తుందుడుకును మాని, యెప్పటియట్ల సంతోషముతో నుండెను. అప్పుడు రాముఁడును వానరరాజగు సుగ్రీవుఁడును విభీషణుఁడును, భల్లూకపతియగు జాంబవంతుఁడును, దక్షిణసైనికులందఱును లక్ష్మణుఁడు నెవ్వులుమాని సంతోషముతో లేచుటం జూచి చాలసేపు సంతోషమున నోలలాడుచుండిరి. మహాత్ముఁడగు రాముఁడు, లక్ష్మణుఁడు దుష్కరమయిన యింద్రజిద్వధమును గావించినందులకు నెంతయు

నతనిం బూజించెను. వానరయూథపతులును యుద్ధమున నింద్రజిత్తు కూల్పఁబడుటను విని సంతోషము నొందినవారయిరి. ఇది తొంబదిరెండవ సర్గము.

రావణుఁ డింద్రజిత్తు హతుండగుట విని విలపించుట;
సీతను బీడింపఁ బూనిన రావణుని సుపార్శ్వుఁ
డనుమంత్రి వారించుట.

అంత రావణునిగృహంబుననుండి యతనికి దోడుగానుండిన రావణుని సచివులు, ఇంద్రజిత్తు హతుఁడయ్యెనని తామె చక్కఁదెలిసికొని దుఃఖితులగుచుఁ బోయి రావణునకుం జెప్పువారై ' మహారాజా! మహాతేజుండగు నీతనూజుని నింద్రజిత్తును యుద్ధమున మేమందఱమును జూచుచుండఁగా, లక్ష్మణుఁడు విభీషణునితోడ్పాటున వధించినాఁడు. యుద్ధంబున నపజయమె యెఱుంగనిశూరుఁ డింద్రజిత్తుగూడ నట్టిశూరుఁడగు లక్ష్మణునితోఁ దలపడి హతుఁడయ్యెను. దేవేంద్రునింగూడ జయించినట్టి శూరుఁడగు నీపుత్త్రుఁడు బాణములచే లక్ష్మణునిఁ దపింపఁజేసి యుద్ధంబున హతులగు వీరులు పొందునట్టి యుత్తమలోకములను బొందినవాఁడయ్యె' ననిరి. ఆరావణుఁడు యుద్ధంబునఁ దనపుత్త్రుఁ డింద్రజితుఁడు హతుఁడయ్యెనని యత్యంతభయంకరమై మిక్కిలియు జాలిఁబుట్టించుచు వేంద్రమయి యున్నవార్తను విన్నంతనే యొంతయు పెనుమూర్ఛపైకొన్నవాఁడయ్యె. రాక్షసపుంగవుఁడును రాక్షసరాజు నగునారావణుఁడు చాలసేపటికిఁ దెలివొంది, పుత్త్రశోకమునఁ బీడితుఁడై దీనుఁడై యింద్రియములు కళవళింప 'హా! రాక్షససేనాముఖ్యా! నాచిన్నారికొడుకా! మహారథా! నీవు దేవేంద్రునిఁగూడ జయించి తుదకు మనుష్యుఁడగులక్ష్మణునిబారి కెట్లు చిక్కితివి! నాయనా! నీవు క్రుద్ధుఁడవయినచో, * కాలునిని, అంతకునిని, మందరపర్వతపు శిఖరములనేనియును భేదింతువే! ఇఁక యుద్ధంబున లక్ష్మణుని భేదించుట చెప్పవలయునా? మహాబాహూ! నీ విపుడు మరణమునొంది యమునితోఁ జేరితివిగావున ఆయముఁడు నాకిప్పుడు మిక్కిలియుఁ గావలసినవాఁడయ్యెను. ఇట్లు యుద్ధమున మృతినొందుట గొప్పశూరులకును నవలంబించుపద్ధతి. మనుష్యులకేకాదు; సమస్తదేవతా సమూహములకును నిదియే మార్గము. కాన యుద్ధమున హతినొందుట శూరులందఱును గోరునదియు యశస్కరమైనదియుం గాన నీవిట్లు హతుఁడవయితివని నాకుశోకము లేదు. ఇంతేకాదు. ఎవఁడు తనయొడయనికార్యమునకై హతుఁడగునో వాఁడు స్వర్గము నొందఁగలఁడు. కాన స్వామికార్యార్థమై హతుఁడవై స్వర్గము గొంటివి గావునను నిన్నుగుఱించి శోకింప నక్కఱలేదు. ఇఁక నిపుడు సమస్తదేవతలును దిక్పాలురును ఋషులును ఇంద్రజిత్తు హతుఁడయ్యెనని విని నిర్భయులై సుఖముగా నిదురవోవఁగలరు. ఇప్పుడు మూఁడులోకములును అరణ్యసహితమైన

---

* కాలుఁడు అంతకుఁడనుట యముని యాకారభేదములని తెలియునది.

సమస్తభూమండలమును, ఒకయింద్రజిత్తు లేనందున నాకు శూన్యములుగాఁ దోఁచుచున్నవి. ఇఁక, నింద్రజిద్వధమునకు దుఃఖితులై యంతఃపురమున రోదనముసేయు రాక్షసకన్యల యార్తధ్వనులు, పర్వతగుహాలందు యూథపతివధమునకు దుఃఖించు నాఁడుగజముల యార్తధ్వనియుంబోలె వినఁగలను. పరంతపా! నీవు యౌవరాజ్యమును లంకను రాక్షసులను తల్లిని నన్నును భార్యను నిట్లు మమ్మందఱను దిగవిడిచి యెచటికిఁ బోయితివి? వీరా! నేను యమపురికిఁ బోయిన నీవుగదా నాకుఁ బ్రేతకార్యములు సేయవలసినవాఁడవు. అట్లుగాక విపరీతముగా నీకు నేను జేయునట్లు చేసితివే! ఇదివఱకు నామనస్సు కంటకములన్నియుఁ బుచ్చుచుండినట్టి నీవు, ఇప్పుడు, సుగ్రీవుఁడును రాముఁడును లక్ష్మణుఁడును నాకు మనశ్శల్యములై బ్రతికియుండఁగా ఆశల్యమును దీయకయే మమ్మెల్ల దిగనాడి యెచటికిఁ బోయితివి!' యనివిలపించెను. రాక్షసరాజు రావణుఁ డీవిధమున విలపించుచు నార్తుఁడై పుత్రమరణ వ్యసనమునం జేసి మిక్కిలియు కోపావేశము నొందినవాఁడయ్యెను. స్వభావముననే వాఁడి కిరణములు గలసూర్యుని, వేసవికాలమున, కిరణములు మఱింత వేండ్రమైనవానింగాఁ జేయునట్లు, స్వభావముచేతనే కోపనుండగు రావణుని పుత్రవిషయమైన శోకములు మఱియుఁ గుపితునిగాఁ జేసినవి. అప్పుడు రావణుని పదిమొగములందును బన్నినబొమముళ్లు ప్రలయకాలమునందు సముద్రమున నక్రములతోఁ గూడిన గొప్పకరుళ్లవలెఁ బ్రకాశించినవి. రావణుఁడు కోపమున నావులింపఁగా, అతనినోటనుండి, పూర్వము వృత్రాసురుని ముఖమునుండి వెడలినట్లు, ప్రకాశముతో జ్వాలించుచు పొగతోఁగూడిన యగ్ని వెలువడెను. పుత్రవధముచేఁ బురపురంబొక్కుచున్న శూరుం డారావణుఁడు, క్రోధము బారిం జిక్కి బుద్ధిచే కర్తవ్యకార్యమేది యని యాలోచించి సీతను వధింప నిశ్చయించినవాఁడయ్యె. స్వభావముచేతనే యెఱ్ఱనగు రావణునికన్నులు, అప్పుడు క్రోధాగ్నిచే మఱియు నెఱ్ఱనై మిక్కిలియు భయంకరములుగా జ్వలించిన వయ్యెను. స్వభావముచేతనే భయంకరమగు నతనియాకారము, అప్పుడు కోపాగ్ని పర్యుటంజేసి మఱియు భయంకరమై, క్రుద్ధుఁడగు రుద్రుని రూపమువలెఁ దారసింపరానిదై, యుండెను. క్రుద్ధుఁడైన యతనికన్నులనుండి, మండుచున్న దీపములనుండి మంటతో నూనెబొట్లుపడునట్లు, నిప్పుకలతోఁగూడఁ గన్నీటిబొట్లు పడినవి. అతఁడు పండ్లుకొఱుకునపుడు, ఆ పెటపెటధ్వని, బలవంతులగు రాక్షసులు పెద్దగానుగుయంత్రముఁ ద్రిప్పుచుండఁగాఁ బుట్టుచప్పుడువలె బెట్టిదముగా వినంబడుచుండెను. మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై ప్రలయకాలాగ్నివలెఁ జూపట్టుచు నతం డేయేదిక్కు చూచునో, ఆయాదిక్కునఁ గలరాక్షసులు బెదరుగదిరి యతని యెదుటఁబడక స్తంభాదులమాటున మఱఁగియుండిరి. అట్లు కుపితుఁడై ప్రలయకాలమందు చరాచరముల సంహరింపఁగోరుచున్న యంతకునిభంగి భయంకరాకారుఁడై యన్నివైపులం జూడ్కులు నిగుడ్చుచున్న యారావణునిపొంతకు రాక్ష

నులు భయమునఁ బోవరయిరి. అంత రాక్షసాధిపతియగు రావణుఁడు మిక్కిలి యుఁ గ్రుద్ధుఁడై, యుద్ధభీతులలయిన రాక్షసులను యుద్ధమునకు దృఢముగాఁ బురి కొలుపుటకై వారలనడుమ 'నేను వేలకొలఁది సంవత్సరములు దుష్కరమయిన తపముగావించి యెడనెడ తపస్సమాప్తికాలములందుఁ బెక్కుమార్లు బ్రహ్మదేవుని సంతోషపఱిచితిని. ఆతపస్సువెంపునలనను మఱియు బ్రహ్మదేవుని యనుగ్రహము వలనను నాకెప్పుడుగాని దేవతలవలనను అసురులవలనను భయ మెంతమాత్రము లేదు. ఏలనఁగా, నాకు బ్రహ్మవలన దత్తమై సూర్యునివలె ధగధగ మెఱయుచుండు కవచము దేవాసురులతో యుద్ధము సేయునపుడును వజ్రాయుధము శక్తులన్నియు నెఱపినను, భిన్నముగాదయ్యె. ఇప్పుడు నే నాకవచమునుదాల్చి రథము నెక్కి యుద్ధ మునకుఁ బోఁగా నిట యుద్ధమున నన్నెవఁ డెదుర్పఁగలఁడు? సాక్షాద్దేవేంద్రుఁడు గూడ యుద్ధమున న న్నెదుర్పఁజాలఁడు. మున్ను దేవాసురులతో యుద్ధము సేయునపు డు, బ్రహ్మదేవుఁడు ప్రసన్నుఁడై నాకు బాణసహితమగు గొప్పధనువు నొసంగెనే! *ఇప్పుడు రామలక్ష్మణులనుమహాయుద్ధమున వధించుకొఱకు వెసిదమైన యాధనువును, వందలకొలఁది వాద్యములధ్వనులు ఘోరుకొనుచుండ నెత్తి తెండు' అనెను. శూరుఁ డారావణుఁడు పుత్రవధమున మిక్కిలియుఁ దప్తుఁడై క్రోధము బారింజిక్కి, బుద్ధి నా లోచించి †సీతను జంపవలయునని యుద్యుక్తుఁడయ్యెను. కోపమున కన్ను లెఱ్ఱఁబాఱ, మిక్కిలియు ఘోరమగుప్రకృతియు నతిభయంకరాకారమును గలయారావణుఁడు దీనుఁడై తనయెదుట దీనస్వరులై యున్న రాక్షసులనెల్లఁజూచి 'నాచిన్నికొడు కింద్ర జిత్తు వానరులను వంచించుకొఱకు మాయచేత దేనినో యొకదానిని సీతగా రచించి చంపి యాపొల్లుదానినే 'ఇదియే సీత' యని వానరులకుఁ జూపినాఁడు.‡వాఁడు పొల్లు గాఁజేసినది నేను నిజముగానే చేసెదను. ఇట్లు సేయుటయే నామది కిష్టము. ఆచెడి పోయిన రాచవానినే యనుసరించి తగిలియున్న సీతను నిపుడే చంపి వచ్చెదను'

---

* ఇట 'రామలక్ష్మణయోరేవ వధాయ పరమాహవే' అని మూలము. వాస్తవార్థమున (రామలక్ష్మణయోః పరమాహవే) రామలక్ష్మణులయొక్క యుద్ధమందు, (వధాయ) వానరులను వధించుకొఱకు, ఆవింటిని నెత్తి తెండని యర్థము. 'వందలకొలఁది వాద్యధ్వనులతో నెత్తి తెండు' అనుటచే నింతకు ముందు దానిని నెత్తి తేలేవనియు నిదియె క్రొత్తగాఁ దెచ్చుటయనియు తోఁచుచున్నది

† 'సీతాం హన్తుం వ్యవస్యత' అనిమూలము. (సీతాం) సీతను, (హన్తుం) పొందుటకు, అమెను సందర్శించుట కనుట, నిశ్చయించెనని వాస్తవార్థము.

‡ ఇందులకు 'తదిదం తథ్యమేవాహం కరిష్యే ప్రియమాత్మనః। వైదేహీం నాశయిష్యామి క్షత్రబంధుమనువ్రతామ్' అనిమూలము. వాస్తవార్థము.-(అహం) నేను, (క్షత్రబంధుం) క్షత్రియులకు పరమాప్తుఁడైనరాముని, (అనువ్రతాం) అనుసరించినదగు, (వైదేహీం) సీతను, (తథ్యం) నిజముగా, (నాశయిష్యామి యది) నాశముచేయుదు ననిన, (తదిదం) ఆనీచాపథము, (ఆత్మన అప్రియఏవస్యాత్) నాకు అప్రియమేయగును. కాన (కరిష్యే) (ఇతరరాక్షసుల సంతోషమునకుఁగాను అభిజకు పొంచెము

అనెను. రావణుఁ డిట్లు సచివులకుఁ జెప్పి శీఘ్రమున ఖడ్గము నంకించెను. ఆరావణుఁడు పుత్రశోకమున మనస్సు మిక్కిలి తత్తఱిల్లఁగా నెంతయుఁ గ్రుద్ధుఁడై పుష్పమాలికా యుక్తమై, నిర్మలమైన యాకాశమువలె వెలయుచున్న ఖడ్గము నెత్తికొని, భార్యలును సచివులును బలసి తోడరాఁగా వేగమున సీతయున్న యెడకుఁ దోడనే పోయెను. రాక్షసులు, రావణుఁడు పోవుచుండుటం జూచి సింహనాదములు గావించి యతఁడు మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై యుండుటను గాంచి యింకఁ దమకు గెలుపు గలుగునని సంబరమున నొండొరువులం గవుంగిలించుకొని యొకరితో నొకరు 'ఇప్పుడు ఆయన్నదమ్ములు రామలక్ష్మణు లిరువురును, రావణుని యిట్టి భయంకరాకారమును జూచి దిగులుపడఁ గలరు. మున్నితఁడు క్రుద్ధుఁడై లోకపాలురను నలువురను జయించినాఁడుగాఁడా! మఱియు ననేకయుద్ధముల నితరశత్రువులం గూడఁ జెక్కుండ్రను గూల్చినవాఁడుగదా! రామలక్ష్మణు లితని కెంతమాత్రము. మఱియు రావణుఁడు ముల్లోకములందును శ్రేష్ఠములగు వస్తువులం గొని తెచ్చి యనుభవించుచున్నాఁడు. పరాక్రమమునం గాని బలమునం గాని యీతనికి సాటియైనవాఁడు భూలోకంబుననే లేఁడు' అని గుజగుజలు వోయిరి. ఆ రాక్షసు లట్లొండొరులతో గుజగుజ లాడుచుండఁగానే రావణుఁడు కోపావేశమున మైమఱచి యశోకవనమునున్న సీతం గూర్చి వేగంబోయెను. అట్లు మిక్కిలియుఁ గ్రుద్ధుఁడగు రావణుఁడు తనహితము గోరునట్టి సుహృదులు వలదని యెంత వారించినను నిలువక, ఆకాశమున నంగారకుఁడు క్రుద్ధుఁడై రోహిణిమీఁదికిఁ బోవునట్లు, సీతం గూర్చి పోయెను. రాక్షసస్త్రీలు కావలి కాఁచుచుండఁగా నేకందును లేకున్న మిథిలరాజనందన సీతయు క్రుద్ధుఁడై మేటిఖడ్గమును గొని రావణుఁడు వచ్చుచుండుటను జూచెను. జనకరాజసుత సీత, అట్లు ఖడ్గధరుఁడై స్నేహితులు వలదని పలువిధముల వారించుచున్నను, నిలువక తనమీఁదికి వచ్చుచున్న రావణునిం జూచి దిగులుపడి దుఃఖావేశంబున విలపించుచు 'దుర్బుద్ధియగు నీరావణుఁడు క్రుద్ధుఁడై నామీఁదికిఁ బరుగెత్తి వచ్చుచున్నాఁడు. కావున వీఁడు సనాథనగు నన్ను ననాథను బోలె వధింపనున్నాడు. వీఁడు పెనిమిటినే యనువర్తించు నన్ను 'నాకు భార్యవుగమ్ము; నాతో రమింపుము' అని యనేకవిధములఁ బ్రేరించినాఁడు. కాని నేనొల్లనని పరిష్కారముగా వీనిని నిరాకరించివైచితిని. నే నంగీకరింపనందున వీఁడు నిరాశనొంది, కోపమును మోహమును మిక్కిలియుం బయికొనఁగా నన్ను వధించుటకు నుద్యుక్తుఁడయి వచ్చినాఁడు. ఇది స్పష్టము. లేక వీఁ డీకత్తితో వచ్చుటను జూడఁగా పురుషసింహులయిన యాయన్నదమ్ములను రామలక్ష్మణులను నానిమిత్తమై యీయపూజ్యుఁ డిపుడు యుద్ధమున నీకత్తిచేఁ గూల్చి యిటవచ్చినాఁడేమో! అయ్యో! నానిమిత్తమై యా రాజకుమా

దుఃఖమును) చేసెదనని యర్థము. నేను క్షత్రియులకుఁ బరమాప్తుండగు రామునిననుసరించియుండు సీతను యథార్థముగా నే వధింతు నేని అది నాకు మిక్కిలి యప్రియమే. అయినను రాక్షసులసంతోషమునకై యామెకు కొంతదుఃఖము కలిగించెదనని భావము.

కులకు నిట్లు నాశముగలిగెనే! ఇట్టి పాపాత్మురాలనా! ఇస్సీ! పాడై పోదునుగాక. లేక యతిక్రూరుఁడై పాపములు సేయుటయందు వెనుదీయకుండు రావణుఁడు పుత్రశోకమునం జిక్కియుండుటచే రామలక్ష్మణులను వధింపఁజాలక వారికి బదులుగా నన్ను వధింపనున్నాఁడో! ఆలోచనమాలినదాననుగాన నేను హనుమంతుఁడపుడు చెప్పిన మాటనయినను వినకపోయితిని. ఏనిందయును బొందని నేను, అప్పుడు హనుమంతుని వీఁపుపయిని గూర్చుండి పోయియుందునేని ప్రియునితోడిఁ జేరియుందును గాన యిప్పుడిట్లు దుఃఖపడకుందునే! రామలక్ష్మణులు నిజముగా వీనిచే వధింపఁబడినవారేని, కానక కానక యొక్క కొడుకుంగన్న కౌసల్య, ఆయొక్క కొడుకును యుద్ధమున హతుఁడయ్యెనని వినఁగానే యామెగుండియ తప్పక వ్రీలునని తలఁచెదను. ఆకౌసల్య, మహాత్ముఁడగు రాముని పుట్టినముద్దును, పసితనమునఁ జెరిఁగినగోమును, యౌవనమున మెలఁగిన చెలువమును, ధర్మకార్యముల కనురూపమైనస్వభావమును రూపును తలఁచితలఁచి యేడువంగలదు. ఆయమ, పుత్త్రుఁడు నిహతుఁడగుటఁ దెలిసి మూర్ఛిలి యంత నతనికి శ్రాద్ధము సేసి ప్రపంచమునం దాశ వదలి అగ్గియందైన నుఱుకును; లేక నీళ్లనైనం జొచ్చును. ఇది నిజము. ఇస్సీ! ఆకుబ్జ మంథర పాడై పోవుఁగాక. పాపములకు వెనుదీయక యొడిగట్టుకొనియెయుండు నాదుష్టురాలివలననే కౌసల్య కిట్టి దుఃఖము సంభవించినది. అది పాడై పోవుఁగాక' యని విలపించెను. ఇవ్విధమున విలపించుచు, చంద్రునిం బాసి యంగారకగ్రహముబారిం జిక్కియున్న రోహిణియుంబోలె మిక్కిలియు జాలిగొలుపుచున్న సీతనుజూచి, యింతలో రావణునిమంత్రియు బుద్ధిమంతుఁడును బరిశుద్ధుఁడును మేధావియునగు సుపార్శ్వుఁడను రాక్షసుఁడు సచివులువలదని వారించుచుండఁగా నిలువకపోవుచున్న రాక్షసేశ్వరుని రావణునింజూచి' రావణా! నీవు సాక్షాత్కుబేరుని తమ్ముఁడవు. మహాకులప్రసూతుఁడవు. ఇట్టి నీవు ధర్మమును దిగఁద్రోచి కేవలక్రోధమునకు లోనై సీత నెట్లు వధింపఁగోరెదవు? వీరా! రాక్షసేశ్వరా! వేదముల నధ్యయనము చేసి విద్యలనెల్లఁ జదివి, వ్రతస్నాతుఁడవైనవాఁడవు. ఎప్పుడును విహితకర్మములఁ దప్పక యాచరించువాఁడవు. అట్టి నీకు స్త్రీని వధింపఁ దలంపుగాని యెట్లు గలిగినది? రాజా! సీతయో మిక్కిలి రూపవతి. ఇట్టి చెలువను జంపక యేదక్కించుకొనువిధముం జూడుము. ఈకోపమును నీవును మమ్ముం గూడిపోయి రామునందే చూపుము. * నీవు నేఁడు కృష్ణపక్షచతుర్దశియందే యుద్ధమునకుఁ బ్రయాణసన్నాహము సేసి, రేఁ పమావాస్యయందు సమస్తబలపరివృతుఁడవై

* ఇట 'అభ్యుత్థానం త్వమద్యైవ కృష్ణపక్షచతుర్దశీం । కృత్వా నిర్యాహ్యమావాస్యాం విజయాయ బలైర్వృతః' అనిమూలము. చతుర్దశియందు ప్రయాణసన్నాహము సేయుమనుటచే త్రయోదశి యుద్ధదివసములు గడచినవని తేలుచున్నది. ఎట్లనఁగా- సువేలాద్రి నెక్కినరాత్రి 'తతో౽స్తమగమత్తత్ర సూర్యః సంధ్యయా ప్రతిరఞ్జితః । పూర్ణచన్ద్రప్రదీపా చ క్షపా సమభివర్తత' అనుటంబట్టి పున్నమనాఁడు సువేలాప్రవేశము. పిమ్మట కృష్ణపక్షపాడ్యమిని యుద్ధారంభము. నాఁటిరాత్రియె నాగపా

జయమునొందుటకు బయలు వెడలుము. నీవు శూరుఁడవు, బుద్ధిమంతుఁడవు, మహారథుఁడవు. నానాఖడ్గాద్యాయుధములంగొని యుత్తమమగు రథము నెక్కి † దశరథకుమారుని రాముని వధించి సీతాదేవిని బొందఁగలవు ఇట్లుగాక యూరక సీతను జంపినఁ బ్రయోజనమేమి' అనెను. దురాత్ముఁడును వీర్యవంతుఁడు నగు నా రావణుఁడు, సుహృదుఁడగు సుపార్శ్వుఁడు మిక్కిలి ధర్మయుక్తముగాఁ జెప్పినమాట నంగీకరించి, గృహమునకుఁ బోయెను. అంత నతఁడు సుహృదులు పరివేష్టించిరా, మరల సభామండపమునకుం బోయెను. ఇది తొంబదిమూఁడవసర్గము.



మూలబలయుద్ధము; రాముఁడు దానిని నిర్మూలము గావించుట.

రాక్షసరాజా రావణుఁడు సభామండపమును బ్రవేశించి దీనుఁడై మిక్కిలియు దుఃఖించుచు క్రుద్ధం బయిన సింహమువలె నిట్టూర్పులు విడుచుచు మేటిసింహాసనమునం గూర్చుండెను. మహాబలవంతుఁడగు నా రావణుఁడు పుత్రవ్యసనమున గ్రుంగుడుపడుటం జేసి తన సేనాధ్యక్షుల ననునయించుటకై వారి నందఱను జూచి చేమోడ్పు గీలించి 'మీరలందఱును సమస్తములయిన యేనుంగులు గుఱ్ఱములు రథసమూహములు పదాతులు మొదలగు సైన్యములతోఁ గూడి యుద్ధమునకు వెడలుఁడు. మీరలు రాముని నొక్కనిని యుద్ధంబునఁ జుట్టుముట్టి వర్షాకాలమున మేఘములు వర్షము గురియునట్లు, బాణవర్షములు గురియించి ‡ యతనిని వధింపవలయును. లేక మీచేత రాముఁడు హతుఁడగుట శక్యముగానియెడల, నేఁడు మహాయుద్ధము గావించి మీరు వాఁడిబాణములచే నతనిగాత్రమును ఛేదించితిరేని యట్లు హీనబలుఁడై యున్న యా రాముని రేపు లోకులెల్లఁ జూచుచుండఁగా నేను వధించి పుచ్చెద' ననెను. ఆ రాక్షసులు రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు చెప్పిన యా మాటను గయికొని

బంధమును తప్పించి విముక్తియు. విదియయందు ధూమ్రాక్షవధము. తృతీయయందు వజ్రదంష్ట్రవధము. చతుర్థియందు అకంపనవధము. పంచమియందు ప్రహస్తవధము. షష్ఠిని రావణమకుటభంగము. సప్తమియందు కుంభకర్ణవధము. అష్టమియందు అతికాయాదులవధము. నవమిని మరల నింద్రజిత్తుయుద్ధము. అర్ధరాత్రియే కుంభనికుంభాదులవధము. దశమిని మకరాక్షవధము. ఏకాదశి ద్వాదశి త్రయోదశులందు నింద్రజిద్వధమని తెలియుచున్నది. ఇది యొకపక్షము. వాస్తవమునకు నవమియందు యుద్ధారంభము గనుక నవమీదశములు రెండుదినములలో రావణుఁ డింద్రజిత్తును మూలబలమును దప్పఁ దక్కినరాక్షసులందఱు వధింపఁబడిరి. ఏకాదశి ద్వాదశి త్రయోదశులచే నింద్రజిద్వధము. కావున, చతుర్దశియందు యుద్ధప్రయాణప్రస్తావము చేయుమనుట యొప్పుచున్నదని తెలియునది.

† ఇందులకు 'హత్వా దాశరథిం రామం భవాన్ ప్రాప్స్యతి మైథిలీమ్' అని మూలము. (భవాన్) నీవు, (దాశరథిం ప్రతిహత్వా) రామునిఁ జంపి, (దాశరథిం మైథిలీం ప్రాప్స్యతి) రామునిచే యుద్ధమున హతుఁడవై వారిరువురకు పార్శ్వస్థుఁడ వగుటం బొందుమని వాస్తవార్థము.

‡ ఇచటను మీరు గెల్తురను వాస్తవార్థము రామభక్తిపరముగా నూహించుకొనునది.

వేగముగలరథముల నారోహించి నానావిధసైన్యము లెంతయుబలసినడువ బయలు వెడలిరి. ఆరాక్షసులందఱును, శరీరములను రూపుమాపునట్టి పరిఘములను పట్టిసములను బాణములను ఖడ్గములను పరశ్వథములను వానరులమీఁదం బ్రయోగించిరి. వానరులును రాక్షసులమీఁద వృక్షములను పర్వతములనుం బ్రయోగించిరి. అట్లు రాక్షసులకును వానరులకును సూర్యోదయము మొదలుగా, అమ్మహాయుద్ధము భయంకరమై తుములముగాఁ బ్రవర్తించినదయ్యె. అప్పుడవ్వానరులును రాక్షసులును యుద్ధమునం దొండొరులపై విచిత్రము లగుగదలను ప్రాసములను ఖడ్గములను గండ్రగొడ్డండ్లను శిలలను వృక్షములనుం బ్రయోగించి యొకరినొకరు ప్రహరించిరి. ఇవ్విధమున రాక్షసులకును వానరులకును మహాయుద్ధము ప్రవర్తిల్లఁగా నందు మిక్కిలియు నధికముగా రేఁగినదుమ్ము రక్తప్రవాహములచే నడంగినదయ్యె. అప్పుడు నెత్తురునదులు ప్రవహించినవి. అందు నిటునటు గజములును రథములును తీరములుగాను, గుఱ్ఱములు మత్స్యములుగాను, ధ్వజములు వెల్లువం గొట్టికొనివచ్చు వృక్షములుగాను, కళేబరములు తెప్పలుగాను గానంబడినవి. అంత నావానరులందఱు నెత్తురువెల్లువలం దొప్పదోఁగుచు, యుద్ధమున రాక్షసుల ధ్వజములను కవచములను రథములను నశ్వములను నానావిధములయిన యాయుధములను నెగిరి యెగిరి విఱిచివైచిరి. వానరులు రాక్షసులతలవెండ్రుకలను చెవులను నొసళ్లను ముక్కులను తీక్ష్ణములయిన దంతములం గొఱికియు గోళ్లచే గీఱియుఁ ద్రుంచివైచిరి. ఫలవంతమగు వృక్షమును పెక్కుపక్షులు వచ్చి ముసరునట్లు యుద్ధమున నొక్కొక్క రాక్షసుని నూర్గురేసి మేటివానరులు మార్కొని పోరాడిరి. పర్వతాకారులగు రాక్షసులును, అట్లు భయంకరులయిన వానరులను పెనుగదలచే మోదియు నీటెలచేఁ బొడిచియుఁ గత్తులచే నఱికియు, గండ్రగొడ్డండ్రచేఁ జెక్కియు నొప్పించిరి. రాక్షసు లట్లు వధించుచుండఁగా వానరమహాసేన యాఁగఁజాలక సమస్తలోకశరణ్యుఁ డగుదశరథకుమారుని రాముని శరణుఁ జొచ్చినది. అంత మహాతేజుండును వీర్యవంతుఁడునగు రాముఁడు విలుగొని రాక్షససేనం జొచ్చి బాణములు గురియించెను. అప్పుడు రాముఁడు రాక్షససైన్యమును జొరఁగానే మహాభయంకరుఁడై బాణాగ్నిచే నిర్దహింపఁగా, గ్రీష్మర్తువునం దాకాశమున మేఘములు సూర్యునింబోలె, ఆరాక్షసులు రామునిఁ దారసింపఁ జాలరయిరి. యుద్ధమున రాముఁడు మహాభయంకరములును నితరుల కశక్యములు నగుకార్యములను జేయఁగా నతనిహస్తలాఘవాతిశయమువలన రాక్షసు లక్కార్యములను జేసియైనపిదపఁ జూచిరిగాని చేయుచున్నప్పుడు చూడఁజాలరయిరి. అతనికార్యములను జూడక పోవుటయే కాదు. వనమునఁ బెనుగాలి గొట్టునపుడు, కొమ్మలాడుట చెట్లు విఱుగుట మొదలగుదానికార్యము లగపడునే కాని యావాయువేమో యగపడనట్లు, రాముఁడు రాక్షససేనం జొచ్చి బాణవర్షము గురియఁగా రాక్షసులకు నతని సంచారలాఘవమునం జేసి పెనుసై

న్యము చెదరి పాఱుట మహారథములు నుగ్గగుట మొదలగు నతనికార్యము లగపడి నవేకాని కర్తయైన యతఁడేమో యెంతమాత్రమును గనఁబడినవాఁడు గాఁడయ్యె. ఆరాక్షసులు, రామునిచే కొందఱు బాణముల ఖండింపఁబడియు కొందఱుచీల్పఁబడియు కొందఱుగాలియఁ గొందఱవయవములు తుత్తుమురు గావింపఁబడియు కొందఱు లొమ్మున శల్యము గాఁడియు నున్నసేనం జూచిరేకాని, శీఘ్రకారి యగురాముని నెంతమాత్రమును జూడఁజాలరయిరి. ప్రజలు పంచభూతాత్మకమగు తమశరీర మందలి జీవాత్మను,అతఁ డింద్రియార్థముల ననుభవించుచుండుటంబట్టి యున్నాఁడని యనుమానముచేఁ దెలిసికొనుటయేకాని ప్రత్యక్షముగాఁ జూడలేనట్లు, ఆరాక్షసులు రాముఁడు తమశరీరములను బ్రహరించుచుండఁగా నాప్రహారములంబట్టి రాముని ననుమానించిరేకాని యతనిని ముందటఁ గన్నారఁ జూచినవారు కారైరి. రాముఁ డతివేగమున నిటునటు రాక్షససేనల సంచరించుచు వధించుచుండఁగా నతఁడు మెఱపువలె నెచట నగపడునో యచట నున్నరాక్షసుని రామునిఁగా భ్రమించి 'వీఁడుగో రాముఁడు ఏనుంగులను జాపుచున్నాఁడు. వీఁడుగో మహారథముల నుఱుము సేయుచున్నాఁడు. వీఁడుగో వాఁడిబాణములఁ బదాతులను గుఱ్ఱములను వధించుచున్నాఁడు' అని యఱచుచు ఆరాక్షసులు రాముఁ డున్నచోటనుండిన సాదృశ్యమునంజేసి యొకరినొకరు రామునిఁగా భ్రమించి కుపితులై యొండొరులనే వధించుకొనిరి. * ఆరాక్షసులు మహాస్వభావము గలమేటిగాంధర్వాస్త్రముచే

* రాముఁడు గాంధర్వాస్త్రమున శత్రువులను మోహనముకలిగించి వధించినాఁడని తలఁపరాదు. అట్లని యతనికిని నింద్రజిత్తునకును భేదమేమి? గాంధర్వాస్త్రముచే మోహనముకలిగించినాఁడనఁగా ఆ యస్త్రమును బ్రయోగించునపుడు రాక్షసులు దానివేగాతిశయమునఁ దానిని వేసినవాఁడు తమవాఁడో పరుఁడో యని భేదము గ్రహింపలేక మోహముపొందిరని భావము. కనుక మోహమనఁగా వేగమువలన గ్రహింపలేకపోవుటయని తెలియునది. రాముఁ డతివేగమున సంచరించులాఘవముంబట్టి, యతఁ డెక్కడ నగపడినో యచ్చటనే యాక్షణమున నగపడక వేఱొకచోట మెఱుగుచుండుటచే ఆక్షణమందే రాక్షసులతనిముద్దేశించి వేసినబాణములు అచ్చటఁగల తమవారినే చంపినవయ్యెను. ఇట్లు అస్త్రప్రయోగముయొక్క వేగాతిశయమువలనను రాముని సంచారలాఘవాతిశయమువలనను రాక్షసులు వీఁడు వాఁడనియు ఇంతమందనియు తెలియనేరక మోహితులై యొండొరులను జంపుకొనిరేకాని యస్త్రముచే తమలో నొక్కొక్కఁడు రాముఁడుగా తోఁచుటచే మోహితులైరి కాదు. రాముని వేగాతిశయముఁబట్టియే యతనిం గనుఁగొనుటకు రాక్షసులు నానాదిక్కులకు న్నులగిఱుపఁగా అంతటను నతఁడు గనుపట్టుటచే ఒక్కఁడే వెక్కండ్రుగా రాక్షసులకుఁ దోఁచినాఁడని తెలియునది. కాఁబట్టియే రాముఁడు శీఘ్రకారి యనఁబడెను. ఇంతేకొప్పును కొందఱివక్రముగా పోల్చుటయు రాముని వక్రముగా దూషించుటయు ప్రయోగముయొక్క త్వరంబట్టియే చెప్పనొప్పును. కావుననే సుగ్రీవాదులు తనయస్త్రప్రయోగలాఘవమును మాయాబలముగా శంకింతురోయని రాముఁడు 'ఇది యస్త్రమును బ్రయోగించు సామర్థ్యమువలననైనదే కాని యస్త్రమువలననైనది గా'దనియుఁ జెప్పినాఁడు. కనుక నటయస్త్రముచేత మోహితులైరనఁగా

మోహితులై తమసైన్యమును దహించుచున్న రామునిం జూడఁజాలరయిరి. ఆరాక్షసులకు భయాతిశయమువలన యుద్ధమున రాముఁడు వేలకొలఁది రాములై యగపడును; మరల మహాయుద్ధంబున నప్పుడె యొక్కఁడుగానే కానఁబడును. మహాత్ముఁడగు రాముఁడు మండలాకారగతివిశేషములం దిరుగునపుడు, అతనివింటి బంగారు కొప్పుగూడ గిఱ్ఱునఁ దిరుగుచుండుటచే గిఱ్ఱునఁ ద్రిప్పఁబడుచున్న కొఱవికట్టియవలె తెఱపిలేని యొకటే రేకగా రాక్షసులకుఁ గనుపట్టుచుండెనే కాని రాముఁడేమో కనఁబడినవాఁడు గాఁడయ్యె. అప్పుడు తనచుట్టు మండలాకారముగా గుడుసుపడియున్న వింటితోఁగూడి యుద్ధంబున రాక్షసులం జక్కాడుచు సుదర్శనచక్రముం బోలియున్న రాముఁడు ప్రజలకు జ్యోతిశ్చక్రముంబోలెఁ జూపట్టినవాఁడయ్యె. వింటిగుడుసుతోడి రాముఁడనెడి యాసుదర్శనచక్రమునకు రాముని శరీరమె నడిమి మిట్టగానుండు తూముపట్టు; పరులను సంతాపింపఁ జేయు నతనిబలమే జ్వాలామాలి యనుదానిజ్వాల. అతఁడొక్కపెట్ట వేయేసిగా వేయుబాణములె సహస్రారంబగు నాచక్రమునకు ఆకులు. గుడుసుపడియున్నధనువే దానిచుట్టుకట్టు. జ్యాతలఘోషమే నిరంతరఘోషంబగు నాచక్రముధ్వని. పరాక్రమమె దానియక్షము. రామశరీరకాంతియె దానిప్రభ. దివ్యాస్త్రములమహాత్వమె దానిచుట్టువాదర. వాయువేగములగు రథములు ఏడుకోట్ల యిరువదితొమ్మిది లక్షలును, బలయుక్తములగు గజములు పదుమూఁడుకోట్ల పండ్రెండులక్షలయిరువదవేలును, రౌతులతోఁ గూడి నయశ్వములు * పదికోట్ల యిరువదిలక్షల యఱువదివేలును పదాతులు నూటనలు

దానివేగమువలన వేఁడవానిని గ్రహింపలేరయిరని భావము. అస్త్రముయొక్క కార్యము దహించుటమాత్రమే. దానిని బ్రయోగించినలాఘవమే మోహనమునకు కారణము.

* అనీకమనఁగా 'ఏకైకరథా త్ర్యశ్వా పత్తిః పంచపదాతికా । పత్త్యంగై స్త్రిగుణైస్సర్వైః క్రమాదాఖ్యాయథోత్తరమ్। సేనాముఖం గుల్మగణౌ వాహినీపృతనాచమూః' ఒకయేనుఁగును ఒకరథమును మూఁడుగుఱ్ఱములను అయిదుపదాతులును గలది పత్తియనఁబడును. మొత్తమునకు పదియురువులుగలదందు పత్తియనుట. మూఁడుపత్తులు సేనాముఖము. మూఁడుసేనాముఖములు గుల్మము. మూఁడుగుల్మములు గణము. మూఁడుగణములు వాహిని. మూఁడువాహినులు పృతన. మూఁడుపృతనలు చమువనఁబడును. ఇటుచమువే యనీకమనఁబడినది. దీనింబట్టి (౭౨౯౦) ఏడువేలయిన్నూటతొంబదియురువులు గలసేనయనీకమగు. అట్టియనీకములు పదివేలు అనఁగా ఏడుకోట్ల యిరువదితొమ్మిదిలక్షల యురువులనుట. ఇట్లే 'అనీకం దశసాహస్రం రథానాం వాతరంహసాం । అష్టాదశసహస్రాణి కుంజరాణాం తరస్వినాం । చతుర్దశసహస్రాణి సారోహాణాంచ వాజినాం । పూర్ణశతసహస్రేద్వే రాక్షసానాం పదాతినామ్' అను గణనమున దశసహస్రములయిన (పదివేల) యనీకముల రథములనఁగా ఏడుకోట్లయిరువదితొమ్మిదిలక్షలు. అష్టాదశసహస్రములయిన (పదునెనిమిదివేల) అనీకముల గజములనఁగా పదుమూఁడుకోట్ల పండ్రెండులక్షల యిరువదివేలు. చతుర్దశసహస్రములయిన (పదునాల్గువేల) అనీకములగుఱ్ఱములనఁగా పదికోట్ల యిరువదిలక్షల యఱువదివేలు. ద్విశతసహస్రములయిన (రెండులక్షల) అనీకములపదాతులనఁగా నూటనలువదియైదుకోట్ల యెనుబదిలక్షలని తెలియునది.

పదియేనుకోట్ల యెనుబదిలక్షలునుగా కామరూపులయిన రాక్షసుల యాచతు రంగబలమును రాముఁ డగ్గిజ్వాలలవంటి బాణములను మూఁడుముప్పాతిక గడియ లోపలఁ దానొక్కఁడే హతము గావించినవాఁడయ్యె. అంత హతశేషులగు రాక్షసు లు, అశ్వములు చచ్చి రథములు నుఱుమై, యుత్సాహము మాలి ధ్వజములు దుత్తు మురై లంకాపురమునకుఁ బోయిరి. మిక్కిలియు మహాత్ముఁడగు నారాముని యుద్ధరం గము హతములగు గజములును తురగములును పదాతులునుం గలిగి, * క్రుద్ధుండ గు రుద్రుని క్రీడాస్థానంబగు శ్మశానవాటివలె భయంకరమై యుండెను. అంత దేవతలును, గంధర్వులును సిద్ధులును మహర్షులును రాముఁడు గావించిన యామ హాకార్యమును 'బాగుబాగు' అని కొనియాడిరి. అప్పుడు ధర్మాత్ముఁడగురాముఁడు తన పొంతనున్న సుగ్రీవునిని విభీషణునిని హనుమంతునిని జాంబవంతుని వానరోత్తముం డగు మైందుని ద్వివిదునింజూచి, † 'ఇట్లు మూలబలమునంత క్షణములోపల మాపు ట మాయుం జేసికాదు. ఇది యస్త్రమును బ్రయోగించు శక్తిచేనైనది. ఇట్టిదివ్య శక్తి నాకును సంహారకాలమందు శివునకును మాత్రమేకలదుగాని మఱెవ్వరికిని గలు గదు' అనెను. అప్పుడు దేవేంద్రసమానుఁడై దివ్యాస్త్రంబులను శస్త్రములను నెంత యుఁ గడిదేఱియున్న మహాత్ముఁడు రాముఁడు ఆరాక్షససైన్యమును హతము సేయు టయు, దేవతలందఱును మిక్కిలియు సంతుష్టులై గుంపులుగొని యతనినెంతయు స్తోత్రములు చేయువారైరి. ఇది తొంబదినాలుగవసర్గము.

రాక్షసస్త్రీలప్రలాపము.

రావణుఁడు పంపినసైన్యమునంతయును, పెక్కువేలరౌతులతోఁగూడినగుఱ్ఱ ములను ఏనుఁగులను వేనవేలు ధ్వజాలంకృతములై యగ్నివలె ధగధగ మెఱ యుచున్నబంగారురథములను శూరులై గదలతోను పరిఘములతోనుం బోరువారై రథంబులవయుని బంగారుటెక్కెముల కాంతులచే వింతవన్నెలుదొలఁకు నల్లనిమేను లుగలిగి గామరూపులయియున్న పెక్కువేలరాక్షసులను, రాముఁ డనాయాసమున

---

* 'హతైర్గజపదాత్యశ్వైస్తద్బభూవ రణాజిరమ్। ఆక్రీడమివ రుద్రస్య క్రుద్ధస్య సుమహాత్మనః' అనిమూలము. ఇట క్రుద్ధుఁడగురుద్రునిఁ జెప్పుటచే ప్రలయకాలమునం గ్రుద్ధుఁడగు మహాత్ముఁడ యినరుద్రుని క్రీడాస్థానమువలె రథగజతురగములు హతములైయున్నరాముని యుద్ధరంగము చూ పట్టెనని యర్థాంతరము గ్రాహ్యము.

† ఇందులకు 'ఏతదస్త్రబలందివ్యం మమ వా త్ర్యంబకస్య వా' అని మూలము. ఇట్లు క్షణములో లెక్కలేని బలురాక్షసులను జంపుట మాయవలనఁ గాదు. అస్త్రమును బ్రయోగించుశక్తిలాఘవము వలనని యర్థము. అస్త్రమునకు మాత్రమే శక్తి లేదు. అట్లే 'గాంధర్వేణ గాంధర్వమ్' అని రావణాదులకుఁ గూడ గాంధర్వాస్త్రము లుండుటచే నాశక్తి యుండవలయును గదా. అనఁగా కేవల మస్త్ర శక్తిగాక అస్త్రప్రయోగశక్తియని తెలియును.

బంగారుచే రంగారు వాఁడి బాణముల వధించివుచ్చెను. హతశేషులయిన రాక్షసులు యుద్ధమునుండి వెనుకకుఁ ద్రొట్టిలఁబడి పాఱివచ్చినవారును లంకనున్నవారలును, అట్లు రామునిచేత మూలబలము వధింపఁబడుటను గనియు వినియు, రాక్షసస్త్రీలతోఁ జేరి దీనులై చింతలమునింగినవారయిరి. యుద్ధమున రామునిచే పెనిమిటిచచ్చియు పుత్రులుచచ్చియు బాంధవులు హతులయ్యు నున్న రాక్షసస్త్రీలొండొరులం గవుంగిలించుకొని దుఃఖార్తలయి యిట్లు పలవించిరి. 'శూర్పణఖ ముసలిది, వికృతాకారముగలది, దానికడుపు వ్రేలుచుండును. ఇది, వనంబున రూపొందిన మన్మథునివలె నత్యంత సుందరుఁడై సుకుమారుఁడును మహాబలుఁడును సర్వభూతహితరతుండు నయిన రామునొద్ద కెట్లుపోయినది? సమస్తలోకములచేతను నిందనీయ యగుకురూపిణి యాశూర్పణఖ యట్టిరామునుఁజూచి మోహించినదఁట! శూర్పణఖకు మంచిగుణ మెుక్కటియు లేదు. రాముఁడో సమస్తసుగుణసంపన్నుఁడు. ఇది వికారముఖముగలిగి వన్నె మాలినది. రాముఁడో సుందరమైన ముఖముగలిగి మిక్కిలి తేజము దొలఁకుచుండువాఁడు. ఇది రాక్షసి, అతఁడు మనుష్యలలాముఁడు. ఇట్టిది యట్టిరాము నెట్లు కామించెను! ముసలితనము ముదిరి ముడుతలుపడి వెండ్రుకలెల్ల నరసి రాముని కెంతమాత్రము ననురూపగాని యీశూర్పణఖ, మాయిందఱము దుర్భాగ్యుల మగుటవలన ఖరదూషణులును మఱియు నసమస్తరాక్షసులును వినాశము నొందుటకై మిక్కిలి పరిహాసాస్పదమును సమస్తలోకనిందితమును నగు చేయరానికార్యమును * రాముని మోహించుటను గావించినది. ఆబిడ నిమిత్తము రావణుఁడు రామునితో నీమవైరము పెట్టుకొనెను. రావణుఁడు తనవధమునకై యాసీతను గొనితెచ్చి బలవంతుఁడగు రామునితో తీఱనివిరోధము నుంచుకొన్నాఁడు తేకాని జనకరాజసుతయగు నాసీత యేమో, యీరావణునకు నతిరా లగుటలేదు. మున్ను సీత నపహరింప వేఁడిన యారాక్షసుని విరాధుని, రాముఁడొక్కఁడే వధించుటను జూచియున్న మనకు ఆవిరాధునివధమే రాముఁడు తనవిరోధుల నెల్ల విసిరించుటకుఁ జాలిననిదర్శనము. రాముఁడు జనస్థానమున భయంకరపరాక్రములగు పదునాల్గువేల రాక్షసులను అగ్నిజ్వాలలంబోని బాణములచే వధించివుచ్చెను. అదియు నతఁడు పగవారినెల్ల నుఱుమాడుననుటకు చాలియున్నది. రాముఁడు యుద్ధమున సూర్యసమానములయిన బాణములచేత ఖరుని దూషణునిఁ ద్రిశిరుని, వధించెను. రాముఁడే గెలుచునను టకిది యొకదృష్టాంతమే చాలును. మఱియు నెత్తుటి యాహారముగాఁగలిగి క్రోధమున బెట్టిదముగా నార్పులిడుచు యోజనము నిడివియైన బాహువులుగల యాకబంధునిఁగూడ రాముఁడు వధించెను. రాముఁడే గెలుచుననుట కదియొకటియె నిదర్శనము చాలును. మహాబలుఁడును మేరుపర్వతసమానుఁడును దేవేంద్రునికుమా

* శూర్పణఖ వచ్చి రావణాసురునితో చెప్పినట్లుగా రామునియందు కేవలము మోహించినది. దానియంగవైకల్యములవలన నది రామునిఁ గామించినదని యందఱికిఁ దెలిసియుండుట నట తెలియునది.

రుఁడును నగువాలినిఁగూడ రాముఁడు వధించెను. రాముఁడు జయించుట కానిదర్శనమే చాలును. దీనుఁడై యాశాభంగమునొంది, ఋశ్యమూక పర్వతమున దాఁగియున్న సుగ్రీవునిఁగూడ రాముఁడు వానరరాజ్యమున కధిపతిగాఁ జేసెను. రాముఁడు గెలుచుననుట కాదృష్టాంత మొకటియె చాలును. విభీషణుఁడు చెప్పినమాట ధర్మార్థములు రెండును గలిగించునది, సమస్తరాక్షసులకు హితకరమైనది, యుక్తియుక్తమైనది. మోహావేశమునం జేసి రావణున కది యిష్టపడదయ్యె. కుబేరానుజుఁడగు రావణుఁడు, విభీషణుఁడు చెప్పినట్లు గావించియుండునేని, యీలంకాపురమంతయు శ్మశానమువలెఁ దీనుంగులతో నిండి యిట్లార్తనాదములతోఁ గూడినదిగాకుండును. రామునిచే మహాబలుఁడగు కుంభకర్ణుఁడు హతుఁడగుటయు లక్ష్మణునిచే నెట్టివారికి నెదిరింపరాని యతికాయుఁడును నంతటఁ బోక హతుఁడగుటయు ప్రియపుత్త్రుఁడగు నింద్రజిత్తుఁడు హతుఁడగుటయు వినియు నింకను రావణునకు రామునిమహిమ దెలియకున్నదే' యనిరి. 'యుద్ధమున నాకొడుకు హతుఁడయ్యెనే! నాతోఁబుట్టువు చచ్చెనే! నాపెనిమిటి కూలెనే' యని లంకాపురమున రాక్షసులయింటింటను రోదనధ్వనులు వినఁబడుచుండెను. మఱియువారు 'శూరుఁడగు రాముఁడు రథములను గుఱ్ఱములను, ఏనుంగులను, పదాతులను, లక్షలు లక్షలుగా యుద్ధమున వధించినాఁడు. రుద్రుఁడో విష్ణువో దేవేంద్రుఁడో లేక యముఁడో రామునిరూపమునవచ్చి మనవారిని వధించుచున్నాఁడే కాని రాముఁడు మనుష్యమాత్రుఁడుగాఁడు. మహావీరులగు మావారందఱు రామునిచే హతులగుటవలన మేముబ్రతుకునందలి యాశవదలి, యాభయమునకుఁ దుదగానక యనాథలమై విలపించుచున్నారము. శూరుఁడగు రావణుఁడు బ్రహ్మవలని మహావరము పెంపునఁ గన్నుఁగానక తనకిప్పుడు రామునివలనఁ గలిగియున్న మహాఘోరభయము నెఱుఁగకున్నాఁడు. దేవతలుగాని, గంధర్వులుగాని, పిశాచములుగాని, రాక్షసులుగాని, యుద్ధమున రామునిబారింబడినవానిని, రక్షింపఁజాలరు. రావణునకు ప్రతియుద్ధమునందును నుత్పాతములును గనఁబడుచున్నవి. ఇక మూఁడను నుత్పాతములు పొడసూపి రామునిచే రావణుఁడు హతుఁడగుటను సూచింపఁగలవు. బ్రహ్మ, రావణుని తపస్సునకు మెచ్చి యతనికి, దేవతలవలనఁగాని, దానవులవలనఁగాని, రాక్షసులవలనఁగాని భయము లేదనివర మొసఁగెను. అప్పుడు రావణుఁడు మనుష్యులవలన నభయము యాచింపఁడయ్యె. కాఁబట్టి, యప్పుడు రావణునకును రాక్షసులకును మనుష్యునివలనఁ బ్రాణాంతకరమయిన యాఘోరభయము ప్రాప్తించినది. ఇందులకు సందేహము లేదు. దేవతలు బ్రహ్మవరకారణమున, బలవంతుఁడగు రావణునిచే మఱింత పీడితుఁడై, యోర్వలేక, బ్రహ్మదేవునిగుఱించి యత్యుగ్రమగు తపముగావించిరి మహానుభావుఁడగు బ్రహ్మదేవుఁడు సంతుష్టుఁడై దేవతలకు మేలుగలుగుకొఱకు, వారలనెల్లం జూచి, మహార్థంబగు నీవాక్యమున 'ఇది మొదలు సమస్తరాక్షసులును వారలతోఁ జేరిన దానవులును నెల్లప్పుడును ముల్లోకములందును మీకెవ్వరికిఁ బీడగలిగింపక శాశ్వతముగా నంతయు భయంబుగలిగి సంచ

రింతురు' అని సమాధానము చెప్పెను. దేవేంద్రుఁడు మున్నగు దేవతలు, బ్రహ్మదేవు నిసమాధానమునకుఁ దృప్తిఁ గొందక యందఱు నొకటిగాఁ జేరి, వృషభధ్వజుఁడును త్రిపురసంహారుఁడునగు శివునిం బ్రార్థించి ప్రసన్నునిఁ గావించికొనిరి. శివుఁడును ప్రసన్నుఁడై దేవతలం జూచి 'రాక్షసులకెల్ల నాశముఁ గలిగించునట్టి స్త్రీ యొక్కతె పుట్టఁగలదు. ఆపెవలన మీకు హితము గలుగునని చెప్పెను. రాక్షసులకు నాశము సేయుటకై దేవతలు పంపిన యాసీత మున్ను, దేవత లమృతపానము చేసినపిదప, ఆఁకలి దానవులను పొడమాపినట్లు, * రావణునితోఁ గూడ మనల నందఱను భక్షించివేయఁగలదు. దుర్నయపరుఁడును దుర్బుద్ధియునగు రావణుఁడు చేసినదుష్కార్యముచేత నిట్లు వెనుదుఃఖముతోఁ గూడ నీభయంకరమైననాశ మందఱికిని బ్రాప్తించియున్నది. ప్రళయకాలమునందు యముని బారింబడిన ప్రజలకుంబోలె రాముని బారింబడిన మనకు శరణొసంగి రక్షించువాఁడు లోకంబున నెవ్వఁడు గానరాఁడు. వనమునందు కారుచిచ్చుజ్వాలలు చుట్టుముట్టియున్న యేనుఁగుగజములకుంబోలె, ఈమహావిపత్తునందున్న మనకు రక్షకుఁడెవ్వఁడును లేఁడు. పులస్త్యమహర్షి మనుమఁడయిన యమ్మహాత్ముఁడు విభీషణుఁడు, ఎవ్వరివలన భయము గలుగునని తోఁచెనో యట్టిరాముని శరణుఁజొచ్చినాఁడుగాన యుచితమైనపనియే చేసినాఁడు' అని విలపించిరి. ఇవ్విధమున నప్పుడు † రాక్షసస్త్రీలందఱును ఒండొరులచేతులం గౌఁగిలించుకొని భయాతిశయమునం బీడితలై దీనలై దుఃఖించుచు మిక్కిలియు దారుణముగా బిగ్గఱ నాక్రోశించినవారయిరి. ఇది తొంబదియేనవసర్గము.

రావణుఁడు మహోదర మహాపార్శ్వ విరూపాక్షులను మువ్వురు మంత్రులతోఁ గూడి లంకయుత్తరద్వారమున యుద్ధమునకు వెడలుట; రావణునకు మార్గమున దుశ్శకునములు; రావణుఁడు వానరసేనతో యుద్ధము సేయుట.

అట్లు లంకాపట్టణమున, ఇంటింటను, రాక్షసస్త్రీలు ఆర్తలై యాలిపుట్టునట్లు సేయు రోదనధ్వనిని రావణుఁడు వినెను. ఆరావణుఁడు దీర్ఘముగా నిట్టూర్పువిడిచి కొంతసే పేమియుఁ దోఁపక చింతామగ్నుఁడై యుండి యంత మిక్కిలియు కోపావేశమున భయంకరాకారుఁడయ్యెను. ఆరాక్షసేశ్వరుఁడు పండ్లచే నాకుఁ గఱచి, కోప

---

* ఇట దానవులనుగూడఁ జెప్పుటచే మండోదరీసంబంధమువలన దానవులును గొందఱు రాక్షసులతోడ నుండురని తెలియుచున్నది.

† ఇట రాక్షసనాశమునకై బ్రహ్మాదులు వరములిచ్చుట మొదలగు వృత్తాంతములు మండోదరి జ్ఞానవృద్ధులవలనను ఆపెవలననుండి యీరాక్షసస్త్రీలును వినియుందురని తెలియుచున్నది. గోవిందరాజులు.

మున కన్నులు మఱియు నెఱ్ఱఁబాఱి ప్రళయకాలాగ్నివలెఁ జిమ్మిరేఁగి రాక్షసులకు నుగూడఁ దేఱిచూడ నలవిగాక చూపట్టుచు, లోపల భయమునం జేసి తడఁబడి తేట పడనట్లు మాటాడుచున్నవాఁడై సమీపంబున నున్న రాక్షసులను * మహోదర మహాపార్శ్వ విరూపాక్షు లనువారలంజూచి చూపులచే చుఱచుఱ దహించువాఁడుం బోలెఁ గనుపట్టుచు వారితో 'సేనలకు శీఘ్రముగా యుద్ధమునకు వెడలవలయునని నాయాజ్ఞగాఁ జెప్పుఁడు' అనెను. ఆరావణుఁడు చెప్పినమాట విని, యారాక్షసులు భయపీడితులై రాజాజ్ఞ చొప్పున, మిక్కిలి యెచ్చరికగల రాక్షసులను యుద్ధమునకు రాఁ బ్రేరించిరి. భయంకరాకారులగు నారాక్షసులును వల్లెయని మంగళాశీర్వచనములం జేసికొని యందఱును యుద్ధాభిముఖులయి పోయిరి. ఆరాక్షసులెల్ల వారివారి పరువులచొప్పున రావణునకు నమస్కారాదులు గావించి యేలినవానిజయముంగోరుచు, చేమోడ్పులుగీలించి నిలఁబడిరి. అంత రావణుఁడు మిక్కిలి క్రోధావేశముపొంది పగవారిని సరకుసేయని పెడనవ్వునవ్వి మహోదరుని మహాపార్శ్వుని విరూపాక్షునిని జూచి 'ఇప్పుడు నావింటినుండి ప్రళయకాలసూర్యునింబోలు వెడిదంపు బాణములను బ్రయోగించి రామునిని లక్ష్మణునిని యమపురికిఁ బంపెదను. నేనిప్పుడు యుద్ధమున పగవారినెల్ల వధించి యింతకుమునుపు వారిచే ఖరుఁడు కుంభకర్ణుఁడు ప్రహస్తుఁడు ఇంద్రజిత్తును వధింపఁబడినందులకు ప్రతీకారము గావించెదను. నాబాణజాలము లనెడి మేఘములు గ్రమ్ముకొనఁగా దిక్కులును, నదులును, సముద్రములును, వెలుతురు లేక చీఁకటితోఁగూడి యుండఁగలవు. ఇప్పుడు వింటినుండి గఱులుగట్టంబడిన మేటిబాణములను నవ్వారిగాఁ బ్రయోగించి యవ్వానరసైన్యములను గుంపులుగుంపులుగా నుఱుమాడివచ్చెదను. ఇప్పుడు రథమనెడి వాయువేగముచే ధనుస్సనెడిసముద్రమునుండి రేపంబడిన బాణములనెడి కరుళ్లచే వానరసైన్యములను మథించిపుచ్చెదను. కొంచెము వికసించిన తామరలుగల తటాకములను మదగజములు కలఁచునట్లు, కొంచెమువికసించిన తామరలవంటి ముఖములును తామరయకరువులవంటి వన్నెయుఁగల యవ్వానరులసేనలను గలంచెదను. ఇప్పుడు యుద్ధభూమియంతటను వానరయూథపులు మొగముల బాణములు గ్రుచ్చుకొని తెగిపడియుండఁగా, నది కాఁడలతోఁగూడిన కమలములు వ్యాపించియున్నట్లు మిక్కిలివన్నెగులుకఁగలదు. యుద్ధమునఁ బ్రచండులై వృక్షములంగొని పోరువానరులనిప్పుడు ఒక్కొక్కబాణమునేసి నూర్గురునూర్గురుగా యుద్ధమున వధించెదను. యుద్ధమున నెవ్వతెవ్వతెకు భర్తలు భ్రాతలును పుత్రులును హతులయిరో యట్టి రాక్షసస్త్రీలకందఱకును, ఇప్పుడు శత్రువునువధించి, కన్నీరుదుడిచెదను. ఇప్పుడు యుద్ధమున నాబాణములచే వానరులను ఛేదించి ప్రాణములెడలి చెల్ల

* ఈమహోదరుఁడును మహాపార్శ్వుఁడును రావణునిమంత్రులు, మునుపు యుద్ధమున హతులయిన మహోదర మహాపార్శ్వులు మత్తుఁడు ప్రమత్తుఁడు అనునామాంతరములు గలిగి రావణునకుఁ దమ్ములయినవారు.

చెదరుగాఁ గూలిన వారికళేబరముల ప్రోవులచే భూమినంతయుఁ గప్పి యది కనఁబడుట కష్టసాధ్యమగునట్లు గావించెదను. ఇప్పుడు, మాంసాహారములగు నక్కలు గద్దలును నితరజంతువులన్నిటికిని నాబాణములచే శత్రువులమాంసములొసఁగి తృప్తిఁ గావించెదను. శీఘ్రముగా నారథము నలంకరింపుఁడు. వేగ నావిలు దెండు. మఱియిప్పటికి మిగిలియుండు రాక్షసు లందఱును నావెంటవత్తురుగాక' అనెను. మహాపార్శ్వుఁడు రావణుఁడు చెప్పినమాటనువిని యచటనున్న సేనాధ్యక్షులనుజూచి 'సైన్యము వేగ మాయితపఱుపుఁడు' అని యాజ్ఞాపించెను. మహాబలవంతు లగునాబలాధ్యక్షులు లంకాపురియందింటింటింకిఁబోయి రాక్షసులం బిలుచుచు మాటిమాటికిఁ బిలిచినను వారు త్వరితముగా రానందునఁ గుపితులై వీథివీథిని బిలుచుచుం దిరిగిరి. అంత ముహూర్తమునకు, భయంకరముఖములుగలిగి రాక్షసులు, సింహనాదములు సేయుచు ఖడ్గములను పట్టిసములను శూలములను గదలను ముసలములను ద్విఫలపత్రాగ్రములగు హలములను నాయుధములను వాఁడివాదరలుఁగల శక్తులను పెద్దకూటముద్గరములను యష్టులను విమలములయిన చక్రములను వాఁడిపరశ్వథములను భిండివాలములను శతఘ్నులను మఱియు నితరములైన మేటియాయుధములను, నిట్లు నానావిధాయుధములను గేలందాల్చి, చూచువారికి భయంకరముగాఁ జూపట్టుచు వేగ వెడలి వచ్చిరి. అంత రావణునాజ్ఞఁ జొప్పున సేనాధ్యక్షుఁడు ఎనిమిదిగుఱ్ఱములు పూన్పంబడి సారథితోఁ గూడియున్న రథమును శీఘ్రముగాఁ దెచ్చెను. భయంకరుఁడగు రావణుఁడారథమును నిజతేజముచే దేదీప్యమానంబై వెలుంగ నారోహించెను. అంత రావణుఁడు, పెక్కండ్రురాక్షసులు బలసినడువ, బలాతిశయమునం జేసి భూమిని భేదించురీతిఁ దోఁప, వేగమునం బయనమయ్యెను. అప్పుడు మహాపార్శ్వుఁడును మహోదరుఁడును దుర్ధర్షుఁడగు విరూపాక్షుఁడును, రావణుననుసరించి రథముల నారోహించిరి. వారలు సంతుష్టులై భూమిని బీఁటలువాఱునట్టు లార్పులు చెలంగించుచు భయంకరముగా సింహనాదములుసేయుచు జయకాంక్షులై వెడలిరి. అంత మహాతేజుండగు రావణుఁడు రాక్షససైన్యములం బరివృతుఁడై విలుగొని ప్రలయకాలమున ప్రబలరూపుమాపు యమునివలెఁ జూపట్టుచు యుద్ధమునకు వెడలెను. అంత నమ్మహారథుఁడు వేగవంతములగు గుఱ్ఱములుపూన్చినరథము నారోహించి రామలక్ష్మణు లున్నయుత్తరద్వారమున నిర్గమించెను. అప్పుడు సూర్యుఁడు కాంతిహీనుఁడయ్యె. దిక్కులందుఁ జీకట్లు గ్రమ్మినవి. భయంకరములగుపక్షు లఱచినవి. భూమియు నల్లలాడినట్లుండెను. పర్జన్యుఁడు నెత్తురువర్షముగురిసెను. గుఱ్ఱములు మార్గమునం దొట్రిలంబడినవి. ధ్వజాగ్రమున గ్రద్దవ్రాలెను. ఆఁడునక్కలమంగళముగా నఱచినవి. రావణుని కెడమకన్నదరినది; ఎడమచేయియదరెను; ముఖము వెలుకఁబాఱెను; ఎలుఁగు తగ్గువడెను. ఆయుత్తరద్వారమునుండి రావణుఁడు యుద్ధమునకు వెడలునపుడు, యుద్ధమునసతనికి మరణమునూచించునట్టియాదుర్నిమిత్తములు పుట్టినవి. పిడుగుపడినట్లు బిట్టుచప్పుడు

తో నాకాశమునుండి యుల్కపడినది. అమంగళములగు గద్దలఱవఁగాఁ గూడ కాకు
లును జేరి యఱచినవి. రావణుఁడు మృత్యుప్రేరితుఁడగుటవలన, నిట్లు సంభవించిన
యీదుర్నిమిత్తములను సరకుసేయక, మోహమున వధమునొందుటకై బయలు
వెడలెను. మహాబలులగు నారాక్షసులరథధ్వనిని విని వానరసేనయు యుద్ధముసేయ
నెదురుమొగమై నిలిచెను. ఆవానరులును రాక్షసులును నొండొరుల జయింపఁగోరి
కుపితులై స్పర్ధచే నొకరినొకరు పిలుచుచుఁ దుములముగా యుద్ధముచేసిరి. అంత
నపుడు రావణుఁడు క్రుద్ధుఁడై వానరసేనలంజొచ్చి బంగారుచే రంగారుబాణములం
బ్రయోగించుచు గొప్పయుద్ధమును గావించెను. రావణుఁ డప్పుడు కొందఱ వానరుల
తలలు ఖండించెను. కొందఱ గుండెకాయలు చీల్చెను. కొందఱ చెవులం దెగనేసెను.
రావణుని బాణములచేఁ గొంద ఱూర్పులు పుచ్చలేక హతులయిపడిరి. కొందఱు ప్ర
క్కలఁ జీల్పఁబడిరి. కొందఱకుఁ దలలు భిన్నములయినవి. కొందఱికి కన్నులుపోయినవి.
రావణుఁడు యుద్ధమున రథగతుఁడై క్రోధమునం గన్నులు విరియఁ గిఱ్ఱనగిఱవుచు,
నెందెందుపోవునో యయ్యెయెడలనెల్ల, వానరపుంగవులతని బాణవేగమునకు సహింపఁ
జాలక పాఱిరి. ఇది తొంబదియాఱవసర్గము.

సుగ్రీవుఁడు విరూపాక్షుని వధించుట.

అట్లపుడు రావణుని బాణములచే గాత్రములు భిన్నములై చెల్లచెదరుగాఁ
గూలియున్న వానరులకళేబరములచే నచటి యుద్ధభూమియంతయు నిండినదయ్యె.
మిడుతలు మండుచున్నయగ్గిని సహింపఁజాలనియట్లు, అవ్వానరులు, సహింపనలవిగాని
రావణుని బాణవేగమునకు సైఁపఁజాలరయిరి. అవ్వానరులు వాఁడిబాణములం బీడి
తులై, సైఁపఁజాలక యగ్నిజ్వాలలం దగులుకొని కాలుచున్నయేనుఁగులవలె నాక్రో
శించుచు పరుగిడిరి. వాయువు మహామేఘములం బాఱఁదోలునట్లు, ఆయుద్ధమున,
నారావణుఁడు, వానరసైన్యములను బాణములఁ జిమ్ముచుంబోయెను. అప్పుడు రాక్ష
సేశ్వరుఁడగు రావణుఁడు అట్లు వానరుల బలిమిఁగొలఁదిని యుద్ధముగావించి యంతఁ
ద్వరితముగా రాముని యుద్ధమున దాఁకనున్నవాఁడయ్యె. అట్లు వానరులు యుద్ధము
న భంగమునొంది పాఱుచుండుటను జూచి, సుగ్రీవుఁడు గుల్మమున సుషేణునియునిం
చి యాదఱు నాశ్చర్యపడునట్లు యుద్ధముసేయఁ దలంపుగొనెను. వీరుఁ డగునాసుగ్రీ
వుఁడు బలపరాక్రమంబుల తనకుసాటి యగుసుషేణుని గుల్మమున (సేనారక్షణ
మున) నుంచి వృక్షము చేతంగొని శత్రువు నెదుర్కొనిపోయెను. వానరరాజు సుగ్రీ
వుఁ డట్లు బయలుదేఱఁగా, గొప్పగొప్పయూథపతులగు వానరవీరులు తామే, యత
నికి యుద్ధోపకరణముల నమకట్టుటకై పెనుపర్వతములను నానావిధములయిన
పెనువృక్షములను పెకల్చి యందఱు నతనిపార్శ్వములందును పిఱుందను వెంబడించి
నడచిరి. గొప్పవాఁడగు నాసుగ్రీవుఁడు యుద్ధమున మహాధ్వనితో గర్జించుచు, పలు

దెఱంగులగు రాక్షసుల ననేకులం గూల్చి యంత మేటిమగలయిన వేఱు రాక్షసులవయి కడరెను. పెనుకాయముగల యావానరేశ్వరుఁడు సుగ్రీవుఁడు ప్రలయకాలమున వాయువు మిక్కిలి పొడవులయిన వృక్షములను జక్కాడునట్లు, గొప్ప రాక్షసులను గలంచి నలంచివైచెను. అడవియందు మేఘము పక్షిసమూహములపై జాలవానం గురియునట్లు, సుగ్రీవుఁడు రాక్షససేనలపయిని పర్వతవర్షమును గురిసెను. కపిరాజగు సుగ్రీవుఁడు గురిసిన యాపర్వతవర్షముం జేసి రాక్షసులతలలు తుత్తునియలుగాఁ బగిలి వజ్రముచేఁ దుత్తుమురైన పర్వతములవలె నేలంగూలిరి. అంత రాక్షసులందఱు నట్లు సుగ్రీవునిచే నలుగడల భంగమునొంది హింసితులై పడుచును నఱచుచు మిక్కిలి క్షీణించుచునుండుటనుజూచి దుర్ధర్షుఁడగు విరూపాక్షుఁడు, విలుగొని తన పేరు వాడి రథమునుండి కుప్పించి యొకగజముమీఁదు నారోహించెను. మహారథుఁ డా విరూపాక్షుఁడు, ఆమదపుటేనుఁగు నెక్కి, భయంకరధ్వనిగా సింహనాదము సేయుచు వానరులమీఁది కడరెను. ఆవిరూపాక్షుఁడు వానరసైన్యముఖమున నున్న సుగ్రీవునిపై బెట్టిదములగు బాణములం బ్రయోగించి భయమునఁ బరుగెత్తుచున్న రాక్షసులకు భయముదీర్చి సంతుష్టి గలిగించినవాఁడయ్యె. కపిరాజా సుగ్రీవుఁడు, అట్లు విరూపాక్షునిచే వాఁడిబాణముల నొప్పింపఁబడి, మిక్కిలి క్రుద్ధుఁడై యతనిని వధింప మనంబునఁ దలఁచెను. అంత శూరుఁడగు సుగ్రీవుఁడు చక్కఁగాఁ బ్రహరించువాఁడు గావున నొకవృక్షమును బెకలించి, విరూపాక్షునిపయి నడరి, దానితో నతనిమహాగజముముఖమునఁ గొట్టెను. అమ్మహాగజము సుగ్రీవునిచే వ్రేటుపడి వింటికోలఁది దూరము వెనుకకుఁ బాఱి యఱచుచుం గూలెను. అంత వీర్యశాలి యగు నావిరూపాక్షుఁడు కూలినయాయేనుఁగునుండి శీఘ్రంబున డిగ్గి, వాలును నెద్దుతోలు పలుకయుంగొని శత్రువున కభిముఖుఁడై కదలక స్థిరముగా నెలకొనియున్న సుగ్రీవునిమీఁదికి, అతనిని బెదరించువాఁడుంబోలె చుల్కంబోయెను. ఆసుగ్రీవుఁడు విరూపాక్షుని యెడఁ గోపించి, మేఘమువలె విశాలమైయున్న యొకమహాశిలను దీసికొని, యారాక్షసునిపై వ్రేసెను. అప్పుడు మిక్కిలియు పరాక్రమవంతుఁడగు నావిరూపాక్షుఁడు, అమ్మహాశిల పయిఁబడి వచ్చుటనుజూచి తప్పించుటకై ప్రక్కవాటునఁ దొలఁగి ఖడ్గముచే సుగ్రీవునివైచెను. అట్లు బలవంతుఁడగు నారాక్షసునిచే ఖడ్గపు వ్రేటుపడి, వీరుఁడగు సుగ్రీవుఁడు కొంతసేపు మూర్ఛనొందినట్లు విహ్వలించినవాఁడయ్యె. అంత నపు డమ్మహాయుద్ధమున సుగ్రీవుఁడు తోడనే లేచి వేగమునం బిడికిలి నలవరించి విరూపాక్షుని ఱొమ్మునం బొడిచెను. విరూపాక్షుఁ డట్లు సేనాముఖమునఁ బిడికిటం బొడువఁబడి మిక్కిలి క్రుద్ధుఁడై యాఖడ్గమున * సుగ్రీవుని కవచమును తునియలుగాఁ బడవైచెను. సుగ్రీవుఁ డా దెబ్బకుఁ గళ్లు చాఁచుకొని నేలంబడెను. అట్లు పడి యాకపి తోడనే లేచి వజ్రముంబోనియఱచేతి దెబ్బతో మిక్కిలియు చప్ప

* దీనిచే సుగ్రీవునకుఁగూడ కవచధారణము గలదని తెలియుచున్నది. గోవిందరాజులు.

దుగలుగ నావిరూపాక్షునిఁ గొట్టఁబోయెను. సుగ్రీవుఁ డట్లలవరించినయఱచేతిచఱపును నావిరూపాక్షుఁడు, శిక్షాపాటవమునఁ దప్పించుకొని యాసుగ్రీవుని వక్షమునందుఁ బిడికిటం బొడిచెను. అంత వానరేశ్వరుండగు సుగ్రీవుఁడు, తనచఱపును ఆవిరూపాక్షుఁడు తప్పించుకొని తన్నుఁబదులునకుఁ గొట్టుటంజూచి మఱింత క్రుద్ధుఁడై యావిరూపాక్షుం డేమఱియున్న తెఱపిం గాంచెను. అంత సుగ్రీవుఁడు కోపంబున నావిరూపాక్షుని నొసటియెమ్ముపై తన పెద్దయఱచేతం గొట్టెను. ఇంద్రునివజ్రాయుధమువంటి యాయఱచేతి వ్రేటును బడి,ఆవిరూపాక్షుఁడు, సెలయేటినుండి జలము స్రవించునట్లు నవరంధ్రములనుండియు నెత్తురుగ్రక్కుచు నెత్తుటఁ దోఁగి నేలంగూలెను. అట్లు క్రోధమువలన కనుగ్రుడ్లుత్రిప్పుచు, నోట నురుఁగుగాఱ, నెత్తుటందోఁగి, సహజముగానే వికృతములయిన నేత్రము లప్పుడు గ్రుడ్లు వెలికుఱుకుటచే మఱింతవికృతములుగాఁ జూపట్టఁగాఁ గూలివట్టి యావిరూపాక్షుని వానరులును రాక్షసులును జూచిరి. అట్లు తమశత్రు వవ్విరూపాక్షుఁడు వేదనచే మీఁది కెగిరియెగిరి పడుచు, ఇటునటు ప్రక్కలం బొరలాడుచు, నెత్తుటందోఁగి వినువారికి జాలిపుట్టునట్లు కూయిడుచునుండఁగా వానరులుచూచిరి.అట్లు మహాబలవంతములగు నావానరరాక్షససైన్యసముద్రములు రెండును యుద్ధమున నొండొంటి నూర్కొని, చెలియలకట్టల నతిక్రమించి వచ్చి మార్కొన్న రెండుమహాసముద్రములుంబోలె మిక్కిలి భయంకరముగా నార్పులు పెడబొబ్బలను జెలంగించిరి. వానరరాజగు సుగ్రీవుఁడు, మహాబలుఁడయిన యవ్విరూపాక్షుని నాశము సేయుటనుజూచి వానరసైన్యములుబ్బనను, రాక్షససేనలు కోపదుఃఖములను, గట్టుపొరలి వచ్చినగంగాప్రవాహమువలె నుప్పొంగి యొండొరుమీఁదంబడి పోరాడిరి. ఇది తొంబదియేడవసర్గము.

—•✦•—

సుగ్రీవుఁడు రావణునిమంత్రియగు మహోదరునిం బరిమార్చుట

అమ్మహాయుద్ధమున వానరరాక్షససైన్యములు రెండును నొండొంటిని హతము సేయుచుండఁగా, గొప్పవేసవిని కొలఁకులు వేగ నీరుతగ్గునట్లు, వేగ నవి క్షీణింపసాఁగినవి. రాక్షసాధిపతియగు రావణుఁడు, అట్లు తనసైన్యముహతమై విరూపాక్షుఁడు వధింపఁబడుటకు రెండింతలుగా క్రుద్ధుఁడయ్యెను. అతఁడు తనసైన్యము వానరులచే వధింపఁబడుచు మిక్కిలియు క్షీణించుటంజూచి, యట్లు యుద్ధమున తనకు దైవము విపరీతమగుటను గని, మిక్కిలియు వ్యథనొంది, సమీపంబుననున్న శత్రుహంతయగు మహోదరుంజూచి 'వీరా! మహాబాహూ! ఇట్టిసంకటకాలమున నీయొక్కని నమ్మియే నేను జయింతునని యాశగలిగియున్నాను. కాన యిప్పుడు శత్రుసేననుజంపి పరాక్రమము నెఱపుము. నీయేలినవానియుప్పుదిన్నఋణము దీర్చుకొనుట కిదియె కాలము. కాన లెస్సఁబోరాడుము' అనెను. రావణుఁ డిట్లుచెప్పఁగా రాక్షసశ్రేష్ఠుఁడగు మహోదరుఁడు వల్లెయని, మిడుత యగ్గినుఱుకునట్లు, పగవారిసైన్యముంజొచ్చెను.

అంత మహాబలుఁడును మిక్కిలి తేజోవంతుఁడునగు నమ్మహోదరుఁడు, ఏలినవాని వాక్యము శిరసావహించి తనవీర్యముచేతం బ్రేరితుఁడై వానరులతో యుద్ధము గావించెను. మహాబలవంతులగు వానరులును గొప్పగొప్పశిలలు గయికొని, భయంకరమగు రాక్షససేనను జొచ్చి రాక్షసులను వధించిరి. అమ్మహాయుద్ధమున, మహోదరుఁడును మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై, కాంచనాలంకృతములగు బాణములు ప్రయోగించి వానరుల కాలుసేతులను దొడలను ఖండించెను. అంత నవ్వానరులందఱును రాక్షసులచే మిక్కిలియుఁ బీడితులై కొందఱు దశదిశలకుం బాఱిరి. కొందఱు సుగ్రీవు నాశ్రయించిరి. అట్లు వానరమహాసేన మిక్కిలియు భంగమునొంది పాఱుటం జూచి సమీపముననున్న సుగ్రీవుఁడు మహోదరునిమీఁదికిఁ బోయెను. మహాతేజుం డవ్వానరేశ్వరుఁడు సుగ్రీవుఁడు, ఆరాక్షసుని వధించుటకై పర్వతంబంతటి పెద్దదై బెట్టిదముగానున్న యొకశిలనుదీసి వానిపై వైచెను. మహోదరుఁడట్లు తనపైకి వేగవచ్చుచున్నయాశిలను జూచి, యొంతమాత్రము తత్తఱపడక, దారసింప నలవిగానియాశిలను బాణములచే భేదించెను. ఆశిల, యారాక్షసుని బాణసమూహములచే వేయిదునియలుగాఁ దుండింపఁబడి, చెల్లచెదరయి, గుమిగూడియున్న గ్రద్దలగుంపు నలుగడల చెల్లచెదరయి నేలకు వ్రాలినట్లు, నేలంబడెను. సుగ్రీవుఁడు తాను బ్రయోగించినశిల యట్లు వ్రక్కలగుటను జూచి కోపావేశము నొంది, యుద్ధాగ్రమున వృక్షమొకటి పెల్లగించి యారాక్షసునిపై వైచెను. పగవారిపట్టణముల జయించునట్టిశూరుఁ డమ్మహోదరుఁడు బాణములచే నావృక్షమును గూడ ప్రక్కలుసేసెను. అట్లు వృక్షముగూడ వ్యర్థముకాఁగా నాసుగ్రీవుఁడు కుపితుఁడై పరిఘమొకటి నేలంబడియుండుటను గాంచెను. సుగ్రీవుఁడు తళతళమెఱయుచున్న యాపరిఘమునుగొని, తనహస్తలాఘవ మమ్మహోదరునకుఁ జూపుచు, దానిని గిఱగిఱంద్రిప్పి దానిమొనచే వానిమేటిగుఱ్ఱములను వేగఁగూల్చెను. అంతవీరుం డమ్మహోదరుఁడు, గుఱ్ఱము దెగినయమ్మహారథమునుండి నేలకుఱికి, మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై గద చేతంగొనెను. అవ్వీరు లిరువురును, మెఱయుచున్న గదను పరిఘమును గేలం ద్రిప్పుచుండుటం జేసి మెఱపులతోఁగూడిన మేఘములవలె నొప్పుచు గర్జించుచు యుద్ధంబున నాఁబోతులవలెం జూపట్టుచు నొండొరులం దాఁకిరి. అంత మహోదరుండు క్రుద్ధుఁడై సూర్యకాంతితో జ్వలించుచున్న తనగదను సుగ్రీవునిపై వైచెను. అమ్మహాయుద్ధమున మహాబలవంతుఁడగు వానరేశ్వరుఁడు సుగ్రీవుఁడు, మిక్కిలియు భయంకరమయిన మహోదరునిగద తనపయికి వచ్చుచుండుటను జూచి కోపంబున కన్నెఱ్ఱఁబాఱ, పరిఘమునెత్తికొని దానిచే నాగదనుగొట్టెను. ఆపరిఘమును గదయు నొండొంటిఁదాఁకి భిన్నములై నేలంబడినవి. అంత మహాతేజుండగు సుగ్రీవుండు, బంగారుకట్లచే రంగారుచు భీకరమైయున్న యొకయినుపరోఁకలి నేలం బడియుండఁగా నెత్తికొనెను. ఆసుగ్రీవుఁ డాముసలము నెత్తికొని మహోదరునిపై వేసెను. మహోద

రుఁడును మఱియొకగదను వైచెను. ఆరెండును ఒండొంటిందాఁకి భిన్నములై నేలం బడినవి. అంత నాయుధములన్నియు భగ్నములుకాఁగా, తేజంబును బలంబును దయి వారు నాయిద్దఱును మండుచున్నయగ్నిహోత్రములవలెఁ జూపట్టుచు, పిడికిళ్ల నొం డొరుల మార్కొనిరి. అప్పుడు యుద్ధమునఁ బరాజయ మెఱుఁగనివారై పరులపీఁచ మడంచునట్టివీరు లయ్యిరువురును, నొండొరులం గొట్టుచు మాటిమాటికి పెడబొబ్బ లు వెట్టుచు, నఱచేతుల నొకరినొకరు చఱచి యిరువురు నేలపయింబడి శీఘ్రము నఁ బయికిలేచి, యొండొరులం గొట్టుచు, నొకరినొకరు బుజములనెత్తి విసరి వైచుచు నిట్లు బాహుయుద్ధము చేసిచేసి యలసట నొందినవారయిరి. అంత మహా వేగుండగు మహోదరుఁడు, సమీపమున నేలంబడియున్న యొకఖడ్గమును పలుక యును గయికొనెను. మహోదరునికన్న మఱింత వేగవంతుఁడగు వానరోత్తముఁడు సుగ్రీవుఁడు, అట్లు నేలంబడియున్న మఱియొకఖడ్గమును డాలును గయికొనెను. ఆ యుధవిద్యయందుఁ బండితులగు నయ్యిరువురును, ఖడ్గముల నెత్తికొని, యుద్ధమున నుబ్బుగదుర, రోషంబున నంగము లుప్పొంగ, గర్జించుచు, నొండొరులపయి కడరిరి. అయ్యిరువురు నొండొరులమీఁదఁ గ్రుద్ధులయి యొకరినొకరు గెలుచుటకై తమకము గొని, శీఘ్రగతిని సవ్యాపసవ్యములుగా మండలములు దిరుగుచుఁబోగిరి. శూరుఁడు ను మహావేగుండు నగునమ్మహోదరుఁడు పరాక్రమగర్వితుఁడేకాని సూక్ష్మబుద్ధి కాఁడు గావున ఖడ్గమును గుఱితప్పి సుగ్రీవునిచేతిపెనుడాలునందుఁ దగుల్కొన వే సెను. అంత మహోదరుఁడు పలుకయందుఁ గ్రుచ్చుకొన్న ఖడ్గమును లాగుచుండఁ గా నింతలో కపికుంజరుఁడగు సుగ్రీవుఁడు, బామిడికముతోఁగూడి కుండలములతో భూషితమైయున్న వానిశిరస్సును దెగవ్రేసెను. అట్లు మహోదరుఁడు తలదెగి నేలం బడుటనుజూచి, రావణునిసేన యచటనిలువక పరుగెత్తెను. మహోదరునివధించి సు గ్రీవుఁడు సంతోషమున వానరులుం దానును సింహనాదము గావించెను. రావణుం డందులకు కుపితుండయ్యెను. రాముఁడు మిక్కిలిహర్షమునఁ బ్రకాశించెను. అంత రా క్షసులందఱును మనంబులు విన్ననై, మొగములు వెలువెలఁబోవ, భయమున మనసు కుదురుతప్ప పరుగెత్తిరి. మహాపర్వతమునఁ గొంతభాగమును బడఁజిమ్మినట్లు, అమ్మ హోదరుని నేలంబడఁగూల్చి సూర్యకుమారుఁడగు సుగ్రీవుఁ డవ్వానరసైన్యము నందు సూర్యుఁడు నిజతేజంబున దుర్ధర్షుండై వెలుంగునట్లు, తానును ధర్షింపరాని వాఁడై జయలక్ష్మిచే నెంతయుఁ బ్రకాశించెను. అంత మహాత్ముఁడగు వానరేంద్రుఁడు సుగ్రీవుఁడు యుద్ధముఖమున విజయమునొంది, యాకాశమున దేవతలును యక్షులు ను సిద్ధులును భూమియందలి ప్రాణులును గుంపులుగొని మిక్కిలి సంతోషావేశము నఁ బొగడ నగడుచుండెను. ఇది తొంబదియొనిమిదవ సర్గము.

—•—

రావణునిమంత్రియగు మహాపార్శ్వుఁ డంగదునిచే హతుఁడగుట.

మహోదరుఁడు సుగ్రీవునిచే హతుఁడగుటంజూచి యంత మహాబలుఁడగు మహాపార్శ్వుఁడు, కోపంబునఁ గన్నెఱ్ఱఁబాఱ, భయంకరమయిన యంగదుని సైన్యమునుజొచ్చి బాణములచేఁ గలంచివుచ్చెను. ఆమహాపార్శ్వుఁడు, వాయువు కాఁడలనుండి పండ్లను బడరాల్చునట్లు, మేటివానరవీరుల తలలను కుత్తుకలనుండి బాణములచే డొల్లనేసెను. ఆరాక్షసుఁడు మిక్కిలి కుపితుఁడై కొందఱు వానరుల బాహువులను, కొందఱ మూఁపులను, కొందఱ డొక్కలను, బాణములచే విదారించెను. అట్లు మహాపార్శ్వుని బాణవర్షములచేఁ బీడితులై యవ్వానరులందఱును, నోర్వఁజాలక, విషాదమున యుద్ధవిముఖులై సొమ్మసిలిరి. మహాబాహుఁడగు నంగదుఁడు తన సైన్య మారాక్షసునిచే నలఁగి భయముగొని యుండుటనుజూచి సముద్రము పర్వకాలమునఁ జిమ్మరేఁగునట్లు లురవడి చూపసాఁగెను. వానరశ్రేష్ఠుఁడగు నంగదుఁడు బంగారుకట్లునేసి యుండుటవలన సూర్యకిరణములవలె వెలుంగుచున్న యినుపగుదియను దీసికొని యుద్ధమున మహాపార్శ్వునిపయిఁ బడవేసెను. దుర్బుద్ధియగు నామహాపార్శ్వుఁడు, ఆదెబ్బకు సారథియుం దానును దెలివిదప్పి మూర్ఛితుఁడై, రథమునుండి, నేలంబడెను. మహాబలుఁడై కాటుకరాశియుంబోలె నల్లనైనమేనుగలిగి మిక్కిలియు వీర్యశాలియు తేజోవంతుఁడునగు గవాక్షుఁడును జాంబవంతుఁడును, మేఘమువలెఁ బఱపై నల్లగాఁ గారుకొనుచున్న తమభల్లూకసేననుండి వేగ వెలువడి, క్రుద్ధులై పర్వతశిఖరసమానమును విశాలమునైనపెనుశిలను జేకొని, వేగమున మహాపార్శ్వుని యశ్వములనుజంపి వానిరథమును నుగ్గు గావించిరి. మహాబలుఁడగు మహాపార్శ్వుఁడు, కొంతవడికిఁ దెలివినొంది, యయ్యంగదునిపైఁ బెక్కుబాణములుబఱపి యతనిని మిక్కిలియు నొప్పించెను. ఆమహాపార్శ్వుఁడు, భల్లూకపతియగు జాంబవంతుని వక్షమునందు మూఁడుబాణములును, గవాక్షునిఁ బెక్కుబాణములను నొప్పించెను. అట్లు జాంబవంతుఁడును గవాక్షుఁడును, బాణపీడితులగుటంజూచి, యంగదుఁడు కోపావిష్టుఁడై భయంకరమగు పరిఘమును గయికొనెను. వేగవంతుఁడగు వాలికుమారుఁడంగదుఁడు, మిక్కిలియు కుపితుఁడై మహాపార్శ్వుని వధార్థమై, యతఁడు, దూరమున నుండుటవలన సూర్యకిరణములంబోలె బంగారుకట్లచేఁ బ్రకాశించుచున్న యాయినుపగుదియనుబట్టి రెండుచేతులతోను గిరగిరం ద్రిప్పి వానిపయిం బడవైచెను. బలవంతుఁడగు నంగదుఁడట్లు బలము కొలఁదిని జిమ్మివైవఁగా నాపరిఘము మహాపార్శ్వుని బిట్టుగాఁ దాఁకి, వానిచేతినుండి బాణసహితమగు ధనుస్సును, వానిశిరస్సునుండి బాసికమును బడవైచెను. ప్రతాపవంతుఁడగు నంగదుఁడు వానిని వేగఁగిట్టి, క్రుద్ధుండై, కుండలములు దులకించుచున్న వానికర్ణమూలమున నఱచేతం బఱచెను. మహావేగవంతుఁడును మిక్కిలి కాంతిసంపన్నుఁడునగు నమ్మహాపార్శ్వుఁడు, క్రుద్ధుఁడై, మిక్కిలియుం బెద్దదియైన యొకగండ్రగొడ్డలిని నొకచేతం గొనెను.

ఆగండ్రగొడ్డలి ప్రతిదినమును నూనెచమురుచుండుటవలనఁ ద్రుప్పులేక నిర్మలమై, పర్వతసారమువలె నతికఠినమై శిథిలముగాక యుండెను. మహాపార్శ్వుఁ డట్లు పరమ క్రుద్ధుఁడై యాపరశ్వథమును నంగదునిపయి వైచెను. అమ్మహాపార్శ్వుఁ డట్లు అంగదుని యెడమభుజఫలకముమీఁద నాగండ్రగొడ్డలిని బెట్టిదముగా వ్రేయఁగా, నతఁడు కుపితుఁడై లాఘవమున నావ్రేటు దప్పించుకొనెను. అయ్యంగదుఁడు,తనతండ్రియగు వాలివంటి పరాక్రమశాలియు శూరుఁడునుగాన, మిక్కిలి క్రుద్ధుఁడై వజ్రాయుధము వంటి కఠినంపుఁబిడికిలి నలవరించి త్రిప్పెను. ఆయంగదుఁడు ఆయపట్టుల నెఱింగిన వాఁడు గావున మహాపార్శ్వునివక్షఃస్థలమున గుండెకు సరిగా నింద్రునివజ్రమువంటి పిడికిటం బొడిచెను. అమ్మహాయుద్ధమున నయ్యంగదుని పిడికిటిపోటునకు మహాపార్శ్వుఁడు గుండె తటాలున వ్రీలఁగా, వాఁడు ప్రాణములువీడి నేలంగూలెను. ఆమహాపార్శ్వుఁడు నేలఁగూలఁగానే, యా రాక్షససేనయంతయు మిక్కిలి కలఁగఁబాఱెను. అప్పుడు యుద్ధమున రావణునకు మిక్కిలియుఁ గ్రోధము కలిగినదయ్యె. అప్పుడు వానరులు మిక్కిలియు నుబ్బుచెంది లంకను దానికోటబురుజులను పురద్వారములను బ్రద్దలుగాఁబగులునో యన్నట్లు, బిట్టుగా సింహనాదములుసేసిరి. అట్లె దేవేంద్రుఁడును దేవతలును, సంతోషమున మహాధ్వనిగావించిరి. అంత నింద్రునకు శత్రువయిన రాక్షసేంద్రుఁడు రావణుఁడు, నట్లు దేవతలును వానరులును గావించిన మహాధ్వనినివిని కుపితుఁడై మరల యుద్ధమున కభిముఖుఁడై నిలిచినవాఁడయ్యె. ఇది తొంబదితొమ్మిదవసర్గము.

రామరావణయుద్ధారంభము.

రావణుం డమ్మహాయుద్ధమున మహాబలుఁడును వీరుఁడునగు నవ్విరూపాక్షుఁడు హతుఁడగుటయు, పిదప మహోదరుఁడును మహాపార్శ్వుఁడును హతులగుటయును, జూచి, మిక్కిలి కోపావేశమునొందెను. ఆరావణుఁడు సారథిని రథము దోలుమని చెప్పి వానితో ' నే నిదిగో * నిపుడు రామలక్ష్మణులనుజంపి, యిదివఱకు హతులయిన మంత్రులకును ముట్టడివేయఁబడిన లంకాపట్టణమునకు దుఃఖమునెల్లఁ బోఁగొట్టెదను. సీతయనెడి పువ్వుగలదై ఫలము లొసంగుచు, సుగ్రీవుఁడు జాంబవంతుఁడు కుముదుఁడు నలుఁడు మైందుఁడు ద్వివిదుఁడు అంగదుఁడు గంధమాదనుఁడు హనుమంతుఁడు సుషేణుఁడు మఱియుఁ దక్కిన వానరయూథపతులందఱును చిన్నకొమ్మలుగాఁగలిగి యున్న రాముఁ డనువృక్షమునిపుడు యుద్ధమున ఖండించెదను' అనెను. అతిరథులలోనెల్లగొప్పవాఁడగు నారావణుఁడు,రథఘోషముచే దశదిశలును మ్రోయించుచు శీఘ్రమున రామునిమీఁదికిం బోయెను. ఆమహాధ్వనిచేతం బూరి

---

* ఇచట శాస్త్రార్థమును యథాయోగ్యముగ గ్రహించుకొనునది.

తమై భూమియంతయు నదులతోను పర్వతారణ్యములతోను గజవరాహాదిమృగము లతోను జలనమునొందెను. ఆరావణుఁడు మిక్కిలియు భయంకరమై మహాతీక్ష్ణమగు తామసాస్త్రమును బ్రయోగింపఁగా, వానరులందఱును నయ్యస్త్రముచే దగ్ధులై నలుగడలఁ ద్రెళ్ల నారంభించిరి. ఆయస్త్రము బ్రహ్మ స్వయముగా నిర్మించినదిగావున వానరులు దానికి సహించి నిలువఁజాలక భంగమునొంది పరుగెత్తఁగా నందువలన నపుడు కొట్టిదముగా దుమ్ము రేఁగెను. అట్లా వానరసైన్యములు పెక్కులు రావణుని మేటిబాణములచే వందలకొలఁదిని భంగమునొందుటను జూచి రాముఁడు యుద్ధమునకు సన్నద్ధుఁడయ్యెను. *రాక్షససింహుఁడు రావణుఁ డట్లు వానరసైన్యములను బాఱఁదఱిమి, యంత పరాజయమెన్నఁడెఱుఁగని రాముఁడు ఉపేంద్రునితోఁ గూడిన యింద్రునివలెఁ దమ్ముఁడగు లక్ష్మణునిం గూడి, వెనువింటిని గేలనూని యాకాశము నొఱయునట్లు సూపట్టుచు తామరరేకులంబోని వాలుఁగన్నుఁగవయు, నిడుదలయిన బాహువులును నొప్పుగులుక పగవారి పీఁచమడంచువాఁడై నిలుచుండఁగాఁ గాంచినవాఁడయ్యె. అంత మహాతేజుండును బలవంతుఁడునగు రాముఁడు లక్ష్మణుండును దానును, యుద్ధమున వానరులు భంగము నొందుటయు, రావణుఁడు తనపైకి వచ్చుచుండుటయుఁ జూచి చిరకాలమున కతనితోఁ బోరుగలిగెనని యుబ్బునొంది వింటిని నడుమం బట్టుకొని †యంత మిక్కిలివేగంబున నా వెనువింటి మహాధ్వనిచే భూమినంతయు భేదించునట్లుం బోలె, నారి సారింపఁ దొడంగినవాఁడయ్యె. అప్పుడు రావణుఁడు ప్రయోగించిన బాణజాలముచేతను రాముఁడు నారిసారించుటచేతనుం బుట్టినధ్వనికే యా రాక్షసులును వానరులును పెక్కండ్రు వందలకొలఁదిని బడిరి. ఆరావణుఁడు రాజకుమారులయిన యా రామలక్ష్మణుల బాణముల బారిం బడునట్లు నిలిచినపుడు, అమావాస్యయందు చంద్రసూర్యుల సమీపమునవున్న రాహువువలెఁ బ్రకాశించెను. లక్ష్మణుఁడు మొదటఁ దానా రావణునితో వాఁడిబాణములం బోరఁగోరి, వింటినాకర్షించి యగ్నిజ్వాలల వంటి బాణములను బ్రయోగించెను. లక్ష్మణుఁడు విలుగొని యా బాణములను బ్రయోగించినమాత్రముననే మహాతేజుండగు రావణుఁడు వానిని ఆకాశముననే బాణము వేసి వారించెను. రావణుఁడు తనహస్తలాఘవమును జూపుచు, లక్ష్మణుని బాణములం దొక బాణము నొక్క బాణమునను, మూటిని మూటను, పదింటిని పదిటను ఇట్లన్నింటి కన్నిబాణము వేసి ఖండించెను. అంత యుద్ధంబుల జయశీలుఁడగు

* ఈవాక్యముచే రాముని యుపరాజరిత్వమును, నిరవధిక సౌందర్యనిధి యగుటచే వైరములచే యతనిసౌందర్యము నిరంతరమును వ్యథపింపఁదగినదై యుండుటయు, రావణునిదుర్బుద్ధియు, అప్రమ్ము చేత అమృతప్రవాహమునంబోలె మేటిధనువుచేత నావర్తిగిమై శ్రీరామదేహలావణ్యామృతపూరమునం దవగాహనము సేయకున్న యతనిదౌర్భాగ్యమును చెప్పఁబడినది.

† ఇట 'వింటిని నడుమంబట్టుకొని నారిసారించుటయు' వనియున్నట్లు రాముఁడు విలంబము చేయుట రావణుఁ డింతకయినను నమ్రుఁడైనచ్చునో యేమోయను దయాళుత్వమును దెలుపుట తెలియునది.

రావణుఁడు లక్ష్మణుని బాణము లొక్కటియుఁ దన్నుఁ దాఁకనందున నతనిని సరకుసేయక యతిక్రమించి పర్వతమువలె స్థిరముగా నిలుచున్న రామునిఁ దారసించెను. రావణుఁ డట్లు రాముని దార్కొని కోపంబున కన్నులెఱ్ఱఁబాఱ, రామునిపయిని బాణవర్షము గురిసెను. అంత, రాముఁడు రావణుని వింటినుండి జలధారలవలె నెడతెగక వేగ బాణములు వచ్చుచుండుటం జూచి, తా నమ్ములపొదినుండి వేగ కత్తివాతి బాణములం దీసెను. * అంత రాముఁడు దేదీప్యమానములై కుపితములయిన సర్పములుం బోని మహాభయంకరము లయినయా బాణసమూహములను వాఁడిభల్లములచేఁ దుండించెను. అప్పుడు రాముఁడు రావణునిని, రావణుఁడు రామునిని, వేగ దలపడి, యొకరిపయి నొకరు పలువిధములగు వాఁడిబాణములను వేగ కురియించిరి. అప్రతిహతులగు నయ్యిరువురు, ఒండొరుల బాణవేగములను వారించుచు చాల సేపువఱకు చిత్రముగా సవ్యాపసవ్యమండలములం దిరుగుచుఁ బోరిరి. అట్లయ్యిరువురు, యముఁడును నతనినడంచిన రుద్రుండునుంబోలి, భయంకరులై బాణములు ప్రయోగించుచు నొక్కటం దలపడి పోరాడుచుండుటం జూచి సమస్తభూతములును దిగులొందినవి. వర్షాకాలమున మెఱుపుఁదునుకలతోఁ గూడిన మేఘములు దట్టముగాఁ గ్రమ్మునట్లు ఆకాశమున నపుడు నానావిధములగు బాణములు దట్టముగా నిండియుండినవి. ఆకాశమున బాణములు నిండి జడివలె ముసరి నడుమనడుమ నవకాశములుండుటం జేసి కిటికీలు నిర్మించినట్లుండెను. సూర్యుఁ డస్తమించినపిదప, మహామేఘము లేచి ధారలుగా వర్షించి మఱియుఁ జీకటిగాఁ జేయునట్లు, అయ్యిరువురును, మహావేగములును మిక్కిలియుఁ దీక్ష్ణములును గ్రద్దఱెక్కలు గట్టంబడుటం జేసి మంచి ఱెక్కలు గలవియు, మిక్కిలి వాఁడి మొనలతోఁ గూడినవియు నగు బాణములను దట్టముగాఁ బ్రయోగించి యుద్ధంబంతయు గాఢాంధకారముగలిగి భయంకరమగునట్లు గావించిరి. అప్పు డయ్యిరువురును నొండొరుల వధింప నుల్లసిల్లుచు వృత్రుఁడును నింద్రుండునుంబోలె భయంకరముగాఁ బోరిరి. అయ్యుద్ధం బెట్టివారికిని దారసింపఁ దరముగాకయు నిట్టిదట్టిదని చింతింప నలవిగాకయు నుండెను. అయ్యిద్దఱును మేటివిలుకాండ్రు. ఇద్దఱును సమస్తాయుధములందు నిపుణులు. ఇద్దఱును నస్త్రవేత్తలలో నుత్తములు. కావున నిద్దఱును యుద్ధమున సమానముగా విహరించిరి. అయ్యిరువురు నేయేమండలగతులం దిరుగుదురో యాయాగతులచేత నాయావైపునుండి సముద్రములనుండి వాయువేగమునఁ దరంగములు లేచునట్లు, బాణపరంపరలు వెడలుచుండినవి. అంతలోకరావణుండగు రావణుండు హస్తమున బాణప్రయోగము సేయుచునే రామునిలలాటమందు బాణపంక్తిని నాఁటనేసెను. ఱెట్టిదమగు రావణువింటినుండి వెడలి నల్లకలువ రేకుల కాంతిఁ దళుకొత్తుచున్న యాబాణపంక్తి రామునిశిరమున నాటియు

---

* ఇట అహోరాత్రయుం దీ రామరావణయుద్ధము జరుగుచున్నదిగాన అహోరాత్రయుంవని యుద్ధవర్ణింపఁబడుట యొప్పియున్నది.

న్నను నతఁ డింతమాత్రమును వ్యథ నొందఁడయ్యెను. అంత మహాతేజుండును వీర్య
వంతుఁడునగు రాముఁడు, రౌద్రాస్త్రమంత్రమును జపించుచు నాయతవిస్తారము
లయిన పెక్కుబాణములను దీసి క్రుద్ధుఁడై వింటినాకర్షించి రావణునిపయిం బ్రయో
గించెను. ఆబాణములు మహామేఘముంబోని రావణుని యభేద్యకవచమును దాఁకి
యాకవచబలముచే నతని కింతమాత్రము నవుడు వ్యథ గలిగింపవయ్యె. అంత యుద్ధ
మున సమస్తాస్త్రనిపుణుండగు రాముఁడు మరల రథగతుం డగు రావణుని లలాట
మునందు గొప్పయస్త్రమంత్రముచే నభిమంత్రించి బాణములం బ్రయోగించెను.
అమ్మహాస్త్రవికారములయిన బాణములు రావణునిబాణములను భేదించి రావణునిచే
వారింపఁబడినవై, కుపితములయి యూర్పులువుచ్చుచున్న యైదుఁతలల సర్పములవలె
భూమింజొచ్చినవి. రావణుఁడు రాముఁడు ప్రయోగించిన యయ్యస్త్రమును వారించి
క్రుద్ధుఁడై మిక్కిలిభయంకరమయిన యాసురాస్త్రమును బ్రయోగించెను. అయ్యా
సురాస్త్రమునుండి సింహముఖములును, వ్యాఘ్రముఖములును, కంకముఖములును,
కాకముఖములును, గృధ్రముఖములును, డేగముఖమువంటి ముఖములుగలవియు,
నక్కముఖముగలవియు, తోఁడేళ్లముఖములు గలవియు, నోరుదెఱచుకొనిభయంకర
ములైన యయిదుతలల సర్పములంబోని యాకారముగలవియు నగు వాఁడిబాణము
లు మఱియు నితరములైనవియు పెక్కులు వెడలినవి. మహాతేజుండును మాయావి
యునగు నా రావణుఁడు, క్రుద్ధుఁడై సర్పమువలె నూర్పుల నిగిడించుచు నయ్యాసురాస్త్ర
మహిమం జేసి ఖరముఖములును, వరాహముఖములును, శునకముఖములును, కుక్కు
టముఖములును, మకరముఖములును, సాధారణ సర్పముఖములును నగు వేలుబాణ
ములను మఱియు నితరములయిన వాఁడిబాణములను, రామునిపయిం బ్రయోగిం
చెను. అట్లయ్యాసురాస్త్రము దారసింపఁగా అగ్నితుల్యుండగు రాముఁడు మిక్కిలి
యుత్సాహంబుదీపింప, నాగ్నేయాస్త్రమును బ్రయోగించెను. అయ్యాగ్నేయాస్త్ర
ప్రభావమువలన, అగ్ని ధగధగజ్వలించు ముఖములుగలవియు, సూర్యముఖములును,
చంద్రముఖములును, అర్ధచంద్రముఖములును, ధూమకేతుముఖములును, గ్రహనక్ష
త్రముఖములును, మహోల్కాముఖములు వర్తించునవియు మెఱుపుల్వాలలంబోనివి
యు,నగుబాణములును మఱియు నితరములయిన వాఁడిబాణములును వెడలినవి. రావ
ణుని యాసురాస్త్రమున జనించిన భయంకరబాణములు రాముని యాగ్నేయాస్త్ర
ము దాఁకఁగానే కొట్టువడి యాకాశముననే వేయిదునియలుగా రూపుమాసినవి. ఎట్టి
కార్యము నేని చులకఁగ గావించు రాముఁ డపుడు, అయ్యాసురాస్త్రమును నివారించు
టనుజూచి, యంత కామరూపులగు సుగ్రీవాదులును వానరవీరులందఱును, రాము
నిఁ బరివేష్టించి యుబ్బున నార్పులు సెలంగించిరి. అప్పు డమ్మహాయుద్ధమున రాముఁడు
రావణహస్తప్రయుక్తమైన యా యాసురాస్త్రమును ప్రతిహతము గావించి ముద

ముదమొందెను. వానరేశ్వరులును ముదమునొంది బిగ్గఱ నార్పులు గావించినవారయిరి. ఇది నూఱవసర్గము.

రాముఁడు కొంతవిశ్రమించుచుండఁగా లక్ష్మణవిభీషణులు రావణుని హయరథసారథులను నఱుమాడుట; రావణుఁడు విభీషణునిపైఁ బ్రయోగించినశక్తిని లక్ష్మణుఁడు ఖండింపఁగా రావణుఁడు మయనిర్మితమైన యమోఘశక్తిచే లక్ష్మణుని మూర్ఛితుం జేయుట; రాముఁడు హనుమదాదుల లక్ష్మణుని రక్షింప నియమించి రావణు నమితబాణవర్షముల నొప్పించుట.

రాక్షసరాజగు రావణుఁడు, ఆసురాస్త్రము ప్రతిహతమగుటంజూచి, క్రోధమినుమడింప మఱియొక యస్త్రమును బ్రయోగించువాఁడయ్యె. మహాతేజుండగు రావణుఁడు మయునిచే విహితమై రుద్రదేవతాకమై భయంకరమయిన మఱియొక యస్త్రమును రామునిపయిం బ్రయోగింపసాగెను. అంత నతని ధనువునుండి దేదీప్యమానములై వజ్రాయుధమునకుం గలసారముగలిగినశూలములును గదలును ముసలములును వెడలినవి. ప్రలయకాలమున మహావాయువులు వెడలునట్లు,నానావిధములును దీక్ష్ణములును, నగుగుదియలును కపటములగు పాశములను జ్వలించుచున్న వజ్రములును, భయంకరములై మహావేగమున వెడలినవి. శ్రీమంతుఁడును మహాకాంతిసంపన్నుఁడును దివ్యాస్త్రవిదులలోనెల్ల మేలుబంతియునగు రాముఁడు, గొప్పదియగు గాంధర్వాస్త్రముచేత నారౌద్రాస్త్రమును బడఁగొట్టెను. మహాత్ముఁడగు రాముఁ డారౌద్రాస్త్రమును హతము సేయుఁగా, రావణుఁడు కోపంబునఁ గన్నులకెంపు గదుర సౌరాస్త్రమును బ్రయోగించెను. అంత భయంకరవేగుండును బుద్ధిమంతుండునగు రావణుని వింటనుండి. ధగధగమెఱయుచున్న గొప్పగొప్పచక్రాయుధములు వెడలినవి. దేదీప్యమానములై చంద్రసూర్యగ్రహసమానాకారములైయున్నయాబాణములు నిందునందు వ్యాపించుచుండఁగా, చంద్రసూర్యులును గ్రహములును క్రిందఁ బడుచున్నటువలె ఆకాశమును దిక్కులును బ్రకాశించినవి ఆ రాముఁడు సేనాముఖముననిలిచి రావణుఁడు ప్రయోగించిన యాచక్రములను చిత్రములయిన యితరాయుధములను, బాణసమూహములఁ బాపి ఖండించెను. రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు, ఆసౌరాస్త్రముగూడ ప్రతిహతమగుటనుజూచి, రామునిమర్మస్థానములం దన్నిటను,పదిబాణములఁ గ్రుచ్చి నొప్పించెను. రావణుఁడు మహాధనుస్సునుండి ప్రయోగించిన యాపదిబాణములు గ్రుచ్చుకొనఁగా రాముఁడు మహాతేజుండు గావున నంతమాత్రము చలించినవాఁడు గాఁడయ్యె. అంత యుద్ధంబుల జయంబు గొనుచుండు రాముఁడు, మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై రావణుని యవయవములం దన్ని

టను పెక్కుబాణములఁ జొప్పించి నొప్పించెను. అట్లు రావణునిఁబ్రహరించి రాముఁ
డు గొంత విశ్రమించియుండునంతలో రామునితమ్ముఁడును శత్రువీరుల నణఁచువాఁ
డువాఁడును బలవంతుఁడునగు లక్ష్మణుఁడు ఏడుబాణములు దీసికొనెను. మహాతేజుఁడగు
లక్ష్మణుఁడు మహావేగము లయినయాబాణములచే మనుష్యుని తలవ్రాసియున్న
రావణుని ధ్వజమును పెక్కుపఱియలుగా ఖండించెను. కాంతిమంతుఁడును మహా
బలసంపన్నుఁడునగు లక్ష్మణుఁ డంత నొక్కబాణమున కుండలాలంకృతమయిన రావ
ణుని సారథిశిరముఁ దెగవ్రేసెను. లక్ష్మణుం డయుదు వాఁడిబాణముల రాక్షసేంద్రుఁ
డగు రావణుని మహాధనుస్సును, ఏనుఁగుతొండమువంటిదానిని, తునియలుగా
వించెను. ఇట్లు విలువిఱిగి రావణుఁడు మిన్నకుండఁగా, విభీషణుఁడు దూఁకితలపడి,
నీలమేఘసమానములును పర్వతాకారములునగు రావణుని యుత్తమాశ్వములను
గదచేఁ గొట్టిచంపెను. మహావేగుఁడగు రావణుఁడు గుఱ్ఱములు హతములుకాఁగా,
వేగ తనమహారథమునుండి నేలకు దూఁకి, తమ్ముండగు విభీషణునియెడ మహాకోపంబు
పూనినవాఁడయ్యెను. అంత మహాశక్తిమంతుఁడును బ్రతాపవంతుఁడు నగు రావ
ణుఁడు, దేదీప్యమానమై వజ్రమువలె వెలుంగుచున్నశక్తిని విభీషణునిపైఁ బడవై
చెను. లక్ష్మణుఁడు, ఆశక్తి విభీషణునిమీఁద రాకమునుపే దానిని మూఁడుబాణముల
ఛేదించెను. అంత నపుడు యుద్ధమున వానరులు బిట్టుగ నార్పులు చెలఁగించిరి.
కాంచనమాలికచే నలంకృతమైన యాశక్తి మూఁడుతునియలుగాఁ దునిసి, మిణుం
గుఱులు సెదర, జ్వలించుచు నాకాశమునుండి పెద్దయుల్కపడినట్లు, నేలంబడెను.
అంత, నారావణుఁడు, చండనాదులచే మఱింత యర్చితమై యమునికిఁగూడఁ దార
సింప నలవిగానిదై నిజతేజమున వెలుంగుచున్న మహాశక్తిని గ్రహించెను. ఎట్టివా
రికిని దారసింప నలవిగానిదై దేవేంద్రుని వజ్రాయుధమునవలెఁ గాంతిఁ దేజరిల్లుచున్న
యామహాశక్తి, బలవంతుఁడగు రావణుఁడు తనబలముకొలఁదిని నురవడిం ద్రిప్పఁగా,
నది జ్వలించుచు మిక్కిలియు భయంకరమై చూపట్టెను. ఇంతలో వీరుండగు లక్ష్మ
ణుఁడు, విభీషణుఁ డట్లు ప్రాణసందేహము నొందుటనుగని, శీఘ్రమునం బోయి యతని
కడ్డమునిలిచెను. వీరుఁడు లక్ష్మణుండు, ఆవిభీషణునిఁ దప్పించుటకై, వింటి నాకర్షించి,
శక్తిని కేలందాల్చి యున్న రావణునిపయి బాణవర్షములు గురిసెను. మహాత్ముఁడగు
లక్ష్మణుఁడు, రావణునిపై బాణసమూహములను బరఁగించుచుండఁగా, నతఁడు విభీష
ణునియెడఁ బరాక్రమము చూపుట కయితిలేక పోవుటచే నావిభీషణునిఁ బ్రహరించు
తలంపు మానినవాఁడయ్యె. ఆరావణుఁడు, తనతమ్ముని లక్ష్మణుఁడు తప్పించుటను
జూచి, లక్ష్మణు నెదుర్కొని నిలిచి యతనితో 'లక్ష్మణా! నీవు బలంబున విఱ్ఱవీఁగి,
మిన్నకుండక యిట్లు విభీషణునిఁ దప్పించితివి గావున నిఁక నారాక్షసుని విడిచి
యాశక్తిని నీమీఁదఁ బడవైచెదను. ఇదివఱకెందఱినో దంచి నెత్తురు చిన్నెలతోఁ
గూడియున్న యాశక్తి యనువగుదయావంటి నాబాహువునుండి ప్రయుక్తమై నీప్రా


దయము నుచ్చికొని నెత్తుటం దోఁగి నీప్రాణములు గొనిపోవంగలదు' అనెను. ఇటు రావణుఁడు చెప్పి, మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై లక్ష్మణునిమీఁద నెనిమిదిగంటలతోఁ గూడి మహాధ్వని గలుగునట్లు మ్రోయుచున్నయాశక్తిని బ్రయోగించి యార్చెను. ఆశక్తి మయుఁడు మాయచే నిర్మించినట్టిది. అది శత్రువుమీఁదఁ బ్రయోగించినను వ్యర్థముగాక శత్రువుల రూపుమాపుచు నిజతేజంబున జ్వలించుచున్నట్లు చూపట్టుచుండెను. అట్లు రావణుఁడు బెట్టిదమైన యురవడితో దానిని బ్రయోగింపఁగా నది యింద్రునివజ్రముంబోలె బిట్టు మ్రోఁగుచు యుద్ధాగ్రంబున లక్ష్మణుని మీఁది కడరెను. రాముఁడు దానినిజూచి 'లక్ష్మణునికి శుభంబగుఁగాక' యని తమ్మునికి మంగళాశాసనముగావించి యాశక్తినుద్దేశించి 'నీవు చంపఁబూనిన పూన్కి విఫలమయి వ్యర్థమగుదువుగాక' యని వెంటనే చెప్పెను. రావణుఁడు యుద్ధంబునఁ గ్రుద్ధుఁడై సర్పముంబోని యాశక్తిని విడువఁగా నది క్షణమున నెట్టివారినేని భస్మము సేయఁజాలినదయ్యును, రాముఁడు వ్యర్థము గావించుటచే, శూరుఁడై యెంతమాత్రమును భయపడక నిలుచున్న లక్ష్మణునివక్షమును గాఁడినదిమాత్రమయ్యె. మిక్కిలివేగముగలిగి మహాకాంతిని వెలుంగుచున్న యాశక్తి సర్పరాజయిన యాదిశేషుని నాలుకవలె భయంకరమై తేజరిల్లుచు లక్ష్మణుని వెనువక్షముం దాఁకెను. అంత లక్ష్మణుఁడు రావణునిచేతి యురవడిచేత నాశక్తి చాల లోఁతుగా నాఁటి వక్షమును భేదింపఁగా నేలంబడెను. అప్పుడు మహాతేజుఁడగు రాముఁడు దాపుననుండెను గాన లక్ష్మణుఁ డట్టియవస్థను బొందుటనుజూచి తమ్మునియందలి నెయ్యముచే మనమున విషణ్ణుఁడయ్యెను. అతఁడు కన్నులనీళ్లు గ్రమ్మ గొంతసేపు సేయవలసినదేమియని యాలోచించి యంతఁ బ్రళయకాలాగ్నివలె మిక్కిలియు నువడింపసాగెను. రాముఁడు 'ఇది దుఃఖమునకు సమయముకా'దని చింతించి సీత నపహరించుటంబట్టియేకాక లక్ష్మణుని నట్లుండఁగా జూచుటంబట్టియు అన్నివిధములను మిక్కిలియు ప్రయత్నపడి రావణుని వధించుటయందే కనుగలిగి యతనితో బెట్టిదముగా యుద్ధముసేసెను. ఏలన రాముఁడంత మహాయుద్ధంబున శక్తిచే భిన్నుఁడై నెత్తుటందోఁగుచు, సర్పముతోఁగూడిన పర్వతమువలె లక్ష్మణుఁ డుండఁగాఁ జూచెను. కావుననే రావణుం జంప నిశ్చితుఁడయ్యెను. అవ్వానరశ్రేష్ఠులు బలవంతుఁడగు రావణుఁడు వైచిన యాశక్తిని, దాని దార్ఢ్యమువలన తా మెంత ప్రయత్నము చేసియు విఱువఁజాలకపోవుటయేకాక, రావణుఁడు హస్తలాఘవముగలిగి యతివేగముగా బాణజాలములు పఱఁగించి నొప్పించుటవలనంగూడ, ఆశక్తిని, నెంతమాత్రము విఱువఁజాలరయిరి. మఱియు నమ్మహాశక్తి లక్ష్మణుని భేదించి భూమిం జొచ్చినది; కావునను వారికి విఱువఁ దరముగాదయ్యె. బలవంతుఁడగు రాముఁడు యుద్ధంబునం గ్రుద్ధుఁడై, భయంకరమగు నమ్మహాశక్తిని రెండు చేతులం బట్టికొని లాగి విఱిచివైచెను. రాముఁ డాశక్తినిబట్టి లాగుచుండఁగా మహాబలుండగు రావణుఁడు, అతని సమస్తావయవములందును, మర్మముల భేదించు

పట్టి వాఁడిబాణములం బ్ర[illegible] రాముఁ డా బాణములను వరుసఁ జేయక లక్ష్మ
ణునిఁ గౌఁగిలించుకొని హను[illegible] సుగ్రీవునిని నితరవానరవీరులనుం గాంచి, 'వా
నరోత్తములారా! ఇచట మీరు లక్ష్మణునిఁ జుట్టివేష్టించి కాచుచుండుఁడు. చాలఁగాలము
గా నువ్విళ్లూరుచున్న చాతకపక్షికి వర్షాకాలము రాఁగా మేఘ[illegible]వచ్చినట్లు, బహు
కాలముగాఁ గోరుచుండిన నాకిపుడు పరాక్రమమునకు ని[illegible] లభించినది.
కాన పాపాత్ముఁడును పాపనిశ్చయుండు నగు రావణునిప్పుడు తప్పక వధింపవలయును.
వానరులారా! మీయెదుట సత్యముగాఁ బ్రతిజ్ఞసేయుచున్నాను. ఈ ముహూర్త
ములోనే, అంతనేప! అతిత్వరలోనే, మీరు జగంబున రావణుఁడుగాని రాముఁడు
గాని లేకపోవుటఁ జూడఁగలరు. రాజ్యముపోవుట, వనమునవసించుట, దండకారణ్య
మున గ్రుమ్మరుట, సీత పరులచే స్పృశింపఁబడుట, రాక్షసులచేతం జిక్కుట, పంపా
పవనాదులందు మహాదుఃఖము కలుగుట, నరకమునకుంబోలె మిక్కిలియు ఘో
రమైన యీలక్ష్మణునిపాటునం గలిగిన క్లేశమును, సమస్తము నిపుడు యుద్ధమున
రావణునిం జంపి దిగవిడిచెదను. ఎవనికిఁగా నేను యుద్ధమున వాలినివధించి సు
గ్రీవుని వానరరాజుగావించి యీవానరసేన నిచటికిం దెచ్చితినో, మఱియు నెవనికిఁగా
సముద్రమున సేతువుగట్టి దానిని దాఁటి యిచటికి వచ్చితినో, అట్టిపాపాత్ముఁడు రావణుఁ
డిపుడు నాకంటిబారింబడినాఁడు. *దృష్టియందు విషముగల సర్పములకంటం బడినవాఁ
డు జీవింపనట్లు, నాకంటిబారింబడి వీఁడు బ్రతుకఁజాలడు. దుర్ధర్షులగు వానరపుంగవు
లారా! మీరు పర్వతాగ్రములం గూర్చుండి, స్వస్థముగా. నాకును రావణునకును ని
డ జరుగఁగల యుద్ధమును జూచుచుండుఁడు. దేవతలును ఋషులును గంధర్వులును
చారణులును మఱియు మూఁడులోకములందున్నవారును, ఇప్పుడు యుద్ధమున
రాముని † రామత్వమును జగదేకవీరత్వమును జూతురుగాక. లోకములందెల్లఁ
గల సమస్త చరాచరములును దేవతలును గుంపులుగాఁ జేరి, యిప్పుడు యుద్ధము
జరిగినవిధమును భూమి యుండునంతపఱకును, నిత్యమును లోకమునఁ జెప్పుకొను
చుండునట్లు చేయునట్టి పరాక్రమకృత్యమును ని[illegible]కావించెదను' అనెను. ఇట్లు పలికి రా
ముఁడు యుద్ధమున నెచ్చరికమీఱి, మేలిబంగారుచే రంగారు వాఁడిబాణముల
రావణునొప్పించెను. అంత మేఘము జలధారలు గురియునట్లు రావణుఁడు రాముని
పై, ధగధగ మెఱయుచున్న బాణములు ముసలములు మొదలగువానిని జడిగా
గురిసెను. రాముఁడును రావణుఁడును నొకరిపయి నొకరు ప్రయోగించుబాణము
లొండొంటిం గొట్టుకొనఁగాఁ బుట్టినధ్వని తుములమై చెలంగెను. బంగారు పిడి
కోలలు ధగధగ మెఱయుచున్న యీరామరావణబాణములు ఒకటిచే నొకటి భిన్న
ములై చెల్లచెదరై యాకాశమునుండి నేలంబడినవి. రామరావణు లతి[illegible]

* కొన్ని సర్పములు తమచూపువలననే మనుష్యులను జంపునని ప్రసిద్ధి.

† రామత్వమనఁగా రామావతార ప్రయోజనమని యాచార్యులు చెప్పెదరు.

లధ్వని, మిక్కుటమై సమస్తభూతములకును దిగులుగొలుపుచు నాశ్చర్యమునందగి చెలంగినది. తళతళ మెఱయుచున్న పెనువిలుదాల్చి మహాత్ముఁడా రాముఁడు బాణజాలములను జడిగొన రావణునిపయి విచ్చలవిడిఁ బరఁగింపఁగా, రావణుఁ డతని నట్లు దాఁకి మిక్కిలియుఁ బీడితుఁడై వాయువుచేఁ గొట్టుపడిన మేఘమువలె భయమునఁ బరుగెత్తినవాఁడయ్యె. ఇది నూటయొకండవసర్గము.



రాముఁడు లక్ష్మణుం గూర్చి విలపించుట; హనుమంతుఁడు సుషేణునిపంపున నోషధిపర్వతమును దెచ్చుట; సుషేణుఁడు దివ్యౌషధిరసమును లక్ష్మణునిముక్కునఁ బిండఁగా నతండు విశల్యుఁడై లేచుట.

బలవంతుఁడగు రావణుఁడు యుద్ధమున శక్తిచేఁ గొట్టఁగా నెత్తురువెల్లిం దొప్పఁదోఁగి శూరుండగు లక్ష్మణుఁ డుండుటను జూచి, రాముఁడు దురాత్ముఁడగు రావణునితో నట్టిదముగా యుద్ధముసేసి బాణములు * విడుచుచునే సుషేణునిఁ జూచి 'వీరుండయిన యీలక్ష్మణుఁడు రావణునిబలిమిచేఁ గొట్టువడి నేలం ద్రెళ్లి సర్పమువలెఁ బొరలాడుచున్నాఁడు. నాకు మిక్కిలి శోకము గలుగుచున్నది. వీఁడు నాకుఁ బ్రాణములకంటె ప్రియుఁడయినవాఁడు. ఇట్టివాఁడు, నెత్తుటం దడిసియుండుట చూడఁగానే నామనస్సు కళవళించుచున్నదే! ఇఁక యుద్ధము సేయ శక్తియెట్లు గలుగును? యుద్ధంబుల వీఱిఁడిగుచు శుభలక్షణుఁ డయిన నాతమ్ముఁ డితఁడు మరణమునొందునేని యిఁక నాకుఁ బ్రాణము లేల? సుఖముగాని యేల? దురాత్ముఁడయిన రావణునిచే నాతమ్ముఁడు హతుఁడగుటను జూడఁగా నాయెదుటనే నాతమ్ముఁ డిట్లగుటచే నాపరాక్రమము సిగ్గుపడినట్లు వెనుదీయుచున్నది. విల్లు చేతనుండక జాఱుచున్నట్లున్నది. బాణములు బీఱువోవుచున్నవి కన్నుల నీళ్లుగ్రమ్మి యేమియుఁ గానఁబడకున్నది. స్వప్నములందు నడచునపుడు మనుష్యులకు కాళ్లు వెన్కకు నీడ్చునట్లు, నా కవయవములు విఱవిఱవోయి యేపనియుఁ జేయఁగూడకున్నది. చింత వేండ్రముగా పెచ్చువెరుఁగుచున్నది. ప్రాణములపై నాశయుఁ దూలినది' అనెను. రాముఁడు తన వెలుపలఁ దిరుగు ప్రాణమైన గారాబుతమ్ముఁడు లక్ష్మణుఁడు మర్మమునందు బిట్టుగాఁ గొట్టువడి యావేదన కార్తుఁడై నిట్టూర్పులు పుచ్చుచుండుటను జూచి మిక్కిలియు దుఃఖముపయిఁగొన శోకమున మునిఁగి యేమియుఁ దోఁపకుండెను. ఆరాముఁ డట్లు మిక్కిలియు విషాదమునొంది యింద్రియములు కలఁగి విలపించుచు 'నాతమ్ముఁడు లక్ష్మణుఁ డిట్లు హతుఁడై దుష్టుల బ్రుంగుచుండుటను జూచుచున్నానే! ఇఁక నాకు యుద్ధము చేతఁగాని ప్రాణముల

* 'విడుచుచునే' యను వర్తమాననిర్దేశముచేత రావణుఁడు పలాయితుఁడైనవిదప లక్ష్మణునియోగక్షేమము జూచుటయందు రాముఁడు విలంబము సేయకుండుట సూచితము.

చేతఁగాని సీత చేతంగాని ప్రయోజనమేమియు లేదుగదా. లక్ష్మణుఁడు యుద్ధాగ్రంబున హతుఁడై యిట్లు పడియున్నపుడు నాకు రాజ్యముతోఁబనేమి? ప్రాణములెందుకు? యుద్ధముచేసి కార్యమేమియుంగలుగదు. ప్రతిదేశమునను గావలసిన భార్యలు దొరకుదురు; కావలసిన బంధువులు దొరకుదురు. కూడఁబుట్టిన తమ్ముఁడు దొరకునట్టి దేశముమాత్రము నెచ్చటను గానరాదు' అని విలపించెను. ఇట్లు విలపించుచు శోకమున నింద్రియములు విహ్వలించుచుండ, జాలిగొలుపునట్లు, నేలం బొరలుచు మాటికి నిట్టూర్పులు విడుచుచున్న రాముని, వీరుండయినసుషేణుఁ డుచిత వాక్యముల నాశ్వాసించుచు, 'మహాబాహూ! లక్ష్మివర్ధనుఁడయిన యీలక్ష్మణుఁడు, మృతుఁడుగాఁడు. ఏలనఁగా నితనిముఖము వికృతమానుగాదు. వివర్ణముగాదు. కాంతియుఁ దూలదు. ఇతనిముఖము, మంచికాంతిగలిగి, ప్రసన్నముగాను చూపట్టుచున్నది. అఱచేతులు, ఎఱ్ఱదామరలవలె నెఱ్ఱగానున్నవి. కన్నులు మిక్కిలియు సుప్రసన్నములై యున్నవి. రాజా! ప్రాణములు పోయినవారికి నిట్లు రూపముండదు. దీర్ఘాయుష్యము గలమనుష్యులకే ముఖమిట్లుండును. వీరా! లక్ష్మివర్ధనుండగు నీలక్ష్మణుఁడు మృతినొందలేదు. పగవారిపీఁచమడంచు నితఁడు ప్రాణములతోనే యున్నాఁడు. కాన దుఃఖింపవలదు. వీరా! ఇతఁడు మూర్ఛితుఁడై యవయవములు క్రిందవైచియున్నను గుండె మాటిమాటికిఁ గొట్టుకొనుచుండుటచే బ్రతికియున్నాఁడని తెలియుచున్నది' అనెను. మాటలాడ నెఱింగినసుషేణుఁడు రామున కిట్లు చెప్పి యంత మేలయినహనువులు (చెక్కిలిమీఁదిపట్లు) గల హనుమంతునిఁ ద్వర వెట్టుచు 'సౌమ్యా! వీరా! నీ విచటనుండి శీఘ్రముగా మున్ను నీకు జాంబవంతుఁడు చెప్పిన శుభంబగు నోషధిపర్వతమునకుఁబోయి దానిదక్షిణశిఖరమునం బుట్టిన దివ్యౌషధిని శల్యములు లేకుండఁజేయునట్టిదై శుభంబగు విశల్యకరణి యనుదానిని, సవర్ణకరణిని, సంజీవనిని, సంధానకరణిని, వీరుఁడగు మహాత్ముని లక్ష్మణుని జీవింపఁజేయుటకై త్వరితముగాఁ దీసికొనిరమ్ము' అనెను. ఇట్లు సుషేణుఁడు చెప్పఁగా శ్రీమంతుఁడగు హనుమంతుఁడు ఔషధిపర్వతమునకుఁ బోయి, ఔషధిస్వరూపము తెలియనందున చింతనొందెను. అమితతేజుండగు నాహనుమంతునికి 'ఇప్పర్వతమునం దీశిఖరమునే తీసికొనిపోయెదను. ఏలన లక్ష్మణునికి సుఖముగలిగించు నాయౌషధి నాకుఁ గలిగిన యంతఃకరణప్రసాదాదులంబట్టి యనుమానింపఁగా నీశిఖరమునందే పుట్టియుండవలయునని నాకుఁ దోఁచుచున్నది. మఱియు సుషేణుఁడును, దక్షిణశిఖరమునఁబుట్టిన యౌషధిని దెమ్మన్నాఁడుగాన యతఁడు నిట్లె చెప్పియున్నాఁడు. కాన యీశిఖరమే యది గావలయును. నాకు విశల్యకరణియేదో తెలియలేదని దానిం దీసికొనకయే మరల సుషేణునడిగివచ్చుటకై పోవుదునేని, యంతలో కాలము మించిపోవుటవలన లక్ష్మణునకు ప్రాణహాని కలిగించుదోషము సంభవించును. నాకును నెంతమాత్రమును పౌరుషము లేదందురు' అని యీయాలోచనము పు

బ్బెను. మిక్కిలి బలవంతుఁడగు వానరసింహుఁడా హనుమంతుఁడు, ఇట్లాలోచించి శీఘ్రంబునం బోయి, యా మేటిపర్వతమును జేరి, దానిశిఖరమును ముమ్మాఱు కదల్చి, పూచియున్న నానావిధవృక్షసమూహములతోఁ గూడ నాపర్వతమును బెకలించి, చేతులతోఁ బయికెత్తికొనెను. అతఁ డాకాశముననుండి నీరునిండియున్న నల్లనిమేఘమునుంబోలె యాపర్వతశిఖరమును దీసికొని యాకాశముననుండి వచ్చెను. అతం డట్లు మహావేగమున రామాదులయొద్దకు వచ్చి యచట సేననడుమఁ బర్వతశిఖరమునుంచి, కొంచెము విశ్రమించి, సుషేణునిఁ జూచి 'వానరపుంగవా! నీవు చెప్పినమూలిక గుఱుతు నాకుఁ దెలియలేదు. కాన నేనాయోషధిపర్వతముందలి యీదక్షిణశిఖరము నంతయుఁ దెచ్చితిని' అని చెప్పెను. ఇట్లు చెప్పుచున్న యవ్వాయుకుమారుని హనుమంతునిఁ గొనియాడి వానరశ్రేష్ఠుఁడగు సుషేణుఁడు అమ్మహౌషధిని బెల్లగించి యెత్తుకొనెను. యుద్ధభూమింగల వానరులును రాక్షసులును, దేవతలకయినను నెంతమాత్రమును జేయందరముకాని హనుమంతునికార్యమును జూచి యందఱు నాశ్చర్యపడిరి. అంత * వానరోత్తముండగు సుషేణుఁడు ఆయోషధిని నలిపి, మిక్కిలియు తేజోవంతుఁడగు లక్ష్మణునిముక్కునఁ బిడిచెను. శత్రువీరుల నుఱుమాడు వాఁడై శల్యములు గ్రుచ్చుకొనియున్న యాలక్ష్మణుఁడు, ఆమూలిక నాఘ్రాణించినంతనే, శల్యములువీడి యొంతమాత్రము నొవ్వులేక శీఘ్రమున భూమినుండి లేచెను. భూమినుండి లేచిన యాలక్ష్మణునిఁ జూచి, యవ్వానరులు, సుషేణుని 'బాగుబాగు' అని కొనియాడిరి. శత్రువీరుల నుఱుమాడు రాముఁడు లక్ష్మణుని రా రమ్మని పిలిచి కన్నులనిండ బాష్పములు గ్రమ్మ, మిక్కుటంబగు నెయ్యమున బిగియఁ గౌఁగిలించుకొనెను. రాముఁ డట్లప్పుడు లక్ష్మణునిఁ గౌఁగిలించుకొని 'వీరా! లక్ష్మణా! నీవు మరణము నొందియు మఱల నాభాగ్యవశమున బ్రతికి రాఁగంటిని. నీవు మృతినొందినయెడల, నాకుఁ బ్రాణములతోనే పనిలేదు. సీతయు నక్కఱలేదు. ఇక యుద్ధమున జయము నొందవలసినపని యేమున్నది' అనెను. మహాత్ముఁడగు నారాముఁ డిట్లు చెప్పుచుండఁగా లక్ష్మణుఁడు దుఃఖితుఁడై మాటలు తొట్రుపడ నరనితో 'రామా! నీపరాక్రమ మెప్పుడును బొల్లుకానేరదు. ఇట్టినీవు మున్ను రావణునిఁ జంపి విభీషణునకు లంక నొసంగెదనని ప్రతిజ్ఞసేసి,

---

* పూర్వము ఇంద్రజిత్తుతోడి యుద్ధమునందు శల్యపీడితులగు లక్ష్మణాదులకుఁ జికిత్స చేసినపుడు సుషేణుఁడు ఆయోషధిని సంగ్రహించియుండును. కాన మరల నిప్పు డాపర్వతమునకు హనుమంతుని బంపెననుట పొసఁగకున్నది. అయినను లక్ష్మణవిభీషణాదుల చికిత్సయందు ఔషధమంతయు వ్యయమైపోయినని పరిహారము చెప్పఁగూడును. కాని మఱపుగలుగనివాఁడగు హనుమంతుఁడు తానే అచిరకాలమునకుముందు స్పృశించివచ్చినపర్వతమును తెలిసికొనలేక ముఖప్రసాదాది లక్షణములచే ననుమానించి తెలిసికొనుటయు [illegible] కదలించి పెల్లగించుటయు విరుద్ధముగాఁ దోఁచుచున్నది గాన దీనికి పరిహారము చింత్యము. గోవిందరాజులు.

యిపుడు బలహీనుఁడైనయొకయల్పునియట్లు, నీ వివ్విధమునఁ జెప్పఁదగదు. అనఘా! సత్పురుషులు, తాముచేసినప్రతిజ్ఞ వ్యర్థముగావింపరుగదా. చేసినప్రతిజ్ఞనుతప్పక నెఱవేర్చుటయేకదా గొప్పతనమునకు లక్షణము. అనఘా! నానిమిత్తమై నీవు సీతాదేవియందును విజయమునందును నుపేక్షనొందుట చాలును. ఇఁక రావణుని జంపి నీప్రతిజ్ఞను నెఱవేర్పుము. వాఁడికోఱలుగలిగి, బొబ్బలిడుచున్న సింహముబారిం బడిన మహాగజముంబోలె నీబాణముబారిం బడినపగవాఁ డెంతమాత్రమును బ్రతికి పోఁజాలఁడు. నేనన్నో, సూర్యుఁడు సంచారకర్మము తీర్చుకొని యస్తమించునంతలో దురాత్ముఁడగు నీరావణుఁడు హతుఁడు గావలయునని కోరుచున్నాను. వీరా! నీవు యుద్ధమున రావణునిఁ జంపఁగోరుదువేని, నీవు విభీషణునకుఁ గావించినప్రతిజ్ఞ నెఱవేర్పఁ దలంతువేని, జనకమహారాజకూఁతురయిన సీతయందు నీకభిలాషగలదేని, నేను జెప్పినమాటను శీఘ్రమునఁ గావింపుము' అనెను. ఇది నూటరెండవసర్గము.



ఇంద్రుఁడు పంపిన రథము నెక్కి రాముఁడు మరల వేఱురథము నెక్కి వచ్చినరావణుని మార్కొనుట; రావణుఁడు మాతలిని నశ్వములను మిక్కిలి నొప్పింపఁగా రాముఁడు తీవ్రకోపము నొందుట.

శత్రువీరులం జక్కాడు వీర్యవంతుఁడగు రాముఁడు లక్ష్మణుఁడు చెప్పినయప్పలుకువిని విలుగొని యెక్కువెట్టి సేనాగ్రంబున రావణునిపై భయంకరములయిన బాణములను బ్రయోగించెను. ఇంతలో రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు మఱియొక రథము నెక్కి రాహువు సూర్యునిమీఁదికి కదరునట్లు, రామునిమీఁదికిఁ బోయెను. అట్లు రావణుఁడు రథగతుఁడై మేఘము జలధారలుగురియునట్లు మిక్కిలియు భయంకరములయి వజ్రముంబోలిన బాణములఁ బ్రయోగించి రామునినొప్పించెను. రాముఁడు యుద్ధమున సమాహితుఁడై యున్న రావణునిపై మండుచున్న నిప్పువంటివియు బంగారుచే రంగారునవియునగు బాణము లేసి నొప్పించెను. రాముఁడు భూమిపయి నిలిచియు, రావణుఁడు రథముపయినుండియు యుద్ధముసేయుట సమము గాదని దేవతలును గంధర్వులును దానవులును నాడుకొనిరి. అంత శ్రీమంతమగు దేవేంద్రుని మేటి రథమును నింద్రునిపనుపున నతనిసారథియగు మాతలి యారోహించి స్వర్గమునుండి దిగి రామునియొద్దకు వచ్చెను. ఆరథము బంగారుచే నంగములు చిత్రితములై వందల కొలఁది గంటలచే నలంకృతమై, బాలసూర్యునివలెఁ దేజరిల్లుచుండెను. దాని నొగ వైడూర్యమణిచేఁ జేయఁబడియుండెను. కాంచనాభరణములచే నలంకృతములై తెల్లని వింజామరలతోఁ గూడి సూర్యునివలెఁ బ్రకాశించుచు నాకుపచ్చనిరంగుగల యుత్తమాశ్వములు హేమజాలవిభూషితములైవవి పూన్పఁబడియుండెను. ఆరథ

మునకు బంగారుదండము ధ్వజముగానుండెను. అంత నింద్రునిసారథియగు మాతలి మునికోలం జేకొని రథమునందున్న వాఁడై యంజలిగీలించి రామునితో "కాకుత్స్థా! నీవు మహాబలుండవు, శ్రీమంతుఁడవు, పగవారి నడంచువాఁడవు. ఇట్టినీకు విజయము గలుగుటకై దేవేంద్రుఁ డీరథము నొసంగెను. మఱియు గొప్పదియగు నీ యింద్ర ధనువును, అగ్నివంటి యాకవచమును, సూర్యసమానములగు బాణములును నిర్మలమును వాఁడియునగు శక్తిని నింద్రుఁడు నీ కొసంగెను. వీరా! రాజా! మున్ను దేవేంద్రుఁ డీరథము నారోహించి నానారథ్యముక్రింద దానవులను వధించినట్లు, నీవిపుడు నేను సారథినై యుండఁగా, నీరథము నారోహించి, రావణునివధింపుము' అనెను. అప్పుడు రాముఁడు మాతలి యట్లు చెప్పఁగా, అమ్మహారథమునకుఁ బ్రదక్షిణనమస్కారములు గావించి, తన దేహకాంతిచే చంద్రకాంతిచేతంబోలె లోకములను వెలింగించుచు నారథము నారోహించెను. అంత మహాబాహుండగు రామునకును రావణునకును, జూపఱకాశ్చర్యమును గగుర్పాటును బుట్టించునట్టి మహాయుద్ధము ప్రవర్తించినదయ్యె. సమస్తములయిన దివ్యాస్త్రములనెఱింగిన యారాముఁడు, రావణుఁడు ప్రయోగించిన గాంధర్వాస్త్రమును గాంధర్వాస్త్రముచేతను, దైవాస్త్రమును దైవాస్త్రముచేతను వారించెను. రాక్షసాధిపతియైన రావణుఁడు మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై మరల పరమభయంకరమైన రాక్షసాస్త్రమును ప్రయోగించెను. కాంచనభూషితములైన యాబాణములు రావణునివింటినుండి వెడలి, మహావిషముగల సర్పములై రామునిమీఁది కడరినవి. ఆసర్పములు మొగంబులు జ్వలింప,నోరు దెఱచుకొని వానినుండి మండుచున్న నిప్పుకలు గ్రక్కుచు, భయంకరాకారములై రామునిమీఁదికే యడరినవి. వాసుకియుంబోలె బెట్టిదముగా నడరునవై పడగలుజ్వలించుచున్న మహావిషములగు నాసర్పములు, దిక్కులను విదిక్కులనన్నిటిని దట్టముగా నావరించినవి. యుద్ధంబున రాముఁడు తనమీఁదికి వచ్చుచున్న యమ్మహాసర్పములను జూచి ఘోరమును భయంకరమునగు గారుడాస్త్రమును బ్రయోగించెను. బంగారుపింజలుగలిగి, అగ్నివలె మెఱయుచున్న యారామబాణములు వింటినుండి విడివడి, సర్పశత్రువులును బంగారుమయములునగు గరుడపక్షులయి విహరించినవి. గరుడరూపముగలిగి కామరూపములగు నాబాణములు, సర్పరూపములును మహావేగములునగు నారావణబాణముల నన్నింటిని రూపుమాపినవి. రాక్షసేశ్వరుండయిన రావణుఁడు తనయస్త్రము ప్రతిహతమగుటంజూచి,కుపితుఁడై భయంకరములయిన బాణవర్షముల రాముని పయింగురిసెను.అంత నారావణుఁడు ఎట్టికార్యము నేని చుల్కగాఁ జేయునట్టి రాముని వేయిబాణము లేసి నొప్పించి మఱియుఁ బెక్కుబాణముల మాతలిని గాఁడనేసెను.రావణుఁడు, ఆయింద్రరథమునకుంగల ధ్వజపటమును గుఱిపెట్టి యొకబాణమేసి దానిని భేదించి రథావయవమగు దండమునుండి బంగారుధ్వజమును రథమునడుమఁ బడంజేసి, యంత బాణసమూహముచే నింద్రునియశ్వములను నొప్పించెను. దేవతలును

గంధర్వులును దానవులును చారణులును దురాత్ముఁడగు రావణుఁడు గావించినయాహవ
మాహాత్మ్యమునుజూచి విషణ్ణులయిరి.సిద్ధులును మహర్షులును వానరవీరులును విభీష
ణుఁడును రాముఁ డార్తుఁడగుటనుజూచి యందఱును వ్యథితులయిరి. రాహువు చంద్రు
ని గ్రసించినట్లు రావణుఁడు రాము నాక్రమింపఁగాఁ జూచి,బుధుఁడు ప్రజల కశుభము
సేయువాఁడై ప్రజాపతి దేవతాకమును చంద్రునకు ప్రియమును నగురోహిణీనక్షత్ర
ము*నాక్రమించి నిలిచెను.సముద్రము పొగలువెడఁచుకొన్న యలలుగలదై మండుచు
న్నట్లు చూపట్టుచు, నపుడు క్రుద్ధమై సూర్యునిస్పృశించునట్లు పయికిఁ జిమ్మిరేఁగెను.
సూర్యుఁడును గాంతి మందటిలి ఖడ్గమువలె నల్లనై కబంధాకారమగు ధూమకేతువు
తోఁగూడి మిక్కిలి పరుషుఁడై చూపట్టెను. ఆకాశమున ఇక్ష్వాకువంశపురాజుల
నక్షత్రమై యింద్రాగ్ని దేవతాకమగు విశాఖానక్షత్రమును అంగారకుఁ డాక్రమించి
యుండెను. రావణుఁడు పదితలలతోను, నిరువదిభుజములతోను ధనుర్ధరుఁడై మైనా
కపర్వతమువలెఁ జూపట్టెను.యుద్ధరంగమున రావణుఁడు,విజృంభించి రాముని నిట్లు ని
రసించుచుండఁగా రామునకు వింట బాణంబుల సంధించుటయు సాధ్యముగాకుండెను.
మునుపే క్రుద్ధుఁడై యున్న రాముఁడు బొమలుముడిచి కన్నుల నొక్కింత కెంపుగ
దుర వేఁడిచూపుననే కాల్చువాఁడుంబోలెఁ జూపట్టుచు నాఁడుమిక్కిలి మహా
కోపంబు నొందినవాఁడయ్యె. ఇది నూటమూఁడవసర్గము.



రావణుఁడు వైచినశూలమును రాముఁ డింద్రదత్తమగు శక్తిచే హతముసేసి రావణునియశ్వాదుల నొప్పించుట.

బుద్ధిమంతుఁడగు రాముఁ డట్లు క్రుద్ధుఁడై యుండఁగా నతని ముఖమును
జూచి సమస్తభూతములును భయమునొందినవి. భూమియుఁ గంపమునొందెను. ప
ర్వతము తనయందలి సింగములతోను బెబ్బులులతోను వృక్షము లల్లలాడ మిక్కిలి
యుఁ జలించినదయ్యెను. నదీపతియగు సముద్రుఁడును మిక్కిలియు క్షోభమునొం
దెను. ఆకాశమున పరుషధ్వని గలవత్తులును బరుషములగు మేఘములును నుత్పా
తసూచకములయిన ధ్వనులం గావించుచు, నంతటను విహరించినవి. రాముఁడు మి
క్కిలియుఁ గ్రుద్ధుఁడగుటయు, మిక్కిలియు దారుణము లయినయుత్పాతములను,జూచి
సమస్తభూతములును భయమునొందినవి. రావణునకు భయముగలిగెను. అపుడు,శూ
రులయ్యిరువురు భయంకరములైన నానావిధాయుధములతోఁ జిత్రముగా యుద్ధము సే
యుచుండఁగా,జగత్ప్రళయాకారమై యున్న యమ్మహాయుద్ధమును, దేవతలును గంధ
ర్వులును మహోరగులును మహర్షులును దానవులును దైత్యులును గరుడులును విమా
నగతులయి యాకాశముననుండి చూచుచుండిరి.అప్పుడు సురలును అసురులును అం

* బుధుఁడు రోహిణీనక్షత్రమును నొందినపుడు జగత్పీడగలుగునని జ్యోతిశ్శాస్త్రప్రసిద్ధము.

దఱియను వచ్చియామహాయుద్ధమును జూచుచు రామరావణులవలని తమతమపక్షపాత
ముచే నొండొరులతో వాదులాడుచుండ నయ్యిరువురలో తమతమవీరులయందలి భ
క్తిం జేసి మిక్కిలి యుబ్బుఁజూపువాక్యముల ననుకూలు సమవస్థితులై 'రావణా'! జ
యింపు మనిరి. అంత దేవతలు,'రామా! నీవు జయింపు' మని రామునిం జూచి మాటి
మాటికిం జెప్పిరి. ఈనడుమ దుష్టాత్ముండగు రావణుఁడు రామునివలన క్రుద్ధుఁడై యు
తనిని బ్రహరింపఁగోరి యిపుడు గొప్పయాయుధ మేది ప్రయోగింపవచ్చునని క్షణ
మాలోచించి వజ్రాయుధమువంటి సారముగలిగి మిక్కిలియు ధ్వనితోఁగూడినదై స
ర్వశత్రువులను రూపుమాపునట్టి శూలమును, రోషమున జ్వలించువాఁడుంబోలెఁ జూ
పట్టుచుంగయికొనెను. ఆశూలము పర్వతశిఖరములవంటి యినుపశంకువులచే వ్యా
ప్తమై చూచుటకు భయంకరమై కొంచెము నలుపుతోఁగలసి వాఁడిమొనగలిగి ధగధ
గమెఱయుచుండుటచే పొగతోఁగూడిన యగ్నిజ్వాలవలెఁ జూపట్టుచు ప్రలయకాలా
గ్నిసమూహముంబోలి రుద్రునిశూలమును మించి యెట్టివారికిని వారసింపరాక, వేయే
ల! యమునికిఁగూడ సమీపింప నలవికాక సమస్తభూతములకును దిగులుగొలుపుచు
అంపమువలెఁ గోయునదై కత్తియుంబోలెఁ దుండించునదియునై యొప్పుచుండెను. అ
ట్లు వీర్యవంతుఁడగు రావణుఁడు పరమక్రుద్ధుఁడై యుద్ధమున శూరులు పెక్కండ్రు
రాక్షసులు దన్నుఁబరివేష్టించి కొలువ నమ్మహాశూలము నడుమం బట్టెను. మహాకా
యుఁడగు రావణుఁ డాయుద్ధమునందు రోషమువలన కన్నులు కెంపార నమ్మహాశూ
లము నెత్తి తన సైన్యమంతయు సంతోషించునట్లు, భయంకరముగా సింహనాదము
గావించెను. అప్పుడు రాక్షసేంద్రుఁడగు రావణుని భయంకర సింహనాదముధ్వనికి,
భూమియు నంతరిక్షమును దిక్కులును విదిక్కులును, అదిరెను. గొప్పధ్వని గలదు
రాత్ముఁ డా రావణుఁ డిడినసింహనాదమునకు సమస్తభూతములు భయమునొందినవి.
సముద్రమును సంక్షోభించెను. మహావీర్యుఁ డగు నా రావణుఁ డట్లమ్మహాశూలమును
గ్రహించి మహాధ్వనిగల్గునట్లు సింహనాదముగావించి రామునింజూచి పరుషముగా
'రామా! నీకొఱకై రోషమున నే నిపుడెత్తిన వజ్రసారమగు నీశూలము ఈ క్షణ
మున నే, నిన్నును, నీతమ్మునిని వధింపఁగలదు. రామా! యుద్ధమున విఱ్ఱవీఁగెదవు.
నిన్నిపుడు శీఘ్రమున వధించి యిదివఱకు నాసైన్యముఖమున హతులయిన శూరులగు
రాక్షసులతోఁ బాటిగాఁ జేర్చివైచెదను. రామా! కొంచెము నిలువుము. ఇపుడే శూలము
న నిన్ను వధించి వచ్చెదను' అనెను. రాక్షసేశ్వరుఁడగు రావణుఁ డిట్లు చెప్పి యాశూల
మును బ్రయోగించెను. ఆశూలము రావణునికరమునుండి విడివడినదై మెఱపుల
జ్వాలలవంటి జ్వాలలతోఁగూడి, యెనిమిదిగంటలతో మహాధ్వని మీఱ నాకా
శమున నెంతయుం బ్రకాశించెను. వీర్యవంతుఁడగు రాముఁడు జ్వలించుచు భయం
కరాకారమై వచ్చుచున్న యమ్మహాశూలమును జూచి వింటి నాకర్షించి బాణములం
బ్రయోగించెను. ప్రలయకాలమునందుఁ బ్రజ్వలించుచున్నయగ్ని నింద్రుఁడు జల

ప్రవాహములచే వారించునట్లు, రాముఁడు తనపయికి వచ్చుచున్న యాశూలమును బాణసమూహముచే వారించెను. రాముఁడు ప్రయోగించినబాణములు రావణుని యమ్మహాశూలముపైఁబడి యగ్ని నంటికిన మిడుతలవలె దగ్ధములయ్యెను. రాముఁడు తన బాణము లంతరిక్షముననే శూలమును దాఁకి చూర్ణితములై దహింపఁబడుటఁ జూచి మిక్కిలియుఁ గ్రుద్ధుఁడయ్యె. అంత నా రఘునందనుఁడు రాముఁ డట్లు పరమకుపితుఁడై తనకు మాతలి దెచ్చియిచ్చినదియు దేవేంద్రనిర్మితమైనదియునగు మహాశక్తి నెత్తెను. బలవంతుఁడగు రాముఁ డమ్మహాశక్తి నెత్తి గిరగిరం ద్రిప్పఁగా, నది ఘంటలచే మ్రోఁగుచు, దేదీప్యమానమై ప్రలయకాలమందలి పెద్దయుల్కవలె నాకాశమునంతయుఁ బ్రకాశింపఁజేసెను. అమ్మహాశక్తి, ప్రయుక్తమై రావణుని శూలమును దాఁకఁగా నమ్మహాశూలము విఱిఁగి కాంతిమాలి నేలంగూలెను. అంత, రాముఁడు క్రూరములును, మహావేగములునై వజ్రముంబోలి చప్పుడు గలిగించుచున్న వాఁడిబాణములను బ్రయోగించి మిక్కిలి వేగముగల రావణుని యశ్వములను నొప్పించెను. పిదప రాముఁడు మిక్కిలి లాఘవమొప్ప, రావణునివక్షమున నెక్కువాఁడిబాణములను లలాటమున మూఁడుబాణములనుం గాఁడనేసెను. అప్పుడు యుద్ధంబున రాక్షసేంద్రుఁ డారావణుఁడు సమస్తావయవములును బాణములచేఁ గ్రుచ్చుకొనఁగా దేహమంతయు నెత్తుటం దోఁగి పూచినయశోకవృక్షమువలెఁ బ్రకాశించెను. అప్పుడు యుద్ధమధ్యమున రాక్షసేశ్వరుఁ డారావణుఁడు, రామబాణములవయవములందెల్లఁ గాఁడఁగా, నెత్తుటఁ దొప్పఁదోఁగి, యొకింత ఖేదమునొందియు నంతలో మీఁదుమిక్కిలియుఁ గ్రోధము నొందినవాఁడయ్యె. ఇది నూటనాలుగవ సర్గము.

రావణుని బాణములను రాముఁడు వారించి రావణునినిందించుచుఁ జెక్కుబాణముల నొప్పించుట, విహ్వలుండయిన రావణునింజూచి యతనిసారథి తేరు దొలంగంగొనిపోవుట.

యుద్ధగర్వితుఁడగు నారావణుఁడు,అట్లు రాముఁడు క్రుద్ధుఁడై యుద్ధంబునఁ దన్ను నొప్పించుటయు,దాను మిక్కిలియుఁ గోపమునొందెను. వీర్యవంతుఁ డారావణుఁడు అట్లు క్రుద్ధుఁడై కోపమున కన్నులు జ్వలింప,నమ్మహాయుద్ధమున వింటి నాకర్షించి బాణములు పరఁగించి రాముని నొప్పించెను. ఆకాశమునుండి మేఘము, వేలకొలఁది వర్షధారలఁ గురిసి, తటాకమును బూరించునట్లు, రావణుఁడు మ్రోయుచున్న వేలకొలఁది బాణజాలములం బరఁగించి రాముని దేహమంతయుఁ బూర్ణముగాఁ గ్రమ్మెను. రాముఁ డట్లు యుద్ధంబున రావణునివింటినుండి వెడలినబాణసమూహములచేఁ బూరితుండై నిశ్చలం బగుమహాపర్వతమువలె కంపము నొందఁడయ్యెను.

వీర్యవంతుఁడగు రాముఁడు, యుద్ధమునఁ గాలూని, బాణములచే బాణసమూహములను వారించుచు, రావణుని బాణములను సూర్యునికిరణములనుంబోలెఁ గయికొన్నవాఁడయ్యె. అంత రావణుఁడు క్రుద్ధుఁడై హస్తలాఘవమొప్ప, మహాత్ముఁడగు రాముని ఱొమ్మున వేలకొలఁది బాణములఁ గాఁడనేసెను. అప్పుడు యుద్ధమున లక్ష్మణాగ్రజుండగు రాముఁడు దేహమంతయు నెత్తుటం దొప్పఁదోఁగియుండుట వలన, నడవియందుఁ బూచియున్న యొక పెనుకింశుకవృక్షమువలెఁ జూడనొప్పెను. మహాతేజుండగు నారాముఁడును, రావణుని బాణములఁ గొట్టువడి కుపితుఁడై ప్రళయకాల సూర్యునింబోని యత్యుగ్రములయిన బాణములను దీసెను. అంత వీరుండగు దశరథకుమారుఁడు రాముఁడు, కోపావేశమునొంది, రావణుంజూచి పెడనవ్వు నవ్వి.పరుషవచనముల నతనితో 'రాక్షసాధమా! నాభార్యను, నేను దగ్గఱలేకుండఁగా, పరవశురాలై యున్నపుడు, నాకుఁదెలియనట్లు జనస్థానమునుండి నపహరించి తెచ్చితివే! ఇట్టి నీవు విక్రమశాలివా? నీకెంతమాత్రమును బరాక్రమములేదు. మహారణ్యమున నన్నెడఁబాసి దుఃఖితయై యున్నసీతను, నీవు బలాత్కారమున దొంగిలి తెచ్చి శూరుఁడనని యెన్నికొనుచున్నావే. ఎంతటిశూరుఁడవురా? పరస్త్రీలం దడవు శూరుఁడవుపో! పెనిమిటి యొద్దలేనపుడు స్త్రీలవిషయమై దుర్జనులు చేయునట్టి కార్యమును జేసి శూరుఁడనని యెన్నికొనుచున్నావుగా. నీకు మర్యాద మంటఁగలసినది. లజ్జయు లేదు.నీ నడవళ్లును ఒక్కవిధము గావు. కావరమున నీకునీవే మృత్యువుం దెచ్చుకొని చచ్చినట్లుగాఁ దలఁచకొనక శూరుఁడని యెన్నికొనుచున్నావు. శూరుఁడవు,కుబేరునికిఁ దమ్ముఁడవు,తపోబలాది సంపన్నుఁడవు. ఇట్టినీవు, సీత నపహరించి యెంతటిగొప్పకార్యమును జేసితివిరా? అది యెంతటిపొగడ్తకుఁ దగినది! ఎంతకీర్తికరమైనదిరా? నీవు కండకావరమునఁ బోతరించి నిందితంబును అహితమును నగుకార్యమును గావించితివి. అందులకు మహాఫలము నిదె యిపు డనుభవింపుము. దుర్బుద్ధీ! శూరుఁడనని నిన్నునీవే యెన్నికొనుచున్నావే. సీతను దొంగవలె నపహరించి తెచ్చునపుడు నీకు సిగ్గు కలుగదయ్యెనే! నీవు నాయెదుట నట్లు సీతను బలవంతముగాఁ గొనిపోవఁ గడఁగితివేని, యపుడే నాబాణములచే హతుఁడవై నీతమ్ముఁడగు ఖరునియొద్దకుఁ బోయియుందువే! దురాత్మా! నాభాగ్యవశమున నీవిపుడు నాకంటియెదుటం బడితివి. ఇదిగో నిన్ను వాఁడిబాణముల యమపురి కనిచెదను జూడుము. ఇదిగో కుండలములు దళుకొత్తుచున్న నీశిరస్సు నాబాణములచే ఛిన్నమై యుద్ధభూమియందు దుమ్ములబ్రుంగి నక్కలు మొదలగునవి యీడ్చుకొని పోవుఁగాక. రావణా! నీవు నేలంగూలి యుండఁగా గద్దలు నీఱొమ్ముపయినివ్రాలి, బాణపు టలుఁగులచే నయినగండ్లనుండి పయికిఁ జిప్పిలుచున్న నీనెత్తురును దప్పిదీఱఁ ద్రావుఁగాక. ఇప్పుడే యిదిగో నీవు నా బాణములచేఁ ద్రుంగి ప్రాణములు వీడి నేలంబడఁగానే గరుడపక్షులు సర్పములను బట్టి లాగునట్లు గద్దలు మొదలగుపక్షులు నీప్రేగులనుబట్టి లాగుఁగాక' అనెను.

పగవారిని రూపుమాపు వీరుండు రాముఁడు, ఇవ్విధమునం జెప్పుచుఁ, దన్నుఁ దారసిం చియున్న రాక్షసేశ్వరుని రావణునిమీఁద బాణవర్షములు పరఁగించెను. శత్రువుల రూపుమాప నువ్విళులూరుచున్న యా రామునకు, అప్పుడు వీర్యమును బలమును ఉత్సాహమును దివ్యాస్త్రబలమును యుద్ధమున నినుమడిగా నతిశయించినవయ్యె. విదితాత్ముఁ డగు రామునకు సమస్తములయిన దివ్యాస్త్రములును ప్రత్యక్షముగా స్ఫురించినవి. అంత నమ్మహాతేజుఁడు, ఉబ్బువెల్లునం జేసి మఱింత హస్తలాఘవము గలవాఁడయ్యెను. రాక్షసులం దునుముట్టించు దిట్ట యగు నా రాముఁ డిట్టిశుభచిహ్న ములు తనకుఁ గలుగుటను దెలిసి మఱింత యుత్సహించి రావణుని మీఁదుమిక్కిలి యు నొప్పించెను. వానరులు వైచు శిలాసమూహములచేతను, రాముని బాణవర్ష ములచేతను గొట్టువడుచు రావణుం డేమియుఁ దోఁపక హృదయమున తత్తఱపడఁ జొ చ్చెను. రావణునకు మృత్యుకాల మపుడాసన్నమగుటం జేసి యతఁడు బాణములు ప్రయోగింపక వింటి నాకర్షింపక యుండెను; మఱియు నతనికి మనసు వివశమగుటచే రాముని వీర్యమును బదులేసి నిలువరింపఁడయ్యె; మఱి రావణుఁ డేసిన బాణము లును తక్కిన నానావిధములైన యాయుధములును, యుద్ధమున ఛేదనభేదనాదుల యిన ప్రయోజనములేవియుఁ గావింప నేరకుండెను. రావణుఁ డిట్టియవస్థయం దుం డుటను జూచి యతని రథంబు నడుపుచున్న సూతుఁడు తొట్రుపడక, యుద్ధ భూమినుండి రథమును మెల్లఁగఁ దొలఁగఁ దోలుకొనిపోయినవాఁడయ్యెను. ఇది నూట మైదవసర్గము.



{ రావణుఁడు మనంబునఁ దెప్పిఱి సూతుని రథము తొలఁగఁ దెచ్చినందులకై భర్జించుట; సూతుఁ డందులకుఁ దగిన సమాధానము చెప్పి రథమును మరల యుద్ధభూమికిం దోలుట. }

ఆ రావణుఁడు మృత్యుబలమున ప్రేరితుఁ డగుటం జేసి వివేకంబుదూలి మిక్కిలియుం గ్రుద్ధుఁడై కోపంబునఁ గన్నుంగవ కెంపుగదుర, సారథిని జూచి 'ఓరీ దుర్బుద్ధీ! నన్ను బలహీనునివలెను, ఉత్సాహము లేనివానివలెను, పౌరుషము మాలినవానివలెను, పిఱికివానివలెను, అల్పునివలెను, ధైర్యము లేనివానివలెను, తేజస్సు దూలినవానివలెను, మాయలు దెలియనివానివలెను, దివ్యాస్త్రములకు వెలియైనవానివలెను, నలక్ష్యముసేసి, నీబుద్ధికిఁ దోఁచినపోకలు పోవుచున్నావు. నా యభిప్రాయమును దెలిసికొనక నన్నలక్ష్యముచేసి శత్రుసమక్షమున నా యీరథము నేల తొలఁగఁ దోలుకొని వచ్చితివి? అనార్యా! నేను చిరకాలముగా సంపాదించిన నా యశస్సును, వీర్యమును, తేజమును, రావణుఁడు యుద్ధమునం బరాజితుఁడు గాఁడని యందఱికిని నాయెడం గలిగియున్న నమ్మకమును, నీచేత నివిగో నాశమునొందెఁ జుమీ! శత్రువా వీర్యంబునఁ బ్రఖ్యాతినొందినవాఁడు. నా పరాక్రమకృత్యముల నెఱపి రంజింప జేయఁ

దగినవాఁడు. అట్టిశత్రువు చూచుచుండఁగా, యుద్ధమునందుఁ జేరాన గలిగియుం
డు నన్నుఁ బనికిమాలినవానిని గావించితివి. దుర్బుద్ధీ! నీ వీరథమును నాసంగతిని
దెలియక శత్రువున కెదురుగాఁ దోలక తొలఁగఁదెచ్చుటఁ జూడఁగా, పగవాఁడు
నీకేమో లంచమిచ్చి నిన్నుఁ గైవసము చేసికొన్నాఁడని నా కూహ గలుగుచున్నది.
ఇదిసత్యమే యగును. హితమును గోరునట్టి మిత్రులుచేయునది యీపనిగాదు. ఇది
పగవారికిఁ జేయఁదగినది. ఇట్టిపనినే చేసితివిగాని యట్టిపనిని జక్కఁజేయవైతివి. నీవు
నాయొద్దఁ జిరకాలమున్నవాఁడవేని, నేను జేసినసత్కారాదులు నీ తలంపునకు వచ్చు
చున్నవేని, పగవాఁడు నాపైఁబడి రాకమునుపే రథమును వేగ మరల్చి యుద్ధమున
కభిముఖముగాఁ దోలుము' అనెను. రావణుఁడు బుద్ధిమాలి యిట్లు పరుషముగాఁ
జెప్పినది విని,సారథి యతనిహితమునుగోరు బుద్ధిగలవాఁడు గాన, యతని నాశ్వాసిం
చుచు హితవచనమున 'నేను భయపడినవాఁడనుగాను, మూఢుఁడనుగాను, లంచ
ముపుచ్చుకొని పగవారితోఁ జేరుకొన్నవాఁడనుగాను, ఏమఱినవాఁడనుగాను, నీయందు
స్నేహము లేనివాఁడనుగాను, నీవు నాకుఁ జేసినసత్కారములు మఱచినవాఁడనుం
గాను. మఱియేమన్నను నేను నీహితముగోరి, నీయశస్సును సురక్షితము గావింపఁ
బూని, నీయందలి నెయ్యము దొలఁకాఁడుమనమునతో నిది నీకు ప్రియముగానుండు
నని చేసితిని. ఇది నీ కప్రియమైనది. మహారాజా! నీవు, ఏ దేనొకకులమునఁబుట్టి
యల్పబుద్ధియై దుష్టహృదయుఁడగువాఁడుబోలె, నాయందు, నీకుఁ బ్రియమును
హితమును జేయుటయందే యాసక్తుఁడయిననాయందు, ఇట్లు రథము తొలఁగఁదె
చ్చిన విషయమై దోషము తలంచుట యుక్తముగాదు. ఉన్నతప్రదేశమునుండి నది
వేగముగ మరలునట్లు, యుద్ధభూమినుండి యతివేగమున రథము మరల్చినందులకుఁ
గల కారణమును జెప్పెద వినుము. వీరా! నీ వపుడు చాలసేపు మహాయుద్ధము సేసి
యలసియుండుట నాకుఁ దెలియవచ్చినది. నీవు యుద్ధమునకుఁ జక్క మొగము గలిగి
యుండుటగాని నీయుత్సాహముగాని కాననయితిని. ఈ రథాశ్వములును, రథమునీడ్చి
యీడ్చి యలసి, దీనములై యెండతాఁకున మిక్కిలియు సొలసి, వర్షమునఁ గొట్టుప
డిన గోవులుంబోలె నుండినవి. మనకు నేయేశకునములు మిక్కిలియుఁ గలుగుచున్న
వో అవన్నియును ప్రతికూలముగానే నాకుఁ దోఁచుచున్నవి. సారథియగువాఁడు
దేశకాలములను, శుభాశుభనిమిత్తములను, తన రథికునియు నెదిరియు ముఖము
నందలి కళ కలఁక మొదలయిన యింగితములను, ఉత్సాహము లేమియు, దుఃఖము
ను, సంతోషమును, బలాబలములను, భూమి మిట్టపల్లములను సమప్రదేశములను
విషమప్రదేశములును (యుద్ధమునకు సమయానమయములును) ఎదిరియందు క
నుఁగొనందగిన ఛిద్రములును, మఱియు రథమును నెదిరికి సమీపముగాఁ దోలుట
యు, ప్రక్కవాటులం దోలుటయు, నిలుకడగా నిలుపుటయు, ఎదురుమొగముతో
నె వెనుకకు మరలుటయు, ఇవన్నియుఁ జక్కఁగా నెఱిఁగి రథము నడపవలెను.

వీరా! నీకును, నశ్లే ఈరథాశ్వములకును, విశ్రాంతిగలుగుకొఱకును దుస్సహమయిన దుఃఖమేమియుఁ గలుగకుండుటకును నిట్లు రథమును దోలఁగఁదెచ్చుట యుక్తమగు నని చేసితినేకాని యట్టినిమిత్త మేమియులేక యే నాయిచ్ఛచేత నిట్లు చేసినవాఁడను గాను. ప్రభూ! నే నిపుడుచేసినది భర్తయగు నీయందలి స్నేహాతిశయమువలననే కాని వేఱుగాదు. వీరా! శత్రుసంహారా! నీ విపు డాజ్ఞాపింపుము. నీవు కార్యస్వరూప మేది చెప్పెదవొ దానిని, నీయుప్పుడిన్న ఋణము నీఁగవలయునని మనస్సున సంకల్పించుకొని, యట్లు చేయుచున్నాను' అనెను. రావణుం డా సారథిచెప్పిన యావాక్యమునకు సంతుష్టుఁడై పలువిధముల వానిం బ్రశంసించి యుద్ధముసేయ పేరాసగ డలుకొన, వానితో 'సారథీ! ఈరథమును శీఘ్రముగ రామునకభిముఖముగాఁ దోలుము. రావణుఁడు యుద్ధమున శత్రువులఁ జంపక మఱలిరాఁడు'అనెను. రాక్షసేశ్వరుఁడగు రావణుఁ డిట్లుచెప్పి, వానియెడల సంతుష్టుఁడై యంత వానికి సొగసయిన మేలిహస్తాభరణమొకటి నొసంగెను. సారథియు రావణుని వచనమువిని రథమును మరల్చి యుద్ధాభిముఖముగాఁ దోలెను. అంత నాసారథి రావణునాజ్ఞ చొప్పున శీఘ్రముగా గుఱ్ఱములం దోలెను. అంత రాక్షసేశ్వరుఁడగు రావణుని యమ్మహారథము క్షణములో యుద్ధాగ్రమున రామున కభిముఖమై నిలిచినదయ్యెను. ఇది నూటయాఱవసర్గము.

అగస్త్యుఁడు రామునకు నాదిత్యహృదయము నుపదేశించుట; రాముఁ డా స్తోత్రమును జపించఁగా సూర్యుండు రాము ననుగ్రహించుట

అంత యుద్ధమును జూచుటకై దేవతలతోఁగూడ వచ్చియున్న భగవంతుండగు నగస్త్యమహర్షి యుద్ధంబున నలసిపోయి మరల యుద్ధమునకువచ్చి ముంగలనున్న రావణుంగాంచి, రాముఁడు 'వీనిని జయించు టెట్లు?'అని చింతయందు మునిఁగియుండుటఁజూచి,యతనియొద్దకువచ్చి 'రామా! రామా! మహాబాహూ! నీకు వేదములవలె నిత్యమై రహస్యమయి యొప్పునాదిత్యహృదయము నుపదేశించెద వినుము. నాయనా! దానిచేత నీవు యుద్ధమున సమస్తశత్రువులను గెలువఁగలవు. * అది పఠించు

---

* ఇట ఆదిత్యశబ్దముచే ఆదిత్యమండలము చెప్పఁబడుచున్నది. ఆదిత్యహృదయమనఁగా ఆదిత్యుని హృదయమట 'య ఏషో౽న్తరాదిత్యే హిరణ్మయః పురుషో దృశ్యతే' అను శ్రుతిచెప్పిన ఆదిత్యమండల మధ్యవర్తియగు పరమపురుషునిగా తెలియునది. లేక:— ఆదిత్యుఁడనఁగా సూర్యుఁడు. అతని హృదయము అనఁగా హృద్గతము అని యర్థము. 'అయమాసుగతా' అని ధాతువు. 'య ఆదిత్యేతిష్ఠన్' 'య ఆదిత్యమంతరో యమయతి' అన్నట్లు సూర్యహృద్గతుఁడు పరమపురుషుఁడు కనుక ఆదిత్యహృదయ మనఁగా పరమపురుషుని ప్రతిపాదించు స్తోత్రమని యర్థము.

వారికి బుణ్యమును వర్ధిల్లఁజేయునది. సర్వశత్రువులను నాశముసేయునది. జయము కలిగించునది. అక్షయమైన ఫలము నొసంగునది. పరమపావనమైనది. సమస్తమంగళములకును మంగళమైనది. (సమస్తశ్రేయములకు సాధనమైనది). సమస్త పూర్వాఘములును నాశముసేయునది. ఆధివ్యాధులను నివర్తింపఁజేయునది. ఉన్నయాయువుకంటె నధికాయువు నొసంగునది. జపింపఁదగిన వానిలోనెల్ల శ్రేష్ఠమైనది. ఇట్టి యాదిత్యహృదయ మనుస్తోత్రమును జపించునది. *సువర్ణవర్ణములగుటచే బ్రశస్తములయిన కిరణములుగలవాఁడును, చక్కఁగ నుదయమునొందువాఁడును, దేవాసురులచే నమస్కృతుఁడును, నితరతేజస్సుల నన్నిటిని గప్పివుచ్చునట్టి మహాతేజస్సు గలవాఁడును, చంద్రసూర్యాదులకుఁ దేజమునొసఁగువాఁడును, ఎండవానలచే సమస్తలోకముల నియమించువాఁడును నగు పరమపురుషుని నిమ్మహాస్తోత్రముచే సంతోషపెట్టుము. † ఏలన ఆదిత్యమండలాంతర్వర్తియగు నీపురుషుండు సమస్తదేవతలకు

---

* ఇందులకు 'రశ్మిమన్తం సముద్యన్తం దేవాసురనమస్కృతం । పూజయస్వ వివస్వన్తం భాస్కరం భువనేశ్వరమ్' అని మూలము. (రశ్మిమన్తం) రశ్మిశబ్దము పరమాంతిరంగభక్తులను జెప్పునది. కనుక రశ్మిమంతుఁడనఁగా 'అట్టిభక్తులకును ప్రకాశించువాఁడు. 'రశ్మిర్గోరశ్మినాంమద్యేతపన్తమ్' అని సుపర్ణఘుర్వ్యాఘవాకోక్తి. (సముద్యన్తం) 'యఃపూర్వ్యాయవేధసేనవీయసే' అను శ్రుతి చెప్పిన ప్రొక్తిక్తిగా నుదయించినట్లు చూపట్టువాఁడు. (దేవాసురనమస్కృతం) 'దేవానాం దానవానాంచ సామాన్యమధిదైవతమ్' అన్నట్లు, సర్వజనులకు నుపాస్యుఁడైనవాఁడు. (వివస్వన్తం) నిరతిశయదీప్తిగలవాఁడు. 'అథయదతః పరోదివో జ్యోతిర్దీప్యతే విశ్వతః పృష్ఠేషు సర్వతః పృష్ఠేష్వనుత్తమేషూత్తమేషు లోకేషు' అని శ్రుతి. (భాస్కరం) సూర్యచంద్రాగ్ని ప్రభృతులకునుగూడ ప్రభ నొసఁగూర్చువాఁడు. 'నతత్రసూర్యోభాతి నచన్ద్రతారకం నేమావిద్యుతోభాన్తి కుతోఽయమగ్నిః । తమేవభాన్తమనుభాతి సర్వం తస్యభాసాసర్వమిదంవిభాతి' అని శ్రుతి. (భువనేశ్వరం) భువనశబ్దము సమస్తములైన బ్రహ్మాండములను జెప్పునది. సకలాండములకు నీశ్వరుఁడనుట. ఇట్టి భగవంతుని (పూజయస్వ) ఈస్తోత్రముచే వాంఛితపూర్తి యనుట. మహేశ్వరతీర్థులు.

† ఇందులకు 'సర్వదేవాత్మకోహ్యేష తేజస్వీ రశ్మిభావనః । ఏషదేవాసురగణాన్ లోకాన్ పాతిగభస్తిభిః' అని మూలము. (సర్వదేవాత్మకః) సమస్తదేవతలును శరీరముగాఁగలవాఁడు, ఇందులకు 'యస్యసర్వేదేవాశరీరమ్' ఇత్యాదులు శ్రుతులు. (తేజస్వీ) పరులను గ్రిందుపఱుచు సామర్థ్యముగలవాఁడు (రశ్మిభావనః) రశ్ములనఁగా నిత్యముక్తులను, భావనః= భావింపఁజేయువాఁడు, నిత్యముక్తులసత్తను నిర్వహించువాఁడు, వారు భగవంతుని నిత్యేచ్ఛచే నిత్యులుగానుందువారు. వారి 'నిత్యంప్రియాయస్యభవన్తిదేహ నిత్యాః' అనఁబడిరి. (ఏషదేవాసురగణాన్ లోకాన్ పాతిగభస్తిభిః) 'అగ్నౌప్రాస్తాహుతిఃసమ్యగాదిత్యముపతిష్ఠతే । ఆదిత్యాజ్జాయతేవృష్టిర్వృష్టేరన్నంతతః ప్రజాః' ఇత్యాద్యుక్తరీతిని వర్షముచే నన్నదానముచేత, 'దేవాన్ భావయతానేన తేదేవాభావయన్తువః' అని శ్రుతిప్రకారము దానములచేతను సర్వమును రక్షించువాఁడని యర్థము. ఇందులకు 'యాభిరాదిత్యస్తపతి రశ్మిభిస్తాభిః పర్జన్యోవర్షతి' ఇత్యాది శ్రుతులు చెప్పిన కిరణములచే వర్షమొసంగి దానిచే నన్నముగలిగించి రక్షించునని భావము.

నాత్మభూతుఁడు. మిక్కిలి తేజంబుగలవాఁడు. తనకిరణములచే లోకములను రక్షించు వాఁడు. దేవప్రకృతులును అసురప్రకృతులు నగుసమస్తలోకులను తనకిరణములచే నెండయు వానయుఁగలిగించి రక్షించును.* ఇతఁడు సమస్తదేవతలును శరీరముగాఁ

---

*ఇందులకు 'ఏష బ్రహ్మా చ విష్ణుశ్చ శివస్స్కన్దః ప్రజాపతిః। మహేన్ద్రో ధనదః కాలో యమస్సోమో హ్యపాంపతిః । పితరో వసవస్సాధ్యా హ్యశ్వినౌ మరుతో మనుః । వాయుర్వహ్నిః ప్రజాః ప్రాణ ఋతుకర్తా ప్రభాకరః' అని మూలము. 'య ఏషోఽన్తరాదిత్యే హిరణ్మయః పురుషో దృశ్యతే' అని చెప్పఁబడిన యోగిజనసాక్షాత్కారముచేత 'ఏష' అని మరలమరల నిర్దేశము. (బ్రహ్మా) చతుర్ముఖశరీరుఁడు. 'శివ చాన్తరాత్మా మమ చ యే చాన్యే దేహిసంజ్ఞితాః' అని శివునిగూర్చి చతుర్ముఖువచనము. (విష్ణుః) ఉపేంద్రావతారుఁడు (శివః) శివశరీరకుఁడు. 'స బ్రహ్మ స శివ స్స హరి స్సేన్ద్రః' అని రెంటికిఁ శ్రుతి. (స్కన్దః) 'స్కన్దిర్ గతిశోషణయోః' అను ధాతువుంబట్టి శత్రువులను శోషింపఁజేయువాఁడు స్కందుఁడు. లేక షణ్ముఖశరీరకుఁడు. (ప్రజాపతిః) 'ప్రజాపతిశ్చరతి గర్భే అన్తః' అన్నట్లు ప్రజాపతిశబ్దవాచ్యుఁడు. (మహేంద్రః) స్వరూపముచేతను ఐశ్వర్యముచేతను నిరవధికుఁడు. ఇందులకు 'ఇంద్రం సచిష్యః పరమే వ్యోమన్ - ఇన్ద్రో మాయాభిః పురురూప ఈయతే' అని శ్రుతి. (ధనదః) 'అన్నాదో వసుదానః' అని శ్రుతి ప్రసిద్ధుఁడయిన సకలఫలప్రదుఁడు. (కాలః) జగత్సంహారకుఁడు. 'కాలాయ మహోగ్రాసాయ వై నమః- అత్తా చరాచరగ్రహణాత్' అని శ్రుతిసూత్రములచేతను 'అనాదిర్భగవాన్ కాలః' అని పరాశరస్మరణముచేతను జగత్సంహారకుఁడని యర్థము. (యమః) యమయతి శిక్షయతి- శిక్షించువాఁడనట. 'యమో వైవస్వతో రాజా యస్తవైష హృది స్థితః' అని మనుస్మృతి. (సోమః) 'సూతేఽమృతమితి సోమః' అమృతమును గనువాఁడు. 'సోమః పవతే జనితా మతీనాం జనితా దివః' ఇత్యాదులచే చెప్పఁబడిన సకలకారణ సోమశబ్దముచే వాచ్యుఁడయినవాఁడు. (అపాంపతిః) 'ఆపో నారా ఇతి ప్రోక్తా ఆపో వై నరసూనవః। తా యదస్యాయనం పూర్వం తేన నారాయణః స్మృతః' అన్నట్లు నారాయణుఁడు 'అప ఏవ ససర్జాదౌ' అనుటవలన అప్ఛబ్దవాచ్యములయినవానికి స్వామి. (పితరః) అగ్నిష్వాత్తు మొదలగువారు (వసవః) 'సదా వసన్తీతి వసవః' వసువులు. వీరు 'ధ్రువో ధర స్తథా సోమ ఆపో వై శ్వానరోఽనిలః । ప్రత్యూషశ్చ ప్రభాసశ్చ వసవోఽష్టౌ ప్రకీర్తితాః' అని యెనమండ్రు. లేక 'అగ్నిశ్చ పృథివీ చ వాయుశ్చాన్తరిక్షం చ ఆదిత్యశ్చ ద్యౌశ్చ చన్ద్రమాశ్చ నక్షత్రాణి చైతే వై వసవః' అని శ్రుతిం జెప్పఁబడ్డ వసువులు. (సాధ్యాః) 'సిద్ధిరేషామస్తీతి సాధ్యాః' సిద్ధిగలవారు సాధ్యులు. వీరు పన్నిద్దఱు 'బ్రహ్మణో వై ముఖాత్సృష్టా యేతు దేవాః ప్రజేప్సయా। సాధ్యా మన్త్రశరీరాస్తే స్థితా మన్వన్తరేష్వపి। ధర్మపుత్రా మహాభాగా విజ్ఞేయా ద్వాదశామరాః । మనర్మన్త్రః ప్రాణశ్చ చేరయానశ్చవీర్యవాన్ । చిత్తిర్హయో నయశ్చైవ హంసో నారాయణ స్తథా । ప్రభవో థవిభుశ్చైవ సాధ్యా ద్వాదశ జజ్ఞిరే' అని వాయుపురాణమునం జెప్పఁబడియున్నారు. (అశ్వినౌ) ఆదిత్యమహిషియగు సంజ్ఞాదేవి అడుగుఱ్ఱమైయుండ నందు ఆదిత్యుఁడు అశ్వమై పుట్టించినవారు అశ్వులనఁబడుదురు. (మరుతః) 'మ్రియన్తే న కదాచిదితి మరుతః' ఎన్నఁడును మరణింపనివారు. వీరు శుక్రజ్యోతిః ప్రభృతులు నలుబదితొమ్మండ్రు. (మనుః) మననము చేయువాఁడు 'నాన్యోఽతోస్తి మన్తా' 'ఇతనికంటె నితరుఁడు మననము సేయువాఁడు లేఁడు' అని శ్రుతి. సృష్టికిఁ బూర్వము ప్రపంచవిషయకమగు మననము గలవాఁడనట. (వాయుః) 'వాతి సురభీకరోతి' సమస్తమును వాసనగలదిగాఁ జేయువాఁడు. 'వా గతిగన్ధనయోః' అని ధాతువు. 'సర్వకర్మా సర్వకామః సర్వగన్ధ స్సర్వరసః' అని శ్రుతి. (వహ్నిః) 'వహతి హవ్యమ్' హవ్యము దేవతలకుఁ గొనిపోవువాఁడు 'ఇష్టాపూర్తం బహుధా జాతం

గల పరమాత్ముఁడుగాన యితఁడే బ్రహ్మయు, విష్ణుఁడును, శివుఁడును, కుమారుఁడును, ప్రజాపతులును, దేవేంద్రుఁడును, కుబేరుఁడును, మృత్యువును, యముఁడును, చంద్రుఁడును, వరుణుఁడును, పితృదేవతలును, వసువులును, సాధ్యులును, అశ్వులును, ఆవహాది మరుద్గణములును, మనువును, భూతలోకసంచారియగు వాయువును, అగ్నియు, ప్రజలశరీరమందలి ప్రాణవాయువును, వసంతాది ఋతుకర్తయగు ప్రభాకరుఁడు నగును. * నీ వాదిత్యుఁడవు, సవితృఁడవు, నీవు సూర్యుఁడవు,

---

జాయమానం విశ్వంబిభర్తి భువనస్యనాభి। తదేవాగ్నిస్తద్వాయుస్తత్సూర్యస్తదుచన్ద్రమాః' 'ఏది భువనమునకు నాభియై పుట్టినదియు పుట్టుచున్నదియు నగు సమస్తమయిన యిష్టాపూర్తము భరించుచున్నదో యదియేయగ్ని, అదియెవాయువు, అదియెసూర్యుఁడు, అదియెచంద్రుఁడు' అనిశ్రుతి. (ప్రజాప్రాణః) ప్రజలకు ప్రాణహేతువు. 'కోహ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్ - యదేష ఆకాశ ఆనందో న స్యాత్' 'ఆనందరూపమయిన యాకాశము అనఁగా బ్రహ్మము లేనియెడల, ఎవఁడు ప్రాణముగలవాఁడగును' అనిశ్రుతి. (ఋతుః) 'అర్యతే' పొందఁబడినవాఁడు, తెలియఁబడువాఁడు. 'ఋగతౌ' అనిధాతువు. 'ఋతుస్సుదర్శనః కాలః' అని సహస్రనామపాఠము. (కర్తా) చేయువాఁడు. అతఁడులేక గడ్డిపోఁచయు గదలదుగాన సర్వభూతములలోపలఁజొచ్చి సకలకర్మములను జేయువాఁడు. 'అంతఃప్రవిష్టః కర్తారమేతం-అథరథాన్ రథయోగాన్ పథస్సృజతేసహికర్తా- సర్వకర్తా' 'లోపలఁబ్రవేశించిన కర్తయగునితని,మఱియు రథములను రథములతోఁగూడిన మార్గములను సృజించును.అతఁడుగదా కర్త!సమస్తకర్మములు గలవాఁడు' అని శ్రుతులును ప్రమాణములును. (ప్రభాకరః) ప్రభను సృజించువాఁడు.వెలుతురు అనఁగా జ్ఞానమును గలిగించువాఁడు. ప్రకృష్టజ్ఞానమునకు సాధనమైనవాఁడు. 'తేషాంసతతయుక్తానాం భజతాంప్రీతిపూర్వకమ్। దదామిబుద్ధియోగంతం యేనమాముపయాన్తితే' 'అట్లు ఎల్లప్పుడును యోగమునూని నన్నుఁ ప్రీతిపూర్వకముగా భజించువారికి వారు నన్నుఁబొందునట్టి జ్ఞానయోగమును నే నొసంగుదును' అనిగీతాములు,

ఆదిత్యహృదయస్తోత్ర ప్రారంభః.

* 'ఆదిత్యస్సవితాసూర్యః ఖగఃపూషాగభస్తిమాన్।సువర్ణసదృశోభానుర్హిరణ్యరేతాదివాకరః' 'సువర్ణసదృశోభానుః' అని పాఠాంతరము. ఇట్లాదిత్యస్వరూపమునుపదేశించి తద్విషయమైన ఆదిత్యహృదయస్తోత్రము నుపదేశించుచున్నాఁడు. (ఆదిత్యః) అదితికి అపత్యముగా నవతరించినవాఁడు.లేక ('అదితేః)అఖండితమైనభూమికి పతియైనవాఁడు ఆదిత్యుఁడు.। (సవితా) 'సూతేజగత్'జగత్తును గనువాఁడు. (సూర్యః) 'ప్రసువతి ప్రేరయతి జనాన్ కర్మణీతిసూర్యః' 'షూ ప్రేరణే' అనిధాతువు. జనులను కర్మములనుచేయఁ బ్రేరేపించువాఁడు. (సూర్యః) స్థావరజంగమాత్మకమగు జగత్తునకు అంతర్యామియై సూర్యశబ్దవాచ్యుఁడగువాఁడు 'సూర్యఆత్మాజగతస్తస్థుషశ్చ' అనిశ్రుతి. (ఖగః) 'ఖేగచ్ఛతీతిఖగః' లోకోపకారార్థ మాకాశమున సంచరించువాఁడు. (పూషా) 'వర్షేణపుష్ణాతిజగదితిపూషా' 'వర్షముచే జగత్తును బోషించువాఁడు. (గభస్తిమాన్)కిరణములుగలవాఁడు (సువర్ణసదృశః)బంగారునకు సాటియైనవాఁడు, బంగారు వన్నెగలవాఁడు 'హిరణ్యశ్మశ్రుః హిరణ్యకేశ ఆప్రణఖాత్ సర్వఏవసువర్ణః' 'బంగారుమీసములును గలవాఁడును బంగారు వెండ్రుకలు గలవాఁడును గోళ్లమొదలుకొని సమస్తశరీరమును సువర్ణవర్ణము' అనిశ్రుతి.(భానుః)'భాతీతిభానుః' ప్రకాశించువాఁడవు. (హిరణ్యరేతాః) హిరణ్యము రేతస్సుగాఁగల

నీవు ఖగుఁడవు, నీవు పూషవు, నీవు గభస్తిమంతుఁడవు, నీవు సువర్ణసదృశుఁడవు, నీవు భానుఁడవు, హిరణ్యరేతసుఁడవు, నీవు దివాకరుఁడవు, * నీవు హరి

వాఁడు-హిరణ్మయమైన బ్రహ్మాండమును సృజించినవాఁడవనుట (దివాకరః) పగలుసేయువాఁడు లేక పగటఁ బ్రాణములకు చేష్టగావించువాఁడు-గోవిందరాజులు.(ఆదిత్యః) అన్నిటిని గ్రహించువాఁడు 'యస్మాత్సర్వమాదత్తే తస్మాదాదిత్యః' ఎందువలన సమస్తమును గ్రహించుచున్నాఁడో అందువలన ఆదిత్యుఁడవు అను వ్యుత్పత్తిచే అఖిలవిషయభోక్తయని యర్థము. (సవితా) సమస్తజగత్తును ప్రసవింపఁజేయువాఁడు-జగమును గన్నవాఁడు-లేక జగమును ప్రేరించువాఁడు. (సూర్యః)'సుష్ఠు ఈరయతి ప్రేరయతీతి సూర్యః' చక్కఁగా ప్రేరేపించువాఁడగు పరమాత్ముఁడు, 'అంతః ప్రవిష్టశ్శాస్తా జనానాంసర్వాత్మా। యస్సర్వాణిభూతాన్యంతరో యమయతి' అనిశ్రుతి. (ఖగః)పరమాకాశమున నధివసించువాఁడు.'యోఅస్యాధ్యక్షః పరమేవ్యోమన్' అనిశ్రుతి. (పూషా) పోషించువాఁడు స్థితికర్తయనుట. (గభస్తిమాన్) 'గాం దిశంవ్యాప్యభాస్తి ప్రకాశయతీతిగభస్తిః' కనుక గభస్తియనఁగా సర్వవ్యాపినియగు లక్ష్మి. (గభస్తిమాన్) అనుటచే లక్ష్మీనిత్యయుక్తుఁడనుట. లక్ష్మి 'యథాసర్వగతో విష్ణుస్తథైవేయంద్విజోత్తమ' అను పరాశరస్మృతిచెప్పిన సర్వగతయగుట సిద్ధము. (సుపర్ణః) శోభనములయిన పక్షములు(ఱెక్కలు) గలవాఁడు. అనఁగా పరమాత్మ, 'ద్వాసుపర్ణా సయుజాసఖాయాసమానమ్' అనిశ్రుతి.(తపనః) తపింపఁజేయువాఁడు. 'సువర్ణసదృశః' అనుపాఠమున పూర్వోక్తమైన యర్థము. శ్రుతియు గ్రాహ్యము. (భానుః) ప్రకాశించువాఁడు 'తమేవభాన్తమనుభాతిసర్వమ్' అనిశ్రుతి. (హిరణ్యరేతాః) హిరణ్మయమైన రేతస్సును అనఁగా అండోత్పాదకద్రవ్యమును గలవాఁడు. 'అపఏవససర్జాదౌ తాసువీర్యమపాసృజత్। తదండమభవద్ధైమం సహస్రాంశుసమప్రభమ్' అని మనుస్మృతి. (దివాకరః) అజ్ఞానమును నివర్తింపఁజేసి దివాకాంతిమంతజ్ఞానమును గలుగఁజేయువాఁడు. మహేశ్వరతీర్థులు.

* హరిదశ్వస్సహస్రార్చిస్సప్తసప్తిర్మరీచిమాన్ । తిమిరోన్మథనశ్శంభుస్త్వష్టా మార్తండఅంశుమాన్' (హరిదశ్వః) పచ్చనిగుఱ్ఱములవాఁడు, (సహస్రార్చిః) వేయికిరణములు గలవాఁడు, (సప్తసప్తిః) సప్తయనెడి సప్తి(గుఱ్ఱము) గలవాఁడు, 'ఏకోఅశ్వోవహతిసప్తనామా' అనిశ్రుతి. (మరీచిమాన్) మరీచులుగలవాఁడు-ప్రకాశవంతుఁడనుట. (తిమిరోన్మథనః) చీఁకటిని రూపుమాపువాఁడు. (శంభుః) 'శం సుఖంభవతి అస్మాదితిశంభుః' సుఖమునుగలిగించువాఁడు, (త్వష్టా) 'సర్వాణిరూపాణి త్వక్షతితనూకరోతి త్వష్టా' సమస్తరూపములను చిన్నవిచేయువాఁడు సర్వసంహారకుఁడనుట. (మార్తండః) 'మృతేఅండేజాతోమార్తండః' మృతమయిన అండమునఁ బుట్టినవాఁడు,సర్వమును సంహారముఁబొందఁగా దానిని సృజించుటకు మరల ప్రాదుర్భవించినవాఁడనుట. (అంశుమాన్) అంశువులుగలవాఁడు - ప్రకాశించుచుండువాఁడనుట. గోవిందరాజులు. (హరిదశ్వః) 'హరతిమనః ఇతిహరిత్' మనస్సును హరించునట్టి, అశ్వః-వాహనమును అనఁగా గరుత్మంతుఁడుగలవాఁడు,(సహస్రార్చిః)అర్చ్యంతే ఇతిఅర్చిః.అర్చిశ్శబ్దముచే అర్చనీయములు (పూజ్యములు) అయిన మంగళగుణములు చెప్పఁబడుచున్నవి. కనుక సహస్రార్చిః అనఁగా అనంతకల్యాణగుణగణుఁడనుట. (సప్తసప్తిః) సప్తయనెడు అశ్వముగలవాఁడు.దీనిచే కల్యాణ తారము సూచితము. (మరీచిమాన్) 'మ్రియన్తేశత్రవో ఽనేనేతిమరీచిః చక్రమ్'.శత్రువులను మరణము బొందించునట్టి సుదర్శనచక్రము. మరీచిమాన్-అట్టిచక్రము గలవాఁడనుట. ఈచక్రము ఇతరాయుధములకును నుపలక్షణముగాన శంఖచక్రగదాధరుఁడనుట. (తిమిరోన్మథనః) జ్ఞానోత్పత్తికి ప్రతిబంధకమైన

దర్భుఁడవు, నీవు సహస్రార్చివి, నీవు సప్తసప్తివి, నీవు మరీచిమంతుఁడవు, నీవు తిమిరోన్మథనుఁడవు, నీవు శంభుఁడవు, నీవు త్వష్టవు, నీవు మార్తాండుఁడవు, నీవు అంశుమంతుఁడవు, * నీవు హిరణ్యగర్భుఁడవు, నీవు శిశిరుఁడవు నీవు తపనుండవు, నీవు భాస్కరుండవు, నీవు రవివి, నీవు అగ్నిగర్భుఁడవు, నీవు అదితిపుత్రుండవు, నీవు శంఖుఁడవు, నీవు శిశిరనాశనుఁడవు. † నీవు వ్యోమనాథుఁడవు, నీవు తమోభేదివి, నీవు ఋగ్యజుస్సామపారగుఁడవు,

---

దోషము నివర్తింపఁజేయువాఁడు. 'హృద్యస్తథోహ్యాథద్రాణి విధునోతిసుహృత్సతామ్' అనిస్మృతి. (శంభుః) సుఖముగలిగించువాఁడు, 'విశ్వాత్మంవిశ్వశంభువమ్' అనిశ్రుతి. (త్వష్టా) 'త్వక్షోతిరిస్స త్వష్ట కృత్వః సక్షత్రియాంభూమిమితిత్వష్టా' క్షత్రియులలోఁడి భూమిని మున్యోదుమాఱులు తనూకరించిన వాఁడు. దీనిచే పరశురామావతారము సూచితము. (మార్తాండః) 'మృతంఅచేతనంబ్రహ్మాండంజీవయతీతి మార్తండః'- అచేతనమైన బ్రహ్మాండమును జీవింపఁజేయువాఁడనుట. 'జీవాజీవమజీవయత్' అని భాగవతము. (అంశుమాన్) 'అశువ్యాప్తౌ' అనిధాతువు. అంతర్బహిర్వ్యాప్తిగలవాఁడు. 'అన్తర్బహిశ్చతత్సర్వం వ్యాప్యనారాయణస్థితః' అనిశ్రుతి. మహేశ్వరతీర్థులు.

* హిరణ్యగర్భశ్శిశిరస్తపనోభాస్కరోరవిః । అగ్నిగర్భోదితేఃపుత్త్రశ్శంఖశ్శిశిరనాశనః (హిరణ్యగర్భః) హిరణ్యం-హిరణ్మయమైనయండము 'తదణ్డమభవద్ధైమం సహస్రాంశుసమప్రభమ్'అనిస్మృతి. ఇట్టియండము గర్భమునఁగలవాఁడు. బ్రహ్మాండోదరమున వర్తించువాఁడనుట,లేక హిరణ్యం-హితరమణీయమైన,గర్భం-అంతఃకరణము గలవాఁడనుట. (శిశిరః) తాపత్రయతప్తులయినవారికి విశ్రమస్థానమైనవాఁడు, (తపనః) తాపముగలిగించువాఁడు, (భాస్కరః) భాసఃకరోతీతి భాస్కరః - కిరణములను గలిగించువాఁడు, (రవిః)'రూయతేస్తూయతే సర్వైరితిరవిః' అందఱచే స్తోత్రముచేయఁబడువాఁడు, (అగ్నిగర్భః) పగట అగ్నిగర్భమునం గలవాఁడు. 'ఉద్యన్తంవావాదిత్య మగ్నిరనుసమారోహతి' అనిశ్రుతి. (అదితేఃపుత్రః) అదితికి పుత్రుఁడుగా నవతరించినవాఁడు. (శంఖః) 'శమేః ఖః' సాయంకాలమున తానే శమించువాఁడు. (శిశిరనాశనః) మంచును నాశముసేయువాఁడు. గోవిందరాజులు. (హిరణ్యగర్భః)హిరణ్యం=అనఁగా సకలజగదుత్పాదకమైన సమష్టి జీవసమూహము, గర్భః=గర్భమందుఁగలవాఁడు. "హిరణ్యగర్భస్సమవర్తతాగ్రే హిరణ్యగర్భోభూగర్భః' అనిశ్రుతి. (శిశిరః) పూర్వమువలెనర్థము. (తపనః) తదయాశ్రితులకు విరోధులయినవారికి తాపముగలిగించువాఁడు, (భాస్కరః) కాంతికలిగించువాఁడు-సర్వవస్తువులను సాక్షాత్కరించుటకు హేతువైన లోకకర్తయనుట. (రవిః) పూర్వమువలెనర్థము, లేక 'రౌత్యుపదిశతివేదానితిరవిః' వేదము ఉపదేశించువాఁడనుట"యోవై వేదాంశ్చప్రహిణోతితస్మై' అనిశ్రుతి. (అగ్నిగర్భః) అగ్ని=కాలాగ్నిరుద్రుఁడు, గర్భమందుఁగలవాఁడు, రుద్రునిఁగన్నవాఁడనుట. 'నారాయణాద్రుద్రోజాయతే' అనిశ్రుతి. (అదితేఃపుత్రః) అదితికొడుకగు నింద్రునిరక్షించువాఁడు. (శంఖం) 'శం సుఖం ఖే ఆకాశే హృదయాకాశే యస్యసః శంఖః' హృదయాకాశమున సుఖముగలవాఁడు. నిరవధికానందవంతుఁడనుట. (శిశిరనాశనః) సూర్యరూపమున మంచును నాశము సేయువాఁడు. మహేశ్వరతీర్థులు.

† వ్యోమనాథస్తమోభేదీ ఋగ్యజుస్సామపారగః।ఘనవృష్టిరపాంమిత్రో విన్ధ్యవీథీప్లవంగమః 'విన్ధ్యవీథీప్లవంగమః' అనియు పాఠాంతరము. (వ్యోమనాథః) పరమాకాశమునకు నాథుఁడు. పరమపదనాథుఁడనుట. (తమోభేదీ) రాహువును భేదించు శీలముగలవాఁడు. (ఋగ్యజుస్సామపారగః) ఋగ్యజు

నీవు ఘనవృష్టివి, నీవు అపాంమిత్రుఁడవు, నీవు వింధ్యవీథీప్లవంగముండవు.* నీవు ఆతపివి,

---

స్సామవేదములందు కుదనొందినవాఁడు. 'ఋగ్భిః పూర్వాహ్ణే దివి దేవ ఈయతే' - 'యజుర్వేదే తిష్ఠతి మధ్యే అహ్నః సామవేదేనాస్తమయే మహీయతే' 'వేదైరశూన్యస్త్రిభిరేతి సూర్యః' అని శ్రుతి. (ఘనవృష్టిః) గొప్పవర్షము గురియువాఁడు 'అగ్నౌ ప్రాస్తాహుతి స్సమ్యగాదిత్యముపతిష్ఠతే। ఆదిత్యాజ్జాయతే వృష్టి ర్వృష్టేరన్నం తతః ప్రజాః' అని స్మృతి. కావుననే (అపాంమిత్రః) జలములకు మిత్రమయినవాఁడు (వింధ్యవీథిః) దక్షిణాయనమందు వింధ్యము సంచారమార్గముగాఁగలవాఁడు. (ప్లవంగమః) తెప్పవలెపోవువాఁడు 'వింధ్యవీథీప్లవంగమః' అని యేకపదముగా గ్రహించినచో వింధ్యవీధియనఁగా ఆకాశమార్గము. అందు వేగపోవువాఁడని యర్థము - గోవిందరాజులు. (వ్యోమనాథః) ఆకాశమును చేసినవాఁడు - తాను సాహంకారరూపమున ఆకాశమును సృజించినవాఁడు 'ఆత్మన ఆకాశస్సంభూతః' అని శ్రుతి. (తమోభేదీ) భక్తులతమోగుణమును భేదించువాఁడు, (ఋగ్యజుస్సామపారగః) సకలవేదములకు పర్యవసానభూమియైనవాఁడు. 'వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః' 'యే చ వేదవిదో విప్రా యే చాధ్యాత్మవిదో జనాః। తే వదన్తి మహాత్మానం కృష్ణం ధర్మం సనాతనమ్' ఇత్యాదులు ప్రమాణములు. (ఘనవృష్టిః) ఘన=అధికమైన, వృష్టిః=సకలకర్మఫలరూపమైన వర్షముగలవాఁడు, సకలకర్మఫలప్రదుఁడనుట. 'అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ' 'ఫలమత ఉపపత్తేః' ఇత్యాదులు ప్రమాణములు. (అపాంమిత్రః) మహార్ణవమున శయనించువాఁడును 'యమన్తస్సముద్రే కవయో వయన్తి' ఇత్యాదులిందులకు శ్రుతులు. (వింధ్యవీథీప్లవంగమః) వింధ్యమువలె దుర్గమమయిన వీథియందు - అనఁగా సుషుమ్నామార్గమందు, ప్లవం=శీఘ్రముగా, గమయతి=పొందించుచున్నాఁడు. ముక్తులకు ప్రాపకుఁడనుట. 'స ఏతాన్ బ్రహ్మ గమయతి' - 'హార్దానుగృహీతశ్శతాధికయా' ఇత్యాదులు శ్రుతులు. మహేశ్వరతీర్థులు.

'ఆతపీ మణ్డలీ మృత్యుః పిఙ్గళస్సర్వతాపనః। కవిర్విశ్వో మహాతేజా రక్తస్సర్వభవోద్భవః' (ఆతపీ) ఎండగలవాఁడు, (మణ్డలీ) వట్రువయైన బింబముగలవాఁడు, (మృత్యుః) విరోధుల నివర్తించువాఁడు, (పింగళః) ఉదయసమయమున పింగళవర్ణముగలవాఁడు, (సర్వతాపనః) సర్వులను మధ్యాహ్నమున తపింపఁజేయువాఁడు, (కవిః) పండితుఁడు, వ్యాకరణాది సర్వశాస్త్రప్రవర్తకుఁడనుట - (విశ్వః) సమస్తమును నిర్వహించువాఁడు, (మహాతేజాః) గొప్ప తేజస్సులు గలవాఁడు, (రక్తః) అంతటను రక్తుఁడైనవాఁడు, (సర్వభవోద్భవః) ఎల్లవారి సంసారమునకుఁ గారణమైనవాఁడవు - గోవిందరాజులు. (ఆతపీ) 'తప ఆలోచనే' అని ధాతువు. ఆతప్ - అనఁగా ఆ=అంతటను, తపః=జగన్నిర్మాణసంకల్పముగలవాఁడు, 'యస్య జ్ఞానమయం తపః' అని శ్రుతి. (మండలీ) 'మండ్యతే సేవ్యతే ఇతి మండలీ' - అలంకరించునట్టి కౌస్తుభాదులు ఇట మండలమగును. మండలీ అనఁగా అదిగలవాఁడనుట, (మృత్యుః) ఇట మృత్యువనఁగా ప్రకృతి - మృత్యుశరీరకుఁడనుట 'యస్య మృత్యుశ్శరీరమ్' అని శ్రుతి. (పింగళః) 'పింగ కేళనే' అని ధాతువు. కలయువాఁడు. సుశీలునికి కేళనము (కలుపుగోలుతనము) కలుగును. సౌశీల్యమనఁగా మహాత్ములు మందులతోఁగూడ దట్టముగాఁ గలసియుండుట. (సర్వతాపనః) ఒక్కమ్మడిని సమస్తాండములను సంహరించువాఁడు, (కవిః) సమస్త వేద్యములను దెలిసినవాఁడు, 'యస్సర్వజ్ఞస్సర్వవిత్' అని శ్రుతి. (విశ్వః) విశ్వశరీరకుఁడు 'విశ్వమేవేదం పురుషః' అని శ్రుతి. (మహాతేజాః) మహాత్=నిరవధికమైన, తేజాః=ఇతరులను క్రిందుపఱుచు సామర్థ్యముగలవాఁడు, (రక్తః) సర్వరంజకుఁడు, (సర్వభవోద్భవః) సర్వ=సమస్తములైన, భవ=కార్యవర్గమునకు, ఉద్భవః=హేతువైనవాఁడవు, సర్వోత్పత్తిహేతువనుట. లేక సర్వజనుల సంసారమును పుట్టుచోటయినవాఁడవనియు గ్రాహ్యము. మహేశ్వరతీర్థులు.

నీవు కుండలివి, నీవు మృత్యువవు, నీవు పింగళుఁడవు, నీవు సర్వతాపనుఁడవు, నీవు కవివి, నీవు విశ్వుఁడవు, నీవు మహాతేజుండవు, నీవు రక్తుండవు, నీవు సర్వభవోద్భవుఁడవు.* నీవు నక్షత్రగ్రహతారాధిపుఁడవు, నీవు విశ్వభావనుఁడవు, నీవు అగ్న్యాదితేజస్సులకంటెను ప్రశస్తమైన తేజస్సుగలవాఁడవు, నీవు ద్వాదశాత్ముండవు, ఇట్టినీకు నమస్కారముగుఁగాక. †పూర్వగిరితోఁ గూడినవానికి నమస్కారము. పశ్చిమగిరితోఁ గూడినవానికిని నమస్కారము. జ్యోతిర్గణములకు పతియైనవానికి నమస్కారము. దినాధిపతికి నమస్కారము. ‡జయునకు నమస్కారము. జయభద్రునకు నమస్కారము.

---

*'నక్షత్రగ్రహతారాణా మధిపో విశ్వభావనః । తేజసామపి తేజస్వీ ద్వాదశాత్మన్నమోఽస్తుతే' (నక్షత్రగ్రహతారాణామధిపః) నక్షత్రగ్రహతారకముల కధిపుఁడయినవాఁడు, (విశ్వభావనః) సమస్తమును స్థాపించువాఁడు, (తేజసామపి తేజస్వీ) అగ్ని మొదలగువాని తేజస్సులకంటెను ప్రశస్తమైన తేజస్సుగలవాఁడు, (ద్వాదశాత్మా) పండ్రెండుమూర్తులుగలవాఁడు 'ఇన్ద్రో ధాతా భగః పూషా మిత్రోఽథ వరుణోఽర్యమా । అర్చిర్వివస్వాం స్త్వష్టా చ సవితా విష్ణురేవ చ' అని ద్వాదశమూర్తులు. ఇట్టి నీకు నమస్కారమని యోజన- గోవిందరాజులు. (నక్షత్ర...మధిపః) నక్షత్రగ్రహతారకముల కంతర్యామియైనవాఁడు, 'యశ్చన్ద్రతారకమన్తరో యమయతి' అని శ్రుతి. (విశ్వభావనః) విశ్వస్థితిహేతువు. 'ద్యౌస్సచన్ద్రార్కనక్షత్రం ఖం దిశో భూర్మహోదధిః । వాసుదేవస్య వీర్యేణ విధృతాని మహాత్మనః' అని శ్రుతి. (తేజసామపి తేజస్వీ) ప్రశస్తమైన తేజస్సుగలవాఁడనుట. 'యేన సూర్యస్తపతి తేజసేద్ధః' అని శ్రుతి. 'సూర్యస్యాపి భవేత్సూర్యః' అనియుఁ గలదు. (ద్వాదశాత్మన్) ద్వాదశమండలాంతర్వర్తీ! నీకు నమస్కారమని యర్థము. మహేశ్వరతీర్థులు.

†'నమః పూర్వాయ గిరయే పశ్చిమే గిరయే నమః । జ్యోతిర్గణానాంపతయే దినాధిపతయే నమః' (పూర్వాయ గిరయే) పూర్వభాగమందున్న పర్వతముతోఁ గూడినవానికి, (పశ్చిమే గిరయే) పశ్చిమభాగమందున్న పర్వతముతోఁ గూడినవానికిని, (జ్యోతిర్గణానాంపతయే) జ్యోతిర్గణములకు పతియైనవానికిని, (దినాధిపతయే) దినమున కధిపతియైనవానికి, (నమః) నమస్కారము-గోవిందరాజులు. (పూర్వాయ గిరయే) శ్రీవిష్ణుపురాణమందుఁ జెప్పఁబడిన యాయాపర్వతముల కంతర్యామియగువానికి, (జ్యోతిర్గణానాంపతయే) జ్యోతిర్గణములనఁగా ముక్తులు-ముక్తులకు స్వామియైనవానికి-సూర్యునకు పర్యాయములయిన నామములన్నియు తదంతర్యామియగు పరమాత్మునియందు పర్యవసించునని యభిప్రాయమున (దినాధిపతయే) ఇత్యాదులు చెప్పఁబడినవని తెలియునది. మహేశ్వరతీర్థులు.

‡'జయాయ జయభద్రాయ హర్యశ్వాయ నమో నమః । నమో నమస్సహస్రాంశో ఆదిత్యాయ నమో నమః । నమ ఉగ్రాయ వీరాయ సారంగాయ నమో నమః । నమః పద్మప్రబోధాయ మార్తాండాయ నమో నమః । బ్రహ్మేశానాచ్యుతేశాయ సూర్యాయాదిత్యవర్చసే । భాస్వతే సర్వభక్షాయ రౌద్రాయ వపుషే నమః' (జయాయ) ఉపాసకులకు జయము నొసంగువానికి, (జయభద్రాయ) జయభద్రములను నొసంగువానికి, (హర్యశ్వాయ) పచ్చనిగుఱ్ఱములవానికి- ఇచట స్తుతిగాన పునరుక్తియని చింతింపరాదు. సహస్రాంశుశబ్దమునకు ఆదిత్యశబ్దమునకును పూర్వముననే యర్థములు దెలియునది. (ఉగ్రాయ) ఉపాసింపనివారికి ఉగ్రుఁడయినవానికి, (వీరాయ) 'వివిధమీరయతి ప్రేరయతీతి వీరః' పలువిధములుగా ప్రాణులను జేష్టింపఁజేయువానికి, (సారంగాయ) సారం శీఘ్రం గచ్ఛతీతి సారంగః=శీఘ్రముగాఁ బోవువానికి. ఒకనిమేషార్థ

హార్యశ్వునకు నమస్కారము. సహస్రాంశునకు మాటికి నమస్కారము. ఆదిత్యునకు రెండుమార్లు నమస్కారము. ఉగ్రునకు నమస్కారము. వీరునకు నమస్కారము. సారంగునకు నమస్కారము. పద్మప్రబోధునకు నమస్కారము. మార్తాండునకు రెండుమార్లు నమస్కారము. బ్రహ్మేశానాచ్యుతేశునకు నమస్కారము. సూర్యునకు నమస్కారము. ఆదిత్యవర్చసునకు నమస్కారము. భాస్వంతునకు నమస్కారము. సర్వభక్షునకు నమస్కారము. రౌద్రవపువునకు నమస్కారము.* తమోఘ్నునకు నమస్కారము. హిమఘ్నునకు నమస్కారము. శత్రుఘ్నునకు నమస్కారము. అమితాత్మునకు నమస్కారము. కృతఘ్నఘ్నునకు నమస్కారము. దేవునకు నమస్కారము. జ్యోతిషాంపతికి నమస్కారము. తప్తచామీకరాభునకు నమస్కారము. వహ్నికి నమస్కారము. విశ్వకర్మకు నమస్కారము. తమోభినిఘ్నునకు నమస్కారము. రుచికి నమస్కారము. లోకసాక్షికి నమస్కారము.

ముప సహస్రములయోజనములు పోవునని పురాణప్రసిద్ధి. (బ్రహ్మేశానాచ్యుతేశాయ) సృష్టిసంహారస్థితికర్తలగు బ్రహ్మ శివ విష్ణువులకు ఈశుఁడయినవానికి, ఇట పరబ్రహ్మరూపముగాస్తుతి, 'అసావాదిత్యో బ్రహ్మ' అని ఆదిత్యుఁడు బ్రహ్మముగా శ్రుతి. లేక (బ్రహ్మేశాన) బ్రహ్మరుద్రులకు, అచ్యుతేశ=అప్రచ్యుతుఁడైన నియామకుఁడు—ఎడతెగక నియామకుఁడై యుండువాఁడనుట. సమస్తాపదలంకును గాపాడువాఁడనుట. వేదాపహారగురుహాలిక దైత్యపీడాద్యాపదలను బోఁగొట్టి గొప్పఫలము నొసంగువాఁడని యర్థము. (ఆదిత్యవర్చసే) ఆదిత్యరూపమగు దీప్తిగలవానికి, (భాస్వతే) 'భాఅస్యాస్తీతిభాస్వాన్ తస్మై' కిరణములుగలవానికి, (సర్వభక్షాయ) సర్వమును సంహరించువానికి, కావున నాసమయమందు (రౌద్రాయవపుషే) రుద్రాకారము గలవానికి-గోవిందరాజులు. (జయాయ) 'జయతీతి జయః' అప్రతిహతపరాక్రమునకు, 'జయత్యనేనసద్భక్తా స్సంసారమితివాజయః' భక్తులకు సంసారభయము గలిగించువానికి, (జయభద్రాయ) ఉపాసకులకు లోకపాపాదుల జయమును కల్యాణమును నిచ్చువానికి, (హర్యశ్వాయ) హరిః=కోఁతియగు హనుమంతుఁడు, (అశ్వాయ) వాహనముగాఁగలవానికి-దీనిచే రామావతారము సూచితము. (సహస్రాంశో) ఇట అంశువనఁగా 'మమైవాంశో జీవలోకే జీవభూతః' అను స్మృతిచే జీవుఁడని యర్థము. (సహస్రాంశు)డనఁగా వేలకొలఁది జీవులుగలవాఁడనుట. (సారంగాయ) సారగ్రాహియైనవానికిని-లేక సారంగమనఁగా హంసమగుటచే హంసావతారుఁడైనవానికి, లేక సారం అనఁగా ప్రణవము-దానిచే ప్రతిపాదితుఁడైనవానికి, (బ్రహ్మేశానాచ్యుతేశాయ) సృష్టిస్థితిసంహారకర్తలగు త్రిమూర్తులకు స్వామియైనవానికి-పరబ్రహ్మ మట్టివాఁడుగాన యిట్లు చెప్పఁబడినది. 'సృష్టిస్థిత్యంతకరణీం బ్రహ్మవిష్ణుశివాత్మికామ్ । సంజ్ఞాం యాతి భగవా నేకఏవజనార్దనః' అనిస్మృతి. (సర్వభక్షాయ) సర్వయజ్ఞభోక్తయైనవానికి, లేక సర్వసంహారకుఁడైనవానికి, 'యస్యబ్రహ్మచక్షత్రంచ ఉభేభవతఓదనః' అనిశ్రుతి. (రౌద్రాయవపుషే) శత్రుసంహారమునకొఱకు రౌద్రాకారము దాల్చువానికి- దీనిచే నృసింహావతారము సూచితము.—మహేశ్వరతీర్థులు.

* 'తమోఘ్నాయ హిమఘ్నాయ శత్రుఘ్నాయామితాత్మనే। కృతఘ్నఘ్నాయ దేవాయ జ్యోతిషాంపతయేనమః। తప్తచామీకరాభాయ వహ్నయేవిశ్వకర్మణే।నమస్తమోఽభినిఘ్నాయ రుచయేలోకసాక్షిణే' (తమోఘ్నాయ) చీఁకటిని బోఁగొట్టువానికి, (హిమఘ్నాయ) మంచును బోఁగొట్టువానికి,

* ఇతఁడే మహాప్రలయమందు జగత్తును నాశముసేయును. మరల దానినే సృజించును. అత్యయకాలముపోఁగా పాలించును. (2) ఇతఁడు కిరణములచే శోషిల్లఁజేయును ఎండగాయును. వర్షముగురియును. సమస్తప్రాణులు నిదురింపఁగా, వానియం దంతర్యామియై నెలకొని, మేలుకొనియుండును. (3) ఇతఁడే అగ్నిహోత్రమును అగ్నిహోత్రులఫలమునగును. (4) వేదములును యజ్ఞములును, యజ్ఞములఫలమునునితఁడే. మఱియు లోకమునంగల కర్మములకెల్లను సర్వాత్మకుఁడగు (5) నీరవియే (సూర్యమండలాంతర్వర్తియగు పురుషుఁడే) నియామకుఁడు. రామా! ఇందులకు వీఁడు వాఁడని యధికారినియమము లేదు. ఎవ్వఁడయిననుసరే, ఆపదలయందును, కష్టములు వచ్చి

(శత్రుఘ్నాయ) ఆశ్రితులశత్రువులను జంపువాఁడు, (అమితాత్మనే) అపరిచ్ఛిన్నమైన స్వరూపముగలవానికి, (కృతఘ్నఘ్నాయ) కృతఘ్నుని జంపువానికి, (దేవాయ) ప్రకాశించుచుండువానికి, (తప్తచామీకరాభాయ) హిరణ్యదేహము గలవానికిని, (వహ్నయే) అగ్నిరూపమున హవ్యమును వహించువానికి, (విశ్వకర్మణే) సర్వజగత్కర్తయైనవానికి, (లోకసాక్షిణే) లోకులకు అంతర్యామియైయుండి సుకృత దుష్కృతకర్మములకు సాక్షియగువానికి - గోవిందరాజులు. (శత్రుఘ్నాయ) శత్రుభూతములగు నింద్రియములను నిగ్రహించినవానికి, (అమితాత్మనే) అమితమహిమగలవానికి, (దేవాయ) స్వయంప్రకాశుఁడయినవానికి, (తప్తచామీకరాభాయ) హిరణ్మయుఁడైనపురుషునకు, (విశ్వకర్మణే) సమస్తమును తనకార్యమయినవానికి, 'సర్వకర్మా సర్వకామః' అని శ్రుతి. (తమోభినిఘ్నాయ) అజ్ఞాననాశకుఁడయినవానికి, (రుచయే) రుచించువానికి, (లోకసాక్షిణే) సర్వసాక్షియైనవానికి నమస్కారము. 'సర్వదేవాత్మకో హ్యేష' అనుట మొదలుకొని 'లోకసాక్షిణే' అనువఱకు ఆదిత్యహృదయస్తోత్రనామమంత్రములు మూఁటతొమ్మిదని తెలియునది.

* ఇట్లాదిత్యహృదయము నుపదేశించి యిదిమొదలు తత్ప్రతిపాద్యదేవతను స్తోత్రముచేయుట తెలియునది.

(2) ఇట పాలించువిధము చెప్పఁబడినది.

(3) దీనిచే సకలయజ్ఞముల కర్తయు ఫలప్రదుఁడనియు చెప్పఁబడినది.

(4) ఇతఁడే వేదములనుటచే వేదోక్తములయిన సమస్తకర్మములచే సమారాధ్యుఁడనియు, 'ఇతఁడే యజ్ఞములు' అనుటచే సమస్తయజ్ఞఫలప్రదుఁడనియు 'లోకమునందలి కర్మములకెల్ల నియామకుఁ' డనుటచే లౌకికకర్మఫలప్రదుఁడనియుఁ జెప్పఁబడెనని తెలియునది.

(5) మీఁద బ్రహ్మరుద్రాదులందఱు దేవవాక్యమున 'భగవాన్నారాయణో దేవః' ఇత్యాదులచే విష్ణువే సర్వస్రష్ట్రుఁడని మహాగ్రంథసందర్భముచే ప్రతిపాదించియున్నారు. ఇట సూర్యుఁడే సర్వేశ్వరుఁడనుట యెట్లు పొసఁగునని యడిగినచో మధువిద్యయందు ఆదిత్యుఁడే పరుఁడుగా ప్రతిపాదించినను, ఆపరత్వము ఆదిత్యునియం దంతర్యామియగు పరమాత్మునియందే పర్యవసించునట్లు మధువిద్య తాత్పర్యముగదా. బాదరాయణుఁడు బ్రహ్మమీమాంసయందుఁ జెప్పియున్నాఁడుగదా. అట్లే, యీమంత్రమును ఆదిత్యునకంతర్యామియైనవాఁడేయని తలఁచుటచే నంతయును సంగతమగుచున్నది. ఇట సూర్యుఁడు తనమండలమునవిడిచి యుద్ధముచూడ దేవతాసమూహము నడుమనిలిచి రామునకుఁ బొడసూపి స్తోత్రఫలము ననుగ్రహించినాఁడని తెలియునది.

నపుడును, అడవిమార్గములందును, ఇతరభయములు గలిగినపుడును, ఈస్తోత్రమును గీర్తించునేని, నతఁడు గీడ్పడక సుఖము నొందును. నీవు మనస్సు నిశ్చలముగా నిలిపి, దేవదేవుఁడును జగన్నాథుఁడునగు నీదేవుని, దీనిచేఁ బూజింపుము. ఈస్తోత్రమును మూఁడుమాఱులు జపింతువేని, యుద్ధములందు జయమునొందఁగలవు. మహాబాహూ! ఈక్షణముననే నీవు రావణునిని వధింపఁగలవు' అనెను. ఇట్లగస్త్యుఁడు చెప్పి యపుడు తాను వచ్చినదారినిం బోయెను. అప్పుడు మహాతేజుండగు రాముఁడు, ఈస్తోత్రము విన్నంతనే శోకమంతయునశింప మిక్కిలియు సంతుష్టుఁడై పరిశుద్ధమయిన మనస్సుతో నాచమనముసేసి శుచియై ఆదిత్యునిఁజూచి యీస్తోత్రమును జపించి మిక్కిలియు హర్షమునొంది యిట్లు మూఁడుమార్లు ఆచమనముచేసి వీర్యమతిశయించి విలుగొని దిటవుమై యుద్ధమున నిలిచెను. రాముఁడంతట రావణుంజూచి మనంబున నుబ్బి, సమస్తప్రయత్నముల నతనిని వధింప నిశ్చయించి యుద్ధముసేయుటకై తారసించెను. అంత ఆదిత్యుఁడు తన్నుస్తోత్రముచేయు రామునిం జూచి మనంబున నంతసిల్లి ఆసంతోషమున మేను మిగుల గగుర్పొడుచుచుండఁగా, రాక్షసరాజగు రావణునివధము ననుగ్రహించి తనమండలమునుండి దేవతాసమూహమధ్యమున నిలిచి 'రావణునివధింపఁ ద్వరపడుము' అని రామునకుం జెప్పెను ఇది నూటయేడవసర్గము.



రావణునకు మరణసూచకములగు దుర్నిమిత్తములు తోఁచుట.

అట్లారావణునిసారథి సంతుష్టుఁడై యతనియాజ్ఞ నొప్పున రథమును వేగముగా యుద్ధభూమికిం దోలెను. ఆరథము, పరసైన్యముఁగలంచి కలంచునట్టిది. అది పొడవుగా నెత్తంబడిన పతాకలతోఁగూడి *గంధర్వనగరమువలె చిత్రాలంకారాది యుక్తమై యత్యాశ్చర్యకరమై యొప్పుచుండెను. బంగారుమాలికలుగలిగి మిక్కిలియు వేగసంపన్నములయిన యశ్వములు దానికిఁ బూన్పంబడియుండెను. యుద్ధపరికరములగు దిండ్లు కవచములు మొదలగునవి సమృద్ధముగాఁ గలిగి, బహుళములయిన పతాకలును ధ్వజములును వెలయుచు తనవిటపిచేత నాకాశమును గ్రమ్మి దానిని గ్రసించునట్లు చూపట్టుచు, భూమిని మ్రోయించుచు పరసైన్యములను నాశము సేయునదియు, స్వసైన్యముల కుల్లాసము గలిగించునదియునై యొప్పుచుండెను.

---

*గంధర్వనగరమనఁగా 'చిత్రవర్ణం చిత్రరూపప్రాకారం సప్రాగోపురం । అలంకృతమనేకాభిర్వితానధ్వజతోరణైః । గంధర్వనగరం స్పష్టం దృశ్యతే యది యుద్ధకృత్ । నృత్యశోచేన్మహాయుద్ధమనోర్వ్యం ధరణీభుజామ్' నానావర్ణములుగలిగి, నానావిధములయిన ప్రాకారములును గృహములును పురద్వారములునుగలిగి నానావిధకాంతులుగల మేలుకట్లచేతను టెక్కెములచేతను తోరణములచేతను నలంకృతమై యుండునది గంధర్వనగరము. అది కనఁబడునేని యేనుఁగులకు మనుష్యులకును గుఱ్ఱములకును నాశకరమయిన యుద్ధములగును. రాజులకు పరస్పరము మహాయుద్ధము సంభవించును. అని గంధర్వనగరలక్షణము తెలియుచున్నది. గోవిందరాజులు.

నరనాథుండగు రాముఁడు, అట్లు రాక్షసనాథుఁడగు రావణునిరథము మిక్కిలియు శబ్దించుచు దిక్కులఁ బ్రతిధ్వనులం జెలంగించుచు వేగమున వచ్చుచుండఁగాఁ జూచెను. రాముండు తనశత్రుఁడయిన రావణుని యమ్మహారథము నల్లనిగుఱ్ఱములు పూన్పఁబడి, యుగ్రంబయిన వర్చస్సుతోఁ గూడి, తనపతాకాపరంపరలు మెఱపుఁదీఁగలవలె మెఱయ, ఇంద్రాయుధమువలె తనయందలి వెనుధనువు చూపట్ట, మేఘము జడివాన గురియునట్లు బాణధారలు పరఁగుచుండ, మేఘముంబోలెఁ జూపట్టుచున్నదై వచ్చుచుండుటను జూచి బాలచంద్రునివలె తనవిల్లు మండలాకారముగ గుడుసువడునట్లు వంచి మోపెట్టి, వజ్రాయుధము వ్రేటున పర్వతము బ్రద్దలువాఱు చప్పుడుంబోలె బెనుచప్పుడు గలుగ వేగమున నారి సారించుచు నింద్రునిసారథి యగుమాతలిం జూచి 'మాతలీ! పగవానిరథము వేగముగా వచ్చుచున్నది చూడుము. ఆరావణుఁడు మరల మహావేగము *నప్రదక్షిణమగునట్లుగా వచ్చుచున్నాఁడుగావున వానికి యుద్ధంబున హతుఁడగుటకు బుద్ధి గలిగినట్లున్నది. అట్లగుటం జేసి నీ వేమఱపాటున నప్రదక్షిణగతి లేకుండునట్లుగా, మనరథమును శత్రురథమున కభిముఖముగాఁ దోలుము. వాయు వాకాశంబున లేచిన మేఘమును పటాపంచలు సేయునట్లు నేను వీనిని నుఱుమాఁడిపుచ్చెదను. నీవు దైన్యము నొందకయు, పరాకుపడకయు, మనస్సు కలంగకయు, చూపు చెదరకయు, పగ్గంబుల క్రమంబుగా మెలపుచు, రథమును త్వరితముగాఁ దోలుము. నీవు, దేవేంద్రునిరథమును మెలపి యలవాటు పడియున్నవాఁడవుగావున నీకీవిషయమై యుపదేశింప వలసినది లేదు సరే. అయినను నేను యుద్ధముసేయఁ బోవుచున్నానుగావున మిక్కిలి మెచ్చరిక గలిగి నీకుఁ దెలిసినవానినే తలఁపించెద నింతేగాని క్రొత్తవానిని నేర్పువాఁడనుగాను' అనెను. దేవసారథితిలకుండగు నమ్మాతలి రాముఁడు చెప్పినయామాటకు మిక్కిలి సంతుష్టుఁడై రథమును దోలెను. అంత నమ్మాతలి రావణునిమహారథము నప్రదక్షిణముగాఁ జేయుచు నట్లు తనరథమును ప్రదక్షిణముగాఁ బఱపఁగా చక్రములనుండి రేఁగినదుమ్ము రావణునకును, రామునకు నడ్డముగాఁ గ్రమ్మెను. అంత రావణుఁడు క్రుద్ధుఁడై కన్నులఁ గెంపుగదురఁ దేఱి పాఱంజూచుచు, తనరథమున కభిముఖుఁడై నిలిచియున్న రాముని, బాణములచే నొప్పించెను. మిక్కిలి తేజోవంతుఁడగు రాముఁడు రావణుఁడిట్లు ధర్షించుటకు సైఁపక రోషంబున ధైర్యంబును మఱింత పట్టుకొలుపుచు యుద్ధమున మాతలి దెచ్చియిచ్చిన మహావేగంబగు నైంద్రధనుస్సును సూర్యకిరణములంబోని వాఁడిబాణములను గయికొనెను అంత నయ్యిరువురకును, నొండొంటి కభిముఖములై, యొకటినొకటి వధింపఁగోరి పోరాడుచున్న మత్తిల్లిన సింగములకుంబోలె మహాయుద్ధము ప్రవర్తిల్లినదయ్యె. అంత దేవతలును గంధర్వులును సిద్ధులును మహర్షులును, రావణునినాశమును గోరుచుండువారుగాన, యాయిద్దఱురథికులయుద్ధమును జూడవచ్చిరి. అంత భయంకరములై గగురుఁబుట్టించు

* అప్రదక్షిణముగావచ్చుట వినాశమును సూచించుచున్నదని యర్థము.

చు రావణునినాశమును తన్మూలమున రామునిజయమును సూచించుచున్నట్టి యు
త్పాతములు తోఁచినవి. రావణునిరథముమీఁద పర్జన్యుఁడు నెత్తురుగురిసెను. వేంద్ర
ములయిన సుడిగాడ్పు లప్రదక్షిణముగా వీచినవి. గద్దలు పెనుగుంపులుగాఁగూడి
యాకాశంబునఁ దిరుగుచు రావణునిరథ మెట్లెట్లుపోవునో యామార్గమును వెం
బడించిపోవుచుండెను. పగటియందుఁగూడ లంకను, దాసానిపువ్వువలె నెఱ్ఱనయిన సం
జకెంజాయ గ్రమ్ముటవలన, అది యున్నభూమియంతయు రాత్రియందు మండుచున్న
ట్లుబోలె చూపట్టెను. పిడుగులతోడి పెద్దయుల్కలు మహాధ్వనితోఁబడినవి. అవి రా
వణునికిఁ బ్రతికూలశకునములగుటం జేసి రాక్షసులకు విషాదముగలిగించినవయ్యె. రావ
ణుఁడున్న చక్కటిని భూమి కంపమునొందినది. రాక్షసులు యుద్ధమున శస్త్రలం
బ్రహరింపఁబూనినపుడు వారిచేతుల నెవ్వరో పట్టుకొన్నట్లుండెను. సూర్యకిరణములు
ఎఱ్ఱగాను పచ్చగాను తెల్లగాను నల్లగాను, రావణునిదేహంబునం బ్రసరించి పర్వ
తమునందున్న పలువన్నెలు గలగైరికధాతువులవలెఁ జూపట్టినవి. గద్దలువెంటరా
నక్కలు, నోళ్ల నిప్పుకలు గ్రక్కుచు రావణుని మొగము చూచి యురవడిగా నమంగళ
ము సూచించుచు నఱచినవి. యుద్ధంబున గాలిరేఁగి రాక్షసరాజగు నా రావణునికి
కన్నులు తెలియకుండునట్లు దుమ్ములం జల్లుచుఁ బ్రతికూలముగా వీచెను. మేఘము
మును లేకయే రావణునిసైన్యమునందంతటను భయంకరములై సహింప నలవిగానట్టి
మహాధ్వనితోఁగూడి * యుల్కాశనులుపడినవి. దిశలును విదిశలను అంతటను జీఁక
ట్లుగ్రమ్మినవి. దుమ్ములు మిక్కుటముగాఁ గురియుటచేత నాకాశము కన్నెత్తిచూడ న
లవిగాదయ్యె. ఆ యుద్ధమున గోరువంకలు పెట్టిదముగా కలహమాడుచు భయంకర
ముగాఁ గూఁతలిడుచు నా రావణునిరథముమీఁద వందలువందలుగాఁ బడినవి. రావ
ణుని గుఱ్ఱములు, పిఱుఁదుపట్లనుండి యగ్నికణములను నేత్రములనుండి యశ్రువుల
ను నిట్లు అగ్నిని జలమును సమముగా నెడతెగక దొరిఁగినవి. ఇట్లు భయంకరములు
ను వేంద్రములునయిన పెక్కుదుర్నిమిత్తములుతోఁచి రావణునివినాశము సూచించి
నవయ్యె. మఱియు రామునకుఁగూడ మనోజ్ఞములును శుభోదర్కములు నగుటంజేసి
జయసూచకములగు ననేకశుభనిమిత్తము లంతటను గానంబడెను. రాముఁడు తనకు
జయసూచకములయిన శుభనిమిత్తములు దోఁచుటంజూచి, మిక్కిలిసంతుష్టుఁడై
రావణుఁడు హతుఁడయినట్లె సీతలభించినట్టె తలంచినవాఁడయ్యె. అంత రాముఁడు
నిమిత్తముల లక్షణములు చక్కఁగా నెఱింగినవాఁడుగావున, యుద్ధమున తనకొఱకు
జయమునుసూచించుచుఁ దోఁచినశుభనిమిత్తములనుజూచి, పులకితుఁడై మిక్కిలియు

* ఉల్కాశనులనఁగా 'ఉల్కాశిరసి విశాలాసపత్త్రి వర్ధతేద తమప్రభా, అశనిస్స్వనేన మహాయుక్తా నృగజాశ్వరథముఖేషు । నిపతతి విదారయన్తీ ధరాతలం చక్రసంస్థానా' అని మిహి
రుఁడు.

సుఖము నొంది యుద్ధమున నధికముగాఁ బరాక్రమించినవాఁడయ్యె. ఇది నూటయెని మిదవ సర్గము.

రావణుఁడు రాముని రథధ్వజమును ఛేదింప బాణము విడువఁగా నది యకార్యమునకు నశక్తమై పడుట; రాముఁడు రావణునిరథధ్వజమును ఛేదించుట.

అంత రథారూఢులయిన రామరావణు లిరువురకును, నపుడు మిక్కిలియు రౌద్రమై సమస్తలోకములకును భయంకరమునయిన యతిక్రూరంపుద్వంద్వయుద్ధము చాలబెట్టిదముగా జరిగెను. అంత రాక్షసుల పెనుసేనయు వానరులమహాసైన్యమును, ప్రహారణసాధనము లగు ఖడ్గశిలాదులఁగొని సన్నద్ధములయ్యు నాయుద్ధమును జూచు కుతూహలమువలన చేష్టలుమాలి యూరకుండెను. అప్పుడు, రాముఁడును రావణుఁడును బిట్టుగా యుద్ధమునకుఁ బూనుటంజూచి యిరువాఁగువారును మిక్కిలియు యుద్ధమును జూచుటయందు మనసులు దగులువడ నెంతయు నాశ్చర్యమునొంది యుండిరి. ఆ యిరుదెగల సైనికులు, చేతుల నానాప్రహరణములు దాల్చి యుద్ధమునకుఁ దిమురుచుండియు జరుగుచున్న యమ్మహాయుద్ధమును జూచి బుద్ధిని మిక్కిలియాశ్చర్యపడి యొండొరులను దలపడ్డవారు గాకయుండిరి. రాక్షసులసైన్యము రావణునిని, వానరులసైన్యము రామునిని, జూచుచు నద్భుతరసమున తెప్పపాటునుమఱచి కదలక మెదలకుండుటవలన నయ్యిరుదెగలును చిత్రరువున వ్రాయఁబడినటువలెఁ జూడనొప్పెను. రావణుఁడును రాముఁడును నిరువురును తమతమకుఁ దోఁచినదుర్నిమిత్తశుభనిమిత్తములను జూచి తమ కిట్టి యవస్థ కలుగునని బుద్ధినిశ్చయమునొంది కోపము పాదుకొన నిశ్చయముగాఁ బోరాడిరి. అప్పుడు రాముఁడు జయము తప్పక కలుగుననియు, రావణుఁడు తప్పక మరణము గలుగుననియు, నిరువురును బుద్ధిని నిశ్చయించుకొని, ధైర్యంబూని తమపరాక్రమమునంతను యుద్ధంబునఁ జూపిరి. అంత వీర్యవంతుఁడగు రావణుఁడు, బాణంబులు వింటం దొడిగి, రాముని రథమున నున్న ధ్వజమువయిం బ్రయోగించెను. ఆ బాణములు, దేవేంద్రుని రథశక్తిచేఁ గొట్టఁబడి, యందలిధ్వజమును దాఁకక యే నేలంబడినవి. అంత, వీర్యవంతుఁడగు రాముఁడు మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై వింటి నాకర్షించి రావణుఁడు చేసినదానికి బదులుసేయ మనంబునం దలంచెను. రాముఁడు మహాసర్పమువలె సైఁపరానిదై తన తేజస్సుచే జ్వలించుచున్నట్టి యొక్క వాఁడిబాణమును రావణునిధ్వజమువయిం బ్రయోగించెను. ఆ బాణము, రావణునిధ్వజమును ఛేదించి భూమిని జొచ్చెను. రావణునియా రథధ్వజ మట్లు ద్రుంగినదై నేలం ద్రెళ్లెను. మహాబలవంతుండగు రావణుఁడు, తనధ్వజము నట్లు రాముఁడు తుండించుటనుజూచి యతనియాటోపమునకు సహింపఁజాలకయు కోపము పట్టఁజాలకయు మిక్కిలియు జ్వలించుచున్న యగ్నివలె నంతయు మండిపడెను. ఆ రావణుఁడిట్లు, కోపపరవశుఁడై గొప్ప

బాణవర్షమును గ్రక్కువానివలె, నైచుచు, రామునిగుఱ్ఱములను జ్వలించుచున్న బాణ
ములఁ గాఁడనేసి నొప్పించెను. ఆపచ్చనిగుఱ్ఱము లట్లు బాణములు గ్రుచ్చుకొనియు
నెంతమాత్ర మడుగు తొట్రుపడకయు గతి తడఁబడకయు నుండుటయేకాక తామ
రతూండ్లఁ గొట్టుపడినవానివలె మనస్సునఁగలంగక స్వస్థములైయుండినవి. రావణుఁ డ
వుడు తనబాణముల నాగుఱ్ఱములు తొట్రుపడకుండుటను జూచి మీఁదుమిక్కిలియుం
గుపితుఁడై, మరల బాణవర్షమును గురిసెను. ఆ రావణుఁడు గదలను నినుపగుదియలను
చక్రములను ముసలములను పర్వతశిఖరములను వృక్షములను శూలములను గండ్ర
గొడ్డండ్లను రామునిపయిఁ బ్రయోగించెను. వింటినుండి గదాదులు పొడముట యెట్ల
న్నచో ఆ రావణుఁడు వింటినుండి యాశ్చర్యకరం బగుశక్తివలన భయంకరమయి
దిక్కుల బెడిదముగాఁ బ్రతిధ్వనులెసంగించుచు నానావిధమై దిగులుగొలుపుచున్న
యీగదాదిశస్త్రవర్షమును గురియించెను. అనేక శస్త్రమయ మైనయామహావర్షము
యుద్ధమున రామునిరథమును గుఱిపెట్టి గురిసియు రామబాణములచే వారితమగు
టంబట్టి యాతనిరథముపయిని బడక చుట్టుపట్లనున్న వానరసైన్యముపయి నంతటను
బడెను. అంత రావణుఁ డుత్సాహంబునఁ బ్రొంగుచువడి, మనం బన్యాయత్తంబుగా
నీయక, వేలకొలఁదిని బాణంబులం బ్రయోగించి యాకాశమంతయు వేగ నెంతమాత్ర
ము తెఱపిలేనట్లు బాణములచే నిండించినవాఁ డయ్యె. రావణుఁ డట్లు యుద్ధాసక్తుఁడై నెం
తయుఁ బాటుపడుచుండుటనుజూచి రాముఁడు నవ్వుచున్న వాఁడుంబోలె ననాయాసం
బున వాఁడిబాణములు వింటసంధించెను. అంత నతండు యుద్ధమున లక్షలకొలఁదిని
బాణముల నేయుటయు, రావణుఁడు వానిని జూచి తానును బెక్కుబాణము లా
కాశంబంతయు సందులేకుండునట్లుగా నిండునట్లు లపిరించెను. అంత నయ్యిరువురు ప్ర
కాశించుచున్న బాణములను వర్షమువలెఁ బ్రయోగింపఁగా నాబాణపరంపరలు దట్ట
ముగాఁ గ్రమ్మి వెలుంగుచున్న యాకాశము బాణములచే నిండింపఁబడిన మఱియొక
యాకాశమువలెఁ జూడనొప్పుచుండెను. ఒకబాణముగాని గుఱిలేక వేయఁబడినదిగాదు;
కోరినకొలఁదినిమించి గుఱిని భేదింపను లేదు; గుఱిఁదగిలియు వ్యర్థమయినదియుఁ గాన
రాదు. అట్లద్భుతముగా యుద్ధంబున బాణములేయుచున్న రామరావణుల బాణములు
ఒండొంటిందాఁకి నేలఁబడినవి. అయ్యిరువురు సవ్యాపసవ్యంబుల నడతెగక బాణము
లు పఱఁగించుచు నాకాశమంతయు నూర్పుపిడుచుటకేని యవకాశము లేకుండునట్లు
బాణజాలములు నిండుకొన యుద్ధముగావించిరి. రాముఁడు రావణునశ్వములను గొ
ట్టెను. రావణుఁడు రామునిగుఱ్ఱములను గొట్టెను. ఇట్లిరువురు నొకరు చేసినదానికి
మఱియొకరు బదులుచేయుచు నిట్లొండొరులఁ గొట్టుచుండిరి. ఇవ్విధమున న
య్యిరువురును మిక్కిలియుఁ గ్రుద్ధులయి, యద్భుతముగా యుద్ధముగావించిరి. అప్పుడు
ముహూర్తకాలము యుద్ధము తుములంబై గగుఱుఁబుట్టించునంత బెట్టిదముగా జరిగె
ను. అట్లు మహాబలవంతు లగు రామరావణులు వాఁడిబాణముల యుద్ధము సల్పుచుం

దునపుడు రాక్షసేశ్వరుఁ డారావణుఁడు తనధ్వజమును గూల్చినందులకు రామునిపయి మిక్కిలియుఁ గ్రోధమునొందినవాఁ డయ్యె. ఇది నూటతొమ్మిదవసర్గము.

ఖండింప ఖండింప మరలమరల మొలచుచున్న రావణశిరస్సులను రాముఁడు నూఱయొక్కమాఱు ఖండించుట.

ఆ యుత్పాతకాలమున యుద్ధభూమి నారామరావణులిరువురును నద్భుతముగా చేయుచున్న యుద్ధమును సమస్తభూతములును మనంబున వెఱఁగుపడి చూచుచుండెను. అమ్మేటిరథముల నారోహించియున్న యయ్యిరువురును నొండొరులయెడం గ్రుద్ధులై యొండొరులను బెట్టుదలఁపడి, ఒకరినొకరు చంపఁబూని, యొండొరుల నొప్పించుచుండఁగా, వారిరథములు, సారథులు సారథ్యనైపుణమువలన మండలగతులు, వీధిగతులు,* గతప్రత్యాగతులు మొదలగు పెక్కుగతులం జూపుచుండఁగా, మిక్కిలి భయంకరాకారములయి చూపట్టినవి. రాముఁడు రావణునినొప్పించుచును రావణుఁడు రాముని నొప్పించుచును, నిట్లిరువురును నొండొరులపయి నడరించుటయందును మరల్చుటయందును మిక్కిలియు నుత్సహింజూపిరి. అయ్యిరువురు నట్లు బాణసమూహములు పరఁగించుచుండఁగా, వారల యమ్మేటిరథములు రెండును యుద్ధభూమియందు, జడివానలు గురియుచున్న మేఘములవలె మెలఁగుచుండెను. అట్లు వారుయుద్ధమున తమరథముల నానావిధగతులఁ ద్రిప్పి, మరల వాని నొండొంటికభిముఖముగా నిలిపిరి. అప్పుడు యుద్ధమున గమనము లేకున్న యయ్యిరువురరథములు నొకటికొకటి కాఁడి కాఁడితోను, గుఱ్ఱపుమొగము గుఱ్ఱపుమొగముతోను, పతాకలు పతాకలతోను గలిసియుండునట్లు నిలిచి పొలిచినవి. అంత రాముఁడు వింటినుండి ప్రకాశించుచున్న వాఁడిబాణములు నాలుగింటినేసి తనయశ్వముల కభిముఖముగా నున్న రావణునశ్వముల నాలుగింటిని నవ్వలికిఁ దొలంగఁద్రోచెను. ఆరావణుఁడు తనగుఱ్ఱముల నవ్వలికిఁ దొలఁగించుటకు కోపవశుఁడై రామునిపయి వాఁడిబాణములం బరఁగించెను. రాముఁ డిట్లు బలవంతుఁడగు రావణునిచే మిక్కిలియు నొప్పింపఁబడియు వ్యథగాని వేదన సూచించు ముఖవికారముగాని యొంతమాత్రమును బొందఁడయ్యె. అంత రావణుఁడు, దేవేంద్రునిసారథి యగుమాతలిపయి పిడుగువాలుచప్పుడుంబోలె మహాధ్వనిగలబాణంబులను బ్రయోగించెను. ఆయుద్ధంబున నాబాణములు మహావేగంబున మాతలిదేహమునఁ గాఁడియు నతనికిఁ గొంచెమైన తెలివిదప్పుటగాని నొప్పిగాని కలుగదయ్యె. రాముఁడు రావణుఁడు తన్నునొప్పించుట కంతకోపము నొందలేదుగాని, మాతలి నట్లు ధర్షించినందులకుమాత్రము మిక్కిలి క్రుద్ధుఁడై బాణసమూహములు పరఁగించి యుద్ధంబున నతనిని దనయెదుటనిలువలేక కొంత తొలఁగునట్లుగావించెను.

---

* గతిమనఁగా శత్రురథమునకు నెదురుపోవుట. ప్రత్యాగతి యనఁగా మరల నిజస్థానమునకువచ్చుట.

వీరుండగు రాముఁడు, అంత బాణములను నిరువదింటిని ముప్పదింటిని, అఱువదింటిని వందలకొలదిని, వేనవేలుగను, నిట్లు పలువిధములుగ రావణునిరథముపయి నడరించెను. అంత రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు రథమున నిశ్చలుఁడై యుండి, క్రుద్ధుఁడై గదలను ముసలములను వర్షించి యుద్ధంబున రామునిని బదులునకు నొప్పించెను. అంత నయ్యుద్ధము మిక్కిలి పెచ్చు పెరిఁగి తుములమై గగురుపుట్టించునంత భయంకరమై చెలఁగెను. గదలయు ముసలములయు పరిఘములయు నొరపిళ్లవలని ధ్వనులకును బాణముపింజలపాటులకును, సప్తసాగరములును ఘూర్ణిల్లినవి. అట్లు సప్తసాగరములు క్షోభిల్లుటయు పాతాళతలవాసు లయినయురగులును దానవులును వేలకొలఁదిని నందఱును వ్యథితులయిరి. పర్వతములతోను వనములతోనుంగూడ భూమియంతయుఁ జలనమునొందెను. సూర్యుండును కాంతిహీనుండయ్యె. వాయువును వీవఁడయ్యె. అంత దేవతలును గంధర్వులును సిద్ధులును గిన్నరులును, మహోరగులును పరమర్షులును, నందఱును చింతనొందిరి. దేవతలును ఋషిగణములును 'గోవులకును బ్రాహ్మణులకును క్షేమంబగుఁగాక. లోకములు శాశ్వతముగా నుండుఁగాక. రాముఁడు యుద్ధమున రాక్షసరాజును రావణుని జయించుఁగాక' అని జపముగావించిరి. ఇవ్విధంబున నపుడు దేవతలును మహర్షులును జపము సేయుచు, మహాభయంకరమై గగురుబుట్టించుచున్న రామరావణయుద్ధమును జూచుచుండిరి. గంధర్వులును అప్సరసలును, గుంపులుగట్టి యనుపమానమైన యామహాయుద్ధమునుజూచి. 'ఆకాశమువంటిది ఆకాశమే. సముద్రమునకునాటి సముద్రమే. అట్లు రామరావణయుద్ధమునకునాటి రామరావణయుద్ధమేకాని వేఱొకటి కాదు' అని యిట్లు పలుకుచు మరల నా రామరావణయుద్ధమును జూచుచుండిరి. అంత రఘుకులకీర్తివర్ధనుం డగుమహాబాహుఁడు రాముఁడు క్రుద్ధుఁడై క్రూరసర్పముంబోలి ఘోరాగ్రబాణమును వింటసంధించి కాంతిందళుకొత్తుచు కుండలములచే వెలుంగుచున్న రావణునిశిరమును ద్రుంచెను. అప్పుడాశిరస్సును నేలంబడఁగా ముల్లోకములును జూచినవి. ఆశిరస్సువంటిదే మఱియొకశిరస్సు రావణునకు మొలచెను. ఇట్లు రావణునికి మొలచిన యారెండవశిరస్సును రాముఁడు కార్య మతివేగమునఁ జేయువాఁడగుటను హస్తలాఘవం బగుపడింప యుద్ధంబున శీఘ్రముగా బాణములం దుంచెను. ఆశిరస్సును దుంచినమాత్రలోనే మరల మఱియొకశిరస్సు కనంబడినది. ఆశిరస్సునుగూడ రాముఁడు వజ్రసమానములయిన బాణముల ఖండించెను. ఇట్లు శిరస్సులొక్కొటివెంట మఱొక్కటి కనుపట్టుచు మొలచుచుండఁగా నూటయొక్కశిరస్సులను రాముండు నూటయొక్కమాఱు ఛేదించినను రావణుని ప్రాణములు నశించునని నిశ్చయమేమో తోఁపదయ్యె. అంత సర్వాస్త్రవిదుండును బహుదివ్యబాణయుక్తుండును కౌసల్యానందవర్ధనుండును వీరుండు నగు రాముఁడు మనంబున 'మునుపు మారీచు నేబాణములఁ జంపితినో, ఏబాణముల ఖరదూషణులను వధించితినో, మఱియు దండకారణ్యమున విరాధునిని,

క్రౌంచావనమునఁ గబంధుని నీబాణంబుల రూపుమాపితినో, ఆబాణములన్నియు యుద్ధంబున నెప్పుడును వ్యర్థములుగాక శత్రువును దప్పక వధించునవిగా నేను నమ్మియుండునట్టివి. ఇట్టిబాణములన్నియును రావణునందు నల్పశక్తిగలవై వ్యర్థములగుటకుఁ గారణమేమియో తెలియకున్నది'యని చింతాకులుఁడయ్యెను. ఇట్లు రాముఁడు చింతాపరుఁడయ్యు, యుద్ధమున నెంతమాత్రము పరాకుపడక, రావణునివక్షముపై బాణవర్షములుగురిసెను. అంత రథస్థుం డగురాక్షసేశ్వరుఁడు రావణుఁడు కుపితుఁడై యుద్ధమున రామునిపయి గదలను ముసలములను వర్షించి నొప్పించెను. అట్లు రామరావణులు త్రికూటపర్వతశిఖరాగ్రమున నొండొరుఁదాఁకిపోరుచు నాగ్రహావశమున రథసహితులై యాకాశమున కెగసియు, నేలకుదిగ్గియుఁ బోరఁగా నాయుద్ధము మిక్కిలి పెచ్చుపెరిఁగి యాకాశమునను భూమిని త్రికూటపర్వతశిఖరముననుఁ తుములమై చూపఱకు గగుర్పుఁబుట్టించుచుం బ్రవర్తించినదయ్యె. దేవతలును, దానవులును, యక్షులును, పిశాచులును, నురగులును, రాక్షసులును, జూచుచుండఁగా నమ్మహాయుద్ధము *చేయుంబవలు, నడతెగక జరిగెను. రాత్రియందుఁగాని, పగటియందుఁగాని, యొకముహూర్తమాత్రముగాని, క్షణకాలముగాని, రామరావణులయుద్ధము విరామమొందినదిగాదు. దశరథకుమారుఁడు రాముఁడును రాక్షసేశ్వరుఁ డగురావణుఁడు నట్లు యుద్ధము చేయునపుడు రామునికిం గను జయముగలుగకుండుటం జూచి మహాబుద్ధిమంతుం డగునింద్రుని రథసారథి యగుమాతలి యుద్ధము సేయుచున్నరామునిం జూచి వేగిరపడి యిట్లని పలికెను. ఇది నూటపదియవ సర్గము.

రాముఁడు బ్రహ్మాస్త్రమున రావణుని వధించుట.

అంతట నపుడు మాతలి, రాముని జూచి 'వీరా! నీవేమియుఁ దెలియనివాఁడుంబోలె వీనిపైని నస్త్రమునకుఁ బ్రత్యస్త్రము వేయుమాత్రమునే యున్నావేమి? ప్రభూ! వీఁడు మనుష్యునిచే వధింపఁబడునని దేవతలు చెప్పినకాల మిపుడువచ్చినది. కాన వీని వధమునకై వీనిమీఁద నిపుడు బ్రహ్మాస్త్రమును బ్రయోగింపుము' అని రామునకు రావణుని వధమునకై బ్రహ్మాస్త్రము వేయుటను దెలుపుచిన వాఁడయ్యె. అట్లు మాతలి చెప్పినమాటచే యుద్ధంబున మహాశౌర్యశాలియగు రాముఁడు స్మరణకుఁ దెచ్చుకొని ధగధగ మెఱయుచున్నది బుసకొట్టుచున్న సర్పమునలెఁ గాన్పట్టు నాదివ్యాస్త్రమును దీసికొన్నవాఁడయ్యె. భగవంతుఁడును వీర్యవంతుఁ డునగు నగస్త్యమహర్షి మొదట బ్రహ్మదత్త

---

* ఇట 'సప్తరాత్రమహర్ద్రి' [illegible] మూలము. 'సప్తరాత్రమహర్ద్రి' అనియుం బాఠములమగాని [illegible] యిదియే యొప్పినదిగా నమ్మను. ఎట్లన, [illegible] రాముఁడు సముద్రతీరమును [illegible] అమావాస్యయందు రావణవధముగాన సప్తరాత్రమనుట చెల్లుచున్నది.

మును యుద్ధంబున నమోఘము నయినయిమ్మహాబాణమును, రామునకొసంగెను. ఇది
యమితతేజుండగు బ్రహ్మచే మున్నింద్రునికొఱకై నిర్మింపఁబడినది. ఆ బ్రహ్మ, ముల్లోకము
లను జయింపఁగోరుచున్న యింద్రునకు మున్నట్లు నిర్మించి దీని నొసంగెను, దీని ఱెక్కలం
దు వాయుదేవుఁడును, అలుఁగునందు సూర్యాగ్నులును, నధిదేవతలై యుందురు. దీనిశరీ
రము మధ్యభాగమాకాశమయమై దానింబోలె వ్యాప్తిసమర్థంబై యుండు. అది మేరు
మందరపర్వతములుంబోలె గురుత్వమును బ్రజ్వరిల్లుచున్న యాకారమును గలిగి మం
చిపింజతోఁగూడి బాగారుచే రంగారుచుండెను అది సర్వభూతముల సారాంశములు గ్ర
హించి నిర్మింపఁబడినదై సూర్యునివలెఁ దేజరిల్లుచు, పొగతోఁగూడి ప్రళయకాలాగ్నివ
లెను, ప్రజ్వలించుచున్న క్రూరసర్పమువలెను జూపట్టుచుండెను. అది శత్రువులగజాశ్వ
సమూహములను నతిశీఘ్రమున భేదించునది. వాని నేకాదు. శత్రుపురద్వారములను
పరిఘములను పర్వతములనుంగూడ భేదింపఁజాలునది. అది పలువిధము లయిన రాక్ష
సుల నెత్తుటం దడిసి, మేదస్సున బ్రుంగి, మిక్కిలియు బెట్టిదమై, వజ్రమునవలె మిక్కిలియు
దృఢమై మహాధ్వని ననుగించుచు నానావిధములయిన కపటయుద్ధంబులనుగూడ రూ
పడంచుచునుండెను. అది భయంకరమై యెల్లవారికి బెదరుపుట్టించుచు, నిట్టూర్చుసర్ప
ముంబోలి, కంకపక్షులకును గృధ్రములకు వశములకును, నక్కలగుంపులకును, రక్షో
గణములకును నిత్యమును యుద్ధంబుల నాహారము నొసంగునది; యుద్ధంబుల యము
నింబోలి భయంకరమై యుండును. వానరవీరులకెల్ల నది సంతోషమును, రాక్షసులకు
వినాశమును గలిగించునదై పొగనయి చిత్రములయి పలువిధములగు గరుత్మంతుని
ఱెక్కలుగట్టంబడియుండెను. అది సమస్తలోకములలో నుత్తమంబగు బాణమై యిక్ష్వా
కులవంశ్యులకెల్ల భయంబును బోఁగొట్టుచు, శత్రువులకీర్తి నపహరించుచు, రామునకు
మిక్కిలియు హర్షముగలిగించునదై యుండెను. మహాబలసంపన్నుఁడగు రాముఁడట్లా
దివ్యాస్త్రమును దీసికొని వేదోక్తమగువిధానమున నభిమంత్రించి వింటసంధించెను.
రాముఁ డమ్మహాబాణమును వింట సంధించుచుండఁగా, సర్వభూతములును దిగులొంది
నవి. భూమియు నడంకెను, రాముఁడు మిక్కిలియు క్రుద్ధుఁడై బలంబుకొలఁదిని బిట్టుగా
వింటి నాకర్ణాంతముగా లాగి, మర్మముల భేదించు నమ్మహాబాణమును మిక్కిలి యొచ్చరి
కమెయి రావణునిమీఁదఁ బ్రయోగించెను. ఆమ్మహాబాణము, దేవేంద్రుని బాహువు
నుండి విడఁబడ్డ వజ్రాయుధమువలెఁ జెనరానిదై, కల్పాంతయముని కైవడి వారింపరా
నిదై రావణువక్షమునఁ గాఁడెను. మహావేగంబై శత్రుదేహముల యావుమాపున బ్రాణ
ము, విడివడి, దురాత్ముఁడగు రావణునివక్షముదాఁకి వీపున నుచ్చికొనిపోయెను. ప్రాణనా
శకరమయినయబ్బాణము, రావణునెత్తురును దూసికొని వేగమున నతనిప్రాణములు
హరించి నెత్తుటఁదోఁగినదై వెలువడి భూతలమును బ్రవేశించినది. అది రావణునివధించి
నెత్తుటం దడియుటచే కాంతిమొట్టనై తోఁక పంచిన కార్యమును జేసితీర్చినదగుటం జేసి
యడఁకువతోఁగూడినదియుంబోలె, మరలఁ దనపొదికివచ్చి చొచ్చినదయ్యె. అట్లు రావ

గుఁడు హతుఁడై ప్రాణములను జీవితమును దొలంగుచుండఁగా, నతనిచేతనున్న విల్లు, పట్టువదలి వేగ బాణముతోఁగూడ నేలంబడెను. భయంకరమైనయురవడియు, మహాతేజంబును గలరాక్షసేంద్రుఁడా రావణుఁడు, ప్రాణములు వెడలఁగానే, వజ్రాయుధముచే హతుఁడగువృత్రుఁడుంబోలె రథమునుండి నేలంగూలెను. అంత హతశేషులగు రాక్షసులు రావణుఁడు పడుటంజూచి, తమనాథుఁడు హతుఁడగుటవలన బెదరుగదిరి నలుదిక్కులకును బాఱిపోయిరి. వానరులును వృక్షహస్తులై సింహనాదములు సేయుచు నారాక్షసులం దఱిమిరి. ఆరాక్షసులు రావణుఁడు హతుఁడగుటయు రాముఁడు జయమునొందుటయును జూచి, వానరు లుబ్బున వెనుదగిలి నొప్పింపఁగా, ప్రాపులేనివారగుటం జేసి, ముఖంబుల కన్నీరుచిప్పిల్లుచు చూచువారికి జాలిపుట్ట, భయమున లంకాభిముఖులయి పాఱిరి. అంత జయశాలు లగువానరులు మిక్కిలియుబ్బునొంది రాముని విజయమును రావణునివధమును నుగ్గడించుచు సింహనాదములు సేసిరి. అంత నాకాశమున మంగళకరముగా దేవదుందుభి మ్రోసెను. అచట వాయువు దివ్యగంధములం దాల్చి సుఖముగా వీచెను. అప్పు డంతరిక్షమునుండి, రామునిరథముపయి నంతయు పుష్పములనించుచు దుర్లభంబగుపుష్పవర్షము మనోహరముగఁ గురిసెను. భూమియందు వానరులు సేయుస్తోత్రములే కాక యాకాశమునందును మహాత్ములగు దేవతలు, రాముని పలువిధంబులఁ బొగడుచు, బాగుబాగని కొనియాడుమేలివాక్యమును భూమియందు వినఁబడెను. క్రూరుఁడును సమస్తలోకభయంకరుండు నగురావణుండు హతుఁడగుటయు, దేవతలును చారణులును మిక్కిలియు సంతోషావేశమునొందిరి. అంత రాముఁడు రాక్షసేశ్వరుని రావణుని వధించి తాను సంతుష్టుఁడై తనరాజ్యము గొన్నసుగ్రీవుఁడును యౌవరాజ్యము నొందిన యంగదుఁడును ప్రత్యుపకారము సేయుటకు రావణునివధము గోరుచుండినవారుగాన, వారిని గోర్కె యీడేఱినవారిని గావించెను. అంత దేవతలెల్లను గలంకమూని ప్రసన్నతనొందిరి. దిక్కులు తేటలయ్యెను. ఆకాశము నిర్మలమయ్యెను. భూమి నిష్కంపనమయ్యె. వాయువు వీచఁదొడఁగెను. సూర్యుఁడు స్థిరమగుకాంతితో వెలింగెను. అంతనప్పుడు సుగ్రీవుఁడును విభీషణుఁడు మొదలగువారును, మఱియు జాంబవదంగదాదులయిన సుహృదులును, లక్ష్మణసహితముగాఁ జేరి, రాముఁడు యుద్ధంబున జయముకొందుటకు సంతుష్టులై, యందఱునుగూడి, జయలక్ష్మిచేమనోహరముగా వెలుఁగుచున్న రాముని యుక్తప్రకారంబునం బూజించిరి. మహాతేజండును రఘుకులరాజుల కానందకరుండు నగునా రాముఁడు, యుద్ధమున శత్రువునువధించి ప్రతిజ్ఞ నెఱవేర్చి, తనజనముల చేతను సైన్యముల చేతను బరివృతుఁడై దేవగణములచేతఁ బరివేష్టితుండగు దేవేంద్రునివలెఁ బ్రకాశించెను. *ఇది నూటపదునొకండవసర్గము.

---

* ఫాల్గునబహుళఅమావాస్యదినమున రావణవధము. లేక 'సప్తమి' యని యుద్ధము రేయుంబవలును [illegible] చో అమావాస్యతిథి [illegible] చైత్రశుద్ధ పాడ్యమి ప్రాతఃకాలమున రావణవధమని తోఁచుచున్నది. గోవిందరాజులు.

భ్రాతృవధమునకై దుఃఖమున విలపించుచున్న విభీష
ణుని రాముఁ డాశ్వాసించుట.

రామునిచేఁ బరాజితుఁడై హతినొంది యుద్ధభూమిం బడియున్న యన్నను జూచి, విభీషణుఁడు దుఃఖోద్రేకము మనంబునఁ బయికొన నిలువక విలపించువాఁడై 'వీరా! నీవు మహాపరాక్రమశాలివే! మహాప్రసిద్ధుఁడవే! సమస్తశాస్త్రముల శిక్షితుఁడవే! రాజనీతిం బండితుఁడవే! లోకోత్తరమయిన శయ్యాపయిం బవ్వళింపఁదగినవాఁడవే! ఇట్లు హతుఁడవై యిపుడు, బాహుపురులచే నలంకృతములయి యున్న దీర్ఘభుజములను యిట్టటు గదలకుండఁ జాఁచి, రథమునుండి పడఁగాఁ గొంచెము పట్టుతొలఁగి సూర్యునివలెఁ దేజరిల్లుచున్న కిరీటముతో, నేలం బరుండియున్నావేమి? వీరా! నేను మున్నే నిన్నుఁ గలుగునని చెప్పితినో యామాట నున్మథమోహాక్రాంతుఁడవగుటం జేసి నీకు రుచింపకపోయినది. ఆమాట నొప్పనందే యిదిగో నాఫల మనుభవించితివి. సీతనపహరించినంతటి మహాపాపకర్మమును గావించి ప్రహస్తుఁడుగాని యింద్రజిత్తుగాని యితరరాక్షసులుగాని, కుంభకర్ణుఁడుగాని యతికాయుఁడుగాని నరాంతకుఁడుగాని నీవు నీయంతటఁగాని కావరమున నొంత మాత్రము సరకుసేయకైతిరి. అందులకు ఫలమిదిగో ప్రాప్తమయినది. సమస్తనీతులకు సేతువగు (మర్యాదయగు) వాఁడు గతించెను. ధర్మము యొక్క రూపమైనవాఁడు గతించెను. బలంబుల వెనుఁగుప్పయైనవాఁడు గతించెను. సకలస్తోత్రములకును విషయమైనవాఁడు గతించెను. ఆయుధధారులలోనెల్ల మేలుబంతి యగువీరుఁడితఁడు నేలంబడుటవలన, సూర్యుఁడు భూమిం బడినట్లయ్యె. చంద్రుఁడు చీఁకటిలో మునిఁగినట్లయ్యె. అగ్ని సెగచల్లారినట్లయ్యె. ఇఁక నింతటివాఁడు లేనందున యుత్సాహశక్తినెం, అక్రమమునుఁ లేక వ్యాపారము దూలినట్లయ్యె. రాక్షససింహుఁడు యుద్ధంబున హతుఁడై దుమ్ముల బ్రుంగుచు నిదురించినట్లుండఁగా నిట్టిమహావీరుని గోలుపడ్డ ప్రపంచమునందు నిఁక నేమిమిగిలియున్నదియును లేదు. సమస్తమును శూన్యముగానే తోఁచుచున్నది. ధైర్యము చిగురుగాను, సహనము

* మేలిపువ్వుగాను, తపమే దార్ఢ్యముగాను, శౌర్యమే దృఢమయిన వేరుగాను గలదై మిక్కిలి గొప్పదియగు రావణుఁడను వృక్షమును యుద్ధమున రాముఁడను పెనుగాలి విఱిచివైచెను. † పరాక్రమమే విషాణముగాను, పితృపితామహాదివర్గమే వెన్నుము

---

* వృక్షమునకు చిగురువలె ధైర్యమే మెుదటిపుట్టువు. పువ్వునకు పువ్వువలె సహనమే రావణు మునకు అవ్యాహతమైన హేతువు. కాన రావణవృక్షమునకు ధైర్యము చిగురుగాను సహనము పువ్వుగాను నిరూపింపఁబడినవి. శౌర్యమువలన నే యెపుడు నిలుకడగలుగుట కలుగునుగాన శౌర్యము మూలముగాఁ జెప్పఁబడినది.

† విషాణము పరమర్మములను భేదించునట్లు తేజస్సును భేదించుననుగాన తేజస్సు ఇట విషాణముగా రూపింపఁబడినది. వంశముచే (కుటుంబముచే) శత్రులను ధరించునట్లు కులముచేతను ధరించుట చే ...

గాను, కోపమే తలకొప్పు తక్కినశరీరముగాను, అనుగ్రహమే హస్తముగాను, గల రావణుఁడను మత్తగజము, రాముఁడనుసింహముచేఁ బట్టుకొనఁబడి హతమై నేలంబడినది. పరాక్రమోత్సాహములు విజృంభించిన జ్వాలలుగా, నిట్టూర్పు ధూమముగా, నిజబలమే వేఁడిమిగా, మహాతేజముగలిగి, వెలుఁగు రావణుం డనునగ్ని యుద్ధమున రాముఁడనుమేఘము చల్లార్చెను. రాక్షసులే * వాలమును మూఁపురమును గొమ్ములునుం గాఁగలిగి, శత్రులనుగెలుచునదై శత్రుల పొడవడంచుటయందు ముఖ్యమై, గర్వంబున మదపుటెనుఁబోతు విషయచాపలమె చెవులును గన్నులునుగాఁగలిగియున్న రావణుం డను నాఁబోతుకూడ, రాముఁ డను వ్యాఘ్రముచే హతమైకూలెను' అని విలపించెను. అట్లు శోకావేశంబున యుక్తాయుక్తంబు లగువాక్యములు చెప్పుచు నర్థమిట్టిదని పరామర్శించి నిశ్చయించి తెలిసినవాఁడగు విభీషణునిం జూచి రాముఁడు 'ఈ రావణుఁడు పరాక్రమముచూపక పిఱికివలె నశింపలేదు. యుద్ధంబున ప్రచండమయిన పరాక్రమమున మిక్కిలి యున్నతం బయినయుత్సాహమును నెఱపి నిర్భయముగా నేలంగూలినాఁడు. పరలోకవృద్ధిం గోరుచు, శూరధర్మమునఁ దప్పక నిలిచి యిట్లు యుద్ధమున నిశ్చయులై హతులయినవారినిగుఱించి దుఃఖింపరాదు. యుద్ధమున దేవేంద్రసహితములయిన ముల్లోకములు నెవ్వనికి వెఱచునో, అట్టి పరాక్రమబుద్ధిసంపన్నుఁడగు రావణుఁడు కాలధర్మమునొంది వీరస్వర్గమునకుఁ బోయినపుడు దుఃఖించుట యుక్తముగాదు. 'మాయన్న దుఃఖింపకుండనగునా' యందువా? యుద్ధమునందు జయమేకలుగునని నియమ మింతవఱకెవ్వరును గలిగినది లేదు. వీరుండగువాఁడు యుద్ధమున శత్రువులనయినఁ జంపును. శత్రువులచే తానైనను హతుఁడగును. అనాదినుండి సమయమే. క్షత్రధర్మ మాలోచింపుము. ఇట్లు యుద్ధంబున హతుఁడై వీరస్వర్గమునొందుట పూర్వులయిన పెద్దలచే నుపదేశింపఁబడినదే. మఱియు క్షత్రియులకెల్ల సమ్మతమైనదే. యుద్ధమున హతుఁడయిన శూరునిగుఱించి, యతఁడు వీరస్వర్గమునొందుటం బట్టి యొకనిమేషము దుఃఖింపరాదని శాస్త్రనిర్ణయము. అట్లగుటం జేసి శాస్త్రనిశ్చయ మిట్టిదని యెఱిఁగి పుట్టినవారికి మరణముదప్పదను పరమార్థబుద్ధిగలిగి శోకంబుమాలి, యికమీఁదఁ జేకార్య మనుష్ఠింపవలయునో దానినిగుఱించి యాలోచింపుము' అనెను. ఇట్లు పరాక్రమవంతుఁ డగు రాజకుమారుఁడు రాముఁడు పలుకుటయు, నవ్విభీషణుఁడు శోకసంతప్తుఁడై తనయన్నకు వెంటనే చేయవలసిన హితమునుగుఱించి రామునితో 'సముద్రము చెలియలికట్టను దాఁకి భగ్నమగునట్లు, ఇపుడు యుద్ధమున నిన్నుఁదాఁకి, భగ్నుఁడయిన యీరావ

ను వర్ణముగా నిరూపింపఁబడెను. తలకొప్పు తక్కిన శరీరము [illegible] యందుండుటచే కోపమును తక్కువగుటచే అది అప్రధానముగా [illegible]. హస్తముచేత కోరినది యిచ్చునట్లు ప్రసాదము చేతనే యిచ్చుటచే నది హస్తముగాఁ జెప్పఁబడెను.

* రాక్షససమృద్ధి గర్వహేతువగుటచే గర్వహేతువులగు లాంగూలాదులుగా రూపితమైనది.

ణు డింతకుమునుపు దేవేంద్రునితోఁగూడ దేవతలెత్తివచ్చినను యుద్ధంబులం బరాజయుఁబెఱుంగఁడు; కాన మహావీరుఁడు. ఇతఁడు పెక్కుదానములు చేసినాఁడు; గురుదేవతాదులం జక్కఁగాఁ బూజించినాఁడు; సమస్తభోగముల ననుభవించినాఁడు; భృత్యులను జక్కఁగాఁ బోషించినాఁడు. మిత్రులకు యథేష్టముగా ధనములొసఁగినాఁడు; శత్రువులందు పగతప్పక తీర్చిపుచ్చినాఁడు; కాన ధర్మశీలుండనఁగును. మఱియు నితఁడు ఆహితాగ్నియై యగ్నిహోత్రము తప్పక వేల్చుచుండినవాఁడు, మహాతపస్సంపన్నుఁడు, వేదాంతములెఱింగినవాఁడు, 'మిక్కిలియుఁ గర్మశూరుఁడు. ఇట్లు మహాశూరత్వాదిలక్షణములుగలిగి సంస్కారార్హుండయినయితఁడు ప్రేతత్వమునొందఁగా నితనికిఁ జేయవలసిన యౌర్ధ్వదైహికమును, నీ ప్రసాదమునొంది చేయఁగోరుచున్నాను' అనెను. అట్లువిభీషణుఁడు జాలిగొలుపునట్టి మాటలాడి, చక్కఁగా బోధింపఁగా మహాత్ముండును నతిబలవంతుఁడు నగు రాజకుమారుఁడు రాముఁడు రావణునకు స్వర్గమునకై హితమగు నంత్యేష్టికర్మను గావింప నియోగించువాఁడై. 'మరణపర్యంతమే వైరమువర్తించును; కాని యటమీఁద వైరము వలసఁబనయేని * మన కార్యమును

---

* శ్లోకము 'మరణాన్తాని వైరాణి [illegible] ... సంస్కారో మమాప్యేష యథాతవ' [illegible] ... మరణాన్తాని వైరాణి [illegible] ... ధర్మ [illegible] ... 'యథా రావణస్య [illegible]' [illegible] ... మంచి చేయవలయును [illegible] ... సమయమునొసఁగెను. (క్రియతామస్య సంస్కారః) [illegible] ... రాము. ఇటమీఁద చేయవలసిన [illegible] ... (మమాప్యేష యథాతవ) [illegible] ... వాఁడుగూడ' [illegible] ... వము. నీ వితనికి [illegible] ... ఎవరైనను దీనిఁ జేయవలయునుగదా. [illegible] ... (మమాప్యేష యథాతవ) [illegible] ... భ్రాతగాన నీవు సంస్కారము చేయకున్న నేను చేయవలసియున్నది యని భావము. గోవిందరాజులు.

నెఱవేఱినది. ఇఁక నితనికి సంస్కారము గావింపుము. ఇతఁడు నీకెట్లులోఁబుట్టువొ యట్లే యిఁక నాకునులోఁబుట్టువే కాని వేఱుగాఁడు' అని చెప్పెను. ఇది నూటపండ్రెండవసర్గము.

—•◆•—

(రావణుభార్యలు మృతుం డయినపతినిజూచి రోదనము సేయుట.)

మహాత్ముఁ డగు రాముని చే రావణుఁడు హతుఁడయ్యెనని విని రావణుని భార్యలయిన రాక్షసకామినులు, శోకంబున స్రుక్కుచు, ఎవ రెంత వారించినను నిలువక, నేలదుమ్ములంబడి పొరలుచు, తలవెండ్రుకలు విరియఁబోసికొని, దూడలు పోయిన గోవులపగిది దుఃఖాబునం బొక్కుచు నంతఃపురమునుండి వెడలివచ్చిరి. ఆరాక్షసస్త్రీలు రాక్షసులతోఁగూడ నుత్తరద్వారమున వెడలి, భయంకరమగు యుద్ధభూమిని బ్రవేశించి హతుఁ డగుతమపతిని గిలయ వెదకుచు 'రాజపుత్రా'! యని రామునిని, 'నాథా' యని రావణునినిబేర్కొని విలపించుచుఁ, గబంధములచే చిహ్నితమై నత్తురుబురదలతోఁ గూడియున్న యుద్ధభూమినంతటను దిరిగిరి. ఆస్త్రీలు, భర్తృమరణముఁలచి శోకముచే మిక్కిలియు గ్రుంగుడువడి, కన్నుల గవలనింపఁ గన్నీరొలుక, రోదనముసేయుచు యూథపతి మరణించిన యాఁడు గజములవలె బిగ్గఱ నఱచిరి. వారు, మహావీర్యశాలియు, మహాకాయుఁడును మహాతేజుండును నై నల్లనికాటుకరాశివలె నల్లసిలుచు హతుండై భూమింబడి యున్న పతిని రావణుని జూచిరి. అంత నక్కాంతలు, యుద్ధభూమిని దుమ్ములను గ్రుంగి పడియుండి యున్న ప్రాణేశ్వరునిఁ జూచి వివశలయి, త్రెంపఁబడ్డ యడవితీవియలవలె నతని యవయవములపయి గొబ్బునఁ బడిరి. ఒకానొక చెలువ, ప్రేమాతిశయమున నారావణుం గౌఁగలించుకొని రోదనము చేసెను. మఱియొక్కతి, యడుగులం బట్టుకొనియు, మఱియొక్కతి కంఠమును నాలింగనము సేసికొనియు విలపించెను. ఒకపడఁతి, పతిబుజములనె త్తికొని భూమిని బొరలాడెను. మఱియొకలలన హతుండగు నాథుని మొగమును జూచి సొమ్మసిలెను. ఒకానొకతరుణి, తన ప్రియునిశిరస్సును నొడియం దిడుకొని యతని మొగమును దేఱిచూచుచు, మంచునీళ్లచే తామరపువ్వుం బోలె, కన్నీళ్లచే దాని దొప్పఁదోఁచుచు రోదనముగావించెను. ఇట్లా స్త్రీలందఱు, హతుఁడై రణభూమిని బడి యున్నతమ పతిని రావణునిఁజూచి, యార్తలయి రోదనము చేసిరి. మఱియు శోకము లెక్కంత నగ్గలముకాఁగా పరవశలయి యతనినిగూర్చి 'ఎవ్వనికి దేవేంద్రుఁడు వెఱచునో, ఎవ్వనికి యముఁడు భయపడునో, ఎవ్వఁడు కుబేరునిజయించి యతని పుష్పకవిమానమును గైకొనెనో, మఱియు నెవ్వనివలన గంధర్వులును మహర్షులును మహాప్రభావులగు దేవతలును మిక్కిలియు భయము నొందిరో, యట్టిమహావీరుఁ డితఁ డిపుడు యుద్ధంబున హతుండై నేలంబడియున్నాఁడే!

అసురులవలనఁగాని సురలవలనఁగాని, యురగులవలనఁగాని, యెవ్వఁ డింతమాత్రము భయమనుమాట యెఱుఁగఁడో యట్టిశూరున కిపు డొక మనుష్యునివలన భయము గలిగెనుగా! ఎవ్వనిని దేవతలకును నట్లె దానవులకును రాక్షసులకును వధింపనలవి గాదో యట్టి యీరావణుఁ డిపుడు యుద్ధంబున రథాదులు లేక వట్టి కాలినడతో వచ్చిన యొకదీనమనుజునిచే హతుఁడై పడియున్నాఁడే! దేవతలుగాని యక్షులుగాని ఋషులుగాని యెవ్వని వధింపఁజాలరయిరో, యట్టిమహాశూరుం డితఁడు, ఎవ్వఁడో యొకబలహీనుండుంబోలె, మనుష్యమాత్రునిచే మృత్యువునొందెనే!' అని పలువిధములఁ బలవించిరి ఆస్త్రీ లివ్విధంబున పెనిమిటిపరాక్రమాదులు పలువగల నుగ్గడించుచు రోదనము చేసి, మఱల, దుఃఖ మతిశయింపఁగా పట్టలేక, మాటిమాటికి 'నీవెప్పుడును నీహితమునే చెప్పునట్టిమిత్రులెంత చెప్పినను వినక సీతను దెచ్చితివి. అది నీమరణమునకే యైనది. మఱి రాక్షసులును హతులయిరి. ఇప్పుడీ మేమందఱమును, రాక్షసులును, నీవును, అందఱును నీకాలమునఁ గూల్పఁబడితిమి. నీయందు ప్రీతి గలనీతమ్ముఁడు విభీషణుఁడు నీకు హితమునే బోధించుచున్నను, నీ వజ్ఞానమున నీచావునే కోరి, యతనిని ముందు వెనుకఁ జూడక పరుషవచనములాడి పరిభవించితివి. నీవు మిథిలరాజసుతను సీతను రామునకు మరల నొసంగియుండుదువేని, మాకందఱకు మూలమయిన నీవిట్లు మరణింపకుందువే! ఇట్టి నీమరణమువలన మాకు బెట్టిదముగాఁ గలిగినయీ ఘోర వ్యసనము గలుగకుండునే! నీతమ్ముఁడయిన విభీషణుని కోరికయుఁ గావించినట్లగునే! రాముఁడును మనకులమునకుఁ హితమిత్రుఁడగునే! మేమందఱమును విధవలము గాకుందుమే! మనశత్రువారికోర్కియు ఫలింపకుండునే! నీ విట్లు నీచుఁడవు, క్రూరుఁడవై, బలవంతముగా సీతను చెఱఁబెట్టుకొనిన యొకటివలన, ఈరాక్షసజనమును నీవును మేమును మువ్వురము నొకకాలమునఁ గూలనయినది. రాక్షసోత్తమా! ఇదంతయు నీవు విచ్చలవిడిగాఁ జేసి తెచ్చుకొన్నదే గాదు. అన్నియు దైవమే చేయించుచున్నది. దైవముచే హతుఁడైనవాఁడే శత్రువుచేత హతుఁడగును గాని యితరుఁడుగాఁడు. మహాబాహూ! వానరులకును రాక్షసులకును, నీకును నట్టిమహాయుద్ధమునం దీవినాశము దైవసంకల్పమునఁ జేసియే కాని వేఱుకారణమునఁ గాదు. లోకమున దైవమొకకార్యమునకుఁ బూనుకొనినఁ, అర్థబలమునఁగాని, యిచ్ఛచేతఁగాని, పరాక్రమమునఁగాని, యాజ్ఞచేతఁగాని, దానినింతమాత్రము త్రిప్పనలవిగాదు' అని మాటిమాటికి పలవించిరి. ఇవ్విధంబున నా రాక్షసేశ్వరుని భార్యలు, దీనలయి, దుఃఖార్తలయి, కన్నులనీళ్లు గ్రమ్మ కలఁకనొంది క్రౌంచపిట్టలవలె విలపించిరి. ఇది నూటపదునొకండవ సర్గము.



1709 రావణుఁడు బ్రహ్మాస్త్రముచే హతుఁడై క్రిందఁబడుట. రావణాంతఃపురస్త్రీలతనిని జూచి విలపించుట. రాముఁడతనికి సంస్కారముఁ జేయ విభీషణుని నియోగించుట.

రావణుని పట్టపుదేవియగు మండోదరి విలపించుట; విభీషణుఁడు రాముని నియోగంబున రావణునకు సంస్కారము సేయుట.

ఆరాక్షసస్త్రీలనవ్విధమున విలపించుచుండఁగా వారిలో రావణునకు మిక్కిలియుఁ బ్రియురాలును, జ్యేష్ఠపత్నియు నగునమండోదరి, దీనయై తనభర్తం జూచెను. మండోదరి యచట నచింత్యకర్ముం డగురామునిచేత హతుఁడై యున్న తనప్రాణనాథుని రావణునిం జూచి, దుఃఖితయై 'అయ్యా! మహాభాగా! కుబేరునితమ్ముఁడా! నీవు క్రుద్ధుఁడవై కన్నెఱ్ఱఁజేసినపుడు నీయెదుట నిలుచుటకు దేవేంద్రుండే నియు ఋషులును బ్రాహ్మణులును మహాయశస్కులగు గంధర్వులును దిగులుపడుట తెల్లమేకదా. ఇట్టినీవు మనుష్యునిచే నెట్లు జయింపఁబడితివి? అయ్యా! నీకుభయపడి చారణులును దిక్కులకుం బాఱిరిగదా. రాక్షసేశ్వరా! అట్టి మహాశూరుండవగునీవు మనుష్యమాత్రుం డగురామునిచేత యుద్ధమున నోడిపోతివే! రాజా! ఇందులకు లజ్జనొందవే. ఇదియేమి? పరాక్రమమున ముల్లోకముల నాక్రమించి త్రిలోకరాజ్యలక్ష్మిచే నొప్పియు రాజిలుచు నిట్టివారికి నోర్వరాని సామర్థ్యము గలనిన్ను నొకకేవలమనుష్యుఁడు, వనమున నడవిలోఁ దిరుగుచుండువాఁడు, ఎట్లువధించెనో! ఆశ్చర్యము గానున్నదే! ఇంతేకాదు. నీవుండుదేశము మనుష్యులకుఁ బొందనలవికాదు. నీవును కామరూపివి. ఇట్టినిన్ను, మనుష్యుఁడగు రాముఁడు యుద్ధమునఁ జంపెననుట యెంతమాత్రము పొసఁగకున్నది. సమస్తయుద్ధోపకరణములు పూర్ణముగా నున్ననిన్ను యుద్ధాగ్రమున నెదిర్చి రాముఁడు జయించెననుట యిది రాముఁడే కేవలము మనుష్యుఁడై చేసిన కార్యముగా నాకు నమ్మకము గలుగలేదు. జనస్థానమున ననేకరాక్షసులతోఁ గూడిననీతమ్ముని ఖరుని వధించినపుడే యీరాముఁడు మనుష్యమాత్రుఁడు గాఁడని స్పష్టముగాఁ దెలిసెను. దేవతలకుఁగూడఁ బ్రవేశింప నలవి గానియీలంకానగరములోపలికి హనుమంతుఁడు నిర్భయముగ వచ్చినపుడే మేము రాముఁడు మనుష్యమాత్రుఁడుగా నుండఁడని సంశయించితిమి. భయంకరాకారులగు వానరులు, ఇమ్మహాసముద్రమునకు సేతువు కట్టినపుడే నేను రాముఁడు మనుష్యమాత్రుఁడు గాఁడని మనస్సునందు దలంచితిని. అట్లుగాదేని, యముఁడే, నిన్ను వధించుటకై యపరిమేయరూపలావణ్యము గలరామునిరూపంబుదాల్చి తానే నీమీఁదికి వచ్చియుండును. మహాబలశాలీ! దేవేంద్రుఁడువచ్చి నిన్నిట్లు గీడ్పఱచియుండునో. ఇదియు నొప్పదు. ఇంద్రుఁడు యుద్ధంబున నిన్నుఁ గన్నెత్తిచూచుటకుఁగూడ శక్తుఁడు గాఁడే. • [illegible] మహా[illegible]గలిగి, యెప్పుడు నునికియు,

---

• వ్యక్తమేష మహాయోగీ పరమాత్మా సనాతనః । అనాదిమధ్యనిధనో మహతః పరమో మహాన్ । తమసః పరమో ధాతా శంఖచక్రగదాధరః । శ్రీవత్సవక్షా నిత్యశ్రీరజయ్యశ్శాశ్వతో ధ్రువః' అని మూలము. విశేషార్థము:— విష్ణువు సర్వ[illegible] యనియు, రాముఁడట్టి విష్ణు

జన్మవృద్ధినాశములు లేమియు, తఱుఁగకుండుటయు, మాఱకుండుటయుఁ గలిమిచే నపక్షయాది షడ్వికారములు లేక, గొప్పవారగు నింద్రాదులకును గొప్పవాఁడయి బ్ర

వేయనియు శ్రీముఖముననే భగవంతుఁడగు వాల్మీకి వ్యాఖ్యానించుచున్నాఁడు. (వ్యక్తమేవః) స్పష్టముగా నితఁడు—పరిశేషమువలనను ప్రమాణముచేతను నిశ్చయింపఁబడిన రామాంతర్యామియగు నితఁడు, (మహాయోగీ) 'యోగస్సన్నహనోపాయధ్యానసంగతియుక్తిషు' అన్నట్లు మహాసన్నహనము గలవాఁడు—ఆశ్రితరక్షణసన్నాహముగలవాఁడనుట, (మహాయోగీ) యోగమనఁగా ఉపాయముఁగనుక, వివిధమై విచిత్రమగు జగత్తు నిర్మించు నుపాయమునం జతురుఁడు, (మహాయోగీ) యోగమనఁగా ధ్యానము అనఁగా సంకల్పముఁగనుక 'బహుస్యాం ప్రజాయేయ' 'పెక్కండ్రనయ్యెదను; ప్రజలను బుట్టించెదను' అని యిత్యాదులచేఁ జెప్పఁబడునట్లు మొట్టమొదట నొక్కఁడైయుండిన తాను పెక్కండ్రగునట్లు సంకల్పము చేసినవాఁడనుట, (మహాయోగీ) యోగమనఁగా యుక్తియుఁగనుక గాన శరణాగతరక్షణాదులందు పూర్వపక్షులచే చలింపఁజేయ నలవికాని యుక్తిగలవాఁడనుట. (పరమాత్మా) చేతనాచేతనములు శరీరముగాఁగలిగి వానియందెల్ల నాత్మయైయుండువాఁడు. అట్లు సమస్తశరీరములతో సంబంధించియున్నను వానిదోషములు తాఁకనివాఁడనుటకై, (సనాతనః) అన్నాఁడు. (అనాదిమధ్యనిధనః) ఆదిమధ్యాంతరహితుఁడు. (మహతః పరమో మహాన్) గొప్పవానికంటె మిక్కిలియు గొప్పవాఁడు. 'అణోరణీయాన్ మహతో మహీయాన్' ఇత్యాదులచేఁ జెప్పఁబడిన పరమమహత్త్వముగలవాఁడు. (తమసః పరమః) 'అక్షరాత్పరతః పరః' 'యస్మాత్ క్షరమతీతోఽహమక్షరాదపి చోత్తమః' అను శ్రుతిస్మృతులచే క్షరాక్షరములకంటె పరుఁడయినవాఁడు. (తమసః పరమః) 'ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్' అన్న పరమపదమును వసించువాఁడు. (ధాతా) భూతభవిష్యద్వర్తమానకాలములందును సకలజగత్తునకు నిర్మాతయైనవాఁడు. 'సూర్యాచన్ద్రమసౌ ధాతా యథాపూర్వమకల్పయత్' అను శ్రుతి. (ధాతా) స్థితికర్త. ఆస్థితియు జగత్తు వివిధములుగాఁ జేయుటచే అనేకరూపమునది. (ధాతా) ధరించువాఁడు, ప్రశాసనముచే లోకములు చెడకుండ ధరించువాఁడు. 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే' అని శ్రుతి. ఇట్లు కారణస్వరూపమును ఉపాస్యమగు వస్తువును, అందులకుపయుక్తములగు గుణములుఁ జెప్పఁబడినవి. ఇఁక దివ్యమంగళవిగ్రహయోగమును జెప్పుచున్నాఁడు. (శంఖచక్రగదాధరః) శంఖ... ఉపాస్యుఁడై యుండుట కనుగుణముగా శత్రువులవిరోధములను నివారించుటకును ... అనఁగా వారికి రూపుమాపుటకు సిద్ధముగా నాయుధధారియై యుండుట చెప్పఁబడినది. (శ్రీవత్సవక్షాః) శ్రీవత్సమను మచ్చను వక్షమునఁ గలవాఁడు. శ్రీవత్సకౌస్తుభాదులు చిహ్నములగుటచే ... విలక్షణుఁడగుట చెప్పఁబడినది. (నిత్యశ్రీః) లక్ష్మి నిత్యానపాయినియై యుండువాఁడు. లక్ష్మి యెప్పుడును దన్నెడఁబాయకుండువాఁడు.—ఇట శ్రీ నిత్యానపాయినియై యుండుననుటచే శ్రీ గలిగియున్న దివ్యవిగ్రహము నిత్యమే యగునని చెప్పఁబడినట్లగుచున్నది. స్వరూపము నిత్యమగుట సాధారణముగా నె ప్రాప్తమగుటచే, నిట విగ్రహనిత్యత్వమే తెలియనగును. శ్రీః జగన్మాతయగు శ్రీకిని నిత్యురాలని చెప్పఁబడినది కావచ్చును. శ్రీసంబంధమువలన మెఱుఁగుపెట్టఁబడిన తేజమును (అజయ్యః) అని చెప్పుచున్నాఁడు.—'అప్రమేయం హి తత్తేజః యస్య సా జనకాత్మజా' అనఁబడా చెప్పఁబడినది. (అజయ్యః) ఉపాసకులుతప్ప తక్కినవారికి జయింప నలవిగానివాఁడు. (అజయ్యః) 'అప్రధృష్యశ్చ సంగ్రామే సేంద్రైరపి సురాసురైః' దేవేంద్రునితోఁగూడిన సురాసురులకుంగూడ యుద్ధమునం దెదిరింపరానివాఁడు' అన్నట్లు జయింపనలవిగానివాఁడు (శాశ్వతః) మూఁడువిధములయిన పరిచ్ఛేదము ల

ష్టాదులకంటెను గొప్పదయి, ప్రాకృతమండలమున కవ్వల నప్రాకృతమగు వైకుంఠ
మున దివ్యవిగ్రహముతో వెలుగుచు సర్వదా భక్తుల రక్షించుటకు శంఖచక్రగదా
యుధములను ధరించి దక్షిణవక్షమున రక్తవర్ణమై మత్స్యాకారమయిన శ్రీవత్స
మను మచ్చగలిగి, లక్ష్మీదేవితో నెప్పుడు నెడబెకకూడి, యెట్టివారికిని జయింప
శక్యుండు గాకున్న యాపరమాత్ముడె యితడు. ఇది నిశ్చితము. 'ఇట్టిపరమాత్ముడీ
మానుషత్వాదులు నొందనేల' యందువా ? సత్యపరాక్రముడును మహాతేజస్సంప
న్నుండునగు విష్ణుదేవుడు సర్వలోకములకును నియామకుడై యనిష్టములం దొలం
గించి యిష్టములను బొందించు కర్తగావున తోడనే సమస్తలోకములకును హితము

లేనివాడు.—వికారశూన్యుడనుట, (ధ్రువః) కంపింపజేయదలవిగానివాడు, ఇట సహస్రనామ
పాఠమున 'అనాదినిధనో ధాతా' యనియు 'నిత్యశ్రీః' అనియు నుండుటంబట్టి ధాతయనుటయు
నిత్యశ్రీయనుటయు మూలపాఠమునకు జెల్లునని తెలియుచున్నది. ఉపశ్లోకము.

(మహాయోగీ) లోకరక్షణోపాయమును గురించి మహాయోగము అనగా గొప్పచింతగలవాడ
నుట, (పరమాత్మా) సమస్తజీవాత్మలకంటె నుత్కృష్టుడయినవాడు, పరమత్వమెట్లనగా 'సనా
తనః' ఇత్యాదులచే షడ్భావవికారములు లేవని చెప్పుచున్నాడు. అవ్వికారములు జీవాత్మకుగలవు.
అవిలేమిచే పరమాత్ముడనుట. (సనాతనః) సదా యునికిగలవాడు, (అనాదిమధ్యనిధనః) జన్మవృద్ధి
వినాశశూన్యుడు, (శాశ్వతః) అపక్షయములేనివాడు (ధ్రువః) పరిణామములేనివాడు. ఈవిశేషణ
ములచే జీవగతములయిన షడ్భావవికారములు లేమి చెప్పబడినవయ్యె. ఇవియే 'అపక్షయవినాశాభ్యాం
పరిణామర్ద్ధిజన్మభిః । వర్జితశ్శక్యతేవక్తుం యస్సదాస్తీతి కేవలమ్' అని విష్ణుపురాణమునం జెప్పబడి
నవి. పరమాత్మశబ్దార్థమును వివరించుచున్నాడు. (మహతః పరమోమహాన్) మహాన్ ఇంద్రాదులు.
వారికంటె మహాత్ములు బ్రహ్మాదులు. వారికంటె మహాత్ముడే 'పరమోమహాన్' అనబడినాడు.
స్థానవిశేషముచేతను పరమత్వమును జెప్పుచున్నాడు. (తమసః పరమః) ప్రాకృతమండలమునకు నవ్వ
లనప్రాకృతవైకుంఠమునందుండువాడు. 'ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్' 'ఆదిత్యవర్ణంతమసస్తుపారే'
అని శ్రుతి. సర్వత్రవ్యాపియయియుండువాడు పరమపదమనెడి యొక్కచోట నుండుననుటయెట్లు ?
అనగా, దివ్యవిగ్రహముతో నొక్కచోటనున్నాడనియు స్వరూపముచే సర్వత్రనున్నాడనియుం జెప్పు
చున్నాడు. (శంఖచక్రగదాధరః) శంఖచక్రగదలను ధరించువాడు. సదాశంఖచక్రములను ధరించు
టవలన ప్రయోజనమును జెప్పుచున్నాడు. (నారాయణోవసుడు.సర్వదా నాశ్రితుల రక్షించుకొఱకై
యాయుధములను ధరించుచున్నాడనుట. ఇదియే 'పాత్రు ప్రణతరక్షాయాం విళంబిమసహన్నివ । స
దాపంచాయుధీంబిభ్రత్ సరక్షతు రంగనాయకః' అని యభియుక్తులచేతను జెప్పబడినది. అతనిసర్వే
శ్వరత్వమును దెలుపుచిహ్నములను జెప్పుచున్నాడు. (శ్రీవత్సవక్షాః) శ్రీకరమైనవత్సమును, అనగా
రక్తవర్ణమై మత్స్యవిశేషాకారముగు వత్సమును వక్షఃప్రదేశమునగలవాడు, (జగద్రక్షణమున కుప
యుక్తమయిన పురుషకారసంబంధమును చెప్పుచున్నాడు. (నిత్యశ్రీః) నిత్యానపాయినియైన శ్రీగల
వాడు. ఇందే 'విష్ణోః శ్రీరనపాయినీ' అనబడినది. కావుననే (అజయ్యః) జయించుట కశక్యుడ
యినవాడు. ఈరాముడు ఇట్టిపరమాత్మయే యగును. (వ్యక్తం) ఇది నిశ్చితమని సంబంధము.

గోవిందరాజీయము.

సీతఁగోరి, తనవలన నీకుఁ జావులేకుండునట్టి వరమును బరిహరించుటకై మనుష్య
దేహమునుదాల్చి, వానరత్వమునొందిన సమస్తదేవతలును నన్నుఁ బరివేష్టింపఁగా సమ
స్తలోకవిరోధి వగునిన్ను నీరాక్షసపరివారమును వధించిపుచ్చినాఁడు. ఇది స్పష్టము.
నీవు మున్నింద్రియములను జయించి ముల్లోకములను జయించితివి. ఇప్పు డాయింద్రి
యాములు తమ్ము నీవు గెలిచినవైరమును దలఁచి నిన్ను జయించినవియున్నట్లు,
ఇంద్రియములకు లోనయినట్టివశ నొందితివి. 'రామునితోడ పగవలదు. సంధిగా
వింపుము' అని నే నెన్నిమార్లు చెప్పుచుండినను నీవు విననయితివే. అందులకు ఫల మి
పు డనుభవమునకు వచ్చినది. రాక్షసపుంగవా? నీ వేకారణము లేకయే సీతయందింత
యభిలాషనొందితివి. ఆ చెలువను గుఱించి నీవి ట్లభిలషించుట అయుక్తమే. దానంజేసి
నీయైశ్వర్యమును, నీబంధువులును నీవును నశించుటయే ఫలించినది. దుర్మతీ! అరుం
ధతికన్నను, రోహిణికన్నను, నధికురాలును పూజ్యురాలు నయినసీతాదేవిం జెఱప
ట్టితివే! ఇట్లు మిక్కిలి యనుచితము జేసితివి. 'అని పతివ్రత నొరి యేల నన్ను
సహింపలేకుండువా? ' నాథా! నీ పాపము యున్నన్నుఁ దక్కుఁగాఁ దలఁ
చితివే! కాని నీవు భూదేవికి భూదేవియై మిక్కిలియోర్పుగలిగి, లక్ష్మికి లక్ష్మియుం
బోలె సర్వసంపదధికురాలై భర్తయందు మిక్కిలియు మక్కువగల పతివ్రతామణి
యై సర్వాంగసుందరి యైనకల్యాణి నాసీతాదేవిని విజనంబగునడవియం దుండున
పుడు నిర్మూలించిన వానిని మాయమునఁ గపటమునప్పు డీసిగొనిపచ్చి యా మిథిలరాజ
కుమారితో సంగమింపవలెనన్న కోర్కె తీరకయే యాపతివ్రత తపఃప్రభావముచే
దగ్ధుఁడవయితివి ఇది నిశ్చయము నన్నుఁ జెన్నమయుముల మారీతిను నీవట్లు చెఱదెచ్చిన
పుడే దగ్ధుఁడవు కావలసినయుండఁగా నిట్లు కాకపోయితివి గాన నీవుమిక్కిలియు మా
హాత్మ్యముగలవాఁడవు తమహాత్మ్యము నుట్టియే. నీకు నింద్రుఁడు అగ్నిమొదలగు
దేవతలందఱును భయపడువారైరి. ఆ భీతివలన వారు నీవు చేసినపనులకు ఫల
ముగా నిన్ను దహింపకపోయిరి పాపాత్ముఁడు చేసిన పాపము ఫలమునుముఁ బ్రాప్తించి
నపుడు, తాను గావించినపాపకృత్యములకు ఘోరమగుఫలమును నవశ్య మనుభ
వించును ఇందుల కెంతమాత్రము సందియము లేదు. మంచిచేసినవానికి మంచియే
కలుగును. చెడ్డ చేసినవానికి చెడ్డయే కలుగును. విభీషణుఁడు రామాశ్రయమున
ముక మంచిచేసినాఁడుగాన సుఖమునొందెను. నీవు పాపము చేసితివి గావున నిట్టి
దుఃఖమునొందితివి. ఆసీతకంటెను రూపమున మిక్కిలిచక్కనయిన స్త్రీలు నీకు వేఱు
చక్కనన్నుగలరు. అయినను నీవు మన్మథునిబారింజిక్కి యాసీతం జూచి మోహితుఁ
డ వయితివిగావున, నీకది తెలియకపోయినది. సీత, కులమునందును, రూపమునందును,
విద్యాసామర్థ్యమునందును, నాకన్న నెక్కుడుగాదు. తక్కువయును గాదు. అయినను
నీవు మోహమునొందియుండుటవలన నిది తెలియకపోయెను. ఎట్లుగాని, యేప్రాణి
కినేని, నిమిత్తములేక మృత్యువుగలుగదు. అట్లే నీకు సీతందెచ్చుటయే కారణముగా

నిదే మృత్యువు గలిగినది. నీవు దూరమునుండి యాబిడను దెచ్చితివి; కాన దూరమునను
డి నీవే పోయి మృత్యువును దెచ్చుకొన్నట్లయినది. సీత యిఁక శోకముఁ బాసి రామునితోఁ
గూడ సుఖముగా విహరింపఁగలదు. అల్పపుణ్య నగు నేనుమాత్ర మిట్లు భయంక
ర మయిన దుఃఖసముద్రమునం బడిన దాన నయితిని. వీరా! నేను చిత్రములగు పుష్ప
మాలికలను వస్త్రములను ధరించి నీతోఁ గూడి, యెనలేనిసిరి దళుకొత్త, ఆసిరి
పెంపునకు ననురూపమయిన విమానమునెక్కి, కైలాసమునందును మందరపర్వత
మును మేరుగిరియందును చైత్రరథవనమునందును, దేవతల యుద్యానము లన్నిం
టియందును, నిచ్చలు విహరించి నానావిధము లయిన యయ్యా దేశములం జూచుచు
సుఖ మనుభవించుచుంటి నే. అట్టి నే నిపుడు, నీవు హతుఁడగుటవలన, కామోపభోగ
ములన్నిటిని దూలినదాన నయితిని! అట్టి సమస్తభోగముల ననుభవించుచుండినట్టి
నేనే యిపుడిట్లు భోగములపేకే తెలియని సాధారణమైన యితరస్త్రీవంటిదాన నయి
తిని. కాన యిసీ! రాజులసంపదలు చంచలములు. అవి పాడయిపోవుఁగాక. రాజా!
సుకుమారమై సోగ నయినకనుబొమలు కలిగి, నిద్దపుచర్మముతోఁ గూడి, నిక్కు
గలముక్కుచే నీటుకులుకుచు, ప్రభయందుఁ జంద్రునికిని, సౌందర్యమందు పద్మ
మునకును, తేజమునందు సూర్యునికిని సాటియై, పర్వతశిఖరమువంటి కిరీటము
చే తళతళమెఱయుచు, ఎఱ్ఱనిపెదవులును తళతళలాడుకుండలములును దులకించు
నీముఖము, మున్ను పానభూములయందు, మత్తుచే కలఁగి తిరుగుచున్న కన్నులతో
నొప్పుచు, పలువిధములయిన పూదండలు దాల్చి, సొబగై, సొంపారు చిఱునవ్వు
గులుకుపలుకు లాడుచు, శుభంబై యుండునే! అట్టి నీయీముఖమే యిపుడు, రామబా
ణములచే భిన్నమై నెత్తురు వెల్లువలఁదోఁగి, మెదడును మస్తిష్కమును నెఱయఁజెదరి,
రథంపుదుమ్ములను బ్రుంగి, యెంతమాత్రము నా ప్రభూ! ప్రకాశింపకున్నది. అయ్యో!
నీవు మృతుండవయి నేను ముండమోపవలసినదశ సంప్రాప్తమయినదే. ఇట్టియవస్థ
వచ్చునని మూఢురాల నగునాకు ముందెప్పుడును దోఁచినది కాదు. నాతండ్రి మ
యుఁడు దానవరాజు. నాభర్త రాక్షసనాథుఁడు. నాకొడు కింద్రజిత్తు దేవేంద్రుని
గెలిచిన యుక్కుఁడని యని మిక్కిలియుఁ గర్వముగానక విఱ్ఱవీఁగుచుంటినే. నాకు
రక్షించుటకై యయియున్న నాతండ్రి పెనిమిటి కొడుకులు మొదలయినవారలు, మత్తి
ల్లిన శత్రువులంగూడ వీఁచమడంచు మహాశూరులనియు బహుయుద్ధములందు నడి
వన్న బలపరాక్రమములు గలవారనియు, వారి కెవ్వరివలనను భయముగలుగనేరదని
యు గట్టిగా నమ్మియుంటినే. తుద కిట్లయ్యెనా? రాక్షసతిలకా! అట్లు ప్రసిద్ధులై
యిటువంటిప్రభావము గలిగియుండినమీకు, నిదివఱ కెన్నఁడు నిట్లు గలుగునని తెలం
పనియిట్టిభయము ఒక మనుష్యనిమాత్రునివలన నెట్లు గలిగెనో. ఆశ్చర్యముగా ను
న్నదే! రాజా! నీమేను నిగ్గుగలయింద్రనీలమువలె నీలమై, పొడవయినపర్వతమువలె
నునువై, శ్రీవత్సపుగుఱుతు వైడూర్యమయము లయిననందిటిపురులు, ముత్తెపు

హారములు పుష్పమాలికలు మొదలగువానిచే నుజ్జ్వలమై విహారసమయములందు మఱింతరమణీయమై, యుద్ధభూములందు వీరోత్సాహంబున నిమిక్కిలిగా మెఱయుచు, మెఱపులచే మేఘంబునుంబోలె నాభరణకాంతులచే నెంతయు వెలుంగుచుండునే. అట్టిశరీరమె యిపుడు, తీక్ష్ణము లయినవెక్కు బాణము లంతటను నెరసి యుండుటంజేసి యంటుటకేనియు నశక్యమై యెంతమాత్రమును గౌఁగిలించుకొన నలవిగాకున్నదే. మఱియు నిది, యేదుపంది మేన ముండ్లు దట్టముగానుండునట్లు, నెఱఁకులందు చక్కఁగాఁడి గీలుకొని యున్నబాణము లెడతెఱపి లేకుండునట్లు దట్టముగానుండ, నరములుముళ్లు బిట్టుగాత్రెగి, కపిలవర్ణమైయుండియు నెత్తుట మిక్కిలి యునుజొత్తిల్లుటచే దానివలె నెఱ్ఱనివన్నెగలిగి, నేలంబడి,వజ్రాయుధపుప్రేటునఁ గొట్టువడి నేలంగూలిన పర్వతమువలెనున్నది. అయ్యో ! నీవు మృతుఁడవయినది స్వప్నమే. స్వప్నమనుట సత్యమే. నీవంటిశూరుని రాముఁ డెట్లు చంపఁగలిగెను.మృత్యువుచేతఁ జచ్చితివందువా? నీవు మృత్యువునకుఁగూడ మృత్యువవే ! మృత్యువుబారికి నెట్లు చిక్కితివి. కాఁబట్టి నీవు మృతుఁడవగుట స్వప్నమే. ముల్లోకములందలి రత్నములనెల్ల ననుభవించుచు, ముల్లోకములకును పెనుభయముగలిగించుచు,సమస్తలోకపాలురను జయించి కైలాసాచలమునూఁచి శివుని గ్రిక్కదల్చి, బలగర్వితులను నడంచి, పరాక్రమము దశదిశలం బ్రకటించి, లోకంబులనెల్ల కలంచి వలంచి,సమస్తభూతములను సింహనాదములఁ గుయ్యో మొఱ్ఱో యని కూపెట్టించి, వీర్యము పెంపున శత్రువులు దాఁకొన్నపుడు సరకుసేయక గర్వోక్తులాడుచు, భయంకరకర్మలగు తనసైనికులను భృత్యవర్గములను నావకలు పారయకుండఁ గాచుచు, వేలకొలఁదిని మేటిదానవవీరులను యక్షులనుజంపి నివాతకవచులను భయమున తనకోడి మిత్రులగునట్లు గావించుకొని, ముల్లోకములకును నియామకుఁడై, పెక్కుయజ్ఞములకు విఘ్నములు గావించి, స్వజనముల నాదరమునఁ బ్రోచి, ధర్మపుమర్యాదలను ద్రెంచి, యుద్ధంబునఁ బెక్కుమాయలంబన్నుచు, సర్వస్థలములనుండి దేవకన్యలను అసురకన్యలను మనుష్యకన్యలను బలిమిం గొనివచ్చి, శత్రువులవధించి వారి స్త్రీలకు శోకము నొసంగుచు స్వజనంబులఁ జక్కఁగానడపుచు లంకాద్వీపము నేలుచు, తనశిరస్సుల నగ్నియందు వేల్చుట మొదలగు భయంకరకర్మములంగావించి, మాకందఱకును గామభోగంబుల నవ్వారిగా నొడఁగూర్చుచు, రథకశిరోమణివై యేతాదృశప్రభావసంపన్నుఁ డయిన నాప్రియుఁడు నాప్రాణేశ్వరుఁడు రామునిచే హతుఁడై పడియుండుటనుజూచియు,నెని మిటిని బాసి యింకను దేహమును బెట్టుకొనియున్నాను; కాన నేను వజ్రశిలాశకలను గాని వేఱుగాదు. రాక్షసేశ్వరా ! నీవు మిక్కిలియు వెల పొడుగయిన శయ్యలందుఁ బరుండియుండువే ! ఇపు డిచట దేహమంతయు దుమ్ముల బ్రుంగి యొఱ్ఱనగునట్లు నేలపయిని బరుండియున్నావేల? నాకొడుకు నింద్రజిత్తును యుద్ధమున లక్ష్మణుఁడు వధించినపుడె, నేను వేండ్రముగా దుఃఖమునఁ గొట్టువడి క్రుంగితిని. ఇపు డేల నీవు హ

కుఁడవగుటచే మొదలే కూల్పఁబడితిని; కాన బ్రతుకుటలేదు. నీవు జీవించియుండి
నచో నాబంధువులు హతులయిరని నాకు దుఃఖములేదు. నానాథుఁడవు, నీవు
నన్నుఁ బాసిపోయితివి గావుననే, యిఁకఁ గలంతకాలము కామభోగములు వదలి
దుఃఖము ననుభవించుచుండఁగలను. రాజా ! ఎవ్వరికిని బొంద నలవిగానిబహు
దూర మయినస్థానమునకుఁ బోయితివి. (పోవనున్నావు.) దుఃఖార్తనగు నన్నుఁ
గూడఁ గొనిపొమ్ము. నిన్నువదలి నే నెంతమాత్రము జీవింపఁజాలను. నీ విట్లు
మిక్కిలియు దుఃఖించుచును మాటిమాటికి పలవించి పలవించి సోలియున్న
దీనురాలిని భాగ్యహీనురాలిని నన్ను, నిచటనే యొంటి దిగవిడిచి పోఁగోరితివేల?
ఇదితగునా? పోనీ. నాకు బదులు పలుకనయినను బలుకవచ్చునుగదా. అదిగూడ పలు
కవేమి? ప్రభూ ! ముసుఁగు లేక నగరద్వారము వెడలి యిచటికి కాలినడకవచ్చిన
నన్నుఁజూచి కోపపడినాఁడవు కావేమొ. అట్లేల కోపపడకున్నావు? భార్యలయం
దు మిక్కిలియు మక్కువగలవాఁడవు. కాన నీభార్యల లందఱును, తెరయోలంపుము
సుంగులు విడిచి,యంతఃపురము వెలువడి యిదె వచ్చియున్నారు చూడుము. చూచి
వారలను కోపింపవేల? నీకు క్రీడలయం దెల్ల సహాయులుగా నుండినయీభార్యాజను
లందఱు ని ట్లనాథలై పనివి పనివి పలవించుచున్నారే ! వీరల నూఱడింపను నూ
ఱడింపవు. మిక్కిలియు మన్నింపను మన్నింపవు. ఇదేమి? రాజా! పతివ్రతలును ధర్మ
పరాయణలును గురుశుశ్రూషాతత్పరలునగు కులస్త్రీలను నీవు మునుపు పెక్కం
డ్రను, వారిపతులను జంపి విధవలం జేసితివే. వా రెల్ల శోకంబునం బురపురఁబొక్కుచు
నిన్ను శపించుటవలన నీ విట్లు శత్రులబారికిం జిక్కితివి. లేకున్నఁజిక్కుదువా? నీచే
నట్లు పరిభవమునొందిన యాకులాంగనలు, తమభర్తలను నీవు వధించుకాలమున
ని న్నేమిశపించిరో యాదులకు ఫలమిపుడు ప్రాప్తమయినది. రాజా ! 'పతివ్రతలకు
కన్నీళ్లు కారణములేక యూరకె నేలంబడవు. అవిపడునేని యేదయిన ననర్థముఁ జేసి
యేతీఱును.' అని లోకమునందు జనులు తఱచుగా వాడెడి యీనానుడి, నీవిషయ
మున సత్యమైయైనది. రాజా ! తేజముచే ముల్లోకముల నాక్రమించి మహాశూరా
గ్రణి వని విఖ్యాతిఁగుమందు నీవు, నీచమయిన యీస్త్రీచౌర్యము నెట్లుదా చేసితివి?
నీవు కపటోపాయమున మాయామృగమును బంచి రాముని నాశ్రమమునుండి
తొలఁగఁదీయునట్లు గావించి, రామునిపత్నిని సీతను దెచ్చితివే. దీన నీకయి
నదేమి ? నీ పిఱికితనమున కిది యొకగుఱుతయినది. అయినను నీవు యుద్ధమున
నొకప్పుడుగాని పిఱికితనము చూపినట్లు, నేనెఱుఁగను. అట్టిధైర్యప్రకృతి వగునీవు
భాగ్యము తలక్రిందగుటవలన సీతను దొంగిలితెచ్చినట్టి పిఱికివగుట నీకు వినాశము
మూదిరినందులకు లక్షణమేకాని వేఱుగాదు. భూతభవిష్యత్కాలార్థములం దెలిసి, వర్త
మానార్థమునందును ప్రాజ్ఞుఁడయి, సత్యవాదియు మహాభాగుండు నగునాపిన్నమ
ఱంది విభీషణుఁడు నీవు సీతను దెచ్చుటఁజూచి కొంతసేపుచింతించి నిట్టూర్పునిగిడించి

నాతో నేమిచెప్పెనో యాచొప్పుననే యిపుడు నీకామక్రోధములచేఁ బ్రసక్తించినవ్య
సనమున సమస్తరాక్షసముఖ్యులకును వినాశ మిదే దాపరించినదయ్యె. సమస్తమును
వేరుతోఁగూడ నాశముసేయునట్టి యీమహానర్థము నీకొఱకై యుద్భవిల్లినది.
(నీవలననే కలిగినది). నీవే యీరాక్షసకులమునంతయు దిక్కుమాలినదానిని గావిం
చితివి. బలపౌరుషములం బ్రఖ్యాతిగాంచిన మహాశూరుండగునీవు యుద్ధమున మృతి
నొందుటకు నేను దుఃఖింపవలసినది లేదు. అయినను, ఆఁడుదాననగుటం జేసి, నాబుద్ధి
నిలువక యిట్లు దైన్యమునం దడఁబడుచున్నది. నీపుణ్యమును పాపమునుం దీసికొని
నీకుఁ బొందఁదగుగతిని బొందితివి. కాన నిన్నుగుఱించి దుఃఖింప నక్కఱలేదు. కాని
నిన్నెడఁబాసినందులకు దుఃఖము పట్టఁగూడ లేదుగాన నన్నుగుఱించియే దుఃఖించుచు
న్నాను. అనఘా! నీమిత్రులు నీహితముగోరి చెప్పినమాటను వినవయితివి. వారిమా
ట యటుండనీ. నీతమ్ములు నీకు మిక్కిలియు నూఱిపోసిన హితమునయినను వినఁగూ
డదా ? అదియును వినవయితివి. విభీషణుఁడు, యుక్తియుక్తముగాను ప్రయోజనక
రముగాను, శాస్త్రోక్తప్రకారముననుహితమయినమాటను సాంత్వనపూర్వకముగా
చెప్పినను నీవు 'దాయాదివి నావ్యసనమునే కోరుదువు' అని యిట్టిహేతువు లేఫ్రా
చెప్పి దానిని చేకొనవయితివి. అపుడు మారీచుఁడును కుంభకర్ణుఁడును * నాతండ్రి మ
యుఁడును జెప్పినవచనములను నీవు వీర్యంబున మత్తిల్లియుండుటచే వినవయితివి.
దానికి నిటువంటిఫల మిదే ప్రాప్తించినది. ఏమిచేయవచ్చును. నీలమేఘమునుబోలె
చూపట్టుచు, పచ్చనిపట్టముగట్టి సొగసయినబాహుపురులం దులకించుచూదువే !
ఇట్లు నెత్తుటం దోఁగి కాలుసేతులుచాఁచి నిద్రించినట్లు పడియున్నావేమి. నేనిట్లు దుః
ఖమునం బొక్కుచున్నను మాఱుపలుకవేమి ? మహాపరాక్రమశాలియు సమర్థుం
డునై, యుద్ధంబున వెన్నుఁజూపకుండు మాల్యవంతుని (లేక సుమాలి) దౌహిత్రుఁ
డవు (దౌహిత్రుని) నన్నుఁ గన్నెత్తియుఁ జూడవేమి? నీవుపడుటం జేసి భయమునాలి
సూర్యకిరణములిపుడు లంకను నిరం ప్రవేశించినవి. ఇట్లు క్రొత్తగా నవమానము
వచ్చినపుడు పడియున్నావేమి ? లెమ్ములెమ్ము. నీవు యుద్ధంబున శత్రువులను రూ
పుమాపుటకు ముఖ్యసాధనమై, సూర్యునివలె ధగధగ మెఱయుచు, నీచేతి నిత్యమును
బూజలందుచు, పోరం బగతురఁ గూలనడుచున్నదై కాంచనజాలాలంకృతమై, యింద్రు
నివజ్రాయుధమునుబోలె వెలయుచున్న నీయనుపగుదియు, రామబాణములచే వేయి
దుసియలుగా ఖండింపఁబడి యిపుడు నేలంబడియున్నది. నీవు ప్రియురాలింబోలె
యుద్ధభూమిని కౌఁగిలించుకొని పరుండియున్నావే. ప్రియురాలుగానిదానివలె నన్ను
మాత్రము విడిచి నాతోఁబలుక నొల్లకున్నావేల? నీవు మరణమునొందినపిమ్మటను,
నాయీహృదయము దుఃఖమునం బీడితమై వేయివ్రక్కలుగాఁ బగులకున్నదే. ఇసీ!

* దీనిచే మయుఁడుగూడ హితముపదేశించినట్లు తెలియుచున్నది. ఇట 'మమాగుః' అనుటకు మాల్యవంతుఁడని మహేశ్వరతీర్థులు.

యిట్టి కఠినురాలను బాడయిపోవుదునుగాక!" యని విలపించెను. రాణి మండోదరి, యివ్విధమున కన్నులంగవకన్నీళ్లు కలంగంబాఱ, విలపించుచునే యుండి పతియందలి మిక్కుటపునెయ్యమున హృదయము కరంగియుండుటచే దుఃఖముపట్టంజాలక మూర్ఛనొందెను. మండోదరి యిట్లు దుఃఖమునస్రుక్కి మూర్ఛిలి, నీలవర్ణముయు నెత్తుటం దోఁగియున్న రావణునివక్షమునందుఁ బడినదై, సంజకెంజాయచే నొప్పాఱిన నల్లనిమేఘమునందు వెలుంగుచున్న క్రొమ్మెఱుంగుఁదీఁగవలెఁ బ్రకాశించెను. అట్లు మండోదరి రోదనముసేయుచు మూర్ఛిలి పతివక్షమునఁ బడఁగా, ఆసవతులు మిక్కిలియుఁ దొందరపడివచ్చి తామును మిక్కిలియు రోదనముసేయుచు నాబిడను లేవనెత్తి 'దేవీ! రాజులసంపదలు చంచలమని నీకుఁ జక్కఁగాఁ దెలిసియేయున్నది. మఱియు, బాల్యము కౌమారము యౌవనము వార్ధకము మరణము మొదలుగా వేఱువేఱవస్థలు పెక్కులుగలిగి మాఱుచునేయుండుటచే లోకులస్థితిగూడ స్థిరము గాదని లెస్సగా నెఱుంగనే నెఱుంగుదువే. ఇందులకు వగవనేల?' అని యాశ్వాసించిరి. ఇట్లు సవతు లూఱడించుచుండఁగా, అమ్మండోదరి, నిక్కంగల చన్నుగుబ్బల కాలువలుగట్టు నశ్రుజలములం దడుపుచు, మహాధ్వనితో రోదనముచేసెను. ఇట్లు వారు రోదనముసేయుచుండఁగా రాముఁడు విభీషణునిఁ జూచి 'ఈ స్త్రీలనందఱను పురమునకు మరలించి యన్నకు నుత్తరక్రియలుగావింపుము' అనెను. అంత ధర్మజ్ఞుండగువిభీషణుఁడు, రాముఁడు చెప్పినవాక్యమును విని, మునుపు రావణున కుత్తరక్రియలు చేసెదనని తాను చెప్పఁగా రాముఁ డంగీకరించుటను తనబుద్ధి నాలోచించి తనమాటను శ్రేయము లేక యాఁ ట్లు చెప్పెనో యేమో యతఁడే యనుజ్ఞ చేయునేని యప్పటికే చేయుదునుగాని మఱొకవిధమునఁ జేయనని యతనినే యనువర్తించుకొఱకై వినయంబున ధర్మార్థయుక్తంబగు వచనమున నతనితో 'ఈరావణుఁడు ధర్మమును వ్రతములను వదలినవాఁడు, క్రూరుఁడు, ప్రాణిహింసకుఁడు, అసత్యవాది, మఱియుఁ బరస్త్రీగమనము సేయువాఁడు. ఇట్టివానికి సంస్కారముసేయుటకు నేనర్హుఁడనుగాను. ఈరావణుఁడు నాకు తోఁబుట్టువు రూపువాల్చిన శత్రువేకాని వేఱుగాదు. మఱియు సమస్తప్రాణులకును కీడుసేయుటయందే యాసక్తుఁడు. కాన నాకుఁ బెద్దయని పూజింపవలసినవాఁ డయినను, ఈదోషములంబట్టి యెంతమాత్రము పూజకర్హుఁడుగాఁడు. నేను అన్నకు సంస్కారమును గావింపనందున భూమియందు మహాజనులు, నన్ను క్రూరుఁడని యుచ్చకొలఁదిని చెప్పినను చెప్పుదురు. అయిన నితఁడు గావించినదోషములను విందు రేని, 'విభీషణుఁడు రావణునికి సంస్కారము చేయకున్నను మంచిపనియే చేసినాఁడు' అని మరల వారలు చెప్పఁగలరు'' అనెను. మాటలందు నిపుణుఁడును ధార్మికులలో నుత్తముండునగు రాముఁడు విభీషణుఁ డట్లుచెప్పినదివిని, అనంతుష్టి మిక్కిలియుం జెంది, వాక్యసమర్థుం డగునా విభీషణునితో "రాక్షసేశ్వరా! నీవు నాకు ప్రియము చేయవలసినవాఁడవు. మఱియు నీ మహిమవలననే నా కీజయ

ము కలిగినదిగావున నేనవశ్యము నీకు హితమునే చెప్పవలసినవాఁడను. రావణునిసంస్కారము నాకుఁ బ్రియమైనది. నీకును హితమైనది. కాన దానిని జేయుము. ఈ రావణుఁడు, అధర్మమును అసత్యమును గలవాఁడనుట వాస్తవమే. దోషియయినను గుణములు పెక్కులుగలవాఁడు. మిక్కిలియు తేజస్వియు బలవంతుఁడునై యెప్పుడును యుద్ధములం బరాజయమునొందని మహాశూరుండునై యున్నాఁడు ఇతఁడు దేవేంద్రుఁడు మొదలయిన దేవతలవలనను బరాజయమునొందఁడని వినుచున్నాము. మఱియు నితఁడు మహాత్ముఁడు బలసంపన్నుఁడు; సమస్తలోకంబులకు రోదనముగలిగించుటచే రావణుం డనఁబడినవాఁడు. 'గుణములు పెక్కులుండినను నీకు వైరియగువాని నెట్లు సంస్కరింపవచ్చు' నందువా? చావకుండునంతవఱకే యన్ని వైరములు. చచ్చినపిదప వైరములు పెట్టుకొనఁదగవు. ఇదిగాక మనపనియు నెఱవేఱినది. కాన యితని కుత్తరక్రియలు గావింపుము. ఇఁక నీకితఁ డెట్లు బంధువో యట్లె నాకును బంధువు గాని వేఱుగాఁడు. నీవలెనే యితఁడును నాకు బంధుఁడు. విభీషణా! నీకు ధర్మములన్నియుఁ దెలిసినవే. కనుక, రావణుఁడు నీచేతులారఁ శాస్త్రోక్తప్రకారమున సంస్కారమును బొందుటకుఁ దగినవాఁడే. అట్లు పాపకారి యగువానికిని సంస్కారము చేసినాఁడని నీకుఁ గీర్తియు రాఁగలదు" అనెను. రాముఁడు చెప్పినదివిని, విభీషణుఁడు స్త్రీలనెల్లఁ బంపివైచి రావణునకు వేగిరపడి యజ్ఞశీలునకుఁ దగురీతిని సంస్కారము గావించువాఁడయ్యెను. అంత ఋత్విజులు, పద్మకము పట్టివేళ్లు మొదలగు గంధద్రవ్యములతోఁగూడ చందనకాష్ఠములచే చితిని పేర్చి, దానిపయిని దెల్లనివెంత్రుకలజింకచర్మమును బఱచి, వేదోక్తమయిన ప్రక్రియచే రావణుని నందుఁ బేర్చిరి. అట్లు చితిం బేర్చియైనపిదప రాక్షసరాజగు రావణునకు వేదవిహితమగు సంస్కారము జరుపఁబడెను. అప్పు డా రాక్షసేశ్వరునకు పితృమేధసంస్కారము క్రమముచొప్పున జరిపిరి. అది యెట్లన, ఋత్విజులు చితికి నాగ్నేయభాగమున వేదిని గల్పించి, యందు పడమట గార్హపత్యమును దూర్పున నాహవనీయమును, దక్షిణమున దక్షిణాగ్నిని నిట్లుయథాస్థానంబులఁ ద్రేతాగ్నులను స్థాపించిరి. అంతఁ బెరుఁగుతోఁగలిసినయాజ్యము నిండియున్నహోమపాత్రము నందఱును ప్రతిపత్తికై చితియందుంచిరి. కర్మవిదు లగురావణుని ఋత్విజులు రావణునిపాదములయందు సోమరాజం దెచ్చుశకటమును, తొడలనడుమ యజ్ఞాగ్రము వహించుపోలును సమస్తములయిన దారుపాత్రములను అరణిని ఉత్తరారణిని రోఁకలిని నితరములగు స్థాలిమొదలగువానిని, యథాస్థానములనుంచి, వేదములందును మహర్షిప్రోక్తములయిన స్మృతులయందును విధింపఁబడిన విధానమున నాచితికి సమీపమున పవిత్రమగు ఛాగపశువును వధించి హోమముగావించి * పయిఁకప్పులను నేతితోఁదడిపి రాక్షసరాజగు రావణుని

* ఇందులకు 'పరిస్తరణికాం రాజ్ఞో ఘృతాక్తాంసమవేశయన్' అనిమూలము. మహేశ్వరతీర్థులు 'అనుస్తరణికాంరాజ్ఞో ఘృతాక్తాం' అనిపాఠమంగ్రహించి 'అనుస్తరణి' యనఁగా రాజగవి గా

పయి వైచిరి. అప్పు డారాక్షసులు విభీషణసహితులై, మనంబులు విన్ననై యుండ, రావణుని గంధమాల్యముల చేతను పలువిధములయిన వస్త్రముల చేతను నలంకరించి, ముఖములం గన్నీళ్లు దొరఁగుచుండ, నపుడు చితిపయిని బేలాలు చల్లిరి. అంత విభీషణుఁడు మంత్రయుక్తముగా రావణునకు నగ్ని నొసంగెను. అవ్విభీషణుఁడు స్నానముగావించి తడిపస్త్రముతో భూమియందు గఱికలను నువ్వులను నీళ్లనునుంచి యందుఁ బ్రేతావాహనము చేసి, రావణున కుదకదానము గావించి తలవంచి నమస్కారము చేసి, యారావణస్త్రీలను పట్టణమునకుఁ బొండని పలుమఱు సాంత్వవచనముల చెప్పి వారలను పట్టణమునకుం గొనిపోయెను. వారలందఱును నపుడు పట్టణముం బ్రవేశించిరి. ఆరాక్షసస్త్రీలందఱును బట్టణమును బ్రవేశించిన పిదప, విభీషణుఁడు రాముని యొద్దకువచ్చి యతని పార్శ్వమున వినయయుక్తుండై నిలిచి కొలిచియుండెను. రాముండును నట్లు శత్రువును జంపి, వృత్రాసురునిఁ జంపిన యింద్రునివలె వెలుంగుచు సైన్యములును సుగ్రీవుండును లక్ష్మణుండును బలసి కొలువ మిక్కిలి హర్షము నొందిన వాఁడయ్యె. ఇది నూటపదునాలుగవ సర్గము.

{ రామనియోగమునఁ లక్ష్మణుఁడు లంకయందు విభీషణునకు రావణసింహాసనమునఁ బట్టాభిషేకము సేయుట; విభీషణుఁడు పట్టాభిషిక్తుఁడై ప్రజలను సంతోషపఱిచి మరల రాముని సన్నిధికి వచ్చుట; రాముఁడు సీతకుఁ దనవిజయము దెలుపుటకై హనుమంతునిఁ బంపుట. }

అంత యుద్ధమును జూడవచ్చిన యాదేవతలును గంధర్వులును, దానవులును రావణునివధమును జూచి తమతమవిమానముల నెక్కి మేలయినముచ్చట లాడుకొనుచు తమతమ నెలవులకుం బోయిరి. అమ్మహాభాగులు, హర్షయుక్తులై భయంకరమయిన రావణవధమును, రామునిపరాక్రమమును, వానరులు గావించిన మహాయుద్ధమును, సుగ్రీవుని మంత్రమును, లక్ష్మణునకు రామునందుఁగల యనురాగమును, వతనిపరాక్రమమును, నట్టి సుపుత్రులఁ బడసిన సుమిత్రసౌభాగ్యంబును ముచ్చటలాడుకొనుచు తమవచ్చినదారిం బోయిరి. మహానుభావుం డగు రాముఁడు మాతలిని మిక్కిలియు గౌరవించి దేవేంద్రుఁడు పంపినదియు నగ్నివలె ధగధగ వెలుఁగుచున్నదియు నగుదివ్యరథమును గొనిపొమ్మని యనుజ్ఞ యిచ్చెను. ఇంద్రసారథియగు మాతలియు రామునను జ్ఞ నొంది యాదివ్యరథము నెక్కి దేవలోకమునకుం బోయెను. దేవతాసారథులలో మేటియగు నమ్మాతలి స్వర్గలోకమునకుఁ బోయినపిదప రాముఁ

న రాజగదిని జంపి దానిదర్శనముచే రామునకుఁ గిప్పదని యర్థము నేసి యిందులకు 'యథామృతాయా మస్తరణం భ్వాన్తి' అను శ్రుతిని ప్రమాణీకరించియున్నారు.

డింత విజయమును సుగ్రీవుని సాహాయ్యంబునం గలిగినదిగావున పరమసంతుష్టుండై యతనిని గౌఁగిలించుకొనెను. అతం డిట్లు సుగ్రీవునిఁ గౌఁగిలించుకొని గారవించి లక్ష్మణుఁడు శిబిరమునకుఁ బోదమని ప్రేరింప, వానరోత్తములపూజ లందుచు శిబిరమునకుఁ బోయెను. రాముఁ డపుడు, తనసమీపమున తేజంబు మిక్కిలియు దీపింపనున్న సత్త్వసంపన్నుని సుమిత్రాపుత్త్రుఁ డగులక్ష్మణునిం జూచి *'సౌమ్యా! నాయందనురక్తియు భక్తియుం గలిగి నాకుపకారము గావించినయావిభీషణునకు ముందు లంకకుఁబోయి పట్టాభిషేకము గావింపుము. 'సౌమ్యా! రావణునితమ్ముఁడగు నీ విభీషణుఁడు లంకయందు పట్టాభిషిక్తుఁడగుటను జూడం గందునేని యిదియె నాదు ముఖ్యమయినకోరిక' అనెను. మహాత్ముఁడగురాముఁ డట్లు చెప్పఁగా లక్ష్మణుఁడు వల్లెయని మిక్కిలి సంతోషమున బంగారుకలశముల రావించెను. లక్ష్మణుఁడు సువర్ణకలశములను మేటివానరముఖ్యులవశమున నిచ్చి సముద్రజలములను దెచ్చుటకు మనోవేగముగల మహాబలులగు వానరుల నియోగించెను. అట్లు లక్ష్మణుఁ డాజ్ఞాపించుటంజేసి మహాబలవంతులును వానరోత్తములు నగునవ్వానరులు నచటనుండి శీఘ్రముగాఁ బోయి సముద్రములనుండి జలంబులఁ గొనికొనివచ్చిరి. అంత లక్ష్మణుఁడు విభీషణుని సింహాసనమునం గూర్చుండఁబెట్టి ఒకకలశ మెత్తి దానిచే నతని కభిషేకముగావించెను. ధర్మాత్ముండగు నాలక్ష్మణుఁడు రామునియాజ్ఞవలన, లంకాపురిమున మిత్రగణపరివేష్టితుఁడయి యున్న ధర్మాత్మునకు విభీషణునకు, వేదోక్తప్రకారమున సమస్తరాక్షసమధ్యమునఁ బట్టాభిషేకము గావించెను. విభీషణుఁడు లంకయందు పట్టాభిషిక్తుండై రాక్షసరాజగుటనుజూచి విభీషణునిమంత్రులును నతనికి భక్తులయిన రాక్షసులును సంతోషమునొందిరి. అవ్విభీషణుఁడు అట్లు రాముఁ డొసంగిన యమ్మహారాజ్యము నొంది ప్రజలనూరడించు చల్లనివాక్యముల నలరించి యంత మరల రామునిసన్నిధికి వచ్చెను. అంత నపుడు పౌరులగు రాక్షసులు అక్షతలను కుసుములను, పేలాలను దివ్యములగు పుష్పములను, మిక్కిలియు సంతుష్టులై మంగళార్థముగ నవ్విభీషణునకు సమర్పించిరి. వీర్యశాలియు దుర్ధర్షుండునగు విభీషణుఁడు ఆవస్తువులనన్నింటిని

---

* ఇందులకు 'విభీషణమిమం సౌమ్య లంకాయామభిషేచయ। అనురక్తం చ భక్తం చ మమ చైవోపకారిణమ్॥ ఏష మే పరమః కామో యదీమం రావణానుజమ్। లంకాయాం సౌమ్య పశ్యేయమభిషిక్తం విభీషణమ్' అనిమూలము. మునుపు సముద్రతీరమున నే లంకారాజ్యమునకు అభిషేకము జరిగియుండియు మరల దానిని విధింపుట రావణసింహాసనమందు అభిషేకము చేయుటకని తెలియునది. 'అనురక్తమ్' అనుటచే మిత్రకృత్యము చెప్పఁబడినది. 'భక్తమ్' అనుటచే దాస్యకృత్యము చెప్పఁబడినది. 'ఉపకారిణమ్' అనుటచే అనురాగమును భక్తియు కార్యమునం బర్యవసించుట—అనఁగా చేసిచూపుట చెప్పఁబడినది. 'ఏష మే పరమః కామః' అని విభీషణుని లంకారాజ్యపట్టాభిషేకము తనకు పరముఖ్యకామముగా చెప్పుటచే శరణాగతుఁడయిన విభీషణుని యభిమతమును పూరించుటయే తనవిజయమునకు ముఖ్యప్రయోజనమని సూచితమయినది.



1720. రామనియోగమున లక్ష్మణుఁడు విభీషణుని లంకలో పట్టాభిషేకము చేయుట.

బరిగ్రహించి * దానిని రామునకును లక్ష్మణునకును మంగళప్రయోజనము లయినవారి ద్రాదిమంగళద్రవ్యములనెల్ల నర్పించెను. రాముం డట్లుకృతార్థుండై పరిపూర్ణమనోరథుండై యున్న విభీషణునిం జూచి తనకు భోగేచ్ఛకొఱకుఁగాక విభీషణునికిఁ బ్రీతి సేయంగోరియే యావస్తువుల నన్నింటిని బ్రతిగ్రహించెను. అంత రాముఁడు తనపార్శ్వభాగమున నంజలి గీలించి కొలిచి యున్న పర్వతాకారుండును వీరుండును నగు కపిని హనుమంతునిం జూచి, 'సౌమ్యా! జయశీలాగ్రణీ! నీవు మహారాజగు నీవిభీషణునియనుమతి నొంది లంకకుఁ బొమ్ము. పోయి యథావిధిని విభీషణునియనుజ్ఞ నొంది రావణునిగృహమును బ్రవేశించి విజయమును జెప్పి సీతకు సంతోషముగలిగించి యావిదేహరాజకుమారికి నేనును సుగ్రీవుఁడును లక్ష్మణుఁడును కుశలముగా నున్నారమనియు రావణుఁడు నాచే హతుఁ డయ్యెననియుఁ జెప్పుము. వానరేశ్వరా! నీ వీప్రియవృత్తాంతమును సీతకుఁ జెప్పి యామె చెప్పుసందేశమును దీసికొని మరలి రావలయును' అనెను. ఇది నూటపదియేనవసర్గము.

—•—

హనుమంతుఁడు సీతకు రామువిజయమును దెల్పి యామె సందేశమును గొని రాముకడకు వచ్చుట.

రాముఁ డిట్లాజ్ఞాపింపఁగా వాయుపుత్రుఁడు హనుమంతుఁడు రాక్షసులచేఁ బూజితుండగుచు, లంకాపురమును బ్రవేశించెను. మహాతేజుం డగునాహనుమంతుఁడు రావణునిగృహమును జొచ్చి యచట నొకవృక్షముక్రింద రాక్షసస్త్రీపరివృతయై యుపవాసము చాలి దేహసంస్కారము లేక కృశించి గ్రహపీడిత యగురోహిణివలె నున్నసీతాదేవిని జూచెను. హనుమంతుఁడు సీతసమీపమునకుఁబోయి తనపేరుచెప్పి, ప్రణామముచేసి, నిశ్చలుఁడై వినయసంకుచితగాత్రుఁడై నిలుచుండెను. అట్లు వచ్చిన మహాబలుని హనుమంతునిఁజూచి సీతాదేవి, మొదటఁజూచియు గుఱుతుపట్టఁజాలక యూరకుండెనుగాని పిమ్మటఁ దేఱిపాఱఁజూచి మున్ను వచ్చిపోయినవాఁడని తలంపునకుఁ దెచ్చుకొని మిక్కిలియానందము చెందినదయ్యె. వానరోత్తముఁ డగుహనుమంతుఁడు తన్నుఁజూచి సీతాదేవిముఖము వికసిల్లుటను గాంచి రాముఁడు చెప్పినవృత్తాంతమంతయు జెప్పందొడఁగి. "సీతాదేవీ! రాముఁడును సుగ్రీవుఁడును, లక్ష్మణుఁడును విభీషణుఁడును వానరసైన్యములును క్షేమముగానున్నవారు. పగవానిఁజంపినడంచు రాముఁడు [illegible] శత్రువును గెలిచి కృతకృత్యుఁడై తనక్షేమమును నీతోఁ జెప్పుమనెను. దేవీ! విభీషణునితోడ్పాటునను వానరులసాహాయ్యమునను లక్ష్మణునిబలమునను రాముఁడు రావణుని వధించెను. [illegible] శత్రు

* [illegible] రామ [illegible] పట్టాభిషే [illegible]

వును వధించినవాఁడగుటం జేసి మిక్కిలి యునంతుష్టుఁడై కృతార్థం బగుమనంబున నీ తోనిట్లు చెప్పుమనెను. 'నాదు దేవీ! నీకుఁ బ్రియవార్తను జెప్పెద. నిన్ను మిక్కిలియు సంతోషపెట్టెదను. పాతివ్రత్యధర్మము దెలిసినదానా! నాభాగ్యమున నీవు జీవించి యున్నావు. నీవు లేనిచో నేను జయించినది వ్యర్థమే యగును. సీతా! నాపరాక్రమ ముచేత మనకు యుద్ధమున జయము గలిగినది. కనుక నీ వింక కుందు మాని స్వస్థ ముగా నుండుము. పగవాఁ డగు రావణుఁడును హతుఁ డయ్యె. ఈలంకయు మనవ శమున నున్నది. నిన్ను శత్రువుచేతినుండి విడిపించుటయందే మనస్సు గట్టిగా నిలిపి, దానివలన నిదురయుఁ బట్టక, మహాసముద్రమున సేతువుగట్టి, రావణుని వధింతునన్న యీప్రతిజ్ఞను దీర్చుకొంటిని. రావణునికి వాసమయినయీలంకయం దున్నానని యెంతమాత్రము తత్తఱపడవలదు. రావణుండు చచ్చి యీలంకపరిపాలనమంతయు మనవిభీషణునికి లోనయినదిగనుక నీవు సొంతగృహమున నున్నట్టేకాని వేఱుగాదు. కాన భయమేమియుఁ గలుగదని నమ్మి యూఱడిల్లుము. ఈవిభీషణుఁడును, నిన్నుఁ జూ డవలయునని తుకతుకపడుచు నిదిగో రాఁగలఁడు!' అని తనమాటగా సీతోఁ జెప్పు" మని చెప్పి పంపెను. సీతకు హనుమంతుఁ డిట్లు చెప్పఁగానే చంద్రబింబమువంటి మొగము గలయాబిడ సంతోషము వెల్లిగొన దగ్గఱలేచి యుబ్బుమిక్కుటమై యేపనియుఁ జేయ నీయక యూఁగుటచే మ్రానుపడి యేమియుఁ బలుకఁజాలక యూరకుండెను. అట్లుసీత తనకు మాఱుపలుకకుండుటఁ జూచి యవ్వానరోత్తముఁడు హనుమంతుఁడు, 'దేవీ! ఏమియాలోచించెదవు? నాతో బదులుమాటాడవదియేల?' యని యడిగెను. సీత హ నుమంతుఁ డిట్లడుగఁగా పతివ్రతాధర్మమునం దెంతయు నెలకొనియుండునదిగాన పతి సందేశవార్తకు నెంతయు సంతోషము నొంది, యుబ్బువెల్లువ పలుకులు డగ్గుత్తిక పడ 'నాభర్త విజయము నొందెనన్న యీప్రియవార్తను విన్నంతనే మిక్కుటమైన సంతోషపారవశ్యముచే నేవ్యాపారమును జేయఁగూడకుండెను; కాన క్షణమాత్ర ము మాటలాడఁ జాలకుంటిని. హనుమంతా! నాకిట్టిప్రియవార్తను జెప్పినమహోప కారనిధికి నీకు బదులుగాఁ జెప్పుటకై తగినట్టిప్రియవచనము, నెంత యాలోచించిన ను ఈలోకమునం దెచటను నాకుఁ గనఁబడలేదు. ఎట్టిప్రియవచనమును జెప్పవచ్చిన ను నది నీవు దెచ్చినప్రియవాక్యముపటుఁ దక్కువగానే తోఁచుచున్నది. సౌమ్యా! హనుమంతా! నీవు నాకిట్టిప్రియవార్తను జెప్పినందులకై నీకు బదులు చెప్పుటకుఁ దగి నమాట లేకపోవుటే కాదు, మఱియు నిచ్చుటకు మిక్కిలి యుండఁదగినట్టివస్తువుగూడ భూమి యందును స్వర్గపాతాళములయందును నాకుఁ గనఁబడకున్నది. వెండిగాని బంగారు గాని నానావిధము లయినరత్నములుగాని త్రైలోక్యరాజ్యాధిపత్యముగాని, యివి య న్నియు నీవుచెప్పిన ప్రియవచనమునకు సాటియని చెప్పనుం దగదు' అనెను. సీత యిట్లు చెప్పఁగా హనుమంతుఁడు, చేతులుమోడ్చి యాబిడసమ్ముఖమున నిలిచి 'నీవు పెనిమిటికి ప్రియమును హితమును గూర్చుటయందే యాసక్తురాలవు. పెనిమిటి జ

యమునొంద వలయునని యే యువ్విళ్లూరుచున్నావు. నెయ్యము దొలఁకాడు నిటువంటి వాక్యము పలుకుట నీకే తగునుగాని మఱియొక్కరికిఁ దగదు. ఇటువంటి నెయ్యంపు మాటయే నాకు బదులుగాఁ జెప్పఁదగినట్టి లోకోత్తర మైన ప్రియవచనము. సౌమ్యురాలా! మఱియు నాకు బదులుగాఁ జెప్పఁదగినట్టి ప్రియవచనము నీకుఁ గానఁబడలేదంటివే; ఇట్లు నీవు చెప్పినమాటకు, నామాట మితి మీఱిన ప్రీతిని గలిగించునది, యనుగొప్పతాత్పర్యము గలుగుచున్నది. మఱియు నీమాట ప్రీతిపూర్వకమయినది. ఇట్టినీమాట యొక్కటియే నానావిధము లగురత్నసమూహములకంటెను మాత్రమే కాదు; దేవేంద్రపదవికన్నను విశేషించినది. ఇట్టివచనమును వినుటచేతనే నాకు నీ విచ్చుటకుఁ దగినదిగా లేదన్న సర్వోత్తర మైనవస్తువు లభించినట్టయినది. రాముఁడు శత్రువును వధించి విజయము నొంది నెమ్మది నుండఁగాఁ జూచుచున్నానే; ఈయొక్క ప్రయోజనమువలననే దేవరాజ్యము మొదలయిన యతిశయములు గలిగినట్లయినవి. రామవిజయమును జూడఁగనుటయే నాకు దేవరాజ్యము మొదలైనసంపదలు సుమీ' అనెను. అటం దట్లు చెప్పినదివిని జనకరాజసుత యగుసీత యవ్వాయుకుమారునితో మఱింత శుభం బగువాక్యమున 'వాక్యమునకు *పలయు నవ స్థలక్షణములతోఁ గూడి విన్నంతనే యానందము గలిగించునట్టిమాధుర్యగుణమున వన్నెకెక్కి, గ్రహణధారణాదు లయినయెనిమిదియంగములతోఁ గూడినబుద్ధి దళుకొత్తునట్టివాక్యముల మాటలాడుటకు నీవే సమర్థుఁడవుగాని మఱియొకఁడుగాఁడు. నీ వాన్నృశంస్యధర్మము మిక్కిలియుఁ గలవాఁడవు. ఆధర్మమువలన నీవు వాయువునకుఁ బొగడందగినపుత్త్రుండ వగుదువు. నీ వాధర్మమువలన మాకోఁటిలోకులకు వాయువు వకంటెను సంజీవనకరుఁడవై యున్నావు. ప్రయాసము నోర్చుబలమును, యుద్ధమున కుత్సహించుశౌర్యము, శాస్త్రజ్ఞానము, దేహదార్ఢ్యము, పరాక్రమము, సామర్థ్యము, పరులను గ్రిందుపఱుచు తేజము, అపరాధముల సైఁచుక్షమ, ప్రభావము కలఁగించునవియున్నను కలంగకుండు ధైర్యము, వినయసంపన్నత, విశిష్టనీతిసంపత్తియివి మొదలుగా నుత్తమము లయినమంగళగుణము లనేకములు నిన్నాశ్రయించియే యెంతయు శోభిల్లుచున్నవి. ఇందులకు సందియము లేదు. నేను లేనిగుణముల నారోపించి పొగడుచున్నదాననుగాను' అనెను. అంత నాహనుమంతుఁడు హర్షంబున సంభ్రమమునొందక యంజలిఘటించి సవినయముగా సీతయెదుటనిలిచి, 'నీవుపతియే దైవముగాఁ గలిగినదానవుగాన యతనింబాసినదుఃఖముచే నశోకవనమునఁ గృశించుచుండఁగాఁ

---

*ఆకాంక్ష యోగ్యతా సన్నిధి యనునవి వాక్యలక్షణములు. గ్రహణం ధారణం చైవ స్మరణం ప్రతిపాదనమ్ । ఊహాపోహోర్థవిజ్ఞానం తత్త్వజ్ఞానంచ ధీగుణాః ' గ్రహించుట ధరించుట, స్మరించుట బోధించుట ఊహించుట అపూర్వముహించుట, అర్థము దెలియుట తత్త్వము దెలియుట అనునెనిమిదియు బుద్ధిగుణములు. మును రాముఁడు కిష్కింధాకాండమున 'నానృగ్వేదవినీతస్య' ఇత్యాదులచే హనుమంతుని వాక్యసౌష్ఠవమును బ్రశంసించినట్లే సీతయు నిట బ్రశంసించుచున్నదని తెలియునది.

నిన్ను భయంకరము లయినరూపములును నడవళ్లును గలిగి,దయ మాలినమనంబులు ను నంతకన్న దయమాలినచూపులును గలిగి, యీరాక్షస స్త్రీలు మునుపు కొట్టిదవు మాటలు పలికినారు; మఱి మిక్కిలియుఁ దర్జించినారు. కాన నీవనుమతి యొసంగినయెడ వీరినందఱను బట్టి చంపవలెనని కోరుచున్నాను. నీకుఁ బ్రియవార్త చెప్పినందులకుఁ బారితోషికముగా నా కీవరమిమ్ము. కల్యాణీ! నీకప్రియము గావించినభయంకరాకారలగు నీరాక్షస స్త్రీలను భూమిం బడఁద్రోసి పిడికిళ్లం బొడిచియు, చేతులం జఱచియు, కాలం దన్నియు, మోఁకాళ్లు బెట్టిదముగా మోఁదియు, పండ్లురాల్చియు, చెవులను ముక్కులను గొఱికివైచియు, వెండ్రుకలనూడఁ బెఱికియు, వాఁడిమూఁతులుగలగోళ్లం జీల్చియు, పలువిధములం బీడించియు, నెగిరిమీఁదం బడియు, చేతుల గ్రుద్దియు నాకోపము కొలఁది నిట్లు నానావిధములఁ జంపఁ గోరుచున్నాను. దేవీ! యశస్విని! నీ కపరాధముగావించిన దుష్ట లయిన యీరాక్షస స్త్రీలను ఈ చెప్పినట్లు నానావిధములు గఁ బీడించి వధింపఁ గోరుచున్నాను' అనెను. కీర్తిమతి యగు జనకరాజపుత్త్రి సీత, హనుమంతుఁ డట్లు చెప్పినది విని యతనితో ధర్మయుక్తము గా 'వానరోత్తమా! రాజును గొలిచి బ్రతుకువారలు గాన రాజు చెప్పినపని చేయుచుఁ జేయుచున్న దండమునకుఁ బాలయి యుండుదాసీలయెడ నెవఁడు కోపించును? రావణుని కట్టిదాసీలు వీరు. కాన వీరలపయి నినుబోఁటివాఁడు కోపపడుట యొంతమాత్రము యుక్తము గాదు. మఱియు నాభాగ్యము పరిపక్వము గాక తలక్రిందగుటం జేసియు, పూర్వము నేను జేసికొన్న దుష్కర్మముచేతను, నా కీతర్జన భర్జనాదులన్నియు సంభవించిన దేకాని మఱేమి కాదు. మునుపు చేసికొన్నది యిప్పు డనుభవింపక తీఱదు గదా. రావణుని దాసీలవలన నిట్టితర్జనభర్జనాదులను అనుభవింపవలసిన కాలము గూడినందున, నేనుబడి తీఱవలసినవేయని నిశ్చయించుకొంటిని (ఇట్లు వీరిని దండించుటకుఁ దగు కారణబలము నాకు లేనందున) కృపాపరవశురాల నై వీరిని మన్నించుచున్నాను. వానరోత్తమా! రావణుఁ డాజ్ఞాపింపగా నీరాక్షస స్త్రీలునన్నట్లు తర్జించిరి. అతఁడు హతుఁడు కాఁగా నన్నట్లు తర్జింపకున్నారుగదా. ఇట్లు తమయిచ్చను గాక రాజాజ్ఞం బట్టి వీరు చేసినదానిని మనము తప్పుగాఁ గొనరాదు. వీరు తమంతటనే తప్పుచేసియుండినను డని. అప్పటికిని మన్నింపవలసిన దే. ఎట్లన వానరా! ఈ విషయమై * యొకభల్లూకము పురాతన

* ఒకవేటకాఁడు, ఒకపులి తన్నుఁ దఱుముచుండఁగా నొకచెట్టెక్కెను. ఆచెట్టుమీఁద నెలుఁగుబంటియు కటియుండెను. చెట్టు క్రిందనున్న పులి యాయెలుఁగుబంటితో 'అడవి మృగములగు మన కెల్ల జాతిశత్రువువీఁడు కాన వీనిని చెట్టునుండి పడఁద్రోయు' మనఁగా నేనున్న చోటికి వచ్చినవానిని పడఁద్రోయను. అట్లు చేసినచో ధర్మహానియగు' నని చెప్పి యది నిదురించెను. అనంతరము పులి యావేటకానితో 'నిన్నుఁ జంపక విడిచెదను. నిదురించుచున్న యాయెలుఁగుబంటిని బడఁద్రోయు' మనఁగా వాఁడట్లై దానిని క్రిందఁ బడఁద్రోసెను. ఆయెలుఁగుబంటి యభ్యాసవశమున మఱియొకకొమ్మను గాఁగిలి పడదయ్యెను. అంత పులి 'వీఁ డిదిగో నీకపరాధము చేసినాఁడు కాన వీనిం బడద్రోయుము' అని మాటిమాటికి చెప్పుచున్న



1724. [illegible]

మును ధర్మయుక్తమునగు నీశ్లోకమును నొకవ్యాఘ్రమునకుఁ జెప్పెను. దానిని జెప్పెద వినుము. *భల్లూకము 'ప్రాజ్ఞుఁడగువాఁడు తనకపకారముచేసినవారికి ప్రత్యపకారము చేయఁడు. అపకారముచేసినవారికి బదులునపకారము చేయరాదనుట యాచారము. దానినవశ్యము రక్షింపవలయును. సత్పురుషులకు సచ్చరిత్రమే భూషణము' అని చెప్పెను. †హనుమంతా! పాపులయినను గాని మంచివారయినను గాని, వధమునకర్హులయినపుడు, గొప్పవాఁడగువాఁడు, వారియెడఁ గారుణ్యమె కావింపవలయును. 'అపరాధులను దండింపకుండుట ప్రసక్తించునే' యుందువా? లోకమున నపరాధము చేయనివాఁడొక్కఁడును లేఁడు. శాస్త్రము చెప్పిన వీరికి దండనమును గలుగదు. రాక్షసులు కామరూపులయి లోకహింసనమే వినోదముగా విహరించుచు నానావిధము లగు పాపములు చేయుచుండువారలయినను అది వారికి జాతిప్రయుక్తమైనదిగాన వారికి దండనము చేయుటలె మాత్రము వగదు' అనెను. సీత యిట్లు చెప్పఁగా వాక్యనిపుణుఁడగు హనుమంతుఁ డంత కీర్తిమతియును రాముని పత్నియు నగు నాసీతం జూచి 'శరణాగతరక్షణమే

ను ఎలుఁగుబంటి [illegible] యొక్క తేఁపయేకాను. ఇట్లు [illegible] తేఁపలు నాకపరాధము చేసినను నీవుఁ బెట్టియున్నావు' అని [illegible] రక్షించెను పురాణకథ [illegible] యుట అనుసంధించునది.

* ఇందులకు '[illegible] పాప[illegible] పరేషాం పాపకర్మణామ్। [illegible] రక్షితవ్యస్తు సన్తశ్చారిత్ర భూషణాః' అను శ్లోకము. [illegible] రాముఁడు [illegible] దేవి హనుమంతునకి తన యభిప్రాయ[illegible] ప్రమాణీకరించిన [illegible] తెలియునది.

† ఇందులకు 'పాపానాం వా శుభానాం వా వధార్హాణాం ప్లవంగమ। కార్యం కరుణమార్యేణ న కశ్చి న్నాపరాధ్యతి' [illegible] శ్లోకము. విశేషార్థము—(పాపానాం వా శుభానాం వా) [illegible] పాపులును [illegible] సాధువులు నయినవారి [illegible] నాకుద్దేశ్యము. [illegible] గలవాఁడే [illegible] రక్షించెదరు. సాధువులకు మనతోఁ [illegible] వారిపాపమే నాకుద్దేశ్యము. అయినను 'దండిం [illegible] అను ధర్మశాస్త్రము [illegible] శరణాగతుఁడు రక్షింపఁదగినవాఁడు'. అను విశేష [illegible] (వధార్హాణాం) వధార్హులయిన వారియం [illegible] (ప్లవంగమ) [illegible] అభిలషించితివి [illegible] (కార్యం) చేయఁద గాదు. [illegible] మహాపురుషుఁ డగువాఁడు [illegible] భూషణయు [illegible] పాపమును అటుండనీ [illegible] మహాపురుషుఁడగువాఁడు [illegible] (శుభానాం [illegible] వధార్హాణాం యథాకరుణం కార్యం [illegible] వధార్హులయినను కరుణ చూపు [illegible] అప్పుడు [illegible] దండనము లేకపోవుచు [illegible] అపరాధులే య [illegible] (న కశ్చిన్నాపరాధ్యతి) [illegible] అర్థము. తన్లో[illegible].

వ్రతముగాఁ గలరామునకు నీవే తగినధర్మపత్నివి. పాతివ్రత్యాదిగుణములఁ గీర్తి వహించినదానవు. దేవీ ! నాకు బదులుసమాచారము చెప్పిపంపుము. రాముఁడున్న యెడకుఁ బోయెదను' అనెను. హనుమంతుఁ డట్లు పలుకఁగా జనకరాజసుత యగు సీత యతనితో 'వానరోత్తమా! నాప్రాణేశ్వరుని రాముని గన్నారఁ జూడఁగోరెదను' అనెను. సీత యిట్లు చెప్పినది విని మహాతేజుం డగువాయుతనూజుండు హనుమంతుఁడు సీతకు సంతోషము గలిగించుచు 'పూజ్యురాలా! శచీదేవి యసురులను జంపి వచ్చినదేవేంద్రునిఁ జూచినట్లు సమస్తశత్రువులను రూపుమాపి క్షేమముగ నున్న మిత్రులతోను తమ్ముఁడు లక్ష్మణునితోను గూడి పూర్ణచంద్రునివలె నెమ్మొగంబు దులకించుచున్నరాముని నవశ్యము చూడఁగలవు' అనెను. సాక్షాన్మహాలక్ష్మివలె రాజిలుచున్నయాసీతతో హనుమంతుఁ డివ్విధంబునఁ బలికి, యంత రాముఁ డున్న యెడకు మహావేగంబున వచ్చినవాఁ డయ్యె. ఇది నూటపదియాఱవసర్గము.

శ్రీరామునియోగమున విభీషణుఁడు సీతకు శిరస్స్నానదివ్యాలంకారాదులు గావించి రామునియొద్దకుఁ దెచ్చుట.
సీత హర్షవిస్మయస్నేహాభరితహృదయ యై శ్రీరామవదనమును సందర్శించుట.

కార్యజ్ఞుం డగుహనుమంతుఁడు మహాప్రాజ్ఞుండును సమస్తధనుర్ధరులలో మేటియు నగురామునొద్దకుఁ బోయి, "ఏపనికొఱకు సేతుబంధాదికార్యములనెల్ల నిట్లు దొడంగి చేసితిమో, ఎవ్వతిని బడయుటకై రావణుని జయించుట యనుఫలము నొందనయ్యెనో, యట్టిసీతాదేవి శోకమున పురపురం బొక్కుచున్నది గాన మీరుఁ జూడఁదగును. శోకావేశమున కన్నులనీళ్లు కలఁగంబాఱుచున్నయాసీతాదేవి, నీవు జయమునొందినది విన్నంతనే సంతోషము నొందినదయ్యె. ఆబిడ పూర్వము నన్నుఁ దెలిసియున్నందున నాయందునమ్మికగలిగి, నాతో 'విజయమునొందకృతార్థుం డయి యున్నరామునిని లక్ష్మణసహితముగాఁ జూడఁగోరెదను' అని చెప్పె" ననెను. హనుమంతుఁ డిట్లు చెప్పఁగా రాముఁడు ధార్మికులలోనెల్ల నుత్తముఁడుగావున, కొంచెము కన్నీరొలుక 'చిరకాలము రావణునింట నుండినసీతను బరిగ్రహించినయెడ లోకాపవాదము గలుగును. నిర్దోష యగునాపడఁతిని బరిత్యజించినయెడఁ బాపము గలుగును. ఏమి చేయవచ్చును' అని తోఁచక చింత నొందినవాఁడయ్యె. అంత రాముఁడు *దీర్ఘముగాను నుష్ణముగాను నూర్పుపుచ్చి, నేలం జూచుచు దాపున మేఘమువోలె నల్లని

* ఊర్పు దీర్ఘముగా నుండుటచే చింత దీర్ఘముగా నుండుటయు, ఉష్ణముగానుండుటచే [illegible] యున్నసీతను మఱల నెట్లు సందింపఁజేయుదునని లోపలితాపమును సూచించుచున్నవి. నేలం జూచుట చింతాపారవశ్యకృతము. గోవిందరాజులు.



1727. విభీషణుండు సీతను అలంకృతను గావించి రామునికడకుఁ గొనిపోవుట.

మనుతో* సీతం జేర వేగిరపడుచున్న విభీషణునింజూచి 'నీవు, సీతను, అభ్యంగస్నానము
చేయించి మంచిమైపూఁతల నలందఁ జేసి మేలయినభూషణముల నలంకృతం గావించి
పొంతకుఁ దెమ్ము. జాగువలదు' అనెను. రాముఁడిట్లు చెప్పఁగా విభీషణుండు త్వరితుండై
లంకను బ్రవేశించి యంతఃపురమునకుఁబోయి తన స్త్రీలచేత సీతాదేవికి 'సీతాదేవీ!
నీవుస్నానము సేసి దివ్యములయినమైపూఁత లలంది, దివ్యము లయినయాభరణముల
నలంకరించుకొని వాహనము నారోహింపుము. నీకు శుభంబగుఁగాక. నీభర్త నిన్నుఁ
జూడఁ గోరుచున్నాఁడు' అని చెప్పించెను. విభీషణుఁడట్లు స్త్రీముఖమునఁ జెప్పినమాట
నువిని, సీత, యతనింజూచి 'రాక్షసరాజా! నే నింతవఱ కున్నరీతినే స్నానము సేయక యే
నాభర్తనుజూడఁగోరెదను' అనెను. ఆబిడ యిట్లు చెప్పినది విని విభీషణుఁడు 'అట్లుగాదు.
రాముఁడు నీకు భర్తయు మనకు రాజ నగును గాన నాతఁ డేమిచెప్పెనో యది య
ట్లే నీవుఁ గావింపఁదగును' అని స్త్రీముఖమున బదులు చెప్పెను. అతఁడట్లు చెప్పినమాట
విని సీత భర్తనే దైవముగాఁ దలఁచి, పతిభక్తియే వ్రతముగా నుండు నట్టిమహాపతి
వ్రతగాన యట్లే చేసెదనని ప్రత్యుత్తర మొసంగెను. అంత, విభీషణుఁడు సీతకు శిరస్స్నా
నము చేయించి, స్త్రీలచే నంగరాగపుష్పాదులచే నలంకృతం గావించి మిక్కిలి వెలపా
టుగయినభూషణములఁ దొడిగించి దివ్యమయిన వస్త్రముగట్టంజేసి యాబిడను మేల
యినవస్త్రము పఱవంబడి మెఱయుచున్న పల్లకి నెక్కించి పెక్కండ్రు రాక్షసులు బల
సి రక్షించుచురాఁగా రామునియొద్దకుఁ దోడ్కొనివచ్చెను. అవ్విభీషణుఁడు సీతతో
రామునికడకు రాఁగా నమ్మహాత్ముఁడది తెలిసియుఁ నేమియుఁజెప్పక చింతను గూరియుం
డెను. విభీషణుండు నమస్కరించి మిక్కిలియు హర్షముప్పొంగ 'సీతాదేవిని దోడ్కొ
నివచ్చితి'నని విన్నవించెను. అట్లురాక్షసునింటఁ జిరకాల ముండినసీత వచ్చినదని విన్నం
తనే రామునకు, రావణుంజంపి సీతను దెచ్చినందులకు నుబ్బును, చిరకాలము రావణునిం
టనుండినదే యని దీనతయును, ఇట్టిదాని నెట్లు పరిగ్రహింపవచ్చునని రోషమును, ఈ
మూఁడును బయిఁకొనెను. అంత రాముండు కొంతసేపు సాధకబాధకముల వితర్కిం
చుచు నాలోచనము చేసి, యుబ్బు దక్క తనపార్శ్వమున నున్నవిభీషణునిఁ జూచి
'సౌమ్యా! రాక్షసరాజా! నీ వెల్లప్పుడును నావిజయమునందే యాసక్తిగలవాఁడవుగదే.
శీఘ్రముగా సీతను నాసమీపమునకుఁ దోడి తెమ్ము' అనెను. అతఁడు రాముఁడు చెప్పిన
యామాటం దెలిసి, శీఘ్రముగా నచ్చట నంతటను గలజనము నెల్ల నవ్వలికిఁ దొలఁగించు
టకుఁ దగినవారి నియమించెను. చొక్కాయీలను తలగుడ్డలను దాల్చి, యెల్లప్పుడు
ను బెత్తముసుబట్టుటచే గడుసుపాఱిన చేతులు గలపురుషులు బెత్తములనచటిజనులను

---

* రాముఁడు సీతతో మీఁద పరుషములాడం గోరి యుండుటచే నప్పటివలె నలంకారాదులులేని
దీనవేషముతో నుండఁగా నట్లు పరుషమాడఁదగదు గాన పరుషము లాడందగుటకై స్నానాలంకారాదులు
గావించి తెమ్మనెనని తెలియునది. అట్లు పరుషములాడుట యాబిడను త్యజించుటకుఁ గాదు. బ్రహ్మాదిదేవత
లయెదుట నామెపాతివ్రత్యమును బ్రకటించుట కని తెలియునది. గోవిందరాజులు.

తొలంగఁ బడియుచు చుట్టును దిరిగిరి. అట్లు వారిని నలుగడలఁ దొలంగఁద్రోలుచుండఁగా మూఁకలుగొని యున్న భల్లూకులును వానరులును రాక్షసులును గుంపులుగుంపులుగా దవ్వుగఁ దొలంగిపోయిరి. వారందఱును దొలంగఁ ద్రోలుచుండఁగాఁ బుట్టిన పెనుధ్వని వాయువుచేఁ జిమ్మ రేఁగుచుండు మహాసముద్రపుఘోషమువలె వినఁబడెను. అట్లు నలుగడల తొలంగఁద్రోయఁబడుచు తొందరపడుచున్నవారలం గలయఁజూచి రాముఁడు వానరులందఱి దాక్షిణ్యమువలన సహింపక 'త్రోయ వలదు' అని వారించెను. రాముఁడు వేగిరపడి కంటఁ జూచుచుం జూఁడునట్లు వేఁడిచూపుల మహాప్రాజ్ఞుం డగు విభీషణునిం జూచి పొడుపుమాటల నతనితో 'నీవు నన్నుఁ బాటింపక యీ జనమునంతయు నెందుల కిట్లు కష్టపెట్టెదవు? వీరలం దొలఁగఁద్రోయుటకు విడువుము. వీరెల్ల నాజనులే కాని వేఱుగారు. స్త్రీకి ఆవరణము గృహములుగాదు, వస్త్రములుగాదు, ప్రాకారములు గాదు, తెరలు గాదు, మఱియు నిట్లు జనులను దొలఁగఁద్రోయుట మొదలయిన రాజమర్యాదలు గాదు. ఆచారమే వారికి ఆవరణము. ఇష్టజనవియోగము మొదలయిన వ్యసనములయందును, రాజ్యక్షోభము మొదలయిన యాపదలయందును, యుద్ధభూములయందును, స్వయంవరమునందును, యజ్ఞమునందును, వివాహమునందును, స్త్రీ పరులకగపడుట దోషముగాదు. ఈసీత యిప్పుడు యుద్ధభూమియున్నది. * మఱియు మహాకష్టమునను దగిలియున్నది. కాఁబట్టి యీపడఁతిని జూచుటవలన దోషము లేదు. విశేషించి నేను సమీపమున నుండునపుడు దోషమే కలుగదు. విభీషణా! అట్లగుటం జేసి, చెలువను శీఘ్రముగా నాసమీపమునకుఁ దెమ్ము. మిత్రసమూహములచేఁ బరివృతుండనయి యున్న నన్ను సీత చూచుంగాత' మనెను. రాముఁ డిట్లు చెప్పఁగా విభీషణుఁడు 'మహాకష్టమునఁ దగిలియున్నది' అన్న యతనిమాటకు మనసున శంకగూరి వినయమున సీతాదేవిని రామునిసమీపమునకుఁ దోడితెచ్చెను. అంత లక్ష్మణుఁడును సుగ్రీవుండు హనుమంతుఁడును అట్లు రామునిమాటయందు సీతపయి ననురాగము లేకుంటను జూచి మిక్కిలి యుదుఃఖితులయిరి. ఏలన వారు రామునకు భార్యయం దపేక్ష లేమిని బెట్టిదముగాఁ దెలుపుచున్న యింగితములను జూచి రామునకు సీతయందుఁ బ్రీతి దప్పినట్టు లూహించిరి. ఆసీత విభీషణుఁడు వెంటనంటిరా సిగ్గుచే తనయవయవములలో తానుముడుంగుకొనుచు పెనిమిటిసన్నిధికిఁ బోయెను. ఆబిడ పెనిమిటిసన్నిధిని చేరి జనసమూహమునడుమ నుండుటం జేసి లజ్జచే వస్త్రమున ముగముం గప్పుకొని 'ఆర్యపుత్ర'యని పలుకుచు రోదనముగావించెను. భర్తయే దైవముగాఁగలయాపడంతి, పెనిమిటిని జూడఁగానే మఱింత మొగమున తెలివిదొలఁకాడ, ప్రసన్నమగు ప్రాణేశ్వరుని నెమ్మొగమును జూచి, అట్టిదశనుండి మరల భర్తను జూడఁగంటినే యని యాశ్చర్యమునను, బహుకాలము చూడని ప్రియునిఁ జూచున్నానుగదా' య

* అనఁగా మీఁద నగ్నిప్రవేశము చేయవలసియుండుట మహాకష్టముగా రాముఁడు చెప్పెనని యూహింపనది.

ని మిక్కిలి సంతోషమునను, ప్రియునందు సహజముగాఁ గలనెయ్యమునను జూచినద య్యె. అంత నపుడు నచ్చంపుచందురునివంటి నెమ్మొగము గలయాచెలువ, యుదయిం చిననిండుచందురునివలె శోభంబున నించుక యొజ్జపాటియు చెలువంపుముద్దు గులుకు చును జిరకాలము దానుజూడకయున్న ప్రియుని మొగమును జూచి మనస్సునందలి కుందునుమాలి మిక్కిలిసంతోషము నొందిన దయ్యె. ఇది నూటపదునేడవసర్గము.

రాముండు సీతను జూచి రావణగృహంబునఁ జిరకాల ముం డినందులకుఁ బరుషము లాడుట.

రాముం డట్లు తనపార్శ్వమున లజ్జచే నమ్రయై నిలుచున్న సీతను జూడఁగానే హృదయములోన కోపంబు దీపింప పలుకఁదొడంగి 'కల్యాణీ! ఇదిగో యుద్ధంబున శత్రువును జయించి నిన్ను సాధించితిని. ఇదియంతయు పౌరుషమునుబట్టి చేయవల సియుండుటచేఁ జేయఁబడినదేకాని నిన్నుఁబడయుటకై చేసినయత్నమేమియుఁగాదు. కోపమునకు ఫలము నొందితిని. పగవాఁడు చేసినతిరస్కారమునకు బదులుచేసి తీర్చు కొంటిని. అవమానమును దానిని జేసినపగవానిని నొక్కుమ్మడి నిర్మూలము గావించి తిని. ఇపుడు నాపౌరుషము దెలియనయ్యె. ఇపుడు నాశ్రమము సఫలమయ్యె. ఇ ప్పుడు ప్రతిజ్ఞను జేసి తీర్చుకొంటినిగాని నాయంతట నేను స్వతంత్రుఁడనయితిని. నేను లేకుండునపుడు, చపలచిత్తుం డగురాక్షసుఁడు ని న్నపహరించుకొని పోయినాఁ డు. ఇట్లు నిన్నుఁబట్టి నాకు దైవముచేఁ బ్రాప్తించినయవమానమును బురుషప్రయ త్నముచే నేను నివర్తించుకొంటిని. అవమానము వచ్చినపుడు, దాని నెవ్వఁడు తేజం బునఁ బోఁగొట్టుకొనఁడో యల్పతేజుం డగునట్టివానికిఁ బురుషార్థ మేమి యున్నది? ఏమియు లేదు. సముద్రమును లంఘించుట లంకను మర్దించుట యని హనుమంతుఁడు గావించిన శ్లాఘ్యము లగుమహాకార్యములును నాకుఁ గలిగినతిరస్కారమును బోఁ గొట్టినందున నిపుడు సఫలములయినవి. సుగ్రీవుఁడు, యుద్ధమునఁ బరాక్రమము జూ పుచు నాహితము నాలోచించుచు, సైన్యములును దానును నాకుఁగాఁబడ్డప్రయాస యంతయు నిపుడు సఫలమయినది. గుణహీనుం డయినయన్నను దిగవిడిచి తనంతట నాయొద్దకువచ్చి యుండఁగొన్న భక్తుఁడు విభీషణుఁడు పడినప్రయాస మంతయు నిపు డు నాకుఁ గలిగినతిరస్కారమును దుడిచివైచుటవలన సఫలమయ్యెను' అనెను. ఇట్లు రాముఁ డతికఠినముగా నిరాశతో నప్పలుకు లాడుచుండఁగా, సీత, లేడివలె మిక్కిలి వికసిల్లినబెదరుఁగన్నులుగలదై చాలఁ గలంగినదై కన్నీళ్లు కాలువలుగట్టు నంతేడ్చెను. మొగట మండుచునేయున్న యగ్గియందు మిక్కుటముగా నేయి వోసి నపిన నది మఱియు తీవ్రముగా జ్వలించునట్లు మొదలే కుపితుండయి యున్న రా ముఁడు నట్లు దుఃఖించుచున్న సీతను జూడఁగానే మఱియుఁగోపము పెచ్చుపెరిఁగెను. అతం డట్లు మిక్కిలియుఁగ్రుద్ధుఁడై మోమున బొమలు ముడించి, మొల సీత

ను జక్కఁ జూడక సైఁపక యుద్ధముగాఁ జూడ్కులనిగుడ్చుచు వానరులయు రాక్షసు
లయుమధ్యమున నాబిడను జూచి పరుషముగా 'సీతా! ప్రాప్తించినతిరస్కారము
ను బోఁగొట్టుకొనఁ దగుపురుషుఁడు, ఏమి చేయవలయునో యది యంతయుఁ జేసి
నైనది; మున్ను దక్షిణపుదిక్కు ఇల్వలవాతాపు లాక్రమించి యుండుటచే ప్రాణిస
మూహమునకు సంచరింపరాకుండినందునఁ గోపమునొంది యాత్మధ్యానగరిష్ఠుఁ డగు
నగస్త్యుఁడు తపోబలమున వారిని రూపుమాపి దానిని సాధించినట్లు, నేను రావ
ణుం డపహరించిననిన్ను కోపమునం జేసి యావానిని జంపి సాధించితిని. కల్యాణీ!
నే నింతకు నాస్నేహితులపరాక్రమమువలన యుద్ధమున నిర్వహించి తీర్చినప్రయా
సమంతయు నీకొఱకై చేసినదిగాదని నీకుఁ దెలిసియుండనీ. మఱియెందులకొఱ కందు
వా? ఆచారమును రక్షించుటకును, అంతటను గలుగునపవాదమును ప్రఖ్యాతి
గాంచిననావంశమునకుఁ గలిగిన యపకీర్తిని బరిహరించుటకును, నే నిట్లు యుద్ధ
మునఁ బ్రయాసము పుచ్చుకొంటినిగాని వేఱుగాదు. పరగృహవాసముచే నీచరితను
గుఱించి నాకు సందేహము గలిగియుండుటవలన నాకెదుట నిలిచియున్న నీవు నేత్ర
రోగము గలవానికి దీపమువలె నిట్లు *ప్రతికూలవై యున్నావు. కల్యాణీ! జనక
పుత్త్రి! అట్లగుటవలన పొమ్ము, అనుజ్ఞ యిచ్చితిని. ఈ దశదిశలందును నీయిష్టము
వచ్చినచోటికిఁ బోవచ్చును. ఇఁక నాకు నీతోఁ బనిలేదు. మంచికులమునఁ బుట్టి, అం
దును మిక్కిలి తేజంబున రాజిల్లుపురుషుఁ డెవ్వఁడు పరునియింట బహుకాల ముండి
నట్టివనితను మనసున మిక్కుటమగు తహతహపడుచు మరలఁ జేకొనును?
ఇంతకాలము రావణునియొద్దనుండి యిపుడు జాఱివచ్చినదానవు. కామదుష్టమగు
వానిచూడ్కులకుఁ బాలయినదానవు. గొప్పకులమును గలుగఁ బ్రకటించుకొను
చున్ననేను, ఇట్టినిన్ను మరల నెట్లు చేపట్టుదును? ఆకులముకీర్తికొఱకు నిన్ను
సాధించితిని గాని వేఱు గాదు. పోయినకీర్తిని మరలఁ దెచ్చుకొంటిని. ఇఁక
నీయందు నాకాసక్తి యేమియు లేదు. ఇచ్చటనుండి యిపుడువచ్చినచోటికిఁ బో
వచ్చును. కల్యాణీ! ఇది నేను బుద్ధిని జక్కఁగా నిశ్చయించి చెప్పినమాటయే
కాని మఱివేఱు గాదు. కాన సీతా! నీవు సుఖమొందునట్లు † లక్ష్మణునియం
దుఁగాని భరతుని యందుఁ గాని బుద్ధి నుంపుము. లేక వానరరాజగు సుగ్రీ

---

* ఇట నేత్రరోగికి దీపము ప్రతికూలమగుటకుఁ గారణము వాని నేత్రమునందలి దోషముగాని దీప
మందలిదోషము కానట్లు, రాముఁడు గూడ సీత ప్రతికూలమగుటకుఁ గారణము స్వసందేహము
కలిగియుండుటయే కాని సీతయందలి దోషమేమియును గాదని భావమును వ్యంజించును.

† ఇట లక్ష్మణాదులందు మనస్సునుంపుము బుద్ధినుంపుమనఁగా భర్తృహీనయైన స్త్రీకి వారి
గృహమున వాసము విధించియుండుటవలన స్త్రీకి స్వాతంత్ర్యము విధింపఁబడమి పుత్రసమానులగు
లక్ష్మణాదులగృహములందు వాసించి [illegible] కాలముగడుపుము అని
యర్థముగాని వేఱుగా నర్థము గ్రహింపరాదు.

ఘునియందుఁగాని, రాక్షసరాజగువిభీషణునియందుఁగాని, మఱియు నీకెట్లు సుఖమని తోఁచునో యట్లుగాని, యుండుటకు మనస్సునుంపుము. సీతా! దివ్యరూపము గలిగి మనోజ్ఞురాల వగు నీవు వేఱుదిక్కు లేక రావణునియింటనే చిక్కియుండఁగా వాఁడిట్లున్న నిన్నుఁ జూచుచు, నింత పెద్దయుఁగాలము సైఁచి యూరకుండునా? యూరకుండఁడు.' అని పరుషములాడెను. అంతఁ బ్రియవచనములు వినుటకే తగినయాసీత చిరకాలమునకుఁ బ్రియునివలన నట్టియప్రియవచనమును విని మేటియేనుఁగు తుండముచే బిట్టాడింపఁగా నందుగుతీఁగ మిక్కిలియు వడఁకుచు పాలుదొరఁగునట్లు తాను వడవడవడఁకి మిక్కిలియుఁ గన్నీరు విడిచినదయ్యె. ఇది నూటపదునెనిమిదవ సర్గము.

సీత రాముని వచనములకు బదులు సెప్పి పతికి నమ్మిక గలుగుటకై యగ్నిప్రవేశము సేయుట.

ఇట్లు రాముఁడు [illegible]మమున, వినువారి కితరులకును భయమున గగురుపుట్టించునట్టి పరుషభాషలాడుటయు సీత మిక్కిలియు దుఃఖిత యయ్యెను. సీత, తానిదివఱకెన్నఁడు వినియెఱుఁగనియూ పరుసంపుమాటను భర్తవలన మహాజనమధ్యమున విని, లజ్జచే వంచియున్నతలను మఱియు వంచుకొన్నదయ్యెను. జనకరాజసుత సీత తనయవయవములందు దానుజొరఁబడునట్లు మిక్కిలియు ముడుఁగుకొనుచు, అలుఁగులవంటి యప్పలుకులు నాఁట, నలుఁగులు గ్రుచ్చుకొన్నదియుంబోలె నొవ్వునయి వగవాలక మిక్కిలియుఁ గన్నీరుదొరఁగెను. అంత నద్దేవి కన్నీటం దోఁగియున్న తన మొగమును దుడుచుకొనుచు భర్తనుజూచి మెల్లమెల్లగా డగ్గుత్తికవడిన పలుకుల 'వీరా! ఇటువంటి మాట నన్నేల పలికెదవు? ఇది నీవు చెప్పుటకును నేను వినుటకును దగునా? ఇది మిక్కిలి పరుసమై చెవుల [illegible]లుచేయుచున్నదే. సామాన్యుఁడయినవాఁడు సాధారణయైన యొకతెకుఁ జెప్పినట్లు లిట్టిమాట నినుబోఁటి పలుకుదువా? మహాబాహూ! నీవు నేనెట్టిదిగాఁ దోఁచుచున్నదో యట్టి[illegible]నుగాను. నీకుఁగా నాసచ్చరిత్రముపై నొట్టువెట్టుచున్నాను. (ఏది యైన నొకప్రమాణముచే నాయందు నమ్మకముంపుము) అల్పస్త్రీల కొందఱదురాచారమును జూచి స్త్రీజాతినంతయు నట్టిదిగానే యుండునని శంకించుచున్నావు. నీవు నాస్వభావమును జక్కఁగాఁ బరీక్షించి తెలియుదువేని, యీ సందేహము దిగవిడువుము. ప్రభూ! నాస్వభావము నీకుఁ దెలిసియున్నను రావణునియంగము నాకుఁ దగిలినదోషమున్నది కాననన్ను దిగవిడుతునందువా? అప్పుడు నేను పరాధీనురాలను; కాన వానియంగములతాఁకు నోపవలసివచ్చెను. అయినను అందు నాయిచ్ఛతోఁ జేసినతప్పు లేదు. అది దైవము చేసినయపరాధము. నామనసో యితరులకు గ్రహింపనలవిగాక నాయధీనమైయుండునది; కాన యది యక్కాలమున నీయందే యుండెను. నాయవయవములో నితరులకు గ్రహింప శక్యములైనవి. మఱి

వానిని విడిపించుకొనుటకు నేను స్వతంత్రురాలను గానయితిని. కాబట్టి వానివిషయమై నేనేమిచేయఁగలను? మానదా! మనమిద్దఱును నొకరితో నొకరు చాలఁగాలము కూడి యాడి పెరిఁగితిమి. ఒకరితో నొకరు పెక్కేండ్లు గలసిమెలసియుంటిమి. ఈ రెంటివలన నే నాస్వభావము నీకుఁ జక్కఁగఁ దెలిసియుండవలయును. ఇట్టివాని చేతను నీకు నాస్వభావము తెలియకపోయెనేని యిఁక దేనిచేతనుం దెలియనేరదు. కావున నే నిఁక కలకాలము హతనయితిని. వీరా! నీవు నన్ను వెదకుటకై వీరుఁ డగుహనుమంతునిఁ బంపితివే. అట్లు పంపునపుడు నేను లంకలోనున్నపుడే నన్నేల విడువవయితివి. వీరా! నీవప్పుడే నన్ను విడిచియుందువేని, యాసంగతిని విన్నవెంటనే నన్ను నీవు దిగవిడిచితి వని వానరోత్తముఁ డగుహనుమంతునిసమక్షముననే ప్రాణములు విడిచియుందును. ఇంతకాలము నిన్నెడఁబాసినవ్యథ నేను పడియుండనుగదా. నావిషయ మట్లుండనిమ్ము. అట్లు చేసి యుందునేని, ప్రాణసంకటమున నుసురుపెట్టుకొని యింతయుద్ధము చేసి వ్యర్థముగా మీకు శ్రమపడవలసియుండదే. నీమిత్రులకు నింతదూరము నిష్ఫలముగా కష్టపడవలసినది లేకయేయుండునే. నరసింహమా ! నీ వల్పుం డగునొకమనుష్యునివలెఁ గోపమునే యనుసరించి నాయాఁడుతనమునే మున్నిడుకొని పలికితివిగాని నిమ్మళముగా నాశీలమును పరికింపవయితివి.(నన్నాఁడుదియనిమాత్రమే తలంచి పలికితివిగాని నాశీలమును దలంపవయితివి)నీ వాచారముం దెలిసినవాఁడవే.అయిన నేమి! జనకునకుఁబుట్టినట్లు వ్యాజమేకాని వాస్తవముగా భూమినుండియే పుట్టితిని. ఇట్టినాపుట్టుకను, బహుకాలము నీవు పరిశీలించి యున్న నాయాచారమునుగూడ, మున్నిడుకొనవైతివి ; ముఖ్యముగా పాటింపవైతివి. నీవు పిన్నవాఁడవై యుండునపుడే,నన్ను,నాపిన్నతనముననే నగ్నిసాక్షికముగాఁ బాణిగ్రహించితివే. అట్లు పిన్ననాఁడే పట్టినపాణియుఁగూడఁ బ్రమాణముగా దయ్యె. మనపిన్ననాఁడే యాడినపెండ్లినిగూడ, పిన్ననాఁటినుండి యున్నప్రేమను కూడ, పాటింపవయితివి. నీయందునాకుఁ గలభక్తిని నాశీలమును, అంతటిని వెనుకకు ద్రోచితివిగాని ముందిడుకొనవయితివి' అనెను. సీత రామునితో నిట్లు పలుకుచు రోదనము సేయుచు,కన్నీళ్లచే డగ్గుత్తికపడినపలుకులతో,దీనుండై యేమియుఁదోఁచక చింతఁగూరి నిలఁబడియున్నలక్ష్మణుం జూచి 'లక్ష్మణా! నాకు చితిఁ బేర్పుము. ఇదియే నావ్యసనమునకు మందు. మఱేదియుఁగాదు. దానిని జొచ్చిప్రాణములు విడిచెదను. వట్టియపవాదమునఁ గొట్టువడి నేనిఁక బ్రతుకనొల్లను. నాపాతివ్రత్యాదిగుణములకుఁ బ్రీతినొందక, పతి నన్ను మహాజనసభామధ్యమునఁ బరిత్యజించినపుడు నాప్రాణనాథునకు నమ్మికఁబుట్టించుటకై యోగ్యమగుగతి యగ్నిని జొచ్చుటయే. కాన యగ్నిం బ్రవేశించెదను. ఇంతకన్న వేఱుగతిలేదు' అనెను. సీతయిట్లు చెప్పఁగా శత్రువీరుల నుఱుమాడులక్ష్మణుఁడు దైన్యము బొరిఁజిక్కి రామునిమొగముచాయం జూచెను. అంత వీర్యవంతుఁడగులక్ష్మణుఁడు రాముని బొమలసైగ మొదలగు ముఖసూచనలచే సదయుతని కభిమతమని తెలిసికొని, రామునిమతము చొప్పున చితినిబేర్చెను. అప్పుడు రాముడు 'పతివ్రత నెప



1783. రాముఁడు సీతను జూచి పదిమాసములు రావణగృహమున నుండినందులకుఁ బరుషములు లాడుట. సీత యగ్ని ప్రవేశము చేయుట.

ము లేక నే చేయు ప్రత్యయము నెట్లు చూతు' నని లజ్జ నొంది సీత మొగము చూచి వచో మోమోటము గలుగునని తలంచి మొగము వంచుకొనియుండఁగా సీత రామా నుభవముచే మెల్లగా నతనికిఁ బ్రదక్షిణము గావించి ధగధగ జ్వలించుచున్న యగ్ని హోత్రమునొద్దకు వచ్చెను. సీత దేవతలకును బ్రాహ్మణులకును నమస్కరించి యగ్ని సమీపమునం జేరి చేమోడ్పుగిలించి, 'నాహృదయము నెప్పుడును రామునినుండి మఱి యొక పురుషునియెడకుఁ జలింపదేని యిట్లే లోకమున కెల్ల సాక్షి యయినయీయగ్ని హోత్రుఁడునన్ను సర్వవిధముల రక్షించుఁగాక. నేను బరిశుద్ధమయిననడవడి గలదాననే యై రాముఁడు నన్న న్యాయముగా దుష్టురాలినిగాఁ దలంచినయెడ సమస్తలోకసాక్షి యగునగ్నిహోత్రుఁడు నన్ను సర్వవిధముల రక్షించుఁగాక. నేను మనస్సునను వాక్కు నను కర్మమునను సకలధర్మవిదుండగు రాముని నతిక్రమించి నడచుకొనకుందునేని, సకల లోకసాక్షి యగునగ్నిహోత్రుఁడు నన్ని విధంబుల నన్ను రక్షించుఁగాక. భగవంతుఁడగు సూర్యుఁడును వాయువును, దిశలును, చంద్రుఁడును, పగలును, రాత్రియు, ప్రాతస్సాయం సంధ్యలును, భూమియు, మఱియుఁ దక్కినవారును, నన్ను సచ్చరిత్రముగలదానినిగానే తలంతురేని, అగ్నిహోత్రుఁడు నన్ను రక్షించుఁగాక' అని పలికెను. ఇట్లు చెప్పి సీతా దేవి యగ్నిహోత్రమునకుఁ బ్రదక్షిణము గావించి మనంబునం దెంతమాత్రము శరీర మునయి నభిలాష లేక, జ్వలించుచున్న యామంటలలోఁ బ్రవేశించెను. అచ్చట మూఁగి యుండిన మహాజనము ఆబాలవృద్ధము, మిక్కిలియు భయముగదుర, సీత యగ్నిని బ్రవే శించుటను జూచెను. మేలిబంగారుభూషణములం దాల్చి మంచి కాని బంగరువన్నెగలిగి వెలుంగునాబిడ సమస్తలోకములును జూచుచుండ, జ్వలించుచున్న యగ్నిహోత్రము నఁ బడెను. ఆమహాభాగ్యవతి సీత పవిత్రమయిన *యాజ్యాహుతియుంబోలె నగ్నిని బ్రవేశించునపుడు మూఁడులోకములును జూచినవి. ఆసీత యజ్ఞంబున మంత్రములచే సంస్కరింపఁబడి నిరంతరముగా వేల్వఁబడి పడుచున్న యాజ్యధారవలె, వెనుమంటలు చెలరగుచున్న యగ్నిహోత్రమునం బడఁగా స్త్రీలందఱును జూచి యాక్రోశించిరి. స్వర్గ మునందును భూలోకమునందును పాతాళమునందు నున్నట్టి దేవతలును గంధర్వులును దానవులును శాపమునొంది స్వర్గమునుండి †నరకమునం బడు దేవతనుంబోలె నగ్ని యందుఁ బడుచున్న సీతాదేవిని జూచిరి. ఆబిడ యగ్నిని బ్రవేశము సేయునపుడు రాక్షస

---

* సీతకు యాజ్యాహుతి దృష్టాంతము చేత పరమపవిత్రత తెలియునది. గోవిందరాజులు.

† సమస్తధర్మములకు నర్హమయినట్టి దివ్యరూపము గలసీత అగ్నిం బడుట, స్వర్గమందలి దేవత నరకమునం బడుట యెంత యనర్హమో యంత యనర్హముగా నుండెనని దృష్టాంతార్థము. సీత రావణుఁడు తనకడకు వచ్చినది మొదలుకొని యింతవఱకును పరమభాగవతుం డగు లక్ష్మణునియెడఁ గావించిన యపచారమునకు ననుభవించిన ఫలము చెప్పఁబడెను. వాస్తవమునకు సీత రావణుఁడు వచ్చినకాలమున అగ్నిం బ్రవేశించెననియు రావణుఁడు కొనిపోయినది మాయాసీతయనియు నిజమయినసీత యగ్నినుండి యుద్ధ మంచుటకై మాయాసీత యగ్నిని బ్రవేశించెననియుఁ గొందఱు చెప్పెదరు.

లును వానరులును మిక్కిలి యద్భుతముగా నుండునట్లు మహాధ్వని సెలంగ హాహాకారములు సేసిరి. ఇది నూటపందొమ్మిదవసర్గము.

బ్రహ్మాదిదేవతలు విమానారూఢులయి శ్రీరామసన్నిధికి వచ్చుట. దేవతలందఱును రామునిం బ్రస్తుతించుట. బ్రహ్మ విశేషించి శ్రీరామునిస్తోత్రము సేయుట.

అంతఁ ధర్మాత్ముండగు రాముఁడు, సమస్తజను లాడుకొనుమాటల వినుచు నేమనంబున దుఃఖితుఁడై కన్నుల నీళ్లు గలంగంబాఱ కొంతసేపు మనంబునఁ జింతించుచుండెను. అంతఁ గాదరా జగుకుబేరుండును శత్రువులను నుగ్రక్కించుయముండును, సహస్రాక్షుండగు దేవేంద్రుఁడును, పగవారిని దపింపఁజేయువరుణుండును, ముక్కంటియు శ్రీమంతుఁడును వృషభధ్వజుండు నగుశివుండును, సమస్తలోకంబులను సృజించువాఁడును బ్రహ్మవేత్తలలో నెల్లను త్తముండు నగుబ్రహ్మదేవుండును,వీరలందఱును సూర్యునింబోని విమానంబుల నెక్కి లంకాపురిఁ జేరి రామునియొద్దకు వచ్చిరి. అంత నాబ్రహ్మాదిదేవతాశ్రేష్ఠులుతమ్ముంజూచి చేతులుమోడ్చి నిలుచున్న రామునిఁగాంచి కంకణాదిహస్తాభరణములతో నొప్పుచున్న తమనిడుదబాహువులను బయికెత్తి రామునితో 'నీవు సమస్తలోకములకును గర్తవు,సర్వోత్తముండవు,జ్ఞానవంతులలో నెల్ల మేటివి. ఇట్లు సర్వజ్ఞుఁడవగు నీవు సీత యగ్నిలోఁ బడుచుండఁగా నేమియుఁ దెలియనివానివలె నుపేక్షింప నేల? బ్రహ్మాదిదేవతలలో నెల్ల నీవే శ్రేష్ఠుఁడవని నీమహిమ నీకే యెట్లు తెలియకపోయెను. నీవు మున్ను అష్టవసువులలో ప్రజాధిపతి యగుఋతధాముం డనువసువుగా నుంటివి. నీవేకదా మూఁడులోకములకును అంతాధిపతివి స్వయంప్రభుండవై మొట్టమొదట సృజించినకర్తవు. నీకు నీయంతట స్వతంత్రుఁడవే కాని నిన్ను నియమించువాఁడు లేఁడు.అష్టరుద్రులలో మహాదేవుఁడను నెనిమిదవరుద్రుఁడవు. పన్నిద్దఱుసాధ్యులలో వీర్యవంతుఁ డనఁబడు పదునైదవవాఁడవు. పరంతపా! నీకశ్వి దేవతలు చెవులు,చంద్రసూర్యులు కన్నులు. లోకములసృష్టికి ముందును ప్రళయమందును నీవు శత్రువినాశరహితుఁడవై కనఁబడుచుందువు. ఇట్లు సర్వజ్ఞుఁడును సర్వశక్తియు సర్వేశ్వరుండవు నయ్యు నేమియుఁ దెలియనిరీతిఁ గేవలమనుష్యునియట్లు సీత యగ్నిఁబడుచుండఁగా నుపేక్షించుచుండ నేలా?' యనియడిగిరి. ఇట్లు లోకరక్షకు లగునాబ్రహ్మాదు లడుగఁగా లోకనాథుఁడును ధార్మికశిఖామణియు రఘుకులీనుండు నగురాముఁడు ఆదేవతాశ్రేష్ఠులను జూచి నేను * దశరథకుమారుం

---

* ఇందులకు 'ఆత్మానం మానుషం మన్యే రామం దశరథాత్మజమ్। యోఽహం యస్య యతశ్చాహం భగవాంస్తద్బ్రవీతు మే' అని మూలము. విశేషార్థము:—రాముఁడు బ్రహ్మాదులచే సామాన్యముగా స్తోత్రము చేయఁబడుచున్నను సమస్తదేవతాగ్రేసరుఁ డగు చతుర్ముఖునివలన తన ప్రభావమును లోకమునం బ్రఖ్యాపించుటకు తనసౌలభ్యమును (అనఁగా సర్వవ్యాప్తుఁడయ్యుఁ దనకంటె మిక్కిలియుఁ దక్కువయగువారితో పాటిగాఁ గలసి మెలసి తానుండుటను) దెలుపుచున్నాఁడు. (ఆత్మానం మా

డగురాముఁడ ననియే మనుష్యుండ ననియే నన్నుఁ దలఁచుకొనుచున్నాను. నే నెవ్వఁడనో ఎవ్వరివాఁడనో యెందులకువచ్చితినో యీవివరమంతయు భగవంతుఁడగుబ్రహ్మదేవుండు చెప్పవలయును' అనెను. ఇట్లురాముఁడనుగఁగా, బ్రహ్మవేత్తలలో నెల్లనుత్తముం డగుబ్రహ్మదేవుఁ డతనిఁ జూచి 'రామా! సత్యపరాక్రమా! యథార్థము చెప్పెదను వినుము. * నీవు నారములు అయనముగాఁ గలిగి జగత్కారణుండ వైననారాయణుం

నుమం మన్యే) నన్ను మనుష్యునిగాఁ దలంచుకొనుచున్నాను. నాపరత్వమునకంటె మనుష్యత్వము నధికముంచుటయే నాకు నభిమతమని యర్థము. అందును విశేషము చెప్పుచున్నాఁడు (రామం) రాముఁడను పేరుగలవానినిగాఁ దలంచుచున్నాను. మనుష్యుఁడుగాను అందును రాముఁ డనుపేరు గలిగియు నుండుటయే నాకభిమతమనుట. అంతకంటె నతిశయమును జెప్పుచున్నాఁడు. (దశరథాత్మజమ్) దశరథకుమారుఁ డగురాముఁడు గాఁ దలఁచుచున్నా ననుట. అవతారములం దెల్ల దశరథచక్రవర్తిపుత్రుఁడు గానుండుటయే నాకు మిక్కిలియు ప్రియమనిభావము. ఇటువంటి యుదాహరణ మొకటిగలదు 'శంఖచక్రగదాపాణే ద్వారకానిలయాచ్యుత । గోవింద పుండరీకాక్ష పాహిమాం శరణాగతామ్' అని ద్రౌపదీవాక్యముగలదు. (శంఖచక్రగదాపాణే) అని పరత్వద్యోతకము లగుశంఖచక్రాద్యాయుధములను ధరించుటను జెప్పుటచే కృష్ణుఁడ నారాయణుఁడనుసేయుచు ధరించుకొన్నవాఁడన్యోయనియు, (ద్వారకానిలయ) అని కృష్ణావతారమును జెప్పుటచే కొంచెము మొగము త్రిప్పినాఁడనియు, గోవిందపుండరీకాక్ష) అని గోవిందశబ్దముచే గోపాలపుత్రుఁడు గొల్లపిల్లవాఁడని యనుటచే పరత్వమునకంటె వసుదేవునికి పుత్రుఁడగుటయే తనకభిమతమని విన్నవించుటకై ద్రౌపదియుఁ జెప్పంబడినది. మనుష్యత్వమున నతిశయించిన తనపరత్వము నింద్రాదికము సుగ్రీవాదులకు నప్పుడుగా నిశ్చితమయియున్నది గాన యందు దృఢముగా విశ్వాసము నాకుఁ గలిగించుటకై యనుష్యుఁడగుచేతనపరత్వమును ప్రకటించుటకు స్వస్వరూపము నడుగుచున్నాఁడు. (కోహం) నేనెవఁడను? నాస్వరూపమేమియనుట. (యస్య) నేనెవ్వరివాఁడను అనితన సంబంధమును గురించిన ప్రశ్నము. (యతః) ఎందుకొఱకు? అని తాను వచ్చిన ప్రయోజనమును గురించిన ప్రశ్నము. (భగవాన్ బ్రవీతు) భగవంతుఁడగు బ్రహ్మ దాని చెప్పఁగాత. చక్రవర్తిపుత్రుఁడగుటయే నాకు మిక్కిలియు ప్రియమగునమ్మినది. నీవు నీయందెట సర్వజ్ఞుఁడవుగాన నాకభిమతమునుగానిదైనను పరత్వమును ప్రకటింపుమని యర్థము. తనపరత్వమును వివరించుట తనకభిమతముగానిదయినను తాను వివరింపననుమతించుచున్నాఁడు. రాముఁడు తాను చేయవలసినకార్యమొకటి యుండుటంబట్టియని తెలియునది.

• ఇందులకు 'భవాన్నారాయణో దేవః శ్రీమాంశ్చక్రాయుధో విభుః । ఏకశృంగో వరాహస్త్వం భూతభవ్యసపత్నజిత్' విశేషార్థము:— (నారాయణః) 'ఆపో నారా ఇతి ప్రోక్తా ఆపో వై నరసూనవః । తా యదస్యాయనం పూర్వం తేన నారాయణః స్మృతః' 'జలములు నారములనంబడినవి. ఏలననవి నరునిచేఁ బరమాత్మచేఁ బుట్టినవి. ఆజలములు మునుపు ఇతనికి స్థానముగా నుండినవగుటంజేసి యితఁడు నారాయణుఁ డనఁబడెను' అని మనుస్మృతి. ముందు జలములను సృజించి యితరములను సృజించుటకు మునుపు ఆజలములందు నివసించినవాఁడనుట. ఇట్టినారాయణుఁ డనుటచే జగత్కారణుఁడగుటయు చెప్పఁబడెను. ఇందులకు 'ఏకో హ వై నారాయణ ఆసీన్న బ్రహ్మా నేశానో నేమే ద్యావాపృథివీ' అని శ్రుతి. అవాప్తసమస్తకాముఁ డగువానికి జగత్తు సృజించుట మొదలగువ్యాపారములు చేయుట

డవు. అవాప్తసమస్తకాముఁడవయ్యు క్రీడాప్రవృత్తుఁడవుగాన జగత్సృష్టి మొదలగు వ్యాపారములు లీలలుగాఁ జేయుచుందువు. నీ వెల్లప్పుడును లక్ష్మితోఁ గూడియుండువాఁడవు. సుదర్శనచక్రం బసాధారణ మగు నాయుధముగాఁ దాల్చియుందువు. సర్వవ్యాపకుఁడవు. ఒకకొమ్ముగలిగి భూమి నుద్ధరించిన యాదివరాహమూర్తివి. ఇంతకుమునుపుండిన శత్రువులను నిఁకఁ బుట్టఁగల శత్రువులను గెలుచువాఁడవు. * రామా! నీ వక్షరమవు. నీవు పరబ్రహ్మమవు. షడ్భావవికారశూన్యుండవు. ఆదిమధ్యాంతములందు వర్తిం

పొసఁగకే యనఁగా (దేవః) 'దీవ్యతీతి దేవః' క్రీడించువాఁడు. క్రీడాప్రవృత్తుఁడగుటచే సృష్టి మొదలగు వానిని లీలకొఱకుఁ జేయుచున్నాఁ డనుట. కాఁబట్టి అన్నిట పరిపూర్ణుఁడయినవానికి నేదయినపని, సంభవించునని భావము. ఇట్లు పరత్వమునకు అసాధారణమయిన నామధేయమును జెప్పి పత్నీశేషిత్వమును జెప్పుచున్నాఁడు. (శ్రీమాన్) శ్రీతోడి నిత్యయోగము గలవాఁడు. అసాధారణమైన యాయుధమును జెప్పుచున్నాఁడు, (చక్రాయుధః) సుదర్శనచక్రము నాయుధముగాఁ గలవాఁడు. స్వరూప వైలక్షణ్యమును జెప్పుచున్నాఁడు. (విభుః) వ్యాపకుఁడనుట. అణుస్వరూపులగు ఆత్మలకు స్వరూపవ్యాప్తి లేదు. పరమాత్మునికి స్వరూపముచే సర్వత్రవ్యాప్తి గలదు. వారికంటె విలక్షణుఁడనుట. దీనిచే ఫలితమైన రక్షకత్వమును జెప్పుచున్నాఁడు. (ఏకశృంగో వరాహః) ఒకకొమ్ము గల యాదివరాహుఁడవు. ప్రళయసముద్రము పొంగి పారలినపుడు వరాహరూపమును దాల్చి భూమి నుద్ధరించినవాఁడనుట 'ఉద్ధృతాసి వరాహేణ' అని శ్రుతి 'దంష్ట్రయా పర్వతేంద్రాణాం చాలనం కృతవాన్ హరః। తత స్సంస్తుత్య దేవా ఏకశృంగత్వ సిద్ధయే। ఏకశృంగ వరాహో౽భూ త్తదా ప్రభృతి మాధవః' వరాహమూర్తి ఒకకోఱతో భూమినిమోయుచు రెండవకోఱలోఁ బర్వతములను గదల్పసాగెను. అంత దేవతలు ఒకకోఱ గలిగియుండుటకై భగవంతుం బ్రస్తుతించిరి. అంత నదిమొదలుగా వరాహమూర్తి ఒకకొమ్ము గలవాఁడయ్యెను.' అని స్కాందము. అనిష్టనివర్తకత్వమును జెప్పుచున్నాఁడు. (భూతభవ్య సపత్నజిత్) మునుపటిశత్రువులను పిమ్మటశత్రువులను గెలుచువాఁడు. మునుపటిశత్రువులు మధుకైటభాదులు పిమ్మట రానున్నశత్రువులు శిశుపాలాదులు అని తెలియునది.

* ఇందులకు, 'అక్షరం బ్రహ్మ సత్యం చ మధ్యే చాన్తే చ రాఘవ। లోకానాం త్వం పరో ధర్మో విష్వక్సేన శ్చతుర్భుజః' అని మూలము. (అక్షరం) 'న క్షరతీత్యక్షరం' - క్షరింపనిది నాశములేనిదనుట, 'ఏతద్వై తదక్షరం గార్గి బ్రాహ్మణా అభివదన్తి' అని శ్రుతి. (భవాన్) నీవు, ఇదియిట్లే మీఁదనెల్ల వాక్యశేషముతోఁ గూర్చుకొనునది. 'అథ పరా యయా తదక్షర మధిగమ్యతే' ఇత్యాది శ్రుతులు. దీనిచే 'యేనాక్షరం పురుషం వేద' అను శ్రుతి యుపబృంహితమయ్యె. 'విశ్వం నారాయణం దేవ మక్షరం పరమం ప్రభుమ్' అను అక్షరవిద్యోపసంహారము నయ్యె. ఇట్లే మీఁదనున్న పదములచే నాయావిద్యల యుపసంహారము తెలియునది. (బ్రహ్మ) 'బృహతి బృంహయతీతి బ్రహ్మ' జగదాకారముగా బృంహణము (ఉబ్బుట) నొందునది. 'బృహతి బృంహయతి తస్మాదుచ్యతే పరంబ్రహ్మ' అని శ్రుతివచనము. (సత్యం) విపర్యాసము నొందనివాఁడవు. షడ్భావవికారశూన్యుఁడ వనుట. 'అస్తి, జాయతే, పరిణమతే, వర్ధతే, అపక్షీయతే, వినశ్యతి' 'ఉండుట, పుట్టుట, మాఱుపడుట, పెరుఁగుట, తగ్గుట, నశించుట' యనునవి యాఱు భావవికారములు. (మధ్యే చాన్తే చ) చకారముచే 'ఆదౌ' అనియు గ్రాహ్యము. ఆదిమధ్యాంతములందు వర్తించువాఁ డనుట. దీనిచే నిత్యత్వము చెప్పఁబడినది. (లోకానాం

చునిత్యుండవు. నీవు సమస్తలోకములకు శ్రేయస్సునకు పరమధర్మరూపమున సాధనభూతుం డయిన వాఁడవు. సర్వస్వామివి. నాలుగుభుజముల నొక్కు మ్మడినే నాలుగుపురుషార్థ ముల నొసంగువాఁడవు. * నీవు శార్ఙ్గ మనుధనువు దాల్చువాఁడవు, సమస్తేంద్రి యములకు నియామకుఁడవు. పురుషుఁడవు, పురుషోత్తముఁడవు. ఎవ్వరిచేతను జయిం పఁబడనివాఁడవు. నందక మనుఖడ్గము ధరించువాఁడవు. విష్ణుఁడవు, కృష్ణుఁడవు, బృహ ద్బలుఁడవు. † నీవు సేనానివి, గ్రామణివి, బుద్ధివి, సత్త్వమవు, క్షమవు, దమమవు,

---

పరో ధర్మః) లోకములకు సిద్ధరూపమయిన పరమధర్మము. ధర్మమనఁగా శ్రేయస్సాధనముగాన సర్వ లోక శ్రేయస్సాధనభూతుఁ డయినవాఁడవని యర్థము. (విష్వక్సేనః) 'విష్వద్రీచీ సేనాయస్యస విష్వక్సేనః' అంతటనుగల సేన గలవాఁడు. సర్వస్వామియనుట. (చతుర్భుజః) నాలుగుభుజములు గల వాఁడవు. నాలుగుభుజములచే నొక్కసారినే నాలుగుపురుషార్థముల నిచ్చువాఁ డనుట.

• ఇందులకు 'శార్ఙ్గధన్వా హృషీకేశః పురుషః పురుషోత్తమః। అజితః ఖడ్గధృద్విష్ణుః కృష్ణశ్చైవ బృహద్బలః' అని మూలము. (శార్ఙ్గధన్వా) శృంగవికారమగుధనువు గలవాఁడవు. దీనిచే రక్షణోపక రణముగలవాఁడని తెలియునది. (హృషీకేశః) హృషీకములనఁగా నింద్రియములు. ఇంద్రియములకు ని యంతయైనవాఁడవనుట, సర్వేంద్రియముల నాకర్షించునట్టి దివ్యవిగ్రహముగలవాఁడవు. (పురుషః) పురుసనోతీతి పురుషః—బహుప్రదుఁడనుట—లేక పురి=హృదయగుహాయందు, శేతే=శయించువాఁడవు 'పురిశయం పురుషమిత్యాచక్షతే' అని [illegible] శ్రుతి, లేక యేనజగత్ పూర్ణం సపురుషః—జగమెల్లనిండిన వాఁడు. 'తేనేదం పూర్ణం పురుషేణసర్వమ్' అని శ్రుతి. లేక పురాతనత్వాత్ పురుషః—పురాతనుఁడయి నవాఁడు 'పూర్వమేవాహమిహాసమితి, తత్పురుషస్య, పురుషత్వమ్' అని శ్రుతి, (పురుషోత్తమః) క్షరము అక్షరము అనెడి పురుషులకంటె నుత్తముఁడయినవాఁడు బద్ధముక్తులకంటె నుత్కృష్టుఁడనుట 'య స్మాత్ క్షరమతీతో౽హమక్షరాదపి చోత్తమః। అతో౽స్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః' అని గీత. లేక పురుషులందుత్తముఁడగుటచే పురుషోత్తముఁడు. (అజితః) ఎవరిచేతను జయింపఁబడనివాఁడు—ఆశ్రిత సంరక్షణమందు నెప్పుడుగాని ధర్మము నొందనివాఁడు (ఖడ్గధృత్) నందకమను ఖడ్గమును ధరించిన వాఁడు, (విష్ణుః) వ్యాపనశీలుఁడు. ఎవఁడు తనదయిన విషయమగునో వానినెప్పుడే అచ్చటనే యుం డి రక్షించువాఁ డనుట. (కృష్ణః) 'కృషిర్భూవాచకశ్శబ్దో ణశ్చ నిర్వృతివాచకః' అను నిర్వచనము చేత భూమిభారమును దీర్చ యానందమును గలిగించువాఁడు. (బృహద్బలః) ధారణశక్తి మిక్కిలిగలవాఁడవు.

† 'సేనాగ్రామణీశ్చత్వం బుద్ధిస్సత్త్వం క్షమాదమః। ప్రభవశ్చాప్యయశ్చత్వ ముపేంద్రో మధుసూదనః' అని మూలము. విశేషార్థం (సేనానీ) సేనల నడపించువాఁడు. సేనానిర్వాహకుఁ డ నుట, (గ్రామణీః) గ్రామములనడపువాఁడు. దివ్యజనపదాములను పాలించువాఁడనుట. (బుద్ధిః సత్త్వంక్ష మాదమః) బుద్ధిని సత్త్వమును క్షమను దమమును ప్రవర్తింపఁజేయువాఁడు. 'న దేవాయష్టిమాదాయ ర క్షంతి పశుపాలవత్। యం హి రక్షితుమిచ్ఛంతి బుద్ధ్యా సంయోజయంతితమ్' 'దేవతలు కఱ్ఱనుగొని పసుల కాపరులవలెఁ గాచువారుగారు. ఎవని రక్షింపఁగోరుదురో వానికి బుద్ధిగలిగింతురు' అనుటంబట్టి యీ శ్వరుఁడు బుద్ధ్యాదులనొసఁగి రక్షించువాఁడనుట. 'మహాంప్రభుర్వై పురుషస్సత్త్వస్యైష ప్రవర్త కః' అని శ్రుతి, (ప్రభవః) జగత్తునకు ఉత్పత్తిస్థానము-సమస్తమయిన నుపాదానమైనవాఁడనుట. (అప్య యః) సమస్తజగమునకు లయస్థానము. 'కృత్స్నస్యజగతః ప్రభవః ప్రళయస్తథా' అని శ్రుతి.(ఉపేం

జగత్తుప్రభవమును నాశము నయినవాఁడవు. ఉపేంద్రుఁడవు. మధుసూదనుఁడవు. *నీవు ఇంద్రకర్ముఁడవు. మహేంద్రుఁడవు నీవు. నీవుపద్మనాభుఁడవు,నీవు రణాంతకరుండవు. దివ్యు లగుమహర్షులు నిన్నుశరణ్యునిఁగాను శరణముఁగాను జెప్పుదురు. సహస్ర శాఖారూపములగు శృంగములు గలిగి యనేకవిధబోధనా (విధి)రూపములగు జిహ్వలతోఁగూడి కర్మముల నాలోచించుమహార్షభ మగువేదము నీవు. మూఁడులోకములకు నీవు సమష్టికర్తవుగద. స్వయంప్రభుఁడవు,ముక్తులకును నిత్యులకును నీతోడిసామ్యభోగము నొసఁగువాఁడవు. ఆశ్రితు లపేక్షించుటకుఁ బూర్వమె వారలను రక్షించుటకుఁ బుట్టువాఁడవు నగుదువు. + నీవు * యజ్ఞ రూపుఁడవు. నీవు వషట్కారమవు,

(ఉపేంద్రః) ఇంద్రునికిఁ దమ్ముఁడుగా [illegible] వాఁడు. (మధుసూదనః) వేదముల నపహరించిన దైత్యునిఁ జంపినవాఁడు.

* 'ఇంద్రకర్మా మహేంద్రస్త్వం పద్మనాభో రణాంతకృత్ । శరణ్యం శరణం త్వాం మాహుర్దివ్యా మహర్షయః' అని మూలము. విశేషార్థము. (ఇంద్రకర్మా) ఇంద్రునికర్మమువంటి కర్మము గలవాఁడవు. '[illegible]' అని శ్రుతి, [illegible] కర్మము [illegible] ఇంద్రునికర్మము [illegible] వాఁడవట. [illegible] వలె నుండు ననట. (మహేంద్రః) [illegible] (పద్మనాభః) పద్మము నాభియందుఁ గలవాఁడవు. [illegible] (రణాంతకృత్) [illegible] మందు శత్రువులకు నాశము సేయువాఁడవు. (శరణ్యం) [illegible] 'సర్వస్య శరణం సుహృత్' అని శ్రుతి, అని, (మహర్షయః) [illegible] (దివ్యాః) [illegible] 'యుక్తిర్నాయం పఠనమాయే ప్రాణాః' [illegible] అని చెప్పుదురు.

+ 'సహస్రశృంగో వేదాత్మా శతజిహ్వో మహర్షభః । [illegible] కర్తా స్వయం ప్రభుః । సిద్ధానామసి సాధ్యానామాశ్రయశ్చాసి పూర్వజ' అని మూలము. సహస్రశాఖారూపములయిన శృంగములు గలదియు, (శతజిహ్వః) అనేకవిధబోధనారూపములగు జిహ్వలు గలదియు, [illegible] (మహర్షభః) గొప్ప [illegible] కర్మములు నాలోచించువాఁడయిన (వేదాత్మా) వేదమయుఁడయినవాఁడవు. [illegible] సమష్టికర్త [illegible] (స్వయంప్రభుః) [illegible] అని శ్రుతి. (సిద్ధానాం) ముక్తులును, (సాధ్యానాం) [illegible] అనఁబడిన నిత్యులకును (ఆశ్రయః) నీతోడిసామ్యభోగము నొసఁగువాఁడు. (పూర్వజః) ఆశ్రితుల [illegible] చుటకుఁ బూర్వమే వారిని రక్షింపఁ బుట్టువాఁడు.

+ 'త్వం యజ్ఞస్త్వం వషట్కారస్త్వమోంకారః పరంతప । ప్రభవం నిధనం వా తే న విదుః [illegible]' అనిమూలము. (త్వంయజ్ఞః) నీవు యజ్ఞమవు. 'యజ్ఞో వై విష్ణుః' అని శ్రుతి. యజ్ఞద్వారా

(వషట్, అశ్రావయ, అస్తుశ్రౌషట్, యజే, యజామహే, అనువానిచే నారాధ్యుఁడవు), నీవు ఉత్కృష్టతపస్సుచే నారాధ్యుఁడవు. వేదములును వైదికులును నీపుట్టుకయును నాశము నెఱుంగరు. నీ వెవ్వఁడో యనియు నెఱుఁగరు. * నిన్ను యోగులు సమస్తభూతములందును విశేషించి బ్రాహ్మణులందును గోవులందును సమస్తదిక్కులందును, ఆకాశమందును పర్వతములందును వనములందును సమస్తభూతములందునుఁ జూతురు. † సహస్రపాదుఁడవునీవ. శ్రీభూపతివి. సహస్రశిరస్కుఁడవు, సహస్రనేత్రుఁడవు నీవ. ‡ నీవు పర్వతములతోఁగూడినభూమిని తక్కినమహాభూతములను ధరించుచున్నావు. ¶ రామా! దైవందిన ప్రళయమున భూమి నాశము నొందునపుడు, నీవు జలములందు శేషశాయి వగుచు దేవతలును గంధర్వులును దానవులును వసించు స్వర్గమర్త్యపాతాళము లనెడిమూఁడులోకములను కుక్షిని ధరిం

ములగు పశుహవిరాజ్య[illegible]ములు శరీరములుగాఁ గలవాఁడవు. యజ్ఞారాధ్యులగు ఇంద్రాదులు శరీరములుగాఁ గలవాఁడ[illegible]. '[illegible] బ్రాహ్మణాహుతమ్' అని గీత. (వషట్కా[illegible]) [illegible] 'వషట్' [illegible] 'అశ్రావయ' అని చతురక్షరము 'అస్తుశ్రౌషట్' [illegible] 'యేయజామహే' అని పంచాక్షరము[illegible] 'చతుర్భిశ్చ చతుర్భిశ్చ ద్వాభ్యాం పంచభిరేవ చ హూయతే చ పునర్ద్వాభ్యాం స మే విష్ణుః ప్రసీదతు' అని చెప్పఁబడినది. (ఓంకారః) ప్ర[illegible] 'ఓమిత్యేకాక్షరం బ్రహ్మ' అని శ్రుతి. (తపః [illegible]) ఉత్కృష్టతపము గలవాఁడవు. ఉత్కృష్టతప[illegible] (ప్రభవం [illegible]) వేదములును వైదికులును నీపుట్టుకను నాశము[illegible] [illegible]ఱుఁగరు- అపరిచ్ఛిన్నమహిమగలవాఁడ[illegible] [illegible] శ్రుతి. [illegible] చె[illegible] ప్రశ్నమునకు [illegible] చెప్పఁబడె[illegible].

* [illegible] చెప్పఁబడుచున్నది. '[illegible] సర్వభూతేషు బ్రాహ్మణేషు గోషు [illegible]' అని మూలము. ఇందు సర్వాంతర్యామి యగుట చెప్పఁబడెను. '[illegible] విశ్వస్య [illegible]' అని స్మృతి.

† ఇందు [illegible] చెప్పుచున్నాఁడు. '[illegible] శతశీర్షః సహస్ర[illegible]' అని [illegible]. ఇట శతశబ్దము సహస్రవా[illegible] 'సహస్రశీర్షా పురుషః సహస్రాక్షః సహస్రపాత్' అని శ్రుతి. ([illegible]) [illegible] 'హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ' అని [illegible].

‡ ఇందు [illegible] చెప్పఁబడెను. [illegible] సంబంధమును చెప్పఁబడెను.

¶ [illegible] చెప్పుచున్నాఁడు. 'అంతే పృథివ్యాః సలిలే దృశ్యసే త్వం మహోరగః । త్రీన్ లోకాన్ [illegible]' అని మూలము.

చుచు సూర్యకాండేయాదులకుఁ గనుపట్టెదవు. * రామా ! నేను నీకు వక్షము. సర
స్వతీదేవి జిహ్వ. ప్రభూ! దేవతలు పరబ్రహ్మమ వగునీగాత్రమునందు రోమములవలె
నీకవినాభూతులై యుందురు. నీకు ఱెప్పమూయుట రాత్రియగును; కన్ను తెఱచుట
పగ లగును. నీయూర్పులే వేదములయినవి. వేయేల ! నీవులేనిది యొకటియు
లేదు. † జగత్తుసర్వమును. నీకుశరీరము. భూతలముస్థైర్యమును నీవు. అగ్నితాపమే
నీకోపము. చంద్రునిప్రసాదమే నీప్రసాదము. శ్రీవత్సమే నీకు గుఱుతు. ‡ త్రివిక్ర
ముండ వగునీవు మున్నుమూఁడడుగులచే ముల్లోకములను బలినుండి పుచ్చుకొంటివి.
అట్లుగాఁటి మహాసురుఁడగు బలిని బంధించి యతనిచే పలాయితుఁడయిన దేవేంద్రుని
మూఁడులోకములకు రాజును జేసితివి. ¶ సీత లక్ష్మి. నీవు విష్ణుఁడవు, దేవుఁడవు.
పుట్టఁగలకృష్ణుండవు నీవ. ప్రజాపతియనఁబడువాఁడవు నీవ. రావణుని వధించుటకై
యిందు మనుష్యదేహమును జొచ్చితివి. రామా! ధార్మికశిరోమణీ! నీవిది మాకయి

---

* ఇందు 'అంగాన్యన్యాదేవతాః' అన్నట్లు సర్వదేవాత్మత్వము చెప్పఁబడుచున్నది. 'అహం తే హృదయం రామజిహ్వాదేవి సరస్వతీ। దేవా గాత్రేషు రోమాణి నిర్మితా బ్రహ్మణః ప్రభో ॥ నిమేష స్తే భవేద్రాత్రి రున్మేష స్తే భవేద్దివా। సంస్కారా స్తేఽభవన్ వేదా నైతదస్తి త్వయావినా ॥' అని మూలము. సంస్కారము లనఁగా నిశ్వాసములనుట 'తస్యహవా ఏతస్య మహతో భూతస్య నిశ్వసిత మేత ద్యదృగ్వేదః' అని శ్రుతి. వేయేల (నైతదస్తి వినాత్వయా) నీవు అంతర్యామిగా లేనివస్తువే లేదని యర్థము.

† ఇట్లు నిషేధశ్రుత్యర్థమును జెప్పి 'సర్వంఖల్విదం బ్రహ్మ తత్త్వమసి' ఇత్యాదిసామానాధికరణ్యశ్రుత్యర్థమును జెప్పుచున్నాఁడు 'జగత్సర్వం శరీరం తే స్థైర్యం తే వసుధాతలమ్ । అగ్నిః కోపః ప్రసాద స్తే సోమః శ్రీవత్సలక్షణః' అని మూలము. (సర్వంజగత్) సమస్తజగమును... (తే) నీకు, (శరీరమ్) నీ నియమముచేత ఆధేయమును విధేయమును శేషభూతమునగునని యర్థము. ఇదియే కదా శరీరలక్షణము. ఇట్లుజగత్తు నీశరీరమగుటవలనఁ శరీరగతములగు విశేషణములు నీవిశేషణములే యనుచున్నాఁడు. (వసుధాతలంస్థైర్యమ్) వసుధాతలస్థైర్యమనుట. భూమియొక్క స్థైర్యము నీదియనుట. 'కాఠిన్యవాన్ యోఽబిభర్తి తస్మైభూమ్యాత్మనే నమః' అని విష్ణుపురాణోక్తప్రకారము భూరూపముగ కాఠిన్యవంతుఁడై సమస్తమును భరించుచున్నాఁడని యర్థము.

‡ ఇందు వామనావతారమును త్రివిక్రమావతారమును వ్యంజితములు 'ఇదంవిష్ణుర్విచక్రమే త్రేధా నిదధే పదమ్' అని శ్రుతియు. ఇందులకు 'త్వయాలోకా స్త్రయః క్రాన్తాః పురాణే విక్రమైస్త్రిభిః। మహేన్ద్రశ్చ కృతో రాజా బలిం బధ్వామహాసురమ్' అని మూలము.

¶ ప్రయోజనమేమి యన్న దానికిందు నుత్తరముచెప్పఁబడుచున్నది. 'సీతా లక్ష్మీర్భవాన్ విష్ణుర్దేవః కృష్ణః ప్రజాపతిః । వధార్థం రావణస్యేహ ప్రవిష్టో మానుషీంతనుమ్' ఇందు భగవదవతారములందెల్లలక్ష్మి అనువర్తించివచ్చుట చెప్పఁబడినది. (కృష్ణః) భవిష్యత్కృష్ణావతారుఁడవు నీవే. (ప్రజాపతిః) ప్రజాపతిశబ్దవాచ్యుఁడవు నీవే. అవతారప్రయోజనము చెప్పుచున్నాఁడు. (మానుషీం) మనుష్యసంస్థానరూపమైన (తనుం) అప్రాకృతశరీరము నొందినవాఁడవు. దేహము అప్రాకృతమే. రూపము మనుష్యసంబంధి యని భావము.

పూనిన కార్యము చేసి యైనది. రావణుని వధించితివి. ఇక సంతుష్టుడవై వైకుంఠమున కుద్గమింపుము. నీబలమును వీర్యమును అమోఘము. నీపరాక్రమమును అమోఘము. నీదర్శనమును వ్యర్థము గాదు. నిన్ను స్తోత్రము సేయుటయు వ్యర్థము గాదు. మహాఫలప్రదములు. నీయందు భక్తిగలమనుష్యులు అవిలంబముగా నభిమతఫలము నొందుదురు. పురాతనుడును పురుషోత్తముడు నగునీయందు నిశ్చలముగా భక్తియుంచినవారు ఈలోకమున సదా దేహముండువఱకు భోగము లనుభవించి దేహావసానమున పరలోకమునను సమస్తకామములను బొందుదురు.* వేదసిద్ధమును బురాతనమును నితిహాసరూపము నయినదిగాన యీస్తోత్రము నెవ్వరు నిత్యమును గీర్తింతురో యానరులకు బునరావృత్తి గలుగదు' అనెను. ఇది నూటయిరువదియవ సర్గము.

అగ్నిపురుషుడు చితిమధ్యమునుండి లేచి సీతచరిత్రమును శ్లాఘించుచు రాముని కాపెను నర్పించుట. రాముడును సీతచరిత్రమును గొనియాడుచు నామెను స్వీకరించుట. నిరతిశయానంద ప్రాప్తి.

బ్రహ్మదేవుండు రామునితో బలికిన యీ శుభవాక్యమును విని యగ్నిపురుషుండు సీతాదేవిని తొడలనిడికొని చితినుండి దిగ్గన లేచివచ్చెను. ఆయగ్నిహోత్రుడు ఆచితిని చెల్లాచెదరు ద్రోచికొని, మనుష్యవిగ్రహము దాల్చి జనకరాజసుతను సీతను దీసికొని శీఘ్రంబున బయికి నావిర్భవించెను. బాలసూర్యునివలె వెలుంగుచు, మేలిబంగారుసొమ్ములు దాల్చి, యెఱ్ఱనిచీరం గట్టి, యెలప్రాయంబు మెఱింటివన్నె గులుకనలువెక్కిన కుటిలకుంతలము లాడగింప, వోడిగిన పూదండలును నాభరణములును గసుగందక యుండ నగ్ని బ్రవేశించుటకు మును పుండినరూపముననే పొలుపారుచు, మనస్సు కలంకలేక యున్న సీతను తనయొడినిడికొనియగ్నిహోత్రుండు రామునకొసంగెను. అప్పుడు లోకములుగావించు సమస్త శుభాశుభకర్మములకు సాక్షియగు నగ్నిహోత్రుండు రామునిజూచి 'రామా! నన్ను ముందు జొచ్చిన నీపత్ని యాసీత యిదిగో! ఈబిడయం దేపాపము లేదు; కాన పరిగ్రహింపుము. మిక్కిలియు సూర్చునీయిల్లాలునందు దోషము లేసి నైతింగియు నీయాచారమునకు గొఱతలేకలుగకుండునట్లు లక్ష్యం జొప్పించితి నెంతయూహాపోహించితివు! ఈబిడ వాక్కుచేగాని, మనసుచేగాని, సంకల్పముచేగాని, కంటిచేగాని, నిన్నుమీఱి యొండుపురుషునియందు వర్తించినదిగాదు; సదాచారచుమీ. ఇది సమ్మతింపక రావణుడెట్లు కొంపోవునందువా? నీవులేనపుడు ఈబిడ దీనురాలై పరవశయైయుండగా రావణుడు పరాక్రమంబున

* దీనిచే గపస్సుమొదలగునానికంటె రామభక్తియే పరమధర్మమని చెప్పబడినది. రామభక్తిం జేయలేనివారికి ఈస్తోత్రము యట్టిఫలము నిచ్చునని చెప్పినాడు.

గన్నుఁగానని వాఁడగుటచే బలవంతముగా నిర్జనమగు వనమునుండి నపహరించుకొనిపో
యినాఁడు. ఇట్లు చెఱఁబెట్టి యంతఃపురమునఁ బదిలముగానుంచి, వికృతరూపలయి భ
యంకరముగాఁ జూపట్టు రాక్షస స్త్రీలను బెక్కండ్రఁగావలియుంచి వాఁ డెంతనిర్బంధ
పెట్టినను, ఈసతి నీయందే మనస్సునుంచి నిన్నే పరమగతిగా భావించియుండెను.
మించిపోయెనేని యిట్లుండునా? ఆరాక్షసుఁడు రావణుఁడు, ధనకనకవస్తువాహనాదుల
నిచ్చెదనని పలువిధములఁ బేరాసగొలుపుచుండినను, చంపెద నఱికెదనని యెంత బెద
రించుచుండినను, సీత వాని నెంత మాత్రమును గణింపక మనస్సంతయు నీయందే
యుంచి నిన్నే ధ్యానించుచు నుండెను. రామా! పరిశుద్ధ మైనహృదయము
గలిగి పాపమెఱుంగ కున్న యీపూఁబోఁడిని ప్రతిగ్రహింపుము. నామాటకు బదులు
చెప్పఁగూడదు. నేను నీకాజ్ఞాపించెదను' అనెను. అంత మాటనేర్పరియు ధర్మాత్ముఁడు
నగు రాముఁడు, అగ్నిపురుషుండు చెప్పిన యప్పలుకు విని తనయిల్లాలు నిర్దోషురాలని
చెప్పినందులకు మనంబు మిక్కిలియు నుల్లసిల్ల, నట్టిపవిత్రను నగ్నిం జొప్పించినందులకు
కన్నుల నీళ్లు కలంగం బొఱ, వ్యర్థముగా దగవిడిచితినని కొంతసేపు చింతించుచుండెను.
అగ్నియిట్లు చెప్పఁగా, మహాతేజుండును గాంతిమంతుండును దృఢపరాక్రముండును
పరమధార్మికుండు నగు రాముఁడు, దేవశ్రేష్ఠుం డగు నగ్నిం (బ్రహ్మదేవునిం) జూచి
'ముల్లోకములందును సీతపయి పాపము చెప్పుట యెంతమాత్రము తగనే తగదనుట
వాస్తవమే. అయినను ఈ శుభాత్మురాలు రావణునంతఃపురమున బహుకాలముండినది
గదా. కాన యపవాదము గలుగవచ్చును. నేను సీతను పరిశోధింపకయె పరిగ్రహించి
యుందునేని, సుజనులు నన్ను దశరథమహారాజకుమారుఁ బుట్టియు రాముఁడు మూఁ
ఢుఁడును కాముకుఁడునే యగుఁగాని మానవంతుఁడుగాఁడని నిందింతురు. కాన యా
యపవాదమును బోఁగొట్టుటకై యిట్లు చేయవలసివచ్చెను. జనకమహారాజకుమా
రిత యైనదానికిఁగూడ నాచారము నుతియొకరు చెప్పవలయునా? సీత నాయందే మన
స్సిడఁగలుపడి నామనను పోయినపోకలే పోవుచుండునుగాని తానుస్వతంత్రముగా నే
పనియుఁ గావింపనిదనియు నాకును దెలియును. అయినను సత్యమునే యవలంబించి
సరియైన నడవడి నడపఁగోరువాఁడను గావున, సత్యము బయలుపఱుటకును, ముల్లోక
ములవారికిని నమ్మకము గలుగుటకొఱకును, సీత యగ్నిని ప్రవేశించుచుండఁగా నుపేక్షిం
చుచుంటిని. ఇటువంటి సుందరిని జూచి రావణుఁ డెంత కాముకుఁడునా యుండువేని, ఈవాలుంగ
న్నులచిన్నారి తన తేజముచేతనే సురక్షితయైనది. ఇట్టి చెలువనెవఁడుగూడ రావణుఁ డతి
క్రమించి నడచునా? సముద్రము చెలియలికట్ట మీఱఁజాలనట్లు వాఁడు సీతను నతిక్ర
మింపఁజాలఁడు. సీతను జెఱకుట యెంతమాత్రము శక్యముగాదు గాన దుష్టాత్ముండగు
రావణుఁడు మనస్సున నయినను నా చెలువను జెనకంజాలఁడు. మండుచున్న యగ్నిజ్వాల
ను నెవ్వఁడు స్పృశించును? అయిన నీయమ యటువంటి యైశ్వర్యము నెట్లు విడుచునందు
వా? రావణాంతఃపురమునందలి యైశ్వర్యము ఈకల్యాణి కించిన్మాత్రము మన్నిము గా



1742. అగ్ని దేవుడు సీతను అగ్నినుండి వెలుపుచ్చి రామునికి పవిత్రురాలని చెప్పి సమర్పించుట;
బ్రహ్మరుద్రేంద్రాదులు రాముని స్వరూపమును వెలుపుచ్చి స్తోత్రము చేయుట.

దు. నాయైశ్వర్యమె దీనికిఁదగును. ఏలనఁగా సూర్యునికంటె వెలుతురు వేఱు గానట్లు సీత నాకు నెంతమాత్రము వేఱుపడియుండునది గాదు. ముల్లోకములందును అందఱి కన్నను బరిశుద్ధురాలగు జనకరాజసుత యీసీతను, బుద్ధిమంతునకుఁ గీర్తిని విడువ వలవిగానియట్లు నాకు విడువశక్యముగాదు. కాన సీతకు నేనును వేఱుపడియుండు వాఁడను గాను. మీరు నాయందు నెయ్యము గలవారలు; మఱి లోకపూజ్యులరు; ఇట్లు హితము నుపదేశించుచున్నవారలు. ఇట్టి మీరు నాకును జెప్పినమాట నాకు శుభకరమగును. కాన నేనవశ్యము దానిని జేసి తీఱవలయును' అనెను. మహాబలవంతుఁ డగు రాముఁ డిట్లు తనకుం జక్కఁగాఁ దెలిపియె యీమాటం బలికి, మహాబలసంప న్నులయిన యీబ్రహ్మాదులు దాను గావించిన కార్యమునకుఁ బ్రశంసించుచుండఁగా, సుఖార్హుండు గావునఁ బ్రియురాలిం దగ్గఱకుఁ జేరఁదీసికొని యెంతయుసుఖము ననుభ వించినవాఁ డయ్యె. ఇది నూటయిరువదియొకండవసర్గము.

(శివుఁడు రావణుని వధించినందులకుఁ బొగడుచు రామునిఁ
జిరకాల మయోధ్యారాజ్యము బూని యశ్వమేధాదులు
చేసి వంశమును స్థాపించి రమ్మని దివ్యశరీరుండయి ది
వ్యవిమానమున వచ్చి యున్న దశరథునిం
జూపుట. రామాదులు దశరథునకు న
మస్కరించుట. అతం డందఱను
వేఱువేఱ యభినందించి స్వర్గమున
కరుగుట.)

రాముఁడు తెల్లఁగాఁ జెప్పిన యీశుభవచనమును * విని శివుం డంతకన్న శుభం బగు వాక్యమున నతనితో, † 'పుండరీకాక్షా! మహాబాహూ! విశాలవక్షా! పరంతపా! రామా! శస్త్రధారిశిరోమణీ! మాభాగ్యమున నీ విట్లు రావణుని వధించితివి. రామా! సమస్తలోకములందును రావణునివలనఁ బుట్టి చెలంగిన భయం బను పెరిగిన గాఢాంధకారమును మాభాగ్యవశంబున నీ విపుడు యుద్ధమున రావణునిం

---

* బ్రహ్మ దేవకార్యమున కీర్తించుటయేగాక ముల్లోకములకు రాముని నమ్మునట్లుగా శివుఁడు లోకమున ధర్మము సంస్థాపించవలయునని రామునిహృదయమున కెఱుంగఁజేసి యజ్ఞములఁ జేయ ననుమతించుచున్నాఁడు.

† దీనియందు 'పుండరీకాక్ష మహాబాహో మహావక్షః పరంతప' అని మూలము. పుష్కరాక్షుఁ డనఁగా పుండరీకాక్షుఁడు. 'తస్య యథా కప్యాసం పుండరీకమేవ మక్షిణీ' 'పురుషః పుండరీకాక్షః' అని శ్రుతిస్మృతులయందు పరబ్రహ్మమున కసాధారణచిహ్నముగాఁ బ్రతిపాదితమైన పుండరీకాక్షత్వము రామునకుఁ జెప్పఁబడుటచే రాముఁడే యవతరించిన విష్ణుఁడే వేదాంతవేద్యుండగు పరబ్రహ్మమని చెప్పఁబడినదయ్యెను. మహావక్షుఁడనఁగా శ్రీనివాసమునకుఁ గొప్ప వక్షముగలవాఁడనుట.

జంపి పోఁగొట్టితివి. మహాబలశాలీ! నీవయోధ్యకుఁ బోయి, దీనుండై నీరాకకెదురు చూచుచున్న భరతు నాశ్వాసించి కౌసల్యను, నింతటిమహాకార్యమునకు మూల మగుటచేఁ గీర్తిగాంచినకైకేయినిం గాంచి, లక్ష్మణునియందలి నెయ్యమువలన నతనిం గన్న సుమిత్రను విశేషించియుఁ జూచి, రాజ్యంబుఁ జేకొని సుహృజ్జనులకెల్ల సంతోషము గూర్చి పుత్రపౌత్రాదులం గని యిక్ష్వాకువంశమును శాశ్వతముగా నెలకొల్పి యశ్వమేధము గావించి యనన్యసదృశమయిన కీర్తినిగాంచి బ్రాహ్మణులకు వలయు ధనం బొసంగి, యంతె వైకుంఠమునకు వేంచేయం దగును; కాని యింతకుముందు గాదు. రామా! ఇదిగో మనుష్యలోకమున నీకు గురుండును మహాయశుండు నయిన నీతండ్రి దశరథమహారాజు విమానమున వచ్చియున్నాఁడు చూడు. శ్రీమంతుఁ డితఁడు, పుత్రుఁడవగు నీచేత ననత్యదోషమును తరించునట్లు చేయఁబడి యింద్రలోకము నొందెను. నీవును నీతమ్ముఁడు లక్ష్మణుఁడును నితనికి నమస్కారము గావింపుఁడు' అనెను. శివుఁడు చెప్పినవిధిని, రాముఁడును లక్ష్మణుఁడును విమానశిఖరమునందున్న తండ్రికి ప్రణామము గావించిరి. ప్రభుండగు రాముఁడును లక్ష్మణుఁడును, తనదివ్యదేహకాంతిచే వెలుంగుచు దివ్యంబు లయిననిర్మలవస్త్రములను ధరించియున్న తండ్రిని దశరథుని దర్శించిరి. అప్పుడు విమానంబునం దుత్తమాసనంబునఁ గూర్చుండి యున్న మహాబాహుండగుదశరథమహారాజు తనకుఁ బ్రాణములకంటె మిక్కిలియుఁ బ్రియుండయిన పుత్రుని రామునిం జూచి మిక్కిలియుహర్షము పయికొనఁగాఁ దనతొడపయి నుంచుకొని బాహుసాఁచి బిగ్గ కౌఁగిలించుకొని యంతట నితనితో 'రామా! నిన్నుఁ బాసినందున నాకు నీస్వర్గభోగము గాని యీదేవర్షులు గావించు సమ్మానముగూడ నంతగా మెచ్చుగాకున్నది. ఇది సత్యము. ఇట్లని యొట్టువెట్టి చెప్పుచున్నాను. ఇప్పుడు శత్రువులను వధించి వనవాసప్రతిజ్ఞను తీర్చి నిండుమనంబున సంతుష్టుండవై యున్న నిన్నుఁ జూడఁగా నాకు మిక్కిలియుఁ బ్రీతియగుచున్నది. మేటిమాటకారీ! నిన్నాఁడు వెడలం బంపుటకై కైక నామిమాటలు చెప్పినదో యవియన్నియు మఱపునొందక నా మనస్సునందే నాటుకొని నన్ను దుఃఖపెట్టుచునేయున్నవి. నీవును లక్ష్మణుఁడును కుశలముగానుండుటఁ జూచి నిన్నును వానిని కౌఁగిలించుకొన్నపిదప నిపు డాదుఃఖమునుండి, మంచువిడి సూర్యుఁడు విడివడినట్లు, విముక్తుఁడనయితిని. పుత్రా! మున్ను అష్టావక్రుండు కహోళుం డను బ్రాహ్మణుని జనకసభయందు వాదంబునఁ బగవాని దరింపఁ జేసినట్లు, మహాత్ముండును సుపుత్రుండు నగునీవు సత్యపాశబద్ధుఁడ నగునన్ను ననత్యదోషము నుండి తరింపజేసితివి. సౌమ్యా! పురుషోత్తమా! మేటిదేవతలే రావణుని వధముగావించుటకై యప్పుడాయభిషేకవిఘ్నాదులు గలిగించిరని నాకిప్పుడే తెలిసినది. శత్రునిషూదనా! కౌసల్య వనమునుండి గృహమునకు వచ్చిననిన్ను మిక్కిలి సంతోషము పొంగఁ జూడఁగలదు. కాన, యది కృతార్థురాలుసుమీ. రామా! అయోధ్యాపురమునకుఁబోయి పట్టాభిషిక్తుండవై యభిషేకజలంబులం దోఁగి యపుడు భూనా

ఖుండవై తేజరిలుచున్న నిన్నుఁ జూడఁగల మనుష్యులందఱును కృతార్థులే కదా. నీ
యందనురక్తిగలిగి, బలవంతుఁడును శుచియును ధర్మవర్తనుండునై యొప్పు భరతు
నిం బోయి నీవు కలియఁగాఁ జూడఁగోరెద. కాన యవశ్య మతనిని బోయి చేరుము.
సౌమ్యా! నీవు సీతను బుద్ధిమంతుఁ డగులక్ష్మణునిని గూడి, యరణ్యంబున వాసము
సేయుచుఁ బదునాలుగేండ్లునుఁ గడపి పుచ్చితివి. నీవు వనవాసంబు దీర్చుకొంటివి. నీ
ప్రతిజ్ఞయు సఫలమయ్యెను. రావణుని యుద్ధమున వధించి దేవతలనందఱ సంతోష
పఱిచితివి. శత్రుసూదనా! చేయవలసిన కార్యము చేసితివి. శ్లాఘ్యమయిన యశస్సును
బొందితివి. ఇంక రాజ్యమునందుఁ బట్టాభిషిక్తుఁడవై నెలకొని, నీవును దమ్ములును
దీర్ఘాయులరై సుఖముండుఁడు' అనెను. దశరథమహారా జిట్లు పలుకఁగా రాముఁ
డంజలి గీలించి యతనితో 'తండ్రీ! నీవు సమస్తధర్మములను దెలిసినవాఁడవు. రా
ము నడవికిఁ బంపుదువేని, నిన్నును నీకొడుకునుగూడ దిగవిడుతు' నని కైకేయితో
నీవు శపథము చేసితివే! కాఁబట్టి యిపుడా కైకేయియందును భరతునియందును నను
గ్రహము సేయుము. ప్రభూ! ఘోర మయినయా శాపము, కైకేయిని యామెపుత్రుఁ
డగుభరతునిఁ దాఁకకుండునట్లు దయసేయుము' అనెను. అమ్మహారాజు తనయెదుట
చేతులు మోడ్చి యున్న రామునిం జూచి 'వల్లె' యని యంగీకరించి, లక్ష్మణుని మరలఁ
గౌఁగిటం జేర్చి యతనితో 'నీవు రామునకును విదేహరాజసుతకు సీతకును భక్తితోడ
శుశ్రూష సేసి నాకు మిక్కిలియు సంతోషము గలిగించితివి. ధర్మమున కగుఫలము
నీకుఁ గలిగినదయ్యె. ధర్మజ్ఞా! *రాముఁడు ప్రసన్నుండు కాఁగా నీకు ధర్మంబును భూ
మియందు విశాల మయినయశస్సును సుఖమును గొప్పతనమునుఁ గలుగును. సుమి
త్రానందవర్ధనా! రామునకు శుశ్రూష సేయుచుండుము. దాన నీకు శుభం బగును. రా
ముఁడు సమస్తలోకములకును నెల్లప్పుడును, శుభము లాచరించుటయందే యాస
క్తిగలవాఁడు. † ఈ దేవేంద్రుఁడు మొద లగుమూఁడులోకములవారును సిద్ధులును
మహర్షులును, మహాత్ముండును బురుషోత్తముండు నగురామునిఁ గొలిచి పూజించుచు
న్నారు. సౌమ్యా! సమస్తదేవతాంతర్యామియు వేదతాత్పర్యభూతము నై య
గ్నీంద్రాదిరూపమున సర్వకర్మములచే నారాధ్యమై సాక్షాదుపనిషత్తులచేఁ దెలియం
దగి భక్తిశూన్యులకుఁ దెలియ నలవి గానిదై షడ్భావవికారరహిత మై యొప్పెడి
యా బ్రహ్మమే యిట్లు రామరూపమున నవతరించినదని బ్రహ్మాదులు చెప్పుదురు. నీవు
రామునకును వైదేహికి సీతకును భక్తితో శుశ్రూష సేయుటవలన ధర్మము నాచరిం
చినవాఁడ వయితివి; విశాలమయిన కీర్తిని బొందితివి' అనెను. మహాభావుండగు ధ
ర్మాత్ముఁ డాదశరథుఁడు తనమ్రోల చేమోడ్చి నిలిచి యున్న లక్ష్మణున కివ్విధంబునం

* లక్ష్మణుఁగూడ విష్ణ్వవతారమని దశరథుఁ డెఱుఁగఁడు.

† ఇందు దశరథుఁడు రాముఁడు సర్వోత్తముఁ డని యింద్రాదిశిష్టులయాచారమునుబట్టి తెలుపుచున్నాఁడు.

జెప్పి యంత సీతాదేవిని జూచి శుభవచనమున 'సీతా! రాముఁ డిప్పుడు నిన్ను 'పరిత్య జించినా'నని చెప్పినందులకై నీవు కోపము సేయరాదు. నీచరిత్రము పరిశుద్ధముగా నుండవలయునని రాముఁడు నీమేలుగోరి నీపరిశుద్ధత వెల్లడియగుటకై యిట్లు చేసి నాఁడేకాని మఱి యేమి గాదు. సుభ్రూ! పెనిమిటికి శుశ్రూష సేయువిషయ మునుగుఱించి నీ కుపదేశింపవలసినది లేదు. అయిన నేను మామనగుటచే చెప్ప వలసినవాఁడను. కాన యవశ్యము చెప్పెదను. ఈరాముఁడె నీకు పరదైవము' అనెను.' దశరథుఁ డివ్విధమున పుత్త్రులగు రామలక్ష్మణులకును కోడలయిన సీతకును జెప్పి విమానంబులోఁ దేజరిల్లుచు నింద్రలోకమునకుం బోయెను. ఇది నూటయిరు వదిరెండవ సర్గము.

— ✦ —

దేవేంద్రుని ప్రసాదమువలన నిదురించి లేచినట్లు యుద్ధమృతు లయినవానరు లెల్ల లేచుట. దేవతలు స్వస్థానమునకుఁ బోవుట.

దశరథుఁడు మహేంద్రవైభవమున మరలి దేవలోకమునకుఁ బోఁగానే, దేవేంద్రుఁడు మిక్కిలియు సంతుష్టుఁడై తనముంగల నంజలి గీలించి నిలుచున్న రాముని జూచి 'రామా! పరంతపా!* మేము దశరథునిపుత్త్రకామేష్టికాలమున నొసంగినదర్శనము నీకు రావణవధ పర్యంతమగు ఫలము కలిగించినది. మేము మిక్కిలియు సంతోషించితిమి. అందువలనఁ బ్రత్యుపకారముగా నీవు మనమున నేమిగోరెదవొ చెప్పుము' అనెను. ఇంద్రుఁ డిట్లు చెప్పఁగా, రాముఁడు తానును తమ్ముం డగులక్ష్మణుఁడును భార్యయగు సీతయుఁ జేతులుమోడ్చి 'సమస్తదేవాధిపతీ! మాటలాడువారలలో మేటీ! నీకు నాయందుఁ బ్రీతిగలిగినయెడల నేను గోరునది చెప్పెదను. నీవట్లుచేసి నీమాటను సత్యము గావించుకొనుము. నాకొఱకై పరాక్రమించి యుద్ధంబున మృతులై యమలోకమునకుఁ బోయినవానరు లందఱును మరల బ్రతికి లేచునట్లుగావింపుము. ఎవ్వరు నాకుఁ బ్రియము లయినకార్యములం దాసక్తులై మరణమునుగూడ లెక్కగొనక కావించి, కొడుకులను పెండ్లాలనుం బాసి మృతులయిరో యావానరులందఱును మరల బ్రతికి తమపుత్త్రకళత్త్రములతోఁ గూడునట్లు లనుగ్రహింపుము. ఈవరమే నేను వేఁడుచున్నాను. మానదా! వానరులును భల్లూకములు నెంతమాత్రమును బీడలేక, గాయములును లేక యెప్పటియట్లు బలపరాక్రమసంపన్నులై యుండం జూడఁగోరుచున్నాను. వానరులుండు స్థలములందు కాలముగానియప్పుడుగూడ ముఖ్యము లయిన ఫలమూలములు గలుగవలయును. నదులు నిర్మలజలములతో నొప్పుచుండవలయును' అనెను. మహాత్ముం డారాముఁడు పలికినమాటను విని,

* నీవిప్పుడు మమ్ము సత్కరించినది వ్యర్థముగాదు. మేము సంతోషించితిమి. కాన నీవు వరమునుఁ గోరవర మనుగుము ఇచ్చెదమని యర్థాంతరము.

దేవేంద్రుఁడు ప్రీతిసూచకం బగుమాటల 'నాయనా! రఘునందనా! చెల్లాచెద రయిన కాలుసేతులు తోఁకలు మొదలగు నవయవముల నెప్పటిరూపు గాఁ జేర్చి లోకాంతరగతు లయినవారిని మరలఁ దెచ్చి యిట్లు వానరాదుల బ్రతికింపవలసియున్నది గాన నీ వడిగినయీవరము మిక్కిలియు గొప్పది. అయిన నేను మొదలొకటి చెప్పి మఱియొకటి రెండవతూరి యింతవఱకుఁ జెప్పినది లేదు. కాన నీవడిగినట్లు కాఁగలదు. రాక్షసులచే యుద్ధంబునఁ గాలుసేతులు తలలు దెగి హతులయిన కొండముచ్చులు నెలుఁగుగొడ్డులును వానరులును మరల బ్రతికి లేవఁగలరు. వానరు లందఱు నేపీడయును గాయమును లేక యెప్పటిబలపరాక్రములు చక్కఁగాఁబడసి, నిదురించి మేలుకొన్నపుడు లేచునట్లు, లేవఁగలరు. అందఱును మిక్కిలియు మోదమునఁ బొంది తమస్నేహితులతోను బంధువులతోను దాయాదులతోను స్వజనములతోను జేరి సుఖముండఁగలరు. మేటివిలుకాఁడా! *ఈవానరు లున్నస్థలములందుఁ గూడ, అకాలమునందును వృక్షములు నానావిధపుష్పములచే పలువన్నెలు గులుకుచు మంచిపండ్లనుం గలిగియుండఁగలవు. నదులు నిర్మలజలములు గలిగియుండఁగలవు. మునుపు గాయములుపడిన యంగములతోఁ గూడియుండిన వానరులందఱును మరల నవయవములందు గాయములు లేక యుందురు', అనెను. అంతె మృతు లయినవానరవీరు లందఱును నిదురించి లేచినట్లు బ్రతికి లేచిరి. మృతులు గాకుండిన వానరులందఱును చచ్చినవారు మరల లేచుటను జూచి 'ఇదేమి వింత' యని యాశ్చర్యమునొందిరి. మరల బ్రతికిన వానరులందఱును లేచివచ్చి రామునకు నమస్కారము గావించిరి. ఆదేవోత్తములందఱును అట్లు రాముఁడు సమస్తాభీష్టంబులనొంది యలరుచుండుటను గాంచి, స్తోత్రార్హుండగు నతనిని మొదట స్తుతించి, యంతె లక్ష్మణుఁడు వినుచుండ నతనితో 'వీరా! పరంతపా! నీవిచటనుండి యయోధ్యకుఁ బొమ్ము. ఈవానరులను వారివారినెలవులకు వీడ్కొలుపుము. సీతయుం దెంతయు ననురాగముగలిగి, మిక్కిలి తపస్సంపన్నయై యున్న యీసీత పడిన యిడుమలను దలంపఁగా జాలిగలుగుచున్నది. కాన యీదేవి నుపలాలింపుము. నీతల్లులనందఱను, మహాత్ముండగు శత్రుఘ్నుని, నిన్నుఁ బాసినశోకముచేఁ దాపసవ్రతము దాల్చియున్న నీతమ్ముని భరతునిని జూడుము. నీవు పట్టాభిషేకము చేసికొని పురజనులనందఱను మిక్కిలియు సంతోషపెట్టుము' అనిరి. ఇట్లు చెప్పి దేవతలు రామలక్ష్మణులయొద్ద సెలవుపుచ్చుకొని సంతుష్టులై సూర్యునివలెఁ బ్రకాశించుచున్న విమానములనారోహించి *దేవలోకమునకుం బోయిరి. రాముఁడు, లక్ష్మణుండును దానును, ఆదేవోత్తములకందఱకును నమస్కరించి యపుడు వానరులనందఱను వీడుఁబట్ల విశ్రమించున ట్లాజ్ఞాపించెను. అంతె విజయమునొంది కీర్తి గాంచిన యమ్మహావానరసైన్యము మిక్కిలియు సంతుష్టినొంది. రామలక్ష్మణులపాలనము క్రింద శాంతిసొంపునం

---

* ఇట ప్రథమయందు రావణసంస్కారము జరుగఁగా ద్వితీయయందు విభీషణాభిషేకమును సీతాప్రాప్తియును కపులను బంపుటయుఁ దెలియును.

దళ్కొత్తుచు చంద్రునిచేఁ బ్రకాశించుశుక్లపక్షరాత్రివలె నెంతయు విలసిల్లుచుం
డెను. ఇది నూటయిరువదిమూఁడవసర్గము.

విభీషణుఁడు రాముని మంగళస్నానము సేయఁ బ్రార్థింపఁ
గా భరతుండు లేక తా నట్లు చేయనని చెప్పుట. విభీషణుఁడు
రెండుమూఁడు దినములు లంక నుండునట్లు ప్రార్థించినను
రాముఁడు భరతునిఁ జూడఁగోరి యట్లు సేయ నొల్లక
పుష్పక విమానమును దేరఁబంచుట.

బ్రహ్మాదిదేవతలు వచ్చి పోయినపిదప, ఆనాఁటిరాత్రియంతయు నరిందముఁ
డగు రాముఁడు లంకయందుండి సుఖముగా నిదురించి వేకువను మేలుకొనియుం
డఁగా, విభీషణుం డంజలి గీలించి జయం బడిగి యతనితో 'రామా! స్నానంబు
నకుఁ దగిన జలములు, కుంకుమము మొదలయిన మైపూఁతలు, వస్త్రములు భూషణ
ములు, దివ్యంబులగు చందనములు, నానావిధములయిన పుష్పమాలికలునుం దెచ్చి
యున్నాను. చక్కఁగా నలంకరింప నలంతులయి తామరలవంటి కన్నుంగవలఁ
జెన్నారుచున్న యీకాంతలును వచ్చియున్నారు. నిన్ను నుపచారములతోఁ జక్కఁగా
స్నానము సేయింతురు. మఱెందులకుఁ గాదు; నన్ననుగ్రహించుటకై నీవు వాని నం
తయుఁ బ్రతిగ్రహింపుము' అనెను. విభీషణుఁ డిట్లు చెప్పఁగా రాముఁ డతనితో 'సుగ్రీ
వుఁడు మొదలగు వానరవీరులనే నీవు స్నానార్థము పిలువుము. ఎట్లనఁగా, మహా
బాహుఁ డాభరతుఁడు నామనసుననే యున్నాఁడు. వాఁడు సుకుమారుఁడు; మఱి
యుఁ బసివాఁడు; కామసుఖములకే తగినవాఁడయ్యు నా కొఱకు, నన్ను మరల లభిం
చుకొఱకు, తాపసధర్మము నాచరించుటవలననే కష్టపడుచున్నాఁడు. మఱి పదు
నాలుగేండ్లు నిండఁగానే రానియెడల నగ్గిలోఁ బడుదునని ప్రతిజ్ఞ చేసియు నున్నాఁడు;
ప్రతిజ్ఞను దప్పువాఁడు గాఁడు. అట్టివాఁడు నాకు స్నానమున కుపకరణము గనుక
వాఁడు లేక స్నానమెట్లు సేయఁగూడును. కైకకు పుత్రుం బుట్టినందులకే యాయమ
వలన దుఃఖము పడియున్నాఁడు. ఇఁక నేనుగూడ నాదుఃఖము పెట్టవలయునా?
నన్నుఁ బాసినందున బహువ్రతధర్మములఁ నాచరించుచుండఁగా నేనుమాత్రము
వ్రతమువిడుచుట యుక్తమగునా? మఱియు రాజయిన నేను లేనపుడు రాజ్యమును
జక్కఁగ జరిపినవాఁడు. అట్టివాఁడు దగ్గఱ లేనందున నాకు మొదలు స్నానమే యంత
గా మెచ్చుగాకున్నది. ఇఁక వస్త్రాభరణములసంగతి చెప్పనేల? ఇది యేకదా య
యోధ్యకుఁ బోవుమార్గము. ఇది చాలదూరమగుటచేఁ బోవుటకు మిక్కిలియుఁ గ
ష్టమైనది. ఈమార్గమునే పట్టి నేనిప్పుడే శీఘ్రముగా నాపట్టణమునకుఁ బోయెదను'
అనెను. రాముఁ డిట్లు చెప్పఁగా విభీషణుఁడు మరల నతనితో 'రాజకుమారా! అన
దృశపరాక్రమశాలీ! ఒకదినములోపల నిన్నాయయోధ్యాపురమును జేర్చెదను.
నీకు శుభంబగుఁగాక. సూర్యప్రకాశంబగు పుష్పక మను విమానమున్నది. అది నా

యున్నదైన కుబేరునిది. దానిని రావణుఁడు బలవంతముగాఁ బట్టి తెచ్చుకొనెను.
దొంగిలించి కాదు; కుబేరుని యుద్ధంబున జయించి తెచ్చుకొన్నాఁడు. మిక్కిలి యు
త్తమంబయిన యది దివ్యమయినది గాన తలఁచినచోటికి తనంతటఁ బోవంగలదు.
ఇయ్యది యిప్పుడు కుబేరుఁడు వచ్చినను నియ్యక నీ వెక్కిపోవుటకొఱకై పదిలముగా
నిలుపుకొనియున్నాను. మేఘమువలె నాకాశమున మహావేగమున సంచరించునట్టి
యాపుష్పకవిమాన మిదె యిచటనున్నది. నీ వావిమానము నెక్కి యేతుందుముకు లేక
యయోధ్యను జేరంగలవు. రామా! స్నానాదులు గయికొనకున్నఁ బోయెఁగాక. నీవు
ప్రాజ్ఞుండవు; కాన నీకుఁ దెలియని దేదియు లేదు. నీకు నాయందనుగ్రహ ముంపఁదగు
నేని, నాభక్త్యాదిగుణములు నీమనంబునకు వచ్చునేని, నాయందు నీకు నెయ్యము
గలదేని, రెండొక దినములు నీవును నీతమ్ముఁడు లక్ష్మణుఁడును నీభార్య సీతయు నిందు
నిలువుఁడు. నేను సమస్తకామితపదార్థములఁ గావించుపూజలం గయికొని యటు
పిమ్మటఁ బోదువు. నీకు వలయుపూజ మును పే సమకట్టియున్నాను. క్రొత్తగా సమ
కట్టఁబూని జాగు సేయుట లేదు; కనుక ఆయితముగా సమకట్టి యున్న నాసత్కార
మును నే నత్యంత ప్రీతిని జేయఁగా నీవు నీసైన్యమువారును నీ మిత్రగణమును,నంత
కుఁ బ్రతిగ్రహింపుఁడు. నిర్బంధము సేసెదనని తలంపకుము. నామాటతప్పక యిందు
వనెడినమ్మకమువలనను, నాయందు నీవు గావించులాలనమువలనను, నీయందు నా
కుఁగల భక్తిబల్మమువలనను, నీభృత్యుఁడగు నే నిట్లుగావింపఁ బ్రార్థించుచున్నా నిం
తేకాని ని న్నాక్షేపించువాఁడనుగాను జుమీ' అనెను. విభీషణుఁ డిట్లు చెప్పఁగా నంత
రాముఁడు, రాక్షసులును వానరులును నందఱును వినుచుండఁగా నతనితో 'స్వా
మ్యా! పరంతపా! నీవు గావించినసాహాయ్యము, యుద్ధంబున నీవు నెఱపినపౌరుష
ములు,ఉత్తమమయిన నీభక్తి,వీనిచేత నే నన్నివిధములఁ బూజితుండనయితిని.రాక్ష
సేశ్వరా!నీవు చెప్పినయీమాటను నేను జేయకుండెనుజుమీ. అయినను నన్ను వన
మునుండి మరల్చి పట్టణమునకుఁ గొనిపోవుటకై యెవ్వఁడు చిత్రకూటపర్వతమునకు
వచ్చెనో, ఎవ్వండు పట్టాభిషేకము సేసికొమ్మని తల నేల సోఁక మ్రొక్కి యెంత బతి
మాలుకొన్నను నే నట్లుచేయనయితినో, అట్టిపరమభక్తుని నాతమ్ముని భరతునిఁ గ
న్నారంజూచుటకు నామనను తొందరపడుచున్నది. భరతునే కాదు, కౌసల్యను, సుమి
త్రను,కీర్తిమతి యగుకైకేయిని,వసిష్ఠాదిగురువులను స్నేహితులను పురజనులను వారి
పుత్త్రులనుం జూడవలయునని నామనస్సు తుకతుకలాడుచున్నది. రాక్షసేశ్వరా! నా
కొఱకు శీఘ్రము పుష్పకవిమానమును రావింపుము. రెండుమూఁడుదినము లుంద
మన్నను, పదునాలుగేండ్ల వనవాసము నిర్వర్తించి వచ్చినవని తీర్చి యయినపిదప,
పదునాలుగేండ్లకు రానిచో,యగ్నిం బ్రవేశింతునని ప్రతినచేసి యుండునపుడు,నే ని
చటనుండ మన సెట్లు వచ్చును? సౌమ్యా! విభీషణా! నాకనుజ్ఞ యిమ్ము. ఈవిమాన
ము నొసఁగుటచేత నే పూజితుండనయితిని. నీవు కోపము సేయవలదు. నాకు శీఘ్రము

గాఁబోవ ననుమతియొసంగుము' అనెను. రాముఁడు చెప్పినదివిని, రాక్షసేశ్వరుఁడగు
విభీషణుఁడు పోయి శీఘ్రముగా నావిమానమును దీసికొని మరలివచ్చెను. అది బం
గారుమయము లయినచిత్రావయవములును వైడూర్యమయము లయినవేదికలును
గలిగియుండెను. దానిలోపల మంటపములు పెక్కులు వ్యాపించియుండెను. అది యం
తటను వెండివలె నతివిశదకాంతి నొప్పుచు తెల్లనిపతాకలచేతను ధ్వజములచేతను
జక్కఁగా నలంకృతమై యుండెను. అందు మఱియు బంగారుమయములైన యవాంతర
రాజగృహములును వన్నెఁ జూపుచుండెను. వ్రేలాడుచున్న బంగారుపద్మములును దాని
కొక చెలువు గూర్చుచుండెను. దానికి ముత్తెములచే నిర్మింపఁబడిన కిటికీలుండెను. మఱి
యు దానినలుప్రక్కల చిఱుగంటల సమూహములును కోణములందు పెద్దగంటలు
ను వ్యాపించియుండుటచే నది యన్నిప్రక్కల శ్రావ్యముగా శబ్దించుచుండెను. అది
విశ్వకర్మచే నిర్మితము. మేరుశిఖరాకారమునం జూపట్టుచు, ముత్తెములవలెను రజతమువ
లెను నచ్చ మయిన పెక్కుహర్మ్యములచే వొలుపు గులుకుచు, పటికమయము లైన
చిత్రావయవములు గలప్రదేశములతోను, వైడూర్యమయములై మేలయినపఱపులు
గలిగి మిక్కిలి నెలపొడుగయియున్న యుత్తమాసనములతోను గూడియుండెను. అది
యెట్టివారికిని జెనకరాని దై మనోవేగమున నొప్పుచుండెను. అట్లు విభీషణుఁ డావి
మానమును దెచ్చి రామునకు సమర్పించి యచ్చో నిలుచుండెను. ఇది నూటయిరు
వదినాలుగవసర్గము.

రామునియాజ్ఞచే విభీషణుఁడు సమస్తవానరులను బహు
మానించుట. శ్రీరాముఁడు తనతో రాఁగోరు సుగ్రీవాది
వానరులతోను విభీషణునితోను నతనిమంత్రులతో
ను సీతాలక్ష్మణులతోను బుష్పక మారోహించి
యయోధ్యకుఁ బయనమగుట.

విభీషణుండు పుష్పమాలికాలంకృత మగు నాపుష్పకవిమానము వచ్చి యుం
డుటను రామునకుం జూపి సమీపంబున నిలుచుండి యతనితో ని ట్లనియె. రాక్ష
సేశ్వరుం డతఁడు చేతులు మోడ్చి, వినయవినమితాంగుండై యాదరాతిశయంబువల
న వేగపాటు గదుర రాముని 'ఇంక నేనేమి సేయవలయును' అని యడిగెను. మహా
తేజుం డగు రాముం డాలోచించి లక్ష్మణుఁడు మాత్రము దాపున వినుచుండఁగా, నతని
సమ్మతిమీఁద స్నేహంబుదొలఁకాడ నవ్విభీషణునితో 'విభీషణా! కష్టసాధ్యమగు
నీకార్యమునంతయుఁ దగినట్లు పాటుపడి సాధించినవారలు వానరులు. కావున నీవు
నానావిధములైన రత్నములను వస్త్రములను ఆభరణములను నొసంగి వీరిని సత్క
రింపుము. రాక్షసేశ్వరా! ఇదివఱకు దేవతలకుంగూడ జయింపరాకుండిన యీలంకను
యుద్ధంబున వెనుదీయక ప్రాణభయంబును దిగవిడిచి యుబ్బున వీరు సాహాయ్యపడుట

చేత మనము జయించితిమిగాని వేఱుగాదు. వీరివలననే నీకు లంకారాజ్యప్రాప్తియు
ననఁదగు. అట్లు కార్యమును సాధించినయీవానరుల నందఱను బూజింపుము. ధనముల
ను రత్నములను నొసంగి వీరు పడిన ప్రయాసమును సఫలముగావింపుము. మానదా!
నీవు కృతజ్ఞత గలిగి సమ్మానార్హు లగునీవానరవీరుల నిట్లు సమ్మానింతువేని వీరందఱును
పూర్ణమనోరథులై సుఖముండుదురు. అట్లుగావింతువేని, నీవు త్యాగశీలుండవనియు
త్యాగములచే మిత్రుల సంగ్రహించుకొనువాఁడవనియు, దయావంతుఁడవనియు
త్యాగంబువలన యశస్సంపన్నుఁడవనియు నిన్నందఱును దలంతురు. కావుననే యిది
నీకుఁ దెలుపుచున్నానింతేకాని యాజ్ఞాపింపలేదు. తమకు స్వామి యయ్యును, ప్రీతిక
రములయిన యౌదార్యాదిగుణము లొక్కటియు లేనివాఁడయి, దయలేక క్రోధమునే
యవలంబించి హింసించుచుండునట్టిరాజును సైనికులు విసుగునం జేసి యుద్ధకాలము
న దిగవిడుతురు. కాన వారిని సమ్మానించుటయే మంచిది' అనెను. రాముం డిట్లు చెప్పఁగా,
విభీషణుఁ డావానరుల నందఱను వారివారియంతరువులకుం దగినట్లు మణులను ధన
ములను భాగములు సేసి యొసంగి సమ్మానించెను. అంత నవ్వానరయూథపతులంద
ఱును రత్నవస్త్రాదులచేత సమ్మానితులగుటను జూచి రాముండు యశస్సంపన్ను రా
లగుసీతను లజ్జించుచుండఁగా *సంకోచంబునం జేకొని, పరాక్రమవంతుఁ డగుతమ్ముఁడు
లక్ష్మణుఁడు తనవిలుగొని వెనువెంట నెక్క, నుత్తమం బగునాపుష్పకవిమానము నా
రోహించెను. రాముఁ డట్లు విమానము నారోహించుటయేకాక సమస్తవానరులను
మహావీర్యశాలియగు సుగ్రీవుని. విభీషణునిం జూచి సమ్మానపూర్వకముగా 'వానరోత్త
ములారా! మీరలు మీమిత్రునకు నగునాయీకార్యమును గావించితిరి. మీకందఱ
కును సెల విచ్చితిని. మీయిష్టము వచ్చిన మీమీనెలవులకుఁ బొండు. పరంతపా!
సుగ్రీవా! మంచిహృదయము గలచెలికాఁ డేమి చేయవలయునో నీవు, అధర్మమున
కు వెఱచి, అది యంతయు నాకుఁ జేసితివి. ఇఁక నీవు నీసేనలతోఁగూడి శీఘ్రంబుగాఁ
గిష్కింధకుం బోయి సుఖముండుము. విభీషణా! †నీవు నే నొసంగిననీసొంతరాజ్యము
ననుభవించుచు రావణునివలె నితరరాజ్యముల నాక్రమింపక లంకయందు సుఖ
ముగానుండుము. అప్పుడు దేవేంద్రసహితముగా దేవతలెత్తివచ్చినను నిన్నుఁ జెనక
నలవిగాదు. నే నింక నాతండ్రిరాజధాని యగునయోధ్యకుఁ బోయెదను. మీరు నా క
నుమతియొసంగఁ గోరెదను. మిమ్మందఱను వీడ్కొనుచున్నాను' అనెను. రాముఁ డి
ట్లు చెప్పఁగా మహాబలశాలు లగునాసుగ్రీవాదివానరులును, రాక్షసుం డగువిభీష
ణుఁడును నంజలిగీలించి రామునిఁ జూచి 'మే మయోధ్యకు రాఁగోరుచున్నాము. దే
వర మమ్మునెల్లఁ దోడ్కొనిపోవలయును. అచ్చట జనపదముల కెంతమాత్రము బాధ

---

* రాముఁడు వేఱొకస్త్రీసహాయము లేనందున సీతను తొడయం దిడుకొనెనని తెలియునది.

† దీనింబట్టి జనస్థానమున విడిచి యుంచిన కాఁపుపెట్టియున్నవారిని రప్పించుకొనుమనియు
సూచితము.

లేకుండునట్లు వనములందును నగరములందును నెచ్చరికతో మెలఁగెదము. రాజకుమారా! నీవు పట్టాభిషేకజలంబులం దోఁగుటను జూచి కౌసల్యాదేవికి నమస్కరించి, త్వరితముగానే మామా గృహములను జేరెదము' అనిరి. అట్లు విభీషణుండును సుగ్రీవాదివానరులును బ్రార్థింపఁగా, ధర్మాత్ముండును శ్రీమంతుఁడు నగు రాముఁడు వారల నందఱను జూచి 'నేను భరతాదు లయిన నాబంధువులను, మిమ్ము నందఱనుం గూడి యయోధ్యాపురమును బ్రవేశించి ప్రీతిం బొందఁగంటిని; కానయిది* ప్రియమునకంటె మఱిమఱిప్రియ మయి నాకు లభించినది. సుగ్రీవా! నీవును వానరులును శీఘ్రముగాఁ బుష్పకము నారోహింపుఁడు. రాక్షసేంద్రా! విభీషణా! నీమంత్రులతోడ నీవును శీఘ్రముగ నారోహింపుము' అనెను. అంత శీఘ్రగమనంబును దివ్యంబు నగు నాపుష్పకవిమానమును సుగ్రీవుఁడును వానరసైన్యమును వేవేగ నారోహించిరి; విభీషణుండును నతనిమంత్రులును నారోహించిరి. వారందఱు నారోహింపఁగానే కుబేరుని మేటివాహన మయిన యవ్విమానము రాముడు బయలు దేఱు నట్లనుజ్ఞ సేయఁగా నాకాశమున కెగసెను. రాముఁడు హంసప్రతిమలతోఁ గూడి ప్రకాశించుచున్న యావిమానమున మిక్కిలి సంతుష్టుఁడై దేవాదులు గొనియాడుచుండ కుబేరునియట్లు చూపట్టుచుం బోయెను. ఆపుష్పకము దేవనిర్మితమై యిఱుకటము నొందక యెందఱకేని యెడము గలిగి యుండునది గాన మహాబలశాలు రగు నవ్వానరులును రాక్షసులును నందఱును నెంతమాత్రము నిఱుకు లేక హాయిగా నందుఁ గూర్చుండి యుండిరి. ఇది నూటయిరువదియొకవసర్గము.

రాముఁడు సీతకు మార్గమునందు లంకాపురి మొదలుగా నయోధ్యవఱకుఁ గలయద్భుతవిశేషములను జెప్పుట. రాముఁడు కిష్కింధకుఁ బోయినపుడు సీతాప్రార్థనమున సుగ్రీవాదివానరపత్నులను బుష్పకమెక్కించి యందఱితోఁ గూడ భరద్వాజాశ్రమమును జేరుట.

అత్యుత్తమ మయిన యాపుష్పకవిమానము రాముఁ డనుజ్ఞ యియ్యఁగానే, వాయువుచేఁ జిమ్మంబడిన మహామేఘముంబోలె నాకాశమున కతివేగమున నుద్గమించి పోయెను. అంత రఘునందనుండు రాముఁడు నలుదిక్కులను జూపు నిగిడించి చందురునివంటిముద్దునెమ్మొగంబు గల రాచకుమారిని సీతను జూచి 'సీతా! కైలాసశిఖ

* 'ప్రియాత్ప్రియతరం లబ్ధం యదహం ససుహృజ్జనః । సర్వైర్భవద్భిస్సహితః ప్రీతింలప్స్యే పురీంగతః' అనిమూలము. సీతాలాభము ప్రియము, భరతదర్శనము ప్రియాత్ప్రియము—ప్రియమునకంటె ప్రియము. మీతోఁగూడి పురమును బ్రవేశించుట 'ప్రియాత్ ప్రియతరము—ప్రియమైనదానికంటె మఱి మఱి ప్రియమైనదని భావము.

రమ్యం బోలు త్రికూటశిఖరముపయి నున్న లంకాపురిని జూడుము. ఇది విశ్వకర్మచే నిర్మింపఁబడినది. సీతా! ఇదిగో యిటుచూడుము. కండలు నెత్తురును రొంపిగొనియున్న యుద్ధభూమి యిది. వానరులును రాక్షసులును పెక్కండ్రిందు హతులయిరి. వాలుఁగంటీ! బ్రహ్మవలన వరమువడసి, లోకములనెల్ల కలంచి నలంచు చుండిన రాక్షసరాజు రావణుఁడు నీనిమిత్తము నాచే హతుండై యిచట నీలుగాఁబడియున్నాఁడు చూడుము. ఈచోట కుంభకర్ణుఁడు నాచేత హతుఁడయ్యె. ఇచటఁ బ్రహస్తుఁ డను రాక్షసుఁడు గూలెను. ఇచట హనుమంతునిచే ధూమ్రాక్షుఁడు గడసెను. లెన్నఁజూడుము. * మహాత్ముఁ డగు సుషేణునిచే నిచట విద్యున్మాలి హతుఁడయ్యెను. ఈచోట లక్ష్మణుఁడు రావణకుమారుని నింద్రజిత్తుని వధించెను. ఈస్థలమున నంగదుఁడు వికటుం డను రాక్షసుని వధించెను. ఇచట దుర్ధర్షుం డగు విరూపాక్షుండును, ఇచట మహోదరుఁడును మహాపార్శ్వుఁడును, ఇచట నకంపనుఁడు, నిచ్చట నిచ్చట బలవంతు లయిన యితర రాక్షసులు కొందఱును వధింపఁబడిరి. రావణుని భార్య యగు మండోదరి, వేగురు సవతులు కన్నుల నీళ్లు గార్చుచు చుట్టియుండఁగా మృతుం డయిన రావణుం గూర్చి ప్రలాపించిన స్థలమిది. సుందరవదనా! ఇదిగో నీ సముద్రము రేవును జూడుము. ఇచట మేము సముద్రము దాఁటి యానాఁటి రాత్రి యంతయు నివసించియుంటిమి. విశాలాక్షీ! సగరునిచేఁ ద్రవ్వింపఁబడిన యీ సముద్రమునందు నీనిమిత్తమై నలునిచే నేను గట్టించిన సేతువిదె చూడుము. ఇది యెంతయు దుష్కరమయినది. సీతా! క్షోభ పెట్టనలవిగానిది యు వరుణునికి స్థానమయినదియు నగు సముద్రమును జూడుము. ఇందు నడుమదీవులు మొదలగు నేలపట్లు లేవు. ఇది కరుళ్లచేఁగ్రిల్లుచు ముత్తెపుఁజిప్పలచే నొప్పుచున్నది. సీతా! హనుమంతుఁడు సముద్రమును దాఁటినపుడు, అతఁడు విశ్రమించుటకై సముద్రమును భేదించి లేచిన యీ బంగారుమయ మయిన మేటిపర్వతమును మైనాకమును జూడుము. సముద్రమధ్యమున † సేతువుపయి, నీస్థలంబున వానరసేనయంతయు విడిసియుండినది. మహాత్ముం డగు సముద్రుని యందు సేతుబంధ మనెడి యీ రేవును జూపట్టుచున్నది చూడుము. ఇది ముల్లోకముల చేతను బూజింపఁదగినది. ఇది పరమపావనమై సమస్త పాపముల నాశము చేయుచుండునది కాఁగలదు. ‡ఇట సముద్రజలాధిష్ఠాతయగు సముద్ర

---

* సుషేణుఁడు విద్యున్మాలిని వధించుటయు అంగదుఁడు వికటుని వధించుటయు పూర్వము చెప్పఁబడకున్నను ఇప్పుడు అనువదించుటచే జరిగినట్లు తెలియునది.

† ఇంతకుపూర్వము సేతువు దక్షిణకోటిని జెప్పి యిచట నుత్తరకోటిని జెప్పుట తెలియునది.

‡ ఇందులకు 'అత్రపూర్వం మహాదేవః ప్రసాద మకరోత్ప్రభుః' అని మూలము. 'ఇచట పూర్వము, ప్రభుండగు మహాదేవుఁడు నాయం దనుగ్రహముచేసెను' అని సామాన్యముగా నర్థము. ఇట మహాదేవుఁడనఁగా రుద్రుండని కొందఱుచెప్పెదరు గాని యది సరికాదు. పూర్వము రుద్రుఁడు రామునికి ప్రసాదముచేసినట్లు చెప్పఁబడలేదు. పూర్వము చెప్పఁబడినదియేకదా మరల నిట అనువదింపఁబడినది. కావున చెప్పఁబడని రుద్రుని నిట చెప్పుట తగదు. అయినను 'అంగదుఁడు వికటునిఁ జంపినది పూ

రాజు తన్ను శోషింపఁజేయుటకై కుపితుండగు నాకు ప్రసన్నుండయ్యెను. రాక్షసరాజగు విభీషణుఁడు నాకడకు వచ్చిచేరినచోటిది. సీతా! ఇదిగో! చిత్రములయిన యడవులు

ర్వము చెప్పఁబడకున్నను ఇట అనువాదముచే (మరల చెప్పుటచే) సిద్ధించినట్లు రుద్రుఁడు ప్రసాదము సేయుటయు పూర్వము చెప్పఁబడకున్నను నిప్పటియనువాదముచే సిద్ధించెననఁగూడదా? యనవచ్చును. కాని యిది సరికాదు. అందు విరోధమేమియులేదు. అట్లె యిందును విరోధములేదనరాదు. ఇందు విరోధము చూపట్టుచున్నది. ఎట్లనఁగా, రుద్రుఁడు చూపినప్రసాదము సేతువును నిర్మించుకాలమందా? లేక మరల వచ్చుకాలమందా? సేతువు నిర్మించునప్పుడన్నచో పూర్వమే సిద్ధించి యున్నసముద్రప్రసాదముచేతనే యది (సేతునిర్మాణము) కలుగుచున్నది గాన యందులకావశ్యకముగాదు. మఱియిప్పుడు రావణవధము మొదలయిన కారణము లేమియు లేవు గాన యందులకై ప్రసాదము చూపవలసినదియులేదు. మహాదేవుఁడను పేరునకు సముద్రప్రసాదమని శ్రుతిచే బాధించుటకు యుక్తమైయున్నది. కాన సముద్రము నిర్మించునపుడనుట చెల్లదు. మరలివచ్చునపుడన్నచో 'అత్రపూర్వమ్' అను పూర్వశబ్దమున కది విరోధించును. 'పూర్వ'మనుటకు పూర్వకల్పమని యర్థముఁ జెప్పుటయుఁ దగదు. 'ఆత్మానం మానుషం మన్యే' అని తనపరత్వమును మఱుఁగుచేసి మనుష్యుఁడనఁగాఁ జెప్పుకొన్నవాఁడు సుగ్రీవాదుల యెదుట తనవిష్ణ్వవతారమును తెలుపునట్టి పూర్వవృత్తమును 'పూర్వకల్ప' మని చెప్పి తెలుపుచ్చుననుట ఉచితముగాదు. పూర్వకల్పమందలి సేతు వున్నయెడల మరల దానిని నిర్మించుటయు వ్యర్థము. 'అత్ర' అనుపదము పూర్వశ్లోకమునఁ జెప్పఁబడినదియు నలునిచేఁ జేయింపఁబడినదియునగు సేతువునే పరామర్శించుచున్నదిగాని పూర్వకల్ప సేతువును గాదు. అప్పటి సేతు వుండినను అది యితరములయిన పిమ్మటివానిచే అంతరితముకాఁగూడును. పురాణాంతరముల ననుసరించి యీయర్థమిట యనుసంధించుటతగదు. ఎట్లన కూర్మపురాణమున 'సేతుమధ్యే మహాదేవ మీశానం కృత్తివాససం । స్థాపయామాస వై లింగం పూజయామాస రాఘవః । తస్యదేవో మహాదేవః పార్వత్యా సహశంకరః । ప్రత్యక్షమేవ భగవాన్ దత్తవాన్ వరముత్తమమ్ । యేత్వయా స్థాపితం లింగం ద్రక్ష్యన్తీహ ద్విజాతయః । మహాపాతకసంయుక్తాస్తేషాం పాపం వినశ్యతి । అన్యాని చైవ పాపాని తీరే తత్ర మహోదధేః । దర్శనాదేవ లింగస్య నాశంయాతి నసంశయః । యావత్ స్థాస్యతి గిరయో యావదేషా చ మేదినీ । యావత్సేతుశ్చ తావచ్చ స్థాస్యామ్యత్ర తిరోహితః । స్నానం దానం జపశ్శ్రాద్ధం భవిష్యత్యక్షయంతతః । స్మరణాదేవ లింగస్య దినపాపం ప్రణశ్యతి । ఇత్యుక్త్వా భగవాన్ వాచం పరిష్వజ్య రాఘవమ్ । సనందసగణో రుద్రస్తత్రైవాన్తరధీయత' అని యిందు సేతుమధ్యమున రాముఁడు శివుని లింగరూపమునస్థాపించి పూజించినట్లును శివుఁడు పార్వతీసహితుఁడై రామునకు ప్రత్యక్షమై యతఁడు స్థాపించినలింగమును దర్శించుద్విజులకెల్ల పాపములు నశించుననియు, సముద్రతీరమునందాలింగమును దర్శించినమాత్రననే యితరపాపములును నశించుననియు, వృక్షములు భూమియు సేతువునుండునంతకాలము నుండునట్లును, అచట స్నానదానాదులక్షయముగా జరుగుననియు, లింగమును స్మరించినమాత్రముననే పాపముపోవుననియుఁ జెప్పి రాముని కౌఁగిలించి సపరివారముగాఁ బోయెనని యున్నది. పాద్మపురాణమందును, రాముఁడు పుష్పకమునుండి దిగి శివునిం బ్రతిష్ఠించినాఁడనియు నతఁడతనికిఁ బ్రసన్నుఁడయ్యెననియుఁ జెప్పఁబడియున్నది. ఇట్టి పురాణవచనములచొప్పున ఈశ్లోకము లింగప్రతిష్ఠను దెలుపుచున్నది అని చెప్పవచ్చును. కాని యిందులకు దోషము విస్తరించియున్నది గాన యిది చెల్లదు. ఇతిహాసము ఎక్కువగా పరిగ్రహింపఁబడుచున్నది. మఱి యందు గ్రంథము పౌష్కలముగలిగియుండును. 'ఇతిహాసపురాణం పంచమమ్' ఇత్యాదులందు 'ఇతి

గలిగి,సుందరముగా సుగ్రీవునిపట్టణము కిష్కింధ కానఁబడుచున్నది చూడు. ఇచ్చట నే నేను వాలిని వధించితిని' అనెను. అంత, సీత, పూర్వము వాలిచే పాలితమయిన కిష్కింధాపురమును జూచి, సుగ్రీవాదులసమక్షమునఁ గుటంజేసి ప్రణయముతో భయంబును గూడికొన రామునితో సవినయవాక్యమున 'అనఘా! రాజా! తార మొదలయినసుగ్రీవుని ప్రియభార్యలను నితర లయినవానరోత్తములభార్యలనుం బిలుచుకొనియే, నీవును నేనును రాజధాని యగునయోధ్యకుఁ బోవలయు నని కోరుచున్నాను' అనెను. సీత యిట్లడుగఁగా రాముం డట్లె యగుఁగాక యని యాబిడకు బదులుచెప్పి కిష్కింధను జేరి విమానమును గ్రింద నిలిపి సుగ్రీవునిఁ జూచి'వానరసింహమా! సీతకుఁగా వానరోత్తములందఱితోను, తమతమభార్యలతోఁగూడ నందఱు నయోధ్యకు రావలయునని చెప్పుము. మహాబలా! వానరేశ్వరా! అట్లె నీవును భార్యల నందఱినుం దీసికొనిరమ్ము. జాగువలదు.త్వరితముగాఁ బోవలయును' అనెను.అపారతేజుం డగురాముం డట్లు శ్రీమంతుఁడగువానరేశ్వరునకు సుగ్రీవునకును నతనిం బరివేష్టించి యున్నసమస్తవానరులకును జెప్పెను. సుగ్రీవుండు నంతఃపురమునకు శీఘ్రముగాఁ బోయి తారనుజూచి,' ప్రియురాలా!నీవును మహాపరాక్రము లగునితరవానరుల భార్యలును నయోధ్యకు రావలయునని సీతాదేవి గోరుటచే రాముఁడామెకు ప్రీతి గావింపఁగోరి యట్లె యందఱును రావలయుననియాజ్ఞాపించెను. కాన జాగువలదు. వానరకాంతల నందఱను బిలుచుకొనిపోవుదము. అయోధ్యానగరమును జూచి దశరథమహారాజభార్యల నందఱను సందర్శించిన యత్తము' అనెను. సుగ్రీవుఁడుచెప్పినదివిని, సమస్తావయవములను భూషణముల నలంకరించుకొనియున్న తార,వానరకాంతలనందఱను బిలిచి'మీరు మీమీభర్తలతో నయోధ్యకు రావలయు నని సుగ్రీవుఁడానతిచ్చెను.మీరు నాతోఁగూడ నయోధ్యకువచ్చి యచటలివిశేషములను జూచుటవలన నాకు సంతోషము గావింపవలయు. పౌరులును జానపదులు నెదుర్కొన వారింగూడి రాముఁడు పేరోలగమున నయోధ్యాపురమును బ్రవేశించుటను, దశరథమహారాజుభార్య లంద

హాదేవ'శబ్దము అధికాక్షరముగానుండుటచే ఉత్తరపదముగా నుండవలసియుండఁగా పూర్వపదముగాఁ బ్రయోగింపఁబడుటంబట్టి పూజ్యత్వమును జూపుచున్నది. కాఁబట్టి యదిపురాణమునకంటె గొప్పదియగును. మఱియు, 'వేదః ప్రాచేతసాదాసీత్సాక్షాద్రామాయణాత్మనా' అని వేదమయమని చెప్పుటచేతను చతుర్ముఖప్రధాన మూలముగాఁ జేసిన రామాయణము పురాణములకంటెను ప్రబలమైనది. కాన దానితో విరోధించినపుడు తామసపురాణములు ప్రమాణములుగావు. మఱియు పురాణము సర్గప్రతిసర్గాదులలో నెనిమిదయిన గుఱించినదె కాని యితిహాసమువలె పూర్వచరిత్రములను జెప్పుటయందు తాత్పర్యముగలదిగాదు. మఱియు నీసర్గమందలిశ్లోకములు తిలకముగా వ్యక్త్యస్తముగా నున్న వని పూర్వవ్యాఖ్యాతలు చెప్పెదరుగాన యీశ్లోకము మందిరమున ప్రలాపము చెప్పవలసిన పనియుండదు.అప్పుడు'మహాదేవప్రసాద'మనఁగా శివునివలన పిత్రుదర్శనమే యగును. ఇదియు రాముఁడు హనుమంతుని భరతునికడకుఁ బంపునపుడు 'మహాదేవప్రసాదాచ్చ పిత్రా మమ సమాగమమ్' అని చెప్పియున్నాఁడు. గోవిందరాజులు.

ఱకుం గలయైశ్వర్యమును గన్నులారం జూచివత్తము ' అనెను.* తార యిట్లనుజ్ఞ
సేయఁగా వానరకాంతలందఱును మంగళాచరణాదివిధిపూర్వకముగా నలంకారము
లు గావించుకొని సీతాదేవిని జూచుకోరికలు ముప్పిరిగొన నవ్విమానమునకుఁ* బ్రద
క్షిణమగునట్లుగాఁబోయి తారయును దాము నారోహించిరి. రాముఁడు, తారమున్నగు
వానరకాంత లారోహించువఱకు నవ్విమానము క్రిందనుండినదై వారలెక్కిన వెనుక
పయికి శీఘ్రముగా నుద్గమించుటనుజూచి ఋశ్యమూకసమీపమును జేరఁగా మరలసీత
నుజూచి'సీతా! పర్వతరాజ మగునీమేటిఋశ్యమూకము బంగారుధాతువులచేఁ బరివృత
మై మెఱుపులతోఁగూడిన మేఘమువలెనొప్పుచున్నది, చూడుము సీతా! ఇందు, నాకును
వానరరాజయినసుగ్రీవునకును సమాగమము గలిగెను. ఇచ్చటనే నేను వాలిని వధించు
టకై ప్రతిజ్ఞగావించితిని. చిత్రము లయినయడవులు గలయీపంపాసరస్సు నిదె చూ
పట్టుచున్నది చూడుము. ఇచట నిన్నుఁబాసి మిక్కిలియు దుఃఖముపట్టఁజాలక విలపిం
చితిని. ఈసరస్సుతీరమున నేను ధర్మచారిణియగుశబరిని జూచితిని. ఈచోట నేను యో
జనముపొడవయినబాహువులు గలకబంధునిఁ జంపితిని. విలాసినీ! సీతా! జన
స్థానమున జటాయువు వాసమగుటచే శ్రీమంతం బగువటవృక్ష మదె కానఁబడుచున్న
ది చూడుము. ఆవృక్షముదాపున క్రూరుం డగురావణునకును మహాత్ముం డగుజటా
యువునకును నీనిమిత్తమై మహాయుద్ధము జరిగెను. వరవర్ణినీ! నేను ఖరుని దూ
షణుని మహావీర్యుఁ డగుత్రిశిరునిని గుఱిదప్పక నూటిగాఁ దగులుబాణముల నేస్థల
మునం గూల్చితినో యామనయాశ్రమపదం బిదిగో చూడుము. ఇదిగో చిత్రమై
శుభంబుగాఁ జూపట్టుమనపర్ణశాలను జూడుము. ఇచటనే రాక్షసరా జగురావ
ణుఁడు బలాత్కారమున నిన్నపహరించెను. సీతా! ఇదిగో గోదావరీనది రమణీయమై
నిర్మలజలములు గలిగి మంగళప్రదముగాఁ జూపట్టుచున్నది చూడు. ఇదిగో అగస్త్యా
శ్రమము కానఁబడుచున్నది. మహాత్ముఁ డగుసుతీక్ష్ణునియాశ్రమ మదిగో దేదీప్య
మానమైయున్నది చూడు. సీతా! పగవారిపురంబుల భేదించువేయుగన్నులప్రోడ
యగునింద్రుఁ డెచటికి వచ్చెనో యట్టిమహనీయం బగుశరభంగాశ్రమ మిచటఁ
జూపట్టుచున్నది చూడు. ఈప్రదేశముననే మహాకాయుం డగువిరాధుఁడు నాచేత
హతుఁడయ్యెను. సీతా! సన్ననినెన్నడుము గలదానా! మనము పదిసంవత్సరము
లందంద వసించియుండినయాఋష్యాశ్రమము లివియె చుమీ. ఇచట వారలకుఁ
గులపతియు సూర్యాగ్నిసమానతేజుండు నగునత్రిమహర్షి యున్నాఁడు. ఇచట ధర్మ
చారిణి యగుతాపసిని అనసూయాదేవిని నీవు దర్శించితివి. సుందరగాత్రీ! ఇదిగో

---

* వానరభార్యలనందఱను ఓలుమటకు, వార లలంకారము గావించుకొనివచ్చి విమాన మెక్కుట
కును కిష్కింధయందు ఒకదినము పట్టినదని చెప్పెదరు. మఱియు వానరస్త్రీలు 'కృత్వా చాప్రదక్షి
ణమ్'అని యావిమానమునకుఁ బ్రదక్షిణము చేసినట్లు చెప్పినను అది చాల విశాలమగుటచే నట్లు త్వరిత
ముగాఁ జేయసాధ్యముగాదు గాన ప్రదక్షిణమగునట్లుగా దాని నెక్కిరని గ్రహింపవలయును.

పర్వతరాజం బగుచిత్రకూటము ప్రకాశించుచున్నది చూడుము. కైకకుమారుం డగుభరతుఁడు నన్ను గలఁగఁ దేర్చి రాజ్యము నంగీకరింపఁ జేయుటకై వచ్చినస్థలమిదియే. అల్లదిగో యమునానదిసుందరము లయినయడవులతో దూరంబునం గనఁబడుచున్నది. మనము మున్ను భరద్వాజాశ్రమమును జూచినయాశ్రీమంత మగు ప్రదేశము దాపుగానుండుటచే నదిగోఁ జక్కఁగా గనఁబడుచున్నది చూడుము. వరవర్ణినీ! ఇదిగో ఆకాశభూపాతాళము లనుమూఁడుమార్గములం బ్రవహించుటచే త్రిపథగ యనంబడుగంగ యిదిగో నానావిధములయిన పక్షులు నెరయు తీరములందు చక్కఁగాఁ బూచినయడవులు నిక్కఁజూపఁ జూపట్టుచున్నది. ఇదియే శృంగిబేరపురము. ఇచటనే గుహుఁడు మనయొద్దకు వచ్చెను. సీతా! అల్లదిగో ఆసరయువు కనఁబడుచున్నది చూఁడు. దానితీరములందు పెక్కుయజ్ఞములు గావింపఁబడుటవలన వరుసలు వరుసలుగా పెక్కు †యూపస్తంభము లున్నవి. పలువిధము లయినవందలకొలఁదివృక్షములును చక్కఁగాఁ బూచినయడవులును దానియిరుప్రక్కల నొప్పుచున్నవి. మాతండ్రి రాజధాని యైనయాయయోధ్యానగరము నదె కానవచ్చుచున్నది చూడు. సీతా! అయోధ్యకు మరలి క్షేమముగా వచ్చితివి గావున ఆపట్టణమునకు నమస్కరింపుము ' అనెను. అంత నావచ్చినవానరు లందఱును రాక్షసుఁ డగువిభీషణుఁడును అందఱును లేచిలేచి శుభదర్శన మగునాయయోధ్యాపురమును జూచిరి. అంత తెల్లని మేడలవరుసలచే మురువు చూపుచు విశాలము లయినకక్ష్యలు గలిగి గుఱ్ఱములును నేనుఁగులును క్రిక్కిఱిసి దేవేంద్రునియమరావతిపురముం బోలి వెలుంగుచున్నయయోధ్యానగరమును వానరులు సందర్శించినవారయిరి. ఇది నూటయిరువదియాఱవసర్గము.

—◆—

{ రాముఁడు భరద్వాజాశ్రమమున భరద్వాజమునివలన నయోధ్యయందలిమాతృభరతాదులక్షేమమును వినుట. ఆముని ప్రార్థనమున భరద్వాజాశ్రమమం దొకదినమునిలుచుట. అమ్ముని తనయాశ్రమము మొదలుకొని యయోధ్యవఱకు మార్గమునఁ గలవృక్షము లకాలమునను పుష్పఫలాదులతో నుండునట్లు వరమిచ్చుట. }

లక్ష్మణాగ్రజుం డగురాముఁడు పదునాలుగేండ్లు నిండఁగా *చైత్రశుద్ధపంచమి

* ఇక్ష్వాకువులు తీరమందు యాగము చేసినప్పుడు గిరికొఱకు శిలలతోఁ గావించినయూపము లని తెలియునది.

† చైత్రశుద్ధపంచమియందు రాముఁ డరణ్యవాసమునకై అయోధ్యను విడిచెనుగాన యాచైత్రశుద్ధచతుర్థికి పదునాలు గేండ్లు నిండఁగా చైత్రశుద్ధపంచమిని భరద్వాజాశ్రమము చేరెనని తెలియునది. ఇదియట్లన చైత్రశుద్ధపంచమియందు అయోధ్యనుండి వెడలుట; అనాఁటిరాత్రి తమసాతీరమునవాసము.

యందు భరద్వాజాశ్రమముఁ జేరి త్రికరణశుద్ధిగా నమ్మహామునికి వందనము చేసెను. రాముఁడు తపమే ధనముగాఁ గలభరద్వాజమహర్షికి నమస్కరించి 'మహాత్మా! అయోధ్యానగరమున సుభిక్షమును ఆరోగ్యము గానున్నసంగతిని విందువారా యేమి? భరతుఁడు ప్రజాపాలనమందు జాగరూకుఁడే కదా. మాతల్లులు మొదలగువారంద ఱును బ్రతికియున్నారా యేమి?' అని యడిగెను. రాముఁ డిట్లడుగఁగానే భరద్వాజ

షష్ఠినాఁడు శృంగిబేరపురమునందు, సప్తమిని వృక్షమూలమందు, అష్టమిని భరద్వాజాశ్రమమునందు, నవమిని యమునాతీరమునందు. దశమిని రాముఁడు చిత్రకూటమునకు పోవుచున్నాఁ డని గుహునివారు లవలన వృత్తాంత మెఱిఁగి సుమంత్రుఁడు నాఁటిసాయంకాలము అయోధ్యను బ్రవేశించుట. నాఁటి రాత్రియె దశరథునిమరణము. ఏకాదశియందు రాజకళేబరమును తైలద్రోణియందు నిక్షేపించుట. ద్వాదశిని భరతునియొద్దకు దూతలనుబంపుట, ఆదూతలు మార్గమునందు త్రయోదశిని చతుర్దశిని గడపి పున్నమరాత్రి కేకయనగరమును బ్రవేశించుట. పాడ్యమియందు భరతుఁ డయోధ్యకుఁ బయనమగుట. మార్గమున ఏడురాత్రులుండి అష్టమదినమున మిక్కుటమైన త్వరచే రేయుంబవలు పోయి నవమి సూర్యోదయమున భరతుఁ డయోధ్యను బ్రవేశించుట. ఆనవమినాఁడే దశరథునికి సంస్కారము. ఆదినము మొదలుకొని పదుమూఁడవదినమున అనఁగా వైశాఖశుద్ధపంచమియందు దానికి మునుపటిదినమందును భరతుఁడు రాజునకు శ్రాద్ధకర్మములు చేయుట. షష్ఠిని ఆదేశాచారముచొప్పున దహనదేశమును శోధించుట, సప్తమియందు రామునియొద్దకుఁ బోవ మార్గము చక్కఁబెట్టుటకు పనివాండ్రను బంపుట. పనివాండ్రు దశమివఱకు, నాలుగుదినములుమార్గము చక్కఁబెట్టుట. ఏకాదశిని భరతుఁడు రామునియొద్దకు పయనమగుట, ఆనాఁటిరాత్రి గంగాతీరమున వసించుట. ద్వాదశిని భరద్వాజాశ్రమమున నుండుట, త్రయోదశిని రామునితో సమాగమము, చతుర్దశీ పూర్ణిమా పాడ్యములయందు భరతుఁడు చిత్రకూటమున వసించియుండుట. వైశాఖబహుళద్వితీయయందు భరతుఁ డయోధ్యకు పయనమగుట. చతుర్థిని అయోధ్యను బ్రవేశించుట. ఇట్లు రాముఁడు అయోధ్యనుండి చైత్రశుద్ధపంచమిని వెడలినది మొదలుగా వైశాఖబహుళచతుర్థివఱకు ఒకటిన్నరమాసమయ్యెను. వైశాఖబహుళపంచమియందు రాముఁడు చిత్రకూటమునుండి బయలుదేఱి అత్రియాశ్రమమును బ్రవేశించుట. ఆశ్రమమండలమున పదిసంవత్సరములు. ఇట్లు పదిసంవత్సరములును ఒకటిన్నరమాసమును గడవఁగా మిగతకాలము పంచవటియందు వాసము. అందు మూఁడేండ్లు. అనఁగా మొత్తమున పదుమూఁడేండ్లు గడచిపోఁగా పదునాలుగవ యేఁట చైత్రమాసమున సీతాపహరణము. వైశాఖమున సుగ్రీవసఖ్యము. ఆషాఢమున వాలివధము, ఆశ్వయుజమున సీతాన్వేషణమునకు సైన్యము ఉద్యోగించుట. ఫాల్గునమున హనుమదాదులప్రాయోపవేశము. ఫాల్గున శుద్ధచతుర్దశియందు లంకాదహనము. ఫాల్గునము అమావాస్యయందు రావణవధము. చైత్రశుద్ధపాడ్యమిని రావణసంస్కారములు. ద్వితీయయందు విభీషణాభిషేకము సీతాప్రాప్తి దేవతాప్రస్థాపనము. తృతీయయందు లంకనుండి బయలుదేఱుట. చతుర్థిని కిష్కింధయందు నాఁగుట, పంచమిని భరద్వాజాశ్రమమం దుండుట అని తెలియువది. ఇందు వానివాని కుపపత్తులు అందంద తెలుపఁబడినవి. కాఁబట్టి హనుమంతునిసమక్షమున రావణుఁడు 'ద్వౌ మాసౌ రక్షితవ్యౌ' అని రెండునెలలు చెప్పుట సీత నూఱడించుటకే కాని వేఱుగాదు. 'మాసాదూర్ధ్వం న జీవిష్యే' మాసమునకుమీఁద బ్రతుకను అని సీత చెప్పినదే సరిగా పొసఁగుచున్నది. ఆసీత చెప్పినమాసమును అప్పుడు జరుగుచుండినమాసమే యని పలు

మహర్షి రాముని మరలఁ జూచినందులకు సంతుష్టుఁడై * చిలువగవు మోమునం దోఁప నతనితో 'భరతుఁడన్న నో †దుమ్మున బ్రుంగి జడలు దాల్చి నీపాదుకల మున్నిడుకొని ప్రజాపాలనము సేయుచు నీరాక కెదురుచూచుచున్నాఁడు గృహమున నన్నియు క్షేమమే.సమితింజయా! నీవు మున్ను కేవలము ధర్మమునుమాత్రమే కోరినవాఁడవై పితృవాక్యము దప్పక చేయువాఁడ వై కైకేయివచనముఁ గయికొని సర్వస్వమును దిగవిడిచి సమస్తభోగములను బరిత్యజించి ప్రాఁతనారచీరలం గట్టుకొని సీతయు లక్ష్మణుఁడును దోడ రా స్వర్గమును బాసినదేవతయుంబోలె రాజ్యమును బాసి మహారణ్యమున కందమూలఫలాదు లాహారముగాఁ గాలినడక నడచి ప్రవేశించుచు వచ్చినపుడు నిన్నుఁ జూడఁగా నాకు దుఃఖము కలిగినది. ఇప్పుడో శత్రులను జయించి కార్యసిద్ధి నొంతయునొంది, మిత్రగణములను బంధువులనుం గూడి క్షేమముగా నీవు వచ్చుటను జూడఁగా నాకు మిక్కిలియుఁ బ్రీతి యైనది. రామా! నీకు వనవాసకాలము న పంచవటీవాసాదులం గలిగినసుఖమును సీతాహరణమునం గలిగినదుఃఖమును నాకుఁ దెలిసియున్నది. ధర్మవత్సలా! నీవు జనస్థానమున రాక్షసుల మహాఘోర యుద్ధమున వధింప సంభవించుటయు, ఋషిజనులు వేఁడికొనఁగా నీ విట్లు ఖరాదుల ను వధించి వారలను రక్షించుచుండఁగా అనిందిత యైననీభార్యను ఈబిడను రావ ణుం డపహరింపఁ దలంచుటయు, మారీచుండు జింకరూపమునఁ బొడ తెంచుటయు, సీత యపహృత యగుటయు, కబంధునిఁ గాంచుటయు, పంపానదిన్నునకుఁ బోవుట యు, సుగ్రీవునితోడ నీవు స్నేహముచేయుటయు, వాలిని నీవు వధించుటయు,సీతను వెదకుటయు,హనుమంతుఁడు సముద్రము దాఁటి సీతను జూచి లంకం గాల్చి వచ్చిన మహాకర్మమును, సీతావృత్తాంతము దెలిసినపిదప నలునిచే సేతువు గట్టించినవిధ

ము చెప్పఁబడినది. రాముఁడు 'పదునెలలయినవి, ఇంక మిగిలి రెండుమాసములున్నవి' అని చెప్పుట మధుపానము నిత్రచే వివేచింపక చెప్పినాఁడును. నీత 'మాసాదూర్ధ్వమ్' 'మాసమునకు మీఁదు గా'నునుట యగుచుండినమాపకు యని తెలియునది—గోవింద రాజులు. భరద్వాజాశ్రమమును బ్రాపించుటను జెప్పుటచే మహానీయులస్థానము లన్నుపాప్యము లగునని చెప్పఁబడినది.

● ఇట ముని చిఱునగవు 'రాముఁడు సర్వజ్ఞుఁ డయి తెలియన ట్లడుగుచున్నాఁడే' యని కలుగ యును. లేక 'భరతుఁడు పరిపాలనమును బాగుగాఁ జేయుచున్నాఁడా' అని రాము డడుగుటకు భరతుఁడు ప్రజా పాలనమున సంతుష్టుఁడైయున్నాఁడా యని యతని ప్రశ్నాభిప్రాయము గాన పరతంత్రుఁడైయున్న భరతుఁ డిట్లు సంతుష్టుఁడైయుండుట యెక్కడిది యని కాని కలిగినది గావలయును.

† భరతుఁడు జటలుధరించియుండుటచే స్నానముచేయకుండుటవలన దుమ్మున బ్రుంగినాఁడని తెలియనది. స్నానములేకపోయినను నిత్యానుష్ఠానముల దీక్షితునివలె గౌణస్నానముచే జరుపుట తెలియును. స్నానములేనప్పుడు 'కథం స్వపరరాత్రేషు సరయూ మవగాహతే' అని రాముఁడు భరతుని సర ళ్ళువందు గ్రంథి లిదునని వగచెనే. ఇదియెట్లు? అన్నచో ఇది యొకానొకప్పుడు చేయుస్నానము గ్రహించినచో పొసఁగుపాటు గావచ్చును.

మును, వానరవీరు లుబ్బునఁ జెలరేఁగి లంకను దహించిన తెఱంగును, దేవకంట
కుం డగురావణుండు పుత్త్రమంత్రిబంధుసహితముగా సైనికులతోను వాహనముల
తోను యుద్ధంబున నీచే వధింపఁబడిన ప్రకారమును, బ్రహ్మాదిదేవతలు నీయొద్దకు వచ్చు
టయు, నీ కింద్రుఁడు మృతవానరులు జీవించున ట్లిచ్చినవరముచొప్పును, ఇది యంత
యు నేను తపోబలంబున నెఱింగియున్నవాఁడను. ఆయుధధారులలో నెల్ల మేటీ! నేను
గూడ నీ కిచట వర మొసంగెదను. అడుగుము. ఇప్పుడు నేను గావించెడియీపూజను
గయికొని రే పయోధ్యకుం బోవచ్చును' అనెను. రాజకుమారుఁడు రాముఁడు బుద్ధి
మంతుఁడు గాన యచటనుండి భరతునియొద్దకు దూతఁ బంపుట యుచితమని తలం
చుకొని భరద్వాజమహర్షి వచనమును శిరసా వహించి యట్లయని పలికి మిక్కిలియు
హర్షంబున నతనిని జూచి 'మహానుభావా! నే నయోధ్యకుఁ బోవుమార్గమున
వృక్షము లన్నియును గాలము కానపుడు గూడ, ఫలవంతము లై మధువు స్రవించు
చుండవలయును. ఫలములు అమృతముంబోలె రుచి గలిగి పెక్కులు పలువిధములుగా
నుండవలయును' అని వర మడిగెను. ఆమహర్షి యట్లయని ప్రతిజ్ఞ సేయఁగానే
ఆయనమాట వెంబడినే యచటివృక్షము లన్నియు స్వర్గమునందలికల్పవృక్షముల
వలె సర్వకాలసమృద్ధము లై యుండినవి. అప్పు డావానరు లయోధ్యకుఁ బోవునపుడు
మార్గము నేవైపు చూచినను మూఁడామడలవఱకును ఫలింప కుండినవృక్షములు
ఫలవంతము లయినవి. పుష్పింపనివి పుష్పించినవి. ఎండిపోయినవృక్షము లన్నియు
ఆకులతో దట్టముగా నిండిన వై మధువు స్రవించినవి. అంత నవ్వానరసింహములు
మేను గగురుపొడువఁ బరమసంతుష్టు లై దివ్యంబు లగుఫలముల ననేకంబులను
యథేష్టముగా వేలకొలఁదిని భక్షించుచు స్వర్గమునుం బొందినవారలుంబోలె
నానందంబు నొందిరి. ఇది నూటయిరువదియేడవసర్గము.



{ రామనియోగంబున హనుమంతుఁడు శృంగిబేరపురమున
గుహునికి రామాగమనముఁ జెప్పి భరతునికి నట్లేపోయి
రామురాక నెఱిఁగింపఁగా నతం డానందమగ్నుఁడగుట. }

రాముఁ డయోధ్యను దలంచుకొని కొంతసే పాలోచించెను. అంతఁ దట్లాలోచిం
చి వానరోత్తముం డగుహనుమంతునిఁ బిలిచి 'అయోధ్యలో రాజగారినగరిలో మా
తల్లి మొదలగువా రందఱును క్షేమమా? యని తెలిసికొనుము. నీవు శృంగిబేరపురము
నకుఁ బోయి యచట వనచరుండును నిషాదరాజు నగుగుహునిఁ జూచి, నేను జెప్పినట్లు
నీవు నాక్షేమ మతనికిఁ జెప్పుము. ఆగుహుఁడు నే నారోగ్యముతో మరలఁ గుశలము
గా వచ్చితినని నన్నుఁ బాసితుందుడు కంతయుఁ దీఱఁగా విన్నంతనే మిక్కిలియు నం

తోషము నొందఁగలఁడు. *అతఁడు నాకు నాయంతటివాఁడగు చెలికాఁడు. ఆబోయల రాజు గుహుఁడు అయోధ్యకుఁ బోవుమార్గమును భరతునివృత్తాంతమును నీకు సంతోషమునఁ దెలుపఁగలఁడు. నేను చెప్పినట్టుగా భరతునకు నాక్షేమమునుఁ జెప్పవలయును. నేను వనవాసము తీర్చి పితృవచనపరిపాలన గావించి భార్య యగుసీతతోడను లక్ష్మణునితోడను క్షేమముగ వచ్చితినని యతనికిఁ జెప్పుము. మఱియు బలవంతుఁ డగురావణుఁడు సీత నపహరించుకొని పోవుటయు, సుగ్రీవునితోఁ గలసి సఖ్యము గావించుటయు, వాలిసుగ్రీవులయుద్ధంబున వాలిని వధించుటయు, సీతను వెదకుటయు, నీ వపారబలంబు గలిగియుండుటంజేసి యవ్యయ మైననదీపతిని సముద్రమును దాఁటి సీతను జూడఁగాంచినవిధమును, అందఱును సముద్రముకడకుఁ బోవుటయు, సముద్రరాజు దర్శన మొసంగుటయు, అందు సేతువు గట్టించినవిధమును, రావణుని నేను వధించినతెఱంగును, †దేవేంద్రుఁడును బ్రహ్మయు వరుణుండును నాకు వర మొసంగుటయు, శివుని ప్రసాదమున నాకు తండ్రితోడ సమాగమము గలుగుటయును, భరతునకుం జెప్పుము. మఱియు నేను రాక్షసరాజగువిభీషణునితోను వానరనాథుఁ డగుసుగ్రీవునితోను ‡సమీపించి వచ్చియున్నానని యు సౌమ్యుఁడవు గాన మెల్లమెల్లఁగ నతనికిఁ జెప్పుము. ఈవృత్తాంతము వినినపుడు § భరతుని ముఖమున నేమి జాడలు తోఁచునో, నావిషయ మై యింగిత చేష్టాదు లేమేమి గనఁబడునో, దాని నంతయు నీవు సూటిగాఁ దెలిసికొనవలయును. నీవు భరతునితో 'రాముఁడు శత్రుసమూహములను జయించి యుత్తమ మయినయశము నొంది యభీష్టము చక్కఁగా నీడేఱి మహాబలవంతు లగుమిత్రులతోఁ గూడి సమీపించి వచ్చుచున్నాఁడు' అని చెప్పి, యతనిముఖవర్ణమువలనను, దృష్టివలనను, మాటలవలనను, అతనివృత్తాంతములను ఇంగితముల నన్నింటిని గలరూపునఁ దెలిసి

---

* 'మమ ప్రాణైస్సమస్సఖా' అనిమూలము. 'ఆత్మసమః' అని రాముఁడు గుహునిం జెప్పుటచే గుహుని హీనజాతి కాటింపక క్షేమాతిశయము దెలిసిన విశ్వాసపాత్రునిగాఁ దలఁచెనని యర్థము. గోవిందరాజులు.

† ముందు దేవేంద్రుఁడొక్కఁడే వర మొసంగినట్లుండఁగా బ్రహ్మయు వరుణుండును గూడ నిచ్చినట్లు చెప్పుటచే బ్రహ్మాదులును మఱియు నాయకులును గలరని తెలియుచున్నది.

‡ పదునాలుగుసంవత్సరములు గడచిపోవుటచే నేను వచ్చియుండుట చెప్పనియెడల భరతుఁ డగ్ని ప్రవేశించుననియు 'సౌమ్య' శబ్దముచే మెల్లగాఁ జెప్పవలయుననియు లేనిచో ఆనంద మతని కత్యధికమయి పోవుననియు రాముని భావము.

§ ఇక్కడ భరతునియింగితాదులను దెలిసికొనిరమ్మనుటకుఁ గారణము—అతనితో 'నీవే రాజ్యమును పరిపాలింపుము' అన్నచో అంగీకరించునా అంగీకరింపఁడా యని తెలిసికొనుటకని తెలియునది. అట్లు తెలిసికొనినయెడ భరతునిప్రకృతికి రామప్రకృతికిని విరుద్ధ మైనది కలుగును. రాముఁడు 'న సర్వే భ్రాతర స్తాత భవన్తి భరతోపమాః' 'నాయనా! అందఱు తోఁబుట్టువులును భరతునివంటి

కొనవలయును. 'అందఱకును రాజ్యాధిపత్యమం దాశ యేగదా. ఇందు భరతుని మాత్రము పరీక్షింపవలయునా' యందువా? సమస్తకాలములందు సమృద్ధమై రథగజతురగములచేతను నెరసి బెరసి కులపరంపరాగతమై యొప్పు రాజ్యము అనుభవించు చుండునప్పుడు (భరతుఁడు దప్ప మఱి) యెవ్వనిని మనస్సు నాకర్షింపక విడుచును.'భరతునియింగితము తెలిసి పిదప నేమిచేయవలయు'నందువా? (పూర్వము తా నెంతమాత్రము రాజ్యపాలన మంగీకరింప నని చెప్పినను పదునాలుగేండ్లు నన్నెడఁబాసి యాతురుఁడై యుండుటవలన)నన్నుఁగలియఁగానే,పూర్వము నా ప్రీతికొఱకు రాజ్యభారము నంగీకరించి నాయెడ సహజపారతంత్ర్య నంపత్తి గలిగియుండు నా భరతుఁడు (నన్నుఁ జూచినయుబ్బు పట్టఁజాలక నేను నీవే రాజ్యము నేలుమనఁగా) అట్లు రాజ్యము నేలఁగోరునా? అని యుద్దేశించెద. అట్లని యతఁడే జనసమృద్ధమైనభూమండల మంతయు నేలుఁగాక. (తండ్రి నాయభిషేకసంభ్రమము పొందనివాఁడయ్యె. నే నయినను భరతాభిషేకమహోత్సవము ననుభవించెదను). అతఁడు త్రైలోక్యమును భరింపఁ జాలురఘుకులమున కానందకరము గాఁ బుట్టిన వాఁడు గాన యీరాజ్యమును భరింపఁగలఁడు. హనుమంతా! అతఁడు నాసన్నిధానమున నెట్లో రాజ్య మంగీకరింప నున్నబుద్ధిని, సర్వవిధముల నంగీకరింప ననియే యున్ననిశ్చయమును, దెలిసికొని రాజ్యము నంగీకరించునేని మే మిచ్చోటనుండి దూరము వచ్చుటకు మునుపే మాయొద్దకు శీఘ్రముగా రావలయును. *అంగీకరింపని

వారు గారు'అనియు భరతుఁడు 'యావన్న చరణౌ భ్రాతుః పార్థివవ్యఞ్జనాన్వితౌ। శిరసా ధారయిష్యామి నమేశాన్తిర్భవిష్యతి 'రాజలక్షణలక్షితము లయిన యన్న చరణములు శిరస్సునఁ దాల్పనంతవఱకును నాకు శాంతి కలుగదు' అన్నాఁడు. వీరియుభయప్రకృతు లిట్లున్నది గనుక రాముఁడు భరతునిప్రకృతిని బరిశీలింపక తనప్రకృతిచొప్పున 'నీవే రాజ్యమేలు'మని యతనితోఁ జెప్పినచో పొసఁగునో పొసఁగదో యని తెలియుటకై యిట్లు పరిశీలనము చేయుచున్నాఁడు—గోవిందరాజులు. భరతునకు రాజ్యమునందే యభిలాష యున్నదో లేదో ఆకారమువలనను ఇంగితములవలనను దెలిసికొమ్మని రాముఁడు చెప్పఁగా అట్టిసాధ్యమునుగలవాని నట్లు పరీక్షింపవచ్చునాయని హనుమంతుఁడు [illegible] రాజ్య మిట్టివాని మనస్సునాకర్షించునని రాముఁడు చెప్పఁగా, అట్లైన యతఁడు తానే యేలవలెనన్నచో నేమిచేసెదవని యతఁడడుగ చిరకాలము రాజ్యములో దిపరిచయము చే [illegible] యేలఁగోరు [illegible] యతఁడే యేలనిత్తునని రాముఁడు చెప్పెనని తెలియునది—మహేశ్వరతీర్థులు.

• కావుననే హనుమంతుఁడు భరతుఁడు రాజ్యమంగీకరింపఁడన్ననిశ్చయము తెలిసి, భరతుని యొక్కనే యుండెను గాని మరల రామునొద్దకు రాలేదని తెలియునది. కొందఱు 'రాముఁడు భరతుని భావము తెలిసినవాఁడయ్యును సర్వవిధముల నమర్థుఁడయినవానినిగూడ రాజు పరీక్షింపవలయునని లోకమునందు రాజనీతి ప్రవర్తించుటకై యే యిట్లు మిక్కిలిశంకతోఁగూడిన మాటలు చెప్పెను. వాస్తవమునకు తాను తటాలున వచ్చినయెడల భరతునకు హర్షము ఉన్మత్తకమైపోవునని ముందు హనుమంతుని బంపినాఁడు. హనుమంతుఁడు రామునిహృదయము తెలిసినవాఁడు గావున భరతునికి రామునిరాకం జెప్పి భరతునితోడనే రామునొద్దకు వచ్చె'నని చెప్పెదరు—గోవిందరాజులు.

యొడ రావలదు ' అనెను. రాముఁ డిట్లు తనహృదయమును గాక యందులకు ప్రతి
కూల మయినదానిని జేయ నాజ్ఞాపింపఁగా వాయుపుత్త్రుం డగుహనుమంతుండు మను
ష్యరూపమును ధరించి త్వరితముగ నయోధ్యాపురమునకుఁ బోవ నుద్యుక్తుఁడయ్యెను.
అట్లుద్యుక్తుం డై యవ్వాయుకుమారుఁడు హనుమంతుఁడు, గరుత్మంతుఁడు మంచి
సర్పమును బట్టుకొనఁగోరి దానిపయికి వేగ యెగసి పోవునట్లు అతివేగమున నాకాశ
మున కెగసిపోయెను. వీర్యవంతుఁడగు నాహనుమంతుఁడు, అట్లు తనతండ్రిసంచారమా
ర్గ మయినయాకాశంబునకుఁ గుప్పించి, మహాసర్పములకు నివాసస్థానమును మంగళక
రము నగుగంగాయమునాసంగమము నతిక్రమించి, శృంగిబేరపురమునకుఁ బోయి గు
హునిం జూచి సంతుష్టుఁ డై శుభవచనంబున నతనితో 'సత్యపరాక్రముఁడును కాకుత్థ్స
కులుండు నగునీచెలికాఁడు రాముఁడు సీతను లక్ష్మణునిని గూడి నీతో తనక్షేమమును
జెప్పుమనెను. రాముఁడు భరద్వాజమహర్షి పంపునం జేసి యీపంచమిరాత్రి యమ్ముని
యాశ్రమముననుండి రేపు తెల్లవాఱునంతకు నమ్మునియనుజ్ఞ నొంది బయలుదేఱి
రాఁగలఁడు. అతిత్వరలోనే యతనిం జూడఁగలవు' అని యతనికిఁ జెప్పెను. మహా
తేజుండును వేగవంతుఁడు నగునాహనుమంతుఁ డిట్లు చెప్పి సకలలోకానందకర మగు
రామాగమము భరతునకు వినిపింప వలసినభాగ్యము లభించినందులకు పులకాంకిత
శరీరుఁ డై మార్గమందలిపర్వతనద్యాదుల యొప్పిదమును బాటింపక యతివేగం
బున నాకాశమునకు నెగసిపోయెను. అతండు మార్గమునఁ బరశురామతీర్థమును
వాలుకినీనదిని ప్రసిద్ధం బగుగోమతినదిని, భయంకర మగుసాలవృక్షవనమును, నానా
సస్యసమృద్ధము లయిన కోసలజనపదములను ఉండుఁ బెక్కువేలకొలఁది నున్న
ప్రజలనుం గాంచెను. ఆకపికుంజరుఁడు త్వరితముగా బహుదూరము పోయి నంది
గ్రామమునకు సమీపమున పుష్పితము లై యున్నవృక్షములను జూచెను. ఆవృక్ష
ములు స్త్రీ లని బాలు రనియు వృద్ధు లనియు నేక యందఱకు నానందము గూర్చుచుం
డుటచే స్త్రీలును పుత్త్రులతోడ వృద్ధులును వానియందుఁ గ్రీడించుచు వాని కొక
చెలువు గూర్చుచుండిరి. మఱియును దేవేంద్రునినందనవనమునందును కుబేరుని
చైత్రరథవనమందును గలవృక్షములుంబోలె నవి వెలయుచుండెను. అయోధ్యా
నగరమునకు క్రోసుగవ్యూతులదూరమున, చీరకృష్ణాజినముల నడుమునంగట్టి యాశ్రమం
బున వసించుచుఁ గృశుం డై రాముఁ డింటికిని రాకుండుటకు దీనుం డై యున్నభరతునిఁ
గాంచెను. అభరతుఁడు జడలు దాల్చి రామునిఁ బాసినవ్యసనంబున నకనక స్రుక్కి,
దేహ మంతయు మురికి గ్రమ్మియుండ, బహిరింద్రియముల నిగ్రహించి ఫలమూలా
హారుం డై తాపసవృత్తిని ధర్మము లాచరించుచునుండెను. అతఁడు పెనుపొంది పొడు
వయినజడలగుంపుతో వల్కలాజినముల నుత్తరీయము గా వైచుకొని వాఙ్ని
యమము గలిగి మనోనియమమున నాత్మధ్యానము సేయుచు బ్రహ్మర్షి కింబోని తేజంబు
న వెలుంగుచుండెను. మఱియు నతండు రాముఁ డొసంగినపాదుకలు మున్నిడుకొని


భూమండలమును బాలించుచుఁ జతుర్వర్ణములవారికిని నేభయమునుం గలుగకుండ రక్షించుచు నుండెను. అతనిని జాగరూకులై పరిశుద్ధులై యున్నమంత్రులును బురోహితులును సేనాపతులును గాషాయవస్త్రంబులు ధరించి కొలుచుచుండిరి. వార లట్లు కాషాయవస్త్రముల ధరింప నేల యన్నచో *రాజపుత్రుం డగుభరతుఁడు నారచీరలను వల్కలములను ధరించి యుండఁగా ధర్మమునం దెంతయు నాసక్తు లగుటామును నతనిని విడిచి మంచి వస్త్రములు మొద లయినభోగముల ననుభవింప నొల్లనివా రయిరి. వాయుకుమారుఁ డగుహనుమంతుఁడు, సమస్త ధర్మంబులను దెలిసి దేహము నొందినమఱియొకధర్మమువలె (మూర్తి వహించిన రెండవ ధర్మదేవతయుంబోలె) చూపట్టుచు, అగ్నిని విధ్యుక్తప్రకారమున దరికొలిపి శుచియై దేహమును ద్యజింపఁ గోరుచు నున్నయాభరతునిఁ జూచి యంజలి గీలించి 'దండకారణ్యమున వల్కలములు ధరించి జడలం దాల్చియున్న యెవ్వనినిగుఱించి నీవిట్లు దుఃఖించుచున్నావో యారాముఁడు తనక్షేమమును నీకుఁ జెప్పుటకై నన్నుఁ బంపెను. దేవా ! ప్రియమైనవార్త నీకుఁ జెప్పెదను. మిక్కిలిభయంకర మయినసీయాదుఃఖమంతె [illegible] నిపె దిగవిడువఁగలవు. ఏలన ఈముహూర్తమందే నీవు నీయన్న యగు రామునితోఁ గూడికొందువు. రాముఁడు రావణునిఁ జంపి సీతను మరలం బడసి మనోరథ మీడేఱినవాఁడై మహాబలవంతు లగుమిత్రులతోఁ వచ్చుచున్నాఁడు. మహాతేజుం డగులక్ష్మణుండును వచ్చుచున్నాఁడు. కీర్తిమతి యగుసీతయు మనోరథ మీడేఱినదై, దేవేంద్రునితోఁ గూడ శచీదేవివలె, రామునితోఁ గూడ వచ్చుచున్నది' అనెను. †హనుమంతుఁ డిట్లు చెప్పఁగా, భరతుం డన్నయందు మిక్కిలియనుమక్కువ గలవాఁడు గావున నుబ్బు పట్టలేక తటాలున నేలం బడెను. మఱి యాయుబ్బువలన మూర్ఛయు నొందెను. రాముఁడు వచ్చు నన్నవార్తకే యిట్లయినచో నింక రాముఁడే

---

* ఇందులకు 'వసానే రాజపుత్రం తం చీరకృష్ణాజినాంబరమ్ । పరివార్య [illegible] వ్యవస్య [illegible] హేం [illegible] ధర్మవత్సలాః' అని మూలము. ఇందులకు విశేషార్థము.—(హేం [illegible]) మంత్రులు మొద లయినవారు, (పరి) భరతునిచుట్టు వర్తించుచున్నవారయినను, (భరతం) భరతుని, (భోక్తుం) అనుభవించుటకు—మాటకనుట,(వ్యవస్య [illegible])వ్యాపారమును జేయరు-అతని మాటవినయమున [illegible] రాజులగుదు రనుట. ఏలనఁగా,(రాజపుత్రం) రామునిఁ బాసినయాభరతుఁడు [illegible] మృగుఁ డయినవాఁడెట్టుకు గదా యిట్టఁడు; ఇప్పుడు రాముఁడు రాకుండునేని, ఇతనిని మనము రక్షింపఁగలమా యని మాదరియురని భావము. అట్లు మాడకుండుటకు మఱియొకహేతువును జెప్పుచున్నాఁడు. (ధర్మవత్సలాః) ధర్మార్థము, [illegible] యార్తిని త్యజించుటయందు పితను బోరినవాఁడు పదునాలుగేండ్లు నిండియు రామాగమనము గానరాకుండుటచే ప్రాణముల త్యజింప నున్నట్టుండఁ భరతునిఁ జూచి పౌరులును దాపానలయము నొందుట యుల్లోకమునఁ జెప్పఁబడినది—అని అచార్యులు.

† ఇట హనుమంతుఁడు భరతునితో 'పరిగ్రహము లేవందున [illegible] పంచనము చేయుటే దని గ్రహించునది. లేక ముందు చేసినయంజలి పంచనపూర్వకమైనది గా గ్రహింపవచ్చును. లేక భరతుఁ

గొబ్బున వచ్చునేని యే మవునో కదా ! అంతఁ గొంత సేపటికి రఘుకులుఁడును శ్రీమంతుఁడు నగు భరతుఁడు లేచి తెప్పిఱిలి సంభ్రమంబున ప్రియవార్తఁ జెప్పుచున్న హనుమంతునిఁ గౌఁగిలించికొని శోక మంతయు దిగవిడిచి యానందజనితము లయిన బాష్పములచే నతని దేహ మంతయుఁ దడిపెను. అతఁడు హనుమంతునిఁ జూచి యతని తేజోవిశేషమునకు మనుష్యుఁ డగుటను సంశయించి యతనితో ‘సౌమ్యా ! నీవు నాయెడ దయ గలిగి యిచ్చటికి వచ్చిన దేవతవో మనుష్యుఁడవో తెలియరాదు. మిక్కిలియింపుగ మాట లాడుచున్నావు. ఇట్టి నీ ప్రియవచనమునకుఁ బారితోషికముగా లక్షగోవులను నుత్తమము లయిన నూఱు గ్రామములను, మే లయిన కుండలములం దాల్చి మంచినడవడి గలిగి బంగారువంటిచాయయు సొగ సయినముక్కును బెడం గయినతొడలును చందురునివంటితిన్ననినెమ్మొగమును గలిగి సమస్తాభరణములచే నొప్పియున్న లంకృతలై మంచికులంబును జాతియును గలిగి పెండ్లియాడం దగినట్టికన్యలు పదునార్వురను నొసంగుచున్నాను ’ అనెను. ఆ రాజకుమారుఁడు కపివీరుఁ డగు హనుమంతునివలన నాశ్చర్యకర మయిన రాముని రాకను విని రామునిఁ జూడ నువ్విళ్లూరుచు మిక్కిలియుబ్బు నొంది నుజ్జల హర్షము పట్టక హనుమంతునితో ని ట్లనియె. ఇది నూటయిరువదియేనిమిదవసర్గము.



భరతుఁ డడుగఁగా హనుమంతుఁడు చిత్రకూటమును విడిచి నది మొదలు మరల భరద్వాజాశ్రమమునకు వచ్చువఱకుఁ గలరామవృత్తాంతమును జెప్పి రేపు పుష్యయోగమున రాముఁడు సీతాలక్ష్మణాదిపరివారసహితముగా వచ్చుటను జూతువని చెప్పుట. భరతుఁడు పరిపూర్ణ మనోరథుఁడై యానందపారవశ్యము నొందుట.

“మహారణ్యమునకుఁ బెక్కు సంవత్సరములు పోయి యుండిన నా నాథుఁ డగు రాముని గుఱించిన యింపారుముచ్చట నిప్పటికి వింటినిగదా ! దీనినిబట్టి ‘మనుష్యుఁడు బ్రతికియుండిన యెడ నూఱుసంవత్సరముల కయినను దప్పక యానందము నొందును’ అని లోకు లాడికొను నీయీవార్త యథార్థ మనియే నాకుఁ దోఁచుచు

మున్న యవస్థను జూడఁగా నీ ప్రియవార్త వినిపించుటకు కూడను బాగుచేసినచో నతఁడు ప్రాణములు విడుచునని శంకించి గోడ యుండిన ... మ్రాయువచ్చు ... న్యాయమున ... కు నుద్దేశ్య మైన ... చున్న ... నా ... యున్ ... ప్రియవార్తయే ... ము చెప్పవాఁడని గ్రహింపునది. ... భరతుఁ ... చెప్పు ... మంచివాఁడు గాన వంద నము చేయలేదనియు గ్రహింపునది—గోవిందరాజులు.

న్నది. *"రామునకును వానరులకును సమాగమ మెట్లు గలిగినది? ఎందులకొఱకుఁ గలిగినది? ఎచటఁ గలిగినది? అడుగుచున్నాను గాన యున్నది యున్నట్లు చెప్పుము" అనెను. ఆ రాజకుమారుఁ డిట్లడిగి తపస్వులకుఁ దగినయొకయాసనమున నతనిని గూర్చుండఁబెట్టఁగా, నంత నతఁ డరణ్యంబున జరిగినరామునిచరిత్ర మంతయు భరతునకుఁ జెప్పువాఁడై '. ప్రభూ! మహాబాహూ! నీతల్లి కైకకు దశరథుఁడు వర మొసంగుటయు, దానింబట్టి రాముఁ డడవికిఁ బంపఁబడుటయుఁ, బుత్రశోకమున రాజు దశరథుఁడు మృతుఁ డగుటయు, దూతలు నిన్ను రాజగృహమునుండి యయోధ్యకుఁ దోడ్కొనివచ్చుటయు, నీ వయోధ్యకు వచ్చి రాజ్యమును శత్రువులపీఁచ మడఁచి పాలింప సమర్థుండ వయ్యుఁ జేకొన నొల్లకుండుటయు, సత్పురుషులధర్మము ననుష్ఠించువాఁడై నీవు చిత్రకూటపర్వతమునకుఁ బోయి రాజ్యమును గయికొమ్మని రామునిఁ బ్రార్థించుటయు, రాముఁడు తండ్రియాజ్ఞయందే నిలిచి రాజ్యము నొల్లక దిగవిడుచుటయు, నీ వాపూజ్యుని పాదుకలు గ్రహించి మరలివచ్చుటయు, ననెడివృత్తాంతమును నీకుఁ గలరూపునం దెలిసియున్నది. నీవు పాదుకలను దీసికొని మరలిపోయిన తరువాత నేమి జరిగినదో చెప్పెదను వినుము. నీవు మరలి పోవఁగా నపు డపూర్వపురుషులను జూచుటవలన నవ్వనమునందలిమృగములును పక్షులును నటు నిటు కలంగఁబాఱఁగా నావనము మిక్కిలియుఁ బరితాపము నొందిన ట్లుండెను. అంత రాముఁ డడవియేనుఁగుల త్రొక్కుళ్లచే నొప్పి, సింహములు పులులు మృగములు మిక్కిలియుఁ గలిగి భయంకరమై నిర్జనమై మిక్కిలివిస్తీర్ణము గా నుండు దండకారణ్యమునకుఁ బోయెను. రామలక్ష్మణులును సీతయు విజన మయినయరణ్యమునఁ బోవుచుండఁగా బలవంతుఁ డగువిరాధుఁడు బిగ్గఱగా నఱచుచు వారికడ్డముగాఁ బొడకట్టెను. అట్లు బిగ్గఱగా నఱచుచు వాఁడు రాఁగా వారలు చేతులు మీఁదుగను దల క్రిందుగను నుండునట్లు వానిని బట్టియెత్తి గర్జించుచున్న మదగజమునుంబోలె పల్లములోఁ †బడవైచి పూడ్చిరి. అంత నాయన్నదమ్ములు రామలక్ష్మణు లట్లు దేవతలకును జేయ నలవి గానియాకార్యమును జేసి నాఁటిసాయంకాలము రమణీయమైనశరభంగాశ్రమమునకుఁ బోయిరి. శరభంగుఁడు శరీరము వదలి దేవలోకమునకుఁ బోయినపిమ్మట, సత్యపరాక్రముఁ డగురాముఁడు, అచటిమునుల కందఱకును బ్రణమిల్లి జనస్థానమును జేరెను. అంతఁ గొంతకాలమునకు శూర్పణఖ యనునది రామునియొద్దకు వచ్చెను. అంత రామునియాజ్ఞచే మహాబలుఁ డగులక్ష్మణుఁడు తటా

---

* వానరులతోడిసమాగమమును భరతుఁ డిచట నడుగుటవలన నింతకుముందు హనుమంతుఁడు భరతునకు వానరసేనలను రాముఁడు సమకట్టికొని వచ్చుట సామాన్యముగా చెప్పియుండవలయునని తెలియుచున్నది.

† ఇందులకు 'ప్రక్షిప స్తస్మ' అని మూలము. ఇది బహువచనముగా నుండుటచే రామలక్ష్మణులతో సీతకూడ వానిని బడవైచుటయందు తోడుగా నుండెనని తెలియుచున్నది.

బున లేచి ఖడ్గంబు గొని యారాక్షసి ముక్కుఁ జెవులనుఁ గోసివైచెను. మహాత్ముం డగురాముఁ డాజనస్థానమున నుండునపుడు, భయంకరకర్ము లగురాక్షసులఁ బదునాలుగువేలమందిని వధించెను. ఆరాక్షసులు పదునాలుగువేవురును నొక్కటిగాఁ గూడి రామునిపయి నెత్తివచ్చిరి. కాని రాముఁ డొక్కరుఁడె వారి నెదుర్కొని పోరి మూఁడుగడియలలో నందఱ నిశ్శేషముగా నణమాడినవాఁ డయ్యె. దండకారణ్యమున వసించుచుఁ దపోవిఘ్నము గావించుచుండిన మహాబలవంతులును మహావీర్యవంతులు నయినయారాక్షసుల నందఱను రాముఁడు యుద్ధమున వధించెను. ఆరాక్షసులు యుద్ధమున నజ్జుగుజ్జయిరి. వారినాయకుఁ డగుఖరుఁడును హతుఁ డయ్యెను. దూషణుఁడు మొదటనే నశించెను. త్రిశిరుఁడు వానికి వెంటనే కూలెను. ఇట్లు రామునిచే విరూప గావింపఁ బడిన మూర్ఖురాలా శూర్పణఖ ఖరాదులు హతులు కాఁగా నంత రావణునొద్దకుఁ బోయి తన మొఱ చెప్పుకొనెను. రావణుని యనుచరుఁడును భయంకరుఁడు నయినమారీచుఁడనురాక్షసుఁడు రత్నమయమైనయొకమృగరూపము దాల్చి సీతయుండటఁ జెరలాడి యాబిడ కాశ పుట్టించెను. అంత సీత రామునిం జూచి 'ఈజింకను పట్టితెమ్ము. ఇదియుండినయెడ మన యీయాశ్రమ మాహా! యెంతరమణీయమై మనసు నాకర్షించుచుండును' అనెను. అంత రాముఁడు విలు గొని, యామృగము పరుగెత్తఁగా దానివెంటఁ దఱుముకొని పోయెను. అంత నది చిక్కక పరుగెత్తుటను జూచి యది మాయయని తలఁచి కణుపులు చదునుగాఁ జెక్కంబడియున్నయొకనున్ననిబాణ మేసి దానిని రూపుమాపెను. సౌమ్యా! అంత రాముఁడు దానివెంటఁ బోయియుండఁగా, లక్ష్మణుఁడు గూడ వెడలిపోఁగా, నపుడు రావణుఁ డది సమయ మని రామునాశ్రమమును బ్రవేశించెను. వాఁ డాకాశమున నంగారకగ్రహము రోహిణిని బట్టునట్లు బలాత్కారమున సీతాదేవిని బట్టుకొని, యంత నాబిడను గాపాడఁ గోరి యడ్డపడినజటాయు వనుగృధ్రమును యుద్ధమునం జంపెను. ఆరావణుఁ డిట్లు బలాత్కారమున సీతం బట్టుకొని వేగం బోయెను. అంతఁ బర్వతములుంబోలె నద్భుతాకారు లయినవానరులు ఋశ్యమూకపర్వతముపయినుండి, సీత నపహరించుకొని పోవుచున్నరాక్షసనాథుం డగురావణుని నాశ్చర్యపడి చూచిరి. అంత మహాబలుం డగులోకరావణుఁ డారావణుఁడు (మఱింత వేగమునఁ బోయి మనోజవం బగుపుష్పకవిమానము నెక్కి) సీతతో లంకను బ్రవేశించెను. రావణుఁ డాసీతను బంగారుపూఁత పూసినదియు సొగసయినదియు నగునొక గొప్పమందిరమున నునిచి మంచిమాటల నాశ్వాసించెను. సీత యామాటలను నారాక్షసరాజును గడ్డిపరకలుగాఁ గొని వానినెంతమాత్రమును సరకుసేయకుండుటయు రావణుం డాబిడ నశోకవనమునకుఁ బంపఁగా నామె యందే యుండెను. అట రాముఁ డమ్మహావనమున నామృగమును జంపి మరలి యాశ్రమమునకు వచ్చెను. అట్లతఁడు మరలివచ్చి సీతనుగు గృధ్ర మగుజటాయువును గానక మిక్కిలివ్యథ నొందెను. అంత

రాముఁడు లక్ష్మణునితో సీతను వెదకుచుం బోయి తనతండ్రికిఁ జెలికాఁడగు జటాయువు హతుండయి యుండుటను జూచి యతని కగ్నిసంస్కారము గావించి గోదావరీ తీరమందును,అందుఁ బూచియున్న వనప్రదేశములందును, సీత పుష్పాలకై వచ్చియుండునేమో యని సంచరించెను. ఆరామలక్ష్మణులు మహారణ్యమునఁ బోవుచుఁ గబంధుఁడను రాక్షసునిఁ దారసించిరి. అంత సత్యపరాక్రముఁ డగు రాముఁడు కబంధునివచనముం బట్టి ఋశ్యమూకపర్వతమునకుఁ బోయి యచట సుగ్రీవునితో సమాగమము నొందెను. ఆ రామసుగ్రీవు లిరువురకు నొకరి నొకరు చూచుటకు మునుపే నొండొరులతో సఖ్యము చేసికొనవలయు నని మనస్సునఁ గోరిక పుట్టెను. మున్ను సుగ్రీవుని నతనియన్న యగువాలి క్రుద్ధుఁడై రాజ్యమునుండి వెడలఁగొట్టియుండెను. ఆరామసుగ్రీవు లొకరొకరి ప్రయోజనము లొండొరులతోఁ జెప్పికొనఁగా వారికి స్నేహము మిక్కిలి యతిశయించిన దయ్యె. రాముని భుజపరాక్రమమున సుగ్రీవుఁడు యుద్ధమున మహాకాయుండును మిక్కిలిబలవంతుఁడు నగువాలిని జంపి తనకు రాజ్యమును సంపాదించుకొనెను. సుగ్రీవుఁడు రాజ్యమునఁ బట్టముకట్టుకొని సమస్తవానరులతోఁ గూడినవాఁ డయ్యెను. మఱియు నతఁడు రాజకుమారిని సీతను వెదకించునట్లు రామునితోఁ బ్రతిజ్ఞ గావించెను. మహాత్ముఁ డగువానరేంద్రుఁడు సుగ్రీవుఁ డాజ్ఞ చేయఁగా సీతను వెదకుటకై పదికోట్లవానరవీరులు సమస్తదిక్కులకును బోయిరి. అట్లు సీతను వెదకుటకై పంపఁబడినవారిలో మేము పర్వతోత్తమ మయినవింధ్యమునందే బహుకాలము జాగు గలుగ బిలమునందు బహుదూరము పోయి దారి తెలియక మిక్కుటమయినశోకమునఁ దప్తుల మయి యుండఁగా పెద్దయుగాలము గడచినది. జటాయువుసన్నయుఁ బరాక్రమశాలియు నయినసంపాతి సీతాదేవి లంకయందు రావణుమందిరమున నున్న దని మాకుఁ జెప్పెను. అప్పుడు నేను బంధువులయిన వానరులందఱు నట్లు దుఃఖావేశము నొందియుండుటను జూచి వారిదుఃఖముపోఁగొట్టువాఁడనై నాదుబలము నవలంబించి నూఱుయోజనములు విరివిగల సముద్రమును దాఁటితిని. ఆరావణుని గృహమున నశోకవనమునందు సీత యొంటిమైనుండఁ గంటిని. ఆబిడ మున్ను కట్టినపట్టుపుట్టముతో నంగములు ముఱికి గ్రమ్మ నానందము మాలి పాతివ్రత్యమును మాత్రము దృఢముగా నవలంబించి యుండెను. నేను యథావిధి నాబిడను సందర్శించి యనిందిత యైన యాను డరివృత్తాంతము నంతయు నడిగి తెలిసికొని గుఱుతుకై రాముఁ డిచ్చిన యుత్తమ మయినయంగుళీయకము నొసంగితిని. సీత నన్నుఁ జూచి మరలఁ బ్రతుకునం దాశ గొన్న దయ్యె)సీత నాకు మిక్కిలియుఁ గాంతిదళ్కొత్తుచున్న దన చూడామణిని రామున కానవాలుగా నొసంగెను. (నే నవుడు రావణునిమనస్సునకు మిక్కిలియుఁ గూర్చు నశోకవనికను ధ్వంసముగావించి రాక్షసోత్తములను యుద్ధమున వధించి లంకను భస్మము సేసి మనం బుబ్బునఁ జెలంగ నానవాలుగాఁ జూడామణిని దీసికొని కృతార్థుఁడనై వచ్చితిని.) నేను మరల వచ్చి యొట్టికార్యమును

జుల్కుం జేయునట్టిరాముని సందర్శించి యతనికి నానవాలు గా సీత యొసంగినయు త్తమమణిని కాంతి మిక్కిలిదళుకొత్తుచున్న దానిని నిచ్చితిని. రోగము ముంచుకొని ప్రాణములు వెడలనుండునపుడు అమృతపానంబు చేసి రోగి మరల బ్రదుకునట్టు లింతకు ముందు జీవితముపై నిరాశ గలిగియుండినరాముఁడు సీతక్షేమవృత్తాంతమును విని యెంతయుసంతుష్టుండై మరల జీవితముపయి నాశం బూనెను. రాముఁ డంత లంకకుఁ బోవు ప్రయత్నము సేసి మనంబున రావణుని వధింప నెంతయుఁ దమకంబు మీఱి ప్రలయకాలమున ముల్లోకములను సంహరింపఁ గోరి చిమ్మి రేఁగిన కాలాగ్నివలె నయ్యెను. అంత రాముఁడు సముద్రమును జేరి నళునిచే సేతువును గట్టించెను. ఆసేతువుమీఁదనే వానరసైన్య మంతయు సముద్రమును దాఁటెను. నీలుఁడు ప్రహస్తునిఁ జంపెను. రాముఁడు కుంభకర్ణునివధించెను. ఇంద్రజిత్తును లక్ష్మణుఁడు పరిమార్చెను. రావణుని రాముఁడు తానే వధించెను. అంత నింద్రుఁడును యముఁడును వరుణుఁడును శివుఁడును బ్రహ్మయు స్వర్గమం దున్న దశరథుండును శ్రీమంతుఁడై నపరంతపుఁ డగురామునొద్దకు వచ్చి యతనికి వరము లొసంగిరి. ఋషులును దేవర్షులును వచ్చి రామునకు వరము లిచ్చిరి. రాముఁడట్లు దేవతలవలన వరములొంది దానం జేసి మృతులయినవానరులం బ్రతికించి వారలతో సంతోషమునఁ గూడి పుష్పకవిమానమారోహించి కిష్కింధకు వచ్చెను. అతఁడిపుడు మరల గంగాతీరమునకు వచ్చి భరద్వాజాశ్రమంబున నమ్మునిసన్నిధానమున నున్నాఁడు. రేపు పుష్యనక్షత్రంబున నీవతని నిర్విఘ్నముగాఁ జూడఁగలవు. (పుష్యయోగము లభించుటకే యిపుడు గంగాతీరమున నున్నాఁడు)' అనెను. అంత భరతుండు సత్యమును మహార్థంబు నగుహనుమంతునివచనమును విని హర్షించి యంజలి గీలించి 'చిరకాలమునకు నామనోరథమీడేఱినది' యని మనస్సున కెంతయుసంతసము గూర్చుపలుకు పలికినవాఁ డయ్యె. ఇది నూటయిరువదియెనిమిదవసర్గము.

భరతుఁడు సమస్తపురవీథిగోపురాదుల నలంకరింప నాజ్ఞ సేయుట. అంతఃపురజనులు సర్వరాజపరివారాదులు మొదలుగా నగరజను లెల్ల రాముని జూచుటకై శత్రుఘ్నునితో నందిగ్రామమును బ్రవేశించుట. అందఱితోడ భరతుఁడు రామునిఁ గూర్చి పోవుట. భరతుండు రామునిఁ గలియుట. అందఱును భరతాశ్రమమునకు వచ్చుట. రాముఁడు పుష్పకమును గుబేరున కిచ్చి భరతాశ్రమమున వసిష్ఠాదులతో నుచితాసనంబునం గూర్చుండుట.

శత్రువీరుల నణఁచువాఁడు సత్యపరాక్రముం డగుభరతుఁడు పరమానందకరమయినహనుమంతునివచనమును విని సంతుష్టుఁ డగుశత్రుఘ్నునిఁ జూచి 'పుర

షులు శుచు లయి సమస్తదైవతములను పట్టణమందలి చతుష్పథమంటపములను మంచిగంధముల చేతను పుష్పమాలికల చేతను వాద్యముల చేతను బూజింతురుగాక. స్తోత్రములందును బురాణకథలందును బ్రాజ్ఞు లయిన స్తుతిపాఠకులును, పట్టణంబునఁ గలవైతాళికు లందఱును, వాద్యములు వాయించుటయందు నేర్పు గలవారెల్ల వారును వేశ్యాసమూహములును చంద్రునివంటి రాముని నెమ్మొగమును జూచుటకు బయలు వెడలుదురు గాక' అని యాజ్ఞాపించెను. భరతుఁడు చెప్పినది విని శత్రువీరుల నణఁచుమహావీర్యశాలి యగుశత్రుఘ్నుఁడు కూలివాండ్రను పెక్కు వేలమందిని రప్పించి వారితో 'నందిగ్రామమునుండి యయోధ్యవఱకుఁ బల్లములందు మట్టిద్రోసియు మిట్టపల్లములను సరిచేసియు మిట్టలను ద్రవ్వి యొత్తైచియు భూమియంతయు సమముగాఁ జేయవలయును. మఱికొందఱు, భూమినంతటిని మంచునవంటి చల్లనినీటిచేఁ దడిపి యంత నంతటను గలయఁ బేలాలును బూలును జల్లుదురు గాక. సూర్యుఁ డుదయించునంతకు, పట్టణంబులో నెల్ల మేటి యయినయయోధ్యయందలి, పెద్ద మార్గములందును ధ్వజము లెత్తుదురు గాక. బంగారుపలకలను గట్టి దారముల గ్రువ్వంబడని తామరలు కలువలు మొదలగువికసితపుష్పములను జెరివి గృహముల నలంకరింతురు గాక. విశాలమగు రాజమార్గమందు వందలకొలఁది మనుష్యులు మంచివాసనలు గుబాళించు నయిదువన్నెల ముగ్గులను బిండ్లచే ముగ్గులు పెట్టి యలంకారము సేయవలయును' అని యాజ్ఞాపించెను. రాజభార్యలును, మంత్రులును, సైనికులును, సైనికులభార్యలును, బ్రాహ్మణులును క్షత్త్రియులును సంఘములుగా ముఖ్యు లయినవారును ఆసమూహములును రాముని దర్శింప వెడలిరి. ధృష్టియు జయంతుఁడును విజయుఁడును సిద్ధార్థుఁడును అర్థసాధకుఁడును అశోకుఁడును మంత్రిపాలుఁడును సుమంత్రుఁడును సువర్ణాభరణాలంకృతము లయిన మత్తగజములును ఉత్తమాశ్వములును వేలకొలఁదిని ముందును వెనుక నలంకరింప బయలుదేఱిరి. రాజనందనులు లయిన వేఱుకొందఱు నడుమునకు బంగారుమాల గట్టంబడి మగ సేనలతోఁ గూడియున్న యాఁడుగజముల నారోహించి వెడలిరి. మఱికొందఱు మిక్కిలిమహారథు లగువారు మంచిగుఱ్ఱములు పూన్చినరథముల నెక్కి వెడలిరి. శక్తులను అమ్ములను ప్రాసములను దాల్చి రౌతులు ధ్వజములను బతాకలను గొని యెక్కియున్న వేలకొలఁది గుఱ్ఱపుదండములును, మేటి పురుషులతోఁ గూడియున్న మంచి పదాతులు వేలకొలఁదియుఁ, బరివేష్టించి రా వీరులు వెడలిరి. అంత దశరథుని భార్యలందఱును పల్లకీల నారోహించి కౌసల్యను సుమిత్రను ముందిడుకొని బయలువెడలిరి. * కైకేయీ సహితముగా దశరథునిభార్య లందఱును నపుడు నందిగ్రామమునకు వచ్చిరి. అయోధ్యానగరములోనివార లందఱు నపుడు నందిగ్రామమునకు వచ్చిరి. అంతఁ బతు

* ఇట భరతుఁడు కైకను శిక్షించి నిలుచుండుటచే వారిని కౌసల్యాదులతో బయలువెడలక ప్పుడు బయలుదేఱి నందిగ్రామమున సందడిలోఁ గలసి చేరెనని తెలియుచున్నది.



1771. శ్రీభరతుడు రామపాదుకలను శిరసా వహించుకొని రాముని ఎదుర్కొనపోవుట.

రంగసైన్యములు నడచునపుడు గుఱ్ఱంబులగొరిజలచప్పుళ్లును రథనేమిధ్వను
లును, శంఖభేరీనాదములును భూమిని నల్లలాడించునవియుంబోలెఁ జెలంగినవి.
భరతుండు మహాత్ముండును బహుళధార్మికుండును సమస్తధర్మంబులఁ బ్రాజ్ఞుండు
నగుటవలన నన్నకై యుపవాసంబులఁ గృశించి కుందుచు నారచీరలును కృ
ష్ణాజినమును ధరించియుండెను. మఱి యంతకు మునుపు రామునిరాక హనుమంతు
నివలన విని హర్షమును నొందియుండెను. అట్టిభరతుఁ డపుడు బ్రాహ్మణోత్తములును
వర్తకులును నమాత్యసంఘముల ముఖ్యులగువారలును బరివేష్టించి నడువ, వసిష్ఠాది
మంత్రులు మాల్యములను గంధములను కైకొని వెంబడింప, శంఖభేరీధ్వనులు బో
రుకొన వందిజనులు కైవారములు సేయ, రామపాదుకలు శిరసున వహించి తెల్లని
పూలదండలచే నలంకృతమయిన శ్వేతచ్ఛత్రమును బంగారుకాఁడలతో రాజార్హము
లై యొప్పుచున్న తెల్లచామరములను గైకొని సుమంత్రాదిసచివులతోడ రాము
నెదుర్కొనఁ బోయెను. భరతుఁడు కొంతసేపు నిరీక్షించి యంత హనుమంతునిఁజూ
చి 'నీకు వానరులకు సహజమయిన చిత్తచాపల్యము కలుగదు గదా. ఆచాపల్యమున
నూరకయే రాముఁడు వచ్చుచున్నాఁడని చెప్పవు గదా! ఏల యనఁగా కాకుత్స్థతిలకుం
డును బూజ్యుండును బరంతపుండు నగు రాముఁ డింకను గనఁబడలేదే! అతఁడు దూర
మున నున్నను నిచ్చవచ్చిన మొగమున వచ్చువానరులయినను గనఁబడవలయునే! వారును
గనఁబడలేదు గదా! వారు కామరూపులు కావున స్వరూపముతోఁ గనఁబడకున్నను
మఱి వేఱురూపముననయినను గనఁబడలేదేమి?' అని యడిగెను. భరతుం డిట్లు చెప్పఁ
గా హనుమంతుండు రాత్రియుఁ గడచినవెనుక రాముఁడును వానరులును వచ్చు
టకుఁ గారణమయిన దానిని విన్నవించెదను వినుము. 'భరద్వాజునియనుగ్రహమునం
జేసి వృక్షము లన్నియు నెల్లప్పుడును ఫలములు గలిగి పుష్పములు పూచుచు తుమ్మెద
లు మత్తిల్లి ఝంకారము సేయుచున్నవి. మఱియు దేనియలు దొరఁగుచున్నవి. వానిని బొంది వాన
రు లుబ్బుచున్నారు. ఓ భరతా! దేవేంద్రుఁ డారామునకు వానరు లున్నచోట
వృక్షము లెల్ల నకాలమున ఫలించి యుండునట్లు వర మొసంగెను. అట్లె భరద్వాజ
మహర్షియు రామునకును నతనివానరసైనికులకును వృక్షము లెల్లఁ దేనియలు దొ
రఁగుచుండునట్లు సర్వగుణసంపన్నమయినయట్టి యాతిథ్యము(విందు)నొసంగినవాఁ
డయ్యెను. కాఁబట్టి వనంబునందు వృక్షము లకాలమున ఫలించుటయు దేనియలు
దొరఁగుటయు నున్నది. కావుననే యీలాగున వానరులు మిక్కిలియుబ్బునఁ గా
వించుధ్వనియు మహాకోలాహలధ్వని యదే వినఁబడుచున్నది. కాన యిప్పుడు వా
నరసేన గోమతీనదిని దాఁటుచున్నదని తెలంచెదను. ఇసుకనే యీధ్వని యింతబెట్టి
దముగా నున్నది. అదియది వానరులమాట కాదు. ఇసుక జిమ్మి రేఁగి దొరుఁగుచున్నదుమ్ము
ముంపును జూఁడుము. వీనినిబట్టి వానరులు వాలుకినీనదియందు పోవుచుందురని తోఁ
చుచున్నది. వానరు లిపుడు రమణీయమయినసాలవనంబున వృక్షములు గదలించు

చు విహరించు చుందు రని తలంచెదను. కావున వారియీవిలంబము. అదిగో దూరమునఁ జంద్రునివలె నిర్మలమై పుష్పక మనుదివ్యవిమానము చూపట్టు చున్నది. దీనిని బ్రహ్మదేవుఁడు మనస్సుచేతనే నిర్మించినాఁడు. మహాత్ముం డగురాముఁడు రావణుని బంధుసహితముగాఁ జంపి దీనిని బడసినాఁడు. బాలసూర్యునివలె వెలుంగుచున్నదె రాముఁ డెక్కి వచ్చుచున్నయీదివ్యవిమానము బ్రహ్మదేవుని ప్రసాదముచేఁ గుబేరునికి లభించినది. మనోవేగమునం బోవునది. ఇందు వీరు లయినయన్నదమ్ములు రామలక్ష్మణులును సీతయు మహాతేజుం డయినసుగ్రీవుఁడును రాక్షసరాజగువిభీషణుఁడును గూర్చుండియున్నవారు' అనెను. అంత 'వీఁడుగో రాముఁడు వచ్చినాఁ' డన్నంతనే స్త్రీలు బాలురును నయునుకాంత్రును వృద్ధులును నుబ్బి చెలరేఁగి కావించుకోలాహలధ్వని నింగి ముట్టినదయ్యె. ఆమనుష్యులందఱును రథములు గజములు గుఱ్ఱములు మున్నగువాహనములనుండి డిగ్గి నేలపయి నిలుచుండి యాకాశంబునఁ జంద్రునిం బోలె పుష్పకవిమానంబునఁ దేజరిల్లుచున్న రామచంద్రునిం గాంచిరి. భరతుఁ డంత మిక్కిలి సంతోషమున రామున కెదుర్కొని నిలిచి చేతులుమోడ్చి 'పదునాలుగేండ్లు నిండఁగా మరలఁ దప్పకవత్తునని యాడినమాటఁ దప్పక రాముఁడు విజయంచేసినాఁ'డని యతనిని గొనియాడెను. భరతాగ్రజుం డగురాముఁడు, విశాలము లయిననిడువాలు కన్నుంగవతో బ్రహ్మ మానసముచే సృజించిన యాదివ్యమానంబున నధివసించి రెండవ దేవేంద్రునివలె శోభిల్లెను. అంత నపుడు భరతుఁడు మేరుపర్వతముపయి నున్నసూర్యునికి నమస్కరించునట్లు పుష్పకవిమానపయి నున్నరామునకుఁ బరిశుద్ధహృదయమున నమస్కరించెను. అంత హంసాకారము లయినప్రతిమలతోఁ గూడి, మహావేగమును మిక్కిలియుత్తమంబు నయినయవ్విమానము రామునను మతిమీఁద నేలకు వ్రాలెను. రాముం డందఱకును జూపుట్టకై సత్యపరాక్రముం డగుభరతుని పుష్పకవిమానముపయి నెక్కించుకొనఁగా నతఁడు రామసాన్నిధ్యము నొంది ముదం బంది మరల రామునకు నమస్కారము గావించెను. రాముఁడు చిరకాలమునకుఁ గన్నులకు విందుగా నగపడినవాఁ డయినతమ్ముని భరతునెత్తి, తనతొడపైఁ గూర్చుండఁ బెట్టుకొని ముదం బెంతయుఁ బొడల బిగ్గఁ గౌఁగిలించుకొనెను. అంత భరతుఁడు తనకు మ్రొక్కిన లక్ష్మణునిని సంభావించి * సీతాదేవికిని నమస్కరించి సంతోషమునఁ దననామము గూడ వచించెను. భరతుఁడు సుగ్రీవునిని జాంబవంతుని, నంగదుని, మైందద్వివిదులను, నీలుని, ఋషభునిఁ, గౌఁగిలించుకొని సంభావించెను. భరతుఁడు మఱియునలుని, గవాక్షుని, గంధమాదనుని, శరభునిఁ, బనసునిఁ, గౌఁగిటం జేర్చి గారవించెను. ఆవానరు

---

* ఇట లక్ష్మణుండు చేయు నన్నానమస్కారమును భరతుఁడు రామసన్నిధియందు తలపని వాసించినట్లును గొందఱు చెప్పెదరు. భరతుఁడు లక్ష్మణుఁ సంభావించినపిదప సీతాదేవికి మ్రొక్కుటను జెప్పుటచే, సీత రామునిసమీపముననే తాంగమలలోఁ గూడఁ గొంతయెత్తుగా నుండెనని తెలియుచున్నది. గోవిందరాజు.



1772. రాముఁడు పుష్పకవిమానమునుండి దిగుట ; భరతుఁడు పాదుకలను సమర్పించి ధరించుకొనుమని ప్రార్థించుట.

లందఱును గామరూపులు గావున మున్నే మనుష్యరూపము ధరించి యుండిరి. కాన వారలపుడు భరతుం జూచి మిక్కిలిసంతుష్టులై కుశలము నడిగిరి. అంత మహాతేజం డును ధార్మికోత్తముండు నయినయారాజకుమారుఁడు వానరేంద్రుని సుగ్రీవుని మర లఁ గౌఁగిలించుకొని, 'సుగ్రీవా! నీవు మాకు నలువురకును నయిదవతోడంబుట్టువ వయి తివి. లోకమున మంచిమనస్సున నుపకారము సేయువాఁడు మిత్రుఁ డగును. అపకా రము చేసినవాఁడు శత్రుఁ డగును. అపకారమే శత్రులక్షణము' అనెను. పిదప భర తుఁడు విభీషణునిఁ జూచి సామవచనములతో మాభాగ్యవశమున నీవు రామునకు సహాయుఁడవై యుండి మిక్కిలియుఁ జేయనలవి కానికార్యము చేసితివి' అనెను. అప్పుడు శత్రుఘ్నుఁడును రామునకును లక్ష్మణునకు నమస్కారము గావించి, పిదప సీతాదేవిచరణములకు వినయంబుతోడఁ బ్రణమిల్లెను. రాముఁడు శోకంబునఁ గృశించి యెంతయు దుఃఖిల్లుచుండినతనతల్లి కౌసల్యయొద్దకుఁ బోయి, 'మనువు నీవు వలదన్నను వినకపోయినందులకు మనస్తాపము వల'దని యామెమనసు కలంకదే ర్చుచు, నామెపాదంబులు పట్టికొని నమస్కారము గావించెను. రాముఁడు సుమిత్ర కును * కీర్తిమతియగు కైకేయికిని దక్కినతల్లులకందఱకును నమస్కరించి యంతఁ బురోహితుం డగువసిష్ఠునకడకు వచ్చి మ్రొక్కెను. పురజనులందఱును రామునిం జూ చి'మహాభాగా! కౌసల్యకానందము వర్ధిల్లఁ జేయువాఁడా! నీకు స్వాగత మగుఁగాక' యనిరి. ఆపౌరు లట్లు తామరమొగ్గలవలెఁ గావించిన పెక్కువేలచేమోడ్పులను రాముఁ డు చూచి యాదరించెను. భరతుఁడు ధర్మవిదుండు గావునఁ దొల్లి తనయొద్ద రాముఁ డొసంగినయాపాదుకలను గైకొని నరనాథుం డగురామునిపాదములకుఁ దానే తొడి గెను. అప్పుడు భరతుఁ డంజలి గీలించి రామునితో 'రాజా! నే నిల్లడగా రక్షించుచుం డినయీనీరాజ్యమును నిదిగో నీ కప్పగించివైచితిని. నీవు మరల నయోధ్యకు వచ్చి రాజుగా నుండుటను జూచుచున్నాఁడను గాన యిపుడు నాజన్మము కృతార్థమయినది. ఇప్పుడు నాకోర్కియంతయుఁ బండినది. నీవు, బొక్కసమును ధాన్యశాలను, పట్టణ మును, సైన్యమును, జూచుకొనుము. నీప్రభావంబున సమస్తమును నీవు పోవునప్పటి కన్న నిప్పటికిఁ బదిమడుంగులుగా వృద్ధిఁబొంది యున్నవి.' అనెను. అట్లు పలుకుచున్న భరతునికిఁ దనయన్నయందుఁ గలభక్తిపారతంత్ర్యమును జూచి తమకులమువారి యం దిటువంటితోఁబుట్టువనము లేమికి వానరులందఱును రాక్షసుఁ డయినవిభీషణుఁ డుగూడఁ గన్నీరు విడిచిరి. అంత రాముఁడు సంతోషమునఁ దనతోడవయిని భరతునిఁ గూర్చుండఁబెట్టుకొని సైన్యసమేతముగా నాపుష్పకవిమానముతోనే భరతాశ్రమ మగునందిగ్రామమునకుఁ బోయెను. రాముఁడు నందిగ్రామము చేరినపిదప నపుడు సైన్యములును దానును బుష్పకవిమానముపయినుండి భూమికి దిగెను. రాముఁడపుడు

* ఇట కైకను కీర్తిమతి యనుట రామాభిషేకవిఘ్నరూపమయిన దేవతాకార్యమును జరిపించుట కామెక హేతువగుటం బట్టి యని తెలియునది.

మిక్కిలియుత్తమ మగునావిమానమును జూచి 'నీ విఁకఁ గుబేరునకు వాహనముగా నుండుము. అనుజ్ఞయొసంగితిని, పొమ్ము' అనెను. అంత నుత్తమం బగునావిమానము రామునియనుజ్ఞ నొంది యుత్తరదిక్కుగాఁ బోయి కుబేరునిభవనమును జేరెను. దేవేంద్రుఁడు బృహస్పతిచరణములకు మ్రొక్కినట్లు రాముఁడు తన కనురూపుఁడగుపురోహితుని వసిష్ఠునిపాదములను బట్టికొని మ్రొక్కి యతఁడును దానును సాగ నయినయాసనంబుల వేఱువే ఱయినవానియం దేకకాలంబునఁ గూర్చున్నవాఁడయ్యె. ఇది నూటముప్పదియవసర్గము.

---

* భరతుఁ డంజలిబంధపూర్వకముగా రాముని రాజ్యముగ యికొనఁ బ్రార్థింపఁగా నతం డంగీకరించి లక్ష్మణాదిసహితముగా జటలు విడిచి మంగళస్నానము చేసి సుగ్రీవాదులతో దివ్యరథమున నయోధ్యను బ్రవేశించుట. అందు మాణిక్యమంటపమున దివ్యసింహాసనమున జాంబవదనుమదాదులు రత్నకాంచనకలశంబులం దెచ్చిన తీర్థోదకములచే వసిష్ఠాదులు శ్రీరాముని కభిషేకముగావించుట. రాముఁడు విభీషణసుగ్రీవాదులందఱకును సమ్మానములు సేయుట. సుగ్రీవాదులు తమతమనగరములకుఁ బోవుట. భరతునియౌవరాజ్యమునకుఁ బట్టముగట్టుట. రామరాజ్యపాలనవైభవము. శ్రీరామాయణపఠనశ్రవణాదిఫలశ్రుతి.

భరతుఁడు* శిరమున నంజలి గీలించి కైకకానందము పెచ్చుపెరుఁగుచుండ, సత్యపరాక్రముఁ డగుతనయన్నను రామునిఁ జూచి "నీవు రాజ్యమును దిగవిడిచి వనవాసము నంగీకరించుటచే నాతల్లిని సంతోషపెట్టితివి. పిదప నీరాజ్యమును జిత్రకూటమున నాకొసంగితివి. నీ వేవిధంబున నిల్లడగా నాయొద్దరాజ్యము నుంచితివా

* ఇట పుష్పకము కుబేరునొద్దకుఁ [illegible] యయోధ్యను బ్రవేశింపరాదని రాముఁడు నందిగ్రామమునందే [illegible] కూర్చుండి యుండుటయు సౌవర్ణము [illegible] కూర్చుండుటయు [illegible] లను [illegible] భరతుఁడు [illegible] రామునకుఁ [illegible] నివేదించుచున్నాఁడు. ఇట 'శిరస్యంజలిం గీలించి' యనుట పూర్వశ్లోకమునం బ్రపత్తిని దెలుపుచున్నది. అనన్యగతికత్వము సూచించునదియే కదా యంజలి. గోవిందరాజులు.

యీవిధముననే యీరాజ్యము మరల నీకొసంగి యీబరువు తీర్చుకొనుచున్నాను. ఈహేతువునుబట్టి నీవు మరల నంగీకరింపక తీఱదు. 'అయోధ్యయందు రాజ్యభోగముల నిచ్చకొలఁది ననుభవించెద. రాజ్యమును నీవే పాలింపు' మందువా? లేక 'నీవు మరల నడుగువఱకు నిల్లడను నేనుబెట్టుకొనియున్న దోషము లేదు. అడిగినపుడి' మ్మందువా? బలిష్ఠం బయినయొకగొప్పవృషభము తా నొక్కటి మోయుబరువును లేదూడపయిని వైచినయెడ నది యీ పెనుబరువును మోయఁజాలనట్లు మహాబలవంతుం డగునీ వొక్కఁడు పూనఁదగినయీ రాజ్యభారమును నాపయి నుంచినయెడ నా పెనుభారము నేను వహింపశక్తుఁడనుగాను. 'అయిన నింతవఱకు నెట్లువహించియుంటి' వందువా? గొప్ప దయినజలప్రవాహములచేఁ జెగి నీరు కాఱుచున్నయనకట్ట, గడ్డియాకుమండెలు మొదలగునవి వేసి కప్పిపుచ్చనిచో దాని నిలుపుట కష్ట మగునట్లు, పెక్కుఛిద్రములు గలరాజ్యమును మంత్రగోపనము మొద లయినరాజగుణములచే ఛిద్రములను గప్పిపుచ్చనిచో దాని నిలుపుట యశక్యము. అంతటిశక్తి నాకుఁ గలదా? 'నావలెనే, నీవు గుణములచే లోకమును వశీకరించుచున్నా'వందువా? అరిందమా! మంచియశ్వమువలె గార్దభము పరుగెత్తంజాలనట్లు, హంసవలెఁ గాకి యెగురఁజాలనట్లు, నీవలె రాజ్యభారమును నడపుటకు నే నోపఁజాలను. 'అప్పటికి నాయుపోద్బలముక్రింద నీవేరాజ్యమును పాలించుచుండు' మందువా? మహాబాహూ! ఇంటిలోపల నొకవృక్షము నాటఁగా మిక్కిలిపెద్దదియై యెక్కుట కెంతమాత్ర మలవి గానట్లు గొప్పబోదెయును బెనుగొమ్మలును గలిగి పువ్వులును బూచి ఫలింపకయే నశించెనేని, అది యెందులకు నాటంబడినదో యాఫలము నాటినవానికిఁ గలుగకయే పోవునుగదా. *దశరథుఁడు, పుత్రకామేష్టి మొదలయినవి చేసి నిన్నుఁ బడయఁగా, నీవును దొడ్డవాడవై మహాపరాక్రమశాలివై బాంధవులును మిత్రులును గొప్పవారునుగలిగి, కల్యాణగుణము లెల్లఁ బొంది వెలయుచున్నావు. అట్టినీవు నిన్నుఁ బడసినందులకు ఫలముగా రాజ్యమును పాలించి భక్తులును భృత్యులు నగు మమ్ము నేలుకొనవేని, మున్ను దాహరించినవృక్షము పోలిక యగును. ఈపోలిక నీకొఱకె చెప్పఁబడిన దని తెలియఁదగును. ఇప్పుడు నీవు పట్టాభిషిక్తుండవై పట్టపగలింట మిక్కిలి జ్వలించుచున్నసూర్యునివలె, తేజంబు నలుగడల వెలుంగుచుండఁగా నిన్ను లోక మంతయుఁ జూచునుగాక. రామా! నానావిధవాద్యధ్వనులు, మేలుకొలుప నర్తనము గావించువారలకాంచీనూపురధ్వనులును లలితనృత్తధ్వనులును, రమణీయములయినగీతికలధ్వనులును, వీనులఁ జెలంగ మేలుకొనుము. ఇట్లు సమస్తరాజభోగముల ననుభవింపుము. జ్యోతిశ్చక్ర మెంతకాలము తిరుగుచుండునో, భూమి యెంతవఱకు నుండునో, యంత

---

* చెట్టునాటుటకును పుత్రకామేష్టి మొదలయినవి చేయుటకును, గొప్పబోదెకును తోఁబుట్టువులు కలిమికి, కొమ్మలకును సుగ్రీవాది మిత్రగణమునకును, పువ్వులకును కల్యాణగుణములకును, ఫలింపక పోవుటకును రాజ్యము పాలింపక పోవుటకును, సామ్యము తెలియుచున్నది.

కాలము నీవిచట నుత్తరాజ్యమున కేలికవై యుండుము. నదుమఁగూడ నాకు రాజ్యమువిూఁదియపేక్ష గలుగదు" అనెను. శత్రుపురములను జయించువీరుఁడు రాముఁడు, భరతుఁడు చెప్పినది విని, వల్లె యని యంగీకరించెను. అంత నిలుచుండినభరతుఁడును శుభ మయినయాసనమునఁ గూర్చుండెను. అంత శత్రుఘ్నుఁ డాజ్ఞాపింపఁగా, పట్టాభిషేకముహూర్త మతిక్రమింపకుండ నతిశీఘ్రముగాను హస్తలాఘవముచే సుఖముగాను బని చేయఁ గలనిపుణు లగుక్షౌరకులు, గడ్డమును మీసలను గత్తిరించునట్టివారు, రామునకు భరతునకును లక్ష్మణునకును మీసలను గత్తిరించిరి. *మొదట భరతుఁడు స్నానము చేసెను. అంత మహాబలుఁ డగులక్ష్మణుఁడు స్నానము గావించెను. అంత హరివరరా జగుసుగ్రీవుఁడును, రాక్షసరా జగువిభీషణుఁడును స్నానము గావించిరి. పిదప రాముఁడు జటలువిడఁదీసి నున్నగాసవరింపఁబడినతలవెండ్రుకలతో స్నానము గావించి నానావిధము లయినపూవులు గ్రువ్వంబడుటచే వింత లగుపూదండలచేతను మంచివాసనలు గుబాళించుచు కర్పూరకస్తూరీకుంకుమాదిమిళిత మయినచందనముచేతను నలంకృతుఁడై మేలయినపీతాంబరములు గట్టి మిక్కుటమయినతేజస్సుచే జ్వలించుచు సింహాసనమునఁ గూర్చుండెను. వీర్యవంతుఁడును నిక్ష్వాకుకులవర్ధనుం డగు శ్రీమంతుఁడు శత్రుఘ్నుఁడు, రామునకును లక్ష్మణునకును భరతునకును హారకేయూరాదులఁ దొడిగించి యలంకారము సేయించెను. అంతనపుడు దశరథభార్యలు, మంచియగుమనంబున, నందఱును జేరి సీతాదేవికి, తామే తమచేతులార మనస్సును హరించునట్టియలంకారము గావించిరి. అంతఁ గౌసల్యాదేవి పుత్రునియందు మిక్కిలిమక్కువ గలది గావున, మిక్కిలియు నుబ్బు నొంది, యతనిమిత్రము లయినవానరులభార్యల కందఱికిని బ్రయత్నపడి మనోహర మయినయలంకారము గావించెను. అంత శత్రుఘ్ను నాజ్ఞవలన సుమంత్రుఁ డనుసారథి, యన్నియవయవములును సొగసు గులుకుచున్నయుత్తమ మయినరథమును, మే లయినయశ్వములం బూన్చి తెచ్చెను. మహాబాహుండును సత్యపరాక్రముండు నగురాముఁడు సూర్యమండలమువలె వెలుఁగుచు దివ్యం బగునమ్మేటిరథము వచ్చుటనుజూచి దాని నారోహించెను. సుగ్రీవుఁడును

---

* 'నమే స్నానం బహుమతం తం వినా కైకయీసుతం' 'కైకేయుఁడగు భరతుఁడు స్నానముసేయక నేను స్నానముచేయుట కొల్లను' అని రాముఁడుమున్ను చెప్పియున్నవాఁడు గావున, ప్రథమస్నానము భరతుఁడు చేసెను. సుగ్రీవుఁడును కిష్కింధనుండి వెడలివచ్చినదాదిగా స్నానములేనందున నతని కప్పుడు స్నానము. అట్లె లంకను విడిచివచ్చినదిమొదలుగా స్నానములేనందున విభీషణునకును నప్పుడుస్నానము. శత్రుఘ్నుఁడు స్నానముచేసినట్లు చెప్పమిచే, నపు డతని కవసరము గాదు. మఱి పూర్వ మతఁడు స్నానము సేసినట్లును జెప్పఁబడలేదు 'నన్దిగ్రామే జటాం హిత్వా భ్రాతృభి స్సహితో ఽనఘః' అని నందిగ్రామమున తమ్మునితోఁగూడ జడలు విడఁదీసినట్లు సంక్షేపముగా చెప్పఁబడియుండుటంబట్టి, శత్రుఘ్నుఁడు స్నానము చేసెనని యర్థసిద్ధముగాఁ దెలియుచున్నది.

హనుమంతుఁడును స్నానము చేసి దేవలోకమందలి వస్త్రములం బోని వస్త్రములను గట్టి సొగసయినకుండలములు దళుకొత్త, దేవేంద్రునివలెఁ గాంతిఁ దేజరిలుచు నయోధ్యకుం బోయిరి. సుగ్రీవునిభార్యలును సీతాదేవియు, మేలయినయాభరణములం గయిసేసి, మంచికుండలములను దాల్చి యయోధ్యాపురమును జూడఁ దుకతుకపడుచుఁ బోయిరి. దశరథమహారాజమంత్రు లగువారు ముందే యయోధ్యకుఁ బోయి, పురోహితుఁ డగువసిష్ఠుని మున్నిడికొని రామునిపట్టాభిషేకమునకుఁ గావలసినమంగళద్రవ్యములను సమకట్టువిషయమై పసమీఱ నాలోచనము సేసిరి. అశోకుఁడును విజయుఁడును సుమంత్రుఁడును శ్రీపట్టాభిషేకము రామునకును నగరమునకును వృద్ధికరముగా నుండునట్లు జరుపుటకై వసిష్ఠునితో నాలోచనము సేసి యతనితో 'మహాత్ముం డగురామునికి జయార్హుం డగు వానికి నభిషేకము సేయుకొఱకు మంగళకరము లయినవాని నన్నిటిని మీరు చక్కఁగా సమకట్టఁదగువారు' అనిరి. ఆమంత్రులందఱు నిట్లు పురోహితుఁ డగువసిష్ఠునికిఁ జెప్పి, యంత రామునిఁ జూచుమనంబులతో మరల పురము వెలువడి రామున కెదురుగాఁ బోయిరి. వేయికన్నులు గలయింద్రుఁడు పచ్చనిగుఱ్ఱములు పూన్చినరథము నారోహించి పోవునట్లు, అనఘుఁడు రాముఁ డుత్తమ మయినరథము నధిరోహించి పట్టణమునకుఁ బోయెను. రామునకు భరతుఁడు పగ్గములు పట్టి సారథ్యము గావించెను. శత్రుఘ్నుఁడు ఛత్రము పట్టెను. లక్ష్మణుఁడు ముందట నిలుచుండి రామునిశిరస్సుపయి వీవనతో విసరుచుఁ దెల్లనివింజామరమును *పూనియుండెను. రాక్షసరాజగువిభీషణుఁడు చంద్రబింబ సమాన మయినమఱియొక తెల్లని వింజామరమును బట్టుకొనెను. ఆకాశమున నపుడు ఋషులును వాయుగణములును దేవతలును రాముఁడు గావించిన సత్కృత్యములను నుచ్చరించుచుండఁగా ఆధ్వని మధురమై వినంబడెను. అంత మహాతేజుం డగువానరసింహుఁడు సుగ్రీవుఁడు పర్వతాకార మయినశత్రుంజయ మనుకుంజరమును నారోహించి పోయెను. వానరులు మనుష్యరూపములను దాల్చి సర్వాభరణభూషితు లయి, తొమ్మిదివేలయేనుఁగుల నారోహించి పోయిరి. పురుషసింహుఁడు రాముఁడు శంఖధ్వనులును జనులుబ్బునఁ గావించుకోలాహలధ్వనులును భేరులభాంకృతులును బోరుకొన మేడలవరుసలచే మెఱుఁగు లొలుకుచున్న యయోధ్యాపురమునకుఁ బోయెను. అంత నపుడయోధ్యకుఁ బోయియుండి రామాభిషేకమును గుఱించి యాలోచించుకొని మరలి యెదుర్కొన వచ్చినమంత్రాదిమంత్రులు, అతిరథుం డగురాముఁడు పరివారసహితుఁడై నిజదేహకాంతిచేఁ దేజరిల్లుచు రథమున వచ్చుచుండఁగాఁ జూచిరి. వారు రాముని జయ జయ యని యాశీర్వదించి యాతఁడు బదులున కెంతయు మన్నింపఁ

* 'అహం సర్వం కరిష్యామి' రామునకన్ని కైంకర్యములు నేనె చేయుదును. అని లక్ష్మణుఁడు మున్ను చెప్పియుండెవాఁడు గాన యందులకై [illegible] యీరెంటిని గ్రహించె నని తెలియునది.
గోవిందరాజులు.

గమ్ములు పరివేష్టించి వచ్చుచున్న యమ్మహాత్ముని వెంటఁ బోయిరి. మంత్రులును బ్రాహ్మ
ణులును బ్రజలును బలసి కొలువ రాముఁడు నక్షత్రపరివృతుఁ డగుచంద్రునివలె
నెంతయుఁ గాంతిసాంపున వెలింగినవాఁ డయ్యె. అతండు వాద్యముల వాయించు
వారును తాళికులును స్వస్తిక వాద్యములవారును మంగళపాఠకులును ముందుఁ బో
వఁగాఁ, దాను బోయెను. మఱియు బంగారతీఁగలు దాల్చినవారును గోవులును,
కన్యలును, బ్రాహ్మణులును, కుడుములు చేతఁ దాల్చిన మనుష్యులును రామునికి
ముందుపోయిరి. రాముఁడు సుగ్రీవునకుఁ దనకుండు గలస్నేహమును, వాయు
పుత్రుం డయిన హనుమంతుని ప్రభావమును, యుద్ధమున వానరులు గావిం
చిన వీరకర్మములను, రాక్షసుల బలవిశేషమును, విభీషణుఁడు తన్ను శర
ణొందుటయు, మంత్రులకుం జెప్పెను. అయోధ్యాపురవాసు లందఱు నా వృ
త్తాంతమును విని యాశ్చర్యము నొందిరి. మహాతేజుం డగు రాముఁ డీవృత్తాంత
మును జెప్పుచు, మనంబునఁ దుష్టియు ధనాదులచేఁ బుష్టియు గలజనులు నెరసి వెలసి
యుండునయోధ్యాపురమును వానరసహితముగాఁ బ్రవేశించినవాఁ డయ్యె. అతఁడు
ప్రవేశింపఁగానే పురజను లెల్లఁ బ్రతిగృహమునను బొడవుగా ధ్వజము లెత్తి నిలిపిరి.
రాముఁ డిక్ష్వాకువంశపురాజులు వాసము సేయునట్టిదియు రమణీయము మనోహరదియు
నగుతనతండ్రిగృహమును సమీపించెను. అంత రఘుకులానందకరుం డగు రాజ
కుమారుఁ డా రాముఁడు మహాత్ముఁ డయినతండ్రిగృహమును బ్రవేశించి కౌసల్యకును
సుమిత్రకును గైకేయికిని నమస్కరించి ధార్మికశ్రేష్ఠుఁ డగు భరతునిఁ జూచి
మహార్థవంతం బగుమాటల మధురముగా 'ముత్తెములచేతను వైడూర్యములచే
తను బొదుఁగఁబడిన నా పెద్దమేడగృహమును దానియందుఁ గల యుద్యానములతోఁ గూడ
సుగ్రీవునకు విడిపట్టుగా నిమ్ము' అనెను. అమోఘపరాక్రముఁ డగు భరతుఁడు రా
ముఁడు చెప్పినది విని, సుగ్రీవునిఁ జేయి పట్టుకొని యా రామగృహమునకుఁ దీసికొనిపో
యెను. అంత శత్రుఘ్నునియాజ్ఞ వలనఁ బరిచారకులు తైలదీపములును మంచము
లను పఱుపులను దీసికొని శీఘ్రమున నాగృహమును బ్రవేశించిరి. సుగ్రీవుఁ డా విడుఁ
బట్టులో సుఖముగాఁ జొచ్చినపిదప మహాతేజుం డగు భరతుఁ డతనిని జూచి 'ప్రభూ!
రామునిపట్టాభిషేకమునకై దూతలం బంపుము. అందులకు నీవు సమర్థుండవు' అ
నెను. అంత సుగ్రీవుఁడు శీఘ్రముగా సమస్తరత్నభూషితము లయిననాలుగుసువర్ణ
కలశములును నలుగురువానరోత్తములచేతి కొసంగి వారితో 'వానరులారా! మీరు
రేపు తెల్లవాఱునంతకు నాలుగుసముద్రములయుఁ బుణ్యనదులయు జలంబులు నించు
కొని యాకలశములం గొని యిచటికి వచ్చి మ మ్మెదురుచూచుచుండవలయును' అని
యాజ్ఞాపించెను. సుగ్రీవుఁ డిట్లు చెప్పఁగా నేనుంగులం బోలిన యాకారములు గలమహా
త్ములా వానరులు గరుడునివలె మహావేగము గలవారలు గావున శీఘ్రముగా నాకా



1779. శ్రీరామచంద్రునికి పట్టాభిషేకపూర్వమంగళస్నానములు.

శమున కెగసిపోయిరి. అంత *జాంబవంతుఁడును హనుమంతుఁడును వేగదర్శి యను వానరుఁడును ఋషభుఁడును జలములతో నిండినకలశములను దెచ్చిరి. జాంబవంతుఁడు మొదలుగాఁ గలయావానరులు నలువురును నయిదువందలనదులనుండి జలమును కలశములం బట్టి తెచ్చిరి. పిదప బలసంపన్నుఁ డగుసుషేణుఁడు తూర్పుసముద్రమునుండి సర్వరత్నములు దాపినసువర్ణకలశమున జలమును దెచ్చెను. ఋషభుఁడు దక్షిణసముద్రమునుండి బంగారుకలశమున జలంబు నించి యచ్చటి రక్తచందనపురెమ్మలచే దానిని గప్పి వేగమునఁ దెచ్చెను. గవయుఁడు వాయువేగుఁడు గావున పడమటిసముద్రమునుండి చల్లనిజలమును గొప్పరత్నకలశమునం దీసికొనివచ్చెను. సమస్తగుణసంపన్నుఁడును గరుడవాయువేగుండును నగుధర్మాత్ముఁ డానలుఁడు శీఘ్రముగా నుత్తరసముద్రమునుండి జలమును దెచ్చెను. అంత శత్రుఘ్నుఁడు తానును మంత్రులు నా మేటివానరులు దెచ్చినజలమును జూచి రామునియభిషేకమునకై పురోహితశ్రేష్ఠుం డగువసిష్ఠమహర్షికిని బంధువులకును సముద్రాదిజలములు వచ్చి యుండుటను దెలిపెను. అంతఁ బరిశుద్ధుఁడును వృద్ధుండు నగువసిష్ఠుఁ

శ్రీరాముని పట్టాభిషేకమహోత్సవము.

డు బ్రాహ్మణులతోఁ గూడి రాముని సీతాసమేతముగా రత్నమయపీఠంబునఁ గూర్చుండఁ బెట్టెను. అంత నష్టవసువులు దేవేంద్రు నభిషేకముగావించినట్లు వసిష్ఠుఁడును వామదేవుఁడును జాబాలియుఁ గాశ్యపుఁడును గాత్యాయనుఁడును సుయజ్ఞుఁడును గౌతముఁడును విజయుఁడు ననెడియాయెనమండ్రును స్వచ్ఛమును సుగంధియు నయినజలములచేఁ ఋషులెల్లరును రాముని నభిషేకము చేసిరి. అంత వసిష్ఠాదులు తామభిషేకము చేసినపిదప, ఋత్విక్కులచేతను ఋత్విజులచేతను, పిమ్మట బ్రాహ్మణులచేతను కన్యలచేతను మంత్రులచేతను పౌరజనులచేతను యోధులచేతను రాముని నభిషేకము చేయించిరి. వసిష్ఠాదులచే నావాహితు లయిన లోకపాలురు నలువురును, దిక్కులందున్న దేవత లందఱును నాకాశమునందుండి, దివ్యము లయినసమస్తౌషధరసములచే రాముని నభిషేకించిరి. (తొల్లి బ్రహ్మచేత నేది నిర్మితమైనదో, మనువు తొల్లి దేనిచేత నభిషిక్తుఁ డయ్యెనో, అతనివంశపురాజులు క్రమమున దేనిచేత నభిషేకము గావింపఁబడిరో, రత్నములచే వెలయుచు తేజస్సు వెలుంగుచున్న యాకిరీటమును, బంగారువన్నెమై వెలపొందుచున్నవస్త్రములచే శోభితమై మిక్కిలిసుందరములైననానావిధరత్నములచే చిత్రింపఁబడి యున్న సభయందు, నానామణిమయమైనపీఠముపయి నుంచి విన్యస్తముగాఁ బూజించి పిదప మహాత్ముం డగువసిష్ఠుఁడును

---

* జాంబవంతుఁడు మొదలయినవారలు నదీజలములను సుషేణుఁడు మొదలయినలువురు సముద్రజలములను దెచ్చుటకు నియోగింపఁబడిరని తెలియుచున్నది. జాంబవదాదులలోఁ జేరినఋషభునకంటె సుషేణాదులలోఁ జేరినఋషభుఁడు వేఱని తెలియునది.

ఋత్విజులును ఋషులును నా కిరీటముతో రాము నభిషేకించిరి.) అప్పుడు రామునకు
శుభమయిన శ్వేతచ్ఛత్రమును శత్రుఘ్నుఁడు పట్టెను. వానరరాజయినసుగ్రీవుఁడు
తెల్లనివింజామరవీచెను. రాక్షసేంద్రుఁడగువిభీషణుఁడు చంద్రునివలెఁ దెల్లనై మె
ఱయుచున్నమఱియొకవింజామరను బట్టి సంతుష్టిమీఱ వీచెను. వాయుదేవుఁడు
దేవేంద్రునిపనుపున నిజకాంతిచే నెంతయు వెలుఁగుచున్నదై నూఱుదా
మరలతోఁ గొమరారుచున్నబంగారుహారమును దెచ్చి రాముని కొసంగెను.
వాయుదేవుఁడు మరల నింద్రుఁడు ప్రేరింపఁగా, సర్వరత్నములతోఁ గూడినదియు
నాయకమణిచే నడుమ నలంకృతమయినదియు నగుముక్తాహారమును రామున కొసం
గెను. పట్టాభిషేకమున కర్హుండయినయారామునియభిషేకసమయమున సంతో
షమున దేవగంధర్వులు పాడిరి. అప్సరోజనులాడిరి. ఆయభిషేకసమయమున
భూమియందు *లెస్సగాఁ బైరులు పండెను. వృక్షములు మంచిఫలములతో నొప్పెను.
పుష్పములు మేలయినవాసనలు గుబాళించుచుండెను. పురుషలలాముఁడగు రాముఁ
డు తొలుత లక్షగుఱ్ఱములను క్రొత్తిగా నీనినలక్షయావులను నూఱాఁబోతులను,
బ్రాహ్మణుల కొసంగెను. రాముఁడు మఱల, ముప్పదికోట్లబంగారునాణెములను
మఱియు నమూల్యములయిననానావిధవస్త్రాభరణములను బ్రాహ్మణుల కొసంగెను.
ఆపురుషతిలకుఁడు సూర్యకిరణములుంబోలె వెలుఁగుచు మణులు మెండుగాఁ బొదఁగి
యున్న దివ్యమయిన బంగారుహారమును సుగ్రీవున కొసంగెను. రాముఁడు మిక్కిలి
ప్రీతి గడలుకొన వాలికుమారుఁడగునంగదునకు వైడూర్యమణులును వజ్రములును
బొదుగఁబడి వింతపొలుపు గులుకుచున్నబాహుపురులను నొసంగెను. రాముఁడు
సీతకు, మేలయినరత్నములతోఁ గూడినదై చంద్రకిరణములవలె మెఱుంగులఁ దులఁ
గలించుచున్నదియు నీడుంజోడు లేనిదియు నగునొకముక్తాహారమును (హనుమంతునకి
య్యందగు ననుతలంపున) నొసంగెను. అంత, సీత, స్త్రీలకేది చేయుటకును స్వాతంత్ర్య
ము లేనందున, భర్త యనుజ్ఞ నెదురుచూచుచు నతనియనుమతిఁ గనుఁగొని, నిర్మలము
లును దివ్యములు నయినరెండువస్త్రములును, సుందరములయినయాభరణములును
వాయుపుత్రుండగుహనుమంతున కొసంగినదయ్యె. మఱియు నాపిదప రాముఁడు తన
కొసంగిన †ముక్తాహారమును మెడనుండి తీసి వానరుల కెవ్వరికి నియ్యఁదగునో యని
సమస్తవానరులఁ జూచుచు, నెవ్వని కియ్యఁదగునని భర్తయభిప్రాయమో యని యతనిని

---

* పూర్వము '[illegible] మహారాజ [illegible] కృతా [illegible] స్యశాలినీ [illegible]' అని [illegible] చెప్పఁబడిన [illegible] ప్పుడు [illegible] టిపలను [illegible] యుండు [illegible].

† సీత, రాముఁడు తన కొసఁగినముక్తాహారమిచ్చుట తన చేతులారా నెవ్వనికో యియ్యఁబోవుచుఁ [illegible] యభిప్రాయమును [illegible] నెవ్వరికి నియ్యఁదగునో యని యెల్లవానరులను, భర్త యభిప్రాయ మెవ్వనియందో యని భర్తను, మాటిమాటికిఁ జూచినదని తెలియవలె.



1780. శ్రీ రామచంద్ర పట్టాభిషేక మహోత్సవము.

మాటిమాటికిం జూచెను. రాముండింగితజ్ఞుండు గాన సీతాదేవియభిప్రాయమును దెలిసి యాబిడతో 'సుందరీ! కాంతా!*ఎవ్వనియందు బలమును బరాక్రమమును బుద్ధియు మొదలుగా సమస్తకల్యాణగుణములు నున్నవో, మఱెవ్వఁడు, వాఁడెట్టివాఁడయినను నీకు సంతోషము గావించినాఁడో, యట్టివానికి నీహారము నొసంగుము' అనెను. అంత నల్లనివాలుంజూపులు గలయాసీత ఆముక్తాహారమును హనుమంతున కిచ్చెను. తెల్లని మేఘముతోఁ గూడి పర్వతము దేజరిల్లుచున్నట్లు, చంద్రకిరణసమూహమువలె మిక్కిలియుఁ దెల్లనయినయాహారమును దాల్చి హనుమంతుఁడు ప్రకాశించెను. అంతఁ బరంతపుఁడయిన యాభూవరుఁడు రాముఁడు, ద్వివిదునకును మైందునకును నీలునకును వారువారుకోరినట్లు గుణములుగలవస్తువిశేషముల నన్నిటిని బహూకృతిగా నొసంగెను. సమస్తవానరులలోపల వృద్ధులగువారలకును మఱియు నితరవానరోత్తములకును, రాముఁడు వారివారియంతరువులకుఁ దగినట్లు, వస్త్రములను భూషణముల నిచ్చి గారవించెను. అంత నెట్టికార్యము నేని చుల్కంజేయు రాముఁడు †విభీషణునకును సుగ్రీవునకును హనుమంతునకును జాంబవంతునకును మఱియుం దక్కినసకలవానరముఖ్యులకును వారివారిపరువులకుఁ దగినట్లు సమృద్ధములుగా రత్నములు మొదలయిన కామితపదార్థముల నొసంగఁగా, అందఱును మనంబుల మిక్కిలి సంతుష్టులయి తమతమపట్టులకుం బోయిరి. అంత వానరసింహులందఱును మహాత్ముం డగు రాముని పట్టాభిషేకమహోత్సవమును జూచి రాజేంద్రుఁ డగు రాముని యనుజ్ఞనొంది కిష్కింధాపురమునకుఁ బోయిరి. వానరశ్రేష్ఠుఁ డగు సుగ్రీవుఁడు రాముని యభిషేకమును జూచి యతనివలనఁ బూజలంది కిష్కింధాపురమునకుఁ) బోయెను. (రాముఁడు కోరినపదార్థములనెల్లఁ బూజింపఁగా, రాక్షసరాజగు విభీషణుఁడు§ఇక్ష్వాకుకులధనమయిన శ్రీరంగవిమానమును గొని లంకకుఁ బోయెను. ఆరాముఁడు

* బలము [illegible] చేతను, పరాక్రమము [illegible] లంకను దహించుటచేతను, బుద్ధి యశోకవనము ప్రవేశించుటచేతను గలవాఁడు హనుమంతుఁడే యని రాముఁడు సూచించి మరల నితరులను [illegible] యందు సంతోషము గలదో వానికిమ్మన్నాఁడని తెలియునది.

† ఇందు విభీషణుని [illegible] సంభావింపఁబడినవారిని మరల [illegible] విభీషణుఁడును, సుగ్రీవాదులకుఁ బూర్వమే సంభావింపఁబడి [illegible] యున్నది. గోవిందరాజులు.

§ [illegible] ఇక్ష్వాకుకులధనమంగా [illegible] మయి శ్రీరంగవిమానమని సంప్రదాయము. మహేశ్వరతీర్థు లిట్లు 'కులధనమంగా రాముఁడు [illegible] మిచ్చెనని [illegible] ప్రతిజ్ఞ చేయున్నారు [illegible] శ్రీరంగవిమానము గాదు. ఎలాగా రాముఁడు [illegible] శ్రీరంగవిమానము నిచ్చినట్లు ఉత్తరకాండమునఁ జెప్పఁబడెను; కాని పట్టాభిషేకసమయమునందే విభీషణుఁడు రంగవిమానమును బొందుట కయితే లేదు. అట్లు ఉత్తరకాండమున '[illegible]' [illegible] మిక్ష్వాకుకు

శత్రువులనందఱిని వధించి మహాయశముఁ బొంది సర్వోత్కృష్టుఁ డయి దుష్టుల శిక్షించుచు సమస్తరాజ్యమును మిగుల సంతోషమునఁ బాలించెను. రాముఁడు ధర్మజ్ఞుం డగు లక్ష్మణునిఁ జూచి తాను *ధర్మపరాయణుఁడుగావున 'లక్ష్మణా! నీవు ధర్మజ్ఞుఁడవు. కాన నీకుఁ జెప్పనక్కఱలేదు. మనువు మొదలయినపూర్వరాజులు, బలసంపత్తిని బాలించుచుండినయీభూమండలమును నీవు నాతోడంగూడి పరిపాలింపుము. మన తాతలు ముత్తాతలు మొదలగుపూర్వులు పూనియుండినయీరాజ్యభారమును నీవు యౌవరాజ్యము నవలంబించి నాతోఁ బాటిగా వహింపుము' అనెను. రాముఁడు యౌవరాజ్యమును గైకొనుమని నియోగపూర్వకముగా నింతె చెప్పినను, అనునయవచనంబుల నెంతె యడిగికొన్నను, లక్ష్మణుఁడు దానినెంతమాత్రము నంగీకరింపఁడయ్యె. అంత మహాత్ముఁడు రాముఁడు యౌవరాజ్యమునందు భరతు నభిషిక్తుఁగావించెను. రాజలలాముండగు రాముఁడు, పౌండరీకమును, అశ్వమేధమును వాజపేయమును, మఱియు నితరము లయిన నానావిధయజ్ఞములను బలుమాఱు గావించెను. రాముఁడు పదివేలసంవత్సరములు రాజ్యము గావించి యుత్తమాశ్వములతోను,

---

లవైనాతో 'మహాబలుం డగు రాక్షసరాజా! మఱియు నింకొకటి నీతోఁ జెప్పఁదలఁచుచున్నాను. ఇక్ష్వాకుకులజులైనవారి మయి [illegible] నాశింపుము' అని రాముఁ డనతారు [illegible] విభీషణునితోఁ జెప్పెనఁట. అట్లే పద్మపురాణమునను 'యావత్పృథ్వీ చ సూర్యశ్చ యావత్తిష్ఠతి మేదినీ। తావద్రమస్వ రాజ్యస్థః కాలే మమ పదం వ్రజ। ఇక్ష్వాకూణాం పరం [illegible] స్వైర్జ్ఞాతిభిస్సహ। [illegible] త్వయి సర్వ మిక్ష్వాకుకులదైవతమ్ [illegible] లంకాం ప్రాయాద్విభీషణః' "[illegible] సూర్యు లుండునంతకు భూమియుండునంతకు [illegible] రాజ్యమును [illegible] మహాప్రళయమప్పుడు నాపదమును బొందుము.' అని [illegible] విభీషణునకు నిక్ష్వాకుకులదైవతమై [illegible] శ్రీరంగశాయి నిచ్చెను. విభీషణుఁడు [illegible] తీసికొని లంకాపురికిఁ బోయెను" అని [illegible] సమాప్తికాలమునందు [illegible] ముందు రంగవిమానము [illegible] చెప్పఁబడియున్నది. కాబట్టి రాముఁడు [illegible] జ్యమును [illegible] పదములఁ జెప్పఁబడెనుగా. [illegible] 'అని మన్నారు [illegible] నమెట్లు — 'కింపాత్వ [illegible]' అని శ్లోకములు రెండును [illegible] మహేశ్వరతీర్థులే చెప్పుచున్నారు. [illegible] ల్పాంతరమును గూర్చినదిగా [illegible], [illegible] మే ప్రాప్త [illegible] నులు వ్యర్థమగుటను దెలిసినచో, [illegible] దరాజ మతానుసారముగా [illegible] తెలియును.

* రాముఁడు, [illegible] యసన్నిధానమున లక్ష్మణునితో 'లక్ష్మణేమాం మయా సార్థం ప్రశాధి త్వం వసుంధరామ్' 'లక్ష్మణా! నీవు నాతోఁగూడ నీభూమిని బాలింపుము' అని చెప్పెను. '[illegible]' అన్నట్లు రాముఁడు మొదట నొకటిచెప్పి మఱల వేఱొకటి చెప్పఁడు గాన [illegible] లక్ష్మణునికంటె [illegible] భరతుఁడున్నను, లక్ష్మణునకే [illegible] పట్టముగట్ట నియోగించెనని తెలియును.

భూరిదక్షిణలతోఁగూడినయశ్వమేధయాగములు నూఱు గావించెను. ఆజాను
బాహువులును బలుమూఁపులును గలరాముఁడు లక్ష్మణుండు సహాయుండై యొప్పఁ,
మిక్కిలియుఁ బరాక్రమము మెఱసి భూమిని బరిపాలించెను. ఆప్రజలభాగ్య మేమి
చెప్ప ! ధర్మాత్ముఁ డగురాముఁడును మిక్కిలియుత్తమ మయినరాజ్యమును బొంది
మిత్రులను జ్ఞాతులను బాంధవులనుం గూడి బహువిధయజ్ఞములను గావించెను. రా
ముఁడు రాజ్యము పాలించుచుండునపుడు, స్త్రీలు వైధవ్యదుఃఖమే తెలియ రయిరి.
దుష్టమృగములవలనిభయముగాని రోగభయముగాని యెంతమాత్రముగలుగదయ్యె.
లోకమునందు దొంగలే కలుగరయిరి. ఏయనర్థమును నెవ్వనినిగాని ముట్టనుగూడ
ముట్టదయ్యె. వృద్ధులకు ముందు బాలుర మృతిఁ బొందుటయు లేదు. కాన వృద్ధులు
బాలురకు ప్రేతకార్యములు గావించుట గానరాదు. సమస్తమును నెప్పుడును సంతో
షము నొందియుండెను. సమస్తజనులును ధర్మపరాయణులై యుండిరి. జను లొకరియె
డ నొకరు స్నేహముపూనుటకు నవకాశ మగలిగియుండునపుడు రామునిఁ జూచి యతనిమొగ
మందులకు వాఁడునఁ యావాఁడుటకు సైఁపఁజాలమిచే నొండొరులఁ హింసించుకొనక
వైరము మానుకొనియుండిరి. రాముఁడు రాజ్యము పరిపాలించునపుడు జనులు వేయి
పుత్రులం బడసి, ఆరోగులయి, శోకదూరులయి, పుష్టియుఁ దుష్టియుఁగలిగి, పెక్కు
వేలసంవత్సరములు జీవించియుండిరి. రాముఁడు రాజ్యపాలనము సేయునపుడు, జనులు, 'రా
ముఁడురాముఁడు రాముఁడు' అని రామునిముచ్చటలే చెప్పుకొనుచుందురు. జగమం
తయు నెప్పుడును, నిత్యము రామమయము గానే యుండెను. వృక్షము లె
ప్పుడును బుష్పించుచు నెప్పుడును ఫలించుచు మిక్కిలి తనువుగలబోదెలు గలిగి
వెలయుచుండెను. మేఘములు కాలమునప్పుడు వర్షించుచుండెను. వాయువు సుఖము
గా వీచుచుండెను. బ్రాహ్మణులును క్షత్రియులును శూద్రులును నెంతమాత్రమును
లోభము లేనివారలయి తమకు విహితములగుకర్మములందే తృప్తి కలిగి వానిని దప్ప
క యనుష్ఠించుచుండిరి. రాముఁడు పాలించుచుండఁగా జనులందఱును, ధర్మరతులై
ధర్మపరాయణులై, సత్యవాదులై యుండుటయును శుభలక్షణసంపన్నులయి యుండిరి. రా
ముఁడు తమ్ములంగూడి పదివేలఁ గాక పదునొకండువేల సంవత్సరములు రాజ్యము
చేసెను. ఈరామాయణము మున్ను వాల్మీకిమహర్షి చే రచింపఁబడినది; కావ్యంబు
లందెల్ల మొదటిది. కాన ధనప్రదమును యశస్కరమును ఆయుర్వృద్ధికరము నయినది;
రాజులకు జయప్రదమయినది; వేదార్థప్రకాశమయినది. కాన దీనినెవఁడు చదువునో
వినునో యామనుష్యుఁడు సమస్తపాపములనుండి విడివడును. శ్రీరాముని పట్టాభిషే
కమును విన్నయెడఁ, బుత్రులుగోరువానికి సత్పుత్రులుగలుగుదురు; ధనముగోరు
వానికి ధనముగలుగును. రాజయినవాఁడు వినునేని, శత్రువులనుజయించి భూమిని గ
యికొనును. స్త్రీలు విందురేని, రామునిని కౌసల్యయు, లక్ష్మణునిని సుమిత్రయు, భర
తునిఁ గైకేయియుఁ గన్నవిధమున దీర్ఘాయువు లయినసుపుత్రులం బడయుదురు.

ఎవ్వరికిని క్లేశముగలుగనట్టి కార్యములం జేయు రాముని విజయము నంతయుఁ బ్రతి
పాదించెడి యీరామాయణమును విన్నవాఁడు దీర్ఘాయువును బొందును. వాల్మీకి
మహర్షిచే రచితమయి వేదోపబృంహణమై యొప్పు నీయాదికావ్యము నెవ్వఁడు
శ్రద్ధగలిగి కామక్రోధంబుల నిగ్రహించి వినునో యతఁడు, దారిద్ర్యాది సమస్తక
ష్టంబులను గడచిపోవును. మఱియు దేశాంతరమునకుఁ బోయియున్నను నది ముగిసి
మరలఁ దనబంధువులతోఁ గూడికొనును. ఈలోకముననే రాముని యనుగ్రహము
వలన, కోరినవరముల నన్నింటిని బ్రాపించును. ఈరామాయణమును జక్కఁగా విం
దురేని, దీనంజేసి సమస్తదేవతలును సంప్రీతినొందుదురు. మఱియు గృహమునందు
విఘ్నకారులగు భూతములును శాంతములగును. ఈరామాయణమును విన్నయెడ,
రాజు భూమండలమునంతయు జయించును. దేశాంతరమునకుఁ బోయినవాఁడు క్షే
మముగా స్వస్థానముఁ జేరును. పుష్పవతులగు స్త్రీలు మిక్కిలి యుత్తములగు పు
త్రులం బడయుదురు. పురాతనమయిన యీయితిహాసమును మనుష్యులు పూ
జించినను జదివినను, వారి సమస్తపాపములును నశించును. దీర్ఘమయిన యాయు
వును గలుగును. ఈరామాయణమును క్షత్రియులెప్పుడును శిరసు నేలసోఁక నమ
స్కరించి బ్రాహ్మణునివలన వినవలెను. వారికైశ్వర్యమును, సుపుత్రలాభమును
దప్పక కలుగును. సందేహము లేదు. ఈరామాయణమును సంపూర్ణముగా నిత్యము
ను వినువానియందును జదువువానియందును రాముండు నెప్పుడును బ్రీతుండై యుం
డును. ఏలన, నారాముఁడే సనాతనుండును ఆదిదేవుండును, మహాబాహుండును
సర్వేశ్వరుఁడు నారాయణుండును నగు విష్ణుండు; కావున యతఁడు ప్రీతుండయిన చోఁ
గొఱంతయేమి? కనుక సతతాయురారోగ్యములను అతిదుర్లభమయిన ముక్తినిఁగూ
డ నిచ్చును. మహార్థవంతమైన యీశుభకావ్యమును వినువాఁడు కుటుంబవృద్ధిని
ధనధాన్యవృద్ధినిఁ బడయును; మేటిపడంతులను జేపట్టును; ఉత్తమమయిన సౌఖ్య
మునొందును; కోరినకార్యము సిద్ధినొందును; భూమియందలి సమస్తములను బ్రాపిం
చును. ఈపుణ్యచరిత్రము ఆయుష్కరమును ఆరోగ్యకరమును యశస్కరమును
మంచి తోఁబుట్టుఁదనము గలిగించునదియు బుద్ధివర్ధకమును సుఖప్రదమును తేజస్క
రము నయినది గావున, నభ్యుదయము గోరునట్టి సత్పురుషులు నియమముతో దీని
నవశ్యము వినవలయును. జనులారా! ఇట్లిది ముందుజరిగిన చరిత్రము. మీకు భ
ద్రమగుఁగాక. దీనిని శ్రద్ధతోఁ బఠింపుఁడు. విష్ణుదేవుని మహత్త్వము వర్ధిల్లుఁగాక. రా
మాయణము విన్నను దానియర్థము గ్రహించినను సమస్తదేవతలును సంతోషిం
తురు. రామాయణమును వినుటవలనఁ బితృదేవతలును దృప్తిఁ బొందుదురు. మఱియు
భక్తి గలిగి యెవరు వాల్మీకిమహర్షికృతమయి శ్రీరామదివ్యచరిత్రప్రతిపాదక
మైనయీసంహితను నితరులచే వ్రాయించుచున్నారో తామును వ్రాయుదురో వారలీ

[illegible] భోగముల ననుభవించి తుదను [illegible] శ్రీవైకుంఠమునం దపునరావృత్తిరహితులై వసించి యుందురు. [illegible]టముప్పదియొకండవసర్గము.

యుద్ధకాండము సమాప్తము.

[illegible]క్షరపదభ్రష్టం, మాత్రాహీనంచ యద్భవేత్,
[illegible]ర్వం క్షమ్యతాం దేవ, నారాయణ నమోఽస్తుతే.
[illegible]యచన్ద్రి శ్రీరపారిజాతః సమస్తకల్యాణగుణాభిరామః,
[illegible]భావ్యాభ్యరుహాంచ్చారీకో నిరన్తరం మఙ్గళ మాతనోతు.

[illegible]ం శ్రీసీతాలక్ష్మణహనుమత్సమేతశ్రీరామచన్ద్రార్పణ మస్తు.

ఓం తత్సత్.

